ఈనాడు
అల్లూరి సీతారామరాజు
గురువారం 10 జులై 2025 5

దాటాలి గెడ్డ.. భద్రం బిడ్డా!

మన్యంలో భారీ వర్షాలకు గెడ్డలు ఉప్పొంగుతున్నాయి. మారుమూల ప్రాంతాల్లో బాలలు బడులకు వెళ్లేందుకు ప్రమాదకరంగా గెడ్డలు దాటుతున్నారు. పెదబయలు మండలం బొండపల్లి పంచాయతీ కడుబంగి గ్రామానికి సమీపంలో గెడ్డ పొంగి ప్రవహిస్తుండటంతో గ్రామస్థులు, విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం గెడ్డ ప్రవాహం అధికంగా ఉండడంతో సుమారు 15 మంది విద్యార్థులకు తల్లిదండ్రులు భుజాలపై ఎత్తుకొని దాటించారు. ఈ గ్రామంలో పాఠశాల లేక విద్యార్థులు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని లక్ష్మీపేట వెళ్లాల్సి వస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. కడుబంగి, గొడ్డిపుట్టు గ్రామాల్లో పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.

– పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

విద్యార్థులను భుజాన ఎత్తుకుని గెడ్డ దాటిస్తున్న తల్లిదండ్రులు

అప్రెంటీస్ మేళా 14న

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయలోని ఆర్‌ఐటీఐలో ఈనెల 14న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఉమాశంకర్ తెలిపారు. ఐటీఐలో వివిధ ట్రేడ్‌లలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు తూర్పుకోస్తా రైల్వేతోపాటు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, జయభేరీ ఆటోమొబైల్స్, వీరరాఘవులు కన్‌స్ట్రక్షన్స్ తదితర సంస్థల్లో అప్రెంటీస్‌షిప్ కోసం అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 12లోగా ఆర్‌ఐటీఐ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

పంచాయతీ ఖాతాలు ఖాళీ

ఆర్థిక సంఘం నిధులకు ఎదురుచూపు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

గ్రామాల అభివృద్ధికి అతి కీలకమైన ఆర్థిక సంఘం నిధులు గత కొన్ని నెలలుగా అందుబాటులోకి రావడం లేదు. ఇదిగో వచ్చేస్తాయి.. అదిగో వచ్చేస్తాయన్న నిధులు నేటికీ విడుదల జమ కాకపోవడంతో పంచాయతీలో గల్లా పెట్టెలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. పన్నులు, ఆశీలు వసూళ్ల ద్వారా వస్తున్న కొద్దిపాటి నిధులు ఏ మూలకూ చాలడం లేదు. నిధుల కొరతతో సీసీ రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, డ్రైనేజీల నిర్మాణ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సంఘం విడుదల చేస్తే తప్ప పల్లెప్రగతి పట్టాలెక్కే పరిస్థితి కనిపించడం లేదు.

వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో పంచాయతీల అభివృద్ధికి ఒక్క పైసా కేటాయించిన పాపాన పోలేదు. ఆ ఐదేళ్ల కాలంలో జిల్లాలోని 364 పంచాయతీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. పాడేరు, అరకులోయతో పాటు మండల కేంద్రాలైన చింతపల్లి, జి.మాడుగుల, హుకుంపేట, గూడెంకొత్తవీధి, కొయ్యూరు, ముంచంగిపుట్టు పంచాయతీల్లో ఇంటి పనులు, ఇతర ఆదాయాల ద్వారా కొంత సొమ్ము వచ్చేది. అదికాస్తా కార్మికుల వేతనాల చెల్లింపు, పారిశుద్ధ్య నిర్వహణకు సరిపోయేది. మారుమూల పంచాయతీల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకు సైతం నిధులు ఉండేవి కావు. దీనికితోడు అప్పట్లో పంచాయతీలకు కేటాయించిన ఆర్థిక సంఘం నిధులను వైకాపా సర్కారు వేర్వేరు విభాగాలకు మళ్లించేసింది. ఫలితంగా ఆ ఐదేళ్లలో పంచాయతీల అభివృద్ధి అగమ్య గోచరంగా మారింది. ఎన్నికల తరవాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పంచాయతీలకు మంచి రోజులొచ్చాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి పంచాయతీకి అప్పటి వరకూ పేరుకుపోయిన బకాయి ఆర్థిక సంఘం నిధులు జమ చేశారు. దీనికితోడు ఉపాధి హామీ నిధులు కొంత సమకూర్చారు. ఆ నిధులతో గ్రామసభల ద్వారా ఆమోదం పొందిన పనులు చకచకా పూర్తి చేసేశారు. కొద్దిరోజులుగా రెండోదశ ఆర్థిక సంఘం నిధులు స్తంభించడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోంది.

పాడేరులో డ్రైనేజీ లేక రోడ్డుపై పారుతున్న నీరు

★ పాడేరు మేజర్ పంచాయతీలో ప్రధానంగా లోచలిపుట్టు, సుండ్రుపుట్టు, గుడివాడ, డిగ్రీ కళాశాల మార్గానికి వెళ్లే సీసీ ర్యాంపులు, డ్రైనేజీలు దారుణంగా ఉన్నాయి. ఎక్కడికక్కడే సీసీ రోడ్లకు గండ్లుపడి నీరు నిలిచిపోతోంది. డ్రైనేజీలు సక్రమంగా లేక రోడ్డుపైకి మురుగు చేరుతోంది. ఆర్థిక సంఘం నిధులు విడుదలైతేనే సీసీ రోడ్లు బాగుపడతాయి. ఇదే పరిస్థితి అరకులోయ, చింతపల్లి వంటి మేజర్ పంచాయతీల్లో నెలకొంది.

★ జిల్లాకు రెండోవిడత ఆర్థిక సంఘం నిధులు రూ. 45 కోట్ల మేర రావాల్సి ఉంది. ఈ నెలాఖరునాటికి ఈ నిధులు విడుదల అవుతాయని భావిస్తున్నామని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ తెలిపారు.

బడిలో కొత్త సందడి

నేటి పీటీఎం సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి

రాజవొమ్మంగి, పాడేరు పట్టణం, న్యూస్‌టుడే : విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశానికి బడులన్నీ (పీటీఎం 2.0) సిద్ధమయ్యాయి. ఇప్పటికే ప్రతి విద్యార్థి ఇంటికి ఉపాధ్యాయులు నేరుగా వెళ్లి ఆహ్వానపత్రాలను అందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలనూ ఈ వేడుకలో భాగస్వామ్యం చేయనున్నారు. జిల్లాలో 22 మండలాల్లో మొత్తం 2904 పాఠశాలలు, 76 కళాశాలలు ఉన్నాయి. దాదాపు 1.69 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నారు. నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు తల్లి పేరిట మొక్కలు నాటేవిధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. గురువారం ఒక్కరోజే 92,400 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమావేశాల నిర్వహణకు పాఠశాలల వారీ నిధులు సైతం విడుదల చేశారు. ఆ డబ్బులతో తాగునీరు, మధ్యాహ్న భోజనం, కుర్చీలు తదితర ఏర్పాట్లు చేశారు. బృంద చిత్రాలు.. పాఠశాలల ఆవరణలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బృంద చిత్రాలు తీసుకునే విధంగా ఫొటో స్పాట్‌లను ఏర్పాటు చేశారు. డ్రీమ్ వాల్స్ ఏర్పాటుచేసి విద్యార్థులతో వారి లక్ష్యాలను సైతం దానిపై రాయించేలా సన్నాహాలు చేశారు. ఈ సారి నిర్వహించే సమావేశాలకు రికార్డులకు ఎక్కేలా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమావేశానికి ఒక వ్యక్తి సాక్ష్యంగా ఉండేలా యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయాలి. ఆ వ్యక్తి ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేయాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కాకుండా బయట వ్యక్తులు ఎవరైనా ఈ ఫొటోలు అప్‌లోడ్ చేయొచ్చు.

గూడెంకొత్తవీధి కేజీబీవీలో ఆహ్వానం పలుకుతున్న విద్యార్థినులు

నిర్వహణ ఇలా..: ● విద్యార్థి ఎలా చదువుతున్నాడు, మరింత నాణ్యమైన విద్యనందించేందుకు ఎలాంటి మార్పులు చేయాలనే అంశాలపై ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయాలు పంచుకుంటారు. ● పరీక్షల్లో సాధిస్తున్న మార్కులు, ఆరోగ్య సమాచారంతో కూడిన సమగ్ర పత్రం అందజేస్తారు. పిల్లలు పాఠశాలల్లో ఉంటున్న తీరు, తోటి వారితో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారనే విషయాలను తల్లిదండ్రులకు వివరిస్తారు. ● ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సమావేశం జరుగుతుంది. 'సమావేశాల్లో విద్యార్థుల ప్రవర్తన, అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రగతిపై చర్చిస్తారు. దీనిద్వారా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది' అని సమగ్ర శిక్ష ఏపీసీ స్వామినాయుడు తెలిపారు.

అలుపెరగని భక్తి.. అప్పన్న స్మరణే శక్తి

ఈనాడు, విశాఖపట్నం, సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ శుద్ధ చతుర్దశి పురస్కరించుకుని బుధవారం సింహాచలంలో గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. దేవస్థానం ఈవో వేంకట త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పరథంలో అప్పన్నస్వామి నమూనా విగ్రహాలను అధిష్ఠింప చేశారు. ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యుల నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు గ్యారేజీ వద్ద రథంలో కొలువైన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈవో కొబ్బరికాయ దిష్టి తీసి రథాన్ని తొలిపావంచా వద్దకు తీసుకువచ్చారు. అక్కడ అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, విశాఖ, విజయనగరం ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, భీమిలి, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, తదితరులు రథానికి జెండా ఊపి గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు.

★ అప్పటికే తొలిపావంచా వద్ద కిక్కిరిసిన భక్తజనం గోవింద నామస్మరణ చేస్తూ రథం వెంట బయలుదేరారు. నాదస్వర మంగళవాయిద్యాలు, తప్పెట గుళ్లు, పులివేషాలు, మహిళల కోలాట నృత్యాలు, జానపద కళారూపాలు పండగ వాతావరణాన్ని సృష్టించాయి.

★ వందలాది మంది పోలీసులు విధుల్లో ఉన్నప్పటికీ ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రద్దీ నియంత్రించడంలో విఫలమయ్యారు. తొలిపావంచా వద్ద రోప్ పార్టీలు ఏర్పాటు చేయలేదు. ఇక్కడ కొబ్బరికాయలు కొట్టి బయటకు వచ్చేటప్పుడు సింహాచలం బస్‌స్టాండ్‌లోకి వెళ్లే మార్గంలో గేటు ఏర్పాటు చేయడంతో తోపులాటలు జరిగాయి. రద్దీ మధ్యలోనే ఆర్టీసీ బస్సులను కొండపైకి, కిందకు నడపడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు కొట్టిన కొబ్బరికాయలను తరలించేందుకు పొక్లెయిన్లను వినియోగించడంపై విమర్శలొచ్చాయి.

రథం ముందు ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

అనుకూలించిన వాతావరణం: వాతావరణం అనుకూలించడంతో ఈ ఏడాది గిరిప్రదక్షిణలో పాల్గొనే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. తొలిపావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టి నడక ఆరంభించిన భక్తులు 32 కిలోమీటర్ల నడక సాగించారు. ఉదయం ఏడు గంటల నుంచే భక్తుల రాక ఆరంభమవ్వగా 9 గంటలకు ఒక మోస్తరుగా తరలివచ్చారు. పది గంటలకు కొబ్బరికాయలు కొట్టడానికి వచ్చే వారి సంఖ్య ఎక్కువైంది. మధ్యాహ్నానికి ఆ పరిసరాలు రద్దీగా మారాయి. అప్పన్న స్వామి నమూనా విగ్రహంతో కూడిన పుష్పరథం కదిలే సమయానికి భక్తజనం ఇసుకేస్తే రాలనంతగా చేరుకున్నారు. సాయంత్రమయ్యే సరికి మరింత రెట్టింపుగా తరలివచ్చారు. రాత్రి ఏడు గంటల సమయంలో రద్దీ కాస్త తగ్గలేదు. రాత్రి పది గంటల వరకు తొలిపావంచా నుంచి తరలివస్తూనే ఉన్నారు.

అడివివరం వద్ద పుష్పరథంతోపాటు గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

» గతంలో కన్నా ఈ ఏడాది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుమారు 8 నుంచి 10 లక్షల మంది వచ్చుంటారని అంచనా. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారిలో యువత, మహిళలు అధికంగా ఉన్నారు. ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల నుంచి తరలివచ్చారు. సమీప గ్రామాల నుంచి బృందాలుగా కలిసొచ్చి నడక సాగించిన వారే అధికం.

బుధవారం రాత్రి ఏడు గంటల సమయంలో వేపగుంట- గోపాలపట్నం మార్గంలో నిలిచిన వాహనాలు

వరద ముంపులో గండిపోశమ్మ ఆలయం

పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహంతో గోదావరిలో నీటి మట్టం మళ్లీ పెరుగుతోంది. మంగళవారం సాయంత్రం వరకూ గండిపోశమ్మ ఆలయం వద్ద నిలకడగా ఉన్న గోదావరి బుధవారం మధ్యాహ్నం నుంచి దాదాపు రెండు అడుగుల మేర పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. వరద ఉద్ధృతి పెరగడంతో ఆలయం సమీపంలోని కొండను ఆనుకుని ఉన్న కొన్ని ఇళ్లను స్థానికులు ఖాళీ చేస్తున్నారు. ప్రస్తుతం వరద ఆలయ కార్యాలయంలోకి చేరింది. ఇంకాస్త పెరిగితే పోశమ్మగండి వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపైకి నీరు చేరి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ఎగువ కాఫర్ డ్యాం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది. డి.రావిలంక- దండంగి గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారిపై వరద ప్రవాహం కొనసాగుతోంది.

పాపికొండలకు తగ్గిన పర్యాటకులు

దేవీపట్నం: పాపికొండల విహారయాత్రకు వారం రోజులుగా పర్యాటకుల సంఖ్య తగ్గుతోంది. గోదావరిలో ప్రవాహం పెరగడంతో పర్యాటకుల సంఖ్య తగ్గిపోయింది. దేవీపట్నం మండలం గండిపోశమ్మ ఆలయం వద్ద మొత్తం పదిహేను బోట్లు ఉన్నాయి. వారం రోజులుగా రోజుకి ఒకటి నుంచి రెండు మాత్రమే వెళ్తున్నాయి. వరద నేపథ్యంలో అధిక సామర్థ్యం ఉన్న బోట్లను మాత్రమే అనుమతిస్తున్నామని జలవనరులశాఖ ఏఈ భాస్కర్ తెలిపారు.

సమ్మెతో పర్యాటక కేంద్రాల మూత

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అరకులోయలో బుధవారం వివిధ కార్మిక వర్గాలు చేపట్టిన సమ్మెతో పర్యాటక కేంద్రాలు, పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. పద్మాపురం, కొత్తవలస గార్డెన్, పెట్రోల్ బంకు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ సంఘం నాయకులు హాజరయ్యారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు భగత్‌రాం అధ్యక్షతన గిరిజన మ్యూజియం గేటు వద్ద బైఠాయించి నిరసన కొనసాగించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు బాలదేవ్, ఉమామహేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మ్యూజియం గేటు వద్ద కార్మికులు, కార్మిక సంఘాల నాయకుల నిరసన ప్రదర్శన

సారుబయలు రహదారిలో కొలతలు పరిశీలిస్తున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ

నెలాఖరులోపు రహదారి నిర్మాణాలు పూర్తి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: మారుమూల గ్రామాల్లో రహదారుల నిర్మాణాలు ఈ నెలాఖరునాటికి పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు. జి.మాడుగుల మండలంలో బుధవారం పర్యటించి రోడ్డు పనులను పరిశీలించారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో పాలకొండ-రూడిబయలు రహదారికి రూ. 1.2 లక్షలు, కోరాపల్లి- పెదకొండకు రూ. 1.4 లక్షలు, పెదకొత్తూరు- సారుబయలుకు రూ. 80 లక్షలు, కుడ్డంగి కూడలి- మునికర్లతోగుకు రూ.కోటి మంజూరైనట్లు చెప్పారు. నిర్మాణాల్లో నాణ్యమైన సామగ్రి వినియోగించాలన్నారు. పనులను ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ జి.డేవిడ్ రాజు, ఏఈఈ బి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా

అనంతగిరి, న్యూస్‌టుడే: గుజ్జెలిలో హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించి బుధవారం తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా పడింది. ప్రజాభిప్రాయ సేకరణకు సబ్ కలెక్టర్ వస్తున్నారని అధికారులు ఏర్పాట్లు చేశారు. పంచాయతీవాసులు భారీగా చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అధికారులు ప్రకటించారు. హైడ్రో ప్రాజెక్టును రద్దు చేయాలనే నినాదంతో ఎంపీపీ నీలవేణి, స్థానిక సర్పంచి అప్పారావు, వైకాపా నాయకులు అక్కడకు చేరుకున్నారు. ఈ ప్రాజెక్టుతో స్థానిక ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పలుమార్లు చెబుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని చెప్పారు. ఎస్సై శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. హైడ్రో ప్రాజెక్టుకు వ్యతిరేకంగా చిట్టంవలస గ్రామానికి వెళ్లేమార్గంలో స్థానికులు ఆందోళన చేపట్టారు.

ఆందోళన చేస్తున్న ప్రజా ప్రతినిధులు, స్థానికులు

గ్రామస్థాయిలో తెదేపా బలోపేతానికి చర్యలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో తెదేపాను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికలకు సంబంధించి బుధవారం రంపచోడవరంలో నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, చిన్నం బాబూరమేష్ హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 11 మండలాలకు సంబంధించి మండల పార్టీ అధ్యక్షుల ఎంపిక పారదర్శకంగా చేపడతామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి పార్టీ అధిష్ఠానం ఇప్పటికే ప్రతి మండలానికి ఒక పరిశీలకుడు చొప్పున 11 మంది పరిశీలకులను నియమించిందని తెలిపారు. సమావేశంలో తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్, జడ్పీటీసీ సభ్యులు రంగారెడ్డి, జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లోతా లక్ష్మణరావు, వైస్ ఛైర్మన్ సలాది బాపిరాజు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరక వెంకటరమణ, నాయకులు వై.నిరంజనీదేవి, తీగల ప్రభ, బాపిరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

రైతులను ముంచే కంపెనీలు ఎందుకు?

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: రైతులను ముంచే కంపెనీలు తమకెందుకని రైతు సంఘం నాయకులు రమేశ్, సీపీఎం నాయకులు సోయం చిన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేఖపల్లిలో బుధవారం నిర్వహించిన సీపీఎం కార్యకర్తలు, రైతు సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. గతేడాది లంక పొగాకు కార్పొరేట్ కంపెనీ ఒకటి ఇలా మాయమాటలు చెప్పి పంట కొనుగోలు సమయంలో చెప్పిన ధరకంటే తక్కువ చెల్లించి రైతులను ముంచేసిందన్నారు. గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా మన్యంలో ఇలా ప్రైవేట్ కంపెనీలు ఎవరి అనుమతితో వస్తున్నాయని ప్రశ్నించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పులి సంతోశ్, ఎంపీపీ కారం లక్ష్మి, ప్రదీప్, మారయ్య, లక్ష్మి, శ్రీరాంమూర్తి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గొంతు తడపని జల్‌జీవన్

జడ్పీ సమావేశంలో ప్రజాప్రతినిధుల అసంతృప్తి

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: ఉమ్మడి విశాఖ జిల్లాలో జల్‌జీవన్ మిషన్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వాటి స్థానంలో కొత్తగా ప్రతిపాదించిన గ్రిడ్ పనులను వెంటనే ప్రారంభించాలి. అనంతగిరి, అరకులోయ, మాడుగులలోని కొన్ని గ్రామాలకు వెంటనే తాగునీటి సదుపాయం కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలు భర్తీ చేసి పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం బుధవారం విశాఖపట్నంలో నిర్వహించారు. ఛైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మూడు జిల్లాల కలెక్టర్లు హరేంధిర ప్రసాద్ (విశాఖపట్నం), విజయకృష్ణన్ (అనకాపల్లి), దినేష్‌కుమార్ (అల్లూరి సీతారామరాజు) హాజరయ్యారు. అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల గడుస్తున్నా.. అల్లూరి జిల్లాకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు రాలేదన్నారు. అనంతగిరి మండలంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు విషయమై జిల్లా అధికారులు కనీసం తన దృష్టికి తీసుకురాలేదని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హైడ్రో ప్రాజెక్టు రద్దుకు తీర్మానం చేయాలని అనంతగిరి, అరకులోయ జడ్పీటీసీ సభ్యులు గోవింద, రోహిణి డిమాండ్ చేశారు. వీరికి పలువురు మద్దతునిచ్చారు. ముందుగా గ్రామస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి.. గ్రామస్థుల అంగీకారంతో తదుపరి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు జడ్పీ ఛైర్‌పర్సన్ తీర్మానం చేశారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, మూడు జిల్లాల కలెక్టర్లు హరేంధిర ప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

జలవనరులను అభివృద్ధి చేయాలి

మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. ఉమ్మడి విశాఖ జిల్లాల్లో ఆరు ప్రధాన రిజర్వాయర్లను కొన్నేళ్లుగా పట్టించుకోలేదు. వాటి మరమ్మతులు, అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జైకా నిధులతో ప్రారంభించిన పనులు 25 శాతం కంటే తక్కువ ఉన్నవాటిని రద్దుచేసి.. మళ్లీ టెండర్లకు పిలవాలని కోరారు. సచివాలయాల్లోని వ్యవసాయ అధికారులతో పంట రుణాలు, రాయితీలు, అమ్మకాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతగిరి జడ్పీటీసీ సభ్యుడు గోవిందరావు మాట్లాడుతూ చెక్‌డ్యాంల అభివృద్ధికి ఉపాధి హామీ నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతగిరి మండలానికి చెందిన రోగులను, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే.. విజయనగరం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు. దీంతో అత్యవసర వైద్యం అందడంలేదు. విశాఖపట్నం కేజీహెచ్‌కి రిఫర్ చేయాలని గోవిందరావు కోరారు. దీనిపై ఛైర్‌పర్సన్ అంగీకారం తెలుపుతూ కేజీహెచ్‌కి నేరుగా రిఫర్ చేసేలా తీర్మానం చేశారు.

★ గిరిజన ప్రాంతాల్లో చాలావరకు వరి విత్తనాలు అందలేదు. వారికి అవగాహన లేకపోవడం, ఈ-క్రాప్ నమోదు కాకపోవడంతో విత్తనాలు అందడంలేదు. సాధారణ రకాల కంటే.. నేల పరీక్షలు నిర్వహించి అనుకూలమైన రకాలు రైతులకు సరఫరా చేయాలని కోరారు.

★ గతంతో ప్రభుత్వంతో పోల్చుకుంటే.. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల సంఖ్య 2,300 వరకు ఎందుకు తగ్గిందని అనకాపల్లి ఎంపీపీ సూరిబాబు ప్రశ్నించారు. రీసర్వే జరుగుతున్న కారణంగా చాలావరకు హోల్డ్‌లో ఉన్నాయి. ఆధార్‌లో తప్పుల ద్వారానూ లబ్ధిదారులు తగ్గారు. ఈ సమస్య త్వరలో పరిష్కరిస్తామని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు బదులిచ్చారు.

★ అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో ఆదివారం ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి శవపరీక్షలు చేయడం లేదని గవర కార్పొరేషన్ ఛైర్మన్ సురేంద్ర ప్రస్తావించారు. అరకులోయలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా వైద్యులు లేరని, రెండు అంబులెన్సులున్నా.. డ్రైవర్ ఒక్కరే అని సమస్యను సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో త్వరలో అంబులెన్సులు అందుబాటులోకి తీసుకొస్తామని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు.

★ మాడుగుల మండలంలో 12 మంచినీటి పథకాల పనులు ప్రారంభమై చాలాకాలమై.. ఇప్పటికీ అవి సాగుతూనే ఉన్నాయి. వాటిని సత్వరం పూర్తిచేయాలని మాడుగుల ఎంపీపీ రాజారాం కోరారు.

★ గ్రామాల అభివృద్ధికి జిల్లా పరిషత్తు నిధులు కేటాయిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యులకు సమాచారం ఇవ్వకపోవడం సరికాదని కోటవురట్ల జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి ప్రస్తావించారు.

★ అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు వెడల్పు పనులు సంవత్సరాల తరబడి జరుగుతుండటంపై జడ్పీటీసీ సభ్యుడు రాంబాబు అసహనం వ్యక్తం చేశారు. స్వయంగా పనులు పర్యవేక్షించి, పూర్తి చేస్తానని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.

20 మంది జడ్పీటీసీ సభ్యుల గైర్హాజరు

జడ్పీ సమావేశానికి వైకాపాకు చెందిన 20 మంది జడ్పీటీసీ సభ్యులు గైర్హాజరు అయ్యారు. దీంతో ప్రతిసారీ వాడివేడిగా జరిగే ఈ సమావేశం ఈసారి సాదాసీదాగా జరిగింది. జిల్లా పరిషత్తుకు చెందిన 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధుల కేటాయింపుల విషయంలో జడ్పీటీసీ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదనే కారణంతోనే వీరంతా కావాలనే సమావేశాన్ని బహిష్కరించినట్లు బాయ్‌కట్ చేసినట్లు తెలిసింది. ఆదివారం అనకాపల్లిలోని ఓ ప్రైవేట్ హాల్‌లో వైకాపాక చెందిన పలువులు జడ్పీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కాకూడదని అంతర్గత సమావేశం నిర్వహించుకున్నారు. వారు తీర్మానించుకున్న విషయాలను వైకాపా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లగా.. తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. అయినా.. 20 మంది సభ్యులు గైర్హాజరు కాకపోవడం స్థానికంగా చర్చనీయమైంది.

భూవివాదంపై సమాచారం లేదు: ఏఎస్పీ

ఎటపాక, న్యూస్‌టుడే: ఈనెల 8న పురుషోత్తపట్నంలో చోటుచేసుకున్న రామాలయ భూముల వివాదంపై తమకు సమాచారం ఉంటే స్పందించేవాళ్లమని చింతూరు **ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా** తెలిపారు. ఎటపాక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పురుషోత్తపట్నంలో ఈ వివాదం గురించి తమకు ఆలయ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ వివాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ, ఏఎస్పీలతో ఈ విషయంపై మాట్లాడామని పేర్కొన్నారు. ఇది సున్నితమైన అంశమైనందున హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా పురుషోత్తపట్నంవాసులు, అధికారులు నడుచుకోవాలని సూచించారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇకపై ఆలయాధికారులు పురుషోత్తపట్నం భూముల విషయంలో ఏమైనా చర్యలు తీసుకోవాలనుకుంటే ముందుగా ఎటపాక పోలీసులకు సమాచారం అందిస్తే.. సమస్యలు తలెత్తకుండా చూస్తామని తెలిపారు. ఎటపాక సీఐ కన్నపరాజు, ఎస్ఐ అప్పలరాజు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో వైద్య శిబిరం

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఇందుకూరుపేటలో గోకవరం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆసుపత్రి ఛైర్మన్ నామ శ్రీనివాస్, ఎండీ ప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు గర్భిణులు, రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గైనకాలజిస్ట్ భారతి గర్భిణులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఎంపీపీ మురళి, కందుల బాబ్జి, సర్పంచి కృష్ణబాబు, శిరసం పెద్దబ్బు తదితరులు పాల్గొన్నారు.

మందుల పంపిణీచేస్తున్న వైద్యులు, నేతలు

భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్టు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: భార్య ఆత్మహత్య కేసులో భర్తను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు అచ్యుతాపురం ఎస్సై సుధాకరరావు తెలిపారు. రాంబిల్లి మండలం లాలం కోడూరుకు చెందిన రుత్తల హేమలక్ష్మి, రుత్తల శ్రీనులకు పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. శ్రీనుకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని అనుమానించి భార్య మానస్తాపానికి గురై ఈనెల ఆరున గడ్డి మందు తాగింది. చికిత్స పొందుతూ మంగళవారం విశాఖలోని ఆసుపత్రిలో మృతిచెందింది. భార్యను వేధించి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమయ్యాడనే కారణంతో మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జీడిమామిడి తోటల పునరుద్ధరణపై అవగాహన కల్పిస్తున్న ఏపీ మురళీకృష్ణ

ప్రత్యామ్నాయ పంటలతో ఆర్థికాభివృద్ధి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గంజాయికి ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు సాగు చేసి.. ఆర్థికాభివృద్ధి సాధించాలని మండల వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ సూచించారు. బుధవారం మాకవరం, పెదగుడ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. డ్రాగన్‌ఫ్రూట్, అవకాడో, లీచీ విత్తనాలను 40 శాతం రాయితీపై అందిస్తున్నామని ఉద్యానాధికారిణి శరణ్యమాధురి తెలిపారు. 90 శాతం రాయితీపై రాజ్‌మా, వరి విత్తనాలు అందిస్తున్నామని వ్యవసాయాధికారి చెప్పారు. మాకవరం గ్రామంలో జీడిమామిడి తోటల పునరుద్ధరణ కార్యక్రమం నిర్వహించారు.

ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు

పెదబయలు గ్రామీణం న్యూస్‌టుడే: కూటమి పాలనలో ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గలగండలో బుధవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెదేపా మండల అధ్యక్షులు సుకుమార్, నాగేశ్వరరావు, దారెల సర్పంచి పాండురంగస్వామి వెంకటరమణరావు తదితరులు పాల్గొన్నారు.

గలగండలో కరపత్రాలు అందిస్తున్న జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, సుకుమార్ తదితరులు

ఏకగ్రీవంగా గ్రామకమిటీల ఎన్నిక

డుంబ్రిగుడ: తెదేపా ప్రభుత్వంతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పార్టీ మండల పరిశీలకులు రాంబాబు అన్నారు. గుంటసెన్నెల, గుంటసీమ, రంగిలిసింగి, తూటంగి, బైరెడ్డ పంచాయతీల్లో తెదేపా గ్రామ కమిటీల ఎన్నిక బుధవారం జరిగింది. ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు ఆధ్వర్యాన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుంటగన్నెల పంచాయతీకి చెందిన వైకాపా వార్డు సభ్యులు తెదేపాలో చేరారు. నాయకులు ఆనంద్, స్వామి, చినగెన్ను, సుబ్బారావు, పొత్తి, నాగరాజు, త్రినాథ్, బీమరాజు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో తెదేపాలోకి ఆహ్వానిస్తున్న పరిశీలకులు రాంబాబు

సాగుకు సాఫీగా..

9 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాకు చురుగ్గా పనులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే ఎన్నో ఏళ్లగా వ్యవసాయ విద్యుత్తు సరఫరాలో లోపాలతో అన్నదాతలు పడుతున్న అగచాట్లు తీరనున్నాయి. గట్టిగా గాలి వీచినా, ఏ ఇబ్బంది తలెత్తినా ముందుగా నిలిచిపోయేది వ్యవసాయ విద్యుత్తే. ప్రస్తుతం నిరంతరాయంగా తొమ్మిది గంటలు ఇస్తున్నా ఇబ్బందులు తప్పడంలేదు. కోతలు మామూలే. సరఫరాలో వస్తున్న ఇబ్బందుల దృష్ట్యా అన్నదాతలకు కొత్తగా వ్యవసాయ ఫీడర్ వేయనున్నారు. జిల్లాలో పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రతి మండలంలోనూ పనులకు శ్రీకారం చుడుతున్నారు.

రైతులకు స్థిరమైన తొమ్మిది గంటల వ్యవసాయ విద్యుత్తు అందించాలనే లక్ష్యంతో జిల్లాలో రూ. 125.51 కోట్లతో రూరల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ స్ట్రెంగ్తెనింగ్ (ఆర్డీఎస్ఎస్) పథకంలో పనులు చేపడుతున్నారు. కొత్తఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటివరకు గృహావసరాలు, వ్యవసాయానికి ఒకే లైనుపై సరఫరా ఇస్తున్నారు. దీనివల్ల ఇబ్బందులు తప్పడం లేదు. రెండింటిని విభజించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫీడర్లు, లైన్ల విభజన, కొత్తగా స్తంభాల ఏర్పాటు చేస్తున్నారు.

జిల్లాలో 43 ఫీడర్లు ఉండగా వీటిలో 13 ఫీడర్ల పనులు పూర్తి చేశారు. 12 ఫీడర్ల పనులు కొనసాగుతున్నాయి. లోడు ఎక్కువగా ఉన్న 18 ఫీడర్లను రెండు భాగాలు విడదీసి కొత్త వాటిని వేస్తున్నారు. వీటికోసం రూ. 65.20 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశారు. మిగతా రూ.60.31 కోట్లు వెచ్చించి పనులు చురుకుగా సాగుతున్నాయి.

ప్రయోజనాలివి...

- వ్యవసాయానికి నిరంతరాయంగా 9 గంటల విద్యుత్తు సరఫరా చేయొచ్చు. లోడు సమస్యలు తగ్గుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకు కోతలు తగ్గుతాయి.
- వ్యవసాయ, సాధారణ వినియోగదారులకు విడివిడిగా సరఫరా చేస్తారు.
- గ్రామీణ ప్రాంతాల్లో త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు ప్రత్యేకంగా లైన్లు ఉండటం వల్ల పరిశ్రమల ఏర్పాటుకు ఇబ్బంది ఉండదు.

పనుల వేగవంతం...

విత్తనాలు నాటే సీజను పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాం. రైతులకు నాణ్యమైన తొమ్మిది గంటల విద్యుత్తు అందిస్తాం. ట్రిప్పింగ్, లోవోల్టేజీ సమస్యలు పూర్తిగా తగ్గుతాయి. వ్యవసాయ విద్యుత్తు సరఫరా ఏవిధమైన ఆటంకాలు ఉండవు.

– కె.రాజశేఖర్, ఈఈ, ఈపీడీసీఎల్

ఆర్డీఎస్ఎస్ పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు

వాగులకు వరద పోటు

తోటపల్లి వాగులో వరద నీరు

ఎటపాక, న్యూస్‌టుడే: మండల పరిధిలో గోదావరి పరివాహకంలోని వాగులకు బుధవారం వరద తాకిడి పెరిగింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఎటపాక, కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో వరద ఉద్ధృతి పెరిగింది. ఎటపాక మండలం గుండాల, రాయనపేట, చోడవరం, నెల్లిపాక, తోటపల్లి, గన్నవరం, నందిగామ, మురుమూరు వాగులకు నీరు పోటెత్తింది. చింతూరు శబరి నది ఉద్ధృతి కూడా పెరగటంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

అప్రమత్తంగా ఉండాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జగన్నాథరావు అన్నారు. రేఖపల్లిలోని వరద బాధితులు వేసుకున్న తాత్కాలిక కట్టెల గుడారాలు, శబరి వంతెన, శబరి, గోదావరి నదుల వరదను బుధవారం ఆయన పరిశీలించారు. స్థానిక అధికారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎస్‌డీసీ అంబేడ్కర్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

రేఖపల్లిలో పునరావాస కేంద్రంలో తాత్కాలిక పాకలను పరిశీలిస్తున్న ఐటీడీఏ అధికారులు

చేతిపంపుల ఏర్పాటు

కూనవరం, న్యూస్‌టుడే: చినార్కూరు పునరావాస కేంద్రం వద్ద వరద బాధితుల కోసం అధికారులు రెండు చేతిపంపులు ఏర్పాటు చేశారు. ఈ పనులను ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పంచి సున్నం రాంబాబు ప్రారంభించారు. గోదావరి వరదల సమయంలో ఇక్కడకు వస్తున్న కొండ్రాజుపేట, శబరికొత్తగూడెం, చినార్కూరు బాధితులు తాగునీటి కోసం ఇబ్బందులు పడడాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి స్థానికులు తీసుకువెళ్లడంతో వెంటనే మంజూరు చేశారు.

పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచి

భక్తిశ్రద్ధలతో బాబా పల్లకీ ఊరేగింపు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి శ్రీ గురుదత్త షిరిడీ సాయి బాబా ఆలయంలో గురుపౌర్ణమికి ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ పేర్కొంది. బుధవారం వీధుల్లో బాబా గీతాలాపన చేస్తూ డప్పు వాయిదాల మధ్య పల్లకిసేవ ఘనంగా నిర్వహించారు. చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. గురువారం పాలాభిషేకం, ఇతర ప్రత్యేక పూజలు, అనంతరం అన్నసమారాధన ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఊరేగింపులో భక్తులు

రెడ్‌క్రాస్ భవనం ఏర్పాటుకు వినతి

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరులో రెడ్‌క్రాస్ సొసైటీకి శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ వై.డి.రామారావుకు అల్లూరి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. బుధవారం విజయవాడలో జరిగిన సర్వసభ్య సమావేశానికి జిల్లా బృందం హాజరైంది. రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బొర్రా నాగరాజు, జిల్లా వైస్ ఛైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీశంకరరావు, కోశాధికారి సూర్యారావు, సభ్యులు సంజీవరావు, రవి, శ్రీనివాస్, జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, కృపారావు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ఛైర్మన్ రామారావుకు వినతిపత్రం అందజేస్తున్న అల్లూరి జిల్లా సంస్థ ప్రతినిధులు

840 కేజీల గంజాయి స్వాధీనం

గంజాయి మూటలు, నిందితులతో ఎస్పీ తుహిన్‌సిన్హా, సిబ్బంది

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి కర్ణాటకకు బొలెరో వాహనంలో తరలిస్తున్న 840 కేజీల గంజాయిని నక్కపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్పీ తుహిన్‌సిన్హా తన కార్యాలయంలో బుధవారం విలేకరులకు ఈ వివరాలు వెల్లడించారు. నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం కూడలి వద్ద బుదవారం సీఐ కుమారస్వామి, ఎస్సై, సన్నిబాబు తమకు అందిన కచ్చితమైన సమాచారం ప్రకారం తనిఖీలు నిర్వహించారు. బొలెరో వాహనంలో తరలిస్తున్న 840 కేజీల గంజాయి మూటలు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం మామిడిపాలెం గ్రామానికి చెందిన సుక్రీ అర్జున్, ఇతని స్నేహితుడైన రోలుగుంట మండలం పెద్దపేట గ్రామానికి చెందిన కొదమ నాగరాజు, పాంగి అర్జునరావు, చింతపల్లి మండలం డేగలపాలెంకి చెందిన వంతల సురేష్‌లతో కలసి ఒడిశాలోని జనబ ప్రాంతంలో గంజాయి కొనుగోలు చేశారు. అక్కడి నుంచి దారకొండ మీదుగా చింతపల్లికి వాహనంలో తీసుకొచ్చారు. మనుషులతో కొండ మార్గంలో మోయించి ఇక్కడి చెక్‌పోస్టు దాటాక వాహనంలో గంజాయిని తరలించగా నక్కపల్లి వెదుళ్లపాలెం కూడలి వద్ద పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. గంజాయి తరలిస్తున్న పాంగి అర్జునరావు, వంతల సురేష్, కొసర్ల దివాకర్, ఎలమంచిలి రమణలను అరెస్ట్‌చేసి 840 కేజీల గంజాయి, బొలెరో, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సుక్రీ అర్జున్, కొదమ నాగరాజులను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు దేవ ప్రసాద్, మోహనరావు, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు 24 వరకు గడువు

కొయ్యూరు, న్యూస్‌టుడే: కొయ్యూరు, రాజేంద్రపాలెం, సింగవరం ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను తక్షణమే తొలగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ కుమారస్వామి తెలిపారు. ఈనెల 24లోగా తొలగించుకోకుంటే తామే తొలగించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వ్యాపారులు, ఆక్రమణదారులతో సమావేశం నిర్వహించారు. డీటీ మాట్లాడుతూ.. ఆక్రమణల తొలగింపునకు 15 రోజులు గడువు ఇస్తున్నామన్నారు. రోడ్డుకు ఇరువైపులా 15 అడుగుల చొప్పున తొలగించుకొని జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని కొయ్యూరు, రాజేంద్రపాలెం, చీడిపాలెం సర్పంచులు బాలరాజు, సింహాచలం, సోమన్నదొరలు తెలిపారు. ఆర్ఐ రాజన్నదొర, వ్యాపారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీటీ కుమారస్వామి

కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు

సమావేశంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్

చింతపల్లి, న్యూస్‌టుడే: కౌలు రైతులందరినీ గుర్తించి వారికి ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపుకార్డులను జారీ చేయనున్నట్లు చింతపల్లి మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం చౌడుపల్లి సచివాలయంలో కౌలురైతులతో సమావేశం నిర్వహించారు. కౌలు రైతుల గుర్తింపు, కార్డులు పొందటం ద్వారా కలిగే ప్రయోజనాలను ఏఓ వివరించారు. వీఆర్ఓ పద్మ, వీహెచ్ఏ రాజు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాలుడి మృతి

మృతి చెందిన బాలుడు

ఎటపాక, న్యూస్‌టుడే: బండిరేవు గ్రామానికి చెందిన నూపా జయదేవ్(6) లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. తల్లిదండ్రుల కథనం ప్రకారం.. బాలుడు గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. బుధవారం సాయంత్రం తీవ్ర అనారోగ్యానికి గురై ఫిట్స్ రావడంతో హుటాహుటిన లక్ష్మీపురం పీహెచ్‌సీకి తీసుకొచ్చారు. వైద్య సిబ్బంది ప్రాథమిక వైద్యం అందిస్తూ మెరుగైన వైద్యం కోసం భద్రాచలం రిఫర్ చేశారు. అంబులెన్స్ రావడానికి రెండున్నర గంటల పైనే సమయం పట్టిందని, ఇంతలో పరిస్థితి విషమించి మృతిచెందాడని తల్లిదండ్రులు చెప్పారు. సకాలంలో అంబులెన్స్ వచ్చుంటే తమ కుమారుడు బతికేవాడని తల్లిదండ్రులు రాధ, రాజేష్ కన్నీరుమున్నీరయ్యారు. దీనిపై పీహెచ్‌సీ వైద్యాధికారిణి గౌతమిని వివరణ కోరగా.. బాలుడికి పుట్టినప్పటి నుంచి గుండె సంబంధిత వ్యాధి ఉందని చెప్పారు. పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందినట్లు పేర్కొన్నారు. పీహెచ్‌సీకి తీసుకొచ్చిన వెంటనే వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించారని, మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించేలోపు పరిస్థితి విషమించి మృతిచెందినట్లు తెలిపారు.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

JOBS

9247259202 (సెల్ నెం), శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్, భద్రాచలం షాప్‌లో పనిచేయుటకు యువకులు కావలెను.

త్రుటిలో తప్పిన ప్రమాదం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి నుంచి మైదాన ప్రాంతానికి బుధవారం జేసీబీని తీసుకెళ్తున్న లారీ లంబసింగి ఘాట్‌రోడ్డులో అదుపు తప్పింది. గట్టును ఢీకొని అక్కడే నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారి గుత్తేదారులు క్రేన్ సహాయంతో లారీని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో డ్రైవరు, క్లీనరు సురక్షితంగా బయటపడ్డారు.

అదుపుతప్పిన లారీ

ద్విచక్రవాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అంతర్ల సమీపంలో బుధవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. అటుగా వస్తున్న వాహనదారులు అంబులెన్సుకు సమాచారమివ్వగా.. క్షతగాత్రులను చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యురాలు లావణ్య ప్రథమ చికిత్స అందించారు. ఈ ప్రమాదంలో సుబ్బారావు, లక్ష్యయ్యకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు.

అంతర్ల వద్ద గాయపడిన గిరిజనులు

ఉపాధ్యాయురాలికి..

చింతపల్లి గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయినికి తీవ్ర గాయాలయ్యాయి. బోయలగూడెం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న జేబీరాణి బుధవారం ఉదయం తన స్కూటీపై పాఠశాలకు వెళుతున్న క్రమంలో కొమ్మంగి సమీపంలో స్కూటీ అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆమెకు తలకు తీవ్రగాయమైంది. స్థానికులు స్పందించి చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించారు.

ఆటో బోల్తా.. యువతి దుర్మరణం

సబ్బవరం: పినగాడి-కె.కోటపాడు మార్గంలో ఆటో బోల్తా పడి ఓ యువతి మృతి చెందినట్లు సీఐ ఆర్.రామచంద్రరావు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరంలోని ఓ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నుంచి బుధవారం సింహాచలం అప్పన్నస్వామి గిరి ప్రదక్షిణకు ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు ఆటోలో బయలుదేరారు. వీరంతా తొలుత సబ్బవరం మండలం అయ్యన్నపాలెం సమీప రైవాడ కాలువ వద్దకు వచ్చారు. అక్కడ స్నానం చేశాక సింహాచలం వెళ్లేందుకు తిరుగుముఖం పట్టారు. అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీ సమీపంలో అడ్డొచ్చిన పామును తప్పించబోయి వీరు ప్రయాణిస్తున్న ఆటో ఓ చెట్టును బలంగా ఢీకొంది. ఈ ఘటనలో అనంతగిరి మండలం తట్టవలస గ్రామానికి చెందిన సారా శాంతి (22) కింద పడడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పరవాడ మండలం దలాయిపాలేనికి చెందిన సీహెచ్ నరేంద్ర (26), విజయనగరానికి చెందిన కె.రాజ్యలక్ష్మి (22), కె.ధనలక్ష్మి (22) అనంతకుమార్ (26) గాయపడ్డారు. వీరంతా మూగ, చెముడు గల దివ్యాంగులు. వారిని 108 అంబులెన్సులో కేజీహెచ్‌కు తరలించారు. ఆటోడ్రైవర్ పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

కొయ్యూరు: చింతలపూడి పంచాయతీ గింజర్తి గ్రామానికి చెందిన పి.ప్రసాద్ బుధవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. తన సోదరుడు మందలించడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. రాజేంద్రపాలెం పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	86	75
లైవ్	108	95
డ్రెస్‌డ్	157	160
స్కిన్‌లెస్	178	170

బురద దారిలో బడికి చేరి!

చదువుకోవాలనే తపన ఉండాలనే గానీ ఎంత దూరమైనా, ఎంత కష్టమైనా విద్యార్థులు ఉత్సాహంగా బడికి వెళతారు. కలువపూలు గ్రామం నుంచి అర కిలోమీటరు దూరంలోని కె.కోడాపల్లి గ్రామానికి బుధవారం ఉదయం బాలలు జోరున వర్షం పడుతున్నా లెక్క చేయకుండా గొడుగులు వేసుకుని బడికి వెళ్లారు. బురదమయమైన రోడ్డును దాటుకుంటూ బడిబాట పట్టారు. – పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

నాలుగు నెలలుగా ఉపాధి కూలీలకు వేతనాల్లేవ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషాదేవి, వేదికపై అధికారులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు జమ కాలేదని, వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీపీ కోరాబు అనూషాదేవి, ఎర్రబొమ్మలు ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబులు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. పలువురు టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తరుచూ విధులకు గైర్హాజరవుతున్నారన్నారు. తగు చర్యలు తీసుకుంటామని ఏపీఎం రాజు తెలిపారు. మండలంలోని పలు పంచాయతీల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సర్పంచి మహేశ్వరి పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల్లో గృహాలు, దుకాణాలు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు రామకృష్ణ హెచ్చరించారు. గిరిజన సంక్షేమశాఖ, జీసీసీ అధికారులు గత మూడు సర్వసభ్య సమావేశాల నుంచి హాజరుకావడం లేదని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ తెలిపారు. అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

తెరపల్లి క్వారీపై సమగ్ర విచారణ

చింతపల్లి, న్యూస్‌టుడే: పెదబరడ పంచాయతీలోని తెరపల్లి తెల్లరాయి క్వారీపై సమగ్ర విచారణ చేపడుతున్నట్లు తహసీల్దారు రామకృష్ణ బుధవారం తెలిపారు. ఈ క్వారీలో నిబంధనల ఉల్లంఘనపై మీకోసంలో వచ్చిన ఫిర్యాదులపై ఇప్పటికే అక్కడకు వెళ్లి ప్రాథమిక విచారణ జరిపామన్నారు. మొత్తం 36 అంశాలతో సమగ్ర నివేదిక రూపొందించినట్లు తెలిపారు. గనులశాఖ ఏడీకి దీన్ని పంపించినట్లు పేర్కొన్నారు.

అంతర్జాలం.. అంతంతమాత్రమే!

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గత నెలలో గెమ్మెలి సచివాలయంలో నెట్ సదుపాయం లేకపోవడంతో రేషన్ లబ్ధిదారులు, గిరిజన సంఘం నేతలు నిరసన చేపట్టారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, రెండు, మూడు రోజులు తిరగాల్సి వస్తోందని మండిపడ్డారు. నెట్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య ఈ ఒక్క సచివాలయంలోనే కాదు.. ఏజెన్సీలోని 11 మండలాల్లోనూ కొనసాగుతోంది.

మొబైల్ నెట్‌ను అనుసంధానించి ల్యాప్‌టాప్‌లో ఆన్‌లైన్ పనులు చేస్తున్న ఉద్యోగి

ప్రభుత్వ పథకాలు పొందేందుకు సచివాలయాలు కీలకంగా మారాయి. ఇక్కడ అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ సేవలు పొందాలంటే అంతర్జాలం తప్పనిసరి. సచివాలయాల్లో అంతర్జాలం లేక లబ్ధిదారులకు అవస్థలు తప్పడం లేదు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కొన్ని సచివాలయాల్లో ఈ సేవలు నిలిపివేశారు. చేసేదేమీ లేక ప్రభుత్వ పథకాలు ఆన్‌లైన్ చేసేందుకు సిబ్బంది తమ మొబైల్‌లో నెట్‌ను వినియోగించాల్సి వస్తోంది.

★ మన్యంలో అన్ని సచివాలయాలకు భారత సంచార నిగమ్ లిమిటెడ్ ప్రాజెక్టు ద్వారా నెట్ సేవలు అందజేశారు. కొన్నాళ్లు సక్రమంగానే ఉన్నా.. నెలవారీ బిల్లులు చెల్లించకపోవడంతో ఆ సేవలు నిలిపివేశారు. ఆ తరువాత బిల్లులు చెల్లించినప్పటికీ పునరుద్ధరించలేదు. దీనికి తోడు జాతీయ రహదారి 516-ఈ పనులతో భూమిలోపల ఉన్న వైర్లు ధ్వంసమవుతున్నాయి. ఫలితంగా నెట్ సేవలకు ఆటంకం ఏర్పడుతోంది. సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది వారి మొబైల్ నెట్‌ను కంప్యూటర్లకు అనుసంధానించి ఆన్‌లైన్ పనులు చేయాల్సి వస్తోంది. రేషన్‌కార్డులో మార్పులు, చేర్పులు, ఆరోగ్యశ్రీకార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, అడంగల్, పింఛన్లు, ఇతర సేవల్లో జాప్యం జరుగుతోంది.

★ పెదలోచలి పంచాయతీలో గత రెండేళ్ల నుంచి నెట్ సదుపాయం లేదు. బీఎస్ఎన్ఎల్ సిబ్బందికి తెలియజేసినా పట్టించుకోవడం లేదు. కె.కోడాపల్లి, గెమ్మెలిలోనూ ఇదే పరిస్థితి. జి.మాడుగులలో మూడేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది మొబైల్ నెట్‌తోనే ఆన్‌లైన్ పనులు చేయాల్సి వస్తోంది.

సచివాలయాల్లో సేవలకు ఆటంకం

నెట్ సదుపాయం కల్పించాలి



లబ్ధిదారులు వివిధ సేవలు పొందేందుకు 15 నుంచి 20 కిలోమీటర్ల దూరం నుంచి సచివాలయాలకు చేరుకుంటున్నారు. నెట్ పనిచేయడం లేదని వారిని ఇళ్లకు పంపేస్తున్నారు. రెండు, మూడు రోజులు లబ్ధిదారులు పనులు వదులుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అంతర్జాల సేవలు పునరుద్ధరించాలి.
– ఎస్.ధర్మన్నపడాల్, గిరిజన సంఘం, జిల్లా అధ్యక్షులు

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

బీఎస్ఎన్ఎల్ ద్వారా సచివాలయాలకు నెట్ సదుపాయం నిలిచిపోయిందని నా దృష్టికి వచ్చింది. బీఎస్ఎన్ఎల్ సిబ్బంది స్పందించడం లేదు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం. ధ్రువపత్రాల జారీ, ఇతర పనుల్లో జాప్యం లేకుండా చూస్తాం.– డేవిడ్‌రాజు, ఎంపీడీవో, జి.మాడుగుల

చెత్త తొలగింపు

స్పందనకు వందనం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి రామాలయం వీధి నుంచి పాత బస్టాండుకు వెళ్లే ప్రధాన రహదారి చెత్తా చెదారాలతో నిండిపోయింది. దీనిపై ఈ నెల 9న ఈనాడులో 'దారంతా ఇలా.. రాకపోకలెలా' ? శీర్షికన ప్రచురితమైన వార్తకు పంచాయతీ సిబ్బంది స్పందించారు. వ్యర్థాలను తొలగించారు.

అర్హులందరికీ అన్నదాతా సుఖీభవ లబ్ధి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన ప్రతి రైతు పేరు జాబితాలో ఉండాలని మండల వ్యవసాయశాఖ అధికారి రఘు సూచించారు. రేఖపల్లి వ్యవసాయశాఖ కార్యాలయంలో బుధవారం రైతుసేవా కేంద్రాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులు ఎవరైనా మిగిలి ఉంటే వారి ధ్రువపత్రాలు పరిశీలించి, ఈనెల 13లోపు వారి వివరాలు నమోదు చేయాలని కోరారు.

కూనవరం, న్యూస్‌టుడే: మండలంలోని రైతులందరూ విధిగా అన్నదాతా సుఖీభవ జాబితాలో నమోదు కావాలని ఏవో సీహెచ్ దేవి సూచించారు. కోతులగుట్టలో రైతు సేవా కేంద్రాల ఇన్‌ఛార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జాబితాలో పేర్లు లేని రైతులను గుర్తించి వారి పేర్లు ఈ నెల 13లోగా అన్నదాతా పోర్టల్‌లో గ్రీవెన్సులో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. రైతులంతా రైతు సేవా కేంద్రాల వద్ద జాబితాలను చూసుకోవచ్చన్నారు.

అంచులకు బీటలు

సెల్ టవర్ల కేబుల్ పనులకు రోడ్డు అంచుల్లో మట్టిని తవ్వేసి పాడుచేస్తున్నారని బూదరాళ్ల సర్పంచి ముత్యాలమ్మ, వార్డు సభ్యుడు సంజీవ్ తోపాటు ఆ పంచాయతీ ప్రజలు చెబుతున్నారు. బూదరాళ్ల పంచాయతీలోని జున్నిరేవుల, కొత్తపల్లి గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల నిర్మాణంలో భాగంగా చింతవానిపాలెం- బూదరాళ్ల వుల ప్రధాన రహదారి మధ్యలో కేబుల్ వేసేందుకు యంత్రాలతో తవ్వారు. ఈ పనులతో రోడ్డు అంచుల్లో బీటలు వారాయి. కొన్నిచోట్ల మట్టి సరిగా కప్పకపోవడంతో రోడ్డు కోతకు గురయ్యే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – కొయ్యూరు, న్యూస్‌టుడే

కల్వర్టులు లేక కష్టాలు

పెదబయలు మండలం సీతగుంట పంచాయతీ చిట్రాయి పుట్టు నుంచి ముంచంగిపుట్టు మండలం [illegible] వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర రహదారిని గత వైకాపా ప్రభుత్వ హయాంలో విస్తరించారు. ఈ మార్గంలో ఐదుచోట్ల కల్వర్టు పనులు చేపట్టకుండా వదిలేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా గోతులమయమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి కల్వర్టులు నిర్మించాలని కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

మూగజీవాలతో ముప్పుతిప్పలు

అనంతగిరి ఘాట్‌రోడ్డులో పలుచోట్ల రహదారిపైనే పశువులు ఉంటుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డముకు, శివలింగపురం, కొత్తూరు, తుమ్మపాలస తదితర గ్రామాల్లో నిత్యం పశువులు రహదారికి అడ్డంగా ఉంటున్నాయని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – అనంతగిరి, న్యూస్‌టుడే

ట్యాంకు ఉన్నా నిరుపయోగమే!

ఈ చిత్రంలో కనిపిస్తున్న నీటి ట్యాంకు కంద్రుం పంచాయతీ కుకడ బెడ్డ గ్రామంలోనిది. రక్షిత తాగునీరు అందించేందుకు గ్రావిటీ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. ట్యాంకు ద్వారా తాగునీరు అందించాల్సి ఉంది. ట్యాంకు నిర్మించినప్పటికీ ఒక్కసారి కూడా నీరు రాలేదని ఆ గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారులు దీన్ని నిర్మించి బిల్లులు చేసుకున్నారే తప్ప ఎటువంటి ఉపయోగం లేకపోయిందని చెబుతున్నారు. ఊటనీరే దిక్కవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

అ వీ ఇ వీ

వంగసాంలో నేడు ప్రత్యేక పూజలు

చింతపల్లి, న్యూస్‌టుడే: వంగసార కాశీవిశ్వనాథ క్షేత్రంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కృష్ణారావు తెలిపారు. ఆషాఢ పౌర్ణమి మాసోత్సవం సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, విశేష పూజలు, హోమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

పోడు పట్టాలు పంపిణీ చేయాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండల పరిధిలోని 10, 11 డీఎల్‌సీలో మంజూరైన పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సీపీఎం నాయకులు రామారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. లోతేరు, బొండాం, సిరగాం పంచాయతీల్లో సాగులో ఉన్న అనేకమంది రైతులకు ఇప్పటికీ పట్టాలు పంపిణీ చేయలేదని గుర్తుచేశారు. సీపీఎం నాయకులు మగ్గన్న, జగన్నాథం, బుజ్జిబాబు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

కొయ్యూరు, న్యూస్‌టుడే: ఎం.మాకవరం పంచాయతీ పిట్టాచలంలో సీసీ రోడ్డు పనులను సర్పంచి కె.చినతల్లి, ఎంపీటీసీ సభ్యురాలు పి.రత్నం బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. రూ.మూడు లక్షలతో 82 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఉప సర్పంచి పి.సత్యవతి, గ్రామ పెద్దలు రాంబాబు, లోవరాజు, మోహన్, పి.సూరిబాబు, అచ్చిరాజు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న సర్పంచి చినతల్లి, ఎంపీటీసీ సభ్యురాలు రత్నం తదితరులు

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి పంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నామని సర్పంచి కొండా జాకబ్ పేర్కొన్నారు. స్థానికంగా మరమ్మతులకు గురైన చేతిపంపులను బుధవారం సిబ్బందితో బాగు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ తాగునీటి ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గొర్లె బాలాజీబాబు, ఉప సర్పంచి వీరబాబు, కోఆప్షన్ సభ్యులు ధర్మరాజు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో ర్యాలీ చేస్తున్న కార్మికులు

రాజేంద్రపాలెంలో..

హోరెత్తిన కార్మికగళం

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని కార్మికులు నినదించారు. దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా అల్లూరి జిల్లా వ్యాప్తంగా కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. పాడేరులో ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా బహిరంగ సభ నిర్వహించారు. కాంట్రాక్టు, పొరుగు సేవల కార్మికులకు క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని కోరారు.

అడ్డతీగలలో..

వివిధ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బృందం

ప్రతి విద్యార్థికి ఆధార్ నమోదు

పాడేరు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ నమోదు చేయాలని ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీఓ అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ, ఐసీడీఎస్, పి.ఎం.యూ అధికారులతో చిన్నారులకు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాల జారీపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో 4765 మంది పిల్లలకు ఆధార్ కార్డులు, 3,484 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు లేవన్నారు. ఈ నెలఖారులోగా చిన్నారులందరికీ కార్డులు జారీ చేయాలని సూచించారు. సచివాలయ కార్యదర్శి, వీఆర్వో, ఆర్ఐ, తహసీల్దార్ల సమన్వయంతో జనన ధ్రువపత్రాల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వరరావు, సచివాలయాల నోడల్ అధికారి పి.యస్.కుమార్, జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా సమన్వయకర్త కె.సునీల్, సీడీపీఓ మణి, పీఎంయూ అధికారి రాజేష్, ఆధార్ సమన్వయకర్త నాగరాజు పాల్గొన్నారు.

భాజపా మండల అధ్యక్షుడిగా విశ్వారెడ్డి

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మండల భాజపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సోళ్ల విశ్వారెడ్డి, సవర్ల అబ్బాయిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని భాజపా నాయకులు కారం సీతారామన్నదొర తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైనవారిని సత్కరించారు. సీతారామన్నదొర మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఈకా బుల్లికొండలుదొర, జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, నాయకులు కేఎల్ఎన్ గురుప్రసాద్, తుర్రం బాబూరావు, ప్రతాప్‌దొర, పాల్గొన్నారు.

నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వారెడ్డి, అబ్బాయిరెడ్డిలతో నాయకులు

ప్రకృతి వ్యవసాయంపై అభ్యసన

పాడేరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయాన్ని అభ్యసించేందుకు మేఘాలయ రాష్ట్రానికి చెందిన 30 మంది రైతులు, మహిళలు, ఫీల్డ్ కో-ఆర్డినేటర్ల బృందం బుధవారం పాడేరు చేరుకుంది. ఇక్కడ రైతు సాధికార సంస్థ(ఆర్‌వైఎస్ఎస్) ఆధ్వర్యంలో పది రోజులపాటు పర్యటించనున్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై వీరికి క్షేత్రస్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. తొలిరోజు స్థానిక గిరిజన రైతులతో మాట్లాడి క్షేత్ర పరిశీలన చేశారు. ఇక్కడ అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తమ రాష్ట్రంలో కూడా అనుసరించేందుకు ఆసక్తి చూపారు.

విపత్తు వేళ ధైర్యం ప్రధానం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రకృతి విపత్తుల్లో చిక్కుకున్నవారు ధైర్యం కోల్పోకుండా, సమయస్ఫూర్తిగా వ్యవహరించి బయటపడాలని జాతీయ విపత్తు సహాయక బృందం (ఎన్‌డీఆర్‌ఎఫ్) ఇన్‌స్పెక్టర్ రిషికుమార్ సూచించారు. చిన్నమట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వరదలు, అగ్నిప్రమాదాల్లో చిక్కుకున్న వారి అందుబాటులో ఉన్న వస్తువులను ఆధారం చేసుకుని బయటపడడానికి ఆలస్యం చేయకుండా ప్రయత్నించాలని సూచించారు. లైఫ్‌జాకెట్లు, ట్యూబులు, చెక్కలు తదితర వస్తువులతో నీటి నుంచి బయటపడే విధానాలను ప్రత్యక్షంగా చూపించారు. తహసీల్దార్ సరస్వతి, వీఆర్వో వినోద్ పాల్గొన్నారు.

చిన్నమట్టపల్లి పాఠశాలలో ప్రదర్శన ఇస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది

బ్రహ్మకమలాల కనువిందు

హుకుంపేటలో పూజారి భవాని ఇంట్లో బుధవారం బ్రహ్మకమలాలు వికసించి కనువిందు చేశాయి. సుమారు రెండు గంటల తరువాత వాడిపోయాయి. వీటిని చూసేందుకు స్థానికులు భారీగా వచ్చారు. – హుకుంపేట, న్యూస్‌టుడే

మత్తుతో అనర్థాలపై కళాజాత

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: వ్యసనాలతో జీవితాలు పాడుచేసుకోవద్దని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాయక్ విద్యార్థులకు సూచించారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలపై డుంబ్రిగుడ మండలానికి చెందిన మోదమాంబ కళాజాత బృందంతో కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్‌ఎంబీ అభియాన్ కళాశాల సమన్వయకర్త అనితకుమారి, వైస్ ప్రిన్సిపల్ కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీఓలు నాగబాబు, విజయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు తల్లిదండ్రుల సమావేశం

రాజవొమ్మంగి: గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం ఉదయం 9 గంటలకు జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రిన్సిపల్ ఎస్.సత్యవేణి కోరారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే శిరీషాదేవి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం హాజరు కానున్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి తగ్గి సత్యనారాయణ అన్నారు. చాపరాతిపాలెంలో తొమ్మిదేళ్లుగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు కళ్యాణ్, ఉపాధ్యాయుడు శరభకుమార్‌లను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బుధవారం సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ.. ఈ ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలను కార్పొరేట్‌కు దీటుగా తయారుచేశారని అభినందించారు.

ఉపాధ్యాయులు, ఎంఈవోను సత్కరిస్తున్న చాపరాతిపాలెం గ్రామస్థులు

గ్రామాభివృద్ధి ప్రణాళికపై అవగాహన అవసరం

రంపచోడవరం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో పురోగతి సూచికపై పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ తరగతులను నిర్వహించినట్లు రంపచోడవరం ఇన్‌ఛార్జి ఎంపీడీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో బుధవారం మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి గ్రామాల సుస్థిర అభివృద్ధి సాధనపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయడంతోపాటు వాటి నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల పర్యవేక్షణ అధికారిగా డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కోటేశ్వరరావు, ఏఓ జయంతి, ఉపాధి హామీ ఏపీడీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీఓ సూర్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్(పై) 2.0 పై శిక్షణ ఇచ్చారు. గ్రామాలు ప్రగతి సాధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



రంపచోడవరంలో శిక్షణ తరగతులకు హాజరైన ఉద్యోగులు

రాకపోకలకు తొలగిన ఇబ్బందులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: పుల్లంగి పంచాయతీ లోతట్టు ప్రాంతమైన గుంపెనగండి వద్ద రహదారిపై కూలిన చెట్టును ఎట్టకేలకు అధికారులు తొలగించారు. మండలంలో కురుస్తున్న భారీవర్షాలకు గుంపెనగండి వద్ద పెద్ద మామిడి చెట్టు రహదారికి అడ్డంగా కూలిపోయింది. దీనితో పాములమామిడి, గుంద్రాతి, బూసిగండి, గుంపెనగండి తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో 'ఈనాడు'లో ఈనెల 6న 'రహదారిపై కూలిన భారీ వృక్షం' శీర్షికతో వెలువడిన కథనానికి అధికారులు స్పందించి బుధవారం పొక్లెయిన్‌తో చెట్టును తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

గుంపెనగండి వద్ద రహదారిపై కూలిన చెట్టును తొలగిస్తున్న పొక్లెయిన్

వ్యవసాయాధికారిగా వరప్రసాద్

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండల వ్యవసాయాధికారిగా కె.వరప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు పనిచేసిన ఎల్ఆర్‌బీ పాత్రుడు పాడేరులో డీఆర్‌సీ ఏవోగా బదిలీ అయ్యారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో అన్నదాతా సుఖీభవ, పీఎం కిసాన్ అర్హుల జాబితాను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. జాబితాల్లో పేర్లు లేనివారు రైతు సేవా కేంద్రాల్లోనే అర్జీలు సమర్పించాలన్నారు. ఈనెల 13 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమకానుందని పేర్కొన్నారు.

ఉపాధి మేట్ తొలగింపు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కింద్ర పంచాయతీ ముంజవరప్పాడు ఉపాధి మేట్ కె.వరలక్ష్మిని విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీవో యాదగిరీశ్వరరావు బుధవారం తెలిపారు. వరలక్ష్మిపై వచ్చిన అభియోగాలు రుజువు కావడంతో చర్యలు తీసుకున్నామన్నారు. సొమ్ముల రికవరీకి ఆదేశించామన్నారు. ఈసీ, టీఏలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు : 89853 66570, అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కుమడ వెళ్లే రహదారిలో ఏనుగులోవ ఘాటీ దిగువన వంతెనపై వరద నీరు చేరి బురద పేరుకుపోయింది. వాహన చోదకులు ఇక్కడ ప్రమాదాలకు గురవుతున్నారు. – బలరాం, స్థానికుడు, ✔: మరమ్మతులు చేయిస్తాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: శుక్రపుట్టులో కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాం. – సన్యాసిరావు, శుక్రపుట్టు, ✔: డ్రైనేజీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం.
– విజయ్‌కుమార్ పంచాయతీ కార్యదర్శి

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేటలో సచివాలయం, పంచాయతీ కార్యాలయానికి వెళ్లే మార్గం బురదమయంగా మారింది. – ఆనంద్, హుకుంపేట, ✔: ప్రధాన రహదారి నుంచి సచివాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. – పూర్ణిమ, సర్పంచి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: బడదనాంపల్లి నుంచి లక్కవరప్పాడు వెళ్లే రహదారి గోతులమయంగా ఉంది. మరమ్మతులు చేపట్టాలి.– రాజు, రాజవొమ్మంగి, ✔: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం – యాదగిరీశ్వరరావు, ఎంపీడీఓ

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక సాయిబాబా ఆలయం వెనుక రహదారిపై మురుగునీరు పారుతోంది. దీనివల్ల వస్తున్న దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – ఐటీడీఏ ఉద్యోగులు, రంపచోడవరం, ✔: బాబా ఆలయ సమీపంలో రహదారిపై మురుగునీరు పారకుండా చర్యలు చేపడతాం. – రమేష్, రంపచోడవరం పంచాయతీ కార్యదర్శి

ఇల్లు లేని పేదలకు మూడు సెంట్ల స్థలం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఇల్లు లేని పేదలకు మూడు సెంట్ల స్థలంతోపాటు పట్టా మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తహసీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. బుధవారం అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అర్హులైన పేదలు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. రేషన్, కుల, ఆదాయ ధ్రువపత్రాలకు వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దన్నారు.

పాఠశాలలకు మొక్కల పంపిణీ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక ఆశ్రమ బాలుర, ఏకలవ్య పాఠశాలలతోపాటు పలు పాఠశాలలకు వెయ్యి మొక్కలను ఉచితంగా అందజేసినట్లు వనవాసీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టరు గొర్లె అనుదీప్‌కుమార్ తెలిపారు. పనస, జామ, బాదం, నేరేడు తదితర మొక్కలను బుధవారం ఆయా పాఠశాలల్లో స్థానిక సర్పంచి కొండా జాకబ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు సత్తి సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గొర్లె అనిల్ ప్రసాద్ చేతులమీదుగా నాటించారు. కార్యక్రమంలో యువజన నాయకులు బొడ్డేటి గంగరాజు, వెంకటరావు, ఏకలవ్య ప్రిన్సిపల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో మొక్క నాటుతున్న సర్పంచి, జడ్పీటీసీ మాజీ సభ్యులు, సంస్థ డైరెక్టర్

ఎటపాక, న్యూస్‌టుడే: మండలవ్యాప్తంగా నర్సరీల నుంచి భారీగా మొక్కలను ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు పంపిణీ చేశారు. గురువారం పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం అనంతరం తల్లి పేరిట విద్యార్థులతో మొక్కలు నాటించనున్నారు. నందిగామ, నెల్లిపాక, సీతాపురం, గౌరిదేవిపేట, పినపల్లి, గొల్లగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలకు మొక్కలు పంపిణీ చేసినట్లు ఎఫ్ఆర్ఓ సత్యనారాయణ తెలిపారు.

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
గురువారం జులై 10, 2025

సెట్టింగా.. సిట్టింగా..?

ఈనాడు – అమరావతి

- ప్రశ్నపత్రాల రూపకల్పనలోనూ మాయ
- ఏఎన్‌యూలోని గత పీజీ కోర్సుల సమన్వయకర్త నిర్వాకం

కంచే చేను మేస్తే ఎలా ఉంటుంది?

అక్రమాలను కట్టడి చేయాల్సిన అధికారులే... అడ్డగోలుగా అంకెల మాయాజాలానికి దిగితే ఏమవుతుంది?

తెలుసుకోవాలంటే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వెళ్లాల్సిందే.

ఇక్కడ గతంలో పీజీ కోర్సుల సమన్వయకర్త చేసిన కాసుల గారడీని చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగకమానదు. అడ్వాన్సులు, రీకూప్‌మెంట్ పేరుతో రూ. 2 కోట్లకుపైగానే హాంఫట్ చేసిన ఆయన ప్రశ్నావళి సెట్టింగ్ పేరుతో నకిలీ బిల్లులు సృష్టించడం గమనార్హం. ఆన్‌లైన్ చెల్లింపులకు బదులుగా... నిబంధనలను ఉల్లంఘించి నగదు చెల్లింపులు చేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

అసలేంటీ ప్రశ్నపత్రాల సెట్టింగ్..: ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఈడీ, బీపీఈడీ వంటి పీజీ కోర్సులను పర్యవేక్షించే సమన్వయకర్త విధుల్లో పరీక్షల నిర్వహణ కీలకమైన అంశం. ప్రశ్నపత్రాల రూపకల్పన ప్రక్రియను అత్యంత రహస్యంగా.. నమ్మకమైన అధ్యాపకులకు సబ్జెక్టులవారీగా బాధ్యతలు అప్పగించి రూపొందిస్తుంటారు. ఒక్కో ప్రశ్నపత్రానికి సబ్జెక్టును బట్టి రూ. 350 నుంచి రూ. 400 వరకు రెమ్యునరేషన్ చెల్లించాలని వర్సిటీ నిబంధనలున్నాయి. ట్రాన్స్‌లేషన్, టైపింగ్ ఉంటే ఇంకా అదనంగా ఇవ్వాలి. వీరికి చెల్లింపులను ఆన్‌లైన్ ద్వారానే చేయాలి. దీనికి భిన్నంగా 2022-24 మధ్యకాలంలో చాలావరకు నగదుగానే చెల్లింపులు చూపెట్టడం గమనార్హం. బిల్లుల మీద సదరు అధ్యాపకుడి పేరు, వివరాలు తప్పనిసరిగా ఉండాలి. ఇవీ మొక్కుబడిగానే నమోదయ్యాయి. చాలా బిల్లుల్లో చేతిరాత ఒకేలా ఉండడాన్ని బట్టి చూస్తే అసలు వేరే అధ్యాపకులతో పరీక్ష పత్రాలు సెట్టింగ్ చేయించారా? లేదా 'ఆయనే' సిట్టింగ్‌లో చేసి బిల్లులు పెట్టారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ★ పరీక్షల అనంతరం సమాధాన పత్రాల మూల్యాంకనం, పునఃమూల్యాంకనాలకు సంబంధించి ఒక్కో పత్రానికి రూ. 18 చొప్పున ఇవ్వాలి. ఇక్కడా లెక్కల్లో మాయ చేశారు.

నిగ్గు తేల్చాల్సిందే

★ ప్రశ్నపత్రాల సెట్టింగ్ ప్రక్రియపైనా విజిలెన్స్ వర్గాలు లోతైన దర్యాప్తు చేయాల్సి ఉంది.

★ అసలు ప్రశ్నపత్రాలు సెట్టింగ్‌కు వెళ్లాయా? వెళితే వాటిని రూపొందించిన అధ్యాపకులు ఎవరు? వారి వివరాలేమిటి?

★ నకిలీ పేర్లతో బిల్లులు ఏమైనా పెట్టారా? లేదా సదరు అధికారే వాటిని సెట్టింగ్ చేసి తప్పుడు పేర్లతో బిల్లులు సృష్టించారా?

★ డబ్బులు ఆన్‌లైన్‌లో చెల్లించకుండా నగదు ఎందుకు ఇచ్చారు?

బీఈడీ పరీక్షలపైనా అనుమానం

బీఈడీ నాలుగో సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించకుండానే మార్కులు వేయించాలరని ఆరోపణ వినిపిస్తోంది. ఈ పరీక్షలకు ఒడిశా విద్యార్థులు ఎక్కువగా హాజరవుతారు. యాజమాన్యాలతో కుమ్మక్కై కథ నడిపించినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంపైనా విజిలెన్స్ వర్గాలు దృష్టి పెడితే వాస్తవాలు నిగ్గు తేలే అవకాశం ఉంది.

నృసింహునికి ముత్యాలపల్లకి ఉత్సవం నేడు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఈనెల 10న గురుపౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ముత్యాల పల్లకి ఉత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శాస్త్రోక్తంగా ద్రావిడులు డాక్టర్ ఉపేంద్రవర్మ నేతృత్వంలో సేవ నిర్వహించనున్నారు. గురువారం రాత్రి స్వామి వారికి ముత్యాల పల్లకిలో గ్రామోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే ఉత్సవంలో స్వామి వారికి విశేషపూజ, మహానివేదన అనంతరం గ్రామోత్సవానికి వేంచేస్తారు. ఉత్సవానికి ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

రాదారి.. రూపుమారి

ఈనాడు – అమరావతి

అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వం

వైకాపా హయాంలో జిల్లాలోని ప్రధాన రహదారులు సైతం కనీస మరమ్మతులు చేయకపోవడంతో అవి అత్యంత దారుణంగా తయారయ్యాయి. గోతులు పూడ్చిన దాఖలాలే లేకపోవడంతో కూటమి ప్రభుత్వం వాటిని అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని రద్దీ మార్గాల్లో మూడింటిని రూ. 9.86 కోట్లతో బాగు చేస్తున్నారు. పనులు పూర్తయితే ఈ మార్గాల్లో సాఫీగా రాకపోకలకు వీలవుతుంది.

■ **రూ.2.86 కోట్లతో:** దుగ్గిరాల-కొల్లిపర మార్గంలో 0 కిలోమీటరు నుంచి 4వ కిలోమీటరు వరకు.

■ **రూ.5 కోట్లతో:** ఉండవల్లి-పెనుమాక రోడ్డులో 0 కిలోమీటరు నుంచి 6.45కిలోమీటరు వరకు.

■ **రూ.2 కోట్లతో:** దుగ్గిరాల-పెదపాలెం మార్గంలో 3వ కిలోమీటరు నుంచి 6.2 కిలోమీటరు వరకు.

దుగ్గిరాల- కొల్లిపర మార్గంలో ఈమని సమితి కార్యాలయం వరకు అభివృద్ధి చేసిన రోడ్డు

గ్రామీణ రోడ్లకు నాబార్డు నిధులు

గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు అనుసంధానమయ్యే మార్గాలను నాబార్డు నిధులతో అభివృద్ధి చేస్తున్నారు. ఇందుకోసం రూ. 9.50 కోట్లు మంజూరయ్యాయి. ఆ రోడ్లు గోతులతో రూపు కోల్పోయాయి. డెల్టా ప్రాంతంలో సాగునీటి భూములు కావడం, వర్షాకాలంలో గోతులమయమైన రోడ్లపై రాకపోకలు సాగించలేక జనం ప్రత్యామ్నాయ మార్గాల్లో చుట్టూ తిరిగి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు టెండర్లు పిలిచారు. పనులు పూర్తి చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి పంట ఉత్పత్తుల రవాణా, పల్లెవాసుల రాకపోకలకు మార్గం సుగమం అవుతుంది.

❖ మంచాలపాలెం నుంచి చివలూరు వరకు 6 కిలోమీటర్లు, దుగ్గిరాల-కొల్లిపర రోడ్డులో 3 కిలోమీటర్ల అభివృద్ధికి రూ. 3.50 కోట్లు

❖ దుగ్గిరాల-పెదపాలెం, అంగలకుదురు-దండమూడి రహదారులకు రూ. 2.30 కోట్లు

❖ గుడిబండివారిపాలెం నుంచి దంతలూరు మధ్య 3.40 కిలోమీటర్ల అభివృద్ధికి రూ. 2 కోట్లు

❖ రావెల-విశదల-మందపాడు రోడ్డు, తాడికొండ-రాయపూడి, వరగాని-కొప్పర్రు రోడ్డుకు రూ. 1.70 కోట్లు మంజూరయ్యాయి.

నడమంత్రపు సిరితో పతనం

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పటమట

'అద్వీక' మోసంలో కొత్త కోణాలు

నిందితుడు ఆదిత్య

సాధారణ బీమా ఏజెంటుగా ఉన్న ఆదిత్య.. యూట్యూబ్‌లో వీడియోలు చూసి ట్రేడింగ్‌పై అవగాహన పెంచుకున్నాడు. పట్టు దొరికిందని నమ్మకం కలిగిన తర్వాత దానిని ఆచరణలోకి పెట్టి పరీక్షించుకున్నాడు. 2020లో స్నేహితులు, బంధువుల నుంచి డబ్బులు పోగేసి స్టాక్ ట్రేడింగ్, ఫారెక్స్ ట్రేడింగ్ ప్రారంభించాడు. రెండేళ్ల తర్వాత భారీ లాభాలు కళ్లజూశాడు. 2020 మార్చిలో ఆదిత్య నలుగురు ఏజెంట్లతో అద్వీక ట్రేడింగ్ కంపెనీ మొదలు పెట్టాడు. ప్రారంభంలో 1 నుంచి 3 శాతం వరకే ఏజెంట్లకు కమీషన్ ఇచ్చేవాడు. ఉమ్మడి కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు వ్యాపారాన్ని విస్తరించాడు. 2023 మార్చి నాటికి వ్యాపారం రూ. 20కోట్లకు చేరింది. ఏజెంట్ల సంఖ్య 30కు పెరిగింది.

అత్యాశకు పోయి 10శాతం ఎరజూపి.. తక్కువ సమయంలో అధికంగా వసూలు చేయాలన్న అత్యాశతో ఆదిత్య తప్పటడుగులు వేశాడు. లక్ష్యాలు విధించి 10 నుంచి 12 శాతం వరకు కమీషన్ పెంచడంతో ఏజెంట్లు పోటీ పడి మరీ వసూలు చేశారు. అనతి కాలంలోనే రూ. 100కోట్ల పెట్టుబడులకు సంస్థ చేరింది. కంకిపాడులోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో బుల్లితెర నటులతో భారీ కార్యక్రమం ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత నుంచి ట్రేడింగ్‌ను వదిలేసి వచ్చిన డబ్బును కమీషన్లు, వడ్డీల చెల్లింపులకే పరిమితం కావడంతో పక్కదారి పట్టడం ప్రారంభమైంది. నడమంత్రపు సిరితో కోట్లకు పడగలెత్తిన ఆదిత్య అత్యాశకు పోయి డిపాజిటర్లు, ఏజెంట్లను నట్టేట ముంచాడు. దుబాయ్‌కు చెందిన ఖబానా క్యాపిటల్‌లో ఫారెక్స్ ట్రేడింగ్ కోసం రూ. 21 కోట్లు వెచ్చించాడు. మల్టీ బ్యాంకులో రూ. 23 కోట్లు పెట్టుబడి పెట్టాడు. ఎడాపెడా కమీషన్లు ఇవ్వడం, రూ. కోట్లలో వృథా ఖర్చులతో వ్యాపారం కుప్పకూలింది.

సలహాలిచ్చినందుకు రూ.2.16కోట్లు చెల్లింపు.. మార్కెట్‌లో ఎందులో పెట్టుబడులు పెడితే లాభదాయం అని సలహాలు ఇచ్చేందుకు నాగలక్ష్మి అనే సలహాదారుని ఆదిత్య నియమించుకున్నాడు. ఆమెకు రూ. 2.16 కోట్లు చెల్లించాడు. ఆమె భర్త బాలకృష్ణ ఏజెంట్‌గా చేరాడు. చాలా మందికి నష్టాలు రాగా ఇతనికి మాత్రం రూ. 4కోట్లు మేర ప్రయోజనాలు దక్కడంలో ఆదిత్య కీలకపాత్ర పోషించాడు.

ఎంవోల కోసం వస్తున్న ఏజెంట్లు.. ఇప్పటివరకు 1,100 మంది పైగా డిపాజిటర్లతో 1,669 ఎంవోయూలు చేసుకున్నాడు. ఇంకా చాలామంది ఒప్పందాలు చేసుకోలేదు. బోర్డు తిప్పేసిన వ్యవహారంతో బాధితులు ఏజెంట్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. బుధవారం పలువురు ఏజెంట్లు వచ్చి పోలీసుల అదుపులో ఉన్న ఆదిత్యను కలిసేందుకు ప్రయత్నించగా పంపించేశారు.

తాను మరణిస్తూ.. నలుగురికి జీవం పోసి..

బ్రెయిన్‌డెడ్ మహిళ అవయవాల దానం

శేషారత్నం (పాతచిత్రం)

మంగళగిరి, న్యూస్‌టుడే: తాను మరణిస్తూ ఆమె మరో నలుగురికి జీవం పోశారు. మంగళగిరి ఎయిమ్స్ తెలిపిన వివరాల మేరకు మంగళగిరి మండలం నిడమర్రుకు చెందిన మండేపూడి శేషారత్నం(63) ఈనెల 1న రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స కోసం ఎయిమ్స్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ ఈనెల 8వ తేదీ తెల్లవారుజామున బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. కుటుంబ సభ్యుల సమ్మతితో, ఏపీ జీవన్ దాన్ సమన్వయంతో అవయవ పునరుద్ధరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించారు. కాలేయం, రెండు మూత్రపిండాలు, కళ్లను మార్పిడి కోసం కేటాయించారు. ఎయిమ్స్‌లో ఒక కిడ్నీ మార్పిడిని విజయవంతంగా నిర్వహించారు. మరో కిడ్నీని కృష్ణాజిల్లా చిన్నఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ ఫౌండేషన్‌కు, కాలేయాన్ని తాడేపల్లిలోని మణిపాల్ వైద్యశాలకు, కార్నియాలను (కళ్లు) విజయవాడలోని ఎల్‌వీ ప్రసాద్ ఐబ్యాంక్‌కు తరలించినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఎయిమ్స్ ఐపీడీ బ్లాక్‌లో దాతకు నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను సత్కరించారు. వ్యక్తిగతంగా నష్టం జరిగినప్పటికీ శేషారత్నం కుటుంబ సభ్యులు చూపిన దయ, ధైర్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నపూర్ణ, మంగళగిరి తహసీల్దార్ దినేష్‌రాఘవేంద్ర, ఎయిమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

వ్యర్థాలివ్వండి.. నిత్యావసరాలు తీసుకోండి

న్యూస్‌టుడే – కలెక్టరేట్, జిల్లా పరిషత్తు, ప్రత్తిపాడు

- చెత్త సేకరణకు స్వచ్ఛ రథం నేడు ప్రారంభం
- పైలట్ ప్రాజెక్టుగా గుంటూరు గ్రామీణ మండలం ఎంపిక

స్వచ్ఛ రథం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీపీవో నాగసాయికుమార్

స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లె ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ శ్రీకారం చుడుతోంది. స్వచ్ఛ రథం ద్వారా చెత్త, వ్యర్థాలను సేకరించిన వెంటనే వాటికి విలువ కట్టి అందుకు సమానమైన 20 రకాల నిత్యావసరాలు, వస్తువులు ఉచితంగా అందజేస్తారు. పైలట్ ప్రాజెక్టుగా గ్రామీణ గుంటూరు మండలాన్ని ఎంపిక చేశారు. ఈ స్వచ్ఛ రథాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ హెని క్రిస్టినా లాలుపురం పంచాయతీలో గురువారం ప్రారంభిస్తారు. ఇందుకోసం జిల్లా పరిషత్తు సీఈవో వి. జ్యోతిబసు, డీపీవో నాగసాయికుమార్, గ్రామీణ ఎంపీడీవో బి. శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించి, కరపత్రాలను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. హరిత రాయబారులు చెత్త, వ్యర్థాలు సేకరిస్తున్నా.. తడి, పొడి చెత్తను ప్రజలు వేర్వేరుగా ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలోనే స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా స్వచ్ఛ రథం ప్రారంభిస్తున్నారు.

మండలం: గుంటూరు రూరల్
గ్రామాలు: 11
నివాసాలు: 10,200

అమలు ఇలా...

స్వచ్ఛ రథం మండలంలోని 11 గ్రామాలకు ప్రతి పదిహేను రోజులకోసారి వెళ్లేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఇళ్ల వద్దకు వెళ్లాక తడి, పొడి చెత్తను వాటికి కేటాయించిన డబ్బాల్లో వేసేలా సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగిస్తారు. ఆ వ్యర్థాల బరువు అంచనా వేసి కిలోకి రూ. 16 నుంచి రూ. 20 వరకు విలువ కట్టి నిత్యావసరాలు, వస్తువులు ఇస్తారు. ఇందుకోసం 20 రకాలను వాహనంలో ఉంచుతున్నారు.

★ ప్లాస్టిక్ సీసాలు, కవర్లు, ప్యాకెట్లు, ప్యాకింగ్ కవర్లు, గాజు సీసాలు, పాత పేపర్లు, పనికిరాని వస్తువులు, అట్టలు, నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు, కంప్యూటర్లు, కీబోర్డులను స్వచ్ఛరథం సిబ్బందికి ఇవ్వొచ్చు.

★ వ్యర్థాలిచ్చి, నిత్యావసరాలు తీసుకోండని స్వచ్ఛ రథాన్ని తీర్చిదిద్దారు. పర్యవేక్షణకు సచివాలయంలోని ఓ ఉద్యోగిని కేటాయించారు.

ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణంపై అధికారుల కసరత్తు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు తలమునకలయ్యారు. గుంటూరు-1, 2 డిపోలతోపాటు తెనాలి, పొన్నూరు, మంగళగిరి డిపోల్లో 350 బస్సులు వినియోగంలో ఉన్నాయి. మహిళలకు ఉచిత ప్రయాణం అమల్లోకి వచ్చాక రద్దీ పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇందుకు అదనంగా 90 బస్సులు అవసరమవుతాయని అంచనా వేశారు. ఒక్కో బస్సుకు ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు కండక్టర్లు, ఒక మెకానిక్ అవసరం ఉంటుంది. 90 బస్సులకు దాదాపు 450 మంది సిబ్బంది కావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఒక్కో బస్సు రోజుకు 300 కిలోమీటర్ల నుంచి 400 కిలోమీటర్ల మేరకు ప్రయాణం చేస్తుంది. అందుకుగాను రోజుకు వంద లీటర్ల వరకు డీజిల్ వినియోగించాల్సి ఉంటుంది. ఈ అంశాలన్నిటిపైనా ఇటీవల జరిగిన డిపో మేనేజర్ల సమావేశంలో జిల్లా ప్రజా రవాణా అధికారి చర్చించారు. డిపో మేనేజర్లు ఇచ్చిన సమాచారం మేరకు అదనంగా సమకూర్చాల్సిన అంశాలపై ఒక నివేదికను విజయవాడలోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేటివ్)కు పంపించారు. ఐదు డిపోల్లో పాడైన పాత ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులను ఉచిత ప్రయాణ పథకానికి వినియోగిస్తారా? లేక కొత్తవి కొనుగోలు చేసేందుకు ఉన్నతాధికారులు దృష్టి సారిస్తారా? అన్నదానిపై త్వరలోనే స్పష్టత రానుంది.

అక్రమంగా కంటైనర్.. నిబంధనలు బేఖాతర్

రిజిస్ట్రేషన్ కార్యాలయ సమీపంలో ప్రభుత్వ స్థలంలో కంటైనర్

గుంటూరు రిజిస్ట్రేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఓ స్టాంప్ రైటర్ ఏకంగా ప్రైవేటుగా కంటైనర్ గదులు ఏర్పాటు చేసుకున్నారు. దీన్ని గుంటూరు నగర కార్పొరేషన్ ప్రజల కోసం నిర్మించిన మరుగుదొడ్డికి అడ్డంగా పెట్టారు. ఇందులోని మీటర్ నుంచి కరెంటును అక్రమంగా వాడుతున్నారు. ఏసీకి సంబంధించిన అవుట్‌డోర్ యూనిట్‌ను మరుగుదొడ్డిపైనే అమర్చారు. వాస్తవానికి స్టాంప్ రైటర్లకు తాత్కాలికంగా కుర్చీ, గొడుగు ఏర్పాటు చేసుకోవడానికే అవకాశం ఉంది. ఇక్కడ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాట్లు చేసినా అధికారులెవరికీ పట్టడం లేదు. **- ఈనాడు, గుంటూరు**

కార్పొరేషన్ మరుగుదొడ్డి విద్యుత్ మీటర్ నుంచి కంటైనర్‌లోకి కనెక్షన్

జీఎంసీ నిర్మాణంపై కంటైనర్‌లోని ఏసీకి సంబంధించిన అవుట్‌డోర్ యూనిట్

నిలిచిన ఇసుక అక్రమ తవ్వకాలు

ఈనాడు కథనానికి స్పందన

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర రీచ్‌లో ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలకు అడ్డుకట్ట పడింది. ఈనాడులో మంగళవారం 'గుట్ట మాటున దోపిడీ' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రీచ్‌లో ఇసుక నిల్వలు, తవ్వకాలపై రెవెన్యూ అధికారులు నిఘా పెట్టారు. రాత్రివేళ ఇసుక తవ్వకాలను నిలువరించేందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి విధులు కేటాయించామని అధికారులు తెలిపారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, ఏఎస్పీలు రమణమూర్తి, సుప్రజ, బ్యాంక్ అధికారులు

సైబర్ నేరాలను అడ్డుకుందాం

బ్యాంకర్లతో ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాల నియంత్రణకు పోలీసుశాఖ, బ్యాంకులు కలిసి సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఎస్పీ సతీష్‌కుమార్ చెప్పారు. బుధవారం పోలీసు కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో సైబర్ నేరాల నియంత్రణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్న నేరగాళ్లు వివిధ రూపాల్లో మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. వీటిపై ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. ఎన్‌సీఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసిన బాధితులకు ఎఫ్ఐఆర్‌తో అవసరం లేకుండా సహాయం చేయాలని చెప్పారు. డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలు, లోన్‌యాప్‌ల వ్యవహారాల గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అవగాహన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు రమణమూర్తి, సుప్రజ, వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఐటీకోర్ సీఐ నిస్సార్ బాషా పాల్గొన్నారు.

మొక్కలు పెంచు.. బడిని ప్రేమించు

న్యూస్‌టుడే – గుంటూరు విద్య

1,571 పాఠశాలల్లో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నేడు

పాఠశాలల్లో విద్యావాతావరణం కల్పించడంతోపాటు ప్రతీ విద్యార్థి ప్రతిభలో మెరుగుపడేలా రాష్ట్ర విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది. గత వైకాపా పాలనలో పూర్తిగా గాడి తప్పిన విద్యా వ్యవస్థకు ఊపిరి లూది.. సరస్వతీ నిలయాలుగా మార్చేందుకు సంస్కరణలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగానే గురువారం రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా మీటింగ్ (పీటీఎం)కు సమగ్ర శిక్ష అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వీటిని నిర్వహించనున్నారు. పిల్లల విద్యాప్రగతి, పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. ఈ సమావేశాలకు దాతలు, ప్రజాప్రతినిధులు కూడా హాజరవుతారు.

వ్యక్తిత్వం.. క్రమశిక్షణ గురించి విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయుడు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వివరాలు...

పాఠశాలలు	: 1,571
విద్యార్థులు	: 2.77 లక్షలు
ఉపాధ్యాయులు	: 12,400
మొక్కలు	: 1,91,830
బడ్జెట్ (రూ.)	: 15.05 లక్షలు

గ్రీన్‌పాస్ పోర్టు రిజిస్ట్రేషన్...

★ ప్రతీ విద్యార్థికి పర్యావరణంపై అవగాహన, పచ్చదనం, పరిశుభ్రత గురించి తెలియజేస్తారు. గ్రీన్ పాస్ పోర్ట్ రిజిస్ట్రేషన్ పేరిట చేతిపుస్తకం ఇస్తారు. ఎన్ని మొక్కలు నాటేందుకు ఆసక్తి ఉంటే అన్ని గ్రీన్ పాస్‌పోర్టులు ఇవ్వనున్నారు. ★ విద్యార్థులు తాము తీసుకున్న మొక్కలను తమ ఇళ్లవద్దగానీ, రహదారుల పక్కన లేదా పాఠశాలల ఆవరణల్లో ఎక్కడైనా నాటవచ్చు. సంరక్షణ బాధ్యత కూడా వారిదే. ఈ వివరాలను మూడు నెలలకోసారి ఈబుక్‌లో నమోదు చేయాలి. ★ ఒక్కో మొక్కకు రూ. 7.85 వ్యయమవుతోంది. జిల్లావ్యాప్తంగా 1.91 లక్షల మొక్కలు ఇవ్వనున్నారు. వీటిని పేరేచర్లలోని సామాజిక అటవీశాఖ నర్సరీ నుంచి పాఠశాలలకు చేర్చారు.

విట్‌నెస్ రిజిస్ట్రేషన్ కూడా..

■ మెగా పీటీఎంలో ప్రతీ అంశాన్ని పరిశీలించేందుకు ఒకరిని నియమించుకోవాల్సి ఉంది. సాక్షి (విట్‌నెస్) రిజిస్ట్రేషన్ కూడా డీఎస్ఈ సైట్‌లో నమోదు చేయాలి. సాక్షిగా ఉన్న వ్యక్తి తల్లిదండ్రులు.. పాఠశాల విద్యాకమిటీలో సభ్యులై ఉండరాదు.

■ సమావేశ వివరాలను ఐఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలి. ఫొటోలు, వీడియోలు కూడా అప్‌లోడ్ చేయాలి.

■ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందీ కలిగించకూడదు. మెనూ ప్రకారం ఆహారం అందించాలి.

■ చదువులో విద్యార్థి ప్రగతిని ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులకు వివరిస్తారు. ఏదైనా సబ్జెక్టులో వెనుకబడి ఉంటే ఎలా సాధన చేయించాలో తెలియజేస్తారు.

రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్ల కేటాయింపు లాటరీ ఒకేసారి నిర్వహించండి

రాజధాని రైతుల వినతి



రైతులతో కలిసి మ్యాప్ పరిశీలిస్తున్న మంత్రి నారాయణ, చిత్రంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

తాడేపల్లి, న్యూస్‌టుడే: రాజధాని గ్రామమైన తాడేపల్లి మండలం పెనుమాకలో రైతులకు కేటాయించే రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లకు ఒకేసారి లాటరీ నిర్వహించాలని రైతులు కోరారు. రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పెనుమాక గ్రామంలో బుధవారం రాత్రి రైతులతో సమావేశమయ్యారు. రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్ల లాటరీ వేర్వేరుగా నిర్వహిస్తామని సీఆర్డీఏ అధికారులు చెబుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఒకేసారి లాటరీ నిర్వహించేలా అధికారులను ఆదేశించాలని కోరారు. తమకు కేటాయించబోయే ప్లాట్లకు ఎక్కువగా రోడ్డుపోటు తగులుతోందని తెలిపారు. ఈమేరకు మ్యాప్ ద్వారా పరిస్థితిని రైతులు మంత్రికి వివరించారు. దీంతో మంత్రి స్పందిస్తూ రోడ్డుపోటుతో ఇబ్బందులుంటే వాటిని సరిచేసి రైతులకు ఉపయోగంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎల్‌పీఎస్ లేఔట్ ఆధారంగా రైతులకు ప్లాట్లు కేటాయించాలని మంత్రి ఆదేశించారు. గ్రామ పరిధిలో ఇంకా కొంతమంది భూములను సమీకరణకు ఇవ్వకపోవడం వల్ల ఇచ్చిన వారికి రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపునకు స్థలం చాలకపోతే దగ్గరలోని గ్రామంలో ఇచ్చినా అభ్యంతరం లేదని మంత్రికి రైతులు వివరించారు. ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేలా ఏదైనా కంపెనీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

☛ **ఇటీవల మంగళగిరి సమీపంలోని** ఓ ప్రముఖ వైద్యకళాశాలలో ర్యాగింగ్ కలకం రేపింది. 13 మంది సీనియర్ విద్యార్థులపై కళాశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

☛ **గతంలో గుంటూరు సమీపంలోని** ఓ వైద్య కళాశాలలోనూ ర్యాగింగ్ ఉదంతం వెలుగు చూసింది.

☛ **కొన్నాళ్ల కిందట పెదకాకాని సమీపంలోని** ఓ విశ్వవిద్యాలయంలో కొందరు విద్యార్థులు.. ఒక విద్యార్థినిని ర్యాగింగ్ చేసినట్టు ఆరోపణలొచ్చాయి. ఆచార్యులు సైతం అసభ్యకరంగా ప్రవర్తించారంటూ ఆమె ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం సృష్టించింది.

☛ **తాడేపల్లి సమీపంలోని** ఓ కళాశాలలో ఓ విద్యార్థినిని ర్యాగింగ్ చేయడంతో ఆమె జిల్లా పోలీసు అధికారి దృష్టికి తీసుకెళ్లింది.

☛ **గుంటూరు రూరల్ పరిధిలోని** ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ ఘటన పెద్ద వివాదానికి దారితీసింది.

ర్యాగింగ్‌కు ముకుతాడు వేసేదెలా?

నామమాత్రంగానే కమిటీలు

న్యూస్‌టుడే – నెహ్రూనగర్ (గుంటూరు)

కొత్త విద్యాసంవత్సరం ఆరంభంలోనే ఓ ప్రముఖ వైద్య కళాశాలలో ర్యాగింగ్ భూతం వెలుగు చూసింది. ఇంటర్ నుంచి డిగ్రీ, బీటెక్, ఎంటెక్, ఎంబీబీఎస్ ఇలా వివిధ స్థాయుల్లో ఏదో రూపంలో జడలు విప్పుతోంది. దీన్ని అడ్డుకునేందుకు కళాశాలల స్థాయిలో ర్యాగింగ్ నిర్మూలన కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. కొన్నింటిలో వాటి జాడే లేదు. మరి కొన్నింటిలో నామమాత్రంగానే ఉంటున్నాయి. చాలావరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయకుండా కుమిలిపోతున్నారు. ఎవరైనా ధైర్యం చేసి కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తే.. బయటకు రానివ్వడం లేదు. ర్యాగింగ్ కారణంగా మనస్తాపానికి గురై.. బలవంతంగా ప్రాణాలు తీసుకున్న ఘటనలున్నా కడుపు నొప్పి తట్టుకోలేకనో.. చదువులో ఒత్తిడికి గురయ్యారనో సాకులు చెబుతూ నిజాన్ని సమాధి చేస్తున్నారు.

శక్తి యాప్ ఉపయోగాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కమిటీల బాధ్యత

★ ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, కేసుల్లో చిక్కుకుంటే ఎదురయ్యే విపరిణామాలపై విద్యార్థుల్లో అవగాహన కలిగించాలి.

★ ర్యాగింగ్ జరగకుండా పర్యవేక్షిస్తుండాలి. అలాంటివి ఉంటే గుర్తించి కమిటీలోని ఉన్నతస్థాయి అధికారి దృష్టికి తీసుకెళ్లాలి. బాధితులకు అండగా నిలబడాలి.

ఎవరెవరు ఉంటారంటే...

ర్యాగింగ్ నిర్మూలన కమిటీ ఛైర్మన్‌గా కళాశాల ప్రిన్సిపల్ లేదా డైరెక్టర్ ఉంటారు. వివిధ విభాగాల సీనియర్ అధ్యాపకులు ఒకరిద్దరు, ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ప్రతినిధులుగా ఉండాలి. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు కూడా సభ్యులుగా ఉండొచ్చు.

కఠిన చర్యలు తీసుకుంటాం – డీఎస్పీ భానోదయ



కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. స్వచ్ఛందంగా ర్యాగింగ్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. బాధితులు 112 నంబరుకు లేదా సమీపంలోని పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. శక్తి యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఎయిమ్స్‌లో ర్యాగింగ్‌పై కేసు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి ఎయిమ్స్‌లో వైద్య విద్యార్థిపై జరిగిన ర్యాగింగ్ ఘటన మీద కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై వెంకట్ బుధవారం రాత్రి తెలిపారు. గత నెల 22న వసతిగృహంలో కొంతమంది సీనియర్ విద్యార్థులు జూనియర్‌పై ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. మనస్తాపానికి గురైన సదరు విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఇప్పటి వరకు 33 మంది విద్యార్థులను పోలీసులు విచారించారు.

(c) eenadu

శ్రీవారి ఆదాయం రూ.46.76 లక్షలు

తెనాలి(కొత్తపేట): పట్టణ వైకుంఠపురంలో కొలువైన శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ ఆదాయం రూ.46.76 లక్షలు వచ్చినట్లు ఈవో అనుపమ తెలిపారు. బుధవారం కానుకలు లెక్కించగా.. నగదు కాకుండా 19 గ్రాముల బంగారు, 219 గ్రాముల వెండి ఆభరణాలు వచ్చినట్లు వెల్లడించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు, సభ్యులు రవిశంకర్, శంకర్‌రావు, నాగేశ్వర్‌రావు, దుర్గారావు పాల్గొన్నారు.

వర్షాకాలం.. విద్యుత్తు ప్రమాదాలు నివారిద్దాం

ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న అధికారులు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే

వర్షాకాలంలో విద్యుత్తు ప్రమాదాలు పొంచి ఉంటాయి. గాలివానకు చెట్లు విరిగి పడడంతో పాటు విద్యుత్తు లైన్లు తెగిపోతుంటాయి. గుంటూరులో వైద్య కళాశాల నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో మంగళవారం విద్యుత్తు తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో రెండు స్తంభాలు కూలిపోయి బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి విద్యుత్తు సరఫరా నిలిపివేయడం, సకాలంలో వారిని బయటకు లాగడంతో ప్రాణాపాయం తప్పింది. భారీ వర్షాలు, ఈదురుగాలులకు సైతం ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఈ తరుణంలో కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల నుంచే కాకుండా విద్యుత్తు ఉపకరణాలను కాపాడుకోవడం ద్వారా నష్టపోకుండా ఉంటామని కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాసబాబు తెలిపారు.

ఇవి పాటించండి

- భారీ వర్షం కురిసినప్పుడు ఇళ్లలోకి, అపార్ట్‌మెంట్లలోకి నీరు చేరుతుంది. సాధారణంగా గృహ సముదాయాల్లో విద్యుత్తు మీటరింగ్ పరికరాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటాయి. వీటి భద్రత దృష్ట్యా నీరు నిల్వ లేకుండా చూడాలి.
- ఉరుములు, మెరుపులతో వర్షం పడుతున్నప్పుడు ఎట్టిపరిస్థితుల్లో విద్యుత్తు ఉపకరణాలు వినియోగించొద్దు. మెరుపులతో అధిక వోల్టేజీ ప్రసారమవుతుంది. ఇంట్లో ఉపకరణాలు పాడవుతాయి.
- విద్యుత్తు సర్వీసుకు సరైన ఎర్తింగ్ తప్పకుండా చేసుకోవాలి. ప్రతి గదికి ఎంసీబీలు బిగించుకోవాలి. బ్యూరో ఎఫిషియన్సీ సంస్థ నిబంధనల ప్రకారం స్టార్ రేటెడ్ పరికరాలనే కొనాలి.
- తెగిపడిన విద్యుత్తు తీగలను, విద్యుత్తు లైన్లకు తగిలే చెట్లను ఎట్టి పరిస్థితుల్లో తాకరాదు. ఎక్కడైనా విద్యుత్తు లైను తెగిపోయి ఉన్నట్లు గుర్తిస్తే.. వెంటనే సమీప విద్యుత్తు కార్యాలయానికి తెలియజేయాలి.
- తడిసిన విద్యుత్తు స్తంభాలను పట్టుకోకూడదు. ఇంట్లో ఉన్న విద్యుత్తు పరికరాలను తడి చేతులతో ముట్టుకోరాదు. చిన్న పిల్లలు విద్యుత్తు ఉపకరణాల వద్దకు రాకుండా చూసుకోవాలి. వారికి స్విచ్ బోర్డులు అందుబాటులో లేకుండా చూడండి.
- ఉతికిన దుస్తులు ఇనుప తీగలపై ఆరవేయకూడదు. వాటర్ హీటర్ వాడేటపుడు స్విచ్ ఆఫ్ చేసి, ప్లగ్ నుంచి తీసిన తర్వాతే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవాలి.
- విద్యుత్తు లైను కింద చరవాణి మాట్లాడకూడదు.
- సర్వీసు వైరు పాడైతే వెంటనే మార్పించుకోవాలి. ఎక్కడైనా నిప్పు రవ్వలు వస్తుంటే.. అధికారులకు సమాచారం ఇవ్వాలి.

ఫిర్యాదు చేయండిలా

విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు, ఫిర్యాదులు ఉంటే 1912 లేదా 94408 17526కి ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఈఈ సూచించారు.

లేబర్‌కోడ్‌ల రద్దుకు డిమాండ్

ర్యాలీలో వామపక్ష, కార్మిక, కర్షక సంఘాల నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కార్మికులు వందేళ్లు పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు, బోనస్, పనిగంటల వంటి దాదాపు 29 చట్టాలను రద్దు చేసి యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను మార్చాలని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. బుధవారం సార్వత్రిక సమ్మెలో భాగంగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన పథక కార్మికులకు, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావడంలేదన్నారు. రాత్రి వేళల్లో మహిళలతో పనిచేయిస్తూ కార్మిక చట్టాలను హరిస్తున్నారని విమర్శించారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసి బడా కార్పొరేట్ సంస్థలకు మేలు చేస్తున్నాయని మండిపడ్డారు. ర్యాలీలో నాయకులు జంగాల అజయ్‌కుమార్, హనుమంతరావు, మాల్యాద్రి, నళినీకాంత్, కె. శ్రీనివాస్, అరుణ్‌కుమార్, నాగేశ్వరరావు, విష్ణు, కోటేశ్వరరావు, ముత్యాలరావు, అరుణ్, సాయికుమార్, సువర్ణబాబు, వాసు, వీరాస్వామి పాల్గొన్నారు.

ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారా?

ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న ఛైర్మన్ శంకర్రావు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డీవీజీ శంకర్రావు బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పర్యటించారు. ఎస్టీలకు లభిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఎస్టీ ఉద్యోగాల భర్తీలో రోస్టర్ విధానం అమలు చేస్తున్నారా? అని అధికారులను అడిగారు. అతిథి అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బందిలో ఎస్టీలు ఎంతమంది ఉన్నారని ప్రశ్నించారు. ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారా? అని అడిగారు. విభాగాల వారీగా ఎంతమంది ఎస్టీలున్నారో వెల్లడించాలని కోరారు. దాదాపు 200 అతిథి అధ్యాపకుల్లో కేవలం ఇద్దరే ఉండడం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమయ్యారు. ఖాళీలు భర్తీ చేయాలని వారు వినతి పత్రం అందించారు. విశ్వవిద్యాలయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదని, కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సహాయ ఆచార్యులు, అధ్యాపకులు, నాలుగో తరగతి ఉద్యోగాలకు అర్హులైనవారు చాలా మంది ఉన్నారని... ఆ పోస్టులు భర్తీ చేసి వారికి న్యాయం చేయాలని ఎస్టీఎస్ఎఫ్ నాయకుడు రమావత్ నాయక్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తొలిసారి ఏఎన్‌యూకి వచ్చిన శంకర్రావును వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ రత్నషీలామణి, రిజిస్ట్రార్ సింహాచలం ఘనంగా సత్కరించారు. ఓఎస్డీ ఆచార్య రవికుమార్, ఆచార్యులు జగదీష్ నాయక్, వెంకటేశ్వర్లు, రామచంద్రన్, సుధాకర్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఏఎన్ఎంల బదిలీల కౌన్సెలింగ్

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏఎన్ఎం గ్రేడ్-3గా పని చేస్తున్న వారి బదిలీల కౌన్సెలింగ్ బుధవారం రెండో రోజు కూడా కొనసాగింది. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపట్టినందున ఖాళీల వివరాలు అందరూ తెలుసుకుంటున్నారు. అందువల్ల పారదర్శకంగా కౌన్సెలింగ్ జరుగుతుందని పలువురు ఏఎన్ఎంలు పేర్కొన్నారు. గురువారం రాత్రికి ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈనెల 11న ముఖ్యమంత్రి పర్యటన పూర్తయిన అనంతరం వీరందరికీ ఉత్తర్వులు ఇచ్చే అవకాశముంది. కౌన్సెలింగ్ నిర్వహణలో మూడు జిల్లాల డీఎంహెచ్‌వోలు విజయలక్ష్మి, రవి, విజయమ్మ పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ఎరువుల ఆదా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: భూసార పరీక్షలు చేయడం వల్ల అవసరమైన మేరకే ఎరువులు వినియోగించవచ్చని, తద్వారా నేల ఆరోగ్యంతో పాటు రైతులకు ఖర్చు కూడా తగ్గుతుందని భూసార పరీక్ష కేంద్రం ఏడీఏ బి.వి.శివకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన దానికంటే ఎక్కువ మోతాదులో ఎరువులు వాడితే.. నేల ఆరోగ్యం దెబ్బతిని.. మొక్కలు, మనుషుల ఆరోగ్యంపై కూడా చెడు ప్రభావం పడుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది 13,862 మట్టి నమూనాలను పరీక్షించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. భూసార పరీక్ష ఫలితాలను పోర్టల్‌లో నమోదు చేసి రైతులకు కార్డులు అందజేస్తామని తెలిపారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 – ఉ. 11
న్యూ వేవ్	ఉ. 11 – మ. 2
సత్యభామ	మ. 2 – సా. 5
లైట్ తీస్కో	సా. 5 – రా. 9
సరదాగా కాసేపు	రా. 9 – రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 – తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

'విజిటింగ్ వీసాపై వచ్చిన అంబటి'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి మాజీ మంత్రి అంబటి రాంబాబు విజిటింగ్ వీసాపై వచ్చిన ఒక యాత్రికుడని ఎమ్మెల్యే గళ్లా మాధవి ఎద్దేవా చేశారు. గుంటూరు 45వ డివిజన్‌లోని పీరు తోటలో 'సుపరిపాలన-తొలిఅడుగు' కార్యక్రమం బుధవారం జరిగింది. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ఏడాదిలో సాధించిన ప్రగతి తెలియజేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 'సత్తెనపల్లిలో అవినీతికి పాల్పడినందుకు ప్రజలు అంబటిని ఓడించారు. ఇప్పుడు గుంటూరు పశ్చిమకు ఇన్‌ఛార్జిగా ఆయన్ను నియమించారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయనను కూడా మార్చేస్తారు. జగన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలను కాలు కింద తొక్కుకుంటూ పోతే మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. మహిళా ఎమ్మెల్యేపై వైకాపా నేత ప్రసన్నకుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ... ఎంత బరి తెగించారో అర్థమవుతుంది' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, వడ్డమూడి వెంకటేశ్వర్రావు, దామర్ల శ్రీనివాసరావు, జిబిలాడ రమ్య, శివరామకృష్ణారెడ్డి, ఈశ్వర్రాచారి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బీబీపీఆర్పీకి షోకాజ్ నోటీసు

కలెక్టరేట్: గడిచిన ఆరేళ్లలో ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని రిజిస్టర్ చేసిన గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు భారత ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు భారత బహుజన ప్రజారాజ్యం పార్టీ (బీబీపీఆర్పీ)కి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి ఈ నెల 16వ తేదీలోగా ప్రధాన ఎన్నికల అధికారికి అన్ని ఆధారాలతో రాతపూర్వకంగా వివరణ అందించాలని తెలిపారు.

కాపుల అభ్యున్నతికి తోడ్పాటు ఇవ్వండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: కాపుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరుతూ కాపు జనసేన నాయకులు జొన్నా రాజేష్‌తో కూడిన బృందం జనసేన కేంద్ర కార్యాలయం వద్ద జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కాపులకు బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్దన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశ తీర్మానాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రంలో రాజేష్ కోరారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కృష్ణా జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని, కాపు కార్పొరేషన్‌కు ఏటా రూ.3 వేల కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు.

ప్రపంచ జనాభా దినోత్సవానికి ఏర్పాట్లు

ఏర్పాట్లపై చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర సచివాలయం సమీపంలో ఈనెల 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, సంయుక్త కలెక్టర్ భార్గవ్‌తేజతో కలిసి పరిశీలించారు. సమావేశం కోసం వాటర్‌ప్రూఫ్ టెంట్లు, పార్కింగ్ స్థలాలు, రోడ్లు, సభా స్థలం, నీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, సీపీవో శేషశ్రీ, డీపీవో నాగసాయికుమార్, డ్వామా పీడీ శంకర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి శ్రావణ్‌బాబు, తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దూర విద్యా కేంద్రం పరీక్షలు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి పీజీ, యూజీ, డిప్లమా, సర్టిఫికెట్ కోర్సుల పరీక్షలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 114 కేంద్రాల్లో పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని దూరవిద్యాకేంద్రం సంచాలకుడు ఆచార్య వెంకటేశ్వర్లు చెప్పారు. వచ్చే నెల 7 వరకు.. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక పరిశీలకులు, స్క్వాడ్ బృందాలను నియమించామని సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్ చెప్పారు. చూసి రాతకు పాల్పడినా... వర్సిటీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించేందుకు ఏఎన్‌యూలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 214.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు: 39,011
అమ్మకాలు: 37,578
నిల్వలు: 9,839

రకం	ధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)	
334	9,500-12,700
నంబర్ 5	10,000-13,200
341	10,000-13,400
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	10,000-13,500
బాడిగ	10,000-12,600
దేవనూరు డీలక్స్	10,000-12,400
ఆర్మూర్	9,600-11,000
ఏసీ కామన్ వెరైటీ	
334	9,500-12,600
నంబర్ 5	10,000-13,300
341	10,000-13,500
ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	10,000-13,400
బాడిగ	10,000-12,500
తాలు	4,700-7,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

PEOPLE CARE

అశ్విని హోమ్‌కేర్ సర్వీసెస్ చిన్నపిల్లలను చూసుకునుటకు అనుభవంగల కేర్ టేకర్స్, హౌస్ కీపర్స్, పేషంట్స్ కొరకు నర్సులు, ఆయాలు మీ ఇంటి వద్దకే పంపించబడును. గుంటూరు. 88533 83338.

OLD AGE HOME

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

REAL ESTATE

LAND FOR SALE

CHILAKALURIPETA

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో మూడు ఎకరాల పొలం ఒకే బిట్ మరియు ఇళ్ల మధ్యలో నాలుగు సెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ Cont : 94945 40768.

GENERAL

మెగా ★ అవకడో ★ఫామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలో మీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. చ॥గ॥ 8,000/- ✆ 98663 61149, 95504 98827.

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్‌కి దగ్గరలో (వేజెండ్ల) నారాకోడూరు- మంగళగిరి హైవేని ఆనుకొని హౌస్ కన్‌స్ట్రక్షన్ జరుపుకుంటున్న వెంచర్‌లో ఇల్లు స్థలాలు కలవు. ✆ 7989318850.

JOBS

Wanted Marketing Executives to work in Reputed Organization. Salary 12K to 15K. For Details. Reena's, 10/2, Arundalpet, Guntur. Interview Timings. 8 AM to 12 PM. Call: 98499 89951.

ఆత్మ విశ్వాసముతో సృజనాత్మక ఆలోచనలతో కుటుంబ వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే వివాహిత మహిళలకు ఒక సదావకాశం. మార్కెటింగ్ మరియు ఆఫీసు. విద్యార్హత: ఇంటర్‌మీడియట్ ✆ 89198 68927.

WALK -IN - INTERVIEW విజన్ ఆటో మోటీవ్స్ - అపె ఆటో షోరూమ్ గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి, పిడుగురాళ్ళ నందు పనిచేయుటకు ★సేల్స్ మేనేజర్స్ - 4 ★సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ - 15 ★ అకౌంటెంట్స్ - 2 ★సర్వీసు మేనేజర్ - 1 ★సర్వీసు సూపర్‌వైజర్స్ - 4 ★ మెకానిక్స్ - 6 కావలెను. విజన్‌ఆటో మోటీవ్స్, D.No: 18-4-23, బ్రహ్మానందరెడ్డి స్టేడియం దగ్గర గుంటూరు. ఇంటర్వ్యూ తేది: 08-07-2025 నుండి 11-07-2025 వరకు. ఫోన్/వాట్సప్ : 77999 09045, 77999 09055,. ఇమెయిల్: visionauto.guntur@gmail.com

రాఘవ ఆటోఫైనాన్సియర్స్ తెనాలి, బాపట్ల నందు బిజినెస్ చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ 16k-17k, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన, టూవీలర్ తప్పనిసరి. 91547 46824, 91540 67714.

బెంజ్ మరియు పార్ట్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93815 77542.

గుంటూరులోని ప్రముఖ కన్స్‌ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్, B.Com అర్హత గల Tally అనుభవం గల అకౌంటెంట్స్ కావలెను. ✆ 79892 81127.

గుంటూరు అమరావతి రోడ్డు గల కోనసీమ కట్స్ & కర్రీస్ స్టోర్ నందు పనిచేయుటకు చికెన్ కటింగ్, డ్రెస్సింగ్ వర్కర్స్ మరియు డెలివరీ బాయ్స్ కావలెను. 81433 91111.

ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబాయి (CMPL Area) లో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ ఎక్స్‌టెన్షన్ ట్రైనీ కావలెను (experience / fresher). అర్హత: ఏదైనా డిగ్రీ మరియు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. Interview: గుంటూరు ఆఫీస్. Ph: 92487 24777, 99631 11817.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- | 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- | 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR
E-procurement Short Tender Notice

Nit No. SE/AE2/APEWIDC/18/2025-26, Dated: 09.07.2025 downloading commencement on 10.07.2025 and closing date may be viewed in e-procurement.gov.in

Tenders are invited for Civil Work (1 No) in Guntur District Est. Cost Rs.45.00 Lakhs. Further details may be viewed at http://tender.apeprocurement.gov.in. Contact APEWIDC Circle Office, Guntur Mobile No.9703336838

Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.

Sd/--- Superintending Engineer, APEWIDC, Guntur.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అసెట్ మేనేజిమెంట్) (9-35, కావూరి టవర్స్, కామయ్యతోపు, కానూరు, విజయవాడ-520007)

ఫోన్: 0866-2428160, ఇ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 12-08-2025 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేదీ: 12.08.2025, సాయంత్రం 4 గం॥ల లోపు బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ షేక్ దస్తగిరి & ఖాతా నంబర్: 019500NC00007919

డి.నెం.7-17-316/10, శ్రీనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

బ్రాంచ్ పేరు: బ్రాంచ్ ఆఫీస్: స్టేషన్ రోడ్ (019500)

డిమాండ్ నోటీసు తేది: 08-03-2019 స్వాధీనత తేది: 16-08-2019

బకాయి: తేది.30-06-2025 నాటికి బకాయి రూ.22,55,423.82 పై. + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.

స్వాధీనత స్వభావం: లాంఛనాత్మక

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు

సేల్‌డీడ్ నెం.1968/2016 ప్రకారం శ్రీ షేక్ దస్తగిరి గారి పేరున గల ఆస్తి: షెడ్యూల్-ఎ: గోరంట్ల గ్రామము, గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు జిల్లాలోని డోర్ నెం. 494/1, ప్లాట్ నెం.2లో 208 చదరపు గజాలు, మరియు ప్లాట్ నెం.3లో 209 చదరపు గజాలు కలిపి మొత్తం 417 చదరపు గజాల స్థలం మరియు "హర్షితన్ విజయ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ ఉన్న భూమి మరియు భవనం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.4 స్థలం - 63.00 అడుగులు, దక్షిణం: యర్రంశెట్టి పున్నయ్య గారికి చెందిన భూమి - 60.00 అడుగులు, పడమర: ప్లాట్ నెం.1 స్థలం, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రహదారి - 60.00 అడుగులు. షెడ్యూల్-బి: 41.79 చదరపు గజాలు లేదా 34.94 చదరపు మీటర్లకు సమానమైన అవిభాజ్యపు మరియు అనిర్దేష్టపు వాటాతో కూడిన గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.102కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.101, దక్షిణం: యర్రంశెట్టి పున్నయ్య గారికి చెందిన భూమి, పడమర: ప్లాట్ నెం.1 స్థలం, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రహదారి. ఈ సరిహద్దుల లోపల, 1150 చదరపు అడుగుల (పార్కింగ్ ఏరియాతో కూడిన కామన్ ఏరియా) ప్లింత్ ఏరియా కలిగిన పూర్తికాని రెసిడెన్షియల్ ఫ్లాట్, దాని అన్ని అనుబంధ సౌకర్యాలతో పాటు "హర్షితన్ విజయ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ యొక్క హక్కులు అనగా: సాధారణ లిఫ్ట్, మెట్లు, బోర్ వెల్స్, కాంపౌండ్ గోడలు మొదలైనవి, సాధారణ మరియు ఉమ్మడి హక్కులు, సౌకర్యాలు, కారు పార్కింగ్ స్థలంతో సహా ఈజ్‌మెంట్ హక్కులు ఉన్నాయి.

రిజర్వు ధర: రూ.10.50 లక్షలు ధరావత్తు : రూ.1.05 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// baanknet.com & www.pnbindia.in. ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.12-08-2025, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం: విజయవాడ, తేది : 07-07-2025 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అసెట్ మేనేజిమెంట్) (9-35, కావూరి టవర్స్, కామయ్యతోపు, కానూరు, విజయవాడ-520007)

ఫోన్: 0866-2428160, ఇ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 12-08-2025 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేదీ: 12.08.2025, సాయంత్రం 4 గం॥ల లోపు బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ వెంకటేష్ కన్నెబోయిన & ఖాతా నంబర్: 019500NC00007654

ఇంటి నెం. 16-15-207, 2/3 యాదవ వీధి, పాత గుంటూరు-522001 & 2) శ్రీ వెంకటేష్ కన్నెబోయిన, ఫ్లాట్ నెం. 0105, 1వ అంతస్తు, ఫైన్ బ్లాక్, ఐ.జె.ఎమ్ టౌన్‌షిప్, రైన్ ట్రీ పార్క్, ద్వారకా కృష్ణ, ఎన్‌హెచ్-5 రోడ్డు, నంబూరు గ్రామము, గుంటూరు-522509.

బ్రాంచ్ పేరు: బ్రాంచ్ ఆఫీస్: 019500 - స్టేషన్ రోడ్

డిమాండ్ నోటీసు తేది: 17-02-2023 స్వాధీనత తేది: 02-05-2023

బకాయి: తేది.30-06-2025 నాటికి బకాయి రూ.7,38,850.66 పై. + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.

స్వాధీనత స్వభావం: లాంఛనాత్మక

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు

డాక్యుమెంట్ నెం. 3953/2014, తేది 26-05-2014 ప్రకారం శ్రీ కన్నెబోయిన వెంకటేష్ గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1: (షెడ్యూల్-ఎ) నంబూరు గ్రామము, నంబూరు గ్రామ పంచాయతీ, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా పరిధిలో, పెదకాకాని సబ్-రిజిస్ట్రార్ పరిధిలో ఉన్న ఆర్.ఎస్.నెం.214/1 లో 7.30 ఎకరాలు, ఆర్.ఎస్.నెం.217 లో 2.68 ఎకరాలు, ఆర్.ఎస్.నెం.216/2 లో 9.34 ఎకరాలు, ఆర్.ఎస్.నెం.213/ఎ1 లో 0.77 ఎకరాలు, ఆర్.ఎస్.నెం.213/బి1 లో 1.02 ఎకరాలు ఒకే ముక్కగా ఏర్పడిన మొత్తం 21.11 ఎకరాలు లేదా 102172.4 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస స్థలమునకు హద్దులు: ఉత్తరం: ఐ.జె.ఎమ్.లింగమనేని టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ఆస్తి కొంతమేర, దక్షిణం: ఐ.జె.ఎమ్. లింగమనేని టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ఆస్తి కొంతమేర, జాతీయ రహదారి మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్ కు చెందిన స్థలం కొంతమేర. తూర్పు: ఇతరుల భూమి కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్ కు చెందిన స్థలం. పడమర: కంతేరు రోడ్డు కొంతమేర, ఇతరుల భూమి కొంతమేర మరియు ఐ.జె.ఎమ్.లింగమనేని టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ఆస్తి కొంతమేర.

(షెడ్యూల్-బి): నంబూరు గ్రామము, నంబూరు గ్రామ పంచాయతీ, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా పరిధిలో, పెదకాకాని సబ్-రిజిస్ట్రార్ పరిధిలో ఉన్న ఆర్.ఎస్.నెం. 213/ఎ1, 213/బి1, 214/1, 217, 216/2లలో, ఫైన్ బ్లాక్‌లోని 1వ అంతస్తులో ఉన్న అపార్ట్‌మెంట్ యూనిట్ నెం. 0105. దీని విస్తీర్ణం 1279 చదరపు అడుగులు. ఈ ఫ్లాట్‌కు 21.11 ఎకరాల మొత్తం విస్తీర్ణంలో 85.00 చదరపు గజాల అవిభాజ్య స్థలం వాటా మరియు పార్కింగ్ స్థలం నెం. MPTW STILIT రెగ్యులర్ నెం.1305, పార్కింగ్ ఏరియా 134 చదరపు అడుగులు ఉన్నాయి. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, ఆ తర్వాత యూనిట్ నెం.0106, దక్షిణం: ఓపెన్ టు స్కై, ఆ తర్వాత యూనిట్ నెం.0104. తూర్పు: ఓపెన్ టు స్కై. పడమర: కారిడార్.

రిజర్వు ధర: రూ.34.25 లక్షలు ధరావత్తు : రూ.3.425 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// baanknet.com & www.pnbindia.in. ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.12-08-2025, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం: విజయవాడ, తేది : 07-07-2025 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

(c) eenadu

తెనాలి

• తెనాలి • పొన్నూరు

ఆత్మీయ సమావేశానికి బడులు సిద్ధం

తెనాలి ఎస్ఎస్ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో యంపీటీయం ఆకృతిలో విద్యార్థులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి తెనాలిలోని బడులు సిద్ధం అయ్యాయి. ఈ నెల 10 గురువారం నిర్వహించనున్న వేడుకల్లో స్థానిక శాసనసభ్యుడు, మంత్రి నాదెండ్ల మనోహర్, ఇతర అతిథులు కూడా పాల్గొననున్నారు. ఈ మేరకు బుధవారం బడులను అలంకరించడం, ఇతర ఏర్పాట్లు జరిగాయి. పట్టణ ఐతానగర్‌లోని ఎన్ఎస్ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులు యంపీటీఎం (మెగా పేరంట్స్ టీచర్స్ మీటింగ్) ఆకృతిలో ఏర్పడి ఆకట్టుకున్నారు, ప్రధానోపాధ్యాయిని రాజ్యలక్ష్మి పర్యవేక్షించారు. పట్టణ గంగానమ్మపేటలోని టీఎస్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన మస్తానమ్మ ఆర్థిక సహకారంతో సరస్వతీ దేవి విగ్రహ షెడ్డును మరమ్మతులు చేసి, విగ్రహాన్ని రంగులతో తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయిని మల్లేశ్వరి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రీనివాసచక్రవర్తి పర్యవేక్షించారు.

కొల్లిపర: జిల్లాలోని పాఠశాలల్లో గురువారం జరగనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు సర్వం సిద్ధం అయ్యాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు, పాఠశాలల విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి ఆహ్వానిస్తున్నారు. ఎంపీటీసీ సభ్యులను, సర్పంచులను గ్రామస్థాయిలోని పాఠశాలల్లో జరిగే కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నారు. చిన్నారులచే ఆకట్టుకునే బొమ్మలు, ఇతర ఆటవస్తువులను చేయించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రి వివరాలను బోర్డులపై నమోదు చేస్తున్నారు.

ఎమ్మెస్సీ ఫలితాల విడుదల

విడుదల చేస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏ.ఎన్.యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏప్రిల్‌లో నిర్వహించిన ఎమ్మెస్సీ నాలుగో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీలో 30 మంది పరీక్ష రాయగా 29 మంది, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో 21 మంది, ఫోరెన్సిక్ సైన్స్‌లో 21 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో ముగ్గురు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షా పత్రాల పునమూల్యాంకనం కోసం ఈనెల 18 లోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చొప్పున చెల్లించాలని సీఈ చెప్పారు.

ఎంఫిల్ పార్ట్ 1... ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఎంఫిల్ పార్ట్ 1 ఫలితాలను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ బుధవారం విడుదల చేశారు. ఆర్ట్స్, కామర్స్, లా విభాగాలలో 35 మంది పరీక్ష రాయగా.. 33 మంది, సైన్స్‌లో 30 పరీక్ష రాయగా 24 మంది, ఫార్మాలో ముగ్గురు పరీక్ష రాయగా ఒకరు, ఇంజినీరింగ్ టెక్నాలజీలో 13 మంది పరీక్ష రాయగా.. 12 మంది ఉత్తీర్ణత సాధించారు. రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి, రిజిస్ట్రార్ సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్ కుమార్, ఆచార్య పద్మావతి, ఆచార్య దివ్యతేజోమూర్తి, సీఈ ఆలపాటి శివప్రసాద్, ఏసీఈ రెడ్డి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

శిథిల భవనాలపై చర్యలేవీ?

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

తెనాలి పురపాలక సంఘ పరిధిలో శిథిల భవనాలను సకాలంలో తొలగించకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. పట్టణ పరిధిలో శిథిల భవనాలు సుమారు 100 వరకు ఉన్నాయి. కొన్ని భవనాల్లో పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి.

పట్టణ ప్రణాళికా అధికారులు పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు శిథిల భవనాలను గుర్తించి తొలగించాలని కోరుతూ యజమానులకు నోటీసులు ఇవ్వాల్సి ఉన్నా ఆదిశగా అడుగులు పడటంలేదు. ఏటా భవనాలు గుర్తించి చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటీవల పట్టణంలోని టౌన్ చర్చి సమీపంలో ఓ శిథిల భవనం గదిపై కప్పు పెచ్చులూడి పడింది. ఆ సమయంలో అద్దెదారు లేక పోవడంతో ప్రమాదం తప్పింది.

సరోజినీనాయుడు వీధిలో భవనం దుస్థితి

పట్టణ ప్రణాళికా విభాగంలో పెచ్చులూడి బయట పడిన ఇనుప చువ్వలు

ఇదే ఘటన చెంచుపేటలో జరిగింది. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక మున్సిపల్ కార్యాలయ భవనంలోని పట్టణ ప్రణాళికా విభాగం పై కప్పు నుంచి తరచూ పెచ్చులూడి పడడం షరామామూలు అయింది. ఉద్యోగులు విధిలేక ఊడి పడిన పై కప్పు కిందనే కూర్చుని విధులు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్, ఇంజినీర్ల గదుల్లోనూ ఈపరిస్థితి ఉండటంతో పైకప్పు పెచ్చులూడి మీద పడకుండా సీలింగ్ చేయించుకున్నారు. మున్సిపల్ అధికారుల కోరిక మేరకు సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఇంజినీర్లు మున్సిపల్ కార్యాలయ భవనానికి పటుత్వ పరీక్షలు నిర్వహించి తొలగించాలని ధ్రువపత్రం అందజేశారు. ఇది జరిగి ఏడాది అయినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయ భవనం తొలగించి తాత్కాలికంగా దాన్ని మార్కెట్ భవనంలోకి మార్చాలని, ప్రైవేటు భవనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా అధికారులకు కమిషనర్ ఆదేశాలు ఇచ్చినా ఫలితం లేదు.

ఏఎన్‌యూలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

జెండాలు ఎగురవేస్తున్న విద్యార్థి సంఘం నేతలు

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం అఖిల భారత విద్యార్థి పరిషత్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏఎన్‌యూ ప్రధాన ద్వారం వద్ద నేతలు ఏబీవీపీ జెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థుల కోసం 2కే పరుగు పందెం పోటీలు, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్యదర్శి రామారావు మాట్లాడుతూ.. దేశ గౌరవం కోసం ఆలోచించి, సమాజ స్పృహతో విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఏబీవీపీ పని చేస్తోందని అన్నారు. నాయకత్వ లక్షణాలు, దేశభక్తి పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఆచార్య శివరామప్రసాద్, నాయకులు మోహన్‌రావు, రమాకాంత్, గంగాధర్, శివగణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి నుంచి చెత్త సేకరించాలి

మండల అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు

పొన్నూరు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించాలని జడ్పీ సీఈవో జ్యోతిబసు పేర్కొన్నారు. బుధవారం పచ్చలతాడిపర్రులో సంపద సృష్టి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను ఇంట్లోనే వేరు చేసి ఇచ్చేలా మహిళలను చైతన్యపరిచాలని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరారు. అధికారులు నారాయణరావు, మల్లికార్జునరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కూటమి పాలనలో మౌలిక వసతులకు ప్రాధాన్యం

కట్టెంపూడిలో కర పత్రాలు అందజేస్తున్న తెదేపా నేతలు

పొన్నూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం కట్టెంపూడిలో నిర్వహించిన సుపరిపాలనకు.. తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైకాపా పాలనలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వెల్లడించారు. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. నేతలు బొర్రు రామారావు, సీతారామయ్య, గనిపిశెట్టి రామకృష్ణ, పద్మారావు, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లతో ఆర్థిక అసమానతలు

తెనాలి: ర్యాలీలో సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దేశంలో లేబర్‌కోడ్‌లు అమలు చేయడం వల్ల పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరుగుతాయని సీఐటీయూ నాయకుడు కె.బాబూప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా తెనాలిలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సీఐటీయూ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తెనాలిలో నిర్వహించిన కార్మికుల సమ్మె పాక్షికంగా జరిగింది. కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి పొట్టిశ్రీరాములు విగ్రహం వరకు ప్రదర్శనగా వచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్, సీఐటీయూ, యూటీఎఫ్, మున్సిపల్ వర్కర్స్ నాయకులు పాల్గొన్నారు. **కొల్లిపర:** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వ్యవసాయ, ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో సేవలందిస్తున్న కార్మికులు కొల్లిపర గ్రామకూడలినుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనలు నిర్వహించారు. **పెదకాకాని:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. పెదకాకానిలో నిర్వహించిన సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్లు, పంచాయతీ కార్మికులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెదకాకాని కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతి పత్రం అందించారు. *పొన్నూరు: కార్మికులకు సమాన పనికి...సమాన వేతనం అందించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పి.సత్యనారాయణ పేర్కొన్నారు. పొన్నూరు జీబీసీ రహదారిలో ఆందోళనలో ఆయా సంఘాలు నాయకులు పాల్గొన్నారు. **చేబ్రోలు:** సీఐటీయూ జిల్లా నాయకుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ భవన్ నుంచి మసీదు సెంటర్ వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు.

విత్తన శుద్ధితో అధిక దిగుబడులు

మాట్లాడుతున్న శాస్త్రవేత్త దయానా గ్రేస్

పొన్నూరు, న్యూస్‌టుడే: రైతులు సాగు చేసే ముందు విత్తనశుద్ధి చేయడం వల్ల అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని లాంఫాం కీటక విభాగం శాస్త్రవేత్త డయానా గ్రేస్ పేర్కొన్నారు. బుధవారం నిడుబ్రోలులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వరి సాగు చేసిన అనంతరం తప్పనిసరిగా కాలిబాట తీయడం వల్ల ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ఏవో వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొలకలూరు శివాలయంలో చోరీ

తెనాలి టౌన్: తెనాలి మండలం కొలకలూరు శివాలయంలో చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు హుండీ తాళం పగులగొట్టి సుమారు రూ.20 వేలు ఎత్తుకెళ్లినట్లు ఆలయ పర్యవేక్షకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ బృందం ఆధారాలు సేకరించింది. గతంలోనూ ఈ ఆలయంలో చోరీ జరిగిందని స్థానికులు తెలిపారు.

50 మద్యం సీసాల స్వాధీనం

తెనాలి టౌన్: పట్టణ చెంచుపేటలోని వంతెన కింది భాగంలో ప్రభుకుమార్ వద్ద 50 మద్యం సీసాలను మూడో పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్టు చేశారు.

దాడికి ఖండన

తెనాలి టౌన్: చిత్తూరు జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి పర్యటనలో విధులు నిర్వహిస్తున్న పత్రిక ఫొటో గ్రాఫర్‌పై దాడిని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రతినిధులు బుధవారం ఖండించారు.

నిజాయతీగా విధులు నిర్వహిస్తాం

బీఎల్వోలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కమిషనర్ మహాలక్ష్మీపతిరావు

తెనాలి (కొత్తపేట): ఎన్నికల నిర్వహణ, సంస్కరణల అమలులో నిజాయతీగా విధులు నిర్వహిస్తామని కమిషనర్ మహాలక్ష్మీపతిరావు బీఎల్వోలతో ప్రతిజ్ఞ చేయించారు. బుధవారం పట్టణంలోని కొత్తమాసు తులసీదాసు సామాజిక భవనంలో నిర్వహించిన బీఎల్వోల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏసీపీ శివన్నారాయణ, ఓఎస్‌డీ ఏసురత్నం పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: లైన్ల నిర్వహణ, మరమ్మతుల కారణంగా గురువారం తెనాలి మండలం కఠెవరం గ్రామంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ టి.వి.వెంకట్రావు బుధవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

'కాపులకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలి'

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కాపులకు పది శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కాపు కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలని వంగవీటి రాధా, రంగా స్మారక కాపు యువ జన సేవా సమితి అధ్యక్షుడు తన్నీరు శివశంకర్ కోరారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. సమావేశంలో రజని, సుబ్రహ్మణ్యేశ్వరరావు, రవికుమార్, గోపి, ప్రసాద్, రాంబాబు, సుబ్రహ్మణ్యం, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ యడ్లలింగయ్య కాలనీలోని పాఠశాలలో విద్యార్థులకు కృప సత్య మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బుధవారం పుస్తకాలు, పెన్నులు, ఇతర సామగ్రి అందించారు. బిషప్ ఏసుదాసు టైటస్, అరుణకుమారి, పుష్పరాణి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థికి అభినందన

నారాకోడూరు(చేబ్రోలు), న్యూస్‌టుడే: అనాథ శరణాలయంలో ఉంటూ నారాకోడూరు ఉన్నత పాఠశాలలో విద్య అభ్యసించి 10వ తరగతిలో 574 మార్కులు సాధించి ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన పి.తేజను బుధవారం గుంటూరు ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి తన కార్యాలయంలో అభినందించారు.

సాగు నీరు విడుదల చేయాలి

తెనాలి టౌన్: కృష్ణా పశ్చిమ డెల్టా కాలువలకు సాగు నీరు సత్వరం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ తెనాలి బాధ్యుడు డాక్టర్ చందు సాంబశివుడు కోరారు. బుధవారం జలవనరుల శాఖ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ సుల్తానాబాద్ ప్రాంతంలో బుధవారం 3 సంవత్సరాల బాలుడు ఒంటరిగా రోడ్డుపై ఉండటాన్ని గుర్తించిన స్థానికుడు త్రీ టౌన్ పోలీసులకు అప్పగించారు. తల్లిదండ్రులు సుల్తానాబాద్‌లోనే ఒక గృహ సముదాయానికి కాపలాదారులుగా ఉన్నట్లు గుర్తించిన ఎస్సై ప్రకాశరావు వారికి బాబును అప్పగించారు. తప్పిపోయిన బాలుడు పోలీస్ స్టేషన్లో ఉన్నాడన్న సమాచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

శలపాడు(చేబ్రోలు): అన్నదాత సుఖీభవ పథకం పొందే రైతులకు అభ్యంతరాలు ఉంటే ఈ నెల 13వ తేదీలోగా స్థానిక రైతు సేవా కేంద్రాల్లో తెలియజేయాలని పొన్నూరు ఏడీఏ రామకోటేశ్వరి అన్నారు. బుధవారం సుద్దపల్లి, శలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాయితీపై పచ్చిరొట్ట, వరి విత్తనాలను ప్రభుత్వం అందజేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవో ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

తండ్రీకొడుకుల వివాదం

కొల్లిపర: తండ్రీ కొడుకుల నడుమ వివాదం కొట్లాటకు దారితీసింది. బుధవారం అన్నవరం గ్రామశివారు వ్యవసాయ భూముల్లో అద్దంకి గోపికృష్ణ, తమ్ముడు శివరామకృష్ణ, తండ్రి వెంకటేశ్వరరావులు కొట్లాడుకుని తీవ్రగాయాలతో తెనాలి వైద్యశాలలో చేరారు. ఆసుపత్రిలో ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఇరువర్గాలపై కేసు నమోదు చేశామని కొల్లిపర ఎస్సై తెలిపారు.

నేటి నుంచి చాతుర్మాస్య వ్రత దీక్షలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి సెప్టెంబరు 9వ తేదీ వరకు గంగానమ్మపేట తెనాలి కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో అర్ధ చాతుర్మాస్య వ్రత దీక్ష ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ విద్యాపీఠం, సాలిగ్రామ మఠం ట్రస్టు ఛైర్మన్ ఎన్.వెంకట కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆయన బుధవారం విద్యాపీఠంలో మాట్లాడారు. కార్యక్రమంలో సెక్రటరీ రావూరి సుబ్బారావు, సలహా మండలి ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాధవ్‌ను కలిసిన దర్శకుడు దిలీప్‌రాజా

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: విజయవాడ వచ్చిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు సినీ దర్శకుడు దిలీప్ రాజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పల్లెలు ప్రశాంతంగా ఉండాలి

స్థానికులతో మాట్లాడుతున్న తెనాలి డీఎస్పీ జనార్దనరావు

గొడవర్రు(చేబ్రోలు), న్యూస్‌టుడే: పల్లెలు ప్రశాంతంగా ఉండాలని, ప్రజలు హాయిగా జీవనం గడపాలని తెనాలి డీఎస్పీ జనార్దనరావు అన్నారు. గొడవర్రు గ్రామంలో బుధవారం రాత్రి నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాలకు, జూదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఆర్థిక నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి తమ వ్యక్తిగత సమాచారం ఇవ్వద్దని సూచించారు. గ్రామ సర్పంచ్ జానకీదేవి, పొన్నూరు గ్రామీణ సీఐ కోటేశ్వరరావు, ఎస్సై వెంకటకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

స్పందించారు.. పైపులు లాగారు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్త వంతెన దిగువన కేబుల్స్‌తో కూడిన పైపులు కిందకు జారి ప్రమాదకరంగా ఉన్న తీరుపై ఈ నెల 5న ఈనాడులో కథనం ప్రచురితం అయ్యింది. స్పందించిన మున్సిపల్ ఇంజినీరింగ్, బీఎస్ఎన్ఎల్ అధికారులు బాగా కిందకు వేలాడుతున్న ఒక పైపును పూర్తిగా తొలగించి, మిగిలిన వాటిని పైకి లాగి తీగలతో బిగించారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పేదలకు చేయూత అందించడమే లక్ష్యం

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సంజనా సింహ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పేదలకు చేయూత అందించడమే పీ4 కార్యక్రమ లక్ష్యమని, సమన్వయంతో వీలైనంత ఎక్కువ మందికి మేలు జరిగేలా ప్రణాళికతో ముందుకు సాగాలని సబ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. బుధవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సమావేశంలో ఆమె మాట్లాడుతూ చేయూత అంటే కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపారం ఇలా అన్ని విధాలుగా తోడ్పాటు అందించడమన్నారు. అటు పేదలు, ఇటు వివిధ రంగాల్లో దాతలను గుర్తించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది నుంచి సూచనలు ఆహ్వానించి పలువురు చెప్పిన అంశాలను నమోదు చేసుకున్నారు. మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు, సచివాలయాల సిబ్బంది, పలు సంఘాల ప్రతినిధులు, దాతలు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్

పొన్నూరు, న్యూస్‌టుడే: బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో వ్యాపారం చేసుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పొన్నూరు శాఖ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజరు రమేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం పొన్నూరు పురపాలక సంఘ కార్యాలయంలో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో పొదుపుపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. రమేష్ బాబు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా బలోపేతమై కుటుంబ పోషణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి తన సంపాదనలో 20 శాతం పొదుపు చేయాలని కోరారు. అంతర్జాతీయ సర్వే ప్రకారం పురుషుల కంటే మహిళలే పొదుపు చేస్తున్నారని తెలిపారు. పట్టణ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు నాగ పద్మావతి, మెప్మా సీఈవోలు సీహెచ్.రావమ్మ, విశ్వనాథం, ఆర్.లక్ష్మి, రిసోర్సుపర్సన్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు శాఖ తనిఖీలు

కొల్లిపర, న్యూస్‌టుడే: విద్యుత్తు అక్రమ వినియోగంపై తనిఖీలు నిర్వహించామని సీపీడీసీఎల్ ఏఈ ప్రతాపరెడ్డి తెలిపారు. బుధవారం కొల్లిపర మండల పరిధిలోని కొల్లిపర, తూములూరు తదితర గ్రామాల్లో తనిఖీలు చేశారు. 145 మందిపై కేసులు నమోదు చేశామని, రూ. 5.60 లక్షలు అపరాధ రుసుము విధించామని ఆయన పేర్కొన్నారు. విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన ముగ్గురికి రూ.70వేలు జరిమానా వేసినట్లు చెప్పారు.



మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

అటానమస్ హోదా కళాశాలకు మైలురాయి

పెదపలకలూరు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: జేఎన్టీయూకే అనుమతితో విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా మంజూరు కావడం మైలురాయి అని కళాశాల ఛైర్మన్ డా.లావు రత్తయ్య పేర్కొన్నారు. పెదపలకలూరులోని కళాశాలలో బుధవారం అటానమస్ హోదా వివరాలను ప్రిన్సిపల్ డా.పాతూరి రాధిక వెల్లడించారు. ఈసందర్భంగా కళాశాల వైస్ ఛైర్మన్ డా.లావుశ్రీకృష్ణ దేవరాయలు హర్షం వ్యక్తం చేసినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. అటానమస్ హోదాతో విద్యార్థులకు సంకేతిక అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని ప్రిన్సిపల్ చెప్పారు. కళాశాల విద్యా ప్రమాణాలకు ఇది గుర్తింపు అని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

? దుగ్గిరాల ఎస్సీ కాలనీలో మురుగు కాల్వకు రాళ్లు, మట్టి అడ్డు పడిన కారణంగా మురుగునీరు ముందుకు కదలడం లేదు. ఇబ్బందిగా ఉంటోంది. దుర్వాసన వస్తోంది. **-కాలనీ వాసులు**

✔ చర్యలు తీసుకుంటాం. మురుగునీరు పోయేలా చూస్తాం. **-వివేకానంద, కార్యదర్శి, దుగ్గిరాల -న్యూస్‌టుడే, దుగ్గిరాల**

? మంగళగిరి నవులూరు రైల్వేగేటుకు వెళ్లే మార్గంలో కాల్వ పొంగి మురుగు రహదారిపైకి చేరుతోంది. దీనివల్ల ఆమార్గంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. పరిసర ప్రాంత వాసులకు దుర్వాసన వస్తోంది. **-వెంకాయమ్మ, నవులూరు రోడ్డు, మంగళగిరి.**

✔ ఆప్రాంతాన్ని పరిశీలించి మురుగు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకుంటాం. **-అలీంషా, నగరపాలక కమిషనర్, మంగళగిరి. -మంగళగిరి, న్యూస్‌టుడే**

? గ్రామంలో రహదారుల పక్కన పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగి దోమల బెడద ఎక్కువైంది. **-సురేంద్ర, మల్కాపురం.**

✔ పారిశుద్ధ్య కార్మికులతో కలుపు మందు చల్లించి రహదారుల వెంట గడ్డి, పిచ్చి మొక్కలను శుభ్రం చేయిస్తాం. **-సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి, మల్కాపురం. -తుళ్లూరు, న్యూస్‌టుడే**

సాగుభూమి లెక్కలు ఇక పక్కా!

ఖరీఫ్ నుంచి డిజిటల్ సర్వేకు రంగం సిద్ధం

ఈ- పంట నమోదు చేస్తున్న వ్యవసాయశాఖ అధికారిణి(పాతచిత్రం)

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ-పంట నమోదు ఇష్టానుసారం చేయడంతో కుప్పలు తెప్పలుగా తప్పులు దొర్లాయి. వ్యవసాయేతర భూమిని కూడా సాగుభూమిగా నమోదు చేయడంతో అక్రమాలకు అవకాశం ఏర్పడింది. సాగుభూమి ఎంత, వ్యవసాయేతర భూమి ఎంత అనేది స్పష్టత లేకపోయింది. ఈనేపథ్యంలో 2025 ఖరీఫ్‌లో డిజిటల్ క్రాప్ సర్వేలో ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

◆ సాగుకు యోగ్యం కాని వ్యవసాయేతర, ప్రభుత్వ భూములను తొలగించి వ్యవసాయానికి అనువైన భూముల వివరాలు సర్వేలో నమోదు చేయనున్నారు. ప్రస్తుత వర్గీకరణలతోపాటు ఐదేళ్లుగా పంట వేయని బీడు భూముల వర్గీకరణ అమల్లోకి తీసుకువచ్చారు. పొలం గట్లమీద ఉండే వివిధ రకాల చెట్లు, సాగు చేసిన పంటను సర్వేలో చేర్చారు. వ్యవసాయ పంటలను మండల వ్యవసాయాధికారి, ఉద్యాన పంటలను ఉద్యానాధికారి, సాగుకు యోగ్యం కాని ప్రభుత్వ భూములను తహసీల్దారు పరిశీలించాల్సి ఉంటుంది. ఈ-పంట సర్వే చేయాల్సిన భూముల సర్వే నంబర్లు వ్యవసాయాధికారి, ఉద్యాన శాఖ అధికారుల లాగిన్‌కు వచ్చాయి. రైతు సేవా కేంద్రం సిబ్బంది చేసిన సర్వేలో తిరస్కరించిన భూములకు సంబంధించి సరైన కారణాలను ఆన్‌లైన్లో నమోదు చేయాలి. తిరస్కరణకు గురైన సర్వే నంబర్లను రైతుల నుంచి అర్జీలు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారు. భూమి యజమానితోపాటు కౌలు రైతు వివరాలు సర్వేలో నమోదు చేయాలి. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయినప్పుడు బీమా పొందాలంటే ఈ-పంట నమోదే కీలకం. భూమి యజమానికి బీమా వర్తిస్తుంది. పొలం కౌలుకు ఇస్తే ఆ పరిహారం కౌలు రైతుకు దక్కుతుంది.

నమోదు చేయనున్న సర్వే నంబర్లు మండలాల వారీగా..

మండలం	సర్వే నంబర్లు
గ్రామీణ గుంటూరు	32,820
కాకుమాను	35,824
ప్రత్తిపాడు	25,020
వట్టిచెరుకూరు	20,000
పెదనందిపాడు	21,743

• ప్రతి సర్వే నంబరు వివరాలు నమోదు

గతంలో ఈ-పంటలో రైతులు వచ్చి నమోదు చేసుకునే వారు. ఇప్పుడు ప్రతి సర్వే నంబరులోని పంటను డిజిటల్ సర్వేలో నమోదు చేయాలి. పంట సాగు చేస్తే వివరాలు నమోదు చేస్తాం. సాగు చేయకపోతే ఈ ఏడాది సాగు చేయడం లేదా..ఎన్నాళ్ల నుంచి చేయడం లేదు..వంటి మూడు రకాల వర్గీకరణతో వివరాలు నమోదు చేస్తాం.

- షేక్ సుగుణ బేగం, మండల వ్యవసాయాధికారిణి, ప్రత్తిపాడు

గురుపౌర్ణమి వేడుకలకు సిద్ధం

పెదనందిపాడు: గురు పౌర్ణమి సందర్భంగా గురువారం వేడుకల నిర్వహణకు స్థానిక శిర్డీ సాయి మందిరం కమిటీ వారు శోభాయమానంగా అలంకరించి సిద్ధం చేశారు. బాబా సందర్భంగా బాబా మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించేందుకు సమస్త ఏర్పాట్లు చేసినట్లు కమిటీ, గ్రామస్థులు తెలిపారు.

మార్కెట్ యార్డు పాలకవర్గం నియమిస్తూ ఉత్తర్వులు జారీ

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 16న జారీ చేసిన ఉత్తర్వుల్లో కమిటీ ఛైర్మన్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఎమ్మెల్యే రామాంజనేయులు గౌరవ ఛైర్మన్‌గా, ఛైర్‌పర్సన్‌గా అమీనాబాద్‌, మరో 18 మంది సభ్యులతో పాలకవర్గాన్ని ప్రకటించింది. వైస్ ఛైర్మన్‌గా నార్నె వీరవరప్రసాద్, సభ్యులతోపాటు వట్టిచెరుకూరు మండలానికి చెందిన సొసైటీ అధ్యక్షులు ఒకరు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మార్కెటింగ్ శాఖ అధికారి, ప్రత్తిపాడు సర్పంచి రమాదేవి, జిల్లా మార్కెటింగ్ అధికారి సత్యనారాయణచౌదరి పాలకవర్గంలో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

వట్టిచెరుకూరు: అనంతవరప్పాడు నుంచి గుంటూరుకు అక్రమంగా తరలిపోతున్న 45 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎస్సై బాబురావు కథనం ప్రకారం సీ రామాంజనేయులు ఉత్తర్వుల మేరకు వీరంగిపురానికి చెందిన మేడా రాంబాబు టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పైపులైన్ పనులు ప్రారంభం

తాడేపల్లి: వడ్డేశ్వరంలో మంత్రి లోకేశ్ సహకారంతో రూ.14.70 లక్షలతో చేపట్టిన తాగునీటి పైపులైను పనులను తెదేపా నాయకుడు మధుసూదనరావు, బాబు బుధవారం ప్రారంభించారు.

మురుగునీటి వెతలు తీరాయ్

దుగ్గిరాల నేరెళ్ల డొంకలో మురుగునీరు పోయేందుకు ఏర్పాటు చేసిన పైపులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల రైతులకు మురుగునీటి వెతలు తీరాయి. మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో రైతులకు ఉపయోగపడే డొంక రోడ్లు బాగు చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా నేరెళ్ల డొంకలో కొత్తగా గ్రావెల్ వేసి చదును చేశారు. ఇప్పుడు రైతులకు వ్యవసాయ ఉత్పత్తులు తెచ్చుకునేందుకు ఇబ్బంది లేకుండా పోయింది. ఇదే మార్గంలో చుట్టుపక్కల పొలాల్లోని మురుగు నీరు పోయేందుకు అవకాశాలు లేవు. దీంతో ఎక్కువ వర్షం పడినప్పుడు నీరు నిలిచి రైతులు ఇబ్బందులు పడ్డారు. దీన్ని అధిగమించేందుకు తూములు ఏర్పాట్లు చేశారు. ఫలితంగా ఇప్పుడు సమస్య తీరినట్లయింది.

వినతికి స్పందించి..సమస్యలు ఆలకించి..

పెదనందిపాడు, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నాగులపాడు ఎస్టీకాలనీ వాసులు తహసీల్దార్ హేనాప్రియకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఆమె వెంటనే స్పందించి ఆ కాలనీని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు కాల్వలో మురుగు పారుదల నిలిచి పోవడంతో దోమలతో ఇబ్బంది పడుతున్నామని, తాగునీరు సరఫరా కావడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని, విషసర్పాలు తిరుగుతున్నాయని సమస్యలు ఏకరవు పెట్టారు. అందుకు ఆమె మురుగు కాల్వల్లో వెంటనే పూడిక తీయించాలని, వీధి దీపాలు వేయించాలని, తాగునీరు సరఫరా చేయాలని కార్యదర్శి శ్వేతను ఆదేశించారు.

చంద్రబాబు పాలనతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

స్వర్ణభారతినగర్‌లో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, కార్పొరేటరు స్మిత పద్మజ తదితరులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చంద్రబాబు పాలనతోనే స్వర్ణాంధ్ర లక్ష్యం నెరవేరుతుందని అందరూ భావిస్తున్నారని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. బుధవారం తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం, దొండపాడు గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. సామాజిక పింఛన్లు, టిడ్కో గృహాలు, తాగునీరు, సైడు కాల్వల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు మైనేని గిరిజ, ధనేకుల వెంకట సుబ్బారావు, సుధీర్, అనిల్, దామినేని శ్రీనివాసరావు, బండ్ల పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

అబ్బరాజుపాలెంలో ప్రదర్శనగా ఇంటింటికీ వెళుతున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, కూటమి నాయకులు

పేదల అభ్యున్నతికి కృషి

స్వర్ణభారతినగర్(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్నివర్గాల పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టరు బూర్ల రామాంజనేయులు చెప్పారు. స్వర్ణభారతినగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందించి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం పథకాన్ని ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంత మందికి అందించామని వివరించారు. కార్పొరేటరు స్మిత పద్మజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తమల్లాయపాలెం(ప్రత్తిపాడు): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తారని తెదేపా మండల అధ్యక్షుడు శివరామ ప్రసాద్ చెప్పారు. ప్రత్తిపాడు మండలం కొత్తమల్లాయపాలెంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు డి.భాగ్యారావు, నాయకులు కుర్రిసుబ్బారెడ్డి, కాసు పెంటారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

15న మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం

మంత్రి లోకేశ్‌ను కలిసిన మార్కెట్ కమిటీ ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం ఈనెల 15న సాయంత్రం జరగనుంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఛైర్మన్‌గా నియమితులైన ఉన్నం ఝాన్సీరాణి, వైస్ ఛైర్మన్‌గా నియమితులైన శిరసాని రవికిషోర్, పాలకవర్గ సభ్యులు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆమోదం మేరకు ప్రమాణ స్వీకార తేదీని ఖరారు చేశారు.

అమ్మవార్లకు సారె సమర్పణ

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ముట్లూరు గ్రామంలోని దేవాలయాల్లో అమ్మవార్లకు భక్తులు ఆషాఢ మాసం సందర్భంగా బుధవారం సారె, చీరెలు సమర్పించారు. గ్రామంలోని మహిళలు ఉపవాస దీక్షలతో శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం నుంచి బయలు దేరి, గ్రామంలోని మొత్తం 14 దేవాలయాలకు వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సారె, చీరెలు సమర్పించారు.

సహకార సొసైటీల ఛైర్‌పర్సన్ల నియామకం

వట్టిచెరుకూరు: సహకార సంఘాలకు ప్రత్యేక పరిపాలన కమిటీలను నియమించినట్లు ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు. వట్టిచెరుకూరు సహకార సంఘం ఛైర్‌పర్సన్‌గా చిరుమామిళ్ల నరసింహారావు, సభ్యులుగా దూపాటి వీరయ్య, యంగ్రపాటి సముద్రాలు, లేమల్లెపాడు సంఘం ఛైర్‌పర్సన్‌గా పాతూరి కృష్ణారావు, సభ్యులుగా గంగసాని తిరుపతయ్య, కాకుమాను నిర్మల, కారంపూడిపాడు సహకార సంఘానికి తోట అప్పయ్యను ఛైర్‌పర్సన్‌గా, సభ్యులుగాగేరా సుజాత, తుమ్మల రత్తయ్యలను నియమించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

పెదనందిపాడు: అబ్బినేనిగుంటపాలెం సహకార సంఘ ఛైర్‌పర్సన్‌గా ఎస్.పార్వతి, సభ్యులుగా కట్టా రాజు, షేక్ సాంబయ్యలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఉండవల్లిలో కార్మిక సంఘాల ప్రదర్శన

తుళ్లూరులో..

ఫిరంగిపురంలో..

పెదనందిపాడులో..

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

వాడవాడలా గళమెత్తిన కార్మికలోకం

ప్రత్తిపాడులో వినతిపత్రం అందజేస్తూ...

న్యూస్‌టుడే బృందం: కార్మికులు సాధించుకున్న చట్టాలను కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళగిరి, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో బుధవారం హక్కుల రక్షణ కోసం కార్మికులు గళమెత్తారు. వివిధ రంగాల కార్మికులు, స్కీమ్ వర్కర్లు ఎక్కడికక్కడ సమ్మె చేసి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ ఉక్కు, విద్యుత్తు, రైల్వేలు వంటివి ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడం సరికాదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనివిధానం ఉండాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు అందజేయాలని నినాదాలు చేశారు.

పాఠశాలల సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి

దుగ్గిరాల బాలికల ఉన్నత పాఠశాలలో టీచర్ల సన్నాహాలు

ప్రత్తిపాడు: జడ్పీ పాఠశాల ల్యాబ్‌లో కంప్యూటర్లను పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏ ఏపీసీ పద్మావతి, ఎంఈవో రమాదేవి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయసమావేశం (మెగా పీటీఎం 2.0) జరిపేందుకు సన్నాహాలు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ కార్యక్రమాలు జరగనున్నాయి. దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని అన్ని విద్యాసంస్థల్లో తల్లిదండ్రులతో పరస్పరం చర్చించడం ద్వారా విద్యార్థుల ప్రగతి గురించి మాట్లాడనున్నారు. గతేడాది ఇచ్చిన సమగ్ర పురోగతి నివేదికపై చర్చించేందుకు ఉపాధ్యాయులు సమాయత్తమయ్యారు. దీంతో పాటు ఒకరోజు తల్లిదండ్రులు పాఠశాలలో ఉత్సాహంగా గడిపేలా వారికి వివిధ ఆటలు ఆడించేందుకు సన్నాహాలు చేశారు. ఎవరికి వారు ఫొటో బూత్‌లు ఏర్పాటు చేసుకున్నారు. దానిలో పిల్లలు, వారి తల్లిదండ్రులు కలిసి ఫొటోలు దిగేలా ఫ్రేమ్‌లు ఏర్పాటు చేశారు. పిల్లలకు మెనూ ప్రకారం ఏమి పెడతారో వాటినే తల్లిదండ్రులందరికీ మధ్యాహ్నభోజనంగా పెట్టేలా ఎండీఎం ఏజెన్సీలను సిద్ధం చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలూ ఏర్పాటవుతున్నాయి.

ఆహ్వాన పత్రికలతో అబ్బినేనిగుంటపాలెం ఎంఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెదనందిపాడు: పెదనందిపాడు మండలంలోని పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. పాఠశాలలను అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆవరణలను శుభ్రం చేయడంతో పాటు పాఠశాలలకు తోరణాలు కట్టారు. చూడముచ్చటగా అలంకరించారు. తల్లిదండ్రులకు స్వాగతం పలికేందుకు సిద్ధం చేశారు. అబ్బినేనిగుంటపాలెం ఎంఆర్‌జడ్పీ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (ఎంపీటీఎం) ఆకృతిలో విద్యార్థులు కూర్చొని అలరించారు. ఆహ్వానపత్రికలు ప్రదర్శించారు.

ప్రత్తిపాడు: మెగా పేరెంట్స్ మీటింగ్‌ను గురువారం అన్ని పాఠశాలల్లో సమర్థంగా నిర్వహించాలని ఎస్ఎస్ఏ ఏపీసీ పద్మావతి చెప్పారు. ప్రత్తిపాడులోని బీఆర్ జడ్పీఉన్నత పాఠశాలలో ఏర్పాట్లను బుధవారం ఏపీసీ పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్, పాఠశాల తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్.అలీషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుళ్లూరు: మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి గౌరవంగా ఆహ్వానం పేరుతో తుళ్లూరు మండలంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిండ్రులకు ఆహ్వాన పత్రికలు పంపారు. పిల్లల విద్య, వికాసం తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించడానికి ఇది సదవకాశమని ఆహ్వాన లేఖల్లో తుళ్లూరు

గుట్కాలు విక్రయిస్తే చర్యలు

పెదనందిపాడు: సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం కింద బుధవారం అన్నపర్రులోని పాఠశాలల సమీపంలోని దుకాణాలను ఎస్సై మధుపవన్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. దుకాణాల్లో గుట్కాలు, పాన్ పరాగ్, సిగిరెట్లు ఎట్టి పరిస్థితులలో విక్రయించరాదని యజమానులను ఆయన ఆదేశించారు. ఒకవేళ విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పాన్ దుకాణాల్లో తనిఖీలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో పాన్ దుకాణాలను ఎస్సై వెంకటరవి బుధవారం తనిఖీ చేశారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో సిగిరెట్లు, గుట్కాలు వంటివి విక్రయించకూడదని ఆయన చెప్పారు. అలా విక్రయించే వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. రేవేంద్రపాడు, తుమ్మపూడి, మోరంపూడిలలో ఆయన తనిఖీలు చేపట్టారు. పెదపాలెం, పెదకొండూరుల్లో స్కూళ్లకు 50 మీటర్ల దూరంలోనే ఇలాంటి విక్రయాలు గతం నుంచీ జరుగుతున్నాయి. ఈ గ్రామాలను తనిఖీ చేసినపుడు వాటిపై నిశిత దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

మోతాదుకు మించి పురుగుమందులు వాడొద్దు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పొనుగుపాడు, మునగపాడులో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు వెంకటలక్ష్మి, వెంకటరాములు మాట్లాడుతూ మోతాదుకు మించి ఎరువులు, రసాయన మందులు వాడితే భూమి సహజ స్వభావం కోల్పోతుందని తెలిపారు. దీంతో అనేక రకాలుగా నష్టం జరుగుతుందని తెలిపారు. పంటలో గులాబి రంగు, కాయతొలుచు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి వాసంతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రైతులకు అందాలంటే పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు.

వర్షాభావ పరిస్థితుల్లో జాగ్రత్తలపై అవగాహన

తుళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెదపరిమి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలంబడి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి లాం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీలలిత వాణి, రాజేష్‌చౌదరి, డీఆర్సీ రాజవంశీ హాజరయ్యారు. గ్రామంలోని పత్తి పొలాన్ని పరిశీలించి వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఫలితాలను అనుసరించి ఎరువులు, పోషకాలు అందించి సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రేవేంద్రపాడు వద్ద నిలిచిన ట్రాఫిక్..ప్రజలకు ఇబ్బందులు

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: రేవేంద్రపాడు వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువగా ఉంటున్నాయి. బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలో ప్రజలు చాలా ఇబ్బందిపడ్డారు. కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. తెనాలి-విజయవాడ దారిలో వచ్చే వాహనాలు, వంతెన మీద నుంచి వచ్చే వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. అర్ధగంటకు పైగా వాహనచోదకులు అవస్థలు పడ్డారు. స్కూళ్లు, విశ్వవిద్యాలయాల బస్సులు, అదే సమయంలో వివిధ కార్యాలయాలకు, పనులకు వెళ్లేవారి వాహనాలు అధికసంఖ్యలో ఉంటున్నాయి. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అక్కడ పోలీసు సిబ్బంది ఉంటే ట్రాఫిక్ స్తంభించినా క్రమబద్ధీకరించగలుగుతారని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతోనే బాధలు పడుతున్నామంటూ ఒక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు

ద్విచక్ర వాహనంపై కొండచిలువ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి జెండాచెట్టు వద్ద కొండచిలువ ద్విచక్రవాహనం ఎక్కడం ఆ ప్రాంతవాసుల్లో భయాందోళనలకు దారితీసింది. సలీమ్ అనే ప్రయివేటు ఉపాధ్యాయుడు తన ద్విచక్ర వాహనాన్ని మంగళవారం ఇంటి ముందు నిలిపారు. వర్షానికి తడవకుండా ఓ పాత గోతాన్ని కప్పారు. మరుసటిరోజు బుధవారం వాహనం తీసేందుకు వెళ్లి కప్పిన గోతాన్ని తొలగించగానే కొండచిలువ పైకి లేచింది. దీంతో ఒక్కసారిగా ఉపాధ్యాయుడు వెనక్కు తప్పుకునే క్రమంలో పక్కనే ఉన్న సైడు కాల్వలోకి పడిపోయి స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు అక్కడకు చేరుకుని కొండచిలువను చంపడంతో ఆ ప్రాంతవాసులు ఊపిరిపీల్చుకున్నారు.

కావలెను
అనుభవజ్ఞులైన కంప్యూటర్ ఆపరేటర్స్ (F) ఆఫీసు & కలెక్షన్ చూసుకోవటానికి ఎగ్జిక్యూటివ్స్ (M), టూవీలర్ మెకానిక్ హెల్పర్ కావలెను. సంప్రదించవలసిన టైమింగ్స్ : 10.30 AM to 5.00 PM సంప్రదించండి.
A.S.Y.ఫైనాన్సియర్స్
గౌతమ్ బుద్ధా రోడ్, మంగళగిరి
Ph: 96669 83377, 88856 62788

క్యాటరింగ్ రంగంలో ఉత్తమం.. సర్వీసులో అత్యుత్తమం...
25 సంవత్సరాలుగా దినదిన ప్రవర్ధమానంగా కస్టమర్ల మన్ననలు పొందుతున్న "మీ" (మా) సంస్థ
గురు పౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ మౌర్య క్యాటరర్స్ బృందావన్ గార్డెన్స్, 4వ లైన్, గుంటూరు
వివాహాలకు, వినోదాలకు ఆధునిక హంగులతో ఏర్పాటు చేయబడిన
శ్రీ మౌర్య కన్వెన్షన్ జేకేసీ కాలేజ్ రోడ్, గుంటూరు
ప్రొ: పోలిశెట్టి బాలుబ్రహ్మం సెల్: 99899 55535
Customer Satisfaction is Our Strength

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
శ్రీ వెంకటత్రివేణి ఫ్లైయాష్ బ్రిక్స్ ఇండస్ట్రీ
ప్రొ: బత్తుల శ్రీనివాసరావు
సాయిబాబాగుడి రోడ్, నవులూరు, మంగళగిరి మండలం
Ph: 9490924998; 9440257228

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి (KBR)
RPI (A) AP State President
All India Farmer's Wing President
All India Environment
National Vice President, National Environment Award గ్రహీత

(c) eenadu

గుంటూరు తూర్పు

జిల్లా రెడ్‌క్రాస్‌కు పురస్కారాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: సామాజిక సేవ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లా రెడ్‌క్రాస్‌కు పురస్కారాలు లభించాయి. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన రెడ్‌క్రాస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని, వైస్ ఛైర్మన్ పి.రామచంద్రరాజు పురస్కారాలు అందుకున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతి, 2023-24 ఆర్థిక సంవత్సరానికి తృతీయ ఉత్తమ జిల్లాగా గుంటూరు రెడ్‌క్రాస్‌కు అవార్డులు వరించాయి.

ధర వరలు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 34, వంగ 28, బెండ 29, పచ్చిమిర్చి 57, కాకర 38, క్యారెట్ 46, క్యాబేజీ 23, బీర 24, దొండ 40, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 42, దోస 20, పొట్ల 23, చామదుంప 28, మునగ 10, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 38, కీర 48, క్యాప్సికం 73, అల్లం 58, ఫ్రెంచి బీన్స్ 84, సొర 12, అరటి 7. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

గోరంట్ల పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా సోమశేఖర్

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల ప్రాథమిక సహకార పరపతి సంఘం ఛైర్‌పర్సన్‌గా ఘంటసాల సోమశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు సహకార శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పీఏసీఎస్ ద్వారా రైతులకు త్వరితగతిన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. తనను ఛైర్‌పర్సన్‌గా నియమించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

★ శారదాకాలనీ ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు రెండ్రోజులుగా తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు శ్రీను నాయక్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు.

స్పందనకు వందనం

★ ఆదిత్యనగర్ మూడోలైన్ సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీరు కదలక సమస్యలు వస్తున్నాయని స్థానికుడు కిరణ్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్య ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాలువల్లో పూడికలు తీయించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

వేలానికి వెళ్తారా?

■ తెరపైకి కొల్లి శారద మార్కెట్ వ్యవహారం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

పాతగుంటూరు నందివెలుగు రోడ్డులోని కొల్లి శారద హోల్‌సేల్ మార్కెట్ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈసారైనా అధికారులు వేలం పాట నిర్వహిస్తారా? లేదా? అన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం ఉన్న 81 దుకాణాలకు గతేడాది మే నెలాఖరుతో గడువు ముగిసింది. అప్పట్లోనే వేలం నిర్వహించాల్సిన అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు. ఈలోగా పలువురు దుకాణదారులు ప్రత్యామ్నాయం చూసుకునేవరకు గడువు ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. స్పందించిన కోర్టు వారికి మూడు నెలల సమయం ఇచ్చింది. అనంతరంరెవెన్యూ విభాగంలోని కొందరు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కుమ్మక్కై దుకాణాలను ఖాళీ చేయించలేదు. మార్కెట్ వ్యవహారంపై పలుమార్లు కౌన్సిల్ సమావేశంలో చర్చ కూడా నడిచింది. చేసేది లేక అధికారులు. . వ్యాపారులకు నోటీసులు ఇచ్చి దుకాణాలను ఖాళీ చేయాలని ఆదేశించారు. కానీ.. వీరు పట్టించుకోలేదు. జీఎంసీకి నామమాత్రపు అద్దె చెల్లిస్తూ వస్తున్నారు. గడువు పూర్తయినందున ఎట్టకేలకు అధికారులు స్పీకింగ్ ఆర్డర్ జారీ చేశారు. దుకాణాలను తప్పకుండా ఖాళీ చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

తెరచాటు మంతనాలు..

దుకాణాలకు వేలం నిర్వహిస్తే.. ఒక్కో దుకాణానికి సుమారుగా రూ. 5 లక్షల వరకు గుడ్‌విల్ రూపంలో జీఎంసీకి రూ. 4 కోట్లకుపైగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. పలువురు దుకాణదారులు, ప్రజాప్రతినిధులు.. కొందరు అధికారులతో కుమ్మక్కై వేలానికి వెళ్లనీయకుండా మంతనాలు జరుపుతున్నారు. దుకాణాలను తమకే దక్కేలా వాటిని నవీకరించాలని కోరుతున్నారు. తప్పనిసరిగా ఖాళీ చేయాలని స్పీకింగ్ అర్డర్లు ఇచ్చిన అధికారులు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ లత, ఎస్సైలు షరీఫ్, తిరుమలేశ్వరరావు

గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: గంజాయి విక్రయం కేసులో ఇద్దరు యువకులను గుంటూరు-1 ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం సీఐ లత నిందితుల వివరాలను తెలిపారు. శివనాగరాజుకాలనీకి చెందిన బత్తుల గోపీ డిగ్రీ, రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన కార్తికేయ బీటెక్ చదివారు. చెడు స్నేహాలతో గంజాయికి బానిసయ్యారు. ఈఎస్ అరుణకుమారి ఆదేశాలతో సీఐ లత ఎస్సైలు షరీఫ్, తిరుమలేశ్వరరావు నగరంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినప్పుడు.. శివనాగరాజుకాలనీకి వెళ్లే మార్గంలోని అన్నమయ్యనగర్ 2వ వీధిలో గోపీ, కార్తికేయ గంజాయి సేవిస్తూ కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని, విక్రయానికి సిద్ధంగా ఉంచిన గంజాయి పొట్లాలు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో వారు ఆదే ప్రాంతంలో విక్రయాలు చేస్తున్నట్లు తేలిందని సీఐ చెప్పారు. తనిఖీలలో సిబ్బంది పూర్ణచంద్రరావు, బసవేశ్వరరావు, వీరాంజనేయులు, చినగోపి, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

వృద్ధుడి మృతిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వైకాపా పాత కార్యాలయం ముందు నడక దారిలో వృద్ధుడు మృతి చెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు ప్రాథమికంగా దర్యాప్తు చేశారు. అతని పేరు, వివరాలు తెలియకపోవడంతో కేసు నమోదు చేశామని, సమాచారం తెలిసినవారు కొత్తపేట పోలీసులను సంప్రదించాలని సీఐ వీరయ్య తెలిపారు.

ప్రజల్లో నూరుశాతం సంతృప్తి

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన పట్ల ప్రజలు నూరుశాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం 14వ డివిజన్‌లో నిర్వహించిన సందర్భంగా ఆయన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. క్రమం తప్పకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ అందుతున్నందుకు అవ్వాతాతలు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారన్నారు. అనారోగ్యంతో ఏ ఒక్కరూ బాధ పడకూడదని ఏడాదిలో 200 మందికి రూ.2.50 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేశామని వివరించారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లె ఈశ్వర్, కార్పొరేటర్ వేముల జ్యోతి, తెదేపా నాయకులు దేవళ్ల వెంకట్, వహీద్, ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

నిబంధనల మేరకు నిర్మాణాలుండాలి

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో నూతన భవన నిర్మాణాలు ప్లాను అనుమతుల మేరకే జరగాలని కమిషనర్ శ్రీనివాసులు సూచించారు. బుధవారం ఏటీ అగ్రహారం, వెంకటరమణ కాలనీ, రామిరెడ్డినగర్, ఎన్జీవో కాలనీ, శ్యామలనగర్ ప్రాంతాల్లో ఓసీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాల కొలతలు పరిశీలించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఆక్యుపెన్సీ ధ్రువపత్రం జారీ చేయబోమని హెచ్చరించారు.

కదలనివ్వరు.. వెళ్లనివ్వరు

ఎన్నాళ్లీ ట్రాఫిక్ అవస్థలు

న్యూస్‌టుడే – నెహ్రూనగర్

గుంటూరు సర్వజనాసుపత్రి, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇరుకైన రహదారుల్లో వరుసగా ఆటోస్టాండ్లు ఉండడంతో సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. ప్రయాణికులు రైల్వేస్టేషన్ లోపలకు వెళ్లాలనికి.. ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు బయటకు రావాలనికి చాలా ఇబ్బందిగా ఉంటోంది. వీరి కోసం డ్రైవర్లు పోటీపడి ఆటోలను అడ్డంగా నిలుపుతున్నారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రి (జీజీహెచ్)కి నిత్యం పెద్దఎత్తున రోగులు వస్తుంటారు. ఈ ఆసుపత్రి ఎదురుగా అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతున్నారు. ఓపీ విభాగానికి వెళ్లడానికి ప్రవేశద్వారం ముందు అడ్డంగా ఆటోలు ఉండడంతో జనం నరకం చూస్తున్నారు.

రైల్వేస్టేషన్ లోపలకు వెళ్లే ద్వారం వద్ద బారులు తీరిన వాహనాలు

అసలే ఓపీ విభాగం రహదారికి మలుపులో ఉంది. దీనికి తోడు రోడ్డుపైనే ఆటోలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య రెట్టింపవుతోంది. ద్విచక్రవాహనాలతో పాటు కనీసం పాదచారులు సైతం అడుగు వేయలేని పరిస్థితి. ఓపీ గేటు ఎదుట ఆటోలు అడ్డంగా ఉండడంతో గర్భిణులు, బాలింతలు, నడవలేని స్థితిలో ఉన్నవారు నానా అవస్థలు పడుతున్నారు. రైల్వేస్టేషన్‌లోకి వెళ్లి, వచ్చే మార్గాలు, జీజీహెచ్ ఓపీ గేటు ఎదుట వాహనాలు భారీగా బారులు తీరడంతో మెడికల్ కళాశాల రోడ్డు, కలెక్టరేట్, ఏసీ కళాశాల నుంచి వచ్చే వాహనదారులు నాజ్‌సెంటర్, కొత్తపేట, ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లలేక నానా యాతన పడుతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం ముందుకు కదల్లేని పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో ఇక్కడ పోలీసులు ఉండేవారు. దీనివల్ల కాస్తైనా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పేవి. గత కొద్ది రోజులుగా వారెవరూ కనిపించడం లేదు.

నేటి నుంచి చాతుర్మాస్య వ్రతాలు ప్రారంభం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఏటుకూరురోడ్డులోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 10 నుంచి సెప్టెంబరు 7 వరకు వైశ్య కులగురువు శ్రీవామనాశ్రమ మహా స్వామిజీచే 22వ చాతుర్మాస్య వ్రతం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తటవర్తి రాంబాబు తెలిపారు. బుధవారం అమ్మవారి దేవస్థానంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం గురుపూర్ణిమ సందర్భంగా ఉదయం 10 గంటలకు నామ సంకీర్తన, 11 గంటలకు వేదవ్యాస పూజ, చాతుర్మాస్య సంకల్పం, 12 గంటలకు స్వామీజీ దర్శనం, రాత్రి 7 గంటలకు శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి మహాపూజ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నేరెళ్ల హరి, ఎల్ఎస్ఆర్ ఆంజనేయులు, గుడివాడ రవీంద్ర, కోట శేషగిరి, మహంకాళి శ్రీను, జుజ్జూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా తీగలు

నెహ్రూనగర్ 1వ వీధిలో బుధవారం విద్యుత్తు స్తంభానికి కట్టిన తీగలు కిందకు వేలాడటంతో స్థానికులు ఆందోళన చెందారు. ఇటుగా కొత్తపేట, అరండల్‌పేట, సీతానగర్, ఆర్టీసీకాలనీ, మంగళదాస్‌నగర్, బుచ్చయ్యతోట, నెహ్రూనగర్ తదితర ప్రాంతాలకు పెద్దసంఖ్యలో జనం రాకపోకలు సాగిస్తుంటారు. కిందకు జారిన వాటిలో ఇంటర్నెట్‌తోపాటు కరెంట్ తీగలు ఉన్నట్లు స్థానికులు పేర్కొన్నారు. విద్యార్థులను తీసుకొని ద్విచక్రవాహనాలపై వెళుతున్న క్రమంలో తీగలు కిందకు తాకడంతో భయాందోళన చెందారు. **- న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

విద్యుత్తు ఆదా ఇంటే ఇదా?

నగరంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక జనం ఇబ్బందులు పడుతుంటే గుంటూరువారితోటలో పగటి వేళ వెలుగుతున్నాయి. ఓ పక్క విద్యుత్తు ఆదా చేయాలని అధికారులు చెబుతున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పలు వీధుల్లో వాటిని ఆర్పడం లేదు.

- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

కరెంటు స్తంభాల పునరుద్ధరణ పనులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మెడికల్ కళాశాల నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో నడిరోడ్డుపై కూలిపోయిన కరెంట్ స్తంభాల పునరుద్ధరణ పనులను ఆ శాఖ అధికారులు, సిబ్బంది వేగవంతం చేశారు. బుధవారం ఆ మార్గంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేశారు. వాటికి విద్యుత్తు తీగల అనుసంధానం పనులు చేపట్టారు. ఆ ప్రాంతంలో కరెంట్ సరఫరా పునరుద్ధరించటానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

స్తంభాలకు విద్యుత్తు తీగలను అనుసంధానం చేస్తున్న సిబ్బంది

కార్మికుల ప్రయోజనాలు విస్మరిస్తున్నారు

పట్నంబజారు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ప్రయోజనాలను విస్మరించాయని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం సార్వత్రిక సమ్మెకు ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు సంఘీభావం తెలిపాయి. ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, నేషనల్ మజ్దూర్ అసోసియేషన్, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో పి.వి.జి.రవిశంకర్, రామకృష్ణ, ఆర్.శ్రీనివాసరావు, అమర్నాథ్, సుబ్బారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా నినాదాలు చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

పనిగంటలు తగ్గించాల్సిందే

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భాజపా ప్రభుత్వం లేబర్‌కోడ్ పేరుతో కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తోందని సీపీఎం నగర కార్యదర్శి కె. నళినీకాంత్ ఆరోపించారు. కార్మిక సంఘాల పిలుపునకు మద్దతుగా బుధవారం మిర్చియార్డు కార్మికులు పెద్దసంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. కోల్డుస్టోరేజ్‌లు, మిర్చియార్డు, మిర్చి లావాదేవీలు స్తంభి… చినట్లు నాయకులు తెలిపారు. ముఠా కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర శాసన చట్టం తీసుకురావాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు విష్ణు, గోవిందరావు, కోటిబాబు, రమణ, అప్పలనాయుడు, భాస్కర్, ఆదినారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

సమ్మెల్లో మిర్చి కార్మికులు, నళినీకాంత్, విష్ణు, గోవిందరావు, కోటిబాబు

గ్రీన్ గుంటూరు లక్ష్య సాధనకు కృషి: మేయర్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో 5 లక్షల మొక్కలు నాటడం ద్వారా గ్రీన్ గుంటూరు సాధనకు కృషి చేస్తున్నామని మేయర్ కోవెలమూడి రవీంద్ర చెప్పారు. బుధవారం మిషన్ గ్రీన్, రహదారులపై ఆక్రమణల తొలగింపులో భాగంగా కాకానిరోడ్డు, నందివెలుగురోడ్డు, పొన్నూరురోడ్డు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నసీర్, కమిషనర్ శ్రీనివాసులుతో కలిసి పర్యటించారు. డివిజన్లవారీగా ప్రభుత్వ స్థలాలు, పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ప్రధాన, అంతర్గత రహదార్ల వెంట మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంగడిగుంట ముస్లిం శ్మశాన వాటికను పరిశీలించి వీధిలైట్ల ఏర్పాటు, పిచ్చిమొక్కల తొలగింపు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు.

బాబా మందిరంలో ఆకట్టుకున్న సంకీర్తనగానం

గుంటూరు సాంస్కృతికం: రెడ్డిపాలెం రోడ్డు ఆదిత్య నగర్ ఒకటో లైన్‌లోని సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమ ఉత్సవాలు జరుగుతున్నాయి. రెండో రోజు కేవీ సాయిబాబు శర్మ ఆధ్వర్యంలో బుధవారం స్వరరాగసుధ భక్తి సంకీర్తన కార్యక్రమం జరిగింది. కృష్ణకుమారి, ఆర్వీఎల్ నరసింహారావు గానాలాపన చేశారు.

ఓటర్ల జాబితాల రూపకల్పనలో బీఎల్‌వోల పాత్ర కీలకం

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: పారదర్శక ఎన్నికలకు, కచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడంలో బీఎల్‌వోలే కీలకమని కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం కౌన్సిల్ హాల్‌లో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతిపారం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి క్లెయిమ్‌కు ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. శిక్షణ అనంతరం బీఎల్‌వోలకు పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పశ్చిమ ఈఆర్‌వో, అదనపు కమిషనర్ ఓబులేసు, ఏఈఆర్‌వోలు డి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాస్, రాంబాబు, సూరజ్‌కుమార్, సూపరింటెండెంట్ పద్మనాభరావు, డీటీ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ బిజినెస్ ఆఫీస్-గుంటూరు
3వ అంతస్తు, రామ్స్ ప్రీమియ, 17/1, అరండల్‌పేట,
గుంటూరు-522 002. ఫోన్: 80085 52536.

ఆవరణ కావలెను

ఆంధ్రప్రదేశ్, గుంటూరు సిటీలోని లక్ష్మీపురం బ్రాంచి (11094)యొక్క షిఫ్టింగ్ కొరకు, ఆవరణను లీజుకు తీసుకునే నిమిత్తం ఎస్‌బిఐ వారిచే ఆఫర్లు కోరబడుతున్నవి. ఆవరణ సుమారు 3000-3500 చ.అడుగుల కార్పెట్ ఏరియాతో ముఖభాగం ఆకట్టుకునేవిధంగా వుండాలి. అన్ని సౌకర్యాలతో వాహనాల కొరకు తగినంత పార్కింగ్ ప్రదేశం వుండవలెను. ప్రస్తుతమున్న బ్యాంకు ఆవరణ నుండి 1 కిమీ. పరిధిలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో బ్యాంకుకు ఆవరణ కావలెను.

ఆసక్తిగల పార్టీలు ఎస్‌బిఐ వెబ్‌సైట్ "https://bank.sbi/portal/web/home/procurement-news" నుండి టెక్నికల్ మరియు ప్రైస్‌బిడ్‌ల కొరకు నమూనాను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు 17-07-2025న మ.గం.3.00లోగా టెండరుదారుల పేరు మరియు చిరునామాతో "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్‌బిడ్" అని వీటిని విడివిడిగా సీల్డు కవర్లపై స్పష్టంగా ఉదహరించి సమర్పించవలెను.

ఏవిధమైన కారణాలు తెలపకుండానే ఏదేని/అన్ని ఆఫర్లు తిరస్కరించేందుకు బ్యాంకు హక్కు కలిగియున్నది.

రీజనల్ బిజినెస్ ఆఫీస్-గుంటూరు
తేది : 09-07-2025 సం/- రీజనల్ మేనేజర్

సేవలు ప్రశంసనీయం

పట్నంబజారు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీమ్ సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా విలువైన సేవలు అందించిన డాక్టర్ డి. తుకారాం నిబద్ధత, చిత్తశుద్ధి ప్రశంసనీయమని సీజీహెచ్ఎస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టీసీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. గుంటూరు సీజీహెచ్ఎస్‌లో నాలుగేళ్లపాటు పని చేసి విజయవాడకు బదిలీపై వెళ్తున్న డాక్టర్ డి.తుకారాంను నగరంపాలెంలోని వెల్ఫేర్ సెంటర్లో బుధవారం ఘనంగా సత్కరించారు. సీజీహెచ్ఎస్ లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు గుమ్మడి సీతారామయ్యచౌదరి, ఆయేషా బేగం, మురళి, రామారావు, రత్నరాజు, వెంకటేశ్వర్లు, నందమణి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ తుకారాంను సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ టీసీహెచ్ కోటేశ్వరరావు, గుమ్మడి సీతారామయ్యచౌదరి

డాక్టర్ అమృతంకు జ్ఞాపిక ఇస్తున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు, అదనపు కమిషనర్ ఓబులేసు

అందరి మన్నన అందుకున్న డాక్టర్ అమృతం

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ సీఎంవోహెచ్‌గా డాక్టర్ అమృతం అందరి మన్నన అందుకున్నారని మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. ఏలూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం కౌన్సిల్ హాల్‌లో సత్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసులు, అదనపు కమిషనర్ ఓబులేసు, డీసీలు డి. శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

గుంటూరు పశ్చిమ

ఒక్కరోజే రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కరోజే రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గళ్లా మాధవి వెల్లడించారు. స్థానిక 25, 31 డివిజన్లలోని పలు ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలకు ఆమె బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 25వ డివిజన్‌లోని సాయినగర్ క్రాస్ రోడ్డులో రూ.50 లక్షలతో సిమెంటు రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, ఆదర్శ నగర్ రెండో లైనులో రూ.16 లక్షలతో సీసీ డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణం, సుబ్బారెడ్డినగర్ మెయిన్ రోడ్డులో రూ.49 లక్షలతో సిమెంటు రోడ్లు, 31వ డివిజన్‌లో ఏటీ అగ్రహారం ఒకటి, రెండు క్రాస్ రోడ్లలో రూ.35 లక్షలతో డ్రెయిన్ల నిర్మాణానికి భూమి పూజ చేశామని వివరించారు. ఇప్పటికే ఏటీ అగ్రహారం రోడ్డు విస్తరణ, జీరో లైను పనులు ప్రారంభమయ్యాయన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గాలం వెంకటేశ్వర్లు, అడపా మాణిక్యాలరావు, సంజయ్, దాసరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా సోమశేఖర్

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల ప్రాథమిక సహకార పరపతి సంఘం ఛైర్‌పర్సన్‌గా ఘంటసాల సోమశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు సహకార శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పీఏసీఎస్ ద్వారా రైతులకు త్వరితగతిన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. తనను ఛైర్‌పర్సన్‌గా నియమించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఆకట్టుకున్న సంకీర్తనగానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రెడ్డిపాలెం రోడ్డు ఆదిత్య నగర్ ఒకటో లైన్‌లోని సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమ ఉత్సవాలు జరుగుతున్నాయి. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా కేవీ సాయిబాబు శర్మ ఆధ్వర్యంలో బుధవారం స్వరరాగసుధ భక్తి సంకీర్తన కార్యక్రమం జరిగింది. కృష్ణకుమారి, ఆర్పీఎల్ నరసింహారావు తదితరులు గానాలాపన చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త కోటేశ్వరరావు.. కేవీ సాయిబాబు శర్మ తదితర కళాకారులను సత్కరించారు.

రోడ్డుపైకి ర్యాంపులు కట్టేస్తున్నా పట్టదా?

గోరంట్ల, న్యూస్‌టుడే

రూ.లక్షలు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నా.. వాటిపై ర్యాంపులు నిర్మిస్తుండడంతో ప్రయోజనం లేకుండా పోతున్నాయి. పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో గుత్తేదారులు మమ అనిపిస్తున్నారు. కొన్ని పనుల్లో నాణ్యత లేక నెలల వ్యవధిలోనే సిమెంట్ రోడ్లు సైతం దెబ్బతింటున్నాయి. ఇటీవల నగరాలు, అన్నపూర్ణనగర్, శ్రీరాంనగర్ తదితర ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. వాటి నాణ్యతను పట్టించుకునేవారు కరవయ్యారు.

☛ అన్నపూర్ణనగర్‌లో సుమారు ఆరు నెలల కిందట అడ్డరోడ్డు నిర్మించారు. ప్రస్తుతం అక్కడ రోడ్డుపై చిన్నపాటి నెర్రలిచ్చాయి. ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారనడానికి ఈ రోడ్ల నిర్మాణాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అన్నపూర్ణనగర్ 5వ లైనులో రోడ్డు పైవరకు వేసిన ర్యాంపులతో కనిపించని డ్రెయిన్

వర్షం నీరు వెళ్లేదెలా..?

అన్నపూర్ణనగర్ 5వ లైనులో రోడ్డు నిర్మించిన వెంటనే పలు నివాసాల యజమానులు గేటు నుంచి రోడ్డు వరకు ర్యాంపులు నిర్మించేశారు. కనీసం వర్షపునీరు కాలువల్లోకి వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా నిర్మిస్తుండడంతో వర్షాకాలంలో నీరు రోడ్లపైనే నిలిచిపోతుందని స్థానికులు అంటున్నారు. కొన్నిచోట్ల రోడ్లు నిర్మించి అప్రోచ్‌లు వేయకుండా వదిలేస్తుంటే.. మరికొన్నిచోట్ల అప్రోచ్ స్థానంలో ర్యాంపులు కట్టేసి కాలువలను పూర్తిగా మూసేస్తున్నారు. ఫలితంగా కాలువలో మురుగు నీటి పారుదల లేక పూడిక తొలగించే వీలుండడం లేదని పారిశుద్ధ్య కార్మికులు పేర్కొంటున్నారు. నాణ్యత, ప్రమాణాలు పాటించకపోతే కొత్తగా వేసిన రోడ్లు కూడా నెలల వ్యవధిలోనే అధ్వానంగా మారే ప్రమాదం ఉంది. నగరపాలక సంస్థ అధికారులు పనుల పర్యవేక్షణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 34, వంగ 38, బెండ 29, పచ్చిమిర్చి 57, కాకర 46, బీర 45, క్యాబేజి 23, క్యారెట్ 46 దొండ 39, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 36, దోస 20, సొర 14, పొట్లకాయ 19, అరటికాయ 7, చామదుంప 26, బీట్‌రూట్ 38, కీరదోసకాయ 48, బీన్స్ 84, క్యాప్సికమ్ 73, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 30, అల్లం 58, వెల్లుల్లి 110. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ఆర్యవైశ్యుల సామాజిక సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యులు సంపాదనలో కొంత సమాజంలోని పేదలకు వెచ్చించడం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్లా మాధవి కొనియాడారు. స్థానిక కాకాని రోడ్డులోని ఏఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో మద్దు రామకృష్ణయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడి జన్మదినం సందర్భంగా బుధవారం 300 మంది పేద వృద్ధులకు రూ.400 చొప్పున నెల నెల పింఛను అందజేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ మద్దు రామకృష్ణయ్య ఛారిటబుల్ ట్రస్ట్ నిరంతరం చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు రామకృష్ణయ్య మాట్లాడుతూ వాసవీమాత ఆశీస్సులతో ఐదేళ్లుగా వృద్ధులకు పింఛను రూ.లక్షలాది అందజేసినట్లు చెప్పారు. వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు మద్దు జయలక్ష్మి, భావన్నారాయణ, డాక్టర్ దేవీప్రియ, శ్రీమన్నారాయణ, హర్షిత, సత్యవతి, హనుమ, నంబూరి కృష్ణమూర్తి, యమున, వై.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

97042 53525, 80085 74897

కాలువల్లో పూడికతీత: గుంటూరుపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు.

చెత్త తొలగింపు: సాంబశివపేట ప్రధాన వీధుల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి సిబ్బందిని పంపి చెత్త తొలగించారు.

? ఏటీ అగ్రహారం 13వ లైనులో మూడు రోజులుగా విద్యుత్తు తీగల నుంచి నిప్పురవ్వలు పడుతున్నాయి. తీగలు తెగిపడితే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. **- ఎస్ఎం సుభాని**

✔ గాలులకు తీగల మధ్య రాపిడి వల్ల నిప్పురవ్వలు పడుతున్నాయి. వెంటనే సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం.
- నరసింహారావు, లైన్ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, నగరంపాలెం

బొల్లేపల్లి దంపతులకు గురుపూజ సత్కారం

సత్యనారాయణ, లలితాంబలను సత్కరిస్తున్న యడ్లపాటి అశోక్‌కుమార్ తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యానగర్ మూడో లైనులోని శ్రీసాయినాథ సన్నిధానంలో గురు పూర్ణిమ ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయినాథుడికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. మందిరంలో గురుపూజ ఉత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, వేద పండితులు యాగాలు నిర్వహించిన బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులను యడ్లపాటి అశోక్‌కుమార్, స్వరూపరాణి దంపతులు సత్కారం చేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో అలపాటి మాధవీరాజేంద్రప్రసాద్, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొని బొల్లేపల్లి దంపతులను సత్కరించారు. సాయంత్రం గ్రామోత్సవంలో కోలాటాలు, తప్పెట్లు, తాళాలు, వివిధ దేవతల వేషధారణలతో వైభవంగా సాగింది. కార్యక్రమాలను అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య, మొవ్వ సంజీవరావు, ఆవుల అప్పారావు తదితరులు పర్యవేక్షించారు.

వేలానికి వెళ్తారా?

★ జీఎంసీ ఆదాయానికి గండి కొడతారా? ★ తెరపైకి కొల్లి శారద మార్కెట్ వ్యవహారం



కొల్లి శారద హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో దుకాణాలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పాతగుంటూరు నందివెలుగు రోడ్డులోని కొల్లి శారద హోల్‌సేల్ మార్కెట్ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈసారైనా అధికారులు వేలం పాట నిర్వహిస్తారా? లేదా? అన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం ఉన్న 81 దుకాణాలకు గతేడాది మే నెలాఖరుతో గడువు ముగిసింది. అప్పట్లోనే వేలం నిర్వహించాల్సిన అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు. ఈలోగా పలువురు దుకాణదారులు ప్రత్యామ్నాయం చూసుకునేవరకు గడువు ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. స్పందించిన కోర్టు వారికి మూడు నెలల సమయం ఇచ్చింది. అనంతరం వివిధ పరిణామాల నేపథ్యంలో రెవెన్యూ విభాగంలోని కొందరు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కుమ్మక్కై దుకాణాలను ఖాళీ చేయించలేదు. మార్కెట్ వ్యవహారంపై పలుమార్లు కౌన్సిల్ సమావేశంలో చర్చ కూడా నడిచింది. చేసేది లేక అధికారులు.. వ్యాపారులకు నోటీసులు ఇచ్చి దుకాణాలను ఖాళీ చేయాలని ఆదేశించారు. కానీ.. వీరు పట్టించుకోలేదు. జీఎంసీకి నామమాత్రపు అద్దె చెల్లిస్తూ వస్తున్నారు. గడువు పూర్తయినందున ఎట్టకేలకు అధికారులు స్పీకింగ్ ఆర్డర్ జారీ చేశారు. దుకాణాలను తప్పకుండా ఖాళీ చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

తెరచాటు మంతనాలు.. దుకాణాలకు వేలం నిర్వహిస్తే.. ఒక్కో దుకాణానికి సుమారుగా రూ.5 లక్షల వరకు గుడ్‌విల్ రూపంలో జీఎంసీకి రూ.4 కోట్లకుపైగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. పలువురు దుకాణదారులు, ప్రజాప్రతినిధులు.. కొందరు అధికారులతో కుమ్మక్కై వేలానికి వెళ్లనీయకుండా మంతనాలు జరుపుతున్నారు. దుకాణాలను తమకే దక్కేలా వాటిని నవీకరించాలని కోరుతున్నారు. తప్పనిసరిగా ఖాళీ చేయాలని స్పీకింగ్ ఆర్డర్లు ఇచ్చిన అధికారులు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర

వికాస్‌నగర్ శ్రీశిర్డీ సాయి మందిరం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పాలక మండలి అధ్యక్షుడు పూర్ణచంద్రరావు పర్యవేక్షణలో పుర వీధుల్లో మేళతాళాలతో యాత్ర సాగింది. గణపతి పూజ, బాబాకు విశేష అభిషేకార్చన, ప్రత్యేక అలంకరణ జరిగాయి. ముగింపు ఉత్సవాల్లో భాగంగా గురువారం విశేష పూజలు, హారతి, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.
-న్యూస్‌టుడే, నవభారత్‌నగర్

సమ్మెకు మద్దతుగా ప్రదర్శనలు

రైల్వే స్టేషన్ ఎదుట సంఘ్ నాయకుల ప్రదర్శన

బీమా పింఛనర్ల సంఘ నాయకుల నిరసన

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు తీసుకుంటున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ.. దేశ వ్యాప్త సమ్మెకు మద్దతుగా ద.మ.రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో గుంటూరు రైల్వే స్టేషన్, కోచింగ్ డిపో తదితర ప్రాంతాల్లో బుధవారం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ్ డివిజనల్ కార్యదర్శి రమణయ్య, అధ్యక్షుడు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిపురం: సాధారణ బీమా పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ సాధారణ బీమా పింఛనర్ల సంఘం ఉప ప్రధాన కార్యదర్శి మన్నవ సాంబశివరావు డిమాండ్ చేశారు. అరండల్‌పేటలోని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ డివిజనల్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సాధారణ బీమా పింఛనర్లు నిరసన తెలిపారు. అమరావతి యూనిట్ నాయకులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

జిల్లా రెడ్‌క్రాస్‌కు పురస్కారాలు

గవర్నర్ నుంచి పురస్కారం అందుకుంటున్న రవి వడ్లమాని, పీఆర్సీ రాజు

గుంటూరు సాంస్కృతికం: సామాజిక సేవ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గుంటూరు జిల్లా రెడ్‌క్రాస్‌కు పురస్కారాలు లభించాయి. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన రెడ్‌క్రాస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని, వైస్ ఛైర్మన్ పి.రామచంద్ర రాజు పురస్కారాలు అందుకున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతి, 2023-24 ఆర్థిక సంవత్సరానికి తృతీయ ఉత్తమ జిల్లాగా గుంటూరు రెడ్‌క్రాస్‌కు అవార్డులు వరించాయి. అదేవిధంగా నగర ప్రముఖులు దక్కన్ టుబాకో కంపెనీ డైరెక్టర్ షఫిక్ ఉర్ రెహమాన్, ఎంఎల్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత మద్ది వెంకటేశ్వరరావు, శ్రీలలితా పరమేశ్వరి స్పిన్నింగ్ మిల్ డైరెక్టర్ కేవీ భాస్కరరావులకు గవర్నర్ పురస్కారాలు, జ్ఞాపికలు అందించారు.

ఉద్యోగ విజేతలకు సత్కారం

హిందూ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఎంబీఏ-హాస్పిటల్ మేనేజ్‌మెంట్ 2023-2025 బ్యాచ్‌కి చెందిన 12 మంది విద్యార్థులకు వివిధ ప్రముఖ ఆసుపత్రుల్లో ఫ్రంట్ డెస్క్, సర్వీస్, డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్లుగా ఉద్యోగాలు దక్కాయి. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ అధికారి చల్లా వైష్ణవి ఆధ్వర్యంలో విద్యార్థులను బుధవారం సత్కరించారు. **-న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం**

సేవాభావం అభినందనీయం

'సే వాట్' సంస్థ ఆధ్వర్యంలో నిర్వాహకురాలు నీరజ.. సర్వజనాసుపత్రిలో 300 మంది చిన్నారులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ, భాష్యం విద్యా సంస్థల అధిపతి భాష్యం రామకృష్ణ ఆమెను అభినందించారు. సంస్థ ప్రతినిధి మారుతీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, గుంటూరు వైద్యం**

జన్మదిన శుభాకాంక్షలు
ప్రముఖ వాణిజ్యవేత్త, నిరాడంబరులు, మా శ్రేయోభిలాషులు, పూజ్యనీయులైన శ్రీ బొమ్మిడాల భానుమూర్తి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... మీరు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ...
శ్రీ బొమ్మిడాల భానుమూర్తి గారు
ఫౌండర్ & ఛైర్మన్, BBM గ్రూప్
డా॥ వేమూరి నాగశంకర్ M.S., M.Ch.(Neurosurgery)
LEELA KARTIKEYA HOSPITALS (By V Raghavendra Hospitals)
Brain and Heart Super Specialities
Opp.Street to Sivalayam, Kothapet, Guntur-522001.
Cell: 92478 62689, 0863-2267333, 2267334
SS DINESH ADS

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ కళాభారతి చేనేత, హస్తకళా మేళా
అఖిల భారత హస్తకళా చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకం
వేదిక: శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం కల్యాణ మండపం, అన్నమయ్య వీధి, 5వ లైను బృందావన్ గార్డెన్స్, గుంటూరు
తేది: 03-07-2025 నుండి 20-07-2025 వరకు
ప్రవేశం ఉచితం
గద్వాల, వెంకటగిరి, మంగళగిరి, పోచంపల్లి, ఉప్పాడ, చీరాల, నారాయణపేట, కలంకారి, అజ్రక్, ధర్మవరం శారీస్, డ్రెస్ మెటీరియల్స్, బెడ్‌షీట్స్, టాప్స్, చేబ్రోలు పట్టు & కాటన్ చేనేత వస్త్రాలు మరియు ఖాదీ షర్టులు & టాప్స్ మైసూర్ రోజ్‌వుడ్, సహరాన్‌పూర్, హైద్రాబాద్ మంచి ముత్యాలు వంటి ఎన్నో రకాల ప్రపంచ ప్రసిద్ధి చెందిన హస్తకళా చేనేత వస్త్రాలు మీ ముంగిట్లో
All Holidays are Open
Exhibition Cum Sale

గురుపౌర్ణమి శుభాకాంక్షలతో
కేవలం 1 లక్ష రూపాయలకే పెళ్లి జరిపించే వేదిక
HOTEL RSD REGENCY
పెళ్లిసందడి
FREE FREE FREE FREE FREE FREE
*Terms & Conditions apply.
49-3-91, Ward No-12, Beside Sonovision, Near Jinna Tower, GUNTUR.
9182187233 & 8297941999

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మహిళామణుల ఆదరాభిమానాలతో ఈ నూతన షాపు గుంటూరు సిటీలోనే అతిపెద్ద మ్యాచింగ్ సెంటర్
★ 10 to 25% డిస్కౌంట్ కలదు.
TSR విజయ శ్రీ మ్యాచింగ్ సెంటర్
శారీస్ & డ్రస్ మెటీరియల్స్ : మహిళల వస్త్ర ప్రపంచం
గుంటూరు సిటి, కొరిటెపాడు, నాయుడుపేట 5వలైను రాములవారి గుడి లైను, 97031 10414
T.R.V.సాంబశివరావు

గురు పౌర్ణమి శుభాకాంక్షలు
క్యాటరింగ్ రంగంలో ఉత్తమం.. సర్వీసులో అత్యుత్తమం... 25 సంవత్సరాలుగా దినదిన ప్రవర్ధమానంగా కస్టమర్ల మన్ననలు పొందుతున్న "మీ" (మా) సంస్థ
శ్రీ మౌర్య క్యాటరర్స్ బృందావన్ గార్డెన్స్, 4వ లైన్, గుంటూరు
విందులకు, వినోదాలకు ఆధునిక హంగులతో ఏర్పాటు చేయబడిన
శ్రీ మౌర్య కన్వెన్షన్ జేకేసీ కాలేజి రోడ్, గుంటూరు
ప్రొ॥ పోసకల బాలసుబ్రహ్మణ్యం సెల్: 99899 55535
Customer Satisfaction is Our Strength

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
P. Nagaraju DSA
Cell : 89775 66677 83741 89775
DARSHINI FINANCIAL SERVICES
OUR SERVICES
→HOME LOANS →ABROAD EDUCATIONAL LOANS
→MORTGAGE LOANS →PROJECT FINANCE
EMail : dfservices019@gmail.com
Address : 2/18, Brodipet, Guntur.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
కీర్తిసాయి స్వగృహ క్యాటరింగ్ వారి
స్వగృహ ఫంక్షన్ హాల్
అమరావతి రోడ్, మెయిన్ రోడ్, నగరాలు, గుంటూరు. 9177779777, 93779 56789
అతి తక్కువ ప్యాకేజితో హాల్ రెంట్ మరియు ఇతర ఎటువంటి ఖర్చులు లేకుండా రుచికరమైన భోజనంతో...
అన్ని శుభకార్యములకు, ఫంక్షన్లకు, ఆర్డర్లపై సకాలంలో మీరు కోరిన విధముగా, ఉత్తమ సర్వీసుతో రుచికరమైన వంటకాలను అందించగలము.
మోపర్తి సుధాకర్
కీర్తి సాయి స్వగృహ క్యాటరింగ్
కేటరింగ్ అడ్రస్ : 1వలైన్ విష్ణునగర్, గుంటూరు
91777 79777, 93779 56789

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ సాయినాథ సన్నిధానం, విద్యానగర్, గుంటూరు

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ బిజినెస్ ఆఫీస్-గుంటూరు
3వ అంతస్తు, రామ్స్ ప్రీమియ, 17/1, అరండల్‌పేట, గుంటూరు-522 002. ఫోన్: 80085 52536.

ఆవరణ కావలెను

ఆంధ్రప్రదేశ్, గుంటూరు సిటీలోని లక్ష్మీపురం బ్రాంచి (11094)యొక్క షిఫ్టింగ్ కొరకు, ఆవరణను లీజుకు తీసుకునే నిమిత్తం ఎస్‌బిఐ వారిచే ఆఫర్లు కోరబడుతున్నవి. ఆవరణ సుమారు 3000-3500 చ.అడుగుల కార్పెట్ ఏరియాతో ముఖభాగం ఆకట్టుకునేవిధంగా వుండాలి. అన్ని సౌకర్యాలతో వాహనాల కొరకు తగినంత పార్కింగ్ ప్రదేశం వుండవలెను. ప్రస్తుతమున్న బ్యాంకు ఆవరణ నుండి 1 కిమీ. పరిధిలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో బ్యాంకుకు ఆవరణ కావలెను.

ఆసక్తిగల పార్టీలు ఎస్‌బిఐ వెబ్‌సైట్ "https://bank.sbi/portal/web/home/procurement-news" నుండి టెక్నికల్ మరియు ప్రైస్‌బిడ్‌ల కొరకు నమూనాను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు 17-07-2025న మ.గం.3.00లోగా టెండరుదారుల పేరు మరియు చిరునామాతో "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్‌బిడ్" అని వీటిని విడివిడిగా సీల్డు కవర్లపై స్పష్టంగా ఉదహరించి సమర్పించవలెను.

ఏవిధమైన కారణాలు తెలపకుండానే ఏదేని/అన్ని ఆఫర్లు తిరస్కరించేందుకు బ్యాంకు హక్కు కలిగియున్నది.

రీజనల్ బిజినెస్ ఆఫీస్-గుంటూరు
తేది : 09-07-2025 సం/- రీజనల్ మేనేజర్

ప్రథమ వర్ధంతి
ఆత్మీయత, అనుబంధాలకు నిలయంగా అందరినీ ఆప్యాయంగా పలకరించే మంచి మనస్సు కలిగిన ఆదర్శమూర్తి, భౌతికముగా మా నుండి దూరమై నేటికి సంవత్సర కాలం గడచినప్పటికీ మీ మధుర స్మృతులు ఎప్పటికీ మరువలేము.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: జాస్తి సరోజిని దేవి
కుమారులు-కోడళ్లు: జాస్తి పవన్‌కుమార్-హేమ, జాస్తి హనుమాన్ ప్రసాద్-సమీర
కుమార్తె-అల్లుడు: తాళ్ళూరి ప్రతిమ-ప్రశాంత్
శ్రీనివాస్-రమ్యశ్రీ
మనుమరాళ్లు & మనుమలు: నిహార, విహాన్, సిద్ధార్, కైవల్య
కీ॥శే॥ శ్రీ జాస్తి సాంబశివరావు గారు
రిటైర్డ్ సూపరింటెండెంట్, జిల్లాపరిషత్, గుంటూరు.
జననం : 01-01-1954 మరణం : 10-07-2024

(c) eenadu

చదువు

■ e-mail: edc@eenadu.in

పీసీబీతో ఏ అవకాశాలు?

ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు (పీసీబీ) పూర్తి చేసినవారికి యూజీ సైన్స్ రిసెర్చ్ ఓరియెంటేషన్‌లో ఏ ఉద్యోగావకాశాలుంటాయి? – ఎం.మనోజ్‌కుమార్

■ పీసీబీని సర్టిఫికెట్/ డిప్లొమా/ డిగ్రీల్లో ఏ స్థాయిలో చేశారో మీరు చెప్పలేదు. ఎలక్ట్రానిక్స్ రంగానికి చెందిన పీసీబీ కోర్సు ద్వారా విద్యార్థులు పీసీబీ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, సోల్డరింగ్, టెస్టింగ్ లాంటి సాంకేతిక నైపుణ్యాలను పొందుతారు. దీనిలో డిప్లొమా చేసినవారు మొదట టెక్నీషియన్ స్థాయి ఉద్యోగాలు చేపట్టి, డిగ్రీ పూర్తి చేసి సర్టిఫికేషన్లు, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా డిజైన్/ డెవలప్‌మెంట్/ టెస్టింగ్ ఇంజినీర్ స్థాయికి చేరుకోవచ్చు. రిసెర్చ్ ఓరియెంటెడ్ ఉద్యోగాల కోసం కనీసం పీజీ చేసి ఉండాలి.

పీసీబీలో నైపుణ్యాలున్నవారికి కింది ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి.

పీసీబీ అసెంబ్లీ టెక్నీషియన్: చిన్న, మధ్య తరహా ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో పీసీబీ అసెంబ్లీ, సోల్డరింగ్, కాంపోనెంట్ పికింగ్, ప్రొటోటైప్ డెవలప్ చేస్తారు. జూనియర్ లెవెల్ టెక్నీషియన్‌గా ప్రారంభించి అనుభవంతో సీనియర్ టెక్నీషియన్/ అసెంబ్లీ సూపర్‌వైజర్ వరకు ఎదగవచ్చు.

పీసీబీ టెస్టింగ్ టెక్నీషియన్: కొత్తగా తయారుచేసిన పీసీబీలను వివిధ ఇన్‌స్ట్రుమెంట్స్ ఉపయోగించి పరీక్షిస్తారు. సర్క్యూట్‌లో ఎక్కడ లోపం ఉందో కనుక్కొని మరమ్మతు చేయడం కూడా ఈ ఉద్యోగ బాధ్యత.

పీసీబీ ఫ్యాబ్రికేషన్ ఆపరేటర్: ఫ్యాబ్రికేషన్ యూనిట్లలో మాస్క్, ప్రింటింగ్, డ్రిల్లింగ్, ప్లేటింగ్, కోటింగ్ లాంటివాటిని పరిశీలించి మ్యానుఫ్యాక్చరింగ్, ప్రాసెసింగ్‌లో సహకరిస్తారు.

మెయింటెనెన్స్ టెక్నీషియన్: తయారీ పరిశ్రమల్లో ప్యానెల్ బోర్డ్స్ కంట్రోల్ సిస్టమ్స్ మెయింటెనెన్స్‌లో పనిచేయవచ్చు.

సర్వీస్ టెక్నీషియన్: ఎలక్ట్రానిక్స్ పరికరాల సర్వీస్ సెంటర్లలో టీవీ, యూపీఎస్, ఇన్వర్టర్, మొబైల్ ఫోన్ సర్వీసింగ్‌లలో అవకాశం ఉంటుంది. **స్వయం ఉపాధి:** చిన్న స్థాయి పీసీబీ అసెంబ్లీ యూనిట్ పెట్టి ఎల్ఈడీ బల్బులు, స్మాల్ పవర్ సప్లైస్, ఛార్జర్ సర్క్యూట్స్ లాంటి ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్లో సరఫరా చేయవచ్చు. డిప్లొమా తరవాత డిగ్రీ, ఆపై ఎంబెడెడ్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ లాంటి విభాగాల్లో పీజీ, అవకాశం ఉంటే పీహెచ్‌డీ కూడా చేస్తే పరిశ్రమల్లో, పరిశోధన సంస్థల్లో మెరుగైన ఉద్యోగం పొందవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పేరున్న ఓ సిమెంట్ కంపెనీలో ట్రెయినీగా చేరాడు రమేష్. అక్కడ ఉద్యోగులు తమ నైపుణ్యాలు, ఆలోచనలను స్వేచ్ఛగా పంచుకుంటూ తరచూ సోషల్ ఈవెంట్స్‌లో పాల్గొంటూ సంస్థ లక్ష్యాన్ని సాధించడానికి కలిసి పనిచేస్తారు ('కొలాబరేటివ్ వర్కింగ్'). రమేష్ దీనికి దూరంగా ఉండిపోవడంతో సాంకేతిక ప్రతిభ బాగున్నప్పటికీ అతడికి కొత్త ప్రాజెక్టులు ఇవ్వడం లేదు. ఆ సంస్థ సంస్కృతికి తాను అడాప్ట్ కాలేక మరో చిన్న కంపెనీలో చేరాల్సివచ్చింది.

మార్పును స్వీకరిస్తారా?

ఇలా కాకూడదంటే.. ఉద్యోగులు సంస్థ అంతర్గత, బాహ్య వాతావరణంలో సంభవించే మార్పులను స్వీకరించాలి. కొత్త పరిస్థితులకు తగినట్టు తమ పని విధానాలు, వ్యూహాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. ఈ సామర్థ్యం (అడాప్టబిలిటీ) ఉన్నవారికే కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంటాయి.

కంపెనీ పాలసీలకు అడాప్ట్ కానందున 2024-25 సంవత్సరంలో సుమారు 33 శాతం మంది ఫ్రెషర్స్ ఉద్యోగాలు కోల్పోయారని గణాంకాలు తెలియజేస్తున్నాయి.

▼ ఎకనామిక్ టైమ్స్ (హెచ్.ఆర్. వరల్డ్) 2023-24 నివేదిక ప్రకారం మొదటి పది స్థానాల్లో ఉన్న టైర్ 1 కాలేజీల్లో ఎంబీఏ చదివి కార్పొరేట్లలో జాయిన్ అయినవారిలో తొలి సంవత్సరం అట్రిషన్ (ఉద్యోగాలు మానేయడం) రేటు 40% గా ఉంది.

▼ బీటెక్, బీకాం గ్రాడ్యుయేట్లలో ఒక సంవత్సరంలోపే ఉద్యోగాలు మానేసిన (ఇన్‌ఫాంట్ అట్రిషన్) వారి సంఖ్య 33%గా ఉందని 'డెలాయిట్ సర్వే' చెపుతోంది.

ఫ్రెషర్స్ ఉద్యోగాలు మానడానికి ఉన్న కారణాల్లో సంస్థ సంస్కృతికి అనుకూలంగా తమను తాము మార్చుకోలేకపోవడం ఒక ముఖ్యమైనదని సర్వేలు తెలుపుతున్నాయి.

వీటితో తిరుగుండదు

కొత్త సవాళ్లను ఎదుర్కొని మార్పును స్వీకరించడానికి ఉద్యోగికి సహాయపడే అనేక రకాల అడాప్టబిలిటీ నైపుణ్యాలను 'సెంటర్ ఫర్ క్రియేటివ్ లీడర్ షిప్' అనే సంస్థ గుర్తించింది.

1. జ్ఞాన సంబంధ అనుకూలత (కాగ్నిటివ్ అడాప్టబిలిటీ): మారుతున్న కొత్త పరిస్థితులకు స్పందిస్తూ ఆలోచనలు, వ్యూహాలను మార్చుకోగలగడం, క్లిష్ట సమస్యలను పరిష్కరించడం, కొత్త సమాచారాన్ని త్వరగా గ్రహించి అమలు చేయడం లాంటివి. ఇవి ఉన్న ఉద్యోగులు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని ప్రాజెక్ట్ అవసరాలను సులభంగా అర్థం చేసుకోగలరు. కంపెనీల పరంగా చూస్తే.. డీవీడీల రెంటల్ సర్వీసెస్ నడిపే నెట్‌ఫ్లిక్స్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని స్ట్రీమింగ్‌కు మారి ఘన విజయం సాధించింది. ఒకప్పుడు విజయవంతమైన నోకియా మొబైల్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోలేక వెనకబడిపోయింది.

2. భావోద్వేగ అనుకూలత: అనిశ్చితిని ఎదుర్కోవలసి వచ్చినపుడు ఉద్యోగులు భావోద్వేగాలను గుర్తించి వాటిని నియంత్రించి సానుకూల వైఖరిని కొనసాగించే సామర్థ్యం. ఈ ఎమోషనల్ అడాప్టబిలిటీ ఉన్నవారు ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోగలరు. సవాళ్లు ఎదురైనప్పుడు సంయమనం కోల్పోకుండా ఉంటూ సహోద్యోగులకూ, బృంద సభ్యులకూ అండగా ఉంటారు.

3. పరస్పర అనుకూలత: విభిన్న దృక్పథాలున్న వ్యక్తులతో సమర్థంగా సంభాషించడం, వారి పనికి సహకరించడం, కలిసి పనిచేయడం. ఈ నైపుణ్యం ఉన్నవారు చురుకుగా వినడం, సానుభూతితో ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకుంటూ, ప్రతి ఉద్యోగినీ గౌరవిస్తుంటారు. నేటి 'వర్క్ ఫ్రమ్ హోమ్' పని వాతావరణంలో మానవ సంబంధాలను నిర్మించడానికి, వ్యక్తుల మధ్య విభేదాలను పరిష్కరించి సానుకూల బృంద సంస్కృతిని పెంపొందించడానికి ఈ నైపుణ్యం అవసరం.

4. సృజనాత్మక సమస్యా పరిష్కారం: ఈ నైపుణ్యం కలిగిన ఉద్యోగులు 'అవుట్ ఆఫ్ ది బాక్స్' ఆలోచనలతో జటిల సమస్యలకు ఆవిష్కరణ పరిష్కారాలను సూచించగలరు. వ్యాపార సంస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నందున సృజనాత్మక సమస్యా పరిష్కారం అనేది ఉద్యోగుల్లో అవసరమైన ప్రవర్తనగా ఉంది.

5. నిరంతర అభ్యాసం: ఎంచుకున్న రంగంలో నిరంతరం అప్‌డేటెడ్‌గా ఉంటూ కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రయత్నించడం. 'గ్రోత్ మైండ్ సెట్'తో వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనం ద్వారా అవకాశాలను చురుకుగా వెతకడం. మార్పులకు అనుగుణంగా కొత్త బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండటం.

6. ట్రెండ్‌ని అందిపుచ్చుకోవటం: మారుతున్న మార్కెట్ ట్రెండ్స్‌ను, కొత్త టెక్నాలజీని అర్థం చేసుకుని ఆ మార్పులకు అనుగుణంగా మారడం. ఇందుకు నిరంతర సాధన అవసరం.

కార్పొరేట్ ప్రపంచంలో కొత్తగా అడుగు పెట్టాలని భావించే యువతకు 'అడాప్టబిలిటీ' జీవన విధానంగా కూడా ఉండాలి. పైన పేర్కొన్న సూత్రాలను పాటిస్తూ వాటిని రోజువారీ కార్యక్రమాల్లో అలవరచుకోవాలి. అప్పుడే కార్పొరేట్ సంస్థలు ఎదురుచూసే సరైన అభ్యర్థిగా విజయవంతమైన కార్పొరేట్ కెరియర్‌ను నిర్మించుకోవడం సాధ్యం!

దొరైరాజ్
ప్రముఖ కార్పొరేట్ సంస్థలో సీనియర్ జనరల్ మేనేజర్

కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండెంట్స్

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కోస్ట్ గార్డ్.. పురుషుల నుంచి 170 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

◗ అసిస్టెంట్ కమాండెంట్ (జనరల్ డ్యూటీ - జీడీ): 140 ◗ అసిస్టెంట్ కమాండెంట్ (టెక్నికల్ - ఇంజినీరింగ్ & ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్): 30

అర్హత: జనరల్ డ్యూటీ కోసం గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినవారు. ఇంటర్మీడియట్ లేదా డిప్లొమాలో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ ఉండాలి. టెక్నికల్ బ్రాంచ్ కోసం సంబంధిత ఇంజినీరింగ్ శాఖల్లో డిగ్రీ (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితరాలు). ఫైనలియర్ విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: 21 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. కోస్ట్ గార్డ్/ఆర్మీ/నేవీ/ఎయిర్ ఫోర్స్ సిబ్బందికి, ఎస్సీ/ఎస్టీలకు 5 సంవత్సరాలు, ఓబీసీ (నాన్-క్రీమీ లేయర్) కు 3 సంవత్సరాల సడలింపు ఉంది. **మూల వేతనం:** రూ.56,100+ ఇతర అలవెన్సులు. **ఎంపిక:** 5 దశల్లో. **సీజీక్యాట్ (స్టేజ్–I):** కంప్యూటర్ బేస్డ్ పరీక్ష. **పీఎస్‌బీ (స్టేజ్–II):** అర్హతా పరీక్షలు & గ్రూప్ డిస్కషన్. **ఎఫ్ఎస్‌బీ (స్టేజ్–III):** సైకలాజికల్ టెస్ట్, గ్రూప్ టాస్క్ & ఇంటర్వ్యూ. **మెడికల్ టెస్ట్ (స్టేజ్–IV):** న్యూదిల్లీ బేస్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు. **ఇండక్షన్ (స్టేజ్–V):** మొత్తం మెరిట్ ఆధారంగా తుది ఎంపిక. ▲ పరీక్ష ఫీజు రూ.300. ఎస్సీ/ఎస్టీలకు ఫీజు ఉండదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.07.2025

వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in

వర్క్ ఫ్రమ్ హోమ్ ఇంటర్న్‌షిప్స్

కంటెంట్ అండ్ సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: బుక్స్‌యాప్ నైపుణ్యాలు: కేన్వా, ఎంఎస్-ఎక్సెల్
స్టైపెండ్: రూ.3,000-5,000 ☛ https://lnk.ink/UUvZ9

మొబైల్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: కిఫేటి హెల్త్ నైపుణ్యాలు: ఆండ్రాయిడ్, ఫైర్‌బేస్, నోడ్.జేఎస్, నోఎస్‌క్యూఎల్, రియాక్ట్, ఎస్‌క్యూఎల్
స్టైపెండ్: రూ.5,000-7,500 ☛ https://lnk.ink/nnklU

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: ట్యాక్స్‌హెల్ప్‌ప్రో నైపుణ్యం: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్
స్టైపెండ్: రూ.3,500-5,000 ☛ https://lnk.ink/UN4Vs

వీటికి దరఖాస్తు గడువు: ఆగస్టు 1

నౌకాదళంలో మ్యుజీషియన్లు

భారతీయ నౌకాదళం అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ మ్యుజీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతి విద్యార్హతతో వీటికి పోటీ పడొచ్చు. మహిళలూ అర్హులే. వాద్య పరికరాల్లో ప్రావీణ్యం ఉండాలి. ఎంపికైనవారు నాలుగేళ్లు సేవలందిస్తారు. అనంతరం వీరిలో 25 శాతం మందిని శాశ్వత ఉద్యోగానికి అవకాశమిస్తారు. అందరికీ సర్టిఫికెట్, ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతాయి.

తాజా నోటిఫికేషన్ 2025(2) ఇన్‌టేక్‌కు చెందింది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. పరీక్షల్లో ఎంపికైనవారికి శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు. వీరికి ఐఎన్ఎస్, చిలకలో ఈ సెప్టెంబరు నుంచి శిక్షణ మొదలవుతుంది.

పదో తరగతిలో పొందిన మార్కుల మెరిట్‌తో దరఖాస్తులు వడపోస్తారు. వీరు పంపిన వాద్య పరికరాల్లో ప్రావీణ్యానికి సంబంధించి సర్టిఫికెట్లు పరిశీలించి, సంతృప్తి చెందితే ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు (పీఎఫ్‌టీ), మ్యూజిక్ ఎబిలిటీ టెస్టుల కోసం పిలుస్తారు. వీటిని ఈ జులై చివరలో లేదా ఆగస్టు ప్రారంభంలో నేవీ కేంద్రాల్లో నిర్వహిస్తారు.

పీఎఫ్‌టీలో 1.6 కి.మీ. దూరాన్ని పురుషులు 6 నిమిషాల 30 సెకన్లలో, మహిళలు 8 నిమిషాల్లో చేరుకోవాలి. ఇక్కడ విజయవంతమైతే.. పురుషులు 15 పుష్ అప్స్, 15 బెంట్ నీ సిట్ అప్స్, 20 స్క్వాట్స్ పూర్తిచేయాలి. మహిళలు 10 పుష్ అప్స్, 10 బెంట్ నీ సిట్ అప్స్, 15 స్క్వాట్స్ చేయగలగాలి. ఇవన్నీ అధిగమిస్తే మ్యూజిక్ ఎబిలిటీ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో విజేతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఏ సమస్యా లేనివారిని శిక్షణ అనంతరం ఉద్యోగానికి తీసుకుంటారు.

ప్రోత్సాహకాలు

తొలి ఏడాది ప్రతి నెలా రూ.30,000 చెల్లిస్తారు. రెండో సంవత్సరం నెలకు రూ.33,000 వేతనం ఉంటుంది. మూడో ఏడాది రూ.36,500 అందుతుంది. నాలుగో సంవత్సరం రూ.40,000 ప్రతి నెలా పొందుతారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి జమవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జత చేస్తుంది. రెండూ కలిపి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీని కలిపి, అగ్నివీర్ నేవీ మ్యుజీషియన్లకు అందిస్తారు.

నాలుగేళ్ల వ్యవధి పూర్తిచేసుకున్నవారిలో ఒక్కో బ్యాచ్ నుంచి గరిష్ఠంగా 25 శాతం మందిని నేవీలో సెయిలర్ హోదాతో శాశ్వత ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. చూపిన ప్రతిభ, సంస్థ అవసరాలు ప్రామాణికంగా తీసుకుంటారు. శాశ్వత ఉద్యోగంలో అవకాశం రానివారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్/ఆంత్రప్రెన్యూర్‌షిప్ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరయ్యేలా ఏర్పాట్లు చేస్తారు. వీరు కార్పొరేట్, ప్రైవేటు సంస్థల్లో అవకాశాలు అందుకోగలరు.

ముఖ్య వివరాలు

అర్హత: పదో తరగతిలో 50 శాతం మార్కులతో పాటు, వాద్య పరికరాలపై ప్రావీణ్యం ఉండాలి. ఇందుకు సంబంధించి డిగ్రీ/ డిప్లొమా/ గ్రేడ్/ కాంపిటిషన్ సర్టిఫికెట్ వీటిలో ఏదో ఒకటి ఉండాలి. గుర్తింపు పొందిన లేదా పేరున్న సంగీత సంస్థ నుంచి సర్టిఫికెట్ అవసరం. **ఎత్తు:** 157 సెం.మీ. తప్పనిసరి. అవివాహితులై ఉండాలి. **వయసు:** సెప్టెంబరు 1, 2004 - ఫిబ్రవరి 29, 2008 మధ్య జన్మించాలి. **ఆన్‌లైన్ దరఖాస్తు గడువు:** 13.07.2025

వెబ్‌సైట్: https://www.joinindiannavy.gov.in/

తాజా ఉద్యోగ నోటిఫికేషన్లు, మిగతా ఇంటర్న్‌షిప్పుల కోసం https://epaper.eenadu.net చూడండి.

ముఖచిత్రం గుర్తిస్తేనే సరకులు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న గర్భిణులు, బాలింతలకు పోషకాహార వస్తువులను ముఖ చిత్ర గుర్తింపు (ఎఫ్ఆర్ఎస్) విధానంలో పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో జిల్లాలో ఐసీడీఎస్ అధికారులు అంగన్‌వాడీల ద్వారా నమోదు ప్రక్రియను చేపట్టారు. గతంలో ముఖ చిత్రం సరిపోకున్నా రెండు నెలల వరకు సరకులు ఇచ్చే అవకాశముంది. జులై నెల నుంచి ఎఫ్ఆర్ఎస్ అయితేనే ఇవ్వాలని ఉత్తర్వులు రావడంతో అంగన్‌వాడీలు లబ్ధిదారుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

లబ్ధిదారుకు పోషణ వస్తువులు అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

సాంకేతిక సమస్యలతో జాప్యం

సాంకేతిక సమస్యలతో నమోదు ప్రక్రియ కొంత ఆలస్యమవుతోంది. పోషణ ట్రాకర్ యాప్‌లో నమోదు చేసిన వారికి మాత్రమే అందజేస్తున్నారు. జిల్లాలో గర్భిణులు, బాలింతలతో పాటు 7 నెలల నుంచి మూడేళ్ల లోపు బాలలు కలిపి మొత్తం 56,729 మంది లబ్ధిదారులు ఉన్నారు. బాల సంజీవని యాప్ సాంకేతిక కారణాలతో పని చేయకపోవడంతో పోషణ ట్రాకర్ యాప్‌లోనే నమోదు చేస్తున్నారు.

☛ ఇప్పటికి పోషణ ట్రాకర్ యాప్‌లో 50,138 మంది (88.38 శాతం) ముఖ చిత్రాలు క్యాప్చర్ అయ్యాయి. ☛ ఈకేవైసీ 44,664 మంది (80.49 శాతం), ఆధార్ ముఖ చిత్రం 40,397 (71.21 శాతం) మందికి సరిపోయాయి. ☛ కేంద్రాలకు వచ్చిన లబ్ధిదారుల ముఖాలను అంగన్‌వాడీ కార్యకర్తలు.. వారి మొబైల్ ఫోన్‌లో పోషణ ట్రాకర్ యాప్‌లో ఫొటో తీసినపుడు ముఖ చిత్రం క్యాప్చరైతేనే సరకులు అందజేయాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ☛ గర్భిణులు, బాలింతలకు 3 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, 450 గ్రాముల నూనె, 5 లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు, 5 రకాల వస్తువులతో కూడిన పోషణ కిట్ అందజేస్తున్నారు. ☛ బాలలకు వారికి నిర్దేశించిన విధంగా రెండున్నర లీటర్ల పాలతో పాటు ఇతర వస్తువులు ఇస్తున్నారు. చిన్నారులను కూడా వారి తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకొచ్చి ఎత్తుకున్నపుడు ఫొటోలు తీసి క్యాప్చర్ అయిన తర్వాత ఇస్తున్నారు. లేకపోతే రెండు, మూడు రోజుల తర్వాత ప్రయత్నించి సరకులు అందజేస్తున్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు: పి.పి.జి.ప్రసూన, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ

పోషణ ట్రాకర్ యాప్‌లో లబ్ధిదారుల ముఖచిత్రం సరిపోతేనే సరకులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేస్తున్నాం. సాంకేతిక ఇబ్బందులు అధిగమించి ఎక్కువ మందికి అందేలా చూస్తున్నాం. 100 శాతం లక్ష్యం చేరుకునేలా ప్రయత్నిస్తున్నాం. ముఖ చిత్రాలు సరిపోని 68 మందిని ప్రత్యేకంగా పరిగణించి వారికి అంగన్‌వాడీలు సరకులు ఇచ్చారు.

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు 'ఎపిక్స్' దోహదం

నంబూరు (పెదకాకాని): ప్రస్తుత సాంకేతికతతో పోటీ పడేలా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు 'ఎపిక్స్' దోహదపడుతుందని అమెరికాకు చెందిన పర్డ్యూ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ విలియమ్స్ వోక్స్ తెలిపారు. నంబూరులోని వీవీఐటీయూ (వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ)లో బుధవారం ఏర్పాటు చేసిన 'ఎపిక్స్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా పది విశ్వవిద్యాలయాలు ఎంపిక కాగా.. అందులో వీవీఐటీయూకి స్థానం దక్కిందని ఛాన్స్‌లర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. కమ్యూనిటీ సర్వీసెస్ ప్రోగ్రాంలో భాగంగా వీవీఐటీయూ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల గురించి వివరించారు. వోక్స్ మాట్లాడుతూ.. వీవీఐటీయూ, పర్డ్యూ యూనివర్సిటీ విద్యార్థులు కలిసి పర్యావరణం, మానవ సేవలు, విద్య తదితర అంశాల్లో సమస్యలను.. డిజైన్ థింకింగ్ ద్వారా పరిష్కారాలు చూపే అవకాశం ఉందని తెలిపారు. వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, ప్రిన్సిపల్ వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ కె.గిరిబాబు, సీఎస్పీ సంధానకర్త భక్తాసింగ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వోక్స్‌ని సత్కరిస్తున్న ఛాన్స్‌లర్ విద్యాసాగర్ తదితరులు

మాస్టర్‌మైండ్స్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ అండ్ ఇండియా మంగళవారం ప్రకటించిన సీఎంఏ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారని ఆ సంస్థ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. బ్రాడీపేటలోని సంస్థ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో పి.సాయిరాఘవేంద్రరెడ్డి 4వ ర్యాంకు, ఎం.గాయత్రి శ్రావ్య 5, సి.మైత్రిక 6, బి.మహేశ్వర్ 6, టి.మనోజ్ఞ 8, పి.కౌశిక్‌రాజ్ 8, ఎ.విజిత 8, కె.పూర్ణచందు 9, కె.దీక్షిత్ 9, ఎస్.సాత్విక 10, టి.గౌతమ్‌కుమార్ 10 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.

హరిత నగరం... అమరావతి

రూపుదిద్దేందుకు నిర్మాణ సంస్థలతో సీఆర్డీఏ సమావేశం

విజయవాడ(గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : రాజధాని అమరావతిని పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ చర్యలు ప్రారంభించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని హరిత నగరంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతిలోని భవనాలను గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో నిర్మించాలని నిర్ణయించింది. కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంతో పాటు ఉష్ణోగ్రతలను అదుపులో ఉంచడం, సంప్రదాయ సౌర విద్యుత్తు వినియోగం, విద్యుత్తును ఆదా చేసే ఉపకరణాలు, సామాగ్రి ఉపయోగించడం, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నదే సీఆర్డీఏ ముఖ్య లక్ష్యం. గాలి, వెలుతురు వచ్చేలా నిర్మాణాలు చేపడితే.. విద్యుత్తు వినియోగం తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఆయా అంశాలపై విజయవాడ, గవర్నర్‌పేటలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో బుధవారం మూడు నిర్మాణ సంస్థలతో సమావేశం నిర్వహించింది. సీఆర్డీఏ అదనపు కమిషనర్ మల్లారపు నవీన్ నేతృత్వం వహించారు. చెన్నైకు చెందిన ఎలా గ్రీన్ బిల్డింగ్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కన్సల్‌టెంట్స్, ముంబయికు చెందిన ఎసన్షియల్ ఇండియా గ్రీనిడ్జ్ ఎనలటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడకు చెందిన చినోయ్ డిజైన్ సర్వీసెస్ సంస్థలు.. గ్రీన్ బిల్డింగ్ అంశంపై తయారు చేసిన ప్రాజెక్టులు, యాక్షన్ ప్లాన్‌ను వివరించాయి. అమరావతిలో ప్రస్తుతం ఉన్న భవన నిర్మాణాలతో పాటు త్వరలో నిర్మించే హౌసింగ్ డెవలప్‌మెంట్స్‌పై ఎడ్జ్ (ఎక్స్‌లెన్స్ ఇన్ డిజైన్ ఫర్ (గ్రేటర్ ఎఫీషియన్సెస్) విధానంలో నిర్మాణాలు చేపడతామని వివరించారు. గ్రీన్ బిల్డింగ్ నిర్మాణాలతో ప్రజారోగ్యం మెరుగవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని సీఆర్డీఏ అధికారులు వెల్లడించారు.

గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌పై నిర్మాణ సంస్థలతో చర్చిస్తున్న సీఆర్డీఏ అదనపు కమిషనర్ మల్లారపు నవీన్

రైతేరాజు

క్యాలీఫ్లవర్ సాగులో మెలకువలు

క్యాలీఫ్లవర్ సాగులో మెలకువలను ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త వి.మంజువాణి తెలియజేశారు. ఈ పంటకు చల్లని వాతావరణం అవసరం. స్వల్పకాలిక రకాలకు జులై, ఆగస్టు నెలలు అనువైనవి. బాగా నీరు ఇంకే గరప నేలలు పంట సాగుకు అనుకూలం. విత్తనాన్ని సన్నని ఇసుకతో కలిపి మడుల్లో నారు పోసి, 30-35 రోజుల తరువాత నాటు వేయాలి. ఎరువుల యాజమాన్యానికి... హెక్టారుకు సుమారు 40-50 కిలోల భాస్వరం, 50 కిలోల పొటాష్ ఎరువును ఆఖరి దుక్కిలో వేయాలి. తరువాత హెక్టారుకు 60-80 కిలోల నత్రజనిని మూడు సమాన భాగాలుగా చేసి, తొలిసారి నారు నాటిన 25-30 రోజులకు, రెండోసారి 50-60 రోజులకు, మూడోసారి 75-80 రోజులకు వేయాలి. ఫలితంగా హెక్టారుకు దాదాపు 20 టన్నుల దిగుబడి పొందవచ్చు.

– ఘంటసాల, న్యూస్‌టుడే

రాయితీపై విత్తనాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ శాఖ రైతులకు రాయితీపై వరి, మినుములు, కందుల విత్తనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. 25 కిలోల వరి విత్తనాల ధర మార్కెట్లో రూ.1075 కాగా రూ.125 రాయితీ పోను మిగిలిన రూ.950 చెల్లించాల్సి ఉంటుంది. మినుములు, కందుల విత్తనాలను 30 శాతం రాయితీతో అందించడానికి ఏర్పాట్లు చేసింది. ఎకరం నుంచి ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులు ఈ విత్తనాలను తీసుకోవచ్చు. కావాల్సిన వారు తమ ప్రాంతాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సంప్రదిస్తే వారు వివరాలు నమోదు చేసి విత్తనాలు అందజేస్తారు.

మూడు దశల పరీక్షల అనంతరం: వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందుతున్న విత్తనాల నాణ్యత విషయంలో పొరపాట్లకు తావు లేకుండా మూడు దశల పరీక్షలు నిర్వహిస్తున్నారు. తొలిగా ఏపీ సీడ్స్ విభాగం, అటుపై నియోజకవర్గ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చరల్ ల్యాబ్, తుదిగా స్థానిక వ్యవసాయ అధికారులు విత్తనాలను పరీక్షిస్తారు. ఆ తర్వాతే రైతులకు చేరుతున్నాయి.

నాణ్యత విషయంలో పూర్తి భరోసా
– నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి

బహిరంగ మార్కెట్ ధర కంటే తక్కువకు, నాణ్యత విషయంలో పూర్తి భరోసాతో వ్యవసాయ శాఖ విత్తనాలను అందిస్తుంది. వరి పంటకు సంబంధించి ఈ సీజన్‌లో ఇప్పటికే 2,500 క్వింటాళ్ల వరి విత్తనాలను రైతులకు అందించాం. ఇంకా సరకు అందుబాటులో ఉంది. రాయితీపై మినుము, కందుల విత్తనాలు కూడా మా వద్ద ఉన్నాయి.

ప్రకృతి సేద్యం.. ఇచ్చెను పురస్కారం

ఆమె తొలుత కూలి పనికి వెళ్తుండేవారు. డ్వాక్రా సంఘానికి అధ్యక్షురాలిగా ఉన్నారు. ఈ క్రమంలో అవగాహన ఏర్పడి ప్రకృతి వ్యవసాయంలోకి ప్రవేశించారు. ఆమె స్వయంగా సాగు చేయడంతోపాటు పలువురికి అవగాహన కల్పించి వారిని ఈ దారిలోకి తెచ్చారు. ఆ కృషికి గాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్నారు. ఆమే ఫిరంగిపురం మండలం మునగపాడు గ్రామానికి చెందిన కృష్ణవేణి.

ఆమె పదో తరగతి చదువుకున్నారు. కరోనా సమయంలో గ్రామంలో అధికారులు ప్రకృతి సాగుపై అవగాహన కల్పించారు. అందులో ఆమె పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఇంటి దగ్గర 5 సెంట్ల ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశాను. వివిధ రకాల కూరగాయ విత్తనాలు నాటారు. సేంద్రియ పద్ధతి పాటించారు. ఇంట్లో వాడుకోగా మిగిలిన కూరగాయలు విక్రయించారు. తర్వాత గ్రామంలో 75 సెంట్లు పొలం ఏడాదికి రూ.10 వేల చొప్పున కౌలుకు తీసుకున్నారు. బెండ, గోరుచిక్కుడు, వంకాయ, టమాట, సొర, బీర, కాకర, ఆకుకూరలు వేశారు. ఘన, జీవ, నీమాస్త్రం వంటి ద్రావకాలను స్వయంగా తయారు చేసుకున్నారు. ఇందుకుగాను ఏటా పెట్టుబడి రూ.25 వేల వరకు పెట్టగా..రూ.70 వేల వరకు ఆదాయం పొందారు.

పండించిన ముల్లంగితో కృష్ణవేణి

ఉత్తమ రైతు అవార్డు: ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయంపై మంచి అవగాహన ఏర్పడి రెండేళ్లకిందట క్లస్టర్ రిసోర్సుపర్సన్‌గా చేరారు. గ్రామంలో బాగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం 30 మందికి పైగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. ఆ విధులు నిర్వర్తిస్తూనే మరో పక్క స్వయంగా సాగు చేస్తున్నారు. ఆమె ఆదర్శసాగుకు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వి.రామచంద్రరావు ఉత్తమ మహిళా రైతు అవార్డును అందజేసింది. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నుంచి అవార్డు అందుకున్నారు.

మెలకువలు తెలుసుకుని సాగు చేస్తే మేలు

వ్యవసాయ పనులన్నీ నేనే చేసుకుంటాను. చేలో పండిన కూరగాయలను పక్కనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం భోజనం పథకానికి సరఫరా చేస్తుంటా. ఏటా పంట వేయడానికి ముందు చేలో పచ్చిరొట్ట పైర్లు వేసి భూమిలో కలియదున్నుతాం. ఇది భూమికి ఎంతో మేలు చేస్తుంది. మెలకువలు తెలుసుకుని ప్రకృతి సాగు చేపడితే మంచి ఆదాయం లభిస్తుంది. వినియోగదారులు, భూమి ఆరోగ్యానికి కూడా మంచిది.

– ఫిరంగిపురం గ్రామీణం, మేడికొండూరు, న్యూస్‌టుడే

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? పత్తిని విత్తిన తర్వాత తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు ఏమిటో వివరించండి?
– మోహనరావు, బడేపురం(తాడికొండ)

సమాధానం: నల్ల నేలల్లో జులై, ఆగస్టు నెలలు పత్తిని విత్తేందుకు అనుకూల సమయం. 70 మి.మీ. వర్షపాతం నమోదయ్యాక నానుడి పదునులో విత్తనం విత్తుకోవాలి. ఎంపిక చేసుకున్న విత్తనాన్ని శుద్ధి చేసి విత్తుకుంటే పంటను చీడపీడలు, తెగుళ్ల బారి నుంచి కోపాడుకోవచ్చు.

విత్తన శుద్ధి ఇలా: ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 9 మి.లీ/ కిలో విత్తనం, సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ 10 గ్రా/ కిలో విత్తనానికి వాడాలి. లేదా ట్రైకోడర్మ విరిడె 8 గ్రా. కిలో విత్తనం లేదా కార్బాక్సిన్ 2 గ్రా. కిలో విత్తనానికి పట్టించి శుద్ధి చేసుకోవాలి.

ప్రత్యేక సూచనలు: ఇమిడాక్లోప్రిడ్‌తో శుద్ధి చేసిన విత్తనాలను విత్తడానికి ముందు నీళ్లలో నాన బెట్టకూడదు. రసం పీల్చే పురుగుల నివారణకు తొలిదశలో ఎక్కువ సార్లు మందులు పిచికారీ చేయకూడదు. తెల్లదోమ ఉద్ధృతి ఎక్కువ ఉంటే పసుపు రంగు డబ్బాలకు జిగురు పూసి ఉంచితే అవి అంటుకుపోతాయి. తెల్లదోమ ఆశించినపుడు పైరిత్రాయిడ్ మందుల వాడకాన్ని వెంటనే నిలిపేయాలి. ఒకే పురుగు మందును కాకుండా మార్చి వాడుకోవాలి. మొదటి 60 రోజుల వరకు నియోనికోటినాయిడ్ తరగతికి చెందిన మందులైన ఇమిడాక్లోప్రిడ్, ఎసిటామిప్రిడ్ లేదా థయోమిథాక్సామ్ మందులను పంటపై పిచికారీ చేయకూడదు. డైఫెన్‌థియురాన్ పచ్చదోమ, తెల్లదోమలను అదుపు చేస్తుంది.

-డాక్టర్ ఎన్.వెంకటలక్ష్మి, గుంటూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త
–న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు(గుంటూరు)

కృష్ణమ్మకు గోదారి తోడు

పోలవరం నుంచి గోదావరి జలాలు పట్టిసీమ ద్వారా బుధవారం ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్దకు చేరాయి. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కలెక్టర్ లక్ష్మీశ తదితరులు పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణమ్మకు సారె సమర్పించారు.
- ఈనాడు, అమరావతి

శాకంబరిగా పార్వతీదేవి

ఆషాఢ మాసం మూలానక్షత్రం సందర్భంగా బుధవారం యనమలకుదురు రామలింగేశ్వరస్వామి ఆలయంలోని పార్వతీ అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చన చేశారు. ఆలయ దాత, ఏపీ ధార్మిక పరిషత్తు సభ్యుడు సంగా నరసింహారావు.. భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్. భవాని తదితరులు పాల్గొన్నారు.
- యనమలకుదురు (కానూరు), న్యూస్‌టుడే

రాబడి రాక.. రాయితీ అందక..

రూ.5.54 కోట్ల బకాయిలు పెట్టిన వైకాపా

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

ఆయిల్ పామ్ రైతులకు రాయితీలు ఇవ్వకుండా గత వైకాపా ప్రభుత్వం నిండా ముంచింది. ఈ పంట సాగు చేసే రైతులకు మొక్కలు పెంచేందుకు అవసరమయ్యే ఎరువులు, వాటి సంరక్షణ, అంతర్ పంటలు వేసుకునేందుకు హెక్టారుకు రూ.10,500 నాలుగేళ్ల పాటు ప్రభుత్వం రైతులకు రాయితీగా ఇస్తుంది. వీటిని గత ప్రభుత్వంలో చెల్లించకపోవడంతో కృష్ణా జిల్లాలో సుమారు రూ.5.54కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించాలని అన్నదాతలు, మొక్కలు పంపిణీ చేసిన కంపెనీల ప్రతినిధులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కూటమి ప్రభుత్వం అయినా తమ బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ధర లేక విలవిల

ఆయిల్‌పామ్ గింజల ధరలు నిలకడగా లేక

పడిపోయాయిలా..	
నెల	₹టన్ను ధర
జనవరి	20,050
ఫిబ్రవరి	20,727
మార్చి	20,935
ఏప్రిల్	20,123
మే	18,650

గోసాలలోని ఆయిల్ పామ్ తోట

పోవడంతో కర్షకులు నష్టాలు చవిచూస్తున్నారు. ఓ వైపు పెట్టుబడులు పెరుగుతున్నా ఆ స్థాయిలో గింజల ధర మాత్రం పెరగట్లేదు. కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేద్దామనుకుంటున్నవారు సైతం సందిగ్ధంలో పడుతున్నారు.

జిల్లాలో మొత్తం 6300 హెక్టార్లలో సాగు

కృష్ణా జిల్లాలో 5900 మంది రైతులు 6300 హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. ఏటా సుమారు 80వేల టన్నులకు పైగా గెలలు వస్తున్నాయి. గత ఏడాది జూన్‌లో రూ.13,550 పలికిన ధర క్రమంగా పెరుగుతూ ఈ మార్చి నాటికి 20,935 వరకు లభించింది. మేలో రూ.18,650కు ధర పడిపోయింది. మరింత తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పెట్టుబడి కూడా రావట్లేదు.. ఆదుకోవాలి

మొక్క నాటిన నాలుగేళ్ల వరకు ఎలాంటి ఆదాయం ఉండదు. తరవాత కొద్ది మొత్తంలో దిగుబడి వచ్చినా ఏటా ఎకరానికి రూ.25వేల నుంచి రూ.40వేల వరకు ఖర్చు అవుతోంది. పెట్టుబడికి తగ్గట్టుగా టన్నుకు కనీసం రూ.25వేలు ఉంటేనే గిట్టుబాటు అవుతుంది. ధరలు స్థిరీకరించి రైతులను ఆదుకోవాలి.
–బొబ్బ వీరరాఘవరావు, రాష్ట్ర ఆయిల్‌పామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు మంచి ఫలితాలు ఇస్తోంది. అంతర్ పంటలకు వేసుకునేందుకు త్రిభుజం ఆకారంలో మొక్కలు పెట్టే విధానం ఉండేది. అంతర్ పంటలకు సులువుగా.. ఆయిల్‌పామ్ మొక్కలు దృఢంగా పెరిగేలా వీలుగా చతురస్రం ఆకారంలో మొక్కలు పెట్టిస్తున్నాం. రైతుల నుంచి ఎప్పటికప్పుడు గెలలు కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు వేస్తున్నాం. రైతులకు చెల్లించాల్సిన రాయితీ బకాయిల వివరాలు ప్రభుత్వానికి ప్రతిపాదించాం. త్వరలోనే బకాయిలు చెల్లించే అవకాశం ఉంది.
– జ్యోతి, ఉద్యానశాఖ జిల్లా అధికారి

స్వగృహ యోగం.. లక్ష్యానికి దూరం

చొరవ చూపితేనే శ్రావణ మాసానికి కొలిక్కి

ఈనాడు, అమరావతి

పేదల సొంతింటి గృహ ప్రవేశానికి ప్రభుత్వం శ్రావణమాసంలో ముహూర్తం పెట్టింది. లక్ష్యం ఉన్నతంగా ఉన్నా ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటికి 50 శాతం కూడా పూర్తి కాలేదు. మరో 15 రోజుల్లో శ్రావణమాసం మొదలు కానుండడంతో అధికారులు ప్రణాళికతో వెళ్తేనే లక్ష్యానికి చేరువ కావచ్చు.



ముచ్చింతాల(పెనుగంచిప్రోలు)లో చివరి దశకు నిర్మాణాలు

జిల్లా	లక్ష్యం	పూర్తి	పెండింగ్
కృష్ణా	10,007	3,618	6,389
ఎన్టీఆర్	10,820	5,294	5,526
మొత్తం	20,827	8,912	11,915

ఉమ్మడి జిల్లాలో వివరాలు..
మంజూరైన గృహాలు: 1,80,937
పూర్తి చేసినవి: 55,831
పైకప్పు పూర్తి అయినవి: 8,638
మొదలు పెట్టనివి: 56,110

42.8 శాతమేనా: గత తెదేపా పాలనలో అమలు చేసిన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను వైకాపా సర్కారు పట్టించుకోలేదు. నిర్మాణం చేపట్టిన వారికి ఐదేళ్ల పాటు పైసా ఇవ్వలేదు. కూటమి సర్కారు మాత్రం వైకాపా హయాంలో మంజూరైన నివాసాలకు చేయూతనిస్తోంది. ఉమ్మడి జిల్లాలో 20,827 గృహాలు పూర్తి చేసి శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. సమయం ముంచుకొస్తున్నా రూ.42.8 శాతం ఇళ్లు మాత్రమే అధికారులు పూర్తి చేయగలిగారు.

వైకాపా పాపమే.. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నిర్మాణాలు పట్టాలెక్కించినా వైకాపా పాపాలతో నిర్మాణాలు ముందుకెళ్లడం లేదు. గ్రామాలు, పట్టణాలకు పదుల కిలోమీటర్ల దూరంగా కొండలు, గుట్టలు, పొలాల్లో, శ్మశానాల్లో లేఔట్లు ఏర్పాటు చేశారు. వాటిల్లో విద్యుత్తు, రహదారులు, తాగునీరు, డ్రెయిన్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో చాలా నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయి. నిర్మాణాలు చేపట్టకపోతే పట్టాలు లాక్కుంటామని గత ప్రభుత్వం బెదిరించడంతో కొందరు మొదలుపెట్టి వదిలేశారు. రెండు జిల్లాల్లో ఇలా పునాదుల్లో వదిలిన నిర్మాణాలు వెయ్యికి పైగా ఉన్నాయి.

చొరవచూపితే సాధ్యమే.. శ్రావణమాసంలో గృహ ప్రవేశాలకు ఇంకా ప్రభుత్వం నిర్ణీత తేదీ నిర్ణయించలేదు. జులై 25 నుంచి ఆగస్టు 22 వరకు శ్రావణమాసం ఉంటుంది. ఆగస్టు మొదటివారం వరకు నిర్మాణం చేయడానికి అవకాశం ఉంది. పైకప్పు దశ, పైకప్పు పూర్తి అయిన నిర్మాణాలు రెండు జిల్లాల్లో 8,638 ఉన్నాయి. వీటిని పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారిస్తే దాదాపు 85శాతం నిర్మాణాలు పూర్తి చేయవచ్చు. సాధ్యమైనంత వేగంగా నిర్మాణాలు పూర్తి చేస్తామని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల హౌసింగ్ పీడీలు వెంకటేశ్వరరావు, రజినీకుమారి తెలిపారు.

ఇక అక్రమాలకు తావుండదు

విజయవాడ, న్యూస్‌టుడే: జెన్‌కో బూడిద తరలింపునకు టెండర్లు ఆహ్వానించి కేటాయింపులు చేయడంతో ఏళ్ల తరబడి సాగుతున్న బూడిద మాఫియాకు అడ్డుకట్ట వేసినట్లయింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎన్టీటీపీఎస్ బూడిద తరలింపు, అమ్మకాలపై జెన్‌కో యాజమాన్యం ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో చైన్నెకి చెందిన రిఫ్లెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నాగార్జున ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్షన్స్‌లు సంయుక్తంగా వాటిని మూడు సంవత్సరాలకు గానూ టెండర్లు దక్కించుకున్నాయి. అందులో డ్రై ఫ్లైయాష్‌ను రూ.89352000 లకు, హైడ్రోజన్ యాష్‌ను రూ.5420250లు ఉండగా మొత్తం రూ.9,47,72,250కు దక్కించుకున్నారు. ఎన్టీటీపీఎస్‌లో విద్యుత్తు ఉత్పాదన 1978లో ప్రారంభమైంది. అప్పటి నుంచి దశలవారీగా యూనిట్లు పెరుగుతూ వచ్చాయి. 2024 జనవరి నాటికి మొత్తం 2560 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని సంస్థ సాధించింది. అయితే నాలుగు దశబ్దాల పాటు బూడిద పేరుకుపోవడంతో కొండల మధ్య వాటి నిల్వలు ఏర్పాటు చేసి చెరువులుగా సంస్థ మార్చింది. ఫిల్లింగ్, రహదారుల ఏర్పాటు, బ్రిక్స్ తయారీలో వాడుతుండడంతో బూడిదకు డిమాండ్ పెరిగింది. దీంతో స్థానికంగా మాఫియా తయారై అధికార్లను బెదిరించి సొంత వాహనాలను పెట్టుకొని బూడిద తరలింపు కార్యక్రమాలను చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అనుమతితో జెన్‌కో చేసిన నిర్ణయం చరిత్రాత్మకం. టెండర్లు పిలిచి మూడు సంవత్సరాలకు రూ.9 కోట్లు ఆదాయాన్ని సంస్థకు చేకూరేలా చేసింది.

అక్రమార్కుల స్వాహాకార్యం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే చౌక బియ్యాన్ని పలువురు అక్రమార్కులు ఆదాయ వనరుగా మార్చేసుకున్నారు. ప్రభుత్వాలు మారినా వీరి దందా యథేచ్ఛగా సాగుతోంది. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలున్నా అధికారుల్లో చలనం ఉండట్లేదు. కొందరు నేతలకు సన్నిహితులే అక్రమార్కుల అవతారం ఎత్తడంతో బియ్యం దందాను అడ్డుకోవడంలో విఫలమవుతున్నారు. వైకాపా ప్రభుత్వంలో రేషన్ డీలర్లు.. ఎండీయూ వాహనదారుల ఆధ్వర్యంలో పేదల బియ్యాన్ని భారీగా బొక్కేశారు. ఎండీయూ వ్యవస్థ రద్దయినా అక్రమ రవాణాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడట్లేదు. గోదాములు, ఎంఎల్ఎస్ పాయింట్లలోని అధికారులతో కుమ్మక్కయి పెద్దఎత్తున దారి మళ్లిస్తున్నారు.

మిల్లుల్లో దాచి.. దర్జాగా తరలించి..

ఎవరికీ సందేహం రాకుండా బియ్యం మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని దాచేసి.. ఇతర జిల్లాలకు రవాణా చేస్తున్నారు. ట్రేడింగ్ మిల్లులకు కిలో రూ.18 నుంచి రూ.20 మధ్య దళారులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పౌరసరఫరాలశాఖ తనిఖీలు విస్మరించడం.. డీలర్లు.. ఇతర అక్రమార్కులపై 6ఏ కేసులు నమోదైనా కఠిన చర్యలు తీసుకోవట్లేదు. అధికారుల డొల్లతనంతో టన్నుల్లో రేషన్ బియాన్ని రీసైక్లింగ్.. కాకినాడ పోర్టు, కోళ్ల ఫారాలు, చేపల చెరువులకు తరలించి జేబులు నింపుకొంటున్నారు. ఇటీవల ఎండీయూ వ్యవస్థ రద్దు కావడంతో ఆపరేటర్లను కొందరు డీలర్లు పావులుగా వాడుకొంటున్నారు. ★ అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో ఎంఎల్ఎస్ పాయింట్లు, డీలర్ల ద్వారా బాపట్ల మీదుగా ఇతర జిల్లాలకు బియ్యం తరలిపోతోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు రూ.10లక్షలకు పైగా విలువ చేసే సుమారు 35 టన్నుల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఇటీవల చల్లపల్లిలో ఓ ఇంట్లో డీలర్ దాచిన 33 బస్తాల బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పలు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న వాటిని అడ్డుకోవడంతో డీఎస్పీ సహా అధికారులపై పలువురు నేతలు ఒత్తిడి చేస్తున్నారన్న ఆరోపణలు దండిగానే ఉన్నాయి. ★ మచిలీపట్నం పరిధిలో చింతగుంటపాలెంలోని ఓ రైస్‌మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన 300 బస్తాల చౌక బియ్యాన్ని ఈ నెల 8న అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ★ గత నెల 16న గుడివాడ పరిధిలోని మల్లాయపాలెంలో మినీ వ్యాన్‌లో తరలిస్తున్న 34 బస్తాల పేదల బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ★ ఇటీవల పటమట పరిధిలో ఇద్దరు ఎండీయూ ఆపరేటర్లు ఓ మహిళ వద్ద నిల్వ ఉన్న 3 టన్నుల బియ్యాన్ని కోళ్ల ఫారాలకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ★ ఇటీవల పులిగడ్డ-పెనుమూడి వారధి టోల్‌గేట్ వద్ద మచిలీపట్నం నుంచి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీపై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి 25 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఉమ్మడి జిల్లాలో వివరాలు ఇలా..		
ఏడాది	కేసులు	పట్టుకున్న బియ్యం (టన్నుల్లో)
2023	232	512.80
2024	374	1240.62
2025	120	500ఇప్పటి వరకు

యథేచ్ఛగా చౌక బియ్యం దందా

మచిలీపట్నంలోని ఓ రైస్‌మిల్లులో అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం (పాతచిత్రం)

ముగిసిన ఈసెట్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ ద్వితీయ ఏడాదిలో ప్రవేశానికి సంబంధించి నిర్వహిస్తున్న ఏపీఈసెట్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ ధ్రువీకరణ పత్రాల పరిశీలన బుధవారంతో ముగిసింది. విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెబ్ ఆధారిత కేంద్రానికి చివరి రోజున 191 మంది అభ్యర్థులు వచ్చి వారి ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకున్నారు. ఆర్మీ సంతతి విభాగంలో ఐదుగురు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో 59 మంది, ఎన్‌సీసీ విభాగంలో 81 మంది, దివ్యాంగుల కేటగిరీలో 32 మంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో 14 మంది వచ్చినట్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయ సారథి తెలిపారు.

విరుల బోణీకి.. ఆధునిక విపణి

గాంధీనగర్‌లో నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం

విజయవాడ నగరంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)తో ఆధునిక పూల మార్కెట్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. గాంధీనగర్ జి.ఎస్.రాజు రోడ్డులో 80 సెంట్లలో ఉన్న రైతుబజార్‌ను తొలగించి దాని స్థానంలో అన్ని సౌకర్యాలతో మోడల్ పూలమార్కెట్ కట్టబోతున్నారు. ఇప్పటికే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేశారు. అధికారులు, హోల్‌సేల్ పూల వర్తక సంఘం ప్రతినిధులు కలిసి కడియం పూల మార్కెట్‌ను సందర్శించి అక్కడి మౌలిక వసతులను పరిశీలిస్తారు. దేశంలోనే అధునాతనంగా మార్కెట్‌ను నిర్మించేలా నమూనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించనున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో రైల్వే స్థలంలో ఉన్న హోల్‌సేల్ పూల మార్కెట్‌ను తరలించనున్నారు. ఈ మార్కెట్‌కు ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఖమ్మం నుంచి కూడా పెద్దఎత్తున పూల వ్యాపారులొచ్చి హోల్‌సేల్‌గా కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. చాలాకాలంగా ప్రతిపాదనలు ఉన్నా ఈ మార్కెట్‌ను ఎక్కడికి తరలించాలనే విషయంలో స్పష్టత లేక అలాగే కొనసాగిస్తున్నారు. రైల్వే అభివృద్ధి పనుల్లో భాగంగా దీనిని తరలించాలని కొంతకాలంగా జిల్లా యంత్రాంగంపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలోనే గాంధీనగర్‌కు తరలించాలని నిర్ణయించారు.

90శాతం దుకాణాలు వరక్త సంఘానికే.. మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుంది. అక్కడ దుకాణాల నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని హోల్‌సేల్ పూలమార్కెట్ వర్తక సంఘమే పెట్టుకునేలా ఒప్పందం చేసుకోనున్నారు. అనంతరం 90శాతం దుకాణాలను సంఘం సభ్యులకు మాత్రమే కేటాయిస్తారు. మిగిలిన 10 శాతం దుకాణాలు ప్రభుత్వ నిర్వహణలో ఉంటాయి. స్థలాన్ని అద్దె ప్రాతిపదికన కేటాయిస్తారు. ప్రతి మూడేళ్లకు 10 శాతం చొప్పున లీజును పెంచనున్నారు.

రవాణాకు అనుకూలం.. జి.ఎస్.రాజు రోడ్డులో నిర్మించే మోడల్ పూలమార్కెట్‌కు అన్ని ప్రాంతాల నుంచి తేలికగా చేరుకునేలా రైలు, రోడ్డు మార్గం అందుబాటులో ఉంది. 2023లో ఇక్కడ రైతుబజార్‌ను ఏర్పాటు చేశారు. సమీపంలోనే కేదారేశ్వరపేటలో మరో రైతుబజార్ ఉండడంతో దీనికి పెద్దగా డిమాండ్ లేదు. కేవలం 15 స్టాల్స్ మాత్రమే రైతులు ఏర్పాటు చేస్తున్నారు. రైతుబజార్‌ను తొలగించి ఏడాదిన్నరలో హోల్‌సేల్ పూలమార్కెట్‌ను ఏర్పాటు చేయాలనేది ప్రతిపాదన. – ఈనాడు, అమరావతి

వర్తక సంఘాలతో కలెక్టర్ సమావేశం

హోల్‌సేల్ పూల మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులతో ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశ బుధవారం సమావేశమయ్యారు. మార్కెటింగ్, ఉద్యాన, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు. దేశంలోనే మోడల్‌గా పూల మార్కెట్‌ను నిర్మిస్తామని, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, వినియోగదారులందరికీ ఆమోదయోగ్యంగా ఉండబోతోందని కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుత మార్కెట్ ఎవరికీ ఇబ్బంది లేని రీతిలో తరలింపునకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నూతన మార్కెట్ వినియోగదారులతో పాటు నగరానికి వచ్చే సందర్శకులు, పర్యాటకులను ఆకర్షించే రీతిలో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు.

హరిత నగరం... అమరావతి

రూపుదిద్దేందుకు నిర్మాణ సంస్థలతో సీఆర్డీఏ సమావేశం

నిర్మాణ సంస్థలతో చర్చిస్తున్న అదనపు కమిషనర్ నవీన్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : రాజధానిని పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ చర్యలు ప్రారంభించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని హరిత నగరంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతిలోని భవనాలను గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో నిర్మించాలని నిర్ణయించింది. కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంతో పాటు ఉష్ణోగ్రతలను అదుపులో ఉంచడం, సంప్రదాయ సౌర విద్యుత్తు వినియోగం, విద్యుత్తును ఆదా చేసే ఉపకరణాలు, సామగ్రి ఉపయోగించడం, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నదే సీఆర్డీఏ ముఖ్య లక్ష్యం. గాలి, వెలుతురు వచ్చేలా నిర్మాణాలు చేపడితే.. విద్యుత్తు వినియోగం తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఆయా అంశాలపై విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో బుధవారం మూడు నిర్మాణ సంస్థలతో సమావేశం నిర్వహించింది. సీఆర్డీఏ అదనపు కమిషనర్ మల్లారపు నవీన్ నేతృత్వం వహించారు. చెన్నైకు చెందిన ఎలా గ్రీన్ బిల్డింగ్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కన్సల్‌టెంట్స్, ముంబయికు చెందిన ఎసన్షియల్ ఇండియా గ్రీనిడ్జ్ ఎనలటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడకు చెందిన చినోయ్ డిజైన్ సర్వీసెస్ సంస్థలు.. గ్రీన్ బిల్డింగ్ అంశంపై తయారు చేసిన ప్రాజెక్టులు, యాక్షన్ ప్లాన్‌ను వివరించాయి. అమరావతిలో ప్రస్తుతం ఉన్న భవన నిర్మాణాలతో పాటు త్వరలో నిర్మించే హౌసింగ్ డెవలప్‌మెంట్స్‌పై ఎడ్జ్ (ఎక్సలెన్స్ ఇన్ డిజైన్ ఫర్ గ్రేటర్ ఎఫీషియన్సెస్) విధానంలో నిర్మాణాలు చేపడతామని వివరించారు. గ్రీన్ బిల్డింగ్ నిర్మాణాలతో ప్రజారోగ్యం మెరుగవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని సీఆర్డీఏ అధికారులు వెల్లడించారు.

కేటీఎం పండుపై పీటీ వారెంట్ దాఖలు

పటమట, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గ్యాంగ్ వార్ కేసులో ప్రధాన నిందితుడు కోడూరి మణికంఠ అలియాస్ కేటీఎం పండుపై పటమట పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. గత ఏడాది పెనమలూరు పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేయడంతో కొన్ని నెలలుగా నెల్లూరు జైలులో ఉన్నాడు. పటమట పోలీస్ స్టేషన్‌లో 2023లో నమోదైన కేసులో అరెస్టు పెండింగ్ ఉండడంతో తాజాగా పీటీ వారెంట్ దాఖలు చేశారు. మంగళవారం నెల్లూరు జైలు నుంచి తీసుకువచ్చి విజయవాడలో న్యాయమూర్తి ముందు హాజరు పరచగా.. రిమాండ్ విధించారు.

ఊళ్లన్నారు.. గూళ్లూ లేవు!

లేఔట్‌లో నిలిచిన వర్షపు నీరు..

నిర్మాణంలోనే ఆగిన ఇళ్లు...

పేదలందరి సొంతింటి కల తీరుస్తానని, ఏకంగా ఊళ్లే నిర్మిస్తామని నాడు జగన్ సర్కారు ప్రగల్భాలు పలికింది. ప్రస్తుతం అక్కడ కనీసం గూళ్లూ కనిపించడం లేదు. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో ఉన్న గిలకలదిండి ప్రాంతంలో సుమారు 900 ఇళ్ల నిర్మాణానికి లేఔట్ వేశారు. విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక్క ఇంటి నిర్మాణమూ పూర్తికాలేదు. లేఔట్ మొత్తం మీద 10 నిర్మాణాలు మొదలుపెట్టినా అవీ పిల్లర్ల దశలోనే ఆగిపోయాయి. చిన్నపాటి వర్షం పడినా ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి భూమిలోకి ఇంకే పరిస్థితీ ఉండదు. అనువుగాని చోట స్థలాలు ఇవ్వడంతో ఈ పరిస్థితి ఉంది.
–ఈనాడు, అమరావతి

నడమంత్రపు సిరితో పతనం

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పటమట

సాధారణ బీమా ఏజెంటుగా ఉన్న ఆదిత్య.. యూట్యూబ్‌లో వీడియోలు చూసి ట్రేడింగ్‌పై అవగాహన పెంచుకున్నాడు. పట్టు దొరికిందని నమ్మకం కలిగిన తర్వాత దానిని ఆచరణలోకి పెట్టి పరీక్షించుకున్నాడు. 2020లో స్నేహితులు, బంధువుల నుంచి డబ్బులు పోగు చేసి స్టాక్ ట్రేడింగ్, ఫారెక్స్ ట్రేడింగ్ ప్రారంభించాడు. రెండేళ్ల తర్వాత భారీ లాభాలు కళ్లజూశాడు. దీంతో 2020 మార్చిలో ఆదిత్య నలుగురు ఏజెంట్లతో అద్వీక ట్రేడింగ్ కంపెనీ మొదలుపెట్టాడు. ప్రారంభంలో 1 నుంచి 3 శాతం వరకే ఏజెంట్లకు కమీషన్ ఇచ్చేవాడు. ఉమ్మడి కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు వ్యాపారాన్ని విస్తరించాడు. 2023 మార్చి నాటికి వ్యాపారం రూ.20కోట్లకు చేరింది. ఏజెంట్ల సంఖ్య 30కు పెరిగింది.

‘అద్విక’ మోసంలో కొత్త కోణాలు

పుట్టిన రోజు వేడుకలో నిందితుడు ఆదిత్య

అత్యాశకు పోయి 10శాతం ఎరజూపి: తక్కువ సమయంలో అధికంగా వసూలు చేయాలన్న అత్యాశతో ఆదిత్య తప్పటడుగులు వేశాడు. లక్ష్యాలు విధించి 10 నుంచి 12 శాతం వరకు కమీషన్ పెంచడంతో ఏజెంట్లు పోటీ పడి మరీ వసూలు చేశారు. దీంతో అనతి కాలంలోనే రూ.100 కోట్ల పెట్టుబడులకు సంస్థ చేరింది. కంకిపాడులోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో బుల్లితెర నటులతో భారీ కార్యక్రమం ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత నుంచి ట్రేడింగ్‌ను వదిలేసి వచ్చిన డబ్బును కమీషన్లు, వడ్డీల చెల్లింపులకే పరిమితం కావడంతో పక్కదారి పట్టడం ప్రారంభమైంది. నడమంత్రపు సిరితో కోట్లకు పడగలెత్తిన ఆదిత్య అత్యాశకు పోయి డిపాజిటర్లు, ఏజెంట్లను నట్టేట ముంచాడు. దుబాయ్‌కు చెందిన ఖబానా క్యాపిటల్‌లో ఫారెక్స్ ట్రేడింగ్ కోసం రూ.21కోట్లు వెచ్చించాడు. మల్టీ బ్యాంకులో రూ.23 కోట్లు పెట్టుబడి పెట్టాడు. ఎడాపెడా కమీషన్లు ఇవ్వడం, రూ.కోట్లలో వృథా ఖర్చులతో వ్యాపారం కుప్పకూలింది.

సలహాలిచ్చినందుకు రూ.2.16కోట్లు: మార్కెట్‌లో ఎందులో పెట్టుబడులు పెడితే లాభదాయం అని సలహాలు ఇచ్చేందుకు నాగలక్ష్మి అనే సలహాదారుని ఆదిత్య నియమించుకున్నాడు. ఆమెకు రూ.2.16 కోట్లు చెల్లించాడు. ఆమె భర్త బాలకృష్ణ ఏజెంట్‌గా చేరాడు. చాలా మందికి నష్టాలు రాగా ఇతనికి మాత్రం రూ.4కోట్లు మేర ప్రయోజనాలు దక్కడంలో ఆదిత్య కీలకపాత్ర పోషించాడు.

ఎంవోల కోసం ఏజెంట్లు: ఇప్పటివరకు 1,100 మంది పైగా డిపాజిటర్లతో 1,669 ఎంవోయూలు చేసుకున్నాడు. ఇంకా చాలా మంది ఒప్పందాలు చేసుకోలేదు. బోర్డు తిప్పేసిన వ్యవహారంతో బాధితులు ఏజెంట్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో వారు విజయవాడలోని అద్వీక కార్యాలయానికి క్యూకడుతున్నారు. బుధవారం పలువురు ఏజెంట్లు వచ్చి పోలీసుల అదుపులో ఉన్న ఆదిత్యను కలిసేందుకు ప్రయత్నించగా పంపించేశారు.

ముఖ్యమంత్రిని కలిసేందుకు యత్నం: ఈ మోసానికి సంబంధించి సీఎం చంద్రబాబుని కలిసి తమ గోడు వినిపించేందుకు పలువురు బాధితులు, ఏజెంట్లు ప్రయత్నాలు చేస్తున్నారు. సీఎం అపాయింట్‌మెంట్ తీసుకునేందుకు చూస్తున్నారు. తాము చెల్లించిన సొమ్ము వెనక్కి ఇప్పించి న్యాయం చేయమని అర్థించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది.

పోలీసులు ఏం చేస్తున్నట్లో?

వంశీని కలిసే వేదికగా పోలీస్‌స్టేషన్లు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పది రోజుల కిందట బెయిల్‌పై విడుదలైన వంశీ.. న్యాయస్థానాల షరతుల మేరకు ప్రతి బుధ, శనివారాల్లో వివిధ పోలీస్‌స్టేషన్లలో ఎస్‌హెచ్‌వోల ముందు హాజరై సంతకాలు చేయాల్సి ఉంది. బుధవారం విజయవాడలోని ఆసుపత్రి నుంచి నేరుగా హనుమాన్ జంక్షన్, వీరవల్లి పోలీస్ స్టేషన్లకు వంశీ వచ్చారు. అక్కడికి వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలించి హడావుడి చేస్తున్నారు. వీరిని స్టేషన్ గేటు బయటే నిలువరించాల్సి ఉండగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా సంతకాలు చేయడానికంటే ముందు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోనే వంశీ.. వైకాపా కార్యకర్తలను పలకరిస్తూ, కరచాలనాలు చేస్తూ ఏదో రాజకీయ పర్యటనకు వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారు. గత బుధ, శనివారాల్లోనూ వంశీ సంతకాలు చేయడానికి వచ్చిన సమయంలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నా అధికారులు అప్రమత్తం కాకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.



స్టేషన్ లోపల వంశీ సంతకం చేస్తున్నప్పుడు వెనుక..

హనుమాన్‌జంక్షన్ స్టేషన్ ఆవరణలో వైకాపా నాయకుల హడావుడి

రక్షణ కంచెపై దృష్టేది?

చెరువులో దిగి ఇప్పటికే నలుగురు మృత్యువాత

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని గుర్రపు చెరువు చుట్టూ గతంలో ఏర్పాటు చేసిన ఇనుప రక్షణ కంచెను పలు ప్రదేశాలలో తొలగించారు. గత ఐదారు సంవత్సరాలుగా చుట్టూ రక్షణగా ఇనుప కంచె ఏర్పాటు చేసి, ఉదయం నడకకు ఉపయోగపడే విధంగా గట్టును అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నా పట్టించుకున్న వారు లేరు. గతంలో చెరువులోకి దిగిన ముగ్గురు చిన్నారులు పైకి రాలేక మరణించారు. వారిలో ఒక బాలుడు మునిగిపోవడంతో మృతదేహాన్ని వెలికితీయడానికి దిగిన అతని తండ్రి కూడా మరణించాడు. ఒక పాప ప్రమాదవశాత్తు చెరువులో పడిపోగా అక్కడే ఉన్న ఒక వ్యక్తి దిగి పాపను కాపాడి ఒడ్డుకు చేర్చారు. ఆయన పైకి రావడానికి కాలు జారిపోవడంతో గట్టుపైన ఉన్న వారి సహాయంతో ఎట్టకేలకు బయటకు వచ్చారు. దీంతో అప్పటి నుంచి ఇనుప కంచె ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఇదే చెరువులో దిగిన కుక్కలు, పందులు కూడా బయటకు రాలేక చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి, చెరువు గట్టును చదును చేసి, రక్షణ వలయం ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఫెన్సింగ్ లేని గుర్రపు చెరువు గట్టు

గుర్రపు చెరువు చుట్టూ రక్షణగా ఇనుప కంచె ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలు కాపాడాలి. ఇప్పటికే నలుగురు చెరువులో దిగి ప్రమాదవశాత్తు చనిపోయారు. మరొకరికి ఆ పరిస్థితి రాకుండా పంచాయతీవారు రక్షణ చర్యలు తీసుకోవాలి.
- ఆది మహేష్, అవనిగడ్డ

చెరువు చుట్టూ రక్షణ కంచె ఏర్పాటుచేసి, మొక్కలు నాటి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. పిల్లలు రాకుండా ఏర్పాటు చేయాలి.
- ఎన్.శివరామకృష్ణ, అవనిగడ్డ

స్వామి 104 రోజుల హుండీ ఆదాయం రూ.1.12కోట్లు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో హుండీలలో 104 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు. దేవదాయ, ధర్మదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ ఎన్. వి. సాంబశివరావు, మచిలీపట్నం డివిజనల్ తనిఖీ అధికారి కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు లెక్కింపును పర్యవేక్షించారు. నగదుగా రూ.1,11,75,901, బంగారం 41.020గ్రాములు, వెండి 2.550 కిలోలు, అమెరికన్ డాలర్లు 159 ఆదాయంగా వచ్చిందని వివరించారు. సేవా సమితి భక్తులు, స్వచ్ఛంద సేవకులు, సిబ్బంది లెక్కింపులో పాల్గొన్నారు.

కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

మౌలిక వసతులు మరింత మెరుగుపరచండి

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీఓ) కె. వెంకటేశ్వర్లు అవనిగడ్డ డిపోను బుధవారం సందర్శించారు. డిపోలోని అన్ని విభాగాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మరుగుదొడ్లు, కార్గో సెక్షన్, మహిళా సిబ్బంది విశ్రాంతి గది, తాగునీరు సౌకర్యాన్ని పరిశీలించారు. మౌలిక వసతులు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని, ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మహిళలకు ఉచిత ప్రయాణం పథకం గురించి వివరించి మెరుగ్గా నిర్వహణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సీహెచ్ శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ఇంజినీర్ దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

డిపోను పరిశీలిస్తున్న డీపీటీఓ కె.వెంకటేశ్వర్లు

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి కమ్యూనిస్టు శ్రేణులు సంసిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కేవీవీ ప్రసాద్ పిలుపునిచ్చారు. గన్నవరం రాయ్‌నగర్ కల్యాణ మండపంలో నిర్వహించిన సీపీఐ జిల్లా మహాసభ బుధవారం ముగిసింది. 26వ మహాసభ సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ దుర్గాభవానీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. 2014లో ప్రధాని మోదీ ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఆగస్టు 20 నుంచి 25వరకు ఒంగోలు జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ జెండాను మాలేంపాటి కాంచనరావు ఆవిష్కరించగా.. తొలుత సంతాప తీర్మానాన్ని సురేంద్రబెనర్జీ ప్రవేశపెట్టారు. అమరవీరుల స్తూపానికి సీనియర్ నాయకుడు పెద్దువాసుదేవరావు నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, పెద్దు వెంకటరత్నం, విశాలాంధ్ర ఎడిటర్ జి.కోటేశ్వరరావు, నాయకులు దోనేపూడి శంకర్, పిచ్చియ్య, వై.నరసింహారావు, కాట్రగడ్డ రామచంద్రజోషి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీవీ ప్రసాద్ తదితరులు

పరువు నష్టం కేసు విచారణ వాయిదా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సాక్షి దిన పత్రిక, వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిపై పురపాలకశాఖ మంత్రి నారాయణ వేసిన పరువు నష్టం కేసు విచారణ వాయిదా పడింది. దేశ వ్యాప్తంగా కార్మిక సమ్మెకు న్యాయవాదులు సంఘీభావం ప్రకటించడంతో.. విజయవాడలోని లాయర్లు తమ విధులు బహిష్కరించారు. దీంతో ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానంలో విచారణకు వచ్చిన పరువు నష్టం కేసును వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

నకిలీ పవర్ టూల్స్ స్వాధీనం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీలో నకిలీ పవర్ టూల్స్ నిల్వ చేసిన గోదాములపై వన్‌టౌన్ పోలీసులు బుధవారం దాడులు చేశారు. పాతబస్తీకి చెందిన పవర్ టూల్స్ కంపెనీ డైరెక్టర్ మనోజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్ ఆర్ అప్పారావు వీధి లోని విజయశ్రీ టూల్స్ గోదాములో నకిలీ పవర్ టూల్స్ గుర్తించారు. అందులో సన్‌ఫ్లవర్ కటింగ్ వీల్ బ్లాక్స్ 1,992 బాక్సులు, పవర్ టెక్స్‌రెడ్ 400 బాక్సులు, సిటీ సర్క్యులర్స్ బాక్సులు 480 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ గురుప్రకాష్ తెలిపారు. వాటి విలువ రూ.15లక్షలు ఉంటుందన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

బహిరంగ వేలం ప్రకటన

మహిళా ప్రాంగణం, నిమ్మకూరు నందు నాలుగు ఎకరముల చేపల చెరువు మరియు 148 కొబ్బరి చెట్లు లీజునకు ఇచ్చుటకుగాను బహిరంగ వేలముపాట ది. 16-07-2025న ఉదయము 10.30 గంటలకు జరుగుచున్నది. బిడ్ వేయదలచుకున్న వారు ది. 15-07-2025న సాయంత్రము 5.00 గంటలలోపు బిడ్ వేయవలయును. బిడ్ అప్లికేషను ధర: రూ.500/-

ఇట్లు: **జిల్లా కలెక్టర్, కృష్ణా జిల్లా వారి తరఫున జిల్లా మేనేజర్, మహిళా ప్రాంగణము, నిమ్మకూరు, కృష్ణా జిల్లా, ఫోన్ నంబరు: 83339 21343.**

Endowments Department Challapalli Estate Temples
SRI SUBRAHMANYESWARA SWAMY TEMPLE
Mopidevi (V & M), Krishna District

E - PROCUREMENT TENDER

RC No.A1/21/2025, Date : 10-07-2025

Sl. No.	Description Details	Deposit Amount	Bid Document Download Dt.	Last Date of Submission of Tender Date and Time	Date and Time of Opening of e-tender
1	Compost Machine 500 kgs per day	11,450/-	09-07-2025 11.00 A.M	14-07-2025 11.00 A.M	15-07-2025 10.00 A.M

Terms and Conditions apply
Cell No. 08671-257240, 94910 00723, 95732 67759
e-mail ID: ssstemplemopidevi@gmail.com
Sd/- D.SRI RAMA VARAPRASADARAO
Deputy Commissioner & Executive Officer

నేటి నుంచి క్రికెట్ టోర్నీ

విజయవాడ క్రీడలు: ఏసీఏ (ఆంధ్రా క్రికెట్ సంఘం) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 మల్టీ డే క్రికెట్ టోర్నీ మంగళగిరి, పేరేచర్లలోని ఏసీఏ క్రికెట్ మైదానాల్లో జరుగుతుంది. టోర్నీలో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల జట్లు తలపడనున్నాయి. ఈ నెల 10వ తేదీన పేరేచర్ల మైదానంలో గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య, మంగళగిరి మైదానంలో కృష్ణా, పశ్చిమ గోదావరి జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగనున్నాయని ఏసీఏ వర్గాలు వెల్లడించాయి.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పామర్రు, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జడ్పీ సీఈవో కంధమనాయుడు అన్నారు. బుధవారం అధికారులతో కలిసి సచివాలయం -1 పరిధిలో ఇంటింటికీ తిరిగి గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితుల గురించి ప్రజలను అడిగా తెలుసుకున్నారు. ప్రతిరోజూ పారిశుద్ధ్య సిబ్బంది ఇంటికి వచ్చి చెత్త సేకరిస్తున్నారా? అని అడిగారు. ఎంపీడీవో జ్యోతి, ఈవోపీఆర్డీ కిషోర్, పంచాయతీ కార్యదర్శి సలీమ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

చెత్త సేకరణపై ఆరాతీస్తున్న జడ్పీ సీఈవో కంధమనాయుడు, అధికారులు

రెడ్ క్రాస్ సేవలు చిరస్మరణీయం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సేవలు చిరస్మరణీయం అని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ బ్రాంచి వార్షిక సమావేశం నిర్వహించారు. గవర్నర్ నజీర్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్, ప్రథమ చికిత్స శిక్షణ, ఉచిత వైద్యశిబిరాల ద్వారా రెడ్ క్రాస్ సభ్యులు అందిస్తున్న సేవలు గుర్తు చేశారు. ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ చక్రధర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తోపాటు అత్యుత్తమ సేవలు అందించిన సభ్యులకు ఈ సందర్భంగా పురస్కారం, జ్ఞాపికలు బహూకరించారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ బ్రాంచి ఆడిట్ నివేదికలకు సభ్యులు ఆమోదం తెలిపారు. సొసైటీ ఛైర్మన్ రామారావు, జనరల్ సెక్రటరీ అశ్విన్‌కుమార్, ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ఏపీ ఎక్స్‌అఫీషియో సెక్రటరీ హరిజవహర్‌లాల్ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సభ్యులతో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రకృతి సాగుతో బహుళ ప్రయోజనం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ప్రకృతి సాగు విధానం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, రైతులంతా దీనిపై దృష్టి సారించాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. బుధవారం బాపులపాడు మండలం ఆరుగొలనులో చలం ప్రసాద్ అనే కౌలు రైతు ఎకరం పొలంలో చేస్తున్న ప్రకృతి సాగును ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణం సాగు విధానంలో రసాయన ఎరువుల వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల ఖర్చు పెరగడంతో పాటు, భూసారం దెబ్బతినడం, ఆహారం, నీటి కాలుష్యం ఎక్కువైపోయిందన్నారు. ఆ తర్వాత ఆయన రేమల్లెలో బెజవాడ ఏడుకొండలు అనే రైతు 14 ఎకరాల్లో సాగు చేస్తున్న కోకో పంటను పరిశీలించారు.

ఆరుగొలనులో ప్రకృతి సాగు విధానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ

దాతల భాగస్వామ్యంతో మౌలిక వసతులు..

ప్రభుత్వ పాఠశాలల్లో దాతల భాగస్వామ్యంతో మౌలిక వసతులు సమకూరేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ బాలాజీ పేర్కొన్నారు. రేమల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో మాక్సిమస్‌ఏఆర్పీ లిమిటెడ్ సహకారంతో నిర్మించిన ఆర్వో నీటి పథకం, భోజనశాల, కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. సంస్థ ప్రతినిధి దేవినేని నన్నరామ్‌ను అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేసి వారితో కొద్దిసేపు మాట్లాడారు. గురువారం జరిగే తల్లిదండ్రుల సమావేశ నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు. ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, తహసీల్దార్ మురళీకృష్ణ, జిల్లా ఉద్యానాధికారిణి జ్యోతి, ప్రకృతిసాగు డీపీఎం పార్థసారథి, ప్రధానోపాధ్యాయుడు లూథర్‌పాల్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ బొమ్ములూరులో దీపక్ నెక్స్‌జెన్ పరిశ్రమను సందర్శించారు.

పోలీస్ సిబ్బందికి వైద్య సేవలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో.. పని ఒత్తిడితో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న పోలీసు సిబ్బందికి ఆరోగ్యపరంగా మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు చొరవ చూపారు. కమిషనరేట్ పరిధిలోని పలు ఆసుపత్రుల్లో బుధవారం పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలతో ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి జనరల్ బాడీ హెల్త్ చెకప్ కార్యక్రమం ప్రారంభించారు. మెడ్‌స్టార్, ఆంధ్రా ఆసుపత్రి, కామినేని, క్యాపిటల్, సెంటినీ, హెల్ప్ ఆసుపత్రుల్లో.. 4వేల మంది సిబ్బంది, అధికారులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేస్తారు. ప్రతి రోజూ 250 మందికి చొప్పున పరీక్షలు నిర్వహిస్తారు. దీనికయ్యే ఖర్చును పోలీస్ కమిషనరేట్ ఫండ్ నుంచి చెల్లిస్తారు.

అప్పుల బాధతో తాపీమేస్త్రి ఆత్మహత్య

అరిశేపల్లి (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: అప్పులు తీర్చే మార్గం కనిపించక తాపీమేస్త్రి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మచిలీపట్నం మండలం అరిశేపల్లిలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై-1 సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. విట్రా కేశవశంకర్(35) తాపీమేస్త్రి. పదేళ్ల కిందట వివాహం కాగా భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసైన కేశవశంకర్.. పలువురి వద్ద అప్పులు చేశాడు. తిరిగి చెల్లించాలని వారంతా ఇటీవల ఒత్తిడి చేస్తూ వస్తున్నారు. ఇతరుల వద్ద అప్పు పుట్టే మార్గం లేకపోవడంతో మంగళవారం మధ్యాహ్నం డబ్బులు ఇప్పించాలని తల్లితో కేశవశంకర్ వాగ్వాదానికి దిగాడు. ఆమె తనకంత స్తోమత లేదని చెప్పడంతో మనస్తాపంతో గదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. కొద్ది సేపటి తరువాత కుటుంబ సభ్యులు కిటికీలో నుంచి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించాడు. వెంటనే తలుపులు పగులగొట్టి మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహానికి బుధవారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో ..

పెనమలూరు, న్యూస్‌టుడే: భార్య పుట్టింటికి వెళ్లిందనే మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కానూరు సనత్‌నగర్‌కు చెందిన నీలాపు రాజు (47) లారీ మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. కొంత కాలంగా భార్యతో మనస్పర్థలు తలెత్తాయి. ఈ నెల 6న ఇద్దరూ గొడవపడ్డారు. దీంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. ఈ నేపథ్యంలో రాజు మనస్తాపానికి గురయ్యాడు. బుధవారం ఉదయం అతడి ఇంట్లోంచి దుర్వాసన రావడంతో ఇరుగుపొరుగు వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించగా చీరతో ఉరేసుకుని రాజు వేలాడుతూ కనిపించాడు. దీనిపై మృతుడి సోదరుడు రాంబాబు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెనమలూరు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పోలీసుకు తీవ్ర గాయాలు

గుడివాడ, న్యూస్‌టుడే: నందివాడ మండలం ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ గుడివాడ కోర్టుకు వచ్చి తిరిగి వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితికి చేరుకున్న సంఘటన ఇది. సేకరించిన వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చలగుళ్ల పిచ్చేశ్వరరావు (60) బుధవారం గుడివాడ కోర్టుకు వచ్చి తిరిగి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ఏలూరు రోడ్‌లోని వీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గుడివాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన అపస్మారక స్థితికి చేరడంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఐసీయూలో ఉంచి చికిత్స చేస్తున్నారు. గుడివాడ వన్‌టౌన్ పోలీసులు ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

అపస్మారక స్థితిలో ఉన్న పిచ్చేశ్వరరావు

91.9 FM Vijayawada
ఈటీఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
న్యూ వేవ్	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

కోలాహలంగా భాజపా అధ్యక్షుడి ప్రదర్శన

భవానీపురం, న్యూస్‌టుడే: భాజపా ఏపీ అధ్యక్షుడిగా నియమితులైన పీవీఎన్ మాధవ్ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేడ్కర్‌కు బుధవారం ఉదయం నివాళులు అర్పించారు. భాజపా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. పీవీఎన్ మాధవ్ నాయకులతో కలిసి నివాళులు అర్పించిన అనంతరం సూర్యారావుపేటలోని భాజపా రాష్ట్ర కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లారు. మధ్యలో లెనిన్ సెంటర్ వద్ద ఉన్న విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పలువురు భాజపా నాయకులు మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యకర్తల ద్విచక్ర వాహనాల ర్యాలీ

మాధవ్‌కు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

గండంలా.. గంగూరు కూడలి!

ప్రమాదాలకు నిలయంగా మారిన వైనం

పెనమలూరు, న్యూస్‌టుడే

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై గంగూరు కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ కూడలి, పరిసర ప్రాంతాల్లో నెలకు కనీసం 10 నుంచి 15 వరకు చిన్నా, పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. విజయవాడ నగరం నుంచి వచ్చే వాహనదారులు పెనమలూరు కూడలి దాటగానే ట్రాఫిక్ తగ్గిపోవడంతో ఒక్కసారిగా వేగాన్ని పెంచుతున్నారు. రెండో కిలోమీటర్ల ప్రయాణం తరువాత గంగూరు కూడలి వస్తుంది. అక్కడే యూటర్న్ ఉండటం, రహదారిని దాటే వారి సంఖ్య కూడా ఎక్కువ ఉండటంతో వాహనదారులు గుర్తించలేకపోతున్నారు. మచిలీపట్నం వైపు నుంచి నుంచి వచ్చే వారికి కూడా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. యూటర్న్ వద్ద మలుపు తిరిగే సమయంలో వాహన వేగాన్ని నియంత్రించలేక ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడే జాతీయ రహదారి మలుపు ఉండటంతో సమస్య తీవ్రంగా ఉంది. అక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా పనిచేయకపోవడంతో ప్రమాదాల పరంపర కొనసాగుతోంది.

అధికంగా ద్విచక్ర వాహనదారులే: గంగూరు నుంచి పెనమలూరు కూడలి వరకు జరుగుతున్న ప్రమాదాల్లో అధికంగా ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ తరువాత పాదచారుల దిగా పోలీసు రికార్డుల్లో నమోదైంది. కార్లు, లారీలు, టిప్పర్లు ఈ ప్రాంతంలోకి వచ్చేసరికి వేగాన్ని నియంత్రించలేకపోవడం, యూటర్న్ తీసుకొనే వాహనదారులు, రహదారి దాటే పాదచారులు అజాగ్రత్తగా ఉండటం ప్రమాదాలకు కారణాలుగా పోలీసులు చెబుతున్నారు. ఏడాదికి 15 నుంచి 20 మంది ప్రాణాలు కోల్పోతుండగా, పదుల సంఖ్యలో క్షతగాత్రులవుతున్నారు.

యూటర్న్ వద్ద మినీ లారీ, ఆర్టీసీ బస్ ఢీకొన్న సంఘటన (పాతచిత్రం)

కారణాలను పరిశీలిస్తున్నాం

గంగూరు కూడలిలో జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను పరిశీలిస్తున్నాం. అక్కడ ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ పనిచేయడం లేదు. దానికి మరమ్మతులు చేయిస్తున్నాం. ప్రమాదకర ప్రాంతంగా సూచించే బోర్డులను ఏర్పాటు చేశాం. ఓ యూటర్న్‌ను మూసివేశాం. ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమిస్తాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. –వెంకటనారాయణ, ట్రాఫిక్ సీఐ

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: 81422 92071.

FINANCIAL SERVICES
రెడ్డి ఫైనాన్స్, ప్రభుత్వ ఉద్యోగులకు సంస్థ రూపాయి వడ్డీతో 5 లక్షలవరకు లోన్లు, ఆధార్ కార్డు, పాన్ కార్డు. © 96665 47338.
రుణాలు, వ్యక్తిగత, వ్యాపారులకు, ప్లాట్ మీద, ఇల్లు, కారు మీద లోన్లు. © +91 99669 10410.

HOUSE FOR SALE
200 గజాల స్థలంలో జి+2 కొత్త ఇల్లు. © 83329 96699.

LAND FOR SALE
5 ఎకరాలు పొలం అమ్మబడును. © 9133574455

EDUCATION

TUITIONS
Mathematics for Inter, EAMCET, ECET, DIPLOMA & MECHANICAL Engineering Subjects for Diploma, B.Tech. K.S.Ravi. Opp: Kandhari Hotel Gate © 99634 96844.

HOME TUITIONS
Are u looking for the best Home Tuition for your Kids? LKG - 10th (CBSE / State Syllabus) 18 Years of Teaching Excellence. © 90109 99177.

PEOPLE CARE

OLD AGE HOME
స్వామి వివేకానంద ఓల్డేజ్ హోమ్. VJA. వృద్ధులకు ప్రేమ, ఆప్యాయత. © 99590 21122, 99590 31122.

JOBS
Wanted Experienced Technician For Fitness Equipment Showroom. Please Contact Pawan. © 79813 88951/ 94403 56731.
Wanted Primary Teachers to Teach Mathematics, EVS, English N High School, Physics, Hindi, Social. SRKV © 94907 42908.

REAL ESTATE
రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA, ఫ్లాట్లు, ప్లాట్లు. © 82474 49042, 96404 96677.

FLAT FOR SALE
అశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపంలో 3 BHK ఫ్లాట్ అమ్మబడును. © 73829 81107.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు తగిన రీతిలో విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచన. ప్రకటనలలో విషయాలకు ఈనాడు బాధ్యత వహించదు.

WALK -IN - INTERVIEW
విజన్ ఆటో మొబైల్స్ - ఆపె ఆటో షోరూమ్ విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, నందిగామ నందు పనిచేయుటకు ★సేల్స్ మేనేజర్స్ - 4 ★సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 15 ★అకౌంటెంట్స్ - 2 ★సర్వీసు మేనేజర్ - 1 ★సర్వీసు సూపర్‌వైజర్స్ - 4 ★ మెకానిక్స్ - 6 కావలెను. VENUE: 100 అడుగుల రోడ్, విజయవాడ. ఇంటర్వ్యూ తేది: 08-07-2025 నుండి 11-07-2025 వరకు. © 93962 01729, 77999 09054, 77999 09045.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED ₹1025/- (5 Lines)
PH: 98496 97616

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

పీఏసీఎస్‌లకు త్రిసభ్య కమిటీల నియామకం

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు పీఏసీఎస్‌లు, ఒక విశాల పరపతి సంఘానికి త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ముగ్గురిలో ఒకరు ఛైర్‌పర్సన్‌గా, ఇద్దరు సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. నందమూరు విశాల పరపతి సంఘానికి ఛైర్మన్‌గా మన్నే శ్రీనివాసరావును నియమించారు. ఈ సంఘంలో బ్యాంకింగ్ కార్యకలాపాలతో పాటు లాకర్ల సదుపాయం కూడా అందుబాటులో ఉన్నాయి. కవిపురం సొసైటీ ఛైర్‌పర్సన్‌గా పుల్లి శ్రీనివాసరావు, సందినిమాకుల యరగాని నాగరాజు, దావోజీపాలెం కాగిత నాగేశ్వరరావు, కొంకేపూడికి కట్ట నాగరాజు ఛైర్మన్లుగా నియమితులయ్యారు.

ధర వరలు

రైతు బజారు కూరగాయల ధరలు: టమాట 36, వంగ 30, బెండ 20, పచ్చిమిర్చి 61, కాకర 44, క్యాబేజీ 22, క్యారెట్ 44, దొండ 37, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 36, దోస 20, సొర 10,8, అరటికాయ 8, 7, చిక్కుళ్లు 58, బీర 30, చామదుంప 30, మునగ 10/08, కంద 60, బీట్‌రూట్ 32, కీరదోస 46, బీన్స్ 88, క్యాప్సికం 80, అలసందలు 40, చిలకడదుంప 36, కొత్తిమీర 16/08, పుదీనా 15/5 గురువారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరల వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు.

సినిమాలు

రేవతి: జురాసిక్ వరల్డ్
మినీరేవతి: మార్గన్
సిరికృష్ణ: కుబేర
సిరివెంకట్: తమ్ముడు
మచిలీపట్నం (గొడుగుపేట),న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

❖ నగరంలోని సుకర్లాబాద పరిసర ప్రాంతాల్లో దోమల కారణంగా పడుతున్న ఇబ్బందులను ఆయా ప్రాంతాల ప్రజలు 'మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను కమిషనర్ బాపిరాజు దృష్టికి తీసుకెళ్లగా.. సిబ్బందిని ఆయా ప్రాంతాల్లో ఫాగింగ్ చేయించారు.

❖ నగరంలోని హైనీ స్కూల్ ప్రాంతంలో రహదారికి ఇరువైపుల ఏర్పాటు చేసిన సూచికలు వాలిపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమవడంతో సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించారు.

❖ నగరంలోని మల్కాపట్నం నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త సమస్యను ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తీసుకెళ్లగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించారు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

నాడు నిస్తేజం.. కల్పించాలి ఉత్తేజం!

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

మార్కెట్ యార్డుల్లో సమస్యల తిష్ఠ

రైతులకు అండగా నిలవాల్సిన మార్కెట్ యార్డులను గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిస్తేజం మారాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటికి పాలక వర్గాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వాటికి అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి.

కొన్నేళ్లుగా.. బందరు మార్కెట్ యార్డులో కొన్నేళ్లుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో అనేక సమస్యలు తిష్ఠ వేశాయి. కార్యాలయ ప్రాంగణంలో మొత్తం 12 గోదాములు ఉండగా.. మూడు పూర్తిగా పాడైపోయాయి. వాటి పక్కన ఉన్నవి కూడా శిథిలావస్థకు చేరాయి. ధాన్యం ఆరబెట్టేందుకు ఏర్పాటు చేసిన ప్లాట్‌ఫాం కూడా అస్తవ్యస్తంగా మారింది. ఎంఎల్ఎస్ పాయింట్ కూడా ఉండటంతో లోడ్ వాహనాలు రాకపోకలు సాగించడంతో పాటు పదుల సంఖ్యలో కార్మికులు పనిచేస్తుంటారు. రహదారుల మధ్యలో కల్వర్టులు దెబ్బతినడంతో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి.

బందరులో అలంకారప్రాయంగా గోదాములు

సంత కోసం ఏర్పాటు చేసిన షెడ్డు దుస్థితి

ఉన్నా ఉపయోగం లేక.. చుట్టు పక్కల ప్రాంతాలైన పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను, చల్లపల్లి, ఘంటసాల, అవనిగడ్డ తదితర ప్రాంతాలకు చెందిన వారి సౌకర్యార్థంగా ఉండేలా గతంలో తెదేపా హయాంలో మచిలీపట్నం మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పశువుల సంత నిర్వహణకు అన్ని వసతులతో షెడ్డు నిర్మించారు. ప్రస్తుతం అది నిరుపయోగంగా ఉంది. అప్పట్లో రోజుకు రూ.5 లక్షలకు పైగా వ్యాపార లావాదేవీలు జరిగేవి. వాటి ద్వారా కమిటీకి ఆదాయం కూడా సమకూరేది. ప్రస్తుతం సంత నిర్వహణకు కల్పించిన వసతులు అన్నీ పాడైపోతున్నాయి. రైతులు సంత కోసం గుడ్లవల్లేరు లేదా హనుమాన్ జంక్షన్ వెళ్లాల్సి వస్తోంది.

అన్ని చోట్లా అంతే.. కేవలం మచిలీపట్నమే కాదు పెడన, బంటుమిల్లి మార్కెట్ కమిటీల ప్రాంగణాల్లోని ఉన్న 12 గోదాములు రైతులకు అక్కరకు రాకుండా పోతున్నాయి. తద్వారా మార్కెట్ కమిటీల ద్వారా వచ్చే ఆదాయం కూడా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం మార్కెట్ కమిటీలకు పూర్వ వైభవం కల్పిస్తామని చెప్పడంతో, ఆయా సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

పీహెచ్‌సీ ఉద్యోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శర్మిష్ఠ

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన సేవలు అందించాలని డీఎంహెచ్‌వో శర్మిష్ఠ అన్నారు. బుధవారం ఆమె బందరు మండలం చిన్నాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, దస్త్రాలను పరిశీలించారు. ఓపీ తదితర వివరాలపై ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. పీహెచ్‌సీ వైద్యురాలు లాస్యహరిత, సిబ్బంది రాంబాబు, పరమేశ్వరరావులతో వివిధ అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

పోయినవి

సిద్దినేని నాంచారయ్య, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 15-207-32బి, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. నేను ది. 02-06-2025న మాచవరంలోని మా ఇంటివద్ద నుండి లక్ష్మీటాకీస్ సెంటర్‌కు బండిమీద వెళ్ళుచుండగా నా బండికి పెట్టిన క్యారీబ్యాగ్ దారిలో ఎక్కడో పడిపోయినది. ఆ క్యారీబ్యాగ్ నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 5 చెక్కులు, ఖాళీ ప్రామిసరీ నోట్లు-2, ఒరిజినల్ సి.బుక్, ఇన్సూరెన్స్ కాపీలు ఉండియున్నవి. నేను క్యారీబ్యాగ్ కొరకు ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్‌కు తెలియజేయగలరు. సెల్ : 92471 10625

'రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తోంది'

పెడన, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పట్టణంలోని 2, 3 వార్డుల్లో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. పెడన పట్టణ ప్రజల చిరకాల కోరిక కలంకారీ క్లస్టర్ త్వరలో సాకారమవుతుందన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన మండల పరిధిలోని కంచడంలో పర్యటించారు. నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరాతీశారు.

పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: విద్యా సంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏఎస్పీ వీవీ నాయుడు హెచ్చరించారు. నగరంలోని పాఠశాలల సమీపంలో ఉన్న దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. డీఎస్పీ రాజా తదితరులు పాల్గొన్నారు.

పెడన, న్యూస్‌టుడే: విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలపై పోలీసులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్థానిక బంగ్లా స్కూలు, జడ్పీ హైస్కూలు ప్రాంతాల్లో జరిగిన ఈ దాడుల్లో గుట్కా, వివిధ బ్రాండ్ల సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గంట్ల సత్యనారాయణ తెలిపారు. పెడన రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని పలు దేవాలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెమ్మనగిరిపేట అయ్యప్ప ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆషాఢ మాసం సందర్భంగా గొడుగుపేట గంగానమ్మకు సువాసినులు సారె సమర్పించారు. చిట్టిపిళ్లారయ్య ఆలయంలో హోమాలు, పూజలు నిర్వహించారు.

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఐదుగుళ్లపల్లిలో కొలువైన పార్వతీసమేత సోమేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆసుపత్రిలో నారాయణ సేవ

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు సామాజిక ఆసుపత్రిలో బుధవారం సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు అన్నదానం చేశారు. ఆసుపత్రి వైద్యురాలు అరుణకాత్యాయిని గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇతర సేవల గురించి వివరించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పెడన: చేవేంద్ర సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 7.30 గంటల నుంచి 11.30 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఏడు కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు లైన్ల నిర్వహణ పనుల కారణంగా సరఫరాను నిలిపివేస్తున్నామని చెప్పారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ముంజులూరు, బర్రిపాడు, కంచడం, కొత్తూరు, పెడన మండలం జింజేరు గ్రామాల పరిధిలోని ఆక్వా, వాణిజ్య, గృహ సముదాయాలకు గురువారం ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవికుమార్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

శాకంబరిగా కనకదుర్గమ్మ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా మండల కేంద్రం బంటుమిల్లిలోని కనకదుర్గమ్మను కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శాకంబరిదేవిగా బుధవారం అలంకరించారు. ఆలయ ధర్మకర్త గరికపాటి కూనారావు పర్యవేక్షణలో అర్చకులు మోహన్ విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

హెడ్‌కానిస్టేబుల్ మృతికి సంతాపం

మచిలీపట్నం క్రైం: అనారోగ్య కారణంతో హెడ్‌కానిస్టేబుల్ బి.వెంకటేశ్వరరావు మృతి చెందడం బాధాకరమని ఎస్పీ గంగాధరరావు అన్నారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏఆర్ ఏఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐ సతీష్‌కుమార్‌తో కలిసి బుధవారం వెంకటేశ్వరరావు నివాస గృహానికి వెళ్లి మృతదేహానికి పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.లక్ష చెక్కు కుటుంబ సభ్యులకు అందచేశారు. పోలీసు శాఖ పరంగా ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

వెంకటేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఏఎస్పీ సత్యనారాయణ

ఉద్యమిస్తాం.. హక్కులు సాధిస్తాం

మచిలీపట్నంలో వివిధ సంఘాల నాయకులు, కార్మికుల ప్రదర్శన

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, పెడన, బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఐక్యంగా ఉద్యమిస్తాం.. హక్కులు సాధించుకుంటామంటూ కార్మికులు నినదించారు. డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు బందరు, పెడన నియోజకవర్గాల్లో ప్రదర్శలు నిర్వహించారు. మచిలీపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రక్షణగా ఉన్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్మికుల వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. వివిధ సంఘాల నాయకులు బి.వెంకట్రామయ్య, బూర సుబ్రహ్మణ్యం, కె.లక్ష్మీ, వి.కిరణ్మయి, వెంకటేశ్వరమ్మ, సీహెచ్ బుల్లెమ్మ, సీహెచ్ జయరావు, రవీందర్ తదితరులు ప్రసంగించారు. ❖ గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు కేవీ గోపాలరావు, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు రెజీనారాణి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థలను బలహీన పరచడం తగదని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ అన్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా నగరంలోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకులు సలామ్, వాణి తదితరులు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు డి.పోతురాజు తదితరులు సంఘీభావం ప్రకటించారు.

నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ..

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మొక్కలు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఆశాలత, వైద్యులు భానుమూర్తి తదితరులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆశాలత అన్నారు. ఆసుపత్రిలో నేత్ర వైద్య విభాగంలో చికిత్స తీసుకుని డిశ్చార్జ్ అవుతున్న రోగులకు వైద్యులు భానుమూర్తి ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా మొక్కలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఎంవో నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై సర్వే

బంటుమిల్లి, న్యూస్‌టుడే: పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని సాతులూరులో బుధవారం మచిలీపట్నం వైద్య కళాశాల విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అసంక్రమిత వ్యాధులపై సర్వే నిర్వహించారు. కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కేయం సుస్మిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోక్షానంద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు సువర్చల పర్యవేక్షణలో వైద్య విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి రక్తపోటు, మధుమేహం, తదితర వైద్య పరీక్షలు చేశారు.

'పేర్ని నాని నీతులు వల్లించడం హాస్యాస్పదం'

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: పేదల బియ్యం మాయం చేసిన మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) నీతులు చెప్పడం హాస్యాస్పందంగా ఉందంటూ తెదేపా నాయకులు ఎద్దేవా చేశారు. పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం మాట్లాడుతూ నాని, ఆయన కుమారుడు కిట్టూకు.. మంత్రి రవీంద్రను విమర్శించే అర్హత లేదన్నారు. పార్టీ సీనియర్ నాయకులు కాగిత వెంకటేశ్వరరావు, కుంచె నాని, తలారి సోమశేఖర్, సయ్యద్‌ఖాజా తదితరులు మాట్లాడుతూ.. పేర్ని హయాంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూపించగలరా అని ప్రశ్నించారు. వైకాపా వారిని చేర్చుకునేందుకు గేట్లు ఎత్తితే బాబు, కుమారుడు మినహా పార్టీలో ఎవరూ మిగలరన్నారు. ఇకనైనా తీరుమార్చుకోవాలని హితవు పలికారు. చేసిన అక్రమాలన్నింటికి మూల్యం చెల్లించేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

అభివృద్ధిపై చిత్తశుద్ధి నిరూపించుకోండి

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: నగరంలో చేసిన అభివృద్ధిపై వైకాపా కార్పొరేటర్లు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. గొడుగుపేటలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, హరికృష్ణ తదితరులు మాట్లాడారు. డాక్టర్ భోగరాజు పట్టాభి స్మారక భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చే విషయంలో నాలుగున్నర సంవత్సరాలు ఎందుకు జాప్యం జరిగిందని ప్రశ్నించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు అమలు చేసే విధంగా ఈ నెల 11న నిర్వహించే నగర పాలక సంస్థ సాధారణ సమావేశంలోనైనా అనుమతులు ఇచ్చి స్వాతంత్ర సమరయోధుడిపై తమ గౌరవాన్ని చాటుకోవాలన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించాలన్నారు. సమావేశంలో నాయకులు మల్లేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే: మచిలీపట్నం నియోజకవర్గంలో అనధికారిక మద్యం షాపులపై ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 13 కేసులు నమోదు చేసి 13 మందిని అరెస్టు చేశారు. 2973 లీటర్ల అక్రమ మద్యంను సీజ్ చేశారు. దాడుల్లో మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది, విజయవాడ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఉయ్యూరు, మొవ్వ, బంటుమిల్లి, అవనిగడ్డ ఎక్సైజ్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది, భీమవరం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

కాలువకు గండ్లు.. రైతుల కడగండ్లు!

తాళ్లపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం మండలం పల్లెతాళ్లపాలెం నుంచి జొన్నలవారి మోడీ వరకు ప్రవహించే కాలువకు పడిన గండ్లు రైతుల కంట కన్నీరు తెప్పిస్తున్నాయి. సాగునీరు అందక భూములను బీడు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. గతేడాది సెప్టెంబరులో పల్లెతాళ్లపాలెం వద్ద పడిన గండిని నేటి వరకు పూడ్చలేదు. జొన్నలవారి మోడీ, సత్రవపాలెం, సజ్జలవారిపాలెం, బొట్లవానిపాలెం, యడ్లవానిపాలెం, గోలువానిపాలెం తదితర గ్రామాల పరిధిలోని సుమారు 700 ఎకరాలకు కాలువ ద్వారా సాగునీరు అందుతుంది. సమస్యను వైకాపా ప్రభుత్వ హయాంలో రైతులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. గండ్లు పూడ్చటంతో పాటు తాళ్లపాలెం డ్రెయిన్ దిగువ భాగంలో దెబ్బతిన్న పైపులైన్‌కు కూడా మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇందుకు సుమారు రూ.2 కోట్ల వరకు ఖర్చవుతుంది. కూటమి ప్రభుత్వం తమ మొర ఆలకించి జొన్నలవారి మోడీ వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాలువ దుస్థితి గురించి తెదేపా తాళ్లపాలెం నాయకుడు కొనకళ్ల నాగరాజు. . జలవనరుల శాఖ ఏఈ కట్టా హరీష్‌కు తెలుపగా బుధవారం కాలువకు పడిన గండ్లను పరిశీలించారు. కాలువ చివరి భూములకు నీరందించేందుకు చేపట్టాల్సిన పనుల గురించి ప్రతిపాదనలు రూపొందించి, ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఏఈ రైతులకు తెలిపారు.

గండ్లను పరిశీలిస్తున్న ఏఈ హరీష్

పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని వినతి

బంటుమిల్లి: నియోజకవర్గంలో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే పూర్తిస్థాయిలో సాగు నీరు అందించాలని కాంగ్రెస్ పార్టీ పెడన ఇన్‌ఛార్జి శొంఠి నాగరాజు అన్నారు. ఆ మేరకు ఇన్‌ఛార్జి తహసీల్దార్ పూర్ణచంద్రరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు.

నీటి సమస్యకు త్వరలో పరిష్కారం

పెడన: కృష్ణాకు పట్టిసీమ జలాలు వస్తున్న నేపథ్యంలో మండలంలో నెలకొన్న సాగునీటి సమస్య త్వరలో పరిష్కారమవుతుందని ఏవో జెన్నీ పేర్కొన్నారు. మడక, నందమూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవోకు రైతులు నీటి సమస్యను వివరించారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

పెడన, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ బృందం త్వరలో నందమూరు గ్రామాన్ని సందర్శించనున్న నేపథ్యంలో డీఎల్‌పీవో రజావుల్లా బుధవారం ఆ గ్రామంలో పర్యటించారు. చెత్త నుంచి సంపద సేకరణ కేంద్రం పనితీరును పరిశీలించారు. సర్వేక్షణ్ బృందం 14 అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుందని అన్నింటిని సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శి జానకీ లక్ష్మిని ఆదేశించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా|| కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ|| వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 12-7-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ ఆరోగ్య సాయిబాబా
శ్రీ వరలక్ష్మీ అమ్మవార్ల మందిరము
జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ గేటు ఎదురుగా, రామానాయుడుపేట, మచిలీపట్నం. కృష్ణా జిల్లా. Cell: 9247189455
17వ వార్షిక గురుపౌర్ణమి మహోత్సవము
ది. 10-7-2025 గురువారం
ఈరోజు మనము చేయు పూజ, అభిషేకము, హారతి, పారాయణములకు కోటి రెట్లు ఫలము లభించును. కనుక భక్తులు తమ గోత్ర నామములు కమిటీ వారి వద్ద నమోదు చేసుకొని ఈ కార్యక్రమం దిగ్విజయం చేయవలసినదిగా ప్రార్థన
శ్రీ ఆరోగ్య సాయిబాబా మందిర కమిటీ

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
గురుపౌర్ణమి సందర్భంగా మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు భక్తులందరికీ మా హృదయపూర్వక గురు పౌర్ణమి శుభాకాంక్షలు
SRI SAI MOTORS
శ్రీ సాయి మోటార్స్
అన్ని రకముల ద్విచక్ర వాహనములు కొనబడును, అమ్మబడును.
పాత, కొత్త వాహనములకు ఫైనాన్స్ సౌకర్యం కలదు.
తెలుగు చర్చి కాంపౌండ్, Opp. బజాజ్ షోరూమ్, లక్ష్మీటాకీస్ సెంటర్, మచిలీపట్నం
Cell : 77995 51999, 08672-254848



గురు పౌర్ణమి శుభాకాంక్షలు
గురు పౌర్ణమి సందర్భంగా మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు భక్తులందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు
సాయి బాలాజీ ఆటో కన్సల్‌టెన్సీ
Z.P సెంటర్, హైనీ స్కూల్ ఎదుట, మెయిన్ రోడ్, మచిలీపట్నం
అన్ని రకముల ద్విచక్ర వాహనములు కొనబడును, అమ్మబడును మరియు ఫైనాన్స్ చేయబడును.
మీ స్వంత వాహనములపై కూడా ఫైనాన్స్ ఇవ్వబడును.
08672-252829, సెల్: 79978 68689

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా యుగంధర్

యుగంధర్‌ను సత్కరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ కంకిపాడు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక గాయత్రి ధ్యాన మందిరంలో బుధవారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా మద్దుల యుగంధర్, కార్యదర్శిగా నల్లజర నిహార్, కోశాధికారిగా గౌతమి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంతెన అంగన్వాడీ కేంద్రానికి సభ్యుడు పార్వతీశం రూ.5వేలు వితరణ చేశారు. గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి రూ.4 వేల విలువైన నిత్యావసరాలు అందజేశారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటన మండలంలోని కోలవెన్నులో చోటుచేసుకుంది. కంకిపాడు పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన సవరం అప్పారావు తాపీ పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఈ నెల 7న ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లారు. తిరిగి బుధవారం ఉదయం 11గంటల సమయంలో ఇంటికి రాగా.. తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. అందులోని కిలో వెండి సామగ్రి, ఆరు గ్రాముల బంగారు చెవిదిద్దులు, కొంత నగదు కనిపించలేదు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆటో-బైక్ ఢీ: ఇద్దరికి గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఆటో-బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. కంకిపాడు ప్రాంతానికి చెందిన ఓ యువకుడు, యువతి బుధవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై చోడవరం ప్రాంతానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో వంతెన దిగువ రహదారి నుంచి పెనమలూరు వైపు వస్తుండగా మలుపు వద్ద ఓ ఆటో వేగంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ రమణకు స్వల్ప గాయాలు కాగా యువకుడు, యువతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద ఘటనపై స్థానికులు పెనమలూరు పోలీసులకు సమాచారం అందించారు.

సామగ్రి ధ్వంసం చేసిన వారిపై కేసు

పటమట, న్యూస్‌టుడే: ఇంటి యజమాని, అద్దెకు ఉంటున్న మహిళ మధ్య జరుగుతున్న వివాదంలోకి రౌడీషీటర్ దూరి సామాన్లు ధ్వంసం చేసిన ఘటనపై మాచవరం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం... ఆచార్య రంగానగర్‌లో కోట సామ్రాజ్యం అనే మహిళ అద్దెకు ఉంటున్నారు. ఇల్లు ఖాళీ చేసే విషయంలో యజమాని, సామ్రాజ్యంకు మధ్య వివాదం నడుస్తోంది. ఆ క్రమంలో ఈ నెల 5న కానూరుకు చెందిన రౌడీషీటర్ కొల్లిపర్తి జాకీలాలు తన అనుచరులతో కలిసి ఇంట్లోకి ప్రవేశించి వస్తువులన్నీ ధ్వంసం చేశాడు. దీనిపై బాధితురాలు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ఫిర్యాదు చేయగా... మాచవరం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.

మనస్తాపంతో కూలీ ఆత్మహత్య

పెనమలూరు, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులు మందలించారనే మనస్తాపంతో గోసాల చింతలకట్టకు చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ మస్తాన్(60) కూలి పనులు చేస్తుంటాడు. ఈ నెల 8న రాత్రి మద్యం తాగి ఇంటికి వెళ్లాడు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నావంటూ కుటుంబ సభ్యులు అతడిని మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన మస్తాన్ అర్ధరాత్రి సమయంలో వరండాలోని ఇనుప రాడ్‌కు కొబ్బరి తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి కుమారుడు ఖాదర్‌బాషా ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆభరణాల పరిశీలన

తనిఖీ చేస్తున్న అధికారులు

హనుమాన్‌జంక్షన్: హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆభరణాలను దేవాదాయశాఖ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. రాజమహేంద్రవరానికి చెందిన దేవాదాయశాఖ ఆభరణాల తనిఖీ అధికారి వి.పళ్లంరాజు ఆధ్వర్యంలో జరిగిన పరిశీలనలో స్వామివారికి 233.410 గ్రాముల బంగారు నగలు, 34.446 కిలోల వెండి ఆభరణాలు ఉన్నట్లు నిర్ధారణ చేశారు. తక్షణమే వీటికి బీమా చేయించాలని ఈవో యార్లగడ్డ శ్రీనివాసుని ఆదేశించారు. అర్చకుడు చక్రావధానుల సీతారామాచార్యులు, ధర్మకర్త ప్రతినిధులు తవ్వా పూర్ణచంద్రరావు, కాకాని అరుణ పాల్గొన్నారు.

రద్దయిన పనులకు నిధులొచ్చేనా?

ఎక్కడివక్కడే నిలిపివేత

ఏళ్లుగా ప్రజల అవస్థలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

గన్నవరం నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో కంటితుడుపు చర్యగా నిధులు మంజూరు చేసి ఆరంభ శూరత్వం చేపట్టిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. గుత్తేదారులకు బిల్లులు చెల్లించక కొన్ని, అసలు మొదలుకాక మరికొన్ని అసంపూర్తిగా మిగిలిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో మంజూరై.. 25 శాతం లోపు మాత్రమే పనులు జరిగిన వాటిని రద్దు చేయాలని విధాన నిర్ణయం తీసుకోవడంతో వీటి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని అత్యవసరమైన ఈ పనుల నిర్వహణకు తిరిగి నిధులు మంజూరయ్యేలా కృషి చేయాల్సి ఉంది.

అధ్వాన రోడ్లతో అవస్థలు

కొన్నేళ్లుగా ప్రతిపాదనలు, హామీలకే పరిమితమవుతున్న వీరవల్లి-వట్టిగుడిపాడు, తరిగొప్పుల-మానికొండ రహదారుల అభివృద్ధి పనులు అగమ్యగోచరంగా మారాయి. కీలక గ్రామాలు, మండలాలను అనుసంధానం చేసే ఈ కీలక రోడ్లను విస్తరించి, పునర్నిర్మించేందుకు రూ.39 కోట్లు కేటాయించిన గత ప్రభుత్వం కనీసం పనులు ప్రారంభించలేదు. ◆ గన్నవరం నుంచి పుట్టగుంట వెళ్లే మార్గాన్ని రూ.35 కోట్ల వ్యయంతో విస్తరించి, అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. ఉంగుటూరు మండలంలో కొంత భాగాన్ని మినహాయిస్తే ఈ రోడ్డు మొత్తం అత్యంత దారుణంగా తయారైంది. ముఖ్యంగా ఆముదాలపల్లి నుంచి పుట్టగుంట వరకు రాకపోకలు సాగించేందుకు వాహనదారులు నరకం చవిచూస్తున్నారు. ఆటోలు, బస్సుల్లో ప్రయాణించే వారి పరిస్థితి దయనీయంగా ఉంటుంది.

గన్నవరం-పుట్టగుంట మార్గం తీరు..

అతీగతి లేని వీరవల్లి-వట్టిగుడిపాడు రోడ్డు

వంతెన పనుల తీరూ ఇలానే..

ఉంగుటూరు మండలం ఆత్కూరు వద్ద ఏలూరు కాల్వపై హైలెవెల్ వంతెన నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం తొలుత రూ.13.50 కోట్లు కేటాయించారు. ఆ తర్వాత రూ.24 కోట్లకు అంచనాలు సవరించారు. వైకాపా హయాంలో పనులు మొదలుపెట్టినా బిల్లులు రాక, కొంత భూసేకరణకు ప్రభుత్వం నుంచి ఎలాంటి చేయూత లేకపోవడంతో గుత్తేదారు రూ.5 కోట్ల వరకు బిల్లులు రావాల్సి ఉండి కూడా ఒప్పందాన్ని రద్దు చేసుకున్నారు. ప్రస్తుతం ఈ వంతెన నిర్మాణం కూడా రద్దయిన జాబితాలోకి చేరిపోయింది.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

పెనమలూరు, న్యూస్‌టుడే: ఏడాది పాలనలో పెనమలూరు నియోజకవర్గంలోని పలువురు రోగులకు రూ.4 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అందజేసినట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. పెనమలూరు, తాడిగడప పరిధిలోని 27 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.15.87 లక్షల చెక్కులను బుధవారం తన కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అనుమోలు ప్రభాకరరావు, మంచినేని పరమేష్, షేక్ బుజ్జి, సంగెపు రంగారావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉండని ప్రాంతాలు నేడు

పెనమలూరు, న్యూస్‌టుడే: లైన్ల నిర్వహణలో భాగంగా గంగూరు కూడలి, పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఆ శాఖ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గన్నవరం గ్రామీణం: విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా గన్నవరం సబ్‌స్టేషన్ పరిధిలో పలుచోట్ల గురువారం సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ రాజు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మర్లపాలెం, విజయ మెడల్స్, వేపగుంట, మేఘనరోడ్డు, చిన్నఅవుటపల్లి పంచాయతీ పరిసరాలో సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని వినియోగదారులు, రైతులు, పరిశ్రమల నిర్వాహకులు గమనించాలని సూచించారు.

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

తాడిగడప: ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెద్దఆవుటపల్లిలో కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

తాడిగడప (కానూరు), ఉయ్యూరు, పెనమలూరు, కానూరు, న్యూస్‌టుడే: ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి రానుందని ఎమ్మెల్యే బోడేప్రసాద్ అన్నారు. బుధవారం తాడిగడప కార్మికనగర్ కట్టపై నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కోయ ఆనంద్, మారుపూడి ధనకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ★ హామీలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు చేరువయ్యారని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. నగర పంచాయతీలోని ఆరో వార్డులో బుధవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) తదితరులు పాల్గొన్నారు. ★ పెనమలూరు పల్లిపేటలో ఇంటింటికీ వెళ్లి 'సూపర్‌సిక్స్' పథకాల అమలు కరపత్రాలను పంపిణీ చేశారు. కోయ ఆనంద్, తోటకూర విజయభాస్కర్, గూడవల్లి పూర్ణ, బొమ్మిడి అన్నపూర్ణ పాల్గొన్నారు. ★ కానూరు, యనమలకుదురులలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ పథకాల కరపత్రాలు అందజేశారు.

ఉయ్యూరు ఆరో వార్డులో మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో..

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. ఉంగుటూరు మండలం పెద్దఆవుటపల్లిలో బుధవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. యార్లగడ్డ ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నంబిగుంట కాలువకు మోక్షం!

కంకిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు గ్రామాల్లోని సుమారు 1500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే నంబిగుంట కాలువ ఎట్టకేలకు బాగుపడింది. కంకిపాడు లాకుల నుంచి కోలవెన్ను వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర పూడికతీత పనులు చేపట్టారు. దీంతో చివరి భూములకు సాగునీరు అందుతుందని నీటి సంఘం అధ్యక్షుడు పెరవలి సుబ్బారావు తెలిపారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

హనుమాన్‌జంక్షన్: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం కింద బొమ్ములూరును ఎంపిక చేసిన నేపథ్యంలో గత కొన్ని రోజుల నుంచి పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీటి సరఫరాకు సంబంధించిన నిర్వహణ పనులు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. సర్పంచి కాటూరి విజయభాస్కర్, ఈవో సుభాష్ నేతృత్వంలో ఇవి జరుగుతున్నాయి. ఎంపీడీవో కె.జోగేశ్వరరావు బుధవారం వీటిని పరిశీలించి, పలు సూచనలు చేశారు.

కూలే వరకు కూల్చరేమో..!

బాపులపాడు మండలం పెరికీడు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల(నార్త్) భవనం శిథిలావస్థకు చేరింది. మొత్తం రెండు తరగతి గదుల భవనాలు ఉండగా, ఒకటి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పైకప్పు ఎక్కడికక్కడ దెబ్బతిని ఇనుప చువ్వలు బయటకు తేలాయి. ప్రస్తుతం దీనిని ఉపయోగించకున్నా.. పక్కనే ఉన్న మరో భవనంలో ఉన్న పిల్లలు, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది అటుగా తిరుగుతూ ఉంటారు. అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదనే ప్రశ్న ఎదురవుతుంది. – న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

పాస్‌పోర్టు పోయినది

వింత ప్రేమ్‌కుమార్ రెడ్డి, S/o. వింత గోపాల కృష్ణారెడ్డి, D.No. 7-111, పట్టపు బజార్, గాలిగోపురం దగ్గర, తేలప్రోలు గ్రామం, ఉంగుటూరు మం॥ అను నా పాస్‌పోర్టు నెం. S766523 ఒరిజినల్‌ను మా గ్రామం సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం తీసుకుని వెళ్ళుచుండగా పోయినది. కావున దొరికిన వారు ఈపై అడ్రస్‌లో అందజేయగలరని మనవి.

కాంటాక్ట్ సెల్: 95508 60490

IN THE COURT OF XII ADDITIONAL DISTRICT & SESSION JUDGE (F.T.C VIJAYAWADA)
MVOP No.337/2023

Between :
Garikimukkula Suribabu ...Petitioner
Pathan Siraj Khan & Others ..Respondents

పై నెంబరు గ్రంథంలో R-1 Pathan Siraj Khan S/o. Humayun khan, Driver of auto bearing AP 39UA 2773 R/o. Near Janmabhoomi Vanthena, Yanamala kuduru Village, Penamaluru Mandal krishna Dist.
R-2 Galeti Sanjai Babu S/o. Galeti Lakshmana Rao, Owner of auto Bearing No. AP39UA2773 R/o. D.no.3-24, ST Colony, Boddapadu,Thotlavalluru,KrishnaDistrict .
అనువారికి నోటీసులు అమలు కొరకు పై కోర్టు వారి ఎదుట ది.29.07.2025 ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గానివకీలు ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలుపకోగలరు లేని యెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
శంకు రఘురామ్
కంతేటి నవీన్ అడ్వకేట్స్,
విజయవాడ, సెల్:8520811119

రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులు

కేసరపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కేసరపల్లి శివారు దుర్గాపురంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక పరిశీలించారు. సర్పంచి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నిధులు రూ.1.20 కోట్లతో కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు, స్మశానవాటిక ప్రహరీ, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం ప్రాంతంలో గోడ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు చెప్పారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలు దుర్గాపురంలో రూ.40 లక్షలు, సగర్లపేటలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వార్డు సభ్యులు మేకల రత్నమాల, యర్రగాని రత్తయ్య, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి

ఉయ్యూరు కూడలిలో ధర్నా

గన్నవరం గాంధీబొమ్మ కూడలిలో నిరసన తెలుపుతున్న వివిధ కార్మిక, కర్షక సంఘాల నాయకులు, ప్రతినిధులు

తాడిగడప కూడలిలో..

ఉయ్యూరు, న్యూస్‌టుడే: కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వీడాలని సీపీఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి రాజేష్ అన్నారు. తక్షణం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఉయ్యూరులో భారీ ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు.
✤ కేంద్ర సహకార బ్యాంకు ఉయ్యూరు శాఖ ఉద్యోగులు, సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు గ్రామీణం,న్యూస్‌టుడే: కంకిపాడు మండేపూడి నాగభూషణరెడ్డి భవన్ నుంచి బస్టాండు మీదుగా రిజిస్ట్రార్ కార్యాలయం వరకు సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

పోరంకి (కానూరు), న్యూస్‌టుడే: పోరంకి నుంచి తాడిగడప వరకు నిర్వహించిన ప్రదర్శనలో సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లు, ఆటో, రవాణా రంగ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకుడు క్రాంతి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు లక్ష్మీప్రసన్న, రాణి, సరస్వతి, విజయలక్ష్మి, కాలేశ్వరి, సరళ, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

గన్నవరం గ్రామీణం: గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో బుధవారం సమ్మె నిర్వహించారు. స్థానిక చిందపల్లి పాపారావు భవనం నుంచి సినిమా హాళ్ల కూడలి మీదుగా గాంధీబొమ్మ కూడలి వరకు వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు ప్రదర్శన చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దబాల సుబ్బారావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు మల్లంపల్లి ఆంజనేయులు, కౌలురైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీవీ లక్ష్మణస్వామి, అంగన్‌వాడీ సంఘ నాయకురాలు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సీఐటీయూ నాయకులు విజ్ఞప్తి చేశారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం హనుమాన్‌జంక్షన్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. నాయకులు బేతా శ్రీనివాసరావు, నల్లి ఆంజనేయులు, అబ్దుల్ బారి, తోట సాంబశివరావు, చందు నరసయ్య, బేతాళ ప్రసాద్, నీరుడి రమేష్, రాజనాల సురేష్, చందు సురేష్, ఎర్రే రాము తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ ఛైర్మన్‌గా ప్రవీణ్

ఉయ్యూరు(గ్రామీణం)న్యూస్‌టుడే: ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. గండిగుంట శివారు ఆనందపురానికి చెందిన కొండా ప్రవీణ్ ఛైర్మన్‌గా, కడవకొల్లు శివారు వీరవల్లి మొఖాసాకు చెందిన జరుగు ఆదినారాయణ వైస్ ఛైర్మన్‌గా, బి.రాఘవేంద్రరావు, బి.జయరాజు, శివాజీ, సముద్రవేణి, వెంకటేశ్వరరావు, లక్ష్మీదేవి, సౌజన్య, సుజాత, జలీల్, కుమారి, తేజస్వి, శ్రీనివాసరావు, విజయకుమారి సభ్యులుగా నియమితులయ్యారు.

హామీల అమల్లో విఫలం

కంకిపాడు, న్యూస్‌టుడే: ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైకాపా జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) విమర్శించారు. 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ' పేరుతో బుధవారం కంకిపాడులోని శ్రీకృష్ణా కల్యాణ మండపంలో పార్టీ పెనమలూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ వైకాపా నాయకులపై కక్ష సాధింపు మినహా కూటమి సాధించింది ఏమీ లేదని ఆరోపించారు. సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి, జడ్పీటీసీ సభ్యుడు బాకీ కోటేశ్వరరావు, మాదు శ్రీహరి రాణి, కాగిత రాజా రమేష్, ఎం.కుటుంబరావు, పిడికిటి రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ' వివరాలు సరిచూసుకోండి

చోడవరం (పెనమలూరు), న్యూస్‌టుడే: 'అన్నదాత సుఖీభవ'కు దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 13 లోగా సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో వివరాలు సరి చూసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి కె.శైలజ సూచించారు. 'పొలం పిలుస్తోంది'లో భాగంగా బుధవారం చోడవరంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.

ఘనంగా ఆటో డే

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆటో కార్మికుల ఆధ్వర్యంలో కంకిపాడులో బుధవారం ఆటోడే ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వందలాది మంది ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చి కుటుంబ పోషణ చేసుకుంటున్న కార్మికులంతా నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. మాచర్ల రవి, రాజేష్, వెంకటేశ్వరరావు, రామారావు, శేషు తదితరులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీల నియామకం

కంకిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పది పీఏసీఎస్‌లకు గాను ఐదింటికి త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సొసైటీ, ఛైర్మన్, ఇద్దరు సభ్యుల వివరాలు ఇలా.. ✤ కంకిపాడు-సుంకర శివరంగారావు (ఛైర్మన్), గోళ్ల జయరాం, దొడసుల నాగేశ్వరావు. ✤ ప్రొద్దుటూరు-ఈడా వెంకటకృష్ణారావు (ఛైర్మన్), పడమట కుమారస్వామి, ఈడా కృష్ణమూర్తి ✤ ఉప్పులూరు-పడవల మధుసూదనరావు (ఛైర్మన్), పరసా సురేష్, వెంగళ దుర్గాభవాని ✤ మంతెన-కర్రి శ్రీనివాసరావు (ఛైర్మన్), రాజులపాటి శ్రీనివాసరావు, కొండపల్లి నాగేశ్వరరావు * తెన్నేరు-గద్దె నాగేశ్వరావు (ఛైర్మన్), కొండవీటి శ్రీనివాసరావు, సూరపనేని మురళీకృష్ణ. పునాదిపాడు, కోలవెన్ను, కుందేరు, గొడవర్రు, నెప్పల్లి సొసైటీలకు కమిటీలను నియమించాల్సి ఉంది.

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఆరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉయ్యూరు సంఘానికి ఛైర్మన్‌గా కూనప రెడ్డి శ్రీనివాస్, సభ్యులుగా పేరేపి రామకిషోర్, పచ్చిగళ్ల కోటేశ్వరరావు, కాటూరు ఛైర్మన్‌గా గుర్రం చంద్రశేఖర్, సభ్యులుగా బెజవాడ ధనకోటి గోపాలరావు, సోదం సాంబశివరావు, చిన ఓగిరాల ఛైర్మన్‌గా పాలడుగు రామకృష్ణ, సభ్యులుగా కఠారి కనక దుర్గారావు, మోగదాటి స్టాన్లి, పెద ఓగిరాల ఛైర్మన్‌గా మున్నంగి శ్రీనివాస రెడ్డి, సభ్యులుగా మార్గాని శివకుమారి, ఓదూరి సాంబశివరావు, సాయిపురం ఛైర్మన్‌గా కోట వెంకటేశ్వరశర్మ, సభ్యులుగా గుండె సతీష్‌బాబు, చిలకంటి రాంబాబు, వీరవల్లిమొఖాసా ఛైర్మన్‌గా యాదంరెడ్డి శివరామకృష్ణప్రసాద్, సభ్యులుగా కోలవెంటి సుధాకరరావు, గొల్ల గోవర్ధనరావు నియమితులయ్యారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఓగిరాల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకుడు మేడికొండ బుచ్చిబాపయ్య ఆధ్వర్యంలో 83 మంది విద్యార్థులకు బుధవారం రాత పుస్తకాలు పంపిణీ చేశారు. స్వగ్రామంపై మమకారంతో తన భార్య జయప్రద స్మారకార్థం ఏటా ఓగిరాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్నానని తెలిపారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచి కగ్గా పద్మావతి, లయన్స్ ప్రతినిధులు అక్కినేని ఫణీంద్ర, మాకినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు, యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, గాంధీనగర్, డోర్ నెం:26-20-21, కాపురస్తులు దండమూడి శ్రీనివాసరావు గారి దండమూడి పద్మావతి వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...
మా క్లయింటు, దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని, యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, రూరల్ మండలం, రామవరప్పాడు, మల్లెపూడి వారి వీధి, దుర్గా టవర్స్, టి.ఫ్ 4-5రు వాస్తవ్యులు చింతా మహేంద్రరాజ్ గారు, మరియు వీరి భార్య అయిన చింతా పూర్ణిమ గార్ల నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించు కొని వారితో ఒక విక్రయ ఖరారు అగ్రిమెంట్ అగ్రిమెంట్ ను .30-06-2025 తేదిన వ్రాయించుకుని యున్నారు. సదరుపై తెలిపిన వారలకు గుణదల సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం:6939/2018 ద్వారా పొందియున్నారనియు, తదాది వారు సర్వ సాధిన సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవించుచూ, కెనరా బ్యాంకు పటమట విజయవాడ వారికి దస్తావేజు నెం: 6985/2018రు మార్టుగేజి ఋణం పొందియున్నారు. సదరు ఆస్తిపై కెనరా బ్యాంకు ఋణం తప్ప మరియే ఇతర ఋణములు లేవని తెల్పియున్నారు.
కావున సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైన ఏవిధమైన ఏమైన అభ్యంతరము తనఖాలు,కోర్టు జప్తులు ,బ్యాంకు షూరిటీలు, భాగ లబ్ధ తగాయిదాలు, హక్కులు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపు ఈ క్రింది అడ్రసు కు లిఖిత పూర్వకంగా తగిన అధారముతో రిజిష్టర్డు పోస్టు తిరుగు రశీదుతో తెలియచేయగలరు. ఏవిధమైన అభ్యంతరాలు రానిచో సదరు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి మిగత క్రయధనం చెల్లించి,పై వారి నుండ సక్రమమైన రిజిష్టర్డు విక్రయ దస్తావేజును పొందుటకు మాక్లయింటు ఏర్పాటు చేసికొని యున్నారు. గడువు తదుపరి వచ్చు ఏలాంటి క్లెయిములు మా క్లయింట్ ను బైండు చేయజాలవని తెలియజేయడ మైనది.
షెడ్యూలు:- కృష్ణాజిల్లా ప్రస్తుతం యన్.టి.ఆర్ జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి యాలకా విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ప్రసాదంపాడు ఆర్.యస్ నెం: 84/4రు.ప్లాటు నెం:5రు, దాఖలా చ.గ.347.0 స్థిరాస్తికి హద్దులు:- తూర్పు:రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం:4రు, దాఖలా గోదావరి లక్ష్మి సరసమ్మ గారి ఆస్థి, పడమర: కెతేపల్లి సావిత్రి గారి ఆస్తి, ఉత్తరం: ప్లాటు నెం:6రు చేబోయిన సరయ్యగారి ఆస్థి, యీ హద్దుల మధ్య చ॥గ॥ 347-58లు సిరాస్థి నివేశన స్థలములో అనిర్దిష్టపు జాయింటు హక్కుగల 21.68లు లేక చ.మీ18.12ర్లు స్థిరాస్థి నివేశన స్థలమున్నూ...
బి-షెడ్యూలు:పై ఏ-1షెడ్యూలు లోని నెంబర్లుపైషెడ్యూలు దాఖలా మొత్తం స్థలములో నిర్మించిన వెంకట రామరాజు అనుపేరు గల నివాస గృహ సముదాయం లోని సెంకండ్ ఫ్లోరు లోని డోరు నెం: 22-16/11రు, ప్లాటు నెం: 303 ధాఖలా ప్లాటుకు హద్దులు:- తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం:ఫ్లాట్ నెం:304 దాఖలా ఆస్తి, పడమర:స్టెయిర్‌కేస్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం:ఓపెన్ టుస్కై యీనాలుగు హద్దుల మధ్యచ.అ. 725.0లు ప్లింతేరియాగల ప్లాటు మరియు చ.అ.100కామన్ ఏరియా,చ.అ.100లు పార్కింగ్ ఏరియా మరియు యావత్ యీజ్‌మెంట్ హక్కులతో సహా.... ఇట్లు:- యమ్.డి.హయాద్,యమ్.డి.అబ్దుల్ రహీమ్ నాయ్యవాదులు,
Vijayawada, డోర్ నెం: 41-9-18,రామాలయంవీధి,యల్.అర్.కె టవర్స్,2వఫోరు.
Dt.09/07/2025. నాయుడు పేట, కృష్ణలంక, విజయవాడ-13, సెల్: 9440174135

పెనమలూరు మండల, పోరంకి గ్రామ ప్రజలకు, శ్రీ షిర్డీ సాయిబాబా భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు

గురుపౌర్ణమి సందర్భముగా ప్రత్యేక పూజా కార్యక్రమములు జరుగును. కావున యావన్మంది భక్తులు బాబా గారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి బాబా గారి కృపకు పాత్రులు కాగలరు

పాలకవర్గ సభ్యులు
శ్రీ షిర్డిసాయి సేవాసమితి
శ్రీనివాసనగర్, పోరంకి. ✆ 0866 - 2584794

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు

విహార్ హైట్స్

2BHK & 3BHK Flats for SALE

బందరు రోడ్డుకి అతి సమీపంలో పోరంకి, ప్రభునగర్‌లో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంటున్న అపార్ట్‌మెంట్స్

బుకింగ్స్ జరుగుచున్నవి.. త్వరపడండి!!

YASANSRI DEVELOPERS
బిల్డర్: కర్లపూడి సుబ్బారావు, పోరంకి
✆ 91829 88388, 91777 69099

గురు పౌర్ణమి శుభాకాంక్షలు

అపార్ట్‌మెంట్ ధరకే ఇండిపెండెంట్ హౌస్

కంకిపాడు టోల్‌గేట్ దగ్గర, ఔటర్‌రింగ్ రోడ్డుకి 0.5 KM, 'Bhavishyaraaga' 50 ఎకరాల మెగా టౌన్‌షిప్ CRDA లే అవుట్ వెంచర్ నందు ఓపెన్ ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్ విల్లాలు కలవు.
బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
✆ 80965 56789, 99889 53339

భక్త మహాశయులకు, సాయి బంధువులకు గన్నవరం, బస్టాండ్ ఎదురుగా గల శ్రీ షిర్డిసాయిబాబా వారి మందిరం నందు

ది.10-07-2025 గురువారం గురుపౌర్ణమి సందర్భముగా

గురుపౌర్ణమి పూజా కార్యక్రమము, 10-07-2025 గురువారం

➤ ఉ॥ 5.15 ని.లకు : హారతి ➤ ఉ॥ 6.00 ని.లకు : అభిషేకం, అలంకరణ
➤ ఉ॥ 6.30 ని.లకు : పూజా కార్యక్రమములు
➤ ఉ॥ 7-00 గం.లకు : శ్రీసాయి శ్రీసాయి జయ జయ సాయి అను నామం, బాబా జప యజ్ఞ కార్యక్రమం మొదలు
➤ మ॥ 11-30 ని.లకు : బాబా వారి పల్లకి సేవ ➤ మ॥ 12-00 గం.లకు: బాబావారికి హారతి
➤ మ॥ 12-15 గం.లకు : 3000 మందికి అన్నసమారాధన
➤ సా॥ 6-15 గం.లకు షిర్డి పద్ధతిలో బాబా వారికి హారతి
➤ సా॥ 7-00 గం.లకు : శ్రీ బాబావారి నామం ముగింపు
➤ రాత్రి 8-00 గం.లకు : బాబా వారికి హారతి

కావునా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి బాబావారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము

ఇట్లు, సదా సాయిసేవలో ఆలయ నిర్వాహకులు శ్రీ గోగినేని ఖాదర్‌చక్రవర్తి
శ్రీ షిర్డిసాయిబాబా వారి మందిరం, గన్నవరం. ఫోన్: 95052 54832.

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

నిత్యాన్నదాన పథకానికి రూ.50వేల వితరణ

మోపిదేవి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డైరీ అప్‌సర్వ్ కాలనీకి చెందిన కంచర్ల కనకారావు కుటుంబం మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి రూ.50,116 వితరణగా అందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావుకు నగదును అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

స్పందనకు వందనం

- స్థానిక రైతు బజారు ముందు రోడ్డులో చెత్త పేరుకుపోయిందని అందిన ఫిర్యాదు మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ స్పందించారు. సిబ్బందితో చెత్త తీయించి సంపద కేంద్రానికి తరలించారు.
- స్థానిక కోటిరెడ్డిపేటలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో చెత్త పేరుకుపోయిందని అందిన ఫిర్యాదు మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ స్పందించారు. చెత్తను తీయించి సంపద కేంద్రానికి తరలించారు.
- స్థానిక అరుంధతీపేటలో మురుగునీరు పారడం లేదని అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి సలీమ్ స్పందించారు. సిబ్బందితో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, పామర్రు

104 వైద్యసేవల శిబిరం

పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం): స్థానిక ఆరోగ్య ఉపకేంద్రంలో 104 వైద్యసేవల శిబిరం బుధవారం జరిగింది. వేకనూరు ఆరోగ్య కేంద్రం వైద్యులు రియాజ్ వైద్య సేవలు అందించారు. సామాజిక ఆరోగ్య అధికారి పుష్పలత పాల్గొన్నారు.

- జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పులిగడ్డ గ్రామంలో అవగాహన సదస్సు బుధవారం జరిగింది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గుడ్లవల్లేరు: మండలంలోని గుడ్లవల్లేరు, వెన్నెనపూడి, చంద్రాల గ్రామాల్లో గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

పీఏసీఎస్ అధ్యక్షుల నియామకం

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండలంలోని రెండు వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులతో పాటు ఇద్దరు సభ్యులతో కూడిన త్రీమెన్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఇందులో కూచిపూడి అధ్యక్షులుగా దామెర్ల పుష్పావతి, సభ్యులుగా సంగిశెట్టి నాగభూషణం, లంకపల్లి రంగారావులు, మొవ్వపాలెం అధ్యక్షునిగా కొనకళ్ల ఏసుబాబు, సభ్యులుగా చలుమలశెట్టి సుబ్బయ్య, కాట్రగడ్డ శ్రీనివాసరావులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రమ్స్ ఏర్పాటు

పామర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ వద్ద డ్రమ్స్ ఏర్పాటు చేశామని పామర్రు సీఐ సుభాకర్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. బల్లిపర్రు, జుఝువరం, తదితర ప్రాంతాల్లో డ్రమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఎస్ఐ రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

డ్రైనేజీ పనులపై ఎమ్మెల్యే సమీక్ష

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో డ్రైనేజీ పనులను సమర్థవంతంగా చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం అవనిగడ్డలోని తన కార్యాలయంలో డ్రైనేజీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. లింగన్నకోడులో కిక్కిస(డబ్బు గడ్డి) తొలగింపు, గుండేరు పూడికతీత పనులు జరుగుతున్న తీరును అధికారులు వివరించారు. కృష్ణాపురం-నరసింహాపురం డ్రైనేజీలో కిక్కిస తొలగింపు పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎస్‌డీఎంఎఫ్, ఓఅండ్ఎం పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో డ్రైనేజీ శాఖ ఈఈ బి.కిరణ్ బాబు, డీఈఈ జే.బాబు నాయక్, ఏఈఈలు అబ్దుల్ కరీం, చిరంజీవి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదలు అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి సహాయ నిధిని ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న ఘనత నాయకుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ప్రజావేదికలో 36 మంది లబ్ధిదారులకు రూ.20.20 లక్షల చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. గుడివాడ నియోజకవర్గంలో ఏడాది కాలంలో రూ.2.14 కోట్లు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గ పరిశీలకులు ఎలగాం నూకానాయుడు, తెదేపా పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు లింగం ప్రసాద్, నెరుసు కాశీ, నిమ్మగడ్డ సత్యసాయి, గూడూరు సురేంద్ర, పోలాసి ఉమ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మేటలపై బడాబాబుల కన్ను

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

పట్టా భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలకు బడా బాబులు శ్రీకారం చుట్టారు. తవ్వకాలు జరగకుండా చూడాల్సిన అధికారులే.... నిబంధనలకు విరుద్ధంగా కొలతలు పెట్టి, జెండాలు పాతి హద్దులు వేశారని రైతులు చెబుతున్నారు. పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు జరిగి, వరదలు వస్తే తాము పంటలు పండించే భూములు కొట్టుకుపోతాయని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని దేవరపల్లి శివారు పొట్టిదిబ్బ లంక గ్రామ పరిధిలో సుమారు 80 ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయి. ఈ భూమి 38 మంది సభ్యుల ఆధీనంలో ఉంది. ఓ ప్రైవేటు వ్యక్తి స్థానికంతో కలిసి ఈ భూముల్లో ఇసుక తవ్వకానికి అనుమతులు పెట్టి, బాటలు కూడా వేశారు. ఇసుక తవ్వేందుకు పలువురు సభ్యులకు కొంత డబ్బు కూడా ముట్టజెప్పారని, పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దని రైతు ఆళ్వేశ్వరరావు తహసీల్దార్ ఎం.కుసుమకుమారికి బుధవారం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని రైతులు చెబుతున్నారు. నిరుపేదలమైన తమకు పెద్దలు భూమి ఇచ్చి పంటలు పండించుకుని జీవించమంటే, కొందరు రైతులు డబ్బుకు ఆశపడి భూముల తవ్వకానికి ఇస్తున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమని రైతులు చెబుతున్నారు.

దేవరపల్లి శివారు పొట్టిదిబ్బలంక పరిధిలో వేసిన ఇసుక మేటలు

మా జీవనాధారం దెబ్బతింటుంది



నాకు రెండు ఎకరాలకుపైగా పట్టా భూమి ఉంది. మా పెద్దల నుంచి భూమిని సాగు చేసుకుంటూ వస్తున్నాం. వరదలకు కొంత భూమి కొట్టుకుపోగా 15 సెంట్లు మిగిలింది. పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు జరిపితే.. నా భూమితో పాటు చాలా మంది రైతుల భూములు కూడా వరదలకు కోతకు గురై తీవ్రంగా నష్టపోతాం. మా జీవనాధారం దెబ్బతింటుంది. - అరవపల్లి ఆళ్వేశ్వరావు, రైతు

ఎవరికీ అనుమతి ఇవ్వలేదు

పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు కొంతమంది రైతులు అర్జీలు పెట్టుకున్నారంటూ పరిశీలించి చెబుతామని రైతులకు సూచించాం. ఇప్పటివరకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకుంటాం. - తహసీల్దార్ ఎం.కుసుమకుమారి

విద్యతోనే సమాజ ఉన్నతి సాధ్యం

కార్మికనగర్ పాఠశాలలో విద్యార్థుల బ్యాగులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాము

గుడివాడ: విద్యతోనే సమాజ ఉన్నతి సాధ్యమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేశ్ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే క్రమంలో మంచి స్కూలు బ్యాగ్‌లను అందించారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలోని 26, 27 వార్డులలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో బుధవారం ఆయన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఇంటింటికీ పర్యటించారు. కార్మికనగర్ పాఠశాలలో నేరేపల్లి రాణాప్రతాప్ విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. పాఠశాల భవన మరమ్మతులను తక్షణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నేతలు పిన్నమనేని బాబ్జీ, డబ్బుర గోర్ల సత్యనారాయణ, లింగం ప్రసాద్, కంచన పల్లి సుబ్రహ్మణ్యం, జోస్యు దయానంద్, షైక్ మస్తాన్ వలి, వంశీ, కొడాలి బాబు పాల్గొన్నారు.

అవనిగడ్డ(నాగాయలంక): అవనిగడ్డ శివారు సీతాయలంక ప్రాంతంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో సీనియర్ తెదేపా నేత బొబ్బా గోవర్ధన్ మాట్లాడారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, దుర్గాప్రసాద్, శ్రీరా సుధాకర్, విజయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి గ్రామ సమస్యలు

దివ్యాంగురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, నాయకులు

మొవ్వపాలెం(కూచిపూడి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా మా గ్రామంలో వైకాపా పాలనే కొనసాగుతుందని మొవ్వపాలెం గ్రామ తెదేపా నాయకులు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా దృష్టికి తీసుకువచ్చారు. మొవ్వపాలెం, వేములమడ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలో రహదారులు వేయాలన్నా.. తాగునీటి పథకం నిర్వహించాలన్నా వైకాపా నాయకుల పెత్తనమే సాగుతుందని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే.. సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. తెదేపా మండల అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కాట్రగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థి మృతి బాధాకరం

పామర్రు(గ్రామీణం): మండల పరిధి బల్లిపర్రు గ్రామానికి చెందిన కొలుసు జెస్సీ కుమారుడు జోయల్‌రత్నం(15) రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. బుధవారం జోయల్ రత్నం మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సర్పంచి నిమ్మగడ్డ సుధాకర్, తెదేపా గ్రామ అధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు వాడండి

గుడివాడ, న్యూస్‌టుడే: రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచి భూసారాన్ని కాపాడి అధిక దిగుబడులు పొందాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.కవిత పేర్కొన్నారు. స్థానిక నాగవరప్పాడు రైతు సేవా కేంద్రంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.అనంత లక్ష్మి, ఏఈవో వి.అనిత, ఎంపీఈవో కె.ఆశాలత గ్రామ రైతులు పాల్గొన్నారు.

సన్న కంకరతో భక్తుల ఇక్కట్లు

భక్తుల కాళ్లకు గుచ్చుకుంటున్న సన్నకంకర

మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులు పడుతున్న ఇబ్బందులపై అధికారులు దృష్టి సారిస్తున్నట్లు దాఖలాలు లేవు. దేవాలయానికి బయట వేసిన రేకుల షెడ్డు కింద పల్లంగా ఉండటంతో సన్నకంకర పరిచారు. దాని మీద వేసిన మ్యాట్లు అరిగి, చిరిగిపోయి అస్తవ్యస్తంగా మారాయి. ఇవి కూడా కొంతమేరే ఉన్నాయి. మిగిలిన భాగం సన్నకంకరతో కూడిన దానిమీద భక్తులు నడిచి దర్శనానికి వెళ్లాలి. వృద్ధులు, చిన్నారులు, వికలాంగులు సైతం సన్నకంకర మొనతేలి ఉండటంతో గుచ్చుకుంటోందని వాపోతున్నారు. దాదాపు పదిమీటర్ల మేర సన్నకంకర పరిచారు. పాత మ్యాటులు తొలగించి పూర్తిగా కొత్తవి వేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మోపిదేవి

పాడైపోయిన మ్యాట్లు

గుడివాడ బంద్ ప్రశాంతం

గుడివాడ: అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, అభివృద్ధి కమిటీల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్మార్టు మీటర్ల బిగింపును నిరశిస్తూ, కాలనీలలో కనీస వసతుల కల్పన కోరుతూ బుధవారం నిర్వహించిన గుడివాడ బంద్ ప్రశాంతంగా జరిగింది. విద్యా సంస్థలు, బ్యాంకులు, పలు ప్రభుత్వ సంస్థలు, దుకాణాలు మూతపడ్డాయి. సమన్వయ కమిటీ నేతలు ఆర్డీవో కార్యాలయానికి నిరసన ప్రదర్శన చేశారు. బసవ అరుణ, బావిశెట్టి వెంకటరమణ, ఉత్తర లక్ష్మి, పంతగాని సురేష్, కొమ్ముల సురేష్ పాల్గొన్నారు.

ప్రజల్లో ధైర్యం నింపేందుకే పల్లె నిద్ర

సచివాలయంలో పల్లె నిద్ర చేస్తున్న ఎస్.ఐ ఎన్.చంటిబాబు

గుడివాడ : పల్లె నిద్ర ద్వారా ప్రజల్లో ధైర్యం నింపేందుకు సచివాలయంలో రాత్రి వేళ నిద్రిస్తున్నట్లు గుడివాడ తాలూకా ఎస్.ఐ ఎన్.చంటిబాబు తెలిపారు. మండలంలోని దొండపాడురోడ్‌లోని శ్రీకాళహస్తీశ్వర కాలనీలో మంగళవారం రాత్రి సిబ్బందితో కలిసి నిద్రించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుని వారికి పోలీసుల అండగా ఉన్నామనే భరోసా కల్పించడానికి పల్లె నిద్ర ఉపయోగపడుతుందన్నారు.

జూద శిబిరాలపై పోలీసుల దాడి

తోట్లవల్లూరు: పట్టుకున్న జూద రాయుళ్లతో సివిల్ దుస్తుల్లో సీఐ చిట్టిబాబు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాములలంక గ్రామంలో నిర్వహిస్తున్న జూద శిబిరాలపై పమిడిముక్కల సీఐ వై.చిట్టిబాబు నేతృత్వంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. 11 మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.47,840, 6 ద్విచక్రవాహనాలు, 9 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండలం వేములమడలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని కూచిపూడి ఎస్ఐ కె.ఎన్.విశ్వనాథ్ తెలిపారు. వారి నుంచి రూ.5200 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

మాట్లాడుతున్న ఎంపీపీ గద్దే పుష్పరాణి

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్రీయ గ్రామస్వ రాజ్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2025-26లో భాగంగా గ్రామాల అభ్యున్నతికి అధికారులు సక్రమంగా పనిచేయాలని గుడివాడ మండల పరిషత్ అధ్యక్షురాలు గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి బుధవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.వై. విష్ణు ప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి నరసింహులు, తహసీల్దారు టి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అవనిగడ్డ గ్రామీణం : గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై నిర్దిష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని రిసోర్సు పర్సన్ ఆర్.సుబ్రహ్మణ్యం చెప్పారు. గ్రామపంచాయతీ అడ్వాన్సుమెంటు ఇండెక్సు తయారీపై మండలంలోని సిబ్బందికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం స్థానిక మండల పరిషత్తు కార్యాలయం సభా ప్రాంగణంలో బుధవారం జరిగింది. ఎంపీడీవో మరియాదేవి కోర్సు డైరెక్టరుగా వ్యవహరించగా ఎంపీపీ తుంగల సుమతి పాల్గొన్నారు.

'ప్రసన్నకుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి'

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైకాపా నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, అతనిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ నియోజకవర్గం తెలుగు మహిళా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం తెదేపా కార్యాలయంలో నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ మాట్లాడారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి వారిని క్షమించరాదని పేర్కొన్నారు. విశ్వనాథపల్లి పాప, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, ఆకుల సీతా మహాలక్ష్మి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

బడి పండగకు సర్వం సిద్ధం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: సర్కారు పాఠశాలల సమర్థ నిర్వహణలో భాగంగా గురువారం తల్లితండ్రుల-ఉపాధ్యాయుల మెగా సమావేశాలకు మండలంలోని అన్ని పాఠశాలలను తీర్చిదిద్దారు. మండలంలో 27 పాఠశాలలు ఉండగా విద్యార్థులు తల్లి పేరుతో మొక్క నాటడానికి వివిధ రకాలకు చెందిన 4500 మొక్కల్ని ఇప్పటికే ఆయా పాఠశాలలకు ఎంఈవో-2 అన్నపరెడ్డి పిచ్చయ్య పంపించారు. అశ్వరావుపాలెంలోని జడ్పీ పాఠశాల, ఆదర్శ పాఠశాలలను మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించారు. పులిగడ్డ గురుకులాన్ని రంగుల కాగితాలతో తీర్చిదిద్దారు.

శ్రీసిద్ధేంద్ర ఓరియెంటల్ జడ్పీ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ఆహ్వాన కార్డులు, బొకేలతో హెచ్.ఎం. భువనేశ్వరి - న్యూస్‌టుడే, కూచిపూడి

సిబ్బందికి శిక్షణ

పెదపారుపూడి: గ్రామ పంచాయితీల అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని ఎంపీడీవో విమాదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి 2.0పై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.

పామర్రు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీల సుస్థిర అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలకు, డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో జ్యోతి, ఈవోపీఆర్డీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టి.కొత్తపాలెం గ్రామంలో శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి ఆషాఢ మాసం సారె సమర్పిస్తున్న భక్తులు - నాగాయలంక, న్యూస్‌టుడే

డయల్ యువర్ డీఎం నేడు

అవనిగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచను, సలహాలు, సమస్యలపై ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమంతరావు కోరారు. గురువారం ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల మధ్య ఫోన్ ద్వారా తెలియపరచాలని ఆయన పేర్కొన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు 9959225466.

మాతృ సంస్థకు తహసీల్దార్ బదిలీ

మోపిదేవి: మండల తహసీల్దార్ ఎం.శ్రీవిద్య మాతృ సంస్థ సీసీఎల్ఏకు బదిలీ అయ్యారు. బుధవారం ఆమె రిలీవ్ కాగా కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఘనంగా సన్మానించారు. ఇన్‌ఛార్జి కార్యదర్శిగా చల్లపల్లి తహసీల్దార్ వనజాక్షిని నియమించారు.

రోగులకు పండ్ల పంపిణీ

చల్లపల్లి: తెలుగు యువత నేత తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా) పుట్టిన రోజు సందర్భంగా చల్లపల్లిలో గుడారాల్లో నివసిస్తున్న నిరుపేదలకు చిన్నా ఫ్రెండ్ సర్కిల్, జనసైనికులు 100 బిర్యానీ ప్యాకెట్లను యువనేత మండలి వెంకట్రామ్(రాజా) ద్వారా బుధవారం పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందించారు.

కార్మిక సంఘాల నిరసన

గుడివాడ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న దృశ్యం

కూచిపూడిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అవనిగడ్డలో కార్మికుల ర్యాలీ - న్యూస్‌టుడే, అవనిగడ్డ (నాగాయలంక)

చల్లపల్లిలో ప్రదర్శన చేస్తున్న వామపక్ష నేతలు, కార్మికులు - చల్లపల్లి, న్యూస్‌టుడే

గుడివాడ, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలంటూ కార్మిక సంఘాలు గుడివాడలో బుధవారం సీఐటీయూ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. నేతలు ఆర్‌సీపీ రెడ్డి, రేపాని కొండ, శివనాగమల్లేశ్వరరావు, ఆదిలక్ష్మి, గీత, వాణి, ఎం.సరోజిని, కృష్ణకుమారి, ప్రమీల, ధనాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి, మోపిదేవి, నాగాయలంక - న్యూస్‌టుడే: సార్వత్రిక సమ్మెకు మద్దతుగా చల్లపల్లి, మోపిదేవి కేడీసీసీ బ్యాంకుల ఉద్యోగులు నిరసన తెలిపారు. సహకార సంఘాల ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: తమ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మొవ్వ మండల పీఏసీఎస్ ఉద్యోగులు, సిబ్బంది స్థానిక కేడీసీసీ బ్యాంకు ఎదుట ధర్నా చేశారు.

కూచిపూడి: సీఐటీయూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెదపూడి వంతెన సెంటర్ నుంచి కూచిపూడి సెంటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో పెదపారుపూడిలో సమ్మె చేశారు.

పామర్రు, న్యూస్‌టుడే: సార్వత్రిక సమ్మెలో భాగంగా సహకార సంఘ బ్యాంకు పరిధిలోని 11 సహకార సంఘాల సిబ్బంది, బ్యాంకు సిబ్బందితో కలిసి పాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొప్పన తోయజాక్షి సమ్మెలో పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు మండలంలో అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ, భవన నిర్మాణ కార్మికులు, పాఠశాలల ఆయాలు, ఆటో కార్మికులు నిరసన చేపట్టారు. సీఐటీయూ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు.

పామర్రు: నాలుగు రోడ్ల కూడలిలో ఆందోళన చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

తోట్లవల్లూరు: సెంటర్‌లో సీపీఎం నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు.

వీరంకిలాకు సహకార బ్యాంకు వద్ద ధర్నాలో పాల్గొన్న సిబ్బంది

గురు పౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ షిరిడి సాయి మందిర అన్నదాన ట్రస్ట్
టెలిఫోన్ నగర్, జనార్దనపురం, సెల్ : 99499 13619
ద్వితీయ వార్షికోత్సవ ఆహ్వాన శుభ పత్రిక
ధుని అగ్ని స్థాపన టెలిఫోన్ నగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి మందిర అన్నదాన ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం మరియు గురు పౌర్ణమి మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగును. కావున భక్తులెల్లరూ విరివిగా పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కాగలరు.
అన్నదానం ది. 10-7-2025 మ॥ 12 గం॥లకు జరుగును
ఆలయ అభివృద్ధికి అన్నదానం కొరకు దాతలు విరివిగా విరాళములిచ్చి సాయినాథుని కృపకు పాత్రులు కాగలరు.
ఇట్లు ఆలయ కమిటి

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
స్వాగతం - సుస్వాగతం
ది. 10-7-2025న గుడ్లవల్లేరు మండలం, కవుతరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుచున్నాయి. కావున సాయి భక్తులు విచ్చేసి సాయిబాబా వారి తీర్థ ప్రసాదములు స్వీకరించ ప్రార్థన
గుత్తికొండ శ్రీనివాస్ గుడ్లవల్లేరు
గుత్తికొండ శ్రీనివాస్ గారి సౌజన్యంతో జరుగును అన్నదాన కార్యక్రమానికి విచ్చేయుచున్న భక్తులకు గురుపౌర్ణమి ఆహ్వానం.
మధ్యాహ్నం : 12 గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగును
శ్రీ షిరిడి సాయిబాబా సేవాట్రస్ట్ - కవుతరం, మరియు భక్త బృందం

గురుపౌర్ణమి శుభాకాంక్షలతో..
శ్రీ గౌరీశంకరస్వామివారి దేవస్థానం
ఉపాలయం : శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం, గౌరీశంకరపురం, గుడివాడ
గుడివాడ పట్టణం గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకర స్వామివారి దేవస్థాన ఉపాలయం శ్రీ షిరిడీ సాయిబాబా వారి మందిరంలో గురుపౌర్ణమి ది:10-07-2025 గురువారం నాడు గురుపౌర్ణమి మహోత్సవం అత్యంత వైభవంగా జరుగును. కావున భక్తులెల్లరూ పాల్గొని బాబావారిని దర్శించి తరించవలసినదిగా కోరుచున్నాము.
10-07-2025 గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన
స్వామివారి సేవలో
గూడూరు రాజేష్‌శర్మ ఉపాలయ అర్చకస్వామి
కందుల గోపాలరావు కార్యనిర్వహణాధికారి
శ్రీ వెనిగండ్ల రాము గారు MLA, గుడివాడ

గురుపౌర్ణమి మహోత్సవ ఆహ్వానం
గుడివాడ పామర్రు రోడ్, భీమవరం గేట్ ప్రక్కన వేంచేసియున్న బాబా వారి మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా భక్తులకు బాబా వారి పాద స్పర్శనము సంవత్సరము మొత్తం మీద ఈ ఒక్కరోజు మాత్రమే.
ఉ॥ 9 గం॥ల నుండి రాత్రి శేజ్ హారతి వరకు
మధ్యాహ్నం : 12.30 ని॥లకు అన్న సమారాధన
వివిధ పూజా కార్యక్రమాలు జరుగును. కావున భక్తులెల్లరు పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కాగలరు
ఇట్లు: శ్రీ హనుమత్ సమేత దత్తసాయి సేవా సంఘం
పామర్రు రోడ్, గుడివాడ. సెల్: 94908 48938

గురుపౌర్ణమి 12వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గురుపౌర్ణమి సందర్భంగా సుబ్బిచెరువు గ్రామంలో వేంచేసియున్న
శ్రీ షిరిడి సాయిబాబా భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
వేమూరు శ్రీనివాసరావు సాయి పురోహిత్, గుడ్లవల్లేరు 98662 57785
కొడాలి రామమోహనరావు సాయి సేవక్, గుడ్లవల్లేరు 94413 07739
శ్రీ షిరిడి సాయి సేవాశ్రమము (రిజిష్టర్డ్ ట్రస్ట్)
శ్రీ షిరిడి సాయిబాబా మందిరము
సుబ్బిచెరువు గ్రామము, విన్నకోట శివారు, గుడ్లవల్లేరు మండలం

అంగలూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ జ్ఞాన సాయి మందిరంలో జరుగు గురుపౌర్ణమి మహోత్సవములకు విచ్చేయుచున్న సాయి భక్తులకు
గురుపౌర్ణమి మహోత్సవ శుభాకాంక్షలు...
మేడేపల్లి రవికుమార్ సర్పంచ్, గ్రామ పంచాయతీ, అంగలూరు
త్రిపురనేని సురేష్ ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ, అంగలూరు
దుగ్గిరాల శేషుబాబు, మాజీ PACS అధ్యక్షులు

గురు పౌర్ణమి శుభాకాంక్షలు
మా విద్యార్థి, విద్యార్థినీ తల్లిదండ్రులకు, అధ్యాపకేతర సిబ్బందికి, శ్రేయోభిలాషులందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలతో
S.V.L.క్రాంతి జూనియర్ కాలేజి అవనిగడ్డ. ✆ 94906 07421
విజయ క్రాంతి జూనియర్ కాలేజి చల్లపల్లి, పెదకళ్ళేపల్లి రోడ్, ✆ 94917 57146

(c) eenadu

పీసీబీతో ఏ అవకాశాలు?

ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు (పీసీబీ) పూర్తి చేసినవారికి యూజీ సైన్స్ రిసెర్చ్ ఓరియెంటేషన్‌లో ఏ ఉద్యోగావకాశాలుంటాయి? – ఎం.మనోజ్‌కుమార్

■ పీసీబీని సర్టిఫికెట్/ డిప్లొమా/ డిగ్రీల్లో ఏ స్థాయిలో చేశారో మీరు చెప్పలేదు. ఎలక్ట్రానిక్స్ రంగానికి చెందిన పీసీబీ కోర్సు ద్వారా విద్యార్థులు పీసీబీ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, సాల్డరింగ్, టెస్టింగ్ లాంటి సాంకేతిక నైపుణ్యాలను పొందుతారు. దీనిలో డిప్లొమా చేసినవారు మొదట టెక్నీషియన్ స్థాయి ఉద్యోగాలు చేపట్టి, డిగ్రీ పూర్తి చేసి సర్టిఫికేషన్లు, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా డిజైన్/ డెవలప్‌మెంట్/ టెస్టింగ్ ఇంజినీర్ స్థాయికి చేరుకోవచ్చు. రిసెర్చ్ ఓరియెంటెడ్ ఉద్యోగాల కోసం కనీసం పీజీ చేసి వుండాలి.

పీసీబీలో నైపుణ్యాలున్నవారికి కింది ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి.

పీసీబీ అసెంబ్లీ టెక్నీషియన్: చిన్న, మధ్య తరహా ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో పీసీబీ అసెంబ్లీ, సాల్డరింగ్, కంపోనెంట్ ఫిక్సింగ్, ప్రొటోటైప్ డెవలప్ చేస్తారు. జూనియర్ లెవెల్ టెక్నీషియన్‌గా ప్రారంభించి అనుభవంతో సీనియర్ టెక్నీషియన్/ అసెంబ్లీ సూపర్‌వైజర్ వరకు ఎదగవచ్చు.

పీసీబీ టెస్టింగ్ టెక్నీషియన్: కొత్తగా తయారుచేసిన పీసీబీలను వివిధ ఇన్‌స్ట్రుమెంట్స్ ఉపయోగించి పరీక్షిస్తారు. సర్క్యూట్‌లో ఎక్కడ లోపం ఉందో కనుక్కొని మరమ్మతు చేయడం కూడా ఈ ఉద్యోగ బాధ్యత.

పీసీబీ ఫాబ్రికేషన్ ఆపరేటర్: ఫ్యాబ్రికేషన్ యూనిట్లలో మాస్క్ ప్రింటింగ్, డ్రిల్లింగ్, ప్లేటింగ్, కోటింగ్ లాంటివాటిని పరిశీలించి మ్యాచింగ్, ప్రాసెసింగ్‌ల్లో సహకరిస్తారు.

మెయింటెనెన్స్ టెక్నీషియన్: పరిశ్రమల్లో ప్యానెల్ బోర్డ్స్, కంట్రోల్ సిస్టమ్స్ మెయింటెనెన్స్‌లో పనిచేయవచ్చు.

సర్వీస్ టెక్నీషియన్: ఎలక్ట్రానిక్స్ పరికరాల సర్వీస్ సెంటర్లలో టీవీ, యూపీఎస్, ఇన్వర్టర్, మొబైల్ ఫోన్ సర్వీసింగ్‌లలో అవకాశం ఉంటుంది. **స్వయం ఉపాధి:** చిన్న స్థాయి పీసీబీ అసెంబ్లీ యూనిట్ పెట్టి ఎల్ఈడీ బల్బులు, స్మాల్ పవర్ సప్లైస్, చార్జర్ సర్క్యూట్స్ లాంటి ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌లో సరఫరా చేయవచ్చు. డిప్లొమా తరువాత డిగ్రీ, ఆపై ఎంబెడెడ్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ లాంటి విభాగాల్లో పీజీ, అవకాశం ఉంటే పీహెచ్‌డీ కూడా చేస్తే పరిశ్రమల్లో, పరిశోధన సంస్థల్లో మెరుగైన ఉద్యోగం పొందవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పేరును ఓ సిమెంట్ కంపెనీలో ట్రెయినీగా చేరాడు రమేష్. అక్కడ ఉద్యోగులు తమ నైపుణ్యాలు, ఆలోచనలను స్వేచ్ఛగా పంచుకుంటూ తరచూ సోషల్ ఈవెంట్స్‌లో పాల్గొంటూ సంస్థ లక్ష్యాన్ని సాధించడానికి కలిసి పనిచేస్తారు ('కొలాబరేటివ్ వర్కింగ్'). రమేష్ దీనికి దూరంగా ఉండిపోవడంతో సాంకేతిక ప్రతిభ బాగున్నప్పటికీ అతడికి కొత్త ప్రాజెక్టులు ఇవ్వడం లేదు. ఆ సంస్థ సంస్కృతికి తాను అడాప్ట్ కాలేక మరో చిన్న కంపెనీలో చేరాల్సివచ్చింది.

మార్పును స్వీకరిస్తారా?

ఇలా కాకూడదంటే.. ఉద్యోగులు సంస్థ అంతర్గత, బాహ్య వాతావరణంలో సంభవించే మార్పులను స్వీకరించాలి. కొత్త పరిస్థితులకు తగ్గట్టు తమ పని విధానాలు, వ్యూహాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. ఈ సామర్థ్యం (అడాప్టబిలిటీ) ఉన్నవారికే కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంటాయి.

కంపెనీ పాలసీలకు అడాప్ట్ కానందున 2024-25 సంవత్సరంలో సుమారు 33 శాతం మంది ఫ్రెషర్స్ ఉద్యోగాలు కోల్పోయారని గణాంకాలు తెలియజేస్తున్నాయి.

▼ ఎకనామిక్ టైమ్స్ (హెచ్.ఆర్. వరల్డ్) 2023-24 నివేదిక ప్రకారం మొదటి పది స్థానాల్లో ఉన్న టైర్ 1 కాలేజీల్లో ఎంబీఏ చదివి కార్పొరేట్‌లో జాయిన్ అయినవారిలో తొలి సంవత్సరం ఆట్రిషన్ (ఉద్యోగాలు మానేయడం) రేటు 40% గా ఉంది.

▼ బీటెక్, బీకాం గ్రాడ్యుయేట్లలో ఒక సంవత్సరంలోపే ఉద్యోగాలు మానేసిన (ఇన్‌ఫాంట్ అట్రిషన్) వారి సంఖ్య 33%గా ఉందని 'డెలాయిట్ సర్వే' చెప్తోంది.

ఫ్రెషర్స్ ఉద్యోగాలు మానడానికి ఉన్న కారణాల్లో సంస్థ సంస్కృతికి అనుకూలంగా తమను తాము మార్చుకోలేకపోవడం ఒక ముఖ్యమైనదని సర్వేలు తెలుపుతున్నాయి.

వీటితో తిరుగుండదు

కొత్త సవాళ్లను ఎదుర్కొని మార్పును స్వీకరించడానికి ఉద్యోగికి సహాయపడే అనేక రకాల అడాప్టబిలిటీ నైపుణ్యాలను 'సెంటర్ ఫర్ క్రియేటివ్ లీడర్ షిప్' అనే సంస్థ గుర్తించింది.

1. జ్ఞాన సంబంధ అనుకూలత (కాగ్నిటివ్ అడాప్టబిలిటీ): మారుతున్న కొత్త పరిస్థితులకు స్పందిస్తూ ఆలోచనలు, వ్యూహాలను మార్చుకోగలగడం, క్లిష్ట సమస్యలను పరిష్కరించడం, కొత్త సమాచారాన్ని త్వరగా గ్రహించి అమలు చేయడం లాంటివి. ఇవి ఉన్న ఉద్యోగులు కొత్త టెక్నాలజీ అందిపుచ్చుకుని ప్రాజెక్ట్ అవసరాలను సులభంగా అర్థం చేసుకోగలరు. కంపెనీల పరంగా చూస్తే.. డీవీడీల రెంటల్ సర్వీసెస్ నడిపే నెట్‌ఫ్లిక్స్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని స్ట్రీమింగ్‌కు మారి ఘన విజయం సాధించింది. ఒకప్పుడు విజయవంతమైన నోకియా మొబైల్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోలేక వెనకబడిపోయింది.

2. భావోద్వేగ అనుకూలత: అనిశ్చితిని ఎదుర్కోవలసి వచ్చినప్పుడు ఉద్యోగులు భావోద్వేగాలను గుర్తించి వాటిని నియంత్రించి సానుకూల వైఖరిని కొనసాగించే సామర్థ్యం. ఈ ఎమోషనల్ అడాప్టబిలిటీ ఉన్నవారు ఒత్తిడిని బాగా ఎదుర్కోగలరు. సవాళ్లు ఎదురైనప్పుడు సంయమనం కోల్పోకుండా ఉంటూ సహోద్యోగులకూ, బృంద సభ్యులకూ సహాయకారిగా ఉంటారు.

3. పరస్పర అనుకూలత: విభిన్న దృక్పథాలున్న వ్యక్తులతో సమర్థంగా సంభాషించడం, వారి పనికి సహకరించడం, కలిసి పనిచేయడం. ఈ నైపుణ్యం ఉన్నవారు చురుకుగా వినడం, సానుభూతితో ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకుంటూ, ప్రతి ఉద్యోగినీ గౌరవిస్తుంటారు. నేటి 'వర్క్ ఫ్రమ్ హోమ్' పని వాతావరణంలో మానవ సంబంధాలను నిర్మించడానికి, వ్యక్తుల మధ్య విభేదాలను పరిష్కరించి సానుకూల బృంద సంస్కృతిని పెంపొందించడానికి ఇంటర్ పర్సనల్ రిలేషన్స్ అవసరం.

4. సృజనాత్మక సమస్యా పరిష్కారం: ఈ నైపుణ్యం కలిగిన ఉద్యోగులు 'అవుట్ ఆఫ్ ద బాక్స్' ఆలోచనలతో జటిల సమస్యలకు ఆవిష్కరణ పరిష్కారాలను సూచించగలరు. వ్యాపార సంస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నందున సృజనాత్మక సమస్యా పరిష్కారం అనేది ఉద్యోగుల్లో ప్రధాన నైపుణ్యంగా మారింది.

5. నిరంతర అభ్యాసం: ఎంచుకున్న రంగంలో నిరంతరం అప్‌డేటెడ్‌గా ఉంటూ కొత్త నైపుణ్యాలను పెంపొందించుకుంటూ వృద్ధికి ప్రయత్నించాలి. 'గ్రోత్ మైండ్ సెట్'తో వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాలు అధ్యయనం ద్వారా అవకాశాలను చురుకుగా వెతకడం. మార్పుకు అనుగుణంగా కొత్త బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండటం.

6. ట్రెండ్‌ని అందిపుచ్చుకోవటం: మారుతున్న మార్కెట్ ట్రెండ్స్‌ను, కొత్త టెక్నాలజీని అర్థం చేసుకుని ఆ మార్పులకు అనుగుణంగా మారడం. ఇందుకు నిరంతర సాధన అవసరం.

కార్పొరేట్ ప్రపంచంలో కొత్తగా అడుగు పెట్టాలని భావించే యువతకు 'అడాప్టబిలిటీ' జీవన విధానంగా కూడా ఉండాలి. పైన పేర్కొన్న సూత్రాలను పాటిస్తూ వాటిని రోజువారీ కార్యక్రమాల్లో అలవరచుకోవాలి. అప్పుడే కార్పొరేట్ సంస్థలు ఎదురుచూసే సరైన అభ్యర్థిగా విజయవంతమైన కార్పొరేట్ కెరియర్‌ను నిర్మించుకోవడం సాధ్యం!

దొరైరాజ్
ప్రముఖ కార్పొరేట్ సంస్థలో సీనియర్ జనరల్ మేనేజర్

చదువు

■ e-mail: edc@eenadu.in

నౌకాదళంలో మ్యుజీషియన్లు

భారతీయ నౌకాదళం అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ మ్యుజీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతి విద్యార్హతతో వీటికి పోటీ పడొచ్చు. మహిళలూ అర్హులే. వాద్య పరికరాల్లో ప్రావీణ్యం ఉండాలి. ఎంపికైనవారు నాలుగేళ్లు సేవలందిస్తారు. అనంతరం వీరిలో 25 శాతం మందిని శాశ్వత ఉద్యోగానికి అవకాశమిస్తారు. అందరికీ సర్టిఫికెట్, ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతాయి.

తాజా నోటిఫికేషన్ 2025(2) ఇన్‌టేక్‌కు చెందింది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. పరీక్షల్లో ఎంపికైనవారికి శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు. వీరికి ఐఎన్ఎస్, చిలకలో ఈ సెప్టెంబరు నుంచి శిక్షణ మొదలవుతుంది.

పదో తరగతిలో పొందిన మార్కుల మెరిట్‌తో దరఖాస్తులు వడపోస్తారు. వీరు పంపిన వాద్య పరికరాల్లో ప్రావీణ్యానికి సంబంధించి సర్టిఫికెట్లు పరిశీలించి, సంతృప్తి చెందితే ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు (పీఎఫ్‌టీ), మ్యూజిక్ ఎబిలిటీ టెస్టుల కోసం పిలుస్తారు. వీటిని ఈ జులై చివరలో లేదా ఆగస్టు ప్రారంభంలో నేవీ కేంద్రాల్లో నిర్వహిస్తారు.

పీఎఫ్‌టీలో 1.6 కి.మీ. దూరాన్ని పురుషులు 6 నిమిషాల 30 సెకన్లలో, మహిళలు 8 నిమిషాల్లో చేరుకోవాలి. ఇక్కడ విజయవంతమైతే.. పురుషులు 15 పుష్ అప్స్, 15 బెంట్ నీ సిట్ అప్స్, 20 స్క్వాట్స్ పూర్తిచేయాలి. మహిళలు 10 పుష్ అప్స్, 10 బెంట్ నీ సిట్ అప్స్, 15 స్క్వాట్స్ చేయగలగాలి. ఇవన్నీ అధిగమిస్తే మ్యూజిక్ ఎబిలిటీ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో విజేతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఏ సమస్యా లేనివారిని శిక్షణ అనంతరం ఉద్యోగానికి తీసుకుంటారు.

ప్రోత్సాహకాలు

తొలి ఏడాది ప్రతి నెలా రూ.30,000 చెల్లిస్తారు. రెండో సంవత్సరం నెలకు రూ.33,000 వేతనం ఉంటుంది. మూడో ఏడాది రూ.36,500 అందుతుంది. నాలుగో సంవత్సరం రూ.40,000 ప్రతి నెలా పొందుతారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి జమవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జత చేస్తుంది. రెండూ కలిపి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీని కలిపి, అగ్నివీర్ నేవీ మ్యుజీషియన్లకు అందిస్తారు.

నాలుగేళ్ల వ్యవధి పూర్తిచేసుకున్నవారిలో ఒక్కో బ్యాచ్ నుంచి గరిష్ఠంగా 25 శాతం మందిని నేవీలో సెయిలర్ హోదాతో శాశ్వత ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. చూపిన ప్రతిభ, సంస్థ అవసరాలు ప్రామాణికంగా తీసుకుంటారు. శాశ్వత ఉద్యోగంలో అవకాశం రానివారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్/ ఆంత్రప్రెన్యూర్‌షిప్ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరయ్యేలా ఏర్పాట్లు చేస్తారు. వీరు కార్పొరేట్, ప్రైవేటు సంస్థల్లో అవకాశాలు అందుకోగలరు.

ముఖ్య వివరాలు

అర్హత: పదో తరగతిలో 50 శాతం మార్కులతో పాటు, వాద్య పరికరాలపై ప్రావీణ్యం ఉండాలి. ఇందుకు సంబంధించి డిగ్రీ/ డిప్లొమా/ గ్రేడ్/ కాంపిటీషన్ సర్టిఫికెట్ వీటిలో ఏదో ఒకటి ఉండాలి. గుర్తింపు పొందిన లేదా పేరున్న సంగీత సంస్థ నుంచి సర్టిఫికెట్ అవసరం. **ఎత్తు:** 157 సెం.మీ. తప్పనిసరి. అవివాహితులై ఉండాలి. **వయసు:** సెప్టెంబరు 1, 2004 - ఫిబ్రవరి 29, 2008 మధ్య జన్మించాలి. **ఆన్‌లైన్ దరఖాస్తు గడువు:** 13.07.2025
వెబ్‌సైట్: https://www.joinindian-navy.gov.in/

తాజా ఉద్యోగ నోటిఫికేషన్లు, మిగతా ఇంటర్న్‌షిప్పుల కోసం https://epaper.eenadu.net చూడండి.

కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండెంట్స్

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కోస్ట్ గార్డ్.. పురుషుల నుంచి 170 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

◗ అసిస్టెంట్ కమాండెంట్ (జనరల్ డ్యూటీ - జీడీ): 140 ◗ అసిస్టెంట్ కమాండెంట్ (టెక్నికల్ - ఇంజినీరింగ్ & ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్): 30

అర్హత: జనరల్ డ్యూటీ కోసం గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినవారు. ఇంటర్మీడియట్ లేదా డిప్లొమాలో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ ఉండాలి. టెక్నికల్ బ్రాంచ్ కోసం సంబంధిత ఇంజినీరింగ్ శాఖల్లో డిగ్రీ (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితరాలు). ఫైనలియర్ విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: 21 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. కోస్ట్ గార్డ్/ఆర్మీ/నేవీ/ఎయిర్ ఫోర్స్ సిబ్బందికి, ఎస్సీ/ఎస్టీలకు 5 సంవత్సరాలు, ఓబీసీ (నాన్-క్రీమీ లేయర్) కు 3 సంవత్సరాల సడలింపు ఉంది. **మూల వేతనం:** రూ.56,100+ ఇతర అలవెన్సులు. **ఎంపిక:** 5 దశల్లో. **సీజీక్యాట్ (స్టేజ్–I):** కంప్యూటర్ బేస్డ్ పరీక్ష. **పీఎస్‌బీ (స్టేజ్–II):** అర్హతా పరీక్షలు & గ్రూప్ డిస్కషన్. **ఎఫ్ఎస్‌బీ (స్టేజ్–III):** సైకలాజికల్ టెస్ట్, గ్రూప్ టాస్క్ & ఇంటర్వ్యూ. **మెడికల్ టెస్ట్ (స్టేజ్–IV):** న్యూదిల్లీ బేస్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు. **ఇండక్షన్ (స్టేజ్–V):** మొత్తం మెరిట్ ఆధారంగా తుది ఎంపిక. ▲ పరీక్ష ఫీజు రూ.300. ఎస్సీ/ఎస్టీలకు ఫీజు ఉండదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.07.2025

వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in

వర్క్ ఫ్రమ్ హోమ్ ఇంటర్న్‌షిప్స్

కంటెంట్ అండ్ సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: బుక్స్‌యాప్ నైపుణ్యాలు: కేన్వా, ఎంఎస్-ఎక్సెల్
స్టైపెండ్: రూ.3,000-5,000 ☛ https://lnk.ink/UUvZ9

మొబైల్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: కిఫేటి హెల్త్ నైపుణ్యాలు: ఆండ్రాయిడ్, ఫైర్‌బేస్, నోడ్.జేఎస్, నోఎస్క్యూఎల్, రియాక్ట్, ఎస్క్యూఎల్
స్టైపెండ్: రూ.5,000-7,500 ☛ https://lnk.ink/nnklU

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: ట్యాక్స్‌హెల్ప్‌ప్రో నైపుణ్యం: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్
స్టైపెండ్: రూ.3,500-5,000 ☛ https://lnk.ink/UN4Vs

వీటికి దరఖాస్తు గడువు: ఆగస్టు 1

పెండింగ్ కోర్టు కేసుల సత్వర పరిష్కారం

శిక్షణలో పాల్గొన్న వారితో న్యాయమూర్తులు, న్యాయవాదులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వివిధ కోర్టుల్లోని పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం దిశగా దేశ వ్యాప్తంగా 90 రోజుల మీడియేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా న్యాయమూర్తి గుత్తల గోపి తెలిపారు. విజయవాడ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం మీడియేటర్ల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి పాల్గొని ప్రసంగించారు. కౌరవ, పాండవులకు శ్రీకృష్ణుడు మధ్యవర్తిగా వ్యవహరించినా.. వినకపోవడం వల్ల యుద్ధ పరిస్థితి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా జడ్జి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఎంపిక చేసిన 11 బార్ అసోసియేషన్లకు చెందిన 64 మంది న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన సీనియర్ ట్రైనర్లు సుదర్శన సుందర్, విజయ కమల శిక్షణ ఇచ్చారు. తొలుత కృష్ణా జిల్లా తొలి మీడియేటర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా నమూనా మధ్యవర్తిత్వం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీపీసీ సెక్షన్ 89 ప్రకారం కోర్టుల్లో దాఖలు చేసిన అన్ని రకాల కేసులను మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపాల్సి ఉందన్నారు. వైవాహిక సంబంధిత కేసులు మాత్రమే వస్తున్నాయని, సరైన ప్రాంగణ వసతి కావాలని కోరగా వీటిపై సానుకూల స్పందన లభించినట్టు పేర్కొన్నారు. 12వ అదనపు జిల్లా జడ్జి సునీల్‌కుమార్ తదితరులు వేదికపై ఆసీనులయ్యారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ నుంచి లంకిశెట్టి బాలాజీ, అడపా మురళీ, గరిమెళ్ల ప్రభాకరరావు, జి.నాగేంద్రం, విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు పెనుమాల రాంబాబు, ఎ.శివరాం ప్రసాద్, సునీల, జయప్రభ, ఝాన్సీ, చంద్రకుమారి, జంగా జయలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో తెదేపా కార్యకర్త ఆత్మహత్యాయత్నం

తీసుకున్న సొమ్ము తిరిగి ఇమ్మని అడిగినందుకు వైకాపా నాయకుడి బెదిరింపులు

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే

అధికారంలో లేకపోయినా వైకాపా నాయకుల వేధింపులు ఆగడం లేదు. ఈ క్రమంలోనే ఓ వైకాపా నాయకుడి బెదిరింపులకు భయపడి తెదేపా కార్యకర్త మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కంచికచర్ల మండలం కీసరలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కీసర గ్రామానికి చెందిన అంగిరేకుల రాంబాబు లారీ డ్రైవరు కాగా.. గతంలో సొంతంగా లారీలు కిరాయికి తిప్పి వ్యాపారం లేకపోవడంతో అమ్మేశారు. వచ్చిన నగదుతో పొలం కొందామనుకుంటున్నట్టు తన గ్రామానికే చెందిన జడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి భర్త, స్థానిక వైకాపా నాయకుడైన రమేష్‌కు చెప్పారు. ఇందుకోసం ముందుగా కొంత నగదు తనకు ఇమ్మని రమేష్ అడగడంతో రాంబాబు 2019లో రూ.18.50 లక్షలు ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన మీసాల కాంతారావు పొలం అమ్ముతాడని రాంబాబుకు చెప్పిన రమేష్.. అందుకు అడ్వాన్స్‌గా రూ.5 లక్షల నగదు కాంతారావుకు ఇచ్చాడు. నెలలు గడిచినా పొలం అమ్మకంపై ఏ విషయం తేల్చకుండా రమేష్, కాంతారావులు వాయిదాలు పెడుతూ వచ్చారు. కాంతారావును పొలం అమ్మకం విషయమై రాంబాబు నిలదీయగా.. తనకు నగదు రమేష్ ఇచ్చాడని, ఏదైనా ఉంటే అతడితోనే తేల్చుకోవాలని చెప్పడంతో రాంబాబు పొలమైనా ఇవ్వు.. లేదా నగదైనా తిరిగి ఇవ్వు అంటూ పలుమార్లు రమేష్‌ను అడిగారు. ఈ విషయంపై గతంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ జరిగినా రమేష్ నగదు ఇవ్వలేదు.

మాజీ సీఎం జగన్‌తో వేల్పుల రమేష్ దంపతులు (పాత చిత్రం)

గత మార్చిలో తన సొమ్ము ఇవ్వాలని ఇంటికెళ్లి అడిగిన రాంబాబుపై.. రమేష్ దుర్భాషలాడుతూ డీజిల్ పోసి చంపేందుకు ప్రయత్నించాడంటూ రాంబాబు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రమేష్‌పై కేసు నమోదు చేశారు.

తెదేపాలో ఉన్నా న్యాయం జరగలేదు: బాధితుడు

సెల్ఫీ వీడియోలో బాధితుడు రాంబాబు

తనకు అప్పులు ఉన్నాయని డబ్బులు ఇవ్వాలని మంగళవారం సాయంత్రం రమేష్‌ను రాంబాబు నిలదీయగా.. రమేష్ తన వర్గీయులతో కలిసి దుర్భాషలాడడమే కాకుండా బెదిరింపులకు దిగాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన రాంబాబు జరిగిన విషయాన్ని సెల్ఫీ వీడియోలో రికార్డు చేశారు. 'తెదేపా కోసం కష్టపడినా తనకు న్యాయం జరగడం లేదు. ఇదే విషయంపై గత మార్చిలోనే కేసు నమోదైనా ఫలితం లేకపోయింది. తెదేపా అధికారంలోకి వచ్చినా వైకాపా నాయకుడి బెదిరింపుల నుంచి రక్షణ దొరకలేదు. ఇప్పటికీ వైకాపా నాయకుడి హవానే కొనసాగుతోంది. వైకాపా నాయకుడి నుంచి తనకు రావాల్సిన నగదు ఇప్పించి తనకు న్యాయం జరిగేలా చూడాలని' రాంబాబు.. మంత్రి నారా లోకేశ్‌ను వేడుకుంటూ స్థానిక గుడి వద్ద శీతల పానీయంలో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు రాంబాబును నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా వైకాపా నాయకుడు రమేష్‌పై ఇప్పటికే అర డజనుకు పైగా కేసులు నమోదయ్యాయి. అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

డెల్టా రైతుల కష్టాలు తొలగాయి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: కృష్ణా-గోదారమ్మల కలయికతో డెల్టా ప్రాంత రైతాంగ కష్టాలు సమసిపోయాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మంత్రి నిమ్మల, ఎంపీ కేశినేని చిన్ని, కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్‌లు జల హారతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కృష్ణా-గోదారమ్మలకు పసుపు, కుంకుమ సమర్పించడంతో పాటు చీర, సారెను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో తొలిసారిగా నదుల అనుసంధానం చేసి భగీరథునిగా చంద్రబాబు చరిత్రలో తన పేరును లిఖించుకున్నారన్నారు. రైతుల కష్టాలు తీర్చడంతో పాటు ఎందరికో తాగునీటి కష్టాలు తొలిగించారని చెప్పారు. పోలవరం నుంచి గోదారి జలాలు పట్టిసీమ ద్వారా ఇబ్రహీంపట్నం కృష్ణాలో కలపడానికి 2017లో చంద్రబాబు ఓ యజ్ఞమే చేశారన్నారు. ఎంపీ చిన్ని మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి తప్పనిసరిగా జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో నీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వెంకట గోపాలకృష్ణారావు, కొండపల్లి ఛైర్మన్ చిట్టిబాబు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, నాయకులు జంపాల సీతారామయ్య, ఉయ్యూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల. పక్కన ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నీటి సంఘాల నాయకులు తదితరులు

వైకాపా పాపమే చింతలపూడి పథకానికి శాపమైంది

నరసాపురం(విస్సన్నపేట): మండలంలోని నరసాపురంలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోని మెట్ట ప్రాంతమైన తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల రైతులకు సాగునీటి వనరులు మెరుగు పరిచేందుకు చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి తెదేపా అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చి ముందుకు తీసుకెళ్లారని మంత్రి తెలిపారు. దురదృష్టమేమిటంటే వైకాపా పాలనలో జగన్ ఈ ప్రాజెక్టుపై ఈసీ పరిష్కరించకపోవడంతో ఇప్పుడు పలు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. కానీ దీనిని పూర్తి చేసి మెట్టప్రాంతమైన ఇక్కడి ప్రజలకు సాగు, తాగునీరు ఇవ్వాలని ప్రాధాన్యంగా తీసుకున్నామన్నారు.

పోలెండ్ కప్‌లో అనూషకు కాంస్యం

విజయవాడ క్రీడలు: నగరానికి చెందిన నెలకుదిటి అనూష పోలెండ్ కప్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు పోలెండ్‌లో జరిగిన ఈ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన అనూష మహిళల డబుల్స్ విభాగంలో తలపడి తృతీయ స్థానంలో నిలిచింది.

అమ్మా.. నాకేం కాలేదే..!

● కళ్లముందే కుమారుడికి గాయం.. ● తల్లడిల్లిన తల్లి ఆకస్మిక మృతి

తల్లి మృతదేహాన్ని ఒడిలోకి తీసుకుని రోదిస్తున్న అమర్నాథ్

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: కళ్ల ముందే కన్న కొడుకు తల నుంచి రక్తం కారుతుంటే గుండె నీరుగారిన ఆ వృద్ధ తల్లి ఒక్కసారిగా కుప్పకూలి కన్నుమూసింది. ఈ హృదయవిదారక సంఘటన ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరులో బుధవారం చోటు చేసుకుంది. ఆస్తి వివాదంలో ఇరువురి మధ్య జరిగిన కొట్లాట..ఒక వృద్ధురాలి ఆకస్మిక మరణానికి కారణమైంది. ఎస్సై సీహెచ్. కృష్ణ తెలిపిన వివరాల మేరకు..ఎ.కొండూరు గ్రామంలో ఉన్న 80 సెంట్ల భూమి విషయమై పాత కొండూరుకు చెందిన యలమంచిలి పాండురంగారావు, కృష్ణారావుపాలేనికి చెందిన దమయంతికి, కంభంపాడు గ్రామానికి చెందిన కుదరవల్లి అమర్నాథ్ మధ్య కొంత కాలం వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే బుధవారం పాత కొండూరు చెరువు కట్టపై పాండురంగారావు, అమర్నాథ్ ఘర్షణకు దిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో అమర్నాథ్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ క్రమంలో అమర్నాథ్ తల్లి కనకదుర్గ(70) తన కుమారుడి తల నుంచి రక్తం కారడం చూసి ఒక్కసారిగా కుప్పకూలి తుదిశ్వాస విడిచింది. తన తల్లి తలను ఒడిలో పెట్టుకుని అమర్నాథ్ రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. సమీప ప్రజలు చేరుకుని ఇరు వర్గాలను విడదీశారు. కనకదుర్గతోపాటు పరస్పరం దాడుల్లో గాయపడిన అమర్నాథ్, పాండురంగారావును ఎ.కొండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి తిరువూరు ఆస్పత్రికి తీసుకువచ్చారు. తీవ్ర గాయాలైన కుమారుడిని చూసి షాక్‌కు గురవడమే ఆమె ఆకస్మిక మృతికి కారణమై ఉంటుందని ఎస్సై తెలిపారు. క్షతగాత్రులిద్దరూ పరస్పరం ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మృతదేహాన్ని తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉంచామన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దేశ, రాష్ట్ర పర్యాటక శాఖలు సంయుక్తంగా తిరుపతిలో నిర్వహిస్తున్న స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లైడ్ న్యూట్రిషియన్ కళాశాలలో సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభించామని అడ్మిషన్స్ విభాగం ఇన్‌ఛార్జి కె.శివరామకృష్ణ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో బుధవారం ఆయన మాట్లాడుతూ.. బీఎస్సీ(హెచ్‌అండ్‌హెచ్ఏ) కోర్సుకు ఇంటర్‌లో 40 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని తెలిపారు. క్రాఫ్ట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ -పాటిస్సెరీ కోర్సు, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ కోర్సులో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. కోర్సులు పూర్తి చేసిన వారికి పర్యాటక శాఖ హోటళ్లతో పాటుగా ఫైవ్ స్టార్ హోటళ్లలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. విద్యార్థులు, విద్యార్థినులకు వేర్వేరుగా హాస్టల్ సదుపాయం ఉందని, ఆసక్తి గలవారు ఈ నెల 21వ తేదీ లోపు ఎస్ఐహెచ్ఎంటీపీటీ.ఓఆర్‌జీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9701343846, 91005 58006, 97004 40604 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్.భార్గవి పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ విధానాలు విడనాడాలి'

బీసెంట్‌రోడ్డు ఎల్ఐసీ కార్యాలయం వద్ద నిరసనలో ఉద్యోగులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ప్రభుత్వ రంగ సంస్థలు, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను విడనాడాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా బుధవారం బీసెంట్ రోడ్డులోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెడుతున్నారని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సంస్థలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమాన్ని మరోసారి చేపడుతోందన్నారు. బీమా ప్రీమియంపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీని తగ్గించాలని డిమాండ్ చేశారు. 3, 4 తరగతుల ఉద్యోగుల నియామకం చేపట్టాలని, నాలుగు సాధారణ బీమా కంపెనీలను విలీనం చేయాలని, పాత పింఛను విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్‌కుమార్, యూనియన్ నాయకులు ఎం.ఎస్.కె.ప్రసాద్, ఇ.వి.తులసీరావు, శ్రీనివాసకుమార్, జగన్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోదారమ్మ తరలివచ్చె.. రైతన్న తరించె..

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పట్టిసీమ ఎతిపోతల (పోలవరం కుడి కాలువ) ద్వారా గోదావరి జలాలు, నగర శివారులోని పవిత్ర సంగమం వద్ద బుధవారం కృష్ణా నదిలో విలీనం అయ్యాయి. రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ఏడాది కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను సకాలంలో అందించి తమను ఆదుకుందని, రెండో ఏడాది కూడా సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం అభినందనీయమన్నారు.

పట్టిసీమ నీటి విడుదల పెంపు

పట్టిసీమ నీటి విడుదలను బుధవారం దశల వారీగా పెంచారు. 22 పంపుల ద్వారా 7,788 క్యూసెక్కులు విడుదల చేశారు. గోదావరి జలాలు కృష్ణా నదిలో విలీనం అయిన క్రమంలో పులిచింతల ప్రాజెక్టు నుంచి తగ్గించారు. ప్రస్తుతం పవర్ హౌస్ ద్వారా 4,000 క్యూసెక్కులు విడుదల చేశారు.

పంట కాల్వలకు 8,980 క్యూసెక్కులు

కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 8,980 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 7,764, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 1,216 క్యూసెక్కుల మేర ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,001, ఏలూరు 1,204, బందరు 1,354, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,205 క్యూసెక్కుల చొప్పున నీటిని ఇస్తున్నారు.

(c) eenadu

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
గురువారం జులై 10, 2025

మెగా 'పీటీఎం'కు సర్వం సిద్ధం

మాచవరం, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్, సాంఘిక సంక్షేమ, కేజీబీవీ, మోడల్ కళాశాలలతో పాటు ఇంటర్ బోర్డు గుర్తింపు పొందిన కళాశాలల్లో ఈ నెల 10వ తేదీన నిర్వహించే మెగా 'పీటీఎం' (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్)కు సర్వం సిద్ధం చేశామని **డీఐఈవో బి.ప్రభాకరరావు** తెలిపారు. బుధవారం మాచవరం ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడారు.



గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత నూతన విద్యా సంవత్సరంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఇంటర్ బోర్డు కమిషనర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులకు ఆహ్వానపత్రాలు అందజేశారన్నారు. హాజరైన తల్లిదండ్రులతో విద్యార్థుల ప్రగతిపై విశ్లేషణతోపాటు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్స్, టగ్-ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తామన్నారు. బహిరంగ సమావేశంలో కళాశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, షైనింగ్ స్టార్స్, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. భోజన సదుపాయం కల్పిస్తారన్నారు. జిల్లాలో సుమారు 70 వేల మంది ఇందులో భాగస్వాములవుతారని ఆయన వెల్లడించారు.

స్వగృహ యోగం.. లక్ష్యానికి దూరం

చొరవ చూపితేనే శ్రావణ మాసానికి కొలిక్కి

ఈనాడు, అమరావతి

పేదల సొంతింటి గృహ ప్రవేశానికి ప్రభుత్వం శ్రావణమాసంలో ముహూర్తం పెట్టింది. లక్ష్యం ఉన్నతంగా ఉన్నా ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటికి 50 శాతం కూడా పూర్తి కాలేదు. మరో 15 రోజుల్లో శ్రావణమాసం మొదలు కానుండడంతో అధికారులు ప్రణాళికతో వెళ్తేనే లక్ష్యానికి చేరువ కావచ్చు.

42.8 శాతమేనా: గత తెదేపా పాలనలో అమలు చేసిన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను వైకాపా సర్కారు పట్టించుకోలేదు. నిర్మాణం చేపట్టిన వారికి ఐదేళ్ల పాటు పైసా ఇవ్వలేదు. కూటమి సర్కారు మాత్రం వైకాపా హయాంలో మంజూరైన నివాసాలకు చేయూతనిస్తోంది. ఉమ్మడి జిలాలో 20,827 గృహాలు పూర్తి చేసి శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. సమయం ముంచుకొస్తున్నా రూ. 42.8 శాతం ఇళ్లు మాత్రమే అధికారులు పూర్తి చేయగలిగారు.

ముచ్చింతాల(పెనుగంచిప్రోలు)లో చివరి దశకు నిర్మాణాలు

జిల్లా	లక్ష్యం	పూర్తి	పెండింగ్
కృష్ణా	10,007	3,618	6,389
ఎన్టీఆర్	10,820	5,294	5,526
మొత్తం	20,827	8,912	11,915

ఉమ్మడి జిల్లాలో వివరాలు..
మంజూరైన గృహాలు: 1,80,937
పూర్తి చేసినవి: 55,831
పైకప్పు పూర్తి అయినవి: 8,638
మొదలు పెట్టనివి: 56,110

వైకాపా పాపమే.. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నిర్మాణాలు పట్టాలెక్కించినా వైకాపా పాపాలతో నిర్మాణాలు ముందుకెళ్లడం లేదు. గ్రామాలు, పట్టణాలకు పదుల కిలోమీటర్ల దూరంగా కొండలు, గుట్టలు, పొలాల్లో, శ్మశానాల్లో లేఔట్లు ఏర్పాటు చేశారు. వాటిల్లో విద్యుత్తు, రహదారులు, తాగునీరు, డ్రెయిన్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో చాలా నిర్మాణాలు మధ్యలో నిలిచి పోయాయి. నిర్మాణాలు చేపట్టకపోతే పట్టాలు లాక్కుంటామని గత ప్రభుత్వం బెదిరించడంతో కొందరు మొదలుపెట్టి వదిలేశారు. రెండు జిల్లాల్లో ఇలా పునాదుల్లో వదిలిన నిర్మాణాలు వెయ్యికి పైగా ఉన్నాయి.

చొరవచూపితే సాధ్యమే.. శ్రావణమాసంలో గృహ ప్రవేశాలకు ఇంకా ప్రభుత్వం నిర్ణీత తేదీ నిర్ణయించలేదు. జులై 25 నుంచి ఆగస్టు 22 వరకు శ్రావణమాసం ఉంటుంది. ఆగస్టు మొదటివారం వరకు నిర్మాణం చేయడానికి అవకాశం ఉంది. పైకప్పు దశ, పైకప్పు పూర్తి అయిన నిర్మాణాలు రెండు జిల్లాల్లో 8,638 ఉన్నాయి. వీటిని పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారిస్తే దాదాపు 85శాతం నిర్మాణాలు పూర్తి చేయవచ్చు. సాధ్యమైనంత వేగంగా నిర్మాణాలు పూర్తి చేస్తామని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల హౌసింగ్ పీడీలు వెంకటేశ్వరరావు, రజనీకుమారి తెలిపారు.

కృష్ణమ్మకు గోదారి తోడు

పోలవరం నుంచి గోదావరి జలాలు పట్టిసీమ ద్వారా బుధవారం ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్దకు చేరాయి. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కలెక్టర్ లక్ష్మీశ తదితరులు పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణమ్మకు సారె సమర్పించారు. - ఈనాడు, అమరావతి

హరిత నగరం... అమరావతి

రూపుదిద్దేందుకు నిర్మాణ సంస్థలతో సీఆర్డీఏ సమావేశం

నిర్మాణ సంస్థలతో చర్చిస్తున్న అదనపు కమిషనర్ నవీన్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : రాజధానిని పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ చర్యలు ప్రారంభించింది. అమరావతిలోని భవనాలను గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో నిర్మించాలని నిర్ణయించింది. కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంతో పాటు ఉష్ణోగ్రతలను అదుపులో ఉంచడం, సంప్రదాయ సౌర విద్యుత్తు వినియోగం, విద్యుత్తును ఆదా చేసే ఉపకరణాలు, సామగ్రి వినియోగించడం, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నదే సీఆర్డీఏ ముఖ్య లక్ష్యం. గాలి, వెలుతురు వచ్చేలా నిర్మాణాలు చేపడితే.. విద్యుత్తు వినియోగం తగ్గుతుంది, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఆయా అంశాలపై విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో బుధవారం మూడు నిర్మాణ సంస్థలతో సమావేశం నిర్వహించింది. సీఆర్డీఏ అదనపు కమిషనర్ మల్లారపు నవీన్ నేతృత్వం వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఎలా గ్రీన్ బిల్డింగ్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కన్సల్టెంట్స్, ముంబయికి చెందిన ఎన్విరోడ్ ఇండియా గ్రీన్స్ ఎనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడకు చెందిన చినోయ్ డిజైన్ సర్వీసెస్ సంస్థల.. గ్రీన్ బిల్డింగ్ అంశంపై తయారు చేసిన ప్రతిపాదనలు, యాక్షన్ ప్లాన్‌ను వివరించాయి. అమరావతిలో ప్రస్తుతం ఉన్న భవన నిర్మాణాలతో పాటు త్వరలో నిర్మించే హౌసింగ్ డెవలప్‌మెంట్స్‌పై ఎడ్జ్ (ఎక్సలెన్స్ ఇన్ డిజైన్ ఫర్ గ్రేటర్ ఎఫీషియన్సీస్) విధానంలో నిర్మాణాలు చేపడతామని వివరించారు. గ్రీన్ బిల్డింగ్ నిర్మాణాలతో ప్రజారోగ్యం మెరుగవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని సీఆర్డీఏ అధికారులు వెల్లడించారు.

కలెక్టర్ లక్ష్మీశకు రెడ్ క్రాస్ పురస్కారం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, కలెక్టర్ జి.లక్ష్మీశ అందిస్తున్న సేవలకు పురస్కారం లభించింది. నగరంలో తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర రెడ్ క్రాస్ వార్షిక సమావేశంలో, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నుంచి అవార్డు అందుకున్నారు. ఆ సొసైటీ ప్రెసిడెంట్‌గా ఉన్న కలెక్టర్.. సొసైటీ సభ్యత్వ నమోదు, నిధుల సమీకరణలో విశేష ప్రతిభ చూపడంతో పాటు సామాజిక సేవక చేసిన కృషికి ఈ అవార్డు దక్కింది. గవర్నర్ అభినందనలు తెలిపారు. విధిగా సేవా కార్యక్రమాలు నిర్వహించి రెడ్ క్రాస్‌కు మరింత పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అవార్డు స్వీకరించటంతో తనపై బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి ఏకే పరిడా, చైర్మన్ డీ.బి.రామారావు, వైస్-ప్రెసిడెంట్ పి.జగన్మోహనరావు, ట్రెజరర్ పి.రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ నుంచి పురస్కారం అందుకుంటున్న కలెక్టర్

విరుల బోణీకి.. ఆధునిక విపణి

గాంధీనగర్‌లో నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం

విజయవాడ నగరంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)తో ఆధునిక పూల మార్కెట్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. గాంధీనగర్ జి.ఎస్.రాజు రోడ్డులో 80 సెంట్లలో ఉన్న రైతుబజారును తొలగించి దాని స్థానంలో అన్ని సౌకర్యాలతో మోడల్ పూలమార్కెట్ కట్టబోతున్నారు. ఇప్పటికే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేశారు. అధికారులు, హోల్‌సేల్ పూల వర్తక సంఘం ప్రతినిధులు కలిసి కడియం పూల మార్కెట్‌ను సందర్శించి అక్కడి మోడల్ పనితీరును పరిశీలించారు. దేశంలోనే అధునాతనంగా మార్కెట్‌ను నిర్మించేలా నమూనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించనున్నారు.

నమూనా

విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో రైల్వే స్థలంలో ఉన్న హోల్‌సేల్ పూల మార్కెట్‌ను తరలించనున్నారు. ఈ మార్కెట్‌కు ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఖమ్మం నుంచి కూడా పెద్దఎత్తున పూల వ్యాపారులొచ్చి హోల్‌సేల్‌గా కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. చాలాకాలంగా ప్రతిపాదనలు ఉన్నా ఈ మార్కెట్‌ను ఎక్కడికి తరలించాలనే విషయంలో స్పష్టత లేక అలాగే కొనసాగిస్తున్నారు. రైల్వే అభివృద్ధి పనుల్లో భాగంగా దీనిని తరలించాలని కోరుతుండటంతో జిల్లా యంత్రాంగం పై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలోనే గాంధీనగర్‌కు తరలించాలని నిర్ణయించారు.

90శాతం దుకాణాలు వర్తక సంఘానికి.. మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుంది. అక్కడ దుకాణాల నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని హోల్‌సేల్ పూలమార్కెట్ వర్తక సంఘమే పెట్టుకునేలా ఒప్పందం చేసుకోనున్నారు. అనంతరం 90శాతం దుకాణాలను సంఘం సభ్యులకు మాత్రమే కేటాయిస్తారు. మిగిలిన 10 శాతం దుకాణాలు ప్రభుత్వ నిర్వహణలో ఉంటాయి. స్థలాన్ని అద్దె ప్రాతిపదికన కేటాయిస్తారు. ప్రతి మూడేళ్లకు 10 శాతం చొప్పున లీజును పెంచనున్నారు.

రవాణాకు అనుకూలం.. జి.ఎస్.రాజు రోడ్డులో నిర్మించే మోడల్ పూలమార్కెట్‌కు అన్ని ప్రాంతాల నుంచి తేలికగా చేరుకునేలా రైలు, రోడ్డు మార్గం అందుబాటులో ఉంది. 2023లో ఇక్కడ రైతుబజార్‌ను ఏర్పాటు చేశారు. సమీపంలోనే కేదారేశ్వరపేటలో మరో రైతుబజార్ ఉండడంతో దీనికి పెద్దగా డిమాండ్ లేదు. కేవలం 15 స్టాల్స్ మాత్రమే రైతులు ఏర్పాటు చేస్తున్నారు. రైతుబజార్‌ను తొలగించి ఏడంతస్తుల్లో హోల్‌సేల్ పూలమార్కెట్ ఏర్పాటు చేయాలనేది ప్రతిపాదన. - ఈనాడు, అమరావతి

వర్తక సంఘాలతో కలెక్టర్ సమావేశం

హోల్‌సేల్ పూల మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బుధవారం సమావేశమయ్యారు. మార్కెటింగ్, ఉద్యాన, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు. దేశంలోనే మోడల్‌గా పూల మార్కెట్‌ను నిర్మిస్తామని, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, వినియోగదారులందరికీ ఆమోదయోగ్యంగా ఉండబోతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుత మార్కెట్ ఎవరికీ ఇబ్బంది లేని రీతిలో తరలింపునకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నూతన మార్కెట్ వినియోగదారులతో పాటు నగరానికి వచ్చే సందర్శకులు, పర్యాటకులను ఆకర్షించే రీతిలో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు.

కేటీఎం పండుపై పీటీ వారెంట్ దాఖలు

పటమట, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గ్యాంగ్ వార్ కేసులో ప్రధాన నిందితుడు కోడూరి మణికంఠ అలియాస్ కేటీఎం పండుపై పటమట పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. గత ఏడాది పెనమలూరు పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేయడంతో కొన్ని నెలలుగా నెల్లూరు జైలులో ఉన్నాడు. పటమట పోలీస్ స్టేషన్‌లో 2023లో నమోదైన కేసులో అరెస్టు పెండింగ్ ఉండడంతో తాజాగా పీటీ వారెంట్ దాఖలు చేశారు. మంగళవారం నెల్లూరు జైలు నుంచి తీసుకువచ్చి విజయవాడలో న్యాయమూర్తి ముందు హాజరు పరచగా.. రిమాండ్ విధించారు.

ముగిసిన ఈసెట్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ ద్వితీయ ఏడాదిలో ప్రవేశానికి సంబంధించి నిర్వహిస్తున్న ఏపీఈసెట్ ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ ధ్రువీకరణ పత్రాల పరిశీలన బుధవారంతో ముగిసింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెబ్ ఆధారిత కేంద్రానికి చివరి రోజున 191 మంది అభ్యర్థులు వచ్చి ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకున్నారు. ఆర్మీ సంతతి విభాగంలో ఐదుగురు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో 59 మంది, ఎన్‌సీసీ విభాగంలో 81 మంది, దివ్యాంగుల కేటగిరీలో 32 మంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో 14 మంది వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయ సారథి తెలిపారు.

నడమంత్రపు సిరితో పతనం

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పటమట

సాధారణ బీమా ఏజెంటుగా ఉన్న ఆదిత్య.. యూట్యూబ్‌లో వీడియోలు చూసి ట్రేడింగ్‌పై అవగాహన పెంచుకున్నాడు. పట్టు దొరికిందని నమ్మకం కలిగిన తర్వాత దానిని ఆచరణలోకి పెట్టి పరీక్షించుకున్నాడు. 2020లో స్నేహితులు, బంధువుల నుంచి డబ్బులు పోగు చేసి స్టాక్ ట్రేడింగ్, ఫారెక్స్ ట్రేడింగ్ ప్రారంభించాడు. రెండేళ్ల తర్వాత భారీ లాభాలు కళ్లజూశాడు. దీంతో 2020 మార్చిలో ఆదిత్య నలుగురు ఏజెంట్లతో అద్విక ట్రేడింగ్ కంపెనీ మొదలుపెట్టాడు. ప్రారంభంలో 1 నుంచి 3 శాతం వరకే ఏజెంట్లకు కమీషన్ ఇచ్చేవాడు. ఉమ్మడి కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు వ్యాపారాన్ని విస్తరించాడు. 2023 మార్చి నాటికి వ్యాపారం రూ. 20కోట్లకు చేరింది. ఏజెంట్ల సంఖ్య 30కు పెరిగింది.

అత్యాశకు పోయి 10శాతం ఎరజూపి: తక్కువ సమయంలో అధికంగా వసూలు చేయాలన్న అత్యాశతో ఆదిత్య తప్పటడుగులు వేశాడు. లక్ష్యాలు విధించి 10 నుంచి 12 శాతం వరకు కమీషన్ పెంచడంతో ఏజెంట్లు పోటీ పడి మరీ వసూలు చేశారు. దీంతో అనతి కాలంలోనే రూ. 100కోట్ల పెట్టుబడులకు సంస్థ చేరింది. కంకిపాడులోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో బుల్లితెర నటులతో భారీ కార్యక్రమం ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత నుంచి ట్రేడింగ్‌ను వదిలేసి వచ్చిన డబ్బును కమీషన్లు, వడ్డీల చెల్లింపులకే పరిమితం కావడంతో పక్కదారి పట్టడం ప్రారంభమైంది. నడమంత్రపు సిరితో కోట్లకు పడగలెత్తిన ఆదిత్య అత్యాశకు పోయి డిపాజిటర్లు, ఏజెంట్లను నట్టేట ముంచాడు. దుబాయ్‌కు చెందిన ఖజానా క్యాపిటల్‌లో ఫారెక్స్ ట్రేడింగ్ కోసం రూ. 21కోట్లు వెచ్చించాడు. మల్టీ బ్యాంకులో రూ. 23 కోట్లు పెట్టుబడి పెట్టాడు. ఎడాపెడా కమీషన్లు ఇవ్వడం, రూ. కోట్లలో వృథా ఖర్చులతో వ్యాపారం కుప్పకూలింది.

'అద్విక' మోసంలో కొత్త కోణాలు

పుట్టిన రోజు వేడుకలో నిందితుడు ఆదిత్య

సలహాలిచ్చినందుకు రూ.2.16కోట్లు: మార్కెట్‌లో ఎందులో పెట్టుబడులు పెడితే లాభదాయం అని సలహాలు ఇచ్చేందుకు నాగలక్ష్మి అనే సలహాదారుని ఆదిత్య నియమించుకున్నాడు. ఆమెకు రూ. 2.16 కోట్లు చెల్లించాడు. ఆమె భర్త బాలకృష్ణ ఏజెంట్‌గా చేరాడు. చాలా మందికి నష్టాలు రాగా ఇతనికి మాత్రం రూ. 4కోట్లు మేర ప్రయోజనాలు దక్కడంలో ఆదిత్య కీలకపాత్ర పోషించాడు.

ఎంవోల కోసం ఏజెంట్లు: ఇప్పటివరకు 1,100 మంది పైగా డిపాజిటర్లతో 1,669 ఎంవోయూలు చేసుకున్నాడు. ఇంకా చాలా మంది ఒప్పందాలు చేసుకోలేదు. బోర్డు తిప్పేసిన వ్యవహారంతో బాధితులు ఏజెంట్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో వారు విజయవాడలోని అద్విక కార్యాలయానికి క్యూ కడుతున్నారు. బుధవారం పలువురు ఏజెంట్లు వచ్చి పోలీసుల అదుపులో ఉన్న ఆదిత్యను కలిసేందుకు ప్రయత్నించగా పంపించేశారు.

ముఖ్యమంత్రిని కలిసేందుకు యత్నం: ఈ మోసానికి సంబంధించి సీఎం చంద్రబాబుని కలిసి తమ గోడు వినిపించేందుకు పలువురు బాధితులు, ఏజెంట్లు ప్రయత్నాలు చేస్తున్నారు. సీఎం అపాయింట్‌మెంట్ తీసుకునేందుకు చూస్తున్నారు. తామ చెల్లించిన సొమ్ము వెనక్కి ఇప్పించి న్యాయం చేయమని అర్థించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఇక అక్రమాలకు తావుండదు

ఎన్టీటీపీఎస్ బూడిద తరలింపు షురూ..★ ప్రైవేటు వ్యక్తులకు టెండర్లు

విజయవాడ, న్యూస్‌టుడే: జెన్‌కో బూడిద తరలింపునకు టెండర్లు ఆహ్వానించి కేటాయింపులు చేయడంతో ఏళ్ల తరబడి సాగుతున్న బూడిద మాఫియాకు అడ్డుకట్ట వేసినట్లయింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎన్టీటీపీఎస్ బూడిద తరలింపు, అమ్మకాలపై జెన్‌కో యాజమాన్యం ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో చెన్నైకి చెందిన రిఫ్లెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నాగార్జున ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్షన్స్‌లు సంయుక్తంగా వాటిని మూడు సంవత్సరాలకు గానూ టెండర్లు దక్కించుకున్నాయి. అందులో డ్రై ఫ్లైయాష్‌ను రూ. 89352000లకు, హైడ్రోజన్ యాష్‌ను రూ. 5420250లు ఉండగా మొత్తం రూ. 9,47,72,250కు దక్కించుకున్నారు.

సంస్థకు మంచి ఆదాయం

ఎన్టీటీపీఎస్‌లో విద్యుత్తు ఉత్పాదన 1978లో ప్రారంభమైంది. అప్పటి నుంచి దశల వారీగా యూనిట్లు పెరుగుతూ వచ్చాయి. 2024 జనవరి నాటికి మొత్తం 2560 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని సంస్థ సాధించింది. అయితే నాలుగు దశబ్దాల పాటు బూడిద పేరుకుపోవడంతో కొండల మధ్య వాటి నిల్వలు ఏర్పాటు చేసి చెరువులుగా సంస్థ మార్చింది. ఇదిలా ఉంటే కొన్నేళ్ల నుంచి బూడిదను ఫిల్లింగ్, రహదారుల ఏర్పాటు, బ్రిక్స్ తయారీలో వాడుతుండడంతో బూడిదకు డిమాండ్ పెరిగింది. దీంతో స్థానికంగా మాఫియా తయారై అధికార్లను బెదిరించి సొంత వాహనాలను పెట్టుకొని బూడిద తరలింపు కార్యక్రమాలను చేపట్టారు. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు, వారికి బంధువులు, షాడోలు పెద్ద ఎత్తున బూడిదను తరలించి సొమ్ములు చేసుకొన్నారు. రూ. వేల కోట్ల బూడిద సంపద తరలిపోయిందంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అనుమతితో జెన్‌కో చేసిన నిర్ణయం చరిత్రాత్మకం. టెండర్లు పిలిచి మూడు సంవత్సరాలకు రూ. 9 కోట్లు ఆదాయాన్ని సంస్థకు చేకూరేలా చేసింది.

సీఎస్ఆర్‌కు కేటాయించాలి: బూడిద ద్వారా సంస్థకు రానున్న ఆదాయం రూ. 9 కోట్లు సంస్థ సమీప ప్రాంతాలకు సీఎస్ఆర్ (కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ)కి కేటాయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పనులకు శ్రీకారం

ఎన్టీటీపీఎస్ 800 మెగావాట్లకు సంబంధించి ఇబ్రహీంపట్నంలో ఉద్యోగులకు ఐదేళ్ల కిందట క్వార్టర్స్ నిర్మించారు. అప్పట్లో 65 శాతం పనులు పూర్తవగా, వైకాపా అధికారంలోకి రాగానే పనులు నిలిచిపోయిన వైనాన్ని 'నిధులు లేక.. నిర్మాణాలు పూర్తి కాక' శీర్షికన 03-3-2024లో 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. కూటమి ప్రభుత్వం చొరవతో జెన్‌కో క్వార్టర్ల నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది. మిగిలిన పనులను నాలుగు నెలలుగా ఎన్టీటీపీఎస్ వివిధ విభాగాలుగా విభజించి కాంట్రాక్టుల ద్వారా పనులు పూర్తి చేస్తోంది. ఈ ఏడాది డిసెంబరుకు 216 క్వార్టర్లను ఉద్యోగులకు కేటాయించనున్నట్లు ముఖ్య ఇంజినీరు శివరామాంజనేయులు తెలిపారు.



శరవేగంగా క్వార్టర్ల నిర్మాణం

ఈనాడులో ప్రచురించిన కథనం

-ఈనాడు, అమరావతి, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

తాను మరణిస్తూ.. నలుగురికి జీవం పోసి..

బ్రెయిన్‌డెడ్ మహిళ అవయవాల దానం

మంగళగిరి, న్యూస్‌టుడే: తాను మరణిస్తూ ఆమె మరో నలుగురికి జీవం పోశారు. మంగళగిరి ఎయిమ్స్ తెలిపిన వివరాల మేరకు మంగళగిరి మండలం నిడమర్రుకు చెందిన మండేపూడి శేషారత్నం(63) ఈనెల 1న రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స కోసం ఎయిమ్స్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ ఈనెల 8వ తేదీ తెల్లవారుజామున బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. కుటుంబ సభ్యుల సమ్మతితో, ఏపీ జీవన్‌దాన్ సమన్వయంతో అవయవ పునరుద్ధరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించారు. కాలేయం, రెండు మూత్రపిండాలు, కళ్లను మార్పిడి కోసం కేటాయించారు. ఎయిమ్స్‌లో ఒక కిడ్నీ మార్పిడిని విజయవంతంగా నిర్వహించారు. మరో కిడ్నీని కృష్ణాజిల్లా చిన్నఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ ఫౌండేషన్‌కు, కాలేయాన్ని తాడేపల్లిలోని మణిపాల్ వైద్యశాలకు, కార్నియాలను (కళ్లు) విజయవాడలోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఐపీడీ బ్లాక్‌లో దాతకు నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను సత్కరించారు. వ్యక్తిగతంగా నష్టం జరిగినప్పటికీ శేషారత్నం కుటుంబ సభ్యులు చూపిన దయ, చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నపూర్ణ, మంగళగిరి తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర, ఎయిమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

శేషారత్నం (పాత చిత్రం)

కొండను మింగేస్తున్నారు

పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు

న్యూస్‌టుడే, నందిగామ

నందిగామ మండలం రాఘవాపురం కొండ గ్రావెల్ మాఫియా, కొంత మంది నేతలకు వరంలా మారింది. యంత్రాలతో తవ్వి గ్రావెల్ అక్రమ రవాణా సాగుతున్నా మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోవట్లేదు. పొక్లెయిన్లతో కొండను తవ్వే క్రమంలో పెద్ద పెద్ద బండరాళ్లు, గ్రావెల్ జారిపడి ప్రాణాలు కోల్పోతున్నా లెక్క చేయని పరిస్థితి నెలకొంది. మంగళవారం అర్ధరాత్రి గ్రావెల్ తవ్వి టిప్పర్‌కు లోడింగ్ చేస్తుండగా ఒక్కసారిగా కొండ నుంచి రాళ్లు టిప్పర్‌పై పడడంతో దాని డ్రైవర్ మృతి చెందారు. అయినా అధికారుల్లో చలనం రాలేదు. మరోపక్క అక్రమ తవ్వకాలు, రవాణా నిరాటంకంగా సాగుతుండడంతో కొండ స్వరూపం కోల్పోయి కళావిహీనంగా కనిపిస్తోంది. ముందు నుంచి చూస్తే కొండ బాగానే ఉన్నా రాఘవాపురం రోడ్డు వైపునకు వెళ్లి చూస్తే దీని అసలు రూపం తెలుస్తుంది.

పెద్దఎత్తున గ్రావెల్ తవ్వకాలు

203 ఎకరాల్లో రాఘవాపురం కొండ

రాఘవాపురం గ్రామం వద్ద సర్వే నంబరు ఒకటిలో 203 ఎకరాల్లో కొండ విస్తరించి ఉంది. ఆధ్యాత్మికంగా, పర్యావరణ పరంగా ఎంతో ప్రాముఖ్యం ఉన్న కొండపై గత కొన్నేళ్లుగా అక్రమార్కుల కన్ను పడింది. దీనిని ప్రధాన అక్రమ ఆదాయ వనరుగా చేసుకుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ముఖ్య ప్రజాప్రతినిధుల అండతో పెద్దఎత్తున కొండ తవ్వి గ్రావెల్ తరలించారు. దీని ద్వారా రూ.కోట్లు గడించారు. దీనిపై అప్పట్లో ప్రతిపక్ష నాయకురాలిగా ఉన్న ప్రస్తుత ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అర్ధరాత్రి కొండ వద్దకు వెళ్లి అక్రమ తవ్వకాలను అడ్డుకున్నారు. కొండ వద్దనే రాత్రంతా ఉండి ఆందోళనలు చేశారు. అయినా అక్రమ రవాణా ఆగలేదు. జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం, ప్రైవేట్ వెంచర్లకు కొంత మంది గ్రావెల్ తవ్వి భారీగా సొమ్ము చేసుకున్నారు. నాణ్యమైన గ్రావెల్ కావడంతో ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వెంచర్లలో రోడ్లు, స్థలాల మెరక, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు.

★ ప్రభుత్వం మారినా అక్రమ తవ్వకాలు ఆగలేదు. వీటి వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. దీనికితోడు టిప్పర్లను నేరుగా కొండకు ఆనించి లోడింగ్ చేస్తుండడంతో కొండ రాళ్లు విరిగిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఏసీపీ కార్యాలయం పక్క నుంచే..

రోజూ ఏసీపీ కార్యాలయం పక్క నుంచే మధిర రోడ్డు మీదుగా గ్రావెల్ టిప్పర్లు వెళ్తున్నాయి. నందిగామలోనే ఆర్డీవో, ఆర్టీవో, ఏసీపీ అధికారుల కార్యాలయాలున్నా చర్యలు తీసుకోవట్లేదు. కొందరు అధికారులకు ముడుపులు అందుతుండడం వల్లే వారు మౌనం వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

(c) eenadu

తల్లికి వందనం రాలేదు.. టీసీ ఇవ్వడం లేదు

జిల్లా విద్యాశాఖాధికారితో ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

ఈనాడు మీతోడు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావుతో 'ఈనాడు-మీతోడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేసి సమస్యలు చెప్పారు. సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఆ వివరాలను సూపరింటెండెంట్లు డి.సూరిబాబు, పి.నాగరాజు, ఏఎస్‌వో శివశంకర్, రికార్డు అసిస్టెంట్ ఎం.ప్రసాదబాబు నమోదు చేసుకున్నారు.

తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేస్తున్న డీఈఓ సుబ్బారావు, వివరాలు రాసుకుంటున్న అధికారులు సూరిబాబు, నాగరాజు, శివశంకర్, ప్రసాదబాబు

? మా పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. తల్లికి వందనం రాలేదు. **- షేక్ ఫాతిమా (లబ్బీపేట), కోటిరామయ్య (వెల్లంకి) ఎల్.సుజాత (వన్‌టౌన్), కావ్య (అజిత్‌సింగ్‌నగర్), ఆర్.మహాలక్ష్మి (పటమట), రాజేశ్ (గాయత్రి నగర్)**

డీఈఓ : రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తిస్తుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని బడులకు మాత్రం వర్తించదు.

? తల్లికి వందనం అర్హుల జాబితాలో మా పిల్లల పేర్లు ఉన్నాయి. నగదు మాత్రం జమ కాలేదు? **- ఎం.రమ్య (అజిత్‌సింగ్‌నగర్), రవికుమార్ (అజిత్ సింగ్‌నగర్), శిరీష (లబ్బీపేట), ఎం.స్వప్న(గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం మండలం)**

డీఈఓ : అర్హులకు ఈ నెల 10న రెండో విడత నగదు జమ అవుతుంది. ఆందోళన వద్దు.

? తల్లికి వందనం మా కుమారుడికి రాలేదు. సచివాలయానికి వెళ్తే 300 యూనిట్లు దాటి విద్యుత్తు వాడినందున రాలేదని సమాధానం చెప్పారు. విద్యుత్తు అధికారులను సంప్రదిస్తే 276 యూనిట్లు వాడినట్లు వచ్చింది. ఆ వివరాలు సచివాలయానికి తీసుకెళ్తే సర్వీస్ రిక్వెస్ట్ ఐడీ తేవాలని చెప్పారు. విద్యుత్తు అధికారులను అడిగితే దాని గురించి తెలియదంటున్నారు. **- ఆర్.తిరుమలరావు, కస్తూరిబాయిపేట, విజయవాడ**

డీఈఓ : కలెక్టరేట్ కార్యాలయంలో తల్లికి వందనానికి సంబంధించి ప్రత్యేకమైన ఫిర్యాదు విభాగం ఏర్పాటు చేశారు. అక్కడికి వెళ్లి సమస్య తెలియజేస్తే పరిష్కారం అవుతుంది.

? గత ప్రభుత్వంలో హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ తప్పుగా చేసినందున తల్లికి వందనం పథకం రాలేదు. మా కుమారుడి ఆధార్ అనుసంధానం చేస్తే 16 ఎకరాల పొలం ఉన్నట్లు చూపడంతో ఎంపిక కాలేదు. గతంలో జీఎస్టీ చెల్లించడం వల్ల మా పిల్లలకు వర్తించలేదు. **- రాణి(కస్తూరిబాయిపేట), కోటేశ్వరరావు (కంచికచర్ల), ఎండీ షబానా కండ్రిక (విజయవాడ)**

డీఈఓ : హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో తప్పిదాలు, జీఎస్టీ చెల్లింపు సమస్యలను సచివాలయానికి వెళ్లి సరి చేసుకోండి. పొలం విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్తే సమస్య పరిష్కారం అవుతుంది.

? మా ఇద్దరి పిల్లలు కొణకంచి జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. తల్లికి వందనం మా పిల్లలకు మంజూరు కాలేదు. **- దుర్గారావు, కొణకంచి, పెనుగంచిప్రోలు మండలం**

డీఈఓ : సచివాలయంలో ఫిర్యాదు చేయండి. సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంది.

? పుచ్చలపల్లి సుందరయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో మా కుమారుడు చదువుతున్నాడు. ఏకరూప దుస్తులు ఆలస్యంగా ఇచ్చారు. కుట్టడం జాప్యమైంది. వేసుకు రావాలని ఒత్తిడి చేస్తున్నారు? వర్షం పడిందని ఆలస్యంగా వెళ్తే గుంజీలు తీయిస్తున్నారు? ఉపాధ్యాయులు సరిపడా లేరు. **- శ్రీనివాసరావు, అజిత్‌సింగ్‌నగర్**

డీఈఓ : ఇబ్బందులు పెట్టకుండా చర్యలు తీసుకుంటాం. గురువారం పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఉంది. ఒక జత ఏకరూప దుస్తులైనా కుట్టించి వేసుకెళ్లేలా చూడండి.

? రెడ్డిగూడెం మండలం పాత నాగలూరు ఎంపీయూపీ పాఠశాల భవనం అసంపూర్తిగా ఉంది. కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎంసీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి కాలేదు. విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. **- డేవిడ్ రాజు (పాత నాగలూరు), కృష్ణారావు (కృష్ణలంక)**

డీఈఓ : కొద్ది రోజుల్లో ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. మంజూరు చేయగానే పనులు ప్రారంభిస్తాం. భవనాల నిర్మాణం పూర్తి చేస్తాం.

? అజిత్‌సింగ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మా కుమార్తె ఆరో తరగతి చదివింది. మరో పాఠశాలలో చేర్చడానికి టీసీ అడిగితే ఇవ్వడం లేదు. కరెన్సీనగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మా కుమారుడిని ఆరో తరగతిలో చేర్చాం. మూడు నెలలే చదివాడు. అనారోగ్యంతో బడికి వెళ్లలేదు. టీసీ అడిగితే ఫీజు మొత్తం చెల్లించాలంటున్నారు. టీసీ ఇస్తే దావాజీగూడెం జడ్పీ పాఠశాలలో చేరుస్తాం **- సూర్యం (అజిత్‌సింగ్‌నగర్), శ్రావణి (యనమలకుదురు)**

డీఈఓ : మీరు డీఈవో కార్యాలయానికి వచ్చి అర్జీ పెట్టుకోండి. మీ కుమార్తెకు టీసీ ఇచ్చేలా చూస్తా. దావాజీగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి చెబుతా. అక్కడ మీ కుమారుడిని చేర్చండి. ఆన్‌లైన్‌లో పాఠశాలకు టీసీ వెళ్లేలా చర్యలు తీసుకుంటాం.

? గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకుంటున్నారా? ప్రైవేటు పాఠశాలలు ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారు. **- చంద్రశేఖర్ (పెనుగంచిప్రోలు), మాధవి(భవానీపురం), షణ్ముఖ్(ఇబ్రహీంపట్నం)**

డీఈఓ : ఫిర్యాదు చేస్తే గుర్తింపు లేని బడులపై చర్యలు తీసుకుంటాం. గత ఫీజుల నియంత్రణ చట్టం ప్రకారం పాఠశాలలు నిర్వహించలేమని ప్రైవేట్ యాజమాన్యాలు హైకోర్టుకు వెళ్లాయి. న్యాయస్థానం వారికి స్టే ఇచ్చింది.

? చందర్లపాడు మండలం ఏటూరు ఎంపీపీఎస్ పాఠశాలలో తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కరించాలి. **- తిరుపతిరావు, ఏటూరు**

డీఈఓ : ఆర్వో ప్లాంటు పనిచేయడం లేదు. వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

గ్రావెల్ అక్రమ తవ్వకాల్లో టిప్పర్ డ్రైవర్ మృతి

మరొకరికి గాయాలు

వ్యవహారం బయటకు పొక్కకుండా మాఫియా ప్రయత్నం

కొండ వద్ద పొక్లెయిన్‌పై పడిన గ్రావెల్, రాళ్లు

ప్రమాదంలో దెబ్బతిన్న టిప్పర్

నందిగామ, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపురం కొండలో మంగళవారం అర్ధరాత్రి యంత్రాలతో నిర్వహిస్తున్న అక్రమ తవ్వకాల్లో టిప్పర్ డ్రైవర్ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మాఫియా నాయకుల ఒత్తిడితో పోలీసు, రెవెన్యూ అధికారులు కనీసం సంఘటనా ప్రాంతాన్ని కూడా పరిశీలించలేదు. దీనికితోడు తమకు ఫిర్యాదు రాలేదని, వచ్చినప్పుడు చూద్దామని చెప్పడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద ప్రమాదం జరిగితే సంఘటనా స్థలం నుంచి అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా కొండ వద్ద నుంచి టిప్పర్‌ను తరలించడం గమనార్హం. కొండలో మంగళవారం అర్ధరాత్రి పొక్లెయిన్‌తో అక్రమంగా తవ్వి టిప్పర్లకు లోడింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో టిప్పర్ పోస్తుండగా ఒక్కసారిగా మట్టి, రాళ్లు టిప్పర్, పొక్లెయిన్‌పై పడిపోయాయి. దీంతో టిప్పర్‌లో ఉన్న జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామానికి చెందిన దాసరి చిన్నవెంకటేశ్వర్లు(37)కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని విజయవాడలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా మృతి చెందారు. మరో కార్మికుడికి తీవ్రగాయాలు కాగా అక్కడే ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ఈ విషయం బయటకు పొక్కకుండా కొందరు ముఖ్యనాయకులు రంగంలోకి దిగి తమవంతు ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. దీనిలో భాగంగా అర్ధరాత్రి కొండ వద్ద ప్రమాద స్థలం వద్ద నుంచి దెబ్బతిన్న టిప్పర్‌ను మరో పొక్లెయిన్‌తో తీయించి నందిగామలోని ఎన్ఎస్పీ క్వార్టర్స్ స్థలంలోకి తరలించారు. ప్రమాద స్థలంలో ఆధారాలు లేకుండా చూడాలని ప్రయత్నాలు చేశారు. వాస్తవ విరుద్ధంగా టిప్పర్ గ్రావెల్ రవాణా చేస్తుండగా అదుపుతప్పి పడిపోయిందని మార్పు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంగా మార్చేందుకు వ్యూహరచన.. నందిగామకు చెందిన స్థానికులు మాట్లాడుతూ ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నందిగామలో ఏసీపీ, పోలీస్ కార్యాలయాలు ఉన్నా ఏ అధికారి పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఆర్డీవో కె.బాలకృష్ణను 'ఈనాడు' వివరణ కోరగా విషయం తనకు తెలియదని చెప్పారు. అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ [illegible]ను సంప్రదించగా దీనిపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి పూట టిప్పర్‌తో వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఫిర్యాదు చేశారని చెప్పారు. జరిగిన సంఘటన మరొక రకంగా ఉన్నట్లు సమాచారం ఉందని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

భర్త మృతితో కన్నీరుమున్నీరు .. దాసరి చిన్నవెంకటేశ్వర్లుకు రావిరాల గ్రామానికి చెందిన నాగమణితో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. జీవనోపాధి కోసం నందిగామ వచ్చి ఏడో వార్డులో నివాసముంటున్నారు. భర్త మృతి చెందడంతో భార్య, కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

కార్యకర్తల ద్విచక్ర వాహనాల ర్యాలీ

మాధవ్‌కు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

కోలాహలంగా భాజపా అధ్యక్షుడి ప్రదర్శన

భవానీపురం, న్యూస్‌టుడే: భాజపా ఏపీ అధ్యక్షుడిగా నియమితులైన పీవీఎన్ మాధవ్ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేడ్కర్‌కు బుధవారం ఉదయం నివాళులు అర్పించారు. భాజపా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. పీవీఎన్ మాధవ్ నాయకులతో కలిసి నివాళులు అర్పించిన అనంతరం సూర్యారావుపేటలోని భాజపా రాష్ట్ర కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. మధ్యలో బెంజ్ సెంటర్ వద్ద ఉన్న విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పలువురు భాజపా నాయకులు మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

జ్వరాలు ప్రబలకుండా చర్యలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలు, డెంగీ, మలేరియా, డయేరియా వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి క్షేత్ర స్థాయిలోని ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు తదితరులతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కాలానుగుణ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏ ఒక్క కేసూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. దోమల నివారణ నిమిత్తం యాంటీ లార్వల్ ఆపరేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని పేర్కొన్నారు. జ్వరాల వివరాలను ఎప్పటికప్పుడు కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని చెప్పారు. పారిశుద్ధ్య చర్యలు, తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంపై సమీక్షిస్తూ.. 4,000 హెక్టార్ల లక్ష్యంగా ఉచిత పండ్ల తోటల పెంపకం చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా అధికారి జి.జ్యోతి, డ్వామా పీడీ ఎ.రాము, డీపీవో పి.లావణ్యకుమారి, ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో [illegible], జిల్లా మలేరియా నివారణ అధికారి వి.మోతీబాబు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సమన్వయకర్త జె.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో జైలు.. జరిమానా

విజయవాడ నేరవార్తలు: చెక్ బౌన్స్ కేసులో స్థిరాస్తి వ్యాపారి కురువల్ల వెంకట నరసయ్యకు ఏడాది జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా విధిస్తూ ఫస్ట్ స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. పటమటలంకకు చెందిన వెంకట నరసయ్య. 2020 సంవత్సరంలో బోడ సీతారామరాజు వద్ద రూ.15 లక్షలు అప్పు తీసుకున్నారు. దీనికి సంబంధించి 2021లో ఆయన రూ.17.70 లక్షలకు చెక్ ఇచ్చారు. ఇది బౌన్స్ కావడంతో సీతారామరాజు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వెంకట నరసయ్యకు జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

రెడ్ క్రాస్ సేవలు చిరస్మరణీయం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సేవలు చిరస్మరణీయం అని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ బ్రాంచి వార్షిక సమావేశం నిర్వహించారు. గవర్నర్ నజీర్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్, ప్రథమ చికిత్స, ఉచిత వైద్యశిబిరాల ద్వారా రెడ్ క్రాస్ సభ్యులు అందిస్తున్న సేవలు గుర్తు చేశారు. ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ చక్రధర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లతో పాటు అత్యుత్తమ సేవలు అందించిన సభ్యులకు ఈ సందర్భంగా పురస్కారాలు, జ్ఞాపికలు బహూకరించారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ బ్రాంచి ఆడిట్ నివేదికను ఆమోదించారు. [illegible] పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సభ్యులతో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

పరువు నష్టం కేసు విచారణ వాయిదా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సాక్షి దిన పత్రిక, వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిపై పురపాలకశాఖా మంత్రి నారాయణ వేసిన పరువు నష్టం కేసు విచారణ వాయిదా పడింది. దేశ వ్యాప్తంగా కార్మిక సమ్మెకు న్యాయవాదులు సంఘీభావం ప్రకటించడంతో.. విజయవాడలోని లాయర్లు తమ విధులు బహిష్కరించారు. దీంతో ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానంలో విచారణకు వచ్చిన పరువు నష్టం కేసును వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం

ఎ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: త్వరలోనే రామచంద్రాపురంలో జాతీయ రహదారి అభివృద్ధి సమస్య పరిష్కరిస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఇలక్కియా పేర్కొన్నారు. బుధవారం నియోజవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆమె కొన్ని స్థలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎ.కొండూరు మండలం రామచంద్రాపురంలో అభివృద్ధి చేయాల్సిన జాతీయ రహదారిని పరిశీలించి విస్తరణకు అడ్డుగా ఉన్న మూడు ఇళ్ల యజమానులతో మాట్లాడారు. ఎన్‌హెచ్‌ఏ అధికారులు తమకు నష్ట పరిహారం ఇవ్వలేదని, పరిహారం తక్కువగా ఉందని యజమానులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తొలగించాల్సిన గృహాల వారికి అర్హత ఉంటే ఇళ్లస్థలాలు మంజూరు చేస్తామని, జిల్లా కలెక్టర్‌కు వినతి చేస్తే వారికి నష్ట పరిహారం పెంచే అవకాశం ఉందన్నారు. అనంతరం ఎ.కొండూరు కేజీబీవీ సందర్శించి అక్కడ బాలికలకు కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. గొల్లమందల గ్రామ సమీపంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అటవీ భూములు, ఇళ్ల స్థలాలను ఆశాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. తిరువూరులో 'జవహర నవోదయ విద్యాలయ' ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఆమె వెంట తిరువూరు ఆర్డీవో కె.మాధురి, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

తిరువూరులో దస్త్రాలు పరిశీలిస్తున్న జేసీ ఇలక్కియా, ఎమ్మెల్యే శ్రీనివాసరావు

నేటి నుంచి క్రికెట్ టోర్నీ

విజయవాడ క్రీడలు: ఏసీఏ (ఆంధ్రా క్రికెట్ సంఘం) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 మల్టీ డే క్రికెట్ టోర్నీ మంగళగిరి, పేరేచర్లలోని ఏసీఏ క్రికెట్ మైదానాల్లో జరుగుతుంది. టోర్నీలో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల జట్లు తలపడనున్నాయి. ఈ నెల 10వ తేదీన పేరేచర్ల మైదానంలో గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య, మంగళగిరి మైదానంలో కృష్ణా, పశ్చిమ గోదావరి జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగనున్నాయని ఏసీఏ వర్గాలు వెల్లడించాయి.

శాకంబరిగా పార్వతీదేవి

యనమలకుదురు (కానూరు), న్యూస్‌టుడే: ఆషాఢ మాసం మూలా నక్షత్రం సందర్భంగా బుధవారం యనమలకుదురు రామలింగేశ్వరస్వామి ఆలయంలోని పార్వతీ అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చన చేశారు. ఆలయ దాత, ఏపీ ధార్మిక పరిషత్తు సభ్యుడు సంగా నరసింహారావు.. భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్.భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ
మిక్కిలినేని సుధీర్ బాబు రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ - 520 002

పత్రికా ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఎన్.టి.ఆర్ జిల్లాలో 53.905 మెట్రిక్ టన్నులు పాడైన ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ ఉన్నవి. వీటిని బహిరంగ వేలం వేయుటకు (పశువుల మరియు కోళ్ళ దాణ నిమిత్తం ఉపయోగించుకొనుటకు) జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయించడమైనది. కావున వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరముల కొరకు జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్, ఎన్.టి.ఆర్ జిల్లా విజయవాడ వారి కార్యాలయము నందు సంప్రదించి తెలుసుకొనగలరు. రూ॥ 150/- నగదు రూపేణా జిల్లా మేనేజర్ కార్యాలయంలో చెల్లించి దరఖాస్తు పొందవచ్చు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 99634 01954.

సం/- జాయింట్ కలెక్టర్ & ఇ.సి.ఒ.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఎన్.టి.ఆర్ జిల్లా.

'జగన్ డ్రామాలు ప్రజలు గమనించాలి'

గొల్లపూడి, న్యూస్‌టుడే: రాజకీయ లబ్ధి పొందేందుకే జగన్ మామిడి రైతుల పరామర్శ పేరుతో ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ట్రాక్టర్లతో మామిడి కాయలను రోడ్డుపైన పోసి నాటకాలు ఆడుతున్నారన్నారు. జగన్ ఆడుతున్న డ్రామాలను ప్రజలు గమనించాలన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన జగన్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. గతంలో కిలో మామిడి రూ.2లు ఉన్న సమయంలో ఎప్పుడూ స్పందించలేదని విమర్శించారు. వైకాపా పాలనలో రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల ఊబిలోకి నెట్టారని, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారని, ఆర్థిక పరిస్థితిని నాశనం చేశారన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు.

మాట్లాడుతున్న దేవినేని

పోలీస్ సిబ్బందికి వైద్య సేవలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో.. పని ఒత్తిడితో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న పోలీసు సిబ్బందికి ఆరోగ్యపరంగా మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు చొరవ చూపారు. కమిషనరేట్ పరిధిలోని పలు ఆసుపత్రుల్లో బుధవారం పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలతో ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి జనరల్ బాడీ హెల్త్ చెకప్ కార్యక్రమం ప్రారంభించారు. మెడ్‌స్టార్, ఆంధ్రా ఆసుపత్రి, కామినేని, క్యాపిటల్, సెంటినీ, హెల్ప్ ఆసుపత్రుల్లో.. 4వేల మంది సిబ్బంది, అధికారులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేస్తారు. ప్రతి రోజూ 250 మందికి చొప్పున పరీక్షలు నిర్వహిస్తారు. దీనికయ్యే ఖర్చును పోలీస్ కమిషనరేట్ ఫండ్ నుంచి చెల్లిస్తారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు బుధవారం ప్రత్యక్షంగా పలు ఆసుపత్రులను సందర్శించి.. సిబ్బందికి అందుతున్న సేవలను పర్యవేక్షించారు.

అధికారికి రక్తపోటు పరీక్షిస్తున్న వైద్యులు, పక్కన సీపీ రాజశేఖరబాబు

నకిలీ పవర్ టూల్స్ స్వాధీనం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీలో నకిలీ పవర్ టూల్స్ నిల్వ చేసిన గోదాములపై వన్‌టౌన్ పోలీసులు బుధవారం దాడులు చేశారు. పాతబస్తీకి చెందిన పవర్ టూల్స్ కంపెనీ డైరెక్టర్ మనోజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్ఆర్ అప్పారావు వీధిలోని విజయశ్రీ టూల్స్ గోదాములో నకిలీ పవర్‌టూల్స్ గుర్తించారు. అందులో సన్‌ఫ్లవర్ కటింగ్ వీల్ బ్లాక్స్ 1,992 బాక్సులు, పవర్ టెక్స్‌రెడ్ 400 బాక్సులు, సిటీ సర్క్యులర్స్ బాక్సులు 480 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ గురుప్రకాష్ తెలిపారు. వాటి విలువ రూ.15లక్షలు ఉంటుందన్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

ఫెడరల్ బ్యాంక్
మీ పరిపూర్ణ బ్యాంకింగ్ భాగస్వామి
ఎల్‌సీఆర్‌డీ/ హైదరాబాద్ డివిజన్: ఇంటి నెం. 8-3-903/10, ప్లాట్ నెం.20, 4వ అంతస్తు, జోబిల్ టవర్స్, నాగార్జున కాలనీ, యెల్లారెడ్డి గూడ, హైదరాబాద్- 500073. ఇమెయిల్: hydlcrd@federalbank.co.in CIN: L65191KL1931PLC000368.
CRDHYD/VWDB/KVR/SN-67/2025-26 9 జులై 2025
అమ్మకం ప్రకటన (ఇ-వేలం ద్వారా అమ్మకం)
[illegible]
ఇతర వివరాల కొరకు https://www.federalbank.co.in/web/guest/tender-notices మరియు https://www.bankeauctions.in ని సందర్శించండి
(అధీకృత అధికారి SARFAESI చట్టం కింద) ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: 81422 92071.

FINANCIAL SERVICES
రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.
ఋణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, ఋణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HOUSE FOR SALE
200 గజాల బిల్డింగ్ ఈడుపుగల్లు, G+2 కానూరు & ప్లాట్లు గోశాల 180 గ., కానూరు 360, 650 గ., పోరంకి 1500 గ., భవానీపురం 700 గ., కరెన్సీనగర్ 700 గ. సేల్‌కు ✆ 83329 96699.

LAND FOR SALE
మెగా ★అవకడో★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి.. ఫోన్: 9133574455

EDUCATION
TUITIONS
Mathematics for Inter, EAMCET, ECET, DIPLOMA & MECHANICAL Engineering Subjects for Diploma, B.Tech. K.S.Ravi. Opp: Kandhari Hotel Gate ✆ 99634 96844.

HOME TUITIONS
Are u looking for the best Home Tuition for your Kids? LKG - 10th (CBSE / State Syllabus) 18 Years of Teaching Excellence. ✆ 90109 99177.

PEOPLE CARE
OLD AGE HOME
స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

JOBS
Wanted Experienced Technician For Fitness Equipment Showroom. Please Contact Pawan. ✆ 79813 88951/ 94403 56731.
Wanted Primary Teachers to Teach Mathematics, EVS, English N High School, Physics, Hindi, Social. SRKV ✆ 79947 42908.

WALK -IN - INTERVIEW
విజన్ ఆటో మొబైల్స్ - అపె ఆటో షోరూమ్ విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, నందిగామ నందు పనిచేయుటకు ★సేల్స్ మేనేజర్స్ - 4 ★సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 15 ★అకౌంటెంట్స్ - 2 ★సర్వీసు మేనేజర్ - 1 ★సర్వీసు సూపర్‌వైజర్స్ - 4 ★ మెకానిక్స్ - 6 కావలెను. విజన్‌ఆటో మొబైల్స్, VENU: ప్లాట్ నెం. 42&43. 100 అడుగుల రోడ్. PSC జోన్‌రోడ్, ఆటోనగర్, VRL ఆఫీసు ఎదురు. విజయవాడ. ఇంటర్వ్యూ తేది: 08-07-2025 నుండి 11-07-2025 వరకు. ఫోన్/వాట్సప్ : 93982 01729, 77999 09054, 77999 09045. ఇమెయిల్: visionauto.jobs@gmail.com

టీచర్స్ కావలెను: జైకిసాన్ స్టీల్ కంపెనీ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, మెయిన్ బజార్, విజయవాడ -1లో Hindi B.Ed., మరియు PET టీచర్స్ Full Time కావలెను. ✆ 95057 31014, 79819 94744.

శ్రీసిటీలో ప్రముఖ MNC చాక్లెట్ తయారీ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్ కావలెను. 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం రూల్ 61A ప్రకారం సేఫ్టీ ఆఫీసర్ నియమించబడును. అర్హత : B.Tech, డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మరియు తగిన [illegible] bhaskar.rao@mdlz.com. Mondelez India Foods Pvt. Ltd. (Formerly Cadbury India Ltd) 6056, Central Express Way Sector-25, Sri City, Tirupati District. 517646.

గమనిక [illegible]

REAL ESTATE
FLAT FOR SALE
[illegible] ✆ 73829 81107.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED ₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
రెడ్డిగూడెం: 80085 74707 జి.కొండూరు 9985095965

? గడ్డమణుగు గ్రామంలో నెలల తరబడి కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు పారక దోమలు, దుర్వాసనతో అవస్థలు పడుతున్నాం. -రవి, స్థానికుడు
✔ సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీసి దోమల నివారణ చర్యలు చేపడతాం. -హరికృష్ణ, కార్యదర్శి

స్పందనకు వందనం
★ కోడూరు గ్రామంలో నెలల తరబడి కాలువల్లో పూడిక తీయక అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ప్రచురించగా కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచి ప్రసాద్‌లు స్పందించి, గత మూడు రోజులుగా గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. -న్యూస్‌టుడే, జి.కొండూరు

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

గణపవరం(మైలవరం) : గణపవరం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో టౌన్‌ఫీడర్‌పై చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 10న సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రామ్మోహనరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

గోదావరి జలాలకు జలహారతి

జి.కొండూరు, న్యూస్‌టుడే: గోదావరి జలాలు కృష్ణానదిలో కలిసేందుకు పోలవరం కాలువ మీదుగా బుధవారం పవిత్ర సంగమం చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలోని కవులూరు ప్రజలు కట్టుబడిపాలెం, కవులూరు గ్రామాల మధ్య పోలవరం కాలువ నిర్మించిన వంతెన పైకి పెద్ద సంఖ్యలో చేరుకుని గోదావరి జలాలకు జలహారతితో స్వాగతం పలికారు.

సాయి మందిరంలో పూజలు

ఇబ్రహీంపట్నం గ్రామీణం: గురుపౌర్ణమి సందర్భంగా ముందస్తు పూజా కార్యక్రమాల్లో భాగంగా ఎన్టీటీపీఎస్ ఏ కాలనీ అభయ సాయి మందిరంలో బుధవారం అభయ సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాబాకు లక్ష మల్లెపూల సహస్ర నామార్చన చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.

పోషక విలువలున్న గ్రాసం పెంచండి

పుల్లూరు(మైలవరం), న్యూస్‌టుడే: పోషక విలువలు గల పశుగ్రాసాలను పెంచడం ద్వారా పశువులకు ఆరోగ్యంతో పాటు, పాల ఉత్పత్తి బాగుంటుందని పశుసంవర్ధకశాఖ జేడీ హనుమంతరావు పేర్కొన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని పుల్లూరు పశువైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలుచోట్ల నిర్వహించిన నట్టల నివారణ మందుల పంపిణీలో పాల్గొని, పశువులకు అందించారు. ఈ సందర్భంగా శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఏడీ హరిహరనాథ్, మండల పశువైద్యాధికారి సుమంత్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆపద గుర్తించి.. ప్రమాదం తప్పించి

న్యూస్‌టుడే, గొల్లపూడి

★ ఇటీవల గొల్లపూడి పోసాని నరసింహారావు చౌదరి ఉన్నత పాఠశాల సమీపంలో రోడ్డు దాటుతున్న ఇబ్రహీంపట్నానికి చెందిన గుత్తేదారును కారు ఢీకొంది. సంఘటనా స్థలంలోనే అతను చనిపోయారు.

★ కొన్ని రోజుల కిందట డీమార్ట్ వద్ద షాపింగ్ ముగించుకుని రోడ్డు దాటుతున్న మహిళను అటుగా వెళ్తున్న వాహనం ఢీకొనడంతో మృత్యువాత చెందారు.

ఇలా రెండేళ్లలో జాతీయ రహదారిపై 40కి పైగా ప్రమాదాలు జరగ్గా 8 మంది దుర్మరణం చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. అదుపుతప్పి వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. గొల్లపూడి డీమార్ట్, ఆసుపత్రి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలుగా పోలీసులు గుర్తించారు. నివారణపై దృష్టిసారించారు.

35వేల వాహనాల రాకపోకలు..

ఎన్‌హెచ్-65 విజయవాడ-హైదరాబాద్ జాతీయరహదారిపై నిత్యం అన్ని రకాల వాహనాలు 35వేలకు పైగా రాకపోకలు సాగిస్తుంటాయి. గొల్లపూడి డీమార్ట్, ఆసుపత్రి వద్ద రోడ్డు దాటేందుకు ఎలాంటి అవకాశం లేదు. అక్కడ ఉన్న డివైడర్ ఎత్తు తక్కువగా ఉండడంతో ఎక్కువ మంది ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలో వేగంగా దూసుకొస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్నిసార్లు ప్రాణాలు పోతున్నాయి. ఆ సూపర్ మార్కెట్‌కు నిత్యం వందలాది, వారాంతపు రోజుల్లో షాపింగ్ చేసేందుకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. అక్కడ ఉండే ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వస్తుంటారు. వాహనాలు వేగంగా దూసుకురావడం, రాత్రి సమయంలో హదారిపై లైట్లు వెలగకపోవడం, నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

ఎన్‌హెచ్‌65లో రెయిలింగ్ ఏర్పాటు చేయించిన పోలీసులు

జాతీయ రహదారి మధ్యలో ఏర్పాటు చేశారిలా..

రూ.8లక్షలతో 500 మీటర్లు

సూపర్‌మార్కెట్, ఆసుపత్రి, ఉన్నత పాఠశాల ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు భవానీపురం పోలీసులు చర్యలు చేపట్టారు. అక్కడ 500 మీటర్ల మేర ఐరన్ రెయిలింగ్‌ను ఏర్పాటు చేయించారు. స్టేషన్‌లో నమోదవుతున్న ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా అక్కడ సూపర్‌మార్కెట్‌కు వస్తున్న వినియోగదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని గుర్తించి యాజమాన్యం సహకారంతో సుమారు రూ.8లక్షల వ్యయంతో జాతీయరహదారిపై రోడ్డు దాటకుండా రెయిలింగ్ ఏర్పాటు చేశారు. గొల్లపూడి మార్కెట్‌యార్డు వరకు వెళ్లి యూటర్న్ తీసుకునేలా ట్రాఫిక్ మార్పులుచేశారు.

చర్యలు తీసుకున్నాం...

జాతీయరహదారిపై రోడ్డు దాటుతుండగా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పలువురు ప్రాణాలు కోల్పోయారు. కారణాలు గుర్తించాం. జాతీయ రహదారిలో డివైడర్ దాటకుండా చర్యలు చేపట్టాం. మార్కెట్, ఆసుపత్రికి వెళ్లేవాళ్లు కొంత దూరం వెళ్లి యూటర్న్ తీసుకుని రావాల్సి ఉంది. ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణ బాధ్యతగా తీసుకోవాలి.
-ఉమామహేశ్వరరావు, సీఐ, భవానీపురం

కొత్త చెరువులో మట్టి అక్రమ రవాణా

వినగడప(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని వినగడప కొత్త చెరువు నుంచి యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. వినగడప పెట్రోల్ బంక్ వద్ద జరిగిన ప్రమాదానికి చెరువులో మట్టి అక్రమంగా తరలించే ట్రాక్టర్ కారణమని చెబుతున్నారు. ఇక్కడ ట్రాక్టర్ తగిలి యువకుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలియగానే చెరువులో నుంచి జేసీబీతో పాటు మట్టి తరలించే ట్రాక్టర్లను అక్రమార్కులు బయటకు పంపించారు. ఆ మట్టిని తోటమూలలో ఒక వైకాపా వ్యక్తికి తరలిస్తున్నట్లు సమాచారం ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు తాగునీరు ఇవ్వడమే లక్ష్యం

నరసాపురం(విస్సన్నపేట), న్యూస్‌టుడే: మండలంలోని నరసాపురంలో బుధవారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించి ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన విజయాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..పోలవరం పూర్తి చేసి ఉత్తరాంధ్రాకు, హంద్రీనీవాతో రాయలసీమకు, వెలిగొండతో ప్రకాశం జిల్లాకు, చింతలపూడితో మెట్టప్రాంతమైన ఇక్కడి ప్రజలకు సాగు, తాగునీరు ఇవ్వాలని ప్రాధాన్యతగా తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా నరసాపురంలో తల్లికివందనం పథకం అమలుపై విద్యార్థులు, తల్లిదండ్రులను ఆరాతీశారు. గత వైకాపా ప్రభుత్వంలో ఈ పథకాన్ని ఇంట్లో ఇద్దరు పిల్లలకు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్కరికే ఇచ్చి మోసం చేశారన్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కుటుంబంలో చదువుతున్న వారందరికీ అమలు చేశారన్నారు. తొలుత గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. తెదేపా మండల నాయకులు పాల్గొన్నారు.

గొల్లపూడి, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) పేర్కొన్నారు. గొల్లపూడిలోని దర్గా హరిజనవాడలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందితే గత వైకాపా ప్రభుత్వంలో ఇంటింటికీ మోసం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యపడుతుందన్నారు. పైరవీలు, రాజకీయ జోక్యం, షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు, సూపర్-6 హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. నాయకులు బొమ్మసాని సుబ్బారావు, నారదా, గూడపాటి పద్మశేకర్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్

తెదేపాను బలోపేతం చేయాలి

తిరువూరు, న్యూస్‌టుడే: తెదేపా సంస్థాగత ఎన్నికల్లో నూతనంగా నియమితులైన నాయకులంతా తమ పదవులు, బాధ్యతలను నామమాత్రం చేయకుండా పార్టీ బలోపేతానికి సద్వినియోగం చేయాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సూచించారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన వార్డు వారీగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులతో ఆయన పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణంలో పార్టీకి అందించిన సేవలపై వారిని అభినందించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పట్టణంలోని ఎం.శ్రీనివాసరావు, పి.సీతారామలింగేశ్వరరావు, వార్డుల వారీగా 1లో ఎస్‌కే.మస్తాన్, జి.కిషోర్, 2లో ఎస్‌కే.షాహన్ పాషా, కె.శ్రీదేవి, 3లో ఎస్.దుర్గారావు, జె.అశోక్, 4లో ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్.వీరభద్రరావు, 5లో డి.ఉపేంద్ర, పి.మస్తాన్‌ఖాన్, 7లో పి.శ్రీనివాసరావు, ఎస్‌డీ.మౌలాలి, 8లో డి.కాశీవరప్రసాద్, ఎన్.నగేష్, 9లో టి.అనిల్‌కుమార్, డి.మోహన్‌గోపీనాయక్, 10లో డి.వెంకటేశ్వర్లు, ఎస్‌కే.జానీ, 11లో ఎం.కాటమరాజు, ఎన్.నాగరాజు, 12లో ఎస్.సత్యనారాయణరెడ్డి, డి.కిషోర్, 13లో కె.రామకోటయ్య, బి.ప్రకాశ్, 14లో పి.నాగేశ్వరరావు, ఎం.కృష్ణారావు, 15లో జి.వెంకటేశ్వరరావు, ఎన్.నాయుడు, 16లో ఎస్.పద్మలత, ఎస్.శ్రీనివాసరావు, 17లో ఉపర్, ఎ.హేమంత్‌కుమార్, 18లో కె.సాయిసుమిత్, బి.లక్ష్మణరావు, 19లో జి.రామశేఖర్, కె.రాంబాబు, 20లో ఆర్.శ్రీనివాసరావు, సీహెచ్.హేమంత్‌కుమార్ నియమితులయ్యారు. పురపాలక ఛైర్‌పర్సన్ కె.నిర్మల, పార్టీ నాయకులు కె.శేషగిరిరావు, బి.ఉమామహేష్ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గజలక్ష్మీదేవికి ఆషాఢ సారె

పెనుగొలను (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని మెట్టగుట్ట శేషాచల శ్రీనివాస ఆలయంలోని గజలక్ష్మీదేవికి బుధవారం పెనుగొలను శ్రీరంగనాయకస్వామి గుడి భక్తబృందం ఆధ్వర్యంలో ఆషాఢ సారె సమర్పించారు. సదరు మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు, పళ్లు, గాజులు, చీర, జాకెట్టు, పిండివంటలను సమర్పించారు. అర్చకులు యోగానంద దాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి కమిటీ అధ్యక్షుడు పి.వెంకట్రావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రెడ్డిగూడెం: మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామంలోని శ్రీరంగాపురం స్వామి దేవాలయంలో అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా బుధవారం మహిళలు మేళతాళాల మధ్య ఊరేగింపుగా వెళ్లి సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో దేవతామూర్తులను కూరగాయలతో అలంకరించారు.

ఆలయంలో మహిళలు

రెడ్డిగూడెంలో..

అర్హులందరికీ దుకాణాలు

మైలవరం, న్యూస్‌టుడే: రైతుబజారులో దుకాణాల నిర్వహణకు అర్హత కలిగిన అందరికీ ఎటువంటి ఆంక్షలు లేకుండా దుకాణాలు కేటాయిస్తామని జేసీ ఎస్.ఇలక్కియా పేర్కొన్నారు. బుధవారం స్థానిక రైతుబజారును తహసీల్దార్ అబ్దుల్ దరియాతో కలిసి సందర్శించారు. దుకాణాలు, సరకులు, ధరల పట్టికలు ఆ ప్రాంత పరిశుభ్రతపై ఆరా తీశారు. ప్రాంగణంలో దిగడానికి ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో ర్యాంపు ఏర్పాటు చేయాలని ఎస్టేట్ అధికారి చిట్టిబాబుకు సూచించారు. ఈ సందర్భంగా జేసీ మీడియాతో మాట్లాడుతూ.. రైతుబజారులో కొన్ని దుకాణాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మండలంలో అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రాజకీయ సిఫారసులకు తావులేదని స్పష్టం చేశారు. మార్కెటింగ్, ఎస్టేట్ అధికారుల ద్వారా కేటాయిస్తామని, అర్హులు కూడా తక్కువగా ఉన్నందున తీసుకోవచ్చని చెప్పారు.

దుకాణదారులతో మాట్లాడుతున్న జేసీ ఎస్.ఇలక్కియా

సమస్యల పరిష్కారానికి వినతి

మైలవరం: సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కేడీసీసీ బ్యాంకు వద్ద ధర్నా చేశారు. డిమాండ్ల పత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. సంఘాల్లో 2019 తర్వాత నుంచి పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని 7 సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

మైలవరం: స్థానిక లీలావతి గిరిజన పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ దాతా సహకారం చేసిన పాఠ్యపుస్తకాలను ఎంఈవో 1 పి.నరసింహారావు బుధవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషా లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆహ్వాన లేఖలు అందాయి..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమ్మేళనం రెండో ఏడాది నిర్వహణకు ప్రభుత్వ పాఠశాలలు సిద్ధమయ్యాయి. ఉన్నత పాఠశాలల్లో భారీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయగా, ప్రాథమిక పాఠశాలల్లోనూ నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఇప్పటికే పలు పాఠశాలల్లో ప్రత్యేకంగా ఆహ్వానలేఖను తయారు చేయించి, ప్రముఖులకు, తల్లిదండ్రులకు అందజేశారు. -న్యూస్‌టుడే, మైలవరం

వర్షం వస్తే ఇంతే

చిన్నపాటి వర్షానికే గొల్లపూడి బైపాస్ రహదారిపై నీరు నిలిచిపోతోంది. ముఖ్యంగా రహదారి ఒక వైపు పల్లంగా ఉండటం కారణంగా నీరు నిలిచిపోతుంది. నీరు వెళ్లేందుకు అవకాశం లేకుండా డివైడర్ అడ్డుగా ఉంది. డివైడర్ దిగువన పైపులను అమర్చితే వర్షపు నీరు వెళ్లిపోయేందుకు అవకాశం ఉండేది. ఆ విధంగా లేకపోవడంతో రహదారిపైనే నీరు గంటల తరబడి నిలిచి ఉంటుంది. దీంతో అటుగా వెళ్లే వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గొల్లపూడి

రోడ్డు వెంబడి నీరు నిలుస్తోందిలా.. (పాత చిత్రం)

సందడిగా ఆత్మీయ సమావేశం

సత్కారం అందుకున్న ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో 1975-80లో 6 నుంచి 10వ తరగతి వరకు అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని చిన్ననాటి తీపి గుర్తులను గుర్తుచేసుకుంటూ ఆనందగా గడిపారు. అనంతరం విశ్రాంత, ప్రస్తుతం బడిలో పనిచేస్తున్న 24 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు అభ్యసిస్తున్న 360 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు బహూకరించారు.

CHANGE OF NAME
I, GOLLAPUDI KANAKAIAH (Old Name) S/o Pichiyya Resident of D.No.2-63, Mylavaram Mandalam, Morusumilli, Krishna District-521230, A.P. I have changed my name as GOLLAPUDI KANAKARAO (New name) S/o Pichiyya. Hereafter my name is known as GOLLAPUDI KANAKARAO (New name) S/o Pichiyya.

గంజాయి తరలిస్తున్న యువకుల అరెస్టు

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో బుధవారం నిర్వహించిన దాడుల్లో గంజాయి తరలిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ కె.గిరిబాబు, ఎస్సై కేవీజీవీ సత్యనారాయణ తెలిపారు. అందిన సమాచారం మేరకు పట్టణంలోని ఎన్నెస్పీ కాలనీ వద్ద తనిఖీలు చేస్తుండగా సదరు నిందితులు 5 కిలల గంజాయితో దొరికినట్లు పేర్కొన్నారు. తిరువూరు తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్, వీఆర్వోలు సత్తార్, నాగుల్‌మీరా సమక్షంలో అరెస్టు చేసినట్లు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీలేరు నుంచి తిరువూరు తీసుకువచ్చిన గంజాయిని వేర్వేరు ప్రాంతాలకు తరలిస్తున్న పట్టణంలోని రాజుపేటకు చెందిన కోట ఆకాష్, నాగవరపు కల్యాణ్ (నడిమి తిరువూరుకు) చావల రాజు (చింతలకాలనీ), కంచెపోగు వెంకటేశ్వరరావు (అక్కలపాలెం), నాగుల వైష్ణవ్‌కుమార్ (పోలిశెట్టిపాడు)లు పోలీసులకు చిక్కారు. నిందితులను తిరువూరు న్యాయస్థానంలో హాజరుపరచగా మేజిస్ట్రేట్ వారికి రిమాండ్ విధించడంతో నూజివీడు ఉపకారాగారానికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నిందితులతో సీఐ గిరిబాబు, ఎస్సై సత్యనారాయణ, తహసీల్దారు ఉదయ్‌భాస్కర్, సిబ్బంది

కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్సీ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ వ్యాగన్ వర్క్‌షాపుశాఖ బుధవారం గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాపు ఎదుట ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా వర్క్‌షాపు శాఖ కార్యదర్శి జి.సురేష్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాల ద్వారా కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన హక్కులను తుంగలో తొక్కుతోందన్నారు. భవిష్యత్తులో కార్మిక మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొంటుందన్నారు. 8వపే కమిషన్‌ను వెంటనే నియమించాలని, రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని, రైల్వే ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. బ్రాంచి అధ్యక్షుడు శివనాగేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దాసరి డేవిడ్, నాయకులు విమల్ సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌షాపు ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ప్రజలకు, రైతు సోదరులకు, ఖాతాదారులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ సాయి ఎంటర్‌ప్రైజెస్
వెలగలేరు (గ్రామం), జి.కొండూరు (మం.)
ప్రొ: CH. రవి. Cell: 94943 83823

In the court of the hon'ble Addi civil Judge; senior division ... Narasaraopet.
IP No: 22/2024

బిట్వీన్: జూలకంటి రామకృష్ణ ... పిటిషనర్
మరియు
చేబ్రోలు ఫణికుమార్ మరియు ఇతరులు ... రెస్పాండెంట్
R31. చెందోలు పిచ్చారావు S/o వెంకటేశ్వర్లు, R/o గొల్లపూడి కాంప్లెక్స్, విజయవాడ టౌన్ & మండలం, ఎన్టీఆర్ జిల్లా.
పై నెంబరు IP నందు నేను పిటిషనర్ అయి ఉన్నాను. పై నెంబరు IP నందు R31 అను వారికి శ్రీయుత కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు జారిచేసినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచటమైనది. ఈ వాయిదా ది.5-08-2025న అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా కానీ మీ తరఫు న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియపరచడమైనది.
శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వాయిదా ది.5-08-2025
P.Chakrapani, Advocate,
Narasaraopet, Palnadu Dt. Cell: **98856 44203**.

మాకు నష్టం తేవొద్దు

మైలవరం పంచాయతీ కార్యాలయ కూడలిలో నినాదాలు చేస్తున్న కార్మికులు

గంపలగూడెం: అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఉద్యోగుల ప్రదర్శన

న్యూస్‌టుడే, బృందం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో కార్మికవర్గాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని సీపీఎం, సీపీఐ, సీఐటీయూ, ఏఐటీయూసీ, అంగన్‌వాడీ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, సహకార సంఘాల నాయకులు వాపోయారు. బుధవారం సార్వత్రిక సమ్మెను పురస్కరించుకుని..కార్మికుల సంక్షేమ బోర్డు పునఃప్రారంభించాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని నినాదాలు చేశారు. మండల కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నాలు చేసి వినతిపత్రాలు అందజేశారు.

రింగుకూడలిలో నిరసన తెలుపుతూ..

ఎ.కొండూరులో...

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ట్రాక్టర్ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

వినగడప(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని వినగడప సమీప పెట్రోల్ బంక్ వద్ద బుధవారం అతివేగంగా వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొని తెలంగాణ రాష్ట్రం ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడేనికి చెందిన ఎం.శంకర్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనలో శంకర్ పాటు ద్విచక్ర వాహనంపై ఉన్న మహారాష్ట్రకు చెందిన సోనుసింగ్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. క్షతగాత్రులను 108 వాహనంలో తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు వినగడప గ్రామస్థుడైన బి.నాగరాజుకు చెందిన ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీనిపై ఇంకా కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

గొల్లపూడి, న్యూస్‌టుడే: పాఠశాలలు, విద్యాభివృద్ధికి రాజు వేగేశ్న ఫౌండేషన్ సంచాలకులు ఆనందరాజు కృషి చేశారని బి.ఆర్.అంబేడ్కర్ పాఠశాల యాజమాన్య సభ్యులు ఆర్.సత్యనారాయణ పేర్కొన్నారు. ఇటీవల మరణించిన ఆనందరాజుకు గొల్లపూడిలోని అంబేడ్కర్ పాఠశాలలో బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆనందరాజు పాఠశాలలో మొదటి అంతస్తు నిర్మాణానికి రూ.10లక్షలు విరాళంగా అందించారని..విద్యాదాత, సేవాగుణం కలిగిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్‌ఏసిపిసి-2), డోర్ నెం: 59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008
ముందస్తు అమ్మకం ప్రకటన
[illegible]
1) శ్రీ అన్నం మంగేశ్వరరావు, తండ్రి: ఆంజనేయులు
2) శ్రీ అన్నం రామాంజనేయులు, తండ్రి: మంగేశ్వరరావు
హెచ్.నెం. 29-28/1, కొండపల్లి, ఇబ్రహీంపట్నం-521228
అకౌంట్ నెం. 38926327661
[illegible]
షెడ్యూల్ ఆస్తి వివరములు
[illegible]
తేది : 07-07-2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

స్పందనకు వందనం

❖ వెటర్నరీ కాలనీ మూడో రోడ్డులో తాగునీటి పైపు లీకేజీతో నీరంతా వృథాగా పోతోందని స్థానిక నివాసి సుబ్బారావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షితులు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పైపునకు మరమ్మతులు చేయించారు.
❖ మూడో డివిజన్ గుణదల ఈఎస్‌ఐ హాస్పిటల్ రోడ్డు ఎదురు వీధుల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి జయరామ్ మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన దోమల నిర్మూలన మందులు చల్లించారు.
❖ 5వ డివిజన్ క్రీస్తురాజపురం 5-10/28 విద్యుత్ స్తంభానికున్న దీపం కొంత కాలంగా వెలగడం లేదని స్థానిక నివాసి అంబేడ్కర్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

జిల్లా స్థాయి యోగా పోటీలు

పటమట, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కొంగర సాయి, ప్రధాన కార్యదర్శి సగ్గుర్తి రాజేశ్వరి తెలిపారు. 10 - 55 సంవత్సరాల వయసు వారిని ఆరు కేటగిరీలుగా విభజించి విజయవాడ ఎలక్ట్రిసిటీ కాలనీలోని యోగా హెల్త్ సెంటర్‌లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే అవకాశం ఉందని అన్నారు. ఆసక్తి ఉన్నవారు 96420 02008 నంబరులో సంప్రదించి ఈ నెల 17లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

నగరవాసులకు పెయింటింగ్ పోటీలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు భవానీపురం బర్మ్ పార్కుని సుందరీకరించేలా ఫ్లోర్ పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 6.30 గంటలకు జరిగే పోటీలో నగరవాసులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉన్న వారికి నేలపైన, 12 ఏళ్లలోపు పిల్లలకు డ్రాయింగ్ షీట్లపైన పెయింటింగ్ పోటీలు ఉంటాయని తెలిపారు. మొదటి బహుమతికి రూ.10 వేలు, రెండో బహుమతికి రూ.7500, మూడో బహుమతికి రూ.5 వేలు, 4వ బహుమతికి రూ.3 వేలు, రూ.వెయ్యి చొప్పున ఐదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. చిన్నారులకు మాత్రం ట్రోఫీ ఇస్తామని వెల్లడించారు. పోటీల్లో పాల్గొనే వారు తమ దరఖాస్తులను 70751 96840 వాట్సప్ నంబరుకు పంపాలని ఆయన సూచించారు.

అరకొర వసతులు.. ఆకతాయిల ఆగడాలు

గుణదల(పటమట), న్యూస్‌టుడే

గుణదల గంగిరెద్దుల దిబ్బలోని బాలుర బీసీ సంక్షేమ వసతి గృహం సమస్యలకు నిలయంగా మారింది. సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెనూ పక్కాగా అమలు అవుతున్నా.. మౌలిక వసతులు మెరుగు పడాల్సిన అవసరం ఉంది. వసతి గృహంలో 76 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కో గదిలో 20 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఇరుక్కొని పడుకుంటున్నారు. మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేక అధ్వానంగా మారాయి. దుర్వాసన వెదజల్లుతోంది. వసతి గృహం ప్రహరీ కూలి నాలుగేళ్లు పూర్తవుతున్నా.. తిరిగి నిర్మించలేదు. ప్రహరీ ఎత్తు తక్కువగా ఉంది. రాత్రి ఆకతాయిలు గోడ దూకి వస్తున్నారు. ప్రభుత్వం మంచాలు అందజేయలేదు. విద్యార్థులందరూ నేల మీద పడుకుంటున్నారు. కింద పడుకుంటే ఎలుకలు వచ్చి కాళ్లు కొరుకుతున్నాయని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని కిటికీలు, తలుపులు ధ్వంసమయ్యాయి. రాత్రి దోమల సమస్య ఎక్కువగా ఉంది. వంట షెడ్ లేకపోవడంతో హాస్టల్ భవనంలోనే చిన్న గదిలో వంట చేస్తున్నారు. ఒక్కోసారి ఆరుబయట వండుతున్నారు.

తక్కువ ఎత్తులో ప్రహరీ

అధ్వానంగా మరుగుదొడ్డి

తాగునీటికి అవస్థ

తాగునీటికి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. అందరికీ కార్పొరేషన్ నీరే దిక్కు.. ఒక్కోసారి నీరు దుర్వాసన వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. వాటిని కూడా డబ్బాల్లో నింపడం లేదు. విద్యార్థులే సీసాల్లో నింపుకుంటున్నారు. నీళ్లు ఉదయం, సాయంత్రం మాత్రమే వస్తాయి. ఆ సమయంలో విద్యార్థులు లేకపోతే సీసాల్లో నింపుకోవడం కూడా కష్టమే.

★ ఆ ప్రాంతంలో పోలీసుల నిఘా తక్కువ. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు సంచరిస్తుంటాయి. ప్రహరీ సరిగా లేక ఆకతాయిలు నేరుగా వసతి గృహంలోకి వచ్చేస్తున్నారు. వాచ్‌మెన్ కూడా సరిగ్గా విధులకు హాజరు కాకపోవడంతో రాత్రి ఆకతాయిలు వచ్చి సెల్‌ఫోన్లు దొంగతనాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు చెబుతున్నారు.

చేయాల్సిన పనులు ఇవే..

★ వసతి గృహం చుట్టూ ప్రహరీ నిర్మించాలి ★ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయట వ్యక్తులు లోపలికి రాకుండా చూడాలి. ★ బీట్ పోలీసులు రాత్రి వేళ ఆ ప్రాంతంలో తిరగాలి. ★ తలుపులు, కిటికీలు ఏర్పాటు చేసి లోపలికి దోమలు రాకుండా మెస్ పెట్టాలి. ★ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలి. ★ మరుగుదొడ్లను బాగు చేయించాలి

మినరల్ వాటర్ అందుబాటులో ఉంది

ఇటీవల ఉన్నతాధికారులు వసతి గృహాన్ని పరిశీలించారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. పది రోజుల నుంచి మినరల్ వాటర్ డబ్బాలు వేయిస్తున్నాం. నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి స్నానాల గదుల కింద మార్చాం. పరిసరాలను శుభ్రం చేయించాం.
- విజయదుర్గ, వసతి గృహం సంక్షేమ అధికారిణి

పొదుపు సంఘాల తీరుపై విచారణ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని పొదుపు, స్వయం సహాయక సంఘాలు అక్రమంగా బ్యాంకు రుణాలు పొందుతున్నట్లు 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తపై తాము సమగ్ర విచారణ చేస్తున్నామని యూసీడీ పీవో వెంకట నారాయణ ఓ ప్రకటనలో బుధవారం తెలిపారు. 'అక్రమార్కులకు కొమ్ముకాస్తూ.. కమీషన్లు దండుకుంటూ' శీర్షికన ఈనెల 6న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. బ్యాంకులకు సక్రమంగా కిస్తీలు చెల్లించని కొన్ని సంఘాలకు తిరిగి రూ.లక్షల్లో రుణాలు మంజూరు చేయించడం, అర్హత లేని సభ్యులతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేయించి రుణాలు ఇప్పించడం, ప్రతిగా కమీషన్లు దండుకుంటున్నట్లు తమకు కూడా ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. విచారణ తరువాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు ఆదాయం చూపేందుకు వారు తయారు చేసిన ఉత్పత్తులను వివిధ గ్రూపులు, ఆన్‌లైన్ ద్వారా కొనిపిస్తున్నామని తెలిపారు.

రహదార్లపై చెత్త వేయకుండా చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రధాన రహదార్ల వెంట వ్యర్థాలు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు సూచించారు. బందరు రోడ్డు, కేజీ గుప్తా కాలనీ, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు, గాయత్రి నగర్, టిక్కిల్ రోడ్డు, బెంజి సర్కిల్, జాతీయ రహదారి, కనకదుర్గా ఫ్లైఓవర్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. అధికారులకు సూచనలు చేస్తూ.. రహదార్లపై చిన్నపాటి కాగితపు ముక్క కూడా లేకుండా చూడాలని అన్నారు. ప్రజలు వ్యర్థాలను రహదార్లపై వేయకుండా నిలువరించాలని, రహదార్ల పక్కన బిగించిన డస్ట్ బిన్నుల్లో మాత్రమే వేసేలా చూడాలని అన్నారు. నగరంలోని బ్లాక్‌స్పాట్లు, గార్బేజ్ పాయింట్లను గ్రీన్ స్పాట్లుగా మార్చి మొక్కలు నాటాలని సూచించారు. డ్రెయినేజీ పనులు పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అన్న క్యాంటీన్లను పరిశీలించి ఆహారం నాణ్యతగా ఉండాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అధికారులు సామ్రాజ్యం, మోహన్‌బాబు, గోపాలకృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్లను పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

మహిళలను గౌరవించే పార్టీ తెదేపా

పటమట, న్యూస్‌టుడే: మహిళలను గౌరవిస్తూ.. వారి రక్షణకు, సంక్షేమానికి పాటుపడే ఏకైక పార్టీ తెదేపా అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బుధవారం 13వ డివిజన్ ఎలక్ట్రిసిటీ కాలనీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గద్దె ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. వైకాపా నాయకుడు మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. భారతిరెడ్డి పట్ల సామాజిక మాధ్యమాల్లో తమ పార్టీ కార్యకర్త అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ.. నిరుపేద కార్యకర్తకు ఎమ్మెల్యే రూ.25 వేల విలువైన బడ్డీ కొట్టుతో పాటు రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారని తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు వెలగపూడి శంకర్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

స్థానికులకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ తదితరులు

మత్తు పదార్థాలను నివారిద్దాం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించి, యువత బంగారు భవితకు బాటలు వేద్దామని, ఈ యజ్ఞానికి స్వచ్ఛంద సంస్థలు తమతో కలిసిరావాలని ఈగల్ ఎస్పీ, 6వ బెటాలియన్ చీఫ్ కూచిపూడి నగేష్‌బాబు అన్నారు. ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, శుభశ్రీ క్రియేషన్స్ ఆధ్వర్యంలో 'బెజవాడ చిల్డ్రన్స్ రన్ వే' పేరిట నిర్వహించే కార్యక్రమ గోడపత్రికను బుధవారం ఆయన నగరంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆగస్టు 2న బెంజిసర్కిల్ ట్రెండ్‌సెట్ మాల్‌లో చిన్నారులకు పోటీలు జరుగుతాయని, ఆసక్తిగలవారు 89190-60267 నంబరుకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. విజయ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల ఛైర్మన్ టి.అర్జునరావు, ఎఫ్‌టీపీసీ ఇండియా జాతీయ అధ్యక్షుడు చైతన్య జంగా, శుభశ్రీ క్రియేషన్స్ అధినేత ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న ఈగల్ ఎస్పీ నగేష్‌బాబు తదితరులు

సామాన్లు ధ్వంసం చేసిన వారిపై కేసు

పటమట, న్యూస్‌టుడే: ఇంటి యజమాని, అద్దెకు ఉంటున్న మహిళ మధ్య జరుగుతున్న వివాదంలోకి రౌడీషీటర్ దూరి సామాన్లు ధ్వంసం చేసిన ఘటనపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం... ఆచార్య రంగానగర్‌లో కోట సామ్రాజ్యం అనే మహిళ అద్దెకు ఉంటున్నారు. ఇల్లు ఖాళీ చేసే విషయంలో యజమాని, సామ్రాజ్యంకు మధ్య వివాదం నడుస్తోంది. ఆ క్రమంలో ఈ నెల 5న కానూరుకు చెందిన రౌడీషీటర్ కొక్కిలగడ్డ జాన్‌బాబు తన అనుచరులతో కలిసి ఇంట్లోకి ప్రవేశించి వస్తువులన్నీ ధ్వంసం చేశాడు. దీనిపై బాధితురాలు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ఫిర్యాదు చేయగా.. మాచవరం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.

పరిశోధనలపై ఆసక్తి అవసరం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): ప్రపంచ గతిని మలుపు తిప్పే జీవ శాస్త్ర పరిశోధనల పట్ల విద్యార్థులు మక్కువ చూపాలని మస్కట్ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ విజయ సారథి అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాలలో బయోటెక్నాలజీ, బోటనీ, జువాలజీ విభాగాల ఆధ్వర్యంలో పరిశోధనల ప్రాధాన్యంపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ మేకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి పెంచి.. స్ఫూర్తిగా నిలవండి

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఏబీవీపీ నాయకులు తోటి విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడంతో పాటు సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ప్రముఖ వ్యాపారవేత్త వీరమాచనేని రంగప్రసాద్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొగల్రాజపురం పీబీ సిద్ధార్థ కళాశాల వద్ద జెండా ఆవిష్కరించారు. ఏబీవీపీ పూర్వ ప్రాంత సహ సంఘటన మంత్రి త్రినాథ్ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ఏర్పడిందే ఏబీవీపీ అని అన్నారు. నాయకులు దుర్గారావు, అఖిల్, బాలఖాసిం, సుధీర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: క్షయ లక్షణాలున్న వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు తప్పవని ప్రముఖ పల్మనాలజిస్టు డా.సింధూర అన్నారు. విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలోని క్షయ విభాగం సూపర్‌వైజర్ డా. ఉమామహేశ్వరరావు సారథ్యంలోని బృందం బుధవారం నగరంలోని వివిధ ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులు, ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గోడపత్రికలు ఆవిష్కరించారు. క్షయ విభాగం అధికారులు శంకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఫ్యూజ్ బాక్స్

కృష్ణలంక కాళీ మాత ఆలయం - పోలీస్‌స్టేషన్ మధ్య రోడ్డు పక్కనున్న విద్యుత్తు నియంత్రికకు చెందిన ఫ్యూజ్ బాక్స్ చేతికి అందే ఎత్తులో ఏర్పాటు చేశారు. ప్రమాదకరంగా మారింది. పైగా ఎటువంటి రక్షణ లేదు. నిత్యం ఆ ప్రాంతం రద్దీగా ఉంటుంది. ప్రమాదాలు చోటుచేసుకొనే అవకాశం ఉంది. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. - కృష్ణలంక, న్యూస్‌టుడే

మ్యాన్‌హోల్ సక్రమంగా లేక ఇబ్బంది

స్థానిక 10వ డివిజన్ మారుతి కోఆపరేటివ్ కాలనీ రోడ్డులో మ్యాన్‌హోల్ ధ్వంసమైంది. ప్రమాదకరంగా మారింది. అడుగు మేర గుంత ఏర్పడింది. సమీపంలో పార్కుకు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కి వచ్చే వృద్ధులు గుంతను గమనించక పడిపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మ్యాన్‌హోల్‌ని సరి చేయాలని ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు కోరుతున్నారు. - పటమట, న్యూస్‌టుడే

మూలకు చేర్చారు.. మరమ్మతులు మరిచారు

కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన అంబులెన్స్, సంచార, రక్త పరీక్ష వాహనాలు పని చేయడం లేదని నర్సింగ్ కళాశాల వెళ్లే మార్గంలో పక్కన పెట్టారు. అవి ఎండకు ఎండి, వానకు తడిచి మరింత దెబ్బతిన్నాయి. అవి వినియోగంలోకి వస్తాయంటే మరమ్మతులు చేయాలని, లేదంటే అక్కడ నుంచి తొలగించి రాకపోకలకు అడ్డు లేకుండా చూడాలని రోగులు కోరుతున్నారు. - విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే

వేగ నిరోధకం ఏర్పాటు

కృష్ణలంక, న్యూస్‌టుడే: పోలీసులు, హైవే అథారిటీ, రవాణా శాఖ అధికారులు కలిసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సీపీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు సత్యం హోటల్ సెంటర్ సమీపంలోని రహదారిపై బుధవారం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలతో
నంబూరు కృష్ణారావు
నంబూరు సాంబశివరావు
నంబూరు జనార్దనరావు

స్మృత్యంజలి



కీ॥శే॥ చెవుటూరి తాండవకృష్ణ గారు
ఆషాఢ శుద్ధ పూర్ణిమ 1998
కుటుంబసభ్యులు

హ్యుందాయ్.. ఫ్లీట్ ఆన్ స్ట్రీట్ ప్రారంభం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఫ్లీట్ ఆన్ స్ట్రీట్ పేరిట డిజిటల్ ఫ్లోట్ యాక్టివిటీని ప్రారంభించింది. అందులో భాగంగా వినియోగదారుడి ఇంటి వద్దే ఉత్పత్తి అనుభవాలు అందించేందుకు వీలుగా డిజిటల్ ఫ్లోట్ కాన్సెప్ట్ ప్రవేశపెట్టారు. హ్యుందాయ్ ఎస్‌యూవీ ఎక్స్‌టర్ అండ్ వెన్యూ, గ్రాండ్ ఐ10 నియోస్ కార్లు వినియోగదారుడి ఇంటికి తీసుకెళ్తారు. బుధవారం విజయవాడ ఎంజీ రోడ్డు లబ్బీపేటలోని కుశలవ హ్యుందాయ్ షోరూమ్‌లో రెండు ఫ్లోట్ వ్యాన్లను.. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఆర్ఎస్ఓ మేనేజర్ హరితేజ, టీఎస్ఎం ధీరజ్, కుశలవ హ్యుందాయ్ ఎండీ చుక్కపల్లి సిద్ధార్థ్, డైరెక్టర్ బి.వెంకటరెడ్డి ప్రారంభించారు.

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న సిద్ధార్థ్

అపోహలు వీడండి.. రక్తదానం చేయండి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : అపోహలు వీడి రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ పోలవరపు విజయభాస్కర్ అన్నారు. సర్వోదయ మండల్ రాష్ట్ర కార్యాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ తేలప్రోలు, సర్వోదయ మండల్ ఎన్టీఆర్ జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. మండల్ రాష్ట్ర అధ్యక్షుడు నీలం రాంబాబు నాయుడు, జిల్లా కమిటీ ఛైర్మన్ నెట్టెం శ్రీనివాసరావు, క్లబ్ అధ్యక్షురాలు మోదుగు ఉమాదేవి, వల్లూరు లత, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. 22 మంది రక్తదానం చేశారు.

శిబిరం వద్ద లయన్స్ క్లబ్, సర్వోదయ మండల్ ప్రతినిధులు

గౌరవనీయులైన 14వ అదనపు జిల్లా కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టు: విజయవాడలో
FCOP No. 1617/2024లో IA No. 422/2025
Between: కిలారు ధనలక్ష్మి @సజ్జా ధనలక్ష్మి ... పిటీషనర్/వాది
మరియు
కిలారు వెంకటేశ్వరరావు ... రెస్పాండెంట్/ప్రతివాది
To ప్రతివాది: కిలారు వెంకటేశ్వరరావు, S/o సుబ్బారావు, R/o ఫ్లాట్ నెం. 7, 2nd ఫ్లోర్, అఖిలా అపార్టుమెంటు, డోర్ నెం. 54-20-9/5, తిమ్మరుసు స్ట్రీట్, శ్రీనగర్‌కాలనీ, NACC Girls కాలేజ్ దగ్గర, భారతినగర్ రోడ్, విజయవాడ, ఆం.ప్ర.-520 008.
పై నెంబరు FCOPలోని I.A.No. 422/2025లో సదరు కోర్టు వారి నుండి చాలాసార్లు మీకు నోటీసులు పంపించినారు. మీరు ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొననియెడల చివరకు ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని కోర్టువారు 10-06-2025న ఆర్డరు వేసియున్నారు. మీ హాజరు నిమిత్తం 21-07-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టువారి యెదుట మీరుగాని/మీ తరపు న్యాయవాదిగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ: 21-07-2025
ఇట్లు: కిలారు ధనలక్ష్మి @ సజ్జా ధనలక్ష్మి
పిటీషనర్/వాది (ఇన్‌పర్సన్), మొవ్వ

ఒలింపిక్స్‌లో దేశానికి పతకాలు అందించండి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఒలింపిక్స్‌లో దేశానికి పతకాన్ని అందించే దిశగా కృషి చేయాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి క్రీడాకారులకు సూచించారు. ఈ నెల ఒకటి నుంచి 4వ తేదీ వరకు దుబాయ్‌లో జరిగిన 3వ ఏషియన్ ఏరోబిక్స్ పోటీల్లో పతకాలు సాధించిన విజయవాడకు చెందిన కె.శ్రీసరయు, ఎం.హిమేష్ బుధవారం నగరంలోని విడిది కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు క్రీడలకు పెద్ద పీట వేశారని, నూతన క్రీడా విధానాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు అందించాలని ఆకాంక్షించారు. చిన్నారులను అభినందించి సత్కరించారు.

25 నుంచి జాతీయ స్థాయి తైక్వాండో పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని సీహెచ్ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025 నిర్వహించనున్నారు. పోటీల పోస్టర్‌ను బుధవారం గురునానక్‌కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. ది కృష్ణా జిల్లా తైక్వాండో సంఘం కార్యదర్శి ఎల్.శివభాస్కర్, తెదేపా నాయకుడు బొప్పన భవకుమార్, కార్యవర్గ సభ్యులు వి.రాము, పి.సంపత్, ఎస్.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ శివనాథ్, భవకుమార్ తదితరులు

దివ్యాంగ క్రికెటర్లకు అండగా ఉంటాం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: దివ్యాంగ క్రికెటర్లకు ఏసీఏ (ఆంధ్రా క్రికెట్ సంఘం) అన్ని విధాలా ప్రోత్సహించడంతో పాటు అండగా నిలుస్తుందని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం నిర్వహించనున్న 'స్వర్ణాంధ్ర అంతర్ జిల్లాల జోనల్ ఇన్‌క్లూజివ్ క్రికెట్ కప్-2025' పోస్టర్‌ను ఏసీఏ డిఫరెంట్లీ ఏబిల్డ్ క్రికెట్ కమిటీ ఛైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణతో కలిసి బుధవారం గురునానక్ కాలనీలోని తన కార్యాలయంలో శివనాథ్ ఆవిష్కరించారు. సెంట్రల్ జోన్ పోటీలు గుంటూరులో వచ్చే నెల 8 నుంచి 10వ తేదీ వరకు, నార్త్ జోన్ పోటీలు శ్రీకాకుళంలో వచ్చే నెల 15 నుంచి 17వ తేదీ వరకు, సౌత్ జోన్ పోటీలు అనంతపురంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు జరుగుతాయని, చివరిగా విజయవాడలో స్వర్ణాంధ్ర అంతర్ జిల్లాల జోనల్ ఇన్‌క్లూజివ్ క్రికెట్ కప్-2025 టోర్నీ జరుగుతుందని సూర్యనారాయణ వివరించారు. విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ కౌన్సిల్ సభ్యుడు కొండా సత్యవరప్రసాద్ పాల్గొన్నారు.

తొమ్మిది వికెట్ల తేడాతో గుంటూరు జట్టు విజయం

విజయవాడ క్రీడలు: ఏసీఏ సెంట్రల్ జోన్ సీనియర్ మల్టీ డే క్రికెట్ టోర్నీలో భాగంగా మూలపాడు డీవీఆర్ మైదానంలో బుధవారం ముగిసిన మ్యాచ్‌లో గుంటూరు జట్టు 9 వికెట్ల తేడాతో కృష్ణా జట్టుపై విజయం సాధించింది. బుధవారం 19 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించిన గుంటూరు జట్టు 13.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. ఎం.వంశీ (60 నాటౌట్) రాణించాడు. గుంటూరు జట్టు తొలి ఇన్నింగ్‌లో 221 పరుగులు సాధించగా.. కృష్ణా జట్టు తొలి ఇన్నింగ్‌లో 105, రెండో ఇన్నింగ్స్‌లో 194 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. గుంటూరు జట్టు ఆరు పాయింట్లు సొంతం చేసుకుంది.

❖ సీపీ మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కనబరచడంతో మూడు, పశ్చిమ గోదావరి జట్టు ఒక పాయింట్ తమ ఖాతాలో వేసుకున్నాయి. బుధవారం 237 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించిన పశ్చిమ గోదావరి జట్టు 107.2 ఓవర్లలో 407 పరుగులు చేసింది. జీఎస్ స్వామి నాయుడు (140), కె.రేవంత్‌నాగ్ (73) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ పాశం నవీన్ (5/79) మెరిశాడు. రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు ఆట నిలిపే సమయానికి 33 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 172 పరుగులు చేసింది. కె.క్రాంతి (94), ఎం.అభినవ్ (75) క్రీజ్‌లో ఉన్నారు. పశ్చిమ గోదావరి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 141 పరుగులు చేయగా.. ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 298 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
SME బీసెంట్ రోడ్ బ్రాంచ్ (63640) డి.నెం. 27-19-42 & 27-06-106, గ్రావిట్ టవర్స్, 2వ అంతస్తు, ప్రకాశం రోడ్, విజయవాడ-02, ఎన్.టి.ఆర్.జిల్లా. ఇ-మెయిల్: sbi.6364@sbi.co.in
ముందస్తు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) నిబంధనల ప్రకారం సర్ఫేసి యాక్ట్, 2002 క్రింద జారీచేయబడినది).
టు,
మెసర్స్ ఆటో కేర్ సెంటర్, ప్రొప్రైటర్ : శ్రీ పిల్లుట్ల కిషోర్ తండ్రి చెన్నయ్య, హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంక్, 100 అ॥ల రోడ్డు, ఆటోనగర్-520007, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. మరియు శ్రీమతి పిల్లుట్ల ఈశ్వరమ్మ (మరణించినారు) గారి యొక్క చట్టపరమైన వారసులు 1) శ్రీ పిల్లుట్ల చెన్నయ్య, తండ్రి రంగయ్య, (వారసులు) లేటు పిల్లుట్ల ఈశ్వరమ్మ గారి భర్త. (2) శ్రీ పిల్లుట్ల మదన్ మోహనరావు, తండ్రి చెన్నయ్య (వారసులు) లేటు పిల్లుట్ల ఈశ్వరమ్మ గారి కుమారుడు (3) శ్రీ పిల్లుట్ల రూపేష్ కుమార్ తండ్రి చెన్నయ్య,(వారసులు) లేటు పిల్లుట్ల ఈశ్వరమ్మ గారి కుమారుడు, (4) శ్రీ పిల్లుట్ల కిషోర్ తండ్రి చెన్నయ్య (వారసులు) లేటు పిల్లుట్ల ఈశ్వరమ్మ గారి కుమారుడు. (5) శ్రీమతి మాచర్ల మాధవి తండ్రి చెన్నయ్య (వారసులు) లేటు పిల్లుట్ల ఈశ్వరమ్మ గారి కుమార్తె, డోర్ నెం. 22-15/1-77ఎ, ఫ్లాట్ నెం.21, ఈశ్వరి టవర్స్, మూడవ అంతస్తు, భానునగర్, విజయవాడ-520011.
ABD-OD A/c No. 35790100753
సర్ / మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎమ్ఇ బీసెంట్ రోడ్ బ్రాంచ్ (63640), ప్రకాశం రోడ్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. తేది. 02-08-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం: రూ॥ 48,83,458/- (అక్షరములా నలభై ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి చెల్లించవలసినదిగా కోరడమైనది. (చెల్లింపులు ఏవైనా ఉంటే మినహాయించబడును).
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.07-12-2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.13-12-2023న ఆంగ్ల దినపత్రిక (ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్) మరియు తెలుగు ఈనాడు (తెలుగు దినపత్రిక) రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది. 02-08-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తి ఇ-వేలం / పబ్లిక్ వేలం "అక్కడ ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" అను పద్ధతిలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు :
దస్తావేజు నెం. 1244/2003, తేది. 08-05-2003, గుణదల ఎస్ఆర్ఓ, విజయవాడ. కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, గుణదల, వార్డు నెం. 33/2, అసెస్‌మెంట్ నెం. 1073146056 (కొత్త), అసెస్‌మెంట్ నెం. 39053/1 (పాత), డోర్ నం. 49-4-16బి కలిగిన గుణదల గ్రామ ఆర్.యస్ నెం. 203/2, 3 లో 501.6 చ॥గ॥లు లేదా 419.46 చ॥మీ॥ రెసిడెన్షియల్ స్థలం అందలి ఏసిసి షీటెడ్ ఇంటికి హద్దులు : తూర్పు : శ్రీ పిల్లుట్ల రామారావు గారి ఆస్తి, దక్షిణం : ఇతరుల ఆస్తి, పడమర : మాచర్ల విజయలక్ష్మీ గారి ఆస్తి, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు రోడ్.
తేదీ.: 08-07-2025
స్థలం : విజయవాడ
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

★ చెవిటికల్లు సచివాలయం పక్క వీధిలో మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వస్తోందని గ్రామానికి చెందిన సాంబశివరావు ఫిర్యాదు చేయగా పంచాయతీ కార్యదర్శి నాని బాబు స్పందించి సిబ్బందిని పంపి చెత్త తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. ★ వేములపల్లి బీసీ కాలనీలోని ఒక వీధిలో దీపాలు వెలగడం లేదని కాలనీకి చెందిన రత్నాకరరావు.. విద్యుత్తు శాఖ ఏఈ దిబ్బయ్య దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. సిబ్బంది పంపించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల.

? పట్టణంలోని మసీదు కాంప్లెక్స్ పక్కనే ఉన్న సిమెంట్ రోడ్డును అక్కడి వ్యాపారులు పూర్తిగా ఆక్రమిస్తున్నారు. రహదారి పూర్తిగా ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు పూర్తిగా అవరోధంగా ఉంది. - బాజీ, జగ్గయ్యపేట.

✔ తప్పక పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - రాజు, ఎస్ఐ - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

ఘనంగా ఆటో దినోత్సవం

నందిగామ: నందిగామలో బుధవారం ఆటో దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక రామన్నపేట ఆటోస్టాండ్ వద్ద ఆటో యజమానులు, డ్రైవర్లు సమక్షంలో ఆటో స్టాండ్ అధ్యక్షుడు షేక్ ఖాజా కేక్ కోసి పంపిణీ చేశారు. బజాజ్ షోరూం సేల్స్ మేనేజర్ అప్పారావు, ప్రతినిధులు ఖాజాను సత్కరించారు. ఆటో స్టాండ్ ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న సాయిబాబు, పక్కన సీఐ వైవీవీఎల్ నాయుడు

నందిగామ, న్యూస్‌టుడే: దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక సీఐ వైవీవీఎల్ నాయుడు కోరారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం సర్వమత సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రార్థనా మందిరాల్లో సీసీ కెమెరాలు ఉంటే ఏదైనా నేరం జరిగిన వెంటనే నిందితులను గుర్తించడానికి వీలుంటుందన్నారు. దీనికోసం పూజారులు, పాస్టర్లు, ఇతర మత గురువులు దాతల సహకారం తీసుకోవాలని కోరారు. సర్వమత కమిటీ సభ్యులు పారేపల్లి సాయిబాబు, పిల్లి జయరాజు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

సాగులో డ్రోన్ సాంకేతికత

పరికరాల కొనుగోలుకు రాయితీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

కంచికచర్ల: డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య, కలెక్టర్ లక్ష్మీశ(పాత చిత్రం)

సాగులో డ్రోన్ సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవడానికి ప్రభుత్వం రాయితీలిచ్చి ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే డ్రోన్ పైలట్లను ఎంపికచేసి శిక్షణ ఇచ్చింది. రైతులు సంఘంగా ఏర్పడి దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం డ్రోన్ పరికరాన్ని 80 శాతం రాయితీపై ఇస్తుంది. పంటలపై పురుగు మందుల పిచికారీకి ఈ యంత్రంవల్ల రైతులకు సొమ్ము, సమయం రెండూ ఆదా అవుతాయి. వ్యవసాయశాఖ అధికారులు వీటిపై పూర్తిగా దృష్టిపెట్టాల్సి ఉంది.

ఎన్టీఆర్ జిల్లాలో 34 మంది రైతు సంఘాలు డ్రోన్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అయిదుగురు రైతులు సంఘంగా ఏర్పడి డ్రోన్ పరికరం కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఈ సంఘంలో ఒక రైతు వ్యవసాయ డిప్లొమా చదివి ఉండాలి. ఒక్కో డ్రోన్ ఖరీదు రూ. 9.80 లక్షలు. ఇందులో ప్రభుత్వం 80 శాతం రాయితీ ఇస్తుంది. ముందుగా రైతులు డ్రోన్ ఖరీదులో 50 శాతం సొమ్ములు ముందుగా చెల్లించాలి. రాయితీ సొమ్ములను విడతల వారీగా ప్రభుత్వం వారికి తిరిగి చెల్లిస్తుంది. రైతుల వాటాగా రూ. 1.96 లక్షలు చెల్లించాలి. రూ. 7.84 లక్షలు రాయితీ వస్తుంది. జిల్లాలో ఇప్పటి వరకు 21 రైతు సంఘాలు డ్రోన్ పరికరాలకు సొమ్ములు చెల్లించారు. వ్యవసాయశాఖ 16 రైతు సంఘాలకు డ్రోన్ పరికరాలు ఇచ్చింది. మిగిలిన రైతు సంఘాలు సొమ్ములు చెల్లించాల్సి ఉంది. నందిగామ నియోజకవర్గంలో ఇప్పటికే నాలుగు డ్రోన్ పరికరాలు ఇచ్చారు. మరో నాలుగు డ్రోన్ పరికరాలు ఇవ్వాల్సి ఉంది. ఖరీఫ్‌లో పత్తి, మొక్కజొన్న, పెసర తదితర పంటలు సాగు చేస్తున్నారు. పురుగు మందుల పిచికారీకి డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుంటే రైతులకు సాగు ఖర్చులు తగ్గుతాయి. దీనిపై నందిగామ వ్యవసాయశాఖ సహాయసంచాలకుడు ఐకే శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికతతో పురుగు మందు పిచికారీ చేయడం వల్ల కర్షకులకు ఖర్చు తగ్గుతుందన్నారు. నియోజకవర్గంలో నాలుగు డ్రోన్లు మంజూరు చేశామని, మరో నాలుగు ఇవ్వాల్సి ఉందన్నారు. రైతులు సంఘం ఏర్పడి మందులు పిచికారీచేసి ఆదాయం పొందొచ్చని చెప్పారు.

రోజుకు 20 ఎకరాలకు పురుగుమందు పిచికారీ

డ్రోన్‌తో రోజుకు 20 ఎకరాలకు పురుగు మందు పిచికారీ చేయడానికి వీలుపడుతుంది. ఎకరా పొలంలో మందు పిచికారీ ఏడు నిమిషాల సమయం సరిపోతుంది. దీనికి పది లీటర్ల నీరు చాలు. పవర్ స్ప్రేయర్ల ద్వారా పురుగు మందు పిచికారీ రెండు గంటల సమయం పడుతుంది. కూలీకు రూ. 600 ఖర్చవుతుంది. మాగాణి పొలాల్లో రైతులు బురదలో దిగకుండానే గట్టుపై ఉండి డ్రోన్‌తో పిచికారీ చేయొచ్చు. దీనివల్ల రైతులకు శ్రమ తగ్గుతుంది. రైతు సంఘాలు గ్రామాల్లోని మిగిలిన రైతుల పొలాల్లో డ్రోన్‌తో పురుగు మందు పిచికారీ చేసి ఆదాయం పొందవచ్చు.

అందుబాటులో అర్హుల జాబితా

పల్లగిరి(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: రైతులు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పంటల బీమా ప్రీమియం చెల్లించాలని నందిగామ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు ఐకే శ్రీనివాస్ కోరారు. బుధవారం మండలంలోని పల్లగిరి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు తీసుకోవాలని చెప్పారు. అన్నదాతా సుఖీభవ పథకంలో అర్హులైన రైతుల జాబితాలు రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ పేర్లను సరిచూసుకోవాలని కోరారు. పేర్లులేని అర్హులైన రైతులు ఆర్‌ఎస్‌కేల్లో అర్జీలు ఇవ్వాలని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి గింజుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు మట్టి నమూనాలు పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

మంత్రి జనార్దన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట నియోజకవర్గంలో కీలక రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య బుధవారం అమరావతిలో ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. చిల్లకల్లు నుంచి వేదాద్రి మీదుగా బండిపాలెం, కొణకంచి రహదారి, షేర్‌మహమ్మద్‌పేట నుంచి గండ్రాయి రహదారి, జగ్గయ్యపేట పట్టణం నుంచి షేర్‌మహమ్మద్‌పేట వరకు ప్రతిపాదించిన రహదారుల అభివృద్ధికి అవసరమైన రూ. 11.20 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రికి ఇచ్చిన వినతపత్రంలో పేర్కొన్నారు. మంత్రి స్పందిస్తు వీలైనంత త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తాతయ్య తెలిపారు.

వాహన ఫిట్‌నెస్ కేంద్రాలను అందుబాటులో ఏర్పాటు చేస్తే మేలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: వాహన ఫిట్‌నెస్ కేంద్రాలను నియోజకవర్గ కేంద్రాలకు దూరంగా ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య బుధవారం రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో జగ్గయ్యపేటలోనే జరిగే వాహన సామర్థ్య పరీక్షలను విజయవాడ సమీప నున్నలో ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిందని, సుమారు 80 కి.మీ దూరంలో ఉన్న నున్న వరకు వెళ్లి రావాలంటే వాహనదారులకు దూరాభారంతో అదనపు వ్యయం అవుతోందని తెలిపారు. జిల్లా మొత్తం ఒకేచోటకు రావడంతో రద్దీ ఏర్పడి ఒకటికి రెండు రోజుల సమయం పడుతోందన్నారు. గత ఐదేళ్లలో కుదేలైన రవాణా రంగం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో వాహన సామర్థ్య పరీక్షల కేంద్రం దూరంగా ఏర్పాటు చేయడం వల్ల టోల్‌గేట్ల రుసుములు, ఇతర ఖర్చులు వాహనదారులపై భారం పడుతోందని తెలిపారు. కేంద్రాలను నియోజకవర్గ కేంద్రాల్లోనే ఏర్పాటు చేయాలని ఆయన మంత్రిని కోరారు. పరిశీలన చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తాతయ్య తెలిపారు.

నేటి నుంచి మహా సోమయాగం

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని జుజ్జూరు దత్తాత్రేయ దేవాలయ ప్రాంగణం గురువారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు 'జ్యోతిరప్తోర్యామ మహా సోమయాగం' నిర్వహించనున్నారు. మద్దూరి వేంకట యజ్ఞనారాయణ, ఉమామహేశ్వరీ దంపతుల ఆధ్వర్యంలో యజ్ఞ క్రతువులు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. విశేష పూజల అనంతరం అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.

◆ బోరునే పూడ్చేశారు..

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సోమవరం ఇందిరమ్మ కాలనీలో పంచాయతీ బోరును పూడ్చేశారు. ఇక్కడ ఓ వీధిలో తిరుపతిరావు ఇంటి వద్ద ఓ బోరు గొలుసు తెగి నిరుపయోగంగా ఉంది. మరమ్మతులు జాప్యం కావడంతో కొందరు దీని హెడ్‌ను మట్టితో పూడ్చేశారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయిస్తే నీటిని వాడుకుంటామని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

◆ పురుగుమందు పిచికారీకీ నీరు కరవే..

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా వర్షాభావం రైతులను వేధిస్తోంది. తీవ్రమైన గాలులు తప్ప వర్షం కురవడం లేదు. కాలువల ద్వారా నీరు ఇంకా పంట పొలాలకు చేరలేదు. మాగల్లు, పల్లగిరి, సోమవరం తదితర గ్రామాల రైతులు పంటలపై పురుగు మందులు పిచికారీ కోసం నీటిని ప్లాస్టిక్ డబ్బాల్లో పట్టుకుని ట్రాక్టర్లపై పొలాలకు తీసుకుపోతున్నారు. ఈ డబ్బాల్లోని నీటితో పంటలకు పురుగు మందు పిచికారీ చేస్తున్నారు.

◆ ప్రమాదకరంగా గొయ్యి

పొక్కునూరు, కాసరబాద గ్రామాల మధ్య భారీ ఇసుక లారీలు రాకపోకలు సాగించడంతో మోకాల్లోతు గుంత పడింది. పలు చోట్ల రోడ్డు అంచులు కుంగిపోయాయి. ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయంలో గుంత కనిపించక ప్రమాదాలకు గురై గాయాలపాలయ్యారు. దీంతో గుంతను గుర్తించడానికి వీలుగా దానిలో రెండు కర్రలు నిలబెట్టారు. – **న్యూస్‌టుడే, చందర్లపాడు**

◆ కాలువ బాగుచేయరూ..

అనాసాగరం మోడల్ ప్రాథమిక పాఠశాల ముందు కాలువను బాగు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇక్కడ ఒకటి నుంచి అయిదు తరగతుల వరకు 72 మంది విద్యార్థులు చదువుతున్నారు. హనుమంతుపాలెం రోడ్డు నుంచి పాఠశాల ప్రవేశ ద్వారానికి చేరుకునే ప్రదేశంలో తూములు పగిలాయి. ఇక్కడ రెండు తూములు ఏర్పాటు చేసి గ్రావెల్‌తో మరమ్మతు చేయించాలి. పిచ్చిచెట్లు పెరిగాయి. మెగా పీటీఎం వేడుక నాటికి మరమ్మతులు చేయించాలని ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

మాలికాపురత్తరమ్మకు పూజలు

శాకంబరిగా దర్శనమిస్తున్న అమ్మవారు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సాయి అయ్యప్ప దేవాలయంలో బుధవారం మాలికాపురత్తరమ్మకు మహిళలు సామూహికంగా ఆషాఢ సారె సమర్పించారు. అమ్మవారి మూలమూర్తిని పలు రకాల కూరగాయలతో అలంకరించారు. మహిళలు సామూహికంగా కుంకుమార్చన చేశారు. భక్తులతో మందిరం పోటెత్తింది. దేవాలయ కమిటీ అధ్యక్షుడు శాఖమూరు వంశీధర్, సభ్యులు చిరుమామిళ్ల నారాయణ, ముక్కపాటి నాగయ్య, కౌన్సిలర్ శాఖమూరు స్వర్ణలత, కోవెలమూడి వసంత తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయానికి కొత్త కళ

మరమ్మతు చేశాక గ్రామ పంచాయతీ కార్యాలయం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మునగచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం కొత్త శోభ సంతరించుకుంది. పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ, సర్పంచి నరసింహయ్య మండలపరిషత్తు నిధులు రూ. 2 లక్షలు, పంచాయతీ సాధారణ, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2.50 లక్షలు వెచ్చించి పంచాయతీ కార్యాలయానికి మరమ్మతులు చేయించారు. ఉద్యోగులకు కంప్యూటర్, ప్రింటర్ పరికరాలు కొత్తవి ఏర్పాటు చేశారు. మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించారు. కార్యాలయానికి రంగులువేసి ముస్తాబు చేశారు. పంచాయతీ కార్యాలయంపై మైకు ఏర్పాటు చేశారు. అడవిరావులపాడు గ్రామ సచివాలయం పరిధిలోని ఈ పంచాయతీకు వారంలో మూడు రోజులు సచివాలయ ఉద్యోగులు ఇక్కడ పని చేయాల్సి ఉంది.

వ్యక్తిపై కొడవలితో దాడి

గాయపడిన స్వామి

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: స్థలం సరిహద్దు వివాదం నేపథ్యంలో జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తిపై కొడవలితో దాడి చేసి గాయపరిచిన ఘటన మండల పరిధిలోని జుజ్జూరు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిట్లూరి ఏసుపాదంకు పొరుగింటి వారిలో గత కొంత కాలంగా సరిహద్దు వివాదం కారణంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవల్లో చిట్లూరి ఏసుపాదం పక్కింటి జిల్లేపల్లి స్వామిపై కొడవలితో గాయపర్చాడు. స్వామిని అతని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై వీరులపాడు ఎస్సై అనిల్‌ను వివరణ కోరగా దాడి ఘటన తమ దృష్టికి వచ్చిందని, దర్యాప్తు చేసి విచారణ చేస్తామని తెలిపారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాల నిలుపుదలకు డిమాండ్

డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

నందిగామ, న్యూస్‌టుడే: రాఘవాపురం కొండ వద్ద గ్రావెల్ అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎన్‌సీహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేస్తూ నందిగామ తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం టిప్పర్‌ను, అక్రమ తవ్వకాలు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ వ్యవహారాన్ని గోప్యంగా ఉంచేందుకు నాయకులు ప్రయత్నాలు చేస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు అధికారులు సహకరించడం ఏమిటని ప్రశ్నించారు. తహసీల్దారు కార్యాలయం వద్ద శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అక్రమ తవ్వకాలు వల్ల టిప్పర్ డ్రైవర్ చిన్నవెంకటేశ్వరరావు మృతి చెందారని, మరొకరికి గాయాలయ్యాయని, వెంటనే అర్ధరాత్రి జరిగే తవ్వకాలను నిలిపివేయకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. మృతుడు కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో కొండ వద్ద అక్రమ తవ్వకాలపై ధర్నాలు చేసిన నాయకులే నేడు అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీపీఎం జిల్లా నాయకుడు సోమేశ్వరరావు, ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపీనాయక్, నాయకులు హుస్సేన్, శ్రీనివాసరావు, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:

వీరులపాడు: అల్లూరులో కరపత్రాలతో తెదేపా మండల నాయకులు, కార్యకర్తలు

నందిగామ గ్రామీణం: అంబారుపేటలో..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి తెలిపారు. బుధవారం రాత్రి అంబారుపేట, అడవిరావులపాడు గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. తెదేపా నాయకులు కంసాని మణికంఠ, ఐలపోగు ప్రశాంత్, చుండు వాసు, ప్రసాద్, సాయి, విజయ్, బండారు రోశయ్య, మరియదాసు, కొండూరు నరసింహారావు, నాగులమీర, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: దివ్యాంగురాలు రజినీకి కరపత్రం ఇస్తున్న చైర్‌పర్సన్ కృష్ణకుమారి

అల్లూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని అల్లూరులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. తెదేపా నందిగామ నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, విలాసాగరపు మల్లి, టి శివ, కాపా రాంబాబు, కోడెల కుటుంబరావు, గువ్వల సత్యన్నారాయణ, ఏసుబాబు, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక పురపాలక సంఘ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి స్థానిక 10, 13వ వార్డుల్లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి కరపత్రాలు అందజేశారు. పార్టీ నాయకులు షేక్ ఖాజా, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గద్దె రమేష్, నరసింహారావు, దాసరి సత్యం, రాటకొండ రమణ, పూర్ణచంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల పురోగతికి పీఏఐ సాధనం

శిక్షణ తరగతుల్లో మండల అధికారులు, సిబ్బంది

జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే: సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి, పంచాయతీల పనితీరును కొలిచే ఒక సాధనం పంచాయతీల పురోగతి సూచిక(పీఏఐ) అని మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో బి.రాజు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల పురోగతి సూచికపై మండల స్థాయి శిక్షణ తరగతులను మండల పరిధిలోని జుజ్జూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో సీహెచ్ శేఖర్, ఎంఈవో పాల్ కెనడీ, గ్రామ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ల జ్ఞాపకాలు కనుమరుగు!

ఓ నేత విగ్రహం ఏర్పాటు కోసం భారీ వృక్షంపై గొడ్డలి వేటు

సత్రం సెంటర్‌లో మర్రిచెట్టు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని సత్రం సెంటర్ అంటే గ్రామానికి గుండెకాయ లాంటిది. మూడు తరాలవారితో అనుబంధాన్ని పెనవేసుకున్న వందేళ్ల నాటి మర్రి చెట్టు అక్కడ ఉంది. పూర్వకాలంలో తిరుపతమ్మ దర్శనానికి వచ్చే దూర ప్రాంత భక్తులు ఇక్కడే సేద తీరేవారు. ఆలయ నిర్వాహకులు అప్పట్లో మర్రి చెట్టు పక్కనే భక్తుల వసతి కోసం సత్రం నిర్మాణం చేశారు. అప్పటి నుంచి ఆ ప్రాంతానికి సత్రం సెంటర్‌గా పేరొచ్చింది. గడిచిన మూడు దశాబ్దాలుగా చెట్టు చుట్టు పలువురు పేదలు చిరువ్యాపారాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఊడలు దిగి భారీ వృక్షంగా మారిన చెట్టు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. అలాంటి వృక్షం నేడు కనుమరుగవుతోంది. చెట్టు ఉన్న ప్రాంతంలో ఒక నేత విగ్రహం ఏర్పాటు చేసేందుకు గత రెండు రోజులుగా వృక్షాన్ని తొలగిస్తుంచే పనులు జరుగుతుండడంతో పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి జి. శ్యాంకుమార్‌ను వివరణ కోరగా విద్యుత్తు తీగలకు అడ్డు వస్తోందని విద్యుత్తు సిబ్బంది కొమ్మలు నరికివేస్తున్నట్టు తనకు సమాచారం ఉందని తెలిపారు. చెట్టును తొలగించేందుకు పంచాయతీ నుంచి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

హైకోర్టు న్యాయమూర్తి కె.శ్రీనివాసరెడ్డిపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులతో కించపరిచిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ జగ్గయ్యపేట న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని చూస్తున్న నూతన కార్మిక చట్టాలను కూడా తాము వ్యతిరేకిస్తున్నట్లు నినాదాలు చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో సీనియర్ న్యాయవాదులు సహా పలువురు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, జగ్గయ్యపేట**

మెగా పీటీఎంకు ఏర్పాట్లు పూర్తి

చందాపురం: ఫొటో బూత్ చూపుతున్న విద్యార్థులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం మెగా పీటీఎం నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం ప్రారంభిస్తారు. ప్రతి తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తారు. తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రూప్ ఫొటోలు దిగేందుకు ఫొటో బూత్‌లు ఏర్పాటు చేయిస్తున్నారు. చందాపురం ఎంపీ యూపీ పాఠశాల, మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కొద్ది రోజులుగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు సాధన చేయిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారు.

పెనుగంచిప్రోలు, వత్సవాయి: మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవోలు రవీంద్ర, నాగరాజు తెలిపారు. తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరుకావాలని వారు కోరారు.

పవర్ లిఫ్టింగ్ విజేతకు అభినందన

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ఇటీవల జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన జగ్గయ్యపేట పట్టణం చెరువుబజార్‌కు చెందిన ఎం.తిరుపతమ్మను ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య బుధవారం అభినందించారు.

తిరుపతమ్మను అభినందిస్తున్న తాతయ్య

బాలికల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి బంగారు పతకం కైవసం చేసుకున్న తిరుపతమ్మ 63 కేజీల విభాగంలో స్క్వాడ్‌లో 202.5 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 105, డెడ్‌లిఫ్ట్‌లో 185 వెరసి 492.5 కిలోల బరువును ఎత్తి ఈ రికార్డు సాధించింది. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ క్రీడల్లో దేశానికి పేరు తీసుకురావాలని తాతయ్య ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన నందిగామ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)
E.P.No.14/2023 in OS No.114/2018
బిట్వీన్
మాదల కుటుంబరావు ..(DHR)/ వాది
Vs
నాయని విజయ్ @ విజయ్ కుమార్ ..(JDR) / ప్రతివాది
పై నెంబరు EP నందు DHR యొక్క డిక్రీ ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు గాను JDR యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా అటాచ్‌మెంట్ ఆస్తిని పై కోర్టువారి ఎదుట 25-07-2025 ఉదయం 10.30 ని.లకు మొదలుకొని వేలం జరుపబడును. ఎవరైనా పాడదలచినవారు పైన తెలుపబడిన శ్రీ కోర్టువారి ఎదుటే పైన ఉదాహరించిన తేదీన పాడుకొనవచ్చును. తెలియజేయడమైనది. వేలం జరుగుచున్న షెడ్యూల్ దాఖలా వివరాలు:
షెడ్యూలు: ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా కంచికచర్ల మండలం మరియు గ్రామం తాలూకు డోరు నెం.10-42 in S.No.456/1 దాఖలా విస్తీర్ణం 61 చ.గ.ల ఇల్లు హద్దులు: తూర్పు: నాయని వెంకట్రావు గారి ఇల్లు, దక్షిణం: కొన్నవారి మిగతా ఇల్లు, పడమర: రోడ్, ఉత్తరం: నాయని లక్ష్మీ గారి ఇల్లు.
అమీన ధర రూ.90,00,000-00 గల వేలం తేది: 25-07-2025
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
జి.పవన్‌కుమార్, Advocate
నందిగామ, సెల్: 81253 96174
నందిగామ, ది.09-07-2025

కార్మికుల సమస్యలపై పోరాటం

పెనుగంచిప్రోలు: నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు

జగ్గయ్యపేట: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

నందిగామ: ప్రదర్శనలో కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు

కంచికచర్లలో..

దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో కార్మికులు భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. నందిగామ పురపాలక సంఘ కార్యాలయం వద్ద నుంచి ప్రధాన రోడ్డు మీదుగా రథం, గాంధీ సెంటర్ వరకు ర్యాలీ చేశారు. పెనుగంచిప్రోలు, వత్సవాయిలో సీఐటీయూ, పలు కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలను సహించేది లేదని నాయకులు తెలిపారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, వీఆర్‌ఏలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే బృందం**

(c) eenadu

విజయవాడ పశ్చిమ

సాయిబాబాకు కలశాభిషేకం

కలశాలకు పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు, భక్తులు

భవానీపురం, న్యూస్‌టుడే: గురుపౌర్ణమిని పురస్కరించుకుని భవానీపురంలోని సంకల్ప సిద్ధి శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. 108 మంది మహిళలు, యువతులు 108 కలశాలతో కృష్ణానది నుంచి నీటిని తీసుకువచ్చి బాబాకు అభిషేకం నిర్వహించారు. బూర్లె వెంకటేశ్వరరావు, శివన్నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

ప్రదర్శనలో విద్యార్థినులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా విజయవాడకు చెందిన వాగ్దేవి నృత్యాలయ విద్యార్థినులు బుధవారం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులకు కనువిందు చేసింది. జగన్మాత దుర్గమ్మను కీర్తిస్తూ చేసిన నృత్యాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు. దేవస్థానం సిబ్బంది నృత్యకళాకారిణులకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? కర్మెల్‌చర్చ్ ఆవరణలోని కాలువలో పూడిక పేరుకుపోయింది. -**భాగ్యలక్ష్మి, స్థానికురాలు** ✔పరిశీలించి పూడిక తీయిస్తాం.
-రంగారావు, స్థానిక శానిటరీ అధికారి

?కేఎల్‌రావు నగర్ బీఎస్ఎన్ఎల్ ఎదురుగా ఉన్న అమ్మవారి ఆలయం పక్కనే కాలువలో పూడిక పేరుకుపోయింది. -దుర్గారావు, స్థానికురాలు ✔ పరిశీలించి పూడిక తీయిస్తాం.
-వేణుగోపాల్, స్థానిక శానిటరీ అధికారి

? భవానీపురం పున్నమిఘాట్ నుంచి స్వాతిరోడ్డుకు వచ్చే మార్గంలో రాత్రుల్లో మందుబాబులు గలాటా చేస్తున్నారు. **-కన్నారావు, స్థానికుడు** ✔పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **-ఉమామహేశ్వరరావు, సీఐ, భవానీపురం సీఐ**

?వాగుసెంటర్ వద్ద పేట ప్రాంతంలో మంచినీటి సరఫరాలో మురుగు నీరు సరఫరా అవుతోంది. **-శైలజ, స్థానికురాలు**
✔ పైపులైన్ల లీకేజీని అరికడతాం.
-రామకృష్ణ, స్థానిక మంచినీటి విభాగం ఏఈ

?మల్లిఖార్జునపేట కొండ ప్రాంతంలో కుక్కల స్వైర విహారం అధికంగా ఉంది. **-సురేంద్ర, స్థానికుడు** ✔పరిశీలించి వాటిని పడతాం. **-సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ అధికారి, విజయవాడ కార్పొరేషన్** –విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

కదిలారు.. చదును చేశారు

స్పందనకు వందనం

చిట్టినగర్: కేఎల్‌రావు పార్కులో వాకింగ్ ట్రాక్ పూర్తిస్థాయి నిర్మాణం చేయకపోవడంతో సందర్శకులు, వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారని ఈనెల 7న ఈనాడులో 'ట్రాక్ తప్పింది.. కాలు కదలకుంది' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ట్రాక్ ఎక్కడెక్కడ కుంగిపోయి కాలు దిగబడుతుందో ఆయా ప్రాంతాలలో మట్టిపోసి చదును చేయించారు. వాకర్స్‌కు ఇబ్బంది లేకుండా చేశారు.

పైపులైన్‌కు మరమ్మతు

విద్యాధరపురం: కబేళా ప్రాంతంలో రెండు రోజుల క్రితం పగిలిపోయిన తాగునీటి పైపులైన్‌కు కార్పొరేషన్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన శనివారం మరమ్మతులు చేశారు. ఒకవైపు నీటి సరఫరా విభాగపు ఔవుట్ సోర్సు సిబ్బంది సమ్మెలో ఉండటంతో తాగు నీటి కోసం కబేళా ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక కార్పొరేటర్ మధురి లావణ్య, తెదేపా నాయకులు మైలవరపు కృష్ణ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. పగిలిపోయిన పైపులను తొలగించి కార్పొరేషన్ ఏఈ రాంబాబు పర్యవేక్షణలో కొత్తపైపులు వేశారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పూడిక తీసి తొలగించారు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: మురుగుతో అవస్థలే శీర్షికన మంగళవారం ఈనాడులో ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించారు. యూజీడీలో పూడిక తీసి తొలగించారు. అక్కడ మట్టి పని చేసి శుభ్రం చేశారు. సమస్య పరిష్కారం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఆసుపత్రి.. కొండ దిగనుంది..!

రూ.33 లక్షల వ్యయంతో నిర్మాణం ★ పదివేల మందికి ప్రయోజనం

చిట్టినగర్, న్యూస్‌టుడే

ఆంజనేయవాగు కొండప్రాంతం వాసుల కష్టాలు తీరనున్నాయి. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొండ దిగువకు రానున్నందగా, త్వరలోనే ఉచిత వైద్యసేవలు అందనున్నాయి. కొండ పైభాగంలో పీహెచ్‌సీ ఉండటంతో అనారోగ్యం పాలైన వారు సుమారు 70 మెట్లకు పైగా ఎక్కి వైద్య సేవలు పొందాల్సి వచ్చేది. గర్భిణులు, జ్వరపీడితులు, వృద్ధులు సర్కారు వైద్య సేవలు పొందేందుకు అవస్థలు పడేవారు. కొండ కింద ఉన్న ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వచ్చేది. ఈపరిస్థితిపై పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమయ్యాయి. గత ప్రభుత్వం పట్టించుకోలేదు. స్పందించిన కూటమి ప్రభుత్వం కొండప్రాంత వాసుల కష్టాలు గుర్తించి ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

వేగంగా భవన నిర్మాణం..

కొండెక్కి వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నామని, దిగువ భాగంలో ఆసుపత్రి ఉండాలని స్థానికులు గత వైకాపా ప్రభుత్వంలో పలుమార్లు విన్నవించారు. ప్రజలు ఎంత మొత్తుకున్నప్పటికీ హామీలు అంచనాలకే పరిమితం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే పేద, మధ్యతరగతి వర్గాలతో పాటు అన్ని వర్గాలకు ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సంకల్పించింది. ఆంజనేయవాగు దిగువ భాగంలోని బాలభక్త సమాజం కల్యాణమండపం సమీపంలోని నిరుపయోగంగా ఉన్న పాత బావిని పూడ్చి వేయించారు. ఆ స్థలంలో రూ.33 లక్షల వ్యయంతో ఆసుపత్రి నూతన భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శరవేగంగా పనులు సాగుతున్నాయి. ప్రస్తుతం ఒక అంతస్తు శ్లాబు పూర్తి చేసుకుని రెండో అంతస్తు పనులు జరుగుతున్నాయి.


కొండ దిగువన నిర్మాణంలో భవనం

గతంలో ఈనాడులో వచ్చిన వరుస కథనాలు

మూడు నెలల్లో సేవలు..

ఆంజనేయవాగు కొండపై నుంచి కొండ దిగువన ఆసుపత్రి నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రజల చెంతకు ఆసుపత్రి వస్తే చిట్టినగర్ ఈద్గా వెనుకరోడ్డు, సొరంగం ప్రాంతం, బంగారయ్యకొట్టు సెంటరు, ఆంజనేయవాగు, బ్రహ్మంగారి మఠం వీధి, వడ్డెర కల్యాణ మండపం, టైలర్‌పేట, తదితర ప్రాంతాల్లోని సుమారు 10వేల మందికి పైగా ప్రజలకు సర్కారు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయమై 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మిని వివరణ కోరగా 3 నెలల్లో ఆసుపత్రి భవనం పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

నిరసనలో సంఘ నాయకులు, తదితరులు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ విజయవాడ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాఘవేంద్ర, ఆమంచి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. నూతన పింఛన్ విధానం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని కోరారు. రైల్వేల ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని, కార్మికులకు రావాల్సిన 18నెలల డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జోనల్ సహాయ ప్రధాన కార్యదర్శి యడ్ల నాగేంద్రబాబు, సీడబ్ల్యూసీ సభ్యులు అల్లంశెట్టి రమేష్, డేగల శ్రీనివాసరావు, కొయ్య రమణారెడ్డి, కె.సుకుమార్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, బాలాజీ పెద్ద సంఖ్యలో వివిధ బ్రాంచుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజర్వాయరు చుట్టూ ప్రహరీ

✣ రూ.25 లక్షలతో నిర్మాణం

పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్, పక్కన డీఈ మాధవి

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రైజర్‌పేట తాగునీటి రిజర్వాయరు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 49వ డివిజన్ కృపానందంవీధిలో తాగునీటి రిజర్వాయరు వద్ద గోడ తక్కువ ఎత్తులో ఉండటంతో ఆకతాయిలు, గంజాయి బ్యాచ్‌కు స్థావరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో గోడ ఎత్తు పెంచితే ఎవరూ లోపలికి రాకుండా నియంత్రించ వచ్చు అన్నారు. ఈమేరకు సుమారు రూ.25 లక్షలతో ప్రహరీగోడ నిర్మాణం పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రధాన గేటు, వాచ్‌మెన్ ఉండేందుకు గది నిర్మాణం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీఈ మాధవి, తెదేపా నాయకులు పల్లెపోగు ప్రసాద్, శానిటరీ అధికారి కృష్ణ, పాల్గొన్నారు.

విజయేశ్వరాలయం దుకాణాలకు డిమాండ్

వేలం నిర్వహిస్తున్న ఈవో వెంకటరెడ్డి, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సుజన్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కనకదుర్గానగర్ సమీపంలోని ఆక్రమణలను పూర్తిగా తొలిగించడంతో దేవాదాయ శాఖకు చెందిన విజయేశ్వరాలయం దుకాణాలకు డిమాండ్ ఏర్పడింది. ఆలయ ప్రాంగణంలో ఈవో వెంకటరెడ్డి దేవస్థానానికి సంబంధించిన తొమ్మిది దుకాణాలకు బుధవారం వేలం నిర్వహించారు. తొమ్మిది దుకాణాలకు 15 మంది పోటీపడ్డారు. కనిష్ఠంగా రూ.35వేలు, గరిష్ఠంగా రూ.65 వేలు చెల్లించేందుకు దుకాణదారులు ముందుకు వచ్చారు. రెండేళ్లుగా దేవస్థానం వేలంపాట పలుమార్లు నిర్వహించగా దుకాణదారులు ముందుకు రాకపోవడంతో వాయిదాపడ్డాయి. దుర్గగుడి అధికారులు, పోలీసు, కార్పొరేషన్ సమన్వయంతో కనకదుర్గానగర్ సమీపంలోని ఆక్రమణలను తొలిగించడమే దుకాణాల డిమాండ్‌కు కారణమని వ్యాపారులు తెలిపారు.

బాధితులకు చేతి కర్రల పంపిణీ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పక్షవాతంతో నడవలేక ఇబ్బంది పడుతున్న బాధితులకు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చేతి కర్రలను బుధవారం పంపిణీ చేశారు. 47వ డివిజన్‌కు చెందిన ఎరుపల్లి నారాయణమ్మ, 51వ డివిజన్‌కు చెందిన పొలుసు నానీలు నడవలేని స్థితిలో తెదేపా నేతలను సాయం కోరారు. ఆమేరకు రూ.4వేలు విలువైన రెండు కర్రలను సమకూర్చారు. వాటిని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు ఎండీ ఫతావుల్లా, సుకాశి కిరణ్, కుంచం దుర్గారావు, నాగోతి రామారావు, మాధవ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ పత్రాలు పంపిణీ

ఎల్‌వోసీ పత్రాలు ఇస్తున్న కార్యాలయ కార్యదర్శి శ్రీధర్

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు ఇద్దరికి ఎల్‌వోసీ పత్రాలను పశ్చిమ శాసనసభ్యుడు కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బుధవారం అందజేశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న పంజా సెంటర్‌కు చెందిన అబ్దుల్ షఫీ(36)కి రూ.5.40లక్షలు, కొత్తపేటకు చెందిన వై.రమణమ్మ(69)కు రూ.2.85లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

నగరవాసులకు పెయింటింగ్ పోటీలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు భవానీపురం బర్డ్స్ పార్కును సుందరీకరించేలా ఫ్లోర్ పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 6.30 గంటలకు జరిగే పోటీలో నగరవాసులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉన్న వారికి సెంప్లెన్, 12 ఏళ్లలోపు పిల్లలకు డ్రాయింగ్ షీట్‌పైన పెయింటింగ్ పోటీలు ఉంటాయని తెలిపారు. మొదటి బహుమతికి రూ.10 వేలు, రెండో బహుమతికి రూ.7500, మూడో బహుమతికి రూ.5 వేలు, 4వ బహుమతికి రూ.3 వేలు, రూ.వెయ్యి చొప్పున ఐదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. చిన్నారులకు మాత్రం ట్రోఫీ ఇస్తామని వెల్లడించారు. పోటీల్లో పాల్గొనే వారు తమ దరఖాస్తులను 70751 96840 వాట్సప్ నంబరుకు పంపాలని ఆయన సూచించారు.

శాకంబరి నమోస్తుతే

భక్తులతో సందడిగా ఆలయ ప్రాంగణం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఇంద్రకీలాద్రిపై శాకంబరి ఉత్సవాల్లో రెండో రోజు శాకంబరీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మ దర్శనానికి భక్తులు బుధవారం పోటెత్తారు. దుర్గమ్మ ప్రధాన ఆలయంతోపాటు ఉపాలయాల్లోని దేవతామూర్తులను కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అలంకరించారు. ప్రకృతి మాతను తలపించే విధంగా ఆలయపరిసరాలను సేవా బృందాలు కూరగాయలతో తీర్చిదిద్దారు. సాధారణ భక్తులతోపాటు అమ్మవారికి సారె సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో పండగవాతావరణం నెలకొంది. చివరి రోజు అలంకరణకు పెద్ద మొత్తంలో కూరగాయలు రైతులు, దాతల నుంచి రావడంతో వాటిని సేకరిస్తున్నారు. మల్లికార్జున మహామండపంలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు దండలుగా తయారు చేస్తున్నారు. దేవస్థానం ఈవో శీనానాయక్ కూరగాయల అలంకరణతోపాటు ఆలయపరిసరాల్లో భక్తుల ఏర్పాట్లను పరిశీలించారు. బస్సు సేవలను స్వయంగా పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సేవలు అందించాలని సూచించారు.

కూరగాయల అలంకరణను పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్

వనదేవతను తలపించిన అమ్మవారు

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని రెండో రోజు శాకంబరిదేవి అలంకారంలో భక్తులు బుధవారం దర్శించుకున్నారు. ప్రతి రోజూ బంగారు నగలతో దేదీప్యమానంగా వెలుగొందే అమ్మవారు భక్తులు సమర్పించిన కూరగాయలు, పండ్లు, దుంపలు, ఆకు కూరలతో అలంకరించిన తీరు వనదేవతను తలపించింది. యావత్ ప్రజానీకం పాడిపంటలు, ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో తులతూగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అర్చకులు ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు కూరగాయలు ప్రసాదంగా అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జగన్మాత సేవలో మాజీ క్రికెటర్

దుర్గమ్మ సన్నిధిలో ప్రసాద్‌తో ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను మాజీ క్రికెటర్ ఎంఎస్‌కే ప్రసాద్ బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేశారు. క్రీడారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నందున క్రీడాకారులుగా జాతీయ స్థాయిలో రాణించేందుకు యువత ముందుకు రావాలన్నారు. పలువురు భక్తులు, దేవస్థానం ఉద్యోగులు మాజీ క్రికెటర్ ప్రసాద్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఆయనకు ఈవో శీనానాయక్ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.


గురుపౌర్ణమి శుభాకాంక్షలతో
నంబూరు కృష్ణారావు
నంబూరు సాంబశివరావు
నంబూరు జనార్దనరావు

మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాంబేకాలనీకి చెందిన పద్మప్రియ(42)ను భర్త వదిలేశాడు. ఆమెకు కుమార్తె ఉదయశ్రీ, కుమారుడు నాగసాయి ఉన్నారు. 2022లో కుమార్తె అనారోగ్యంతో చనిపోగా అప్పటి నుంచి స్థిమితం కోల్పోయిన పద్మప్రియకు కుమారుడు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయిస్తున్నాడు. బుధవారం ఉదయం తల్లి కనిపించలేదు. బయటకు వెళ్లి ఉంటుందని ఊరుకున్నాడు. ఈలోగా పద్మప్రియ ప్రకాశం బ్యారేజీ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిందని వన్‌టౌన్ పోలీసుస్టేషను నుంచి ఫోను వచ్చింది. సంఘటన స్థలానికి వచ్చిన కుమారుడు చనిపోయింది తన తల్లేనని నిర్ధారించుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కుమారుడు నాగసాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రత్యేక ఆకర్షణగా 'ఫొటో బూత్'

ఫొటో బూత్‌లో విద్యార్థినులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా ఫొటో బూత్‌లు మారనున్నాయి. లేబరుకాలనీలోని జి.ఎన్.ఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టి వివిధ ఆకృతులతో ఫొటోబూత్‌లను బుధవారం తయారు చేశారు. ఈనెల 10న బడుల్లో ఆత్మీయ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఈఫొటో బూత్ వద్ద ఫొటోలు దిగి అప్‌లోడు చేయనున్నారు. ఈసమావేశంలో విద్యార్థుల ప్రగతి నివేదిక, తల్లికి వందనం, మొక్కల పంపిణీ, సైబర్‌నేరాలపై అప్రమత్తత, డ్రగ్స్ వినియోగం వలన అనర్థాలపై చర్చ జరగనుంది.

స్థలం కేటాయిస్తే దుకాణాలు మార్చుకుంటాం

ఎంపీ శివనాథ్‌తో సమావేశమైన సంఘం సభ్యులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో స్టార్ ఓల్డ్ ట్రాక్టర్ మర్చంట్స్ వెల్ఫేర్ సంఘం సభ్యులు బుధవారం భేటీ అయ్యారు. పాతబస్తీలోని గణపతిరావు రోడ్డులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో తెదేపా రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎండీ ఫతావుల్లా సారథ్యంలో ఈసమావేశం జరిగింది. ఇస్లాంపేట బీఆర్పీ రోడ్డులో దాదాపు 50సంవత్సరాల నుంచి స్క్రాప్ ఐరన్ మార్కెట్ ఉందని, అందులో దాదాపు 100 దుకాణాలున్నాయని ఎంపీకి వివరించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉంటుండటంతో పోలీసు అధికారులు సామగ్రి తొలగించాలని ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం తమకు స్థలం కేటాయిస్తే దుకాణాలను మరొక చోటుకు మార్చుకుంటామని తెలిపారు. వినతిపత్రంతో రావాలని ఎంపీ వారికి సూచించారు. ప్రభుత్వంతో మాట్లాడి స్థలం కేటాయించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా, సంఘం సభ్యులు చాంద్, అబ్దుల్ జలీల్, యూసఫ్ ఖాన్ పాల్గొన్నారు.

స్మృత్యంజలి

కీ॥శే॥ చెవుటూరి తాండవకృష్ణ గారు
ఆషాఢ శుద్ధ పూర్ణిమ 1998
కుటుంబసభ్యులు

రహదార్లపై చెత్త వేయకుండా చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రధాన రహదార్ల వెంట వ్యర్థాలు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు సూచించారు. బందరు రోడ్డు, కేజీ గుప్తా కాలనీ, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు, గాయత్రి నగర్, టిక్కెల్ రోడ్డు, బెంజి సర్కిల్, జాతీయ రహదారి, కనకదుర్గా పైవంతెన ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. అధికారులకు సూచనలు చేస్తూ.. రహదార్లపై చిన్నపాటి కాగితపు ముక్క కూడా లేకుండా చూడాలని అన్నారు. ప్రజలు వ్యర్థాలను రహదార్లపై వేయకుండా నిలువరించాలని, రహదార్ల పక్కన బిగించిన డస్ట్ బిన్నుల్లో మాత్రమే వేసేలా చూడాలని అన్నారు. నగరంలోని బ్లాక్‌స్పాట్లు, గార్బేజ్ పాయింట్లను గ్రీన్ స్పాట్లుగా మార్చి మొక్కలు నాటాలని సూచించారు. డ్రెయినేజీ పనులు పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అన్న క్యాంటీన్లను పరిశీలించి ఆహారం నాణ్యతగా ఉండాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అధికారులు సామ్రాజ్యం, మోహన్ బాబు, గోపాలకృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల తీరుపై విచారణ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని పొదుపు, స్వయం సహాయక సంఘాలు అక్రమంగా బ్యాంకు రుణాలు పొందుతున్నట్లు 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తపై తాము సమగ్ర విచారణ చేస్తున్నామని యూసీడీ పీవో వెంకట నారాయణ ఓ ప్రకటనలో బుధవారం తెలిపారు. 'అక్రమార్కులకు కొమ్ముకాస్తూ.. కమీషన్లు దండుకుంటూ' శీర్షికన ఈనెల 6న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. బ్యాంకులకు సక్రమంగా కిస్తీలు చెల్లించని కొన్ని సంఘాలకు తిరిగి రూ.లక్షల్లో రుణాలు మంజూరు చేయించడం, అర్హత లేని సభ్యులతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేయించి రుణాలు ఇప్పించడం, ప్రతిగా కమీషన్లు దండుకుంటున్నట్లు తమకు కూడా ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. విచారణ తరువాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు ఆదాయం చూపేందుకు వారు తయారు చేసిన ఉత్పత్తులను వివిధ గ్రూపులు, ఆన్‌లైన్ ద్వారా కొనిపిస్తున్నామని తెలిపారు.

హ్యుందాయ్.. ఫ్లీట్ ఆన్ స్ట్రీట్ ప్రారంభం

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న సిద్ధార్థ్

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఫ్లీట్ ఆన్ స్ట్రీట్ పేరిట డిజిటల్ ఫ్లోట్ యాక్టివిటీని ప్రారంభించింది. అందులో భాగంగా వినియోగదారుడి ఇంటి వద్దే ఉత్పత్తి అనుభవాలు అందించేందుకు వీలుగా డిజిటల్ ఫ్లోట్ కాన్సెప్ట్ ప్రవేశపెట్టారు. హ్యుందాయ్ ఎస్‌యూవీ ఎక్స్‌టర్ అండ్ వెన్యూ, గ్రాండ్ ఐ 10 నియోస్ కార్లు వినియోగదారుడి ఇంటికి తీసుకెళ్తారు. బుధవారం విజయవాడ ఎంజీ రోడ్డు లబ్బీపేటలోని కుశలవ హ్యుందాయ్ షోరూమ్‌లో రెండు ఫ్లోట్ వ్యాన్లను.. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఆర్ఎస్ఓ మేనేజర్ హరితేజ, టీఎస్ఎం ధీరజ్, కుశలవ హ్యుందాయ్ ఎండీ చుక్కపల్లి సిద్ధార్థ్, డైరెక్టర్ బి.వెంకటరెడ్డి ప్రారంభించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఎసిపిసి-2), డోర్ నెం: 59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారము ఫైనాన్షియల్ అస్సెట్స్ యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ప్రకారం విక్రయానికి సంబంధించిన నోటీసు

1) శ్రీమతి కుందేటి రాజ్యలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు
2) శ్రీ కుందేటి శ్రీనివాసరావు, తండ్రి: వెంకయ్య, ఫ్లాట్ నెం.305, 3వ అంతస్థు, డోర్ నెం.3-1-227, యస్‌యస్‌వి వైభవ్, సితార సెంటర్, ఆర్ఆర్ నగర్, విజయవాడ.
హెచ్‌యల్ అకౌంట్ నెం: 62446817264 & సురక్ష నెం:62446818326
మేడమ్/సార్,
మీరు కృష్ణా జిల్లా, విజయవాడ లోని భవానిపురం బ్రాంచి (స్వాతి జంక్షన్ బ్రాంచి) నందు హౌసింగ్ లోన్ ఫెసిలిటీస్ పొందియున్నారు. దిగువ పేర్కొన్న ఆస్థిని నియమ నిబంధనల ప్రకారం తనఖాచేసి యున్నారు. మీరు బ్యాంకుకు బకాయి చెల్లించడంలో విఫలమైనారు మరియు సెక్షన్ 13(2) క్రింద 60 రోజులలోగా చెల్లింపులు చేయటంలో విఫలమైనందున సదరు తనఖా ఆస్థులను స్వాధీనం చేసుకొనియున్నారు.
మీరు చెల్లింపులు చేయడంలో విఫలమైనందున అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లోని ఆస్థిని సింబాలిక్ స్వాధీనం చేసుకొనియున్నారు.
మొత్తం బుణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) ప్రకారం షెడ్యూలలోని ఆస్థులను విక్రయించుటకు మరియు ఖర్చులు, ఛార్జీలు మరియు బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంకుకు హక్కు కలదు. దీని ప్రకారం అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లో వివరించిన ఆస్థులను విక్రయించటం కొరకు భావిస్తున్నారు.
ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించటం ద్వారా ఈ నోటీసు తేది నుంచి 30 రోజుల గడువు ముగిసిన తరువాత విక్రయం నిర్వహించబడునని తెలియజేయటమైనది. విక్రయమునకు సంబంధించిన ఆస్థుల వివరములు దిగువ పొందుపరచబడినవి.

స్థిరాస్తుల వివరములు

కృష్ణా జిల్లా, విజయవాడ టౌను, రామరాజ్య నగర్, ఆర్‌యస్ నెం.18/7, డోర్ నెం.3-1-227, మునిసిపల్ వార్డు నెం.1సి, పాత అసెస్‌మెంట్ నెం.968/బి/13, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.13846, **యస్‌యస్‌వి వైభవ్ అపార్ట్‌మెంట్, 2వ అంతస్థు, ఫ్లాట్ నెం.303,** ప్లింత్ & కామన్ ఏరియా 1017 చ॥అడుగులు, కారు పార్కింగ్ 77 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 1161.60 చ॥గ॥లోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 36.0 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి భవనము శ్రీమతి కుందేటి రాజ్యలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు మరియు శ్రీ కుందేటి శ్రీనివాసరావు, తండ్రి: వెంకయ్య గార్లకు చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.11749/2015, తేది:07-12-2015, విజయవాడ జెయస్ఆర్ఒ, కృష్ణా జిల్లా. అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు: 80 అడుగుల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: పట్టా కృష్ణమూర్తి గారి ఆస్థి, పడమర: ఈటె కోటయ్య గారి ఆస్తి, ఉత్తరం: మధుపల్లి కృష్ణమూర్తి గారి ఆస్థి. ఫ్లాట్ నెం.303 హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, లిఫ్ట్, ఉమ్మడి పరండా, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.304, ఉత్తరం: ఉమ్మడి దారి.

తేది : 24-06-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
63036 11232

స్పందనకు వందనం

☛ రాధానగర్ ఐదో లైన్‌లో పూడిక తీయకపోవడంతో దుర్వాసన వస్తోందని అందిన ఫిర్యాదు మేరకు పారిశుద్ధ్య అధికారులు స్పందించారు. కార్మికులతో పూడిక తీయించారు.

☛ పాతపాయకాపురం సాయిబాబా ఆలయం వీధిలో మురుగు రోడ్డుపై పారుతోందని అందిన ఫిర్యాదు మేరకు పారిశుద్ధ్య అధికారులు స్పందించారు. డ్రెయిన్‌లో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, పాయకాపురం**

? వాంబేకాలనీలోని కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఉన్న హెచ్-2 బ్లాక్ వద్ద ఉన్న విద్యుత్తు స్తంభం (నం:61/262/10)కు ఉన్న దీపం కొంత కాలంగా పనిచేయడం లేదు. **- శ్రీనివాసరావు, స్థానికుడు** ? గుణదల ప్రశాంత్ కాలనీ రోడ్డు నంబరు 2లోని విద్యుత్తు స్తంభం (నం:1/1/246)కు ఉన్న దీపం గత రెండు నెలలుగా వెలగడం లేదు. **- జి.శ్రీనివాస్, స్థానికుడు**

✔ పరిశీలించి దీపాలు వెలిగేలా తగిన చర్యలు తీసుకుంటాం. **- ఎం.బాలసుబ్రహ్మణ్యం, ఏఈ, వీఎంసీ**

? గిరిపురంలోని ఇందుపల్లి జయరాజ్ వీధిలో మంచినీటి కుళాయి నుంచి మురికి నీళ్లు వస్తున్నాయి. **- ప్రవీణ్‌కుమార్, స్థానికుడు** ✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- దుర్గా భవాని, ఏఈ, వీఎంసీ** **- సీతారాంపురం, న్యూస్‌టుడే**

రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, గత వైకాపా పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామని 57, 58వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆలా తారకరామారావు పేర్కొన్నారు. బుధవారం 58వ డివిజన్‌లో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. డివిజన్ ఇన్‌ఛార్జి సోమేశ్వరరావు, అధ్యక్షుడు కె.దుర్గారావు, ప్రధాన కార్యదర్శి ఎం.రవికుమార్ పాల్గొన్నారు.

తిరువూరులో 4.4 మి.మీ. వర్షం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో బుధవారం ఉదయం నమోదైన వివరాల ప్రకారం తిరువూరులో 4.4 మిల్లీ మీటర్ల వర్షం పడింది.

25 నుంచి జాతీయ స్థాయి తైక్వాండో పోటీలు

విజయవాడ క్రీడలు: నగరంలోని సీహెచ్ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025 నిర్వహించనున్నారు. పోటీల పోస్టర్‌ను బుధవారం గురునానక్‌కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. ది కృష్ణా జిల్లా తైక్వాండో సంఘం కార్యదర్శి ఎల్.శివభాస్కర్, తెదేపా నాయకుడు బొప్పన భవకుమార్, కార్యవర్గ సభ్యులు వి.రాము, పి.సంపత్, ఎస్.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలతో అప్రమత్తం

పాయకాపురం, న్యూస్‌టుడే : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాన్ బాస్కో నవజీవన్ బాలభవన్ ఇన్‌ఛార్జి దుర్గాభవాని సూచించారు. పాయకాపురంలోని మౌంట్ ఆర్మల్ పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తల్లికి వందనం పేరిట సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారని చెప్పారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీలు అడిగితే చెప్పవద్దని సూచించారు. పోలీసులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

కాలనీల్లో జల గండం

రంగు, దుర్వాసన నీరు సరఫరా

అజిత్‌సింగ్‌నగర్, గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

న్యూరాజరాజేశ్వరి పేటలో దుర్వాసనతో వస్తున్న నీరు

విజయవాడ మధ్య నియోజకవర్గంలోని న్యూరాజరాజేశ్వరి పేట, వాంబే కాలనీల్లో కార్పొరేషన్ సరఫరా చేస్తున్న రక్షిత మంచి నీరు ఆకుపచ్చగా ఉంటోంది. పైగా దుర్వాసన వస్తుండడంతో.. తాగడం మానేశారు. ఒకవేళ తాగితే వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో నీటి శుద్ధి కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. నెలల తరబడి ఈ సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి.. వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

వాంబేకాలనీ వాసులు
సుమారు 14వేల మంది
న్యూరాజరాజేశ్వరిపేట ప్రజలు
సుమారు 12వేల మంది

★ కాచి చల్లార్చినా ప్రయోజనం లేదు..

న్యూరాజరాజేశ్వరి పేటలోని వాటర్ ట్యాంక్‌లోకి మోటారుతో నీరు నింపి.. ప్రజలకు సరఫరా చేస్తున్నారు. క్లోరినేషన్ చేయకుండా బ్లీచింగ్ పౌడర్ కలిపి సరఫరా చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. వాసన వస్తూ తాగేందుకు వీలుగా లేవని చెబుతున్నారు. కాచి చల్లార్చి.. వడకట్టుకున్నా రంగు మారడంలేదు. కాలనీలోని నీటి శుద్ధి కేంద్రాలకు వెళ్లి డబ్బులు పెట్టి కొనుక్కుంటున్నారు. అవి తాగడం వల్ల మోకాళ్ల నొప్పులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వీఎంసీ ఏఈ మాధవను వివరణ కోరగా.. 'కార్మికులు రెండు నెలలు సమ్మె నిర్వహించడంతో లీకుల సమస్యలు పెరిగాయి. వాటిని సరి చేస్తున్నాం. పరిశుభ్రమైన నీరు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని' చెప్పారు.

★ నేరుగా సరఫరా చేయడంతో...

వాంబే కాలనీ వాసుల కోసం స్థానికంగా 3,00,000 లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంక్‌లు ఉన్నాయి. వీటి నుంచి 45 నిమిషాల చొప్పున ఉదయం, సాయంత్రం వేళలో నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే.. రైలు కట్ట వైపు నగరపాలక సంస్థకు చెందిన రెండు మోటార్లు ఉన్నాయి. వీటిని శుద్ధి చేయకుండా.. నేరుగా పైపులైన్లకు కనెక్షన్లు ఇచ్చి సరఫరా చేస్తున్నారు. పైపుల లీకుల వల్ల నీరు మురికిగా, దుర్వాసన వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. వీటిని వాడుకోవడానికి తప్ప తాగడానికి వినియోగించడం లేదని చెబుతున్నారు.

★ దీనిపై వీఎంసీ ఏఈ సతీష్‌ను వివరణ కోరగా.. 'ఇంటి కుళాయిల పైపులకు లీకులు ఉన్నాయి. రైలుకట్ట వైపు ఉన్న మోటార్ల నీరు వదిలినప్పుడు.. పైపుల్లో నీరు నిలిచి ఉంటున్నాయి. వాటర్ ట్యాంక్ వదిలిన నీటిని పది నిమిషాల తర్వాత పట్టుకుంటే మంచివే వస్తున్నాయి' అని చెప్పారు.

అధ్వానంగా రిజర్వాయర్ పరిసరాలు

న్యూస్‌టుడే పరిశీలన



బోర్డులో వివరాలు నమోదు చేయని సిబ్బంది

గవర్నర్‌పేటలోని రహిమాన్ పార్కు వాటర్ రిజర్వాయర్ సమస్యలకు నెలవుగా మారింది. నగరంలోని కీలకమైన అరండల్‌పేట, గవర్నర్‌పేట, సూర్యారావుపేట, దుర్గాఅగ్రహారం, సీతారాంపురం, కాకానినగర్, చుట్టుగుంట తదితర ప్రాంతాలకు ఇక్కడి నుంచే తాగునీరు అందిస్తారు. ఆవరణ మొత్తం అపరిశుభ్రంగా మారిపోయింది. రోడ్ల నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారంతో నిండిపోయి చూపరులను భయపెడుతోంది.

నిర్వహణ వివరాలు శూన్యం

తాగునీటిని సరఫరా చేసే ఈ రిజర్వాయర్ నిర్వహణ వివరాలను నగరపాలకసంస్థ నమోదు చేయాలి. ట్యాంకును శుభ్రం చేసిన తేదీ, మళ్లీ ఏ రోజు చేస్తారో ఆ వివరాలన్నీ నమోదు చేయాలి. కానీ అవేవీ నమోదు చేయడం లేదు. నిర్వహణ సిబ్బందే కనిపించటం లేదు. మొక్కలు అడ్డదిడ్డంగా పెరిగిపోవడంతో విష పురుగులు వస్తాయేమోనని స్థానికులు భయపడుతున్నారు.

ఒక్కో హామీ అమలు చేస్తున్నాం

పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొండా, కార్పొరేటర్ తదితరులు

చుట్టుగుంట, న్యూస్‌టుడే : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక 26వ డివిజన్ చుట్టుగుంటలో 'సుపరిపాలనలో-తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు అడిగి తెలుసుకొని.. పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి బిడ్డకు రూ.13వేలు జమ చేశామని, ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. డివిజన్‌లో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా పరిశీలకుడు దేవతోటి నాగరాజు, కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, డివిజన్ ఇన్‌ఛార్జి వల్లభనేని సతీష్, అధ్యక్షుడు తోట పాండు, విజయకృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ కడియం ప్రకాష్, డివిజన్ కార్యదర్శి కారంపూడి సత్య పాల్గొన్నారు.

'రాజకీయాలకు వైకాపా అనర్హమైనది'

గాంధీనగర్, న్యూస్‌టుడే : రాజకీయాలకు వైకాపా అనర్హమైనదని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం 28వ డివిజన్‌లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల కోట్లు తల్లికి వందనం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా చెత్త పేరుకుపోయి ఉండడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దని సూచించారు. స్థానిక కార్పొరేటర్ వీరమాచినేని లలిత తదితరులు పాల్గొన్నారు.

నర్తకి సౌమ్యకు ఆత్మీయ సత్కారం

సన్మాన గ్రహీతతో నిర్వాహకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: తెలుగు కళావాహిని, జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కౌతా కళావేదికపై నిర్వహించిన కార్యక్రమంలో కూచిపూడి నాట్యచారిణి బాగవతుల సౌమ్యను సత్కరించారు. అదే వేదికపై సినీ సంగీత విభావరి నిర్వహించారు. గోళ్ల నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, దేవీదాసు, చింతకాయల చిట్టిబాబు, బి.వీరభద్రరావు, ఎం.జోషి, కె.రవిశేషుకుమార్, ప్రభాకర్, కేవీ బ్రహ్మానందం పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా నిరసనలు నేడు

మాట్లాడుతున్న పీటర్ జోసెఫ్. పక్కన అబ్దుల్ అన్సారీ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : పెంచిన విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని, నివాస గృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆపాలని కోరుతూ గురువారం (నేడు) ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పీటర్ జోసెఫ్ తెలిపారు. బుధవారం ఆయన ఆంధ్రరత్నభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్తు ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మరింత పెంచి వినియోగదారులను మోసం చేస్తున్నారన్నారు. నాటి వైకాపా పాలనలో స్మార్ట్ మీటర్లు బిగిస్తుంటే.. వాటిని పగలకొట్టాలన్న తెదేపా ఇప్పుడు అదే స్మార్ట్ మీటర్లను బిగిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ అన్సారీ, సుభాష్, జులేఖ తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో గస్తీ ముమ్మరం

మాచవరం స్టేషన్ పరిధిలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజలకు భద్రత, మేమున్నామనే భరోసా కల్పిస్తూ ఎన్టీఆర్ జిల్లా పోలీసులు రాత్రి గస్తీ ముమ్మరం చేశారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా పోలీసు బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. లాడ్జీలు, హోటళ్లు, రద్దీ ప్రాంతాలను పరిశీలించి అనుమానాస్పద వ్యక్తుల గురించి ఆరా తీస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేసి అదుపులోకి తీసుకుంటున్నారు.

నగరవాసులకు పెయింటింగ్ పోటీలు

విజయవాడ నగరపాలక సంస్థ: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు భవానీపురం బర్డ్ పార్కును సుందరీకరించేలా ఫ్లోర్ పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 6.30 గంటలకు జరిగే పోటీలో నగరవాసులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉన్న వారికి నేలపైన, 12 ఏళ్లలోపు పిల్లలకు డ్రాయింగ్ షీట్‌లపైన పెయింటింగ్ పోటీలు ఉంటాయని తెలిపారు. మొదటి బహుమతికి రూ.10 వేలు, రెండో బహుమతికి రూ.7500, మూడో బహుమతికి రూ.5 వేలు, 4వ బహుమతికి రూ.3 వేలు, రూ.వెయ్యి చొప్పున ఐదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. చిన్నారులకు మాత్రం ట్రోఫీ ఇస్తామని వెల్లడించారు. పోటీల్లో పాల్గొనే వారు తమ దరఖాస్తులను 70751 96840 వాట్సప్ నంబరుకు పంపాలని ఆయన సూచించారు.

ఆదమరిస్తే.. అంతే సంగతి

ఏలూరు రోడ్డు నుంచి సీతారాంపురం కోటిలింగంవీధి మలుపులో కల్వర్టుపై ఉన్న సిమెంటు దిమ్మెలు ప్రమాదకరంగా మారాయి. కాలువలో పూడిక తీసే సమయంలో సరిగా వేయకపోవడం వల్ల ఖాళీలు ఏర్పడడంతో పాటు కల్వర్టు అంచులో గుంతలు ఏర్పడ్డాయి. ఏలూరు రోడ్డు కోటిలింగం వీధిలోకి వెళ్లే వాహన చోదకులు అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- సీతారాంపురం, న్యూస్‌టుడే**

ఇది ప్రమాదం కాదా..?

అజిత్‌సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో చెట్లు కొట్టి ఎక్సెల్ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు వాటిని ట్రాక్టర్‌లో వేసుకుని తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో కొమ్మలు జారి రోడ్డుపై పడుతున్నాయి. ప్రయాణికులకు తగులుతుండడంతో ఆందోళనకు గురవుతున్నారు. వీటిపై ఫిర్యాదులు చేసినా వారి తీరు మారడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. లోడు చేసే సమయంలోనే తాడుతో కట్టి తీసుకువెళ్లాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

నిర్లక్ష్యం.. తీగై పాకింది..!



నగరంలోని బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో మధురానగర్ వంతెనకు సమీపంలోని వీధి దీపాల స్తంభాలపైకి తీగ మొక్కలు ఎగబాకుతున్నాయి. పిచ్చి మొక్కల ఆకులు భారీగా పెరిగిపోయాయి. దీపాలను ముంచెత్తాయి. ఇక్కడే కీలకమైన రోడ్డు కటింగ్ ఉంది. విద్యుత్తు దీపం లేకపోతే ఇబ్బందికర పరిస్థితి నెలకొంటుంది. సంబంధిత అధికారులు స్పందించి.. చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మధురానగర్

కళాశాలలో.. పండగ వాతావరణం

మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పండగ వాతావరణం నెలకొంది. గత రెండు రోజుల నుంచి విద్యార్థులు తరగతి గదులను అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ నెల 10న నిర్వహించే మెగా పీటీఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) కోసం సిద్ధం చేస్తున్నారు. రంగు రంగుల కాగితాలు అతికించారు. సమావేశానికి ముస్తాబు చేశారు. **- న్యూస్‌టుడే, మాచవరం**

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న సిద్ధార్థ్

హ్యుందాయ్.. ఫ్లీట్ ఆన్ స్ట్రీట్ ప్రారంభం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఫ్లీట్ ఆన్ స్ట్రీట్ పేరిట డిజిటల్ ఫ్లోట్ యాక్టివిటీని ప్రారంభించింది. అందులో భాగంగా వినియోగదారుడి ఇంటి వద్దే ఉత్పత్తి అనుభవాలు అందించేందుకు వీలుగా డిజిటల్ ఫ్లోట్ కాన్సెప్ట్ ప్రవేశపెట్టారు. హ్యుందాయ్ ఎస్‌యూవీ ఎక్స్‌టర్ అండ్ వెన్యూ, గ్రాండ్ ఐ 10 నియోస్ కార్లు వినియోగదారుడి ఇంటికి తీసుకెళ్తారు. బుధవారం విజయవాడ ఎంజీ రోడ్డు లబ్బీపేటలోని కుశలవ హ్యుందాయ్ షోరూమ్‌లో రెండు ఫ్లోట్ వ్యాన్లను.. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఆర్ఎస్ఓ మేనేజర్ హరితేజ, టీఎస్ఎం ధీరజ్, కుశలవ హ్యుందాయ్ ఎండీ చుక్కపల్లి సిద్ధార్థ్, డైరెక్టర్ బి.వెంకటరెడ్డి ప్రారంభించారు.

స్మృత్యంజలి



కీ॥శే॥ చెవుటూరి తాండవకృష్ణ గారు
ఆషాఢ శుద్ధ పూర్ణిమ 1998
కుటుంబసభ్యులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

'విద్యుత్తు అంకెల మాయాజాలం ఆపండి'

ఆన్‌లైన్ విచారణలో మాట్లాడుతున్న బాబూరావు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : విద్యుత్తు ట్రూ అప్, ట్రూ డౌన్ పేరుతో అంకెల మాయాజాలం ఆపాలని, బిల్లులు తగ్గించి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. భారీ కుంభకోణాలపై విచారించి, బాధ్యులైన అధికారులు, అవినీతి నేతలను శిక్షించాలని కోరారు. బుధవారం విద్యుత్తు నియంత్రణ మండలి కర్నూలు నుంచి ఆన్‌లైన్‌లో నిర్వహించిన విచారణలో విజయవాడ నుంచి ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు, విద్యుత్తు పంపిణీ సంస్థలు ఛార్జీలు పెంచలేదంటూనే వినియోగదారులపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. 2024-25 సంవత్సరంలో యూనిట్‌కు 40 పైసలు చొప్పున రూ.2,787 కోట్ల ఇంధన సర్దుబాటు ఛార్జీలు ముందస్తుగా వసూలు చేశారన్నారు. మరో రూ.842 కోట్ల ట్రూ అప్ ఛార్జీల పేరుతో వసూలు చేసుకునేందుకు పంపిణీ సంస్థలు అనుమతులు కోరాయని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల విషయంలో అదానీ, శిర్డీసాయి ఎలక్ట్రికల్స్ భారీ కుంభకోణాలకు పాల్పడ్డాయన్నారు. విద్యుత్తు అవినీతిపై వైకాపా, కూటమి నాయకులు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. నియంత్రణమండలి జోక్యం స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని, ముందస్తు వసూలు చేసిన సర్దుబాటు ఛార్జీలను ప్రజలకు తిరిగి చెల్లించాలని కోరారు. ఆగస్టు నుంచి అదనంగా 40 పైసలు సర్దుబాటు ఛార్జీల వసూలను ఆపివేయాలని కోరారు.

దివ్యాంగ క్రికెటర్లకు అండగా ఉంటాం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: దివ్యాంగ క్రికెటర్లకు ఏసీఏ (ఆంధ్రా క్రికెట్ సంఘం) అన్ని విధాలా ప్రోత్సహించడంతో పాటు అండగా నిలుస్తుందని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం నిర్వహించనున్న 'స్వర్ణాంధ్ర అంతర్ జిల్లాల జోనల్ ఇన్‌క్లూజివ్ క్రికెట్ కప్-2025' పోస్టర్‌ను ఏసీఏ డిఫరెంట్లీ ఏబిల్డ్ క్రికెట్ కమిటీ ఛైర్మన్ యడ్లవల్లి సూర్యనారాయణతో కలిసి బుధవారం గురునానక్ కాలనీలోని తన కార్యాలయంలో శివనాథ్ ఆవిష్కరించారు. సెంట్రల్ జోన్ పోటీలు గుంటూరులో వచ్చే నెల 8 నుంచి 10వ తేదీ వరకు, నార్త్ జోన్ పోటీలు శ్రీకాకుళంలో వచ్చే నెల 15 నుంచి 17వ తేదీ వరకు, సౌత్ జోన్ పోటీలు అనంతపురంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు జరుగుతాయని, చివరిగా విజయవాడలో స్వర్ణాంధ్ర అంతర్ జిల్లాల జోనల్ ఇన్‌క్లూజివ్ క్రికెట్ కప్-2025 టోర్నీ జరుగుతుందని సూర్యనారాయణ వివరించారు. విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ కౌన్సిల్ సభ్యుడు కొండా సత్యవరప్రసాద్ పాల్గొన్నారు.

వరకట్న వేధింపులపై కేసు

మధురానగర్, న్యూస్‌టుడే : మద్యానికి అలవాటు పడి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్న భర్తపై ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన నక్కా సూర్యనారాయణ, దుర్గాభవానీలకు పది సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు. భర్త కృష్ణలంకలోని ఓ బార్‌లో పనిచేస్తుంటారు. మద్యానికి అలవాటు పడి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని.. కుటుంబ పోషణ పట్టించుకోవడం లేదంటూ అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధర వరలు



వంకాయలు-30, టమాటా-34, బెండ-26, పచ్చిమిర్చి-54, కాకర-44, బీర-32/40, క్యాబేజి-22, క్యారెట్-32/44, దొండ-38, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-26, గోరుచిక్కుళ్లు-40, దోస-20, సొర-12/14, పొట్ల-20/25, అరటికాయ-8/7, చామదుంప-30, అల్లం-60, మునగ-7/8, ఆకు కూరలు (కట్ట)-3, కంద-60, బీట్ రూట్-32, కీరదోస-48, బీన్స్-90, క్యాప్సికమ్-80, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-7/14, పుదీనా-5/15, ముల్లంగి-10, పచ్చిమామిడి-12/10 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ.

పూల సంఘాల కృతజ్ఞతలు

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న పూల సంఘాల నాయకులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : వన్ టౌన్ హోల్ సేల్ పూల మార్కెట్ సంఘానికి అండగా ఉంటానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుకు సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షుడు గుండు మహేష్ మాట్లాడుతూ.. గతంలో జి.ఎస్.ఆర్. రోడ్డులోని రైతు బజారును పీపీపీ పద్ధతి ద్వారా తమకు కేటాయించాలని విన్నవించినట్లు చెప్పారు. మార్కెట్ అభివృద్ధి నిమిత్తం ఎమ్మెల్యే స్పందించి.. కలెక్టర్ లక్ష్మీశ, రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిషనర్లతో మాట్లాడారని, దీనికి వారు అంగీకరించారని వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక హంగులతో జి.ఎస్.ఆర్. రైతు బజారుని పూలమాల మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు డీపీఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేశామన్నారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో సంఘం కార్యదర్శి సయ్యద్ రఫీ, ఉపాధ్యక్షుడు ఎ.ప్రకాష్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్, కళ్లే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేసులు పెట్టినా భయపడం : అంబటి

నున్న(అంబాపురం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్ని కేసులు పెట్టినా తాము భయపడేది లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇంకా కేసులు పెట్టుకోమని పేరొన్నారు. బుధవారం సెంట్రల్ నియోజకవర్గంలోని ఎస్.కన్వెన్షన్‌లో వైకాపా సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశంతో పాటు బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, పార్టీ నాయకుడు గౌతంరెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీశైలజరెడ్డిలు పాల్గొన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోతే సుపరిపాలన ఎలా అవుతుందని ప్రశ్నించారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మధ్య నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ మోసాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. డివిజన్ కార్పొరేటర్లు, నాయకులు, క్లస్టర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న మహిళపై కేసు

పాయకాపురం, న్యూస్‌టుడే: మద్యం సీసాకి రూ.20 ఎక్కువ ధరతో విక్రయిస్తున్న మహిళపై నున్న పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఉడా కాలనీకి చెందిన పసల దుర్గా ప్లాట్-33 వద్ద మద్యం సీసాలను నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు తనిఖీ చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

'భాజపా అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలి'

గాంధీనగర్, న్యూస్‌టుడే : లెనిన్ సెంటర్ పేరు మార్చాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ప్రకటించడం ప్రజలను అగౌరవ పరచడమేనని.. తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నగర ప్రథమ మేయర్ టి.వెంకటేశ్వరరావు దార్శనికతో నగర పెద్దలు చుక్కపల్లి పిచ్చయ్య సారథ్యంలో నాటి కమ్యూనిస్టు నాయకులు కాకర్లపూడి సుబ్బరాజు నాయకత్వంలో లెనిన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారని పేర్కొన్నారు. 40 ఏళ్లుగా లెనిన్ సెంటర్‌గా పిలుస్తున్నారని, ఆ పేరు మార్చాలనడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజల నిర్ణయాన్ని రద్దు చేసే అధికారం ఎవరికీ లేదని సీపీఎం నాయకుడు సి.హెచ్.బాబూరావు పేర్కొన్నారు. లెనిన్ అంతర్జాతీయ శ్రామికవర్గ నేత అని గుర్తుచేశారు. భాజపా అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన రోజునే విద్వేషాలు సృష్టించాలని చూడడం సరికాదన్నారు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలతో
నంబూరు కృష్ణారావు
నంబూరు సాంబశివరావు
నంబూరు జనార్దనరావు



పీసీబీతో ఏ అవకాశాలు?

ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు (పీసీబీ) పూర్తి చేసినవారికి యూజీ సైన్స్ రిసెర్చ్ ఓరియెంటేషన్‌లో ఏ ఉద్యోగావకాశాలుంటాయి? – ఎం.మనోజ్‌కుమార్

■ పీసీబీని సర్టిఫికెట్/ డిప్లొమా/ డిగ్రీల్లో ఏ స్థాయిలో చేశారో మీరు చెప్పలేదు. ఎలక్ట్రానిక్స్ రంగానికి చెందిన పీసీబీ కోర్సు ద్వారా విద్యార్థులు పీసీబీ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, సాల్డరింగ్, టెస్టింగ్ లాంటి సాంకేతిక నైపుణ్యాలను పొందుతారు. దీనిలో డిప్లొమా చేసినవారు మొదట టెక్నీషియన్ స్థాయి ఉద్యోగాలు చేపట్టి, డిగ్రీ పూర్తి చేసి సర్టిఫికేషన్లు, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా డిజైన్/ డెవలప్‌మెంట్/ టెస్టింగ్ ఇంజినీర్ స్థాయికి చేరుకోవచ్చు. రిసెర్చ్ ఓరియెంటెడ్ ఉద్యోగాల కోసం కనీసం పీజీ చేసి వుండాలి.

పీసీబీలో నైపుణ్యాలున్నవారికి కింది ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి.

పీసీబీ అసెంబ్లీ టెక్నీషియన్: చిన్న, మధ్య తరహా ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో పీసీబీ అసెంబ్లీ, సాల్డరింగ్, కంపోనెంట్ పికింగ్, ప్రొటోటైప్ డెవలప్ చేస్తారు. జూనియర్ లెవెల్ టెక్నీషియన్‌గా ప్రారంభించి అనుభవంతో సీనియర్ టెక్నీషియన్/ అసెంబ్లీ సూపర్‌వైజర్ వరకు ఎదగవచ్చు.

పీసీబీ టెస్టింగ్ టెక్నీషియన్: కొత్తగా తయారుచేసిన పీసీబీలను వివిధ ఇన్‌స్ట్రుమెంట్స్ ఉపయోగించి పరీక్షిస్తారు. సర్క్యూట్‌లో ఎక్కడ లోపం ఉందో కనుక్కొని మరమ్మతు చేయడం కూడా ఈ ఉద్యోగ బాధ్యత.

పీసీబీ ఫ్యాబ్రికేషన్ ఆపరేటర్: ఫ్యాబ్రికేషన్ యూనిట్లలో మాస్క్ ప్రింటింగ్, డ్రిల్లింగ్, ప్లేటింగ్, కోటింగ్ లాంటివాటిని పరిశీలించి మ్యాచింగ్, ప్రాసెసింగ్‌ల్లో సహకరిస్తారు.

మెయింటెనెన్స్ టెక్నీషియన్: పరిశ్రమల్లో ప్యానెల్ బోర్డ్స్, కంట్రోల్ సిస్టమ్స్ మెయింటెనెన్స్‌లో పనిచేయవచ్చు.

సర్వీస్ టెక్నీషియన్: ఎలక్ట్రానిక్స్ పరికరాల సర్వీస్ సెంటర్లలో టీవీ, యూపీఎస్, ఇన్వర్టర్, మొబైల్ ఫోన్ సర్వీసింగ్‌లలో అవకాశం ఉంటుంది. **స్వయం ఉపాధి:** చిన్న స్థాయి పీసీబీ అసెంబ్లీ యూనిట్ పెట్టి ఎల్ఈడీ బల్బులు, స్మాల్ పవర్ సప్లైస్, ఛార్జర్ సర్క్యూట్స్ లాంటి ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌లో సరఫరా చేయవచ్చు. డిప్లొమా తరువాత డిగ్రీ, ఆపై ఎంబెడెడ్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ లాంటి విభాగాల్లో పీజీ, అవకాశం ఉంటే పీహెచ్‌డీ కూడా చేస్తే పరిశ్రమల్లో, పరిశోధన సంస్థల్లో మెరుగైన ఉద్యోగం పొందవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పేరున్న ఓ సిమెంట్ కంపెనీలో ట్రెయినీగా చేరాడు రమేష్. అక్కడ ఉద్యోగులు తమ నైపుణ్యాలు, ఆలోచనలను స్వేచ్ఛగా పంచుకుంటూ తరచూ సోషల్ ఈవెంట్స్‌లో పాల్గొంటూ సంస్థ లక్ష్యాన్ని సాధించడానికి కలిసి పనిచేస్తారు ('కొలాబరేటివ్ వర్కింగ్'). రమేష్ దీనికి దూరంగా ఉండిపోవడంతో సాంకేతిక ప్రతిభ బాగున్నప్పటికీ అతడికి కొత్త ప్రాజెక్టులు ఇవ్వడం లేదు. ఆ సంస్థ సంస్కృతికి తాను అడాప్ట్ కాలేక మరో చిన్న కంపెనీలో చేరాల్సివచ్చింది.

మార్పును స్వీకరిస్తారా?

ఇలా కాకూడదంటే.. ఉద్యోగులు సంస్థ అంతర్గత, బాహ్య వాతావరణంలో సంభవించే మార్పులను స్వీకరిస్తుండాలి. కొత్త పరిస్థితులకు తగినట్టు తమ పని విధానాలు, వ్యూహాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. ఈ సామర్థ్యం (అడాప్టబిలిటీ) ఉన్నవారినే కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంటాయి.

కంపెనీ పాలసీలకు అడాప్ట్ కానందున 2024-25 సంవత్సరంలో సుమారు 33 శాతం మంది ఫ్రెషర్స్ ఉద్యోగాలు కోల్పోయారని గణాంకాలు తెలియజేస్తున్నాయి.

▼ ఎకనామిక్ టైమ్స్ (హెచ్.ఆర్. వరల్డ్) 2023-24 నివేదిక ప్రకారం మొదటి పది స్థానాల్లో ఉన్న టైర్ 1 కాలేజీల్లో ఎంబీఏ చదివి కార్పొరేట్స్‌లో జాయిన్ అయినవారిలో తొలి సంవత్సరం అట్రిషన్ (ఉద్యోగాలు మానేయడం) రేటు 40% గా ఉంది.

▼ బీబీఏ, బీకాం గ్రాడ్యుయేట్స్‌లో ఒక సంవత్సరంలోపే ఉద్యోగాలు మానేసిన (ఇన్‌ఫాంట్ అట్రిషన్) వారి సంఖ్య 33%గా ఉందని 'డెలాయిట్ సర్వే' చెపుతోంది.

ఫ్రెషర్స్ ఉద్యోగాలు మానడానికి ఉన్న కారణాల్లో సంస్థ సంస్కృతికి అనుకూలంగా తమను తాము మార్చుకోలేకపోవడం ఒక ముఖ్యమైనదని సర్వేలు తెలుపుతున్నాయి.

వీటితో తిరుగుండదు

కొత్త సవాళ్లను ఎదుర్కొని మార్పును స్వీకరించడానికి ఉద్యోగికి సహాయపడే అనేక రకాల అడాప్టబిలిటీ నైపుణ్యాలను 'సెంటర్ ఫర్ క్రియేటివ్ లీడర్ షిప్' అనే సంస్థ గుర్తించింది.

1. జ్ఞాన సంబంధ అనుకూలత (కాగ్నిటివ్ అడాప్టబిలిటీ): మారుతున్న కొత్త పరిస్థితులకు స్పందిస్తూ ఆలోచనలూ, వ్యూహాలను మార్చుకోగలగడం, క్లిష్ట సమస్యలను పరిష్కరించటం, కొత్త సమాచారాన్ని త్వరగా గ్రహించి అమలు చేయడం లాంటివి. ఇవి ఉన్న ఉద్యోగులు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని ప్రాజెక్ట్ అవసరాలను సులభంగా అర్థం చేసుకోగలరు. కంపెనీల పరంగా చూస్తే... డీవీడీల రెంటల్ సర్వీసెస్ నడిపే నెట్‌ఫ్లిక్స్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని స్ట్రీమింగ్‌కు మారి ఘన విజయం సాధించింది. ఒకప్పుడు విజయవంతమైన నోకియా మొబైల్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోలేక వెనకబడిపోయింది.

2. భావోద్వేగ అనుకూలత: అనిశ్చితిని ఎదుర్కోవలసి వచ్చినపుడు ఉద్యోగులు భావోద్వేగాలకు గురైతే వాటిని నియంత్రించి సానుకూల వైఖరిని కొనసాగించే సామర్థ్యం. ఈ ఎమోషనల్ అడాప్టబిలిటీ ఉన్నవారు ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోగలరు. సవాళ్లు ఎదురైనపుడు సంయమనం కోల్పోకుండా ఉంటూ సహోద్యోగులకూ, బృంద సభ్యులకూ ఆసరాగా ఉంటారు.

3. పరస్పర అనుకూలత: విభిన్న దృక్పథాలున్న వ్యక్తులతో సమర్థంగా సంభాషించడం, వారి పనికి సహకరించడం, కలిసి పనిచేయడం. ఈ నైపుణ్యం ఉన్నవారు చురుకుగా వినడం, సానుభూతితో ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకుంటూ, ప్రతి ఉద్యోగినీ గౌరవిస్తుంటారు. నేటి 'వర్క్ ఫ్రమ్ హోమ్' పని వాతావరణంలో మానవ సంబంధాలను నిర్మించడానికీ, వ్యక్తుల మధ్య విభేదాలను పరిష్కరించి సానుకూల బృంద సంస్కృతిని పెంపొందించడానికి బలమైన ఇంటర్ పర్సనల్ రిలేషన్స్ అవసరం.

4. సృజనాత్మక సమస్యా పరిష్కారం: ఈ నైపుణ్యం కలిగిన ఉద్యోగులు 'అవుట్ ఆఫ్ ది బాక్స్' ఆలోచనలతో జటిల సమస్యలకు అసాధారణ పరిష్కారాలను సూచించగలరు. వ్యాపార సంస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నందున సృజనాత్మక సమస్యా పరిష్కారం అనేది ఉద్యోగుల్లో విలువైన నైపుణ్యంగా మారింది.

5. చురుకైన అభ్యాసం: ఎంచుకున్న రంగంలో నిరంతరం అప్‌డేటెడ్‌గా ఉంటూ కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రయత్నించడం. 'గ్రోత్ మైండ్ సెట్'తో వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనం ద్వారా అవకాశాలను చురుకుగా వెతకడం. మార్పునకు అనుగుణంగా కొత్త బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండటం.

6. ట్రెండ్‌ని అందిపుచ్చుకోవటం: మారుతున్న మార్కెట్ ట్రెండ్స్‌నూ, కొత్త టెక్నాలజీనీ అర్థం చేసుకుని ఆ మార్పులకు అనుగుణంగా మారడటం. ఇందుకు నిరంతర సాధన అవసరం.

కార్పొరేట్ ప్రపంచంలో కొత్తగా అడుగు పెట్టాలని భావించే యువతకు 'అడాప్టబిలిటీ' జీవన విధానంగా కూడా ఉండాలి. పైన పేర్కొన్న సూత్రాలను పాటిస్తూ వాటిని రోజువారీ కార్యక్రమాల్లో అలవరచుకోవాలి. అప్పుడే కార్పొరేట్ సంస్థలు ఎదురుచూసే సరైన అభ్యర్థిగా విజయవంతమైన కార్పొరేట్ కెరియర్‌ను నిర్మించుకోవడం సాధ్యం!

దొరైరాజ్
ప్రముఖ కార్పొరేట్ సంస్థలో సీనియర్ జనరల్ మేనేజర్

కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండెంట్స్

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కోస్ట్ గార్డ్.. పురుషుల నుంచి 170 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

◗ అసిస్టెంట్ కమాండెంట్ (జనరల్ డ్యూటీ - జీడీ): 140 ◗ అసిస్టెంట్ కమాండెంట్ (టెక్నికల్ - ఇంజినీరింగ్ & ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్): 30

అర్హత: జనరల్ డ్యూటీ కోసం గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినవారు. ఇంటర్మీడియట్ లేదా డిప్లొమాలో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ ఉండాలి. టెక్నికల్ బ్రాంచ్ కోసం సంబంధిత ఇంజినీరింగ్ శాఖల్లో డిగ్రీ (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితరాలు). ఫైనలియర్ విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: 21 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. కోస్ట్ గార్డ్/ఆర్మీ/నేవీ/ఎయిర్ ఫోర్స్ సిబ్బందికి, ఎస్సీ/ఎస్టీలకు 5 సంవత్సరాలు, ఓబీసీ (నాన్-క్రీమీ లేయర్) కు 3 సంవత్సరాల సడలింపు ఉంది. **మూల వేతనం:** రూ.56,100+ ఇతర అలవెన్సులు. **ఎంపిక:** 5 దశల్లో. **సీజీక్యాట్ (స్టేజ్–I):** కంప్యూటర్ బేస్ట్ పరీక్ష. **పీఎస్‌బీ (స్టేజ్–II):** అర్హతా పరీక్షలు & గ్రూప్ డిస్కషన్. **ఎఫ్ఎస్‌బీ (స్టేజ్–III):** సైకలాజికల్ టెస్ట్, గ్రూప్ టాస్క్ & ఇంటర్వ్యూ. **మెడికల్ టెస్ట్ (స్టేజ్–IV):** న్యూఢిల్లీ బేస్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు. **ఇండక్షన్ (స్టేజ్–V):** మొత్తం మెరిట్ ఆధారంగా తుది ఎంపిక. ▲ పరీక్ష ఫీజు రూ.300. ఎస్సీ/ఎస్టీలకు ఫీజు ఉండదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.07.2025

వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in

వర్క్ ఫ్రమ్ హోమ్ ఇంటర్న్‌షిప్స్

కంటెంట్ అండ్ సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: బుక్స్‌యాప్ నైపుణ్యాలు: కేన్వా, ఎంఎస్-ఎక్సెల్
స్టైపెండ్: రూ.3,000-5,000 ☛ https://lnk.ink/UUvZ9

మొబైల్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: కిఫేటి హెల్త్ నైపుణ్యాలు: ఆండ్రాయిడ్, ఫైర్‌బేస్, నోడ్.జేఎస్, నోఎస్‌క్యూఎల్, రియాక్ట్, ఎస్‌క్యూఎల్
స్టైపెండ్: రూ.5,000-7,500 ☛ https://lnk.ink/nnklU

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: ట్యాక్స్‌హెల్ప్‌ప్రో నైపుణ్యం: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్
స్టైపెండ్: రూ.3,500-5,000 ☛ https://lnk.ink/UN4Vs

వీటికి దరఖాస్తు గడువు: ఆగస్టు 1

చదువు

■ e-mail: edc@eenadu.in

నౌకాదళంలో మ్యుజీషియన్లు

భారతీయ నౌకాదళం అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ మ్యుజీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతి విద్యార్హతతో వీటికి పోటీ పడొచ్చు. మహిళలూ అర్హులే. వాద్య పరికరాల్లో ప్రావీణ్యం ఉండాలి. ఎంపికైనవారు నాలుగేళ్లు సేవలందిస్తారు. అనంతరం వీరిలో 25 శాతం మందిని శాశ్వత ఉద్యోగానికి అవకాశమిస్తారు. అందరికీ సర్టిఫికెట్, ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతాయి.

తాజా నోటిఫికేషన్ 2025(2) ఇన్‌టేక్‌కు చెందింది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. పరీక్షల్లో ఎంపికైనవారికి శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు. వీరికి ఐఎన్ఎస్, చిలకలో ఈ సెప్టెంబరు నుంచి శిక్షణ మొదలవుతుంది.

పదో తరగతిలో పొందిన మార్కుల మెరిట్‌తో దరఖాస్తులు వడపోస్తారు. వీరు పంపిన వాద్య పరికరాల్లో ప్రావీణ్యానికి సంబంధించి సర్టిఫికెట్లు పరిశీలించి, సంతృప్తి చెందితే ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు (పీఎఫ్‌టీ), మ్యూజిక్ ఎబిలిటీ టెస్టుల కోసం పిలుస్తారు. వీటిని ఈ జులై చివరలో లేదా ఆగస్టు ప్రారంభంలో నేవీ కేంద్రాల్లో నిర్వహిస్తారు.

పీఎఫ్‌టీలో 1.6 కి.మీ. దూరాన్ని పురుషులు 6 నిమిషాల 30 సెకన్లలో, మహిళలు 8 నిమిషాల్లో చేరుకోవాలి. ఇక్కడ విజయవంతమైతే.. పురుషులు 15 పుష్ అప్స్, 15 బెంట్ నీ సిట్ అప్స్, 20 స్క్వాట్స్ పూర్తిచేయాలి. మహిళలు 10 పుష్ అప్స్, 10 బెంట్ నీ సిట్ అప్స్, 15 స్క్వాట్స్ చేయగలగాలి. ఇవన్నీ అధిగమిస్తే మ్యూజిక్ ఎబిలిటీ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో విజేతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఏ సమస్యా లేనివారిని శిక్షణ అనంతరం ఉద్యోగానికి తీసుకుంటారు.

ప్రోత్సాహకాలు

తొలి ఏడాది ప్రతి నెలా రూ.30,000 చెల్లిస్తారు. రెండో సంవత్సరం నెలకు రూ.33,000 వేతనం ఉంటుంది. మూడో ఏడాది రూ.36,500 అందుతుంది. నాలుగో సంవత్సరం రూ.40,000 ప్రతి నెలా పొందుతారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి జమవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జత చేస్తుంది. రెండూ కలిపి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీని కలిపి, అగ్నివీర్ నేవీ మ్యుజీషియన్లకు అందిస్తారు.

నాలుగేళ్ల వ్యవధి పూర్తిచేసుకున్నవారిలో ఒక్కో బ్యాచ్ నుంచి గరిష్ఠంగా 25 శాతం మందిని నేవీలో సెయిలర్ హోదాతో శాశ్వత ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. చూపిన ప్రతిభ, సంస్థ అవసరాలు ప్రామాణికంగా తీసుకుంటారు. శాశ్వత ఉద్యోగంలో అవకాశం రానివారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్/ఆంత్రప్రెన్యూర్‌షిప్ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరయ్యేలా ఏర్పాట్లు చేస్తారు. వీరు కార్పొరేట్, ప్రైవేటు సంస్థల్లో అవకాశాలు అందుకోగలరు.

ముఖ్య వివరాలు

అర్హత: పదో తరగతిలో 50 శాతం మార్కులతో పాటు, వాద్య పరికరాలపై ప్రావీణ్యం ఉండాలి. ఇందుకు సంబంధించి డిగ్రీ/డిప్లొమా/గ్రేడ్/ కాంపిటీషన్ సర్టిఫికెట్ వీటిలో ఏదో ఒకటి ఉండాలి. గుర్తింపు పొందిన లేదా పేరున్న సంగీత సంస్థ నుంచి సర్టిఫికెట్ అవసరం. **ఎత్తు:** 157 సెం.మీ. తప్పనిసరి. అవివాహితులై ఉండాలి. **వయసు:** సెప్టెంబరు 1, 2004 - ఫిబ్రవరి 29, 2008 మధ్య జన్మించాలి. **ఆన్‌లైన్ దరఖాస్తు గడువు:** 13.07.2025

వెబ్‌సైట్: https://www.joinindian-navy.gov.in/

తాజా ఉద్యోగ నోటిఫికేషన్లు, మిగతా ఇంటర్న్‌షిప్పుల కోసం https://epaper.eenadu.net చూడండి.

పెండింగ్ కోర్టు కేసుల సత్వర పరిష్కారం

శిక్షణలో పాల్గొన్న వారితో న్యాయమూర్తులు, న్యాయవాదులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వివిధ కోర్టుల్లోని పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం దిశగా దేశ వ్యాప్తంగా 90 రోజుల మీడియేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా న్యాయమూర్తి గుత్తల గోపి తెలిపారు. విజయవాడ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం మీడియేటర్ల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి పాల్గొని ప్రసంగించారు. కౌరవ, పాండవులకు శ్రీకృష్ణుడు మధ్యవర్తిగా వ్యవహరించినా.. వినకపోవడం వల్ల యుద్ధ పరిస్థితి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా జడ్జి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఎంపిక చేసిన 11 బార్ అసోసియేషన్లకు చెందిన 64 మంది న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన సీనియర్ ట్రైనర్లు సుదర్శన సుందర్, విజయ కమల శిక్షణ ఇచ్చారు. తొలుత కృష్ణా జిల్లా తొలి మీడియేటర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా నమూనా మధ్యవర్తిత్వం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీపీసీ సెక్షన్ 89 ప్రకారం కోర్టుల్లో దాఖలు చేసిన అన్ని రకాల కేసులను మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపాల్సి ఉందన్నారు. వైవాహిక సంబంధిత కేసులు మాత్రమే వస్తున్నాయని, సరైన ప్రాంగణ వసతి కావాలని కోరగా వీటిపై సానుకూల స్పందన లభించినట్టు పేర్కొన్నారు. 12వ అదనపు జిల్లా జడ్జి సునీల్‌కుమార్ తదితరులు వేదికపై ఆశీనులయ్యారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ నుంచి లంకిశెట్టి బాలాజీ, అడపా మురళీ, గరిమెళ్ల ప్రభాకరరావు, జి.నాగేంద్రం, విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు పెనుమాల రాంబాబు, ఎ.శివరాం ప్రసాద్, సునీల, జయప్రభ, ఝాన్సీ, చంద్రకుమారి, జంగా జయలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో తెదేపా కార్యకర్త ఆత్మహత్యాయత్నం

తీసుకున్న సొమ్ము తిరిగి ఇమ్మని అడిగినందుకు వైకాపా నాయకుడి బెదిరింపులు

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే

అధికారంలో లేకపోయినా వైకాపా నాయకుల వేధింపులు ఆగడం లేదు. ఈ క్రమంలోనే ఓ వైకాపా నాయకుడి బెదింపులకు భయపడి తెదేపా కార్యకర్త మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కంచికచర్ల మండలం కీసరలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కీసర గ్రామానికి చెందిన అంగిరేకుల రాంబాబు లారీ డ్రైవరు కాగా.. గతంలో సొంతంగా లారీలు కిరాయికి తిప్పి వ్యాపారం లేకపోవడంతో అమ్మేశారు. వచ్చిన నగదుతో పొలం కొందామనుకుంటున్నట్టు తన గ్రామానికే చెందిన జడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి భర్త, స్థానిక వైకాపా నాయకుడైన రమేష్‌కు చెప్పారు. ఇందుకోసం ముందుగా కొంత నగదు తనకు ఇమ్మని రమేష్ అడగడంతో రాంబాబు 2019లో రూ.18.50 లక్షలు ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన మీసాల కాంతారావు పొలం అమ్ముతాడని రాంబాబుకు చెప్పిన రమేష్.. అందుకు అడ్వాన్స్‌గా రూ.5 లక్షల నగదు కాంతారావుకు ఇచ్చాడు. నెలలు గడిచినా పొలం అమ్మకంపై ఏ విషయం తేల్చకుండా రమేష్, కాంతారావులు వాయిదాలు పెడుతూ వచ్చారు. కాంతారావును పొలం అమ్మకం విషయమై రాంబాబు నిలదీయగా.. తనకు నగదు రమేష్ ఇచ్చాడని, ఏదైనా ఉంటే అతడితోనే తేల్చుకోవాలని చెప్పడంతో రాంబాబు పొలమైనా ఇవ్వు.. లేదా నగదైనా తిరిగి ఇవ్వు అంటూ పలుమార్లు రమేష్‌ను అడిగారు. ఈ విషయంపై గతంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ జరిగినా రమేష్ నగదు ఇవ్వలేదు.

మాజీ సీఎం జగన్‌తో వేల్పుల రమేష్ దంపతులు (పాత చిత్రం)

గత మార్చిలో తన సొమ్ము ఇవ్వాలని ఇంటికెళ్లి అడిగిన రాంబాబుపై.. రమేష్ దుర్భాషలాడుతూ డీజిల్ పోసి చంపేందుకు ప్రయత్నించాడంటూ రాంబాబు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రమేష్‌పై కేసు నమోదు చేశారు.

తెదేపాలో ఉన్నా న్యాయం జరగలేదు: బాధితుడు

సెల్ఫీ వీడియోలో బాధితుడు రాంబాబు

తనకు అప్పులు ఉన్నాయని డబ్బులు ఇవ్వాలని మంగళవారం సాయంత్రం రమేష్‌ను రాంబాబు నిలదీయగా.. రమేష్ తన వర్గీయులతో కలిసి దుర్భాషలాడడమే కాకుండా బెదిరింపులకు దిగాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన రాంబాబు జరిగిన విషయాన్ని సెల్ఫీ వీడియోలో రికార్డు చేశారు. 'తెదేపా కోసం కష్టపడినా తనకు న్యాయం జరగడం లేదు. ఇదే విషయంపై గత మార్చిలోనే కేసు నమోదైనా ఫలితం లేకపోయింది. తెదేపా అధికారంలోకి వచ్చినా వైకాపా నాయకుడి బెదిరింపుల నుంచి రక్షణ దొరకలేదు. ఇప్పటికీ వైకాపా నాయకుడి హవానే కొనసాగుతోంది. వైకాపా నాయకుడి నుంచి తనకు రావాల్సిన నగదు ఇప్పించి తనకు న్యాయం జరిగేలా చూడాలని' రాంబాబు.. మంత్రి నారా లోకేశ్‌ను వేడుకుంటూ స్థానిక గుడి వద్ద శీతల పానీయంలో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు రాంబాబును నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా వైకాపా నాయకుడు రమేష్‌పై ఇప్పటికే అర డజనుకు పైగా కేసులు నమోదయ్యాయి. అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

డెల్టా రైతుల కష్టాలు తొలగాయి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: కృష్ణా-గోదారమ్మల కలయికతో డెల్టా ప్రాంత రైతాంగ కష్టాలు సమసిపోయాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మంత్రి నిమ్మల, ఎంపీ కేశినేని చిన్ని, కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్‌లు జల హారతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కృష్ణా-గోదారమ్మలకు పసుపు, కుంకుమ సమర్పించడంతో పాటు చీర, సారెను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో తొలిసారిగా నదుల అనుసంధానం చేసి భగీరథునిగా చంద్రబాబు చరిత్రలో తన పేరును లిఖించుకున్నారన్నారు. రైతుల కష్టాలు తీర్చడంతో పాటు ఎందరికో తాగునీటి కష్టాలు తొలిగించారని చెప్పారు. పోలవరం నుంచి గోదారి జలాలు పట్టిసీమ ద్వారా ఇబ్రహీంపట్నం కృష్ణాలో కలపడానికి 2017లో చంద్రబాబు ఓ యజ్ఞమే చేశారన్నారు. ఎంపీ చిన్ని మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి తప్పనిసరిగా జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో నీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వెంకట గోపాలకృష్ణారావు, కొండపల్లి ఛైర్మన్ చిట్టిబాబు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, నాయకులు జంపాల సీతారామయ్య, ఉయ్యూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల. పక్కన ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నీటి సంఘాల నాయకులు తదితరులు

వైకాపా పాపమే చింతలపూడి పథకానికి శాపమైంది

నరసాపురం(విస్సన్నపేట): మండలంలోని నరసాపురంలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .జిల్లాలోని మెట్ట ప్రాంతమైన తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల రైతులకు సాగునీటి వనరులు మెరుగు పరిచేందుకు చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి తెదేపా అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చి ముందుకు తీసుకెళ్లారని మంత్రి తెలిపారు. దురదృష్టమేమిటంటే వైకాపా పాలనలో జగన్ ఈ ప్రాజెక్టుపై ఈసీ పరిష్కరించకపోవడంతో ఇప్పుడు పలు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. కానీ దీనిని పూర్తి చేసి మెట్టప్రాంతమైన ఇక్కడి ప్రజలకు సాగు, తాగునీరు ఇవ్వాలని ప్రాధాన్యంగా తీసుకున్నామన్నారు.

పోలెండ్ కప్‌లో అనూషకు కాంస్యం

విజయవాడ క్రీడలు: నగరానికి చెందిన నెలకుదిటి అనూష పోలెండ్ కప్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు పోలెండ్‌లో జరిగిన ఈ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన అనూష మహిళల డబుల్స్ విభాగంలో తలపడి తృతీయ స్థానంలో నిలిచింది.

అమ్మా.. నాకేం కాలేదే..!

● కళ్లముందే కుమారుడికి గాయం.. ● తల్లడిల్లిన తల్లి ఆకస్మిక మృతి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: కళ్ల ముందే కన్న కొడుకు తల నుంచి రక్తం కారుతుంటే గుండె నీరుగారిన ఆ వృద్ధ తల్లి ఒక్కసారిగా కుప్పకూలి కన్నుమూసింది. ఈ హృదయవిదారక సంఘటన ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరులో బుధవారం చోటు చేసుకుంది. ఆస్తి వివాదంలో ఇరువురి మధ్య జరిగిన కొట్లాట.. ఒక వృద్ధురాలి ఆకస్మిక మరణానికి కారణమైంది. ఎస్సై సీహెచ్. కృష్ణ తెలిపిన వివరాల మేరకు..ఎ.కొండూరు గ్రామంలో ఉన్న 80 సెంట్ల భూమి విషయమై పాత కొండూరుకు చెందిన యలమంచిలి పాండురంగారావు, కృష్ణారావుపాలేనికి చెందిన దమయంతికి, కంభంపాడు గ్రామానికి చెందిన కుదరవల్లి అమర్నాథ్ మధ్య కొంత కాలం వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే బుధవారం పాత కొండూరు చెరువు కట్టపై పాండురంగారావు, అమర్నాథ్ ఘర్షణకు దిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో అమర్నాథ్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ క్రమంలో అమర్నాథ్ తల్లి కనకదుర్గ(70) తన కుమారుడి తల నుంచి రక్తం కారడం చూసి ఒక్కసారిగా కుప్పకూలి తుదిశ్వాస విడిచింది. తన తల్లి తలను ఒడిలో పెట్టుకుని అమర్నాథ్ రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. సమీప ప్రజలు చేరుకుని ఇరు వర్గాలను విడదీశారు. కనకదుర్గతోపాటు పరస్పరం దాడుల్లో గాయపడిన అమర్నాథ్, పాండురంగారావును ఎ.కొండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి తిరువూరు ఆస్పత్రికి తీసుకువచ్చారు. తీవ్ర గాయాలైన కుమారుడిని చూసి షాక్‌కు గురవడమే ఆమె ఆకస్మిక మృతికి కారణమై ఉంటుందని ఎస్సై తెలిపారు. క్షతగాత్రులిద్దరూ పరస్పరం ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మృతదేహాన్ని తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉంచామన్నారు.

తల్లి మృతదేహాన్ని ఒడిలోకి తీసుకుని రోదిస్తున్న అమర్నాథ్

హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దేశ, రాష్ట్ర పర్యాటక శాఖలు సంయుక్తంగా తిరుపతిలో నిర్వహిస్తున్న స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లైడ్ న్యూట్రిషియన్ కళాశాలలో సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభించామని అడ్మిషన్స్ విభాగం ఇన్‌ఛార్జి కె.శివరామకృష్ణ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో బుధవారం ఆయన మాట్లాడుతూ.. బీఎస్సీ(హెచ్‌అండ్‌హెచ్ఏ) కోర్సుకు ఇంటర్‌లో 40 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని తెలిపారు. క్రాఫ్ట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ -పాటిస్సెరీ కోర్సు, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ కోర్సులో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. కోర్సులు పూర్తి చేసిన వారికి పర్యాటక శాఖ హోటళ్లతో పాటుగా ఫైవ్ స్టార్ హోటళ్లలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. విద్యార్థులు, విద్యార్థినులకు వేర్వేరుగా హాస్టల్ సదుపాయం ఉందని, ఆసక్తి గలవారు ఈ నెల 21వ తేదీ లోపు ఎస్ఐహెచ్ఎంటీపీటీ.ఓఆర్‌జీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9701343846, 91005 58006, 97004 40604 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్.భార్గవి పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ విధానాలు విడనాడాలి'

బీసెంట్‌రోడ్డు ఎల్ఐసీ కార్యాలయం వద్ద నిరసనలో ఉద్యోగులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ప్రభుత్వ రంగ సంస్థలు, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను విడనాడాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా బుధవారం బీసెంట్ రోడ్డులోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెడుతున్నారని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సంస్థలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమాన్ని మరోసారి చేపడుతోందన్నారు. బీమా ప్రీమియంపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీని తగ్గించాలని డిమాండ్ చేశారు. 3, 4 తరగతుల ఉద్యోగుల నియామకం చేపట్టాలని, నాలుగు సాధారణ బీమా కంపెనీలను విలీనం చేయాలని, పాత పింఛను విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్‌కుమార్, యూనియన్ నాయకులు ఎం.ఎస్.కె.ప్రసాద్, ఇ.వి.తులసీరావు, శ్రీనివాసకుమార్, జగన్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోదారమ్మ తరలివచ్చె.. రైతన్న తరించె..

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పట్టిసీమ ఎతిపోతల (పోలవరం కుడి కాలువ) ద్వారా గోదావరి జలాలు, నగర శివారులోని పవిత్ర సంగమం వద్ద బుధవారం కృష్ణా నదిలో విలీనం అయ్యాయి. రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ఏడాది కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను సకాలంలో అందించి తమను ఆదుకుందని, రెండో ఏడాది కూడా సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం అభినందనీయమన్నారు.

పట్టిసీమ నీటి విడుదల పెంపు

పట్టిసీమ నీటి విడుదలను బుధవారం దశల వారీగా పెంచారు. 22 పంపుల ద్వారా 7,788 క్యూసెక్కులు విడుదల చేశారు. గోదావరి జలాలు కృష్ణా నదిలో విలీనం అయిన క్రమంలో పులిచింతల ప్రాజెక్టు నుంచి తగ్గించారు. ప్రస్తుతం పవర్ హౌస్ ద్వారా 4,000 క్యూసెక్కులు విడుదల చేశారు.

పంట కాల్వలకు 8,980 క్యూసెక్కులు

కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 8,980 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 7,764, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 1,216 క్యూసెక్కుల మేర ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,001, ఏలూరు 1,204, బందరు 1,354, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,205 క్యూసెక్కుల చొప్పున నీటిని ఇస్తున్నారు.

(c) eenadu

మారడం మీ విధి.. మానడం మంచిది

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

▮ అనకాపల్లిలోని పొగాకు నియంత్రణ విభాగానికి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు తీసుకొచ్చారు. స్నేహితులతో విద్యార్థి పొగతాగడం అలవాటు చేసుకుని మానలేకపోవడంతో తల్లిదండ్రులు ఆదేదన చెంది కౌన్సిలింగ్ ఇప్పించారు.

▮ ఎలమంచిలికి చెందిన వ్యక్తికి పొగ తాగే అలవాటు ఉంది. ఇంటో భార్య, పిల్లలు, బంధువులు ఎవరున్నా.. చేతిలో సిగరెట్టు ఉండాల్సిందే.. కుమార్తెకు ఆయాసం రావడంతో ఆసుపత్రికి తీసుకు రాగా ఇంట్లో వదిలే పొగతాగడం వల్ల ఇది పీల్చి ఆయాసం వస్తోందని వైద్యులు చెప్పారు. దీంతో తండ్రి సిగరెట్ తాగే అలవాటు క్రమంగా తగ్గించుకుంటూ వచ్చి ప్రస్తుతం పూర్తిగా మానేశాడు..

మునగపాక మండలం గణపర్తిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న విద్యార్థి

✦ ధూమపానానికి వ్యతిరేకంగా చైతన్య కార్యక్రమం
✦ విద్యార్థులతో సంతకాల సేకరణ

ధూమపానం దురలవాటు పెరుగుతోంది. పెద్దలే కాదు.. పిల్లలు సైతం దీనికి అలవాటు పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారు. సిగరెట్‌తోపాటు పాన్‌పరాగ్, ఖైనీల వాడకమూ చాపకింద నీరులా వ్యాపిస్తోంది. వీటిని అరికట్టేందుకు విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంట్లో భాగంగా జిల్లాలోని 24 మండలాల్లోని మండలానికి మూడు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేస్తారు. ఇందులో ఏడు నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు పరిసర ప్రాంతాల్లో, ఇంటివద్ద పొగ తాగబోమని ప్రతిజ్ఞ చేయించి సంతకాలు సేకరిస్తారు. ఇలా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఎవరు ఎక్కువ సంతకాలు చేయిస్తారో మండలానికి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసినవారికి కలెక్టర్ చేతులమీదుగా ఆగస్టు 15న బహుమతులు అందజేస్తారు. ఈనెల 1 నుంచి ప్రారంభమైన సంతకాల సేకరణ ఈనెల 24 వరకు నిర్వహించనున్నారు.

పొగ తాగేవారితో పాటుగా దీన్ని పీల్చే వారూ అనారోగ్యం పాలవుతున్నారు. ఇటీవల కాలంలో విద్యార్థి దశ నుంచి పొగ తాగే అలవాటు మొదలవుతోంది. దీనిని నివారించడంతోపాటు పెద్దలు, ఇంటోవాళ్లతో పొగతాగే అలవాటు మాన్పించేలా ప్రతిజ్ఞ చేయించడంతోపాటు విద్యార్థులతోనే సంతకాలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంతో కొందరిలోనైనా మార్పు వస్తుందని భావిస్తున్నారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో పొగాకు అమ్మే దుకాణదారురులకు జరిమానా విధిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే వారిపైన చర్యలు తీసుకుంటున్నారు.

మార్పువస్తుంది... పొగ తాగడం వల్ల కలిగే అనర్థాలను సమాజంలోకి తీసుకెళ్లేందుకు విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నాం. బాలలు తమ స్నేహితులు, బంధువులు, కుటుంబసభ్యులు పొగాకు ఉత్పత్తులను వాడబోమంటూ ప్రతిజ్ఞ చేయించి సంతకాలు సేకరిస్తోంది. జిల్లాలో ఈ కార్యక్రమం బాగా జరుగుతోంది. దీని వల్ల చాలావరకు మార్పు వస్తుంది. – డాక్టర్ ఎస్తేర్ రాణి, ఎన్‌సీడీ పీఓ, అనకాపల్లి

న్యాయమూర్తులకు బదిలీలు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: బదిలీల ప్రక్రియలో భాగంగా కాకినాడ నాలుగో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తిగా పని చేస్తున్న ఎం. హరినారాయణ చోడవరం తొమ్మిదో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తిగా రానున్నారు. చోడవరంలో అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఉన్న కె.రత్నకుమార్ విశాఖలోని పన్నెండో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తిగా రానున్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన స్వరం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలకు స్వస్తిచెప్పి కార్మికుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.లోకనాథం కోరారు. వామపక్షాలు, అనుబంధాల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్త బంద్ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ధర్నాలు, మానవహారాలతో నిరసన తెలిపారు. అనకాపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని ఎన్‌డీఏ సర్కారు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌తో కార్మిక వర్గానికి తీరని నష్టం జరిగే ప్రమాదం ఉందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకరరావు, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోయిన్, రాంబాబు, కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

సాగుకు సాఫీగా..

9 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాకు చురుగ్గా పనులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే

ఎన్నో ఏళ్లగా వ్యవసాయ విద్యుత్తు సరఫరాలో లోపాలతో అన్నదాతలు పడుతున్న అగచాట్లు తీరనున్నాయి. గట్టిగా గాలి వీచినా, ఏ ఇబ్బంది వచ్చినా ముందుగా నిలిచిపోయేది వ్యవసాయ విద్యుత్తే. ప్రస్తుతం నిరంతరాయంగా తొమ్మిది గంటలు ఇస్తున్నా ఇక్కట్లు తప్పడంలేదు. కోతలు మానడం లేదు. సరఫరాలో వస్తున్న ఇబ్బందుల దృష్ట్యా అన్నదాతలకు త్రీఫేజ్ సరఫరా ఇచ్చే దిశగా జిల్లాలో పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రతి మండలంలోనూ పనులకు శ్రీకారం చుడుతున్నారు.

రైతులకు స్థిరమైన తొమ్మిది గంటల వ్యవసాయ విద్యుత్తు అందించాలనే లక్ష్యంతో జిల్లాలో రూ. 125.51 కోట్లతో రూరల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ స్ట్రెంగ్తెనింగ్ (ఆర్‌డీఎస్‌ఎస్) పథకంలో పనులు చేపడుతున్నారు. కొత్తఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటివరకు గృహావసరాలకు, వ్యవసాయానికి ఒకే లైనుపై సరఫరా ఇస్తున్నారు. దీనివల్ల ఇబ్బందులు తప్పడం లేదు. రెండింటిని విభజించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫీడర్లు, లైన్ల విభజన, కొత్తగా స్తంభాల ఏర్పాటు చేస్తున్నారు.

జిల్లాలో 43 ఫీడర్లు ఉండగా వీటిలో 13 ఫీడర్ల పనులు పూర్తి చేశారు. 12 ఫీడర్లపై పనులు కొనసాగుతున్నాయి. లోడు ఎక్కువగా ఉన్న 18 ఫీడర్లను రెండు భాగాలు విడదీసి కొత్త వాటిని వేస్తున్నారు. వీటికోసం రూ. 65.20 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశారు. మిగతా రూ. 60.31 కోట్ల విలువైన పనులు చురుకుగా సాగుతున్నాయి.

ఆర్డీఎస్ఎస్ పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు

ప్రయోజనాలివీ...

- వ్యవసాయానికి నిరంతరాయంగా 9 గంటల విద్యుత్తు సరఫరా చేయొచ్చు. లోడు సమస్యలు తగ్గుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇక్కట్లు తీరుతాయి.
- వ్యవసాయ, సాధారణ వినియోగదారులకు విడివిడిగా సరఫరా చేస్తారు.
- గ్రామీణ ప్రాంతాల్లో త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు ప్రత్యేకంగా లైన్లు ఉండటం వల్ల పరిశ్రమల ఏర్పాటుకు ఇబ్బంది ఉండదు.

పనుల వేగవంతం...

విత్తనాలు నాటే సీజన్‌కు పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాం. రైతులకు నాణ్యమైన తొమ్మిది గంటల విద్యుత్తు అందిస్తాం. ట్రిప్పింగ్, లోవోల్టేజీ సమస్యలు పూర్తిగా తగ్గుతాయి. వ్యవసాయ విద్యుత్తు సరఫరా ఏవిధమైన ఆటంకాలు ఉండవు.
– కె.రాజశేఖర్, ఈఈ, ఈపీడీసీఎల్

తొలిపావంచా వద్ద అప్పన్న స్వామికి అలంకరణ

అలుపెరగని భక్తి.. అప్పన్న స్మరణే శక్తి

సంప్రదాయబద్ధంగా గిరి ప్రదక్షిణకు శ్రీకారం

ఈనాడు, విశాఖపట్నం, సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ శుక్ల చతుర్దశిని పురస్కరించుకుని బుధవారం విశాఖ నగరంలోని సింహాచలంలో గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పరథంలో అప్పన్నస్వామి నమూనా విగ్రహాలను అధిష్ఠింప చేశారు. ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు గ్యారేజీ వద్ద రథంలో కొలువైన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈవో కొబ్బరికాయ దిష్టి తీసి రథాన్ని తొలిపావంచా వద్దకు తీసుకువచ్చారు. అక్కడ అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, విశాఖ, విజయనగరం ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, భీమిలి, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, 98వ వార్డు కార్పొరేటర్ నరసింహం, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ రథానికి జెండా ఊపి గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు.

అడివివరం వద్ద పుష్పరథంతో పాటు పాల్గొన్న భక్తులు

★ తొలిపావంచా వద్ద భక్తజనం గోవింద నామస్మరణ చేస్తూ రథంవెంట బయలుదేరారు. నాదస్వర మంగళ వాయిద్యాలు, తప్పెటగుళ్లు, పులివేషాలు, మహిళల కోలాటాలు, జానపద కళారూపాలు పండగ వాతావరణాన్ని సృష్టించాయి.

★ వందలాది మంది పోలీసులు విధుల్లో ఉన్నా ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రద్దీని నియంత్రించడంలో విఫలమయ్యారు. తొలిపావంచా వద్ద రోప్‌పార్టీలు ఏర్పాటు చేయలేదు. కొబ్బరికాయలు కొట్టి బయటకు వచ్చేటప్పుడు సింహాచలం బస్టాండులోకి వెళ్లే మార్గంలో విపరీతమైన రద్దీ ఏర్పడి తోపులాటలు జరిగాయి. రద్దీ మధ్యలోనే ఆర్టీసీ బస్సులను నడపడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. కొట్టిన కొబ్బరికాయలు తరలించేందుకు పొక్లెయిన్‌ను వినియోగించడంపై విమర్శలొచ్చాయి.

అనుకూలించిన వాతావరణం

వాతావరణం అనుకూలించడంతో ఈ ఏడాది గిరిప్రదక్షిణకు వచ్చిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. తొలిపావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టి నడక ఆరంభించిన భక్తులు 32 కిలోమీటర్లు నడక సాగించారు. ఉదయం ఏడు గంటల నుంచే భక్తుల రాక ఆరంభమవ్వగా 9 గంటలకు ఒక మోస్తరుగా తరలివచ్చారు. పది గంటలకు కొబ్బరికాయలు కొట్టడానికి వచ్చే వారి సంఖ్య ఎక్కువైంది. మధ్యాహ్నానికి ఆ పరిసరాలు రద్దీగా మారాయి. అప్పన్న స్వామి నమూన విగ్రహంతో కూడిన పుష్పరథం కదిలే సమయానికి భక్తజనం ఇసుకేస్తే రాలనంతగా చేరుకున్నారు. సాయంత్రమయ్యేసరికి మరింత రెట్టింపుగా తరలివచ్చారు. రాత్రి పది గంటల వరకు తొలిపావంచ నుంచి తరలివస్తూనే ఉన్నారు.

» గతంలో కన్నా ఈ ఏడాది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుమారు 8 నుంచి 10 లక్షల మంది వచ్చుంటారని అంచనా. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారిలో యువత, మహిళలు అధికంగా ఉన్నారు. ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల నుంచి తరలివచ్చారు. సమీప గ్రామాల నుంచి బృందాలుగా కలిసొచ్చి నడక సాగించిన వారే అధికం.

» ఒక్కసారిగా వచ్చిన భక్తులతో సాయంత్రానికి నడక మార్గం కిక్కిరిసింది. రాత్రి ఏడు గంటలు దాటాక మరింత నిండింది. రాత్రి 9 గంటల తర్వాత వచ్చే వారి సంఖ్య బాగా పెరిగింది. దీంతో హనుమంతువాక కూడలి, జోడుగుళ్లపాలెం, వెంకోజీపాలెం, సీతమ్మధార, నరసింహనగర్, కైలాసపురం, మాధవధార ప్రాంతాలు కిటకిటలాడాయి. అర్ధరాత్రి 2 గంటలు దాటినా భక్తుల రద్దీ తగ్గలేదు.

» హనుమంతవాక వచ్చిన భక్తులు జోడుగుళ్లపాలెం, ఎంవీపీ కాలనీ వద్ద సముద్ర స్నానాలు ఆచరించి మళ్లీ నడక కొనసాగించారు. చుట్టూ తిరిగి మళ్లీ తొలిపావంచా వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించి ప్రదక్షిణ ముగించారు.

పుష్పరథం వద్ద అశోక్‌గజపతిరాజు, గంటా శ్రీనివాసరావు, ఎంపీలు శ్రీభరత్, కలిశెట్టి, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

గిరిప్రదక్షిణ ఆరంభించే తొలిపావంచా జనసంద్రాన్ని తలపించింది. ఉదయం పది గంటల నుంచి రాత్రి పది గంటల వరకు అదే పరిస్థితి కొనసాగింది. వేపగుంట, అడవివరం, గోపాలపట్నం రోడ్ల నుంచి ఒకేసారిగా భక్తులు వచ్చారు.

ఏఐ ప్రయోగం

గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులను లెక్కించేందుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తొలిసారి ఏఐ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా నగరంలో ట్రాఫిక్ సిగ్నల్ నిర్వహణకు సంబంధించిన సిటీ ఆపరేషన్ సెంటర్ (సీఎంఎస్) ఏజెన్సీ సహకారంతో కెమెరాలను తొలి పావంచా వద్ద ఏర్పాటు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ముఖ ఆధారిత గుర్తింపుతో భక్తుల సంఖ్యను లెక్కించారు. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కమిషనర్ స్వయంగా పర్యవేక్షించారు. గంటగంటకు పెరిగిన భక్తుల రద్దీని అంచనా వేయడంలో ఈ ప్రయోగం ఉపయోగపడింది.

నడక దారిలో కొట్టిన కొబ్బరికాయలు

వేపగుంట- గోపాలపట్నం మార్గంలో రాత్రి వేళ భారీగా నిలిచిన వాహనాలు

బస్సులోనే పోయిందా.. దొరుకుతుంది

ఆర్టీసీలో ప్రత్యేక విధానం

నర్సీపట్నం, న్యూస్‌టుడే

▮ చోడవరానికి చెందిన సత్యనారాయణ ఇటీవల తన గ్రామం నుంచి ఆర్టీసీ బస్సులో నర్సీపట్నం వచ్చారు. బస్సు దిగే హడావుడిలో పర్సు పడిపోయినా చూసుకోలేదు. అందులో డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ తదితర కార్డులతో పాటు రూ. 10,500 నగదు ఉన్నాయి. ఈలోగా బస్సు వెళ్లిపోయింది. టిక్కెట్‌పై ఉన్న వివరాలతో కండక్టర్‌ను సంప్రదించగా ఆ పర్సు డిపోలో ఉన్నట్లు తెలుసుకొని తిరిగి తీసుకున్నారు.

▮ పాయకరావుపేట నుంచి ఆర్టీసీ బస్సులో అనంత లక్ష్మి నర్సీపట్నం వచ్చి మరో బస్సులో మళ్లీ తన గ్రామానికి వెళ్లిపోయారు. బ్యాగులోని చరవాణి మాత్రం ఎక్కడ వదిలేశారో గుర్తులేదు. ప్రయాణంలో రెండుసార్లు ఫోన్లో మాట్లాడారు. బస్సులో మరిచిపోయి ఉంటానని అందరికి చెప్పడంతో కొందరి సలహాపై డిపో మేనేజరుకు ఫిర్యాదు చేసి పోయిన ఫోను తిరిగి పొందారు.

.. ప్రయాణ హడావుడిలో ఇలా బస్సుల్లో వస్తువులు మరిచిపోవడం సర్వసాధారణం. వీటిని తిరిగి పొందే అవకాశం ఉందన్న విషయం చాలామందికి తెలియదు. ఆర్టీసీలో వీటి కోసం 'లాస్ట్ ప్రాపర్టీ హ్యాండోవర్' విధానం అమలవుతోంది. దీనిని మరింత పక్కాగా అమలుచేయాలని తాజాగా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. పోయిన వాటిపై జనం ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదు. అవి ఎవరికంటయినా పడి అధికారులకు చేరితే తప్పనిసరిగా తిరిగి అందుతాయి.

కండక్టర్ లేదా డీఎంకు తెలియజేయాలి

బస్సుల్లో ఏమైనా మర్చిపోతే కంగారు పడకుండా కండక్టర్ లేదా డిపో మేనేజర్‌కు తెలియజేయాలి. బస్సు టిక్కెట్‌పై కండక్టర్ గురించి తెలిపే గుర్తింపు సంఖ్య ఉంటుంది. దీని ఆధారంగా కండక్టర్‌తోపాటు డ్రైవర్ ఫోను నంబర్లు తెలుసుకోవచ్చు. బస్టాండులో ఎవరిని అడిగినా డీఎం నంబరు చెబుతారు. వీరి ద్వారా సామగ్రి జాడ బయటపడుతుంది. సాధారణంగా బస్సును డిపోకు అప్పగించేటప్పుడు సిబ్బంది లోపల ఎవరైనా ఏమైనా మర్చిపోయారా అని పరిశీలిస్తుంటారు. ఏవైనా దొరికితే వాటిని డిపోలోని ఎర్నింగ్ సెక్షన్‌కు అప్పగిస్తారు. వస్తువులు పోగొట్టుకున్న వారు వచ్చినప్పుడు అన్నింటిని పక్కాగా నిర్ధారించుకుని తిరిగి అందజేస్తారు. ఎప్పటికీ ఎవరూ రాకుంటే వాటిని వేలం వేస్తారు. గత ఏడాది కాలంలో నర్సీపట్నం డిపోలో 37 మంది చేజార్చుకున్న వస్తువులను రికార్డులో నమోదు చేసి వాటిని సంబంధీకులకు అప్పగించామని స్థానిక **డిపో మేనేజర్ ధీరజ్** తెలిపారు.

పీటీఎం 2.0 ప్లకార్డులతో వెంకటనగరం పాఠశాల విద్యార్థులు

తల్లిదండ్రుల సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా 1955 పాఠశాలలు, 134 జూనియర్ కళాశాలల్లో రికార్డు స్థాయిలో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం 2.0) నిర్వహించనున్నట్లు కలెక్టర్ విజయకృష్ణన్ బుధవారం పేర్కొన్నారు. 2,11,781 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. తల్లిదండ్రులు అందరికీ ఆహ్వానాలు పంపామన్నారు. ఇతర శాఖల ద్వారా డాక్యుమెంటేషన్ చేయించి గిన్నిస్ రికార్డు కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. పిల్లల భవిష్యత్తుపై జరిగే చర్చలో తల్లిదండ్రులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. పలు పోటీలతోపాటు తల్లి పేరుతో మొక్క నాటిస్తామని చెప్పారు. జిల్లాస్థాయిలో కార్యక్రమ పర్యవేక్షణకు జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. పండగ వాతావరణంలో జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

హైడ్రోప్రాజెక్ట్ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి మండలం గుజ్జెలిలో హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించి బుధవారం తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా పడింది. ప్రజాభిప్రాయ సేకరణకు సబ్ కలెక్టర్ వస్తున్నారని అధికారులు ఏర్పాట్లు చేశారు. పంచాయతీవాసులు భారీగా చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో సబ్ కలెక్టర్ రావడం లేదని, కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అధికారులు ప్రకటించారు. హైడ్రో ప్రాజెక్టును రద్దు చేయాలనే నినాదంతో ఎంపీపీ నీలవేణి, స్థానిక సర్పంచి అప్పారావు, వైకాపా నాయకులు అక్కడకు చేరుకున్నారు. ఈ ప్రాజెక్టుతో స్థానిక ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పలుమార్లు చెబుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని చెప్పారు. ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. హైడ్రో ప్రాజెక్టుకు వ్యతిరేకంగా చిట్టంవలస గ్రామానికి వెళ్లేమార్గంలో స్థానికులు ఆందోళన చేపట్టారు.

గొంతు తడపని జల్‌జీవన్

జడ్పీ సమావేశంలో ప్రజా ప్రతినిధుల అసంతృప్తి

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, మూడు జిల్లా కలెక్టర్లు హరేంధిర ప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: ఉమ్మడి విశాఖ జిల్లాలో జల్‌జీవన్ మిషన్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వాటి స్థానంలో కొత్తగా ప్రతిపాదించిన గ్రిడ్ పనులను వెంటనే ప్రారంభించాలి. అనంతగిరి, అరకులోయ, మాడుగులలోని కొన్ని గ్రామాలకు వెంటనే తాగునీటి సదుపాయం కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలు భర్తీ చేసి పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం బుధవారం విశాఖపట్నంలో నిర్వహించారు. ఛైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మూడు జిల్లాల కలెక్టర్లు హరేంధిర ప్రసాద్ (విశాఖపట్నం), విజయకృష్ణన్ (అనకాపల్లి), దినేష్‌కుమార్ (అల్లూరి సీతారామరాజు) హాజరయ్యారు. అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల గడుస్తున్నా.. అల్లూరి జిల్లాకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు రాలేదన్నారు. అనంతగిరి మండలంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు విషయమై జిల్లా అధికారులు కనీసం తన దృష్టికి తీసుకురాలేదని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హైడ్రో ప్రాజెక్టు రద్దుకు తీర్మానం చేయాలని అనంతగిరి, అరకులోయ జడ్పీటీసీ సభ్యులు గోవింద, రోహిణి డిమాండ్ చేశారు. వీరికి పలువురు మద్దతునిచ్చారు. ముందుగా గ్రామస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి.. గ్రామస్థుల అంగీకారంతో తదుపరి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు జడ్పీ ఛైర్‌పర్సన్ తీర్మానం చేశారు.

జలవనరులను అభివృద్ధి చేయాలి

మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. ఉమ్మడి విశాఖ జిల్లాల్లో ఆరు ప్రధాన రిజర్వాయర్లను కొన్నేళ్లుగా పట్టించుకోలేదు. వాటి మరమ్మతులు, అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జైకా నిధులతో ప్రారంభించిన పనులు 25 శాతం కంటే తక్కువ ఉన్నవాటిని రద్దుచేసి.. మళ్లీ టెండర్లకు పిలవాలని కోరారు. సచివాలయాల్లోని వ్యవసాయ అధికారులతో పంట రుణాలు, రాయితీలు, అమ్మకాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతగిరి జడ్పీటీసీ సభ్యుడు గోవిందరావు మాట్లాడుతూ చెక్‌డ్యాంల అభివృద్ధికి ఉపాధి హామీ నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతగిరి మండలానికి చెందిన రోగులను, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే.. విజయనగరం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు. దీంతో అత్యవసర వైద్యం అందడంలేదు. విశాఖపట్నం కేజీహెచ్‌కి రిఫర్ చేయాలని గోవిందరావు కోరారు. దీనిపై ఛైర్‌పర్సన్ అంగీకారం తెలుపుతూ కేజీహెచ్‌కి నేరుగా రిఫర్ చేసేలా తీర్మానం చేశారు.

★ గిరిజన ప్రాంతాల్లో చాలావరకు వరి విత్తనాలు అందలేదు. వారికి అవగాహన లేకపోవడం, ఈ-క్రాప్ నమోదు కాకపోవడంతో విత్తనాలు అందడంలేదు. సాధారణ రకాల కంటే.. నేల పరీక్షలు నిర్వహించి అనుకూలమైన రకాలు రైతులకు సరఫరా చేయాలని కోరారు.

★ గతంతో ప్రభుత్వంతో పోల్చుకుంటే.. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల సంఖ్య 2,300 వరకు ఎందుకు తగ్గిందని అనకాపల్లి ఎంపీపీ సూరిబాబు ప్రశ్నించారు. రీసర్వే జరుగుతున్న కారణంగా చాలావరకు హోల్డ్‌లో ఉన్నాయి. ఆధార్‌లో తప్పుల ద్వారానూ లబ్ధిదారులు తగ్గారు. ఈ సమస్య త్వరలో పరిష్కరిస్తామని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు బదులిచ్చారు.

★ అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో ఆదివారం ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి శవపరీక్షలు చేయడం లేదని గవర కార్పొరేషన్ ఛైర్మన్ సురేంద్ర ప్రస్తావించారు. అరకులోయలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా వైద్యులు లేరని, రెండు అంబులెన్సులున్నా.. డ్రైవర్ ఒక్కరే అని సమస్యను సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో త్వరలో అంబులెన్సులు అందుబాటులోకి తీసుకొస్తామని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు.

★ మాడుగుల మండలంలో 12 మంచినీటి పథకాల పనులు ప్రారంభమై చాలాకాలమైనా.. ఇప్పటికీ అవి సాగుతూనే ఉన్నాయి. వాటిని సత్వరం పూర్తిచేయాలని మాడుగుల ఎంపీపీ రాజారాం కోరారు.

★ గ్రామాల అభివృద్ధికి జిల్లా పరిషత్తు నిధులు కేటాయిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యులకు సమాచారం ఇవ్వకపోవడం సరికాదని కోటవురట్ల జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి ప్రస్తావించారు.

★ అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు వెడల్పు పనులు సంవత్సరాల తరబడి జరుగుతుండటంపై జడ్పీటీసీ సభ్యుడు రాంబాబు అసహనం వ్యక్తం చేశారు. స్వయంగా పనులు పర్యవేక్షించి, పూర్తి చేస్తానని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.

20 మంది జడ్పీటీసీ సభ్యుల గైర్హాజరు

జడ్పీ సమావేశానికి వైకాపాకు చెందిన 20 మంది జడ్పీటీసీ సభ్యులు గైర్హాజరు అయ్యారు. దీంతో ప్రతిసారీ వాడివేడిగా జరిగే ఈ సమావేశం ఈసారి సాదాసీదాగా జరిగింది. జిల్లా పరిషత్తుకు చెందిన 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధుల కేటాయింపుల విషయంలో జడ్పీటీసీ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదనే కారణంతోనే వీరంతా కావాలనే సమావేశాన్ని బహిష్కరించినట్లు బాయ్‌కట్ చేసినట్లు తెలిసింది. ఆదివారం అనకాపల్లిలోని ఓ ప్రైవేట్ హాల్‌లో వైకాపాకు చెందిన పలువురు జడ్పీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కాకూడదని అంతర్గత సమావేశం నిర్వహించుకున్నారు. వారు తీర్మానించుకున్న విషయాలను వైకాపా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లగా.. తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. అయినా.. 20 మంది సభ్యులు గైర్హాజరు కాకపోవడం స్థానికంగా చర్చనీయమైంది.

ప్రజా ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

వృద్ధురాలికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ కోరారు. పట్టణంలోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో బుధవారం ఆయన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వచ్చిన వినతులన్నీ పరిష్కరించి తిరిగి అర్జీదారులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. రెవెన్యూ పరమైన సమస్యలు ఎక్కువగా రావడంతో రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. కూటమి నాయకులు పిట్టా శ్రీను, ఊటకోటి రమేష్ నాయుడు, కొఠారు శ్రీనివాసరావు, బొద్దపు శ్రీను తదితరులు పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు ఎమ్మెల్యే నియామక పత్రాలు అందించారు.

96 ఏళ్లు.. అయినా పింఛను రాలేదు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: 'అయ్యా నా వయస్సు 96 సంవత్సరాలు... అయినా నాకు ప్రభుత్వం నుంచి వృద్ధాప్య పింఛను రాలేదు. ఇప్పించి పుణ్యం కట్టుకోండి బాబూ..' అంటూ ఓ వృద్ధురాలు స్థానిక ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను వేడుకుంది. ధర్మవరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యేను ఆమె కలసింది. తన గోడు వినిపించుకుంది. 'నాకు ఎవరూ లేరు.. రాజకీయ నాయకులు తెలియదు. ఎన్నిసార్లు పింఛను కోసం దరఖాస్తు పెట్టుకున్నా రాలేద'ని ఆమె తన బాధను ఎమ్మెల్యేకి వివరించింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ. అయిదు వేలు ఆమెకు తన వంతు సాయంగా అందించారు. వచ్చే నెల నుంచి ఆమెకు పింఛను వచ్చేలా చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

ఆధార్ అనుసంధానంతోనే అన్నదాత సుఖీభవ

మునగపాక, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకం వర్తింపునకు ప్రతీ రైతు తమ పట్టాదారు పాసు పుస్తకానికి ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం సూచించారు. నాగవరం, మల్లవరంలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత సుఖీభవం పథకం వర్తింపునకు రైతు సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దశాబ్దకాలంగా ఆర్‌జీఎల్ 2537 రకం మాత్రమే వేయడం వల్ల భూసారం తగ్గిపోతుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త భవాని, మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్న కుమారి, మల్లవరం సర్పంచి ఇందలి హేమలత పాల్గొన్నారు.

నాగవరంలో రైతులకు సూచనలు చేస్తున్న ఏడీ,శాస్త్రవేత్తలు

పేద కుటుంబానికి రూ.8175 విద్యుత్తు బిల్లు

బిల్లును చూపిస్తున్న నర్సింగరావు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వెదురువాడలో పేద కుటుంబానికి చెందిన వియ్యపు నర్సింగరావుకు రూ.8175 విద్యుత్తు బిల్లు రావడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనవరి నెలలో విద్యుత్తు మీటర్ మార్చారని, అప్పటివరకు నెలకు రూ. 300 చొప్పున బిల్లు వచ్చేదని బుధవారం విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు సంస్థ అధికారులను సంప్రదిస్తే రూ. 550 కడితే సరిపోతుందని చెప్పారని, ఇప్పుడు ఏకంగా రూ.ఎనిమిది వేల పైన బిల్లును పంపించి.. కట్టకుంటే కనెక్షన్ తొలగిస్తామని బెదిరిస్తున్నట్లు వాపోయాడు. ఒక ఫ్యాను, టీవీ, రెండు బల్బులు తప్ప ఇంట్లో ఏమిలేవని తెలిపారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు.

మహిళా ఉద్యోగుల ఆనంద నిలయంగా బ్రాండిక్స్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల ఆనంద నిలయంగా బ్రాండిక్స్ సంస్థ నడిపిస్తున్నట్లు ఆ సంస్థ భారతీయ భాస్వామి దొరస్వామి తెలిపారు. బ్రాండిక్స్ పరిపాలన భవనంలో బుధవారం సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం జరిగింది. దీనిలో పాల్గొన్న దొరస్వామి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. భద్రతా విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. వేతనాల చెల్లింపు, భవిష్యనిధి, భోజనం వంటి అంశాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏటువంటి ఇబ్బందులు ఉన్నా పోర్టల్ ద్వారంలో తాను ఉంటానని దొరస్వామి వారికి హామీ ఇచ్చారు. పరిపాలన విభాగానికి చెందిన శ్రీరామ్, నాయుడు, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న దొరస్వామి

ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ

మునగపాక, న్యూస్‌టుడే: వాడ్రాపల్లిలో ఉపాధి హామీ పథకం కింద 2024-25లో చేపట్టిన పూడికతీత పనులు, సిమెంటు రోడ్లు, గృహ నిర్మాణాలను సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసింది. దీనిపై పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్థులు, ఉపాధికూలీలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచి సర్పంచి నూకరాజు మాట్లాడుతూ ఉపాధి పథకంలో కూలీలకు వారాలు తరబడి సొమ్ము మంజూరు చేయలేదన్నారు. సామాజిక తనిఖీ డీఆర్‌పీ మధు మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలను వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. ఏపీఓ శివ, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచి నూకరాజు

పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలకు 100 మీటర్ల సమీపంలో పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ ఎస్సై రవికుమార్ తెలిపారు. కొప్పాకలోని పాఠశాల సమీపంలో పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న దుకాణదారులకు రూ.200 చొప్పున జరిమానా విధించారు. పాఠశాల సమీపంలో పొగాకు ఉత్పత్తులు అమ్మరాదన్నారు. బుధవారం ఐదు దుకాణదారులకు జరిమానా విధించారు.

నేడు వ్యవసాయ విద్యుత్తు వేళల మార్పు

అనకాపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం ఎలమంచిలి, ఎస్.రాయవరం మండలాల్లో వ్యవసాయ రంగానికి సరఫరా చేసే విద్యుత్తు వేళలు మార్పు చేసినట్లు ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీర్ జి.ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు సరఫరా అంతరాయం ఉంటుందన్నారు. సాయంత్రం అయిదు నుంచి అర్ధరాత్రి గంటల వరకు అదనంగా సరఫరా చేస్తామన్నారు.

ప్రణాళికాబద్ధంగా పంచాయతీల అభివృద్ధి

డీపీఆర్‌సీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి

కశింకోటలో మాట్లాడుతున్న డీపీఆర్‌సీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి

కశింకోట, న్యూస్‌టుడే: పంచాయతీలను ప్రణాళికా బద్ధంగా, సమష్టిగా అభివృద్ధి చేయాలని డీపీఆర్‌సీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి సూచించారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ పథకం 2.0 కార్యక్రమంలో భాగంగా పంచాయతీల సాంకేతిక ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పంచాయతీలో కావలసిన డేటా సేకరించాలన్నారు. రిసోర్స్ పర్సన్లు అభిషేక్, మణికంఠ పంచాయతీల అభివృద్ధిపై పలు తదితర అంశాలపై శిక్షణనిచ్చారు. ఎంపీడీవో వంగలపూడి రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో తోటరావు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎస్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

తోటాడ, వాడ్రాపల్లిలో వైభవంగా గిరి ప్రదక్షిణ

మునగపాక, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి సందర్భంగా తోటాడ, వాడ్రాపల్లిలో బుధవారం గిరి ప్రదక్షిణ చేశారు. తోటాడలో ఆదినారాయణస్వామి రాజయోగాశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఓంకార పీఠం నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ త్రిమూర్తుల ఆలయం, పాటిపల్లి కాలనీ, వరాహ నరసింహస్వామి ఆలయం, కాకరాపల్లి, నారాయుడుపాలెం, తోటాడ మీదుగా ఆదికిలోమీటర్లు సాగింది. ట్రస్టీ సూరిశెట్టి షణ్ముఖ్ కుమార్ పర్యవేక్షణలో ఓంకార నాదం ఆలపిస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. గురువారం మధ్యాహ్నం ఓంకార పీఠంలో అన్నసమారాధన చేస్తామని నిర్వాహకులు తెలిపారు. వాడ్రాపల్లిలో వినాయకకోవెల నుంచి ప్రారంభించిన గిరి ప్రదక్షిణ పెదరామస్వామి, చినరామస్వామి కోవెల, ఉన్నతపాఠశాలమీదుగా సాగింది.

తోటాడలో గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

కొండపై వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. పెదరామస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పెంటకోటేశ్వర్ రామకోటిసాయినాయుడు ఆధ్వర్యంలో జరిగిన గిరిప్రదక్షిణలో సర్పంచి కాండ్రేగుల నూకరాజు, మళ్ల నరసింగరావు, శేషు, వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

ఆరు గ్రావెల్ ట్రాక్టర్ల పట్టివేత

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని సారిపల్లిపాలెం సమీపంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. సీఐ కె.కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. జానకయ్యపేట సమీపం నుంచి గ్రావెల్ తవ్వి వాహనాల్లో తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో సీఐ ఆధ్వర్యంలో దాడిచేసి పట్టుకున్నారు. వీటిపై కేసు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేశామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దార్‌కు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు.

తులసీరావు సేవలు చిరస్మరణీయం

పెందుర్తి, న్యూస్‌టుడే: పాడిరైతుల మేలు కోసం విశాఖ డెయిరీ మాజీ ఛైర్మన్ దివంగత ఆడారి తులసీరావు చేసిన సేవలు చిరస్మరణీయమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు అన్నారు. విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో ఆనందపురం రోడ్డులోని సింహాద్రినగర్ బల్క్ మిల్క్ కేంద్రం వద్ద బుధవారం నిర్మించిన తులసీరావు విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్, ఎలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఇతర నాయకులు శరగడం శంకర్రావు, జోషి, బడేటి రవి, వేగి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఇతర నాయకులు

ఘనంగా పవిత్రోత్సవాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని దేముడుగుమ్మం వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య వాగ్గేయ వరదాయని సభ్యులు నిర్వహించిన కోలాటం, భక్తి సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో మూర్తి పాల్గొన్నారు.

అనకాపల్లిలో పంచామృతాభిషేకాలు నిర్వహిస్తున్న పూజారులు

ఉద్యోగమేళాలో 89 మంది ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరోలో బుధవారం ఉదయం నిర్వహించిన ఉద్యోగ మేళాలలో ప్రాథమికంగా 89మంది ఎంపికైనట్లు విభాగం డిప్యూటీ చీఫ్ కె.దొరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 217మంది నిరుద్యోగులు హాజరయ్యారన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, కోటక్ మహీంద్ర, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ బ్యాంక్, హెల్త్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, మెడ్‌ప్లస్ వంటి సంస్థల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేశారని పేర్కొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్ట్‌గేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం. తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్. జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్ @ శ్రీ నవోదయ Jr. కాలేజ్, గురుద్వార్ మరియు ICAS App.లో క్లాసులు Ct: J. శ్రీనివాస్ 9966666659, 9441389808.

REAL ESTATE

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North- East Corner Building for Sale. Ready to Move. 121 Sq.Yds. (Cellar+ G+1) 60 Ft., Double Rd., Facing. Prime Location at Atchutapuram ✆ 9885824528.

GENERAL

Individual House for Sale. S/F 210 Sq.Yds. @ 75 Lakhs at Tirumala Nagar, Vadlapudi "Roadpottu". No Brokers Pls. Ph: 9014242146.

TO LET

COMMERCIAL

MADHURAWADA

1740 Sft commercial space for rent at 3rd floor, MJR Residency, HIG-34, HB Colony, PM Palem Main Road, Vsp. Ph:9177401993.

GENERAL

Commercial Warehouse (3500 Sq.Ft) for rent in Thalavalsa, Visakhapatnam all amenities. Ph: 9440878300/ 7981741475.

JOBS

Wanted Experienced Marketing Executives. Working Place Cajuwaka. Salary Negotiable. Whatsapp: 9346519358, 9346410329.

RECRUITMENT
Special Invitation to Retired Government / Private Employees.
One of World Largest Corporate Company Requires for Operations in Vizag
Part Time / Full Time
Age: above 50 only.
• Salary: 6,00,000/- pa. • Huge Incentives
• International & Domestic Family Trip • Direct Company Offer
• Monthly Pension • Family Medical Benefit • Flexible Work Timings
Call between 10AM to 7PM HR Ph: 93925 83011, 73824 64473.
CAD LABS, # 58-14-50/1/1, Aishwarya Towers, R&B Jn., Nr. NAD Kotha Road, Vizag.

దొండపర్తి శ్రీకన్య థియేటర్ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (12 గం॥ డ్యూటీ) 14,000/- కావలెను. Age: 50 లోపు, Spot Joining. ✆ 97034 65118.

AP రియల్ ఎస్టేట్‌లో 26 సం॥లు అనుభవం కల్గిన భూమాత గ్రూపులో పనిచేయుటకు ఫుల్/ పార్ట్ టైమ్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. జీతం+ ఇన్సెంటివ్. ఫోన్. 7032871499.

శ్రీసిటీలో ప్రముఖ MNC చాక్లెట్ తయారీ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్ కావలెను. 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం రూల్ 61A ప్రకారం సేఫ్టీ ఆఫీసర్ నియమించబడును. అర్హత : B.Tech, డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మరియు తగిన అనుభవం కలిగి ఉండవలెను. అర్హత అనుభవాన్ని బట్టి Salary నిర్ణయించబడును. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి అర్హత మరియు అనుభవం గలవారు ఈ క్రింది MAIL IDకి మరియు ఆఫీసు చిరునామాకు BIO-DATA పంపగలరు. bhaskar.rao@mdlz.com. Mondelez India Foods Pvt. Ltd. (Formerly Cadbury India Ltd) 6055, Central Express Way Sector-25, Sri City, Tirupati District. 517646.

ACCOUNTING

Hotel @ Gajuwaka, Autonagar needs Hotel Industry Exp. Sr. Accounts/ Asst. Accounts/ Clerks. Send resume WhatsApp: 9392900617.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

840 కేజీల గంజాయి స్వాధీనం

పట్టుబడ్డ గంజాయి మూటలు, నిందితులతో ఎస్పీ తుహిన్‌సిన్హా, సిబ్బంది

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి కర్ణాటకకు బొలెరో వాహనంలో తరలిస్తున్న 840 కేజీల గంజాయిని నక్కపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా తన కార్యాలయంలో బుధవారం విలేకరులకు ఈ వివరాలు వెల్లడించారు. నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం కూడలి వద్ద బుధవారం సీఐ కుమారస్వామి, ఎస్సై, సన్నిబాబు తమకు అందిన కచ్చితమైన సమాచారం ప్రకారం తనిఖీలు నిర్వహించారు. బొలెరో వాహనంలో తరలిస్తున్న 840 కేజీల గంజాయి మూటలు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం మామిడిపాలెం గ్రామానికి చెందిన సుక్రీ అర్జున్, ఇతని స్నేహితుడైన రోలుగుంట మండలం పెద్దపేట గ్రామానికి చెందిన కొదమ నాగరాజు, పాంగీ అర్జునరావు, చింతపల్లి మండలం డేగలపాలెంకి చెందిన వంతల సురేష్‌లతో కలసి ఒడిశాలోని జనబ ప్రాంతంలో గంజాయి కొనుగోలు చేశారు. అక్కడి నుంచి దారకొండ మీదుగా చింతపల్లికి వాహనంలో తీసుకొచ్చి, మనుషులతో కొండ మార్గంలో మోయించి ఇక్కడి చెక్‌పోస్టు దాటాక వాహనంలో గంజాయిని తరలించగా నక్కపల్లి వెదుళ్లపాలెం కూడలి వద్ద పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. గంజాయి తరలిస్తున్న పాంగి అర్జునరావు, వంతల సురేష్, కౌసర్ల దివాకర్, ఎలమంచిలి రమణలను అరెస్ట్‌చేసి 840 కేజీల గంజాయి, బొలెరో, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సుక్రీ అర్జున్, కొదమ నాగరాజులను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు దేవ ప్రసాద్, మోహనరావు, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జన్నవరం పెద్దేరు నదిలో మునిగి వ్యక్తి మృతి

మృతిచెందిన చౌడువాడ సన్యాసిరావు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: జన్నవరం పెద్దేరు నదిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు ప్రకారం.. కోటపాడు మండలం చౌడువాడ గ్రామానికి చెందిన చౌడువాడ సన్యాసిరావు(37) జన్నవరం గ్రామంలో బంధువుల్లో ఒకరి అంతిమసంస్కారాలకు వచ్చి పెద్దేరు నదిలో స్నానానికి దిగారు. నదీ ప్రవాహానికి ఆయన గల్లంతయ్యారు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టడంతో మృతదేహం బయటపడింది. మృతుడికి కుమారుడు, కుమారుడు ఉన్నారు. ఘటనపై అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పడవ ప్రమాదంలో మత్స్యకారుడు..

అర్జున్ (పాత చిత్రం)

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వెంకటనగరం సముద్ర తీరంలో పడవ కింద పడి మత్స్యకారుడు మృతి చెందాడు. గ్రామస్థులు, సర్పంచి వంకా రమణ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మేరుగు అర్జున్ (38) సహచరులతో కలిసి మంగళవారం సముద్రంపై చేపలవేటకు వెళ్లాడు. వేట అనంతరం తిరిగి ఒడ్డుకు వస్తుండగా భారీ కెరటాల తాకిడి వీరు ప్రయాణిస్తున్న బోటు బోల్తా పడింది. ప్రమాదవశాత్తు అర్జున్ పడవ కింద పడిపోయాడు. శరీర భాగాలు నలిగిపోయి తీవ్రగాయాలైన ఆయనను తుని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం బుధవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై బాధితుని బంధువులు పాయకరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అర్జున్ భార్య క్యాన్సర్‌తో బాధ పడుతోంది. ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వీరంతా చిన్నపిల్లలు. పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆటో బోల్తా.. యువతి దుర్మరణం

సబ్బవరం, న్యూస్‌టుడే: పినగాడి-కె.కోటపాడు మార్గంలో ఆటో బోల్తా పడి ఓ యువతి మృతి చెందినట్లు సీఐ ఆర్.రామచంద్రరావు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరంలోని ఓ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నుంచి బుధవారం సింహాచలం అప్పన్నస్వామి గిరి ప్రదక్షిణకు ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు ఆటోలో బయలుదేరారు. వీరంతా తొలుత సబ్బవరం మండలం అయ్యన్నపాలెం సమీప రైవాడ కాలువ వద్దకు వచ్చారు. అక్కడ స్నానం చేశాక సింహాచలం వెళ్లేందుకు తిరుగుముఖం పట్టారు. అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీ సమీపంలో అడ్డొచ్చిన పామును తప్పించబోయి వీరు ప్రయాణిస్తున్న ఆటో ఓ చెట్టును బలంగా ఢీకొంది. ఈ ఘటనలో అనంతగిరి మండలం తట్టవలస గ్రామానికి చెందిన సారా శాంతి (22) కింద పడడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పరవాడ మండలం దలాయిపాలేనికి చెందిన సీహెచ్ నరేంద్ర, విజయనగరానికి చెందిన కె.రాజ్యలక్ష్మి, కె.ధనలక్ష్మి, అనంతకుమార్ గాయపడ్డారు. వీరంతా మూగ, చెముడు గల దివ్యాంగులు. వారిని 108 అంబులెన్సులో కేజీహెచ్‌కు తరలించారు. ఆటోడ్రైవర్ పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.


ఘటనా స్థలంలో శాంతి మృతదేహం

భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్టు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: భార్య ఆత్మహత్య కేసులో భర్తను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు అచ్యుతాపురం ఎస్సై సుధాకరరావు తెలిపారు. రాంబిల్లి మండలం లాలంకోడూరుకు చెందిన రుత్తల హేమలక్ష్మి, రుత్తల శ్రీనులకు పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. శ్రీనుకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని అనుమానించి భార్య మానస్తాపానికి గురై ఈనెల ఆరున గడ్డి మందు తాగింది. చికిత్స పొందుతూ మంగళవారం విశాఖలోని ఆసుపత్రిలో మృతిచెందింది. భార్యను వేధించి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమయ్యాడనే కారణంతో మృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	86	75
లైవ్	108	95
డ్రెస్డ్	157	160
స్కిన్‌లెస్	178	170

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **సోలోబోయ్,** రామచంద్ర: **మారన్,** శ్రీసత్య: **3బీహెచ్‌కే** సత్యనారాయణ స్క్రీన్-1: **కన్నప్ప,** స్క్రీన్-2: **జురాసిక్ వరల్డ్,** వెంకటేశ్వర: **కుమారి 21ఎఫ్,** పర్తిసాయి: **కుబేర,** షిర్డిసాయి: **తమ్ముడు,** **అచ్యుతాపురం:** స్క్రీన్-1: **కుబేర, కన్నప్ప,** స్క్రీన్-2: **తమ్ముడు**

విద్యార్థి దశ నుంచి ఎన్నికల విధానంపై అవగాహన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచి ప్రతిఒక్కరూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని తెదేపా మండల శాఖ మాజీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు తెలిపారు. పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూలులో బుధవారం విద్యార్థుల కేబినెట్ ఎన్నికలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల విధానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపల్ ఎం.మాణిక్యాలరావు, వైస్ ప్రిన్సిపల్ రమణ, డీన్ మనీష్, లక్ష్మీకాంతం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై మొక్కజొన్న విత్తనాలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: పాడి రైతులందరూ పశుగ్రాసం పథకాన్ని వినియోగించుకోవాలని పశు వైద్యాధికారిణి హరిప్రియ కోరారు. బాపిరాజు కొత్తపల్లిలో బుధవారం పశుగ్రాస సాగు ప్రాధాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్న, జొన్న వంటి విత్తనాలను రాయితీపై అందిస్తున్నామన్నారు. తెదేపా మండల శాఖ అధ్యక్షులు పెట్ల లింగన్ననాయుడు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా లోవకుమారి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా అచ్యుతాపురం మండలానికి చెందిన తొట్టా లోవకుమారిని నియమించారు. ఈమేరకు బుధవారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వైస్ ఛైర్మన్‌గా వీరభద్రరావు, సభ్యులుగా ధర్మాల వరహా గోవిందరెడ్డి, జోగారపు చంద్రశేఖర్, సూరిశెట్టి అప్పలనాయుడు, బద్ది వెంకటరమణ తదితరులను నియమించారు.

అ వీ ఇ వీ

నేడు హోంమంత్రి అనిత పర్యటన

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: అడ్డురోడ్డులోని నక్కపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం సందర్శించనున్నారని పోలీస్ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యాలయంలో సీసీ కెమెరాల ఆపరేటింగ్ సిస్టమ్ ప్రారంభంతో పాటు, పోలీస్ స్టేషన్లకు అందించే ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాలను ప్రారంభిస్తారని తెలిపారు.

తెదేపా కార్యకర్త మృతికి సంతాపం

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఊడేరు పంచాయతీ శివారు అల్లిఖానుడుపాలెంలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొవ్వెల శామ్యూల్ (23) మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ తరపున అండగా ఉంటామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్రి బాబీ, క్లస్టర్ ఇన్‌ఛార్జి బత్తుల రమేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎలమంచిలి గ్రామీణం: బయ్యవరం, పద్మనాభరాజుపేట, పులపర్తి గ్రామాలకు గురువారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్, ఏఈ కనకరాజు తెలిపారు.

అచ్యుతాపురం మండలంలో..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: బ్రాండిక్స్ 220 కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఈఈ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. కొండకర్ల విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 11న ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు కొండకర్ల కూడలి, యర్రవరం, ఉప్పవరం, మళ్లవరం, నరేంద్రపురం, ఎం.జగన్నాథపురం గ్రామాలకు సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

పాయకరావుపేట, ఎస్.రాయవరం: పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం, పాల్తేరు, అంకంపేట, చిన నర్సాపురం, ఎస్.రాయవరం మండలం పెట్టుగోళ్లపల్లి, రామయ్యపట్నం, నీలాద్రిపురం, తిమ్మాపురం-అడ్డురోడ్డు, కోనవానిపాలెం, కొరుప్రోలు, పెదగుమ్ములూరు, పెద బోదిగల్లం, రామకృష్ణాపురం, పెదదొడ్డిగల్లు, సారిపల్లిపాలెం గ్రామాలకు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ రాజశేఖర్ తెలిపారు.

తప్పులు లేకుండా ఓటర్ల జాబితాలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తప్పులులేని ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలని తహసీల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో బుధవారం బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ శాంతిభూషణరావు, వీరవాణి పాల్గొన్నారు.

నీటి నిల్వతో వ్యాధుల ముప్పు

అనకాపల్లి, కొత్తూరు (అనకాపల్లి): వర్షాకాలంలో ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే డెంగీ వ్యాధి సోకే ప్రమాదం ఉందని ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టరు జయదీప్ తెలిపారు. గవరపాలెం, దేముడుతోట ప్రాంతాల్లో బుధవారం డెంగీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకులు బీఎస్ఎంకే జోగినాయుడు, బొడ్డేడ మురళి, సూరిశెట్టి రాముడు పాల్గొన్నారు. కొత్తూరు పంచాయతీ రామాపురం మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ ప్రతినిధులు ఎన్. రామమూర్తి, శిరీష విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు డెంగీ నివారణపై అవగాహన కల్పించారు.

పాడి రైతులకు రూ. మూడు కోట్ల బోనస్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పాడి రైతుల విశ్వాసాన్ని నమ్మకాన్ని పొందేలా హెరిటేజ్ డెయిరీ ఉద్యోగులు పనిచేయాలని జోనల్ మేనేజర్ వి.దివాకరరావు కోరారు. అచ్యుతాపురంలోని జోనల్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించిన ఆయన వివిధ జోన్ల నుంచి వచ్చిన మేనేజర్లతో సమావేశమయ్యారు. ఈ ఏడాది రూ.3.26కోట్లు బోనస్‌గా పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రాంతీయ మేనేజర్ పి.తులసీనాయుడు, కూండ్రపు శేషు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జోనల్ మేనేజర్ దివాకరరావు

అంగన్‌వాడీల్లో తీరనున్న గ్యాస్ కష్టాలు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే

అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట తయారీకి ఉపయోగించే గ్యాస్ సిలెండర్ కష్టాలు త్వరలో తీరనున్నాయి. ఇందుకోసం కూటమి ప్రభుత్వం కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఇప్పటివరకు ఉన్న గ్యాస్ స్టవ్‌ల ద్వారా వంట చేసే విధానం స్థానంలో ఇండక్షన్ స్టవ్‌లు అందజేసేందుకు ఐసీడీఎస్ అధికారులు చర్యలు చేపట్టారు. తద్వారా గ్యాస్ బిల్లుల బాధలకు చెక్ పెట్టనున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

కేంద్రాల్లో మౌలిక వసతులకు రూ. లక్ష నిధులు..: పలు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రహరీలు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి వసతులు లేవు. ఈ ఇబ్బందులను తీర్చేందుకు పూర్తిస్థాయి వసతులు కల్పించేందుకు శిశుసంక్షేమ శాఖ ప్రత్యేక నిధులు కేటాయించేందుకు చర్యలు చేపట్టింది. ఒక్కో కేంద్రానికి రూ.లక్ష చొప్పున నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించనున్నారు.

జిల్లాలో తొమ్మిది ప్రాజెక్టుల పరిధిలో 1908 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. సుమారు 1864 మంది కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. మూడు నుంచి ఆరేళ్లలోపు వయసు చిన్నారులు 26,340 మంది ఉన్నారు. వీరికి వంట ఖర్చు నిమిత్తం ఒక్కో చిన్నారికి రోజుకు 50 పైసలు చొప్పున అందిస్తున్నారు. సగటున నెలకు రూ.450 మాత్రమే సిబ్బందికి ఇచ్చేవారు. దీంతో అప్పులు చేసి గ్యాస్ సిలిండర్లు విడిపించి చిన్నారులకు వంటచేసి ఆహారం అందించే పరిస్థితి ఉండేది. ఈ విధానానికి పూర్తిగా స్వస్తి పలికి విద్యుత్తు ద్వారా పని చేసే ఇండక్షన్ స్టవ్‌లు అందుబాటులోకి తెస్తున్నారు. వీటితోపాటు వంట సామగ్రి పంపిణీకి అధికారులు సిద్ధం చేశారు.

> **ప్రతిపాదనలు పంపించాం..:** నక్కపల్లి ప్రాజెక్టు పరిధిలో అన్ని కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు అందజేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. వంట సామగ్రి వచ్చిన వెంటనే సిబ్బందికి పంపిణీ చేసి గ్యాస్ సిలిండర్ ఛార్జీలు ఇబ్బందులు తొలగిస్తాం. - శ్రీవిద్య, ప్రాజెక్టు అధికారిణి, నక్కపల్లి

ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ పేర్కొన్నారు. సిరసపల్లిలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. సిరసపల్లి, గొలగాం గ్రామానికి చెందిన ఆరుగురుకు సీఎం సహాయ నిధి చెక్కులు రూ. లక్షలు పంపిణీ చేశారు.

గొలగాంలో చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పీలా

రాంబిల్లి, అచ్యుతాపురం, ఎలమంచిలి గ్రామీణం: ఎలమంచిలి మండలం పద్మనాభరాజుపేట, రాంబిల్లి మండలం జెడ్.చింతువ శివారు కొండవారిపాలెంలలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు.తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, నేతలు ఇత్తంశెట్టి సత్యనారాయణ, లాలం భరత్, ఎరిపల్లి టిట్టి, ఎరిపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు. ఎడీసీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పతివాడ చిన్నయ్యనాయుడు, మండలపార్టీ అధ్యక్షులు పీలా తులసీరామ్ ఉప్పవరం, యర్రవరం గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు.

కొండవారిపాలెంలో ప్రగడ, తెదేపా నాయకుల ప్రచారం

పాయకరావుపేట: పట్టణంలోని దుర్గానగర్‌లో తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్ ఇంటింటికి వెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, నేతలు పెదిరెడ్డి చిట్టిబాబు, రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: టి.సిరసపల్లిలో మండల తెదేపా అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ఇంటింటికీ తిరిగారు. జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బీసూకర్ల శ్రీనివాసరావు, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ దొడ్డి నాగభూషణం పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: జోయపాడులో మండల తెదేపా అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.

నర్సింగరావుపేటలో రహదారి నిర్మాణం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నర్సింగరావుపేటలోని సాయిబాబా మందిరం వద్ద రహదారి నిర్మాణ పనులు చేపట్టడంతో సమస్య తీరింది. ఈ ప్రాంతంలో తారురోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యంతో పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో వచ్చిన వార్తకు స్పందించి జీవీఎంసీ అధికారులు తారురోడ్డు పనులు చేపట్టారు. సమస్య పరిష్కరించేలా కూటమి ప్రభుత్వ హయాంలో చర్యలు తీసుకున్నారు. ఈ పనులను జనసేన నాయకులు ఆళ్ల రామచంద్రరావు, భరిణికాన రాము పరిశీలించారు.

నర్సింగరావుపేటలో తారురోడ్డు నిర్మాణ పనులు

జగన్ బొమ్మ తొలగింపు

అనకాపల్లి గ్రామీణం: గొలగాంలోని ఆయుష్మాన్ భారత్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రవేశ ద్వారం వద్ద జగన్ బొమ్మను నవరత్నాల లోగోను ఎట్టకేలకు వైద్య సిబ్బంది తొలగించారు. గత నెల 19న 'ప్రభుత్వం మారినా.. మారని పాలకులు తీరు' అనే శీర్షికతో 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి నవరత్నాల పేరుతో ఉన్న లోగో, జగన్ బొమ్మ కనిపించకుండా చేశారు.

వైభవంగా బాలరాముని విగ్రహం ఊరేగింపు

మునగపాక, న్యూస్‌టుడే: అయోధ్యలో ప్రతిష్ఠించనున్న బాలరాముని విగ్రహాన్ని బుధవారం మునగపాకలో ఊరేగించారు. ముందుగా అయ్యప్పస్వామి ఆలయప్రాంగణంలో బాలరాముని దర్శనం కల్పించారు. సాయంత్రం మండలంలోని రామాలయంలో బాలరాముని విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. అయోధ్య బాలరాముని ట్రస్టు ఛైర్మన్ చల్లా శ్రీనివాసరావు, లా కళాశాల కరస్పాండెంట్ పోతల కోట వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు (అనకాపల్లి): కన్యకాపరమేశ్వరి అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మూలమూర్తిని విశేషంగా అలంకరించి, పూజలు చేశారు. బొండద ప్రమీల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం చేశారు.

నేడు సత్తమ్మతల్లి జాతర

నక్కపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో పేరొందిన చినదొడ్డిగల్లు సత్తమ్మతల్లి జాతర గురువారం నిర్వహిస్తున్నారు. దశాబ్దాల తరబడి ఈ అమ్మవారికి ఏటా ఆషాడంలో వేడుకలు చేయడం ఆనవాయితీ. ఆలయం వద్ద సీఐ కె.కుమారస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట

పాయకరావుపేట, కోటవురట్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేయాలని పేట ఎంపీడీఓ జయప్రకాశరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుపర్చాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వర్మ, సూపరింటెండెంట్ కృష్ణవర్మ, వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కోటవురట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీల అభివృద్ధి సూచికలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్ నిర్వహించారు. ఈఓఆర్డీ రఘురాం, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

ఉడ్‌పేట యూనియన్ బ్యాంకు వద్ద ఆందోళన

కోటవురట్లలో ర్యాలీ

నక్కపల్లిలో..

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

లక్ష్మీదేవిపేట, కొత్తూరు (అనకాపల్లి), అచ్యుతాపురం, ఎస్.రాయవరం,న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం అచ్యుతాపురంలో భారీ ర్యాలీ, మానవహారం జరిగింది. మోదీ మాస్కు ధరించిన వ్యక్తికి నమస్కరించి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి 44 చట్టాలను అమలులోకి తీసుకురావాలని వినూత్నంగా విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ నాయకులు రొంగలి రాము, సోమునాయుడు, కర్రి అప్పారావు, బుద్ద రంగారావు పాల్గొన్నారు. ఎస్.రాయవరంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి పట్టణంలోని ఉడ్‌పేట యూనియన్ బ్యాంకు వద్ద బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టారు. యూనియన్ బ్యాంకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాండ్రేగుల హరికృష్ణ, ఏరియా ఇన్‌ఛార్జి శరగడం శ్రీనివాస్, ట్రెజరర్ జగదీష్, తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలో ర్యాలీ జరిగింది.

కోటవురట్ల, ఎలమంచిలి, మునగపాక, రాంబిల్లి, కశింకోట, నక్కపల్లి: సీఐటీయూ ఆధ్వర్యంలో పలు సంఘాలు ఎలమంచిలి పాత జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించాయి. మునగపాక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా, అంగన్‌వాడీ ధర్నా చేపట్టారు. రాంబిల్లిలో ఆధ్వర్యంలో పలు రంగాల కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. నావికా స్థావరం ప్రధాన ద్వారం వద్ద రాస్తారోకో చేశారు. వివిధ ప్రజాసంఘాలు కశింకోటలో భారీ ర్యాలీ నిర్వహించాయి. నక్కపల్లిలో వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయం తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న కార్యదర్శి కుమార్‌రాజా

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజా బుధవారం తనిఖీ చేశారు. పుస్తకాలు, పరిసరాల పరిశుభ్రతను చూశారు. గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలమంచిలి శాఖాగ్రంథాలయం గ్రంథాలయాధికారి వి.ఆనంద్, వి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహారం అందజేత

పాయకరావుపేట: పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు బుధవారం పోషకాహారం అందించారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వారికి ఆహారం పంపిణీ చేశారు. ప్రతి నెలా 9వ తేదీన కొనసాగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ, దాసరి ప్రదీప్, రాయపూడి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం అందిస్తున్న సభ్యులు

సీనియర్ సిటిజన్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ప్రసాద్

పాయకరావుపేట: పేట సీనియర్ సిటిజన్ల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎంపికైంది. సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరీపతి అధ్యక్షతన పేటలో బుధవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. పేట సంఘం అధ్యక్షుడిగా విశ్రాంత అడిషనల్ ఎస్పీ బీడీవీవీ ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గణసాల వెంకటేశ్వరరావు, కోశాధికారిగా సత్యనారాయణ ఎంపికయ్యారు.

చూచుకొండలో ఉచిత నేత్ర పరీక్షలు

మునగపాక: చూచుకొండ షిర్డిసాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వనివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి బుధవారం ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య సహాయకురాలు దుర్గాభవాని 106మందిని పరీక్షించారు. క్యాంపు కోఆర్డినేటరు అశ్విన్‌కుమార్, మేనేజరు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలలకు పండగొచ్చె..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ఏర్పాట్లు చేశామని మండల విద్యాశాఖాధికారి దేవరాయల్ తెలిపారు. పాఠశాలలో జరిగే పండక్కి విద్యార్థుల తల్లిదండ్రులను సాదరంగా ఆహ్వానించినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థితో ఒక మొక్కను నాటిస్తామన్నారు. విద్యార్థులందరికి గ్రీన్ కార్డ్స్, హోలిస్టిక్ కార్డులు పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఖాజీపాలెం ఉన్నత పాఠశాలలో ఫొటోఫ్రేమ్

పాయకరావుపేట: మండలంలోని 81 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించనున్నారు. గ్రామ పెద్దలకు ఇప్పటికే ఆహ్వానాలు అందించారు. అతిథులకు ఆహ్వానం పలికేందుకు పాఠశాలలను అలంకరిస్తున్నారు.

కశింకోట: అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు గురువారం సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి వారంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఎంఈఓ కె.ఎస్.ఎన్.మూర్తి కోరారు.

పీఏసీఎస్‌లకు అధ్యక్షుల నియామకం

నక్కపల్లి: మండలంలోని రెండు పీఏఎస్‌లకు అధ్యక్షులను నియమించారు. గొడిచెర్లకు ఎంపీటీసీ మాజీ సభ్యుడు దార్ల కృష్ణ, వేంపాడుకు మాజీ సర్పంచి వెలగా శ్రీనివాసరావును నియమించారు. వీరితోపాటు ప్రగడ అప్పారావు, చిట్టూరి గోవిందరావు, అడపా గణేశ్వరరావు, దారబాల అప్పలనరసింహమూర్తిని సభ్యులుగా నియమించారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల పీఏసీఎస్ ఛైర్మన్‌గా నియమితులైన వేచలపు జనార్దన్‌ను తెదేపా నాయకులు బుధవారం సత్కరించారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, తెదేపా మండల అధ్యక్షులు పెట్ల లింగన్ననాయుడు, తెదేపా మాజీ మండల అధ్యక్షులు జానకీ శ్రీను తదితరులు జనార్దన్‌ను అభినందించారు.

మట్టి విగ్రహాలను తయారు చేసేలా ప్రోత్సాహం

అనకాపల్లి పట్టణం: వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి గణపతులనే తయారుచేయాలని కోరుతూ వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ ఛైర్మన్ ఆడారి కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం శిల్పులను సత్కరించారు. 10వేల మట్టి గణపతి విగ్రహాలను తయారుచేయాలని కమిటీ తరపున అడ్వాన్స్ నగదును అందేశారు. కమిటీ సభ్యులు అల్లు త్రినాథ్, మంగళంపల్లి సుబ్రహ్మణ్యం, బొడ్డేడ ఈశ్వర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి, న్యూస్‌టుడే: పెరుగుబజారు రహదారి విస్తరణ పూర్తి చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. **- బొగ్గారపు రామారావు, అనకాపల్లి, ✓:** రహదారి విస్తరణ పనులు త్వరలోనే పూర్తి చేస్తాం.
– చక్రవర్తి, జోనల్ కమిషనర్, అనకాపల్లి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై పాయకరావుపేటలోని తాండవ నదిపై ఉన్న వంతెనలపై వాహనాలు నిలిపివేస్తున్నారు. దీనివల్ల రాకపోకలకు ఇబ్బంది వస్తోంది.**– జి.సూర్యనారాయణ, పాయకరావుపేట, ✓:** వంతెనపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. **– అప్పన్న, సీఐ**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని చవితిన వీధిలో రహదారి మరమ్మతులకు గురైంది. గోతులు పడ్డాయి. సమస్య పరిష్కరించగలరు. **– రామకృష్ణ, చవితిన వీధి, ✓:** రహదారి నిర్మించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. **– గోపాలకృష్ణ, జీవీఎంసీ డీఈ, అనకాపల్లి.**

వీధి దీపాలు ఏర్పాటు

స్పందనకు వందనం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని పండరీపురంలో కొత్తగా వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈనెల 6న 'ఈనాడు'లో మేమున్నాం మీకు తోడుగా శీర్షికలో ప్రచురితమైన కథనానికి ఈవో లవరాజు స్పందించారు. పాడైన దీపాలను మార్పించారు.

జీవన ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వరిలో జీవన ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారిణి సౌజన్య సూచించారు. సైతారుపేటలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన ఎరువుల తయారీ విధానం, వినియోగం, ప్రాధాన్యాన్ని రైతులకు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితాలు రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, ఏమైనా ఫిర్యాదులు ఉంటే తెలియజేస్తే సరిచేస్తామని తెలిపారు. రైతులు వీసం అప్పలస్వామి, నాయుడు, సిబ్బంది రేవతి, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సముద్రంలో గల్లంతైన యువకుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోస అప్పలరాజు కోరారు. కొమ్ముకోనాం చేప సముద్రంలోకి లాక్కెళ్లిన సంఘటనలో గల్లంతైన పూడిమడకకు చెందిన యర్రయ్య కుటుంబాన్ని బుధవారం ఇతర నాయకులతో కలిసి అప్పలరాజు పరామర్శించారు. మత్స్యకార సంఘం తరపున సాయం అందిస్తామని, ప్రభుత్వం కూడా ఆర్థికసాయం ప్రకటించాలని కోరారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఒరుపుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరిపల్లి కిరణ్, ఇతర నాయకులు మైలపల్లి జగ్గారావు, అప్పన్న, గనగళ్ల అప్పలరాజు, ఉమ్మడి అప్పారావు పాల్గొన్నారు.

యర్రయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జాతీయ మత్స్యకార సంఘం నాయకులు

(c) eenadu

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీనివాస ఆడి: సోలో బాయ్, కన్నప్ప, ఆడి2: మార్గన్, కుబేర, ఆడి3: తమ్ముడు, ఆడి4: జురాసిక్ వరల్డ్, ఎస్వీ మూవీ, బంగార్రాజు: మార్గన్, రాజు: కన్నప్ప. చోడవరం: శ్రీసాయిలక్ష్మి: తమ్ముడు, సాయిలక్ష్మి: కన్నప్ప, పూర్ణ: కుబేర

బీమా సొమ్ము అందజేత

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం వడపర్తిలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నిర్వాహకుల ప్రోత్సాహంతో బ్యాంకు ద్వారా గిరిజన కుటుంబానికి ఆర్థిక భరోసా సమకూరింది. గతంలో ఇ.ఎం.జె.జేబీవై బీమాపై ఈ పరిసర గ్రామాల్లో ప్రచారం నిర్వహించడంతో నర్సీపట్నం ఎస్‌బీఐలో రూ.20 చెల్లించి బీమా తీసుకున్నారు. అనారోగ్యంతో మృతి చెందిన ఈరె నూకరాజు భార్య వెంటయ్యమ్మకు బుధవారం బ్యాంకు మేనేజర్ సుబ్రమణ్యం రూ.2లక్షల చెక్కు అందజేశారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక శారదానగర్, కృష్ణా బ్యాంకు కాలనీ, బలిఘట్టం ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తాత్కాలికంగా సరఫరాను నిలుపు చేస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఈఈ అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిర్వహణ పనుల కారణంగా సరఫరా ఉండదన్నారు.

ఏడాదిలోనే ప్రజలకు మరింత చేరువ

చోడవరం, న్యూస్‌టుడే: ఏడాది పాలనలోనే ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాత్రి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు భూతాన ధని నాయికుమార్, కార్తిక్, గ్రామ తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో ఏడాది పాలనపై కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ప్రజా క్షేమం కోసమే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని వెంకటరాజపురంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుతో పాటు ప్రభుత్వ తీరుపై అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

దేవరాపల్లి: మండల కేంద్రం దేవరాపల్లిలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు ఏసుదాసు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో పెంటమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వెంకటరాజపురంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు

అతిథిగృహాలకు ఆదరణ కరవు

చోడవరం, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లాలో జిల్లా అధికారులు గిరిజన ప్రాంతానికి లేదా మైదాన ప్రాంతాలకు పర్యటనకు వెళ్తే తప్పనిసరిగా చోడవరంలో కొద్దిసేపు ఆగి విశ్రాంతి తీసుకుని బయలుదేరి వెళ్లేవారు. మండలం, అధికారుల రాకపోకలతో సందడిగా రద్దీగా కనిపించేది. ప్రధానంగా జలవనరుల శాఖకు చెందిన కోనాం అతిథి గృహానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. అతిథి గృహాలు సైతం కాలగమనంలో శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో తుప్పలు పెరిగి అధ్వానంగా మారుతున్నాయి. ప్రస్తుతం ప్రముఖులు ఎవరైనా ఇక్కడికి వచ్చినా కనీసం ఇక్కడ వసతి కల్పించే లేని పరిస్థితి ఉంది.

నిరుపయోగంగా చోడవరంలోని జలవనరుల శాఖ భవనం

కోనాంలో అధ్వానంగా..

జలవనరుల శాఖ ఆధ్వర్యంలో కోనాం జలాశయం నిర్మాణ సమయంలో 1977లో చోడవరంలో అతిథిగృహం నిర్మించారు. జలాశయం ఉండే కోనాం గ్రామం 16 కి.మీ. దూరంలో ఉండి దీంతో రాకపోకలకు అనువుగా ఉంటుందని అప్పట్లో జలవనరుల శాఖ అధికారులు సువిశాల భవనాన్ని నిర్మించారు. నాలుగు సూట్లు, ఏసీ సదుపాయం కల్పించారు. అతిథుల, గుమస్తాలతో ఏళ్ల పర్యవేక్షణ లేకపోవడంతో ఇది శిథిలావస్థకు చేరింది. 2010-11 నుంచి ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. దీంతో ఆవరణ తుప్పలతో అధ్వానంగా మారింది. గదులు శిథిలావస్థకు చేరి కారిపోతున్నాయి. అప్పట్లో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం జలవనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీకగా నిలిచిందని వాపోతున్నారు.

బంగ్లా పరిస్థితి దయనీయం..

మండలంలోని గజపతినగరంలో రహదారుల భవనాల శాఖ నిర్మించిన అతిథిగృహాన్ని అందరూ గజపతినగరం బంగ్లాగా పిలుస్తుంటారు. ఉయదెరలు విస్తీర్ణంలో సూట్లు, వేచి ఉండే గది గుర్రాల శాల ఉండేది. బ్రిటిష్ హయాంలో దీన్ని నిర్మించినట్లు చెబుతుంటారు. మూడు దశాబ్దాలకు పైగా ఈ భవనం నిరుపయోగంగా ఉంది. బంగ్లా ఆవరణ సైతం ఆక్రమణలకు గురైంది. ఇప్పటికే పక్క భవనాలు, పశువుల పాకలు, ఆలయాలను నిర్మించారు. శిథిలమైన ఈ అతిథిగృహాలను అభివృద్ధి చేసి పూర్వపు వైభవం తేవాలని పలువురు కోరుతున్నారు.

శిథిలమైన ర.భ.శాఖ అతిథిగృహం ఇదే..

హృదయాకారంలో లక్ష్మణ ఫలం

చోడవరం: చోడవరం పట్టణంలో సత్తిరెడ్డి(ధర్మతేజ) ఉద్యానంలో కాసిన లక్ష్మణ ఫలం హృదయ ఆకారంలో ఉండి పలువురిని ఆకర్షిస్తోంది. సాధారణంగా కోలగా ఉండే ఈ ఫలం ఇలా కొత్తగా దర్శనమిచ్చింది. ఉద్యానం పక్కనే ఏడమ్స్ స్కూల్లో ఈ లక్ష్మణ ఫలాన్ని ప్రదర్శనగా పెట్టినట్లు స్కూల్ డైరెక్టర్ బద్రీమహంతి వెంకటరావు తెలిపారు. జన్యు ప్రభావం, పిందె ఎదుగుదల సమయాల్లో ఒత్తిడి పడితే ఫలాలు వివిధ ఆకారాల్లో వస్తాయని పాఠశాల సిబ్బంది తెలిపారు.

అ వీ ఇ వీ

ప్రధాన రహదారిలో గోతులు పూడ్చేందుకు చర్యలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: నర్సీపట్నం, తాళ్లపాలెం ప్రధాన రహదారిలో భారీ వాహనాల రాకపోకలతో ఏర్పడిన గోతులు పూడ్చేందుకు పయినీర్ పరిశ్రమ యాజమాన్యం మంగళవారం చర్యలు చేపట్టింది. రెండు రోజులుగా తాళ్లపాలెం వద్ద నుంచి పరిశ్రమ ముఖద్వారం వరకు రహదారిలో ఉన్న గోతుల్లో కాంక్రీట్ వేసి చదును చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం

నాతవరం, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు ఆలోచించాలని జిల్లా సాగు రైతుల సంఘం అధ్యక్షుడు రామరాజు తెలిపారు. పవలంకి సచ్చ ఆధ్వర్యంలో వల్లంపేటలో బుధవారం ఆయిల్‌పామ్ విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెటింగ్ సౌకర్యం, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ డైరక్టరు పైల పోతురాజు, సహాయక మేనేజరు రమేష్, ఎ.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చౌడువాడ పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా నారాయణమూర్తి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడ పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా నారాయణమూర్తి(చౌడువాడ), ఇతర సభ్యులుగా గొర్లె శంకరరావు(గుల్లిపల్లి), ఆర్ల దేముడుబాబు(గండుపాలెం) నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వీరు న్యూస్‌టుడేతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో సొసైటీని అభివృద్ధి చేస్తూ రైతులకు అన్ని సేవలు సకాలంలో అందిస్తామన్నారు.

ఉచితంగా గుండె పరీక్షలు

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతంలో వీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గుండె జబ్బుల పరీక్ష వైద్య శిబిరం జరిగింది. రావికమతం పరిసర గ్రామాల నుంచి 150 మంది వరకు వృద్ధులు, గుండె జబ్బులతో బాధపడే రోగులు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. విశాఖలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ మీసాల సుజిత్ కుమార్ నాయుడు గుండె సంబంధిత ఆరోగ్య పరీక్షలు చేశారు. జనరల్ వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు.

ఘనంగా అన్న సమారాధన

చోడవరం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణ సందర్భంగా మండలంలోని గజపతినగరం గ్రామస్థులు అడవివరం సమీపంలో కొత్త గోశాల వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన బుధవారం నిర్వహించారు. గిరి ప్రదక్షిణ చేసే భక్తులందరికి భోజనం అందించారు. ఏటా గ్రామస్థులు కలిసికట్టుగా సింహాచలం చేరుకునే భక్తులను అన్నదానం చేస్తున్నారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన పాండవులకొండ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి మండలం మారేపల్లి పాండవుల కొండ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. బుధవారం జరిగిన శ్రీదేవి, భూదేవి కల్యాణ వెంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి గుడి మెట్ల ముందు కొబ్బరికాయ కొట్టిన భక్తులు సాయంత్రం 4గంటలకు గిరి ప్రదక్షిణకు బయల్దేరారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణలో పాల్గొన్న వందలాది మంది భక్తులు

గురుపౌర్ణమికి ఆలయాల ముస్తాబు

కె.కోటపాడు, కృష్ణదేవిపేట, మాడుగుల, చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: కె.కోటపాడులో గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా జరుపనున్నారు. ఈ ఏడాది లక్షయాలికల పండ్లతో బాబాకు ప్రత్యేక అర్చన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గొలుగొండ మండలం కృష్ణదేవిపేట, ఏఎల్‌పురం, జోగుంపేట షిర్డీసాయిబాబా ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. మాడుగులలో కొలువైన సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం వివిధ కార్యక్రమాలు చేయడానికి ఆలయాన్ని ముస్తాబు చేశారు. చోడవరం పట్టణంలోని షిర్డీసాయిబాబా మందిరంతోపాటు వెంకయ్యగారిపేట, వెంకన్నపాలెంలో వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

మండల తెదేపా అధ్యక్షురాలిగా భారతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండల తెదేపా అధ్యక్షురాలిగా పెదపూడి గ్రామానికి చెందిన గోకివాడ భారతిని ఎన్నికయ్యారు. బుచ్చెయ్యపేటలో బుధవారం జరిగిన తెదేపా విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ పరిశీలకుడు అద్దెపల్లి జగ్గారావు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. ఇందులో అధ్యక్షురాలిగా భారతిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టరు గేదెల సత్యనారాయణ, డొంకిన అప్పలనాయుడు, వియ్యపు అప్పారావు, తమరాన దాసు పాల్గొన్నారు. ఇప్పటికే మూడుసార్లు అధ్యక్షుడిగా పనిచేసిన గోకివాడ కోటీశ్వరరావు భార్య కావడంతో పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

భర్త స్థానంలో భార్య ఎన్నిక చెల్లదు

బుచ్చెయ్యపేట మండలశాఖ అధ్యక్ష ఎన్నికపై స్పందించారు. పార్టీ అధ్యక్షులుగా మూడు దఫాలకు మించి ఎవరినీ ఎన్నుకోవద్దని అధిష్ఠానం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. వారి స్థానంలో భార్యను ఎన్నుకోవడానికి అవకాశం లేదని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ ఎన్నిక చెల్లదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లామని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా అలా జరిగితే అధిష్ఠానానికి తెలియజేస్తామన్నారు.

హారతులిచ్చి ఆహ్వానం

రోలుగుంట : ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తలపెట్టే మెగా పేరెంట్, టీచర్స్ (ఎంపిటిఎం-2.0) ప్రత్యేక సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని మండలంలోని కొండపాలెం శివారు వెలంకాయలపాలెం గ్రామ ప్రాథమికపాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్నారు.

వెలంకాయలపాలెంలో హారతులిస్తున్న విద్యార్థులు

నాతవరం : విద్యాశాఖ ద్వారా బాలలకు అందించేందుకు దుస్తులు, బూట్లు, పాఠశాలలకు ఎంఈవో-2 వరహాలబాబు దగ్గరుండి పంపిణీ చేశారు.

చోడవరం పట్టణం : మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ లక్ష్మణరావు బుధవారం తెలిపారు. 61 ప్రభుత్వ, 20 ప్రైవేటు పాఠశాలలతోపాటు జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు.

మాడుగుల : మాడుగుల ప్రభుత్వ ,జూ కళాశాలలో గురువారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

సామాజిక చైతన్యవేత్త పట్టాభిరామ్

పట్టాభిరామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉపకులపతి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: సామాజిక చైతన్యాన్ని కలిగించిన వ్యక్తి వక్తిత్వ వికాస నిపుణుడు పట్టాభిరామ్‌మని విశ్రాంత వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ప్రేమ సమాజంలో ఆర్క్, చోడవరం ఫోరంఫర్ బెటర్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముత్యాలనాయుడు మాట్లాడుతూ.. పట్టాభిరామ్ ప్రసంగాలతో ఎందరో స్ఫూర్తి పొందారని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక, రాజకీయ వేత్త సూర్యరావు, విశ్రాంత పీడి రాంబాబు, ఆర్క్ ప్రసాద్, ప్రసాద్ రాజు, సూర్యనారాయణ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం

రోలుగుంట, చెడవరం, నర్సీపట్నం, కె.కోటపాడు, బుచ్చెయ్యపేట, కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిర దేశవ్యాప్త సమ్మె రోలుగుంటలో విజయవంతమైంది. లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ, మానవహారాలతో కదం తొక్కారు. కోటపాడులో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం కె.కోటపాడులో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేక ర్యాలీలు జరిగాయి. సమ్మె పిలుపును అందుకుని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులు చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ధర్నాకు దిగారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల, కృష్ణదేవిపేట, గొలుగొండ, జోగుంపేట గ్రామాల్లో సీఐటీయూ నాయకులు బంద్ నిర్వహించారు. ఎర్రజెండాలు పట్టుకుని బుచ్చెయ్యపేటలో నినాదాలు చేశారు.

నర్సీపట్నంలో ర్యాలీ నిర్వహించిన కార్మికులు, ఉద్యోగులు

కె.కోటపాడులో మానవహారంగా ఏర్పడిన వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగులు

దేవరాపల్లి, నర్సీపట్నం, మాకవరపాలెం, మాడుగుల, రావికమతం, చీడికాడ, న్యూస్‌టుడే : దేవరాపల్లిలో సమస్యల పరిష్కారంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ స్కీం వర్కర్లు విమర్శించారు. నర్సీపట్నం సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా, ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ జరిగింది. చీడికాడలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రావికమతంలో సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీమ్ వర్కర్స్ సమ్మె చేపట్టారు. మాడుగుల బస్టాండు వద్ద సీపీఎం నాయకులు ధర్నా చేశారు.

గ్రామ పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

రావికమతం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0పై మండల స్థాయి అధికారులు, గ్రేడ్-1 నుంచి గ్రేడ్-5 వరకు పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలకు గురువారం శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వెంకన్నబాబు తెలిపారు. వెలుగు కార్యాలయంలో ఉదయం 10.30 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకూ శిక్షణ ఉంటుందని, మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

ప్రతి గామం అభివృద్ధి సాధించాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో ప్రతీ గ్రామం సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు పాటు పడాలని డివిజనల్ డెవలప్‌మెంటు అధికారి (డీడీఓ) మంజులావాణి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ-పురోగతి సూచిక తయారీపై గ్రామ స్థాయి ఉద్యోగులకు ఒక రోజు శిక్షణ బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.

సత్యవరం శివాలయంలో చోరీ

మాడుగుల, న్యూస్‌టుడే : సత్యవరం శివాలయంలో మంగళవారం రాత్రి హుండీ చోరీకి గురైంది. దీనిపై గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై, నారాయణరావు తెలిపారు. హుండీలో నగదు రూ.మూడు వేలు వరకు ఉండొచ్చన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రక్షణగోడ లేకపోవడంతో పశువులు, మేకలు నివాస ప్రాంతంగా మారింది. ఆవరణలో నీడ కోసం నాటిన మొక్కలు తినేస్తున్నాయి.– లగుడు రాజులునాయుడు, కృష్ణదేవిపేట ✔: ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గతంలో మంజూరైంది. సగం వరకు నిర్మించి గుత్తేదారు వదిలేశారు. ఈ పనులు పూర్తిచేసే విధంగా ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్తాం.– శ్రీనివాస్, ఈఓపీఆర్డీ, గొలుగొండ

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: కొత్తమల్లంపేట బీసీ కాలనీ కూడలిలో తారురోడ్డు మధ్య ఇటీవల వర్షాలకు గొయ్యి ఏర్పడింది. వాహనాలు రాకపోకల తాకిడికి చుట్టూ మరిన్ని గుంతలు ఏర్పడ్డాయి. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు వీటిని తప్పించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. – వైదేహి ఆచారి, కొత్త మల్లంపేట, ✔: ఈ సమస్య మా దృష్టికి వచ్చింది. వర్షాలు కారణంగా తారు, యంత్రాలు అందుబాటులో లేక ఆలస్యమైంది. తక్షణం మరమ్మతులు పనులు చేపడతాం.
– ప్రసాదరావు, జేఈ, రభశా, గొలుగొండ

ఎంపీడీఓపై ఫిర్యాదు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో వేసవికాలంలో రోడ్లు వేసిన గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదని ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. బుధవారం జరిగిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఎంపీడీఓ మేరీపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

వీధి దీపాలు వెలగక అవస్థలు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండల కేంద్రంలో పలు వీధుల్లో రాత్రుళ్లు వీధి దీపాలు వెలగకపోవడంతో కాలనీ వాసులు విష పురుగుల సంచారంతో భయాందోళన చెందుతున్నారని తెదేపా నేత గండేపల్లి రాము అన్నారు. ఈ సమస్యతో కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. పంచాయతీ పాలకులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. తక్షణం అన్ని కాలనీల్లో వీధి దీపాలు అమర్చాలని లేకుండా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

జామియా మసీదు అభివృద్ధికి సహకరించండి

మాడుగుల, న్యూస్‌టుడే : మాడుగుల జామియా మసీదు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎం.ఎన్.డి ఫారూక్‌ను కోరినట్లు స్థానిక మసీదు అధ్యక్షుడు షేక్ మస్తాన్ తెలిపారు. బండారు సత్యనారాయణ మూర్తి ఆదేశాలతో తను కలిసినట్లు చెప్పారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
J. నారాయణరావు HWO
బి.సి. బాయ్స్ హాస్టల్
K. కనకేశ్వరి HWO
బి.సి. గర్ల్స్ హాస్టల్, చోడవరం

గురుపౌర్ణమి మహోత్సవ శుభాకాంక్షలు
నర్సీపట్నం ప్రాంత ప్రజలకు, షిర్డిసాయి సేవా సమితి సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు "గురుపౌర్ణమి" శుభాకాంక్షలు
పెదిరెడ్డి చింతా ఆలయ కమిటీ అధ్యక్షులు
చిటికెల రమేష్ ఉపాధ్యక్షులు
డా॥ వేగేసిన రామచంద్రరాజు కార్యదర్శి
లంక ఈశ్వరరావు కోశాధికారి
మరియు ఆలయ కమిటీ సభ్యులు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, అధికారులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
పలకా పార్వతి HWO
బి.సి. బాలికల వసతి గృహం
గోవాడ, రావికమతం మండలం

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, అధికారులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
K. లలిత HWO
బి.సి. బాలికల వసతి గృహం
రావికమతం

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
M. దేవి HWO
బిసి కాలేజ్ బాలికల వసతి గృహం, చోడవరం

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, భక్తజనావళికి ఆ షిర్డి సాయినాధుని ఆశీస్సులు కలిగి చల్లగా ఉండాలని కోరుకుంటూ.. గురు పౌర్ణమి శుభాకాంక్షలు.
సాయిలక్ష్మి
రైస్ & ఫ్లోర్ మిల్
ప్రొ॥ సురేష్ & సంతోష్ బ్రదర్స్
వెంకన్నపాలెం, చోడవరం మండలం.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ సిబ్బందికి, మిత్రులకు, మా కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
VIDHYARDHI DEGREE COLLEGE
Affiliated to Andhra University
College Code: 28883
Vyapara Veedhi, CHODAVARAM, Anakapalli Dist.
Contact: 9693688888, 9985024520, 9701133586
COURSES OFFERED
B.SC. HONOURS: Computer Science, Data Science, Chemistry, Agriculture, Botany, Zoology
B.A. HONOURS: Special Telugu, Social Work, Economics
B.Com. HONOURS: Computer Applications
డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ
Vyapara Veedhi, CHODAVARAM, Anakapalli District
Cell: 9693688888, 9985024520, 9701133586
UG Courses Offered: B.A, B.Com, B.SC All Groups
PG Courses Offered: M.A, M.Com, M.Sc, MBA, MCA All Groups
అడ్మిషన్లు జరుగుచున్నవి
PG Diploma Courses Available
స్టడీ సెంటర్ కోడ్: 240
శ్రీ వివేకానంద జూనియర్ కాలేజ్
Vyapara Veedhi, CHODAVARAM, Anakapalli District
Cell: 9693688888, 9640964654, 9963626180
Courses Offered: MPC, Bi.Pc, M-Bi.Pc, CEC, HEC, MPHW, MLT

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
A.P. మోడల్ స్కూల్, విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి, అధికారులకు, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
Dr. Ch. వెంకటలక్ష్మి, ప్రిన్సిపల్, M.A., B.Ed.,
A.P. మోడల్ స్కూల్
మంచాల, చీడికాడ మండలం

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1- **జురాసిక్ వరల్డ్** (మార్నింగ్, ఫస్ట్ షో), **కన్నప్ప** (మ్యాట్నీ, సెకండ్ షో) స్క్రీన్-2 - **తమ్ముడు**

దేవీపురంలో ముగిసిన శ్రీవిద్యా ఉపాసన కోర్సు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని దేవీపురం ఆధ్యాత్మిక కేంద్రంలో గత నెల 23వ తేదీన ప్రారంభమైన అడ్వాన్స్‌డ్ శ్రీవిద్యా ఉపాసన కోర్సు బుధవారంతో ముగిసింది. దేశ, విదేశాలకు చెందిన 24మంది శ్రీవిద్యా ఉపాసకులు ఈ కోర్సు నేర్చుకున్నట్లు నిర్వాహకులు కె.ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం చండీ సప్తశతి పారాయణం నిర్వహించామన్నారు.

ప్రసాదం వితరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 5వేల మంది భక్తులకు పులిహోర పొట్లాలు అందించినట్లు ఆ సంస్థ నిర్వాహకులు కందర్ప సుజాత పేర్కొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పొట్లాలు అందిస్తున్న నిర్వాహకులు

రైల్వే జీఎం తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ బుధవారం జగదల్‌పూర్- కొరాపుట్ లైన్‌లో పర్యటించారు. ట్రాక్, స్టేషన్ యార్డులు, రైల్వే పరిసరాలు, స్టేషన్లను తనిఖీలు చేపట్టి సిబ్బందికి సూచనలిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ప్రధాన ద్వారానికి గేటు లేక ఫార్మా వ్యర్థాలు రాత్రి వేళ పడేస్తున్నారు. – నాయుడు, పరవాడ

✓: ప్రధాన ద్వారానికి త్వరలో గేటు ఏర్పాటు చేయించి ఫార్మా వ్యర్థాలు వేయకుండా కట్టడి చేస్తాం. – ధర్మారావు, ఈవోపీఆర్డీ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం చింతల్‌నగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – సీహెచ్ జగ్గారావు, ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: పెదనాయుడుపాలెం కొత్తరోడ్డు వద్ద చెత్త పేరుకుపోయి దోమలబెడద అధికంగా ఉంది. – ఎన్.అప్పలనాయుడు, పెదనాయుడుపాలెం, ✓: సిబ్బందిని పంపి శుభ్రత చర్యలు చేపడతాం. – చైతన్య, ఈవోపీఆర్డీ

గిరి ప్రదక్షిణం.. ఎంతో పుణ్యఫలం

గ్రామీణ ప్రాంతాల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

వేపగుంట, న్యూస్‌టుడే

ఈసారి గిరి ప్రదక్షిణకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభించింది. బుధవారం ఉదయానికే భారీగా జనం చేరుకుని పాదయాత్ర ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వేపగుంటకు ఆటోల్లో, బస్సుల్లో భక్తులు తండోప తండాలుగా రావడంతో రహదారులు కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం రెండు గంటల తరువాత వేలాది వాహనాలతో వేపగుంట సర్కిల్ స్తంభించిపోయింది. కొంత మంది ఈ కూడలి నుంచే ప్రదక్షిణకు బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు భక్తుల మనోగతం.

ఉదయం 9 గంటల సమయంలో వేపగుంట-పాతగోశాల మార్గంలో ఇలా..

అయిదేళ్లుగా నడుస్తున్నా: మాది మేడివాడ గ్రామం. నేను 5 సంవత్సరాలుగా గిరి ప్రదక్షిణ చేస్తున్నా. ఒకసారి సింహగిరి చుట్టూ తిరిగినప్పటి నుంచి ఏటా ఎప్పుడు గిరి ప్రదక్షిణ సమయం వస్తుందా అని ఎదురుచూస్తుంటా. గిరి ప్రదక్షిణ పాదయాత్ర వల్ల ఆనందం, ఆరోగ్యం లభిస్తుంది. – భాగ్యలక్ష్మి, మేడివాడ, అనకాపల్లి జిల్లా

అలసట అనిపించదు : నా వయస్సు ప్రస్తుతం 70 ఏళ్లు. నేను మూడేళ్లుగా గిరిప్రదక్షిణ చేస్తున్నా. ఏనాడు అలసట అనిపించలేదు. అప్పన్నపై నమ్మకంతో ముందుకు సాగితే ఏ కష్టం ఉండదు. అందుకే మూడేళ్లుగా యాత్ర కొనసాగిస్తున్నా. – కె.నారాయణమ్మ, సంతబొమ్మాళి, శ్రీకాకుళం జిల్లా

ఆరోగ్యం బాగుంది..: అప్పన్న గిరిప్రదక్షిణ చేసినప్పటి నుంచి నాకు భక్తిభావం పెరిగింది. ఆరోగ్యం కుదుట పడింది. అప్పటి నుంచి అయిదేళ్లుగా ప్రదక్షిణ చేస్తున్నా. – సీహెచ్.రేవతి, దేవరాపల్లి

స్నేహితులతో కలసి తొలిసారిగా..: నేను ఇంటర్ చదువుతున్నా. స్నేహితులు వెళ్తున్నారని తెలిసి అమ్మానాన్నల అనుమతితో ఇక్కడికి వచ్చా. గోవింద నామ స్మరణతో ముందుకెళ్లాలంటూ ఇంట్లో సూచించారు. భారీగా వచ్చిన భక్తజనాన్ని చూశాక మరింత భక్తిభావం కలిగింది. – భరత్, దువ్వాడ

దూరం అనిపించలేదు..: స్వామిని స్మరించుకుంటూ ముందుకు సాగుతుంటే మాకు ఎంత దూరం పయనించామన్నదే తెలియలేదు. మండుటెండలో నడుస్తున్నా ఎండ తీవ్రత అనిపించలేదు. – ఐ.పద్మ కుటుంబం, నర్సీపట్నం

కుటుంబంతో పాదయాత్రకు వచ్చా..: ఏటా నాకు తెలిసిన వారంతా గిరి ప్రదక్షిణ చేస్తుంటే ఈ ఏడాది కుటుంబంతో వెళ్లాలనిపించి వచ్చా. అశేష భక్తజనాన్ని చూశాక..జీవితంలో ఒక్కసారైనా ఈ ఉత్సవంలో పాల్గొని పాదయాత్ర చేసి తరించాలనే భావన కలిగింది. – వి.శివప్రసాద్, ఎస్.కోట

అవీ ఇవీ

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: అంతకాపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. దీనివల్ల గుల్లేపల్లి, మల్లునాయుడుపాలెం, మొగలిపురం, బోదనం, అయ్యన్నపాలెం, మర్రిపాలెం, అంతకాపల్లి, వంగలి, రాయపురాగ్రహారం, టెక్కలిపాలెం, బంగారమ్మపాలెం, అమృతపురం, ఎల్లపు, నాయనమ్మపాలెం, ఆసకపల్లి, గాలిభీమవరం, వినాయకపాలెం, కల్లివానిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

కొనసాగుతున్న బీఎల్వోల శిక్షణ

పెందుర్తి, న్యూస్‌టుడే: బీఎల్వోలు రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని పెందుర్తి నియోజకవర్గ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ అప్పలనాయుడు సూచించారు. ఈ మేరకు బీఎల్వోలతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. పెందుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ఈ శిబిరంలో బుధవారం 50మందికి శిక్షణ ఇచ్చారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

కె.ఎన్.పాలెం(పరవాడ), న్యూస్‌టుడే: కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అని 77వార్డు తెదేపా అధ్యక్షుడు పాల అప్పలనాయుడు అన్నారు. వార్డు పరిధిలోని కెఎన్‌పాలెంలో బుధవారం రాత్రి నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, అమలు చేసిన పథకాల గురించి వివరించారు. ఈ మేరకు ప్రభుత్వ కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానిక తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంప్‌లో పడి బాలుడు మృతి!

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట ప్రాంతంలోని ఓ అపార్టుమెంటు సంప్‌లో సుమారు అయిదేళ్ల బాలుడు బుధవారం ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు సమాచారం. నివాసితులంతా గిరి ప్రదక్షిణ, ఇతరత్రా పనుల హడావుడిలో ఉండగా ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

8 గంటల ముందుగా రైల్వే ఛార్ట్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైళ్లలో ప్రయాణించేందుకు వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికుల్లో అనిశ్చితి తొలగించడానికి ఇకపై 8 గంటల ముందుగానే ఛార్ట్ సిద్ధం చేస్తామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ప్రస్తుతం 4 గంటలు ముందుగా ఛార్ట్ తయారవుతున్న నేపథ్యంలో... వెయింటింగ్‌లో ఉండిపోయే ప్రయాణికులు ఇతర రైళ్లను అందుకోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించేలా రైల్వేశాఖ సూచనలతో జులై 11 నుంచి తూ.కో.రైల్వే పరిధిలో నూతన విధానం అమల్లోకి వస్తుందన్నారు. రోజూ మధ్యాహ్నం 2 గంటల్లోపు బయలుదేరే రైళ్లకు ముందు రోజు రాత్రి 9 గంటలకు, 2 గంటల తర్వాత బయలుదేరే రైళ్లకు 8 గంటల ముందుగా ఛార్ట్ సిద్ధమవుతుందన్నారు.

వాహనాల రద్దీతో భక్తులకు తప్పని ఇక్కట్లు

వేపగుంట కూడలిలో నిలిచిపోయిన వాహనాలు

వేపగుంట, న్యూస్‌టుడే: గిరిప్రదక్షిణకు ఏటా వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న విషయం తెలిసినప్పటికీ అందుకు తగిన రీతిలో ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమవుతోంది. కొన్ని నెలల ముందుగా సమీక్షలు, ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నా అవన్నీ నాలుగు గోడల మధ్య చర్చలకే పరిమితమవుతున్నాయి. అవేవీ కార్యరూపం దాల్చకపోవడంతో భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫలితంగా సాధారణ ప్రజలు సైతం గంటల తరబడి అవస్థలకు గురి కావాల్సి వస్తోంది. వందలు, వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించామని అంకెల్లో చెబుతున్నా క్షేత్రస్థాయిలో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంత భక్తుల తాకిడి ఉదయం నుంచే ఉండడం, మధ్యాహ్నం 2 గంటల తరువాత వాహనాలన్నీ ఒక్కసారిగా వేపగుంట కూడలికి రావడంతో వేపగుంట-గోపాలపట్నం మార్గంలో వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది. సాయంత్రం విధుల నుంచి ఇళ్లకు వెళ్లేవారు, విద్యాలయాల బస్సులు రోడ్లపైకి రావడంతో ఈ సమస్య మరింత జటిలమైంది.

మండుటెండలో..

వేపగుంట, న్యూస్‌టుడే: అప్పన్న గిరి ప్రదక్షిణ ఎలాగైనా చేసి తీరాలనే సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల భక్తులు ఉదయం నుంచే తరలివచ్చారు. బుధవారం మండుటెండకు కొందరు చెప్పులు లేకుండా నడవలేక చెట్ల ఆకులు కాళ్లకు కట్టుకొని నడిచారు. మరోవైపు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో జీవీఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన మంచినీటి స్టాళ్ల వద్ద రద్దీ అధికమైంది. లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడ్డారు.

పాదాలకు రక్షణగా ఆకులు కట్టుకుంటున్న భక్తురాలు

భక్తుల సేవలో తరించిన స్వచ్ఛంద సంస్థలు

ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపం వద్ద ప్రసాదం పంపిణీ చేస్తున్న జడ్సీ హేమవతి తదితరులు

వేపగుంట, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, వ్యక్తిగతంగా మరికొందరు స్థానికులు తమ వంతు సహాయ సహకారాలు అందించి తరించాయి. గోశాల కూడలిలో గల ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాలు యజమాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పొంగలి, మైసూర్ బోండాలు, గోధుమనూక ఉప్మా తదితర ఆహార పదార్థాలు తయారు చేయించి బుధవారం అర్ధరాత్రి వరకు అందజేశారు. ఈ కేంద్రాన్ని జోనల్ కమిషనర్ హేమవతి ప్రారంభించారు. సింహాచలం మాజీ ట్రస్టు బోర్డు సభ్యుడు సూరిశెట్టి సూరిబాబు, బిల్డర్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణయ్య తదితరులు పాల్గొన్నారు. మరికొన్ని సంస్థలు, దాతలు ముందుకొచ్చి వేర్వేరు ప్రాంతాల్లో భక్తులకు ఆహార పానీయాలు అందించారు. అవేంటంటే..★ హిమాచల్‌నగర్ రెసిడెన్షియల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిస్కెట్లు, పాలు, టీ ★ హథీరామ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మసాజ్ చేసి కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగించారు. ★ శ్రీనివాసనగర్‌లో స్థిరాస్తి వ్యాపారి వెంకటరావు ఉప్మా, పులిహోర, టీ ★ ఎస్.వి.పవర్ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ★ స్వామీ వివేకానంద అసోసియేషన్ ఆధ్వర్యంలో శనగలు, టీ ★ మోదీ స్ట్రీట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీ, బిస్కెట్లు ★ శ్రీవారి సేవకులు, కట్స్ అండ్ కర్ల్స్ బ్యూటీ క్లినిక్ యాజమాన్యం భక్తులకు టీ, బిస్కెట్లు ★ మాతా కన్యకాపరమేశ్వరి సంస్థ ఉప్మా, టీ ★ స్థిరాస్తి వ్యాపారి పి.దామోదరం తన సొంత నిధులతో వేలాది మందికి పూరీ, ఉప్మా ★ లక్కీ షాపింగ్‌మాల్ యాజమాన్యం అమృతాంజనం, విక్స్, ఆహార పదార్థాలు ★ లామా కేటరింగ్ సంస్థ పులిహోర, బటానీలు ★ శివజ్యోతి వెల్‌ఫేర్ అసోసియేషన్ టీ ★ శ్రీవారి టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సుమారు రూ. లక్ష వెచ్చించి ఆహారం సమకూర్చింది. ★ ఎస్‌కేఎంఎల్ కోకోనట్ బిజినెస్ వ్యాపారి ప్రసాద్ సొంత నిధులతో ఇడ్లీ, పొంగలి, టీ ★ అంజంతా పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెరకు, పండ్ల రసాలు ఇతర ఆహారం ★ కృష్ణానగర్ ఐక్యతా సేవాసంఘం ఆధ్వర్యంలో పులిహోర ★ షటిల్ బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అరటిపళ్లు, బాదంపాలు, టీ ★ ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో వేడినీళ్లతో భక్తుల పాదాల నొప్పులు తగ్గించేందుకు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ★ పెందుర్తి వెంకటాద్రి ఆలయం ఆధ్వర్యంలో చక్కెర పొంగలి, మజ్జిగ, టీ ★ ఎస్‌వీఎల్ఎన్ వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.2లక్షలు వెచ్చించి ఉప్మా, పులిహోర, బిస్కెట్లు టీ, మజ్జిగ ★ విశాఖ నగర ద్విచక్రవాహన వర్తక సంఘం ఆధ్వర్యంలో భక్తులకు తెల్లవారుజాము వరకు ఇడ్లీ, టీ అందజేశారు. ఇలా మరెన్నో సంస్థలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమకు తోచిన విధంగా వివిధ రకాల సేవలు అందించి భక్తుల ప్రశంసలు అందుకున్నాయి.

ఆళ్వార్‌దాస్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల పాదాల నొప్పుల ఉపశమనానికి ఏర్పాటు చేసిన వేడి నీళ్ల శిబిరం

హథీరామ్ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తుల కాళ్లకు సపర్యలు చేస్తున్న సేవకులు

మెగా పీటీఎం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లో గురువారం నిర్వహించనున్న మెగా పీటీఎం (పేరెంట్ టీచర్ మీటింగ్)కి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాఠశాలల ముఖ్యద్వారంతో పాటు సమావేశ వేదికలను మామిడి తోరణాలతో అలంకరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఫొటోలు తీసుకునేందుకు ఫొటో స్పాట్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రాంగణంలో అమ్మ పేరిట మొక్క నాటేందుకు తాళ్లపాలెం నర్సరీ నుంచి వివిధ రకాల మొక్కలు తెప్పించారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తల్లిదండ్రులకు, పీఎంసీ సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, పూర్వ విద్యార్థులకు, దాతలకు ఆహ్వానాలు పంపారు.

లంకెలపాలెం జడ్పీ హైస్కూల్లో సిద్ధం చేసిన ఫొటో స్పాట్

ఎన్టీఆర్ కాలనీలో అభివృద్ధి పనులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం ఎన్టీఆర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి మండల పరిషత్ నిధులు రూ.1.30 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం బోరు తవ్వకానికి స్థానిక కూటమి నాయకులు శీరం అప్పలరాజు, అక్కిరెడ్డి దుర్గినాయుడు తదితరులు భూమి పూజ చేశారు. ఇతర అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని వక్తలు పేర్కొన్నారు. సర్పంచి వడ్డాది అప్పలరాజు, ఇతర నాయకులు రామలక్ష్మి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న కూటమి నాయకులు

కార్మికుల ఆందోళన

పరవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న స్కీం వర్కర్లు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దేశ వ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా లంకెలపాలెంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు పెద్దఎత్తున్న ఆందోళన చేపట్టారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.లోకనాథం మాట్లాడుతూ కనీస వేతనాల చట్టం అమలు చేయాలని, కార్మిక చట్టాల్లో కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్పులు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు గనిశెట్టి సత్యనారాయణ, బి.శ్రీను, పోతినాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ స్కీం వర్కర్లు పరవాడ నుంచి సబ్‌స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం, రత్నం, వరలక్ష్మి, లక్ష్మి, విమల తదితరులు పాల్గొన్నారు. ★ ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను విరమించుకోవాలని సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సింహాద్రి ఎన్టీపీసీ మెయిన్‌గేటు ఎదురుగా నిరసన చేపట్టారు. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని, కార్మికుల పని గంటల పెంపును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు బాలసూర్య, పి.పి.నాయుడు, పెంటారావు, రామారావు, గోవిందరాజు, సన్యాసిరావు పాల్గొన్నారు.

సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో..

సబ్బవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు తదితర సీఐటీయూ అనుబంధ సంఘాలన్నీ బుధవారం సబ్బవరం దుర్గమాంబ ఆలయం నుంచి ర్యాలీ చేపట్టారు. వి.వి.రమణమ్మ, ఉప్పాడ సత్యవతి తదితర నేతలు పాల్గొని ప్రసంగించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్బవరం తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.రమణమ్మ, ఎం.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు, యూనియన్ నాయకులు

సబ్బవరంలో అంగన్‌వాడీ కార్యకర్తల ర్యాలీ

వాహనాన్ని క్రేన్ సహాయంతో తొలగిస్తున్న దృశ్యం

డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి లంకెలపాలెం మరిడిమాంబ ఆలయ సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఓ లారీ అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాలిలా.. సరకు లోడుతో విశాఖ నుంచి అనకాపల్లి వెళ్తున్న లారీ మరిడిమాంబ ఆలయ సమీపంలో అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లి నిలిచిపోయింది. ఆ సమయంలో వాహనాలేవీ రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్ సురక్షితంగా బయట పడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు లారీని క్రేన్ సహాయంతో తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
విద్యార్థిని విద్యార్థులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు. ఆ సాయినాథుని కరుణా కటాక్షములు మనందరిపై ఉండాలని కోరుకుంటూ...
HI-TECH I.T.I
Approved by DGT & Affiliated to NCVT, New Delhi
Trades Offered ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్
9989475691, 9247158595
మంత్రిపాలెం, లంకెలపాలెం జంక్షన్, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా - 531019
అడ్మిషన్లు జరుగుచున్నవి

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బిల్డర్స్‌కు, బంధువులకు, అందరికీ ఆ షిరిడి సాయినాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తున్నాము.
HARIKRISHNA CONSULTANTS
✦ ARCHITECTS ✦ VALUERS ✦ DESIGNERS
Near Petrol Bunk, Gopalapatnam, Visakhapatnam-27
Cell: 9885137189, 8886740999. E-Mail: harikrishna_cons@yahoo.co.in

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
పెందుర్తి నియోజకవర్గ ప్రజలకు, ఆడపడుచులకు, మిత్రులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
మడక అప్పలరాజు సర్పంచ్, జెర్రిపోతులపాలెం
శ్రీమతి మడక పార్వతి, Ex. Vice MPP
పెందుర్తి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు. ఆ సాయినాథుని కరుణా కటాక్షములు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ..
దాడి శ్రీను సాయిరాం మెడికల్స్ & జనరల్ స్టోర్, పెందుర్తి
సిరిమల్ల గణేష్

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు ఆ సాయినాథుని కరుణ కటాక్షములు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ..
జుత్తాడ శ్రీనువాసరావు పెందుర్తి నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు
జుత్తాడ గురుమహేష్ పెందుర్తి నియోజకవర్గం 94వ వార్డు జనసైనికుడు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆ సాయినాథుని కరుణా కటాక్షములు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ...
శ్రీ సాయిరాం మెడికల్స్
యల్.జి. పాలిమర్స్ రోడ్, రాజారత్న వెంకటాపురం
గిరి ప్రదక్షిణకు విచ్చేసిన భక్తులకు ఉచితంగా అల్పాహారం, టీ, O.R.S, మెడిసిన్స్ ఇవ్వబడును
ప్రొప్రైటర్ గొన్నాబత్తుల అప్పలరాజు జనసేన నాయకులు, పశ్చిమ నియోజకవర్గం

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
గ్రేటర్ విశాఖ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, ఇంజినీర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, యావన్మందికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ENGINEERING DEPARTMENT
VMRDA

స్వదేశాగమన శుభాకాంక్షలు



శ్రీ సుఖవాసి సతీష్‌కుమార్
శ్రీమతి సుఖవాసి రమాదేవి దంపతులు
US - DALLAS విహార యాత్రకు వెళ్ళి, తమ విదేశీ పర్యటనను దిగ్విజయంగా పూర్తిచేసుకొని నేడు విశాఖపట్నం వస్తున్న శ్రీమతి & శ్రీ సుఖవాసి సతీష్‌కుమార్ - రమాదేవి దంపతులకు
మా హృదయపూర్వక స్వాగతం... సుస్వాగతం..
దాసరి వెంకటేష్
బొడ్డేటి రామ్‌దాస్ Vasudha Estates
సువ్వారి రామారావు
రెడ్డిపల్లి శ్రీనివాసరావు
మాకెన రమేష్
మాకెన నరసింహ పాత్రుడు
శరగడం గురునాధ్ Sri Sai Real Estate
ఉగ్గిన గోవిందరాజు సర్పంచ్, గుర్రంపాలెం
నక్క అప్పారావు
సత్యాల నాని
సియ్యాద్రి బాలచంద్ర
సియ్యాద్రి శ్రీను, Ex. సర్పంచ్

(c) eenadu

పీఏబీఆర్‌కు హంద్రీనీవా జలాలు

■ 3,850 క్యూసెక్కులు తీసుకునేలా ప్రణాళికలు

ఈనాడు, అనంతపురం: కూటమి ప్రభుత్వం రాగానే ఎన్నడూ లేనంతగా హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ.3,440 కోట్లు కేటాయించింది. వేగంగా కాలువ విస్తరణ పనులు చేపట్టి.. దాదాపు పూర్తి చేసింది. ఈనెల 15న హంద్రీనీవాకు నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో మాల్యాల నుంచి 3,850 క్యూసెక్కుల నీటిని తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. విడతల వారీగా 10 పంపుల నుంచి నీటిని ఎత్తిపోసి జీడిపల్లికి తరలించేలా ప్రణాళికలు రూపొందించారు.

జీడిపల్లి రిజర్వాయర్ వద్ద పూర్తయిన లైనింగ్ పనులు

★ గతంలో మాల్యాల నుంచి 6 పంపుల ద్వారా 2 వేల క్యూసెక్కుల నీటిని తీసుకునేవారు. మొత్తం 12 పంపులు వాడితే 3,850 క్యూసెక్కులు తీసుకునే అవకాశం ఉంది. ఆ మేరకు మాల్యాల నుంచి జీడిపల్లి వరకు 216 కిలోమీటర్ల మేర విస్తరణ పూర్తి కావడంతో 120 రోజుల్లోనే 40 టీఎంసీలు తీసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. దీంతో నీటిని చిత్తూరుకు విడుదల చేయడంతో పాటు ఉమ్మడి అనంత జిల్లా అవసరాలను తీర్చుకునే వీలుంటుంది. మడకశిర బ్రాంచి కాలువ, భవిష్యత్తులో చేపట్టబోయే జీడిపల్లి-పేరూరు, జీడిపల్లి- భైరవానితిప్ప ప్రాజెక్టులకు జలాలను మళ్లించవచ్చు.

95 శాతం మేర పూర్తి

కాలువ 88వ కి.మీ. నుంచి 216 కి.మీ. వరకు రెండు ప్యాకేజీలుగా చేపట్టిన విస్తరణ పనులు 95 శాతం పూర్తయ్యాయి. మిగిలిన 5 శాతం వారంలో కొలిక్కి రానున్నాయి. జీడిపల్లి జలాశయం నుంచి పుంగనూరు బ్రాంచి కెనాల్ వరకు చేపట్టిన లైనింగ్ పనులు 60 శాతమే పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో కృష్ణా జలాలను జీడిపల్లి నుంచి పీఏబీఆర్‌కు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం పీఏబీఆర్‌లో 2 టీఎంసీలు ఉండగా మరో 3 టీఎంసీలకు అవకాశం ఉంది.

★ పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా ఉరవకొండ, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని 42 చెరువులను నింపి 52 వేల ఎకరాలకు నీరందించవచ్చు. పీఏబీఆర్ నుంచి ఎంపీఆర్‌కు నీటిని తరలించి శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల అవసరాలను తీర్చవచ్చు.

160 చెరువులకు నీరు!

ప్రధాన కాలువ విస్తరణ, లైనింగ్‌తో పాటు చెరువులకు నీరందించే తూముల నిర్మాణంపైనా అధికారులు దృష్టి సారించారు. వీలైనంతగా కాలువలు, అవకాశం లేని చోట వంకల ద్వారా గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల్లోని చెరువులకు నీటిని మళ్లిస్తారు. లైనింగ్ పూర్తయితే ఉమ్మడి అనంత జిల్లాలోని 160 చెరువులను నింపే అవకాశం ఉంది.

కూలిపోయేనా... కదలికవచ్చేనా?

నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే అనంతపురం-తాడిపత్రి ప్రధాన రహదారి సమీపాన ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. శింగనమల మండలం చక్రాయపేట వద్ద సర్వీసు రోడ్డులో ఓ విద్యుత్తు స్తంభం ఏ క్షణమైనా కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం కదిలి.. ఒరిగిపోతున్న స్తంభాన్ని సరి చేయకపోతే ముప్పు తప్పదని ప్రయాణికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **-ఈనాడు అనంతపురం**

మానవతా విలువలను విశ్వవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యం

డిక్లరేషన్‌ను ఆవిష్కరిస్తున్న రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిషన్‌రావు బగాడే, సత్యసాయి ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: భారతీయ సనాతన ధర్మాలను, మానవతా విలువలను విశ్వవ్యాప్తంగా విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిషన్‌రావ్ బగాడే పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో మానవతా విలువల సదస్సును దేశీయ సత్య సాయి సంస్థలు, సాయి విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించారు. రాజస్థాన్ గవర్నర్, ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌తో కలిసి జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు నిమీష్‌పాండే ప్రారంభోపన్యాసం చేశారు. సదస్సును ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ.. సత్యసాయి ప్రపంచ మానవాళికి సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే మానవ విలువలను చాటేందుకు చేసిన కృషి అమోఘమైనదన్నారు. "అందరిని ప్రేమించు. . అందరిని సేవించు" నినాదంతో సేవా మార్గం వైపు నడిపించారని కొనియాడారు. సాయి మార్గం భవిష్యత్తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సత్యసాయి చాటి చెప్పిన మానవతా విలువలు ప్రపంచ వ్యాప్తంగా చాటేలా ప్రశాంతి నిలయం డిక్లరేషన్‌ను ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌తో కలిసి గవర్నర్ ఆవిష్కరించారు. వేసవి శిక్షణ సదస్సు ముగింపు సందర్భంగా సాయి భక్తి గీతాలను ఆలపిస్తూ ర్యాలీగా సాయిసన్నిధికి చేరుకున్నారు. సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

CNN ITECH
(IT Startup Company)
Office Staff REQUIRED
COUNSELLORS
0+ yrs exp. in Career, Technology, sales, business development, team handling.
BUSINESS MANAGER
4-5+ yrs of thorough exposure in corporate sales.
Eligibility : English & Telugu.
Location: Anantapur City
C-74, Okhla, N/Delhi
Send your cv to
atp@cnnitech.com

పండగలా పీటీఎం నిర్వహణ

● నేడు హాజరుకానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ● కొత్తచెరువులో సర్వం సిద్ధం

కొత్తచెరువు బాలుర పాఠశాల మైదానంలో పీటీఎం వేదిక ఏర్పాట్లు

ఈనాడు, పుట్టపర్తి -న్యూస్‌టుడే, కొత్తచెరువు: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విభిన్న పథకాలు అమలు అవుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పీటీఎం (పేరెంట్ టీచర్ మీటింగ్) నిర్వహిస్తున్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుండగా.. కొత్తచెరువులో జరిగే సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రులు సవిత, సత్యకుమార్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర తదితరులు హాజరవుతున్నారు.

సీఎం పర్యటన ఇలా..

సీఎం చంద్రబాబు ఉదయం 9.25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుంచి నేరుగా కొత్తచెరువు జూనియర్ కళాశాలకు చేరుకుంటారు. అక్కడే మాధవి కుటుంబంతో మాట్లాడతారు. అనంతరం కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లతో కొంతసేపు ముచ్చటిస్తారు. ఆ తర్వాత ఓ తరగతి గదిలో విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా విలువలతో కూడిన విద్యపై సీఎం విద్యార్థులకు బోధిస్తారు. తర్వాత సభావేదిక వద్దకు చేరుకుంటారు. ఈ సందర్భంగా తల్లికి వందనం (విద్యార్థులు తమ తల్లుల కాళ్లకు మొక్కడం), పిల్లల ప్రోగ్రెస్ కార్డుల అందజేత, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, ఉత్తమ విద్యార్థులతో ఉపన్యాసం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

● మధ్యాహ్నం 12.15 గంటలకు బాలిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొంటారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు.

ప్రశాంతి నిలయంలో..

మధ్యాహ్నం 1.15 గంటలకు కొత్తచెరువు నుంచి పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయానికి చేరుకుంటారు. సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటారు. అక్కడ జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. 2.25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుని విజయవాడకు బయలుదేరి వెళతారు.

శ్రద్ధాంజలి

శ్రీమతి కె.గోవిందమ్మ గారు
(శ్రీ॥శే॥ కె.రామానాయుడు గారి సతీమణి)
(జననం: 01-01-1946 నిర్యాణం: 30-06-2025)
మాకు అపారమైన ప్రేమను పంచి మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా మాతృమూర్తి
శ్రీమతి కె.గోవిందమ్మ గారి 11వ రోజు శ్రాద్ధ కార్యక్రమం
తేది: 10-07-2025 సమయం ఉదయం 11:00 గంటలకు
స్వస్థలం: మా స్వగృహం
Plot No.150, Gazetted Officers Colony, TIRUPATI
ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. మీరు మీ కుటుంబ సభ్యులతో హాజరై నివాళులర్పించగలరు.
ఆహ్వానించువారు
కొడుకులు మరియు కోడళ్ళు
శ్రీ K.మురళీధర్ నాయుడు & శ్రీమతి Dr. D.భారతి
DE, BSNL, కడప — ప్రొఫెసర్, SVU, తిరుపతి.
శ్రీ K.జగదీశ్వర నాయుడు & శ్రీమతి Dr.D.లలిత కుమారి
EE, APSPDCL, తిరుపతి — అసోసియేట్ ప్రొఫెసర్, JNTUA.
కుమార్తెలు మరియు అల్లుళ్ళు
శ్రీమతి K.జానకమ్మ & శ్రీ K.అనిల్ కుమార్
లెక్చరర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పిల్కారిపట్టు — ప్రిన్సిపాల్, బెంగళూరు
Dr.K.సరోజినీ కుమార్ DGO & Dr.V.పవన్ కుమార్ MD
Gynecologist & Obstetrician — Physician
సరోజిని మెటర్నిటీ అండ్ జనరల్ హాస్పిటల్, భద్రాచలం
మనుమలు, మనుమరాలు
Dr.K.అఖిల నాయుడు MD & Dr.S.వెంకట అఖిల్ MD (DM)
SVRRGGH, తిరుపతి — SVIMS, తిరుపతి
K.అర్జున్ అజయ్ నాయుడు M.Tech, JNTUCEA, అనంతపురం
Dr.K.హర్షవర్ధన్ నాయుడు MBBS SVRRGGH, తిరుపతి, K.వైష్ణవి నాయుడు (MBBS) SVIMS, తిరుపతి
K.శ్రీవర్ధన్ నాయుడు అనంతపురం, K.వివేకవర్ధన్ నాయుడు అనంతపురం,
V.వెంకట కాత్యాయనీ పవన్, భద్రాచలం, V.నారాయణి పవన్, భద్రాచలం,

(c) eenadu

నెలాఖరు దాకా సాగుకు అవకాశం

● తేమ బాగా ఉంటేనే విత్తుకోండి ● జేడీఏ ఉమామహేశ్వరమ్మ, శాస్త్రవేత్తల సూచన ● 'ఈనాడు' ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: భూమిలో తేమ బాగా ఉంటేనే విత్తనం వేసుకోవాలి. వేరుసెనగతో పాటు ఇతర పంటలకు సంబంధించి ఈ నెలాఖరు వరకు విత్తుకోవచ్చు. విత్తన శుద్ధి తప్పనిసరి అని అనంతపురం జేడీఏ ఉమామహేశ్వరమ్మ రెడ్డిపల్లి, కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రాల సమన్వయకర్తలు డాక్టర్ సాధినేని మల్లీశ్వరి, ఇ.చంద్రాయుడు, రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం వాతావరణ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.నారాయణస్వామి సూచించారు. ఖరీఫ్ సాగుపై 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి చక్కటి స్పందన వచ్చింది. సాంకేతిక వ్యవసాయాధికారులు రాకేశ్‌నాయక్, బాలూనాయక్, వంశీకృష్ణ, ఆదినారాయణ రైతులు అడిగిన ప్రశ్నలను నమోదు చేసుకున్నారు. జేడీఏతోపాటు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు.

? ప్రశ్న: జులై మొదటి వారం ముగిసినా వర్షం పడలేదు. వేరుసెనగ విత్తుకునేందుకు సమయం ఉందా? ఏ రకాలు వేసుకుంటే దిగుబడులు వస్తాయి? - ప్రసాద్ (శింగనమల), రామకృష్ణ (గార్లదిన్నె), రవి, దేవేంద్ర (శింగనమల), గురుస్వామి(విడపనకల్లు).

✓ సమాధానం: వేరుసెనగ పంట ఈనెలాఖరు వరకు వేసుకోవచ్చు. నీరు అందుబాటులో ఉంటే ఆగస్టు మొదటి వారంలోనూ విత్తుకోవచ్చు. కదిరి లేపాక్షి, విశిష్ట వేరుసెనగ రకాలతో మంచి దిగుబడి వస్తుంది. కాయలు ఊరే సమయంలో జిప్సం వేసుకుంటే నాణ్యత, నూనె శాతం పెరిగి అధిక ఆదాయం పొందొచ్చు.

? నెల కిందట ఐదెకరాల్లో వేరుసెనగ 1812 రకం వేశాను. మొలకరాలేదు ఎందుకని? - భాస్కర్, ఆనందరావుపేట (శింగనమల), శ్రీనివాసరెడ్డి- లక్షుంపల్లి (పెద్దవడుగూరు).

✓ అరకొర పదునులో విత్తనం వేసుకోవద్దు. వేసినా మొలకరాదు. నష్టపోయే అవకాశాలెక్కువ.

? కంది కిట్టు కొందరికే ఇస్తున్నారు ఎందుకు? - రామాంజనేయులు, అనుమన్న (కళ్యాణదుర్గం), నారాయణప్ప(బ్రహ్మసముద్రం), రాంమోహన్(కంబదూరు)

✓ జిల్లాకు 41,825 కిట్లు మంజూరయ్యాయి. ఎంపిక చేసిన రైతులకు మాత్రమే ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. జనరల్ సీడ్ కింద జిల్లాకు 2,280 క్వింటాళ్లు కేటాయించారు. 30 శాతం రాయితీతో ఇస్తున్నాం. కావాల్సిన వారు రైతు సేవ కేంద్రాల్లో సంప్రదించండి.

సమస్యలు నమోదు చేసుకుంటున్న ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సాధినేని మల్లీశ్వరి, డాక్టర్ జి.నారాయణస్వామి, ఇ.చంద్రాయుడు, వ్యవసాయశాఖ అధికారులు

? అరకొర పదునుకు ఆరెకరాల్లో పదిహేను రోజుల కిత్రమే పత్తి సాగు చేశా. సగానికిపైగా మొలవలేదు. బతికించుకునేదేలా? - బాలసుబ్రహ్మణ్యం (శింగనమల)

✓ అరకొర పదునులో విత్తనం వేసుకోవద్దు. తేమ పెరిగి మట్టి ముద్దగా అయితేనే విత్తనం వేసుకోండి.

ఫోన్లో మాట్లాడుతున్న ఉమామహేశ్వరమ్మ

? కంది, కొర్ర అంతర పంటలుగా వేసుకోవచ్చా? రైతులు - నింగలగల్లు(ఉరవకొండ)

✓ చిరుధాన్యాల సాగు శ్రేయస్కరమే. తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలు వేసుకుంటే పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా ఆదాయం వస్తుంది. కందితో పాటు కొర్ర, మినుములు రాయితీతో ఇస్తున్నాం.

? నువ్వులు సాగు చేయాలనుకున్నాం. ఎకరాకు ఎన్ని కిలోలు సరిపోతాయి? - రామచంద్రారెడ్డి (ఆత్మకూరు), వెంకటేశులు(ఉరవకొండ), నారాయణప్ప (రాయదుర్గం)

✓ ఎకరాకు రెండు కిలోలు సరిపోతాయి. బహిరంగ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.

? ఐదెకరాల్లో కంది సాగు చేస్తున్నాను. మొక్కలను పురుగు తింటోంది. నివారణ చర్య లేంటి? రామిరెడ్డి-గుజరాపల్లి (పామిడి).

✓ పాలిమాల్ పొడి గోనె సంచిలో వేసుకుని ప్రతి సాలుకు మొక్కలపై పొడిలా విదిలించాలి.

? వర్షం వస్తే కంది వేసుకోవచ్చా? అనువైన రకాలేంటి? రాయితీతో విత్తనాలు ఇస్తారా? రవితేజ-పెద్దకొట్టాలపల్లి (విడపనకల్లు), వెంకటనాయుడు (శింగనమల), లీలాధర్ (శింగనమల)

✓ ఈ నెలాఖరు వరకు కంది వేసుకోవచ్చు. ఎల్ఆర్‌జీ-51,105, పీఆర్‌జీ-176 రకాలు మంచి దిగుబడినిస్తాయి. ఎల్ఆర్‌జీ-52, 105 కంది మిని కిట్లను వ్యవసాయశాఖ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఒక్కో రైతుకు ఎకరాకు నాలుగు కిలోల చొప్పున విత్తనం అందిస్తున్నాం. రైతు సేవా కేంద్రంలో సంప్రదించండి. లేదంటే కిలో రూ. 150 చొప్పున కృషి విజ్ఞాన కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి.

? మునగ సాగుకు ఆరెకరాలు సిద్ధం చేశా. మొక్కలు ఎక్కడ దొరుకుతాయి.. ఎప్పుడు నాటుకోవాలి? - వెంకటేశులు(ఆత్మకూరు), మురళీమోహన్(నార్పల), నారాయణస్వామి(పెద్దవడుగూరు).

✓ ఎకరాకు 400 మొక్కలు నాటుకోవాలి. రెడ్డిపల్లి కేవీకేలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్క రూ. 15. కిలో విత్తనాలైతే రూ. 4 వేలు అవుతాయి. విత్తనం కంటే మొక్కలకే ప్రాధాన్యం ఇవ్వండి.

వసతిగృహాల్లో బాలికలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

సరుకులను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: సాంఘిక, బీసీ వసతి గృహాల్లోని బాలికలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు సూచించారు. అనంతపురంలోని ఆదిమూర్తినగర్‌లో ఉన్న బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను బుధవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, ఇంకా ఏవైనా సౌకర్యాలు అవసరమా.. అని అడిగి తెలుసుకున్నారు. ఆయా వసతి గృహాల్లో స్టోర్ రూం, వంట గదులను పరిశీలించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సేవలు, 1098 చైల్డ్ లైన్ సేవలు గురించి వివరించారు.

పీఏబీఆర్ రహదారి మరమ్మతుకు రూ.13.28 కోట్లు

ఉరవకొండ: కూడేరు మండలం పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పీఏబీఆర్) ఆనకట్ట నుంచి జల్లిపల్లి వరకు 5.8 కిలో మీటర్ల రహదారి మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13.28 కోట్లు విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. రహదారి ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ నిధులతో ప్రస్తుత ఇరుకైన, అధ్వానస్థితిలో ఉన్న రహదారిని మరమ్మతు చేయనున్నారు. దీనివల్ల జలాశయం మీదుగా పలు గ్రామాలకు వెళ్లే ప్రజలకు సౌకర్యం కలుగనుంది.

పయ్యావులకు మంత్రి లోకేశ్ ప్రశంసలు

ఉరవకొండ: పాఠశాలల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తులతోపాటు ఇతర ఉపకరణాలు 100 శాతం పంపిణీ చేయడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ డొనేకల్లు విద్యార్థులతో ముచ్చటించిన వీడియోను సోషల్ మీడియాలో పెట్టగా లోకేశ్ స్పందించారు. మంచి వీడియో తీసినందుకు కేశవ్‌ను అభినందించారు.

ఇంటిగ్రేటెడ్ కోర్సులకు 17న కౌన్సెలింగ్

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ, స్వీడన్‌లోని బ్లెకింగ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ కోర్సులకు ఈ నెల 17న కౌన్సెలింగ్ చేపడుతున్నట్లు వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తెలిపారు. ఈ నెల 10న కౌన్సెలింగ్ జరగాల్సి ఉండగా వాయిదా వేసినట్లు తెలిపారు. వివరాలకు జేఎన్‌టీయూ వెబ్‌సైట్‌లోగానీ, 8008802558, 9989944533 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, మెడి, ప్రైమరీ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా ద్వారా విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం Cell: 7382114617.

EDUCATION

అడ్మిషన్స్: APNCET (నర్సింగ్) సెట్‌లో ర్యాంక్ రాని స్టూడెంట్స్‌కి B.Sc (M.L.T), BPT (ఫిజియోథెరపి) గవర్నమెంట్ సీట్లు అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: G.Murali, 9030661651.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపార, ఇంటి, కారు, మెషిన్, ఫ్యాక్టరీ తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. +91 99669 10410.

REAL ESTATE

LAND FOR SALE

అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డులో రజాక్ ఫంక్షన్ హాల్ దగ్గరలో నిర్మాణానికి అనువుగా ఉన్న 4 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మకం. వాట్సాప్ 9701609689 కాల్స్ చెయ్యకండి.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Female Counsellors required for IT Company at Anantapur City. (Freshers may apply). Send your cv to: atp@cnnitech.com

MARKETING/ SALES

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ అనంతపురం నందు పనిచేయుటకు Sales Executives and Telecallers కావలెను. సెల్: 94923 85111.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

నేత్రపర్వంగా కుళ్లాయిస్వామి చివరి దర్శనం

ప్రత్యేక అలంకరణలో స్వామి

నార్పల, న్యూస్‌టుడే: గూగూడు కుళ్లాయిస్వామి పీర్ల మకానంలో బుధవారం స్వామి చివరి దర్శనం కనులపండువగా ముగిసింది. ప్రధాన అర్చకులు హుసేనప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాత్రి 7 గంటల సమయంలో తిరుమల కొండన్న వంశీయులు కుళ్లాయి స్వామి ప్రధాన పీఠాన్ని పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరణ చేసి పీర్లచావిడి అరుగు మీదకు తెచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామిని దర్శించుకొని చక్కెర చల్లుతూ 'కుళ్లాయిస్వామి గోవిందా' అంటూ నామస్మరణ చేశారు. భక్తులు విశేషంగా తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అర్చకులు, తిరుమల కొండన్న వంశీయులు కుళ్లాయి స్వామి పీర్లను పట్టువస్త్రాల మధ్య పెట్టెలో పెట్టి, పీర్ల మకానంలో భద్రపరిచారు. దీంతో గూగూడు బ్రహ్మోత్సవాలు ముగిశాయి. దేవాదాయశాఖ అధికారిణి శోభ, గ్రామస్థులు నరసింహులు, జాఫర్, రాజన్న పాల్గొన్నారు.

తెదేపా, వైకాపా వర్గీయుల ఘర్షణ

15 మందికి గాయాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో తెదేపా, వైకాపా వర్గీయులు బుధవారం రాత్రి పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఇరువైపుల నుంచి 15 మందికి గాయాలయ్యాయి. గత మంగళవారం గ్రామంలో మొహర్రం సందర్భంగా రెండు పార్టీల మధ్య వివాదం నెలకొంది. ఈ క్రమంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా వైకాపా నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి డీజే ఏర్పాటు చేయడంతో తెదేపా నాయకులు అభ్యంతరం తెలిపారు. బుధవారం రాత్రి వైకాపాకు చెందిన ఈశ్వరయ్య కుమారుడు భాస్కర్ పెరుగు ప్యాకెట్ కోసం కిరాణా దుకాణానికి వెళ్లి వస్తుండగా తెదేపాకు చెందిన నాగప్ప భార్యతో గొడవ పడింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. ఈ విషయాన్ని భాస్కర్ తల్లిదండ్రులకు చెప్పాడు. ఈక్రమంలో తెదేపాకు చెందిన వారు గురువారం నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకల కోసం ఏర్పాట్లు చేసుకుంటుండగా వైకాపా నాయకులు కర్రలతో దాడి చేశారు. తెదేపా వర్గీయులు ప్రతిదాడులకు దిగారు. దాడుల్లో తెదేపాకు చెందిన విజయ్‌మార్‌రెడ్డి, మురారిరెడ్డి, పణిభూషణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి మరో ముగ్గురు గాయపడ్డారు. వైకాపాకు చెందిన ఈశ్వరయ్య, వెంకటస్వామి, లక్ష్మీరెడ్డి, నారాయణస్వామి, మరో నలుగురు గాయపడ్డారు. బాధితులను అనంతపురం వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఇరువర్గాల ఫిర్యాదుతో సీఐ పుల్లయ్య ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు.

కార్మిక సంఘాల నిరసన గళం

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: తమ సమస్యల పరిష్కారానికి శ్రామిక, కార్మిక సంఘాలు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కదం తొక్కాయి. సార్వత్రిక సమ్మెలో భాగంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం అనంతపురంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. నగరంలోని కృష్ణ కళామందిరం నుంచి గడియార స్తంభం, సప్తగిరి కూడలి, అంబేడ్కర్ విగ్రహం మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, వైఎస్సార్ టీయూ, బ్యాంకు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి. ఆయా సంఘాల నాయకులు నాగేంద్రకుమార్, రాజారెడ్డి, ఏసురత్నం, చంద్రశేఖర్, ఓబిరెడ్డి, తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు. దేశ సంపదను కొల్లగొట్టిన 29 మంది కార్పొరేటు దొంగల్లో 28 మంది గుజరాత్ నుంచి వచ్చిన వారేనని, వారంతా మోదీకి దత్త పుత్రులేనని ఆరోపించారు. మోదీ, అమిత్‌షాలు కార్మిక చట్టాలను రద్దు చేసిన దేశద్రోహులని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పనిని ప్రవేశపెట్టిందని విమర్శించారు. నాయకులు గోపాల్, వెంకటనారాయణ, రామిరెడ్డి, రమాదేవి, రాజేశ్, చిరంజీవి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏఈల వ్యవహారంపై విచారణ

ఈనాడు కథనానికి స్పందన

అనంతపురం(విద్యుత్తు), న్యూస్‌టుడే: ఈ ఏడాది జూన్ 24న 'ఈనాడు'లో ప్రచురితమైన 'ఏఈల లీలలు. .లాగేస్తున్నారు కాసులు!' కథనంపై ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు విద్యుత్తుశాఖ విజిలెన్స్ విభాగం అధికారులతో విచారణ చేయిస్తున్నారు. ఇప్పటికే విజిలెన్స్ సీఐ విశ్వనాథ్ చౌదరి సూచన మేరకు ఎస్ఐలు రాజేశ్వరి, సుధాకర్‌లు సిబ్బందితో కలిసి ధర్మవరం, తాడిపత్రి తదితర సబ్‌డివిజన్ల పరిధిలోని ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. తాడిపత్రి సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న ఏఈ సుదర్శన్‌రెడ్డి వ్యవహారంపై లోతుగా విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈయన రైతులు చెల్లించిన మొత్తాలను అకౌంట్స్ విభాగంలో పరిశ్రమల సర్వీసులకు ఎలా సర్దుబాటు చేశారన్న అంశం గురించి వివరాలు సేకరించినట్లు తెలిసింది. విచారణ తరువాత నివేదికను వారు ఉన్నతాధికారులకు పంపనున్నారు.

APSRTC

SHORT TENDER NOTICE

పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to In and Out Gates at Bus Station, Kakinada, Kakinada District. 2. Renovation of Inspection Pit at Bus Depot, Amalapuram, Dr.B.R.A.Konaseema District. 3. Providing Extension to the existing Parcel Office (Dispatch Unit) of size 30'x21' in new Bus Station at Eluru, Eluru District, 4. Providing Cement Concrete Pavement to the yard in between I & II Depot Gates in Bus Station at Nellore, SPSR Nellore District, 5. Construction of Basement walls and raising of flooring in Bus Body repair shed -2 of 60x40' size in ZWS, Nellore, SPSR Nellore District, 6. Repairs and Improvements to the Bus Station Building at Pamidi in Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.07.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time: 28.07.2025, 4.00 PM. Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 08/CCE/APSRTC/2025-26, Dt. 08-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్) (9-35, కావూరి టవర్స్, కామయ్యతోపు, కానూరు, విజయవాడ-520007)

ఫోన్: 0866-2428160, ఇ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏముస్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 12-08-2025

ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది: 12.08.2025, సాయంత్రం 4 గం॥ల లోపు

బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ ఉరవకొండ కులయప్ప & శ్రీమతి యు.బాను బి & ఖాతా నంబర్: 2109300010812

డి.నెం.9-15, ఎస్.నెం.89-2, ప్లాట్ నెం.216, వార్డు నెం.9, అజయ్ ఘోష్ కాలనీ, రుద్రంపేట పంచాయితీ, అనంతపురం-515004.

బ్రాంచ్ పేరు: బ్రాంచ్ ఆఫీస్: 210920 - అనంతపురం

డిమాండ్ నోటీసు తేది: 04-05-2024 స్వాధీనత తేది: 21-08-2024

బకాయి: తేది.30-06-2025 నాటికి బకాయి రూ.6,36,784/-లు + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.

స్వాధీనత స్వభావం: లాంఛనాత్మక

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు

రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.3484/2015 తేది.07.03.2015 మరియు ఎంఓడి డాక్యుమెంట్ నెం. 113/2018 తేది.05.01.2018 ప్రకారం శ్రీమతి ఉరవకొండ బానుబీ గారి పేరున గల ఆస్తి: ఆంధ్రప్రదేశ్-515004, అనంతపురం లోని కాక్కులపల్లి గ్రామము, రుద్రంపేట పంచాయితీ, వార్డు నం.9, అజయ్ ఘోష్ కాలనీ, అలమూరు రోడ్డు సమీపంలో, డోర్ నం.9-15, సర్వే నం. 89/2, ప్లాట్ నం. 216లో ఉన్న 66.66 చదరపు గజాలు లేదా 1.24 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు భవనం. హద్దులు: బాబు వివరాలు: సర్కార్ ఖుష్కీ సర్వే నంబర్: 89/2, ఏ.సి: 8.04 పైకి, ఏ.సి: 5.04 పైకి, ఏ.సి: 0.01.3, ప్లాట్ నెం: 216. తూర్పు: ప్లాట్ నెం. 217, దక్షిణం: ప్లాట్ నెం.215, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. కొలతలు: తూర్పు - పడమర 30 అడుగులు లేదా 9.14 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 18 అడుగులు లేదా 5.48 మీటర్లు. ఇది అసైన్డ్ ల్యాండ్ కాని 66.66 చదరపు గజాల స్థల విస్తీర్ణం.

రిజర్వు ధర: రూ.9.25 లక్షలు ధరావత్తు : రూ. 0.925 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// baanknet.com & www.pnbindia.in. ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.12-08-2025, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం: విజయవాడ, తేది : 07-07-2025 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

నర్సు అనుమానాస్పద మృతి

ఆసుపత్రి ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ఉదయం 10 గంటలకు ఫోన్‌లో మాట్లాడిన తమ కుమార్తె దివ్య (25) మధ్యాహ్నానికే మృతి చెందిందంటూ ఆసుపత్రి యాజమాన్యం సమాచారం ఇచ్చారని ముదిగుబ్బకు చెందిన తల్లిదండ్రులు సుజాత, శంకర్ కన్నీటి పర్యంతం అయ్యారు. మృతిపై అనుమనాలున్నాయని ఆరోపిస్తూ బుధవారం రాత్రి వరకూ అనంతపురం కిమ్స్ సవీరా ఆసుపత్రి ఎదుట బంధువులు, కుటుంబ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్‌గౌడ్, రాజారెడ్డి, కృష్ణుడులతో కలిసి ఆందోళన నిర్వహించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ.... తమ కూతురు దివ్య కొన్ని సంవత్సరాలుగా సవీరా ఆసుపత్రికి సంబంధించిన వసతి గృహంలో ఉంటూ ఆసుపత్రిలో పని చేస్తోందన్నారు. మంగళవారం రాత్రి విధులు నిర్వహించిన ఆమె బుధవారం ఉదయం 10 గంటల సమయంలో తమతో ఫోన్‌లో మాట్లాడిందన్నారు. అల్పాహారం తిన్నానని వసతిగృహంలో ఉన్నానని చెప్పిందన్నారు. మధ్యాహ్నం యాజమాన్యం నుంచి ఫోన్ వచ్చిందని మీ బిడ్డ వసతి గృహంలో చనిపోయిందంటూ సమాచారం ఇచ్చారని విలపించారు. మధ్యాహ్నం తోటి విద్యార్థులు వసతి గృహానికి వెళ్లి దివ్యను భోజనానికి పిలవగా.. స్పందించలేదని యాజమాన్యానికి సమాచారం ఇచ్చారని, వైద్యులు, సిబ్బంది సీపీఆర్ చేయటంతోపాటు ఆసుపత్రికి తరలించారన్నారు. అక్కడి వైద్యులు పరీక్షించగా చనిపోయినట్లు నిర్ధారించారని వారు చెబుతున్నారు. తాము వచ్చిన తరువాత కూతురిని చూడనీయలేదని యాజమాన్యంతో తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగారు. ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది నిత్యం సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నారని గతంలో కూడా ఒకరు మృతి చెందారని ఏఐటీయూసీ నేతలు ఆరోపించారు. దివ్య మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకునేదాకా ఆమె మృతదేహాన్ని తీసుకెళ్లం అని వారంతా భీష్మించారు. నాలుగోపట్టణ సీఐ జగదీష్, ఎస్ఐ ప్రసాద్ సంఘటనపై పర్యవేక్షించారు. ఇరువర్గాలతో మాట్లాడారు. తల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని వెల్లడించారు. ఆందోళన విరమించటంతో మృతదేహాన్ని శవపరీక్ష కోసం సర్వజన వైద్యశాలకు తరలించారు.

దివ్య కుటుంబసభ్యులు, ఏఐటీయూసీ నాయకుల నిరసన

వైద్యుల నిర్లక్ష్యంతోనే బిడ్డ మృతి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్

మృతి చెందిన రాజేశ్(23)

అనంతపురం (వైద్యం), అనంత నేరవార్తలు: సార్ కాలు నొప్పి, కడుపు నొప్పి కారణంగా తట్టుకోలేకపోతున్నాడని ఎన్నిసార్లు వేడుకున్నా వైద్యులు సిబ్బంది తమ బిడ్డను పట్టించుకోలేదని.. వారి నిర్లక్ష్యం కారణంగానే చనిపోయాడని కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా, కులసంఘాల నేతలు ఆరోపిస్తూ అనంతపురం సర్వజన వైద్యశాలలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

● ఉరవకొండ మండలం నిమ్మగల్లుకు చెందిన లక్ష్మీదేవి వెంకటేశ్ దంపతుల కొడుకు రాజేశ్ (22) డిగ్రీ చదివాడు. రెండు నెలల క్రితం బెంగళూరుకు వెళ్లి ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్నాడు. ఇటీవల ఊరికి వచ్చిన వెంకటేశ్ ఎడమ కాలు నొప్పిగా ఉందని చెప్పటంతో ఈనెల 4న సర్వజన వైద్యశాలకు వెంకటేశ్‌ను తీసుకువచ్చి చూపించారు. పరీక్షలు చేసిన వైద్యుడు అడ్మిషన్ కావాలని సూచించారు. దీంతో ఆర్థో విభాగంలో చేరారు. కాలుకు పట్టిన చీమును శస్త్రచికిత్స ద్వారా తొలగించారని కుటుంబసభ్యులు చెబుతున్నారు. శస్త్రచికిత్స తరువాత వార్డుకు తీసుకురాగానే కడుపునొప్పి, కాలు నొప్పి అంటూ విలవిలలాడాడన్నారు. బుధవారం ఉదయం ఇడ్లీ తింటూ హఠాత్తుగా కుప్పకూలాడని, వైద్యులకు సమాచారమివ్వడంతో వారు వచ్చి సీపీఆర్ చేయగా ఫలితం లేకుండా పోయిందని వెంకటేశ్ తల్లి కన్నీటి పర్యంతమైంది. పేదరికంలో ఉన్న తాము ఇద్దరు కుమారులు, కూతురును కష్టపడి సాకుతున్నామని చేతికొచ్చిన కొడుకు కళ్లముందే చచ్చిపోయాడని విలపించిన తీరు కంటతడి పెట్టించింది. అన్ని పరీక్షలు చేసిన తరువాత ఫిట్‌గా ఉంటేనే సర్జరీ చేసేందుకు వైద్యులు చర్యలు తీసుకుంటారు.. అలాంటిది కాలికి శస్త్రచికిత్స చేస్తే చనిపోవడం ఏంటని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారందరిపై చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు, కుల, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మృతిపై పలు అనుమానాలున్నాయని, వాస్తవాలను వెలికి తీయాలని లక్ష్మీదేవి రెండో పట్టణ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసింది. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ఆత్మారాం వివరణ కోరగా.. శవపరీక్ష నిర్వహించాక వివరాలు అందిన తరువాత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు టూటౌన్ సీఐ శ్రీకాంత్ తెలిపారు.

ఆరుగురు వైకాపా కార్యకర్తల అరెస్టు

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆరుగురు వైకాపా కార్యకర్తలపై బుధవారం తాడిపత్రి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. సీఐ సాయిప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో ఆరుగురు మారణాయుధాలతో అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పట్టణ సీఐ సాయిప్రసాద్ సిబ్బందితో కలిసి అనుమానాస్పదంగా తిరుగుతున్న పెద్దపప్పూరు మండలంలోని వరదాయపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు వెంకటేశ్, వెంకటనారాయణ, రంగనాయకులు, బాలరంగస్వామి, గంపయ్య, రామచంద్రలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

తేనెకు వెళ్లి.. విద్యుదాఘాతానికి బలి

ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

అమరాపురం: చెట్టుకు ఉన్న తేనెతెట్టెను చూసేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన అమరాపురంలోని పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న కాలనీలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. విద్యుత్తు లైన్ కింద ఉన్న చెట్టుకు తేనెతెట్టె ఉందని వెళ్లి కొమ్మ పట్టుకోగా తిప్పేశ్‌యాదవ్, దాసిరి గిరీశ్, దాసిరి మంజునాథ్‌లు విద్యుదాఘాతానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తిప్పేశ్‌యాదవ్ (32)ను వెంటనే కుటుంబ సభ్యులు మడకశిర ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. స్వల్పంగా గాయపడిన గిరీశ్, మంజునాథ్‌లకు ప్రథమ చికిత్స అనంతరం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉపాధ్యాయుడి ఆత్మహత్య

అంకిరెడ్డి

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: సిద్ధరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సహాయకులుగా పని చేస్తున్న కుమ్మెత అంకిరెడ్డి (45) రైలు కింద పడి మృతి చెందాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అనంతపురం-ప్రసన్నాయపల్లి రైల్వేస్టేషన్ మధ్యలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్సై వెంకటేశులు తెలిపారు. విద్యుత్తునగర్ మూడో క్రాస్‌లో నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మానసికంగా ఇబ్బంది పడేవారని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మనస్తాపంతో ఉరివేసుకుని బలవన్మరణం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మనస్తాపంతో జీవితంపై విరక్తిచెందిన చిరంజీవి(32) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం స్థానికంగా చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లికి చెందిన చిరంజీవికి డి.హీరేహాళ్ మండలం దొడగట్టకు చెందిన ఓ యువతితో పదేళ్ల కిందట వివాహమైంది. తదుపరి వేర్వేరు కారణాలతో ఆమె ఏడాదిన్నరకే పుట్టింటికి వెళ్లిపోయారు. చిరంజీవి స్థానికంగా కూలీ పనులు చేసుకొంటూ జీవిస్తున్నాడు. పీర్ల పండగ సందర్భంగా మంగళవారం ఆయన పెద్దమ్మ గ్రామమైన మోరేపల్లికి వెళ్లి అక్కడే నిద్రించాడు. తన భార్యను ఎన్నిసార్లు పిలిచినా రావడం లేదని మదనపడుతూ మనస్తాపానికి గురయ్యాడు. అర్ధరాత్రి తరువాత ఓ గదిలోకి వెళ్లి పంచెతో సాయంతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం, లారీ ఢీ.. యువకుడి మృతి

ఘటనా స్థలంలో పడిఉన్న బాబాఫకృద్దీన్

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని దుద్దేబండ పెద్దమ్మగుడి సమీపంలో కియా అనుబంధ పరిశ్రమల కూడలి వద్ద బుధవారం రాత్రి ద్విచక్రవాహనం, లారీ ఢీకొన్న ఘటనలో బాబాఫకృద్దీన్ (24) అనే యువకుడు మృతిచెందాడు. కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్‌స్టేషన్ ఏఎస్సై వెంకటరమణ, స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని చంద్రగిరికి చెందిన అక్బర్, మమతమ్మ దంపతులు గత కొన్నేళ్లుగా కర్ణాటకలోని బాగేపల్లిలో టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు బాబాఫకృద్దీన్ (24) కియా పరిశ్రమలో పని చేస్తూ పెనుకొండలో ఓ అద్దెగదిలో నివాసం ఉంటున్నాడు. బుధవారం రాత్రి గ్రామంలో ఓ చిట్టీ కట్టేందుకు వచ్చిన తల్లిదండ్రులను ద్విచక్రవాహనంపై స్వగ్రామంలో వదిలిపెట్టాడు. గురువారం ఉదయాన్నే విధులకు వెళ్లాలని తిరిగి పెనుకొండకు వెళ్తుండగా మార్గమధ్యంలో లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడిని స్థానికులు వెంటనే కారులో పెనుకొండ తరలిస్తుండగా మృతిచెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

'సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ తగదు'

విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: న్యాయమూర్తులపై పలువురు సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేయడం తగదని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశప్ప పేర్కొన్నారు. బుధవారం కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వన్నూరుస్వామి, న్యాయవాదులు రవిచంద్ర, జాన్సన్, చెన్నవీర, శివకుమార్, రఘు, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణపై శిక్షణ

మాట్లాడుతున్న ఈఆర్‌ఓ రవిశంకర్‌రెడ్డి

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: డ్వామా కార్యాలయంలో బుధవారం రాయదుర్గం ఎన్నికల అధికారి ఎన్.రవిశంకర్‌రెడ్డి అధ్యక్షతన బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చారు. శిక్షకుడు వెంకట రమేష్ మాట్లాడుతూ ఓటరు జాబితాలలో మార్పులు, చేర్పులు వివరించారు. రాయదుర్గం, బొమ్మనహాళ్ తహసీల్దార్లు నాగరాజు, మునివేలు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: నాగేపల్లిలో తాగునీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది. శుభ్రం చేయించండి. - **గ్రామస్థులు, నాగేపల్లి గ్రామం.**
సమాధానం: వెంటనే పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తాం. - **కార్యదర్శి, మలయనూరు.**
సమస్య: నిజవల్లి నుంచి మలయనూరు ప్రధాన దారిలో గుంతలు ఏర్పడడంతో అధ్వానంగా మారింది. **-ఈరన్న, నిజవల్లి గ్రామం.**
సమాధానం: మరమ్మతుల నిమిత్తం ప్రతిపాదనలు పంపించాం. నిధులు రాగానే పనులు చేయిస్తాం. **-లక్ష్మీశంకర్, ఎంపీడీఓ కుందుర్పి.**
సమస్య: శీగలపల్లిలో ప్రజలు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు తగు చర్యలు చేపట్టాలి. **-గ్రామస్థులు, శీగలపల్లి గ్రామం.**
సమాధానం: శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం సిబ్బంది ఆందోళనతో సమస్య ఏర్పడింది. త్వరలో పరిష్కరిస్తాం. **-శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్.** -న్యూస్‌టుడే, కుందుర్పి

న్యూస్‌టుడే, ఉరవకొండ
సమస్య: ఉరవకొండ సీపీఐ కార్యాలయం ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది. దానిని తొలగించండి. **-రాజేశ్, ఉరవకొండ**
సమాధానం: పరిశీలించి శుభ్రత చర్యలు చేపడతాం. **-గౌస్‌సాహెబ్, కార్యదర్శి.**

పనుల్లో జాప్యం.. పట్టణవాసులకు శాపం

పూర్తికాని కల్వర్టులు, మురుగు కాల్వలు

కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణం

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం: రాయదుర్గం పట్టణంలో ప్రధానంగా మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వర్షం వస్తే పక్కన కాలువల నుంచి వరద రోడ్ల మీదకు వస్తోంది. దీంతో పరిస్థితులు అధ్వానంగా తయారయ్యాయి. ఏడేళ్ల కిందట ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో రోడ్లు విస్తరించి సైడ్ కాలువల పనులు చేపట్టారు. అప్పట్లో చిన్న కాలువలను ప్రధాన కాలువలకు అనుసంధానం చేయకపోవడంతో మురుగు ముందుకు సాగడం లేదు. దీంతో తరచుగా రోడ్ల మీదకు వస్తున్న వ్యర్థాలు, చెత్తను తొలగించాల్సి వస్తోంది. ముఖ్యంగా రాజా గార్మెంట్ సమీపం, టీ సర్కిల్‌లో వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా మారుతుంది.

ఆలస్యమవుతున్న పనులు

వర్షపు నీళ్లు రోడ్లమీదకు రాకుండా చేపట్టిన పనుల్లో జాప్యం నెలకొనడం.. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో మళ్లీ గత పరిస్థితి తప్పదా? అని ప్రజల్లో ఆందోళన మొదలైంది. గతంలో మురుగు కాల్వలు, కల్వర్టుల దుస్థితి వల్ల స్థానిక ప్రజలు, వాహనదారులు అవస్థలు పడేవారు. తేలికపాటి వర్షానికే వాల్మీకి సర్కిల్, హిందూపురం రోడ్డు పోస్టాఫీసు ఎదుట, మేడా వీధికి వెళ్లే బొడ్రాయి సమీపం, పాత బస్టాండ్, శ్రీకృష్ణ మందిరం ప్రాంతాల్లో వరద నీళ్లు చేరేవి. ఈ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కాల్వలు వెడల్పు, కల్వర్టుల పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. అయినా పనుల్లో జాప్యం నెలకొంటోంది. దీనిపై రోడ్లు, భవనాల శాఖ ఏఈఈ చంద్రశేఖర్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కల్వర్టులపై స్లాబులు వేస్తామని, నెలలో పనులు పూర్తవుతాయన్నారు.

శాశ్వత పరిష్కారానికి చర్యలు

కల్వర్టు పనులు పూర్తయితే పాత బస్టాండ్ నుంచి వెంకటేశ్వర థియేటర్ వెనకవైపు ఉన్న ప్రధాన కాలువ వరకు అండర్ గ్రౌండ్ తరహా డ్రైనేజీని నిర్మిస్తాం. నెలలో పనులు పూర్తిచేయిస్తాం. తద్వారా ప్రధాన రోడ్లలో వర్షం, మురుగు సమస్య తీరుతుంది.
- వంశీకృష్ణ భార్గవ, కమిషనర్

రహదారి నిర్మించాలని వినతి

దారికి ఇరువైపుల పెరిగిన కంపచెట్లు

న్యూస్‌టుడే, శెట్టూరు: శెట్టూరు మండలం చిన్నంపల్లి నుంచి మంగంపల్లి వరకు మూడు కిలోమీటర్ల దారిలో గుంతలు పడి, ఇరువైపులా కంక చెట్లు పెరిగి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయాలని గతంలో నిర్వహించిన గ్రామసభల్లో వినతులు ఇచ్చినా.. ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'జియారత్' సందర్భంగా అన్నదానం

రాయదుర్గం: పీర్ల పండుగ జియారత్ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ గార్మెంట్స్ వ్యాపారి 'చమ్మా ఇబ్రహీం' బుధవారం 2 వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

గోవుల అక్రమ రవాణాపై కేసు

రాయదుర్గం పట్టణం: కర్ణాటక రాష్ట్రం బళ్లారి నుంచి అనంతపురానికి కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న జీవాలను గోసంరక్షక దళం సభ్యులు బుధవారం పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వీహెచ్‌పీ నాయకులు రాజేశ్, ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ జయనాయక్ తెలిపారు.

ఉద్యోగుల ఆరోగ్యంపై అవగాహన

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: హైదరాబాద్ ఎమ్ఎన్‌జే హాస్పిటల్ విజయోదయ వైద్యులు రమేష్, సంతోష్‌లు ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యోగానంద, పరిపాలనాధికారి బలరాం, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

15లోపు ప్రీమియం చెల్లించండి

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు మండలం ములకలేడు యూనియన్ బ్యాంక్ పరిధిలోని రైతులు జులై 15 లోపుగా ఖరీఫ్ సీజన్ పంటల బీమా ప్రీమియం చెల్లించాలని బ్యాంక్ మేనేజర్ రాజేష్‌నాయక్ బుధవారం తెలిపారు. చెల్లించని పక్షంలో బీమా సౌకర్యం కోల్పోతారని ఆయన హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

మహిళలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం సంతేకొండాపురం, ఎరడికెర, పాలవెంకటాపురం గ్రామాల్లో చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. త్వరలో అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సంతేకొండాపురంలో తాగునీటి సమస్య ఉందని ఎస్సీ కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించాలని ఎంపీడీవో రంగారావులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్బరాయుడును ఆదేశించారు. ఎరడికెర గ్రామంలో రోడ్డుపై పారుతున్న మురుగు చూసి డీఈ రాజన్నకు సీసీ రోడ్డు వేయాలని సూచించారు. గొల్లలదొడ్డిలో అంగన్‌వాడీ భవనాన్ని మార్కెట్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుమతి, మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు, జడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి, సింగిల్‌విండో ఛైర్మన్ ఓబుళేసు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు వన్నూరుస్వామి, నాగరాజు, ఉప సర్పంచి శాంతి తదితరులు పాల్గొన్నారు.

కాలువలు నిర్మించరూ...!

రాయదుర్గం పట్టణంలో వెంకటేశ్వర కాలనీ ఏర్పడి 20 ఏళ్లు గడుస్తున్నా.. సీసీ దారులు, సైడ్ కాలువలు నిర్మించలేదు. దీంతో కాలనీలోని దారులపై మురుగు ప్రవహించి అస్తవ్యస్తంగా మారుతోంది. నిత్యం దోమల ఉద్ధృతి పెరుగుతుండటంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కాలనీలో వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం.**

రేపు పీహెచ్‌సీ ప్రారంభం

కణేకల్లు: యర్రగుంట పీహెచ్‌సీ భవన ప్రారంభోత్సవానికి ఈనెల 11న రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ రానున్నారని ర.భ డీఈ రవి శంకర్‌రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, నాయకులు వన్నూరెడ్డి బుధవారం తెలిపారు.

కుందుర్పి ఎస్సైగా రమేశ్ బాధ్యతల స్వీకరణ

కుందుర్పి, న్యూస్‌టుడే: మండల పోలీస్‌స్టేషన్‌కు కొత్తగా వచ్చిన ఎస్సై రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని బత్తలపల్లి స్టేషన్‌లో పనిచేస్తూ ఆయన ఇక్కడికొచ్చారు. ఇక్కడ స్థానికంగా పనిచేసిన వెంకటేశ్ బత్తలపల్లికి బదిలీ అయ్యారు.

నేడు శ్రీగురు పౌర్ణమి

రాయదుర్గం, న్యూస్‌టుడే: శిర్డీ సాయిబాబా ఆలయంలో శ్రీగురుపౌర్ణమి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఆలయ పాలక మండలి అధ్యక్షుడు ఎస్ఎల్‌వి.రాధాకృష్ణ, కార్యదర్శి తాయిశ్రీనివాసులు, ఆలయ పాలకమండలి సభ్యులు తెలిపారు.

నీళ్లు వచ్చేలోపు పనులు పూర్తి చేయండి: కాలవ

నాగేపల్లి వద్ద వంతెన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తదితరులు

కణేకల్లు, న్యూస్‌టుడే: రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రూ.35 కోట్లతో హెచ్చెల్సీ అత్యవసర పనులు చేపట్టి, శరవేగంగా పూర్తిచేస్తున్నట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం కణేకల్లు చెరువు అవుట్‌ఫాల్ రెగ్యులేటర్‌తోపాటు నాగేపల్లి వద్ద కాలువ పైకప్పు పనులను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తుంగభద్ర జలాశయం నుంచి గురువారం హెచ్చెల్సీకి నీరు విడుదలవుతున్న నేపథ్యంలో పనులు పూర్తిచేయాలని గుత్తేదారును ఆదేశించారు. మార్కెట్టు యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, నాయకులు ఆనందరాజు, ఆది, చంద్రశేఖరగుప్తా, నాగప్ప, సుదర్శన్, రమేష్, నాగార్జున, చాంద్, నాగరాజు, సంపత్, మారుతి, ముజ్జు పాల్గొన్నారు.

★ గరుడచేడులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో కాలవ మాట్లాడారు. డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించగా.. సానుకూలంగా స్పందించారు. ★ పాఠశాల సమయానికి బస్సు నడిపేలా చర్యలు తీసుకోవాలని నాగేపల్లి తెదేపా నాయకుడు వెంకటేసులు ఆధ్వర్యంలో విద్యార్థులు ఎమ్మెల్యేను కోరడంతో ఆయన తగు చర్యలు తీసుకున్నారు.

పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయం

రాయదుర్గం: పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన 7వ వార్డులో పర్యటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, వార్డు ఇన్‌ఛార్జి దబ్బిడి శివ, బండి కృష్ణమూర్తి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సిలిండర్ పేలి హోటల్ దగ్ధం

శెట్టూరు, న్యూస్‌టుడే: యాటకల్లులోని ఓ హోటల్‌లో మంగళవారం అర్ధరాత్రి సిలిండర్ పేలడంతో ఆ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. గ్రామస్థుల కథనం ప్రకారం.. హోటల్ నిర్వాహకురాలు రత్నమ్మ రోజు మాదిరిగానే సాయంత్రం మూసేసి ఇంటికెళ్లారు. తదుపరి ప్రమాదం ఎలా జరిగిందో తెలియదని, సుమారు రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు వాపోయారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు గ్రామానికి చేరుకుని బాధితురాలితో మాట్లాడి రూ. 10 వేల తక్షణ సాయం చేసి ధైర్యం చెప్పారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్‌భూపాల్ తెలిపారు.

'సూపర్ సిక్స్' మోసాలపై ప్రచారం: వైకాపా

సమావేశంలో మాట్లాడుతున్న తలారి రంగయ్య

కుందుర్పి, న్యూస్‌టుడే: ఎన్నికల్లో 'సూపర్ సిక్స్' పథకాలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలు మరిచిన ప్రభుత్వ తీరును వైకాపా నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి రంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఓ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన వైకాపా నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెదేపా అధికారం చేపట్టి ఏడాది దాటినా పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి తిప్పేస్వామి, సీనియర్ నాయకుడు ఉమామహేశ్వర నాయుడు, మండల కన్వీనర్ హనుమంత రాయుడు, సత్యనారాయణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: భాజపా

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్

బొమ్మనహాళ్: కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి భాజపాను బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, అసెంబ్లీ కన్వీనర్ హీరోజీరావు పేర్కొన్నారు. బుధవారం నేమకల్లులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏడాదికి రూ.6 వేలు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాజపా కన్వీనర్‌గా నేమకల్లుకు చెందిన కురుబ శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు తిప్పేస్వామి, ఆంజనేయులు, సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, రవీంద్రనాథ్, గొల్ల ఎర్రిస్వామి, భాస్కర్, ప్రకాష్, అరుణమ్మ పాల్గొన్నారు.

తహసీల్దారు సంతకం ఫోర్జరీ.. కేసు నమోదు

కంబదూరు, న్యూస్‌టుడే: కంబదూరు శివారు అండేపల్లిలోని రెండు సెంట్ల గ్రామకంఠ స్థలం అక్రమంగా కాజేయడానికి గుర్తుతెలియని వ్యక్తి తహసీల్దారు బాలకిషన్ సంతకం ఫోర్జరీ చేసి పత్రాలు రూపొందించిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. తహసీల్దారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తి 2 సెంట్ల గ్రామకంఠం భూమికి నకిలీ పత్రాలు సృష్టించి బుధవారం రిజిస్ట్రేషన్‌కు వెళ్లారు. అక్కడ రిజిస్ట్రార్‌కు అనుమానం రావడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. దానిని పరిశీలించిన తహసీల్దారు తన సంతకం ఫోర్జరీ అయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ వివరించారు.

11న కదిరిదేవరపల్లి- తిరుపతి రైలు రద్దు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ట్రాక్ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 11న 'కదిరిదేవరపల్లి- తిరుపతి' రైలు సేవలకు అంతరాయం కలుగనుందని కళ్యాణదుర్గం రైల్వే స్టేషన్ మేనేజర్ ధర్మతేజ బుధవారం తెలిపారు. రాయదుర్గం- సోమలాపురం మధ్య ట్రాక్ పనులు కొనసాగుతున్నాయన్నారు. మళ్లీ 12వ తేదీ నుంచి ఎప్పటిలాగే రైలు నడుస్తుందన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆటో
మహిళ దుర్మరణం

బళ్లారి, న్యూస్‌టుడే: తాగునీటి ట్యాంకర్‌ను వెనక నుంచి లగేజి ఆటో ఢీకొనడంతో ఓ మహిళ దుర్మరణం చెందిన ఘటన బుధవారం మధ్యాహ్నం కర్ణాటక రాష్ట్రం బళ్లారి నగర శివార్లలో చోటుచేసుకుంది. మృతురాలిని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఓబుళాపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (54)గా పోలీసులు గుర్తించారు. హలకుంది వద్ద వస్తున్న ట్రాక్టర్ నీటి ట్యాంకర్‌ను వెనక వైపు పాత టైర్ల లోడుతో వస్తున్న లగేజి ఆటో బలంగా ఢీకొనడంతో ట్రాక్టర్ ఇంజిన్‌పై కూర్చున్న ఆమె కిందపడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందింది. లగేజి ఆటోలో ఉన్న పాత టైర్లు రోడ్డుపై పడిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న బళ్లారి గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సతీష్ తెలిపారు.

డిప్యూటీ తహసీల్దారుగా శ్యాంరాయ్

రాయదుర్గం గ్రామీణం: రాయదుర్గం మండలం నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా బి.ఆర్.శ్యాంరాయ్ బుధవారం విధుల్లో చేరారు. ఆయన బొమ్మనహాళ్ మండలంలో పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డీటీ సురేష్‌బాబు డి.హీరేహాళ్‌కు వెళ్లారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యం చేస్తే ఎలా?

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్యసేవల్లో నిర్లక్ష్యం తగదని డీసీహెచ్ఎస్ పాల్ రవి కుమార్ సిబ్బంది తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కళ్యాణదుర్గం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆస్పత్రిలోని ప్రతీవార్డును పరిశీలించి, అందుతున్న సేవలపై ఆరా తీశారు. రోగులకు సేవల విషయంలో నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ ఆదిలక్ష్మికి తాఖీదులు జారీ చేశాలని వైద్యాధికారిణిని ఆదేశించారు. ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చరణ్, హర్షద్, దామోదర్, అస్మాతరన్నుమ్, జమిలా, హెడ్‌నర్సు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్

కళ్యాణదుర్గంలో అంగన్‌వాడీ, హమాలీ యూనియన్ నాయకులు

డి.హీరేహాళ్‌లో ర్యాలీ...

కుందుర్పిలో...

కూడేరులో రాస్తారోకో..

కార్మికుల హక్కులు పరిరక్షించాలి

దేశవ్యాప్తంగా నెలకొన్న అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఆ సంఘాల నాయకులు, ప్రతినిధులు బుధవారం పలు ప్రాంతాల్లో నిరసన, ర్యాలీలు చేపట్టారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పలు ప్రాంతాల్లో మానవహారంగా ఏర్పడి లేబర్ కోడ్ రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలు, పింఛన్ విధానం కొనసాగించాలని నినాదాలు చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

ప్రమాదమని తెలిసినా.. పట్టింపు శూన్యం!

కళ్యాణదుర్గం పట్టణం కన్నేపల్లి మార్గంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఓ రెండంతస్తుల భవనంతో కలిపి నిర్మించారు. ఈ భవనానికి వేసిన రంగులను స్తంభానికి కూడా వేయడంతో అది అందులోనే కలిసిపోయింది. విద్యుత్తు తీగలు మాత్రం భవన పైభాగంలో చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏఈ జయకృష్ణ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.
-న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

కూరగాయల మార్కెట్‌కు మహర్దశ

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

ప్రధాన దారిలోనే కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

న్యూస్‌టుడే, ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో దశాబ్దాలు గడుస్తున్నా.. శాశ్వత కూరగాయల మార్కెట్ యార్డు లేదు. దీంతో వ్యాపారులు ప్రధాన దారులు, కాలువలు, గడియారం స్తంభం తదితర కూడళ్లలో కూరగాయలు విక్రయిస్తున్నారు. గత పాలకులు మార్కెట్ ఏర్పాటు విషయంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదు. ఇటీవల మార్కెట్ యార్డు ఏర్పాటు దిశగా అధికారులు తగు చర్యలు తీసుకోవడంతో వ్యాపారులతోపాటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తీరనున్న ట్రాఫిక్ సమస్య

కూరగాయల విక్రయానికి ఉరవకొండలో ప్రత్యేకమైన స్థలం లేదు. ఈంతో వ్యాపారులు ఎక్కడపడితే అక్కడే అమ్మకాలు చేస్తున్నారు. దీంతో వాహనదారులు, ప్రజలకు పలు సందర్భాల్లో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు దుమ్మూధూళి కూరగాయలపై పడుతున్నా.. ఏం చేయలేక ప్రజలు వాటినే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ఏటా పన్నుల ద్వారా పంచాయతీకి ఆదాయం ఎక్కువగా వస్తున్నా.. ఆ స్థాయిలో స్థానికంగా వసతుల కల్పనకు చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు.

మార్కెట్ ఏర్పాటుకు చొరవ

పట్టణ ప్రజల విన్నపాల మేరకు ఇటీవల రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ మార్కెట్ యార్డు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. లత్తవరం రహదారిలోని పంచాయతీ స్థలాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పాత పంచాయతీ నివాస గృహాలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. తన కోటా నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి శాశ్వతంగా మార్కెట్ యార్డు నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యాపారులందరికీ ఇక్కడే ప్రత్యేక గదులు నిర్మించి సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ దంపతులు

కుళ్లాయిస్వామి సన్నిధిలో ఎంపీ దంపతులు

నార్పల: గూగూడు కుళ్లాయిస్వామి చివరి దర్శనంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సతీసమేతంగా పాల్గొన్నారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. తర్వాత కుళ్లాయిస్వామి పీర్ల మకానంలో మొక్కులు చెల్లించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసినందుకు గ్రామస్థులను, దేవాదాయ శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.తెదేపా నాయకులు రాము, నరసింహులు, భాస్కర్‌నాయుడు, జాఫర్, రాజేష్, హరీశ్, రాజన్న, ఓబులేసు, నాగలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

బస్సు ప్రారంభిస్తున్న పూల నాగరాజు, తదితరులు

గుంతకల్లు పట్టణం: ప్రజలు, విద్యార్థుల సౌకర్యార్థం సీఎం నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం తీసుకు రానుందని ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ పేర్కొన్నారు. పామిడి మండలం కట్టకిందపల్లికి బుధవారం బస్సు సర్వీసును గుంతకల్లులో ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు ప్రారంభించారు. వెంకటశివుడుయాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జయరాం సహకారంతో బస్సు ప్రారంభించామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

సమస్య: గుంతకల్లులోని భాగ్యనగర్, ఆచారమ్మ కొట్టాల, వీవీ నగర్ ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది.- **వెంకటేశులు**

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి కుక్కలకు వ్యాక్సినేషన్ వేయిస్తాం.
- చంద్రశేఖర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, గుంతకల్లు పురపాలక సంఘం

– న్యూస్‌టుడే గుంతకల్లు పట్టణం

సమస్య: పామిడిలోని అమిద్యాల వీధి పంచ మకానం వద్ద ఉన్న మినీ ట్యాంకుకు రంధ్రం పడి నీరంతా వృథాగా పోతోంది. మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలి.
- రోషన్‌జమీర్, పామిడి

సమాధానం: మినీ ట్యాంకుకు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికడతాం.
- సురేశ్, పంచాయతీ మేస్త్రీ, పామిడి

– న్యూస్‌టుడే పామిడి

ఎస్‌ఎస్ ట్యాంకుకు మహర్దశ

2047 విజన్‌లో భాగంగా పునరుద్ధరణకు ఆదేశాలు

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే : రూ.5 కోట్లతో నిర్మించిన ఎస్.ఎస్ ట్యాంక్‌కు మహర్దశ పట్టనుంది. కూటమి ప్రభుత్వం 2047 విజన్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నీరు, రోడ్లు, మురుగు సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చింది.

ఎస్‌ఎస్ ట్యాంకు వద్ద పడిపోయిన రక్షణ గోడ

ఎమ్మెల్యే చొరవతో...

ఎస్ఎస్ ట్యాంకు వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సైతం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఎస్ఎస్ ట్యాంకు వినియోగంలోకి వస్తే లబ్ధిపొందే గ్రామాల వివరాలు, అవసరమైన నిధుల సమాచారం అందిస్తే ఉన్నతాధికారులతో బాగు చేయిస్తామన్నారు. చెన్నప్పకొట్టాల సమీపంలో 2001లో సాగు, తాగునీటి అవసరాల కోసం నిర్మించిన ఎస్ఎస్‌ట్యాంకు నిర్వాహణను పట్టించుకునే వారు కరవయ్యారు. ట్యాంకు ప్రాంతమంతా కంపచెట్లు పెరిగిపోయి చిట్టడవిని తలపిస్తోంది. చుట్టు పక్కల ఐదు గ్రామాలకు, కసాపురం ఆలయానికి నీటిని సరఫరా చేసే పథకాన్ని వైకాపా పాలనలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. నీటి నిల్వలు కోసం తవ్విన గుంతల్లో నీరు నిల్వ ఉండటం లేదని, నిధులు లేవని నిర్వాహణ గాలికి వదిలేశారు. అక్కడున్న యంత్రాలు పనికి రాకుండా పోతున్నాయి. కూటమి ప్రభుత్వ ఆదేశాలతోనైనా అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ట్యాంకు నిర్వాహణకు మొగ్గు చూపాల్సిన అవసరం ఉంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రెహానా వసీమాను వివరణ కోరగా నిధుల కోసం ప్రతిపాదనలు పంపుతామన్నారు.

ఏటీఎం కేంద్రాల వద్ద దొంగలు

గుత్తిలోని ఓ ఏటీఎంలో దొంగలు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని ఏటీఎం కేంద్రాల్లోకి దొంగలు చొరబడుతున్నారు. దుండగులు వారంలో రెండు చొప్పున ఏటీఎం కార్డులు మార్చి బాధితుల సొమ్ము స్వాహా చేస్తున్నారు. ఆరు రోజుల కిందట ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలోకి గుత్తి మండలం ధర్మాపురానికి చెందిన ఓ వ్యక్తి వెళ్లగా అక్కడున్న దొంగలు సాయం చేస్తున్నట్లు నటించి నకిలీ ఏటీఎంను ఇచ్చి వెళ్లిపోయారు. అసలైన ఏటీఎం కాజేసి రూ.85 వేలు స్వాహా చేశారు. ● ఆదివారం తాడిపత్రి రోడ్డులోని కెనరా బ్యాంకు ఏటీఎం కేంద్రంలోకి ఇద్దరు దుండగులు వెళ్లి తమ వద్ద ఉన్న కాజేసిన ఏటీఎం కార్డుతో నగదు ఉపసంహరణకు ప్రయత్నించారు. అంతటితో ఆగకుండా కర్నూలు జిల్లా ఆదోనిలోని ఓ కేంద్రానికి వెళ్లి మంగళవారం భారీగా సొమ్మును ఉపసంహరించుకున్నారు. దుండగులు ద్విచక్ర వాహనంలో సంచరిస్తూ ఏటీఎం కేంద్రాల్లోకి వెళుతూ కార్డులు మార్చి సొమ్మును ఉపసంహరించుకుని దర్జాగా జల్సా చేస్తున్నారు. ఇటీవల గుత్తిలో ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తున్నా పోలీసులు నిలువరించలేకపోతున్నారు. దీనికి తోడు బాధితులు కూడా పోలీసులకు ఫిర్యాదు చేయడానికి రావడం లేదని సమాచారం.

మెరుగైన వైద్య సేవలందించండి

పీహెచ్‌సీలో దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో ఈబీ దేవి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో ఈబీ దేవి అన్నారు. గార్లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పలు దస్త్రాలు పరిశీలించారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు అందిస్తున్న వైద్యసేవల గురించి సిబ్బందితో ఆరా తీశారు. వైద్యురాలు మంజుల, సీహెచ్‌వో లోక్‌నాథ్, సూపర్‌వైజర్ నర్సమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

ఆవులు, గేదెల అపహరణపై ఫిర్యాదు

గుంతకల్లు గ్రామీణం : గుంతకల్లులోని వాల్మీకినగర్, సత్యనారాయణ పేట, తిలక్‌నగర్, పాత గుంతకల్లుకు చెందిన ఆవులు, గేదెలను ఎత్తుకెళ్తున్నారని పాడి పోషకులు విజయ్, నారాయణ, మారెప్ప, ఈరయ్య, బాలకృష్ణ, దేవేంద్ర, సంజీవ్ కసాపురం ఎస్ఐ వెంకటస్వామికి బుధవారం ఫిర్యాదు చేశారు. కొన్ని నెలలుగా పశువులను ఎత్తుకెళ్తున్నారన్నారు. రెండు రోజుల కిందట విజయ్‌కి చెందిన వృషభాన్ని రాజేంద్రనగర్ వద్ద తీసుకెళ్తుండగా గమనించి వెంబడించగా వదిలి పారిపోయారని కసాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు.

ఒకరిపై దాడి

యాడికి, న్యూస్‌టుడే: వి.కొట్టాలపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జునపై దాడి చేసిన ఇద్దరిపై బుధవారం రాత్రి యాడికి పోలీసులు కేసు నమోదు చేశారు. మల్లికార్జున, రమేశ్‌ల నివాసాలు పక్కపక్కనే ఉన్నాయి. వీరి మధ్య ప్రతి చిన్న విషయానికి గొడవలు జరుగుతూ వచ్చాయి. ఈక్రమంలో బుధవారం వాదోపవాదాలు కాస్త ఘర్షణకు దారి తీశాయి. ప్రశాంత్, సురేశ్ కలిసి మల్లికార్జునను కొట్టారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కులం పేరుతో దూషించి..

గార్లదిన్నె, న్యూస్‌టుడే : పాతకల్లూరు గ్రామంలో మొహర్రం సందర్భంగా జరిగిన చిన్నపాటి ఘర్షణను ఆసరాగా తీసుకుని మంగళవారం రాత్రి తన ఇంటి వద్దకు వచ్చి తల్లి, ఆమె ఇద్దరు కుమారులపై దాడి చేశారు. కల్లూరు ఆర్ఎస్‌కు చెందిన నాగార్జున, మరికొందరు కులంపేరుతో దూషించి దాడిచేశారని బాధితురాలు సుగుణమ్మ దళిత సంఘాల నాయకులతో కలిసి బుధవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చిట్టి చేతలతో కంపచెట్ల తొలగింపు

పనులు చేస్తున్న గిరిజన సంక్షేమ విద్యార్థులు

సేవాఘడ్ (గుత్తి గ్రామీణం), న్యూస్‌టుడే : గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సేవాఘడ్‌లోని గిరిజన పాఠశాలలో విద్యార్థులతో పనులు చేయిస్తున్నారు. గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చే సరికి పాఠశాల పరిశుభ్రంగా ఉండాలని కంపచెట్లు, పిచ్చిమొక్కల తొలగింపు పనులు చేయించారు. చిట్టి చేతులతో ఇలాంటి పనులు కష్టమే అని తెలిసినా పాఠశాల నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఆయా పనులన్నీ కూలీలను పెట్టి చేయించాలి. పనులు చేసే క్రమంలో పొరపాటున విషకీటకాలు కుట్టి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

బడి పండగకు రారండోయ్

నేడు తల్లిదండ్రులతో సమావేశం

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారు క్రమశిక్షణతో మెలిగేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒక వేదికపైకి తెచ్చి వారి మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్'లకు శ్రీకారం చుట్టింది. గతేడాది డిసెంబర్ 7న తొలి సమావేశం ఏర్పాటు చేయగా ఈవిద్యా సంవత్సరానికి సంబంధించి ఈనెల 10న నిర్వహిస్తోంది.

● శింగనమల నియోజకవర్గంలోని సుమారు 320 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల్లో పండగ వాతావరణంలో సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రత్యేకంగా నిధులు సైతం కేటాయించారు.

కార్యక్రమాలు ఇలా......

తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు తొలుత స్వాగతం పలుకుతారు. అనంతరం విద్యా సంబంధ అంశాలపై సమీక్ష నిర్వహిస్తారు. పిల్లలతో పాటు, పెద్దలు సైతం తరగతి గదిలో కూర్చొని పిల్లల అభ్యసన సామర్థ్యాలపై చర్చిస్తారు. తల్లులకు రంగవల్లులు, లెమన్ - స్పూన్, కుర్చీలాట, తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, విద్యార్థులకు వివిధ విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులతో మాట్లాడిస్తారు. అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేస్తారు.

సమష్టిగా విజయవంతం చేస్తాం

సమావేశాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నాం. దీనికి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలను సమాయత్తం చేశాం. తల్లిదండ్రులు సమావేశానికి హాజరై విజయంతం చేయాలి.

- తారా చంద్రానాయక్, ఎంఈవో, గార్లదిన్నె

విద్యుత్తు మోటారు చోరీ

యాడికి, న్యూస్‌టుడే : యాడికి సమీపంలోని ఇటుకల తయారీ కేంద్రంలో గుర్తు తెలియని దొంగలు విద్యుత్తు మోటారును ఎత్తుకెళ్లారు. యజమాని రామాంజుల రెడ్డి ఇటుకల కేంద్రం వద్దకు సాయంత్రం వెళ్లి చూడగా మోటారు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

శింగనమలలో

గుంతకల్లులో.. సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

గుత్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

బుక్కరాయసముద్రంలో..

కదం తొక్కిన కార్మికులు

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపు ఇవ్వడంతో బుధవారం గుంతకల్లు, శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. పలు కార్మిక సంఘాలు పాల్గొని మద్దతు పలికాయి. **-న్యూస్‌టుడే బృందం**

తాడిపత్రిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను చేస్తున్న సీపీఐ నాయకులు

నేత్రపర్వంగా పాండురంగస్వామి కల్యాణం

పామిడి, న్యూస్‌టుడే: ఆషాఢ మాస బ్రహ్మోత్సవాల్లో బుధవారం పాండురంగస్వామి ఐరావతంపై దర్శనమిచ్చారు. స్వామిని కర్ణాటక రాష్ట్రం కొప్పల భజన మండలి వారిచే సన్నాయి మేళతాళాల నడుమ పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. భావసార క్షత్రియ సమాజ్ సభ్యుల ఆహ్వానం మేరకు డీఎంహెచ్‌వో ఈబీదేవి హాజరై పాండురంగ స్వామి కల్యాణోత్సవంలో పాల్గొని విశేష పూజలు చేశారు. సాయంత్రం కులసంతర్పణ (కులవిందు) కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఈవో కృష్ణయ్య, భావసార క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు నాగభూషణం, ఉపాధ్యక్షులు స్వామిరావు, మంజునాథ్ రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

గుంతకల్లు గ్రామీణం: మండలంలోని నర్సాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను బుధవారం అందజేశారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు టీఆర్ఎస్ ఛైర్మన్ వంకధర్ ప్రదీప్ సహకారంతో రూ.20 వేల విలువ చేసే స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని మరియమ్మ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సుధీర్ కార్వా, కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, రోటరీ సెంట్రల్ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం అధ్యక్షుడికి సన్మానం

గుత్తి, న్యూస్‌టుడే : విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న గుత్తి తాలూకా పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు అబూబకర్‌ను బుధవారం అనంతపురంలో విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. గుత్తి,పెద్దవడుగూరు, పామిడి మండలాల్లోని పెన్షనర్ల కోసం గుత్తిలో అన్ని హంగులతో కార్యాలయాన్ని నిర్మించి పెన్షనర్లకు సేవలందిస్తున్నట్లు జిల్లా నాయకుడు పెద్దన్నగౌడు పేర్కొన్నారు కృష్ణకళామందిరంలో అబూబకర్‌ను సన్మానించారు. గుత్తి పెన్షనర్ల సంఘం నాయకులు స్వర్ణాంబ, కుళ్లాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



తాడిపత్రిలో ఆకతాయిల ఆగడాలు

అర్ధరాత్రి ద్విచక్రవాహనాల్లో చక్కర్లు

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణంలో అర్ధరాత్రి దాటాక ఆకతాయిల ఆగడాలు అధికం అయ్యాయి. పట్టణంలోని సీబీ రోడ్డు మీద అర్ధరాత్రి దాటాక ద్విచక్ర వాహనాలతో చక్కర్లు కొడుతున్నారు. రామచంద్ర లాడ్జి సర్కిల్‌లో ఆకతాయిల విన్యాసాలు నిత్యకృత్యంగా మారాయి. సుమారు 15 మంది యువకులు నిత్యం సీబీ రోడ్డుపై ద్విచక్ర వాహనాలను మితిమీరిన వేగంగా నడుపుతూ రోడ్డు పక్కన వెళ్లే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇతర వాహనాలకు దారి ఇవ్వకుండా దాడులకు సైతం పాల్పడుతున్నారు. మద్యం మత్తులో తూలుతూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. నెలల కాలంగా సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని జనం ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై పట్టణ సీఐ సాయిప్రసాద్‌ను వివరణ కోరగా పోలీసు సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలను కట్టడి చేస్తామన్నారు.

జలధికి తరలిన పీర్లు

పెద్దపప్పూరులో అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న పీరు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : పెద్దపప్పూరులో మొహర్రంలో భాగంగా బుధవారం జలధి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున పీర్లను అగ్నిగుండ ప్రవేశం చేయించి పుర వీధుల గుండా తీసుకెళ్లారు. సాయంత్రం జలధికి తరలించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించారు.

పెద్దవడుగూరు: మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలైన అప్పేచెర్ల, మేడిమాకులపల్లి, తెలికి, కొట్టాలపల్లి గ్రామాల్లో బుధవారం మొహర్రం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఈసందర్భంగా ఎస్సై ఆంజనేయులు ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం పీర్లు జలధికి తరలాయి.

గంజాయి విక్రయిస్తే చర్యలు తప్పవు

దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఎస్సై ఆంజనేయులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలైన గంజాయి, మత్తు పదార్థాలను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు. తనిఖీలో భాగంగా బుధవారం మండలంలోని మిడుతూరు, కాశేపల్లి, గుత్తి అనంతపురం సమీపంలో ఉన్న 44వ జాతీయ రహదారుల్లో ఏర్పాటు చేసుకున్న పలు హోటళ్లు, దుకాణాలను ఆయన తనిఖీ చేశారు.

ఎస్‌ఎస్ ట్యాంకుల పరిశీలన

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో పట్టణ ప్రజలకు తాగునీటిని అందించే సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవానీ పరిశీలించారు. 'నీటిలో పురుగులు... విషపు కోరల్లో ప్రాణాలు' అనే శీర్షికతో 'ఈనాడు'లో వచ్చిన కథనానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్పందించారు. ఎస్ఎస్ ట్యాంకుల ఫిల్టర్‌బెడ్‌లను పరిశీలించి ప్రజలకు శుద్ధ జలాలు అందించాలని ఇంజినీర్లను ఆదేశించారు. రెండు ఎస్ఎస్ ట్యాంకుల్లో నీటి నిల్వలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ షబానా, ఏఈ సుదర్శన పాల్గొన్నారు.

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

నకారా కాంస్య విగ్రహం ఆవిష్కరిస్తున్న పెన్షనర్ల సంఘం నాయకులు

పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలి

రుద్రంపేట: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత రావాల్సిన నగదు కోసం ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు ఇబ్బందులకు గురవుతున్నారని పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రభుదాస్ పేర్కొన్నారు. బుధవారం నగరంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్నగౌడ్, జయరామప్ప ఆధ్వర్యంలో జరిగిన డీఎస్ నకారా కాంస్య విగ్రహావిష్కరణలో ముఖ్య అతిథులుగా పెన్షనర్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బరాయన్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. డీఎస్ నకారా సేవలను కొనియాడారు.

నగర ప్రముఖులకు పురస్కారాలు

అనంత సాంస్కృతికం: నగరంలోని ముగ్గురు ప్రముఖులు విభిన్న సంస్థల నుంచి ఒకేసారి వివిధ పురస్కారాలు అందుకున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డా.శాంతినారాయణ సురవరం ప్రతాపరెడ్డి ప్రతిభ పురస్కారం, డా. రావూరి భరద్వాజ స్మారక పురస్కారం బండి నారాయణస్వామి, మక్కెన రామసుబ్బయ్య ఫౌండేషన్ వారి సాహిత్య విమర్శ పురస్కారం తూముచర్ల రాజారాం అందుకున్నారు. ఒక నెలలోనే అనంత నగరవాసులు ముగ్గురికి పురస్కారాలు రావడం చరిత్రాత్మక విషయంగా పరిగణించాలని అనంత అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.తన్నీరు నాగేంద్ర పేర్కొన్నారు. పురస్కారాల ప్రముఖుల అభినందన సభ ఈనెల 20న ఉపాధ్యాయ భవన్‌లో ఏర్పాటు చేశామన్నారు.

12న మెగా జాబ్‌మేళా

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న ఉ.10 గంటలకు బెంగళూరు- హైదరా జాతీయ రహదారి ఆర్.కన్వెన్షన్ హాలులో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. 750 ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా, హెల్త్‌కేర్, ఇంటర్నేషనల్ చాట్ బాట్ ప్రాసెస్ విభాగాల్లో అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. బీటెక్/బీఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్, ఎంబీఏ, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో విద్యార్హత ఉండాలన్నారు. 9247090111, 9676376855 నంబర్లను సంప్రదించాలన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: హైకోర్టు జడ్జి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన తీర్పులపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేయడంపై న్యాయవాదులు విధులు బహిష్కరించారు. బుధవారం అనంతపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న అన్ని కోర్టులలోకి వెళ్లి న్యాయవాదులు విధులు బహిష్కరించాలని కోరారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అశోక్ స్థూపం వద్ద నిరసన తెలిపారు. అనంతపురం బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు బి.నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు, ఉపాధ్యక్షుడు ధర్మాసింగ్ నాయక్, కోశాధికారి వెంకట రఘుకుమార్, సంయుక్త కార్యదర్శి జుబేర్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

అయోమయంగా బయోమైనింగ్!

● గత తప్పిదాల నుంచి నేర్వని పాఠం

- ✦ జనవరి నాటికి చెత్త నిల్వ: 1,68,285 మెట్రిక్ టన్నులు
- ✦ బయోమైనింగ్ ప్రారంభించాల్సింది: 10.7.2025
- ✦ ప్రాసెసింగ్ పూర్తి చేయాల్సింది: 30.9.2025
- ✦ కొత్తగా పోగైంది: 26 వేల మెట్రిక్ టన్నులు

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలోని డంపింగ్ యార్డులో చెత్తను బయోమైనింగ్ చేసే ప్రక్రియ మళ్లీ ప్రహసనం ఆయ్యేలా ఉంది. గతంలో చేసిన తప్పిదాలే మళ్లీ జరిగేలా కనిపిస్తున్నాయి. ఎందుకంటే గతంలో తలెత్తిన లోపాలనే ప్రస్తుతం అధికారులు కొనసాగించే ధోరణి కనిపిస్తోంది. గతంలో బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి స్థాయి ముగించకుండానే బిల్లులు చేసుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. తాజాగా మళ్లీ అదే తప్పిదాలకు ఆస్కారం ఇచ్చేలా పనులు చేపట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి.

✤ వైకాపా హయాంలో చెత్తపై కూడా పన్ను వేసి ఇళ్ల నుంచి చెత్త సేకరించారు. దీన్ని ఒక చోట చేర్చి పూర్తి స్థాయిలో ప్రాసెసింగ్ చేయాల్సి ఉన్నా ఆపని సక్రమంగా చేయలేదు. డంపింగ్ యార్డులో వదిలేయడంతో అది గుట్టలుగా పేరుకుపోయింది. కూటమి అధికారంలోకి వచ్చాక పూర్తి స్థాయిలో వ్యర్థాలను బయోమైనింగ్ విధానంలో ప్రాసెసింగ్ చేసి చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాలనే తలంచారు. ఈ మేరకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో టెండర్లు ఆహ్వానించారు. తమిళనాడుకు చెందిన గుత్తేదారు సంస్థ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ పనులను దక్కించుకుంది.

✤ సర్వే చేసిన తర్వాత పోగైన చెత్త, యార్డులోనే పక్కన ఉంచడమా.. లేక మరో ప్రాంతంలో వేయడమా? అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డులోనే వేర్వేరు చేసే అవకాశం ఉంది. అయితే ఆ మేరకు తడికలు ఏర్పాటు చేయాలి. గతంలో బయోమైనింగ్ ప్రక్రియను నగరపాలక పర్యవేక్షిస్తుండగా ప్రస్తుతం ప్రజారోగ్య విభాగం ఇంజినీర్లు పర్యవేక్షిస్తున్నారు.

వే బ్రిడ్జి ఏర్పాటు

డంపింగ్ యార్డులో గుట్టలుగా ఉన్న చెత్తను వేరుచేస్తున్న హిటాచీ

6 నెలలు

నగరంలో రోజూ 125 మెట్రిక్ టన్నుల చెత్తడంపింగ్ యార్డులోకి వస్తోంది. ప్రస్తుతం చెత్తను వేరు చేసే ప్రక్రియ ప్రారంభమైంది. చెత్త తూకానికి సంబంధించి వేబ్రిడ్జి ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియ పూర్తవ్వాలంటే కనీసం 6 నెలలు పట్టే ఆస్కారం ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య: ఆదర్శనగర్‌లో మురుగు కాలువ పక్కనే చెత్తను పడేశారు. - **రెడ్డెప్ప**

సమాధానం: వెంటనే చెత్తను తొలగిస్తాం.

సమస్య: బెంగళూరు రోడ్డులో శివకోటి ఆలయం ఎదుట రోడ్డు మీద పైపులైను వద్ద వ్యర్థాలు వేస్తున్నారు. **-నారాయణప్ప**

సమాధానం: రోడ్డు మీద వ్యర్థాలు వేస్తే చర్యలు తీసుకుంటాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఎంహెచ్‌ఓ రంగస్వామి సమాధానాలు ఇచ్చారు.)

- న్యూస్‌టుడే, అశోక్‌నగర్

'జగన్‌ను చూస్తే చంద్రబాబుకు భయం'

అనంత నగరపాలక: జగన్‌నుచూస్తే ముఖ్యమంత్రి చంద్రబాబుకు భయం అని శింగనమల వైకాపా సమన్వయకర్త శైలజానాథ్ పేర్కొన్నారు. రైతులపై రౌడీషీట్లు తెరుస్తామంటున్నారంటే భయం వేస్తోందన్నారు.

వైకాపా అసత్యాలు ప్రజలు నమ్మరు: ఎమ్మెల్యే

నారాయణపురంలో కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, డిష్‌నాగరాజు, ఆదినారాయణ

తపోవనం, రాంనగర్: కూటమి ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల ఫలాలు కొందరికే దక్కాయని ఆయన విమర్శించారు. బుధవారం నారాయణపురం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికి తెదేపా కార్యక్రమం పాల్గొన్నారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలన్నదే సంకల్పమన్నారు. ఎ.నారాయణపురం పంచాయతీలో రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. పంచాయతీలో పీఏబీఆర్ పైప్‌లైన్ పనులు పూర్తి చేశామన్నారు. ఎ.నారాయణపురంలో తడకలేరుపై వంతెన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. నగరంలోని డంపింగ్ యార్డు తరలించకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన అనంత వెంకట్రామిరెడ్డి గత ఎన్నికల్లో పోటీ చేసి పరాభవం పాలయ్యారన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి టి.ఆదినారాయణ, కార్పొరేషన్ల డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల కొరత లేదు

అనంతపురం (వ్యవసాయం): జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు రసాయన ఎరువులు ఎక్కడా కొరత లేదని జిల్లా సంయుక్త సంచాలకులు ఉమా మహేశ్వరమ్మ స్పష్టం చేశారు. జిల్లాలో 49,828 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అందులో కాంప్లెక్స్ ఎరువులు 23,732 మెట్రిక్ టన్నులు యూరియా 14,035 మెట్రిక్ టన్నులు, డీఏపీ 4,344 మెట్రిక్ టన్నులు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 4,864 మెట్రిక్ టన్నులు, సింగిల్ సూపర్ పాస్ఫేట్ 2,682 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని జేడీఏ వివరించారు. దుకాణాల్లో ప్రతి రైతులు ఈ-పాస్ ద్వారానే ఆధార్ బయోమెట్రిక్ ఆధారంగానే ఎరువులు కొనుగోలు చేయాలన్నారు.

ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

పూలకుంటలో మినరల్ ప్లాంట్ ప్రారంభించి తాగునీటి బిందెను గ్రామస్థులకు అందిస్తున్న సునీత

రాప్తాడు, న్యూస్‌టుడే: రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం పూలకుంటలో ఆమె పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. తల్లికి వందనం, పింఛన్ల పెంపుపై గ్రామంలోని పలువురు ప్రజలు ఎమ్మెల్యే వద్ద హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలను సందర్శించారు. బీసీ కాలనీలో సీసీ రోడ్లు వేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం విద్యుత్ లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి వారం రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఏడాది కాలంలోనే రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయని, ఇంకా కొన్ని రోడ్లు వేయాల్సి ఉందన్నారు. ఇదే నెలలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20 వేల రూపాయలు ప్రభుత్వం సాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని తెలిపారు.

మెగా పీటీఎం విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే

రాంనగర్(అనంతపురం): కూటమి ప్రభుత్వం చేపడుతున్న మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పరిటాల సునీత పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విధిగా హాజరు కావాలన్నారు. బుధవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్, ఎస్ఎస్ఏ పీవో శైలజ, ఇతర అధికారులతో కలిసి గ్రీన్ పాస్‌పోర్టులు ఆవిష్కరించారు. మెగా పీటీఎం-2.0 కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పేందుకే ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. తల్లి పేరుతో ప్రతి విద్యార్థికి ఒక మొక్కను అందజేస్తామని, దాన్ని పెంచే బాధ్యత కూడా వారిదేనన్నారు.

బాలాజీ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన అల్ట్రాసౌండ్ ఆధారిత సదస్సులో వక్తలు

ఫార్మసీలో కొత్త పుంతలు

రుద్రంపేట, న్యూస్‌టుడే: అల్ట్రాసౌండ్ గైడెడ్ ఫార్మాస్యూటికల్ ఇంజెక్షన్ క్లినికల్ సైన్స్ ఫార్మసీలో అంకురార్పణకు అవకాశం ఉందని ప్రముఖ ఎడ్యుకేషనల్ స్పీకర్ డా.చింతల రెడ్డి పాటి పేర్కొన్నారు. బుధవారం స్థానిక రుద్రంపేట బాలాజీ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన అల్ట్రాసౌండ్ ఆధారిత ఫార్మసీ శాస్త్ర సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మెడికల్ టెక్నాలజీలో వస్తున్న మార్పులను, ఫార్మసీ రంగంలో నైపుణ్యాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ అవసరమన్నారు. సదస్సు నిర్వహించిన కళాశాల సిబ్బంది ఛైర్మన్ పల్లె కృష్ణకిశోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డిని అభినందించారు.

ప్రాజెక్టులకు భూముల కేటాయింపు వేగంగా సాగాలి

అనంత నగరపాలక: జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపులు వేగంగా సాగాలని జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ఆదేశించారు. బుధవారం సాయంత్రం తహసీల్దార్లు, వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జాతీయ రహదారి నం. 544డి సంబంధించి తాడిపత్రి మండలంలో అధిక శాతం భూసేకరణ పెండింగ్‌లో ఉందన్నారు. యాడికి మండలంలో సోలార్ పవర్ ప్రాజెక్టుకు 2 వారాల్లోపు భూసేకరణ పూర్తి చేయాలన్నారు. గార్లదిన్నె మండలం కనుంపల్లిలో ఆర్డీఓ ద్వారా నష్టపరిహారం చెల్లించేందుకు 2 వారాల్లోగా ప్రతిపాదనలు పంపాలన్నారు.

మురుగు కాలువ నిర్మించండి

కోవూర్‌నగర్ మూడో క్రాస్‌లో మురుగు కాలువ అధ్వానంగా ఉంది. సీసీ రోడ్డు నిర్మించినా కాలువలను పట్టించుకోలేదు. కాలువలో పిచ్చి మొక్కలు పెరిగి మురుగు స్తంభిస్తోంది. దీంతో దుర్వాసన వస్తూ దోమల వ్యాప్తి అధికమైంది. అధికారులు స్పందించి మురుగు కాలువలు నిర్మించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

ఇష్టానుసారంగా చెత్త పారవేత

అశోక్‌నగర్ వంతెన మీద కొందరు కావాలనే చెత్తను పడేస్తున్నారన్న అనుమానాలకు బలం చేకూరుతోంది. చెత్తను అశోక్‌నగర్ వంతెన అటు, ఇటు వైపున కాలువలో పడేస్తుంటారు. బుధవారం ఉదయాన్నే కొందరు వంతెన మధ్యలో పడేశారు. అది గాలికి కొట్టుకొని వంతెన చివరన ఉన్న గోడకు తగిలి నిలబడింది. నిత్యం ఈ మార్గంలో వేలాది మంది ప్రయాణిస్తుంటారు. వంతెన మీద వేయడం ఇదేం వక్రబుద్ధి అంటూ పలువురు వ్యాఖ్యానించారు. మధ్యాహ్నం 2గంటలు దాటినా నగరపాలక శుభ్రం చేయకుండా అలాగే వదిలేయడం నిర్లక్ష్యానికి నిదర్శనం. **- న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

'మేదర్లను ఎస్టీ జాబితాలోకి చేర్చాలి'

అనంత సాంస్కృతికం: మేదర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని 50 ఏళ్లుగా విన్నవించుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోతోందని ఏపీ మేదర (మహేంద్ర) సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలేపల్లి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని మల్లమ్మ దేవాలయానికి వచ్చిన పలువురు పీఠాధిపతులను స్వాగతించిన అనంతరం మాట్లాడారు.

పేద మహిళకు నిత్యావసరాలు

కమలానగర్, న్యూస్‌టుడే: నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఛైర్‌పర్సన్ నిర్మలమురళి, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్‌ఎంఓ డాక్టర్ హేమంత ఆధ్వర్యంలో పద్మశాలి అనే మహిళకు ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రెండు నెలలకు సరిపడా సరుకులు, బియ్యం సంచి అందించారు. పద్మశాలి ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తోంది. సభ్యులు కమలాకర్, భాగ్యలక్ష్మి, సాయి పల్లవి, శోభ, రాము, శివారెడ్డి పాల్గొన్నారు.

12న రూరల్ పీఎస్‌లో వాహనాల వేలం

అనంత నేరవార్తలు: అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుకున్న పలు వాహనాలను కోర్టు అనుమతితో ఈనెల 12న స్టేషన్ ఆవరణలో వేలం వేయనున్నారు. వేలంలో 34 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను ఉంచారు. వేలంలో పాల్గొనే ఔత్సాహికులు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించాలి. వాహనాలు దక్కించుకున్నవారు డిపాజిట్‌తోపాటు మిగిలిన వాహన ధర, జీఎస్టీ కూడా చెల్లించాలి.

'ఏఎన్ఎంలకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వండి'

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎంలకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వాలని ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్‌గౌడ్, రాజారెడ్డి డిమాండ్ చేశారు. గత నెల 30న ఏఎన్ఎంలకు కౌన్సెలింగ్ పూర్తి చేశారని, ఉత్తర్వులు మాత్రం ఇవ్వలేదని వారు తెలిపారు. బదిలీ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలంటూ ఏఐటీయూసీ నాయకులు ఏఎన్ఎంలతో కలిసి బుధవారం అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. గతంలో నిర్వహించిన బదిలీలను రద్దు చేసి రీకౌన్సెలింగ్ నిర్వహించేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం అందుతోందని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఏఎన్ఎంలకు న్యాయం చేయాలని కోరారు. బదిలీ ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవిని కలిసి నేతలు వినతిపత్రం అందజేశారు.

జూదరుల అరెస్టు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భవానీనగర్‌లో పోలీసులు జూదస్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.49 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయొద్దు

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: ప్రభుత్వరంగ సంస్థల్ని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయొద్దంటూ జీవిత బీమాశాఖ-2 ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, అధ్యక్షుడు జగదీశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ఐసీలో ఉద్యోగ నియామకాలు, బీమా పాలసీపై జీఎస్టీ తగ్గింపు, పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరుతూ.. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెకు మద్దతిచ్చారు. ఈ మేరకు నగరంలో జీవిత బీమాశాఖ-2 కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు ఏజెంట్లు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు.

'బ్యాంకుల్లో ఉద్యోగాల భర్తీకి డిమాండ్'

అరవిందనగర్ : బ్యాంకుల్లో శాశ్వత ఉద్యోగ నియామకాలు, కొత్త పింఛన్ విధానం రద్దు డిమాండ్లను పరిష్కరించాలని బ్యాంకు ఉద్యోగుల సమన్వయసంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని కెనరాబ్యాంకు శాఖ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా బ్యాంకు ఉద్యోగులు తమ విధులను బహిష్కరించి నిరసన చేశారు. 5 రోజుల పనిదినాలు అమలు, వినియోగదారులతో వసూలు చేస్తున్న సేవారుసుం తగ్గింపు, డిపాజిట్లపై వడ్డీరేటు పెంపు,బకాయిల వసూలు డిమాండ్ల పరిష్కారంలో స్పందించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రమాదకరం..ఈ ప్రయాణం!

బడికెళ్లే పిల్లలు ఎలా ఇంటికి తిరిగి వస్తున్నారు అనే విషయంలో తల్లిదండ్రులు మరెన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెబుతున్నాయి ఈ చిత్రాలు.. అనంతపురం- గుత్తి జాతీయ రహదారిలో పామిడి మండల కేంద్రం వద్ద స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్న ఆటో ప్రమాదకరంగా రాంగ్‌రూట్‌లో వెళ్లడం కనిపించింది. ఎదురుగా వస్తున్న భారీ వాహనాల నేపథ్యంలో ఎంతో జాగ్రత్తగా నడపాల్సి ఉంటుంది. మరోవైపు ఆత్మకూరుమండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ముగిసిన అనంతరం విద్యార్థులు ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. చోదకుడి పక్కన కూర్చోకుండా ప్రమాదకరంగా వేలాడుతూ వెళ్లడం, వెనక కూర్చున్నవారు సైతం విన్యాసాలు చేసేలా నిల్చోవడం పిల్లలపై పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపుతోంది.

- ఈనాడు అనంతపురం

అంగన్‌వాడీ, ఆశాల సమస్యలు పరిష్కరించాలి

మానవహారం నిర్వహిస్తున్న ఆశాలు, అంగన్‌వాడీలు

ఆత్మకూరు: అంగన్‌వాడీ, ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన చేశారు. ఆశాలు, అంగన్‌వాడీలు ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సావిత్రమ్మ, సీపీఎం మండల కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.

22న పారా అథ్లెటిక్స్ జిల్లా స్థాయి పోటీలు

అనంతపురం క్రీడలు: జిల్లాస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు ఈ నెల 22న నీలం సంజీవరెడ్డి స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభాపాటవాలు చూపిన వారిని విశాఖలో ఆగస్టులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరించారు. జిల్లాలోని ఆసక్తిగల పారా క్రీడాకారులు 19 లోగా 80741-06154 నంబరును సంప్రదించాలన్నారు.

నిర్విరామంగా సాయినామ సంకీర్తన

వెండి కవచధారుడైన సాయినాథుడు

అనంత సాంస్కృతికం: గురుపౌర్ణమి పురస్కరించుకుని పట్టణంలోని సాయినాథ ఆలయాల్లో నిర్విరామ అఖండ సాయినామ సంకీర్తన బుధవారం ప్రారంభమైంది. మూడో రోడ్డులోని శ్రీశిర్డీ సాయిమందిరం, బళ్లారి రోడ్డులోని సాయిబాబా ఆలయంలో భజన కార్యక్రమాన్ని చేపట్టారు.



(c) eenadu

ఈనాడు అన్నమయ్య

గరుడుడిపై ఘనుడు



నందలూరు, న్యూస్‌టుడే: జిల్లాలో చారిత్రాత్మక, సుప్రసిద్ధ ఆలయమైన నందలూరు సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి సౌమ్యనాథ స్వామి మహా విష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణంగా వెళ్లి అరవపల్లె వరకు ఊరేగింపు సాగింది. అరవపల్లెలో శ్రీముత్తు మారెమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విడిదిలో ఉభయదారులు మణియాదవ్, ప్రభావతి దంపతులను మంగళ వాయిద్యాలతో ఆహ్వానించి పూజలు జరిపించారు. గరుడ సేవ తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. పుష్పాలంకర ప్రియుడైన సౌమ్యనాథ స్వామి మహావిష్ణువు అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై స్వామి వారు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు.

జైళ్లు పరివర్తనాలయాలు: డీజీ

సబ్‌జైలును తనిఖీ చేస్తున్న జైళ్లశాఖ డీజీ అంజనీకుమార్

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో మార్పు వచ్చేలా సిబ్బంది కృషి చేయాలని ఆ శాఖ డైరెక్టర్ జనరల్ అంజనీకుమార్ అన్నారు. బుధవారం ఆయన మదనపల్లె సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా జైళ్లశాఖ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, మదనపల్లె డీఎస్పీ మహేంద్ర, సబ్ జైలు సూపరింటెండెంట్ లక్ష్మణరావుతో పాటు సబ్‌జైలు సిబ్బందితో కలిసి ఆయన జైలు పరిసరాలను పరిశీలించారు. భోజన సదుపాయాలు, సౌకర్యాలపై ఆరా తీశారు. బెయిల్‌పై వచ్చినప్పటికీ ష్యూరిటీలు పెట్టుకోలేక ఎవరైనా ఇబ్బంది పడుతున్నారా? ఖైదీలకు ఉచిత న్యాయ సదుపాయం అందుతోందా? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ ఎరిసావల్లి, సబ్‌జైలు సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణమ్మా... సాగు దారేదమ్మా!

◆ రహదారుల నిర్మాణాలతో కాలువకు గండ్లు ◆ వందలాది ఎకరాల ఆయకట్టుపై ప్రభావం

మైదుకూరు బైపాస్ రోడ్డు నిర్మాణంతో ప్రొద్దుటూరు- మైదుకూరు మార్గంలో కేసీ కాలువ రూపురేఖలు లేకుండా పోయాయి. ఏటూరు కాలువ ఆనవాళ్లు లేకపోవడంతో దీని కింది భాగంలో ఆయకట్టుపై ప్రభావం పడనుంది.

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- చాపాడు

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది కేసీ కాలువ పరిధిలోని అన్నదాతల పరిస్థితి. ఎప్పుడూ లేనిది 21 రోజులు ముందుగానే కృష్ణమ్మ గలగల పారుతూ జిల్లాను తాకగా ఆ నీరు కేసీ ఆయకట్టుకు చేరకుండా అనేక అడ్డంకులు అన్నదాతకు కంటగింపుగా మారాయి. కేసీ కాలువ పైభాగం నుంచి జలకళ కన్పిస్తున్నా.. ఆయకట్టుకు నీరందించలేని పరిస్థితి. విజయవాడ-కడప-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు మైదుకూరు-సింగరాయ కొండ జాతీయ రహదారుల నిర్మాణ పనుల్లో భాగంగా గుత్తేదారులు కేసీ కాలువలను ధ్వంసం చేశారు. దీంతో వందలాది ఎకరాల ఆయకట్టుకు నీరందని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై 15 రోజుల కింద మైదుకూరులో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో చర్చకు వచ్చింది. రెవెన్యూ, జాతీయ రహదారుల అధికారులతో కలిసి కాలువ పునరుద్ధరించే పనులు చేపట్టాలని జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీని కలెక్టర్ ఆదేశించారు. కేసీ కాలువను పర్యవేక్షించే అధికారులు జాతీయ రహదారుల నిర్మాణ గుత్తేదారుల వద్ద సమస్యను మొరపెట్టుకున్నా పూడ్చేసిన కాలువలను పునరుద్ధరించడంలేదు. సమృద్ధిగా జలాలు అందుబాటులో ఉన్నందున రైతులు పంటలేసే విధంగా ప్రోత్సహించాలని జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు వారం రోజుల్లో ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారుల సమావేశం నిర్వహించి రైతులకు సాగునీటిపై స్పష్టమైన హామీ ఇచ్చేలా ప్రకటన చేయాలని కలెక్టర్ భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో చాపాడు, మైదుకూరు, ఖాజీపేట మండలాల పరిధిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వైకాపా హయాంలో జలాలు రాకపై అనుమానంతో పంట విరామం అధికారికంగా ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చింది. కాలువల దుస్థితికి తార్కాణం ఈ ఉదంతాలు.

బెంగళూరు- విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రహదారి నిర్మాణంలో భాగంగా ఆగిన పంట కాలువ పనులు

విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల్లో భాగంగా కేతవరం- భద్రిపల్లె పొలాలకు నీరందించే కాలువ నిర్మాణాన్ని గుత్తేదారు ఆపేశారు. ఇప్పుడు నీరొచ్చినా ఈ మార్గంలో పారే పరిస్థితి లేదు.

ఓపికకు పరీక్ష.. పడకేసిన శస్త్రచికిత్స

◆ పేరుకే సర్వజన బోధనాసుపత్రి
◆ నానాటికీ తీసికట్టుగా వైద్య సేవలు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల మృగ్యమయ్యాయి. ఒకప్పుడు రాష్ట్రంలో అత్యధిక శస్త్రచికిత్సలు, ఓపీ సేవలు అందించిన ఘనత తెచ్చుకున్న ఈ ఆసుపత్రి నేడు సేవల విషయంలో నానాటికి దిగజారుతోంది. ఆసుపత్రి నిర్వహణ గురించి అధికారులు పట్టించుకోకపోవడం, వైద్యుల కొరతతో రోగులకు సరైన వైద్యసేవలందక ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి అత్యవసర కేసును తిరుపతికి పంపిస్తున్నారు. దీంతో బాధితుల్లో కొందరు అక్కడికి వెళ్లే సరికే ప్రాణాలు వదులుతున్నారు. అక్కడికి వెళ్లి రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఓపీలో కిటకిటలాడుతున్న రోగులు

ఆరు నెలల వ్యవధిలో ఆసుపత్రిలో జరిగిన ఆపరేషన్ల వివరాలివి			
నెల	జనరల్ సర్జరీ	కంటి విభాగం	ఆర్థో విభాగం
జనవరి	26	10	2
ఫిబ్రవరి	29	12	2
మార్చి	19	15	0
ఏప్రిల్	26	18	0
మే	15	15	0
జూన్	17	11	1

వేధిస్తున్న వైద్యుల కొరత

మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఏడాది 74 మందికిపైగా వైద్యులు అందుబాటులో ఉండేవారు. ప్రస్తుతం ఆ సంఖ్య 20 కంటే తక్కువకు పడిపోయింది. కొన్ని విభాగాల్లో వైద్యులు లేక రోగులు ప్రైవేటుకు వెళ్లాల్సిన పరిస్థితి. కొన్ని విభాగాల్లో వైద్యులు ఉన్నప్పటికీ ఓపీల్లోనే వారి సేవలు సరిపోతున్నాయి. శస్త్రచికిత్సలు అంతగా జరగడంలేదు. దీంతో పాటు రోగులను ఆసుపత్రిలో ఉంచి చికిత్స అందించే సంఖ్య కూడా తగ్గిపోయింది. అత్యవసర విభాగంలో పనిచేసే నలుగురు వైద్యులు ఏడాది సమయం పూర్తి కావడంతో వారిని వెనక్కు పంపేశారు. ప్రస్తుతం పీజీ కోర్సు పూర్తి చేసేందుకు వచ్చిన వారితో ఓపీ సేవలు నిర్వహిస్తున్నారు.

● ఈ ఆసుపత్రిలో మూడు విభాగాల్లో కంటి, జనరల్ సర్జరీ విభాగాల్లో మాత్రమే కొంత మేరకు శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. నిత్యం రోడ్డు ప్రమాదాలతో కాళ్లు, చేతులు విరిగి వచ్చే వారిని తిరుపతికో, ప్రైవేటు ఆసుపత్రికో పంపేస్తున్నారు. ఆసుపత్రిలో ఆర్థో విభాగం పూర్తిగా నిర్వీర్యమైంది. రూ.కోట్లు ఖర్చుపెట్టి అదనపు గదులు ఏర్పాటు చేయడంతో పాటు పడకలు ఏర్పాటు చేశారు. రోగులను ఆసుపత్రిలో చేర్చుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ మదనపల్లెలో విద్యాభ్యాసం చేశారు. జిల్లాలో పేదలకు వైద్య సేవలందిస్తున్న అతి పెద్ద ఆసుపత్రి ఇదే. ఇలాంటి ఆసుపత్రి గురించి మంత్రి పట్టించుకుంటే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు వాస్తవమే

- డాక్టర్ కోటేశ్వరి, సూపరింటెండెంట్, మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి

మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యకళాశాల కోసం వచ్చిన వైద్యులంతా వెనక్కు వెళ్లారు. దీనివల్ల స్పెషలిస్టు వైద్యుల కొరత ఏర్పడింది. ఉన్న వైద్యులతో ఓపీల నిర్వహణ భారం అవుతోంది. రోగుల సంఖ్య కూడా రోజు రోజుకూ పెరుగుతోంది. ఆర్థో విభాగంలో ఇద్దరు వైద్యులు ఉండగా వారిలో ఒకరు సదరం శిబిరంలో సేవలందిస్తుండగా.. మరొకరు వైద్యసేవలు అందిస్తున్నారు. దీనివల్ల శస్త్రచికిత్సలు చేసే సమయం ఉండటంలేదు. వైద్యులను నియమిస్తే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం.

కలెక్టరేట్ ద్వారం వద్ద నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు

కదం తొక్కారు... గళం విప్పారు!

రాయచోటి, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌ల రద్దుకు దేశవ్యాప్తంగా తలపెట్టిన 11 కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా కార్మికులు కదం తొక్కారు. జిల్లా కేంద్రం రాయచోటిలో కార్మికులు గళం విప్పారు. లేబర్ కోడ్‌లు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పిడికిలి బిగించి నిరసన గళాన్ని వినిపించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి డప్పులు వాయిస్తూ కలెక్టరేట్ వరకు ప్రదర్శన చేశారు. కలెక్టరేట్ ద్వారం వద్ద రెండు గంటల పాటు బైటాయించి కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. అంగన్‌వాడీ వర్కర్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్యలక్ష్మీ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకుడు రమణ, చెన్నయ్య, అక్బర్, శంకర్, గ్రామ పంచాయతీ కార్మికులు, బీడీ కార్మిక సంఘం నాయకులు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చూడాలని వస్తే.. సదుపాయాల్లేక శాస్తే!

● పట్టాలెక్కని పర్యాటకాభివృద్ధి
● కేంద్రం నిధులిచ్చినా సాగని పనులు
● గండికోటలో అడుగడుగునా అగచాట్లే

"చుట్టూ అందమైన లోయలు, శత్రుదుర్భేద్యమైన కోట, ప్రాచీన కట్టడాలు, ఎటు చూసినా అబ్బురపరిచే కమనీయ దృశ్యాల సమాహారం గండికోట దుర్గం. రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న గండికోట అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పక్కా ప్రణాళికలు వేసింది. గతేడాది నవంబరులో కేంద్ర ప్రభుత్వం 'స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (సాస్కి)' పథకం కింద రూ.77.90 కోట్లు కేటాయించింది. ఆ నిధులు ఎప్పుడు వినియోగిస్తారో.. మార్పు ఎప్పుడు వస్తుందో అని పర్యాటకులు, స్థానికులు ఎదురుచూస్తున్నారు. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ"

● గండికోటలో కనీస సౌకర్యాలు లేక ఇక్కడికి వచ్చే సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా జులై నుంచి ఫిబ్రవరి వరకు పెన్నాలోయ ప్రాంతంలో వీక్షణ జిల్లాతో పాటు, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి వేలాది మంది సందర్శకులు వస్తుంటారు. ఇక్కడ సినిమా చిత్రీకరణతో పాటు పర్యాటకులు సందడి చేస్తుంటారు. వారికి తగిన సదుపాయాలు మాత్రం నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి.

● సందర్శకులకు ఎదురవుతున్న అవస్థలివి : గండికోటకు వచ్చే పర్యాటకులకు తాగేందుకు నీరు కూడా దొరకటం లేదు. జుమ్మా మసీదు వద్ద నీటి సౌకర్యం ఏర్పాటు చేసినా కుళాయిల కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇక మాధవరాయ స్వామి, రంగనాథ స్వామి ఆలయ పరిసరాలతో పాటు పెన్నాలోయ తదితర ప్రాంతాల్లో ఎక్కడా నీటి వసతి లేదు.

● ధాన్యాగారం ఎదురుగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు సైతం నీటి సరఫరా లేకపోవడంతో తాళాలు వేశారు. రాత్రి వేళ బస చేసేందుకు సరైన భద్రత లేకపోవడంతో సందర్శకులు వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. గతంలో పోలీసు శాఖ అధికారులు పర్యాటకుల రక్షణ కోసం గండికోట వెలుపల ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టు నిరుపయోగంగా మారింది.

వాహనాలు లోపలికి అనుమతించడంతో నిలిచిన రాకపోకలు

● వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించినా వాటిని నిలువరించే సిబ్బంది లేకపోవడంతో కోట లోపల అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు స్పందించి గండికోటలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించి మరిన్ని వసతులు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు.

సాస్కీ పథకంలో ప్రతిపాదించిన పనులివి	
గండికోటలో కల్పించనున్న సదుపాయాలు	కేటాయించిన మొత్తం (రూ.కోట్లలో..)
● నడకదారులకు	రూ.30.96
● బోటు షికారు	రూ.1.28
● వసతుల కల్పన	రూ.12.74
● దర్శనీయ ఏర్పాట్లకు	రూ.15.11
● వసతి గుడారాలకు	రూ.5.05
● విద్యుదీకరణ పనులు	రూ.0.90
● జీఎస్టీకి	రూ.11.88
● మొత్తం	రూ.77.90 కోట్లు

త్వరలో పనులు ప్రారంభిస్తాం

సాస్కి పథకంలో భాగంగా గండికోటలో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తాం. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. వీలైనంత త్వరగా పనులు చేపట్టి పర్యాటకులకు మౌలిక సదుపాయాలతో పాటు, మరిన్ని అనుభూతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. గండికోటకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా రూపురేఖలు మారనున్నాయి.

- సురేష్‌కుమార్, జిల్లా పర్యాటక శాఖ అధికారి, కడప

పగిలిన అద్దాలు అల్లుకున్న తీగలు

మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన గత తెదేపా ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చే సమయంలో అధికారం కోల్పోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఇళ్లు సిద్ధం చేసి ఇస్తామని లబ్ధిదారులను అయిదేళ్లు మభ్యపెట్టింది. ప్రస్తుతం అక్కడ రహదారులు, కాలువలతో పాటు తాగునీటి సౌకర్యం పనులు నత్తనడకన సాగుతున్నాయి. పూర్తయిన ఇళ్లకు కిటికీ అద్దాలు పగిలిపోయి తీగలు అల్లుకొని అధ్వానంగా మారాయి. తమకు కేటాయించిన ఇళ్లను పూర్తి చేసి ఇస్తే అద్దె బాధలు తప్పుతాయని లబ్ధిదారులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు. కడప శివారులోని పారిశ్రామికవాడ సమీపంలోని రాజీవ్ గృహకల్ప పక్కన నిరుపయోగంగా ఉన్న టిడ్కో గృహ సముదాయాన్ని చిత్రంలో చూడవచ్చు. - ఈనాడు, కడప

ఇంటింటి చెత్త సేకరణకు ట్రైసైకిళ్ల తయారీ

తక్కువ ఖర్చుతో తయారు చేసిన ట్రైసైకిల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్

రాయచోటి, న్యూస్‌టుడే: చెత్త సేకరణ సామర్థ్యాన్ని పెంచేందుకు తక్కువ ఖర్చుతో ట్రై సైకిళ్లను తయారు చేయిస్తున్నామని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో అనంతపురానికి చెందిన హర్షవర్దన్ ద్విచక్ర వాహనాన్ని కొంత మార్పులు చేసి రూ.లక్ష ఖర్చుతో తయారు చేసిన త్రిచక్ర వాహనాన్ని ఆయన పరిశీలించారు. వాహన మైలేజీ 25 నుంచి 30 కిలో మీటర్లుగా ఉంటుందన్నారు. గ్రామంలో ఒక రౌండ్‌లోనే అన్ని కుటుంబాల నుంచి చెత్త సేకరించేలా ఇది పనిచేస్తుందని తయారీదారు వివరించారు. అయిదేళ్ల వారంటీతో వాహనాన్ని తయారు చేసి ఇవ్వగలుగుతానని కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం 300 కిలోల బరువున్న నలుగురు వ్యక్తులను వాహనంలో ఎక్కించి వాహన పనితీరును పరిశీలించారు. సామర్థ్యాన్ని పరిశీలించి నివేదిక అందజేయాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మకు కలెక్టర్ ఆదేశాలిచ్చారు.

అన్నం పెట్టే క్యాంటీన్లు వచ్చేస్తున్నాయ్

◆ జిల్లాలో మూడు చోట్ల మంజూరు
◆ రూ.24.40 కోట్లు నిధులు విడుదల

రాయచోటి, న్యూస్‌టుడే: నిత్యం వేలాది మంది పేదలు, కూలీల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు మరి కొన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి రానున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను గత జనవరి నుంచే ప్రారంభించింది. దీంతో ఆ ప్రాంతాల్లోని వేలాది మందికి అన్న క్యాంటీన్ల ద్వారా మూడు పూటలా అల్పాహారం, భోజనం అందించి వారి ఆకలి తీరుస్తోంది. ఈ తరహాలోనే ప్రభుత్వం గ్రామీణ ప్రాంత వాసులకు ఈ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 113 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లున్నాయి. మరో 62 నియోజకవర్గాల్లో నూతన క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, ఉత్తర్వులు జారీ చేసింది.

రాయచోటిలోని అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న పేదలు

రాయచోటిలో పూర్తిగా ఉచితం : జిల్లా కేంద్రమైన రాయచోటిలోని ప్రభుత్వ ఆసుపత్రి, మాసాపేటలోని మార్కెట్ యార్డుల వద్ద రెండు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. వీటి ప్రారంభం నుంచే అక్కడి వారికి ఉచితంగా భోజనాన్ని అందిస్తున్నారు. సాధారణంగా టోకెన్‌కు రూ.5లు చెల్లించాలి, అయితే ఆ సొమ్మంతా స్థానిక శాసన సభ్యుడు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చెల్లిస్తున్నారని అధికారులు తెలిపారు.

● అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాలకు నాలుగు అన్న క్యాంటీన్లు మంజూరయ్యాయి. ఇప్పటికే వాటి ఏర్పాటు పనులను అధికారులు ప్రారంభించారు. జిల్లాలో ఇప్పటికే రాయచోటి, మదనపల్లె, రాజంపేట నియోజకవర్గ కేంద్రాల్లో అయిదు క్యాంటీన్లున్నాయి. మిగిలిన పీలేరు, రైల్వేకోడూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో రెండో విడతలో నూతన క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రైల్వేకోడూరులోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఈ నెల 5న భూమి పూజ చేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువు, పీలేరులోని మార్కెట్‌యార్డులలో ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

చతికిలబడితే చదువులెలా!

ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మనబడి 'నాడు-నేడు' రెండో దశలో రూ.148 లక్షలతో పనులను చేపట్టాలని అనుమతిచ్చారు. గ్రామీణ తాగు నీటి సరఫరాశాఖ ఇంజినీర్లకు నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే రూ.46.98 లక్షలు వెచ్చించారు. ఈ బడిలో 171 మంది విద్యనభ్యసిస్తున్నారు. అప్పట్లో నూతనంగా అయిదు తరగతి గదులను చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. పిల్లర్ల వరకు చేపట్టి నిధుల కొరతతో పనులను మధ్యలోనే నిలిపివేశారు. గదుల్లో ఇరుకుగా కూర్చోని అసౌకర్యంగా చదువుకోవాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ చిత్రమే ఇది. - న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

డ్రైవర్లు, యజమానుల నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

నిలుపు దోపిడీ

మదనపల్లె పట్టణంలో ఒకేరోజు 36 వాహనాలకు చెందిన బ్యాటరీలు, డీజిల్ చోరీకి గురైంది. పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానంలో లారీలు, ట్రాక్టర్లు, టిప్పర్లు, మినీ లారీలు, టాటా ఏస్ వాహనాలు, బస్సులను నిత్యం ఆపుతుంటారు. మంగళవారం రాత్రి వీటికి సంబంధించిన బ్యాటరీలు తస్కరించడంతో పాటు ఇంధన ట్యాంకుల తాళాలను పగులగొట్టి డీజిల్ కూడా తస్కరించారు. బుధవారం ఉదయం లారీ డ్రైవర్లు వాహనాలను స్టార్ట్ చేయగా బ్యాటరీలు పని చేయలేదు. తీరా చూస్తే బ్యాటరీలు మాయమై ఖాళీ పెట్టెలు కన్పించాయి. వాహన యజమానులకు విషయం చేరవేయడంతో వారంతా రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. పార్కింగ్ ప్రాంతంలో ఎలాంటి వెలుతురు, సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో దుండగులు యథేచ్ఛగా చోరీ చేసుకుని వెళ్లారు. బుధవారం అందరూ కొత్త బ్యాటరీలు కొనుగోలు చేసి లారీలకు అమర్చుకోవాల్సి వచ్చింది. మదనపల్లెలో జరిగిన ఈ నిలుపు దోపిడీ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

- న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు

ఒంటిమిట్టలో మట్టి గొడవలు

◆ తెదేపా ముసుగులోని వైకాపా నేతలకు లబ్ధి
◆ వేధింపులు భరించలేక సెలవుపై వెళ్లిన ఇంజినీర్లు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట చెరువులో మట్టి తవ్వకాల్లో నెల రోజులుగా అరాచకాలు నడుస్తున్నాయి. తెదేపా ముసుగేసుకున్న వైకాపా నేతలు ముందుగా లబ్ధి పొందగా.. తాజాగా అసలైన తెదేపా వ్యక్తులు మట్టి తోలుకునే ప్రయత్నం చేయగా అడ్డుకున్నారు. ముందుగా లబ్ధి పొందిన వ్యక్తులు చిచ్చు పెట్టడంతో తెదేపాకు చెందిన చెర్లోపల్లి హరినాథ్‌రెడ్డి, నడింపల్లి నివాసి దిలీప్‌కుమార్ ఘర్షణ పడ్డారు. కడప నీటిపారుదలశాఖ డివిజన్ కార్యాలయంలో ఇద్దరు ఘర్షణ పడగా చివరికి వీరిద్దరి వ్యవహారం ఒంటిమిట్టలోని హరిత హోటల్‌కు చేరింది. ఈ సమయంలో హరినాథ్‌రెడ్డిపై దిలీప్‌కుమార్ దాడికి పాల్పడ్డారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ తీవ్ర వివాదానికి దారితీసింది. ఉద్రిక్త పరిస్థితులు తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. రెండు పక్షాల నాయకులను సీఐ బాబు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి.. ఇందులో ప్రమేయం ఉన్న 12 మందిపై వేర్వేరుగా కేసు నమోదు చేశారు.

ఒంటిమిట్ట చెరువులో సాగుతున్న మట్టి తవ్వకాలు

● **గొడవకు కారణమిదే :** ఒంటిమిట్ట చెరువులో మట్టి తవ్వకాలకు నీటిపారుదల శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకుని రైతుల ముసుగులో ఇటుక బట్టీలకు మట్టి తరలించారు. వైకాపా నుంచి తెదేపాకు వచ్చిన నేతలు ముందుగా భారీ తవ్వకాలు చేపట్టి లబ్ధి పొందారు. ఇటుక బట్టీలకు అక్రమంగా టిప్పర్లతో తరలించారు. ఇదే రెండు వర్గాల మధ్య గొడవకు కారణమైంది. తవ్వకాల కారణంగా చెరువులో పూడిక మట్టి చాలా వరకు తొలగిపోయింది. అయితే నేతల మధ్య పోట్లాట సమస్యగా మారడంతో భరించలేక మొదట్లో జలవనరుల శాఖ ఏఈ సాయి కిరణ్, ఆ తర్వాత గణేష్ సైతం సెలవు పెట్టి వెళ్లిపోయారు. తెదేపా పాత నేతలు, వైకాపా నుంచి వచ్చిన వారి మధ్య వివాదాన్ని పరిష్కరించలేక ఇంజినీరింగ్ అధికారులు తలపట్టుకుంటున్నారు. చెరువుల్లో మట్టిని రైతులు తోలుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తద్వారా రైతులకు మట్టి వినియోగంతో పాటు చెరువు పూడిక తీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. చాలా వరకు ఒంటిమిట్ట చెరువులో మట్టి తరలింది. వివాదం కారణంగా మట్టి తవ్వకాన్ని తాత్కాలికంగా ఆపేశామని, విచారించి అనుమతులు ఇస్తామని జలవనరులశాఖ ఎస్ఈ వెంకట్రామయ్య తెలిపారు.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప: 99899 97626
మదనపల్లి: 80080 01768

(c) eenadu

గ్రామ పంచాయతీల్లో సమస్యలా...?

'ఈనాడు' ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారిణితో 'ఫోన్ ఇన్' రేపు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామ పంచాయతీలల్లో పలు సమస్యలు నెలకొన్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ వచ్చినప్పటికీ ప్రజలు సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉంటున్నారు. క్షేత్ర స్థాయిలో నెలకొన్న అపారిశుద్ధ్యం, రహదారులు, తాగునీటి ఎద్దడి, విద్యుత్తు దీపాలు, మురుగు నీటి సమస్య, దోమల బెడద, రహదారులు లేక అవస్థలు వంటి ప్రధాన సమస్యలపై 'ఈనాడు మీ తోడు' కార్యక్రమం కింద జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మతో శుక్రవారం ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించనుంది. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి మార్గం సుగమం అవుతుంది.

74163 08556 | తేదీ : శుక్రవారం 11-07-2025 | ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు

వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం

రాయచోటి, న్యూస్‌టుడే: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని డైట్ ప్రిన్సిపల్ అజయ్‌బాబు చెప్పారు. స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న వారికి ఈ నెల 17వ తేదీ నుంచి 22 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందన్నారు. 25వ తేదీ నుంచి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయన్నారు. డీఈఈ సెట్‌లో సాధించిన మార్కులు, రిజర్వేషన్ల ఆధారంగా రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశాలు కల్పించామన్నారు. పూర్తి సమాచారానికి డైట్ కేంద్రంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు 94402 46825 నంబరును సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.నరసింహారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, తిరుపతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపల్ అజయ్‌బాబు

గృహయోగం

- న్యూస్‌టుడే, రాయచోటి, కంభంవారిపల్లి

శ్రావణమాసంలో ప్రారంభానికి సిద్ధమైన ఇళ్లు
జిల్లాలో 12,571 నివాసాల పూర్తికి కార్యాచరణ

పీలేరులోని ఏపీఐఐసీ లేఅవుట్‌లో వేగంగా సాగుతున్న ఇళ్ల నిర్మాణ పనులు

పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణాలు నత్త నడకను తలపించాయి. ఇచ్చిన లక్ష్యంలో 25 శాతం కూడా పూర్తి చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల ఇళ్ల ప్రగతిపై దృష్టి సారించింది. వచ్చే శ్రావణ మాసంలో పూర్తైన ఇళ్లలో గృహ ప్రవేశాలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

గత ప్రభుత్వంలో పరిస్థితి ఇదీ

గత వైకాపా ప్రభుత్వం పేదలకు గుట్టలు, ఊట భూములు కలిగిన ప్రదేశాల్లో కాలనీలను ఏర్పాటు చేసేందుకు స్థలాలు కేటాయించింది. జిల్లాలోని 345 కాలనీలు ఏర్పాటు చేయగా వాటిలో సగం వరకు గ్రామ, పట్టణాలకు దూరంగా నిర్మానుష్య ప్రదేశాలలోనే లబ్ధిదారులకు స్థలాలు కేటాయించారు. అక్కడ మౌలిక వసతులు సకాలంలో కల్పించకపోవడంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు రాలేకపోయారు. నిర్మించుకున్న ఇళ్లకు సకాలంలో బిల్లుల చెల్లించకపోవడంతో పేదలు సొంత డబ్బులు వెచ్చించలేక మధ్యలోనే వదిలేశారు.

జిల్లాలో మొత్తం ఇళ్లు	: 12,571
ఇప్పటి వరకు పూర్తయినవి	: 6,740
ప్రారంభం కావాల్సినవి	: 5,831
అదనపు సాయం అందుకున్న వారు	: 6,814 మంది
అదనపు సాయం పొందిన వారిలో ఇళ్లు పూర్తి చేసిన వారు	: 3,054 మంది
జిల్లాకు అందిన అదనపు సాయం	: రూ.34.85 కోట్లు

ఆదుకుంటున్న అదనపు సాయం

పేదలకు గృహాలు మంజూరు చేసినప్పటికీ గత ప్రభుత్వం ఇచ్చిన రూ.1.80 లక్షల ఆర్థిక సాయంతో ఏమూలకు సరిపోవట్లేదు. పునాదులు వేసేందుకే నేటి ధరలలో పునాది దశ దాటించలేకపోయారు. మిగిలిన పనులు చేసేందుకు లబ్ధిదారులు అప్పులు చేయాల్సి వచ్చింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఆర్థిక స్థోమత లేక నిర్మాణ పనుల్లో వెనుకపడ్డారు. అలాంటి వర్గాలకు చేయూతనిచ్చేందుకు కూటమి ప్రభుత్వం అదనపు సాయం మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. బీసీ, ఎస్సీలకు ఇంటి నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు సాయం చేస్తోంది. ఎస్టీలకు రూ.75 వేల చొప్పున అదనపు సాయం అందిస్తోంది.

★ జిల్లాకు రూ.34.85 కోట్లు అదనపు సాయం అందడంతో 3,054 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. మిగిలిన 3,760 వివిధ దశల్లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఇళ్ల నిర్మాణాలను శ్రావణ మాసంలోగా పూర్తి చేయించి గృహ ప్రవేశాలు చేయించాలనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్షేత్ర స్థాయిలో అదనపు సాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్దేశించిన గడువులోపు లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ శివయ్య పేర్కొన్నారు.

జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: జొయనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మల్లీశ్వరి జిల్లా స్థాయిలో జరిగిన చిత్రలేఖన పోటీల్లో ప్రథమ స్థానం సాధించినట్లు హెచ్‌ఎం భారతి తెలిపారు. స్థానిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొనగా పదో తరగతి చదువుతున్న మల్లీశ్వరి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఎంఈవో సుబ్రహ్మణ్యం ఆమెకు ప్రశంసా పత్రం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

మధ్యవర్తిత్వంపై శిక్షణ

కడప న్యాయవిభాగం : కేసుల్లోని కక్షిదారులకు మధ్యవర్తిత్వం ద్వారా రాజీ కుదర్చడం చట్ట బద్ధత కలిగిన ప్రక్రియ అని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వరరావు, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి తెలిపారు. బుధవారం నిర్వహించిన శిక్షణలో మధ్యవర్తిత్వం నిర్వహించేందుకు న్యాయపరమైన మెలకువలను న్యాయవాదులకు వివరించారు. శిక్షణ పొందిన మధ్యవర్తులకు సమగ్ర ఒప్పందాలను తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి ప్రత్యూషకుమారి

జేజేఎం పనుల తనిఖీ

పీలేరు, న్యూస్‌టుడే: జలజీవన్ మిషన్ (జేజేఎం)లో మంజూరై జరిగిన పనులు బుధవారం విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు తనిఖీ చేశారు. పీలేరు మండలంలో మారెడ్డిగారిపల్లె, ముదుపులవేములవారిపల్లె, బసిరెడ్డిగారిపల్లె, కాకులారంపల్లె, చిన్నమనాయునిపల్లె, రెడ్డివానిఇళ్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బోరు, మోటార్లను పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ డీఈ జయచంద్ర మాట్లాడుతూ.. సరఫరా చేసిన మోటార్లు సక్రమంగా పనిచేయని పక్షంలో వాటిని సరఫరా చేసిన కంపెనీ బాధ్యత తీసుకుని బాగుచేయాలన్నారు. ఆయన వెంట ఏఈలు విశ్వనాథం, ఇరగన్న పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌సీ పాలసీ అమలుకు వినతి

రాయచోటి, న్యూస్‌టుడే: హెచ్‌ఆర్‌సీ పాలసీ అమలు చేయాలని కోరుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రాయచోటి బ్రాంచి ఎదుట సహకార సంఘం సిబ్బంది, బ్యాంకు సిబ్బంది నిరసన తెలియజేశారు. 2019 తర్వాత పని చేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపుదల చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో బ్రాంచి చీఫ్ మేనేజరు ముంతాజ్, అసిస్టెంట్ మేనేజరు నయీమ్, బ్యాంకు సిబ్బంది సాజిద్, ముబారక్‌బాషా, స్టేట్ పాక్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలగిరి సాబ్జాన్, అంజనేయులు, అన్వర్, జావేద్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కేంద్ర సహకార బ్యాంకు ఎదుట నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

బ్యాంకింగ్ రంగంలో విస్తృత అవకాశాలు

మారుతీనగర్, న్యూస్‌టుడే : బ్యాంకింగ్ రంగంలో యువతకు అద్భుత అవకాశాలు కల్పించేందుకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చిందని ఎస్‌బీఐ రీజినల్ మేనేజరు నూతన్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక యోగివేమన విశ్వవిద్యాలయంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ శాఖ విభాగాధిపతి డాక్టర్ సరిత ఆధ్వర్యంలో బుధవారం ఎంబీఏ విద్యార్థులకు పీఓ ఉద్యోగ నియామకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఫైనల్ ఇయర్‌లో ఉన్న యువత ఎస్‌బీఐ పీవో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని, బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలని సూచించారు. హెచ్‌ఆర్ మేనేజరు సాయికుమార్, వైవీయూ బ్రాంచి మేనేజరు శ్వేత, బ్రాంచి మేనేజరు ముకుంద్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

● ఎదురుదెదురుగా కార్లు ఢీకొని ఇద్దరు న్యాయవాదుల దుర్మరణం



రాజగోపాల్ సుబ్రహ్మణ్యంయాదవ్ (పాత చిత్రాలు)

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం ఊటుకూరు సమీపంలో తిరుపతి-కడప జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు న్యాయవాదులు దుర్మరణం చెందగా మరో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతిలోని వాసవి టవర్స్ వద్ద నివాసం ఉంటున్న మాచుపల్లి సుబ్రహ్మణ్యం (64), పీలేరులోని ప్రశాంతి నగర్ కాలనీకి చెందిన నూలివీటి రాజగోపాల్ (67) న్యాయవాదులుగా రాణిస్తున్నారు. ఈ క్రమంలో ఓ కేసు విషయమై కారులో రాజంపేట న్యాయస్థానంలో తమ వాదనలు వినిపించేందుకు కారులో వచ్చారు. అనంతరం తిరుపతికి వెళ్తుండగా మార్గ మధ్యలో ఎదురుగా వస్తున్న మరో కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. మరో కారులో ప్రయాణిస్తున్న వారిలో నంద్యాల జిల్లా రాయచూరు మండలం మంచాలగడ్డకు చెందిన వెంకటేశ్వరరెడ్డి, విజయ వర్ధన్‌రెడ్డి, శైలజ, హాసిని, శంకరమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వారు తిరుమలకు వెళ్లి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వెల్లడించారు. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

District Convener Principal, APTWREIS, Annamayya (Dt)
RC No: Tenders-2/APTWRS-B-TSP-2025-26 Dt. 08.07.2025

అన్నమయ్య జిల్లాలో గల 8 గిరిజన గురుకులాలు, గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు 3 ప్రభుత్వ గిరిజన కళాశాల వసతి గృహాలకు 2025-26 సం॥రానికి కోడిగ్రుడ్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించడం అయినది. టెండరు అప్లికేషన్ కొరకు Principal, APTWRS, T.Sundupalli నందు Rs.1000/-, డీడీ రూపంలో SBI, T.Sundupalli Branch నందు చెల్లుబాటు అవునట్లుగా తీసుకొని ఈ నెల 10వ తేదీ నుండి 15.7.2025వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు APTWRS Boys, టి.సుండుపల్లి నందు పొందవచ్చును. టెండరు దరఖాస్తులను Rs. 10,000/- EMD DD రూపంలో పైన చెప్పిన విధంగా చెల్లుబాటు అవునట్లు తీసుకుని ఈ నెల 17.7.2025వ సాయంత్రం 5 గంటలలోపు నింపిన దరఖాస్తులను టెండరు బాక్సు నందు APTWRS Boys, టి.సుండుపల్లి నందు వేయవలెను. సీల్డు టెండర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయం, రాయచోటి, అన్నమయ్య జిల్లా నందు కొనుగోలు కమిటీ సమక్షంలో 18.07.2025 మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడి ఖరారు చేయబడును. ఇతర వివరముల కొరకు APTWRS Boys, T. Sundupalli నందు సంప్రదించగలరు.

జట్టు: పి.వెంకటేశ్వర్ల నాయుడు, జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్, APTWREIS, Annamayya. Cell : 9441146908
సం/- సంయుక్త కలెక్టర్, అన్నమయ్య జిల్లా వారి తరఫున

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు వారికి అవసరమైన మందులివ్వాలని ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మదనపల్లెలోని బొమ్మనచెరువు, సీటీఎం ప్రాంతాల్లో బుధవారం 104 వాహనాల రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల్లో అందుబాటులో ఉన్న మందులు, వైద్యసేవలు అందుకుంటున్న రోగుల వివరాలు, అందిస్తున్న సేవలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. రోగులుంటే వెంటనే వారిని ప్రభుత్వాస్పత్రికి పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహన సామర్థ్యాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో 104 సిబ్బంది విశ్వనాథ్‌రెడ్డి, నవీన్, పంకజ్, ఉమారాణి సిబ్బంది పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ లోకవర్ధన్

మూల్యాంకన రెమ్యునరేషన్ చెల్లించాలి

రాయచోటి, న్యూస్‌టుడే: పదో తరగతి మూల్యాంకన రెమ్యునరేషన్ రుసుం వెంటనే చెల్లించాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. డీఈవో కార్యాలయ ఏడీ రాజశేఖర్‌కు బుధవారం వారు వినతి పత్రం అందజేశారు. రెండేళ్లుగా రెమ్యునరేషన్ చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పరీక్ష పేపర్లు దిద్ది మార్కులు వేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన టీఏ, డీఏ, రెమ్యునరేషన్ చెల్లించడంలో అలసత్వం వీడాలన్నారు.

డీఈవో కార్యాలయ ఏడీ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నాయకులు

ఫుట్‌బాల్ సబ్‌జూనియర్ జిల్లా జట్టు ఎంపిక

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప ఆర్ట్స్ కళాశాల మైదానంలో బుధవారం సబ్ జూనియర్ బాలుర జిల్లా స్థాయి ఎంపికలు చేపట్టినట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి మామిడి సుధీర్ తెలిపారు. ఎంపికైన జట్టు ఈ నెల 11న మదనపల్లెలో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. జోనల్‌స్థాయిలో గెలుపొందిన జట్టు రాజమండ్రిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ థామస్ జీవన్‌బాబు పాల్గొన్నారు.

కళాశాలలపై చర్యలకు డిమాండ్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కళాశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక జ్యోతిరావు పులే విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ.. ఓ విద్యార్థినిని ఫీజు కోసం వేధించి ఆమె ఆత్మహత్య చేసుకుంటానని వెళ్లిపోయే స్థితికి తెచ్చిన యాజమాన్యంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అఫ్రీద్, సభ్యులు జయబాబు, సమీర్, నాని, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భాజపా రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

మదనపల్లె పట్టణం, వాల్మీకిపురం, న్యూస్‌టుడే : భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పీవీఎన్ మాధవ్‌కు భాజపా నాయకులు సన్మానించారు. మదనపల్లెకు చెందిన ఓబీసీ నాయకులు బుధవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు కురబసంఘం అధ్యక్షుడు జిల్లా శ్రీనివాసులు, మదనపల్లె నియోజకవర్గం కన్వీనర్ భగవాన్, బండి ఆనంద్, భువనేశ్వరిసత్య, గోపి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

★ భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రకుమార్‌రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్‌లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. ★ పీవీఎన్ మాధవ్‌ను పీలేరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పోతూరు శ్రీకాంత్ కలిశారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు అభినందనలు తెలిపారు.

పీవీఎన్ మాధవ్‌ను సన్మానిస్తున్న మదనపల్లె భాజపా నాయకులు

మొసళ్ల పార్కుకు కంచె ఏర్పాటు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలం పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో మొసళ్ల పార్కుకు కంచె వేసే పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. అటవీ శాఖ ప్రాంగణంలో ఉన్న మొసళ్లపార్కుకు సందర్శనకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. 30 ఏళ్ల క్రితం ఏర్పాటైన ఈ పార్కులో మూడు మొసళ్లు ఉండగా ప్రహరీ బయట నిలబడి సందర్శకులు చూసేవారు. తొలుత ప్రహరీని నిర్మించి దానిపై కంచెను అమర్చారు. క్రమంగా కంచె తెగిపోవడంతో దీని సందర్శన ప్రమాదకరంగా మారింది. పర్యాటకులు గోడపై నిలబడి మొసళ్లను చూసే సమయంలో పొరపాటుగా కాలు జారితే పార్కు లోపలికి పడిపోయి ప్రాణాలకే ప్రమాదముంది. దీన్ని గుర్తించిన అటవీ శాఖ తాజాగా మొసళ్ల పార్కు చుట్టూ కంచెను ఏర్పాటు చేసింది. అటవీశాఖ వివిధ పనులకు కేటాయించిన నిధులతో ప్రమాదాల నివారణకు ముందస్తుగా కంచె ఏర్పాటు చేసినట్లు అటవీశాఖ సెక్షన్ అధికారి శివకుమార్ తెలిపారు.

మొసళ్ల పార్కుకు ఏర్పాటు చేసిన కంచె

క్రికెట్ పోటీల్లో కడప బౌలర్ల సత్తా

వీరారెడ్డి

ఆర్థిత్‌రెడ్డి

మహిత్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అండర్-19 పురుషుల మల్టీ డే క్రికెట్ పోటీల్లో బుధవారం కడప బౌలర్లు రాణించడంతో అనంతపురం జట్టు 250 పరుగులకే ఆలౌటైంది. 9 వికెట్ల నష్టానికి 461 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు బుధవారం ఆట ప్రారంభించిన కడప జట్టు 93.2 ఓవర్లలో 495 పరుగులకు ఆలౌటైంది. ఆర్థిత్‌రెడ్డి 100 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఛేదనలో అనంతపురం జట్టు 67 ఓవర్లలో 250 పరుగులకు ఆలౌటైంది. వీరారెడ్డి 133, సాత్విక్ 41 పరుగులు చేశారు. కడప బౌలర్లలో ఆర్థిత్‌రెడ్డి, ధీరజ్‌కుమార్‌రెడ్డి చెరో నాలుగు వికెట్లు తీసుకున్నారు. అనంతరం కడప జట్టు తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించి రెండో రోజు ఆట ముగిసే సమయానికి 15 ఓవర్లలో వికెట్లేమీ నష్టపోకుండా 74 పరుగులు చేసింది.

★ కేఓఆర్ఎం మైదానంలో జరిగిన మరో పోటీలో 11 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 63.4 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌటైంది. సాయిచరణ్ 63, బాలాజీ 55 పరుగులు చేశారు. కర్నూలు బౌలర్లలో మహిత్ 4 వికెట్లు తీసుకోగా.. మల్లికార్జున, విఖ్యాత్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఆపై కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి బుధవారం ఆట ముగిసే సమయానికి 28 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేసింది. హృదయ్ 60, ఓంకార్ 43 పరుగులు చేశారు.

అధ్యాపకురాలికి రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కారం

గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పురస్కార గ్రహీత అపర్ణ

కలికిరి(గ్రామీణ), న్యూస్‌టుడే: కలికిరి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె.అపర్ణకు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవ అవార్డు లభించింది. విజయవాడ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రశాఖ బుధవారం నిర్వహించిన సమావేశంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 2023-24 ఏడాదిలో నిర్వహించిన రక్తదాన శిబిరం, గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపు, పరిశుభ్రతపై అవగాహన, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం, వివిధ అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రశాఖ ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తదితరులు అపర్ణను అభినందించారు.

క్రీడా పాఠశాల ప్రవేశాలకు ఎంపికలు ప్రారంభం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : వైఎస్సార్ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి జిల్లాస్థాయి ఎంపికలను బుధవారం కడప ఇండోర్ స్టేడియం, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) స్టేడియంలో ప్రారంభమయ్యాయి. డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సాయిప్రశాంత్ విద్యార్థులకు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి ఇతర సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. అంతకుముందు విద్యార్థుల ధ్రువపత్రాలను క్రీడాపాఠశాల, డీఎస్ఏ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి మాట్లాడుతూ... శాప్ ఆదేశాల మేరకు వైఎస్సార్ క్రీడా పాఠశాలలో ప్రవేశానికి సంబంధించి జిల్లా స్థాయి ఎంపికలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో అత్యధికంగా 125 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వివిధ కారణాలతో 34 మంది దరఖాస్తులను తిరస్కరించామన్నారు. బుధవారం 4వ తరగతిలో ప్రవేశానికి ఎంపికలు చేపట్టామన్నారు. ఈ రోజు ఎంపికలకు హాజరుకాని 4వ తరగతి విద్యార్థులు ఈ నెల 11న 5వ తరగతికి జరిగే ఎంపికల్లో కూడా పాల్గొనవచ్చన్నారు. ఎంపికలను పూర్తి పారదర్శకంగా చేపడుతున్నామన్నారు. క్రీడా పాఠశాలలో సీట్లు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మొద్దన్నారు. అనంతరం విద్యార్థులకు డీఎస్ఏ స్టేడియంలో సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. క్రీడా పాఠశాల ఫిజియోలు సతీష్‌కుమార్, సునీత, క్రీడా పాఠశాల ఉద్యోగి అక్బర్, శిక్షకులు శివశంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఖాదర్ బాషా, కల్యాణ్, నూర్ పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES | JOBS

BUSINESS OFFER

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Samsung Mobile Pvt. Ltd., Kadapa, Mydukur, Proddutur Job Vacancy. Qualification: Inter, Degree, Salary: 15000 Incentive around by the Company. Kadapa Cell: 8801784423.

FINANCIAL SERVICES

TO LET

WANTED

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

లేబర్‌కోడ్లను రద్దుచేయాలి.. పనిగంటలు తగ్గించాలి

సార్వత్రిక సమ్మెలో కదం తొక్కిన కార్మికులు

కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్‌కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల వ్యాప్తంగా సీఐటీయూ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో ర్యాలీలు చేపట్టి ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె క్లస్టర్ బృందం**

మదనపల్లె బీఎస్ఎల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు →

పీలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బంది

బి.కొత్తకోట మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న కార్మికులు

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

ప్రజలు తిరస్కరించినా మారని వైకాపా తీరు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ప్రజలు తిరస్కరించినా వైకాపా నాయకుల్లో ఇంకా మార్పు రాలేదని జనసేనపార్టీ సీనియర్ నాయకుడు శ్రీరామరామాంజనేయులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దార్ల మైపోర్తి మహేశ్ ఆరోపించారు. బుధవారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అసభ్యకరంగా మాట్లాడిన కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకుడు శ్రీరామరామాంజనేయులు పక్కన నాయకులు

పర్యావరణ పరిరక్షణకు కృషి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పరిరక్షించాలని రంగనాథ ఐటీఐ కళాశాల కరస్పాండెంట్ డీఆర్ నరేంద్ర అన్నారు. బుధవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో పలు చోట్ల మొక్కలు నాటారు. ఏబీవీపీ అంటే విద్యార్థి సమస్యలు పరిష్కరించడమే కాకుండా సమాజ సేవ కూడా చేస్తుందన్నారు. అనంతరం పట్టణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సాయిహితేష్, నాయకులు వెంకటరమణ, అశ్విత్, గౌతమ్, చక్రపాణి, హరితో పాటు ఐటీఐ విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 8008574612

స్పందించిన యంత్రాంగం

- పీలేరు పట్టణం కోటపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ, క్రీడా మైదానం గేట్ల వద్ద చెత్తకుప్పలను తొలగించారు. ఇక్కడున్న సమస్యపై ఈ నెల 6న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా ప్రచురితమైంది. స్పందించిన పీలేరు పంచాయతీ ఈవో ఆలీషఖాన్ పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.
- పీలేరు పట్టణ పరిధి సాయిరాం వీధిలోని మురుగు కాలువల్లో చెత్తాచెదారం, వ్యర్థాలను కార్మికులు తొలగించారు. ఇక్కడున్న సమస్యపై ఈ నెల 6న ఈనాడులో ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారి నౌషాద్ శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

వాల్మీకిపురం నుంచే బస్సుల రాకపోకలు

మదనపల్లె అర్బన్: మదనపల్లె-తిరుపతి మధ్య రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్ బస్సులు తప్పనిసరిగా వాల్మీకిపురం ద్వారా రావాలని లేని పక్షంలో కఠినచర్యలు తప్పవని మదనపల్లె రెండో డిపో మేనేజర్ బి.అమరనాథ్ హెచ్చరించారు. వాల్మీకిపురం ద్వారా కాకుండా కొత్త బైపాస్ రోడ్డులో కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు తిరుపతి-మదనపల్లె మధ్య రాకపోకలు సాగిస్తున్నట్లుగా డీఎంకు ఫిర్యాదు రావడంతో ఆయన స్పందించారు. మదనపల్లెలో ఉదయం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు వాల్మీకిపురం మీదుగా తిరుపతికి నడిచేందుకు ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. తిరుపతిలో ప్రతి రోజు రాత్రి 9గంటలకు బయలుదేరే బస్సు కూడా తప్పనిసరిగా వాల్మీకిపురం మీదుగా రావాలని స్పష్టం చేశారు.

అల్లనేరేడు... అన్నదాతల గోడు

ధరలేక నష్టాలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: వేరుసెనగ, టమాట తర్వాత రైతులను ఎంతోకొంత ఆదుకుంటున్న పంట అల్లనేరేడు. మొక్కల నుంచి చెట్టు అయ్యే వరకు కాపాడుకుంటే చాలు. ఆ తర్వాత అవి రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్నాయి. జిల్లాలో ఉద్యాన పంటగా రైతులు పొలాల గట్ల పైన, కొంతమంది 10 నుంచి 15 ఎకరాల వరకు సాగు చేస్తున్నారు. షుగర్‌పై అల్లనేరేడును పండిస్తున్నారు. అయితే ధర తగ్గడంతో రైతులు నష్టపోతున్నారు.

తక్కువ నీటితో సాగు

అల్లనేరేడు మొక్కలను అతి తక్కువ నీటితో సాగు చేసుకోవచ్చు. మేలైన రకం మొక్కలను ఎంపిక చేసుకుని 30-40 అడుగుల దూరం ఉండే విధంగా నాటుకోవాలి. గత 15 ఏళ్లుగా జిల్లాలో రైతులు అల్లనేరేడు సాగుపై దృష్టి సారించారు. మదనపల్లె డివిజన్‌లోనే అధికంగా 2 వేల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు.

రైతులకు ప్రోత్సాహం

అల్లనేరేడు పంటసాగు చేసే రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటోంది. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో హెక్టారుకు రూ.18వేలు ఇస్తుండగా, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.70వేలు అందజేస్తోంది. ఈ నిధులను పంటసాగుకు వినియోగించుకోవచ్చు. దళారీ వ్యవస్థ లేకుండా రైతులే మార్కెటింగ్ చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. అల్లనేరేడు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రూ.10లక్షల నుంచి రూ.కోటి వరకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రుణం మంజూరు చేయిస్తున్నారు.

- వాల్మీకిపురం మండలం మద్దిపాడుకు చెందిన రైతు మహేందర్‌రెడ్డి సొంతంగా మార్కెటింగ్ చేసుకుంటున్నారు. 20 ఎకరాల్లో అల్లనేరేడు సాగు చేశారు. దీనికి తోడు పరిసర ప్రాంతాల రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి స్థానికంగానే గ్రేడింగ్ చేయించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.

ఇతర ప్రాంతాలకు ఎగుమతి

తంబళ్లపల్లె, మదనపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల్లో రైతులు పండించే అల్లనేరేడు మదనపల్లె కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. ప్రతి రోజు 50 నుంచి 60 మినీ లారీల్లో వీటిని రవాణా చేస్తున్నారు. ప్రస్తుతం కిలో అల్లనేరేడు రూ.40 నుంచి రూ.50 మాత్రమే ధర పలుకుతోంది. కిలో వంద రూపాయలకు పైగా పలుకుతున్న ధర ప్రస్తుతం పడిపోయింది. దీంతో రైతులకు ఆర్థికంగా నష్టపోతున్నారు.

అల్లనేరేడు పండ్లను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

రాయితీలను సద్వినియోగం చేసుకోండి

ఉద్యానశాఖ ద్వారా ప్రభుత్వం ఇచ్చే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోండి. రైతులే సొంతంగా కలెక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసుకుని మార్కెటింగ్ చేసుకుంటే మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. - ఈశ్వరప్రసాద్‌రెడ్డి, మదనపల్లె ఉద్యానశాఖాధికారి

గురు పౌర్ణమి వేడుకలకు సర్వం సిద్ధం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : గురు పౌర్ణమి వేడుకలకు ఏర్పాటు పూర్తి చేశారు. వాల్మీకిపురం శివారు ప్రాంతంలోని వీరభద్రగిరి సమీపంలో ఉన్న శిరిడీ సాయి ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రాంగణంలో పుష్పాలతో అలంకరించారు. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి బాబాకు ప్రత్యేక హారతులు, భజనలు, వక్తల ప్రసంగాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

ఆసక్తికరంగా దుర్యోధనుడి వధ

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మహల్‌రాజుపల్లె క్రాస్‌లో తెదేపా నాయకుడు మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాభారత యజ్ఞం బుధవారం దుర్యోధనుడి వధ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం ఆసక్తికరంగా సాగింది. భీమ, దుర్యోధనుల వేషధారులు యుద్ధం సన్నివేశం నిర్వహించారు.

భీమ, దుర్యోధనుల యుద్ధ సన్నివేశం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రభుత్వ పథకాలను మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు ప్రజలకు అందజేసి వివరించారు. పురపాలకసంఘం ఒకటో వార్డులోని అనపగుట్టలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని మోపిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం, మెగా డీఎస్సీ అమలు చేశామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం పథకాలను అమలు చేస్తామన్నారు. పురపాలక సంఘంలో ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి స్థానిక మహిళలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనపగుట్టలోని ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ప్రమీలకు సూచించారు. నాయకులు నాగార్జునబాబు, మల్లికార్జున నాయుడు, పురుషోత్తం, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్

అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి, నాయకులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్‌ను తీసుకువచ్చిందని తెదేపా తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్నారు. ములకలచెరువు వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.61 లక్షలతో మంజూరైన అన్న క్యాంటీన్ ఏర్పాటుకు బుధవారం జయచంద్రారెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ములకలచెరువు మార్కెట్‌లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తుండడంతో రైతులకు అండగా ఉంటుందన్నారు. బి.కొత్తకోట, కురబలకోట మండలాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ములకలచెరువు మార్కెట్ యార్డులో రైతులకు అన్ని సదుపాయలు కల్పిస్తామన్నారు. సీసీ రోడ్లు వేసి మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. సమన్వయకర్త సీడ్ మల్లికార్జుననాయుడు, మండల కన్వీనర్లు రెడ్డెప్పరెడ్డి, వైజీ సురేంద్ర, నాయకులు గుత్తికొండ త్యాగరాజు, మూగి రవిచంద్ర, వై.సురేష్, కేవీ రమణ, నీలకంఠ రెడ్డి, కట్టా హరి, శీనా, కార్యదర్శి నవీన్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో హరినారాయణ తదితరులున్నారు.

పెద్దమండ్యం: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేయడమే లక్ష్యమని తెదేపా తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. పాపేపల్లె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. నాయకులు సీతాపతి, గల్లా నారాయణ, మహేంద్ర, శివరామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, యుగంధర్, సుమన్, గంగాధర్‌రావు, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రంలో తెదేపాకు పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని సంస్థాగత ఎన్నికల మండల పరిశీలకుడు శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. రామసముద్రం మండలంలో బుధవారం సంస్థాగత ఎన్నికలను నిర్వహించారు. చెంబకూరు గ్రామ కమిటీ తెదేపా అధ్యక్షుడిగా టేకుపల్లె రామ్మూర్తి, ఎలకపల్లెకు సుధాకర్‌రెడ్డి, కమ్మవారిపల్లెకు సోమశేఖర్, నారిగానిపల్లెకు తలారి శ్రీనివాసులు, కాప్పల్లెకు లోకనాథరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దకురప్పల్లెలో ఎన్నికలు వాయిదా పడినట్లు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, సీనియర్ నాయకులు తిప్పన్న, చలపతినాయుడు, కృష్ణమరాజుయాదవ్, శివారెడ్డి, శివశంకర్, రాజేష్, ఇలియాజ్‌బాషా, వెంకటేష్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న ఎన్నికల పరిశీలకుడు శ్రీనివాసులు నాయుడు, నాయకులు

వైద్యరంగంలో కృత్రిమ మేధ పాత్ర కీలకం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : వైద్య రంగంలో కృత్రిమ మేధ పాత్ర ఎంతో కీలకమైందని బెంగళూరుకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ శిల్పా నాయుని అన్నారు. మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా వచ్చారు. ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధ ఏ విధంగా విప్లవాత్మక మార్పులు చేస్తుందో వివరించారు. మరో అతిథి డాక్టర్ షారన్ అలెగ్జాండర్ మాట్లాడుతూ ఔషధ ఆవిష్కరణ, ఆరోగ్య సంరక్షణ, జన్యుసంబంధ సమాచారం, రోగి ఔషధ ప్రతిస్పందనలు తెలియజేయడంపై వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు ఉపయుక్తం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యార్థులు బ్రిడ్జి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రాం అధికారి వెంకట రమణయ్య అన్నారు. పీలేరు సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న బ్రిడ్జ్ కోర్సు శిక్షణ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు, కమ్యునిటీ ఇంగ్లీషు, వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షల్లో నైపుణ్యం తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నామని, విద్యార్థులు అవగాహన పెంచుకుని భవిష్యత్తులో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా మహమ్మద్ ఆజాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హరినారాయణ అధ్యక్షతన బుధవారం పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షురాలిగా లావణ్య, కోశాధికారులుగా శివప్రసాద్‌నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శిగా రెడ్డిరాణి, సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా రఘునాథ్, సభ్యులుగా శివశంకర్‌నాయుడు, విశ్వనాధ్, రాణెమ్మ, సుకన్య, ప్రశాంత్, సురేష్‌నాయక్, ప్రవీణ్‌కుమార్, బాలకృష్ణలను ఎన్నుకున్నారు.

ఎంపీడీవో హరినారాయణతో సమావేశమైన కార్యదర్శులు

బీఎల్వోలకు శిక్షణ సదస్సు

పీలేరు గ్రామీణ: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని రీసోర్స్ పర్సన్ రెడ్డెప్పనాయుడు అన్నారు. పీలేరు సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కలకడ మండలం బీఎల్వోలకు శిక్షణ సదస్సు నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. మార్పులు చేర్పులు, ఓటరు తొలగింపుపై వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారించి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనర్హులను ఓటరు జాబితాలో చేర్చినా, అర్హులను ఓటరు జాబితాలో తొలగించినా ఎన్నికల సంఘం తీసుకునే చర్యలకు సంబంధిత బీఎల్వోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కలకడ తహసీల్దార్ మహేశ్వరి బాయి, బీఎల్వోలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

వాల్మీకిపురం: సమాజంలో యువత తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా వారిని బాధ్యతగా సంరక్షించుకుని కాపాడకుందామని పట్టణానికి చెందిన వ్యాపారి గిరిధర్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ చౌడేశ్వరీ వృద్ధాశ్రమంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తోందన్నారు. దీంతో తల్లిదండ్రుల జీవన స్థితిగతులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దాత కుటుంబసభ్యులు రజిత, సాయిప్రజ్ఞ, వృద్ధులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయం

గుర్రంకొండ, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మాజీ ఎంపీ తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక బస్టాండులో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ఆ పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సోమశేఖర్‌రెడ్డి, నాయకులు ఫిరోజ్‌ఖాన్, రెడ్డిసాహెబ్, హర్షఖాన్, హుస్సేని, ఎస్‌కెబాషా, గౌస్‌అలీ, ఉత్తన్న, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండ బస్టాండులో జెండా ఆవిష్కరణలో కాంగ్రెస్ నేతలు

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా

పీలేరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్తు నియంత్రికలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖరరెడ్డి అన్నారు. బుధవారం పీలేరు పట్టణం నాగిరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికను మార్కెట్ కమిటీ ఛైర్మన్ పురం రామ్మూర్తి, తెదేపా మండల అధ్యక్షులు వారణాశి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు అనువుగా శివరామపురం వద్ద కొత్తగా విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, పుట్టావాండ్లపల్లె వద్ద ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారని గుర్తు చేశారు. పీలేరు పట్టణ శివారుల్లో ఉన్న వినియోగదారులకు సౌకర్యంగా కొత్తగా నియంత్రికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకుడు అమరనాథరెడ్డి, ఏఈ ఇలాహీ పాల్గొన్నారు.

పచ్చిగడ్డితో పశువులకు ఆరోగ్యం

కలికిరి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ నిధులతో వంద శాతం రాయితీతో పశుగ్రాసం సాగు చేసుకోవచ్చునని ఎంపీడీవో భానుమూర్తిరావు రైతులకు సూచించారు. బుధవారం మర్రికుంటపల్లె రైతు సేవా కేంద్రంలో పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సహాయ సంచాలకుడు డాక్టర్ వెంకటమునినాయుడు మాట్లాడుతూ.. గడ్డి పెంపకం చేసి ఆ గడ్డిని పశువులకు వేస్తే పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి రెడ్డిరాము, ఎంపీటీసీ సభ్యుడు చిన్నారెడ్డయ్య, పశువైద్యాధికారులు గిరినాథ్‌రెడ్డి, కీర్తి, జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణవేణి, పవన్, అనిల్ పాల్గొన్నారు.

ములకలచెరువు : పశువులకు పచ్చిగడ్డి ఆరోగ్యకరమైన ఆహారమని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు(డీడీ) డాక్టర్ నీరజ అన్నారు. తంబళ్లపల్లె మండలంలో బుధవారం కోటకొండ రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాల్లో పాల్గొన్నారు. పాడి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జేవీవో హేమాపతిరెడ్డి, పశువైద్యాధికారి విక్రమ్ రెడ్డి, సహాయకులు శ్రీనివాసులు, వెంకటరమణ పాల్గొన్నారు.

ఈయూ గౌరవాధ్యక్షుడిగా నాగూర్‌వలీ

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ఆర్టీసీలోని స్థానిక డిపోల ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు నూతన గౌరవాధ్యక్షుడిగా నాగూర్‌వలీ నియమితులైనట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి సీపీ బాబు తెలిపారు. ఈ నెల 11న నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తారన్నారు.

త్వరలో అన్నదాత సుఖీభవ సాయం

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి అర్హతలను సరిచూసుకోవాలని వ్యవసాయాధికారి మంజుల తెలిపారు. బుధవారం మండలంలోని రెడ్డివారిపల్లె, రాచవేటివారిపల్లె పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు అన్నదాత సుఖీభవ కోసం ఆన్‌లైన్‌లో వారి అర్హత, అనర్హతను సరిచూసుకోవాలన్నారు. అనర్హత జాబితాలో ఉంటే ఈ నెల 13వ తేదీలోగా ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో సర్పంచి సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, పశుసంవర్ధక సహాయకులు భూదేవి పాల్గొన్నారు.

కంభంవారిపల్లి : మండలంలోని అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని వ్యవసాయాధికారిణి మాధవి అన్నారు. బుధవారం మండలంలోని వడ్లకుంట పంచాయతీ మంచాలమందలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవైనా ఫిర్యాదులుంటే వ్యవసాయాధికారులకు విన్నవించాలన్నారు. సీఆర్‌ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారిణి అనిత, సీఆర్‌ఈ సంస్థ సభ్యులు సుధాకర్, ప్రహ్లాద, రైతులు పాల్గొన్నారు.

మంచాలమందలో రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారిణి మాధవి

కలికిరి: త్వరలో రైతుల ఖాతాల్లోకి తొలి విడత అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ అవుతాయని వ్యవసాయాధికారిణి హేమలత అన్నారు. అన్నదాతలు రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి జాబితా చూసుకోవాలన్నారు. ఏదైనా ఇబ్బందులుంటే ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

తగ్గనున్న దూరం.. విద్యార్థులకు వరం

• ఎంపీయూపీ పాఠశాలల స్థాయి పెంపు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీయూపీ పాఠశాలల్లో ఎనిమిదోతరగతి వరకు చదివి పై తరగతులకు వేరే పాఠశాలకు వెళ్లే పరిస్థితి లేక అక్కడే చదువులు ఆపేస్తున్నారు. మరి కొందరు ఆర్థిక స్థోమత లేక పిల్లలను దూరాభారంలో ఉన్న బడికి పంపలేక చదువులు మాన్పిస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఎనిమిదో తరగతి అనంతరం తొమ్మిదో తరగతి నుంచి అక్కడే చదివేందుకు అవకాశం కల్పించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఎంపీయూపీ పాఠశాలల స్థాయిని పెంచుతూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసి అందుకు కావాల్సిన ఉపాధ్యాయుల నియామకాలకు చేపట్టింది.

- జిల్లాలో మొత్తం 2,179 పాఠశాలలున్నాయి. ఇందులో 1,677 ప్రాథమిక, 201 ఎంపీయూపీ, 252 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 1,28,443 మంది విద్యార్థులున్నారు. ఇందులో 35 పాఠశలల స్థాయి పెంచారు.

స్థానికంగానే ఉన్నత విద్య

జిల్లాలో ప్రాథమిక, యూపీఎంపీ, జడ్పీ ఉన్నత పాఠశాలలు మొత్తం 2,179 ఉండగా వాటిలో 201 ఎంపీయూపీ పాఠశాలలున్నాయి. వీటిలో విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకుని 35 పాఠశాలలను స్థాయి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఫలితంగా చదువులను మధ్యలో ఆపేయకుండా 9, 10వ తరగతులు ఇక్కడే చదువుకుని గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నత విద్య పూర్తి చేసుకునే అవకాశం లభించింది.

పీలేరులో చదువుతున్న విద్యార్థులు

డ్రాపౌట్స్‌కు అడ్డుకట్ట

పాఠశాలకు వెళ్లలేక చదువులు మధ్యలో మానేయకూడదనేదే ప్రభుత్వ లక్ష్యం. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీయూపీ పాఠశాలల స్థాయి పెంచి అక్కడే చదువులు పూర్తి చేయించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దూరాభారం ఉన్న విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి 5 కి.మీ దూరం ప్రయాణ ఛార్జీలను తల్లుల ఖాతాకు జమ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. మధ్యలో బడి మానేయకుండా తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించుకుని సద్వినియోగం చేసుకోవాలి. - సుబ్రహ్మణ్యం, డీఈవో

ม.రా.రా.శ్రీ మదనపల్లె, 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S.No. 42/2017

వాది: జి.గిరీష్‌కుమార్
ప్రతివాదులు:
ఆర్.చిత్రజయంత్ వగైరాలు.

సమ్మను

To,
1వ ప్రతివాది:- ఆర్.చిత్రజయంత్ W/o. Late జయంత్ రాబర్ట్,
2వ ప్రతివాది:- ఆర్.యస్.ధీరజ్ S/o. Late జయంత్ రాబర్ట్,
1, 2 నివాసం: ఇంటి నెం. 15-379, డౌన్‌స్టెయిర్స్, గాంధీ రోడ్డు, మదనపల్లె, అన్నమయ్య జిల్లా.
3వ ప్రతివాది:- జె.స్వరూపరాణి @ ముంతాజ్‌బేగం W/o. యస్.చాంద్‌బాష, ఇంటి నెం. 15-331, ఫ్లషింగ్‌పేట్, గాంధీరోడ్డు, మదనపల్లె, అన్నమయ్య జిల్లా.

పైన కనిన నెంబరు దావాలోని వాది పైకోర్టు నందు ప్రతివాదులు అయిన మీపై దావా దాఖలు చేసి యుండేటందున, దావాలోని 1 నుండి 3 ప్రతివాదులు అయిన మీకు సమ్మను జారీ చేయు నిమిత్తం వాయిదా తేది: 22.07.2025 నాటికి పుంటున్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 ని.లకు పై కోర్టు నందు హాజరయి మీకు ఆక్షేపణలున్న ఎడల తెలుపుకొనవచ్చును. కానంతట మీ పరం ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 22/07/2025

ఇట్లు, P.RAM PRASAD, M.B.A., B.Ed., LL.B.,
Advocate, Madanapalle - 517 325, Ph: 94405 39530
email: prpadvocate@gmail.com

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
క్రాఫ్ట్ బజార్
చేనేత వస్త్ర హస్తకళా ప్రదర్శన మరియు అమ్మకం
జూన్ 26 నుండి గొప్ప ప్రారంభం
సమయం: ఉదయం 11 గం. నుండి రాత్రి 09.30 వరకు
ప్రవేశం ఉచితం
✤ వరంగల్ టవల్స్
✤ రాజస్థాన్ గాజులు
✤ ఇమిటేషన్ జ్యూయలరీ
✤ సారంగపూర్ ఉడ్ ఐటమ్స్
✤ బాగల్పూరి శారీస్
✤ బెంగాలీ కాటన్ శారీస్
✤ ఊటీ ఫ్రూట్స్
✤ తమిళనాడు బెడ్ షీట్స్
✤ జైపూర్ బెడ్ షీట్స్
✤ డోర్ కర్టెన్స్
✤ జ్యూట్ బ్యాగ్స్ ✤ ఖాదీ షర్ట్స్
✤ రెడీమేడ్ డ్రస్సులు
✤ వన్‌గ్రామ్ గోల్డ్ జ్యూయలరీ
✤ ఫ్లవర్‌పాట్స్
✤ కలంకారీ చీరలు, డ్రస్సులు
ఇంకా మరెన్నో వేలాది రకాల వెరైటీలు...
మిషన్ కాంపౌండ్, పుంగనూర్ రోడ్, మదనపల్లె

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

గ్రామ పంచాయతీల్లో సమస్యలా!

'ఈనాడు' ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారిణితో 'ఫోన్-ఇన్' రేపు

జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పలు సమస్యలు నెలకొన్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ వచ్చినప్పటికీ ప్రజలు సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉంటున్నారు. క్షేత్ర స్థాయిలో నెలకొన్న పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీటి ఎద్దడి, విద్యుత్తు దీపాలు, మురుగు నీటి సమస్య, దోమల బెడద, రహదారులు లేక అవస్థలు వంటి ప్రధాన సమస్యలపై 'ఈనాడు మీ తోడు' ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మతో శుక్రవారం ఫోన్-ఇన్ కార్యక్రమం నిర్వహించనుంది. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి మార్గం సుగమం అవుతుంది.

74163 08556 | తేదీ : శుక్రవారం 11-07-2025 | ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు

వెబ్ ఆప్షన్ల నమోదుకు 12వ తేదీ వరకు అవకాశం

మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపల్ అజయ్‌బాబు

రాయచోటి, న్యూస్‌టుడే: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని డైట్ ప్రిన్సిపల్ అజయ్‌బాబు చెప్పారు. స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న వారికి ఈ నెల 17వ తేదీ నుంచి 22 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందన్నారు. 25వ తేదీ నుంచి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయన్నారు. డీఈఈ సెట్‌లో సాధించిన మార్కులు, రిజర్వేషన్ల ఆధారంగా రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించామన్నారు. పూర్తి సమాచారానికి డైట్ కేంద్రంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు 94402 46825 నంబరును సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.నరసింహారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, తిరుపతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌సీ పాలసీ అమలుకు వినతి

కేంద్ర సహకార బ్యాంకు ఎదుట నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

రాయచోటి: హెచ్‌ఆర్‌సీ పాలసీ అమలు చేయాలని కోరుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రాయచోటి బ్రాంచి ఎదుట సహకార సంఘం సిబ్బంది, బ్యాంకు సిబ్బంది నిరసన తెలియజేశారు. 2019 తర్వాత పని చేస్తున్న ఉద్యోగులని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపుదల చేయాలని డిమాండు చేశారు. బ్రాంచి చీఫ్ మేనేజరు ముంతాజ్, అసిస్టెంట్ మేనేజరు నయూమ్, బ్యాంకు సిబ్బంది సాజిద్, ముబారక్‌బాషా, స్టేట్ ఫాక్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలగిరి సొబ్జాన్, ఆంజనేయులు, అన్సర్, జాఫర్‌వలీ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

Passport పోయినది

Passport No: P5068266, కోటకొండ సులోచన, భర్త కె.మస్తాన్‌బాబు, వడ్డెపల్లె, మట్లి (గ్రామం, వీరబల్లి మండలం, అన్నమయ్య జిల్లా, A.P. అను నాకు సంబంధించిన Passport (No : P5068266) నేను 10-05-2025వ తేదీన మట్లి వడ్డెపల్లె నుంచి ఆటోలో వీరబల్లికి వెళ్తుండగా మార్గంమధ్యలో నా Passport పోయినది. కావున ఎవ్వరికైనా దొరికి ఉన్నచో క్రింది సెల్ నెంబరుకు లేక అడ్రస్సుకు తెలియజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును మనవి.

ఇట్లు : కోటకొండ సులోచన, భర్త మస్తాన్‌బాబు, వడ్డెపల్లె, మట్లి గ్రా., వీరబల్లి (మం).

సెల్ : 9398514061.

యువతకు ఆదర్శం వివేకానంద

మాట్లాడుతున్న ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జేపీ నాగిరెడ్డి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: స్వామి వివేకానందను నేటి యువతరం ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో నడవాలని మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఛైర్మన్ శివగంగిరెడ్డి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జేపీ నాగిరెడ్డి అన్నారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానికంగా ఉన్న ఓ కళాశాలలో బుధవారం విద్యార్థులతో సెమినార్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ... వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ఏబీవీపీ దేశంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎనలేని పోరాటాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహయోగం

పీలేరులోని ఏపీఐఐసీ లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణ పనులు

- న్యూస్‌టుడే, రాయచోటి, కంభంవారిపల్లి

పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణాలు నత్త నడకను తలపించాయి. ఇచ్చిన లక్ష్యంలో 25 శాతం కూడా పూర్తి చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల ఇళ్ల ప్రగతిపై దృష్టి సారించింది. వచ్చే శ్రావణ మాసంలో పూర్తైన ఇళ్లలో గృహ ప్రవేశాలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

- శ్రావణమాసంలో ప్రారంభానికి సిద్ధమైన ఇళ్లు
- జిల్లాలో 12,571 నివాసాల పూర్తికి కార్యాచరణ

గత ప్రభుత్వంలో పరిస్థితి ఇదీ

గత వైకాపా ప్రభుత్వం పేదలకు గుట్టలు, ఊట భూములు కలిగిన ప్రదేశాల్లో కాలనీలను ఏర్పాటు చేసేందుకు స్థలాలు కేటాయించింది. జిల్లాలోని 345 కాలనీలు ఏర్పాటు చేయగా వాటిలో సగం వరకు గ్రామ, పట్టణాలకు దూరంగా నిర్మానుష్య ప్రదేశాలలోనే లబ్ధిదారులకు స్థలాలు కేటాయించారు. అక్కడ మౌలిక వసతులు సకాలంలో కల్పించకపోవడంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మించుకునేందుకు ముందుకు రాలేకపోయారు. నిర్మించుకున్న ఇళ్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పేదలు సొంత డబ్బులు వెచ్చించలేక మధ్యలోనే వదిలేశారు.

ఆదుకుంటున్న అదనపు సాయం

పేదలకు గృహాలు మంజూరు చేసినప్పటికీ గత ప్రభుత్వం ఇచ్చిన రూ.1.80 లక్షల ఆర్థిక సాయంతో ఏమూలకు సరిపోవట్లేదు. పునాదులు వేసేందుకే నేటి ధరలలో పునాది దశ దాటించలేకపోయారు. మిగిలిన పనులు చేసేందుకు లబ్ధిదారులు అప్పులు చేయాల్సి వచ్చింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఆర్థిక స్థోమత లేక నిర్మాణ పనుల్లో వెనుకపడ్డారు. అలాంటి వర్గాలకు చేయూతనిచ్చేందుకు కూటమి ప్రభుత్వం అదనపు సాయం మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. బీసీ, ఎస్సీలకు ఇంటి నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు సాయం చేస్తోంది. ఎస్టీలకు రూ.75 వేల చొప్పున అదనపు సాయం అందిస్తోంది.

★ జిల్లాకు రూ.34.85 కోట్లు అదనపు సాయం అందడంతో 3,054 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. మిగిలిన 3,760 వివిధ దశల్లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఇళ్ల నిర్మాణాలను శ్రావణ మాసంలోగా పూర్తి చేయించి గృహ ప్రవేశాలు చేయించాలనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్షేత్ర స్థాయిలో అదనపు సాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్దేశించిన గడువులోపు లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ శివయ్య పేర్కొన్నారు.

జిల్లాలో మొత్తం ఇళ్లు	:	12,571
ఇప్పటి వరకు పూర్తయినవి	:	6,740
ప్రారంభం కావాల్సినవి	:	5,831
అదనపు సాయం అందుకున్న వారు	:	6,814 మంది
అదనపు సాయం పొందిన వారిలో ఇళ్లు పూర్తి చేసిన వారు	:	3,054 మంది
జిల్లాకు అందిన అదనపు సాయం	:	రూ.34.85 కోట్లు

కోనంపేటలో పట్టపగలే చోరీ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: లక్కిరెడ్డిపల్లె మండలం కోనంపేట గ్రామంలోని రామచంద్రయ్య ఇంట్లో పట్టపగలు బుధవారం చోరీ జరిగింది. బాధిత కుటుంబం వ్యవసాయ పనుల నిమిత్తం గ్రామ సమీపంలోని పొలం వద్దకు వెళ్లగా అదే అదునుగా భావించిన గుర్తు తెలియని దుండగులు గడ్డపారతో ఇంటి తలుపు తాళం పగలకొట్టి లోపలికి ప్రవేశించినట్లు సాయంత్రం గుర్తించారు. బీరువాలోని రూ.లక్ష నగదు, కొంత బంగారు ఆభరణాలు పోయాయని లక్కిరెడ్డిపల్లె ఎస్సై రవీంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో అయిదుగురికి గాయాలు

రాజంపేట (గ్రామీణ, (పెనగలూరు): పెనగలూరు మండలం చక్రంపేట వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడినట్లు పెనగలూరు ఎస్సై ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాజంపేట మండలం బోయనపల్లికి చెందిన శివారెడ్డి అనే వ్యక్తి మద్యం తాగి కారు నడుపుతూ పెనగలూరు మండలం చక్రంపేట వద్ద ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం, ఆటోను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రెండు వాహనాల్లోని అయిదుగురు వ్యక్తులు గాయపడ్డారు. చక్రంపేట గ్రామస్తులు కారు నడుపుతున్న శివారెడ్డిని పెనగలూరు పోలీసులకు అప్పగించారు.

మద్యం మత్తులో వీరంగం

పెనగలూరు పోలీసు స్టేషన్‌లో శివారెడ్డి తన కుమారుడు వర్షిత్‌రెడ్డితో కలిసి వీరంగం సృష్టించారు. పోలీసు సిబ్బందితో దురుసుగా మాట్లాడటం.. ఎంత చెప్పిన స్టేషన్ నుంచి వెళ్లకపోవడంతో వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పదో తరగతి మూల్యాంకన రెమ్యునరేషన్ చెల్లించాలి

డీఈవో కార్యాలయ ఏడీ రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నాయకులు

రాయచోటి, న్యూస్‌టుడే: పదో తరగతి మూల్యాంకన రెమ్యునరేషన్ రుసుం వెంటనే చెల్లించాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. డీఈవో కార్యాలయ ఏడీ రాజశేఖరుకు బుధవారం వారు వినతి పత్రం అందజేశారు. రెండేళ్లుగా రెమ్యునరేషన్ చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పరీక్ష పేపర్లు దిద్ది మార్కులు వేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన టీఏ, డీఏ, రెమ్యునరేషన్ చెల్లించడంలో అలసత్వం వీడాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో ఛైర్మన్ జాబీర్, ప్రధాన కార్యదర్శి గఫార్‌ఖాన్, హరిబాబు, శివారెడ్డి, ఇలియాస్, రవిశంకర్, జాఫరుద్దీన్, రామకృష్ణ పాల్గొన్నారు.

చిట్వేలి యువకుడికి డాక్టరేట్

చిట్వేలి (పుల్లంపేట), న్యూస్‌టుడే: మండలంలోని మాలేమార్పురానికి చెందిన పల్లెం సుబ్రహ్మణ్యం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 'ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ సైన్స్ విభాగంలో ఫిట్‌నెస్ అండ్ ఫిజియోలాజికల్ అండ్ వైటల్ ఎమాంగ్ ఉమెన్ వాలీబాల్ ప్లేయర్స్' అనే అంశంపై గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందినట్లు తెలిపారు. ప్రొఫెసర్ పీపీఎస్‌పాల్ కుమార్ ఆధ్వర్యంలో అయిదేళ్ల నుంచి సమగ్రమైన విషయాలను అవగాహన చేసుకుని అనేక విషయాలపై పట్టు సాధించడంతో డాక్టరేట్ ఇచ్చారని తెలిపారు.

చదువుతోనే మంచి భవిష్యత్తు

సుండుపల్లి, న్యూస్‌టుడే: చదువుకుంటేనే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ పేర్కొన్నారు. సుండుపల్లిలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం భోజన నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌వో వెంకటేశ్వర్లునాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని జాతీయ రహదారికి ఇరువైపులా నివాసాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేస్తామని తెదేపా నియోజకవర్గ నేత మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. జాతీయ రహదారి అధికారులతో కలిసి బాధితులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఇచ్చిన కొలతలకన్నా ఎక్కువ పగులగొడుతున్నారని... దీనికి తోడు నష్ట పరిహారం తగినంత ఇవ్వలేదని వాపోయారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని చెప్పారు. తెదేపా నేతలు మదన్‌మోహన్, ఆరీఫ్ పాల్గొన్నారు.

సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాక

రెండవ శుక్రవారం 11.07.2025వ తేదీన "C.N.R. డయాగ్నస్టిక్ సెంటర్" రాజంపేట నందు

డా॥ సి.యస్. శ్రీనివాసరాజు, M.D., D.M (CARD)

గుండె వ్యాధుల సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్

బీపీ, గుండెదడ, చెమటపట్టడము, ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి, స్టంట్లు వేయబడును.

C.N.R. డయాగ్నస్టిక్ సెంటర్

మెయిన్ రోడ్, ఆర్అండ్‌బీ బంగ్లా ఎదురుగా, రాజంపేట

08565-251424. Cell : 9959681295

గురుపౌర్ణమి శుభాకాంక్షలు

గురుపౌర్ణమి రోజు సందర్భంగా సద్గురువు సాయినాథుని స్మరిస్తూ... సద్గురువు యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా పొందాలని ఆశిస్తూ..

ప్రతిభా జూనియర్ కాలేజ్

కొత్తపేట, రాయచోటి. సెల్ : 9949132322.

ఆరమాటి శివగంగిరెడ్డి

గురుపౌర్ణమి శుభాకాంక్షలు

శ్రీ షిర్డి సాయినాథుని కొలవండి. ఆయన కృపకు పాత్రులు కండి. రాయచోటి పట్టణంలో మొట్టమొదట స్థాపించబడి డ్రైవింగ్ శిక్షణలో అగ్రగామిగా ఉన్న మా ప్రియ డ్రైవింగ్ స్కూల్ నందు చేరండి, మీ చిరకాల ఆశను నెరవేర్చుకోండి.

ప్రియ డ్రైవింగ్ స్కూల్

Regd. by Govt. of AP, S.N. Colony, Rayachoty.

ఎ. రాజశేఖర్‌రెడ్డి, కరస్పాండెంట్, Cell: 9848659972.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు

గురుపౌర్ణమి సందర్భంగా మా విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.

విద్య॥ విజయం॥ వికాసం॥

వైష్ణవి స్టడీ సెంటర్

కొత్తపేట, రాయచోటి, Cell : 7013822191

టెట్/డీఎస్సీ స్పెషల్ కోచింగ్ ఇవ్వబడును.

6, 7, 8, 9 మరియు 10వ తరగతుల వారికి మ్యాథ్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ సబ్జెక్టులపై IIT, NEET లకు అనుగుణంగా విద్యాబోధన

3, 4 మరియు 5వ తరగతులకు తెలుగు, ఇంగ్లీష్ మరియు మ్యాథ్స్ సబ్జెక్టులకు విద్యాబోధన

తల్లిదండ్రులు లేని విద్యార్థినీ విద్యార్థులకు పూర్తిగా ఉచితం

గవర్నమెంట్ స్కూల్ నందు చదివే 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో 100కి 100 మార్కులు సాధించే విధంగా శిక్షణ మరియు కఠినమైన అంశాలను కూడా సులభంగా నేర్పించడం మా ప్రత్యేకత.

"రేపటి ఉజ్వల భవిష్యత్తుకు నాంది - నేడు వైష్ణవి స్టడీ సెంటర్ అందించు విద్యే పునాది"

E=MC² | తెలుగును ప్రత్యేకంగా నేర్పించబడును | 1729 $1^3+12^3=9^3+10^3$

District Convener Principal, APTWREIS, Annamayya (Dt)

RC No: Tenders-2/APTWRS-B-TSP-2025-26 Dt. 08.07.2025

అన్నమయ్య జిల్లాలో గల 8 గిరిజన గురుకులాలు, గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు 3 ప్రభుత్వ గిరిజన కళాశాల వసతి గృహాలకు 2025-26 సం॥రానికి కోడిగ్రుడ్లు సరఫరా చేయటకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించడం అయినది. టెండరు అప్లికేషన్ కొరకు Principal, APTWRS, T.Sundupalli నందు Rs.1000/-, డీడీ రూపంలో SBI, T.Sundupalli Branch నందు చెల్లుబాటు అవునట్లుగా తీసుకొని ఈ నెల 10వ తేదీ నుండి 15.7.2025వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు APTWRS Boys, టి.సుండుపల్లి నందు పొందవచ్చును. తీసుకున్న దరఖాస్తులను Rs. 10,000/- EMD DD రూపంలో పైన చెప్పిన విధంగా చెల్లుబాటు అగునట్లు తీసుకొని ఈ నెల 17.7.2025న సాయంత్రం 5 గంటలలోపు నింపిన దరఖాస్తులను టెండరు బాక్సు నందు APTWRS Boys, టి.సుండుపల్లి నందు వేయవలెను. నిర్ణీత సమయం దాటిన తర్వాత టెండరు అప్లికేషన్లు అనుమతించబడవు. సీల్డు టెండర్లను జిల్లా జాయింట్ కలెక్టరు వారి కార్యాలయం, రాయచోటి, అన్నమయ్య జిల్లా నందు కొనుగోలు కమిటీ సభ్యులు, సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్స్ మరియు టెండరుదారుల సమక్షంలో శ్రీయుత జాయింట్ కలెక్టర్, రాయచోటి కార్యాలయం నందు 18.07.2025 మధ్యాహ్నం 2 గం॥లకు తెరపబడి ఖరారు చేయబడును. ఇందుకు సంబంధించిన టెండర్లను మార్పు చేయుటకు గాని, రద్దు చేయుటకు గాని పూర్తి అధికారం శ్రీయుత జాయింట్ కలెక్టరు, రాయచోటి, అన్నమయ్య జిల్లా అధికారి గారు కలిగి ఉందురని తెలియ జేయడమైనది. టెండరు దరఖాస్తు రుసుము తిరిగి చెల్లించబడదు. ఇతర వివరముల కొరకు జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్, APTWRS Boys, T. Sundupalli నందు సంప్రదించగలరు.

ఇట్లు : వి.వెంకటేశ్వర నాయుడు, జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్, APTWREIS, Annamayya. Cell : 9441146908

సం/- సంయుక్త కలెక్టర్, అన్నమయ్య జిల్లా వారి తరఫున

కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

రాయచోటి గ్రామీణ: కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని ఆ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆయన మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనే పేర్లు మార్చి గత వైకాపా ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నాయన్నారు. నాయకులు అల్లాబకష్, రఫీ, బాషా, రమణమ్మ, చక్రి, రవి పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ పనుల తనిఖీ

పీలేరు, న్యూస్‌టుడే: జలజీవన్ మిషన్ (జేజేఎం)లో మంజూరై జరిగిన పనులు బుధవారం విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు తనిఖీ చేశారు. పీలేరు మండలంలో మారెడ్డిగారిపల్లె, ముడుపులవేములవారిపల్లె, బసిరెడ్డిగారిపల్లె, కాకులారంపల్లె, చిన్నమనాయునిపల్లె, రెడ్డివానిఇళ్ల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బోరు, మోటార్లను పరిశీలించారు.

ప్రజాసేవతోనే సంతృప్తి

చిట్వేలి(పుల్లంపేట), న్యూస్‌టుడే: ప్రజా సేవలోనే సంతృప్తి ఉంటుందని ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కుడా ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డిలు అన్నారు. సొసైటీ ఛైర్ పర్సన్‌గా ఎంపికైన సుమిత్రను బుధవారం ఆమె కార్యాలయంలో కలిసి అభినందించారు. అనంతరం డైరెక్టర్లుగా ఎంపికైన నాగరాజు, వెంకటరమణలను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమెకు సూచించారు.

విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

విద్యుత్తు కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న కార్మికులు

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యుత్తు కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ బుధవారం చిత్తూరు రోడ్డులోని విద్యుత్తు కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలియజేశారు. విద్యుత్తు సంస్థను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలన్నారు. విద్యుత్తు రంగంలో పని చేసే కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు ఇవ్వాలన్నారు. పీఆర్‌సీ కమిటీ వేయాలని.. ఉద్యోగుల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిస్కం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరాజు, డివిజన్ నాయకులు నగేష్‌గౌడ్, శ్రీనివాసులురెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఖాదర్‌బాషా, గజేంద్రనాయుడు, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్వేలి మండల సమస్యలు పరిష్కరిస్తాం

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వేదికపై అధికారులు

చిట్వేలి(పుల్లంపేట), న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం అంటే అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సూచించారు. చిట్వేలిలోని మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొక్కుబడిగా సమావేశాలకు వస్తే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ ఛైర్మన్ కేకే చౌదరి, ఎంపీపీ చంద్ర, వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైతులకు సాగులో సూచనలివ్వాలి

సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివనారాయణ

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: పంట సాగుకు సంబంధించి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులకు సలహాలు, సూచనలివ్వాలని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ సూచించారు. చిన్నఓరంపాడులో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అరటి పంటకు వాతావరణ బీమా చేసుకోవడానికి ఈ నెల 15వ తేదీ వరకు గడువు ఉందన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి అర్హులో కాదో తెలుసుకోవచ్చన్నారు. ఏడీఏ మణి, ఏవోలు మల్లిక, రమేష్‌రాజు, శ్రీరాములు, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల పరామర్శకు ఆంక్షలా?

ఎగువ అబ్బవరం(రాయచోటి): రైతులను నష్టాల పాలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. ఎగువ అబ్బవరంలో బుధవారం ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. రైతుల కోసం మాజీ సీఎం వైఎస్ జగన్ చేస్తున్న పరామర్శకు ఆంక్షలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.

జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: బోయనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మల్లీశ్వరి జిల్లా స్థాయిలో జరిగిన చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ స్థానం సాధించినట్లు హెచ్‌ఎం భారతి తెలిపారు. స్థానిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొనగా పదో తరగతి చదువుతున్న మల్లీశ్వరి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఎంఈవో సుబ్రహ్మణ్యం ఆమెకు ప్రశంసా పత్రం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

కార్పొరేట్ల కోసమే కార్మిక చట్టాల నిర్వీర్యం

సార్వత్రిక సమ్మె విజయవంతం

కార్మికుల హక్కుల సాధనకు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపట్టినట్లు కార్మికుల సంఘం నాయకులు పేర్కొన్నారు. రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం కార్మికులు, ఉద్యోగ సంఘాల నాయకులు ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేపట్టారు. రాయచోటిలోని కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు మోకాళ్లపై నిల్చుని నిరసన తెలియజేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై గళమెత్తారు. మంగంపేట ముగ్గురాయి మైనింగ్ ప్రాంతంలోని కార్మికులు పనులు నిలిపి సమ్మె చేపట్టారు. రాజంపేటలో నిర్వహించిన భారీ ర్యాలీలో సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, ఏఐటీయూసీ, అంగన్‌వాడీ పుర కార్మిక సంఘం, ఆటో, హమాలీ, భవననిర్మాణ తదితర కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. - న్యూస్‌టుడే, రాయచోటి క్లస్టర్ బృందం

రాయచోటిలో కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై నిరసన తెలియజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

రాజంపేట పట్టణంలో చేపట్టిన ర్యాలీలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

రైల్వేకోడూరు నుంచి ర్యాలీ ప్రారంభిస్తున్న ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు

ఓబులవారిపల్లె తహసీల్దారు యామినికి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం॥ Cell: 7382114647.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

TO LET

WANTED

కడప టౌన్ లో 5 BHK వసతి కల్గిన 2 లేదా 3 అంతస్థుల పూర్తి భవనం, పార్కింగ్ సౌకర్యంతో బాడుగకు కావలెను. Cont: 7330956008.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Samsung Mobile Pvt. Ltd., Kadapa, Mydukur, Proddutur Job Vacancy. Qualification: Inter, Degree, Salary: 15000 Incentive around by the Company. Kadapa Cell: 8801784423.

ప్రొద్దుటూరు HGN ఏజెన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్ / షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

వేద పండితులు శ్రీ గడియారం ప్రసాద్‌శర్మ గారికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు

Advt. Special Feature

ఓపెన్ స్కూల్‌తో చక్కటి అవకాశం

రాయచోటి, న్యూస్‌టుడే: చదువులు మానేసి మళ్లీ కొనసాగించడానికి ఓపెన్ స్కూల్‌తో అవకాశం ఉందని కలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు. 14 ఏళ్లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరికీ ఓపెన్ స్కూల్ ద్వారా పది పరీక్ష రాసే అవకాశం ఉందన్నారు. 2025-26 ప్రవేశాలకు సంబంధించిన సార్వత్రిక విద్యాపీఠం ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. డీఈవో సుబ్రహ్మణ్యం, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలకు సర్వం సిద్ధం

రాయచోటి, రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గురు పౌర్ణమి వేడుకలకు జిల్లాలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. రాయచోటిలోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయం, రాజంపేటలోని సాయినగర్, మండలంలోని గుండ్లూరు, నందలూరు చెయ్యేరు ఒడ్డున వెలసిన సాయిబాబా మందిరం, రైల్వేకోడూరులోని సాయిబాబా ఆలయాలను నిర్వాహకులు సుందరంగా విద్యుత్తుదీపాలతో అలంకరించారు. గురువారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు చేయనున్నారు.

ముస్తాబైన గుండ్లూరులోని సాయి మందిరం

భక్తిశ్రద్ధలతో వార్షిక బ్రహ్మోత్సవాలు

సిద్ధేశ్వరస్వామికి పల్లకి సేవ

సింహ వాహనంపై స్వామివారు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: తాళ్లపాకలోని సిద్ధేశ్వర, చెన్నకేశవ స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామివార్లకు బుధవారం ఉదయం పల్లకీ సేవ, సాయంత్రం గ్రామోత్సవాలు నిర్వహించారు. రాత్రికి సిద్ధేశ్వరస్వామి సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి హనుమంత వాహనంపై కొలువుదీరారు. తితిదే కళాకారులు అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. అనంతరం కోలాటం, చెక్కభజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పండితులు భక్తవత్సలం, వేదపారాయణం స్వామికృష్ణతో పాటు ఆలయ ఇన్స్‌పెక్టర్ బాలాజీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య సిబ్బంది మెరుగైన సేవలందించాలి

రాయచోటి, న్యూస్‌టుడే : వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ శ్రీధర్ కోరారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేస్తున్నారా లేదా, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా తదితర అంశాలపై ప్రభుత్వం ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తోందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో లక్ష్మీనరసయ్య, ప్రోగ్రాం ఆఫీసరు విష్ణు పాల్గొన్నారు.

శ్రీ గడియారం ప్రసాద్‌శర్మ గారికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు
- శిష్య బృందం

గురుపౌర్ణమి శుభ సందర్భంగా మాలాంటి ఎందరో శిష్యులను చేరదీసి, వారి ఎదుగుదలకు కృషి చేసిన మా గురువు గారు శ్రీ గడియారం ప్రసాద్‌శర్మ గారికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని.. అలాగే వారు ఎంతో మంది ప్రజానీకానికి, కష్టాలలో ఉన్న వారికి, సంతానం లేని వారికి, వివాహాలు కాని వారికి ఎన్నో పూజా కార్యక్రమాలు, యాగాల ద్వారా వారి కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించేవారని, వారు ఎంతో అకుంఠితదీక్షతో, దేవి ఉపాసకులుగా ఉంటూ నిరాడంబరంగా జీవించేవారని, వారికి వారి ధర్మపత్ని గిరిజమ్మ గారు ఎంతో సహకారం అందించేవారని అన్నారు. ఇటువంటి వారు సమాజంలో చాలా అరుదుగా ఉంటారని వారు కొనియాడుతూ, గురువుగారికి, వారి కుటుంబ సభ్యులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.
- Advertisement

తీర ప్రాంతానికి ప్రగతి మార్గం

నాలుగు వరుసలుగా వాడరేవు - చిలకలూరిపేట రహదారి

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - చిలకలూరిపేట గ్రామీణ

బాపట్ల జిల్లా వాడరేవు నుంచి పల్నాడు జిల్లా చిలకలూరిపేట వరకు జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించే పనులు వేగంగా జరుగుతున్నాయి. తొలి ప్యాకేజీలో రూ.1064.24 కోట్లతో చేపట్టిన పనులు 78 శాతం పూర్తయ్యాయి. ఫిబ్రవరి 2024లో మొదలైన పనులు ఏప్రిల్ 2026 నాటికి పూర్తి కావాల్సి ఉంది. రహదారి నిర్మాణం కొలిక్కి రాగా ప్రైవంతె, వంతెనల పనులు జరుగుతున్నాయి. వంతెనల నిర్మాణం పూర్తయ్యాక ఒక లేయరు తారు వేసే పనులు చేయాల్సి ఉంది. నిర్దేశిత గడువు కంటే ముందుగా పనులు పూర్తిచేస్తే కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తున్నందున.. ఆ మేరకు పూర్తి చేసేలా పనులు వేగవంతం చేశారు. నాలుగు వరుసల రహదారి అందుబాటులోకి వస్తే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట పడటంతో పాటు ప్రయాణ సమయం, ఇంధనం ఆదా కానుంది. తీరప్రాంతంతో అనుసంధానం కావడం, తెలంగాణ రాష్ట్ర వాసులకు వాడరేవు దగ్గరి బీచ్ కావడంతో పర్యాటకంగా ఈ మార్గం అత్యంత కీలకం కానుంది.

జాతీయ రహదారి నంబరు: 167ఏ	బైపాస్‌లు : 4 (వాడరేవు, చీరాల-కారంచేడు, పర్చూరు, చిలకలూరిపేట)
నిర్మించే దూరం 47 కిలోమీటర్లు	వంతెనలు : 16
గుత్తేదారు సంస్థ : రాజేంద్రసింగ్ బ్యాంబూ	రైల్వే ఓవర్‌బ్రిడ్జి : 1
మంజూరుచేసిన మొత్తం : రూ.1064.24 కోట్లు	ప్రధాన కూడళ్లు : 10
ఒప్పందం జరిగిన తేదీ : 13.04.2024	చిన్న కూడళ్లు : 17
పూర్తి కావాల్సింది: 12.04.2026	టోల్‌ప్లాజా : 1
	ప్రస్తుతం పూర్తయిన పని : 78 శాతం

బాపట్ల జిల్లా పర్చూరు వద్ద నాలుగు వరుసల రహదారి పనుల్లో భాగంగా వంతెన నిర్మాణం

ప్రయోజనాలెన్నో..

❖ ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాలను అనుసంధానం చేస్తున్న అద్దంకి - నార్కట్‌పల్లి రహదారి నుంచి పల్నాడు జిల్లా నకరికల్లు వద్ద విడిపోయి బాపట్ల జిల్లా వాడరేవు వరకు జాతీయ రహదారి 167ఏ వెళ్తుంది. ❖ మార్గం మధ్యలో చీరాల సమీపంలో ఒంగోలు-దిగమర్రు, చిలకలూరిపేట వద్ద చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారులతో ఇది అనుసంధానమవుతుంది. ❖ హైదరాబాద్ నుంచి సముద్రతీర ప్రాంతానికి అనుసంధానం చేయడంలో ఈ మార్గం అత్యంత కీలకం. ❖ తెలంగాణ నుంచి వారాంతాల్లో చీరాల, వాడరేవు, బాపట్లలోని సూర్యలంక తీరాలకు వచ్చే పర్యాటకులకు ఈ దారి అత్యంత అనుకూలం. ❖ ఒంగోలు- దిగమర్రు మార్గంలో చెన్నై నుంచి వచ్చిన భారీ వాహనాలు ఈ దారిలో హైదరాబాద్‌కు వెళ్లవచ్చు. చెన్నై నుంచి తెలంగాణ వైపు వెళ్లేవారికి ఇది దగ్గరి దారి అవుతుంది. ❖ చెన్నై నుంచి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సరకు రవాణాలో ఈ మార్గం కీలక పాత్ర పోషిస్తుంది. ❖ రెండో ప్యాకేజీ కింద చిలకలూరిపేట నుంచి నకరికల్లు అడ్డరోడ్డు వరకు పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోనున్నాయి. ఇక్కడి భూములకు విలువ పెరగడంతోపాటు రాకపోకలు అత్యంత సులభమవుతాయి. ❖ పల్నాడు వాసులు అమరావతి, హైదరాబాద్, చెన్నై, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లడానికి ఇది అనుసంధాన మార్గంగా ఉపయోగపడుతుంది.

విద్యార్థుల బడి.. చదువుల గుడి

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం నేడు

మొక్కలు తరలిస్తున్న విద్యాశాఖాధికారులు

న్యూస్‌టుడే, బాపట్ల : విద్యార్థుల చదువు, ఆరోగ్య పురోగతిపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములను చేయడం లక్ష్యంగా విద్యా శాఖ మెగా పేటీఎం 2.0 సమావేశాలు నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో సమావేశాల నిర్వహణకు ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల వికాసంపై సమగ్రంగా చర్చించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తల్లి పేరుతో ఓ మొక్క కింద.. 1.08 లక్షల మొక్కలు నాటడానికి విద్యా సంస్థలకు తరలించారు.

జిల్లాలో ప్రభుత్వ,	
ప్రైవేటు పాఠశాలలు:	1818
విద్యార్థుల సంఖ్య:	1,77,312
జూనియర్ కళాశాలలు:	75
విద్యార్థుల సంఖ్య:	17,283

విద్యా శాఖ చేపట్టిన సంస్కరణల్లో భాగంగా గత డిసెంబరు 7న మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మెగా పీటీఎం సమావేశానికి సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈసారి నూతన విద్యా సంవత్సరం ఆరంభంలో మెగా పీటీఎం నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయి మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని మేదరమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకటమురళి, డీఈవో పురుషోత్తం సమావేశానికి హాజరవుతున్నారు. రేపల్లె పట్టణం మూడో వార్డు పురపాలక ఉన్నత పాఠశాలలో మంత్రి అనగాని సత్యప్రసాద్, సమగ్ర శిక్షా ఏపీసీ నాగిరెడ్డి, వేమూరు మండలం జంపని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మార్టూరు మండలం వలపర్ల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల సరస్వతి స్మారక ప్రభుత్వ బాలికోన్నత, పురపాలక ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల మండలం ఈపురుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల సమావేశంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొననున్నారు.

ఆహ్వాన పత్రికలు.. విద్యార్థులు స్వయంగా ఆహ్వాన పత్రికలు రూపొందించి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులకు అందజేసి ఆహ్వానించారు. ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. తల్లిదండ్రులకు పాఠశాలల్లో స్వాగతం పలికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, ఆరోగ్య కార్డుపై చర్చ నిర్వహిస్తారు. మ్యూజికల్ చైర్స్, రంగోలి, టగ్ ఆఫ్ వార్ పోటీల నిర్వహణ, ప్రధాన వేదికపైకి అతిథులను ఆహ్వానించి తల్లికి వందనం, పాఠశాల అభివృద్ధి నివేదికలు సమర్పిస్తారు. ఉత్తమ విద్యార్థుల ప్రసంగాలు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు. నో డ్రగ్స్ బ్రో, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. ప్రతి విద్యార్థి తల్లి పేరుతో మొక్క నాటుతారు. నాటిన మొక్కను రెండు, మూడేళ్లు దత్తత తీసుకుని సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులకు అప్పగిస్తారు. గ్రీన్ పాస్‌పోర్ట్ ప్రదానం చేస్తారు. పర్యావరణ పరిరక్షణపై సందేశం అనంతరం కార్యక్రమం ముగుస్తుంది.

కూలే వరకు కళ్లప్పగిస్తారా..?

నిత్యం పర్యాటకుల రాకపోకలతో రద్దీగా ఉండే బాపట్ల- సూర్యలంక మార్గంలో పేరలి కాలువ వంతెన రక్షణ గోడలు శిథిలావస్థకు చేరాయి. వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పి కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. మూడేళ్ల క్రితం మెడికోలు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లి ఇద్దరు మృతి చెందారు. మిగిలిన రక్షణ గోడ భాగం సైతం దెబ్బతింది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రక్షణ గోడలకు మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. - బాపట్ల, న్యూస్‌టుడే

సాగర్‌కు భారీగా వరద

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: కృష్ణానది ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో దిగువ జలాశయాలకు వరదనీరు భారీగా వస్తోంది. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, శ్రీశైలం, తుంగభద్ర జలాశయాలన్నీ గరిష్ఠ స్థాయికి చేరువయ్యాయి. శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తి సాగర్‌కు 1,87,313 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నీటిమట్టం బుధవారం సాయంత్రం 6 గంటలకు 534.90 అడుగులకు పెరిగింది. ఇది 181. 9292 టీఎంసీలకు సమానం. ఎడమ కాలువకు 3146, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా మైదానం

ఇండోర్ స్టేడియంలోని షటిల్ హాలు శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి రాంప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా మైదానాన్ని అన్ని హంగులతో నిర్మించబోతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి అన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.2.51 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియంలోని షటిల్ హాలును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, విజయవాడ, విశాఖలో స్పోర్ట్స్ అకాడమీలు అభివృద్ధి చేస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. ఆడుదాం ఆంధ్రా అంటూ 40 రోజుల్లో రూ.119 కోట్ల ప్రజాధనాన్ని వైకాపా ఏజెంట్ల జేబుల్లోకి పంపించి దిగమింగారని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే స్టేడియాల పనులు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. క్రీడా రిజర్వేషన్లు 2 నుంచి 3 శాతానికి పెంచామన్నారు. డీఎస్సీలో 16,500 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుండగా.. అందులో 451 పోస్టులు రిజర్వేషన్ల ద్వారా వ్యాయామోపాధ్యాయులకు దక్కనున్నాయన్నారు. సత్తెనపల్లిలో రూ.5 కోట్లతో స్టేడియాన్ని అభివృద్ధి చేశామన్నారు. మైదానం, ఈతకొలను, ప్రహరీ ఏడు నెలల్లోనే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వంలో స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభమైతే, వైకాపా ప్రభుత్వం చిట్టడవిని తలపించేలా మార్చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రమంతటా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆర్డీవో రమణ కాంత్‌రెడ్డి, డీఎస్‌డీవో నరసింహారెడ్డి, డీఎస్పీ హనుమంతరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శులు రామస్వామి, శౌరయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల ఆక్రమణదారులపై చర్యలు

ముప్పవరంలో వనమిత్ర నర్సరీని పరిశీలిస్తున్న అటవీ శాఖాధికారి రాజు

జె.పంగులూరు న్యూస్‌టుడే: అటవీ భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల అటవీ శాఖ కన్జర్వేటర్ అధికారి ఐ.కె.వి.రాజు అన్నారు. ముప్పవరం వనమిత్రను బుధవారం ఆయన పరిశీలించారు. మొక్కల పెంపకం వివరాలు తెలుసుకున్నారు. బాపట్ల జిల్లావ్యాప్తంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికి 35 వేల మొక్కలు పంపిణీ చేశామని.. త్వరలో మరో 10 వేల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. వనమిత్రలో మొక్కలు ఎండిపోవడాన్ని గమనించి పర్యవేక్షణ అధికారి రమేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 17 వేల ఎకరాల అటవీ భూములు ఉన్నాయని, తీరప్రాంతంలో కొంత మేర ఆక్రమణకు గురి కాగా... వాటిపై ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. బాపట్ల జిల్లా బాపట్ల, చీరాలలో నగర వనాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్‌కుమార్, జీవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్ ఉన్నారు.

తాత్కాలిక, అద్దె భవనాలే దిక్కు!

సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణమెప్పుడు?

న్యూస్‌టుడే, బాపట్ల

కలెక్టర్ కార్యాలయం

జిల్లా ఆవిర్భావం జరిగి మూడేళ్లు దాటినా కలెక్టరేట్ సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తాత్కాలిక, అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమ నిర్వహిస్తున్నారు. భవనాల కొరతతో ఉమ్మడి జిల్లాల నుంచి పలు ప్రభుత్వ శాఖలు ఇంకా జిల్లా కేంద్రం బాపట్లకు రాలేదు. కొత్త జిల్లా ఏర్పాటు చేసిన గత వైకాపా ప్రభుత్వం మౌలిక వసతుల విషయాన్ని మరిచింది. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం నిర్మించాలన్న ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై దృష్టి సారించింది. ప్రస్తుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఖాళీగా ఉన్న భూముల్లో నిర్మాణానికి కలెక్టర్ ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి అందజేశారు. పీపీపీ విధానంలో చేపట్టే ఆలోచనలో పాలకులు ఉన్నారు.

బాపట్ల కేంద్రంగా కొత్త జిల్లా 2022 ఏప్రిల్ 4న ఏర్పాటైంది. ఏపీహెచ్‌ఆర్డీఐ, ఈటీసీ భవనాల్లో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. వసతుల కోసం రూ.2 కోట్లు కేటాయించారు. డ్వామా పీడీ, గృహ నిర్మాణ శాఖ, డీఆర్డీఏ పీడీ, మత్స్య శాఖ జేడీ, జిల్లా అగ్నిమాపక శాఖ, జిల్లా రిజిస్ట్రార్, ఖజానా శాఖాధికారి, డీపీవో కార్యాలయాలు తాత్కాలిక భవనాల్లో నిర్వహిస్తున్నారు. రవాణా శాఖ, ఆహార భద్రత, భూగర్భజల శాఖల కార్యాలయాలు ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్నాయి. డీఈవో, ఎస్ఎస్ఏ, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ సంక్షేమం, ఇంటర్ అధికారి కార్యాలయాలు బాపట్ల జూనియర్ కళాశాల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేశారు. మూడేళ్లు గడచినా శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టకపోవడంతో కళాశాలల ప్రాంగణాల్లోనే కార్యాలయాలు కొనసాగుతూ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

❖ కార్యాలయాల కొరతతో ఆర్అండ్‌బీ ఈఈ కార్యాలయం ఇంకా తెనాలిలోనే ఉంది. జిల్లా జల వనరుల శాఖ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాలు ఏర్పాటు కాలేదు. మెప్మా పీడీ, జిల్లా ఉపాధి కల్పన, గ్రంథాలయ సంస్థ కార్యాలయాలు గుంటూరులో.. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం ఒంగోలులో కొనసాగుతున్నాయి. జేసీ క్యాంపు కార్యాలయం లేదు. జేసీ ఆర్అండ్‌బీ అతిథిగృహం లేదా ప్రైవేటు భవనంలో అద్దెకు ఉంటున్నారు.

ప్రస్తుత కలెక్టరేట్ ప్రాంతంలో ఈటీసీకి చెందిన 52 ఎకరాల భూమి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ భూముల్లో కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణానికి కలెక్టర్ వెంకటమురళి ప్రతిపాదనలు రూపొందించారు. రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు భూములను పరిశీలించారు. సీఎం చంద్రబాబు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులోనూ ఈ విషయాన్ని కలెక్టర్ వివరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు, డీఆర్సీ నిర్వహణకు పెద్ద సమావేశ మందిరం ఒక్కటీ లేదు. ప్రస్తుతం కలెక్టరేట్లో ఉన్న చిన్న సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తే 40 శాతం మంది అధికారులు బయట ఉండాల్సి వస్తోంది. కలెక్టరేట్ భవన సముదాయం నిర్మిస్తే ఉమ్మడి జిల్లాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ శాఖలు జిల్లా కేంద్రానికి వస్తాయి. కొత్త కలెక్టరేట్ నిర్మాణానికి రూ.వంద కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు!

చీరాల అగ్నిమాపక కేంద్రానికి కొత్త భవనం

పాత భవనం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చీరాల అగ్నిమాపక కేంద్రానికి దాదాపు ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో నిప్పు రాజుకుంటే.. ఇక్కడి నుంచే వాహనంతో సిబ్బంది వెళ్లి ఆర్పేవారు. కేంద్ర భవనం శిథిలావస్థకు చేరగా కొత్తదాని నిర్మాణానికి పలుమార్లు నిధులు మంజూరైనా పనులు మొదలుపెట్టలేదు. ప్రస్తుతం ఇక్కడ 20 మంది సిబ్బంది, ఒక మినీ వాహనంతో పాటు పెద్ద ఫైర్ ఇంజిన్ ఉంది. నూతన భవనానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూ.2 కోట్లు మంజూరు చేసింది. మొదటి అంతస్తులో కార్యాలయం, కింద వాహనాల పార్కింగ్‌కు భవనం నిర్మించనున్నారు. దీంతో పాత భవనం తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. త్వరలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో నిర్మాణ పనులకు భూమి పూజ చేయించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

హరిత నగరం... అమరావతి

రూపుదిద్దేందుకు నిర్మాణ సంస్థలతో సీఆర్డీఏ సమావేశం

గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌పై నిర్మాణ సంస్థలతో చర్చిస్తున్న నవీన్

విజయవాడ, న్యూస్‌టుడే : రాజధాని అమరావతిని పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ చర్యలు ప్రారంభించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని హరిత నగరంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతిలోని భవనాలను గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో నిర్మించాలని నిర్ణయించింది. కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంతో పాటు ఉష్ణోగ్రతలను అదుపులో ఉంచడం, సంప్రదాయ సౌర విద్యుత్తు వినియోగం, విద్యుత్తును ఆదా చేసే ఉపకరణాలు, సామగ్రి ఉపయోగించడం, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నదే సీఆర్డీఏ ముఖ్య లక్ష్యం. గాలి, వెలుతురు వచ్చేలా నిర్మాణాలు చేపడితే.. విద్యుత్తు వినియోగం తగ్గుతుంది. తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఆయా అంశాలపై విజయవాడ, గవర్నర్‌పేటలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో బుధవారం మూడు నిర్మాణ సంస్థలతో సమావేశం నిర్వహించింది. సీఆర్డీఏ అదనపు కమిషనర్ మల్లారపు నవీన్ నేతృత్వం వహించారు. చెన్నైకు చెందిన ఎలా గ్రీన్ బిల్డింగ్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కన్సల్టెంట్లు, ముంబయికు చెందిన ఎసన్షియల్ ఇండియా గ్రీనిడ్జ్ ఎనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడకు చెందిన చినోయ్ డిజైన్ సర్వీసెస్ సంస్థలు.. గ్రీన్ బిల్డింగ్ అంశంపై తయారు చేసిన ప్రాజెక్టులు, యాక్షన్ ప్లాన్‌ను వివరించాయి. అమరావతిలో ప్రస్తుతం ఉన్న భవన నిర్మాణాలతో పాటు త్వరలో నిర్మించే హౌసింగ్ డెవలప్‌మెంట్స్‌పై ఎడ్జ్ (ఎక్సలెన్స్ ఇన్ డిజైన్ ఫర్ గ్రేటర్ ఎఫిషియన్సెస్) విధానంలో నిర్మాణాలు చేపడతామని వివరించారు. గ్రీన్ బిల్డింగ్ నిర్మాణాలతో ప్రజారోగ్యం మెరుగవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని సీఆర్డీఏ అధికారులు వెల్లడించారు.

సరికొత్తగా సహకారం

అన్ని సంఘాల్లో ఆన్‌లైన్ సేవలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

సహకార వ్యవస్థ సరికొత్తగా మారుతోంది. సహకారంలో స్వాహాపర్వానికి అడ్డుకట్ట వేసేలా ఆన్‌లైన్ ప్రక్రియను అమల్లోకి తెచ్చారు. సంఘాల్లోని సభ్యుల ఈకేవైసీ తీసుకోవడం ద్వారా సేవలు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు పీఏసీఎస్‌లను రైతు ఉత్పత్తిదారులుగా మారుస్తున్నారు. అన్నదాతలకు మెరుగైన సేవలందించే విధానాల్ని అమల్లోకి తెస్తున్నారు. జిల్లాలో 60 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు(పీఏసీఎస్) ఉన్నాయి. వీటిలో 59 సంఘాల్లో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యింది. సత్తెనపల్లి మండలంలోని ధూళిపాళ్ల ది ఆంధ్రాబ్యాంకు సహకార పరపతి సంఘంలో ఆన్‌లైన్ ప్రక్రియ తుది దశలో ఉంది. అన్ని సంఘాల్లో కలిపి 22,850 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. వీరిలో 20,550 మంది ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేశారు. అన్ని రకాల సేవలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నారు.

❖ **ఐదు సంఘాలు ఎఫ్‌పీవోలుగా..** సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం పీఏసీఎస్‌లను రైతు ఉత్పత్తిదారుల సంఘాలు(ఎఫ్‌పీవో)గా మారుస్తోంది. ఒక్కో సంఘానికి రూ.15 లక్షల ప్రోత్సాహక నిధులు, మూడేళ్లపాటు కార్యకలాపాల నిర్వహణకు రూ.18 లక్షల చొప్పున మంజూరుచేయనున్నారు. ఎఫ్‌పీవోలుగా సేవలందించేలా పీఏసీఎస్‌లు సాధారణ సమావేశాలు నిర్వహించి తీర్మానాల్ని ఉన్నతాధికారులకు పంపించారు. జిల్లాలో వినుకొండ, ఈపూరు, నూజండ్ల, శావల్యాపురం, నాదెండ్ల పీఏసీఎస్‌లు ఎఫ్‌పీవోలుగా సేవలందించనున్నాయని జిల్లా సహకారి అధికారి నాగరాజు తెలిపారు.

కరిగిపోతున్న కొండలు

అనుమతులు లేకుండా యథేచ్ఛగా తవ్వకాలు

కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయనేది సామెత. నేడు అక్రమ తవ్వకాలతో నిజంగానే కొండలు కరిగిపోతున్నాయి. ఇదే రీతిలో ప్రకృతి విధ్వంసం కొనసాగితే మరి కొన్నేళ్లలో కొన్ని కొండలు అదృశ్యమైనా ఆశ్చర్యపోనక్కరలేదు.

యడ్లపాడు, న్యూస్‌టుడే

వంకాయలపాడు పరిధిలో తవ్వకాలు జరిపిన కొండ

భారీ యంత్రాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత సహజ వనరులకు వాటిల్లిన నష్టం అంతాఇంతా కాదు. ప్రభుత్వం మారినా మైనింగ్ అక్రమార్కుల జోరు తగ్గలేదు. అనుమతులు లేకుండానే కొండల్ని పిండి చేస్తున్నారు. గ్రావెల్, మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. వైకాపా హయాంలో చెలరేగిన మైనింగ్ మాఫియా ఇప్పుడూ అదే హవా కొనసాగిస్తోంది. మామూళ్ల మత్తు, నేతల ఒత్తిళ్లతో అధికారులు పట్టించుకోవడం లేదు.

నాలుగు క్వారీలకే అనుమతులు.. యడ్లపాడు మండలం వంకాయలపాడు, యడ్లపాడు, మైదవోలు, కొండవీడు పరిధిలో 37 కొండ క్వారీలున్నాయి. వాటిలో నాలుగింటికి మాత్రమే మైనింగ్ శాఖ నుంచి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయి. మిగిలిన వాటికి అనుమతులు లేకున్నా.. యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. భారీ యంత్రాలతో పేలుళ్లు నిర్వహించి పెద్ద పెద్ద బండరాళ్లను పలు రకాల సైజుల్లో రాళ్లుగా, చివరి దశలో డస్టుగా మార్చి టిప్పర్లతో బయటకు తరలించి అమ్ముకుంటున్నారు. క్వారీల్లో వచ్చిన మట్టిని కూడా విక్రయిస్తున్నారు.

ఇష్టానుసారం తవ్వకాలు.. కొండలతోపాటు భూగర్భాన్ని ఇష్టానుసారం తవ్వుతున్నారు. ఎలాంటి రక్షణ చర్యలు, హెచ్చరిక బోర్డులు పెట్టడం లేదు. పిల్లలు, పశువులు అటువైపు వెళ్లకుండా రక్షణ కంచె నిర్మించాల్సి ఉన్నా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. పేలుళ్ల కారణంగా వచ్చే దుమ్ము, ధూళితో పరిసర ప్రాంత పంట పొలాలు దెబ్బతింటున్నాయి. అక్రమ తవ్వకాలపై ఉప్పరపాలెం గ్రామస్థులు ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. తాజాగా వంకాయలపాడు కొండ క్వారీల్లో మైనింగ్, పంచాయతీ, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కొలతలు తీసి నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు..

'కొండ క్వారీల్లో నిబంధనల మేరకు తవ్వకాలు నిర్వహించాలి. నిర్దేశించిన భద్రత ప్రమాణాలు పాటించాలి. అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం' అని జిల్లా మైనింగ్ ఏడీ నాగిని తెలిపారు.

నిత్యం 100 లారీల్లో తరలింపు

కొండ క్వారీల్లో తవ్విన బండరాళ్లను క్రషర్లలో ప్రాసెసింగ్ చేసి 40 ఎం.ఎం, 20 ఎం.ఎం, 12 ఎం.ఎం. సైజుల్లో రాతి ముక్కలుగా.. స్టోన్ డస్టుగా మార్చుతారు. క్రషర్ల నుంచి రోజుకు సుమారు 800 యూనిట్ల రాతిముక్కలు, డస్టు 100 లారీల్లో తరలించి అమ్ముకుంటున్నారు. వాటి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.12 లక్షలు ఉంటుందని అంచనా. ఆ మొత్తంలో చెల్లించాల్సిన రాయల్టీని ప్రభుత్వం కోల్పోతోంది.

డ్రోన్ల నిఘాతో నేరాల నియంత్రణ

దాతలతో ఎస్పీ తుషార్ డూడీ

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణకు గట్టి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తుషార్ డూడీ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు వినూత్న ఆలోచనలతో ప్రేరణ పొందిన దాతలు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నిఘా, విపత్తుల నిర్వహణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆరు డ్రోన్లను అందజేశారని తెలిపారు. స్మార్ట్ పోలీసింగ్ వైపు అడుగులు వేస్తున్న పోలీసు శాఖను మరింత పటిష్ఠం చేయడానికి డ్రోన్లు ఉపయోగపడతాయని చెప్పారు. దాతలను ఎస్పీ సత్కరించి అభినందించారు. రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు మల్లికార్జునరావు, సురేష్‌బాబు, ఆంజనేయులు, ఎస్సైలు పాల్గొన్నారు.

(c) eenadu

ఇప్పటికీ అవే రంగులు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా బాపట్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైకాపా రంగులతోనే దర్శనమిస్తోంది. గత ప్రభుత్వ పాలనలో నీటి ట్యాంకులు, ఆసుపత్రులు, టిడ్కో ఇళ్లు, శిలాఫలకాలు ఇలా ఏవి కనిపించినా వైకాపా రంగులతో నింపేశారు. - ఈనాడు, బాపట్ల

వైకాపా రంగులతో బాపట్ల ఏరియా ఆసుపత్రి

రహదారిలోని పశువుల వ్యర్థాల తొలగింపు

ఈనాడు పౌరపాత్రికేయం వార్తకు స్పందన

కొల్లూరు, న్యూస్‌టుడే: కొల్లూరు శివారు యాదవపాలెంలో రాకపోకలు సాగించేందుకు వీలులేకుండా ఓ వ్యక్తి ఉమ్మడి గల్లీలో వేసిన పశువుల వ్యర్థాలను పంచాతీ సిబ్బంది బుధవారం తొలగించారు. యాదవపాలేనికి చెందిన డొక్కు శివనాగమలేశ్వరావు తన నివాసం నుంచి రాకపోకలు సాగించేందుకు వీలు లేకుండా పొరుగున ఉంటున్న కొలుసు కృష్ణ ఉమ్మడి గల్లీలో పశువులను కట్టివేయడంతో పాటు పశువుల వ్యర్థాలు వేస్తున్నాడని, అదేమని ప్రశ్నించిన తమపై దౌర్జన్యానికి దిగుతున్నాడంటూ పౌరపాత్రికేయం ద్వారా ఈనాడును ఆశ్రయించారు. సమస్యను 'న్యూస్‌టుడే' పరిశీలించి ఈ నెల 3న ఈనాడులో 'రహదారిలో పశువుల వ్యర్థాలతో ఇబ్బందులు' శీర్షికతో వార్త ఇవ్వడంతో పంచాయతీ అధికారులు స్పందించారు. సిబ్బంది ద్వారా పశువుల వ్యర్థాలను తొలగింపజేసి సమస్య పరిష్కరించారు.

యాదవపాలెంలోని ఓ గల్లీలో వేసిన పశువుల వ్యర్థాలను తొలగించిన తరువాత ఇలా..

మహిళలను కించపరచడం వైకాపా నైజం

చీరాల, న్యూస్‌టుడే : మహిళలను కించపరచటం, వారి వ్యక్తిత్వాన్ని హననం చేయటం వైకాపా నాయకులకు పరిపాటిగా మారిందని ఆప్కో ఛైర్మన్ సజ్జా హేమలత పేర్కొన్నారు. బుధవారం తెదేపా కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోకి వస్తున్నారు.. వారిని ప్రోత్సహించాల్సింది పోయి దిగజారుడు మాటలతో అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలంటే జగన్ పార్టీకి చిన్నచూపున్నారు. చంద్రబాబు మహిళలకు పెద్దపీట వేసి ఎన్నో పదవులు ఇచ్చారన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని, మహిళలను కించపరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెదేపా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కె.రజని, కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, గోలి స్వాతి, లలిత, నాయకులు శివనాగమల్లేశ్వరి, కె.పద్మిని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హేమలత

పెయ్యల సంతతి వృద్ధికి కృషి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పాడిరైతులు పెయ్య దూడల సంతతి వృద్ధి చేసుకునేలా కృషి చేయాలని పశుసంవర్ధకశాఖ బాపట్ల జిల్లా అధికారి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. రేపల్లె ఏరియా పశువైద్యశాలను బుధవారం సందర్శించి ఆరు మండలాల పశువైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 50శాతం రాయితీపై పాడిరైతులకు రూ.150కే ఇంజెక్షన్లు అందజేస్తుందన్నారు. పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులకు సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయించి పాల ఉత్పత్తి పెంచుకునేలా చొరవ చూపాలన్నారు. అనంతరం 200 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు అందజేశారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా 10 స్టాళ్లతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. తెనాలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, రేపల్లె, నగరం ఏరియా వైద్యశాల సహాయ సంచాలకులు నాంచారయ్య, రమణమ్మ, వైద్యులు ప్రవీణ్‌కుమార్, మీనాక్షీదేవి, హేమప్రియ, రజిత తదితరులు పాల్గొన్నారు.

మందులు అందజేస్తున్న పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి డాక్టర్ వేణుగోపాల్

పెయ్య దూడలే పుట్టేలా..

రూ.150కే మేలుజాతి వీర్యం ఇంజెక్షన్లు

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

పాడిరైతులు అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. పాలఉత్పత్తి పెంచేందుకు అనేక చర్యలు చేపడుతోంది. జనాభాకు అనుగుణంగా పాల దిగుబడిని పెంచాలని యోచిస్తోంది. ఇందులో భాగంగా మేలుజాతి పశుసంతతిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. మేలు జాతి పెయ్య దూడలు జన్మించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సాధారణంగా ఆవులు, గేదెలు 50 శాతం ఆడ, 50 శాతం మగ దూడలకు జన్మనిస్తాయి. మేలు జాతి (సెక్స్ సార్టెడ్ సెమన్) వీర్యాన్ని వినియోగించడం వల్ల 90 శాతం పెయ్య దూడలు పుట్టే అవకాశం ఉందని పశువైద్యాధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో సుమారు 2.40 లక్షల చూడి, పాడి పశువులున్నట్లు చెబుతున్నారు. ఆయా పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి మేలు జాతి వీర్యం ఇంజెక్షన్లు చేస్తున్నారు. పశువైద్య సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పశుపోషకులకు అవగాహన కల్పిస్తున్నారు. బాపట్ల జిల్లాలో ఈ ఏడాది 68,900 ఇంజెక్షన్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

☛ స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంతో ప్రభుత్వం పెయ్యదూడల సంతతిని పెంచేలా ముందుకు సాగుతోంది. అందుకు అనుగుణంగా పాల ఉత్పత్తిని పెంచాలని భావిస్తోంది. ఇందులో భాగంగా సాంకేతికతతో పెయ్య దూడలు జన్మించేలా వీర్యాన్ని అందించే ప్రయత్నం చేస్తోంది. ఏటా 15 శాతం పాల దిగుబడిని పెంచాలని పశుసంవర్ధకశాఖకు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి అన్ని పశువైద్య కేంద్రాల్లో మేలుజాతి వీర్యాన్ని అందుబాటులో ఉంచి పశువులకు ఇంజెక్షన్లు చేసేలా రంగం సిద్ధం చేసింది. గతంలో మేలు జాతి వీర్యాన్ని రూ.500కు అందజేసేవారు. కూటమి ప్రభుత్వం మేలు జాతి పెయ్యల వృద్ధిని పెంచాలన్న ఉద్దేశంతో 50 శాతం రాయితీపై రైతుకు రూ.150కే అందజేస్తోంది.

సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలు, రైతు సేవా కేంద్రాల్లో మేలు జాతి వీర్యాన్ని అందుబాటులో ఉంచారు. పాడి రైతులు వాటిని పశువులకు ఇంజెక్షన్లుగా వేయించాలి. ఈ ప్రక్రియ ద్వారా 90 శాతం వరకు మేలు జాతి పెయ్య దూడలు జన్మిస్తాయి. క్షేత్రస్థాయిలో పశుపోషకులకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. మేలు జాతి పెయ్య దూడలు జన్మిస్తే పాల దిగుబడి పెరుగుతుంది. - **డాక్టర్ వేణుగోపాల్, పశుసంవర్ధకశాఖాధికారి, బాపట్ల జిల్లా**

ద్విచక్ర వాహనదారు ఇలా..

ప్రమాదం అంచున ప్రయాణం

అద్దంకివారిపాలెం శివారు వీరంకివారిపాలెం సమీపంలోని రేపల్లె మురుగు కాలువపై అక్విడెక్ట్ ప్రమాదకరంగా మారింది. పంటపొలాల నుంచి రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండువైపులా ఏర్పాటు చేసిన ఐరన్ సపోర్టులు తుప్పు పట్టి విరిగిపోయాయి. రెండు వైపులా రాకపోకలకు ఏర్పాటు చేసిన కాలి బాటలు నేలకొరిగి ఇబ్బందితో పాటు ప్రమాదాలు తెచ్చి పెడుతున్నాయి. ద్విచక్రవాహన చోదకులు అదుపుతప్పి గోడపై నుంచే బైకులు నడుపుతున్నారు. ఇటీవల ఇద్దరు వ్యక్తులు ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయారు. అధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. - నగరం, న్యూస్‌టుడే

వీరంకివారిపాలెం శివారు మురుగు కాలువపై అక్విడెక్ట్ దుస్థితి

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

నిజాంపట్నం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రంలో పక్కాగా పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నారా, పిల్లలకు చిన్నతనంలోనే మంచి అలవాట్లు నేర్పిస్తున్నారా అంటూ కేంద్ర బృందం ప్రశ్నించింది. బుధవారం నిజాంపట్నంలోని మొగదారమ్మ అంగన్‌వాడీ కేంద్రాన్ని కేంద్ర బృందం తనిఖీ చేసింది. అక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు, మరుగుదొడ్డి నిర్వహణ తీరు పరిశీలించింది. కేంద్రం నిర్వహణ గురించి కార్యకర్త ఉషారాణిని అడిగి తెలుసుకున్నారు. బృందం వెంట పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు ప్రసూన, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మొగదారమ్మ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి కార్యకర్తతో మాట్లాడుతున్న కేంద్ర బృంద సభ్యులు

ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహం

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని ప్రకృతి వ్యవసాయ విధానం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్ అన్నారు. జమ్ముల పాలెంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జీవ రసాయన ఎరువుల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పురుగుమందులు, ఎరువులు విచ్చలవిడిగా వాడుతున్నారని పేర్కొన్నారు. రసాయన ఎరువులు బదులుగా ద్రవ జీవామృతం, నవధాన్యాల సాగు చేయాలన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందాలన్నారు. వీఏఏ రాజేష్, ఎంటీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తున్న డీపీఎం సయ్యద్ అక్తర్ హుస్సేన్

వర్షాకాలం.. విద్యుత్తు ప్రమాదాలు నివారిద్దాం

ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న అధికారులు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే

వర్షాకాలంలో విద్యుత్తు ప్రమాదాలు పొంచి ఉంటాయి. గాలివానకు చెట్లు విరిగిపడడంతో పాటు విద్యుత్తు లైన్లు తెగిపోతుంటాయి. గుంటూరులో వైద్య కళాశాల నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో మంగళవారం విద్యుత్తు తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో రెండు స్తంభాలు కూలిపోయి బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి విద్యుత్తు సరఫరా నిలిపివేయడం, సకాలంలో వారిని బయటకు లాగడంతో ప్రాణాపాయం తప్పింది. భారీ వర్షాలు, ఈదురుగాలులకు సైతం ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఈ తరుణంలో కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల నుంచే కాకుండా విద్యుత్తు ఉపకరణాలను కాపాడుకోవడం ద్వారా నష్టపోకుండా ఉంటామని కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాసబాబు తెలిపారు.

ఇవి పాటించండి..

● భారీ వర్షం కురిసినప్పుడు ఇళ్లలోకి, అపార్ట్‌మెంట్లలోకి నీరు చేరుతుంది. సాధారణంగా గృహ సముదాయాల్లో విద్యుత్తు మీటరింగ్ పరికరాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటాయి. వీటి భద్రత దృష్ట్యా నీరు నిల్వ లేకుండా చూడాలి. ● ఉరుములు, మెరుపులతో వర్షం పడుతున్నప్పుడు ఎట్టిపరిస్థితుల్లో విద్యుత్తు ఉపకరణాలు వినియోగించొద్దు. మెరుపులతో అధిక వోల్టేజీ ప్రసారమవుతుంది. ఇంట్లో ఉపకరణాలు పాడవుతాయి. ● విద్యుత్తు సర్వీసుకు సరైన ఎర్తింగ్ తప్పకుండా చేసుకోవాలి. ప్రతి గదికి ఎంసీబీలు బిగించుకోవాలి. బ్యూరో ఎఫీషియన్సీ సంస్థ నిబంధనల ప్రకారం స్టార్ రేటెడ్ పరికరాలనే కొనాలి. ● తెగిపడిన విద్యుత్తు తీగలను, విద్యుత్తు లైన్లకు తగిలే చెట్లను ఎట్టి పరిస్థితుల్లో తాకరాదు. ఎక్కడైనా విద్యుత్తు లైను తెగిపోయి ఉన్నట్లు గుర్తిస్తే.. వెంటనే సమీప విద్యుత్తు కార్యాలయానికి తెలియజేయాలి. ● తడిసిన విద్యుత్తు స్తంభాలను పట్టుకోకూడదు. ఇంట్లో ఉన్న విద్యుత్తు పరికరాలను తడి చేతులతో ముట్టుకోరాదు. చిన్న పిల్లలు విద్యుత్తు ఉపకరణాల వద్దకు రాకుండా చూసుకోవాలి. వారికి స్విచ్ బోర్డులు అందుబాటులో లేకుండా చూడండి. ● ఉతికిన దుస్తులు ఇనుప తీగలపై ఆరవేయకూడదు. వాటర్ హీటర్ వాడేటపుడు స్విచ్ ఆఫ్ చేసి, ప్లగ్ నుంచి తీసిన తర్వాతే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవాలి. ● విద్యుత్తు లైను కింద చరవాణి మాట్లాడకూడదు. ● సర్వీసు వైరు పాడైతే వెంటనే మార్చించుకోవాలి. ఎక్కడైనా నిప్పు రవ్వలు వస్తుంటే.. అధికారులకు సమాచారం ఇవ్వాలి.

ఫిర్యాదు చేయండిలా

విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు, ఫిర్యాదులు ఉంటే 1912 లేదా 94408 17526కి ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఈఈ సూచించారు.

కాపుల అభ్యున్నతికి తోడ్పాటు ఇవ్వండి

తాడేపల్లి: కాపుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరుతూ కాపు ఐకాస నాయకులు జొన్నా రాజేష్‌తో కూడిన బృందం జనసేన కేంద్ర కార్యాలయం వద్ద జనవాణి కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కాపులకు బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర కాపు ఐకాస అధ్యక్షుడు చందు జనార్దన్ అధ్యక్షతన జరిగిన సమావేశ తీర్మానాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లేందుకు వినతిపత్రం అందజేసినట్లు రాజేష్ తెలిపారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కృష్ణాజిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని కోరారు.

మెప్మా ఆర్పీలకు తీపి కబురు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో (మెప్మా) రిసోర్స్‌పర్సన్లకు (ఆర్పీ) కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత వైకాపా ప్రభుత్వ పాలనలో వీరు మూడేళ్లు మాత్రమే విధుల్లో ఉండాలని నిబంధన పెట్టారు. దీన్ని ఆసరాగా చేసుకుని మేం చెప్పినట్లు చేయాలని.. లేకుంటే విధుల నుంచి తొలగిస్తామని కొందరు నేతలు బెదిరించేవారు. వారు సూచించిన సంఘాలకే బ్యాంకు రుణాలు ఇప్పించాలని ఒత్తిడి చేసేవారు. మరి కొందరు నకిలీ గ్రూపుల ద్వారా రూ.లక్షల రుణాలు పొందారన్న విమర్శ ఉంది. దీంతో ఆర్పీలు మానసిక క్షోభకు గురయ్యేవారు. ఎన్నికల ప్రచారంలో ఆర్పీలకు ఉపశమనం కల్పిస్తానని అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు హామీ ఇచ్చారు.

హామీ నెరవేర్చిన నేత.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్పీల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. వైకాపా తెచ్చిన మూడేళ్ల కాలపరిమితి నిబంధనను తొలగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు భవిష్యత్తుకు భరోసా కల్పించడంతో ఆర్పీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రిసోర్స్ పర్సన్లు

జిల్లాలో ఇలా..

ప్రాంతం	ఆర్పీలు
రేపల్లె	30
బాపట్ల	65
చీరాల	56
అద్దంకి	30

వారిదే కీలకపాత్ర.. నగర, పురపాలిక సంఘాల్లో స్వయం సహాయక సంఘాలకు సంధానకర్తలుగా ఆర్పీలు పని చేస్తారు. గ్రూపు ఏర్పాటు నుంచి బ్యాంకు రుణాలు ఇప్పించి స్వయంఉపాధి పొందేలా సూచనలిచ్చి ప్రోత్సహిస్తారు. తీసుకున్న రుణం సకాలంలో తిరిగి చెల్లించేలా చొరవ చూపుతారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తారు. ఒక్కో ఆర్పీ 25 నుంచి 30 సంఘాల్లోని సభ్యులకు ప్రభుత్వ కార్యక్రమాల వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తారు. మెప్మా ద్వారా రూ.8 వేలు, సంఘాలు పొందిన ఆదాయం నుంచి రూ.2 వేలు చొప్పున ప్రతినెలా గౌరవ వేతనం అందజేస్తారు.

న్యాయస్థానం ఆదేశాల మేరకు కేసు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే : అసైన్డ్ భూమి వివాదంపై న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాల మేరకు ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదు అయింది. ఎస్సై చంద్రశేఖర్ వివరాల మేరకు.. చీరాల పట్టణం పేరాలకు చెందిన తెలగతోటి కిషోర్‌బాబుకు ప్రభుత్వం గతంలో తోటవారిపాలెంలో 98 సెంట్ల పొలం అసైన్ చేసింది. గత ఏడాది అక్టోబర్ 24న కిషోర్‌బాబు ఈ స్థలంలో కొలతలు వేయడానికి సర్వేయర్‌ను తీసుకెళ్లగా అక్కడ ఉంటున్న ఉప్పాల చంద్రశేఖర్, మరో అయిదుగురు అడ్డుకున్నారు. తాము మరొకరి వద్ద 2012లో ఈ భూమిని కొన్నామని వాదించారు. దీంతో ఇరువర్గాల ఘర్షణ జరిగింది. దీనిపై కిషోర్‌బాబు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొలతలు అడ్డుకున్న వారిపై కేసు నమోదు చేయాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్సై చెప్పారు.

కష్టపడి చదివితే ఉన్నతి

విద్యార్థినులకు భోజనం వడ్డిస్తున్న పద్మావతి

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర బాలల హక్కు కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ గురుకుల విద్యాలయాన్ని ఆమె బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థినులకు వడ్డిస్తున్న ఆహారం, విద్యాలయ దస్త్రాలు పరిశీలించారు. విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని ప్రిన్సిపల్‌ను పద్మావతి ఆదేశించారు. ఈ సందర్భంగా బాలికలకు భోజనం వడ్డించారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుబాబుల్ తోట దగ్ధం

జె.పంగులూరు, న్యూస్‌టుడే : మండలంలోని బైటమంజులూరులో సరికొండ నరసరాజుకు చెందిన 4 ఎకరాల సుబాబుల్ తోట కాలిపోయింది. బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మొక్కజొన్న వ్యర్థాలకు నిప్పు పెట్టగా పక్కనే ఉన్న తోటకు మంటలు అంటుకుని కొంత మేర తగలబడింది. అద్దంకి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. రూ.50 వేల మేర ఆస్తి నష్టం ఉంటుందని నరసరాజు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం

బాపట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కప్పలవారిపాలెం సమీపంలో నల్లమడ వాగులో గుర్తుతెలియని మృతదేహం బుధవారం కొట్టుకొచ్చింది. మృతుడి వయస్సు 30 ఏళ్లు ఉంటాయని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు బాపట్ల గ్రామీణ పోలీసులు తెలిపారు.

గంగమ్మ దేవాలయంలో చోరీ

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే : కొరిశపాడు మండలం రావినూతల గంగమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి దాటాక చోరీ జరిగినట్లు కొరిశపాడు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. అమ్మవారి గర్భగుడి తలుపులు పగులకొట్టి లోపల ఉన్న ఎనిమిదిన్నర గ్రాముల బంగారం నగలు దొంగలు ఎత్తుకెళ్లారు. ఆలయంలోని సీసీ కెమెరాలను ధ్వంసం చేసి డీవీఆర్ బాక్స్ తీసుకువెళ్లారు. దేవాదాయ శాఖ ఈవో పెద్దినేని అంజనీదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 214.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

శుభకార్యానికి వెళ్లి వస్తూ.. అనంతలోకాలకు..

వెంకటాపురం (మేదరమెట్ల), న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనాన్ని అదే దారిలో వెళ్తున్న కారు ఢీకొట్టగా ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. అద్దంకి మండలం వెంకటాపురం సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఇది జరిగింది. మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫి వివరాల ప్రకారం.. జె.పంగులూరు మండలం రేణింగివరం గ్రామానికి చెందిన ఎం.మోషే (40) మరో వ్యక్తితో కలిసి మంగళవారం మేదరమెట్లలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి.. ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలోనే వెంకటాపురం సమీపంలో అదే దారిలో వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది. ప్రమాదంలో మోషే అక్కడికక్కడే మృతి చెందగా టి.సంతోష్‌కు గాయాలయ్యాయి. అతన్ని హైవే అంబులెన్స్‌లో అద్దంకి వైద్యశాలకు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

PEOPLE CARE

అశ్విని హోమ్‌కేర్ సర్వీసెస్ చిన్నపిల్లలను చూసుకునుటకు అనుభవంగల కేర్ టేకర్లు, హౌస్ కీపర్స్, పేషంట్స్ కొరకు నర్సులు, ఆయాలు మీ ఇంటి వద్దకే పంపించబడును. గుంటూరు. 88533 83338.

OLD AGE HOME

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోమ్. VJA ... ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

REAL ESTATE

LAND FOR SALE

CHILAKALURIPETA

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో మూడు ఎకరాల పొలం ఓకే బిట్ మరియు ఇళ్ల మధ్యలో నాలుగు సెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ Cont : 94945 40768.

GENERAL

మెగా ★ అవకడో ★పామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలో మీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. చ||గ|| 8,000/- ✆ 98663 61149, 95504 98827.

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్‌కి దగ్గరలో (వేజెండ్ల) నారాకోడూరు- మంగళగిరి హైవేని ఆనుకొని హౌస్ కన్‌స్ట్రక్షన్ జరుపుకుంటున్న వెంచర్‌లో ఇల్లు స్థలాలు కలవు. ✆ 7989318850.

JOBS

Wanted Marketing Executives to work in Reputed Organization. Salary 12K to 15K. For Details. Reena's, 10/2, Arundalpet, Guntur. Interview Timings. 8 AM to 12 PM. Call: 98499 89951.

ఆత్మ విశ్వాసముతో సృజనాత్మక ఆలోచనలతో కుటుంబ వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే వివాహిత మహిళలకు ఒక సదావకాశం. మార్కెటింగ్ మరియు ఆఫీసు. విద్యార్హత: ఇంటర్‌మీడియట్ ✆ 89198 68927.

WALK -IN - INTERVIEW విజన్ ఆటో మోటీవ్స్ - అపె ఆటో షోరూమ్ గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి, పిడుగురాళ్ళ నందు పనిచేయుటకు ★సేల్స్ మేనేజర్స్ - 4 ★సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ - 15 ★ అకౌంటెంట్స్ - 2 ★సర్వీసు మేనేజర్ - 1 ★సర్వీసు సూపర్‌వైజర్స్ - 4 ★ మెకానిక్స్ - 6 కావలెను. విజన్‌ఆటో మోటీవ్స్, D.No: 18-4-23, బ్రహ్మానందరెడ్డి స్టేడియం దగ్గర గుంటూరు. ఇంటర్వ్యూ తేది: 08-07-2025 నుండి 11-07-2025 వరకు. ఫోన్/వాట్సప్ : 77999 09045, 77999 09055,. ఇమెయిల్: visionauto.guntur@gmail.com

రాఘవ ఆటోఫైనాన్సియర్స్ తెనాలి, బాపట్ల నందు బిజినెస్ చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ: 16k-17k, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన, టూవీలర్ తప్పనిసరి. 91547 46824, 91540 67714.

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93815 77542.

గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్, B.Com అర్హత గల Tally అనుభవం గల అకౌంటెంట్స్ కావలెను. ✆ 79892 81127.

గుంటూరు అమరావతి రోడ్డు గల కోనసీమ కట్స్ & కర్రీస్ స్టోర్ నందు పనిచేయుటకు చికెన్ కటింగ్, డ్రెస్సింగ్ వర్కర్స్ మరియు డెలివరీ బాయ్స్ కావలెను. 81433 91111.

ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబాయి (CMPL Area) లో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ ఎక్స్‌టెన్షన్ ట్రైనీ కావలెను (experience / fresher). అర్హత: ఏదైనా డిగ్రీ మరియు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. Interview: గుంటూరు ఆఫీస్. Ph: 92487 24777, 99631 11817.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80085 10541 ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14589

బాపట్ల
•బాపట్ల •రేపల్లె •వేమూరు

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు : 91107 83738

కొల్లూరు, న్యూస్‌టుడే: ? దాళిక కూడలి సమీపంలోని కరకట్ట దగ్గర నుంచి పెసర్లంక, ఆవులవారిపాలెం వెళ్లే రహదారి పక్కన వీధి దీపాలు వెలగడంలేదు. -స్థానికులు, పెసర్లంక ✔ పరిశీలించి, విద్యుత్తు దీపాలు వెలిగేలా చూస్తాం. **-సుబ్బారావు, డిప్యూటీ ఎంపీడీవో, కొల్లూరు**

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ? భట్టిప్రోలులో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. రథం సెంటరులో ఎరువుల దుకాణం వద్ద సమస్య ఎక్కువగా ఉంది. **- శ్రీనివాసరావు** ✔ ఉదయం, సాయంత్రం సమయాల్లో పోలీసుల నిఘా ఉంచి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. **-శివాజీ, ఎస్సై, భట్టిప్రోలు.** **రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** ? రేపల్లె 21వ వార్డు బాలవిద్యానికేతన్ రోడ్డులో రెండు ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి విషపురుగులకు నిలయంగా మారింది. -రామకృష్ణ, స్థానికుడు ✔ వెంటనే సంబంధిత స్థలాల యజమానులకు నోటీసులిచ్చి శుభ్రం చేయించేలా చొరవ చూపుతాం. -రామచంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, రేపల్లె. **కర్లపాలెం, న్యూస్‌టుడే:** ? గణపవరం నుంచి మరికట్టవ వెళ్లే రహదారి పెదమార్పువారిపాలెం శివారులో కోతకు గురై ప్రమాదకరంగా మారింది. -స్థానికులు ✔ కోతకు గురైన రహదారికి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **-శ్రీనివాసరావు, ఎంపీడీవో**

మురుగు లీకుకు చెక్

స్పందనకు వందనం

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ): మురుగు పొంగి ఇబ్బందులపై ఈనెల 6న ఈనాడులో 'మేమున్నాం.. మీతోడుగా' శీర్షికన వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. మంగళ, బుధవారాల్లో సిబ్బందితో పంచాయతీ కార్యదర్శి జి. మురళీకృష్ణ కాలువల్లో పూడిక తీయించారు.

చెత్త తరలింపు

కొల్లూరు, న్యూస్‌టుడే: జూనియర్ కళాశాల నుంచి దళితవాడకు వెళ్లే దారి పక్కన పాడితోటలో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ సిబ్బంది మంగళవారం తరలించారు. చెత్త నుంచి దుర్గంధం వెదజల్లుతుండడంతో గత నెల 26న ఈనాడులో 'మండల కేంద్రం.. చెత్తకు ఆవాసం' శీర్షికతో వార్త ప్రచురితం కావడంతో పంచాయతీ అధికారులు స్పందించారు. జేసీబీ, ట్రాక్టర్లతో ఇక్కడి చెత్తను పూర్తిగా తరలించడంతో చుట్టపక్కల నివాసాల వారు ఆనందం వ్యక్తం చేశారు.

నీరు నిల్వకుండా చర్యలు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: చందోలు శ్రీబండ్లమ్మ దేవస్థానం ఎదురు ప్రధాన రహదారిపై కొద్దిపాటి వర్షానికే నీరు నిల్వటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ఈనెల 5న అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. స్పందించిన గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి నీరు నిల్వకుండా సమస్య పరిష్కరించారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: చెరుకుపల్లి గొడ పాలెంలో డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ నిర్మాణానికి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. బుధవారం తెదేపా సీనియర్ నాయకుడు ముఖమాల రాధాకృష్ణమూర్తి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. లచ్చి రామారావు, నాగుల పున్నారావు, నాగుల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌కేల్లో అన్నదాత సుఖీభవ అర్హుల జాబితాలు

నగరం, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం అర్హుల జాబితాలు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని, అర్హుల జాబితాలు ఆర్ఎస్‌కేల్లో ఉన్నాయని ఏవో రమేశ్ చెప్పారు. మంత్రిపాలెం, అల్లపర్రు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడారు. అర్హత కలిగిన రైతుల జాబితాలు రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత ఉండి జాబితాలో పేరు లేని రైతులు ఈనెల 13లోపు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఏఈవో నాగశ్రీనివాస్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బాలికల గురుకుల పాఠశాలలో సమస్యల తిష్ఠ

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

రేపల్లెలోని అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో వసతులు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన 500 మందికిపైగా బాలికలు ఇక్కడే ఉంటూ చదువుకుంటున్నారు. ఆరునెలలుగా శుద్ధజల కేంద్రం పని చేయకున్నా మరమ్మతులకు నోచుకోలేదు. బయట నుంచి తాగునీరు వస్తేనే దాహార్తి తీరే పరిస్థితి. [illegible] చేయక విద్యార్థినులు అనారోగ్యానికి గురవుతున్నారు. భోజన అనంతరం చేతులు, ప్లేట్లు శుభ్రం చేసుకునేందుకు ఏర్పాటు చేసిన వాష్ బేసిన్ల వద్ద నీటి సదుపాయం కొరవడింది. గ్రైండర్ పాడవడంతో వంటచేసేవారు ఇబ్బంది పడుతున్నారు. విద్యాలయం ఏర్పాటై పదేళ్లయినా క్రీడా ప్రాంగణం మెరక చేయించలేదు. ప్రయోగశాల, పరికరాలున్నా ప్రయోగాలు చేసేందుకు టేబుళ్లు, కుర్చీలు లేక అవస్థలు పడుతున్నారు. డార్మిటరీ వెనుక మురుగుకాలువ వ్యర్థాలతో నిండి దుర్వాసన వెదజల్లుతోంది. నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయి. బాలికలు అనారోగ్యానికి గురవుతున్నారు. డార్మిటరీ భవనం వెనుక గోడలు, దిమ్మెలు పగుళిచ్చి ప్రమాదకరంగా మారాయి.

మరమ్మతులకు గురైన శుద్ధజల కేంద్రం

తాగునీటి ట్యాంకులు

పగుళిచ్చిన డార్మిటరీ భవనం గోడ

మంత్రి హెచ్చరించినా మారని తీరు

ఈ ఏడాది ఫిబ్రవరి 22న రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పాఠశాలను సందర్శించారు. [illegible] చర్యలు తప్పవని హెచ్చరించారు. మెరుగైన సదుపాయాలు కల్పించేలా దృష్టి సారించాలని ఆదేశించారు. అయినా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించలేదని విద్యార్థినుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. సమస్యలపై ఎస్సీ గురుకుల పాఠశాలల బాపట్ల జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ గురుకులాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకుంటా. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు.

వాలీబాల్ పోటీల్లో ప్రతిభ

క్రీడాకారులకు పతకాలు అందజేస్తున్న బీఈఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి నాగేశ్వరరావు

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తామని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. వరంగల్‌లో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల అంతర పాఠశాలల వాలీబాల్ పోటీల్లో బాపట్ల పబ్లిక్ స్కూల్ జట్టు ప్రథమ స్థానం సాధించి విజేతగా నిలిచిందన్నారు. కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. జాతీయ పోటీలకు ఎంపికైనందుకు క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు సంతోష్, సాత్విక్, దిలీప్, మోహన్, వైభవ్, కార్తీక్, రీహాన్‌కు పతకాలు ప్రదానం చేశారు. బీఈఎస్ ఉపాధ్యక్షుడు పారేపల్లి చంద్రశేఖర్, కోశాధికారి కోట వీరబ్రహ్మయ్య, పాఠశాల ప్రిన్సిపల్ సుబ్బరామయ్య, పీడీ రామారావు, కోచ్ భువనేశ్వర్, సూపరింటెండెంట్ శ్రీధర్, పీఈటీ అన్వర్ పాషా పాల్గొన్నారు.

కావూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా తాతాజీ

మండవ తాతాజీ

కావూరు (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కావూరు పీఏసీఎస్‌కు ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కావూరుకు చెందిన తెదేపా సీనియర్ నేత మండవ తాతాజీ కమిటీ ఛైర్‌పర్సన్‌గా నియమించారు. రాంభొట్లపాలేనికి చెందిన తెదేపా సీనియర్ నేత పిట్టు శ్రీనివాసరెడ్డి, బలుసులపాలేనికి చెందిన కాటూరు నరసింహారావును సభ్యులుగా నియమించారు. కావూరు పీఏసీఎస్‌కు చివరిగా 2013లో ఎన్నికలు జరిగాయి.

పాఠశాలకు సౌండ్ బాక్స్‌ల బహూకరణ

ఆరుంబాక (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని ఆరుంబాక పంచాయతీ పరిధి, కామినేనివారిపాలెం ఎంపీపీ పాఠశాలకు గ్రామానికి చెందిన ఈపూరి దుర్గాప్రసాద్ రూ.15 వేల విలువైన సౌండ్ బాక్స్‌లను బుధవారం బహూకరించారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు దాతను అభినందించారు.

పిచ్చిమొక్కలు తొలగించరూ..

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: సంగుపాలెం రక్షిత మంచినీటి పథకం చెరువు కట్టపై ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు అల్లుకుపోవడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళల్లో విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో ఎలీషాబాబు వద్ద ప్రస్తావించగా పిచ్చి మొక్కలు తొలగించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

చెరువు కట్టపై పిచ్చిమొక్కలు

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి: ఎంపీ

చుండూరు, అమృతలూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎంపీ కృష్ణప్రసాద్ తెలిపారు. సుపరిపాలనతో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం చుండూరులోని ఆలపాడు, చినపరిమి, అమృతలూరు మండలంలోని తురిమెళ్లలో ఎమ్మెల్యే ఆనందబాబుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలవుతుందని చెప్పారు. ముందుగా ఆలపాడులో రూ.20 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును, చినపరిమి నుంచి యడ్లపల్లి వరకు రూ.5.13 కోట్లతో నిర్మించిన రహదారిని ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. వేమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.పూర్ణకుమారి, తెదేపా నాయకులు వి.సాంబిరెడ్డి, తమ్మా శివారెడ్డి, జి.యల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రారంభిస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే ఆనందబాబు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. రేపల్లె పట్టణంలో 4, 5, 13, 16 వార్డుల్లో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టాభి రామారావు, మేకా రామకృష్ణ, గూడవల్లి బాబూరావు, పంతాని సాయికుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలి

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో తొలిఅడుగు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని సంగుపాలెంలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. నేతలు అఫ్జల్, గ్లోరి యానెట్, జాలాది లోకారాధ్యుడు, వెంకటపతిరాజు, కడియాల ప్రసాద్, జయేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పీటీఎంకు హాజరుకండి

చెరుకుపల్లి గ్రామీణ, అమృతలూరు: ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో జరగనున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మెగా సమావేశానికి విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు తప్పకుండా హాజరు కావాలని చెరుకుపల్లి ఎంఈవో లాజర్ కోరారు. అమృతలూరు మండలంలో పాఠశాలలను పరిశుభ్రంగా తీర్చిదిద్ది, ఫొటో బూత్‌లను తయారు చేశారు. విద్యార్థులు తమ ఇంటి వద్ద మొక్కలు నాటేందుకు అవసరమైన మొక్కలు పంపిణీ చేశారు.

అక్రమ రవాణాపై నిఘా

బాపట్ల: సముద్ర మార్గంలో గంజాయి, విదేశీయులు, మానవ అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక నిఘా పెట్టినట్లు సూర్యలంక మెరైన్ పోలీస్‌స్టేషన్ సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీర గ్రామం రామచంద్రాపురంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తీరంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, కార్యకలాపాలు గమనిస్తే వెంటనే మెరైన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తీరప్రాంత ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్సై నాగశివారెడ్డి పాల్గొన్నారు.

చేపల లోడు లారీ బోల్తా

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణ శివారున గులాంహుస్సేన్‌తోట సమీపంలో 216 ఏ జాతీయ రహదారిపై చేపల లోడుతో కర్లపాలెం నుంచి చెన్నై వెళ్తున్న వాహనం బుధవారం బోల్తాపడింది. వాహనంలో నుంచి చేపలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గంటసేపు రాకపోకలు స్తంభించాయి.

ఇలా ఉంటే వాహనాలు నడిపేదెలా?

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె పెదకూరగాయల మార్కెట్ వెనుక పటేల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఎదుట రెండు కల్వర్టుల మధ్య పగుళిచ్చి కుంగింది. ఈ ప్రాంతం కూడలి కావడంతో రాకపోకలకు ద్విచక్రవాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. బడి ఎదుట ఉన్న కల్వర్టు ఎత్తుగా ఉండడంతోపాటు ఎక్కిదిగే చోట పగుళిచ్చింది. అధికారులు స్పందించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కల్వర్టుల మధ్య పగుళ్లిచ్చి కుంగిన ప్రాంతం

శివారు కాలనీలకు తాగునీరందేలా చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: శివారు కాలనీల్లో తాగునీటి సరఫరా మెరుగుకు చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి చెప్పారు. పట్టణంలోని శ్రీనివాస మహల్ వద్ద పైప్‌లైన్ మరమ్మతులను డీఈ కృష్ణారెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ దర్శిపెదమస్తాన్ నగర్, కొత్తా బజారు శివారు ప్రాంతాలకు కొళాయిల ద్వారా నీరు అందటం లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. పాత పైపులు తొలగించి కొత్తవి వేయటం ద్వారా సమస్య పరిష్కరించి కొళాయిల ద్వారా నీరు అందిస్తామని తెలిపారు.

ప్రభాకరరావు విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

బాపట్ల, న్యూస్‌టుడే: మాజీ గవర్నర్ కోన ప్రభాకరరావు విగ్రహాన్ని పాత బస్టాండ్ ప్రాంతంలో తిరిగి ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి కోరారు. పట్టణంలోని తన గృహంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభాకరరావు జయంతి సందర్భంగా వైకాపా కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు గురువారం ప్రదర్శన నిర్వహిస్తామన్నారు.

నీటిలో మునిగిన వ్యక్తిని రక్షించిన పోలీసులు

బాపట్ల, న్యూస్‌టుడే: దుగ్గిరాలకు చెందిన శివశంకర్ స్నేహితులతో కలిసి సూర్యలంక బీచ్‌కు బుధవారం వచ్చి సముద్ర స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగాడు. కొట్టుకుపోతూ కేకలు వేశాడు. మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్లు స్పందించి సముద్రంలోకి ఈదుకుంటూ వెళ్లి అతడిని కాపాడి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

వైద్య కళాశాల ఇనుపచువ్వలు అపహరణ

బాపట్ల, న్యూస్‌టుడే: వైద్య కళాశాల నిర్మాణానికి తెచ్చిన ఇనుపచువ్వలను కొందరు అపహరిస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది తక్కువగా ఉండటంతో పగలు, రాత్రులు తేడా లేకుండా రూ.లక్షల విలువైన స్టీలు చోరీ చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి చోరీలను అరికట్టాల్సి ఉంది.

మహిళపై అసభ్య ప్రవర్తన

బాపట్ల, న్యూస్‌టుడే: మూర్తిరక్షణనగర్‌లో ఇంట్లో ఉన్న మహిళతో అసభ్యంగా ప్రవర్తించి, వేధించిన పసుపులేటి పున్నారావుపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాంబాబు తెలిపారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మద్యం మత్తులో అతడు మహిళను వేధించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

నిత్యావసర సరకుల వితరణ

ప్యాపర్రు, (అమృతలూరు), న్యూస్‌టుడే: అమృతలూరు మండలంలోని ప్యాపర్రు వృద్ధాశ్రమానికి దాతలు బుధవారం నిత్యావసర సరకులు అందజేశారు. అమృతలూరుకు చెందిన ప్రవాస భారతీయుడు రామ్మకృష్ణ సహకారంతో జరిగిన కార్యక్రమంలో రత్నప్రసాద్, సురేష్, కాళిదాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రహదారులు.. రాకపోకలకు అవస్థలు

న్యూస్‌టుడే, కర్లపాలెం

వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రోడ్లను ఏమాత్రం పట్టించుకోలేదు. కనీసం గుంతలు పూడ్చడానికైనా నాటి ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టలేదు. దీంతో మండలంలో పలు రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. మండల కేంద్రం కర్లపాలెం నుంచి గణపవరం మీదుగా పెదపులుగువారిపాలెం వెళ్లే ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటోంది. తొమ్మిది కి.మీ ఉండే దారి పొడవునా పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, పాదచారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. పలుచోట్ల రహదారి అంచులు దెబ్బతినడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించే క్రమంలో ఎక్కడ అదుపుతప్పుతాయోనని ఆందోళన చెందుతున్నారు.

కర్లపాలెం- గణపవరం ప్రధాన రహదారి

❖ కర్లపాలెం- బాపట్ల మండలాలను అనుసంధానం చేసే ఏట్రావారిపాలెం-గుడిపూడి రహదారి దారుణంగా దెబ్బతింది. ఈ రోడ్డు సుమారు ఏడు కి.మీ మేర ఉంది. ఈ మార్గంలో అడుగుకో గుంత ఏర్పడటంతో రాకపోకలు సాగించలేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కర్లపాలెం నుంచి గుంటూరు వెళ్లే వారు బాపట్ల వెళ్లి అటు నుంచి అప్పికట్ల మీదుగా 12 కి.మీ చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీనిపై ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ కర్లపాలెం- పెదపులుగువారిపాలెం ప్రధాన రహదారి అభివృద్ధికి రూ.4.20 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. నిధులు మంజూరుకాగానే పనులు చేపడతామని చెప్పారు.

ఏట్రావారిపాలెం.. గుడిపూడి రహదారి దుస్థితి

సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టండి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త ఉషారాణి అన్నారు. గ్రామంలోని 1, 2 రైతు సేవా కేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్‌లో విత్తనశుద్ధిని పాటించి నాణ్యమైన విత్తనాలు వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఇష్టానుసారంగా ఎరువులు, పురుగు మందులు వాడొద్దని సూచించారు. సాగులో ఎటువంటి అనుమానాలున్నా అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో రేపల్లె ఏడీఏ లక్ష్మీ, ఏవో బ్రహ్మారెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు దారుణం

మాట్లాడుతున్న జనసేన జిల్లా కార్యదర్శి తులసికుమారి

బాపట్ల, న్యూస్‌టుడే: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయటం దారుణమని జనసేన జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి అన్నారు. జనసేన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన ముఠికి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళా ఎమ్మెల్యేను అవమానించిన మాజీ ఎమ్మెల్యేపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలన్నారు. మహిళలను అవమానిస్తే వైకాపాకు పుట్టగతులుండవని చెప్పారు. జనసేన నేతలు గొట్టిపాటి శ్రీకృష్ణ, పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయిబాబు, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలకు త్రీమెన్ కమిటీలు

వేమూరు, చుండూరు: వేమూరు మండలంలోని మూడు సహకార సంఘాలకు త్రీమెన్ కమిటీలను అధికారులు ప్రకటించారు. వేమూరు సొసైటీ అధ్యక్షునిగా జనసేనకు చెందిన ఊసా రాజేష్, డైరెక్టర్లుగా గంటా శ్రీనివాసరావు, గవిని లక్ష్మీదుర్గ, పెరవలికి అధ్యక్షునిగా ఉక్కుర్తి నాగయ్య, డైరెక్టర్లుగా శొంఠి వసంతరావు, చావ్వాకుల పాములు, వరహాపురానికి అధ్యక్షునిగా బొల్లిముంత నాగకుమార్, డైరెక్టర్లుగా పచ్చిగళ్ల సత్యవతి, బి.విజయలక్ష్మి తదితరులు నియమితులయ్యారు. చుండూరు సొసైటీ అధ్యక్షునిగా గుదేటి యల్లారెడ్డి, డైరెక్టర్లుగా కుర్రి శ్రీనివాసరెడ్డి, కావూరు కోటేశ్వరరావు, యడ్లపల్లి సొసైటీకి అధ్యక్షునిగా దాసరి సుధాకర్, డైరెక్టర్లుగా అక్కల కోటిరెడ్డి, తమ్మా శివకోటిరెడ్డి, మోదుకూరు సొసైటీకి అన్నపరెడ్డి శివశంకరరెడ్డి, డైరెక్టర్లుగా జి.ప్రతాప్‌రెడ్డి, పద్యాల కేశవ నియమితులయ్యారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

చుండూరు: చుండూరు మండలం వలివేరుకు చెందిన మైలా సావిత్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చేరారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.3.5 లక్షల సాయం మంజూరైంది. అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను ఎమ్మెల్యే ఆనందబాబు గుంటూరులోని తన నివాసంలో బుధవారం కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.

బాపట్లలో..

చెరుకుపల్లిలో మానవహారం

అమృతలూరు నుంచి తహసీల్దారు కార్యాలయానికి ప్రదర్శన

'లేబర్ కోడ్స్' రద్దు చేయాలని డిమాండ్

న్యూస్‌టుడే బాపట్ల, రేపల్లె, వేమూరు బృందం: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో నిరసన తెలిపారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు కొన్ని హక్కులు కోల్పోతారన్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు రూ.26 వేలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులతో వెట్టి చేకిరి చేయించుకుని చాలీచాలని వేతనాలు ఇస్తున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఇతర ప్రయోజనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలన్నారు. కూడళ్లలో మానవహారం నిర్వహించారు.

రేపల్లెలో ప్రదర్శన

కార్మికుల చట్టాలను కాపాడుకోండి

భట్టిప్రోలు, కొల్లూరు: కార్మికుల చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై భట్టిప్రోలు, కొల్లూరు తహసీల్దారు కార్యాలయాల ఎదుట సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అనంతరం స్థానిక సెంటరులో మానవహారంగా ఏర్పడ్డారు. నాయకులు మురుగుడు సత్యనారాయణ, పప్పల మనోజ్, సుధాకర్, నాగరాజు, వేములపల్లి వెంకట్రామయ్య, బొలిగల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో ప్రదర్శన

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నీ లోపాలే

జార్లపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే : మండలంలోని జార్లపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో లోపాలు కొట్టొచ్చినట్లు కనిపించాయి. ఎంపీడీవో బి.సింగయ్య అకస్మాత్తుగా బుధవారం కేంద్రాన్ని ఉదయం 11.20కి తనిఖీ చేశారు. కేవలం నలుగురు చిన్నారులు మాత్రమే కేంద్రానికి వచ్చారు. వారికి కేటాయించిన కార్పెట్‌పై కాకుండా కింద కూర్చోబెట్టారు. చిన్నారులకు అందించే గుడ్లు, పాలు ఇవ్వలేదు. కేంద్రంలో కనిపించిన లోపాల గురించి కొరిశపాడు సీడీపీవో డి.కృష్ణకుమారికి ఆయన ఫిర్యాదు చేశారు.

నూతన దుస్తులు అందజేత

మార్టూరు : మార్టూరు వెంకయ్య ఆశ్రమంలో బుధవారం మహిళలు, వృద్ధులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. దాత పొత్తూరి శివరావు చీరలు, వస్త్రాలు, పండ్లు, మిఠాయిలు అందజేశారు. ఆశ్రమ నిర్వాహకుడు శివరాజేశ్ పాల్గొన్నారు.

ఓటర్లు హక్కును సద్వినియోగించుకోవాలి

పర్చూరు, న్యూస్‌టుడే : రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ఓటర్లు తమ హక్కును నిర్భయంగా వినియోగించుకోవచ్చని ఈఆర్వో లవన్న తెలిపారు. పర్చూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం బీఎల్వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షకుడు శ్రీమన్నారాయణ తరగతులను నిర్వహించి ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజారంజక పాలన నెలకొల్పవచ్చని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, డీటీ సుధారాణి, మాధవీలత పాల్గొన్నారు.

నీటి విడుదలపై రైతుల తీర్మానం

చక్రాయపాలెం (అద్దంకి) : సాగర్ జలాశయం నుంచి సాగు నీరు విడుదలైన పది రోజుల తర్వాతే భవనాశి ఆయకట్టుకు నీటి విడుదల చేయాలని ఆయకట్టు రైతులు తీర్మానం చేశారు. బుధవారం స్థానిక నీటి పారుదల శాఖ కార్యాలయం వద్ద భవనాశి నీటి సంఘ అధ్యక్షుడు నర్రా సుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

పీ4లో పర్చూరును అగ్రగామిగా నిలబెడదాం

మార్టూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం పీ4 పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రాష్ట్ర మారిటోరియం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపీ మాల సంక్షేమ సహకార, ఆర్థిక సంస్థ ఛైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్ తెలిపారు. మర్టూరు మండలం ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో బుధవారం విజన్-2047 కార్యక్రమంపై నియోజకవర్గంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టబోయే పనులు, ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏలూరి పక్కన సత్య, విజయ్‌కుమార్

సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల నియామకం

అద్దంకి, న్యూస్‌టుడే : పరస్పర సహకార వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్)లకు త్రిసభ్య కమిటీల పాలకమండలిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గంలో మొత్తం 31 సహకార సంఘాలుండగా తొలి విడతలో తొమ్మిదింటికి కమిటీలను నియమించారు.

★ గోవాడకు ఛైర్మన్‌గా బైరపునేని వెంకట సత్యనారాయణ, సభ్యులుగా మన్నెం బ్రహ్మయ్య, కందిమళ్ల వెంకట్రావు, మణికేశ్వరానికి నర్రా బ్రహ్మానందం, సభ్యులుగా షేక్ మస్తాన్‌వలి, వెలనాటి వీర రాఘవయ్య, వల్లాపల్లికి ఛైర్మన్‌గా మాలపాటి వెంకటసుబ్బయ్య, సభ్యులుగా మందా యాకోబు, షేక్ ఖాజావతి ఎంపికయ్యారు. జాగర్లమూడివారిపాలేనికి ఛైర్మన్‌గా అల్లంనేని బ్రహ్మానందస్వామి, సభ్యులుగా ధూళిపాళ్ల ప్రసన్నాంజనేయులు, మట్టకొయ్య బ్రహ్మయ్య, రావినూతలకు ఛైర్మన్‌గా పూనాటి వెంకట్రావు, సభ్యులుగా నాదెండ్ల తిరుపతిరావు, చేబ్రోలు నాగేశ్వరరావు, తిమ్మనపాలేనికి ఛైర్మన్‌గా మొరవినేని రమేష్‌బాబు, సభ్యులుగా పల్లపోతుల శ్రీరాములు, మన్నె ఫణీంద్ర, కొమ్మాలపాడుకు ఛైర్మన్‌గా కోయ నరసింహారావు, సభ్యులుగా షేక్ చెన్నుపల్లి సుభాని, గాదె హనుమంతరావు, కుందుర్రుకు కొప్పాక ఏడుకొండలు ఛైర్మన్‌గా నిడమానూని నరసింహారావు, సభ్యులుగా కొండేటి శ్రీనివాసరావు, సంతమాగులూరుకు ఛైర్మన్‌గా అట్లా పెద వెంకటరెడ్డి, సభ్యులుగా ధూళిపాళ్ల చలపతి, చల్లా ఏడుకొండలు ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

చీరాల : చీరాల పీఏసీఎస్ ఛైర్మన్‌గా బోయినవారిపాలేనికి చెందిన కోటి మోహనకృష్ణ నియమితులయ్యారు. సభ్యులుగా ఆసాది వీర్లంకారెడ్డి, గవిని సుధాకర్‌ను నియమిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

చిలకలూరిపేట మెయిన్ బ్రాంచ్ (01195), చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

సంక్షిప్త డిమాండు నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

(I) ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: మెసర్స్ వేదాంత ఇంపెక్స్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్టనర్: శ్రీమతి వెల్లలచెరువు వెంకట లక్ష్మీ, భర్త: వెల్లలచెరువు హనుమంతరావు, సర్వే నెం. 806-3ఏ, కొణిదెన శివారు, నక్కబొక్కలపాడు గ్రామము, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా-523301. మరియు: శ్రీమతి వెల్లలచెరువు వెంకట లక్ష్మీ, భర్త: వెల్లలచెరువు హనుమంతరావు, డోర్ నెం. 5-214, కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా-523301.
2) పార్టనర్: శ్రీమతి వెల్లలచెరువు పద్మ, భర్త: వెల్లలచెరువు సాంబయ్య, డోర్ నెం.4-31, కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా-523301.
హామీదారులు: 1) శ్రీ వెల్లలచెరువు సాంబయ్య, తండ్రి: వెంకయ్య, డోర్ నెం.4-31, కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా-523301.
2) శ్రీమతి వెల్లలచెరువు అంజమ్మ, భర్త: ఆదిశేషయ్య, డోర్ నెం.5-214, కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా-523301.
3) శ్రీ వెల్లలచెరువు హనుమంతరావు, తండ్రి: ఆదిశేషయ్య, డోర్ నెం.5-214, కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా-523301.

(II) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేదీ 01.07.2025 నాటికి టర్మ్ లోన్ ఖాతా నెం.38098359511కు రూ.72,59,186/- (అక్షరాలా డెబ్బై రెండు లక్షల యాభై తొమ్మిది వేల నూట ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు క్యాష్ క్రెడిట్ లోన్ ఖాతా నెం. 38264805185కు రూ.27,72,489/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు జీఈసీఎల్ లోన్ ఖాతా నెం.40646543773కు రూ.12,49,797/- (రూపాయలు పన్నెండు లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల తొంభై ఏడు మాత్రమే) + తేదీ 02.07.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొదలగునవి.

(III) NPA తేది: 28.06.2025 డిమాండ్ నోటీసు తేది : 01.07.2025

(IV) స్థిరాస్తి వివరములు: శ్రీ వెల్లలచెరువు హనుమంతరావు, తండ్రి: ఆదిశేషయ్య గారికి మార్టూరు ఎస్.ఆర్.ఓ. వారి 02.04.2011 నాటి సేల్ డీడ్ నెం.1966/2011 ద్వారా కవర్ చేయబడిన ఆస్తి: పూర్వం ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు గ్రామ పంచాయతీ పరిధి, సబ్ డివిజన్ నం. 596/1. పశ్చిమ వైపు డోర్ నెం. 5-33, ప్లాట్ నెం.12 కు హద్దులు: తూర్పు: 30 అడుగులు - బొప్పూడి శ్రీనివాసరావు గ్రానైట్, దక్షిణం: 55 అడుగులు - వెల్లలచెరువు సాంబశివరావు ప్లాట్ నెం.13 స్థలం, పడమర: 30 అడుగులు - 20 అడుగుల వెడల్పు బజారు, ఉత్తరం: 55 అడుగులు కొమ్మినేని మాధురి ప్లాట్ నెం.11. పై సరిహద్దుల లోపల 183.33 చదరపు గజాలు (153.264 చదరపు మీటర్లకు సమానం) ఖాళీ స్థలం.
2) శ్రీ వెల్లలచెరువు హనుమంతరావు, తండ్రి: ఆదిశేషయ్య గారికి మార్టూరు ఎస్.ఆర్.ఓ. వారి 25.03.2010 నాటి సేల్ డీడ్ నెం.1189/2010 ద్వారా కవర్ చేయబడిన ఆస్తి: పూర్వం ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు గ్రామ పంచాయతీ పరిధి, సబ్ డివిజన్ నం. 596/1. డోర్ నెం. 5-33 సమీపంలో, ప్లాట్ నెం.లు 7, 8, 9 మరియు 10 కు హద్దులు: తూర్పు: 120 అడుగులు - 20 అడుగుల వెడల్పు బజారు, దక్షిణం: 55.3 అడుగులు - కరిచేటి నారాయణ గారి ప్లాట్ నెం.లు 5, 6, పడమర: 120 అడుగులు - రామిశెట్టి మస్తాన్ రావు భూమి, ఉత్తరం: 55 అడుగులు - పోపూరి హనుమయ్య మరియు ఇతరుల స్థలం. పై సరిహద్దుల లోపల 735 చదరపు గజాలు (614.46 చదరపు మీటర్లకు సమానం) ఖాళీ స్థలం.
3) శ్రీ వెల్లలచెరువు సాంబయ్య, తండ్రి: వెంకయ్య గారికి మార్టూరు ఎస్.ఆర్.ఓ. వారి 23.07.2012 నాటి సేల్ డీడ్ నం. 2294/2012 ద్వారా కవర్ చేయబడిన ఆస్తి పూర్వం ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, కొమ్మినేనివారిపాలెం గ్రామ పంచాయతీ, పెద జంగాలపల్లి గ్రామము, సర్వే నెం. 204, డోర్ నెం. 5-214 కు హద్దులు: తూర్పు: 85 అడుగులు - వెల్లలచెరువు హనుమంతరావు ఆస్తి, దక్షిణం: 25 అడుగులు - కమ్మ అంజయ్య ఆస్తి, పడమర: 85 అడుగులు - గోగినేని అంజయ్య మరియు వెల్లలచెరువు అంజయ్య ఆస్తి, ఉత్తరం: 25 అడుగులు - రోడ్డు. పై సరిహద్దులలో 197.388 చదరపు మీటర్లకు సమానమగు 236.11 చదరపు గజాలు ఖాళీ స్థలం.
4) శ్రీమతి వెల్లలచెరువు పద్మ, భర్త: వెల్లలచెరువు సాంబయ్య గారికి మార్టూరు ఎస్.ఆర్.ఓ. వారి 29.03.2018 నాటి సేల్ డీడ్ నం. 1065/2018 ద్వారా కవర్ చేయబడిన ఆస్తి పూర్వం ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, నక్కబొక్కలపాడు గ్రామ పంచాయతీ, కొణిదెన గ్రామ శివారులోని సర్వే నెం. 806 & 806-3ఎ కు హద్దులు: తూర్పు: సర్కార్ భూమి, దక్షిణం: మోదడుగు రవిచంద్ భూమి, పడమర: దారి మరియు వెల్లలచెరువు అంజమ్మ భూమి, ఉత్తరం: పుచ్చకాయల సుబ్బరామయ్య భూమి. పై సరిహద్దుల లోపల 0.405 హెక్టార్లకు సమానమగు 1.00 సెంట్లు మెట్ట భూమి.
5) శ్రీ వెల్లలచెరువు హనుమంతరావు, తండ్రి: వెల్లలచెరువు ఆదిశేషయ్య గారికి మార్టూరు ఎస్.ఆర్.ఓ. వారి 23.07.2012 నాటి సేల్ డీడ్ నం. 2293/2012 ద్వారా కవర్ చేయబడిన ఆస్తి పూర్వం ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, కొమ్మినేనివారిపాలెం గ్రామ పంచాయతీ, పెద జంగాలపల్లి గ్రామము, ఆర్.ఎస్.నెం.204, డోర్ నెం. 5-214 సమీపంలో హద్దులు: తూర్పు: 85.0 అడుగులు - కొమ్మినేని వెంకటరావు ఆస్తి, దక్షిణం: 25.0 అడుగులు - కమ్మ అంజయ్య ఆస్తి, పడమర: 85.0 అడుగులు - వెల్లలచెరువు సాంబయ్య ఆస్తి, ఉత్తరం: 25.0 అడుగులు - రోడ్డు. పై సరిహద్దుల లోపల 236.11 చదరపు గజాలు (197.388 చదరపు మీటర్లకు సమానం) ఖాళీ స్థలం.
6) శ్రీమతి వెల్లలచెరువు అంజమ్మ, భర్త: వెల్లలచెరువు ఆదిశేషయ్య గారికి మార్టూరు ఎస్.ఆర్.ఓ. వారి 29.03.2018 నాటి సేల్ డీడ్ నెం.1064/2018 ద్వారా కవర్ చేయబడిన ఆస్తి పూర్వం ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, నక్కబొక్కలపాడు గ్రామ పంచాయతీ, కొణిదెన గ్రామ శివారులోని సర్వే నెం. 806 & 8063ఎకు హద్దులు: తూర్పు: వెల్లలచెరువు పద్మ స్థలం, దక్షిణం: మోదడుగు రవిచంద్ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: వెల్లలచెరువు పద్మ దారి. పై సరిహద్దుల లోపల 0.405 హెక్టార్లకు సమానమగు 1.00 సెంట్లు మెట్ట భూమి.
7) శ్రీ వెల్లలచెరువు సాంబయ్య, తండ్రి: వెంకయ్య గారికి మార్టూరు ఎస్.ఆర్.ఓ. వారి 02.04.2011 నాటి సేల్ డీడ్ నం. 1965/2011 ద్వారా కవర్ చేయబడిన ఆస్తి పూర్వం ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, ఒంగోలు రిజిస్ట్రేషన్, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు గ్రామ పంచాయతీ, సబ్ డివిజన్ నం.596/1 కు హద్దులు: తూర్పు: 60 అడుగులు - బొప్పూడి శ్రీనివాసరావు గ్రానైట్, దక్షిణం: 55 అడుగులు - ప్లాట్ నెం.15, పడమర: 20 అడుగుల వెడల్పు బజారు - 60 అడుగులు, ఉత్తరం: 55 అడుగులు - వెల్లలచెరువు హనుమంతరావు గారి ప్లాట్ నెం.12. పై సరిహద్దుల లోపల 306.527 చదరపు మీటర్లకు సమానమగు 366 చదరపు గజాలు ఖాళీ స్థలం.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు భారతీయ స్టేట్ బ్యాంక్, చిలకలూరిపేట మెయిన్ బ్రాంచ్ (01195), చిలకలూరిపేట, పల్నాడు జిల్లా వారి నిర్వహణలో ఉన్న వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణగ్రహీతలు / హామీదారులు ఋణము యొక్క నియమ, నిబంధనలను అనుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు ఋణగ్రహీతలు / హామీదారులు కొందరి సంతకాలు లేకుండా తిరిగి వచ్చినందున పత్రికా ముఖంగా మీకు నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు / హామీదారులు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీపై SARFAESI చట్టం, 2002లోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డు క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు.

తేది : 01.07.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : చిలకలూరిపేట భారతీయ స్టేట్ బ్యాంక్

అవసరానికి మేమున్నాం

దుస్తుల దుకాణాల గుమస్తాలకు వడ్డీ లేని రుణాలు

సహృదయం కలిగిన దాతలు ఇచ్చిన మొత్తాన్ని దుస్తుల దుకాణాల గుమస్తాలకు వడ్డీ లేకుండా రుణాలు అందిస్తున్నారు. ఏటా పాఠశాలల ప్రారంభ సమయంలో వీటిని పంపిణీ చేస్తున్నారు. తీసుకున్న మొత్తాన్ని పది నెలల్లో తిరిగి చెల్లించాలి... ఇలా వసూలు చేసిన మొత్తాన్ని మళ్లీ దాతలకు ఇస్తున్నారు. దాదాపు 19 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ఏడాది రూ.45 లక్షల వరకు అందజేయడం విశేషం.

చీరాల అర్బన్, న్యూస్‌టుడే

చీరాల వస్త్ర వ్యాపారానికి పెట్టింది పేరు. ఇక్కడ దాదాపు 1500 దుకాణాలున్నాయి. వీటిలో పనిచేసే గుమస్తాలు సుమారు వెయ్యిమంది వరకు ఉంటారు. వీరికి జీతం నెలకు రూ.10 వేల వరకు ఉంటుంది. ఎక్కువ కాలం నుంచి పనిచేసే వారికైతే రూ.15 వేలు ఇస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే నిమిత్తం ఆసక్తి ఉన్న కొందరు యువకులు 2004లో 'మహాత్మాగాంధీ వెల్ఫేర్ సొసైటీ' ఏర్పాటు చేశారు. ప్రారంభంలో కేవలం వేసవిలో మజ్జిగ చలివేంద్రాలు నిర్వహించేవారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు అందజేస్తున్నారు. వీటితో పాటు దుస్తుల దుకాణంలో పనిచేసే గుమస్తాల కుటుంబాలకు చేయూత ఇచ్చేందుకు 'స్వయం ఉపాధి' కింద కుట్టుమిషన్లు, గ్రైండర్లు, సైకిళ్లు అందించారు.

రుణాలు అందజేస్తున్న దాతలు

5 వేల మందికి రుణాలు.. దాదాపు 19 ఏళ్లుగా సొసైటీ పాఠశాలలు ప్రారంభంలో గుమస్తాల పిల్లల చదువుకు ఉపయోగపడతాయనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. దీన్ని పది నెలల్లో చెల్లించాలి. దీనికి దాతల నుంచి డబ్బు తీసుకుని.. రుణాలు తీసుకున్న వారు చెల్లించాక రుణదాతలకు అందిస్తారు. ప్రారంభంలో రూ.2 వేలు చొప్పున అందజేశారు. ఇలా ఏడాదికి ఏడాదికి పెంచుకుంటూ ఇప్పుడు ఏకంగా రూ.10 వేలు ఒక్కొక్కరికి ఇస్తున్నారు. ఇప్పటి వరకు దీని ద్వారా 5 వేల మంది లబ్ధి పొందారు. నాలుగు రోజుల క్రితం 450 మందికి రూ.10 వేలు వంతున అందజేశారు.

దాతల సాయంతోనే..

దాతలు డబ్బు ఇవ్వడం వల్ల గుమస్తాలకు రుణాలు ఇస్తున్నాం. దాతలకు, రుణాలు తీసుకున్న వారికి వడ్డీ ఉండదు. కేవలం సేవా భావంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. **- చుండూరి రామ విజేత, అధ్యక్షుడు, మహాత్మాగాంధీ వెల్ఫేర్ సొసైటీ, చీరాల**

మంచి కార్యక్రమం

గుమస్తాలు తక్కువ జీతంతో పని చేస్తుంటారు. వీరి పిల్లలు పాఠశాలలు పునఃప్రారంభం రోజున పుస్తకాలు, ఫీజులకు ఉపయోగపడతాయని ఈ రుణాలు అందిస్తున్నాం. తీసుకున్న వారు కూడా సక్రమంగా చెల్లించడం వల్లే ఇన్నేళ్లుగా దీన్ని కొనసాగిస్తున్నాం. **- దరిశి శ్రీనివాసులు, కార్యదర్శి**

ఇంకొల్లులో పోలీసుల తనిఖీలు

ఇంకొల్లు, పర్చూరు, న్యూస్‌టుడే : పాఠశాలలకు సమీపంలో బంకులు, దుకాణాల్లో బుధవారం పోలీసులు తనిఖీలు చేశారు. ఇంకొల్లు, పర్చూరు ఎస్సైలు సురేష్, చౌదరి తనిఖీ చేశారు. గంజాయి, సింథటిక్ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు.

PASSPORT MISSING
I Ummadisingh Naveen Kumar S/o Ramprasad, D.No 2-25 Anumallipeta, Desaipeta, Vetapalem, Bapatla Dist. My Passport bearing No: P5056536 lost by me on 09.03.2025 while i am travelling by auto from vetapalem to jandrapet. If any one found contact
✆ 99515 38099

కాలువ కట్ట మట్టి మాయం చేస్తున్నారు

చక్రాయపాలెంలో యథేచ్ఛగా దందా

కాలువ కట్ట వద్ద మట్టి తవ్వగా ఏర్పడిన గుంత

చక్రాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: చక్రాయపాలెం సమీపంలోని భవనాశి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కాలువ కట్ట మట్టిని స్థానిక నేతలు తవ్వి తరలిస్తున్నారు. గోరంట్ల వద్ద గుండ్లకమ్మ నదికి అడ్డుకట్ట వేసి, 12 కి.మీ. కాలువ ద్వారా నీటిని భవనాశి చెరువుకు తరలించి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేయను న్నారు. దీని ద్వారా పది వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశం. 2008లో జలాశయ నిర్మాణ పనులు ప్రారంభించగా గోరంట్ల నుంచి చక్రాయపాలెం వరకు కాలువ తవ్వారు. 2019 నాటికి 75 శాతం పనులు పూర్తయ్యాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు నిర్మాణంలో పురోగతి లేదు. దీన్ని ఆసరాగా చేసుకుని నాటి నుంచి నేటి వరకు కాలువ కట్ట మట్టిని తవ్వి తరలిస్తున్నారు. … [illegible]

సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన

మార్టూరు, న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని, … [illegible] … ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు … [illegible]

మూల్యాంకనం చేసేవారు నిబంధనలు పాటించాలి

చీరాల, న్యూస్‌టుడే : ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం పరిధిలోని డిగ్రీ మొదటి, రెండో సెమిస్టర్ పరీక్ష పత్రాల మూల్యాంకనం 10న చీరాల ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.మురళి తెలిపారు. మూల్యాంకనానికి హాజరయ్యే అధ్యాపకులు నిబంధనలు పాటించాలన్నారు. ప్రొఫైల్, గుర్తింపు కార్డు, రిలీవింగ్ ధ్రువపత్రంతో 10లోపు హాజరు కావాలని సూచించారు.

సంఘటిత పోరాటాలతో హక్కుల సాధన

చీరాలలో ప్రదర్శన

అద్దంకి రెవెన్యూ కార్యాలయం వద్ద..

అద్దంకి, చీరాల, ఇంకొల్లు, పంగులూరు, మార్టూరు, యద్దనపూడి, మేదరమెట్ల, వేటపాలెం, సంతమాగులూరు, న్యూస్‌టుడే : … [illegible]

ప్రిసైడింగ్ అధికారిగా ఆర్డీవో

చీరాల అర్బన్ : … [illegible]

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మార్టూరు : … [illegible]

నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

జె.పంగులూరు : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్తు అధ్యక్షురాలు … [illegible] … సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో … తెలిపారు. అన్ని శాఖల అధికారులు … హాజరుకావాలని కోరారు.

యువకుడి అనుమానాస్పద మృతిపై ఫిర్యాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే : … [illegible]





(c) eenadu

- సీఎం ఆదేశించినా పడని ముందడుగు
- అధికారులు చొరవ చూపితే మెండుగా ఉపాధి, ఆదాయం

పర్యాటక ప్రగతి ఇంతేనా!

తూపిలిపాలెం బీచ్

ఈనాడు, చిత్తూరు, తిరుపతి: ఆరోగ్యం(హెల్తీ), సంపద(వెల్తీ), సంతోష (హ్యాపీ) సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ చెబుతున్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇటీవల కుప్పం పర్యటనలోనూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఆచరణలో మాత్రం ముందడుగు పడటం లేదు. పర్యాటక శాఖ రూపొందించిన ప్రణాళికలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా ఈ రంగంపై దృష్టి పెట్టి పనులు వేగవంతమయ్యేలా చొరవ చూపితే రెండు జిల్లాలకు పర్యాటకులు పోటెత్తుతారు. ప్రభుత్వానికీ ఆదాయం వస్తుంది.

మల్లెమడుగులో జల క్రీడలెప్పుడు?

జిల్లాలో పారిశ్రామిక రంగం తర్వాత పర్యాటకం నుంచే రాబడి ఉంటుంది. ఏటా కోట్లాది మంది తిరుమలను సందర్శిస్తున్నందున వీరిలో కొందరినైనా జిల్లాలో మూడు నాలుగు రోజులు ఉండేలా చూస్తే స్థానికులకు ఉపాధి, ఆదాయమూ లభిస్తుంది. ఈ నేపథ్యంలోనే రేణిగుంట మండలం మల్లెమడుగు రిజర్వాయర్ సమీపంలో 99 ఎకరాల్లో రిసార్ట్, వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. జలాశయంలో జల క్రీడలు నిర్వహించాలని భావిస్తున్నారు. ఏడాదిగా దీనిపై ఎలాంటి పురోగతి లేదు. తూపిలిపాలెం బీచ్ వద్ద సైతం 20 ఎకరాల్లో రిసార్ట్ నిర్మించాలని యోచించారు. వైకాపా హయాంలోనే దాదాపు 16 ఎకరాలు భూసేకరణ చేశారు. నేటికీ పనులు మాత్రం మొదలు కాలేదు.

కైగల్‌లో బోటింగ్ ఎక్కడ?

బైరెడ్డిపల్లె మండలం కైగల్ జలపాతానికి జిల్లాతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ కనీస సదుపాయాలు లేవు. భూసేకరణ చేసి అతిథిగృహాలు, బోటింగ్ సౌకర్యం కల్పిస్తామని పలుమార్లు ప్రకటించారు. ఇది కూడా ముందుకు సాగడం లేదు. చౌడేపల్లె మండలంలోని బోయకొండనూ అభివృద్ధి చేస్తే పుంగనూరు నియోజకవర్గం పర్యాటకంగా పురోగమిస్తుంది. ఈ ప్రాంతానికి కారవాన్ కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపారు. అధికారులు వీటన్నింటిపై సమీక్షించి సమస్యలు పరిష్కరించి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తే ఎంతో మేలు జరుగుతుంది.

ప్రకటనలకే కంగుంది, మల్లప్పకొండ ప్రగతి

కుప్పం నియోజకవర్గాన్ని పర్యాటక హబ్‌గా మార్చాలని సీఎం నారా చంద్రబాబు ఆదేశించారు. కుప్పంలో కంగుంది కోట, గుడుపల్లెలో మల్లప్పకొండను సాహస క్రీడల కేంద్రంగా తయారు చేయాలన్నారు. 2014-19 మధ్య రామకుప్పం మండలం ననియాలలో ఎకో టూరిజం పనులు చేపట్టారు. వీటి పురోగతి కరవైంది. పెనుమూరులోని పులిగుండుకు రోప్‌వే వేసి పర్యాటకులను రప్పిస్తామన్నారు. అదీ కాలేదు. ఈ సదుపాయాలు అందుబాటులోకొస్తే అధికసంఖ్యలో యువత రానున్నారు.

తలకోనలో ట్రెక్కింగ్, ఎకో టూరిజం

యర్రావారిపాళెంలో తలకోన సందర్శనకు కారవాన్ సౌకర్యం కల్పించాలనే ప్రతిపాదన ఉంది. ట్రెక్కింగ్, ఎకో టూరిజానికీ అనువుగా ఉంటుందని ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తారని అనుకున్నా ఇప్పటికీ ఎలాంటి కదలిక లేదు. మామండూరు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలూ అలానే ఉన్నాయి. పిచ్చాటూరు మండలంలోని అరణియార్ ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడ్డా మధ్యలోనే ఆగాయి.

రైతుల అభిప్రాయాలు వింటున్న జేసీ విద్యాధరి

రైతుల సహకారంతో అభివృద్ధి వేగవంతం

గుడుపల్లె: కాలానుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగించడంలో రైతులు సహకరించాలని జేసీ విద్యాధరి అన్నారు. స్థానిక శ్రీ ప్రసన్న రాఘ్లగణపయ్య ఆలయం ఆవరణలో భూసేకరణ-భూయజమానుల అభిప్రాయంపై సమావేశం బుధవారం నిర్వహించారు. ఆర్డీవో శ్రీనివాసరాజు, తహసీల్దారు సీతారాం, నాయకులు బాబునాయుడు, చంద్ర, గోవిందు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

హెలిప్యాడ్ వద్ద శ్రేణులకు జగన్ అభివాదం

మద్దతో బూటకం.. పరామర్శో నాటకం

నిబంధనలు అతిక్రమించి.. ఆంక్షలు ఉల్లంఘించి | **వైకాపా అధినేత జగన్ పర్యటన తీరిది**

ఈనాడు, చిత్తూరు; న్యూస్‌టుడే, బంగారుపాళ్యం, చిత్తూరు నేరవార్తలు, పూతలపట్టు, తవణంపల్లె: తోతాపురి మామిడి రైతుల పరామర్శ పేరిట వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళ్యం పర్యటనను బల ప్రదర్శనగా మార్చారు. రైతులకు ఎక్కడా భరోసా కల్పించలేదు. పోలీసుల ఆంక్షలు అతిక్రమించి మంది పర్యటనకు అనుమతులు తెచ్చుకున్న వైకాపా నేతలు.. జగన్ హెలికాప్టర్‌లో ఆరగొండ ప్రైవేట్ సమీపంలో హెలిప్యాడ్ చేరుకున్నప్పటి నుంచి పర్యటన ముగిసేవరకు నిబంధనలు ఉల్లంఘించారు.

రోడ్‌షోను తలపించేలా..

హెలిప్యాడ్ నుంచి చిత్తూరు-పలమనేరు హైవేలో నల్లగాంపల్లె ఫ్లైఓవర్ నుంచి మార్కెట్ యార్డు వరకు జగన్ పర్యటన రోడ్‌షోను తలపించింది. కార్యకర్తలను అదుపు చేసేందుకు యత్నించిన పోలీసులపైనే జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నడిచి వెళ్లేందుకు సిద్ధపడ్డారు.

అడుగడుగునా పోలీసుల వైఫల్యం

జగన్ పర్యటనకు దాదాపు 800 మంది పోలీసులు మోహరించినా అడుగడుగునా భద్రతా వైఫల్యం కనిపించింది. ఉదయం 4 గంటల నుంచి 10 గంటల వరకు బంగారుపాళ్యానికి వచ్చే మార్గంలో తనిఖీలు చేసి కొందరిని ఆపారు. నోటీసులు ఇచ్చిన వైకాపా నేతల కొందరిని అనుమతించారు. జగన్ కాన్వాయ్ వెంట ఎస్పీ మణికంఠ ఉండి శాంతి భద్రతలు గాడి తప్పకుండా చూడగా మార్కెట్ యార్డులో ఉన్న పోలీసులు చేతులెత్తేశారు. దాదాపు 5-6వేల మంది కార్యకర్తలను లోపలకు అనుమతించారు. ఒకానొక దశలో వారు వైకాపా అధినేత వచ్చే మండీల దగ్గరకు వెళ్లారు. వారిని నిలువరించేందుకు

నిర్దేశించిన మార్గాన్ని విస్మరించి..

హెలిప్యాడ్ నుంచి నిర్దేశించిన మార్గం 4.8 కి.మీ దూరం ఉండగా.. 5 కి.మీ దూరం చుట్టి మూడు గంటల తరవాత జగన్ చేరుకున్నారు. ఈ వ్యవధిలో.. తొప్పులాట, వైకాపా నాయకుడు విజయానందరెడ్డి కింద పడటం, ఓ ఫొటోగ్రాఫర్‌పై నాయకుల మూకుమ్మడి దాడి, ఎస్పీ-జగన్ వాగ్వాదం తదితర ఘటనలు చోటుచేసుకున్నాయి.

జగన్ కాన్వాయ్ ముందు మామిడికాయలు పోస్తూ..

కాయలు పోయించి.. తొక్కించి..

తిమ్మోజిపల్లె జంక్షన్ వద్ద మామిడి తోటల నుంచి రెండు ట్రాక్టర్ల మామిడి కాయలను రోడ్డుపై పోసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఓ పోలీసుపై పార్టీ కార్యకర్త తిరగబడ్డారు. పోలీసుల కళ్ల ఎదుటే మామిడి కాయలు రోడ్డుపై పోసి తొక్కించారు. రోడ్లను తెచ్చుకోవాల్సి ఉండగా వాటిని మరిచిపోయారు. వైకాపా కార్యకర్తలు తోపులాటలో అడ్డుకోవాల్సి పోయింది పక్కనే ఉండటం కూడా విమర్శలకు తావిచ్చింది.

హెలిప్యాడ్ వద్ద తోపులాటలో కింద పడిపోయిన పోలీసులు, వైకాపా కార్యకర్తలు

అప్పుడు పరదాలు.. ఇప్పుడు బలప్రదర్శనలా!

జగన్ అధికారంలో ఉన్నప్పుడు పరదాలు కట్టుకుని ప్రజల్లోకి వచ్చారని.. అధికారం కోల్పోయిన తర్వాత రైతులకు న్యాయం చేయాలంటూ బలప్రదర్శనలా రోడ్డుపైకి రావడం విడ్డూరమని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

జగన్ పర్యటనపై మూడు కేసుల నమోదు

కుట్రపూరితంగా మామిడి కాయలను కింద పోసిన బంగారుపాళ్యం మండలం తుంబపాలేనికి చెందిన డ్రైవర్లు అక్బర్, ఉదయ్ కుమార్‌తోపాటు దేవేంద్ర అనే వ్యక్తిపై కేసు కట్టారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్ షో, ర్యాలీ నిర్వహించినందుకు మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్, వైకాపా నేతలు కుమారరాజా, పాలేరు రామచంద్రారెడ్డిలపై కేసు నమోదు చేశారు. ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శివకుమార్‌పై జరిగిన దాడికి సంబంధించి గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

పోలీసులతో దురుసు ప్రవర్తన..

పోలీసు అధికారితో విజయానందరెడ్డి వాగ్వాదం

వైకాపా నేతలు కొందరు పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయానందరెడ్డిని పోలీసు అధికారి అడ్డుకున్నారని చాలా దురుసుగా ప్రవర్తించారు. చిత్తూరుకు చెందిన కానిస్టేబుల్ రాజశేఖర్ విధి నిర్వహణలో అస్వస్థతకు గురయ్యాడు.

రూ.కోటి మేర స్తంభించిన వ్యాపారం

జగన్ పర్యటన నేపథ్యంలో బంగారుపాళ్యం మార్కెట్‌యార్డు, ర్యాంపుల వద్ద సుమారు రూ.కోటి విలువ జేసే మామిడి కాయల వ్యాపారం స్తంభించింది. టేబుల్ రకం కాయలు 70 టన్నులు(రూ.14 లక్షలు), ర్యాంపుల వద్ద, మండీల్లో తోతాపురి 400 టన్నుల మేర కాయలు(రూ.48 లక్షలు) కొనుగోలు జరగలేదు. తవణంపల్లె, పలమనేరు, కుప్పం, పుంగనూరు, చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గాల పరిధిలో గుజ్జు పరిశ్రమలకు తరలించాల్సిన కాయలు(వాహనాల్లోనే) ట్రాఫిక్ స్తంభించడంతో అలానే రోడ్లపై నిలిచిపోయాయి.

తోతాపురి ధర విషయంలో ఇబ్బంది లేకుండా చేశాం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'గతేడాది తోతాపురి మామిడి దిగుబడి 2.50 లక్షల టన్నులు. ఈ ఏడాది ఏకంగా 6.50 లక్షల టన్నులు వచ్చింది. అయినా ధర విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేసింది' అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు.. రైతులకు అండగా ఉండి మద్దతు ధర ప్రకటించారన్నారు. కిలోకు రూ.4 చొప్పున ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకం ఇస్తున్నామని చెప్పారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్ర వాటాగా రూ.130 కోట్లు ఇవ్వాలని గత నెలలో కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో మొత్తం 3,08,261 టన్నుల మామిడి కొనుగోళ్లు జరిగాయన్నారు. 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోలు చేశామన్నారు. ర్యాంపు, మండీల ద్వారా 81 వేల టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారని పేర్కొన్నారు.

రైతుసేవా కేంద్రాల్లో.. అన్నదాత సుఖీభవ జాబితా

చిత్తూరు(వ్యవసాయం): అన్నదాత సుఖీభవ అర్హుల జాబితాను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ బుధవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20 వేలు మూడుసార్లు అందజేస్తోందన్నారు. ఈ నెలాఖరులోగా మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు జమ చేయనుందన్నారు. అర్హత ఉండి.. జాబితాలో పేరు లేనట్లయితే రైతు సేవా కేంద్రం సిబ్బందిచే గ్రీవెన్స్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదును ఈ నెల 13వ తేదీ లోగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకానికి ఆధార్ తప్పుగా నమోదు, ఒక ఆధార్‌కు రెండు మూడు పట్టాదారు పుస్తకాల అనుసంధానం, ఆధార్ అనుసంధానం కాకపోవడం తదితర సమస్యలు ఉన్నవారు తహసీల్దార్‌ను సంప్రదించి వెబ్‌ల్యాండ్‌లో సరిచేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలన్నారు.

పుట్టేవన్నీ.. పాలిచ్చే పెయ్యలే



- రూ.150కే మేలు జాతి వీర్యం
- 43,600 ఇంజెక్షన్లు వేయడమే లక్ష్యం

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: పాడిరైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మేలుజాతి పశు సంతతి అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళిక చేపట్టింది. మేలు జాతి పెయ్య దూడలు జన్మించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

జిల్లాలో 5.40 లక్షల పాడి పశువులు ఉన్నాయి. వీటికి పరీక్షలు నిర్వహించి వీర్యాన్ని ఎక్కిస్తున్నారు. సాధారణంగా 50 శాతం మగ దూడలు జన్మిస్తాయి. మేలు జాతి వీర్యాన్ని వినియోగిస్తే 90 శాతం పెయ్య దూడలు జన్మించే అవకాశం ఉంది. దీనిపై పశువైద్య సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 43,600 ఇంజెక్షన్లు వేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

స్వర్ణాంధ్రలో భాగంగా..

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో ప్రభుత్వం ఆడ పెయ్య దూడల సంతతిని పెంచాలని నిర్ణయించింది. ఈ క్రమంలో నూతన సాంకేతికతతో ఏటా 15 శాతం పాల దిగుబడి పెంచాలని పశుసంవర్ధక శాఖకు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి అన్ని పశువైద్య కేంద్రాల్లో మేలు జాతి వీర్యాన్ని ఉంచింది. మేలు జాతి పెయ్యల వృద్ధికి రూ.150కే వీర్యాన్ని అందిస్తోంది.

కుప్పంలో ఉచితం..

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పెయ్య దూడల ఇంజెక్షన్ ఉచితంగా వేయనున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ నియోజకవర్గంలో 35 వేల ఇంజెక్షన్లు వేయాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించింది.

సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలోని పాడి రైతులు మేలు జాతి వీర్యాన్ని పాడి పశువులకు వేయించుకోవాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దీనిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నాం. – అబ్దుల్ ఆరిఫ్, ఇన్‌ఛార్జి జేడీ, పశుసంవర్ధక శాఖ

జిల్లాలో పశుసంపద వివరాలిలా..	పశువులు: 5.40 లక్షలు	గేదెలు: 5,100

ఐఐటీలో ఆహారశుద్ధి కేంద్రం

ఐఐటీలో సిద్ధమైన ఆహార శుద్ధి కేంద్రం

- రూ.3 కోట్లతో ఏర్పాటు..
- 13న ప్రారంభించనున్న కేంద్ర మంత్రి

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ అందుబాటులోకి రానుంది. కూటమి ప్రభుత్వం రాగానే కేంద్రం.. రాష్ట్రానికి మూడు యూనిట్లు కేటాయించింది. అందులో ఐఐటీలో రూ.3 కోట్లతో ఓ యూనిట్ స్థాపించి మొదటగా అందుబాటులోకి తీసుకురానున్నారు. కేంద్రం నిర్మాణ పనులు పూర్తికావడంతో ఈ నెల 13న కేంద్ర మంత్రి చీరాగ్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నారు. ఈ కేంద్రం స్థానిక రైతులకు దన్నుగా ఉండనుంది.

గుజ్జు తయారీకి శ్రీకారం

ఇంక్యుబేషన్ కేంద్రంలో మామిడి, టమాటా గుజ్జుతో పాటు నిమ్మ పండ్లు ఎండబెట్టడం, రసాలతో నన్నారి వంటి జ్యూస్‌లు తయారు చేస్తారు. డ్రాగన్‌ఫ్రూట్స్, అంజీర, సపోటా, జామ పండ్ల గుజ్జును తయారీ చేసి రైతులు విక్రయించుకునేందుకు వీలుగా మారుస్తారు. రోజుకు 20 టన్నుల పండ్లు నుంచి పది టన్నుల గుజ్జు తయారు చేసే సామర్థ్యంతో యంత్రాలు బిగించారు.

స్వస్త్ర బ్రాండ్‌తో మార్కెట్‌లోకి

ఇక్కడి ఉత్పత్తులను ఐఐటీ ఆధ్వర్యంలో స్వస్త్ర బ్రాండ్‌తో మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. మొదట రైతులు సొంతంగా బ్రాండ్లు ఏర్పాటు చేసుకుంటే వారికే ప్రాధాన్యం ఇస్తారు. అదే విధంగా పలు పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకుని రైతులకు అధిక ఆదాయం వచ్చేలా చూస్తారు. ఇది రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఐఐటీ ఆచార్యులు అభిప్రాయపడ్డారు. మరిన్ని సేవలు సైతం అందిస్తామని పేర్కొన్నారు.

కేంద్రంలోని యంత్రాలు

చిన్నారులకు సకాలంలో వైద్యసేవలే లక్ష్యం

జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రం ప్రారంభంలో ఎంపీ దగ్గుమళ్ల

అంబులెన్సు ప్రారంభిస్తున్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పక్కనే కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: చిన్నపిల్లల్లో వ్యాధులు గుర్తించి సకాలంలో చికిత్స అందించడమే జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రం (డీఈఐసీ) లక్ష్యమని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు. చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలోని ఈ కేంద్రాన్ని ఆయన కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే జగన్మోహన్‌లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ఈ కేంద్రంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు, దంత వైద్యులు, శ్రవణ, వాక్కు చికిత్స, శారీరక థెరపీ, కంటి వైద్య నిపుణులు, క్లినికల్ సైకాలజిస్టు అందుబాటులో ఉండి 30 రకాల అనారోగ్య సమస్యలకు స్క్రీనింగ్ చేసి చికిత్స అందిస్తారని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో రూ.178.21 లక్షలతో ఈ కేంద్రం ప్రారంభించామని, పిల్లల్లో ఐదు శాతం మంది నడవలేక, మాట్లాడలేక, మానసిక, శారీరక ఎదుగుదల లేక, ఇతర సమస్యలతో పుడుతుంటారని, వారికి ఈ కేంద్రంలో సంపూర్ణ చికిత్స అందిస్తామన్నారు. అనంతరం అంబులెన్సు ప్రారంభించారు. డీఎంహెచ్‌వో సుధారాణి, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత పాల్గొన్నారు.

వరసిద్ధుడి క్షీరాభిషేకానికి విరిగిన పాలు

గుత్తేదారుపై చర్యలు: ఈవో

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామికి జరిగే క్షీరాభిషేకంలో భక్తులకు గుత్తేదారుడు విరిగిన పాలు సరఫరా చేయడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వామివారికి ఉదయం, సాయంత్రం క్షీరాభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. అభిషేకానికి అవసరమైన పాలను గుత్తేదారుడు సరఫరా చేసేలా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. బుధవారం సాయంత్రం జరిగిన క్షీరాభిషేకానికి గుత్తేదారు విరిగిన పాలను భక్తులకు అందజేయడంతో వారు గమనించి అతడితో వాగ్వాదానికి దిగారు. దీంతో అతడు వాటిని వెనక్కి తీసుకుని వేరేవాటిని అందించారు. భక్తులు గుత్తేదారుపై బహిరంగంగా చేసిన ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. పాలు సరఫరా చేసే గుత్తేదారు లీజు రద్దు చేసి అతడిపై చర్యలు తీసుకుంటామని ఈవో పెంచల కిషోర్ పేర్కొన్నారు. గురువారం నుంచి ఆలయం తరఫునే భక్తులకు పాలు అందజేస్తామన్నారు.

రండి.. రండి.. దయచేయండి

మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని గురువారం నిర్వహించ నున్న నేపథ్యంలో తల్లిదండ్రులకు ఆహ్వానం పలికేలా బుధవారం కార్వేటినగరం మండలం డీఎం పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇలా ప్రదర్శన నిర్వహించారు.
- న్యూస్‌టుడే, కార్వేటినగరం

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

పాఠాలు.. పరికరాలు అక్కడే

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లె బాలికోన్నత పాఠశాలలో నాడు-నేడు నిర్మాణ పనులు పూర్తికాక విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. తరగతి గదులు సరిపడక.. ఒకే గదిలో నిరుపయోగంగా ఉన్న సామగ్రి మధ్యలో పాఠాలు నేర్చుకుంటున్నారు. ఇక్కడ 6 నుంచి 10వ తరగతి వరకు 250 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు రెండో దశలో 5 అదనపు తరగతి గదులు.. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కింద 5 అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నా పూర్తి చేయకుండా వదిలేయడంతో విద్యార్థినులు ఉరుస్తున్న ఇరుకు గదుల్లో విద్యాభ్యాసం సాగించాల్సి వస్తోంది. 25 మంది విద్యార్థినులు చదువుకునే తరగతి గదిలో శుద్ధజలం ప్లాంటుతో పాటు టీవీ, బీరువాలు, బల్లలు, ఇతర విద్యాసామగ్రి అందులోనే నిల్వ చేశారు. విద్యార్థినులు మధ్యాహ్న భోజన సమయంలో కుళాయి నీటిని పట్టుకుని దాహం తీర్చుకోవాల్సి వస్తోంది. ఈ విషయమై హెచ్ఎం దేశమ్మను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా నాడు-నేడు భవన నిర్మాణాలు పూర్తికాగానే అన్ని వినియోగంలోకి తెస్తామన్నారు.

విద్యార్థినుల పక్కన అలంకారప్రాయంగా శుద్ధజలం ప్లాంటు, సామగ్రి

అంగన్‌వాడీ టీచరు బ్యాంకు ఖాతాలో నగదు మాయం

ఫిర్యాదు చూపుతున్న బాధితురాలు మునీంద్ర

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: తన చరవాణిలో వాట్సప్‌నకు పీఎం కిసాన్ పేరుతో వచ్చిన మెసేజ్‌ను ఓపెన్ చేసినందుకు ఓ అంగన్‌వాడీ టీచరు బ్యాంకు ఖాతాలో ఏకంగా రూ.4 లక్షలు మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కుప్పం మండలం వానగుట్టపల్లిలో అంగన్‌వాడీ టీచరుగా పనిచేస్తున్న మునీంద్ర చరవాణిలో వాట్సప్‌నకు గత నెల 30న పీఎం కిసాన్ పేరుతో మెసేజ్ వచ్చింది. దీన్ని పొరపాటున ఓపెన్ చేయగా.. అంతలోనే ఆమె ఫోన్ మోరాయించింది. జీతం డబ్బులు డ్రా చేసుకునేందుకు బుధవారం కుప్పంలోని ఓ బ్యాంకుకు వెళ్లగా.. అక్కడ పరిశీలించిన సిబ్బంది ఖాతాలో నగదు లేదన్నారు. లావాదేవీలను పరిశీలించగా... తనకు తెలియకుండానే ఖాతాలో పొదుపు చేసుకున్న డబ్బులతోపాటు రెండు నెలల జీతం సుమారు రూ.4 లక్షలకుపైగా మాయమైనట్లు ఆమె కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అపోలో వైద్యులను సంప్రదించండి
Apollo HOSPITALS
న్యూరో క్లినిక్ @ తిరుపతి
తేది: ఆదివారం, 13 జులై 2025
సమయం: ఉ.10.00 - మ.1.30 వరకు.
అపోలో క్లినిక్ # 19-9-29/2ఎ, తిరుచానూర్ రోడ్, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి

డా. ఎం. బాలమురుగన్
DNB (న్యూరో సర్జరీ), FNS (జపాన్)
FNS (ఆస్ట్రేలియా), FAANS (USA)
సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్
మీకు ఈ దిగువ లక్షణాలు ఉన్నట్లయితే, మా వైద్యనిపుణుని సంప్రదించండి:
- మూర్ఛ
- మెదడులో కణుతులు
- సెరిబ్రల్ స్ట్రోక్
- వెన్నునొప్పి
- మెడనొప్పి
- ముఖ భాగంలో నొప్పి
- వంగని వెన్నుపూస & ఇతర నాడీ సంబంధ సమస్యలు
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 73581 00952 / 94911 39025 / 99854 22583
ఖచితత్వంతో కూడిన రోబోట్ శస్త్రచికిత్సా నైపుణ్యం.
తక్కువ నొప్పి & త్వరగా కోలుకోవడం
దిగువ తెలిపిన వాటికి రోబోటిక్ శస్త్రచికిత్సలు
హృదయసంబంధమైనవి | మోకాలి మార్పిడి/ వెన్నుముక సంబంధమైనవి | జీర్ణాశయ సంబంధమైనవి | తల & మెడ | మూత్రపిండ సంబంధమైనవి | పెద్దప్రేగు సంబంధమైనవి | గైనకాలజీ | పీడియాట్రిక్ | ఆంకాలజీ
15000+ రొబోటిక్ శస్త్రచికిత్సలు చేయబడినవి
మరిన్ని వివరాలకు సంప్రదించండి: 72999 42572

(c) eenadu

20 టన్నుల కూరగాయలతో శాకంబరి అలంకారం

సిద్ధం చేసిన కూరగాయలు

కాణిపాకం: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, అనుబంధ ఆలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయంలోని అమ్మవారికి ఇరవై టన్నుల కూరగాయలతో గురువారం శాకంబరి అలంకారం చేయనున్నట్లు ఈవో పెంచల కిషోర్ బుధవారం తెలిపారు. అవసరమైన కూరగాయలను పలమనేరు, కర్ణాటక రాష్ట్రం బెంగళూరు, వడ్డిపల్లె, కోలారు, ముల్‌బాగళ్, తమిళనాడు రాష్ట్రం హోసూరు ప్రాంతాల్లోని కూరగాయల మార్కెట్ యాజమాన్యం భక్తితో ఉచితంగా అందజేశారని చెప్పారు. ఈ మేరకు కార్మికులు అలంకారాలు చేయడంలో నిమగ్నమయ్యారన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: ఎలాంటి టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 78,320 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.66 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

పీఎం సూర్యఘర్‌కు ఉదారంగా రుణాలివ్వండి

బ్యాంకు అధికారులు, ఇంజినీర్లతో సమీక్షిస్తున్న ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్

చిత్తూరు (మిట్టూరు): పీఎం సూర్యఘర్ పథకం దరఖాస్తుదారులకు ఉదారంగా రుణాలు అందజేయాలని విద్యుత్తు సంస్థ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక ఎస్ఈ కార్యాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) అధికారులతో బుధవారం సమావేశమయ్యారు. ఈ పథకం కింద ఇంటిపై సౌర ఫలకాలు ఏర్పాటుకు రాయితీ అందజేస్తున్నామని, మిగిలిన నగదు రుణాల రూపంలో బ్యాంకులు అధిక సహకారం అందించాలన్నారు. జిల్లాలో ఈ పథకానికి 7,100 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు 370 గృహాలకే సౌర ఫలకాలు ఏర్పాటు చేశామన్నారు. ఆ లబ్ధిదారులకే రుణాలు మంజూరు చేసేందుకు ఎస్బీఐ అధికారులు సానుకూలంగా ఉన్నారని ఎస్ఈ తెలిపారు. సమావేశంలో విద్యుత్తుశాఖ సాంకేతిక విభాగం ఈఈ జగదీశ్వరరెడ్డి, బ్యాంకు అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కార్మిక హక్కులు హరించేలా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దుచేయాలని ఏఐపీఈయూ పోస్ట్‌మెన్, ఎంటీఎస్ యూనియన్ చిత్తూరు డివిజన్ కార్యదర్శి రామమూర్తి డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం చిత్తూరులోని తపాలా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌పీఎస్, యూపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని, టార్గెట్ పేరిట ఉద్యోగులను వేధింపులు ఆపాలన్నారు. కారుణ్య నియామకాలపై ఐదు శాతం సీలింగ్ ఎత్తివేయాలని, కంటింజెంట్/జీడీఎస్ ఉద్యోగుల సర్వీసుల్ని క్రమబద్ధీకరించాలన్నారు. ధర్నాలో నాయకులు భాస్కర్, మహదేవన్, సర్దార్, ప్రసాద్, సుధాకర్, చక్రవర్తి పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న తపాలా కార్మిక సంఘాల నాయకులు

శిలగానే.. మిగిలి దుఃఖిస్తోంది

- తితిదే కళాశాలలో ఆగిన విగ్రహాల తయారీ
- మూడు మాసాలుగా ఎదురుచూపులు

తితిదే ఆధ్వర్యంలోని శిల్ప తయారీ కేంద్రం

తితిదే పరిధిలో విగ్రహాల తయారీ మందగించింది. కపిలతీర్థం- అలిపిరి రహదారిలోని శిల్ప కళాశాల అనాదిగా ఎన్నో ఆలయాల విగ్రహాల ప్రతిష్ఠలో కీలకభూమిక పోషిస్తోంది. ఇక్కడి నుంచి విగ్రహాలు కావాలని తీసుకెళ్లే వారిసంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. అయితే గత ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం.. ప్రస్తుత అధికారుల తీరుతో తయారీ నెమ్మదించిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మూడు మాసాలుగా సరిపడా కృష్ణశిలల కొరత నెలకొనడంతో అవసరార్థులు ప్రదక్షిణలు చేస్తున్నారు. **న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)**

తితిదే ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాల్లో నూతన ఆలయాల నిర్మాణం, విగ్రహాల సరఫరా ఒకటి. ఎవరైనా విగ్రహాలు కావాలని అడిగితే 75% రాయితీపై అందిస్తోంది. హరిజన, గిరిజనవాడల్లో ఆలయాలు ఉంటే పూర్తిగా ఉచితం. ఏటా 1,200 నుంచి 1,500 విగ్రహాల వరకు తితిదే శిల్ప కళాశాలలో విగ్రహాలు ప్రాణం పోసుకుంటున్నాయి. కళాశాలలో చదివిన విద్యార్థులు ఇక్కడే వాటి తయారీలో పాలుపంచుకుంటూ ఉపాధి పొందుతున్నారు.

ఎక్కడపడితే అక్కడ ఉన్న చిన్న విగ్రహాలు

కృష్ణ శిలలకు డిమాండు

విగ్రహాల తయారీకి కృష్ణశిలలు ప్రసిద్ధి. పేరెన్నికగల ఈ శిలలు కంచికి 28 కి.మీ. దూరంలోని మూడు గ్రామాల్లో దొరుకుతాయి. తిరుచ్చి సమీప పరిసరాల్లో లభిస్తాయి. తితిదేకు ఏటా తొమ్మిదివేల చదరపు అడుగుల శిలలు అవసరం కావడంతో వాటి సరఫరా కోసం టెండర్లు పిలుస్తుంది. చదరపు అడుగు మార్కెట్లో రూ.800-1,200 వరకు ఉంది.

సకాలంలో అందించలేక..

గత ప్రభుత్వంలో సరైన సమయానికి విగ్రహాలు అందించలేకపోవడంతో 600 నుంచి 800 విగ్రహాలు కళాశాలకే పరిమితం అయినట్లు సమాచారం. దీంతో వాటిని దేవస్థానం అధికారులే అవసరం ఉన్న చోటుకు తరలించాల్సి వచ్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం డిమాండు ఉన్నా 75% వరకు విగ్రహాలు మాత్రమే అందించగలుగుతున్నట్లు అధికారులు, శిల్పులు చెబుతున్నారు. మరోవైపు ఉచితంగా శిలలు పొందడానికి నిబంధనలు కఠినంగా ఉండటంతో ఆయా ఆలయాల నిర్వాహకులు తమకు విగ్రహాలు సమయానికి అందించలేకపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భూమి కోసం పోరాటం..

టెండర్ల ప్రక్రియ పూర్తయింది

శిల్ప కళాశాల అవసరాలకు రూ.కోటి విలువైన కృష్ణశిలల సరఫరాకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశాం. అగ్రిమెంట్ దశలో ఉంది. త్వరలో శిలల తయారీకి నాణ్యమైన శిలలు అందుబాటులోకి వస్తాయి. ఆవెంటనే విగ్రహాలు తయారు చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- మనోహరం, ఇన్‌ఛార్జి ఎస్ఈ, తితిదే ఇంజినీరింగ్ విభాగం

వంద శాతం హాజరుతో రికార్డు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ చరిత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వంద శాతం హాజరు ఆన్‌లైన్‌లో నమోదు చేసి రికార్డు సృష్టించారని డీఈవో వరలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ ఘనతలో రాష్ట్రంలో జిల్లా ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆర్జేడీ శామ్యూల్ జిల్లా అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారని చెప్పారు. ఇదే శ్రద్ధ, క్రమశిక్షణ భవిష్యత్తులోనూ కొనసాగించాలని కోరారని ఆమె పేర్కొన్నారు.

ప్రాజెక్టు ఫెలో భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(మహిళా వర్సిటీ): శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ, ఆక్సీ-బవర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టులో ప్రాజెక్టు ఫెలో భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య డి.ఎం.మమత తెలిపారు. 'మహిళా వర్సిటీ, ఐఐటీ, ఐఐఆర్, కుప్పం ద్రవిడ వర్సిటీ ప్రాంగణాల్లో బయోడైవర్సిటీ రిజిస్టర్ సృష్టిపొందేలా జీవవైవిధ్య పరిరక్షణ' అత్యంత ప్రాధాన్యత ఇచ్చే అంశంపై ఈ ప్రాజెక్టు ఉంటుందని పేర్కొన్నారు. బీఎస్సీ డిగ్రీ/ బీటెక్/ టెక్నాలజీ కోర్సుల్లో మూడు సంవత్సరాల డిప్లొమా అర్హత ఉన్న మహిళా, పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 19లోపు సెరికల్చర్ విభాగంలో అందజేయాలన్నారు. మరుసటి రోజు మధ్యాహ్నం పద్మావతి భవనం కమిటీ హాల్లో జరిగే ముఖాముఖి హాజరు కావాలని సూచించారు.

అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

మానవహారంగా ఏర్పడిన కార్యకర్తలు

కల్లూరు: అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం నాయకులు సరస్వతి, ప్రేమలత, అలివేలు, ఈశ్వరి పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా నిరసన చేపట్టారు. నాలుగు రోడ్ల కూడలిలో ర్యాలీ చేపట్టి మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దారు జయసింహకు వినతిపత్రం అందజేశారు.

తానా కార్యదర్శిగా సునీల్ పాంత్రా



చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: అమెరికాలో అతి పెద్దదైన ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)లో కీలకమైన కార్యదర్శి పదవికి చిత్తూరు నగరానికి చెందిన సునీల్ పాంత్రా ఎంపికయ్యారు. తానాలో కొన్నేళ్లుగా ఆయన పలు పదవులు నిర్వర్తించారు. అటు అమెరికాలో ఇటు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు వారి కోసం సేవలందించిన వ్యక్తిగా పేరొందారు. ఇటీవల జరిగిన తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎంపికలో తానా పెద్దలు సునీల్ సేవలు గుర్తించి ఆయనకు కార్యదర్శి పదవి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు, జిల్లా వాసులు అభినందనలు తెలియజేశారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన తానా పెద్దలకు సునీల్ కృతజ్ఞతలు తెలిపారు.

గోదాముకు చేరిన 200 కిలోమీటర్ల తీగ

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ జిల్లా గోదాముకు బుధవారం 200 కిలో మీటర్ల మేర కండక్టర్(తీగ) చేరిందని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ బుధవారం తెలిపారు. గోదాములో ప్రస్తుతం నియంత్రికలు, అనుబంధ పరికరాలు, తీగల కొరత లేదని, అవసరానికి అనుగుణంగా అన్నీ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రాధాన్య క్రమంలో వీటిని ఆయా మండలాలకు అందజేస్తున్నామన్నారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	105
రిటైల్	127
లేయర్	112
బ్రాయిలర్	184
బ్రాయిలర్ స్కిన్ లెస్	210
లేయర్ మాంసం	190

పాత ఏకరూప దుస్తుల్లో వచ్చిన విద్యార్థులు

పది శాతం పిల్లలకూ ఏకరూప దుస్తుల్లేవు

అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంఈవో

చౌడేపల్లె ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈవో

చౌడేపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యార్థులకిచ్చిన విద్యామిత్ర కిట్‌లోని దుస్తులను ప్రతి ఒక్కరూ వేసుకుని పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని ఎంఈవో కేశవరెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలకు హాజరయ్యారు. పాఠశాల ప్రారంభమై ఇంకా 10 శాతం పిల్లలు కూడా కొత్త ఏకరూప దుస్తులు, బూట్లు వేసుకురాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం జరగనున్న మెగా పీటీఎం సమావేశానికి ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రిక అందించడం ఉపాధ్యాయుల బాధ్యతన్నారు. హెచ్‌ఎం నాగరాజరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పింఛను అదాలత్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈపీఎస్ 1995 పింఛనుదారుల ఫిర్యాదుల పరిష్కారం నిమిత్తం ఈ నెల 10న ఉదయం 11.30 గంటలకు వెబెక్స్ మీట్ ద్వారా పింఛను అదాలత్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని పీఎఫ్ కమిషనర్ అభిషేక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

'జగన్ పర్యటనతో రైతులకు ఒరిగిందేమీ లేదు'

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్ బంగారుపాళ్యం పర్యటనతో మామిడి రైతులకు ఒరిగిందేమీ లేదని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు మురళీమోహన్, జగన్మోహన్ అన్నారు. తెదేపా జిల్లా కార్యాలయంలో బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు, రైతులను భయభ్రాంతులకు గురిచేసేలా ఆయన పర్యటన సాగిందని, ఉనికి చాటుకునేందుకు పోలీసులపై వైకాపా మూకలను దాడులకు ఉసిగొల్పారన్నారు. కర్ణాటకలో తోతాపురి కిలో రూ.16 రైతులకు చెల్లిస్తున్నారంటూ తప్పుడు సంకేతం ఇచ్చి, మామిడి రైతులను మోసగించడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు రెండు నెలల నుంచి ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి మామిడి రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా గిట్టుబాటు ధరతో పాటు టన్నుకు రూ.4 వేలు ప్రభుత్వం తరఫున రాయితీ ప్రకటించారన్నారు. వైకాపా పాలనలో కొవిడ్ సమయంలో మామిడి ధర పూర్తిగా పతనమైన సందర్భంలో రైతులను పరామర్శించక పోగా, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వారికి రాయితీ ఇవ్వలేదన్నారు. రైతులు పంటలను దైవంగా భావిస్తారని, అలాంటి మామిడి పంటను రోడ్డుపై పడేసి తొక్కించడం ఆయన నైజానికి నిదర్శనమన్నారు. ఒక్క మామిడి రైతుతో గానీ, వ్యాపారితో గానీ, గుజ్జు పరిశ్రమ యజమానితోగానీ ఆయన మాట్లాడలేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానుషం: బంగారుపాళ్యంలో జగన్ పర్యటన చిత్రీకరించేందుకు వెళ్లిన ఓ పత్రిక ఫొటోగ్రాఫర్‌పై వైకాపా అల్లరి మూకల దాడి అమానుషమని ఎమ్మెల్యేలు మురళీమోహన్, జగన్మోహన్, నాయకులు మోహన్‌రాజ్, జయచంద్ర నాయుడు, విజయ్‌కుమార్, ధరణీప్రకాష్ వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు.

15న కలెక్టరేట్ ఎదుట ధర్నా

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ సమస్యలపై ఈ నెల 15న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నామని రాష్ట్ర ప్రభుత్వం పింఛనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ బుధవారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 8వ పే కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, పింఛను వాలిడేషన్ అమెండ్‌మెంట్ రద్దుతో పాటు ఇతర డిమాండ్ల సాధన కోసం ధర్నా చేపట్టనున్నామని ఆయన పేర్కొన్నారు.

విచ్చలవిడిగా చెట్ల నరికివేత


ఓరూరు వద్ద రోడ్డు పక్కన నరికేసిన చెట్టు

విజయపురం, న్యూస్‌టుడే: నాగలాపురం-తిరుత్తణి రోడ్డు మండలంలోని ఆలపాకం పంచాయతీ ఓరూరు వద్ద విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు పచ్చగా ఉన్న పెద్దపెద్ద చెట్లను నరికేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏపీలో కోటి మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గతంలో 29 శాతం ఉన్న పచ్చదనాన్ని ప్రస్తుతం ఉన్న 30.5 శాతానికి గణనీయంగా పెంచి పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని సంకల్పించింది. మరోవైపు విద్యుత్తు శాఖ అధికారులు కొత్త లైన్ల కోసం స్తంభాల ఏర్పాటులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను విచ్చలవిడిగా నరికివేస్తున్నారు. ఇదే రోడ్డులో నింద్ర మండలం తొమ్మిదో కూడలి వద్ద ఉపాధి కూలీలతో చెట్లు నాటుతుంటే మరోవైపున చెట్లు నరికేస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏనుగుల కారిడార్ సందర్శించిన దిల్లీ బృందం

గుడుపల్లె మండలం మల్లప్పకొండలో అటవీ ప్రాంత నమూనా పరిశీలిస్తున్న దిల్లీ బృందం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: తమిళనాడు అడవుల నుంచి తరచూ కుప్పం మీదుగా ఏనుగులు సంచరిస్తున్నాయి. దీనిపై దిల్లీ నుంచి అటవీశాఖ కేంద్ర బృందం స్పందించి త్రిరాష్ట్ర కూడలిలో ఉన్న మల్లప్పకొండతోపాటు ఏనుగులు సంచరించే పలు ప్రాంతాల(కారిడార్)ను బుధవారం పరిశీలించింది. రాష్ట్ర అడిషనల్ పీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, డీఎఫ్‌వో భరణి, స్క్వాడ్ డీఎఫ్‌వో గురుప్రభాకర్, సబ్ డీఎఫ్‌వో వేణుగోపాల్, ఎఫ్ఆర్వో జయశంకర్ ఏనుగుల కారిడార్‌కు సంబంధించిన నమూనాను బృందానికి వివరించారు.

ప్రసన్నకుమార్‌రెడ్డిని అరెస్టు చేయండి

తెలుగు మహిళల నిరసన, పోలీసులకు ఫిర్యాదు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నాయకుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద బుధవారం తెలుగు మహిళ చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షురాలు కార్జాల అరుణ ఆధ్వర్యంలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో సీఐ మహేశ్వర్‌కు ఫిర్యాదు అందజేసి, మహిళా కమిషన్‌కు పంపాలని కోరారు. వారు మాట్లాడుతూ మహిళలను కించపరచడమే వైకాపా పనిగా పెట్టుకుందని, ఆ పార్టీ నాయకుడు జగన్ ఖండించక పోవడం, కట్టడి చేయకపోవడం మహిళలపై వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, సీఎం విజయ, రాణి, వరలక్ష్మి, పలువురు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న తెలుగు మహిళలు

వస్తోంది వర్షా కాలం.. వదిలేస్తే భయానకం

▸ మిట్టూరు నుంచి ఎమ్మెస్సార్ కూడలికి వెళ్లే మార్గంలో ఇలా.. ▸ చింతమానువీధిలో..

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్‌లు

చిత్తూరు నగరంలో మ్యాన్‌హోల్‌లు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. కాలువలు శుభ్రం చేసేందుకు అక్కడక్కడ ఏర్పాటు చేసిన మ్యాన్‌హోళ్ల వద్ద ప్రమాదం పొంచి ఉంది. నగరంలోని మిట్టూరు నుంచి ఎంఎస్ఆర్ కూడలికి వెళ్లే మార్గంలో రాళ్లతో పెద్ద మ్యాన్‌హోల్ తెరిచి ఉంచారు. ఇక్కడ ఏ మాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గల్లంతే. చింతమాను వీధి కూడలి మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్‌కు వేసిన ఇనుప చువ్వలు దెబ్బతిని గోతిగా మారి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్నది వర్షాకాలం.. వీటిని ఇలానే వదిలేస్తే వాహన చోదకులు, పాదచారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. నగరపాలక సంస్థ వీటికి మరమ్మతులు చేయాల్సి ఉంది. **- ఈనాడు, చిత్తూరు**

మామ ముఖంపై మరిగే నూనె పోసిన అల్లుడు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మామ ముఖంపై మరిగే నూనె పోసి అల్లుడు ఉడాయించిన ఘటన బుధవారం చౌడేపల్లె మండలం కొండామర్రిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చౌడేపల్లె మండలం కొండామర్రికి చెందిన వృద్ధుడు నరసింహులు తన కుమార్తె గాయత్రిని అదే గ్రామానికి చెందిన భాస్కర్‌కు ఇచ్చి వివాహం చేశారు. అల్లుడు తరచూ మద్యం తాగి కుటుంబ సభ్యులతో ఘర్షణ పడేవాడు. ఈ నేపథ్యంలో బుధవారం మనవడు విమల్‌ను భాస్కర్ విపరీతంగా కొడుతుంటే అడ్డుపోయిన తాత ముఖంపై మరుగుతున్న నూనెను పోసి ఉడాయించాడు. బాధితుణ్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొ-

▸ నూతనంగా నిర్మించిన షెడ్డు ▸ కృష్ణారెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఉద్యోగ విరమణ.. విద్యా ప్రాంగణ షెడ్డు వితరణ

యాదమరి, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గడ్డం కృష్ణారెడ్డి గత నెలాఖరున ఉద్యోగ విరమణ పొందారు. ఆయన.. పాఠశాల ఆవరణలో రూ.7.5 లక్షలతో సాయి విద్యా ప్రాంగణ షెడ్డు నిర్మించి తనవంతుగా వితరణగా అందజేశారు. బుధవారం ఈ షెడ్డును తన సతీమణితో కలిసి ఆయన ప్రారంభించారు. వారిని ఉపాధ్యాయులు సత్కరించారు. తహసీల్దారు పార్థసారథి, ఎంపీడీవో వేణు, ఎంఈవోలు రుక్మిణి, ప్రసాద్, తెదేపా నాయకుడు అమరనాథనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మక వర్సిటీల్లో పుత్తూరు విద్యార్థికి ఎంబీఏ సీటు

అఖిల్

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పట్టణ ఎన్జీవో కాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు నీలం ప్రభాకర్, అంజలి దంపతుల పెద్ద కుమారుడు అఖిల్ ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో ఎంబీఏ సీటు సాధించాడు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్క్లీ(హాస్ బిజినెస్ స్కూల్), ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ(సెయిడ్ బిజినెస్ స్కూల్) నుంచి ఒకేసారి ఎంబీఏ ప్రవేశాలు లభించాయి. అతడి ప్రతిభకు గుర్తింపుగా రూ.80 లక్షల స్కాలర్‌షిప్ మంజూరైంది. ఈ నెలాఖరున ప్రవేశం తీసుకోనున్నారు. పుత్తూరులో ప్రాథమిక, ఉన్నత విద్య, తమిళనాడులోని తంజావూరులోని ఇంజినీరింగ్ చదివాడు. దిల్లీలోని అశోక యూనివర్సిటీ, ఐస్‌ల్యాండ్ దేశంలో మాస్టర్స్ పూర్తిచేశాడు. చదువుకుంటూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలతో కలిసి లింగ సమానత్వంపై పనిచేస్తున్నారు. ఆయన స్థాపించిన "సెంటర్ ఫర్ జెండర్ అండ్ పాలిటిక్" అనే సౌత్ ఏషియా స్వచ్ఛంద సంస్థ మహిళల రాజకీయ నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా ఏపీ, తెలంగాణలో పనిచేస్తున్నాడు. ప్రభుత్వ విద్యాశాఖల్లో పాలసీ కన్సల్టెంట్‌గా పనిచేసి ఆనంది వేదిక లాంటి కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి నుంచి అవార్డు అందుకున్నాడు. ఐక్యరాజ్యసమితి, అన్ ఉమెన్, జీ-20 అంతర్జాతీయ వేదికలపై భారత యువత తరఫున మహిళా సాధికారత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయాలపై గళాన్ని వినిపించాడు. ఆసియా దేశాల్లో పలు సెమినార్లు, చర్చల్లో పాల్గొని అవార్డులు అందుకున్నారు. తాను రచించిన పుస్తకాన్ని 2023లో ఐస్‌లాండ్ ప్రధాని కార్టిన్ జాకబ్ రిస్డోటిర్‌కి అందజేశారు. మహిళలకు ఎప్పుడూ గౌరవం ఇస్తానని, మహిళలు పురుషుల్లా రాజకీయంగా సమాన హక్కులు పొందే వరకు తమ సంస్థ ద్వారా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- రెండు కార్లు పరస్పరం ఢీ..
- ఇద్దరు న్యాయవాదుల దుర్మరణం


▸ ప్రమాదంలో దెబ్బతిన్న కారు ▸ రాజగోపాల్ ▸ సుబ్రహ్మణ్యం యాదవ్ (పాత చిత్రాలు)

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం ఊటుకూరు సమీపంలో తిరుపతి-కడప జాతీయ రహదారిపై బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు న్యాయవాదులు దుర్మరణం చెందగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. తిరుపతిలోని వాసవి టవర్స్ వద్ద నివాసం ఉంటున్న మాచుపల్లి సుబ్రహ్మణ్యం (64), పీలేరులోని ప్రశాంతినగర్ కాలనీకి చెందిన నూలివీటి రాజగోపాల్ (67) న్యాయవాదులు. ఓ కేసు విషయమై కారులో రాజంపేట న్యాయస్థానంలో వాదనలు వినిపించేందుకు కారులో వచ్చారు. అనంతరం తిరుపతి వెళ్తుండగా మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న మరో కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. మరో కారులో ప్రయాణిస్తున్న వారిలో నంద్యాల జిల్లా రాయచూరు మండలం మంచాలగడ్డకు చెందిన వెంకటేశ్వర రెడ్డి, విజయవర్ధన్‌రెడ్డి, శైలజ, హాసిని, శంకరమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వారు తిరుమలకు వెళ్లి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వెల్లడించారు. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HEALTH & CARE

శ్రీ విష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: Dr. K. కీర్తన గారిచే పురిటి బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి లో కరకంబాడి రోడ్డు లోని గెస్ట్ లైన్ డేస్ హోటల్ వెనుక, రాధేశ్యామ్ అపార్ట్ మెంట్ నందు ఫ్లాట్ నెం: 101, 2500 Sft, ఫుల్ ఫర్నిష్డ్ అమ్మకమునకు కలదు. Cont: 9845458960, 9440310989.

PLOT FOR SALE

GENERAL

నేషనల్ హైవేకి అనుకొని తిరుపతి IIT దగ్గర ఫైనల్ అప్రూవ్డ్ కలిగిన ప్లాట్లు అతి తక్కువ ధరకే ✆ 95027 74175/ 79959 92114.

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీకి ఎదురుగా ఇంటి నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

తిరుపతి, MRపల్లి, ధనలక్ష్మీనగర్‌లో D.No: 23-1-102/16 నెంబర్‌లోని బాలాజీ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు కావలెను. జీతం: 16,000/-. ✆ 89776 07644.

అభ్యుదయ వెల్ఫేర్ సొసైటీ వారి ద్వారా మంగళం నందు అసిస్టెంట్ మెకానిక్స్‌గా పనిచేయుటకు ITI పాసైన వారు వెంటనే కావలెను. Sal+PF+ESI ఉచిత బస్సు. సంప్ర: ✆ 92906 27462, 97045 14590.

తిరుపతిలోని ప్రముఖ కళ్యాణ మండపం నందు పనిచేయుటకు 45 సం॥ల లోపు వయస్సు కలిగిన వాచ్‌మెన్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 93939 29311, 93999 29311.

శ్రీసిటీలో ప్రముఖ MNC చాక్లెట్ తయారీ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్ కావలెను. 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం రూల్ 61A ప్రకారం సేఫ్టీ ఆఫీసర్ నియమించబడును. అర్హత : B.Tech, డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మరియు తగిన అనుభవం కలిగి ఉండవలెను. అర్హత అనుభవాన్ని బట్టి Salary నిర్ణయించబడును. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి అర్హత మరియు అనుభవం గలవారు ఈ క్రింది MAIL IDకి మరియు ఆఫీసు చిరునామాకు BIO-DATA పంపగలరు. bhaskar.rao@mdlz.com. Mondelez India Foods Pvt. Ltd. (Formerly Cadbury India Ltd) 6055, Central Express Way Sector-25, Sri City, Tirupati District. 517646.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

శేషవాహనంపై శ్రీరాముడి విహారం

టి.పుత్తూరులోని శ్రీకోదండ రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీరాముడు శేష వాహనంపై పురవీధుల్లో విహరించారు. సీతారామలక్ష్మణ విగ్రహాలకు తిరుమంజనం, క్షీరాభిషేకం, ఊంజల్ సేవ నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సిద్ధేశ్వర్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.-న్యూస్‌టుడే, తవణంపల్లె

మోటారుకు మరమ్మతు

స్పందనకు వందనం

చీలాపల్లె గ్రామంలో ఆర్వో కేంద్రంలో పనిచేయని మోటారు సమస్యపై సర్పంచి అరుణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి స్పందించారు. దాన్ని బాగుచేసి ప్రజలకు తాగునీరు అందజేశారు.

-న్యూస్‌టుడే, గుడిపాల

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, పాలసముద్రం.. సమస్య: కృష్ణజమ్మాపురం పంచాయతీ బలిజకండ్రిగలోని కాలువ అధ్వానంగా మారింది.
-గ్రామస్థుడు

సమాధానం: వెంటనే మురుగునీరు తొలగింపజేస్తాం.
-జయశంకర్, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, పెనుమూరు.. సమస్య: గుంటూరువాండ్ల ఊరులో కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు.-స్థానికులు

సమాధానం: సమస్య పరిశీలించి వెంటనే మరమ్మతు చేయిస్తాం. -జ్యోతీశ్వరన్, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం.. సమస్య: మిట్టూరు ఎక్స్‌టెన్షన్‌లో డ్రైనేజీ కాలువలు చెత్త, వ్యర్థాలతో పూడిపోయాయి.
-స్థానికులు

సమాధానం: కాలువలో పూడిక తొలగింపజేస్తాం.
-లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ

వాసవి జాగృతి క్లబ్ సభ్యులు

నూతన కార్యవర్గం ఏర్పాటు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: చిత్తూరు వాసవి జాగృతి క్లబ్-ఇంటర్నేషనల్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. స్థానిక బ్రాహ్మణ వీధిలోని నల్లయ్యశెట్టి సత్రంలో కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. జిల్లా గవర్నర్‌గా మనోహర్, కార్యదర్శిగా బాలకిరణ్, కోశాధికారిగా సుకుమార్, చిత్తూరు గోల్డ్ అధ్యక్షుడిగా ద్వారకనాథ్ ప్రమాణస్వీకారం చేశారు. మొదటి సేవా కార్యక్రమంలో భాగంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, శ్రీకృష్ణ, చంద్రశేఖర్‌గుప్తా, నరసింహులు పాల్గొన్నారు.

జనగణనతోపాటు కులగణనా అవసరం

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: జనగణనతో పాటు కులగణనా అవసరమని జనజాగృతి సంస్థ అధ్యక్షుడు చిట్టిబాబు అన్నారు. జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా బుధవారం చిత్తూరులోని సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో జనగణన-కులగణన అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలుగా నిలిచినవారికి బహుమతులు ప్రదానం చేశారు. కులాల వారీగా డిజిటల్ డేటా బేస్ అవసరమని, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనతో కులగణనకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ తిరుకుమరన్, భాజపా నాయకులు రెడ్డిమస్తాన్, సునీల్, హేమంత్, షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ట్రోఫీ అందిస్తున్న ప్రిన్సిపల్ రమేష్‌బాబు

వేగనిరోధకం..

ప్రయాణం నరకం

◆ పైప్‌లైన్లు పూడ్చడానికని సాకు
◆ ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకం

గంగనపల్లిలో రోడ్డుపై వేగ నిరోధకం

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

చిత్తూరు నగరంలోని వీధుల్లో వాహనాల ప్రయాణం నరకంగా మారింది.. ముఖ్యంగా ద్విచక్ర వాహనాల ప్రయాణం ప్రజలకు కొత్త సమస్యలు తెచ్చిపెడుతోంది.. ప్రతి పది అడుగులకు ఒక వేగ నిరోధకం తరహా నిర్మాణాలు రోడ్డుపై ఉండటంతో తిప్పలు తప్పడం లేదు.. ఓ వీధి నుంచి ప్రధాన రహదారికి చేరుకోవాలంటే వాహన చోదకులు ఆపసోపాలు పడుతున్నారు.. కుళాయి కనెక్షన్ల కోసం ఇష్టానుసారంగా రోడ్డుకు అడ్డంగా తవ్వేస్తుండటం ప్రధాన కారణం.

నగరంలోని 50 డివిజన్లలో 2.2 లక్షల మంది జనాభా ఉన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు, పించనర్లు రోజువారీ కార్యకలాపాల కోసం వాహనాల్లో తిరగడం పరిపాటి. నగర వీధుల్లో వాహనాలు నడపడం పెద్ద సమస్యగా పరిణమించింది. రోడ్లపై ప్రతి పది అడుగులకో వేగ నిరోధకం నిర్మిస్తుండటంతో ప్రయాణం సాఫీగా జరగని దుస్థితి. నగర పాలక సంస్థ ఇళ్లకు మంజూరు చేసే కుళాయి కనెక్షన్లకు పైప్‌లైన్లు పూడ్చడానికి రోడ్డుకు అడ్డంగా కాలువ పరిమాణంలో తవ్వేయడం ఇందుకు కారణం. తవ్విన అనంతరం వాటిని పూడ్చేసి రోడ్డుపై అరడుగు నుంచి ఒక అడుగు ఎత్తులో సిమెంటుతో నిర్మిస్తుండటంతో అవికాస్తా వేగ నిరోధకాల్లా మారిపోతున్నాయి. ఇలాంటివి నగరంలోని అన్ని వీధుల్లోనూ పది అడుగులకు ఒకటి ఉంటోంది. ఫలితంగా ఈ రోడ్లలో ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో ప్రయాణించడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మరోవైపు ప్రయాణం సాఫీగా సాగడానికి అనువైన రోడ్డు నిర్మాణాలు నగరంలో పూర్తిగా లేవు.

నగరంలో దాదాపు 350కిపైగా వీధులు ఉండగా ఇక్కడ 79 కి.మీ వరకు సీసీరోడ్లు, 50 కి.మీ బీటీ రోడ్లు, 30 కి.మీ డబ్ల్యూబీఎం రోడ్లు ఉన్నాయి. ఈ రోడ్లలో ఇలాంటి వేగనిరోధక నిర్మాణాల సమస్యలు ఎక్కువగానే ఉన్నాయి. ప్రస్తుతం నగరంలో 40వేలకు పైగా ఇళ్లకు కుళాయి కనెక్షన్లకు ఉండగా వీటిని ప్రధాన పైప్‌లైన్ల నుంచి ఇళ్లకు అనుసంధానం చేయడానికి రోడ్లపై అడ్డంగా తవ్వేస్తున్నారు. మరోవైపు కుళాయి కనెక్షన్లకు రోడ్డును ఎలాపడితే అలా తవ్వడానికి నిబంధనలు ఒప్పుకోకున్నా నగరపాలక నీటి విభాగం సిబ్బంది ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. కుళాయి కనెక్షన్ల కోసం పైప్‌లైన్లు పూడ్చాక రోడ్డుపై ఎగుడుదిగుడుగా కాక గతంలో ఎలా ఉందో అలానే సమాంతరంగా నిర్మించాల్సి ఉన్నా.. ఇందుకు విరుద్ధంగా రోడ్లు తవ్వేస్తున్నారు.

ప్రభుత్వాసుపత్రి వెనుక వీధిలో..

అనుమతి తప్పనిసరి..

కుళాయి కనెక్షన్లకు అవసరమయ్యే పైప్‌లైన్లు పూడ్చటానికి రోడ్డుకు అడ్డంగా తవ్వాల్సి వస్తే నగరపాలక సంస్థ నుంచి అనుమతి పొందాలి. అనంతరం రోడ్డు తవ్వితే మునుపటిలానే రోడ్డుకు సమాంతరంగా సిమెంటు వేసి కప్పేయాలి.
– వెంకట్రామిరెడ్డి, ఎంఈ, నగరపాలక సంస్థ

పల్లెలు పరిశుభ్రంగా ఉండాలి

గుడిపాల, న్యూస్‌టుడే: పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృంద అధికారి దామోదరం సూచించారు. కృష్ణజిమ్మాపురం గ్రామంలో పారిశుద్ధ్యం తదితరాలను ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఆపై ఇళ్లలోని మరుగుదొడ్ల నిర్వహణపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ, పీహెచ్‌సీ, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ, కంపోస్టు తయారీ కేంద్రానికి వెళ్లి అక్కడ తడి, పొడి చెత్త నిర్వహణ, ఎరువుల తయారీ, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. ఏవో కుమార్, స్థానిక సర్పంచి సంపూర్ణ, ఉప సర్పంచి దేవరాజులు, ఎమ్మార్పీ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేసుకుంటున్న కేంద్ర బృంద సభ్యులు

నీటి వృథా పట్టించుకోరా?

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల వద్ద నీటి కొళాయిలు దెబ్బతిని నీరు వృథా అవుతోంది. వారం రోజుల నుంచి ఏకధాటిగా నీరు పోతున్నా ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి వసతికి ఏర్పాటు చేసిన తొట్టి నిండి పొంగి పొర్లుతుండటంతో ఈ ప్రాంతం బురదమయంగా మారి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.
- న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

సింగిల్‌విండో ఛైర్మన్ల నియామకం

విజయపురం, న్యూస్‌టుడే: కోసలనగరం సింగిల్ విండో ఛైర్మన్‌గా బాబుయాదవ్, సభ్యులుగా వరదరాజులు, మురళిని నియమించారు. అగరం రామకృష్ణ సింగిల్‌విండో ఛైర్మన్‌గా బాబునాయుడు, సభ్యులుగా రామయ్య నాయుడు, రవిని నియమించారు. ఎన్నికైనవారు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిండ్ర: సహకార సంఘ ఛైర్మన్‌గా పేరం వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు. డైరెక్టర్లుగా నిండ్రకు చెందిన పెరుమాళ్‌రెడ్డి, మిట్టకండ్రిగ దళితవాడకు చెందిన శివలింగం ఎంపికయ్యారు. నూతన కార్యవర్గం, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను సత్కరించారు. మండల తెదేపా కార్యదర్శి విజయకుమార్, నాయకులు రవినాయుడు, బాబుయాదవ్, రవిరాజు, జగన్‌మోహన్,రఘురామ్ పాల్గొన్నారు.

బాబుయాదవ్, మురళీనాయుడు, వెంకటేశ్వరరావు

హామీలన్నీ అమలు చేస్తున్నాం

పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, హామీలన్నీ అమలు చేస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 16, 17 వార్డుల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. జెండామానువీధిలో తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కరించాలని అక్కడే ఉన్న కమిషనర్ మంజునాథ్‌గౌడ్‌ను ఆదేశించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నం, దసపాల్, పద్మశాలి, వన్నెరెడ్డి కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు గంజి మాధవయ్య, షణ్ముగరెడ్డి, మాజీ ఎంపీపీ ఏలుమలై, పుత్తూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ డీసీ గణేష్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఏఈలు, నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరు(జిల్లా పంచాయతీ): ఎమ్మెల్యే జగన్మోహన్ 11, 12, 14వ డివిజన్ పరిధిలో జోగులకాలనీ, చెన్నమ్మగుడివీధి, బండపల్లి, కన్నికాపురం, ఎల్బీపురం, అనుప్పల్లి, గంగాసాగరం పరిధిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. మేయర్ అముద, డిప్యూటీ మేయర్ కాంతి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, ఉప మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సునీల్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరు.. జెండామానువీధిలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

గిరి ప్రదక్షిణ చేసిన నటి రోజా

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలైలో ఏపీ మాజీ మంత్రి, నటి రోజా మంగళవారం రాత్రి గిరి ప్రదక్షిణ చేశారు. భక్తులు ఆమెతో సెల్ఫీలు తీసుకున్నారు. అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదాలు అందజేశారు.

గిరి ప్రదక్షిణ చేస్తున్న రోజా

రోడ్డు విస్తరణకు భవనం తొలగింపు

చిత్తూరు నగరం: హైరోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కట్టమంచిలోని ఓ ప్రైవేటు స్థలం యజమానిని ఒప్పించి భవనాన్ని తొలగింపజేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హైరోడ్డులో వంద అడుగుల రోడ్డు విస్తరణకు చర్యలు చేపట్టామని నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగేంద్ర తెలిపారు.

భోజన ప్యాకెట్ల పంపిణీ.. చిత్తూరు(సంతపేట): సత్యసాయి సేవా సమితి మాస నారాయణ సేవలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, వారి సహాయకులు, రోడ్లపై సంచరిస్తున్న దీనులు మొత్తం 126 మందికి భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు.

సత్కారం.. నగరి: గుండ్రాజుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం నిరంజనాణి, సర్పంచి బాలప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పుత్తూరు.. కార్వేటినగరం రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు ◆ నగరి. మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల ప్రతినిధులు

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

పుత్తూరు,న్యూస్‌టుడే: కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యుడు మహేష్ డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా వామపక్ష నాయకులు, అంగన్‌వాడీ, ఎటీఎస్ యూనియన్ నాయకులు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి కార్వేటినగరం రోడ్డు కూడలిలో నిరసన తెలియజేశారు. వెంకటేష్, మహేష్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మునికుమారి, విజయ కుమారి, ఎటీఎస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణకుమార్, దస్తగిరి, ఏఐటీయూసీ నాయకులు రవి, మణి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. **నగరి:** పట్టణంలో ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలేదని, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం, కార్మికుల కష్టానికి తగిన వేతనం అందించడం లేదని వివరించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య, సీఐటీయూ కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ కార్యదర్శి జయంతి, ముత్తు పెరుమాళ్, ధనకోటి, సీఐటీయూ కార్యదర్శి వేలన్, మురళి, బాషా, శాంతి, మునెమ్మ, బుజ్జి, షణ్ముగం, కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక అభ్యున్నతికి చేయూత అందించండి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షకుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు నాగరాజన్, వాడ గంగరాజు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం సీపీఐ, సీపీఎం అనుబంధ సంఘాలు గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర అప్రజాస్వామిక విధానాలతో సామాన్య ప్రజానీకం, కార్మిక, కర్షకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కనీసం శాంతియుతంగా సమ్మె చేపట్టడానికి స్వేచ్ఛ లేకుండా 30 యాక్టు పేరుతో ప్రభుత్వాలు అణగదొక్కే ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. అనుబంధ సంఘాల నాయకులు సురేంద్రన్, దాసరి చంద్ర, జయరాజ్, షకీలా, గంగ, రాజశేఖర్, శ్రీధర్‌బాబు, బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: ఎస్.ఆర్.పురం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ ఈ నెల ఎనిమిదో తేదీన అనారోగ్యం కారణంగా మృతి చెందిన కానిస్టేబుల్ ప్రదీప్ కుటుంబానికి ఎస్పీ మణికంఠ రూ.లక్ష ఆర్థిక సాయం మృతుడి భార్య భువనేశ్వరికి అందజేశారు. మృతుడి కుటుంబాన్ని అధికారులు, పోలీసు సంఘ సభ్యులు పరామర్శించారు.

ఆడి ఉత్సవాల గోడప్రతులు విడుదల

నగరి, న్యూస్‌టుడే: దేశమ్మ ఆలయంలో ఈ నెల 22 నుంచి ఆడి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వీటి గోడప్రతులను ఎమ్మెల్యే భానుప్రకాష్ ఆవిష్కరించారు. ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, టీఎన్‌టీయూసీ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతినాయుడు, ఆలయ కమిటీ సభ్యుడు మదన్‌కుమార్, సుబ్బయ్యనాయుడు, గోవిందరాజులు, అర్చకులు నీలకంఠం, మోహనకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కార్వేటినగరం: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు విజయ, కార్యదర్శి మమత, జీవా, రాణి పాల్గొన్నారు.

మహిళలకు ఆహారం పంపిణీ

పెనుమూరు, న్యూస్‌టుడే: స్థానిక సీహెచ్‌సీలో వైద్యం కోసం వచ్చే ప్రసూతి బాలింతలు, గర్భిణులకు కేశవరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం అందజేసే కార్యక్రమాన్ని సీహెచ్‌సీ వైద్యురాలు గీతాకుమారి, రామకృష్ణాపురం సర్పంచి దూది వెంకటేశ్ బుధవారం ప్రారంభించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గంగ జాతర

పుత్తూరు: పట్టణంలోని దళితవాడలో గంగ జాతర ఘనంగా జరిగింది. ఎన్జీవో కాలనీలోనూ ఈ జాతర నిర్వహించారు. మంగళవారం రాత్రి అమ్మవారిని నడివీధిలో ప్రతిష్ఠించి పూజలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ దర్శించుకోగా నిర్వాహకులు ఎమ్మెల్యేను, నాయకులను సత్కరించారు. **వడమాలపేట:** అప్పలాయగుంటలో గంగమ్మ జాతర ముగిసింది. అమ్మవారిని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ దర్శించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: గురు పౌర్ణమి వేడుకల్ని బుధవారం స్థానిక కట్టమంచిలోని షిరిడీ విశ్వ సాయిబాబా మందిరంలో వేడుకగా నిర్వహించారు. స్వామివారికి 116 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. మాజీ ఎమ్మెల్యే సీకేబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బేస్‌బాల్ జట్లు

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన పురుషుల, మహిళల జట్ల ఎంపిక జరిగింది. మంగళం (ట్రెండ్స్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికలు నిర్వహించారు. 36 మంది సభ్యులతో పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేశారు. వారు ఈనెల 12 నుంచి 14 తేదీవరకు సత్యసాయి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

'అనుచిత పోస్టులు పెట్టలేదనడం దారుణం'

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై నియోజకవర్గ వైకాపా బాధ్యురాలు కృపాలక్ష్మి ఇన్‌స్టాగ్రామ్‌లో అనుచిత పోస్టులు పెట్టలేదనడం దారుణమని నియోజకవర్గ జనసేన బాధ్యులు పొన్నాయుగంధర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీడీనెల్లూరులో మాట్లాడుతూ చేసిన తప్పునకు క్షమాపణ చెప్పకపోగా తప్పు కప్పిపుచ్చుకునే మాటలు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కచ్చితమైన ఆధారాలు ఉన్నందున చట్టప్రకారం న్యాయంగా కృపాలక్ష్మిపై చర్యలు తీసుకుంటారన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION) OF CHITTOOR.
E.P. NO. 03 OF 2025
O.S. NO. 140 OF 2024
Between:
K.Venkata Sandeep
...Decree-Holder/Plaintiff
And
M.C. Praveen
... Judgment-Debtor/ Defendant
NOTICE/SUMMONS TO JUDGMENT-DEBTOR
To,
M.C. Praveen S/o Late. M.Chandra sekar chetty, aged about 43 years, Hindu, Business, and Residing at D.No. 1-34, Bazar Street, Penumuru Village, Post & Mandal, Chittoor District.
Sir, Please take Notices/summons that the above named Decree-Holder/ Plaintiff filed the above E.P. for recovery of amount due under the suit promissory note as against you. The above matter is posted to 11-08-2025. Please be present either in person or through an advocate on the said date at about 10.30 a.m before the said court and to raise objection if any, failing which the matter will be decided exparte in your absence
Sd/- P. ASHOK ANAND
Advocate for Decree-Holder
Place:Chittoor, Date: 09-07-2025

పడకలు అంతంతమాత్రమే..!

అవస్థల్లో రోగులు ■ సీహెచ్‌సీలో దయనీయ స్థితి

సామాజిక ఆరోగ్య కేంద్రం ◆ సీహెచ్‌సీలో అధ్వానంగా పడకలు

న్యూస్‌టుడే, కార్వేటినగరం

ప్రభుత్వ దవాఖానాల్లో పడకలు అంతంతమాత్రంగా ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ఆసుపత్రులకు వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన పడకలు లేకపోవడం, కొన్ని పాడై ఉండటంతో తిప్పలు తప్పడం లేదు.. అతిసార రోగులకు పడకలను కేటాయించక పోవడంతో వారికి ఆరుబయట చికిత్స అందిస్తుండటం గమనార్హం.. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని ఆసుపత్రుల్లో మౌలిక వసతులు సరిగా లేక రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.. ఆసుపత్రులకు నిత్యం వందల సంఖ్యలో రోగులు వస్తున్నా తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి సరిపడే పడకలు లేక చికిత్స అందించి పర్యవేక్షణలో ఉంచకుండానే ఇళ్లకు పంపుతున్నారు.

నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి..

నియోజకవర్గంలోని కార్వేటినగరం, పెనుమూరులో 50పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేసినా భవన నిర్మాణాలు చేపట్టక 10 పడకలు మాత్రమే ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ రెండు ఆసుపత్రులకు 500 మందికి పైగా రోగులు నిత్యం వస్తుంటారు. వీరిలో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందేవారి సంఖ్య 50 మందికి పైనే. ఇక్కడ మొత్తం 20 పడకలే ఉండటంతో రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. కత్తెరపల్లి, ఆరిమాకులపల్లి, శ్రీరంగరాజపురం, పచ్చికాపల్లం, పాలసముద్రం, తూగుండ్రం, గంగాధరనెల్లూరు పీహెచ్‌సీల్లో సరిపడా పడకలు లేవు. వీటిలో కొన్ని పాడవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితిలో వచ్చే అతిసార రోగులకు కొన్ని ఆసుపత్రుల్లో ఆరుబయటే వైద్య సేవలు అందిస్తున్నారు.

ఆసుపత్రుల్లో పడకలు పెంచాలి..

ప్రభుత్వ ఆసుపత్రుల్లో చాలినన్ని పడకలు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స కోసం చేరే రోగుల సంఖ్య ఆధారంగా పడకలు ఏర్పాటు చేయాలి. సీహెచ్‌సీలలో 50 పడకల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. పాడైన వాటికి మరమ్మతులు చేయాలి.
– మురళి, కార్వేటినగరం

అదనంగా ఏర్పాటు చేస్తాం..

కార్వేటినగరం, పెనుమూరులో భవన నిర్మాణాలు పూర్తయిన వెంటనే 50 పడకలు ఏర్పాటు చేస్తాం. పీహెచ్‌సీల్లో పాడైన పడకల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అదనపు పడకల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతాం.
– భాగ్యలక్ష్మి, వైద్యాధికారిణి, సీహెచ్‌సీ, కార్వేటినగరం

తప్పుడు పత్రాలతో భూముల్ని ఆక్రమించుకోవడం అన్యాయం

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తమ ఇంటి స్థలాల్ని ఆక్రమించుకుని దారి లేకుండా మొగిలినాయుడు దౌర్జన్యం చేస్తున్నారని గుడిపాల మండలం బుచ్చన్న కండ్రిగకు చెందిన మాజీ సైనికుడు మునీంద్రనాయుడు ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన అనుభవంలోని భూమికి మొగిలినాయుడు తప్పుడు పత్రాలతో ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ వ్యవహారం కోర్టులో ఉండగా.. ఇలా తమపై దౌర్జన్యం చేయడం అన్యాయమని వాపోయారు. ఈ వివాదంలో శాంతి, రాజేష్, మధుకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వెల్లడించారు.

యువకుడికి తీవ్ర గాయాలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: చిత్తూరు-పుత్తూరు ప్రధాన మార్గంలో కొండేపల్లె సమీపంలో ఆగిఉన్న లారీని బుధవారం రాత్రి ద్విచక్ర వాహనదారుడైన చెన్నకేశవులరెడ్డి ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. అప్పిరెడ్డికండ్రిగకు చెందిన చెన్నకేశవరెడ్డి ద్విచక్ర వాహనంపై కొత్తపల్లెమిట్ట నుంచి స్వగ్రామానికి వస్తుండగా.. చీకటిలో తెలియక కొండేపల్లె సమీపంలో ఆగిఉన్న లారీని ఢీకొనడంతో ఈ దుర్ఘటన సంభవించింది. క్షతగాత్రుడిని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామని సీఐ శ్రీనివాసంతి తెలిపారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కడప
DRK/C.F.No.43/2025
Kapil Chits (Rayalaseema) Pvt.Ltd. Kadapa Branch, Represented by its Legal Officer
...Disputant
V/s
Mr. R.Rohith and others ...Opponents
అపోనెంట్స్ 1, 2, 4, 5 & 6 నకు నోటీసు
1. R.Rohith S/o. Rama Rao, Hindu Aged about 33 Years, Occ: Finance Business R/at. D.No.1285-A, Kalemmagudi Street, Kattamanchi, Chittoor-517001.
2. C.Mahendra S/o. Subramanyam, Hindu Aged about 40 Years, Occ: Police Constable (P.C.I.D.No: 108), 9th BN. APSP, Venkatagiri, R/at. D.No. 7/109, Gundu Guru Swamy Street, Karveti Nagar, Chittoor Dist- 517583.
4. M.Padma W/o. Ramaiah, Hindu Aged about 53 Years, Occ: MPHW/ TTD, TML, R/at. D.No. 19/3/29-3-C, Siddaiah Colony, Tirupathi Dist- 517501.
5. R.Ramana Rao S/o. Raja Mani, Hindu Aged about 58 Years, Occ: Private Medical Practitioner, Chittoor R/at. D.No. 1285-A, Kalemmaguci Street, Kattamanchi, Chittoor -517001.
6. R.Anuradha W/o. Ramana Rao, Hindu Aged about 56 Years, Occ: Cook, R/at. D.No.1285-A, Kalemmagudi Street, Kattamanchi, Chittoor - 517001.
వాయిదా 30/07/2025
డిస్ప్యూటెంట్ డిస్ప్యూట్ బాకీ మొత్తము Rs.2,91,221/- రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1, 2, 4, 5 & 6 వ అపోనెంట్స్ అయిన మీరు 30/07/2025వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినము ఉదయం 11.00 గం.లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ Beside గౌతం బుద్ధ టౌన్‌షిప్, శివానందపురము కడప, వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
"By Order of the Deputy Registrar of Chits, O/o District Registrar, R & S Dept, Beside Gowtham Budda Town Ship, Sivanandapuram, Kadapa."

పలమనేరు
• పలమనేరు • కుప్పం • పుంగనూరు

వైభవంగా గంగ జాతర

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని రాజుపల్లె పంచాయతీ కేంద్రంలో వెలసిన ముత్యాలమ్మకు మంగళవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆకుపూజ, గ్రామంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు వేడుకగా జరిపారు. బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మ

బాధితులకు చెక్కుల అందజేత

బాధితురాలికి నష్టపరిహార చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

రామకుప్పం, శాంతిపురం, కుప్పం పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే: పంట పొలాలపై అటవీ ఏనుగుల దాడులకు ప్రభుత్వం ఉన్నతాధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం ఏనుగుల దాడుల్లో పంట నష్టపోయిన బాధితులకు పరిహార చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కుప్పం- కేజీఎఫ్ వయా రాళ్లబూదుగూరు అంతర రాష్ట్ర రహదారి అభివృద్ధి పనుల్ని, శాంతిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుద్ధజల ప్లాంట్‌ను ప్రారంభించారు. కుప్పంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

జగన్ పాలనలో రైతులకు అన్యాయం

శాంతిపురం, న్యూస్‌టుడే: జగన్ ఐదేళ్ల అసమర్థ పాలనలో జరిగిన తీవ్ర అన్యాయాన్ని రైతులు ఇప్పటికీ మరిచిపోలేదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. అన్నదాతలను అన్ని విధాలా మోసగించిన జగన్ రైతుల కష్టాలపై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలిపారు. వ్యవసాయ అభివృద్ధితోపాటు రైతన్నలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వంపై ఓర్వలేని తనంతో వైకాపా అసత్య ఆరోపణలు, విమర్శలు చేస్తోందని దుయ్యబట్టారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు.. చిత్తూరు(క్రీడలు): గురు పౌర్ణమి వేడుకల్ని బుధవారం స్థానిక కట్టమంచిలోని షిరిడీ విశ్వ సాయిబాబా మందిరంలో వేడుకగా నిర్వహించారు. స్వామివారికి 116 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. మాజీ ఎమ్మెల్యే సీకేబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'అన్నదాత-సుఖీభవ' జాబితా విడుదల

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతుల జాబితాను ఆయా రైతుసేవా కేంద్రాల్లో ప్రదర్శించామని ఏడీఏ శివకుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆధార్ నంబరు ద్వారా 'నో యువర్ స్టేటస్'లో జాబితా తీసుకోవచ్చన్నారు. 'మన మిత్ర వాట్సప్' ద్వారా లబ్ధిదారుల వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. అర్హులైన రైతులు రైతుసేవా కేంద్రాల్లో ఆధార్, భూమి వివరాలతో తగిన ధ్రువపత్రాలు సమర్పించి నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ గ్రీవెన్స్‌ను ఈ నెల 19 వరకు పొడిగించామన్నారు. 'పీఎం కిసాన్' నిధులను కేంద్రం విడుదల చేసిన రోజే ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ నగదు విడుదల చేయనున్నట్లు ఏడీఏ తెలిపారు.

అడ్డొస్తే తొక్కేస్తూ.. ఎదిరిస్తే దాడి చేస్తూ..

✦ ఏనుగుల గుంపుతో అవస్థలు ✦ 7 కి.మీలకు సౌర విద్యుత్తు కంచెకు ప్రతిపాదనలు

రామకుప్పం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని రామకుప్పం మండలంలో ఒక వైపు కర్ణాటక, మరోవైపు తమిళనాడు రాష్ట్రాలకు ఆనుకుని సరిహద్దుగా కౌండిన్య అటవీ ప్రాంతం ఉంది. పొరుగు రాష్ట్రాల నుంచి తరచూ ఒంటరి ఏనుగు... అప్పుడప్పుడు గుంపులు గుంపులుగా వచ్చి పొలాలపై దాడి చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. పీయంపేటతండా, గడేదార కుప్పం గ్రామాలలో ఇద్దరు కూలీలపై దాడులు చేసి ముగ్గురిని బలి తీసుకున్నాయి.

సరిహద్దు ప్రాంత పొలాల్లో ఒంటరి ఏనుగు

ఎప్పుడెప్పుడంటే...

ఏటా జనవరి నుంచి మార్చి, ఏప్రిల్ వరకు, జూన్, జులైలో గజరాజుల దాడులు జరుగుతున్నాయి. వరి, బీన్స్, టమోట, టెంకాయలు, అరటి చెట్లు, మామిడి పండ్ల కోసం వచ్చి పంటలను తొక్కి విరిచేస్తున్నాయి. వృక్షాలపై కూడా దాడులు చేస్తున్నాయి.

ఎక్కడెక్కడంటే...

గుడిపల్లెలోని మల్లప్పకొండ నుంచి నూలకుంట, కుప్పం గ్రామీణం, నాయనూరు, కంగుంది, రామకుప్పంలోని పాలేరువుగడ్డ, నారాయణపురం తండా, ననియాల, తండా, 89పెద్దూరు,గొల్లపల్లి, పంద్యాల మడుగు, ముద్దనపల్లి, ఆవుల కుప్పం,వి.కోటలోని నాయక నేరి, బోయచిన్నాగనపల్లెల్లో పొలాలపై తరచూ దాడులు చేస్తుంటాయి.

మూడేళ్లుగా సాగు చేయలేదు

ఏనుగుల దాడుల వల్ల సుమారు రూ.లక్షల్లో పంట నష్టం వాటిల్లింది. దీంతో మూడేళ్లుగా పంటలు మానేసి పశుగ్రాసం పెంచుతున్నాం. దాన్నీ తొక్కి నాశనం చేశాయి. ప్రభుత్వం పంట నష్టం ఇవ్వరని తేల్చారు. శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయాలి. - **కామరాజనాయక్, రైతు, ననియాల**

ఏనుగులు నాశనం చేసిన టెంకాయ చెట్లను పరిశీలిస్తున్న అధికారులు

ఏనుగు దాడుల్లో దెబ్బతిన్న పూరిల్లు

ట్రెంచ్‌ని పునరుద్ధరించాలి

2014-2015లో కౌండిన్య అటవీ పరిధిలోని సుమారు రూ.1.25కోట్లతో 50 కి.మీకు ఎలిఫెంట్ ప్రూఫ్ ట్రెంచ్(ఏనుగుల రాకుండా కాలువ తవ్వడం) ఏర్పాటు చేశారు. తరువాత కొన్ని కారణాలతో మూసివేశారు. దీంతో మళ్లీ దాడులు కొనసాగుతున్నాయి.

ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి..

మండల పరిధిలోని అటవీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తాగునీరు, ఆహారం కోసం ఏనుగులు పొలాలు, గ్రామాలవైపు వస్తున్నాయి. సౌర విద్యుత్తు కంచెలు, కుక్కలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోకి రావడం లేదు. 7కి.మీకు సౌర విద్యుత్ కంచెలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. - **జయశంకర్, అటవీ శాఖ రేంజర్, కుప్పం**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని పోలీసు లైను వీధిలో చెత్త, చెదారం పెరిగిపోయింది. - **సుకుమార్**

సమాధానం: చెత్త తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. - **ఎన్వీరమణారెడ్డి, కమిషనర్**

స్పందనకు వందనం

వ్యర్థాల తొలగింపు.. పలమనేరు: పట్టణంలోని పాతపేటలో కాలువల పక్కన చెత్తాచెదారాన్ని సిబ్బంది తొలగించారు. వీధిలో చెత్తాచెదారం కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని 'ఈనాడు'లో సమస్య ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు.

ఈనాడు కథనానికి స్పందన

లీకేజీకి అడ్డుకట్ట

పుంగనూరు: పురపాలక పరిధిలోని బాలాజీ థియేటర్ ఎదురుగా ఏర్పడ్డ నీటి లీకేజీని బుధవారం పురపాలక సిబ్బంది మరమ్మతులు చేసి అరికట్టారు. 'లీకేజీని అరికట్టరూ' అనే శీర్షికతో 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. దీంతో కమిషనరు మధుసూదన రెడ్డి స్పందించి మరమ్మతులు చేయించారు.

పైప్‌లైన్‌కు మరమ్మతు

సోమల: మండలంలోని కందూరు పంచాయతీ బాలప్పగారిపల్లె నీటి ట్యాంకు నుంచి గ్రామానికి సరఫరా అవుతున్న పైప్‌లైన్ మరమ్మతుకు గురికావడంతో నీరు లీకై కలుషితమవుతుందని 'ఈనాడు'లో చిత్రకథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి జయశంకర్ పైప్‌లైన్ మరమ్మతు చేయించారు.

కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

పలమనేరు: నిరసన తెలుపుతున్న కార్యకర్తలు

పుంగనూరు: ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట..

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి గిరిధరగుప్త డిమాండు చేశారు. వివిధ సంఘాల నాయకులు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని కోరారు. ఒప్పంద కార్మికులను రెగ్యులర్ చేయాలని సూచించారు. సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక నాలుగురోడ్ల కూడలిలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ర్యాలీగా కూడలి చేరుకుని ఆందోళన చేపట్టారు. **పుంగనూరు:** పుంగనూరులో బుధవారం బ్యాంకింగ్, అంగన్‌వాడీ ఉద్యోగులతో పాటు కార్మిక సంఘాల నాయకులు స్థానిక డీసీసీ బ్యాంకు, ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

రాజ్యసభ సభ్యుడికి సత్కారం

పుంగనూరు, న్యూస్‌టుడే: రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై తిరుమలకు వచ్చిన పాక సత్యనారాయణను బుధవారం తిరుమలలో సత్కరించినట్లు భాజపా పట్టణ జగదీష్ రాజు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, పథకాల అమలును వివరించామన్నారు. సీనియర్ నాయకులు కుమార్, వెంకటరెడ్డి, నాగరాజ, ఉమామహేష్ పాల్గొన్నారు.

పాక సత్యనారాయణను సత్కరిస్తున్న జగదీష్‌రాజు, నాయకులు

రాష్ట్రస్థాయి పోటీలకు బేస్‌బాల్ జట్లు

తిరుపతి (మంగళం): రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించిన పురుషుల, మహిళల జట్ల ఎంపిక జరిగింది. మంగళం ట్రెండ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కేశవులు నాయుడు, తిరుపతి జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు సోము రవికుమార్, పీపుల్ ఛారిటీ అధ్యక్షుడు మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపికలు నిర్వహించారు. 150 మంది క్రీడాకారులు హాజరవ్వగా 36 మంది సభ్యులతో పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేశారు. ఎంపికైనవారు ఈనెల 12 నుంచి 14 తేదీవరకు సత్యసాయి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

కూలేదాకా పట్టించుకోరా?

పుంగనూరు-పలమనేరు జాతీయ రహదారిలో రిలయన్స్ పెట్రోలు బంకు వద్ద ఒరిగిన వీధి దీపం స్తంభం మరమ్మతులకు నోచుకోలేదు. గాలులు విపరీతంగా వీస్తున్న పరిస్థితుల్లో మరింత ప్రమాదం చోటుచేసుకోక ముందే స్తంభాన్ని నిటారుగా నిలిపి, దీపానికి విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పుంగనూరు**

ఆగని ప్రమాదాలు

చిత్తూరు బెంగళూరు నాలుగో నంబరు జాతీయ రహదారిలో మొగిలి ఘాట్ వద్ద ప్రమాదాల నివారణ కోసం చేపట్టిన చర్యలు విఫలమవుతున్నాయి. దొరచెరువు వద్ద రోడ్డు పక్కన ఇటీవల నూతనంగా నిర్మించిన ఇనుప బారికేడ్లను బుధవారం ఒక లారీ ఢీకొంది. వేగంగా వస్తున్న వాహనం అదుపు తప్పి ఢీకొని కొంత దూరంలో ఆగింది. లారీ క్యాబిన్ దెబ్బతినగా డ్రైవర్ మురుగేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. బెంగళూరు నుంచి చెన్నై వెళ్తున్న లారీ స్పీడు బ్రేకర్లను చూడకుండా దాటడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బారాకేడ్లు దాదాపు అరకిలోమీటరు దూరం ధ్వంసమయ్యాయి. - **న్యూస్‌టుడే, పలమనేరు**

పనులు ఆగి.. ఏడేళ్లైంది..!

శాంతిపురం మండలం ఎంకేపురం పంచాయతీ కేంద్రంలో సామాజిక భవన నిర్మాణం అర్ధాంతరంగా మారింది. ఏడేళ్ల కిందట తెదేపా పాలనలో చేపట్టిన భవన నిర్మాణం ముగింపు దశ పనుల్ని వైకాపా సర్కారు విస్మరించింది. అలంకారప్రాయంగా మారిన భవనం క్రమేణా దుస్థితికి చేరువవుతోంది. పరిశీలించి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పీఆర్ ఏఈ నాగేంద్రకుమార్ తెలిపారు. - **న్యూస్‌టుడే, శాంతిపురం**

వ్యర్థాలతో పూడిపోతున్న చెరువులు

శాంతిపురం మండలం తుమ్మిశి వాదుల చెరువు, మొరసనపల్లె చెరువులో వ్యర్థాలను పడేస్తున్నారు. మండల కేంద్రంతోపాటు సమీప గ్రామాల్లో పాత నిర్మాణాలను కూల్చి.. మట్టి, ఇటుకలు, రాళ్లు ఇతరత్రా వృథా సామగ్రిని చెరువుల్లో వేస్తున్నారు. చెరువులు పూడిపోతూ రూపు కోల్పోతున్నాయని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శివయ్య తెలిపారు. - **న్యూస్‌టుడే, శాంతిపురం**

మరుగులేక ఇబ్బంది

స్థానిక బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఏర్పాటు చేసిన ప్రహరీ నెల రోజుల కిందట కూలిపోయింది. దీంతో అక్కడే ఉన్న బాలికల జూనియర్ కళాశాల మరుగుదొడ్లు రోడ్డుపై వచ్చే పోయేవారందరికీ కనపిస్తోంది. దీంతో బాలికలు మరుగుదొడ్లోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల మినీ బైపాస్ రోడ్డుకు ఉండడంతో తీవ్ర ఇబ్బందికరంగా తయారైంది. సమస్యను పాఠశాల హెచ్‌ఎం నటరాజరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా త్వరలో ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. - **న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ**

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి వినయ్

బైరెడ్డిపల్లె, రొంపిచెర్ల, న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతో సురక్షిత కాన్పు సాధ్యమని వైద్యాధికారి విజయ్‌చందర్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం పీఎం మాతృత్వ అభియాన్ కార్యక్రమం ద్వారా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులకు ఉచితంగా భోజనం, పండ్లు పంపిణీ చేశారు. హెచ్‌ఈ సావిత్రి, సంస్థ నిర్వాహకులు శ్రీనివాసులు, శాంతమ్మ పాల్గొన్నారు. ✦ రొంపిచెర్ల మండలంలోని గర్భిణులకు వైద్యపరీక్షలు బుధవారం వైద్యాధికారి వినయ్ నిర్వహించారు. ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు, న్యూస్‌టుడే: గర్భిణులు సమతుల ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలకు దూరం కావచ్చని పులిచెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు అపర్ణ, వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కేంద్రంలో పీఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేశారు.

తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు రాధమ్మను సత్కరించిన పీఏసీఎస్ ఛైర్మన్, కమిటీ సభ్యులు

పీఏసీఎస్ ఛైర్మన్ నియామకం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా నాగరాజనాయుడిని ప్రభుత్వం నియమించింది. పీఏసీఎస్ కమిటీలో ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా చిన్నపురం దివాకర్‌రెడ్డి, తీర్థం విశ్వనాథ్ నియమితులయ్యారు. తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు రాధమ్మ, తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రఘుచంద్రగుప్తాను సత్కరించారు. నాయకులు కృష్ణమూర్తి, మంజునాథరెడ్డి పాల్గొన్నారు.

తెదేపా పట్టణాధ్యక్షుడి నియామకం

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: రొంపిచెర్ల తెదేపా పట్టణాధ్యక్షుడిగా ఇమ్రాన్‌ను బుధవారం ఎన్నుకున్నారు. ఇమ్రాన్ తండ్రి ఇనయతుల్లా పార్టీ ఆవిర్భావం నుంచి తెదేపాలో ఉంటూ వక్ఫ్‌బోర్డులో పనిచేశారు. ఇటీవల ఆయన మృతి చెందారు. దీంతో ఇమ్రాన్‌ను ఎంపిక చేశారు.

యథేచ్ఛగా వృక్షాల నరికివేత

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిసరాల్లో యథేచ్ఛగా వృక్షాలను నరికి తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా చెరువుల్లో, వంకల్లో, బంజర భూముల్లోని తుమ్మ చెట్లు సైతం నరికేస్తున్నారు. అటవీశాఖ, రెవెన్యూ అధికారుల పట్టించుకోవడం లేదని, సంబంధిత అధికారులు వృక్ష సంపదను కాపాడాల్సిన అవసరం ఉందని ప్రజలు చెబుతున్నారు.

ఎన్ఎస్.పేటలో తుమ్మ మాను దుంగలను టెంపోలో తరలిస్తున్న దృశ్యం

ఆర్టీసీకి ఆర్వో ప్లాంటు బహూకరణ

పలమనేరు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు 1983 ఫ్రెండ్‌షిప్ అకాడమి సభ్యులు కొందరు దాతల సహకారంతో ఆర్వో ప్లాంటు వితరణగా ఇచ్చారు. రూ.లక్ష విలువ చేసే పరికరాన్ని బుధవారం చిత్తూరు డీపీటీవో రాము చేతులమీదుగా ప్రారంభించారు. రామును సభ్యులు జ్ఞాపికనిచ్చి సన్మానించారు. డిపో మేనేజరు టికె స్వామి, సభ్యులు పాల్గొన్నారు.

స్కూటీ దగ్ధం

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని కురప్పల్లెకి చెందిన నౌహీరా అనే యువతికి చెందిన స్కూటీకి నిప్పంటుకుంది. బుధవారం సాయంత్రం ఇంటి వద్ద ఉంచిన వాహనం ఉన్నట్లుండి మంటలు వ్యాపించాయి. స్థానికులు ఆపేలోపు వాహనం పూర్తిగా కాలిపోయిందని బాధితురాలు వాపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధ్యతల స్వీకరణ

టి.నీరజ

పెద్దపంజాణి: పెద్దపంజాణి మండల వెలుగు ఏపీఎంగా టి.నీరజ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపీఎంగా విధులు నిర్వహించిన మీరాబాయి గంగవరం మండల వెలుగు ఏపీఎంగా బదిలీ అయ్యారు.

ఉపాధి పనులు వేగవంతం చేయండి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో బాలాజీ అన్నారు. బుధవారం తుర్లపల్లె పంచాయతీ పరిధిలో జరుగుతున్న చేపల కుంట పనులు, సప్లై ఛానల్ పనులను తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యత పాటించాలని కూలీలకు సూచించారు. తుర్లపల్లె సర్పంచి మురళి తదితరులు పాల్గొన్నారు.

విధి, విధానాలు అనుసరించాలి

పుంగనూరు: భారత ఎన్నికల కమిషన్ సూచించే విధి, విధానాలను బీఎల్వోలు సక్రమంగా అనుసరించాలని ఎన్నికల ఉప తహసీల్దారు మోహన్ అన్నారు. స్థానిక ట్రావలర్స్ బంగ్లాలో పట్టణ, గ్రామీణ మండల బీఎల్వోలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వారి విధివిధానాలపై బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ నెల 17 వరకు నియోజకవర్గంలో మండలాల వారీగా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షకుడు చందు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JFCM -CUM-
JUNIOR CIVIL JUDGE OF PALAMANER
O.S.No. 93 of 2020

గంటా సుబ్రహ్మణ్యం మరియు
గంటా సుబ్రహ్మణ్యం .. వాదులు
మరియు:
జి.సులోచన మరియు ఇతరులు
.. ప్రతివాదులు 4,5,7&9

సమన్లు-నోటీసు 4,5,7&9 ప్రతివాదులకు

1.N.గీత, W/o NV వాసు, 35 సంవత్సరాలు, హిందూ, గృహిణి, పలమనేరు పట్టణం & మండలం, చిత్తూరు జిల్లా, A.P.
2.S.బాషా, S/o దస్తగిరి ముస్లిం, వయస్సు సుమారు 50 సంవత్సరాలు, మసీదు వీధి, పలమనేరు మండలం, చిత్తూరు జిల్లా, A.P.
3.సి.శ్రీనివాసులు, S/o మునస్వామి, వ్యవసాయం, హిందూ, కీలపట్ల గ్రామం మరియు గంగవరం మండలం, చిత్తూరు జిల్లా, A.P.
4.సరోజమ్మ, W/o నారాయణప్ప, వయస్సు 65 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయదారుడు, కీలపట్ల గ్రామం మరియు గంగవరం మండలం, చిత్తూరు జిల్లా A.P.

ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా వాదులు మీ అందరికీ వ్యతిరేకంగా శాశ్వత నిషేధం మంజూరు చేయమని వాదులు/పిటిషనర్లు దాఖలు చేసిన పైన పేర్కొన్న దావాను 01/08/2025 మీ దావా సమన్ల కోసం పోస్ట్ చేశారు. ఆ తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో స్వయంగా లేదా మీ న్యాయవాది ద్వారా హాజరుపరచండి మరియు మీ అభ్యంతరాలను దాఖలు చేయండి లేదా మరేదైనా ఉంటే ఈ విషయం ఎక్స్‌పార్టీగా నిర్ణయించబడుతుంది.

Date of hearing 01/08/2025
Palamaneru Jr.Civil Judge court
G.Subbaramaiah, MBA, LLM, MA.
JK Sudharsan,
ADVOCATES, PALAMANER

వైకాపా వైఫల్యం.. అభివృద్ధికి ఆటంకం

✦ ఏళ్లుగా వెక్కిరిస్తున్న శిలాఫలకాలు

పలమనేరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం పలు అభివృద్ధి పనులు చేపట్టింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదించి అవసరమైన నిధులు విడుదలకు జీవోలిచ్చింది. అయితే అదే ఏడాది ఎన్నికలు రావడం వైకాపా అధికారంలోకి రావడం నియోజకవర్గానికి శాపంగా పరిణమించింది. నాటి తెదేపా తలపెట్టిన అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే శిలాఫలకాల స్థాయిలోనే ఆగిపోయాయి. అప్పట్లో మంత్రిగా ఉన్న అమరనాథరెడ్డి పలు పథకాలకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఇప్పుడవి వెక్కిరిస్తూ దర్శనమిస్తున్నాయి.

✦ పట్టణంలోని సబ్‌ట్రెజరీ కార్యాలయానికి సొంత భవనం కోసం గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రతిపాదనలు మంజూరు చేసింది. రూ.75 లక్షలతో భవన నిర్మాణం కోసం పాలిటెక్నిక్ కళాశాల వద్ద శంకుస్థాపన కూడా చేసింది. అప్పట్లో ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన అటకెక్కింది.

అర్ధాంతరంగా ఆగి..

ఇంత వరకు సొంత భవనంలోని సబ్‌ట్రెజరీ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలోకి మారింది. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయానికి రూ.50 లక్షల అంచనాతో నూతన భవన నిర్మాణాన్ని అప్పట్లో తలపెట్టారు. కళామందిరం పేరిట టౌన్‌హాలు నిర్మాణం కోసం మున్సిపల్ పరిధిలో 80 సెంట్ల స్థలాన్ని సేకరించి రూ.2.90 కోట్లతో శంకుస్థాపన చేశారు. పట్టణ నడిబొడ్డున ఎద్దులసంత వీధిలో షాదీమహల్ నిర్మాణం కోసం రూ.25 లక్షలతో భవన నిర్మాణాన్ని మొదలు పెట్టారు. పిల్లర్ల వరకొచ్చిన పనులు ఎన్నికల సమయంలో ఆగిపోయాయి. మండల కేంద్రం బైరెడ్డిపల్లెలో కోల్డు స్టోరేజీ, బీసీ భవనం కోసం కూడా శంకుస్థాపనలు చేశారు. అత్యంత ఆధునిక మార్కెట్ కమిటీ కోసం క్యాటిల్‌ఫారం వద్ద 33 ఎకరాలు సేకరించారు. అందులో రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడానికి అప్పట్లో శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కానీ కార్యాచరణ లేదు.

క్యాటిల్‌ఫారం వద్ద వేసిన శిలాఫలకం

ఏర్పాట్లు చేస్తున్నాం

ప్రస్తుతం ఆగిపోయిన పనుల్లో కూటమి వచ్చాక కదలిక వచ్చింది. భూసేకరణ పూర్తవగానే మిగిలిన పనులు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. - **సంజీవ్‌కుమార్, మార్కెట్ కమిటీ కార్యదర్శి**

మహిళకు తీవ్ర గాయాలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధి కుమ్మరగుంటకు చెందిన సుబ్రహ్మణ్యం భార్య పార్వతమ్మ బుధవారం ఇంటి వద్ద పాచి పనులు చేసుకుంటుండగా పక్క ఇంటిలో దాసార్లపల్లెకు చెందిన రత్నమ్మ, ఆమె కుమారుడు గిరి పార్వతమ్మపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఇంటి పక్కన మురుగునీరు పోతోందన్న సాకుతో తీవ్రంగా కొట్టి గాయపరిచినట్లు భర్త పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

పొలాలపై కొనసాగుతున్న ఏనుగుల దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలో పొలాలపై ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. ఒక వైపు 16 ఏనుగులు పొలాలపై దాడులు చేస్తుంటే మరోవైపు ఒంటరి ఏనుగు బీభత్సం చేస్తూ అందులో కలిసిపోయింది. మంగళవారం రాత్రి 16ఏనుగుల గుంపు పాతపేటకు చెందిన శ్రీరాములు, వెంకటాచలం, సుబ్రమణ్యం, రామ్మూర్తి, నవాబ్‌జాన్ పొలాల్లో కొబ్బరి, మామిడి చెట్లు, శ్రీనివాసులు రాతికూసాలు, మామిడి చెట్లు, కుప్పయ్య అరటి చెట్లు, మామిడి చెట్లు, ఒంటరి ఏనుగు కల్లూరు ఘాట్‌రోడ్డులోని కోటపల్లెకు చెందిన గోపీ అనే రైతు పొలంలో మామిడి చెట్లు విరిచేశామని స్థానిక అటవీ అధికారులు తెలిపారు.

(c) eenadu

ముమ్మిడివరం జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద ఫొటోలు దిగేందుకు విద్యార్థులు తయారు చేసిన ఫ్రేమ్

ప్రగతి నివేదిక.. విద్యా వీచిక

● నేడు ఘనంగా తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు
● జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో సందడి

ఈనాడు, అమలాపురం, న్యూస్‌టుడే, అల్లవరం: విద్యావిషయాలే లక్ష్యంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, మౌలిక వసతులు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులతోపాటు ప్రజల భాగస్వామ్యం పెంచి మరింత బలోపేతం చేసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం పాఠశాలల్లో సమావేశాలు నిర్వహిస్తోంది. పండగ వాతావరణంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి పాఠశాలను మామిడి తోరణాలు, అరటి చెట్లు, రంగుల కాగితాలు అంటించి సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

ఆత్మీయంగా ఆహ్వాన పత్రికలు అందించి..

ఉమ్మడి జిల్లా పరిధిలోని కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఆహ్లాదకర వాతావరణంలో ఈ వేడుకను నిర్వహించనున్నారు. హాజరైన తల్లిదండ్రులకు భోజన సదుపాయం కల్పించేందుకు నిర్ణయించారు. తమ తల్లిదండ్రులను బడికి రమ్మని పిలుస్తూ విద్యార్థులు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమావేశంలో విద్యార్థి సామర్థ్యం, అభివృద్ధి, ప్రవర్తన, హాజరు, ఆరోగ్య పరిస్థితులపై ప్రజాప్రతినిధుల సమక్షంలో తల్లిదండ్రులతో చర్చించి వారి నుంచి విలువైన సూచనలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. ఏర్పాట్లకు పాఠశాల నిర్వహణకు కేటాయించిన నిధుల్లో 20 శాతం వినియోగించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

తాము తయారు చేసిన ఆహ్వాన పత్రికలను చూపిస్తున్న అల్లవరం మండలం ఓడలరేవు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

అన్ని వివరాలతో..

● డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 2,150 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1.98 లక్షల మంది విద్యార్థుల సమక్షంలో సమావేశాలు నిర్వహిస్తారు. వీటిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 240, ప్రాథమిక 1291, ప్రైవేటు బడులు 475 ఉన్నాయి. రూ.32 లక్షల మేర వ్యయం చేస్తున్నారు. ● తూర్పుగోదావరి జిల్లాలో 976 ప్రభుత్వ పాఠశాలలు, 568 ప్రైవేట్ బడులు, 120 జూనియర్ కళాశాలల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. ● 4 నుంచి 10వ తరగతి విద్యార్థులతో మొక్కలు నాటించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థులు తీసుకున్న మొక్కలను వారి ఇళ్ల వద్ద సంరక్షించేలా గ్రీన్ పాస్‌పోర్టు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తారు. ● ప్రోగ్రెస్, హోలిస్టిక్ నివేదిక పేరుతో విద్యార్థి అభ్యసన సామర్థ్యాలు, ఆరోగ్య సమాచారం తదితర వివరాలు అందులో పొందుపరిచి తల్లిదండ్రులకు అందజేస్తారు. దీనిపై ఉన్న సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తి చేస్తారు. విద్యాప్రగతికి ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తారు.

విధిగా అమలు చేయాలని సూచించాం..

మెగా పీటీఎం కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక అధికారిని పర్యవేక్షకులుగా కలెక్టర్ నియమించారు. ప్రైవేటు పాఠశాలల్లోనూ విధిగా అమలుచేయాలని సూచించాం. విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. - **సలీం బాషా, విద్యాశాఖాధికారి**

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: వివిధ కేసులు, నేరాలకు సంబంధించిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ బి.కృష్ణారావు అధికారులను ఆదేశించారు. అమలాపురంలోని ఎస్పీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బుధవారం పోలీసు శాఖ అర్ధ సంవత్సర సమావేశం నిర్వహించారు. బాలికలు, మహిళల భద్రతకు సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో చర్చించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. నేరాల పరిస్థితి, నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏవీఆర్.పి.బి.ప్రసాద్, డీఆర్వో రాజకుమారి, జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్యానికి ఊపిరి

మడ అడవుల అభివృద్ధికి చర్యలు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

మడ అడవులు జీవ వైవిధ్యానికి నిలయాలుగా ఉంటున్నాయి. కొంత కాలంగా సముద్ర తీరం, చిత్తడి నేలల్లోని వీటిని కొందరు ధ్వంసం చేసి ఆక్రమణ చెరువులు తవ్వేస్తున్నారు. ఫలితంగా వీటి విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. ఈ పరిణామాలు జీవవైవిధ్యానికి గొడ్డలి పెట్టుగా మారే ప్రమాదం ఉండటంతో అటవీశాఖ స్పందించింది. వీటి పెంపకానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఉన్న మడ అడవుల్లో చెట్లు చనిపోయిన చోట, ధ్వంసమైన ప్రాంతాల్లో కొత్తగా మొక్కలు నాటుతున్నారు. నేరుగా మొక్కలను నాటడం వల్ల పూర్తి స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో సీడ్ డిబ్లింగ్ విధానంలో లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

చేప ముల్లు ఆకారంలో పెంచుతున్న మడచెట్లు

చేప ముల్లు ఆకారంలో..

మడ అడవులు ఉన్న చోట నిటారుగా ప్రధాన కాలువను ఏర్పాటు చేసి దాని అనుసంధానంగా చేప ముల్లు ఆకారంలో ఉపకాలువలను ఏర్పాటు చేస్తారు. మడ వనాల్లోని చెట్ల విత్తనాలు మొలకెత్తిన తర్వాత కిందకు రాలుతాయి. ఇవి సముద్రం, గోదావరి జలాల పాటు- పోట్లకు చేపముల్లు ఆకారంలోని ప్రధాన కాలువ ద్వారా ఉప కాలువల్లోకి ప్రవేశించి అక్కడ గట్లపై స్థిరపడి మొక్కలు పెరుగుతాయి. ఈ ప్రక్రియ సత్ఫలితాలు ఇవ్వడంతో అధికారులు కొన్నేళ్లుగా ఈ విధానంలోనే మడ అడవులను అభివృద్ధి చేస్తున్నారు. గత ఏడాది 750 ఎకరాలు, ఈ సంవత్సరం 500 ఎకరాల్లో ఈ విధానంలో మడ అడవులను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఎంతో ఉపయోగం: సముద్ర తీరం వెంబడి సహజ సిద్ధంగా ఏర్పడినవే మడ అడవులు. ఇవి విపత్తుల సమయంలో తుపాను గాలుల వేగాన్ని తగ్గిస్తాయి. ఈ ప్రాంతంలో సముద్రపు పోటు వల్ల తీరం కోతకు గురి కాకుండా కాపాడతాయి.

జిల్లాలో ఇలా..

జిల్లాలో 16,250 ఎకరాల్లో మడ అడవులు విస్తరించి ఉన్నాయి. వీటి ఎక్కువగా తీర ప్రాంత మండలాలు అల్లవరం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాల్లో సముద్ర, గోదావరి తీర ప్రాంతాల్లో పెరుగుతున్నాయి. మడ అడవులు విస్తారంగా పెరగాలంటే పోటు, పోట్లు ఉండాలి. నీరు నిల్వ ఉన్నా, అసలు నీరు లేకున్నా ఈ చెట్లు చనిపోతాయి. 20 ఏళ్లుగా ఈ మండలాల పరిధిలో సుమారు 1500 ఎకరాల్లో మడ అడవులు ధ్వంసమయ్యాయి.

మంచి ఫలితాలు వస్తున్నాయి..

జిల్లా వ్యాప్తంగా మడ అడవులను ప్రత్యేక చర్యల ద్వారా సంరక్షిస్తున్నాం. ఖాళీలు ఏర్పడిన ప్రదేశాల్లో వాటిని పెంచేందుకు చేప ముల్లు సాంకేతికతను వినియోగిస్తున్నాం. ఇది మంచి ఫలితాలను ఇస్తోంది.
-**ప్రసాదరావు, జిల్లా అటవీశాఖ అధికారి**

పాశర్లపూడిలంక డ్రిల్లింగ్ సైటులో ఎగదన్నిన గ్యాస్

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురు మండలం పాశర్లపూడి ఓఎన్జీసీ క్షేత్రం పరిధిలోని పాశర్లపూడిలంకలో ఈ-2000-3 రిగ్‌తో జరుగుతున్న డ్రిల్లింగ్ పనుల్లో భాగంగా బుధవారం రాత్రి 8 గంటల సమయంలో అకస్మాత్తుగా గ్యాస్ ఎగజిమ్మడంతో అక్కడి సాంకేతిక సిబ్బందంతా తారెత్తిపోయారు. ఒక్కసారిగా తెల్లని పొగ ఆకారంలో గ్యాస్ బయటకు ఎగజిమ్మడంతో బెంబేలెత్తిపోయి బయటకు పరుగులు తీశారు. కొద్ది నిమిషాల్లో అదుపులోకి వచ్చిన తర్వాత ఏవిధమైన ప్రమాదం జరగకుండా నీటిని దానిపైకి చల్లుతూ పరిస్థితి శ్రుతిమించకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఇక్కడ గత ఏప్రిల్ చివరి వారంలో చేపట్టిన డ్రిల్లింగ్ సుమారు 2,900 మీటర్ల లక్ష్యం కాగా 2,860 వద్దకు చేరుకున్న చివరి దశలో గ్యాస్ కిక్ జరిగింది. జోన్‌లోంచి గ్యాస్ అత్యధిక పీడనం ఒక్కసారే బయటకు రావడంతో ఈ పరిస్థితి నెలకొంది. స్థానిక సర్పంచి తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, గ్రామస్థులు పలువురు ఆందోళన చెందుతూ రిగ్ వద్దకు చేరుకున్నారు. పరిస్థితి అదుపులో ఉన్నట్లు నిర్వాహకులు చెప్పడంతో శాంతించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక నిపుణుల పర్యవేక్షణలో డ్రిల్లింగ్ పనులు పునరుద్ధరిస్తామని వారు గ్రామస్థులకు తెలిపారు.

గ్యాస్ అదుపునకు రిగ్‌పై చల్లుతున్న నీరు

అమలాపురంలో సాఫ్ట్‌వేర్ కార్యాలయం ఏర్పాటుకు ఆసక్తి

అమలాపురం కలెక్టరేట్: మాతృభూమికి సేవ చేయాలనే సంకల్పంతో 'ఫ్లెక్సీ వ్యాన్' సంస్థ ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ మహేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆ సంస్థ సీఈవో, ఎన్నారై(అమెరికా) చిక్కాల విద్యాసాగర్ కలెక్టర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమలాపురానికి చెందిన ఆయన మాట్లాడుతూ స్థానికంగా సాఫ్ట్‌వేర్ రంగానికి సంబధించి శిక్షణ కార్యాలయం ఏర్పాటు చేసి మూడేళ్లలో వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. దీనికి సుమారు 5 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జేసీ నిశాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేగంగా భూసేకరణ

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలోని పలు ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్, జాతీయ రహదారి 216కు సంబంధించి భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దీనికి సంబంధించి భూ యజమానులకు పరిహారం చెల్లింపులపై ఆయన సమీక్షించారు. కార్యక్రమంలో జేసీ నిశాంతి, ఆర్డీవోలు మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

GSR EDUCATIONAL INSTITUTIONS
School - Junior College - Degree College
Pippara - Tadepalligudem Road
WALK - IN - INTERVIEW
School: Teachers for English, Social
Junior College: Lecturers for English
Degree College: Lecturers for Commerce
Interview Dates: July 11 to July 20
● Freshers can also apply
● Salary Commensurate with Qualification & Experience
Contact Cell No: 95151 53446

ఎటువంటి కోత లేకుండా లేజర్ చికిత్స
Dr. Nitin Rimmalapudi, M.S.
Laser & Laparoscopic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం
APEX HOSPITALS
LASER CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

కాకినాడ వేదికగా జాతీయ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్

ఈనాడు, కాకినాడ: కాకినాడ జిల్లా కేంద్రం రెండు మెగా ఈవెంట్లకు వేదికగా మారబోతోంది. జాతీయ మహిళల హాకీ ఛాంపియన్ షిప్‌తో పాటు అగ్నివీర్‌ల ఎంపికకు నిర్వహించే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఆగస్టు మొదటి వారంలోనే మొదలుకానున్నాయి. ఈ వివరాలను కలెక్టర్ షాన్‌మోహన్ బుధవారం మీడియాకు వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్‌ను కాకినాడలో విజయవంతంగా నిర్వహించడంతో ఇప్పుడు అండర్-19 మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ నిర్వహించే అవకాశం వచ్చిందన్నారు. భారత హాకీ సమాఖ్య ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 13వ తేదీ వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. 29 రాష్ట్రాల నుంచి 540 మంది క్రీడాకారులు, కోచ్‌లు వస్తారని వారందరికీ నగరంలో వసతి ఏర్పాట్లు చేస్తామన్నారు. పోటీల నిర్వహణకు సుమారు రూ.2 కోట్ల వరకు ఖర్చవుతుందని, ఆ మేరకు కంపెనీల నుంచి స్పాన్సర్‌షిప్‌కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. నగరవాసులు, వ్యాపార సంస్థలు ఎవరైనా హాకీ టోర్నమెంట్‌కోసం ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వస్తే స్వీకరిస్తామన్నారు.

ఆగస్టు 3 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ..: భారత సైన్యంలో చేరడానికి అగ్నివీర్‌లను ఎంపిక చేసే ఆర్మీ ర్యాలీని ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు కాకినాడలోని క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు 13 జిల్లాలతోపాటు యానాంకు చెందిన వారితో మొత్తం 22 వేల మంది అభ్యర్థులు ఆర్మీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రతి రోజు 900 నుంచి 1000 మంది పరుగుపందెం, దేహదారుఢ్య పరీక్షలకు హాజరవుతారని, వారికోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విశాఖపట్నం ఆర్మీ రిక్రూట్‌మెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ర్యాలీ జరుగుతుందని, యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హార్బర్ అభివృద్ధికి 14 మందితో ప్రత్యేక కమిటీ

అంతర్వేది మినీ హార్బర్‌పై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంతర్వేది పల్లిపాలెంలోని మినీ హార్బర్‌లో సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు 14 మందితో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. బుధవారం మినీ హార్బర్‌పై కలెక్టరేట్‌లో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.30 కోట్ల అంచనాలతో నిర్మాణం ప్రారంభించి, రూ.23 కోట్ల వరకు పనులు చేశారన్నారు. మిగిలిన రూ.7 కోట్లతో తాగునీరు, విద్యుత్తు, రహదారి వంటి మౌలిక సదుపాయాలు కల్పించవలసి ఉందన్నారు. ప్రస్తుతం 70 పడవల ద్వారా మత్స్య ఉత్పత్తులను హార్బర్‌కు తరలిస్తున్నారన్నారు. పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పిస్తే మరింత మంది మత్స్యకారులు ఇక్కడ చేపల వేట సాగించే వెసులుబాటు కలుగుతుందన్నారు. కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ మినీ హార్బర్‌లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. మిగిలిన పనులను ఉపాధి హామీ పథకంలో చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీకి ఛైర్మన్‌గా కలెక్టర్ మహేష్‌కుమార్, సభ్యులుగా సర్పంచి వడుగు శ్రీను, మత్స్య సంఘం అధ్యక్షుడు కొల్లాటి నరసింహస్వామి, తిరుమాని ఆచార్యులు, పినపోతు బాలాజీ, చింతా సుబ్బారావు, ఎరుపల్లి సత్తిరాజులతో పాటు, మత్స్యశాఖ జేడీ, ఏడీ, డీఎస్పీ, మెరైన్ ఎస్సైలతో కూడిన 14 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.

జడిసిపోకండి.. జెల్లీఫిష్‌లేనండి..

– న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

జెల్లీ ఫిష్ వర్గానికి చెందిన జీవులు

అంతర్వేది తీరంలో ఇటీవల విష పురుగులుగా ప్రచారమవుతున్న జీవులు జెల్లీఫిష్ వర్గానికి చెందినవని, వీటివల్ల ఎటువంటి ప్రమాదం ఉండదని స్థానిక మత్స్యకారులు, మత్స్యశాఖ ఏడీ సిద్ధార్థవర్దన్ తెలిపారు. సాధారణంగా సముద్రం, నదుల్లో వర్షాకాలం, శీతాకాలంలో గుంపులు గుంపులుగా ఇవి సంచరిస్తుంటాయి. తెల్లగా, గోధుమ, నీలం రంగుల్లో ఉంటాయి. కొన్ని తెల్లగా ఉండి పైన డిప్పపై మచ్చలు ఉంటాయి. వీటిల్లో నీలం రంగులో ఉండేవాటిని బ్లూడ్రగాన్, బ్లూబటన్ జెల్లీఫిష్‌లు(స్థానికులు అగ్గిబాటాలు) అంటారు. చాలా చిన్నగా ఉంటాయి. మనిషికి తగిలితే కొద్దిపాటి దురద, మంట వస్తుంది. వెంటనే శుభ్రమైన ఉప్పు, వేడి నీటితో కడిగితే తగ్గిపోతుందని మత్స్యకారులు చెబుతున్నారు.

ఇటీవల సంఘటనతో ఆందోళన

ఇటీవల సందర్శకులు పిల్లలతో కలిసి అంతర్వేది బీచ్‌లో స్నానాలు చేస్తూ ఇసుకపై ఆటలు ఆడుతుండగా జెల్లీఫిష్ వర్గానికి చెందిన జీవులు శరీరానికి తాకడంతో మంట, దురద రావడంతో వారు ఆందోళన చెందారు. వెంటనే గ్రామానికి సమీపంలోని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఆసుపత్రికి తరలించారు. దురద వచ్చిన చోట శుభ్రం చేసి, వాటివల్ల ఏవిధమైన ప్రమాదం ఉండదని వైద్యులు చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఎలాంటి అపోహలూ వద్దు

గోధుమ రంగు జెల్లీ ఫిష్‌లలో ఉన్న ఆరు కాళ్లు(టెంటికల్స్) ఉప్పునీటిలో ఊరబెట్టి గట్టిపడిన తరువాత కొంతమంది మత్స్యకారులు వండుకుని తింటారు. ఏడాది కిందట వీటిని అంతర్వేది ఫిషింగ్ హార్బర్‌లో ప్రాసెసింగ్ చేసి చైనాకు ఎగుమతి చేశారు. వీటికి విదేశాల్లో మంచి గిరాకీ ఉంటుందని వ్యాపారి రాజు తెలిపారు. అక్కడ కూరతో పాటు నూడిల్స్, సూప్‌గా తయారు చేసుకుని తింటారని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. ఇవి విషపురుగులు కాదని, బీచ్‌కొచ్చేవారు అపోహ పడకుండా ఆనందంగా గడపాలని ఏడీ సిద్ధార్థ వర్ధన్ సూచిస్తున్నారు.

గోదావరికి వరద తాకిడి

బూరుగులంకరేవులో తాత్కాలిక బాట వద్దకు చేరిన నీరు

పి.గన్నవరం మండలం బూరుగులంక రేవులో వరదనీరు మరింత పెరిగింది. బుధవారం సాయంత్రం 6 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 2,30,624 క్యూసెక్కులు సముద్రంలోకి విడిచిపెట్టారు. గురువారం నాటికి 2.50 లక్షల క్యూసెక్కులకు పెరుగుతుందని జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే బూరుగులంక రేవులో వరదనీరు మరింత పెరిగి గురువారం సాయంత్రం లేదా శుక్రవారం ఇక్కడ తాత్కాలిక బాట కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడుతుంది. అప్పటి నుంచి అక్టోబరు మాసాంతం వరకు ఇక్కడ పడవలు తిరుగుతాయి. రేవుకు అవతల గోదావరి నదికి మధ్యలో ఊడిమూడిలంక, బూరుగులంక, అరిగెలవారిపేట, జి.పెదపూడిలంక గ్రామాలు ఉన్నాయి. తాత్కాలిక బాట తెగిపోతే వీరికి కష్టాలు మొదలవుతాయి. మరోవైపు ఈ రేవును దాటేందుకు వీలుగా స్థానికులు ముందస్తుగా పడవలు సిద్ధం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, పి.గన్నవరం**

లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలి

ఉప్పలగుప్తం(అమలాపురం పట్టణం): పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవీ) డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక, రైతు సంఘాల పిలుపులో భాగంగా అమలాపురంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, విశ్రాంత ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం గడియారస్తంభం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో నల్ల చట్టాలను, లేబర్‌కోడ్‌లను అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉపాధి వేతనదారులకు రోజుకు రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, కె.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో మాట్లాడుతున్న ఐవీ

ఇద్దరు డ్వాక్రా వీవోఏల అరెస్టు

రూ.20 లక్షల సొమ్ము కాజేయడంపై కేసు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అమలాపురం మండలం పాలగుమ్మిలో డ్వాక్రా సభ్యులు కట్టిన రూ.20 లక్షలు కాజేసిన కేసులో ఇద్దరు వీవోఏలను అరెస్టు చేసినట్లు అమలాపురం తాలూకా ఎస్సై వై.శేఖర్‌బాబు బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన వీవోఏలు కొల్లు వెంకటలావణ్య, బొక్కా కనకమహాలక్ష్మి గ్రామంలోని 90 డ్వాక్రా గ్రూపుల్లోని కొందరు సభ్యుల నుంచి రూ.20 లక్షల మేర వసూలు చేశారు. సకాలంలో ఆ సొమ్ము బ్యాంకుకు చెల్లించకుండా సొంత అవసరాలకు వినియోగించుకున్నట్లు సభ్యులు గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. స్త్రీనిధి, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, బ్యాంకు లింకేజీ రుణాల్లో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు వీవోఏలపై సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై శేఖర్‌బాబు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అమృతమూర్తికి అశ్రునివాళి

ప్రేమ, ఆప్యాయతలకు మారుపేరుగా మా అందరి హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించి మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన
శ్రీ అడపా వీరవెంకట సత్యనారాయణ (ఏసు) గారి
మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రీ అడపా వీరవెంకట సత్యనారాయణ (ఏసు) గారు
Ex. చింతలూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు
జననం: 12-12-1955 మరణం: 28-6-2025
సంధిపూడి
భార్య: శ్రీమతి కృష్ణకుమారి
కుమార్తె: సూరపురెడ్డి అనితదేవి అల్లుడు: శ్రీరామ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, HYD
మనుమరాలు: శ్రీ నాగకృష్ణ హేమణ్య మరియు కుటుంబసభ్యులు
పెద్ద అన్నయ్య: కీ॥శే॥ అడపా పురుషోత్తం - శ్రీమతి భాగ్యలక్ష్మి
పెద్ద అన్నయ్య కుమారులు:
అడపా వీర్రాజు - శ్రీమతి పుష్పాదేవి
అడపా జానకిరామయ్య - శ్రీమతి దుర్గాదేవి
అడపా ఆదిలక్ష్మినారాయణ - శ్రీమతి పట్టపురాణి
అడపా రామకృష్ణ సత్యనారాయణ - శ్రీమతి వీరదుర్గసత్యవేణి
చిన్న అన్నయ్య: అడపా భాస్కరరామమూర్తి వదిన: శ్రీమతి నాగమణి (లేటు)
చిన్న అన్నయ్య కుమారుడు:
అడపా వీర్రాజు - శ్రీమతి సునీత
చిన్న అన్నయ్య కుమార్తెలు:
వడ్డి వీర సాయి నాగ ఆదిలక్ష్మిదేవి - శ్రీనివాస్
పేపకాయల సూర్యప్రభావతి - కృష్ణ
వియ్యంకులు: సూరపురెడ్డి చలపతిరావు - శ్రీమతి నాగమణి
Ex. సర్పంచ్, సంధిపూడి
వియ్యంకుని కుమార్తెలు
మన్యాల్లి సుజాత - రామకృష్ణ, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ - HYD
మన్యాల్లి రాజశ్రీ - శ్రీకృష్ణ, P.F. కమిషనర్, తెలంగాణ
పెద్దకార్యం: ది.10-07-2025 గురువారం, సంధిపూడి గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.
అడపా సూర్య ప్రసాద్
శ్రీమతి వరలక్ష్మి, చెరుకువాడ
సూరపురెడ్డి సూర్యనారాయణ
Ex. నీటి సంఘం అధ్యక్షులు, సంధిపూడి, సెల్: 98498 33444
యండ్రు నారాయణమూర్తి
గుమ్మిలేరు, 98499 72356
సూరపురెడ్డి పట్టాభిరామయ్య
Ex. ఉపసర్పంచ్, గ్రామ T.D.P. అధ్యక్షులు, సంధిపూడి
దూడల నరేష్, సొసైటీ అధ్యక్షులు, వట్లపూడి
శ్రీమతి శ్రీదేవి
V.V.పూర్ణచంద్రరావు, సంధిపూడి

(c) eenadu

రూ.లక్ష బిల్లు.. గుండె గుబేలు



రాజోలు మండలం పొదలాడకు చెందిన ధనలక్ష్మి కిరాణా మర్చంట్స్ దుకాణానికి గత నెలకు చెందిన విద్యుత్తు బిల్లు రూ.1,01,603 వచ్చిందని యజమాని కోటిపల్లి ధనబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా సగటు రూ.2,483గా మాత్రమే ఉందన్నారు. ఈసారి ఇంత మొత్తంలో బిల్లు రావడంపై విద్యుత్తుశాఖ అధికారులను సంప్రదించారు. దీనిపై ఆ శాఖ ఏఈ మనోజ్ఞను వివరణ కోరగా ఆ దుకాణానికి కొత్తగా స్మార్ట్‌మీటర్ బిగించడంతో పాత మీటర్‌లోని రీడింగ్ కూడా కలిసిపోయి అధిక మొత్తంలో వచ్చిందన్నారు. దీన్ని సరిచేశామన్నారు. - న్యూస్‌టుడే, రాజోలు

విద్యార్థికో 'గ్రీన్ పాస్‌పోర్ట్'

పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటే విధంగా కార్యాచరణ చేస్తున్నారు. దీనికి సంబంధించి మొక్క నాటిన విద్యార్థికి గ్రీన్ పాస్‌పోర్ట్ ఇచ్చేందుకు సిద్ధం చేశారు. ఆకుపచ్చని రంగు అట్టతో చక్కని బొమ్మతో ఉన్న దీనిలో ప్రతి మొక్కకు సంబంధించిన సాధారణ పేరు, శాస్త్రీయ నామం, నాటిన సమయం, ఏటా దాని ఎదుగుదల, మొక్క ఉన్న ప్రదేశం తదితర వివరాలను అందులో నమోదు చేస్తారు. గ్రీన్ పాస్‌పోర్ట్‌పై విద్యార్థి ఫొటో, వయసు, పాఠశాల పేరు, చిరునామా తదితర వివరాలను కూడా పొందుపరిచారు. నాటిన మొక్క సంరక్షణ ఏవిధంగా ఉంది, గ్రీన్ పాయింట్లు ఎన్ని వచ్చాయో పాఠశాల ఉపాధ్యాయుడి సంతకంతో అందులో నమోదు చేసి ధ్రువీకరిస్తారని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సమగ్రశిక్షా సీఎంవో బొరుసు సుబ్రహ్మణ్యం తెలిపారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు

పనికి ఎందుకు తొందర.. చదువుకో ముందర

మెగా పేటీఎం 2.0 కార్యక్రమంలో భాగంగా అంబాజీపేట నాగమల్లిచెట్టు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వి.అపర్ణ, ఎస్.శరత్, కె.మహేష్‌బాబు తల్లికి వందనం పథకం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువు సాగుతోందనే ఇతివృత్తంగా బుధవారం స్థానిక పాఠశాలలో రూపకం ప్రదర్శించారు. హెచ్‌ఎం వాడ్రేవు సూర్యనారాయణమూర్తి నేతృత్వంలో ప్రదర్శించిన ఈ రూపకం పలువురి మన్ననలు పొందింది. ఆర్థికంగా వెనుకబడిన వారికి చదువు భారంగా ఉన్న ప్రస్తుత రోజుల్లో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా చాలా మేలు చేసిందని ఇందులో వివరించారు. పనికి ఎందుకు తొందర.. చదువుకో ముందర అనే చైతన్యం కల్పించేలా సాగింది. ఎంఈవో కె.వెంకటేశ్వరరావు విద్యార్థులను అభినందించారు. - న్యూస్‌టుడే, అంబాజీపేట

నేడు 'తల్లికి వందనం' నిధుల జమ

ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్ విద్యార్థులకు..

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: తల్లికి వందనం పథకంలో మిగిలిన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో గురువారం(నేడు) ప్రభుత్వం నిధులు జమ చేయనుంది. ఇప్పటికే తల్లికి వందనం పథకంలో గత నెల 12న రెండో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.13 వేల చొప్పున డబ్బులు జమ చేశారు. ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్‌లో చేరికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రవేశాల ప్రక్రియ పూర్తయిన తర్వాత వీరికి నగదు జమ చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, నవోదయ, సీబీఎస్ఈ విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొంది, యూడైస్ ప్లస్‌లో నమోదైన విద్యార్థులకు రూ.13 వేలు వంతున విడుదల చేయనున్నారు.

కళాశాల వద్ద విద్యార్థులు

గ్రామ సచివాలయాలకు జాబితాలు..

జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఇప్పటి వరకు ఒకటో తరగతిలో 17,500 మంది, జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు 19వేల మంది వరకు ప్రవేశాలు పొందారు. వీరిని ఆయా పాఠశాలలు, కళాశాలలు యూడైస్ ప్లస్‌లో నమోదు చేశారు. హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ ద్వారా వీరిలో అర్హులను జల్లెడ పట్టి అర్హుల జాబితాలను ఎంపిక చేశారు. ఈ జాబితాలు జిల్లాలోని 48 వార్డు, 467 గ్రామ సచివాలయాలకు ఈ నెల 10న చేరడంతో పాటు తల్లుల ఖాతాల్లో నిధులు జమకానున్నాయి. అభ్యంతరాలుంటే మొదటి సంవత్సరంలో చేరికలకు ఇటీవల ప్రభుత్వం ఈ నెల 30 వరకు గడువు పొడిగించింది. ప్రస్తుతం ఇంకా ప్రవేశాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి యూడైస్‌లో నమోదైన తర్వాత తల్లికి వందనం పథకంలో నిధులు జమ చేయనున్నట్లు అధికారులు చెప్పారు.

తేనెటీగల పెంపకంపై అవగాహన సదస్సు

అంబాజీపేట: అంబాజీపేటలోని కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ సంస్థ కార్యాలయంలో ఈ నెల 11, 12 తేదీల్లో తేనెటీగల పెంపకంపై రెండు రోజుల అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ సీఈవో అడ్డాల గోపాలకృష్ణ వెల్లడించారు. తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు బుధవారం దీనికి సంబంధించిన వివరాలను తెలిపారు.

ఆహ్లాద నందనం.. పుష్కరవనం

రాజానగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో గోదావరి పుష్కరాలకు వడివడిగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆధ్యాత్మికం, పర్యాటకంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా రాజమహేంద్రవరం శివారు దివాన్‌చెరువు రిజర్వ్‌ఫారెస్ట్ పరిధిలోని గోదావరి మహాపుష్కరవనంలో సుందరీకరణ ఏర్పాట్లు చేస్తున్నారు. 2015 గోదావరి పుష్కరాల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పుష్కరవనాన్ని ప్రారంభించారు. నాడు ఆయన ప్రారంభించిన రాశివనం, నక్షత్రవనం నేటికీ ఆకర్షిస్తున్నాయి. వివిధ రకాల మొక్కలు ఇక్కడ పచ్చదనంతో ఆహ్లాదం పంచుతున్న పుష్కరవనం రమణీయతకు మరిన్ని మెరుగులు దిద్దుతున్నారు. సెలవులు, కార్తిక వనసమారాధనలు, ప్రత్యేక దినాల్లో ఆహ్లాదంగా గడిపేందుకు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తుంటారు. ఈ సంఖ్య మరింత పెరగనుంది.

సీతాకోకల ఉద్యానం..

పుష్కరవనం సందర్శకులను త్వరలో బటర్‌ఫ్లై పార్కు అలరించనుంది. వివిధ రకాల మొక్కలు ఇక్కడ అధికంగా ఉండటంతో ఈ ప్రాంతం సీతాకోక చిలుకలకు ఆవాసంగా మారింది. ఎక్కువ సంఖ్యలో ఇక్కడకు వస్తున్నాయి. వీటిని ఒకచోట వచ్చేలా చేసి, ఉద్యానంలా అభివృద్ధి చేయాలని అధికారులు నిర్ణయించారు.

ఆకట్టుకుంటున్న సెల్ఫీ పాయింట్..

పుష్కరవనంలో సందర్శకులను ఆకట్టుకునేందుకు తాజాగా ప్రేమ గుర్తుతో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు, యువత ఇక్కడ ఫొటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పచ్చని మైదానంలో పెట్టిన ఈ లవ్‌సింబల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

ప్రేమ చిహ్నం దగ్గర చిత్రాలు తీసుకుంటున్న యువత

సందర్శకులకు ఆహారం..

పుష్కరవనానికి వచ్చే సందర్శకులకు ఆహారం అందుబాటులో ఉండేలా కేఫ్‌టేరియా కూడా నిర్మించారు. ఇక్కడ తేనీరు, స్నాక్స్, భోజనం అందుబాటులో ఉంటాయి.

యాంఫీ థియేటర్..

పుష్కరవనంలో విద్యార్థులు, యువత కుర్చుని ప్రదర్శనలు చూసేందుకు యాంఫీ థియేటర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ విజ్ఞాన, వినోద, పిల్లలు, యువతకు ఉపయోగపడే చిత్రాలు ప్రదర్శిస్తారు. సంగీతం, శాస్త్రీయ నృత్యాలు వంటివి ప్రదర్శించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీని ముందు భాగంలో ఏర్పాటు చేసిన పులి, కృష్ణజింక బొమ్మలు పిల్లలను ఆకట్టుకుంటున్నాయి.

పుష్కరాల నాటికి అందుబాటులోకి..

2027లో వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పుష్కరవనాన్ని మరింత శోభాయమానంగా, ఆహ్లాదకరంగా రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నాం. దీన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని నిర్ణయించుకున్నాం. సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం.
- దావీదురాజు నాయుడు, ఫారెస్ట్ రేంజ్ అధికారి

సిద్ధివినాయక.. వరప్రదాయక

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి సిద్ధివినాయకుడిని బుధవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ రుసుముల ద్వారా స్వామివారికి రూ.1,39,063 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

పి.గన్నవరం వద్ద జేసీబీతో బాట తొలగింపు

గోదావరిలో బాట తొలగింపు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరి నదిలో అక్రమంగా వేసిన బాటను హెడ్‌వర్క్స్ ఇంజినీరింగ్ అధికారులు బుధవారం తొలగించేశారు. ఇక్కడ అనధికారికంగా బాటను ఏర్పాటు చేసిన కొంతమంది నాయకులు వరదనీరు తగిలినా దానిని తొలగించకుండా వదిలేశారు. 'గోదావరిలో బాటలు.. ప్రవాహానికి ఆటంకాలు' శీర్షికన ఈ నెల 5న వెలువడిన కథనంపై అధికారులు స్పందించారు. హెడ్‌వర్క్స్ ఏఈఈ ఆచంట దుర్గానాయుడు పొక్లెయిన్‌తో ఇక్కడ బాటను తొలగించే పనులు చేపట్టారు. అడ్డుగా వేసిన తూరలను నదినుంచి తొలగించేశారు.

ఈనాడు కథనానికి స్పందన

'అమ్మ' మెచ్చంగా.. అంతా పచ్చంగా..

అల్లవరం మండలం బెండమూర్లంకలో తన తల్లి విప్పర్తి మరియమ్మ సంస్మరణ కార్యక్రమానికి ఇంటికి వచ్చిన బంధువులు, స్నేహితులకు మృతురాలు కొడుకు, కుమార్తెలైన రమణమూర్తి, సత్యనారాయణమ్మ మొక్కలు పంచి స్ఫూర్తి చాటారు. తమ తల్లికి మొక్కలంటే ఇష్టమని, ప్రతీ మొక్కలోనూ ఆమెను చూసుకోవచ్చనే తలంపుతో అతిథులకు మొక్కలు పంచిపెట్టామని వారు తెలిపారు. - ఈనాడు, అమలాపురం, న్యూస్‌టుడే, కోనసీమ

మొక్కలు స్వీకరిస్తున్న బంధువులు

పోలీసుల ఔదార్యం

మృతి చెందిన సహచరుల కుటుంబాలకు రూ.8 లక్షల అందజేత

ఉప్పలగుప్తం, ఆలమూరు, న్యూస్‌టుడే: ఇటీవల విధినిర్వహణలో భాగంగా హైదరాబాద్ వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్సై మద్దాల అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబాలకు డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ పోలీసులు చేయూత అందించారు. అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ఎస్సైలు, సీఐలు సమకూర్చిన రూ.8 లక్షలను ఎస్పీ బి.కృష్ణారావు చేతుల మీదుగా బుధవారం వారి కుటుంబ సభ్యులకు చెరో రూ.4 లక్షలు చొప్పున అందజేశారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఎస్సైలు సమకూర్చిన మరో రూ.68వేల చెక్కును ఎస్సై అశోక్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

చెక్కు అందజేస్తున్న ఎస్పీ కృష్ణారావు, తదితరులు

APSRTC
SHORT TENDER NOTICE
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to In and Out Gates at Bus Station, Kakinada, Kakinada District. 2. Renovation of Inspection Pit at Bus Depot, Amalapuram, Dr.B.R.A.Konaseema District. 3. Providing Extension to the existing Parcel Office (Dispatch Unit) of size 30'x21' in new Bus Station at Eluru, Eluru District. 4. Providing Cement Concrete Pavement to the yard in between I & II Depot Gates in Bus Station at Nellore, SPSR Nellore District. 5. Construction of Basement walls and raising of flooring in Bus Body repair shed -2 of 60'x40' size in ZWS, Nellore, SPSR Nellore District. 6. Repairs and Improvements to the Bus Station Building at Pamidi in Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.07.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time: 28.07.2025, 4.00 PM. Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 08/CCE/APSRTC/2025-26, Dt. 08-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 12-7-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

సన్మార్గంలో నడిపించేది గురువు మాత్రమే

మండపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిని సన్మార్గంలో నడిపించేది గురువు మాత్రమేనని అనపర్తికి చెందిన శ్రీరామాయణ రత్న శ్రీరామ చంద్రశేఖరస్వామి చెప్పారు. తాపేశ్వరంలోని విశ్వ సంతోషి పిరమిడ్ ధ్యాన ఆశ్రమం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా ధ్యానజ్ఞాన యజ్ఞం రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా తొలిరోజు గురువుల అనుగ్రహాన్ని ఎలా పొందాలి, సాధన ఎలా చేయాలనే అంశాలపై ఆయన మాట్లాడారు. పిరమిడ్ సొసైటీ స్పిర్చువల్ మూవ్‌మెంట్ (పీఎస్ఎస్ఎం) జిల్లా అధ్యక్షుడు నల్లమిల్లి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ధ్యానంతో కలిగిన ఆనందాన్ని అందరికీ పంచాలన్నారు. విశ్వ సంతోషి పిరమిడ్ ధ్యాన ఆశ్రమం నిర్వాహకురాలు నల్లమిల్లి అన్నపూర్ణ మాట్లాడారు. కార్యక్రమానికి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి ధ్యాన సాధకులు విచ్చేశారు. సాయంత్రం వరకు ధ్యాన విద్యార్థి, సంగీత ధ్యానం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీరామ చంద్రశేఖరస్వామిని సత్కరిస్తున్న విజయభాస్కరరెడ్డి, అన్నపూర్ణ తదితరులు

నలుగురు ఉద్యోగులకు నోటీసులు

'ఈనాడు' కథనానికి స్పందించిన అధికారులు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలోని నలుగురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించారంటూ ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ వారికి నోటీసులు జారీ చేశారు. స్వామివారికి కొబ్బరినీళ్లతో అభిషేకం నిలిపివేసిన వైనంపై 'దేవుడికే శఠగోపం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందిస్తూ ఆలయ ఉద్యోగులు వాడపర్తి మాచారయ్య, కేవీఎస్ సాగర్, నారాయణరావు, చిన్నారిలకు నోటీసులు జారీ చేశారు. అభిషేకాల విషయంలో భక్తులకు కలిగిన అసౌకర్యం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇక నుంచి కల్యాణం చేయించుకునే భక్తుకు కొబ్బరికాయలు ఇస్తారన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సహాయ కమిషనర్ తెలిపారు.

తల్లిదండ్రులు, గురువులే ప్రత్యక్షదైవం

ఆలమూరు: భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రులు, గురువులే ప్రత్యక్ష దైవాలని తితిదే దాససాహిత్య ప్రాజెక్టు అధికారి పగడాల ఆనందతీర్థాచార్యులు అన్నారు. బుధవారం ఆలమూరు విచ్చేసిన ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సత్సంగంలో పాల్గొన్నారు. దేవతారాధనకు ఆషాఢం అత్యంత పవిత్రమైనదని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ తల్లిదండ్రులను, గురువులను సేవించడం అదృష్టంగా భావించాలని తెలిపారు. గురుపౌర్ణమి గురువారం రావడం మరింత విశిష్టమన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

31 వరకు హజ్‌యాత్రకు దరఖాస్తుల స్వీకరణ

కాకినాడ కలెక్టరేట్: హజ్ యాత్ర-2026కు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మెల్లిమి సునీల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. హజ్ యాత్రికులు hajcommitte.gov.in, haj suvidha మొబైల్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అక్రమంగా 1,500 లీటర్ల డీజిల్ రవాణా

బిక్కవోలు: ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 1,500 లీటర్ల డీజిల్‌ను బుధవారం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. లారీ కంటైనర్‌లో డీజిల్ తరలిస్తుండగా బిక్కవోలులో కొందరికి అనుమానం వచ్చి పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. లీటరు రూ.96 చొప్పున 1,500 లీటర్లను రూ.1,44,000 కొనుగోలు చేసినట్లు కాకినాడ జిల్లా బెండపూడిలోని ఓ సంస్థ పేరుతో బిల్లు చూపిస్తున్నారు. ఆ సంస్థ నిర్వాహకులకు ఫోన్ చేసి ఆరా తీయగా తమకు సంబంధం లేదని చెప్పినట్లు సమాచారం. ఎక్కడి నుంచి తరలిస్తున్నారు, అనుమతులు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు.

చేతబడి అనుమానంతో ఇంటిపై దాడి: 8 మంది అరెస్టు

అల్లవరం: గోసంగివారి పేటలో నూకపెయ్యి సత్యనారాయణకు సంబంధించిన ద్విచక్ర వాహనం దగ్ధం చేసిన ఘటనలో 8 మందిని అరెస్టు చేసినట్లు అల్లవరం ఎస్సై తిరుమలరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సత్యనారాయణ చేతబడి చేస్తున్నారనే అనుమానంతో సందీప్, ప్రదీప్, దిలీప్‌లతో పాటు మరికొంత మంది యువకులు సోమవారం రాత్రి ఆయన ఇంటిపై దాడి చేశారు. ఇంట్లోని సామగ్రి, తలుపులు ధ్వంసం చేసి అక్కడ ఉన్న ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమలాపురం గ్రామీణ సీఐ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుల్లో వైకాపా మండల కన్వీనర్ కొనుకు బాపూజీ కుమారుడు రమేష్ ఉన్నట్లు పోలీసుల తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES
రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.
రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HEALTH & CARE
RHEUMATOLOGY
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు MD, DM (Rheumatology, NIMS, HYD)
12-07-2025న (శనివారం) 2 pm to 6 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సీసీసీ ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద ఫోన్: 94929 41177
మరియు 13-07-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES
ASTROLOGY
ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము * అమలాపురం * రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం * 94928 13554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS Appలో క్లాసులు J. శ్రీనివాస్- 9966666659.

REAL ESTATE
PLOT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి భాస్కర్‌నగర్, లాలాచెరువు నుండి ఎయిర్‌పోర్ట్ వెళ్ళే రోడ్‌కు 100 మీ॥ దూరంలో 836 చ॥గ॥ల ఇంటిస్థలం (LRS అప్రూవ్డ్) అమ్మకం. ✆ 89852 44886, 94914 45967.
RAJAMAHENDRAVARAM RURAL
రాజమండ్రి బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ॥గ॥ RUDA అప్రూవ్డ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

JOBS
Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.
Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.
Kakinada, Ramaraopeta, Sastry Marriage Lines & Meals & Tiffins required Lady Accounts Supervisor. Monthly Salary 9,000/-, Morning 7 to Night 9. ✆ 94411 17819.
రంగంపేట మండలం, కోటపాడు గ్రామంలో సుమారు 30 ఎకరాలు వ్యవసాయ భూమిని చూసుకొనుటకు సొంత 2 వీలర్ కలిగి, 20-25 సం॥ వయస్సు గల సూపర్‌వైజర్ కావలెను. కాకినాడ వాస్తవ్యులకు ప్రాధాన్యత. సంప్రదించండి. ✆ 83284 36168.
స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.
రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.
రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.
ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అసిస్టెంట్ క్లర్కులు కావలెను. వివరములకు Website: https://www.aryapurambank.com/career.html సంప్రదించండి. Ph: 0883-2473550.
రాజమండ్రి మరియు ముమ్మిడివరంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్లు కావలెను. ✆ 98485 36961, 91004 77730.

EENADU for Advertisement Contact: 8008597607

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	24,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	102-00
రిటైల్ లైవ్	124-00
డ్రెస్డ్	180-00
స్కిన్‌లెస్	205-00

కుటుంబానికి ఆధారం అవుతాడనుకుంటే..

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

రావులపాలెం గ్రామీణం, కొత్తపేట, న్యూస్‌టుడే: చదువు పూర్తిచేసుకుని ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న ఓ యువకుడిని లారీ రూపంలో మృత్యువు కబళించిన సంఘటన రావులపాలెం మండలం గోపాలపురంలో చోటుచేసుకుంది. రావులపాలెం సి.ఐ. శేఖర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట మండలం గంటి గ్రామంలోని చినపేటకు చెందిన యడ్ల సుభాష్(24) డిగ్రీ చదివి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాడు. బుధవారం ఇంటినుంచి గోపాలపురం పనిమీద ద్విచక్రవాహనంపై వస్తుండగా స్థానిక పెట్రోలు బంకు సమీపంలో జాతీయ రహదారిపై వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ బలంగా ఢీకొనడంతో పాటు అతని శరీరంపై నుంచి చక్రాలు ఎక్కడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ. తెలిపారు.

యడ్ల సుభాష్ (పాత చిత్రం)

గ్రామంలో విషాదఛాయలు

సుభాష్ తండ్రి ప్రేమానందం గతంలో మృతిచెందగా తల్లి ప్రమీల ఒక హోటల్‌లో కూలీపని చేసుకుంటూ జీవిస్తున్నారు. చిన్న కుమారుడు మనోజ్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతూ చెన్నైలో అప్రంటిస్ చేస్తున్నాడు. తండ్రిలేని కుటుంబానికి పెద్దదిక్కు అవుతాడనుకున్న సుభాష్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవ్వడంతో ఆ తల్లి రోదిస్తున్న తీరు చూపరులను కలచివేసింది. ఇతని మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ఉతికిన దుస్తులు ఆరవేయలేదని భర్త మందలింపు

మనస్తాపంతో వివాహిత బలవన్మరణం

కొత్తపేట, న్యూస్‌టుడే: ఉతికిన దుస్తులు ఆరవేయలేదని భర్త మందలించడంతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడిన ఘటన కొత్తపేట మండలం బాబానగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన నాగరవీంద్ర రావులపాలెంలోని ఓ ప్రైవేట్ పామాయిల్ కంపెనీలో పనిచేస్తున్నారు. కొత్తపేట బాబానగర్‌లోని అద్దె ఇంట్లో గత నాలుగు నెలలుగా నివాసం ఉంటున్నారు. భార్య మనల్లె పావని(24)ది కూడా అదే గ్రామం. వీరికి రెండేళ్ల కుమార్తె ఉంది. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో నాగరవీంద్ర ఇంటికి వచ్చాడు. ఉతికిన దుస్తులు ఆరవేయకపోవడంపై భార్యను మందలించాడు. దీంతో ఆమె మనస్తాపానికి గురై పక్క గదిలోని సీలింగ్ ఫ్యానుకు చీరతో ఉరేసుకుంది. గమనించిన భర్త చుట్టుపక్కల వారి సహాయంతో తలుపులు పగులకొట్టి భార్యను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు బుధవారం మృతురాలి తండ్రి కొండేపూడి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రెండు ఆర్టీసీ బస్సుల ఢీ

ఆరుగురికి గాయాలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి పల్లిపాలెం జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్సును.. మరో ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. కాకినాడ నుంచి అమలాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు వాహనం అడ్డురాగా ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న మరో బస్సు ఢీకొంది. ముందు బస్సులోని ఆరుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని అమలాపురంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.జ్వాలాసాగర్ తెలిపారు.

ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకుని రక్షించిన పోలీసులు

రావులపాలెం పట్టణం: ఇంట్లో వారిపై కోపంతో చనిపోవాలని పురుగు మందు డబ్బాను తీసుకుని వెళ్లిపోయిన వ్యక్తిని పోలీసులు కాపాడిన సంఘటన రావులపాలెం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రావులపాలెం మండలం గోపాలపురానికి చెందిన లలితసాయి రమేష్ బుధవారం ఇంట్లోవారిపై కోపగించి బయటకు వెళ్లిపోయాడు. పురుగు మందు డబ్బాను వెంట తీసుకెళ్లాడు. దీనిపై అతని తండ్రి నాగేశ్వరరావు పోలీసులకు విషయం తెలపడంతో వారు గాలించి గంటి రహదారిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఏఎస్ఐ చిన్నారావు, క్రైమ్ కానిస్టేబుల్ త్రిమూర్తులు అక్కడికి చేరుకుని యువకుడి ఆత్మహత్యా యత్నాన్ని అడ్డుకున్నారు. స్టేషన్‌కు తీసుకుని వచ్చి కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

(c) eenadu

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

సంతృప్తికర దర్శనం అయ్యేలా చర్యలు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆయన బుధవారం ఆలయ పార్కింగ్ తదితర చోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వకుళమాత అన్నదానశాల నిర్మాణ పనులు త్వరితగిన పూర్తయ్యేలా చూడాలన్నారు. మాడ వీధుల్లో ప్రదక్షిణలు సజావుగా చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రతి భక్తుడికి స్వామివారి దర్శనం సంతృప్తికరంగా ఉండాలన్నారు. మెర్లపాలెం, లొల్ల సైఫన్ల వద్ద కుంగిన రోడ్డును మరమ్మతు చేయాలని ఆదేశించారు. ఈవో సూర్యచక్రధరరావు, తహసీల్దారు టీఆర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సరిపడా ఆహారం అందించాలి: ఆర్డీవో శ్రీకర్

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిరోజు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న ఆహార పదార్థాలను పూర్తిస్థాయిలో అందించాలని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ ఆదేశించారు. రావులపాలెం మండలం రావులపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. భోజనాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కూరలు పూర్తిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. తహసీల్దారు ముక్తేశ్వరరావు, ఎంఈవో-2 బి.శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

రేపు తాగునీటి సరఫరా నిలిపివేత

పి.గన్నవరం: ముంగండ సమగ్ర రక్షిత మంచి నీటి పథకానికి సంబంధించిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు(చెరువు)లో సహజసిద్ధంగా పెరిగిన చేపలు పట్టుకోవడానికి జిల్లాపరిషత్ అధికారులు నిర్వహించిన బహిరంగ వేలం ఖరారైందని ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈఈ జె.కల్యాణచక్రవర్తి తెలిపారు. వేలం ఖరారైన వ్యక్తి చెరువులో చేపలు పట్టుకుంటారని, ఈ కారణంగా శుక్రవారం ప్రాజెక్టు పరిధిలోని పది గ్రామాల ప్రజలకు తాగు నీటి సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు. దీనికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అంబేడ్కర్ నాటకాన్ని విజయవంతం చేయాలి

అంబాజీపేట: ఈ నెల 25న అమలాపురం కిమ్స్ ఆడిటోరియంలో అభ్యుదయ ఆర్ట్స్(హైదరాబాద్) ఆధ్వర్యంలో ప్రదర్శించే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నాటకాన్ని ప్రతిఒక్కరు తిలకించాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రాంబోధి కాశి విజ్ఞప్తి చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో అంబాజీపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో నాటకానికి సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. త్రిమూర్తులు, సత్యనారాయణ, సురేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

మెగా పీటీఎం ఆంగ్ల అక్షరాల్లో ఒదిగిన ఈదరాడ విద్యార్థులు

తొండవరంలో విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్న ఉపాధ్యాయుల బృందం

పిల్లల బడి.. మెగా సందడి

మామిడికుదురు, అంబాజీపేట, మలికిపురం, పి.గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఆత్రేయపురం, మలికిపురం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో గురువారం జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశానికి బుధవారం నుంచే సందడి మొదలైంది. మామిడికుదురు మండలం ఈదరాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వినూత్నంగా ఎంపీటీఎం ఆంగ్ల అక్షరాల్లో ఒదిగి అలరించారు. ఆ చిత్రాలను వాట్సప్‌లలో ఆహ్వానాలుగా అందరికీ పంపారు. ముఖద్వారాన్ని అరటి చెట్లు, మామిడి ఆకులతో అందంగా ముస్తాబు చేశారు. నగరంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు చక్కగా కలిసి వెళ్లి తమ తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. పలుచోట్ల పిల్లలకు అందజేసేందుకు మొక్కలను సిద్ధం చేశారు.



పి.గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఫొటోబూత్

తల్లిదండ్రులను సన్మానించుకునే అవకాశం

ఈ వేడుకలో తల్లిదండ్రులను సన్మానించుకునే అవకాశం దక్కడం ఎంతో ఆనందదాయకం. పాఠశాలలో మాతో పాటు తల్లిదండ్రులకు కూడా సహపంక్తి భోజనం చేయనున్నారన్న విషయం తీయని అనుభూతినిస్తుంది. విద్యార్థి మిత్ర కిట్లలో కొత్త పుస్తకాలు, కొత్త దుస్తులు చాలా బాగున్నాయి.

- కందికట్ల గ్లోరీ, పదోతరగతి, బట్టేలంక

సంక్రాంతి పండగలా ఉంది

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాట్లు సంక్రాంతి పండగలా ఉంది. విద్యార్థులు ఏవిధంగా చదువుతున్నారో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుంది. మా పాఠశాలను చక్కగా ముస్తాబు చేశాం. స్వాగతం పలికేందుకు రకరకాల బొకేలు తయారు చేశాం.

- వీధి దివ్యసత్యశ్రీ, ఊడిమూడి

అంతా సహకరించాలి

సమావేశాల నిర్వహణకు అంతా సహకరించాలి. లొల్ల భవిత కేంద్రం, జడ్పీ పాఠశాలలో చేసిన ఏర్పాట్లు పరిశీలించాం. ప్రజా ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారిని భాగస్వాములు చేయాలి.

- ఈవీవీ సత్యనారాయణ, జిల్లా ఆడిట్ అధికారి, కార్యక్రమ ప్రత్యేకాధికారి

శ్రద్ధాంజలి
చిరునవ్వుతో అందరినీ పలకరిస్తూ, మా మధ్యే తిరిగిన
శ్రీ కేతా శ్రీనివాసరావు గారి
అకాల మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ..
కీ॥శే॥ కేతా శ్రీనివాసరావు గారు
MPP, రాజోలు
కిష్వర్ మోహిద్దీన్
బాషాజీ క్లాత్ & రెడీమేడ్
BB Mall
TVS SHOW ROOM Main Road, Tatipaka
KSR SHOPPING MALL Main Road, Tatipaka
దేవి గణేష్ టూకం షాపు
శ్వేత డ్రైవింగ్ స్కూల్
చేగొండి శ్రీనివాసరావు
చెల్లింగి రాంప్రసాద్, M.A., M.A., B.Ed., B.L., హెడ్ మాస్టర్, కొమరాడ

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సత్యానందరావు

మాది పనిచేసే ప్రభుత్వం: బండారు

ఆలమూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం గుమ్మిలేరు, మోదుకూరు గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వస్తున్న ఆదరణను చూసి వైకాపా నాయకులు బెంబేలెత్తుతున్నారని, మహిళలంటే చులకనగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుపరిపాలనతో అభివృద్ధి బాట

మలికిపురం: కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దిండి, విశ్వేశ్వరాయపురం గ్రామాల్లో బుధవారం జరిగిన కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విధాన పరిషత్తు ప్రభుత్వ మాజీ విప్ రుద్రరాజు పద్మరాజు, గోదావరి సెంట్రల్ డెల్టా నీటి కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ముదునూరి శ్రీనివాస రాజు, చెల్లుబోయిన హెలీనా, బందెల పద్మ, తాడి సురేశ్, గోనిపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

దిండిలో కరపత్రం అందిస్తున్న ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్సీ రాజశేఖరం

శ్రద్ధాంజలి
మాకు అత్యంత ఆప్తులు అయిన
శ్రీ కేతా శ్రీనివాసరావు గారి
అకాల మరణం మాకు తీరనిలోటు.
వారి కుటుంబసభ్యులకు
మా ప్రగాఢ సానుభూతిని
తెలియచేస్తున్నాం...
కీ॥శే॥ శ్రీ కేతా శ్రీనివాసరావు గారు
MPP, రాజోలు, తాటిపాక
శ్రీ కోదండరామ శెట్టిబలిజ సంఘం
సంత మార్కెట్, తాటిపాక

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మామిడికుదురులో నినదిస్తున్న అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు

ఆలమూరులో మానవహారం

రావులపాలెం పట్టణం, రాజోలు, సఖినేటిపల్లి, ఆలమూరు, మలికిపురం, మామిడికుదురు, అంబాజీపేట, అయినవిల్లి, పి.గన్నవరం, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట మండలాలకు చెందిన సీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఎం, సీపీఐ, ప్రజాసంఘాలు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, కొబ్బరి ఒలుపు, దింపు కార్మికులు స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్దకు చేరుకుని రింగ్‌రోడ్డు, కళావెంకట్రావు సెంటర్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దారు ముక్తేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నినదిస్తూ అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, ఆశ కార్యకర్తలు, వివిధ సంఘాల కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అన్నిచోట్లా ర్యాలీలు, మానవహారాలు జరిగాయి.

రావులపాలెంలో కార్మికుల భారీ ర్యాలీ

శ్రద్ధాంజలి
మంచి మనిషి, అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి, అందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన
శ్రీ కేతా శ్రీనివాసరావు గారి
హఠాన్మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...
కీ॥శే॥ శ్రీ కేతా శ్రీనివాసరావు గారు
MPP, రాజోలు, తాటిపాక
K.వెంకటేశ్వరరావు
మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల ప్రజా పరిషత్ పాలకవర్గం, కార్యాలయ సిబ్బంది, మండల ప్రజా పరిషత్, రాజోలు

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన శ్రీమతి దొండపాటి శీతారామలక్ష్మి, భర్త. పెరుమాళ్ళపల్లి వెంకట శివ మస్తాన్ రావు, డోర్ నెం.7-6/1-77, వెంగయ్య నగర్, 6వ లైను, గుంటూరు వారి సమాచారము ప్రకారము యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ పేర్కొనబడిన షెడ్యూలు ఆస్తి మల్కిపురం(ఉయ్యూరివారి మేరక) అంతర్వేది పాలెం, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శ్రీమతి బత్తుల జానకమ్మ భర్త.శ్రీరాములుకు చెందిన దనియు ఆమె తనయొక్క కుటుంబ ఉపయోగము కొరకు మా క్లయింటు యొక్క తాతగారైన బూసి దామోదరదాసుకు భూమిని విక్రయ అగ్రిమెంటు ద్వారా ది.01-4-1977వ తేదీన రు.8,360/-లకు అమ్మగా మా క్లయింటు తాతగారైన బూసి దామోదరదాసు గారు అడ్వాన్సుగా రు.4,000/-లు చెల్లించి ది.01-4-1977వ తేదీన భూమికి విక్రయ అగ్రిమెంటు వ్రాయించుకొని యుండుట జరిగియున్నదని తదుపరి సదరు అగ్రిమెంటు ప్రకారము ఒక సంవత్సరకాలము లోపల శేషించిన క్రయ ధనము రు.4,360/-లు చెల్లించిన, బత్తుల జానకమ్మ రిజిస్టరు చేయుటకు ఒప్పుకొని యున్నారనియు తదుపరి అగ్రిమెంటులో వ్రాసిన విధముగా రు.4,360/-లు మా క్లయింటు యొక్క తాతగారు బత్తుల జానకమ్మకు చెల్లించి రిజిస్టరు చేయమని మా క్లయింటు యొక్క తాతగారు జీవించియున్న కాలములో అడగటం జరిగియున్నదనియు తదుపరి మాక్లయింటు యొక్క తాతగారు, అమ్మమ్మ గారు మరియు మా క్లయింటు యొక్క తలిదండ్రులు కూడా మరణించియున్నారనియు అదియునుగాక మా క్లయింటు పైవారలకు వారసులు అయినందున తదుపరి వారి యొక్క ఆస్తులకు మా క్లయింటు హక్కుదారులు అయివుండుట జరిగినదనియు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. ఈ ప్రకటన చూచిన వెంటనే బత్తుల జానకమ్మ, భర్త.శ్రీరాములు ఈ దిగువ పేర్కొనబడిన షెడ్యూలు ఆస్తిని మా క్లయింటు పేరుమీద రిజిస్టరు చేయవలయునని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొనబడువని తెలియజేయడమైనది.

షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా మల్కిపురం సబ్ డి.లో చేరిన అంతర్వేదిపాలెం (ఉయ్యూరి వారి మెరక)గాంధీనగర్ పంచాయితీ సర్వేనెం.975/10, 0.32సెంట్లకు **హద్దులు.తూర్పు:**జెట్టి శేషమ్మ భూమి,**దక్షిణం:**బూసి దామోదర దాసు భూమి, **పడమర:** గుర్రం ముత్తమ్మ భూమి, **ఉత్తరం:** గెద్దం వెంకటరెడ్డి గారి భూమి,ఈ హద్దుల మధ్య గల 0.32 సెంట్లు.

బి.యం.సుధీర్, పి.వి.యస్. మస్తాన్ రావు
అడ్వకేట్స్, గుంటూరు. సెల్: 8341836483

సమగ్రశిక్షా ఉద్యోగుల ఆందోళన

అంబాజీపేట: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంబాజీపేట మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద బుధవారం సమగ్రశిక్షా ఉద్యోగులు ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.రామకృష్ణ, వి.ఎస్.దేవి, పి.శ్రీనివాసరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

మహిళలను కించపరచడం తగదు: ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం: వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మొదలుకుని ఆ పార్టీ నాయకులకు మహిళలను కించపరుస్తూ మాట్లాడటం అలవాటైపోయిందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మండిపడ్డారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సభ్యసమాజం తలదించుకునే విధంగా మాట్లాడటం సహించరానిదన్నారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం పి.గన్నవరంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. నగరం ఎ.ఎం.సి. ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, నాయకులు మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సలాది బుచ్చిరాజు, సంసాని పెద్దిరాజు, సయ్యపురాజు సత్తిబాబురాజు, చిట్టూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: రావులపాలేనికి చెందిన సత్యనారాయణ(64) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందారు. రోడ్డు ప్రమాదానికి గురైన అతన్ని గత నెల 28న జీజీహెచ్‌లో చేర్చారు. దీనిపై రావులపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎంపీపీ శ్రీనివాసరావు మృతి తీరనిలోటు

రాజోలు: రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాసరావు మృతి తెదేపాకు తీరని లోటని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. తాటిపాకలో ఎంపీపీ కుటుంబ సభ్యులను బుధవారం వారు పరామర్శించి ఓదార్చారు. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, జగడం సత్యనారాయణ, బోళ్ల వెంకటరమణ, అనుచూరి పురుషోత్తం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

భూములు కౌలుకు బహిరంగ వేలం పాట ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, లూటుకుర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సోమేశ్వర స్వామివారి దేవస్థానంనకు చెందిన భూమి ఆర్.ఎస్.నెం.133/1, 129/2, 41/5, 114/1 లలో య.5-74 సెంట్లు మరియు శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానంనకు చెందిన భూమి ఆర్.ఎస్.నెం.113 మరియు 43లలో య.4-84 సెంట్లు భూమి ది.22-07-2025న మంగళవారం ఉదయం 10 గంటలు లగాయితు దేవస్థానం వద్ద 3 సంవత్సరములకు అనగా 2025-26 సం.రం.లగాయితు 2027-28 సం.రం వరకు బహిరంగ వేలంపాటలు జరుపబడును. ఆసక్తి గల వారు పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

ది.09-07-2025. సం/- కార్యనిర్వహణాధికారి
లూటుకుర్రు

శ్రద్ధాంజలి
ప్రజలందరిలోనూ సుస్థిరస్థానం సంపాదించి,
ఆకస్మికంగా మరణించిన
శ్రీ కేతా శ్రీనివాసరావు గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
ఆ భగవంతుని ప్రార్థిస్తూ..
కీ॥శే॥ శ్రీ కేతా శ్రీనివాసరావు గారు
MPP, రాజోలు, తాటిపాక
కోటిపల్లి రత్నమాల, సర్పంచి, తాటిపాక
పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది

శ్రద్ధాంజలి
శ్రీ కేతా శ్రీనివాసరావు గారి
పల్లా శ్రీనివాసరావు
గంటి హరీష్ మాధుర్
పేరాబత్తుల రాజశేఖర్
అయితాబత్తుల ఆనందరావు
గుబ్బల శ్రీనివాస్
దేవ వరప్రసాద్
గిడ్డి సత్యనారాయణ
బండారు సత్యానందరావు
వేగుళ్ళ జోగేశ్వరరావు

అమృతమూర్తికి అశ్రునివాళి
జననం: 1937
మరణం: 02-07-2025
శ్రీ సిద్దంశెట్టి గంగారావు గారు
శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణకర్త
ఏనుగుమహల్, మండపల్లి
పెద్దకార్యం: ది.13-07-2025 ఆదివారం,
ఏనుగుమహల్, మండపల్లిలోని మా స్వగృహమునందు జరుగును.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు,
నాయకులకు,
అధికారులకు ఇవే మా
గురుపౌర్ణమి
శుభాకాంక్షలు.
శ్రీ సాయిభ్రమరాంబిక
నర్సింగ్ హోమ్
అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి (మం॥)
Dr. KCML శ్రీనివాస్ M.D. (Gen. Med.)
Physician & Cardiologist

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పంచాయతీల పురోగతి సూచికలపై కాట్రేనికోన మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో వెంకటాచలం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, గ్రామ సచివాలయ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో మమత, పాము వెంకటేశ్వరరావు, చంద్రమోహన్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పురోగతి కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో బి.తులసీకృష్ణ, ఈవోపీఆర్డీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక నివేదిక బట్వాడా

యానాం: పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించి 2023-24 వార్షిక ఆర్థిక నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం కోసం బుధవారం ప్రభుత్వానికి పంపించారు. తమిళనాడు, పుదుచ్చేరి ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్-2) ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

శాకంబరిగా దుర్గమ్మ

ఉప్పలగుప్తం: అమలాపురం కల్వకొలనువీధిలోని వేంచేసి ఉన్న కనకదుర్గమ్మవారిని బుధవారం శాకంబరీదేవిగా అలంకరించారు. ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని పండ్లు, కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ఓడలరేవులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు సర్వే

అల్లవరం: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల మొక్కల పెంపకంపై బుధవారం ఓడలరేవులో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గంలో 11వేల నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి బంగారు కుటుంబాలుగా నామకరణం చేసినట్లు చెప్పారు. వీరికి ఆర్థిక, విద్య, వైద్యం సామాజిక అవసరాలకు చేయూతనిచ్చేందుకు మార్గదర్శకులను గుర్తిస్తామన్నారు. దీనికి సంబంధించి సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్థానికంగా మొక్కలు నాటారు. తెదేపాతోనే సంక్షేమం: రాష్ట్రంలో తెదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. బుధవారం మండలంలో గుండెపూడిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమాల్లో మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబు, దెందుకూరి సత్తిబాబు రాజు, గోపీరాజు, కడలి వెంకటేశ్వరరావు, పోతుల నరసింహారావు, వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధి చేసుకోవాలి

కాట్రేనికోన: నారుమడులు వేసే రైతులంతా తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని ఏవో మృదుల తెలిపారు. కందికుప్పలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరితగతిన నారుమడులు పూర్తిచేయాలన్నారు. విత్తన రకాలు, కౌలు రైతు కార్డులు, ఈ-పంట నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యా సంబంధాల మెరుగుకు ముందడుగు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో గురువారం నిర్వహించనున్న మెగా 'పేరెంట్-టీచర్' సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీంబాషా సూచించారు. [illegible] లోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య విద్యాపరమైన సంబంధాలను మెరుగుపరిచేందుకు ఈ సమావేశం ఎంతో దోహదపడుతుందన్నారు. ఓపెన్ ఫొటో బూత్ నిర్వహణ, విద్యార్థులకు మొక్కలను అందించడంతోపాటు వాటి సంరక్షణ చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు.

విద్యార్థులతో విజయకేతనం చూపుతున్న డీఈవో సలీంబాషా

తపాలా.. సేవల్లో డీలా..!

● అమలాపురంలో ఇదీ పరిస్థితి

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయంలో సమస్యలు తిష్ఠ వేశాయి. కార్యాలయానికి వెళ్లిన ఖాతాదారులతోపాటు సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధానంగా ఆధార్, రైల్వే, ఏటీఎం సేవల్లో జాప్యం జరుగుతోంది. నెలల తరబడి ఈ సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోనే ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

రైల్వే కేంద్రం పనిచేయక..

అమలాపురం పట్టణంలోని సర్క్యులర్ బజార్‌లో గతంలో రైల్వే రిజర్వేషన్ కేంద్రాన్ని నిర్వహించేవారు. కోనసీమ వ్యాప్తంగా ప్రజలందరూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలు వినియోగించుకునేవారు. తర్వాత అక్కడి నుంచి అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయంలో దానిని ఏర్పాటు చేశారు. వారం రోజులుగా ఈ కేంద్రం పనిచేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఒక పూట మాత్రమే పనిచేస్తున్నట్లు సమయాల బోర్డు సూచిస్తోంది. అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయంలోనే ప్రత్యేకంగా ఒక గది కేటాయిస్తే సేవలు మరింత మెరుగ్గా ఉండేందుకు అవకాశం ఉంటుందని పలువురు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ కేంద్రంలో తపాలాశాఖలో పనిచేసే ఉద్యోగే సేవలందిస్తున్నారు. ఈ ఉద్యోగికి మరో ప్రాంతంలోనూ విధులు అప్పగిస్తుండటంతో సేవల్లో జాప్యం జరిగి వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఏటీఎం సేవలకు మంగళం..

ఇక్కడి ప్రధాన తపాలా కార్యాలయంలోని ఏటీఎం కేంద్రం ఆరు నెలలుగా పనిచేయడం లేదు. ఏటీఎం సేవలను అందిపుచ్చుకునేందుకు వచ్చే ఖాతాదారులు వెనుతిరుగుతున్నారు. సబ్ పోస్టాఫీసుల్లో సైతం ఖాతాలు ప్రారంభించి ఏటీఎం సేవల కోసం ఎదురుచూసే వారికి నిరాశే ఎదురవుతోంది.

చోరులతో.. భయం

అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయానికి వచ్చే ఖాతాదారులతోపాటు వివిధ సేవల కోసం వచ్చే ప్రజలకు దొంగల భయం పట్టుకుంది. కార్యాలయ ప్రాంగణంలో నిలుపుదల చేసిన ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నాయి. ఇటీవల ఇక్కడ అయిదు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో చోరీలకు నిలయంగా మారుతోంది.

మధ్యాహ్నం పనిచేయని రైల్వే రిజర్వేషన్ కేంద్రం

ఇబ్బందులు లేకుండా చూస్తాం

ప్రధాన తపాలా కార్యాలయంలో రైల్వే కేంద్రాన్ని ప్రస్తుతం ఒక పూట మాత్రమే నిర్వహిస్తున్నాం. ప్రయాణికుల అవసరాలను బట్టి ఉదయం నుంచి సాయంత్రం వరకు సేవలందించేలా చూస్తాం. ఈ విషయంలో ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ఏటీఎం కేంద్రం కొన్నాళ్లుగా పనిచేయడం లేదు. ఇటీవల యంత్రం వచ్చింది. త్వరలోనే ఈ కేంద్రాన్ని తెరుస్తాం. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం విశాఖపట్నంలోని ఉన్నతాధికారులకు వివరించాం.

- బి.వెంకన్న, హెడ్ పోస్టుమాస్టర్, అమలాపురం

పాఠశాలల్లో చిన్నారుల సందడి

రాజీలంక మెట్ట పాఠశాల వద్ద సమావేశానికి ఏర్పాట్లు ఇలా..

ముమ్మిడివరం, కాట్రేనికోన, న్యూస్‌టుడే: పాఠశాలల్లో నేడు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆహ్లాదకర వాతావరణంలో పెద్ద పండగ మాదిరి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారు. ద్వారాలకు మామిడి తోరణాలు, జెండాలను కట్టి అలంకరించారు. కాట్రేనికోన మండలంలో 84 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, రెండు జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నామని ఎంఈవో వెంకటరమణ తెలిపారు. 43వేల మొక్కలను విద్యార్థుల తల్లులకు అందజేయనున్నామన్నారు.

దొంతికుర్రులో తల్లులకు ఇచ్చేందుకు సిద్ధంగా మొక్కలు

హామీల అమలుపై చిత్తశుద్ధి ఏదీ

ముమ్మిడివరం: అధికారంలోకి రావడం కోసం ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. ముమ్మిడివరంలోని అంబేడ్కర్ కన్వెన్షన్ హాలు వద్ద మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయిలో బుధవారం నిర్వహించిన 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ' కార్యక్రమంలో జగ్గిరెడ్డి మాట్లాడారు. హామీలు అమలు చేయకుండానే అన్నీ చేశామని హడావుడి చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పితాని బాలకృష్ణ, చింతలపాటి శ్రీనురాజు, పెన్మత్స చిట్టిరాజు, పెయ్యల చిట్టిబాబు, కమిడి ప్రవీణ్‌కుమార్, రాయపురెడ్డి జానకిరామయ్య, కాశి రామకృష్ణ, బొంతు బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జగ్గిరెడ్డి

పలు పరీక్షలు వాయిదా

యానాం: పుదుచ్చేరి ఆరోగ్యశాఖలో ఏఎన్ఎం, ఫార్మసిస్ట్, ఈసీజీ టెక్నీషియన్, డయేటర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఈ నెల 13న, డిప్యూటీ తహసీల్దార్ పోస్టుకు 20న జరగాల్సిన రాత పరీక్షను వాయిదా వేస్తున్నట్లు పాలన, సంస్కరణల విభాగం అండర్ సెక్రటరీ వి. జైశంకర్ తెలిపారు.

వేడెక్కిన పుదుచ్చేరి రాజకీయాలు

✧ డీఎంఎస్ నియామకంపై ఎల్జీ - సీఎం మధ్య విభేదాలు

యానాం, న్యూస్‌టుడే: ఆరోగ్యశాఖ డైరెక్టర్ నియామకం విషయంలో సీఎం ఎన్.రంగసామి సిఫార్సును కాదని మరో అధికారిని ఎల్జీ నియమించిన వ్యవహారం పుదుచ్చేరి రాజకీయాల్ని బుధవారం వేడెక్కించింది. [illegible] చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. పుదుచ్చేరిలో నెలకొన్న రాజకీయ పరిణామాలను.. ప్రభుత్వంలో భాజపా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న స్పీకరు, హోంమంత్రి దిల్లీలోని ఆ పార్టీ పెద్దలకు చేరవేశారు. భాజపా జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి సంతోష్, పుదుచ్చేరి ఇన్‌ఛార్జి సురానా గురువారం సీఎంను కలిసేందుకు వెళ్తున్నట్లు తెలిసింది. పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్ - భాజపా కూటమి మధ్య విభేదాలు నెలకొని ప్రభుత్వం కుప్పకూలనుందనే ప్రచారం జరగడంతో యానాంలో పుదుచ్చేరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

పంట బోదె కాదు.. మైనర్ కాలువ

చిత్రంలో కనిపిస్తున్నది.. పంట బోదే అనుకుంటే పొరబడినట్లే. . సుమారు 400 ఎకరాల వరి చేల నుంచి ముంపు నీటిని వడ్డి చెరువు ప్రధాన డ్రెయిన్‌లోకి చేరవేసే పిల్లకోడు మైనరు డ్రెయిన్. దీనిపై ఆధారపడి 400 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. ఈ డ్రెయిన్ ఇరుకుగా మారడంతో ముంపు దిగక రైతులు నష్టాలపాలవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ డ్రెయిన్‌ను ఆధునికీకరించి ముంపు సమస్య తొలగించాలని గూడాల రైతులు కోరుతున్నారు. దీనిపై డ్రెయిన్స్ ఈఈ కిశోర్‌ను వివరణ కోరగా డ్రెయిన్ ఆధునికీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, అల్లవరం

ముక్కు మూసుకోవాల్సిందే..!

అమలాపురం పట్టణంలోని చిన్నవంతెన కింద మురుగు కాలువలో చెత్త, ప్లాస్టిక్ గ్లాసులు పేరుకుపోయాయి. మురుగు ముందుకు కదలక దుర్గంధం వస్తోంది. వంతెన మీద నుంచి రోజూ వందల మంది రాకపోకలు సాగిస్తారు. పురపాలక సంఘ కార్యాలయం దగ్గరలోనే ఉన్న ఈ కాలువను శుభ్రం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం సచివాలయ కార్యదర్శి వద్ద ప్రస్తావించగా మురుగుకాలువ శుభ్రం చేయిస్తానని తెలిపారు.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

తీగలు తొలగించారు..!

అమలాపురం సూర్యనగర్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలోని విద్యుత్తు నియంత్రికకు అల్లుకున్న తీగలను బుధవారం తొలగించారు. స్తంభాలు, నియంత్రికలు కనిపించకుండా ఇవి వ్యాప్తి చెంది ప్రమాదకరంగా మారిన వైనంపై బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగించి శుభ్రం చేశారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఈనాడు కథనానికి స్పందన

– న్యూస్‌టుడే, కోనసీమ

ఆర్ఎస్‌కేల్లో నిధుల వినియోగంపై ఆడిట్

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో నిధుల వినియోగంపై అమలాపురం మండలం సమనస రైతు సేవా కేంద్రంలో బుధవారం ఆడిట్ నిర్వహించారు. రామచంద్రపురం, ముమ్మిడివరం ఏడీఏలు నాగకుమార్, షంషీ వ్యవసాయ సహాయకుల నుంచి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్ డివిజన్ పరిధిలోని అమలాపురం, అల్లవరం, ఉప్పలగుప్తం, అయినవిల్లి మండలాల్లో పనిచేసే వ్యవసాయ, ఉద్యాన సహాయకుల హాజరయ్యారు. నాలుగేళ్లలో ఆర్ఎస్‌కేల్లో స్టేషనరీ, విద్యుత్తు ఛార్జీలు, ఇంటర్నెట్, అద్దె బకాయిల చెల్లింపులపై ఆరా తీశారు. సాధారణ ఆడిట్‌లో భాగంగానే వివరాలు సేకరిస్తున్నట్లు ఏడీఏ నాగకుమార్ తెలిపారు. ఈ ఆడిట్‌ను గోప్యంగా నిర్వహించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తాళ్లరేవు: ఇంజరం సబ్ స్టేషన్ పరిధిలో సుంకరపాలెం, ఉప్పంగల, లచ్చిపాలెం గ్రామాల్లో చెట్టు కొమ్మల తొలగింపులో భాగంగా శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ ఎన్.ఉదయభాస్కర్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి ఒంటిగంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

యువకుడి ఆత్మహత్య

నాగేంద్ర (పాత చిత్రం)

శ్రీకాకుళం నేరవార్తావిభాగం: ఉరేసుకుని యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన శ్రీకాకుళం నగరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం మధురపేటకు చెందిన మధుర నాగేంద్ర(26), శ్రావ్య మూడేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం శ్రీకాకుళం నగరానికి వచ్చి కానుకుర్తివారి వీధిలో నివాసముంటున్నారు. వీరికి ఏడాది వయసు బాబు ఉన్నాడు. నాగేంద్ర ఓ వస్త్ర దుకాణంలో పని చేస్తున్నాడు. అక్కడ ఓ మహిళతో సన్నిహితంగా ఉంటున్నాడనే అనుమానంతో శ్రావ్య మంగళవారం రాత్రి భర్తతో గొడవ పడింది. రాత్రి ఇంట్లో అంతా నిద్రించిన తర్వాత తెల్లవారుజామున ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రావ్య నిద్ర లేచి చూడగానే భర్త ఫ్యానుకు వేలాడుతూ కనిపించడంతో రోదిస్తూ స్థానికుల సాయంతో రెండో పట్టణ పోలీసులు ఫిర్యాదు చేసింది.

ఏటీఎం కార్డులు మార్చి.. మోసం కేసులో జైలు

యానాం: స్థానిక ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు నగదు కోసం వెళ్లిన విశ్రాంత పోలీసు ఉద్యోగి వర్ధినీడి సత్యనారాయణను మోసం చేసి ఆయన కార్డు ద్వారా రూ.70వేలు నగదును కాజేసిన కాశీపు రాంబాబుకు జైలు శిక్ష పడింది. ఎస్సై కట్టా సుబ్బరాజు అందించిన వివరాల ప్రకారం.. పిఠాపురం మండలం నరసింగపురానికి చెందిన కాశీపు రాంబాబు టీఎంల వద్ద పలువుర్ని మోసగిస్తూ నగదు కాజేస్తున్న పాత నేరస్థుడు. ఈ నెల 6న విశ్రాంత డ్రైవర్ సత్యనారాయణ నగదు తీయడానికి వెళ్లిన సమయంలో సహాయం కోసం నిందితుడిని అడిగాడు. రూ.10వేలు ఉపసంహరించిన అనంతరం వేరే కార్డును సత్యనారాయణకు ఇచ్చి వెళ్లిపోయాడు. అనంతరం ఆ ఖాతా నుంచి నిందితుడు మూడు విడతల్లో రూ.70వేలు కాజేశాడు. బ్యాంకు సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపర్చగా రిమాండు విధించారు.

సుపరిపాలనతో రాష్ట్రం అభివృద్ధి: ఎమ్మెల్యే

అమలాపురం గ్రామీణం: సుపరిపాలనతో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. నల్లమిల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు, అధికారి జయవెంకటలక్ష్మి, ఈశ్వరరావు, సర్పంచి గోకరకొండ వాసు, చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. కూనవరంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆయన పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముమ్మిడివరం మండలం అయినాపురంలో బుధవారం పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే తల్లికి వందనం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అమలు చేస్తున్నామని ప్రజలకు వివరించారు. గుత్తుల సాయి, చెల్లి అశోక్, అర్ధాని శ్రీనివాసరావు, దంగేటి శ్రీనివాస్, చిక్కాల అంజిబాబు, బొంతు నాగరాజు, దాసరి సాయిబాబు, యాళ్ల ఉదయ్, ఇందుకూరి పాండురంగరాజు, సబ్బతి డేవిడ్‌రాజు, అయ్యల శ్రీను తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** కూటమి ఏడాది పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వేట్లపాలెంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. రాజేశ్వరరావు, మోకా అప్పాజి, జంగా శ్రీను, సూర్యనారాయణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కదంతొక్కిన కార్మికులు

ముమ్మిడివరంలో ఆందోళన చేస్తున్న కార్మికులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ముమ్మిడివరంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం నుంచి ఎయిమ్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై ఆందోళన చేశారు

ఉప్పలగుప్తం: కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని కోనసీమ బ్యాంకు సిబ్బంది డిమాండు చేశారు. అమలాపురంలోని యూనియన్ బ్యాంకు నుంచి గడియారస్తంభం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.

అల్లవరం: అల్లవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు.

కాట్రేనికోన: కాట్రేనికోనలో అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన, పంచాయతీ పారిశుద్ధ్య, భవన నిర్మాణ కార్మిక సంఘాలకు చెందిన 500 మందికి పైగా కార్మికులు మావుళ్లమ్మగుడి నుంచి కాట్రేనికోన తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

యానాం: దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా యానాం సీఐటీయూ ఆధ్వర్యంలో పురవీధుల్లో ర్యాలీ జరిగింది. పరిపాలనాధికారి కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. సమ్మెకు మద్దతుగా యానాంలోని అన్ని బ్యాంకులు, ఇతర సంస్థలు మూతపడ్డాయి.

ఉప్పలగుప్తం: సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అంగవాడీ సిబ్బంది, సహకార సంఘం ఉద్యోగులు ఉప్పలగుప్తంలో నిరసన ర్యాలీ చేపట్టారు.

అమలాపురం కలెక్టరేట్: కార్మిక సంఘాల పిలుపు మేరకు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

అల్లవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

కాట్రేనికోన మండలంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ

కలెక్టరేట్ వద్ద కార్మికుల నిరసన

ఉప్పలగుప్తం తహసీల్దార్ కార్యాలయం వద్ద..



(c) eenadu

మండపేట

•మండపేట • రామచంద్రపురం

శాకంబరిగా జ్ఞానసరస్వతి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురంలోని స్వయంభూ జ్ఞానసరస్వతి అమ్మవారి దేవాలయంలో ఆషాఢమాసంలోని అమ్మవారి జన్మ నక్షత్రం మూలా సందర్భంగా బుధవారం చదువులతల్లిని శాకంబరిగా అలంకరించారు. ఆలయ పండితులు పెదపూడి సాయివిశ్వనాథశర్మ, విల్లూరి వీరభద్రరావు అవధాని ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శనాలకు తరలివచ్చారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కాజులూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో అవాంతరాలు తొలగించేందుకు చేపడుతున్న మరమ్మతులతో సరఫరాకు అంతరాయం కలుగుతుందని కాకినాడ ఎలక్ట్రికల్ అపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.ఉదయ భాస్కర్ తెలిపారు. బుధవారం ఆర్యవటం సబ్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ తీగలు సరిచేయడం, చెట్లకొమ్మల తొలగింపు పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. కాజులూరు సబ్‌స్టేషన్ పరిధిలోని కాజులూరు, అయితపూడి, తిప్పరాజుపాలెం, ఒంటితాడి, కుయ్యేరు సబ్‌స్టేషన్ దుగ్గదూరు ఫీడర్ పరిధిలోని కుయ్యేరు, పల్లిపాలెం, దుగ్గదూరు, దుగ్గదూరుపాటి, మేకలగరువు, ఉప్పుమిల్లి, చింతల్లంక, రేగుబాడవ, గ్రామాలకు విద్యుత్తు నిలిపివేస్తామన్నారు.

ద్వారపూడి: మండపేట పట్టణంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామచంద్రాపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు తెలిపారు. సాధారణ మరమ్మతులు, చెట్టు కొమ్మల తొలగింపులో భాగంగా మారేడుబాక, పాటిమీద, కేపీరోడ్డు, బీసీహాస్టల్, తహసీల్దార్ కార్యాలయం ఏరియా, తరవాణిపేట, రాజారత్నరోడ్డు, బ్యాంకుకాలనీ, ఎండీవో కార్యాలయం ఏరియా, శ్రీలక్ష్మీనగర్, ఎస్సీపేట, న్యూకాలనీ, గొల్లలగుంట, నేలటూరురోడ్డు, ధర్మగుండం వీధి, అగ్రహారంవీధి, మఠంవీధి, రావులపేట, వల్లూరివారివీధి, నాయుళ్ల గుడివీధి, కలువ పువ్వు సెంటర్ ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1	మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు	మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191

స్పందనకు వందనం

రాయవరం, న్యూస్‌టుడే: లొల్ల ప్రధాన రహదారిలోని డ్రెయినేజీలో పూడిక పేరుకుపోయిందని 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సర్పంచి చాట్రాతి జానకీ రాంబాబు దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యపై సర్పంచి స్పందించారు. ప్రత్యేక కార్మికులతో డ్రెయినేజీలో పూడిక తొలగించి మురుగు ప్రవహించేలా ఏర్పాట్లు చేశారు.

పాఠశాలలకు పండగొచ్చింది..

మండపేట, రామచంద్రపురం, రాయవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలతో పాటు కళాశాలల్లోని ఇంటర్ విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చదువుతో పాటు క్రమశిక్షణతో మెలగడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం అవసరమని భావించి పలు సంస్కరణలు తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాలను పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని 656 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 35,393 మంది విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించనున్నారు. రామచంద్రపురంలోని రత్నంపేట పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో ఐఐటీ సాధించిన విద్యార్థులకు సత్కారాలు, కృత్తివెంటి పేర్రాజు సంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు విట్ అమరావతిలో ఉచిత సీట్లు సాధించిన సందర్భంగా వారి అనుభవాలను వెల్లడించనున్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని ఎంఈవో తాడి వీరభద్రరెడ్డి వివరించారు.

ప్రత్యేక అలంకరణలు.. మెగా పేరెంట్స్ డే సందర్భంగా నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో పండగ వాతావరణం నెలకొంది. ఇప్పటికే విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు ఆహ్వానపత్రికలు స్వయంగా అందించిన ఉపాధ్యాయులు వారిని సాదరంగా ఆహ్వానించారు. పాఠశాలల ద్వారాలకు మామిడి తోరణాలు, అరటిచెట్లతో స్వాగత ఏర్పాట్లుచేశారు. వేదికలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన తల్లిదండ్రులు, పిల్లలకు గుర్తుండేలా చిత్రాలు తీసుకునేందుకు ఫొటో ఫ్రేములను సిద్ధం చేశారు. భారీ ఫ్లెక్సీలతో స్వాగతం పలుకుతూ పాఠశాల గేట్ల వద్ద రంగులతో బ్యానర్లు పెట్టారు.

పూర్వ విద్యార్థులకూ ఆహ్వానం: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ప్రజా ప్రతినిధులు, గతంలో పాఠశాలలో చదువుకుని ఉన్నతస్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ఆహ్వానాలు అందించారు. బాలలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిపై కార్డులు అందించనున్నారు. సృజనాత్మకతను వెలికితీసే పోటీలు, తల్లిదండ్రులకు రంగోళి, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందిస్తారు. విద్యార్థులతో తల్లులకు పాదాభివందనం చేయించనున్నారు.

తల్లిపేరుతో మొక్క: తల్లి పేరుతో మొక్క నాటడాన్ని ఈ ఏడాది ఇతివృత్తంగా తీసుకున్నారు. పాఠశాల ఆవరణ లేదా వారి ఇంటి వద్ద పిల్లలు మొక్కలు నాటవచ్చు. లీప్ యాప్‌లో లాగిన్ అయి పేరు నమోదు చేసుకోవాలి. పెరుగుతున్న మొక్కను ఏటా చిత్రీకరించి అందులో నవీకరించాలి. విద్యార్థుల ప్రవర్తన, చదువు, క్రమశిక్షణ తదితర అంశాలపై తల్లిదండ్రులతో చర్చిస్తామని రామచంద్రపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ప్రత్తి రామలక్ష్మణమూర్తి చెప్పారు.

ఎస్ఎస్‌వీవీ మున్సిపల్ పాఠశాల ప్రధాన గేటు వద్ద భారీ ఫ్లెక్సీ

ఫొటోలు తీసుకోవడానికి ఎస్ఎస్‌వీవీ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాట్లు..

పంచాయతీ ప్రణాళికలపై శిక్షణ

కాజులూరు: పంచాయతీ పరిధిలో నిర్వహించే అభివృద్ధి పనుల ప్రణాళికలపై శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో జె.రాంబాబు తెలిపారు. బుధవారం ఎంపీపీ కార్యాలయంతో పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ పరిధిలో చేపట్టిన అన్ని పనుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. ఎంపీడీవో పాటు శిక్షకులు శ్రీనివాస్, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అండ

దివ్యాంగుడికి ఉపకరణం అందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల తదితరులు

ద్వారపూడి, న్యూస్‌టుడే: దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని ఎస్ఈసీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వారికి సంక్షేమ పథకాలతో పాటు అవసరమయ్యే సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ● నియోజకవర్గం పరిధిలో 63 బ్యాటరీ ట్రైసైకిళ్లు, 23 సాధారణ ట్రైసైకిళ్లు, 21 చక్రాలకుర్చీలు, వినికిడి పరికరాలు తదితర 13 రకాల ఉపకరణాలను 196 మందికి ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ డైరెక్టర్ ఎ.వి.శ్రీనివాస్, మండపేట ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తి, రాయవరం ఎంపీడీవో కీర్తి స్పందన, డిప్యూటీ ఎంపీడీవో దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సౌజన్యంతో సీసీ కెమెరాలు

కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్న ఉపాధ్యాయులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమ వంతు సాయం చేయాలనే సంకల్పంతో ద్రాక్షారామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చారు. దాదాపు రూ.45 వేల ఖర్చుతో పాఠశాలలో వివిధ ప్రాంతాల్లో బుధవారం కెమెరాలు పెట్టించారు. అప్పట్లో ఆంగ్ల భాష బోధించిన ఆరవ సుధాకర్ వీటిని అందించారు. పూర్వ విద్యార్థులు చిట్టూరి రాము, రెడ్డి మణికంఠ మరికొందరు దగ్గరుండి పనులు చేయించారు. గురువారం తల్లిదండ్రుల సమావేశం నేపథ్యంలో ఒకరోజు ముందే అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.శేఖర్, పీడీ ఆని శ్రీనివాస్, కోడి ప్రసాద్, బొడ్డు సూరిబాబు, ఉమా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ర్యాలీ

మండపేటలో వివిధ సంఘాల కార్మికుల ఆందోళన

రామచంద్రపురం, మండపేట, కాజులూరు, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధనకు ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, యానిమేటర్లు, కౌలురైతులు, ఉపాధికూలీలు, జిల్లా కౌలురైతు సంఘం కార్యదర్శి వల్లు రాజుబాబు ఆధ్వర్యంలో కాజులూరులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో జె.రాంబాబుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీర సత్య అనంతలక్ష్మి, బత్తుల శేషారత్నం, పచ్చిపాల నాగు, ఎల్.దుర్గాదేవి, ఆశా వర్కర్లు, యానిమేటర్లు, ఉపాధి కూలీలు, మధ్యాహ్న భోజన పథకం కూలీలు పాల్గొన్నారు. ● ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ తదితర సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాలతో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పట్టణంలోని ప్రధాన రోడ్డులో భారీ ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ప్రభుత్వ రంగసంస్థల్లో ఉద్యోగ ఖాళీలు వెంటనే భర్తీచేయాలని, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని, విద్య, వైద్యం ప్రయివేటీకరణను ఆపాలని కోరారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పి.కాళిదాసు, కె.శ్రీను, ధనుంజయ్, బి.కొండ, పి.లోవరాజు, కె.విజయ్, నాగలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పద్మ, కుమారి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

●కార్మికుల సంక్షేమానికి విరుద్ధంగా రూపొందించిన చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ సీఐటీయూ, అనుబంధ కార్మిక సంఘాలు రాయవరంలో ర్యాలీ నిర్వహించాయి. కార్మిక సంఘాల నాయకులు ఎస్.కృష్ణకుమారి, డి.ఆదిలక్ష్మి, సుందరపల్లి దుర్గాభవానీ, కర్రి తాతారావు తదితరుల పర్యవేక్షణలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందించారు.

కాజులూరులో కార్మికుల ర్యాలీ

ఇది పేదల సంక్షేమ ప్రభుత్వం: వేగుళ్ల

ద్వారపూడి, న్యూస్‌టుడే. రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని ఎస్ఈసీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం కేశవరం గ్రామంలో ఆయన పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో సాధించిన విజయాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు అందించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కర్రి తాతారావు, నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి, యరగతపు బాబ్జి, కంటిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పీఏసీఎస్ ఛైర్మన్లు..

మండపేట, మాచవరం, పసలపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఛైర్మన్లుగా నియమితులైన రామారావు, రవీంద్రరెడ్డి, సత్తి వెంకటకృష్ణారెడ్డి బుధవారం ఎమ్మెల్యే వేగుళ్లను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆయన సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పిల్లి గణేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, రామచంద్రాపురం నీటి సంఘం ఛైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ స్థాయి అధికారులకు ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఓటరు నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఆర్.సి.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల న్యూదిల్లీలో శిక్షణపొందిన మాస్టర్ ట్రైనీల ద్వారా 223 మంది బూత్ స్థాయి అధికారులకు పలు అంశాలపై శిక్షణ ఉంటుందని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు శిక్షణ కార్యక్రమాల జరిగే వివరాలిలా ఉన్నాయి. ● 11వ తేదీ (పీఎస్ నంబరు 166 - 210) సర్వారాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కపిలేశ్వరపురం, ● 14వ తేదీ (పీఎస్ నం.113 - 157) రాయవరం ఎంపీడీవో కార్యాలయం, ● 15వ తేదీ (పీఎస్ నం.64 - 109) మండపేట మున్సిపల్ కార్యాలయం, ● 16వ తేదీ (పీఎస్ నం.1 - 45) మండపేట ఎంపీడీవో కార్యాలయం, ● 17వ తేదీ (పీఎస్ నం.158 - 165, 211 - 223, 46 - 63, 110 - 112) మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాల బూత్ లెవెల్ అధికారులకు మండపేట ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ ఉంటుంది.

12న విశ్రాంత ఉద్యోగుల సమావేశం

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సమావేశం ఈనెల 12న నిర్వహిస్తామని సంఘం అధ్యక్షుడు దేవళ్ల సత్యనారాయణ, కార్యదర్శి పెంకే గోవిందరావు తెలిపారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ధర్నా, ఆదాయపన్ను వివరాలు, ఈహెచ్ఎస్ సమావేశం, పింఛన్‌దారుల సమస్యలపై చర్చించనున్నట్లు వివరించారు.

ట్యాంకులో పిల్లర్ ఏర్పాటు

మండపేట, న్యూస్‌టుడే: బురుగుంట చెరువు వద్ద ఇటీవల మరమ్మతులు చేపట్టిన ఓవర్‌హెడ్ ట్యాంకుపై డూమ్ ఏర్పాటుచేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. డూమ్‌కు ఆధారంగా.. బలంగా ఉండేందుకు ట్యాంకు మధ్యలో పిల్లర్ ఏర్పాటుచేశారు. అక్కడి నుంచి బీమ్‌లు ట్యాంకు చుట్టూ గోడపైకి ఏర్పాటుచేసి దానిపై రేకులు బిగించనున్నారు. మరో 20 రోజుల్లో పనులు పూర్తవుతాయని మున్సిపల్ డీఈ కె.శ్రీనివాస్ తెలిపారు.

భారీ వాహనాలపై నిషేధమేదీ..?

రామచంద్రపురం పట్టణ ప్రధాన రోడ్డులో భారీ వాహనాల రాకపోకలు మితిమీరిన వేగంతో సాగుతున్నాయి. బైపాస్ ఉన్నా ఎక్కువ సంఖ్యలో వాహనాలు పట్టణంలోంచే తిరుగుతున్నాయి. రాజగోపాల్ సెంటర్, పసలపూడి బైపాస్ రోడ్డు కూడలిలో పోలీసు పహారా లేక విచ్చలవిడిగా వాహనాలు వెళ్తున్నాయి. పట్టణ ప్రజలకు ఉపయోగపడే బస్సులను అనుమతించకుండా దారి మళ్లించిన అధికారులు భారీ వాహనాలను నియంత్రించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎస్ఐ నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా ప్రధాన రోడ్డులోకి భారీ వాహనాలు రాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిబంధనలు అతిక్రమించి వచ్చే వాహనాల నుంచి అపరాధ రుసుము వసూలు చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, రామచంద్రపురం**

అభివృద్ధి చేస్తే ఆటలకు అవకాశం

రామచంద్రపురం పట్టణంలోని 5వ వార్డు వైఎస్సార్‌నగర్‌లోని ఖాళీ స్థలంలో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం నిర్మించాలని, పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని గత వైకాపా ప్రభుత్వ పాలనలో ఘనంగా ప్రకటించారు. అయిదేళ్ల క్రితమే ఆ స్థలంలోని విద్యుత్తు తీగలను పక్కకు తప్పించి సరిచేశారు. అయితే ప్రతిపాదనలు, మంజూరులు లేకపోవడంతో పురపాలక అధికారులు అభివృద్ధిని మరచిపోయారు. విశాలమైన స్థలం ఖాళీగా మిగలడంతో స్థానిక పిల్లలు రోజూ క్రీడా సాధన చేస్తున్నారు. పెద్దలు నడకకు వినియోగించుకుంటున్నారు. ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం నిర్మిస్తే ఉపయోగపడుతుందని చెబుతున్నారు. దీనిపై మున్సిపల్ డీఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా ఎస్సీ ఎస్టీ నిధులు విడుదలైన తర్వాత ఖాళీ స్థలంలో పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, రామచంద్రపురం**

గురుపౌర్ణమి శుభాకాంక్షలు

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలతో...

SK TOURS & TRAVELS ....way to safest travel

★ ఇంటర్నేషనల్ & డొమెస్టిక్ ఫ్లైట్ టికెట్స్ తీయించబడును.
★ ఇంటర్నేషనల్ & డొమెస్టిక్ టూర్ ప్యాకేజీస్ బుకింగ్
★ ఆల్ ఇండియా ప్రైవేట్ హోటల్స్ బుకింగ్
★ USA వీసాలు చేయబడును ★ ఆల్ కంట్రీ టూరిస్ట్ వీసాలు, ట్రావెల్ ఇన్సూరెన్స్ చేయబడును.

కలువపువ్వు సెంటర్, మెయిన్‌రోడ్, మండపేట, సెల్: 91335 56103, 95335 56103

రైతులకు మట్టి పరీక్షల ఫలితాల పంపిణీ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: హసనబాద గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి రైతులకు ఈక్రాప్ బుకింగ్, అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ గురించి వివరించారు. ఖరీఫ్‌కు సంబంధించి బీమా చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఇటీవల సేకరించిన మట్టి నమూనాల పరీక్షలకు సంబంధించిన ఫలితాల కార్డులను రైతులకు పంపిణీ చేశారు. వెటర్నరీ అసిస్టెంటు కిసాన్ క్రెడిట్‌కార్డుల గురించి వివరించారు. రైతు సేవా కేంద్రం ఆవరణలో ఏవో మణిదీప్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు చింతపల్లి వీరభద్రరావు, వీఏఏ కోట ధరణి పాల్గొన్నారు.

నాలుగు పీఏసీఎస్‌లకు సారథుల నియామకం

రవీంద్రరెడ్డి

సూర్యకుమారి

వెంకటకృష్ణారెడ్డి

వెంకటరావు

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఆరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో నాలుగింటికి సారథులను ప్రభుత్వం నియమించింది. కూర్మాపురం పీఏసీఎస్‌కు వట్టికూటి సూర్యకుమారి, చెల్లూరు పీఏసీఎస్‌కు వెంటూరుకు చెందిన దేవెళ్ల వెంకటరావు, మాచవరం పీఏసీఎస్‌కు మేడపాటి రవీంద్రరెడ్డి, పసలపూడి పీఏసీఎస్‌కు సత్తి వెంకటకృష్ణారెడ్డితో పాటు ప్రతి సంఘానికి ఇద్దరు సభ్యుల పేర్లను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సోమేశ్వరం పీఏసీఎస్‌ను కూటమి ప్రభుత్వం జనసేనకు కేటాయించగా ఆ పార్టీలో ఇద్దరి మధ్య పోటీ నెలకొనడంతో కార్యవర్గాన్ని ప్రకటించలేదు. వెదురుపాక సహకార సంఘానికి వి.సావరానికి చెందిన పిల్లి గణేశ్వరరావు పేరును ప్రతిపాదించినా మరో ఇద్దరు సభ్యుల ఈకేవైసీ పూర్తికాకపోవడంతో ప్రకటన ఆలస్యమైందని స్థానిక నాయకులు చెబుతున్నారు.

రోడ్డువేసి రైతులకు మేలు చేశారు..

మంత్రి సుభాష్ తండ్రి సత్యాన్ని సత్కరిస్తున్న కొత్తూరు వాసులు, రైతులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక సమస్యగా మిగిలిన కొత్తూరు నుంచి వెదురుపాక, నదురుబాద, మాలపాడు వెళ్లే రోడ్డును అభివృద్ధిచేసి గ్రామస్థులు, రైతులకు ఎంతో మేలు చేశారని కొత్తూరు గ్రామ పెద్దలు గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, గుణ్ణం రామకృష్ణ తదితరులు పేర్కొన్నారు. రోడ్డు అభివృద్ధి పనులు ముగిసిన సందర్భంగా పరిశీలనకు వచ్చిన కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యంను వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్డీవో అఖిలకు మొక్క అందిస్తున్న ఉద్యోగులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిలను ఉద్యోగ సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందించి వినతులు ఇచ్చారు. ఏకరూప దుస్తులు అందించాలని కోరారు. ఆర్డీవో మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు సగరపు చిన్న పాపారావు, డివిజన్ అధ్యక్షులు పడాల సత్యరామప్రసాద్, తోటకూర శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు, డివిజన్ కార్యదర్శి కె.లోకేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, కృష్ణ, అప్పారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోండి

మండపేట: క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని, ప్రస్తుతం ఎక్కువ మంది దీనితో బాధపడుతున్నారని పీఎంపీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏడిటి రాజు అన్నారు. బుధవారం కమ్యూనిటీ పారామెడికల్స్ ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గొల్లపుంతలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోన సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో బళ్లా వెంకటరమణ, రామచంద్రపురం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు, కె.గంగవరం మండల అధ్యక్షుడు మేడిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాలానుగుణ వ్యాధులపై అవగాహన కల్పించాలి

దోమల ఆవాస ప్రాంతాలను పరిశీలిస్తున్న డీఎంవో నాగేశ్వరరావు

రాయవరం, న్యూస్‌టుడే: వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని జిల్లా మలేరియా అధికారి డా.ఎన్.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాయవరం పీహెచ్‌సీని ఆయన తనిఖీచేశారు. ల్యాబ్ పనితీరు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అందుబాటులో ఉన్న మందులపై ఆరాతీశారు. దోమల నివారణకు గ్రామంలో చేపట్టిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లార్వా గుర్తించి, వాటిని ఎలా నిర్మూలించాలి? దోమలతో వచ్చే వ్యాధులు, వాటి తీవ్రతపై సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వి.అనిరుధ్, రమ్యశ్రీ, సబ్ యూనిట్ అధికారి పి.దీనదయాళ్ బిషప్, ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, పీహెచ్ వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్: కాకినాడ బాలా త్రిపురసుందరి గుడి సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించిందని రెండో పట్టణ పోలీసులు తెలిపారు. మూర్ఛతో మృతిచెందినట్లు పేర్కొన్నారు. సంబంధించినవారు ఎవరైనా ఉంటే రెండో పట్టణ పోలీసులను సంప్రదించాలన్నారు. ఇదిలా ఉంటే.. ఇతనిది ద్రాక్షారామ అని, బాలా త్రిపురసుందరి గుడి దగ్గర యాచన చేస్తుంటాడని స్థానికులు చెబుతున్నారు.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1 st FLOOR ,31-31-21, NARAYANA BHAVAN, SAI BABA STREET, DABA GARDENS, VISAKHAPATNAM-530 020

CASE No: O.A No. 549/2025

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank of Inida, Mandapeta Branch, District-533 308
Vs
M/s Siva Sai Poultry Farm

To,
Defendant No.7 Mrs Chundru Savitri W/o Venkata Ratanam,
D.No. 29-6-10,Kapileswarapuram Road,Mandapeta, Dr.B.R Ambedkar Konaseema District- 533 308

PAPER PUBLICATION

WHEREAS,OA 549/2025 was listed before Hon"ble presiding Officer/Registrar on 29.07.2025
WHEREAS This Hon"ble Tribunal is pleased to issue Summons/ notice on the said Application under section 19(4) of the Act, (O A) filed against you for recovery of debts of **Rs.2,33,40,526.67/-** (application along with copies of documents etc.annexed)
In accordance with sub-section(4)of section 19 of the Act,you,the defendants are directed as under:-
(i) to show cause within 30days of the service of summons as to why relief prayed for should not be granted
(ii) to disclose particulars of properties or assets other then properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale,lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 29.07.2025 at 10.30 AM failing the application shall be heard and decided in your absence
(Given under my hand and the seal of the Tribunal on this day of the 09 th day of July 2025)
Sd/- Signature of the Officer Authorized to issue

(c) eenadu

చర్చలు మళ్లీ విఫలం

సమ్మె కొనసాగింపునకు పేపరు మిల్లు కార్మికుల నిర్ణయం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం పేపరుమిల్లు కార్మికుల సమస్యలపై స్థానిక కార్మికశాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో బుధవారం రాత్రి సంఘాల నాయకులు, మిల్లు యాజమాన్య ప్రతినిధులతో అధికారులు జరిపిన చర్చలు మళ్లీ విఫలమయ్యాయి. వేతన ఒప్పందం అమలు చేయకపోవడం, ఉద్యోగ విరమణ వయసు 58 నుంచి 60 ఏళ్లకు పొడిగిస్తూ చేసి ఒప్పందం అమలుకాకపోవడంపై గత అయిదు రోజులుగా పేపరు మిల్లు కార్మికులు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి ఇప్పటికే కార్మికశాఖ జాయింట్ కమిషనర్ సమక్షంలో జరిపిన చర్చలు సఫలం కాకపోవడంతో రెండోసారి కార్మిక శాఖ జాయింట్ కమిషనర్లు లక్ష్మీనారాయణ, ఎ.రాణి, రాజమహేంద్రవరం సహాయ కార్మిక కమిషనర్ వల్లీ సమక్షంలో ఇరువర్గాలతో చర్చలు ఏర్పాటు చేశారు. అవి కూడా విఫలమయ్యాయి. మిల్లు యాజమాన్యం దిగివచ్చి తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు.

ప్రగతి నివేదిక.. విద్యా వీచిక

నేడు ఘనంగా తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణకు ఏర్పాటు ● జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో సందడి

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్: విద్యావికాసమే లక్ష్యంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, మౌలిక వసతులు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులతో పాటు ప్రజల భాగస్వామ్యం పెంచి మరింత బలోపేతం చేసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం పాఠశాలల్లో సమావేశాలు నిర్వహిస్తోంది. పండుగ వాతావరణంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి పాఠశాలను మామిడి తోరణాలు, అరటి చెట్లు, రంగుల కాగితాలు అంటించి సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముస్తాబు

ఆహ్వానపత్రికలు అందించి..

ఉమ్మడి జిల్లా పరిధిలోని కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఆహ్లాదకర వాతావరణంలో ఈ వేడుకను నిర్వహించనున్నారు. హాజరైన తల్లిదండ్రులకు భోజన సదుపాయం కల్పించేందుకు నిర్ణయించారు. తమ తల్లిదండ్రులను బడికి రమ్మని పిలుస్తూ విద్యార్థులు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమావేశంలో విద్యార్థి సామర్థ్యం, అభిరుచి, ప్రవర్తన, హాజరు, ఆరోగ్య పరిస్థితులపై ప్రజాప్రతినిధుల సమక్షంలో తల్లిదండ్రులతో చర్చించి వారి నుంచి విలువైన సూచనలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. ఏర్పాట్లకు పాఠశాల నిర్వహణకు కేటాయించిన నిధుల్లో 20 శాతం వినియోగించాలని ఇప్పటికే స్పష్టం చేశారు.

కొవ్వూరు మండలం తోగుమ్మి పాఠశాలలో ఫొటోలు దిగేందుకు తయారు చేసిన ఫ్రేమ్

అన్ని వివరాలతో..

- తూర్పుగోదావరి జిల్లాలో 976 ప్రభుత్వ పాఠశాలలు, 568 ప్రైవేట్ బడులు, 120 జూనియర్ కళాశాలల్లో ఏర్పాట్లు చేస్తున్నారు.
- 4 నుంచి 10వ తరగతి విద్యార్థులతో మొక్కలు నాటించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థులు తీసుకున్న మొక్కలను వారి ఇళ్ల వద్ద సంరక్షించేలా గ్రీన్ పాస్‌పోర్టు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తారు.
- ప్రోగ్రెస్, హోలిస్టిక్ నివేదిక పేరుతో విద్యార్థి అభ్యసన సామర్థ్యాలు, ఆరోగ్య సమాచారం తదితర వివరాలు అందులో పొందుపరిచి తల్లిదండ్రులకు అందజేస్తారు. దీనిపై ఉన్న సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తి చేస్తారు. విద్యాప్రగతికి ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తారు.

అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం

మెగా పీటీఎం కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక అధికారిని పర్యవేక్షకులుగా కలెక్టర్ నియమించారు. ప్రైవేటు పాఠశాలల్లోనూ విధిగా అమలుచేయాలని సూచించాం. **-వాసుదేవరావు, విద్యాశాఖాధికారి**

ముసాయిదా బృహత్తర ప్రణాళిక సిద్ధం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) పరిధిలోని పట్టణ ప్రాంతాలకు సంబంధించి జీఐఎస్ ఆధారిత బృహత్తర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు వైస్ ఛైర్మన్ చిన రాముడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా పట్టణ ప్రాంతాలను కలుపుతూ ముందుగా ముసాయిదా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. దీన్ని రుడా పరిధిలో మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. ప్రజలు పరిశీలించి తమ అభిప్రాయాలను, సూచనలు తెలియజేయాల్సి ఉందన్నారు. 30 రోజుల వ్యవధిలో తమ అభిప్రాయాన్ని లిఖిత పూర్వకంగా రుడా కార్యాలయానికి పంపించాల్సి ఉంటుందన్నారు.

31 వరకు హజ్‌యాత్రకు దరఖాస్తుల స్వీకరణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: హజ్ యాత్ర-2026కు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మెల్లిమి సునీల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. హజ్ యాత్రికులు hajcommitte.gov.in, haj suvidha మొబైల్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హజ్ యాత్రలో పాల్గొనేవారికి విధిగా అంతర్జాతీయ పాస్‌పోర్టు ఉండాలన్నారు. మరణం, అత్యంత అత్యవసరం మినహా ఎవరైనా యాత్రను రద్దు చేసుకుంటే జరిమానా తప్పదని స్పష్టం చేశారు.

(c) eenadu

రెడ్‌క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృతం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యకలాపాలు మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. జిల్లా పాఠశాల విద్యాధికారి కె.వాసుదేవరావు ఆధ్వర్యంలో వంద మంది రెడ్‌క్రాస్‌లో శాశ్వత సభ్యత్వం పొందారు. ఇందుకు సంబంధించిన రూ.1.10 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు ప్రశాంతి ద్వారా బుధవారం రెడ్‌క్రాస్ ప్రతినిధి డాక్టర్ బి.మహాలక్ష్మికి అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ కార్యకలాపాలు సామాజిక సేవలో కీలకమైనవన్నారు. వీటిని విస్తృతస్థాయిలో ప్రచారం చేయడంలో సభ్యత్వ నమోదు ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. సభ్యత్వ నమోదు డ్రైవ్‌ను ప్రోత్సహిస్తూ అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం కలిగించాలని సూచించారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ల పరిధిలో మొత్తం 500 సభ్యత్వాల నమోదు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో మానవీయ విలువలు, సమాజ సేవపై అవగాహన పెంపొందించేందుకు రెడ్‌క్రాస్ ఎంతో దోహదపడుతుందన్నారు.


రూ.1.10 లక్షల చెక్కు అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి. చిత్రంలో డీఈవో వాసుదేవరావు

ఆహ్లాద నందనం.. పుష్కరవనం

రాజానగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో గోదావరి పుష్కరాలకు వడివడిగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా రాజమహేంద్రవరం శివారు దివాన్‌చెరువు రిజర్వ్‌ఫారెస్టు పరిధిలోని గోదావరి మహాపుష్కరవనంలో సుందరీకరణ ఏర్పాట్లు చేస్తున్నారు. 2015 గోదావరి పుష్కరాల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పుష్కరవనాన్ని ప్రారంభించారు. నాడు ఆయన ప్రారంభించిన రాశివనం, నక్షత్రవనం నేటికీ ఆకర్షిస్తున్నాయి. వివిధ రకాల మొక్కలు పచ్చదనంతో ఆహ్లాదం పంచుతున్నాయి. పుష్కరవనం రమణీయతను మరింత మెరుగులు దిద్దుతున్నారు. సెలవులు, కార్తిక వనసమారాధనలు, ప్రత్యేక దినాల్లో ఆహ్లాదంగా గడిపేందుకు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తుంటారు. ఈ సంఖ్య మరింత పెరగనుంది.

ఆకట్టుకుంటున్న సెల్ఫీ పాయింట్..

పుష్కరవనంలో సందర్శకులను ఆకట్టుకునేందుకు తాజాగా ప్రేమ గుర్తుతో సెల్ఫీ పాయింటు ఏర్పాటు చేశారు. విద్యార్థులు, యువత ఇక్కడ ఫొటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పచ్చని మైదానంలో ఏర్పాటు చేసిన ఈ లవ్‌సింబల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

ప్రేమ చిహ్నం దగ్గర చిత్రాలు తీసుకుంటున్న యువత

సీతాకోకల ఉద్యానం..

పుష్కరవనం సందర్శకులను త్వరలో బటర్‌ఫ్లై పార్కు అలరించనుంది. వివిధ రకాల మొక్కలు ఇక్కడ అధికంగా ఉండటంతో ఈ ప్రాంతం సీతాకోక చిలుకలకు ఆవాసంగా మారింది. ఎక్కువ సంఖ్యలో ఇక్కడకు వస్తున్నాయి. వీటిని ఒకేచోట వచ్చేలా చేసి, ఉద్యానంలా అభివృద్ధి చేయాలని అధికారులు నిర్ణయించారు.

సందర్శకులకు ఆహారం..

పుష్కరవనానికి వచ్చే సందర్శకులకు ఆహారం అందుబాటులో ఉండేలా కేఫ్‌టేరియా కూడా నిర్మించారు. ఇక్కడ టిఫిన్, స్నాక్స్, భోజనం అందుబాటులో ఉంటాయి.

యాంఫీ థియేటర్..

పుష్కరవనంలో విద్యార్థులు, యువత కార్యక్రమాల ప్రదర్శనలు చూసేందుకు యాంఫీ థియేటర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ విజ్ఞాన, వినోద, పిల్లలు, యువతకు ఉపయోగపడే చిత్రాలు ప్రదర్శిస్తారు. సంగీతం, శాస్త్రీయ నృత్యాలు వంటివి ప్రదర్శించేందుకు వీలుగా ఇక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. దీని ముందు భాగంలో ఏర్పాటు చేసిన పులి, కృష్ణజింక బొమ్మలు పిల్లలను ఆకట్టుకుంటున్నాయి.

పుష్కరాల నాటికి అందుబాటులోకి..

2027లో వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పుష్కరవనాన్ని మరింత శోభాయమానంగా, ఆహ్లాదకరంగా రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నాం. దీన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని నిర్ణయించుకున్నాం. సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. - దావీదురాజు నాయుడు, ఫారెస్ట్ రేంజ్ అధికారి

అక్రమంగా 1,500 లీటర్ల డీజిల్ రవాణా

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 1,500 లీటర్ల డీజిల్‌ను బుధవారం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. లారీ కంటైనర్‌లో డీజిల్ తరలిస్తుండగా టి.కొత్తపల్లిలో కొందరికి అనుమానం వచ్చి పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. లీటరు రూ.96 చొప్పున 1,500 లీటర్లను రూ.1,44,000 కొనుగోలు చేసినట్లు కాకినాడ జిల్లా బెండపూడిలోని ఓ సంస్థ పేరుతో బిల్లు చూపిస్తున్నారు. ఆ సంస్థ నిర్వాహకులకు ఫోన్ చేసి ఆరా తీయగా తమకు సంబంధం లేదని చెప్పినట్లు సమాచారం. ఎక్కడి నుంచి తరలిస్తున్నారు, అనుమతులు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు.

యానాం నుంచి ఇక్కడకు..!

స్థానికంగా పోలిస్తే యానాంలో లీటరు డీజిల్ రూ.12 తక్కువకే లభిస్తుంది. దీంతో కొంతమంది అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఐ.పోలవరం అనపర్తి మండలం కుతుకులూరులో పట్టుకున్నారు. ఈ క్రమంలో స్థానిక బంకు యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కించడంపై పలువురు విమర్శిస్తున్నారు.

సాంకేతిక సూచిక.. ప్రగతి వీచిక

ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటుచేసిన సమావేశాలకు విద్యార్థులకు అందించే హోలిస్టిక్ కార్డులు సిద్ధం చేశారు. విద్యార్థి ప్రగతి సూచిక కార్డులోనే ఉండేలా దీన్ని రూపొందించారు. ఏడాది పాటు విద్యార్థి ప్రగతి, హాజరు, మార్కులు తదితర అంశాలను ఇందులోనే పొందుపరిచారు. ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబరు (పెన్) హోలిస్టిక్‌లో ఇచ్చారు. విద్యార్థి ఏ తరగతిలో ఉన్నా ఎక్కడ చదువుతున్నా తల్లికి వందనం సొమ్ము తీసుకున్నారా, లేదో తెలుసుకోవచ్చు. కార్డుపై ఇచ్చిన క్యూఆర్ కోడ్ ద్వారా ప్రగతి సూచిక సమాచారం అంశాలను ఉపాధ్యాయులు తెలుసుకునేలా అందించారు. సీతానగరం మండలంలోని 57 ప్రభుత్వ పాఠశాలల్లో 3,848 మంది విద్యార్థులకు హోలిస్టిక్ కార్డులు ఇవ్వనున్నట్లు ఎంఈవో శేతావాలు స్వామినాయక్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. - న్యూస్‌టుడే, సీతానగరం


ప్రగతి సూచిక కార్డుపై క్యూఆర్ కోడ్

GSR EDUCATIONAL INSTITUTIONS
School - Junior College - Degree College
Pippara - Tadepalligudem Road
WALK - IN - INTERVIEW
School: Teachers for English, Social
Junior College: Lecturers for English
Degree College: Lecturers for Commerce
Interview Dates: July 11 to July 20
● Freshers can also apply
● Salary Commensurate with Qualification & Experience
Contact Cell No: 95151 53446

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ల వాతం, ఆర్థ్రైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 12-7-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
AH అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన గళం

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): కేంద్రం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం నిరసన వ్యక్తం చేసింది. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహాప్రదర్శనలో పెద్దసంఖ్యలో కార్మికులు భాగస్వామ్యులయ్యారు. తొలుత కోటిపల్లి బస్టాండ్ నుంచి శ్యామలా సెంటర్, మెయిన్‌రోడ్డు మీదుగా కోటగుమ్మం కూడలి వరకు ప్రదర్శన సాగింది. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఇఫ్టూ నాయకులతోపాటు వివిధ కార్మిక సంఘాలు తమ డిమాండ్లను బ్యానర్లపై ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కోటగుమ్మం వద్ద జరిగిన సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్, ప్రధాన కార్యదర్శి పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి మధు, ఐఎఫ్‌టీయూ నాయకులు విశ్వేశ్వర రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి కొండలరావు, ఇఫ్టూ నాయకులు రమణ, జోజి తదితరులు మాట్లాడుతూ కార్పొరేట్లకు సేవ చేసేందుకే మోదీ పాలన సాగుతుందని విమర్శించారు. వారికి అనుకూలంగా లేబర్ కోడ్‌లను రూపొందించారని, ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో పలు సంఘాల ప్రదర్శన

ఎర్రకాలువ ముంపు సమస్యకు విముక్తి

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఎర్రకాలువ ముంపు నుంచి త్వరలో విముక్తి కలగనుంది. తరచూ గండ్లు పడి వేల ఎకరాల్లో పంటలు ఏటా ముంపునకు గురవుతుండటంతో గత ఏడాది జిల్లాలో మంత్రులు కందుల దుర్గేష్, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, ఏపీ సైపు న్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు సంయుక్తంగా ఎర్రకాలువ గట్టు వెంబడి పర్యటించి నివారణకు శాశ్వత ప్రణాళిక సిద్ధంచేశారు. నందమూరు అక్విడక్టు నుంచి దువ్వ రెగ్యులేటర్ వరకు కాలువ గట్టు అభివృద్ధి పనులు చేపట్టారు. జిల్లా నీటి సంఘం ఆధ్వర్యంలో పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో గండ్లు పడిన చోట్ల గట్టును పటిష్ఠపరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నారు. పసలపూడి, సూర్యారావుపాలెం, కాల్దరి, తణుకు మండలం దువ్వ వరకు గట్టును అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం నాణ్యతతో పనులు పూర్తి చేయిస్తున్నట్లు ఏఈ హరికృష్ణ తెలిపారు.

కాల్దరి, సూర్యారావుపాలెం ప్రాంతంలో చేపట్టిన గట్టు అభివృద్ధి

ధర లేక నిమ్మ రైతుల దిగాలు

న్యూస్‌టుడే, దేవరపల్లి

ఆరుగాలం శ్రమించి.. ఆటుపోట్లను అధిగమించి నిమ్మ సాగు చేసిన రైతులు పంట చేతికొచ్చే సమయానికి ధర లేదని వాపోతున్నారు. రెండు నెలల క్రితం కిలో రూ.70 పలికిన నిమ్మ ధర ప్రస్తుతం రూ.6కు పడిపోవడంతో లబోదిబోమంటున్నారు. జిల్లాలో 45,390 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. దేవరపల్లి మండలం యాదవోలు మార్కెట్ నిమ్మకు పెట్టింది పేరు. సుమారు 20 గ్రామాల రైతులు దీనిపై ఆధారపడ్డారు.

యాదవోలు మార్కెట్‌లో నిమ్మ కాయలు గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

ఇతర ప్రాంతాలకు ఎగుమతి..

గోపాలపురం నియోజకవర్గంలో సుమారు 2,500 ఎకరాల్లో పండిస్తున్నారు. దేవరపల్లి మండలం యాదవోలులోని నిమ్మ మార్కెట్ నుంచి వెళ్లే కాయలకు రాష్ట్రంలో డిమాండ్ ఉంది. ఇక్కడ నుంచి కోల్‌కతా, ఒడిశా, బిహార్, యూపీ రాష్ట్రాలతోపాటు నేపాల్, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం తదితర జిల్లాలకు నిత్యం 100 నుంచి 150 టన్నుల వరకు ఎగుమతి అవుతుంటాయి.

అనుకూలిస్తే ఎకరానికి 8 టన్నులు..

నిమ్మ నాటిన తర్వాత మూడు, నాలుగేళ్లకు కాపు కొస్తుంది. ఏడాదిలో చైత్రం, చిత్రకార్తె, సీజన్ ఇలా మూడు దశల్లో కాయలు కోస్తుంటారు. వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 7-8 టన్నుల దిగుబడి వస్తుంది. బంక కాడ, మంగు, తెల్లపొడ, గజ్జి తెగులు ప్రధానంగా నిమ్మమొక్కపై ప్రభావం చూపుతాయి. ప్రస్తుతం కేజీ రూ.6 పడిపోయిందని, ఏ-గ్రేడ్ అయితే రూ.8, 9 పలుకుతుందని రైతులు వాపోతున్నారు. పండు కాయలు గంప(25 కేజీలు) రూ.150 ధర పలుకుతుందన్నారు. ఇదే బయట కూరగాయల మార్కెట్, సంత బజార్లలో మూడు కాయలు రూ.10లకు విక్రయిస్తున్నారు.

కూలీల ఖర్చులు రావడం లేదు..

నేను 25 ఏళ్ల నుంచి నిమ్మసాగు చేస్తున్నా. నాకున్న రెండు ఎకరాలతోపాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకి తీసుకున్నా. ఎకరానికి కౌలుతో కలిసి రూ.1.50 లక్షల పెట్టుబడి అవుతుంది. ప్రస్తుతం ఉన్న ధర చూస్తుంటే కూలీల ఖర్చులు కూడా రావడం లేదు. - కురుకూరి రాంబాబు, నిమ్మరైతు, యాదవోలు

ఇతర రాష్ట్రాల్లో దిగుబడి పెరగడంతో

ఇతర రాష్ట్రాల్లో నిమ్మ దిగుబడి అధికంగా ఉండటంతో ఇక్కడ కాయలకు డిమాండ్, ధర తగ్గింది. నిమ్మసాగుపై వర్షాల ప్రభావం అధికంగా ఉంటుంది. శీతల గిడ్డంగుల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాం. ఉద్యానశాఖ ద్వారా నిమ్మరైతుల అభివృద్ధికి కృషి చేస్తాం. - ఎన్.మల్లికార్జునరావు, జిల్లా ఉద్యాన అధికారి, రాజమహేంద్రవరం

కాకినాడలో మహిళల హాకీ ఛాంపియన్‌షిప్

- ఆగస్టు 1 నుంచి 13 వరకు పోటీల నిర్వహణ
- అదే సమయంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

ఈనాడు, కాకినాడ: కాకినాడ జిల్లా ఒకేసారి రెండు మెగా ఈవెంట్లకు వేదికగా మారబోతోంది. జాతీయ మహిళల హాకీ ఛాంపియన్ షిప్‌తో పాటు అగ్నివీర్‌ల ఎంపికకు నిర్వహించే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఆగస్టు మొదటి వారంలో మొదలుకానున్నాయి. ఈ వివరాలను కలెక్టర్ షాన్‌మోహన్ బుధవారం మీడియాకు వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్‌ను కాకినాడలో విజయవంతంగా నిర్వహించడంతో ఇప్పుడు అండర్-19 మహిళా ఛాంపియన్‌షిప్ నిర్వహించే అవకాశం వచ్చిందన్నారు. భారత హాకీ సమాఖ్య ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 13 వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. 29 రాష్ట్రాల నుంచి 540 మంది క్రీడాకారులు, కోచ్‌లు వస్తారన్నారు. పోటీల నిర్వహణకు సుమారు రూ.2 కోట్ల వరకు ఖర్చవుతుందని, ఆ మేరకు కంపెనీల నుంచి స్పాన్సర్‌షిప్‌కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. నగరవాసులు, వ్యాపార సంస్థలు ఎవరైనా హాకీ టోర్నమెంట్‌కోసం ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వస్తే స్వీకరిస్తామన్నారు.

- అగ్నివీర్‌లను ఎంపిక చేసే ఆర్మీ ర్యాలీని ఆగస్టు 3 నుంచి 20 వరకు కాకినాడలోని క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు 13 జిల్లాలతోపాటు యానాంకు చెందిన 22 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ తర్వాత 15 వేల మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి రోజు 900 నుంచి 1000 మంది పరుగుపందెం, దేహదారుఢ్య పరీక్షలకు హాజరవుతారన్నారు. విశాఖపట్నం ఆర్మీ రిక్రూట్‌మెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ర్యాలీ జరుగుతుందన్నారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

సీతానగరం, న్యూస్‌టుడే: అప్పులు బాధ తాళ లేక పురుగుమందు తాగి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సీతానగరం హెచ్‌సీ వాసంశెట్టి శ్రీను బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాటవరం గ్రామానికి చెందిన పెదపూడి సుబ్రహ్మణ్యం(33) వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇంటి నిర్మాణానికి సుమారుగా రూ.4 లక్షలవరకు ఒక ప్రైవేటు సంస్థలో అప్పు తీసుకున్నారు. అప్పు తీరకపోవడంతో తీవ్రమనస్తాపానికి గురైనట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. దీనికి తోడు మిగిలిన అప్పులూ ఎక్కువ అయ్యాయి. ఈ నేపథ్యంలో పంటపొలంలోనే పురుగుమందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయారు. స్థానికులు గుర్తించి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. శవపరీక్ష చేసి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు హెచ్‌సీ తెలిపారు. మృతుడికి భార్య ఈశ్వరి, ఎనిమిది నెలల బిడ్డ ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

అశ్రునివాళి
మాకు అన్నివేళలా అండదండగా ఉన్న
మా అన్న శ్రీ కోనేరు మురళి గారి కుమారుడు
కీ॥శే॥ స్వర్గీయ కోనేరు సుష్మంత్ వెంకట్ (బబ్లూ) గారి
ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు
భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని ఎల్లవేళలా ప్రార్థిస్తూ,
బాధాతప్త హృదయాలతో...

పైలా సన్యాసిరావు DEE, ఆపరేషన్స్, APEPDCL రాజమండ్రి రూరల్
అలపాటి వెంకటేశ్వరరావు DEE, APEPDCL, కోరుకొండ
P.V.నారాయణరెడ్డి Dy.E.E., CT Meters, బొమ్మూరు
పీడాల రామారెడ్డి A.E.E., APEPDCL, మురమండ
Sd. మధార్ షా A.E.E., APEPDCL, కోరుకొండ
కాకుమళ్ళ రాజా కాంట్రాక్టర్

లెక్క చెప్పారు కుప్పకూలారు

విధుల్లోనే ఉపాధ్యాయుడి మృతితో విషాదం

గోకవరం, న్యూస్‌టుడే: ఒక పక్క ఛాతిలో నొప్పితో అస్వస్థతకు గురవుతున్న ఆ ఉపాధ్యాయుడు బోర్డుపై మొదలుపెట్టిన లెక్క మాత్రం ఆపలేదు. దాన్ని పూర్తిచేసి, విద్యార్థులను ఎక్కించుకోమని సైగ చేసి చెప్పి ఒక్కసారిగా కుప్పకూలారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వివరాలివీ.. గోకవరానికి చెందిన బొమ్మగంటి నాగభూషణం (56) తంటికొండ జడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఆయన తొమ్మిదో తరగతి విద్యార్థులకు బోధించడం ప్రారంభించారు. బోర్డుపై లెక్కను చేస్తూ ఛాతీలో నొప్పి రావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దాన్ని పూర్తి చేసి పక్కనే ఉన్న కిటికీ ఊచలను పట్టుకోబోయి కుప్పకూలారు. వెంటనే సహచర ఉపాధ్యాయులు ఆయనను ఆటోపై ఎక్కించుకొని మార్గమధ్యలో అంబులెన్స్‌లోకి మార్చి గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే పల్స్ పడిపోవడంతో గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సరిగ్గా నెల రోజుల కిందట జూన్ 9న రంపయర్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి తమ పాఠశాలకు బదిలీపై వచ్చారని తోటి ఉపాధ్యాయులు చెబుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకూడదని ఏనాడు సెలవు పెట్టకుండా తరగతులకు హాజరవుతారన్నారు. నీరసాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులకు లెక్కలను బోధించారన్నారు. ఆయన మృతితో మండలంలో తీవ్ర విషాదం నెలకొంది.

ఇటీవల కుమార్తె వివాహం చేసి.. ఆయనకు భార్యతో పాటు బీటెక్ పూర్తి చేసిన కుమారుడు, సీఏ పూర్తి చేసిన కుమార్తె ఉన్నారు. ఈ ఏడాది జూన్ 5న కుమార్తె వివాహాన్ని వైభవంగా జరిపించారు. కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

నాగభూషణం (పాత చిత్రం)

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	24,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	102-00
రిటైల్ లైవ్	124-00
డ్రెస్డ్	180-00
స్కిన్‌లెస్	205-00

22 కాసుల బంగారం చోరీ

రాజానగరం, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసై ముగ్గురు యువకులు చోరీల బాట పట్టారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో 22 కాసుల బంగారం, రూ.1.75 లక్షల నగదు దోచేశారు. వారం వ్యవధిలోనే వారిని పోలీసులు పట్టుకున్నారు. ఉత్తర మండల డీఎస్పీ వై.శ్రీకాంత్ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. రాజానగరం మండలం నామవరం గ్రామానికి చెందిన రేలంగి లోవరాజు కుటుంబం ఈనెల 2న తలుపులమ్మ లోవ ఆలయానికి వెళ్లారు. తాళాన్ని ద్వారం పక్కన స్విచ్‌బోర్డుపై ఉంచారు. రాత్రికి తిరిగొచ్చేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. ఆభరణాలు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీనిపై రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్పీ నరసింహకిషోర్ ఆదేశాలతో డీఎస్పీ శ్రీకాంత్ పర్యవేక్షణలో సీఐ ఎస్ ప్రసన్నవీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో సీఐలు శ్రీధర్ కుమార్, బాలసౌరి, ఎస్సై నాగార్జున దర్యాప్తు చేశారు. సాంకేతికత సాయంతో రాజమహేంద్రవరం గ్రామీణ మండలం శాటిలైట్‌సిటీకి చెందిన సత్యనారాయణ, రాజవోలుకు చెందిన రత్నరాజు, పవన్‌కుమార్ చేసినట్లు గుర్తించారు. వీరిపై గతంలోనూ కేసులు ఉన్నాయి. వారిని అదుపులోకి తీసుకుని ఆభరణాలు, రూ.1.15 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదించిన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. చెడు వ్యసనాలకు బానిసై యువత నేరాల బాట పడుతున్నారన్నారు.

స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, నగదు, నిందితులతో డీఎస్పీలు, సీఐలు

ఫారము నెం.1
[See rule 16(3)]
RUDA
రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (RUDA), రాజమహేంద్రవరం.
(నిడదవోలు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రకటన అభ్యంతరాలు మరియు సూచనలు కోరడమైనది.)
ఆర్. సి.నెం: 553/2025/RUDA తేది: 08/07/2025
ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ యాక్ట్ 2016 లోని సెక్షన్ 12, సబ్-సెక్షన్(1) మరియు ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్సు-2018 లోని రూల్ 16, సబ్-రూలు (3) క్రింద జారీచేయబడిన నోటీసు.
1. రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (రుడా) పరిధిలోని నిడదవోలు మున్సిపాలిటీ యొక్క డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును నిడదవోలు మున్సిపాలిటీ వారు దిగువ కనబర్చిన షెడ్యూలులోని విస్తీర్ణమునకు తయారు చేసి ఈ నోటీసు జతపరుస్తూ ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్సు-2018 లోని రూలు 16, సబ్-రూల్ (3) క్రింద ప్రచురించడమైనది.
2. శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారి కార్యాలయం, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మరియు రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (RUDA) కార్యాలయములో మరియు నిడదవోలు మున్సిపాలిటీ కార్యాలయములో మరియు శ్రీయుత నిడదవోలు మండల తహసీల్దార్ కార్యాలయములలో ప్రచురించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రతిపాదనలకు చెందిన మ్యాపును ఎటువంటి రుసుము చెల్లించకుండా సందర్శించవచ్చును. ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును అన్ని పనిదినములలో కార్యాలయపు పనివేళలలో 30 రోజుల వరకు అనగా 10-07-2025 నుండి 08-08-2025 వరకు పరిశీలనార్థము ఉంచడమైనది. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును రుడా వెబ్‌సైట్‌లో కూడా చూడవచ్చును (వెబ్‌సైట్ వివరములు http://ruda.ap.gov.in)
3. మాస్టర్ ప్లాను ప్రతిపాదనల యందు ఆసక్తి గలవారు ఎవరైననూ తమ అభ్యంతరాలను మరియు సూచనలను శ్రీయుత ఉపాధ్యక్షులు, రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (రుడా), రాజమహేంద్రవరం వారికి లేదా శ్రీయుత కమిషనర్, నిడదవోలు మున్సిపాలిటీ వారికి వ్రాతపూర్వకంగా గాని, ఈ-మెయిల్ (vcruda2021@gmail.com (or) nidvol_05027@yahoo.co.in) ద్వారా గాని 30 రోజులలోగా (అనగా తేది. 08-08-2025 లోపు) పంపవచ్చును.
షెడ్యూలు :
ప్రతిపాదిత జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాను, నిడదవోలు మున్సిపాలిటీ.
I). ప్రస్తుత భూవినియోగ మ్యాపు (Map – 1).
II). ప్రతిపాదిత భూవినియోగ మ్యాపు (Map – 2)..
ప్లానింగ్ ఏరియా సరిహద్దులు :
తూర్పు : దారవరం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), గోపవరం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), ఆట్లపాడు రెవెన్యూ విలేజ్ (కొంత భాగం); పడమర: సూరాపురం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), తాడిమళ్ల రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), రావిమెట్ల రెవెన్యూ విలేజ్ (కొంత భాగం); ఉత్తరం : మార్కొండపాడు రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), యస్.ముప్పవరం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), కలవలపల్లి రెవెన్యూ విలేజ్ (కొంత భాగం); దక్షిణం : శెట్టిపేట రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), సింగవరం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం)
తేది: 08-07-2025. Sd/- ఎస్.చిన్నరాముడు, I.A.S.,
స్థలము: రాజమహేంద్రవరం ఉపాధ్యక్షులు,
రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (రుడా).

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES
రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.
రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HEALTH & CARE
RHEUMATOLOGY
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు MD, DM (Rheumatology, NIMS, HYD)
12-07-2025న (శనివారం) 2 pm to 6 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సీసీసీ ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
13-07-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES
ASTROLOGY
ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము * అమలాపురం * రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం * 94928 13554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS Appలో క్లాసులు J. శ్రీనివాస్- 9966666659.

REAL ESTATE
PLOT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి, భాస్కర్‌నగర్, లాలాచెరువు నుండి ఎయిర్‌పోర్ట్ వెళ్లే రోడ్‌కు 100 మీ॥ దూరంలో 836 చ॥గ॥ల ఇంటిస్థలం (LRS అప్రూవ్డ్) అమ్మకం. ✆ 89852 44886, 94914 45967.
RAJAMAHENDRAVARAM RURAL
రాజమండ్రి, బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ॥గ॥ RUDA అప్రూవ్డ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

JOBS
Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.
Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.
Kakinada, Ramaraopeta, Sastry Marriage Lines & Meals & Tiffins required Lady Accounts Supervisor. Monthly Salary 9,000/-, Morning 7 to Night 8. ✆ 94411 17819.
రంగంపేట మండలం, కోటపాడు గ్రామంలో సుమారు 30 ఎకరాలు వ్యవసాయ భూమిని చూసుకొనుటకు సొంత 2 వీలర్ కలిగి, 20-25 సం॥ల వయస్సు గల సూపర్‌వైజర్ కావలెను. కాకినాడ వాస్తవ్యులకు ప్రాధాన్యత. సంప్రదించండి. ✆ 83284 36168.
స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.
రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.
రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.
ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అసిస్టెంట్ క్లర్కులు కావలెను. వివరములకు Website: https://www.aryapurambank.com/career.html సంప్రదించండి. Ph: 0883-2473550.
రాజమండ్రి మరియు ముమ్మిడివరంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్‌లు కావలెను. ✆ 98485 36961, 91004 77730.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏదైనా డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

సంగీత పాఠశాల ప్రిన్సిపల్‌గా శ్రీనివాసశర్మ: రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల ప్రిన్సిపల్‌గా (ఎఫ్‌ఏసీ) పసుమర్తి శ్రీనివాసశర్మ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ సేవలందించిన మండపాక నాగలక్ష్మి ఉద్యోగోన్నతిపై విజయ నగరం మహారాజా సంగీత నృత్య కళాశాలకు బదిలీపై వెళ్లారు.

రంగు మారింది.. నీటి సరఫరాకు ఇబ్బంది

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గోదావరికి వరద నీరు తాకింది. రంగు మారడంతోపాటు బురద చేరింది. ఆ ప్రభావం నగరంలో తాగునీటి సరఫరాపై పడుతోంది. గోదావరి నీటిని సేకరించి శుద్ధి చేసి నగరవాసులకు సరఫరా అందిస్తున్న విషయం తెలిసిందే. ఇందుకుగాను పుష్కర ఘాట్, కోటిలింగాల రేవు, ధవళేశ్వరం రోడ్డులో ఇన్‌టెక్ పాయింట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ మోటార్ల సాయంతో ఎప్పటికప్పుడు నీటిని సేకరించడం జరుగుతుంది. అయితే వరద నీటిలో ఉండే బురద, చెత్త చెదారం మోటార్లకు అడ్డు రావడంతో నీటి సేకరణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నగరంలో రోజూ 65 ఎంఎల్‌డీల నీటిని సేకరించి శుద్ధి చేసి సరఫరా చేస్తుంటారు. దీని వల్ల నిరంతరం మోటార్లు పని చేయాల్సి ఉంటుంది. వాటిలోకి వ్యర్థాలు చేరడం వల్ల నీటి సేకరణ పూర్తిస్థాయిలో జరగడం లేదు. వరదల సమయంలో ఇటువంటి ఇబ్బందులు పరిపాటే. గత ఏడాది పుష్కరఘాట్ వద్ద మోటార్లు మార్పించారు. ఆధునిక సాంకేతికతతో కూడినవి ఏర్పాటు చేయడంతో సమస్య కొంత వరకు పరిష్కారమైంది. మరికొన్ని చోట్ల మోటార్లను మార్చాల్సిన అవసరం ఉంది. ఈ కారణంగా నగరంలో కొన్ని చోట్ల నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతోంది. శివారు ప్రాంతాల్లో రెండు రోజులుగా పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరగడం లేదు. రోజు వారీ సేకరణ కంటే తక్కువగా నీరు లభ్యమవుతుండడం, పైగా బురదగా ఉండడంతో వివిధ దశల్లో శుద్ధీకరణ చేయడం కూడా సవాల్‌గా మారుతోంది. బురదను వేరు చేయడంతోపాటు ఆ నీటిని వివిధ పద్ధతుల్లో శుద్ధి చేయడం ఆలస్యమవుతోంది. అయితే మోటార్ల స్థితిని మార్చడం జరిగిందని, సమస్యను పరిష్కరించామని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. దీంతో యథావిధిగా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

గోదావరిలో వరద నీరు.

నాగరాజా పాఠశాలలో 180 మంది చేరిక

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీనాగరాజా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా 180 మంది విద్యార్థులు చేరినట్లు ప్రధానోపాధ్యాయులు టి.చక్రధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం కూడా ప్రైవేటు పాఠశాల నుంచి కొంతమంది విద్యార్థులు చేరారన్నారు. పాఠశాలలో కొత్తగా చేరిన వారిలో ఆరో తరగతి విద్యార్థులు 140, 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు 40 మంది ఉన్నారని ఆయన తెలిపారు.

పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై తనిఖీ

ఏవీఏ రోడ్డు, కంబాలచెరువు: 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్' కార్యక్రమంలో భాగంగా ఎస్పీ నరసింహకిషోర్ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో గల విద్యాసంస్థలకు వంద గజాల సమీపంలోని దుకాణాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గుట్కా, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో ఏఎస్పీ ఎ.వి.సుబ్బరాజు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాయకత్వం లక్షణాలు పెంపొందించుకోవాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని నగరపాలక సంస్థ సీనియర్ ఆఫీసర్ సైదా సిద్ధిక టబుసం అన్నారు. నారాయణ ఈటెక్నో పాఠశాలలో బుధవారం ఏజీఎం అలీషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నాయకుడు దేశానికి, సమాజానికి ఎలా ఉపయోగపడాలో విద్యార్థి దశ నుంచే నేర్పించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో నిర్వహించాల్సిన విధులను వివరించి వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ, కోఆర్డినేటర్ గోపీనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఆలయాల్లో పౌర్ణమి పూజలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం : ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం గోదావరిగట్టున ఉన్న ఉమా మార్కండేయస్వామి ఆలయంలో గురువారం అమ్మవారిని శాకంబరిగా అలంకరిస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి అమ్మవారి దర్శనం, కుంకుమ పూజలు ఉంటాయని అధికారులు తెలిపారు. ● పుష్కరఘాట్‌లోని గోదాడ గోషాయి మఠంలో బాబా, శిష్యులకు విశేష పూజలు నిర్వహిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.



రిలే నిరాహార దీక్షల కొనసాగింపు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గోవధ నిషేధం, హిందూ దేవాలయాల పరిరక్షణ అంశంపై స్పష్టమైన హామీ లభించే వరకు రిలే దీక్షలు కొనసాగించాలని నిర్ణయించినట్లు మాతృరూపిణీ సంస్థ నిర్వాహకుడు అజ్జరపు హరిబాబు తెలిపారు. ఈనెల 10 నుంచి నిరవధిక ఆమరణ దీక్ష చేయాలనే నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేసినట్లు చెప్పారు. బుధవారం దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అశోక్ కుమార్ జైన్ తదితరులు సందర్శించారు. సంస్థ నిర్వాహకుడు బుద్ధవరపు ఉదయ భాస్కరరెడ్డి, తెదేపా నాయకుడు బుడ్డిగ రాధా, భమిడిపల్లి వెంకట రమణమూర్తి, నిమిషకవి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: ఆర్యాపురం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 11 కె.వి. కృష్ణానగర్ ఫీడర్‌లో ఆర్డీఎస్ఎస్ నిర్వహణ పనులు చేపడుతున్నందున గురువారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు తుమ్మలావ, ఆర్యాపురం, కృష్ణనగర్, కొత్తరోడ్డు పరిసరాలు, స్వతంత్ర ఆసుపత్రి ప్రాంతలో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సంబంధిత ఈఈ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు.

నిర్ణీత వ్యవధిలో రీసర్వే పూర్తిచేయాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: నిర్ణీత వ్యవధిలో ప్రభుత్వం తలపెట్టిన రీసర్వే పూర్తిచేయాలని ఆర్డీవో కృష్ణనాయక్, జిల్లా సర్వే శాఖ సహాయ సంచాలకుడు బి.లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూములు, గ్రామ సరిహద్దుల నిర్ధారణకు సంబంధించి రీ సర్వే చేపట్టాల్సి ఉందన్నారు. నవంబరు చివరి నాటికి సర్వే నివేదిక అందజేయాలన్నారు. విస్తీర్ణంలో తేడాలు ఉన్న అర్జీలను ప్రాధాన్యంగా పరిగణించి పరిష్కరించాలన్నారు. సమీక్షలో ఆయా మండలాల సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ఆర్డీవో కృష్ణనాయక్, సర్వేశాఖ సహాయ సంచాలకుడు లక్ష్మీనారాయణ

కదంతొక్కిన కార్మిక లోకం

● హక్కులు కాలరాయొద్దంటూ నినాదాలు

వి.ఎల్.పురం, టి.నగర్, ఏవీఏ రోడ్డు, కంబాల చెరువు: కార్మిక లోకం కదం తొక్కింది. సార్వత్రిక సమ్మెలో పాల్గొని ఐక్యత చాటింది. కార్మికుల విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసింది. హక్కులు కాలరాయొద్దని, కొత్తగా తీసుకొచ్చే లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుతో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నగరంలో పలుచోట్ల ప్రదర్శనలు, ర్యాలీలు, ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ● స్థానిక ప్రధాన రైల్వేస్టేషన్ ప్రాంగణంలో దక్షిణమధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్(ఎస్‌సీఆర్ఈఎస్), ఎన్ఎఫ్ఐఆర్, ఐఎన్‌టీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. యూనియన్ల నాయకులు సుంకర చంద్రమౌళి, త్రినాథ్, రమేష్, సతీష్, నాగేంద్ర, రమణ, రైల్వే ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ● స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద యునైటెడ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.పి.రావు, డిపో కార్యదర్శి కుమారి, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ● నగరంలో మెడికల్ సేల్స్ రిప్రజెంటివ్స్ వాహన ర్యాలీ నిర్వహించారు. నాయకులు సత్తిరాజు, సత్యనారాయణ, రాంకుమార్, రాంబాబు, గోపాల్, రామారావు, మూర్తి, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. ● ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. నాయకులు మధు, లావణ్య, సునీల్, త్రిమూర్తులు, రెడ్డి రమణ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ● ఎల్ఐసీ రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో కార్యాలయాల్లో ఉన్న 3, 4 తరగతుల ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి కోదండరామ్, ఆర్.జె.మాథ్యూస్, గన్నయ్య, రమేష్‌బాబు, చంద్రశేఖర్, వీర కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ● జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శ్యామల సెంటర్‌లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద ధర్నా, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుడు లక్ష్మీపతిరావు, అప్పారావు, స్వాతి, రాంబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ● విద్యుత్ శాఖ ఉద్యోగులు సంబంధిత ఎస్ఈ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

రైల్వేస్టేషన్ ప్రాంగణంలో నిరసన

సమ్మెలో పాల్గొన్న బ్యాంకు యూనియన్ల సభ్యులు

విద్యుత్తుశాఖ ఎస్ఈ కార్యాలయం వద్ద ఉద్యోగుల నినాదాలు

బి.వి.పట్టాభిరామ్ సేవలు అమూల్యం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలికుడు డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ సమాజానికి అందించిన సేవలు అమూల్యమని నగరానికి చెందిన పలువురు విద్యావేత్తలు కొనియాడారు. ప్రకాశంనగర్‌లోని ధర్మంచర కమ్యూనిటీ హాలు పైభాగంలోని బుక్ బ్యాంక్‌లో బుధవారం సాయంత్రం పట్టాభిరామ్ సంస్మరణ సభ జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డాక్టర్ కర్రి రామారెడ్డి, ఎర్రాప్రగడ రామకృష్ణ, అరిపిరాల నారాయణరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, టి.పతంజలి శాస్త్రి, సుంకర నాగేంద్ర కిశోర్, గౌరీశంకర్, సుంకర నాగేంద్ర కిశోర్, బెజవాడ రంగారావు, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు ఘనత చంద్రబాబుదే

టి.నగర్, న్యూస్‌టుడే: ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం 2వ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. తల్లికి వందనం, గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పంపిణీపై ఆరా తీశారు. గడిచిన ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. పేదరిక నిర్మూలనకు పీ-4 కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నవరత్నాలు పేరిట ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వైకాపా ఇచ్చిన హామీలు ఎక్కడా నెరవేర్చలేదన్నారు. పైగా ప్రశ్నించిన వారికి హింసించారని ఆరోపించారు. అనంతరం ప్రజలతో మాట్లాడి అభిప్రాయాలను యాప్‌లో పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నాయకులు

బహిరంగ వేలం
తేది: 11-07-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP05TM1122	AL E COMET 1214 FBT	2018
AP35X4159	AL 3118 IL FBT	2015
AP35V9631	AL 3116 H FBT	2011
AP39UF7229	JOHN DEERE 5050 D	2022
AP39TA3128	TATA INTRA V10	2019
AP39W0032	TATA ACE MEGA XL	2018
AP39UQ0899	TATA INTRA V30 BS6	2023
AP05TG3383	AL DOST STRONG	2017
AP39UA3804	TATA ACE GOLD BS6 PETROL	2021
AP39TM9333	MAHINDRA BOLERO CITY PIK-UP	2020
AP09TA9582	TOYOTA INNOVA-P	2012
AP26AS4447	INNOVA EURO 3 2.5 G DIESEL	2012
AP05TX9489	TATA LPK 2518 FBT	2015
AP05TX6381	TATA ACE	2013
AP05TL1989	MAHINDRA 605 ULTRA DI	2018
AP05EN0788	HYDRALIACE 12XW	2018
AP39UQ3488	JOHN DEERE 5310	2017
AP37TA7656	MAHINDRA 575 DI	2013
AP39UP2542	MARUTI DZIRE BS6 PETROL-P	2022
AP16DH2379	SWIFT DZIRE VDI DIESEL	2015
AP16TS5851	TATA ACE	2018
AP31TB6867	TATA LPK 2518 FBT	2011

వేలం జరుగు ప్రదేశం
శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.
శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,
D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి,
0883-2465088, 98499 81384

నత్తనడకన కాలువ నిర్మాణ పనులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: స్థానిక ఎ.వి.అప్పారావు రోడ్డు శ్రీనివాస నగర్ మూడో క్రాస్ రోడ్డులో చేపట్టిన సీసీ డ్రెయిన్ పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు నెలల కిందట ప్రారంభించిన ఈ పనులు వేగంగా సాగడం లేదు. ఈ పనుల కారణంగా పదిహేను రోజుల కిందట ఇక్కడి తాగునీటి పైపులైను దెబ్బతింది. నాలుగు రోజులపాటు స్థానికులు తాగునీటికి ఇబ్బందిపడ్డారు. తర్వాత పైపులకు తాత్కాలికంగా రబ్బర్లు చుట్టి వదిలేశారని వారు చెబుతున్నారు. మళ్లీ అవి కూడా ఊడిపోయి మూడు రోజులుగా నీటి సమస్య ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రెయిన్ పనుల్లో జరుగుతున్న జాప్యం వల్ల ఇటు రాకపోకలకు అటు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శ్రీనివాస్‌నగర్ మూడో క్రాస్‌రోడ్డులో అసంపూర్తిగా..

DEBTS THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL
D.NO.31-31-21, NARAYANA BHAVAN, SAIBABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM
S.A. No 652/2024
SUMMONS TO RESPONDENT No.2 BY WAY OF PAPER PUBLICATION UNDER SUB SECTION (4) OF SECTION 19 OF THE ACT READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL(PROCEDURE) RULE, 1993

Between:
Kalla Radha Krishna ...Applicant
And
1. Authorized Officer, The Innespeta Cooperative Urban Bank Limited.
2. Md. Feroz Begum ... Respondents

Resp.No.2
Mohammed Feroz Begum, W/o Abdul Aleem, D.no.8-34-22, Mallayyapeta, Rajamundry, East Godavari District

NOTICE TO RESPONDENT No.2

Whereas, S.A.652/25 is filed by the applicant before Debts Recovery Tribunal, Visakhapatnam and the same is posted to 18-07-2025 for service of summons.

Whereas the Hon'ble Tribunal is pleased to issue summon on the said application under section 19 (4) of the Act, filed against you for Recovery of debt.

In accordance with Sub Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under
i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You are liable to account for the sale proceeds realized by the sale of the secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof the applicant before Registrar on 18-07-2025 at 10.30 AM. failing which the application shall be heard and decided in your absence.

given Under my hand and seal of the Tribunal on this day of the 4th day of July 2025

Signature of the Officer, Authorised to Issue Summons
Registrar,
Debts Recovery Tribunal,
Visakhapatnam

మాజీ కౌన్సిలర్ అల్లు రాజేశ్వరి మృతి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అల్లు రాజేశ్వరి(85) బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమారుడు అల్లు బాబి మాజీ కార్పొరేటర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు. చిన్నకుమారుడు ప్రసాద్ హైదరాబాద్‌లో ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ ధర్మకర్తగా ఉన్నారు. రాజేశ్వరి కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించి 1987లో ఇక్కడి మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై అభివృద్ధికి పాటుపడ్డారు. ఆ తర్వాత చాలా కాలం క్రియాశీలకంగా పార్టీలో పనిచేశారు. ఆమె భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి నగరానికి తీసుకొస్తున్నారు. గురువారం సాయంత్రం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు. రాజేశ్వరి మృతికి నగరంలో పలువురు సంతాపం తెలిపారు.

శ్రద్ధాంజలి — మా ప్రియమైన మిత్రుడు శ్రీ కోనేరు మురళి గారి తనయుడు శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... కొంచ దుర్గాప్రసాద్, Home comforts @ చైతన్య ఫర్నిచర్

శ్రద్ధాంజలి — మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషులు శ్రీ కోనేరు మురళి గారి తనయుడు శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... జననం: 17-02-1999 మరణం: 30-06-2025. తాళ్ళూరి రవి రాయల్, మురళి & మధు అసోసియేట్స్, యండపల్లి అనిల్, తిరుమల మిల్క్

శ్రద్ధాంజలి — మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషులు శ్రీ కోనేరు మురళి గారి తనయుడు శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... SRI GOWTHAMI Learning for Life; Dr. ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ (గీతా ముళ్ళపూడి ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్, రాజమండ్రి); సుంకవల్లి రమేష్ (రాజమండ్రి మరియు Dr. NTR పార్క్ వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్); MOUNICA ENTERPRISES Distributors Kwality Walls Ice Creams Rajahmundry, 98491 99799 VVVS CHOWDARY; వల్లగళ్ళ సుబ్బారావు (పద్మశ్రీ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాజమండ్రి); SREE GODAVARI KRAFT PAPERS LTD (News Print & Writing Printing Paper, రాజమండ్రి); G.K. కన్‌స్ట్రక్షన్స్, కొవ్వూరు; P.ఉమామహేశ్వరరావు; వల్లగళ్ళ గోపాలకృష్ణ (GK); చిట్టూరి సూరిబాబు (రాజమండ్రి); కొత్తపల్లి కోదండరామయ్య; మారుతి మోటార్స్ (కంఠమని శ్రీనివాస్, రాజమండ్రి); వెంకటేశ్వర ఫైనాన్స్ (గోల్డ్ లోన్స్) రాజమండ్రి; దుద్దుపూడి శ్రీధర్ (SVS ఫైనాన్స్, రాజమండ్రి); M.V.V.సత్యనారాయణమూర్తి; కాకతీయ ఛారిటబుల్ అసోసియేషన్ (రాజమహేంద్రవరం, 98483 24455); కుందుల బలరామకృష్ణ; కాకర్ల శ్రీనివాస్ (బల్లిపాడు); పెండ్యాల రామకృష్ణ (హుకుంపేట); బొప్పన సుబ్బారావు; కాట్రు మల్లిబాబు (భవ్య బిల్డర్స్, రాజమండ్రి); ముళ్ళపూడి వేణుగోపాలరావు (రాజమండ్రి); M.R.సత్యసాయి (రాంబాబు); గద్దె రాజేంద్రప్రసాద్ (J.N. రోడ్డు, రాజమండ్రి, 98482 66400); సాయికృష్ణ ఫైనాన్స్, రాజమండ్రి; మన్నె సుబ్బారావు (బిల్డర్, రాజమండ్రి, 94408 47479); రావిపాటి రఘు గణేష్ (Raghu Buildcon, రాజమండ్రి); తలసిల జనార్దనరావు; బొప్పన సునీల్; పరిమి శ్రీనివాసు (వాసు); కంటిపూడి రాజేంద్రప్రసాద్; వల్లేపల్లి వెంకట సుబ్రహ్మణ్యం (ల్యాండ్‌లార్డ్, హుకుంపేట); చుండ్రు నవకృష్ణ చౌదరి (రాజమండ్రి); ఘంటా విజయ సునీల్ కుమార్ (అడ్వకేట్, రాజమండ్రి); వెలిచేటి రాజాబాబు (హైదరాబాద్); వాకలపూడి సత్యనారాయణ; చెక్కా రవిశంకర్; కర్రి శేఖర్‌రెడ్డి; కేలం శ్రీనివాసరావు (రాజమండ్రి)

శ్రద్ధాంజలి — మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషులు శ్రీ కోనేరు మురళి గారి తనయుడు శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... చాపర్ల ప్రసాద్ (లండన్ ప్రసాద్) రాజమండ్రి; పరిమి వెంకట సత్యనారాయణ (J.N. రోడ్డు రాజమండ్రి); గారపాటి అమ్మిరాజు (ముగ్గళ్ళ); చాపర్ల శ్రీనివాస్ (గజ్జరం)

శ్రద్ధాంజలి — మా సోదర సమానులైన శ్రీ కోనేరు మురళి గారి తనయుడు శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... లాలం వంశీధర్, విజేత కంఫర్ట్స్, శ్రీ వేంకటేశ్వర జనరల్ మార్కెట్ కాంప్లెక్స్, రాజమహేంద్రవరం

శ్రద్ధాంజలి — మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషులు శ్రీ కోనేరు మురళి గారి తనయుడు శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... KVR RMC READY MIX CONCRETE, వల్లూరి రాంబాబు, వేమగిరి, సెల్: 95051 69999

ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు — Rtn. శ్రీ మండవిల్లి వెంకటేశ్వరరావు (వెంకన్నబాబు) గారు రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రాజమహేంద్రవరం విజన్స్ ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం చేయుచున్న శుభసందర్భంగా మా హార్దిక శుభాకాంక్షలు. మేనేజ్‌మెంట్ & స్టాఫ్: శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్, గండేపల్లి; శ్రీ అన్నపూర్ణ రైస్ ఇండస్ట్రీస్, ఏడిదరోడ్, మండపేట; శ్రీ అన్నపూర్ణ ఆగ్రో ఫుడ్ ఇండస్ట్రీస్ - చెల్లూరు

శ్రద్ధాంజలి — మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషులు శ్రీ కోనేరు మురళి గారి తనయుడు శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... జననం: 17-02-1999 మరణం: 30-06-2025. గౌతమ్ యూరాలజీ & కిడ్నీ సెంటర్, TTD కళ్యాణ మండపం రోడ్, ఉమెన్స్ కాలేజీ గేటు ఎదురుగా, ప్రకాశ్‌నగర్, రాజమండ్రి. డా॥ గౌతమ్‌రెడ్డి సత్తి, M.S., M.Ch. (Urology)

శ్రద్ధాంజలి — మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషులు శ్రీ కోనేరు మురళి గారి తనయుడు శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... RKYR INFRA: రెడ్డి రామకృష్ణ, అనుసూరి సూర్య, రెడ్డి ప్రతాప్ చౌదరి, చిలుకూరి విశ్వేశ్వరరావు, ముళ్ళపూడి అజయ్‌బాబు, అచంటి తరుణ్

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

రెండేసి ఓపీ చీటీలు అందజేత

స్పందనకు వందనం

కడియం న్యూస్‌టుడే: కడియంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందించే ఓపీ చీటీలను వెనక్కి తీసుకోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఆ మేరకు వీరి అవస్థలను ప్రస్తావిస్తూ ఈనాడులో 'మొదటి నుంచి పరీక్షలు' పేరుతో కథనం ప్రచురితమైంది. అందుకు స్పందించిన వైద్యాధికారులు బుధవారం ప్రతీ రోగికి రెండు ఓపీ చీటీలను అందించారు.

వేతనాలు పెంచాలని ఆందోళన

సీతానగరం: కనీస వేతనాలు పెంచాలని, ఉద్యోగభద్రత కల్పించాలని అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఆందోళన చేశారు. సీతానగరం రెవెన్యూ కార్యాలయం ఎదుట శిబిరంలో బుధవారం బైఠాయించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రతినిధి మణి మాట్లాడుతూ అంగన్‌వాడీలు, ఆశాలు పలు సంక్షేమ పథకాలు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం నుంచి ఒక్క పథకం కూడా రావట్లేదన్నారు. ఇప్పటికే రెండు యాప్‌లతో అవస్థలు పడుతుంటే ముఖ ఆధారిత యాప్‌తో పోషకాహారం పంపిణీ జాప్యం అవుతుందన్నారు. సువర్ణ, ఉమా, ప్రశాంతి, సత్య, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల నిరసన

రాజానగరం: అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు, లబ్ధిదారులకు ముఖ ఆధారిత యాప్ రద్దు చేయాలని, సెంటర్ నిర్వహణకు ఒక్క యాప్ మాత్రమే నిర్వహించాలని రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బంది ఆందోళన చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ దేవికి అందజేశారు. సంకేతాలు లేని ప్రాంతాల్లో సమస్యగా ఉందన్నారు.

కూటమితోనే సంక్షేమ పాలన

ర్యాలీ నిర్వహిస్తున్న మనోజ్‌రెడ్డి, తదితరులు

సీతానగరం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి అన్నారు. బుధవారం మండలంలోని పురుషోత్తపట్నం, రామచంద్రపురం, వంగలపూడి, సింగవరం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఏడాదిగా అందుతున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. ఏటిగట్టు రోడ్డును అభివృద్ధి చేయాలని పురుషోత్తపట్నం, రామచంద్రపురం ప్రజలు వినతిపత్రాన్ని అందించారు. వంగలపూడిలో తెదేపా నాయకుడు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో బీవీఆర్ చౌదరిని సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు, సర్పంచి చినపోశయ్య, శివ, ఉదయ తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు: కొమరిపాలెంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి గ్రామంలోని సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలు పంపిణీ చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కోరుకొండ: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాల వారికి సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. జనసేన పార్టీ నా సేన కోసం. . నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి గ్రామాల్లో పర్యటించి బాధితుల ఇంటికి వెళ్లి చెక్కులు అందజేశారు. నిడిగట్ల, కోరుకొండ, కాపవరం, మునగాల, రాఘవపురం, నరసాపురం, కోటి గ్రామాల్లోని 12 మంది బాధిత కుటుంబాలకి వేర్వేరుగా రూ.9.04 లక్షల మేరకు చెక్కులను నేరుగా అందజేశారు. సీఎం సహాయ నిధి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి.

చెక్కు అందజేస్తున్న బత్తుల వెంకటలక్ష్మి

'పీజీటీ పోస్టులను ఉద్యోగోన్నతులతో భర్తీ చేయాలి'

రాజానగరం: పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు పి.రాజారావు అధ్యక్షతన లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.అగ్నేష్ మాట్లాడుతూ స్కూల్ ప్లస్‌ల్లోని పీజీటీ పోస్టులను ఉద్యోగోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, నెలవారీ పదోన్నతులు పునరుద్ధరించాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు రాజారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలను అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నిర్వహించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే బదిలీల్లో ఎస్జీటీలకు నిర్వహించే మాన్యువల్ కౌన్సెలింగ్ విధానాన్ని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లకు అమలు చేయాలన్నారు. సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు ఐ.వి.రమణ, సాంబశివరావు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలి

బొమ్మూరు, న్యూస్‌టుడే: బీఎల్‌వోలు క్షేత్రస్థాయి నుంచి ప్రతి విషయంలో ఓటరుకు సహకరించాలని రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్వో ఎస్. సరళా వందనం అన్నారు. హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం, ఐఐఐడీఈఎం ఆధ్వర్యంలో బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ శిక్షణలో కొత్త ఓటు హక్కు నమోదు, ఓటరు కార్డులో మార్పులు, చేర్పులు, చనిపోయిన వారి ఓటు తొలగించడం, మైగ్రేషన్, ఇతర సేవలు ఎలా చేయాలో మాస్టర్ ట్రైనర్ ఆర్.సాయి నాగ శిరీషా దేవిని అడిగి తెలుసుకోవాలని సూచించారు. కొందరు బీఎల్‌వోల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. వివరాలు, చిరునామ, ఫొటో, తదితర విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కె.చైతన్య, 50 మంది బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పెషల్ కలెక్టర్ సరళా

అనపర్తి గ్రామీణం: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అనిల్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక సచివాలయం-4 వద్ద ఉన్న కమ్యూనిటీహాల్లో బ్యాచ్‌కు 50మంది చొప్పున అయిదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమాల్లో బూత్‌లెవెల్ అధికారులు పాల్గొనాలని తెలిపారు.

'సూపర్‌సిక్స్ అమలులో విఫలం'

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: సూపర్‌సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా నాయకులు సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి కొండేటి భీమేష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో అలసత్వం వద్దు

కడియం, న్యూస్‌టుడే: వైద్యులు విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్.ఎన్.వసుంధర హెచ్చరించారు. మండలంలోని దామిరెడ్డిపల్లి, కడియపుసావరం గ్రామాల్లో జరుగుతున్న టీబీ నివారణ కార్యక్రమాల తీరును ఆమె ఆకస్మికంగా విచ్చేసి పరిశీలించారు. రోగులకు అందిస్తున్న చికిత్స వివరాల నివేదికలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం కడియం సీహెచ్‌సీలో ఎఫ్ఐసీటీసీ కేంద్రాన్ని సందర్శించి టీబీ నివారణపై గ్రామాల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

సీతానగరం, న్యూస్‌టుడే : మండలంలోని ముగ్గళ్ల 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గురువారం మరమ్మతుల నిమిత్తం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎన్.శామ్యూల్ తెలిపారు. వెదుళ్లపల్లి, రాజంపేట, మునికూడలి గ్రామాల్లో సరఫరా నిలిచిపోతుందన్నారు.





(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: క్షయ వ్యాధి నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కుతుకులూరు పీహెచ్‌సీ వైద్యాధికారి దుర్గాప్రసాద్ అన్నారు. లక్ష్మీనరసాపురంలోని డా. బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు క్షయ లక్షణాలు, వ్యాధి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. క్షయ సూపర్‌వైజర్ మహేష్‌బాబు, పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

సింహ వెంకటలక్ష్మి, D/o కృష్ణాజీరావు, D.No.4-286, బొమ్మూరు గ్రామం, రాజమండ్రి రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా వాస్తవ్యురాలునైన నేను యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, రాజమహేంద్రవరం, ఆల్కాట్‌గార్డెన్స్‌లో గల మా ఇంటికి సంబంధించిన టి.యస్.నెం.914 దాఖలా ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 3675/2000ను ది. 16-6-2025న బొమ్మూరులో గల ఇంటినుండి కోటిపల్లి బస్టాండ్ వద్ద బ్యాంకుకు లోన్ నిమిత్తం సంచిలో పెట్టుకుని తీసుకుని బైక్‌పై వెళ్తుండగా సంచితో సహా పడిపోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

Cell: 72868 32212

కాలువలో మట్టిని తొలగించాలి

రంగంపేట, న్యూస్‌టుడే : ఏడీబీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తవ్విన మట్టిని రంగంపేట మండలంలోని పెదరాయవరం వద్ద కాలువకు ఆనుకుని వేశారు. దీంతో కాలువ విస్తీర్ణం తగ్గి నీరుపొంగి సమీపంలోని దాదాపు 300ఎకరాల్లోని పంట ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానిక రైతులు కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిలకు ఫిర్యాదు చేశారు. బుధవారం తహసీల్దార్ కె.అనసూయ, బీఎస్‌ఆర్ సంస్థ ప్రతినిధులు స్పందించి కాలువను పరిశీలించారు. గురువారం మట్టిని తొలగించే పనులు ప్రారంభించనున్నట్లు తహసీల్దారు తెలిపారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక సిద్ధంచేయండి

కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

సీతానగరం, బిక్కవోలు, బొమ్మూరు, న్యూస్‌టుడే: గ్రామపంచాయతీలు ఆర్థిక సంఘం, సాధారణ నిధులను సద్వినియోగం చేసుకుంటూ అవసరమైన అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని ఈవోపీఆర్డీ కేవీఎస్ఎస్ మూర్తి సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో భారతి అధ్యక్షతన సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులతో పంచాయతీల పురోగతి ప్రగతి సూచిక కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ర.భ.శాఖ ఏఈలు సాయిప్రకాశ్, జోయిల్, వీరన్నబాబు, పీహెచ్‌సీ ప్రధాన వైద్యులు ఏవీకే చైతన్య తదితరులు పాల్గొన్నారు. *బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌యంలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ విస్తరణాధికారి జాన్ మిల్టన్ తదితరులు పాల్గొన్నారు. *హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక 2.0పై శిక్షణ కార్యక్రమం సోమవారం డీఎల్‌డీవో వీణాదేవి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవలందించే విషయంలో సచివాలయం, వైద్య సిబ్బంది, వివిధ శాఖలు సంయుక్తంగా సహకరించాలని సూచించారు. అయితే డీఎల్‌డీవో మాట్లాడుతున్న సమయంలో కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం.

చిత్రలేఖనంలో విద్యార్థుల సత్తా

విజేతలతో డైట్ సిబ్బంది

బొమ్మూరు: బొమ్మూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని జిల్లాస్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు బుధవారం నిర్వహించామని ప్రిన్సిపల్ జయశ్రీ తెలిపారు. ఉమ్మడి జిల్లాల నుంచి 6 పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా అందులో 3 పాఠశాలల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చాయని తెలిపారు. వారికి 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నగదు బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
"గురుపౌర్ణమి" పర్వదినం సందర్భంగా శ్రీశ్రీశ్రీ షిర్డీసాయిబాబా వారి ఆశీస్సులు సాయినాథుని భక్తులందరిపై ఉండాలని కోరుకుంటూ..
పల్లి వెంకన్న ఛారిటబుల్ ట్రస్ట్
కడియపులంక

హార్దిక శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషులు శ్రీ మండవిల్లి వెంకటేశ్వరరావు (వెంకన్నబాబు) గారు నేడు రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రాజమహేంద్రవరం విజన్స్ ప్రెసిడెంట్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శుభసందర్భంగా మా శుభాకాంక్షలు
Rtn. మండవిల్లి వెంకటేశ్వరరావు గారు
ప్రెసిడెంట్ రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రాజమహేంద్రవరం విజన్స్
జొన్నాడ శ్రీధర్
శ్రీ ఐశ్వర్య ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్
నరేంద్రపురం గ్రామం, రాజానగరం మండలం

హార్దిక శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషులు శ్రీ మండవిల్లి వెంకటేశ్వరరావు (వెంకన్నబాబు) గారు నేడు రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రాజమహేంద్రవరం విజన్స్ ప్రెసిడెంట్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శుభసందర్భంగా మా శుభాకాంక్షలు
Rtn. మండవిల్లి వెంకటేశ్వరరావు గారు
ప్రెసిడెంట్ రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రాజమహేంద్రవరం విజన్స్
International School of Technology and Sciences for Women
(Autonomous Institution)
(Approved by AICTE & Affiliated to JNTUK)
NH-16, East Gonagudem, Rajanagaram, E.G.Dt., - 533 294, AP
Chairman: KALLEM UPENDER REDDY

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంతో మేలు: ఎస్ఈ

గోకవరం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ కె.తిలక్ కోరారు. గోకవరం విద్యుత్తు ఉపకేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలు, మండలంలో విద్యుత్తు సమస్యలను ఏఈ వైవీఎస్ సుబ్రహ్మణ్యంను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు ప్రారంభం కావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. దెబ్బతిన్న కండక్టర్లను గుర్తించి ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. మూడు కిలోవాట్లు సామర్థ్యం ఉన్న గృహ వినియోగదారులకు ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా చాలా మేలు జరుగుతుందన్నారు. మొదటి కోటి మంది వినియోగదారులకు ప్రభుత్వం నుంచి రూ.78 వేలు వంతున రాయితీ అందుతుందన్నారు. తక్కువ సూర్యరశ్మి నుంచి సోలార్ విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందన్నారు. విద్యుత్తు పరమైన సమస్యలు ఏమైనా ఉంటే 1912 నెంబరుకు ఫోన్ చేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈఈ నటరాజన్, డిప్యూటీ ఈఈ ఎ.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమావేశానికి ఏర్పాట్లు

ఫొటో ఫ్రేమ్ వద్ద సందడిగా విద్యార్థులు

బొమ్మూరు, బిక్కవోలు, న్యూస్‌టుడే: శాటిలైట్‌సిటీ ఉన్నత పాఠశాలలో జరగనున్న తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా బుధవారం ఫొటో ఫ్రేమ్ వద్ద విద్యార్థులు సందడి చేశారు. వివిధ తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫొటోలకు ఫోజులిచ్చారు. ● బిక్కవోలు మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి పాఠశాలలో ఆహ్వాన బేనర్లు, క్రీడల పోటీలకు కోర్టులు ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలను పూర్తి చేశారు. నాలుగు నుంచి పదో తరగతి వరకు విద్యార్థుల చేత మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టనున్నారు. ప్రతి విద్యార్థి తన తల్లిపేరుపై ఒక మొక్కను నాటుతారు.

లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలి

అనపర్తిలో ఆందోళన చేస్తున్న కార్మిక సంఘ నాయకులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం అనపర్తిలో ఆందోళన చేపట్టారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి దేవిచౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ.. కార్మికులకు రూ.26వేల కనీస వేతనం, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టీడీ కంపెనీ వర్కర్స్ యూనియన్ సభ్యులు, సీఐటీయూ నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయకులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం: దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఏఐకేఎంఎస్, సీపీఎం ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం రాజానగరంలో ధర్నా చేశారు. గ్రామంలో అన్నదాన సత్రం నుంచి గాంధీవిగ్రహం కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు మేకల లక్ష్మీపతి, న్యూ డెమోక్రసీ కార్యకర్తలు, ఏఐకేఎంఎస్ కార్యకర్తలు తుమ్మల కళావతి, టి.గౌరీ, డి.సీత, ఎన్.వరలక్ష్మి, డి.జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల, తదితరులు

రాజానగరం, న్యూస్‌టుడే: పేదవారు ఆకలితో ఉండకూడదన్న ఎన్టీఆర్ ఆశయంతో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రెండోదఫాలో రాష్ట్రవ్యాప్తంగా 200 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నారని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. రాజానగరంలోని జడ్పీ అతిథి గృహం ప్రాంగణంలో రూ.61 లక్షలతో నిర్మించనున్న అన్న క్యాంటీన్‌కు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారును ఆదేశించారు. వైకాపా పాలనలో అన్న క్యాంటీన్లను నాశనం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తొలివిడతగా రాష్ట్రంలో 104 క్యాంటీన్లు ప్రారంభించిందన్నారు. రూ.5లకే అల్పాహారం, భోజనం లభిస్తాయన్నారు. కూటమి నాయకులు, ఎంపీడీవో యూన్నీ, పబ్లిక్ హెల్త్ విభాగ ఇన్‌ఛార్జి డీఈఈ కేవీ విజయపార్వతి, ఏఈ జి.నందిత తదితరులు పాల్గొన్నారు. ● జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యక్తి కాదని, మహాశక్తి అని.. ప్రధాని మోదీ సైతం కొనియాడారని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలాయన్నారు. అందుకే ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదన్నారు. పవన్‌ను విమర్శించే హక్కు వారికి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు ఒక్క సీటు కూడా రాకుండా ప్రజలు తీర్పు ఇస్తారని విమర్శించారు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ఈరోజు గురుపౌర్ణమి శుభసందర్భంగా బిక్కవోలు మరియు పరిసర గ్రామాల్లోనూ, పురాతన దేవాలయంగా విరాజిల్లుతున్న, బిక్కవోలు వెంకటేశ్వర దేవాలయంలో "శ్రీ షిరిడీ సాయి దేవాలయం"లో ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం ఘనంగా జరుగును. ఈ వేడుకలు భక్తులు, గ్రామప్రజల సహకారంతో జరుగును. కావున భక్తజనావళి యావన్మంది షిర్డీ సాయినాథుని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మా ఆకాంక్ష.
గుడి ధర్మకర్త: మేడపాటి హరినాథరెడ్డి
వారి కుమారులు: మేడపాటి రామారెడ్డి
మేడపాటి సాయిబాబారెడ్డి, మరియు కుటుంబ సభ్యులు గొల్లలమామిడాడ

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
కోరుకొండ పెట్రోల్‌బంక్ ఎదుట ఉన్న శ్రీ సాయిబాబా గారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటూ... సాయిభక్తులందరికీ, ప్రజలందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
శ్రీ వేదాంతం రామకృష్ణస్వామి గురువు గారు
కొల్లి సత్తిబాబు కోరుకొండ · ఎరుకొండ సత్తిబాబు కోరుకొండ · కటకం రాజా కోరుకొండ · కటకం స్వామి కోరుకొండ · కొమ్మిరెడ్డి సాయి కోరుకొండ

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ మామిడిపల్లి లక్ష్మణరావు గారు శ్రీ ద్వారక షిరిడి, బూరుగుపూడి
వ్యాస పూర్ణిమ మరియు గురుపౌర్ణమి సందర్భంగా ది. 10-07-2025 గురువారం శ్రీ ద్వారక షిరిడి బూరుగుపూడి సాయిబాబా ఆలయంలో గురువులు శ్రీ మామిడిపల్లి లక్ష్మణరావు గారి, గురుపూజ మహోత్సవము జరుపబడును. కావున భక్తులందరూ విచ్చేసి బాబాగారి ఆశీస్సులు, గురువు గారి దీవెనలు పొందగలరని కోరుకుంటున్నాము.
ఆలయ కమిటీ - ద్వారకా షిరిడి, బూరుగుపూడి
ఛైర్మన్: కంటే నాగకేశవరావు మరియు ఆలయ సిబ్బంది

శ్రద్ధాంజలి
మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషులు శ్రీ కోనేరు మురళి గారి తనయుడు
శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్
ఆకస్మిక మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శ్రీ కోనేరు సుష్మంత్ వెంకట్ (బబ్లూ) రాజమహేంద్రవరం
SRI GOWTHAMI Learning for Life

Dr. ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ గీతా ముళ్ళపూడి ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్, రాజమండ్రి	సుంకవల్లి రమేష్ రాజమండ్రి మరియు Dr. NTR పార్క్ వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్	MOUNICA ENTERPRISES Distributors Kwality Walls Ice Creams Rajahmundry, 98491 99799 VVVS CHOWDARY
చల్లగళ్ళ సుబ్బారావు పద్మశ్రీ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రాజమండ్రి	SREE GODAVARI KRAFT PAPERS LTD News Print & Writing Printing Paper రాజమండ్రి	G.K. కన్‌స్ట్రక్షన్స్, కొవ్వూరు P.ఉమామహేశ్వరరావు చల్లగళ్ళ గోపాలకృష్ణ (GK)
చిట్టూరి సూరిబాబు రాజమండ్రి	కొత్తపల్లి కోదండరామయ్య సాయిలక్ష్మి చిట్స్ & ఫైనాన్స్, తిలక్ రోడ్డు, రాజమండ్రి	మారుతి మోటార్స్ కంఠమని శ్రీనివాస్, రాజమండ్రి
	వేంకటేశ్వర ఫైనాన్స్ (గోల్డ్ లోన్స్) రాజమండ్రి	దుద్దుపూడి శ్రీధర్ SVS ఫైనాన్స్, రాజమండ్రి
M.V.V.సత్యనారాయణమూర్తి ఛార్టర్డ్ అకౌంటెంట్, రాజమండ్రి	కాకతీయ ఛారిటబుల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం, 98483 24455	గంగరాజు కోవా & డెయిరీ కుటుంబం నిమ్మలపూడి గోవిందు, రాజమహేంద్రవరం
కుందుల బలరామకృష్ణ KBK బయోటెక్ Pvt. Ltd., R.V.నగర్, రాజమండ్రి	కాకర్ల శ్రీనివాస్ బల్లిపాడు	తాణింకి సత్యనారాయణ (బాబి), M.Sc. పద్మసాయి ఫైనాన్స్, రాజమండ్రి
పెండ్యాల రామకృష్ణ హుకుంపేట	బొప్పన సుబ్బారావు పిడింగొయ్యి పంచాయతీ, రాజమండ్రి	కాట్రు మల్లిబాబు భవ్య బిల్డర్స్, రాజమండ్రి
ముళ్ళపూడి వేణుగోపాలరావు రాజమండ్రి	M.R.సత్యసాయి (రాంబాబు) Ex. పబ్లిక్ ప్రాసిక్యూటర్ & Advocate, రాజమండ్రి	గద్దే రాజేంద్రప్రసాద్ J.N. రోడ్డు, రాజమండ్రి, 98482 66400
సాయికృష్ణ ఫైనాన్స్, రాజమండ్రి మే॥పా॥ జొన్నలగడ్డ రాజశేఖర్	మన్నె సుబ్బారావు బిల్డర్, రాజమండ్రి, 94408 47479	రావిపాటి రఘు గణేష్ Raghu Buildcon, రాజమండ్రి
తలసిల జనార్దనరావు తలసిల మహేంద్రబాబు, రాజమండ్రి	బొప్పన సునీల్, ఆశ్రిత్ ఎంటర్‌ప్రైజెస్ తిలక్‌రోడ్, రాజమండ్రి, సెల్: 93999 11101	పరిమి శ్రీనివాసు (వాసు) రాజమండ్రి
చౌదరి ఏజెన్సీస్, తిలక్‌రోడ్, కంబాలచెరువు, రాజమండ్రి All Kinds of Cement Brands available V.సుధాకర్	కంటిపూడి రాజేంద్రప్రసాద్ తెలుగుదేశం పార్టీ 11వ డివిజన్ ఇన్‌ఛార్జి రాజమహేంద్రవరం సిటీ	స్వాతి టిఫిన్స్, దేవిచౌక్, రాజమండ్రి పామెర్ల వీరవెంకట సత్యనారాయణమూర్తి దేవిచౌక్ వర్తక సంఘం, హోటల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు
వల్లేపల్లి వెంకట సుబ్రహ్మణ్యం ల్యాండ్‌లార్డ్, హుకుంపేట	చుండ్రు నవకృష్ణ చౌదరి రాజమండ్రి	ఘంటా విజయ్ సునీల్ కుమార్ అడ్వకేట్, రాజమండ్రి
వెలిచేటి రాజాబాబు హైదరాబాద్	వాకలపూడి సత్యనారాయణ ల్యాండ్‌లార్డ్, Ex. సర్పంచి, రాజవోలు	చెక్కా రవిశంకర్ కార్తికేయ ట్రేడింగ్, రాజమండ్రి
కర్రి శేఖర్‌రెడ్డి S/o. కృష్ణారెడ్డి (లేటు), రాజమండ్రి	కేలం శ్రీనివాసరావు రాజమండ్రి	యువరాజ్ ఫైనాన్స్ Pvt Ltd ఛైర్మన్: Rtn. తీగెల రాజా M.D: తీగెల అభిషేక్, రాజమండ్రి

ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
నిరంతరం అందరి శ్రేయస్సు కోరుకునే గొప్ప ఆధ్యాత్మిక వేత్త Rtn. శ్రీ మండవిల్లి వెంకటేశ్వరరావు (వెంకన్నబాబు) గారు నేడు ప్రతిష్ఠాత్మకమైన రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రాజమహేంద్రవరం విజన్స్ ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం చేయుచున్న శుభసందర్భంగా మా హార్దిక శుభాకాంక్షలు.
మేనేజ్‌మెంట్ & స్టాఫ్
శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్, గండేపల్లి
శ్రీ అన్నపూర్ణ రైస్ ఇండస్ట్రీస్, ఏడిరోడ్, మండపేట
శ్రీ అన్నపూర్ణ ఆగ్రో ఫుడ్ ఇండస్ట్రీస్ - చెలూరు

ప్రమాణస్వీకారోత్సవ శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆత్మీయులు, శ్రేయోభిలాషి, గొప్ప ఆధ్యాత్మిక వేత్త, నిరంతరం అందరి శ్రేయస్సు కోరుకునే Rtn. శ్రీ మండవిల్లి వెంకటేశ్వరరావు (వెంకన్నబాబు) గారు నేడు రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ రాజమహేంద్రవరం విజన్స్ ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న శుభసందర్భంగా మా శుభాకాంక్షలు.
యువరాజ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఛైర్మన్: Rtn తీగెల రాజా, తీగెల అభిషేక్, M.D., రాజమహేంద్రవరం
వల్లేపల్లి శ్రీనివాసరావు
రాజమహేంద్రవరం సిటీ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కోరుకొండ
శ్రీ లక్ష్మీనరసింహ రైసుమిల్లు, జంబూపట్నం
భీశెట్టి గణపతి సూర్యమహలక్ష్మి మోడ్రన్ రైసుమిల్లు కాపవరం
ది దివాన్‌చెరువు మెడికల్స్, దివాన్‌చెరువు
ప్రొ: వెంకటేశ్వర మూర్తి, తూ.గో. జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ TDP నాయకులు, దివాన్‌చెరువు
దుర్గప్పు పెద్దనూకరాజు & సన్స్
శ్రీ వెంకటేశ్వర ఆయిల్ & జనరల్ స్టోర్స్, రాజానగరం
దవులూరి శ్రీనివాస్
రాజానగరం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దివాన్‌చెరువు బ్రాంచి (08819), దివాన్‌చెరువు, తూర్పు గోదావరి జిల్లా

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దివాన్ చెరువు బ్రాంచి, దివాన్ చెరువు, తూర్పు గోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి తేది.**07-11-2024**న జారీ చేసిన డిమాండ్ **నోటీస్‌లో తెలిపిన విధంగా ఋణగ్రహీతలు: 1. శ్రీ బళ్ళ హనుమంతరావు, తండ్రి: తిరుపతి, డోర్ నెం.1-119/1, ప్లాట్ నెం.2, బ్యాంక్ కాలనీ, పాత కోలమూరు గ్రామం, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా-533102, 2. బళ్ళ సుమతి, తండ్రి: బి.హనుమంతరావు, డోర్ నెం.1-119/1, ప్లాట్ నెం.2, బ్యాంక్ కాలనీ, పాత కోలమూరు గ్రామం, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా-533102, (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దివాన్‌చెరువు బ్రాంచ్, దివాన్‌చెరువు వారి నుండి ఋణం పొంది ఉన్నారు)** ది.**07-11-2024** నాటికి **హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.35712965111** చెల్లించవలసిన **బకాయి రూ.13,90,266.00** (అక్షరాల పదమూడు లక్షల తొంభై వేల రెండు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు **హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.41499231820** చెల్లించవలసిన **బకాయి రూ.2,43,914.00** (అక్షరాల రెండు లక్షల నలభై మూడు వేల తొమ్మిది వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) మరియు **ఎడ్యుకేషన్ లోన్ అకౌంట్ నెం.38283658793** చెల్లించవలసిన **బకాయి రూ.18,56,042.00** (అక్షరాల పద్దెనిమిది లక్షల యాభై ఆరు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + తేదీ: **19-03-2025** నుండి పైన తెలిపిన సొమ్ము పై కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు మొదలగునవి. నోటీసు తేదీ నుండి 60 రోజుల లోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13 (4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8 (1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.**26-06-2025**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.**02-07-2025**న **ఇంగ్లీష్-ఇండియన్ ఎక్స్‌ప్రెస్, తెలుగు డైలీ-ఈనాడు** దినపత్రికలో రూలు 8 (2) ప్రకారం ప్రచురించడమైనది. తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై **17/11/2024**లో తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం కొరకు టెండర్లు /కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైనా చెల్లించిన బకాయి తగ్గించబడును)

స్థిరాస్థి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి యస్.ఆర్.ఓ.లో చేరిన రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.1571/2005, తేదీ:21-02-2015 శ్రీ బళ్ళ హనుమంతరావు, తండ్రి: తిరుపతి గారికి చెందిన ఆస్థి.

రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ అధికార పరిధిలో మరియు రాజమండ్రి రూరల్, కోలమూరు గ్రామ పంచాయతీ పరిధిలో రి.సర్వే నెం.552లో డోర్ నెం.115-1-189లో ప్లాట్ నెం.2లో గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఆర్.సి.సి. రూఫ్ నివాసయోగ్యమైన బిల్డింగ్‌కు హద్దులు:-

తూర్పు: 45.0 అ॥లు 25.0 వెడల్పు గల రోడ్డు **పడమర:** 45.0 అ॥లు రి.సర్వే నెం.551లో గల భూమి **ఉత్తరం:** 68.0 అ॥లు బాలిన వెంకాయ్యమ్మ గారికి చెందిన ప్లాట్ నెం.1 **దక్షిణం:** 68.0 అ॥లు సలాది అమ్మాజి గారికి చెందిన ప్లాట్ నెం.3

పైన పేర్కొన్న సరిహద్దుల్లో 327.50 చ॥గ॥లు=273.82 చ॥మీ॥లు ఆర్.సి.సి. రూఫ్ బిల్డింగ్‌కు కన్‌స్ట్రక్షన్, సాధారణ హక్కులు, ఉమ్మడి మరియు అన్ని సాధారణ హక్కులతో సహా

తేది: 08-07-2025
ప్రదేశం: దివాన్‌చెరువు

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

నిడదవోలు ప్రతిపాదిత ముసాయిదా విడుదల

నిడదవోలు: రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో యూఎల్‌బీల జీఐఎస్ ఆధారిత మాస్టర్‌ప్లాన్ తయారు చేసేందుకు నిడదవోలు పురపాలక సంఘం ప్రతిపాదిత ముసాయిదా మాస్టర్‌ప్లాన్ రూపొందించినట్లు రుడా వైస్‌ఛైర్మన్, జేసీ ఎస్.చినరాముడు బుధవారం ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రణాళికపై రెవెన్యూ, పురపాలక, పట్టణ ప్రణాళిక, రవాణా, సీడబ్ల్యూడీ, పర్యావరణ శాఖలతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలు, సూచనలు ఇవ్వవచ్చన్నారు. ప్రజల సౌకర్యార్థం మాస్టర్‌ప్లాన్ ముసాయిదాను రుడా కార్యాలయం, కలెక్టరేట్, నిడదవోలు పురపాలక సంఘం కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ఉంచినట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా, ఈమెయిల్ ద్వారా పంపవచ్చన్నారు.

ఎస్సీ వసతి గృహం ఆకస్మిక తనిఖీ

గోపాలపురం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోపాలపురం ఎస్సీ వసతి గృహాన్ని తహసీల్దార్ అజయ్‌బాబు తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ బుధవారం నిర్వహించారు. తనిఖీలో భాగంగా రికార్డులు, బియ్యం, ఇతర సరకులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి అందే మెనూ వివరాలు తెలుసుకున్నారు. అక్కడ రికార్డులు, విద్యార్థులకు అందించే భోజనం పరిశీలించి సరిగ్గా లేకపోవడంతో వార్డెన్‌పై తహసీల్దార్ ఆగ్రహించి హెచ్చరించారు. ఆర్ఐ సునీత, ఏఎస్‌వో వెంకటేశ్వరరావు ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ అజయ్‌బాబు

పండగలా పీటీఎం 2.0 సమావేశం

✦ ముస్తాబైన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు

కొవ్వూరు పట్టణం, గోపాలపురం, తాళ్లపూడి, ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: విద్యార్థులందరికీ నాణ్యమైన బోధన చేరువ చేసి వారి సంపూర్ణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోంది. తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా పురోగతి, ప్రవర్తన, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించే విధంగా పేరెంట్, టీచర్ మీటింగ్ 2.0 (పీటీఎం) నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈనెల 10న ప్రాథమిక పాఠశాల నుంచి జూనియర్ కళాశాల వరకు పండగ వాతావరణంలో సమావేశాలు నిర్వహించనుంది.

తాడిపర్రు పాఠశాలలో ప్రదర్శన చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కాగితాలతో వివిధ ఆకృతులను తయారుచేసిన విద్యార్థులు

✦ కొవ్వూరు డివిజన్లో కొవ్వూరు, నిడదవోలు పట్టణాలు, 9 మండలాలు ఉన్నాయి. 643 ప్రభుత్వ పాఠశాలల్లో 87,758 మంది విద్యార్థులు ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్నారు. ప్రాథమిక 371, ప్రాథమికోన్నత 106, ఉన్నత 166 పాఠశాలలు నడుస్తున్నాయి. ✦ కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లో 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 1728 మంది విద్యార్థులు ఇంటర్ చదువుతున్నారు.

సదరం.. దివ్యాంగుల పాలిట వరం

✧ అందుబాటులో స్లాట్ బుకింగ్

గోపాలపురం, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వివిధ ప్రతి భావంతులు ప్రభుత్వ పింఛన్లు పొందాలంటే వైకల్య నిర్ధారణను తెలిపే సదరం ధ్రువ పత్రం తప్పనిసరిగా పొందాలి. ఆ ధ్రువీకరణ పత్రం లేకపోతే ఎంత లోపం ఉన్నా వారికి పింఛన్ సొమ్ములు రావు. కూటమి ప్రభుత్వం గత ఏప్రిల్ నుంచి మూడు నెలల పాటు సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభించి భరోసా కల్పించింది. ఇంకా అర్హులు ఉండటంతో ఈ నెల 3వ తేదీ నుంచి మరో మూడు నెలలకు స్లాట్ బుకింగ్ చేసుకునేలా వీలు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవ కేంద్రాల్లో వైకల్యానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి. అనంతరం ఎక్కడ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలనే సమాచారం ఇస్తారు. ఆ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి.

నాలుగు ఆసుపత్రుల్లో సేవలు..

గతంలో జిల్లా వ్యాప్తంగా రెండు ఆసుపత్రుల్లో మాత్రమే సదరం పరీక్షలు చేసేవారు. కాని ప్రస్తుతం నాలుగు ఆసుపత్రుల్లో వైకల్య నిర్ధారణ చేసేలా ఏర్పాట్లు చేశారు. రాజమహేంద్రవరంలోని జీజీహెచ్, గోపాలపురం, అనపర్తి, కొవ్వూరు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో చేసుకునేలా వైద్య శాఖ అవకాశం కల్పించింది. రాజమహేంద్రవరం జీజీహెచ్, కొవ్వూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో శారీరక, దృష్టి వైకల్య సమస్యలు, గోపాలపురం, అనపర్తి సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో శారీరక వైకల్యం సమస్యల నిర్ధారణకు సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు.

గోపాలపురం సీహెచ్‌సీకి వచ్చిన దివ్యాంగులు (పాత చిత్రం)

సద్వినియోగం చేసుకోండి..

దివ్యాంగుల వైకల్య నిర్ధారణకు స్లాట్ బుకింగ్ చేసుకుని సదరం ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోండి. ఈ ఏడాది జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో మీకు కేటాయించిన ఆసుపత్రుల్లో మాత్రమే వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

- డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మ, కొవ్వూరు

నేడు ఆషాఢ పూర్ణిమ నీరాజనం

కొవ్వూరు పట్టణం: ఆషాఢ (గురు) పూర్ణిమ సందర్భంగా ఈనెల 10న మాసోత్సవ మహా నీరాజనాన్ని సమర్పించనున్నట్లు గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు అన్నారు. క్షేత్రంలో గోదావరి మాత అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు, మహానీరాజనం కార్యక్రమాలు జరిపిస్తామన్నారు.

హుండీలో నగదు చోరీ..

కొవ్వూరు పట్టణం: గుర్తు తెలియని వ్యక్తులు హుండీలో నగదు చోరీ చేశారని పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాల ప్రకారం సత్యవతినగర్‌లోని డీఎస్పీ కార్యాలయం సమీపంలో రక్షక గణపతి ఆలయంలోని హుండీలో నగదును అపహరించారని, ఆలస్యంగా ఆ విషయం గమనించి ఆలయ కోశాధికారి దొడ్డా సత్యవతి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ పి.విశ్వం కేసు నమోదు చేశారు.

శ్రద్ధాంజలి
మాకు అత్యంత ఆత్మీయులు, శ్రేయోభిలాషి
అయిన శ్రీ మద్దిపాటి ప్రకాశరావు,
శ్రీ మద్దిపాటి సూర్య ప్రభాకరరావు,
శ్రీ మద్దిపాటి రామారావు గార్ల తల్లి గారైన
కీ।।శే।। శ్రీమతి మద్దిపాటి లక్ష్మి గారి
మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ।।శే।। శ్రీమతి మద్దిపాటి లక్ష్మి గారు
W/o వీర్రాజు (లేటు)
మలకపల్లి, కొవ్వూరు మండలం
బ్రాహ్మణగూడెం సత్తిబాబు
ధాన్యం వ్యాపారి


శ్రద్ధాంజలి
మా ఆప్తులు, శ్రేయోభిలాషి
శ్రీ ఆంద్రు అనిల్ గారి తండ్రి గారు
శ్రీ ఆంద్రు వెంకటేశ్వరరావు గారి
మరణానికి చింతిస్తూ... వారి పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని
ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...
శ్రీ ఆంద్రు వెంకటేశ్వరరావు గారు
మాజీ సర్పంచ్, గౌరీపట్నం
ఇసుకపాటి గంగారత్నం
W/o ఇసుకపాటి శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, గౌరీపట్నం
ఫోన్ : 9989124456

ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి

దేవరపల్లి: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే విధంగా అందరూ కృషి చెయ్యాలని ఎంపీపీ కెవికె.దుర్గారావు అన్నారు. దేవరపల్లి మండల పరిషత్తు కార్యాలయం వద్ద పంచాయతీ పురోగతి సూచిక 2025-26 యాక్షన్ ప్లాన్‌లో కార్యదర్శులు, డిజిటల్, ఇంజినీరింగ్, ఏఎన్ఎం సిబ్బందితో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను అక్రమించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగుకాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాజారావు పాల్గొన్నారు.

డాక్టర్ ధూళిపాళకు గురు పురస్కారం

నిడదవోలు: నిడదవోలుకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, కవి, విమర్శకుడు, ప్రత్యక్ష వ్యాఖ్యాత, డాక్టర్ ధూళిపాళ ప్రభాకరకృష్ణమూర్తిని 2025 సంవత్సరానికి అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం ఆధ్వర్యంలో శ్రీగురు పురస్కారానికి ఎంపికచేసినట్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకటించారు. ఆయన గతంలో పండితరత్న, విద్వన్మణి, పద్యవిద్యాధురీణ తదితర బిరుదులు అందుకున్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, రాష్ట్రస్థాయి ఉత్తమ అకడమిక్ మానిటరింగ్ అధికారి అవార్డు, సువర్ణఘంటా కంకణ సన్మానం తదితర పురస్కారాలు పొందారు. ఈనెల 15న నరసారావుపేటలో శ్రీగురు పురస్కార ప్రదాన మహోత్సవం జరుగనుంది.

భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

దేవరపల్లి: దేవరపల్లిలోని ఎస్సీ ఏరియాలో మండల పరిషత్తు నిధులు రూ.13 లక్షలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాలు పనులను ఎంపీపీ కెవికె.దుర్గారావు బుధవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని గుత్తేదారుడిని ఆదేశించారు. నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని నిర్మాణం పూర్తి అవ్వడానికి మరో రూ.5 లక్షలు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు.

శిర్డీ సాయిబాబా గ్రామోత్సవం

పెరవలి: గురుపౌర్ణమి సందర్భంగా పెరవలి, ఖండవల్లి గ్రామాల్లో శిర్డీ సాయిబాబా గ్రామోత్సవం రథంపై బుధవారం నిర్వహించారు. పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.

అర్హత ఉంటే గ్రీవెన్స్ ద్వారా నమోదు

తాళ్లపూడి: అన్నదాత సుఖీభవ పథకం అర్హత కలిగి వివిధ కారణాలతో పోర్టల్‌లో నమోదు కాని వారు ఆయా రైతు సేవా కేంద్రాల్లో గ్రీవెన్స్ ద్వారా నమోదు చేసుకోవాలని కొవ్వూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. మొదటిసారి తాళ్లపూడి మండలం వచ్చిన ఏడీఏకు వ్యవసాయ సిబ్బంది స్వాగతం పలికారు. మలకపల్లిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో ముందుగా రైతులు ప్రీమియం చెల్లిస్తే పంట నష్టం వస్తుందన్నారు. వరి, మినుము, అరటి రైతులు తప్పక ప్రీమియం చెల్లించాలన్నారు. మండల వ్యవసాయాధికారి రుచిత, సచివాలయ సహాయకులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న రెండు లారీలు సీజ్

తాళ్లపూడి: తాళ్లపూడి, ప్రక్కిలంక ఇసుక ర్యాంప్‌ల నుంచి రెండు లారీల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను సీజ్ చేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏఎస్ఐ గంగాధరరావు తెలిపారు. బుధవారం ఉదయం గజ్జరం గ్రామంలో లారీలను తనిఖీ చేసే సమయంలో 10 టన్నుల బరువుగల రెండు లారీలు ఎటువంటి బిల్లులు లేకుండా తీసుకెళ్లుతున్నట్లు గుర్తించి సీజ్ చేశామన్నారు.

శ్రద్ధాంజలి
శ్రీ ఆంద్రు వెంకటేశ్వరరావు గారు
మాజీ సర్పంచ్, గౌరీపట్నం
మాకు అత్యంత ఆత్మీయులు, నా సోదరుడు అయిన శ్రీ ఆంద్రు అనిల్ గారి తండ్రి గారు కీ।।శే।। ఆంద్రు వెంకటేశ్వరరావు గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...
సుంకవల్లి రమేష్, S/o సీతాపతి
మార్కొండపాడు, చాగల్లు మండలం

అమృతమూర్తికి అశ్రునివాళి

మా ఆప్తులు, శ్రేయోభిలాషి
శ్రీ ఆంద్రు అనిల్ గారి తండ్రి గారు
శ్రీ ఆంద్రు వెంకటేశ్వరరావు గారి మరణానికి చింతిస్తూ...
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,
వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ....
శ్రీ ఆంద్రు వెంకటేశ్వరరావు గారు
మాజీ సర్పంచ్, గౌరీపట్నం.
ది వెస్ట్ గోదావరి క్వారీ & క్రషర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

శ్రీ సిరి స్టోన్‌క్రషర్ — ప్రొ: M.సూర్యనారాయణరాజు, వైస్‌ప్రెసిడెంట్ — కొండగూడెం, గౌరీపట్నం, సెల్: 93925 44999
శ్రీ కనకదుర్గ స్టోన్‌క్రషర్ — ప్రొ: P.సత్యనారాయణ (బొజ్జన్న),వైస్‌ప్రెసిడెంట్ — I.పంగిడి, సెల్: 99498 23377
D.N.R.క్వారీ & క్రషర్ — ప్రొ: D.V.V.S.సాంబశివారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ — దేచర్ల (పంగిడి) సెల్: 80082 22299
శ్రీ సాయి సుధీర్ గ్రానైట్ మెటల్స్ — ప్రొ: దొనెల్లి మధుబాబు (సెక్రటరీ) — లక్ష్మీపురం, సెల్: 93929 99284
రంగా స్టోన్‌క్రషర్ — ప్రొ: కోట్ల కనకేశ్వరరావు (ట్రెజరర్) — గౌరీపట్నం, సెల్: 98491 23479
వజ్రి స్టోన్‌క్రషర్ — ప్రొ: సత్తి అనంత శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరి — దుద్దుకూరు, సెల్: 99086 33699
మెహర్ స్టోన్‌క్రషర్ — ప్రొ: K.V.D.S.C.V. చౌదరి (సాయి), ఎగ్జిక్యూటివ్ మెంబర్ — గౌరీపట్నం, సెల్: 89850 95555
సాయిశ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్టోన్‌క్రషర్ — ప్రొ: తాతి వెంకటేశం, (ఎగ్జిక్యూటివ్ మెంబర్) — దేచర్ల, సెల్: 99596 96045
శ్రీ శ్రీసాయిచందు స్టోన్‌క్రషర్ — ప్రొ: నందిన ఆదివిష్ణుమూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ — గౌరీపట్నం, సెల్: 93931 40789
సూర్యావతి గ్రానైట్స్ — ప్రొ: S.సముద్రారెడ్డి — దుద్దుకూరు, సెల్: 97040 12346
KVR గ్రానైట్ మెటల్ సప్లయిర్స్ — ప్రొ: కొర్లపాటి సూర్యనారాయణమూర్తి — గౌరీపట్నం, సెల్: 99593 45173
శ్రీ లక్ష్మీప్రసన్న స్టోన్‌క్రషర్ — ప్రొ: గన్నిన శ్రీనివాసరావు — దేచర్ల, సెల్: 93477 66555
సూర్యచంద్ర మైనింగ్ & మినరల్స్ — ప్రొ: K.మెహర్ చైతన్య — దుద్దుకూరు, సెల్: 93489 25789
శ్రీ బాలాజీ స్టోన్ క్రషర్, బాలాజీ మెటల్ ట్రేడర్స్ — ప్రొ: R.V.S.S.N.A.రామరాజు (రమేష్‌రాజు) — దుద్దుకూరు, సెల్: 98667 44567
శ్రీశ్రీ గౌరీ స్టోన్‌క్రషర్, గౌరీపట్నం / శ్రీ గౌరీ ఎర్త్‌మూవర్స్, దుద్దుకూరు, — సెల్: 98661 66444
రామకృష్ణ స్టోన్‌క్రషర్ — ప్రొ: కొవ్వూరి రామకృష్ణారెడ్డి — గౌరీపట్నం, సెల్: 98494 90111
B.V.R. స్టోన్‌క్రషర్ — ప్రొ: బయ్యే చంద్రకుమార్ — I.పంగిడి, సెల్: 90636 76666
లక్ష్మీ వెంకటేశ్వర స్టోన్‌క్రషర్ / వెంకట సాయి గ్రానైట్స్ — ప్రొ: D.కృష్ణ, I. పంగిడి, సెల్: 96665 53419
శ్రీ దుర్గా మెటల్స్ — ప్రొ: జంపా ధనుంజయ్ (నవీన్) — గౌరీపట్నం, సెల్: 99086 68007
శ్రీ సాయిరామ్ స్టోన్‌క్రషర్ — ప్రొ: జాస్తి సతీష్ బంగారం — దుద్దుకూరు, సెల్: 93928 44446
S.శివరామకృష్ణారెడ్డి — లక్ష్మీపురం, సెల్: 99126 97529
శ్రీరామాంజనేయ గ్రానైట్స్ — ప్రొ: M.శబరీష్ — దేచర్ల, సెల్: 99080 75556
వెంకటసాయి స్టోన్‌క్రషర్, దుద్దుకూరు / నాగసాయి స్టోన్‌క్రషర్, I.పంగిడి — M.శ్రీనివాసరావు & బ్రదర్స్, సెల్: 93979 04184
Ch.R.K. గాయత్రి స్టోన్‌క్రషర్ — ప్రొ: Ch.నవీన్‌కుమార్ — I.పంగిడి, సెల్: 98498 55662
శ్రీ షిర్డిసాయి గ్రానైట్స్ — ప్రొ: U.నానాజీ, T.శశికుమార్ — I.పంగిడి, సెల్: 99513 15559, 94401 77793
శ్రీ కేశవ స్టోన్‌క్రషర్ — ప్రొ: K.V.శివరామకృష్ణ — గౌరీపట్నం, సెల్: 94406 64567
విజేత గ్రానైట్ — ప్రొ: కంటిపూడి శ్రీనివాస్ — దుద్దుకూరు, సెల్: 94401 12112
చిన్న సిరి స్టోన్‌క్రషర్ — ప్రొ: A.లక్ష్మీపతిరావు — I.పంగిడి, సెల్: 73823 33449
మల్లిక స్టోన్‌క్రషర్ — ప్రొ: V.శ్రీనివాసరావు — I.పంగిడి, సెల్: 93928 15999
శ్రీ వెంకటదుర్గ మెటల్ సప్లయిర్స్ — ప్రొ: కొండపాములూరి సత్యనారాయణ — గౌరీపట్నం, సెల్: 93918 89957
శ్రీ శ్రీనివాస మెటల్ సప్లయిర్స్ — ప్రొ: కొర్లపాటి శేషగిరిరావు — I.పంగిడి, సెల్: 93922 88444
సౌజన్య స్టోన్‌క్రషర్ — ప్రొ: కొండేపాటి నాగప్రదీప్ — దుద్దుకూరు, సెల్: 99495 97315
మధుర మీనాక్షి స్టోన్‌క్రషర్ — ప్రొ: నందిగం ప్రసాద్ — గౌరీపట్నం, సెల్: 94941 46222
గాయత్రి స్టోన్‌క్రషర్ — ప్రొ: సిరిబొమ్మల సుర్యేష్ — I.పంగిడి, సెల్: 97042 77719
శ్రీ శ్రీనివాసు స్టోన్‌క్రషర్ — ప్రొ: నిమ్మగడ్డ సత్యనారాయణ — దుద్దుకూరు, సెల్: 96186 20495
K.V.R.మైన్స్ & మినరల్స్ — ప్రొ: వల్లూరి రాంబాబు — గౌరీపట్నం, సెల్: 95051 69999
మురళీకృష్ణ స్టోన్‌క్రషర్ — ప్రొ: మిల్లు రాజు — గౌరీపట్నం, సెల్: 99490 34569
శ్రీ వెంకట శివసాయి గ్రానైట్ సప్లయిర్స్ — ప్రొ: G.హేమంత్‌కుమార్ — I.పంగిడి, సెల్: 93948 89999
శ్రీ లక్ష్మీగణపతి స్టోన్‌క్రషర్ — ప్రొ: యాగంటి సత్తిరాజు — గౌరీపట్నం, సెల్: 93472 71777
శ్రీ ప్రసన్న స్టోన్‌క్రషర్ — ప్రొ: G.సత్యసాయిప్రసాద్ — I.పంగిడి, సెల్: 94403 18185
సాయి వెంగమాంబ స్టోన్‌క్రషర్ — ప్రొ: రాయవరపు రామయ్య — దుద్దుకూరు, సెల్: 94407 07600
గాయత్రి నాగాంబిక స్టోన్‌క్రషర్ — ప్రొ: అల్లాడి దుర్గాప్రసాద్ — గౌరీపట్నం, సెల్: 96527 66669
S.R.K.స్టోన్‌క్రషర్ — ప్రొ: గూడపాటి నాగేంద్రచౌదరి — దుద్దుకూరు, సెల్: 93939 31233
శ్రీ శేషసాయి మెటల్ సప్లయిర్స్ — ప్రొ: మేడా గంగాధరం — లక్ష్మీపురం, సెల్: 99597 44699
సూర్య గ్రానైట్స్ — ప్రొ: A.V.V.సత్యనారాయణ (శ్రీచరణ్ గ్రూప్ — గౌరీపట్నం, సెల్: 93467 66111
K.V.R.రమేష్, కొర్లపాటి శ్రీనివాస్ — గౌరీపట్నం, సెల్: 93999 86789
మైత్రి క్వారీ, ప్రొ: గద్దే విశ్వనాథం — దుద్దుకూరు, సెల్: 99890 29999
శ్రీ ఉమామహేశ్వర స్టోన్‌క్రషర్ — ప్రొ: జి.రామారావు, గౌరీపట్నం — సెల్: 83099 10773

(c) eenadu

కొవ్వూరు
●కొవ్వూరు ●నిడదవోలు ●గోపాలపురం

శాకంబరిగా దుర్గాదేవి

ఉండ్రాజవరం: ఆషాఢ మాసం పురస్కరించుకుని మండలంలోని తాడిపర్రు ఆదర్శనగర్‌లో కొలువైన కనక దుర్గమ్మ వారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా బుధవారం అలంకరించారు. మహిళా భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, లలిత సహస్ర నామ పారాయణం చేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చాగల్లు: నేత్రాలను పరిరక్షించుకోవాలని లయన్స్ జోన్ ఛైర్మన్ కోడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. చాగల్లులోని రాజరాజేశ్వరి విద్యాలయంలో నిడదవోలుకు చెందిన శ్రీ రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు బుధవారం నిర్వహించారు. 200 మందికి పరీక్షలు నిర్వహించగా, వారిలో 9 మందికి కళ్లజోళ్లు, 14 మందికి అదనపు పరీక్షలు అవసరాన్ని గుర్తించారు. ఎంజేఎఫ్ లయన్ పి.సత్తులు, వి.వెంకటరామారావు పాల్గొన్నారు.

తాడిమళ్లలో గురుపౌర్ణమి వేడుకలు

ప్రత్యేకాలంకరణలో నాగ సాయిబాబా

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం తాడిమళ్లలోని నాగసాయి మందిరంలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి అఖండ సాయినామ సంకీర్తనావళి, సంగీత విద్వాంసులు ఎం.సత్యనారాయణ, టీవీశ్రీనివాస్‌ల సంగీత విభావరి, ప్రముఖ హరికథ విద్వాంసులు నేమాని నాగలక్ష్మితో హరికథా గానం ఏర్పాటుచేశారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవ సాగింది. కార్యక్రమంలో తాతిరాజు సుబ్రహ్మణ్యం, టీవీ మధు, కాగిత రామారావు, టి.రామశేషు. ప్రధానార్చకుడు కూచి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉండలేరు.. వెళ్లలేరు

ప్రకాశరావుపాలెం కాలనీలోకి వెళ్లడానికి రోడ్డు లేని చిత్రం

నల్లజర్ల, న్యూస్‌టుడే: కాలనీలు కాదు ఊళ్లు నిర్మిస్తాం అంటూ ఊదరగొట్టిన గత ప్రభుత్వం జగనన్న కాలనీల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేదు. మండల పరిధిలో లేఔట్లలో ఎక్కడా సరైన రహదారి సౌకర్యం లేక అష్టకష్టాలు పడి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. చిన్నపాటి వర్షం పడినా ఇళ్ల ముందు నీరు నిలిచిపోవడంతో ఉండలేక.. వెళ్లలేక అవస్థలు పడుతున్నారు.

మౌలిక వసతులు దూరం..

నల్లజర్ల మండలంలో 40 చోట్ల లేఅవుట్లను ఏర్పాటుచేశారు. పలుచోట్ల వీటిని నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాల్లో, గ్రామానికి దూరంగా ఏర్పాటుచేశారు. ఆవపాడులో 2 చోట్ల లేఅవుట్‌లో 80 మందికి ఇళ్లు మంజూరు చేయగా ఇందులో 40 మంది పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు చేసి నివాసం ఉంటున్నారు. రోడ్డు నిర్మించకపోవడంతో వర్షం పడితే బయటకు రాని విధంగా మారాయి. ప్రకాశరావుపాలెంలో చెరువు పక్కన ఉన్న లేఅవుట్‌లో విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిపివేశారు. కనీసం ఆ కాలనీకి వెళ్లడానికి రోడ్డే లేకపోవడం గమనార్హం. పోతవరం, తెలికిచెర్ల, చోడవరం, కవులూరు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఈసమస్యపై ఇన్‌ఛార్జి హౌసింగ్ ఏఈ ఎస్.కే.ఇమ్రోజ్‌ను వివరణ కోరగా జగనన్న కాలనీ రహదారులకు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

సమస్య: పెరవలి మండలం ముక్కామల నక్కల కాలువ వంతెన వద్ద చెత్త పెరిగిపోయి భయంకరంగా తయారయ్యింది. – వెంకటేశ్వరరావు, ముక్కామల

సమాధానం: వీటిని తీయించే ఏర్పాటు చేస్తాం. – వెంకటరమణ, పంచాయతీ విస్తరణాధికారి

సమస్య: చివటం నుంచి వడ్లూరు వెళ్లే రహదారిలో కల్వర్టు శిథిలావస్థకు చేరింది. ప్రాధాన్యతను గుర్తించి కల్వర్టు పునర్నిర్మించాలి. – జి.పోలరాజు, స్థానికుడు

సమాధానం: ఆ ప్రాంతంలో పరిశీలించి కల్వర్టు పునర్నిర్మించటానికి ప్రతిపాదనలు పంపుతాం. – సీహెచ్ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఏఈ – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

తటాకాలను తలదన్నేలా గొయ్యి

చాగల్లు మండలంలోని మార్కొండపాడు రైల్వే గేటు నుంచి గ్రామంలోకి వెళ్లే సుమారు అరకిలోమీటరు మేర రోడ్డు తటాకం తలదన్నేలా గుంతలు దర్శనమిస్తున్నాయి. దీనిపై ఎంపీడీవో ఆర్.శ్రీదేవిని వివరణ కోరగా కార్యదర్శికి సమస్య వివరించి పరిష్కరిస్తానన్నారు. – న్యూస్‌టుడే, చాగల్లు

దస్తావేజు పోయినది

మా క్లయింట్ తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం ఉండ్రాజవరం గ్రామం డోర్ నెం: 15-15/1లో నివాసం ఉంటున్న కంతేటి విజయ కృష్ణ తండ్రి శ్రీనివాసులకు చెందిన దస్తావేజు 30-09-1991 తేదీన తణుకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెంబరు 2746/1991, స్థలము నెంబరు ఆర్.ఎస్. నెంబరు.121/1 దస్తావేజును, 31-01-2025 తేదీన జిరాక్స్ తీయించుట కొరకు వారి ఇంటి నుండి బయలుదేరి ఉండ్రాజవరం సెంటరుకు మోటార్ సైకిల్‌పై వెళ్లిన సందర్భంలో దస్తావేజు పోయినది. దాని కొరకు తాను వచ్చిన దారిలోనూ, చుట్టుపక్కల వెతికిన దొరకలేదు. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు వారం రోజుల్లో అందజేయ గలరని కోరుచున్నాము.

సం/- కామన మునిస్వామి
ది.08-07-2025 అడ్వకేట్, తణుకు
తణుకు సెల్: 94414 47403

కూటమి పాలనతో రాష్ట్రాభివృద్ధి

వేములూరులో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు పట్టణం, నల్లజర్ల, న్యూస్‌టుడే: కొవ్వూరు పట్టణ పరిధి 11వ వార్డు, వేములూరు గ్రామాల్లో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును అడిగారు. స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కరపత్రాలను ప్రజలకు అందించారు. కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. సూరపనేని చిన్ని, అక్కిన రాంబాబు, మరపట్ల కళాధర్, పెనుమాక జయరాజు, ఇమ్మణి ప్రసాద్, జుజ్జవరపు రామకృష్ణ, శీని సుదర్శనం, గెల్లా రాజు, మట్టా వెంకన్న పాల్గొన్నారు. ✦ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అయ్యవరం, దూబచర్ల, ఘంటావారిగూడెం, ముసుళ్లకుంట, పుల్లలపాడు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ ఏడాది ప్రగతిని ఎమ్మెల్యే వెంకటరాజు వివరించారు. హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్, మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, ఉదయ్ భాస్కర్, సత్యనారాయణ, సతీష్, శ్రీను పాల్గొన్నారు.

అయ్యవరంలో ఎమ్మెల్యే వెంకటరాజు

13 సంఘాలకు కమిటీల నియామకం

కొవ్వూరు పట్టణం, చాగల్లు, న్యూస్‌టుడే: వ్యవసాయ సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 543ను విడుదల చేసింది. ఈ మేరకు కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని 13 సొసైటీలకు కమిటీలు నియామకమయ్యాయి. చాగల్లు మండలంలోని ఊనగట్ల పీఏసీఎస్ కమిటీ ఖరారు కావాల్సి ఉంది.

సొసైటీ	ఛైర్‌పర్సన్	పర్సన్లు
శ్రీరామా సొసైటీ	కంఠమణి రామకృష్ణ	ఉప్పులూరి ప్రసాద్, దండుబోయిన మురళీకృష్ణ
పశివేదల	గారపాటి రామచంద్రరావు	వేములపల్లి రత్నరాజేంద్ర, గునపురెడ్డి శ్రీనివాసరావు
కాపవరం	సుంకర సత్తిబాబు	వెంపాటి సత్యనారాయణ, మడిచర్ల వీరభద్రరావు
దొమ్మేరు	గారపాటి వి.కె.రామారావు	సిద్ధగాని సావిత్రమ్మ, తోట ముద్దులబాబు
ఆరికిరేవుల	చావా రామకృష్ణ శ్రీనివాసరావు	మంకిన రామకృష్ణారావు, దాసరి కృష్ణ
మద్దూరు	నాయుడు వీర్రాజు	ఆకుల నాగరాజు, పిల్లి సత్యనారాయణ
మార్కొండపాడు	మద్దిపాటి వీర రాఘవులు	ఉప్పులూరి ఆదినారాయణ, బొడ్డు వీరేంద్ర చౌదరి
చిక్కాల	యంత్రప్రగడ అబ్బులు	కేతా సత్యనారాయణ, జక్కుల గంగరాజు
కలవలపల్లి	అబ్బూరి సీతారామాంజనేయులు	గర్రే గురు ప్రసాద్, నరమామిడి పెద గోవింద్
మలకపల్లి	జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి	సిద్దా సీతారామకృష్ణ, బోడపాటి గంగరాజు
అన్నదేవరపేట	గొరిజాల వెంకటప్రసాద్	వెలుగుబండి బాలకృష్ణ, చేవూరి బంగార్రాజు
తాడిపూడి	నామా వెంకటసుబ్బారావు	నామా రంగనాయకులు, గొంటి వెంకట రమేష్
రాగోలపల్లి	దుర్గారామకృష్ణ ప్రసాద్	చలపాటి శివరామకృష్ణ, బలం చంద్రరావు

లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని ధర్నా

కొవ్వూరు పట్టణంలో కార్మికుల ప్రదర్శన

గోపాలపురం, తాళ్లపూడి, దేవరపల్లి, చాగల్లు, కొవ్వూరుపట్టణం, నిడదవోలు, పెరవలి, నల్లజర్ల, న్యూస్‌టుడే: కార్మికులకు శిక్ష.. యజమానులకు రక్షగా లేబరు కోడ్లు మారాయని.. వీటిని తక్షణం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు అన్నారు. వ్యాపారులకు అనుకూలంగా మార్చుతూ తీసుకొచ్చిన 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈమేరకు కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, కమ్యూనిటీ యానిమేటర్లు, భవన నిర్మాణ కార్మికులు నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. దేవరపల్లి, దుద్దుకూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. చాగల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. కొవ్వూరు బస్టాండు నుంచి విజయవిహార్, ఎల్ఐసీ భవనం మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ఆర్డీవో రాణి సుస్మితకు కార్మిక సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కళా భాస్కరరావు ఆధ్వర్యంలో రైసుమిల్లర్ల హాల్ నుంచి ప్రదర్శన ప్రారంభించారు. పెరవలిలో జువ్వల రాంబాబు ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో నిరసన చేపట్టారు. నల్లజర్లలో మండల ప్రధాన కార్యదర్శి బొంగు వీరభద్రం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన కూడలి వరకు నినాదాలు చేస్తూ మానవహారం చేపట్టారు.

నిడదవోలులో ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో..

దుద్దుకూరులో రహదారిపై బైఠాయించి రాస్తారోకో

పాఠశాల భవనం లేక అవస్థలు

స్వయం సహాయక సంఘంలో పాఠాలు

గోపాలపురం మండలం సంజీవపురం పంచాయతీలోని పరిధి నందిగూడెం ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం హయాంలో నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా పాత దాన్ని తొలగించి నూతన భవనం నిర్మాణానికి నిధులు విడుదల చేశారు. తాత్కాలికంగా పక్కనే ఉన్న గుడిలో విద్యార్థులకు పాఠాలు బోధించేవారు. అనంతరం అక్కడ నుంచి గ్రామ శివారులోని స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం నిర్మించిన భవనంలోకి మార్పు చేశారు. అంత దూరంగా వెళ్లేందుకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సొంత భవనం సత్వరమే పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గోపాలపురం

ప్రకటన

నా క్లయింటు మెండుగుదిటి భాను ఎలియాస్ ముత్యాల భాను, భర్త: ముత్యాల సురేష్, నిడదవోలు మండలం, సెట్టిపేట గ్రామ కాపురస్థుడు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇందుమూలముగా తెలియజేయడమైనది ఏమనగా నా క్లయింటు ది.19-03-2025వ తేదీన నిడదవోలు మండలం, సెట్టిపేట గ్రామకాపురస్తులు పెనుమాక సత్యనారాయణ గారి భార్య లక్ష్మి వీరి సంతతి శ్రీను, రామచంద్రరావు, రవికుమార్‌ల వద్ద నుండి సెట్టిపేట గ్రామంలో ఆర్.ఎస్.నెం.212/2ఇ, 212/2ఏ లో య.0-50ట్లు భూమికి క్రియ అగ్రిమెంటు పొందినారు. సదరు క్రియ అగ్రిమెంటు కాలములో సదరు ఆస్తి విక్రయదారులకు దస్తావేజు నెం.1662/2007 సంవత్సరం ద్వారా సంక్రమించినది. సదరు క్రియ అగ్రిమెంటు రూ.29,12,500/-లు అయివున్నది. సదరు క్రియ అగ్రిమెంటు ప్రాతా కాలం నందు విక్రయదారులు కోరిన మేరకు బజానాగా సొక్కులు ఎదుట రూ.4,00,000/-లు రొక్కంగా ఇచ్చినారు. దరిమిలా విక్రయదారులు కోరిన మేరకు ది.7-4-2025వ తేదీన రూ.4,00,000/-లు ఐ.సి.ఐ.సి బ్యాంకు ద్వారా మరియు ది.8-4-2025వ తేదీన రూ.2,00,000/-లు [illegible]

[illegible]

కూడిన రిజిస్టార్ పోస్టు ద్వారా ఈ తేదీ నుండి 10 రోజులలో అక్షేపణలు ఉంటే తెలియపరచవలెను. ఆ విధంగా తెలియపరచనిచో ఇతర లావాదేవీలతో ఏమి అయినా ఉన్నట్లయితే నా క్లయింటు హక్కులను భంగము కలుగజేయుము.

ఇట్లు
T.N.V.SURYA PRAKASH, B.Com.,B.L., AVOCATE, D.No.2-17-15/1, Santhi Nagar, 25th Ward, NIDADAVOLE, East Godavari Dist., Cell:9391223434

ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా నాళం

మాట్లాడుతున్న సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంఘ సర్వసభ్య సమావేశం అనంతరం అధ్యక్షుడిగా నాళం శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. రెండేళ్లపాటు కొనసాగే కార్యవర్గంలో కార్యదర్శిగా కాకి అనిల్ సూర్య, కోశాధికారిగా కంకటాల రాంబాబు, వాసవిట్రస్ట్ ఛైర్మన్‌గా పెరుమాళ్ల వీరేశ్వరరావు ఉన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘ పురోభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

కురుకూరు రీసర్వే సమస్యలకు పరిష్కారం

గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో రాణిసుస్మిత

దేవరపల్లి, న్యూస్‌టుడే: రీసర్వే సమస్యలతో సతమతమవుతున్న దేవరపల్లి మండలం కురుకూరు రైతులకు విముక్తి కలిగిందని, మూడు టీంలతో రెండో దశ రీసర్వే రైతుల సమక్షంలో చేయించామని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. కురుకూరులోని రీసర్వే సమస్యలపై రైతులతో గ్రామ సభ బుధవారం నిర్వహించారు. కురుకూరులో 2,535 ఎకరాల విస్తీర్ణంలో 850 రైతుల ఖాతాలు ఉన్నాయన్నారు. మండలంలో 7 గ్రామాల్లో రీసర్వే జరగగా కురుకూరు రైతులకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు భూముల విభేదాలు పరిష్కారం అయ్యాయన్నారు. ప్రస్తుతం మూడు టీంలు రైతుల అంగీకారంతో రీసర్వే జరిగిందన్నారు. ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 20 లోపు గ్రామ, మండల స్థాయి అధికారుల దృష్టికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యాలన్నారు. ఫిర్యాదులో రైతుల పాస్‌బుక్, అడంగల్ జిరాక్స్‌ను జత చెయ్యాలని సూచించారు. ఆర్ఓఆర్ ప్రకారం తహసీల్దార్‌కి ఫిర్యాదు చేస్తే మీకు వచ్చిన భూమిని మీకు అందజేస్తామన్నారు. ఐఎస్ఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.శ్రీనివాస్, రీసర్వే డీటీ ఆనంద్ కుమార్, మండల సర్వేయర్ డిల్లీశ్వరరావు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొవ్వూరు పట్టణం, నిడదవోలు, చాగల్లు, గోపాలపురం, తాళ్లపూడి, దేవరపల్లి, ఉండ్రాజవరం: వార్షిక మరమ్మతుల్లో భాగంగా ఈనెల 11న (శుక్రవారం) డివిజన్‌లోని పలుప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఈఈ నారాయణ అప్పారావు బుధవారం తెలిపారు.

సమయం: ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు
ప్రాంతాలు: కొవ్వూరులోని వాడపల్లి, బంగారంపేట, మద్దూరు, మద్దూరులంక ● గోపాలపురం మండలంలోని వాదాలకుంట, వెదుళ్లకుంట, గోపాలపురం, ఉప్పరగూడెం ● తాళ్లపూడి మండలంలోని పెద్దేవం, బల్లిపాడు ● ఉండ్రాజవరం మండలంలోని మోర్త, చిలకపాడు, పాలంగి, వెలగదుర్రు ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.
సమయం: ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు
ప్రాంతాలు: నిడదవోలు పరిధి తాడిమళ్ల, కోరుమామిడి, అమ్మేపల్లి, మేడిపల్లి
సమయం: ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు
ప్రాంతాలు: చాగల్లు మండలంలోని చాగల్లు, నెలటూరు, మీనానగరం, అమ్మిగుంట, ఊనగట్ల, ఎస్.ముప్పవరం, నందిగంపాడు, కుంకుడుమిల్లి
సమయం: ఉదయం 9 నుంచి మధ్యాహ్న 1.30 వరకు
ప్రాంతాలు: దేవరపల్లి, గొల్లగూడెం, బంధపురం, లక్ష్మీపురం, పల్లంట్ల
సమయం: ఉదయం 8 నుంచి 10 గంటల వరకు..
ప్రాంతాలు: ఉండ్రాజవరం మండలంలోని అన్ని గ్రామాల్లో..

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీలే కీలకపాత్ర

నల్లజర్ల: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయని, పంచాయతీ అభివృద్ధి సూచిక వాటి పురోగతిని ట్రాక్ చేయడానికి, బలాలు, బలహీనతలను గుర్తించడానికి సహాయపడుతుందని డీఎల్‌డీవో అల్లం స్లీవా రెడ్డి పేర్కొన్నారు. మండలపరిషత్తు కార్యాలయంలో బుధవారం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఏఎన్ఎంలు, డిజిటల్ అసిస్టెంట్లు, వెలుగు, ఐసీడీఎస్, విద్యాశాఖాధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌డీవో మాట్లాడుతూ ఆర్థిక వనరులు, నిధుల విడుదల సక్రమంగా ఖర్చు పెట్టాలని అంతేకాకుండా నియమ, నిబద్ధతలతో అందరూ పనిచేయాలని సూచించారు. అనుమునిలంక, సుభద్రపాలెం, చాదరాశిగుంట, పోతవరం గ్రామాల్లో శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. ఎంపీడీవో సింహాద్రిరావు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న అల్లం స్లీవా రెడ్డి, ఎంపీడీవో సింహాద్రిరావు

మృతదేహాన్ని పూడ్చారంటూ ఆందోళన..

కొవ్వూరు పట్టణం: జనావాసాల సమీపంలోని ప్రభుత్వ భూమిలో మృతదేహాన్ని పూడ్చారంటూ పశివేదల అరుంధతి పేట వాసులు ఆవేదన వ్యక్తం చేసి సచివాలయం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. మృతదేహాన్ని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందిని కోరారు. విశ్రాంత న్యాయమూర్తి కండెల్లి భీష్మగాంగేయుడు మాట్లాడుతూ ఈ సమస్యపై గతంలో ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలకి వినతి పత్రాలు ఇచ్చామన్నారు. కొడమంచిలి నాగసత్యం, మల్లిపూడి వినయ్‌చంద్ర, బొల్లిపో శ్రీనువాస్, తానేటి శాంతకుమారి, సుబ్బారావు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీ.. వ్యక్తి మృతి

చాగల్లు: ద్విచక్రవాహనం ఢీకొనగా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన చాగల్లులో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. చాగల్లు గ్రామానికి చెందిన శ్రీరంగం కృష్ణారావు (59) అనే వ్యక్తి ఇందిరమ్మ కాలనీకి వెళ్లి గ్రామానికి వస్తుండగా వెనుక నుంచి ద్విచక్రవాహనం మంగళవారం రాత్రి 8.20 గంటలకు ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు అవ్వడంతో అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కృష్ణారావు చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడని, ఆయన కుమారుడు లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై వి.శ్రీనివాసరావు తెలిపారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

మాకు అత్యంత ఆప్తులు, ఆత్మీయులు శ్రీ ఆండ్రు అనిల్ గారి తండ్రి గారు శ్రీ ఆండ్రు వెంకటేశ్వరరావు గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

శ్రీ ఆండ్రు వెంకటేశ్వరరావు గారు, మాజీ సర్పంచ్, గౌరీపట్నం

కంటిపూడి సుబ్బారావు, దుద్దుకూరు

కొఠారు ధృవకాంత్, TDP గ్రామ ప్రెసిడెంట్, గౌరీపట్నం	దాపర్తి సోమరాజు, Ex.PACS, గౌరీపట్నం	దాపర్తి వీరకృష్ణ, పార్వతీ పరమేశ్వర స్టోన్ క్రషర్, గౌరీపట్నం	ఆండ్రు సతీష్, TDP దేవరపల్లి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి, గౌరీపట్నం
అల్లూరి రవిబాబు, గౌరీపట్నం	కొండపాములూరి శ్రీనివాసరావు, గౌరీపట్నం	కొఠారి వెంకట రామారావు (భీమరాజు), దుద్దుకూరు	కొఠారి నాగు, Ex.MPTC, గౌరీపట్నం
కొర్లపాటి కిరణ్, గౌరీపట్నం	కొర్లపాటి శివరామకృష్ణ, S/o వెంకటేశ్వరరావు, గౌరీపట్నం	ఆండ్రు శ్రీనివాసరావు, గౌరీపట్నం	ఆండ్రు సురేష్‌బాబు, గౌరీపట్నం
ఆండ్రు సత్యనారాయణ, గౌరీపట్నం	ఆండ్రు సత్తిరాజు, S/o సుబ్బారావు, గౌరీపట్నం	ఆండ్రు వెంకటేశ్వరరావు, గౌరీపట్నం	ముళ్ళపూడి సందీప్, గౌరీపట్నం
పాతూరి గిరిధర్, పాతూరి మినరల్స్, గౌరీపట్నం	ముళ్ళపూడి సత్యనారాయణ, శ్రీకృష్ణ గ్రానైట్స్, చెరుకుమిల్లి	ముళ్ళపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్, తెలంగాణ (చెరుకుమిల్లి)	ముళ్ళపూడి శివాజీ, చెరుకుమిల్లి
ముళ్ళపూడి వివేకానంద, చెరుకుమిల్లి	ముళ్ళపూడి అజయ్‌బాబు, చెరుకుమిల్లి	పడమట దుర్గారావు, గ్రామ TDP ప్రెసిడెంట్, చెరుకుమిల్లి	పడమట బాలకృష్ణ, చెరుకుమిల్లి
పోలిన సుభాష్, శ్రీ శాంబవి గ్రానైట్స్, గౌరీపట్నం	పోలిన శ్రీనివాసు (వాసు), శ్రీ శాంబవి గ్రానైట్స్, గౌరీపట్నం	పల్లోతు అనంతకుమార్, గౌరీపట్నం	ముప్పన ప్రకాష్, గౌరీపట్నం
కొర్లపాటి రవిబాబు, గౌరీపట్నం	కొఠారు ప్రదీప్, గౌరీపట్నం	అట్టాడ నాగు, గౌరీపట్నం	నీరుకొండ వెంకట సుమన్, గౌరీపట్నం
కొండపని రాకేష్, గౌరీపట్నం	కొండపని మనోహర్, గౌరీపట్నం	ముళ్ళపూడి బంగార్రాజు, గౌరీపట్నం	దండమూడి సుభాష్, గౌరీపట్నం
కుడుపూడి వరప్రసాద్, గౌరీపట్నం	కొండపాములూరి ఉమా మహేశ్వరరావు (ఉమా), గౌరీపట్నం	కొండపాములూరి దుర్గారావు, గౌరీపట్నం	కొండేపాటి రమణ, పోచవరం
కొఠారు వీర్రాజు & సన్స్, కొఠారు మోహన రమేష్, కొఠారు కోటేశ్వర గంగాధర్, కొఠారు సురేంద్ర కుమార్, గౌరీపట్నం	గుత్తికొండ శ్రీనివాసరావు, BJP జిల్లా కమిటీ మెంబర్	దోనవల్లి భార్గవ్, గౌరీపట్నం	గెడా కృష్ణచైతన్య (బన్ను), గౌరీపట్నం
	ఆండ్రు అమ్మిరాజు, గౌరీపట్నం	కొర్లపాటి సూరిబాబు, గౌరీపట్నం	కొర్లపాటి సతీష్, KVR గ్రానైట్ మెటల్ సప్లయర్స్, గౌరీపట్నం
	జక్కంశెట్టి నాగేంద్ర, డివైన్ వాటర్ బాటిల్ ప్లాంట్స్, చెరుకుమిల్లి	చెరుకూరి రామకృష్ణ, గౌరీపట్నం, సెల్: 99631 84990	కూచిపూడి చక్రవర్తి, పల్లంట్ల
యద్దనపూడి శరత్, గాంధీనగరం	యాగంటి వెంకటరత్నం, లక్ష్మీపురం	ముళ్ళపూడి వి.వి.సత్యనారాయణ (బుజ్జి), గౌరీపట్నం	వల్లభని సర్వేశ్వరరావు, గౌరీపట్నం
కొర్లపాటి రాజేష్, గౌరీపట్నం	చాపల్కల్ల లక్ష్మీనారాయణ (కాసులు), గౌరీపట్నం	జొన్నలగడ్డ శ్రీను, గౌరీపట్నం	కుందుల శ్రీను, గౌరీపట్నం
ఆండ్రు జగదీష్, గౌరీపట్నం	ఆండ్రు గాంధీ, గౌరీపట్నం	ఆండ్రు సత్తిబాబు, గౌరీపట్నం	ఆండ్రు వెంకటేశ్వరరావు (బాబి), గౌరీపట్నం

విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
Nursery to Grade X
Smt. B.UMA, Secretary & Correspondent
Golden Kids English Medium School
Near K.Savaram, Mutyalamma Temple, PALANGI
Call: 86391 63665, 91821 08012

విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, స్నేహితులకు, గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ASIF, B.Sc., MBA, CORRESPONDENT
SHAHALA IMTIAZ, BBA, MBA, B.Ed., PRINCIPAL
విద్యాదీప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్
(Nursery to 10th class)
సెల్: 80083 07741, నిడదవోలు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు

గోష్పద క్షేత్ర శ్రీ షిర్డి సాయినాథుని దర్శించే భక్తమహాశయులందరికీ ఆ సాయినాథుని దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని ఆకాంక్షిస్తూ.. గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ...
శ్రీ షిర్డి సాయినాథ్ ఆధ్యాత్మిక కేంద్రం
గోష్పద క్షేత్రం, కొవ్వూరు

(c) eenadu

మెగా పీటీఎంకు విస్తృత ఏర్పాట్లు

పాఠశాలల్లో సందడి

నిడమర్రు, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం నిర్వహించనున్న మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని (పీటీఎం) యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. 1,810 ప్రభుత్వ, 558 ప్రైవేటు పాఠశాలలు, 140 జూనియర్ కళాశాలల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 2,90,545 మంది పాఠశాల, 35,920 మంది కళాశాలల విద్యార్థులు పాల్గొనేలా విద్యాశాఖాధికారులు చర్యలు చేపట్టారు. సమావేశాల నిర్వహణకు 15 కమిటీలు ఏర్పాటు చేశారు. ఉదయం తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహిస్తారు. బాలురుకు తాడు లాగడం, బాలికలకు ముగ్గులు, కుర్చీలాట ఆడిస్తారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా 1,64,170 మొక్కలు నాటించనున్నారు. ఇందుకు నర్సరీల నుంచి ప్రత్యేకంగా మొక్కలు తీసుకొచ్చారు. జిల్లాలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం నుంచే సందడి నెలకొంది.

విజయవంతానికి పిలుపు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా గురువారం అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ మీట్‌ను విజయవంతం చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యా శాఖాధికారులతో కార్యక్రమ నిర్వహణపై బుధవారం దూరదృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి విద్యార్థికీ విధిగా వైద్య పరీక్షలు చేయించి, వివరాలను సమగ్ర ప్రగతి పత్రాల్లో నమోదు చేయాలని ఆదేశించారు.

తెరచుకున్న బడి తలుపులు

ఈనాడు స్పందన

వేలేరుపాడు (గ్రామీణ), న్యూస్‌టుడే: ఎట్టకేలకు అల్లూరినగర్ పాఠశాల తలుపులు తెరుచుకున్నాయి. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగును దాటుకుని విద్యార్థులు పడుతున్న అవస్థలపై 'చదువుకునేందుకు.. కష్టపడి వెళుతున్నారు!' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఐటీడీఏ డిప్యూటీ ఈవో కుమార్ స్పందించారు. రెండు నెలల పాటు విద్యార్థులకు వారి గ్రామంలోని పాఠశాలలోనే చదువుకునేందుకు ఏర్పాటు చేశారు. అయితే మరుగుదొడ్లు, మంచినీరు, కనీస సౌకర్యాలు పాఠశాలలో లేక పోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సౌకర్యాలు ఏర్పాటు చేసి శాశ్వతంగా బడిని తెరిపించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుదాం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో 'ఉల్లాస్- అక్షరాంధ్ర' అమలుపై జిల్లా అధికారులతో బుధవారం సమావేశమై మాట్లాడారు. జిల్లాలో వంద గంటల శిక్షణతో ఈ ఏడాది 97,200 మందిని అక్షరాస్యులుగా మార్చాలన్నారు. 2023లో చేపట్టిన సర్వే ద్వారా జిల్లాలో 15-59 ఏళ్ల మధ్య వయసున్న 3,16,441 మంది నిరక్షరాస్యులను గుర్తించారన్నారు. వారిలో 97,200 మందిని అక్షరాస్యులుగా చేయాలన్నారు. రానున్న మూడేళ్లలో మిగతా వారికీ ఓనమాలు నేర్పాలన్నారు. వయోజన విద్య నోడల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ.. గతేడాది ఉల్లాస్ ద్వారా 27 మండలాల్లో 7,286 మంది డ్వాక్రా సంఘాల మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. జడ్పీ సీఈవో శ్రీహరి, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, డీఈవో వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేస్తాయ్ నీళ్లు.. కదలాలి ఊళ్లు

గోదావరి ఉద్ధృతితో ఎత్తైన ప్రాంతాలకు జనం

సామగ్రి సర్దుకొని దాచారంలోని ఆర్అండ్ఆర్ కాలనీకి చేరుకుంటున్న గొమ్ముగూడెంవాసులు

కుక్కునూరు, న్యూస్‌టుడే

కష్టాల కాలం మళ్లీ వచ్చేసింది. పెట్టేబేడా సర్దుకొని, నివాస గృహాలను విడిచిపెట్టి ఎత్తైన ప్రాంతాలకు తీర గ్రామాలు తరలిపోతున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 24 అడుగులు ఉండగా, మహారాష్ట్ర నుంచి వస్తున్న వరదతో నదీ ప్రవాహం ప్రమాదస్థాయికి చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నేడు, రేపు 9 లక్షల క్యూసెక్కుల వరద భద్రాచలం నుంచి దిగువకు వస్తుందనే సంకేతాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 20కి పైగా గ్రామాలు ఖాళీ చేయాల్సి ఉంటుంది. వరద ఉద్ధృతి 43 అడుగులు(మొదటి ప్రమాద స్థాయి) దాటితే, ఆ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. 2022లో మాదిరి వరద 71 అడుగులకు చేరితే, రెండు మండలాల్లో అన్నీ గ్రామాలు మునిగిపోతాయి. తొలుత 53 అడుగుల (మూడో ప్రమాద హెచ్చరిక) స్థాయిని దృష్టిలో ఉంచుకుని పునరావాస ఏర్పాట్లు చేపడుతున్నారు.

వరద వస్తే గుట్టపై నివసించేందుకు వీలుగా తాత్కాలికంగా గుడిసెలు నిర్మించుకుంటున్న లచ్చిగూడెం వాసులు

పునరావాసానికి చోటేది..

ఏటా వరదలు తప్పవు. అయినా అధికారులు పునరావాసం కోసం ఎటువంటి ఏర్పాట్లు చేయడం లేదు. దీంతో బాధితులే స్వయంగా చూసుకోవాల్సి వస్తోంది. వేలేరుపాడు మండలంలోని రుద్రంకోట, ఎద్దువాగు వంతెన తర్వాత గ్రామాలన్నీ గుట్టలపై తాత్కాలిక ఆవాసాలు ఏర్పరచుకోక తప్పటం లేదు. రేపాకగొమ్ము వాసులను దాచారంలోని ఆర్అండ్ఆర్ కాలనీకి తరలిస్తారు. ఇక వేలేరుపాడు, శివకాశీపురం, జగన్నాథపురం, శ్రీరామపురం గ్రామాల ప్రజలు బండ్లబోరు వద్ద తాత్కాలిక గుడిసెలు నిర్మించుకుంటారు. కుక్కునూరు మండలంలో గొమ్ముగూడెం గ్రామానికి మాత్రమే పునరావాసం చూపగలుగుతున్నారు. లచ్చిగూడెం, ఎల్లప్పగూడెం, చెరువుకొమ్ముగూడెం తదితర గ్రామాల ప్రజలు తమ ఏర్పాట్లు తామే చూసుకోవాల్సిందే.

గుట్టలపైకి చేరుతూ..

రానున్న ఒకట్రెండు రోజుల్లో వరద 9 లక్షల క్యూసెక్కుల ప్రవాహానికి చేరుకుంటుందన్న సమాచారంతో అధికారులు గ్రామాలను అప్రమత్తం చేశారు. దీంతో ఇప్పటికే ఊళ్లు ఖాళీ అవుతున్నాయి. గొమ్ముగూడెం, రేపాకగొమ్ము వాసులు దాచారంలోని ఆర్అండ్ఆర్ కాలనీకి చేరుకుంటున్నారు. వేలేరుపాడు మండలంలోని అనేక గ్రామాలు గుట్టలపై గుడిసెలు నిర్మించుకునే పనుల్లో నిమగ్నమయ్యాయి. ఆగస్టు నెలాఖరు వరకూ గోదారమ్మ పరవళ్లతో తీరప్రాంతం వణికిపోక తప్పదు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్టీఏ అధికారులు

విద్యాసంస్థల బస్సుల తనిఖీలు

ఉల్లంఘనల అతిక్రమణపై కేసులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను రవాణా శాఖాధికారులు బుధవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. విద్యార్థులను తరలిస్తున్న బస్సుల్లో యాజమాన్యాలు తీసుకుంటున్న భద్రతా చర్యలను పరిశీలించారు. ఏలూరు ఇన్‌ఛార్జి ఆర్టీవో ఎస్‌బీ శేఖర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆర్టీఏ అధికారుల బృందాలు 63 బస్సులను పరిశీలించాయన్నారు. ఉల్లంఘనలు అతిక్రమించిన 11 బస్సులపై కేసులు నమోదు చేశామన్నారు. యాజమాన్యాలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆయన ఆదేశించారు.

నినాదాలు చేస్తున్న మహిళా కార్మికులు

నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు

ఎరుపెక్కిన ఏలూరు

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె జిల్లాలోనూ విజయవంతమైంది. అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లో వివిధ రంగాల కార్మికులతో పాటు బ్యాంకులు, బీమా సంస్థలు, తపాలా ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రదర్శనలు, బహిరంగ సభలు చేపట్టారు. ఏలూరులోని పవర్‌పేట రైల్వేస్టేషన్ నుంచి రామమోహన్ కూడలి మీదుగా ఆర్ఆర్‌పేట పాత బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. వంట గ్యాస్ సిలిండర్ ధర పెరుగుదలను నిరసిస్తూ.. మహిళా కార్మికులు నమూనా సిలిండరు మోస్తూ.. లేబర్ కోడ్‌లు కార్మికులకు ఉరితాళ్లుగా మారాయని హమాలీలు మెడకు ఉరితాడు బిగించుకుని వినూత్నంగా ఆందోళన చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వివిధ సంఘాల నాయకులు డీఎన్‌వీడీ ప్రసాద్, బి.వెంకట్రావు, ఆర్.శ్రీనివాసడాంగే, వి.ఉమామహేశ్వరరావు, యు.వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు మాట్లాడారు.

14న మెగా ఉద్యోగ మేళా

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన ఎంపీ మహేశ్ కుమార్ సహకారంతో ఈ నెల 14న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు తెలిపారు. మేళాకు 30 సంస్థల ప్రతినిధులు పాల్గొని, సుమారు 2,500 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ, పీజీ, బీటెక్ తదితర కోర్సులు పూర్తి చేసి, 18 నుంచి 35 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 81435 49464 నంబరును సంప్రదించాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

వయా గ్రామాల్లోకి మాత్రలు

గోదావరి జిల్లాల్లో జోరుగా విక్రయాలు

ఈనాడు-ఏలూరు: పురుషుల లైంగిక పటుత్వం కోసం వాడే వయాగ్రా, ఉత్ప్రేరక మందులతో పాటు గర్భవిచ్ఛిత్తి మాత్రలు ఉభయ గోదావరి జిల్లాల్లోని ఔషధ దుకాణాల్లో యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే, అసలు ధరకు మూడింతలు అధికంగా తీసుకుని ఇస్తున్నారు. దీనిపై తీవ్రంగా పరిగణించిన ఔషధ నియంత్రణ శాఖ చొరవ చూపింది. బుట్టాయగూడెంలోని ఓ మందుల దుకాణంలో ఈ నెల 4న అనధికారిక నిల్వలు, విక్రయాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అక్కడ లభించిన ఆధారాల మేరకు కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెంలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టగా వాటిల్లో రూ.లక్షల విలువైన వయాగ్రా మాత్రలు, గర్భవిచ్ఛిత్తి కిట్లు లభ్యమయ్యాయి. వాటికి బిల్లులు లేవు. వీటితో పాటు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లాల్లో 35 దుకాణాల్లో బిల్లులు లేని మందులు, కిట్లు గుర్తించారు.

ఇదేం 'పెద్ద' రాకెట్.. అసలు ఈ మందులు ఎలా వచ్చాయి? ఎవరు ఎవరికి విక్రయించారు? ఎవరెవరికి విక్రయించారో లోతైన విచారణ ఔషధ తనిఖీ అధికారులు చేయడం లేదు. వైద్యుల చీటీలు లేకుండా విక్రయించడాన్ని క్రిమినల్ కేసులాగా కూడా పరిగణించాల్సి ఉన్నా, మాటలకే పరిమితం చేస్తున్నారు. నిల్వలు పట్టుబడిన దుకాణాలను మాత్రం సీజ్ చేసి మమ అనిపించారు. దుకాణాల తనిఖీలు కూడా పకడ్బందీగా ఏకకాలంలో చేయడం లేదు. అలా చేసి ఉంటే ఇప్పటికే ఈ దందా వ్యవహారం బహిర్గతమయ్యేది. ఇది తెలిసి మిగిలిన వ్యాపారులు మందులు లేకుండా జాగ్రత్త పడ్డారు.

పార్శిల్ ద్వారా దిగుమతి.. బుట్టాయగూడెంలో తనిఖీలకు వెళ్లిన సమయంలో రాజమహేంద్రవరానికి చెందిన మాజీ మెడికల్ రెప్ ఒకరు అనుమానాస్పదంగా పట్టుబట్టారు. అతను ఈ మందులను హైదరాబాద్ నుంచి ఇద్దరు వ్యక్తుల ద్వారా బస్సుల్లో కొరియర్ ద్వారా సమకూర్చుకుంటున్నారని ఔషధ తనిఖీ అధికారుల పరిశీలనలో తేలింది. రెండు, మూడేళ్ల నుంచి ఈ దందా నడుస్తోంది. మెడికల్ రెప్‌గా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఓ ఔషధ తయారీ ఫ్యాక్టరీలో పనిచేసే మనిషేరు. తక్కువ ధరకు వ్యక్తుల ద్వారా మందులు సమకూర్చుకుని రాజమహేంద్రవరం కేంద్రంగా ఉంటూ ఉభయగోదావరి జిల్లాల్లోని దుకాణాలకు చేరుస్తున్నారు. 'దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నాం. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 9 దుకాణాలు సీజ్ చేశాం. తూర్పు గోదావరి జిల్లాల్లోనూ పలు దుకాణాల్లో అనధికారిక మందుల నిల్వలు బయటపడ్డాయి. మందుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని' డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు చెబుతున్నారు.

రీసర్వే పనుల వేగవంతం: జేసీ

మాట్లాడుతున్న ధాత్రిరెడ్డి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రీ సర్వే పనులను వేగిరం చేయాలని జేసీ పి.ధాత్రిరెడ్డి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో డివిజన్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించి మాట్లాడారు. గ్రామ, మండల, రాష్ట్ర సరిహద్దుల సర్వే పనులను ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలన్నారు. అర్హులైన కౌలు రైతులందరికీ సీసీఆర్‌సీ కార్డులు జారీ చేయాలన్నారు. ఎరువుల వినియోగంలో ఎలాంటి దుర్వినియోగం జరగకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు డిపోలను తనిఖీ చేయాలన్నారు. గత నెల రెవెన్యూ అంశాల్లో లక్ష్యాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన జంగారెడ్డిగూడెం తహసీల్దారు స్లీవ్‌జోజిని సత్కరించారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆశగా వచ్చారు.. ఆదరువు పొందారు!
- కుమారుడి గెంటివేతతో రోడ్డుపైకి వృద్ధ దంపతులు
- 'మీ కోసం'లో ఫిర్యాదు.. తనయుడికి కౌన్సెలింగ్

6లో

నిధుల విడుదలతో పల్లె పండగ

● ఇక పనుల్లో వేగం ● రూ.42 కోట్ల బిల్లులకు మోక్షం

'పల్లె పండగ పనుల్లో భాగంగా జిల్లాలో రూ.53 కోట్లతో 212 కి.మీ. మేర సీసీ రోడ్లు మంజూరయ్యాయి. ఇప్పటికే 196 కి.మీ.ల రోడ్లు నిర్మించారు. మినీ గోకులాల నిర్మాణాలు 84 శాతం పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ పనుల బిల్లులు ఏడు నెలలుగా అపరిష్కృతంగా ఉండగా.. తాజాగా కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. బిల్లులు ఒక్కొక్కటిగా గుత్తేదారుల ఖాతాలో జమవుతున్నాయి.'

'2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో ఉపాధి నిధులతో చేపట్టిన పనుల తాలూకా బిల్లులను నాటి వైకాపా సర్కారు చెల్లించకుండా నిలిపివేసింది. జిల్లాలో సుమారు రూ.2 కోట్లు పేరుకుపోయాయి. ఆ బకాయిలను విడుదల చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో.. గుత్తేదారులకు ఊరట లభించనుంది.

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామాల్లో 'పల్లె పండగ' పనులు ఊపందుకోనున్నాయి. బిల్లుల చెల్లింపు ఆలస్యం కావడంతో.. సీసీ రోడ్లు, మురుగు కాలువలు, మినీ గోకులాలు నిర్మాణ పనులు కాస్త నెమ్మదించాయి. సుమారు రూ.90 కోట్ల బకాయిలు పేరుకుపోగా, తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుమారుగా రూ.42 కోట్లు విడుదల చేశాయి. ప్రస్తుతం నిధుల విడుదలతో అసంపూర్తి పనులు వేగిరం కానున్నాయి.

రైతులకు సాంత్వన.. పాడి పరిశ్రమను ప్రోత్సహించేలా 90 శాతం రాయితీ, 10 శాతం రైతుల వాటాతో కూటమి ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణాలు చేపట్టింది. జిల్లాకు 750 షెడ్లు మంజూరు కాగా, 639 పూర్తయ్యాయి. రూ.10 కోట్ల చెల్లింపులకు వివరాలు అప్‌లోడ్ చేశారు. పలువురు లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో నగదు జమ కాగా, మిగతా వారికి త్వరలోనే జమవుతుందని అధికారులు చెబుతున్నారు. 'జిల్లాలో ఉపాధి పథకం కింద చేపట్టిన సీసీ రోడ్లు, బీటీ దారులకు రూ.32 కోట్లు, గోకులం షెడ్లు తాలూకు బిల్లులు రూ.8 కోట్లు విడుదలయ్యాయి. ప్రస్తుతం బకాయి బిల్లులు ఒక్కొక్కటిగా జమవుతున్నాయి' అని డ్వామా పీడీ కేవీ సుబ్బారావు తెలిపారు.

ఉంగుటూరు మండలం ఎస్.కొండేపాడులో నిర్మించిన సీసీ రోడ్డు

త్వరలోనే వందే భారత్ రైలు

కేంద్ర సహాయ మంత్రి వర్మ వెల్లడి

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం-చెన్నై మధ్య వందే భారత్ రైలు ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలోనే అది సాకారమయ్యే అవకాశం ఉందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. నరసాపురం-తిరువణ్ణామలై ప్రత్యేక రైలును ఆయన బుధవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్‌తో కలిసి నరసాపురం స్టేషన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసవర్మ మాట్లాడారు. అరుణాచలం క్షేత్రానికి వెళ్లే భక్తుల కోరిక మేరకు ఈ ప్రాంతం నుంచి మూడు నెలల పాటు వారానికోరోజు ప్రయోగాత్మకంగా రైలు ఏర్పాటు చేశామని, రద్దీ ఆధారంగా భవిష్యత్తులో కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ రైలు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నరసాపురంలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5 గంటలకు తిరువణ్ణామలై చేరుకుంటుందని, గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అక్కడ బయలుదేరి శుక్రవారం ఉదయానికి నరసాపురం చేరుకుంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విప్, కూటమి నాయకులతో కలిసి అదే రైలులో బయలుదేరి వెళ్లారు.

నరసాపురం: జెండా ఊపి రైలును ప్రారంభిస్తున్న శ్రీనివాసవర్మ

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై ప్రత్యేక రైలుకు పాలకొల్లు స్టేషన్లో కూటమి నాయకులు, వర్తక సంఘాల ప్రతినిధులు స్వాగతం పలికారు. దానిలో ప్రయాణిస్తున్న కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ప్రభుత్వ విప్ నాయకర్‌లకు పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలిపారు.

ద్వారకాతిరుమల కేంద్రంగా ప్రత్యేక పర్యాటకం

మూడు రోజులు బస చేసేలా ప్రతిపాదనలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే

పర్యాటకాభివృద్ధిలో భాగంగా ఏలూరు జిల్లాలో యాత్రికుల కోసం ప్రత్యేక టూర్ ప్యాకేజీని పర్యాటక శాఖ ప్రతిపాదించింది. ప్రధాన పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రం కేంద్రంగా, ఇక్కడి హరిత హోటల్‌లో బస చేసి జిల్లాలోని ప్రధాన పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలను చుట్టేశాలా మూడు పగళ్లు, రెండు రాత్రుల కోసం ప్యాకేజీ తయారు చేశారు. వీటి ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపినట్లు జిల్లా టూరిజం మేనేజర్ ఎస్.పట్టాభిరామన్న తెలిపారు.

తొలిరోజు.. మొదటి రోజు ద్వారకాతిరుమల వద్ద ఉదయం 7 గంటలకు యాత్ర మొదలవుతుంది. ఇక్కడి నుంచి గుంటుపల్లి బౌద్ధ గుహలకు చేరి వీటి వీక్షణ అనంతరం మద్ది ఆంజనేయ స్వామి, గోకుల తిరుమల పారిజాతగిరి దేవాలయాలను దర్శించి మధ్యాహ్నం 12.30 గంటలకు పోలవరం చేరతారు. ప్రాజెక్టు వీక్షణ అనంతరం మధ్యాహ్నం భోజనం చేసి తిరిగి సాయంత్రం 3 గంటలకు పట్టిసీమ వీరభద్ర స్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం ద్వారకా తిరుమలకు తిరుగు పయనమవుతారు.

పోలవరం ప్రాజెక్టు

ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రం

రెండోరోజు.. ఉదయం 6.30 గంటలకు బయల్దేరి 9.30 గంటల కల్లా గండి పోశమ్మ ఆలయంలోని బోటింగ్ పాయింట్‌కు ప్రత్యేక వాహనంలో చేరతారు. ఇక్కడి నుంచి సర్ ఆర్థర్ కాటన్ బోట్‌పై పాపికొండల యాత్ర చేస్తారు. బోట్‌లోనే లంచ్, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. తిరిగి 5.30 గంటలకు గండి పోశమ్మ గుడికి చేరతారు. అక్కడి నుంచి రాత్రి 7.30 గంటల కల్లా ఏలూరు మీదుగా ద్వారకా తిరుమలకు చేరతారు.

మూడో రోజు.. చివరి రోజు ఆహ్లాదకరమైన కొల్లేరు సరస్సు వీక్షణ ఉంటుంది. ఉదయం 8 గంటలకు బయలు ఆటపాక పక్షుల కేంద్రానికి చేరతారు. ఇక్కడి నుంచి బుట్టాయగూడెం మండలంలోని గుబ్బలమంగమ్మ ఆలయానికి తీసుకెళ్తారు. ఆ తరువాత జల్లేరు జలాశయం, ముంజులూరు వాటర్ ఫాల్స్ వీక్షణ ఉంటుంది. సాయంత్రానికి ద్వారకాతిరుమలలోని హరిత హోటల్‌కు చేర్చడంతో యాత్ర ముగుస్తుంది.

ఆటపాక పక్షుల కేంద్రం

నేల తడిసింది.. విత్తు తొడిగింది.!

రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీ విత్తనాలు

కలిదిండి, న్యూస్‌టుడే : ఖరీఫ్ పంటకు వ్యవసాయ శాఖ జిల్లా యంత్రాంగం వ్యూహాత్మకంగా వ్యవహరించింది. రైతులకు సకాలంలో రాయితీ విత్తనాలు అందించేందుకు ముందస్తు సన్నాహాలు చేసింది. నిర్దేశించిన సమయానికి లక్ష్యాలను చేరుకునే విధంగా వేగంగా చర్యలు చేపట్టారు. వరితో పాటు జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనాలు పంపిణీ తుది దశకు చేరింది.

విత్తనాలు అందుకున్న రైతులతో జిల్లా అధికారి హబీబ్ బాషా

ఏలూరు జిల్లాలో 2.23 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు చేస్తున్నారు. 3,100 క్వింటాళ్ల వరి విత్తనాలు రాయితీపై ఇవ్వాల్సి ఉంది. ఇప్పటి వరకు 2 వేల క్వింటాళ్లు రైతులకు అందించారు. జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనాలు 7,660 క్వింటాళ్లకు గాను దాదాపు సరఫరా పూర్తయ్యింది.

రాయితీ ఇలా.. జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి తదితర మండలాల్లోని రైతులకు ప్రత్యేక రాయితీ ఉంది. వరితో పాటు జనుము, జీలుగ, పిల్లి పెసర 90 శాతం రాయితీ వర్తిస్తుంది. మిగిలిన మండలాల్లో వరి విత్తనాలు 30 కిలోల బస్తాపై రూ.150 రాయితీ ఉంటుంది. జనుము, జీలుగ, పిల్లి పెసరపై 50 శాతం రాయితీ వర్తిస్తుంది.

సకాలంలో పంపిణీ.. అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రాయితీ విత్తనాలు అందించడానికి ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకున్నాం. వరి విత్తనాలు 65 శాతం, మిగిలినవి 98 శాతం పంపిణీ చేశాం. వరి విత్తనాలు ఈ వారంలో నూరు శాతం సరఫరా పూర్తి చేస్తామని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి షేక్ హబీబ్ బాషా తెలిపారు.

పోలవరంలో టూరిజం హోటల్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పోలవరంలో 15 ఎకరాలలో ఏపీ టూరిజం హోటల్ నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి స్థల సేకరణ పూర్తయింది. పీపీపీ విధానంలో హోటల్ నిర్మిస్తారు. పర్యాటకులు, యాత్రికులు బస చేసేందుకు ఉపయోగపడనుందని టూరిజం మేనేజర్ పట్టాభిరామన్న 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో వైకాపాకు ఎదురుదెబ్బ

జనసేనలో చేరిన నలుగురు జడ్పీటీసీ సభ్యులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైకాపాకు ఎదురుదెబ్బ తగిలింది. నలుగురు జడ్పీటీసీ సభ్యులు పొల్నాటి శ్రీనివాసరావు అలియాస్ బాబ్జీ (జంగారెడ్డిగూడెం), ముత్యాల ఆంజనేయులు (తాడేపల్లిగూడెం), అడ్డాల జానకి(అత్తిలి), కొమ్మిశెట్టి రజని(పెరవలి) ఆ పార్టీ నుంచి జనసేనలో చేరారు. వలసల పర్వంతో జడ్పీలో వైకాపా బలం బలహీనమవుతోంది. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, జిల్లా కార్యదర్శి కరాటం సాయి ఆధ్వర్యాన మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో బుధవారం సాయంత్రం పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజాప్రతినిధులకు వైకాపాలో గౌరవం లేదని, మూడున్నరేళ్లుగా ఆ పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని జడ్పీటీసీ సభ్యులు తెలిపారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో పవన్ కల్యాణ్ చేస్తున్న కృషి, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు తమను అమితంగా ఆకట్టుకున్నాయని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఏపీ వైద్య మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కల్యాణం శివశ్రీనివాస్ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన జడ్పీటీసీ సభ్యులతో పవన్ కల్యాణ్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే శ్రీనివాస్, పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోవిందరావు

GSR EDUCATIONAL INSTITUTIONS
School - Junior College - Degree College
Pippara - Tadepalligudem Road
WALK - IN - INTERVIEW
School: Teachers for English, Social
Junior College: Lecturers for English
Degree College: Lecturers for Commerce
Interview Dates: July 11 to July 20
- Freshers can also apply
- Salary Commensurate with Qualification & Experience

Contact Cell No: 95151 53446

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

పొరపాట్లను సహించబోం

రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్

కోడిగుడ్ల నాణ్యతను పరిశీలిస్తున్న విజయప్రతాప్‌రెడ్డి

ఏలూరు అర్బన్, భీమడోలు, న్యూస్‌టుడే: విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమల్లో పొరపాట్లు జరిగితే సహించబోమని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లాలోని పలు పాఠశాలలు, రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తొలుత ఏలూరు మహాత్మాజ్యోతిబా పులే గురుకుల పాఠశాలలో వంటశాల, నిల్వల గదిని పరిశీలించారు. 45-55 గ్రాముల బరువు ఉండాల్సిన కోడిగుడ్లులో కొన్ని 31 గ్రాములు మాత్రమే ఉండటాన్ని గమనించారు. తక్కువ బరువున్న వాటిని వెనక్కు పంపాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భీమడోలు మండలం గుండుగొలనులో రేషన్ దుకాణం, మండల పరిషత్తు, జడ్పీ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసే సన్న బియ్యంలో పోషక విలువలుంటాయని, అన్నం వండేటప్పుడు గంజి వార్చొద్దన్నారు. అనంతరం పాతూరు ఎంఎల్ఎస్ పాయింట్‌ను పరిశీలించారు. ద్వారకాతిరుమల మండలం అంబేడ్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాల, నిల్వల గదిని తనిఖీ చేశారు. విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట బీసీ సంక్షేమాధికారిణి నాగరాణి, డీఎస్‌వో విలియమ్స్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న రత్నప్రసాద్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు సౌకర్యవంత వసతి కల్పించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ అన్నారు. స్థానిక అమీనాపేట ఏటిగట్టు వద్దనున్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని బుధవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. అక్కడి వసతులను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కిటికీలకు మెష్‌లు లేకపోవడంతో దోమలు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రత్నప్రసాద్ హామీ ఇచ్చారు.

దుస్తులు ఆరేయలేదని భర్త మందలింపు

మనస్తాపంతో వివాహిత బలవన్మరణం

కొత్తపేట, న్యూస్‌టుడే: దుస్తులు ఆరవేయలేదని భర్త మందలించడంతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడిన ఘటన కొత్తపేట మండలం బాబానగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన నాగవీంద్ర రావులపాలెంలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. కొత్తపేట బాబానగర్‌లోని ఓ ఇంట్లో గత నాలుగు నెలలుగా నివాసం ఉంటున్నారు. భార్య మనల్ల పావని(24)కి కూడా అదే గ్రామం. వీరికి రెండేళ్ల కుమార్తె ఉంది. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో నాగవీంద్ర ఇంటికి వచ్చాడు. దుస్తులు ఆరవేయకపోవడంపై భార్యను మందలించాడు. దీంతో ఆమె మనస్తాపానికి గురై పక్క గదిలోని సీలింగ్ ఫ్యానుకు చీరతో ఉరేసుకుంది. గమనించిన భర్త చుట్టుపక్కల వారి సహాయంతో తలుపులు పగులకొట్టి భార్యను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు బుధవారం మృతురాలి తండ్రి కొండేపూడి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పురుగు మందు తాగి వృద్ధురాలి ఆత్మహత్య

దెందులూరు, ఏలూరు నేర విభాగం, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో మనస్తాపానికి గురైన వృద్ధురాలు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మలకచర్లలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన పెయ్యల సీతమ్మ(60) భర్త మరణానంతరం పిల్లలతో కలిసి జీవిస్తున్నారు. కొన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. దాంతో మంగళవారం రాత్రి పురుగు మందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రహదారి ప్రమాదంలో యువకుడి మృతి

తుల్లిమెల్లి త్రినాథ్ (పాత చిత్రం)

చింతలపూడి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తూ పడిపోయి, విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. లింగపాలెం గ్రామానికి చెందిన తుల్లిమెల్లి త్రినాథ్(24) చింతలపూడిలోని వైష్ణవి మెడికల్ దుకాణంలో పనిచేస్తున్నాడు. ఈ నెల 5న దుకాణం మూసిన తర్వాత ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరాడు. బైపాస్ రహదారికి ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో ప్రమాదవశాత్తూ త్రినాథ్ పడిపోవడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతడిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 8వ తేదీన మరణించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

వాహనం ఢీకొని

ఏలూరు నేరవార్తలు: దువ్వ- తేతలి మార్గం మధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో.. గత నెల 24న సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఆమె మృతి చెందారు. వృద్ధురాలి ఆచూకీ తెలియాల్సి ఉంది.

కుక్కకాటుకు చికిత్స పొందుతూ..

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ఇటీవల పిచ్చికుక్క దాడిలో తీవ్రంగా గాయపడి ఏలూరు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న తాటియాకులగూడేనికి చెందిన వృద్ధురాలు నీలిమ(63) బుధవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. రాష్ట్ర సరిహద్దులో ఆమె పూలు, ప్లాస్టిక్ దుకాణం నడుపుతూ జీవనం సాగించేవారు.

కాలువలో పడి వృద్ధురాలు..

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కాలువలో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన కాగుపాడులో చోటుచేసుకుంది. చేబ్రోలు పోలీసుల కథనం మేరకు... గ్రామానికి బోగి అప్పాయమ్మ(70) కుమార్తె కంది రామలక్ష్మితో కలిసి నివాసముంటున్నారు. ఈ నెల 4న కాలకృత్యాలు తీర్చుకునేందుకు స్థానిక కాలువ గట్టు వద్దకెళ్లిన అప్పాయమ్మ తిరిగి రాలేదు. ఈ క్రమంలో అప్పారావుపేట సమీప మురుగు కాలువలో వృద్ధురాలి మృతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించారు. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెంది ఉండొచ్చని మృతురాలి కుమార్తె రామలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

వయసులో చిన్న.. ప్రతిభలో మిన్న

కత్తి యుద్ధంలో రాణిస్తున్న చిచ్చర పిడుగులు

అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

ఫెన్సింగ్ పోటీల్లో క్రీడాకారులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వీళ్లు పిల్లలు కాదు ఆటల్లో పిడుగులు. పట్టుమని పదేళ్లు నిండని ఈ బాలలు ఫెన్సింగ్‌లో చిచ్చర పిడుగులు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటారు. అంతర్జాతీయంగా ప్రతిభ చాటుతామంటున్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ నెల 5, 6, 7 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించారు. ఆగస్టు 1 నుంచి 4 వరకు థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కత్తి యుద్ధం (ఫెన్సింగ్) అనగానే భయపడతారు. అలాంటి ఆటలో మెలకువలు తెలుసుకుంటే విజయాలను సొంతం చేసుకోవచ్చని ఈ చిచ్చర పిడుగులు చెబుతున్నారు.

● పేరు- ★ చదువు ❖ ఈవెంట్

● ముదునూరి హర్షిత్ శ్రీవర్మ ★ 3వ తరగతి ❖ ఫాయిల్

లక్ష్యం- జాతీయ స్థాయిలో సిల్వర్ పతకం అందుకున్నా. చదువుతో పాటు ఫెన్సింగ్‌లో రాణించి అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలనే పట్టుదల ఉంది. పోటీలో ఏకాగ్రతతో వ్యవహరించాలి. అంతర్జాతీయ స్థాయి పోటీల స్థాయి వరకు క్రీడాకారులు వచ్చారంటే తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఆడితే ఏ దేశమైనా, క్రీడాకారులెవరైనా మనం విజయం సొంతం చేసుకోవచ్చు.

● వాగిరి విస్మయ ★ 3వ తరగతి ❖ ఫాయిల్

లక్ష్యం- రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయి. పోటీల్లో గెలుపు ఓటములు సహజం, నేనైతే పతకం సాధించడంపైనే గురిపెడతా. జాతీయస్థాయిలో బంగారు పతకం అందుకున్నా. అదే ఉత్సాహంతో అంతర్జాతీయ పోటీల్లో కూడా విజయం సాధిస్తానన్న నమ్మకం ఉంది.

● కందికట్ల ఆన్యా బెన్ ★ 4వ తరగతి ❖ ఫాయిల్

లక్ష్యం- రాష్ట్రస్థాయిలో వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో ఆడాను. ఒక్కోసారి పతకం చేతులారా జారవిడుచుకునేదాన్ని. అలా చేయకుండా ఉండాలంటే ఎలా ఆడాలో మెలకువలు తెలుసుకున్నా. ఇప్పుడు జాతీయస్థాయిలో పతకమే కాదు అంతర్జాతీయంగా విజయం సాధిస్తానన్న ధీమా ఉంది.

● ఇందుకూరి అహన్‌వర్మ ★ 5వ తరగతి ❖ ఈపీ

లక్ష్యం- ఫెన్సింగ్ అంటే ఇష్టం. ఆటలో ఎలాగైనా ప్రతిభ చాటాలనుకున్నా. శిక్షణ పొందుతున్న సమయంలోనే జిల్లా స్థాయిలో పాల్గొన్నా. ఆటపై నమ్మకం కలిగింది. పోటీల్లో విజయం సాధించగలను అనుకున్నా. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు అందుకున్నా. అంతర్జాతీయంగా మరెన్నో విజయాలు అందుకోవాలనుకుంటున్నా.

సిబ్బంది ఆరోగ్యం.. సంక్షేమానికి ప్రాధాన్యం: ఎస్పీ

వైద్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న ప్రతాప్ శివకిశోర్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ప్రజల భద్రతకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసు సిబ్బంది సంక్షేమం, చక్కటి ఆరోగ్యానికి కృషి చేస్తున్నామని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. స్థానికంగా ఓ ఆసుపత్రిలో బుధవారం సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. దీన్ని ఎస్పీ ప్రారంభించి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, పని ఒత్తిళ్లతో యవ్వన దశలోనే కొందరు గుండెపోటుకు గురవుతున్నారన్నారు. పోలీసు శాఖలోనూ ఎంతో మంది అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. దీన్ని అధిగమించేందుకు పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామన్నారు. జిల్లాలో 1969 మంది సిబ్బంది ఉండగా.. రోజుకు 100 మంది చొప్పున వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ నెల 30 వరకు కార్యక్రమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యుడు కొడాలి రామ్‌ప్రసీన్, డీఎస్పీ శ్రావణ్ కుమార్, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఏఆర్ ఆర్ఐ పవన్‌కుమార్, ట్రాఫిక్ సీఐ లక్ష్మణరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఆశగా వచ్చారు.. ఆదరువు పొందారు!

- కుమారుడి గెంటివేతతో రోడ్డుపైకి వృద్ధ దంపతులు
- 'మీ కోసం'లో ఫిర్యాదు.. తనయుడికి కౌన్సెలింగ్

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గణపవరం మండలం పిప్పరకు చెందిన సత్యనారాయణ, ధనలక్ష్మి వృద్ధ దంపతులు. కొడుకు నీడలో.. శేష జీవితం గడుపుదామని భావించారు. ఆస్తి అంతా అతడి పేరుపై రాశారు. ఆశించినట్లు అంతా సవ్యంగా సాగుతున్న క్రమంలో.. కొడుకు, కోడలిలో మార్పొచ్చింది. ఇల్లు వదిలి వెళ్లిపోవాలని చెప్పడంతో.. వృద్ధ దంపతులు కాళ్ల కింద భూమి కంపించింది. చిల్లిగవ్వ లేదు.. కష్టపడి పని చేద్దామంటే ఒంట్లో సత్తువ లేదు. దిక్కుతోచని స్థితిలో ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారో వ్యక్తి. వృద్ధులు ధైర్యం కూడగట్టుకొని ఈ నెల 7న జిల్లా పోలీసు కార్యాలయం మెట్లు తొక్కారు. వారి సమస్య తెలుసుకున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్.. మేమున్నామంటూ భరోసానిచ్చారు. సంబంధిత అధికారుల ద్వారా వృద్ధుల కొడుకు, కోడలికి కౌన్సెలింగ్ ఇప్పించారు. తల్లిదండ్రులను తనయుడు మళ్లీ ఇంట్లోకి ఆహ్వానించారు. దాంతో వృద్ధ దంపతులు బుధవారం ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ప్రతాప్ శివకిశోర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం రుణపడి ఉంటామని దండం పెట్టి.. ఎస్పీకి మిఠాయిలు అందజేశారు.

సహాయ కమిషనర్ మాట్లాడుతున్నా..

పన్ను చెల్లించాలని ఆగంతుకుడి ఫోన్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ మాట్లాడుతున్నా. మీ దుకాణాల అపరిష్కృత పన్నులు వెంటనే చెల్లించాలంటూ ఓ ఆగంతుకుడు నగరంలోని పలువురు వ్యాపారులకు ఫోను చేశాడు. పేటీఎం స్కానర్ వాట్సప్‌నకు పంపాడు. కొందరికి అనుమానం వచ్చి అధికారులను సంప్రదిస్తే.. అసలు విషయం వెలుగు చూసింది. అధికారులు ఆ ఫోను నంబరును పరిశీలించగా.. మధ్యప్రదేశ్‌కు చెందిందిగా గుర్తించారు. అడిషనల్ కమిషనర్ చంద్రయ్య మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పన్నులు కట్టుకునేందుకు ఎలాంటి పేటీఎం, గూగుల్ పే, ఫోను పే వినియోగించదని స్పష్టం చేశారు. దుకాణదారులు సంస్థ కార్యాలయంలో లేదా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లేదా వార్డు సచివాలయాల్లో పన్ను చెల్లించవచ్చన్నారు. తాజా ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

చేపల చెరువుల లీజు సొమ్ము చెల్లించాల్సిందే: చింతమనేని

గ్రామీణ స్టేషన్ ఎదుట కొల్లేరు లంక ప్రజల ధర్నా

గ్రామీణ పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొల్లేరు లంక గ్రామాల ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి చేపల చెరువుల లీజు సొమ్ము రూ.5.50 కోట్లు తక్షణమే చెల్లించాలని అక్కడి ప్రజలు గ్రామీణ పోలీసుస్టేషన్ ఎదుట బుధవారం ధర్నా చేశారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ప్లకార్డులు ప్రదర్శించారు. చేపల చెరువుల లీజు సొమ్ము చెల్లించాలని నినాదాలు చేశారు. అక్కడే వంటావార్పు చేపట్టారు. వారికి ఎమ్మెల్యే ప్రభాకర్ శిబిరం వద్దకు చేరుకొని వారికి మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. కొల్లేరు వాసులకు చేపల చెరువుల లీజు సొమ్ము రూ.కోట్లు ఎగ్గొట్టి అక్రమాలకు పాల్పడిన అబ్బయ్య చౌదరి, అతడి గ్యాంగ్‌ను జైలుకు పంపుతామని స్పష్టం చేశారు. నీతి నిజాయతీ ఉంటే, బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ మాజీ ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. లీజు సొమ్ము రూ.5 కోట్లు చెల్లిస్తామంటూ కొందరు పెద్దలతో మీ తండ్రి రామచంద్రరావు రాయబారం నడిపింది.. క్షమాపణలు కోరడం నిజం కాదా అని ప్రశ్నించారు. లీజు సొమ్ము చెల్లించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని కొల్లేరు లంక నాయకులు హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

చరిత్రలో నిలిచిపోయే ఆవిష్కరణలు చేయాలి

మాట్లాడుతున్న ఇస్రో డైరెక్టర్ రమణారావు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: దేశ చరిత్రలో నిలిచిపోయే ఆవిష్కరణలను చేపట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఇస్రో డైరెక్టర్ ఎన్వీ రమణారావు అన్నారు. స్థానిక ఎన్ఐటీ ప్రాంగణంలో 'కంప్యూటర్ ఆధారిత ప్రొటీన్ సైన్స్ ఇన్నోవేషన్స్' అనే అంశంపై ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం వంటి సాంకేతికతల సహాయంతో నాణ్యమైన పరిశోధనలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్ రెడ్డి, ఆచార్యులు నిషా అమిరేనాత్ జోసెఫ్, డాక్టర్ శరద ప్రసన్న మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

కన్నాపురం రేంజర్ సీఆర్‌డీపీకు బదిలీ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అటవీ శాఖ కన్నాపురం రేంజ్ అధికారి శివరామకృష్ణ ఆయనాథ్ సీఆర్‌డీపీకు బదిలీ (ఓడీ) అయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు వచ్చాయి. జంగారెడ్డిగూడెం రేంజర్ దుర్గాకుమార్‌బాబును ఇన్‌ఛార్జిగా నియమించారు.

సీఎస్ఆర్ నిధుల మంజూరుకు వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎంపీ మహేశ్ కుమార్ కోరారు. దిల్లీలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్‌జైన్‌ను బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతి గ్రామంలో శ్మశానవాటికలు అభివృద్ధి చేయడానికి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలు సమకూర్చడానికి సీఎస్ఆర్ నిధులు విడుదల చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

మౌలిక వసతులు సిద్ధం చేయండి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ వసతి గృహాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహాల పర్యవేక్షకులు చర్యలు తీసుకోవాలని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. బుధవారం ట్రిపుల్ ఐటీలో వసతి గృహాల పర్యవేక్షణ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. నూతనంగా వస్తున్న శ్రీకాకుళం, ఒంగోలు పీయూసీ విద్యార్థులకు ఐ3 పైన ఉన్న రెండు ఫ్లోర్లను బాలికలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఐ2లో శ్రీకాకుళం, ఒంగోలు, నూజివీడు బాలురకు ఇవ్వాలని పేర్కొన్నారు. 14 నాటికి యుద్ధ ప్రాతిపదిక మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలన్నారు. క్యాంపస్‌లో ఇతర వసతి గృహాల గురించి అడిగి తెలుసుకున్నారు.

వసతి గృహాల అధికారులతో సమావేశమైన డైరెక్టర్ అమరేంద్రకుమార్, ఏవో లక్ష్మణరావు తదితరులు

ప్రపంచాన్ని మారుస్తున్న నిశబ్ద విప్లవం రసాయనశాస్త్రం

జ్యోతి వెలిగిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ తదితరులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మానవ జీవనంలో రసాయనశాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రపంచాన్ని మారుస్తున్న నిశబ్ద విప్లవమని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం ప్రాంగణంలో కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును బుధవారం ప్రసన్నశ్రీ తదితరులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఆర్గానిక్ అనలిటికల్ అండ్ ఫార్మాస్యూటికల్ డెవలప్‌మెంట్' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో వీసీ మాట్లాడుతూ కొవిడ్ మహమ్మారి తర్వాత ఆరోగ్య వ్యవస్థ సంస్కరణల్లో అద్భుతమైన పురోగతి సాధించామన్నారు. జనరిక్ ఔషధాల తయారీ, ఎగుమతుల్లో దేశం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. యూఎస్ఏలోని రోవాన్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు కె.వి.రామానుజాచారి మాట్లాడుతూ వైద్యానికి స్వర్ణయుగం అనే కాలంలో మనం జీవిస్తున్నామన్నారు. కానీ కొన్ని ప్రాణాంతక రోగాలకు ఇప్పటికీ మందులు అందుబాటులో లేవని, వీటిపై విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. జన్యు చికిత్సకు సంబంధించి మెరుగైన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.అశోక్, ఆచార్యులు బి.జగన్మోహన్ రెడ్డి, కె.దీప్తి, టీవీ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త విషయాలు నేర్చుకున్నాం

తొలిసారిగా ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాం. మా లక్ష్యాలకు చేరుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఉన్నత చదువులు అభ్యసించడంపై ఆసక్తి పెరగడంతో పాటు పరిశోధనలపై దృష్టి పెట్టే విధంగా స్ఫూర్తిని పొందాం. -బి.భార్గవి, ఆర్గానిక్ కెమిస్ట్రీ

పరిశోధనలపై దృష్టి సారిస్తా

భవిష్యత్తులో పరిశోధనలపై దృష్టి సారించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. పరిశ్రమల్లో మందుల తయారీ, ఉద్యోగ అవకాశాలు, ఫార్మాలో భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాల గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నా. వైద్యం లేని రోగాలకు మందులు కనుగొనేందుకు జరుగుతున్న పరిశోధనపై దృష్టి సారించే అవకాశం లభించింది. - ఆర్.హైందవి, బీఫార్మసీ

దీర్ఘకాల ప్రాతిపదికన ఆర్టీసీ స్థలాల లీజు: డీపీటీవో

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ స్థలాలను దీర్ఘకాల ప్రాతిపదికన లీజుకు ఇస్తామని జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్నం తెలిపారు. స్థానిక డీపీటీవో కార్యాలయంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. షబ్నం మాట్లాడుతూ.. కలిదిండి, భీమవరం, ఆకివీడులో ఆర్టీసీకి చెందిన స్థలాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆయా లీజు వివరాలను ఆమె వివరించారు. ఏలూరు డిపో మేనేజరు బి.వాణి, డీఈ బీవీ రావు, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

641 కిలోల గంజాయి ధ్వంసం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 64 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 641.544 కిలోల గంజాయిని ధ్వంసం చేసినట్లు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం కొండవీడు గ్రామ పరిధిలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ వద్ద ధ్వంసం చేశామన్నారు. మధ్యవర్తుల సమక్షంలో కేసుల వారీగా తూకం వేసి పరిశీలించామన్నారు.

మద్యం మత్తులో తల్లిపై కత్తిపీటతో దాడి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో తల్లి తలపై కత్తి పీటతో కొడుకు దాడి చేయడంతో గాయాలతో ఆసుపత్రిపాలైన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాడవల్లికి చెందిన నిమ్మగడ్డ మేరమ్మ అనారోగ్యంతో మంచంలో ఉంది. ఆమె బాగోగులు భర్త నాగేశ్వరరావు చూసుకుంటున్నారు. మద్యానికి బానిసైన వారి ఆఖరి కుమారుడు విజయ్‌కుమార్ భార్యను వదిలేసి తల్లిదండ్రులు వద్దే ఉంటున్నాడు. మంగళవారం రాత్రి మద్యం మత్తులో విజయ్‌కుమార్ కత్తిపీటతో మేరమ్మ తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా రక్త స్రావమైంది. దీంతో క్షతగాత్రురాలిని 108లో గుడివాడ ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సర్వీసు రోడ్డు కోసం నిరసన

శిబిరంలో నినదిస్తున్న రైతులు

చింతలపూడి, న్యూస్‌టుడే: సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని వెంకటాపురం, శెట్టివారిగూడెం, వెంకటాద్రిగూడెం ప్రాంతాలకు చెందిన రైతులు గ్రీన్‌ఫీల్డ్ రహదారిపై బుధవారం బైఠాయించారు. గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం ప్రారంభ దశలో ఉన్నప్పుడు రైతులకు ఇబ్బందులు లేకుండా సర్వీసు రోడ్డు తప్పనసరిగా వేస్తామని మాట ఇచ్చి ఇప్పుడు తమకు సంబంధం లేదని కేఎంవీ గుత్తేదారు సంస్థ చేతులెత్తేస్తోందని రైతులు వాపోతున్నారు. చేసేదేం లేక బుధవారం ఉదయం నుంచి చుట్టుపక్కల గ్రామాల రైతులంతా గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అడ్డంగా టెంట్ వేసి పనులు సాగకుండా నిలిపివేశారు. గ్రీన్‌ఫీల్డ్ రహదారి కింద అండర్ పాస్‌లు ఏర్పాటు చేసినప్పటికీ కనీసం ట్రాక్టర్ కూడా వెళ్లదని రైతులు చెబుతున్నారు. అండర్ పాస్ నిర్మాణ సమయంలోనే కనీసం 15అడుగుల ఎత్తులో నిర్మాణం చేపట్టి ఉంటే సర్వీసు రోడ్డు అవసరం ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. ఇప్పుడు పామాయిల్ గెలల లారీ, ట్రాక్టర్ వెళ్లాలంటే మార్గం లేక బురదలో కూరుకుపోతున్నాయని రైతులు చెబుతున్నారు. అయితే రైతులకు ఇచ్చిన హామీ మేరకు సర్వీసు రహదారి నిర్మించి ఇస్తామని కేఎంవీ సంస్థ డీజీఎం రఘునందన్ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

మీ జాగ్రత్త మీదేనట.. రోజూ ఇంతేనట!

వంతెనల నిర్మాణంతో ప్రజలకు అవస్థలు తొలగిపోతాయి. ఏలూరులో మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. ఏలూరు పవర్‌పేటలోని రైల్వే అండర్‌పాస్ వంతెన మార్గంలో 365 రోజులూ నీళ్లు ఊరుతూనే ఉంటాయి. నీటిని ఇంజిన్లతో తోడుతూనే ఉంటారు. నిరంతర నీటి ప్రవాహంతో మార్గమంతా నాచుపట్టింది. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా జారిపడిపోయే ప్రమాదం ఉంది. ఇక వానాకాలంలో అవస్థలు రెట్టింపవుతున్నాయి. అధికారులు పరిశీలించి శాశ్వత ప్రాతిపదికన నీరు రాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, ఏలూరు

గోడపై రాసిన హెచ్చరిక

పవర్‌పేట రైల్వే అండర్‌పాస్ వంతెన మార్గంలో నీటిలో రాకపోకలు

నాచు పట్టిన మార్గం

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to In and Out Gates at Bus Station, Kakinada, Kakinada District. 2. Renovation of Inspection Pit at Bus Depot, Amalapuram, Dr.B.R.A.Konaseema District. 3. Providing Extension to the existing Parcel Office (Dispatch Unit) of size 30'x21' in new Bus Station at Eluru, Eluru District, 4. Providing Cement Concrete Pavement to the yard in between I & II Depot Gates in Bus Station at Nellore, SPSR Nellore District, 5. Construction of Basement walls and raising of flooring in Bus Body repair shed -2 of 60'x40' size in ZWS, Nellore, SPSR Nellore District. 6. Repairs and Improvements to the Bus Station Building at Pamidi in Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.07.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time: 28.07.2025, 4.00 PM. Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 08/CE/APSRTC/2025-26, Dt. 08-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ల వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
వారం గారి తేది: 12-7-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU Classifieds
BUSINESS SERVICES
FINANCIAL SERVICES
JOBS
Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 93257, 97033 33378.
గమనిక
నెట్ సూచించిన కోడిగుడ్ల ధర 5.15

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

సమస్యల పరిష్కారమే ధ్యేయం: బడేటి

మహిళకు కరపత్రం ఇస్తున్న చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా 47వ డివిజన్‌లో బుధవారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని గత వైకాపా సర్కారు అస్తవ్యస్తంగా చేస్తే, కూటమి ప్రభుత్వం చక్కదిద్దుతోందన్నారు. ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం: చింతమనేని

విజయరాయిలో పర్యటిస్తున్న ప్రభాకర్

పెదవేగి, న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా బాపిరాజు గూడెం, నడిపల్లి, విజయరాయి గ్రామాల్లో బుధవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు, సాధికార కుటుంబ సభ్యులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ.. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. నాయకులు సుధాకర్, రాంబాబు, శ్రీనివాసరావు, జమలయ్య పాల్గొన్నారు.

పట్టాలివ్వక.. పత్తా లేక!

ఏళ్లుగా లబ్ధిదారుల ఎదురుచూపులు

కోమర్రు ఇందిరమ్మ కాలనీ

కోమర్రు(గణపవరం), న్యూస్‌టుడే: గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో.. కోమర్రులో 177 మందికి ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి. ఇక్కడ సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో.. గృహ నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రాలేదు. ఇళ్లు నిర్మించకుంటే స్థలాలు రద్దు చేసి, మరొకరికి ఇస్తారన్న అపోహతో.. కొందరు అప్పులు చేసి నిర్మాణాలు పూర్తి చేశారు. ఇంటి స్థలాలకు నేటికీ పట్టాలు ఇవ్వకపోవడంతో.. లబ్ధిదారులకు గృహనిర్మాణ సంస్థ నుంచి రావాల్సిన బిల్లులు ఆగిపోయాయి. పట్టాల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ఇటీవల స్థానికులు ఎమ్మెల్యే ధర్మరాజు దృష్టికి తీసుకెళ్లారు.

సాయం అందక..: గృహాలు నిర్మించుకున్న వారి ఖాతాల్లో కొందరికి రూపాయి, మరికొందరికి రూ.20 వేలు చొప్పున నిధులు జమయ్యాయి. ఇంకొందరికి అవి కూడా అందలేదు. పట్టాలకు పదేళ్లు ఎదురుచూసిన లబ్ధిదారులు.. గత ప్రభుత్వ హయాంలో ఓటీఎస్ ద్వారా నగదు చెల్లించి రసీదులు పొందారు. అయినా, పట్టాలివ్వకపోవడంతో వారు దిక్కుతోచక కొట్టుమిట్టాడుతున్నారు. 'కోమర్రు గృహనిర్మాణ లబ్ధిదారులు కార్యాలయానికి రావడంతో పట్టాలు పరిశీలించాం. లబ్ధిదారుల పేరిటే ఉన్నాయి. కావాల్సిన వారికి నకళ్లు ఇస్తున్నాం. ఓటీఎస్ రసీదు తెచ్చుకున్న వారికి పట్టాలు అందజేస్తాం' అని గృహనిర్మాణ సంస్థ ఏఈ కిరణ్ తెలిపారు.

ఉద్యోగులకు శిక్షణ నేడు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై గురువారం ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. ఉద్యోగులు విధిగా హాజరు కావాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

మహిళలతో మాట్లాడుతున్న ధర్మరాజు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే ధర్మరాజు అన్నారు. 'పల్లెపల్లెకు పత్సమట్ల ధర్మరాజు'లో భాగంగా క్రొవ్విడి, బావాయిపాలెం, సిద్ధాపురం, చానమిల్లి గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి ధర్మరాజు వినతులు స్వీకరించారు.

ఉంగుటూరు: నారాయణపురం వంతెన ప్రమాదకరంగా మారడంతో వాహన రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే ధర్మరాజు తెలిపారు. చేబ్రోలు-నారాయణపురం మధ్య పుంత రహదారి పనులను బుధవారం ఆయన పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు టూటౌన్: 80085 74487	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ? బువ్వనపల్లిలో మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటోంది. మురుగు నీరు ముందుకెళ్లక రోడ్లపైకి చేరుతోంది. వాహన చోదకులు, పాదచారులు ఆ నీటిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. **- రవి**

✔ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తాం. రోడ్లపై మురుగు నిలవకుండా చర్యలు తీసుకుంటాం. **- స్వామి, ఈవోపీఆర్డీ**

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? శాతవాహన నగర్‌లోని హేలాపురి లయన్స్ క్లబ్ భవనం వెనుక రోడ్డు పక్కన పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. విషపురుగులు, సర్పాలు సంచరిస్తున్నాయి. రోడ్డుపైకి రావాలంటే భయం వేస్తోంది. **- సూర్యనారాయణరెడ్డి**

✔ సిబ్బందిని పంపి పిచ్చిమొక్కలు తొలగిస్తాం. రోడ్డు పరిసరాలను శుభ్రం చేయిస్తాం. **- చంద్రయ్య, అదనపు కమిషనర్**

? సుంకరవారితోటలో ఖాళీ స్థలాల సమస్య ఎక్కువగా ఉంటోంది. వర్షపునీరు నిలిచి కాలుష్య కాసారాలుగా తయారవుతున్నాయి. దోమలతో నిద్ర కరవైంది. **- కరుణానిధి**

✔ యజమానులకు నోటీసులిస్తాం. దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. **- చంద్రయ్య, అదనపు కమిషనర్**

పదవీ స్వీకార శుభాకాంక్షలు

శ్రీ కడియాల రామయ్య (లేటు) Ex. సర్పంచ్, శ్రీమతి కడియాల అనసూయాదేవి గార్ల ఆశీస్సులతో..

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిగర్వి, నిరాడంబరులు, కాగుపాడు గ్రామ అభివృద్ధి ప్రదాత శ్రీ కడియాల రవిశంకర్ గారు నారాయణపురం సొసైటీ అధ్యక్షునిగా నేడు పదవీ స్వీకారం చేయు సందర్భంగా మా హార్దిక శుభాకాంక్షలు.

శ్రీ కడియాల రవిశంకర్ గారు
ఛైర్‌పర్సన్: ది. చేబ్రోలు సహకార సంఘం, నారాయణపురం

యాదవపేట, కాగుపాడు

దుక్కా రామకృష్ణ	సర్వసుద్ది నాగరాజు (7వ వార్డు మెంబర్)
సర్వసుద్ది వెంకటకృష్ణ	సర్వసుద్ది అనుదీప్
సర్వసుద్ది శ్రీనివాసరావు (మిత్ర ట్రేడర్స్)	సర్వసుద్ది అజయ్‌కుమార్
సర్వసుద్ది నూకరాజు	మలబాల నుకరాజు
మలబాల మణికంఠ	మలబాల వెంకటకృష్ణ
వైబోయిన ఆదినారాయణ గ్రామ కమిటీ BC సెల్ అధ్యక్షులు	వైబోయిన రంగయ్య
వైబోయిన సుబ్బారావు	వైబోయిన మురళికృష్ణ
ఈపి శ్రీనివాసరావు(ఇంజమ్మ)	వైబోయిన త్రినాథ్ నం.2 స్కూల్ కమిటీ ఛైర్మన్
ఈపి కొండయ్య	ఈపి నాగరాజు
ఈపి శ్రీనివాసరావు	ఈపి దుర్గాప్రసాద్, మండల TNTUC
ఈపి బాలకృష్ణ	వల్లెం గణేష్
వల్లెం మురళికృష్ణ	పర్వతం లక్ష్మీ గణేష్ నియోజకవర్గ తెలుగు యువత ప్రెసిడెంట్
వల్లెం సూర్యనారాయణ	సూరారపు శేషయ్య
కర్రి బాలకృష్ణ SMC ఛైర్మన్	మోతుకూరి కొండయ్య
పైడిముక్కల శ్రీను	చిరం రమేష్
బర్ల మురళికృష్ణ	మురపాల పెద్దిరాజు

పదవీ స్వీకార శుభాకాంక్షలు

కాగుపాడు మాజీ సర్పంచ్ కీ॥శే॥ కడియాల రామయ్య గారు మరియు శ్రీమతి అనసూయ దేవి గార్ల ఆశీస్సులతో..

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిగర్వి, నిరాడంబరులు కాగుపాడు గ్రామ అభివృద్ధి ప్రదాత శ్రీ కడియాల రవి శంకర్ గారు నారాయణపురం సొసైటీ అధ్యక్షునిగా (ఛైర్‌పర్సన్) నేడు పదవీ స్వీకారం చేయు సందర్భంగా మా హార్దిక శుభాకాంక్షలు.

కడియాల రవిశంకర్
ఛైర్‌పర్సన్: ది.చేబ్రోలు సహకార సంఘం, నారాయణపురం

రజక సంఘం

పెనుమూడి సతీష్	గోపవరపు స్వామి, నాని
రేగులబంద శ్రీనివాసరావు	రేగులబంద వెంకటేశ్వరరావు
రేగులబంద దుర్గాప్రసాద్	రాజమండ్రి శ్రీను
పెనుమూడి రమేష్	సమర్తపట్టపు ఏసురత్నం
కవిడి కృష్ణ (నరేంద్ర)	రేగులబంద చంద్రశేఖర్
మల్లెపూడి ముత్యాలు	మల్లెపూడి నాగరాజు
సమర్తపట్టపు బన్ని	కొండపల్లి ఆంజనేయులు
కొండపల్లి వీరబ్రహ్మం	కవిడి వెంకట ముత్యాలు

పదవీ స్వీకార శుభాకాంక్షలు

కాగుపాడు మాజీ సర్పంచ్ కీ॥శే॥ కడియాల రామయ్య గారు (మరియు) శ్రీమతి అనసూయ దేవి గార్ల ఆశీస్సులతో....

కాగుపాడు గ్రామ లెజెండ్ గ్రామాభివృద్ధి ప్రదాత, నిరంతర ప్రజాసేవకులు, నిరాడంబరులు కడియాల రవిశంకర్ గారు చేబ్రోలు సహకార సంఘం అధ్యక్షునిగా నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ....

శ్రీ కడియాల రవిశంకర్
ఛైర్‌పర్సన్: ది చేబ్రోలు సహకార సంఘం, నారాయణపురం

SC పేట

గంజి ఉదయ్‌కిరణ్	గంజి విజయ్
గంజి శాంతరాజు	గంజి జయరాజు
గంజి మనోజ్	ఎలిచర్ల అబులు
తాటిపర్తి శ్రీనివాసు (నాని)	కొండేటి రవిరాజు (దానియేలు)
చింతల రమేష్	తాటిపర్తి తాతాజి
తాటిపర్తి నారాయణ	దగ్గులూరి నాగరాజు
ఎలిచర్ల శ్రీను	పెంటపాటి వీరరాఘవులు
పెంటపాటి నాగరాజు	పెంటపాటి ధర్మారావు
కొండే రామారావు	గంజి సందీప్
గంజి సంజయ్	ఎలిచర్ల వెంకట్రావు
కొమ్మిన ప్రసాద్	కొమ్మిన నాగరాజు (యూనిట్ ఇన్‌ఛార్జి, కో-కన్వీనర్)
సిద్దాబత్తుల సాల్మన్‌రాజు	సిద్దాబత్తుల భగవాన్
సిద్దాబత్తుల రమేష్ (క్లస్టర్-4 ఇన్‌ఛార్జి, కో-కన్వీనర్)	బొడ్డు అక్కులు
బొడ్డు గంగాధర్	కొత్తూరి నాగేంద్రబాబు
ఈర్లపాటి భీమేశ్వరరావు	నిట్టా పండు
జగన్నాథం నాగేంద్ర	జగన్నాథం వెంకటేష్
జగన్నాథం సంతోష్	కొరపాటి వెంకట్రావు
బేతాళ్ళ నాగరాజు	బూసి ఏసు
బూసి ఆశీర్వాదం	దాసి వెంకటేష్

పదవీ స్వీకార శుభాకాంక్షలు

కాగుపాడు మాజీ సర్పంచ్ కీ॥శే॥ కడియాల రామయ్య గారు (మరియు) శ్రీమతి అనసూయ దేవి గార్ల ఆశీస్సులతో...

కాగుపాడు గ్రామ లెజెండ్, గ్రామాభివృద్ధి ప్రదాత, నిరంతర ప్రజాసేవకులు, నిరాడంబరులు, శ్రీ కడియాల రవిశంకర్ గారు చేబ్రోలు సహకార సంఘం అధ్యక్షునిగా నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ..

శ్రీ కడియాల రవిశంకర్ గారు
ఛైర్ పర్సన్: ది చేబ్రోలు సహకార సంఘం, నారాయణపురం

SC పేట

పొట్ల ఏడుకొండలు సర్పంచ్, కాగుపాడు, పొట్ల రాము	అద్దంకి సుందరరావు
అద్దంకి పెద్దిరాజు	అద్దంకి బన్నీ
అద్దంకి వంశీ (టి.డి.పి.గ్రామ కమిటీ అధ్యక్షులు)	అద్దంకి సూర్యప్రసాద్
అద్దంకి వయ్యారి	అద్దంకి బన్ను
రాపాక కోటయ్య	దాసి రాజు (S.C సెల్ అధ్యక్షులు)
దాసి జార్జి	దాసి జయరాజు
దాసి దేవదానం	దాసి అరుణ్‌కుమార్
దాసి నవీన్	దాసి జోషఫ్
దాసి కిరణ్‌కుమార్	బళ్ళమూడి శ్రీరాములు
బళ్ళమూడి నరేంద్ర	బళ్ళమూడి శివశంకర వరప్రసాద్
బళ్ళమూడి నాగరాజు (సెక్రటరి)	బళ్ళమూడి రాంబాబు
చెక్క సువర్ణవర్మ	వీరమళ్ళ జగన్నాథం
వీరమళ్ళ సోమరాజు	వీరమళ్ళ నరసింహరాజు
యాళ్ళ ముసలయ్య	యాళ్ళ చిన్నారి
యాళ్ళ రాకేష్	మోట్టగటి గంగయ్య
మోట్టగటి చంద్రకుమార్ ఏలూరు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి	మోట్టగటి రవికుమార్
మోట్టగటి శ్రీనివాసు	మోట్టగటి అనిల్‌కుమార్ యూనిట్ ఇంఛార్జి కో-కన్వీనర్
గంజి అబ్రహం	గంజి రాజు

కాగుపాడు మాజీ సర్పంచ్ కీ॥శే॥ కడియాల రామయ్య గారు (మరియు) శ్రీమతి అనసూయ దేవిగార్ల ఆశీస్సులతో..

రైతు సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ఆలోచించే రైతు పక్షపాతి, నిరంతరం ప్రజానాయకుడు, మాకు అత్యంత ఆప్తమిత్రులు, కాగుపాడు గ్రామ ముద్దుబిడ్డ కడియాల రవిశంకర్ గారు నేడు చేబ్రోలు సహకార సంఘం ఛైర్‌పర్సన్‌గా పదవీ స్వీకారం చేస్తున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీ కడియాల రవిశంకర్ గారు
ఛైర్‌పర్సన్: ది చేబ్రోలు సహకార సంఘం, నారాయణపురం

వంకిన మాధవరావు
వంకిన శేషగిరి, వంకిన వెంకటేశ్వరరావు

K.P.S.V. ప్రసాద్‌రావు, రాజేష్, శ్రీధర్

వంకిన రామకృష్ణ ప్రతాప్

కడియాల సత్యనారాయణ
శేఖర్, ఫణీంద్ర చిన్ని

కడియాల నారాయణరావు, బాలగోపాల్

కడియాల బాలకృష్ణ, గోపిచంద్, జశ్వంత్

వంకిన రామ్‌దాస్ చౌదరి

వంకిన యోగానంద సత్యనారాయణ
నరేంద్ర, మహేంద్ర

వంకిన ప్రసాద్‌రావు

కడియాల బాలకృష్ణ బ్రహ్మానందం
రామచంద్రరావు (రాము), శ్రీనివాస్

కడియాల మురళీకృష్ణ బ్రహ్మానందం
కడియాల రవీంద్ర ప్రసాద్

పదవీ స్వీకార శుభాకాంక్షలు

కాగుపాడు మాజీ సర్పంచ్ కీ॥శే॥ కడియాల రామయ్య గారు (మరియు) శ్రీమతి అనసూయ దేవి గార్ల ఆశీస్సులతో...

కాగుపాడు గ్రామ ముద్దుబిడ్డ, నిరంతరం రైతు సమస్యలకై, ప్రజా సంక్షేమాలకై ఆలోచించే నిస్వార్థ ప్రజా సేవకులు, మా అత్యంత ఆప్తులు శ్రీ కడియాల రవిశంకర్ గారు చేబ్రోలు సహకార సంఘం ఛైర్ పర్సన్‌గా నేడు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మా హార్దిక శుభాకాంక్షలు.

శ్రీ కడియాల రవిశంకర్ గారు
ఛైర్ పర్సన్: ది చేబ్రోలు సహకార సంఘం, నారాయణపురం

అక్కిన నాగేశ్వరరావు (శ్రీరామ్)

వంకిన వెంకట రామకృష్ణ (మణితేజ, హరిహర ఆదిత్య)

కడియాల త్రిమూర్తులు (సత్యనారాయణ, శేఖర్)

కడియాల శ్రీనివాసు (భాస్కర్)

సుంకవల్లి సోమశేఖర్, చక్రధర్ (బాబ్జి)

కడియాల కాళేశ్వరరావు, కాగుపాడు

కడియాల పాండు రంగారావు, దుర్గా పవన్

గన్నిన రమేష్ (భాను సందీప్, హేమంత్)

సుంకవల్లి శ్రీరామ్, శ్రీధర్

విడియాల శ్రీరామ్ చౌదరి

కడియాల సుబ్బారావు, శివరామకృష్ణ, మణికిరణ్

శ్రీ కడియాల రామయ్య (లేటు) Ex. సర్పంచ్, కాగుపాడు
శ్రీమతి కడియాల అనసూయాదేవి గార్ల ఆశీస్సులతో..

కడియాల రవిశంకర్ గారి రాజకీయ ప్రస్థానం

కాగుపాడు గ్రామానికి 1965 నుండి 1995 వరకు ఏకగ్రీవంగా 30 సం॥రాలు సర్పంచ్‌గా, గ్రామాభివృద్ధికి విశేష కృషి చేసిన కీ॥శే॥ కడియాల రామయ్య గారి వారసుడుగా

శ్రీ కడియాల రవిశంకర్ గారు
ఛైర్‌పర్సన్: ది. చేబ్రోలు సహకార సంఘం, నారాయణపురం

1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీల కార్యకర్తగా ప్రారంభించి, 1995 నుండి 2001 వరకు నారాయణపురం సొసైటీ డైరెక్టర్‌గా, 2001 నుండి 2006 వరకు కాగుపాడు గ్రామ సర్పంచ్‌గా అదే కాలంలో ఉంగుటూరు మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల ఛాంబర్ సెక్రటరీగా 5 సం॥రాలు నిజాయితీగా పనిచేసి, 2001 నుండి 2005 జిల్లా కో-ఆప్షన్ మెంబర్‌గా 1995 నుండి 2003 వరకు మండల పార్టీ కోశాధికారిగా నిర్వర్తించి, 2006 నుండి 2011 వరకు కాంగ్రెస్ హయంలో YSR ముఖ్యమంత్రిగా ఉండగా MLA వట్టి వసంత్ కుమార్ గార్కి ఎదురు నిలిచి MPTC గా అత్యధిక మెజార్టీతో గెలుపొంది 5 సం॥రాలు జిల్లా MPTC ఛాంబర్ ఉపాధ్యక్షునిగా సమర్థవంతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. 2014 నుండి 2019 తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి MLA గన్ని వీరాంజనేయులు గారి ఆశీస్సులతో 7 సం॥రాలు ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. అదే సమయంలో 2017-2019 2 సం॥రాలు పాటు కాగుపాడు ప్రభుత్వ హాస్పిటల్ HDS ఛైర్మన్‌గా పనిచేసి PHC అభివృద్ధికి విశేష కృషి చేశారు. ప్రస్తుతం 2022-25 కాలానికి క్లస్టర్-4 ఇన్‌ఛార్జిగా పని చేస్తూ.. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేష్ గారు, ఏలూరు జిల్లా TDP అధ్యక్షులు, ఆప్కాబ్ ఛైర్మన్, DCCB ఛైర్మన్ శ్రీ గన్ని వీరాంజనేయులు గారి ఆశీస్సులతో చేబ్రోలు సహకార సంఘం ఛైర్‌పర్సన్‌గా నేడు పదవీ స్వీకారం చేయుచున్న సందర్భంగా కడియాల రవిశంకర్ గార్కి మా శుభాకాంక్షలు. వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ..

కడియాల రామయ్య గారి కుటుంబ సభ్యులు

శ్రీ కడియాల రామయ్య (లేటు) EX. సర్పంచ్
శ్రీమతి కడియాల అనసూయదేవి గార్ల ఆశీస్సులతో

నారాయణపురం సొసైటీ ఛైర్ పర్సన్‌గా నేడు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ కడియాల రవిశంకర్ గార్కి మా హార్దిక శుభాకాంక్షలు. మీరు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ..

జాస్తి నాగేశ్వరరావు శ్రీమతి అనంతలక్ష్మి

జాస్తి వెంకట కృష్ణారావు
జాస్తి శ్రీధర్ గన్నవరం టౌన్ TDP అధ్యక్షులు

జాస్తి సీతయ్యచౌదరి శ్రీమతి విజయ

కడియాల శ్రీధర్ (చిన్ని) శ్రీమతి అర్చన చౌదరి
కడియాల హన్సిని

నల్ల ఆదిత్య శ్రీమతి శ్రీలక్ష్మి
నల్ల మురళీకృష్ణ, నల్ల సితార

కడియాల రంగారావు శ్రీమతి అనురాధ

కడియాల రవీంద్ర శ్రీమతి మాధురి
అభినవ్‌రామ్, అనురాగ్

ఉండవల్లి చరణ్ శ్రీమతి అఖిల
సహస్ర, అనన్య

కడియాల అనుపమ, రేయాన్ష్

కడియాల రామయ్యచౌదరి శ్రీమతి శ్రీ సాయి హర్షిత
కడియాల అభయ్‌రామ్

(c) eenadu

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

ఆశగా వచ్చారు.. ఆదరువు పొందారు!

- కుమారుడి గెంటివేతతో రోడ్డుపైకి వృద్ధ దంపతులు
- 'మీ కోసం'లో ఫిర్యాదు.. తనయుడికి కౌన్సెలింగ్

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గణపవరం మండలం పిప్పరకు చెందిన సత్యనారాయణ, ధనలక్ష్మి వృద్ధ దంపతులు. కొడుకు నీడలో.. శేష జీవితం గడుపుదామని భావించారు. ఆస్తి అంతా అతడి పేరుపై రాశారు. ఆశించినట్లు అంతా సవ్యంగా సాగుతున్న క్రమంలో.. కొడుకు, కోడలిలో మార్పొచ్చింది. ఇల్లు వదిలి వెళ్లిపోవాలని చెప్పడంతో.. వృద్ధ దంపతులు కాళ్ల కింద భూమి కంపించింది. చిల్లిగవ్వ లేదు.. కష్టపడి పని చేద్దామంటే ఒంట్లో సత్తువ లేదు. దిక్కుతోచని స్థితిలో ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారో వ్యక్తి. వృద్ధులు ధైర్యం కూడగట్టుకొని ఈ నెల 7న 'మీ కోసం' సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం మెట్లు తొక్కారు. వారి సమస్య తెలుసుకున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్.. మేమున్నామంటూ భరోసానిచ్చారు. సంబంధిత అధికారుల ద్వారా వృద్ధుల కొడుకు, కోడలికి కౌన్సెలింగ్ ఇప్పించారు. తల్లిదండ్రులను తనయుడు మళ్లీ ఇంట్లోకి ఆహ్వానించారు. దాంతో వృద్ధ దంపతులు బుధవారం ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ప్రతాప్ శివకిశోర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం రుణపడి ఉంటామని దండం పెట్టి.. ఎస్పీకి మిఠాయిలు అందజేశారు.

సిబ్బంది ఆరోగ్యం.. సంక్షేమానికి ప్రాధాన్యం: ఎస్పీ

వైద్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న ప్రతాప్ శివకిశోర్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ప్రజల భద్రతకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసు సిబ్బంది సంక్షేమం, చక్కటి ఆరోగ్యానికి కృషి చేస్తున్నామని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. స్థానికంగా ఓ ఆసుపత్రిలో బుధవారం సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. దీన్ని ఎస్పీ ప్రారంభించి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, పని ఒత్తిళ్లతో యవ్వన దశలోనే కొందరు గుండెపోటుకు గురవుతున్నారన్నారు. పోలీసు శాఖలోనూ ఎంతోమంది అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. దీన్ని అధిగమించేందుకు పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామన్నారు. జిల్లాలో 1969 మంది సిబ్బంది ఉండగా.. రోజుకు 100 మంది చొప్పున వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ నెల 30 వరకు కార్యక్రమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యుడు కొడాలి రామ్‌ప్రసీన్, డీఎస్పీ శ్రావణ్ కుమార్, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఏఆర్ ఆర్ఐ పవన్‌కుమార్, ట్రాఫిక్ సీఐ లక్ష్మణరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ అన్నవస్త్ర వైద్య విద్య దాన సమాజం, గడియారపు స్తంభం రోడ్డు, కుండి సెంటర్, ఏలూరు-1
షాపులలో వ్యాపారము చేసుకొనే లైసెన్సు ఫీజునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు నగరం, గడియారపు స్తంభం రోడ్డు, కుండి సెంటర్‌లోగల శ్రీ అన్న వస్త్ర వైద్య విద్య దాన సమాజం తాలుకు 8 షాపులు నెలసరి లైసెన్సు ఫీజు చెల్లించు పద్ధతిన అప్పగించిన నాటి నుండి 3 సంవత్సరముల కాలమునకు ది. 25-07-2025 తేదీన ఉదయం 11.00 గంటల నుండి సమాజం కార్యాలయము నందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్ కమ్ బహిరంగ వేలంపాట జరుగును ఆసక్తిగలవారు కుండి సెంటర్ సమాజం, కాంప్లెక్స్ డోర్ నెం. 3A-1-4/1 (23x18) మరియు డోర్ నెం. 3A-1-4/1 (17.3x10.6) గల దాబా షాపునకు రూ. 10,000/-లు దరావత్తుగా, కన్యకా పరమేశ్వరి సత్రం ప్రక్కన గల సమాజము కాంప్లెక్స్ డోర్ నెం. 3A-11-1 (10.6x14.6) గల షాపు నెం. 01 to 04 దాబా షాపులకు రూ. 10,000/-లు దరావత్తుగా మరియు డోర్ నెం. 3A-11-1 (13.5x45.9) లో గల దాబా షాపునకు రూ. 15,000/-లు, డోర్ నెం. 3A-1-65/2 (12x25) గల దాబా షాపునకు రూ. 15,000/-లు దరావత్తులుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాట అనంతరం హెచ్చు పాటదారు 1 సంవత్సరము లైసెన్సు ఫీజు అడ్వాన్సుగా చెల్లించవలెను. సమాజం హిందు ధార్మిక సంస్థ అయినందున పాటలో హిందువులు మాత్రమే పాల్గొనవలెను. షరతులు పాట సమయము నందు చదివి వినిపించబడును.

ఏలూరు 01-07-2025
సం/- కార్యనిర్వహణాధికారి
శ్రీ అన్న వస్త్ర వైద్య విద్య దాన సమాజం, కుండి సెంటర్, ఏలూరు, సెల్: 72078 68973

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

చేపల చెరువుల లీజు సొమ్ము చెల్లించాల్సిందే: చింతమనేని

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొల్లేరు లంక గ్రామాల ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి చేపల చెరువుల లీజు సొమ్ము రూ.5.50 కోట్లు తక్షణమే చెల్లించాలని అక్కడి ప్రజలు గ్రామీణ పోలీసుస్టేషన్ ఎదుట బుధవారం ధర్నా చేశారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ప్లకార్డులు ప్రదర్శించారు. చేపల చెరువుల లీజు సొమ్ము చెల్లించాలని నినాదాలు చేశారు. ఆపై వంటావార్పు చేపట్టారు. వారికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శిబిరం వద్దకు చేరుకొని మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. కొల్లేరు వాసులకు చేపల చెరువుల లీజు సొమ్ము రూ.కోట్లు ఎగ్గొట్టి అక్రమాలకు పాల్పడిన అబ్బయ్య చౌదరి, అతని గ్యాంగ్‌ను జైలుకు పంపుతామని స్పష్టం చేశారు. నీతి నిజాయతీ ఉంటే, బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ మాజీ ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. లీజు సొమ్ము రూ. 5 కోట్లు చెల్లిస్తామంటూ కొందరు పెద్దలతో మీ తండ్రి రామచంద్రరావు రాయబారం నడిపింది.. క్షమాపణలు కోరడం నిజం కాదా అని ప్రశ్నించారు. లీజు సొమ్ము చెల్లించకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని కొల్లేరు నాయకులు హెచ్చరించారు.

గ్రామీణ పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

మాట్లాడుతున్న ప్రభాకర్

దీర్ఘకాల ప్రాతిపదికన ఆర్టీసీ స్థలాల లీజు: డీపీటీవో

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ స్థలాలను దీర్ఘకాల ప్రాతిపదికన లీజుకు ఇస్తామని జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్నం తెలిపారు. స్థానిక డీపీటీవో కార్యాలయంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. షబ్నం మాట్లాడుతూ.. కలిదిండి, భీమవరం, ఆకివీడులో ఆర్టీసీకి చెందిన స్థలాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆయా లీజు వివరాలను ఆమె వివరించారు. ఏలూరు డిపో మేనేజరు బి.వాణి, డీఈ బీవీ రావు, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉర్దూ మాధ్యమంలో విద్యా బోధనకు వినతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక మకా ఉర్దూ ఉన్నత పాఠశాలలో అర్హత లేని ప్రధానోపాధ్యాయిని నియమించడంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని నగరానికి చెందిన మైనార్టీ సంఘ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో విద్యా శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడిని బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ముస్లింలు అధికంగా నివసిస్తున్న ప్రాంతంలోని ఉర్దూ పాఠశాల విద్యార్థులను ఆంగ్ల మాధ్యమంలోకి మార్పు చేయడం తగదన్నారు. ఉర్దూ మాధ్యమంలోనే చదువు కొనసాగేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

హామీల అమలుకు ప్రాధాన్యం: గన్ని

పూళ్ల (భీమడోలు), న్యూస్‌టుడే: ఎన్నికల హామీల అమలుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఆప్కాబ్ ఛైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా పూళ్ల, ఎం.ఎం.పురం గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా పాలన సాగిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీలను అతి త్వరలోనే అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, నాయకులు హరీశ్, కొండబాబు, పెద్దిరాజు, పుల్లయ్యనాయుడు, శ్రీను, గిరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆప్కాబ్ ఛైర్మన్ వీరాంజనేయులు

చేబ్రోలు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణం నేడు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నారాయణపురం కార్యాలయంలో చేబ్రోలు విశాల సహకార సంఘం(సొసైటీ) త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం నిర్వహించనున్నారు. ఛైర్మన్‌గా కాగుపాడుకు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు కడియాల రవిశంకర్, సభ్యులు గౌతు బాల భాస్కర్(రామచంద్రాపురం), బొట్టా దుర్గారావు(నీలాద్రిపురం) నియమితులయ్యారు. స్థానిక విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజును బుధవారం వారు మర్యాద పూర్వకంగా కలిసి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు.

ధర్మరాజుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రవిశంకర్

సహాయ కమిషనర్ మాట్లాడుతున్నా..

పన్ను చెల్లించాలని ఆగంతకుడి ఫోన్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: సహాయ కమిషనర్‌ను మాట్లాడుతున్నా. మీ అపరిష్కృత పన్నులు వెంటనే చెల్లించాలంటూ ఓ ఆగంతకుడు వ్యాపారులకు ఫోను చేశాడు. పేటీఎం స్కానర్ వాట్సప్‌నకు పంపాడు. కొందరికి అనుమానం వచ్చి అధికారులను సంప్రదిస్తే.. అసలు విషయం వెలుగు చూసింది. అధికారులు ఆ ఫోను నంబర్‌ను పరిశీలించగా.. మధ్యప్రదేశ్‌కు చెందిందిగా గుర్తించారు. సహాయ కమిషనర్ చంద్రయ్య మాట్లాడుతూ.. పన్నులు కట్టించుకునేందుకు పేటీఎం, గూగుల్ పే, ఫోను పే వినియోగించమని స్పష్టం చేశారు. తాజా ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

సీఎస్ఆర్ నిధుల మంజూరుకు వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎంపీ మహేశ్ కుమార్ కోరారు. దిల్లీలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్‌జైన్‌ను బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో శ్మశానవాటికలు అభివృద్ధి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరికరాలకు నిధులు విడుదల చేయాలని ఎంపీ కోరారు.

అందుబాటులో అర్హుల జాబితా

భీమడోలు, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథక అర్హుల జాబితాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు ఏడీఏ పి.ఉషారాజకుమారి తెలిపారు. పోలసానిపల్లిలో బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది'లో ఆమె పాల్గొని మాట్లాడారు.

APSRTC
SHORT TENDER NOTICE పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to In and Out Gates at Bus Station, Kakinada, Kakinada District. 2. Renovation of Inspection Pit at Bus Depot, Amalapuram, Dr.B.R.A.Konaseema District. 3. Providing Extension to the existing Parcel Office (Dispatch Unit) of size 30'x21' in new Bus Station at Eluru, Eluru District, 4. Providing Cement Concrete Pavement to the yard in between I & II Depot Gates in Bus Station at Nellore, SPSR Nellore District, 5. Construction of Basement walls and raising of flooring in Bus Body repair shed -2 of 60'x40' size in ZWS, Nellore, SPSR Nellore District, 6. Repairs and Improvements to the Bus Station Building at Pamidi in Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.07.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 28.07.2025, 4.00 PM. Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 08/CCE/APSRTC/2025-26, Dt. 08-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 12-7-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

DTP ఆపరేటర్ కావలెను. ఇంటర్/డిగ్రీ జీతం: 10,000 to 12000. ఏలూరు, కొత్తపేట 12 పంపుల సెంటర్ వారికి ప్రాధాన్యత. సెల్: 75696 56849.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇంట్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అసిస్టెంట్ క్లర్కులు కావలెను. వివరములకు Website: https://www.aryapuram-bank.com/career.html సంప్రదించండి. Ph: 0883-2473550.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254





దేవదాయ ధర్మదాయ శాఖ
షాపు లైసెన్సునకు 4వ సారి టెండర్-కం-బహిరంగ వేలం పాట ప్రకటన

ఏలూరు నగరం, పవర్‌పేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన పవర్‌పేటలోని దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌లోగల డోరు. నెం. 22C-15-8/3లోని షాపు నెం.1లో వ్యాపారం చేసుకొనుటకు లైసెన్సు ఫీజునకు గాను 21-7-2025వ తేదీన ఉ॥ 11.00 గం॥లకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో దేవస్థానం ప్రాంగణములో టెండర్-కం- బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. పాట షరతులకు ఈ దిగువ అడ్రస్‌లో సంప్రదించగలరు. టెండర్ దాఖలు చేయువారు తమ బిడ్ వివరములను సీల్డ్ కవర్‌లో 20-7-2025వ తేది సా॥ 5.00గం॥లోపు ఈ క్రింది అడ్రస్‌కు పంపవలెను.

సం/- కార్యనిర్వహణాధికారి
ఏలూరు తేది. 9-7-2025
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానము
పవర్‌పేట, ఏలూరు, సెల్ నెం. 96662 71690









పీసీబీతో ఏ అవకాశాలు?

ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు (పీసీబీ) పూర్తి చేసినవారికి యూజీ సైన్స్ రిసెర్చ్ ఓరియెంటేషన్‌లో ఏ ఉద్యోగావకాశాలుంటాయి? – ఎం.మనోజ్‌కుమార్

■ పీసీబీని సర్టిఫికెట్/ డిప్లొమా/ డిగ్రీల్లో ఏ స్థాయిలో చేశారో మీరు చెప్పలేదు. ఎలక్ట్రానిక్స్ రంగానికి చెందిన పీసీబీ కోర్సు ద్వారా విద్యార్థులు పీసీబీ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, సోల్డరింగ్, టెస్టింగ్ లాంటి సాంకేతిక నైపుణ్యాలను పొందుతారు. దీనిలో డిప్లొమా చేసినవారు మొదట టెక్నీషియన్ స్థాయి ఉద్యోగాలు చేపట్టి, డిగ్రీ పూర్తి చేసి సర్టిఫికేషన్లు, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా డిజైన్/ డెవలప్‌మెంట్/ టెస్టింగ్ ఇంజినీర్ స్థాయికి చేరుకోవచ్చు. రిసెర్చ్ ఓరియెంటెడ్ ఉద్యోగాల కోసం కనీసం పీజీ చేసి ఉండాలి.

పీసీబీలో నైపుణ్యాలున్నవారికి కింది ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి.

పీసీబీ అసెంబ్లీ టెక్నీషియన్: చిన్న, మధ్యతరహా ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో పీసీబీ అసెంబ్లీ, సోల్డరింగ్, కంపోనెంట్ పిక్కింగ్, ప్రొటోటైప్ డెవలప్ చేస్తారు. జూనియర్ లెవల్ టెక్నీషియన్‌గా ప్రారంభించి అనుభవంతో సీనియర్ టెక్నీషియన్/ అసెంబ్లీ సూపర్‌వైజర్ వరకు ఎదగవచ్చు.

పీసీబీ టెస్టింగ్ టెక్నీషియన్: కొత్తగా తయారుచేసిన పీసీబీలను వివిధ ఇన్‌స్ట్రుమెంట్స్ ఉపయోగించి పరీక్షిస్తారు. సర్క్యూట్‌లో ఎక్కడ లోపం ఉందో కనుక్కొని మరమ్మతు చేయడం కూడా ఈ ఉద్యోగ బాధ్యత.

పీసీబీ ఫ్యాబ్రికేషన్ ఆపరేటర్: ఫ్యాబ్రికేషన్ యూనిట్లలో మాస్క్ ప్రింటింగ్, డ్రిల్లింగ్, ప్లేటింగ్, కోటింగ్ లాంటివాటిని పరిశీలించి మ్యాపింగ్, ప్రాసెసింగ్‌లో సహకరిస్తారు.

మెయింటెనెన్స్ టెక్నీషియన్: పరిశ్రమల్లో పానెల్ బోర్డ్స్, కంట్రోల్ సిస్టమ్స్ మెయింటెనెన్స్‌లో పనిచేయవచ్చు.

సర్వీస్ టెక్నీషియన్: ఎలక్ట్రానిక్స్ పరికరాల సర్వీస్ సెంటర్లలో టీవీ, యూపీఎస్, ఇన్వర్టర్, మొబైల్ ఫోన్ సర్వీసింగ్‌లలో అవకాశం ఉంటుంది. **స్వయం ఉపాధి:** చిన్న స్థాయి పీసీబీ అసెంబ్లీ యూనిట్ పెట్టి ఎల్ఈడీ బల్బులు, సోలార్ పవర్ సప్లైస్, ఛార్జర్ సర్క్యూట్స్ లాంటి ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌లో సరఫరా చేయవచ్చు. డిప్లొమా తరవాత డిగ్రీ, ఆపై ఎంబెడెడ్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ లాంటి విభాగాల్లో పీజీ, అవకాశం ఉంటే పీహెచ్‌డీ కూడా చేస్తే పరిశ్రమల్లో, పరిశోధన సంస్థల్లో మెరుగైన ఉద్యోగం పొందవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పేరున్న ఓ సిమెంట్ కంపెనీలో ట్రెయినీగా చేరాడు రమేష్. అక్కడ ఉద్యోగులు తమ నైపుణ్యాలు, ఆలోచనలను స్వేచ్ఛగా పంచుకుంటూ తరచూ సోషల్ ఈవెంట్స్‌లో పాల్గొంటూ సంస్థ లక్ష్యాన్ని సాధించడానికి కలిసి పనిచేస్తారు (కొలాబరేటివ్ వర్కింగ్). రమేష్ దీనికి దూరంగా ఉండిపోవడంతో సాంకేతిక ప్రతిభ బాగున్నప్పటికీ అతడికి కొత్త ప్రాజెక్టులు ఇవ్వడం లేదు. ఆ సంస్థ సంస్కృతికి తాను అడాప్ట్ కాలేక మరో చిన్న కంపెనీలో చేరాల్సివచ్చింది.

మార్పును స్వీకరిస్తారా?

ఇలా కాకూడదంటే.. ఉద్యోగులు సంస్థ అంతర్గత, బాహ్య వాతావరణంలో సంభవించే మార్పులను స్వీకరిస్తుండాలి. కొత్త పరిస్థితులకు తగినట్టు తమ పని విధానాలు, వ్యూహాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. ఈ సామర్థ్యం (అడాప్టబిలిటీ) ఉన్నవారినే కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంటాయి.

కంపెనీ పాలసీలకు అడాప్ట్ కానందున 2024-25 సంవత్సరంలో సుమారు 33 శాతం మంది ఫ్రెషర్స్ ఉద్యోగాలు కోల్పోయారని గణాంకాలు తెలియజేస్తున్నాయి.

▼ ఎకనామిక్ టైమ్స్ (హెచ్.ఆర్. వరల్డ్) 2023-24 నివేదిక ప్రకారం మొదటి పది స్థానాల్లో ఉన్న టైర్ 1 కాలేజీల్లో ఎంబీఏ చదివి కార్పొరేట్‌లో జాయిన్ అయినవారిలో తొలి సంవత్సరం ఆట్రిషన్ (ఉద్యోగాలు మానేయడం) రేటు 40% గా ఉంది.

▼ బీటెక్, బీకాం గ్రాడ్యుయేట్స్‌లో ఒక సంవత్సరంలోపే ఉద్యోగాలు మానేసిన (ఇన్‌వాలంటరీ ఆట్రిషన్) వారి సంఖ్య 33%గా ఉందని 'డెలాయిట్ సర్వే' చెపుతోంది.

ఫ్రెషర్స్ ఉద్యోగాలు మానడానికి ఉన్న కారణాల్లో సంస్థ సంస్కృతికి అనుకూలంగా తమను తాము మార్చుకోలేకపోవడం ఒక ముఖ్యమైనదని సర్వేలు తెలుపుతున్నాయి.

వీటితో తిరుగుండదు

కొత్త సవాళ్లను ఎదుర్కొని మార్పును స్వీకరించడానికి ఉద్యోగికి సహాయపడే అనేక రకాల అడాప్టబిలిటీ నైపుణ్యాలను 'సెంటర్ ఫర్ క్రియేటివ్ లీడర్ షిప్' అనే సంస్థ గుర్తించింది.

1. జ్ఞాన సంబంధ అనుకూలత (కాగ్నిటివ్ అడాప్టబిలిటీ): మారుతున్న కొత్త పరిస్థితులకు స్పందిస్తూ ఆలోచనలు, వ్యూహాలను మార్చుకోగలగడం, క్లిష్ట సమస్యలను పరిష్కరించడం, కొత్త సమాచారాన్ని త్వరగా గ్రహించి అమలు చేయడం లాంటివి. ఇవి ఉన్న ఉద్యోగులు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని ప్రాజెక్ట్ అవసరాలను సులభంగా అర్థం చేసుకోగలరు. కంపెనీల పరంగా చూస్తే.. డీవీడీల రెంటల్ సర్వీస్ నడిపే నెట్‌ఫ్లిక్స్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని స్ట్రీమింగ్‌కు మారి ఘన విజయం సాధించింది. ఒకప్పుడు విజయవంతమైన నోకియా మొబైల్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోలేక వెనకబడిపోయింది.

2. భావోద్వేగ అనుకూలత: అనిశ్చితిని ఎదుర్కోవలసి వచ్చినప్పుడు ఉద్యోగుల భావోద్వేగాలను గుర్తెరిగి వాటిని నియంత్రించి సానుకూల వైఖరిని కొనసాగించే సామర్థ్యం. ఈ ఎమోషనల్ అడాప్టబిలిటీ ఉన్నవారు ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోగలరు. సవాళ్లు ఎదురైనప్పుడు సంయమనం కోల్పోకుండా ఉంటూ సహోద్యోగులకూ, బృంద సభ్యులకూ ఆసరాగా ఉంటారు.

3. పరస్పర అనుకూలత: విభిన్న దృక్పథాలున్న వ్యక్తులతో సమర్థంగా సంభాషించడం, వారి పనికి సహకరించడం, కలిసి పనిచేయడం. ఈ నైపుణ్యం ఉన్నవారు చురుకుగా వినడం, సానుభూతితో ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకుంటూ, ప్రతి ఉద్యోగినీ గౌరవిస్తుంటారు. నేటి 'వర్క్ ఫ్రమ్ హోమ్' పని వాతావరణంలో మానవ సంబంధాలను నిర్మించడానికి, వ్యక్తుల మధ్య విభేదాలను పరిష్కరించి సానుకూల బృంద సంస్కృతిని పెంపొందించడానికి ఇంటర్ పర్సనల్ రిలేషన్స్ అవసరం.

4. సృజనాత్మక సమస్యా పరిష్కారం: ఈ నైపుణ్యం కలిగిన ఉద్యోగులు 'అవుట్ ఆఫ్ ది బాక్స్' ఆలోచనలతో జటిల సమస్యలకు వినూత్న పరిష్కారాలను సూచించగలరు. వ్యాపార సంస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్న దశలో సృజనాత్మక సమస్యా పరిష్కారం అనేది ఉద్యోగుల విలువైన నైపుణ్యంగా మారింది.

5. చురుకైన అభ్యాసం: ఎంచుకున్న రంగంలో నిరంతరం అప్‌డేటెడ్‌గా ఉంటూ కొత్త నైపుణ్యాలను పెంపొందించుకునే దిశగా ప్రయత్నించడం. 'గ్రోత్ మైండ్ సెట్'తో వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనం ద్వారా అవకాశాలను చురుకుగా వెతకడం. మార్పులకు అనుగుణంగా కొత్త బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండటం.

6. ట్రెండ్‌ని అందిపుచ్చుకోవటం: మారుతున్న మార్కెట్ ట్రెండ్స్‌ను, కొత్త టెక్నాలజీని అర్థం చేసుకుని ఆ మార్పులకు అనుగుణంగా మారడం. ఇందుకు నిరంతర సాధన అవసరం.

కార్పొరేట్ ప్రపంచంలో కొత్తగా అడుగు పెట్టాలని భావించే యువతకు 'అడాప్టబిలిటీ' జీవన విధానంగా కూడా ఉండాలి. పైన పేర్కొన్న సూత్రాలను పాటిస్తూ వాటిని రోజువారీ కార్యక్రమాల్లో అలవరచుకోవాలి. అప్పుడే కార్పొరేట్ సంస్థలు ఎదురుచూసే సరైన అభ్యర్థిగా విజయవంతమైన కార్పొరేట్ కెరియర్‌ను నిర్మించుకోవడం సాధ్యం!

దొరైరాజ్
ప్రముఖ కార్పొరేట్ సంస్థలో సీనియర్ జనరల్ మేనేజర్

చదువు

■ e-mail: edc@eenadu.in

నౌకాదళంలో మ్యుజీషియన్లు

భారతీయ నౌకాదళం అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ మ్యుజీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతి విద్యార్హతతో వీటికి పోటీ పడొచ్చు. మహిళలూ అర్హులే. వాద్య పరికరాల్లో ప్రావీణ్యం ఉండాలి. ఎంపికైనవారు నాలుగేళ్లు సేవలందిస్తారు. అనంతరం వీరిలో 25 శాతం మందిని శాశ్వత ఉద్యోగానికి అవకాశమిస్తారు. అందరికీ సర్టిఫికెట్, ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతాయి.

తాజా నోటిఫికేషన్ 2025(2) ఇన్‌టేక్‌కు చెందింది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. పరీక్షల్లో ఎంపికైనవారికి శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు. వీరికి ఐఎన్ఎస్, చిలకలో ఈ సెప్టెంబరు నుంచి శిక్షణ మొదలవుతుంది.

పదో తరగతిలో పొందిన మార్కుల మెరిట్‌తో దరఖాస్తులు వడపోస్తారు. వీరు పంపిన వాద్య పరికరాల్లో ప్రావీణ్యానికి సంబంధించి సర్టిఫికెట్లు పరిశీలించి, సంతృప్తి చెందితే ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు (పీఎఫ్‌టీ), మ్యూజిక్ ఎబిలిటీ టెస్టుల కోసం పిలుస్తారు. వీటిని ఈ జులై చివరలో లేదా ఆగస్టు ప్రారంభంలో నేవీ కేంద్రాల్లో నిర్వహిస్తారు.

పీఎఫ్‌టీలో 1.6 కి.మీ. దూరాన్ని పురుషులు 6 నిమిషాల 30 సెకన్లలో, మహిళలు 8 నిమిషాల్లో చేరుకోవాలి. ఇక్కడ విజయవంతమైతే.. పురుషులు 15 పుష్ అప్స్, 15 బెంట్ నీ సిట్ అప్స్, 20 స్క్వాట్స్ పూర్తిచేయాలి. మహిళలు 10 పుష్ అప్స్, 10 బెంట్ నీ సిట్ అప్స్, 15 స్క్వాట్స్ చేయగలగాలి. ఇవన్నీ అధిగమిస్తే మ్యూజిక్ ఎబిలిటీ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో విజేతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఏ సమస్యా లేనివారిని శిక్షణ అనంతరం ఉద్యోగానికి తీసుకుంటారు.

ప్రోత్సాహకాలు

తొలి ఏడాది ప్రతి నెలా రూ.30,000 చెల్లిస్తారు. రెండో సంవత్సరం నెలకు రూ.33,000 వేతనం ఉంటుంది. మూడో ఏడాది రూ.36,500 అందుతుంది. నాలుగో సంవత్సరం రూ.40,000 ప్రతి నెలా పొందుతారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి జమవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జత చేస్తుంది. రెండూ కలిపి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీని కలిపి, అగ్నివీర్ నేవీ మ్యుజీషియన్లకు అందిస్తారు.

నాలుగేళ్ల వ్యవధి పూర్తిచేసుకున్నవారిలో ఒక్కో బ్యాచ్ నుంచి గరిష్ఠంగా 25 శాతం మందిని నేవీలో సెయిలర్ హోదాతో శాశ్వత ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. చూపిన ప్రతిభ, సంస్థ అవసరాలు ప్రామాణికంగా తీసుకుంటారు. శాశ్వత ఉద్యోగంలో అవకాశం రానివారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్/ ఆంత్రప్రెన్యూర్‌షిప్ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరయ్యేలా ఏర్పాట్లు చేస్తారు. వీరు కార్పొరేట్, ప్రైవేటు సంస్థల్లో అవకాశాలు అందుకోగలరు.

ముఖ్య వివరాలు

అర్హత: పదో తరగతిలో 50 శాతం మార్కులతో పాటు, వాద్య పరికరాలపై ప్రావీణ్యం ఉండాలి. ఇందుకు సంబంధించి డిగ్రీ/డిప్లొమా/గ్రేడ్/ కాంపిటిషన్ సర్టిఫికెట్ వీటిలో ఏదో ఒకటి ఉండాలి. గుర్తింపు పొందిన లేదా పేరున్న సంగీత సంస్థ నుంచి సర్టిఫికెట్ అవసరం. **ఎత్తు:** 157 సెం.మీ. తప్పనిసరి. అవివాహితులై ఉండాలి. **వయసు:** సెప్టెంబరు 1, 2004 - ఫిబ్రవరి 29, 2008 మధ్య జన్మించాలి. **ఆన్‌లైన్ దరఖాస్తు గడువు:** 13.07.2025
వెబ్‌సైట్: https://www.joinindian-navy.gov.in/

తాజా ఉద్యోగ నోటిఫికేషన్లు, మిగతా ఇంటర్న్‌షిప్పుల కోసం https://epaper.eenadu.net చూడండి.

కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండెంట్స్

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కోస్ట్ గార్డ్.. పురుషుల నుంచి 170 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
◗ అసిస్టెంట్ కమాండెంట్ (జనరల్ డ్యూటీ - జీడీ): 140 ◗ అసిస్టెంట్ కమాండెంట్ (టెక్నికల్ - ఇంజినీరింగ్ & ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్): 30
అర్హత: జనరల్ డ్యూటీ కోసం గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినవారు. ఇంటర్మీడియట్ లేదా డిప్లొమాలో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ ఉండాలి. టెక్నికల్ బ్రాంచ్ కోసం సంబంధిత ఇంజినీరింగ్ శాఖల్లో డిగ్రీ (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితరాలు). ఫైనలియర్ విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 21 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. కోస్ట్ గార్డ్/ఆర్మీ/నేవీ/ఎయిర్ ఫోర్స్ సిబ్బందికి, ఎస్సీ/ఎస్టీలకు 5 సంవత్సరాలు, ఓబీసీ (నాన్-క్రీమీ లేయర్) కు 3 సంవత్సరాల సడలింపు ఉంది. **మూల వేతనం:** రూ.56,100+ ఇతర అలవెన్సులు. **ఎంపిక:** 5 దశల్లో. **సీజీక్యాట్ (స్టేజ్–I):** కంప్యూటర్ బేస్డ్ పరీక్ష. **పీఎస్‌బీ (స్టేజ్–II):** అర్హతా పరీక్షలు & గ్రూప్ డిస్కషన్. **ఎఫ్ఎస్‌బీ (స్టేజ్–III):** సైకలాజికల్ టెస్ట్, గ్రూప్ టాస్క్ & ఇంటర్వ్యూ. **మెడికల్ టెస్ట్ (స్టేజ్–IV):** న్యూదిల్లీ బేస్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు. **ఇండక్షన్ (స్టేజ్–V):** మొత్తం మెరిట్ ఆధారంగా తుది ఎంపిక. ▲ పరీక్ష ఫీజు రూ.300. ఎస్సీ/ఎస్టీలకు ఫీజు ఉండదు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.07.2025
వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in

వర్క్ ఫ్రమ్ హోమ్ ఇంటర్న్‌షిప్స్

కంటెంట్ అండ్ సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: బుక్స్‌యాప్ నైపుణ్యాలు: కేన్వా, ఎంఎస్-ఎక్సెల్
స్టైపెండ్: రూ.3,000-5,000 ☛ https://lnk.ink/UUvZ9

మొబైల్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: కిఫేటి హెల్త్ నైపుణ్యాలు: ఆండ్రాయిడ్, ఫైర్‌బేస్, నోడ్.జేఎస్, నోఎస్‌క్యూఎల్, రియాక్ట్, ఎస్‌క్యూఎల్
స్టైపెండ్: రూ.5,000-7,500 ☛ https://lnk.ink/nnklU

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: ట్యాక్స్‌హెల్ప్‌ప్రో నైపుణ్యం: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్
స్టైపెండ్: రూ.3,500-5,000 ☛ https://lnk.ink/UN4Vs

వీటికి దరఖాస్తు గడువు: ఆగస్టు 1

పురుగు మందు తాగి వృద్ధురాలి ఆత్మహత్య

దెందులూరు, ఏలూరు నేర విభాగం, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో మనస్తాపానికి గురైన వృద్ధురాలు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మలకచర్లలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన పెయ్యల సీతమ్మ(60) భర్త మరణానంతరం పిల్లలతో కలిసి జీవిస్తున్నారు. కొన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. దాంతో మంగళవారం రాత్రి పురుగు మందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో పడి.. ఉంగుటూరు, న్యూస్‌టుడే: కాలువలో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన కాగుపాడులో చోటుచేసుకుంది. చేబ్రోలు పోలీసుల కథనం మేరకు... గ్రామానికి బోగి అప్పాయమ్మ(70) కుమార్తె కంది రామలక్ష్మితో కలిసి నివాసముంటున్నారు. ఈ నెల 4న కాలకృత్యాలు తీర్చుకునేందుకు స్థానిక కాలువ గట్టు వద్దకెళ్లిన అప్పాయమ్మ తిరిగి రాలేదు. ఈ క్రమంలో అప్పారావుపేట సమీప మురుగు కాలువలో వృద్ధురాలి మృతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించారు. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెంది ఉండొచ్చని మృతురాలి కుమార్తె రామలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

వాహనం ఢీకొని: ఏలూరు నేరవార్తలు: దువ్వ- తేతలి మార్గం మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో.. గత నెల 24న సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఆమె మృతి చెందారు. వృద్ధురాలి ఆచూకీ తెలియాల్సి ఉంది.

బెదిరించిన వ్యక్తులకు జరిమానా

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కర్రలతో కొట్టి, చంపుతామని బెదిరించిన కేసులో ముగ్గురికి న్యాయస్థానం జరిమానా విధించింది. అధికారుల కథనం మేరకు.. వంగాయగూడేనికి చెందిన గరికముక్కు గౌతమ్ కుమార్‌కు పక్కింట్లో నివాసముంటున్న వారికి సరిహద్దు గొడవలున్నాయి. 2019లో గౌతమ్‌కుమార్, అతడి తల్లిదండ్రులపై దాసరి వీరాస్వామి, దాసరి రంగారావు, మిరియాల రాంబాబు దౌర్జన్యానికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పట్లో ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసు తుది విచారణను బుధవారం ఏలూరు రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి బండి రజని చేపట్టారు. నిందితులపై నేరం రుజువు కావడంతో.. ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధించారు. నగదు చెల్లించని పక్షంలో మూణ్నెల్లు జైలు శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు.. ఉంగుటూరు: నారాయణపురానికి చెందిన లతకు తాడేపల్లిగూడెం మండలం పడాల వాసి చుక్క నాగేంద్రతో నాలుగేళ్ల కిందట వివాహమైంది. నాగేంద్ర మరో మహిళతో సన్నిహితంగా ఉంటూ భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. విషయాన్ని అత్త దృష్టికి తీసుకెళ్లగా.. కుమారుడికి వత్తాసు పలకడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు.

లారీ బోల్తా.. స్వల్ప గాయాలు.. కలపర్రు(పెదపాడు): విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ.. మార్గం మధ్యలోని కలపర్రు వద్ద జాతీయ రహదారిపై బుధవారం బోల్తా పడింది. వంతెనపైకి వస్తున్న క్రమంలో డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా డివైడర్‌ను ఢీకొని సర్వీసు రోడ్డుపై పడింది. అదృష్టవశాత్తు వాహనాలు రాకపోవడం, జనసంచారం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్, క్లీనర్లకు స్వల్ప గాయాలయ్యాయి.

ద్విచక్ర వాహనాలు ఢీ.. దెందులూరు: పెదవేగి మండలం ముండూరుకు చెందిన గారపాటి సురేశ్ మంగళవారం ద్విచక్ర వాహనంపై ఏలూరు వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా.. మార్గం మధ్యలోని గాలాయగూడెం వద్ద మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. వాహనం వెనుక కూర్చొన్న సురేశ్ స్నేహితుడికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఏలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బుధవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడికి ఆర్నెల్ల జైలు.. భీమడోలు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితుడికి ఆర్నెల్ల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ భీమడోలు న్యాయస్థానం న్యాయమూర్తి ఎస్.ప్రియదర్శిని నూతక్కి తీర్పునిచ్చారు. అంబరుపేట రైల్వే గేటు సమీప రొయ్యల చెరువులో గుమస్తాగా పని చేస్తున్న కె.మణికంఠ మార్చి 17న తానుంటున్న షెడ్డుకు తాళం వేసి భీమడోలు వెళ్లారు. ఆయనొచ్చేసరికి అక్కడి విద్యుత్తు త్రీఫేస్ కెపాసిటర్ కనిపించలేదు. మణికంఠ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వై.సుధాకర్ కేసు నమోదు చేసి నిందితుడ్ని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. బుధవారం తుది విచారణ చేపట్టగా.. న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు.

మీ జాగ్రత్త మీదేనట.. రోజూ ఇంతేనట!

వంతెనల నిర్మాణంతో ప్రజలకు అవస్థలు తొలగిపోతాయి. ఏలూరులో మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. పవర్‌పేటలోని రైల్వే అండర్‌పాస్ వంతెన మార్గంలో 365 రోజులూ నీళ్లు ఊరుతూనే ఉంటాయి. నీటిని ఇంజిన్లతో తోడుతూనే ఉంటారు. నిరంతర నీటి ప్రవాహంతో మార్గమంతా నాచుపట్టింది. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా పడిపోయే ప్రమాదం ఉంది. వానాకాలంలో అవస్థలు రెట్టింపవుతున్నాయి. అధికారులు పరిశీలించి శాశ్వత ప్రాతిపదికన నీరు రాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – ఈనాడు, పవరుపేట (ఏలూరు)

గోడపై రాసిన హెచ్చరిక

పవర్‌పేట రైల్వే అండర్‌పాస్ వంతెన మార్గంలో నీటిలో రాకపోకలు

నాచు పట్టిన మార్గం

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మాదేపల్లి సెక్షన్ గ్రీన్‌సిటీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో.. శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.ఎం.అంబేడ్కర్ తెలిపారు. హనుమాన్‌నగర్, ఎన్టీఆర్ కాలనీ, గ్రీన్‌సిటీ, పెదపాడు రోడ్డు, శివనగర్, సాయినగర్, గణేశ్ కాలనీ, కొత్తూరు ఇందిరమ్మ కాలనీ పరిసర ప్రాంతాలకు సరఫరా ఉండదని బుధవారం ఆయన ఒక ప్రకటనలో కోరారు.

జనసేన బలోపేతానికి తోడ్పాటు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి పార్టీ అభిమాన విభాగం మరింత తోడ్పాటునందించాలని ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం సిటీ వైడ్ ఫ్యాన్స్ కమిటీకి నూతన బాధ్యతలు అప్పగిస్తూ నియామకాలు చేపట్టారు. కమిటీ అధ్యక్షుడిగా పూల శ్రీను, కార్యదర్శిగా పత్తేబాద ప్రేమ్‌కుమార్, గౌరవాధ్యక్షుడిగా దోసపర్తి రాజును నియమించారు. అంతకుముందు నగరంలో భారీ ప్రదర్శన చేపట్టారు. అప్పలనాయుడు మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సూచనలతో కమిటీలో మార్పులు చేశామన్నారు. నాయకులు దాసు, సురేశ్, జగన్, పెదబాబు, అరవింద్, రోహిత్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పలనాయుడు, శ్రీనును సన్మానిస్తున్న నాయకులు

గణనాథుడికి ప్రత్యేక పూజలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: సత్రంపాడు లక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుణ్ని వివిధ ఫలాలతో నేత్రపర్వంగా అలంకరించారు. భక్తులు ఆలయ ప్రదక్షిణలు చేసి, స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

ఏలూరు నగరం: స్థానిక పాత బస్టాండ్ సమీప పాండురంగస్వామి ఆలయంలో తొలి ఏకాదశి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం లక్ష్మీనారాయణ స్వామి, పాండురంగస్వామి, సీతారామస్వామికి తులసీ దళార్చన, హోమాలు చేశారు. దుర్గా సప్త శతి బృందం విష్ణు సహస్రనామ పారాయణాన్ని 11 సార్లు పఠించింది. ఏర్పాట్లను ఈవో సీహెచ్ చిననాగేశ్వరరావు పర్యవేక్షించారు.



ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ!

గణపవరం మండలం దాసుళ్ల కుముదవల్లి ఉన్నత పాఠశాలలో మూడు గ్రామాల విద్యార్థులు సుమారు 200 మంది చదువుతున్నారు. పాఠశాలను స్థాపించి 30 ఏళ్లు దాటినా.. కనీస సౌకర్యాలు కరవయ్యాయి. దూర ప్రాంతాల నుంచి సుమారు వంద మందికి పైగా పిల్లలు సైకిళ్లపై వస్తున్నారు. వాటిని నిలిపేందుకు అవసరమైన షెడ్డు లేకపోవడంతో.. వాటిని బయటే ఉంచుతున్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడిసి సైకిళ్లు తుప్పు పడుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి షెడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. సమస్యను ఎంఈవో జి.బాలయ్య దృష్టికి తీసుకెళ్లగా.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. - న్యూస్‌టుడే, డి.కుముదవల్లి(గణపవరం)

ప్రైవేటీకరణ ఆలోచనలు తగవు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ సంపదను ప్రైవేటీకరించాలన్న ఆలోచనలను కేంద్ర ప్రభుత్వ పెద్దలు మానుకోవాలని ఉమ్మడి జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక యూనియన్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. కార్మిక చట్టాల రద్దును ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు.

ఏలూరు టూటౌన్: స్థానిక సర్వజన ఆసుపత్రి ఎదుట ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో సిబ్బంది నిరసన తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు ప్రదర్శించారు.

ఏలూరు టూటౌన్: స్థానిక విద్యుత్తు భవన్ ఎదుట భోజన విరామ సమయంలో. . నాయకులు, ఉద్యోగులు ధర్నా చేశారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్, చండీఘర్ రాష్ట్రాల్లో విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కోరారు.

భీమడోలు: భీమడోలులో సీఐటీయూ ఆధ్వర్యాన కార్మిక సంఘాలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. స్థానిక ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు, మండల అధ్యక్షురాలు జి.స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు: కార్మికుల మానవహారం

ఉంగుటూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ, వ్యవసాయ కార్మికులు బుధవారం నిరసన తెలిపారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం జాతీయ రహదారి కూడలి వద్దకు చేరుకొని మానవహారంగా ఏర్పడ్డారు.

ఉంగుటూరు: తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన

పొరపాట్లను సహించబోం

రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమల్లో పొరపాట్లు జరిగితే సహించబోమని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లాలోని పలు పాఠశాలలు, రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తొలుత ఏలూరు మహాత్మాజ్యోతిబా పులే గురుకుల పాఠశాలలో వంటశాల, నిల్వల గదిని పరిశీలించారు. 45-55 గ్రాముల బరువు ఉండాల్సిన కోడిగుడ్లలో కొన్ని 31 గ్రాములు మాత్రమే ఉండటాన్ని గమనించారు. తక్కువ బరువున్న వాటిని వెనక్కు పంపాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భీమడోలు మండలం గుండుగొలనులో రేషన్ దుకాణం, మండల పరిషత్తు, జడ్పీ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసే సన్న బియ్యంలో పోషక విలువలుంటాయని, అన్నం వండేటప్పుడు గంజి వార్చొద్దన్నారు. అనంతరం పాతూరు ఎంఎల్ఎస్ పాయింట్‌ను పరిశీలించారు. ద్వారకాతిరుమల మండలం అంబేడ్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాల, నిల్వల గదిని తనిఖీ చేశారు. విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట బీసీ సంక్షేమాధికారిణి నాగరాణి, డీఎస్వో విలియమ్స్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి తదితరులు ఉన్నారు.

కోడిగుడ్ల నాణ్యతను పరిశీలిస్తున్న విజయప్రతాప్‌రెడ్డి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు సౌకర్యవంత వసతి కల్పించాలని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రత్నప్రసాద్ అన్నారు. స్థానిక అమీనాపేట ఏటిగట్టు వద్దనున్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని బుధవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. అక్కడి వసతులను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కిటికీలకు మెస్‌లు లేకపోవడంతో దోమలు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రత్నప్రసాద్ హామీ ఇచ్చారు.

ఆహార పదార్థాలు పరిశీలిస్తున్న రత్నప్రసాద్

సమగ్రంగా సమాచారం నమోదు

దెందులూరు, ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల పురోగతికి ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచారాన్ని పంచాయతీ అడ్వాన్స్డ్ ఇండెక్స్ పీఏఐ 2.0 పోర్టల్‌లో నమోదు చేయాలని దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ పురోగతి సూచిక ఎఫ్‌వై ప్రణాళిక రూపకల్పనపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో సదుపాయాల కల్పనకు చొరవ చూపాలన్నారు.

దెందులూరు: మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీదేవి

భీమడోలు: గ్రామాభివృద్ధికి ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. అధికారుల పనితీరు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో భాగస్వామ్యం తదితరాలపై అవగాహన కల్పించారు.

పెదవేగి: పంచాయతీల పురోగతిలో అధికారుల పాత్ర కీలకమని ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకుడు రవికుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో.. పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0పై బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2025-26లో పంచాయతీల అభివృద్ధి, సేవలు, జాగ్రత్తలు, నియమాలు తదితరాలపై అవగాహన కల్పించారు.

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

వైద్య సేవలు అందడం లేదా? డిప్యూటీ డీఎంహెచ్‌వోతో ఫోన్ ఇన్ రేపు

ఈనాడు మీతోడు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలు సక్రమంగా అందిస్తున్నారా? వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? వైద్య, రక్త పరీక్షలు చేస్తున్నారా? లేక బయటకు రాస్తున్నారా? చిన్నపాటి వైద్యానికి కూడా ఇతర ప్రాంతాల ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారా? ఆసుపత్రుల్లో సదుపాయాలు బాగున్నాయా? క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాలకు వస్తున్నారా? మలేరియా, టైఫాయిడ్, ఇతర వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారా? సకాలంలో చికిత్సలు అందక అవస్థలు పడుతున్నారా? గ్రామాల్లో దోమలు పెరిగిపోతున్నాయా? మారుమూల గ్రామాలకు వైద్య సేవలు అందడం లేదా? ఆయా సమస్యలను నేరుగా కేఆర్‌పురం ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో సురేశ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తుంది. ఈ కింద పేర్కొన్న తేదీన, నిర్ణీత సమయంలో ఫోన్ చేయవచ్చు.

తేదీ: 11.7.2025 (శుక్రవారం)	సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు	ఫోన్ నంబరు 94935 06062

పంచాయతీ పురోగతి సూచికలపై శిక్షణ

శిక్షణకు హాజరైన అధికారులు, కార్యదర్శులు

కొయ్యలగూడెం గ్రామీణ, కామవరపుకోట, న్యూస్‌టుడే: పంచాయతీల పురోగతి అంశాలపై మార్గదర్శకాలను వివరిస్తూ మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో సతీశ్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, గృహనిర్మాణ ఏఈలు తదితరులు పాల్గొన్నారు. కామవరపుకోటలో నిర్వహించిన ఒకరోజు శిక్షణలో ఎంపీడీవో సరళకుమారి తదితరులు మాట్లాడారు.

ప్రణాళికల రూపకల్పన ఎంతో కీలకం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల ప్రగతి కోసం కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు పంచాయతీల పురోగతిని అంతర్జాలంలో వాస్తవ సంఖ్యలతో నమోదు చేయాలని ఎంపీడీవో కుంజా జ్యోతి తెలిపారు. పంచాయతీ పురోగతి సూచిక 2.0లో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సర పురోగతి నమోదుపై బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్, ఇంజినీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలు, శాఖాధికారులతో బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో-2 నరేంద్రరాయ్, వెలుగు ఏపీఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మురుగు కదలదు.. సమస్య తీరదు
బండ్ నిర్మాణంతో కొత్త ఇబ్బందులు

పోలవరం, న్యూస్‌టుడే: వరద నుంచి పోలవరం గ్రామానికి రక్షణ కోసం నిర్మించిన బండ్ కారణంగా వర్షపు నీరు, మురుగు వెళ్లేందుకు దారులు మూసుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బండ్ నిర్మాణ సమయంలో రెండు రెగ్యులేటర్లు నిర్మిస్తామని చెప్పిన అధికారులు వాటి గురించి పట్టించుకోవడం లేదు. పైగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మురుగు గోదావరిలోకి తరలిస్తే నేరం అవుతోందని అఖండ గోదావరి కుడిగట్టు అధికారులు చెబుతున్నారు.

పూర్వం రహదారిపై.. పూర్వం యడ్లగూడెం, కమ్మరిగూడెం వద్ద రెండు కల్వర్టులు వర్షపునీరు, మురుగు వెళ్లే విధంగా కట్టారు. అవి ఇప్పుడు నిరుపయోగంగా మారాయి. గ్రామంలోని మురుగు వాటి ద్వారా బండ్ వరకు వచ్చి నిలిచిపోవడంతో అయిదేళ్లుగా మోటార్లు పెట్టి తిరిగి గోదావరిలోకి తోడుతున్నారు. పాతపోలవరం, కమ్మరగూడెం వద్ద పంచాయతీ వారు మోటార్లు ఏర్పాటు చేసి 365 రోజులు తోడుతున్నారు. వర్షకాలం మూడు నెలలు అఖండ గోదావరి కుడిగట్టు అధికారులు యడ్లగూడెం వద్ద రెండు మోటార్లు ఏర్పాటు చేస్తున్నారు. మురుగుతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు చేరడంతో రెండు మూడు రోజులు మోటార్లు ఏర్పాటు చేయడంలో పంచాయతీ సిబ్బంది అలసత్వం వహిస్తే పందుల సంచారంతో దుర్గంధం వెదజల్లుతోందని పరిసరాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

ముస్లిం వీధిలో బండ్‌ను ఆనుకుని ఉన్న గోతిలో ప్లాస్టిక్ సీసాలు

ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోక తప్పదు.. మురుగు తరలించే విషయమై అఖండ గోదావరి కుడిగట్టు ఏఈ మణికంఠను సంప్రదించగా పంచాయతీ ఆధ్వర్యంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని మురుగు శుభ్రం చేసిన తర్వాత బయటకు తోడేందుకు ఏర్పాటు చేసుకోకతప్పదని చెప్పారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..	జంగారెడ్డిగూడెం: 80085 74478 కొయ్యలగూడెం: 80085 74947 చింతలపూడి: 76759 19086

పోలవరం, న్యూస్‌టుడే: ? పోలవరం పంచాయతీ పరిధిలోని రామయ్యపేట పునరావాస కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. చినుకు పడితే గోతుల్లో నీరు నిండి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

- బర్ల ఆనంద్, రామయ్యపేట కాలనీ, పోలవరం

✔ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు చేశాం. అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

- హరికృష్ణ, ఆర్అండ్‌బీ డీఈ, జంగారెడ్డిగూడెం

పునాదుల్లో ఆగిపోయిన మహిళా సమాఖ్య భవనం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణంలోని పశువుల ఆసుపత్రి వెనుక ప్రాంతంలో నిర్మాణం చేపట్టిన జంగారెడ్డిగూడెం మండల మహిళా సమాఖ్య భవనం పునాదుల్లోనే ఆగిపోయింది. సుమారు రూ.25 లక్షలతో దీనిని గతంలో తెదేపా హయాంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ భవనం పూర్తికాకపోవడంతో మధ్యలో ఆగిపోయింది. ప్రస్తుతం తుప్పలు పెరిగి అధ్వానంగా తయారైంది. పూర్తి కాకపోవడంతో మహిళా సమాఖ్య సమావేశాలకు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం పట్టణంలోని ద్వారకా భవనంలో వెలుగు కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఇందులో కొంత భాగం మహిళా మార్టుకు ఇచ్చారు. ఈ కారణంగా మహిళలకు సభలు, సమావేశాలకు భవనం తప్పనిసరి. ఈ భవనం ఎప్పుడు పూర్తవుతుందా అని ఎదురు చూస్తున్నామని మహిళలు చెబుతున్నారు. భవనం అసంపూర్తిగా నిలిచిపోయిన విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఏపీఎం రామారావు పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చింతలపూడి, న్యూస్‌టుడే: మొక్కలను పెద్ద ఎత్తున నాటి పర్యావరణ పరిరక్షణకు అందరం పాటుపడాలని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న 'మేరా భారత్ మహాన్' ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరా భారత్ మహాన్ వాలంటీర్ జి.పవన్‌కుమార్ మాట్లాడారు.

ప్రశంసలందుకున్న తహసీల్దారు స్లీవజోజి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపినందుకు జంగారెడ్డిగూడెం తహసీల్దారు స్లీవజోజి బుధవారం సంయుక్త కలెక్టర్ ధాత్రి రెడ్డి ప్రశంసలందుకున్నారు. జేసీ చేతుల మీదుగా మెమెంటో అందుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎంవీ రమణ పాల్గొన్నారు.

జూనియర్ అకౌంట్స్ అధికారి బదిలీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఏలూరు విద్యుత్తు సర్కిల్ పరిధిలోని జంగారెడ్డిగూడెంలో జూనియర్ అకౌంట్స్ అధికారిగా పని చేస్తున్న సీహెచ్ శ్రీనివాసరావు బదిలీ అయ్యారు. ఆయనను రామచంద్రపురానికి స్థానచలనం కల్పిస్తూ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మందులు అందుబాటులో ఉంచుకోవాలి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: గోదావరి వరదలు పెరుగుతున్న నేపథ్యంలో రోగులకు అవసరమయ్యే మందులను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని వేలేరుపాడు జనసేన మండలాధ్యక్షుడు ఆదినారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వైద్యులను కోరారు. కార్యక్రమంలో నాయకులు క్రాంతి, మోహన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల ప్రగతికి ప్రత్యేక కృషి

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని గ్రామాల ప్రగతికి మరిన్ని ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. కామయ్యపాలెంలో సీసీ రహదారులు, ఊర చెరువు వద్ద కల్వర్టు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ పనులకు రూ.8.40 లక్షలు మంజూరయ్యాయన్నారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు

అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితా ప్రదర్శన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద పెట్టుబడి సాయం పొందడానికి 8,507 మంది రైతులు అర్హత సాధించారని మండల వ్యవసాయాధికారి పోశారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, రైతు సేవాకేంద్రాల వద్ద జాబితాలను ప్రదర్శించినట్లు ఆయన చెప్పారు. ఈ నెల 13వ తేదీ లోపు రైతు సేవా కేంద్రాల వద్ద తమ అభ్యంతరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. ★ పంటల బీమా పథకంలో నమోదు కావాలని వ్యవసాయాధికారి రైతులకు సూచించారు. వరి, పత్తి, నిమ్మ రైతులు ఈ నెల 15, మినుములు సాగు చేసే రైతులు 31వ తేదీ నాటికి బీమా నమోదు చేయించుకోవాలని చెప్పారు.

పొంగుటూరులో లబ్ధిదారుల జాబితాలను ప్రదర్శిస్తోన్న సచివాలయ ఉద్యోగులు

క్రమశిక్షణతో ఉజ్వల భవిత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవితను సాధించాలని ఐటీడీఏ పీఎంఆర్‌సీ అకడమిక్ మానిటరింగ్ అధికారి శిరమయ్య సూచించారు. కేఆర్‌పురం గిరిజన గురుకుల బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను బుధవారం ఆయన సందర్శించి, విద్యార్థులతో సమావేశమయ్యారు. ప్రిన్సిపల్ ఎస్.విశ్వనాధ పణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెడదాం
ఫుడ్ కమిషన్ ఛైర్మన్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: పేద విద్యార్థుల కడుపులు చూసి మెనూ ప్రకారం భోజనం పెడదామని ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి సూచించారు. ద్వారకాతిరుమల అంబేడ్కర్ గురుకుల బాలిక పాఠశాల భోజనశాలలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థినులకు పెట్టిన భోజనం వంటకాలను ఆయన రుచి చూసి బాగున్నాయని సిబ్బందిని అభినందించారు. అనంతరం సరుకుల నిల్వలను పరిశీలించారు. ఇక్కడున్న సరఫరా చేసిన బియ్యంలో పురుగులు ఉన్నాయని పాఠశాల సిబ్బంది ఆయనకు ఫిర్యాదు చేశారు. మనుషుల ద్వారా రోజూ బియ్యంలో పురుగులను వేరువేస్తున్నామని ఆయనకు వివరించారు. ఈ బియ్యం ఉపయోగించవద్దని, వెంటనే మార్చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పాత మెనూ కాకుండా 2023లో ఇచ్చిన జీవో ప్రకారం మెనూ అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం పెట్టే అల్పాహారంలో కిచిడీ ఒక్కటే నచ్చడం లేదని విద్యార్థినులు చెప్పారు. కిచిడీ స్థానంలో ఎగ్ రైస్ పెట్టిస్తామని చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించామని, సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. అంబేడ్కర్ గురుకులాల ఇన్‌ఛార్జి డీసీవో భారతి, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు భోజనం వడ్డిస్తున్న విజయ ప్రతాప్‌రెడ్డి

ఎన్‌సీసీ విద్యార్థుల ఎంపిక

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం 52 మంది విద్యార్థులను ఎన్‌సీసీ విభాగానికి ఎంపిక చేసినట్లు పాఠశాల ఎన్‌సీసీ అధికారి గంగరాజు తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఈ ఎంపిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించినట్లు చెప్పారు. క్రమశిక్షణ ఎన్‌సీసీ ప్రతీక అని పలువురు విద్యార్థులు ఇందులో చేరేందుకు ఆసక్తి చూపారని గంగరాజు పేర్కొన్నారు. ఏలూరు జిల్లా మిలటరీ విభాగం అధికారులు వినోద్‌కుమార్, కాశీరావు, ప్రధానోపాధ్యాయులు పట్నాల సోమశేఖర్ పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకుని ఆలయంలో అన్నప్రసాద వితరణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : అశ్వారావుపేట రోడ్డులోని వరసిద్ధి వినాయకుని ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి విశేష పూజలు జరిగాయి.

అందరూ హాజరు కావాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం నిర్వహించే 'మెగా పేరెంట్స్ డే' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. తల్లిదండ్రులు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.

డ్రెయిన్లు శుభ్రం చేయరా?

చింతలపూడి, న్యూస్‌టుడే: యర్రంపల్లి గ్రామంలో డ్రెయిన్లు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. కాలువల్లో చెత్త, మురుగు నెలల తరబడి తొలగించకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ కాలనీలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కొన్ని చోట్ల సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టినా డ్రెయిన్లు నిర్మించకపోవడంతో ఇళ్లలోని వాడకం నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుందని వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిత్యం నరకమే..!

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి నుంచి సత్తుపల్లి వెళ్లే ప్రధాన రహదారి గోతులమయంగా మారడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మల్లాయిగూడెం సమీపంలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడటంతో వాహనదారులకు ఈ మార్గంలో ప్రయాణం అంటేనే చుక్కలు కనబడుతున్నాయి. మల్లాయిగూడెం ప్రజలు నిత్యం పొలాల్లోకి ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలపై ఈ మార్గంలో వెళ్లాలంటే నరకం చూస్తున్నారు. కనీసం గోతులు ఉన్న ప్రాంతాల్లో మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో రాత్రి వేళ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు గోతుల కారణంగా పక్కకు తప్పించబోయి ఢీకొన్న సందర్భాలు చాలానే ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ మార్గంలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు చేపడతామని ఆర్అండ్‌బీ ఏఈ సుందరరావు తెలిపారు.

అవీ ఇవీ అన్నీ

పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలి.. లింగపాలెం, న్యూస్‌టుడే: పంచాయతీల ప్రగతికి ప్రణాళిక అవసరమని లింగపాలెం ఎంపీడీవో కె.వాణి అన్నారు. ఈ మేరకు మండలంలోని కార్యాలయ సమావేశ మందిరంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసి శిక్షణ తరగతుల్లో ఆమె మాట్లాడారు. డిప్యూటీ ఎంపీడీవో సుందరి, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల వద్ద దుకాణాల తనిఖీ.. కామవరపుకోట, న్యూస్‌టుడే: కళాశాల, పాఠశాలల సమీపంలో ఉన్న దుకాణాలలో సిగిరెట్లు, తదితర పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై బుధవారం ఎస్సై చెన్నారావు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

బైండోవర్ కేసులు.. చింతలపూడి, న్యూస్‌టుడే: కామవరపుకోట మండలం ఈస్ట్ యడవల్లిలో మరీదు దుర్గారావు నుంచి బుధవారం 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ అశోక్ తెలిపారు. పాత కేసుల్లో నిందితులుగా ఉన్న చింతలపూడి మండలం తల్లార్లపల్లికి చెందిన ఇస్లావతు కొండా, గణిజర్లకు చెందిన మానేపల్లి లక్ష్మీనారాయణలను చింతలపూడి తహసీల్దార్ ముందు హాజరు పరచగా బైండోవర్ కేసు నమోదు చేశామన్నారు.

ఆలయాల్లో చోరీ.. చింతలపూడి, న్యూస్‌టుడే: యర్రంపల్లి గ్రామంలోని గణపతి, అయ్యప్ప స్వామి దేవాలయాల్లో బుధవారం తెల్లవారుజామున దుండగులు చోరీకి పాల్పడినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. దేవాలయాల్లో హుండీలను పగలగొట్టి రూ.10 వేలు అపహరించినట్లు ఆయన చెప్పారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు ఉద్యమం

జంగారెడ్డిగూడెంలో వివిధ కార్మిక సంఘాల నాయకుల ప్రదర్శన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు తెలిపారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జంగారెడ్డిగూడెంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఇఫ్టూ తదితర సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద సభ జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడారు. లేబర్ కోడ్‌లు తమకు ఉరితాళ్లు అంటూ కార్మిక నాయకులు నిరసన ప్రదర్శన చేశారు.

కామవరపుకోట: కామవరపుకోటలో మానవహారం రాస్తారోకో జరిపారు.

చింతలపూడి: చింతలపూడిలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడారు.

లింగపాలెం : సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు లింగపాలెంలో ప్రదర్శన నిర్వహించి, రాస్తారోకో చేశారు.

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమలో భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి అక్కడ నుంచి ర్యాలీగా స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు మాట్లాడారు.

సమ్మెకు మద్దతుగా ప్రదర్శన

పోలవరం, న్యూస్‌టుడే: వ్యవసాయరంగ పరిరక్షణ కోసం రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పోలవరంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలతో కలిసి బుధవారం ఏటిగట్టు సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. రైతుకూలీ సంఘం, అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా ప్రదర్శనలు చేశారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్.బాషా, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి పొరండ్ల శ్రీనివాస్, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో సీపీఐ మండలశాఖ ఆధ్వర్యంలో..

కొయ్యలగూడెం గ్రామీణ : సీపీఐ, సీపీఎం, సహా 11 కార్మిక సంఘాల పిలుపు మేరకు పలు అనుబంధ సంఘాల కార్మికులు కొయ్యలగూడెంలో సమావేశాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

బుట్టాయగూడెం : సీఐటీయూ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో బుట్టాయగూడెంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వీవోఏలు, సంఘాల నాయకులు ప్రదర్శన చేశారు. నెహ్రూబొమ్మ కూడలి వద్ద మానవహారాన్ని ప్రదర్శించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నాగమణి, జిల్లా నాయకులు కారం రాఘవ, బాబూరావు, అలివేరు సర్పంచి కారం లక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

కుక్కునూరు: కుక్కునూరులో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. సమ్మె సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయలేదు. బ్యాంకులు మూతపడ్డాయి.

వేలేరుపాడు గ్రామీణ : కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేసి మానవహారంగా ఏర్పడ్డారు.

తాటాకిల్లు దగ్ధం

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: అంకన్నగూడెం పంచాయతీ దిబ్బగూడెంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో ముచ్చిక చిలకమ్మకు చెందిన తాటాకిల్లు దగ్ధమయ్యింది. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణంగా చెబుతున్నారు. స్థానికులు, జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్ర సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఇల్లు, సామగ్రి పూర్తిగా కాలిపోవడంతో బాధితురాలు నిరాశ్రయురాలయ్యారు. వీఆర్వో తిరుపతమ్మ, వీఆర్ఏ రవి సంఘటనాస్థలిని సందర్శించి, నష్టం వివరాలు నమోదు చేసుకున్నారు. నిత్యావసరాలు అందజేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు.. వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలం మల్లారం గ్రామానికి చెందిన పద్దం సుందరయ్య పూరిల్లు షార్ట్ సర్క్యూట్‌తో బుధవారం దగ్ధమైంది. వ్యవసాయ పనుల నిమిత్తం గ్రామంలో ఎవరూ లేకపోవడంతో ఇంట్లోని సామాగ్రి మొత్తం కాలిపోయింది.

ట్రాక్టర్ బోల్తా: ఒకరికి గాయాలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం శివాలయం సమీపాన ముప్పినవారిగూడెం మార్గంలో బుధవారం ఒక ట్రాక్టర్ ట్రాలీతో సహా రహదారి పక్కకు బోల్తా పడి తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఒక యువకుడు గాయపడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల నుంచి తాటి టెంకలను సేకరించుకునేందుకు కొంత మంది ట్రాక్టర్‌లో వచ్చారు. తిరిగి వెళ్లే క్రమంలో రహదారి మలుపు వద్ద ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నల్లజర్లకు చెందిన యువకుడు మోజేశ్ గాయపడ్డాడు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించారు. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాలీలో ఎనిమిది మంది ఉన్నారు. ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. రహదారి మలుపులో తూములు ఉండటం, ఇరువైపులా అంచులు తీవ్ర కోతకు గురికావడం ప్రమాదానికి కారణంగా చెబుతున్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ

భూమి సేద్యమునకు బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల మండలం, తిరుమలంపాలెం గ్రామములో ఉన్న శ్రీ ఆదిమల్లేశ్వర స్వామి వారి దేవస్థానము యొక్క మెరక భూమి, తిరుమలంపాలెం R.S.No. 221, 222లో య. 16-36 సెంట్లు (గొల్లగూడెం) సదరు భూమి అప్పగించిన కాలము నుండి (1 సం॥) ఒక సంవత్సరం కౌలునకు ధరావతుగా రూ. 25,000/-లు చెల్లించి పాటలో పాల్గొనవలెను. సదరు వేలం ది. 25-07-2025 తేది ఉదయం 11.00 గం॥లకు సదరు దేవస్థానం వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులచే నిర్వహించబడును. హెచ్చుపాటదారుడు పాట అయిన వెంటనే ఒక సం॥ నగదు మక్తా అడ్వాన్సుగా చెల్లించవలెను. మిగతా షరతులు పాలకాలమునందు తెలుపబడును. వివరములకు ఈ క్రింది వారిని సంప్రదించగలరు.

తిరుమలంపాలెం సం/- కార్యనిర్వహణాధికారి

10-07-2025 93937 39997

వరల్డ్ లా డే శుభాకాంక్షలు

న్యాయ పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించే గౌ॥ న్యాయమూర్తులకు, నాతోటి న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వరల్డ్ లా డే శుభాకాంక్షలు.

అచ్యుత శ్రీనివాసరావు M.A., L.L.B.,
అడ్వకేట్ & ట్రైనీ మీడియేటర్
మాజీ అధ్యక్షులు: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం

వరల్డ్ లాడే శుభాకాంక్షలు

న్యాయ పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించే గౌరవ న్యాయమూర్తులకు మా తోటి న్యాయవాదులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు వరల్డ్ లా డే శుభాకాంక్షలు.

G.S.R.మూర్తి - ప్రెసిడెంట్: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం
విత్తనాల రాజు - జనరల్ సెక్రటరీ: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం
మోడేపల్లి నాగులు - వైస్ ప్రెసిడెంట్: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం
R.P.రాజు - జాయింట్ సెక్రటరీ: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం
మానికల సూరిబాబు - ట్రెజరర్: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం
సొబ్బన ఆనందరావు - స్పోర్ట్స్ & కల్చరల్ సెక్రటరీ: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం
బండారు లతాకుమారి - లైబ్రరీ సెక్రటరీ: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం
కట్టా రాజీవ్‌కుమారి - లేడీ రిప్రజెంటేటివ్: బార్ అసోసియేషన్, జంగారెడ్డిగూడెం
N.V.B.L.ఆచారి - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం
పాములపాటి వెంకట కృష్ణారెడ్డి - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం
G.Ch.రాంబాబు - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం
కొల్లూరి సతీష్ - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం
Ch.D.V.కోటేశ్వరరావు - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం
వింజమూరి కిరణ్‌కిషోర్ - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం
బాషా శ్యాంబాబు - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం
తామా రఘురామ్ - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం
గుమ్మళ్ల మణికుమార్ - అడ్వకేట్, జంగారెడ్డిగూడెం

(c) eenadu

నూజివీడు

● నూజివీడు ● కైకలూరు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

చాట్రాయి, న్యూస్‌టుడే: వర్షాకాలం మొదలైన వెంటనే మూగ జీవాల్లో వ్యాపించే వ్యాధులపై అప్రమత్తత అవసరమని, వెంటనే నివారణ చర్యలు తీసుకోకపోతే నష్టాలు తప్పవని పశు వైద్యుడు నవీన్ తెలిపారు. చిత్తపూరు కమ్మటూరులో బుధవారం ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ గాలి కుంటు, గురక, జబ్బ వాపు నివారణకు టీకాలు వేయాలని సూచించారు. వీటిని నివారించకపోతే పాల దిగుబడిపై ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. జిల్లా పాల సమితి ఉప డైరెక్టర్ లింగం ప్రసాద్, సంఘాధ్యక్షుడు పొన్నగంటి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ శివ నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు కోడూరులో ప్రాథమికోన్నత తరగతుల పునరుద్ధరణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కోడూరు పాఠశాల స్థాయి తగ్గించిన విద్యాశాఖ ఆ నిర్ణయాన్ని తాజాగా రద్దు చేసి.. ప్రాథమికోన్నత తరగతులను ఎట్టకేలకు పునరుద్ధరించింది. పాఠశాలలో 6, 7, 8 తరగతులకు చెందిన సుమారు 20 మంది విద్యార్థులు తొమ్మిది కిలో మీటర్ల ఉన్న పెదపాలపర్రు ఉన్నత పాఠశాలకు వెళ్లే వీల్లేక చదువుకు దూరమయ్యారు. దీంతో 20రోజులుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందించారు. స్పందించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్‌కు లేఖ రాయగా, పర్యాటకాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొడాలి వినోద్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఏలూరు డీవైఈవో రవీంద్రభారతి గ్రామంలో విచారణ నిర్వహించి అధికారులకు నివేదిక అందించారు.

శరవేగంగా 'పంపు హౌస్' పనులు

కోరుకొల్లు (కలిదిండి), న్యూస్‌టుడే : కోరుకొల్లు రక్షిత మంచి నీటి పథకం వద్ద శిథిలమైన పంపు హౌస్‌పై 'ఈనాడు'లో వెలువడిన వరుస కథనాలకు సర్పంచి బట్టు లీలా కనకదుర్గ స్పందించారు. ఈ ఏడాది జనవరి 29న 'కూలడానికి సిద్ధంగా పంపు హౌస్, మే 16న 'పంపు హౌస్ కూలి పోతోంది' శీర్షికతో రెండు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో శిథిల భవనాన్ని కూల్చివేసి కొత్త భవనం నిర్మాణం చేపట్టారు. రూ.5 లక్షలతో నిర్మిస్తున్న ఈ నూతన పంపు హౌస్ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

ఈనాడు కథనాలకు స్పందన

ఎట్టకేలకు రహదారికి శ్రీకారం

చాట్రాయి, న్యూస్‌టుడే: రమణక్కపేట-పోలవరం రహదారిలో మర్లపాలెంలో ప్రధాన రహదారిని సిమెంటు రోడ్డుగా మార్చేందుకు ఎట్టకేలకు పనులను బుధవారం మొదలుపెట్టారు. ఇక్కడ సుమారు 1.50 కి.మీ. రహదారి నిర్మాణం కోసం రూ.1.65 కోట్లు మంజూరు చేశారు. నిర్మాణ పనులను గుత్తేదారుకు సైతం కేటాయించారు. కానీ పనులను చేపట్టడంలో రాజకీయ ఒత్తిళ్లు మొదలయ్యాయి. వీటిపై 'ఈనాడు'లో జూన్ 1 న 'నిధులొచ్చినా.. కొబ్బరికాయ కొట్టడం లేదు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ర.భ.శాఖ అధికారులు స్పందించారు. బుధవారం యంత్రంతో రహదారికి ఇరు వైపులా చదును చేసే పనులు చేపట్టారు. సిమెంటు రహదారి పనులను చేపట్టడంతో వర్షాలలో ఎదుర్కొనే ఇబ్బందులు తీరుతాయని ఉప సర్పంచి వెల్లి రాజారావు తెలిపారు.

చెత్త తొలగదు.. కంపు వీడదు

పట్టింపులేని నూజివీడు పురపాలక సంఘం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పురపాలక సంఘం పరిధిలోని వార్డుల్లో చెత్త తొలగింపు ఓ ప్రహసనంగా సాగుతోంది. ప్రధాన రహదారులపై మాత్రం శుభ్రం చేస్తూ అంతర్గత రహదారుల్లో చెత్తను తొలగించడం లేదు. పలు ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం నెలకొంటోంది. నాలుగు సంవత్సరాలుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టును భర్తీ చేయడం లేదు. ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తోనే నెట్టుకొస్తున్నారు. వైకాపా హయాం నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. చెత్త కుప్పల వద్ద కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎమ్మార్ అప్పారావు కాలనీ, గొడుగువారిగూడెం, కోనేరుపేట, నెహ్రూపేట, ముస్లిం బజారు, పోలీసు క్వార్టర్ల వెనుక వైపు తదితర ప్రదేశాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. వేకువ జామునే పారిశుద్ధ్య పనులకు సిద్ధమవ్వాల్సిన కార్మికులు ఉదయం ఏడు గంటలు అవుతున్నా విధులకు హాజరు కావడం లేదు. వార్డుకు ఇద్దరు చొప్పున కేటాయించడంతో వారు చెత్త తొలగించే విషయంలో న్యాయం చేయలేని పరిస్థితి. వీరిలో ఒక్కరు గైర్హాజరైనా రెండు మూడు రోజులు చెత్త నిల్వలు పేరుకు పోతున్నాయి. ఇక ట్రాక్టర్లపై చెత్త వేసుకుని రహదార్లపై పోసుకుంటూ వెళ్తున్నారు. ట్రక్కులపై కనీసం పరదాలు కప్పడం లేదు.

గొడుగువారిగూడెంలో ఇలా..

ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను మార్చేస్తాం..
త్వరలోనే ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను మార్చేస్తాం. మరొకరి బాధ్యతలను అప్పగించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతాం. ప్రతిసారి చెత్త తొలగింపు సమస్య పునరావృతం అవుతోంది. రేపటి నుంచి నేనే స్వయంగా పర్యవేక్షిస్తా. - ఆర్.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్

తయారు చేసిన ఆహ్వాన పత్రికలతో విద్యార్థులు

మొదలైన పీటీఎం 2.0 సందడి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) 2.0 సందడి పాఠశాలల్లో ప్రారంభమైంది. గురువారం ప్రాథమిక పాఠశాలల నుంచి జూనియర్ కళాశాలల వరకు పండగ వాతావరణంలో సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఫొటోలు దిగేందుకు ఫ్రేమ్‌లు, తల్లిదండ్రులను ఆహ్వానిస్తూ పత్రికలను తయారు చేయడంలో విద్యార్థులు బుధవారం నిమగ్నమయ్యారు.

ప్రణాళికతోనే పంచాయతీల అభివృద్ధి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రణాళికతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని, గ్రామ అభివృద్ధి పథకంలో ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీడీవో బి.భార్గవి తెలిపారు. ఆగిరిపల్లిలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు 'పంచాయతీ పురోగతి సూచిక' అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్ బాబు, ఏవో అబ్దుల్ సలాం, ఏపీవో శాంతి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో భార్గవి

చాట్రాయి, న్యూస్‌టుడే: పంచాయతీల్లో అభివృద్ధి ముందంజలో నిలిచేలా ప్రణాళికతో పని చేస్తే మంచి ఫలితాలను సాధించవచ్చని సమన్వయకర్త వి.రమేష్ తెలిపారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ పారిశుద్ధ్యం, మంచినీటిని సురక్షితంగా అందించేలా చూడాలని కోరారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామపంచాయతీల్లో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి పంచాయతీలకు వస్తున్న నిధులు, ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనుల ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.

కూటమి పాలనలో ప్రగతి పరుగులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందని తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తెలిపారు. ఆగిరిపల్లి మండలం శోభనాపురం, మల్లిబోయినపల్లి గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు మూర్ల నాగరాజు, మట్టా వేణు, నలజాల హరిబాబు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

40 శాతం పెరిగిన మద్యం అమ్మకాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.15 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కేవీఎన్ ప్రభుకుమార్ తెలిపారు. బుధవారం నూజివీడు ఎక్సైజ్ స్టేషన్‌ను సాధారణ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుకుమార్ మాట్లాడుతూ 2024లో రూ.10 కోట్ల ఆదాయం వస్తే ఈ ఏడాది 40 శాతం మద్యం అమ్మకాలు పెరిగాయని చెప్పారు. చాట్రాయి మండలంలోని పోలవరానికి చెందిన బాలకృష్ణ, చింతలపూడి మండలంలోని నాగిరెడ్డిగూడేనికి చెందిన ఇస్త్రావత్తు రాములును పీడీ యాక్టు ద్వారా అదుపులోకి తీసుకుని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు చెప్పారు. నూజివీడు సర్కిల్ పరిధిలో 47 గ్రామాలను గుర్తించి సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.

ఎక్సైజ్ సిబ్బందితో సమావేశమైన ప్రభుకుమార్

మామిడిలో కొమ్మ కత్తిరింపులు లాభదాయకం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మామిడి పంటలో కొమ్మ కత్తిరింపుల వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు దక్కుతాయని ఉద్యాన సీనియర్ శాస్త్రవేత్త డా. కె.రాధారాణి తెలిపారు. బుధవారం నూజివీడు మండలంలోని రావిచర్లలో కొమ్మ కత్తిరింపులు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాధారాణి మాట్లాడుతూ కొమ్మ కత్తిరింపులు వల్ల గాలి వెలుతురు ప్రసరణ బాగా జరుగుతుందన్నారు. పూత, కాడ సరిగా వచ్చి పురుగులు, తెగుళ్ల ఉద్ధృతి తగ్గుతుందన్నారు. చెదురు మదురు కొమ్మలను ఏటవాలుగా కత్తిరించి బైటాక్స్ పూయాలని సూచించారు. కణుపు ముందు కత్తిరింపులు ఉండాలని పేర్కొన్నారు. తోటలో దుక్కి దున్నిన అనంతరం చెట్టు చుట్టూ పాదులు చేసుకుని 10 సంవత్సరాలు పైబడిన చెట్లకు యూరియా 2 కేజీలు, సింగిల్ సూపర్ ఫాస్పేట్ 4 కేజీలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 1.5 కేజీలు, బోరాన్ 100 గ్రాములు, జింక్ సల్ఫేట్ 100 గ్రాముల చొప్పున అందించాలన్నారు.

సూచనలిస్తున్న ఉద్యానాధికారిణి హేమ, శాస్త్రవేత్త రాధారాణి

నూజివీడు ఉద్యానాధికారిణి ఆర్.హేమ మాట్లాడుతూ పండ్ల తోటల విస్తరణ పథకం కింద మామిడి, జామ, అరటి, బొప్పాయి, నిమ్మ తదితర పంటలకు రాయితీ ఉందని పేర్కొన్నారు. మామిడి కొమ్మ కత్తిరింపుల పథకం కింద కొమ్మ కత్తిరించేందుకు, సస్య రక్షణకు చర్యలు చేపట్టేందుకు, సమగ్ర పోషక నిర్వహణ చేపట్టినందుకు రైతుకు హెక్టారుకు రూ.20 వేలు రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. రావిచర్ల సర్పంచి కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ మామిడి రైతులు కొమ్మ కత్తిరింపులు చేసుకోవడానికి బ్రష్ కట్టర్లు, ప్రూనింగ్ చైను, రంపాలు వంటి పరికరాలను రాయితీతో అందించాలన్నారు. వీహెచ్ఏ డి.జయలక్ష్మి పాల్గొన్నారు.

సూచిక బోర్డులో ఎరువుల నిల్వలు ప్రదర్శించాలి

మండవల్లి, న్యూస్‌టుడే: నిబంధనల మేరకు ఈ పోస్ యంత్రంలో ఎరువులు విక్రయాలను చేస్తూ నిల్వలను సూచిక బోర్డులో ప్రతిరోజు ప్రదర్శించాలని వ్యవసాయశాఖ ఏడీ జి.వెంకటమణి దుకాణదారులను ఆదేశించారు. బుధవారం లింగాలలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సందర్శించి పలు దస్త్రాలను పరిశీలించారు. దుకాణాలకు అనుబంధంగా ఉన్న గోదాముల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసే రైతులకు బిల్లులు తప్పనిసరిగా అందించాలన్నారు. అంతకు ముందు పలువురు రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు చేసే ప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎకరాకు రూ.840 ప్రీమియం చెల్లించి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే పంట నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు. పలువురు వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదపాలపర్రు సబ్‌స్టేషన్ పరిధిలోని పేరూరు 11కేవీ ఫీడర్ పరిధిలో గురువారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జీబీ శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో జంగిల్ క్లియరెన్స్ చేయడం కోసం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తామని చెప్పారు. పెదపాలపర్రు, రెడ్డిపూడి, పర్నాస, పేరూరులోని గృహ, వాణిజ్య, ఆక్వా విద్యుత్తు వినియోగదారులు సరఫరా అంతరాయానికి సహకరించాలని కోరారు.

ప్రత్యేక ట్రైన్ ఏర్పాటుపై భక్తుల హర్షం

కైకలూరు, న్యూస్‌టుడే: అరుణాచల పుణ్యక్షేత్రానికి చేరుకునేందుకు ప్రతి బుధవారం నరసాపురం నుంచి కైకలూరు మీదుగా ప్రత్యేక ట్రైన్ ఏర్పాటు చేయడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం కైకలూరు రైల్వేస్టేషన్‌కు చేరుకున్న రైలు బండికి కూటమి నాయకులు, శిర్డీ సాయి ధ్యాన మందిరం భక్తజనం సాదర స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి రైలు లోకో పైలెట్లను ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వ చొరవతో వ్యయ ప్రయాసలు లేకుండా నేరుగా అరుణాచలం వెళ్లేలా భక్తులకు సౌకర్యం కల్పించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు తెలిపారు. పి.త్రినాథరాజు, వాసురాజు, మంగినేని రామకృష్ణ, సుధ, వాసు భక్తులు పాల్గొన్నారు.

పైలెట్లను సత్కరిస్తున్న కమ్మిలి, కూటమి నేతలు, సాయి భక్తులు

బాధ్యతలు చేపట్టకుండానే తిరిగిరాని లోకాలకు..

కొర్రగుంటపాలెం (ముదినేపల్లి), న్యూస్‌టుడే: కొర్రగుంటపాలెంకు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాయుడు సీతారామయ్య (60) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. గోకినంపాడు పీఏసీఎస్ త్రిసభ్య కమిటీలో ఆయన పేరు ప్రకటించారు. కమిటీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఆయన గుండెపోటుతో మృతి చెందడం గమనార్హం. సొసైటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టాల్సిన ఆయన తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడం బంధువులను శోక సంద్రంలో ముంచేసింది. పర్యాటకాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొడాలి వినోద్, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావులు సీతారామయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

సీతారామయ్య (పాతచిత్రం)

కోరుకొల్లుకు నీటి కష్టం..!

ఏళ్లుగా తీరని తాగునీటి సమస్య
జనాభాకు తగినంతగా లేని వనరులు

కలిదిండి, న్యూస్‌టుడే : నియోజకవర్గ రాజకీయాలను ప్రభావితం చేయగల సమర్థమైన నాయకత్వం ఉందిక్కడ. మండల కేంద్రానికి ఏమాత్రం తీసిపోని జనాభా ఉన్నారిక్కడ. అయినా.. కోరుకొల్లుకు తాగునీటి కష్టం తీరడం లేదు. శుద్ధ జలం తాగేందుకు ఇక్కడి ప్రజానీకం నోచుకోవడం లేదు.

20 ఏళ్ల కల.. 14 వేల జనాభాకు తగినంత విస్తీర్ణంలో మంచినీటి చెరువు లేదు. పదెకరాల విస్తీర్ణంలో కొత్త చెరువు తవ్వించాలన్న ప్రతిపాదన 20 ఏళ్లుగా నోళ్లపైనే నానుతోంది. అది దస్త్రాల్లోకి చేరడం లేదు. ఆచరణలోకి రావడం లేదు. ప్రస్తుతం 7 ఎకరాల విస్తీర్ణంలో మంచి నీటి చెరువు ఉంది. ఇది ఏమాత్రం సరిపోవడం లేదు.

కైకలూరు రోడ్డులో ఎద్దడి.. నేటికీ కైకలూరులోని ప్రజలకు పైపులైను లేదంటే నమ్మాల్సిందే. జల జీవన్ మిషన్‌లో భాగంగా గతేడాది వేసిన పైపులైను రోడ్డు విస్తరణ పనుల్లో కూరుకుపోయింది. కలిదిండి రోడ్డులో నివాసం ఉంటున్న ప్రజలు తాగునీటి అలమటిస్తున్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా అయ్యప్పస్వామి దేవస్థానం పక్కన ఆర్నెళ్ల కిందట 2 ఎకరాల్లో చెరువు నిర్మించారు. నేటికీ పైపులైన్లు వేయలేదు.

కాలనీలకు కష్టమే.. ఎస్సీ కాలనీలో రెండు ఎకరాలు, చైతన్యపురంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో చెరువులు ఉన్నప్పటికీ కాలువకు వంతు ఇచ్చినప్పుడు ఆ చెరువులు నిండడం గగనంగా మారింది. మందబయలు కాలనీ, బొబ్బిలిగూడెం ప్రజలకూ ఎద్దడి సమస్య ఏర్పడుతోంది.

కోరుకొల్లు మంచినీటి చెరువు

చర్యలు తీసుకుంటున్నాం.. అయ్యప్ప స్వామి గుడి వద్దనున్న 2 ఎకరాల చెరువు ద్వారా కైకలూరు, కలిదిండి రోడ్డు ప్రజలకు తాగునీరు అందించనున్నట్లు సర్పంచి బట్టు లీలాకనకదుర్గ చెప్పారు. పైపులైను, మైక్రో ఫిల్టరు, సంపు నిర్మాణానికి రూ.17.50 లక్షల పంచాయతీ నిధులు కేటాయించామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కృష్ణారావు మాట్లాడుతూ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'మురికి వ్యాఖ్యలు వారికి పరిపాటి'

కలిదిండి, న్యూస్‌టుడే: మహిళలపై మురికి వ్యాఖ్యలు చేయడం వైకాపా నేతలకు పరిపాటిగా మారిందని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైకాపా నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను బుధవారం ఖండించారు. మట్టగుంటలో విలేకరులతో మాట్లాడుతూ మహిళలను చులకన చేస్తూ మాట్లాడిన వైకాపా నేతలకు కటకటాలే గతి అని అన్నారు. కూటమి నేతలు తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు, మోకా రాంబాబు, తిరుమాని నాగరాజు, పొన్నాల వరదరాజులు పాల్గొన్నారు.

మట్టగుంటలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన

ముసునూరు, న్యూస్‌టుడే: తాగునీటి కోసం గ్రామ సచివాలయం దగ్గర మహిళలు ఆందోళనకు దిగిన ఘటన ముసునూరు మండలం రమణక్కపేటలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామంలో గత 20 రోజుల క్రితం పంచాయతీకి సంబంధించిన మోటారు కాలిపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. పలుమార్లు సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం పట్ల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి కోసం వ్యవసాయ బోర్లు, ప్రైవేటు ఆర్వో ప్లాంట్లకు వెళ్లి నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో సచివాలయం దగ్గర మహిళలు ఖాళీ బిందెలతో నిరసనకు దిగారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్, డీపీవో, డీఎల్పీవోల దృష్టికి తీసుకువెళ్లినట్లు మహిళలు తెలిపారు. దీనిపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందిస్తున్నామని, మోటార్లకు మరమ్మతులు నిర్వహించి తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని వివరించారు.

నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

నలుగురు జూదరుల అరెస్టు

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పుటేరు కరకట్ట వద్ద రైల్వే ట్రాక్ సమీపంలో జూద శిబిరం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్సై వి.రాంబాబు బుధవారం సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. గుట్టుచప్పుడు కాకుండా జూదం ఆడుతున్న అల్లాడి లీలాకృష్ణ, మరో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.35 వేల నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పల్లెర్లమూడిలో వైకాపా-తెదేపా మధ్య రగడ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పల్లెర్లమూడిలో తెదేపా వైకాపా నాయకులు, కార్యకర్తలు ఒకరి ఫ్లెక్సీలను మరొకరు చించేసి వివాదానికి తెర లేపారు. ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భం ఈ వివాదానికి కారణమయ్యింది. మంగళవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే ఎంవీపీ అప్పారావు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ప్రదర్శనతో పాటు కేక్ కోసే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోకి ప్రదర్శనగా వెళ్లే సమయంలో ఓ ట్రాక్టరు ర్యాలీ పక్క నుంచి వెళ్తూ నిమ్మకూరి బాలు, శిలారపు బాలు మహీంద్ర, వేల్పుల వంశీ, సొంగా సుధీర్‌కుమార్‌లకు తగలడంతో వాదులాట జరిగింది. ట్రాక్టరు డ్రైవరు యజమానికి చెప్పడంతో వారు వచ్చి ర్యాలీకి అడ్డుగా ట్రాక్టరును నిలిపారు. దీంతో వివాదానికి మొదలైంది. బుధవారం ఉదయం రూరల్ మండల వైకాపా అధ్యక్షుడు పోలిమెట్ల శివ మరో వ్యక్తి తెదేపా ఫ్లెక్సీలను అందరూ చూస్తుండగానే చించారు. ఈ విషయాన్ని తెదేపా నాయకులు రూరల్ పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో వైకాపా మండల అధ్యక్షుడితో పాటు మరో వ్యక్తిని స్టేషన్‌కు తరలించారు. సీఐ రామకృష్ణ, ఎస్ఐ జ్యోతిబాసులు తాము ఇంకా కేసు నమోదు చేయలేదని తెలిపారు. కొద్దిసేపటికి మాజీ ఎమ్మెల్యే ఎంవీపీ అప్పారావు.. న్యాయవాది డిక్సన్ తదితరులను వెంటపెట్టుకుని రూరల్ స్టేషన్ వచ్చి సీఐ రామకృష్ణతో మాట్లాడారు.

సీఐతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప అప్పారావు

'కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులకు నష్టాలు'

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులపై నిరంకుశ దాడులకు పాల్పడుతున్న కార్పొరేట్ వర్గాలపై ఉద్యమించేందుకు కార్మికులు సిద్ధమవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చలసాని రామారావు పిలుపు ఇచ్చారు. బుధవారం నూజివీడులో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో పెద్ద గాంధీ బొమ్మ సెంటరు నుంచి బస్‌స్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.రాజు, అక్కినేని ఆంజనేయ ప్రసాద్ మాట్లాడారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కార్మిక చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆగిరిపల్లి ప్రధాన కూడలిలో బుధవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శివనాగరాజు, కేవీకేఎస్ ప్రసాద్, ఆర్.చంటి, ఎం.నరేశ్, కె.అమృత, సీహెచ్ నీలాంబరి, అంగన్‌వాడీ, ఆశా కార్యర్తలు పాల్గొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే: కార్మికులను ఇబ్బంది పెట్టే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పరిరక్షించాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సీఐటీయూ మండల కార్యదర్శి కురేళ్ల లాజరు ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల కార్మికులతో కలిసి స్థానిక తాలూకా కూడలి నుంచి మసీదు వరకు నిరసన ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ సంఘం జిల్లా అధ్యక్షురాలు పి.సుజాత, సత్యవతి, మీనాకుమారి, ఝాన్సీ, శ్యామలత, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు

కలిదిండి, న్యూస్‌టుడే: కార్మిక సంఘాల హక్కుల పరిరక్షణకు రాజీ లేని పోరాటం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు స్పష్టం చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యాన కలిదిండిలో బుధవారం సమ్మె నిర్వహించారు.

మండవల్లి ప్రధాన కూడలిలో ఆందోళన

ఇందులో భాగంగా ర్యాలీ చేశారు. అబిదాబేగం, జక్కుల మహేశ్, పరసా రాజేశ్, భాస్కరరావు, జి.మేనకాలక్ష్మి, కె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సార్వత్రిక సమ్మెలో భాగంగా ముదినేపల్లిలో బుధవారం ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, పంచాయతీరాజ్ వర్కర్లు మానవహారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడుతూ కార్మికులకు ఉరి తాడుగా మారిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సమాన పనికి డిమాండ్ చేశారు

మండవల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు సమస్యలను పరిష్కరించి ప్రతి ఒక్కరికీ రూ.26 వేల వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.విజయలక్ష్మి అన్నారు. దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకుని బుధవారం పలు సంఘాలతో కలిసి మండవల్లి ప్రధాన కూడలి నుంచి రైల్వేస్టేషన్ రోడ్డు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

సహకార సంఘాల ఉద్యోగుల సమ్మె

కలిదిండి, న్యూస్‌టుడే : తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమ బాట వీడబోమని సహకార సంఘాల మండల స్థాయి ప్రతినిధులు రాజేంద్రకుమార్, వెంకటరత్నం తెలిపారు. కలిదిండిలోని కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద ఉద్యోగులు బుధవారం సమ్మె నిర్వహించారు. వయో పరిమితి 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, 2019 తరవాత ఉద్యోగంలో చేరిన వాళ్ల సర్వీసును క్రమబద్ధీకరించాలని, హెచ్ఆర్ పాలసీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పడమటి శ్రీనివాసరావు, ఏవీహెచ్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు ముందు నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

(c) eenadu

కాకినాడలో అండర్‌-19 జాతీయ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్‌

ఆగస్టు 1 నుంచి 13 వరకు పోటీల నిర్వహణ

ఈనాడు, కాకినాడ: కాకినాడ జిల్లా కేంద్రం రెండు మెగా ఈవెంట్లకు వేదికగా మారబోతోంది. జాతీయ మహిళల హాకీ ఛాంపియన్ షిప్‌తో పాటు అగ్నివీర్‌ల ఎంపికకు నిర్వహించే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఆగస్టు మొదటి వారంలోనే మొదలుకానున్నాయి. ఈ వివరాలను కలెక్టర్ షాన్‌మోహన్ బుధవారం వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్‌ను కాకినాడలో విజయవంతంగా నిర్వహించడంతో ఇప్పుడు అండర్‌-19 మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ నిర్వహించే అవకాశం వచ్చిందన్నారు. భారత హాకీ సమాఖ్య ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 13వ తేదీ వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. 29 రాష్ట్రాల నుంచి 540 మంది క్రీడాకారులు, కోచ్‌లు వస్తారని వారందరికీ నగరంలో వసతి ఏర్పాట్లు చేస్తామన్నారు. పోటీల నిర్వహణకు సుమారు రూ.2 కోట్ల వరకు ఖర్చవుతుందని, ఆ మేరకు కంపెనీల నుంచి స్పాన్సర్‌షిప్‌కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. నగరవాసులు, వ్యాపార సంస్థలు ఎవరైనా హాకీ టోర్నమెంట్ కోసం ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వస్తే స్వీకరిస్తామన్నారు.

ఆగస్టు 3 నుంచి ఆర్మీ ర్యాలీ..

భారత సైన్యంలో చేరడానికి అగ్నివీర్లను ఎంపిక చేసే ఆర్మీ ర్యాలీని ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు కాకినాడలోని క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు 13 జిల్లాలతోపాటు యానాంకు చెందిన వారితో మొత్తం 22 వేల మంది అభ్యర్థులు ఆర్మీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రతి రోజు 900 నుంచి 1000 మంది పరుగుపందెం, దేహదారుఢ్య పరీక్షలకు హాజరవుతారని, వారికోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విశాఖపట్నం ఆర్మీ రిక్రూట్‌మెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ర్యాలీ జరుగుతుందని, యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఊడ్పు పద్ధతిలో నాట్లు వేయండి

కరప, న్యూస్‌టుడే: రైతులందరూ వ్యవసాయ అధికారుల సూచనల మేరకు యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో మెరుగైన దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ అన్నారు. కరప మండలం పాతర్లగడ్డలోని రైతుసేవా కేంద్రంలో బుధవారం ఆయన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయ కూలీల కొరతను అధిగమించడానికి రైతులందరూ వెదజల్లే ఊడ్పు పద్ధతిలో వరినాట్లు వేయడం మంచిదన్నారు. కరప సబ్‌డివిజన్ ఏడీఏ కె.బాబూరావు, సర్పంచి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

జడిసిపోకండి.. జెల్లీఫిష్‌లేనండీ..

– న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

తీరంలో జెల్లీఫిష్

అంతర్వేది తీరంలో ఇటీవల విష పురుగులుగా ప్రచారమవుతున్న జీవులు జెల్లీఫిష్ వర్గానికి చెందినవని, వీటివల్ల ఎటువంటి ప్రమాదం ఉండదని ప్రాంతీయ మత్స్యకారులు, మత్స్యశాఖ ఏడీ సిద్ధార్థవర్ధన్ తెలిపారు. సాధారణంగా సముద్రం, నదుల్లో వర్షాకాలం, శీతాకాలంలో గుంపులు గుంపులుగా ఇవి సంచరిస్తుంటాయి. తెల్లగా, గోధుమ, నీలం రంగుల్లో ఉంటాయి. కొన్ని తెల్లగా ఉండి పైన డిప్పపై మచ్చలు ఉంటాయి. వీటిల్లో నీలం రంగులో ఉండే వాటిని బ్లూబ్రగన్, బ్లూబటన్ జెల్లీఫిష్(స్థానికులు అగ్గిబారాలు) అంటారు. చాలా చిన్నగా ఉంటాయి. మనిషికి తగిలితే కొద్దిపాటి దురద, మంట వస్తుంది. వెంటనే శుభ్రమైన ఉప్పు, వేడినీటితో కడిగితే తగ్గిపోతుందని మత్స్యకారులు చెబుతున్నారు.

ఇటీవల సంఘటనతో సందర్శకుల ఆందోళన

ఇటీవల సందర్శకులు పిల్లలతో కలిసి అంతర్వేది బీచ్‌లో స్నానాలు చేస్తూ ఇసుకపై ఆటలు ఆడుతుండగా జెల్లీఫిష్ వర్గానికి చెందిన జీవులు శరీరానికి తాకడంతో మంట, దురద రావడంతో వారు ఆందోళన చెందారు. వెంటనే గ్రామానికి సమీపంలోని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఆసుపత్రికి తరలించారు. దురద వచ్చిన చోట శుభ్రం చేసి, వాటివల్ల ఏవిధమైన ప్రమాదం ఉండదని వైద్యులు చెప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు.

అపోహలు వద్దు: ఏడీ

గోధుమ రంగు జెల్లీ ఫిష్‌లో ఉన్న ఆరు కాళ్లు(టెంటికల్స్) ఉప్పునీటిలో ఊరబెట్టి గట్టిపడిన తరువాత కొంత మంది మత్స్యకారులు వండుకుని తింటారు. ఏడాది కిందట వీటిని అంతర్వేది ఫిషింగ్ హార్బర్‌లో ప్రాసెసింగ్ చేసి చైనాకు ఎగుమతి చేశారు. వీటికి విదేశాల్లో మంచి గిరాకీ ఉంటుందని వ్యాపారి రాజు తెలిపారు. అక్కడ కూరతో పాటు నూడిల్స్, సూప్‌గా తయారు చేసుకుని తింటారని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. ఇవి విషపురుగులు కాదని, బీచ్ కొచ్చేవారు అపోహ పడకుండా ఆనందంగా గడపాలని ఏడీ సిద్ధార్థ వర్ధన్ సూచిస్తున్నారు.

సౌకర్యాల బడి.. చేద్దాం సందడి

నేడు 1876 పాఠశాలల్లో తల్లిదండ్రులతో సమావేశం ✦ అమ్మపేరిట మొక్కలు నాటే విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్టులు

ఈనాడు, కాకినాడ:

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధికి అన్ని రకాల చర్యలు చేపట్టింది. పుస్తకాలు మొదలు నాణ్యమైన భోజనం, సౌకర్యాలు, పోస్టుల భర్తీ, తల్లికి వందనం కింద నిధులివ్వడం వరకు చకచకా అడుగులు వేసింది. ఇప్పుడు మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి(పీటీఎం) సన్నద్ధమైంది. నేడే (గురువారం) ఆ పండగ. ఈ మేరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాకినాడ జిల్లాలో 1876 పాఠశాలలు, 141 కళాశాలల్లో 1.49 లక్షల మంది తల్లిదండ్రులతో గురువారం సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే బడులను అలంకరించి తల్లిదండ్రులకు ఆహ్వానాలు పంపించారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో కూడా ఈ వేడుక నిర్వహించబోతున్నారు.

ప్రత్తిపాడులోని ఓ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫొటోబూత్

సమగ్ర ప్రగతి పత్రాలు..

పాఠశాలల్లో విద్య ప్రమాణాలు, పిల్లల అభ్యసన సామర్థ్యాలు తెలియజేసేలా సమగ్ర ప్రగతి పత్రాలను (హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు) అందిస్తారు. విద్యార్థి పేరు, ఇష్టాలు, గతేడాది మార్కులు, గ్రేడ్లు, తల్లికి వందనం సాయం ద్వారా అందిన మొత్తం వివరాలు ఉంటాయి.

జిల్లాలో ఇదీ లెక్క

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు: 1,280
ప్రైవేటు విద్యాలయాలు : 596
ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు : 141
మొత్తం విద్యార్థులు : 3,24,276

ఆట..పాటలు..

సమావేశంలో తల్లులకు రంగవల్లులు, మ్యూజికల్ ఛైర్, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ వంటివి ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనవచ్చు.

ఆరోగ్య సూచికలు..

రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ద్వారా పిల్లలకు ఆరోగ్య తనిఖీలు ఉంటాయి.. ఎత్తు, బరువు, ఇతర ఆరోగ్య సమస్యలేమైనా ఉంటే కార్డులో నమోదుచేసి ఇస్తారు. విద్యార్థి బ్లడ్ గ్రూప్ మొదలు అన్ని వివరాలు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

ఏటా అయిదు పాయింట్లు

అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారు. జిల్లాలో 1.14 లక్షల మొక్కలు నాటేందుకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా వారికి ఇవ్వనున్నారు. ఇంటి ఆవరణ, పాఠశాలకు వచ్చే మార్గంలో నాటితే గ్రీన్ పాస్‌పోర్టు విద్యార్థులకు ఇస్తారు. మూడేళ్లు పాటు ఆ మొక్కను సంరక్షిస్తే ఏటా అయిదు పాయింట్లు కేటాయిస్తారు. పర్యావరణ సంబంధిత కోర్సులు, ఇతరత్రా పోటీల్లో వీటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఎస్ఎస్ఏ ఏపీసీ వేణుగోపాలరావు చెప్పారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం..

మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ తీరు పర్యవేక్షణకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశాం. ఈ పండుగలో భాగస్వామ్యం కావడం తల్లిదండ్రులు బాధ్యతగా భావించాలి. విద్యార్థుల ప్రగతి నివేదికలతో పాటు ఆరోగ్య పత్రాలు అందజేస్తారు.

-షాన్‌మోహన్ కలెక్టర్, కాకినాడ జిల్లా

కొత్తదనంతో వేడుక..

పీటీఎం వేడుకలో కొత్తదనానికి ప్రాధాన్యం ఇచ్చారు. పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. సమావేశానికి వచ్చేవారు ఫోటో దిగడానికి ఫొటోబూత్‌లు ఉన్నాయి. సర్కారీ బడుల్లో కార్పొరేట్ వసతులను తలపించేలా ఏర్పాట్లు చేశాం.

- పి.రమేశ్, విద్యాశాఖాధికారి, కాకినాడ జిల్లా

జీవ వైవిధ్యానికి ఊపిరి

మడ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

మడ అడవులు జీవ వైవిధ్యానికి నిలయాలుగా ఉంటున్నాయి. కొంత కాలంగా సముద్ర తీరం, చిత్తడి నేలల్లోని వీటిని కొందరు ధ్వంసం చేసి అక్రమంగా చెరువుల తవ్వేస్తున్నారు. ఫలితంగా వీటి విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. ఈ పరిణామాలు జీవ వైవిధ్యానికి గొడ్డలి పెట్టుగా మారే ప్రమాదం ఉండటంతో అటవీశాఖ స్పందించింది. వీటి పెంపకానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఉన్న మడ అడవుల్లో చెట్లు చనిపోయిన చోట, ధ్వంసమైన ప్రాంతాల్లో కొత్తగా మొక్కలు నాటుతున్నారు. నేరుగా మొక్కలను నాటడం వల్ల పూర్తి స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో సీడ్ డిబ్లింగ్ విధానంలో లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

చేప ముల్లు ఆకారంలో పెంచుతున్న మడచెట్లు

చేప ముల్లు ఆకారంలో...

మడ అడవులు ఉన్నచోట నిటారుగా ప్రధాన కాలువ..దానికి అనుసంధానంగా చేప ముల్లు ఆకారంలో ఉప కాలువలను ఏర్పాటుచేస్తారు. మడ వనాల్లోని చెట్ల విత్తనాలు మొలకెత్తిన తర్వాత కిందకు రాలుతాయి. ఇవి సముద్రం, గోదావరి జలాల పోటు-పాటులకు చేప ముల్లు ఆకారంలోని ప్రధాన కాలువ ద్వారా ఉప కాలువల్లోకి ప్రవేశించి అక్కడ గట్లపై స్థిరపడి మొక్కలు పెరుగుతాయి. ఈ ప్రక్రియ సత్ఫలితాలు ఇవ్వడంతో అధికారులు కొన్నేళ్లుగా ఈ విధానంలోనే మడ అడవులను అభివృద్ధి చేస్తున్నారు. గత ఏడాది 750 ఎకరాలు, ఈ సంవత్సరం 500 ఎకరాల్లో ఈ విధానంలో మడ అడవులను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఎంతో ఉపయోగం: సముద్ర తీరం వెంబడి సహజ సిద్ధంగా ఏర్పడినవే మడ అడవులు. ఇవి విపత్తుల సమయంలో తుపాను గాలుల వేగాన్ని తగ్గిస్తాయి. ఆ ప్రాంతంలో సముద్రపు పోటు వల్ల తీరం కోతకు గురి కాకుండా కాపాడతాయి.

జిల్లాలో ఇలా..

జిల్లాలో 16,250 ఎకరాల్లో మడ అడవులు విస్తరించి ఉన్నాయి. ఇవి ఎక్కువగా తీర ప్రాంత మండలాలు అల్లవరం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాల్లో సముద్ర, గోదావరి తీర ప్రాంతాల్లో ఎక్కువగా పెరుగుతున్నాయి. మడ అడవులు విస్తారంగా పెరగాలంటే పాటు, పోట్లు ఉండాలి. నీరు నిల్వ ఉన్నా, అసలు నీరు లేకున్నా ఈ చెట్లు చనిపోతాయి. 20 ఏళ్లుగా ఈ మండలాల పరిధిలో సుమారు 1500 ఎకరాల్లో మడ అడవులు ధ్వంసమయ్యాయి.

సంరక్షణకు ప్రత్యేక చర్యలు

జిల్లా వ్యాప్తంగా మడ అడవులను ప్రత్యేక చర్యల ద్వారా సంరక్షిస్తున్నాం. ఖాళీలు ఏర్పడిన ప్రదేశాల్లో వాటిని పెంచేందుకు చేప ముల్లు సాంకేతికతను వినియోగిస్తున్నాం. ఇది మంచి ఫలితాలను ఇస్తోంది.

-ప్రసాద రావు, జిల్లా అటవీశాఖ అధికారి

ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

మెగా పీటీఎం.. ఆకృతి అబ్బురం

కాకినాడ జిల్లా రమణయ్యపేట పంచాయతీ ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో విద్యార్థులు బుధవారం మెగా పీటీఎం 2.0 ఆకృతిలో కూర్చొని అబ్బురపరిచారు. గురువారం జరగనున్న సమావేశానికి తల్లిదండ్రులకు స్వాగతం పలికేందుకు విద్యార్థులు ఈ విధంగా చేశారని ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి తెలిపారు. – న్యూస్‌టుడే, సర్పవరం జంక్షన్

ఆక్రమించి కట్టారా.. క్రమబద్ధీకరించుకోండి

ఆగస్టు 15న పట్టాల పంపిణీకి సన్నాహాలు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జిల్లాలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో కట్టడాల క్రమబద్ధీకరణకు అడుగులు పడుతున్నాయి. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. బృహత్తర ప్రణాళిక, జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్, రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్, అనుమతి పొందిన లేఅవుట్, గ్రీన్‌బెల్ట్, ట్రీట్‌మెంట్ ప్లాన్, చెరువులు, కాలువలు, దేవాదాయ శాఖ, వక్ఫ్ భూములు, పాదబాటలు వంటి స్థలాల్లో ఆక్రమిత నిర్మాణాలు మినహా మిగతా అభ్యంతరం లేనివాటికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. 2019, అక్టోబర్ 15కు ముందు ఆక్రమణలకు సంబంధించి అర్హత ఉన్నవారి నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. డిసెంబరు వరకు దరఖాస్తు చేసే వెసులుబాటు కల్పించారు. నెలాఖరు వరకు వచ్చిన వాటిపై విచారణ చేసి, ఆగస్టు 15న లబ్ధిదారులకు పట్టాలు, కన్వేయన్స్ డీడ్‌ల పంపిణీకి సన్నాహాలు చేస్తున్నారు.

గొల్లప్రోలులో పరిశీలిస్తున్న సంయుక్త కలెక్టర్ రాహుల్‌మీనా

ఇప్పటివరకు 456 దరఖాస్తులు

జిల్లాలో ఇప్పటివరకు 68 గ్రామాలు, పట్టణాల పరిధిలో 456 మంది దరఖాస్తు చేశారు. వీటిలో 40 తిరస్కరించారు. 71 దరఖాస్తులకు రెవెన్యూ డివిజనల్ స్థాయి కమిటీ ఆమోదం తెలిపింది. వీటికి రిజిస్ట్రేషన్లు చేసి లబ్ధిదారులకు అప్పగింతకు చర్యలు తీసుకుంటున్నారు. మిగతా దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయి.

ఇది మంచి అవకాశం

ప్రభుత్వ ఉత్తర్వు 30 ప్రకారం.. అర్హత ఉన్నవారికి 150 గజాల వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తారు. 151 నుంచి 300 గజాల వరకు బీపీఎల్ కేటగిరీ వారు మార్కెట్ విలువలో 15 శాతం, రిజిస్ట్రేషన్‌కు 50 శాతం స్టాంపు డ్యూటీ చెల్లించాలి. ఏపీఎల్ కుటుంబాలైతే మొత్తం రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాలి. 301 నుంచి 450 గజాల వరకు బీపీఎల్ వర్గాలు నూరు శాతం భూమి మార్కెట్ విలువ, 50 శాతం స్టాంపు డ్యూటీ కట్టాలి. ఏపీఎల్ వర్గాలు 200 శాతం భూమి మార్కెట్ విలువ, మొత్తం రిజిస్ట్రేషన్ ఫీజు, 451 గజాలకు పైబడిన వాటికి బీపీఎల్, ఏపీఎల్ అయిదు రెట్లు భూమి మార్కెట్ విలువతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

రెవెన్యూ డివిజన్	కాకినాడ	పెద్దాపురం
గ్రామాలు	39	29
దరఖాస్తులు	272	193
ఆమోదించినవి	71	0
తిరస్కరించినవి	40	0

రెండు శాతం దరఖాస్తులను సంయుక్త కలెక్టర్ స్వయంగా స్వీయ పరిశీలన చేయాల్సి ఉంది.

అర్హులకు త్వరగా రిజిస్ట్రేషన్లు

దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. ఆమోదం పొందిన వాటికి త్వరగా రిజిస్ట్రేషన్లు చేసేలా ఏర్పాట్లుచేస్తున్నాం. అన్నిస్థాయిల్లోనూ తనిఖీ పూర్తయిన తరువాతే ఆమోదిస్తున్నారు. ఆగస్టు 15న అర్హులకు పట్టాలిచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

- జె.వెంకటరావు, డీఆర్వో, కాకినాడ

జిల్లా రెడ్‌క్రాస్‌కు పురస్కారాల పంట



గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న వై.డి.రామారావు

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ రెడ్‌క్రాస్ జిల్లా శాఖగా పేరుగాంచిన కాకినాడ రెడ్‌క్రాస్ మరోసారి సత్తా చాటుకుంది. బుధవారం విజయవాడలో సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ చేతుల మీదుగా 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకుగాను రాష్ట్ర స్థాయి పురస్కారాల ప్రదానోత్సవం, సర్వసభ్య సమావేశం జరిగినట్లు జిల్లా, రాష్ట్ర రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావు తెలియజేశారు. ఆయా సంవత్సరాలకుగాను రాష్ట్రంలో అత్యుత్తమ జిల్లా శాఖగా కాకినాడ మొదటి స్థానం గెలుచుకోగా, 2021-22 పురస్కారాన్ని వైడీ రామారావు అందుకున్నారు. 2022-23 సంవత్సర పురస్కారాన్ని వైస్‌ఛైర్మన్ ఎన్.సుగుణ, 2023-24 సంవత్సర పురస్కారాన్ని కోశాధికారి ప్రసాద్‌బాబు స్వీకరించారు. రెడ్‌క్రాస్‌కు అత్యధిక విరాళాలు అందించడంలో సహకరించిన ఓఎన్‌జీసీ ఈడీ అనుపమ్‌సక్సేనా, ప్రతినిధి షాదాబ్ అన్వర్, కాకినాడ సీపోర్ట్స్ ప్రతినిధులు మొహ్మద్ ఖాసిం, మొహ్మద్ కరీం, శ్రీసాయిరామ ఫ్రోజెన్ ఫుడ్స్ అధినేత ఐ.సత్యనారాయణ, సినీ దర్శకుడు బి.సుకుమార్ తరపున బి.అశోక్‌లు అందుకున్నారు. సభ్యత్వ నమోదుకు సహకరించిన అప్పటి జిల్లా పరిషత్ సీఈవో, ప్రస్తుత గృహ నిర్మాణశాఖ పీడీ ఎన్‌వీవీ సత్యనారాయణ, సంస్థ కార్యదర్శి కె.శివకుమార్, కార్యవర్గ సభ్యులు ఎస్.వి.ఎం.చంద్రశేఖర్‌లు గవర్నర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా 2017-18లో అత్యుత్తమ జిల్లా శాఖలకు పురస్కారం ప్రారంభించినప్పటి నుంచి వరుసగా కాకినాడ జిల్లాశాఖ రాష్ట్రంలో అగ్రగామిగా మొత్తం ఏడుసార్లు పురస్కారం పొందడం గర్వకారణమని రాష్ట్రశాఖ అధ్యక్షుడు, గవర్నర్ అబ్దుల్‌నజీర్ రెడ్‌క్రాస్ జిల్లాశాఖ అధ్యక్షుడు, కలెక్టర్ షాన్‌మోహన్, ఛైర్మన్ వైడీ రామారావు, సభ్యులను అభినందించారు.

ఆంధ్ర సాహిత్య పరిషత్ భవనానికి నిధులు

మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

ఈనాడు కథనానికి స్పందన



మ్యాచింగ్ నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ఉన్నతాధికారులు విడుదల చేసిన జీవో

గాంధీనగర్(కాకినాడ): కాకినాడలో అత్యంత పురాతన, ప్రసిద్ధి చెందిన ఆంధ్ర సాహిత్య పరిషత్, ప్రస్తుత పురావస్తుశాఖ నూతన భవన నిర్మాణానికి ఎట్టకేలకు అడుగులు పడ్డాయి. 'ఈనాడు'లో మంగళవారం 'చరితకు చెదలు' శీర్షికతో అక్కడ పాడైపోతున్న పుస్తకాలు, పురావస్తు శిల్పసంపద, భవన దుస్థితిని వివరిస్తూ కథనం ప్రచురితమైంది. దానికి రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించారు. రాష్ట్రం తరపున నూతన భవన నిర్మాణానికి ఇవ్వాల్సిన రూ.2 కోట్లను మంజూరు చేస్తూ బుధవారం జీవో విడుదల చేశారు. పురావస్తు శాఖ ఏడీ తిమ్మరాజు మాట్లాడుతూ నాలుగంతస్తుల భవన నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు కావాల్సి ఉందన్నారు. జిల్లాకు చెందిన చరిత్ర, సాహితీ ప్రముఖులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

జిల్లా పోలీసులకు వైద్య పరీక్షలు

శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: రాష్ట్ర డీజీపీ, ఏలూరు రేంజ్ ఐజీపీ ఆదేశాల మేరకు ఎస్పీ బిందుమాధవ్ ఆధ్వర్యంలో కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలోని పోలీసు కన్వెన్షన్ హాల్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు మెగా శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. కాకినాడ మెడికవర్ ఆసుపత్రి ల్యాబ్స్, వైద్యుల ద్వారా పోలీసులకు గుండె, కిడ్నీ, లివర్, బీపీ, మధుమేహం తదితర 20 రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ బందోబస్తులు, ఇతర విధులను అవిశ్రాంతంగా నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది, హోంగార్డులు, మినిస్టీరియల్ స్టాఫ్ దీర్ఘకాలిక వ్యాధుల బారినపడకుండా ముందస్తుగా వ్యాధులను గుర్తించి తద్వారా చికిత్స చేయించుకునేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని ఎస్పీ తెలిపారు. ఏఎస్పీలు భాస్కరరావు, శ్రీనివాసరావు, ఎస్‌డీపీవో మనిష్ దేవరాజ్‌పాటిల్, మెడికవర్ ఆసుపత్రి నుంచి డా.వసంతకుమార్, డా.శుభాకర్‌రావు, సెంటర్ హెడ్ డా.అభిలాష్, మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ రుణాలు అందించండి

కాకినాడ నగరం: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు రుణాల పథకం అమలు చేయాలని దళిత సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బచ్చల కామేశ్వరరావు కోరారు. స్థానిక దళిత సత్తా కార్యాలయంలో బుధవారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో ఎస్సీలకు ఒక్క రుణం కూడా మంజూరు చేయలేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ రుణ కార్యాచరణను ప్రకటించిందని గుర్తుచేశారు. రుణాలకు దరఖాస్తులు స్వీకరించి మధ్యలో నిలుపుదల చేశారన్నారు. తక్షణం కార్యాచరణ పూర్తి చేయాలని కామేశ్వరరావు కోరారు.

GSR EDUCATIONAL INSTITUTIONS
School - Junior College - Degree College
Pippara - Tadepalligudem Road
WALK - IN - INTERVIEW
School: Teachers for English, Social
Junior College: Lecturers for English
Degree College: Lecturers for Commerce
Interview Dates: July 11 to July 20
● Freshers can also apply
● Salary Commensurate with Qualification & Experience
Contact Cell No: 95151 53446

కదనానికి అన్నట్లు.. కార్మికులు కదిలెనిట్లు..

కాకినాడ ప్రధాన రహదారిలో భారీ ప్రదర్శన

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, భవన నిర్మాణ, ఆటో, హమాలీ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డుల ఏర్పాటు, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం తదితర పథకాల వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని బుధవారం సమ్మె నిర్వహించారు. కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలో బుధవారం తలపెట్టిన సమ్మె విజయవంతమైంది. కాకినాడ పోర్టులో ఉదయం కార్యకలాపాలు ఆగాయి. బ్యాంకు ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, పలు ప్రైవేట్ రంగ బ్యాంకుల ఉద్యోగులు సుమారు 2500 మందికిపైగా మెయిన్‌రోడ్డులోని యూనియన్ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్‌కు ప్రదర్శనగా సాగారు. బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో ఎస్‌బీఐ, ఇతర ప్రైవేట్ బ్యాంకులు మినహా అన్ని బ్యాంకుల్లోనూ నగదు లావాదేవీలు నిలిచిపోయాయి. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఇఫ్టూ, ఐఎన్‌టీయూసీ, యూటీఎఫ్, రైతుకూలీ సంఘం, అంగన్‌వాడీ, విశ్రాంత పెన్షనర్ల సంఘం, ఆశ వర్కర్లు, బ్యాంకు ఉద్యోగ సంఘాలతోపాటు ఇతర సంఘాల నాయకులు మెయిన్‌రోడ్డు ప్రధాన తపాలా కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు భారీ ప్రదర్శనగా సాగారు. ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఈపీఎఫ్ పెన్షన్ కనీసం 9 వేలు చెల్లించాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని పలు డిమాండ్లు చేస్తూ నినాదాలతో ర్యాలీ సాగింది. ఆర్‌సీపీఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద నిరసన చేపట్టారు. జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపట్టగా, పలు సంస్థల్లో ఉదయం కార్యకలాపాలు నిలిచిపోయాయి. వామపక్షాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ✦

పెద్ద పోస్టాఫీసు నుంచి కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలీలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, కార్మిక సంఘాల ప్రతినిధులు జి.బేబీరాణి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ కార్యనిర్వాహక కార్యదర్శి తాళ్లూరి రాజు, ఉద్యోగ జేఏసీ మాజీ జిల్లా ఛైర్మన్ ఆచంట రామారాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వెరికోస్ వెయిన్స్ (సిరల వాపు) ఫైల్స్ & ఫిస్టులా సమస్యలకు
మొట్టమొదటిసారిగా
అత్యాధునికమైన లేజర్ చికిత్స

ఎటువంటి కోత లేకుండా లేజర్ చికిత్స
Dr. Nitin Rimmalapudi, M.S.
Laser & Laparoscopic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం
APEX HOSPITALS
LASER CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

(c) eenadu

అమ్మవారికి ప్రత్యేక పూజలు

తుని గ్రామీణం: తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానంలో ఆషాఢమాస ఉత్సవాల నేపథ్యంలో యానం ఎస్పీ వినీష్ చంద్ర బుధవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం ప్రాంగణం ప్రకృతిశోభతో అలరిస్తుందని ఆలయాభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకొన్నారు. డీసీ విశ్వనాథరాజు, సిబ్బంది ఉన్నారు.

లోవలో పూజలు చేస్తున్న యానాం ఎస్పీ వినీష్‌చంద్ర

నమస్తే జపాన్..

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో జపాన్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి నూతన ఆలోచనలు చేస్తూ వాటిని ప్రయోగాలుగా మలిస్తేనే సార్థకత అని అన్నారు. జపాన్ దేశ విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలంకరణతోనూ, నృత్యాలతోనూ అలరించారు. జపాన్‌కు చెందిన టాకాకో ఆమామురా, జపాన్ ఇండియా ప్రతినిధి ప్రియాంక సర్కార్, జపాన్ విద్యార్థులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గండేపల్లి

భారీ యంత్రం.. భలే విచిత్రం

జాతీయ రహదారిపై వెళ్లే రోజు భారీ నుంచి అతి భారీ వాహనాలు విజయవాడ వైపు, విశాఖపట్నం వైపు భారీ యంత్రాలను తీసుకెళుతుంటాయి. వాటిని వాహనదారులు, ప్రయాణికులు ఆసక్తిగా తిలకిస్తారు. బుధవారం విజయవాడ వైపు నుంచి విశాఖపట్నం వైపుగా ట్రాలీపై మూడు భారీ యంత్రాలను తీసుకెళ్లారు. గండేపల్లి మండలం తాళ్లూరులో ప్రయాణికులు వాటిని ఆసక్తిగా తిలకించారు. - న్యూస్‌టుడే, గండేపల్లి

రూ.లక్ష బిల్.. గుండె గుబేలు

రాజోలు మండలం పొదలాడకు చెందిన ధనలక్ష్మి కిరాణా మర్చంట్స్ దుకాణానికి గత నెలకు చెందిన విద్యుత్తు బిల్ రూ.1,01,603 వచ్చిందని యజమాని కోటిపల్లి ధనబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా సగటు రూ.2,483గా మాత్రమే ఉందన్నారు. ఈసారి ఇంత మొత్తంలో బిల్ రావడంపై విద్యుత్తు శాఖ అధికారులను సంప్రదించారు. దీనిపై ఆ శాఖ ఏఈ మనోజ్ఞను వివరణ కోరగా ఆ దుకాణానికి కొత్తగా స్మార్ట్‌మీటర్ బిగించడంతో పాత మీటర్‌లోని రీడింగ్ కూడా కలిసిపోయి అధిక మొత్తంలో వచ్చిందన్నారు. దీన్ని సరిచేశామన్నారు. - న్యూస్‌టుడే, రాజోలు

సత్యదేవుని దర్శించుకున్న సినీహీరో కార్తికేయ

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం సత్యనారాయణ స్వామిని సినీ హీరో, ఆర్ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ బుధవారం దర్శించుకున్నారు. పలువురు భక్తులు ఆయనతో స్వీయ చిత్రాలు తీసుకున్నారు.

ఇళ్లు ఖాళీ చేస్తున్న కుమ్మరిలోవ కాలనీవాసులు

● ముమ్మరంగా కొండ తొలగింపు పనులు

తుని గ్రామీణం: పోలవరం కాలువ నిర్మాణంలో తొలగించనున్న కుమ్మరిలోవ కాలనీవాసులకు రెండు దశాబ్దాల అనంతరం ప్రభుత్వపరంగా అందించాల్సిన పరిహారం అందడంతోపాటు ఇళ్లస్థలాలు కేటాయించడంతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. కాలనీ పరిధిలో ఉన్న కొండపై పోలవరం కాలువ నిర్మాణ పనుల్లో భాగంగా బుధవారం నుంచి కొండను తొలిచేందుకు బాంబులు ఏర్పాటు చేయడంతో వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని ఆ దిశగా అరకొరగా నివాసం ఉంటున్న వారిని సైతం ఈ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

గోదావరి కళాక్షేత్రం పేరు పునరుద్ధరణపై భాజపా హర్షం

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: నగరంలోని కుళాయిచెరువు ఆవరణ(వివేకానంద పార్కు ప్రాంగణం)లోని రూ.20 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు వెచ్చించి నిర్మాణం చేసిన గోదావరి కళాక్షేత్రం పేరును గత ప్రభుత్వ హయాంలో మార్చారని, తిరిగి గోదావరి కళాక్షేత్రం పేరును పునరుద్ధరిస్తూ కలెక్టర్, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ఛైర్మన్ షాన్‌మోహన్, నగర కమిషనర్ నిర్ణయం తీసుకోవడంపై భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర నిధులతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కళాక్షేత్రానికి నగరానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు పెట్టాలని తమ పార్టీ నాయకులు, ప్రజలు సూచించారన్నారు. కానీ నాటి వైకాపా నాయకులు ప్రజాభిప్రాయం పక్కనపెట్టి తమ పార్టీ నాయకుడి పేరు పెట్టారన్నారు.

సన్మార్గంలో నడిపించేది గురువు మాత్రమే

మండపేట: సన్మార్గంలో నడిపించేది గురువు మాత్రమేనని అనపర్తికి చెందిన శ్రీరామాయణ రత్న శ్రీరామ చంద్రశేఖరస్వామి చెప్పారు. తాపేశ్వరంలోని విశ్వసంతోషి పిరమిడ్ ధ్యాన ఆశ్రమం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా ధ్యానజ్ఞాన యజ్ఞం రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా తొలిరోజు గురువుల అనుగ్రహాన్ని ఎలా పొందాలి, సాధన ఎలా చేయాలనే అంశాలపై ఆయన మాట్లాడారు. పిరమిడ్ సొసైటీ స్పిర్చువల్ మూవ్‌మెంట్ (పీఎస్ఎస్ఎం) జిల్లా అధ్యక్షుడు నల్లమిల్లి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ధ్యానంతో కలిగిన ఆనందాన్ని అందరికీ పంచాలన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి ధ్యాన సాధకులు విచ్చేశారు. సాయంత్రం వరకు ధ్యాన విద్యార్థి, సంగీత ధ్యానం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to In and Out Gates at Bus Station, Kakinada, Kakinada District. 2. Renovation of Inspection Pit at Bus Depot, Amalapuram, Dr.B.R.A.Konaseema District. 3. Providing Extension to the existing Parcel Office (Dispatch Unit) of size 30'x21' in new Bus Station at Eluru, Eluru District, 4. Providing Cement Concrete Pavement to the yard in between I & II Depot Gates in Bus Station at Nellore, SPSR Nellore District, 5. Construction of Basement walls and raising of flooring in Bus Body repair shed -2 of 60'x40' size in ZWS, Nellore, SPSR Nellore District, 6. Repairs and Improvements to the Bus Station Building at Pamidi in Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.07.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 28.07.2025, 4.00 PM. Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 08/CCE/APSRTC/2025-26, Dt. 08-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 12-7-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

HEALTH & CARE

RHEUMATOLOGY
రుమటాలజిస్ట్
ఫోన్: 94929 41177
ఫోన్: 0884 2383366

PROFESSIONAL SERVICES

ASTROLOGY

REAL ESTATE
PLOT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
RAJAMAHENDRAVARAM RURAL

JOBS
Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.
Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.

గమనిక

EENADU for Advertisement Contact: 8008597607

అడుగంటుతున్న జలాలు.. ఆందోళనలో అన్నదాతలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: వరుణుడు ముఖం చాటేయడంతో ఏలేశ్వరం పరిధిలోని ఏలేరు ప్రాజెక్టులో అంతంతమాత్రం జలాలే ఉన్నాయి. నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షపాతం నమోదు కాకపోవడంతో రిజర్వాయర్‌లో ఎర్ర నీరు చేరలేదు. ఏలేరులో సగం కంటే తక్కువ జలాలు ఉండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. రానున్న రోజుల్లో పడే అవకాశం ఉందని భావిస్తున్నా ప్రస్తుత జలాలను ఎలా సర్దుబాటు చేయాలని తర్జనభర్జన పడుతున్నారు. విశాఖ పారిశ్రామిక అవసరాలు గట్టెక్కే మార్గాలు మూసుకుపోతాయి. వానలు పడకపోతే మెట్టకు గడ్డు రోజులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కొద్దిపాటి నీటితో ఏలేశ్వరంలోని ఏలేరు ప్రాజెక్ట్

సాగుపై అనిశ్చితి

మెట్ట అవసరాలను తీర్చే ఏలేరు పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 86.56 మీటర్లకు 24.11 టీఎంసీలు. ప్రాజెక్టులో బుధవారం 77.49 మీటర్ల స్థాయిలో కేవలం 10.70 టీఎంసీల జలాలే ఉన్నాయి. పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలోని 53 వేల ఎకరాల్లో ఖరీఫ్ సాగు ఇప్పటికే ప్రారంభమైంది. ప్రస్తుతం ఉన్న 10 టీఎంసీల్లో ఆరు టీఎంసీలను నిబంధనల మేరకు కనిష్ఠ స్థాయి నిల్వలుగా ప్రాజెక్టులో ఉంచాలి. మిగతా నాలుగు టీఎంసీల నుంచే సాగుకు, విశాఖ నగరానికి తాగు, పారిశ్రామిక అవసరాలకు అందించాలి. ఒక టీఎంసీ నీరు పది వేల ఎకరాలకు సరిపోతుంది. ఈ క్రమంలో 4 టీఎంసీల జలాలను వ్యవసాయం, విశాఖకు ఎలా సర్దుబాటు చేయాలనే ఆందోళన అధికారుల్లో ఉంది. ప్రస్తుతం సాగుకు 300 క్యూసెక్కుల వంతున, ఎడమ కాలువ నుంచి విశాఖకు 150 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా కాలువలు..

ఏలేశ్వరం నుంచి మెట్టకు సాగు నీరు అందించే కాలువలు సుమారు 30 కి.మీ. పరిధిలో విస్తరించి ఉన్నాయి. అవన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. వంతులవారీ విధానంలో ప్రాజెక్ట్ నుంచి విడుదల చేసే నీరు నిర్ధారిత ఆయకట్టుకు చేరకపోవడమే రైతులకు ప్రధాన సమస్యగా మారింది. ఆధునికీకరణకు నోచుకోక కాలువలు ఇప్పటికే అధ్వానంగా ఉన్నాయి. మరోవైపు ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వేస్తుండడంతో ఎక్కడికక్కడ గుంతలు పడ్డాయి.

ఇబ్బందుల్లేకుండా చర్యలు..

ఏలేరు ఆధారిత రైతుకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా నీటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న 10.70 టీఎంసీల జలాలతో మేలే. ఈ సీజన్‌లో వర్షాలు కురుస్తాయి. గతేడాది సెప్టెంబర్‌లో ఏలేరుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరింది. ఇకపై కురిసే వర్షాలతో ప్రాజెక్ట్‌కు పూర్తి స్థాయిలో నీరు చేరుతుంది. ఖరీఫ్ రైతుకు సమృద్ధిగా నీటిని అందించేందుకు శాఖ కృషి చేస్తోంది.

- శేషగిరి, ఏఈ, జలవనరుల శాఖ, ఏలేశ్వరం

న్యాయమూర్తి బదిలీ

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లాలో పలువురు జిల్లా న్యాయమూర్తులను బదిలీ చేస్తూ హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ నాలుగో జిల్లా అదనపు న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఎం.హరినారాయణను విశాఖ జిల్లా చోడవరం 9వ అదనపు జిల్లా న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

ప్రత్తిపాడు మినర్వా వద్ద ప్రమాదానికి గురైన కారు

ఏలేశ్వరం కమిషనర్‌కు తప్పిన ప్రమాదం

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో జాతీయ రహదారిపై మినర్వా విద్యాసంస్థల వద్ద ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కారు ప్రమాదానికి గురైంది. కమిషనర్ సత్యనారాయణ ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో విభాగిని (డివైడర్) పైకి వెళ్లింది. ఈ ఘటనలో కమిషనర్, చోదకుడు సురక్షితంగా బయటపడ్డారు. కేసు నమోదు కాలేదు.

ఆర్టీసీ డిపోలో విచారణ

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ ఆర్టీసీ డిపోలోని ఓ మహిళా కండక్టర్‌ను ఓ అధికారి లైంగికంగా వేధిస్తున్నారనే ఆరోపణపై విజయనగరానికి చెందిన విచారణాధికారి పాశా లమ్మ బుధవారం విచారణ చేపట్టారు. ఎవరో కొందరు వ్యక్తులు కావాలని ఆకాశ రామన్న పేరుతో విజయవాడలోని ప్రధాన కార్యాలయానికి ఉత్తరం పంపారని, ఇది వాస్తవం కాదని సిబ్బందిలో చర్చ సాగుతోంది. జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.శ్రీనివాసరావును వివరణ కోరగా ఏ మహిళా కండక్టరూ ఫిర్యాదు చేయలేదన్నారు. విచారణ పూర్తయ్యాక నిజానిజాలు వెల్లడిస్తామని తెలిపారు.

ప్రమాదకర కూడళ్లలో రక్షణ చర్యలకు కార్యాచరణ

గండేపల్లి, న్యూస్‌టుడే: ఎన్‌హెచ్‌పై ప్రమాదకర కూడళ్ల వద్ద రక్షణ చర్యలు చేపట్టేందుకు పరిశీలిస్తున్నట్లు జిల్లా ట్రాఫిక్ రికార్డు బ్యూరో (డీటీఆర్‌బి) గౌరీ శంకర్ అన్నారు. గండేపల్లి మండలం మురారి నుంచి నీలాద్రిరావుపేట వరకూ ఉన్న 15 ప్రమాదకర కూడళ్లను బుధవారం వారు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రమాదకర కూడళ్ల వద్ద విద్యుత్తు లైట్లు, అప్రోచ్ రోడ్లు, భారీకేడ్ల ఏర్పాటుకు పరిశీలించామన్నారు. పెద్దాపురం ఆర్టీవో ప్రసాద్ మాట్లాడుతూ.. వాహనాల వేగం నియంత్రణ, ప్రమాదాల నివారణకు చర్యల్లో భాగంగా పరిశీలిస్తున్నామన్నారు. ఎస్సై శివనాగబాబు మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌పై వర్షాకాలంలో విద్యుత్తు దీపాలు సక్రమంగా వెలగకపోవడం, కూడళ్ల వద్ద రోడ్డు మధ్యలో వాహనాలు దాటేందుకు తగినంత స్థలం లేకపోవడం, బ్లింకర్లు ఏర్పాటు చేయకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. సమస్యలను డీటీఆర్‌బీ, ఆర్టీవోలకు నివేదించామన్నారు.

అక్రమంగా 1,500 లీటర్ల డీజిల్ రవాణా

బిక్కవోలు, న్యూస్‌టుడే: ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 1,500 లీటర్ల డీజిల్‌ను బుధవారం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. లారీ కంటైనర్‌లో డీజిల్ తరలిస్తుండగా బిక్కవోలులో కొందరికి అనుమానం వచ్చి పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. లీటరు రూ.96 చొప్పున 1,500 లీటర్లను రూ.1,44,000 కొనుగోలు చేసినట్లు కాకినాడ జిల్లా బెండపూడిలోని ఓ సంస్థ పేరుతో బిల్లు చూపిస్తున్నారు. ఆ సంస్థ నిర్వాహకులకు ఫోన్ చేసి ఆరా తీయగా తమకు సంబంధం లేదని చెప్పినట్లు సమాచారం. ఎక్కడి నుంచి తరలిస్తున్నారు, అనుమతులు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు.

యానాం నుంచి రవాణా..!

స్థానికంగా పోలిస్తే యానాంలో లీటరు డీజిల్ రూ.12 తక్కువకే లభిస్తుంది. దీంతో కొంతమంది అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇటీవల అనపర్తి మండలం కుతుకులూరులో పట్టుకున్నారు. ఈ క్రమంలో స్థానిక బంకు యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కించడంపై పలువురు విమర్శిస్తున్నారు.

సిద్ధివినాయక.. వరప్రదాయక

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి సిద్ధివినాయకుడిని బుధవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ రుసుముల ద్వారా స్వామివారికి రూ.1,39,063 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

ఏడాది పాలనలో ఒరిగిందేమీ లేదు: దాడిశెట్టి

సామర్లకోట, న్యూస్‌టుడే: సంవత్సర కాలం కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమి లేదని వైకాపా జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ఎద్దేవా చేశారు. బుధవారం సామర్లకోట పట్టణంలోని దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ వైకాపా నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాజా, కాకినాడ పార్లమెంటరీ మాజీ పరిశీలకులు సూర్యనారాయణ రాజు, రాష్ట్ర యువత అధ్యక్షుడు జక్కంపూడి రాజా హాజరయ్యారు. దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కూటమి ప్రభుత్వం బూటకపు రాజకీయం చేస్తోందన్నారు. పాలనపై ప్రశ్నిస్తే అసంబద్ధమైన సమాధానాలు చెబుతూ తప్పించుకుని తిరుగుతున్నారన్నారు. మైనింగ్ తవ్వకాలను వారం రోజుల్లో ఆపాలని పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తమ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపించారు.

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు రాజా, వేదికపై నాయకులు

అనాథలకు అండగా పవన్‌కల్యాణ్

పిఠాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అండగా నిలుస్తున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లో ఇటీవల గుర్తించి పిల్లలకు ప్రతినెలా అందించే రూ.5వేలను మర్రెడ్డి అందజేశారు. 46 మందికి నెలకు రూ.5వేలు వంతున రూ.2,30,000 అందిస్తున్నామన్నారు. పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ప్రకారం గత మూడు నెలలుగా ఆయనకు వచ్చే గౌరవ వేతనాన్ని వీరికి కేటాయిస్తున్నారన్నారు. ఆయన శాసన సభ్యుడిగా ఉన్నంతకాలం ఆ సహాయం అందుతూనే ఉంటుందన్నారు. నాయకులు మురాలశెట్టి సునీల్‌కుమార్, వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఉటా నానిబాబు, పెంకే జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న జనసేన ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్

31 వరకు హజ్‌యాత్రకు దరఖాస్తుల స్వీకరణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: హజ్ యాత్ర-2026కు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మెల్లిమి సునీల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. హజ్ యాత్రికులు hajcommitte.gov.in, haj suvidha మొబైల్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హజ్ యాత్రలో పాల్గొనేవారికి విధిగా అంతర్జాతీయ పాస్‌పోర్టు ఉండాలన్నారు. మరణం, అత్యంత అత్యవసరం మినహా ఎవరైనా యాత్రను రద్దు చేసుకుంటే జరిమానా తప్పదని స్పష్టం చేశారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	24,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	102-00
రిటైల్ లైవ్	124-00
డ్రెస్డ్	180-00
స్కిన్‌లెస్	205-00

వైకాపా ఫ్లెక్సీ కడుతుండగా విద్యుదాఘాతం

పార్టీ పట్టణాధ్యక్షుడితో పాటు మరొకరికి గాయాలు

సామర్లకోట, న్యూస్‌టుడే: వైకాపా నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశానికి వస్తున్న నాయకులకు స్వాగతం పలికేందుకు ఫ్లెక్సీలు కడుతూ ఆ పార్టీకి చెందిన ఇద్దరు విద్యుదాఘాతానికి గురై గాయపడ్డారు. బుధవారం కాకినాడ జిల్లా పెద్దాపురం రోడ్డులోని పూర్ణ కల్యాణ మండపం వద్ద పట్టణ వైకాపా అధ్యక్షుడు పాగా సురేష్‌కుమార్, కార్యకర్త రాజు.. వైకాపా జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్, జక్కంపూడి రాజా ఫొటోలతో కూడిన భారీ ఫ్లెక్సీని కల్యాణ మండపం ఎదురుగా ఉన్న ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద కడుతున్నారు. ఇంతలో ఈదురు గాలులు వీయడంతో 11 కేవీ విద్యుత్తు తీగలు ఫ్లెక్సీను తాకడంతో విద్యుదాఘాతం సంభవించింది. దీంతో వారు తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితికి చేరడంతో తోటి వారు సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ అచ్చంపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు అన్నారు. ఈ ప్రమాదంపై ఎటువంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేష్‌కుమార్

చరవాణి కొనలేదని.. ఇంట్లోంచి వెళ్లిపోయిన బాలుడు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఫోన్ కొనివ్వలేదని అలిగి వెళ్లిన బాలుడు కనిపించడం లేదని ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు అందింది. ఎస్సై లక్ష్మీకాంతం కథనం ప్రకారం.. ధర్మవరంలోని సీతంపేటకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బద్దిరెడ్డి విజయ్‌కుమార్ గత నెల 26న స్కూలుకు వెళ్లి వచ్చాక ఫోన్ కొనమని మారాం చేశాడు. అందుకు నిరాకరించడంతో అలిగి ఇంట్లోంచి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు చుట్టుపక్కల గ్రామాల్లోనూ, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. తండ్రి సూరిబాబు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

పెద్దాపురం, న్యూస్‌టుడే: మనస్తాపంతో పెద్దాపురం పట్టణంలోని వరహాలయ్యపేటకు చెందిన వీర సాయి(30) బుధవారం ఇంట్లో పంకాకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన సాయి ఫొటోగ్రఫీ పనులు చేస్తుంటాడు. అతని భార్య సుజీ పట్టణంలోని ఓ దుస్తుల దుకాణంలో పనిచేస్తున్నారు. వీరికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో గత కొన్నాళ్లుగా భార్య, భర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. బుధవారం సాయి స్నేహితులు వచ్చి అతను ఉంటున్న ఇంటి తలుపులు కొట్టగా ఎంతకీ తీయకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి తలుపులు తెరవగా పంకాకు వేలాడుతూ కనిపించడంతో చికిత్స నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మౌనిక తెలిపారు.

వీర సాయి (పాతచిత్రం)

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

లెక్క చెప్పారు కుప్పకూలారు

విధుల్లోనే ఉపాధ్యాయుడి మృతితో విషాదం

గోకవరం: ఒక పక్క ఛాతిలో నొప్పితో అస్వస్థతకు గురవుతున్న ఆ ఉపాధ్యాయుడు బోర్డుపై మొదలుపెట్టిన లెక్కను మాత్రం మధ్యలో ఆపలేదు. లెక్క పూర్తయిన తరువాత విద్యార్థులను ఎక్కించుకోమని సైగ చేసి చెప్పి ఒక్కసారిగా కుప్పకూలారు. ఇది తెలిసి హుటాహుటిన తోటి ఉపాధ్యాయులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వివరాలివీ.. తూర్పు గోదావరి జిల్లా గోకవరానికి చెందిన బొమ్మగంటి నాగభూషణం (56) తంటికొండ జడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. యధావిధిగా బుధవారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఆయన తొమ్మిదో తరగతి విద్యార్థులకు లెక్కలను బోధించడం ప్రారంభించారు. బోర్డుపై లెక్కను చేస్తూ ఛాతీలో నొప్పి రావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అయినా లెక్కను పూర్తి చేసి విద్యార్థులను ఎక్కించుకోమని సైగలతో చెప్పి పక్కనే ఉన్న కిటికీ ఊచలను పట్టుకోబోయి ఒక్కసారిగా కుప్పకూలారు. వెంటనే సహచర ఉపాధ్యాయులు ఆయనను ఆటోపై ఎక్కించుకొని మార్గమధ్యలో అంబులెన్స్‌లోకి మార్చి గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే పల్స్ పడిపోవడంతో గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సరిగ్గా నెల రోజుల కిందట జూన్ 9న రంపయర్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి తమ పాఠశాలకు బదిలీపై వచ్చారని తోటి ఉపాధ్యాయులు చెబుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకూడదని ఏనాడు సెలవు పెట్టకుండా తరగతులకు హాజరవుతారన్నారు. నీరసాన్ని సైతం లెక్క చేయకుండా విద్యార్థులకు లెక్కలను బోధించారన్నారు. ఆయన మృతితో మండలంలో తీవ్ర విషాదం నెలకొంది.

నాగభూషణం (పాత చిత్రం)

ఇటీవల కుమార్తె వివాహం చేసి..

ఆయనకు భార్యతో పాటు బీటెక్ పూర్తి చేసిన కుమారుడు, సీఏ పూర్తి చేసిన కుమార్తె ఉన్నారు. ఈ ఏడాది జూన్ 5న కుమార్తె వివాహాన్ని జరిపించారు. ఇంతలో ఈ ఘటనతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాటా- 22, 24, వంకాయలు- 38, 40, 44, 50, బెండకాయలు- 34, పచ్చిమిర్చి- 60, 68, కాకరకాయ- 40, బీర- 40, 48, క్యాబేజీ- 30, క్యారెట్- 36, దొండకాయలు- 40, 46, బంగాళాదుంపలు- 20, 23, ఉల్లి- 23, 29, గోరుచిక్కుడు- 40, దోసకాయలు- 14, చిక్కుడు- 60, చేమదుంపలు- 40, బీట్‌రూట్- 34, కీరదోస- 40, బీన్స్‌కాయలు- 100, అల్లం- 50, క్యాప్సికం- 80, బొబ్బర్లు- 30, చిలకడదుంపలు- 36, ఒకటి పొట్లకాయ- ఆనపకాయ- 13, 20, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 7, 8, 9, మునగకాడ- 8, 10, మామిడికాయ- 10, 12, నిమ్మకాయలు(డజన్)- 24, 36.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్- తమ్ముడు, జురాసిక్ వరల్డ్ రీబర్త్, కన్నప్ప, కుబేర, మార్గన్, దేవి మల్టీప్లెక్స్ 4(స్క్రీన్- తమ్ముడు, కన్నప్ప, మార్గన్, 3బీహెచ్‌కే, లక్ష్మీ- తమ్ముడు, సత్యగౌరి- జురాసిక్ వరల్డ్ రీబర్త్, తిరుమల - తమ్ముడు, సినీపోలిస్ 1- కుబేర, సినీపోలిస్ 2- కుమారి 21ఎఫ్, శ్రీప్రియ - జురాసిక్ వరల్డ్ రీబర్త్, పద్మప్రియ- తమ్ముడు, సూర్య1(వాకలపూడి) - జురాసిక్ వరల్డ్ రీబర్త్, సూర్య 2 - తమ్ముడు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
సాంబమూర్తినగర్ : 91548 46719
మసీదుసెంటర్ : 91541 18210
గాంధీనగర్ : 80085 74159
బాలాజీచెరువు : 80085 74154
కాకినాడ నగరం : 80085 74157
ఉ. 10 - మ. 1

వెలిగిన విద్యుత్తు దీపాలు

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ డెయిరీఫారం వెళ్లే ప్రధాన రహదారిలో పలు విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో చీకట్లు అలుముకున్నాయి. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, రహదారిలో పశువులు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నామని వాపోతున్నారు. దీనిపై ఈ నెల 5న 'ఈనాడు'లో అలుముకున్న చీకట్లు.. శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

ఫ్యూజ్‌బాక్స్‌కు మూత అమర్చారు..

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ నగరంలోని పల్లంరాజునగర్‌లోని ఓ పార్కు వద్ద రహదారి పక్కన విద్యుత్తు స్తంభానికి అమర్చిన ఫ్యూజ్‌బాక్స్ మూతలేకపోవడం ప్రమాదకరంగా మారింది. చేతికి అందే ఎత్తులో ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. పక్కనే పార్కు ఉండటంతో ఆ రహదారి గుండా అనేక మంది రాకపోకలు సాగిస్తున్నారు. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 7న తాకితే ప్రమాదమే.. శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

పిచ్చిమొక్కలు తొలగించారు..

సాంబమూర్తినగర్: నగరంలోని శశికాంత్‌నగర్, సురేష్‌నగర్, దుమ్ములపేట బైపాస్ రహదారుల్లో డివైడర్ల వద్ద రెండేళ్ల క్రితం మొక్కలు నాటారు. సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో కొద్దికాలానికే నాటిన మొక్కలు పశువులకు ఆహారంగా మారాయి. మరికొన్ని నీరులేక ఎండిపోయాయి. ప్రస్తుతం ఆ విభాగినుల వద్ద పిచ్చిమొక్కలు పెరిగి కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి. దీనిపై ఈ నెల 8న 'పచ్చదనం పోయే.. పిచ్చిమొక్కలు పెరిగే..' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. సిబ్బందితో విభాగినుల వద్ద పిచ్చిమొక్కలు తొలగించారు.

పాఠశాల.. పండగ వేళ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: విద్యాశాఖ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్(పీటీఎం) 2.0 కార్యక్రమం గురువారం జరగనుంది. ఇందుకు సంబంధించి నగర పరిధిలోని ఆయా పాఠశాలల్లో ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తారు. తొలుత పాఠశాల యాజమాన్య కమిటీల సమావేశం నిర్వహిస్తారు. అందులో పాఠశాల ప్రగతి, విద్యార్థుల చదువులు, ఉపాధ్యాయుల పని తీరు తదితర అంశాలపై సమీక్షిస్తారు. కావాల్సిన అవసరాలపై తీర్మానాలు చేస్తారు. విద్యార్థులకు సంబంధించి పూర్తి సమాచారంతో కూడిన ప్రోగ్రెస్ కార్డులను సమావేశంలోనే పంపిణీ చేస్తారు. ఇందులో విద్యార్థి చదువుకు సంబంధించిన వివరాలతోపాటు మిగతా అన్ని విషయాలు పొందుపరిచారు. మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. తదుపరి పిల్లలతో కలిసి పాఠశాలల్లోనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలు చేస్తారు.

గొడారిగుంట నగరపాలక సంస్థ పాఠశాలలో మెగా పీటీఎంకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

మధ్యాహ్నం నుంచి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. పిల్లల్లో దాగిన కళాత్మక నైపుణ్యాలు వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడనున్నాయి. మెగా పీటీఎంను ఒక పండగలా జరపనున్నారు. ఇందు కోసం పాఠశాలలకు మంజూరైన నిర్వహణ గ్రాంటు నుంచి 20 శాతం నిధులు ఖర్చు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చారు. ఇప్పటికే పాఠశాలలను అందంగా అలంకరించారు. పాఠశాల ముఖద్వారం వద్ద స్వాగత ద్వారాలు, సమావేశాలకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి పిల్లలు నూతనంగా అందించిన ఏకరూప దుస్తులు, బూట్లు ధరించి రావాలని ఆదేశాలిచ్చారు. ఇటీవలే పిల్లలందరికీ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను అందించారు. అందులో పాఠ్య, రాత పుస్తకాలతోపాటు నిఘంటువులు, బూట్లు, ఏకరూప దుస్తులు, తదితర వస్తువులున్నాయి. దాంతో ఇప్పటికే పిల్లలు తమకు అందించిన ఏకరూప దుస్తులను కుట్టించుకుని సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎంఈవోలు సీహెచ్ రవి, సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మెగా పీటీఎంను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడేలా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుంటున్నట్లు వివరించారు. దాతలను భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక డెయిరీ ఫారం ఉపకేంద్రం పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రెవెన్యూకాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదన్నారు. ● స్థానిక ప్రతాప్‌నగర్ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మెహర్‌నగర్, ద్వారకానగర్, మధురానగర్, నరసన్ననగర్, రమణయ్యపేట ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

న్యాయవాదులకు ఉచితంగా కంటి పరీక్షలు



మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ బార్ అసోసియేషన్‌లో అధ్యక్షకార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు(చంటి) ఆధ్వర్యంలో శ్రీసూర్య ఐ కేర్ వారు న్యాయవాదులకు ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 180 మంది న్యాయవాదులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కంటి వైద్యనిపుణులు కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీసూర్య ఐ కేర్ ఎండీ తారకరామప్రసాద్, డైరెక్టర్ కసిలింక సూరిబాబు, ఆర్ఎంసీ మాజీ కంటి వైద్యనిపుణుడు డా.సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దుచేసేవరకు పోరాటం

కలెక్టరేట్ వద్ద మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నాయకుడు రాజు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. బుధవారం కాకినాడలోని పెద్ద పోస్టాఫీసు నుంచి వందలాది మంది కార్మికులు కలెక్టరేట్‌కు చేరుకుని నిరసన తెలిపారు. రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో బేబీ రాణి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రాజు, రామరాయుడు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రధాని మోదీని అనుసరిస్తూ పని గంటలను 10కి పెంచిందన్నారు. తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. ఉద్యోగ జేఏసీ జిల్లా మాజీ ఛైర్మన్ ఆశీర్వాదం, కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు గొడుగు సత్యనారాయణ, వల్లూరి రాజబాబు, చివుకుల వెంకటరావు, వీరభద్రస్వామి, ఆదినారాయణమూర్తి పాల్గొన్నారు.

మెకానికల్ డిపోలో..

సాంబమూర్తినగర్: సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో కాకినాడ పోర్టు మెకానికల్ డిపోలోని ఉద్యోగులు, కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సంఘ్ కాకినాడ బ్రాంచి ఛైర్మన్ సత్యనారాయణ, వర్కింగ్ ఛైర్మన్ శ్రీనివాసరావు, కార్యదర్శి భీములరెడ్డి, రాఘవ, ఈఏ నాయుడు, రామ్‌గోపాల్, సభ్యులు లోవప్రసాద్, సతష్, రవిచంద్ర, వర్మ, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద నాయకులు, ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.

కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న భీములరెడ్డి

కాకినాడ డిపో గ్యారేజ్ గేటు వద్ద నినదిస్తున్న కార్మికులు

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యతని, దానిని విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని నారాయణ పాఠశాలల ఏజీఎం రాఘవేంద్రరావు అన్నారు. అంతర్జాతీయ వనమహోత్సవం సందర్భంగా రామారావుపేట నారాయణ ఈటెక్నో అండ్ ఒలింపియాడ్ పాఠశాల ప్రిన్సిపల్ షర్మిల ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం భారీ ర్యాలీ చేశారు. రామారావుపేట నుంచి జిల్లా పరిషత్ కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. కోఆర్డినేటర్ సుంకర మూర్తి, ఎస్ఎస్‌టీ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న నిర్వాహకులు

ఎన్నికల విధుల్లో బీఎల్వోల పాత్ర కీలకం

కాకినాడ కలెక్టరేట్: ఎన్నికల విధుల్లో బూత్ స్థాయి అధికారుల(బీఎల్వోల) పాత్ర అత్యంత కీలకమని కాకినాడ ఆర్డీవో, కాకినాడ గ్రామీణ నియోజకవర్గ ఓటు నమోదు అధికారి ఎస్.మల్లిబాబు పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియోజకవర్గంలో బూత్‌స్థాయి అధికారులకు వారం రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్నవారికి ఓటుహక్కు కల్పన, ఓటర్ల జాబితా రూపకల్పన, అభ్యంతరాల స్వీకరణ వంటి అంశాల్లో బూత్‌స్థాయి అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వీటిపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలన్నారు. ఫొటో ఓటరు గుర్తింపుకార్డులను నూరుశాతం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఉప కలెక్టర్ డి.భారతి, తహసీల్దారు, ఉప ఓటు నమోదు అధికారిణి ఎస్ఎల్ఎన్ కుమారి, ఎన్నికల ఉప తహసీల్దారు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే

అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ రమేష్

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలపై ట్రాఫిక్-1 స్టేషన్ పోలీసులు బుధవారం వాహన చోదకులు, పాదచారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో నగరంలోని సినిమా రోడ్డు ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం జారీచేసిన నంబరు ప్లేట్లను మాత్రమే బిగించుకోవాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ చేయవద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారిపై భారీ జరిమానాలు విధిస్తామన్నారు. అనంతరం ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, ఆన్‌లైన్ జాబ్స్, డిజిటల్ అరెస్టులు వంటి అంశాల గురించి చెప్పి, అప్రమత్తంగా ఉండాలన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక శ్రద్ధ

ఎస్పీకి మొక్క ఇస్తున్న నల్లూరి శ్రీనివాస్

జిల్లాలో శాంతిభద్రతల విషయంలో ఎస్పీ బిందుమాధవ్ కనబరుస్తున్న తీరు అభినందనీయమని 36వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి నల్లూరి శ్రీనివాస్ కొనియాడారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన కుటుంబసమేతంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి మొక్కను బహూకరించారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

నోరు తెరిచిన ప్రమాదం..

శాంతినగర్ ఎండోమెంట్స్ కాలనీ రహదారిలో నిజామ్ చికెన్స్ ఎదురుగా రహదారి మధ్యలో మ్యాన్‌హోల్‌పై ఇనుప గ్రిల్ లేక ప్రమాదం నోరు తెరిచినట్లుగా కనిపిస్తోంది. రాత్రి సమయంలో వాహన చోదకులు ఏమాత్రం అజాగ్రత్తగా వెళ్లినా ప్రమాదం బారినపడే ఆస్కారం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

కాలువ పూడుకుపోయింది..

రెవెన్యూ కాలనీ శాంతి నర్సింగ్ హోమ్ రహదారిలో కాలువ చెత్తాచెదారంతో పూడుకుపోయింది. చాలా రోజులుగా కాలువను శుభ్రం చేయడం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

బాక్సు మూత వేలాడుతోంది..

పళ్లంరాజునగర్ ప్రధాన రహదారిలో విద్యుత్తు నియంత్రికకు ఉన్న బాక్సు మూత తెరిచి బయటకు వేలాడుతోంది. రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నామని వాహన చోదకులు వాపోయారు. అధికారులు స్పందించి మూతను బిగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

చెత్త తొలగించరూ..

నగరంలోని గాంధీనగర్ రెడ్‌క్రాస్ వీధి నాగమల్లిచెట్టు దగ్గరలోని మున్సిపల్ కార్పొరేషన్ ఖాళీ స్థలంలో చెత్తాచెదారం పడేయడంతో ఆ ప్రాంతమంతా చెత్తకుప్పలా మారిపోయింది. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వెంటనే తొలగించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గాంధీనగర్

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P. No.644 of 2020 ARC No. 28 of 2020

Between:
Shiram City Union Finance Ltd.,
Kakinada, Rep. by its
Regional Manager Cum G.P.A Holder
Mr. D Rammohan,
Rajahendravaram Zone ... Decree Holder
And
1.Pithala Srinivas
2.Pithala Kamala
3.Pithala Aruna ...J. Dr's 1to 3 Respondent

పై నెంబరు గ్రంథము నందు డిక్రీ బాకీ మరియు ఖర్చులు దర్మిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులు వసూలు చేసుకునే నిమిత్తం 1వ JDR అయిన శ్రీ పీతల శ్రీనివాస్ గారి యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ క్రింది ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టు వారు 25.07.2025 తేదీన శ్రీ కోర్టు వారి ఆవరణలో ఉదయం 10.30 ని॥ల నుండి బహిరంగంగా వేలం నిర్వహించబడునని, కావలసినవారు శ్రీ కోర్టు వారి యెదుట జరుగు వేలం పాటలో పాల్గొని పాడుకోవలసినదిగాను యిందుమూలముగా యావన్మందికి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియువరచటం అయినది. వేలం పాటలో పాల్గొనదలచిన వారు తదుపరి వివరముల కొరకు కాకినాడ 3వ అదనపు జిల్లా కోర్టు మరియు సజారత్ వారి ఆఫీసు సందు సంప్రదించగలరు.

SCHEDULE FILED BY THE DHR

East Godavari District,Kakinada Mandal, Kakinada Sub-District, Kakinada Municipal Corporation Area, Ward No.1, Survey Block No.17,Present Revenue Block No.9, T.S No.711, Kakinada Gandhinagar, Gollapeta an extent of 125.72 Sq. Yds together with House bearing D.No. 9-11-62, Assessment No.1060037716 bounded by:-**East**: Joint Lane for this Property and Property of Nudagala Baburao 53.3 Feet or 16.23 Mts, **West**: House and Site of Mugada Appanna 53.3 Feet or 16.23 Mts , **North**: Road 21.3 Feet or 6.47 Mts,**South**: House bearing D.No. 9-11-62 21.3 Feet or 6.47 Mts,
Within the above boundaries an extent of 125.72 Sq.Yds with all its easementary rights etc.

DHR విలువ : రూ. 20,00,000
అమీనావిలువ : రూ. 25,14,000
మార్కెట్ విలువ : రూ. 42,74,480
JDR విలువ : ఇవ్వలేదు

Kakinada
09.07.2025

G.S.M.N SWAMY, Advocate,
Gandhinagar, Kakinada
PH. 98661 91397 & 70135 11357

అత్యాధునిక డ్రోన్లతో రాత్రివేళ గస్తీ

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్: ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు ఎస్‌డీపీవో పాటిల్ దేవరాజ్ మనీష్ పర్యవేక్షణలో రాత్రి సమయంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డ్రోన్లతో పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. కాకినాడ నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించే దిశగా ఈ డ్రోన్లను వాడుతున్నారు. దేవరాజ్ మాట్లాడుతూ చీకటి వేళలో నిశితంగా పరిశీలించగల హై రిజల్యూషన్‌తో కూడిన నైట్ విజన్ కెమెరాలు, సెర్చ్ లైట్స్, సైరస్, మైక్ సిస్టంతో కూడిన డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. దీంతో ఏ ప్రాంతంలోనైనా అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరించినా, అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే గుర్తించగలమన్నారు.

డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌డీపీవో దేవరాజ్ మనీష్

ప్రసన్నకుమార్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి: పావని

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన నోరును అదుపులో పెట్టుకోకపోతే మహిళల ఆగ్రహం చవిచూడక తప్పదని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని హెచ్చరించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని పావని డిమాండ్ చేశారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నోరుందని మహిళలపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. భారత దేశంలో మహిళలను దేవతల్లా పూజిస్తారన్నారు. అలాంటి మహిళలపై ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు యావత్తు భారతీయ మహిళలనే అవమానించినట్లుగా భావించాలన్నారు. సమాజానికి మంచిచేస్తూ, ప్రజాసేవల్లో ముందుంటున్న ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు దారుణమన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రవర్తనపై మాజీ సీఎం జగన్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లి, చెల్లిని వదిలేసిన జగన్ లక్షణాలనే ఆయన అనుచరులూ పాటిస్తున్నారంటూ పావని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమేనని, వైకాపా హయాంలో మాత్రం వ్యక్తిగత దూషణలకు తెరలేపారని దుయ్యబట్టారు. ప్రజలు చీదరించుకున్నా ఆ పార్టీలో మార్పు రావటంలేదని అన్నారు.

కూటమి పాలనలోనే ప్రజలకు నిశ్చింత: వనమాడి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: గత ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజలు భయంతో బతికారని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. అప్పట్లో కబ్జాలు, రౌడీయిజం, దందాలు పేట్రేగిపోవటంతో తమ ఇళ్లు, స్థలాలు ఉంటాయోలేదోనని భయాందోళనకు గురయ్యారన్నారు. కూటమి పాలన వచ్చాక ప్రజలు హాయిగా, నిశ్చింతగా ఉన్నారన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారం 5, 22వ డివిజన్లలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొండబాబు కూటమి పాలనపై వివరించారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సగానికిపైగా హామీలు నెరవేర్చామని గుర్తుచేశారు. పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి ఎన్నో హామీలు నెరవేర్చామన్నారు. ఇవన్నీ వైకాపాకు కనిపించటంలేదని విమర్శించారు. గత ఐదేళ్లు దోచుకోవటం, దాచుకోవటం తప్ప ప్రజల సమస్యలను వైకాపా పట్టించుకోలేదన్నారు. కనీసం రోడ్లపై గోతులు కూడా పూడ్చలేకపోయిందన్నారు. ఉద్యోగులకు ఏనాడూ ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదన్నారు. సీఎం చంద్రబాబు తన తెలివితేటలతో రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్నారని వివరించారు. ఓ వైపు రాజధాని, పోలవరం పనులు పరుగులు పెట్టిస్తూనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. స్థానిక నాయకులు దేవు జయలక్ష్మి, పిల్ల లక్ష్మీప్రసన్న, వీరంరెడ్డి వెంకటలక్ష్మి, శ్రీనివాస్, తాడి శ్రీను, బత్తుల భవానీ, ఆకేటి రాంబాబు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్: కాకినాడ బాలా త్రిపురసుందరి గుడి సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించిందని రెండో పట్టణ పోలీసులు తెలిపారు. సంబంధించినవారు ఎవరైనా ఉంటే రెండో పట్టణ పోలీసులను సంప్రదించాలన్నారు.

అప్పుల బాధతో ఉరేసుకుని బలవన్మరణం

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్: కాకినాడ గోళీలపేటలో మైలపల్లి సంతోష్(29) అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సంతోష్ సోషల్ వెల్ఫేర్‌లో అటెండరుగా పనిచేస్తున్నాడు. మూడు నెలల కిందట సంతోష్ తండ్రి శ్రీను మృతిచెందారు. అతను చేసిన అప్పులు ఎక్కువవడంతో మనస్తాపం చెంది ఇంటి వద్ద పంచెతో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సత్యదేవి ఫిర్యాదుతో ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భారీ టిప్పర్లు.. భయంగా నగరదారులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని ప్రధాన రహదారులపై నిబంధనలకు విరుద్ధంగా భారీ టిప్పర్లు, లోడు లారీలు యథేచ్ఛగా తిప్పుతున్నారు. కొన్ని రోజులుగా ఇసుక లోడుతో టిప్పర్లు అత్యంత రద్దీగా ఉండే రామారావుపేట సుబ్బయ్యహోటల్ కూడలి మీదుగా కొండయ్యపాలెం కొత్త ఫ్లైవంతెన వైపు రాకపోకలు సాగిస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. సమీపంలో ఐటీఐ ట్రాక్ వెనుక ప్రాంతంలో బైపాస్ రహదారిలో ఇసుక ర్యాంపు ఏర్పాటు చేశారు. ఈ టిప్పర్లు ఇసుకను ఆ ప్రాంతంలో అన్‌లోడ్ చేస్తున్నట్లు సమాచారం. రెండుమూడు రోజులుగా టిప్పర్లు గొడారిగుంట డీమార్ట్ ప్రాంతంలోనూ తిరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం ఉదయం 7 గంటల లోపు, రాత్రి 10 గంటలు దాటిన తరువాత మాత్రమే టిప్పర్లు, భారీ వాహనాలు రాకపోకలు సాగించాల్సిఉందని అధికారులు అంటున్నారు. కొందరు టిప్పర్ల యజమానులు అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ● నిబంధనలకు విరుద్ధంగా నగరంలో జన సంచారం అధికంగా ఉండే ప్రధాన రహదారులు, కూడళ్ల మీదుగా భారీ వాహనాలు తిరుగుతున్నాయి. అతి వేగంగా వెళ్లే టిప్పర్ల కారణంగా ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరని ప్రజలు రవాణా శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు వంటివాటిపై తరచూ జరిమానాలు విధించే అధికారులకు టిప్పర్లు కనిపించడం లేదా.. అని ప్రశ్నిస్తున్నారు.

డీమార్టు ప్రాంతంలో వెళ్తున్న టిప్పర్

నంబరు ప్లేటు లేకుండా తిరుగుతూ..

చర్యలు తీసుకుంటాం..

పోలీసు శాఖ, రవాణా శాఖ సమన్వయంతో నిబంధనలకు విరుద్ధంగా నగరంలో తిరిగే టిప్పర్లను, లోడు లారీలను గుర్తించి జరిమానాలు విధిస్తాం. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లతో బృందం ఏర్పాటు చేసి దీనిపై స్పెషల్ డ్రైవ్ చేపడతాం. వాహనదారులు తప్పనిసరిగా నంబరు ప్లేట్లను అమర్చుకోవాలి. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు భారీ జరిమానాలు విధిస్తాం.

- శివారెడ్డి, ప్రాంతీయ రవాణా అధికారి, కాకినాడ

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

విద్యార్థులకు అభినందన

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట ఏపీఎస్పీ బెటాలియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులను కమాండెంట్ ముద్రగడ నాగేంద్రరావు బుధవారం అభినందించారు. అడిషనల్ కమాండెంట్ దేవానందరావు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పట్టణం మహారాణి కళాశాల ప్రాంతంలో ఉన్న విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ ఈఈ ప్రభాకర్ బుధవారం తెలిపారు. సుధాకాలనీ, బ్యాంకు కాలనీ, యానాదులకాలనీ, కొండయ్యపేట, లలితా నగర్, పద్మనాభకాలనీ, ఏపీ నగర్, సామర్లకోట రోడ్డు, విశాలాక్షి లేఅవుట్, రామారావుపేట, మున్సిపల్ సెంటర్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో, ఆర్డీవో కార్యాలయం, వరహాలయ్యపేట, శోభా థియేటర్, ఆర్టీసీ బస్‌స్టేషన్, మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం కృషి

చెక్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ అన్నారు. బుధవారం పిఠాపురం మండలం కందరాడలో సైతన విష్ణుకి రూ. 59,995, తిప్పన చక్రధరరావుకు రూ.45 వేలు చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్‌లను అందజేశారు. వర్మ మాట్లాడుతూ దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అటువంటి వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

రైల్వే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: రైల్వే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగుల సంఘం నాయకులు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సామర్లకోట రైల్వే స్టేషన్ ఆవరణలో నినాదాలు చేశారు. సంఘ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఎన్‌పీఎస్, యూపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేయాలన్నారు.

పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పురపాలక సంఘ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ కనకారావు పిలుపునిచ్చారు. బుధవారం పిఠాపురం పాదగయ క్షేత్రం వద్దనున్న హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి [illegible] స్వచ్ఛంద సంస్థ కోరిక మేరకు పట్టణానికి చెందిన [illegible] చెక్కా నూకరాజు కుమారులు రూ.లక్ష విరాళం అందజేశారన్నారు.

వైద్య నిపుణుల కొరత.. గర్భిణులకు వెత

పరిశీలన

ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా 9వ తేదీన గర్భిణులకు నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాల్లో గైనకాలజిస్టులు లేక, కేటాయించిన వారు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఈ శిబిరాలకు గర్భిణులు సరిగా హాజరు కావడం లేదు. వచ్చిన వారికి అల్పాహారం, భోజనం అందించే ఏర్పాట్లు లేవు. గర్భిణులను ఆసుపత్రులకు తీసుకురావాల్సిన ఆశ, ఏఎన్ఎంలు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. బుధవారం ఆయా ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలించగా వెలుగు చూసిన విషయాలివి.

ఆసుపత్రి వైద్యులే సేవలు..

గర్భిణిని పరీక్షిస్తున్న వైద్యుడు అమృతరావు

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీలో శిబిరాలకు స్వల్పసంఖ్యలో గర్భిణులు హాజరయ్యారు. ఆశ కార్యకర్తలు సార్వత్రిక సమ్మెలో పాల్గొనడంతో శిబిరానికి హాజరుకాలేదు. ఏఎన్ఎంలు వ్యాక్సినేషన్ శిబిరాలకు వెళ్లారు. దీంతో గర్భిణుల హాజరు తగ్గిపోయింది. గైనకాలజిస్టులు హాజరుకాలేదు. పీహెచ్‌సీ వైద్యులే గర్భిణులకు ఒకవైపు, సాధారణ రోగులకు మరో వైపు వైద్య సేవలు అందించారు. శిబిరాలకు వచ్చిన గర్భిణులకు అల్పాహారం, భోజనం అందించే ఏర్పాట్లు చేయలేదు. వైద్య శిబిరాలకు రాని గర్భిణులను గురువారం వచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. యూపీహెచ్‌సీ పరిధిలో 90 మంది గర్భిణులు ఉండగా 20 మంది వైద్య పరీక్షలకు హాజరయ్యారు. వీరికి డాక్టర్ అమృతరావు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. రక్త పరీక్షలు నిర్వహించారు. హెచ్‌వీ లక్ష్మీరమణ ఆరోగ్యవిద్యను బోధించారు. హైరిస్క్ కేసులను కాకినాడ జీజీహెచ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో 55 మంది గర్భిణులు నమోదుకాగా, 10 మంది మాత్రమే శిబిరానికి వచ్చారు. వీరికి వైద్యాధికారిణి సునీతారెడ్డి వైద్య పరీక్షలు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణాధికారి అబ్దుల్‌బాషా, హెచ్‌వీ రజన్‌బీ పోషకాహార ప్రాధాన్యతను వివరించారు.

30 మందే హాజరు..

పిఠాపురం: పిఠాపురం సీహెచ్‌సీలో 10.30 గంటలకు వైద్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. 30 వార్డుల పరిధిలో 93 మంది గర్భిణులు ఉండగా వైద్య పరీక్షలకు కేవలం 30మంది మాత్రమే హాజరయ్యారు. పిఠాపురం మండలం విరవ, మల్లాం పీహెచ్‌సీతోపాటు, పట్టణంలోని ఇందిరానగర్, మంగాయమ్మరావుపేటలోని యూపీహెచ్‌సీల్లో 40 మంది చొప్పున పరీక్షలకు హాజరయ్యారు. పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల్లో సాధారణ వైద్యులు మాత్రమే గర్భిణులకు వైద్య సేవలు అందిస్తున్నారు. గైనకాలజిస్టులో లేకపోవడంతో గర్భిణులు హాజరుకావడం లేదని తెలుస్తోంది. పిఠాపురం సీహెచ్‌సీ సూపరింటెండెంట్ సుజాతను వివరణ కోరగా త్వరలో మరో ముగ్గురు గైనకాలజిస్టుల పోస్టుల భర్తీ కానున్నట్లు చెప్పారు.

కరప పీహెచ్‌సీలో వేచివున్న గర్భిణులు

కరప: కరప పీహెచ్‌సీ పరిధిలో 57 మంది గర్భిణులు ఉండగా 22 మంది, వేళంగి పీహెచ్‌సీలో 42 మంది గర్భిణులకు గాను 22 మంది హాజరయ్యారు. పీహెచ్‌సీలలో స్కానింగ్ సౌకర్యం లేకపోవడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ. 10 - మ. 1 | పెద్దాపురం: 80085 74198 పిఠాపురం: 80085 65544

సమస్య: కాకినాడ గ్రామీణ చీడిగ గ్రామం ప్రధాన రహదారి పక్కన మురుగుకాలువల పూడిక తీయడం లేదు. -ఎం.గణేష్, చీడిగ

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి బొబ్బిలి గోవిందరాజు దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

సమస్య: పిఠాపురం వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పైపులైన్ లీకేజీతో వృథాగా పోతోంది. - సతీష్, స్థానికుడు

పరిష్కారం: మంచినీటి పర్యవేక్షణాధికారి జనార్దన్‌తో చెప్పగా పైపులైనే మరమ్మతులు చేయించారు.

సమస్య: గొల్లప్రోలు ఈబీసీకాలనీలో కాలువ పూడుకుపోయి మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. - రాజేష్, స్థానికుడు

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షకులు రమ్యప్రసాద్ సిబ్బందితో పూడిక తొలగింపజేశారు.

సమస్య: స్థానిక కుమ్మరివీధిలో రహదారిపై చెత్త పోగులున్నాయి. వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలి. - రమణ, స్థానికుడు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులను పంపి చర్యలు చేపట్టారు.

- న్యూస్‌టుడే, సర్పవరం జంక్షన్, పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం,

పెద్దలు వస్తారు... పండగ తెస్తారు

మెగా పీటీఎం నిర్వహణకు సన్నాహాలు

గొల్లప్రోలు, తాళ్లరేవు, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం 2.0 గురువారం పండగలా నిర్వహించేందుకు పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గొల్లప్రోలు, తాళ్లరేవు పాఠశాలల్లో అంతా హాజరయ్యేలా ఆహ్వానాలు పంపామని ఆయా ఎంఈవోలు శివప్రసాద్, మోకా ఉమ తెలిపారు. ★ [illegible] కాకినాడ అటవీశాఖ నిర్వహిస్తున్న నర్సరీ నుంచి పాఠశాలలకు 15వేల రకాల మొక్కలను తరలించినట్లు అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ నాగార్జున తెలిపారు. తాళ్లరేవు, కరప, కాజులూరు, పెదపూడి మండలాలకు అందజేస్తున్నారు.

గొల్లప్రోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫొటో ఫ్రేమ్

చాలా సందడిగా ఉంది..

పాఠశాలలు చాలా సందడిగా ఉన్నాయి. పీటీఎం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. తల్లిదండ్రులకు ఆహ్వానాలందించారు. ప్రభుత్వం అందించిన కొత్త ఏకరూప దుస్తులు ధరించి కొత్త బ్యాగులతో పాఠశాలకు వస్తాం.
- ఎం. పల్లవి చక్రవేణి, విద్యార్థిని, గొల్లప్రోలు

కలిసి భోజనం చేస్తాం..

సమావేశానికి మా తల్లిదండ్రులంతా హాజరవుతారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులతో చర్చిస్తారు. తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తాం.
- వై.శివాన్విత, విద్యార్థిని, గొల్లప్రోలు

తల్లికి వందనం తెలియజేసేలా..

తాను గీసిన చిత్రాన్ని పాఠశాలకు అందిస్తున్న సమీహ

పెద్దాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం స్ఫూర్తితో బిడ్డ తన తల్లిని ముద్దాడుతూ తన వందనాన్ని తెలియజేసేలా 8వ తరగతి చదుతున్న సమీహ చిత్రం గీసింది. దీనిని పీటీఎం సందర్భంగా తాను చదువుతున్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్‌కి బుధవారం అందజేసింది.

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

గొల్లప్రోలు, సామర్లకోట గ్రామీణం: పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ తరగతులు గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. వెర్షన్ 2.0 ఎఫ్‌వై 2023-24 శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో స్వప్న, డిప్యూటీ ఎంపీడీవో కుమార్, [illegible], వివిధశాఖ అధికారులు పాల్గొన్నారు. ★ పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలను పటిష్ఠంగా అమలు చేయాలని సామర్లకోట గ్రామీణ ఎంపీడీవో [illegible] పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీల్లో ఆదాయ వనరుల వృద్ధికి సంబంధించి మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలు, డిజిటల్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో హిమమహేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో భైరవమూర్తి పాల్గొన్నారు.

ఎన్జీవో నూతన కార్యవర్గం ఎన్నిక

పిఠాపురం: పిఠాపురం తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. బుధవారం స్థానిక ఉప ఖజానా శాఖ కార్యాలయంలో ఎన్నిక జరిగింది. ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన ఆ సంఘ కాకినాడ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు [illegible] పేర్కొన్నారు. అధ్యక్షుడిగా ఏ.శ్రీకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడిగా కె.శ్రీనివాస ఆచార్యులు, ఉపాధ్యక్షులుగా ఆర్ఎస్ కుమార్, సీహెచ్ అనంత లక్ష్మీ, ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శిగా పల్లా సురేష్ కుమార్, సహాయ కార్యదర్శులుగా కె.హైమ, కె.నూకరాజు, ఎండీ ఇమ్రాన్ మోహిద్దీన్, సహాయ కార్యదర్శి (మహిళ) ఎస్‌కే పద్మావతి, కోశాధికారిగా పి.సాయికుమార్‌లు ఎన్నికయ్యారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు

E.P.No.121/21, O.S.No.247/15

Between:

[illegible]

Schedule: East Godavari District, Biccavolu Sub Registrar, Pedabrahmadevam (v) old D.No. 6-38/1, New D.No.3-38/1 Assessment No.732 extent 279.05 sq yards consisting with the following boundaries (Tiled House) Item No.1 Room: East: 14' Room of Pabbineedi Venkanna West: 14' Room of Naralasetti Bhadram; North: 18' feet No.2; South: 18' feet Joint Manduva. Item No.2 Payal: East: 17' feet Room of Pabbineedi Venkanna; West: 17' feet Room of Naralasetti Bhadram; North: 36' feet Item No.3; South: 36' feet Room of Pabbineedi Venkanna. Item No.3 Site: East: 33-6" Raja Veedhi; West: 32 feet Item No.2 in the share of Naralasetti Bhadram; North: 49' feet Item No.3 in the share of Naralasetti Bhadram, South: 48' feet Item No.2 Item No.4 Site of Manduva: East: 5' feet way, West: 5' feet room of Naralasetti Bhadram, North: 12' feet Item No.1; South: 12' feet Joint site and Manduva.

With the add Item 1 to 4 with all use proof, water way and casual right etc.

Amina Value : Rs. 17,43,750/-
DHr Value : Rs. 4,00,000/-
JDr Value : Not Known

G.V.కృష్ణ ప్రకాష్, డిక్రీ హోల్డర్ తరఫున అడ్వకేట్
డో.నెం. 1-22-14, ప్రకాష్ నిలయం, ప్రకాష్ వీధి
శ్రీరామ్ నగర్, కాకినాడ-3. సెల్: 98481 62554

గ్రామాల్లో తాగునీటి కొరత

అమినాబాదులో కుళాయి వద్ద ఖాళీ బిందెలు

యు.కొత్తపల్లి మండలంలోని రెండు రోజులుగా తాగునీటి కొరత వెంటాడుతోంది. మండల వ్యాప్తంగా పూర్తిగా కుళాయి నీటిపైనే ఆధారపడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధి కుళాయి వద్ద ఖాళీ బిందెలు పెట్టి సరఫరా కోసం ఎదురు చూస్తున్నారు. గత్యంతరం లేక ప్రైవేట్ కేంద్రాల వద్ద నగదు వెచ్చించి కొనుగోలు చేస్తున్నామని వాపోతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమణను సంప్రదించగా నూతన పైపులైన్ ఏర్పాటులో అంతరాయం ఏర్పడిందని, పనులు పూర్తిచేసి నీటిసరఫరా అందిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

కుళాయికి మూత వేయరూ..!

కరపమండలం గురజానాపల్లి బీసీ పేటలో వీధికుళాయికి మూత లేకపోవడంతో తాగునీరు వృథాగా పోతుంది. దీంతో తాగునీరు సరిగా అందక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను ఈవోపీఆర్డీ ఎస్‌వీ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా మూత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- న్యూస్‌టుడే, కరప

వంతెన అప్రోచ్ రోడ్డు పూర్తిచేయాలి

మాట్లాడుతున్న పాడా పీడీ చైత్రవర్షిణి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు శివారు సూరంపేట ప్రజలకు మార్గం కోసం ఊబంద కళింగలా దగ్గర నిర్మించిన వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం 15 రోజుల్లో పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని పాడా పీడీ చైత్రవర్షిణి ప్రజారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి సూరంపేటలో బుధవారం పర్యటించారు. ఊబంద కళింగలా దగ్గర నిర్మించిన వంతెన, గత నెలరోజులుగా నిలిచిన అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలించారు. ప్రజారోగ్యశాఖ ఈఈ గంగరాజు, జలవనరులశాఖ ఈఈ శేషగిరిరావులతో చర్చించారు. రోడ్డు నిర్మిస్తున్న కాలువగట్టు కోతకు గురికాకుండా పనులు నిర్వహించాలన్నారు. ఇన్‌ఛార్జి కమిషనర్ కనకారావు, ఇన్‌ఛార్జి తహసీల్దారు గోపాలకృష్ణ, జలవనరులశాఖ డీఈఈ సంతోష్‌కుమార్, ఏఈ పద్మజ, నీటి సంఘం అధ్యక్షుడు దువ్వా కొండలరావు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. సూరంపేటలో కుళాయిలు ఏర్పాటుచేసి తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆ ప్రాంత మహిళలు పీడీని కోరారు. నగర పంచాయతీ అధికారులు ఈ మేరకు అవసరమైన చర్యలు చేపడతామని చైత్రవర్షిణి తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు పెనుగుదురు గ్రామ కాపురస్థులు రెడ్డిపల్లి నారాయణరావు గారి కుమారుడు శ్రీ రెడ్డిపల్లి భాస్కర్ గారి తరఫున యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు ది.05-05-2022వ తేదీన కరప గ్రామానికి చెందిన రెడ్డి గంగరాజు గారి కుమారుడు రెడ్డి సత్యనారాయణను ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని మా క్లయింటు తరఫున మేనేజ్ చేయుటకు, సేల్ చేయుటకు ఏజెంట్‌గా నియమిస్తూ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ వ్రాయించి కాకినాడ సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దాక్యుమెంటు నెం.**5734/2022**గా రిజిష్టరు కాబడినది. ఈ డాక్యుమెంటు రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం మా క్లయింటు షెడ్యూలు తప్పుగా ఉన్నదని గ్రహించి, ఈ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఉపయోగించరాదు అని రెడ్డి సత్యనారాయణ గారికి తెలియజేసినారు. అందుకు సమ్మతించి పైన ఉదహరించిన పవర్ ఆఫ్ అటార్నీపై ఎటువంటి లావాదేవీలు జరపలేదు. ది.07-07-2025వ తేదీన మా క్లయింటుకు గల చట్టపరమైన హక్కుని ఉపయోగించి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రద్దుచేస్తూ లీగల్ నోటీసు రిజిష్టర్ పోస్ట్ ద్వారా రెడ్డి సత్యనారాయణ గారికి పంపించడం జరిగింది. కావున పైన ఉదహరించిన రిజిష్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నెం.5734/2022 రద్దు అయినది.

యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పైన పేర్కొన్న జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రద్దు కాబడినందున దానిపైన మా క్లయింటు ఏజెంట్‌గా ఉన్న రెడ్డి సత్యనారాయణ గాని, అతని ద్వారా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై మా క్లయింటు తరఫున ఎటువంటి లావాదేవీలు జరిపించిన చెల్లనేరవు. అవి మా క్లయింటును బైండు చెయ్యనేరవు. అట్లు చేసినవారు నష్టపోవుదురు.

Schedule: Previously East Godavari District, Present Kakinada District, Kakinad District Registrar, Karapa Mandal, Nadakuduru Gram Panchayat area, Nadakuduru Village, Zeroity Wet,S.No.35/7, an extent of Ac.0.25 cents or 1210 sq.yds., out of it on the Western side an extent of 396 sq.yds. or 332.64 sq.mtrs. of site is measured and bounded by:

East: 66 ft. - Remaining site belonging to the Principal, **West:** 66 ft. - 24 ft. Width Road, **North:** .54 ft. - Plot No.9 site, **South:** 54 ft. - Plot No.8 site. With all easementary rights.

G.V.L.నరసింహం, అడ్వకేట్
కాకినాడ
ది.09-07-2025
డో.నెం.51-10-40/1, పురంవారి వీధి, జగన్నాధపురం
కాకినాడ, సెల్: 9848073538

లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం చెందుర్తి సమీపంలో బుధవారం తెల్లవారుజామున 16వ నంబరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని మల్దా జిల్లా మలహార్ గ్రామానికి చెందిన లారీ డ్రైవరు తైమూర్ రహమాన్ తీవ్రంగా గాయపడినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. కలకత్తా దగ్గర గల మాన్ నుంచి బియ్యంలోడుతో బయలుదేరిన లారీని చెందుర్తి సమీపంలో రోడ్డు పక్కగా నిలిపి మూత్ర విసర్జన అనంతరం టైర్లు గాలి పరిశీలించి లారీ కింద లోపల నుంచి వస్తుండగా అదే మార్గంలో వేగంగా వచ్చిన మరొక లారీ ఢీకొట్టిందన్నారు. కాలుపై నుంచి లారీ ఎక్కి ముందుకు ఈడ్చుకు పోవడంతో రహమాన్ కుడికాలు నుజ్జయినట్లు తెలిపారు. క్షతగాత్రుడిని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారన్నారు. లారీ డ్రైవరు రహమాన్ ఫిర్యాదుపై కేసు నమోదు చేశామన్నారు.

జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ పలువురి మృతి

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: పెదపూడి మండలం కరకుదురుకు చెందిన సుబ్రహ్మణ్యం(45) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. వ్యక్తిగత కారణాలతో గడ్డి మందు తాగిన అతన్ని ఈ నెల 8న జీజీహెచ్‌లో చేర్చారు. పెదపూడి పోలీసులు కేసు నమోదు చేశారు. ★ తాళ్లరేవు మండలం జి.వేమవరానికి చెందిన జి.అప్పన్నస్వామి(29) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. వ్యక్తిగత కారణాలతో గడ్డిమందు తాగిన అతన్ని గత నెల 29న జీజీహెచ్‌లో చేర్చారు. దీనిపై కోరింగ పోలీసులు కేసు నమోదు చేశారు. ★ చిన్నపేటకి చెందిన ఎస్.శ్రీను(50) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. వ్యక్తిగత కారణాలతో పురుగుమందు తాగిన ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో గతనెల 29న జీజీహెచ్‌లో చేర్చారు.

రోడ్డు ప్రమాదానికి గురైన వృద్ధుడు..

రావులపాలేనికి చెందిన సత్యనారాయణ(64) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందాడు. రోడ్డు ప్రమాదానికి గురైన అతన్ని గత నెల 28న జీజీహెచ్‌లో చేర్చారు. రావులపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యక్తిగత కారణాలతో గడ్డి మందు తాగి..

దువ్వకు చెందిన ఎం.రామ్‌కుమార్(41) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందాడు. వ్యక్తిగత కారణాలతో గడ్డిమందు తాగగా ఈ నెల 5న కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. దీనిపై మండపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అనారోగ్య సమస్యలు తాళలేక వృద్ధురాలు..

సామర్లకోట గ్రామీణం: మండలంలోని పనసపాడుకు చెందిన మేడిశెట్టి చోడామణి (62) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. అనారోగ్యాన్ని తాళలేక మంగళవారం రాత్రి ఇంటి వద్ద పురుగుల మందు తాగగా కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. కుమారుడు వెంకట కిషోర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏటీఎం కార్డులు మార్చి.. మోసం కేసులో జైలు

యానాం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు నగదు కోసం వెళ్లిన విశ్రాంత పోలీసు ఉద్యోగి వర్ధినీడి సత్యనారాయణను మోసం చేసి ఆయన కార్డు ద్వారా రూ.70వేలు నగదును కాజేసిన కాశీపు రాంబాబుకు జైలు శిక్ష పడింది. ఎస్సై కట్టా సుబ్బరాజు అందించిన వివరాల ప్రకారం.. పిఠాపురం మండలం నరసింగపురానికి చెందిన కాశీపు రాంబాబు 2019 నుంచి ఏటీఎంల వద్ద పలువుర్ని మోసగిస్తూ నగదు కాజేస్తున్న పాత నేరస్థుడు. ఈ ఏడాది జులై 6న విశ్రాంత డ్రైవర్ సత్యనారాయణ తన కార్డులో నగదు తీయడానికి వెళ్లిన సమయంలో సహాయం కోసం నిందితుడిని అడిగాడు. రూ.10వేలు ఉపసంహరించిన అనంతరం వేరే కార్డును సత్యనారాయణకు ఇచ్చి వెళ్లిపోయాడు. అనంతరం ఆ ఖాతా నుంచి నిందితుడు మూడు విడతల్లో రూ.70వేలు కాజేశాడు. బ్యాంకు సీసీ పుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించి పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరుపర్చగా రిమాండు విధించారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం, సర్పవరం జంక్షన్, తాళ్లరేవు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించడానికే మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలు చేస్తున్నారని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప విమర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దాపురం పట్టణంలో 10, 11, 12 వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఐటీ కంపెనీలు రాకూడదనే వైకాపా నేతలు ఆయా కంపెనీలకు మెయిల్స్ పెట్టిస్తున్నారని విమర్శించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబురాజు, రంధి సత్యనారాయణ, వీరబాబు, ఆలీ, రాజు, పెదకాపు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ★ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబు భార్య నాగజ్యోతి అన్నారు. కాకినాడ అర్బన్ 1వ డివిజన్ రమణయ్యపేటలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. కాలా సత్తిబాబు, లోవబాబు, ఉషారాణి, త్రిమూర్తులు, గాయిత్రి, భవాని, ఆనంద్ పాల్గొన్నారు. ★ కోరింగ పంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలెంలో తెదేపా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మణరావు, రామలక్ష్మి, వీరబాబుల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు.


కాకినాడలో మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, నాగజ్యోతి..

వాడవాడలా నిరసనల వెల్లువ

న్యూస్‌టుడే, బృందం: కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశా, విద్యుత్తు, మధ్యాహ్న భోజనం, భవన నిర్మాణ, జీవిత బీమా కార్మికులు ఎక్కడికక్కడ నిరసనలు చేపట్టారు. ర్యాలీలు, మానవహారాలు, దీక్షలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందిచారు. ● తాళ్లరేవులో కార్మిక సంఘ నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, కమిడి ఈశ్వరిభాయి, కూర్మదాసు సంపత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో చెరువు గట్టు కూడలిలో మానవహారం చేశారు. ● కరప మండల పరిధిలోని స్కీమ్ వర్కర్స్ ప్రధాన సెంటర్‌లో మానవహారం నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ● సర్పవరం జంక్షన్ నుంచి పారిశ్రామిక ప్రాంతం వరకు సీఐటీయూ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ● సామర్లకోట పట్టణంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు బాలం శ్రీనివాస్ మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం పెట్టుబడిదారులకు వీలుగా ఉండే చట్టాలను చేయడం దుర్మార్గమన్నారు. ఈ చట్టాలతో సంఘాలు పెట్టుకునే హక్కు ఉండదని, 8 గంటల పని విధానాన్ని తొలగించి 12 గంటల పని విధానాన్ని తీసుకువస్తారన్నారు. ● పెద్దాపురం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పురపాలిక సంఘ సెంటర్‌లో శిబిరం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. మూడు రహదారుల కూడలిలో మానహారం నిర్వహించారు. యూటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర వర్మ, సీఐటీయూ మండల కమిటీ ఉపాధ్యక్షురాలు దాడి బేబీ పాల్గొన్నారు.

తాళ్లరేవు చెరువుగట్టు కూడలిలో మానవహారం చేస్తున్న కార్మికులు

కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ..

//BY ORDER OF THE HON'BLE HIGH COURT//
IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT : AMRAVATHI
CRL.P.No.9387 of 2023
Against
CRL.M.P.No.3182 of 2023 in C.C.No.537 of 2018
(On the file of the Additional Judicial First Class Magistrate - Cum- Additional Junior Civil Judge : Peddapuram)

Between :
Surey Venu, S/o. Late Subba Rao, Aged about 55 years, Caste: Vysya, R/o.D.No.6-1-29, Varjulavari Veedhi, Peddapuram, Peddapuram Mandal, East Godavari District.
..Petitioner(Petitioner - Defacto Complainant)
and
1. State of Andhra Pradesh, by S.H.O. Peddapuram Police Station, Peddapuram, East Godavari District. Rep by Public Prosecutor, High Court of Andhra Pradesh, Amaravathi. ...Complainant
2. Srikala Srinivasa Rao, S/o. Ganga Rao, Hindu, Aged 41 years, Caste: Kapu, R/o. Mangantivari Veedhi, Peddapuram, East Godavari District. ... Accused No.1
3. Sunkara Srinivasa Rao, S/o. Satyanarayana, Aged about 37 years, Caste: Kapu, R/o. D.No. 27-2-6/2-3, Rajagopal Centre, Ramakrishnagara, Ramachandrapuram, East Godavari District. ...Accused no.2
...Respondents

To,
Srikala Srinivasa Rao, S/o. Ganga Rao, Hindu, Aged 41 years, Caste: Kapu, R/o. Mangantivari Veedhi, Peddapuram, East Godavari District. ...Respondent no.2

Our Client **Surey Venu** filed the above Criminal Petition in **CRLP.No.9387 of 2023** before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi, against the **Orders dt.17-10-2023** of The court of the Addl. Judicial First-Class Magistrate Cum Addl. Junior Civil Judge, Peddapuram, passed in **Crl.M.P.No. 3182 of 2023 in CC.No.537 of 2018.**

While so, the notice taken out to Respondent no.2 Srikala Srinivasa Rao, having not been served the Hon'ble High Court directed our office to take out Notice to you by way of Paper Publication on 08-04-2025 directing the Registry to list the matter on 28-04-2025. But inadvertently the Notice could not be Published. Hence the Hon'ble Court again Permitted the Petitioner to take out publication as per Orders dt. 17-06-2025 and directed the Registry to list the matter on 24-07-2025.

Therefore, treat this as Notice and make your appearance in the above **CRLP.9387 of 2023 before 24-07-2025** either in person or through a Counsel and **appear on 24-07-2025** failing which the matter will heard exparte in your absence.

Amaravathi
Dt:09-07-2025
P. RAJESH BABU, Advocate
High Court of Andhra Pradesh, Amaravati

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

తుమ్మచెట్లపై ఆవాసం..కాలువలో ఆహారం

గొనేడ, పాలెం, సోమరాయణంపేట గ్రామాలకు వేల కి.మీ. నుంచి కొంగలు తరలివస్తున్నాయి. ఇవి ఏలేరు ప్రధాన కాలువ చెంతన తుమ్మచెట్లను ఆవాసాలుగా చేసుకున్నాయి. ఏటా వర్షాకాలం ఇక్కడే ఉంటాయి. శీతాకాలం వచ్చేసరికి అవి వాటి స్వస్థలాలకు ఎగిరిపోతాయి. ఏటా ఇదే తరహాలో వేలాదిగా వివిధ జాతుల కొంగలు ఈ ప్రదేశానికి చేరుకుంటున్నాయి. చూపరులకు కనువిందు చేస్తున్నాయి. – న్యూస్‌టుడే, కిర్లంపూడి

బాలికల రక్షణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

వీరవరం జడ్పీ ఉన్నతపాఠశాలలో సీఐ వైఆర్‌కే శ్రీనివాస్

కిర్లంపూడి, న్యూస్‌టుడే : పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న బాలిక పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అనేక రక్షణ చర్యలు చేపట్టిందని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అన్నారు. వీరవరం, కిర్లంపూడి, గెద్దనాపల్లి, సోమవరం, బూరుగుపూడి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో రక్షణ చర్యలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. హెచ్‌ఎం, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుద్ధ్యంతోనే స్వచ్ఛ గ్రామాలు

చెత్త సేకరణను పరిశీలిస్తున్న డీఎల్‌డీవో, ఎంపీడీవో

గండేపల్లి, న్యూస్‌టుడే: మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ తోనే స్వచ్ఛ గ్రామాలు ఏర్పడతాయని పెద్దాపురం డీఎల్‌డీవో శ్యామల అన్నారు. నీలాద్రిరావుపేట గ్రామంలో బుధవారం తడిచెత్త-పొడి చెత్త సేకరణను ఆమె పరిశీలించారు. ఎంపీడీవో చంద్రరావు, సర్పంచి సురేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తొలి అడుగులో రోడ్డు సమస్యపై నిలదీత

ఏలేశ్వరం: జె.అన్నవరంలో బుధవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు'లో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, స్థానిక నాయకుడు మందపాటి అలార్కరాజు, ధనేకుల వీరభద్రరావు తదితరులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలను అందజేశారు. స్థానిక యువకులు వచ్చి తమ గ్రామం నుంచి రమణయ్యపేట వరకు ఉన్న ర.భ.శాఖ రోడ్డు దుస్థితిపై వాదనకు దిగారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. సాంకేతిక కారణాలతోనే జాప్యం జరుగుతోందన్నారు. 20 రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని, ఎమ్మెల్యేలు సత్యప్రభ, నెహ్రూ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టారని ఎంపీపీ అన్నారు. అనంతరం గ్రామంలో కార్యక్రమాన్ని తిరిగి కొనసాగించారు.



రోడ్డు సమస్యపై ఎంపీపీని ప్రశ్నిస్తున్న యువకులు

నెల్లిపూడిలో అభివృద్ధి పనులపై ప్రచారం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : మండలంలోని లంపకలోవ గ్రామంలో ఏడాది పాలన విశేషాలను తెదేపా శ్రేణులు ఇంటింటికీ వెళ్లి వివరించారు. నాయకులు కొమ్ముల కన్నబాబు, పంది దొరబాబు, గొంతిన సురేష్, నవీన్ తదితరులు పథకాల లబ్ధికి సంబంధించిన కరపత్రాలు అందజేశారు.

శంఖవరం: నెల్లిపూడిలో బుధవారం ఏఎంసీ ఛైర్మన్ బద్ది మణి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జరిగింది. పార్టీ మండలాధ్యక్షుడు బద్ది రామారావు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు, బద్ది రామకృష్ణ తదితరులు ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధిని వివరించారు.

అమ్మవారి ఆలయంలో చండీహోమం

అన్నవరం : క్షేత్ర రక్షకుల కనకదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం బుధవారం నిర్వహించారు. మూల నక్షత్రం సందర్భంగా వైదిక బృందం ఆధ్వర్యంలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించి అమ్మవారికి పూజలు చేశారు.

బదిలీలతో గందరగోళం

జగ్గంపేట,న్యూస్‌టుడే: సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు బదిలీల్లో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకేచోట ఐదేళ్లు చేసిన ఏఎన్‌ఎంలను వేరే ప్రాంతానికి బదిలీ చేస్తూ జిల్లా వైద్యశాఖాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులతో వారు ఎంపీడీవో చంద్రశేఖర్‌ని కలిశారు. ప్రస్తుత పరిస్థితులతో ఏఎన్‌ఎంలు గందరగోళంలో ఉన్నారు.

అసంపూర్తి నిర్మాణాలు..!

అద్దె భవనాల్లో అవస్థలు

న్యూస్‌టుడే, తొండంగి, రౌతులపూడి: ప్రచార ఆర్భాటమే తప్ప ఏ ఒక్క పని పూర్తిచేయని గత ప్రభుత్వ నిర్వాకమిది. గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి అన్ని రకాల సేవలు అందిస్తామని సచివాలయ భవనాలకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయలేదు. దీంతో ప్రభుత్వ ధనం వృథా అవడంతో పాటు ఆ భవనాలన్నీ అసంపూర్తిగా, అలంకారప్రాయంగా మారాయి. గ్రామానికో సచివాలయాన్ని కొన్నిచోట్ల రెండు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినా క్షేత్రస్థాయిలో పనులు సగంలో నిలిచాయి. తొండంగి మండలంలో 22 పంచాయతీలు ఉండగా 26 సచివాలయ భవనాలను నిర్మించాలని తలచారు. రౌతులపూడి మండలంలో 17 భవనాలకు అనుమతులు ఇచ్చారు.

అరకొర వసతుల మధ్య ..

తొండంగి మండలంలో 26 సచివాలయ భవనాలను నిర్మించాల్సి ఉండగా 25 నిర్మాణాలు చేపట్టారు. వీటిలో ఎ.కొత్తపల్లి, బెండపూడి, పీఈచిన్నాయిపాలెం, ఏవీనగరం, తదితర గ్రామాల్లో భవనాలు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన చోట్ల అసంపూర్తిగా, నిధులు రాక వివిధ దశల్లో ఉన్నాయి. దీంతో సచివాలయ ఉద్యోగులు పాత ప్రభుత్వ భవనాలు, అద్దె భవనాల్లో చాలీచాలని వసతుల మధ్య విధులు నిర్వహిస్తున్నారు. శృంగవృక్షంలో సచివాలయం మాత్రం పునాది దశ దాటకుండానే నిలిచిపోయింది. ఇక్కడ ఉద్యోగులు రైతు సేవా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ భవనాలు పూర్తికాకపోవడంతో అద్దె చెల్లింపుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుందని పలువురు చెబుతున్నారు.

పిచ్చి మొక్కల మధ్య తొండంగి సచివాలయ భవనం

రౌతులపూడి మండలంలో

రౌతులపూడి మండలంలో 17 సచివాలయ భవనాలు నిర్మించాల్సి ఉండగా 11 చోట్ల నిర్మించారు. 6 చోట్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ భవనాలు పూర్తి చేసేందుకు వీలుందని ఆయా గ్రామాలవారు చెబుతున్నారు. అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాలపై పంచాయతీ రాజ్ ఇన్‌ఛార్జి జేఈ శేఖర్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.

పునాది దశ దాటని ఒంటిమామిడి సచివాలయ భవనం

మండలం	సచివాలయ భవనాలు	పూర్తయినవి	అసంపూర్తిగా ఉన్నవి
తొండంగి	26	8	18
రౌతులపూడి	17	11	6

విద్యుత్తు సరఫరాలో అంతరాయం రేపు

తుని పట్టణం, తొండంగి, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇన్‌ఛార్జి ఈఈ ప్రభాకరరావు తెలిపారు. తుని పట్టణంలోని జీఎన్‌టీరోడ్డు, ఎమ్మార్‌పేట, గొల్లప్పారావు సెంటర్, పోస్టాఫీసు వీధి చుట్టుపక్కల ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు. ● తుని మండలంలోని తేటగుంట, రాజులకొత్తూరు, గవరపేట, ఎర్రకోనేరు ఎన్.సూరవరం, సీతయ్యపేట చుట్టుపక్కల గ్రామాల్లో సరఫరా నిలిచిపోతుందన్నారు. ● గోపాలపట్నం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ఉన్న అన్నవరం, సుబ్బరాయపురం ఫీడర్లపై అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించేందుకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వీరభద్రరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ పరిధిలోని గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదు. ● రాజపూడి, మల్లిసాల, నరేంద్రపట్నం 11కెవి విద్యుత్తు ఫీడర్ నందు మరమ్మతులు, చెట్లు నరికివేత కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మాధురి తెలిపారు. జగ్గంపేట, రాజపూడి, గొల్లలగుంట, గుర్రంపాలెం, బావవరం, కాండ్రేగుల గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

నూతన వంగడాల సాగుపై దృష్టిసారించాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు నూతన వంగడాల సాగుపై రైతులు దృష్టిసారించాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏడీఏ పద్మశ్రీ సూచించారు. జగన్నాథగిరిలో బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది'లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏవో అశోక్‌కుమార్ ఏఈవో దైవప్రసాద్, ఆత్మ బీటీఎం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషిచేయాలి: యనమల

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం కృషిచేయాలని నూతనంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పీఏసీఎస్)ఎంపికైన ఛైర్మన్లు, డైరెక్టర్లకు యనమల రామకృష్ణుడు సూచించారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో పీఏసీఎస్ ఛైర్మన్లు వెంకట చిన కృష్ణయ్య, పెనుమచ్చ నాగేశ్వరావు, డైరెక్టర్లు బుధవారం యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయానుబంధ శాఖలను అనుసంధానం చేసుకొని అన్నదాతల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. పార్టీ నాయకులు గాడి రాజబాబు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, గజ్జి అప్పలరాజు పాల్గొన్నారు.

మాజీ మంత్రి యనమలను కలిసిన నూతన పీఏసీఎస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు

చంద్రన్న బీమా చెక్కు అందజేత

తుని గ్రామీణం: రాజుపేట గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త అర్లంక రామలక్ష్మి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో బుధవారం రామలక్ష్మి కుటుంబసభ్యులకు రూ. 5 లక్షల చంద్రన్న బీమా చెక్కును ఎమ్మెల్యే యనమల దివ్య అందజేశారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దివ్య

రక్షిత జలాల వృథా అరికట్టారు

ఈనాడు కథనానికి స్పందన

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కాట్రావులపల్లిలో రక్షిత జలాలు వృథాను అరికట్టారు. 'తాగునీటి వృథాను అరికట్టరూ..!' శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్‌డీ భాస్కరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ రాంజీరావు, పంచాయతీ కార్యదర్శి గణేష్‌బాబు ర.భ రహదారిపై వృథాగా పోతున్న తాగునీటి పైపులైను, ఏర్పడిన రంధ్రాన్ని పరిశీలించారు. సిబ్బందిని ఏర్పాటుచేసి మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు.

పైపులైనుకు మరమ్మతులు

జగ్గంపేట గుర్రప్పాలెం రోడ్డులో బాలాజీ నగర్ సమీపాన రోడ్డు పక్కన ఓ మంచినీటి పైపు పగిలి మంచినీరు వృథాగా పోతుంది. దీనిపై 8న 'తాగునీటి వృథాను అరికట్టరూ..!' అనే శీర్షిక వెలువడడంతో అధికారులు స్పందించి పైపులైను మరమ్మతులు చేశారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట

సుపరిపాలన అందించడమే లక్ష్యం

జగ్గంపేట గ్రామీణం, కిర్లంపూడి, న్యూస్‌టుడే: సుపరిపాలన అందిస్తూ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గుర్రంపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఎస్సీకాలనీ, బీసీ కాలనీకాలని, శివాలయం వీధుల్లో పర్యటించి పథకాలను వివరించారు. ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలని యువకులకు సూచించారు. భద్రం, అప్పలరాజు, కొండబాబు, బాలాజీ పాల్గొన్నారు.

● బూరుగుపూడిలో 'సుపరిపాలనలో తొలి అడుగు'నుచంటిబాబు, మురళీకృష్ణ నిర్వహించారు.

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

సొసైటీల అభివృద్ధికి..

కిర్లంపూడి: సొసైటీలను అభివృద్ధిలోకి తెచ్చేందుకు ఛైర్మన్లు, ఇతర సభ్యులు కృషిచేయాలని ఎమ్మెల్యే నెహ్రూ కోరారు. వీరవరం, కిర్లంపూడి సొసైటీలకు నూతనంగా ఎంపికైన కుర్ల చిన్నబాబు. తోట గాంధీ, తదితరులు ఎమ్మెల్యే నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీపీ తోట రవి, చంటిబాబు, పాల్గొన్నారు.

జగ్గంపేట,న్యూస్‌టుడే: జగ్గంపేట సొసైటీ ఛైర్మన్‌గా బుర్రి సత్యనారాయణ, త్రిసభ్య కమిటీ డైరెక్టర్లుగా నండ్ల చిరంజీవి, పాలిశెట్టి సతీష్‌లు నియమితులయ్యారు. వారు బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

● రాజపూడి సొసైటీ ఛైర్మన్ ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, కమిటీ డైరెక్టర్లు చింతల బాబు రావు, గండికోట శ్రీను, కిర్లంపూడి సొసైటీ ఛైర్మన్‌గా కుర్ల చినబాబు, కమిటీ డైరెక్టర్లు పాఠంశెట్టి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, గండె రాయుడులు ఎమ్మెల్యే నెహ్రూని మర్యాదపూర్వకంగా కలిశారు.

తుని గొల్లప్పారావు సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న కార్మికులు

ఉద్యమిస్తేనే సమస్యలకు పరిష్కారం

ఏలేశ్వరం, ప్రత్తిపాడు, తుని, తొండంగి, గండేపల్లి, జగ్గంపేట, న్యూస్‌టుడే : ఉద్యమాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం రాస్తారోకో నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని నినదించారు. తహసీల్దార్ల కార్యాలయాల వద్ద వామపక్ష పార్టీలు ఆందోళనలు చేశాయి. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, సీఐటీయూ నాయకులు, ఎల్ఐసీ ఉద్యోగులు, ఏజెంట్లు నిరసన వ్యక్తం చేశారు. సి.పి.ఐ(ఎంఎల్)లిబరేషన్, సీఐటియూ నాయకులు నాయకత్వం వహించారు.

ప్రత్తిపాడులో సీఐటీయూ అనుబంధ సంఘాలు

కుక్కల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి

జగ్గంపేట: ప్రతి ఇంట్లో పెంపుడు జంతువులు కనిపిస్తున్నాయి. వాటిలో పెంపుడు కుక్కల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని జగ్గంపేట పశుసంవర్థక శాఖ సహాయ సంచాలకుడు **కె. తాతయ్య** బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంట్లో పెంచే పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా ర్యాబీస్ టీకా వేయించాలన్నారు. వాటిని బయట కుక్కలతో తిరగనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుక్క పుట్టిన 90 రోజులకి మొదటి టీకా, 6 నెలల తరువాత బూస్టర్ టీకా, ఏడాదికొక్కసారి టీకా వేయించాలని తెలిపారు. పెంపుడు కుక్క కరిస్తే గాయం అయిన ప్రదేశాన్ని కొళాయి నుంచి వస్తున్న నీటితో శుభ్రపరచాలన్నారు.

'మెగా' స్థాయిలోనే తల్లిదండ్రుల సమావేశం

ఏలేశ్వరం, తొండంగి, శంఖవరం, తుని గ్రామీణం, రౌతులపూడి, న్యూస్‌టుడే : పట్టణం, గ్రామీణ మండలాల్లో గురువారం నిర్వహించే మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని వేడుకగా నిర్వహించాలని ఎంఈవోలు సూచించారు. పాఠశాలల్లో ముందస్తు ఏర్పాట్లను బుధవారం ముమ్మరంగా చేపట్టారు. తల్లిదండ్రులకు సాదర స్వాగతం పలికే కార్యక్రమాన్ని ప్రదర్శించారు. విద్యార్థి యొక్క స్థితిగతులు తెలుసుకోవడంతో పాటు వారి జీవితలక్ష్యం వంటి వివిధ రకాల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈ సమావేశాలు చక్కని వేదికగా ఉపయోగడతాయి. శంఖవరం ఏపి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు చక్కని ఆహ్వానపత్రికలను అందించారు. పలు పాఠశాలలను మామిడితోరణాలు, అరటిగెలలు, ఫొటోఫ్రేమ్‌లతో సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో పాటు పాఠశాల ప్రాంగణాలను రంగవల్లులతో సుందరంగా మార్చారు. దీంతో నేడు జరగబోయే కార్యక్రమం మరింత అలరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం విశేషం.

శంఖవరం: ఆహ్వానపత్రికలతో అరెంపూడి పాఠశాల విద్యార్థులు

వాకదారిపేట కస్తూర్బాలో

ధర్మవరం పీఏసీఎస్ ఛైర్మన్‌గా శేషారావు

దాసం శేషారావు

ప్రత్తిపాడు: ధర్మవరం పీఏసీఎస్ చెర్మన్‌గా గ్రామానికి దాసం శేషారావు నియమితులయ్యారు. శేషారావు మాస్టారుగా పేరున్న ఆయన జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఉన్నారు. త్రిసభ్య కమిటీలో సభ్యులుగా చీపిటి అప్పలరాజు , పంపనబోయిన తాతాజీ ఎంపికయ్యారు.

లారీలతో ఇబ్బందిగా ఉందంటూ నిరసన

రౌతులపూడి: భారీ వాహనాలతో ఇబ్బంది పడుతున్నామని బుధవారం జల్దాం శివారున నిరసన తెలిపారు. తమ గ్రామాల మీదుగా లేటరైట్‌ను తరలిస్తున్న భారీ వాహనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉపప్రణాళికా ప్రాంతవాసులు అన్నారు. ధ్వంసమైన దారులు అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. తమ గ్రామాల మీదుగా లారీలు తిరిగితే అడ్డుకుంటామని హెచ్చరించారు.

వెదజల్లే పద్ధతే మేలు

శంఖవరం: వరిలో వెదజల్లే పద్ధతితోనే రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. 'పొలం పిలుస్తుంది'లో భాగంగా నెల్లిపూడి, కొంతంగి గ్రామాల్లో బుధవారం రైతులకు పలు సూచనలు చేశారు. నాయకులు బద్ది రమణ, రామకృష్ణలతో కలిసి రైతులకు విత్తనాలను అందజేశారు.

సమాజహితం కోరి మొక్కలు పెంచాలి

జగ్గంపేట, న్యూస్‌టుడే : విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని శ్రీచైతన్య పాఠశాలల పిఠాపురం రీజనల్ ఇన్‌ఛార్జి పి. శ్రీనివాస్ అన్నారు. జగ్గంపేటలోని శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో మొక్కలు నాటే కార్యక్రమంలో చిన్నారులు

కిర్లంపూడి: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకోసం సమాజహితం కోరి మొక్కలు పెంచాలని ఎంపీపీ తోట రవి, ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ కోరారు. కిర్లంపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. వీరవరం, కిర్లంపూడి సొసైటీల అధ్యక్షులు తోట గాంధీ, కుర్ల చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

నిద్రమత్తుతో రైలింగ్‌ను ఢీ కొట్టిన చోదకుడు

గండేపల్లి, న్యూస్‌టుడే: ఎన్‌హెచ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయం నుంచి డ్రైవర్ తప్పించుకున్నాడు. వివరాలివీ.. మంగళవారం అర్ధరాత్రి విశాఖపట్నం వైపు నుంచి విజయవాడ వైపుగా వెళ్తున్న ఖాళీ కంటైనర్ గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట వచ్చేసరికి డ్రైవర్ నిద్రమత్తుతో ఎన్‌హెచ్ మధ్యలో ఉన్న రైలింగ్‌ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కంటైనర్ ముందు భాగం ఒక్కసారిగా విరిగి వాహనం హెడ్ పక్కకు తిరిగింది. ఈ ప్రమాదం జరిగే సమయానికి ఏ వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనదారులకు ఇబ్బందులకు కలగకుండా చేసినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు.

జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైన వాహనం

పంచాయతీ పురోగతికి ప్రణాళికలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పంచాయతీ పురోగతి లక్ష్యాలను చేరుకోవడానికి గ్రామస్థాయిలో వివరాలు సేకరణపై ప్రత్తిపాడు వెలుగు కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ తరగతులు బుధవారం జరిగాయి. గ్రామం యూనిట్‌గా సుస్థిర అభివృద్ధికి సంబంధించి 17 సూచీలు లక్ష్యంగా సేకరించాల్సిన డేటాపై సచివాలయాల్లోని కార్యదర్శులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ఏఎన్ఎం తదితరులకు ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు అవగాహన కలిగించారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో రాజేశ్వరరావు

తొండంగి: పంచాయతీల అభివృద్ధిపై ప్రతి ఉద్యోగి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో రాజేశ్వరరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, డిజిటల్ అసిస్టెంట్, తదితర ఉద్యోగులతో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలకు సంబంధించి పలు అంశాలపై వివరించారు. ఎంఈవో షేక్ బాబ్జి, పంచాయతీ కార్యదర్శులు రాజబాబు, రాము, ప్రేమ్‌కుమార్, విశ్వాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి: పంచాయతీలు అభివృద్ధి, పురోగతి తెలుసుకునేందుకై ఈ వెర్షన్ 2.వో శిక్షణ కార్యక్రమం అని ఎన్ఐఆర్‌డీ పరిశీలకులు శ్రీనివాసరావు అన్నారు. గండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కార్యదర్శులకు, డిజిటల్, ఇంజినీరింగ్ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో చంద్రరావు, టీవోటీలు శిరీష, తరంగణి, రఘు సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నల్లబెల్లం, నాటుసారా పట్టివేత

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: తుని సర్కిల్ అబ్కారిశాఖ అధికారులు 3,400 కిలోల నాటుసారాకు ఉపయోగించే నల్లబెల్లం, మరో 50 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారిణి కృష్ణకుమారి బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెంలో సమీపంలో 3,400 కిలోల నల్లబెల్లాన్ని తరలిస్తున్న వ్యానును బుధవారం అదుపులోకి తీసుకున్నామని సీఐ పట్టాభిచౌదరి తెలిపారు. ఆ మండలం నుంచి తుని మండలానికి ద్విచక్రవానంలో తరలిస్తున్న 30 లీటర్ల, 20 లీటర్ల నాటుసారాతో వెళ్తున్న రెండు ద్విచక్రవాహనదారులను అదుపులోకి తీసుకొని వాటిని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుళ్లు ప్రకాష్, బాబురావు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఐ.టి.ఐ - జగ్గంపేట
గోకవరం రోడ్, సెల్: 92474 30301
ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్లందు
అడ్మిషన్లు జరుగుచున్నవి.
కొద్ది సీట్లు మాత్రమే కలవు

కాలువల్లేక రోడ్లపైనే మురుగు

కిర్లంపూడి మండలంలో వేలంక గ్రామంలో మురుగునీటి కాలువలు లేక ఇళ్ల చెంతన, రోడ్డు పైన మురుగు పారుతుంది. దీని వల్ల నివాసితులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీంతో దోమలుచేరి నివాసితులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. వర్షం కురిస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో మురుగు కాలువలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కిర్లంపూడి

చెత్తను తొలగించకుండా పొగబెట్టారు

తుని గ్రామీణ మండలంలోని తేటగుంట సమీపంలోని ఎన్‌హెచ్ వెంబడి ఉన్న చెత్తను తొలగించలేక సిబ్బంది మంటపెట్టడంతో పెద్ద ఎత్తున పొగ వ్యాప్తి చెందింది. దీంతో రహదారి వెంటి వచ్చిపోయే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారుల వెంబడి పెద్ద ఎత్తున చెత్తను మంటపెట్టే చర్యలు మానుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

రహదారి అంచులతో ఇబ్బంది

తుని పట్టణంలోని వార్డుల్లో కొత్తగా వేసిన అనేక సీసీ రోడ్లకు సైడ్ బెర్మ్‌లు లేవు. రోడ్ల నిర్మాణం చేశాక ఇరువైపులా కాలువ వరకు ఉన్న మిగిలిన ఖాళీస్థలంలో గ్రావెల్ వేసి చదును చేయాలి. అయితే గత కొన్నేళ్లుగా రోడ్లు వేస్తున్నారు. సమితి ఆఫీసువీధి, సామిల్లు రోడ్డు తదితర ప్రాంతాల్లోని రద్దీగా ఉండే ఆయా రహదారుల్లో భారీ వాహనాలు వచ్చినపుడు ఇరుకుగా మారి ద్విచక్రవాహనదారులు పడిపోతున్నారు. పురపాలక డీఈ చల్లకొండ నాగసతీష్ దృష్టికి తీసుకువెళ్లగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, తుని పట్టణం

మా కష్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
గురుపౌర్ణమి శుభాకాంక్షలు
LIC HFL
LIC HOUSING FINANCE LTD
హోమ్ లోన్స్
ద్వారా మీ సొంతింటి కలను నెరవేర్చుకొనే అవకాశం
అతి తక్కువ వడ్డీ రేటు 7.50 %* నుండి ప్రారంభం
GANESH KUMAR 9063372333

ఈనాడు
కర్ణాటక
గురువారం జులై 10, 2025

హెచ్‌ఏఎల్‌కు మిశ్రా ప్రశంసలు

డాక్టర్ మిశ్రాకు టర్బో ఇంజిన్ పనితీరును వివరిస్తున్న అధికారి

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : హిందూస్తాన్ ఏరో నాటికల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)లోని సదుపాయాలు, దేశీయ సాంకేతికతతో తయారవుతున్న యుద్ధ విమానాలు, టర్బో ఇంజిన్లను ప్రధానమంత్రికి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీకే మిశ్రా బుధవారం ప్రత్యేకంగా తెలుసుకున్నారు. హెచ్‌ఏఎల్ బోర్డు సభ్యులు, సీఎండీ డాక్టర్ డీకే సునీల్‌తో కలిసి ఎల్‌సీఏ మేక్- 2 హ్యాంగర్, ఎయిర్‌క్రాఫ్ట్ రీసర్చ్ అండ్ డిజైన్ సెంటర్, ఎల్‌సీఏ తేజస్ అసెంబ్లీ హ్యాంగర్, ఏరోస్పేస్ డివిజన్‌లను మంగళవారం పరిశీలించారు. ఆయా విమానాలు, ఇంజిన్ల పనితీరు శక్తిని నిపుణులు, ఇంజినీర్లు మిశ్రాకు వివరించారు. పూర్తిగా దేశీయ సాంకేతికతతో యుద్ధవిమానాలు, ఇతర ఇంజిన్లు తయారు చేస్తున్న హెచ్‌ఏఎల్ భారతీయ వాయుసేనకు, రక్షణ శాఖకు అందిస్తున్న సేవలు అమూల్యమని ప్రశంసించారు.

తేజస్ యుద్ధవిమాన ప్రత్యేకతలు తెలుసుకుంటూ..

రక్షణ దుర్గం.. ప్రగతికి స్వర్గం

✧ రాజ్‌నాథ్‌కు సిద్దు కీలక ప్రతిపాదనలు

ఈనాడు, బెంగళూరు : రాష్ట్రంలో రక్షణ వలయాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కేంద్రానికి విన్నవించారు. ఆయన బుధవారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, భారీ పరిశ్రమల మంత్రి ఎం.బి.పాటిల్, విద్యుత్తు శాఖ మంత్రి కేజే జార్జ్, దిల్లీలో కర్ణాటక ప్రతినిధి జయచంద్ర తదితరులతో కలిసి బుధవారం దిల్లీలో పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఓ వైపు రాజకీయపరమైన పరిణామాలు రోజుకో మలుపు తిరుగుతుండగా మరో వైపు పాలనాపరమైన అంశాలపై ముఖ్యమంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో కీలకమైన అంశం.. రాష్ట్రంలో మరో రెండు రక్షణ వలయాల ఏర్పాటుపై కేంద్రానికి మనవి. ముఖ్యమంత్రి చేసిన మనవికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తాజా పెట్టుబడుల సమావేశంలోనే ఈ విషయంపై అనధికారికంగా హామీ ఇచ్చిన కేంద్రమంత్రి నుంచి తాజా భేటీలో మరింత స్పష్టత లభించినట్లు సమాచారం.

✦ రక్షణ రంగంలో రాష్ట్రం సమర్థమంతమైన పర్యావరణ వ్యవస్థగా మార్చాలన్నది సర్కారు లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే ఉత్తర కర్ణాటక బాలుఫోర్జ్, ఈక్విస్, బికార్ ఏరోస్పేస్, వాల్‌చంద్‌నగర్ పరిశ్రమలతో ప్రత్యేక ఆర్థిక వలయాన్ని సృష్టించుకుంది. బెళగావిలో 250 ఎకరాల్లో ఈ వలయాన్ని వైమానిక ఉత్పాదక రంగంగా మార్చారు. అత్యధిక మిషనింగ్ సామర్థ్యం నమోదవుతుండగా, ఏటా ఒక మిలియన్ మిషనింగ్ గంటలు, 31 ఆపరేషనల్ యూనిట్లు, ఐదు వేల మందికి ఉపాధి అందిస్తున్నారని చెప్పారు. ఇదే సందర్భంగా దక్షిణ వలయంలో హెచ్‌ఏఎల్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్‌ఎల్) ద్వారా సీ-130జే విమానం తయారీ వ్యవస్థ, ఎంఆర్‌ఓ కార్యకలాపాలతో రక్షణ, వైమానిక అనుసంధాన వ్యవస్థలను కలిగి ఉంది.



మంత్రి ఎంబీ పాటిల్, దిల్లీలో కర్ణాటక ప్రతినిధి జయచంద్రను రాజ్‌నాథ్‌సింగ్‌కు పరిచయం చేస్తున్న సిద్దు, డీకే

దేవనహళ్లిలో కొత్త యూనిట్

దేవనహళ్లిలో రెండు వేల ఎకరాల్లో హైటెక్ ఏరోస్పేస్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో కోలిన్స్ ఏరోస్పేస్, డైనమ్యాటిక్స్ టెక్నాలజీ, సెంటమ్, శ్యాస్‌మస్, బెలాట్రిక్స్ తదితర సంస్థలతో ప్రత్యేక ఏరోస్పేస్ పార్క్ ఏర్పాటు కానుంది. ఈ సంస్థలు భారత్‌లో తయారీ (మేక్ ఇన్ ఇండియా) కార్యక్రమాన్ని అందిపుచ్చుకుని దేశీయ, విదేశీ రక్షణ ఉత్పత్తుల తయారీ కోసం బలమైన సప్లై చైన్ వ్యవస్థను కలిగి ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈ రక్షణ వలయాలు పరిశ్రమల యజమానులు, పరిశోధకులు, అంకుర సంస్థల మధ్య బలమైన అనుసంధాన వ్యవస్థగా మారనున్నాయి. ఉత్తరాన హుబ్బళ్లి ధార్వాడ, దక్షిణ కర్ణాటకలో చిక్కబళ్లాపుర, కోలారుల్లో ఈ వలయాలు ఏర్పాటు కానుండగా వీటితో హెలికాప్టర్ల ఉత్పాదనలో 67 శాతం వాటాను 75 శాతంగా, అంతరిక్ష ఉత్పత్తుల్లో 25 శాతం వాటాను పెంచుకోవాలన్నది లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ వివరాలతో కూడిన మనవి పత్రాన్ని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి అందజేయగా సానుకూలంగా స్పందించారని సమాచారం.

'మహదాయి' సాధనే లక్ష్యం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : మహదాయి నదికి అడ్డంగా కళసా-బండూరి ఆనకట్ట నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఆయన బుధవారం దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కొంత మంది శాసనసభ్యులతో సమావేశమయ్యాక.. విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, సీఆర్ పాటిల్, ప్రహ్లాద్ జోషి, వి.సోమణ్ణ తదితరులను కలిసి రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తెచ్చామన్నారు. అందులో కీలకమైన కళసా- బండూరి, మేకెదాటు, కృష్ణ న్యాయ పంచాయతీ తదితర సమస్యపై చర్చించినట్లు వివరించారు. రూ.11 వేల కోట్లతో కూడిన ప్రతిపాదనలను కేంద్ర మంత్రులకు విన్నవించామన్నారు. ఎత్తినహొళె పథకం పనులు తుమకూరు, హసన జిల్లాల్లో కొనసాగుతున్నాయని, భూస్వాధీనం, పరిహారం, అటవీ భూముల స్వాధీనం అందులో కీలకమన్నారు. కళసా- బండూరి ఆనకట్ట నిర్మాణానికి అనుమతి దొరికినట్లు గత భాజపా పాలకులు వెల్లడించారని, మరోవైపు పొరుగు రాష్ట్రం గోవా ఈ విషయంలో కర్ణాటకకు తాఖీదులు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఒక రాష్ట్ర ప్రభుత్వానికి మరో ప్రభుత్వం నోటీసు ఇచ్చే అధికారం లేదన్నారు. తాగునీటి అవసరాల కోసమే మహదాయి నదీ జలాలు వినియోగించుకోవాలని కర్ణాటక యోచిస్తోందన్నారు. మేకెదాటు పథకం ప్రారంభిస్తే తమిళనాడుకు ప్రయోజనం చేకూరుతుందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం వివరించాలని కోరారు.

దిల్లీ కర్ణాటక భవన్‌లో శాసనసభ్యులు, ప్రముఖులతో సమావేశమైన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్

హస్తినలో రాజకీయ చదరంగం

సిద్ధరామయ్యతో డీకే (పాతచిత్రం)

ఈనాడు, బెంగళూరు : దేశ రాజధాని దిల్లీలో రాష్ట్ర రాజకీయాలు కాకపుట్టిస్తున్నాయి. మంగళవారం రాత్రి ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, బుధవారం ఉదయం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలతో పాటు మరిందరు మంత్రులు దిల్లీకి వెళ్లి వర్తమాన రాజకీయ పరిణామాలపై వాడీ వేడిగా చర్చించారు. ఓ వైపు పార్టీ రాష్ట్ర బాధ్యుడు రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా ఎమ్మెల్యేలతో విరామం లేకుండా అభిప్రాయ సేకరణను కొనసాగిస్తూ రానున్న రాజకీయ పరిణామానికి బలమైన వేదికను తయారు చేస్తుండగా- దిల్లీలో రాష్ట్ర కీలక నేతలంతా సమావేశమై భవిష్యత్తు ప్రణాళికలకు రూపునిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంక వాద్రేలతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు వరుసగా చర్చలు జరపగా.. సాయంత్రం రాహుల్‌గాంధీతోనూ ప్రత్యేకంగా సమావేశమైనట్లు సమాచారం.

● అధికార పంపిణీ, మంత్రివర్గ విస్తరణ వంటి ప్రక్రియల కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తోందా అన్నట్లు అధికార పక్షంలో రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. ఇందులో ఇప్పటికిప్పుడు మంత్రివర్గ విస్తరణ లేదని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తేల్చి చెప్పారు. ప్రియాంక వాద్రేతో సుదీర్ఘ చర్చల్లో మాత్రం రాజకీయపరమైన అంశాలపై స్పష్టత పొందే ప్రయత్నం చేశారు. ఇక గురువారం రాష్ట్ర పర్యటన ముగించుకుని పార్టీ ఏఐసీసీ దూత రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా దిల్లీకి వెళ్తుండగా ఆయన చేతిలోనే అభిప్రాయ సేకరణ చిట్టాపై నేటి నుంచి మరింత సునిశితంగా సమీక్ష చేపట్టే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాత్రం తాను ఎలాంటి రాజకీయ అంశాలపై చర్చించలేదని స్పష్టం చేయటం గమనార్హం.

ఆయన కార్యాలయంలో..

ఇటీవల దిల్లీలో నూతన కర్ణాటక భవన కట్టడాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో ముఖ్యమంత్రి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాలయాన్ని బుధవారం ఉపముఖ్యమంత్రి ఉపయోగించుకోవటం చర్చకు దారితీసింది. వాస్తవానికి ఈ కార్యాలయంలోని వాతావరణం ముఖ్యమంత్రికి సరిపడకపోవటంతో తాను అక్కడ ఉండలేకపోతున్నట్లు డీసీఎంతో చెప్పారు. గాలి, వెలుతురు లేని కారణంగా సిద్ధరామయ్య తన పాత కార్యాలయంలోనే ఉండగా, డీసీఎం మాత్రం బుధవారం రాష్ట్ర ప్రతినిధులతో ఇక్కడే చర్చల జరపటం ఆసక్తిగొలిపింది. భవిష్యత్తులో తానే ఉండే కార్యాలయానికి ముందుగానే చేరుకున్నారా? అన్న విశ్లేషణ రాజకీయ వర్గాల నుంచి వినిపిస్తోంది.

ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఆర్‌సీబీ

జయనగర, న్యూస్‌టుడే : బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ మైదానం వెలుపల తొక్కిసలాట ఘటనకు ఆర్‌సీబీ జట్టు కారణమంటూ పరిపాలన న్యాయ మండలి (సీఏటీ) ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ ఆ జట్టు యాజమాన్య ప్రతినిధులు కర్ణాటక ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ వాదనలకు అవకాశం ఇవ్వకుండా సీఏటీ ఏకపక్షంగా తీర్పు ఇచ్చిందని సంస్థ ప్రతినిధులు ఆరోపించారు. ఐపీఎల్ ప్రారంభమైన 18 ఏళ్లకు తమ జట్టు మొదటిసారిగా విజయం సాధించడంతో మైదానంలో విజయోత్సవాలను ఆచరించుకునే అంశంలో భద్రత కల్పించాలని తాము పోలీసులను కోరామని తెలిపారు. ఆర్‌సీబీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను వాయిదా వేసింది.

అత్యాచారం కేసులో ప్రజ్వల్ బెయిల్ అర్జీకి అనుమతి

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : అత్యాచారం కేసులో కారాగారం చేరిన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ బెయిలు కోసం కొత్తగా బెయిలు అర్జీ వేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతించింది. దిగువ న్యాయస్థానంలోనూ ఒక అర్జీ విచారణ దశలో ఉంది.

పరిషత్ ఉపకార్యదర్శి జలజాక్షికి ఉపశమనం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : 'రాజ్యాంగాన్ని చదువు' కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ ఫొటోను ఉంచలేదని విధానపరిషత్తు ఉపకార్యదర్శి కేజే జలజాక్షిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై ఉన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ ఆమె వేసుకున్న అర్జీపై జస్టిస్ హెచ్‌టీ నరేంద్ర ప్రసాద్ స్టే ఇచ్చారు. ఆమెకు నోటీసులు జారీ చేసిన విధానపరిషత్తు అధ్యక్షుడు, కార్యదర్శులకు న్యాయమూర్తి నోటీసులు జారీ చేశారు.

పెద్దలకు భయపడి.. విషం తాగిన ప్రేమికులు

గదగ, న్యూస్‌టుడే : తమ ప్రేమను ఇరువైపులా కుటుంబ సభ్యులు అంగీకరించలేదని ఒక బాలిక (17), ఓ యువకుడు (25) మంగళవారం రాత్రి విషం తాగారు. విషయం గుర్తించిన స్థానికులు గజేంద్రగడకు చెందిన వీరిద్దరినీ చికిత్స కోసం జిమ్స్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ బాలిక మరణించగా, యువకుని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

శ్రమజీవుల నిరసన బావుటా

రాజధాని నలుదిశల నుంచి స్వాతంత్ర్య ఉద్యానవనానికి కదలివచ్చి.. ఉద్యమగళం వినిపిస్తున్న శ్రమజీవులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చర్యలు ఇక ఎన్నో రోజులు సహించే ప్రశ్నే లేదని వివిధ కార్మిక సంఘాల నేతలు ముక్తకంఠంతో నినదించారు. భారత్ బంద్‌లో భాగంగా బుధవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలతో హోరెత్తించారు. జనజీవనానికి ఎలాంటి ఆటంకమూ కలిగించని రీతిలో సాగిన ఉద్యమపథం.. ఎర్ర జెండాలతో నిండిపోయింది. బెంగళూరు, మైసూరు, మంగళూరు, చిక్కమగళూరు, దావణగెరె, కలబురగి, బళ్లారి, చిత్రదుర్గ తదితర ప్రాంతాల్లో ఉద్యమ గళం మిన్నంటింది. హక్కుల సాధనకు ప్రతిన బూనింది. - న్యూస్‌టుడే, సదాశివనగర

బెంగళూరులో ఆందోళన నిర్వహించిన దుస్తుల పరిశ్రమ కార్మికులు

ఐటీ, బీటీ రంగాల్లోనూ శ్రమదోపిడీ కొనసాగుతోందంటూ పిడికిలి బిగించి నిరసన

బతుకు బండికి మృత్యు గంట

● ముగ్గురి 'విషా'దాంతం

బెళగావి, న్యూస్‌టుడే : అప్పుల బాధ తాళలేక.. బతుకు బండి లాగలేక.. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు శహపురలో బలవన్మరణానికి పాల్పడ్డారు. మంగళా కుర్డేకర (85), ఆమె కుమారుడు సంతోశ్ కుర్డేకర (47), కుమార్తె సువర్ణ కుర్డేకర (52)లను మృతులుగా గుర్తించారు. మంగళ మరో కుమార్తె సునందా కుర్డేకర (50)ను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా.. ప్రాణాలతో పోరాటం చేస్తోంది. సంతోశ్ వృత్తిరీత్యా ఆభరణాలను తయారు చేసే వృత్తి కొనసాగించేవాడు. నలుగురూ విషం తాగి పడిపోగా, పొరుగువారు గుర్తించి, ఆసుపత్రికి తరలించేలోగా ముగ్గురు మరణించారు. ఆర్థిక సమస్యలతో మంగళ తన పిల్లలకు పెళ్లి చేయించలేకపోయింది. నలుగురూ ఒకే ఇంట్లో ఉండేవారు. కుటుంబ నిర్వహణకు చేసిన అప్పులు తీర్చలేకపోవడం, కులవృత్తికి అనుగుణంగా పని రాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నారని అనుమానిస్తున్నారు. మరాఠీ భాషలో రాసిన డెత్‌నోట్‌ను పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. శహపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

స్నేహితుని ఇంటికెళ్లిన యువతిపై అత్యాచారం

బెంగళూరు (మారతహళ్లి): ఆమె.. దొడ్డనాగమంగల సాయి లేఅవుట్‌లో ఉన్న తన స్నేహితుని ఇంటికి వచ్చినప్పుడు ముగ్గురు ఆగంతకులు అక్కడకు చేరుకొని అత్యాచారానికి పాల్పడ్డారు. తన స్నేహితుడ్ని, తనను కత్తులతో బెదిరించి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని, తన చరవాణి నుంచి తమ ఖాతాకు నగదు బదిలీ చేసుకున్నారని ఆరోపించింది. ఇంట్లో ఉన్న రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, ఇతర గృహోపయోగ వస్తువులతో పరారయ్యారని పరప్పన అగ్రహార ఠాణా పోలీసులకు బుధవారం ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

ఉగ్ర సొమ్ముతో విలాసాలు

● బాధ్యత విస్మరించి.. అడ్డదారులు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కోలారు, బెంగళూరుల్లో జాతీయ దర్యాప్తు దళం మంగళవారం రాత్రి దాడులు నిర్వహించి అరెస్టు చేసిన మానసిక వ్యాధుల చికిత్స నిపుణుడు డాక్టర్ నాగరాజ్, ఏఎస్సై చాంద్‌పాషా, గృహిణి అనీస్ ఫాతిమా విచారణ బుధవారం తీవ్రంగా కొనసాగింది. వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచి విచారణ కోసం అదుపులోనికి తీసుకున్నారు. వారి నివాసాల నుంచి జప్తు చేసుకున్న చరవాణులు, డిజిటల్ పరికరాలు, రెచ్చగొట్టే ప్రసంగాలు, రచనలు ఉన్న పత్రాలు, సీడీలను పరిశీలించే ప్రక్రియను చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. మంగళూరు కుక్కర్ బాంబ్, శివమొగ్గలో ఉగ్రవాదుల కార్యకలాపాలు, రామేశ్వరం కెఫేలో పేలుడు ఘటనకు మాస్టర్ మైండ్ టి.నాసిర్‌కు పరప్పన అగ్రహార కారాగారంలో చరవాణిని సమకూర్చడం, అతని ప్రణాళికలను జునైద్‌కు చేరవేయడంలో ఈ ముగ్గురూ కీలక పాత్రను పోషించారు. డాక్టర్ నాగరాజ్‌కు సహాయకి పవిత్ర కూడా వీరికి సాయం చేసిందని ప్రాథమిక విచారణలో గుర్తించారు. జునైద్ పరారయ్యేందుకు అతని తల్లి అనీస్ ఫాతిమా సహకరించిందని అధికారులు తెలిపారు. పరప్పన అగ్రహార కారాగారంలో మానసిక వ్యాధుల చికిత్స నిపుణుడిగా పని చేస్తున్న డాక్టర్ నాగరాజ్ కారాగారంలో పలువురు ఖైదీలు, ఉగ్రవాదులకు చరవాణులు, సిమ్ కార్డులు అందించడం, వారు ఇచ్చిన సమాచారాన్ని బయటి వ్యక్తులకు చేరవేసేవాడని ఎన్ఐఏ గుర్తించింది. సుమారు వంద మందికి డాక్టర్ నాగరాజ్ సిమ్ కార్డులు అందించాడని ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇస్తున్న సానుభూతిపరుల నుంచి తీసుకున్న నగదుతో విలాసవంతమైన ఇంటిని అతను నిర్మించుకున్నాడని అధికారులు తెలిపారు. కారాగారంలో ఉన్నప్పటికీ నాసిర్ బయట తన జట్టును సిద్ధం చేసుకున్నాడు. వారితో ఉగ్రకార్యకలాపాలను చేసేందుకు ప్రణాళికలు అందించేవాడు. వైట్‌ఫీల్డ్‌లో మొబైల్ దుకాణంలో పని చేస్తూ నిందితుల కోసం సిమ్ కార్డులు సిద్ధం చేస్తున్న కోలారు సమీపంలోని భట్రహళ్లికి చెందిన సతీశ్‌కు విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. అతనితో పాటు పరారీలో ఉన్న పవిత్ర కోసం ఎన్ఐఏ గాలింపు తీవ్రం చేసింది. ఉగ్రవాదుల మూలాలను సమూలంగా నాశనం చేసే దిశలో ఎన్ఐఏ చేస్తున్న దర్యాప్తునకు రాష్ట్ర పోలీసులు సహకరిస్తున్నారని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తెలిపారు. బెంగళూరులో పెద్ద పేలుడుకు కుట్ర పన్నిన నాసిర్ 2023లో హెబ్బాళ పరిధిలోకి ఒక ఇంట్లో దొరికిపోయాడు. కారాగారంలోకి వెళ్లిన అనంతరమూ చరవాణిలో మాట్లాడుతూ యువతకు బ్రెయిన్‌వాష్ చేసి ఉగ్రవాదం వైపు మళ్లేలా చేస్తున్నాడని గుర్తించారు.

కారాగార గోడల వెనుక ఏమి జరుగుతోంది?

పట్టభద్రులకు పట్టాల ప్రదానం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : ఐఐఐటీ- బెంగళూరులో పట్టభద్రులైన 372 మంది విద్యార్థులకు 25వ స్నాతకోత్సవంలో పట్టాలు ప్రదానం చేశారు. భారతీయ విజ్ఞాన సంస్థ డైరెక్టర్ ఆచార్య గోవిందన్ రంగరాజన్, మైక్రోసాఫ్ట్ రీసర్చ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్ పద్మనాభన్, సంస్థ పాలక మండలి అధ్యక్షుడు క్రిస్ గోపాలకృష్ణన్, డైరెక్టర్ ఆచార్య దేవబ్రతదాస్ విద్యార్థులకు పట్టాలు వితరణ చేశారు. మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ, ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ, డిజిటల్ సొసైటీ మాస్టర్ ఆఫ్ సైన్సు తదితర డిగ్రీలతో పాటు 16 మంది పీహెచ్‌డీ పట్టాలను పొందారు. ఈ ఏడాది ఒక విద్యార్థి రూ.1.45 కోట్ల వేతన ప్యాకేజ్‌ను, మరో 14 మంది విద్యార్థులు రూ.60 లక్షల వార్షిక ప్యాకేజ్‌ను పొందారని క్రిస్ గోపాలకృష్ణన్ తెలిపారు.

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న డాక్టర్ వెంకట్ పద్మనాభన్

జల సాధనకు పోరు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బెంగళూరుకు తాగునీటిని అందించేందుకు మేకెదాటు ప్రాజెక్టును తక్షణమే ప్రారంభించాలని కస్తూరి కర్ణాటక జనపర కన్నడ వేదికె డిమాండ్ చేసింది. మేకెదాటు వద్ద ఆనకట్టను నిర్మిస్తే అదనంగా 65 టీఎంసీల నీటిని నిలువ చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని సంఘం అధ్యక్షుడు రమేశ్ గౌడ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాల మధ్య సయోధ్య కుదిర్చి ప్రాజెక్టుకు తక్షణమే అనుమతి ఇవ్వాలని కోరుతూ బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో నిర్వహించిన ధర్నాలో ఆందోళనకారులు నినాదాలు చేశారు.

ధర్నాలో జనపర వేదికె కార్యకర్తలు

'లింకు'ల మాయాజాలం

శివమొగ్గ, న్యూస్‌టుడే : షేరు మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అధికలాభాలు వస్తాయని నమ్మించిన వారి మాటలు విశ్వసించి బీబీ రోడ్డుకు చెందిన ఒక వ్యక్తి (30) రూ.34.16 లక్షల నగదు కోల్పోయాడు. వాట్సప్ గ్రూపులో వచ్చిన లింకును నొక్కి అందులో సభ్యునిగా చేరిన ఆ వ్యక్తి దశలవారీగా పెట్టుబడి పెడుతూ వచ్చాడు. డివిడెండు పేరిట కొంత నగదు వెనక్కు ఇస్తూ రావడంతో వారి మాటలు నమ్మి పెద్ద మొత్తంలో మదుపు చేశారు. చివరికి వంచకులు తమ చరవాణిని స్విచ్ ఆఫ్ చేసుకోవడంతో తాను మోసపోయానని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.





(c) eenadu

రసవత్తరం.. రాబకోవి సమరం

◆ నేడు డైరెక్టర్ల ఎంపికకు పోలింగ్

◆ బరిలో 28 మంది

బళ్లారి, న్యూస్‌టుడే: రాయచూరు, బళ్లారి, కొప్పళ, విజయనగర జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య (రాబకోవి)లోని 12 మంది డైరెక్టర్ల స్థానాలకు గురువారం ఎన్నికలు జరుగనున్నాయి. ఫలితాలు ఇదే రోజు సాయంత్రానికి ప్రకటించనున్నారు. బళ్లారి, విజయనగర జిల్లాలకు నాలుగు డైరెక్టర్ల స్థానాలు ఖాళీలుండగా, రాయచూరు-4, కొప్పళ-4 డైరెక్టర్లు ఉన్నాయి. వీటిలో మూడు డైరెక్టర్లను మహిళలకు రిజర్వేషన్ కేటాయించారు. 12 మంది డైరెక్టర్లకుగాను 28 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఓటర్లను ఆకట్టుకోవడానికి తెరవెనుక ప్రయత్నాలు ప్రారంభించారు.

రాబకోవి పరిపాలన భవనం

గుర్తుల ఆధారంగా ఎన్నిక జరగదు

రాబకోవి జిల్లా పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ఎన్నికలు పార్టీ గుర్తుపైన జరగడం లేదు. అధికార పార్టీ కాంగ్రెస్, భాజపా రెండు పార్టీల నేతలు సిండికేట్‌గా మారి ఎన్నికల బరిలో నిలిచారు. బళ్లారి మినహా మిగిలిన రెండు జిల్లాలైన రాయచూరు, కొప్పళ జిల్లాల నుంచి నాలుగురు చొప్పున బరిలో నిలిచారు.

466 మంది ఓటర్లు

రాబకోవి జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య నుంచి మొత్తం 856 పాల ఉత్పత్తి సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో కేవలం 466 పాల ఉత్పత్తి సహకార సంఘాలకు మాత్రమే ఓటు హక్కు ఉంది. విజయనగర జిల్లాలో 229 మంది, బళ్లారి-28, కొప్పళ- 154, రాయచూరు-55 మంది ఓటర్లు ఉన్నారు. ఒక్కొక్క జిల్లా నుంచి మహిళ అభ్యర్థితో పాటు మొత్తం నాలుగురు ఎన్నిక కావాల్సి ఉంది. అత్యధిక ఓట్లు సాధించిన మొదటి నలుగురిని విజేతలుగా ప్రకటిస్తారు.

ప్రశ్నగానే మిగిలిన బళ్లారి

రాబకోవి జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్యలో రాయచూరు, కొప్పళ జిల్లాలో ఎనిమిది డైరెక్టర్లు ఎన్నిక అవుతారు. రాయచూరు, కొప్పళ జిల్లాలకు నాలుగు చొప్పున డైరెక్టర్ల స్థానాలు కేటాయించారు. బళ్లారి, విజయనగర జిల్లాలుగా విడిపోయిన నాలుగు డైరెక్టర్లు కేటాయించారు. సమాఖ్య ప్రారంభంలో విజయనగర జిల్లాలో అత్యధిక ఓట్లు ఉండగా, బళ్లారి జిల్లాలో అత్యల్ప ఓట్లు ఉన్నాయి. విజయనగర జిల్లా అభ్యర్థులే డైరెక్టర్లుగా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యకు రాజకీయ నేతలు పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు ప్రారంభించలేదు. రెండు జిల్లాల నుంచి ఒక్క అభ్యర్థినే పోటీ చేయించడానికి ప్రయత్నాలు చేయలేదని పలువురు మాట్లాడుతున్నారు. విజయనగర జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే రాబకోవిలో మరోసారి చక్రం తిప్పడానికి లోలోపల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బళ్లారికి అవకాశం ఇవ్వకూడదని ప్రయత్నాలు చేస్తున్నట్లు సహకార సమాఖ్య సభ్యులు చెబుతున్నారు.

పోటీలో నిలిచిన అభ్యర్థులు వీరే

బళ్లారి జిల్లా నుంచి నలుగురు పోటీలో నిలిచారు. వారిలో పి.జగన్నాథ్, కె.ప్రతాపరెడ్డి, ఎం.సుధీర్, చంద్రశేఖర్ ఉన్నారు. విజయనగర జిల్లా నుంచి మొత్తం ఎనిమిది మంది పోటీలో ఉన్నారు. భోగే చిదానంద, పూజార్ మల్లికార్జున, బరమారెడ్డి, ఎల్.బి.పి.భీమానాయక్, హెచ్.మరుళసిద్ధప్ప, బి.సిద్దేశ్, జి.నాగేశ్, హెచ్.రత్నమ్మ పోటీ చేశారు. కొప్పళ జిల్లా నుంచి మొత్తం ఎనిమిది మంది బరిలో నిలిచారు. వారిలో కృష్ణారెడ్డి గలబి, జయతీర్థ రావ్ దేసాయి, మంజునాథ, వెంకనగౌడ, శివప్ప వాది, సత్యనారాయణ, కమలప్ప, కవిత ఉన్నారు. రాయచూరు జిల్లా నుంచి ఎనిమిది మంది బరిలో నిలిచారు. వారిలో అమరేగౌడ, నింగప్ప, బి.ప్రవీణకుమార, భీమనగౌడ, రమేంద్ర, జి.సత్యనారాయణ, సి.హెచ్.కృష్ణవేణి, ఎన్.సీతారామలక్ష్మి పోటీ చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు, చిత్రంలో కార్పొరేటర్లు

సీఎం కుర్చీ కోసమే హస్తినబాట

మాజీ మంత్రి శ్రీరాములు ధ్వజం

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధిని మరిచి సీఎం కుర్చీ కోసం ఢిల్లీ బాట పట్టారు. వారి ఢిల్లీ పర్యటనలో రెండు రోజులు గమనించిన విషయాలను చూస్తే డి.కె.శివకుమార్ ముఖ్యమంత్రి కావడం కష్టమే. ఆయన ఇక ముఖ్యమంత్రిగానే సర్దుకోవాల్సి ఉంటుందని మాజీ మంత్రి బి.శ్రీరాములు పేర్కొన్నారు. కేంద్రంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లో రెండున్నరేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్య, డి.కె.శివకుమార్ లోలోపల ఒప్పందాలు చేసుకున్నారు. సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండున్నరేళ్లు కావస్తోంది. ఇప్పుడు సీఎం కుర్చీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఆ పార్టీ రాష్ట్ర బాధ్యుడు సుర్జేవాలా మూడు రోజులుగా ఎమ్మెల్యేల వ్యక్తిగత అభిప్రాయాలు సేకరించి, బృంద చర్చలు జరిపారు. ఇప్పటికే డి.కె.శివకుమార్ ఢిల్లీలో ఉండగా, ఈ రోజు సుర్జేవాలా, ముఖ్యమంత్రి కూడా ఢిల్లీ బాట పట్టారని విమర్శించారు. సిద్ధరామయ్య రాజకీయ చాణక్యుడు. తలపండిన నేత కావడంతో ముఖ్యమంత్రి కుర్చీ అంత సులభంగా వదులుకోరని తన అనుభవంతో చెబుతున్నా అన్నారు. ముఖ్యమంత్రి పదవి డి.కె.శివకుమార్‌కు ఇవ్వకూడదని పలువురు తెరవెనుక పావులు కదుపుతున్నారు. దళిత సమాజం నుంచి మల్లికార్జున ఖర్గే, డా.పరమేశ్వర్, లింగాయత సముదాయం నుంచి ఎం.బి.పాటిల్, ఒక్కలిగ సమాజం నుంచి కృష్ణభైరేగౌడ, వాల్మీకి సముదాయం నుంచి సతీష్ జార్కిహొళి పేర్లు వినిపిస్తున్నాయని చెప్పారు. బళ్లారి, విజయనగర రెండు జిల్లాలు నాకు రాజకీయ పునర్జన్మ ఇచ్చాయని శ్రీరాములు పేర్కొన్నారు. నేను విజయనగర జిల్లా కూడ్లిగి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆలోచన ఉంది. పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా..దానికి కట్టుబడి పోటీ చేస్తానన్నారు. వాల్మీకి అభివృద్ధి మండలి నిధుల మళ్లింపుపై సీబీఐతో విచారణ చేస్తున్నారు. ఎమ్మెల్యే నాగేంద్ర క్షేత్రానికి దూరంగా ఉన్నారు. వారు ఫొటోలు, రీల్స్‌కే పరిమితయ్యారు. క్షేత్రం ప్రజలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా నాగేంద్రను ఎందుకు గెలిపించామో అని బాధపడుతున్నారని తెలిపారు.

తాగునీరు ఇవ్వొద్దని ఆందోళన

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: భద్ర జలాశయం కుడి కాలువ నుంచి అనుసంధానం కల్పించి చిత్రదుర్గం జిల్లాలోని హొసదుర్గం, చిక్కమగళూరు జిల్లాలోని తరికెర, అజ్జంపుర తాలూకాల్లోని 518 గ్రామాలకు తాగునీటిని అందించే పథకాన్ని రద్దు చేయాలని దావణగెర జిల్లా రైతులు ఆందోళనకు దిగారు. బుధవారం వందలాది మంది రైతులు శివమొగ్గ చేరుకొని అక్కడి భద్ర ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ ఆందోళనకు మాజీ మంత్రి రేణుకాచార్య, ఇతర భాజపా నేతలు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రేణుకాచార్య మాట్లాడుతూ కుడికాలువ నుంచి తాగునీటిని రెండు జిల్లాలకు చెందిన వందలాది గ్రామాలకు అందిస్తే కాలువ దిగువన ఉన్న హొన్నాళి, దావణగెర, హరిహర తాలూకాల్లో వేలాది ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దావణగెర జిల్లా రైతుల చర్యలను చిత్రదుర్గం జిల్లా సాగునీటి ఆందోళన సమితి అధ్యక్షుడు లింగారెడ్డి, తదితరులు ఖండించారు.

చీఫ్ ఇంజినీర్ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన వందలాది మంది రైతులు

నీటిని విడుదల చేయాలని వినతి

బళ్లారి: తుంగభద్ర జలాశయం ఎల్లెల్సీ, హెచ్చెల్సీ కాలువల కింద వరి నారును రైతులు సిద్ధం చేసుకుని నాట్లు వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. నీటిపారుదల సలహా సమితి తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ నెల 10 నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు పురుషోత్తమ గౌడ నేతృత్వంలో తుంగభద్ర మండలి సీఏకి వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది జలాశయంలో నీరు నిల్వ చేస్తున్న నేపథ్యంలో ముందుగానే విడుదల చేస్తే ఖరీఫ్‌కు అనుకూలమన్నారు.

ముంపు ప్రాంతాల ప్రజలూ.. జాగ్రత్త

బళ్లారి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నుంచి నదికి వరదనీటిని విడుదల చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తాలూకా స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని ఏడీసీ మహమ్మద్ ఝుభేర సూచించారు. డీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడీసీ మాట్లాడారు. ఈ ఏడాది మలేనాడు ప్రాంతంలో భారీ వర్షాలు పడుతున్నాయి. తుంగభద్ర జలాశయం ముందు వేసుకున్న ప్రణాళికకు ముందే వరదనీటితో నిండిపోయాయి. జలాశయంలో 80 టీఎంసీల నుంచి 85 టీఎంసీల వరకు మాత్రమే నింపుకోవాలి. మిగిలిన నీటిని నదికి విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో వరద ప్రభావానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కంప్లి, సిరుగుప్ప తహసీల్దార్లకు సూచించారు. జిల్లా ప్రకృతి వైపరీత్యాల నివారణ అధికారి పరమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలో 76.731 టీఎంసీల నీరు నిల్వ ఉంది. 54 వేల క్యూసెక్కుల వరదనీరు చేరుతుండగా జలాశయం నుంచి 62 క్యూసెక్కుల నీటిని నది, కాలువలకు విడుదల చేస్తున్నారని వివరించారు. జలాశయం నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేసిన సందర్భంలో మాత్రమే కంప్లి-గంగావతి వెళ్లే వంతెనపై రాకపోకలు నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి. కంప్లి తాలూకాలో రెండు గ్రామాలు, సిరుగుప్ప తాలూకాల్లో ఒక గ్రామం ముంపునకు గురవుతాయని వివరించారు. వ్యవసాయశాఖాధికారి సోమసుందర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 49 శాతం తక్కువగా ఉంది. జులైలో కేవలం 9.6 శాతం వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలో 45 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందని వివరించారు. సమావేశంలో వివిధ శాఖాధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీసీ మహమ్మద్ ఝుభేర, చిత్రంలో అధికారులు

ట్రాక్టర్‌ను ఢీకొన్న లగేజి ఆటో

మహిళ దుర్మరణం

బళ్లారి, న్యూస్‌టుడే: తాగు నీటి ట్యాంకర్‌ను వెనక నుంచి లగేజి ఆటో ఢీకొనడంతో ఓ మహిళ దుర్మరణం చెందిన ఘటన బుధవారం మధ్యాహ్నం కర్ణాటక రాష్ట్రం బళ్లారి నగర శివార్లలో చోటు చేసుకుంది. మృతురాలిని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఓబుళాపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (54)గా పోలీసులు గుర్తించారు. హలకుంది వద్ద వస్తున్న ట్రాక్టర్ నీటి ట్యాంకర్‌ను వెనక వైపు పాత టైర్ల లోడుతో వస్తున్న లగేజి ఆటో బలంగా ఢీకొనడంతో ట్రాక్టర్ ఇంజిన్‌పై కూర్చున్న ఆమె కిందపడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందింది. లగేజి ఆటోలో ఉన్న పాత టైర్లు రోడ్డుపై పడిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న బళ్లారి గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సతీష్ తెలిపారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనాలు

అధ్యక్షురాలిపై చర్యలకు డిమాండ్

హొసపేటె, న్యూస్‌టుడే: సంచారక సముదాయం ప్రజలతో చులకనగా మాట్లాడుతూ.. ఏడుగురిపై కేసు నమోదు చేసిన కర్ణాటక రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంచారక సముదాయ అభివృద్ధి మండలి అధ్యక్షురాలు జి.పల్లవిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ సముదాయం ప్రజలు బుధవారం జిల్లా పాలనాధికారి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఆందోళనకు నేతృత్వం వహించిన ఆ సముదాయాల సమాఖ్య రాష్ట్ర సంచాలకుడు సణ్ణ మారెప్ప మాట్లాడుతూ ఈ నెల 5న బెంగళూరులో మాజీ మంత్రి హెచ్.ఆంజనేయ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సంచారక సముదాయాల సమ్మేళనం సన్నాహక సమావేశానికి పిలవకుండానే వచ్చిన అధ్యక్షురాలు పల్లవి, కొందరు సముదాయం నేతలతో వాగ్వాదానికి దిగారు. తమ సముదాయం నాయకులను అసభ్య పదజాలంతో నిందించడమే కాకుండా, ఏడుగురిపై పోలీస్ కేసు కూడా నమోదు చేయించారు. ఆమె వ్యక్తిగత కార్యదర్శి తమ ప్రజలను అసభ్యపదజాలంతో దూషించారని విచారం వ్యక్తం చేశారు. ప్రజలను చులకనగా చూసే ఆమె ఒక్కక్షణం కూడా అధ్యక్ష స్థానంలో కొనసాగే అవకాశం లేదని తేల్చిచెప్పారు. ఆమె క్షమాపణ కోరకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. ప్రముఖులు శేఖప్ప కిన్నూరి, మంజప్ప, సిద్ధు బెళగల్లు, జె.రమేశ్, చౌడప్ప పాల్గొన్నారు.

జిల్లా అదనపు పాలనాధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న సంచారక సముదాయం ప్రజలు

గనుల లారీలను నిషేధించాలని వినతి

బళ్లారి, న్యూస్‌టుడే: లక్ష్మీ మిట్టల్ పరిశ్రమకు వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకున్న హరగిన డోణి - కుడతిని రహదారిలో గనుల లారీల సంచారం పూర్తిగా నిషేధించాలని సీఐటీయూ నేతృత్వంలో కేఐడీబీ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ రహదారిని ప్రజాపనులశాఖ అధికారులు ప్రారంభించారు. ఈ వ్యవసాయ భూమి లక్ష్మీ మిట్టల్ ఆధీనంలో ఉండటంతో గనుల లారీలు సంచారం పెరిగి పనులకు ఇబ్బందిగా మారింది. గనుల లారీలను నిలిపి వేయాలని కోరారు. ప్రముఖులు జంగ్లిసాబ్, మంజునాథ, బసవ తదితరులు పాల్గొన్నారు.

కె.ఐ.డి. కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్న సీఐటీయూ సభ్యులు

పంటలు సమృద్ధిగా పండాలని పూజలు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పంటలు సమృద్ధిగా పండి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్.సోమలింగప్ప పేర్కొన్నారు. కెంచనగుడ్డ వద్ద తుంగభద్ర నదికి బుధవారం ఇతర నాయకులు, కార్యకర్తలలో కలిసి వాయనం సమర్పించి, మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ముందుగా పడి పంటల సాగుకు అనుకూలంగా ఉందన్నారు. తుంగభద్ర డ్యామ్‌కు నీరు భారీగా వస్తోందని, ఇదేవిధంగా వరుణ దేవుడు కరుణించి ఈ సీజన్‌లో వర్షాలు కురవాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. భాజపా తాలూకా అధ్యక్షుడు కుంట్నాళ్ మల్లికార్జున స్వామి, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు ఎం.ఎస్.సిద్ధప్ప, తాలూకా పంచాయతీ మాజీ అధ్యక్షురాలు సీతారామ రాజు, ఏపీఎంసీ మాజీ అధ్యక్షుడు నాగేశప్ప, నాయకులు వీరన్నగౌడ, వీరభద్రగౌడ, చిరంజీవి రెడ్డి, హొన్నప్ప, గంగప్ప, విరుపాక్షప్ప, బకాటె ఈరయ్య పాల్గొన్నారు.

తుంగభద్ర నదికి వాయనం సమర్పిస్తున్న మాజీ శాసనసభ్యుడు సోమలింగప్ప, ఇతర నాయకులు

శౌరా.. భూప్రద

బెంగళూరులో సత్తా చాటుతున్న బీబీఎంపీ అధికారి

సింధనూరు, న్యూస్‌టుడే: బెంగళూరులో చెరువులను ఆక్రమించి భవంతులు నిర్మిస్తూ, కారణంగా వానా కాలంలో సవ్యంగా పారాల్సిన వరద నీరు లోతట్టు ప్రాంతాలకు చేరి సామాన్య జనానికి ఇబ్బందులు ఎదురవుతున్న సమయాల్లో..దీన్ని నివారించి పక్కా ప్రణాళికతో విపత్తుల నివారణపై చక్కని సేవలందిస్తున్న బీబీఎంపీ ఈఈ భూప్రద సింధనూరు యువతి. ఈమె సింధనూరు తెలుగు ప్రముఖుడు, గుత్తేదారు ఎం.రామకోటేశ్వరరావు కుమార్తె. బీబీఎంపీలో ఉద్యోగం అందుకుని 2009 నుంచి ఇక్కడే ఉత్తమ సేవలు అందిస్తున్నారు. ఈమెకు హైదరాబాదులోని హైడ్రా నుంచి ఆహ్వానం అందింది. బెంగళూరులో ఎదురవుతున్న విపత్తు సమస్యలే హైదరాబాదులోనూ ఉన్నాయి. మీ బృందం ఓసారి హైదరాబాదుకు వచ్చి తగిన సలహాలు, సూచనలు ఇవ్వమని హైదరాబాదులోని హైడ్రా కోరడంతో బెంగళూరు బీబీఎంపీ నలుగురు అధికారుల బృందం భూప్రద నేతృత్వంలో మంగళవారం భాగ్యనగరానికి వెళ్లారు. వారిని హైడ్రా కమిషనరు ఏవీ.రంగనాథ్ సాదరంగా స్వాగతించి బృందంతో కలసి నగరంలో పరిస్థితులు పర్యవేక్షించారు. రంగనాథ్ గతంలో పలుమార్లు కర్ణాటకకు విలువైన సలహాలు ఇచ్చారు. ఈ బృందం బుధవారం తిరిగి బెంగళూరు చేరుకున్నారు. భాగ్యనగరిలో బీబీఎంపీ అధికారులు పలు చెరువులను సందర్శించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తమ సేవలను గుర్తించి మమ్మల్ని హైదరాబాదుకు ఆహ్వానించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా భూప్రద హర్షం వ్యక్తం చేశారు.

భూప్రదకు జ్ఞాపికను అందిస్తున్న హైడ్రా కమిషనరు ఏవీ.రంగనాథ్

ఫ్యాషన్ మేళా గోడపత్రికలను విడుదల చేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రముఖులు

14, 15 తేదీల్లో ఫ్యాషన్ మేళా

హొసపేటె, న్యూస్‌టుడే: ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15 తేదీల్లో ఫ్యాషన్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని క్లబ్ అధ్యక్షురాలు నైమిషా తెలిపారు. బుధవారం మేళాకు సంబంధించిన గోడపత్రికలు క్లబ్ సభాంగణంలో విడుదల చేశారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లో జరిగే ఫ్యాషన్‌మేళాల మాదిరిగానే ఇక్కడా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇదే సందర్భంగా పలు కంపెనీలు ఫ్యాషన్ వస్తువుల ప్రదర్శన ఏర్పాటు చేశాయని వివరించారు. ఇన్నర్‌వీల్ జిల్లాధ్యక్షురాలు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

డయేరియాను నిర్లక్ష్యం చేయొద్దు

బళ్లారి, న్యూస్‌టుడే: వాంతులు, విరేచనాలను నివారించడానికి వేడి ఆహారం తినాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారి డా.యల్లా రమేష్‌బాబు సూచించారు. నగరంలోని మఠస్వామి, బాపూజీనగరలో ఇంటింటికీ వెళ్లి డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి ముందు ఉన్న గొట్టాలు, దిగువన ఉన్న ప్రదేశాల్లో పేరుకుపోయిన మురుగునీరు గొట్టాల్లోకి తిరిగి వెళ్లే అవకాశం ఉంది. నగర పాలికె నీటిని విడుదల చేసిన తర్వాత రెండు నుంచి మూడు నిమిషాలు బయటకు విడిచి పెట్టాలి. అనంతరం నీటిని పట్టుకోవాలన్నారు. ఆహారాన్ని సురక్షితంగా ఉంచడం, వేడి ఆహారాన్ని తీసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇంటి ముందు, మురుగు కాలువలో నీటి గొట్టాలు లీకేజీ అయితే...వెంటనే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి మరమ్మతులు చేయించుకోవాలన్నారు. జిల్లా సర్వేలెన్స్ డా.మరియంబీ నేతృత్వంలో కలరా నివారణ బృందం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. డా.సౌజన్య, డా.మహమ్మద్, అధికారి ఈశ్వర దాసప్ప, డా.విశాలక్ష్మి, శివకుమార్, తిప్పేస్వామి, ఉమాదేవి, సవిత, ఖాసీం, మంజులమ్మ, నాగరాజ్, బసవరాజ్ పాల్గొన్నారు.

డయేరియాపై మఠస్వామి మఠం, బాపూజీనగర ప్రజలకు అవగాహన

EENADU Classifieds

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. +91 99669 10410.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

సింహాద్రి జ్యోతిష్యం: ఫొటో, తాళపత్రం, జన్మ పత్రిక చూసి ఉద్యోగం, వివాహం, సంతానం, ఆర్థిక ఇబ్బందులు, స్త్రీ ప్రేమ, దాంపత్య సమస్యలు ఎటువంటివి ఉన్న పరిష్కారం, N.T. రమణాచారి, విశాఖపట్నం. 9866066393.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

పోలీస్ జింఖానా అధ్యక్షుడిగా గొట్టూరు రాజశేఖర్‌రెడ్డి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి పోలీస్ జింఖానా సమితి అధ్యక్షుడిగా న్యాయవాది గొట్టూరు రవి రాజశేఖర్‌రెడ్డి ఎంపికయ్యారు. కార్యదర్శిగా డా.శివనాయక్, సహాయ కార్యదర్శిగా సుభాష్ చంద్రబోస్, కోశాధికారి కాంద్ర సతీశ్, సభ్యులుగా అజయ్, సునీల్‌కుమార్, డా.రాజశేఖర్, ఎస్.బి.ప్రకాశ్, వేణుగోపాల్ గుప్త, కిశోర్‌కుమార్, గురుప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ డా.శోభారాణి, ఏఎస్పీలు రవికుమార్, నవీన్‌కుమార్, డీఆర్‌ఏ తిప్పేస్వామి తదితరులు అభినందించారు.

ఎస్పీ, ఏఎస్పీలతో పోలీస్ జింఖానా సభ్యులు

నేడు నీర్‌మాన్విలో బసవతత్వ పురస్కారాల ప్రదానం

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని నీర్‌మాన్వి గ్రామంలో బసవతత్వ అనుయాయిలకు రాష్ట్ర బసవతత్వ పురస్కారాలను గురువారం ఉదయం 11 గంటలకు అమరశివ మహామనె గురు మహంతలో ప్రదానం చేయనున్నట్లు సంచాలకుడు శరణబసవ తెలిపారు. శివశరణ బిచ్చిబాచారస ప్రశస్తిని శివమొగ్గకు చెందిన నవలింగశరణరుకు, శివశరణ సుంకద బంకణ్ణ ప్రశస్తిని డాక్టర్ బసవప్రభు పాటిల్‌కు, హళకట్టి ప్రశస్తిని గంగావతికి చెందిన నెక్కంటి సూరిబాబుకు, నగెమారి వీరణ్ణగౌడ ప్రశస్తిని విశ్వారాధ్య సత్యంపేటెకు, శివశరణె ముక్తాయక్క మసరకల్ ప్రశస్తిని తిమ్మనగౌడ చిల్కరాగికి ప్రదానం చేయనున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మఠాధిపతులు, బసవతత్వ అనుయాయిలు, మద్దతుదారులు హాజరవుతారని తెలిపారు.

విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ నిరంతర పోరు

ఏబీవీపీ కార్యాలయం ముందు ధ్వజారోహణ చేసిన విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 77వ సంస్థాపన దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ విద్యార్థి దివస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ధ్వజారోహణ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, యువతీ, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ప్రధానాచార్యుడు డా.గౌరిశంకర్ ధ్వజరోహణ చేసి మాట్లాడారు. ఏబీవీపీ అంటేనే జ్ఞానం, ఐక్యత, దేశ ప్రేమ, విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయడంలో ముందుంటుందన్నారు. యువతలో దేశ ప్రేమ, విద్యార్థి స్నేహి ప్రచారం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిభావంత విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉచితంగా నీట్, సీఈటీ పరీక్షలకు శిక్షణ శిబిరాలు, వేసవిలో విద్యార్థులకు శిబిరాలు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. ఏబీవీపీ బళ్లారి విభాగం సంఘటన కార్యదర్శి నాగరాజ బటగేరా మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణంతో దేశ నిర్మాణం ఆధారపడి ఉంటుందని ఏబీవీపీ నిరూపించిందన్నారు. స్వామి వివేకానంద ఆదర్శ తత్వాలతో ముందుకు సాగాలన్నారు. ఏబీవీపీ 77 వసంతాలపాటు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్నట్లు వివరించారు. అనంతరం విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రతినిధులు భరత్, దిలీప్‌కుమార్, అరవింద, దర్శన్, కిరణ గౌడ, బారుతి, సాగర, రూపాలికా, కుమాలికా, నవ్యశ్రీ, మణికంఠ, ధీరజ, పూజా, ఆంజనేయ, శివకుమార్ పాల్గొన్నారు.

కుట్టు, చేతిమగ్గాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణపత్రాలు ఇస్తున్న ప్రధాన కార్యదర్శి హంపీ విరూపాక్షి

మహిళల్లో స్వావలంబన అవసరం

హొసపేటె, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తే, ఆ కుటుంబం, సమాజమూ అభివృద్ధి చెందుతుందని పర్యాటక మార్గదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హంపీ విరూపాక్షి పేర్కొన్నారు. హంపీలోని సిద్ధరామేశ్వర కళా, సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో తాలూకాలోని అనంతశయనగుడిలో మహిళలకు బుధవారం ఏర్పాటు చేసిన కుట్టు, చేతిమగ్గాలు, నైపుణ్య శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హంపీ కేంద్రంగా మహిళలకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి, చాలా మంది మహిళల్లో నైపుణ్యం కొరతతో వెనుకబడిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వేదిక ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి ధ్రువీకరణ పత్రాలు వితరణ చేశామని తెలిపారు. వేదిక ప్రముఖులు హనుమనహళ్లి భాగ్య, శోభా, అంజలి తదితరులు పాల్గొన్నారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నిరసనకారులు

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పట్టవా?

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..కొత్త పింఛను పథకాన్ని వెంటనే రద్దు చేసి పాత పథకాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. పింఛనుదారులకు కూడా ఆరోగ్య సంజీవని పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ శ్రుతి మళ్లప్పగౌడకు వినతిపత్రం సమర్పించారు.

నమూనా నగరిగా మార్చండి

సుడా నూతన అధ్యక్షుడు బాబూగౌడ బాదర్లి, పంపణ్ణలను సత్కరిస్తున్న పీవీ.రావు

సింధనూరు, న్యూస్‌టుడే: ఇప్పటికే సింధనూరు పచ్చదనాలతో అందాలు పరుచుకుంటోంది.. మీ హయాంలో సరికొత్త ప్రణాళికలతో మరింత అందాలు సమకూర్చి మోడల్ నగరంగా తీర్చిదిద్దండని బెంగళూరు అమృత ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ పీవీ.రావు స్థానిక సుడా నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సింధనూరు విచ్చేసిన పీవీ.రావు సింధనూరు నగరాభివృద్ధి ప్రాధికారకు అధ్యక్షుడిగా నియమితులైన బాబూగౌడ బాదర్లిని అభినందించారు. ఆర్‌డీసీసీ మాజీ అధ్యక్షుడు పంపణ్ణ, క్లబ్ కాకతీయ సంస్థాపక అధ్యక్షుడు తాళ్లూరి సుబ్బారావు, అల్లూరి రమేష్ పాల్గొన్నారు.

కదంతొక్కిన కార్మిక లోకం

బళ్లారి: ప్రదర్శనగా వస్తున్న కార్మిక సంఘాల నేతలు

బళ్లారి: సండూరు పట్టణంలో నిరసన ప్రదర్శన

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన కొన్ని చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల సంయుక్త సమితి (జేసీటీయూ) బుధవారం తలపెట్టిన సమ్మె విజయవంతమైంది. కార్మిక నేతలు, కార్మికులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి తరలివచ్చి సమ్మెలో

బళ్లారి: మాట్లాడుతున్న కార్మిక నేత సత్యబాబు

పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక నేతలు సత్యబాబు, మాధవరెడ్డి, తాడిపత్రి గోవింద విఠల్, సోమశేఖర్, ఆదిమూర్తి, చంద్రకుమారి, ఎం.ఎల్.కె.నాయుడు, చెన్నప్ప, గోవిందు, సోమశేఖర్‌గౌడ, నాగలక్ష్మి, సూర్యనారాయణ, మల్లికార్జున, కీర్తిరాజ్, వేణుగోపాల్, సురేష్, ఈశ్వరి నిరసనలో పాల్గొన్నారు. తొలుత గడిగి చెన్నప్ప కూడలి సమీపంలోని గాంధీభవనం నుంచి ప్రారంభమైన ప్రదర్శన డీసీ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడారు. 45 కార్మిక చట్టాలను కేవలం నాలుగు చట్టాలుగా మార్పు చేసి, కార్మికుల గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ చట్టాలతో ఎనిమిది పని గంటలను మార్పు చేయడం, ఆందోళన, నిరసనలు తెలియజేయడానికి స్వేచ్ఛ లేక పోవడం, కనీస వేతనం రూ.36వేలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలు తీసుకుని వస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే, విమానాశ్రయాలు, జీవితబీమా వంటి సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ హక్కులను కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి సాధించుకోవడానికి ఐకమత్యంగా ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు. సండూరు, తోరణగల్లు, కురుగోడు పట్టణాల్లో కార్మికులు ప్రదర్శన నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అధికారులకు అందజేశారు.

సింధనూరులో ధర్నా చేస్తున్న టీయూసీఐ నాయకులు

కంప్లి: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలని కర్ణాటక జనశక్తి సంఘం రాష్ట్ర కార్యదర్శి కరియప్ప గుడిమని తెలిపారు. అసంఘటిత కార్మికుల వివిధ సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ సీఐటీయూ, పోరాట కర్ణాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో కంప్లి అంబేడ్కర్ కూడలిలో గురువారం ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న విధానాలు న్యాయసమ్మతంగా లేవు. వాటిని అమలు చేయొద్దన్నారు. ప్రస్తుత నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా సహ కార్యదర్శి రాజా సాబ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగుల కనీస వేతనం నెలకు రూ.31 వేలు ఉండాలంటూ వివిధ సమస్యలపై మాట్లాడారు. అంతకుముందు ఉద్భవ గణపతి ఆలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ప్రదర్శన జరిపారు. సీఐటీయూ నాయకుడు బండి బసవరాజ్, వసంతరాజ్ కహళె, హొన్నూర్ సాబ్, ఆర్.నాగరాజ్, తిప్పమ్మ, ఉమాదేవి, అనురాధ, ఆశా, అంగన్‌వాడీ, బిసి ఊట కార్మికులు పాల్గొన్నారు.

సింధనూరు: ఎంతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను దిద్దుబాటు చేస్తూ..కొత్త చట్టాలతో కార్మికుల హక్కులపై గొడ్డలిపెట్టు వేయడం సరికాదు, రైతులు పండించిన ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా కొత్త చట్టాలతో వారిని ఇరుకున పెట్టడం కూడా ఖండనీయం అంటూ సింధనూరులో కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. భారత్ బంద్ పోరాటంలో భాగంగా సింధనూరులో వివిధ కార్మిక సంఘాలు నిరసన ప్రదర్శనలు జరిపాయి. ఏపీఎంసీ నుంచి గాంధీ కూడలి వరకూ ఏఐటీయూసీ కార్యకర్తలు బృహత్ ప్రదర్శన జరిపారు. మరోపక్క టీయూసీఐ నాయకులు గాంధీకూడలిలో ధర్నా జరిపి తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. గాంధీ కూడలిలో కార్మిక సంఘాల నిరసన ప్రదర్శనతో వాహన సంచారానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి.

చెళ్లకెర: కేంద్ర ప్రభుత్వం ఇరవైకు పైగా కార్మిక హక్కుల రక్షణ చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కొత్తగా కార్మికుల హక్కులకు భంగం కలిగించే రీతిలో నూతన చట్టాలను రూపొందించడం ఆందోళన కలిగించే విషయమని సీపీఐ నేత శివరుద్రప్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో వివిధ కార్మిక సంఘాల సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, రైతుల వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ప్రదర్శనలకు నేతృత్వం వహించి మాట్లాడారు. కార్మికుల పని వేళలను 12 గంటలకు పెంచడం, తమ హక్కుల సాధన కోసం ఆందోళన, సమ్మె చేసే హక్కులను నియంత్రించడం తగదన్నారు.

సిరుగుప్ప: కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ, అంగన్‌వాడీ, హమాలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తాలూకా క్రీడా మైదానం నుంచి ప్రధాన రహదారిలో బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ గాంధీ కూడలికి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల ప్రతినిధులు తిప్పయ్య, సురేశ్, ఉమాదేవి తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ నూతన చట్టాలను ప్రవేశ పెట్టి, ప్రైవేటీకరణవైపు మొగ్గుచూపుతోందని దుయ్యబట్టారు. ఉద్యోగ భద్రత గాలిలో దీపంలా మారిందన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, 8 గంటల పని సమయాన్ని 12 గంటలకు పెంచే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత పింఛను పద్ధతిని ప్రవేశ పెట్టాలని, పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉప తహసీల్దార్ సిద్ధార్థకు వినతిపత్రం అందించారు. కార్మిక సంఘాల ప్రతినిధులు ఆర్.యల్లప్ప, ఓబుళేశ్, ఈరమ్మ, లతీఫ్‌ఖాజా, హనుమంతప్ప, ఈరణ్ణ, సభ్యులు పాల్గొన్నారు.

కంప్లి అంబేడ్కర్ కూడలిలో మాట్లాడుతున్న కరియప్ప గుడిమని

సిరుగుప్ప:అధికారి సిద్ధార్థకు వినతిపత్రం అందిస్తున్న సంఘాల ప్రతినిధులు

చెళ్లకెరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు

పాఠశాల వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

హొసపేటె, న్యూస్‌టుడే: పాఠశాల వాహనం ఢీకొనడంతో బైకు చోదకుడు సంజీవ్‌శెట్టి (56) తీవ్ర గాయాలతో మృతిచెందిన ఘటన కొట్టూరు తాలూకా బోరనహళ్లి వద్ద జరిగింది. మైసూరు జిల్లా శ్రీరంగపట్టణ వాసి, దుస్తుల వ్యాపారి సంజీవ్‌శెట్టి ద్విచక్ర వాహనంపై కొట్టూరు నుంచి అదే తాలూకా చిరిబివైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన పాఠశాల వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలైన అతన్ని బళ్లారికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడి బంధువు నాగరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై కొట్టూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అందరి సహకారంతో సేవా కార్యక్రమాలు

హాలుమత సముదాయ నూతన అధ్యక్షుడిని సన్మానించిన వాల్మీకి సముదాయ నాయకులు

కారటగి, న్యూస్‌టుడే: కుల, మతాలకు అతీతంగా అందరి సహకారంతో సమాజ సేవా కార్యక్రమాలు చేపడతానని హాలు మత సముదాయ కారటగి తాలూకా నూతన అధ్యక్షుడు ఉమేశ్ భంగి స్పష్టం చేశారు. కారటగిలో వాల్మీకి సముదాయ నాయకులు గురువారం ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఉమేశ్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల చదువు కోసం సాయం అందిద్దామన్నారు. వాల్మీకి సముదాయ నాయకులు దేవరాజ్ నాయక్, హనుమేశ్ హొసకేర, మంజునాథ నాయక్, హనుమంత మైలాపుర, గోవిందప్ప, వెంకటేశ్ బూది తదితరులు పాల్గొన్నారు.

తాలూకా పంచాయతీ ఈవోగా ఆలంబాషా

తాలూకా పంచాయతీ కొత్త ఈవో ఆలంబాషాను అభినందిస్తున్న సిబ్బంది

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె తాలూకా పంచాయతీ కార్యనిర్వాహణాధికారిగా ఎం.డి.ఆలంబాషా బుధవారం బాధ్యతలు చేపట్టారు. సింధనూరు తాలూకా పంచాయతీ సహాయక సంచాలకుడిగా ఉన్న ఆలంబాషాను ప్రభుత్వం హొసపేటెకు బదిలీచేసింది. తాలూకా పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొత్త ఈవోను సిబ్బంది అభినందించారు.

ఈ-పోతి పట్టాలు పొందండి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ గౌసియా బేగం

తెక్కెలకోట (సిరుగుప్ప), న్యూస్‌టుడే: రైతులు భూములకు సంబంధించి వారసుదారులు దాఖలాలతో కూడిన దరఖాస్తులు సమర్పించి ఈ-ఖాతా పోతి పట్టా పొందాలని తహసీల్దార్ గౌసియా బేగం పిలుపునిచ్చారు. తెక్కెలకోట పట్టణ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆమె రైతులు, ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కుటుంబ వంశవృక్షం, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, పహణి తదితర దాఖాలాలు అందించి ఈ-పోతి పట్టా పొందితే భూమిపై హక్కు లభిస్తుందన్నారు. తెక్కెలకోట ఫిర్కాలో 6,662 ఈ-పోతి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. పట్టణ పంచాయతీ అధ్యక్షుడు ఎస్.ఆనంద్, ముఖ్యాధికారి పరశురాం, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగండి

విద్యార్థులకు రాత పుస్తకాలు, క్రీడా దుస్తుల అందజేత

కారటగి, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగాలని నాగన్‌కల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు ఆంజనేయ బోవి సూచించారు. తాలూకాలోని బేవినాళ గ్రామ పంచాయతీ పరిధి నాగన్‌కల్ పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు, క్రీడా దుస్తులను గురువారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మధ్యలో బడి మానకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత విద్య అభ్యసించాలి. పలువురు పాఠశాల అభివృద్ధి సమితి సభ్యులు మాట్లాడుతూ సమితి అధ్యక్షుడు ఉపాధి హామీ పథకం కింద మరుగుదొడ్డి, మూత్రశాలలను నిర్మించారని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు సంగప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమనీయం..సాయి సత్యవ్రతం

సత్యవ్రతంలో పాల్గొన్న భక్తులు



శిరిడీ సాయి బాబాకు విశేష అలంకరణ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం విశాల్‌నగర్ శిరిడీసాయి మందిరంలో సామూహిక సాయి సత్యవ్రత పూజలు వైభవంగా జరిపారు. సాయికి అభిషేకం చేసి పుష్పాలతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలను తిలకించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. గడంగ్ వీధిలోని సాయిమందిరంలోనూ సత్యవ్రతం చేపట్టారు. పటేల్‌నగర్ సాయిమందిరం, బిసిలళ్లి శిరిడీ మందిరంలోనూ విశేష పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయాల ప్రతినిధులు కుమారస్వామి, మురళీకృష్ణ, డా. కె.వి.ఎస్.ప్రసాద్, కొండయ్య, మీనాక్షమ్మ, మనోహర్, హగరిగోవిందు, చన్నప్ప, దివాకర్, కంచి ప్రసాద్, నాగరాజు, జానమ్మ, గగన్‌దీప్, గోవిందరాజులు, ఆదిత్య, అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సామూహిక సాయిసత్యవ్రత పూజలో పాల్గొన్న భక్తులు

బళ్లారి: బళ్లారి నగరం రేడియోపార్క్ గడంగ్ వీధిలోని శిరిడీ సాయిబాబా ఆలయంలో బుధవారం గురుపౌర్ణమి పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకే సాయికి అభిషేకం, విశేష అలంకరణ చేశారు. అనంతరం గణపతి పూజ, పుణ్య ప్రవచన నాంది పూజలు నిర్వహించారు. ఉదయం 10గంటలకు హోం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. హోంలో ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు యల్లా మురళీకృష్ణ, సరస్వతి పాల్గొన్నారు.

సందేశాత్మక చలన చిత్రాల కొరత

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: సందేశాత్మక చలన చిత్రాల కొరత నేడు ప్రేక్షకులను వెంటాడుతోందని రచయిత డా. బంజగెరె జయప్రకాశ్ పేర్కొన్నారు. బుధవారం హిరియూరు నెహ్రూ మైదానంలో నిర్వహించిన జానపద సంస్కృతి కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి మాట్లాడారు. ఉత్తమ సందేశం ఉన్న చలన చిత్రాలు ప్రజలను ప్రభావితుల్ని చేస్తాయన్నారు. ప్రముఖ నటుడు యువరాజ్‌కుమార్, గురురాజ్ హొసకోటే పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం		
పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు		
9-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1624.80	1600.99
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	51,955	23,079
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	52,678	156
నీటి నిల్వ (టి.ఎం.సి)	75.837	22.825
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు		

మొక్కల పంపిణీ

కంప్లి, న్యూస్‌టుడే: ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన బీసీ ట్రస్టు ప్రతినిధులు తాలూకాలోని కొట్టాలు గ్రామంలోని పాండురంగ ఆలయ ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యోజన జిల్లా నిర్దేశకుడు రోహితాక్ష మాట్లాడుతూ పరిసరాల సంరక్షణ అందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని సూచించారు. పురసభ మాజీ అధ్యక్షుడు ఎం.సుధీర్ మాట్లాడుతూ ధర్మస్థల గ్రామాభివృద్ధి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. 80 మందికి మొక్కలు పంపిణీ చేశారు. యోజన తాలూకా నిర్దేశకుడు రాఘవేంద్ర, ఆలయ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు కె.చంద్రశేఖర్, శ్రీనివాస్, కృషి అధికారి సంజు కుమార్, మంజునాథ, పద్మావతి, స్వసహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మాన్వి సమస్యలపై జిల్లాధికారికి వినతి

వినతి పత్రం అందిస్తున్న గంగాధర్‌నాయక్, తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే : స్థానిక పురపాలక సంఘం నిర్లక్ష్యవైఖరి, సమస్యలపై జిల్లాపాలనాధికారి నిఖిల్‌కు మాజీ ఎమ్మెల్యే గంగాధర్ నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. చెరువు నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేస్తున్నారని, కాలువలోకి మురుగు నీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోవటంలేదన్నారు. కలుషిత నీటినే చెరువులోకి పంపుతున్నారని తెలిపారు. పురపాలక సంఘానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. కోట్లాది రూపాయలతో చెరువు నిర్మించి కూడా పట్టణ ప్రజలకు నీరు సరఫరా చేయలేదన్నారు. మాన్వి పట్టణ సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాజపా నాయకులు జాలాది సుధాకర్, విశ్వనాథ్, జగదీశ్, గోపాల్, ఉమాపతి నాయక్ పాల్గొన్నారు.







(c) eenadu

శ్రీనివాసపురంలో నిఖిల్ పర్యటనకు ఏర్పాట్లు

ముళబాగిలు, న్యూస్‌టుడే : జనతాదళ్ యువజన విభాగం రాష్ట్రాధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి శుక్రవారం శ్రీనివాసపుర పట్టణంలో పర్యటిస్తారు. పార్టీ బలోపేత చర్యల్లో భాగంగా ఆయన పర్యటన కొనసాగుతున్నట్లు శ్రీనివాసపుర శాసనసభ్యుడు జి.కె.వెంకటశివారెడ్డి బుధవారం ఇక్కడ విలేకరులకు వివరించారు. పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. 11 మధ్యాహ్నం 2.30కి చింతామణి కూడలి నుంచి కార్యక్రమం ఊరేగింపు ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడమే పర్యటన లక్ష్యమని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో కోలారు ఎంపీ మల్లేశ్‌బాబు, ముళబాగిలు శాసనసభ్యుడు సమృద్ధి మంజునాథ్, చింతామణి మాజీ శాసనసభ్యుడు జె.కె.కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ మాజీ అధ్యక్షుడు తూపల్లి నారాయణస్వామి, తాలూకా పంచాయతీ మాజీ అధ్యక్షుడు గొట్టకుంట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోముల్ పాల కేంద్రాల విస్తరణకు చర్యలు

ముళబాగిలు, న్యూస్‌టుడే : పాలిస్తే గోమాతలకు బీమా సౌకర్యం కల్పిస్తుందంటే పాత కోముల్ మండలి పరిధిలో వంద పాల కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేస్తామని సంస్థ నూతన అధ్యక్షుడు, మాలూరు శాసనసభ్యుడు కె.వై.నంజేగౌడ వెల్లడించారు. ముళబాగిలు తాలూకా బైరగానహళ్లిలోని కోముల్ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడారు. అన్ని తాలూకా కేంద్రాల్లో సంస్థ కార్యాలయాలు ప్రారంభించి, లాభాల సాధనకు శ్రమిస్తామన్నారు. పాల రైతులకు మరో నాలుగు రూపాయలు అదనంగా గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామన్నారు.

కూతపెట్టని కొత్త మెట్రో

పైలెట్ రహిత వాహన పరుగెన్నడు?



జయదేవ కూడలిలో కీలకం.. రైల్వే గతి మార్పు (ఇంటర్‌చేంజ్) కేంద్రం

పైలెట్ రహిత మెట్రో రైలు

ఆధునిక సాంకేతికతో సిద్ధమైన 'ఎలక్ట్రానిక్‌సిటీ' ప్రయాణ ప్రాంగణం

బొమ్మసంద్ర మార్గంలో రూపుదిద్దుకున్న మరో మెట్రో సేవల కేంద్రం

ఉపరితల వంతెనపై పట్టాలు, సిగ్నల్ వ్యవస్థ సిద్ధం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నమ్మమెట్రో రెండో విడత ఆర్‌వీ రోడ్డు- బొమ్మసంద్ర మార్గం మధ్య 18.63 కిలోమీటర్ల దూరం పైలెట్ రహిత మెట్రో రైలు పరుగులు ఎప్పుడెప్పుడా.. అని నగరవాసి ఎదురుచూస్తున్నాడు. మొత్తం వ్యవస్థ సాంకేతికంగా సిద్ధమైనా.. పాలనాపరమైన అనుమతులు లభించక రైలు పరుగు ఆగింది. త్వరగా సేవలు ప్రారంభించాలని మెట్రో నిర్వాహక బీఎంఆర్‌సీఎల్‌పై ఒత్తిడి పెరుగుతోంది. పనులు పూర్తయి రెండేళ్లయినా సంచారానికి సమస్య ఏమిటంటూ పౌర సంస్థలు గత కొద్ది కాలంగా ప్రశ్నిస్తున్నాయి. ఇదే విషయంపై ఇటీవలే బెంగళూరు దక్షిణ లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ తేజస్వీ సూర్య ఆధ్వర్యంలో నిరసనకు జనం దిగారు. భాజపాకు పోటీగా కాంగ్రెస్ నేతలూ ఆందోళనలు చేశారు. పోటాపోటీ నిరసనల మధ్య ఈ వ్యవస్థ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో అధికారులు తలలు పట్టుకున్న తరుణంలో.. ఆగస్టు 15లోపు ప్రారంభిస్తామని బీఎంఆర్‌సీఎల్ ఎండీ మహేశ్వర్‌రావు ప్రకటించారు. ప్రస్తుతం మూడు నాజూకు రైళ్లు పట్టాలపై ప్రయోగాత్మకంగా సంచరిస్తున్నా కేంద్ర మెట్రో రైలు సురక్షిత ప్రాధికార నుంచి అనుమతులు రాలేదు. పలుమార్లు ప్రాధికార నిపుణులు వచ్చి పనులన్నీ తనిఖీ చేస్తున్నారు. నిజానికి ఏడాదిగా ఈ ప్రారంభ ముహూర్తం పడుతూ లేస్తూ.. వాయిదాలతో కొనసాగుతోంది. బొమ్మసంద్ర మార్గంలో లెక్కకుమించిన ఐటీ, బీటీ కార్యాలయాలు విస్తరించాయి. నమ్మ మెట్రో పసుపువర్ణ వలయం (ఎల్లో కారిడార్)లో ఈ ఆర్‌వీ రోడ్డు- బొమ్మసంద్ర మార్గం ఎంతో కీలకం. దేశంలోనే మొదటి పైలెట్ రహిత మెట్రోగా ఇది దారి చూపుతోంది. బీటీఎం లేఅవుట్, సంచారం మొదలైతే జయదేవ వైద్యాలయం, ఎలక్ట్రానిక్ సిటీ మార్గాల్లో సంచార రద్దీ తగ్గుతుందని విశ్వసిస్తున్నారు. జయదేవ, రాగిగుడ్డ, ఆర్.వి.రోడ్డు, హెబ్బగోడి, ఇన్ఫోసిస్, ఎలక్ట్రానిక్ సిటీ ప్రాంగణాల్లో పరీక్షలన్నీ పూర్తి చేశారు. రాగిగుడ్డ- సెంట్రల్ సిల్క్‌బోర్డు కూడలి మధ్య 3.3 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ ఉపరితల మార్గం ఎంతో ఆధునాతన సాంకేతికతతో కూడింది. జయదేవ కూడలిలో రైల్వే దిశ మార్పుకునే వ్యవస్థ కోసం ఏర్పాట్లున్నాయి. అన్నీ సమకూరినా.. ప్రారంభ గ్రహణమే ప్రజలను అసహనానికి గురిచేస్తోంది.

'న్యాయ'ధిక్కరణ క్షమార్హం కాదు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిన వారు క్షమాపణలకు అర్హులు కాదని ఉన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఇతరుల స్థలాన్ని మరొకరు వినియోగించుకునేందుకు ఇవ్వడం నేరమని జస్టిస్ ఎం.నాగప్రసన్న పేర్కొన్నారు. అమెరికాలోని న్యూజెర్సీలో ఉంటున్న వేణుగోపాల్ తన భూమిని ఎం.తేజస్విని అనే వ్యక్తికి నెలకు రూ.82,431కు బాడుగకు ఇచ్చారు. అందులో తేజస్విని విద్యాసంస్థలను నడుపుతూ వచ్చారు. గత ఐదేళ్లుగా అద్దె చెల్లించకపోవడంతో తన స్థలాన్ని వెనక్కు ఇవ్వాలని వేణుగోపాల్ కోరుతూ, న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అతని స్థలాన్ని వెనక్కు ఇవ్వాలని ఆదేశించినా, తన విద్యాసంస్థలు మరొకరు నడిపేందుకు లీజుకు ఇచ్చారు. దీనిపై బాధితుడు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. తేజస్విని ఉద్దేశపూర్వకంగా కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని న్యాయమూర్తి గుర్తించారు. ఆ తప్పును మన్నించకుండా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

జన ఔషధి కేంద్రాల మూసివేతకు అడ్డు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణలోని జన ఔషధి కేంద్రాలను మూసి వేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై జస్టిస్ ఎం.ఐ.అరుణ్ స్టే ఇచ్చారు. బాల్కికి చెందిన శ్రీకాంత్ అనంతాచార్యతో పాటు, 16 జన ఔషధి కేంద్రాల యజమానులు వేసుకున్న అర్జీపై న్యాయమూర్తి విచారణ చేపట్టారు. ఈ కేంద్రాలను ఏర్పాటు చేసుకునేందుకు తాము మౌలిక సదుపాయాలు, సిబ్బంది వేతనాలు, పీఠోపకరణాలు, ఔషధాలను నిలువ ఉంచుకోవడం తదితరాలకు పెద్ద మొత్తంలో మదుపు చేశామని వారి తరపు న్యాయవాదుల వాదనలను ఆలకించి, ప్రభుత్వ ఆదేశాలకు స్టే ఇచ్చి తదుపరి విచారణను వాయిదా వేశారు.

జిల్లాధికారికి జరిమానా

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : తీర్పు ఇవ్వడం ఆలస్యమైతే అర్హులకు అన్యాయం జరిగినట్లేనని జస్టిస్ ఎం.నాగప్రసన్న పేర్కొన్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని ఏడాది పాటు వితరణ చేయకుండా ప్రభుత్వ ప్రత్యేక సహాయక న్యాయవాది బీఎన్ ముత్తులక్ష్మిని ఇబ్బంది పెట్టిన ఆరోపణలపై వాటిని మంజూరు చేసే సమితి, దానికి అధ్యక్షునిగా ఉన్న జిల్లాధికారికి రూ.2 లక్షల జరిమానాను విధించారు. చెన్నరాయపట్టణకు చెందిన తాను కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం హాసన జిల్లాధికారి కార్యాలయంలో వేసుకున్న అర్జీని ఏడాది పాటు వేర్వేరు కార్యాలయాలకు తిప్పారని, అప్పటికీ దాన్ని ఇవ్వకపోవడంతో హైకోర్టులో ఆమె దావా వేసుకున్నారు. నాలుగు వారాల్లోగా తమ సొంత వేతనం నుంచి జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

శ్రీనాథ్ జోషి విచారణకు అనుమతి

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : లోకాయుక్త అధికారులతో దాడులు చేయిస్తానని బెదిరిస్తూ నగదు వసూళ్లకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి శ్రీనాథ్ జోషిని మరోసారి విచారించేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. లోకాయుక్త ముందు విచారణకు హాజరు కావాలని సూచించి మూడు వారాలైనా ఆ ఆదేశాలను పట్టించుకోలేదు. తనకు ముందస్తు బెయిలు కోరుతూ జోషి వేసుకున్న అర్జీని తిరస్కరించిన జస్టిస్ ఎస్ఆర్ కృష్ణకుమార్ దాన్ని చట్టం ప్రకారం లోకాయుక్త న్యాయస్థానంలో వేసుకోవాలని సూచించారు. జోషిపై ఆరోపణలు వచ్చిన అనంతరం ఆయనను ప్రభుత్వం లోకాయుక్త ఎస్పీ స్థానం నుంచి తప్పించింది.

బాలుడికి గుండెపోటు

చామరాజనగర, న్యూస్‌టుడే : గుండ్లుపేట కురబగేరి ప్రాథమిక పాఠశాలలో తరగతులకు హాజరైన మనోజ్ కుమార్ (10) అనే నాల్గవ తరగతి విద్యార్థి బుధవారం గుండెపోటుతో మరణించాడు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గం మధ్యలో మరణించాడు. బాలునికి చిన్నతనం నుంచి హృద్రోగ సమస్య ఉందని అతని కుటుంబ సభ్యులు తెలిపారు.

సివిల్స్ కల నెరవేరకనే..

ధార్వాడ : సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధం అవుతున్న జీవితా కుసగూరు (26) అనే యువతి గుండెపోటుతో కన్నుమూసింది. ధార్వాడ పురోహిత నగరకు చెందిన ఆమె అగ్రీ బీఎస్సీ పూర్తి చేసి, యూపీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతోంది. మంగళవారం రాత్రి తన నివాసంలో కళ్లుతిరిగి పడిపోవడంతో ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మరణించిందని వైద్యులు తెలిపారు.

శౌరా.. భూప్రద

బెంగళూరులో సత్తా చాటుతున్న బీబీఎంపీ అధికారి

భూప్రదకు జ్ఞాపికను అందిస్తున్న హైడ్రా కమిషనరు ఏవీ.రంగనాథ్

సింధనూరు, న్యూస్‌టుడే: బెంగళూరులో చెరువులను ఆక్రమించి భవంతులు నిర్మిస్తూ, కారణంగా వానా కాలంలో సవ్యంగా పారాల్సిన వరద నీరు లోతట్టు ప్రాంతాలకు చేరి సామాన్య జనానికి ఇబ్బందులు ఎదురవుతున్న సమయాల్లో.. దీన్ని నివారించి పక్కా ప్రణాళికతో విపత్తుల నివారణపై చక్కని సేవలందిస్తున్న బీబీఎంపీ ఈఈ భూప్రద సింధనూరు యువతి. ఈమె సింధనూరు తెలుగు ప్రముఖుడు, గుత్తేదారు ఎం.రామకోటేశ్వరరావు కుమార్తె. బీబీఎంపీలో ఉద్యోగం అందుకుని 2009 నుంచి ఇక్కడే ఉత్తమ సేవలు అందిస్తున్నారు. ఈమెకు హైదరాబాదులోని హైడ్రా నుంచి ఆహ్వానం అందింది. బెంగళూరులో ఎదురవుతున్న విపత్తు సమస్యలే హైదరాబాదులోనూ ఉన్నాయి. మీ బృందం ఓసారి హైదరాబాదుకు వచ్చి తగిన సలహాలు, సూచనలు ఇవ్వమని హైదరాబాదులోని హైడ్రా కోరడంతో బెంగళూరు బీబీఎంపీ నలుగురు అధికారుల బృందం భూప్రద నేతృత్వంలో మంగళవారం భాగ్యనగరానికి వెళ్లారు. వారిని హైడ్రా కమిషనరు ఏవీ.రంగనాథ్ సాదరంగా స్వాగతించి బృందంతో కలసి నగరంలో పరిస్థితులు పర్యవేక్షించారు. రంగనాథ్ గతంలో పలుమార్లు కర్ణాటకకు విలువైన సలహాలు ఇచ్చారు. ఈ బృందం బుధవారం తిరిగి బెంగళూరు చేరుకున్నారు. భాగ్యనగరిలో బీబీఎంపీ అధికారులు పలు చెరువులను సందర్శించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తమ సేవలను గుర్తించి మమ్మల్ని హైదరాబాదుకు ఆహ్వానించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా భూప్రద హర్షం వ్యక్తం చేశారు.

సీఎం కుర్చీ కోసమే హస్తినబాట

మాజీ మంత్రి శ్రీరాములు ధ్వజం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు, చిత్రంలో కార్పొరేటర్లు

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధిని మరిచి సీఎం కుర్చీ కోసం దిల్లీ బాట పట్టారు. నేను దిల్లీ పర్యటనలో రెండు రోజులు గమనించిన విషయాలను చూస్తే డి.కె.శివకుమార్ ముఖ్యమంత్రి కావడం కష్టమే. ఆయన ఉప ముఖ్యమంత్రిగానే సర్దుకోవాల్సి ఉంటుందని మాజీ మంత్రి బి.శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లో తలో రెండున్నరేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్య, డి.కె.శివకుమార్ లోలోపల ఒప్పందాలు చేసుకున్నారు. సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండున్నరేళ్లు కావస్తోంది.. ఇప్పుడు సీఎం కుర్చీ కోసం డీకే ప్రయత్నాలు ప్రారంభించారు. ఆ పార్టీ రాష్ట్ర బాధ్యుడు సుర్జేవాలా మూడు రోజులుగా ఎమ్మెల్యేల వ్యక్తిగత అభిప్రాయాలు సేకరించి, బృంద చర్చలు జరిపారు. ఇప్పటికే డి.కె.శివకుమార్ దిల్లీలో ఉండగా, ఈ రోజు సుర్జేవాలా, ముఖ్యమంత్రి కూడా దిల్లీ బాట పట్టారని విమర్శించారు. సిద్ధరామయ్య రాజకీయ చాణక్యుడు. తలపండిన నేత కావడంతో ముఖ్యమంత్రి కుర్చీ అంత సులభంగా వదులుకోరని తన అనుభవంతో చెబుతున్నా అన్నారు. ముఖ్యమంత్రి పదవి డి.కె.శివకుమార్‌కు ఇవ్వకూడదని పలువురు తెరపైకి వచ్చారు. దళిత సమాజం నుంచి మల్లికార్జున ఖర్గే, డా.పరమేశ్వర్, లింగాయత సముదాయం నుంచి ఎం.బి.పాటీల్, ఒక్కలిగ సమాజం నుంచి కృష్ణభైరేగౌడ, వాల్మీకి సముదాయం నుంచి సతీష్ జార్కిహొళిల పేర్లు వినిపిస్తున్నాయని చెప్పారు. బళ్లారి, విజయనగర రెండు జిల్లాలు నాకు రాజకీయ పునర్జన్మ ఇచ్చాయని శ్రీరాములు పేర్కొన్నారు. నేను విజయనగర జిల్లా కూడ్లిగి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆలోచన ఉంది. పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా..దానికి కట్టుబడి పోటీ చేస్తానన్నారు. వాల్మీకి అభివృద్ధి మండలి నిధుల మళ్లింపుపై సీబీఐతో విచారణ చేస్తున్నారు. ఎమ్మెల్యే నాగేంద్ర క్షేత్రానికి దూరంగా ఉన్నారు. వారు ఫొటోలు, రీల్స్‌కే పరిమితయ్యారు. క్షేత్రం ప్రజలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా నాగేంద్రను ఎందుకు గెలిపించామో అని బాధపడుతున్నారని తెలిపారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు	(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)
బీన్స్-	85
క్యారెట్-	95
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	190
సాంబారు ఉల్లి-	170
బీట్‌రూట్-	40
వంకాయలు-	60
బెండకాయలు-	55
ముల్లంగి-	45
నిమ్మకాయ-	280
పండ్లు,ఫలాలు ధరలు	
వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	195
బత్తాయి-	95

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

EENADU Classifieds

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. +91 99669 10410.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

సింహాద్రి జ్యోతిష్యం: ఫొటో, తాళపత్రం, జన్మ పత్రిక చూసి ఉద్యోగం, వివాహం, సంతానం, ఆర్థిక ఇబ్బందులు, స్త్రీ ప్రేమ, దాంపత్య సమస్యలు ఎటువంటివి ఉన్న పరిష్కారం, N.T. రమణాచారి, విశాఖపట్నం. 9866066393.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారుల సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తలను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్లారి : 9121167525

బెంగళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

'మంగళూరు' జిల్లా మాటేంటి?

మంగళూరు, న్యూస్‌టుడే : దక్షిణ కన్నడ జిల్లా పేరును మంగళూరు జిల్లాగా పేరు మార్చాలని తుళు ఫోరం డిమాండ్ చేసింది. తుళుపర హోరాట సమితి ప్రతినిధులు ఇక్కడ నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దక్షిణ కన్నడ పేరు వలసవాదానికి వారసత్వంగా భావించవలసి వస్తుందన్నారు. మంగళూరు జిల్లాగా పేరు మార్చడం ద్వారా తుళు ప్రజలందరికీ ఆమోద యోగ్యమని చెప్పారు. బెంగళూరు, మైసూరు తరహాలో మంగళూరు పేరిట జిల్లా ఏర్పాటు చేయాలని సమితి నాయకుడు దయానంద కథాల్సర్ కోరారు. త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రాన్ని అందిస్తామన్నారు. శాసనసభ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించాలని తమ ప్రాంత నేతలను కోరుతామని చెప్పారు. తుమకూరును బెంగళూరు ఉత్తరగా, రామనగరను బెంగళూరు దక్షిణగా మార్చేందుకు మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం పలికిన విషయం విదితమే.

స్నేహితుడే హంతకుడు

కలబురగి, న్యూస్‌టుడే : తన భార్యతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడన్న అనుమానంతో అంబరీశ్ (29) అనే యువకుడ్ని అజయ్ అనే యువకుడు హత్య చేశాడని కలబురగి పోలీసులు బుధవారం ధ్రువీకరించారు. హత్యకు మరో స్నేహితుడి సహాయాన్ని తీసుకున్నాడు. హత్య అనంతరం ఒకడు పరారీ కాగా, నర్బోనా ఠాణాలో అజయ్ లొంగిపోయాడు. మురుడి గ్రామానికి చెందిన అంబరీశ్‌ను వైరుతో గొంతుకు ఉరి బిగించి హత్య చేశారని పోలీసులు తెలిపారు. అజయ్, అంబరీశ్ బెంగళూరులో వేర్వేరు వృత్తుల్లో కొనసాగుతూ జీవనం సాగించేవారు. ఇద్దరూ ప్రాణస్నేహితులు. ఈ క్రమంలోనే అంబరీశ్ మనసు గాడితప్పి, అజయ్ ఆగ్రహానికి గురయ్యాడని దర్యాప్తు అధికారులు గుర్తించారు.

గృహిణిని రక్షించిన యువకులు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : భర్తతో జరిగిన గొడవతో విరక్తికి గురైన రంజిత అల్లంపుర గ్రామంలోని చెరువులో బుధవారం దూకేసింది. దూకిన అనంతరం ప్రాణాలు కాపాడుకునేందుకు 'ఆంజనేయా కాపాడు' అంటూ కేకలు వేస్తూ నీటిలో మునకలు వేసింది. స్థానిక యువకులు తక్షణమే నీటిలోకి దూకి ఆమెను కాపాడారు. బాధితురాలు రామనహళ్లి నివాసి. చిక్కమగళూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఏటీఎంలో చోరీకి విఫలయత్నం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : బన్నేరుఘట్ట రోడ్డు బసవనపురలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు శాఖ ఏటీఎంలో ఒక యువకుడు దొంగతనానికి మంగళవారం రాత్రి విఫలయత్నం చేశాడు. లుంగీ కట్టుకుని ముఖానికి మంకీ క్యాప్ పెట్టుకుని వచ్చిన నిందితుడు ఏటీఎం యంత్రాన్ని తెరిచేందుకు ప్రయత్నించగా సైరన్ మోగడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. బ్యాంకు ప్రతినిధుల ఫిర్యాదుతో హుళిమావు ఠాణా పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుని కోసం గాలింపు చేపట్టారు.

అక్రమాల ఇంజినీర్ల ఆటకట్టు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : ప్రభుత్వ ఖజానాకు రూ.10 కోట్లకు పైగా నష్టం వాటిల్లేలా చేసిన ఆరోపణలపై కర్ణాటక గృహ నిర్మాణ మండలి ఇంజినీరు సయ్యద్ అస్గర్, అధికారులు గోవిందయ్య, హరిణి సతీశ్‌లను లోకాయుక్త పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. యలహంకలోని గృహ మండలి కార్యాలయంపై దాడి చేసి వారిని బుధవారం ఉదయం అదుపునకు తీసుకున్నారు. వారి నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేసి పలు దస్త్రాలు జప్తు చేసుకున్నారు.

నృత్య వైభవానికి వేళాయె

ప్రముఖ నృత్య విదుషి వైజయంతి కాశి

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని ప్రముఖ కళాకేంద్రం 'శాంభవి నృత్య పాఠశాల' శుక్ర, శనివారాల్లో నృత్యోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. మల్లేశ్వరం సేవాసదన్.. ఆ వేడుకలకు వేదిక. 'మూలమ్-2025' పేరుతో గురు- శిష్యపరంపరను చాటే అంశాల ఆధారంగా నృత్య విహారాలు కొనసాగుతాయని సంస్థ వ్యవస్థాపకురాలు, కూచిపూడి నాట్య విదుషి వైజయంతి కాశి వివరించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ రామచంద్ర గురూజీ ప్రారంభించే ఇదే వేదికపై హనుమాన్‌చాలీసా వర్ణన కార్యక్రమానికి అవకాశం కల్పించారు. డాక్టర్ పద్మజా సురేష్ నాట్యం, చంద్రశేఖర నావడా యక్షగాన ప్రదర్శన ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. రావణుడి జీవనయానాన్ని నృత్య విహారంతో సూర్యారావు అనే కళాకారుడు ఆవిష్కరించనున్నారు. 'రుద్రమ దేవి చరిత్ర'ను నృత్య రీతుల్లోనే ప్రదర్శిస్తారు.

నృత్యాంగనల ఆనంద విహారం

నేతల పేరిట 'నయా' వంచన

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : కిట్టీ పార్టీల్లో పాల్గొంటూ తనకు పలువురు రాజకీయ నాయకులతో పరిచయం ఉందని, మీకు కావలసిన వ్యాపార అనుమతులు ఇప్పిస్తానని, అమెరికా నుంచి బంగారం తెప్పించి ఇస్తానని వంచనలకు పాల్పడుతున్న సునీత (40) అనే మహిళను బసవేశ్వరనగర ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. తనకు సీఎం, డీసీఎం, మంత్రి ఎంబీ పాటిల్ అత్యంత ఆప్తులు అని చెబుతూ.. తాను చేస్తున్న వ్యాపారంలో మదుపు చేయాలని చెప్పి డబ్బు తీసుకునేది. ఆమె ఒక్కొక్కరి నుంచి రూ.50 లక్షల నుంచి రూ.2.5 కోట్ల వరకు నగదు తీసుకుని పాతిక మంది శ్రీమంత మహిళలను వంచనకు గురిచేసింది. గతంలో ఇవే ఆరోపణలపై ఆమెను గోవిందరాజనగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. బెయిలుపై బయటకు వచ్చి మళ్లీ అదే తరహా మోసాలు చేస్తున్న ఆమెను బసవేశ్వరనగర ఠాణా పోలీసులు అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

నదిలో దూకిన యువతి

మండ్య, న్యూస్‌టుడే : హాసన జిల్లా ప్రసాదిహళ్లికి చెందిన సించన (23) అనే యువతి కావేరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. శ్రీరంగపట్టణ వద్ద వంతెన పైనుంచి ఆమె నీటిలోకి దూకింది. ఆమెను రక్షించేందుకు స్థానికులు విఫలయత్నం చేశారు. నీటిలో దూకేందుకు ముందుగా ఆమె తన పర్సు, చరవాణి, చెప్పులను వంతెనపై వదిలింది. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న ఆమె కొద్ది రోజులుగా మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటోందని పోలీసులు తెలిపారు. నది నుంచి మృతదేహాన్ని బుధవారం వెలికి తీశారు. శ్రీరంగపట్టణ టౌన్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు

రాజధానిలో బంద్ ప్రశాంతం

బెంగళూరు వీధుల్లో నిర్వహించిన నిరసన ప్రదర్శన

చేయీ చేయీ కలిపి.. నిరసన స్వరం పెంచిన బెంగళూరు కార్మికులు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపిస్తూ వామ పక్షాలు, కార్మిక సంఘాలు ఇచ్చిన భారత్ బంద్ నేపథ్యంలో రాజధాని నగరంలో వివిధ సంఘాల కార్యకర్తలు, నేతలు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఇతర ప్రాంతాల్లో స్పందన అంతంతమాత్రమే. బెంగళూరు, బెళగావి, హుబ్బళ్లి, దావణగెరె, చిత్రదుర్గ, మండ్యతో పాటు వివిధ ప్రాంతాల్లోని ఏపీఎంసీ యార్డులు, ఇతర ప్రాంతాల్లో హమాలీలు విధులు బహిష్కరించి మధ్యాహ్నం వరకు ధర్నాలు, నిరసన ప్రదర్శనలను నిర్వహించారు. ఆటో, క్యాబ్, ప్రైవేటు ట్రావెల్స్ ప్రతినిధులు కొంత సమయం ధర్నాలో పాల్గొన్నారు. బస్సులను అడ్డుకోకుండా, దుకాణాలను బలవంతంగా మూయించకుండా పోలీసులు ముందస్తుగా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. యార్డులకు కూరగాయలు, నిత్యావసరాలు తీసుకువచ్చిన సరకులను మధ్యాహ్నం అనంతరం అన్‌లోడింగ్ చేశారు. బ్యాంకులు, విద్యాసంస్థలు, ఇతర కార్యాలయాలు యథావిధిగా పని చేశాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రైవేటు ట్రావెల్స్, ఆటోలు ఉదయం లేకపోవడంతో విద్యాసంస్థలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. బెంగళూరులో పాత మైసూరు బ్యాంకు, స్వాతంత్య్ర ఉద్యానవనం వద్ద 21 కార్మిక సంఘాల ప్రతినిధులు ధర్నా చేశారు.

యశ్వంతపుర మార్కెట్ యార్డు సమీపంలో నిలిచిన టెంపోలు

నినాదాలు చేస్తున్న వివిధ సంఘాల కార్యకర్తలు

(c) eenadu

ప్రత్యేక అలంకరణలో శిరిడీ సాయిబాబా

శ్రీసత్యగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : గురుపౌర్ణమిని పురస్కరించుకుని జేపీనగరలోని శ్రీసత్యగణపతి ఆలయంలో శిరిడీ సాయి ట్రస్టు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సాయిబాబా, దర్శనానికి వెళ్లే మార్గంలో పూలు, పండ్లతో అలంకరించారు. గురువారం ఉదయం నుంచి హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ట్రస్టీ సీఆర్ రామ్మోహన్ రాజ్ తెలిపారు. అభిషేకం, అలంకరణ, మంత్రహోమం, సుబ్రహ్మణ్య హోమం, దత్తాత్రేయ హోమం తదితరాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తామని ఆయన వివరించారు.

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

గురుపౌర్ణమి సందర్భంగా భిక్షాటన

భిక్షాటన చేస్తున్న సమితి ప్రతినిధులు, భక్తులు

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు నగరం కుణిగల్ రోడ్డు రామకృష్ణ నగర్‌లోని శిరిడి సాయినాథ సేవాసమితి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా శిరిడి సంస్థానం సంప్రదాయం ప్రకారం భిక్షాటనను కొనసాగించారు. నగరంలోని సదాశివ నగర, మరళూరు, రామకృష్ణ నగర, శాంతినగర తదితర ప్రాంతాల్లో భిక్షాటన సాగింది. కార్యక్రమంలో సమితి కార్యదర్శి గురుసిద్ధప్ప, రంగనాథ్, నాగరాజు, నిసర్గ రమేష్, భక్తులు పాల్గొన్నారు.

హో సూ రు క బు ర్లు

పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్, విక్టర, సజీత

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధిలోని 45 కార్పొరేషన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కార్పొరేషన్ విద్యా కమిటీ ఛైర్మన్ హెచ్. శ్రీధర్ నేతృత్వంలో బుధవారం సమావేశం జరిగింది. జూజువాడి ప్రభుత్వ హయ్యర్ సెంకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్మదాదేవి, ప్రభుత్వ ఊర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవసేన రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు అందుకొని హోసూరుకు కీర్తి తెచ్చారని శ్రీధర్ అభినందించారు. జూజువాడి పాఠశాలలో అమలు చేస్తున్న వాటర్‌బెల్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం మనకు గర్వకారణమన్నారు. హోసూరు కార్పొరేషన్ పరిధిలో అన్ని పాఠశాల్లో ఈ విధానాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లను నిత్యం మూడు సార్లు శుభ్రం చేయించాలన్నారు. సిబ్బందికి అదనంగా రూ.500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు శ్రీధర్ తెలిపారు. ఆయా పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయులు ఛైర్మన్‌కు వినతి పత్రాలు అందజేశారు. సమావేశంలో ఇంజినీర్ విక్టర్, డాక్టర్ సజీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు పక్కా ప్రణాళికలు

బనశంకరి రెండో స్టేజిలో చెత్త కుప్ప

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ఒక ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మికులు అక్కడ ఉన్న చెత్త కుప్పలను తొలగించి శుభ్రం చేస్తారు. మళ్లీ మరుసటి రోజు ఉదయానికి అక్కడ చెత్త కుప్ప దర్శనమిస్తుంది. ఈ సమస్య అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. పరిశుభ్రతకు పక్కా ప్రణాళికలు రూపొందించి పకడ్బందీగా అమలు చేయడానికి పాలికె అధికారులు నిర్ణయించారు. ఆదిశగా చర్యలు చేపట్టారు. ఆప్రదేశంలో ప్రజలు గుట్టుచప్పుడు కాకుండా చెత్త వేయకూడదనే అంశంపై తర్జన భర్జన పడ్డారు. కార్మికులు చొరవ తీసుకుని ప్రజలు అలవాటు ప్రకారం చెత్త వేసే పద్ధతిని మార్చే విధానాలను చేపట్టి అమలు చేస్తున్నారు. కొన్ని ప్రదేశాల్లో శుభ్రత ఏర్పడింది. ప్రజలు అక్కడ చెత్త వేయడం మానుకున్నారు. రహదారి, పాదచారి మార్గాలు, వంతెనలు ఇతర ఖాళీ ప్రదేశాలను కొందరు చెత్త కుప్పలతో నింపివేస్తున్నారు. అలాంటి ప్రదేశాలు నగరంలో 2854 ప్రదేశాలు ఉన్నట్లు గుర్తించారు. ఆయా ప్రదేశాల్లో ఉన్న చెత్త కుప్పలను పారిశుద్ధ్య కార్మికులు తొలగిస్తున్నారు. అనంతరం ఆప్రదేశంలో రంగులు వేసి పూలకుండీలను ఏర్పాటు చేస్తున్నారు. మళ్లీ ప్రజలు చీకట్లో తమ వంటగదిలో పోగవుతున్న చెత్తను తెచ్చి వేయలేక పోతున్నారు. సుందరంగా తయారు చేసిన ప్రదేశంలో చెత్త వేయకూడదనే నిర్ణయానికి ప్రజలు వస్తున్నారని అధికారులు తెలిపారు. ఎక్కడ సమస్య తీవ్రంగా ఉందో అక్కడ దృష్టి సారిస్తున్నట్లు పాలికె ప్రత్యేక కమిషనర్ సురళ్కల్ కిశోర్ తెలిపారు. అశుభ్రంగా ఉన్న ప్రదేశాలను నందనవంగా మార్చుతున్నట్లు వెల్లడించారు.

ఆప్రదేశాన్ని సుందరంగా మార్చి రంగులు వేస్తున్న పాలికె సిబ్బంది

చెత్త తొలగిస్తున్న కార్మికులు

తాగునీటి ప్రగతి పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న డాక్టర్ రామ్‌ప్రసాద్ మనోహర్, తదితరులు

బెంగళూరు (న్యూతిప్ప సంద్ర), న్యూస్‌టుడే: తాగునీటి పైపులు అమర్చే పనుల్లో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవని బెంగళూరు జలమండలి సీఎండీ డాక్టర్ రామ్‌ప్రసాద్ మనోహర్ హెచ్చరించారు. బుధవారం ఇక్కడ దొమ్మలూరు హెచ్.ఎ.ఎల్ రెండో స్టేజిలో జరుగుతున్న తాగునీటి పైపులు అమర్చే పనులను ఆయన పరిశీలించారు. తాగునీటి పైపులు మార్చడంతో పాటు మరుగునీటి పైపులను మార్చుతున్నట్లు తెలిపారు. దీని వల్ల నీరు సాఫీగా ప్రవహిస్తుందన్నారు. తాగునీటి సమస్య ఉండబోదన్నారు. నాణ్యత లేకపోతే పైపులు పగిలి పోతాయని తెలిపారు. ఆ పరిస్థితులు రాకుండా సంబంధిత చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

రోడ్డు పనులకు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్, మేయర్ సత్య, తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధిలోని రింగ్‌రోడ్డు ప్రాంతంలో మునీశ్వరనగరలో తారురోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే వై.ప్రకాష్, మేయర్ ఎస్.ఎ.సత్య బుధవారం భూమిపూజ చేశారు. కార్పొరేటర్ ఎన్.ఎస్.మాదేశ్వరన్ వినతి మేరకు ఎమ్మెల్యే నిధులతో రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం శ్రీనగర్ ద్వారా నిర్మాణ పనులను ప్రారంభించారు. జూజువాడి వార్డు ఉపకార్ ప్రాంతం, చిన్నఎలసగిరి వార్డులో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎన్.ఎస్.మాదేశ్వరన్, చెన్నిరప్ప, వెంకటేష్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల నాయకుల ఆందోళన

తపాలా కార్యాలయం ఎదుట కార్మికుల ప్రదర్శన

హోసూరు: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం హోసూరు తపాలా కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. నాయకులు, కార్యకర్తలు జెండాలను ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నినాదాలు చేశారు. వివిధ పార్టీలకు చెందిన కార్మిక సంఘాల విభాగాల ప్రతినిధులు గోపాలకృష్ణన్, మాదయ్యన్, ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘం నాయకులు, అంగనవాడీ కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు. పోలీసులు ఆందోళనకారులను అరెస్ట్ చేశారు.

డీఎంకే శూలగిరి యూనియన్ కార్యదర్శిగా అబ్బయ్య

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు సమీపం శూలగిరి యూనియన్ డి.ఎం.కె. కార్యదర్శిగా గురుపరాదపల్లి గ్రామానికి చెందిన ఎం.మునివెంకటస్వామి ఉరఫ్ అబ్బయ్యను నియమించినట్లు డి.ఎం.కె.కేంద్ర కార్యాలయం ప్రకటించింది. డి.ఎం.కె. కార్యదర్శి, ఎమ్మెల్యే వై.ప్రకాష్ తదితరులను కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా డి.ఎం.కె. నాయకులు, కార్యకర్తలు, వివిధ సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు అబ్బయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

శుద్ధనీటి కేంద్రం ప్రారంభం

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు జిల్లా కేజీఎఫ్ తాలూకాలోని మారికుప్పం పంచాయతీ కంబంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శుద్ధనీటి ప్లాంట్‌ను బుధవారం ఎమ్మెల్యే రూప శశిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన నీరు అందిస్తున్నాని, ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేట్టామన్నారు. త్వరలో పొట్టెపల్లి నుంచి కళ్లికుప్ప వరకు రోడ్డు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ మాజీ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే క్రిమినల్ కేసులు

ముళబాగిలు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా రోడ్లపై ఇష్టారాజ్యంగా చెత్తవేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లాధికారి ఎం.వి.రవి ఆదేశించారు. బుధవారం జిల్లాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రగతి పరిశీలనా సమావేశంలో జిల్లాధికారి మాట్లాడారు. రోడ్లపై చెత్తవేయకుండా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని, సీసీ కెమెరాల ద్వారా నిఘావేసి పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. సమావేశంలో నగరాభివృద్ధి ప్రణాళికశాఖ డైరెక్టర్ అంబికా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు స్వెటర్ల పంపిణీ

స్వెటర్లు అందచేస్తున్న దాతలు

పావగడ, న్యూస్‌టుడే: పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు దాతలు స్వెటర్లను పంపిణీ చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి ఏడో తరగతి వరకు చదువుతున్న 10,500 మంది విద్యార్థినులకు స్వెటర్లు అందచేయనున్నట్లు తెలిపారు. మధుగిరి తాలూకాలోని 11,400 మంది విద్యార్థులకు పంపిణీ చేస్తామని దాతలు దాసప్ప, లక్ష్మీనరసప్ప, నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో బీఈవో రేణుకమ్మ, బీఆర్‌సీ జి.వెంటేశ్, ఏడీఎం శంరప్ప, ఈసీవోలు వేణుగోపాల్, రంగనాథ్, తాలూకా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు రిజ్వాన్‌బాషా, కార్యదర్శి నాగేంద్ర, రామాంజినేయులు, చిక్కఓబులప్ప, ప్రధానోపాధ్యాయులు సావిత్రమ్మ, నరేంద్రకుమార్, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

మాట్లాడుతున్న కొత్వాలు సీమంత్‌కుమార్ సింగ్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : పోలీసులతో పాటు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ పిలుపునిచ్చారు. కమిషనర్ కార్యాలయంలో సిబ్బంది కోసం బుధవారం నిర్వహించిన ఆరోగ్య వైద్య పరీక్షలు, నేత్ర, దంత పరీక్షలు, రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మనం తీసుకోవలసిన ఆహారం, చేయవలసిన వ్యాయామం, శారీరక శ్రమ, ఇతర జాగ్రత్తలను పోలీసుల సిబ్బందికి నిపుణులు బోధించారు. రాజ్‌కుమార్ కంటి ఆసుపత్రికి నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారికి నారాయణ నేత్రాలయ వైద్యులు అభినందించారు.

తుమకూరు : నగరంలో కార్మిక సంఘాల కార్మికుల నిరసన ర్యాలీ

కార్మికుల సమ్మె పాక్షికం.. ప్రశాంతం

ముళబాగిలు : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బుధవారం చేపట్టిన సమ్మె ముళబాగిలులో విజయవంతమైంది. సీఐటీయూ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కార్యక్రమంలో సీపీఎం తాలూకా కార్యదర్శి పుణ్యహళ్లి శంకర్, పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రెడ్డప్ప, బహుజన సమాజ నాయకుడు సంగసంద్ర విజయకుమార్, నారాయణస్వామి, ఆనందయ్య, అజయ్ కుమార్, నాగవేణి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిత్రదుర్గం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి వారి హక్కులకు భంగం కలిగిస్తున్నాయని, వాటిని రద్దు చేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం ఇక్కడ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేపట్టారు. పట్టణంలోని దుకాణాలు, వాణిజ్య సముదాయాలను బలవంతంగా మూసివేయించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు యథావిధిగా పనిచేశాయి. జిల్లా పాలనాధికారి కార్యాలయం కూడలిలో ధర్నా చేశారు. ఆందోళనకారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా పాలనాధికారికి వినతి పత్రం అందజేశారు.

తుమకూరు : కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం తుమకూరు నగరంలో కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎం.జి.రోడ్డు, గుంచి సర్కిల్, అశోక నగర, జిల్లాధికారి కార్యాలయం మార్గంలో నగరంలోని సిటీ బస్టాండ్ వద్ద ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా నిర్వహించారు. వేలాది మంది కార్మికులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, హాస్టల్ కార్మికులు, ఆసుపత్రి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. వసంతనరసాపుర, అంతరసనహళ్లి, సత్యమంగల, హిరేహళ్లి పారిశ్రామికవాడ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో ఏఐటీయూసీ ప్రతినిధులు కంబేగౌడ, మంజుళ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం ప్రతినిధి గౌరమ్మ, గంగా షణ్ముఖ, రంగదామయ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్రదుర్గం : జిల్లా పాలనాధికారి కార్యాలయం కూడలిలో ధర్నా చేస్తున్న కార్మికులు

ముళబాగిలు : నిరసన ప్రదర్శనలో కార్మికులు

పావగడ : ర్యాలీగా వెళుతున్న కార్మిక సంఘాల ప్రతినిధులు

పావగడ : దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెలో భాగంగా పావగడలో సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల నేతృత్వంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. వందలాది మంది కార్మికులు ఆందోళనలో పాల్గొన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ పట్టణంలోని విశ్రాంతి భవనం నుంచి ఎస్.ఎస్.కె. కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్మికులు మానవహారంగా నిలిచి రాస్తారోకో చేశారు. అక్కడ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పట్టణ సీఐ ఎం.ఆర్.సురేశ్ తన సిబ్బంది సాయంతో కార్మిక సంఘాల ప్రతినిధులు ఎం.శివగంగమ్మ, రామాంజి, కెంచప్ప, రమ్య, చంద్రణ్ణలను అరెస్ట్ చేసి అనంతరం విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఓ.నాగరాజు, పూజారప్ప, శివు, సుశీలమ్మ, మద్దిలేటప్ప, రామాంజినప్ప, శివగంగమ్మ, గుల్జార్, రత్నమ్మ, రామకృష్ణ, అంజయ్య, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణతో కూడిన పోరాటం అవసరం

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిధులు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : విద్యార్థులు తమ జీవితంలో ప్రేరణతో కూడిన పోరాటం, సహన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పద్మశ్రీ డాక్టర్ విజయలక్ష్మి దేశమానె పిలుపునిచ్చారు. బసవనగుడి నేషనల్ కళాశాలలో మొదటి ఏడాది డిగ్రీ విద్యార్థులకు తరగతులు ప్రారంభించి ప్రతిభావంత విద్యార్థులకు ప్రమాణ పత్రాలు, ప్రోత్సాహకాలను అందించారు. కేరళ కొట్టాయం ఐఐఐటీ, జయనగరలోని డాక్టర్ హెచ్ఎన్ నేషనల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మధ్య ఒప్పంద కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వృత్తి జీవితానికి విద్యార్థి దశలో తీసుకున్న నిర్ణయాలు, క్రమశిక్షణ ఉపయోగపడతాయని తెలిపారు. మొదటి నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటే, జీవితంలో ఉన్నత స్థానానికి రావచ్చన్నారు. కార్యక్రమంలో బెంగళూరు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి డాక్టర్ కేఆర్ వేణుగోపాల్, కొట్టాయం ఐఐఐటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధాకృష్ణన్, కార్మిక శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ సంధ్య, నేషనల్ కళాశాల ప్రతినిధులు డాక్టర్ హెచ్ఎన్ సుబ్రహ్మణ్య, వైజీ మధుసూదన్, వి.వెంకటశివారెడ్డి, బీఎస్ అరుణకుమార్, తల్లం ఆర్.ద్వారకానాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పాలికె ఉద్యోగుల ఆందోళన

నిరవధిక ఆందోళనలో పాలికె ఉద్యోగులు, సిబ్బంది

తుమకూరు: ఏడో వేతన సవరణ సౌకర్యాలు విస్తరించాలని, నిధులను ఆర్థిక శాఖ నుంచి విడుదల చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని నగర పాలికె ఉద్యోగులు డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పాలికె ఉద్యోగులు విధులను బహిష్కరించి పాలికె ఆవరణలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఉద్యోగుల ఆందోళనకు మద్దతుగా నగర ఎమ్మెల్యే జ్యోతిగణేష్ పాల్గొని సమస్యలను అడిగి తెలుసుకొని వినతిపత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని 10 మహానగర పాలికె ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఆరోగ్య సంజీవని పథకం విస్తరించాలని, ఆర్ఓలకు పదోన్నతులు కల్పించాల్సి ఉందన్నారు. పాలికె ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు అమలు చేసిన ఆరోగ్య సంజీవిని పథకాన్ని పాలికె ఉద్యోగులకు విస్తరింప జేయాలని, ఆరోగ్య అధికారులు ఇన్‌స్పెక్టర్‌లు, రెవెన్యూ అధికారులు పౌర కార్మికులకు ఆరోగ్య సంజీవిని విస్తరించాలన్నారు. కార్యక్రమంలో మహానగర పాలికె ఉద్యోగుల సంఘం ప్రతినిధులు షబ్బీర్ అహమ్మద్, పుష్పలతా, సిద్ధలింగప్ప, మధు, విశ్వనాథ్, శేఖర్‌బాబు, పాలికె ఉద్యోగులు పాల్గొన్నారు.

హత్యకేసులో అరెస్టు

కలబురగి, న్యూస్‌టుడే: రేణుకాస్వామిని హత్య చేసిన రీతిలోనే రాఘవేంద్ర నాయక్ (39) అనే వ్యక్తిని హత్య చేసిన అశ్విని అలియాస్ తను (26), ఆమె స్నేహితులు గురురాజ్ (36), లక్ష్మీకాంత్ (28)ను అరెస్టు చేశామని కలబురగి స్టేషన్ బజార్ పోలీసులు తెలిపారు. రాఘవేంద్ర నాయక్‌తో గతంలో అశ్విని సహజీవనం చేసింది. అతనికి దూరమైన అనంతరం గురురాజ్‌తో కలిసి ఉంటోంది. గత పదిహేను రోజులుగా తన భర్త ఇంటికి రాకపోవడంతో రాఘవేంద్ర భార్య సురేఖ స్టేషన్ బజార్ ఠాణాలో ఫిర్యాదు చేసింది. రాఘవేంద్ర మృతదేహం రాయచూరుకు సమీపంలో కృష్ణానది ఒడ్డున లభించింది. అనుమానంపై అశ్వినిని అదుపునకు తీసుకుని విచారణ చేయగా, ఇతర నిందితుల వివరాలను తెలిపింది. నిందితుల నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణను తీవ్రం చేశామని కొత్వాలు ఎస్‌డీ శరణప్ప తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చిక్కబళ్లాపుర : కుడుములకుంటె పారిశ్రామికవాడ సమీపంలో మంగళవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శివకుమార్ (20) అనే యువకుడు మరణించాడు. హిందూపురం మండలం దేవరపల్లికి చెందిన బాధితుడు స్థానిక పరిశ్రమలో కార్మికుడు. విధులకు హాజరయ్యేందుకు బైకులో వస్తుండగా, ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మరణించాడు. గౌరీబిదనూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల అదుపులో నిందితుడు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : ఒంటరిగా వెళుతున్న మహిళలను వెంబడించి గొలుసులు తెంపుకొని పరారవుతున్న అచ్యుత్ కుమార్ (37) అనే నిందితుడిని గిరినగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.52.89 లక్షల విలువైన 541 గ్రాముల ఆభరణాలను జప్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు 166 గొలుసులు, ఇళ్లలో దొంగతనాలు చేశాడని పోలీసులు తెలిపారు. గతంలో కారాగారానికి వెళ్లివచ్చినా పాత వృత్తిని కొనసాగిస్తున్నాడని గుర్తించారు.

తుపాకీ చూపించి బెదిరింపు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : తన ఇంటి ముందు కంటైనర్ లారీని నిలిపారని ఆగ్రహిస్తూ విశ్రాంత ఐపీఎస్ అధికారి జయప్రకాశ్ తుపాకీ చూపించి డ్రైవరు, అక్కడ ఉన్న భవన నిర్మాణ కార్మికులను బెదిరించారు. కొందరు కార్మికులు ఈ ఘటనను చరవాణిలో రికార్డు చేసి సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు. ఈ పోస్టు ఆధారంగా సదాశివనగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వీధి కుక్కల వీరంగం

కార్వార, న్యూస్‌టుడే : భట్కళ పట్టణంలో వీధి కుక్కలు నాలుగు రోజుల్లో 15 మందిని కరిచి గాయపరిచాయి. బాధితుల్లో బాలలు, వృద్ధులు ఎక్కువగా ఉన్నారు. బాధితులను భట్కళ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వీధి కుక్కల సంఖ్య పెరిగిపోతున్నా మునిసిపాలిటీ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. బాధితులకు యాంటీ రేబిస్ టీకాలు వేశారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

పనమాకనపల్లి (బేరికె) : గంజాయి, గుట్కా, మత్తు పదార్థాలను విజయవాడ నుంచి తమిళనాడుకు తరలిస్తున్న కోలార్ జిల్లా టేకల్ సమీపంలోని పనమాకనపల్లి గ్రామానికి చెందిన నారాయణస్వామి (35)ని పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్సై మూకప్పన్ తెలిపారు.

ఉప అటవీ సంరక్షణాధికారిగా శశిధర్

జిల్లాధికారి శుభాకల్యాణ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శశిధర్

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు నూతన ఉప అటవీ సంరక్షణాధికారిగా శశిధర్ బుధవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాధికారి శుభాకల్యాణ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ పనిచేసిన అనుపమ బదిలీ కావడంతో ఆమె స్థానంలో శశిధర్‌ను నియమించారు. అటవిశాఖ సిబ్బంది నూతన అధికారిని స్వాగతించారు.

ఉద్యోగాల కల్పనలో కేంద్రం విఫలం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు సృష్టించడంలో పూర్తిగా విఫలమైందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యుడు రణదీప్‌సింగ్ సుర్జేవాలా ధ్వజమెత్తారు. బుధవారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ శాఖలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 లక్షలకు పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకపోవడం దారుణమన్నారు. భాజపా ప్రభుత్వం చేసిన మోసాలు.. అన్యాయాలకు వ్యతిరేకంగా కార్మికులు వీధుల్లోకి వచ్చి పోరాటాలు ప్రారంభించారని తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య 7.5 శాతానికి పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలో తాగునీరు, సాగునీరు సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా చరవాణి ద్వారా అధికారులకు తెలియచేయాలని తహసీల్దార్ డి.ఎన్.వరదరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లాధికారి శుభకళ్యాణ్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా కలుషిత నీరు సరఫరా అవుతున్నా..సాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనా తాలూకా పంచాయతీ కార్యాలయంలోని సహాయవాణి కేంద్రం 08136-244237, పురసభ కార్యాలయంలోని 08136-295504 నంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరదరాజు సూచించారు.

శునకాల సంరక్షణకు చర్యలు

ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న ప్రత్యేక కమిషనర్ సురళ్కల్ కిశోర్, తదితరులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగర వీధుల్లో సంచరిస్తున్న కుక్కలను హింసించరాదని, వాటికి ఆహారాన్ని అందించాలని ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రత్యేక ప్రచార వాహనాన్ని బుధవారం ఇక్కడ పాలికె ప్రత్యేక కమిషనర్ సురళ్కల్ కిశోర్ ప్రారంభించారు. ఇప్పటికే వీధి కుక్కలకు ఆహారాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన గుర్తు చేశారు. వీధి కుక్కలపై కరుణ చూపించాలని, ఆహారాన్ని అందించాలని సూచించారు. కుక్కకాటుకు గురైతే తక్షణం చికిత్స పొందాలని తెలిపారు. రేబిస్ వ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛంద సంస్థలు వీధి కుక్కలకు అండగా నిలబడాలని సూచించారు. కుక్కకాటుకు గురైతే 6364893322 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కోచ్ సతీష్‌తో దిత్యా, నిశ్చయ్ తదితరులు

తైక్వాండో పోటీలో బంగారు పతకాలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : సీఐఎస్‌సీఈ జోనల్ తైక్వాండో పోటీల్లో ప్యాంథర్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు బంగారు పతకాలను సాధించారు. బుధవారం జరిగిన ఈ పోటీల బాలికల అండర్-17లో ఎస్.దిత్యా, బాలుర విభాగం అండర్-14లో నిశ్చయ్ పసిడి పతకాలను సాధించి సత్తా చాటారు. విజేతలు ప్యాంథర్స్ అకాడమీ కోచ్ సతీష్ వద్ద శిక్షణ పొందారు. విజేతలను సతీష్ అభినందించారు.

ఇంటి వద్దకే వస్తువుల సరఫరా

బెంగళూరు (కుమారస్వామిలేఅవుట్), న్యూస్‌టుడే : అమెజాన్ ప్రైమ్‌డే సందర్భంగా వివిధ బ్రాండ్లకు చెందిన నాలుగు వందల వస్తువులను తక్కువ ధరలకు ఇంటి వద్దకు డెలివరి చేసే సౌకర్యం కల్పించినట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 12వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి 14వ అర్ధరాత్రి 11.59 గంటల వరకు వస్తువుల కొనుగోలుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. చరవాణులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వివిధ బ్రాండ్ల దుస్తులు, ఫ్యాషన్ సౌందర్య సాధనాలు, వంటగది వస్తువులు, నిత్యావసర వస్తువులను తదితర వాటిని కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

జిల్లాధికారికి జరిమానా

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : తీర్పు ఇవ్వడం ఆలస్యమైతే అర్హులకు అన్యాయం జరిగినట్లేనని జస్టిస్ ఎం.నాగప్రసన్న పేర్కొన్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని ఏడాది పాటు వితరణ చేయకుండా ప్రభుత్వ ప్రత్యేక సహాయక న్యాయవాది బీఎన్ ముత్తులక్ష్మిని ఇబ్బంది పెట్టిన ఆరోపణలపై వాటిని మంజూరు చేసే సమితి, దానికి అధ్యక్షునిగా ఉన్న జిల్లాధికారికి రూ.2 లక్షల జరిమానాను విధించారు. చెన్నరాయపట్టణకు చెందిన తాను కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం హాసన జిల్లాధికారి కార్యాలయంలో వేసుకున్న అర్జీని ఏడాది పాటు వేర్వేరు కార్యాలయాలకు తిప్పారని, అప్పటికీ దాన్ని ఇవ్వకపోవడంతో హైకోర్టులో ఆమె దావా వేసుకున్నారు. నాలుగు వారాల్లోగా తమ సొంత వేతనం నుంచి జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఆర్‌సీబీ

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ మైదానం వెలుపల తొక్కిసలాట ఘటనకు ఆర్‌సీబీ జట్టు కారణమంటూ పరిపాలన న్యాయమండలి (సీఏటీ) ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ ఆ జట్టు యాజమాన్య ప్రతినిధులు కర్ణాటక ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ వాదనలకు అవకాశం ఇవ్వకుండా సీఏటీ ఏకపక్షంగా తీర్పు ఇచ్చిందని సంస్థ ప్రతినిధులు ఆరోపించారు. ఐపీఎల్ ప్రారంభమైన 18 ఏళ్లకు తమ జట్టు మొదటిసారిగా విజయం సాధించడంతో మైదానంలో విజయోత్సవాలను ఆచరించుకునే అంశంలో భద్రత కల్పించాలని తాము పోలీసులను కోరామని తెలిపారు. ఆర్‌సీబీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను వాయిదా వేసింది.

కార్మికుల సమ్మె విజయవంతం

రాయచూరు : అంబేడ్కర్ కూడలి వద్ద ధర్నాలో కార్మికులు

రాయచూరు, న్యూస్‌టుడే : దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా బుధవారం రాయచూరు జిల్లాలో కార్మికుల సంఘాలు చేపట్టిన సమ్మె విజయవంతమైంది. కార్మిక సంఘాల సంయుక్త సమితి నేతృత్వంలో స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద ధర్నా చేశారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, విద్యుత్తు ఒప్పంద ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. సమితుల్లోని ఆయా సంఘాల ప్రతినిధులు కె.జి.వీరేశ్, డి.ఎస్.శరణబసవ, హెచ్.పద్మ, ఎన్.ఎస్.వీరేశ్, అణ్ణప్ప శిరిశ్యాడ్, మహేశ్, అజీజ్ జాగీర్దార్, శ్రీశైలరెడ్డి, ఎం.రవి, ఎం.శరణగౌడ తదితరుల నేతృత్వంలో జరిగిన ఆందోళనలో కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ శ్రామికుల హక్కులను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు మేలు చేసేలా ఉన్న నాలుగు చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, విద్యుత్తు చట్టంలో మార్పులు తేవొద్దని, అటవీ హక్కును పకడ్బందీగా అమలు చేయాలని ఒత్తిడి తెచ్చారు. బస్టాండ్, మున్సిపాలిటీ మీదుగా పాత జిల్లా పాలనాధికారి కార్యాలయం వరకు ర్యాలీ చేసి అక్కడ రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. లింగసూగూరు తాలూకా హట్టిలో బంగారు గనుల కంపెనీ కార్మికులు విధులకు వెళ్లకుండా సమ్మెలో పాల్గొన్నారు.

రాయచూరు : కార్మిక సంఘాల సమ్మెకు బ్యాంకు ఉద్యోగులు సంఘీభావం ప్రకటించారు. జిల్లా బ్యాంకుల ఉద్యోగుల సంఘం నేతృత్వంలో స్థానిక చంద్రమౌళేశ్వర కూడలికి దగ్గర్లోని సెంట్రల్ బ్యాంకు ఎదుట బ్యాంకుల ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, ఏటా వేల కోట్ల లాభాలను కేంద్రానికి అందిస్తున్న బ్యాంకులను, బీమా కంపెనీలను ప్రైవేటీకరణ చేయటానికి ప్రయత్నించడం తగదని హితవు పలికారు. ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, పాత పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

మాన్వి, న్యూస్‌టుడే : దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా మాన్వి, సిరివార, లింగసుగూరు తాలూకాల్లో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. బంద్ ప్రభావం ఎక్కడా కనిపించలేదు. బంద్ పాక్షికంగా జరిగింది. పట్టణ కేంద్రాల్లో దుకాణాలు, అంగళ్లను కొద్దిసేపు మూసివేశారు. ఈ సందర్భంలో కార్మిక సంఘాల సంచాలకులు మాట్లాడారు. కేంద్రం ప్రవేశ పెట్టిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని తహసీల్దార్ భీమరాయకు అందించారు. కార్యక్రమాల్లో ప్రతినిధులు శర్ఫుద్దీన్, రుద్రప్పనాయక్, సిద్ధలింగయ్య, శైలజా, అంబణ్ణనాయక్, రమేష్‌బాబు, వెంకటేశ్, శ్రీనివాస్, రఫీఖాదర్, హనుమంత, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సింధనూరు, న్యూస్‌టుడే: ఎంతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను దిద్దుబాటు చేస్తూ..కొత్త చట్టాలతో కార్మికుల హక్కులపై గొడ్డలిపెట్టు వేయడం సరికాదు, రైతులు పండించిన ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా కొత్త చట్టాలతో వారిని ఇరుకున పెట్టడం కూడా ఖండనీయం అంటూ సింధనూరులో కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. ఏపీఎంసీ నుంచి గాంధీ కూడలి వరకూ ఏఐటీయూసీ కార్యకర్తలు బృహత్ ప్రదర్శన జరిపారు. మరోపక్క టీయూసీఐ నాయకులు గాంధీకూడలిలో ధర్నా జరిపి తహసీల్దారుకు వినతిపత్రం అందించారు.

మాన్వి : తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న సభ్యులు

సింధనూరు : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ నిరసన ప్రదర్శన

రాయచూరు : ప్రదర్శనలో బ్యాంకు ఉద్యోగులు

ఆనకట్టల్లో స్థిరంగా నీటి మట్టం

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రకృతి సౌందర్యానికి నెలవైన కృష్ణమ్మ ఒడిలోని ఆలమట్టి, నారాయణపుర ఆనకట్టల్లో నీటి మట్టం స్థిరంగా ఉంది. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆలమట్టిలో 87.355 (సామర్థ్యం 123.081) టీఎంసీల నీటి నిల్వ నమోదైంది. మహారాష్ట్ర నుంచి 1,08,056 క్యూసెక్కుల వరద నీరు చేరుతుంటే, దిగువన నదికి లక్ష క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నిన్నటి గణంకాలను పరిశీలిస్తే ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో కొంత తగ్గింది. నారాయణపుర 26.975 టీఎంసీల (సామర్థ్యం 33.313) నీటితో నిండింది. పైనుంచి వచ్చే లక్ష క్యూసెక్కుల నీరు జలాశయంలో చేరుతున్నాయి. 30 గేట్లను పైకి ఎత్తేసి జల విద్యుదుత్పాదనకు, జూరాల డ్యామ్‌కు 95.760 క్యూసెక్కులను పంపిస్తున్నారు. క్రితం రోజుతో పోలిస్తే ఇన్‌ఫ్లో 15 వేల క్యూసెక్కులు తగ్గింది. అవుట్‌ఫ్లో మందగించింది.

జడ్పీ సీఈవోగా ఈశ్వర్ బాధ్యతల స్వీకరణ

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా పంచాయతీ సీఈవోగా ఈశ్వరకుమార్ కాందూ బుధవారం బాధ్యలు చేపట్టారు. జడ్పీలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది నూతన సీఈవోకు స్వాగతం పలికారు. ఈశ్వరకుమార్..కారవార జడ్పీ నుంచి రాయచూరుకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు వెలువరించిన విషయం తెలిసిందే.



మలియాబాద్‌లో మౌలిక వసతులు కల్పిస్తాం

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరు తాలూకా మలియాబాద్ గ్రామంలో బుధవారం సీసీ రహదారి, తాగునీటి పైపులైన్ పనులకు ఎమ్మెల్సీ వసంతకుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పనులకు కల్యాణ కర్ణాటక మండలి రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.20 లక్షల మంజూరు చేసినట్లు వెల్లడించారు. నిధుల కొరత లేనందున సకాలంలో, నాణ్యతగా పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. రాయచూరుకు కూతవేటు దూరంలో ఉన్నా మలియాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విచారం వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో మౌలిక వసతులను సమకూర్చేందుకు శ్రమిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు డి.కె.మురళీ యాదవ్, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై శిక్షణాశిబిరం

మొక్కకు నీళ్లు పోస్తున్న ప్రముఖులు

రాయచూరు, న్యూస్‌టుడే : అగ్ని ప్రమాదాలను ఎలా అరికట్టాలో అవగాహన పెంచుకోవాలని నవోదయ విద్యా సంస్థల రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు. నవోదయ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నివారణపై రెండు రోజుల శిక్షణా శిబిరం బుధవారం మొదలైంది. మొక్కకు నీళ్లు పోసి శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోకోవాలనే ఉద్దేశంతోనే శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఇతరులకు అర్థమయ్యేలా చెప్పాలని కోరారు. జిల్లా అగ్నిమాపక దళం అధికారి రవీంద్ర ఘాటె మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పనిచేసే వారు సురక్షితపై పట్టు సాధించాలన్నారు. ఈ వైద్య సంస్థ చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకు సహకారం ఇస్తామని తెలిపారు. వైద్య కళాశాల ఉప ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్, ఆసుపత్రి సీఈవో డాక్టర్ జి.మల్లికార్జునరెడ్డి, సూపరింటెండెంట్ అరుణ్, డాక్టర్ నారాయణ, అగ్నిమాపక శాఖ అధికారి రాజు పాల్గొన్నారు.

పాపం పసివాడు

వీధి కుక్క దాడిలో బాలుడి మృతి

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: వీధి కుక్క దాడిలో గాయపడిన ఓ బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై రమేష్ వివరాల ప్రకారం.. కేశవనగర్‌లో నివసించే ప్రేమ్‌దాస్ జాదవ్, షాహుబాయి దంపతులకు ఇద్దరు సంతానం. స్థానికంగా డీఏవీ స్కూల్లో మూడో తరగతి చదువుతున్న ప్రసాద్ జాదవ్(8) మంగళవారం రాత్రి ఇంటి ముందు ఆడుకునే సమయంలో కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శునకాల నియంత్రణకు ప్రణాళికలు

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరులో పశువుల బెడదను తప్పించేందుకు ఉపక్రమించిన నగర పాలక సంస్థ.. ఇపుడు వీధి శునకాల సంచారాన్ని కట్టడి చేసేందుకు సిద్ధమవుతోంది. నగరంలో గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, ఒక మహిళ మృతి చెందినా, అనేక మంది క్షతగాత్రులైనా అధికారులు కొన్నేళ్లగా గంభీరంగా తీసుకోలేదు. నగరసభగా ఉన్నపుడు తూతూ.. మంత్రంగా వ్యవహరించి చేతులు దులుపుకొన్నారు. దీంతో శునకాల ఆగడాలు మితిమీరాయి. ఇటీవల గాలిబ్‌నగర్‌లో ఇద్దరు చిన్నారులపై దాడి చేసి గాయపరచడంతో పౌరులు నగర పాలక సంస్థపై ఆక్రోశం వ్యక్తం చేశారు. దీంతో కమిషనర్ జుబిన్ మహోపాత్ర కుక్కల విచ్చలవిడి సంచారాన్ని నియంత్రించేందుకు నడుం బిగించారు. ఇందులో భాగంగా వాటిని దూరంగా తరలించేందుకు, శస్త్రచికిత్స చేసేందుకు రూ.24.75 లక్షల పనులను మండ్య జిల్లాలోని ఒక కంపెనీకి అప్పగించారు. తొలి దశలో 1375 ఆడ కుక్కలకు శస్త్రచికిత్స చేస్తారు. ఏ ప్రాంతంలో అధికంగా తిరుగుతున్నాయో గుర్తించి, దూరంగా ఖాళీ ప్రదేశానికి పంపేందుకు పర్యావరణ ఇన్‌స్పెక్టర్లు, పర్యవేక్షకులతో పది బృందాలను నియమించారు. తరలింపు త్వరగా ప్రారంభించాలని సంఘాల, సంస్థ ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తగ్గిన గోవుల సంచారం

కమిషనర్ జుబిన్ మహోపాత్ర

అదుపు లేకుండా తిరుగుతున్న గోవుల సంచారాన్ని అడ్డుకునేందుకు పాలక సంస్థ గత నెల మొదలు పెట్టిన కార్యాచరణకు స్పందన వస్తోంది. గత కొన్ని రోజులుగా ప్రధాన రహదారుల్లో పశువుల జాడ కన్పించడం లేదు. అక్కడక్కడా ఒకటో రెండో ఉంటున్నాయి. తొలుత యజమానులకు రూ.11 వేల జరిమానా విధించారు. మరోసారి వదిలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పలు ఆవులను కలబురగికి పంపించారు. ఫలితంగా యజమానులు ఇళ్ల వద్దనే కట్టేసుకుంటున్నారు.

పందుల కట్టడి ఎప్పుడో?

పందులను తరలించాలని ప్రజలు కమిషనర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో గౌతమ్ జిల్లా పాలనాధికారిగా ఉన్నప్పుడు వాటిని పట్టుకునేందుకు ఇతర జిల్లాల వారిని రప్పించారు. ఆయన బదిలీ తర్వాత ఆగిపోయింది. పందుల పెంపకం పెరిగిపోయింది. వీటి నియంత్రణకు సంతాన హరణ చికిత్స చేస్తే సరిపోతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం

రాయచూరు: నగరంలోని జవహరనగర్ ఉప కేంద్రంలో నిర్వహణ పనులు చేయాల్సిన నేపథ్యంలో గురువారం కొన్ని ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తారు. పంచముఖి, ఎన్‌జీవో కాలనీ, నీలకంఠేశ్వర, ఎక్బాల్, అంబేడ్కర్, వాసవీనగర్‌లు, ఫారుక్ అన్వరీ కంపెనీ, అయ్యబౌడి, నవాబుగడ్డ, గాజుగార పేట, పాత హనుమాన్ టాకీస్ ప్రాంతం, నగరేశ్వర దేవస్థానం, జవహరనగర్ స్కూల్, బోళమానదొడ్డి రహదారిలో విద్యుత్తును స్తంభింప చేస్తారు. విద్యా, కృష్ణ దేవరాయ, మాణిక్, జవహర నగర్‌లు, టెలిఫోన్ ఎక్చేంజి, తిమ్మాపూర పేట, సావిత్రి, శంకర్ సింగ్ కాలనీలు, మాణిక్ ప్రభు లేఅవుట్, దంత, నవోదయ ఇంజినీర్ కళాశాలలు, విజయలక్ష్మి, లక్ష్మణ, అమరఖేడ్ లేవుట్‌ల్లో అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. 11 కేవీ మార్గంలో పనుల నిమిత్తం వ్యవసాయ విశ్వవిద్యాలయం, అస్కిహాళ్, కృష్ణా మెడోస్, అమరావతీ కాలనీ, మినీ వికాస సౌధలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని అధికారులు వెల్లడించారు.

మంత్రి ఈశ్వరఖండ్రె రాజీనామా చేయాలి

మాన్వి : రాష్ట్రంలో ఐదు పులుల మృతి దేశవ్యాప్తంగా చర్చకు వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరే ఇందుకు కారణమని బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆరోపించారు. అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రె పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం టైగర్ ప్రాజెక్ట్, ఎన్‌టీసీఏ మార్గదర్శకాలను పాటించలేదని విమర్శించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టాలన్నారు. అనంతరం వినతి పత్రాన్ని తహసీల్దార్ గ్రేడ్-2 అబ్దుల్‌వాహిద్‌కు అందించారు. కార్యక్రమంలో నాయకులు ముదుకప్పనాయక్, బసవరాజ్, శ్యాంసుందర్, వెంకటేశ్, రమేష్ గవిగట్ట, విరుపనగౌడ, బెట్టప్పనాయక్, బసప్పనాయక్ పాల్గొన్నారు.

ఔరా.. భూప్రద

భూప్రదకు జ్ఞాపికను అందిస్తున్న హైడ్రా కమిషనరు ఏవీ రంగనాథ్

సింధనూరు, న్యూస్‌టుడే : బెంగళూరులో చెరువులను ఆక్రమించి భవంతులు నిర్మిస్తున్న కారణంగా వానా కాలంలో సవ్యంగా పారాల్సిన వరద నీరు లోతట్టు ప్రాంతాలకు చేరి సామాన్య జనానికి ఇబ్బందులు ఎదురవుతున్న సమయాల్లో..దీన్ని నివారించి పక్కా ప్రణాళికతో విపత్తుల నివారణపై చక్కని సేవలందిస్తున్న బీబీఎంపీ ఈఈ భూప్రద సింధనూరు యువతి. ఈమె సింధనూరు తెలుగు ప్రముఖుడు, గుత్తేదారు ఎం.రామకోటేశ్వరరావు కుమార్తె. బీబీఎంపీలో ఉద్యోగం అందుకుని 2009 నుంచి ఇక్కడే ఉత్తమ సేవలు అందిస్తున్నారు. ఈమెకు హైదరాబాదులోని హైడ్రా నుంచి ఆహ్వానం అందింది. బెంగళూరులో ఎదురవుతున్న విపత్తు సమస్యలే హైదరాబాదులోనూ ఉన్నాయి. మీ బృందం ఓసారి హైదరాబాదుకు వచ్చి తగిన సలహాలు, సూచనలు ఇవ్వమని హైదరాబాదులోని హైడ్రా కోరడంతో బెంగళూరు బీబీఎంపీ నలుగురు అధికారుల బృందం భూప్రద నేతృత్వంలో మంగళవారం భాగ్యనగరానికి వెళ్లారు. వారిని హైడ్రా కమిషనరు ఏవీ.రంగనాథ్ సాదరంగా స్వాగతించి బృందంతో కలసి నగరంలో పరిస్థితులు పర్యవేక్షించారు. రంగనాథ్ గతంలో పలుమార్లు కర్ణాటకకు విలువైన సలహాలు ఇచ్చారు. ఈ బృందం బుధవారం తిరిగి బెంగళూరు చేరుకున్నారు. భాగ్యనగరిలో బీబీఎంపీ అధికారులు పలు చెరువులను సందర్శించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తమ సేవలను గుర్తించి మమ్మల్ని హైదరాబాదుకు ఆహ్వానించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా భూప్రద హర్షం వ్యక్తం చేశారు.

నేడు నీర్‌మాన్విలో బసవతత్వ పురస్కారాల ప్రదానం

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని నీర్‌మాన్వి గ్రామంలో బసవతత్వ అనుయాయిలకు రాష్ట్ర బసవతత్వ పురస్కారాలను గురువారం ఉదయం 11 గంటలకు అమరశివ మహామనె గురు మహంతలో ప్రదానం చేయనున్నట్లు సంచాలకుడు శరణబసవ తెలిపారు. శివశరణ బిచ్చిబాచారస ప్రశస్తిని శివమొగ్గకు చెందిన నవలింగశరణరుకు, శివశరణ సుంకద బంకణ్ణ ప్రశస్తిని డాక్టర్ బసవప్రభు పాటిల్‌కు, హాళకట్టి ప్రశస్తిని గంగావతికి చెందిన నెక్కంటి సూరిబాబుకు, నగెమారి వీరణ్ణగౌడ ప్రశస్తిని విశ్వారాధ్య సత్యంపేటెకు, శివశరణె ముక్తాయక్క మసరకల్ ప్రశస్తిని తిమ్మనగౌడ చిల్కరాగికి ప్రదానం చేయనున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మఠాధిపతులు, బసవతత్వ అనుయాయిలు, మద్దతుదారులు హాజరవుతారని తెలిపారు.

సింధనూరును నమూనా నగరిగా మార్చండి

సుడా నూతన అధ్యక్షుడు బాబూగౌడ బాదర్లి, పంపణ్ణలను సత్కరిస్తున్న పీవీ.రావు

సింధనూరు, న్యూస్‌టుడే: ఇప్పటికే సింధనూరు పచ్చదనాలతో అందాలు పరుచుకుంటోంది.. మీ హయాంలో సరికొత్త ప్రణాళికలతో మరింత అందాలు సమకూర్చి మోడల్ నగరంగా తీర్చిదిద్దండని బెంగళూరు అమృత ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, ప్రముఖ పారిశ్రామికవేత్త పీవీ.రావు (రంగాపూరు క్యాంపు) స్థానిక సుడా నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలుపుతూ అభిలషించారు. బుధవారం సింధనూరు విచ్చేసిన పీవీ.రావు సింధనూరు నగరాభివృద్ధి ప్రాధికారకు అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్యే తనయుడు బాబూగౌడ బాదర్లిని అభినందించారు. ఆర్‌డీసీసీ మాజీ అధ్యక్షుడు పంపణ్ణ, క్లబ్ కాకతీయ సంస్థాపక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సుబ్బారావు, తాలూకా కమ్మసంఘం నిర్దేశకుడు అల్లూరి రమేశ్ పాల్గొన్నారు.

మాన్వి సమస్యలపై జిల్లాధికారికి వినతి

వినతి పత్రం అందిస్తున్న గంగాధర్‌నాయక్, తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే : స్థానిక పురపాలక సంఘం నిర్లక్ష్యవైఖరి, సమస్యలపై జిల్లాపాలనాధికారి నిఖిల్‌కు మాజీ ఎమ్మెల్యే గంగాధర్‌నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. చెరువు నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేస్తున్నారని, కాలువలోకి మురుగు నీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోవటంలేదన్నారు. కలుషిత నీటినే చెరువులోకి పంపుతున్నారని తెలిపారు. పురపాలక సంఘానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. కోట్లాది రూపాయలతో చెరువు నిర్మించి కూడా పట్టణ ప్రజలకు నీరు సరఫరా చేయలేదన్నారు. మాన్వి పట్టణ సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాజపా నాయకులు జాలాది సుధాకర్, విశ్వనాథ్, జగదీశ్, గోపాల్, ఉమాపతి నాయక్ పాల్గొన్నారు.



(c) eenadu

అమ్మానాన్నలు రారండోయ్‌

■ నేడు పాఠశాలల్లో సమావేశం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విద్యాలయాల నిర్వహణలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచాలని నిర్ణయించింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సంబంధాలను నెలకొల్పడం ద్వారా.. పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు.. విద్యా బోధనను మెరుగుపర్చేందుకు శ్రీకారం చుట్టింది. దీన్ని సాకారం చేసేందుకు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 (మెగా పీటీఎం) నిర్వహిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గురువారం (ఈనెల 10న) నిర్వహించనున్న ఈ సమావేశానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

సమయం	కార్యక్రమం
ఉదయం 9	స్వాగత కార్యక్రమం
9:30- 10:30	విద్యార్థుల ప్రసంగం
10:30- 10:50	ఆటల పోటీలు
10:50- 11:00	అతిథుల ప్రసంగం
11:00- 12:45	అజెండాపై చర్చ

★ విద్యార్థులూ తల్లిదండ్రులు కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తారు.

అమ్మ పేరుతో ఒక మొక్క

▸▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలలో 'అమ్మ పేరుతో ఒక మొక్క' కార్యక్రమాన్ని తలపెట్టారు. ఇందుకోసం కర్నూలు జిల్లాలో 1.18 లక్షలు, నంద్యాల జిల్లాలో 1.79 లక్షల మొక్కలు సిద్ధం చేశారు. వీటి రవాణా ఖర్చు కోసం ఒక్కో మొక్కకు రూ.7.80 చొప్పున కేటాయించారు.

▸▸ మొక్కలు నాటేందుకు వివరాలు నమోదు చేసుకున్న విద్యార్థులకు ప్రజాప్రతినిధుల చేతులమీదుగా 'గ్రీన్ పాస్‌పోర్టు' పేరుతో గుర్తింపు కార్డు ఇస్తారు. ఇందులో విద్యార్థి ఫొటోతో పాటు వివరాలు ఉంటాయి. మొక్క సంరక్షణతో పాటు దాన్ని పెంచేందుకు తీసుకున్న చర్యలు, ఎరువుల వివరాలను 2025- 26, 2026- 27, 2027- 28 ఏడాది వరకు నమోదు చేయాలి. గ్రీన్ పాస్ పోర్టులు నంద్యాల జిల్లాకు 30 వేలు, కర్నూలు జిల్లాకు 30 వేలు వచ్చాయి.

అంశం	పాఠశాలలు	విద్యార్థులు
ప్రభుత్వ	1,330	2,35,594
మున్సిపల్	103	17,967
ఎయిడెడ్	23	2,124
ప్రైవేటు	771	1,97,042
మదర్సాలు	26	1,548

ప్రత్యేక నిధి

ప్రభుత్వ బడుల నిర్వహణ కోసం స్కూల్ గ్రాంట్‌ను కేటాయించారు. కర్నూలు జిల్లాకు రూ.3.30 కోట్లు, నంద్యాలకు రూ.2.10 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో పదిశాతం వరకు మెగా పీటీఎం నిర్వహణకు ఖర్చు చేసుకోవచ్చని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

అభివృద్ధి అజెండా

బడిలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పిల్లల భవిష్యత్తుకు మెరుగైన సూచనలిచ్చేందు ఇది చక్కని వేదిక. దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రభుత్వ విద్యాలయాలను సమున్నతంగా తీర్చిదిద్దే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

ప్రగతి కార్డులు సిద్ధం

మెగా పీటీఎంలో భాగంగా ప్రతి విద్యార్థికి సంబంధించిన ప్రోగ్రెస్, హోలిస్టిక్ రిపోర్టులను తల్లిదండ్రులకు అందిస్తారు. విద్యార్థి అభ్యసన, ఆరోగ్యం తదితర వివరాలపై సమావేశంలో చర్చించనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ఉద్దేశాలను వివరిస్తారు.

ఆటల బడికి అడుగులు

కడప క్రీడా వసతిగృహంలో ప్రవేశం కోసం కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో బుధవారం ఎంపిక పోటీలు నిర్వహించారు. జిల్లా నుంచి 34 మంది అంతర్జాలంలో పేర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో 23 మంది అర్హత సాధించారు. 18 మంది వివిధ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కాగా వారికి మోటార్ ఎలిజిబులిటీ పరీక్షలు నిర్వహించారు. సరైన పత్రాలతో వస్తే మిగిలిన ఐదుగురికి పరీక్షలు నిర్వహిస్తామని డీఎస్‌ఏ అధికారులు వెల్లడించారు. – న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

నిధులు నాకేసీ.. నాణ్యత వదిలేసి

■ దారి తప్పిన రూ.16.75 కోట్ల పనులు

కర్నూలు జలమండలి,న్యూస్‌టుడే: కడప-కర్నూలు కాల్వ.. ఉమ్మడి జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీరందిస్తుంది.. గత ఐదేళ్లుగా దీని నిర్వహణ చేపట్టలేదు.. వైకాపా చిల్లిగవ్వ విదల్చలేదు.. కాల్వ నిర్వహణపై 'కూటమి' ప్రభుత్వం దృష్టి సారించింది.. ఓఅండ్ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) కింద రూ.16.75 కోట్లు మంజూరు చేశారు. కాల్వ మూడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది.. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలోని 37 పనులకు రూ.3.17 కోట్లు, నంద్యాలలో 96 పనులకు రూ.7.67, వైఎస్సార్ కడపకు రూ.5.89 కోట్లు విడుదల చేశారు. పనులన్నీ సాగునీటి సంఘాలకు అప్పగించారు. పర్యవేక్షణ కొరవడింది.. త్వరలో కాల్వకు నీటిని విడుదల చేయనున్నారు. హడావుడిగా చేస్తున్నారు. పొదల తొలగింపు (జంగిల్ క్లియరెన్స్) పనుల్లో నిర్లక్ష్యం కనిపిస్తోంది.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కాలువల నిర్వహణ పనులకు ప్రభుత్వం రూ.25.91 కోట్లు మంజూరు చేసింది. వీటితో 337 పనులు చేపట్టాల్సి ఉంది. తుంగభద్ర దిగువ కాలువ, గాజులదిన్నె ప్రాజెక్టు, గురురాఘవేంద్ర ప్రాజెక్టు, తెలుగు గంగ, కేసీ కాలువ, ఎస్సార్బీసీ కాలువలు, స్లూయిస్‌లు, షట్టర్ల మరమ్మతులు, జంగిల్ క్లియరెన్స్, కరకట్టల బలోపేతం చేయాల్సి ఉంది.

నియోజకవర్గం	పనులు	మొత్తం
నందికొట్కూరు	20	రూ. 1,65,22,000
శ్రీశైలం	15	రూ. 1,49,60,000
పాణ్యం	10	రూ. 79,55,000
నంద్యాల	25	రూ. 1,82,39,000
బనగానపల్లి	6	రూ. 49,16,000
ఆళ్లగడ్డ	20	రూ. 1,41,42,000
కోడుమూరు	15	రూ. 1,28,98,000

పేరు ఒకరు.. చేస్తోంది మరొకరు

పనులన్నీ సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దస్త్రంలో నమోదు చేస్తున్నారు.. చేస్తుంది మాత్రం గ్రామస్థాయి నేతలు.

కొన్ని మండలాల్లో నేతలు పెత్తనం చేసి గంపగుత్తగా తీసుకొన్నారు. కమిషన్ పద్ధతిలో చేస్తున్నారు. ప్రత్యేకించి బండిఆత్మకూరు, గడివేముల, ఉయ్యాలవాడ, నంద్యాల, శిరువెళ్ల, చాగలమర్రి, కోడుమూరు ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది.

పరిశీలన

కానరాని జంగిల్ క్లియరెన్స్

పొదల మాటున అక్రమాలు

కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం, నంద్యాల, బనగానపల్లి, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల్లోని కేసీ కాల్వలో జంగిల్ క్లియరెన్స్‌కు నిధులు కేటాయించారు. ఓఅండ్ఎం నిధుల్లో 10 శాతం అంటే రూ.కోటి నిధులు మంజూరు చేశారు. పనులన్నీ పైపైనే సాగాయి. పిల్ల కాల్వ జోలికి వెళ్లడం లేదు. ఇసుక మేటలు తొలగించడం లేదు.

నిర్వహణలో నిస్తేజం

ఓ అండ్ ఎం నిధులతో చేపట్టాల్సిన పనులను సాగునీటి సంఘాలకు అప్పగించినా నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. పనులకు సంబంధించిన బిల్లు మొత్తంలో సంబంధిత ఇంజినీర్లు, కొందరు నేతలకు కమీషన్లు ఇవ్వాల్సి ఉండటంతో తమకు మిగిలేదేమీ ఉండదని కొందరు సాగునీటి సంఘాల అధ్యక్షులు పేర్కొంటున్నారు. దీనికితోడు తక్కువ సమయమిచ్చి పనులు నాణ్యంగా చేయాలంటే ఎలా సాధ్యమని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని ఎల్లెల్సీకి చెందిన కొందరు డీసీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

'మట్టి'కొట్టారు

▸▸ ఓఅండ్ఎం పనుల్లో నాణ్యత ఎక్కడా కనిపించడం లేదు. బండిఆత్మకూరు మండలం భోజనం-పరమటూరు గ్రామాల మధ్య కెనాల్ మీద సుమారు 2 కి.మీ. మేర రూ.9 లక్షలతో చేస్తున్న పనులు నాసిరకంగా ఉన్నాయి.

▸▸ గడివేముల మండలం పెసరవాయి సమీపంలో జరిగిన కాల్వ పనుల్లో నాణ్యత తేలిపోయింది. ఇక్కడ గ్రావెల్ స్థానంలో సుద్ద మన్ను వినియోగిస్తున్నారు.

▸▸ నూనెపల్లె సప్లయ్ ఛానల్ నుంచి తేల్లపురి వరకు రూ.7.32 లక్షలు, బిల్లాలాపురం ప్రధాన ఛానల్‌ను రూ.7.36 లక్షలు వెచ్చించి పటిష్ఠం చేయాలని నిర్ణయించారు. ఇందుకు వినియోగిస్తున్న గ్రావెల్ ఏమాత్రం నాణ్యతగా లేదు.

▸▸ శిరివెళ్ల, ఉయ్యాలవాడ, నంద్యాల, బనగానపల్లి, గోస్పాడు, చాగలమర్రి మండలాల్లో కట్టపై రోలింగ్ చేయడం లేదు.

▸▸ కందకాలు తవ్వి మట్టితో గ్రావెల్ పనులు జరగాల్సి ఉండగా ఎక్కడా ఆవిధంగా చేపట్టలేదు.

సిరిసంచికి చిల్లు

■ 641 విత్తన కిట్లు మాయం

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే: సన్న, చిన్నకారు రైతులకు చేరాల్సిన 'సిరి' సంచి దారి తప్పింది.. 'కాడి'తప్పిన పప్పు, చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. కంది, మినుము, రాగి, జొన్న, కొర్ర విత్తనాలు కలిపి 2,232 క్వింటాళ్లు కేటాయించారు. వీటిని 58,290 మినీ కిట్లు (ఒక్కోటి నాలుగు కిలోలు)గా మార్చి చిన్న, సన్నకారు రైతులకు ఇవ్వాల్సి ఉంది. రూ.కోటికి పైగా విలువైన విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు పక్కదారి పట్టించారు.. తమకు తెలిసిన వారికి కట్టబెట్టి చేతులు దులుపుకొన్నారు.

పంపిణీ పక్కదారి

❑ ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ (ఏపీ సీడ్స్) కర్నూలు జిల్లాకు 473.20 క్వింటాళ్ల విత్తనాలు మండలాలకు సరఫరా చేశారు. కొర్రలు 1.88 క్వింటాళ్లకే ఇండెంట్ పెట్టడంతో 1.88 క్వింటాళ్లు సరఫరా చేశారు.

❑ 282 క్వింటాళ్ల కంది విత్తనాన్ని రైతులకు పంపిణీ చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు లెక్కలు చూపుతుండగా.. వాస్తవంగా డి.క్రిషి యాప్‌లో కేవలం 1,890 మంది రైతులకు 52.50 క్వింటాళ్ల కంది మినీకిట్లు (చిరు సంచులు) పంపిణీ చేసినట్లు ఆన్‌లైన్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. మిగిలిన ఏమయ్యాయో అధికారులకే తెలియాలి.

❑ నంద్యాల జిల్లాలో అన్ని విత్తనాలు కలిపి పంపిణీ చేసింది 280 కింటాళ్లు అయితే.. మరో 388 క్వింటాళ్ల కందులు, మినుములు, జొన్న విత్తనాలను పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది.

❑ ఒక్కో రైతుకు చిరు సంచులు (4 కిలోల) మాత్రమే పంపిణీ చేస్తుండగా.. 562 క్వింటాళ్ల కంది విత్తనాన్ని 5,496 మంది రైతులకు పంపిణీ చేసినట్లు లెక్కలు రాసుకున్నారు. వాస్తవంగా ఆ 5,496 మంది రైతులకు నాలుగు కిలోల చొప్పున 188.74 క్వింటాళ్లే పంపిణీ చేసింది.. ఇక 225 క్వింటాళ్ల మినుములు, 43 క్వింటాళ్ల జొన్నలు పంపిణీకి లెక్కాపత్రం లేకుండా పోయింది. జిల్లా వ్యవసాయాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని.. సన్న, చిన్నకారు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

విత్తనాలు	కేటాయింపులు (క్వింటాళ్లు)	పంపిణీ
కందులు	595.0	52.50
మినుములు	292.0	...
కొర్రలు	06.0	...
రాగులు	10.0	...
జొన్నలు	80.0	3.76

అగ్రి ల్యాబ్‌ల కుదింపు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ ప్రయోగశాల (ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌)ల మెరుగుపై 'కూటమి' ప్రభుత్వం దృష్టి సారించింది. వీటి నిర్మాణానికి తెదేపా హయాంలో ఒక్కోదానికి రూ.55 లక్షలు, పరికరాలకు రూ.30 లక్షలు మంజూరు చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత చిల్లి గవ్వ కూడా విదల్చలేదు. బిల్లుల కోసం గుత్తేదారుడు మూడేళ్లుగా నిరీక్షించారు. 'కూటమి' ప్రభుత్వం వచ్చాక పెండింగ్ బిల్లులు చెల్లించారు.. పరికరాలకు రూ.30 లక్షలు విడుదల చేశారు. హేతుబద్ధీకరణపై దృష్టి పెట్టారు. ఉమ్మడి జిల్లాలో మంత్రాలయం, గూడూరు, ఆదోని, పత్తికొండ, నందికొట్కూరు, ఆత్మకూరు, పాణ్యం, నంద్యాల, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, డోన్ పట్టణాల్లో వీటిని ఏర్పాటు చేశారు. నందికొట్కూరు, ఆత్మకూరు, పాణ్యం, ఆదోని, మంత్రాలయంలో ఉన్న వాటిని ఎత్తేయాలని నిర్ణయించారు. ఆయా కేంద్రాల్లో పరికరాలను జిల్లా కేంద్రాలకు తరలించాలని ఆదేశాలొచ్చాయి. సిబ్బందిని మిగిలిన కేంద్రాలకు బదిలీ చేసి నాణ్యమైన సేవలు అందించాలని నిర్ణయించారు.

శాకంబరి.. నమోస్తుతే

అష్టాదశ శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైలంలో భ్రమరాంబాదేవి ఆలయం శాకంబరి ఉత్సవాలకు ముస్తాబైంది. ఆషాఢ మాసం పౌర్ణమిని పురస్కరించుకొని కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

అమ్మకు పరీక్ష

స్కానింగ్ పరీక్షలు చేయడానికి ఒకే యంత్రం ఉండటంతో వందల మంది గర్భిణులు తమ వంతు కోసం గంటల తరబడి వరుసలో నిరీక్షించారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కింద గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఇందుకు ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని పలు గ్రామాలకు చెందిన 424 గర్భిణులు వచ్చారు. గైనకాలజిస్టులు సుజిత, ఫాతిమా స్కానింగ్ పరీక్ష చేశారు. ప్రత్యేక శిబిరాల నిర్వహణ సమయంలో అదనపు స్కానింగ్ యంత్రం, వైద్యులను అందుబాటులో ఉంచితే ఇలాంటి ఇబ్బందులు తప్పుతాయని గర్భిణులు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణ



చెక్క చెదిరితే ఆసుపత్రికే!

గోనెగండ్లలో రజక-ఎస్సీ కాలనీల మధ్య మురుగు కాల్వ నిర్మాణం చేపట్టంలేదు. రాకపోకలకు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేసేది లేక కొందరు సొంత ఖర్చులతో తాత్కాలిక వంతెనలు నిర్మించుకున్నారు. నిర్మాణం కోసం పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. -న్యూస్‌టుడే, గోనెగండ్ల

ముదిరిన నిర్లక్ష్యం.. ముసిరిన రోగం

■ పెరుగుతున్న డెంగీ, మలేరియా కేసులు
■ మేల్కొనని అధికారులు, సిబ్బంది

ఆదోని, నంద్యాల, పాతపట్టణాలు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో మలేరియా, డెంగీ కేసులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. మారిన వాతావరణం.. క్షేత్రస్థాయిలో నివారణ చర్యలు చేపట్టకపోవడంతో దోమలు మనుషుల రక్తం తాగేస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభం నుంచే మలేరియా 6, డెంగీ 216 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది మే నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో మలేరియా 13, డెంగీ 69 వరకు కేసులు నమోదయ్యాయి. రెండు నెలల్లోనే నమోదైన కేసులు పరిశీలిస్తే క్షేత్రస్థాయిలో ఎంతటి తీవ్ర పరిస్థితులున్నాయో అర్థమవుతోంది.

ఏడాది	మలేరియా	డెంగీ
2023	32	660
2024	25	516
2025	6	216

రహదారులపై నిలిచిన నీటిలో దోమల లార్వాలు

■ ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కర్నూలు, ఆదోని, నంద్యాలతో పాటు బనగానపల్లి, డోన్ వంటి ఆస్పత్రుల్లో రాపిడ్ కిట్లతో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆదోని ఆస్పత్రుల్లో రోజు 10-15 వరకు పరీక్షలు జరుగుతున్నాయి.

■ డెంగీ, మలేరియా పరీక్షలకు ప్రైవేటు ఆస్పత్రుల్లో పరీక్షలకు అనుమతి లేదు. అనుమానిత కేసులుంటే.. ప్రభుత్వ ఆస్పత్రులకు సిఫార్సు చేయాలి. జ్వర బాధితులకు రక్త పరీక్షలు చేసి.. డెంగీ, మలేరియా ఉందని వారిని భయపెడుతున్నారు. దీంతో ఒక్కో పరీక్షకు రూ.3-5 వేలు ఫీజు వసూలు చేయడంతో పాటు ఆస్పత్రుల్లో చేర్చుకుని వైద్యం అందిస్తున్నారు.

ప్రైవేటులో దోపిడీ

■ ప్రధానంగా చిన్నారుల విషయంలో ఇలాంటి పరిస్థితులు అధికంగా ఉన్నాయి. వారం రోజులు ఆస్పత్రిలోనే ఉంచి.. గదికి రూ.వెయ్యి, రోజు వారీ వైద్యుడి సేవలకు రూ.2 వేలు, ఔషధాలు రూ.2 వేలు, నర్సింగ్ ఛార్జీలు రూ.2 వేలు ఇలా రోజుకు రూ.10 వేలు ఛార్జీలు విధించి, చివరికి రూ.30-40 వేలు బిల్లులు చేసేస్తున్నారు. వాస్తవానికి మలేరియా, డెంగీ పరీక్షల కిట్టు రూ.100లకు మించి ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు.

విషజ్వరాలు.. కానరాని చర్యలు

- ఉమ్మడి జిల్లాలో రోజు ప్రభుత్వ ఆస్పత్రుల్లో పది వేలకు పైగా ఓపీ నమోదవుతోంది. వీటిలో సగం మంది విషజ్వరాల బారిన పడిన వారే.
- అత్యధికులు దోమ కాటు బాధితులే. ఆ స్థాయిలో దోమ కాటు నివారణ చర్యలు అవసరం.
- వర్షాకాలం దృష్ట్యా పురపాలికలు, మండలాలు, గ్రామాల్లో అన్నింటా దోమల నివారణ పనులు మొదలుకావాలి.
- పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణకు రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా.. ఫలితం శూన్యం.
- గతంలో తెదేపా ప్రభుత్వంలో నిర్వహించిన దోమలపై దండయాత్ర, ఫ్రై డే.. డ్రై డే కార్యక్రమాలు విజయవంతమయ్యాయి.
- అన్ని శాఖల సమన్వయంతో వీధి వీధి తిరిగి మళ్లీ దోమల నివారణ.. జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.
- కీటక నాశన మందు పిచికారీ చేయడంతో పాటు ఆయిల్ బాల్స్ వేయడం, నీటి కుంటలు, మురుగు నిల్వ చేరకుండా చూడాలి.
- కొబ్బరి బొండాల వ్యర్థాలు, పాతసామగ్రి లేకుండా చూడడం, నీళ్లపై మూతలు మూసి ఉంచడం వంటి జాగ్రత్తల్ని వివరించాలి.
- గడచిన అయిదేళ్లగా అలాంటి కార్యక్రమాల ఊసే లేదు. ఇప్పటికైనా యంత్రాంగం మేల్కొని దోమల నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

నేటి నుంచి ఎన్‌ఎల్‌ఎం బృందం పర్యటన

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : జిల్లాలోని ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, కౌతాళం మండలాల్లో గురువారం నుంచి నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ (ఎన్‌ఎల్‌ఎం) బృందం పర్యటించనుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగంపై ఆయా క్షేత్రస్థాయిలో ఆరా తీయనున్నారు.

KIA కావలెను
M.G. Brothers Pvt. Ltd.,
(కియా షోరూమ్) నంద్యాల, కర్నూలులో దిగువ తెలిపిన వివిధ పొజిషన్ల కొరకు కనీసం డిగ్రీ అర్హత కలిగి ఆటో మొబైల్ రంగంలో అనుభవం ఉన్నవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
● సేల్స్ మేనేజర్ ● టీమ్ లీడర్
● క్యాషియర్ ● సేల్స్ కన్సల్టెంట్స్
● టెలీ కాలర్స్ ● అడ్మిన్ ● CRM - Sales & Service (కర్నూలు & అనంతపురం).
ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చును.
సంప్రదించండి:
8333929186

A.B.R. COLLEGE OF EDUCATION (D.Ed)
Chinairlapadu(v), Kanigiri, Prakasam Dist-523254.
D.El.Ed Admissions - 2025
English Medium - 100 Seats
Telugu Medium - 50 Seats
AP DEECET-2025 కౌన్సిలింగ్‌లో మా కాలేజిని ఎంపిక చేసుకోండి
Management Quota : 30 Seats
(For APDEECET-2025 Qualified Candidates Only)
Cell: 8374830020, 9848448318

అన్నదాతకు ఇనాం

సుఖీభవ పథకానికి ఎంపిక

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రభుత్వ భూములు, డీకేటీ, ఎసైన్డు, ఇనాం భూములు సాగుచేస్తున్న వారికీ అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.. దీంతో ఉమ్మడి జిల్లాలో మరో లక్ష మందికి సాయం అందనుంది. కర్నూలు జిల్లాలో 2,55,265, నంద్యాలలో 2,85,297 మందికి ఈ పథకం వర్తింపజేస్తున్నట్లు రైతు సేవా కేంద్రాలకు జాబితాలను పంపారు. తమ పేర్లు లేవని సన్న, చిన్నకారు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై స్పందించిన ప్రభుత్వం అర్హుల జాబితాను పునః పరిశీలించి మరో జాబితాను విడుదల చేసింది. మొన్నటి వరకు అన్నదాత సుఖీభవ స్టేటస్‌లో రైతుల ఆధార్ నంబరు నమోదు చేస్తే ప్రభుత్వ భూములు, డీకేటీ, అసైన్డ్, ఇనాం భూములను సాగు చేసుకుంటున్న రైతుల పేర్లు కనిపించేవి కాదు. నో డేటా ఫౌండ్ రికార్డ్స్ అని చూపించేది. ప్రస్తుతం ఆన్‌లైన్ వెబ్‌ల్యాండ్‌లో ఆయా రైతుల పేర్లు కనిపిస్తున్నాయి.

వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు

▸▸ పథకానికి అర్హులో కారో తెలుసుకోవడానికి వ్యవసాయశాఖ అన్నదాత సుఖీభవ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. తాజాగా మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనే ఈ వివరాలు తెలుసుకునే వీలు కల్పించింది.

▸▸ వాట్సప్‌లో మనమిత్ర (95523 00009) నంబరుకు హాయ్ అని సందేశం పంపిస్తే సేవను ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. అన్నదాత సుఖీభవపై క్లిక్ చేసి ఆధార్ నంబరు నమోదు చేసుకోవాలి. వెంటనే లబ్ధిదారు పేరు, తండ్రి పేరు, గ్రామం, మండలం, జిల్లా తదితర వివరాలు వస్తాయి. అందులోనే అర్హులా.. అనర్హులా.. అనే వివరాలు స్పష్టంగా కనిపిస్తాయి. అనర్హులైతే అందుకు కారణం ఉంటుంది. ఈ కేవైసీ పూర్తయిందో లేదో కూడా తెలుస్తుంది.

జాబితాలో పేరు లేకుంటే

● లబ్ధిదారుల జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. అర్హుల జాబితాలో పేరు లేకపోతే ఈనెల 13వ తేదీలోగా రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు.

● కొందరు పేర్ల దగ్గర రిమార్క్స్ కాలంలో ప్రభుత్వ భూమి అని నమోదైంది. అలాంటివారు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. వాటిని అధికారులు పరిశీలిస్తారు. అన్ని అర్హతలు ఉంటే జాబితాలో పేరు నమోదు చేస్తారు. అనంతరం రైతుల ఖాతాలో డబ్బులు జమచేయనున్నారు.

In Loving Memory of
Sri. Y.Thimmaiah Garu, B.E.
Retd. Executive Engineer, Irrigation Department
Director, K.M. Power Private Limited (1938-2021)
You Remain in our Heart and Soul Forever..
భావోద్వేగ నివాళి...
మీ చెరగని చిరునవ్వు, మీ దృఢ సంకల్పం,
మీ ప్రేమ అనురాగాలు
మా కర్తవ్య నిర్వహణలో ఆధారంగా
నిలిచాయి. మీరు మమ్మల్ని వీడి
నాలుగేళ్లయినా, మీ జ్ఞాపకాల సుగంధం
మా మదిలో ఎప్పటికీ విరుస్తూనే ఉంది!
శోకసంతప్త హృదయాలతో
మా మనఃపూర్వక నివాళి.
Dr. Y.Radhika MD., DGO., Managing Director, Kurnool Heart & Multy Speciality Hospital
Dr. P.Chandra Sekhar MD., DM., Vice Chancellor, Dr. NTR Health University, Vijayawada.
Dr. Y.Vasudha & Dr. C.V.Rao
Prof. Suneetha Yadav & Mr. Srinivas Yadav
Dr. K.Hemanth Kumar & Dr. P.Sneha
Mr. Naveen & Dr. C.Pooja
Dr. C.Shreya, Dr. Hari Simha,
P.Sowkhya, Dr. C.S.Abhiram,
KRISHNA KOWSTHUBHA

(c) eenadu

బాలికలు.. మైదానంలో రాణులు

◆ ఆదోని క్రీడాకారుల ప్రతిభ

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన ఇద్దరు బాలికలు.. క్రికెట్‌లో తమదైన శైలిలో రాణిస్తున్నారు. ఒకరు బౌలరుగా ప్రత్యర్థుల వికెట్లు పడగొడుతుండగా.. మరొకరు బ్యాటింగ్‌లో పరుగుల వర్షం కురిపిస్తోంది. ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో తమ ప్రతిభ చాటి శభాష్ అనిపించుకున్నారు. బౌలరు వై.మేఘనారెడ్డి, బ్యాట్స్‌ఉమెన్ కె.జ్యోత్స్న. క్రికెట్‌లో రాణిస్తున్న ఇద్దరు క్రీడాకారిణీలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

శిక్షణ ప్రత్యేకంగా

ఆదోని తాలూకా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ శిబిరంలో ఈ ఇద్దరు క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. కోచ్ బాలాజీరావు వద్ద క్రీడాకారిణులు శిక్షణ పొందుతున్నారు. రోజూ ఉదయం సాయంత్రం రెండు గంటల పాటు బ్యాటింగ్, బౌలింగ్ చేస్తూ.. మెలకువలు నేర్చుకుంటూ సాధన చేస్తున్నారు.

మే'ఘన కీర్తి సాధించాలని'..

ఆదోని పట్టణం తిరుమలనగర్‌లో నివాసం ఉంటున్న వ్యాపారి రామ్మోహన్‌రెడ్డి, శ్రీజ్యోతి దంపతుల కుమార్తె వై.మేఘనారెడ్డి క్రికెటర్‌గా రాణిస్తోంది. ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ క్యాంపులో శిక్షణ తీసుకుంటోంది. కోచ్ బాలాజీరావు వద్ద బౌలింగ్‌లో సాధన చేస్తూ.. మెలకువలు నేర్చుకుంటోంది. పేస్‌బౌలరుగా రాణిస్తూ తన పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను బెదరగొడుతోంది. ఇన్ స్వింగర్, ఔట్ స్వింగర్, యార్కర్ల బంతులు వేస్తూ ఆకట్టుకుంటోంది. నెల్లూరు జిల్లాలో గత నెల జరిగిన అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో అండర్-15 కర్నూలు జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటింది. గత ఏడాది సైతం జిల్లా జట్టు తరఫున ఆడి ప్రతిభ చాటింది. తన ప్రతిభతో త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రాబబుల్స్‌కు ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని.. అందుకు తగినట్లు సాధన చేస్తున్నానని చెబుతోంది క్రీడాకారిణి మేఘనారెడ్డి.

ఆటలో జ్యోత్స్న మెలకువలు

ఆదోని పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు విజయభాస్కర్, గాయత్రి దంపతుల కుమార్తె కె.జ్యోత్స్న తొమ్మిదో తరగతి చదువుతోంది. ఓ వైపు చదువుతూనే మరోవైపు క్రికెట్‌పై ఆసక్తితో రెండేళ్లుగా ఆదోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ శిబిరంలో సాధన చేస్తోంది. బ్యాటర్‌గా రాణిస్తోంది. కోచ్ బాలాజీరావు వద్ద బ్యాటింగ్‌లో మెలకువలు నేర్చుకుంటూ.. బ్యాటింగ్ ప్రతిభను మెరుగుపర్చుకుంటోంది. తన ప్రతిభతో కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికైంది. గత నెల నెల్లూరు జిల్లాలో జరిగిన అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలో పాల్గొంది. బరిలో దిగితే తన బ్యాట్‌తో బౌండరీలు కొడుతూ సత్తా చాటుతుంది. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకున్నానంటోంది క్రీడాకారిణి జ్యోత్స్న.

దిగువ కాల్వకు నీటి విడుదల నేడు

హాలహర్వి, న్యూస్‌టుడే: ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే వరప్రదాయిని తుంగభద్ర జలాశయం నుంచి గురువారం దిగువ కాల్వకు నీరు విడుదల చేయనున్నారు. దిగువ కాల్వకు కొన్ని చోట్ల పనులు జరుగుతుండటంతో వారం రోజులు ఆలస్యమైంది. నాలుగైదు రోజుల్లో సరిహద్దుకు చేరుకునే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయానికి ఎగువ నుంచి 53,080 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. నదికి 16 గేట్లు తెరవడంతో పాటు వివిధ కాల్వలకు 53,080 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సర్ డ్యాంలో 75.84 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇప్పటికే అన్నదాతలు వరి మడులు వేసుకున్నారు.

నిండు కుండలా తుంగభద్ర జలాశయం

పన్ను బకాయిలు చెల్లించకుంటే ఆస్తుల వేలం

◆ జాయింట్ కమిషనర్ నీరజ వెల్లడి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : పన్నుల వసూళ్లలో నిక్కచ్చిగా వ్యవహరిస్తామని, బకాయిలు చెల్లించకుండా మొండికేసే వారి ఆస్తులు వేలం వేస్తామని ఉమ్మడి కర్నూలు జిల్లా వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమిషనర్ నీరజ స్పష్టం చేశారు. నగరంలోని శాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో రూ.150 కోట్ల వరకు మొండి బకాయిలున్నాయని తెలిపారు. ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా సంబంధిత డీలర్లు స్పందించడం లేదన్నారు. ఆదోని పరిధిలో రూ.90 కోట్లు, నంద్యాల, కర్నూలు పరిధిలో రూ.60 కోట్లు బకాయి వసూలుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి ఎన్‌ఫోర్సుమెంట్ ఆదేశాల మేరకు పన్ను బకాయిలు చెల్లించని డీలర్లకు కలెక్టరు అనుమతితో చివరిగా నోటీసులు జారీచేసి, స్థిరాస్తులను వేలం వేస్తామన్నారు. 2024- 25లో ఉమ్మడి జిల్లాలో రూ.1199 కోట్ల పన్నుల వసూలు లక్ష్యంకాగా రూ.908.19 కోట్లు సాధించామన్నారు. ప్రభుత్వ ఖజానాకు గండిపడే విధంగా వ్యవహరించే డీలర్లపై నిఘా ఉంచుతామని, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని జేసీ వివరించారు.

మాట్లాడుతున్న వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమిషనర్ నీరజ

వైకాపా నేతలు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : వైకాపా నేతలు మహిళలను గౌరవించే సంస్కృతిని అలవర్చుకోవాలని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హితవుపలికారు. నగరంలో బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. నెల్లూరు జిల్లా కోవూరు తెదేపా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైకాపా మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను సోమిశెట్టి ఖండించారు. కొందరు వైకాపా నాయకులు మహిళలను కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

11న ఉద్యోగ మేళా

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 11న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పి.దీప్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓ ప్రైవేట్ సంస్థలో ఈ.కామర్స్ ఎగ్జిక్యూటివ్, ఫుడ్ టెక్నాలజీస్, ప్యాకింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 18- 35 సంవత్సరాల్లోపు వయసుండి డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు చదివిన వారు, పదో తరగతి విద్యార్హత కలిగిన వారు అర్హులన్నారు. మరో ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలో టెక్నీషియన్, రిగ్గర్స్ పోస్టులకు ఐటీఐ, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 30 ఏళ్లలోపు వారు అర్హులన్నారు.

శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సప్ నంబరు 7993485111 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఆపద సమయంలో ఈ సేవలు ఎలా ఉపయోగపడతాయో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలతో పాటు వాణిజ్య కేంద్రాలు, కార్యాలయాలు, బస్టాండు, రైల్వేస్టేషన్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 24 గంటలు పనిచేసే శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, వాట్సప్ నంబరును సేవ్ చేసుకోవాలన్నారు.

14 మండలాల్లో తేలికపాటి వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని 14 మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదోనిలో 15.6 మిల్లీమీటర్లు, గోనెగండ్ల 14.8, దేవనకొండ 11.2, కృష్ణగిరి 8.6, కౌతాళం 8.4, పెద్దకడుబూరు 7.6, గూడూరు 6.2, వెల్దుర్తి 5.8, కల్లూరు, కోడుమూరు 5.6, ఆస్పరి 4.4, నందవరం 2.8, ఎమ్మిగనూరు 1.6, ఓర్వకల్లులో 1.2 మి.మీల వర్షపాతం నమోదైంది.

62 రోజుల పాటు చేపల వేట నిషేధం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా పరిధిలోని తుంగభద్ర నది, సుంకేసుల బ్యారేజీ, వాటి ఉపనదుల్లో 62 రోజుల పాటు చేపల వేట చేయరాదని జిల్లా మత్స్యశాఖ డీడీ డా.వి.వి.రంగనాథ్‌బాబు చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇది చేపల సంతానోత్పత్తి కాలం కావడంతో ఆగస్టు 31వ తేదీ వరకు వేట నిషేధమన్నారు. ఈ నిషేధ కాలంలో ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వేట సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డాక్టర్ సంజీవ్‌కుమార్‌కు బంగారు పతకం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు ఎంపీగా ఉన్న సమయంలో రెడ్‌క్రాస్ అభివృద్ధికి చేసిన కృషికి గాను మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ స్వర్ణ పతకం అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతులమీదుగా సంజీవ్‌కుమార్ బంగారు పథకంతో పాటు గౌరవ సన్మానం అందుకొన్నారు.

గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతులమీదుగా బంగారు పతకం అందుకుంటున్న మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్

6 నెలల్లో 4,123 కేసుల నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లాలో రహదారి ప్రమాదాలు నియంత్రణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది గడిచిన 6 మాసాల్లో 4,123 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని వెల్లడించారు. నిందితులకు కోర్టు ఒక్కొక్కరికి రూ.3 వేల వరకు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మద్యం తాగి వాహనాలు నడపటం వల్లే జరుగుతున్నాయని వివరించారు.

చనిపోయిన వ్యక్తుల స్థలాలు కాజేసి

◆ వారి స్థానంలో వచ్చి రిజిస్ట్రేషన్ చేసిన ఘనులు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చనిపోయిన వ్యక్తుల స్థలాలను.. వారి స్థానంలో ఇతరులు వచ్చి రిజిస్ట్రేషన్ చేశారు. బాధితురాలు లీలావతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను పట్టుకున్నారు. సీఐ తబ్రెజ్ తెలిపిన సమాచారం మేరకు.. సోదరులు కె.నారాయణ, కె.నాగరాజు ఐదు సెంట్ల స్థలం కొన్నారు. వారు కొన్నేళ్ల క్రితం చనిపోయారు. వారి కుటుంబీకులు తరచూ ఖాళీ ప్లాట్లను చూసుకుని వెళ్లేవారు. ఇటీవల వచ్చి చూడగా.. ఆ స్థలాలు కొన్నామంటూ రామగిడ్డయ్య, మద్దిలేటిలు చెప్పటంతో బాధితులు అవాక్కయ్యారు. వెంటనే నారాయణ భార్య లీలావతి ఎస్సై డీవై స్వామికి ఫిర్యాదు చేశారు. సీఐ ఆధ్వర్యంలో ఎస్సై విచారణ మొదలుపెట్టారు. చనిపోయిన కె.నారాయణ తండ్రి పేరు, రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన బోయ నారాయణ తండ్రి పేరు ఆధార్ కార్డుల్లో వేరుగా ఉండటంతో పోలీసులు ఆరా తీశారు. స్థిరాస్థి వ్యాపారులు సోమేష్, మధు, వర్కూరు గిడ్డయ్య, విష్ణులు ప్లాట్లను కాజేయాలనుకున్నారు. పెద్దనెలటూరుకు చెందిన నాగేష్ సాయంతో చనిపోయిన వ్యక్తుల స్థానాల్లో బోయనారాయణ, గుడేకల్‌కు చెందిన ఎం.నాగరాజులను తీసుకొచ్చి ప్లాటును రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందులో సబ్‌రిజిస్ట్రార్ సిబ్బంది కుమ్మక్కయ్యారు. ఆ ప్లాటును ఇతరులకు అమ్మి రూ.18లక్షలను పంచుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు సోమేష్, మధు, రామగిడ్డయ్య, బోయ నారాయణ, నాగేష్, ఎం.నాగరాజు, విష్ణులపై కేసు నమోదు చేశారు. మరి కొంతమంది ఉన్నట్లు చెప్పారు. ఎం.నాగరాజు, విష్ణులు పరారీలో ఉండగా మిగిలిన వారిని రిమాండుకు పంపుతున్నట్లు సీఐ వివరించారు. ఈ మేరకు ఎస్సైని సీఐ అభినందించారు.

నిందితులను చూపుతున్న సీఐ, ఎస్సై

ఉరేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం కల్లుబావి ప్రాంతంలోని ప్రకాశ్‌నగర్‌లో నివాసం ఉంటున్న లాజర్(18) అనే ఇంటర్ విద్యార్థి బుధవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు రెండో పట్టణ ఏఎస్సై నర్సయ్య తెలిపారు. ఆదోనికి చెందిన బజారి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. చిన్నకుమారుడు లాజర్ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం రాత్రి లాజర్ ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.

తలనొప్పి భరించలేక వివాహిత బలవన్మరణం

మంత్రాలయం, న్యూస్‌టుడే: తలనొప్పి భరించలేక శీతల పానియంలో పురుగుల మందు కలుపుకొని తాగి వివాహిత లక్ష్మీ(31) మృతి చెందినట్లు ఎస్సై శివాంజల్ తెలిపారు. చిలకలడోణ గ్రామానికి చెందిన బోయ లక్ష్మీకి గతంలో జరిగిన ప్రమాదంలో తలకు గాయమైంది. గత కొంతకాలంగా తలనొప్పితో బాధపడుతోంది. నొప్పి భరించలేక మంగళవారం సాయంత్రం ఇంట్లోనే శీతల పానియంలో పురుగుల మందు కలుపుకొని తాగి పక్కన పెట్టింది. తెలియక కుమారుడు అమోఘవర్ధన్ కూడా తాగడంతో ఇద్దరూ అపస్మారక స్థితికి వెళ్లారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి లక్ష్మీ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కుమారుడు అమోఘవర్ధన్‌ను మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని అన్నారు. లక్ష్మీ సోదరుడు గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొడుకును చూసి... తిరిగొస్తూ మృత్యుఒడికి

మద్దికెర, న్యూస్‌టుడే: తన కుమారుడిని కళ్లారా చూసుకొని.. మురిసిపోయాడు. చిన్నారిని ఎత్తుకుని మరో లోకంలో విహరించాడు. ఆ ఆనంద క్షణాలు చూసి, కాలానికి కన్నుకుట్టిందేమో.. ప్రమాద రూపంలో చిన్నారికి తండ్రిని దూరం చేసింది.. కుటుంబంలో కన్నీరు మిగిల్చింది. ఆస్పరి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన సుధారాణి, మురళీకృష్ణ దంపతుల కుమారుడు తిరుపతిరావు(24) బుధవారం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. తిరుపతిరావుకు గత ఏడాది అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం గూళ్లపాలెం గ్రామానికి చెందిన రాశితో వివాహం జరిగింది. రెండు నెలల కిందట వీరికి మగ బిడ్డ జన్మించాడు. కుమారుడిని చూసి, తిరుగు ప్రయాణమయ్యారు. మద్దికెర- బురుజుల రహదారిలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి, వంతెన రక్షణ గోడను ఢీకొనడంతో తిరుపతిరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వాహనంపై ఉన్న పుచ్చకాయలమడ గ్రామానికి చెందిన తండ్రి, కొడుకు గాయపడ్డారు. పుట్టిన బిడ్డ నాన్నా.. అని పిలవకముందే కనిపించని లోకాలకు వెళ్లిపోయావా అంటూ కుటుంబ సభ్యుల రోదనలు చూసి అక్కడి వారు కంటతడి పెట్టుకున్నారు.

తిరుపతిరావు (పాత చిత్రం)

లేబర్ కోడ్‌లు రద్దుచేసే వరకు పోరాటం

ర్యాలీగా వస్తున్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

కర్నూలు బి.క్యాంపు, వీఆర్ కాలనీ, నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దుచేసే వరకు తమ పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప స్పష్టం చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం జిల్లా కార్మిక సంఘాలతో కలిసి కర్నూలు నగరంలో జడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, సీఐటీయూ నగర కార్యదర్శి విజయ్‌లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పెట్టుబడిదారుల సంపదను పెంచేందుకే కేంద్ర ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి.. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐబీఈఏ రాష్ట్ర నాయకులు నాగరాజు, జనరల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు రఘుబాబు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకుడు హనుమంతరెడ్డి, ఎల్ఐసీ సంఘం నాయకుడు సునీల్‌కుమార్, బీఎస్ఎన్ఎల్ నాయకుడు రామరాజు, మెడికల్ రెప్రజెంటేటివ్‌ల సంఘం నాయకులు కోటేశ్వరరావు, ప్రసాద్‌శర్మ, యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్మికులతో నిండిపోయిన కలెక్టరేట్ ప్రాంగణం

మాన్యం అన్యాక్రాంతమైతే ఈవోలదే బాధ్యత

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : ఆలయాల భూములు ఆక్రమణకు గురైతే సంబంధిత ఈవోలే బాధ్యత వహించాల్సి ఉంటుందని దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ (ఆర్జేసీ) చంద్రశేఖర్ ఆజాద్ హెచ్చరించారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన నగర శివారులోని జగన్నాథ గట్టు రూపాల సంగమేశ్వర ఆలయ సమావేశ మందిరంలో కర్నూలు, అనంతపురం జిల్లాల ఈవోలతో సమావేశం నిర్వహించారు. గ్రూపు ఆలయాల ఈవోల వారీగా ఆలయాల మాన్యం భూములు, మార్కెట్ విలువ ప్రకారం వచ్చే ఆదాయం, ఆన్‌లైన్‌లో నమోదు, ఆక్రమణలపై సమీక్షించారు. మాన్యం భూముల పత్రాలు సంబంధిత ఆలయం పేరుతోనే ఉండాలని, ఇతరుల పేర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈమేరకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారుల సమన్వయంతో ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆలయ భూములను ఇతరులు ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఆలయాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కర్నూలు జోన్ ఉప కమిషనర్ గురుప్రసాద్, మద్దిలేటిస్వామి ఆలయ (డీసీ) ఈవో రామాంజనేయులు, కర్నూలు సహాయ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, అనంతపురం సహాయ కమిషనర్ తిరుమల్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

రైలు పట్టాలపై మృత్యుఘోష

☛ నిత్యం ఆత్మహత్యలు, ప్రమాదాలు

డోన్ పట్టణం, ఆదోని నేరవిభాగం, న్యూస్‌టుడే: రైలు పట్టాలపై మృత్యుఘోష వినిపిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్ దాటుతూ ప్రమాదాలకు గురికావడం, రైలు బోగీలో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందుతున్నారు. మరికొందరు కుటుంబ, ఆర్థిక, అనారోగ్య సమస్యల కారణాలతో రైళ్ల కింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నారు. కదులుతున్న రైలును ఎక్కుతున్నప్పుడు, దిగే సమయంలో ప్రమాదవశాత్తు కొందరు కింద పడి మృత్యు ఒడికి చేరుకుంటున్నారు.

నిబంధనలు పాటించక..

డోన్ రైల్వేస్టేషన్ నుంచి కర్నూలు సిటీ, మద్దికెర మార్గంలో నిత్యం ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు గూడ్స్ రైళ్లు 75కి పైగానే రాకపోకలు సాగిస్తుంటాయి. నంద్యాల నుంచి రేణిగుంట వైపు బనగానపల్లి, కోవెలకుంట్ల, నొస్సం వరకు పదుల సంఖ్యలో రైళ్లు, గూడ్స్‌లు తిరుగుతుంటాయి. గుంతకల్లు నుంచి ఆస్పరి, ఆదోని, ఇస్వి, కుప్పగల్లు, కోసిగి, మంత్రాలయం రోడ్ మీదుగా నిత్యం 60 వరకు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు, గూడ్స్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆయా స్టేషన్లలో రైళ్లు కేవలం ఒక నిమిషం, జంక్షన్లలో రెండు నిమిషాలు నిలుపుతుంటారు. కదులుతుందేమో అన్న ఆత్రుతతో రైలు ఎక్కేక్రమంలో కొందరు ప్రమాదవశాత్తు జారిపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యక్తిగత సమస్యలతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ కారణాలతో 2023లో 140.. 2024లో 99 మంది మృత్యువాత పడ్డారు. 2025 జూన్ నెల వరకు 68 మంది మృతి చెందారు.

ఉమ్మడి జిల్లాలో ప్రమాద వివరాలు

సంవత్సరం	జారిపడి/ ప్రమాదవశాత్తు	రైలు ఢీకొని	ఆత్మహత్య	కారణాలు తెలియక
2023	29	32	56	23
2024	35	30	26	08
2025 (ఇప్పటివరకు)	09	14	23	22

రైలు పట్టాలను ప్రమాదకరంగా దాటుతున్న ప్రయాణికులు

జరిగిన సంఘటనలు కొన్ని..

- 2024 డిసెంబరు 5న ఆదోనికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి తల్లి మందలించిందని క్షణికావేశంతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.
- 2025 ఏప్రిల్ 29న నంద్యాల-నందిపల్లి రైల్వేస్టేషన్ల మధ్యలో నూనెపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో 30 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందాడు.
- 2025 మే 25న డోన్‌కు చెందిన 42 ఏళ్ల వ్యక్తి ఇంట్లో గొడవలతో జీవితం మీద విరక్తి చెంది గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.
- ఆదోనిలోని అమరావతి నగర్‌కు చెందిన ముల్లనూర్ మొహమ్మద్ (32) రైల్వే ట్రాక్ దాటుతుండగా గూడ్స్ రైలు తగిలి మృతి చెందారు.

ఇడ్లీ ఆర్డర్ ఉందని చెప్పి.. సినీఫక్కీలో చోరీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇడ్లీ ఆర్డర్ ఉందని.. మీరు నాతో వస్తే ఇల్లు చూపిస్తానని చెప్పిన ఓ యువకుడు సినీఫక్కీలో బైక్ చోరీ చేసిన ఘటన బుధవారం ఆదోని పట్టణంలో జరిగింది. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదోని పట్టణం క్రాంతినగర్‌కు చెందిన గుడిపాటి శ్రీధర్ ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సమీపంలో ఇడ్లీ బండి నిర్వహిస్తున్నారు. గుర్తుతెలియని యువకుడు ఇడ్లీ బండి దగ్గరకు వచ్చి.. తమకు 150 ఇడ్లీలు, 20 వడలు కావాలని.. మీరు ఎవరో ఒకరు నాతో వస్తే ఇల్లు చూపిస్తానని చెప్పాడు. ఇది నిజమనుకున్న ఇడ్లీ బండి నిర్వాహకుడు గుర్తుతెలియని యువకుడిని తన బైక్‌పై ఎక్కించుకొని చెప్పిన చిరునామా వద్దకు వెళ్లారు. ఇది మా అక్క వాళ్ల ఇల్లు.. తాళాలు తీసుకొస్తానని చెప్పి ఆ యువకుడు ఇడ్లీ బండి నిర్వాహకుడి ద్విచక్రవాహనం తీసుకెళ్లాడు. ఎంతసేపటికీ రాకపోవడంతో గుర్తుతెలియని యువకుడు బైక్‌ను దొంగలించాడని తెలుసుకొని బాధితుడు శ్రీధర్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

స్థల వివాదంలో వైకాపా శ్రేణుల దాడి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఇంటి స్థలం విషయంలో వైకాపా కార్యకర్తలు దాడి చేసి గాయపర్చినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మాలపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన సర్వే నంబర్ 117లో 5.30 సెంట్ల స్థలం కటిక మదర్ బీ, భర్త కటిక రజాక్ పేరుపై ఉంది. అందులో కొట్టం వేసుకొని గత 40 ఏళ్లుగా ఉంటున్నారు. బుధవారం మదర్ బీ, కుమారుడు అమీర్ స్థలం శుభ్రం చేస్తుండగా, గ్రామానికి చెందిన బోయ బల్లక్క వీరేశ్, బల్లక్క రాముడు, దుల్లయ్య, హనుమంతు అనే వైకాపా కార్యకర్తలు అక్కడికి వచ్చారు. స్థలం మాదని తమపై దాడిచేసి గాయపర్చారని మదర్ బీ, కుమారుడు అమీర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారు మూకుమ్మడిగా దాడి చేయడంతో తన కుమారుడు అమీర్ తలకు బలమైన గాయమైందని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. అమీర్ ఫిర్యాదు మేరకు మాధవరం పోలీస్‌స్టేషన్‌లో నిందితులపై కేసు నమోదు చేశారు.

గాయాల పాలైన అమీర్

బాలాపురంలో చోరీ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని బాలాపురం గ్రామంలోని కృష్ణమోహన్‌రెడ్డి ఇంట్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. గ్రామంలో మంగళవారం రాత్రి వర్షం కురవడంతో పాత మిద్దె ఇంట్లో ఉండటం ప్రమాదమని భార్య మల్లమ్మతో కలిసి, కొద్ది దూరంలో ఉన్న కుమారుడు మధుసూదన్‌రెడ్డి ఇంట్లో నిద్రించేందుకు వెళ్లారు. బుధవారం తెల్లవారుజామున ఇంటికి వచ్చి చూడగా.. తాళాలు పగలగొట్టి ఉండటం గమనించారు. బీరువా తలుపులు తెరచుకుని, వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడున్నాయి. బీరువాలోని రూ.1.10లక్షలు, మూడు తులాల బంగారు వస్తువులు, 20 తులాల వెండి, రూ.10 లక్షలు విలువచేసే ప్రామిసరీ పత్రాలు అపహరించారని బాధితుడు వెల్దుర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ANDHRA PRADESH SOLAR POWER CORPORATION PVT LTD
(A Joint venture company of Government of A.P and Government of India)
e - Procurement Tender Notice
APSPCL invites bids for "Supply, Installation, Integration, Testing, Commissioning, Operation and Maintenance for a period of 5 Years for IP CCTV Surveillance System at Kurnool Ultra Mega Solar Park." Tender No. APSPCL-e-E- 03/2025-26/CEO/EE/Tech/APSPCL, Dt.10.07.2025. The Estimated Value of Work is Rs.44,83,148.42/- and the Estimated EMI is Rs.97,135.58/-. The Schedule Available Date & Time: 10.07.2025 from 11:00 A.M. For details visit: www.apspcl.ap.gov.in (or) www.apeprocurement.gov.in
Sd/- Managing Director & CEO

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం Cell: 7382114647.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ -91 99669 10410.

REAL ESTATE

HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రా వారి నూతన ప్రాజెక్ట్ కామధేను నివాస్ - 2, బెంగుళూరు రోడ్డు లక్ష్మీపురం దగ్గర ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. అనూష: 91600 38988, 88866 62148.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

కర్నూలు సిటీలో గల ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు రూం బాయ్స్, వెయిటర్స్, సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షనీయమైన జీతం+ రూమ్స్ + భోజనం కలదు. 9 గంటల డ్యూటీ. అర్హత: 10th/ ఇంటర్/ డిగ్రీ. వెంటనే సంప్ర: 94943 33443.

రియల్ ఎస్టేట్స్ సొసైటీ కంపెనీకి అనుభవం కలిగిన మార్కెటింగ్ లీడర్స్, మేనేజర్లు మరియు రిసెప్షనిస్ట్స్ కావలెను. జీతం: 30 వేలు. సంప్ర: 9391551520.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అసిస్టెంట్ క్లర్కులు కావలెను. వివరములకు Website: https://www.aryapuram-bank.com/career.html సంప్రదించండి. Ph: 0883-2473550.

ENGINEERING

తక్షణం అవసరం సీనియర్ / రిటైర్డ్ సివిల్ ఇంజినీర్ (M/F) ఇల్లు నిర్మాణాన్ని పూర్తిగా పర్యవేక్షించడానికి, నివాస భవన నిర్మాణంలో మంచి అనుభవం ఉండాలి. నాణ్యత పర్యవేక్షణ, కాంట్రాక్టర్లతో సమన్వయం, పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూసుకోవడం చేస్తారు. జీతం నెలకు చెల్లించబడును. Email: ashokack66@gmail.com Ph: 9491416735

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఆలూరు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామ, మండల స్థాయి అధికారులు భాగస్వాములు కావాలని ఎంపీడీవో మద్దిలేటిస్వామి, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ అన్నారు. ఆలూరు ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో వరలక్ష్మి బుధవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ రామాంజనేయులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏబీవీపీ శోభాయాత్ర నిర్వహించారు. ఏబీవీపీ నాయకులు వీరేశ్, ఉమా మహేశ్, గోవింద్, సుధాకర్, నాగరాజుగౌడు, లోకేశ్, నాగరాజు, మోహన్, వెంకట్ పాల్గొన్నారు.

స్థలాల వివాదం పరిష్కారం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే: ఆదోని పరిధిలోని లక్ష్మమ్మఅవ్వ ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు నెలవారీ కంతులు చెల్లించేవారికి ప్రతినెల డిప్ సిస్టమ్ నిర్వహించి డిప్ తగిలిన వారికి ఇళ్ల స్థలం రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని ప్రకటించారు. ఈ మేరకు కొందరు కంతులు చెల్లించినా. . డిప్ నిర్వహించకపోవటం, ఇళ్ల స్థలాలు ఆదోని పరిధిలో ఇవ్వకపోవటంతో బాధితులు శాశ్వతలోక్‌అదాలత్‌ను ఆశ్రయించారు. శాశ్వతలోక్‌అదాలత్ అధ్యక్షుడు వెంకటహరినాథ్, సభ్యులు శివశంకర్‌రెడ్డి, డి.రాజబాబులు ఇరువురికి నోటీసులు ఇచ్చి పిలిపించి, వారి వాదనలు విన్నారు. బెంచ్ సూచన మేరకు బుధవారం ఇరువురు రాజీ కుదుర్చుకోవటంతో రూ.25.35 లక్షల ఆస్తి వివాదం సామరస్యంగా పరిష్కారమైంది.

పల్లె కబుర్లు

కప్పట్రాళ్ల (దేవనకొండ) న్యూస్‌టుడే: దత్తత గ్రామమైన కప్పట్రాళ్లకు ఐజీ ఈగల్ అధికారి రవికృష్ణ గురువారం పర్యటించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఉన్నత పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా రానున్నట్లు పేర్కొన్నారు.

నెల్లిబండ (దేవనకొండ), న్యూస్‌టుడే: నెల్లిబండ గ్రామంలో డీఎల్‌పీవో రామచంద్రరెడ్డి, ఎంపీడీవో జ్యోతి బుధవారం పర్యటించారు. సిబ్బందికి శుభ్రతపై పలు సూచనలు చేశారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండ డిప్యూటీ ఎంపీడీవోగా గోపాల్ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా ఆదోని మండలం నుంచి వచ్చినట్లు తెలిపారు.

బొయినపల్లి (వెల్దుర్తి), న్యూస్‌టుడే: రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని సీపీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. వెల్దుర్తి తహసీల్దారు కార్యాలయం ఎదుట, బొయినపల్లి గ్రామాలలో నిరసన తెలిపారు.

యడవలి (మద్దికెర), న్యూస్‌టుడే: యడవలిలో గుంతకల్లుకు చెందిన పద్మావతి ఆయుర్వేద ఆసుపత్రికి చెందిన వైద్యులు జాన్సన్, సింహాద్రి, శ్రీతేజ, ప్రీతి తదితరులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి కల్పన, అపద్బాంధవ సేవా సమితి నిర్వాహకులు చొక్కా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు.. ఆలస్యమైతే దిగులు

☛ సమయం సమీపిస్తున్నా.. కొనసాగుతున్న లైనింగ్

☛ నీటి విడుదలకు పూర్తయిన ఏర్పాట్లు

సాగు చేపడుతున్న రైతులు నీటి కోసం కాల్వల వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో తుంగభద్ర దిగువ కాల్వకు గురువారం సాగునీరు విడుదల చేయనున్నారు. ఆలూరు, హాలహర్వి తదితర మండలాల్లో లైనింగ్ పనులు కొనసాగుతున్నాయి. పత్తికొండ పరిధిలో హంద్రీనీవా జలాలు రానున్నాయి. పంట కాల్వల పరిస్థితి అధ్వానంగా ఉంది. రైతుల ఆశలకు గండిపడేలా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాల్వలను 'న్యూస్‌టుడే' బుధవారం పరిశీలించింది.

ఇదిగో ఈ తీరు చూడండి

పత్తికొండ, మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర- యడవలి గ్రామాల మధ్య హంద్రీనీవా ప్రధాన కాల్వకు తూము నిర్మిస్తున్నారు. ఇప్పుడిప్పుడే మొదలయ్యాయి. మద్దికెర మండలంలోని కొత్తపల్లి, బొమ్మనపల్లి గ్రామాల రైతులకు, అనంతపురం జిల్లాలోని మొలకలపెంట, కొంగనపల్లి, శంకరబండ, మరో 10 గ్రామాలకు సాగు, తాగునీరు అందిస్తుంది. ఇప్పుడు నీటి విడుదలతో పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకంగా మారింది.

రుణం తీరలేదు.. రూపు మారలేదు

దేవనకొండ, న్యూస్‌టుడే: హంద్రీనీవా పిల్ల కాల్వ పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులు రూ.200 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. సాగు కోసం రైతులు చేసిన రుణాలు తీరలేదు.

దేవనకొండ-పత్తికొండ రహదారిలోని హంద్రీనీవా పిల్ల కాల్వ పూర్తిగా ముళ్ల పొదలతో నిండి ఉంది. మూడు వేల ఎకరాలకు కృష్ణాజలాలు అందడం ప్రశ్నార్థకంగా మారింది.

ఉన్నవి ఊరికే..

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పందికోన హంద్రీనీవా జలాశయ పరిధిలోని ఎడమ కాల్వ దుస్థితి ఇది. సుమారు పది వేల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉంది. గత ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో కాల్వలు ఆనవాళ్లు లేకుండా పోయాయి. దూదేకొండ, కోతిరాళ్ల, కొత్తపల్లి, కనకదిన్నె, వెలమకూరు, ఆర్.మండగిరి, జె.అగ్రహారం గ్రామాలకు ఇదే ఆధారం.

ఎప్పుడు పూర్తయ్యేనో.. ఏమో!

హాలహర్వి, న్యూస్‌టుడే: తుంగభద్ర దిగువ కాల్వ (ఎల్లెల్సీ) లైనింగ్, బెడ్డింగ్ పనులు కొనసాగుతున్నాయి. గురువారం తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదలకు కర్ణాటక బోర్డు అధికారులు ఏర్పాట్లు చేశారు. మన ప్రాంతం చేరుకునేందుకు 4-5రోజులు పడుతుందని చెబుతున్నారు. ఆ లోపు పనులు పూర్తిచేయాలని వేగం పెంచారు. పనుల్లో నాణ్యతపై అధికారులు నిఘా ఉంచాలని కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మద్దికెర: శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్

మద్దికెర, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా.. అధికారులు సిద్ధంగా ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, తహసీల్దారు గుండాల నాయక్ పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బందికి బుధవారం మద్దికెర తహసీల్దారు కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఓటర్ల నమోదు, తొలగింపులు, పకడ్బందీగా ఉండాలని వారు సూచించారు.

ఆస్పరి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియార్ కళాశాలలో బుధవారం మండలంలోని బీఎల్‌వోలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు రామేశ్వరరెడ్డి, ఎన్నికల డిపూటీ తహసీల్దారు దీప, బీఎల్‌వోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చక్రాలు విరిగి.. మూలకు చేరి

ములుగుందం గ్రామంలో ఎక్కడికెళ్లినా.. దుర్గంధమే. అపరిశుభ్రతతో దోమలు పెరిగిపోయాయి. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాయి. పలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్తసేకరణ చేస్తున్నారు. గ్రామంలో గతంలో చెత్త సేకరణ కోసం ఇచ్చిన మూడు చక్రాల సైకిల్లు మూలకు చేరాయి. గ్రామాల్లో చెత్త సేకరణ చేపట్టకపోవడంతో జరగడం లేదని తెలుస్తోంది. – న్యూస్‌టుడే, ఆస్పరి

దేవనబండ.. నీరులేని కుండ

పత్తికొండ మండల పరిధిలోని దేవనబండలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పటంలేదు. గ్రామంలో సుమారు మూడు వేలకు పైగా జనాభా ఉంది. తాగునీటికే కాదు కనీసం వాడుకునే నీరు లేక అవస్థలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులు సైతం దాహంతో తల్లడిల్లిపోతున్నాయని వాపోతున్నారు. తాగేందుకు తప్పని సరిగా శుద్ధ జలం కొనాల్సిన పరిస్థితి నెలకొందంటున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎరువులు, పురుగు మందుల దుకాణదారులు యూరియా, ఇతర ఎరువులు విక్రయ సమయంలో కృత్రిమ కొరత సృష్టిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పత్తికొండ వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన్‌విజయ్‌కుమార్ అన్నారు. పత్తికొండలో బుధవారం పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి వెంకటరాముడుతో కలిసి తనిఖీ చేశారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండ మండలానికి 6,300 యూరియా బస్తాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరో 2వేల వరకు వస్తాయన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: రైతులకు యూరియా కొరత రాకుండా చూస్తామని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్‌దళ్ అన్నారు. బుధవారం రైతులకు 600 బస్తాల యూరియాను పంపిణీ చేశారు. రెండు రోజుల్లో 378 మెట్రిక్ టన్నుల యూరియాను తెప్పించి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తామన్నారు.

మెరుగైన పాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మాట్లాడుతున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, తిక్కారెడ్డి

హొళగుంద, ఆదోని ఎస్కేడీ కాలనీ, తుగ్గలి, హాలహర్వి, న్యూస్‌టుడే: అర్హులందరికీ పథకాలు అందించి, మెరుగైన పాలన సాగించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివనారాయణ యాదవ్ రాయలసీమ డివిజనల్ ఆర్టీసీ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. హొళగుందలోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం మండల పార్టీ కార్యకర్తలు, బూత్ క్లస్టర్ల కూటమి నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

● హాలహర్వి గ్రామశివారులో ఛత్రగుడి ఆంజనేయ స్వామి ఆలయంలో తెదేపా కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

● ఆదోని మండలం గోనబావి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కురవ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, తెదేపా నాయకులు భాస్కర్‌రెడ్డి, రామస్వామి, ఫక్రుద్దీన్, అల్తాఫ్, బూత్ ఇన్‌ఛార్జి ఫిరోజ్, యంకన్న, వెంకటేశుచౌదరి పాల్గొన్నారు.

ఆదోని మండలం గోనబావి గ్రామంలో కరపత్రాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు తదితరులు

● చెన్నంపల్లి గ్రామంలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి , జడ్పీ మాజీ ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు, తెదేపా నాయకులు పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుపాల్‌నాయుడు, శ్రీనివాస గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

తుగ్గలి: మహిళకు కరపత్రం అందజేస్తున్న తెదేపా నాయకులు

● పత్తికొండ పట్టణంలోని ముస్లిం వీధిలో స్థానిక నాయకులు మీరాహుసేన్, చంద్రశేఖర్, మహబూబ్‌బాషా, రహిమాన్ తదితరులు బుధవారం కరపత్రాలు అందజేశారు.

హామీలు నేరవేర్చడంలో విఫలం

ఆస్పరి, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి విమర్శించారు. స్థానిక ఓ ఫంక్షన్ హాల్లో వైకాపా మండల కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, నాయకులు రామాంజనేయులు, గోవర్దన్, అశోక్, దత్తాత్రేయరెడ్డి, ప్రకాష్, హరికృష్ణ, మహానంది, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకుకు శాశ్వత పరిష్కారం చూపుతాం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని ప్రజల దాహార్తి తీరుస్తున్న బసాపురం ఎస్ఎస్ ట్యాంకుకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి అన్నారు. ఉన్నతాధికారులతో కలిసి ఆయన ఎస్ఎస్ ట్యాంకును బుధవారం పరిశీలించారు. ట్యాంకులో కూలిన భాగం నష్టాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఈ శివకుమార్‌రెడ్డి, ఈఈ జయనాగేశ్వరరెడ్డి, సత్యనారాయణ, జేఈ విజయరాజు, రామ్మోహన్‌రెడ్డి, పురపాలక ఛైర్‌పర్సన్ లోకేశ్వరి, పురపాలక అధికారులు, వార్డు కౌన్సిలర్లు, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రకుమార్ పాల్గొన్నారు.

బసాపురం ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు

పాఠశాల వేడుకకు వేళాయె

☛ విద్యాలయాల్లో తల్లిదండ్రుల సమావేశం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం.. విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకోవడంతో పాటు క్రమశిక్షణగా మెలిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే గురువారం ఆదోని నియోజకవర్గంలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

● ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు 101 ప్రాథమిక, 35 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సుమారు 30 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనుండటంతో.. భోజన వసతి సైతం కల్పించారు. అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు.

ఆహ్వాన పత్రికలతో..

పాఠశాలల్లో జరగనున్న మెగా పండగ కోసం ఆయా పాఠశాలల్లో విద్యార్థులు స్వయంగా ఆహ్వాన పత్రికలు తయారు చేయడంతో పాటు పురప్రముఖులు, అతిథులు, తల్లిదండ్రులకు ఇచ్చి ఆహ్వానం పలికారు. వచ్చేవారికి ఘన స్వాగతం పలికేందుకు సన్నద్ధమవుతున్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లు పరేడ్ చేపట్టనున్నారు. నృత్యం సైతం సాధన చేస్తున్నారు. ఆయా పాఠశాలల ఆవరణలో ఫొటో ఫ్రేమ్‌లు సైతం సిద్ధం చేశారు.

ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అతిథుల కోసం ఆహ్వాన పత్రికలు సిద్ధం చేసిన విద్యార్థినులు

ఏడువేల మొక్కలు నాటేందుకు..

ఆదోని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు ఏడు వేల మంది విద్యార్థులు ఒక్కో మొక్క చొప్పున ఏడు వేల మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారు. ఆయా పాఠశాలలకు అవసరమైన మొక్కలను ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారం నుంచి తెప్పించి, అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు ఇళ్ల వద్ద నాటి మూడేళ్లు ఆ మొక్కలను సంరక్షించాలని, బాగా ఎదిగితే వాటికి ర్యాంకులు సైతం కేటాయిస్తారని ఆదోని ఉప విద్యాధికారి వెంకటరమణారెడ్డి తెలిపారు.



(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

తెదేపా హయాంలోనే పట్టణాభివృద్ధి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చిందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని మిలటరీ కాలనీలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో తాగునీటి పథకం కోసం త్వరలోనే పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. రింగ్ రోడ్డు, పట్టణం నుంచి కర్నూలుకు నాలుగు రహదారుల రోడ్డు కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పట్టణానికి సబ్‌కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరైనట్లు తెలిపారు. పట్టణంలోని స్థలాన్ని పరిశీలించారు.

కోర్టు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీవీ

దాతలు ముందస్తు సమాచారం ఇవ్వాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ప్రత్యేక సెలవు రోజుల్లో, గురు, ఆదివారం భక్తుల రద్దీ అధికంగా ఉన్నప్పుడు దాతలు ముందస్తు సమాచారం ఇస్తేనే వసతి, దర్శన సౌకర్యం కల్పించడానికి వీలవుతుందని శ్రీమఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు తెలిపారు. రద్దీ అధికంగా ఉన్నప్పుడు సామాన్య భక్తులకు గదులు కేటాయిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794 కోసిగి 9550434095

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: పెద్దకడబూరు, కల్లుకుంట: గ్రామంలోని బీసీ కాలనీలో అంతర్గత రహదారి అధ్వానంగా మారింది. వర్షం వస్తే నీటి కుంటలు తయారవుతాయి. సీసీ రహదారి నిర్మించాలి.

-ఉప్పర లొక్కు హనుమంతు, కల్లుకుంట

✔: సీసీ రహదారి ఏర్పాటుపై గ్రామ సర్పంచి, పంచాయతీ కార్యదర్శితో చర్చించి నిర్ణయం తీసుకుంటా.

-ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

పలుకుదొడ్డిలో కరపత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే బి.దస్తగిరి

పలుకుదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం, అభివృద్ధిని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే బి.దస్తగిరి పేర్కొన్నారు. బుధవారం పలుకుదొడ్డి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయాలని మహిళలు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

గూడూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని నగర పంచాయతీలోని తెలుగువీధి మహిళలు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని కోరారు. వెంటనే సమస్య పరిష్కరించాలని కమిషనర్ రమేష్‌బాబుకు సూచించారు.

కోసిగి, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తెదేపా కోసిగి పట్టణ అధ్యక్షుడు చింతలగేని నర్సారెడ్డి, నాయకులు అరివిలి వీరేష్‌లు అన్నారు. బుధవారం కోసిగిలో కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యమని మంత్రాలయం తెదేపా బాధ్యుడు రామవేంద్రరెడ్డి, తెదేపా రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రామాకాంతరెడ్డి, బసలదొడ్డి ఈరన్న పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగులో భాగంగా బుధవారం పెద్దకడబూరు మండలంలోని రాగిమాన్‌దొడ్డి, గుంగలపాడు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు.

ముగతి(నందవరం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, నాయకులు భార్గవ్ యాదవ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

ఆయకట్టు రైతులకు కన్నీళ్లే

• కాలువల్లో పూడిక పెరిగి నీరు పారని పరిస్థితి

ఆయకట్టుకు సాగునీరు అందించే ఎల్లెల్సీ కాలువ ఆధునికీకరణ పనులకు నిధులు కేటాయించలేదు. చివరి ఆయకట్టుకు సాగునీరు చేరాలంటే కాలువల్లో నీరు పారాలి. కానీ చెత్త, మట్టిదిబ్బలు, మొక్కలు, పేరుకుపోయిన పూడిక ఉండటంతో నీరు ముందుకు పోని పరిస్థితి. దీంతో చివరి ఆయకట్టుకు నీరు చేరడం లేదు. ఈ నేపథ్యంలో ఎల్ఎల్సీ కాలువ ఆధునికీకరణ పనులు, ఇతర సమస్యలపై 'న్యూస్‌టుడే' పరిశోధనాత్మక కథనం.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

పూర్తిగా శిథిలమై...

చిన్నకొత్తిలి డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 19 కిలోమీటర్లు ఉంది. 11వేల ఎకరాలకు సాగునీరు పారాలి. వీటి పరిధిలో 13 పిల్ల కాల్వలు ఉన్నాయి. కాల్వలకు మరమ్మతులు లేకపోవడంతో చిన్నకొత్తలి పరిధిలో ఏటా 3 వేల ఎకరాలకు సాగునీరు పారడం లేదు. ఏటా కాల్వల్లో నీళ్లు పారుతాయనే ఆశతో సాగుచేసి రూ.2కోట్లకు పైగానే పంటలు నష్టపోతున్నారు. మరమ్మతులు చేస్తే రైతులకు సాగునీరు అందేది.

సీసీ లైనింగ్ లేక జలచౌర్యం

ఎమ్మిగనూరు- గోనెగండ్లకు వెళ్లే తుంగభద్ర ప్రధాన కాలువ ఇది. పది కిలోమీటర్ల మేరకు కాల్వకు సీసీ లైనింగ్ లేకపోవడంతో నీరు ముందుకు పోవడం లేదు. లైనింగ్ లేక జలచౌర్యం చేస్తున్నారు.

తవ్వారు వదిలేశారు..

ఎమ్మిగనూరు మండలం నాగలాపురం వద్ద 2 ఎల్ కాలువ దుస్థితి. దీని ద్వారా 550 ఎకరాలు సాగవుతోంది. డీపీ కింద, కాలువ పూడిక నిండిపోవడంతో పూర్తిగా శిథిలమైంది. నీళ్లు ముందుకు పోని పరిస్థితి. నాలుగు కిలోమీటర్లు సాగునీరు పారాలి. లైనింగ్ పనులు లేవు. కాలువ పనుల కోసం దాదాపు రూ.8 లక్షల నిధులు మంజూరైనా పనులు ముందుకు సాగడం లేదు. ముళ్లపొదలు నిండిపోయాయి.

35 వేల ఎకరాలు బీడు

ఎల్లెల్సీ పరిధిలో సాగునీరు పారించాలనేది లక్ష్యం. ఆంధ్ర సరిహద్దు 250 కి.మీ. వద్ద ఏటా 724 క్యూసెకుల నీటి ప్రవాహం ఉండేటట్లు చూడాలి. ఏటా 24 టీఎంసీల నీటి వాటా కాగా... ఇందులో కర్ణాటక రైతుల జలచౌర్యంతో 6 నుంచి 7 టీఎంసీల కోతపెడుతున్నారు. దీంతో కౌతాళం, మాధవరం, కోసిగి, ఎమ్మిగనూరు, గంగవరం, చిన్నకొత్తిలి, పొనకలదిన్నె, గోనెగండ్ల, సూగూరు పరిధిలో ఆయకట్టుకు నీరుపారక సుమారు 35వేల ఎకరాలు బీడుగా మారాయి. మరమ్మతుల కోసం రూ.8 కోట్ల పనులకు ఆమోదం తెలిపారు. పనులు చేపట్టకుండా వదిలేశారు.

చదువుకునేందుకు విద్యార్థినికి చేయూత

మాలపల్లి (మంత్రాలయం), న్యూస్‌టుడే: బాలిక చదువుకోవడానికి అవకాశం కల్పిస్తామని ఎంపీ పంచలింగాల నాగరాజు తెలిపారు. 'సారూ చదువుకోవాలనుంది' అనే శీర్షికతో 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన వార్తకు పలు వర్గాల నుంచి స్పందన వచ్చింది. ఆదోనికి చెందిన భాజపా ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి మహర్షి వాణీ విజయ్‌కుమార్.. ఎంపీ పంచలింగాల నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎంపీ బాలిక వివరాలు తెలుసుకొని, చదువుకొనేందుకు అవకాశం కల్పిస్తామని అన్నారు. రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఖాజా.. కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్యాముల్‌కు చరవాణిలో విషయం తెలుపగా ఆయన స్పందించి రెండు రోజుల్లో బాలికను వసతిగృహంతో పాటు, పాఠశాలలో చేర్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఖాజా తెలిపారు.

లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోండి

గోనెగండ్ల,న్యూస్‌టుడే: పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు ఎకరం పొలంలో ఆరు చొప్పున లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మౌనిక అన్నారు. బుధవారం ఒంటెదుదిన్నెలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పత్తి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కల్లుకుంటలో కౌడి పీర్లు

పెద్దకడబూరు, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో బుధవారం కౌడి పీర్ల పెట్టెను గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం పీర్ల చావిడిలో కొలువుదీరాయి. ఎమ్మిగనూరు పట్టణంలో మౌలాలి పీర్ల ఊరేగింపునిర్వహించారు.

క్షయ నియంత్రణపై అవగాహన

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: క్షయ వ్యాధి నియంత్రణకు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ భాస్కర్ పేర్కొన్నారు. వర్కూర్ గ్రామంలో 60 సంవత్సరాలు నిండిన వారికి బీపీ, మధుమేహ, క్షయ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

పనులు చేసేందుకు పోటీపడిన నాయకులు

గూడూరు, న్యూస్‌టుడే: నగరపంచాయతీలోని తెలుగు గేరి వద్ద ఏర్పడిన పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించడానికి తెదేపా, వైకాపా నాయకులు పోటీపడ్డారు. మంగళవారం రోడ్డుపై బైఠాయించిన మహిళలు బుధవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వైకాపా, తెదేపా నాయకులు పనులు చేసేందుకు ముందుకు వచ్చారు. రాజకీయం జోక్యం లేకుండా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కమిషనర్ రమేష్‌బాబు, ఏఈ కృపాకర్, శానిటరీ పర్యవేక్షకులు రాఘవేంద్ర దగ్గర ఉండి జేసీబీతో కాలువ నిర్మాణానికి మట్టిని తవ్వించారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మణిమంజరి

గోనెగండ్ల,న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీవో మణిమంజరి అన్నారు. బుధవారం గోనెగండ్ల మండల పరిషత్తు సమావేశ భవనంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

సి.బెళగల్: సచివాలయ సిబ్బంది కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో రాణెమ్మ పేర్కొన్నారు. సి.బెళగల్‌లో ఎంపీపీ బి.మునెప్ప అధ్యక్షతన ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.

యూరియా అక్రమాలపై విచారణ

గోనెగండ్ల,న్యూస్‌టుడే: మండలంలోని పెద్దమర్రివీడులో యూరియా పంపిణీలో చోటు చేసుకున్న అక్రమాలపై ఏడీఏ మహ్మద్‌ఖాద్రి, వ్యవసాయాధికారిణి హైమలత బుధవారం విచారణ చేపట్టారు. రైతుసేవా కేంద్రంలో యూరియా తీసుకున్న రైతులను విచారించారు. అనంతరం మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు.

బోరు తవ్వించిన ఎమ్మెల్యే

నందవరం, న్యూస్‌టుడే: నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. బుధవారం ఉదయం బోరు వేయించినట్లు జడ్పీ మాజీ వైస్ ఛైర్‌పర్సన్ పుష్పవతి చెప్పారు. దీంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పండ్లతోటలో మొక్కలు మాయం

బురాన్‌దొడ్డి(సి.బెళగల్) న్యూస్‌టుడే: బురాన్‌దొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మునగ సాగుచేశారు. సామాజిక తనిఖీలో భాగంగా పంట పొలంలో 400మునగ మొక్కలకు కేవలం 160 మొక్కల గుర్తించినట్లు డీఆర్పీ లక్ష్మన్న గ్రామసభలో వివరించారు. కాల్వ పూడికతీత పనుల్లో కొలతల్లో తేడాలు, కూలీల సంతకాలు లేకుండా చెల్లింపులు జరిపినట్లు గుర్తించారు.

నిధులు లేక.. నిర్మాణాలు సాగక

మండలంలోని కంబళదిన్నె ఉన్నత పాఠశాలలో గత వైకాపా పాలనలో 'నాడు-నేడు' కింద రూ.3.20 కోట్లతో చేపట్టిన అదనపు గదుల నిర్మాణాలు నిధులు లేక నిలిచిపోయాయి. పనులు ప్రారంభించి రెండేళ్లు కావస్తోంది. సుమారు 15 గదులు నిర్మిస్తున్నారు. సుమారు 500 మంది విద్యార్థులు ఉన్నారు. వర్షాలకు గదుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాలు పూర్తి చేయకపోవడంతో రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు.

–న్యూస్‌టుడే, పెద్దకడబూరు

నిరుపయోగంగా నీటి ట్యాంకు

మండలంలోని పెంచికలపాడు గ్రామ పశువైద్యశాల సమీపంలో నీటి ట్యాంక్‌లు గత కొన్ని నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. అధికారులు పట్టించుకోకుండా అలానే వదిలేశారు. గతంలో ఈ ట్యాంకు వద్ద జనం నీటిని పట్టుకునేవారు. ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి నీటి అవసరాలు తీర్చేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

మురుగు నీటితో వ్యాధుల ముప్పు

మురుగు కాల్వలోని నీరు రహదారిపై పారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని రాధాకృష్ణ కాలనీలో మురుగు మ్యాన్‌హోల్ నుంచి పొంగిపొర్లుతోంది. దీంతో నిత్యం కాలనీలో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. రెండు నెలలుగా ఇబ్బందులుపడుతున్నా వీటి గురించి అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరారు.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

కార్మిక వ్యతిరేక చట్టాలపై నిరసన

ఎమ్మిగనూరు: వినూత్నంగా ప్రదర్శన చేస్తున్న కార్మికులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా చేపట్టారు. వినూత్నంగా ప్రదర్శనలు ఇచ్చారు.

కోసిగి, న్యూస్‌టుడే: కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక హక్కులను రాసిందని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు విమర్శించారు. కోసిగిలో సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు.

గోనెగండ్ల,న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ ఆనంద్‌బాబు, కరుణాకర్, రైతు సంఘం నాయకుడు నరసింహుడు, నబిరసూల్ అన్నారు. గోనెగండ్లలో ర్యాలీ నిర్వహించారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: నూతన కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు బి.మాధవ స్వామి, వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ డిమాండ్ చేశారు.

కోడుమూరు: మాట్లాడుతున్న బి.కృష్ణ

సి.బెళగల్ ,న్యూస్‌టుడే: సమ్మెలో భాగంగా సి.బెళగల్‌లో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో 100మంది కార్మికులు భారీ ప్రదర్శన చేపట్టారు.

కౌతాళం, న్యూస్‌టుడే: అసంఘటిత కార్మికులకు నెలకు రూ.26వేలు వేతనం చెల్లించాలని అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన, సమ్మె నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, రైతు కూలీ సంఘం నాయకుడు జగదీష్ పాల్గొన్నారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని కేవీపీఎస్, సీపీఐ, సీపీఎం, సీఐటీయూ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో మంత్రాలయంలో ర్యాలీ నిర్వహించారు.

గూడూరు, న్యూస్‌టుడే: లేబర్ చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె.మోహన్ డిమాండ్ చేశారు. గూడూరులో సమ్మెను నిర్వహించారు.

కోసిగి: సమ్మెలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

సంక్షిప్త సమాచారం

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం కేజీబీవీ పాఠశాలకు రూ.25 వేల విలువ చేసే మైకు సెట్టును ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ ఉప ప్రధానార్చకుడు మహాదేవ స్వామి విరాళంగా అందజేశారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పంటలను ఆశించే చీడ, పీడల పట్ల అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ సూచనలు చేశారు.

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: గూడూరులో మండల వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎర్రకోట సహకార సంఘం ద్వారా బుధవారం రైతులకు యూరియా పంపిణీని ఏవో శివ శంకర్ ప్రారంభించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పంటలకు సిఫారసు మేరకు ఎరువులు వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శివశంకర్ చెప్పారు. వెంకటాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: బీఎల్‌వోలకు ఈనెల 11న శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు గీతా ప్రియదర్శిని తెలిపారు.

సుంకేసుల (గూడూరు గ్రామీణం), న్యూస్‌టుడే: సుంకేసుల జలాశయానికి వరద ప్రవాహం స్వల్పంగా తగ్గింది. బుధవారం నాటికి 55000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉన్నట్లు జలాశయ ఇంజినీరు మహేంద్ర రెడ్డి తెలిపారు.

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంకటసాయి దేవాలయం సమీపంలో బుధవారం సాయంత్రం విద్యార్థినులతో వెళ్తున్న ఆటో కుక్కను తప్పించబోయి బోల్తాపడింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థినులు స్వల్పంగా గాయపడ్డారు.

నందవరం, న్యూస్‌టుడే: విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఎస్ఐ కేశవ పేర్కొన్నారు. నందవరం జడ్పీ పాఠశాలలో సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు.

గూడూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తుకు ప్రణాళికలు రూపకల్పన చేయడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం 2.0 నిర్వహిస్తోందని హౌసింగ్ పీడీ టి. చిరంజీవి పేర్కొన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వర్కూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెదేపా నాయకులు కృష్ణ, అశోక్, రాముడు తదితరులు నిర్వహించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతి పురోగతి సూచికపై ఎంపీడీవో రాముడు ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ నాయకులు రాముడు డిమాండు చేశారు. ఆటో కార్మికుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు ఇతర సమస్యలపై బీఎల్‌వోలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శేషఫణి కోరారు. బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పూలచింత(నందవరం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పూలచింత గ్రామంలో బుధవారం రైతులకు రాయితీపై యూరియా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారిణి సరిత, తెదేపా సీనియర్ నాయకులు బండేగురుస్వామి పేర్కొన్నారు.

విస్తృత స్థాయి సమావేశం

మంత్రాలయం, న్యూస్‌టుడే: వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి రెడ్‌బుక్ అమలు చేసి ఉంటే తెదేపా పార్టీలో ఎవరూ ఉండేవారు కాదని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. ఆయన అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశానికి జిల్లా వైకాపా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని అన్నారు. నేతలు శశికళ, సీతారామిరెడ్డి, ప్రదీప్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో బాలనాగిరెడ్డి, ఎస్వీ మోహన్ రెడ్డి, సీతారామిరెడ్డి,

వైకాపా తప్పు.. రైతులకు ముప్పు

• జాయింట్ ఎల్‌పీఎం నంబర్ల సవరణకు అదనపు వసూళ్లు

గత వైకాపా పాలనలో చేసిన రీసర్వే తప్పులు రైతులను వెంటాడుతూనే ఉన్నాయి. తప్పులను సరి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే.. దాన్ని రెవెన్యూ సిబ్బంది సొమ్ము చేసుకుంటున్నారు. ఎల్‌పీఎం నంబరు తప్పులను సరి చేసేందుకు రూ.వేలు వసూలు చేస్తున్నారు. అడిగిన డబ్బులు ఇవ్వకపోతే రేపుమాపంటూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిప్పుకుంటున్నారు. పంట రుణాల గడువు మీరుతోందని రైతులు బెంగతో అడిగిన సొమ్ము ఇచ్చి పని చేసుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం, గోనెగండ్ల, నందవరం

44 గ్రామాల్లో రీసర్వే

నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల్లోని 44 గ్రామాల్లో రీసర్వే చేశారు. రీసర్వేలో భూముల కొలతల తేడాలు, జాయింట్ ఎల్‌పీఎం నంబర్లు వంటి తప్పులు దొర్లాయి. జాయింట్ ఎల్‌పీఎం నంబర్లు ఉంటే పంట రుణాలు రాక రైతులు అవస్థలు పడుతున్నారు. దీంతో వీటిని సరి చేసేందుకు ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో స్పెషల్ డ్రైవ్‌లో రూ.50 చలానా కట్టించుకున్నారు. ప్రస్తుతం రూ.550 చలానా తీసుకుంటున్నారు.

గోనెగండ్లలో దరఖాస్తులు ఇస్తున్న రైతులు

అధికంగా వసూలు చేస్తే చర్యలు

–శేషఫణి, తహసీల్దారు

గతంలో జరిగిన రీసర్వేలో తప్పులను సరి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నిబంధనల మేరకు రైతుల నుంచి చలానా కట్టించుకోవాలి. రైతుల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం.

అవసరాన్ని సొమ్ము చేసుకొని..

కొందరు సచివాలయ ఉద్యోగులు ఎల్‌పీఎం నంబరులోని తప్పులను సరి చేయాలంటే చలానా కన్నా రూ.2వేల నుంచి రూ.2500 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. గట్టిగా అడిగితే అత్యవసర పని ఉందని.. రేపు, ఎల్లుండి రమ్మంటూ తిప్పుకుంటున్నారు. దీంతో రైతులు అడిగినంత ఇచ్చి పని చేయించుకుంటున్నారు. కొందరు సచివాలయ ఉద్యోగులు గ్రామ సేవకుల ద్వారా రైతుల నుంచి వసూలు చేస్తుండటం గమనార్హం. ఎమ్మిగనూరు మండలంలోని గ్రామంలో ఎల్‌పీఎం నంబర్లు సరి చేసేందుకు నాలుగు రోజుల క్రితం రూ.40వేలు వసూలు చేశారని రైతులు తెలిపారు. గోనెగండ్ల మండలంలోని రీసర్వే గ్రామాల్లో ఎల్‌పీఎం నంబరు తప్పులను సరి చేయాలంటే రూ.2వేలకు పైగా ముట్టజెప్పాల్సిందే. లేదంటే కొర్రీలు పెట్టి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. నందవరం మండలంలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. దీనిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

పాఠశాల పండగ.. పర్యావరణానికి అండగా

■ మెగా పీటీఎం 2.0 నిర్వహణకు విద్యాలయాలు ముస్తాబు
■ నేడు 49 వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు

విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్టు పత్రాలు అందజేస్తున్న కల్లూరు ఎంఈవో శ్రీనివాసులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పాఠశాలల నిర్వహణలో తల్లిదండ్రులను భాగస్వాములను చేయడం ద్వారా.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. ఇందులో భాగంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలకు శ్రీకారం చుట్టింది. పాఠశాల ప్రగతిలో తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రముఖులను భాగస్వాములు చేసేందుకు గురువారం పాఠశాలల్లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని పండగలా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. దీనిద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు భారీ సంఖ్యలో మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయనున్నారు.

ఆహ్వానాలు సిద్ధం

● కర్నూలు నగరం, కర్నూలు మండలం, కల్లూరు మండలాల్లోని బడులు, కళాశాలలను ఇప్పటికే విద్యార్థులు మెగా పీటీఎంకు ముస్తాబు చేశారు. తల్లిదండ్రులు, అతిథులకు ఇచ్చే ఆహ్వాన పత్రికలు సైతం సిద్ధం చేయడం విశేషం. జూనియర్ కళాశాలల్లో మామిడి తోరణాలు కట్టారు.

● కర్నూలు నగర పరిధిలోని 230 పాఠశాలల్లో 40 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. కర్నూలు మండల పరిధిలో ఉన్న 104 పాఠశాలల్లో 16,500 మంది, కల్లూరు మండలంలోని 235 ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో 45 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

● మెగా పీటీఎం కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకోసం 'అమ్మ పేరిట ఒక మొక్క' పేరుతో ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించేలా చర్యలు చేపట్టారు.

పచ్చదనం పరిఢవిల్లేలా..

● కర్నూలు నగరానికి 19 వేలు, మండలంలోని పాఠశాలలకు 5 వేలు, కల్లూరు మండలానికి 25 వేల మొక్కలు అందజేశారు.

● విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నారు. అనంతరం విద్యార్థులు వారి తల్లుల పేరుతో మొక్కలు నాటనున్నారు.

● కర్నూలు టౌన్ మోడల్ పాఠశాలలో జరిగే మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టి.జి.భరత్ పాల్గొననున్నారు.

బీఎల్వోల పాత్ర కీలకం

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : ఓటరు జాబితాను రూపొందించడంలో బీఎల్వోల పాత్ర కీలకమని కర్నూలు నియోజకవర్గ ఆర్వో, నగరపాలక కమిషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బుధవారం బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో బీఎల్వోలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రవికుమార్, డిప్యూటీ తహసీల్దారు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు.. ముందుకు సాగని తీరు

■ కేసీ కాలువలో తొలగని పూడిక
■ ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

నిడ్జూరు- మునగాలపాడు కాలువ మధ్యలో తొలగించని మట్టికుప్ప

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : మరో నాలుగు రోజుల్లో కేసీ కాలువకు సాగునీరు విడుదల చేయాలని.. సోమవారం జరిగిన సాగునీటి సలహా మండలిలో తీర్మానం చేశారు. దీంతో ఆయకట్టు రైతులు పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు నీటి విడుదలకు సమయం సమీపిస్తున్నా పంట కాలువ, పిల్లకాలువల్లో పూడిక తొలగించకపోవడం కర్షకులను కలవరపెడుతోంది. చాలాచోట్ల కాలువ దెబ్బతింది. నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారంతో పూడిపోయింది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. వీటివల్ల నీటి ప్రవాహానికి ఆటంకాలు తప్పవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ కర్నూలు మండల పరిధిలోని సుంకేసుల జలాశయం నుంచి అర్.కొంతలపాడు, ఆర్కే. దుద్యాల, ఎదురూరు, జి.సింగవరం, నిడ్జూరు, మునగాలపాడు, మామిదాలపాడు, జొహరాపురం, పడిదెంపాడు, పూడూరు మీదుగా కేసీ (కర్నూలు-కడప) కాలువ సాగుతుంది. దీని కింద కర్నూలు రూరల్ మండల పరిధిలో దాదాపు 3,475 ఎకరాల ఆయకట్టు ఉంది. వేలాదిమంది రైతులు కేసీ నీటిని నమ్ముకుని పంటలు సాగు చేస్తున్నారు. ఆయకట్టుకు సక్రమంగా సాగునీరు అందేలా చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు.

నిర్వహణ మరిచారు

గత వైకాపా ప్రభుత్వం కేసీ కాలువ బాగోగులు పట్టించుకోలేదు. ఫలితంగా పలు ప్రాంతాల్లో కాలువ లైనింగ్ దెబ్బతింది. ఇరువైపులా కట్టలకు నెర్రెలు ఏర్పడ్డాయి. కొన్నిచోట్ల లైనింగ్ కుంగిపోయింది. తూములు పూడిపోయాయి.

★ పలు ప్రాంతాల్లో కాలువలో మట్టి, నిర్మాణ వ్యర్థాలను కుప్పలుగా వదిలారు. కొన్నిచోట్ల ఇవి సగం కాలువలో విస్తరించినా తొలగించలేదు. ఫలితంగా కేసీ క్రమంగా రూపు కోల్పోతోంది. కూటమి ప్రభుత్వం ఇటీవల నిర్వహణ నిధులు మంజూరు చేయడంతో కాలువ బాగుపడుతుందని రైతులు ఆశించారు. అధికారులు మాత్రం మరమ్మతులు, పూడిక తొలగింపు పనులు చేపట్టకపోవడంతో నిరాశే మిగిలిందని నిట్టూరుస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి

– సూర్యవర్ధన్, నిడ్జూరు

కేసీ కాలువ లైనింగ్ పలుచోట్ల పూర్తిగా దెబ్బతింది. దీంతో పొలాలకు నీరందక రైతులు నష్టపోతున్నారు. అధికారులు స్పందించి కాలువకు సత్వరం మరమ్మతులు చేపట్టాలి.

వ్యర్థాలతో నిండిపోయింది

– మద్దిలేటి, మునగాలపాడు

అధికారులు కేసీ కాలువ నిర్వహణను మరిచారు. పట్టించుకునే వారు లేకపోవడంతో పలుచోట్ల కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. లైనింగ్ దెబ్బతింది. కట్టలు నెర్రెలు బారాయి. దీంతో సాగునీటికే కాకుండా తాగునీటికి కూడా కష్టాలు తప్పడం లేదు.

మరమ్మతులు చూస్తే నవ్వుతారు

నగరంలోని బళ్లారిచౌరస్తా ఎంజీ పెట్రోల్ బంకు మలుపు వద్ద ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద గొయ్యి ఏర్పడింది. ఐదు రోజుల కిందట నగరపాలక సిబ్బంది తారుతో ప్యాచ్‌వర్క్ చేసి గుంతను పూడ్చారు. మూడు రోజులకే తారు లేచిపోయి మళ్లీ గుంత ఏర్పడింది. మరమ్మతులు ముక్కుబడిగా చేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వాహనదారులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి కాంక్రీటు మిశ్రమంతో గుంతను పూడ్చివేయాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

గేటు లేక పాట్లు

కల్లూరు పట్టణం వీకర్‌సెక్షన్ కాలనీ సమీపంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీకి ప్రధాన గేటు లేదు. దీంతో కుక్కలు, పందులు పాఠశాల ఆవరణలో స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రివేళల్లో తాగుబోతులు బడిలో తిష్టవేసి అపరిశుభ్రం చేస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గేటు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : సమస్య : 36వ డివిజన్ వాసవీనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం లైన్‌లో వీఆర్‌జీ 10, 11 వీధిదీపాలు వారం రోజులుగా వెలగడం లేదు. - రమేష్, స్థానికుడు

సమస్య: వీకర్‌సెక్షన్ కాలనీ పరిధిలోని ఐబీసీ కాలనీలో తాగునీటి పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. మరమ్మతులు చేయించాలి. - రాములమ్మ

సమాధానం: వీధిదీపాలకు, పైపులైన్లకు మరమ్మతులు చేయిస్తాం. - నగరపాలక అధికారులు

కర్నూలు నగరపాలక సంస్థ: సమస్య: ఇందిరాగాంధీ నగర్ మురుగు కాలువలు పూడిపోయాయి. - స్థానికులు

సమాధానం : క్రమం తప్పకుండా మురుగుకాలువలను శుభ్రం చేయిస్తాం. – నగరపాలక అధికారులు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ట్రాన్స్‌లేషన్ (Translation)
అన్ని రకములైన కోర్టు దస్తావేజులు, ఇన్సూరెన్సు కంపెనీ పేపర్లు, బాండ్లు, కంపెనీ బ్రోచర్లు అన్నియు అన్ని భారతీయ భాషల నుండి ఇంగ్లీషుకు, ఇంగ్లీషు నుండి అన్ని భారతీయ భాషలకు అనువాదము చేయబడును. దశాబ్దాల కాలం నాటి తెలుగు గొలుసు వ్రాత డాక్యుమెంట్లు చక్కగా కంప్యూటర్ చేయబడును.
Introvert Technologies Pvt. Ltd., (సర్టిఫైడ్ ట్రాన్స్‌లేటర్స్) - 90304 16059
షాపు నెం. 18, 19 మొదటి అంతస్తు, యం.ఆర్.ట్రేడ్ సెంటర్, శ్రీరామ టాకీస్ దగ్గర, కర్నూలు (ఏ.పి.) హెల్ప్‌లైన్ నెం. 85002 05756

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ఓం శ్రీ షిరిడి సాయిబాబా జ్యోతిష్యాలయం
గత 30 సం॥లుగా కర్నూలు నగరంలో జ్యోతిష్య ప్రఖ్యాత హస్తరేఖా ప్రవీణులు తరతరాల నుండి జ్యోతిష్య శాస్త్రంలో ప్రావీణ్యం కలిగిన పండిత్ శ్రీ అశోక్ కుమార్ శాస్త్రి గారు జ్యోతిష్యం చెప్పబడును.
అడ్రస్: పెద్ద హాస్పిటల్ ఎదురుగా, యన్ హోటల్, కర్నూలు. ✆ 94409 10828.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
అపూర్వ అక్షర్‌ధామ్ సమీపంలో
అయోధ్య నగర్
@నందికొట్కూరు రోడ్, కర్నూలు.
రూ.49.99 లక్షలు
(1) కేవలం రూ. 2 లక్షలు మాత్రమే చెల్లించండి ఇల్లు సొంతం చేసుకోండి. (2) బ్యాంకు లోన్ సౌకర్యం కలదు.
99669 86866 | 99632 54517

నేడు గురుపౌర్ణమి వేడుకలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : గురుపౌర్ణమి వేడుకలకు కర్నూలులోని సాయిబాబా ఆలయాలు ముస్తాబయ్యాయి. విద్యుత్తు దీపాలు, వివిధ రకాల పుష్పాలతో ఆలయ ప్రాంగణాలను అలంకరించారు. స్థానిక పాతబస్తీ దక్షిణ శిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ కోశాధికారి మహాబలేశ్ తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ రకాల సేవలు, పూజలు నిర్వహిస్తామన్నారు.

★ కర్నూలు వినాయక్ ఘాట్, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని సరస్వతీనగర్, కోట్ల విజయభాస్కరరెడ్డి నగర్, అశోక్‌నగర్, నెహ్రూనగర్‌లోని సత్యసాయి మందిరం, పాతబస్తీ లలితాపీఠం, గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని సూర్యనారాయణస్వామి ఆలయం, బి.క్యాంపు శంకరమఠం, తదితర ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకలు జరగనున్నాయి.

శిర్డీసాయి లీలలు నాటక ప్రదర్శన

గురుపౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని నగరంలోని కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో గురువారం సాయంత్రం 6.30 గంటలకు 'శిర్డీసాయి లీలలు' నాటకాన్ని ప్రదర్శించనున్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. కల్లూరు పట్టణం దూపాడు, 26వ వార్డు పరిధిలోని విఠల్‌నగర్‌లో బుధవారం ఆమె సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కరపత్రాలు అందజేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. దూపాడులోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
కర్నూలు ప్రజలకు, మా కస్టమర్ల దేవుళ్ళకు అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
★ అన్ని రకాల లైనింగ్‌క్లాత్స్, డిజైన్ బ్లౌజు పీసులు, లంగాలు, పాప్లీన్, బాటమ్ క్లాత్, 2/2 తాన్స్, All ఇన్నర్ వేర్స్ హోల్‌సేల్ ధరలకు అమ్మబడును.
మేఘశ్రీ టెక్స్‌టైల్స్
హోల్‌సేల్ క్లాత్ మర్చెంట్స్
షాపు నెం: 38-44-A, మించిన్ బజార్, కర్నూలు
Cell: 97043 55661 Pro: M.చిన్న రంగస్వామి

ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తే సహించం

కర్నూలు వెంకటరమణకాలనీ, న్యూస్‌టుడే : సంస్కరణల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తే సహించేది లేదని విద్యుత్తు ఐకాస ఛైర్మన్ సతీష్ హెచ్చరించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా విద్యుత్తు ఐకాస పిలుపు మేరకు బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నగరంలోని విద్యుత్తు భవన్ ముందు ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐకాస నాయకులు వై.భాస్కర్ రావు, హెచ్.గంగన్న, ఎం.శివకుమార్ మాట్లాడుతూ.. విద్యుత్తు సంస్థలను కాపాడుకోవడానికి ఉద్యోగులు, కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ విద్యుత్తు ఉద్యోగుల సంఘాల నాయకులు దామ్లానాయక్, బెళగల్ హుసేని, శంకర్, నాగశేషులు, ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు భవన్ ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నేడు ఈగల్ ఐజీ రవికృష్ణ రాక

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ గురువారం జిల్లాకు రానున్నారు. దేవనకొండ మండలం కప్పట్రాళ్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11న కర్నూలు మండలం బి.తాండ్రపాడు పరిధిలోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై నిర్వహించనున్న అవగాహన సదస్సులో పాల్గొంటారు.

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త ఎ.రామకృష్ణారావు

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : పత్తి, కంది, మొక్కజొన్న పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత డా.ఎ.రామకృష్ణారావు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సాలురెడ్డి రైతులకు సూచించారు. మండల పరిధిలోని ఎదురూరు, జి.సింగవరం గ్రామాల్లో బుధవారం వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అధికారుల సూచనల మేరకే ఎరువులు, పురుగుమందులు వినియోగించాలని చెప్పారు. మండల వ్యవసాయాధికారి రూఫస్ రోనాల్డ్, ఉద్యాన అధికారి నరేష్, రైతులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : పత్తిపంటను ఆశించిన తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని డీఆర్‌సీ ఏడీఏ రాజశేఖర్ రైతులకు సూచించారు. మండలంలోని పూడిచెర్ల, హుసేనాపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పత్తిపంటను పరిశీలించి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో మధుమతి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో సత్ఫలితాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కంది, సజ్జ, మొక్కజొన్న, ఆముదం, మినుము, పెసలు, కూరగాయల పంటలను ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తే సత్ఫలితాలు వస్తాయని ప్రకృతి వ్యవసాయ డీపీఎం ఎ.మాధురి రైతులకు సూచించారు. కర్నూలు రూరల్ మండలం దిన్నెదేవరపాడులో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపట్టిన పంటల సాగును బుధవారం ఆమె పరిశీలించారు. విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. డీఎల్ఎంపీ లక్ష్మయ్య, వైపీ లావణ్య, ఎన్ఎఫ్ఏ మల్లికార్జున, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ డీపీఎం మాధురి

తెదేపా నాయకుడికి సోమిశెట్టి పరామర్శ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెదేపా కర్నూలు పార్లమెంటు విభిన్న ప్రతిభావంతుల కమిటీ ప్రధాన కార్యదర్శి మక్బూల్‌ను కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు బుధవారం పరామర్శించారు. వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరక్టర్ పి.రవికుమార్, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కమిటీ ప్రధాన కార్యదర్శి కురువ ఎల్లప్ప పాల్గొన్నారు.

ఆగస్టు 3న బహుజన ప్రజాప్రతినిధుల సన్మాన సభ

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఆగస్టు 3వ తేదీన అనంతపురంలో జరిగే బహుజన ప్రజాప్రతినిధుల సన్మాన సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కుల సంఘాలు, మహిళా సంఘాల సభ్యులు హాజరై విజయవంతం చేయాలని బీసీ జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఐక్య వేదిక అధ్యక్షుడు శేషఫణి కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను గురువారం బి.క్యాంపులోని పులె భవనంలో రిజర్వేషన్ల సమితి ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు శంకర్‌గౌడ్, వేంపేట రాంబాబు, పెరుగు శివకృష్ణయాదవ్, పీజీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న సంఘాల నాయకులు

AVYA'S LOTUS FARMS
PEACE FOR NOW AND FOREVER
గురుపౌర్ణమి శుభాకాంక్షలు
KASHAPURAM, NEAR BINGIDODDI JUNCTION, VELDURTHI MANDAL, KURNOOL DIST.
SPECIAL OFFER
యోగ/ధ్యానం & ప్రశాంతత కోసం నిర్మాణమవుతున్న "అవ్య లోటస్ ఫార్మ్" నందు ప్రత్యేక తగ్గింపు ధరలో ప్లాట్స్ అమ్మకానికి ఉన్నాయి. సంప్రదించగలరు.
+91 99120 55552 +91 99120 55553

సర్వజన.. సాయం శూన్యమేనా

• రోగులను పట్టించుకోని వార్డుబాయ్స్
• పరీక్షలు చేయించేందుకు సహాయకుల అవస్థలు

కర్నూలు నగరానికి చెందిన రాముడు ప్రమాదంలో గాయపడ్డారు. మంగళవారం ఆయన్ను ఆర్థోపెడిక్ వార్డులో చేర్పించారు. బుధవారం రౌండ్స్‌కు వచ్చిన వైద్యులు అతన్ని పరీక్షించి సీటీ స్కానింగ్‌కు రాసిచ్చారు. వార్డులో బాయ్స్ లేకపోవడంతో తల్లిదండ్రులే అతన్ని సీటీ స్కానింగ్ విభాగానికి స్ట్రెచర్‌పై తీసుకెళ్లాల్సి వచ్చింది.

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాలకు చికిత్స కోసం వచ్చే వారికి అవస్థలు తప్పడం లేదు. దివ్యాంగులు, వృద్ధులు, ప్రమాదాల్లో గాయపడి నడవలేని స్థితిలో ఉన్న వారు వస్తే.. ఇక్కడ సాయం అందించే వారు కరవయ్యారు. వందమందికి పైగా వార్డుబాయ్స్ ఉన్నాసరే రోగులకు సేవలు అందించడం లేదు. అసలు వారెక్కడున్నారో తెలియని పరిస్థితి. దీంతో రోగులతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు, సహాయకులే వారిని పరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్‌కు తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

వైద్యశాల : సర్వజన ఆసుపత్రి, కర్నూలు
రోజూ ఓపీ : 3 వేల మంది
ఐపీ : 1200- 1500 మంది
పనిచేస్తున్న వార్డుబాయ్స్ : 110 మంది

వేలిముద్ర వేసి వెళ్లిపోతారంతే..

ఆసుపత్రిలో 100 నుంచి 110 మంది వరకు వార్డుబాయ్స్ ఉన్నారు. వీరంతా ఎక్కడ పనిచేస్తున్నారో తెలియదు. చాలామంది లీడర్లమని చెప్పుకొని వేలిముద్ర వేసి వెళ్లిపోతున్నారు. విధులు ఎగ్గొటి ఆసుపత్రిలో పిచ్చిపాటి కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారు. మధ్యాహ్నమైతే ఇంటికి వెళ్లిపోతున్నారు. కొందరు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. వారు కూడా రోగులను పట్టించుకోవడం లేదు. వీరేం చేస్తున్నారని పర్యవేక్షించే అధికారులు కరవయ్యారు. ఇప్పటికైనా వార్డుబాయ్స్ సక్రమంగా విధులు నిర్వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టాలని రోగుల సహాయకులు కోరుతున్నారు.

లంచమిస్తేనే సేవలు

సర్వజన ఆసుపత్రికి వైద్యం కోసం ప్రమాదాల్లో గాయపడిన వారు, వృద్ధులు, కాలు, చేయి పడిపోయిన వారు, అపస్మారక స్థితిలో ఉన్నవారిని తీసుకొస్తుంటారు. వైద్యులు వారికి వివిధ పరీక్షలు రాసిస్తారు. ఆయా పరీక్షలు చేసే కేంద్రాలు వార్డులకు దూరంగా ఉంటాయి. వార్డులో వార్డు బాయ్స్ అందుబాటులో ఉండరు. స్ట్రెచర్ బాయ్స్ కనిపించరు. దీంతో రోగులను పరీక్షలకు తీసుకెళ్లడం కష్టంగా మారింది. సహాయకులు లేని వారిని స్ట్రెచర్‌పై తీసుకెళ్లేందుకు అక్కడ పనిచేసే స్వీపర్లను సాయం కోరితే రూ.100 నుంచి రూ.200 అడుగుతున్నారు. రోగులను తీసుకెళ్లేందుకు స్ట్రెచర్ సిబ్బంది ఉన్నా అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో అవస్థలు తప్పడం లేదు.

రహదారి ప్రమాదంలో చోదకుడి దుర్మరణం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని నన్నూరు సమీపంలో జాతీయ రహదారిపై విద్యుత్తు ఉపకేంద్రం ఎదురుగా బుధవారం జరిగిన రహదారి ప్రమాదంలో గజ్జలకొండ వేణు (45) మృతి చెందినట్లు ఎస్సై సునీల్‌కుమార్ తెలిపారు. కడప నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న మినీ లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడిందన్నారు. ప్రమాదంలో నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నందికుంట గ్రామానికి చెందిన డ్రైవర్ గజ్జలకొండ వేణు అక్కడికక్కడే మృతి చెందారని వివరించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో మూసి ఉన్న శ్రీసాయిరోహిత్ ఫర్నీచర్ దుకాణం షట్టర్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి (50) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అతను అనారోగ్యంతో మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వివరాలు తెలియలేదని నాలుగో పట్టణ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నాటుసారా స్థావరాలపై దాడి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : మద్య నిషేధ, కర్నూలు ఆబ్కారీ స్టేషన్ అధికారులు బుధవారం నాటుసారా స్థావరాలపై దాడులు చేశారు. గుడుంబాయి తండా పరిధిలో బట్టీలను ధ్వంసం చేసి బెల్లం ఊట, నాటుసారా పారబోశారు. వెంకటేష్‌నాయక్‌పై కేసు నమోదు చేశారు. ఉప్పలపాడుకు చెందిన దొమ్మర లక్ష్మీదేవిని అరెస్టు చేసి 12 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చంద్రహాస్ తెలిపారు. డీటీఎఫ్ సీఐ రాజేంద్రప్రసాద్, ఎస్సైలు నవీన్‌బాబు, మధుసూదన్‌రెడ్డి, ఇంద్రకిరణ్‌తేజ పాల్గొన్నారు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
TATA POWER SOLAROOF
Rs.78,000/- ప్రభుత్వ సబ్సిడీ అందుబాటులో ఉంది. తక్కువ ధర EMI తో
Keerthi
కర్నూలు, నంద్యాల జిల్లాలకు TATA POWER SOLAROOF కు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీ వారు మాత్రమే
POWER YOUR HOME WITH THE SUN
TATA Power SolarRooftop
India's #1 Solar Rooftop Brand – Now Closer to You!
Up to ₹78,000 Govt. Subsidy
Lower Electricity Bills – Lifetime Savings
25+ Years Warranty on Solar Panels
Durable, Safe, and High-Efficiency Systems
Net Metering as per DISCOM Rules
Clean Energy, Clean Future
Subsidy Benefits:
1 kW – ₹30,000
2 kW – ₹60,000
3 kW & Above – ₹78,000
Union Bank of India
Canara Bank
SBI
Switch to Solar. Power Your Life.
TATA Power SolarRooftop – Trusted by Millions.
KEERTHI SOLAR POWER AGENCIES
Head Office: Vegetable Market Godown No.4, Near RTC Bus-Stand, Kurnool, A.P.
Cell: 81062 20228, 81062 23228, 94401 55473.

నిధులు నాకేసీ.. నాణ్యత వదిలేసి

• దారి తప్పిన రూ.16.75 కోట్ల పనులు

పరిశీలన

నంద్యాల మండలం పెద్దకొట్టాల నుంచి పొన్నాపురం వరకు కేసీ ప్రధాన కాల్వ కట్టపై మట్టి వేశారు. ఇందుకు రూ.7.33 లక్షలు వెచ్చించారు. రోలింగ్ చేయలేదు. గట్టి వర్షం కురిస్తే మట్టి కాల్వలోకి జారిపోయే ప్రమాదం ఉంది.

కడప-కర్నూలు కాల్వ.. ఉమ్మడి జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీరందిస్తుంది.. గత ఐదేళ్లుగా దీని నిర్వహణ చేపట్టలేదు.. వైకాపా చిల్లిగవ్వ విదల్చలేదు.. కాల్వ నిర్వహణపై 'కూటమి' ప్రభుత్వం దృష్టి సారించింది.. ఓఅండ్‌ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) కింద రూ.16.75 కోట్లు మంజూరు చేశారు. కాల్వ మూడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది.. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలోని 37 పనులకు రూ.3.17 కోట్లు, నంద్యాలలో 96 పనులకు రూ.7.67, వైఎస్సార్ కడపకు రూ.5.89 కోట్లు విడుదల చేశారు. పనులన్నీ సాగునీటి సంఘాలకు అప్పగించారు. పర్యవేక్షణ కొరవడింది.. త్వరలో కాల్వకు నీటిని విడుదల చేయనున్నారు. హడావుడిగా పనులు చేస్తున్నారు. పొదల తొలగింపు (జంగిల్ క్లియరెన్స్) పనుల్లో నిర్లక్ష్యం కనిపిస్తోంది.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

పేరు ఒకరు.. చేస్తోంది మరొకరు

పనులన్నీ సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దస్త్రంలో నమోదు చేస్తున్నారు.. చేస్తుంది మాత్రం గ్రామస్థాయి నేతలు. కొన్ని మండలాల్లో నేతలు పెత్తనం చేసి గంపగుత్తగా తీసుకొన్నారు. కమిషన్ పద్ధతిలో చేస్తున్నారు. ప్రత్యేకించి బండిఆత్మకూరు, గడివేముల, ఉయ్యాలవాడ, నంద్యాల, శిరివెళ్ల, చాగలమర్రి, కోడుమూరు ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది.

నియోజకవర్గం	పనులు	మొత్తం(రూ.కోట్లలో)
నందికొట్కూరు	20	1,65,22,000
శ్రీశైలం	15	1,49,60,000
పాణ్యం	10	0.79,55,000
నంద్యాల	25	1,82,39,000
బనగానపల్లి	6	0.49,16,000
ఆళ్లగడ్డ	20	1,41,42,000
కోడుమూరు	15	1,28,98,000

మట్టికొట్టారు

- ఓఅండ్‌ఎం పనుల్లో నాణ్యత ఎక్కడా కనిపించడం లేదు. బండిఆత్మకూరు మండలం భోజనం-పరమటూరు గ్రామాల మధ్య కెనాల్ మీద సుమారు 2 కి.మీ. మేర రూ.9 లక్షలతో చేస్తున్న పనులు నాసిరకంగా ఉన్నాయి.
- గడివేముల మండలం పెసరవాయి సమీపంలో జరిగిన కాల్వ పనుల్లో నాణ్యత తేలిపోయింది. ఇక్కడ గ్రావెల్ స్థానంలో సుద్ద మన్ను వినియోగిస్తున్నారు.
- నూనెపల్లె సప్లయ్ ఛానల్ నుంచి తెల్లపురి వరకు రూ.7.32 లక్షలు, బిల్లాలపురం ప్రధాన ఛానల్‌ను రూ.7.36 లక్షలు వెచ్చించి పటిష్ఠం చేయాలని నిర్ణయించారు. ఇందుకు వినియోగిస్తున్న గ్రావెల్ ఏమాత్రం నాణ్యతగా లేదు.
- శిరివెళ్ల, ఉయ్యాలవాడ, నంద్యాల, బనగానపల్లి, గోస్పాడు, చాగలమర్రి మండలాల్లో కట్టపై రోలింగ్ చేయడం లేదు.
- కందకాలు తవ్వి మట్టితో గ్రావెల్ పనులు జరగాల్సి ఉండగా ఎక్కడా ఆవిధంగా చేపట్టలేదు.

పొదల మాటున అక్రమాలు

కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం, నంద్యాల, బనగానపల్లి, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల్లోని కేసీ కాల్వలో జంగిల్ క్లియరెన్స్‌కు నిధులు కేటాయించారు. ఓఅండ్‌ఎం నిధుల్లో 10 శాతం అంటే రూ.కోటి నిధులు మంజూరు చేశారు. పనులన్నీ పైపైనే సాగాయి. పిల్ల కాల్వ జోలికి వెళ్లడం లేదు. ఇసుక మేటలు తొలగించడం లేదు.

ఈ నెల 14న అప్రెంటిస్‌షిప్ మేళా

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 14వ తేదీన పీఎం నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రసాదరెడ్డి తెలిపారు. ఐటీఐ పాసైన అభ్యర్థులందరూ ఈ మేళాకు హాజరుకావచ్చన్నారు. అభ్యర్థులు సంబంధిత నిజ ధ్రువీకరణ పత్రాలతో పాటు జిరాక్స్ కాపీలను తీసుకురావాలన్నారు.

అగ్రి ల్యాబ్‌ల కుదింపు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ ప్రయోగశాల (ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్)ల మెరుగుపై 'కూటమి' ప్రభుత్వం దృష్టి సారించింది. వీటి నిర్మాణానికి తెదేపా హయాంలో ఒక్కోదానికి రూ.55 లక్షలు, పరికరాలకు రూ.30 లక్షలు మంజూరు చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత చిల్లి గవ్వ కూడా విదల్చలేదు. బిల్లుల కోసం గుత్తేదారుడు మూడేళ్లుగా నిరీక్షించారు. 'కూటమి' ప్రభుత్వం వచ్చాక పెండింగ్ బిల్లులు చెల్లించారు. పరికరాలకు రూ.30 లక్షలు విడుదల చేసింది. హేతుబద్ధీకరణపై దృష్టి పెట్టారు. ఉమ్మడి జిల్లాలో మంత్రాలయం, గూడూరు, ఆదోని, పత్తికొండ, నందికొట్కూరు, ఆత్మకూరు, పాణ్యం, నంద్యాల, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, డోన్ పట్టణాల్లో వీటిని ఏర్పాటు చేశారు. నందికొట్కూరు, ఆత్మకూరు, పాణ్యం, ఆదోని, మంత్రాలయంలో ఉన్న వాటిని ఎత్తేయాలని నిర్ణయించారు. పరికరాలను జిల్లా కేంద్రాలకు తరలించాలని ఆదేశాలొచ్చాయి.

అమ్మానాన్నలకు ఆహ్వానం

• నేడు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే

నామవరం పొన్నాపురం పాఠశాలలో సిద్ధంగా మొక్కలు

ప్రభుత్వ పాఠశాలల్లో సందడి నెలకొనేలా చేసేందుకు, విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థులకు చదువు, క్రమశిక్షణతోపాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం అవసరమని భావించి ఈ నెల 10న మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పీటీఎం 2.0) నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకొని, పరిష్కరించి పాఠశాలలను అభివృద్ధి చేయడంతోపాటు తల్లిదండ్రులను భాగస్వాములను చేయనున్నారు.

-న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం, విద్య

తల్లిపేరుతో మొక్క

పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు నర్సరీల నుంచి మొక్కలు తీసుకొచ్చారు. ప్రతి విద్యార్థితో తల్లి పేరుతో మొక్క నాటిస్తారు. దీనిపై గ్రీన్ పాస్‌పోర్ట్ జారీ చేయనున్నారు. ప్రతి మూడు నెలలకోసారి మొక్కను పరిశీలించి విద్యార్థులకు పాయింట్లు కేటాయిస్తారు. ప్రతి మొక్కకు క్యూఆర్ కోడ్ కేటాయించి, నాటిన మొక్కతో విద్యార్థి స్వీయ చిత్రం తీసుకోవాలి. పాఠశాలల ప్రగతిని సమావేశంలో వివరిస్తారు. డ్రీమ్ వాల్ ఏర్పాటు చేసి విద్యార్థుల లక్ష్యాలను రాయిస్తారు. విద్యాసంస్థల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బృంద చిత్రాలు తీసుకోవడానికి ఫొటో స్పాట్స్ ఏర్పాటు చేశారు.

అభిప్రాయ వ్యక్తీకరణ వేదిక

ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరుగుతుంది. మధ్యాహ్న భోజనం, విద్యార్థి మిత్ర కిట్లు, తరగతుల నిర్వహణ, హాజరు, పిల్లల నమోదు, అభ్యసన సామర్థ్యాలు తదితర అంశాలపై చర్చ ఉంటుంది. పిల్లల నడవడిక, ప్రతిభపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభిప్రాయాలు పంచుకుంటారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేస్తారు. పాఠశాలల పరిధిలోని తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలు ఇలా అందరినీ భాగస్వామ్యం చేయనున్నారు.

పాఠశాలలు	సంఖ్య	విద్యార్థులు
ప్రభుత్వ	1400	1,31,971
ఎయిడెడ్ పాఠశాలలు	48	5,639
ప్రైవేటు పాఠశాలలు	559	1,46,071
పంపిణీ చేయనున్న మొక్కలు	1,79,295	---
కేటాయించిన నిధులు : రూ. 14,07,466		

పుచ్చకాయపై అమ్మవారి రూపం

పలు రకాల ఫలాలతో శివలింగాకృతులు

శాకంబరి.. నమోస్తుతే

అష్టాదశ శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైలంలో భ్రమరాంబాదేవి ఆలయం శాకంబరి ఉత్సవాలకు ముస్తాబైంది. ఆషాఢ మాసం పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారి మూలమూర్తిని, ఉత్సవమూర్తిని కూరగాయలు, ఆకు కూరలు, పండ్లతో అలంకరించారు. శాకంబరి ఉత్సవ అలంకారానికి 35 రకాల కూరగాయలు, ఆకుకూరలు తెప్పించారు. అలంకరణకు మూడు వేల కిలోల కూరగాయలు తెప్పించారు. 3వేల నిమ్మకాయలను దండలు సిద్ధం చేశారు.

– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

జలదృశ్యానికి మసక

• కొనసాగుతున్న శ్రీశైల జలాశయం నీటి విడుదల

• అసౌకర్యాలతో పర్యాటకులకు ఇబ్బంది

ఈనాడు, నంద్యాల: శ్రీశైల జలాశయం నిండు కుండలా మారింది.. దట్టమైన నల్లమలలో 'జల' దృశ్యాలు తిలకించేందుకు పర్యాటకులు తరలొస్తున్నారు.. నిత్యం సుమారు 30వేల మంది వస్తుంటారని అంచనా.. అక్కడ నెలకొన్న అసౌకర్యాలు ఇబ్బందికరంగా మారాయి.

'జల' అందాలకు అడ్డుగా ముళ్లపొదలు

- శ్రీశైలం డ్యాంకు ఆనుకుని ఉన్న ఘాట్‌రోడ్ పక్కన ఆయా వ్యూపాయింట్ల దగ్గర కొందరు అడ్డగోలుగా దుకాణాలు నిర్మించారు. దాంతో సందర్శకులు డ్యాంను చూడడానికి వీల్లేకుండాపోతుంది.
- డ్యాంను చూడడానికి కార్లలో వచ్చేవారు వ్యూపాయింట్ల దగ్గరే ఆపేస్తున్నారు. ఆ వాహనాలు సందర్శకులు తిలకించడానికి అడ్డంకిగా మారుతున్నాయి.
- ఘాట్‌రోడ్డులో రక్షణగోడలు కొన్నిచోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. ఏమాత్రం చూడకుండా అక్కడ అడుగువేసినా డ్యాం ముందున్న కాలువలో పడి కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.

వెళ్లాలంటే నరకయాతన

శ్రీశైలం నుంచి డ్యాంకు వెళ్లడానికి బస్సులు అందుబాటులో లేవు. ఫలితంగా వారు ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. సొంత వాహనాల్లో వస్తున్న సందర్శకులకు తగిన పార్కింగ్ సదుపాయం లేదు. జలవనరులశాఖ, పర్యాటకశాఖ, విద్యుత్తుశాఖ, జెన్‌కో, అటవీశాఖ, ఏపీఎస్‌ఆర్టీసీల మధ్య సమన్వయం నెలకొంటేనే సౌకర్యాలు లభించి శ్రీశైలం డ్యాంకు వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత పెరగడానికి అవకాశముంటుంది.

ఆహ్లాదకర కరవు...

- ఘాట్ రోడ్డు రక్షణ గోడల పక్కనే పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగిపోయాయి. ఇక్కడ సుందరీకరణ విషయంలో డ్యాం అధికారులు, జలవనరులశాఖ పర్యాటకశాఖ అధికారులు ఎవరికి వారు చేతులెత్తేస్తున్నారు.
- కర్ణాటకలోని కొన్ని డ్యాంలకు ఆనుకునే అత్యంత సుందరమైన ఉద్యానవనాలు అభివృద్ధి చేస్తుండడంతో వేలాది మంది సందర్శకులు పోటెత్తుతున్నారు. ఏపీ అధికారులు మాత్రం కనీసం శ్రీశైలానికి వచ్చే భక్తులను కూడా కేవలం 15కి.మీ.ల దూరంలో ఉన్న డ్యాం దగ్గరికి ఆకర్షించలేకపోతున్నారు.

ఆక్రమణలు..దుర్గంధం

- డ్యాంకు అత్యంత సమీపంలో ఉన్న లింగాలగట్టు ప్రాంతం దగ్గర రహదారికి ఇరువైపులా వందల సంఖ్యలో ఆక్రమణలున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. డ్యాం కాల్వలో కొట్టుకొచ్చే చేపలను లింగాలగట్టు ప్రాంతంలో పెద్దఎత్తున విక్రయిస్తుంటారు. చేపల కూర వండి ఇక్కడ విక్రయాలు సాగిస్తుంటారు. ఆయా చేపల వ్యర్థాలన్నీ రహదారి పక్కనే పడేస్తుండడంతో దుర్గంధం వ్యాపిస్తోంది.

పేదల కాలనీ.. పెద్దల భవంతి

మూడు ప్లాట్లు కలిపి భవన నిర్మాణం

ఈనాడు డిజిటల్, నంద్యాల, నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తామని గత వైకాపా ప్రభుత్వం ఆర్భాటం చేసింది.. జగనన్న కాలనీల పేరిట అందినకాడికి దోచుకొన్నారు. ఇళ్ల పట్టాలు అనర్హులకు కట్టబెట్టారు. వైకాపా సానుభూతిపరులకు ఇచ్చేశారు. కానాల జగనన్న కాలనీల్లోని లేఅవుట్లల్లో 1- 96, 2- 146 ప్లాట్లు ఉన్నాయి. నంద్యాల-కోవెలకుంట్ల రహదారి పక్కనే ఉండటం, చుట్టూ ప్రైవేటు, గ్రేటర్ కమ్యూనిటీ వెంచర్లు ఉండటంతో అందరి చూపు ఆ లేఅవుట్లలోని ప్లాట్లపై పడింది. లేఅవుట్-2లో రాజకీయ నాయకులు తమ బినామీలకు పట్టాలు ఇచ్చేశారు. 50 ప్లాట్ల వరకు అమ్మేసుకొన్నారు. 'కూటమి' ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

వెలుస్తున్న భవనాలు

ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుంటే రద్దు చేస్తారనే అభిప్రాయంతో చకచకా నిర్మాణాలు చేపడుతున్నారు. లేఅవుట్-1, 2, లలో భవంతులు వెలుస్తున్నాయి. గ్రామానికి చెందిన వైద్యుడు మూడు ప్లాట్లను కొనుగోలు చేసి పెద్ద భవన నిర్మాణం చేపడుతున్నారు. ఓ మండల స్థాయి ప్రజాప్రతినిధి తమ బంధువు పేరుతో పట్టా తీసుకుని పక్కనే ఉన్న మరో ప్లాటును కొనుగోలు చేసి రెండు కలిపి ఒకే భవనంగా నిర్మిస్తున్నారు. మరో గ్రామ ప్రజాప్రతినిధి రెండు పట్టాలను కలిపి గృహరుణం పొందకుండా నిర్మాణం చేపట్టారు. "జగనన్న కాలనీల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు మా దృష్టికి వచ్చింది. సంబంధిత అధికారుల వివరణ కోరడంతోపాటు విచారణకు ఆదేశించాం. వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు' తహసీల్దార్ సత్య శ్రీనివాసులు తెలిపారు.

యూరియా బారులు

యూరియా కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. గడివేముల ప్రాథమిక సహకార సంఘానికి బుధవారం 4 లారీల యూరియా రావడంతో అధికసంఖ్యలో రైతులు తరలివచ్చారు. పంపిణీకి ఇబ్బందులు తలెత్తడంతో సిబ్బంది పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల బందోబస్తు మధ్య పంపిణీ చేశారు. పాసు పుస్తకం ఉన్న రైతుకు 5 బస్తాల చొప్పున పంపిణీ చేసినట్లు కార్యదర్శి ఆదినారాయణ తెలిపారు. 46 టన్నుల యూరియాను రైతులకు అందించినట్లు చెప్పారు. – న్యూస్‌టుడే, గడివేముల

నిర్దేశిత లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలి

సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు విశేష కృషి చేయాలని కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ హాల్‌లో బుధవారం స్వర్ణాంధ్ర-2047 నియోజకవర్గాల యాక్షన్ ప్లాన్, పీ4 మార్గదర్శి-బంగారు కుటుంబం, మోడల్ సర్వే తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు మోడల్ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పీ4 మార్గదర్శకుల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు ఆయా ప్రాంతాల్లో సంపద ఎలా సృష్టించాలనే అంశాలపై వివరించారు. సీపీవో వేణుగోపాల్, ఆర్డీవో విశ్వనాథ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

KIA కావలెను

M.G. Brothers Pvt. Ltd.,

(కియా షోరూమ్) నంద్యాల, కర్నూలులో దిగువ తెలిపిన వివిధ పొజిషన్ల కొరకు కనీసం డిగ్రీ అర్హత కలిగి ఆటో మొబైల్ రంగంలో అనుభవం ఉన్నవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

● సేల్స్ మేనేజర్ ● టీమ్ లీడర్ ● క్యాషియర్ ● సేల్స్ కన్సల్టెంట్స్ ● టెలీ కాలర్స్ ● అడ్మిన్ ● CRM - Sales & Service (కర్నూలు & అనంతపురం). ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును.

సంప్రదించండి: 8333929186

భూ దస్త్రాల తారుమారుపై పోలీసుల విచారణ

• గతంలో పనిచేసిన ఓ రెవెన్యూ అధికారి పాత్రపై అనుమానాలు

• పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు ఆరోపణలు

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలో భూ దస్త్రాల తారుమారుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. డోన్‌తో పాటు, సమీప గ్రామాల్లోని భూములకు సంబంధించిన ఆన్‌లైన్ రికార్డుల్లో పెద్దఎత్తున మార్పులు చేసి ఇతరుల పేర్లు ఎక్కించినట్లు పోలీసులకు కొందరు బాధితులు ఫిర్యాదు చేశారు. డోన్‌లోని ఓ పాఠశాల వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని (ఓ కార్యాలయానికి కేటాయించిన) గతంలో ఓ వ్యక్తి పేరిట ఆన్‌లైన్‌లో ఎక్కించినట్లు సమాచారం. నాలుగెకరాలకు పైగా ఉన్న ఈ భూమిని ఆన్‌లైన్‌లో మార్పు చేయటంతో ఓ వ్యక్తి డోన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అటు ఈ ఫిర్యాదు జిల్లా ఎస్పీకి కూడా పంపినట్లు సమాచారం. ఇవే కాకుండా డోన్ సమీప గ్రామాల్లోని కొందరు రైతుల భూములను ఆన్‌లైన్‌లో మార్చి ఇతరుల పేరిట మార్చినట్లు ఫిర్యాదులు అందాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ రెవెన్యూ అధికారి పెద్దఎత్తున ఆన్‌లైన్‌లో రికార్డులు మార్చినట్లు ఆధారాలు ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన భూ దోపిడీపైనే ప్రజల్లో చర్చ నడుస్తోంది. అప్పటి అధికారి అడ్డంగా రికార్డులు మార్చేయటంపై మరింత లోతుగా విచారణ సాగిస్తున్నారు. ఈ ఆన్‌లైన్ రికార్డుల మార్పులతో రూ.కోట్లలో నగదు చేతులు మారినట్లు సమాచారం. దీంతో ఈ భూతతంగంపై పోలీసులు లోతుగా, దీని వెనుక ఎవరెవరున్నారు, ఎలా మార్పులు చేశారు, సదరు అధికారి ఎందుకు ఇలా మార్చారు అనే విషయాలపై విచారణ కొనసాగిస్తున్నారు. బాధితులు నేరుగా పోలీసులను సంప్రదించి అధికారికంగా ఫిర్యాదు చేయడంతో పూర్తిస్థాయిలో దస్త్రాల మాయంపై పోలీసులు దృష్టి సారించి విచారణ సాగిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

అన్నదాతకు ఇనాం

• సుఖీభవ పథకానికి ఎంపిక

ప్రభుత్వ భూములు, డీకేటీ, ఎసైన్డ్, ఇనామ్ భూములు సాగుచేస్తున్న వారికీ అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.. దీంతో ఉమ్మడి జిల్లాలో మరో లక్ష మందికి సాయం అందనుంది. కర్నూలు జిల్లాలో 2,55,265, నంద్యాలలో 2,85,297 మందికి ఈ పథకం వర్తింపజేస్తున్నట్లు రైతు సేవా కేంద్రాలకు జాబితాలను పంపారు. తమ పేర్లు లేవని సన్న, చిన్నకారు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై స్పందించిన ప్రభుత్వం అర్హుల జాబితాను పునః పరిశీలించి మరో జాబితాను విడుదల చేసింది. మొన్నటి వరకు అన్నదాత సుఖీభవ స్టేటస్‌లో రైతుల ఆధార్ నంబరు నమోదు చేస్తే ప్రభుత్వ భూములు, డీకేటీ, అసైన్డ్, ఇనాం భూములను సాగు చేసుకుంటున్న రైతుల పేర్లు కనిపించేవి కాదు. నో డేటా ఫౌండ్ రికార్డ్స్ అని చూపించేది. ప్రస్తుతం ఆన్‌లైన్ వెబ్‌ల్యాండ్‌లో ఆయా రైతుల పేర్లు కనిపిస్తున్నాయి.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు

- పథకానికి అర్హులో కాదో తెలుసుకునే విధానాన్ని వ్యవసాయశాఖ ఇప్పటికే అన్నదాత సుఖీభవ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. తాజాగా మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనే ఈ వివరాలు తెలుసుకునే వీలు కల్పించింది.
- వాట్సప్‌లో మనమిత్ర (95523 00009) నంబరుకు హాయ్ అని సందేశం పంపిస్తే సేవను ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. అన్నదాత సుఖీభవపై క్లిక్ చేసి ఆధార్ నంబరు నమోదు చేసుకోవాలి. వెంటనే లబ్ధిదారు పేరు, తండ్రి పేరు, గ్రామం, మండలం, జిల్లా తదితర వివరాలు వస్తాయి. అందులోనే అర్హులా.. అనర్హులా.. అనే వివరాలు స్పష్టంగా కనిపిస్తాయి. అనర్హులైతే అందుకు కారణం ఉంటుంది. ఈ కేవైసీ పూర్తయిందో లేదో కూడా తెలుస్తుంది.

జాబితాలో పేరు లేకుంటే

- లబ్ధిదారుల జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. అర్హుల జాబితాలో పేరు లేకపోతే ఈనెల 13వ తేదీలోగా రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.
- కొందరు పేర్ల దగ్గర రిమార్క్స్ కాలంలో ప్రభుత్వ భూమి అని నమోదైంది. అలాంటి రైతులు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హుల జాబితాలో నమోదు చేయనున్నట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

A.B.R. COLLEGE OF EDUCATION (D.Ed)

Chinairlapadu(v), Kanigiri, Prakasam Dist-523254.

D.El.Ed Admissions - 2025

English Medium - 100 Seats

Telugu Medium - 50 Seats

Management Quota : 30 Seats (For APDEECET-2025 Qualified Candidates Only)

AP DEECET-2025 కౌన్సిలింగ్‌లో మా కాలేజిని ఎంపిక చేసుకోండి

Cell: 8374830020, 9848448318

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయొద్దు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే విడనాడాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం డోన్ బ్రాంచి అధ్యక్షుడు ఎస్.రహంతుల్లా డిమాండు చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం డోన్ బ్రాంచి ప్రధాన కార్యదర్శి బి.దేవన్న అధ్యక్షతన ఆ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ఈ ఆలోచనను విరమించాలని డిమాండు చేశారు.

ధర్నా చేస్తున్న సంఘం నాయకులు

In Loving Memory of

Sri. Y.Thimmaiah Garu, B.E.

Retd. Executive Engineer, Irrigation Department

Director, K.M. Power Private Limited (1938-2021)

You Remain in our Heart and Soul Forever..

భావోద్వేగ నివాళి...

మీ చెరగని చిరునవ్వు, మీ దృఢ సంకల్పం, మీ ప్రేమా అనురాగాలు మా కర్తవ్య నిర్వహణలో ఆధారంగా నిలిచాయి. మీరు మమ్మల్ని వీడి నాలుగేళ్లయినా, మీ జ్ఞాపకాల సుగంధం మా మదిలో ఎప్పటికీ విరుస్తూనే ఉంది! శోకసంతప్త హృదయాలతో మా మనఃపూర్వక నివాళి.

Dr. Y.Radhika MD., DGO., Managing Director, Kurnool Heart & Multy Speciality Hospital

Dr. P.Chandra Sekhar MD., DM., Vice Chancellor, Dr. NTR Health University, Vijayawada.

Dr. Y.Vasudha & Dr. C.V.Rao

Prof. Suneetha Yadav & Mr. Srinivas Yadav

Dr. K.Hemanth Kumar & Dr. P.Sneha

Mr. Naveen & Dr. C.Pooja

Dr. C.Shreya, Dr. Hari Simha,

P.Sowkhya, Dr. C.S.Abhiram,

KRISHNA KOWSTHUBHA

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97628

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 13479

పేదరిక నిర్మూలనకు పెద్దపీట

ప్యాపిలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్‌తో కలిసి మండలంలోని ఏనుగుమర్రి, ప్యాపిలి, పోతుదొడ్డి, గుడిపాడు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ యాదవ్, టి.శ్రీనివాసులు, ఖాజాపీర్, మోపూరి రామకృష్ణ, అరిగెల శంకర్, కదిరప్ప, పుల్లారెడ్డి, నారాయణ, వెంకటరెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

(c) eenadu

వాగు కాదు.. రహదారే!

ఆళ్లగడ్డ మండలంలోని దొరకొట్కాల గ్రామంలోని రహదారి ఇది. మురుగు కాల్వలు లేకపోవడంతో వర్షం పడితే నీరు పారేందుకు మార్గం లేక రోడ్డు పైనే నిలిచిపోయి. రోడ్డు పూర్తిగా బురద నీటితో నిండటంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో దోమలు బెడదతో అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. అధికారులు నీరు పారేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

తూము ఎత్తి.. నీటిని వృథా చేసి

డోన్ మండలంలోని అబ్బిరెడ్డిపల్లె-వెంకటాపురం చెరువు కింద తూమును ఎత్తటంతో చెరువులో ఉన్న నీరంతా కాల్వ ద్వారా వృథాగా పోతోంది. ప్రస్తుతం చెరువు కింద ఎలాంటి పంటలు సాగు లేవు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తూమును ఎత్తుటంతో కాల్వ ద్వారా పెద్దఎత్తున నీరు వృథాగా పారుతోంది. గతంలో నెలల తరబడి నీటితో చెరువుకు నీటిని తరలించారు. చెరువులో ఉన్న నీటిని ఇలా వృథాగా వదిలేయటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్

శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబరు 7993485111 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఆపద సమయంలో ఈ సేవలు ఎలా ఉపయోగపడతాయో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలతో పాటు వాణిజ్య కేంద్రాలు, కార్యాలయాలు, బస్టాండు, రైల్వేస్టేషన్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 24 గంటలు పనిచేసే శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, వాట్సప్ నంబరును సేవ్ చేసుకోవాలన్నారు.

62 రోజుల పాటు చేపల వేట నిషేధం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా పరిధిలోని తుంగభద్ర నది, సుంకేసుల బ్యారేజీ, వాటి ఉప నదుల్లో 62 రోజుల పాటు చేపల వేట చేయరాదని జిల్లా మత్స్యశాఖ డీడీ డా.వి.వి.రంగనాథ్‌బాబు చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇది చేపల సంతనోత్పత్తి కాలం కావడంతో ఆగస్టు 31వ తేదీ వరకు వేట నిషేధమన్నారు. ఈ నిషేధ కాలంలో ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వేట సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాలికలు.. మైదానంలో రాణులు

◆ ఆదోని క్రీడాకారుల ప్రతిభ

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన ఇద్దరు బాలికలు.. క్రికెట్‌లో తమదైన శైలిలో రాణిస్తున్నారు. ఒకరు బౌలరుగా ప్రత్యర్థుల వికెట్లు పడగొడుతుండగా.. మరొకరు బ్యాటింగ్‌లో పరుగుల వర్షం కురిపిస్తోంది. ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో తమ ప్రతిభ చాటి శభాష్ అనిపించుకున్నారు. బౌలరు వై.మేఘనారెడ్డి, బ్యాట్స్‌ఉమెన్ కె.జ్యోత్స్న. క్రికెట్‌లో రాణిస్తున్న ఇద్దరు క్రీడాకారిణీలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

శిక్షణ ప్రత్యేకంగా

ఆదోని తాలుకా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ శిబిరంలో ఈ ఇద్దరు క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. కోచ్ బాలాజీరావు వద్ద క్రీడాకారిణులు శిక్షణ పొందుతున్నారు. రోజూ ఉదయం సాయంత్రం రెండు గంటల పాటు బ్యాటింగ్, బౌలింగ్ చేస్తూ.. మెలకువలు నేర్చుకుంటూ సాధన చేస్తున్నారు.

మే'ఘన కీర్తి సాధించాలని'..

ఆదోని పట్టణం తిరుమలనగర్‌లో నివాసం ఉంటున్న వ్యాపారి రామ్మోహన్‌రెడ్డి, శ్రీజ్యోతి దంపతుల కుమార్తె వై.మేఘనారెడ్డి క్రికెటర్‌గా రాణిస్తోంది. ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ క్యాంపులో శిక్షణ తీసుకుంటోంది. కోచ్ బాలాజీరావు వద్ద బౌలింగ్‌లో సాధన చేస్తూ.. మెలకువలు నేర్చుకుంటోంది. పేస్‌బౌలరుగా రాణిస్తూ తన పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను బెదరగొడుతోంది. ఇన్ స్వింగర్, ఔట్ స్వింగర్, యార్కర్ల బంతులు వేస్తూ ఆకట్టుకుంటోంది. నెల్లూరు జిల్లాలో గత నెల జరిగిన అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో అండర్-15 కర్నూలు జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటింది. గత ఏడాది సైతం జిల్లా జట్టు తరఫున ఆడి ప్రతిభ చాటింది. తన ప్రతిభతో త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రాబబుల్స్‌కు ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని.. అందుకు తగినట్లు సాధన చేస్తున్నానని చెబుతోంది క్రీడాకారిణి మేఘనారెడ్డి.

ఆటలో జ్యోత్స్న మెలకువలు

ఆదోని పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు విజయభాస్కర్, గాయత్రి దంపతుల కుమార్తె కె.జ్యోత్స్న తొమ్మిదో తరగతి చదువుతోంది. ఓ వైపు చదువుతూనే మరోవైపు క్రికెట్‌పై ఆసక్తితో రెండేళ్లుగా ఆదోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ శిబిరంలో సాధన చేస్తోంది. బ్యాటర్‌గా రాణిస్తోంది. కోచ్ బాలాజీరావు వద్ద బ్యాటింగ్‌లో మెలకువలు నేర్చుకుంటూ.. బ్యాటింగ్ ప్రతిభను మెరుగుపర్చుకుంటోంది. తన ప్రతిభతో కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికైంది. గత నెల నెల్లూరు జిల్లాలో జరిగిన అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలో పాల్గొంది. బరిలో దిగితే తన బ్యాట్‌తో బౌండరీలు కొడుతూ సత్తా చాటుతుంది. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకున్నానంటోంది క్రీడాకారిణి జ్యోత్స్న.

తల్లికి తప్పని కడుపు కోత

☛ ప్రైవేట్ ఆసుపత్రుల్లో పెరుగుతున్న సిజేరియన్లు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: మాతృమూర్తులకు కడుపు కోత తప్పడం లేదు. సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గుతోంది. అడుగడుగునా సిజేరియన్లే. అవసరం ఉన్నా.. లేకపోయినా కత్తి గాట్లు పడుతున్నాయి. కొంత మంది వైద్యులు అవసరం లేకపోయినా డబ్బుల కోసం సిజేరియన్లు చేస్తున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నంద్యాల జిల్లాలో ఎక్కువగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్లు చేస్తుండటం గమనార్హం.

నంద్యాల జిల్లాలో గత రెండేళ్ల వివరాలు

	ఆసుపత్రులు	సిజేరియన్లు	సాధారణ ప్రసవాలు
2023-24లో..	ప్రైవేట్	7367	6279
	ప్రభుత్వ	3693	6118
2024-25లో..	ప్రైవేట్	6226	5388
	ప్రభుత్వ	3476	5576

ప్రైవేట్ ఆసుపత్రుల్లోనే..

ప్రైవేట్ ఆసుపత్రుల్లోనే సిజేరియన్లు ఎక్కువ అవుతున్నాయి. చాలామందికి సహజ ప్రసవం కాదని చెబుతూ వైద్యులు ముందస్తుగా సిజేరియన్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2023-24లో 7367 సిజేరియన్లు జరిగితే సాధారణ ప్రసవాలు 6279 మాత్రమే జరిగాయి. 2024-25లో సిజేరియన్లు నవంబరుకే 6228 అయ్యాయి. అంటే సిజేరియన్ల సంఖ్య పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

నిపుణుల కొరత

ప్రభుత్వ వైద్యశాలల్లో శిశు, ప్రసూతి, మత్తు వైద్య నిపుణుల కొరత ఉంది. కొందరు సహజ ప్రసవంలో ఉండే రిస్కు తీసుకోలేక కేసులు రెఫర్ చేస్తున్నారు. చివరి నిమిషంలో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే సిజేరియన్ తప్పట్లేదు.

11న ఉద్యోగ మేళా

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 11న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పీ. దీప్తి బుధవారం తెలిపారు. ఓ ప్రైవేట్ సంస్థలో ఈ.కామర్స్ ఎగ్జిక్యూటివ్, ఫుడ్ టెక్నాలజీ, ప్యాకింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు చదివిన వారు, పదో తరగతి విద్యార్హత కలిగిన వారు అర్హులన్నారు. ఆటోమొబైల్ కంపెనీలో టెక్నీషియన్, రిగ్గర్స్ పోస్టులకు ఐటీఐ, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 30 ఏళ్లలోపు వారు అర్హులన్నారు.

చౌడేశ్వరి ఆలయానికి రూ.75 లక్షల ఆదాయం

నందవరం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారి చీరలకు సంబంధించిన హక్కు, లడ్డూ టెండరు, పులగం బియ్యానికి సంబంధించిన వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి చీరలకు సంబంధించిన వేలం పాటను గ్రామానికి చెందిన జంబులయ్య రూ.75.12 లక్షలతో వేలం దక్కించుకున్నారు. పులగం బియ్యం, లడ్డూ టెండరుకు సరైన పాటదారులు రాకపోవడంతో వేలం వాయిదా వేశారు.

వేలం పాటలో పాల్గొన్న అధికారులు, పాటదారులు

యాగంటి కోవెలలో హుండీ లెక్కింపు

యాగంటి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 110 రోజుల కాలానికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించగా రూ.20.90 లక్షల ఆదాయం వచ్చింది.

దిగువ కాల్వకు నీటి విడుదల నేడు

హాలహర్వి, న్యూస్‌టుడే: ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే వరప్రదాయిని తుంగభద్ర జలాశయం నుంచి గురువారం దిగువ కాల్వకు నీరు విడుదల చేయనున్నారు. దిగువ కాల్వకు కొన్ని చోట్ల పనులు జరుగుతుండటంతో వారం రోజులు ఆలస్యమైంది. నాలుగైదు రోజుల్లో సరిహద్దుకు చేరుకునే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయానికి ఎగువ నుంచి 53,080 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. నదికి 16 గేట్లు తెరవడంతో పాటు వివిధ కాల్వలకు 53,080 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సర్ డ్యాంలో 75.84 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇప్పటికే అన్నదాతలు వరి మడులు వేసుకున్నారు.

నిండు కుండలా తుంగభద్ర జలాశయం

చనిపోయిన వ్యక్తుల స్థలాలు కాజేసి

● వారి స్థానంలో వచ్చి రిజిస్ట్రేషన్ చేసిన ఘనులు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చనిపోయిన వ్యక్తుల స్థలాలను.. వారి స్థానంలో ఇతరులు వచ్చి రిజిస్ట్రేషన్ చేశారు. బాధితురాలు లీలావతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు. నిందితులను పట్టుకున్నారు. సీఐ తబ్రెజ్ తెలిపిన సమాచారం మేరకు.. సోదరులు కె.నారాయణ, కె.నాగరాజు ఐదు సెంట్ల స్థలం కొన్నారు. వారు కొన్నేళ్ల క్రితం చనిపోయారు. వారి కుటుంబీకులు తరచూ ఖాళీ ప్లాట్లను చూసుకుని వెళ్లేవారు. ఇటీవల వచ్చి చూడగా.. ఆ స్థలాలు కొన్నామంటూ రామగిడ్డయ్య, మద్దిలేటిలు చెప్పటంతో బాధితులు అవాక్కయ్యారు. వెంటనే నారాయణ భార్య లీలావతి ఎస్సై డీవైస్వామికి ఫిర్యాదు చేశారు. సీఐ ఆధ్వర్యంలో ఎస్సై విచారణ మొదలుపెట్టారు. చనిపోయిన కె.నారాయణ తండ్రి పేరు, రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన బోయ నారాయణ తండ్రి పేరు ఆధార్ కార్డుల్లో వేరుగా ఉండటంతో పోలీసులు ఆరా తీశారు. స్థిరాస్థి వ్యాపారులు సోమేష్, మధు, వర్కూరు గిడ్డయ్య, విష్ణులు ప్లాట్లను కాజేయాలనుకున్నారు. పెద్దనెలటూరుకు చెందిన నాగేష్ సాయంతో చనిపోయిన వ్యక్తుల స్థానాల్లో బోయనారాయణ, గుడేకల్‌కు చెందిన ఎం.నాగరాజులను తీసుకొచ్చి ప్లాటును రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందులో సబ్‌రిజిస్ట్రార్ సిబ్బంది కుమ్మక్కయ్యారు. ఆ ప్లాటును ఇతరులకు అమ్మి రూ.18లక్షలను పంచుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు సోమేష్, మధు, రామగిడ్డయ్య, బోయనారాయణ, నాగేష్, ఎం.నాగరాజు, విష్ణులపై కేసు నమోదు చేశారు. మరికొందరు ఉన్నట్లు చెప్పారు. ఎం.నాగరాజు, విష్ణులు పరారీలో ఉండగా మిగిలిన వారిని రిమాండుకు పంపుతున్నట్లు సీఐ వివరించారు.

నిందితులను చూపుతున్న సీఐ, ఎస్సై

స్థల వివాదంలో వైకాపా శ్రేణుల దాడి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఇంటి స్థలం విషయంలో వైకాపా కార్యకర్తలు దాడి చేసి గాయపర్చినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మాలపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన సర్వే నంబర్ 117లో 5.30 సెంట్ల స్థలం కటిక మదర్‌బీ, భర్త కటిక రజాక్ పేరుపై ఉంది. అందులో కొట్టం వేసుకొని 40 ఏళ్లుగా ఉంటున్నారు. బుధవారం మదర్ బీ, కుమారుడు అమీర్ స్థలం శుభ్రం చేస్తుండగా, గ్రామానికి చెందిన బోయ బల్లక్క వీరేశ్, బల్లక్క రాముడు, దుల్లయ్య, హనుమంతు అనే వైకాపా కార్యకర్తలు అక్కడికి వచ్చారు. స్థలం మాదని తమపై దాడిచేసి గాయపర్చారని మదర్ బీ, కుమారుడు అమీర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారు మూకుమ్మడిగా దాడి చేయడంతో తన కుమారుడు అమీర్ తలకు బలమైన గాయమైందని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.

గాయాలపాలైన అమీర్

మాన్యం అన్యాక్రాంతమైతే ఈవోలదే బాధ్యత

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : ఆలయాల భూములు ఆక్రమణకు గురైతే సంబంధిత ఈవోలే బాధ్యత వహించాల్సి ఉంటుందని దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ (ఆర్జేసీ) చంద్రశేఖర్ ఆజాద్ హెచ్చరించారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన నగర శివారులోని జగన్నాథ గట్టు రూపాల సంగమేశ్వర ఆలయ సమావేశ మందిరంలో కర్నూలు, అనంతపురం జిల్లాల ఈవోలతో సమావేశం నిర్వహించారు. గ్రూపు ఆలయాల ఈవోల వారీగా ఆలయాల మాన్యం భూములు, మార్కెట్ విలువ ప్రకారం వచ్చే ఆదాయం, ఆన్‌లైన్‌లో నమోదు, ఆక్రమణలపై సమీక్షించారు. మాన్యం భూముల పత్రాలు సంబంధిత ఆలయం పేరుతోనే ఉండాలని, ఇతరుల పేర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈమేరకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారుల సమన్వయంతో ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆలయ భూములను ఇతరులు ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఆలయాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కర్నూలు జోన్ ఉప కమిషనర్ గురుప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

డాక్టర్ సంజీవ్‌కుమార్‌కు బంగారు పతకం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు ఎంపీగా ఉన్న సమయంలో రెడ్‌క్రాస్ అభివృద్ధికి చేసిన కృషికి గాను మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ స్వర్ణ పతకం అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతుల మీదుగా సంజీవ్‌కుమార్ బంగారు పథకంతో పాటు గౌరవ సన్మానం అందుకొన్నారు.

ఖైదీల హక్కులను గౌరవించాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఉప కారాగారంలో రిమాండ్ ఖైదీల హక్కులను గౌరవించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆళ్లగడ్డ ఉప కారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రిమాండ్ ఖైదీలు ఆర్థిక స్తోమతలేని ఖైదీలకు ఉచితంగా న్యాయ సహాయం అందించే ఏర్పాట్లు చేశామన్నారు. ఉచిత సహాయ న్యాయవాదుల పనితీరును ఖైదీలతో అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించాలన్నారు. ఖైదీలకు అందిస్తున్న భోజనం నాణ్యతను, తయారీకి వినియోగిస్తున్న వస్తువులను పరిశీలించారు. కార్యక్రమంలో ఉప కారాగారాధికారి సెల్వంత్, వైద్యాధికారి డా.నాగమస్తాన్, ప్యానెల్ న్యాయవాదులు షహీన్ బేగం, మోహన్ పాల్గొన్నారు.

రైలు పట్టాలపై మృత్యుఘోష

☛ నిత్యం ఆత్మహత్యలు, ప్రమాదాలు

డోన్ పట్టణం, ఆదోని నేరవిభాగం, న్యూస్‌టుడే: రైలు పట్టాలపై మృత్యుఘోష వినిపిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్ దాటుతూ ప్రమాదాలకు గురికావడం, రైలు బోగీలో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందుతున్నారు. మరికొందరు కుటుంబ, ఆర్థిక, అనారోగ్య సమస్యల కారణాలతో రైళ్ల కింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నారు. కదులుతున్న రైలును ఎక్కుతున్నప్పుడు, దిగే సమయంలో ప్రమాదవశాత్తు కొందరు కింద పడి మృత్యు ఒడికి చేరుకుంటున్నారు.

నిబంధనలు పాటించక..

డోన్ రైల్వేస్టేషన్ నుంచి కర్నూలు సిటీ, మద్దికెర మార్గంలో నిత్యం ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు గూడ్స్ రైళ్లు 75కి పైగానే రాకపోకలు సాగిస్తుంటాయి. నంద్యాల నుంచి రేణిగుంట వైపు బనగానపల్లి, కోవెలకుంట్ల, నొస్సం వరకు పదుల సంఖ్యలో రైళ్లు, గూడ్స్‌లు తిరుగుతుంటాయి. గుంతకల్లు నుంచి ఆస్పరి, ఆదోని, ఇస్వి, కుప్పగల్లు, కోసిగి, మంత్రాలయం రోడ్ మీదుగా నిత్యం 60 వరకు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు, గూడ్స్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆయా స్టేషన్లలో రైళ్లు కేవలం ఒక నిమిషం, జంక్షన్లలో రెండు నిమిషాలు నిలుపుతుంటారు. కదులుతుందేమో అన్న ఆత్రుతతో రైలు ఎక్కే క్రమంలో కొందరు ప్రమాదవశాత్తు జారిపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యక్తిగత సమస్యలతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ కారణాలతో 2023లో 140.. 2024లో 99 మంది మృత్యువాత పడ్డారు. 2025 జూన్ నెల వరకు 68 మంది మృతి చెందారు.

ఉమ్మడి జిల్లాలో ప్రమాద వివరాలు

సంవత్సరం	జారిపడి/ ప్రమాదవశాత్తు	రైలు ఢీకొని	ఆత్మహత్య	కారణాలు తెలియక
2023	29	32	56	23
2024	35	30	26	08
2025(ఇప్పటి వరకు)	09	14	23	22

ప్రమాదకరంగా రైలు పట్టాలను దాటుతున్న ప్రయాణికులు

జరిగిన సంఘటనలు కొన్ని..

- ◆ 2024 డిసెంబరు 5న ఆదోనికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి తల్లి మందలించిందని క్షణికావేశంతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.
- ◆ 2025 ఏప్రిల్ 29న నంద్యాల-నందిపల్లి రైల్వేస్టేషన్ల మధ్యలో నూనెపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో 30 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందాడు.
- ◆ 2025 మే 25న డోన్‌కు చెందిన 42 ఏళ్ల వ్యక్తి ఇంట్లో గొడవలతో జీవితం మీద విరక్తి చెంది గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.
- ◆ ఆదోనిలోని అమరావతి నగర్‌కు చెందిన ముల్లనూర్ మొహమ్మద్ (32) రైల్వే ట్రాక్ దాటుతుండగా గూడ్స్ రైలు తగిలి మృతి చెందారు.

తలనొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

మంత్రాలయం, న్యూస్‌టుడే: తలనొప్పి భరించలేక శీతల పానియంలో పురుగుల మందు కలుపుకొని తాగి వివాహిత లక్ష్మీ(31) మృతి చెందినట్లు ఎస్సై శివాంజల్ తెలిపారు. చిలకలకదోణ గ్రామానికి చెందిన బోయ లక్ష్మీకి గతంలో జరిగిన ప్రమాదంలో తలకు గాయమైంది. గత కొంతకాలంగా తలనొప్పితో బాధపడుతోంది. నొప్పి భరించలేక మంగళవారం సాయంత్రం ఇంట్లోనే శీతల పానియంలో పురుగుల మందు కలుపుకొని తాగి పక్కన పెట్టింది. తెలియక కుమారుడు అమోఘవర్ధన్ కూడా తాగడంతో ఇద్దరూ అపస్మారక స్థితికి వెళ్లారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి లక్ష్మీ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కుమారుడు అమోఘవర్ధన్‌ను మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని అన్నారు. లక్ష్మీ సోదరుడు గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిప్పంటించుకుని తాపీమేస్త్రీ బలవన్మరణం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంటిపై పెట్రోల్ పోసుకుని, నిప్పంటించుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం ప్రకారం.. శాతనకోట గ్రామానికి చెందిన ఇస్మాయిల్(29) తాపీమేస్త్రీ. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. మంటలు వ్యాపించి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు మంటలు ఆర్పారు. శరీరం పూర్తిగా కాలి కొనఊపిరితో బాధపడుతున్న అతన్ని 108లో కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స ప్రారంభించేలోపే మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఇస్మాయిల్

బాలాపురంలో చోరీ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: బాలాపురం గ్రామంలోని కృష్ణమోహన్‌రెడ్డి ఇంట్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. గ్రామంలో మంగళవారం రాత్రి వర్షం కురవడంతో పాత మిద్దె ఇంట్లో ఉండటం ప్రమాదమని భార్య మల్లమ్మతో కలిసి, కుమారుడు మధుసూదన్‌రెడ్డి ఇంట్లో నిద్రించేందుకు వెళ్లారు. బుధవారం తెల్లవారుజామున ఇంటికి వచ్చి చూడగా.. తాళాలు పగలగొట్టి ఉండటం గమనించారు. బీరువా తలుపులు తెరచుకుని, వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడున్నాయి. బీరువాలోని రూ.1.10లక్షలు, మూడు తులాల బంగారు వస్తువులు, 20 తులాల వెండి, రూ.10లక్షలు విలువచేసే ప్రామిసరీ పత్రాలు అపహరించారని బాధితుడు వెల్దుర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

నదిలో కొట్టుకుపోతున్న యువకులను కాపాడిన మత్స్యకారుడు

పగిడ్యాల, న్యూస్‌టుడే: కృష్ణా నదిలో కొట్టుకుపోతున్న ఆరుగురు యువకులను మత్స్యకారుడు కాపాడారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం. .మండల పరిధిలోని సంకిరేణిపల్లె గ్రామంలో ఆరుగురు యువకులు బుధవారం మధ్యాహ్నం కృష్ణా నది తీరాన్ని వీక్షించడానికి వెళ్లారు. అక్కడే ఉన్న పుట్టిని తీసుకుని నదిలోకి వెళ్లారు. నీటి ప్రవాహానికి ప్రాతకోట, ఘణపురం సమీపం వరకు పుట్టి కొట్టుకుపోయింది. భయంతో తమ చరవాణి ద్వారా గ్రామంలో తెలిసిన వారికి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న మత్స్యకారుడు నాగన్న ఇంజిన్ బోటు సహాయంతో వారిని గాలించి, కాపాడి ఒడ్డుకు తీసుకువచ్చారు. యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. వారి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇంజిన్ బోటు సహాయంతో ఒడ్డుకు చేరిన యువకులు

ANDHRA PRADESH SOLAR POWER CORPORATION PVT LTD
(A Joint venture company of Government of A.P and Government of India)

e - Procurement Tender Notice

APSPCL invites bids for "Supply, Installation, Integration, Testing, Commissioning, Operation and Maintenance for a period of 5 Years for IP CCTV Surveillance System at Kurnool Ultra Mega Solar Park." Tender No. APSPCL-e-E- 03/2025-26/CEO/EE/Tech/APSPCL, Dt.10.07.2025. The Estimated Value of Work is **Rs.44,83,148.42/-** and the Estimated **EMI is Rs.97,135.58/-**. The Schedule Available Date & Time: **10.07.2025 from 11:00 A.M.** For details visit: **www.apspcl.ap.gov.in** (or) **www.apeprocurement.gov.in**

Sd/- Managing Director & CEO

శ్రీ చౌడేశ్వరి దేవత దేవస్థానము, నందవరం, నంద్యాల జిల్లా.

ఇ-టెండరు, సీల్డ్ టెండరు, బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం. A4/2025, తేది: 09-07-2025

శ్రీ చౌడేశ్వరి దేవత దేవస్థానము, నందవరం, నంద్యాల జిల్లా హక్కు భుక్తములోని క్రింద తెలిపిన ఐటమ్ములు అనగా వ.నెం.1 నుండి 4 వరకు టెండర్-కమ్-బహిరంగ వేలములు తేది: 19-07-2025న నిర్వహించబడును. ఆసక్తి, అర్హతగలవారు షరతులకు లోబడి టెండర్లు నందు పాల్గొనవచ్చును.

వ.నెం.	ఐటము వివరము	కాలపరిమితి	ధరావత్తు
1	పై దేవస్థానమునకు ఫిక్సడ్ డిపాజిట్ మీద అత్యధిక వడ్డీ రేటు కొరకు బ్యాంకర్ల నుండి ఈ టెండర్ సీల్డ్ కొటేషన్లు కోరబడుచున్నది.		
2	కమీషన్ పద్ధతిన లడ్డు & పులిహోర ప్రసాదము తయారు చేసి ప్యాకింగ్ చేయుట ఇ-టెండరు. సీ టెండరు, బహిరంగ వేలం	20-07-2025 నుండి 19-07-2026	రూ.10,000/-
3	భక్తులు కానుకగా సమర్పించిన లావు బియ్యం కలుపుకొని మరియు కలగలుపు బియ్యం ఒక కేజీ రేటు ప్రకారం అమ్మకము ఇ-టెండరు, సీల్డ్ టెండరు, బహిరంగ వేలం.		రూ.10,000/-
4	దేవస్థానం నందు గల పాత ఇనుము మరియు ప్లాస్టిక్ సామాన్లు ఒక కేజీ రేటు ప్రకారం అమ్మకం కొరకు సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలం.		రూ.10,000/-

- ✦ సీల్డు టెండర్లు కావలసిన వారు పై తెలిపిన తేది: ఉ॥ గం. 10.00ల నుండి సా॥ గం. 5.00 లోపు షెడ్యూలు ఖరీదు రూ. 500/- చెల్లించి పొందవచ్చును.
- ✦ పూర్తిగా నింపిన సీల్డు టెండర్ షెడ్యూళ్లను తేది: 18-07-2025న దేవస్థాన కార్యాలయం నందు ఉంచు టెండరు బాక్సు నందు 5.00 గం॥ లోగా దాఖలు చేయవలెను.
- ✦ బహిరంగ వేలములు తేది: 19-07-2025న దేవస్థాన ప్రాంగణం నందు ఉదయం గం. 11.00ల నుండి ప్రారంభమగును.
- ✦ ఈ-ప్రొక్యూర్‌మెంట్ (ఆన్‌లైన్) టెండర్ల నందు పాల్గొనదలచిన వారు www.apeprocurement.gov.in సంప్రదించవచ్చును.
- ✦ ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయం నందు సంప్రదించవచ్చును.

ఇట్లు: సం/- కార్యనిర్వహణాధికారి (ఎన్.శ్రీనివాస రెడ్డి), Asst. Commissioner/ Executive Officer.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం॥ Cell: 7382114647.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సివిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

REAL ESTATE

HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రా వారి నూతన ప్రాజెక్ట్ కామదేను నివాస్ - 2, బెంగుళూరు రోడ్డు లక్ష్మీపురం దగ్గర ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. అనూష: 91600 38988, 88866 62148.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

కర్నూలు సిటీలో గల ప్రముఖ హోటల్ లో పనిచేయుటకు రూం బాయ్స్, వెయిటర్స్, సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ రూమ్స్ + భోజనం కలదు. 9 గంటలు డ్యూటీ. అర్హత: 10th/ ఇంటర్/ డిగ్రీ. వెంటనే సంప్ర: 94943 33443.

రియల్ యాడ్స్ సొసైటీ కంపెనీకి అనుభవం కలిగిన మార్కెటింగ్ లీడర్స్, మేనేజర్లు మరియు రిసెప్షనిస్ట్లు కావలెను. జీతం: 30 వేలు. సంప్ర: 9391551520.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అసిస్టెంట్ క్లర్కులు కావలెను. వివరములకు Website: https://www.aryapuram-bank.com/career.html సంప్రదించండి. Ph: 0883-2473550.

ENGINEERING

తక్షణం అవసరం సీనియర్ / రిటైర్డ్ సివిల్ ఇంజినీర్ (M/F) ఇల్లు నిర్మాణాన్ని పూర్తిగా పర్యవేక్షించడానికి, నివాస భవన నిర్మాణంలో మంచి అనుభవం ఉండాలి. నాణ్యత పర్యవేక్షణ, కాంట్రాక్టర్లతో సమన్వయం, పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూసుకోవడం చేస్తారు. జీతం నెలకు చెల్లించబడును. Email: ashokack66@gmail.com Ph: 9491416735

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

మెగా పీటీఎంను విజయవంతం చేయాలి: కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం: జిల్లాలో గురువారం నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన చర్చల్లో పాల్గొనాలని ఆమె బుధవారం కోరారు. జిల్లాలోని 1336 ప్రభుత్వ పాఠశాలలు, 619 ప్రైవేట్ పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 27 కేజీబీవీల్లోని జూనియర్ కళాశాలలు, 20 మోడల్ స్కూల్‌లోని జూనియర్ కళాశాలలతోపాటు గిరిజన, సాంఘిక, బీసీ వసతి గృహాల జూనియర్ కళాశాలలతోపాటు 66 ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉదయం 9 గంటల నుంచి సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. క్రీడల గురించి తల్లిదండ్రులకు వివరించడంతోపాటు ఆటల పోటీలు కూడా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఇద్దరు వైద్యుల రాక

మిడుతూరు, న్యూస్‌టుడే: మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు వైద్యులు బదిలీపై వచ్చినట్లు వైద్యాధికారి తిరుపతి తెలిపారు. సాధారణ బదిలీల్లో భాగంగా సర్జన్ అశ్విని కుమార్, గైనకాలజిస్టు సుష్మ వచ్చినట్లు చెప్పారు. వైద్యశాలలో అన్ని విభాగాలకు వైద్యులు, సిబ్బంది ఉన్నారని, మండల ప్రజలు సీహెచ్‌సీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం: ?: స్వరాజ్‌నగర్‌కు వెళ్లే రహదారి పక్కన ఖాళీ స్థలంలో పైపులైను లీకయింది. నీళ్లు వృథాగా పోవడమే గాక బురదమయమవుతోంది. **- డేవిడ్, స్థానికుడు**

✓: కార్మికులకు సూచించి లీకేజీనకు మరమ్మతులు చేయిస్తాం. **- అయూబ్, పురపాలక ఏఈ.**

?: పాత బస్టాండు నుండి గౌడు కేంద్రం వరకు రహదారి అంచుల్లో తోపుడుబండ్లు నిలుపుతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. **- సుబ్బయ్య, స్థానికుడు.**

✓: తోపుడుబండ్లను తొలగింపజేసి సమస్య పరిష్కరిస్తాం. **- వెంకట నారాయణరెడ్డి, ఎస్సై**

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని చిత్తులూరి వారివీధిలో కాలువ వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. **- అబ్దుల్లా, స్థానికుడు**

?: విశ్వనగర్‌లో మూడురోజుల క్రితం కాలువల్లో పూడిక తీశారు. మురుగు కుప్పలను ఇంతవరకు తొలగించలేదు. **- పద్మజ, స్థానికురాలు**

?: పట్టణంలో పొప్పులబట్టి బజార్‌లో దోమల బెడద అధికమైంది. **- శ్యాం, స్థానికుడు**

?: మల్దార్‌పేటలో కాలువలు శుభ్రం చేయడం లేదు. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- రహీమ్, స్థానికుడు**

?: చింతరుగు వద్ద దోమల బెడద అధికంగా ఉంది. **- నూర్, స్థానికుడు.**

?: పట్టణంలోని సాదిక్‌నగర్‌లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. **- శీను, స్థానికుడు**

✓: సిబ్బంది పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. మురుగు కుప్పలను ఎత్తించి, ఫాగింగ్ చేపడతాం. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. **- లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

మహానందిలోని కామేశ్వరీదేవి ఆలయంలో భక్తులు

అమ్మవారికి సారె సమర్పణ

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలో వెలసిన కామేశ్వరీదేవి అమ్మవారికి ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని దేవస్థానం కాలనీ, మహానందీశ్వరనగర్‌లోని మహిళా భక్తులు పుట్టింటి పట్టుచీరె, సారెను సమర్పించారు. భక్తులకు ఆలయ పర్యవేక్షకులు శశిధరరెడ్డి, ప్రొటోకాల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య, వేదపండితులు రవిశంకరఅవధాని, హనుమంత రాయశర్మ, అర్చకులు రాజమాణిక్యశర్మ స్వాగతం పలికారు.

నంద్యాల గాంధీచౌక్: పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో ఉన్న జగజ్జనని అమ్మవారికి భక్తులు మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి సారెను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

సమృద్ధిగా ఎరువులు.. రాయితీపై విత్తనాలు

☛ ఈనాడు ముఖాముఖిలో డీఏవో వెంకటేశ్వర్లు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో వర్షాధార పంటలు సాగు చేస్తున్న రైతులు అవసరం మేరకే రసాయన ఎరువులు వాడాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. ఖరీఫ్ సాగులో మెలకువలపై 'ఈనాడు' ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. ఎరువుల కొరత, కౌలు రైతు కార్డులు, తదితర అంశాలపై పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

? రాయితీపై విత్తనాలు అందుబాటులో ఉన్నాయా?

✓ రాయితీపై మినీ కిట్లు పంపిణీ చేశాం. కంది 9,000, మినుము 9,500, జొన్న 15 వేలు, కొర్ర 100 క్వింటాళ్లు వంద శాతం రాయితీపై అందిస్తున్నాము. జీలుగ 1950 క్వింటాళ్లు, వేరుశనగ 1500, సోయా 375 క్వింటాళ్లు మంజూరు చేశాము.

? ఖరీఫ్ సాగు ఎలా ఉంది?

✓ వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 4.7 లక్షల ఎకరాలు కాగా ఇప్పటిదాకా 90వేల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. మొక్కజొన్న 30వేలు, కంది, మినుము 15వేల ఎకరాల చొప్పున, మిగతా విస్తీర్ణంలో ఇతర పంటలు సాగయ్యాయి. వరి ఇంకా సాగు కాలేదు.

? పొగాకు రైతుల సమస్యలు పరిష్కరిస్తారా?

✓ రైతుల సమస్యలను టొబాకో బోర్డు, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాము. అగ్రిమెంట్ పొందిన రైతుల నుంచి సంబంధిత కంపెనీలు పొగాకును కొనుగోలు చేయాల్సిందిగా ఒత్తిడి తీసుకువచ్చాము. జీపీఐ కంపెనీ కొనుగోలుకు ముందుకు వచ్చింది.

? కౌలు రైతులకు కార్డులు ఇచ్చారా?

✓ జిల్లాలో 30వేల మంది కౌలు రైతులున్నారు. 11వేల కార్డులు అందజేశాం. తెల్లకాగితంపై అగ్రిమెంటు చేసుకున్నా అనుమతించాలని సూచిస్తున్నాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము.

? జిల్లాలో ఎరువుల కొరతకు కారణాలేంటి?

✓ కొందరు రైతులు భవిష్యత్ అవసరాల దృష్ట్యా కొనుగోలు చేస్తుండటంతో విత్తు వేసిన వారికి కొరత ఏర్పడుతోంది. జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్‌లకు కలిపి 1.16 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. 31 వేల మెట్రిక్ టన్నులు రాగా 12 వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేశాం. డీఏపీ 48 వేల మె.ట. అవసరం ఉండగా.. 7500 మె.ట.వచ్చింది. 1650 మె.ట రైతులకు అందించాం. మార్క్‌ఫెడ్, 36 సొసైటీలు, జీసీఎంఎస్ కేంద్రాలకు కేటాయింపులు చేశాం.

ఆహ్వానం అదిరేలా.. ఆతిథ్యం మెచ్చేలా

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గురువారం జరగబోయే తల్లిదండ్రుల సమావేశం నేపథ్యంలో విద్యార్థులు వినూత్నంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తల్లిదండ్రులను ఆహ్వానించడానికి ఆహ్వానపత్రికలు, సెల్ఫీ స్పాట్లు, పేపర్ పూలతో అలంకరణలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లు ఆకట్టుకునేలా ఉన్నాయి. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

కాల్వలు శిథిలం.. సాగుకు కష్టం

మండలంలోని కొణిదేడు సమీపంలోని ఎస్ఆర్‌బీసీ బ్లాక్ 4 పంట కాల్వ ద్వారా దాదాపు 15 వేల ఎకరాలకు సాగునీరందించాలి. కొణిదేడు, భూపనపాడు, మద్దూరు తదితర గ్రామాల పరిధిలోని పొలాలకు సాగునీరందుతుంది. కాల్వలు పూర్తిగా శిథిలావస్థలో ఉన్న గోడలు ధ్వంసమయ్యాయి. కాలువ కోతకు గురై నీటి ప్రవాహం తగ్గడంతో చివరి పొలాలకు నీరు చేరడం లేదు. తక్కువ నీరు వచ్చినప్పుడు చివరి వరకు నీరు రాక రైతులు రాత్రింబవళ్లు ఎదురుచూడాల్సి వస్తోంది. ఎస్సార్బీసీ ప్రధాన కాల్వతోపాటు అన్ని పంట కాల్వలు శిథిలమై నీరు వృథా అవుతుంది. - న్యూస్‌టుడే, పాణ్యం గ్రామీణం

కొలనుభారతి మార్గం.. గుంతలమయం..

కొలనుభారతి క్షేత్రానికి వెళ్లే దారి గుంతలమయంగా మారింది. దీంతో అక్కడకు చేరుకునేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శివపురం చెంచుగూడెం నుంచి సుమారు 2 కి.మీ మేర మట్టిదారే దిక్కు. వర్షం వస్తే ఇబ్బందులు అధికమవుతున్నాయి. గుంతల వద్ద ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. ప్రభుత్వం స్పందించి బీటీ రహదారి నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

పూడిక పేరుకుపోయి.. దోమలకు నిలయమై

దుద్యాల మార్గంలో రహదారి పక్కగా ఉన్న కాల్వలో పూడిక, వ్యర్థాలు పేరుకుపోయాయి. కచ్చా కాల్వ కావడంతో కాల్వకు అనుకుని ఉన్న మట్టి లోపలికి జారిపడుతోంది. దీంతో చుట్టుపక్కల కాల్వలు, ఇళ్ల నుంచి వెలువడే మురుగు నీరంతా నిలిచిపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. కాల్వలో పూడిక తొలగించినా ఫలితం లేదని, శాశ్వత పరిష్కారం చూపించాలని కాలనీవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

సంక్షిప్త సమాచారం

నంద్యాల వ్యవసాయం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వాతావరణ ఆధారిత బీమా కింద అరటి పంట ఎంపికైందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తెలిపారు. ఎకరాకు రూ.2750 ప్రీమియం చెల్లించి ఈ నెల 15వ తేదీలోపు నమోదు చేసుకోవాలని కోరారు.

తిమ్మాపురం, (మహానంది): ఎరువుల కృత్రిమ కొరతను సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో వి.నాగేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం యూరియా ఎరువుల నిల్వలను పరిశీలించారు.

నంద్యాల రైతునగరం: గ్రామీణ తపాల ఉద్యోగులకు 8వ పే కమిషన్‌ను అమలు చేయాలని ఏఐజీడీఎస్‌యూ అఖిల్ కమిటీ కన్వీనర్ అమలేశ్‌బాషా, ఎన్ఎఫ్‌పీఈ పోస్ట్ మెన్- ఎంటీఎస్ డివిజన్ కార్యదర్శి మధుసూదన్ డిమాండ్ చేశారు. నంద్యాల డివిజన్ పోస్టల్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు.

నంద్యాల గాంధీచౌక్: నంద్యాల పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయాలు గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబయ్యాయి. పట్టణంలోని నాగులకుంట రహదారి, బొమ్మలసత్రం, బస్టాండ్, విశ్వనగర్ తదితర ప్రాంతాల్లోని సాయిబాబా ఆలయాలను సుందరంగా అలంకరించారు.

ఆత్మకూరు: గురు పౌర్ణమి వేడుకలకు సాయి మందిరాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని సాయిబాబానగర్‌లో సాయిబాబా మందిరాన్ని అలంకరించారు.

నంద్యాల గ్రామీణం: బ్యాంకుల్లో ప్రైవేటు పెట్టుబడులు వద్దని, ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు బుధవారం పట్టణంలోని గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.

నంద్యాల రైతునగరం: సీపీఐ పట్టణ నూతన కౌన్సిల్‌ను 35మందితో ఎన్నుకున్నట్లు పార్టీ పట్టణ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. సహాయ కార్యదర్శులుగా బి.శ్రీనివాసులు, లక్ష్మీదేవిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

నంద్యాల పట్టణం: నంద్యాల లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నాగరాజు, కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా జనార్దన్‌లను బుధవారం ఎన్నుకున్నారు.

ఆత్మకూరు పట్టణం: ఆత్మకూరులోని షిరిడీ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి మహోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు షిరిడీ సాయిబాబా సేవా సమితి వెల్లడించింది.

పగిడ్యాల: ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఓల పాత్ర కీలకమని ఎంఆర్‌ఓ శివరాముడు అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఓటర్ల జాబితా తయారీపై బుధవారం బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చారు.

గడివేముల: గ్రామపంచాయతీల్లో అభివృద్ధి సూచీ నమోదును సక్రమంగా నిర్వహించాలని డీఎల్పీవో శివారెడ్డి తెలిపారు. గడివేములలో పంచాయతీ కార్యదర్శులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

నంద్యాల పట్టణం: బీమా చట్టాల సవరణ బిల్లును విరమించాలని ఎల్ఐసీ సంఘం అధ్యక్షుడు వి.రవిశంకర్ శుక్లా, కార్యదర్శి రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. నంద్యాల ఎల్ఐసీ డివిజన్ కార్యాలయంలో సమ్మెలో పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరు ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ఆత్మకూరు బ్రాంచ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు.

బండిఆత్మకూరు: దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్‌మోహన్ హెచ్చరించారు. బండిఆత్మకూరులో బుధవారం ఆయన సిబ్బందితో పర్యటించి దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు.

ప్రతి కుటుంబానికీ పథకాల లబ్ధి

మిడుతూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

ఆత్మకూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అన్ని వర్గాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని 5వ వార్డులో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

నంద్యాల పట్టణం, అయ్యలూరు (నంద్యాల గ్రామీణం): తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ బుధవారం పట్టణంలోని 5వ, 14వ వార్డు సుద్దులపేట, సరస్వతీనగర్, మండలంలోని అయ్యలూరులో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. మండలంలోని కోణేటమ్మపల్లెలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ఏడాది పాలన గురించి వివరించారు.

మిడుతూరు: మండలంలోని మాసపేట, ఉప్పలదడియ గ్రామాల్లో తెదేపా మండల అధ్యక్షుడు కాతా రమేష్‌రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే జయసూర్య సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆత్మకూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

భూసారానికి అనువుగా ఎరువులు వాడాలి

ఆత్మకూరులో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఆత్మకూరు: రైతులు భూసార పరీక్షల అనుగుణంగా రసాయన ఎరువులు వినియోగించాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని కరివేన, నల్లకాల్వ గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. భూసార పరీక్షలకు అనుగుణంగా సూక్ష్మపోషకాలు వాడితే దిగుబడులు పెంచవచ్చని పేర్కొన్నారు. ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శశికళ, మండల వ్యవసాయాధికారిణి హేమలత, పశు సంవర్ధక శాఖ అధికారిణి ఆదిత పాల్గొన్నారు.

బుక్కాపురం, (మహానంది): మండలంలోని బుక్కాపురం, తమడపల్లె గ్రామాల్లో అరటి, పసుపు పంటలను నంద్యాల ఉద్యాన శాఖాధికారి హరినాథ్ పరిశీలించి తెగుళ్ల నివారణ చర్యలను వివరించారు.

మిడుతూరు: నాగలూటిలో మొక్కజొన్న సాగులో చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలను వ్యవసాయాధికారి పీరు నాయక్ వివరించారు.

బండిఆత్మకూరు: ఈర్నపాడు, కడమలకాల్వ గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

నందికొట్కూరు: కేజీ రహదారిపై ధర్నా చేస్తున్న సీపీఎం ప్రజా సంఘాల నేతలు

'లేబర్ కోడ్‌లు ఉపసంహరించుకోవాల్సిందే'

లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల్లో కార్మిక సంఘాలు ఆందోళన చేపట్టాయి. కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ రహదారులపై ప్రదర్శనలు నిర్వహించి మానవ హారం చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందించారు. - న్యూస్‌టుడే బృందం

నంద్యాల: గాంధీచౌక్‌లో కార్మిక సంఘాల ఆందోళన

సున్నిపెంట సర్కిల్: శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న నాయకులు

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

విద్యార్థులకు వసతులు కల్పిస్తాం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులకు అవసమయ్యే వసతులు కల్పిస్తామని డీఈవో జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆలమూరు జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. తరగతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని ఇష్టంగా చదువుకోవాలన్నారు.

ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించాలి

గడివేముల, న్యూస్‌టుడే: గ్రామంలో ఇంటింటికెళ్లి చెత్తను సేకరించాలని జిల్లా పంచాయతీ అధికారి లలితా భాయి పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. బిలకలగూడూరు గ్రామంలో ఉదయం చెత్తసేకరణను తనిఖీ చేశారు. గ్రామంలో రహదారి సమస్యపై వచ్చిన ఫిర్యాదును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో మహిధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

వివరాలను తెలుసుకుంటున్న డీపీవో

ప్రజాప్రతినిధులు సహకరిస్తేనే అభివృద్ధి

గోస్పాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని మండలాధ్యక్షుడు ఆర్థర్ సైమన్ కోరారు. బుధవారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో అమానుల్లా నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు మాట్లాడారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ. . వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా పంచాయతీ కార్యదర్శులు రక్షిత నీటి తొట్లను క్రమంగా శుభ్రం చేస్తుండాలన్నారు. తహసీల్దార్ మొహిద్దీన్, ఏవో స్వప్నిక, ఉప మండలాధ్యక్షులు పి.జనార్దన్‌రెడ్డి, రాజు, ఏఈలు పుల్లయ్య, నాగశేఖర్, ఈవోఆర్డీ నాగఅనసూయ, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీవో గంగన్న, సర్పంచులు శివరామిరెడ్డి, రత్నమ్మ, సుధామణి, పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నాసిరకంగా హెచ్ఎన్ఎస్ఎస్ పనులు

అల్లూరు రహదారి వద్ద కట్టపై కంపచెట్లు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాల్వ నుంచి నందికొట్కూరు ప్రాంతంలోని మల్యాల, బ్రాహ్మణకొట్కూరు, కోళ్లబావాపురం గ్రామాల్లోని నీటి కుంటలకు నీరందాలి. ఇప్పటి వరకు చుక్క కూడా కుంటలు చేరలేదు. 1200 ఎకరాలకు నీరు అందాల్సింది. కాల్వ విస్తరణ పనులు నాసిరకంగా సాగుతున్నాయి. కట్టపై కంప చెట్లను తొలగించి, విస్తరణ, పూడికతీత, కట్ట కోతకు గురయ్యే ప్రాంతాల్లో సీసీ లైనింగ్ చేయాల్సింది. అల్లూరు రహదారి సమీపాన కంపచెట్లను తొలగించలేదు.

నీటి ప్రవాహానికి ఆటంకాలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు ప్రాంతంలో కర్నూలు-కడప(కేసీ) కాల్వ 60నుంచి 120 కి.మీ వరకు ఉంది. సుమారు 60వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రధాన కాల్వ సైడ్ బండ్ సిమెంట్ బెడ్డు మొత్తం పగుళ్లు వచ్చింది. దెబ్బతిన్న సిమెంట్ బండ్ పనులు చేయడం లేదు. ముచ్చుమర్రి, పగిడ్యాల ప్రాంతాల్లో వంతెనల నిర్మాణం చేపట్టారు. పనులు అసంపూర్తిగా నిలిచి పోయాయి. కాల్వలో వేసిన మట్టి కట్టలు నీటి ప్రవాహానికి ఆటంకాలుగా ఉన్నాయి.

ముచ్చుమర్రి సమీపంలో అడ్డుగా ఉన్న మట్టి కట్టలు

పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన పెంచుకోండి

నంద్యాల గ్రామీణం: పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో సుగుణశ్రీ సూచించారు. ఎంపీపీ ప్రభాకర్ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి పంచాయతీ పురోగతి 2025-26 సామర్థ్య నిర్మాణంపై అవగాహన కల్పించారు.

తప్పిపోయిన మహిళ గుర్తింపు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని నల్లకాల్వ గ్రామానికి చెందిన మరియమ్మ అనే మహిళ మూడేళ్ల క్రితం తప్పిపోయారు. సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే ఆమె హైదరాబాదులో ఉన్నట్లు గుర్తించి ఆత్మకూరు తీసుకువచ్చామని టౌన్ సీఐ రాము బుధవారం తెలిపారు. అనంతరం ఆమెను పోలీసులు విచారించగా భర్తతో మనస్పర్థల కారణంగా ఇంట్లో నుంచి వెళ్లినట్లు తెలిపారు.

బస్సు చెంతగా... చదువు నిశ్చింతగా

☛ సర్వీసుల సమయాల్లో మార్పులు.. బస్టాప్‌ల ఏర్పాటు

స్పందనకు వందనం

వేంపెంట పాఠశాల వరకు పొడిగించిన బస్సు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: చదువుల నిమిత్తం గ్రామాల నుంచి విద్యార్థులు పట్టణాలు, మండల కేంద్రాలకు నిత్యం ఆర్టీసీ బస్సుల్లో వస్తున్నారు. కొన్ని చోట్ల విద్యార్థులు ఎక్కడానికి కొన్నిసార్లు బస్సులు ఆపడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో పాఠశాలలకు వచ్చి పోయేందుకు బస్సు సర్వీసు సకాలంలో ఉండడం లేదు. ఈ సమస్యలపై ఈ నెల 1న జిల్లా ప్రజా రవాణా అధికారిణి రజియా సుల్తానాతో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహించింది. సమస్యలకు పరిష్కారంగా ఆమె 2వ తేదీ నుంచే బడి బస్సుల సమయాల్లో మార్పులు చేశారు. కళాశాలల వద్ద స్టాపులను ఏర్పాటు చేసి విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. దీంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

● రుద్రవరం ప్రాథమిక పాఠశాల బస్సు సాయంత్రం 3.30 గంటలకు వస్తోంది. బస్సును 3.45 నిముషాలకు నడిపేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరగా సమయాన్ని మార్చారు.

● ఆత్మకూరు నుంచి వేంపెంటకు వచ్చే బస్సు వేంపెంట బస్టాండులో ఆగేది. విద్యార్థుల అభ్యర్థన మేరకు బస్సును జడ్పీ హెచ్ఎస్ పాఠశాల వరకు నడుపుతున్నారు. అలాగే ఆర్జీఎం, ఎస్‌వీఆర్ కళాశాలల వద్దా బస్సులను ఆపి విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు.

● బనగానపల్లె నుంచి నంద్యాల వెళ్లే మార్గంలో గతంలో కొన్నిసార్లు విద్యార్థుల కోసం బస్సులను నిలిపేవారు కాదు. ఇప్పుడు వారి కోసం ఆపుతున్నారు.

నేడు గురుపౌర్ణమి వేడుకలు

డోన్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి వద్ద ఉన్న సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. హారతి, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారన్నారు. ఉదయం 7 నుంచి స్వామి దివ్య దర్శనం ఉంటుందన్నారు. సాయంత్రం కళాకారులతో కూచిపూడి నృత్యం ఉంటుందన్నారు.

ఈనెల 11న సహాయ పరికరాల అందజేత

డోన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధులకు ఉచితంగా సహాయ పరికరాలు అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సహాయసంచాలకులు ఫాతిమా తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 11న కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాల్సి ఉంటుందన్నారు.

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

తపాలా కార్యాలయాల్లో తనిఖీలు

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: మండలంలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ, ఆర్.పాంపల్లె గ్రామాల్లోని తపాలా కార్యాలయాలను బుధవారం నంద్యాల పోస్టల్ సూపరింటెండెంట్ అప్పలస్వామి తనిఖీ చేశారు. అక్కడి దస్త్రాలను పరిశీలించారు. తపాలా సేవలు సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అన్న అంశాన్ని ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. ఆయన వెంట ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రామనాథ్, పెద్దరాజు, కరీముల్లా, చంద్రబాబు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఆళ్లగడ్డ: 8008 574916 | డోన్ పట్టణం: 94408 57790 | బనగానపల్లె: 80085 73763

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: ఎస్కేపీ ఉన్నత పాఠశాల పక్కనున్న వీధిలో దీపాలు వెగలడం లేదు. **- శివ, ఇందిరానగర్**

✔: కాలిపోయిన దీపాలకు సిబ్బందితో మరమ్మతులు చేయించి ఏర్పాటు చేయిస్తాం. **- సురేశ్, మున్సిపల్ ఏఈ**

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: పాతపేట కార్మికశాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న కాల్వ అధ్వానంగా మారింది. **- రమేశ్, పాతపేట**

✔: నిధులు మంజూరైతే నిర్మాణ పనులు చేపడతాం. **- సురేశ్, మున్సిపల్ ఏఈ.**

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోటకందుకూరు గ్రామంలో తగ్గు వీధిలో రోడ్డుపై మురుగు పారుతోంది. **- హుశేన్, కోటకందుకూరు.**

✔: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- అశ్విన్, ఈవోపీఆర్డీ.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్ల నుంచి కోటపాడు వరకు బీటీ రహదారి దెబ్బతినడంతో ప్రయాణం కష్టతరంగా మారింది. **- శేషిరెడ్డి, కోటపాడు.**

✔: రహదారి మరమ్మతు పనులకు ప్రతిపాదనలు పంపించాం. **- లక్ష్మీమనోహర్, పంచాయతీ కార్యదర్శి, కోటపాడు.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: బిజనవేముల గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం మెట్ల వద్ద వ్యర్థాలు తొలగించండి. **- సుబ్బయ్య, స్థానికుడు.**

సమాధానం: పరిశీలించి వ్యర్థాలు తొలగిస్తాం. **- పక్కీరమ్మ, సర్పంచి.**

బనగానపల్లి, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఖాజీవాడ మసీదు పక్క వీధిలో రోడ్డుపైకి రాళ్లు వ్యర్థాలు పోగయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- అబ్దుల్ ఖాదర్, కాలనీవాసి.**

✔: సిబ్బందిని పంపించి తగు చర్యలు తీసుకుంటాం. **- సతీశ్‌కుమార్‌రెడ్డి, ఈవో.**

భక్తులకు ఉచితంగా తాగునీటి వసతి

నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న బీసీ రాజారెడ్డి

బనగానపల్లి, న్యూస్‌టుడే: భక్తుల కోసం ఉచితంగా తాగునీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశామని మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. బుధవారం అవుకు రోడ్డులోని సాయిబాబా అలయంలో రాజారెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు బీసీ గుర్రెడ్డి, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం పట్టణంలోని అన్ని ఆలయాలు, మసీదులు, చర్చిల్లో ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీరామ సుబ్రహ్మణ్యం, బలరామయ్య, గాదంశెట్టి వేణుగోపాల్, గుండా శ్రీనివాసులు, వై.మద్దిలేటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛను అమలు చేయాలని ధర్నా

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని దక్షిణమధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డోన్ బ్రాంచి ఛైర్మన్ ఎస్.షబ్బీర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం రైల్వేస్టేషన్‌లో ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో చీఫ్ లోకో ఇన్‌స్పెక్టర్ మునిస్వామి, సంఘం వైస్ ఛైర్మన్ హెప్రయీమ్, కోశాధికారి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విధులపై బీఎల్‌వోలకు శిక్షణ

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని అమ్మవారిశాల కల్యాణ మండపం ఆవరణలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ఆధ్వర్యంలో మండలంలోని బీఎల్‌వోలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ సునిల్ హాజరైన బీఎల్‌వోలకు ఎన్నికల జాబితా నిర్వహణ, బీఎల్‌వోల విధులు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీఎల్‌వోలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జల సవ్వడి వేళ.. సన్నద్ధత ఏదీ?

వర్షాకాలం నేపథ్యంలో రానున్న కాలంలో ఆశాజనకంగా వానలు కురుస్తాయిని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో ఆనకట్టలు నిండి కాల్వలకు నీరు వస్తాయని రైతులు ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సాగుకు రైతులు ఇప్పటికే సన్నద్ధమయ్యారు. అనుకున్న సమయంలో వర్షాలు కురిస్తే జులైలోనే సాగు కాల్వకు నీరు రావచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సాగు కాల్వ చాలా చోట్ల దెబ్బతినడంతోపాటు, పూడిక నిండిపోయింది. అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

దెబ్బతిన్న లైనింగ్



చాగలమర్రి, న్యూస్‌టుడే: కేసీ ప్రధాన కాల్వ నిర్వహణ అధ్వానంగా మారింది. చాగలమర్రి మండలంలో దాదాపు 8 కి.మీ. మేర కాల్వ విస్తరించి ఉంది. మండలంలోని రాజోలి నుంచి కుందూ నీటితో కేసీ కాల్వ ప్రవహిస్తోంది. రాజోలి నుంచి ఇడమడక సమీపంలో వైఎస్సార్ కడప జిల్లాలో ప్రవేశిస్తుంది. ప్రధాన కాల్వ పలు చోట్ల లైనింగ్ దెబ్బతిన్నాయి. ప్రధాన కాల్వ 11 కమాన్ల సమీపంలో ప్రధాన కాల్వ ఓ వైపు కట్ట దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితుల్లో ఉంది. వరద పారితే వెంటనే కేసీకి నీటిని విడుదల చేస్తారు. కుందూకు నీరు రాక ముందే అధికారులు అప్రమత్తమై అత్యవసరమైన చోట్ల పనులు చేస్తే బాగుంటుందని రైతులు కోరుతున్నారు.

మరమ్మతులు కరవు

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఎస్సార్బీసీ ప్రధాన కాల్వ నుంచి పంట కాల్వ వరకు అధ్వానంగా మారిపోయాయి. ఇటీవలే సుమారు రూ.15కోట్లు మంజూరైనా పనులు మాత్రం చేపట్టలేక పోయారు. బనకచెర్ల హెడ్‌రెగ్యులేటర్ నుంచి అవుకు రిజర్వాయర్ వరకు 126 కి.మీ. ప్రధాన కాల్వ ఉంది. సుమారు 12 బ్లాకుల ద్వారా ప్రధాన కాల్వ నుంచి కిందికి సాగు నీరు అందిస్తారు. సుమారు 1.50లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. బనగానపల్లి సమీపంలోని పదో బ్లాకుకు సంబంధించిన తూము కింద వ్యర్థాలు చేరి పైకి లేపేందుకు ఇబ్బందిగా మారిపోయింది. ఈ తూము నుంచి కోవెలకుంట్ల వరకు 10వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. తూము మాట అటుంచితే బ్లాకు ద్వారా వెళ్లే ప్రధాన పంట కాల్వ దెబ్బతింది. చివరి ఆయకట్టు రైతులకు నీరు సక్రమంగా అందక పోవడంతో ఆరుతడి పంటలు వేసుకునే పరిస్థితి వచ్చింది.

కనిపించని సూచికలు.. జరగవా ప్రమాదాలు

బేతంచెర్ల నుంచి సిమెంట్‌నగర్ వరకు ఏర్పాటు చేసిన ప్రమాద సూచికలు విరిగి ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ మార్గంలో నిత్యం పెద్దఎత్తున వాహనాల రాకపోకలు సాగిస్తుంటారు. సిమెంట్‌నగర్ నుంచి తమ్మరాజుపల్లె గ్రామం వరకు ఇలా విరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న సూచికలు చాలా ఉన్నాయని, అధికారులు స్పందించి ప్రమాద సూచికలకు మరమ్మతులు చేయాల్సిన అవరం ఉందని వాహనచోదకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సిమెంట్‌నగర్(బేతంచెర్ల)

రక్షణ గోడలు శిథిలం

ఉయ్యాలవాడ మండలం భీమునిపాడు- ఆర్.జమ్మలదిన్నె ఆర్అండ్‌బీ రహదారి మార్గంలో ముదుగుందవాగుపై నిర్మించిన కల్వర్టు రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. వాహనాలు కల్వర్టు వద్ద అదుపు తప్పితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ మార్గంలో ఉయ్యాలవాడ, ఆళ్లగడ్డ, జమ్మలమడుగు ప్రాంతాలకు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంది. ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి ఆర్అండ్‌బీ అధికారులు దెబ్బతిన్న కల్వర్టును మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆర్.జమ్మలదిన్నె(ఉయ్యాలవాడ)

మలుపుల దారి.. అప్రమత్తతే ముఖ్యం



బనగానపల్లి మండల పరిధిలోని యాగంటి క్షేత్రం నుంచి కటికవానికుంటకు వెళ్లే ప్రధాన రహదారి మలుపులతో ఉంది. చాలా మలుపులు ఉండటంతో ఈ దారిలో ప్రయాణించాలంటే గుండెలు జారిపోతాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదం తప్పదు. ఇటీవల ఓ ఆటో బోల్తా పడి ప్రయాణికులు గాయపడ్డారు. ఇదే దారిలోనే యాగంటి, మద్దిలేటి స్వామి క్షేత్రాలకు యాత్రికులు ప్రయాణం సాగిస్తుంటారు.

– న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

అధ్వానంగా ఆయకట్టు దారి

అవుకు సమీపంలో ఓబుళాపురం రహదారి కోతకు గురైంది. దీంతో పొలాలకు వెళ్లే రైతులు అవస్థలు పడుతున్నారు. విధిలేని పరిస్థితుల్లో రైతులు సొంత ఖర్చులతో రస్తాలు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటున్నారు. వర్షం కురిస్తే చీమలతిప్పరోడ్డు, ఓబుళాపురం రస్తాలో వెళ్లడం కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితే మెట్టుపల్లె, రామవరం, అన్నవరం పరిసరాల్లో కొనసాగుతోంది. అధికారులు పరిశీలించి ఆయకట్టు రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అవుకు

దిగజారుడుతనానికి పరాకాష్ట

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మహిళలను గౌరవించడం సంస్కారం అని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి బుధవారం పేర్కొన్నారు. మహిళలను ఆడబిడ్డలుగా భావించే సంస్కృతి మనదన్నారు. వైకాపా నేతలు అసభ్యపదజాలంతో మహిళలను రోజుకో విధంగా అవమానిస్తున్నారన్నారు. మహిళా ఎమ్మెల్యేపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైకాపా దిగజారుడుతనానికి పరాకాష్ట అని ఆరోపించారు.

పవన విద్యుత్తు ఏర్పాటుకు సహకరించాలి

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో నరసింహులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలో వివిధ గ్రామాల్లో ఏకోరెన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే పవన విద్యుత్తు నిర్మాణానికి ఆయా గ్రామాల రైతులు సహకరించాలని ఆర్డీవో నరసింహులు కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి, సంస్థ ప్రతినిధి దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెండేకల్లు, ముద్దవరం గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ గూటుపల్లె, ముద్దవరం, పెండేకల్లు, కొలుములపల్లె, బేతంచెర్ల, ఆర్ఎస్ రంగాపురం గ్రామాల్లో విండ్ పవర్ ఏర్పాటుకు సంబంధించి 374 ఎకరాల డి.పట్టా, రెవెన్యూ భూములను తీసుకుంటుందన్నారు. రైతుల భూములకు ఎకరాకు ఏటా రూ.30 వేల లీజు చెల్లిస్తుందని తెలిపారు. లీజు కాలపరిమితి 30 ఏళ్లు అన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ మారుతీ, వీఆర్వోలు రమణారెడ్డి, వెంకటరామయ్య పాల్గొన్నారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: శెట్టివీడు గ్రామ సమీపంలో బుధవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. గొడిగనూరు గ్రామానికి చెందిన ఏసోబు, అతని బంధువైన వైఎస్సార్ కడప జిల్లా బద్రిపల్లెకు చెందిన మార్కుతో ద్విచక్రవాహనంలో వస్తుండగా, చాగలమర్రి నుంచి నవతేజ్ ద్విచక్రవాహనంలో చెంచుగూడేనికి బయలుదేరాడు. శెట్టివీడు గ్రామానికి చేరుకోగానే ప్రమాదవశాత్తు రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఏసోబు, మార్కులు గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని విచారణ చేపట్టారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రహదారి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని వీవర్స్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు పథకాలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రూ.10లక్షల వ్యయంతో రహదారి పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ బాషా తెదేపా నాయకులు విష్ణు, రామాచారి, రవి పాల్గొన్నారు.

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగవు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మహిళలపై వైకాపా నాయకులు మరీ నీచంగా మాట్లాడడం అసహ్యంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరు మహిళా ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల శ్రేయస్సుతో పాటు సమాజసేవలోనూ పాలు పంచుకోవాలని పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా విద్యార్థి సంఘం నాయకులకు సూచించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ సంఘం నాయకులతో పాటు భాజపా నాయకులు బుధవారం జడ్పీ విశ్రాంతి భవన సమీపంలో స్వామి వివేకానందకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్పీజీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డోన్ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకటరమణ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ ఇంతియాజ్‌బాషా తదితరులు

కార్మిక హక్కులను కాలరాస్తున్నారు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య

డోన్, న్యూస్‌టుడే: దేశ సంపదను కొల్లగొట్టే కార్పొరేట్లకు కాపుకాస్తు కేంద్ర ప్రభుత్వం కార్మిక శ్రమజీవులకు భద్రతలేకుండా చేశారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య ఆరోపించారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా డోన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణ, అన్వర్, అబ్బాస్, జులేఖ, పుల్లయ్య, సురేంద్ర, వెంకటేష్‌గౌడ్, భాస్కర్‌కృష్ణ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నక్కిశ్రీకాంత్, శివరాం, మాణిక్యంశెట్టి పాల్గొన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చాగలమర్రి పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమ్మె చేపట్టారు. తహసీల్దారు కార్యాలయంలో బుధవారం తహసీల్దారు విజయ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, సంజీవమ్మ, రజిని, సువర్ణ, రహెనా పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలని నిరసన

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కార్మికులకు 8 గంటల పని విధానం అమలు చేయాలని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కరీంబాషా, సీఐటీయూ జిల్లా నాయకులు సుధాకర్ అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కోవెలకుంట్లలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకాల కింద పనిచేసేవారికి రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో ర్యాలీ చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

లేబర్ కోడ్‌లు ఉపసంహరించుకోవాలి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించి లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బుధవారం పట్టణంలో సీపీఎం మండల కార్యదర్శి మధుశేఖర్, పట్టణ కార్యదర్శి వైబీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన దేశవ్యాప్త సమ్మె కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గోవిందపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: కిరాణ దుకాణాల్లో మత్తుపదార్థాలు, మత్తు పానీయాలు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ దస్తగిరిబాబు బుధవారం హెచ్చరించారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పొలం పాస్ పుస్తకం కోసం రూ.20 వేలు లంచం అడగటంతో పాటు తమ సంతకాలు ఫోర్జరీ చేశాడని పండ్లాపురం గ్రామానికి చెందిన చంద్రకాంత్ వీఆర్వో నాగేశ్వరరావుపై ఫిర్యాదు చేసినట్లు తహసీల్దారు నారాయణ రెడ్డి బుధవారం తెలిపారు. ఫిర్యాదు మేరకు విచారించి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు తెలిపారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గురువారం కొలిమిగుండ్లకు వస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు వీఆర్ లక్ష్మీరెడ్డి చెప్పారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా రానున్నట్లు వారు తెలిపారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు జీవయ్య కోరారు.

బోడెమ్మనూరు(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులు దృష్టి మళ్లించాలని ఏవో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బోడెమ్మనూరు, కొండుపల్లె, ఆర్.పాంపల్లె గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల పేర్ల జాబితా ప్రదర్శించినట్లు ఏవో ప్రమీల పేర్కొన్నారు. చాకరాజువేముల, డబ్ల్యూకొత్తపల్లె గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

నక్కలదిన్నె(రుద్రవరం), న్యూస్‌టుడే: నక్కలదిన్నె గ్రామం పక్కన లాలయ్యపేటలో ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మహమ్మద్‌రఫీ తెలిపారు. నిందితుల నుంచి రూ.9,980 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

ఏనుగుమర్రి (ప్యాపిలి), న్యూస్‌టుడే: ఏనుగుమర్రి గ్రామానికి చెందిన రామాంజినేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఓ గర్భిణి రెండో కాన్పుకు స్థానిక పీహెచ్‌సీకి బుధవారం కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఉమ్మనీరు తక్కువగా ఉండటంతో ఆళ్లగడ్డకు సిఫార్సు చేశారు. చాగలమర్రి 108 సిబ్బంది గర్భిణిని అంబులెన్సులో తీసుకెళ్తుండగా ప్రసవమైంది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. కార్యక్రమంలో ఈఎంటీ బీఎం రెడ్డి, పైలెట్ బ్రహ్మానందరెడ్డి ఉన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను సహించబోమని సీఐటీయూ నాయకులు అన్నారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు పట్టణంలో ధర్నా చేశారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, కార్మిక చట్టాలను పటిష్ఠపరచాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి చిన్న రహిమాన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి బుధవారం కార్యకర్తలు, ఆయాలతో కలిసి తహసీల్దార్ సువర్ణాదేవికి వినతిపత్రం అందించారు.

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

కార్యక్రమానికి హాజరైన అధికారులు, సచివాలయ సిబ్బంది

ఆళ్లగడ్డ గ్రామీణం,న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో నూర్జహాన్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచికపై పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలు అన్ని రంగాల్లో పురోగతి సాధించడానికి ప్రణాళిక పరంగా కార్యచరణ చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో శోభావివేకవతి, ఏవో కిశోర్‌కుమార్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: గ్రామాల సుస్థిరాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఎంపీడీవో ఫజుల్ రహిమాన్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచికపై మండల అధికారులు, సచివాలయ సిబ్బందికి బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 స్వప్నం సాకారం దిశగా అడుగులు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో సోమశేఖర్, ఏవో విజయ్‌కుమార్‌రెడ్డి, ఈవోఆర్డీ మల్లికార్జున, ఏఈ మహేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తిప్పమ్మ, రాధమ్మ పాల్గొన్నారు.

సంజామల, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి వార్షిక కార్యాచరణ ప్రణాళికలు అధికారులు తయారు చేయాలని ఎంపీడీవో సాల్మన్ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలంలోని పలుశాఖల అధికారులకు ఆర్‌జీఎస్‌ఏ వార్షిక కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎవరి శాఖలపై వారు గ్రామ వివరాలను సమగ్రంగా తయారు చేయాలన్నారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పొదుపు భవనంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచికపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఏఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఈ వెంకటరమణ

రాంపల్లెలో ప్రత్యేక బందోబస్తు

పీర్లను మోస్తున్న సిబ్బంది

రాంపల్లె(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని రాంపల్లె గ్రామంలో పీర్లు మోసే విషయంతో వివాదం నెలకొంది. గ్రామంలో పీర్లు మోసే విషయంపై ఈనెల 7వ తేదీన చాగలమర్రి తహసీల్దారు కార్యాలయంలో ఆర్డీవో విశ్వనాథ్, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్‌కుమార్‌లు గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి పీర్ల ఊరేగింపులో ఘర్షణలకు తావివ్వరాదని తెలియజేశారు. పీర్లను ఎత్తే విషయంలో వివాదం ఉండటంతో పోలీసులే పీర్లను ఎత్తారు. క్విక్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు దస్తగిరి, నూర్‌బాషాలు పీర్లను ఊరేగించారు. ఆళ్లగడ్డ గ్రామీణ సీఐ మురళీధర్‌రెడ్డి, ఎస్సై సురేష్ ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

కరవైన మైదానం.. ఆటలకు దూరం

○ క్రీడల్లో విద్యార్థులకు ప్రోత్సాహం శూన్యం

పరిశీలన

బేతంచెర్ల, ప్యాపిలి, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరం. క్రీడల్లో సత్తా చాటుకుంటున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు. వారి ప్రతిభను మరింత చాటుకోవాలనే తపన ఉన్నా అందుకు సరిపోయే మైదానాలు, ఆట పరికరాలు లేక క్రీడల్లో రాణించలేని పరిస్థితి. తగిన ఏర్పాట్లు చేస్తే విద్యార్థుల జీవితాలు వృద్ధిలోకి వస్తాయి. ఈ విషయంపై పాలకులు గానీ, అధికారులు గానీ చొరవ చూపడం లేదు. బేతంచెర్ల మండలంలో ప్రాథమిక 8, ప్రాథమికోన్నత 25, ఉన్నత పాఠశాలలు 13 ఉన్నాయి. ఇందులో మూడు ఉన్నత పాఠశాలలకు మైదానాలు ఉండగా, 10 బడులకు మైదానాలు లేవు.

ఇసుకలో ఆడుకుంటున్న విద్యార్థులు

ఈ చిత్రంలో కన్పించేది బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్‌నగర్ జడ్పీ ఉన్నత పాఠశాల. ఈ పాఠశాలకు స్థలం లేకపోవడంతో బాలలు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ 480 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉన్న కొద్దిపాటి మైదానం ఉన్నా నిర్మాణ పనులు చేపడుతుండటంతో ఇసుక, రాళ్లు, మట్టితో నిండి ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది. క్రీడా పరికరాలు ఉన్నా, సరైన ఆటస్థలం లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరం అవుతున్నారు. విద్యార్థులకు ఆట స్థలం కేటాయించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఏళ్లుగా అవస్థలు

కోవెలకుంట్లలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆడుకునేందుకు ఆటస్థలం కరవైంది. ఇక్కడ 600 పైగా బాలలు చదువుతున్నారు. మైదానం లేక ఆడుకునేందుకు ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. దూరంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆడుకోవాల్సి వస్తోంది. బడిలో ఆటస్థలం లేకపోవడంతో విద్యార్థులు ఆటలకు దూరం కావాల్సి వస్తోందని విద్యార్థులకు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈఓ వెంకటసుబ్బయ్య దృష్టికి తీసుకెళ్లగా పాఠశాలకు ఎక్కువగా స్థలం లేనందున, స్థానిక పెద్దగ్రౌండ్‌కు వెళ్లి ఆడుకోవాల్సి వస్తోందని తెలిపారు.

నిర్మాణ పనులతో ఆటంకం

ప్యాపిలి మండలంలో మొత్తం 13 జడ్పీ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 650 మంది విద్యార్థులు చదువుతున్నారు. గతంలో ఈ బడికి క్రీడా మైదానం ఉండేది. ప్రస్తుతం నాడు-నేడు రెండో విడత పనులు జరుగుతుండటంతో విద్యార్థులకు క్రీడా మైదానం లేక అవస్థలు పడుతున్నారు. పక్కన ఇసుక, మట్టి తదితరాలు ఉండటంతో ఆటలకు అనువైన స్థలంగా లేదు.

కష్టం కనిపించదా.. తీర్చాలనిపించదా..!

రవాణా సదుపాయాలు మెరుగు పరుస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయి. కొరాపుట్ జిల్లాలో అనేక గ్రామాల్లో ఇప్పటికీ రోడ్డు, వంతెనలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దశమంత్‌పూర్ సమితిలో పిండాపోడ్రో పంచాయతీలోని అంధారి నదిపై వంతెన నిర్మించకపోవడంతో నదిలో నడుములోతులో దిగి పలు గ్రామాల ప్రజలు అవతలి ఒడ్డున పంచాయతీ కేంద్రానికి వెళ్తున్నారు. రేషన్, పింఛను ఇతర అవసరాలకూ నది దాటాల్సిందే. విద్యార్థులు సైతం పాఠశాలకు వెళ్లాలంటే తల్లిదండ్రులు భుజాన ఎక్కించుకుని అవతలి ఒడ్డుకు చేరుస్తున్నారు. వంతెన నిర్మిస్తే తమ సమస్యలు తీరుతాయని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై సమితి ఇంజినీర్ అభిషేక్ షడంగిని ప్రశ్నించగా ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినట్లు తెలిపారు.
–న్యూస్‌టుడే, సిమిలిగుడ

రేపు రాహుల్, మల్లికార్జున ఖర్గే రాక

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ కార్యదర్శి కె.సి.వేణుగోపాల్‌లు శుక్రవారం(11న) భువనేశ్వర్ రానున్నారు. బర్ముండా బస్టాండు చేరువలోని మైదానంలో కాంగ్రెస్ చేపడుతున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సమావేశంలో అగ్రనేతలు పాల్గొంటారు. దీనిపై పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్ బుధవారం భువనేశ్వర్‌లో విలేకరులతో లక్ష మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందన్నారు. కార్యక్రమం తర్వాత భువనేశ్వర్‌లోని కాంగ్రెస్ భవన్‌కు చేరుకుని దిల్లీ పెద్దలు రాష్ట్ర నేతలతో చర్చిస్తారని, సమీప భవిష్యత్తులో చేపట్టనున్న కార్యాచరణపై దిశానిర్దేశం చేస్తారన్నారు. అగ్రనేతల రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో పునరుత్సాహం వస్తుందన్నారు.

విద్యార్థులపై చిన్నచూపు తగదు

సమితి కార్యాలయం వద్ద నిరసన

సమితి కార్యాలయం వద్ద విద్యార్థుల నిరసన

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను అధికారులు చిన్నచూపు చూస్తున్నారని వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాము చదువుతున్న ఆశ్రమ పాఠశాలల్లో కనీస సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులంతా బుధవారం నందపూర్ సమితి కేంద్రానికి చేరుకొని తమ గోడును వినిపించారు. సమితి కేంద్రం నందపూర్‌లో సంక్షేమ విభాగం ద్వారా 200 పడకల ఆశ్రమ పాఠశాల ఉండగా విద్యార్థులకు భోజనాలు సక్రమంగా అందించడం లేదని, వారు నిత్యం వాడుకునే సామగ్రి ఇవ్వడం లేదని సమితి కేంద్రంలో బ్లాక్ కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. సమితి అభివృద్ధి అధికారి దుర్గా ప్రసాద్ దొర చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యలతో పాటు భోజనం నాణ్యంగా ఉండటం లేదని ఇన్వెర్టర్ లేకపోవడం విద్యుత్తు సరఫరా నిలిచిపోతే అంధకారంలో మగ్గుతున్నామని గోడు వినిపించారు. వినతి పత్రం అందజేశారు. దొర స్పందిస్తూ అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఆశ్రమం పాఠశాలకు వెళ్లిపోవాలని సూచించారు. వెంటనే ప్రధానోపాధ్యాయురాలు అంజులత గరడాను పిలిచి మందలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. దీనిపై సమితి అభివృద్ధి అధికారి దొర మాట్లాడుతూ సమితి సంక్షేమ అధికారి నాగేన్ త్రిపాఠితో దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తానని వెల్లడించారు.

మా పౌరులను ఇబ్బంది పెడితే ఊరుకోం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ ఎంపీ మొహువా మొయిత్రా బుధవారం ఒక వీడియో సందేశం విడుదల చేశారు. ఝార్సుగుడలో పోలీసు అధికారులు 23 మంది బెంగాల్ కార్మికుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తుండటంపై తప్పు పట్టారు. తమ రాష్ట్ర పౌరుల్ని అదుపులోకి తీసుకోవడం సందేహించినా, వారి వద్ద ఆధార్, ఇతర గుర్తింపు కార్డులున్నాయన్నారు. మునుపెన్నడూ ఇలా జరగలేదని, భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా కక్షసాధింపునకు దిగుతున్నట్లు ఆరోపించారు. ఒడిశా పర్యాటక రంగం ద్వారా 50 శాతం ఆదాయం బెంగాల్ సందర్శకుల ద్వారా వస్తుందని ప్రభుత్వం మరిచిపోకూడదన్నారు. వారిని విడిచిపెట్టకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో బంగ్లా శరణార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని ఒడిశాలోకి ప్రవేశించి వివిధ కర్మాగారాల్లో కార్మికులుగా చేరారన్న సమాచారంతో హోంశాఖ పలువురు అనుమానితులను ప్రశ్నించింది. ఈ క్రమంలో ఝార్సుగుడలో బెంగాల్ కార్మికుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఎంపీ మొహువా స్పందించారు. పశ్చిమ మండల పోలీసు ఐజీ హిమాంశులాల్ రవుర్కెలాలో మాట్లాడుతూ అనుమానిత కార్మికులను మాత్రమే ప్రశ్నిస్తున్నామని, ఉద్దేశపూర్వకంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్పష్టం చేశారు.

నేడు 20 జిల్లాలకు వర్ష సూచన

గోపాలపూర్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బెంగాల్, ఝార్ఖండ్ సరిహద్దుల్లో కొనసాగుతోందని, దీని ప్రభావంతో బుధవారం పశ్చిమ, కోస్తా జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం(ఐఎండీ) అధికారి ఎస్సెమూర్తి సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. గురువారం(10న) బాలేశ్వర్, భద్రక్, జాజ్‌పూర్, కేంద్రపడ, కటక్, జగత్సింగ్‌పూర్, సుందర్‌గడ్, ఝార్సుగుడ, బరగఢ్, సంబల్‌పూర్, దేవ్‌గఢ్, అనుగుల్, ఢెంకనాల్, కేంఝర్, మయూర్‌భంజ్, పూరీ, ఖుర్ధా, నయాగఢ్, గంజాం, గజపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న అంచనాతో 'ఎల్లో' హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించారు.

వరద పరిస్థితి లేదు

రాష్ట్రంలో వరదల పరిస్థితి లేదని, మహానది, వైతరణి, సువర్ణరేఖ నదుల ప్రమాదస్థాయి దాటి ప్రవహించడం లేదని జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీరు చంద్రశేఖర్‌పాఢి బుధవారం భువనేశ్వర్‌లో విలేకరులకు చెప్పారు. హిరాకుడ్ జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గినందున నాలుగు గేట్లు మూసేసి 18 గేట్ల ద్వారా నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నదుల క్యాచ్‌మెంట్ ప్రాంతాలపై గట్టి నిఘా ఉంచామని, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని పాఢి తెలిపారు.

అక్రమ మార్గంలో పూరీ క్షేత్రంలోకి ప్రవేశం

నలుగురి అరెస్టు

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రం మేఘనాథ ప్రహరీ మీదుగా ఆలయంలోకి ప్రవేశించిన నలుగుర్ని బుధవారం సింహద్వార ఠాణా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దక్షిణ ద్వారం పరిధిలోని వ్యర్థాలు పోగై ఉన్నచోట ప్రహరీ వద్ద ఒక నిచ్చెన ఉంది. దీని మీదుగా పైకి ఎక్కి లోపలకు వెళ్లారు. సేవాయత్ బిశ్వనాథ్ ఖుంటియా ఇది గమనించి పోలీసులకు తెలిపారు. ఖుంటియా విలేకరులతో మాట్లాడుతూ ప్రహరీ మీదుగా ఎంతోమంది అడ్డగోలుగా ఆలయ ప్రవేశం చేస్తున్నారని, యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు పరిస్థితి సమీక్షించి శాశ్వత చర్యలు తీసుకునేందుకు వీలుగా శ్రీక్షేత్ర అభివృద్ధి అధికారి అజయ్‌జెనా అధ్యక్షతన నలుగురు ప్రతినిధులతో సంఘం ఏర్పాటైంది.

త్వరలో మంత్రివర్గ విస్తరణ

గోపాలపూర్, న్యూస్‌టుడే: కొద్ది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరగనుందని, అర్హులకు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చోటు కల్పిస్తారని ఆరు పదవులు భర్తీ అవుతాయని భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ చెప్పారు. మంగళవారం రాత్రి పూరీ వచ్చిన ఆయన జగన్నాథుని సన్నిధిలో పూజలు చేశారు. మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సామల్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రణాళికా బోర్డు, జిల్లా బోర్డులు, మహిళా కమిషన్, శిశు సంక్షేమ కమిషన్, సహకార, కార్పొరేషన్ అధ్యక్ష పదవులన్నీ భర్తీ చేస్తామన్నారు. అంకితభావంతో పనులు చేస్తున్న వారికి పదవులు వరిస్తాయని చెప్పారు.

నేత్రపర్వంగా నీలాద్రి బిజె

శ్రీక్షేత్రం వద్ద భక్తజన సంద్రం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జై జగన్నాథ్, హరిబోల్ ప్రార్థనలు మార్మోగుతుండగా పూరీ శ్రీక్షేత్రంలో మంగళవారం రాత్రి జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనుల(చతుర్ధామూర్తులు) నీలాద్రి బిజె వేడుక నేత్రపర్వంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రథయాత్రలో అంతిమఘట్టం చతుర్ధామూర్తుల శ్రీక్షేత్ర ప్రవేశం కాగా రాత్రి 11 గంటల వరకు పొహండి చేపట్టారు.

మహాలక్ష్మికి రసగుల్లాలు

జగన్నాథుని ఆలయ ప్రవేశం సమయంలో ఆనవాయితీ ప్రకారం సేవాయత్‌లు సింహద్వారం కొద్దిసేపు మూసేశారు. తలుపు తీయమని స్వామి మహాలక్ష్మిని వేడుకున్న వైనం కీర్తనగా ఆలపించారు. తర్వాత తల్లికి పురుషోత్తముడు రసగుల్లాలు తెచ్చానని, అలక తగదని బుజ్జగించి ప్రసన్నం చేసుకున్నాక తలుపులు తెరిచారు. గర్భగుడిలో రత్నసింహాసనంపై దారు విగ్రహాలను ఆసీనం చేశారు.

ఆలయ దర్శనం.. ప్రసాదం

బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయం తలుపులు తెరిచిన సేవాయత్‌లు స్వామి సన్నిధిలో మంగళహారతి, మైలం, అబకాశ, తిలకధారణ, గోపాలవల్లభ సేవలు నిర్వహించారు. శ్రీక్షేత్రంలో భక్తుల దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. 12 రోజుల తర్వాత ఒబడా(మహాప్రసాదం) పురుషోత్తమునికి నైవేద్యం కాగా భక్తులందరికీ ఆనందబజారులో ప్రసాదాలు అందుబాటులో ఉంచారు.

పీఎంజీఎస్‌వై ప్రాజెక్టులపై సమీక్ష

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన(పీఎంజీఎస్‌వై) ప్రాజెక్టులపై రాష్ట్ర సర్కారు సమీక్ష నిర్వహించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహూజా అధ్యక్షతన లోక్‌సేవాభవన్‌లో రాష్ట్రస్థాయి 37వ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పీఎంజీఎస్‌వై రహదారుల పురోగతి, వంతెనల నిర్మాణం తదితర అంశాలను సమీక్షించారు. ఈ పథకం కింద రాష్ట్రంలో ఇంతవరకు 70,692.63 కి.మీ. మేర 17,560 రహదారులు, 637 వంతెనలను నిర్మించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పీఎంజీఎస్‌వై-4 ప్రోగ్రాం కింద 1,629 గ్రామాలకు రహదారి అనుసంధానం జరగాలని లక్ష్యం విధించిన సర్కారు ఆ దిశగా చర్చలు జరిపింది. ఎనిమిది జిల్లాల్లో 1,172 గ్రామాలను కలుపుతూ 1,103 రహదారుల నిర్మాణానికి ఆమోదం లభించిందని, ఆ ప్రతిపాదనలను కేంద్రానికి పంపించినట్లు సర్కారు పేర్కొంది. లక్ష్యాల అనుసారంగా నాణ్యమైన రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అహూజా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అహూజా అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు

మళ్లీ పరీక్షలు రాసే అవకాశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న పిల్లలు, 5, 8 తరగతుల పరీక్షలు తప్పినా(ఫెయిల్) రెండోసారి మళ్లీ రాసే అవకాశం కల్పించనుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి నియమావళి అమల్లోకి తీసుకొస్తున్నట్లు విద్యాశాఖ అధికారవర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాపౌట్లు నియంత్రించడానికి గట్టి చర్యలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

సొరకాయలు.. ముచ్చటైన కళాకృతులు

రాయగడలో ఉచిత శిక్షణతో లబ్ధి పొందుతున్న గిరిజన యువత



సొరకాయ కళాకృతితో హిమాన్షు శేఖర్

తయారీలో నిమగ్నమైన యువత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడలో ఎండిన సొరకాయలతో తయారు చేస్తున్న కళాకృతులు పలువురికి ఉపాధి బాట చూపుతోంది. వీటి తయారీకి అవసరమగు సొరకాయల సాగు గిరిపుత్రులకు ఆదాయం చేకూరుస్తోంది. దీనికితోడు కళాకృతుల తయారీలో ఉచితంగా శిక్షణ పొందుతూ గిరిజన యువత లబ్ధి పొందుతున్నారు. పర్యావరణ రక్షణకు దోహదపడే ఈ కళాకృతులకు మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల్లోనూ విపరీతమైన గిరాకీ ఏర్పడుతోంది. సొరకాయల కళాకృతుల తయారీని తొలిసారిగా రాయగడలో ప్రవేశపెట్టి, యువతకు, మహిళలకు శిక్షణ అందిస్తున్న ప్రధాన శిక్షకుడు హిమాన్షుశేఖర్ పాండ్యా దీనికంతటికీ మూల కారణంగా నిలుస్తున్నారు. బరువుపరంగా చాలా తేలికగా ఉండే సొరకాయలతో తయారు చేస్తున్న వివిధ కళాకృతులకు భువనేశ్వర్, దిల్లీ, కోల్‌కతా, బెంగళూరు తదితర మార్కెట్లో విపరీతమైన గిరాకీ ఉండడం గమనార్హం. వీటి తయారీకి ఏటా 25 నుంచి 27 ట్రక్కుల సొరకాయలను పాండ్యా, అతని బృందం గిరిజనుల నుంచి సేకరిస్తుంటారు. ఇందుకోసం ఒక్కో సొరకాయకు రూ.20 చొప్పున చెల్లిస్తున్నట్లు పాండ్యా తెలిపారు. సొరకాయల ఆకృతిని బట్టి వివిధ రకాల గృహాలంకరణ సామగ్రి, ఆకృతులను తయారు చేస్తున్నారు.

600 మందికి శిక్షణ

ఈ విషయమై హిమాన్షు మాట్లాడుతూ ఇప్పటి వరకు 600 మందికి ఇందులో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఏడాదిలో మూడు నెలల పాటు ఉండే ఈ శిక్షణ సమయంలో నెలకు రూ.6 వేల పారితోషకాన్ని ప్రభుత్వం యువతకు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. వీటి తయారీకి అవసరమగు సొరకాయలను 18 గ్రామాలకు చెందిన దాదాపు 2 వేల మంది గిరిజనులు సమకూరుస్తున్నారన్నారు. మార్కెట్లో రూ.10 పలికే ఒక్కో సొరకాయకు రూ.20 చొప్పున చెల్లిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ బృందం నేరుగా గ్రామాలకు వెళ్లి వీటిని సేకరిస్తుండడం ద్వారా గిరిజనులకు రవాణా ఖర్చులు తగ్గి రెట్టింపు ఆదాయం సమకూరుతోందని గుర్తు చేశారు. కళాకృతుల విక్రయానికి ఓర్మాస్, మిషన్ శక్తి తదితర సంస్థలు మార్కెట్ అనుసంధానాన్ని సమకూర్చుతున్నాయన్నారు.

రాష్ట్రమంతటా బంద్ ప్రభావం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బంద్ ప్రభావం కనిపించింది. భువనేశ్వర్, కటక్ జంట నగరాల్లో బ్యాంకింగ్, తపాలా, కేంద్ర పారిశ్రామిక సంస్థల్లో పనులు నిలిచిపోయాయి. సిటు, ఇతర ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు ర్యాలీలు నిర్వహించి, కొద్దిసేపు రైళ్లను ఆపివేశారు. కేంద్రప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేటు బస్సుల డ్రైవర్ల సంఘాలు తమ 7 డిమాండ్ల సాధన దిశగా మంగళవారం నుంచి ప్రారంభించిన సమ్మె కొనసాగించారు. దీంతో ఆర్టీసీ, మోబస్ సేవలు మినహా ప్రైవేటు బస్సులు తిరగలేదు. రవాణాశాఖ మంత్రి బిభూతి భూషణ్‌జెనా, ఇతర అధికారులతో డ్రైవర్ సంఘం ప్రతినిధుల చర్చలు జరిగినా ప్రతిష్టంభన కొనసాగుతోంది.

భువనేశ్వర్‌లో సిటు కార్మిక సంఘం ప్రతినిధుల నిరసన

బ్రహ్మపుర: బస్సులు తిరగకపోవడంతో బ్రహ్మపుర బస్టాండ్‌లో ప్రయాణికుల అవస్థలు

ఏడుగురి సేవాయత్‌లపై ఫిర్యాదు

గోపాలపూర్, న్యూస్‌టుడే: రథయాత్రలో విధులు నిర్వహించే సేవాయత్‌లు రథాలపైకి చరవాణులు తీసుకెళ్లకూడదని శ్రీక్షేత్ర యంత్రాంగం హెచ్చరించింది. నిబంధనలు అతిక్రమించి ఏడుగురు సేవాయత్‌లు చరవాణులు రథాలపైకి తీసుకెళ్లడంపై పాలనాధికారి అరవిందపాఢి సీరియస్‌గా పరిగణించారు. వారిపై పూరీ సింహద్వార ఠాణాలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పాఢి మంగళవారం రాత్రి పూరీలో విలేకర్లతో మాట్లాడుతూ ఆదేశాలు ఉల్లంఘించిన సేవాయత్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రానికి 37 లక్షల పీఎంఏవై నివాసాలు

రబినారాయణ్ నాయక్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన-గ్రామీణ్(పీఎంఏవై-జీ) కింద అదనంగా మరో 37 లక్షల నివాసాల మంజూరుకు సర్కారు యోచిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ పక్కా ఇళ్ల లక్ష్యంతో ప్రభుత్వం ఆ దిశగా వడివడిగా అడుగులేస్తోంది. ఈ విషయాన్ని పంచాయతీరాజ్, తాగునీటి శాఖ మంత్రి రబినారాయణ్ నాయక్ తాజాగా మీడియాకు వెల్లడించారు. ప్రతిపాదనను కేంద్రమం ఆమోదించిందని, దశలవారీగా వీటి కేటాయింపు కోసం రాష్ట్రప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. నవంబర్‌లోగా వీటి మంజూరు చేసేందుకు ఆలోచిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా సంబంధిత కేంద్ర మంత్రితో ఈ విషయమై చర్చించినట్లు రబినారాయణ్ పేర్కొన్నారు.

ముగ్గురు ఐపీఎస్‌లకు మావోయిస్టు ఆపరేషన్ బాధ్యతలు

సంజీవ్‌పండ అఖిలేశ్వర్ సింగ్ కన్వర్ విశాల్‌సింగ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: హోంశాఖ బుధవారం మావోయిస్టు ప్రాంతాల్లో నిఘా పెంచేందుకు ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను నియమించింది. నిఘా శాఖ ఏడీజీగా విధులు నిర్వహిస్తున్న సంజీవ్ పండకు ఆపరేషన్ మావోయిస్టు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించింది. పోలీసుశాఖ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అఖిలేశ్వర్‌సింగ్‌కు మావో ప్రభావిత జిల్లాల్లో నిఘా డీఐజీగా నియమితులయ్యారు. మరో సీనియర్ ఐపీఎస్ కన్వర్ విశాల్‌సింగ్‌కు దక్షిణ, పశ్చిమ మండల డీఐజీగా విధులు కేటాయించారు. కొంధమాల్, అవిభక్త కొరాపుట్, బొలంగీర్, నువాపడ, సంబల్‌పూర్, సుందర్‌గడ్, బరగడ్ జిల్లాల్లో మావోయిస్టు కదలికలు పెరిగాయి. 2026 మార్చి నాటికి పూర్తిగా నియంత్రించాలని ధ్యేయంగా కేంద్రం ఈ చర్యలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంశాఖ మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో కూంబింగ్ ఆపరేషన్లు ముమ్మరం చేస్తోంది.

గంజాంలో నియంత్రణలో అతిసారం!

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని దిగపొహండి, సన్నొఖెముండి, పాత్రపురం ఇతర సమితుల్లో ఇటీవల అతిసారం విజృంభించిన సంగతి తెలిసిందే. పదుల సంఖ్యలో రోగుల చికిత్సలకు ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో చేరిన సంగతి విదితమే. కాగా అతిసారం నియంత్రణలో ఉందని జిల్లా ముఖ్య వైద్యం, ప్రజారోగ్య అధికారి (సీడీఎం, పీహెచ్‌వో) కార్యాలయవర్గాలు మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. ఐదుగురు బాధితులు స్థానిక ఎమ్మెకేసీజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, మరో నలుగురు జిల్లాలోని వివిధ ఆరోగ్య కేంద్రాలు, సబ్ డివిజనల్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. బాధితులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వివరించారు.

డెంగీ ప్రబలకుండా చర్యలు తీసుకోండి!

మాట్లాడుతున్న కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కె. చిత్రంలో మేయరు దొళాయి, ఉపమేయరు వివేక్‌రెడ్డి తదితరులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని డెంగీ, అతిసారం ప్రబలకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కె అన్నారు. ఆరోగ్యశాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని అన్ని వార్డుల్లో దీనిపై ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. బీఈఎంసీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. ఆరోగ్యశాఖ అధికారులు ప్రణాళికతో వివిధ వార్డుల్లో చర్యలు తీసుకోవాలన్నారు. వార్డు కార్పొరేటర్లకు ముందుగా తెలియజేసి నియంత్రణ కార్యక్రమాలు జరపాలని సూచించారు. వార్డులలో డెంగీ, అతిసారం వంటి వ్యాధుల రోగులను గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కార్పొరేటర్లకు కమిషనర్ చెప్పారు.

విలీనంపై నిర్ణయం తీసుకుంటాం

బీఈఎంసీలో డెంగీ కేసులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కమిషనర్ రాజేషిర్కె అన్నారు. వర్షాలు కురవక ముందు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్లు త్రిపతిపాత్ర్, ప్రదీప్‌కుమార్ శత్పథి, జమ్ముల శ్రీనివాస్, సొనాలిగంతాయత్‌లు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయన్నారు. రొంగాయిలుండా, హల్దియపదర్, కుకుడాఖండి, జగదల్‌పూర్, అంకుశ్‌పూర్, దక్షిణపూర్ ఇతర పంచాయతీలు బీఈఎంసీలో విలీనం చేసేందుకు చర్చకు రాగా అందుకు మండలి సభ్యులు తీర్మానం తెలపగా దీనిపై ప్రభుత్వంతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు. మేయరు సంఘమిత్ర దొళాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్రహ్మపుర ఎమ్మెల్యే ప్రతినిధి అశోక్‌కుమార్ శుక్లా, ఉపమేయరు వివేక్‌రెడ్డి, ఉపకమిషనర్లు కల్యాణి సంఘమిత్ర, ఆశీర్వాద్ పరిడా, బీఈఎంసీ ఆరోగ్యాధికారులు, వివిధ విభాగాల ఈఈలు, జేఈలు పాల్గొన్నారు.

ఎమ్మెకేసీజీలో గుండె శస్త్రచికిత్సలు విజయవంతం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని ఎమ్మెకేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రిలోని 'కార్డియో థొరాసిక్ వాస్క్యులర్ సర్జరీ' (సీటీవీఎస్) విభాగం ఆధ్వర్యంలో మూడు ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలు విజయవంతంగా జరిగాయని జిల్లా ముఖ్య వైద్యం, ప్రజారోగ్య అధికారి (సీడీఎం, పీహెచ్‌వో) కార్యాలయవర్గాలు మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపాయి. బాధితులకు ఉన్నత స్థాయి వైద్య సేవలు అందించేందుకు సీటీవీఎస్ వైద్య నిపుణుల బృందం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

ఎమ్మెకేసీజీ ఆసుపత్రిలో సీటీవీఎస్ విభాగం

ఆరోగ్యకేంద్రం రోడ్డుకు మరమ్మతులు

స్పందనకు వందనం

కాశీనగర్, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలోని కాశీనగర్ సమితి హడ్డుభంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోడ్డు బురదమయంగా మారడంతో గ్రామ సర్పంచి తురంగి శంకర్ స్పందించారు. ప్రధాన రహదారి నుంచి ఆరోగ్య కేంద్రాన్ని కలిపే రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 8న 'దయనీయ స్థితిలో ఆరోగ్య కేంద్ర రోడ్డు' శీర్షికన కథనం ప్రచురించడంతో రహదారికి ఆనుకుని ఉన్న ఇళ్ల యజమానులకు నోటీసులు జారీ చేశామని, త్వరలోనే పంచాయతీ నిధులతో పక్కా రోడ్డు నిర్మిస్తామని సర్పంచి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర పథకాలు భేష్

పాలనాధికారి బిజయ్‌కుమార్‌దాస్‌తో జాతీయ ఆహార భద్రతా చట్టం డైరెక్టర్ సునీల్ సచదేవ, సబ్ కలెక్టర్ అనూప్ పండా

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాలోని వెనకబడిన ప్రాంతాల్లో అమలు చేస్తున్న పథకాల పనితీరు బాగున్నాయని జాతీయ ఆహార భద్రత చట్టం డైరెక్టర్ సునీల్ సచదేవ అన్నారు. గజపతి జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లాలోని ఆర్.ఉదయగిరి, గుమ్మ సమితుల్లో పర్యటించారు. ఆయనతోపాటు కేంద్ర ప్రాజెక్ట్ పర్యవేక్షకులు సచిన్‌కుమార్ పాల్గొన్నారు. ఆర్.ఉదయగిరి సమితిలోని అబరసింగి, సబరపల్లీ, గుమ్మ సమితిలోని రాగిడి, తరబ పంచాయతీల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల లబ్ధిదారులు, స్థానిక ప్రజలతో మాట్లాడారు. ఆహార సరఫరా, వినియోగదారుల సంక్షేమ శాఖకు చెందిన పలు పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం పర్లాఖెముండిలోని బియ్యం సేకరణ కేంద్రం, కంట్రోల్ మార్కెట్ కమిటీని సందర్శించి బియ్యం నాణ్యత, పరిమాణాన్ని పరిశీలించారు. పాలనాధికారి బిజయ్‌కుమార్ దాస్‌తో సమావేశమై అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో చేపట్టాలని కోరారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ అనూప్ పండా, అదనపు పౌర సరఫరాలశాఖ అధికారి స్నేహసిని బెహెరా, తదితర అధికారులు పాల్గొన్నారు.

వచ్చే నెల జగన్నాథుడి ఆభరణాల లెక్కింపు

పృథ్వీరాజ్ హరిచందన్

గోపాలపూర్, న్యూస్‌టుడే: వచ్చే నెల జగన్నాథుని స్వర్ణాభరణాల లెక్కింపు జరుగుతుందని, ఆర్బీఐ ఉన్నతాధికారులు సమక్షంలో చేపడతామని న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. మంగళవారం రాత్రి పూరీలో విలేకరులతో మాట్లాడారు. ఇద్దరు అధికారులను లెక్కింపునకు నియమించాలని ఆర్బీఐ యంత్రాంగానికి లేఖ రాశామన్నారు. త్వరలో ప్రభుత్వ నియమావళి(ఎస్‌ఓపీ) జారీ అవుతుందని, ఆభరణాల వివరాలు డిజిటలైజ్ చేస్తామన్నారు. వచ్చే ఏడాది రథయాత్ర సున్నాబెషా వేడుకలో ముగ్గురు మూర్తులకు నూతన ఆభరణాలతో అలంకరిస్తామన్నారు.

(c) eenadu

గర్భగుడిలోకి దేవదేవుడు



మందిరం బయటే వేచి ఉన్న జగన్నాథుడు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ శబరి శ్రీక్షేత్ర రథయాత్ర అనంతరం దేవదేవుని గర్భాలయ ప్రవేశం ఒక దైవ నాటకీయ ఘట్టం. నీలాద్రి విజయం అనంతరం జగన్నాథుడు గర్భాలయ ప్రవేశం పొందడం కన్నులకు కట్టినట్లుగా నిర్వహించారు. అలిగిన లక్ష్మీదేవిని ప్రసన్నురాలును చేసి, అమ్మవారికి ప్రీతికరమైన సంప్రదాయ వంటకాలను నైవేద్యంగా సమర్పించి, జగన్నాథుని గర్భాలయ ప్రవేశం జరిపించడంతో ఆ ఘట్టం పూర్తయింది. ఈవేడుకను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం ప్రారంభం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఆదివారం కేంద్రీయ పాఠశాల ప్రారంభంకాగా, బుధవారం నుంచి తరగతులు మొదలయ్యాయి. తొలి రోజున 198 మంది విద్యార్థులు హాజరయ్యారు. 1-5 తరగతులకు గాను ప్రధానోపాధ్యాయుడితో సహా 8 మంది ఉపాధ్యాయులు నియమితులయ్యారు.

లెంగ్తగూడ పాఠశాలకు ఉపాధ్యాయుల నియామకం

కాశీనగర్, న్యూస్‌టుడే: సమితిలోని వల్లాడ పంచాయతీ లెంగ్తగూడ ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను తాత్కాలికంగా నియమిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి మాయాధర్ సాహు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల్లో ఉపాధ్యాయుల బదిలీ ఆన్‌లైన్, హేతుబద్ధీకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీల కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే కొందరు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టుకున్నారు. ఉపాధ్యాయులు లేక గ్రామస్థులు, విద్యార్థులు కలిసి సోమవారం పాఠశాలకు తాళం వేసిన సంగతి తెలిసిందే. ఈ పాఠశాలలో దళిత హరిజన గిరిజన విద్యార్థులు సుమారు 123 మంది చదువుతున్నారు. వారి నిరసనలతో జిల్లా యంత్రాంగం దిగి వచ్చింది.

వైద్య శిబిరానికి పోటెత్తిన రోగులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ పట్టణంలో రాష్ట్రప్రభుత్వం ప్రారంభించిన ముఖ్యమంత్రి వాయు స్వస్థ సేవా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. శిబిరం సోమవారం ప్రారంభం కాగా, తొలి రోజు 263, రెండో రోజున 385 మందికి పరీక్షలు చేయగా, బుధవారం 454 మంది రోగులు శిబిరానికి చేరుకున్నారు. సీడీఎంవో సంతోష్ పండా ఆధ్వర్యంలో కటక్ ఎస్‌బీసీ వైద్య కళాశాల నుంచి ఆరుగురు నిపుణులు శిబిరంలో వైద్య పరీక్షలు చేసి, రోగులకు అవసరమైన మందులు అందజేశారు.

గ్రామాల్లో వైద్యసేవలు

జయపురం, న్యూస్‌టుడే: ఏకధాటిగా కురుస్తున్న వర్షాలు కారణంగా గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ బారిన పడుతున్న రోగుల సంఖ్య పెరుగుతుండటంతో ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుంది. కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ సమితి కత్రగూడ, చంపపాదర పంచాయతీల్లో బుధవారం బీడీవో సుకాంత్ పట్నాయక్ ఆధ్వర్యంలో శ్రీకాంత్‌శత్పథీ, ప్రవీణ్‌కుమార్‌దాస్, నిగమ్‌నంద్ బెహరా, డా.శివప్రసాద్ మహారాణా రోగులకు వివిధ వైద్యపరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు.

ప్రధానోపాధ్యాయుడిని నియమించొద్దని నిరసన

పాఠశాల గేటు వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఇది వరకు బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు మరోసారి నియామకం అవుతున్న విషయం తెలుసుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఆతడిని నియమించవద్దని డిమాండ్ చేస్తూ బుధవారం పాఠశాలకు తాళం వేసి ఆందోళన చేశారు. ఈ ఘటన నవరంగపూర్ జిల్లా రాయ్‌ఘర్ సమితి తురుడిహి గ్రామంలో చోటుచేసుకుంది. ప్రధానోపాధ్యాయుడు దేవ్‌దాస్ సత్నామి మద్యం మత్తులో విధులు నిర్వర్తిస్తున్నాడని, మధ్యాహ్నం భోజనం సరిగాపెట్టడం లేదని ఆరోపణల రావడంతో ఇటీవల అతడ్ని చందహండి సమితి బెహెరాముండా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు బదిలీ చేశారు. అతని స్థానంలో టెంటులిఖుంటి సమితి జోరిగుమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణపద మండల్‌ను తురుడిహికి బదిలీ చేశారు. ప్రశాంతంగా ఉన్న పాఠశాలకు మళ్లీ సత్నామిని బదిలీ చేశారని తెలుసుకున్న విద్యార్థులు, అలాంటి ఉపాధ్యాయుడు మాకొద్దు అంటూ ఆందోళన చేశారు.

వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం

ఖరగ్‌పూర్ పట్టణంలో మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. పలు వార్డుల్లో ముంపునీరు నిలిచిపోయి ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్థానిక గోల్‌బజార్, టింగ్రా మార్కెట్‌లోనికి ముంపునీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మరో 24 గంటలపాటు భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ కేంద్రం ప్రకటించింది. –న్యూస్‌టుడే, ఖరగ్‌పూర్

జగన్నాథ ప్రధాన్‌కు బెయిల్ మంజూరు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భాజపానేత జగన్నాథ ప్రధాన్‌కు బుధవారం ఖుర్దా జిల్లా న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. రూ.30 వేలు నగదు, ఒకరి పూచీకత్తు కోరింది. భువనేశ్వర్ నగరపాలక సంస్థ(బీఎంసీ) సహాయ కమిషనర్ రత్నాకర్ సాహు దాడి ఘటనలో అరెస్టయిన జగన్నాథ ఝార్పడ కారాగారంలో ఉన్న సంగతి తెలిసిందే.

సమితి అధ్యక్షురాలి దృష్టికి సమస్యలు

కాశీనగర్: కాశీనగర్ పంచాయతీ సమితి సాధారణ సమావేశం సమితి అధ్యక్షురాలు బల్ల సాయమ్మ అధ్యక్షతన బుధవారం జరిగింది. సభ్యులు మాట్లాడుతూ పలు ప్రజా సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి, జడ్పీ అధ్యక్షులు గవర తిరుపతిరావులు, సమితి ఉపాధ్యక్షురాలు ఎస్.కల్యాణి, జోన్-1 సభ్యురాలు ఆర్.రాజలక్ష్మి, బీడీవో దంబరుధర్ మల్లిక్ పాల్గొన్నారు.

EENADU Classifieds
FINANCIAL SERVICES
రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఎలుగుబంటి హల్‌చల్

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా పపదహండి సమితిలో దులాపూర్, దొలేయిగూడ, బితరసాహి, ఇతరత్రా ప్రాంతాల్లో ఎలుగుబంట్లు సంచారం పెరుగుపోతోంది. బుధవారం పలుచోట్ల భల్లూకాలను చూసి స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎలుగుబంట్లు ఆహార అన్వేషణలో అడవిని విడిచి గ్రామాల బాట పడుతున్నాయని, ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటామని సమితి అధికారి రాజశేఖర్ తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

బురద రహదారిలో వినూత్న నిరసన

నవరంగపూర్ జిల్లా జోరిగావ్ పంచాయతీ తాలియాంబలో బురద రహదారిపై వరి నాట్లు నాటుతూ మహిళలు నిరసన చేపట్టారు. జోరిగావ్-ఉమ్మర్‌కోట్ రహదారి దాదాపు ఒకటిన్నర కి.మీ మేర మరమ్మతులకు గురై బురదమయమైంది. మూడేళ్లుగా రోడ్డు నిర్మించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో రహదారి బురదగా ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని బుధవారం ఈ విధంగా నిరసన చేస్తున్నట్లు చెప్పారు.– న్యూస్‌టుడే, నవరంగపూర్

'పది' పరీక్షా ఫలితాలపై సమీక్ష

సమీక్ష నిర్వహించిన జిల్లా పాలనాధికారి వి.కీర్తివాసన్

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ సద్భావన సభాగృహంలో జిల్లా విద్యా విభాగ అధికారులతో పాలనాధికారి వి.కీర్తివాసన్ సమీక్ష నిర్వహించారు. తాజాగా కేంద్రమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా నిర్వహించిన సమీక్ష అనంతరం ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. తాజాగా పదో తరగతి పరీక్షా ఫలితాలపై ప్రత్యేక చర్చ నిర్వహించారు. జిల్లాలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు నిరాశపర్చడంతో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగుపడాల్సిన అవసర ముందని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏపీడీని నిలదీసిన అంత్యోదయ లబ్ధిదారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: అంత్యోదయ ఆవాస్ పథకంలో మంజూరుకావాల్సిన నగదు ఇంకా ఇవ్వలేదని ఆరోపిస్తూ బుధవారం నవరంగపూర్ జిల్లా పపదహండి ఏపీడీ దేవస్మిత్‌ఖర్‌ను లబ్ధిదారులు చుట్టుముట్టారు. మూడు నెలల కిందట తమకు మంజూరైన ఇంటి నిర్మాణ సొమ్ము ఇంకా ఎందుకు ఖాతాల్లో జమ చేయలేదని ప్రశ్నించారు. పాత ఇంటిని ధ్వంసం చేసి, అప్పులు చేసి కొత్త ఇల్లు నిర్మించుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీడీ దేవస్మిత ఖర్ మాట్లాడుతూ జాబితా ప్రకారం అకౌంట్ పే ద్వారా రానున్న రోజుల్లో డబ్బులు అందుతాయని నచ్చజెప్పగా ఆందోళనకారులు శాంతించి వెనుదిరిగారు.

భాజపా నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా నియామకం

వై.గణపతి

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురానికి చెందిన భాజపా నాయకుడు వై.గణపతిని పార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా నియమించింది. రాష్ట్రంలో మొత్తం 22 మందిని సభ్యులుగా నియమించగా అందులో గణపతి ఒకరు. గుణుపురంలో భాజపా బలోపేతానికి ఆయన కృషి చేసినట్లు పలువురు నాయకులు తెలిపారు.

ఫుట్‌బాల్ విజేత బ్రహ్మపుర పోలీసు జట్టు

ఛాంపియన్ బహుమతితో బ్రహ్మపుర పోలీసు జట్టు క్రీడాకారులు: చిత్రంలో అతిథులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అథ్లెటిక్ సంఘం(జీడీఏఏ) తరఫున స్థానిక మహాత్మాగాంధీ క్రీడామైదానంలో జరిగిన జిల్లా ఫుట్‌బాల్ లీగ్ పోటీలు మంగళవారం సాయంత్రం ముగిశాయి. ఇందులో తుదిపోరులో బ్రహ్మపుర పోలీసు జట్టు పెనాల్టీ షూటవుట్ సాయంతో 3-1 గోల్స్‌తో బారెక్స్ జట్టుపై గెలుపొందింది. మ్యాచ్ అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన ఒడిశా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి అభిజిత్ పాల్, బ్రహ్మపుర పోలీసు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీరంజన్, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్ ఆనంద్, టి.రాహుల్‌లు విన్నర్, రన్నర్ జట్ల క్రీడాకారులకు ట్రోఫీలు అందించారు. ఈ సందర్భంగా జీడీఏఏ ప్రధాన కార్యదర్శి జె.కామేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి అంతర్‌జిల్లా సహనీ కప్ ఫుట్‌బాల్ పోటీలు జరగనున్నాయని, నాలుగు జోన్లవారీగా నిర్వహించనున్న ఈ పోటీల సెమీఫైనల్, ఫైనల్ మ్యాచులు బ్రహ్మపురలో నిర్వహించేందుకు ఒడిశా ఫుట్‌బాల్ సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు కామేశ్వరరావు చెప్పారు. సహనీ కప్ పోటీలకు గంజాం జట్టు క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నామని కామేశ్వరరావు తెలిపారు.

బంద్ ప్రశాంతం

మాల్కన్‌గిరి: ఉమతాపుట్‌లో బంద్ నిర్వహిస్తున్న చోదకులు, రాజకీయనాయకులు

గుణుపురం: సబ్‌కలెక్టరు కార్యాలయం ప్రాంగణంలో..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. పలువురు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బంద్ కారణంగా రాష్ట్రంలోని పలు పట్టణాల్లో బస్సులు నిలిచిపోయి జనజీవనం స్తంభించింది. నిరసనకారులు రాస్తారోకో, ధర్నాలతో హోరెత్తించారు. – న్యూస్‌టుడే, పర్లాఖెముండి, మాల్కన్‌గిరి, ఖరగ్‌పూర్, గుణుపురం, జయపురం, రాయగడ పట్టణం

పర్లాఖెముండి బస్టాండ్‌లో నిలిచిపోయిన బస్సులు

ఖరగ్‌పూర్: వర్షంలోనూ సమ్మె చేస్తున్న ఆందోళనకారులు

రాయగడ పట్టణం: కపిలాస్ కూడలి వద్ద..

ప్లస్‌టు దరఖాస్తులు ప్రారంభం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో విక్రమ్‌దేవ్ వర్సిటీ, మహిళా కళాశాలలో బుధవారం ప్లస్‌టు దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. తొలి రోజున 188 మంది దరఖాస్తులు చేసుకోగా ఈ నెల 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనున్నట్లు ఆచార్యుడు లక్ష్మణ్‌పాత్ర్ తెలిపారు.

జీతాలు ఇవ్వడం లేదని ఆందోళన

జయపురం, న్యూస్‌టుడే: మూడు నెలలుగా తమకు అవుట్ సోర్సింగ్ సంస్థ(పొరుగు సంస్థ)కు చెందిన ఓ కంపెనీ జీతాలు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ బుధవారం జయపురం సమితి రాబణగూడ గ్రూపు హెల్త్ సెంటర్ ఉద్యోగులు విధులు బహిష్కరించి ఆందోళన చేశారు. బకాయిలు చెల్లించేంతవరకు తాము నిరసనలో పాల్గొంటామని తేల్చి చెప్పారు.

వనమహోత్సవ సందడి

జీసీఎమ్ఎస్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

సిమిలిగుడ: మొక్కలు నాటుతున్న వృద్ధులు

గుణుపురం, సిమిలిగుడ, న్యూస్‌టుడే: రాయగడజిల్లా గుణుపురం డివిజనులో వాడవాడలా వనమహోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం జీసీఎమ్ఎస్, ఫార్మసీ కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులు మొక్కలు నాటుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్కను నాటారు. పద్మపురం సమితి సవరపల్లి గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఎక్సైజ్, పోలీసు, అటవీ విభాగం అధికారులు మొక్కలు నాటారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. * సిమిలిగుడకు చెందిన సీనియర్ సిటిజన్ల సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ మమతారాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు వినయ్‌చంద్ర పట్నాయక్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో వృద్ధులంతా పాల్గొని మొక్కలను నాటారు.

దివ్యదర్శన యాత్రకు సన్నాహాలు

వివరాలను ప్రకటిస్తున్న పాతకోళీ శ్రీవేంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతకోళీ శ్రీవేంకటేశ్వరాలయం తరుపున మూడో ఏడాది దివ్యదర్శన యాత్రకు సన్నాహాలు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం రాత్రి పత్రికా సమావేశంలో ప్రకటించారు. శ్రీవారిని దర్శించుకోవాలని కోరిక ఉన్నా ఆర్థిక ఇబ్బందులతో దర్శన భాగ్యం పొందలేని నిరుపేద భక్తులకు ఎలాంటి ఖర్చు లేకుండా దగ్గరుండి దర్శనం చేయిస్తామన్నారు. నవంబరు 9వ తేదీన భక్తులను తిరుపతి తీసుకువెళ్లి శ్రీవారి దర్శనభాగ్యం కలిగించి తిరిగి 13వ తేదీన సురక్షితంగా తమ వాలంటీరు తీసుకువస్తారని ప్రకటించారు. మరిన్ని వివరాల కోసం ఆలయ కమిటీని సంప్రదించాలని సూచించారు.

ఐఐసీ రక్తదానం

అత్యవసర సమయంలో మహిళకు రక్తదానం చేసి ఆమె ప్రాణాలను కాపాడిన జయపురం సదరు ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ అందరి ప్రశంసలు పొందారు. బుధవారం హిమోగ్లోబిన్ లోపించడంతో ఆరోగ్యం క్షీణించి ఓ మహిళ చికిత్స కోసం జిల్లా ప్రధానాసుపత్రిలో చేరింది. ఆమెకు అవసరమైన ఏ-పాజిటివ్ గ్రూపు రక్తనిధి కేంద్రంలో అందుబాటులో లేకపోవడంతో సామాజిక మాధ్యమాల్లో సిబ్బంది పోస్టు చేశారు. స్పందించిన ఐఐసీ రక్తదానం చేసి ఆమె ప్రాణాలు కాపాడారు. న్యూస్‌టుడే, జయపురం,

ఎమ్మెల్యే కారు ఢీకొని ఒకరి దుర్మరణం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా సిములియా ఠాణా పరిధిలోని జాముఝరి కూడలి వద్ద బుధవారం పశ్చిమబెంగాల్‌కు చెందిన ఎమ్మెల్యే గౌతం చౌదరి ప్రయాణిస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలంలో అతడు మృతిచెందాడు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని గౌతమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అతిసారంతో ఖుర్దా జిల్లా వాసి..

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖుర్దా జిల్లా రాణీపూర్ గ్రామంలో అతిసారం ప్రబలింది. బుధవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఒకరు మృతి చెందారు. మరో 20 మందికి చికిత్స పొందుతున్నారు. సంచార వైద్య బృందం ఇంటింటికీ వెళ్లి ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసింది. నీరు కలుషితమే అతిసారానికి కారణమని ఆరోగ్యశాఖ సంచాలకుడు డాక్టర్ బిజయ్ మహాపాత్ర్ తెలిపారు.

చెరువులో మునిగి మరొకరు..

నవరంగపూర్, న్యూస్‌టుడే: చెరువులో మునిగిపోయి వ్యక్తి మృతిచెందిన ఘటన నవరంగపూర్ జిల్లా డాబుగావ్ ఠాణా పరిధిలో జరిగింది. ఏఎస్‌ఐ గోపాల్‌కృష్ణ హల్వా తెలిపిన వివరాల మేరకు.. జునాపాణి పంచాయతీ మోతీగావ్ గ్రామానికి చెందిన ధన్‌సింగ్ బొత్రా(45) బుధవారం ఉదయం పొలం పనులు ముగించుకుని స్నానం చేసేందుకు చెరువుకు వెళ్లాడు. స్నానం చేస్తుండగా లోతు అంచనా వేయలేకపోవడంతో మునిగిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మృతదేహాన్ని బయటకు తీశారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉరేసుకుని బలవన్మరణం

నవరంగపూర్, న్యూస్‌టుడే: చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితిలో చోటుచేసుకుంది. ఎస్సై సంజయ్ మండల్ తెలిపిన వివరాలు మేరకు.. భామిని పంచాయతీ పడేయిగూడ గ్రామానికి చెందిన భస్మన్‌గండ్(42) రెండు రోజుల కిందట మిరిగూడ గ్రామంలో ఉన్న బంధువైన రూపుధర్ ఇంటికి వెళ్లాడు. మంగళవారం రాత్రి భోజనం చేసిన తర్వాత బయటకు వెళ్తానని చెప్పి తిరిగి రాలేదు. బుధవారం ఉదయం చెట్టుకు ఉరేసుకుని కనిపించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పాతాళి నదిలో మృతదేహం లభ్యం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి పాడువా ఠాణా పరిధిలో పాతాళి నదిలో మృతదేహం లభ్యమైంది. ఠాణా అధికారి అశోక్‌కుమార్ బిసోయి అందించిన వివరాల మేరకు.. బుధవారం కూలర్‌సింగ్ పంచాయతీకి చెందిన జోడీపుట్ సమీపంలో పాతాళి నదిలో మృతదేహం తేలుతూ కనిపించించడంతో స్థానికులు పాడువా ఠాణాకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకుని గ్రామస్థులు సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి జోడీపుట్‌కు చెందిన సమోకిలో(55)గా గుర్తించారు. రెండు రోజుల కిందట సమో సమీప నదికి కాలకృత్యాలు తీర్చుకోడానికి వెళ్లి నదిలో మునిగిపోయాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అన్ని ప్రాంతాల్లో వెతికి, మంగళవారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా గొళంత్రా ఠాణా పరిధిలోని సింహబాడి గ్రామంలో ఆదివారం రాత్రి దిలీప్ కుమార్ పాత్ర్ (47) అనే వ్యాపారి హత్యకు గురయ్యాడు. ఈ కేసులో అదే గ్రామానికి చెందిన పితబాస సాహు (38)ను అరెస్టు చేసి బుధవారం న్యాయస్థానానికి తరలించినట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంటరిగా ఉంటున్న దిలీప్ హార్డ్‌వేర్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కొన్ని రోజుల కిందట కొణిసి కూడలి వద్ద జరిగిన ప్రమాదంలో దిలీప్, నిందితుడు సాహుల ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో సాహుకు గాయాలయ్యాయి. చికిత్స ఖర్చులకు కొంత సొమ్ము ఇస్తానని అప్పట్లో దిలీప్ అతడికి హామీ ఇచ్చాడు. తరువాత సొమ్ము ఇవ్వకపోవడంతో పలుమార్లు ఇరువురు మధ్య వాగ్వాదం జరిగింది. ఆదివారం రాత్రి నిందితుడు సాహు, అతడి సహచరుడు దిలీప్ ఇంటికి వెళ్లి డబ్బుల కోసం సాహు అడగ్గా, దిలీప్ నిరాకరించాడు. దీంతో సాహు, అతడి సహచరుడు కత్తులతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. నిందితుడు సాహును టమనా కూడలి వద్ద పట్టుకున్నామని, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నట్లు ఎస్పీ శరవణ వివేక్ తెలిపారు.

రెండు తులాల బంగారం అపహరణ

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణ ఆదర్శ ఠాణా పరిధిలోని ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. ఠాణా అధికారి ప్రశాంత్ భూపతి తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోనే విశ్వనాథ్ నగర్‌లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయురాలు మితారాణి సోమవారం పాఠశాలకు వెళ్లి అనంతరం రథయాత్ర ఉత్సవాల్లో పాల్గొని ఇంటికి వెళ్లకుండా తన తల్లి ఇంట్లో నిద్రించారు. మరుసటి రోజు ఉదయం అక్కడి నుంచే పాఠశాలకు వెళ్లారు. మంగళవారం సాయంత్రం చుట్టుపక్కల వారు ఆమె ఇంటి తలుపులు తెరిచి ఉండటం చూసి రథ్‌కు సమాచారం అందించారు. ఉపాధ్యాయురాలు ఇంటికి వచ్చి చూసేసరికి సామగ్రి చెల్లా చెదురుగా పడి ఉంది. వెంటనే ఆమె పోలీసులకు సమాచారం అందించారు. రెండు తులాల బంగారం, రెండు కేజీల వెండి సామగ్రి, రూ 50 వేలు చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇంట్లో చెల్లాచెదురుగా ఉన్న సామగ్రి

పట్టపగలే చోరీకి యత్నం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొరిగుమ్మలో పట్టపగలే ఓ ఇంట్లో చోరీ చేసేందుకు దుండగులు యత్నించిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కెందుగూడ గ్రామానికి చెందిన స్వప్నపాడి ఇంట్లోకి బుధవారం ఉదయం 10 గంటల సమయంలో చోరీ చేసేందుకు ఐదుగురు దుండగులు ప్రయత్నించారు. ఇంటి ప్రహరీ గోడపై మేకులు ఉండటంతో మొదట ఎక్కిన రబిసునా కాలికి గుచ్చుకున్నాయి. దీంతో నిందితుడు నొప్పితో అక్కడే పడిపోయాడు. వెంటనే స్వప్నపాడి బయటకు రావడంతో మిగిలిన వారు పారిపోయారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఉపాధ్యాయుడిపై నలుగురు వ్యక్తుల దాడి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కె.నువాగాం ఠాణా పరిధిలో రత్నేయి మందిరం సమీపంలోని టెంటువాపడ వంతెన మలుపు వద్ద బుధవారం రాజేష్ కుమార్ పాత్ర్ అనే ఉపాధ్యాయుడిపై నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. అతడి వద్దనున్న రూ.3,300లు లాక్కుని పారిపోయారు. కరబులువా గ్రామానికి చెందిన పాత్ర్ పుహుండిలోని పాఠశాలకు వెళుతుండగా రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చి డబ్బులు అడిగారు. అతడు నిరాకరించడంతో నిర్జన ప్రాంతానికి తీసుకువెళ్లి దాడి చేశారు. పాత్ర్‌ను పలువురు ఎమ్కేసీజీ ఆసుపత్రిలో చేర్చారు. యువకుల ఆందోళన: ఏఎస్సై తమతో దురుసుగా ప్రవర్తించారని కొందరు యువకులు హింజిలికాటు ఠాణా ఆవరణలో బుధవారం ఆందోళనకు దిగారు. బదిలీ చేయాలని డిమాండు చేశారు. ఠాణా అధికారులు నచ్చజెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.

జూద శిబిరంలో సొత్తు స్వాధీనం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న జూద శిబిరాలపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. ఎస్పీ జెకె పండా తెలిపిన వివరాల మేరకు.. మంగళవారం రాత్రి గురండి ఠాణా పరిధిలోని మధుసూదనపురంలో అక్రమంగా నిర్వహిస్తున్న శిబిరంపై దాడి చేశారు. రెండు బృందాలతో వెళ్లి 8 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.2.44 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

దోపిడీ కేసులో పోలీసుల అదుపులో నిందితుడు

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఎస్‌హెచ్‌జీ మహిళలను మోసగించి, వారి దగ్గర నుంచి రూ.3 లక్షలు దోచుకున్న కేసులో పోలీసులు బుధవారం ఒకర్ని అరెస్టు చేశారు. నవరంగపూర్ జిల్లా పపదహండి ఐఐసీ దీపక్‌కుమార్ జెనా తెలిపిన వివరాల మేరకు.. కేంద్రపడ జిల్లా చందల గ్రామానికి చెందిన అసిత్ మహంతి, అతని భార్య మధుస్మిత 2014లో పపదహండి సమితి పాత్రగూడ గ్రామానికి వచ్చి నివాసమున్నారు. స్థానిక మహిళలతో ఎస్‌హెచ్‌జీ బృందంగా ఏర్పడ్డారు. బృందానికి మాయమాటలు చెప్పి ఓ బ్యాంకులో రూ.3 లక్షలు రుణం తీసుకుందామని నమ్మించి, మంజూరు కాగానే డబ్బు తీసుకుని పరారయ్యారు. బృందం సభ్యురాలు మన్మతిపూజారి, నవంబరు 2014లో ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు ప్రారంభించి బుధవారం అసిత్‌ను అరెస్టు చేశారు. మధుస్మిత పరారీలో ఉందని, ఆమెను త్వరలో అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

గృహిణి ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: చీమల మందుతాగి గృహిణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం పార్వతీపురంలో చోటు చేసుకుంది. అవుట్ పోస్టు ఏఎస్సై ఎన్.భాస్కరరావు వివరాల ప్రకారం.. పట్టణంలోని బంగారమ్మకాలనీలో ఉంటున్న కె.శిరీష భర్త రమేష్ మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయారు. పాప నాన్న కావాలంటూ మారాం చేయగా.. పట్టణంలోనే తన అత్తవారింటి వద్ద ఉన్నట్లు తెలుసుకొని వెళ్లి రావాలని కోరింది. భర్త, అత్త వేధించడంతో మనస్తాపానికి గురై చీమల మందుతాగింది. కాలనీ వాసులు గమనించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అవుట్ పోస్టు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

మనస్తాపంతో ఒకరు..

పార్వతీపురం పట్టణం, సీతానగరం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు మందలించారని మనస్తాపంతో వ్యక్తి గడ్డి మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సీతానగరం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని గుచ్చిమికి చెందిన ఎం.శ్రీహరినాయుడు మద్యం తాగుతూ తిరుగుతున్నాడు. తల్లిదండ్రులు మందలించడంతో గడ్డిమందు తాగాడు. కుటుంబీకులు బాధితున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అవుట్‌పోస్టు ఏఎస్సై భాస్కరరావు వివరాలు సేకరిస్తున్నారు.

జిల్లా స్థాయి అధికారి కారులో రూ.3 లక్షలు?

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా ఛత్రపురం సమీపంలో 16వ నెంబరు జాతీయ రహదారిపై బుధవారం ఓ జిల్లా స్థాయి అధికారి కారులో నిఘా (విజిలెన్స్) అధికారులు రూ.3 లక్షలు గుర్తించి, ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నిఘా విభాగం అధికారుల నుంచి ఇంతవరకూ అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు.

సురక్షిత ప్రసవాలే లక్ష్యంగా పని చేయాలి

భామిని, న్యూస్‌టుడే: అన్ని పీహెచ్‌సీల్లో సుఖ ప్రసవాలే లక్ష్యంగా పని చేయాలని జిల్లా డీఎంహెచ్‌వో విజయపార్వతి అన్నారు. బుధవారం మండలంలోని బాలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం పీఎం సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్‌ఎంఏ) కార్యక్రమంలో పాల్గొని 49 మంది గర్భిణులకు పరీక్షలు చేశారు. పలు సూచనలు చేశారు. మెరుగైన సేవలందించాలన్నారు.

కార్మికుల నిరసన

సాలూరు, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలో పలు కార్మిక సంఘాలు నిరసన తెలుపుతూ ప్రధాన రహదారిలో ర్యాలీని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేబర్ కోడ్లు రద్దు చేసి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కదలివచ్చిన జనసిరి.. మురిసిన సింహగిరి

సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాడ శుక్ల చతుర్దశిని పురస్కరించుకుని బుధవారం సింహాచలంలో గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పరథంలో అప్పన్నస్వామి నమూనా విగ్రహాలను అధిష్ఠింప చేశారు. ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు గ్యారేజీ వద్ద రథంలో కొలువైన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈవో కొబ్బరికాయ దిష్టి తీసి రథాన్ని తొలిపావంచా వద్దకు తీసుకువచ్చారు. అక్కడ అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, విశాఖ, విజయనగరం ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, భీమిలి, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, తదితరులు రథానికి జెండా ఊపి గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు.

★ అప్పటికే తొలిపావంచా వద్ద కిక్కిరిసిన భక్తజనం గోవింద నామస్మరణ చేస్తూ రథం వెంట బయలుదేరారు. నాదస్వర మంగళవాయిద్యాలు, తప్పెట గుళ్ళు, పులివేషాలు, మహిళల కోలాట నృత్యాలు, జానపద కళారూపాలు పండగ వాతావరణాన్ని సృష్టించాయి.

★ ఉదయం,మధ్యాహ్నం ఎండ ఎక్కువగా ఉండడంతో భక్తుల రాక పలచగా కనిపించింది. రథం బయలుదేరే సమయంలో కూడా రద్దీ సాధారణంగానే ఉంది. సాయంత్రం 4గంటల తర్వాత వాతావరణం కాస్త చల్లబడటంతో ఊహించని విధంగా భక్తులు పోటెత్తారు. దీంతో తొలిపావంచా ప్రాంగణంలో ఇసుకేస్తే రాలనంతగా పరిస్థితి మారిపోయింది.

★ వందలాది మంది పోలీసులు విధుల్లో ఉన్నప్పటికీ ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రద్దీని నియంత్రించడంలో విఫలమయ్యారు. తొలిపావంచా వద్ద రోప్ పార్టీలు ఏర్పాటు చేయలేదు. ఇక్కడ కొబ్బరికాయలు కొట్టి బయటకు వచ్చేటప్పుడు సింహాచలం బస్టాండులోకి వెళ్లే మార్గంలో విపరీతమైన రద్దీ ఏర్పడి తోపులాటలు జరిగాయి. రద్దీ మధ్యలోనే ఆర్టీసీ బస్సులను కొండపైకి, కిందకు నడపడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. మరోవైపు కొట్టిన కొబ్బరికాయలను తరలించేందుకు పొక్లెయిన్‌లను వినియోగించడంపై విమర్శలొచ్చాయి.

★ విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ సతీమణి దివ్య తొలిపావంచా వద్ద కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణకు వెళ్లారు. నగర సీపీ శంఖబ్రత బాగ్చీ సాయంత్రం నుంచి తొలిపావంచా ప్రాంగణంలోనే ఉండి రద్దీ నియంత్రణ చర్యలను పర్యవేక్షించారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ తొలి పావంచా, పాత అడివివరం, రెండో ఘాట్‌రోడ్లు ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు.

భక్త జన సంద్రం

కొండపైకి భక్తుల నడక

ఆ బియ్యం మాటేంటి..?

జిల్లాలో 125 టన్నుల పాత నిల్వలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థీ మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా ఈ ఏడాది నుంచి సన్నబియ్యం అందుబాటులోకి తీసుకొచ్చింది. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలు చేస్తున్నారు. అయితే పాఠశాలలు తెరిచే నాటికే ప్రభుత్వం సాధారణ రకం బియ్యం పంపిణీ చేసేసింది. ఈ నేపథ్యంలో అవన్నీ ప్రస్తుతం మూలకు చేరాయి.

మధ్యాహ్న భోజనాలు చేస్తున్నవారు..

శాఖ	పాఠశాల /వసతిగృహం	విద్యార్థుల సంఖ్య
విద్యాశాఖ	1,493	67,798
గిరిజన సంక్షేమం	420	25,757
సాంఘికసంక్షేమం	16	1,322
బీసీ సంక్షేమం	19	532
జూ. కళాశాలలు	14	5,000

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బియ్యం నిల్వలు

125 టన్నుల మేర..

ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఒక్కో విద్యార్థి కోసం రోజుకు 100, 120 గ్రాముల చొప్పున మధ్యాహ్న భోజనానికి బియ్యం ఇస్తారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో రోజుకు 500, కళాశాలల విద్యార్థులకు 600 గ్రాములు ఇస్తారు. బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పాఠశాల, కళాశాలల పిల్లలకు 400, 600 గ్రాములు అందజేస్తారు. ఈ లెక్కన జిల్లావ్యాప్తంగా నెలకు 5 వేలకు పైగా బియ్యం బస్తాలు వినియోగిస్తారు. ప్రతి పాఠశాలలో సగటున నాలుగు క్వింటాళ్ల వరకు నిల్వలున్నాయి. జిల్లా వ్యాప్తంగా 125 టన్నులు ఉండగా, గిరిజన సంక్షేమ శాఖలోనే 92 టన్నులు ఉన్నట్లు అంచనా.

పురుగులు పడుతున్నాయి

పాత బియ్యం ఏం చేయాలనే అంశంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఏమీ రాలేదు. దీంతో వాటిని మూలన పడేశారు. వీటి పక్కనే కొత్త బియ్యం ఉంచడంతో వాటికీ పురుగులు పడుతున్నాయి. ఇటీవల సీతానగరంలో ఇలానే జరగడంతో విద్యార్థులు భోజనాలపై ఆసక్తి చూపలేదు.

ఒక్కోచోట ఒక్కోలా..

★ వెనుకబడిన, సాంఘిక సంక్షేమ శాఖల పాఠశాలల్లో బిర్యానీ, పులిహోర లాంటివి పాత బియ్యంతో వండాలని ఆ శాఖ అధికారులు ఆదేశించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోనూ కొన్నిచోట్ల ఇదే పరిస్థితి. సాంకేతిక సమస్యలతో సన్నబియ్యం రాలేదని, పాతవే వినియోగించాలని మౌఖికంగా ఆదేశించారు. అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు రాలేదు.

★ విద్యాశాఖలోనూ రోజు విడిచి రోజు పాత, కొత్త బియ్యం వినియోగిస్తున్నట్లు కొందరు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

నిర్ణయం తీసుకోవాలి..

పాఠశాలల్లో నిల్వ ఉన్న పాత బియ్యంపై పౌరసరఫరాల సంస్థ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. జిల్లాలో నిల్వలపై ఉన్నతాధికారులకు నివేదించాం. వారి ఆదేశాల మేరకు ముందుకెళ్తాం. అన్ని పాఠశాలల్లో సన్నబియ్యం వినియోగించేలా నిల్వలు సిద్ధం చేశాం. – శ్రీనివాస్, డీఎం, జిల్లా పౌరసరఫరాల సంస్థ

పేరులో సంక్షేమం.. తీరులో సంక్షోభం..!

ఐటీడీఏ సీతంపేట పరిధిలో వివరాలిలా..
☛ పోస్టు మెట్రిక్ వసతి గృహాలు: 14
☛ విద్యార్థుల సంఖ్య: 1,802
☛ వార్డెన్లు లేని హాస్టళ్లు: మందస, పాతపట్నం, శ్రీకాకుళం, మెళియాపుట్టి, టెక్కలి, పలాస

వార్డెన్లు లేక వసతి గృహాల్లో గిరిబిడ్డల అవస్థలు

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే టెక్కలి, పాతపట్నం, పలాస, మెళియాపుట్టి

గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని వసతి గృహాలను వార్డెన్ల కొరత వేధిస్తోంది. సీతంపేట ఐటీడీఏ పరిధిలో బాలురు, బాలికలకు వేర్వేరుగా ఏడేసి చొప్పున హాస్టళ్లున్నాయి. సగటున ఒక్కో దాంట్లో 100 నుంచి 120 వరకు విద్యార్థులు ఉంటున్నారు. మొత్తం 14 వసతి గృహాలకుగాను ఆరు చోట్ల వార్డెన్లు లేకపోవడంతో వేరే వాళ్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. వారు పూర్తి స్థాయిలో పట్టించుకోకపోవడంతో పర్యవేక్షణ గాడి తప్పింది. విద్యార్థుల భద్రత, ప్రశ్నార్థకంగా మారింది.

పర్యవేక్షణ గాడి తప్పిన వసతి గృహాల జాబితాలో అమ్మాయిలవే రెండు(పలాస, శ్రీకాకుళం) ఉన్నాయి. ఆయా చోట్ల పూర్తి స్థాయిలో రక్షణ లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొత్తగా చేర్పించేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ఉన్నవారు సైతం మానేసి వెళ్లి పోయి విద్యకు దూరమవుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి వార్డెన్లను నియమించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇది పలాసలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం. ఇక్కడ ఇంటర్, డిగ్రీ విద్యార్థులు 105 మంది ఉంటారు. కొంత కాలంగా వార్డెన్ లేరు. టెక్కలి ఎస్టీ వసతి గృహంలోని వార్డెన్‌కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఆయన 15 రోజులకోసారి వస్తుంటారని, సమస్యలు ఎవరికి చెప్పుకోలేకపోతున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డెన్‌ను నియమించాలని కోరుతూ గత నెల 30న పలాసలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కు వినతి పత్రం అందించారు.

నెల రోజుల్లోనే డిప్యూటేషన్‌లా..

ఐటీడీఏ పరిధిలో మే 29, 30వ తేదీల్లో ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయి. అది జరిగి నెల రోజులు పూర్తికాక జూన్ 29న 24 మందిని డిప్యూటేషన్‌పై వారు కోరుకున్న ప్రాంతాలకు పంపారు. ఆ తర్వాత దఫదఫాలుగా మరో 25 మందిని మార్చారు. ఉపాధ్యాయుల డిప్యూటేషన్, వసతి గృహ వార్డెన్‌లకు అదనపు బాధ్యతల వెనక అవకతవకలు జరిగాయని సమాచారం. అంతా పర్యవేక్షించే అధికారి కార్యాలయంలో అడ్డగోలు వ్యవహారాలు జరుగుతున్నాయని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఉన్నతాధికారులకు నివేదించాం..

పోస్టు మెట్రిక్ వసతి గృహాల్లో వార్డెన్లను నియమించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రత్యామ్నాయం లేక ఉన్నవారికే సమీపంలోని వసతి గృహాల బాధ్యతలు అప్పగించాం. మంజూరైన పోస్టుల్లో ఖాళీగా ఉన్నవాటిని ఉన్నతాధికారులకు నివేదించాం. ఉపాధ్యాయులు, వార్డెన్ల బదిలీల తర్వాత ఆరోగ్య పరిస్థితులు, ఇతర సమస్యలు ఉన్నవారు పీవోకు దరఖాస్తు చేసుకున్నారు. ఆయన సూచన మేరకు నిబంధనలకు లోబడి డిప్యూటేషన్లు ఇచ్చాం. – **అన్నదొర, డీడీ, ఐటీడీఏ, సీతంపేట**

నవధాన్యాల సాగు పరిశీలన

వీరఘట్టం, న్యూస్‌టుడే: మండలంలోని కత్తులకవిటిలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ 30 ఎకరాల పొలంలో వేసిన నవధాన్యాల సాగును విశాఖపట్నం, పార్వతీపురం మన్యం డీపీఎంలు మోహనరావు, ఎం.శ్రావణ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. సాగు పరిస్థితిపై వివరాలు సేకరించారు. పశువైద్యాధికారి చైతన్య, వ్యవసాయాధికారిణి సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

పంటలకు బీమా నమోదు

పాచిపెంట, న్యూస్‌టుడే: రైతులు పంటలకు బీమా నమోదు చేసుకోవాలని ఏవో తిరుపతిరావు తెలిపారు. మండలంలోని పాంచాలి గ్రామ రైతులకు బీమా పథకంపై బుధవారం అవగాహన కల్పించారు. ఎకరా పత్తికి రూ.1923, అరటికి రూ.3వేలు జులై 15లోగా, మొక్కజొన్నకు రూ.334 ఈనెలాఖరిలోగా, వరికి రూ.800 వచ్చే నెల 15లోగా రుసుం చెల్లించాలని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు బీమా వర్తిస్తుందని చెప్పారు. రాయితీపై పంపిణీ చేసిన విత్తనాలను సర్పంచి యుగంధర్ రైతులకు అందజేశారు. దీనిలో గ్రామ రైతులుపాల్గొన్నారు.

కనువిందు చేసిన కోటదుర్గమ్మ

ఆషాఢ మాసోత్సవాలు సందర్భంగా ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాలకొండ కోటదుర్గమ్మ రెండో రోజూ శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మత్తు మాయలో.. మృత్యు మార్గంలో

ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో చాలామంది మద్యం, గంజాయి మత్తులో ప్రాణాలు కోల్పోతున్నట్లు ఇటీవల పోలీసులు తెలిపారు. మృతుల్లో 15 ఏళ్ల నుంచి 40 ఏళ్ల లోపు వారు ఎక్కువగా ఉంటున్నారని గుర్తించారు. నేరుగా ముందున్న వాహనాలు, చెట్లు, డివైడర్లను ఢీకొనడమో లేదా ఇతర ప్రయాణికులను క్షతగాత్రులుగా మారుస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ని దాడులు చేస్తున్నా రోజురోజుకూ కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. – న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

● గతేడాది పెద్దచెరువు రోడ్డులో 19 ఏళ్ల యువకుడు, 15 ఏళ్ల బాలుడు డివైడర్‌ను ఢీకొని మృతిచెందారు. మార్గమధ్యలో ఇద్దరూ మద్యం తాగి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. వారం తరువాత పూల్‌బాగ్ కాలనీ సమీపంలో 17 ఏళ్ల బాలుడు బైక్‌పై వెళ్తూ అదుపుతప్పి తాటి చెట్ల మధ్యలోకి దూరి ప్రాణాలు కోల్పోయాడు. మత్తు కారణంగా ఈ ఘటన జరిగినట్లు తేల్చారు.

● బొండపల్లి రోడ్డులో 32 ఏళ్ల యువకుడు బైక్‌తో ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన అతడిని 108లో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పూటుగా మద్యం తాగిన అతడిని వైద్యులు కాపాడలేకపోయారు.

తరచూ ప్రమాదాలు.. రెండు జిల్లాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో 25 శాతం వరకు మత్తులో ఉన్నవారి వల్లే చోటుచేసుకుంటున్నాయని పోలీసుశాఖ పేర్కొంటోంది. కొందరు గంజాయి, మద్యం తాగిన తరువాత శిరస్త్రాణాలు సైతం ధరించడం లేదని, ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతూ ఇతర ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నట్లు గుర్తించింది. ఈ ఏడాది 255 ప్రమాదాల్లో 62 మంది మృతిచెందారు.

అందుబాటులో కేంద్రాలు.. తాగుడుకు దూరం కావాలనుకునే వారికి మహారాజా ప్రభుత్వాసుపత్రి, పార్వతీపురంలోని జిల్లా వైద్యాలయాల్లోని మత్తు వ్యసనపరుల విముక్తి కేంద్రాలు అండగా నిలుస్తున్నాయి. ఒక్కోచోట పది పడకల చొప్పున అందుబాటులో ఉన్నాయి. వైద్యులు, కౌన్సెలర్లు, ఇతర సిబ్బందిని నియమించారు. బాధితుడితో పాటు అవసరం మేరకు అతడి కుటుంబ సభ్యులకు సైతం కౌన్సెలింగ్ అందిస్తారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 758 మంది చికిత్స పొందారు.

గత అయిదేళ్లలో..	2020	2021	2022	2023	2024
చికిత్స పొందినవారు	306	2,438	2,389	1503	1456

భారీగా జరిమానాలు.. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడినా, బహిరంగ, నిషేధిత ప్రాంతాల్లో తాగినా పోలీసులు వెంటనే కేసులు నమోదు చేస్తున్నారు. ఇటీవల కోర్టులకు తరలిస్తుండడంతో రూ.10 వేల చొప్పున జరిమానాలు విధిస్తున్నారు. ఈ ఏడాది 366 మందికి రూ.36.60 లక్షల జరిమానా పడింది. ఇటీవల నగరానికి చెందిన 10 మంది రూ.1.60 లక్షలు చెల్లించారు. వీరంతా 15 నుంచి 35 ఏళ్ల లోపు వారే.

గత రెండేళ్లలో ఇలా..

అంశం	2024	2025
మత్తులో చోదకం	3,876	2,178
బహిరంగంగా తాగడం	10,130	9,095

(నోట్: ఈ ఏడాది మే వరకు మాత్రమే)

మెదడుపై ప్రభావం.. ‘మద్యం తాగి వాహనం నడపడం గుండెకు మంచిది కాదు. మెదడుపై నేరుగా ప్రభావం పడుతుంది. ఈక్రమంలో పట్టు కోల్పోతారు. ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఎక్కువ. ఒకవేళ మద్యానికి బానిసైతే వైద్యులను సంప్రదించాలి’ అని ప్రముఖ జనరల్ ఫిజిషియన్, ఎన్‌సీడీ సెల్ వైద్యుడు డా.మురళీకృష్ణ చెప్పారు. మందుబాబుల విషయంలో రాజీ పడడం లేదని, పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని విజయనగరం ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.

పారేది నీరా.. కన్నీరా..?

చివరి దశకు చేరిన వంశధార కాలువ పనులు

– న్యూస్‌టుడే, నరసన్నపేట, జలుమూరు

మాకివలస వద్ద దయనీయంగా మూడు కాలువల కాంప్లెక్స్

ఖరీఫ్‌లో సాగునీటి కష్టాల నుంచి కర్షకులను గట్టెక్కించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. అందులో భాగంగా వంశధార కాలువల్ని బాగు చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చింది. మొత్తం రూ.25.37 కోట్లతో 263 పనులు మంజూరు చేసింది. ఈ మేరకు రెండు వారాల నుంచి ఆ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఉపాధి హామీ పనులతో జరగాల్సినవి మాత్రం ముందుకు సాగట్లేదు. ఈ క్రమంలో చేసిన పనులు ఉపయోగపడతాయో లేదో.. శివారుకు నీరందుతుందో లేదోనని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో వంశధార కాలువలు, వాటిపై నిర్మాణాలు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో శిథిలమయ్యాయి. వాటిని ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్(ఓఅండ్‌ఎం), ఉపాధి పథకం, విపత్తుల నిర్వహణ నిధి(డీఎంఎఫ్) నుంచి వెచ్చించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావించింది. కేవలం గుర్రపుడెక్క, పనికిరాని మొక్కలు తొలగించేందుకు మాత్రమే వాటిని ఖర్చు చేయనున్నారు. వీటిల్లో డీఎంఎఫ్, ఓఅండ్‌ఎం పనులు చివరి దశకు చేరుకున్నారు. ఉపాధి పథకంలో చేయాల్సిన వాటిలో ఆశించినా పురోగతి లేదు. ఈ నెల 2న కాలువలకు నీరు విడుదల చేశారు. కొంత మేర గుర్రపు డెక్కను తొలగించినా.. పూర్తి స్థాయిలో తీయకపోవడంతో ఇబ్బంది ఎదురవుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి గుర్రపుడెక్క కొట్టుకు వచ్చి కాలువల మలుపులు, రెగ్యులేటర్ల వద్ద నిలిచిపోతోంది. దీంతో నీరు ఎంత వరకు వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై వంశధార ఎస్ఈ స్వర్ణకుమార్ మాట్లాడుతూ పనులు ఈ వారాంతానికి పూర్తి చేస్తామని, ఉపాధి పథకం నిధులతో చేయాల్సినవి వచ్చే ఏడాది చేస్తాం’ అని చెప్పారు.

బతుకు పోరాటం.. ప్రాణాలతో చెలగాటం

వారధి పూర్తికాక 33 గ్రామాలకు తప్పని వెతలు

ఈనాడు– పార్వతీపురం మన్యం, న్యూస్‌టుడే – కొమరాడ

అటవీ ఉత్పత్తులు అమ్మాలన్నా.. నిత్యావసరాలు కొనాలన్నా.. చిన్నారులు చదువుకోవాలన్నా.. ఉద్యోగులు విధులకు వెళ్లాలన్నా.. రోగులు చికిత్స అందుకోవాలన్నా ఆ గ్రామస్థులు నది దాటి రావాల్సిందే. వర్షాకాలం వస్తే వారి కష్టాలు భగవంతుడికే ఎరుక. 33 గ్రామాల పరిధి 25 వేల జనాభా 18 ఏళ్లుగా వారధి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తోంది.

కొమరాడ నుంచి కొట్టు, తొడుము, మాదలింగి వెళ్లే ఉద్యోగులు మంగళవారం పడవను ఆశ్రయించారు. ప్రవాహం దాటికి పడవ దారి మళ్లడంతో భయాందోళనకు గురయ్యారు. నిర్వాహకుడు అప్రమత్తం కావడంతో గండం తప్పింది.

అభివృద్ధికి ఆమడ దూరంలో ఒడిశా రాష్ట్ర సరిహద్దులో కొమరాడ మండలం ఉంది. నాగావళి నది ఆవల తొమ్మిది పంచాయతీల్లో 33 గ్రామాలున్నాయి. వీరంతా ఏ పనికైనా కొమరాడ రావాల్సిందే. నది దాటితే కొమరాడ చేరుకుంటారు. అదే కురుపాం, పార్వతీపురం మీదుగా అయితే 45 కిలోమీటర్లు ప్రయాణించాలి. వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామస్థుల వెన్నులో వణుకు పుడుతుంది. కొట్టు, తొడుము, పాలెం, వన్నాం, మాదలింగి, దళాయిపేట, గుణదతీలేసు, కెమిశిల, చోళపదం పంచాయతీల వాసులకు బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోతాయి. పద్దెనిమిదేళ్ల క్రితం పూర్ణపాడు-లాబేసు మధ్య చేపట్టిన వంతెన నేటికీ అసంపూర్తిగా మిగిలింది.

నాటు పడవలే దిక్కు

నది ఆవల ఉన్న అన్ని గ్రామాల వారి రాకపోకలకు నాటు పడవలే దిక్కు. ప్రతి శనివారం కూనేరు సంతలో అటవీ ఉత్పత్తుల విక్రయానికి గిరిజనులు వెదురు తెప్పలపై సాహసం చేసి వస్తారు. ఒడిశాలో భారీ వర్షాలు కురిస్తే నాగావళికి వరద తాకిడి పెరుగుతుంది. ఆ సమయంలో నది దాటి రావడం ప్రాణాలతో చెలగాటమే. కొట్టు-కొమరాడ, పూర్ణపాడు-లాబేసు మధ్య నాటుబోట్లు ఎక్కువగా నడిపేవారు. ఆ సౌకర్యమూ నేడు అంతంత మాత్రంగానే ఉంది.

శాఖల సమన్వయలోపం.. శాపం

సరుగుడుగూడ వద్ద 1996 ఆగస్టు 30న నాటు పడవ బోల్తా పడి 34 మంది మృత్యువాత పడ్డారు. ఈ ఘటనతో పూర్ణపాడు-లాబేసు మధ్యలో వంతెన నిర్మించాలని నిర్ణయించారు. 2006లో రూ.6.60 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. ఐటీడీఏ, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల మధ్య సమన్వయ లోపం వంతెన నిర్మాణానికి శాపమైంది. 2016లో వంతెన నిర్మాణానికి రూ.9.98 కోట్లు విడుదలకు సర్కారు అంగీకరించింది. 2019లో రూ.4 కోట్లు విడుదల చేసినట్లు నాటి ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి ప్రకటించారు. నిధులున్నా పనులు ముందుకు సాగని దుస్థితి. సకాలంలో బిల్లులు చెల్లించక అంచనా వ్యయం పెరగడంతో గుత్తేదారు చేతులెత్తేశారు.

వైద్యానికి దారి లేక

వైద్యసేవలు పొందాలన్నా ఈ గ్రామస్థులకు అవస్థే. పది రోజుల క్రితం రెబ్బ గ్రామంలో అస్వస్థతకు గురైన కోలక మరియమ్మను వెదురు బొంగుల తడకపై నది దాటించి రాయగడ తరలించారు.

నది మధ్యలో నిలిచిన వంతెన పనులు

3250 కిలోల రేషన్ బియ్యం సీజ్

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పెదమార్కెట్‌లో బి.సురేశ్ కి చెందిన దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 3250 కిలోల రేషన్ బియ్యాన్ని టౌన్ సీఐ బి. అప్పలనాయుడు బుధవారం సీజ్ చేశారు. పట్టణం, పరిసర గ్రామాల్లో తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసినట్లు వ్యాపారి తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచడం నేరమని అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. సరకుని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

పెద్దింపేటలో ఏనుగుల సంచారం

బలిజిపేట, బలిజిపేటగ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దింపేట-పోలినాయుడువలస గ్రామ పొలాల్లో బుధవారం తొమ్మిది ఏనుగుల గుంపు సంచరించింది. గ్రామానికి చెందిన అలజంగి సూర్యనారాయణ, ఉత్తరావల్లి రాముకు చెందిన జొన్న పంటను ధ్వంసం చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రస్తుతం గ్రామ సమీపంలోని చెరువు వద్ద గుంపు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ప్రజలు రాత్రి సమయాల్లో బయటకు రావొద్దని హెచ్చరిక జారీచేశారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

మరమ్మతులు మందగమనం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, గురజాల, దుర్గి, రెంటచింతల, ఈపూరు



పనిచేయని బుగ్గవాగు లాకులు

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సాగర్ కుడికాలువ పరిధిలోని మేజర్, మైనర్ మరమ్మతులకు నియోజకవర్గానికి రూ.1.90 కోట్ల చొప్పున మంజూరు చేసింది. నీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల (డీసీ) అధ్యక్షులు, జల వనరుల శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి.. నీటిని దిగువకు విడుదల చేయడంతో ఆ వరద సాగర్‌కు వస్తోంది. సాగర్ నిండితే త్వరలో కాలువలకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. అలోపు బాగు చేయాల్సి ఉంటుంది. సమయం దగ్గర పడుతున్నందున మరమ్మతులు వేగవంతం చేయాల్సిన అవసరముంది. ఈ నేపథ్యంలో పనులు ఎంత వరకు వచ్చాయో 'ఈనాడు, న్యూస్‌టుడే' బృందం పరిశీలించింది. కొన్నిచోట్ల పనులు నత్తనడకన సాగుతుండగా.. మరికొన్ని చోట్ల కేవలం కంపచెట్ల తొలగింపునకే ప్రాధాన్యమిస్తున్నట్లు కనిపించింది.

● దుర్గి మండల పరిధిలోని శ్యామరావుపురం వద్ద మకిలి కాలువ పరిధిలోని బుగ్గ వాగు కాలువ పని చేయడం లేదు. మొత్తం ఆరు లాకులుండగా.. 6, 3 గేట్లు మరమ్మతులకు నిధులు మంజూరు చేశారు. కానీ పనులు ఇంతవరకు ప్రారంభించలేదు. మరమ్మతులు ఆరు రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

సాగర్ పరిధిలో ఇలా..	
ఆయకట్టు	4.52 లక్షల ఎకరాలు
ప్రధాన కాలువలు	23
బ్రాంచ్ కెనాల్స్	18
డిస్ట్రిబ్యూటరీలు	450

మిగతా లాకులు బాగు చేస్తేనే నీటి ప్రవాహ అడ్డుకట్ట పడుతుంది. ● గురజాల పరిధిలో మేజర్ పనులు మాత్రమే పూర్తిచేశారు. మైనర్ కాలువల పనులు ఇంతవరకు మొదలుపెట్టలేదు. కుడి కాలువ నుంచి మేజర్లకు నీటిని సరఫరా చేసే షట్టర్లు శిథిలావస్థకు చేరాయి. దైద మేజర్ షట్టర్ సరిగా పనిచేయక గతేడాది 15 రోజుల పాటు నీటిని కిందకు వదలాల్సి వచ్చింది. ● నరసరావుపేట నియోజకవర్గంలోని తంగేడుమల్లి మేజర్, అన్నవరప్పాడు, అన్నవరం, తుంగెళ్ళ, సంతగుడిపాడు, సంతమాగులూరు మైనర్ల పరిధిలో పూడిక తీత, పిచ్చిచెట్లు, జమ్ము, తూటికాడ తొలగింపు పనులు చేపట్టారు. కొన్నిచోట్ల 50 శాతం పనులు పూర్తి కాగా, మరికొన్నిచోట్ల తుది దశకు చేరాయి. నరసరావుపేట మండలం రావిపాడు నుంచి పాలపాడుకు వెళ్లే రోడ్డు కాలువల్లోని కంపచెట్లను తొలగించి పక్కనున్న పంట కాలువల్లో వదేస్తున్నారు. పంట కాలువలు పూడిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● వినుకొండ డీసీ ఆరు మేజర్లకు ఆయిదింటికి పనులు మొదలుపెట్టారు. రెండింటిలో కంపచెట్ల తొలగింపు, పూడిక తీత పూర్తయింది.

పనుల్లో వేగం పెంచితేనే.. పంటలకు సాగునీరు

త్వరలో కాలువలకు నీరు విడుదలయ్యే అవకాశం?

● కాలువల్లోని కంపచెట్లను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నారు. పూడిక తీత విషయంలో పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. వైకాపా హయాంలో ఐదేళ్లు పట్టించుకోకపోవడంతో చాలావరకు పూడిక పేరుకుపోయింది. పూడిక పైపైనే తీస్తున్నారనే ఆరోపణ రైతుల నుంచి వస్తోంది. ● పనుల పురోగతిపై ఎన్నెస్పీ లింగంగుంట్ల సర్కిల్ ఎస్‌ఈ కృష్ణమోహన్‌ను వివరణ కోరగా.. మొదట ప్రధాన బ్రాంచ్ కెనాల్‌కు నీరు విడుదల చేస్తామని.. ఆలోపు మిగతా కాలువల్లో పనులు పూర్తవుతాయని తెలిపారు.

సాగర్‌కు భారీగా వరద

విజయపురిసౌత్: కృష్ణా నది ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున దిగువ జలాశయాలకు వరదనీరు భారీగా వస్తోంది. శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తి సాగర్‌కు 1,87,313 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నీటి మట్టం బుధవారం సాయంత్రం 6 గంటలకు 534.90 అడుగులకు చేరింది. ఎడమ కాలువకు 3146, ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

రారండి.. బాలల భవితకు బాటేద్దాం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థుల చదువు, క్రమశిక్షణతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయ సహకారం అవసరమని భావించిన ఈ నెల 10న మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తోంది. జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో ఈ సమావేశం నిర్వహించేందుకు విద్యా శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది.

అభిప్రాయాల వ్యక్తీకరణ వేదిక.. పిల్లల నడవడిక, వివిధ అంశాల్లో ప్రతిభపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలు పంచుకునేందుకు ఈ సమావేశం వేదిక కానుంది. విద్యార్థి చదువులో ఏ విధంగా ఉన్నారు, ప్రవర్తన, క్రమశిక్షణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చిస్తారు. విద్యార్థుల పరీక్షల్లో సాధించిన మార్కులు సంబంధించిన ప్రగతి నివేదికలు తయారు చేసి తల్లిదండ్రులకు అందజేస్తారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు సంబంధించిన రాష్ట్రీయ బాల సంరక్షణ కార్యక్రమాలు వివరించ బుక్‌లెట్ పంపిణీ చేస్తారు.

తల్లిదండ్రుల సమావేశానికి విద్యా శాఖ ఏర్పాట్లు

రొంపిచర్ల పాఠశాలకు మామిడి తోరణాలు కడుతున్న విద్యార్థులు

అమ్మ పేరిట మొక్క నాటేలా.. పాఠశాలల ఆవరణలు, బహిరంగ ప్రదేశాల్లో అమ్మ పేరిట మొక్కలు నాటే విధంగా వివిధ నర్సరీల నుంచి ఇప్పటికే పాఠశాలలకు మొక్కలు తరలించారు. రొంపిచర్ల నర్సరీ నుంచి 2800 మొక్కల్ని వివిధ మండలాలకు సరఫరా చేశారు. సమావేశంలో పాఠశాల ప్రగతిని వివరిస్తారు. డ్రీమ్ వాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులతో వారి లక్ష్యాలను దానిపై రాయిస్తారు. తల్లిదండ్రులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తారు.

మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం విజయవంతం చేయాలని అన్ని ఏర్పాట్లు చేశామని వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవినాయక్ తెలిపారు. మామిడి తోరణాలు కట్టి పాఠశాలను ముస్తాబు చేశామన్నారు.

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు: 2,038 ఒకటి నుంచి పది వరకు చదివే విద్యార్థుల సంఖ్య: 2,70,968

జల విద్యుత్తు కేంద్రం సందర్శన

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నూతనంగా నియమితులైన శ్రీశైలం డ్యాం ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ చీఫ్ ఇంజినీరు జి.తిరుమల ప్రసాద్ నాగార్జునసాగర్ డ్యాం కుడి జల విద్యుత్తు కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం క్రస్టుగేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో సాగర్‌కు నీరు చేరుతోందన్నారు. విద్యుదుత్పాదనకు సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఏపీ జెన్‌కో స్టేషన్లు, కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా 327 యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.సూరజ్ చంద్, ఎం.సాంబశివ, ఎన్.రామకృష్ణ, పవర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు అప్పాజీ, ఎస్ఈ వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా మైదానం

షటిల్ హాల్ శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి రాంప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా మైదానాన్ని అన్ని హంగులతో నిర్మించబోతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి అన్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.2.51 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియంలోని షటిల్ హాలును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, విజయవాడ, విశాఖలో స్పోర్ట్ అకాడమీలు అభివృద్ధి చేస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఒక్క రుపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. ఆడుదాం ఆంధ్రా అంటూ 40 రోజుల్లో రూ.119 కోట్ల ప్రజాధనాన్ని వైకాపా ఏజెంట్ల జేబుల్లోకి పంపించి దిగమింగారని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే స్టేడియాల పనులు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. క్రీడా రిజర్వేషన్లు 2 నుంచి 3 శాతానికి పెంచామన్నారు. డీఎస్సీలో 16,500 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుండగా.. అందులో 451 పోస్టులు రిజర్వేషన్ల ద్వారా వ్యాయామోపాధ్యాయులకు దక్కనున్నాయన్నారు. సత్తెనపల్లిలో రూ.5 కోట్లతో స్టేడియాన్ని అభివృద్ధి చేశామన్నారు. మైదానం, ఈతకొలను, ప్రహరీ ఏడు నెలల్లోనే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వంలో స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభమైతే, వైకాపా ప్రభుత్వం చిట్టడవిని తలపించేలా మార్చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రమంతటా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, డీఎస్‌డీవో నరసింహారెడ్డి, డీఎస్పీ హనుమంతరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శులు రామస్వామి, శౌరయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కరిగిపోతున్న కొండలు

అనుమతులు లేకుండా యథేచ్ఛగా తవ్వకాలు

"కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయనేది సామెత. నేడు అక్రమ తవ్వకాలతో నిజంగానే కొండలు కరిగిపోతున్నాయి. ఇదే రీతిలో ప్రకృతి విధ్వంసం కొనసాగితే మరి కొన్నేళ్లలో కొన్ని కొండలు అదృశ్యమైనా ఆశ్చర్యపోనక్కర్లేదు."

యడ్లపాడు, న్యూస్‌టుడే

భారీ యంత్రాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత సహజ వనరులకు వాటిల్లిన నష్టం అంతాఇంతా కాదు. ప్రభుత్వం మారినా మైనింగ్ అక్రమార్కుల జోరు తగ్గలేదు. అనుమతులు లేకుండానే కొండల్ని పిండి చేస్తున్నారు. గ్రావెల్, మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. వైకాపా హయాంలో చెలరేగిన మైనింగ్ మాఫియా ఇప్పుడూ అదే హవా కొనసాగిస్తోంది. మామూళ్ల మత్తు, నేతల ఒత్తిళ్లతో అధికారులు పట్టించుకోవడం లేదు.

నాలుగు క్వారీలకే అనుమతులు.. యడ్లపాడు మండలం వంకాయలపాడు, యడ్లపాడు, మైదవోలు, కొండవీడు పరిధిలో 37 కొండ క్వారీలున్నాయి. వాటిలో నాలుగింటికి మాత్రమే మైనింగ్ శాఖ నుంచి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయి. మిగిలిన వాటికి అనుమతులు లేకున్నా.. యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. భారీ యంత్రాలతో పేలుళ్లు నిర్వహించి పెద్ద పెద్ద బండరాళ్లను పలు రకాల సైజుల్లో రాళ్లుగా, చివరి దశలో డస్టుగా మార్చి టిప్పర్ల ద్వారా బయటకు తరలించి అమ్ముకుంటున్నారు. క్వారీల్లో వచ్చిన వ్యర్థాల్ని విక్రయిస్తున్నారు.

వంకాయలపాడు పరిధిలో తవ్వకాలు జరిపిన కొండ

ఇష్టానుసారం తవ్వకాలు.. ఎత్తైన కొండలతో పాటు భూగర్భాన్ని ఇష్టానుసారం తవ్వుతున్నారు. ఎలాంటి రక్షణ చర్యలు, హెచ్చరిక బోర్డులు పెట్టడం లేదు. పిల్లలు, పశువులు అటువైపు వెళ్లకుండా రక్షణ కంచె నిర్మించాల్సి ఉన్నా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. పేలుళ్ల కారణంగా వచ్చే దుమ్ము, ధూళితో పరిసర ప్రాంత పంట పొలాలు దెబ్బతింటున్నాయి. లోతైన గుంతల కారణంగా సమీప గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. అక్రమ తవ్వకాలపై ఉప్పరపాలెం గ్రామస్థులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. తాజాగా వంకాయలపాడు కొండ క్వారీల్లో మైనింగ్, పంచాయతీ, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కొలతలు తీసి నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

నిత్యం 100 లారీల్లో తరలింపు

కొండ క్వారీల్లో తవ్విన బండరాళ్లను క్రషర్లలో ప్రాసెసింగ్ చేసి 40 ఎం.ఎం., 20 ఎం.ఎం., 12 ఎం.ఎం. సైజుల్లో రాతి ముక్కలుగా.. స్టోన్ డస్టుగా మార్చుతున్నారు. క్రషర్ల నుంచి రోజుకు సుమారు 800 యూనిట్ల రాతిముక్కలు, డస్టు 100 లారీల్లో తరలించి అమ్ముకుంటున్నారు. వాటి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.12 లక్షలు ఉంటుందని అంచనా. ఆ మొత్తంలో చెల్లించాల్సిన రాయల్టీని ప్రభుత్వం కోల్పోతోంది.

నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు.. 'కొండ క్వారీల్లో నిబంధనల మేరకు తవ్వకాలు నిర్వహించాలి. నిర్దేశించిన భద్రత ప్రమాణాలు పాటించాలి. అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం' అని జిల్లా మైనింగ్ ఏడీ నాగిని తెలిపారు.

నేటితో ముగియనున్న ఏఎన్ఎంల బదిలీల కౌన్సెలింగ్

గుంటూరు వైద్యం: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏఎన్ఎం గ్రేడ్-3గా పని చేస్తున్న వారి బదిలీల కౌన్సెలింగ్ బుధవారం రెండో రోజు కొనసాగింది. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఈ బదిలీల ప్రక్రియ చేపట్టినందున ఖాళీల వివరాలు అందరూ తెలుసుకుంటున్నారు. గురువారం రాత్రికి ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ నెల 11న ముఖ్యమంత్రి పర్యటన పూర్తయిన అనంతరం వీరందరికీ రిలీవ్ ఉత్తర్వులు ఇచ్చే అవకాశముంది.

వినుకొండపై పులి అంటూ ప్రచారం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ కొండపై పులి ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో బుధవారం ప్రచారం జరిగింది. దీనిపై అటవీ శాఖ వినుకొండ రేంజ్ అధికారి మాధవరావు స్పందించారు. కొండపై పులి ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో ఉంచిన వీడియో వినుకొండది కాదన్నారు. తప్పుడు సమాచారం సోషల్ మీడియాలో వైరల్ చేయడం నేరమన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణప్రియ దృష్టికి తీసుకెళ్లానన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

శుద్ధి జలమా.. శ్రద్ధ లేనితనమా?

ఈ చిత్రం చూశారా.. గురజాల పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే ఫిల్టర్ బెడ్లు ఇవి. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో పాచి, మురుగుతో నిండిపోయింది. దూబ చెరువులో నిల్వ చేసిన కృష్ణా జలాలను ఫిల్టర్ బెడ్ల ద్వారా శుద్ధి చేసి సరఫరా చేయాలి. ఫిల్టర్ బెడ్లు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. శుద్ధి చేయకుండానే నీటిని సరఫరా చేస్తుండటంతో పట్టణంలోని సుమారు 27 వేల మంది ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. ఈ నీటిని తాగిన జనం వాంతులు, విరేచనాలతోపాటు చర్మ సంబంధ వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి, శుద్ధజలం అందించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గురజాల**

తీర ప్రాంతానికి ప్రగతి మార్గం

నాలుగు వరుసలుగా వాడరేవు-చిలకలూరిపేట రహదారి

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - చిలకలూరిపేట గ్రామీణ

బాపట్ల జిల్లా వాడరేవు నుంచి పల్నాడు జిల్లా చిలకలూరిపేట వరకు జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించే పనులు వేగంగా జరుగుతున్నాయి. తొలి ప్యాకేజీలో రూ.1064.24 కోట్లతో చేపట్టిన పనులు 78 శాతం పూర్తయ్యాయి. ఫిబ్రవరి 2024లో మొదలైన పనులు ఏప్రిల్ 2026 నాటికి పూర్తి కావాల్సి ఉంది. రహదారి నిర్మాణం కొలిక్కి రాగా పైవంతెన, వంతెనల పనులు జరుగుతున్నాయి. వంతెనల నిర్మాణం పూర్తయ్యాక ఒక లేయరు తారు వేసే పనులు చేయాల్సి ఉంది. నిర్దేశిత గడువు కంటే ముందుగా పనులు పూర్తిచేస్తే కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తున్నందున.. ఆ మేరకు పూర్తి చేసేలా పనులు వేగవంతం చేశారు. నాలుగు వరుసల రహదారి అందుబాటులోకి వస్తే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట పడటంతో పాటు ప్రయాణ సమయం, ఇంధనం ఆదా కానుంది. తీరప్రాంతంతో అనుసంధానం కావడం, తెలంగాణ రాష్ట్ర వాసులకు వాడరేవు దగ్గరి బీచ్ కావడంతో పర్యాటకంగా ఈ మార్గం అత్యంత కీలకం కానుంది.

జాతీయ రహదారి నంబరు	167ఏ
నిర్మించే దూరం	47 కిలోమీటర్లు
గుత్తేదారు సంస్థ	రాజేంద్రసింగ్ బ్యాంబూ
మంజూరుచేసిన మొత్తం	రూ.1064.24 కోట్లు
ఒప్పందం జరిగిన తేదీ	13.04.2024
పూర్తి కావాల్సింది	12.04.2026

ప్రయోజనాలెన్నో..

■ ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాలను అనుసంధానం చేస్తున్న అద్దంకి-నార్కట్‌పల్లి రహదారి నుంచి పల్నాడు జిల్లా నకరికల్లు వద్ద విడిపోయి బాపట్ల జిల్లా వాడరేవు వరకు జాతీయ రహదారి 167ఏ వెళ్తుంది. ■ మార్గం మధ్యలో చీరాల సమీపంలో ఒంగోలు-దిగమర్రు, చిలకలూరిపేట వద్ద చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారులతో ఇది అనుసంధానమవుతుంది. ■ తెలంగాణ నుంచి వారాంతాల్లో చీరాల, వాడరేవు, బాపట్లలోని సూర్యలంక తీరాలకు వచ్చే పర్యాటకులకు ఈ దారి అత్యంత అనుకూలం. ■ ఒంగోలు- దిగమర్రు మార్గంలో చెన్నై నుంచి వచ్చిన భారీ వాహనాలు ఈ దారిలో హైదరాబాద్‌కు వెళ్లవచ్చు. చెన్నై నుంచి తెలంగాణ వైపు వెళ్లేవారికి ఇది దగ్గరి దారి అవుతుంది. ■ చెన్నై నుంచి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సరకు రవాణాలో ఈ మార్గం కీలక పాత్ర పోషిస్తుంది. ■ రెండో ప్యాకేజీ కింద చిలకలూరిపేట నుంచి నకరికల్లు అడ్డరోడ్డు వరకు పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోనున్నాయి. ఇక్కడి భూములకు విలువ పెరగడంతోపాటు రాకపోకలు అత్యంత సులభమవుతాయి. ■ పల్నాడు వాసులు అమరావతి, హైదరాబాద్, చెన్నై, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లడానికి ఇది అనుసంధాన మార్గంగా ఉపయోగపడుతుంది.

పల్నాడు జిల్లా చిలకలూరిపేట నుంచి పసుమర్రు మీదుగా చీరాల వైపు కొత్తగా నిర్మించిన నాలుగు వరుసల రహదారి

బైపాస్‌లు	4 (వాడరేవు, చీరాల-కారంచేడు, పర్చూరు, చిలకలూరిపేట)
వంతెనలు	16
రైల్వే ఓవర్‌బ్రిడ్జి	1
ప్రధాన కూడళ్లు	10
చిన్న కూడళ్లు	17
టోల్‌ప్లాజా	1
ప్రస్తుతం పూర్తయిన పని	78 శాతం

అన్నదాత సుఖీభవ అర్హులు 2,44,124 మంది

నరసరావుపేట వ్యవసాయం, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితా విడుదలైంది. జిల్లా వ్యాప్తంగా 2,44,124 మంది లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. రైతుల ఖాతాల్లో మూడు విడతల్లో ఏడాదికి రూ.20 వేల చొప్పున జమ చేస్తారు.

13లోగా ఫిర్యాదు చేయాలి.. చాలా మంది రైతులకు భూములున్నా వెబ్‌ల్యాండ్‌లో వివరాలు సక్రమంగా లేవు. భూములకు ఆధార్ సంఖ్య అనుసంధానం కాకపోవడంతో వారి వివరాలు అన్నదాత వెబ్ పోర్టల్‌లో కనిపించడంలేదు. కొందరు రైతులు మృతిచెందడంతో వారి వారసుల పేర్లు నమోదు కాలేదు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెబ్‌ల్యాండ్‌లో పేర్లను సరిచేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. జాబితాలో పేర్లు లేని వారు రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించి ఈ నెల 13లోగా ఫిర్యాదుచేయాలని సూచిస్తున్నారు.

✦ మన మిత్ర వాట్సాప్ నంబరు 95523 00009లో ఆధార్ నంబరు నమోదు చేస్తే.. అర్హత ఉన్నది లేనిది, ఒకవేళ అర్హత లేకపోతే ఏ కారణంతో లేదో తెలిస్తుందని.. దాన్ని బట్టి సమస్యను పరిష్కరించుకోవచ్చని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు తెలిపారు. ఇప్పటికి 1000 ఫిర్యాదులు రాగా 760 పరిష్కరించామని వివరించారు.

సచివాలయంలో ఏర్పాటు చేసిన జాబితా పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, రైతులు

హరిత నగరం... అమరావతి

రూపుదిద్దేందుకు నిర్మాణ సంస్థలతో సీఆర్డీఏ సమావేశం

విజయవాడ, న్యూస్‌టుడే : రాజధాని అమరావతిని పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ చర్యలు ప్రారంభించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని హరిత నగరంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతిలోని భవనాలను గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో నిర్మించాలని నిర్ణయించింది. కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంతో పాటు ఉష్ణోగ్రతలను అదుపులో ఉంచడం, సంప్రదాయ సౌర విద్యుత్తు వినియోగం, విద్యుత్తును ఆదా చేసే ఉపకరణాలు, సామగ్రి ఉపయోగించడం, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నదే సీఆర్డీఏ ముఖ్య లక్ష్యం. గాలి, వెలుతురు వచ్చేలా నిర్మాణాలు చేపడితే.. విద్యుత్తు వినియోగం తగ్గుతుంది. తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఆయా అంశాలపై విజయవాడ, గవర్నర్‌పేటలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో బుధవారం మూడు నిర్మాణ సంస్థలతో సమావేశం నిర్వహించింది. సీఆర్డీఏ అదనపు కమిషనర్ మల్లారపు నవీన్ నేతృత్వం వహించారు. చెన్నైకు చెందిన ఎలా గ్రీన్ బిల్డింగ్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కన్సల్టెంట్లు, ముంబయికు చెందిన ఎసెన్షియల్ ఇండియా గ్రీనిడ్జ్ ఎనలటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడకు చెందిన చినోయ్ డిజైన్ సర్వీసెస్ సంస్థలు.. గ్రీన్ బిల్డింగ్ అంశంపై తయారు చేసిన ప్రాజెక్టులు, యాక్షన్ ప్లాన్‌ను వివరించాయి. అమరావతిలో ప్రస్తుతం ఉన్న భవన నిర్మాణాలతో పాటు త్వరలో నిర్మించే హౌసింగ్ డెవలప్‌మెంట్స్‌పై ఎడ్జ్ (ఎక్సలెన్స్ ఇన్ డిజైన్ ఫర్ గ్రేటర్ ఎఫిషియన్సెస్) విధానంలో నిర్మాణాలు చేపడతామని వివరించారు. గ్రీన్ బిల్డింగ్ నిర్మాణాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని సీఆర్డీఏ అధికారులు వెల్లడించారు.

గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌పై నిర్మాణ సంస్థలతో చర్చిస్తున్న నవీన్

రేషన్ దుకాణాల్లో తనిఖీ

నరసరావుపేట సెంట్రల్: రేషన్ దుకాణాల్లో అవకతవకలపై 'బియ్యం తగ్గిస్తూ... నగదు చెల్లిస్తూ' శీర్షికన ఈ నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పౌరసరఫరాల శాఖాధికారులు స్పందించారు. నరసరావుపేట 32వ వార్డులోని పలు రేషన్ దుకాణాలను సీఎస్ డీటీ ప్రభాకర్ తనిఖీ చేశారు. బియ్యానికి బదులు డబ్బులిస్తున్నారా? అన్న కోణంలో విచారించారు. కార్డుదారులు అడిగిన బియ్యం అందజేయాలని, డబ్బులు ఇవ్వరాదని డీలర్లను ఆదేశించారు. 32, 33, 34 వార్డుల పరిధిలోని రేషన్ డీలర్లను పిలిచి ఎలాంటి అవకతవకలు లేకుండా బియ్యం పంపిణీ చేయాలని, డబ్బులు ఇవ్వడం వంటివి జరిగినా, ఇతర ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈనాడు కథనాలకు స్పందన

ఉపాధ్యాయిని నియామకం

వెల్దుర్తి: మండలంలోని మిట్టమీద పల్లె మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు ఎట్టకేలకు ఉపాధ్యాయురాలిని నియమించారు. పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులకు బోధన సాగడం లేదు. దీనిపై 'మా బడికి మాస్టారును పంపరూ' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో వార్త ఇవ్వగా విద్యాశాఖాధికారులు స్పందించారు. మండలం నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని జ్యోతికుమారిని మిట్టమీదపల్లె పాఠశాలకు కేటాయించారు. కొత్తగా నియామకం జరిగే వరకు ఆమె ఇక్కడ పిల్లలకు చదువు చెప్పనున్నారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

సరికొత్తగా సహకారం

అన్ని సంఘాల్లో ఆన్‌లైన్ సేవలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

సహకార వ్యవస్థ సరికొత్తగా మారుతోంది. సహకారంలో స్వాహాపర్వానికి అడ్డుకట్ట వేసేలా ఆన్‌లైన్ ప్రక్రియను అమల్లోకి తెచ్చారు. సంఘాల్లోని సభ్యుల ఈకేవైసీ తీసుకోవడం ద్వారా సేవలు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు పీఏసీఎస్‌లను రైతు ఉత్పత్తిదారులుగా మారుస్తున్నారు. అన్నదాతలకు మెరుగైన సేవలందించే విధానాల్ని అమల్లోకి తెస్తున్నారు. జిల్లాలో 60 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు(పీఏసీఎస్) ఉన్నాయి. వీటిలో 59 సంఘాల్లో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యింది. సత్తెనపల్లి మండలంలోని ధూళిపాళ్ల ది ఆంధ్రాబ్యాంకు సహకార పరపతి సంఘంలో ఆన్‌లైన్ ప్రక్రియ తుది దశలో ఉంది. అన్ని సంఘాల్లో కలిపి 22,850 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. వీరిలో 20,550 మంది ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేశారు. అన్ని రకాల సేవలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నారు.

❖ **ఐదు సంఘాలు ఎఫ్‌పీవోలుగా..** సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం పీఏసీఎస్‌లను రైతు ఉత్పత్తిదారుల సంఘాలు(ఎఫ్‌పీవో)గా మారుస్తోంది. ఒక్కో సంఘానికి రూ.15 లక్షల ప్రోత్సాహక నిధులు, మూడేళ్లపాటు కార్యకలాపాల నిర్వహణకు రూ.18 లక్షల చొప్పున మంజూరుచేయనున్నారు. ఎఫ్‌పీవోలుగా సేవలందించేలా పీఏసీఎస్‌లు సాధారణ సమావేశాలు నిర్వహించి తీర్మానాల్ని ఉన్నతాధికారులకు పంపించారు. జిల్లాలో వినుకొండ, ఈపూరు, నూజండ్ల, శావల్యాపురం, నాదెండ్ల పీఏసీఎస్‌లు ఎఫ్‌పీవోలుగా సేవలందించనున్నాయని జిల్లా సహకారి అధికారి నాగరాజు తెలిపారు.

వ్యవసాయానికి 9 గంటల నిరంతర విద్యుత్తు

ఈపూరు, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయానికి తొమ్మిది గంటల నిరంతర విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌ఈ పి.విజయకుమార్ అన్నారు. ఈపూరు మండలం ఈపూరు, ముప్పాళ్ల, ఊడిజర్ల విద్యుత్తు ఉపకేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఉపకేంద్రాల్లో క్రమం తప్పకుండా నిర్వహణ పనులు చేపట్టి వినియోగదారులకు అంతరాయాలు లేని సరఫరా అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో గత ఆరు నెలల్లో 1800 వ్యవసాయ సర్వీసులకు అనుమతి మంజూరు చేసి విద్యుత్తు సరఫరా అందిస్తున్నామని, ఇంకా డెవలప్‌మెంట్ ఛార్జీలు చెల్లించి పెండింగ్‌లో ఉన్న 2426 దరఖాస్తుదారులకు ఈ నెలాఖరులో కనెక్షన్లు ఇస్తామన్నారు. అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా, లోవోల్టేజీ సమస్యల పరిష్కారానికి ఆర్‌డీఎస్‌ఎస్ పథకం కింద జిల్లాలో రూ.62 కోట్లతో విద్యుత్తు ఆధునికీరణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటికి 55 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఆగస్టు 30 నాటికి మొత్తం పనులు పూర్తిచేస్తామన్నారు. విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తగ్గించేందుకు ప్రభుత్వం నియోజకవర్గానికొక 33/11 విద్యుత్తు ఉపకేంద్రం మంజూరు చేయాలని నిర్ణయించిందని, ఈ ప్రకారం జిల్లాకు ఏడు ఉపకేంద్రాలు రానున్నట్లు తెలిపారు. నరసరావుపేట గ్రామీణ ఏడీఈ భవనం వెంకటేశ్వర రెడ్డి, ఏఈ గాంధీబాబు పాల్గొన్నారు.

ఈపూరు విద్యుత్తు ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఈ విజయకుమార్, అధికారులు

(c) eenadu

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి క్షమాపణ చెప్పాల్సిందే: జీవీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైకాపా నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఆమెకు క్షమాపణ చెప్పాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. మహిళ పట్ల అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిని ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ఇప్పటి వరకు ఖండించకపోవడం దారుణమన్నారు. శాసనసభ్యురాలు, చెల్లెలి వరసయ్యే మహిళను మాట్లాడే మాటలేనా అన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని మహిళలను అగౌరవంగా మాట్లాడితే మిమ్మల్ని రాష్ట్రం నుంచి తరిమేసే రోజు దగ్గరలోనే ఉందని గుర్తుంచుకోవాలన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పకపోతే మహిళలు తగిన విధంగా ప్రసన్నకుమార్‌రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మహిళలను అగౌరపరిస్తే, కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాలలు.. హరిత రాయబారులు

గురజాలలో మొక్కలు తరలిస్తున్న అధికారులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమాజం, పర్యావరణంపై అవగాహన కల్పించే కార్యక్రమాల్ని అమలు చేస్తోంది. అందులో భాగంగా ఈ నెల 10న నిర్వహించే మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల్లో బాలబాలికలకు 1.81 లక్షల మొక్కలు పంపిణీ చేసేందుకు అటవీ శాఖ సహకారంతో విద్యా శాఖ సన్నాహాలు చేస్తోంది. జిల్లాలోని 2038 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాల్లో మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఇందుకు మండలాల వారీగా నర్సరీలు, స్టాక్ పాయింట్లలో మొక్కలు తీసుకోవాలన్న అంశంపై అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నర్సరీల నుంచి మొక్కల్ని పాఠశాలలకు తరలించేందుకు మొక్కకు రూ.7.85 చొప్పున విద్యా శాఖ నిధులు విడుదల చేసింది. ఇందుకు పాఠశాలల ఖాతాలకు రూ.14.88 లక్షలు జమ చేసింది.

విద్యార్థులకు 1.81 లక్షల మొక్కల పంపిణీ

గ్రీన్ పాస్‌పోర్టు.. ‘విద్యార్థులకు మొక్కలతో పాటు గ్రీన్ పాస్‌పోర్టు జారీ చేస్తాం. మూడు నెలలకొకసారి విద్యార్థి నాటిన మొక్కలను పరిశీలించి పాయింట్లు నమోదు చేస్తారు. విద్యార్థులు మొక్కలు సంరక్షించిన విధానం, చూపిన శ్రద్ధను బట్టి పాయింట్లు ఇస్తారు. దీనిని బట్టి మూడేళ్ల తర్వాత విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరిస్తారు’ అని డీఈవో చంద్రకళ తెలిపారు.

మండలాల వారీగా ఇలా.. జిల్లాలోని విద్యార్థులకు పంపిణీ చేసే మొత్తం 181237 మొక్కల్లో.. నరసరావుపేటకు 28432, వినుకొండకు 27054, చిలకలూరిపేటకు 23903, పెదకూరపాడు 21115, గురజాల 29565, సత్తెనపల్లికి 23051, మాచర్లకు 28117 ఇస్తారు. ప్రతి మండలానికి మొక్కల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే జిల్లాలోని పాఠశాలలకు ఎంఈవోలు తరలించారు. 1.06 లక్షల మొక్కలు ఇప్పటికే పాఠశాలలకు చేర్చినట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మొక్కలు నాటి సంరక్షించేందుకు ఆసక్తి చూపిన విద్యార్థుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు 1.01 లక్షల మంది విద్యార్థుల పేర్ల నమోదు పూర్తయింది.

తల్లి పేరుతో మొక్క: ‘ఏక్ పేడ్ మా కే నామ్’ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి తమ తల్లి పేరుతో మొక్క నాటాలని అధికారులు సూచించారు. విద్యార్థులు మొక్కల్ని పాఠశాల ఆవరణలు, బహిరంగ ప్రదేశాలు లేదా ఇళ్ల వద్ద నాటొచ్చు. వాటిని సంరక్షించే బాధ్యత కూడా నాటిన విద్యార్థులపై ఉంటుంది. బిడ్డలకు తమ తల్లిపై ఉండే ప్రేమ, గౌరవానికి ప్రతీకగా మొక్కలు నాటి సంరక్షించాలన్నది, హరిత రాయబారులుగా మారాలన్నది లక్ష్యం. జిల్లాలో పాఠశాల విద్యార్థులకు అందించేందుకు మొక్కలను అటవీశాఖ అవసరమైనన్ని స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉంచింది.

అమరేశ్వరుని హుండీ ఆదాయం రూ.26 లక్షలు

హుండీ నగదు లెక్కిస్తున్న భక్తులు

అమరావతి, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం బాలచాముండికా సమేత అమరేశ్వరుని దేవస్థానం హుండీలను బుధవారం ఆలయ అధికారులు తెరిచి కానుకలను లెక్కించారు. ప్రధాన హుండీల ద్వారా రూ.26,32,499, అన్నదాన హుండీ ద్వారా రూ.76,596 ఆదాయం వచ్చినట్లు ఈవో రేఖ తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి

వివిధ సంఘాల నిరసన ప్రదర్శన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు విరమించుకోవాలని వామపక్ష నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చడం కార్మికులకు ద్రోహం చేయడమే అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రయత్నాలను మానుకోవాలన్నారు. పని గంటల పెంపు విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్, పొరుగు సేవల విధానాలకు ముగింపు పలికి అందులో పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరించాలని కోరారు. ఏఐటీయూసీ నేత కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, సీఐటీయూ నేతలు శివకుమారి, శిలార్ మసూద్, రెడ్‌బాషా తదితరులు ఉన్నారు.

బీబీపీఆర్పీకి షోకాజ్ నోటీసు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గడిచిన ఆరేళ్లలో ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని రిజిస్టర్ చేసిన గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు భారత ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు భారతీయ బహుజన ప్రజారాజ్యం పార్టీ (బీబీపీఆర్పీ)కి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి ఎవరైనా ఈ నెల 16వ తేదీలోగా ప్రధాన ఎన్నికల అధికారికి అన్ని ఆధారాలతో రాతపూర్వకంగా వివరణ అందించాలని తెలిపారు.

రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం కావాలి

జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు

విత్తన దుకాణ గోదాంలో నిల్వల రికార్డులు పరిశీలించి సూచనలు చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: సాగర్ జలాలు సకాలంలో పంటలకు అందే అవకాశాలున్నాయని, రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు అన్నారు. మండలంలోని రావిపాడు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తామని రైతులు పాల్గొని వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించి పంటల దిగుబడులు అధికంగా సాధించాలని కోరారు. వరి నారుమడుల్లో పచ్చిరొట్ట పైర్లు పెంచి 45 రోజుల దశలో భూమిలో కలియదున్నాలన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, కౌలుదారుల కార్డులు, ఈ పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని, అందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో శాంతి, ఏఈవో బ్రహ్మయ్య, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఉమారాణి, గ్రామపెద్దలు పాల్గొన్నారు. అనంతరం ఇక్కుర్రు, రావిపాడు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన అన్నదాత సుఖీభవ అర్హుల జాబితాలు పరిశీలించారు.

విత్తన చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

నరసరావుపేట వ్యవసాయం: డీలర్లు విత్తన చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు హెచ్చరించారు. పట్టణంలో స్టేషన్ రోడ్డులోని విత్తన దుకాణాలను స్థానిక వ్యవసాయాధికారిణి ఐ.శాంతి, సహాయ వ్యవసాయ సంచాలకుడు కేవీ శ్రీనివాసరావుతో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు. దుకాణాల లైసెన్సు, బిల్ బుక్స్, స్టాకు రిజిస్టర్, ఇన్‌వాయిస్, గోదాంలో విత్తన నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లును అందజేయటంతో పాటు దానిపై విత్తన తయారు తేదీ, గడువు తేదీ, లాట్ నంబరు తప్పనిసరిగా వేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తన రసీదులను భద్రపరుచుకోవాలన్నారు. రైతులకు అవసరమైన జేజీఎల్ 384 విత్తన రకం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలని దుకాణదారులను కోరారు. విత్తన చట్టం పక్కాగా అమలు చేయాలన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

‘స్వచ్ఛత’పై ప్రజాభిప్రాయ సేకరణ

కొత్తపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద కేంద్ర బృంద సభ్యుడు వెంకటేష్ తదితరులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ఇంటింటికి హరిత రాయబారులు వచ్చి చెత్త సేకరణ చేస్తున్నారా? తడి, పొడి చెత్తను వేర్వేరుగా వారికి అందిస్తున్నారా.. అంటూ కేంద్ర బృంద సభ్యుడు కె.వెంకటేష్ ఎంపిక చేసిన ఇళ్లలో ప్రజాభిప్రాయం సేకరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో కేంద్ర బృందం సభ్యులు బుధవారం పర్యటించారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మరుగుదొడ్లు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, పంచాయతీ రిక్షాలు, చెత్త సేకరణ, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. సచివాలయం, ఆరోగ్య కేంద్రం వంటి ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్ల నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలు, ఆయా కార్యాలయాల సిబ్బంది అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల సమన్వయకర్త ఎం.సుబ్బారెడ్డి, పీఎస్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వినూత్న ఆలోచనలకు ప్రభుత్వ ప్రోత్సాహం

అతిథికి జ్ఞాపిక అందిస్తున్న కళాశాల కార్యదర్శి శాంతిశ్రీనివాసరెడ్డి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం సాంకేతిరంగ విద్యార్థుల వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తుందని శాస్త్ర సాంకేతిక శాఖ నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ సాహూ అన్నారు. ‘మేధోసంపత్తి హక్కులు, పేటెంట్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు సహకారం’ తదితర అంశాలపై ఏఎం రెడ్డి స్మారక ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మేధోసంపత్తి హక్కులు, పేటెంట్లు ఎటువంటి ఆవిష్కరణలపై ఇస్తారు. ఎలా దరఖాస్తు చేసుకోవాలనే అంశాలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, స్టార్టప్‌ల ద్వారా యువత సాధిస్తున్న విజయాలను వివరించారు. సమావేశంలో కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఎవరు పిలిస్తే వచ్చారు.. ఎంతమందితో వచ్చారు

వైకాపా మాజీ ఎమ్మెల్యేలను ప్రశ్నించిన పోలీసులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు మహేష్‌రెడ్డి, బ్రహ్మనాయుడు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యటనకు పోలీసుల అనుమతులు లేవని తెలిసినా, ఎవరు పిలిస్తే వచ్చారు? ఎంతమందితో వచ్చారు? జూన్ 18న సత్తెనపల్లిలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారడం, ప్రజల ఆస్తులు ధ్వంసమవ్వడం, జగన్ కాన్వాయ్ కారణంగా పట్టణంలో ఒకరు మృతి చెందడం, రప్పా రప్పా విద్వేష ప్లకార్డులు ప్రదర్శించడంలో మీ పాత్ర ఏంటి? అని పోలీసులు వినుకొండ, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, కాసు మహేష్‌రెడ్డిలను వేర్వేరుగా ప్రశ్నించారు. సత్తెనపల్లిలో జగన్ చేసిన బలప్రదర్శనతో శాంతి భద్రతల సమస్య తలెత్తడంపై నమోదైన కేసులో మాజీ ఎమ్మెల్యేలను బుధవారం పట్టణ పోలీసులు విచారించారు. తొలుత బ్రహ్మనాయుడు రావడంతో ఆయనను విచారించారు. పోలీసుల ప్రశ్నలన్నింటికీ తనకేం తెలియదనే సమాధానం ఇచ్చారు. ఆ తరువాత మహేష్‌రెడ్డి వచ్చారు. పలు అంశాలపై ఆయనను సీఐ నాగమల్లేశ్వరరావు ప్రశ్నించారు. అనుమతులులేని కార్యక్రమంలో పాల్గొనడాన్ని మీరు సమర్థించుకుంటున్నారా అని అడగ్గా ముందస్తు అనుమతులు కోరామని, పోలీసులే ఇవ్వలేదని చెప్పారు. మరోసారి విచారణకు పిలిస్తే రావాల్సి ఉంటుందని మాజీ ఎమ్మెల్యేలతో సీఐ చెప్పారు.

మేం మూడు కేసులు పెడతాం

ఈరోజు తెదేపా ఒక కేసు పెడితే, తాము అధికారంలోకి వచ్చాక మూడు కేసులు పెడతామని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హెచ్చరించారు. విచారణ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసులకు భయపడే ప్రసక్తే లేదని, 10 లక్షల మందికి నోటీసులు ఇచ్చినా వెనక్కి తగ్గమన్నారు. బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వైకాపా మాజీ ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయడం సరైనది కాదన్నారు. చంద్రబాబు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు.

భార్యను చంపిన చోటే భర్త బలవన్మరణం

అనాథలైన పిల్లలు

వెంకటేశ్వర్లు (పాతచిత్రం)

బొల్లాపల్లి, వినుకొండ, న్యూస్‌టుడే: బొల్లాపల్లి మండలం మేళ్లవాగు గ్రామ పరిధిలో క్షణికావేశంలో కట్టుకున్న భార్యను కడతేర్చిన వ్యక్తి 48 గంటలు గడవక ముందే అదే ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని కన్నబిడ్డలను అనాథలను చేశాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు.. బొల్లాపల్లికి చెందిన గంగనబోయిన వెంకటేశ్వర్లు (42)కు మేళ్లవాగుకు చెందిన కృష్ణకుమారి(39)తో 20ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి పదోతరగతి, ఇంటర్ చదువుతున్న ఇద్దరు పిల్లలున్నారు. కొద్దికాలంగా ఇద్దరి మధ్య గొడవ జరగడంతో ఆమె పుట్టింటికి చేరింది. ఆ తర్వాత వెంకటేశ్వర్లు భార్య వద్దకే చేరాడు. గ్రామం మారినా అతని తీరు మారలేదు. అనుమానం అతనిలో గూడుకట్టుకుని ఈనెల 7న భార్యను పొలం వద్దకు తీసుకెళ్లి ఆమెను కత్తితో నరికి చంపాడు. అప్పటి నుంచి పరారీలో ఉన్న అతను తిరిగి అదే పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుట్టుపక్కల పొలాలకు వెళ్లిన వారు చూసి బంధువులు, గ్రామస్థులకు తెలపడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. బండ్లమోటు ఎస్సై బాలకృష్ణ సిబ్బందితో వెళ్లి మృతదేహన్ని వినుకొండ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పిల్లలిద్దరు ఇప్పుడు తల్లిదండ్రులు లేని వారయ్యారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

వినుకొండ రూరల్: మండలంలో గోకనకొండకు చెందిన పాలపర్తి ఆంజనేయులు (45) బహిర్భూమి కోసం ఇంటి నుంచి మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో వెళ్లాడు. 12 గంటలైనా రాకపోయే సరికి చుట్టుపక్కల గాలించినా కనిపించలేదు. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో గ్రామంలోని చేపల కుంటలో శవమై కనిపించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య యోగేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నగదు విషయమై కత్తితో దాడి - తీవ్ర గాయాలు

వినుకొండ రూరల్: నగదు విషయమై ఇద్దరి మధ్య జరిగిన గొడవ దాడికి దారితీసి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వినుకొండ ముట్లకుంట కాలనీలో మంగళవారం రాత్రి జరిగిన గొడవపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంజయగాంధీనగర్‌కు చెందిన షబ్బీర్‌కు ముట్లకుంట కాలనీలో ఇల్లు ఉంది. అందులో దరియావలి అద్దెకు ఉంటున్నాడు. షబ్బీర్, దరియావలి ఇద్దరూ ఈవెంట్స్ ఆర్కెస్ట్రా నడుపుతున్నారు. షబ్బీర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను దరియావలి ఆర్కెస్ట్రాకు పంపారు. దానికి సంబంధించిన నగదుతో పాటు ఇంటి అద్దె ఇవ్వాలని అడగ్గా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో దరియావలితో పాటు అదే గదిలో ఉన్న ఆరిఫ్, దానియేలు ముగ్గురు కలిసి షబ్బీర్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. సమాచారం తెలిసి ఎస్సైలు సమీర్‌బాషా, సత్యనారాయణ ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని ప్రభుత్వ వైద్యశాల్లో చేర్చారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. షబ్బీర్ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సమీర్‌బాషా తెలిపారు.

రైలు నుంచి జారి పడి యువకుడి దుర్మరణం

మల్లమ్మసెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జొన్నలగడ్డ -సాతులూరు మధ్య బుధవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు నీలం, నలుపు అర చేతుల చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, అతని జేబులో మద్దిల రామకృష్ణ, తండ్రి లక్ష్మయ్య గోదికొమ్ము, సింగవరం, విజయనగరం అనే చిరునామాతో ఆధార్ కార్డు ఉందన్నారు. మృతుడి వయసు 25 నుంచి 30 ఏళ్ల లోపు ఉండవచ్చన్నారు. వివరాలు తెలిసిన వారు నరసరావుపేట రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

పొలాల్లో గుర్తుతెలియని మృతదేహం

వినుకొండ రూరల్: మండలంలోని గోనుగుంట్లవారిపాలెం నుండి మదమంచిపాడు గుడికి వెళ్లే దారిలో పెదకంచర్ల రెవెన్యూ పరిధిలో గోనుగుంట్లవారిపాలెం పొలాల్లో సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయసు గల వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతదేహం పక్కన నీటి సీసా, పురుగు మందు కలిపి ఉన్న సీసా ఉందన్నారు. రెండ్రోజుల క్రితం పురుగుమందు తాగి చనిపోయి ఉండవచ్చన్నారు. మృతుడి శరీరంపై తెలుపు రంగు చొక్కా, నలుపు రంగు లోయర్ ఉందన్నారు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

ఆమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 214.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ. 88/-.

91.9 FM Vijayawada Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, గుంటూరు సిటీ, రాజేంద్ర నగర్ ... [illegible]

G V Ramana Advocate
D.No: 13-2-50, 1st Line,
Gunturivarithota, Guntur-522001
Cell No. 98482 31931

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, గుంటూరు సిటీ, రాజేంద్ర నగర్ ... [illegible]

G V Ramana Advocate
D.No: 13-2-50, 1st Line,
Gunturivarithota, Guntur-522001
Cell No. 98482 31931

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, గుంటూరు సిటీ, రాజేంద్ర నగర్ ... [illegible]

G V Ramana Advocate
D.No: 13-2-50, 1st Line,
Gunturivarithota, Guntur-522001
Cell No. 98482 31931

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులో ... [illegible] Ph: 81422 92071.

FINANCIAL SERVICES
రుణాలు, వ్యక్తిగత, వ్యాపార ... [illegible] +91 99669 10410.

PEOPLE CARE
ఆశ్రిత హోమ్‌కేర్ ... [illegible] 88533 83338.

OLD AGE HOME
స్వామి వివేకానంద వృద్ధాశ్రమం VJA ... [illegible] 99590 21122, 99590 31122.

REAL ESTATE
రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA ... [illegible] 82474 49042, 96404 96677.

LAND FOR SALE
CHILAKALURIPETA
నాదెండ్ల మండలం ... [illegible] 94945 40768.

GENERAL
మెగా ★ అవకాశ్ ... [illegible] 9138574455.

PLOT FOR SALE

GENERAL
గుంటూరు మార్కెట్ ... [illegible] 98663 61149, 95504 98627.

JOBS
Wanted Marketing Executives to work in Reputed Organization. Salary 12K to 15K. For Details. Reena's, 10/2, Arundalpet, Guntur. Interview Timings. 8 AM to 12 PM. Call: 98499 89951.

అమరావతి ... [illegible] 7989318850.

... [illegible] 89196 69327.

WALK-IN-INTERVIEW ... [illegible]

గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్, B.Com అర్హత గల Tally అనుభవం గల అకౌంటెంట్స్ కావలెను. 79892 81127.

గుంటూరు అమరావతి రోడ్డు ... [illegible] 81433 91111.

... [illegible] 92487 24777, 99631 11817.

... [illegible] 77999 09045, 77999 09055.

Email: visionauto.guntur@gmail.com

... [illegible] 91547 46824, 91540 67714.

... [illegible] 93815 77542.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు ... [illegible]

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

పీఏసీఎస్‌లకు త్రిసభ్య కమిటీల నియామకం

చిలకలూరిపేట గ్రామీణ: మండలంలో కొమరవల్లి పాడు, మురికిపూడి ప్రాథమిక వ్యవసాయ సంఘాల (పీఏసీఎస్)లకు పాలక వర్గాలుగా త్రిసభ్య కమిటీని ప్రభుత్వం నియమించింది. కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడిగా కోడె హనుమంతరావు (కావూరు), సభ్యులుగా మునీర్ హసన్, గొట్టిపాడు బాబు, మురికిపూడి సొసైటీ అధ్యక్షుడిగా చిగురుపాటి రాజబాబు (మురికిపూడి), సభ్యులుగా తమ్మిశెట్టి నాగేశ్వరరావు, గుత్తికొండ సాంబశివరావును నియమించారు. యడ్లపాడు మండలం సొలస సొసైటీ అధ్యక్షుడిగా మూలే పిచ్చిరెడ్డి, సభ్యులుగా చింతలపూడి సాంబశివరావు, కూరంగి పెద్ద వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. నాదెండ్ల మండలం గణపవరం, నాదెండ్ల, యడ్లపాడు సొసైటీలకు త్వరలో త్రిసభ్య కమిటీ నియమించనున్నారు.

12న కంటి వైద్య శిబిరం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఈనెల 12న ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రాజాగారికోటలోని కోడెల శివప్రసాదరావు వైద్యశాలలో ఆరోజు ఉదయం శిబిరం ఉంటుందని తెలిపారు. శంకర ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేసి సూచనలు చేస్తారన్నారు. శుక్లాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా చేయిస్తామన్నారు. కంటి సమస్యలు ఉన్న వారు శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? నరసరావుపేట రామిరెడ్డిపేట శ్రీ చైతన్య విద్యాసంస్థలు వెనుక వీధిలో డ్రెయినేజీ పూడిక తీయడం లేదు. దుర్వాసన వస్తోంది. రోగాలు ప్రబలుతాయి. **- బాషా, స్థానికుడు** ✔ సిబ్బందిని పంపి పూడిక తీయిస్తాం. **- రమాదేవి, పారిశుద్ధ్య అధికారిణి**
- న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

? పట్టణంలో లక్ష్మీనృసింహస్వామి రజక కాలనీలోని వెళ్లే రెండో రహదారిలో వర్షం నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- రాంబాబు** ✔ వర్షపు నీటిని కాల్వలోకి మళ్లిస్తాం. ఆ ప్రాంతంలో నీరు నిలబడకుండా చర్యలు తీసుకుంటాం. **- రమణరావు, పారిశుద్ధ్య అధికారి.** **- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

? పట్టణంలో కోర్టు ఎదుట చర్చి వద్ద డ్రెయినేజీ పనుల నిమిత్తం రోడ్డు తవ్వారు. పనులు పూర్తయినా పూడ్చలేదు. దీంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. **- కోటేశ్వరరావు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి తవ్విన చోట పూడ్చించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- జ్యోతి, మున్సిపల్ ఏఈ**
- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

? యడ్లపాడులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద వీధిలో విద్యుత్తు దీపాలు వెలగటం లేదు. **- స్థానికులు** ✔ ఆ ప్రాంతంలో కొత్త విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. **- శశికళ, పంచాయతీ కార్యదర్శి, యడ్లపాడు** **- న్యూస్‌టుడే, యడ్లపాడు**

? పట్టణంలో పందులు స్వైరవిహారం చేస్తూ ఇళ్ల వద్దకు వచ్చి అపరిశుభ్రం చేస్తున్నాయి. అదుపునకు అధికారులు చర్యలు చేపట్టాలి. **- మల్లికార్జునరావు, పద్మావతినగర్, వినుకొండ**
✔ పందులను దూరంగా తరలించాలని వాటి యజమానులకు సూచిస్తాం. **- ఇస్మాయిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వినుకొండ**
- న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

చెత్త డబ్బాలు సరిచేయించారు.

స్పందనకు వందనం

మల్లమ్మసెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట శ్రీరాంపురం మార్కెట్‌కు వెళ్లే దారిలో రోడ్డుపైనే చెత్త డబ్బాలు ఉంచుతున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందిని ఈ నెల 7న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురించగా పారిశుద్ధ్య అధికారిణి రమాదేవి స్పందించారు. రోడ్డుపై ఉన్న చెత్త డబ్బాలు సరిచేయించారు.

పేరుకే పట్టణం.. వసతులకు దూరం

మట్టి రోడ్డుతో అవస్థలు


ఇళ్ల మధ్య మురుగునీరు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేట కుమ్మరికాలనీలో హోసన్నా మందిర ప్రాంత వాసులు సమస్యలతో సతమతమవుతున్నారు. ఇక్కడ మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేకపోవడంతో నీరంతా కాలువలోనే నిల్వ ఉంటోంది. కొన్ని వీధుల్లో కాలువలు లేక ఇళ్ల పక్కన ఖాళీ స్థలాల్లోకి వచ్చి చేరుతోంది. దీంతో అవి దోమల ఆవాస కేంద్రాలుగా మారాయి. ఇళ్ల మధ్య పిచ్చి చెట్లు మొలచి ఉండటంతో తరచూ విష సర్పాలు ఇళ్ల ముందే సంచరిస్తుండడంతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. మూడో లైన్‌లో రహదారి నిర్మాణం చేయలేదు. గృహాలకు దగ్గరగా మంచినీటి పైపు లైన్ లేదు. దీంతో దూరంగా ఉన్న ప్రధాన పైపు నుంచి ఇళ్లకు పైపులు ఏర్పాటు చేసుకుని నీటి కనెక్షన్ తీసుకోవడం ప్రయాసగా మారిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రూ.వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. సమస్యలను పురపాలకసంఘ ఏఈ మణికుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆ ప్రాంతంలో కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని, పైపులైన్, రోడ్ల నిర్మాణ పనులు త్వరలో చేపడతామని తెలిపారు.

ఎన్నాళ్లిలా... నిరుపయోగంగా...

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రధాన వీధుల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేసేందుకు రూ.లక్షల విలువ చేసే యంత్రాలను (స్వీపింగ్ మిషన్స్) గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2015లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ 2015లో నరసరావుపేట మున్సిపాలిటీకి అందజేసింది. అయితే అవి కొన్నాళ్లు మాత్రమే పనిచేశాయి. ఆ తరువాత మూలకు చేరాయి. ఆ తర్వాత అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం వాటిని బాగు చేయించాలన్న ఆలోచన చేయలేదు. కనీసం ఇప్పటికైనా అధికారులు వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ ఏఈ జ్యోతిని సంప్రదించగా అవి మరమ్మతులకు గురై చాలా రోజులైందని, బాగు చేసేందుకు అవసరమైన పరికరాలు లేకపోవడంతో జాప్యం జరిగిందని, వీలైనంత త్వరలో మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తామని చెప్పారు.

పన్నులు మీకు.. చాకిరీ పౌరులకా?

కాలువలో వ్యర్థాలు తొలగించిన స్థానికుడు

పూడిక తీస్తున్న స్థానికుడు మంజునాథ

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: వార్డుల్లో కనీస వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. చెత్త తీసుకెళ్లాలన్నా.. డ్రెయినేజీలో పూడిక తీయాలన్నా.. వీధి దీపాలు అమర్చాలన్నా.. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి నెలకొందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో బరంపేట ఇస్కాన్ మందిరం ఎదురు వీధిలో నెలల తరబడి డ్రెయినేజీలో పూడిక తీయడం లేదని స్థానికుడు మంజునాథ వాపోయారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, మురుగు నీటి నిల్వతో దుర్గంధం వెదజల్లడంతో ఇంటిలో ఉండలేక స్వయంగా కాలువలో వ్యర్థాలు తొలగించుకున్నారు. పన్నులు చెల్లిస్తున్నా తమకు చాకిరీ తప్పడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. దీనిపై పారిశుద్ధ్య అధికారి సురేష్‌ను సంప్రదించగా సమస్య తమ దృష్టికి వచ్చిందని, ఆ ప్రాంతంలో భవన నిర్మాణ పనుల కారణంగా డ్రెయినేజీలో మట్టి పడి మురుగు నిలిచిందని, రెండ్రోజుల్లో పూడిక తీయిస్తామని స్థానికులకు తెలిపామన్నారు.

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సురక్షితం

వినుకొండ రూరల్, రొంపిచర్ల, అమీన్‌సాహెబ్‌పాలెం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజలు సురక్షితంగా ఉన్నారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ మండలం చీకటీగలపాలెంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంచారు. వైకాపా హయాంలో రాష్ట్రాన్ని గంజాయికి చిరునామాగా మార్చి యువతను నాశనం చేశారన్నారు. చంద్రబాబు, లోకేశ్, పవన్‌కల్యాణ్ నాయకత్వంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సందర్భంగా ఏడీఏ శ్రీరాములు ఆధ్వర్యంలో పాడి రైతులకు 50 శాతం రాయితీపై దాణా, గడ్డి విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, డీసీ ఛైర్మన్ ముత్తినేని ఏడుకొండలు, పశు వైద్యాధికారి అమీర్‌బాషా పాల్గొన్నారు. రొంపిచర్ల మండలం ఆరేపల్లి, రామిరెడ్డిపాలెంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ప్రభుత్వ పనితీరుపై స్థానికులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు తీరు వివరించారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాదెండ్ల మండలం అమీన్‌సాహెబ్ పాలెంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


వినుకొండ: రాయితీపై దాణా అందిస్తున్న జీవీ, మక్కెన, ఏడీఏ

ఆలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఈవో మాధవిదేవికి విరాళం అందిస్తున్న దాత

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి నరసరావుపేటకు చెందిన రాజనాల జగన్నాథరావు జ్ఞాపకార్థం ఆయన భార్య పార్వతిదేవి రూ.1,00,116 నగదు ఆలయ ఈవో మాధవిదేవికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణంలో లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ రఫీ తెలిపారు. పట్టణంలోని బరంపేట, ఏనుగుల బజార్, కోట సెంటర్, సత్తెనపల్లి రోడ్డులో ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

దుకాణాల్లో తనిఖీలు

శావల్యాపురం, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన శావల్యాపురంలో అనుమానిత ప్రదేశాలు, దుకాణాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలకు దగ్గరలో ఉన్న దుకాణాల్లో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలపై తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై లేళ్ల లోకేశ్వరరావు తెలిపారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిరంతరం జరుగుతున్నాయని, నిషేధిత పొగాకు ఉత్పత్తులు నిల్వలు కలిగి ఉన్న, విక్రయించిన వారిపై కఠిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

ఉన్నత పాఠశాలకు ముగ్గురు ఎంటీఎస్ ఉపాధ్యాయులు

వినుకొండ: ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు ముగ్గురు ఎంటీఎస్ (మినిమం టైం స్కేలు) ఉపాధ్యాయులను నియమించినట్లు మండల విద్యాశాఖాధికారి జఫ్రుల్లా తెలిపారు. దీంతో ఉపాధ్యాయుల సంఖ్య 13కు చేరినట్లు చెప్పారు. వీరు కాకుండా ఒప్పంద పద్ధతిలో వృత్తి విద్య కోర్సు బోధన ఉపాధ్యాయులు ముగ్గురు పనిచేస్తున్నారని తెలిపారు. మొత్తం ఉపాధ్యాయుల సంఖ్యలో 50శాతం ఇప్పుడు ఉన్నారని ఎంఈవో వివరించారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యపై ఈనెల 2న 'అరకొర సిబ్బంది.. బోధనకు ఇబ్బంది' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.

389 మందికి కంటి పరీక్షలు

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలో భూమాయపాలెం, ముక్కెళ్లపాడు, చింతలచెరువు, మూర్తింజాపురం, నాగిరెడ్డిపల్లెలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. 389 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 132 మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్సలు చేయాల్సి ఉందని వైద్యులు నిర్ధారించారు. వీరందరికీ కాకానిలోని శంకర్ కంటి ఆస్పత్రిలో శుక్లాల శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించనున్నట్లు ఫౌండేషన్ మేనేజర్ రమణ పేర్కొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

వినుకొండ, న్యూస్‌టుడే: బొల్లాపల్లి మండలం సరికొండపాలెంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో నష్టపోయిన దాచి బ్రహ్మయ్య, అనిల్, పాపయ్య కుటుంబాలకు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సమకూర్చిన వంటపాత్రలు, నిత్యావసరాలతో పాటు ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ప్రభుత్వం ద్వారా బాధితులను ఆదుకుంటామని ఆయన తెలిపారు. జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఈపూరు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పెమ్మసాని నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు ఏడుకొండలు, నరసింహారావు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయినికి సత్కారం

చిలకలూరిపేట గ్రామీణ: ఉపాధ్యాయురాలిగా 40 ఏళ్ల పాటు పనిచేసి ఇటీవల స్కూలు అసిస్టెంటుగా పదవీ విరమణ చేసిన టి.అనంతలక్ష్మి, భీమశంకరరావు దంపతులను జవహర్ నవోదయ విశ్రాంత ప్రాంతీయ సహాయ సంచాలకుడు సి.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆరా సర్వే సంస్థ ఛైర్మన్ మస్తాన్, గొట్టిపాటి జయకృష్ణ, విశ్రాంత ఎంఈవో కె.మురళీధరరావు, మద్దినేని హనుమంతరావు, సిద్ధిక్ పాల్గొన్నారు.

In the court of the hon'ble Addi civil Judge; senior division ... Narasaraopet.

IP No: 22/2024

బిట్వీన్: జూలకంటి రామకృష్ణ ... పిటీషనర్
మరియు
చేబ్రోలు ఫణికుమార్ మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు

R9. ఉటుకూరి శ్రీనివాసరావు **S/o** సత్యనారాయణ, కృష్ణ రెసిడెన్సీ, కరెంట్ ఆఫీస్ దగ్గర, నరసరావుపేట, టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
R11. కనమర్లపూడి పెద వెంకటేశ్వర్లు **S/o** ఆంజనేయులు, బరంపేట, బైపాస్ రోడ్, నరసరావుపేట, టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
R13. రెడ్డి జ్వాల శ్రీనివాసరావు **S/o** ఆదినారాయణ, నరసరావుపేట, టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
R19. కొప్పురావూరి శ్రీధర్ **S/o** హనుమంతరావు, మారుతీ రీట్రేడింగ్, చిలకలూరిపేట రోడ్, నరసరావుపేట, టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
R28. గోళి రాఘవేంద్ర **S/o** శంకరయ్య, కుసుమ హరనాథ్ బాబా ఆలయం ప్రక్కన, నరసరావుపేట, టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
R30. కోనేరు ఆంజనేయులు **S/o** సుబ్బారావు, **R/o** గడియార స్తంభం సెంటర్, నరసరావుపేట, టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
R32. చింతా సుధాకర్ (అన్నపూర్ణ క్యాటరింగ్) **S/o** మోహనరావు **R/o** ఆదిత్య అపార్ట్మెంట్, నరసరావుపేట, టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
R33. మాశెట్టి వసుంధర **W/o** మాశెట్టి నరేంద్ర, (బాబు డిటిఎస్) సాయి నగర్, నరసరావుపేట, టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు **IP** నందు నేను పిటీషనర్ అయి ఉన్నాను. పై నెంబరు **IP** నందు **R9, R11, R13, R19, R28, R30, R32, R33** అను వారికి శ్రీయుత కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు జారిచేసినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచటమైనది. ఈ వాయిదా ది.5-08-2025న అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా కానీ మీ తరపు న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియపరచడమైనది.

శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వాయిదా ది.5-08-2025

P.Chakrapani, Advocate, Narasaraopet, Palnadu Dt.
Cell: 98856 44203.

సమాన పనికి సమాన వేతనానికి డిమాండ్

వినుకొండ స్తూపం సెంటర్లో నినాదాలు చేస్తున్న సీపీఐ అనుబంధ కార్మిక సంఘాల సభ్యులు

వినుకొండ, చిలకలూరిపేట పట్టణం, రొంపిచర్ల, ఈపూరు, నూజండ్ల, న్యూస్‌టుడే: కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ 11 జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని మండలాల్లో కార్మిక సంఘాలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాలు అందించారు. వినుకొండ స్తూపం సెంటర్లో బైఠాయించి కార్మికులు నినాదాలు చేశారు. 8 గంటల పనివిధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. రొంపిచర్లలో చెరువుకట్ట సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. చిలకలూరిపేటలో ఎన్ఆర్‌టీ కూడలి నుంచి కళామందిర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈపూరు కూడలిలో ఆందోళనలో పాల్గొని మానవహారం నిర్వహించారు. నూజండ్లలో ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేశారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం

రొంపిచర్ల, చిలకలూరిపేట గ్రామీణ, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రైతులంతా సమగ్ర ఎరువుల యాజమాన్యం చేపట్టి ఎరువుల వాడకం తగ్గించి అధిక దిగుబడులు సాధించేలా అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. రొంపిచర్ల, చిలకలూరిపేట, వినుకొండ మండలాల్లోని గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రొంపిచర్ల మండలం మునమాక, ముత్తనపల్లిలో జిల్లా వనరుల కేంద్రం డీడీఏ శివకుమారి మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యంతో భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. వరి, కంది, మిరప పంటలు సాగుచేసే రైతులు నిర్ణీత కాలంలో బీమా ప్రీమియం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. సన్న, చిన్నకారు రైతులు కౌలు రైతు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆయా మండలాల్లో వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం పండగలా నిర్వహించాలి

నూజండ్ల, చందవరం(చిలకలూరిపేట గ్రామీణ), శావల్యాపురం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని ఈనెల 10న పండగలాగా నిర్వహించాలని నూజండ్ల, చిలకలూరిపేట, శావల్యాపురం ఎంఈవోలు రవిచంద్ర, కృష్ణారెడ్డి, సాంబశివరావు అన్నారు. సమావేశానికి తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, దాతలు, పాఠశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి యొక్క విద్యా, క్రీడా ప్రగతి వ్యక్తిగత ఆరోగ్యాంశాలతో కూడిన ప్రగతి నివేదిక అందజేయాలన్నారు. విద్యాప్రగతి, క్రమశిక్షణ తదితర విషయాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా చర్చించాలన్నారు. తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సామూహికంగా నిర్వహించాలని సూచించారు. చిలకలూరిపేట మండలం చందవరం ఎంపీపీఎస్ పాఠశాలను ఎంఈవో కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల కూలిన పడిన పాఠశాల ప్రహరీ పరిశీలించారు.

రైతులకు సేవలే లక్ష్యం

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు సహకార వ్యవసాయ పరపతి సంఘం ఛైర్‌పర్సన్‌గా ఎంపికైన విడపల పాటి హనుమయ్యను ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బుధవారం వినుకొండలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. సమర్థంగా పనిచేసి రైతులకు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రెయినేజీపై మూత ఏర్పాటు

మల్లమ్మసెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట బాలయ్య నగర్ చివరి లైనులో భూగర్భ డ్రెయినేజీపై మూత పగిలింది. దీంతో ఓ కర్రకు ఎర్ర వస్త్రం కట్టి ప్రమాద సూచికగా ఉంచారు. వీధి మలుపులో ఉన్న గుంత వద్ద రాత్రిళ్లు ప్రమాదాలు జరుగుతున్నాయని 'కర్ర పుల్లతో ప్రమాదం ఆగేనా' శీర్షికన ఈ నెల 7న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై మున్సిపల్ ఏఈ జ్యోతి స్పందించారు. భూగర్భ డ్రెయినేజీపై మూత ఏర్పాటు చేయించారు.

ఈనాడు కథనాలకు స్పందన

నూజండ్లలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

నూజండ్ల, న్యూస్‌టుడే : పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నట్లు ఈవో పీఆర్డీ రబ్బాని తెలిపారు. 'పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం' శీర్షికన ఈనెల 8న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నూజండ్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద చెత్తా చెదారం తొలగించే చర్యలు చేపట్టారు. కాలువల్లో మురుగు తొలగించే పనులు ప్రతి రోజూ నిర్వహిస్తామని సర్పంచి తెలిపారు.

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి •పెదకూరపాడు •మాచర్ల •గురజాల

మత్తు పదార్థాలు విక్రయించొద్దు

గురజాల, న్యూస్‌టుడే: గురజాలలోని పాఠశాలల పరిసర ప్రాంతాల్లోని దుకాణాలపై డీఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ఆరా తీశారు. వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు. సీఐ భాస్కర్, ఎస్సై అనంత కృష్ణ పాల్గొన్నారు.

బెల్లంకొండ: ఎక్కడైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ హెచ్చరించారు. బుధవారం పలు ప్రాంతాల్లో బడ్డీ కొట్లు, దుకాణాలు, కూల్‌డ్రింక్ షాపుల్లో తనిఖీ నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వాటిని ప్రోత్సహించినా కఠినంగా శిక్షిస్తామన్నారు.

సహకార సంఘాల అధ్యక్షులకు అభినందనలు

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కోటేశ్వరరావు తదితరులు

అచ్చంపేట, న్యూస్‌టుడే: అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా నియమితులైన కొప్పురావూరి కోటేశ్వరరావును ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తన కార్యాలయంలో అభినందించారు.

పెదకూరపాడు: 75త్యాళ్లూరు-పరస ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుడిగా పెదకూరపాడుకు చెందిన ఏటుకూరి రత్నకుమార్ ఎన్నిక కాగా.. ఎమ్మెల్యే ప్రవీణ్ అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పెదకూరపాడుతోపాటు పలు గ్రామాల్లోని కాలువల్లో పూడికతీత అనంతరం వ్యర్థాలను కుప్పలుగా వేశారని, దుర్వాసనతో పాటు తిరిగి కాలువల్లోకి చేరుతోంది. **- బోసు**
✔ కార్యదర్శుల ద్వారా వ్యర్థాల కుప్పలను తొలగించేలా చర్యలు చేపడతాం. **- సోమయాజులు, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పెదకూరపాడు

? నకరికల్లులో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అడ్డుగా పశువులు సంచరిస్తున్నాయి. **- సైదారావు**
✔ పశువుల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. స్పందించకుంటే జరిమానా విధిస్తాం. **- ప్రసాద్, కార్యదర్శి** – న్యూస్‌టుడే, నకరికల్లు

సుస్థిర అభివృద్ధికి అడుగులు

నియోజకవర్గాల వారీగా ప్రణాళికలు

సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, న్యూస్‌టుడే

సత్తెనపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధిపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కన్నా

పల్నాడులో ప్రగతి పరుగులు తీయించేలా సుస్థిర అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర, పేదరిక నిర్మూలన(పీ-4) ప్రణాళికలు సిద్ధం కాబోతున్నాయి. పరిపాలన సవ్యంగా సాగేలా ప్రభుత్వశాఖల పనితీరుపై ఎప్పటికప్పుడు విశ్లేషణ ఉండబోతుంది. పేదరికం నిర్మూలన, అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారిస్తున్నారు. స్వర్ణాంధ్ర, పీ4 విజన్ కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్సులో అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ప్రధానశాఖల అధికారులతో మాట్లాడి విలువైన సూచనలు చేస్తున్నారు. దీర్ఘ, స్వల్పకాలిక లక్ష్యాల్ని నిర్దేశించుకోవాలని పల్నాడు ప్రాంత ఎమ్మెల్యేలకు సూచించారు. ఈమేరకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

ఒక్కో నియోజకవర్గానికి ఐదుగురు.. సుస్థిర అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వశాఖల పనితీరు తెలుసుకుని ఉన్నతస్థాయికి నివేదించేలా ఒక్కో నియోజకవర్గానికి ఐదుగురు సచివాలయ ఉద్యోగుల్ని ప్రత్యేకంగా నియమించారు. వీరికి ఒక కార్యాలయాన్ని కూడా కేటాయించనున్నారు. సత్తెనపల్లి, గురజాలలో ఆర్డీవో కార్యాలయాలు, మాచర్లలో కేపీసీ అతిథిగృహంలో తొలి సమావేశాల్ని నిర్వహించారు. ఐదుగురు ఉద్యోగులు ప్రభుత్వశాఖల పనితీరును యాప్‌లో నమోదు చేయనున్నారు. వీరే పీ-4కు మార్గదర్శకులు, దాతలు, సేవా సంస్థల్ని గుర్తించనున్నారు.

ప్రాంతాలకు అనుగుణంగా..

నియోజకవర్గాల వారీగా ఆయా ప్రాంతాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికల్ని అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇందులో కీలకంగా ఉన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు, నదుల అనుసంధానం, ఆధ్యాత్మికం, పర్యాటకంతోపాటు ఈ ప్రాంత రూపురేఖలు మార్చే ఆలోచనలు చేస్తున్నారు. గురజాల నియోజకవర్గంలో పరిశ్రమలతోపాటు పర్యాటకం, సేవా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. మాచర్లలో పర్యాటకానికి పెద్దపీట వేయనున్నారు. పెదకూరపాడులో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, విద్యుత్తు, పర్యాటక అంశాలకు ప్రాధాన్యత ఉంది. విజన్ యాక్షన్ ప్లాన్‌లో ప్రతి ప్రభుత్వశాఖకు లక్ష్యాల్ని నిర్దేశించారు. వాటిని ఏ మేరకు సాధించారో నిరంతరం సమీక్షిస్తారు. ప్రణాళికల్ని రూపకల్పన చేసి వెంటనే ఆచరణలోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యేలు చెప్పారు.

న్యాయవాదుల సంఘ అధ్యక్షుడి ఎన్నిక


కుమారస్వామి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది కె.కుమారస్వామిని బుధవారం ఎన్నుకున్నారు. పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పి.భవాని, కార్యదర్శిగా కె.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా పి.మాణిక్యం, కోశాధికారి ఎం.లోకేశ్వరి, మహిళా రిప్రజెంటివ్‌గా పి.నవ్య, లైబ్రేరియన్‌గా కోటేశ్వరరావును ఎన్నుకొన్నారు.

మార్కెట్ యార్డు కార్యవర్గ నియామకం

చైర్మన్ వీరస్వామి

వైస్‌చైర్మన్ మీరా సాహెబ్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌గా తురకా వీరస్వామి, వైస్ ఛైర్మన్‌గా మాచవరానికి చెందిన షేక్ మీరా సాహెబ్, మరో 16 మంది సభ్యులను రాష్ట్ర మార్కెటింగ్ వ్యవసాయశాఖ డైరెక్టరు బి.రాజశేఖర్ నియామకం చేశారు.

రోటరీక్లబ్ అధ్యక్షుడిగా కోట రమేష్‌బాబు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: లైమ్‌సిటీ రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడిగా కోట రమేష్‌బాబు, కార్యదర్శిగా పచ్చిపులుసు పాపయ్యగుప్తా, కోశాధికారిగా ఉటుకూరి గురునాథం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు గురువారం రాత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని క్లబ్ సభ్యులు తెలిపారు.

ట్యాంకు శుభ్రం

స్పందనకు వందనం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని యర్రబాలెంలో తాగునీటి ట్యాంకును శుభ్రం చేశారు. 'పాచి పట్టిందయ్యా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి ట్యాంకుకు పట్టిన పాచిని శుభ్రపరిచారు. బ్లీచింగ్ పౌడర్ చల్లి, పరిసరాల్లో గడ్డి తొలగించారు.

ప్రభుత్వ కార్యాలయాలకు భూమి స్వాధీనం చేసుకున్నాం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పిడుగురాళ్ల పట్టణం అభివృద్ధి చెందుతోంది.. కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వినియోగంలో లేని భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారని తహసీల్దారు జె.మధుబాబు చెప్పారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 1982లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 9.54 ఎకరాలు అప్పటి కలెక్టర్ కేటాయించారు. 2.62 ఎకరాలని వినియోగిస్తున్నారన్నారు. మిగిలిన భూమిలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు కలెక్టర్ అనుమతితో 2015లో అప్పటి అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అందులో ఎకరం జూనియర్ సివిల్ కోర్టుకు, 4.91 ఎకరాలు క్రీడా వికాస కేంద్రానికి, 17 సెంట్లు దారికి సబ్ డివిజన్ చేసి ఇచ్చినట్లు తహసీల్దారు వివరించారు. దారికి కేటాయించిన 17 సెంట్లలో కళాశాలకు సంబంధం లేదన్నారు. 17 సెంట్లు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించారని ప్రచారంలో వాస్తవం లేదని ఆయన చెప్పారు.

రాజకీయ కక్షతో కేసులు: ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుకభాగంలో పలువురికి భూములు ఉన్నాయని, వాటికి దారి కేటాయించాలని 2018లో ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నామని జొన్నలగడ్డ శ్రీనివాసరావు అనే వ్యక్తి పేర్కొన్నారు. 2019లో 17 సెంట్లు కేటాయించగా.. రోడ్డు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మాపై రాజకీయ కక్షతో 2021లో అప్పటి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

పెదకూరపాడులో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న నాయకులు, వైద్యులు

అమరావతి, న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని, ఆరోగ్యకర బిడ్డకు జన్మనివ్వాలని ఎంపీపీ మేకల హనుమంతరావు అన్నారు. బుధవారం జనచైతన్య సమితి ఆధ్వర్యంలో అమరావతి సీహెచ్‌సీలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. సమితి ప్రతినిధులు చెన్నైబాబు, అనిల్, సాంబశివరావు, భాజపా నేతలు సత్యనారాయణ, హనుమంతరావు పాల్గొన్నారు.

బెల్లంకొండ: చంద్రాజుపాలెం పీహెచ్‌సీలో గర్భిణులకు తెదేపా బీసీ సెల్ నాయకుడు గంగారావు భోజనం ప్యాకెట్లు అందజేశారు.

పెదకూరపాడు: గత ఆరేళ్లుగా పెదకూరపాడు పీహెచ్‌సీ, 75 త్యాళ్లూరు, పరస పీహెచ్‌సీ పరిధిలో వైద్యపరీక్షల నిమిత్తం వస్తున్న గర్భిణులు, రోగులకు ఎన్నారై బాను ప్రకాష్ పౌష్టికాహారం పంపిణీ చేయడం అభినందనీయమని తెదేపా మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. బుధవారం పీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆంధ్ర ప్రసాద్, కూటమి నేతల చేతులమీదుగా రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.

రుచి, శుచిగా మధ్యాహ్న భోజనం అందించండి

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: రుచి, శుచికరంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు జి.దేవి ఏజెన్సీ బాధ్యులను ఆదేశించారు. మండలంలోని మాదల జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును బుధవారం ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో తనిఖీ చేశారు.

సత్తెనపల్లి: పట్టణంలోని నాగార్జున నగర్‌లోని ఆరో నంబరు చౌక దుకాణాన్ని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు దేవి తనిఖీ చేశారు. బియ్యం, పంచదార రికార్డుల మేరకు ఉన్నాయా లేదా అని చూశారు.

అచ్చంపేట, క్రోసూరు: ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు జి.దేవి బుధవారం అచ్చంపేట, క్రోసూరు మండలాల్లోని జడ్పీ, గురుకుల, కస్తూర్బా, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. వసతి గృహాలకు అందజేసే సరకులు, నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ తీరుపై ఆరా తీశారు. జీసీడీవో రేవతి, ఎంఈవో ప్రసాదరావు, తూనికలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ సైదా, గురుకుల ప్రిన్సిపల్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం గురువారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు జరుగుతుందని మేనేజరు కోటేశ్వరనాయక్ తెలిపారు. ప్రయాణికులు, గ్రామస్థులకు ఏమైనా సమస్యలు ఉన్నా, సలహాలు, ఫిర్యాదులు ఉన్నా ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు. 99592 25430 నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు.

ఎరువు తయారీపై దృష్టి సారించాలి

ఆకులగణపవరం(రాజుపాలెం), న్యూస్‌టుడే: వ్యర్థాల నుంచి ఎరువు తయారీపై దృష్టి సారించి, తద్వారా పంచాయతీల్లో ఆదాయం సమకూరేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి నాగేశ్వరరావునాయక్ సూచించారు. బుధవారం ఆయన ఆకులగణపవరంలో ఇంటింటికీ తిరిగి చెత్త సేకరణ, గ్రామంలో పరిశుభ్రత వంటి విషయాలపై గ్రామస్థుల అభిప్రాయం తెలుసుకున్నారు.

ఇళ్ల పట్టాల పేరుతో మోసం

తహసీల్దార్ కార్యాలయం వద్ద బాధితుల నిరసన

దాచేపల్లి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీలో పట్టాలు ఇచ్చి, స్థలం చూపించకుండా తమను మోసం చేశారంటూ ఎస్సీ కాలనీ వాసులు కొందరు బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం.. ఏకంగా ఊర్లే నిర్మిస్తున్నామని గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పిందన్నారు. ఆచరణలో అవి కలగానే మిగిలిందన్నారు. దాచేపల్లి 9, 10 వార్డుల్లోని ఎస్సీ కాలనీ వాసులు 120 కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తామని నాయుడుపేట లేఅవుట్‌లో పట్టాలు ఇచ్చారని, స్థలాలు ఇప్పటివరకు చూపించలేదన్నారు. గత పాలకులను పలుమార్లు అడిగినా పట్టించుకోలేదన్నారు. న్యాయం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌ను కోరారు.

కదం తొక్కిన కార్మికులు

సత్తెనపల్లిలో కార్మిక సంఘ నాయకుల ఆందోళన

పిడుగురాళ్లలో ర్యాలీ

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కార్మికులు, ఉద్యోగులు కదం తొక్కారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని, కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించారు. **- న్యూస్‌టుడే, బృందం**

దాచేపల్లిలో..

మాచర్ల బస్టాండ్ వద్ద మానవహారం

కార్మిక కుటుంబానికి పరిహారం ఇవ్వాలి

రెంటచింతల, న్యూస్‌టుడే: పరాశక్తి సిమెంటు పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుడు మృతికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బుధవారం రాత్రి కార్మికులు ధర్నా చేపట్టారు. పరిశ్రమలో ఏడేళ్లుగా పనిచేస్తున్న ఉప్పు మల్లయ్య(47) జూన్ 30న విధి నిర్వహణలో కుప్పకూలి పడిపోయాడు. వెంటనే పరాశక్తి అంబులెన్స్‌లో పిడుగురాళ్ల ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వైద్య ఖర్చుల నిమిత్తం యాజమాన్యం రూ.50 వేలు చెల్లించింది. మల్లయ్య కుటుంబీకులు సుమారు రూ.2 లక్షలు ఖర్చు చేశారు. ఫ్యాక్టరీ అధికారులు మెరుగైన వైద్యం అందించలేదని ఆరోపిస్తూ.. న్యాయం చేయాలని కోరుతూ ధర్నా చేసినట్లు మృతుడి భార్య లక్షుమ్మ తెలిపింది.

సమయపాలన పాటించాల్సిందే

అచ్చంపేట, న్యూస్‌టుడే: వెలుగు కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రాజెక్టు లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి ఝాన్సీరాణి కోరారు. బుధవారం ఆమె అచ్చంపేట వెలుగు కార్యాలయంలో వివిధ పథకాల అమలుపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జీవనోపాధుల వార్షిక రుణ పరపతి ప్రణాళిక, మహిళా పారిశ్రామిక వేత్తలు, మైక్రో క్రెడిట్ ప్లాన్ తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు భూలక్ష్మి, బ్యాంకు లింకేజి డీపీఎం శ్రీనివాసులు, ఏపీఎం సలీమ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు

రెంటచింతల, న్యూస్‌టుడే: గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు కేంద్ర బృందం సభ్యుడు వెంకటేశ్వర్లు వెల్లడించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా బుధవారం రెంటచింతల అంబేడ్కర్ కాలనీ, ఆంజనేయమాన్యం పాఠశాలలు, ఆరోగ్యకేంద్రం, సంపద సృష్టి కేంద్రం, పంచాయతీ కార్యాలయం తనిఖీ చేశారు. ప్రతి పాఠశాలలో చిన్నారులకు స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోవటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులు నవీన్‌కుమార్, ఆచారి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

11న విద్యుత్తు అదాలత్

అచ్చంపేట, న్యూస్‌టుడే: సీజీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ సత్తెనపల్లిలోని మాడా విశ్వేశ్వరరావు కల్యాణ మండపంలో విద్యుత్తు అదాలత్, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చామర్రు సాగునీటి సంఘం ఛైర్మన్, విద్యుత్తు వినియోగదారుల ప్రతినిధి పాపిరెడ్డి తెలిపారు. అచ్చంపేట, క్రోసూరు మండలాల విద్యుత్తు వినియోగదారులు పాల్గొని, తమ సమస్యలు అధికారులకు వివరించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ తెలుగు మహిళలు బుధవారం మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను పట్టణంలో దహనం చేశారు. మహిళా లోకానికి జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగు మహిళా విభాగం బాధ్యులు శారదాదేవి, అంబికా, రజని, సుశీల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల, న్యూస్‌టుడే: కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మురికి వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత ప్రసన్నకుమార్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని శిల్పారామ కమిటీ రాష్ట్ర ఛైర్‌పర్సన్ మంజూలారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే వైకాపా ధ్యేయంగా కనిపిస్తోందన్నారు. అనుచిత వ్యాఖ్యలను సమర్థిస్తూ మాట్లాడిన మాజీ ఎమ్మెల్యేని వైకాపా అధ్యక్షుడు జగన్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు.

కృష్ణా నదిలో గుర్తుతెలియని మృతదేహం

మాదిపాడు(అచ్చంపేట), న్యూస్‌టుడే: మండలంలోని మాదిపాడు కృష్ణానది ఒడ్డున బుధవారం గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించారు. సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. సుమారు 50 ఏళ్ల వయసు గల పురుషుడి మృతదేహం నదిలో ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. తెలుపు చొక్కా, ఎరుపు అంచుకలిగిన తెలుపు రంగు పంచె ధరించి ఉన్నాడు. నదిలో ఎగువ భాగం నుంచి ఒడ్డుకు కొట్టుకొచ్చాడా.. లేక ఇక్కడే నదిలో పడి మృతి చెందాడా అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉందని సీఐ తెలిపారు.

పత్తికి ఎర్రనల్లి బెడద

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే

ఎర్రబారుతున్న పత్తి పంట

మాచర్ల, కారంపూడి మండలాల్లో సాగైన పత్తి పంటలకు ఎర్రనల్లి సోకింది. ఓ వైపు వర్షాభావం.. మరోవైపు తెగుళ్లతో పంట దెబ్బతింటోంది. ఎర్రనల్లి ప్రభావంతో మొక్కల ఆకులు ఎర్రబడి రాలిపోతున్నాయి. పూత, పిందెలు సైతం రాలుతోంది. ప్రస్తుతం రెండు నెలల పంట. ఇప్పటికే ఎకరాకు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. మాచర్ల మండలంలో 1558 ఎకరాలు, కారంపూడిలో 2 వేల ఎకరాల్లో సాగు చేశారు. వర్షం వస్తే తప్ప ఎర్రనల్లి బెడద తగ్గదని అన్నదాత తెలిపారు. దీని ప్రభావంతో దిగుబడి తగ్గుతోందన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఎకరాలకు రూ.20 వేలు కౌలు చెల్లించారు. దీనిపై మాచర్ల వ్యవసాయాధికారి పాపకుమారి మాట్లాడుతూ రసం పీల్చే పురుగుల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తొలుత మల్టీకిని పిచికారీ చేయాలని, ఆపై మోనోక్రొటోఫాస్‌ను వేపనూనె, కషాయాలతో కలిపి పిచికారి చేయాలని సూచించారు.

రైతుల్లో దడ

గురజాల గ్రామీణ: గురజాల నియోజకవర్గంలో సమారు 2 వేల హెక్టార్లలో పత్తి సాగు చేశారు. విత్తు వేసిన తర్వాత సరైన వానలు లేక పంట ఎండుముఖం పట్టింది. పంటను కాపాడుకొనేందుకు రైతులు ఎకరానికి రూ.1500 చెల్లించి బోరు నీటితో మొక్కలను తడుపుతున్నారు. మరో 20 రోజులు వర్షం కురవకపోతే పెట్టుబడి మొత్తం నష్టపోవాల్సిందేనని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC-5256, డి నెం.26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004

స్వాధీనత ప్రకటన

(APPENDIX-IV) & (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC, గుంటూరు యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి HOME LOAN A/c: 62199626880 & HOME TOP-UP A/c: 62314533181 లకు తేది.15.04.2025 నాటికి రూ.16,43,448/- (అక్షరాల పదహారు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.01.04.2025 నుండి వడ్డీ + లోను ఖాతాకు జమ కాని వడ్డీ మరియు ఖర్చులు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు : 1) శ్రీ గుడిపూడి కోదండం గారి కుమారుడు అంజనేయులు, 2) శ్రీ గుడిపూడి ఆంజనేయులు గారి కుమారుడు వెంకటేశ్వర్లు, డోర్ నెం.20-3-39, వేణుగోపాల స్వామి గుడి వెనుక వైపు సత్తెనపల్లి-522403, పల్నాడు జిల్లా వార్లను కోరుతూ తేది.15.04.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి తేది.15.04.2025 నాటికి రూ.16,43,448/- (అక్షరాల పదహారు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.01.04.2025 నుండి వడ్డీ + లోను ఖాతాకు జమ కాని వడ్డీ మరియు ఖర్చులు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8 తో చదివే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని తేది.04.07.2025 న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను తేది.15.04.2025 నాటికి రూ.16,43,448/- (అక్షరాల పదహారు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.01.04.2025 నుండి వడ్డీ + లోను ఖాతాకు జమకాని వడ్డీ మరియు ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC, గుంటూరు వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

సత్తెనపల్లి సబ్ రిజిస్టర్ ఆఫీసులో 11.06.2007 తేదిన రిజిస్టర్డ్ కాబడిన పార్టీషన్ దస్తావేజు నెం. 3311/2007 ప్రకారం శ్రీ గుడిపూడి కొందండం గారి కుమారుడు ఆంజనేయులు గారికి చెందిన గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, 5వ వార్డు, డోర్. నెం.20-3-52 సమీపాన, సత్తెనపల్లి గ్రామ డి.నెం.184-బి లో ఉన్న 166 చ॥గ॥ల స్థలం అందుగల ఆర్.సి.సి నిర్మాణమునకు హద్దులు : తూర్పు : 12 అ॥ల వెడల్పు గల నడవ స్థలం – (20'-00"), దక్షిణం : షెడ్యూల్ "ఎ" కు చెందిన స్థలం – (75'-00"), పడమర : తోట రాపమ్మ మరియు ఇతరులకు చెందిన స్థలం – (20'-00"), ఉత్తరం : షెడ్యూల్ "సి" కు చెందిన స్థలం – (74'-09").

తేది : 04.07.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం
గురువారం జులై 10, 2025

అన్న క్యాంటీన్ ఆహారం బాగుందా?

● భోజనం చేస్తూ అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్

భోజనం చేస్తూ స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలతో కలిసి అందులోనే భోజనం చేశారు. పదార్థాల నాణ్యత, పరిసరాల శుభ్రత, తాగునీరు తదితరాలపై ఆరా తీశారు. తింటున్నవారు బాగుందని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. పేదల ఆకలి తీర్చేందుకే ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోందని, రోజుకు కేవలం రూ.15కే మూడు పూటలా భోజనం అందిస్తోందని కలెక్టర్ చెప్పారు. పుర కమిషనరు వెంకటేశ్వర్లు, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

15 నుంచి పారిశుద్ధ్య పక్షోత్సవాలు

పార్వతీపురం: జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో ఈ నెల 15 నుంచి 15 రోజుల పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ యంత్రాంగం, పురపాలక సంఘాలు సిద్ధం కావాలని కలెక్టరు శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. పారిశుద్ధ్య పక్షోత్సవాల నిర్వహణకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు.

పాఠశాలల్లో పండగ నేడు

న్యూస్‌టుడే - పార్వతీపురం పట్టణం

మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలకు సన్నాహం

అయిదేళ్లు అస్తవ్యస్తంగా తయారైన విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యాలయాలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా గురువారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లోని 1,720 పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో సమావేశాలు జరిగేలా ఉపాధ్యాయులు, అధికారులు ఏర్పాట్లు చేశారు. ముందుగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆహ్వానం పలకనున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం, తరగతుల నిర్వహణ, విద్యామిత్ర కిట్లు, పిల్లల నమోదు, హాజరు, అభ్యాసన సామర్థ్యాలు తదితర వాటిపై చర్చిస్తారు.

గ్రీన్ పాస్ పోర్టుల్లో మార్కులు

బడుల్లో పచ్చదనం పెంపొందించేందుకు, మొక్కల ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మొక్కలు అందజేశారు. ప్రతి విద్యార్థి తల్లి పేరుతో మొక్క నాటాలన్నది లక్ష్యం. వాటిని పాఠశాల, ఇంటి వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడైనా నాటి సంరక్షించాలి. దీనిపై చిన్నారులకు గ్రీన్ పాస్‌పోర్టు జారీ చేస్తారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మొక్కను పరిశీలించి విద్యార్థికి మార్కులు కేటాయిస్తారు. మొక్కలకు క్యూఆర్ కోడ్ కేటాయించాలని, దాంతో విద్యార్థి సెల్ఫీ తీసుకోవాలని మార్గదర్శకాల్లో పొందుపర్చారు.

ఓ పాఠశాలలో సిద్ధం చేస్తున్న సెల్ఫీ స్టాండ్

తల్లిదండ్రులు హాజరవ్వాలి..

ప్రజలందరి భాగస్వామ్యంతో పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ సమావేశాలను నిర్వహిస్తోంది. జిల్లాలో సమావేశాలకు సంబంధించి అంతా సిద్ధం చేశాం. పండగ వాతావరణంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేయాలి. - శ్యామ్‌ప్రసాద్, కలెక్టరు

ర్యాలీలో అంగన్‌వాడీలు, కార్మిక సంఘాల నాయకులు

కార్మిక హక్కులకు గళమెత్తారు..

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు డిమాండు చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పార్వతీపురం పట్టణంలోని సుందరయ్య భవనం నుంచి పాత బస్టాండ్ వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే ఆలోచనను కేంద్రం విరమించుకోవాలని డిమాండు చేశారు. పంటలకు మద్దతు ధర కల్పించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కోరారు. ర్యాలీలో నాయకులు ఎం.కృష్ణమూర్తి, ఎం.గోపాలం, జి.వెంకటరమణ, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



(c) eenadu

వాణిజ్య పన్నులశాఖ జేసీ బాధ్యతల స్వీకరణ

విజయనగరం పట్టణం: ప్రభుత్వ ఆదాయం పెంపునకు కృషిచేస్తానని వాణిజ్య పన్నుల శాఖ విజయనగరం డివిజన్ సంయుక్త కమిషనరు పి.రామకోటేశ్వరరావు చెప్పారు. విజయనగరంలోని తన ఛాంబరులో జేసీగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. డివిజన్ పరిధిలోని విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాలకు చెందిన సహాయ కమిషనర్లు, డిప్యూటీ సహాయ కమిషనర్లు, జీఎస్టీవోలు, ఇతర సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

సంతకం చేస్తున్న రామకోటేశ్వరరావు

ఈపీడీసీఎల్ ఎస్ఈగా మల్లికార్జునరావు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం సర్కిల్ ఏపీఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీర్‌గా కె.మల్లికార్జునరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం సర్కిల్‌లో విజిలెన్స్ ఈఈగా విధులు నిర్వర్తించిన ఆయన ఉద్యోగోన్నతిపై వచ్చారు. ఇక్కడ ఎస్ఈగా పని చేసిన కె.చలపతిరావు గత నెలలో ఉద్యోగ విరమణ చేశారు. జిల్లాలో విద్యుత్తు సమస్యల పరిష్కారంతో పాటు సూర్యఘర్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తామన్నారు. ఈఈలు గోపాలరావు నాయుడు, ఫణి కిరణ్‌కుమార్, విష్ణుమూర్తి ఆయనకు స్వాగతం పలికారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న మల్లికార్జునరావు

SSC | CHSL | MTS
INTENSIVE BATCH
WITH GRAND TESTS
VIGNANSAGAR
1st Floor, SSS Towers, Srinivasa College rd, Balajinagar, VZM Cell: 9493063993

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	95	160	170

కలెక్టరేట్ శాశ్వత భవనం ఎక్కడ?

న్యూస్‌టుడే, పార్వతీపురం

● పీపీపీ విధానంలో నిర్మాణానికి అడుగులు
● తేలని స్థల సమస్య

పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో కలెక్టర్, ఇతర శాఖల కార్యాలయాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. పీపీపీ విధానంలో రూ.100 కోట్ల వ్యయంతో భవనాలు నిర్మించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. జిల్లాకు సంబంధించి ఎక్కడ ఏర్పాటు చేస్తారనే ప్రశ్న మళ్లీ తెరమీదకు వచ్చింది.

గత ప్రభుత్వ హయాంలో పార్వతీపురం మండలం అడ్డాపుశిల కొండపై స్థలాన్ని గుర్తించారు. ఇక్కడ 50 ఎకరాల వరకు స్థలం అందుబాటులో ఉంది. దీనిపై ర.భ.శాఖ అధికారుల నుంచి ప్రభుత్వం నివేదిక కోరగా ఇంజినీర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. నిర్మాణాలకు అయ్యే వ్యయం కంటే అక్కడకు చేరుకునేందుకు చేపట్టాల్సిన పనులు, నిర్మాణ సామగ్రి తరలింపునకు ఖర్చు ఎక్కువవుతుందని నివేదించారు. ఈ నివేదిక నాటి పాలనాధికారులకు రుచించలేదు. తమకు ప్రతికూల నివేదికను ఇచ్చిన ఇంజినీరును సెలవుపై పంపించారు. తర్వాత అది సరైన స్థలమేనని ధ్రువీకరణ చేయించారు.

కలెక్టరేట్ నిర్మాణానికి గతంలో ప్రతిపాదించిన ప్రాంతం

రూ.లక్షల్లో అద్దెలు..

అదే స్థలంలో నిర్మాణం చేపడితే వ్యయం పెరగడంతో పాటు పూర్తవడానికి సమయం ఎక్కువవుతుంది. ప్రభుత్వం పీపీపీ విధానంలో చేపట్టాలని భావిస్తున్న నేపథ్యంలో అనువుకాని స్థలం అనుకుంటే ఎవరూ ముందుకు రాకపోవచ్చు. ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. ఇప్పటికే జిల్లాలో కార్యాలయాలకు రూ.లక్షల్లో అద్దెలు చెల్లిస్తున్నారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, జలవనరుల శాఖ, ర.భ.శాఖ ఉప డివిజన్, వ్యవసాయ అధికారి కార్యాలయం, వంటివి గిరిజన సంక్షేమ శాఖ నిర్మించిన భవనాల్లోనే ప్రస్తుతం నడుస్తున్నాయి.

ఆ విధానం సాధ్యమేనా?

సాధారణంగా పీపీపీ విధానాన్ని రహదారుల అభివృద్ధిలో అనుసరిస్తారు. అభివృద్ధి చేసినవారు టోల్ గేట్లను ఏర్పాటుచేసి, ఖర్చును వాహన చోదకుల నుంచి నిర్ణీత కాలంలో తిరిగి పొందే వీలుంటుంది. ప్రభుత్వ కార్యాలయాలకు ఏ రీతిన ఈ విధానం అమలు చేస్తారోనని కొందరు ఇంజినీరింగ్ అధికారులు చర్చించుకుంటున్నారు. ర.భ.శాఖ డివిజనులో అధికారులు అంతా కొత్త కావడం వల్ల కలెక్టరేట్ భవన సముదాయానికి సంబంధించి గతంలో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలేవీ తమ దృష్టిలో లేవని చెప్పారు. బుధవారం ఈఈగా రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. దస్త్రాన్ని పూర్తిగా చూస్తే తప్ప ఈ విషయంపై మాట్లాడలేనని ఆయన 'న్యూస్‌టుడే'తో అన్నారు.

జనసిరి.. మురిసిన సింహగిరి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలంలో గిరి ప్రదక్షిణ మహోత్సవం బుధవారం వైభవోపేతంగా ప్రారంభమైంది. దేవస్థానం ఈవో వేండ్ర త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పరథంలో అప్పన్నస్వామి నమూనా విగ్రహాలను అధిష్ఠింప చేశారు. అనంతరం ఈవో కొబ్బరికాయ దిష్టి తీసి రథాన్ని తొలిపావంచా వద్దకు తీసుకువచ్చారు. అక్కడ అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, విశాఖ, విజయనగరం ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, తదితరులు రథానికి జెండా ఊపి గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు.

స్నేహమే శాపమై..

అప్పుల బాధ తాళలేక వ్యాపారి ఆత్మహత్య

సాలూరు, న్యూస్‌టుడే: మిత్రుడిని నమ్మి మోసపోయిన ఓ వ్యాపారి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. తహసీల్దార్ కూడలిలో ఇందూరి నాగభూషణరావు(63) విద్యుత్తు సామగ్రి దుకాణం నడుపుతున్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం మిత్రుడు కృష్ణారావు వద్ద రూ.40 లక్షలు అప్పు చేశారు. దీనికి ఆయన దుకాణాన్ని రూ.75 లక్షలకు రాయించుకున్నాడు. అప్పుపోనూ మిగతా సొమ్ము ఇవ్వలేదు. మొత్తం ఇచ్చేవరకు దుకాణం నువ్వే నడిపి, గుడ్‌విల్ కింద నెలకు రూ.20 వేలు ఇవ్వమని కృష్ణారావు ఆయన్ను కోరాడు. కొన్నాళ్ల తర్వాత నాగభూషణరావు మళ్లీ ఆయన వద్ద మరో రూ.10 లక్షలు అప్పు చేశారు. దీని వడ్డీ కట్టాల్సి వచ్చింది. మిత్రుడు ఇవ్వాల్సిన సొమ్ము ఇవ్వకుండా, తాను అప్పుల పాలు కావడంతో భరించలేక బుధవారం వేకువ జామున దుకాణంలోనే నాగభూషణరావు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. చనిపోయే ముందు చరవాణిలో వాయిస్ రికార్డు చేసి, పలువురికి పంపించారు. మరణ వాంగ్మూలం కూడా రాసి జేబులో పెట్టుకున్నారు. 'స్నేహితుడి నుంచి నగదు నా కుటుంబానికి అప్పజెప్పిన తరువాతే మృతదేహానికి అంత్యక్రియలు చేయండి' అంటూ అందులో పేర్కొన్నారు. 'కృష్ణ దగ్గర నుంచి న్యాయంగా రావాల్సిన రూ.27 లక్షలు ఇప్పించడమ్మా.. నా కూతురు చదువు ఆగకూడదు. భార్యాపిల్లలకు న్యాయం చేయండమ్మా..' అంటూ మంత్రి సంధ్యారాణికి ఓ రికార్డు పంపించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

నాగభూషణరావు (పాతచిత్రం)

'కృష్ణా స్నేహం పేరిట మోసం చేశావ్. నమ్మక ద్రోహం భరించలేకున్నా. నా నగదు నీ వద్ద ఉంచుకుని రూ.లక్షలు వడ్డీ వసూలు చేశావు. అప్పుల పాలై నాలుగేళ్లుగా నరకం అనుభవించా. నా భార్య, పిల్లలు అనాథలు కాకుండా, డబ్బులు ఇచ్చేస్తావనుకున్నా. అన్యాయాన్ని మంత్రికి చెప్పాలనుకున్నా. నీ గురించి ఆలోచించి ఆగిపోయానురా. నీ ధనదాహానికి నా ప్రాణం తీసుకోవాల్సి వచ్చింది.' .. ఇదీ ఆత్మహత్యకు పాల్పడిన ఓ వ్యాపారి వేదన

విలపిస్తున్న కుటుంబ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దుర్మరణం

మరొకరికి తీవ్ర గాయాలు

భామిని, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదం ఇంటి పెద్ద దిక్కును పిల్లలకు దూరం చేసింది. మండలంలో బుధవారం జరిగిన ఘటనలో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. భామిని మండలం నల్లరాయిగూడ పంచాయతీ డోకులగూడ గిరిజన గ్రామానికి చెందిన కొండగొర్రి నగేష్(42), ఇసుకగూడకు చెందిన స్నేహితుడు బిడ్డిక సంజీవ్‌తో కలిసి గుమ్మలక్ష్మీపురం మండలం నెలమానుగూడకు ద్విచక్ర వాహనంపై బుధవారం వెళ్లారు. తిరిగొస్తుండగా భామిని హెచ్‌పీ గ్యాస్ గోదాం సమీప మలుపు వద్ద వాహనం అదుపుతప్పి మర్రి చెట్టు దుంగలను ఢీకొన్నారు. తలకు బలమైన గాయమై ఘటనా స్థలంలోనే నగేష్ మృతి చెందారు. తీవ్ర గాయాలైన సంజీవ్ పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నగేష్ మొదటి భార్య కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా.. రెండో వివాహం చేసుకున్నారు. రెండో భార్య లలిత దివ్యాంగురాలు. వీరికి ఆరుగురు బిడ్డలు. ఇంటి పెద్దను కోల్పోయిన ఆ కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించడం చూపరులను కంటతడి పెట్టించింది.

విద్యుత్తు శాఖ నిర్లక్ష్యం?.. భామిని మండలంలోని ఏబీ రహదారిలో కొత్త విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు చెట్టు కొమ్మలు నరికి రోడ్డు పక్కనే పడేశారు. విద్యుత్తు శాఖ సిబ్బంది నిర్లక్ష్యం ఒకరి మృతికి కారణమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నగేష్ (పాత చిత్రం)

బంకుల్లో బొంకులు

న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

★ కొన్నిచోట్ల కల్తీ అమ్మకాలు
★ దాడులు చేస్తున్నా మారని తీరు

● నగరంలోని ఓ బంకు వద్ద ప్రైవేటు ఉద్యోగి బైక్‌లో పెట్రోల్ వేయించారు. అప్పటి నుంచి తరచూ ఆగిపోతుండేది. కొన్ని రోజుల తరువాత సిబ్బందిని వెళ్లి ప్రశ్నించగా.. నచ్చితే రండి లేకపోతే పోండి అని చెప్పేశారు. చేసేది లేక అతడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

● పూల్‌బాగ్‌లోని బంకులో ఓ మహిళ లీటరు పెట్రోలు కొట్టించి, పయనమయ్యారు. మూడు కిలోమీటర్లు కూడా వెళ్లకుండానే బండి ఆగిపోయింది. మెకానిక్ వద్దకు వెళితే పెట్రోల్ అయిపోయిందని చెప్పారు. వెంటనే ఆమె సదరు నిర్వాహకులను ప్రశ్నించగా కొట్టేంత పనిచేశారు.

ఈ రెండు ఘటనలే కాదు.. ఉమ్మడి జిల్లాలోని పలు బంకుల్లో యథేచ్ఛగా అక్రమాలు జరుగుతున్నాయి. కల్తీ చేసి అమ్మేస్తున్నారని ఆరోపణలున్నాయి. కొన్నేళ్లుగా నమోదవుతున్న కేసుల సంఖ్య ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. గత నాలుగేళ్లలో 123 మంది నిర్వాహకులపై కేసులు పెట్టారు. అయినప్పటికీ దందా ఆగడం లేదు. దీంతో వాహన చోదకులు తీవ్రంగా నష్టపోతున్నారు.

సౌకర్యాలేవీ.. రెండు జిల్లాల్లో 180 వరకు బంకులున్నాయి. వీటిల్లో ఇప్పటికే తరచూ దాడులు చేపట్టారు. కొందరు నిర్వాహకులకు జరిమానాలు సైతం విధించారు. విజయనగరం, బొబ్బిలి, భోగాపురం, పార్వతీపురం తదితర ప్రాంతాల్లో కొన్ని చోట్ల కల్తీ సాగుతోందనే ఫిర్యాదులున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు 45 చోట్ల తనిఖీలు చేయగా.. 10 చోట్ల అక్రమాలను గుర్తించారు. ఈమేరకు రూ.2.33 లక్షల జరిమానా వేశారు.

గత మూడేళ్లలో ఇలా..

సంవత్సరం	తనిఖీలు	కేసులు	జరిమానా(రూ.లక్షల్లో)
2022-23	305	46	2
2023-24	232	38	2.05
2024-25	214	29	3.39

నిబంధనలివీ..

★ జీరో రీడింగ్ తప్పనిసరి ★ వినియోగదారులు అడిగిన వెంటనే తనిఖీ చేసేందుకు ఫిల్టర్ ఇవ్వాలి. దానిపై రెండు చుక్కలు పోశాక.. మరక ఏర్పడితే అది కల్తీదని భావించాలి ★ క్లీన్ ఇండియా మిషన్‌లో భాగంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి ★ గాలి కొట్టే యంత్రాలను అందుబాటులో ఉంచాలి ★ స్వచ్ఛమైన తాగునీటి వసతి కల్పించాలి ★ ఉచిత ఫోన్ సేవలు ఉండాలి ★ సందేహాలు, సమస్యలను చెప్పుకొనేందుకు ఫిర్యాదుల పెట్టెలను ఉంచాలి. ★ సిబ్బంది గౌరవంగా మెలగాలి.

ప్రత్యేక పర్యవేక్షణ..

వినియోగదారుడ్ని మోసం చేస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవు. ప్రస్తుత బంకులన్నీ పౌరసరఫరాలు, తూనికలు, కొలతల శాఖ పర్యవేక్షణలో ఉన్నాయి. రెండు శాఖల అధికారులు తరచూ దాడులు చేస్తున్నారు. మా దృష్టికి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి, కేసులు నమోదు చేస్తున్నాం. అన్నిచోట్ల టోల్‌ఫ్రీ నంబర్లు ఉన్నాయి. సద్వినియోగం చేసుకోవచ్చు.

– రంగారెడ్డి, తూనికలు–కొలతల శాఖ ఉమ్మడి జిల్లా అధికారి

3,250 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పెదమార్కెట్‌లో బి.సురేశ్‌కు చెందిన దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 3250 కిలోల రేషన్ బియ్యాన్ని టౌన్ సీఐ బి.అప్పలనాయుడు బుధవారం సీజ్ చేశారు. పట్టణం, పరిసర గ్రామాల్లో తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసినట్లు వ్యాపారి తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచడం నేరమని అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. సరకును రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు చెప్పారు.

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న సీఐ, డీటీలు

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

జామి: క్షేత్రస్థాయిలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలు తెలుసుకుని, వారికి మరింత మెరుగైన సేవలందించడానికి అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఈపీడీసీఎల్ ఎస్ఈ మువ్వల లక్ష్మణరావు అన్నారు. జామి విద్యుత్తు ఉపకేంద్రంలో బుధవారం నిర్వహించిన వినియోగదారుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిర్వహణ పనుల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎల్‌సీలు తీసుకోవాలన్నారు. నిర్వహణ పనులు చేపట్టి సరఫరా నిలిపితే ముందస్తు సమాచారం ఇస్తారన్నారు. అవసరమైన చోట నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

కళాశాలకు గుర్తింపుపై హర్షం.. విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: గరివిడిలోని పశువైద్య కళాశాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవితను కాపాడేందుకు తన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రానికి లేఖ రాయడంతో విద్యార్థులకు మేలు జరుగుతోందని చెప్పారు.



GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR
E-procurement Short Tender Notice
Nit No. SE/AE2/APEWIDC/19/2025-26, Dated: 09.07.2025 downloading commencement on 10.07.2025 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for Civil Work (1 No) in PVP Manyam District Est. Cost Rs.60.00 Lakhs. Further details may be viewed at http://tender.apeprocurement.gov.in. Contact APEWIDC Circle Office, Guntur Mobile No.9703336838
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/--- Superintending Engineer, APEWIDC, Guntur.

పరిసరాలు అధ్వానం.. ప్రమాదాలకు నిలయం

గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరి ఇంజినీరింగ్ కార్యాలయం పరిసరాలు పనికిరాని మొక్కలతో అధ్వానంగా మారాయి. కార్యాలయం ముందున్న పరిసరాలు విషసర్పాలు, దోమలకు నెలవుగా మారడంతో ఇక్కడికి వచ్చే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం మండల ప్రత్యేకాధికారిని కనకదుర్గ వద్ద ప్రస్తావించగా.. అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

గ్రంథాలయానికి వెళ్లే దారేది..?

పాలకొండ శాఖా గ్రంథాలయం పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాంగణం బురదమయంగా మారింది. దీనికి తోడు నీరు నిలిచిపోయి లోపలికి వెళ్లలేని పరిస్థితి. అష్టకష్టాలు పడి వెళ్లిన పాఠకులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. క్రమంగా వచ్చేవారి సంఖ్య తగ్గుతోంది. విషయం నగర పంచాయతీ కమిషనరు రత్నరాజ్ వద్ద ప్రస్తావించగా.. పరిశుభ్రత పనులు చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

నీరు రాక.. విద్యార్థుల అవస్థలు తీరక..!

వీధి చివరన నీటి పథకం వద్ద కంచాలు కడుగుతున్న విద్యార్థులు

సాలూరు, న్యూస్‌టుడే: పాఠశాల ఏర్పాటై యాభై ఏళ్లు అవుతోంది. ముప్పై సంవత్సరాలుగా ఎన్నికల పోలింగ్ కేంద్రంగా వినియోగిస్తున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తరగతి గదిలో ఓ మూలన రూ.1.80 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్డికి నీటి సదుపాయం లేదు. ఆవరణలో బోరు ఉన్నా.. కనీసం మరమ్మతులు చేయలేదు. విద్యార్థులు మూత్ర విసర్జనకు ఆరుబయటకు, తిన్న కంచాలు శుభ్రం చేసుకునేందుకు వీధి చివర ఉన్న నీటి పథకం దగ్గరకు వెళ్తున్నారు. కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల సంఖ్య 54 నుంచి 34కి తగ్గింది. నీరు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని హెచ్‌ఎం బి.రూపిణి తెలిపారు. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని పుర కమిషనర్ ప్రసాద్ తెలిపారు.

డ్రాపౌట్లు లేకుండా ప్రత్యేక చర్యలు

కేజీబీవీ విద్యార్థులకు సమావేశాల కార్డులు అందజేస్తున్న ఆర్జేడీ విజయభాస్కర్

సీతంపేట, న్యూస్‌టుడే: డ్రాపౌట్లు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్ అన్నారు. సీతంపేట కేజీబీవీ, మండల విద్యా వనరుల కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. మండలంలో డ్రాపౌట్లు ఎంతమందున్నారు? వారెక్కడ ఉన్నారు? తదితర విషయాలు ఆరా తీశారు. కేజీబీవీలో తయారు చేసిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అన్ని విద్యాసంస్థల్లో మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఎంఈవోలు ఎం.ఆనందరావు, సూర్యచంద్ర రావు, కేజీబీవీ ప్రిన్సిపల్ సీహెచ్.మాధవి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

కొమరాడ, న్యూస్‌టుడే: గర్భిణులకు సుఖ ప్రసవాలే లక్ష్యంగా మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు సూచించారు. పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా బుధవారం కొమరాడ, రామభద్రపురం పీహెచ్‌సీలను పరిశీలించారు. ● పార్వతీపురం గ్రామీణం: డీఎంహెచ్‌వో ఎస్.భాస్కరరావు బందలుప్పి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. గర్భిణుల తనిఖీలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. రక్తహీనత కేసులు రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన పెంచాలన్నారు. ● జియ్యమ్మవలస: గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి వినోద్‌కుమార్ అన్నారు. జియ్యమ్మవలస పీహెచ్‌సీని సందర్శించారు. ● భామిని: డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ పార్వతి బాలేరు పీహెచ్‌సీని పరిశీలించారు. మెరుగైన సేవలందించాలని సిబ్బందికి సూచించారు.

వైద్యాధికారులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

శాకంబరిగా కోటదుర్గమ్మ

ఆషాఢ మాసం సందర్భంగా ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాలకొండ కోటదుర్గమ్మ రెండో రోజూ శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని పండ్లు, కూరగాయలతో ప్రధాన అర్చకుడు దార్లపూడి లక్ష్మీప్రసాద్‌శర్మ అలంకరించి, పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున వచ్చి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వీవీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. - న్యూస్‌టుడే, పాలకొండ

ఛైర్మన్ ఫిర్యాదుపై దర్యాప్తు

పార్వతీపురం పట్టణం: జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పులే పాఠశాలను జిల్లా ఇన్‌ఛార్జి వెనుకబడిన తరగతుల సాధికారత అధికారి అప్పన్న బుధవారం పరిశీలించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ గతంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న కుమార్తెను చూసేందుకు వెళ్తే గేటుకు తాళం వేసేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారని, కలెక్టరు ఆదేశాలతో విచారణ చేపట్టామన్నారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానన్నారు.

పీసీబీతో ఏ అవకాశాలు?

ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు (పీసీబీ) పూర్తి చేసినవారికి ఏయే సైన్స్ రిసర్చ్ ఓరియెంటేషన్‌లో ఏ ఉద్యోగావకాశాలుంటాయి? – ఎం.మనోజ్‌కుమార్

▶ పీసీబీని సర్టిఫికెట్/ డిప్లొమా/ డిగ్రీలో ఏ స్థాయిలో చేశారో మీరు చెప్పలేదు. ఎలక్ట్రానిక్స్ రంగానికి చెందిన పీసీబీ కోర్సు ద్వారా విద్యార్థులు పీసీబీ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, సోల్డరింగ్, టెస్టింగ్ లాంటి సాంకేతిక నైపుణ్యాలను పొందుతారు. దీనిలో డిప్లొమా చేసినవారు మొదట టెక్నీషియన్ స్థాయి ఉద్యోగాలు చేపట్టి, డిగ్రీ పూర్తి చేసి సర్టిఫికేషన్లు, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా డిజైన్/ డెవలప్‌మెంట్/ టెస్టింగ్ ఇంజినీర్ స్థాయికి చేరుకోవచ్చు. రిసర్చ్ ఓరియెంటెడ్ ఉద్యోగాల కోసం కనీసం పీజీ చేసి ఉండాలి.

పీసీబీలో నైపుణ్యాలున్నవారికి కింది ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. **పీసీబీ అసెంబ్లీ టెక్నీషియన్:** చిన్న, మధ్య తరహా ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో పీసీబీ అసెంబ్లీ, సోల్డరింగ్, కాంపోనెంట్ పికింగ్, ప్రోటోటైప్ డెవలప్ చేస్తారు. జూనియర్ లెవెల్ టెక్నీషియన్‌గా ప్రారంభించి అనుభవంతో సీనియర్ టెక్నీషియన్/ అసెంబ్లీ సూపర్‌వైజర్ వరకు ఎదగవచ్చు. **పీసీబీ టెస్టింగ్ టెక్నీషియన్:** కొత్తగా తయారుచేసిన పీసీబీలను వివిధ టెస్టింగ్ మెథడ్స్ ఉపయోగించి పరీక్షిస్తారు. సర్క్యూట్‌లో ఎక్కడ లోపం ఉందో కనుక్కొని మరమ్మతు చేయడం కూడా ఈ ఉద్యోగ బాధ్యత. **పీసీబీ ఫ్యాబ్రికేషన్ ఆపరేటర్:** ఫ్యాబ్రికేషన్ యూనిట్లలో మాస్క్, ప్రింటింగ్, డ్రిల్లింగ్, ప్లేటింగ్, కోటింగ్ లాంటివాటిని పరిశీలించి మ్యానింగ్, ప్రొడక్షన్‌లో సహకరిస్తారు. **మెయింటెనెన్స్ టెక్నీషియన్:** పరిశ్రమల్లో ప్యానెల్ బోర్డ్స్ కంట్రోల్ సిస్టమ్స్ మెయింటెనెన్స్‌లో పనిచేయవచ్చు. **సర్వీస్ టెక్నీషియన్:** ఎలక్ట్రానిక్ పరికరాల సర్వీస్ సెంటర్లలో టీవీ, యూపీఎస్, ఇన్వర్టర్, మొబైల్ ఫోన్ సర్వీసింగ్‌లో అవకాశం ఉంటుంది. **స్వయం ఉపాధి:** చిన్న స్థాయి పీసీబీ అసెంబ్లీ యూనిట్ పెట్టి ఎల్ఈడీ బల్బులు, స్మాల్ పవర్ సప్లైస్, ఛార్జర్ సర్క్యూట్స్ లాంటి ఉత్పత్తులను తయారుచేసి మార్కెట్లో సరఫరా చేయవచ్చు. డిప్లొమా తరువాత డిగ్రీ, ఆపై డిజైన్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ లాంటి విభాగాల్లో పీజీ, అవకాశం ఉంటే పీహెచ్‌డీ కూడా చేస్తే పరిశ్రమల్లో, పరిశోధన సంస్థల్లో మెరుగైన ఉద్యోగం పొందవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పేరున్న ఓ సిమెంట్ కంపెనీలో ట్రెయినీగా చేరాడు రమేష్. అక్కడ ఉద్యోగులు తమ నైపుణ్యాలు, ఆలోచనలను స్వేచ్ఛగా పంచుకుంటూ తరచూ సోషల్ ఈవెంట్స్‌లో పాల్గొంటూ సంస్థ లక్ష్యాన్ని సాధించడానికి కలిసి పనిచేస్తారు ('కొలాబరేటివ్ వర్కింగ్'). రమేష్ దీనికి దూరంగా ఉండిపోవడంతో సాంకేతిక ప్రతిభ బాగున్నప్పటికీ అతడికి కొత్త ప్రాజెక్టులు ఇవ్వడం లేదు. ఆ సంస్థ సంస్కృతికి తాను అడాప్ట్ కాలేక మరో చిన్న కంపెనీలో చేరాల్సివచ్చింది.

మార్పును స్వీకరిస్తారా?

ఇలా కాకూడదంటే.. ఉద్యోగులు సంస్థ అంతర్గత, బాహ్య వాతావరణంలో సంభవించే మార్పులను స్వీకరించాలి. కొత్త పరిస్థితులకు తగినట్టు తమ పని విధానాలు, వ్యూహాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. ఈ సామర్థ్యం (అడాప్టబిలిటీ) ఉన్నవారినే కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంటాయి.

కంపెనీ పాలసీలకు అడాప్ట్ కానందున 2024-25 సంవత్సరంలో సుమారు 33 శాతం మంది ఫ్రెషర్స్ ఉద్యోగాలు కోల్పోయారని గణాంకాలు తెలియజేస్తున్నాయి.

▼ ఎకనామిక్ టైమ్స్ (హెచ్.ఆర్. వరల్డ్) 2023-24 నివేదిక ప్రకారం మొదటి పది స్థానాల్లో ఉన్న టైర్ 1 కాలేజీల్లో ఎంబీఏ చదివి కార్పొరేట్లలో జాయిన్ అయినవారిలో తొలి సంవత్సరం అట్రిషన్ (ఉద్యోగాలు మానేవారు) రేటు 40% గా ఉంది.

▼ బీటెక్, బీకాం గ్రాడ్యుయేట్లలో ఒక సంవత్సరంలోపే ఉద్యోగాలు మానేసిన (ఇన్‌ఫాంట్ అట్రిషన్) వారి సంఖ్య 33%గా ఉందని 'డెలాయిట్ సర్వే' చెపుతోంది.

ఫ్రెషర్స్ ఉద్యోగాలు మానడానికి ఉన్న కారణాల్లో సంస్థ సంస్కృతికి అనుకూలంగా తమను తాము మార్చుకోలేకపోవడం ఒక ముఖ్యమైనదని సర్వేలు తెలుపుతున్నాయి.

వీటితో తిరుగుండదు

కొత్త సవాళ్లను ఎదుర్కొని మార్పును స్వీకరించడానికి ఉద్యోగికి సహాయపడే అనేక రకాల అడాప్టబిలిటీ నైపుణ్యాలను 'సెంటర్ ఫర్ క్రియేటివ్ లీడర్ షిప్' అనే సంస్థ గుర్తించింది.

1. జ్ఞాన సంబంధ అనుకూలత (కాగ్నిటివ్ అడాప్టబిలిటీ): మారుతున్న కొత్త పరిస్థితులకు స్పందిస్తూ ఆలోచనలు, వ్యూహాలను మార్చుకోగలగడం, క్లిష్ట సమస్యలను పరిష్కరించడం, కొత్త సమాచారాన్ని త్వరగా గ్రహించి అమలు చేయడం లాంటివి. ఇవి ఉన్న ఉద్యోగులు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని ప్రాజెక్ట్ అవసరాలను సులభంగా అర్థం చేసుకోగలరు. కంపెనీ పరంగా చూస్తే.. డీవీడీ రెంటల్ సర్వీసెస్ నడిపే నెట్‌ఫ్లిక్స్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని స్ట్రీమింగ్‌కు మారి ఘన విజయం సాధించింది. ఒకప్పుడు విజయవంతమైన నోకియా మొబైల్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోలేక వెనకబడిపోయింది.

2. భావోద్వేగ అనుకూలత: అనిశ్చితిని ఎదుర్కోవలసివచ్చినప్పుడు ఉద్యోగులు భావోద్వేగాలను గుర్తెరిగి వాటిని నియంత్రించి సానుకూల వైఖరిని కొనసాగించే సామర్థ్యం. ఈ ఎమోషనల్ అడాప్టబిలిటీ ఉన్నవారు ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోగలరు. సవాళ్లు ఎదురైనప్పుడు సంయమనం కోల్పోకుండా తోటి సహోద్యోగులకూ, బృంద సభ్యులకూ ఆసరాగా ఉంటారు.

3. పరస్పర అనుకూలత: విభిన్న దృక్పథాలున్న వ్యక్తులతో సమర్థంగా సంభాషించడం, వారి పనికి సహకరించడం, కలిసి పనిచేయడం. ఈ నైపుణ్యం ఉన్నవారు చురుకుగా వినడం, సానుభూతితో ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకుంటూ, ప్రతి ఉద్యోగినీ గౌరవిస్తుంటారు. నేటి 'వర్క్ ఫ్రమ్ హోమ్' పని వాతావరణంలో మానవ సంబంధాలను నిర్మించడానికీ, వ్యక్తుల మధ్య విభేదాలను పరిష్కరించి సానుకూల బృంద సంస్కృతిని పెంపొందించడానికి బలమైన ఇంటర్ పర్సనల్ రిలేషన్స్ అవసరం.

4. సృజనాత్మక సమస్యా పరిష్కారం: ఈ నైపుణ్యం కలిగిన ఉద్యోగులు 'అవుట్ ఆఫ్ ది బాక్స్' ఆలోచనలతో జటిల సమస్యలకు అసాధారణ పరిష్కారాలను సూచించగలరు. వ్యాపార సంస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నందున సృజనాత్మక సమస్యా పరిష్కారం అనేది ఉద్యోగుల్లో విలువైన నైపుణ్యంగా మారింది.

5. చురుకైన అభ్యాసం: ఎంచుకున్న రంగంలో నిరంతరం అప్‌డేటెడ్‌గా ఉంటూ కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రయత్నించడం. 'గ్రోత్ మైండ్ సెట్'తో వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనం ద్వారా అవకాశాలను చురుకుగా వెతకడం. మార్పునకు అనుగుణంగా కొత్త బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండటం.

6. ట్రెండ్‌ని అందిపుచ్చుకోవటం: మారుతున్న మార్కెట్ ట్రెండ్స్‌నూ, కొత్త టెక్నాలజీనీ అర్థం చేసుకుని ఆ మార్పులకు అనుగుణంగా మారడటం. ఇందుకు నిరంతర సాధన అవసరం.

కార్పొరేట్ ప్రపంచంలో కొత్తగా అడుగు పెట్టాలని భావించే యువతకు 'అడాప్టబిలిటీ' జీవన విధానంగా కూడా ఉండాలి. పైన పేర్కొన్న సూత్రాలను పాటిస్తూ వాటిని రోజువారీ కార్యక్రమాల్లో అలవరచుకోవాలి. అప్పుడే కార్పొరేట్ సంస్థలు ఎదురుచూసే సరైన అభ్యర్థిగా విజయవంతమైన కార్పొరేట్ కెరియర్‌ను నిర్మించుకోవడం సాధ్యం!

దొరైరాజ్
ప్రముఖ కార్పొరేట్ సంస్థలో సీనియర్ జనరల్ మేనేజర్

చదువు

■ e-mail: edc@eenadu.in

నౌకాదళంలో మ్యుజీషియన్లు

భారతీయ నౌకాదళం అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ మ్యుజీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతి విద్యార్హతతో వీటికి పోటీ పడొచ్చు. మహిళలూ అర్హులే. వాద్య పరికరాల్లో ప్రావీణ్యం ఉండాలి. ఎంపికైనవారు నాలుగేళ్లు సేవలందిస్తారు. అనంతరం వీరిలో 25 శాతం మందిని శాశ్వత ఉద్యోగానికి అవకాశమిస్తారు. అందరికీ సర్టిఫికెట్, ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతాయి.

తాజా నోటిఫికేషన్ 2025(2) ఇన్‌టేక్‌కు చెందింది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. పరీక్షల్లో ఎంపికైనవారికి శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు. వీరికి ఐఎన్ఎస్, చిలకలో ఈ సెప్టెంబరు నుంచి శిక్షణ మొదలవుతుంది.

పదో తరగతిలో పొందిన మార్కుల మెరిట్‌తో దరఖాస్తులు వడపోస్తారు. వీరు పంపిన వాద్య పరికరాల్లో ప్రావీణ్యానికి సంబంధించి సర్టిఫికెట్లు పరిశీలించి, సంతృప్తి చెందితే ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు (పీఎఫ్‌టీ), మ్యూజిక్ ఎబిలిటీ టెస్టుల కోసం పిలుస్తారు. వీటిని ఈ జులై చివరలో లేదా ఆగస్టు ప్రారంభంలో నేవీ కేంద్రాల్లో నిర్వహిస్తారు.

పీఎఫ్‌టీలో 1.6 కి.మీ. దూరాన్ని పురుషులు 6 నిమిషాల 30 సెకన్లలో, మహిళలు 8 నిమిషాల్లో చేరుకోవాలి. ఇక్కడ విజయవంతమైతే.. పురుషులు 15 పుష్ అప్స్, 15 బెంట్ నీ సిట్ అప్స్, 20 స్క్వాట్స్ పూర్తిచేయాలి. మహిళలు 10 పుష్ అప్స్, 10 బెంట్ నీ సిట్ అప్స్, 15 స్క్వాట్స్ చేయగలగాలి. ఇవన్నీ అధిగమిస్తే మ్యూజిక్ ఎబిలిటీ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో విజేతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఏ సమస్యా లేనివారిని శిక్షణ అనంతరం ఉద్యోగానికి తీసుకుంటారు.

ప్రోత్సాహకాలు

తొలి ఏడాది ప్రతి నెలా రూ.30,000 చెల్లిస్తారు. రెండో సంవత్సరం నెలకు రూ.33,000 వేతనం ఉంటుంది. మూడో ఏడాది రూ.36,500 అందుతుంది. నాలుగో సంవత్సరం రూ.40,000 ప్రతి నెలా పొందుతారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి జమవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జత చేస్తుంది. రెండూ కలిపి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీని కలిపి, అగ్నివీర్ నేవీ మ్యుజీషియన్లకు అందిస్తారు.

నాలుగేళ్ల వ్యవధి పూర్తిచేసుకున్నవారిలో ఒక్కో బ్యాచ్ నుంచి గరిష్ఠంగా 25 శాతం మందిని నేవీలో సెయిలర్ హోదాతో శాశ్వత ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. చూపిన ప్రతిభ, సంస్థ అవసరాలు ప్రామాణికంగా తీసుకుంటారు. శాశ్వత ఉద్యోగంలో అవకాశం రానివారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్/ఆంత్రప్రెన్యూర్‌షిప్ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరయ్యేలా ఏర్పాట్లు చేస్తారు. వీరు కార్పొరేట్, ప్రైవేటు సంస్థల్లో అవకాశాలు అందుకోగలరు.

ముఖ్య వివరాలు

అర్హత: పదో తరగతిలో 50 శాతం మార్కులతో పాటు, వాద్య పరికరాలపై ప్రావీణ్యం ఉండాలి. ఇందుకు సంబంధించి డిగ్రీ/డిప్లొమా/గ్రేడ్/కాంపిటిషన్ సర్టిఫికెట్ వీటిలో ఏదో ఒకటి ఉండాలి. గుర్తింపు పొందిన లేదా పేరున్న సంగీత సంస్థ నుంచి సర్టిఫికెట్ అవసరం. **ఎత్తు:** 157 సెం.మీ. తప్పనిసరి. అవివాహితులై ఉండాలి. **వయసు:** సెప్టెంబరు 1, 2004 - ఫిబ్రవరి 29, 2008 మధ్య జన్మించాలి. **ఆన్‌లైన్ దరఖాస్తు గడువు:** 13.07.2025

వెబ్‌సైట్: https://www.joinindian-navy.gov.in/

తాజా ఉద్యోగ నోటిఫికేషన్లు, మిగతా ఇంటర్న్‌షిప్పుల కోసం https://epaper.eenadu.net చూడండి.

కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండెంట్స్

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కోస్ట్ గార్డ్.. పురుషుల నుంచి 170 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
◗ అసిస్టెంట్ కమాండెంట్ (జనరల్ డ్యూటీ - జీడీ): 140 ◗ అసిస్టెంట్ కమాండెంట్ (టెక్నికల్ - ఇంజినీరింగ్ & ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్): 30

అర్హత: జనరల్ డ్యూటీ కోసం గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినవారు. ఇంటర్మీడియట్ లేదా డిప్లొమాలో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ ఉండాలి. టెక్నికల్ బ్రాంచ్ కోసం సంబంధిత ఇంజినీరింగ్ శాఖల్లో డిగ్రీ (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితరాలు). ఫైనలియర్ విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: 21 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. కోస్ట్ గార్డ్/ఆర్మీ/నేవీ/ఎయిర్ ఫోర్స్ సిబ్బందికి, ఎస్సీ/ఎస్టీలకు 5 సంవత్సరాలు, ఓబీసీ (నాన్-క్రీమీ లేయర్) కు 3 సంవత్సరాల సడలింపు ఉంది. **మూల వేతనం:** రూ.56,100+ ఇతర అలవెన్సులు. **ఎంపిక:** 5 దశల్లో. **సీజీక్యాట్ (స్టేజ్–I):** కంప్యూటర్ బేస్డ్ పరీక్ష. **పీఎస్‌బీ (స్టేజ్–II):** అర్హతా పరీక్షలు & గ్రూప్ డిస్కషన్. **ఎఫ్ఎస్‌బీ (స్టేజ్–III):** సైకలాజికల్ టెస్ట్, గ్రూప్ టాస్క్ & ఇంటర్వ్యూ. **మెడికల్ టెస్ట్ (స్టేజ్–IV):** న్యూఢిల్లీ బేస్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు. **ఇండక్షన్ (స్టేజ్–V):** మొత్తం మెరిట్ ఆధారంగా తుది ఎంపిక. ▲ పరీక్ష ఫీజు రూ.300. ఎస్సీ/ఎస్టీలకు ఫీజు ఉండదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.07.2025

వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in

వర్క్ ఫ్రమ్ హోమ్ — ఇంటర్న్‌షిప్స్

కంటెంట్ అండ్ సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: బుక్స్‌యాప్ నైపుణ్యాలు: కేన్వా, ఎంఎస్-ఎక్సెల్
స్టైపెండ్: రూ.3,000-5,000 ☛ https://lnk.ink/UUvZ9

మొబైల్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: కిఫేటి హెల్త్ నైపుణ్యాలు: ఆండ్రాయిడ్, ఫైర్‌బేస్, నోడ్.జేఎస్, నోఎస్‌క్యూఎల్, రియాక్ట్, ఎస్‌క్యూఎల్
స్టైపెండ్: రూ.5,000-7,500 ☛ https://lnk.ink/nnklU

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: ట్యాక్స్‌హెల్ప్‌ప్రో నైపుణ్యం: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్
స్టైపెండ్: రూ.3,500-5,000 ☛ https://lnk.ink/UN4Vs

వీటికి దరఖాస్తు గడువు: ఆగస్టు 1

సుపరిపాలనతో ప్రజల్లో సంతోషం

బాలికల వసతి గృహం ప్రారంభిస్తున్న విప్ జగదీశ్వరి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఏడాదిలో అందించిన సుపరిపాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం బీజేపురంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు బొంగు సురేష్, వీరేష్‌దేవ్, దత్తి లక్ష్మణరావు, డొంకాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీజేపురం జడ్పీ పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన బాలికల వసతి గృహ భవనాన్ని విప్ జగదీశ్వరి ప్రారంభించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున

సీతానగరం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విజయచంద్ర, డీసీసీబీ ఛైర్మన్ నాగార్జున అన్నారు. బుధవారం కృష్ణరాయపురంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ★ **పార్వతీపురం గ్రామీణం:** నియోజకవర్గంలోని పాఠశాలలు, వసతిగృహాల్లో వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. నర్సిపురం ఉన్నత పాఠశాలలో నాలుగు అదనపు తరగతి గదులను ఇన్‌ఛార్జి డీఈవో రాజ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తానూ ఇక్కడే చదువుకున్నానని, ఇక్కడే ఆడుకున్నానన్నారు. హెచ్ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

వీరఘట్టం, గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. కిమ్మిలో ప్రజాదర్బార్ నిర్వహించి, వినతులు స్వీకరించారు. మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కంబరవలసలో పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఏఎంసీ అధ్యక్షురాలు బి.సంధ్యారాణి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సమావేశాలు పక్కాగా జరగాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టరు శ్యామ్‌ప్రసాద్

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో ఈనెల 10న నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు పక్కాగా జరగాలని కలెక్టరు శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉల్లిభద్ర పాఠశాలను పరిశీలించారు. ఎంఈవో సింహాచలం, హెచ్ఎంకు పలు సూచనలు చేశారు. తల్లిదండ్రుల సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు.

కార్మిక సంఘాల నిరసన బాట

కొమరాడ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతోందని సీపీఎం, రైతుకూలీ సంఘ నాయకులు సాంబమూర్తి, శ్రీనునాయుడు అన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కొమరాడలో ర్యాలీ నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండు చేశారు. ★ **గుమ్మలక్ష్మీపురం:** సీఐటీయూ ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురంలో నిరసన ర్యాలీ చేపట్టారు. జిల్లా కార్యదర్శి బీవీ రమణ మాట్లాడుతూ.. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలన్నారు. గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.రమణ, పలు సంఘాల నాయకులు ఉన్నారు. ★ **బలిజిపేట:** మండల కేంద్రంలో సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో బస్టాండు కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ★ **సాలూరు, సీతంపేట, పాలకొండ, వీరఘట్టం, గ్రామీణం, భామిని:** సీతంపేటలో నాయకులు ఎం.తిరుపతిరావు, ఎ.భాస్కరరావు, ఎం.కాంతారావు, పాలకొండలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు తదితరుల ఆధ్వర్యంలో రాలీలు చేపట్టారు.

బలిజిపేట బస్టాండు కూడలి వద్ద మానవహారంగా అంగన్‌వాడీలు, నాయకులు

తహసీల్దారుగా ఉద్యోగోన్నతి

పార్వతీపురం గ్రామీణం: తాళ్లబురిడికి చెందిన పొట్నూరు సత్యనారాయణ అనకాపల్లి జిల్లాలో తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఇతను గతంలో మండలంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తూ.. గ్రూప్- 2లో ఉత్తీర్ణత సాధించి విశాఖ జిల్లా మాడుగులలో సీఎస్‌డీటీగా చేరారు. ఇటీవల ఉద్యోగోన్నతుల్లో తహసీల్దారుగా అనకాపల్లి జిల్లాకు వెళ్లారు.

తెదేపా మండలాధ్యక్షుడిగా ఎన్నిక

జియ్యమ్మవలస: మండల తెదేపా అధ్యక్షుడిగా డంగబద్ర గ్రామానికి చెందిన జోగి భుజంగరావు ఎన్నికయ్యారు. బుధవారం మండలంలోని బీజేపురంలో జరిగిన కార్యక్రమంలో విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో నాయకులు అధ్యక్షుడిగా భుజంగరావు, కార్యదర్శిగా మండల రమాశంకర్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలుగా జి.దాలినాయుడు, వై.రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పోలీస్‌స్టేషన్‌కు కొత్త వాహనం

గుమ్మలక్ష్మీపురం: అత్యవసర సేవల కోసం ఎల్విన్‌పేట పోలీసు స్టేషన్‌కు కొత్త ద్విచక్రవాహనం అందించారు. దీనిని ఎస్సై శివప్రసాద్ ప్రారంభించారు. సైరన్, టోల్‌ఫ్రీ నంబర్లతో ఆకట్టుకుంటోంది.

ర.భ.శాఖ ఈఈగా రాధాకృష్ణ

పార్వతీపురం: పార్వతీపురం ర.భ.శాఖ డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీరుగా పి.రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈయన యలమంచిలి ఉప కార్యనిర్వాహక ఇంజినీరుగా పనిచేసి ఉద్యోగోన్నతిపై వచ్చారు.

బాధ్యతల స్వీకరణ

భామిని: భామిని ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా శాసపు వసంతకుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో కొత్తూరు మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా చేస్తున్న ఆమెను ఇక్కడ నియమించారు.

పీ-4పై ప్రత్యేక దృష్టిసారించాలి

జియ్యమ్మవలస: మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పీ-4పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో కె.ధర్మారావు అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ★ **పాచిపెంట:** గ్రామ పంచాయతీల పురోగతికి తోడ్పాటు అందించాలని ఎంపీపీ ప్రమీల కోరారు. పంచాయతీల పురోగతి సూచనల అంశంపై శిక్షణ నిర్వహించారు. రిసోర్స్ పెర్సన్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'గ్రామస్థుల అనుమతి లేకుండా లీజుకిచ్చారు'

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గ్రామస్థులు, పీసా సభ్యుల అనుమతి లేకుండా కమ్యూనిటీ భవనాన్ని లీజుకివ్వడం సరికాదని మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి అన్నారు. బుధవారం గుమ్మలక్ష్మీపురంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. గొరడ గ్రామంలో గతంలో ఐఫాడ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ భవనం నిర్మించారని, దానిని సామాజిక అవసరాలకు వినియోగిస్తుండగా.. 2015లో స్థానికుల ప్రమేయం లేకుండా కెనరా బ్యాంకుకు 10 ఏళ్లకు లీజుకు ఇచ్చారన్నారు. ఇటీవల గడువు ముగిసిందని ఐటీడీఏ పీవోను సంప్రదించగా.. రూ.6,800 అద్దె చెల్లించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారన్నారు. అయినప్పటికీ చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులతో మాట్లాడగా.. అసలు విషయం బయటపడిందన్నారు. గతంలో ఉన్న ఎంపీడీవో, బ్యాంకు ప్రబంధకుడు కలిసి మరో 10 ఏళ్ల లీజు గడువు పొడిగించినట్లు తెలిసిందన్నారు. చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. నాయకులు బంగారాజు, వెంకటరావు ఉన్నారు.

సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే

బాధితులకు అండగా సహాయనిధి

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న జియ్యమ్మవలస మండలం తుంబలికి చెందిన బంకుపల్లి నర్సింగరావుకు రూ.80 వేలు సీఎం సహాయనిధి చెక్కు మంజూరైంది. దీనిని బుధవారం అందించారు. ★ **భామిని:** మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సీఎం సహాయనిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పంపిణీ చేశారు. ఘనసర గ్రామానికి చెందిన చెంగల శివకు రూ.45 వేలు, లివిరి గ్రామానికి చెందిన చెప్పల రామారావుకు రూ.1,23,000.. కోసలికి చెందిన ఎన్.భానుమతికి రూ.61,520 చెక్కులను అందజేశారు.

ఆభరణాలు పోయినచోటే దొరికాయ్..!

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: ఇంట్లోని బీరువాలో దాచిన బంగారు ఆభరణాలు దొంగతనానికి గురై ఒక్కరోజు వ్యవధిలోనే అదే ఇంటి ప్రాంగణంలో దొరకడం పోలీసులను ఆశ్చర్యపర్చింది. పట్టణ ప్రధాన రహదారిలోని బాలాజీ సినిమాహాలు ఎదురుగా ఉన్న చెరువుగట్టు వీధిలోని పి.చంటి ఇంట్లో ఈనెల 8న దొంగతనం జరిగింది. మొత్తం అయిదున్నర తులాలు అపహరణకు గురైనట్లు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ఇంటికి వేసిన తాళాలు వేసినట్లు ఉండగా.. లోపల బీరువా తెరిచి బంగారు ఆభరణాలతో పాటు రూ.12 వేలు నగదు అపహరించుకుపోయారని పేర్కొన్నారు. పోయిన హారం, గొలుసు, చెవిదిద్దులు, ఉంగరాలు ఇంటి వెనుక, నెక్లెస్ ఇంటికి పక్కనే ఉన్న సందులో దొరికాయని బుధవారం ఉదయం 7 గంటల సమయంలో యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేయడంతో ఆభరణాలను న్యాయస్థానంలో జమ చేస్తామని, తదుపరి ఉత్తర్వుల మేరకు అప్పగిస్తామని సీఐ కె.మురళీధరరావు తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: చీమల మందుతాగి గృహిణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం పార్వతీపురంలో చోటుచేసుకుంది. అవుట్ పోస్టు ఏఎస్సై ఎన్.భాస్కరరావు వివరాల ప్రకారం.. పట్టణంలోని బంగారమ్మకాలనీలో ఉంటున్న కె.శిరీష భర్త రమేష్ మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పాప నాన్న కావాలంటూ మారాం చేయగా.. పట్టణంలోనే తన అత్తవారింట్లో ఉన్నట్లు తెలుసుకొని రావాలని కోరింది. భర్త, అత్త వేధించడంతో మనస్తాపానికి గురై చీమల మందుతాగింది. కాలనీ వాసులు గమనించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ★ **పార్వతీపురం పట్టణం, సీతానగరం:** తల్లిదండ్రులు మందలించారని మనస్తాపంతో వ్యక్తి గడ్డి మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సీతానగరం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని గుచ్చిమికి చెందిన ఎం.శ్రీహరినాయుడు మద్యం తాగుతూ తిరుగుతున్నాడు. తల్లిదండ్రులు మందలించడంతో గడ్డిమందు తాగాడు. కుటుంబీకులు బాధితున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అవుట్ పోస్టు ఏఎస్సై భాస్కరరావు వివరాలు సేకరిస్తున్నారు.

108తో మెరుగైన వైద్యసేవలు

తనిఖీ చేస్తున్న డీఈడీ నరేంద్ర

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రోగులకు 108 వాహనాల ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని ఎన్టీఆర్ వైద్య సేవల డీఈడీ డి.నరేందర్ అన్నారు. బుధవారం పాలకొండ ప్రభుత్వాసుపత్రిలో నవజాత శిశు అంబులెన్సులు, దస్త్రాలు పరిశీలించారు. వర్షాకాలంలో చిన్నారులకు వచ్చే వ్యాధులు, అంబులెన్సులో తీసుకొచ్చే టప్పుడు చేసే ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. ప్రాంతీయ, జిల్లా బాధ్యులు బాలరాజు, మన్మథనాయుడు, గిరిబాబు పాల్గొన్నారు.

మన్యంలో ఏనుగుల సంచారం



బలిజిపేట, బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దింపేట- పోలినాయుడువలస గ్రామంలోని పొలాల్లో బుధవారం 9 ఏనుగుల గుంపు సంచరించింది. జొన్న పంటను ధ్వంసం చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. రాత్రి సమయాల్లో బయటకు రావొద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. ★ **సీతంపేట:** గోరపాడు- చిన్నబగ్గకాలనీ మధ్య ఉన్న కొండపై 4 ఏనుగుల గుంపు సంచరిస్తోంది. కొద్ది రోజులుగా ఇక్కడే తిష్ఠ వేసి పంటల్ని నాశనం చేస్తున్నాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హామీలు నెరవేర్చేలా ఒత్తిడి తెస్తాం

మాట్లాడుతున్న ఎంపీ తనూజారాణి

పాలకొండ, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఎంపీ తనూజారాణి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కళావతి అధ్యక్షతన పాలకొండలో బుధవారం జరిగిన వైకాపా నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

బీమా నమోదు చేసుకోవాలి



రైతులకు విత్తనాలు ఇస్తున్న ఏవో

పాచిపెంట, న్యూస్‌టుడే: రైతులు పంటలకు బీమా నమోదు చేసుకోవాలని ఏవో తిరుపతిరావు తెలిపారు. మండలంలోని పాంచాలి గ్రామ రైతులకు బీమా పథకంపై బుధవారం అవగాహన కల్పించారు. ఎకరా పత్తికి రూ.1923, అరటికి రూ.3 వేలు జులై 15లోగా, మొక్కజొన్నకు రూ.334 ఈ నెలాఖరులోగా, వరికి రూ.800 వచ్చేనెల 15లోగా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు బీమా వర్తిస్తుందన్నారు. రాయితీ విత్తనాలను రైతులకు అందజేశారు.

(c) eenadu

పోలీసులకు ముప్పతిప్పలు!

తెదేపా నేత, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి హత్య జరిగి రెండున్నర నెలలు కావస్తున్నా ప్రధాన నిందితుడు ముప్పా సురేష్ పరారీలోనే ఉన్నాడు. జిల్లా పోలీసులకు దొరకకుండా ముప్పుతిప్పలు పెడుతుండడంతో అన్ని వేళ్లు ఆశాఖ వైపే చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు దర్యాప్తులో వేగం పెంచారు. సురేష్‌ను పట్టుకునేందుకు అన్ని వైపుల నుంచి ఉచ్చు బిగిస్తున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా విచారణకు హాజరుకావాలని ఇప్పటికే అతడి భార్యకు నోటీసులు జారీ చేశారు. మరో వైపు అతడికి ఎక్కడెక్కడ ఆస్తులున్నాయి..? ఎవరెవరూ ఆశ్రయమిస్తున్నారు..? అన్న కోణంలోనూ శోధిస్తున్నారు. -ఈనాడు, ఒంగోలు

▶ పరారీలో మాజీ ఎంపీపీ హత్య కేసు నిందితుడు సురేష్
▶ ఆస్తులు సీజ్ చేసేందుకు పోలీసు యంత్రాంగం యోచన

విచారణ జరుపుతున్న ఎస్పీ దామోదర్(పాత చిత్రం)

▶ ముప్పా సురేష్ స్వస్థలం నాగులుప్పలపాడు మండలం చౌటపాలెం కాగా అమ్మనబ్రోలులో స్థిరపడ్డాడు. హైదరాబాద్ కేంద్రంగా స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నాడు. కొంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వ్యాపార వ్యవహారాలకు బినామీగా వ్యవహరిస్తున్నాడని సమాచారం. వీరితో ఉన్న పరిచయాలతో పోలీసులకు చిక్కకుండా సవాలు విసురుతున్నాడు. చరవాణి వినియోగిస్తే దొరికిపోతానని భావించి ఏమాత్రం దానిని వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. మరోవైపు హత్య జరిగిన కొద్ది రోజులకే ఓ టీవీ ఛానల్‌కు 'ఫోన్‌ఇన్' ఇవ్వడం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో పోలీసులు పట్టుకుంటారని అప్పట్లో అంతా భావించారు. దిల్లీ స్థాయిలో కొంతమంది పెద్దల అండదండలతో తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇప్పటివరకు నిరీక్షించిన పోలీసులు అతడికి ఆశ్రయం కల్పిస్తున్నవారిపైనా దృష్టిసారించారు. అతడికి సహకరిస్తున్న వ్యాపారులెవరు? అభయమిస్తున్న అధికారులెవరు? అన్న కోణంలోనూ దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడికి ఆశ్రయం ఇచ్చినవారిపైనా కేసులు పెట్టి చట్టప్రకారం చర్యలకు వెనకాడబోమని స్పష్టం చేస్తున్నారు.

సొంతూరిలో విలాసవంతమైన ఇల్లు

సురేష్ స్థిరపడిన అమ్మనబ్రోలులో రూ.3 కోట్లతో ఖరీదైన ఇంటిని నిర్మించుకున్నాడు. స్వగ్రామంలో నాలుగెకరాలున్నట్లు సమాచారం. హైదరాబాద్, ఒంగోలు ఎక్కడెక్కడ ఆస్తులున్నాయి? అతడు భాగస్వామిగా ఉన్న స్థిరాస్తులు ఏమైనా ఉన్నాయా.. అన్న కోణంలో పోలీసులు దృష్టిసారించారు. ఇప్పటివరకు ఓపికగా నిరీక్షించిన పోలీసులు సురేష్ ఆస్తులు జప్తు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరో పక్క కేసు దర్యాప్తులో భాగంగా గురువారం విచారణకు హాజరుకావాలని సురేష్ భార్యకు నోటీసులు జారీ చేసినట్లు ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. చట్ట ప్రకారం కేసు దర్యాప్తు కొనసాగిస్తామని తెలిపారు.

విచారణకు రావడం అనుమానమే

వీరయ్య హత్యకు పథక రచన హైదరాబాద్‌లోని సురేష్ ఇంట్లో జరిగినట్లు పోలీసులు తమ విచారణలో గుర్తించారు. ఆ సమయంలో సురేష్ భార్య అక్కడే ఉన్నందున విచారణ నిమిత్తం హాజరుకావాలని నోటీసులు అందజేయగా ఆమె సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. తనకు ఆరోగ్యం బాగా లేదని, కొంత సమయం ఇవ్వాలని తన న్యాయవాది ద్వారా పోలీసులను కోరినట్లు తెలిసింది. సురేష్ భార్య విచారణ వస్తారా.. లేదా.. హాజరు కాకుంటే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

విస్తరణం.. పచ్చదనం పణం!

ఒంగోలు నగరంలోని గాంధీ పార్కు రహదారిని విస్తరించే క్రమంలో ప్రహరీని కొంతమేర తొలగించేందుకు అధికారులు నిర్ణయించారు. దీంతో ఆ గోడను ఆనుకుని లోపలున్న చెట్లను తొలగిస్తున్నారు. వీటిని వేర్లతో పెకిలించి మరోచోట నాటేందుకు (రీప్లాంటేషన్) అవకాశమున్నా మొదలు వరకు నరికేస్తుండడంపై పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - ఈనాడు, ఒంగోలు

కాలువల ప్రక్షాళన... కార్మికులకేదీ రక్షణ?

వర్షాలు కురుస్తుండడంతో జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోని మురుగు కాలువలను నగర పాలక సంస్థ అధికారులు శుభ్రం చేయిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా కనీస రక్షణ పరికరాలు లేకుండా కార్మికులతో పనులు చేయిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. చేతి తొడుగులు లేక పాలిథీన్ సంచులు చుట్టుకుని పూడికలు తీస్తున్నారు. దుర్వాసన వస్తున్నా మాస్కులు లేవు. బూట్లు సంగతి సరేసరి. - ఈనాడు, ఒంగోలు

బాల్ పురస్కార్‌కు అవకాశం

ప్రతిభా సామర్థ్యాలను ప్రదర్శించే బాలల కోసం ఏటా ఇచ్చే ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్-2025కు కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ సూచించింది. అర్హులైనవారు https:// awards.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరింది. సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్రసాంకేతిక, పర్యావరణం, కళలు, సంస్కృతి రంగాల్లో విశేష ప్రతిభను కనబరిచిన బాలలకు పురస్కారాలు ప్రదానం చేయనుంది. ఐదుకు అయిదేళ్ల నుంచి 18 ఏళ్ల వయసు మించకూడదు. బాలలు, సాధించి విజయం, సాహసోపేత చర్యలు దరఖాస్తు చేసే సమయానికి రెండేళ్ల లోపు జరిగినవే అయి ఉండాలి. ఏటా డిసెంబరు 26న వీర్‌బాల్ దివస్ సందర్భంగా దిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా పురస్కారాలు ప్రదానం చేస్తారు. సందేహాలుంటే హెల్ప్‌లైన్ నెంబరు 9870108495కు కాల్ చేయవచ్చు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పని దినాల్లో సంప్రదించవచ్చు. లేదా support.nca@gov.inకు మెయిల్ చేయవచ్చునని కోరింది. -న్యూస్‌టుడే, మార్కాపురం

శుభ్రతకు యంత్రాలు... భద్రతకు అవాంతరాలు!

న్యూస్‌టుడే, కలెక్టరేట్

▶ నిరుపయోగంగా పవర్ ఆటోలు, డ్రైన్ క్లీనింగ్ వాహనాలు

పల్లెల్లో ఇంటింటి నుంచి చెత్త సేకరించి శివారు ప్రాంతానికి తరలించడంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి చూపాలని 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాయితీపై పవర్ ఆటోలు, డ్రైన్ క్లీనింగ్ యంత్రాలు మంజూరు చేసింది. వాహన నిర్వహణ బాధ్యతలతోపాటు లబ్ధిదారులకు స్థానిక గ్రామపంచాయతీ ఆర్థిక వనరుల నుంచి రూ.15 నుంచి రూ.25 వేలు ఇవ్వడంతో నిర్ణయం తీసుకుంది. అనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం యూనిట్ల పంపిణీకి అడ్డు పడింది. దీంతో గత ఏడేళ్లుగా ఒంగోలు ప్రగతి భవన్ ఆవరణలో డ్రైన్ క్లీనింగ్ యంత్రాలు, నాగులుప్పలపాడు మండల కార్యాలయంలో పవర్ ఆటోలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఇవి వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ ఎందుకూ పనికిరాకుండా పోయాయి. ఈనేపథ్యంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆదేశాల మేరకు నిరుపయోగంగా ఉన్న 28 డ్రైన్ క్లీనింగ్ యంత్రాలకు మరమ్మతులు చేపట్టే క్రమంలో ఆరు నెలల కిందట బయటకు తీశారు. [illegible] అడుగులు పడలేదు.

ఒంగోలు ప్రగతి భవన్ ఆవరణలో నిరుపయోగంగా డ్రైన్ క్లీనింగ్ యంత్రాలు

వాహనాలకు తుప్పు

2018-19 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ లబ్ధిదారులకు స్వయం ఉపాధి కల్పించడంతోపాటు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు తోడ్పడేలా మండలానికి ఒక్క యూనిట్ కింద ట్రాక్టర్, డ్రైన్ క్లీనింగ్ యంత్రం మంజూరు చేశారు. ఇందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం కొందరు లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేయగా, 2019 ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో మిగిలినవారికి పంపిణీ ప్రక్రియ నిలిచింది. అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లబ్ధిదారుల జాబితా నిలిచిపోయింది. 2022, ఏప్రిల్‌లో కొత్తగా 10 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి పాత యూనిట్లకు రంగులేసి ఇచ్చారు. పంచాయతీల్లో స్వయం ఉపాధి నిమిత్తం తెదేపా ప్రభుత్వ హయాంలో మంజూరైన నిరుపయోగంగా ఉన్న 86 పవర్ ఆటోల పంపిణీకి లబ్ధిదారులను ఎంపిక చేసి కేవలం 45 మందికి పంపిణీ చేసింది. 2018-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో ఎన్ఎస్ఎఫ్‌డీసీ పథకం కింద 35 శాతం రాయితీపై పలు యూనిట్లు మంజూరయ్యాయి. అప్పట్లో పవర్ ఆటో రూ.1.50 లక్షలు; ట్రాక్టర్, డ్రైన్ క్లీనింగ్ యంత్రం రూ.7 లక్షల చొప్పున ధర నిర్ణయించారు. వీటిని వినియోగంలోకి తీసుకురావాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

విమానాశ్రయం ఏర్పాటుకు తొలి అడుగు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలం అల్లూరు-ఆలూరు గ్రామాల మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు తొలి అడుగు పడింది. రెండు గ్రామాల మధ్య విమానాశ్రయం అనుకూలంగా ఉందని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఐదేళ్ల జేసీ రోణంకి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో భూ సేకరణ ప్రతిపాదించారు. గతంలో దిల్లీకి చెందిన నిపుణుల బృందం అల్లూరు వద్ద ప్రతిపాదిత భూములను పరిశీలించి భూ సేకరణకు సిఫార్సు చేసింది. తాజాగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చొరవతో విమానాశ్రయ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై నివేదిక తయారు చేసేందుకు ఈ నెల 8న ఏపీ ఎయిర్‌పోర్టుల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు ప్రకటన జారీ చేశారు. సదరు నివేదిక ఆధారంగా ప్రభుత్వ నిర్ణయం తీసుకోనున్నట్లు ఎంపీ మాగుంట తెలిపారు.

జిల్లాలో సార్వత్రిక సమ్మె ప్రశాంతం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ జిల్లాలో బుధవారం కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ప్రశాంతంగా జరిగింది. జిల్లా కేంద్రమైన ఒంగోలు, రెవెన్యూ డివిజన్లు మార్కాపురం, కనిగిరితోపాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ సీఐటీయూ, ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాలు నిరసన ర్యాలీ నిర్వహించాయి. సార్వత్రిక సమ్మెకు ఉద్యోగ, కార్మిక, ప్రజాసంఘాలు, వామపక్షాలు మద్దతు ఇచ్చాయి. ఒంగోలు ఆర్టీసీ బస్టాండు నుంచి అద్దంకి బస్టాండు, పాత మార్కెట్ సెంటర్, ట్రంకు రోడ్డు, చర్చి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం జరిగిన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వర రావు, కార్మిక, వామపక్ష నాయకులు జీవీ.కొండారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.నారాయణ, షేక్ మాబు, చుండూరి రంగారావు, ఎం.ఎస్.సాయి, చిట్టిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు నగరంలో కార్మిక, కర్షక సంఘాల ర్యాలీ

1,728 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో బుధవారం 1,728 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,366 బేళ్లు రాగా 878, ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 4,705 బేళ్లు రాగా 850 బేళ్లు తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.281, అత్యల్ప ధర రూ.150 చొప్పున పలికింది.

లైంగిక వేధింపులపై అప్రమత్తం

▶ గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: లైంగిక వేధింపులపై విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా, ఎవరినుంచైనా వేధింపులు ఎదురైతే ఆందోళనకు గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు నిర్భయంగా తెలియజేయాలని పోలీసు అధికారులు సూచించారు. అత్యవసరమనుకుంటే డయల్-100/112 నంబర్లకు ఫోన్ చేసి పోలీసు సాయం తీసుకోవాలన్నారు. ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావంపై జిల్లావ్యాప్తంగా పలు పోలీసుస్టేషన్ల పరిధిలో బుధవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎస్.ఐ.,సీఐ, డీఎస్పీ స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలకు వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్‌టీజింగ్, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థినులు, యువతులు, మహిళలను ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సైబర్ నేరాలు, ఫేక్ ఎస్ఎంఎస్‌లు, ఓటీపీ మోసాలు, వాట్సాప్ ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, ఈకేవైసీ పెండింగ్ పేరిట మోసాలు, తాజాగా డిజిటల్ అరెస్టుల పేరిట జరుగుతున్న మోసాలను తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల బారినపడి మోసపోతే వెంటనే 1930కు కాల్‌చేసి చెప్పాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

ఒంగోలులోని శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ మురళీకృష్ణ

పీ-4 మార్గదర్శకులను త్వరగా గుర్తించండి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీ-4 పథకం కింద మార్గదర్శకులను త్వరగా గుర్తించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ స్పష్టం చేశారు. స్థానిక ప్రకాశం భవన్‌లో బుధవారం ఆయన నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండలస్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు తమ శక్తి మేరకు బంగారు కుటుంబాలకు అండగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. తాను కూడా 10 కుటుంబాలను దత్తత తీసుకోనున్నట్లు ప్రకటించారు. ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, వ్యాపార, పారిశ్రామికవేత్తలను సంప్రదించి మార్గదర్శకులుగా ముందుకొచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఓబులేసు, అధికారులు పాల్గొన్నారు.

మరమ్మతులు పూర్తయిన గుండ్లకమ్మ జలాశయం గేట్లు

గుండ్లకమ్మ... అదిరిందమ్మా!

గత వైకాపా ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గుండ్లకమ్మ జలాశయానికి మంచి రోజులొచ్చాయి. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక దృష్టిసారించింది. పలుమార్లు మంత్రులు గొట్టిపాటి రవికుమార్ , డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్‌కుమార్ సందర్శించారు. మొత్తం 14 గేట్లకు మరమ్మతులు పూర్తిచేసి, చివరి దశ మరమ్మతుల్లో ఉన్న గేటును స్టాప్‌లాక్‌తో బంధించారు. ప్రస్తుతం జలాశయంలో 23 మీటర్ల ఎత్తులో 2.61 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. జలాశయంలోకి 28 లక్షల చేప పిల్లలను వదిలి మత్స్య సంపదను పెంచడానికి దోహదం చేశారు. పర్యాటక శాఖ ద్వారా జలాశయ పరిసర ప్రాంతాల్లో కాటేజీలతోపాటు రెస్టారెంట్లు, బోటింగ్ తదితర సౌకర్యాలు కల్పించారు. జలాశయం ద్వారా ఆరు మండలాల ప్రజలతోపాటు ఒంగోలు నగరానికి తాగునీరు, కాలువల ద్వారా ఆయకట్టు భూములకు సాగునీరందుతోంది. ఈ విషయంపై డీఈ శివనాగరాజు మాట్లాడుతూ గతంలో రెండు గేట్లు కొట్టుకుపోవడంతో రెండేళ్లపాటు జలాశయంలో తగినంత నీటి నిల్వలేవని, ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయంతో తిరిగి గేట్లు ఏర్పాటు చేయడంతో నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందన్నారు. గత ఖరీఫ్‌లో పంటలకు సాగునీరందించామని, ఈ ఏడాది సాగుకు సమృద్ధిగా నీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. -న్యూస్‌టుడే, మద్దిపాడు

సాగర్ కాలువలకు నిధుల వరద!

▶ మరమ్మతులకు ప్రభుత్వం రూ.9 కోట్లు మంజూరు
▶ దర్శి, ఎస్ఎన్‌పాడులో పనులపై స్పష్టత లేక జాప్యం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

సాగర్ కుడి కాలువ పరిధిలోని మేజరు, మైనరు కాలువల ఆధునికీకరణకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గత వైకాపా ప్రభుత్వంలో నిధులు విదల్చకపోవడంతో కాలువల్లో పూడిక పెరిగిపోయి నీటి ప్రవాహానికి అడుగడుగునా ఆటంకాలేర్పడ్డాయి. రామతీర్థం జలాశయం వద్ద 300 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తే మైనరు కాలువలకు చేరే సరికి వంద క్యూసెక్కులు కూడా రావడం లేదు. దీంతో తాగునీటి చెరువులను నింపడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. సంతనూతలపాడు, ఒంగోలు పరిధిలో సాగునీరు సక్రమంగా అందక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. నిరాదరణకు గురైన కాలువల పరిస్థితిని గుర్తించిన ఎన్డీయే ప్రభుత్వం కాలువల మరమ్మతులకు నిధులు కేటాయించింది. దర్శి, చీమకుర్తి, అద్దంకి పరిధిలో మొత్తం 205 పనులు గుర్తించి రూ.954.47 లక్షలు మంజూరు చేసింది. పర్చూరు, అద్దంకి, దర్శి, కొండపి, ఒంగోలు, సంతనూతలపాడు, యర్రగొండపాలెం పరిధిలోని కాలువల మరమ్మతులకు కనిష్ఠంగా రూ.76 లక్షలు నుంచి గరిష్ఠంగా రూ.2 కోట్లు కేటాయించింది.

త్రోవగుంట మేజర్ పరిధిలో కాలువ

సాగునీటి సంఘాల ద్వారా పనులు

ఇటీవల ఆయకట్టు పరిధిలో ప్రాజెక్టు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. వీరితోనే పనులు చేయించాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఆ మేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని సాగర్ కాలువ పరిధిలో గుర్తించిన పనులకు ఇంజనీర్లు అంచనాలు రూపొందించారు. త్వరలో వర్క్ ఆర్డర్లు ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒంగోలు పరిధిలో ఇప్పటికే వర్క్‌ఆర్డర్ల పనులు పూర్తయ్యాయి. సంతనూతలపాడు, దర్శి పరిధిలో కొన్ని మేజర్ పనుల విషయంలో వివాదం కొనసాగుతోంది. వీటి పరిధిలో 12 పనులు ఉండగా, వాటిని ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు తాము చేస్తామని కోరుతున్నారు. వాటిని తమకు కేటాయించాలని డిస్ట్రిబ్యూటరీ కమిటీలు కోరుతున్నాయి. దీనిపై ఇంతవరకు స్పష్టత రాక పనులు చేపట్టడంలో జాప్యం జరుగుతోంది. ఈ విషయమై జలవనరులశాఖ ఎస్ఈ వరలక్ష్మి మాట్లాడుతూ త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఉప్పు కరిగింది... ముప్పు పెరిగింది!

జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొత్తపట్నం మండలంలోని ఉప్పు రైతులకు ముప్పు వాటిల్లింది. మండలంలో 4,500 ఎకరాల్లో 800 మంది రైతులు ఉప్పు సాగు చేస్తున్నారు. వర్షం ధాటికి ఉప్పు కొఠారు జలమయమై కరిగిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసలే ఈ ఏడాది వాతావరణం పెద్దగా అనుకూలించకపోవడంతో దిగుబడి తగ్గిపోయి పెట్టుబడులు సైతం రాని పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది పెట్టుబడులు పెరిగి ఇబ్బందులు పడుతున్న సమయంలో వర్షాలు నిండా ముంచేశాయని ఆందోళన చెందుతున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని ఉప్పు రైతులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కొత్తపట్నం

పొగాకు కొనుగోలుకు వినతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : పొగాకు పంట దిగుబడులను కంపెనీలు కొనుగోలు చేయకపోవడంతో నిల్వలు పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని కలిసి విన్నవించారు. పంట పెట్టుబడులకు రైతులు చేసిన అప్పులు గుదిబండలా మారాయని, ప్రస్తుతం కొనుగోళ్లు లేక ఖరీఫ్ సాగుకు పెట్టుబడుల్లేక పొలాలను బీడుగా వదిలేయాల్సిన పరిస్థితి నెలకొందని విన్నవించారు. సమస్యపై మంత్రి సానుకూలంగా స్పందించారని, రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకును కొనుగోలు జీపీఏ, అలియన్స్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారని ఎమ్మెల్యే తెలిపారు.

వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి పొగాకు రైతుల సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

అదనపు లోడు... ఆదాయం బోలెడు!

క్రమబద్ధీకరణతో విద్యుత్తుశాఖకు రూ.9.54 కోట్లు రాబడి

విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఆశాఖ 50 శాతం రాయితీనిస్తూ చేసిన ప్రకటనకు చక్కటి స్పందన లభించింది. ఇందు కోసం మార్చి 1వ తేదీ నుంచి జూన్ నెలాఖరు వరకు దరఖాస్తులు ఆహ్వానించింది. దీంతో పెద్దసంఖ్యలో వినియోగదారులు ముందుకొచ్చారు. ప్రస్తుతం ఇంట్లో పెరిగిన విద్యుత్తు వాడకానికి అనుగుణంగా అదనపు లోడు చెల్లించారు. జిల్లాలోని 46,791 విద్యుత్తు సర్వీసులకు సంబంధించి క్రమబద్ధీకరణ దరఖాస్తు నిమిత్తం 83,289 కిలోవాట్ల అదనపు లోడుకు రూ.9,54,53,100 మేర నగదు జమ చేశారు.
-న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్, గిద్దలూరు పట్టణం

డివిజన్ల వారీగా అదనపు లోడు క్రమబద్ధీకరణ వివరాలు

డివిజన్	సర్వీసులు	అదనపు లోడు (కిలోవాట్లు)	ఆదాయం (రూ.ల్లో)
ఒంగోలు	16,609	36,838	3,93,61,450
దర్శి	10,885	15,484	1,92,25,150
కందుకూరు	4,507	9,164	1,13,09,800
కనిగిరి	3,578	5,420	67,47,600
మార్కాపురం	11,212	16,381	1,88,09,100

పెరిగిన వినియోగం... :

కొత్తగా విద్యుత్తు కనెక్షన్ మంజూరు నిమిత్తం ప్రస్తుతం గ్రామాల్లో కనీసం కిలోవాట్, పట్టణాల్లో రెండు కిలోవాట్ చొప్పున దరఖాస్తు చేయిస్తున్నారు. పదేళ్ల కిందట గృహాల్లోని ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం ఆధారంగా 0.5 కిలోవాట్ లోడ్‌కు మాత్రమే రుసుం చెల్లించేవారు. కాలక్రమేణా ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరిగింది. ప్రత్యేకించి ఏసీల వాడకం బాగా పెరగడంతో పల్లెలు..పట్టణాలు తేడా లేకుండా లోఓల్టేజీ సమస్య పెరిగింది. దానికనుగుణంగా అవసరమైనచోట పరివర్తకాలు ఏర్పాటు చేయడంలో అధికారులు జాప్యం చేశారు. జిల్లావ్యాప్తంగా విద్యుత్తుశాఖాధికారుల బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించి అదనపు లోడు రుసుం విధిస్తున్నారు. దీంతో పునఃపరిశీలనకు కొందరు అర్జీలు పెట్టడం...మరి కొందరు రుసుం చెల్లించడంలో జాప్యం చేయడంతో నియంత్రికలు ఏర్పాటుకు నిధుల సమస్య వెంటాడుతోంది. తాజాగా ఖజానాకు నిధులు సమకూరడంతో నాణ్యమైన విద్యుత్తును అందించే దిశగా పరివర్తకాలు ఏర్పాటు చేయనున్నారు.

లెక్కింపు ఇలా..

ఇంట్లోని విద్యుత్తు పరికరాల వినియోగం ఆధారంగా లోడు అంచనా వేసి దాన్ని కిలోవాట్లలో లెక్కిస్తారు. కిలోవాట్‌కు విద్యుత్తు శాఖకు సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, డెవలప్‌మెంట్ రుసుం రూ.2 వేలు, దరఖాస్తుకు మరో రూ.50 చెల్లించాలి. అంటే అదనంగా కిలోవాట్‌కు చెల్లించాల్సిన రుసుం రూ.2,250 అయితే... అందులో డెవలప్‌మెంట్ రుసుం రూ.2 వేలులో మాత్రమే 50 శాతం రాయితీ ఇచ్చారు. తద్వారా ఒక్కో కిలో వాట్‌కు రూ.1,250 చొప్పున వసూలు చేశారు. ఎంత అదనపు లోడు ఉన్నా క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ఇచ్చారు. దీంతో ఎక్కువ మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి చెల్లించారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల / ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రచురణ కొరకు
వివరాలకు సంప్రదించండి
ఈనాడు ప్రకటనల విభాగం
ఈనాడు కార్యాలయము, పేర్నమిట్ట, ఒంగోలు
★ GST 5% అదనం
97011 12824



(c) eenadu

చెట్టు.. పుట్ట వీడి.. బడి మెట్లెక్కి!

❖ ఉపాధ్యాయుల చొరవతో చేరిన బాలలు

న్యూస్‌టుడే, సంతనూతలపాడు, ఒంగోలు నగరం : ఆదరణ లేక చెట్టు..పుట్ట వెంట తిరిగే నిరుపేద పిల్లలను అక్కడి ఉపాధ్యాయులు బడి బాట పట్టించారు. సంతనూతలపాడు మండలం బొమ్మినేనివారిపాలెం (ఎండ్లూరు) చెరువు కట్ట మీద గుడారం వేసుకొని కొన్నేళ్లుగా గిరిజన కుటుంబాలు నివాసముంటున్నాయి. వారి పిల్లలు చదువులకు దూరంగా ఉంటున్న విషయాన్ని స్థానిక మండల పరిషత్ మోడల్ ప్రాథమికోన్నత పాఠశాల సిబ్బంది గుర్తించారు. దీంతో హెచ్‌ఎంలు శేషిరెడ్డి, పులి శ్రీనివాసరావు నేతృత్వంలో ఉపాధ్యాయులు అక్కడికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆరుగురు చిన్నారులను బడిలో చేర్పించేలా ఒప్పించారు. ఓ ఉపాధ్యాయుడు తన కారులో రోజూ పిల్లలున్న ప్రాంతానికి వెళ్లి వారిని బడికి తీసుకొచ్చి..మళ్లీ ఇంటి వద్ద విడిచి పెట్టి వస్తున్నారు. భవిష్యత్తులో తామంతా కలిసి ఓ ఆటో ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు నిర్ణయించారు. ప్రభుత్వం ఇచ్చిన యూనిఫాంను వారే దగ్గరుండి కొలతలు తీయించి కుట్టించారు. నోట్ పుస్తకాలు, బ్యాగులు అందజేశారు. ప్రభుత్వ పథకాలన్నీ అందేలా చూస్తామని భరోసా ఇవ్వడంతో పాటు పదో తేదీన జరిగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి రావాలని ఆహ్వానించి సత్కరించేందుకు ఏర్పాట్లు చేశారు.

నిత్యం కారులో పాఠశాలకు తీసుకెళుతున్న ఉపాధ్యాయుడు

ఎడతెరిపి లేని వాన
నిలిపింది తల్లిప్రేమ

జగత్తులో విలువ కట్టలేనిది మాతృ ప్రేమ. మానవుల మాదిరి.. మూగ జీవాలూ తమ పిల్లలను ప్రాణప్రదంగా కాపాడుకుంటాయి. ముసురు ప్రభావంతో చింతల చెంచు గిరిజనకాలనీ డెంలో బుధవారం భారీ వర్షం కురిసింది. రెండు కోళ్లు వాన నీటిలో తడుస్తూ.. పిల్లలను రెక్కల మాటున కాపాడుతున్న దృశ్యం మాతృ ప్రేమకు అద్దం పట్టింది. – న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

కొత్త హంగులతో మార్కాపురం బాలికల వసతిగృహం

త్రిపురాంతకంలో అద్దంలా ఉన్న భవనం

నాడు శిథిలం చిత్రం.. నేడు వసతి భద్రం

పశ్చిమ ప్రాంతంలోని శిథిల వసతిగృహాలన్నీ నేడు అద్దాల్లా దర్శనమిస్తున్నాయి. గతంలో పగిలిన ఫ్లోరింగ్, బండలు.. బీటలు వారిన గోడలు.. కంపుకొట్టే మరుగుదొడ్లతో విద్యార్థుల జీవితం నిత్యం నరకప్రాయంగా ఉండేది. అక్కడి దయనీయ పరిస్థితులను తెలుసుకున్న కూటమి పాలకుల దృష్టికి వచ్చి రావడంతోనే ఒక్కో వసతిగృహానికి రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ నిధులు కేటాయించడంతో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, గిద్దలూరు, వై.పాలెం పరిధిలోని పదహారు వసతి గృహాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చూడచక్కని ఫ్లోరింగ్..పరిశుభ్రమైన మరుగుదొడ్లు సమకూరడంతో భావి పౌరుల కష్టాలు దూరమయ్యాయి. – న్యూస్‌టుడే, మార్కాపురం

ఎంఈవో-2 వెంకటేశ్వర్లు, సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకురాలు పద్మావతి

పాఠశాలల్లో వసతులపై ఆరా

ముండ్లమూరు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకురాలు వి.పద్మావతి సూచించారు. ముండ్లమూరులోని ఎంఆర్సీ, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను బుధవారం మరో పరిశీలకురాలు జి.రమశ్రీతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఎంఈవో, సిబ్బంది ఏదో ఓ పాఠశాలను సందర్శించాలని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విధిగా బయోమెట్రిక్ వేయాలన్నారు. విద్యాశాఖ ఉత్తర్వులను తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆదర్శ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో సమావేశమయ్యారు. పాఠశాలల్లో అందిస్తున్న భోజనం ఎలా ఉంది.. వసతులు ఎలా ఉన్నాయి..విద్యా సామగ్రి పంపిణీపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంఈవో-2 వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు, ఎస్‌వో సునీత, సిబ్బంది ఖాజా, కోటి సాహెబ్, కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు దక్కేలా పొగాకు కొనుగోళ్లు

మద్దిపాడు, న్యూస్‌టుడే: గిట్టుబాటు ధర ఇస్తూ పొగాకు కొనుగోళ్లు చేయాలని జేసీ రోణంకి గోపాలకృష్ణ కోరారు. గార్లపాడులోని నల్లబర్లీ పొగాకు కొనుగోళ్ల గోదాంను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బర్లీ పొగాకు విక్రయాల గురించి మార్క్‌ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 360 మెట్రిక్ టన్నుల పొగాకును కొనుగోలు చేశామన్నారు. పూర్తిస్థాయిలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామన్నారు.

పొగాకు బేళ్లను పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

ఆకస్మిక తనిఖీ : అనంతరం ఆయన మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాలలోని దస్త్రాలను పరిశీలించారు. అనంతరం ల్యాబ్‌లో అందుబాటులో ఉన్న పరీక్షల వివరాలు తెలుసుకున్నారు. ప్రసవాల గది పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ, ఎంపీడీవో జ్యోతి, మండల తహసీల్దార్ ఆదిలక్ష్మి, మండల వ్యవసాయాధికారి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

రూ.కోట్ల వ్యయం..మిగిలింది ఓ దుకాణం

యర్రగొండపాలెం: ఈ చిత్రంలో కనిపిస్తోంది యర్రగొండపాలెంలోని రైతు బజార్. గత ప్రభుత్వ హయాంలో అక్షరాలా రూ.1.2 కోట్లతో దాదాపు ఎకరన్నర స్థలంలో నిర్మించి వదిలేశారు. దీనిపై 'ఈనాడు' కథనాలు ప్రచురించడంతో చిన్నపాటి మరమ్మతులు చేయించిన అధికారులు..గతేడాది డిసెంబరులో అట్టహాసంగా ప్రారంభించి 40 దుకాణాలను కేటాయించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా కూరగాయల దుకాణాలు ఉండడంతో ఇక్కడికి జనాలు రాలేదు. దీంతో రైతు బజార్‌లో ఒక్కో దుకాణం మూతపడుతూ ఒక్క దుకాణమే మిగిలింది.

ఖాళీగా కనిపిస్తున్న రైతు బజార్

నడుస్తుంది ఈ దుకాణమే (అంతర చిత్రం)

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాత సింగరాయకొండ గ్రామ పరిధిలోని ఓ కాలనీలో పది రోజుల క్రితం ఓ బాలిక అదృశ్యంపై స్థానిక పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. కాలనీలో ఓ పేద కుటుంబం నివాసముంటోంది. వారికి మతిస్థిమితం లేని ఓ 13 ఏళ్ల బాలిక ఉంది. ఆమె గత నెల 29న ఇంట్లో ఎవరూ లేని సమయంలో అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

సీఎం దృష్టికి నగర సమస్యలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం... ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని నివాసంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కలిసి విన్నవించారు. పోతురాజు కాలువ ఆధునికీకరణ, భూగర్భ మురుగు పారుదల వ్యవస్థ; పాత మార్కెట్ - కేశవరాజుకుంట, కమ్మపాలెం రహదారుల నిర్మాణం తదితర అంశాలను తెలియజేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ప్రజల నుంచి వస్తున్న పింఛన్లు, రేషన్‌కార్డులు, టిడ్కో గృహాల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరాలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం కీలకం

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం కీలకమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి అన్నారు. ఈ విధానాన్ని కక్షిదారుల మధ్య సమస్యల పరిష్కారానికి న్యాయ వ్యవస్థలో మంచి ప్రత్యామ్నాయ వేదికగా చూడవచ్చన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచన మేరకు బుధవారం ఒంగోలులోని జిల్లా న్యాయస్థానాల ప్రాంగణంలో మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన న్యాయవాదులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన వారు వివాదాల పరిష్కారంలో సమర్థంగా వ్యవహరించాలన్నారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు వివిధ మార్గాల్లో మధ్యవర్తిత్వంపై ప్రచార కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వయ కర్త తమిళనాడు న్యాయవాది ఎస్.అరుణాచలంను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు టి.రాజ్యలక్ష్మి, పి.లలిత, టి. రాజా వెంకటాద్రి, ఎ.పూర్ణిమ, జి.దీనా, కె.శైలజ, ఎస్. హేమలత, సీహెచ్.వి.రామకృష్ణ, షేక్ ఇబ్రహీం షరీఫ్, పి.భానుసాయి, వై. షాలినీరెడ్డి, ఎస్.కె.రోషన్, ఎస్. కోమలవల్లి, వి. వెంకటేశ్వరరావు, వి.నవ్యశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.భాస్కరరావు న్యాయవాదులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి ఎ.భారతి

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సార్వత్రిక సమ్మెలో భాగంగా కలెక్టరేట్ వద్ద జరిగిన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల పాటు కార్మిక సంఘాల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు, హక్కులను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కార్పొరేట్ శక్తుల ఎదుట కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తద్వారా 8 గంటల పని విధానాన్ని కోల్పోయి మరింత శ్రమ దోపిడీకి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలతోపాటు; ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు, కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేట్ పరం చేయకుండా, ప్రభుత్వ రంగంలోనే నడపాలని కోరారు. విశాఖ ఉక్కుకు సొంత గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు; దేశ వ్యాప్తంగా రుణ విమోచన చట్టం అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో కార్మిక, రైతాంగ, ప్రజల మద్దతుతో ఉద్యమాలను ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 110, రిటైల్ లైవ్ - 132, చికెన్ విత్ స్కిన్ - 191, చికెన్ స్కిన్‌లెస్- 218

సత్వరం సేద్యపు కుంటల పూర్తి

దర్శి, న్యూస్‌టుడే : ఉపాధి హామీలో మంజూరైన సేద్యపు కుంటలను సత్వరం పూర్తయ్యేలా చూడాలని డ్వామా పీడీ జోసఫ్ కుమార్ కోరారు. దర్శి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఆయన ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి పథకంలో మంజూరైన సేద్యపు కుంటలు, కంపోస్టు గుంతలు, మొక్కల పెంపకం, ఇతర పనులను వేగంగా గుర్తించి సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇవన్నీ పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ లలితకుమారి, దర్శి, కురిచేడు మండలాల ఏపీవోలు మురళి, దేవయ్య, ఈసీ యోగిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, చిత్రంలో ఏపీడీ లలితకుమారి

అనధికార మద్యం విక్రయాలపై నిఘా

ఒంగోలు నేరవిభాగం: మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీకే విక్రయాలు జరిగేలా చూడాలని, సమయపాలన పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు సూచించారు. ఒంగోలులోని డీసీ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ, ఎస్సైలతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం దుకాణాల నిర్వహణ లైసెన్సు ఫీజు సకాలంలో ప్రభుత్వానికి చెల్లించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనన్నారు. సారాతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం రవాణా, విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. గంజాయితో పాటు అనధికార మద్యం విక్రయాలు జరగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేయాలని, లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఆయేషా బేగం, ఏఈఎస్‌లు వెంకట్, జనార్దనరావులతో పాటు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

కురిచేడు, న్యూస్‌టుడే: పంటకుంటలో పడి ఓ కూలీ మృతిచెందిన సంఘటన కురిచేడు మండలంలోని అలవలపాడులో బుధవారం చోటుచేసుకుంది. ఏఎస్సై కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. అలవలపాడు గ్రామానికి చెందిన కొరివి రోశయ్య (30) అదే గ్రామానికి చెందిన రావి పెద్దకోటయ్య పొలం వద్ద పనులు చేసేందుకు వెళ్లారు. అప్పుడే ఉద్యాన శాఖాధికారిణి బి.ధనలక్ష్మి పంటకుంట పరిశీలించేందుకు పెద్దకోటయ్య పొలం వద్దకు వచ్చారు. అదే సమయంలో కుంట గట్టున ఉన్న కొరివి రోశయ్య ప్రమాదవశాత్తూ జారి అందులో పడిపోయారు. కుంట పదిహేను అడుగుల లోతులో ఉండటం..రోశయ్యకు ఈత రాకపోవడంతో అతను ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ఏఎస్సై కె.శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి వచ్చి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, వివరాలు నమోదు చేసుకున్నారు. భార్య గంగాభవానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై చెప్పారు.

కుంట వద్ద గుమికూడిన గ్రామస్థులు

విద్యుదాఘాతంతో..

పుల్లలచెరువు,: విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండారెడ్డి కొస్టాలులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పుల్లలచెరువు మండలం కొండారెడ్డి కొస్టాలుకు చెందిన మునగాల శేషిరెడ్డి (65) చౌట పాచర్ల గ్రామ సమీపంలోని తన పొలం వద్దకు బుధవారం వెళ్లారు. అక్కడి పరివర్తకం వద్ద తీగలు తగిలిస్తుండగా విద్యుత్తు షాక్‌కు గురై కుప్పకూలిపోయారు. ఆయన పొలంలో పనిచేసే సురేష్ వెంటనే వెళ్లి పరిశీలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయారు. భార్య మునగాల సీతారామమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి..

ముండ్లమూరు: ఉపాధి హామీ పనులకు వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తూ గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు..వేముల గ్రామానికి చెందిన గుజ్జల శైలజ(46) మంగళవారం ఉపాధి పనులకు వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నారు. మార్గంమధ్యలో వాహనం అదుపుతప్పడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. ఈ సంఘటనపై బుధవారం మృతురాలి బంధువులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పవన్‌కుమార్ తెలిపారు

మనో వేదనతో వివాహిత ఆత్మహత్య

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఓ వివాహిత మృతి చెందిన సంఘటన ముండ్లమూరు మండలం తూర్పుకంభంపాడులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తాళ్లూరి లక్ష్మి అలియాస్ నాసరమ్మ (42) సోదరుడు చిన్న నాసరయ్య రెండు వారాల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. మంగళవారం నరసరావుపేట మండలం రావిపాడులో ఆయన దశదిన కర్మకు వెళ్లి వచ్చి వచ్చాక తీవ్ర మనో వేదనకు లోనయ్యారు. బుధవారం మధ్యాహ్న సమయంలో భర్త నిద్రిస్తున్న సమయంలో ఆమె ఇంటి దూలానికి చీరతో ఉరి వేసుకున్నారు. గమనించిన భర్త గట్టిగా కేకలు వేయగా, చుట్టుపక్కల వారు వచ్చారు. వెంటనే ఆమెను అద్దంకి ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు ఏఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదు చేశారు.

ఎక్కడున్నావు కన్నా..!

బిడ్డ ఆచూకీ తెలియక తల్లి కన్నీరుమున్నీరు!

కంభం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రం నుంచి వస్తూ అదృశ్యమైన పసివాడి ఆచూకీ లభించకపోవడంతో బాధిత కుటుంబం తల్లడిల్లుతోంది. చిన్నారి కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తూ మాతృమూర్తి కన్నీరుమున్నీరవుతోంది. శ్రీను, సురేఖల రెండున్నరేళ్ల కుమారుడు లక్షిత్ మంగళవారం లింగోజిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం నుంచి వస్తూ కన్పించకుండాపోయాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు తీవ్రతరం చేసినా ఎలాంటి పురోగతి కన్పించలేదు. బుధవారం పదిమంది పోలీసులు అయిదు బృందాలుగా విడిపోయి లింగోజీపల్లితో పాటు ఎల్.కోట, సూరేపల్లి, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, గిద్దలూరు, బేస్తవారపేట తదితర ప్రాంతాల్లో వెతికారు. బాబు ఫొటోలు, వివరాలతో కూడిన కరపత్రాలను బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, రద్దీ ప్రదేశాల్లో అంటించారు. బంధువులు, గ్రామస్థులను సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు విచారించారు. గ్రామ సమీపంలోని నల్లవాగు వద్ద లక్షిత్ చెప్పులు కనిపించడంతో ఎవరైనా అపహరించారా అన్న కోణంలోనూ ఆరా తీస్తున్నారు. ఆ ప్రాంతంలో జాగిలంతో వెతికించగా..అది పలు ప్రాంతాల్లో తిరిగి కంభం- తర్లుపాడు ప్రధాన రహదారిపై ఉన్న సూరేపల్లి వద్ద వచ్చి ఆగింది. డ్రోన్ సాయంతో అన్వేషించినా బాలుడి వివరాలేమీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు.

సూరేపల్లిలో పోలీసుల గాలింపు. చిత్రంలో గ్రామస్థులు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్) (9-35, కావూరి టవర్స్, కామయ్యతోపు, కానూరు, విజయవాడ-520007)

ఫోన్: 0866-2428160, ఇ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏముున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 12-08-2025
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది: 12.08.2025, సాయంత్రం 4 గం॥ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: గర్నెపూడి జాన్ సామ్యూల్ & ఖాతా నంబర్: 17396015001187

తండ్రి: బెన్ని, నివాసం డి.నెం.3-9, క్రిస్టియన్‌పాలెం, దర్శి, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247
బ్రాంచ్ పేరు: బ్రాంచ్ ఆఫీస్: 173910 - దర్శి
డిమాండ్ నోటీసు తేది: 03-06-2024 స్వాధీనత తేది: 22-11-2024
బకాయి: తేది.30-06-2025 నాటికి బకాయి రూ.5,33,975.86 పై. + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.
స్వాధీనత స్వభావం: లాంఛనాత్మక

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు

రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3097/2013, తేది.01.08.2013 మరియు ఎంఒడి రెగ్యులర్ డాక్యుమెంట్ నెం.3996/2013, తేది.31.12.2023, మరియు సి.ఎస్. నెం.4232/2013, తేది 31.12.2023 ప్రకారం శ్రీ గార్నెపూడి జాన్ శామ్యూల్ పేరు మీద గల ఆస్తి:
దర్శిలోని సాయిరామ్ రైస్ మిల్ సమీపంలో, చింతలపాలెం రోడ్డు, దేశువారి వీధిలో, సర్వే నెం. 361/1, 361/3 నుండి 361/14 మరియు 366/1లలో 6.89 సెంట్ల లోని 66.8 చదరపు గజాలు, మరియు 0.39 ఎకరాలలో 61.00 చదరపు గజాలు కలిపి మొత్తం 127.80 చదరపు గజాల విస్తీర్ణంలో ఒకే ప్లాట్‌గా ఉన్న స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లునకు హద్దులు: తూర్పు: గార్నెపూడి వెంకటస్వామి గారి స్థలం, పడమర: 20 అడుగుల రాకపోకల రహదారి, ఉత్తరం: కురాకుల డేనియల్ పాల్ మరియు గార్నెపూడి అబ్రహాం గారి స్థలం, దక్షిణం: గార్నెపూడి డేవిడ్ గారి స్థలం. పై సరిహద్దుల లోపల తూర్పు నుండి పడమరకు 15.34 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణానికి 73 అడుగుల కొలతలతో 127.8 చదరపు గజాల ఖాళీ స్థలం, దానిలో ఆర్‌సిసి పైకప్పుతో కూడిన భవనం నిర్మించబడింది.
లాటిట్యూట్ & లాంగిట్యూట్ 15.769626, 79.685383

రిజర్వు ధర: రూ.11.00 లక్షలు ధరావత్తు : రూ.1.10 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :
1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏముున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// baanknet.com & www.pnbindia.in. ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.12-08-2025, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం: విజయవాడ, తేది : 07-07-2025 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9701112824

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 8008535779

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబాయి (CMPL Area) లో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ ఎక్సటెన్షన్ ట్రైనీ కావలెను (experience / fresher). అర్హత: ఏదైనా డిగ్రీ మరియు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. Interview: గుంటూరు ఆఫీస్. Ph: 92487 24777, 99631 11817.

FINANCIAL SERVICES

ఋణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, ఋణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

ఒంగోలు ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. వయస్సు (18-35) సం॥లోపు. జీతం : 12,000. సెల్ : 90305 90855.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA, వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

FACULTY/ TEACHERS

ఒంగోలు సమతా నగర్‌లోని శ్రీ గాయత్రి గ్రామర్ స్కూలు నందు ప్రైమరీ క్లాసులకు లేడీ టీచర్స్ మరియు మ్యాథ్స్ టీచర్ హైయర్ క్లాసులకు కావలెను. సంప్ర॥ 9014404155.

JOBS

ట్రాక్టర్ డ్రైవర్‌లు, కార్ డ్రైవర్‌లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, వంటమనుషులు, ఆయాలు, రొయ్యల చెరువుల దగ్గర మరియు డైరీ ఫామ్‌లో పనిచేయుటకు మనుషులు, కంప్యూటర్ ఆపరేటర్, ఫార్మశిస్టులు, రిసెప్షనిస్టులు కావలెను. సెల్: 95420 94445, 94933 29234.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు Maths, Physics, Chemistry, Botany, Zoology, English, Sanscrit సబ్జెక్టులకు JL's కావలెను. సంప్ర॥ 63995 52222.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు చెరువుల అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు గిద్దలూరు జలవనరుల శాఖ డీఈఈ సీహెచ్ రామారావు పేర్కొన్నారు. మండలంలోని తాటిచెర్ల తాడెమ్మ, బాదినేనిపల్లె దశబందం, బెడుసుపల్లె చెరువులను ఆయన పరిశీలించారు. ఈయన వెంట ఏఈ వెంకట్రామి రెడ్డి, రైతులు ఉన్నారు.



బాదినేనిపల్లెలోని దశబందం చెరువును పరిశీలిస్తున్న డీఈ రామారావు, రైతులు

పౌష్టికాహారం పంపిణీ

పెద్దదోర్నాల : సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు సత్యసాయి సేవా సమితి సభ్యులు బుధవారం ఆహార పంపిణీ చేసింది. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, తంగిరాలరామిరెడ్డి పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఉప కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్

1,200 ఓటర్లు దాటితే కొత్త పోలింగ్ కేంద్రం

మార్కాపురం, గిద్దలూరు పట్టణం, పుల్లలచెరువు, న్యూస్‌టుడే : ఓటర్ల నమోదులో బీఎల్వోలు తప్పనిసరిగా ఎన్నికల మిషన్ విధించిన నిబంధనలు పాటించాలని మార్కాపురం ఉప కలెక్టర్ బి.సహదిత్ వెంకట త్రివినాగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఆవరణలోని కంప్యూటర్ కేంద్రంలో మార్కాపురం మండలం, పట్టణంలోని బీఎల్వోలకు ఓటర్ల నమోదు కార్యక్రమంకు సంబంధించి అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఉపకలెక్టర్ మాట్లాడుతూ మరణాలకు సంబంధించిన ఓటర్లను తక్షణమే తొలగించాలని, 1200 ఓట్లు దాటిన తర్వాత నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మార్కాపురం తహసీల్దారు కె.చిరంజీవి బీఎల్వోలకు అవగాహన కల్పించారు. ● గిద్దలూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బీఎల్వోలకు నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో నియోజకవర్గ ఓటరు రిజిస్ట్రేషన్ అధికారి ఎం.వెంకట శివ రామిరెడ్డి పాల్గొని పలు సూచనలు అందించారు. ●పుల్లలచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి సత్యనారాయణ వీరికి శిక్షణ ఇచ్చారు.

పండ్ల తోటల సాగు.. ప్రోత్సాహం బాగు

బత్తాయి తోట

కంభం, న్యూస్‌టుడే:

పండ్ల తోటల సాగు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు, తర్లుపాడు మండలంలో 1300 ఎకరాల్లో పలు రకాల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకూ 941.4 ఎకరాల్లో మొక్కలు నాటేందుకు 423 మంది రైతులను గుర్తించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన నర్సరీల నుంచి మొక్కలు తెచ్చుకొని నాటుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది.

రాయితీలు ఇలా..

మామిడి మొక్కలు ఎకరానికి 70 మొక్కలు నాటితే. మూడేళ్ల వరకూ ప్రోత్సాహకాలు అందిస్తుంది. రూ.1.10 లక్షల వరకూ సాయం వస్తుంది. బత్తాయి.. ఎకరానికి 100 మొక్కలు నాటితే. వీటికి మూడేళ్లకు కలిపి రూ.1.38 లక్షలు ఇస్తుంది. నిమ్మకు ఎకరానికి 110 మొక్కలు నాటితే. రూ.1.46 లక్షలు ప్రభుత్వం నుంచి రాయితీ వస్తుంది. నాటు జామ ఎకరానికి 110 మొక్కలు నాటితే రూ. 1.47 లక్షలు అందుతుంది. సపోట 60 నాటితే. రూ. 95 వేలు ఇస్తుంది. నేరేడు 40 మొక్కలు నాటితే రూ.69 వేలు అందిస్తుంది. హైబ్రీడ్ చింతకు రూ. 69 వేలు వస్తుంది. సీతాఫలం 240 మొక్కలు పెంచితే రూ. 1.68 లక్షలు వస్తుంది. డ్రాగన్ ఫ్రూట్ 900 మొక్కలకు రూ.1.68 లక్షలు అందుతుంది. యాపిల్ బేర్ 320 నాటితే. రూ. 1.30 లక్షలు, మునగ 448 చెట్లు పెంచితే రెండేళ్ల కాలానికి రూ. 1.10 లక్షలు పొందవచ్చు. పొలం చుట్టూ టేకు, మహాగని మొక్కలు నాటితే రూ.26 వేలు వస్తుంది.

మండలం	మొక్కలు నాటే లక్ష్యం (ఎకరాల్లో)	ఇప్పటి గుర్తించిన ఎకరాలు
అర్థవీడు	300	114
బేస్తవారపేట	300	89
గిద్దలూరు	200	45
తర్లుపాడు	200	92
రాచర్ల	100	29
కంభం	100	17
కొమరోలు	100	37

రైతులకు ఉపయోగకరం

గిద్దలూరు నియోజకవర్గంలో సుమారు వెయ్యి ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 185 ఎకరాల్లో నాటేందుకు అనుమతులు వచ్చాయి. మరో 200 ఎకరాలకు ప్రతిపాదనలు పంపించాం. మిగిలిన వాటికి అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపించేందుకు చర్యలు తీసుకుంటాం. సన్న, చిన్నకారు రైతు ధ్రువపత్రాలు తీసుకోవడంలో ఆలస్యమవుతోంది. జిల్లాలో పండ్ల తోట పెంపకం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

– భాస్కర్‌రావు, ఏపీడీ, బేస్తవారపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం: 8008574135
యర్రగొండపాలెం : 8008552658

మార్కాపురం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ఎస్సీ, బీసీకాలనీలోని మున్సిపల్ స్కూల్ సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభానికి వీధి దీపం లేక ఇబ్బందిగా ఉంది.
మరియదాసు, ఎస్సీ,బీసీకాలనీ.

✓: తక్షణమే సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. – భూపాల్‌రెడ్డి, ఇంజినీరు, మున్సిపల్, ఏఈ, మార్కాపురం

నల్లచట్టాలను వ్యతిరేకిస్తూ నిరసన

పెద్దదోర్నాల నటరాజ్ కూడలిలో మానవహారం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు

న్యూస్‌టుడే బృందం : కార్మిక కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గిద్దలూరులో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, సీటు, ఏఐసీటీయూ నాయకులు ర్యాలీ చేపట్టారు. ● సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కంభం పట్టణంలో కార్మికులు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ● బేస్తవారపేటలో వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ● పెద్దదోర్నాలలో కార్మిక, రైతు సంఘాలు నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. నటరాజ్ కూడలిలో మానవహారం చేపట్టి కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండు చేశారు. ● మార్కాపురం పట్టణంలోని నాలుగు మాడ ప్రధాన వీధుల మీదుగా సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు నిరసన ర్యాలీ చేశారు. హెడ్ పోస్టాఫీసు వద్ద కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఏఐజీడీఎస్‌యూ నాయకులు నిరసన చేశారు. ● పొదిలిలో ఎంపీడీవో కార్యాలయం నుంచి పెద్దబస్టాండ్ వరకు కార్మికసంఘాలు ర్యాలీ నిర్వహించారు. ● తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ కె.కిశోర్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ● త్రిపురాంతకం మండల కేంద్రంలో సీపీఐ, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు. ● యర్రగొండపాలెంలో బుధవారం ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. తపాలా కార్యాలయం, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కార్యాలయాలను మూయించారు.

పంటల బీమాతో ప్రయోజనం

కంభం, బేస్తవారపేట, త్రిపురాంతకం గ్రామీణం, రాచర్ల, న్యూస్‌టుడే : పంటల బీమాతో రైతులకు అధిక ప్రయోజనం చేకూరుతుందని ఏడీఏ బాలాజీనాయక్ పేర్కొన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కంభం మండలంలోని తురిమెళ్ల, మదార్‌పల్లి, హజరత్‌గూడెం గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ● బేస్తవారపేట మండంలోని పిటికాయగుళ్ల, ఆర్.కొత్తపల్లి గ్రామాల్లో ఏవో అబ్దుల్ రఫీక్ పర్యటించి రైతులకు ఎరువులు, విత్తనాల కొనుగోలుపై జాగ్రత్తలు తెలియజేశారు. ● త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లి, కేశినేనిపల్లి గ్రామాల్లో ఏవో బి.సంగమేశ్వరెడ్డి పొలం పిలుస్తోంది నిర్వహించి పంటలను పరిశీలించారు. ● రాచర్ల మండలంలోని యడవల్లి, సత్యవోలు గ్రామాల్లో ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత, ఏవో మహబూబ్‌బాష పర్యటించారు.

ట్రాక్టర్, కారు ఢీ

రాచర్ల, న్యూస్‌టుడే : ట్రాక్టర్, కారు ఢీ కొన్న సంఘటన స్థానిక పంచాయతీ పరిధిలోని గురుకుల పాఠశాల సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పొలంలో నుంచి రహదారిపై వస్తున్న ట్రాక్టర్‌ను గిద్దలూరు వైపు నుంచి వస్తున్న కారు ఢీ కొనడంతో కారు దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు.

మార్కాపురం పట్టణం: కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

త్రిపురాంతకం : సంగం తండాలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎరిక్షన్‌బాబు

హామీల అమలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

త్రిపురాంతకం, మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని యర్రగొండపాలెం తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం త్రిపురాంతకం మండలంలోని సంగం తండాలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై కరపత్రాలు పంపిణీ చేశారు. ● మార్కాపురం పట్టణంలోని 4వ వార్డులో బుధవారం రాత్రి సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. సంవత్సరంలోనే బహుళజాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పన చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

మొక్కల పంపిణీ

కంభం, న్యూస్‌టుడే : మండలంలోని పాఠశాలల్లో గురువారం నిర్వహించనున్న మెగా తల్లిదండ్రుల సమావేశంలో అమ్మ పేరుతో మొక్క నాటనున్నట్లు ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలకు బుధవారం మొక్కలు సరఫరా చేసినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. ● పొదిలి : రాష్ట్ర ప్రభుత్వం సమాజ భాగస్వామ్యంతో పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రులతో సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

చెత్త సంపద కేంద్రాల పరిశీలన

బేస్తవారపేట : మండలంలోని పిటికాయగుళ్లలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీవో రంగనాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంపద సృష్టించే దిశగా క్లాప్ మిత్రలు పనిచేయాలని సూచించారు.

పెద్దదోర్నాల: ఆర్టీసీ బస్టాండును బుధవారం రీజనల్ మేనేజర్ సత్యనారాయణ పరిశీలించారు. సౌకర్యాలు లేమిని గమనించి వాటి కల్పనకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

గిరిజనులకు రక్త పరీక్షలు

యర్రగొండపాలెం పట్టణం: జాతీయ డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా మలేరియా అధికారి మధుసూదనరావు ఆధ్వర్యంలో మండలంలోని నల్లమల అడవిలో నెక్కంటి, ఇష్టకామేశ్వరి గిరిజన గూడేల్లో గిరిజనులకు రక్తపరీక్షలు నిర్వహించారు. పరిసరాల శుభ్రత గురించి తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

కొమరోలు గ్రామీణం: విద్యార్థుల సంఖ్యను పెంచే కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలంలోని హసనాపురం, దద్దవాడ గ్రామాల్లో ఉపాధ్యాయులతో కలిసి ఎంఈవో-1 కావడి వెంకటేశ్వర్లు పర్యటించారు. పిల్లల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్న సౌకర్యాలు, వసతులను గురించి వారికి వివరించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

తర్లుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మీర్జాపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న వారిని బుధవారం తోటి సిబ్బంది ఘనంగా సన్మానించారు.

న్యాయం చేయాలని ధర్నా

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి వక్ఫ్‌బోర్డు స్థలాల్లో ఆక్రమణలను తొలగించిన ప్రభుత్వం అక్కడి నివాసులకు న్యాయం చేయాలని ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.మోహన్‌కుమార్ ధర్మ కోరారు. బుధవారం సాయంత్రం నివాసితులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు.



విద్యార్థులూ.. క్రమశిక్షణ అవసరం

మార్కాపురం పట్టణం, పెద్దారవీడు, పెద్దదోర్నాల: సమాజంలో జరుగుతున్న పరిణామాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ నాగరాజు సూచించారు. మార్కాపురం పట్టణంలోని సాధన జూనియర్ కళాశాలలో బుధవారం గుడ్ బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ● పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు వసతిగృహంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎస్సై అనిల్‌కుమార్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు ● పెద్దదోర్నాల ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌లపై ఎస్సై మహేష్ బుధవారం అవగాహన కల్పించారు

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్సై అనిల్‌కుమార్

సంఘం ఛైర్మన్‌గా సుధాకర్‌రెడ్డి

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల ప్రాథమిక సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా బట్టు సుధాకర్‌రెడ్డి బుధవారం నియామక పత్రం అందుకున్నారు. మార్కాపురంలో జిల్లా రిజిస్ట్రార్ రాజశేఖర్ ఆయనకు నియామక పత్రం అందించారు.

నియామక పత్రం అందుకుంటున్న సుధాకర్‌రెడ్డి

జూదరుల అరెస్టు

రాచర్ల: మండలంలోని రంగారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని పొలాల్లో నిర్వహిస్తున్న జూద శిబిరంపై బుధవారం దాడి చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కొరవడి పౌరస్పృహ

ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఎరువు దిబ్బలు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: మార్కాపురం మున్సిపాల్టీలో ప్రవేశించగానే ముందుగా వ్యర్థాలే స్వాగతం పలుకుతాయి. పట్టణంలోని 35 వార్డులోని రహదారులు అధ్వానంగా కనిపిస్తాయి. రాత్రి వేళల్లో ఇళ్లలోంచి చెత్తను బయట విసిరేస్తుండటంతో ఎక్కడ చూసినా వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి పౌర స్పృహ కొరవడింది. ఇళ్లు శుభ్రంగా ఉంచుకొని వీధులు ఎలా ఉన్నా నాకెందుకులే అన్నట్లు ప్రజలు వ్యవహరిస్తున్నారు. వర్షం వచ్చిందంటే వీధుల్లోని రహదారుల పరిస్థితి చెప్పనక్కర లేదు. చెత్త సేకరణకు రూ.లక్షలు వెచ్చిస్తున్నా ఉపయోగం లేకుండా పోతోంది. వ్యర్థాలు, ఎరువు దిబ్బలను ప్రధాన రహదారి పక్కనే వేస్తుండటంతో అక్కడ నుంచి వెళ్లాలంటే ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పట్టణాల్లోని ఖాళీ జాగాలు సరిపోక, ప్రధాన రహదారులు, చెరువు గట్లనే డంపింగ్ యార్డులుగా వాడుకుంటున్నారు. అధికారులు, సిబ్బంది అలసత్వానికి తోడు, ప్రజల్లోని నిర్లక్ష్యం మార్కాపురాన్ని అధ్వాన పట్టణంగా మారుస్తోంది.



(c) eenadu

చెట్టు.. పుట్ట వీడి.. బడి మెట్లెక్కి!

❖ ఉపాధ్యాయుల చొరవతో చేరిన బాలలు

న్యూస్‌టుడే, సంతనూతలపాడు, ఒంగోలు నగరం :

ఆదరణ లేక చెట్టు.. పుట్ట వెంట తిరిగే నిరుపేద పిల్లలను అక్కడి ఉపాధ్యాయులు బడి బాట పట్టించారు. సంతనూతలపాడు మండలం బొమ్మినేనివారిపాలెం (ఎండ్లూరు) చెరువు కట్ట మీద గుడారం వేసుకొని కొన్నేళ్లుగా గిరిజన కుటుంబాలు నివాసముంటున్నాయి. వారి పిల్లలు చదువులకు దూరంగా ఉంటున్న విషయాన్ని స్థానిక మండల పరిషత్ మోడల్ ప్రాథమికోన్నత పాఠశాల సిబ్బంది గుర్తించారు. దీంతో హెచ్‌ఎంలు శేషిరెడ్డి, పులి శ్రీనివాసరావు నేతృత్వంలో ఉపాధ్యాయులు అక్కడికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆరుగురు చిన్నారులను బడిలో చేర్పించేలా ఒప్పించారు. ఓ ఉపాధ్యాయుడు తన కారులో రోజూ పిల్లలున్న ప్రాంతానికి వెళ్లి వారిని బడికి తీసుకొచ్చి.. మళ్లీ ఇంటి వద్ద విడిచి పెట్టి వస్తున్నారు. భవిష్యత్తులో తామంతా కలిసి ఓ ఆటో ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు నిర్ణయించారు. ప్రభుత్వం ఇచ్చిన యూనిఫాంను వారే దగ్గరుండి కొలతలు తీయించి కుట్టించారు. నోట్ పుస్తకాలు, బ్యాగులు అందజేశారు. ప్రభుత్వ పథకాలన్నీ అందేలా చూస్తామని భరోసా ఇవ్వడంతో పాటు పదో తేదీన జరిగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి రావాలని ఆహ్వానించి సత్కరించేందుకు ఏర్పాట్లు చేశారు.

నిత్యం కారులో పాఠశాలకు తీసుకెళుతున్న ఉపాధ్యాయుడు

ఎడతెరిపి లేని వాన
నిలిపింది తల్లిప్రేమ

జగత్తులో విలువ కట్టలేనిది మాతృ ప్రేమ. మానవుల మాదిరి .. మూగ జీవాలూ తమ పిల్లలను ప్రాణప్రదంగా కాపాడుకుంటాయి. ముసురు ప్రభావంతో చింతల చెంచు గిరిజనగూడెంలో బుధవారం భారీ వర్షం కురిసింది. రెండు కోళ్లు వాన నీటిలో తడుస్తూ.. పిల్లలను రెక్కల మాటున కాపాడుతున్న దృశ్యం మాతృ ప్రేమకు అద్దం పట్టింది. – న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

బొమ్మలులు

కొత్త హంగులతో మార్కాపురం బాలికల వసతిగృహం

త్రిపురాంతకంలో అద్దంలా ఉన్న భవనం

నాడు శిథిలం చిత్రం.. నేడు వసతి భద్రం

పశ్చిమ ప్రాంతంలోని శిథిల వసతిగృహాలన్నీ నేడు అద్దాల్లా దర్శనమిస్తున్నాయి. గతంలో పగిలిన ఫ్లోరింగ్ బండలు.. బీటలు వారిన గోడలు.. కంపుకొట్టే మరుగుదొడ్లతో విద్యార్థుల జీవితం నిత్యం నరకప్రాయంగా ఉండేది. అక్కడి దయనీయ పరిస్థితులను తెలుసుకున్న కూటమి పాలకులు వచ్చీ రావడంతోనే వాటిపై దృష్టి సారించారు. ఒక్కో వసతిగృహానికి రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ నిధులు కేటాయించడంతో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, గిద్దలూరు, వై.పాలెం పరిధిలోని పదహారు వసతి గృహాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చూడచక్కని ఫ్లోరింగ్.. పరిశుభ్రమైన మరుగుదొడ్లు సమకూరడంతో భావి పౌరుల కష్టాలు దూరమయ్యాయి. – న్యూస్‌టుడే, మార్కాపురం

ఎంఈవో-2 వెంకటేశ్వర్లు, సీఆర్పీలతో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకురాలు ఫణికుమారి

పాఠశాలల్లో వసతులపై ఆరా

ముండ్లమూరు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకురాలు వై.ఫణికుమారి సూచించారు. ముండ్లమూరులోని ఎంఆర్సీ, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను బుధవారం మరో పరిశీలకురాలు జి.రమ్యశ్రీతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఎంఈవో, సీఆర్పీలు ఏదో ఓ పాఠశాలను సందర్శించాలని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విధిగా బయో మెట్రిక్ వేయాలన్నారు. విద్యాశాఖ ఉత్తర్వులను తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆదర్శ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో సమావేశమయ్యారు. పాఠశాలల్లో అందిస్తున్న భోజనం ఎలా ఉంది.. వసతులెలా ఉన్నాయి.. విద్యా సామగ్రి పంపిణీపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంఈవో-2 వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు, ఎస్‌వో సునీత, సీఆర్పీలు ఖాశిం, కోటి సాహెబ్, కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను అతిక్రమించకండి

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాలని గౌరవించాలని మార్కాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.బాలాజీ పేర్కొన్నారు. మార్కాపురం సబ్ జైల్లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిమాండ్‌లో ఉన్న ఖైదీలతో మాట్లాడారు. బెయిల్‌కు అవకాశం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని, న్యాయసేవలు అందుతాయని తెలియజేశారు. వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. జైలు ఆవరణలోని పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం సబ్ జైల్లో దస్త్రాలను పరిశీలిస్తున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బాలాజీ

రూ.కోట్ల వ్యయం..మిగిలింది ఓ దుకాణం

యర్రగొండపాలెం: ఈ చిత్రంలో కనిపిస్తోంది యర్రగొండపాలెంలోని రైతు బజార్. గత ప్రభుత్వ హయాంలో అక్షరాలా రూ.1.2 కోట్లతో దాదాపు ఎకరన్నర స్థలంలో నిర్మించి వదిలేశారు. దీనిపై 'ఈనాడు' కథనాలు ప్రచురించడంతో చిన్నపాటి మరమ్మతులు చేయించిన అధికారులు.. గతేడాది డిసెంబరులో అట్టహాసంగా ప్రారంభించి 40 దుకాణాలను కేటాయించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా కూరగాయల దుకాణాలు ఉండడంతో ఇక్కడికి జనాలు రాలేదు. దీంతో రైతు బజార్‌లో ఒక్కో దుకాణం మూతపడుతూ ఒక్క దుకాణమే మిగిలింది.

ఖాళీగా కనిపిస్తున్న రైతు బజార్
నడుస్తుంది ఈ దుకాణమే (అంతర చిత్రం)

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాత సింగరాయకొండ గ్రామ పరిధిలోని ఓ కాలనీలో పది రోజుల క్రితం ఓ బాలిక అదృశ్యంపై స్థానిక పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. కాలనీలో ఓ పేద కుటుంబం నివాసముంటోంది. వారికి మతిస్థిమితం లేని ఓ 13 ఏళ్ల బాలిక ఉంది. ఆమె గత నెల 29న ఇంట్లో ఎవరూ లేని సమయంలో అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

సీఎం దృష్టికి నగర సమస్యలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం... ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని నివాసంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కలిసి విన్నవించారు. పోతురాజు కాలువ ఆధునికీకరణ, భూగర్భ మురుగు పారుదల వ్యవస్థ, పాత మార్కెట్ - కేశవరాజుకుంట, కమ్మపాలెం రహదారుల నిర్మాణం తదితర అంశాలను తెలియజేశారు. 'సూపర్‌సిక్స్'లో భాగంగా ప్రజల నుంచి వస్తున్న పింఛన్లు, రేషన్‌కార్డులు, టిడ్కో గృహాల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.


ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరాలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం కీలకం

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం కీలకమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి అన్నారు. ఈ విధానాన్ని కక్షిదారుల మధ్య సమస్యల పరిష్కారానికి న్యాయ వ్యవస్థలో మంచి ప్రత్యామ్నాయ వేదికగా చూడవచ్చన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచన మేరకు బుధవారం ఒంగోలులోని జిల్లా న్యాయస్థానాల ప్రాంగణంలో మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన న్యాయవాదులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన వారు వివాదాల పరిష్కారంలో సమర్థంగా వ్యవహరించాలన్నారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు వివిధ మార్గాల్లో మధ్యవర్తిత్వంపై ప్రచార కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వయ కర్త తమిళనాడు న్యాయవాది ఎస్.అరుణాచలంను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు టి.రాజ్యలక్ష్మి, పి.లలిత, టి. రాజా వెంకటాద్రి, ఎ.పూర్ణిమ, జి.దీనా, కె.శైలజ, ఎస్. హేమలత, సీహెచ్.వి.రామకృష్ణ, షేక్ ఇబ్రహీం షరీఫ్, పి.భానుసాయి, వై. షాలినీరెడ్డి, ఎస్.కె.రోషన్, ఎస్. కోమలవల్లి, వి. వెంకటేశ్వరరావు, వి.నవ్యశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.భాస్కరరావు న్యాయవాదులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి ఎ.భారతి

అర్హులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం

పొదిలి, న్యూస్‌టుడే: వక్ఫ్‌బోర్డు స్థలాల్లో ఆక్రమణలను కోర్టు ఉత్తర్వుల మేరకు అధికారులు తొలగించారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం బాప్టిస్టుపాలెంలో, ప్రధాన రహదారిపై ఉన్న వక్ఫ్‌బోర్డు స్థలాలను ఆయన పరిశీలించారు. నోటీసులు అందజేసిన వారి గృహాలను చూశారు. గత కొంతకాలంగా ఇక్కడే నివాసాలు ఏర్పరచుకుని ఉంటున్నామని, తమకు న్యాయంచేయాలని ఆక్రమణదారులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎండోమెంట్ భూమిలో అనధికారిక నిర్మాణాలు చేయడం తగదని, మీకు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అర్హులైన వారందరికి వేరే చోట ఇళ్లస్థలాలు ఇప్పిస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఆయన వెంట తహసీల్దార్ క్రిష్ణారెడ్డి, కమిషనరు నారాయణరెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వేమన తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించుకుంటున్న ఆక్రమణదారులు

అనధికార మద్యం విక్రయాలపై నిఘా

ఒంగోలు నేరవిభాగం: మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీకే విక్రయాలు జరిగేలా చూడాలని, సమయపాలన పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె. హేమంత్ నాగరాజు సూచించారు. ఒంగోలులోని డీసీ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ, ఎస్సైలతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం దుకాణాల నిర్వహణ లైసెన్సు ఫీజు సకాలంలో ప్రభుత్వానికి చెల్లించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనన్నారు. సారాతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం రవాణా, విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. గంజాయితో పాటు అనధికార మద్యం విక్రయాలు జరగకుండా పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేయాలని, లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఆయేషా బేగం, ఏఈఎస్‌లు వెంకట్, జనార్దనరావులతో పాటు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కొలతలు తీసిన తరువాత అర్జీదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసరావు

రాళ్లవాగు భూములకు కొలతలు

యర్రగొండపాలెం పట్టణం: పట్టణంలోని ప్రభుత్వ పార్కు పక్కన రాళ్లవాగుకు సంబంధించి సర్వే నంబర్ 28లో జిల్లా కేంద్రం నుంచి వచ్చిన డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసరావు బుధవారం కొలతలు వేశారు. తాము సాగు చేసుకుని జీవనం సాగించే ఈ వాగు భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అప్పటి వైకాపా మాజీ మంత్రి ఆక్రమించారని పలు మార్లు మీ కోసం కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సాలమ్మ అనే వారు జిల్లా కలెక్టర్‌కు అర్జీలు అందజేసి ఫిర్యాదు చేశారు. దీంతో రెండో సారి దీనిపై కలెక్టర్ ఆదేశాలతో శ్రీనివాసరావు కొలతలు వేశారు. గత రెండు నెలల క్రితం కలెక్టర్ ఆదేశాలతో మొదటి సారి వెలిగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ వెంకటరామిరెడ్డి విచారణ అధికారిగా, హుడా అధికారులు వై.పాలెం వచ్చి పరిశీలించి కొలతలు వేశారు. అక్కడి వెంచర్లకు పర్మిషన్ లేదని ఉదయం బోర్డు పెట్టి సాయంత్రానికి తీసేయించారు. దీంతో ఫిర్యాదు దారులు మళ్లీ ఒంగోలు వెళ్లి మీ కోసంలో కలెక్టర్‌కు అర్జీలిచ్చారు. దీంతో బుధవారం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొలతలు తీశారు. నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు. గతంలో కొలతలు తీసినా అధికారులు రిపోర్టు అందజేయలేదని శ్రీనివాసరావు ఫిర్యాదుదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల సర్వేయర్ సిలార్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 110, రిటైల్ లైవ్ - 132, చికెన్ విత్ స్కిన్ - 191, చికెన్ స్కిన్‌లెస్- 218

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు
CO- SAM (స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్)
(9-35, కావూరి టవర్స్, కామయ్యతోపు, కానూరు, విజయవాడ-520007)
ఫోన్: 0866-2428160, ఇ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible]

ఇ-వేలం తేదీ, సమయం: 12-08-2025
ఉ గం. 11.00 నుండి సా గం. 4.00 వరకు

ఆస్తి ధరావత్తు చెల్లించుటకు ఆఖరి తేదీ: 12.08.2025, సాయంత్రం 4 గంట లోపు

బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 11.00 లక్షలు ధరావత్తు : రూ. 1.10 లక్షలు

[illegible]

ప్రదేశం: విజయవాడ, తేదీ: 07-07-2025 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

కురిచేడు, న్యూస్‌టుడే: పంటకుంటలో పడి ఓ కూలీ మృతిచెందిన సంఘటన కురిచేడు మండలంలోని అలవలపాడులో బుధవారం చోటుచేసుకుంది. ఏఎస్సై కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. అలవలపాడు గ్రామానికి చెందిన కొరివి రోశయ్య (30) అదే గ్రామానికి చెందిన రావి పెద్దకోటయ్య పొలం వద్ద పనులు చేసేందుకు వెళ్లారు. అప్పుడే ఉద్యాన శాఖాధికారిణి బి.ధనలక్ష్మి పంటకుంట పరిశీలించేందుకు పెద్దకోటయ్య పొలం వద్దకు వచ్చారు. అదే సమయంలో కుంట గట్టున ఉన్న కొరివి రోశయ్య ప్రమాదవశాత్తూ జారి అందులో పడిపోయారు. కుంట పదిహేను అడుగుల లోతులో ఉండటం.. రోశయ్యకు ఈత రాకపోవడంతో అతను ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ఏఎస్సై కె.శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి వచ్చి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, వివరాలు నమోదు చేసుకున్నారు. భార్య గంగాభవానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై చెప్పారు.

కుంట వద్ద గుమికూడిన గ్రామస్థులు

విద్యుదాఘాతంతో..

పుల్లలచెరువు,: విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండారెడ్డి కొస్టాలులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పుల్లలచెరువు మండలం కొండారెడ్డి కొస్టాలుకు చెందిన మునగాల శేషిరెడ్డి (65) చౌట పాచర్ల గ్రామ సమీపంలోని తన పొలం వద్దకు బుధవారం వెళ్లారు. అక్కడి పరివర్తకం వద్ద తీగలు తగిలిస్తుండగా విద్యుత్తు షాక్‌కు గురై కుప్పకూలిపోయారు. ఆయన పొలంలో పనిచేసే సురేష్ వెంటనే వెళ్లి పరిశీలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయారు. భార్య మునగాల సీతారామమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి..

ముండ్లమూరు: ఉపాధి హామీ పనులకు వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తూ గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు.. వేముల గ్రామానికి చెందిన గుజ్జుల శైలజ(46) మంగళవారం ఉపాధి పనులకు వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నారు. మార్గమధ్యలో వాహనం అదుపుతప్పడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. ఈ సంఘటనపై బుధవారం మృతురాలి బంధువులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పవన్‌కుమార్ తెలిపారు

మనో వేదనతో వివాహిత ఆత్మహత్య

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఓ వివాహిత మృతి చెందిన సంఘటన ముండ్లమూరు మండలం తూర్పుకంభంపాడులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తాళ్లూరి లక్ష్మి అలియాస్ నాసరమ్మ (42) సోదరుడు చిన్న నాసరయ్య రెండు వారాల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. మంగళవారం నరసరావుపేట మండలం రావిపాడులో ఆయన దశదిన కర్మకు వెళ్లి వచ్చి వచ్చాక తీవ్ర మనో వేదనకు లోనయ్యారు. బుధవారం మధ్యాహ్న సమయంలో భర్త నిద్రిస్తున్న సమయంలో ఆమె ఇంటి దూలానికి చీరతో ఉరి వేసుకున్నారు. గమనించిన భర్త గట్టిగా కేకలు వేయగా, చుట్టుపక్కల వారు వచ్చారు. వెంటనే ఆమెను అద్దంకి ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు ఏఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదు చేశారు.

ఎక్కడున్నావు కన్నా..!

బిడ్డ ఆచూకీ తెలియక తల్లి కన్నీరుమున్నీరు!

కంభం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రం నుంచి వస్తూ అదృశ్యమైన పసివాడి ఆచూకీ లభించకపోవడంతో బాధిత కుటుంబం తల్లడిల్లుతోంది. చిన్నారి కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తూ మాతృమూర్తి కన్నీరుమున్నీరవుతోంది. శ్రీను, సురేఖల రెండున్నరేళ్ల కుమారుడు లక్షిత్ మంగళవారం లింగోజిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం నుంచి వస్తూ కన్పించకుండాపోయాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు తీవ్రతరం చేసినా ఎలాంటి పురోగతి కన్పించలేదు. బుధవారం పదిమంది పోలీసులు అయిదు బృందాలుగా విడిపోయి లింగోజీపల్లితో పాటు ఎల్.కోట, సూరేపల్లి, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, గిద్దలూరు, బేస్తవారపేట తదితర ప్రాంతాల్లో వెతికారు. బాబు ఫొటోలు, వివరాలతో కూడిన కరపత్రాలను బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, రద్దీ ప్రదేశాల్లో అంటించారు. బంధువులు, గ్రామస్థులను సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు విచారించారు. గ్రామ సమీపంలోని నల్లవాగు వద్ద లక్షిత్ చెప్పులు కనిపించడంతో ఎవరైనా అపహరించారా అన్న కోణంలోనూ ఆరా తీస్తున్నారు. ఆ ప్రాంతంలో జాగిలంతో వెతికించగా.. అది పలు ప్రాంతాల్లో తిరిగి కంభం- తర్లుపాడు ప్రధాన రహదారిపై ఉన్న సూరేపల్లి వద్ద వచ్చి ఆగింది. డ్రోన్ సాయంతో అన్వేషించినా బాలుడి వివరాలేమీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు.

సూరేపల్లిలో పోలీసుల గాలింపు. చిత్రంలో గ్రామస్థులు

EENADU Classifieds

BUSINESS SERVICES

[illegible]

FINANCIAL SERVICES

[illegible]

FACULTY/ TEACHERS

[illegible]

PEOPLE CARE

OLD AGE HOME

[illegible]

JOBS

[illegible]

గమనిక

[illegible]

కనిగిరి
•కనిగిరి •దర్శి •కొండపి

ఘనంగా సాయిబాబా పూర్ణాహుతి

కనిగిరి, వెలిగండ్ల, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలోని సాయిబాబా దేవస్థానంలో, వెలిగండ్ల మండలంలోని మొగళ్లూరులో బుధవారం రాత్రి గురుపౌర్ణమి సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.

బాబా సేవలో భక్తులు

పీటీఎంకు రూ.200 నగదు వసూలు

తాళ్లూరు: విద్యార్థుల తల్లిదండ్రులు-ఉపాధ్యాయులసమావేశాన్ని (పీటీఎం) గురువారం నిర్వహించేందుకు ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుండగా తాళ్లూరు మండలం బొద్దికూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు విద్యార్థుల నుంచి రూ200 చొప్పున వసూలు చేశారు. ఈ విషయమై హెచ్ఎంసుబ్బారావును సంప్రదించగా కొందరు పిల్లలవద్ద రూ.200లు వంతున వసూలు చేసింది వాస్తవమేనన్నారు. ఈ విషయమై ఎంఈఓ సుబ్బయ్యను వివరణ కోరగా తమదృష్టికి వచ్చిందన్నారు.

ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వహించాలి

వెలిగండ్ల: ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇమ్మడి చెరువు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9 మంది ఉద్యోగులకు ఇద్దరు మాత్రమే ఉన్నారు. హాజరు రిజిస్టర్ చూడగా 7 మంది సంతకాలు చేయకుండా ఖాళీగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

కనిగిరి: కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పి.కృష్ణ మోహన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతి సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు.

పోటీతత్వంతోనే రాణింపు

తాళ్లూరు:విద్యార్థులందరూ పట్టుదలతో బాగా చదవాలని, విద్యాపరంగా పోటీతత్వాన్ని అలవర్చుకుంటే మంచి ఫలితాలు సాధించగలుగుతారని ఎస్సై ఎస్.మల్లికార్జునరావు అన్నారు. శివరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాల్లో బుధవారం బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి తల్లిదండ్రులను సంప్రదించాలన్నారు.

విజిలెన్స్ తనిఖీలు

కనిగిరి:మండలంలోని గ్రామాల్లో బుధవారం విద్యుత్ శాఖ,విజిలెన్స్, ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.అదనపు లోడు వాడుతున్న వినియోగదారులపైన, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నవారిపైన, ఇతర కేటగిరీలలో విద్యుత్ వాడుతున్న వారికి రూ.3.58 లక్షలు అపరాధ రుసుం విధించారు.

ఆడుదాం.. పాడుదాం..

❑ నేటి మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి పాఠశాలలు ముస్తాబు

చింతలపాలెంలో నృత్య సాధనలో బాలికలు

న్యూస్‌టుడే, తాళ్లూరు, న్యూస్‌టుడే:

రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి విద్యారంగంలో సమూల మార్పులు చేస్తామని, విద్యాభివృద్ధికి బాటలు వేస్తామని హామీలు ఇచ్చింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అధ్వానంగా తయారైన విద్యావ్యవస్థలో ఊహించిన విధంగానే కొంతమేరకు ప్రస్తుత విద్యా సంవత్సరంనుంచి మార్పులు తీసుకు వచ్చారు. ఈ కోవలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈనెల 10వ తేదీన భారీ ఎత్తున 'మెగా పేరెంట్స్, టీచర్స్ డే' నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. మొక్కుబడిగా కాకుండా పండుగలా ప్రత్యేకత సంతరించుకునేలా నిర్వహించాలని రాష్ట్ర, జిల్లాస్థాయి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా దర్శి నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో వేడుకలా జరిపేందుకు ఆయా మండలాల ఎంఈఓలు తగురీతిలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

తల్లిదండ్రులకు విడివిడిగా ఆటల పోటీలు

ఈ సందర్భం పురస్కరించుకుని తల్లిదండ్రులకు విడివిడిగానే వివిధ రకాల ఆటల పోటీలు ఏర్పాటు చేసి విజేతలను నిర్ణయించి బహుమతులు అందజేయనున్నారు. విద్యార్థులకు కూడా పలు రకాల పోటీలు జరపనున్నారు. ఈసందర్భంగా రకరకాల రుచికరమైన ఆహార పదార్థాలతో భోజన సదుపాయాలు కూడా కల్పించాలని నిర్ణయించారు.

మండలం	ప్రభుత్వ బడులు	ప్రైవేటు బడులు	కళాశాలలు	మొత్తం
తాళ్లూరు	47	15	ఒకటి	63
దర్శి	85	31	ఆరు	122
ముండ్లమూరు	68	03	జీరో	71
దొనకొండ	70	05	ఒకటి	76
కురిచేడు	60	06	జీరో	66

వ్యక్తిగత ఆహ్వానాలు, స్వాగత తోరణాలు

దర్శి, న్యూస్‌టుడే: మెగా పీటీఎంకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు స్వాగతం చెప్పేందుకు ఏర్పాట్లు చేయటంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలకు, ఇతర ముఖ్యులకు ఉపాధ్యాయ బృందం సభ్యులు వ్యక్తిగతంగా ఆహ్వానాలు అందజేశారు.

దర్శిలో తల్లికి ఆహ్వానపత్రిక అందిస్తున్న ఉపాధ్యాయులు

లేబర్ కోడ్‌లు వద్దే వద్దు

☛ వాడవాడలా కార్మిక, ఉద్యోగ సంఘాల నిరసనలు

న్యూస్‌టుడే, కనిగిరి, పీసీపల్లి, దర్శి, తాళ్లూరు: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కనిగిరి పట్టణంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసి కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సయ్యద్ యాసిన్, సీఐటీయూ జిల్లా నాయకులు పిసి కేశవరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు.

మర్రిపూడి: బస్టాండ్ కూడలిలో మానవహారం. పాల్గొన్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, ఆశాలు

కనిగిరి: ర్యాలీలో పాల్గొన్న ఏఐటీయూసీ, సీఐటీయూ, అనుబంధ సంఘాల నాయకులు

● పీసీపల్లిలో బ్యాంకు కూడలిలో కార్మికులు ధర్నా నిర్వహించారు.

● తాళ్లూరు: జిల్లా సీఐటీయూ ప్రధాన నాయకులు బోడపాటి హనుమంతరావు మాట్లాడారు.

● దర్శి: వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు.

● హనుమంతునిపాడు: మండల కేంద్రంలో కార్మికులుర్యాలీ నిర్వహించారు.

కౌలుదారులు సీసీఆర్సీ కార్డులు తీసుకోవాలి

దర్శి: కౌలుకు పంటలు సాగు చేస్తున్న రైతులు ప్రభుత్వ పథకాలు, బీమా లబ్ధి పొందాలంటే కచ్చితంగా సీసీఆర్సీ కార్డులు పొందాలని ఏడీఏ బాలాజీనాయక్ అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పోతకమూరు, తూర్పువీరాయపాలెం గ్రామాల్లో రైతుల సాగు చేస్తున్న పొలాలను సందర్శించి, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఏవో రాధ, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పంటల బీమాతో రైతులకు ప్రయోజనం

పీసీపల్లి: ఖరీఫ్‌లో పంటలను బీమా చేసుకోవడం వల్ల ప్రకృతి విపత్తుల వల్ల ఏర్పడే నష్ట సమయాల్లో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వ్యవసాయ అధికారి రంగకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పీసీపల్లి, పెదవరిమడుగు, వెంగళాయపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితా వివరాలను రైతు సేవాకేంద్రాలు అందుబాటులో ఉంచామని తెలిపారు.

● ముండ్లమూరు: రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని ఏవో తిరుమలరావు అన్నారు. మండంలోని పోలవరం, ముండ్లమూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోందిలో మాట్లాడారు.

రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ బాలాజీనాయక్, ఏవో రాధ

రామయ్య చిత్రపటం వద్ద ఏపీ మారీటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఇతర నాయకులు

కామని రామయ్యకు నివాళి

టంగుటూరు, న్యూస్‌టుడే: ప్రగతి టుబాకో వ్యవస్థాపకులు, తెదేపా సీనియర్ నాయకులు దివంగత కామని రామయ్య కుటుంబ సభ్యులకు ప్రముఖులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. టంగుటూరులో బుధవారం కామని రామయ్య దశదిన కర్మను కుమారులు, మండల తెదేపా అధ్యక్షులు కామని విజయ్‌కుమార్, బాలమురళీ మోహన్ కృష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మారీటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు ఇతర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు, బెల్లం జయంత్‌బాబు, చదలవాడ చంద్రశేఖర్, పోతుల నరసింహారావు, మక్కెన వెంకట్రావు, కామని నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: టంగుటూరు పొదిలి ప్రధాన రహదారిలో తాగునీటి పైపు లైన్ లీకుకు గురి కావటంతో నీరు వృథాగా పోతోంది.
– నరసారెడ్డి, స్థానికుడు

✓: పరిశీలించి గుత్తేదారునితో మాట్లాడి వెంటనే మరమ్మతు చేయిస్తాం. – జైపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ.

?: మండలంలోని కమ్మవారిపల్లిలో ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. మురుగు కాలువలు లేక ఇళ్లలోని నీరు కూడా రహదారిపైకి చేరి దుర్వాసన వస్తోంది. రహదారి పక్కన కాలువల నిర్మాణం చేపట్టగలరు. – రంగారావు, సుబ్బయ్య, స్థానికులు.

✓: ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభించి నీరు నిలవకుండా చేస్తాం.
– రాంప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో, పీసీపల్లి మండలం.

పీసీపల్లి, మర్రిపూడి, న్యూస్‌టుడే:

ప్రభుత్వ పథకాలపై తెదేపా ప్రచారం

హాజీపురంలో తెదేపా నాయకులు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని హాజీపురం, మిట్టపాలెం గ్రామాల్లో బుధవారం తెదేపా నాయకులు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షులు ఎస్.తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో స్థానికంగా ప్రజల సమస్యలు తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, తాతపూడి బుజ్జి, చీకటి వెంకట సుబ్బయ్య, శేషయ్య, సుబ్బయ్య తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

● ముండ్లమూరు: పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా మండలపార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీలో సుపరిపాలనలో మాట్లాడారు.

● పామూరు, సి.ఎస్.పురం: తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పామూరు మండల తెదేపా అధ్యక్షుడు పి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నుచ్చుపొద, పామూరు, సి.ఎస్.పురం గ్రామాల్లో సుపరిపాలనలో మాట్లాడారు.

● కొండపి గ్రామీణం: కూటమి పాలనతోనే రాష్ట్రాభివృద్ధి పరుగులు తీస్తుందని రాష్ట్ర మారీటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. మండలంలోని గుర్రపడియ గ్రామంలో బుధవారం గ్రామ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

కస్తూర్బాలో వసతుల కల్పనకు కృషి

పామూరు, న్యూస్‌టుడే: పామూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి సీఐ ఎం.భీమానాయక్ బుధవారం నాలుగు ఫ్యాన్లను ప్రధానాచార్యులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యాలయంలో వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని చెప్పారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. సీఐకి కేజీబీవీ ప్రధానాచార్యులు కె.సజన, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

జనసేనలోకి దేవకి వెంకటేశ్వర్లు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి వైకాపా నాయకులు, ఆర్య వైశ్య అన్నదాన సత్ర సముదాయ జాతీయ ఛైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో బుధవారం రాత్రి అమరావతిలో జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీలో చేశారు.

పీఎంశ్రీతో పాఠశాలల అభివృద్ధి

కనిగిరి: పీఎంశ్రీ పథకంలో భాగంగా రాష్ట్రంలోని 855 పాఠశాలలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతున్నట్లు రాష్ట్ర సీమాట్ డైరక్టర్ వీఎన్ మస్తానయ్య తెలిపారు. బుధవారం కనిగిరి ప్రభుత్వం ఉన్నత పాఠశాలను వారు సందర్శించి మాట్లాడారు. పాఠశాలల నిర్వహణలో అజాగ్రత్త పనికిరాదన్నారు.

తల్లికి వందనం ద్వారా రూ.4.18 కోట్ల లబ్ధి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: తల్లికి వందనం ద్వారా మండలంలోని 3,216 మంది లబ్ధిదారులకు రూ.4.18 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు ఎంఈవో రాజాల కొండారెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, వడ్డెపాలెం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించి మెగా తల్లిదండ్రుల సమావేశ ఏర్పాట్లను సమీక్షించారు. ప్రభుత్వం నేరుగా డీబీటీ విధానం ద్వారా తల్లుల ఖాతాలకు నిధులు జమ చేసిందని, ఇంకా ఎవరికైనా జమకాకున్నా, కొత్తగా ఒకటో తరగతిలో చేరిన వారికి కూడా గురువారం జమ చేస్తున్నారని పేర్కొన్నారు. మెగా పేటీఎం నాడు మండలంలో 2,411 మొక్కలు విద్యార్థులతో నాటిస్తున్నామని, వారిని గ్రీన్ అంబాసిడర్లుగా గుర్తించి గ్రీన్ పాస్‌పోర్టులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం, సీఆర్పీ వి.సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అటవీ శాఖకు భూములు ఇచ్చేందుకు ప్రతిపాదనలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలోని ఆనికాలపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని 4.46 ఎకరాల పశువుల బీడు భూమిని అటవీ శాఖకు ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. బుధవారం రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా ఆనికాలపల్లిలోని బీడు భూములను, వాటి హద్దులను పరిశీలించి మాట్లాడారు.

పంచాయతీల అభివృద్ధికి చొరవ చూపండి

సి.ఎస్.పురం: పంచాయతీల అభివృద్ధికి అందరు చొరవ చూపాలని కనిగిరి డీఎల్‌డీవో కె.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులకు పంచాయతీ పురోగతి ఇండెక్స్‌పై ఆయన శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. పంచాయతీల ప్రగతితోనే దేశ పురోగతి సాధ్యమన్నారు.

విద్యా సంస్థల చెంత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

పీసీపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల దగ్గర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై కోటయ్య అన్నారు. బుధవారం మండలంలోని మురుగమ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో విద్యార్థులు, మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తొలుత గ్రామంలోని పాఠశాలకు దగ్గర ఉన్న దుకాణాలను తనిఖీ చేశారు. పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరించారు.

మురుగమ్మిలో పాఠశాలకు దగ్గర ఉన్న దుకాణంలో తనిఖీ చేస్తున్న ఎస్సై కోటయ్య

పాఠశాలకు కుర్చీలు అందజేత

తాళ్లూరు: తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం ప్రాథమిక పాఠశాలకు (ఏఏ) బుధవారం ఓదాత 30 కుర్చీలు అందజేసి ఔదార్యం చాటుకున్నారు. ఒంగోలుకు చెందిన దేవవరపు కొండగురవయ్య రూ.12,000కు పైగా సొంత నగదు వెచ్చించి తెప్పించిన కుర్చీలను ప్రధానోపాధ్యాయుడు పోలంరెడ్డి సుబ్బారెడ్డికి అందజేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మార్టూరు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందాడు. ప్రకాశం జిల్లా, వెలిగండ్ల మండలం, తిరుమలరెడ్డి పల్లెకు చెందిన ఎం.వెంకటేశ్వరరెడ్డి (68) బాపట్ల జిల్లా బల్లికురవ ప్రాంతంలోని గ్రానైట్ పరిశ్రమలో పనిచేసే చిన్న కుమారుడి వద్దకు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో 7న కుమారుడితో కలసి నాగరాజుపల్లి నుంచి మార్టూరు వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో వెంకటేశ్వరరెడ్డికి తీవ్రగాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. అక్కడ అదే రోజు రాత్రి మృతి చెందినట్లు మార్టూరు పోలీసులు తెలిపారు.

కిటికీలకు చెదలు.. దెబ్బతిన్న కుర్చీలు

● ఏళ్లుగా నిరుపయోగంగా పంచాయతీ అతిథి గృహం

న్యూస్‌టుడే, సి.ఎస్.పురం, పామూరు:

సి.ఎస్.పురం ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలోని పంచాయతీరాజ్ అతిథి గృహం పర్యవేక్షణ లేక నిరుపయోగంగా మారింది. సుమారు 26 ఏళ్ల క్రితం ఈ అతిథి గృహాన్ని నిర్మించారు. ఈ ప్రాంగణంలో వివిధ సదుపాయాలతో రెండు సూట్లు, డైనింగ్ గది, స్నానపు గదులు వంటి వాటిని చక్కగా నిర్మించారు. వీటితో పాటు విలువైన డైనింగ్ టేబుళ్లు, కుర్చీలు, టీపాయి, మంచాలు, పరుపులను ఏర్పాటుచేశారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఇక్కడ సమావేశాలు నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అవసరమైన సందర్భంలో ఈ అతిథి గృహంలో ఉండేవారు.

నిర్లక్ష్యానికి నిలువుటద్దం..

గతంలో రద్దీగా ఉన్న ఈ అతిథి గృహం పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైంది. బోరు మరమ్మతులకు గురై పనిచేయకపోవడం తర్వాత విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఈ భవనంలో కార్యకలాపాలు నిర్వహించడం మానేశారు. దీంతో నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. తలుపులు, కిటికీలకు చెదలుపట్టి దెబ్బ తింటున్నాయి. శుభ్రం చేయకపోవడంతో పరుపులు, ఇతరాలు పూర్తిగా దుమ్ముపట్టిపోయాయి. డైనింగ్ టేబుల్స్ పై వుడ్ లేచిపోతోంది.

అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారి..

పట్టించుకునే వారు లేక ఈ అతిథి గృహం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. నిత్యం మద్యం సీసాలు కనిపిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. అతిథి గృహానికి కుడివైపున ఉన్న ప్రహరీ కూలిపోయింది. దీంతో రాత్రివేళ ఆకతాయిలు, మందుబాబులు యథేచ్ఛగా దీన్లోకి చొరబడుతూ అధ్వానం చేస్తున్నారు.

దుమ్ముపట్టి అధ్వానంగా కుర్చీలు, టేబుళ్లు

నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతాం

పంచాయతీరాజ్ అతిథి గృహం మరమ్మతులు చేయించేందుకు అంచనాలు తయారుచేసి నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపుతాం. నిధులు కేటాయిస్తే తలుపులు, కిటికీలు కొత్తవి ఏర్పాటు చేస్తాం. రంగులు వేయిస్తాం. విద్యుత్తు పనులు, కూలిపోయిన ప్రహరీ స్థానంలో కొత్తగా ప్రహరీ నిర్మాణం వంటివి చేపట్టి ఆధునికంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.– బి.బ్రహ్మయ్య, పంచాయతీరాజ్ ఏఈఈ, సి.ఎస్.పురం





ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

ఊరూరా పశుగ్రాస క్షేత్రాలపై అవగాహన

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14 వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో సంబంధిత అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బి.రవి పేర్కొన్నారు. జిల్లాలోని పశు వైద్యాధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది 1200 ఎకరాల్లో పశుగ్రాసం పెంపకాన్ని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. 75 శాతం రాయితీపై 224 టన్నుల విత్తనాలు కేటాయించినట్లు వివరించారు. 50 శాతం రాయితీపై పశు దాణా అందిస్తున్నట్లు చెప్పారు. డీడీలు జగత్ శ్రీనివాస్, కె.రామయ్య పాల్గొన్నారు.

రాయితీల సద్వినియోగంతో ప్రయోజనం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారి డి.సంధ్య పేర్కొన్నారు. ఉప్పుగుండూరులో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడారు. బిందు సేద్యానికి లభిస్తున్న ప్రోత్సాహాన్ని వివరించారు. ఏవో వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు. మద్దిపాడు: ఏడుగుండ్లపాడు, లింగంగుంట గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఏవో స్వర్ణలత మాట్లాడారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా సజ్జ, జొన్న, మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించారు. సర్పంచులు తూమాటి జనార్దన్, దాసరి శిల్ప సౌందర్య చేతులమీదుగా కౌలు కార్డులు పంపిణీ చేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం: నిర్వహణ పనుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని 60 అడుగుల రోడ్డు, చంద్రయ్య నగర్ తదితర ప్రాంతాలకు... గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

సందర్శించారు.. స్పందించారు

❖ 25వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్‌తో ఉదయం నడక

❖ 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహణ

న్యూస్‌టుడే - ఒంగోలు అంజయ్యరోడ్డు

ఈనాడు మీ తోడు

ఒంగోలు నగరం 25వ డివిజన్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి)తో బుధవారం నిర్వహించిన ఉదయం నడక ఉత్సాహంగా సాగింది. బాలాజీరావు పేట, గాంధీరోడ్డు, గంటాపాలెం పోలేరమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉదయం 7.30 నుంచి 9.30 గంటల వరకు పర్యటించారు. స్థానికులు పలు సమస్యలు తెలియజేయగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి హామీ ఇచ్చారు. పెద్ద అంశాలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. మున్సిపల్ ఏఈ చాణక్య, సచివాలయ వార్డు అడ్మిన్ పి.సంధ్యాజ్యోత్స్న; సంక్షేమ, ఎమినిటీ, శానిటేషన్, ఎనర్జీ, ఆరోగ్య, మహిళా రక్షణ కార్యదర్శులు జి.మహేంద్ర, ఎస్.వినీల, జె.చిన్న కాశయ్య, జి.వెంకట్రావు, డి.పద్మావతి, ఎస్.రాజేశ్వరితో పాటు...

స్థానికుల చెబుతున్న సమస్య వింటున్న డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది

తెదేపా డివిజన్ అధ్యక్షుడు పులివర్తి అజయ్, సురేష్, వినోద్, భాస్కరరావు, రఘురామయ్య పాల్గొన్నారు.

❖ బాలాజీరావు పేటలో ప్రధాన కాలువ సరిగా లేక వర్షాల సమయంలో రోడ్డు కాలువలా మారుతోందని స్థానికుడు వినోద్ తెలియజేశారు. రూ. కోటితో కాలువ అభివృద్ధికి ఇప్పటికే ప్రతిపాదించామని... అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

వచ్చిన సమస్యలివి...

❖ బాలాజీరావు పేట ఒకటో వీధి చివరలో విద్యుత్తు స్తంభం లేక దూరంగా ఉన్న స్తంభం నుంచి కనెక్షన్ తీసుకోవాల్సి వస్తోందని స్థానికుడు తేజ తెలియజేయడంతో.. మూడు రోజుల్లో స్తంభం ఏర్పాటుకు హామీ ఇచ్చారు.

❖ గంటాపాలెం పోలేరమ్మ ఆలయ సమీప కల్వర్టు వద్ద వ్యర్థాలు పేరుకుపోయిన విషయాన్ని అక్కడి మహిళ లక్ష్మి తెలియజేశారు.

❖ జెండా చెట్టు వద్ద ప్రధాన కాలువపై మూత లేక వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారని స్థానికుడు శ్రీనివాస్ చెప్పారు.

❖ జమీందార్ వీధిలో నలకలతో కూడిన కలుషిత నీరు సరఫరా అవుతోందని స్థానిక మహిళ జరీనా తెలిపారు.

❖ గాంధీరోడ్డులోని బంగారు దుకాణాల వద్ద మ్యాన్‌హోల్ మూత సరిగా లేక ప్రమాదాలకు ఆస్కారమేర్పడుతోందని కొందరు వాహనదారులు చెప్పారు.

❖ కుసుమ హరినాథ్ మందిరం వీధిలో కుళాయి నీరు సన్నగిల్లి వస్తోందని రమణ, ధనలక్ష్మి తెలిపారు.

❖ గాంధీరోడ్డులో ఏళ్ల క్రితం వేసిన పైప్‌లైన్లు కావడంతో నీటి సరఫరా సమయంలో సమస్యలు తలెత్తుతున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు.

❖ బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల పాఠశాల భవనం పూర్తికాని విషయం ఉపాధ్యాయులు తెలియజేశారు.

❖ జమీందార్ వీధిలోని పాఠశాలలో నాడు - నేడు పనులు పూర్తికాక అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకున్నాయని స్థానికులు గఫూర్, శంకర్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **కొత్తపట్నం:** రంగాయపాలెంలో పగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి.
– సుధాకర్, స్థానికుడు

✓: ఈదురు గాలులతో సాంకేతిక సమస్య తలెత్తింది. విద్యుత్తు సిబ్బందికి తెలియజేశాం. త్వరలోనే పరిష్కరిస్తాం.
– అల్లయ్య, పంచాయతీ కార్యదర్శి

?: **చీమకుర్తి:** ప్రధాన రహదారిలో శివాలయం సమీపంలోని దీపం గత కొన్నాళ్లుగా వెలగడం లేదు.
– జి.శ్రీనివాసరావు, చీమకుర్తి

✓: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.
– వై.రామకృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్

?: ఒంగోలు గ్రామీణం: యరజర్ల అంగన్‌వాడీ కేంద్రం సమీపంలోని బోరు మరమ్మతులకు గురైంది. వాడుక నీటికి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.
– కె.ఆంజనేయులు, గ్రామస్థుడు

✓: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.
– రాజశేఖర్, ఎంపీడీవో

కుక్కల సమస్యకు పరిష్కారం

స్పందనకు వందనం

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ఒంగోలు నగరం పవర్ ఆఫీసు ఎన్జీవో కాలనీలో కుక్కల సమస్య తీవ్రంగా ఉన్న విషయం... ఈ నెల 4న 'ఈనాడు - మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. ఆ ప్రాంతంలోని కుక్కలను పట్టించి సంతాన నిరోధక శస్త్రచికిత్సల కోసం తరలించారు.

అన్నదాతల సమస్యలపై చర్చ

ఒంగోలు నగరం: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బుధవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కె.సీతారామయ్యను కలిశారు. సార్వత్రిక సమ్మె నేపథ్యంలో ఒంగోలు వచ్చిన రామకృష్ణ వెంకటరమణ ఆసుపత్రి వద్ద బ్యాంకు ఛైర్మన్‌ను కలిశారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, ఇతర అంశాలపై మాట్లాడారు. సిబ్బంది, కార్మికులను సమన్వయం చేస్తూ బ్యాంకును అభివృద్ధి బాటలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణను డాక్టర్ సీతారామయ్య సత్కరించారు.

పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ సీతారామయ్యతో సీపీఐ రాష్ట్ర నాయకులు రామకృష్ణ

40 మందికి ఎన్‌సీసీ-బి ధ్రువపత్రాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 40 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ప్రతిభ చాటి బీ సర్టిఫికెట్‌లు పొందారు. 34వ ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో ధ్రువపత్రాలు అందుకున్నారు. వీరు బోనస్ పాయింట్లతో అగ్నివీర్ ద్వారా ఆర్మీలో చేరేందుకు అవకాశం ఉంటుందని ఎన్‌సీసీ విభాగాధిపతి రమణయ్య తెలిపారు. విద్యార్థులను క్విస్ కళాశాల అధినేత నిడమానూరి కళ్యాణచక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు.

భవిత కేంద్రం సందర్శన

కొత్తపట్నం: కొత్తపట్నంలో భవిత కేంద్రాన్ని ఎంఈవో-2 పద్మావతి బుధవారం సందర్శించారు. ఫిజియోథెరపీ శిబిరాన్ని పరిశీలించారు. సమస్య ఉన్న పిల్లలంతా ఈ సేవలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ సుధాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మస్తాన్, కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మోసాల విషయంలో విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు గ్రామీణ సీఐ శ్రీకాంత్‌బాబు పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మహిళల భద్రత, శక్తి యాప్, డయల్ 100, పోలీసు సేవలపై అవగాహన కల్పించారు. ఇన్‌స్టాగామ్, ఫేస్ బుక్ వంటి మాధ్యమాల్లో పరిచయమయ్యే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ... మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే 1930కు తెలియజేయాలన్నారు. ఎస్సై అజయ్‌బాబు, ఏవో ఎన్.చంద్రశేఖర్, సహాయ ప్రొఫెసర్ ఎం.సౌమ్య, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ❖ **మద్దిపాడు:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్సై శివరామయ్య మాట్లాడారు. వేధింపులు ఎదురైతే ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న సీఐ శ్రీకాంత్‌బాబు

కార్యకర్తలకు అండగా ఉంటాం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలోనే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలయ్యాయని జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి, మాజీమంత్రి మేరుగు నాగార్జున పేర్కొన్నారు. ఒంగోలులో బుధవారం నిర్వహించిన వైకాపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.

రాత పుస్తకాల పంపిణీ

చీమకుర్తి: పల్లామల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాథమిక తరగతుల విద్యార్థులకు ఉపాధ్యాయిని ఉమాదేవి అంకిరెడ్డి దంపతులు... బుధవారం రాత పుస్తకాలు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు జీఎస్ఆర్ సాయి, వద్ది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కామని రామయ్యకు నేతల నివాళి

టంగుటూరు, న్యూస్‌టుడే: పొగాకు రైతుల అభ్యున్నతికి ప్రగతి టొబాకో సంస్థ వ్యవస్థాపకులు, తెదేపా సీనియర్ నేత కామని రామయ్య విశేష కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. టంగుటూరులో బుధవారం నిర్వహించిన రామయ్య సంస్మరణ సభలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తదితరులు పాల్గొని... చిత్రపటం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుమారులు తెదేపా మండల అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్, బాలమురళీ మోహనకృష్ణ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. బెజవాడ వెంకటేశ్వర్లు, బెల్లం జయంత్‌బాబు, చదలవాడ చంద్రశేఖర్, పోతుల నరసింహారావు, మక్కెన వెంకట్రావు, కామని నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.



రామయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య, నాయకులు

మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: పాఠశాలల సమీపంలో పొగాకు ఉత్పత్తులు, మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శివరామయ్య హెచ్చరించారు. మద్దిపాడు, గుండ్లాపల్లి ఉన్నత పాఠశాలల సమీప దుకాణాల్లో సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు.

ఓటరుకు ఆధార్ అనుసంధానంతో మేలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పారదర్శకంగా ఓటరు జాబితాల తయారీపై బీఎల్వోలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. ఒంగోలు నియోజకవర్గంలోని బీఎల్వోలు, పర్యవేక్షకుల రెండో బ్యాచ్ శిక్షణ తరగతులు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించారు. ఓటరుకు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలన్నారు. త్వరలో చేపట్టనున్న ఇంటింటి సర్వే ద్వారా మృతులు, శాశ్వత వలస ఓటర్లను తొలగించాలని సూచించారు. తహసీల్దార్లు పి.మధుసూదనరావు, నాయబ్ రసూల్ పాల్గొన్నారు. బీఎల్వోలకు ధ్రువపత్రాలు అందజేశారు.

ధ్రువపత్రాలు అందుకున్న బీఎల్వోలతో ఆర్డీవో లక్ష్మీప్రసన్న

అందరి సహకారంతోనే స్వచ్ఛీకరణ..

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఓటరు జాబితాల స్వచ్ఛీకరణకు అందరూ సహకరించాలని సంతనూతలపాడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వరకుమార్ కోరారు. చీమకుర్తి తహసీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణల విషయమై పలు సూచనలు చేశారు. తహసీల్దార్లు బ్రహ్మయ్య, నారాయణరెడ్డి, ఆయా పార్టీల నాయకులు ముప్పూరి చలమయ్య, గొల్లపూడి సుబ్బారావు, తాతినేని రాము, నాగరాజు, టి.సుబ్బారావు పాల్గొన్నారు.

In the court of the hon'ble Addi civil Judge; senior division ... Narasaraopet.
IP No: 22/2024

బిట్వీన్: జూలకంటి రామకృష్ణ ... పిటీషనర్
మరియు
చేబ్రోలు ఫణికుమార్ మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు
R22. గాలి వెంకట రెడ్డి S/o మోహనరెడ్డి, R/o ఒంగోలు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.
R23. చకిలి శివప్రసాద్ S/o శంకరరావు, R/o ఒంగోలు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు IP నందు నేను పిటీషనర్ అయి ఉన్నాను. పై నెంబరు IP నందు R22, R23 అను వారికి శ్రీయుత కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు జారిచేసినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు పబ్లికేషన ద్వారా మీకు తెలియపరచటమైనది. ఈ వాయిదా ది.5-08-2025న అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా కానీ మీ తరపు న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియపరచడమైనది.

శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వాయిదా ది.5-08-2025

P.Chakrapani, Advocate,
Narasaraopet, Palnadu Dt. Cell: 98856 44203.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం పెదకొత్తపల్లి శివారు, నరసాయపాలెం గ్రామ కాపురస్తుడు బత్తుల సత్యనారాయణ S/o రమణయ్య గారు నాకు ఇచ్చిన సంజాయిషీ అనుసరించి ఈ ప్రకటన ఇవ్వడమైనది. నా క్లయింటు కుమార్తె అయిన బత్తుల కళ్యాణి భర్త అనిల్‌కుమార్ తేది: 24.04.2019న మానికొండ వెంకట సుబ్బారావు వగైరాల వద్ద గుండ్లాపల్లి గ్రామ సర్వేనెంబర్ 222/1, డోర్‌నెంబర్ 1-12 సమీపంలోని 467.60 చ॥ అ॥ స్థలమును కొనుగోలు రిజిస్టర్డ్ విక్రయదస్తావేజు పొందియున్నది. సదరు దస్తావేజు అసలు పత్రం **(Original Document)** నా క్లయింటు తేది: 3.7.2025 తన గ్రామము నుండి ఒంగోలు వెళ్ళుటకు పల్లెవెలుగు బస్సులో సాయంత్రం 6.00 గంటలకు వెళ్తుండగా తనతోపాటు తీసుకొనివెళ్తున్న తన కూతురు బత్తుల కళ్యాణి పేరుతో ఉన్న విక్రయ దస్తావేజు అసలు పత్రం ఉన్న కవరు పోయినది. మరలా ఇంటికి వచ్చి చూడగా పోయినట్లుగా గ్రహించి ఈ ప్రకటన ద్వారా అందరికి తెలియజేయుచున్నాడు. ఎవరైన సదరు దస్తావేజును చూచిన యెడల నా క్లయింటుకు తిరిగి అందచేయవలసినదిగా కోరడమైనది. నా క్లయింటు మొబైల్ No. 94923 19211 నా మొబైల్ నెం. 9848424184.

ఇట్లు/- వెలగపూడి సుబ్రహ్మణ్యం
న్యాయవాది, అద్దంకి

గురు పౌర్ణమి శుభాకాంక్షలు
రామతీర్థం సాయిబాబా మందిరం
చీమకుర్తి మండల, పట్టణ ప్రజలకు, సాయిబాబా భక్తమహాశయులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు. ఈ రోజు శ్రీ లక్ష్మీగణపతి, శిర్డీసాయిబాబా, దత్తాత్రేయ, సుబ్రమణ్యస్వామి, ఆంజనేయస్వామి వార్లకు లోక కళ్యాణార్థము అభిషేకము, హోమములు జరుగును. అన్న సంతర్పణ కార్యక్రమం జరుగును.
జి. శ్రీనివాసులు స్వామి
శ్రీ శిర్డి సాయిబాబా మందిరం, రామతీర్థం పుణ్యక్షేత్రం, చీమకుర్తి

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ఒంగోలు నగర పరిసర ప్రాంతముల వారికి
బాంబేటెక్స్ వారి శుభవార్త
SHOP NO. 134 & 135, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, ONGOLE.
ఆఫర్... ఆఫర్... ఆఫర్...
Raymond Pant Rs.500/-
BSL Pant Rs.500/-
Cotton Shirt 1.60Cut Rs.300/-
Pant+Shirt Rs.800/-
పైన తెలిపిన ఆఫర్లను వినియోగించుకొని ఎప్పటివలె మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడగలరు
BOMBAYTEX
GENTS CLOTH & CUT PIECES SHOW ROOM
SHOP NO. 134 & 135, S.B.M.C. ONGOLE.
PROP:- K.V. SUBBA RAO, CELL:- 9966003542

గురు పౌర్ణమి శుభాకాంక్షలు
ప్రకాశం జిల్లా ప్రజలందరికీ మరియు మద్దిరాలపాడు గ్రామప్రజలందరికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు.. తెలుపుతూ.. గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబాగారి ఆశీస్సులు అందరూ పొందగలరని కోరుకుంటూ..
చెరుకూరి సుబ్బారాయుడు - బాలత్రిపురవాణి
మద్దిరాలపాడు గ్రామం
నాగులుప్పలపాడు మండలం

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
చీమకుర్తి మండల పట్టణ ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఆత్మీయులకు
గురుపౌర్ణమి శుభాకాంక్షలు
రామినేని యోగయ్య చౌదరి
సీనియర్ టి.డి.పి నాయకులు, చీమకుర్తి

గురుపౌర్ణమి మహోత్సవము
బాబా వారు భక్తులకు స్వయముగా చెప్పిన పండగ " గురు పౌర్ణమి "
ఈ రోజు జరుగు "గురుపూర్ణిమ" కార్యక్రమములలో భక్తులు విరివిగా పాల్గొని "సద్గురు" కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.
ఈ రోజు ఉ॥ 11 గంటల నుండి అన్నసంతర్పణ కార్యక్రమము ప్రారంభమగును.
షిర్డి సాయి కల్చరల్ మిషన్
లాయర్‌పేట, ఒంగోలు. ఫోన్: 08592-237178

శ్రీ అభయ షిరిడి సాయి మందిరము, మద్దిపాడు
తేది: 10-07-2025 గురువారం గురు పూర్ణిమ సందర్భముగా బాబా వారు భక్తులకు స్వయంగా చెప్పిన పండగ. ఈ రోజు జరుగు కార్యక్రమములలో భక్తులు వేలాదిగా పాల్గొని "సద్గురు" కృపకు పాత్రులు కావలెనని కోరుచున్నాము.
నవులూరి హనుమంతరావు
ఛైర్మన్ మరియు ఆలయ కమిటీ
మద్దిపాడు. సెల్: 9848025905

సంతపేట శ్రీ షిరిడి సాయిబాబా మందిరం
సంతపేట, ఒంగోలు
శ్రీసాయి గురుపౌర్ణమి శుభాకాంక్షలతో..
భక్తులకు ఆహ్వానము...
గురుపౌర్ణమి సందర్భంగా
తేది:10-07-2025 గురువారం
ఉ॥ 6-00 గం॥లకు బాబా వారికి అభిషేకములు
ఉ॥ 10-00 గం॥లకు సామూహిక సాయిసత్య వ్రతములు
12 గంటలకు బాబా వారికి విశేష హారతి జరుగును.
మధ్యాహ్నం 12:30 గం॥లకు భక్తులందరికీ అన్నసంతర్పణ జరుగును.
సాయంత్రం 7:00 గం॥లకు సాయి యువసేన వారి ఆధ్వర్యంలో విశేష సాయి పల్లకిసేవ నిర్వహించబడును.
కావున భక్తులు గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని శ్రీ సాయిబాబా వారి ఆశీస్సులు పొందగోరుచున్నాము..
ఆహ్వానించువారు... శ్రీ సాయిపాదసేవకులు
అళహరి చెంచలరావు, ఛైర్మన్
సెల్: 9441226566

గురు పౌర్ణమి శుభాకాంక్షలు
ప్రకాశం జిల్లా ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ...
తేది: 10.07.2025న గురువారం ఉదయం 5.00 గం.లు నుండి అభిషేకములు జరుగును
తేది: 10.07.2025న గురువారం మధ్యాహ్నం 12.00 గం.లు నుండి అన్నసంతర్పణ కార్యక్రమం జరుగును.
కావున భక్తులందరూ పై కార్యక్రమములకు విచ్చేసి బాబాగారి ఆశీస్సులు పొందగలరని కోరుకుంటూ..
శ్రీ సాయిబాబా ఆలయం, నాగులుప్పలపాడు
శ్రీ సాయిబాబా ఆలయం అభివృద్ధి కమిటీ, నాగులుప్పలపాడు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ELITE TVS
భాగ్యనగర్ డిమార్టు ప్రక్కన, ఒంగోలు
సెల్: 94922 59227, 94906 09046.
మా కస్టమర్ల దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ELITE TVS వారి గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
మా షోరూంనందు బైక్ కొనుగోలు చేసిన వారికి బంపర్ డ్రాలో గొప్ప బహుమతి ఇవ్వబడును.
❖ ప్రత్యేక బహుమతులు కలవు
❖ డిస్కౌంట్ కలవు
❖ అత్యుత్తమ సర్వీసు మా ప్రత్యేకత
❖ ఏషోరూం వారు ఇవ్వని అతి తక్కువ డౌన్‌పేమెంట్, అతి తక్కువ వడ్డీ రేటు.
ELITE TVS
భాగ్యనగర్, డిమార్టు ప్రక్కన, ఒంగోలు
సెల్: 94922 59227, 94906 09046.

గురుపౌర్ణమి శుభాకాంక్షలతో....
SSB FUNCTION HALL
Beside Shiridi Sai Baba Temple, Kurnool Road, ONGOLE
Per Head 399/-* onwards
* Offer Vaild Few Days Only
Scan for Location
Includes: Function Hall + Veg Food
For Bookings Contact : 91775 68746, 79816 11638

చెట్టు.. పుట్ట వీడి.. బడి మెట్లెక్కి!

❖ ఉపాధ్యాయుల చొరవతో చేరిన బాలలు

న్యూస్‌టుడే, సంతనూతలపాడు, ఒంగోలు నగరం :

ఆదరణ లేక చెట్టు..పుట్ట వెంట తిరిగే నిరుపేద పిల్లలను అక్కడి ఉపాధ్యాయులు బడి బాట పట్టించారు. సంతనూతలపాడు మండలం బొమ్మినేనివారిపాలెం (ఎండ్లూరు) చెరువు కట్ట మీద గుడారం వేసుకొని కొన్నేళ్లుగా గిరిజన కుటుంబాలు నివాసముంటున్నాయి. వారి పిల్లలు చదువులకు దూరంగా ఉంటున్న విషయాన్ని స్థానిక మండల పరిషత్ మోడల్ ప్రాథమికోన్నత పాఠశాల సిబ్బంది గుర్తించారు. దీంతో హెచ్‌ఎంలు శేషిరెడ్డి, పులి శ్రీనివాసరావు నేతృత్వంలో ఉపాధ్యాయులు అక్కడికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆరుగురు చిన్నారులను బడిలో చేర్పించేలా ఒప్పించారు. ఓ ఉపాధ్యాయుడు తన కారులో రోజూ పిల్లలున్న ప్రాంతానికి వెళ్లి వారిని బడికి తీసుకొచ్చి..మళ్లీ ఇంటి వద్ద విడిచి పెట్టి వస్తున్నారు. భవిష్యత్తులో తామంతా కలిసి ఓ ఆటో ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు నిర్ణయించారు. ప్రభుత్వం ఇచ్చిన యూనిఫాంను వారే దగ్గరుండి కొలతలు తీయించి కుట్టించారు. నోట్ పుస్తకాలు, బ్యాగులు అందజేశారు. ప్రభుత్వ పథకాలన్నీ అందేలా చూస్తామని భరోసా ఇవ్వడంతో పాటు పదో తేదీన జరిగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి రావాలని ఆహ్వానించి సత్కరించేందుకు ఏర్పాట్లు చేశారు.

నిత్యం కారులో పాఠశాలకు తీసుకెళుతున్న ఉపాధ్యాయుడు

కొత్తపట్నం కూడలిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు

ఒంగోలు: ర్యాలీలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

కదంతొక్కిన కార్మిక లోకం

లేబర్ కోడ్‌ల రద్దు; ఉద్యోగ, కార్మిక, రైతు సమస్యల పరిష్కారం కోరుతూ దేశవ్యాప్తంగా బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా... ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలో కార్మికులు కదం తొక్కారు. ఒంగోలు నగరం, చీమకుర్తి పట్టణంలో భారీ ర్యాలీలు చేపట్టారు. కొత్తపట్నం, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండల కేంద్రాల్లో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం, ఏపీ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్‌లు ఆందోళనలో పాల్గొన్నారు. రామనగర్‌లోని విద్యుత్తు భవన్ వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యుత్తు ఉద్యోగులు నిరసన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు మద్దతు పలికారు. – న్యూస్‌టుడే బృందం

చీమకుర్తి: ప్రదర్శనగా వస్తున్న వివిధ రంగాల కార్మికులు

ఏఎంసీ ఛైర్మన్‌గా రాచగర్ల!

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా తెదేపా నాయకుడు రాచగర్ల వెంకట్రావు పేరును ఎమ్మెల్యే జనార్దన్ ప్రతిపాదించారు. వైస్ ఛైర్మన్‌గా జనసేన నాయకుడు చిట్టెం ప్రసాద్, డైరెక్టర్లుగా ఉలిచి నందగోపాల్‌రెడ్డి, సంగోతు కృష్ణ కుమారి, ఎస్కే అమ్ముల్లా, సూదనగుంట శ్రీనివాసరావు, గంగవరపు సందీప్, రాపూరి నాగమణి, పప్పు శ్రీను, యాదల కోటేశ్వరమ్మ పేర్లు సిఫారసు చేశారు. ఈ మేరకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి జాబితా సమర్పించారు. ప్రభుత్వ ఆమోదం పొందితే జీవో జారీ చేస్తారు.

అనధికార మద్యం విక్రయాలపై నిఘా

ఒంగోలు నేరవిభాగం: మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీకే విక్రయాలు జరిగేలా చూడాలని, సమయపాలన పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు సూచించారు. ఒంగోలులోని డీసీ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ, ఎస్సైలతో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం దుకాణాల నిర్వహణ లైసెన్సు ఫీజు సకాలంలో ప్రభుత్వానికి చెల్లించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనన్నారు. సారాతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం రవాణా, విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. గంజాయితో పాటు అనధికార మద్యం విక్రయాలు జరగకుండా పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని, లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏక్ ఆయేషా బేగం, ఏఈఎస్‌లు వెంకట్, జనార్దనరావుతో పాటు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

13న ఉచిత వైద్య శిబిరం

చీమకుర్తి, న్యూస్‌టుడే: బూచేపల్లి ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 13న బూచేపల్లి కమలాకర్‌రెడ్డి ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. పేదకూరి శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో బీకేఎస్‌ఆర్ కల్యాణ మండపంలో శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చీమకుర్తి, పరిసర గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వర్మీ కంపోస్టు తయారీపై సూచనలు చేస్తున్న డీపీవో జీవీ నాయుడు

చెత్త సేకరణపై నిర్లక్ష్యం తగదు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణపై నిర్లక్ష్యం తగదని డీపీవో జీవీ నాయుడు పేర్కొన్నారు. ఒంగోలు మండలం చింతాయగారిపాలెంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్‌ఎస్ సర్వేలో చెత్త సేకరణ సక్రమంగా లేదని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో... తడి, పొడి చెత్త సేకరణ పక్కాగా చేపట్టాలన్నారు. అనంతరం రక్షిత పథకం పరిసరాలు పరిశీలించి శుభ్రతపై సూచనలు చేశారు. ఎంపీడీవో రాజశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో బాలచెన్నయ్య పాల్గొన్నారు.

సీఎం దృష్టికి నగర సమస్యలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం... ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని నివాసంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కలిసి విన్నవించారు. పోతురాజు కాలువ ఆధునికీకరణ, భూగర్భ మురుగు పారుదల వ్యవస్థ; పాత మార్కెట్ - కేశవరాజుకుంట, కమ్మపాలెం రహదారుల నిర్మాణం తదితర అంశాలను తెలియజేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ప్రజల నుంచి వస్తున్న పింఛన్లు, రేషన్‌కార్డులు, టిడ్కో గృహాల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.


ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరాలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు డీఎల్‌డీవోగా సురేష్‌బాబు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు డీఎల్‌డీవోగా సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు... బుధవారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆ స్థానంలో ఉన్న పి.శ్రీనివాసులు గత నెలాఖరున ఉద్యోగ విరమణ చేయడంతో ఖాళీ ఏర్పడింది.

గిట్టుబాటు దక్కేలా పొగాకు కొనుగోళ్లు

మద్దిపాడు, న్యూస్‌టుడే : గిట్టుబాటు ధర ఇస్తూ పొగాకు కొనుగోళ్లు చేయాలని జేసీ రోణంకి గోపాలకృష్ణ కోరారు. గార్లపాడులోని నల్లబర్లీ పొగాకు కొనుగోళ్ల గోదాంను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బర్లీ పొగాకు విక్రయాల గురించి మార్క్‌ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 360 మెట్రిక్ టన్నుల పొగాకును కొనుగోలు చేశామన్నారు. పూర్తిస్థాయిలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామన్నారు.

ఆకస్మిక తనిఖీ : అనంతరం ఆయన మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాలలోని దస్త్రాలను పరిశీలించారు. అనంతరం ల్యాబ్‌లో అందుబాటులో ఉన్న పరీక్షల వివరాలు తెలుసుకున్నారు. ప్రసవాల గది పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ, ఎంపీడీవో జ్యోతి, మండల తహసీల్దార్ ఆదిలక్ష్మి, మండల వ్యవసాయాధికారి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లను పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం కీలకం

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం కీలకమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి అన్నారు. ఈ విధానాన్ని కక్షిదారుల మధ్య సమస్యల పరిష్కారానికి న్యాయ వ్యవస్థలో మంచి ప్రత్యామ్నాయ వేదికగా చూడవచ్చన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచన మేరకు బుధవారం ఒంగోలులోని జిల్లా న్యాయస్థానాల ప్రాంగణంలో మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన న్యాయవాదులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన వారు వివాదాల పరిష్కారంలో సమర్థంగా వ్యవహరించాలన్నారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు వివిధ మార్గాల్లో మధ్యవర్తిత్వంపై ప్రచార కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వయ కర్త తమిళనాడు న్యాయవాది ఎస్.అరుణాచలంను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు టి.రాజ్యలక్ష్మి, పి.లలిత, టి. రాజా వెంకటాద్రి, ఎ.పూర్ణిమ, జి.దీనా, కె.శైలజ, ఎస్. హేమలత, సీహెచ్.వి.రామకృష్ణ, షేక్ ఇబ్రహీం షరీఫ్, పి.భానుసాయి, వై. షాలినీరెడ్డి, ఎస్.కె.రోషన్, ఎస్.కోమలవల్లి, వి. వెంకటేశ్వరరావు, వి.నవ్యశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.భాస్కరరావు న్యాయవాదులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి ఎ.భారతి

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సార్వత్రిక సమ్మెలో భాగంగా కలెక్టరేట్ వద్ద జరిగిన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల పాటు కార్మిక సంఘాల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు, హక్కులను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కార్పొరేట్ శక్తుల ఎదుట కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తద్వారా 8 గంటల పని విధానాన్ని కోల్పోయి మరింత శ్రమ దోపిడీకి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలతోపాటు; ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు, కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేట్ పరం చేయకుండా, ప్రభుత్వ రంగంలోనే నడపాలని కోరారు. విశాఖ ఉక్కుకు సొంత గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు; దేశ వ్యాప్తంగా రుణ విమోచన చట్టం అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో కార్మిక, రైతాంగ, ప్రజల మద్దతుతో ఉద్యమాలను ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 540 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ. 88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 110, రిటైల్ లైవ్ - 132, చికెన్ విత్ స్కిన్ - 191, చికెన్ స్కిన్‌లెస్- 218

పాలిథిన్ సంచుల విక్రయాలపై కొరడా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు తదితర విక్రయాలపై మున్సిపల్ శానిటరీ అధికారులు బుధవారం దాడులు చేశారు. సచివాలయాల్లో పనిచేస్తున్న శానిటరీ సెక్రటరీలు మూడు బృందాలుగా ఏర్పడి నెల్లూరు, కొత్తపట్నం బస్టాండ్‌లు, గాంధీరోడ్డు, ట్రంకురోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లోని దుకాణాలు, హోటళ్లలో తనిఖీలు చేశారు. మొత్తం 22 మంది విక్రయదారులను గుర్తించి రూ.10,500 జరిమానా వసూలు చేశారు.

ఒంగోలు: స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒమ్మెవరంలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సమస్యల పరిష్కారానికి హామీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా'లో భాగంగా ఒంగోలులోని 30, 32 డివిజన్లలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ బుధవారం పర్యటించారు. గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికి హామీ ఇచ్చారు. పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం పలువురు విన్నవించారు. తెదేపా నగర అధ్యక్షుడు బండారు మదన్, నాయకులు ఆరిగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఒమ్మెవరంలో బుధవారం రాత్రి నిర్వహించిన సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎస్సీ కాలనీలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నట్లు తెలిపారు. తెదేపా నాయకులు లక్ష్మీవరప్రసాద్, కొమ్మాలపాటి సురేష్, సర్పంచి పాలపర్తి బాలకోటయ్య, కల్లూరి రామారావు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్) (9-35, కావూరి టవర్స్, కామయ్యతోపు, కానూరు, విజయవాడ-520007)

ఫోన్: 0866-2428160, ఇ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible]

ఇ-వేలం తేదీ, సమయం: 12-08-2025
ఉ।। గం।। 11.00 నుండి సా।। గం।। 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరి తేదీ: 12.08.2025, సాయంత్రం 4 గంటల లోపు
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.11.00 లక్షలు ధరావత్తు : రూ. 1.10 లక్షలు

[illegible]

ప్రదేశం: విజయవాడ, తేదీ: 07-07-2025 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

కురిచేడు, న్యూస్‌టుడే: పంటకుంటలో పడి ఓ కూలీ మృతిచెందిన సంఘటన కురిచేడు మండలంలోని అలవలపాడులో బుధవారం చోటుచేసుకుంది. ఏఎస్సై కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. అలవలపాడు గ్రామానికి చెందిన కొరివి రోశయ్య (30) అదే గ్రామానికి చెందిన రావి పెద్దకోటయ్య పొలం వద్ద పనులు చేసేందుకు వెళ్లారు. అప్పుడే ఉద్యాన శాఖాధికారిణి బి.ధనలక్ష్మి పంటకుంట పరిశీలించేందుకు పెద్దకోటయ్య పొలం వద్దకు వచ్చారు. అదే సమయంలో కుంట గట్టున ఉన్న కొరివి రోశయ్య ప్రమాదవశాత్తూ జారి అందులో పడిపోయారు. కుంట పదిహేను అడుగుల లోతులో ఉండటం..రోశయ్యకు ఈత రాకపోవడంతో అతను ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ఏఎస్సై కె.శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి వచ్చి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, వివరాలు నమోదు చేసుకున్నారు. భార్య గంగాభవానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై చెప్పారు.

కుంట వద్ద గుమికూడిన గ్రామస్థులు

విద్యుదాఘాతంతో..

పుల్లలచెరువు,: విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండారెడ్డి కొస్టాలులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పుల్లలచెరువు మండలం కొండారెడ్డి కొస్టాలుకు చెందిన మునగాల శేషిరెడ్డి (65) చౌట పాచర్ల గ్రామ సమీపంలోని తన పొలం వద్దకు బుధవారం వెళ్లారు. అక్కడి పరివర్తకం వద్ద తీగలు తగిలిస్తుండగా విద్యుత్తు షాక్‌కు గురై కుప్పకూలిపోయారు. ఆయన పొలంలో పనిచేసే సురేష్ వెంటనే వెళ్లి పరిశీలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయారు. భార్య మునగాల సీతారామమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి..

ముండ్లమూరు: ఉపాధి హామీ పనులకు వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తూ గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు..వేముల గ్రామానికి చెందిన గుజ్జుల శైలజ(46) మంగళవారం ఉపాధి పనులకు వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నారు. మార్గంమధ్యలో వాహనం అదుపుతప్పడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. ఈ సంఘటనపై బుధవారం మృతురాలి బంధువులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పవన్‌కుమార్ తెలిపారు

మనో వేదనతో వివాహిత ఆత్మహత్య

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఓ వివాహిత మృతి చెందిన సంఘటన ముండ్లమూరు మండలం తూర్పుకంభంపాడులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తాళ్లూరి లక్ష్మి అలియాస్ నాసరమ్మ (42) సోదరుడు చిన్న నాసరయ్య రెండు వారాల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. మంగళవారం నరసరావుపేట మండలం రావిపాడులో ఆయన దశదిన కర్మకు వెళ్లి వచ్చి వచ్చాక తీవ్ర మనో వేదనకు లోనయ్యారు. బుధవారం మధ్యాహ్న సమయంలో భర్త నిద్రిస్తున్న సమయంలో ఆమె ఇంటి దూలానికి చీరతో ఉరి వేసుకున్నారు. గమనించిన భర్త గట్టిగా కేకలు వేయగా, చుట్టుపక్కల వారు వచ్చారు. వెంటనే ఆమెను అద్దంకి ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు ఏఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదు చేశారు.

ఎక్కడున్నావు కన్నా..!

బిడ్డ ఆచూకీ తెలియక తల్లి కన్నీరుమున్నీరు!

కంభం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రం నుంచి వస్తూ అదృశ్యమైన పసివాడి ఆచూకీ లభించకపోవడంతో బాధిత కుటుంబం తల్లడిల్లుతోంది. చిన్నారి కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తూ మాతృమూర్తి కన్నీరుమున్నీరవుతోంది. శ్రీను, సురేఖల రెండున్నరేళ్ల కుమారుడు లక్షిత్ మంగళవారం లింగోజీపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం నుంచి వస్తూ కన్పించకుండాపోయాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు తీవ్రతరం చేసినా ఎలాంటి పురోగతి కన్పించలేదు. బుధవారం పదిమంది పోలీసులు అయిదు బృందాలుగా విడిపోయి లింగోజీపల్లితో పాటు ఎల్.కోట, సూరేపల్లి, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, గిద్దలూరు, బేస్తవారపేట తదితర ప్రాంతాల్లో వెతికారు. బాబు ఫొటోలు, వివరాలతో కూడిన కరపత్రాలను బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, రద్దీ ప్రదేశాల్లో అంటించారు. బంధువులు, గ్రామస్థులను సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు విచారించారు. గ్రామ సమీపంలోని నల్లవాగు వద్ద లక్షిత్ చెప్పులు కనిపించడంతో ఎవరైనా అపహరించారా అన్న కోణంలోనూ ఆరా తీస్తున్నారు. ఆ ప్రాంతంలో జాగిలంతో వెతికించగా..అది పలు ప్రాంతాల్లో తిరిగి కంభం- తర్లుపాడు ప్రధాన రహదారిపై ఉన్న సూరేపల్లి వద్ద వచ్చి ఆగింది. డ్రోన్ సాయంతో అన్వేషించినా బాలుడి వివరాలేమీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు.

సూరేపల్లిలో పోలీసుల గాలింపు. చిత్రంలో గ్రామస్థులు

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9701112824

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 8008535779

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 82474 49042, 96404 96677.

JOBS

ట్రాక్టర్ డ్రైవర్లు, కార్ డ్రైవర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, వంటమనుషులు, ఆయాలు, రొయ్యల చెరువుల దగ్గర మరియు డైరీ ఫామ్‌లో పనిచేయుటకు మనుషులు, కంప్యూటర్ ఆపరేటర్, ఫార్మశిస్టులు, రిసెప్షనిస్టులు కావలెను. సెల్: 95420 94445, 94933 29234.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు Maths, Physics, Chemistry, Botany, Zoology, English, Sanscrit సబ్జెక్టులకు JL's కావలెను. సంప్ర॥ 63995 52222.

ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబాయి (CMPL Area) లో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ ఎక్స్‌టెన్షన్ ట్రైనీ కావలెను (experience / fresher). అర్హత: ఏదైనా డిగ్రీ మరియు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. Interview: గుంటూరు ఆఫీస్. Ph: 92487 24777, 99631 11817.

ఒంగోలు ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. వయస్సు (18-35) సం॥లోపు. జీతం : 12,000. సెల్ : 90305 90855.

FACULTY/ TEACHERS

ఒంగోలు సమతా నగర్‌లోని శ్రీ గాయత్రి గ్రామర్ స్కూలు నందు ప్రైమరీ క్లాసులకు లేడీ టీచర్స్ మరియు మ్యాథ్స్ టీచర్ హైయర్ క్లాసులకు కావలెను. సంప్ర॥ 9014404155.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం జులై 10, 2025

సమాధులకు గంధ లేపనం చేస్తున్న ముస్లిం మతపెద్దలు

సలాం.. మళ్లీ వస్తాం!

ఘనంగా తహలీల్ ఫాతెహా

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: 'యా బారాషహీదో.. హమారా సలాం.. అల్విదా' అంటూ రొట్టెల పండగకు వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకుని తమ ప్రాంతాలకు తిరుగు పయనమయ్యారు. వరాలు మూట కట్టుకుని కదిలిపోతున్నారు. బుధవారం బారా షహీద్ దర్గాలో తహలీల్ ఫాతెహాను ఘనంగా నిర్వహించారు. దర్గా ముజావర్ షాహుల్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఖుదావన్, మత పెద్దలు బిందెలో గంధం కలిపి మినార్ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అమరవీరులకు లేపనం చేశారు. మరోవైపు దర్గా ప్రాంగణంలో.. స్వర్ణాల చెరువులో భక్తుల రద్దీ కొనసాగుతూనే ఉంది. ముస్లిం మత పెద్దలు ఎస్‌ఏఎం హుస్సేనీ, సాబిర్‌ఖాన్, అబూబకర్, ఇస్మాయిల్ ఖాదరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం: జేసీ

నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే: రెవెన్యూ ఉద్యోగులంతా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలని జేసీ కార్తీక్ కోరారు. రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాల్లో భాగంగా బుధవారం పోలీసు శిక్షణ కేంద్రం సమీపంలోని క్రికెట్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. టాస్ వేసి కలెక్టరేట్, కావలి జట్ల మధ్య ఆటను ప్రారంభించిన జేసీ.. కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పని ఒత్తిడిలో ఉండే రెవెన్యూ ఉద్యోగులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఇన్‌ఛార్జి డీఆర్వో హుస్సేన్‌సాహెబ్ మాట్లాడుతూ.. ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అనూష, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాటింగ్ చేస్తున్న జేసీ కార్తీక్

కదలని పనులు.. కన్నీళ్లు!

న్యూస్‌టుడే, వరికుంటపాడు

బీళ్లుగా మారిన పొలాలు

వరికుంటపాడు మండలంలో నక్కలగండి ప్రాజెక్టు ఉండగా- దీని కుడి కాలువ కింద వెంగమాంబాపురం, వెంగపాలెం, అశోక్‌నగర్, వేంపాడు, కాకొల్లువారిపల్లె, రామాపురం, టి.కొండారెడ్డిపల్లె, తిమ్మారెడ్డిపల్లె గ్రామాల్లో వేయి ఎకరాలు, ఎడమ కాలువ కింద ప్రకాశం జిల్లా పామూరు మండలంలోని జంగాలపల్లి, కోడిగుడ్లపాడు గ్రామాల పరిధిలో 200 ఎకరాల ఆయకట్టు ఉంది. ఎడమ కాలువ కింద రెండు కి.మీ., కుడి కాలువ కింద పది కి.మీ.మేర కాలువలు ఉండగా.. వీటి అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నిధులు రూ.2.96 కోట్లు గతంలోనే మంజూరయ్యాయి. వీటితో 3.9 కి.మీ. మేర కాంక్రీట్ కాలువ నిర్మాణంతోపాటు పూడిక తీయాల్సి ఉంది.

పాలకుల హామీలు నీటిమూటగా మారుతుండగా- వందల ఎకరాలకు నీరందించే ప్రాజెక్టుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. మరోవైపు తడారిన కళ్లతో.. బీడు వారిన పొలాలతో రైతుల జీవితం దుర్భరమవుతోంది. కూటమి ప్రభుత్వమైనా దృష్టిసారిస్తే.. తమ జీవితాలు పచ్చగా మారుతాయని కాంక్షిస్తున్నారు.

ఈనాడు ఈటీవీ పరిశీలన

పనులు దక్కించుకున్న గుత్తేదారు 2018 డిసెంబరులో పనులు ప్రారంభించి.. 2020 జూన్‌కే పూర్తి చేయాల్సి ఉంది.

గడువు దాటినా...

గత తెదేపా ప్రభుత్వంలో కాలువలకు కాంక్రీట్ పనులు జరుగుతున్న సమయంలో ఎన్నికలు వచ్చాయి. వైకాపా అధికారంలోకి వచ్చింది. బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు. అయిదేళ్లు దాటినా పూర్తికాకపోవడంతో.. సాగునీరందే పరిస్థితి లేకుండాపోయింది. పనులు పూర్తి చేసి.. చివరి ఆయకట్టుకు నీరందేలా చూడాలని ఆయకట్టు రైతులు కోరుతూనే ఉన్నా.. పట్టించుకునే పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వమైనా ఆ దిశగా చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

సాగులోకి తెచ్చేలా..

పనులు చేసి.. కాలువ పనులు త్వరితంగా పూర్తి చేస్తే వర్షాకాలం సమయంలో ప్రాజెక్టు నిండుతుంది. చివరి ఆయకట్టుకు నీరందిస్తే పొలాలు సాగులోకి వస్తాయి. – గురుస్వామి, రైతు కొప్పోలు

నీరందిస్తాం

నిలిచిపోయిన కాలువల కాంక్రీట్ పనులను తిరిగి చేయిస్తాం. వాటిలో పూడిక తీయించి.. చివరి ఆయకట్టుకు నీరందిస్తాం. షట్టర్ లీకులకూ మరమ్మతులు చేయిస్తాం.
– టి. రమణారావు, ప్రాజెక్టు డీఈఈ

పోలీసు కస్టడీలో కాకాణి

తొలిరోజు 30 ప్రశ్నలు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: కనుపూరు చెరువులో మట్టి తవ్వకాలపై నమోదైన కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీసు కస్టడీ బుధవారం ప్రారంభమైంది. వెంకటాచలం పోలీసులు ఆయన్ను కేంద్ర కారాగారం నుంచి పోలీసు శిక్షణ కేంద్రానికి తీసుకువెళ్లగా.. అక్కడ సీఐ సుబ్బారావు విచారించారు. ఏకధాటిగా 30 ప్రశ్నలు సంధించగా.. ఒకటి, రెండు ప్రశ్నలకు మినహా.. అన్నిటికి కాకాణి సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. రాజకీయంగా, వ్యాపారపరంగా సన్నిహితంగా ఉండే వ్యక్తుల వివరాలు, వ్యాపార సంస్థలు, కేసులో ఏ2గా ఉన్న మందల వెంకటశేషయ్య గురించి, ఆయనతో ఉన్న సంబంధాలు? అల్లంపాటి నిరంజన్‌రెడ్డి ఎవరు? ఆయనతో ఉన్న వ్యాపార లావాదేవీలు? కనుపూరు చెరువులో మట్టి తవ్వకాల గురించి వెంకటశేషయ్య, అల్లంపాటి నిరంజన్‌రెడ్డిలకు ఎలాంటి ఆదేశాలు ఇచ్చారు? తదితర ప్రశ్నలు అడిగారు. విచారణ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు ముగిసింది. నేడూ జరగనుంది.

నచ్చిన దారిలో.. మెచ్చిన చదువు

13 నుంచి ఇంజినీరింగ్ కళాశాలల, బ్రాంచీల ఎంపికకు అవకాశం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: తమకొచ్చిన ర్యాంక్‌తో ఏ కళాశాలలో సీటు వస్తుంది? ఏ బ్రాంచిలో అవకాశం దొరుకుతుంది? కంప్యూటర్ సైన్స్ కల నెరవేరుతుందా? లేదా? ఏపీ ఈఏపీసెట్ రాసి.. ఇంజినీరింగ్‌లో చేరబోయే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మదిలో ప్రస్తుతం మెదులుతున్న ఆలోచనలివి. ఈ నెల 7వ తేదీ నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా.. 13 నుంచి కళాశాలల, బ్రాంచిల ఎంపిక ప్రక్రియ(వెబ్ ఆప్షన్) ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో కళాశాలల్లో వసతులు, విద్యా ప్రమాణాలు, ప్రాంగణ ఎంపికల స్థితిగతులను తెలుసుకుంటూనే.. అవసరమైన ధ్రువీకరణల కోసం రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

"ఈఏపీసెట్-25లో ర్యాంకులు సాధించిన వారికి ఇంజినీరింగ్‌లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ఓసీ, బీసీలు రూ. 1200, ఎస్సీ ఎస్టీలు రూ. 600 చెల్లించాల్సి ఉంటుంది."

అందుబాటులో సీట్లు

జిల్లాలో ఎస్వీయూ రీజియన్ జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలోని 13 ఇంజినీరింగ్ కళాశాలల్లో 12,804 సీట్లు, కందుకూరులోని ఇంజినీరింగ్ కళాశాల ఏయూ రీజియన్ జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలో సుమారు 700 సీట్లు అందుబాటులో ఉండగా- కొన్నింటిలో ప్రవేశాలు అంతంత మాత్రంగానే ఉండటంతో.. గత ఏడాది 2 వేల సీట్లు మిగిలి పోయినట్లు సమాచారం. స్థానిక విద్యార్థులు ఇతర ప్రాంతాల్లోని కళాశాలలపై మక్కువ చూపుతుండటంతోనే ఈ సమస్య వస్తోందని చెబుతున్నారు. సీఎస్‌ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ కోర్సులు అందుబాటులో ఉండగా.. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్న అపార అవకాశాలతో అధికశాతం మంది సీఎస్‌ఈలో సీటుకు పోటీపడుతున్నారు. దాంతో కళాశాలలు ఇతర కోర్సులను తగ్గించుకుని సీఎస్‌ఈ అనుబంధ కోర్సుల్లో సీట్లు పెంచుకుంటున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1.85 లక్షల సీట్లు ఉంటే.. ఒక్క సీఎస్‌ఈలోనే 1.02 లక్షలు ఉన్నాయి. ఈ ఏడాది ఈఏపీసెట్ ఉత్తీర్ణులైన వారు 1.89 లక్షల మంది ఉన్నారు. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో మెరుగైన ఫలితాలు సాధించినవారు ఇతర రాష్ట్రాలకు, డీమ్డ్ వర్సిటీ పరీక్షల్లో పాసైన వారు ఆయా చోట్ల ప్రవేశాలు పొందనున్న నేపథ్యంలో.. ఈ ఏడాది ఈఏపీసెట్ అర్హత సాధించిన అందరికీ దాదాపు ఏదో ఒక కళాశాలలో సీటు వచ్చే అవకాశం ఉంది.

నమోదులో అప్రమత్తత అవసరం

విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలను జాగ్రత్తగా అప్‌లోడ్ చేసి.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి. నచ్చిన కళాశాలను, బ్రాంచిని ముందుగానే ఆలోచించుకుని ప్రాధాన్య క్రమంలో జాబితాను సిద్ధం చేసుకోవాలి. దాని ఆధారంగానే వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలి. కందుకూరు ప్రాంత విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నాక.. తప్పనిసరిగా స్థానికత ఏముందో పరిశీలించుకోవాలి. ఏయూ రీజియన్ కాకుండా ఎస్వీయూ ఉంటే ఒంగోలులోని కౌన్సెలింగ్ కేంద్రంలో సంప్రదించి సరిచేయించుకోవాలి. గత ఏడాది ఏ ర్యాంకుకు.. ఏ కళాశాలలో.. ఏ బ్రాంచిలో సీటు వచ్చిందనే వివరాలు నెట్‌లో ఉంటాయి. – వి.హరిబాబు, ప్రొఫెసర్

సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా వ్యాప్తంగా బుధవారం వామపక్షాలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, అంగన్‌వాడీ సిబ్బంది కదం తొక్కారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సాగుతున్న భారీ ర్యాలీ. – న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

ఉపాధి సిబ్బందిపై శాశ్వత వేటు

కలువాయి, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలో అవినీతికి పాల్పడిన ఆరుగురు సిబ్బందిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించారు. వైకాపా ప్రభుత్వ పాలనలో కలువాయి మండలం చిన్నగోపవరం పంచాయతీలో క్షేత్ర సహాయకుడు జాబ్‌కార్డుల్లో బయటి వ్యక్తుల పేర్లు చేర్చి.. ప్రభుత్వ నగదు కాజేశారు. సామాజిక తనిఖీలో భాగంగా అక్కడ చోటు చేసుకున్న అక్రమాలపై చీఫ్ విజిలెన్స్ అధికారి విచారణ జరిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఉన్నతాధికారులు కంప్యూటర్ ఆపరేటర్‌ను మినహా.. మిగిలిన అయిదుగురిని అప్పుడే సస్పెండ్ చేశారు. ప్రస్తుతం కంప్యూటర్ ఆపరేటర్ బాబు రాజేశ్, క్షేత్రసహాయకుడు మహేంద్ర, ఇన్‌ఛార్జి ఈసీ శ్రీనివాసులు, సాంకేతిక సహాయకులు ప్రసన్న, ప్రసాద్, వెంకటేశ్వర్లుపై శాశ్వత వేటు వేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ విషయాన్ని డ్వామా పీడీ గంగాభవాని ధ్రువీకరించారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్స్ అయిన RBML Solutions, ముంబై వారి సంజాయిషీ పొంది ఇందు మూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, పంటపాలెం గ్రామ కాపురస్తుడు అయిన శ్రీ సోమన మహేష్ కృష్ణ వెంకటేష్, S/o భాస్కర్‌రెడ్డి గారు ది. 30.11.2024వ తేదీన పేరం సురేష్ చౌదరి గారి వద్ద నుండి క్రయం పొంది, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీస్ నందు తన పేరిట రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.8671/2024ను పొంది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్నాడు. అట్టి స్వార్జిత ఆస్తిని మా క్లయింట్ అయిన RBML Solutions కంపెనీ వారికి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవటానికి అద్దెకు ఇచ్చుటకు ఖరారు పడిఉన్నారు. సదరు అంగీకారము ప్రకారము, మా క్లయింట్ సదరు ఆస్తిని అనగా మొత్తం 4067 చ.మీ. లేదా య.1.005 సెంట్స్ భూమిలో 3925.45 చ.మీ. లేదా 42253 చ.అడుగుల భూమిని రిజిస్టర్డ్ లీజు డీడ్ ద్వారా అద్దెకు తీసుకొని తమ వ్యాపార కార్యకలాపాలు సదరు ఆస్తిలో నిర్వహించుకొనుటకు సిద్ధపడి ఉన్నారు. కావున షెడ్యూల్ దాఖలా ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి పది దినములలోగా వ్రాత పూర్వకంగా మాకు తెలియజేయవలసింది. గడువు తేదీ తరువాత వచ్చు అభ్యంతరాలు మా క్లయింట్స్‌ని బద్ధపరచజాలవు. కావున తెలియజేయటమైనది.

షెడ్యూల్: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రీ, ముత్తుకూరు మండలం, ఈపూరు బిట్ 1-B రెవిన్యూ గ్రామం, పంటపాలెం పంచాయతి, పట్టా నెం.368, ఖాతా నెం. 1197, సర్వే నెం. 289, య.8.54 సెంట్లలోని య.1.005 సెంట్లు లేదా 0.407 హెక్టారులు లేదా 4067 చ.మీ. భూమిలో 3925.45 చ.మీ. లేదా 42253 చ.అడుగుల భూమికి **హద్దులు. తూర్పు:** శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానం భూమి, **దక్షిణం:** గుండ్ల సుబ్బరామిరెడ్డి గారి భూమి, **పడమర:** పరుదాల కలువ, **ఉత్తరం:** 6 లైన్ల పోర్ట్ దారి.

ఇట్లు : **దాసరి సురేష్ కుమార్,** న్యాయవాది
హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురు, మంగళగిరి – 522 503
అమరావతి, గుంటూరు జిల్లా. సెల్ : 93462 33098
మంగళగిరి, ది. 09.07.2025

అడ్డుకుంటారా.. సరేనంటారా!

నూతన మైనింగ్ డీడీకి సవాళ్లెన్నో!

దగదర్తి మండలం చౌటపుత్తేడు సమీపంలో గ్రావెల్ తవ్వకాలు (పాత చిత్రం)

ఈనాడు, నెల్లూరు: జిల్లాలో అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట పడటం లేదు. నదీ గర్భంలో తవ్వకాలను నిషేధిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా దోపిడీ ఆగడం లేదు. సోమశిల నుంచి పెన్నా సముద్రంలో కలిసే వరకు అవకాశం ఉన్న ప్రతిచోటా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. గ్రావెల్, మట్టిదీ అదే పరిస్థితి.. ఈ నేపథ్యంలో జిల్లాపై అవగాహన.. గతంలో ఇక్కడ పనిచేసిన వ్యక్తి జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. దాంతో ఇప్పటికైనా అక్రమాలు ఆగుతాయా? దోపిడీకి అడ్డుకట్ట పడుతుందా? అదే పంథా కొనసాగుతుందా అన్న చర్చ నడుస్తోంది.

గ్రావెల్ మాఫియాకు అడ్డుకట్టేది?

నెల్లూరు నగరంలో ఇళ్ల నిర్మాణం, లేఅవుట్లు మెరక చేసుకునేందుకు అవసరమైన గ్రావెల్, మట్టి, కావలి, సర్వేపల్లి నియోజకవర్గాల నుంచి వస్తోంది. గత ప్రభుత్వంలో దోపిడీకి పాల్పడిన వారే.. ఇప్పటి ప్రజాప్రతినిధులకు సంపాదించి పెడుతున్నారు. ఈదగాలి సమీపంలో ఓ ట్రాన్స్‌పోర్టు నిర్వాహకుడు జాతీయ రహదారి నిర్మాణం పేరిట ఎలాంటి అనుమతులు లేకుండా ధ్వంసం చేస్తున్నారు. నిత్యం నెల్లూరుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక ఈయనతో కలిసి గత ప్రభుత్వంలో గ్రావెల్‌ను దోచిన మరో వ్యక్తి.. కావలిలో తిష్ఠ వేశారు. కొందరు దగదర్తి మండల నాయకుల అండతో గ్రావెల్ తరలిస్తున్నారు.

రాత్రయితే దందా!

రొట్టెల పండగ ప్రారంభం నుంచి నగరంలో ట్రాఫిక్ సమస్య దృష్ట్యా ఇసుక ట్రాక్టర్లను అనుమతించకపోవడంతో పెన్నమ్మ కాస్త కుదుటపడినా.. రాత్రిళ్లు మాత్రం ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. కోవూరు నియోజకవర్గంలోని జమ్మిపాళెం, నెల్లూరు పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, కోడూరుపాడు, పొట్టేపాళెం, జొన్నవాడ, మినగల్లు తదితర చోట్ల తవ్వకాలు జరుగుతుండగా.. నెల్లూరు నగర వీధుల్లో టిప్పర్లు, ట్రాక్టర్లు వరుస కట్టి పోతున్నాయి. పొట్టేపాళెంలో భారీ యంత్రాలు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ పట్టించుకునే అధికారి లేకపోవడం గమనార్హం.

ఎక్కడా అనుమతులు లేవు..

జిల్లాలో గ్రావెల్‌కు ఎక్కడా అనుమతి ఇవ్వలేదు. సర్వేపల్లి, దగదర్తి ప్రాంతాల్లో తవ్వుతున్న విషయం మా దృష్టికి రాలేదు. పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటాం. నదుల్లో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.
– శ్రీనివాసరావు, డీడీ, మైనింగ్

(c) eenadu

ట్రాఫిక్ చిక్కుముడిలో సంజీవని

ఆపద సమయంలో ఆదుకునే అంబులెన్సులకూ ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. నగర సమీపంలో జాతీయరహదారి పనులు జరుగుతున్న దృష్ట్యా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. బుధవారం రెండు అంబులెన్సులు ట్రాఫిక్ జామ్‌లో ఆగిపోవాల్సి వచ్చింది. వాహనాల రద్దీ నేపథ్యంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

యూరియా కష్టాలు.. రైతులు బారులు

మండలంలోని రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. తాత్కాలిక విరమణ అనంతరం బుధవారం పంపిణీ నేపథ్యంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద రైతులు బారులు తీశారు. గంటల తరబడి నిరీక్షిస్తున్నా.. రెండు బస్తాలు మించి ఇవ్వకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ వారికి చాటుగా తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అనంతసాగరం

డెల్టాకు నీటి విడుదల



సోమశిల జలాశయం నుంచి ఆర్ స్లూయిస్ ద్వారా బుధవారం 500 క్యూసెక్కుల నీటిని డెల్టాకు విడుదల చేశారు. జలాశయంలో బుధవారం నాటికి 29.160 టీఎంసీలు నిల్వ ఉండగా– 299.741 అడుగుల నీటిమట్టం నమోదైంది. ఎగువ ప్రాంతాల నుంచి 149 క్యూసెక్కుల వరద చేరుతోంది. ఈ పరిస్థితుల్లో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజుల పాటు నీటి విడుదల కొనసాగనుంది. మరోవైపు పవర్‌టన్నెల్ ద్వారా 2,100 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, అనంతసాగరం

కనిగిరి జలాశయంలో చేపల వేట నిషేధం

సంగం, న్యూస్‌టుడే: కనిగిరి జలాశయం దువ్వూరు చెరువులో ఆగస్టు నెలాఖరు వరకు చేపల వేటను అనుమతి లేదని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పోల్యాయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు పసలకులు చెందిన కొలను కనిగిరి రిజర్వాయర్ మత్స్యసహకార సంఘం సభ్యులు చెల్లించక పోవడంతో ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. దీంతో పాటు ఈ మాసంలో చేపలు గుడ్లు పెడతాయని, అందుకోసం నిషేధం విధించామని పేర్కొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 9,233
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 73,864
వెండి గ్రాము :	రూ. 113. 20

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	110
రిటైల్	132
లేయర్	112
బ్రాయిలర్స్	191
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	218
లేయర్ మాంసం	190
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	125
లేయర్	112
బ్రాయిలర్స్	228
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	250
లేయర్ మాంసం	190

ఆర్థిక ప్రోత్సాహకం.. ప్రతిభావంతులకు అవకాశం

న్యూస్‌టుడే, సంగం

సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు నీట్, ఐఐటీలో ప్రవేశం పొందితే వారికి రూ.లక్ష వంతున ఆర్థిక ప్రోత్సాహకం అందించాలని గురుకుల విద్యాలయ సంస్థ పాలక మండలి సమావేశంలో నిర్ణయించారు. దీంతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరగనుంది. జిల్లాలో గురుకులాలతో పాటు మిగిలిన పాఠశాలల విద్యార్థులకు అవకాశముంది. ఐదుకుసం గుణంగా పదోతరగతి నుంచి ప్రణాళికతో చదివితే ఫలితం ఉంటుంది.

తొలి విడత..

సాంఘిక సంక్షేమశాఖ బాల, బాలికల గురుకుల పాఠశాలల్లో ఇంటర్ ప్రవేశం కోసం సాధారణంగా ప్రతి ఏటా పదోతరగతి వార్షిక పరీక్షలకు ముందుగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఆయా విద్యాలయాలతో పాటు ఎస్సీ, బీసీ సంక్షేమశాఖ వసతి గృహాలు, సాధారణ పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులు ముందుగా దరఖాస్తు చేసుకొని హాజరు కావాలి. అందులో ప్రతిభ చూపితే జిల్లాలోని సంగం, బుచ్చిరెడ్డిపాళెం, కోడూరు, ముత్తుకూరు, కండలేరు, పెద్ద పవని గురుకుల పాఠశాలల్లో ప్రవేశం లభిస్తుంది.

సంగంలోని బాలికల గురుకుల పాఠశాల

ఆరు బాలికలకే..

చీపురుపల్లి, పిఠాపురం, ద్వారకా తిరుమల, కుంటముక్కల, సింగరాయకొండ, కుప్పం బాలికలకు, శ్రీకృష్ణాపురం, అడవితక్కెళ్ళపాడు, బి.పప్పూరు, చిన్నటేకూరు బాలురకు కేటాయించారు. వాటిలో ఉచితంగా ఇంటర్ విద్యాబోధనతో పాటు ఉన్నత కోర్సులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా నియమించిన అధ్యాపక నిపుణుల, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని సంగంలోని బాలికల గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు సుమతి తెలిపారు.

ఇంటర్‌తో పాటు ఐఐటీ, నీట్‌లో శిక్షణ ఇచ్చే గురుకుల పాఠశాలల వివరాలు

జిల్లా	గురుకుల పాఠశాల
విజయనగరం	చీపురుపల్లి
కోనసీమ	పిఠాపురం
ఏలూరు	ద్వారకాతిరుమల
ఎన్టీఆర్	కుంటముక్కల
ప్రకాశం	సింగరాయకొండ
చిత్తూరు	కుప్పం
విశాఖ	శ్రీకృష్ణాపురం
గుంటూరు	అడవి తక్కెళ్లపాడు
అనంతపురం	బి.పప్పూరు
కర్నూలు	చిన్న టేకూరు

500 మార్కులు సాధిస్తే..

తొలి విడత ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు పదోతరగతిలో 500 మార్కులు సాధిస్తే వారికి తిరిగి రెండోసారి పరీక్ష నిర్వహిస్తారు. 50 మార్కులకు జరిగే పరీక్షలో గణితం, భౌతిక, వృక్షశాస్త్రంలో 25 మార్కుల వంతున మల్టిపుల్ ఛాయిస్ విధానంలో 25 వంతున ప్రశ్నలుంటాయి.

ఎంపీసీ కావాలనుకుంటే గణితం, భౌతిక, బైపీసీ అనుకుంటే భౌతిక, వృక్షశాస్త్రం పరీక్ష రాయాలి. అందులో ప్రతిభ చూపితే నీట్, ఐఐటి ప్రవేశాలకు ఎంపికయ్యేందుకు ఉన్నతమైన శిక్షణ ఇచ్చేందుకు సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పది గురుకుల పాఠశాలల్లో ప్రవేశించేందుకు అవకాశముంది.

కావలి కమిషనర్‌పై ఏసీబీ విచారణ జరపాలి

సంక్షేమ కార్యదర్శి ఆమరణ దీక్ష

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: అనైతిక.. అక్రమ బదిలీని వెంటనే రద్దు చేయాలని.. దీని వెనుక మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ఉన్నారని.. ఆయనపై ఏసీబీ విచారణ చేయాలని కావలి పురపాలక సంఘంలో సంక్షేమ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రావెళ్ల భాస్కర్ డిమాండ్ చేశారు. ఈవిషయమై నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ముందు బుధవారం ఆమరణ దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సెలింగ్‌లో కావలిలోని మూడు సచివాలయాలను ప్రాధాన్యతా క్రమంలో ఎంచుకున్నానని, సీనియారిటీ, మెరిట్ ఆధారంగా తనకు శాంతినగర్ సచివాలయానికి, తర్వాత స్థానంలో ఉన్న మరో అయిదుగురిని పురపాలక సంఘానికి కేటాయించారని తెలిపారు. తుది జాబితాలో సూళ్లూరుపేట కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. దీని వెనుక కావలి పుర కమిషనర్ శ్రావణ్‌కుమార్ ఉన్నారని ఆరోపించారు. పట్టణంలో భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వడంలో అవినీతికి పాల్పడుతున్నారన్నారు. దీన్ని ఎమ్మెల్యే కృష్ణారెడ్డికి తెలియజేశానని, నాపై కక్ష పెంచుకొని, సూళ్లూరుపేటకు బదిలీ చేయడం అన్యాయమన్నారు. కమిషనర్ అవినీతికి సంబంధించి ఆధారాలు ఉన్నాయన్నారు. పార్కు నిర్మించకుండానే బిల్లులు పెట్టారన్నారు. లోకాయుక్త, ఏసీబీ ద్వారా విచారణ కమిటీ వేస్తే ఆధారాలను బయటపెడతానని, తనకు న్యాయం జరిగే వరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

ప్లకార్డుతో కార్యదర్శి రావెళ్ల భాస్కర్

ఆరోపణలన్నీ నిరాధారం

జి.శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి

కార్యదర్శి భాస్కర్ చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవి. అతనిపై పలు ఆరోపణలు ఉన్నాయి. గతంలో సస్పెండయ్యారు. బదిలీ విషయం మా పరిధిలో లేదు.

పారా అథ్లెట్‌కు సోమిరెడ్డి చేయూత

ముత్తుకూరు, న్యూస్‌టుడే: పారా అథ్లెటిక్స్ పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్వర్ణ పతకాలు సాధించిన ముత్తుకూరుకు చెందిన భవానీని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం అభినందించారు. మంచి ప్రతిభ కనబరిచి ప్రపంచ స్థాయిలో రాణించిన భవాని రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచిందని ప్రశంసించారు. సోమిరెడ్డి శృతి విద్యార్థిని సన్మానించి, సోమిరెడ్డి ఫౌండేషన్ ద్వారా నగదు అందజేశారు. భవిష్యత్తులో అవసరమైన సహాయాన్ని ఫౌండేషన్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు.

భవానీని సన్మానించి ఆర్థిక సహాయం అందజేస్తున్న సోమిరెడ్డి శృతి

విద్యార్థులకు వసతులు కల్పిస్తాం

నెల్లూరులోని వీఆర్ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చాలని కమిషనర్ వైవో నందన్ సూచించారు. బుధవారం పాఠశాలకు వచ్చి విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో భోజనాన్ని తిని నాణ్యతను చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫారం, బ్యాగులు, షూస్ ఇతర విద్యా సామగ్రిని అందించి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం: కలెక్టర్

పరికరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు గ్రూపుల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో వార్షిక రుణ, జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణ చెల్లింపులను మెరుగుపరుస్తూ రుణ పరిమితి పెంచి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు మైక్రో క్రెడిట్ ప్లాన్ సమర్థంగా అమలు చేయాలని సూచించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల ఆధ్వర్యంలో రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందించి బ్యాంకు రుణాలు పొందేలా కృషి చేయాలన్నారు. డీఆర్‌డీఏ కార్యాలయం ప్రాంగణంలో లబ్ధిదారులకు సబ్సిడీపై కేటాయించిన పిండి మిల్లులు, చపాతి తయారీ మిషన్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల యూనిట్లను పరిశీలించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, ఎల్‌డీఎం మణిశేఖర్, నాబార్డు డీడీఎం బాబు, జిల్లా వ్యవసాయ అధికారిణి సత్యవాణి, పశు సంవర్ధక శాఖ జేడీ రమేష్‌నాయక్, మత్స్య శాఖ అధికారి చాన్‌బాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, బ్యాంకర్లు పాల్గొన్నారు.

వెంకట్రామపురంలోని బ్యాంక్ వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగ, సిబ్బంది

గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల ఆందోళన

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏపీజీబీ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. వెంకట్రామాపురంలోని రీజినల్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ధర్నాలో రీజినల్ సెక్రటరీ పి.సుబ్బారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడాన్ని మానుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయకుమార్, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ లియాఖత్ అలీ పాల్గొన్నారు.

APSRTC
పల్లె వెలుగు
SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Improvements to In and Out Gates at Bus Station, Kakinada, Kakinada District. 2. Renovation of Inspection Pit at Bus Depot, Amalapuram, Dr.B.R.A.Konaseema District. 3. Providing Extension to the existing Parcel Office (Dispatch Unit) of size 30'x21' in new Bus Station at Eluru, Eluru District. 4. Providing Cement Concrete Pavement to the yard in between I & II Depot Gates in Bus Station at Nellore, SPSR Nellore District. 5. Construction of Basement walls and raising of flooring in Bus Body repair shed -2 of 60'x40' size in ZWS, Nellore, SPSR Nellore District. 6. Repairs and Improvements to the Bus Station Building at Pamidi in Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.07.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 28.07.2025, 4.00 PM. Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 08/CCE/APSRTC/2025-26, Dt. 08-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

రైల్వే ఆస్తులు.. వినియోగిస్తే వరమే!

నాటి వైభవానికి చిహ్నంగా లోకోషెడ్

న్యూస్‌టుడే, బిట్రగుంట

ఒకనాడు రాష్ట్రంలో బిట్రగుంట ఎంతో గుర్తింపు ఉన్న ప్రాంతం. రైల్వే పరంగా కీలకంగా ఉండేది. కాలక్రమంలో పరిస్థితులు మారాయి. ఆనాడు సమకూరిన ఆస్తులన్నీ నిరుపయోగంగా మారాయి. వందలాది ఎకరాల భూములు కంప చెట్లతో నిండిపోయాయి. వీటిని వినియోగంలోకి తీసుకొస్తే జిల్లాకు గుర్తింపు వస్తోంది. ఇందుకు జిల్లా నాయకులు ఐక్యంగా పనిచేస్తే ప్రగతి పట్టాలపైకి ఎక్కే పరిస్థితి ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది దాటింది. పార్లమెంట్, రాజ్యసభలో వాణి వినిపించినా ఎలాంటి అడుగులు పడలేదు. రూ. వందల కోట్లు విలువైన రైల్వే ఆస్తులు శిథిలావస్థకు చేరాయి. జీవం పోస్తే పూర్వ వైభవం, ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.

ఆంగ్లేయుల కాలంలో దేశంలో బిట్రగుంట రైల్వేకి ప్రత్యేక స్థానం ఉంది. విజయవాడ-చెన్నై మధ్య బిట్రగుంట ఉండడంతో బ్రిటీష్ వారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో రైల్వే పరంగా అభివృద్ధి చేశారు. ఏక సమయంలో 44 స్టీమ్ ఇంజిన్లకు మరమ్మతులు చేసే సామర్థ్యంతో స్టీల్ హార్సర్స్ రౌండ్ షెడ్, లోకోషెడ్ అనుసంధానంగా విద్య, వైద్యం, వివిధ విభాగాల కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. అయిదు వేల మంది రైల్వే కార్మికులు నివాసం ఉండడంతో బిట్రగుంట, చుట్టు పక్కల 100 గ్రామాలకు ఉపాధి లభించేది.

నాయకులంతా కదిలితే..

బిట్రగుంట రైల్వే ప్రగతి జిల్లా నేతలంతా కలసి కృషి చేస్తే సాధ్యమవుతుంది. కావలి నియోజకవర్గ పరిధిలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీదా మస్తాన్‌రావు, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఉన్నారు. వీరు మిగతా వారిని కూడా కూడగట్టి కార్యాచరణ చేపడితే ఇక్కడ ఆస్తులకు రక్షణతో పాటు ఉపయోగంలోకి వస్తాయి. ఈప్రాంత ప్రజలకు ఉపాధి కూడా లభిస్తోంది.

కళ తప్పిందిలా..

నాలుగు దశాబ్దాల క్రితం విజయవాడ- చెన్నై మధ్య ఎలక్ట్రికల్ రైలింజన్ల ప్రవేశంతో లోకో ఇంజిన్ల అవసరం లేకుండా పోయింది. లోకోషెడ్, స్టీల్ హార్సర్స్ రౌండ్ షెడ్ మూతపడడంతో బిట్రగుంటకు ప్రాధాన్యం తగ్గింది. ఎన్ని ఉద్యమాలు చేసినా పాలకులు పట్టించుకోలేదు. ఆస్తులు శిథిలమై.. భూములు అడవిని తలపిస్తున్నాయి.

అడవిని తలపిస్తున్న విలువైన రైల్వే భూములు

పడుగుపాడులో వంతెన పనులు పరిశీలిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అధికారులు

సాగుదారులకు ఇబ్బంది లేకుండా నిర్మాణం

కోవూరు, న్యూస్‌టుడే: సాగుదారులకు ఇబ్బందులు రానీయకుండా సదరన్ ఛానల్ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో హైవే అథారిటీ వారు వంతెన నిర్మాణ పనులు సరిగా చేపట్టకపోవడంతో స్థానిక రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం నిలిచిన వంతెన నిర్మాణాన్ని బుధవారం వారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సైడ్ వాల్ వంతెన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గోడ కూలి శ్రామికుడి మృతి

కావలి, న్యూస్‌టుడే: గోడ కూలడంతో కూలీ మృతి చెందిన వైనమిది. పోలీసుల వివరాల మేరకు పట్టణంలోని చింతంవారివీధిలో నూతనంగా మురుగుకాలువ, సీసీరోడ్డు పనులు చేపట్టారు. అందులో భాగంగా బోగోలు మండలం చెర్లో అగ్రహారం సాంబశివాపురం గ్రామమానికి చెందిన తాతా వెంకయ్య(55) రహదారి అంచున మురుగు కాలువ నిమిత్తం గుంత తవ్వుతుండగా, మరో పక్క ఉన్న పాత గోడ ఒక్కసారిగా కుప్పకూలి ఆయనపై పడింది. దీంతో ఆయన మృతిచెందారు. ఈ ఘటనపై కావలి ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

ప్రసన్న ఇల్లు ధ్వంసం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోవూరు జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత బుధవారం రాత్రి దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రోద్బలంతోనే వారి ముఖ్యఅనుచరులైన కోడూరు కమలాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణచైతన్య, గుడి హరికుమార్‌రెడ్డి తదితరులు వంద మందికి పైగా సుజాతమ్మ కాలనీలోని ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఆయన్ను హత్య చేయాలనే ఉద్దేశంతోనే దాడి జరిగిందని, ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె వెంట వైకాపా మహిళా నాయకులు లక్ష్మీసునంద తదితరులు ఉన్నారు.

జగన్ గారూ.. ప్రసన్న మురికి మాటలను సమర్థిస్తారా?

అండగా నిలిచిన పార్టీ నాయకత్వానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కృతజ్ఞతలు

బుచ్చిరెడ్డిపాళెం, విడవలూరు, న్యూస్‌టుడే: 'జగన్ గారూ... వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్న జుగుప్సాకర మాటలను సమర్థిస్తారా..' అని కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతిరెడ్డి ప్రశ్నించారు. బుచ్చి, విడవలూరు మండలం వరిణి ప్రాంతాల్లో బుధవారం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ' ఏ ఒక్క వైకాపా రాజకీయనాయకుడైనా అమ్మ, ఆడబిడ్డ, కూతురు, చెల్లి ఉన్నవారు వారి ఇళ్లల్లో ఈ మాటలు వినిపిస్తే క్షేమంగా వదులుతారా అని ప్రశ్నించారు. ప్రసన్నది మనుషుల భాష కాదన్నారు. కడుపు మండిన కోవూరు నియోజకవర్గ బిడ్డలు తన తల్లిని అవమానించారని కోపంతో కొంచెం చేస్తే.. మీరే అన్నీ ధ్వంసం చేసుకొని షామియానాలు వేసి ఎగ్జిబిషన్ చేసి ఇదంతా చూసిపోవాలంటున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వం అండగా నిలబడిందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా భువనేశ్వరమ్మ, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు అందరూ తనకు మద్దతిచ్చారన్నారు. మురికి వ్యాఖ్యలు చేసిన ప్రసన్న లాంటి చీడ పురుగులను రాజకీయాల నుంచి తరిమేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు చూసి ఓర్వలేకపోతున్నారని ప్రసన్నపై మండిపడ్డారు. తనకు అండగా నిలిచి సంఘీభావం ప్రకటించిన మహిళలు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.' అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయా.. లేదా అని కరపత్రాలు పంపిణీ చేశారు.

రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు ఉత్తమ అవార్డు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నెల్లూరు రెడ్‌క్రాస్ సొసైటీ ఉత్తమ జిల్లా శాఖ అవార్డును కైవసం చేసుకుంది. రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం జరిగింది. ఇందులో జిల్లా శాఖకు ఉత్తమ అవార్డు అందజేశారు. దీన్ని ఆ శాఖ జిల్లా ఛైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ చమర్తి జనార్దన్‌రాజు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ నుంచి అందుకున్నారు. జిల్లా శాఖలో వివిధ కార్యక్రమాల్లో సేవలందించిన మాజీ ఛైర్మన్ డాక్టర్ ఏ.వి.సుబ్రమణ్యం సేవా అవార్డు, మునగా వరలక్ష్మీ బంగారు పతకం అందుకున్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

కావలి గ్రామీణం,న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా ఆదాయంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్(ఏపీసీఎన్‌ఎఫ్) జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని కొత్తపల్లిలో ప్రకృతి వ్యవసాయ చేస్తున్న రైతులను అభినందించారు. పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం మునిరత్నం, రీజనల్ టెక్నికల్ కోఆర్డినేటర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

నెల్లూరుగ్రామీణం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి బుధవారం నగరంలోని వనంతోపు వద్ద రూ.15 కోట్లతో మినీబైపాస్ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలంటే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒక్కడి వల్లే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. సుపరిపాలనపై తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నగరంలోని 29వ డివిజన్ వీఎమ్మార్ నగర్ నుంచి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు.

ఆ నూకలు ఎవరివి?

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హమాలీలు లేకుండానే బియ్యం బస్తాలు దిగుమతి చేయడంపై బుధవారం కొత్తూరు ఎఫ్‌సీఐ గోదాము వద్ద గందరగోళం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. బుధవారం దేశ వ్యాప్తంగా సమ్మె కావడంతో హమాలీలు సెలవు పెట్టారు. బయట ప్రాంతానికి చెందిన కూలీలను తీసుకొచ్చి ఎఫ్‌సీఐ గోదాములో బస్తాలు దించడంతో హమాలీలు తెదేపా నాయకుడు ఆషిక్ అలీఖాన్‌ను సంప్రదించారు. వీరంతా కలిసి గోదాముకు చేరుకుని పరిశీలించగా బియ్యం బస్తాల్లో నూకలు ఉండటాన్ని గుర్తించారు. దీంతో వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు అక్కడకు చేరుకొని విచారిస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Looking for investors for my upcoming dosa and cloud kitchen, if interested. call and meet: 9090909365

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

REAL ESTATE

FLAT FOR SALE

నెల్లూరు సిటీ, ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో అపార్ట్మెంట్, 3rd ఫ్లోర్‌లో 1560 Sft గల 3 BHK Flat, 40 లక్షలకే అమ్మకానికి కలదు. కొనదలచినవారు వివరాలకు సంప్రదించండి. ✆ 94415 82575

అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

PLOT FOR SALE

కృష్ణపట్నం పోర్టు, ముత్తుకూరు రోడ్డు, కాకుపల్లి మరియు బుచ్చిరెడ్డిపాళెం వద్ద వెంటనే ఇంటి నిర్మాణానికి అనువైన సుడా ప్లాట్లు, బ్యాంక్‌లోన్‌తో, కే॥ 15 లక్షలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. ✆ 90320 14011

TO LET

COMMERCIAL

TOLET @ మాగుంట లేఅవుట్ నెల్లూరు సిటీ మాగుంట లేఅవుట్ మెయిన్‌రోడ్‌లో Ready to Occupy 3,4,5 అంతస్తులు 10,000 SFT (ఫర్నిచర్‌తో సహా) బాడుగకు కలదు. Schoolsకి అనుకూలం. సంప్ర: ✆ 99497 22999

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

అడ్మిషన్ డిపార్ట్‌మెంట్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్, టెలికాలింగ్‌లో అనుభవం కల్గిన లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత : B.Tech, డిగ్రీ, MBA, జీతం 10-12k+ Inc. (టార్గెట్ లేదు) ✆ 79934 71557

పొదలకూరు మండలం కిసాన్ క్రాఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు 5 సంవత్సరముల అనుభవం కలిగిన ముగ్గురు (03 No's) మగ వంట మనిషి కావలెను. వయస్సు: 40 లోపు. సం॥ ✆ 91821 78985

DOST, EICHER - 4.5, 6.5 & 10 Ton, వెహికల్‌కి డ్రైవర్లు -4 కావలెను. లైసెన్సు, బ్యాడ్జ్, అనుభవం కలవారికి ప్రాధాన్యత. నెల్లూరు Cont: 79815 40612

శ్రీసిటీలో ప్రముఖ MNC చాక్లెట్ తయారీ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్ కావలెను. 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం రూల్ 61A ప్రకారం సేఫ్టీ ఆఫీసర్ నియమించబడును. అర్హత : B.Tech, డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మరియు తగిన అనుభవం కలిగి ఉండవలెను. అర్హత అనుభవాన్ని బట్టి Salary నిర్ణయించబడును. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి అర్హత మరియు అనుభవం గలవారు ఈ క్రింది MAIL IDకి మరియు ఆఫీసు చిరునామాకు BIO-DATA పంపగలరు. bhaskar.rao@mdlz.com. Mondelez India Foods Pvt. Ltd. (Formerly Cadbury India Ltd) 6055, Central Express Way Sector-25, Sri City, Tirupati District. 517646.

ఓపి / రిసెప్షన్‌కు లేడీ స్టాఫ్ కావలెను. Timing: 9 AM to 7-30 PM, కస్తూరిబా హాస్పిటల్, సండేమార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. ✆ 94919 22489

కావలెను
గీతామయి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 94400 96138, 80195 05040

FACULTY/ TEACHERS

WANTED TEACHER TO TEACH IX, X HINDI-1, VI TO X COMPUTER-1, SPOKEN ENGLISH-1. Attractive Salary. CONT: VIVEKANANDHA SCHOOL, BUCHI. ✆ 94401 22213.

TOURS AND TRAVELS

11-7-25 తేది, 2 రోజులు, టిక్కెట్: 3250/-, (A.C.బస్సు, భోజనం, రూమ్) పట్టిసీమ, అప్పలక్ష్మీగుడి, వాడపల్లి, 1000 స్తంభాలు, భీక్కవోలు. K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

చింతలపాలెం గొంతెండుతోంది

ఆందోళన చేస్తున్న మహిళలు

న్యూస్‌టుడే, వింజమూరు

చింతలపాలెంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. మహిళలు పనులు మానుకుని మరీ నీటి కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. గతేడాది వర్షాలు తక్కువగా పడడంతో చెరువుకు అరకొరగా నీరు చేరింది. ప్రస్తుతం ఒట్టిపోయి కనిపిస్తోంది. దీంతో భూగర్భ జలం అడుగంటింది. సుమారు వెయ్యి మంది జనాభా ఉన్న గ్రామంలో బోర్లన్నీ 300 అడుగుల లోతులో ఉంటాయి. వాటి నుంచి రెండు నెలలుగా అసలు నీరు రావడం లేదు. నీటి పథకం వద్ద వేసిన బోరు పరిస్థితి అలానే ఉంది. మరో బోరు నుంచి గంటసేపు మాత్రమే అది కూడా కొద్దిగా వస్తున్నాయి. దీంతో రెండు చోట్ల ఉన్న చేతిపంపుల ఆధారంగా గ్రామస్థులు నీటిని పట్టుకుంటున్నారు. కొందరు నీటి ట్యాంకులతో పొలాల నుంచి తెచ్చుకుంటున్నారు. కొండ దిగువన ఉండే బీసీ, ఎస్సీ, గిరిజన కాలనీల్లో సమస్య అధికంగా ఉంది.

● ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చింతలపాలెంలో తాగునీటి సమస్య తన దృష్టికి వచ్చిందన్నారు. సమస్య పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

అవస్థలు పడుతున్నాం: - దుత్తడి జయసుధ, కొత్తపేట వెంకటలక్ష్మమ్మ

రెండు నెలలుగా తాగునీటి పథకం నుంచి నీరు సక్రమంగా రావడం లేదు. అక్కడ ఉన్న బోర్లు నీటిని సరఫరా చేయలేక నిలిచిపోతున్నాయి. చేతి పంపు ఆధారంగా కాలం వెళ్లదీస్తున్నాం. అందులోనూ సక్రమంగా రావడంలేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

అధికారులు, ప్రజాప్రతినిధుల డుమ్మా

కలిగిరి : మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడంపై ఎంపీపీ మెట్టుకూరి శిరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశం జరిగింది. ఎంపీడీవో ప్రత్యూష ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు శాఖల అధికారులు అభివృద్ధి పనుల గురించి వివరించారు. ప్రధానంగా వైద్యం, విద్యుత్తు, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీల కార్యదర్శులు డుమ్మా కొట్టడం ఏంటన్నారు. కొందరు అధికారులు రాకుండా, కింది స్థాయి సిబ్బందిని పంపడం బాలేదన్నారు. వీరిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మరోవైపు 23 మంది సర్పంచులకు ఏడుగురు, 13 మంది ఎంపీటీసీ సభ్యులకు ఆరుగురు మాత్రమే హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కాలువలు అధ్వానం.. పట్టించుకోని యంత్రాంగం

న్యూస్‌టుడే, లింగసముద్రం, కందుకూరు

రాళ్లపాడు జలాశయం కుడి, ఎడమ కాలువలు అధ్వానంగా మారాయి. సాగు నీరందించడంలో కీలకంగా ఉన్న.. ఏళ్ల తరబడి మరమ్మతులు చేయకపోవడంతో పాలకుల నిర్లక్ష్యంగా నీరందని పరిస్థితి నెలకొంది. ఏటా రైతులు ఇబ్బందులు పడుతున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్నా పాపాన పోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పెంట్రాల సమీపంలో దెబ్బతిన్న ఎడమ కాలువ లైనింగ్ గోడ

కోతకు గురై..

కందుకూరు నియోజకవర్గంలోని రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువను 60 ఏళ్ల క్రితం నిర్మించారు. గుడ్లూరు, లింగసముద్రం, కొండాపురం మండలాల్లో 20 కి.మీ పొడవునా విస్తరించి ఉంది. దీని పరిధిలో అధికారికంగా 13,500 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. ప్రస్తుతం రాళ్లపాడు, ఇసుకపాలెం, అన్నేబోయినపల్లి, పూలేటిపల్లి ప్రాంతాల్లో కాలువ లైనింగ్ గోడలు కోతకు గురికావడంతో సాగునీరు సక్రమంగా అందని పరిస్థితి ఉంది. 2012లో కొంత నిధులు వెచ్చించి వీటికి మరమ్మతులు చేపట్టారు. నాణ్యత లోపం కారణంగా అనతి కాలంలోనే దెబ్బతిన్నాయి. ప్రస్తుతం సంబంధిత అధికారుల నిర్వహణ కొరవడడంతో అధ్వానంగా కనిపిస్తున్నాయి. బ్రాంచి కాలువలు సైతం మరమ్మతులకు గురయ్యాయి.

హామీలకే పరిమితం

ఎడమ కాలువ పొడవు మూడు కిలోమీటర్లు ఉంది. 1500 ఎకరాల్లో రైతులు పంటలు పండిస్తున్నారు. చాలా చోట్ల కాలువ లైనింగ్ గోడలు దెబ్బతిన్నాయి. 2012లో వచ్చిన నిధులతో కాలువను విస్తరిస్తామని నాటి పాలకులు హామీ ఇచ్చారు. కానీ నేటికీ కార్యాచరణ నోచుకోలేదు. దీంతో పంటలు సాగు సమయంలో చివరి ఆయకట్టుకు నీరు అందకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వంలోనైనా జలవనరులశాఖ ఉన్నతాధికారులు స్పందించి దెబ్బతిన్న లైనింగ్ గోడలకు మరమ్మతులు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపుతాం

వెంకటేశ్వర్లు, డీఈ, రాళ్లపాడు జలాశయం

కాలువల లైనింగ్ గోడల మరమ్మతులకు గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. కానీ నిధులు మంజూరు కాలేదు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కాలువల నిర్వహణ, మరమ్మతుల విషయమై అంచనాలు సిద్ధం చేస్తాం. అధికారులకు తిరిగి ప్రతిపాదనలు పంపుతాం.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మాచవరం అంగన్‌వాడీ కేంద్రం దగ్గర ఉన్న వాటర్ ట్యాంకు పైపులు లీకై నీరు వృథాగా పోతోంది. **- బ్రహ్మయ్య, మాచవరం**

సమాధానం: కొత్త పైపులు వచ్చిన వెంటనే పనులు చేయిస్తాం. **- రసూల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, - న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం**

? పారపల్లి ఎస్సీ కాలనీలో ర.భ.శాఖ రోడ్డు పక్కనే ఉన్న మురుగు కాలువ పూడికతో నిండిపోయింది. **- రాజేష్, గ్రామస్థుడు**

✓ సమస్య నా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- ప్రదీప్, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, - న్యూస్‌టుడే, కొండాపురం**

? పట్టణంలోని సంకల్ప ఆసుపత్రి వీధిలో 10 రోజులు నుంచి కాలువలు శుభ్రం చేయక దుర్వాసన వస్తోంది. **- ఒ.కోటేశ్వరమ్మ**

✓ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. **- కె.అనూష, మున్సిపల్ కమిషనర్, - న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం,**

? బండకిందపల్లి నుంచి నర్రవాడ వెళ్లే మార్గంలో చిన్నపాటి వర్షం పడినా రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటోంది. **- శ్రీనివాసులు**

✓ ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది. **- తిరుమలయ్య, పీఆర్ ఏఈ, - దుత్తలూరు**

? శాఖవరంలోని వీఆర్‌కోట రహదారిలో ప్రార్థనామందిరం సమీపంలో చెత్తాచెదారం వేస్తున్నారు. వెంటనే తొలగించాలి. **- కోటయ్య**

✓ సర్పంచితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. **- సురేష్, పంచాయతీ కార్యదర్శి, - న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

? కావలి మండలం రుద్రకోట వద్ద చెరువు పరిసరాల్లో గ్రావెల్ అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. **- నారాయణ,**

✓ ఈ విషయం నా దృష్టికి రాలేదు. పరిశీలించి అక్రమ తవ్వకాలు చేస్తుంటే అడ్డుకుంటాం. **- హరీష్, ఏఈ - న్యూస్‌టుడే, కావలి**

అనుచిత వ్యాఖ్యలు దారుణం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు, దుత్తలూరు, న్యూస్‌టుడే: మహిళలను కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు ఎవరు చేసినా ముక్త కంఠంతో ఖండించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. స్థానిక తెదేపా ప్రధాన కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. వేమిరెడ్డి కుటుంబానికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలా వ్యవహరించాడన్నారు. మహిళా ఎమ్మెల్యేను సభ్య సమాజం తలదించుకునేలా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి అన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలే కానీ ఇలా మురికి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.

హెచ్‌ఎంపై దాడి హేయమైన చర్య

దగదర్తి : కట్టుబడిపాలెం పాఠశాల హెచ్‌ఎం సుబ్బారావుపై దాడి హేయమైన చర్య అని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. బుధవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

దుకాణాల్లో తనిఖీ

కావలి, గుడ్లూరు, ఉదయగిరి, వరికుంటపాడు, న్యూస్‌టుడే: పాఠశాలలకు దగ్గరగా ఉండే దుకాణాల్లో నిషేధిత ఉత్పత్తులు విక్రయించకుండా బుధవారం కావలి గ్రామీణస్టేషన్ ఎస్సై తిరుమలరెడ్డి ముసునూరు జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో తనిఖీలు నిర్వహించారు. నిషేధిత ఉత్పత్తులైన ఖైనీ, గుట్కా, తదితరాలు విక్రయించరాదని దుకాణదారులకు సూచించారు. ఎక్కడైనా విక్రయిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడ్లూరు, వరికుంటపాడులో ఎస్సైలు వెంకట్రావు, రఘునాథ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఉదయగిరిలో పలు పాఠశాలలు, కళాశాలల పక్కన పొగాకు ఉత్పత్తులు విక్రయించే దుకాణదారులకు ఎస్సై కె. ఇంద్రసేనారెడ్డి జరిమానా విధించారు.

ప్రతిభకు సత్కారం

కావలి, న్యూస్‌టుడే: [illegible] ఐఎంఎ, జనవిజ్ఞానవేదికలు సంయుక్తంగా బుధవారం సత్కరించాయి. ఏటా ఈ కార్యక్రమాన్ని చేపడతామని జనవిజ్ఞానవేదిక కావలి పట్టణ గౌరవాధ్యక్షులు బెజవాడ రవికుమార్, అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా, గోపికృష్ణ, హరినాథ్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి రైతుల అభిప్రాయాలు : ఎమ్మెల్యే

కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కరేడు ప్రాంత రైతుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణ తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరేడు ప్రాంత రైతులతో సమావేశం నిర్వహించామని, వారిలో కొందరు పరిహారం ఎక్కువ ఇస్తే భూములిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, మరికొందరు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ సక్రమంగా ఇవ్వాలని కోరారన్నారు. ఎకరం, అర ఎకరం పొలాలను ప్రభుత్వం తీసుకుంటే తమ పరిస్థితి ఏంటని కొంతమంది చెప్పారన్నారు. వారందరికీ మేలు చేసేలా కృషి చేస్తానన్నారు. వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లె సమీపంలో 100 ఎకరాల్లో ఓడరేవుకు అనుబంధంగా ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. కూటమి ఏడాది పాలనపై వైకాపా నాయకులు నిర్వహిస్తున్న కార్యక్రమం హాస్యాస్పదమన్నారు. అనంతరం పట్టణంలోని టెక్కలిపాలెంలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు నాగరాజు, లక్ష్మీనరసింహం, కృష్ణారెడ్డి, ఆర్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే మురుగు ప్రవాహం

ఉదయగిరి పట్టణంలోని దిలావర్‌భాయ్ వీధిలో మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్లలో నుంచి వచ్చే వృథా నీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో చిన్నారులు, వృద్ధులు అదుపు తప్పి పడిపోతూ గాయాలపాలవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉదయగిరి**

ప్లాస్టిక్ వ్యర్థాలకు జల్లెడ

పట్టణ నడిబొడ్డున ఉన్న గుండంకట్ట కుంటను శుభ్ర పరిచేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఆక్రమణలు లేకుండా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు చుట్టూ రక్షణ వల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. అలాగే కుంటలోకి ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు రాకుండా ఎన్టీఆర్ కూడలి, ఆర్టీసీ డిపో సమీపంలోని ప్రధాన కాలువల్లో ఇనుప జల్లెడలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె.అనూష తెలిపారు. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

కొమ్మలు కొట్టమంటే.. చెట్లే నరికేస్తారా?

కొండముడుసుపాలెం వద్ద కేజీటీ రహదారి పక్కన పచ్చని చెట్లను తొలగిస్తుండడంపై గ్రామస్థులు అడ్డుకున్నారు. గతంలో ఎండిన చెట్టు కొమ్మలను తొలగించేందుకు వేలం నిర్వహించగా.. పాట దక్కించుకున్న వ్యక్తులు ప్రస్తుతం చెట్లను ముక్కలుగా చేసి కావలికి తరలిస్తున్నారు. పంచాయతీ సిబ్బంది ర.భ.శాఖ అధికారులకు తెలపడంతో మొద్దులను అక్కడే వదిలి వెళ్లిపోయారు. ఏఈ అహ్మద్‌బాషా మాట్లాడుతూ రహదారికి అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని సూచించామన్నారు. ముక్కలుగా చేసిన చెట్టును వేలం నిర్వహించి, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం**

ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక

పెట్రోలు బంకు సమీపంలోని మినీ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడం.. తీగలు కిందనే వేళాడుతుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై డిస్కం ఏఈ దస్తగిరి మాట్లాడుతూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, దగదర్తి**

వృద్ధుడి అదృశ్యం

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటి నుంచి వెళ్లిన వృద్ధుడు కనిపించటం లేదనే ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై బాలమహేంద్రనాయక్ తెలిపారు. మండలంలోని పందలపాడుకు చెందిన 82 సంవత్సరాల కంజుల వెంకటసుబ్బారెడ్డి గత నెల 28వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయారు. బంధువుల దగ్గర చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. డ్రోన్ ద్వారా గ్రామ సమీపంలో వెతికించినా కనిపించలేదు. దీంతో బుధవారం ఫిర్యాదు చేశారు. మతిస్థిమితం సక్రమంగా లేక గతంలోనూ ఇలానే వెళ్లి తిరిగి వచ్చినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పూరిల్లు దగ్ధం

జలదంకి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం కావడంతో పాటు గ్యాస్ సిలెండర్ పేలిన సంఘటన జలదంకి గిరిజన కాలనీలో బుధవారం రాత్రి జరిగింది. కావలి అగ్నిమాపక శాఖ ఇన్‌ఛార్జి అధికారి సుధాకర్ తెలిపిన వివరాల మేరకు.. కాలనీకి చెందిన పోట్లూరి శివ,భారతి దంపతులు వారం రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కూలి పనుల నిమిత్తం అన్నవరం గ్రామానికి వెళ్లారు. బుధవారం రాత్రి విద్యుదాఘాతంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఇంటిలోపల ఉన్న గ్యాస్ సిలెండర్ పేలి పెద్ద శబ్దం రావటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించగా వారు వచ్చి మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. రూ.1.50 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కావలిలో కార్మికుల నిరసన ప్రదర్శన

కావలి, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో కార్మికులు, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు పలు సంఘాల నాయకులు నిరసనలు చేశారు. సమస్యలను వెంటనే తీర్చాలంటూ ర్యాలీలు నిర్వహించారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా సమస్యల పరిష్కారంలో నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ, ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్స్ సంఘాలు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, బృందం**

ఉదయగిరిలో..

ఉలవపాడులో: నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

డిమాండ్లు తీర్చాలి

దుత్తలూరు, ఉదయగిరి: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట మండలంలోని వీఆర్‌ఏలు ఆందోళన చేశారు. రెవెన్యూపరంగా ఎన్నో సేవలు అందిస్తున్నామని, తమకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచాలన్నారు. ఉదయగిరిలో వీఆర్‌ఏలు తహసీల్దారు రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. రీ సర్వేలో పాల్గొంటున్న వీఆర్‌ఏలకు టీఏ, డీఏలు చెల్లించాలన్నారు. అర్హులకు పదోన్నతులు కల్పించాలన్నారు.

మోసపు పాలన ఎండగట్టాలి: వైకాపా

కందుకూరు పట్టణం : కూటమి ప్రభుత్వ మోసపు పాలనను ఎండగట్టాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ అన్నారు. పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో బుధవారం పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గొలుసు దుకాణాలు, కల్తీ మద్యం కేంద్రంగా మారిందని, రేషన్, ఇసుక మాఫియాకు అడ్డా అయిందని గత ప్రభుత్వంలో ఇండోసోల్‌కు చేవూరు ప్రాంతంలో భూములు కేటాయిస్తే.. కూటమి ప్రభుత్వం కరేడు ప్రాంతానికి మార్చిందన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కళాశాలకు సామగ్రి అందజేత

బిట్రగుంట, న్యూస్‌టుడే: మెగా పీటీఎమ్ స్ఫూర్తితో కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ఆనందంగా ఉందని బిట్రగుంట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలో జరిగిన సమావేశానికి దాత పరిమి సీతారామయ్య హాజరయ్యారు. తన తల్లి కనకదుర్గాంబ జ్ఞాపకార్థం 25 ప్లాస్టిక్ కుర్చీలు, సౌండ్ సిస్టమ్, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, షటిల్ కోర్టులు ఏర్పాటుకు పరికరాలు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, అధ్యాపక బృందం దాతను సత్కరించారు.

గోగులపల్లి రోడ్డు విస్తరణ పనులెన్నడో..?

అల్లూరు, న్యూస్‌టుడే: తీర ప్రాంత గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మాణం చేసిన వంతెనకు అనుగుణంగా అల్లూరు- గోగులపల్లి రోడ్డు విస్తరణ లేకపోవటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటుగా ప్రయాణం చేయాలంటే ప్రజలు భయపడుతున్నారు. అల్లూరు, విడవలూరు మండలాల తీర ప్రాంత గ్రామాలను కలుపుతూ పైడేరు వాగుపై దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితం వంతెన నిర్మాణం చేశారు. 25 గ్రామాల ప్రజలకు దూరభారం, సమయం తగ్గింది. దీంతో ఉప్పు లారీలు, మత్స్య సంపదను తరలించే వాహనాలతో రద్దీ పెరిగింది. అందుకు తగినట్లు రోడ్డు విస్తరణ పనులు చేయలేదు. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయాలపాలయ్యారు. రోడ్డు విస్తరణ పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ర.భ ఎఈ భరత్‌కుమార్‌రెడ్డిని వివరణ కోరగా ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

చాలా కష్టంగా ఉంది: పోలయ్య, రామతీర్థం

గోగులపల్లి రోడ్డులో ప్రయాణం చేయాలంటే చాలా కష్టంగా ఉంది. ఇటీవల రాత్రి సమయంలో మా బంధువు ఒకరూ ప్రమాణం చేస్తూ ప్రమాదానికి గురయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు విస్తరణ చేయాలి.

యువతులు.. సమాజ సేవకులు

న్యూస్‌టుడే, కావలి

ఆ యువతులు విద్యాభ్యాసం చేస్తూనే వివిధ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. కావలిలో రెడ్‌క్రాస్, టీంసేవియర్స్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లోని స్త్రీలకు వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. సముద్రతీరాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్లు చెబుతూ.. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

అవగాహన కల్పిస్తూ..

సేవా కార్యక్రమాల్లో మహితశ్రీ

కావలి పట్టణం విష్ణాలయం వీధికి చెందిన ఏవీఎస్ మహితశ్రీ ప్రస్తుతం విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. తండ్రి కృష్ణ వ్యాపారి. తల్లి కామాక్షి గృహిణి. వీరి ప్రోత్సాహంతో గత రెండేళ్లుగా వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించే అవగాహన సదస్సుల్లో భాగస్వాములవుతున్నారు. యువతులను, మహిళలను తన మాటలతో ఆకట్టుకోవడమే కాక ఆరోగ్య నియమాలు పాటించేలా ప్రభావితం చేస్తున్నారు. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ కావాలనే లక్ష్యంతో ఉన్నారు. ముమ్ముందు సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తానని చెబుతున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సముద్రపు ఒడ్డున చెత్తాచెదారాల తొలగింపులో తనిష్క

కావలి పట్టణానికి చెందిన గాదం తనిష్క.. బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. తండ్రి జీవీఎస్ కిరణ్ కుమార్ చిరువ్యాపారి. తల్లి శ్రీలత దర్జీ. తరచూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. జీవితంలో ప్రభుత్వం ఉద్యోగి కావాలనే లక్ష్యంతో ఉన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత అవసరమో పరిసరాలు శుభ్రంగా ఉంచడం పర్యావరణానికి మానవ మనుగడకు అంతే ముఖ్యమని చెబుతున్నారు. అంతటితో ఆగకుండా తన స్నేహితులతో కలిసి తీరప్రాంతాల్లో వ్యర్థాలు, ప్లాస్టిక్ వస్తువులను తొలగిస్తున్నారు. రక్తదాన శిబిరాల ఏర్పాటుకు పలువురికి ప్రేరణగా నిలుస్తున్నారు. భవిష్యత్తులోనూ సేవలందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.



రావి ఆకుపై తల్లికి వందనం

మనుబోలు మండలంలోని వీరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సూక్ష్మ చిత్రకళాకారుడు సోమా పద్మారత్నం గురువారం జరిగే 'మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం' సందర్భంగా రావి ఆకుపై 'తల్లికి వందనం' చిత్రాలు తీర్చిదిద్దారు. నీటి రంగులతో తల్లి, బిడ్డల చిత్రాలు వేసి అందరిని అబ్బురపరిచారు.

– న్యూస్‌టుడే, మనుబోలు

యూరియా కష్టాలు.. రైతులు బారులు

మండలంలోని రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. తాత్కాలిక విరమణ అనంతరం బుధవారం పంపిణీ నేపథ్యంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద రైతులు బారులు తీసారు. గంటలు తరబడి నిరీక్షిస్తున్నా.. రెండు బస్తాలు మించి ఇవ్వకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నచ్చిన వారికి చాటుగా తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అనంతసాగరం

డెల్టాకు నీటి విడుదల



సోమశిల జలాశయం నుంచి ఆరో క్రస్ట్‌గేట్ ద్వారా బుధవారం 500 క్యూసెక్కుల నీటిని డెల్టాకు విడుదల చేశారు. జలాశయంలో బుధవారం నాటికి 29.160 టీఎంసీలు నిల్వ ఉండగా- 299.741 అడుగుల నీటి మట్టం నమోదైంది. ఎగువ ప్రాంతాల నుంచి 149 క్యూసెక్కుల వరద చేరుతోంది. ఈ పరిస్థితుల్లో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజుల పాటు నీటి విడుదల కొనసాగనుంది. మరోవైపు పవర్ టన్నెల్ ద్వారా 2,100 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, అనంతసాగరం

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయొద్దు

వెంకటాచలం, సంగం: బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే చర్యలు తప్పవని వెంకటాచలం సీఐ సుబ్బారావు హెచ్చరించారు. బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అయిదుగురిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సంగంలో పాఠశాలల సమీపంలో ఉన్న దుకాణాల్లో ఎస్సై రాజేశ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.



సాగుదారులకు ఇబ్బంది లేకుండా నిర్మాణం

పడుగుపాడులో వంతెన పనులు పరిశీలిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అధికారులు

కోవూరు, న్యూస్‌టుడే: సాగుదారులకు ఇబ్బందులు రానీయకుండా సదరన్ ఛానల్ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో హైవే అథారిటీ వారు వంతెన నిర్మాణ పనులు సరిగా చేపట్టకపోవడంతో స్థానిక రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం నిలిచిన వంతెన నిర్మాణాన్ని బుధవారం వారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సైడ్ వాల్ వంతెన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

భవానీని సన్మానించి ఆర్థిక సహాయం అందజేస్తున్న సోమిరెడ్డి శృతి

పారా అథ్లెట్‌కు సోమిరెడ్డి చేయూత

ముత్తుకూరు, న్యూస్‌టుడే: పారా అథ్లెటిక్స్ పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్వర్ణ పతకాలు సాధించిన ముత్తుకూరుకు చెందిన భవానీని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం అభినందించారు. సోమిరెడ్డి శృతి విద్యార్థిని సన్మానించి, సోమిరెడ్డి ఫౌండేషన్ ద్వారా నగదు అందజేశారు. తోటపల్లిగూడూరు మండలం మాచర్లవారిపాలెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెదేపా' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు.

కనిగిరి జలాశయంలో చేపల వేట నిషేధం

సంగం: కనిగిరి జలాశయం దువ్వూరు చెరువుల్లో ఆగస్టు నెలాఖరు వరకు చేపల వేటకు అనుమతి లేదని ఎఫ్‌డీవో పొట్టెయ్య బుధవారం తెలిపారు. రెండు ఫసలీలకు చెందిన కౌలును కనిగిరి రిజర్వాయర్ మత్స్యసహకార సంఘం సభ్యులు చెల్లించక పోవడంతో ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. దీంతో పాటు ఈ మాసంలో చేపలు గుడ్లు పెడతాయని, అందుకోసం నిషేధం విధించామని పేర్కొన్నారు.

ఆర్థిక ప్రోత్సాహకం.. ప్రతిభావంతులకు అవకాశం

న్యూస్‌టుడే, సంగం

సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు నీట్, ఐఐటీలో ప్రవేశం పొందితే వారికి రూ.లక్ష వంతున ఆర్థిక ప్రోత్సాహకం అందించాలని గురుకుల విద్యాలయ సంస్థ పాలక మండలి సమావేశంలో నిర్ణయించారు. దీంతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరగనుంది. జిల్లాలోని గురుకులాలతో పాటు మిగిలిన పాఠశాలల విద్యార్థులకు అవకాశముంది. ఇందుకనుగుణంగా పదోతరగతి నుంచి ప్రణాళికతో చదివితే ఫలితం ఉంటుంది.

తొలి విడత...

సాంఘిక సంక్షేమశాఖ బాల, బాలికల గురుకుల పాఠశాలల్లో ఇంటర్ ప్రవేశం కోసం సాధారణంగా ప్రతి ఏటా పదోతరగతి వార్షిక పరీక్షలకు ముందుగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఆయా విద్యాలయాలతో పాటు ఎస్సీ, బీసీ సంక్షేమశాఖ వసతి గృహాలు, సాధారణ పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులు ముందుగా దరఖాస్తు చేసుకొని హాజరు కావాలి. అందులో ప్రతిభ చూపితే జిల్లాలోని సంగం, బుచ్చిరెడ్డిపాళెం, కోడూరు, ముత్తుకూరు, కండలేరు, పెద్దపవని గురుకుల పాఠశాలల్లో ప్రవేశం లభిస్తుంది.

సంగంలోని బాలికల గురుకుల పాఠశాల

ఆరు బాలికలకే..

చీపురుపల్లి, పిఠాపురం, ద్వారకా తిరుమల, కుంటముక్కల, సింగరాయకొండ, కుప్పం బాలికలకు, శ్రీకృష్ణాపురం, అడవితక్కెళ్లపాడు, బి.పప్పూరు, చిన్నటేకూరు బాలురకు కేటాయించారు. వాటిలో ఉచితంగా ఇంటర్ విద్యాబోధనతో పాటు ఉన్నత కోర్సులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా నియమించిన అధ్యాపక నిపుణులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని సంగంలోని బాలికల గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు సుమతి తెలిపారు.

ఇంటర్‌తో పాటు ఐఐటి, నీట్‌లో శిక్షణ ఇచ్చే గురుకుల పాఠశాలల వివరాలు

జిల్లా	గురుకుల పాఠశాల
విజయనగరం	చీపురుపల్లి
కోనసీమ	పిఠాపురం
ఏలూరు	ద్వారకాతిరుమల
ఎన్టీఆర్	కుంటముక్కల
ప్రకాశం	సింగరాయకొండ
చిత్తూరు	కుప్పం
విశాఖ	శ్రీకృష్ణాపురం
గుంటూరు	అడవి తక్కెళ్లపాడు
అనంతపురం	బి.పప్పూరు
కర్నూలు	చిన్న టేకూరు

500 మార్కులు సాధించి...

తొలి విడత ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు పదోతరగతిలో 500 మార్కులు సాధిస్తే వారికి తిరిగి రెండోసారి పరీక్ష నిర్వహిస్తారు. 50 మార్కులకు జరిగే పరీక్షలో గణితం, భౌతిక, వృక్ష శాస్త్రంలో 25 మార్కుల వంతున మల్టిపుల్ ఛాయిస్ విధానంలో 25 వంతున ప్రశ్నలుంటాయి. ఎంపీసీ కావాలనుకుంటే గణితం, భౌతిక, బైపీసీ అనుకుంటే భౌతిక, వృక్షశాస్త్రం పరీక్ష రాయాలి. అందులో ప్రతిభ చూపితే నీట్, ఐఐటి ప్రవేశాలకు ఎంపికయ్యేందుకు ఉన్నతమైన శిక్షణ ఇచ్చేందుకు సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పది గురుకుల పాఠశాలల్లో ప్రవేశించేందుకు అవకాశముంది.

జగన్ గారూ.. ప్రసన్న మురికి మాటలను సమర్థిస్తారా?

అండగా నిలిచిన పార్టీ నాయకత్వానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కృతజ్ఞతలు

బుచ్చిరెడ్డిపాళెం, విడవలూరు, న్యూస్‌టుడే: 'జగన్ గారూ... వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్న జుగుప్సాకర మాటలను సమర్థిస్తారా..' అని కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతిరెడ్డి ప్రశ్నించారు. బుచ్చి, విడవలూరు మండలం వరిణి ప్రాంతాల్లో బుధవారం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. 'ఏ ఒక్క వైకాపా రాజకీయనాయకుడైనా అమ్మ, ఆడబిడ్డ, కూతురు, చెల్లి ఉన్నవారు వారి ఇళ్లల్లో ఈ మాటలు వినిపిస్తే క్షేమంగా వదులుతారా అని ప్రశ్నించారు. ప్రసన్నది మనుషుల భాష కాదన్నారు. కడుపు మండిన కోవూరు నియోజకవర్గ బిడ్డలు తన తల్లిని అవమానించారని కోపంతో కొంచెం చేస్తే.. మీరే అన్నీ ధ్వంసం చేసుకొని షామియానాలు వేసి ఎగ్జిబిషన్ చేసి ఇదంతా చూసిపోవాలంటున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వం అండగా నిలబడిందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా భువనేశ్వరమ్మ, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు అందరూ తనకు మద్దతిచ్చారన్నారు. మురికి వ్యాఖ్యలు చేసిన ప్రసన్న లాంటి చీడ పురుగులను రాజకీయాల నుంచి తరిమేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు చూసి ఓర్వలేకపోతున్నారని ప్రసన్నపై మండిపడ్డారు. తనకు అండగా నిలిచి సంఘీభావం ప్రకటించిన మహిళలు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.' అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయా.. లేదా అని కరపత్రాలు పంపిణీ చేశారు.

తమిళనాడు వాసి ఆకస్మిక మృతి

ముత్తుకూరు: తమిళనాడుకు చెందిన సురేశ్ కుమార్(41) బుధవారం ఆకస్మికంగా మృతి చెందాడు. 25 రోజుల క్రితం ముత్తుకూరుకు వచ్చి లాడ్జీలో ఉంటున్నారు. సాయంత్రం గది ఖాళీ చేసి వెళుతూ మెట్ల వద్ద ఒక్క సారిగా కుప్పకూలారు. 108 వారు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. అతని వద్ద ఉన్న ఆధారాలతో కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు.

కాలువ తవ్వి వదిలేశారని ఆవేదన

బుచ్చి: బుచ్చి మండలం రేబాల కాలనీలో వైకాపా పాలకులు కాలువ నిర్మిస్తామని చెప్పి తవ్వి వదిలేశారని దీంతో ఈ ప్రాంతంలో మురుగునీరు చేరి దోమలు పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, నాయకులు స్పందించి కాలువ నిర్మించాలని పేర్కొన్నారు.

APSRTC పల్లె వెలుగు
SHORT TENDER NOTICE
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for **1.** Improvements to In and Out Gates at Bus Station, Kakinada, Kakinada District. **2.** Renovation of Inspection Pit at Bus Depot, Amalapuram, Dr.B.R.A.Konaseema District. **3.** Providing Extension to the existing Parcel Office (Dispatch Unit) of size 30'x21' in new Bus Station at Eluru, Eluru District, **4.** Providing Cement Concrete Pavement to the yard in between I & II Depot Gates in Bus Station at Nellore, SPSR Nellore District. **5.** Construction of Basement walls and raising of flooring in Bus Body repair shed -2 of 60'x40' size in ZWS, Nellore, SPSR Nellore District, **6.** Repairs and Improvements to the Bus Station Building at Pamidi in Ananthapuramu District. **For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE:** Bid Document download Start Date & Time: **21.07.2025, 4.00 PM,** Bid Submission Closing Date & Time : **28.07.2025, 4.00 PM.** Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 08/CCE/APSRTC/2025-26, Dt. 08-07-2025 **Chief Civil Engineer, APSRTC, Vijayawada**

పిచ్చికుక్కల దాడిలో పలువురికి గాయాలు

మనుబోలు, న్యూస్‌టుడే: కోదండరామపురంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూ విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతున్నాయి. ఓ అధ్యాపకుడిపై పిచ్చికుక్క దాడి చేయడంతో గాయాలయ్యాయి. వీధిలో నడుచుకుంటూ వెళుతున్న మహిళపై, మరో వీధిలో ఆడుకుంటున్న బాలుడిపై దాడికి ప్రయత్నించడంతో స్థానికులు రక్షించారు. బుధవారం ఒక్కరోజే పది మందికిపైగా గాయపడి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 9,304
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 74,432
వెండి గ్రాము :	రూ. 113.60

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	110
రిటైల్	132
లేయర్	112
బ్రాయిలర్స్	191
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	218
లేయర్ మాంసం	190
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	125
లేయర్	112
బ్రాయిలర్స్	228
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	250
లేయర్ మాంసం	190

సమస్యలు అధికం.. పరిష్కారం శూన్యం

అయిదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న వీరాయపాళెం రోడ్డు

న్యూస్‌టుడే, రాపూరు, తోటపల్లిగూడూరు

గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించేలా అధికారులు దృష్టి సారించడం లేదు. జిల్లాలోనే మారుమూల ప్రాంతాలైన సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక స్థానిక అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ● రాపూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్తు కార్యాలయంలో జరగనుంది. ఎన్ని సమావేశాలు జరిగినా మొక్కుబడిగా జరుగుతున్నాయే తప్ప వివిధ శాఖల అధికారులు గైర్హాజరవుతున్నారు. ఎమ్మెల్యే లేక జిల్లా అధికారి వస్తున్నారంటే కొందరు హాజరవుతున్నారు. గ్రామాల్లో సమస్యలపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విన్నవించినా ఎవరూ స్పందించడం లేదన్న విమర్శలున్నాయి. ● విద్యుత్తు శాఖలో సమస్యలు ఎక్కువగా ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇళ్లమీద ప్రమాదకరంగా ఉన్న తీగలు, స్తంభాలు తుప్పుపట్టి కూలే స్థితిలో ఉన్నాయని పలువురు వాపోతున్నారు. ● రేగడపల్లి, కోటూరుపాడు, వీరాయపాళెం రోడ్లు కంకర తేలి అధ్వానంగా ఉన్నాయి. ● ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండటం లేదు. గ్రంథాలయం, పశువైద్యశాల భవనాలతో పాటు పలు అంగన్‌వాడీ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. సాగునీటి చెరువులు ఆక్రమిస్తున్నా పట్టించుకోవడం లేదు. ● సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకునేలా చెబుతామని సూచిస్తున్నా ఎలాంటి ప్రమాదం లేదు. కనీసం చెరువుల్లోకి వెళ్లే దారులు ఆక్రమించేస్తున్నా ఆ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కోవూరు: కొడవలూరు-పడుగుపాడు మధ్య గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందారు. 50 ఏళ్ల వయసు ఉంటుందని, కుడి చేతిపై సుబ్బయ్య అని పచ్చబొట్టు రాసి ఉందన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులను సంప్రదించాలని ఎస్సై రమాదేవి పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలు

సంగం: సిద్దీపురం అనుబంధ గ్రామమైన అనసూయనగర్‌లో బుధవారం విద్యుదాఘాతంతో .భానుచంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. విద్యుత్తు నియంత్రికపై మరమ్మతులు చేసే క్రమంలో 11 కేవీ తీగ తగలడంతో ఈ సంఘటన జరిగింది.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Looking for investors for my upcoming dosa and cloud kitchen, if interested. call and meet: 9090909365

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

REAL ESTATE

FLAT FOR SALE

నెల్లూరు సిటీ, ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో అపార్టుమెంట్, 3rd ఫ్లోర్‌లో 1560 Sft గల 3 BHK Flat, 40 లక్షలకే అమ్మకానికి కలదు. కొనదలచినవారు వివరాలకు సంప్రదించండి. ✆ 94415 82575

అధిక స్పందనలు పొందండి.
వాహనాల అమ్మకం,
ఉద్యోగాల భర్తీ,
ఇల్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు,
ఇల్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

PLOT FOR SALE

కృష్ణపట్నం పోర్టు, ముత్తుకూరు రోడ్డు, కాకుపల్లి మరియు బుచ్చిరెడ్డిపాళెం వద్ద వెంటనే ఇంటి నిర్మాణానికి అనువైన సుడా ప్లాట్లు, బ్యాంక్‌లోన్‌తో, కే॥ 15 లక్షలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. ✆ 90320 14011

TO LET

COMMERCIAL

TOLET @ మాగుంట లేఅవుట్
నెల్లూరు సిటీ మాగుంట లేఅవుట్ మెయిన్‌రోడ్‌లో Ready to Occupy 3,4,5 అంతస్తులు 10,000 SFT (ఫర్నిచర్‌తో సహా) బాడుగకు కలదు. Schoolsకి అనుకూలం.
సంప్ర: ✆ 99497 22999

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

అడ్మిషన్ డిపార్టుమెంట్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్, టెలికాలింగ్‌లో అనుభవం కలిగిన లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత : B.Tech, డిగ్రీ, MBA, జీతం 10-12k+ Inc. (టార్గెట్ లేదు) ✆ 79934 71557

పొదలకూరు మండలం కిసాన్ క్రాఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు 5 సంవత్సరముల అనుభవం కలిగిన ముగ్గురు (03 No's) మగ వంట మనిషి కావలెను. వయస్సు: 40 లోపు. సం॥ ✆ 91821 78985

DOST, EICHER - 4.5, 6.5 & 10 Ton, వెహికల్‌కి డ్రైవర్లు -4 కావలెను. లైసెన్సు, బ్యాడ్జ్, అనుభవం కలవారికి ప్రాధాన్యత. నెల్లూరు Cont: 79815 40612

శ్రీసిటీలో ప్రముఖ MNC చాక్లెట్ తయారీ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్ కావలెను. 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం రూల్ 61A ప్రకారం సేఫ్టీ ఆఫీసర్ నియమించబడును. అర్హత : B.Tech, డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మరియు తగిన అనుభవం కలిగి ఉండవలెను. అర్హత అనుభవాన్ని బట్టి Salary నిర్ణయించబడును. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి అర్హత మరియు అనుభవం గలవారు ఈ క్రింది MAIL IDకి మరియు ఆఫీసు చిరునామాకు BIO-DATA పంపగలరు. bhaskar.rao@mdlz.com. Mondelez India Foods Pvt. Ltd. (Formerly Cadbury India Ltd) 6055, Central Express Way Sector-25, Sri City, Tirupati District. 517646.

ఓపీ / రిసెప్షన్‌కు లేడీ స్టాఫ్ కావలెను. Timing: 9 AM to 7-30 PM, కస్తూరిబా హాస్పిటల్, సండేమార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. ✆ 94919 22489

కావలెను
గీతామయి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు సేవ చేయుటకు **ఆయాలు** కావలెను.
సంప్రదించండి.
✆ 94400 96138, 80195 05040

FACULTY/ TEACHERS

WANTED TEACHER TO TEACH IX, X HINDI-1, VI TO X COMPUTER-1, SPOKEN ENGLISH-1. Attractive Salary. CONT: VIVEKANANDHA SCHOOL, BUCHI. ✆ 94401 22213.

TOURS AND TRAVELS

11-7-25 తేది, 2 రోజులు, టికెట్: 3250/-, (A.C.బస్సు, భోజనం, రూమ్) పట్టిసీమ, అష్టలక్ష్మీగుడి, వాడపల్లి, 1000 స్తంభాలు, బిక్కవోలు. K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

ఓటరు జాబితా నిశితంగా పరిశీలించాలి

హాజరైన ఎన్నికల కేంద్రాల అధికారులు

సంగం, పొదలకూరు, న్యూస్‌టుడే: ఎన్నికల కేంద్రాల అధికారులకు ఓటర్ల జాబితా తయారీపై స్పష్టమైన అవగాహన ఉండాలని శిక్షణ అధికారులు రాజేంద్ర, కిశోర్ సూచించారు. సంగంలో బుధవారం జరిగిన శిక్షణ సమావేశంలో వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండాలని, ఆమేరకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నిశితంగా పరిశీలించాలని చెప్పారు. ఓటరు జాబితా నవీకరణలో భాగంగా ఇంటింటా తిరిగి ఓటర్ల వివరాలు సేకరించాలని సహాయ రిటర్నింగ్ అధికారి, తహసీల్దారు శివకృష్ణయ్య అన్నారు. పొదలకూరులో అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 73 కేంద్రాలు ఉండగా 50 మందికి శిక్షణ ఇచ్చామని మిగతా 23 మందికి గురువారం ఇస్తామన్నారు. ఏఎస్‌వో రఫి, రీసర్వే డీటీ సురేఖ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కసుమూరులో తగ్గని రద్దీ

వెంకటాచలం: కసుమూరులో బుధవారం కూడా రద్దీ కొనసాగింది. రొట్టెల పండగకు హాజరైన భక్తులు, యాత్రికులు అధిక సంఖ్యలో వచ్చి దర్గాను దర్శించుకున్నారు. ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. సీఐ పోలీస్ బందోబస్తు కొనసాగుతుంది.

కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయండి

ఆత్మకూరులో సీఐటీయూ అనుబంధ సంఘాల కార్మికుల నాయకులు

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని ఆత్మకూరులో సీఐటీయూ అనుబంధ సంఘాల కార్మికులు ర్యాలీ నిర్వహించారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేశారు. ● ఆత్మకూరు సీఐటీయూ అనుంబంధ సంఘాల ఆధ్వర్యంలో పురపాలక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏఎస్‌పేటలో సీపీఎం నాయకులు లక్ష్మీపతి ఆధ్వర్యంలో దర్గా సెంటర్ నుంచి బస్టాండు వరకు ర్యాలీ కొనసాగింది. ● మర్రిపాడులో పుచ్చలపల్లి సుందయ్య భవన్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ప్రజాసంఘాల నాయకులు ర్యాలీగా నిరసన వ్యక్తం చేశారు. ● యాప్‌ల ఒత్తిడి తగ్గించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేజర్ల తహసీల్దారు కార్యాలయం ఎదుట ప్రదర్శన చేశారు. ● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలు, విధానాలను అమలు చేస్తున్నాయని, వాటిని నిరసిస్తూ జరిగిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సంగంలో విజయవంతంగా జరిగింది. గ్రామ సహాయకులు ఆందోళన చేశారు. తహసీల్దారు సోమ్లానాయక్‌కు వినతిపత్రం అందించారు. ● సీఐటీయూ ఆధ్వర్యంలో అనంతసాగరంలోని బద్వేల్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేసి రాస్తారోకో నిర్వహించారు. బుచ్చిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ● పొదలకూరులో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ మన దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ను తెచ్చిందన్నారు. ● మనుబోలులో వైఎస్సార్ కూడలి నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ప్రదర్శన ర్యాలీ చేపట్టారు. ● తోటపల్లిగూడూరు మండలంలో సీఐటీయూ మండల కార్యదర్శి మారుబోయిన రాజా ఆధ్వర్యంలో మహాలక్ష్మీపురం, వెంకన్నపాలెం గ్రామాల్లో నిరసన ర్యాలీ చేపట్టారు. ● సైదాపురంలో కార్మికులకు అండగా నిలవాలని నినాదాలు చేశారు. ● రాపూరులో అంగన్‌వాడీ కార్యకర్తలకు పనిభారం తగ్గించి మౌలిక వసతులు పెంచాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ప్రణాళికతో గ్రామాల అభ్యున్నతి

విడవలూరులో శిక్షణకు హాజరైన వారితో అధికారులు

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి, న్యూస్‌టుడే: గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందాలంటే మీరిచ్చే ప్రణాళికలే ప్రధానమని ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ అన్నారు. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని మండల పరిషత్తు కార్యాలయాల్లో బుధవారం పంచాయతీల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో అభివృద్ధికి కార్యచరణ రూపొందించాలని సూచించారు. ● సంగం మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాలను మెరుగు పరచడంతో పాటు, ప్రజల జీవన స్థితిగతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ● గ్రామ స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని మనుబోలు ఎంపీడీవో జలజాక్షి సూచించారు. ● తోటపల్లిగూడూరు, ముత్తుకూరులో అధికారులు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఏఎస్‌పేట మండల పరిషత్తు కార్యాలయంలో వివిధ శాఖల సంబంధించిన పురోగతిపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ● విడవలూరులో ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ఐఆర్డీ(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్) నుంచి ప్రసాద్ పరిశీలకుడిగా హాజరయ్యారు. ● ప్రతి గ్రామ పంచాయతీ సేవలన్నీ ఇక ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అందుకు పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్ తో అనుసంధానానికి శిక్షణ ఇస్తున్నట్లు పొదలకూరు ఎంపీడీవో నరసింహారావు అన్నారు. ● సైదాపురం, రాపూరు మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులు మాట్లాడుతూ ఆదాయ వనరులు గుర్తించే విధానాలపై అవగాహన కల్పించారు.









నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

శ్రీదేవికి రొట్టె తినిపిస్తున్న మహిళ

ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఉత్సవం రొట్టెల పండగ

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఉత్సవం బారాషహీద్ దర్గా రొట్టెల పండగ అని మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్‌పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. బుధవారం నగరంలోని బారా షహీద్ దర్గాను సందర్శించి స్వర్ణాల చెరువులో ఆరోగ్య రొట్టెను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఏడాది రొట్టెను వదులుతానని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో రాష్ట్ర పండగగా ప్రకటించారని తెలిపారు. ఆమెకు ముజావర్లు ఘన స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు.

కార్మిక సంఘాల నిరసన

నిరసన తెలుపుతున్న కార్మికులు

నెల్లూరు (విద్య, జీజీహెచ్, స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే : అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో భాగంగా బుధవారం నగరంలోని సీఐటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న నాలుగు లేబర్ చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. కొత్తగా తీసుకొచ్చిన వాటిని రద్దు చేయాలన్నారు. ఏబీఎం స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీబొమ్మ, వీఆర్‌సీ, మద్రాసు బస్టాండు వరకు సాగింది. అనంతరం సభ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్, గ్రామీణ అధ్యక్షులు కొండా ప్రసాద్, కార్యదర్శి కె.పెంచల నరసయ్య, రైతు సంఘం, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. సమ్మెకు సంఘీభావంగా జిల్లా ప్రభుత్వాస్పత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి సంధానీబాషా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ మండలంలోని జొన్నవాడ రోడ్డు సెంటర్లో సీపీఎం, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో సమ్మె జరిగింది. సీపీఎం నాయకులు ఆలూరు తిరుపాలు, పూడిపర్తి జనార్దన్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం రూరల్ కమిటీ సభ్యులు ఎంవీ రమణ, అనిల్, ఎడవల్లి రమణయ్య, ముత్యాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల ఎదురుగా ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఉత్సవం.. సమైక్యపథం

భక్తులకు తాగునీరు ఇస్తున్న సిబ్బంది

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలోని బారా షహీద్ దర్గా రొట్టెల పండగకు భక్తులు పోటెత్తారు. దేశం నలుమూలల నుంచి కులమతాలకతీతంగా తరలివచ్చారు. నాలుగు రోజుల్లో 15 లక్షల మంది వరకు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. వీరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్‌తో పాటు కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ వైవో నందన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో భక్తులంతా సజావుగా దర్గాను దర్శించుకుని రొట్టెలు మార్చుకున్నారు. నాలుగు రోజుల్లో సుమారు అయిదు వేల మందికిపైగా భక్తులకు వైద్య సేవలు అందించారు.

వైద్య శిబిరాల్లో..

దర్గా ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతో ఉపయోగపడ్డాయి. ప్రత్యేక వైద్యులు, సిబ్బంది బృందాల వారీగా నియమించిన 24 గంటలు భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం భక్తులకు అంబులెన్స్‌ల ద్వారా వైద్యశాలలకు తరలిస్తున్నారు.

నిరంతరం కార్పొరేషన్ సేవలు

బారాషహీద్ దర్గాను ఏడు జోన్లుగా విభజించి నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది సేవలను అందిస్తున్నారు. భక్తులకు స్వచ్ఛమైన తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో పంపిణీ చేస్తున్నారు. కమిషనర్ వైవో నందన్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది 700 మందికి పైగా సేవలు అందించారు.

పోలీసుల సేవలు భేష్

బారాషహీద్ దర్గా ప్రాంగణంతో పాటు పార్కింగ్ ప్రదేశాలు, స్వర్ణాల చెరువు ఘాట్‌లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి నిఘా పెట్టారు. ముందస్తు ప్రణాళికతో గంధ మహోత్సవం సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. పోలీసు కంట్రోల్ రూం 24 గంటలు అనౌన్స్‌మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేశారు. నాలుగు రోజుల్లో 300 మందికిపైగా తప్పిపోయిన వారిని గుర్తించి బంధువులకు అప్పగించారు.

క్యాంపులో పోలీసులు..

అధ్వానంగా మురుగు కాలువ

నగరంలోని అయ్యప్ప గుడి సమీపంలో ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న మురుగు కాలువ పూడికతో నిండిపోయింది. నెల తరబడి తీయక పోవడంతో మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. ఈప్రాంతంలో రాకపోకలు సాగించే ప్రజలు ముక్కులు మూసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక్కడ మసీదు ఉండటంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (విద్య)

ఒంటరిగా వదల్లేక

సుదూర ప్రాంతాల నుంచి బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు వచ్చే భక్తులు శునకాలు, పిల్లులను వెంట తెచ్చుకుని తమ బిడ్డల మాదిరిగా ప్రేమాభిమానాలు చూపుతున్నారు. నోరులేని వాటిని ఇంటి దగ్గర వదిలి రాలేక వెంట తీసుకొచ్చారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ప్రైవేటీకరణపై విద్యుత్తు ఉద్యోగుల కన్నెర్ర

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం నగరంలోని విద్యుత్తు భవన్ ముందు విద్యుత్తు ఇంజినీర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని, విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న ప్రతిఒక్కరూ కలిసి పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు బాలచంద్ర, సుధాకర్, శ్రీధర్, సదానందమయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (విద్య)

రోడ్డు నిర్మాణం

నగరంలోని ఏసీ కూరగాయల మార్కెట్‌కు ఎదురుగా ఉన్న ప్రకాశం పంతులు విగ్రహం సమీపంలో రోడ్డు నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇది పూర్తిగా దెబ్బతినడంపై 'ఈనాడు'లో జనవాణి చిత్ర కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

బహిరంగ వేలం

జూలై నెల తేదీ : 10.07.2025

Vehicle No.	Desription	Year
AP26TD-6989	TATA LPT 3718 CUMMINS FBT	2016
AP39FK-7486	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2015
AP39UE-9860	ESCORTS 439 DS PLUS PT	2022
AP26TB-7049	AL DOST	2012
AP39DS-3762	SWIFT DZIRE VXI PETROL 5 SEATER	2019
AP26AU-6187	FIGO 1.4 DURATORQ ZXI DIESEL 5 SEATER	2013
AP07TH0135	AL 2518T IL FBT-T	2016
TS07UE-4314	AL E COMET 1212 FBT	2013
AP21TT-8607	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP07TE-1144	EICHER PRO 1110 XP FBT	2013
AP27TZ1476	AL 3718 IL FBT	2017
AP26TE-4986	TOYOTA INNOVA-P	2015

గమనిక: పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీతలు(లు) / హామీదారులకు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందున వేలమునకు నోటీసు పంపడమైనది. కాని ఖాతాలు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం: శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం. 53-54, శ్రీనగర్ కాలనీ, ... దర్గా మిట్ట, నెల్లూరు, ఫోన్: 9849981316, 9849981418

ఆగి ఉన్న కారును ట్రావెల్స్ బస్సు ఢీ

నెల్లూరు (నేర విభాగం) : ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. నగరంలో ఎక్కడ పడితే అక్కడ బస్సులు ఆపి ట్రాఫిక్‌కు కారణమవుతున్నాయి. అయ్యప్పగుడి ప్రాంతంలో వరుసగా నిలిపి వాహనాలకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. బుధవారం రోడ్డుపై ఒక కారు ఆగి ఉండగా బస్సు వెనుక నుంచి ఢీకొంది.

ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళ పర్సు చోరీ

నెల్లూరు (నేర విభాగం) : బస్సు ఎక్కే సమయంలో నగల పర్సు చోరీకి గురైన ఘటనపై చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. కావలికి చెందిన వెంకట మౌనిక ఈ నెల 7న నెల్లూరు శిఖరం వారి వీధిలోని బంధువుల ఇంటికి వచ్చారు. తిరిగి కావలి వెళ్లేందుకు ఆర్టీసీ బస్టాండుకు వెళ్లారు. 20గ్రాముల నల్లపూసల దండ పర్సులో పెట్టుకొని బస్సు ఎక్కారు. కొద్దిసేపటి తర్వాత చూడగా పర్సు కనిపించలేదు. బాధితురాలు బుధవారం చిన్నబజారుపోలీసులకు ఫిర్యాదు చేశారు.

అయిదు ఫోన్లు, రెండు పర్సులు స్వాధీనం

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: రొట్టెల పండగలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. బుధవారం ముగ్గురు జేబు దొంగలను సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి అయిదు మొబైల్ ఫోన్లు, రెండు పర్సులు స్వాధీనం చేసుకొని నిందితులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. తప్పిపోయిన చిన్నారులను సంరక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మ్యాన్‌హోళ్లు నోరు తెరుచుకున్నాయ్!

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నగరంలో మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. అనేక ప్రాంతాల్లో మూతలు లేకపోవడంతో పాదచారులు, వాహనచోదకులు వీటిలో పడి గాయపడుతున్నారు. రాత్రిళ్లు మరింత ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. కాలువలపై పూడిక తీసేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేశారు. నాసిరకంగా నిర్మిస్తుండడంతో అనతికాలంలోనే శిథిలమవుతున్నాయి. మరికొన్ని రోడ్డు కంటె ఎత్తు తక్కువగా ఉన్నాయి. రాజేంద్రనగర్, తిప్పరాజువారివీధి, పడారుపల్లి, కాంప్లెక్స్ రోడ్డు, సంతపేట ఆంజనేయస్వామి ఆలయం, చంద్రమౌళినగర్ తదితర ప్రాంతాల్లో దారుణంగా ఉన్నాయి. కొన్నిచోట్ల సిమెంట్ పలకలు పగిలిపోగా, మరికొన్నిచోట్ల ఇనుపకమ్మలు ఊడిపోయి దర్శనమిస్తున్నాయి. ప్రమాదకరంగా ఉన్న చోట స్థానికులే సూచికలు ఏర్పాటు చేస్తున్నారు. కర్రలు, ఇసుక బస్తాలు పెట్టి వాహనదారులను అప్రమత్తం చేస్తున్నారు. ఇనుప కమ్ములు తగిలి టైర్లు పంక్చర్లు పడుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. కూరగాయల మార్కెట్ వద్ద నెల క్రితం బాగు చేయగా తిరిగి యథాస్థితికి చేరుకుంది. ఇక్కడ రేకు వేయడంతో భారీ వాహనాలతో తరచూ దెబ్బతింటోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

నాలుగుకాళ్ల మండపం సమీపంలోని ఆంజనేయస్వామి వద్ద ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

మహిళలపై వైకాపాకు చిన్నచూపు: తెదేపా

నెల్లూరు(మార్కెట్ సెంటర్) : వైకాపా నాయకులకు మహిళలంటే చిన్నచూపని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు భూలక్ష్మి ఆరోపించారు. నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నల్లపరెడ్డి రాజకీయ చరిత్రను ప్రసన్న రోడ్డున పడేశారని నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి చెప్పారు. కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు. **నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పట్ల అసభ్యకరంగా మాట్లాడిన ప్రసన్నకుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని తెదేపా రాష్ట్ర అధికారప్రతినిధి సీహెచ్ కృష్ణచైతన్య పేర్కొన్నారు. నగరంలోని జిల్లా తెదేపా కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రసన్నను సమర్థిస్తూ మాజీ మంత్రి అనిల్ మాట్లాడడం దారుణమని ఆక్షేపించారు. **నెల్లూరు (విద్య):** నగరంలోని మినీ బైపాస్‌లోని వీపీఆర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎరుకుల సంఘ నాయకులు, మహిళా నాయకులు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కలిసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఛైర్మన్ బండి బుజ్జయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకయ్య, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: ఇస్కాన్ సిటీలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. వీధుల్లోకి రావాలంటే భయమేస్తోంది. – శ్రీకాంత్‌రెడ్డి

సమాధానం: పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? నీలగిరి సంఘం మసీదు వీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – హయాత్

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుపై సీపీఎం నిరసన

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను పెడుతుంటే వ్యతిరేకించిన తెదేపా నేడు ప్రజలపై బలవంతంగా రుద్దడం సరికాదని సీపీఎం గ్రామీణ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం నగరంలోని 29వ డివిజన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్లు పెడితే పగలగొట్టమని పిలుపునిచ్చిన నారా లోకేశ్ అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ, అదానీ కోసం వీటిని తీసుకురావడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామీణ శాఖ కార్యదర్శి దేవతాటి రాజా, నాయకులు షేక్ గౌస్‌పీర్, పోలయ్య, మహిళా శాఖ కార్యదర్శి షేక్ జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై బీఎల్వోలకు శిక్షణ

నెల్లూరుగ్రామీణం: ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేయాలని నెల్లూరు ఆర్డీవో అనూష తెలిపారు. నగరంలోని నెల్లూరు రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో రూరల్ నియోజకవర్గ పరిధిలోని బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో ఎమ్పీడీవో శైలేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీరు ఉండేలా చర్యలు

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: బారాషహీద్ దర్గాలో భక్తులు రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువు తీరం వెంబడి స్వచ్ఛమైన నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. బుధవారం ప్రాంగణంలో చేస్తున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఊరేగింపు

అలంకరణలో విగ్రహాలు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రతినిధులు

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని మూలాపేటలో ద్రౌపది సమేత శ్రీకృష్ణ ధర్మరాజస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో దేవతామూర్తుల విగ్రహాలను వైభవంగా ఊరేగించారు. రాత్రి మహాభారతంలోని గోవులను మళ్లించే ఘట్టం నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, ఈవో జానకమ్మ, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

11న గోరింటాకు పండుగ

నెల్లూరు(జడ్పీ): స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవాధ్యక్ష, కార్యదర్శులు గురుబ్రహ్మం, షేగు షణ్ముఖరావు వెల్లడించారు. బుధవారం ఆలయంలో ఉత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ అమ్మవారికి గోరింటాకు ఉత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 18న వెయ్యి కిలోలతో 200 రకాల పండ్లు, పూలు, ఆకులు, కూరగాయలతో శాకంబరి అలంకరణ చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు, జనార్దన్, సత్యరానాయణ, హజరత్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

11న రాజరాజేశ్వరికి శాకంబరి అలంకరణ: ఈనెల 11వ తేదీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శాకంబరి అలంకరణ చేస్తున్నట్లు ఆలయ ఈవో కోవూరు జనార్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం ఆరు గంటల నుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

మహిళలను కించపరచడం వైకాపా నైజం: శ్రీదేవి

నెల్లూరు (కలెక్టరేట్, (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: మహిళలను కించపరచడం వైకాపా నైజమని మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి ఆరోపించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బుధవారం నెల్లూరు నగరానికి వచ్చిన ఆమె మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసంలో ప్రశాంతిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. వైకాపాని వీడి తెదేపాలోకి వచ్చాక పేటీఎం బ్యాచ్‌తో నాతోపాటు నాకుమార్తెపై నీచంగా ఆరోపణలు చేయించారని చెప్పారు. సొంత చెల్లి, తల్లిని గౌరవించలేని జగన్ మహిళలను ఎలా గౌరవిస్తారని ప్రశ్నించారు. మహిళలను అగౌరవపరిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రసన్నకుమార్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉద్యానవనం.. దయనీయం

న్యూస్‌టుడే, నెల్లూరు (బృందావనం)

నగరంలో ఉద్యానవనాలను సుందరంగా తీర్చిదిద్దుతామన్న అధికారుల మాటలు ఆచరణలోకి రాలేదు. పలు ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న వాటి గురించి పట్టించుకోలేదు. దీంతో ఆహ్లాదంగా గడుపుదామని వెళ్లే సందర్శకులకు కష్టాలు తప్పడం లేదు. అందుకు నిదర్శనమే నగరంలోని 22వ డివిజన్ పరిధిలోని షార్ కాలనీ ఉద్యానవనం. చుట్టూ రక్షణగా కంచె మాత్రం ఉంది. లోపలకు వెళితే పచ్చదనం కరవై కళావిహీనంగా కనిపిస్తోంది. పిల్లలు ఆడుకునే పరికరాలు విరిగిపోయాయి. మైదానం అధ్వానంగా ఉండడంతో వాకింగ్ చేసేందుకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క విద్యుత్తు దీపం కూడా వెలగడం లేదు. రాత్రిళ్లు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గతంలో ఏర్పాటు చేసిన సిమెంటు బల్లలు శిథిలమయ్యాయి. సాయంత్రం వేళల్లో పరిసరాల్లోని వారు సేదదీరాలని వచ్చినా లోపల పరిస్థితులు చూసి వెనుదిరుగుతున్నారు. సంబంధిత అధికారులు దీన్ని అభివృద్ధి చేయాలని ఈప్రాంత ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా పార్కు

సుందరంగా పొదలకూరు రోడ్డు

నిన్న మొన్నటి వరకు అధ్వానంగా ఉన్న పొదలకూరు రోడ్డు సుందరంగా మారింది. నగరంలోని బట్వాడిపాలెం కూడలి నుంచి డెకస్ సెంటర్ వరకు రోడ్డు సరిగా లేక వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురయ్యేవారు. కూటమి అధికారంలోకి రాగానే దీని బాగుకు చర్యలు తీసుకుంది విస్తరించి డివైడర్ నిర్మించారు. దీంతో ఈమార్గంలో వాహనదారులు ఆనందంగా రాకపోకలు సాగిస్తున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతిసెంటర్)

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నెల్లూరు పట్టణ ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
CAR ZONE
Ultimate Car Decors
కరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4. ఏ.పి. సెల్: 95504 73299, email: nellore.carzone@gmail.com సెల్: 94406 91303

శ్రీ సాయిదర్బార్ ఆధ్యాత్మిక మందిరము
శ్రీసాయిమాత నిత్య అన్నప్రసాదాలయము
ధార్మికసంస్థ
బాలాజీనగర్ పవర్, పద్మావతినగర్, నెల్లూరు-2
శ్రీ సాయినాథుని దివ్య ఆశీస్సులతో...
మీకు, మీ కుటుంబ సభ్యులకు
గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ సాయి సేవకులు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నెల్లూరు పట్టణ ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
శ్రీ మీనాక్షి జ్యూయలరి
చిన్నబజార్, నెల్లూరు. ఫోన్: 74165 18533, 98851 60916

ESTD : 1977
గురుపౌర్ణమి శుభాకాంక్షలు
VIDYA DARSINI
Educational Suppliers
విద్యా దర్శిని
D.No. 16-3-222, Madhwapathivari Street, Nellore - 524001. (A.P) Cell No: 8121 25 6979

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా అభిమాన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు
కోసూరు కేశవులు, TDP నాయకులు, నెల్లూరు రూరల్
కోసూరు సుభాషిణి, నెల్లూరు రూరల్

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
LIC
STAR Health Insurance
నెల్లూరు టౌన్, రూరల్ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు, మరియు పాలసీ దారులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
LIC ఏజెంట్లుగా మరియు Star Health ఏజెంట్లుగా చేరదలచినవారు సంప్రదించండి.
LIC మరియు Star Health పాలసీలకు సంప్రదించండి.
పాలసీదారుల సేవా కేంద్రము
వేమూరి బాబురావు
VBR ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్, CM క్లబ్ మెంబర్, MDRT క్వాలిఫైడ్
బ్రాంచి ఆఫీసు: Old Military Colony, Opp: LIC Office, Nellore. Ph: 94410 73774, 80749 40863

కొత్తచెరువు బాలుర పాఠశాల మైదానంలో పీటీఎం వేదిక ఏర్పాట్లు

బాలుర ఉన్నత పాఠశాలలో తరగతి గది ముస్తాబు

పండగలా పీటీఎం నిర్వహణ

■ నేడు హాజరుకానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ■ కొత్తచెరువులో సర్వం సిద్ధం

ఈనాడు, పుట్టపర్తి -న్యూస్‌టుడే, కొత్తచెరువు: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విభిన్న పథకాలు అమలు అవుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పీటీఎం (పేరెంట్ టీచర్ మీటింగ్) నిర్వహిస్తున్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుండగా.. కొత్తచెరువులో జరిగే సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రులు సవిత, సత్యకుమార్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర తదితరులు హాజరవుతున్నారు.

సీఎం పర్యటన ఇలా..

సీఎం చంద్రబాబు ఉదయం 9.25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుంచి నేరుగా కొత్తచెరువు జూనియర్ కళాశాలకు చేరుకుంటారు. అక్కడే మాధవి కుటుంబంతో మాట్లాడతారు. అనంతరం కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లతో కొంతసేపు ముచ్చటిస్తారు. ఆ తర్వాత ఓ తరగతి గదిలో విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా విలువలతో కూడిన విద్యపై సీఎం విద్యార్థులకు బోధిస్తారు. తర్వాత సభావేదిక వద్దకు చేరుకుంటారు. ఈ సందర్భంగా తల్లికి వందనం (విద్యార్థులు తమ తల్లుల కాళ్లకు మొక్కడం), పిల్లల ప్రోగ్రెస్ కార్డుల అందజేత, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, ఉత్తమ విద్యార్థులతో ఉపన్యాసం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

★ మధ్యాహ్నం 12.15 గంటలకు బాలిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొంటారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు.

ప్రశాంతి నిలయంలో..

మధ్యాహ్నం 1.15 గంటలకు కొత్తచెరువు నుంచి పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయానికి చేరుకుంటారు. సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటారు. అక్కడ జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. 2.25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుని విజయవాడకు బయలుదేరివెళతారు.

భారీ ఏర్పాట్లు

కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించడానికి కలెక్టర్ చేతన్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. బాలుర ఉన్నత పాఠశాల ఆవరణాన్ని రంగు తోరణాలతో అలంకరించారు. భవనాలకు రంగులు వేశారు. విద్యార్థుల తల్లులకు ముగ్గులు, మ్యూజికల్ ఛైర్స్, తదితర పోటీలు నిర్వహించనున్నారు.

★ జిల్లా ఎస్పీ రత్న ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే అవసరమైన రక్షక దళాలు పుట్టపర్తికి చేరుకున్నాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను మళ్లించారు.

మానవతా విలువలను విశ్వవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: భారతీయ సనాతన ధర్మాలను, మానవతా విలువలను విశ్వవ్యాప్తంగా విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిషన్‌రావ్ బగాడే పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో మానవతా విలువల సదస్సును దేశీయ సత్యసాయి సంస్థలు, సాయి విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించారు. రాజస్థాన్ గవర్నర్, ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌తో కలిసి జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు నిమీష్‌పాండే ప్రారంభోపన్యాసం చేశారు. సదస్సును ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ.. సత్యసాయి ప్రపంచ మానవాళికి సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే మానవ విలువలను చాటేందుకు చేసిన కృషి అమోఘమైనదన్నారు. "అందరిని ప్రేమించు.. అందరిని సేవించు" నినాదంతో సేవా మార్గం వైపు నడిపించారని కొనియాడారు. సాయి మార్గం భవిష్యత్తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

సత్యసాయి చాటి చెప్పిన మానవతా విలువలు ప్రపంచ వ్యాప్తంగా చాటేలా ప్రశాంతి నిలయం డిక్లరేషన్‌ను ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌తో కలిసి గవర్నర్ ఆవిష్కరించారు. వేసవి శిక్షణ సదస్సు ముగింపు సందర్భంగా సాయి భక్తి గీతాలను ఆలపిస్తూ ర్యాలీగా సాయిసన్నిధికి చేరుకున్నారు. సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

డిక్లరేషన్‌ను ఆవిష్కరిస్తున్న రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిషన్ రావు బగాడే, సత్యసాయి ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

శ్రావణమాసంలో గృహప్రవేశం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శ్రావణమాసంలో పేదలతో గృహ ప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు లక్ష్యాలను చేరుకునేలా జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలకు అనుగుణంగా లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు, ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి నిలిచిపోయిన, వివిధ దశల్లో ఉన్న ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు, ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు అదనపు సాయం అందిస్తున్నారు. దీంతో నిర్మాణాలు వేగం పుంజుకొన్నాయి. మడకశిర నియోజకవర్గంలో లక్ష్యానికి మించి 440 ఇళ్లు పూర్తి చేశారు. రానున్న శ్రావణమాసంలో చాలామంది గృహప్రవేశాలు చేయనున్నారు.

● గత తెదేపా ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన నిర్మాణాలను వైకాపా అధికారంలోకి వచ్చాక బిల్లులు విడుదల చేయలేదు. కూటమి సర్కారు రాగానే బకాయి బిల్లులు చెల్లించింది. వైకాపా హయాంలో చేపట్టిన వాటికి సైతం మంజూరవుతున్నాయి. లబ్ధిదారులకు అవగాహన కల్పించి, లక్ష్యాన్ని అధిగమించేలా కృషి చేస్తున్నామని గృహ నిర్మాణ శాఖ పీడీ వెంకటనారాయణ తెలిపారు.

జిల్లాలో ఇలా..

నియోజకవర్గం	లక్ష్యం	పూర్తి చేసిన ఇళ్లు
ధర్మవరం	3,334	662
పుట్టపర్తి	2,769	2313
పెనుకొండ	1,233	607
రాప్తాడు	919	313
హిందూపురం	705	432
కదిరి	751	412
మడకశిర	273	440

11 నుంచి మంత్రి సత్యకుమార్ పాదయాత్ర

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈనెల 11న శుక్రవారం నుంచి మూడు రోజులపాటు పాదయాత్ర చేయనున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా స్ఫూర్తితో మీ ముందుకు మీ సత్యకుమార్‌యాదవ్' పేరిట మంత్రి పాదయాత్ర చేస్తారని కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ తెలిపారు. మొదటిరోజు 6,7,17,18,19,20 వార్డులలో మంత్రి పాదయాత్ర చేస్తారని ఆయన పేర్కొన్నారు.

కదిరి బాలిక.. పాకాలలో ప్రత్యక్షం

కదిరి గ్రామీణం, పట్టణం, న్యూస్‌టుడే: కదిరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మూడేళ్ల బాలికను తల్లిదండ్రులు కేరళకు చెందిన దంపతులకు విక్రయించారన్న బంధువుల ఫిర్యాదుతో గత నెల 26న పోలీసులు కేసు నమోదు చేశారు. అదే నెల 29న పోలీసులు ఆ దంపతులతో పాటు బాలికను కదిరికి తీసుకువచ్చారు. చిన్నారిని సీడబ్ల్యూసీకి అప్పగిస్తామని తెలపడంతో వివాదం సద్దుమణిగింది. తాజాగా బాలిక పాకాల రైల్వేస్టేషన్‌లో ప్రత్యక్షం అయ్యింది. కేరళ వాసులే చిన్నారిని తీసుకెళుతున్నట్లు సమాచారం. బాలిక తెలుగు మాట్లాడటం.. ఆ దంపతులు మలయాళం మాట్లాడటంతో అనుమానం వచ్చి ప్రయాణికులు వారిని నిలదీశారు. బాలికతో పాటు దంపతులిద్దరిని పాకాల రైల్వే పోలీసులకు అప్పగించారు

పీఏబీఆర్‌కు హంద్రీనీవా జలాలు

■ 3,850 క్యూసెక్కులు తీసుకునేలా ప్రణాళికలు

ఈనాడు, అనంతపురం: కూటమి ప్రభుత్వం రాగానే ఎన్నడూ లేనంతగా హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ.3,440 కోట్లు కేటాయించింది. వేగంగా కాలువ విస్తరణ పనులు చేపట్టి.. దాదాపు పూర్తి చేసింది. ఈనెల 15న హంద్రీనీవాకు నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో మల్యాల నుంచి 3,850 క్యూసెక్కుల నీటిని తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. విడతల వారీగా 10 పంపుల నుంచి నీటిని ఎత్తిపోసి జీడిపల్లికి తరలించేలా ప్రణాళికలు రూపొందించారు.

జీడిపల్లి రిజర్వాయర్ వద్ద పూర్తయిన లైనింగ్ పనులు

★ గతంలో మల్యాల నుంచి 6 పంపుల ద్వారా 2 వేల క్యూసెక్కుల నీటిని తీసుకునేవారు. మొత్తం 12 పంపులు వాడితే 3,850 క్యూసెక్కులు తీసుకునే అవకాశం ఉంది. ఆ మేరకు మాల్యాల నుంచి జీడిపల్లి వరకు 216 కిలోమీటర్ల మేర విస్తరణ పూర్తి కావడంతో 120 రోజుల్లోనే 40 టీఎంసీలు తీసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. దీంతో నీటిని చిత్తూరుకు విడుదల చేయడంతో పాటు ఉమ్మడి అనంత జిల్లా అవసరాలను తీర్చుకునే వీలుంటుంది. మడకశిర బ్రాంచి కాలువ, భవిష్యత్తులో చేపట్టబోయే జీడిపల్లి-పేరూరు, జీడిపల్లి- భైరవానితిప్ప ప్రాజెక్టులకు జలాలను మళ్లించవచ్చు.

95 శాతం మేర పూర్తి

కాలువ 88వ కి.మీ. నుంచి 216 కి.మీ. వరకు రెండు ప్యాకేజీలుగా చేపట్టిన విస్తరణ పనులు 95 శాతం పూర్తయ్యాయి. మిగిలిన 5 శాతం వారంలో కొలిక్కి రానున్నాయి. జీడిపల్లి జలాశయం నుంచి పుంగనూరు బ్రాంచి కెనాల్ వరకు చేపట్టిన లైనింగ్ పనులు 60 శాతమే పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో కృష్ణా జలాలను జీడిపల్లి నుంచి పీఏబీఆర్‌కు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం పీఏబీఆర్‌లో 2 టీఎంసీలు ఉండగా మరో 3 టీఎంసీలకు అవకాశం ఉంది.

★ పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా ఉరవకొండ, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని 42 చెరువులను నింపి 52 వేల ఎకరాలకు నీరందించవచ్చు. పీఏబీఆర్ నుంచి ఎంపీఆర్‌కు నీటిని తరలించి శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల అవసరాలను తీర్చవచ్చు.

160 చెరువులకు నీరు!

ప్రధాన కాలువ విస్తరణ, లైనింగ్‌తో పాటు చెరువులకు నీరందించే తూముల నిర్మాణంపైనా అధికారులు దృష్టి సారించారు. వీలైనంతగా కాలువలు, అవకాశం లేని చోట వంకల ద్వారా గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల్లోని చెరువులకు నీటిని మళ్లిస్తారు. లైనింగ్ పూర్తయితే ఉమ్మడి అనంత జిల్లాలోని 160 చెరువులను నింపే అవకాశం ఉంది.

(c) eenadu

వసతిగృహాల్లో బాలికలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

సరకులను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: సాంఘిక, బీసీ వసతి గృహాల్లోని బాలికలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు సూచించారు. అనంతపురంలోని ఆదిమూర్తినగర్‌లో ఉన్న బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను బుధవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, ఇంకా ఏవైనా సౌకర్యాలు అవసరమా.. అని అడిగి తెలుసుకున్నారు. ఆయా వసతి గృహాల్లోని స్టోర్ రూం, వంట గదులను పరిశీలించారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సేవలు, 1098 చైల్డ్ లైన్ సేవలు గురించి వివరించారు.

పీఏబీఆర్ రహదారి మరమ్మతుకు రూ.13.28 కోట్లు

ఉరవకొండ: కూడేరు మండలం పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పీఏబీఆర్) ఆనకట్ట నుంచి జల్లిపల్లి వరకు 5.8 కిలో మీటర్ల రహదారి మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13.28 కోట్లు విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో జిల్లా జలవనరుల అధికారులు ప్రతిపాదించారు. రహదారి ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ నిధులతో ప్రస్తుత ఇరుకైన, అధ్వానస్థితిలో ఉన్న రహదారిని మరమ్మతు చేయనున్నారు. దీనివల్ల జలాశయం మీదుగా పలు గ్రామాలకు వెళ్లే ప్రజలకు సౌకర్యం కలుగనుంది.

పయ్యావులకు మంత్రి లోకేశ్ ప్రశంసలు

ఉరవకొండ: పాఠశాలల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తులతోపాటు ఇతర ఉపకరణాలు 100 శాతం పంపిణీ చేయడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ డొనేకల్లు విద్యార్థులతో ముచ్చటించిన వీడియోను సోషల్ మీడియాలో పెట్టగా లోకేశ్ స్పందించారు. మంచి వీడియో తీసినందుకు కేశవ్‌ను అభినందించారు.

నెలాఖరు దాకా సాగుకు అవకాశం

● తేమ బాగా ఉంటేనే విత్తుకోండి ● జేడీఏ ఉమామహేశ్వరమ్మ, శాస్త్రవేత్తల సూచన ● 'ఈనాడు' ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: భూమిలో తేమ బాగా ఉంటేనే విత్తనం వేసుకోవాలి. వేరుసెనగతో పాటు ఇతర పంటలకు సంబంధించి ఈ నెలాఖరు వరకు విత్తుకోవచ్చు. విత్తన శుద్ధి తప్పనిసరి అని అనంతపురం జేడీఏ ఉమామహేశ్వరమ్మ రెడ్డిపల్లి, కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రాల సమన్వయకర్తలు డాక్టర్ సాధినేని మల్లీశ్వరి, ఇ.చంద్రాయుడు, రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం వాతావరణ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.నారాయణస్వామి సూచించారు. ఖరీఫ్ సాగుపై 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి చక్కటి స్పందన వచ్చింది. సాంకేతిక వ్యవసాయాధికారులు రాకేశ్‌నాయక్, బాలూనాయక్, వంశీకృష్ణ, ఆదినారాయణ రైతులు అడిగిన ప్రశ్నలను నమోదు చేసుకున్నారు. జేడీఏతోపాటు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు.

ఈనాడు మీ తోడు

ఫోన్లో మాట్లాడుతున్న ఉమామహేశ్వరమ్మ

సమస్యలు నమోదు చేసుకుంటున్న ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సాధినేని మల్లీశ్వరి, డాక్టర్ జి.నారాయణస్వామి, ఇ.చంద్రాయుడు, వ్యవసాయశాఖ అధికారులు

? **ప్రశ్న:** జులై మొదటి వారం ముగిసినా వర్షం పడలేదు. వేరుసెనగ విత్తుకునేందుకు సమయం ఉందా? ఏ రకాలు వేసుకుంటే దిగుబడులు వస్తాయి? - **ప్రసాద్ (శింగనమల), రామకృష్ణ (గార్లదిన్నె), రవి, దేవేంద్ర (శింగనమల), గురుస్వామి(విడపనకల్లు).**

✓ **సమాధానం:** వేరుసెనగ పంట ఈనెలాఖరు వరకు వేసుకోవచ్చు. నీరు అందుబాటులో ఉంటే ఆగస్టు మొదటి వారంలోనూ విత్తుకోవచ్చు. కదిరి లేపాక్షి, విశిష్ట వేరుసెనగ రకాలతో మంచి దిగుబడి వస్తుంది. కాయలు ఊరే సమయంలో జిప్సం వేసుకుంటే నాణ్యత, నూనె శాతం పెరిగి అధిక ఆదాయం పొందొచ్చు.

? నెల కిందట ఐదెకరాల్లో వేరుసెనగ 1812 రకం వేశాను. మొలకరావడం లేదు ఎందుకని? - **భాస్కర్, ఆనందరావుపేట (శింగనమల), శ్రీనివాసరెడ్డి- లక్ష్ముంపల్లి (పెద్దవడుగూరు).**

✓ అరకొర పదునులో విత్తనం వేసుకోవడం వల్ల మొలకరాదు. నష్టపోయే అవకాశాలెక్కువ.

? కంది కిట్టు కొందరికే ఇస్తున్నారు ఎందుకు? - **రామాంజనేయులు, అనుమన్న (కళ్యాణదుర్గం), నారాయణస్వామి(బ్రహ్మసముద్రం), రామ్మోహన్(కంబదూరు)**

✓ జిల్లాకు 41,825 కిట్లు మంజూరయ్యాయి. ఎంపిక చేసిన రైతులకు మాత్రమే ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. జనరల్ సీడ్ కింద జిల్లాకు 2,280 క్వింటాళ్లు కేటాయించారు. 30 శాతం రాయితీతో ఇస్తున్నాం. కావాల్సిన వారు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించండి.

? అరకొర పదునుకు ఆరెకరాల్లో పదిహేను రోజుల కిత్రమే పత్తి సాగు చేశా. సగానికిపైగా మొలవలేదు. బతికించుకునేదేలా? - **బాలసుభద్రనాయుడు (శింగనమల)**

✓ అరకొర పదునులో విత్తనం వేసుకోవద్దు. తేమ పెరిగి మట్టి ముద్దగా అయితేనే విత్తనం వేసుకోండి.

? కంది, కొర్ర అంతర పంటలుగా వేసుకోవచ్చా? **రైతులు - నింబగల్లు(ఉరవకొండ)**

✓ చిరుధాన్యాల సాగు శ్రేయస్కరమే. తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలు వేసుకుంటే పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా ఆదాయం వస్తుంది. కందితో పాటు కొర్ర, మినుములు రాయితీతో ఇస్తున్నాం.

? నువ్వులు సాగు చేయాలనుకున్నాం. ఎకరాకు ఎన్ని కిలోలు సరిపోతాయి? - **రామచంద్రారెడ్డి (ఆత్మకూరు), వెంకటేశులు(ఉరవకొండ), నారాయణప్ప (రాయదుర్గం)**

✓ ఎకరాకు రెండు కిలోలు సరిపోతాయి. బహిరంగ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.

? ఐదెకరాల్లో కంది సాగు చేస్తున్నాను. మొక్కలను పురుగు తింటోంది. నివారణ చర్య లేంటి? **రామిరెడ్డి-గజరాంపల్లి (పామిడి).**

✓ పాలిడాల్ పొడి గోనె సంచిలో వేసుకుని ప్రతి సాలుకు మొక్కలపైన పడేలా విదిలించాలి.

? వర్షం వస్తే కంది వేసుకోవచ్చా? అనువైన రకాలేంటి? రాయితీతో విత్తనాలు ఇస్తారా? - **రవితేజ-పెద్దకొట్టాలపల్లి (విడపనకల్లు), వెంకటనాయుడు (శింగనమల), లీలాధర్ (శింగనమల)**

✓ ఈ నెలాఖరు వరకు కంది వేసుకోవచ్చు. ఎల్‌ఆర్‌జీ-51,105, పీఆర్‌జీ-176 రకాలు మంచి దిగుబడినిస్తాయి. ఎల్‌ఆర్‌జీ-52, 105 కంది మినీ కిట్లను వ్యవసాయశాఖ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఒక్కో రైతుకు ఎకరాకు నాలుగు కిలోల చొప్పున విత్తనం అందిస్తున్నాం. రైతు సేవా కేంద్రంలో సంప్రదించండి. లేకపోతే కిలో రూ.150 చొప్పున కృషి విజ్ఞాన కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి.

? మునగ సాగుకు ఆరెకరాలు సిద్ధం చేశా. మొక్కలు ఎక్కడ దొరుకుతాయి. ఎప్పుడు నాటుకోవాలి? - **వెంకటేశులు(ఆత్మకూరు), మురళీమోహన్(నార్పల), నారాయణప్ప(పెద్దవడుగూరు).**

✓ ఎకరాకు 400 మొక్కలు నాటుకోవాలి. రెడ్డిపల్లి కేవీకేలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్క రూ.15. కిలో విత్తనాలైతే రూ. 4 వేలు అవుతాయి. విత్తనం కంటే మొక్కలకే ప్రాధాన్యం ఇవ్వండి.

ఇంటిగ్రేటెడ్ కోర్సులకు 17న కౌన్సెలింగ్

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ, స్వీడన్‌లోని బకింగ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ కోర్సులకు ఈ నెల 17న కౌన్సెలింగ్ చేపడుతున్నట్లు వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తెలిపారు. ఈ నెల 10న కౌన్సెలింగ్ జరగాల్సి ఉండగా వాయిదా వేసినట్లు తెలిపారు. వివరాలకు జేఎన్‌టీయూ వెబ్‌సైట్‌లోగానీ, 8008802558, 9989944533 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్క్రాప్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం॥ Cell: 7382114647.

EDUCATION

అడ్మిషన్స్: APNCET (నర్సింగ్ సెట్)లో క్వాలిఫై కానీ స్టూడెంట్స్‌కి B.Sc (MLT), BPT (ఫిజియోథెరపి)కి గవర్నమెంట్ సీట్స్‌కు అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: G.Murali, 9030661651. అనంతపురం.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. +91 99669 10410.

REAL ESTATE

LAND FOR SALE

అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డులో రజాక్ ఫంక్షన్ హాల్ దగ్గరలో నిర్మాణానికి అనువుగా ఉన్న 4 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మకం. వాట్సాప్ 9701609689 కాల్స్ చెయ్యకండి.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Female Counsellors required for IT Company at Anantapur City. (Freshers may apply). Send your cv to: atp@cnnitech.com

MARKETING/ SALES

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ అనంతపురం నందు పనిచేయుటకు Sales Executives and Telecallers కావలెను. సెల్: 94923 85111.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు

8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

నేత్రపర్వంగా కుళ్లాయిస్వామి చివరి దర్శనం

ప్రత్యేక అలంకరణలో స్వామి

నార్పల, న్యూస్‌టుడే : గూగూడు కుళ్లాయిస్వామి పీర్ల మకానంలో బుధవారం స్వామి చివరి దర్శనం కనులపండువగా ముగిసింది. ప్రధాన అర్చకులు హుసేనప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాత్రి 7 గంటల సమయంలో తిరుమల కొండన్న వంశీయులు కుళ్లాయి స్వామి ప్రధాన పీరుని పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరణ చేసి పీర్లచావిడి అరుగు మీదకు తెచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామిని దర్శించుకొని చక్కెర చల్లుతూ 'కుళ్లాయిస్వామి గోవిందా' అంటూ నామస్మరణ చేశారు. భక్తులు విశేషంగా తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అర్చకులు, తిరుమల కొండన్న వంశీయులు కుళ్లాయి స్వామి పీర్లను పట్టువస్త్రాల మధ్య పెట్టెలో పెట్టి, పీర్ల మకానంలో భద్రపరిచారు. దీంతో గూగూడు బ్రహ్మోత్సవాలు ముగిశాయి. దేవాదాయశాఖ అధికారిణి శోభ, గ్రామస్థులు నరసింహులు, జాఫర్, రాజన్న పాల్గొన్నారు.

తెదేపా, వైకాపా వర్గీయుల ఘర్షణ

15 మందికి గాయాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో తెదేపా, వైకాపా వర్గీయులు బుధవారం రాత్రి పరస్పరం దాడి చేసుకున్నారు. ఈఘటనలో ఇరువైపుల నుంచి 15 మందికి గాయాలయ్యాయి. గత మంగళవారం గ్రామంలో మొహర్రం సందర్భంగా రెండు పార్టీల మధ్య వివాదం నెలకొంది. ఈ క్రమంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా వైకాపా నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి డీజే ఏర్పాటు చేయడంతో తెదేపా నాయకులు అభ్యంతరం తెలిపారు. బుధవారం రాత్రి వైకాపాకు చెందిన ఈశ్వరయ్య కుమారుడు భాస్కర్ పెరుగు ప్యాకెట్ కోసం కిరాణా దుకాణానికి వెళ్లి వస్తుండగా తెదేపాకు చెందిన నాగప్ప భార్యతో గొడవ పడింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. ఈ విషయాన్ని భాస్కర్ తల్లిదండ్రులకు చెప్పాడు. ఈక్రమంలో తెదేపాకు చెందిన వారు గురువారం జరగనున్న గురుపౌర్ణమి వేడుకల కోసం ఏర్పాట్లు చేసుకుంటుండగా వైకాపా నాయకులు కర్రలతో దాడి చేశారు. తెదేపా వర్గీయులు ప్రతిదాడులకు దిగారు. దాడుల్లో తెదేపాకు చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి, ఫణిభూషణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి మరో ముగ్గురు గాయపడ్డారు. వైకాపాకు చెందిన ఈశ్వరయ్య, వెంకటస్వామి, లక్ష్మీరెడ్డి, నారాయణస్వామి, మరో నలుగురు గాయపడ్డారు. బాధితులను అనంతపురం వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఇరువర్గాల ఫిర్యాదుతో సీఐ పుల్లయ్య ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు.

కార్మిక సంఘాల నిరసన గళం

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: తమ సమస్యల పరిష్కారానికి శ్రామిక, కార్మిక సంఘాలు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కదం తొక్కాయి. సార్వత్రిక సమ్మెలో భాగంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం అనంతపురంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. నగరంలోని కృష్ణ కళామందిరం నుంచి గడియార స్తంభం, సప్తగిరి కూడలి, అంబేడ్కర్ విగ్రహం మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, వైయస్సార్ టీయూ, బ్యాంకు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి. ఆయా సంఘాల నాయకులు నాగేంద్రకుమార్, రాజారెడ్డి, ఏసురత్నం, చంద్రశేఖర్, ఓబిరెడ్డి, తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు. దేశ సంపదను కొల్లగొట్టిన 29 మంది కార్పొరేటు దొంగల్లో 28 మంది గుజరాత్ నుంచి వచ్చిన వారేనని, వారంతా మోదీకి దత్త పుత్రులేనని ఆరోపించారు. మోదీ, అమిత్‌షాలు కార్మిక చట్టాలను రద్దు చేసిన దేశద్రోహులని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పనిని ప్రవేశపెట్టిందని విమర్శించారు. నాయకులు గోపాల్, వెంకటనారాయణ, రామిరెడ్డి, రమాదేవి, రాజేశ్, చిరంజీవి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏఈల వ్యవహారంపై విచారణ

ఈనాడు కథనానికి స్పందన

అనంతపురం(విద్యుత్తు), న్యూస్‌టుడే: ఈ ఏడాది జూన్ 24న 'ఈనాడు'లో ప్రచురితమైన 'ఏఈల లీలలు.. లాగేస్తున్నారు కాసులు!' కథనంపై ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు విద్యుత్తుశాఖ విజిలెన్స్ విభాగం అధికారులతో విచారణ చేయిస్తున్నారు. ఇప్పటికే విజిలెన్స్ సీఐ విశ్వనాథ్ చౌదరి సూచన మేరకు ఎస్ఐలు రాజేశ్వరి, సుధాకర్‌లు సిబ్బందితో కలిసి ధర్మవరం, తాడిపత్రి తదితర సబ్‌డివిజన్ల పరిధిలోని ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. తాడిపత్రి సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న ఏఈ సుదర్శన్‌రెడ్డి వ్యవహారంపై లోతుగా విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈయన రైతులు చెల్లించిన మొత్తాలను అకౌంట్స్ విభాగంలో పరిశ్రమల సర్వీసులకు ఎలా సర్దుబాటు చేశారన్న అంశం గురించి వివరాలు సేకరించినట్లు తెలిసింది. విచారణ తరువాత నివేదికను వారు ఉన్నతాధికారులకు పంపనున్నారు.

సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువులో గురువారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పాల్గొంటున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న పేర్కొన్నారు. సత్యసాయి విమానాశ్రయం నుంచి కొత్తచెరువుకు చేరుకునే రోడ్డు మార్గంలో సీఎం బస్సుతో పాటు ఎస్పీ, సీఎం భద్రతా సిబ్బంది కాన్వాయ్‌తో బుధవారం రిహార్సల్ నిర్వహించారు. సభా ప్రాంగణం, కళాశాల, ఉన్నత పాఠశాలల ఆవరణలను పరిశీలించారు. కీలక ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు, పోలీస్ జాగిలం బృందం, బాంబు స్క్వాడ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సీఎం కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారన్నారు.

టెండర్ నోటిఫికేషన్ - అనుబంధం

మైరాడ కదిరి ప్రాజెక్టు జారీ చేసిన మరియు జులై 3వ తేది 2025, ఈ వార్తాపత్రికలో ప్రచురించబడిన టెండర్ నోటిఫికేషన్‌కు సంబంధించి, PWD క్లాస్ 1 లైసెన్స్ కలిగి ఉండని, కానీ టెండర్‌లో పేర్కొన్న సంబంధిత అర్హత ప్రమాణాలను కలిగి ఉన్న ప్రైవేట్ కాంట్రాక్టర్లు కూడా పాల్గొనడానికి అనుమతించబడతారని ఇందుమూలంగా స్పష్టం చేయడమైనది.

పైన పేర్కొన్న చిరునామాలో బిడ్డింగ్, సపోర్టింగ్ డాక్యుమెంట్స్‌తో పాటు, సవరణ వివరాలతో కూడిన వాటిని సమర్పించడానికి కూడా చివరి తేది:-25, జులై 2025.

వివరణాత్మక బిడ్డింగ్ మరియు సంబంధిత పత్రాలు మరియు మరిన్ని ప్రశ్నల కోసం, దయచేసి సంప్రదించండి.

మైరాడ కదిరి ప్రాజెక్ట్, రాయచోటి రోడ్, కుమ్మరవాండ్ల పల్లి, కదిరి- 515591, ఆంధ్రప్రదేశ్.

Contact No : 6281153249, 7893673959, 9490802988

ఇమెయిల్ :- kdrmyrada@gmail.com

నర్సు అనుమానాస్పద మృతి

ఆసుపత్రి ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

దివ్య కుటుంబసభ్యులు, ఏఐటీయూసీ నాయకుల నిరసన

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ఉదయం 10 గంటలకు ఫోన్‌లో మాట్లాడిన తమ కుమార్తె దివ్య (25) మధ్యాహ్నానికే మృతి చెందిందంటూ ఆసుపత్రి యాజమాన్యం సమాచారం ఇచ్చారని ముదిగుబ్బకు చెందిన తల్లిదండ్రులు సుజాత, శంకర్ కన్నీటి పర్యంతం అయ్యారు. మృతిపై అనుమానాలున్నాయని ఆరోపిస్తూ బుధవారం రాత్రి వరకూ అనంతపురం కిమ్స్ సవీరా ఆసుపత్రి ఎదుట బంధువులు, కుటుంబ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్‌గౌడ్, రాజారెడ్డి, కృష్ణుడులతో కలిసి ఆందోళన నిర్వహించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ.... తమ కూతురు దివ్య కొన్ని సంవత్సరాలుగా సవీరా ఆసుపత్రికి సంబంధించిన వసతి గృహంలో ఉంటూ ఆసుపత్రిలో పని చేస్తోందన్నారు. మంగళవారం రాత్రి విధులు నిర్వహించిన ఆమె బుధవారం ఉదయం 10 గంటల సమయంలో తమతో ఫోన్‌లో మాట్లాడిందన్నారు. అల్పాహారం తిన్నానని వసతిగృహంలో ఉన్నానని చెప్పిందన్నారు. మధ్యాహ్నం యాజమాన్యం నుంచి ఫోన్ వచ్చిందని మీ బిడ్డ వసతి గృహంలో చనిపోయిందంటూ సమాచారం ఇచ్చారని విలపించారు. మధ్యాహ్నం తోటి విద్యార్థులు వసతి గృహానికి వెళ్లి దివ్యను భోజనానికి పిలవగా.. స్పందించలేదని యాజమాన్యానికి సమాచారం ఇచ్చారని, వైద్యులు, సిబ్బంది సీపీఆర్ చేయటంతోపాటు ఆసుపత్రికి తరలించారన్నారు. అక్కడి వైద్యులు పరీక్షించగా చనిపోయినట్లు నిర్ధారించారని వారు చెబుతున్నారు. తాము వచ్చిన తరువాత కూతురిని చూడనీయలేదని యాజమాన్యంతో తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగారు. ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది నిత్యం సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నారని గతంలో కూడా ఒకరు మృతి చెందారని ఏఐటీయూసీ నేతలు ఆరోపించారు. దివ్య మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకునేదాకా ఆమె మృతదేహాన్ని తీసుకెళ్లం అని వారంతా భీష్మించారు. నాలుగోపట్టణ సీఐ జగదీష్, ఎస్ఐ ప్రసాద్ సంఘటనపై పర్యవేక్షించారు. ఇరువర్గాలతో మాట్లాడారు. తల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని వెల్లడించారు. ఆందోళన విరమించటంతో మృతదేహాన్ని శవపరీక్ష కోసం సర్వజన వైద్యశాలకు తరలించారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉపాధ్యాయుడి ఆత్మహత్య


అంకిరెడ్డి

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: సిద్ధరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సహాయకులుగా పని చేస్తున్న కుమ్మెత అంకిరెడ్డి (45) రైలు కింద పడి మృతి చెందాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అనంతపురం-ప్రసన్నాయపల్లి రైల్వేస్టేషన్ మధ్యలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్సై వెంకటేశులు తెలిపారు. విద్యుత్తునగర్ మూడో క్రాస్‌లో నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మానసికంగా ఇబ్బంది పడేవారని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మనస్తాపంతో ఉరివేసుకుని బలవన్మరణం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మనస్తాపంతో జీవితంపై విరక్తిచెందిన చిరంజీవి(32) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం స్థానికంగా చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లికి చెందిన చిరంజీవికి డి.హీరేహాల్ మండలం దొడగట్టకు చెందిన ఓ యువతితో పదేళ్ల కిందట వివాహమైంది. తదుపరి వేర్వేరు కారణాలతో ఆమె ఏడాదిన్నరకే పుట్టింటికి వెళ్లిపోయారు. చిరంజీవి స్థానికంగా కూలీ పనులు చేసుకొంటూ జీవిస్తున్నాడు. పీర్ల పండగ సందర్భంగా మంగళవారం ఆయన పెద్దమ్మ గ్రామమైన మోరేపల్లికి వెళ్లి అక్కడే నిద్రించాడు. తన భార్యను ఎన్నిసార్లు పిలిచినా రావడం లేదని మదనపడుతూ మనస్తాపానికి గురయ్యాడు. అర్ధరాత్రి తరువాత ఓ గదిలోకి వెళ్లి పంచెతో సాయంతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతోనే బిడ్డ మృతి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్

మృతి చెందిన రాజేశ్(23)

అనంతపురం (వైద్యం), అనంత నేరవార్తలు: సార్ కాలు నొప్పి, కడుపు నొప్పి కారణంగా తట్టుకోలేకపోతున్నాడని ఎన్నిసార్లు వేడుకున్నా వైద్యులు సిబ్బంది తమ బిడ్డను పట్టించుకోలేదని.. వారి నిర్లక్ష్యం కారణంగానే చనిపోయాడని కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా, కులసంఘాల నేతలు ఆరోపిస్తూ అనంతపురం సర్వజన వైద్యశాలలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

● ఉరవకొండ మండలం నిమ్మగల్లుకు చెందిన లక్ష్మీదేవి వెంకటేశ్ దంపతుల కొడుకు రాజేశ్ (22) డిగ్రీ చదివాడు. రెండు నెలల క్రితం బెంగళూరుకు వెళ్లి ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్నాడు. ఇటీవల ఊరికి వచ్చిన వెంకటేశ్ ఎడమ కాలు నొప్పిగా ఉందని చెప్పటంతో ఈనెల 4న సర్వజన వైద్యశాలకు వెంకటేశ్‌ను తీసుకువచ్చి చూపించారు. పరీక్షలు చేసిన వైద్యుడు అడ్మిషన్ కావాలని సూచించారు. దీంతో ఆర్థో విభాగంలో చేరారు. కాలుకు పట్టిన చీమును శస్త్రచికిత్స ద్వారా తొలగించారని కుటుంబసభ్యులు చెబుతున్నారు. శస్త్రచికిత్స తరువాత వార్డుకు తీసుకురాగానే కడుపునొప్పి, కాలు నొప్పి అంటూ విలవిలలాడాడన్నారు. బుధవారం ఉదయం ఇడ్లీ తింటూ హఠాత్తుగా కుప్పకూలాడని, వైద్యులకు సమాచారమివ్వడంతో వారు వచ్చి సీపీఆర్ చేయగా ఫలితం లేకుండా పోయిందని వెంకటేశ్ తల్లి కన్నీటి పర్యంతమైంది. పేదరికంలో ఉన్న తాము ఇద్దరు కుమారులు, కూతురును కష్టపడి సాకుతున్నామని చేతికొచ్చిన కొడుకు కళ్లముందే చచ్చిపోయాడని విలపించిన తీరు కంటతడి పెట్టించింది. అన్ని పరీక్షలు చేసిన తరువాత ఫిట్‌గా ఉంటేనే సర్జరీ చేసేందుకు వైద్యులు చర్యలు తీసుకుంటారు.. అలాంటిది కాలికి శస్త్రచికిత్స చేస్తే చనిపోవడం ఏంటని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారందరిపై చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు, కుల, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మృతిపై పలు అనుమానాలున్నాయని, వాస్తవాలను వెలికి తీయాలని లక్ష్మీదేవి రెండో పట్టణ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసింది. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ఆత్మారాం వివరణ కోరగా.. శవపరీక్ష నిర్వహించాక వివరాలు అందిన తరువాత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు టూటౌన్ సీఐ శ్రీకాంత్ తెలిపారు.

ఆరుగురు వైకాపా కార్యకర్తల అరెస్టు

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆరుగురు వైకాపా కార్యకర్తలపై బుధవారం తాడిపత్రి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. సీఐ సాయిప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో ఆరుగురు మారణాయుధాలతో అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పట్టణ సీఐ సాయిప్రసాద్ సిబ్బందితో కలిసి అనుమానాస్పదంగా తిరుగుతున్న పెద్దపప్పూరు మండలంలోని వరదాయపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు వెంకటేశ్, వెంకటనారాయణ, రంగనాయకులు, బాలరంగస్వామి, గంపయ్య, రామచంద్రలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

తేనెకు వెళ్లి.. విద్యుదాఘాతానికి బలి

ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

అమరాపురం: చెట్టుకు ఉన్న తేనెతెట్టెను చూసేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన అమరాపురంలోని పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న కాలనీలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. విద్యుత్తు లైన్ కింద ఉన్న చెట్టుకు తేనెతెట్టె ఉందని వెళ్లి కొమ్మ పట్టుకోగా తిప్పేశ్‌యాదవ్, దాసిరి గిరీశ్, దాసిరి మంజునాథ్‌లు విద్యుదాఘాతానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తిప్పేశ్‌యాదవ్ (32)ను వెంటనే కుటుంబ సభ్యులు మడకశిర ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. స్వల్పంగా గాయపడిన గిరీశ్, మంజునాథ్‌లకు ప్రథమ చికిత్స అనంతరం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

ద్విచక్రవాహనం, లారీ ఢీ.. యువకుడి మృతి

ఘటనా స్థలంలో పడిఉన్న బాబాఫక్రుద్దీన్

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని దుద్దేబండ పెద్దమ్మగుడి సమీపంలో కియా అనుబంధ పరిశ్రమల కూడలి వద్ద బుధవారం రాత్రి ద్విచక్రవాహనం, లారీ ఢీకొన్న ఘటనలో బాబాఫక్రుద్దీన్ (24) అనే యువకుడు మృతిచెందాడు. కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్‌స్టేషన్ ఏఎస్సై వెంకటరమణ, స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని చంద్రగిరికి చెందిన అక్బర్, మమతమ్మ దంపతులు గత కొన్నేళ్లుగా కర్ణాటకలోని బాగేపల్లిలో టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు బాబాఫక్రుద్దీన్ (24) కియా పరిశ్రమలో పని చేస్తూ పెనుకొండలో ఓ అద్దెగదిలో నివాసం ఉంటున్నాడు. బుధవారం రాత్రి గ్రామంలో ఓ చిట్టీ కట్టేందుకు వచ్చిన తల్లిదండ్రులను ద్విచక్రవాహనంపై స్వగ్రామంలో వదిలిపెట్టాడు. గురువారం ఉదయాన్నే విధులకు వెళ్లాలని తిరిగి పెనుకొండకు వెళ్తుండగా మార్గమధ్యంలో లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడిని స్థానికులు వెంటనే కారులో పెనుకొండ తరలిస్తుండగా మృతిచెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

(c) eenadu

హిందూపురం
•హిందూపురం •పెనుకొండ •మడకశిర

లేపాక్షి శిల్పకళా సౌందర్యం అద్భుతం

లేపాక్షి, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలోని పురాతన చిత్ర, శిల్పకళా సౌందర్యం ఎంతో అద్భుతంగా ఉందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన సతీసమేతంగా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వీరభద్ర స్వామి, దుర్గాదేవిలకు ప్రత్యేక పూజలు చేశారు. తమ పెళ్లిరోజు సందర్భంగా వీరభద్రస్వామికి సుమారు రూ.5లక్షలకు పైగా బంగారు విబూది బొట్టు, మీసాలు, దుర్గాదేవికి మాంగల్యం, ముక్కుపుడక అందజేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, కార్యనిర్వాహణాధికారి నరసింహమూర్తి, ఎస్ఐ నరేంద్ర, వీరభద్ర అన్న ప్రసాద ట్రస్టు సభ్యులు ఉన్నారు.

ఆలయ కార్యనిర్వాహణాధికారికి బంగారు ఆభరణాలు అందజేస్తున్న సజ్జనార్ దంపతులు

ఘనంగా కోటి సాయినాథ యజ్ఞం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: లోకకల్యాణార్థం గత నెల రోజులుగా శిర్డీ శేషసాయి సంస్థాన్ ఆధ్వర్యంలో భక్తుల ఇళ్లల్లో కోటి సాయినాథ జపం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చివరి రోజు బుధవారం పట్టణంలోని సత్యనారాయణపేటలోని సాయిబాబా ఆలయంలో అశేష భక్తజన సందోహం నడుమ వేదపండితులు రుద్రహోమం, యజ్ఞం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

యజ్ఞం చేస్తున్న వేదపండితులు, మహిళలు

జల్‌జీవన్ నిధులు రూ.11.14 కోట్లు మంజూరు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల వ్యాప్తంగా 15 గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్‌జీవన్ మిషన్ కింద రూ.11.14 కోట్లు నిధులు మంజూరైనట్లు మండల ఇంజినీర్ మోహన్ తెలిపారు. కొన్ని గ్రామాల్లో బోర్లు వేసి మోటార్లు బిగించామన్నారు. నీటి ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు, కుళాయి కనెక్షన్లు ఇవ్వడం వంటి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. అన్ని పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతోందని ఆయన వివరించారు.

ఎంజేపీ కళాశాల తనిఖీ

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ ఎంజేపీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను తహసీల్దారు కే.శ్రీధర్ బుధవారం తనిఖీ చేశారు. వంట, సరుకుల నిల్వ, తరగతి గదులతో పాటు భోజనశాలను పరిశీలించారు. అధ్యాపకులు పాఠాలు ఎలా చెబుతున్నారు? మెనూ ఎలా అమలు చేస్తున్నారనే విషయాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్ల వివరాలు తెలుసుకుని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. గతేడాది ఫలితాలు వంద శాతం సాధించడంపై ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపకులను అభినందించారు. ఆయన వెంట కళాశాల కమిటీ ఛైర్మన్ కృష్ణమూర్తి ఉన్నారు.

గ్రామీణులకు వైద్యసేవలు అందేనా?

● ఆరోగ్య ఉపకేంద్రాలు శిథిలం ● అర్ధాంతరంగా ఆగిన నిర్మాణాలు

మడకశిర గ్రామీణం, గుడిబండ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఏళ్లకాలం నాటివి కావడంతో పైకప్పులు కారుతూ.. కిటికీలు, తలుపులు దెబ్బతిన్నాయి. మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా 50 పైగా ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా ఉపయోగంలో లేవు. అప్పట్లో ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో 5 వేల జనాభాకు ఇద్దరు పురుష, మహిళ ఆరోగ్య కార్యకర్తలు చికిత్సలు అందించేవారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రతి సచివాలయానికి ఒక విలేజ్ హెల్త్ క్లినిక్ తీసుకొచ్చారు. ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 72 హెల్త్ క్లినిక్లు ఉండగా, ఇందులో 5 భవనాలు మినహా మిగిలినవి వివిధ దశల్లో ఆగిపోయాయి.

ఆర్.అనంతపురంలో ఆరోగ్య ఉపకేంద్రం దుస్థితి..

ప్రతిపాదనలు పంపాం

అర్ధాంతరంగా ఆగిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం.
- వెంకటేశ్వర్లు, పీఆర్ డీఈ, మడకశిర

అద్దె భవనాల్లో కొన్ని..

● మడకశిర మండలంలో ఆమిదాలగొంది- 1, 2, బుళ్లసముద్రం, వైబీహళ్లి, హరేసముద్రం 1, 2 విలేజ్ క్లినిక్‌లు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఆర్.అనంతపురంలో పాత సచివాలయ భవనంలో సర్పంచి గదిలో సేవలు అందజేస్తున్నారు. గౌడనహళ్లిలో పాత పంచాయతీ భవనంలో ఉంటున్నారు. కదిరేపల్లిలో భవన నిర్మాణం పూర్తికాలేదు.

● గుడిబండ మండలంలో 10 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. మోరుబాగల్, మందలపల్లి, రాళ్లపల్లి, జమ్మలబండలో భవనాలు శిథిలమై అద్దె గదుల్లో నడుపుతున్నారు. 16 విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు గాను ఒక్కటి పూర్తి కాలేదు.

● రొళ్ల మండలంలో గుడ్డగురికి, దొడ్డేరి, బీజీహళ్లి, రొళ్ల ఆరోగ్య ఉపకేంద్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రొళ్ల పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్పు చేసి, ఇక్కడి పీహెచ్‌సీని గుడిబండలో కలిపారు. దీంతో గదుల కొరత తీవ్రంగా ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: పట్టణంలోని ఏఎంఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలో 18/5 స్తంభంలోని వీధి దీపం నెల రోజులుగా వెలగడం లేదు. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. - **ప్రసాద్**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **తిప్పన్న, వీధి దీపాల పర్యవేక్షణ అధికారి**
సమస్య: పట్టణంలోని డీఆర్ కాలనీ చివరి ప్రాంతంలో నీరు రావడం లేదు. రహదారులు సక్రమంగా లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.- **డేవిడ్**
సమాధానం: రహదారులు, నీటి సదుపాయం ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. పరిశీలించి అందుబాటులోకి తీసుకొస్తాం.
డీఈ రమేశ్, మున్సిపల్ ఛైర్మన్
– న్యూస్‌టుడే, హిందూపురం

సమస్య: మోరుబాగల్ ఎస్సీ కాలనీలో మురుగు ప్రవహిస్తోంది. పరిష్కరించండి. -**రామచంద్రప్ప**
సమాధానం: వృథా నీరు వేయకుండా చర్యలు తీసుకుంటాం. - **తిప్పేస్వామి, సర్పంచి**
సమస్య: బీటీపల్లి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలులేక ఇబ్బంది పడుతున్నాం.- **తిప్పేస్వామి**
సమాధానం: వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - **రంగస్వామి, సర్పంచి**
– న్యూస్‌టుడే, గుడిబండ

ఏడాదిలోనే సంక్షేమ పథకాల అమలు

మడకశిర గ్రామీణం: మహిళకు కరపత్రం అందజేస్తున్న ఉమాదేవి, తదితరులు

హిందూపురం, న్యూస్‌టుడే: ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుంటారని తెదేపా పట్టణ అధ్యక్షుడు పి.వెంకటేశ్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీకంఠపురంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ మంజుల, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు నవీన్, నాయకులు ప్రసాద్, లింగప్ప, సునీల్, నాని తదితరులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

కొడిగెనహళ్లి (పరిగి): మండలంలోని కొడిగెనహళ్లి పంచాయతీ పరిధిలోని పెద్దరెడ్డిపల్లిలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అమలు చేసిన పథకాలను తెలియజేశారు. మాజీ పంచాయతీలో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మాజీ ఎంపీపీ ఆది శేషారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, సోమప్ప, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పట్టణ పరిధిలోని కొండాపురం బీసీ కాలనీలో బూత్ ఇన్‌ఛార్జి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచి చంద్రకాంతమ్మ, వార్డు ఇన్‌ఛార్జి నారాయణనాయక్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి సాయిరమేశ్, నారాయణప్ప, వేణుగోపాల్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మడకశిర గ్రామీణం: పట్టణంలోని 16, 17 వార్డుల్లో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సతీమణి ఉమాదేవి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాధమ్మ, తెదేపా పట్టణ అధ్యక్షుడు నాగరాజు, కౌన్సిలర్లు నరసింహ రాజు, నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం గ్రామీణం: మలుగూరులో మండల కన్వీనర్ ఎన్.రాము ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, ఆనందకుమార్, రషీద్, బాబిరెడ్డి, నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి, పందిపర్తి, సోమందేపల్లి కిష్టనగర్ తదితర గ్రామాల్లో తెదేపా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తెలియజేశారు.

హిందూపురం: శ్రీకంఠపురంలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

తాగునీటి ట్యాంకు శుభ్రం

ట్యాంకు లోపల శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న కార్మికులు

పెనుకొండ, న్యూస్‌టుడే: స్థానిక మారుతీనగర్‌లోని తాగునీటి ట్యాంకును బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో శుభ్రం చేయించారు. ఈ ట్యాంకు ద్వారా సుమారు 2 వేలకు పైగా గృహాలకు నిత్యం తాగునీరు సరఫరా చేస్తారు. లక్ష లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకును శుభ్రం చేయించడం ద్వారా 8 వేల మందికి ఉపయోగకరంగా మారనుంది. పట్టణంలోని దర్గాపేట, ఉప్పరవాడ, మారుతీనగర్, ఆర్టీసీరోడ్డు, రెవెన్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా జరుగుతుంది.

అక్రమ మద్యం పట్టివేత

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని మేళాపురానికి చెందిన డి.భరత్‌కుమార్ వద్ద 60 మద్యం సీసాలు, లేపాక్షి మండలానికి చెందిన గంగప్ప నుంచి 6 లీటర్ల కల్తీకల్లు, చంద్రశేఖర్ నుంచి 10 సీసాలు అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని, వారిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీదుర్గయ్య తెలిపారు. గొలుసు దుకాణాలకు మద్యం సరఫరా చేస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు. కల్తీకల్లు తయారీ, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. దాడుల్లో ఎస్ఐలు ప్రదీప్, ఫరూక్, నారాయణస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

అమరాపురంలో ధ్వంసం..

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 65 ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 2586 మద్యం సీసాలను బుధవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవిందనాయక్, ఎస్ఐ రామాంజనేయులు సమక్షంలో ట్రాక్టర్‌తో ధ్వంసం చేయించారు.

ధూప, దీప నైవేద్యానికి విరాళం

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలో ధూప, దీప నైవేద్యానికి రూ.2 లక్షలు ఆలయ పేటీ కార్యనిర్వాహణాధికారి నరసింహమూర్తికి విరాళంగా ఇచ్చినట్లు అన్నప్రసాద ట్రస్టు సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అప్పట్లోనే రూ.లక్ష ఇవ్వగా, మిగిలిన రూ.2 లక్షల చెక్కును బుధవారం అందించామన్నారు.

ఎస్‌వైటీఆర్ కళాశాలకు సామగ్రి వితరణ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం మడకశిర రిజర్వు బ్యాంకు రిటైర్డ్ రీజినల్ డైరెక్టర్ ఎస్ఎం నరసింహస్వామి రూ.3 లక్షలు విలువ చేసే సామగ్రిని ప్రిన్సిపల్ శ్రీనివాసులుకు అందజేశారు. బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి తన వంతు సాయం అందజేస్తానని చెప్పారు.

నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లిలో మంగళవారం జరిగిన మొహర్రం జలధి కార్యక్రమంలో బొట్టు పెట్టుకున్న మర్లలలో ముగ్గురు బీసీ, ఒకరు మైనార్టీ వర్గానికి చెందిన యువకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేశ్‌బాబు తెలిపారు. బీసీ సీనుల, కర్ర లతో దాడి చేయడంతో దళితులైన శేఖర్, మహేశ్, గిరి, అశోక్ తదితర యువకులు గాయపడ్డారు. తలకు తీవ్రంగా గాయపడిన శేఖర్ మేనమామ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు హనుమయ్య ఫిర్యాదు మేరకు చరణ్‌తేజ, షారూక్, సాయి, అర్జున్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేశామని ఎస్ఐ వివరించారు.

గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో గాయాలు

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని స్టీలు పరిశ్రమ వద్ద ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు సోమందేపల్లి మండలం పోలేపల్లికి చెందిన నరసింహులుపై కత్తితో దాడి చేసి పరారైనట్లు గ్రామీణ అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ సీఐ ఆంజనేయులు తెలిపారు. బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై స్నేహితులు ఇద్దరితో కలిసి నరసింహులు స్వగ్రామానికి వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు కత్తితో తలపై పొడిచి పరారైనట్లు చెప్పారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వివరించారు.

రెండిళ్లలో చోరీ

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని మైదుగోళంలో మంగళవారం రాత్రి రెండిళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి నగదు, బంగారు సొమ్ములు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన శాంతమ్మ, జిలేక్షమ్మలు ఇంటికి తాళాలు వేసుకుని ఈనెల 5న బంధువుల ఊర్లకు వెళ్లారు. గమనించిన దుండగులు తాళాలు పగలగొట్టి రూ.2 లక్షలకు పైగా నగదుతో పాటు బంగారు కమ్మలు, మాంగల్యం గొలుసు, తాళిబొట్టు ఎత్తుకెళ్లారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు

పెనుకొండ, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలోని దుకాణాలు, తోపుడు బండ్లు, హోటళ్లలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సతీశ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక దర్గా, అంబేడ్కర్ కూడళ్లలోని పలు దుకాణాల్లో నగర పంచాయతీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. 3.6 కిలోల కవర్లను గుర్తించి పలికి రాకుండా కట్టడి చారు. భవిష్యత్తులో విక్రయిస్తే జరిమానాతో పాటు చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు.

అంబేడ్కర్ కూడలిలోని తినుబండారాల దుకాణంలో కవర్లను కత్తిరిస్తున్న సిబ్బంది

సేవల వేగవంతానికి ట్యాబ్‌ల పంపిణీ

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల మహిళలకు అవసరమైన సేవలను వేగవంతం చేయడానికే రిసోర్స్ పర్సన్‌లకు ట్యాబ్‌లను పురపాలకశాఖ అందిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ రమేశ్, కమిషనర్ మల్లికార్జున తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన విభాగం (మెప్మా) తరపున బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో పనిచేస్తున్న 83 మంది రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లను అందజేశారు. అన్ని అంశాలను ఆయా యాప్‌ల్లో పొందుపర్చాలని సూచించారు.

అడుగడుగునా గుంతలతో అవస్థలు

పట్టణంలోని కోర్టు మార్గం గుంతలు తలపిస్తూ అధ్వానంగా తయారైంది. నిత్యం ఈ దారిలో న్యాయమూర్తులు, తహసీల్దారు, ఉపఖజానా ఉద్యోగులు, ట్రాఫిక్ పోలీసులు, వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు పెద్ద ఎత్తున రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న రహదారి గుంతలమయంగా మారింది. వర్షం వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాహనదారులు, పాదచారులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్‌ను వివరణ కోరగా.. పరిశీలించి, మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, హిందూపురం

అర్ధాంతరంగా ఆగిన కల్వర్టు నిర్మాణం

మండల పరిధిలోని మోదా నుంచి బందార్లపల్లికి వెళ్లే రహదారిలో చేపట్టిన కల్వర్టు నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. గత తెదేపా హయాంలో రూ.7లక్షలతో బీటీ రోడ్డుతో పాటు కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేటికీ రహదారి పనులు ప్రారంభం కాలేదు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాహన చోదకులు వాపోయారు. దీనిపై మండల ఇంజినీరు నాగన్నను వివరణ కోరగా.. రోడ్డు మరమ్మతుకు నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. **- న్యూస్‌టుడే, కొడిగెనహళ్లి (పరిగి)**

మురుగు తొలగింపు

పెనుకొండ, న్యూస్‌టుడే: స్థానిక మారుతీనగర్‌లోని హిందూపురం - పెనుకొండ ప్రధాన రహదారిలోని కల్వర్టు వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు రోడ్డుపైకి చేరింది. ఈ విషయాన్ని నగర పంచాయతీ కమిషనర్ సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే పరిశీలించి కార్మికులను పంపారు. గంట వ్యవధిలో వ్యర్థాలను తొలగించారు. వజ్రాలపేటలోని చెత్తకుండీ నిండిపోయి రోడ్డుపైకి చేరుతుండడంతో బుధవారం 'న్యూస్‌టుడే' నగర పంచాయతీ కమిషనర్ సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. కార్మికులను పంపి శుభ్రం చేయించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభం

మడకశిర, న్యూస్‌టుడే: పట్టణంలో గురుపౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయిబాబా మైనపు విగ్రహాన్ని బంగారు రథంపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు కోలాటం, నృత్యాలు చేస్తూ బాబా కీర్తనలు ఆలపించారు. గురువారం గురుపౌర్ణమి వేడుకలకు బాబా ఆలయంలో ఏర్పాటు పూర్తి చేశారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి భక్తులకు అన్నదానం చేశారు.

సింగిల్‌విండో ఛైర్మన్ నియామకం

అగళి న్యూస్‌టుడే: అగళి మండల సింగిల్‌విండో ఛైర్మన్‌గా దొక్కలపల్లికి చెందిన కుమారస్వామిని అధిష్ఠానం నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అగళి మండల తెదేపా శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'కార్మికుల హక్కులు కాలరాస్తున్నారు'

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో బుధవారం ఏఐటీయూసీ, సీఐటీయూ, ఏఐకేకేఎంఎస్, అంగన్‌వాడీ, మున్సిపల్, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్ల రద్దు, పనివేళలు 8 గంటలకు తగ్గించాలని, కనీస వేతనం రూ.26 వేలు, పంటలకు గిట్టుబాటు ధర, నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని ఆయా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, బృందం**

హిందూపురం: ఏఐటీయూసీ, ఏఐకేకేఎంఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన

హిందూపురం గ్రామీణం: తూముకుంట పారిశ్రామికవాడలో..

పెనుకొండలో..

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారుడైన **Rahul Chandu Adapa** S/o Seetharam Adapa, R/o #203, Parimala Golden Gate, Doddanakundi, Marathalli, Bangalore-560037, Bengaluru, Karnataka State., అనువారు క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్థిని కొనదలచి, సదరు ఆస్తిపై హక్కు, అనుభవము కలిగిన Polineni Kiran Kumar S/o P.Basappa Chowdari, Kothacheruvu Village & Mandal, Sri Sathyasai (Erstwhile Ananthapuramu) District, Andhra Pradesh., వారి నుండి విక్రయ ఒప్పందము కుదుర్చుకున్నారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్నయెడల ఈ ప్రచురణ తారీఖు నుండి 10 (పది) రోజులలోపుగా అభ్యంతరములు మరియు ఆక్షేపణలను లిఖిత పూర్వకముగా క్రింద కనపరచిన అడ్వకేటుగారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది, పై కనపరచిన గడువులోపుగా ఎవరి నుండేగాని ఏలాంటి అభ్యంతరములు రానియెడల షెడ్యూలు దాఖలా ఆస్థి వివాదరహితమని భావించి విక్రయ దస్తావేజును మా కక్షిదారు పేరున రిజిష్టరు చేయబడును.

షెడ్యూలు

శ్రీ సత్యసాయి (పూర్వపు అనంతపురము) జిల్లా, పుట్టపర్తి (పూర్వపు హిందూపురము) రి.డి., హిందూపురం సబ్.డి.కి చేరిన పరిగి మండలం, బీచిగానిపల్లి గ్రామపొలం, సదరి గ్రామ పంచాయతీ ఏరియాలో గల ఆస్థి వివరం.

Item No.(1)

బాబు	స.నెం.లె.	య.సెం.	య.సెం.	హెక్టార్లు
స.కుష్కి	71	14-75 పైకి	11-57	4-685

య.సెం.11-57 (పదకొండు యెకరముల యాభైఏడు సెంట్లు) విస్తీర్ణం గల జమీనుకు చెక్కుబంది. **(తూ)**-కుడుమల శ్రీరామరెడ్డి విక్రయించిన జమీను, **(ప)**-గొరకప్ప గారి నారాయణప్ప వగైరాల జమీను, **(ఉ)**-స.నెం.70 లో గల జమీను, **(ద)**-గొరకప్ప గారి నారాయణప్ప వగైరాల జమీను, ఈ మధ్య గల పై కనపరచిన ఆస్తి పూరా.

Item No.(2)

బాబు	స.నెం.లె.	య.సెం.	హెక్టార్లు
స.కుష్కి	72 పైకి	17-95	7-269

య.సెం.17-95 (పదిహేడు యెకరాల తొంభైఐదు సెంట్లు) విస్తీర్ణం గల జమీనుకు చెక్కుబంది. **(తూ)**-ఉప్పర నరశింహప్ప వగైరాల జమీను, **(ప)**-రమాకాంతరెడ్డి వగైరాల జమీను, **(ఉ)**-నడిమింటి ఈరన్న కుమారుడు నడిమింటి హనుమంతప్ప జమీను, **(ద)**-వంగలపల్లి బోయ నరసయ్య వగైరాల జమీను, ఈ మధ్య గల పై కనపరచిన ఆస్తి పూరా.

Item No.(3)

శ్రీ సత్యసాయి (పూర్వపు అనంతపురము) జిల్లా, పుట్టపర్తి (పూర్వపు హిందూపురము) రి.డి., పెనుకొండ సబ్.డి.కి చేరిన సోమందేపల్లి మండలం, కేతగానిచెరువు గ్రామపొలం, సదరి గ్రామ పంచాయతీ ఏరియాలో గల ఆస్థి వివరం.

బాబు	స.నెం.లె.	య.సెం.	హెక్టార్లు
స.కుష్కి	167-3	1-89	0-765
స.కుష్కి	168-3	1-64	0-664
స.కుష్కి	168-8	0-98	0-396
	మొత్తము:	4-51	

య.సెం.4-51 (నాలుగు యెకరాల యాభైఒక్క సెంట్లు) విస్తీర్ణం గల జమీనుకు చెక్కుబంది.**(తూ)**-మాల దాసన్న, కురుబ నాగప్ప వగైరాల జమీను, **(ప)**-స.నెం.721-2లోని రాజుల రమాకాంతరెడ్డి జమీను, **(ఉ)**-రోడ్డు మరియు చెరువు, **(ద)**-నడిమింటి హనుమంతప్ప వగైరాల జమీను, ఈ మధ్య గల పై కనపరచిన ఆస్తి పూరా.

ఇట్లు :T.సంపత్ కుమార్, అడ్వకేట్,
#24-3-33/9, రోడ్ నెం.2, పద్మావతినగర్, మోతుకపల్లి, హిందూపురము,
మొబైల్ నెం. 94947 05050, 91820 32622

(c) eenadu

సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువులో గురువారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పాల్గొంటున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న పేర్కొన్నారు. సత్యసాయి విమానాశ్రయం నుంచి కొత్తచెరువుకు చేరుకునే రోడ్డు మార్గంలో సీఎం బస్సుతో పాటు ఎస్పీ, సీఎం భద్రతా సిబ్బంది కాన్వాయ్‌తో బుధవారం రిహార్సల్ నిర్వహించారు. సభా ప్రాంగణం, కళాశాల, ఉన్నత పాఠశాలల ఆవరణలను పరిశీలించారు. కీలక ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు, పోలీస్ జాగిలం బృందం, బాంబు స్క్వాడ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సీఎం కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

తాడిమర్రి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే బడుగు, బలహీన వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మాజీ మండల కన్వీనర్ కొణిదెల సాయి తెలిపారు. బుధవారం చిల్లకొండాయపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల కరపత్రాలను నాయకులు ఇంటింటా పంపిణీ చేశారు. సాంబ తదితరులు పాల్గొన్నారు.

పునాదులు దాటని ఇళ్లు

● లేఅవుట్‌లోకి దారిలేక లబ్ధిదారుల అవస్థలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువులో గత వైకాపా ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో భూమి లాక్కోవడంతో రైతు కుటుంబాలు జీవనాధారం కోల్పోయాయి.. ఊరికి దూరంగా కనీసం నివాస యోగ్యం కాని కొండ పోరంబోకు భూమిలో 327 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలివ్వడం లబ్ధిదారులకు శాపంగా మారింది. స్థానిక వ్యాపారులు ఒకరిద్దరు వైకాపా నాయకుల అవతారం ఎత్తి పేదల లేఅవుట్లలో చదును పనులు చేపట్టి లక్షల రూపాయలు జేబుల్లో వేసుకున్నారు.

కొత్తచెరువులో కొండ కింద పునాదులకే పరిమితమైన గృహ నిర్మాణాలు

● తెదేపాకు చెందిన ఐదారుగురు రైతులు రాళ్లు రప్పలు తొలగించి బాగు చేసుకున్న ఆరెకరాల భూమిని ఎటువంటి పరిహారం ఇవ్వకుండా లాగేసుకున్నారు. అయితే లేఅవుట్‌లోకి దారి లేదు. దీంతో దారి ఏర్పాటుకు అవసరమైన భూమి కోసం స్థానికంగా ఉన్న రైతు గోపాల్‌ను ఒప్పించారు. ఉపాధిహామీ పథకం కింద మట్టి రోడ్డు పనులు పూర్తి చేశారు. నేటికీ రైతుకు పరిహారం అందక పోవడంతో దారి ఇవ్వడానికి తిరస్కరించారు. లేఅవుట్‌లో ఐదేళ్లుగా కేవలం 10 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయి. 300 మందికి పైగా లబ్ధిదారుల ఇళ్లు నేటికి పునాది దశ దాటలేదు. లేఅవుట్‌లో విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసి బోరు మోటారు ఏర్పాటు చేశారు. రెండేళ్ల కిందట మూడు నియంత్రికలను దొంగలు పగులగొట్టి అందులోని రాగి తీగలను చోరీ చేశారు. ఇప్పటికైనా అధికారులు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతుండగా.. లేఅవుట్‌కు రోడ్డు చూపించి, ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు వేడుకొంటున్నారు.

భూమిని లాక్కున్నారు

- రాము, రైతు, కొత్తచెరువు

మేము నలుగురు అన్నతమ్ముళ్లం. వ్యవసాయమే జీవనాధారం. తాతాల కాలం నుంచి ఊరికి దూరంగా ఉన్న కొండ పోరంబోకు భూమిలో రాళ్లు, గుండ్లు తొలగించి ఐదెకరాలు బాగు చేసుకున్నాం. గత ప్రభుత్వంలో భూమిని అధికారులు, వైకాపా నాయకులు బలవంతంగా లాక్కున్నారు. మమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు. కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉంది.

అప్పుల పాలయ్యాం

- రాఘవయ్య, కూలీ, కొత్తచెరువు

భార్య పద్మావతి పేరు మీద కొండ దగ్గర స్థలం ఇచ్చారు. ఇల్లు కట్టుకోకుంటే పట్టా రద్దు చేస్తామని చెప్పడంతో అప్పులు చేసి పనులు చేపట్టాం. నీటి సౌకర్యం లేక ట్యాంకర్లతో కొన్నాం. ప్రభుత్వం నుంచి రూ.1.80 లక్షల బిల్లు ఇచ్చారు. రూ.5.90 లక్షలు అప్పు చేసి ఖర్చు చేశాం. అక్కడికి వెళ్లడానికి దారి లేదు. సొంత ఇంట్లోకి చేరలేని పరిస్థితి. తలకు మించిన అప్పుల భారంతో సతమతం అవుతున్నాం.

ఏఈల వ్యవహారంపై విచారణ

అనంతపురం(విద్యుత్తు), న్యూస్‌టుడే: ఈ ఏడాది జూన్ 24న 'ఈనాడు'లో ప్రచురితమైన 'ఏఈల లీలలు.. లాగేస్తున్నారు కాసులు!' కథనంపై ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు విద్యుత్తు శాఖ విజిలెన్స్ విభాగం అధికారులతో విచారణ చేయిస్తున్నారు. ఇప్పటికే విజిలెన్స్ సీఐ విశ్వనాథ్ చౌదరి సూచన మేరకు ఎస్ఐలు రాజేశ్వరి, సుధాకర్‌లు సిబ్బందితో కలిసి ధర్మవరం, తాడిపత్రి తదితర సబ్‌డివిజన్ల పరిధిలోని ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. తాడిపత్రి సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న ఏఈ సుదర్శన్‌రెడ్డి వ్యవహారంపై లోతుగా విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈయన రైతులు చెల్లించిన మొత్తాలను అకౌంట్స్ విభాగంలో పరిశ్రమల సర్వీసులకు ఎలా సర్దుబాటు చేశారన్న అంశం గురించి వివరాలు సేకరించినట్లు తెలిసింది. విచారణ తరువాత నివేదికను వారు ఉన్నతాధికారులకు పంపనున్నారు.

ఆలయ కమిటీకి నగదు అందజేస్తున్న రాజేశ్

ఆలయ నిర్మాణానికి విరాళం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం వద్ద నిర్మిస్తున్న శ్రీవైద్యనారాయణ ధన్వంతరి దేవాలయ నిర్మాణానికి వ్యాపారి సిద్ది రాజేశ్ రూ.50,116 విరాళం అందించారు. బుధవారం ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము, ఆంజనేయులుకు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శివరాం, సభ్యులు ఈశ్వరయ్య, లింగమయ్య, కాటమరాజు, రామాంజనేయులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నచో మా ద్వారా విడిపించి కొంటాము. పాత బంగారం / షిప్పింగ్ ... Cell: 7382114617.

EDUCATION

అడ్మిషన్స్: APNCET (నర్సింగ్ సెట్)లో ర్యాంకు రాని స్టూడెంట్స్ B.Sc (M.L.T), BPT (ఫిజియోథెరపీ)కి గవర్నమెంట్ సీట్ల అడ్మిషన్స్ జరుగుచున్నవి. Cont: G.Murali, 9030661651. అనంతపురం.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, ఋణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ లేకున్నా, ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. +91 99669 10410.

REAL ESTATE

LAND FOR SALE

అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డులో రజాక్ ఫంక్షన్ హాల్ దగ్గరలో నిర్మాణానికి అనువైన 4 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మబడును. వాట్సాప్ 9701609689 కాల్స్ చెయ్యకండి.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Female Counsellors required for IT Company at Anantapur City. (Freshers may apply). Send your cv to: atp@cnnitech.com

MARKETING/ SALES

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ అనంతపురం నందు పనిచేయుటకు Sales Executives and Telecallers కావలెను. సెల్: 94923 85111.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

నేత్రపర్వంగా కుళ్లాయిస్వామి చివరి దర్శనం

నార్పల, న్యూస్‌టుడే : గూగూడు కుళ్లాయిస్వామి పీర్ల మకానంలో బుధవారం స్వామి చివరి దర్శనం కనులపండువగా ముగిసింది. ప్రధాన అర్చకులు హుసేనప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాత్రి 7 గంటల సమయంలో తిరుమల కొండన్న వంశీయులు కుళ్లాయిస్వామి ప్రధాన పీరుకు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరణ చేసి పీఠంవిడి అడుగు మీదకు తెచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామిని దర్శించుకొని చక్కెర చల్లుతూ 'కుళ్లాయిస్వామి గోవిందా' అంటూ నామస్మరణ చేశారు. భక్తులు విశేషంగా తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అర్చకులు, తిరుమల కొండన్న వంశీయులు కుళ్లాయిస్వామి పీరును పట్టువస్త్రాల మధ్య పెట్టెలో పెట్టి, పీర్ల మకానంలో భద్రపరిచారు. దీంతో గూగూడు బ్రహ్మోత్సవాలు ముగిశాయి. దేవాదాయశాఖ ఈవో కారెడి శోభ, గ్రామస్థులు నరసింహులు, జాఫర్, రాజన్న పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి

గురుపౌర్ణమికి ఆలయం ముస్తాబు

తనకల్లు, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి సందర్భంగా తనకల్లులోని సాయిబాబా ఆలయాన్ని విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. నేడు ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు అన్నదానం చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

లక్ష్మీచెన్న కేశవపురంలో చోరీ

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం కాలనీలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ప్రైవేట్ స్కూల్లో పని చేసే రాజకుమార్ కుటుంబ సభ్యులు పని నిమిత్తం ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లారు. చోరులు తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని బంగారు నగలు ఎత్తుకెళ్లారు. బుధవారం ఊరి నుంచి వచ్చిన రాజకుమార్ కుటుంబ సభ్యులు చోరీ జరిగిన విషయం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. 6 తులాల బంగారు నగలు చోరీ అయ్యాయని, వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాలిక అదృశ్యంపై కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరికి చెందిన 13 ఏళ్ల బాలిక అదృశ్యమైనట్లు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం ఇంటి నుంచి వెళ్లిన బాలిక సాయంత్రమైనా ఇంటికి తిరిగిరాలేదు. బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా కనిపించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జీతాలు ఇవ్వాలని కార్మికుల సమ్మె

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పని చేసే 22 మంది కార్మికులకు పది నెలలుగా జీతాలు రావడం లేదని బుధవారం సమ్మె ప్రారంభించారు. స్థానిక దొరిగల్లు రోడ్డులో ఉన్న పంప్‌హౌస్‌లో నీటి సరఫరా నిలిపివేసి నిరసన తెలిపారు. గత నెలలో సమ్మె చేపట్టగా త్వరలోనే వేతనాలు చెల్లిస్తామని చెప్పిన అధికారులు నేటికీ జీతాలు ఇవ్వలేదన్నారు. వేతనాలు అందకపోవడంతో కుటుంబాల జీవనం దుర్భర పరిస్థితికి చేరుకుందని, జీతాలు ఇచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు.

లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని దుద్దేబండ పెద్దమ్మ గుడి సమీపంలో కియా అనుబంధ పరిశ్రమల కూడలి వద్ద బుధవారం రాత్రి ద్విచక్రవాహనం, లారీ ఢీకొన్న ఘటనలో బాబాఫక్రుద్దీన్ (24) అనే యువకుడు మృతిచెందాడు. కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్‌స్టేషన్ ఏఎస్సై వెంకటరమణ, స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని చంద్రగిరికి చెందిన అక్బర్, మమతమ్మ దంపతులు గత కొన్నేళ్లుగా కర్ణాటకలోని బాగేపల్లిలో టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు బాబా ఫక్రుద్దీన్ (24) కియా పరిశ్రమలో పనిచేస్తూ పెనుకొండలో ఓ అద్దెగదిలో నివాసం ఉంటున్నాడు. బుధవారం రాత్రి గ్రామంలో ఓ చిట్టీ కట్టేందుకు వచ్చిన తల్లిదండ్రులను ద్విచక్రవాహనంపై స్వగ్రామంలో వదిలిపెట్టాడు. గురువారం ఉదయాన్నే విధులకు వెళ్లాలని తిరిగి పెనుకొండకు వెళ్తుండగా మార్గమధ్యంలో లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడిని స్థానికులు వెంటనే కారులో పెనుకొండ తరలిస్తుండగా మృతిచెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

టెండర్ నోటిఫికేషన్ - అనుబంధం

మైరాడ కదిరి ప్రాజెక్టు జారీ చేసిన మరియు జులై 3వ తేది 2025, ఈ వార్తాపత్రికలో ప్రచురించబడిన టెండర్ నోటిఫికేషన్‌కు సంబంధించి, PWD క్లాస్ 1 లైసెన్స్ కలిగి ఉండని, కానీ టెండర్‌లో పేర్కొన్న సంబంధిత అర్హత ప్రమాణాలను కలిగి ఉన్న ప్రైవేట్ కాంట్రాక్టర్లు కూడా పాల్గొనడానికి అనుమతించబడతారని ఇందుమూలంగా స్పష్టం చేయడమైనది.

పైన పేర్కొన్న చిరునామాలో బిడ్డింగ్, సపోర్టింగ్ డాక్యుమెంట్స్‌తో పాటు, సవరణ వివరాలతో కూడిన వాటిని సమర్పించడానికి కూడా చివరి తేది:-25, జులై 2025.

వివరణాత్మక బిడ్డింగ్ మరియు సంబంధిత పత్రాలు మరియు మరిన్ని ప్రశ్నల కోసం, దయచేసి సంప్రదించండి.

మైరాడ కదిరి ప్రాజెక్ట్, రాయచోటి రోడ్, కుమ్మరవాండ్ల పల్లి, కదిరి- 515591, ఆంధ్రప్రదేశ్.

Contact No : 6281153249, 7893673959, 9490802988

ఇమెయిల్ :- kdrmyrada@gmail.com

ఉరుసుపీరు ఊరేగింపు

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల పంచాయతీ టి.రెడ్డివారిపల్లిలో బుధవారం సాయంత్రం ఉరుసు పీరును ఊరేగించారు. ఆనవాయితీ ప్రకారం నాగులకట్ట బావి నుంచి పీరును ముస్తాబు చేసుకొని బాణసంచా కాలుస్తూ గ్రామంలోకి తీసుకొచ్చారు. అనంతరం చావిడిలో కొలువుదీర్చారు. భక్తులు చక్కెర చదివింపులు చేశారు. రాత్రి అగ్ని గుండం ఏర్పాటు చేసి అలావ్ తొక్కారు. గురువారం సాయంత్రం పీరును జలధికి తరలించనున్నట్లు ముజావర్లు తెలిపారు.

ఖాశింస్వామి చివరి దర్శనం

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మొహర్రం చివరి రోజు బుధవారం జియారత్ నిర్వహించారు. రాత్రి 8 గంటలకు చిన్న, పెద్ద ఖాశింస్వాముల పీర్లను భక్తులకు చూపించారు. ఈ దర్శనం కోసం మకాన్ వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముజావర్లు పీర్లకు ప్రార్థనలు చేసి పెట్టెలో భద్రపరిచారు.

స్వామిని భక్తులకు చూపిస్తున్న ముజావర్లు

అదనపు బాధ్యతల నుంచి తప్పించాలని వినతి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు తప్పించి రెగ్యులర్ చేయాలని బుధవారం ఎంపీడీవో దివాకర్‌కు వినతిపత్రం అందించారు. మంగలవరక పంచాయతీ కార్యదర్శి సువర్ణ కొండగట్టుపల్లి డీడీవోగా, కొడవండ్లపల్లి పంచాయతీ కార్యదర్శి నాగరాజును మల్లేపల్లి-2 డీడీవోగా నియమించడంతో విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రెగ్యులర్ పంచాయతీ, డీడీవోగా ఉన్న పంచాయతీలకు దూరం ఎక్కువగా ఉండటంతో రెగ్యులర్ వెళ్లేందుకు వీలుపడటం లేదని, అదనపు బాధ్యతల నుంచి తొలగించి రెగ్యులర్ బాధ్యతలు అప్పగించాలని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోను కోరారు.

ముదిగుబ్బలో రాస్తారోకో చేస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు

ధర్మవరం పట్టణం: ర్యాలీ చేస్తున్న వామపక్షాలు, కార్మిక సంఘాలు

గాండ్లపెంటలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

'నల్ల చట్టాలు రద్దు చేయాల్సిందే..'

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో సీపీఎం, సీఐటీయూ నాయకులు నిరసనలు తెలిపారు. జాతీయ రహదారులపై బైఠాయించి రాస్తారోకోలు చేపట్టారు. ర్యాలీలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నల్లచట్టాలను రద్దు చేయాలని నినదించారు. అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి బృందం**

కదిరి పట్టణం: ర్యాలీ చేస్తున్న సీఐటీయూ నాయకులు

తల్లికి వందనంతో అందరిలో ఆనందం

కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తారని, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా నగదు తల్లి ఖాతాలో జమ చేశామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి, గ్రామీణ మండలంలోని అమగొండపాళ్యంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు వివరించారు. అమగొండపాళ్యంలో ఎమ్మెల్యే సమక్షంలో 25 కుటుంబాలు వైకాపా నుంచి తెదేపాలోకి చేరారు.

సింగిల్ విండో అధ్యక్షుడి నియామకం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: బుక్కపట్నం సింగిల్ విండో అధ్యక్షుడిగా శింగంశెట్టి చెన్నకృష్ణ నియమితులైనట్లు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అభినందించారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

శింగంశెట్టి చెన్నకృష్ణ

అంగన్‌వాడీ కమిటీ రద్దు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రాజెక్టు అంగన్‌వాడీ కమిటీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న, సీఐటీయూ మండల అధ్యక్షుడు రమణ తెలిపారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు సభ్యులతో కలిసి కొన్ని అనివార్య కారణాల వల్ల కమిటీని రద్దు పరిచినట్లు తెలిపారు. త్వరలోనే నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సీఐటీయూ నాయకులు ఆదినారాయణ, హైదర్‌వలి, చంద్రకళ, గంగరత్న తదితరులు పాల్గొన్నారు.

'బీమా చట్ట సవరణ బిల్లు తేవద్దు'

కదిరి, న్యూస్‌టుడే: పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టనున్న బీమా చట్ట సవరణ బిల్లును తీసుకురావద్దని ఉమ్మడి అనంత జిల్లా ఎల్ఐసీ సంఘ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా కదిరి ఎల్ఐసీ కార్యాలయం ముందు అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీలో ప్రభుత్వ వాటాను ఉపసంహరించుకునే కార్యక్రమాన్ని మరోసారి చేపట్టనున్నట్లు ఆరోపించారు. దీని వల్ల సంస్థకు, పాలసీదారులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. బీమా ప్రీమియంపై భారంగా మారిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలని డిమాండ్ చేశారు. సంస్థలో 3, 4వ తరగతుల సిబ్బంది నియామకాలను తక్షణం చేపట్టాలన్నారు.

ఆందోళన చేస్తున్న ఎల్ఐసీ సిబ్బంది

ఉపాధ్యాయుడి ఆత్మహత్య

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: సిద్ధరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సహాయకులుగా పని చేస్తున్న కుమ్మెత **అంకిరెడ్డి** (45) రైలు కింద పడి మృతి చెందాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అనంతపురం-ప్రసన్నాయపల్లి రైల్వేస్టేషన్ మధ్యలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్సై వెంకటేశులు తెలిపారు. విద్యుత్తునగర్ మూడో క్రాస్‌లో నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మానసికంగా ఇబ్బంది పడేవారని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బీఎల్ఓలకు శిక్షణ తరగతులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా నవీకరణ విషయంలో అనుసరించాల్సిన విధానంపై కదిరి నియోజకవర్గంలోని బీఎల్ఓలకు ఆర్డీఓ కార్యాలయంలో శిక్షణ తరగతులు బుధవారం మొదలయ్యాయి. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆర్డీఓ వీవీఎస్‌శర్మ, తహసీల్దార్ మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఎన్నికల విభాగం తహసీల్దార్లు ఈశ్వర్, రవినాయక్ మార్గదర్శనం చేశారు. శిక్షణా తరగతుల్లో 281 మంది బీఎల్ఓలు పాల్గొన్నారు.

బీఎల్ఓలతో ఆర్డీఓ వీవీఎస్ శర్మ

ఓటరు నమోదు, విధులపై శిక్షణ

ధర్మవరం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా తయారీలో కీలక పాత్ర బీఎల్వోలదేనని ఆర్డీవో కార్యాలయ ఏవో ఖతిజున్ కుబ్రా అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని బీఎల్వోలకు ఆర్డీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు నమోదు, విధుల గురించి ఏవో వివరించారు. ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు ఈశ్వరయ్య, సీనియర్ సహాయకుడు రాఘవరెడ్డి పాల్గొన్నారు.

వ్యర్థాలు బయటకు తరలింపు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు నాగుల కనుమ దగ్గర చెరువులోని వ్యర్థాలను బుధవారం బయటకు తరలించారు. 'వ్యర్థాలు చెరువులోకి తరలింపు' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనంపై మేజరు పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ ఈవో శ్రీనివాసరెడ్డి పొక్లెయిన్, ట్రాక్టర్లను ఏర్పాటు చేసి చెరువులో నుంచి వ్యర్థాలు, మట్టిని బయటకు తరలించారు.

టమాటా వాహనం బోల్తా

నల్లచెరువు, న్యూస్‌టుడే: నల్లచెరువు మండలంలోని పాత రైల్వేస్టేషన్ సమీపంలో 42వ జాతీయ రహదారిపై బుధవారం టమాటా లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడింది.

రోడ్డుపై చెల్లాచెదురుగా టమాటాలు

ప్రత్యక్ష సాక్షుల వివరాల మేరకు.. కదిరి మండలం పంతులకుంట గ్రామానికి చెందిన రైతు రంగారెడ్డి 200 బాక్సుల టమాటాను మొలకలచెరువుకు తరలిస్తుండగా వాహనం టైర్ పంక్చర్ అయ్యింది. దీంతో వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో టమాటాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రూ.లక్ష మేర నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయారు.

నర్సు అనుమానాస్పద మృతి

ఆసుపత్రి ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ఉదయం 10 గంటలకు ఫోన్‌లో మాట్లాడిన తమ కుమార్తె దివ్య (25) మధ్యాహ్నానికే మృతి చెందిందంటూ ఆసుపత్రి యాజమాన్యం సమాచారం ఇచ్చారని ముదిగుబ్బకు చెందిన సుజాత, శంకర్ కన్నీటి పర్యంతం అయ్యారు. మృతిపై అనుమానాలున్నాయని ఆరోపిస్తూ బుధవారం రాత్రి వరకూ అనంతపురం కిమ్స్ సవీరా ఆసుపత్రి ఎదుట బంధువులు, కుటుంబ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్‌గౌడ్, రాజారెడ్డి, కృష్ణుడులతో కలిసి ఆందోళన నిర్వహించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ.... తమ కూతురు దివ్య కొన్ని సంవత్సరాలుగా సవీరా ఆసుపత్రికి సంబంధించిన వసతి గృహంలో ఉంటూ ఆసుపత్రిలో పని చేస్తోందన్నారు. మంగళవారం రాత్రి విధులు నిర్వహించిన ఆమె బుధవారం ఉదయం 10 గంటల సమయంలో తమతో ఫోన్‌లో మాట్లాడిందన్నారు. అల్పాహారం తిన్నానని వసతిగృహంలో ఉన్నానని చెప్పిందన్నారు. మధ్యాహ్నం యాజమాన్యం నుంచి ఫోన్ వచ్చిందని మీ బిడ్డ వసతి గృహంలో చనిపోయిందంటూ సమాచారం ఇచ్చారని విలపించారు. మధ్యాహ్నం తోటి విద్యార్థులు వసతి గృహానికి వెళ్లి దివ్యను భోజనానికి పిలవగా.. స్పందించలేదని యాజమాన్యానికి సమాచారం ఇచ్చారని, వైద్యులు, సిబ్బంది సీపీఆర్ చేయటంతోపాటు ఆసుపత్రికి తరలించారన్నారు. అక్కడి వైద్యులు పరీక్షించగా చనిపోయినట్లు నిర్ధారించారని వారు చెబుతున్నారు. తాము వచ్చిన తరువాత కూతురిని చూడనీయలేదని యాజమాన్యంతో తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగారు. ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది నిత్యం సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నారని గతంలో కూడా ఒకరు మృతి చెందారని ఏఐటీయూసీ నేతలు ఆరోపించారు. దివ్య మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకునేదాకా ఆమె మృతదేహాన్ని తీసుకెళ్లం అని వారంతా భీష్మించారు. నాలుగోపట్టణ సీఐ జగదీష్, ఎస్ఐ ప్రసాద్ సంఘటనపై పర్యవేక్షించారు. ఇరువర్గాలతో మాట్లాడారు. తల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని వెల్లడించారు. ఆందోళన విరమించటంతో మృతదేహాన్ని శవపరీక్ష కోసం సర్వజన వైద్యశాలకు తరలించారు.

నిరసన తెలుపుతున్న దివ్య కుటుంబసభ్యులు, ఏఐటీయూసీ నాయకులు

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాట్లు

పీటీఎంకు విద్యాసంస్థల ముస్తాబు

ధర్మవరం, న్యూస్‌టుడే: విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న మెగా పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) 2.0 నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పాఠశాలలు, పురపాలక పాఠశాలల్లో తరగతి గదులను ప్రత్యేకంగా అలంకరించారు. పండగ వాతావరణంలో సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

చంద్రన్న వరాలు కురవాలి.. ప్రగతి మెరవాలి

● జిల్లా అభివృద్ధికి అవకాశాలెన్నో..

పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, న్యూస్‌టుడే: జిల్లాలో పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి మూడేళ్లు అవుతున్నా ఎలాంటి పురోగతి లేదు. సత్యసాయి ట్రస్టుకు చెందిన భవనాలు, అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. పారిశ్రామికవాడగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన విమానాశ్రయం, సత్యసాయి విశ్వవిద్యాలయం, ఆధునిక రైల్వేస్టేషన్, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు హంద్రీనీవా నీటి సౌకర్యం అందుబాటులో ఉన్నాయి. నేడు కొత్తచెరువులో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో శ్రీసత్యసాయి జిల్లాపై చంద్రన్న కరుణ చూపించి వరాల జల్లులు కురిపిస్తారని ప్రజలు, రైతులు, నిరుద్యోగ యువత ఆశగా ఎదురుచూస్తున్నారు.

✦ పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలి. రహదారులపై గుంతలు పడ్డాయి. భూగర్భ మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.

✦ సత్యసాయి మహాసమాధి దర్శనార్థం దేశ, విదేశీ భక్తులు, ప్రముఖులు వస్తుంటారు. పుట్టపర్తిని ఆధ్యాత్మిక, పర్యాటకంగా అభివృద్ధి చేయాలి.

✦ సత్యసాయి విమానాశ్రయానికి అనుసంధానంగా విమానాల సర్వీసింగ్ కేంద్రంతో పాటు విడిభాగాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తానని గతంలో హామీ ఇచ్చారు. ఆచరణలో కార్యరూపం దాల్చలేదు.

✦ చిత్రావతినది పరిసరాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపారు. నేటికీ నిధులు విడుదల కాలేదు.

✦ పుట్టపర్తి సమీపంలో కప్పలబండ వద్ద పరిశ్రమల స్థాపనకు భూసేకరణ చేశారు. 110 ఎకరాలకు రైతులకు పరిహారం చెల్లించారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో పారిశ్రామికవాడలో ఒక్క అడుగు పడలేదు.

✦ రాష్ట్రంలోనే రెండో అతి పెద్దచెరువు బుక్కపట్నం చెరువులో పర్యాటకులను ఆకర్షించే విధంగా పడవ విహారం (బోటింగ్) కల్పించాలి.

✦ పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండల కేంద్రాలను అనుసంధానం చేస్తూ ఔటర్‌రింగ్‌రోడ్డు 27 కిలోమీటర్లు ఏర్పాటు చేస్తామని, బుక్కపట్నం చెరువును సాగరమాలగా అభివృద్ధి చేస్తానని చంద్రబాబు 2017లో హామీ ఇచ్చారు. ఇది ప్రతిపాదనలకే పరిమితమైంది. చెరువులో నీటి నిల్వ పెంపునకు కృషి చేస్తానని, ముంపు రైతులకు పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆచరణలో అమలు కాలేదు.

బుక్కపట్నం చెరువు

✦ అమడగూరులో 2006లో సైన్స్ సిటీ ఏర్పాటుకు భూసేకరణ చేశారు. తర్వాత దాన్ని రద్దు చేసి, సోలార్ సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదీ కార్యరూపం దాల్చలేదు.

✦ జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు లేక విద్యార్థులు ఉన్నత చదవులకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి.

ఖాద్రీ క్షేత్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేలా ప్రణాళిక

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి ప్రాంతవాసుల సహకారం, ఉన్నతమైన ఆలోచనలను జోడించి సమగ్ర ప్రణాళికతో ఖాద్రీ క్షేత్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద పథకం (తీర్థయాత్ర పునరుజ్జీవనం, ఆధ్యాత్మికవృద్ధి డ్రైవ్) కింద కదిరి ప్రాంతంలోని పవిత్ర ఆలయాలు, పర్యాటక క్షేత్రాలను అనుసంధానం చేస్తూ టూరిజమ్ సర్క్యూట్ ఏర్పాటు దిశగా డీపీఆర్ రూపొందించే క్రమంలో బుధవారం ఆలయ అర్చకులు, అధికారులు, ఆర్డీఓ, పుర ప్రముఖులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. డీపీఆర్‌కు సమాచారాన్ని సంబంధిత కన్సల్టెన్సీ బృందం వివరించారు. పదిహేను రోజుల తరువాత ఈ అంశంపై మరోసారి సమావేశమై అనుసరించాల్సిన విధానాలపై చర్చించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, కుమారస్వామి, ఆర్డీఓ వీవీఎస్‌శర్మ, అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, అర్చకులు, అధికారులు

పంట మార్పిడితో అధిక దిగుబడి

తనకల్లు, న్యూస్‌టుడే: పంట మార్పిడితో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయాధికారి భారతి పేర్కొన్నారు. బుధవారం తవలం రైతు సేవాకేంద్రం పరిధిలో బండివారిపల్లిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. నేల సారవంతం కోసం పచ్చిరొట్ట ఎరువు వేసి సూక్ష్మధాతు లోపాలను సవరించుకోవాలన్నారు. జీలుగ, జనుము వంటి విత్తనాలు రాయితీపై ఇస్తున్నామని, వాటిని విత్తుకొని నేలను సారవంతంగా మార్చుకోవాలన్నారు. ప్రతి పంటకు బీమా చేయించుకోవాలని తెలిపారు. వాసన్, జనజాగృతి ఆధ్వర్యంలో రైతులకు ఆముదం పిండిని అందజేశారు.

నేడు ప్రశాంతి నిలయంలో గురుపౌర్ణమి వేడుకలు

పుట్టపర్తి: ప్రశాంతి నిలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. సాయికుల్వంత్ మందిరాన్ని వివిధ రంగుల పుష్పాలతో సుందరంగా ముస్తాబు చేశారు. గురువారం ఉదయం 8 గంటలకు వేదపఠనంతో వేడుకలు ప్రారంభమవుతాయి. 8.20 గురువందనం, 9.05 ప్రారంభోపన్యాసం ట్రస్టు సభ్యులు నాగానంద చేస్తారు. 9.15 గ్లోబల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు నిమీష్‌పాండే ప్రసంగిస్తారు. 9.45 గంటలకు వేడుకల్లో ముఖ్య అతిథిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 10.10 గంటలకు సత్యసాయి పూర్వ ప్రసంగాన్ని తెరపై ప్రదర్శిస్తారు. 10.30 గంటలకు మహామంగళహారతితో కార్యక్రమం ముగుస్తుంది. సాయంత్రం 4.30 వేదపఠం, 5 గంటలకు ప్రముఖ సంగీత గాయకుడు హరిహరణ్ బృందం సంగీత కచేరి నిర్వహిస్తారు. 5.45 సత్యసాయి భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రస్టు వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేడుకలకు వేలాది మంది భక్తులు తరలి రావడంతో ప్రశాంతి నిలయం కిటకిటలాడుతుంది.

● శాంతిభవన్ అతిథి గృహంలో గురువారం చంద్రబాబుతో ట్రస్టు వర్గాలు, కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ భేటీ కానున్నారు.

నియంత్రిక ఏర్పాటు

ముదిగుబ్బ: మండలంలోని ఎనుములవారిపల్లి గ్రామంలో నూతనంగా నియంత్రిక ఏర్పాటు చేశారు. ఈనెల 7వ తేదీ అర్ధరాత్రి నియంత్రికను దొంగలు పగులగొట్టి అందులోని కాపర్ తీగను ఎత్తుకెళ్లారు. సోమవారం రాత్రి నుంచి బుధవారం వరకు గ్రామంలో కరెంటు లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొన్నారు. బుధవారం తిరిగి అదే స్థానంలో నూతనంగా 16 కేవీ విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేసినట్లు ఏఈ శివతేజ తెలిపారు.

కష్టపడిన కార్యకర్తలకే పదవులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన సహకార సంఘాల అధ్యక్షులు బుధవారం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని కలిసి సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులుగా ఎంపికైన ముమ్మనేని వెంకట్రాముడు, విజయ్‌కుమార్, శ్రీరాంరెడ్డిని పలువురు అభినందించారు.

● పుట్టపర్తి మున్సిపాలిటీలో పని చేస్తూ ఐదేళ్ల కిందట మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకాల కింద ఆప్కాస్ సంస్థ ద్వారా ఐదుగురు ఒప్పంద కార్మికులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అందజేశారు.



ఈనాడు
శ్రీకాకుళం
గురువారం జులై 10, 2025

అయ్యో.. అమ్మా..!

కడుపులో బిడ్డ తంతుంటే సంబరపడ్డారు..
నవమాసాలు మోస్తూ మురిసిపోయారు..
కత్తులతో పొత్తిళ్లను కోస్తున్నా తట్టుకున్నారు..
ప్రసవ వేదనను పంటి బిగువున భరించారు..
కలల పంటను చూసి కష్టాన్ని మరిచారు..
అమ్మనయ్యానని ఆనందంలో తేలారు..

ఇంతలో మాటలకందని విషాదం..
గుండె బరువెక్కిపోయేంత ఘోరం..
కాన్పే వారి పాలిట మృత్యుపాశమైంది..
ఆసుపత్రికి వెళ్లడమే పెద్ద శాపమైంది..

తప్పెవరిదో తెలీదు.. లోపమెక్కడో తేల లేదు..
ఇద్దరు బాలింతల జీవితాలు కొండెక్కిపోయాయి..
నిర్లక్ష్యమంటే ఒప్పుకోరు.. ఎవరూ నిగ్గుతేల్చరు..
పండంటి బిడ్డలకు అమ్మ లేకుండా చేశారు..

– న్యూస్‌టుడే, సారవకోట, జలుమూరు

సాధారణంగా ఆసుపత్రిలో ఒక బాలింత తీవ్ర అస్వస్థతకు గురై చనిపోతే ఆమె శరీరం చికిత్సకు సహకరించలేదేమోనని అనుకోవచ్చు.. కానీ ఒకే ఆసుపత్రిలో ఒకే సమయంలో ఇద్దరు బాలింతలు ఒకే లక్షణాలతో అస్వస్థతకు గురైతే మంచి వైద్యమే అందిందని అనుకోవాలా.. లేక వికటించిందని అనుమానించాలా..? సారవకోట మండలం బుడితి సీహెచ్‌సీలో ఇదే జరిగింది.. ఇద్దరు బాలింతలు అస్వస్థతకు గురై మృతిచెందిన ఘటనలు రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం మిగిల్చాయి..

అరుణ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మూడేళ్ల తర్వాత..

జలుమూరు మండలం పాగోడు గ్రామానికి చెందిన నార ధనలక్ష్మికి మూడేళ్ల కిందట ఆమదాలవలస మండలం కనిమివలసకు చెందిన నార సంతోష్‌తో వివాహమైంది. చాలాకాలానికి గర్భిణి కావడంతో ఆ దంపతులు సంతోషపడ్డారు. తొమ్మిది నెలల పాటు అన్ని జాగ్రత్తలు పాటించారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేక ధనలక్ష్మి కన్నవారి ఇంటికి దగ్గరలో ఉన్న బుడితి సీహెచ్‌సీలో వైద్య సేవలు పొందారు. పండంటి బిడ్డతో తిరిగొస్తుందని భావించిన కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగిల్చింది. అందనంత దూరాలకు తరలిపోయింది.

ఇద్దరు బిడ్డలను అనాథలను చేసి..

అల్లాడపేటకు పట్ట అరుణకు (23) నాలుగేళ్ల కిందట యలమంచిలికి చెందిన పట్ట గోవిందరావుతో వివాహమైంది. వీరికి రెండున్నరేళ్ల కుమార్తె జ్యోషిత ఉంది. మరో బిడ్డ తమ ఇంటికొస్తుందని కుటుంబ సభ్యులు సంబరపడ్డారు. మగ బిడ్డ పుట్టారని తెలిసి సంతోషించారు. ఇంతలోనే అరుణ అనంతలోకాలకు వెళ్లిపోతుందని ఊహించలేదు. ఇద్దరు బిడ్డలను ఎలా పెంచాలంటూ కుటుంబ సభ్యుల రోదన కంటతడి పెట్టించింది.

కుటుంబ సభ్యుల ఆందోళన..

తొమ్మిది నెలలు నిండటంతో ప్రసవం కోసం నార ధనలక్ష్మి, అరుణ ఈనెల 7న ఒకేరోజు బుడితి సీహెచ్‌సీలో చేరారు. వీరికి అదే రోజు ఆసుపత్రి వైద్యాధికారిణి బి.శోభారాణి శస్త్రచికిత్స చేసి కాన్పు చేశారు. ఇద్దరూ మగ పిల్లలకు జన్మనిచ్చారు. ఇంతలోనే బాలింతలకు మూత్ర విసర్జన కాకపోవడంతో పాటు, రక్తస్రావం ఆగలేదు. అపస్మారక స్థితికి చేరుకున్న వారిని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించగా మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వైద్యులు నిర్లక్ష్యమే కారణమని ఆందోళనకు దిగారు.

కేసు లేదు.. పోస్టుమార్టం లేదు..!

అనుమానాస్పద స్థితిలో చనిపోతే అందుకు కారణాలు తెలుసుకునేందుకు పోస్టుమార్టం నిర్వహిస్తారు. కానీ ఇద్దరు బాలింతలు మృతికి కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. సర్వజనాసుపత్రిలో పోస్టుమార్టం చేయకుండానే మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. 'ఆసుపత్రి వైద్యాధికారిణి, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నా తమ్ముడి భార్య అరుణ చనిపోయింది. శస్త్రచికిత్స తర్వాత మూత్రం రావడం లేదని సిబ్బందికి తెలియజేశాం. ఇంజెక్షన్ ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. అక్కడ నుంచి శ్రీకాకుళం తీసుకెళ్లిన కొద్ది గంటల్లో చనిపోయింది' అని మృతురాలి బావ కృష్ణారావు తెలిపారు. 'ప్రత్యేక వైద్య బృందంతో దర్యాప్తుకు ఆదేశించాం. విచారణ చేపట్టి వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని డీఎంహెచ్‌వో కె.అనిత పేర్కొన్నారు.

సింహగిరి.. భక్తజన ఝరి..

ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం భక్తజనసంద్రమైంది.. గిరి ప్రదక్షిణ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. అప్పన్న నామస్మరణతో సింహగిరి మారుమోగింది. తండోపతండాలుగా తరలొచ్చిన భక్తులతో ఎటుచూసినా సందడే కనిపించింది.. – న్యూస్‌టుడే, సింహాచలం 6 లో

రారండోయ్.. వేడుకకు వెళ్దాం..!

- మెగా పీటీఎం నిర్వహణకు సర్వం సిద్ధం

– న్యూస్‌టుడే, కలెక్టరేట్ (శ్రీకాకుళం), పలాస, సోంపేట

జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పీటీఎం)కు సిద్ధమయ్యాయి. విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల్లో సమావేశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా పీటీఎం 2.0ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించింది. తల్లి పేరిట మొక్కలు నాటడం, బృంద చిత్రాలు తీసుకోవడం, వాటిని యాప్‌లో నమోదు చేయడం ద్వారా గిన్నిస్ బుక్ రికార్డు సాధన వంటి కార్యక్రమాలు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

సింగుపురం జిల్లా ఉన్నత పాఠశాలలో ఆహ్వాన పత్రికలను చూపిస్తున్న విద్యార్థులు

జిల్లావ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, అధికారులు భాగస్వాములయ్యేలా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక దృష్టి సారించారు. దీనికి సంబంధించి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనేలా ప్రణాళిక రూపొందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులే 5 లక్షల మంది వరకు హాజరయ్యేలా చూస్తున్నారు. ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

లక్షన్నర మొక్కలు.. భోజనాలు..

★ జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో లక్షన్నర మొక్కలు నాటనున్నారు. అనంతరం వాటి సంరక్షణ బాధ్యతల్ని విద్యార్థులకు అప్పగిస్తారు.
★ ఈ సారి కొత్తగా విట్‌నెస్ అధికారులను నియమించారు. వారు కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలిస్తారు. ఆయా పాఠశాలలు, కళాశాలల నుంచి కూడా డాక్యుమెంటేషన్ చేస్తారు. 30 సెకండ్ల నిడివి ఉన్న వీడియో, మూడు చిత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు.
★ మెగా పీటీఎం 2.0కు వచ్చేవారికి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీటి సదుపాయం, షామియానాలు, కుర్చీలు, సౌండ్ సిస్టం వంటివి సిద్ధం చేస్తున్నారు.
★ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తారు.
★ విద్యార్థులకు సంబంధించిన సమగ్ర ప్రగతి పత్రం(హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు) తల్లిదండ్రులకు అందజేయడంతో పాటు ప్రస్తుత ఏడాదిలో ఏం చేయాలనే దానిపై చర్చిస్తారు.

పండగలా నిర్వహిస్తాం..

కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అయిదుగురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పీటీఎంకు రావాలని ఆహ్వానం పలికారు. కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అంతా సిద్ధం చేశాం. తల్లిదండ్రులు కూడా పిల్లల కోసం అరపూట కేటాయించాలి.
– ఎస్.తిరుమలచైతన్య, జిల్లా విద్యాశాఖాధికారి

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు	ప్రైవేటువి	మొత్తం విద్యార్థులు	ప్రభుత్వ జూనియర్ కళాశాలలు	ప్రైవేటువి	మొత్తం విద్యార్థులు
2,638	397	2,77,090 మంది	40	117	20,265 మంది

శ్రీకాకుళం నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు, కార్మికులు

కదం తొక్కిన కార్మిక లోకం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కార్మికుల హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిని ఐక్యంగా తిప్పికొట్టాలని వివిధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం జిల్లావ్యాప్తంగా కార్మికులంతా ఏకతాటిపైకి వచ్చి కదం తొక్కారు. శ్రీకాకుళం నగరంలోని డైమండ్ పార్కు నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు బుధవారం మహాప్రదర్శన నిర్వహించారు. కార్మిక చట్టాలను అమలు చేయకుంటే పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఎస్‌కేఎం, జిల్లా కన్వీనర్ తాండ్ర ప్రకాశ్, ఏఐటీయూసీ నాయకులు సీహెచ్ గోవిందరావు, ఐఎఫ్‌టీయూ నాయకులు మామిడి క్రాంతి, రైతు కూలీ సంఘం నాయకులు తాండ్ర అరుణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అనుసంధానం.. అనుకుంటూనే ఉన్నాం..!

- కలవని వంశధార- నాగావళి నదులు
- అసంపూర్తిగానే మిగిలిపోయిన నిర్మాణ పనులు

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, బూర్జ

వంశధార - నాగావళి నదులు అనుసంధానమవుతాయని, రెండు పంటలకు పుష్కలంగా సాగునీరందుతుందని ఆశపడిన అన్నదాతలకు ఈ ఖరీఫ్‌లోనూ నిరాశే ఎదురైంది. పనులు ప్రారంభమైతే నీళ్లొచ్చే అవకాశం ముందని అంతా భావించారు. కూటమి ప్రభుత్వమూ పునఃప్రారంభానికి చర్యలు తీసుకోలేదు. ఫలితంగా గత ఐదేళ్ల నిర్లక్ష్యం నేటికీ కొనసాగుతోంది.

రెండు నదుల అనుసంధానంతో హిరమండలం, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లోని వేలాది ఎకరాల భూములకు మేలు జరుగుతుందనే లక్ష్యంతో 2011లో గత తెదేపా ప్రభుత్వం రూ.106.32 కోట్ల వ్యయంతో అనుసంధాన పనులకు శ్రీకారం చుట్టింది. తొలుత రూ.84.90 కోట్లు మంజూరు చేయడంతో భూసేకరణ, కాలువ తవ్వకాలు చేపట్టి 50శాతానికి పైగా పనులు పూర్తి చేశారు. అనంతరం వైకాపా ప్రభుత్వం రావడంతో జాప్యం జరిగింది. 2020లో అంచనా వ్యయాన్ని సవరించి రూ.145.34 కోట్లతో మళ్లీ ప్రారంభించినా గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో అర్ధాంతరంగా వదిలేశారు. వచ్చే డిసెంబరు నాటికి పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాల్సి ఉన్నా ఫలితం లేకపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచినా ప్రాజెక్టుపై స్పష్టత ఇవ్వకపోవడంతో ఖరీఫ్‌నకు సాగునీరందని పరిస్థితి నెలకొంది.

పూర్తి చేయాల్సినవి..

ఆరు కిలోమీటర్ల మేర కాలువ తవ్వాలి. బూర్జ మండలంలో దేవాదాయ శాఖకు చెందిన 7.50 ఎకరాలకు సంబంధించిన సమస్య పరిష్కరించాలి. భూసేకరణలో భాగంగా 49.23 ఎకరాలకు రూ.8.26 కోట్లు చెల్లించాలి. 64 నిర్మాణాలకు 34 పూర్తి చేశారు. 23 వివిధ దశల్లో ఉన్నాయి. హెడ్, క్రాస్, రెగ్యులేటర్లు, డిస్ట్రిబ్యూటర్ల పనులు చేపట్టాల్సి ఉంది.

సరుబుజ్జిలి మండలం చిగురువలస వద్ద అసంపూర్తిగా నిలిచిన కాలువ పనులు

ఇదీ లక్ష్యం..

★ 600 క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యంతో 33.583 కిలోమీటర్ల పొడవున కాలువల నిర్మాణం
★ వంశధార రిజర్వాయర్ నుంచి నీరు తీసుకొచ్చి సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట, బూర్జ మండలాల్లో కొత్త ఆయకట్టుకు సాగునీరు సరఫరా.
★ బూర్జ మండలం నారాయణపురం ఆనకట్ట కింద ఉన్న 37,053 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.

ముఖ్యమంత్రి దృష్టికి సమస్య..

సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. పనులపై అధికారులతో సమావేశం నిర్వహించాం. నదుల అనుసంధానంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి రైతులకు సాగునీరందిస్తాం. – కూన రవికుమార్, ఎమ్మెల్యే, ఆమదాలవలస

మహిళల భద్రతకు 'నారీశక్తి': ఎస్పీ

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని నారీశక్తి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో మహిళలు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మహిళలపై జరుగుతున్న దాడులు, గృహహింస, సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్న వేధింపులు, శక్తి యాప్ ఉపయోగాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. డయల్ 112, సైబర్ ఫ్రాడ్ టోల్ ఫ్రీ నంబరు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, శక్తి యాప్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు.

ఆర్అండ్‌బీ ఈఈగా తిరుపతిరావు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: రహదారులు భవనాలశాఖ శ్రీకాకుళం కార్యనిర్వాహక ఇంజినీర్(ఈఈ)గా తిరుపతిరావు నియమితులయ్యారు. నరసన్నపేట డీఈఈగా పని చేస్తున్న ఈయనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఈఈగా కొనసాగుతున్న రవినాయక్‌కు ఎస్ఈగా ఉద్యోగోన్నతి కల్పించి.. ఒంగోలు జిల్లాకు బదిలీ చేశారు. ఈ మేరకు ఆ శాఖ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

లక్ష్యం నీరుగారిపోయింది..

షట్టర్లు లేక దిగువకు పోతున్న నాగావళి నీరు

బూర్జ మండలంలో నారాయణపురం ఆనకట్టపై షట్టర్లను అమర్చడంలో నెలకొన్న జాప్యం కారణంగా ఈ ఖరీఫ్‌నకు రెండు జిల్లాలు, ఏడు మండలాల పరిధిలో 37,053 ఎకరాలకు సాగునీరు అందడం ప్రశ్నార్థకమేనని రైతులు వాపోతున్నారు. ఇప్పుడు వాటిని అమర్చుదామంటే ఇటీవల కురిసిన వర్షాలకు నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గత అయిదేళ్లు ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడంతో నిర్లక్ష్యానికి గురై ఆనకట్టపై ఉన్న 118 షట్టర్లు దెబ్బతిన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్తవి తయారు చేశారు. ముందుగా ప్రధాన కుడి, ఎడమ కాలువలకు, నదిలోకి నీటిని విడిచిపెట్టే 16 రెగ్యులేటర్లు అమర్చారు. షట్టర్లు అమర్చడంలో జాప్యం నెలకొనడంతో వరదనీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ ప్రవాహం తగ్గితే తప్ప కొత్తవి అమర్చే అవకాశం లేదు. అప్పటి వరకు రూ.లక్షల విలువచేసే షట్టర్లు తుప్పు పట్టిపోవాల్సిందే. ఈ సమస్యను జలవనరుల శాఖ జేఈఈ రామశివాజీ వద్ద ప్రస్తావించగా ప్రస్తుతం 9వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని, పైనున్న తోటపల్లి, మడ్డువలస జలాశయాల నుంచి నదిలోకి నీటిని విడిచిపెట్టి ప్రవాహం తగ్గుముఖం పడితే షట్టర్లు అమర్చి శివారు ఆయకట్టుకు నీరందించేలా కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ

చెట్ల నీడలో కొత్త షట్టర్లు

మూడు తరగతులు.. ఒక ఉపాధ్యాయుడు

పలాస మండలం లొత్తూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం. ఇక్కడ మూడు తరగతులకు సంబంధించి 36 మంది విద్యార్థులుండగా ఒకే గదిలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఒక్క ఉపాధ్యాయుడే బోధన చేస్తున్నారు. ఆయన కూడా రెగ్యులర్ ఉద్యోగి కాకపోవడం గమనార్హం. ఒప్పంద విధానంలో పనిచేస్తున్నారు. గతేడాది కూడా 40 మంది విద్యార్థులున్నా.... ఒక్క టీచరే ఉన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అధికారులు స్పందించి విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని కోరుతున్నారు. ఇదే విషయం సీతంపేట ఐటీడీఏ డీడీ అన్నదొర దృష్టికి తీసుకెళ్లగా త్వరలో మరో ఉపాధ్యాయుడిని నియమిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

శ్రీకాకుళానికి రెడ్‌క్రాస్ ఉత్తమ సేవా పతకం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ అందించే ఉత్తమ సేవా పతకానికి ఎంపికైంది. విజయవాడలో బుధవారం జరిగిన రెడ్‌క్రాస్ రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బంగారు పతకం అందుకున్నారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న సేవా కార్యక్రమాలకుగాను ఈ పతకం అందజేశారు. 2022-23 సంవత్సరానికిగాను ఉత్తమ జిల్లా పురస్కారాన్ని జిల్లా కోశాధికారి కె.దుర్గా శ్రీనివాస్ అందుకున్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు వై.డి.రామారావు, ఉపాధ్యక్షుడు పి.జగన్మోహనరావు, కార్యదర్శి ఎ.కె.ఫరీదా, కోశాధికారి రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు బంగారు పతకం అందజేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

మూలపేట తీరంలో పెట్రోకెమికల్ హబ్

- కార్యరూపం దాలిస్తే రూ.50 వేల కోట్ల పెట్టుబడులు

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం మూలపేట పారిశ్రామిక క్లస్టర్ పరిధిలో మరో సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన హెచ్‌ఎంపీఎల్ ప్రతినిధులు బుధవారం తీరంలో పలుచోట్ల భూములు పరిశీలించారు. వారికి టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి నౌపడ ఉప్పు భూములు, ఈస్ట్‌కోస్ట్ థర్మల్ ప్లాంట్‌లో సమీర్‌పేట లాజిస్టిక్ భూములను చూపించారు. అనంతరం మూలపేట పోర్టు రోడ్డు, రైల్వే అనుసంధాన రహదారిని పరిశీలించి నౌపడ ప్రాంతంలోని 5 వేల ఎకరాల ఉప్పు భూములను చూశారు. ఈ ఏడాది దావోస్‌లో జనవరిలో జరిగిన సమావేశంలో మిట్టల్ గ్రూప్ అధినేత లక్ష్మీ మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సమావేశమైన విషయం తెలిసిందే. దీంతో జిల్లా సముద్ర తీరం పెట్టుబడులకు అనుకూల ప్రాంతం కావడంతో పెట్రోకెమికల్ హబ్ ఏర్పాటుకు చర్చించారు. ఇందులో భాగంగా సంబంధిత కంపెనీ ప్రతినిధులు మూలపేట పోర్టు సమీపంలో భూములు పరిశీలించారు. అనంతరం పోర్టులో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. ఈ ప్రాజెక్టుకు 2 వేల ఎకరాల భూములు అవసరం. కార్యరూపం దాలిస్తే జిల్లాకు రూ.50 వేలు కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశముంది.

మూలపేట పోర్టు రోడ్డులో భూములు పరిశీలిస్తున్న హెచ్‌ఎంపీఎల్ ప్రతినిధులు

జీడి పరిశ్రమకు షాక్..!

- తరచూ విద్యుత్తు సరఫరాలో అంతరాయంతో ఇబ్బందులు

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

తెల్లబంగారంగా పేరొందిన జీడిపప్పు ఉత్పత్తికి విద్యుత్తు సమస్య నెలకొంది. తరచూ సరఫరాలో అంతరాయంతో వ్యాపారానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు కోత విధిస్తుండటంతో పప్పు రంగు మారుతోంది. పరిశ్రమలకు నిరంతరాయంగా సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు వివిధ కారణాలు చూపుతూ నిలిపివేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు.

విద్యుత్తు సమస్యతో రంగు మారుతున్న జీడిపప్పు

జీడి పరిశ్రమలో పిక్కల బాయిలింగ్ నుంచి పప్పు ప్యాకింగ్ వరకు ప్రతి పనికి విద్యుత్తు ఉండాలి. ప్రధానంగా తొక్క నుంచి వేరు చేశాక హాట్‌హౌస్‌లో వేడి చేయాలి. ఆ తరువాత చల్లగా చేయడానికీ అవసరం. తరచూ సరఫరాలో అంతరాయం కలుగుతుండటంతో ఉత్పత్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒక్కోరోజు కొన్ని గంటల పాటు నిలిపివేస్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. విద్యుత్తు సమస్య కారణంగా పప్పు రంగు మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సుమారు 18 గంటల పాటు సరఫరా నిరంతరాయంగా ఉంటేనే వ్యాపారం సజావుగా జరుగుతుంది. పారిశ్రామికవాడలోని సుమారు 70 కర్మాగారాలకు తరచూ విద్యుత్తు సమస్య ఏర్పడుతోంది.

ఇబ్బందులు పడుతున్నాం..

విద్యుత్తు సమస్యతో వ్యాపార పరంగా ఇబ్బందులు పడుతున్నాం. పారిశ్రామిక వాడలో పరిశ్రమలకు ప్రత్యేక లైన్ ద్వారా సరఫరా చేస్తామని గతంలో అధికారులు హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదు. తరచూ సరఫరాలో అంతరాయం తలెత్తుతుండటంతో సంబంధిత అధికారులను సంప్రదించాం. ఈ నెల 9న ఉదయం 2 గంటలు సరఫరా ఆపేశారు. అడిగితే స్పష్టమైన సమాధానం చెప్పడం లేదు.
– మల్లా రామేశ్వరం, అధ్యక్షుడు, పారిశ్రామికవాడ వ్యాపారుల సంఘం

సమస్య లేకుండా చర్యలు..

విద్యుత్తు సరఫరాలో సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల మరమ్మతులు కారణంగా కొంతమేర అంతరాయం కలిగి ఉండొచ్చు. వర్షాలు పడుతుండటంతో పారిశ్రామికవాడ ప్రాంతంలో మూడు ఎంసీలు పాడయ్యాయి. వాటిని సరిచేశాం. నిరంతరాయంగా సరఫరా జరుగుతుంది.
– యజ్ఞేశ్వరరావు, ఈఈ, ఏపీఈపీడీసీఎల్, పలాస

అవ్వా పథకాలు అందుతున్నాయా..!

ఎల్‌ఎన్‌పేట మండలం దబ్బపాడు గ్రామంలో బుధవారం జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుతో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం పనితీరు, సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రిని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట

(c) eenadu

పీయూసీ విద్యార్థులకు ఇంజినీరింగ్ బ్రాంచుల కేటాయింపు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో పీయూసీ-2 ఉత్తీర్ణులైన విద్యార్థులకు అధికారులు ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తూ బ్రాంచులు కేటాయించారు. బుధవారం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో పీయూసీలో వచ్చిన మార్కులు ఆధారంగా వీటిని కేటాయించారు. మొత్తం 1,020 మంది విద్యార్థులు ఎంపికల్లో పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ డా. కేవీజీడీ బాలాజీ, ఏవో ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

WANTED

Applications are invited by post from suitable incumbents for the following positions from the reputed leading Pharma Company.

WELFARE OFFICER: As per the factories act, 1948, Sec-49 and Andhra Pradesh Factories Rules 1950, Sec-76-B we are hiring a welfare officer for our company.

Qualification: The incumbent must possess a degree in any discipline (B.A, B.Sc, B.COM IRPM & Social Work) from a UGC recognized university or affiliated college and Post graduate degree or Diploma not less than 2 years duration subjects in Labour Legislation, Industrial Relations, HR Management, and Labour Welfare (MHRM/MSW/IRPM).

Work Experience: candidate must have 3 years' of experience as welfare officer in any Pharma industry.

SAFETY OFFICER: As per the factories act, 1948, Sec-40-B and Andhra Pradesh Factories Rules 1950, Sec-61-A we are hiring a Safety officer for our company.

Qualification: Possesses a recognized degree in any branch of engineering or technology. Possesses a full time degree or diploma or certificate in industrial safety or equivalent of duration not less than one Year awarded by any university incorporated under the Central or State Acts or Department of Technical Education or Board of Technical education of any State Government in India.

Work Experience: candidate must have 2 years' experience as Safety Officer in any Pharma industry. Interested job seekers can send applications to the below address.

ANDHRA ORGANICS LIMITED
Plot.No.110A, IDA, Pydibhimavaram Village, Ranasthalam Mandal, Srikakulam District, Andhra Pradesh-535128,
send mail at aolhr@virchows.com

రేపు ఉద్యోగ మేళా

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: చిలకపాలెంలోని గణేష్ ఐటీఐ కళాశాలలో ఈ నెల 11న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు పి. గజపతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మేళాకు పలు పరిశ్రమలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లాలో ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ

టెండర్ ప్రకటన

నెం.1619/A2/FIRE/2008 తేదీ : 10.07.2025

శ్రీకాకుళం జిల్లా పొందూరు మరియు మందస ఫైర్ అవుట్ పోస్ట్ నిర్వహణ కొరకు సీలు వేసిన టెండరు కోరబడుచున్నవి. సేవలు అందించగోరు వారికి టెండర్ నిబంధనలలో పేర్కొన్న వివరములు అన్నియు వర్తించును. నిర్వహణ కాంట్రాక్టు కాలము 5 సం॥లు, నిర్వహణ వ్యయము ఒక సంవత్సరంకి రూ.20,36,000/- ఒక్కొక్క దరఖాస్తు రుసుము రూ.500/- డిమాండ్ డ్రాఫ్ట్/ నగదు చెల్లించి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, జిల్లా అగ్నిమాపక అధికారి వారి కార్యాలయం, ఏ/9, ఆఫీషియల్ కాలనీ, శ్రీకాకుళం 532001 (08942-224436) ఆర్ 9963742038 వద్ద పొందవచ్చును. దరఖాస్తు అమ్మకం తేది 11.07.2025 నుండి మరియు సీల్డు టెండర్లు స్వీకరించు గడువు తేదీ 23.07.2025 (15:00 గం.) టెండర్ నిర్వహించు తేదీ 24.07.2025 (15:00 గం.) కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం నందు టెండరు నిర్వహించబడును.

సం/- XXX
కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, శ్రీకాకుళం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అరసవల్లి బ్రాంచ్, డి.నెం. 15-7(5)-24&25, కళింగ రోడ్డు, అరసవల్లి, శ్రీకాకుళం-532001, ఫోన్: 08942-228866
Email: ubin0821110@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8 (1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు/హామీదారులు: 1) శ్రీ పరిటి వెంకట సూర్య నరసింహా మూర్తి,** తండ్రి: వెంకటరమణ మూర్తి లేటు, డి.ఆర్. 15-8-10, కోవెల వీధి, అరసవల్లి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532401 **(దరఖాస్తుదారు), 2) శ్రీమతి పరిటి జానకి,** భర్త: వెంకట సూర్య నరసింహ మూర్తి, డి.ఆర్.నెం. 15-8-10, కోవెల వీధి, అరసవల్లి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532401 **(సహ-దరఖాస్తుదారు), 3) శ్రీ కొల్లూరు సంతోష్ కుమార్,** తండ్రి: సుబ్రహ్మణ్యం, డి.ఆర్.నెం. 9-5-84, గుడి వీధి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532001, **(సహ-దరఖాస్తుదారు)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.25,59,690.16 పై** (అక్షరాల ఇరవై ఐదు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల తొంభై రూపాయల పదహారు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అరసవల్లి బ్రాంచ్** అధీకృత అధికారి గారిచే **తేది.03.05.2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.07-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి **రూ.25,59,690.16 పై** (అక్షరాల ఇరవై ఐదు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల తొంభై రూపాయల పదహారు పైసలు మాత్రమే) తేది: 01-05-2025 నుండి + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమున్కై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్.ఆర్.ఓ. పరిధి, శ్రీకాకుళం మున్సిపాలిటీ, శ్రీకాకుళం టౌన్, పాత శ్రీకాకుళం వార్డు, అరసవల్లి గ్రామం, సూర్యనారాయణ స్వామి గుడి వీధి, పశ్చిమన గల సాధారణ రాస్తా నందు సర్వే నెం. 525 పార్టు, సమీప డోరు నెం. 15-6-4, కొలతలు 121.125 చ॥గ॥ లేదా 101.26 చ॥మీ॥లలో గల స్థలము మరియు భవనము. **హద్దులు: తూర్పు:** ఉమ్మడి రాస్తా, **దక్షిణం:** సురపజల్ల సుబ్బారావు గారి ఖాళీ స్థలము, **పడమర:** బంకపల్లి శ్రీనివాసరావు గారి ఇల్లు, **ఉత్తరం:** పరిటి వెంకట సూర్య నరసింహ మూర్తి ఖాళీ స్థలము.

తేది : 07-07-2025 సం/- అధీకృత అధికారి
స్థలం : అరసవల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పోటెత్తిన అశేష జనవాహిని

అడుగడుగునా అప్పన్న నామస్మరణే..!

సింహాచలంలో బుధవారం గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం 2.30 గంటలకు బయల్దేరిన పుష్ప రథం వెంట అప్పటికే తొలిపావంచా వద్ద కిక్కిరిసిన భక్తజనం గోవింద నామస్మరణ చేస్తూ నడిచారు. దారంతా నాదస్వర మంగళవాయిద్యాలు, తప్పెట గుళ్లు, పులివేషాలు, మహిళల కోలాట నృత్యాలు, జానపద కళారూపాలతో సందడి వాతావరణం కనిపించింది. ఉదయం, మధ్యాహ్నం తక్కువగానే ఉన్న రద్దీ సాయంత్రం 4 గంటల తర్వాత పెరిగింది. తొలిపావంచా ప్రాంగణంలో పరిస్థితి ఇసుకేస్తే రాలనంతగా మారిపోయింది. వందలాది మంది పోలీసులు విధుల్లో ఉన్నప్పటికీ ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రద్దీని నియంత్రించడంలో విఫలమయ్యారు. – న్యూస్‌టుడే, సింహాచలం

తొలి పావంచా వద్ద భక్తజనం

నా మొక్కు తీరింది

సింహాచలం అప్పన్న గిరి ప్రదక్షిణలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో 'కూటమి' విజయం సాధిస్తే 32 కిలోమీటర్లు నడుస్తానని మొక్కుకున్నానని, ఆ మొక్కు చెల్లించుకున్నట్లు పేర్కొన్నారు.

కొత్త విధానం.. మరింత ప్రోత్సాహం..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

రుణాల మంజూరుకు హెచ్‌ఎల్‌పీ సర్వే

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రుణాల మంజూరుకు కొత్త విధానాన్ని అమలు చేయనుంది. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల కోసం డీఆర్‌డీఏ(వెలుగు) ఆధ్వర్యంలో కుటుంబ జీవనోపాధి ప్రణాళిక(హెచ్ఎల్‌పీ)లను రూపొందిస్తోంది. గతంలో బ్యాంకు లింకేజీతో బృంద సభ్యులకు రుణాలిచ్చేవారు. ఆ విధానంలో మార్పు తీసుకొస్తూ.. మహిళలకు అవసరమైన ఉపాధిని కల్పించి మరింత ప్రోత్సహించాలని నిర్ణయించారు. అందులో భాగంగా ప్రస్తుతం ఇంటింటా హెచ్ఎల్‌పీ సర్వే చేస్తున్నారు. సభ్యుల ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర సమాచారాన్ని సెర్ప్ ఎస్‌హెచ్‌జీ యాప్‌లో నమోదు చేస్తూ.. సూక్ష్మరుణ ప్రణాళిక (మైక్రో క్రెడిట్ ప్లాన్)ను రూపొందిస్తున్నారు.

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు హెచ్‌ఎల్‌పీ యాప్‌లో సూక్ష్మరుణ ప్రణాళిక ఆధారంగానే లబ్ధి చేకూరనుంది. ముందుగా బృంద సభ్యుల సమాచారాన్ని సీసీ(క్లస్టర్ కో-ఆర్డినేటరు) లాగిన్‌లో పొందుపరిచాక.. దాన్ని ఏపీఎం లాగిన్‌కు బదిలీ చేస్తారు. అక్కడ ఆమోదం పొందిన అనంతరం వారి పొదుపు నుంచి ఇచ్చే ఉన్నతి, స్త్రీ నిధి, గ్రామైఖ్య సంఘాల నుంచి ఇచ్చే రుణాలు విభాగాలవారీగా నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని 18,859 సంఘాల్లో హెచ్ఎల్‌పీ సర్వే పూర్తి చేశారు. రూ. 1205.20 కోట్ల రుణ అభ్యర్థనలు స్వీకరించారు. 144 సంఘాలకు బ్యాంకుల నుంచి ఆమోదం లభించగా.. వారికి త్వరలోనే రూ. 16.96 కోట్ల మేర రుణాలు ఇవ్వనున్నారు.

ఎచ్చెర్ల మండలం అల్లినగరంలో సర్వే నిర్వహిస్తున్న సీసీ

అవసరాలకు అనుగుణంగా...

- నెలకొల్పనున్న యూనిట్లను ముందే గుర్తించి వాటి ఏర్పాటుకు ఎంత మేర రుణం కావాలో తెలియజేయాలి.
- కేవలం చిరు వ్యాపారాలే కాదు.. పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు దోహదపడేలా చిన్న యూనిట్లను పెట్టుకోవచ్చు.
- ముందుగానే యూనిట్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సౌకర్యాలు, భవిష్యత్తులో ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే అవకాశాలను పరిగణలోకి తీసుకుని రుణ ప్రణాళిక రూపొందిస్తున్నారు.
- లబ్ధి పొందాలనుకునేవారి పూర్తి వివరాలను సేకరించి.. వారి వేలి ముద్రలతో యాప్‌లో నమోదు చేస్తున్నారు.
- సంఘ సభ్యులు పొదుపు నుంచి ఎస్సీ, ఎస్టీ సంఘ సభ్యులకు వడ్డీ రహిత ఉన్నతి, స్త్రీనిధి నుంచి సభ్యుల అవసరాన్ని బట్టి యూనిట్ ఏర్పాటుకు ఉమెన్ లీడ్ ఎంటర్‌ప్రైజెస్ రుణాలు మంజూరు చేయనున్నారు.
- యూనిట్‌ను బట్టి రూ. లక్ష నుంచి రూ. 5 లక్షల పైబడి రుణం పొందడానికి వీలుంటుంది.

పది రోజుల్లో పూర్తి చేస్తాం.

ఇప్పటి వరకు బ్యాంకు లింకేజీ తోనే సభ్యులకు రుణాలు మంజూరయ్యేవి. ఇకపై హెచ్‌ఎల్‌పీ ఆధారంగా ఆన్‌లైన్ ద్వారా బ్యాంకుల నుంచి ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. లబ్ధిదారులు ఎప్పుడు అవసరమైనా రుణాలు పొందేందుకు వీలవుతుంది. రుణం మంజూరైన తర్వాత నిధులు విడుదల చేస్తారు. జిల్లాలో ముమ్మరంగా సర్వే జరుగుతోంది. ఇప్పటికే 60 శాతం పూర్తయింది. మరో పది రోజుల్లో శతశాతం పూర్తి చేస్తాం.

– పి.కిరణ్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ, శ్రీకాకుళం

జిల్లాలో వివరాలిలా.. మండలాలు: 30 | స్వయం సహాయక సంఘాలు: 48,861 | మహిళలు: 5,35,034 మంది

డీసీసీ అధ్యక్షుడు అంబటిపై వేటు

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అంబటి కృష్ణారావుపై పార్టీ అధిష్ఠానం వేటు వేసింది. ఆయన్ను తక్షణమే డీసీసీ అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలారెడ్డి బుధవారం ప్రకటన విడుదల చేశారు. కృష్ణారావు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పార్టీ నిధులు సొంతానికి వాడుకున్నారని, దుర్వినియోగం జరిగిందని, వాటి గురించి ప్రశ్నిస్తారనే పార్టీలోని సీనియర్లను కావాలనే దూరం పెట్టారని పలువురు నాయకులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. కొద్దిరోజుల కిందట జిల్లా పర్యటనకు వచ్చిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలోనూ ఆయనపై బహిరంగంగానే ఆరోపణలు చేశారు. అనంతరం వారితో షర్మిల ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ఆమె కృష్ణారావుపై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. ఇందిరా విజ్ఞాన్ భవన్‌కు అద్దెల రూపంలో వస్తున్న ఆదాయం, ఖర్చుల వివరాలపై ఆరా తీశారు. చివరికి ఆరోపణలు వాస్తవమని తేలడంతో ఆయన్ను పార్టీ జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అంబటి కృష్ణారావు గతేడాది సెప్టెంబర్ 9న డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన స్థానంలో కొత్తగా ఇంకా ఎవరికీ బాధ్యతలు అప్పగించ లేదు.

మోసం కేసులో నిందితుడి అరెస్టు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో ఆడిటింగ్ విభాగంలో పని చేస్తున్న కొండాల లోకేశ్వరరావును మోసం కేసులో అరెస్టు చేసినట్లు రెండో పట్టణ సీఐ పి. ఈశ్వరరావు తెలిపారు. లోకేశ్వరరావు నగరంలోని ఆడంగివారి వీధికి చెందిన పి. తిరుమలరావుతో పాటు మరో ఏడుగురి వద్ద ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి సుమారు రూ. 12 లక్షలు తీసుకుని నకిలీ నియామక పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. వారిని 18 నెలల పాటు తన కార్యాలయంలోనే ఉంచుకుని పని చేయించుకుని జీతాలివ్వకుండా ఇబ్బంది పెట్టినట్లు వివరించారు. నియామక పత్రాలు నకిలీవని గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా.. ఎస్సై సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం బుధవారం నిందితుడు లోకేశ్వరరావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ స్పష్టం చేశారు.

యువకుడి ఆత్మహత్య

నాగేంద్ర (పాత చిత్రం)

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: ఉరేసుకుని యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన శ్రీకాకుళం నగరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం మధురపేటకు చెందిన మధుర నాగేంద్ర(26), శ్రావ్య మూడేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం శ్రీకాకుళం నగరానికి వచ్చి కానుకుర్తివారి వీధిలో నివాసముంటున్నారు. వీరికి ఏడాది వయసున్న బాబు ఉన్నాడు. నాగేంద్ర ఓ వస్త్ర దుకాణంలో పని చేస్తున్నాడు. అక్కడ ఓ మహిళతో సన్నిహితంగా ఉంటున్నాడనే అనుమానంతో శ్రావ్య మంగళవారం రాత్రి భర్తతో గొడవ పడింది. రాత్రి ఇంట్లో అంతా నిద్రించిన తర్వాత తెల్లవారుజామున ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రావ్య నిద్ర లేచి చూడగానే భర్త ఫ్యానుకు వేలాడుతూ కనిపించడంతో రోదిస్తూ స్థానికుల సాయంతో రెండో పట్టణ పోలీసులు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఈశ్వరరావు తెలిపారు.

పాము కాటుకు బాలిక మృతి

సాన్విత ద్రోణ (పాత చిత్రం)

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం శిలగాం పంచాయతీ పూడి వీధికి చెందిన గొనప వామనమూర్తి కుమార్తె సాన్విత ద్రోణ (11) పాము కాటుతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి బాలిక నిద్రిస్తుండగా నాగుపాము తలపై కాటు వేసింది. బాధితురాలిని వెంటనే సోంపేట ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. బాలిక శిలగాం ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. కలివిడిగా ఉండే చిన్నారి మృతితో తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

కేంద్రం తీరు మార్చుకోవాల్సిందే

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: ఉద్యోగులు, కార్మికుల విషయంలో కేంద్రం తన తీరును మార్చుకోవాల్సిందేనని జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యదర్శి బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెకు మద్దతుగా జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, అధికారులు శ్రీకాకుళం నగరంలోని డీసీసీబీ కార్యాలయం నుంచి నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏడు రోడ్లు కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షుడు గిరిధర్ నాయక్, డీసీసీబీ ఉద్యోగుల సంఘ నాయకులు మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ కార్యాలయం వద్ద బ్యాంకు ఉద్యోగుల నిరసన

హామీలు అమలు చేయకుండా మోసం

కాశీబుగ్గ, పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కాశీబుగ్గలో బుధవారం ఆ పార్టీ పలాస నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యలను ప్రస్తావిస్తున్న వైకాపా కార్యకర్తలపై ప్రభుత్వం కేసులు పెడుతోందని విమర్శించారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ప్రభుత్వ వేధింపుల కారణంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉద్యోగానికి రాజీనామా వేసి వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొందన్నారు. పార్టీ పరిశీలకుడు, ఎమ్మెల్సీ కె.రవిబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీల ప్రమాణ పత్రాలు పంపిణీ చేసి అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పచ్చని ఉద్దానంలో విమానాశ్రయం ఏర్పాటుకు సిద్ధమవుతుండటం సరికాదన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఆమదాలవలస ఇన్‌ఛార్జి సీహెచ్ రవి కుమార్ మాట్లాడారు. మూడు మండలాలు, పురపాలక సంఘం పరిధిలో నూతన కమిటీలు ప్రమాణ స్వీకారం చేశాయి.

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, చిత్రంలో మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు

పలాస సమన్వయకర్తను మార్చండి..

కాశీబుగ్గలో నిర్వహించిన వైకాపా సమావేశానికి ఆ పార్టీ ముఖ్య నాయకులు గైర్హాజరయ్యారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్, మున్సిపల్ ఛైర్మన్ బళ్ల గిరిబాబు, నాయకులు మరడ భాస్కర్‌రెడ్డి, గొర్లె వేణుగోపాలరావు, కూన హేమాచలం, జినగ రామ్‌నరేష్, వల్లభ వైకుంఠరావు, మరికొందరు డుమ్మా కొట్టారు. కార్యక్రమానికి హాజరైన నేతలు పలాస మండలం లక్ష్మీపురం టోల్‌ప్లాజా వద్ద వారు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు వ్యవహారశైలిని ఏకరువు పెట్టినట్లు తెలిసింది. నాయకులను కలుపుకొని వెళ్లడం లేదని.. ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నియోజకవర్గ సమన్వయకర్తను మార్చాలని. . పార్టీ అధినేత జగన్‌కు, వైకాపాకు విధేయుడిగా ఉన్న నాయకుడికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని కోరినట్లు తెలిసింది.

EENADU Classifieds

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HEALTH & CARE

మత్తు వ్యసనాలు నిద్రలేమి అతి ఆలోచనలు డిప్రెషన్ SEX కుటుంబ సమస్యలకు పరిష్కారం
MIND POWER
డే&నైట్ జంక్షన్, శ్రీకాకుళం
888 55555 13

REAL ESTATE

PLOT FOR SALE

శర వేగముగా అభివృద్ధి చెందుతున్న మన భోగాపురంలో VMRDA Approved Plot గజం కేవలం 13,999/-. స్పాట్ రిజిస్ట్రేషన్ మాత్రమే. 9346348999.

JOBS

ప్రముఖ మార్కెటింగ్ కంపెనీలో పని చేయుటకు యువతీ యువకులు కావలెను. విద్యార్హత : 10th Pass or Fail, Age : 18+ జీతం: 12,000 to 45,000 + ఇన్సెంటివ్ + పార్క్స్ Cont: 6300326163, 8919474693.

శ్రీకాకుళం జిల్లా పరిధిలో గల శ్రీరామ్ చిట్స్ & శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లకు సంబంధించిన రూరల్ & అర్బన్ ప్రాంతాల్లో పనిచేయుటకు వెంటనే 30 మంది BDES, ఏదైనా డిగ్రీ కలిగి 43 సం॥లు లోపు కలిగిన వారు ఇంఛార్జ్‌గా కావలెను. రెన్యువల్ కలెక్షన్ టీమ్, ఎగ్జిక్యూటివ్స్ ట్రైనీస్ (MBA or PG), శాలరీ:18,000/- + ఇన్సెంటివ్స్, PF, ESI, GR INS, సం.కు బోనస్ 28,000/- కలవు. LIC ఏజెంట్స్‌గా గాని ఇతర లైఫ్ ఇన్స్యూరెన్స్ ఏజెంట్స్, Bank Loan's చేసే DAC ఎగ్జిక్యూటివ్స్, ఇతర చిట్ ఫండ్ ఏజెంట్స్, సంప్ర: 9849824071.

శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘంలో డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ కావలెను. NGOలో Work చేసిన అనుభవం, జీతం: 20 వేలు + T.A., ఫీల్డ్ వర్క్. ✆ 63046 75733

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

బడిలో బెంబేలు..!

లావేరు జడ్పీ ఉన్నత పాఠశాల తరగతి గదులు సమీపంలో బుధవారం ఉదయం 11 గంటల సమయంలో రెండు నాగుపాములు హల్‌చల్ చేశాయి. సర్పాలు చూసిన విద్యార్థులు భయంతో పరుగులు తీశారు. స్థానికులు ఒక పామును హతమార్చగా, మరో పాము గదులు సమీపంలోని రంధ్రంలోకి జారుకుంది. అనంతరం సిబ్బంది ఆ రంధ్రాన్ని రాళ్లు, మట్టి వేసి మూసేశారు. పాఠశాల ఆవరణలో పనికిరాని మొక్కలు, చెట్లు దట్టంగా ఉండటంతో పాములు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, లావేరు

సారా కేసులో జైలు, జరిమానా

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస మండలం రెంటికోటకు చెందిన కె.తులసికి నాటుసారా కేసులో 12 నెలల జైలు శిక్ష, రూ. 2 లక్షలు జరిమానా విధిస్తూ పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి బుధవారం తీర్పు ఇచ్చారని ఆబ్కారీ సీఐ మల్లికార్జునరావు తెలిపారు. 2022 ఏప్రిల్ 16న 5 లీటర్ల సారాతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి ఆబ్కారీ ఎస్సై కృష్ణారావు కేసు నమోదు చేశారన్నారు. నేరం రుజువు కావడంతో జైలు, జరిమానా విధించారని సీఐ తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	110	175	195

ఇసుక పరిశ్రమలో నిల్వల పరిశీలన

పరిశ్రమ పరిసరాలను పరిశీలిస్తున్న బృంద సభ్యులు

గార, న్యూస్‌టుడే: గార మండలం సతివాడ సమీపంలోని టీజీఐ ఇసుక పరిశ్రమలోని నిల్వలను అధికారులు బృందం బుధవారం పరిశీలించింది. భూగర్భ గనులశాఖ డీడీ మోహనరావు, ఏపీఎండీసీ ప్రతినిధులు రామినాయుడు, కాళిదాసులతో కూడిన బృందం పూర్తి వివరాలు సేకరించింది. సుమారు రూ. 48 వేల కోట్ల విలువైన 20 వేల టన్నుల ఎలమనైట్‌ను తమిళనాడులోని ఓ పరిశ్రమకు, 20 వేల టన్నుల సిలిమనైట్, గార్నెట్‌లను నది ఇసుకతో కలిపి విశాఖపట్నంలో భవన నిర్మాణాలకు విక్రయించేందుకు కొందరు చోరీ చేశారని గతంలో పరిశ్రమ ఛైర్మన్ వైకుంఠరాజు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై 2022లో ఫిర్యాదు చేసినా అప్పటి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక దీనిపై దృష్టి సారించడంతో కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు వచ్చారు. పరిశ్రమ ఆవరణ అంతా పనికిరాని మొక్కలతో నిండి ఉందని, పరిసరాలు శుభ్రం చేయిస్తే రోవర్, ఇతర సాంకేతిక ఉపకరణాల ద్వారా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని డీడీ మోహనరావు తెలిపారు. డీఎస్పీ వివేకానంద, ఇన్‌ఛార్జి ఎస్సై హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణతో తీరని నష్టం

సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యుత్తు ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణతో ఉద్యోగ, కార్మికులతో పాటు వినియోగదారులకు తీరని నష్టం కలుగుతుందని 1104 విద్యుత్తు ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉద్యోగుల ఐకాస ఛైర్మన్ కేవీ గోపాలరావు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభాకరరావు, లోకేశ్వరరావు, గురునాథరావు, రాజేశ్వరరావు, పి. ఈశ్వరరావు, గార రాజారావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం దొరుకుతుందని, చాలా వివాదాలకు అదే సరైన పరిష్కార మార్గమని సీనియర్ న్యాయవాదులు, శిక్షకులు వి.పి.తంకచన్, జి.సురేష్ సూచించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా న్యాయసేవా సదన్‌లో బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అధ్యక్షతన ఒక రోజు కార్యశాల నిర్వహించారు. వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు దోహదపడే ఈ శిక్షణను న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కె.హరిబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న సీనియర్ న్యాయవాది, శిక్షకుడు వి.పి.తంకచన్

లాజిక్ డిజైన్‌పై పుస్తకావిష్కరణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డా.బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు సీహెచ్.రాజశేఖరరావు లాజిక్ డిజైన్‌పై రాసిన 'స్విచ్చింగ్ థియరీ అండ్ లాజిక్ డిజైన్' పుస్తకాన్ని వర్సిటీ వీసీ ఆచార్య కె.ఆర్.రజని బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈసీఈ, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఉపయోగపడే లాజిక్ డిజైన్ గురించి ఈ పుస్తకం విపులంగా వివరిస్తుందని ప్రధానాచార్యులు అన్నారు. ఎవల్‌టెక్ ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్ సంస్థ ప్రచురించిందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు, పరిశోధనాత్మక రచనలపై అధ్యాపకులు దృష్టి సారించాలని వీసీ సూచించారు.

(c) eenadu

మౌలిక వసతుల కల్పనకు కృషి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. బి.గొనపపుట్టుగలో బుధవారం జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నాడు-నేడులో నిర్మాణం చేపట్టిన భవనాల పరిస్థితి, ఇతర సమస్యలు వివరించారు. త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హెచ్ఎం వీరభద్రరావు, బాబూరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

కంచిలి, న్యూస్‌టుడే: మండల పరిధి పురుషోత్తపురంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు బుధవారం గ్రామస్థులు కలర్ ప్రింటర్, సౌండ్ సిస్టం, మైక్ అందజేశారు. ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్, ఉపాధ్యాయుడు ఎన్.రవి, గ్రామస్థులు, యువత పాల్గొన్నారు.

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

మొక్కల సంరక్షణతో మనుగడ

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ సాగుతుందని మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, ప్రధానోపాధ్యాయురాలు జి.హేమ అన్నారు. మండల పరిధి సన్యాసిపుట్టుగ, డొంకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కలు నాటారు. తెదేపా నాయకులు డి.కామేష్, పాఠశాల సిబ్బంది వెంకటరమణ, జోగారావు, నాగరాజు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

ఇచ్ఛాపురం	9440437129
పలాస	8008574279
కవిటి గ్రామీణం	8309638675
పలాస గ్రామీణం	7386408926
కంచిలి గ్రామీణం	9704568738

సమస్య: ఇచ్ఛాపురం పట్టణ పరిధి ఏఎస్ పేట కాలనీలో మురుగు కాలువల వ్యవస్థ అధ్వానంగా ఉంది. - పి.సతీష్, ఇచ్ఛాపురం

సమాధానం: కాలువలు శుభ్రం చేయిస్తాం. చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలి. - పి.ఉపేంద్రకుమార్, ఎంఎస్ఐ, ఇచ్ఛాపురం

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ప్రజామోదం లేకుండా భూసేకరణ జరగదు

మాట్లాడుతున్న తహసీల్దారు సీతారామయ్య, కాశీబుగ్గ గ్రామీణ సీఐ తిరుపతి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కార్గో విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించి మట్టి నమూనా పరీక్షలకు అడ్డుపడొద్దని.. రైతులకు నష్టం కలిగేలా ఎలాంటి పనులు జరగవని తహసీల్దారు సీతారామయ్య అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు గ్రామ సచివాలయంలో బుధవారం పంచాయతీ పెద్దలతో కాశీబుగ్గ గ్రామీణ సీఐ తిరుపతి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజామోదం లేకుండా భూసేకరణ చేపట్టరని స్పష్టం చేశారు. నమూనాల సేకరణతో ఇబ్బందులు రావని తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలు, అభివృద్ధిని వివరించారు. ఉద్యాన పంటలపై ఆధారపడి జీవిస్తున్నామని.. భూములు వదులుకోలేమని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్వేయర్ తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన

సోంపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించి అతిసారం, కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సెర్ప్ ఏపీఎం ఎస్.ప్రసాదరావు సూచించారు. సోంపేటలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం, ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కార్యక్రమాల్లో మండల సమాఖ్య సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముంపు బెడద తప్పేనా..?

అన్నదాతల్లో వణుకు పుట్టిస్తున్న భీమసముద్రం గెడ్డ

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సాగుకు సాయం చేయదు.. పంట ఏపుగా ఉన్నప్పుడు వరద నీటితో ముంచెత్తుతున్న భీమసముద్రం గెడ్డతో ఈ ఏడాది ఎలాంటి అనుభవాలు ఎదురవుతాయోనని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒడిశా కొండల నుంచి ముచ్చింద్ర, కేదారిపురం, బెన్నుగానిపేట, బాలకృష్ణాపురం, మునిభద్ర, మండపల్లి మీదుగా రత్తకన్నకు చేరుకుని, ఆపై బాహుదానదీ జలాలతో కలిసి సాగరంలో కలుస్తోంది. వర్షం కురిసినపుడు, ఎగువ ప్రాంతాలు, కొండల మీదుగా జాలువారిన నీరు గెడ్డగా రూపాంతరం చెందుతోంది. వర్షాలు కురిస్తే నీరు సమీపంలోని భూముల మీదుగా ప్రవహించి నదికి చేరుతోంది. గెడ్డ ప్రవాహానికి తగిన లోతు, వెడల్పు మార్గాలు లేకపోవడమే ప్రధాన కారణమని గుర్తించి గతేడాది పనులు చేపట్టారు.

కొళిగాం రోడ్డు వైపు భీమసముద్రం గెడ్డ ప్రస్తుత పరిస్థితి

ఇలా చేస్తే మేలు

గెడ్డ ప్రవాహ మార్గం సమీపంలో కేదారిపురం నుంచి రత్తకన్న వరకు 12 చెరువులున్నాయి. వాటికి నీరు చేరే కాలువలు సక్రమంగా లేవు. వాటిని అభివృద్ధి చేసి గెడ్డలో వరద నీరు చేరినప్పుడు మళ్లించగలిగితే ఒకదాని తరువాత మరొకటి నిండుతాయి. అదే సమయంలో తేలుకుంచి, రత్తకన్న, మండపల్లి ప్రాంతాలకు ముంపు సమస్య తప్పుతుందని తెదేపా హయాంలో ప్రణాళిక రూపొందించారు. ఈ విషయమై ఇంజినీర్ల బృందం అధ్యయనం చేస్తే ఒకే చర్యతో మూడు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కరవు గ్రామాల్లో ఒక పంటతోనైనా రైతుల మోము వికసిస్తుంది.

ఇదీ పరిస్థితి

భీమసముద్రం గెడ్డలోకి ఎగువ నుంచి ఒక్కసారిగా నీరు చేరుతుంది. దిగువకు పారే క్రమంలో ఉద్ధృతి ఎక్కువగా ఉంటే పంట భూముల మీదుగా ప్రవహిస్తుంది. గెడ్డ ప్రవాహానికి సమీపంలోనే ఉన్నా బాలకృష్ణాపురం, మునిభద్ర, డెప్పూరు తదితర గ్రామాల్లో భూగర్భజలాలు అంతంతమాత్రమే. బోరు వేసినా నీరు పడని ప్రాంతాలెన్నో. వర్షానికి చెరువులో నీరు నిలిస్తే పంట సాగు, పశువుల పెంపకం చేపడుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం..

భీమసముద్రం గెడ్డ సమస్య పరిష్కారానికి రూ.పది లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే అవసరమైన చర్యలు తీసుకుంటాం. - మధుసూదన పాణిగ్రహి, ఏఈ, జలవనరుల శాఖ, ఇచ్ఛాపురం

అభివృద్ధి చేస్తాం..

నియోజకవర్గంలో తాగు, సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించాం. భీమసముద్రం గెడ్డ పరిస్థితిపై అధ్యయనం చేయించి ఆ నీటిని సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తాం. - బెందాళం అశోక్, ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పలాస, న్యూస్‌టుడే: పలాస ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. 11 కేవీ నెమలికొండ ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నెమలి, నారాయణపురం, కొత్తూరు, కైజోల, తర్లాకోట, లొద్దభద్ర, అల్లుకోల, రాజపురం, పారసాంబ, జగన్నాథపురం, రెంటికోట గ్రామాలు, స్టోన్ క్రషర్ యూనిట్లకు సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మహిళా సర్పంచులకు ముగిసిన శిక్షణ

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండల పరిషత్తు కార్యాలయంలో మందస, వజ్రపుకొత్తూరు, టెక్కలి మండలాలకు చెందిన మహిళా సర్పంచులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. టెక్కలి, నందిగాం, మెళియాపుట్టి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని మండలాలకు చెందిన మహిళా సర్పంచులకు గత నెల 26 నుంచి గ్రామాభివృద్ధి, పాలనలో మెలకువలు, ఇతర అంశాలకు సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. శిక్షకులు కామరాజు, జ్యోతి శ్రీనివాస్, మన్మథరావు ఒక్కో బృందానికి 3 రోజుల చొప్పున శిక్షణ ఇచ్చారు.

కలుపు నివారణలో జాగ్రత్తలు తప్పనిసరి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం చినదోకులపాడు, తేరపల్లిలో వ్యవసాయాధికారి బి.ధనంజయ్ ఆధ్వర్యంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. వరి సాగులో కలుపు నివారణ మందుల వినియోగంపై అవగాహన కల్పించారు. జాగ్రత్తలు పాటించకుంటే పంట దిగుబడులపై ప్రభావం పడుతుందని తెలిపారు. మాజీ సర్పంచి అంబటి రామకృష్ణ, గణపతి, బాలకృష్ణ, పాపారావు, రైతులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా వదిలేశారు..

ఇచ్ఛాపురం పురపాలక సంఘం 20వ వార్డు కేపీ కాలనీలో సిమెంట్ రహదారులు సగం వరకు నిర్మించి వదిలేశారు. వాహనదారులు, పాదచారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై కమిషనర్ రమేష్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా నిధుల లభ్యత మేరకు పనులు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పొదలు.. తప్పని అవస్థలు

వజ్రపుకొత్తూరు మండలం పూండి నుంచి కంబాలరాయుడుపేట, మంచినీళ్లపేట, రెయ్యిపాడు నుంచి కొండవూరు, ఎన్‌పీరోడ్డు నుంచి అమలపాడు, పొల్లాడ మీదుగా కొమరల్తాడ గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరువైపులా పొదలు పెరిగాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయమై ఆర్అండ్‌బీ జేఈ జగదీశ్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా నెలాఖరు లోపు నిర్వహణ పనులు చేడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ఈ కష్టాలు ఇంకెన్నాళ్లో..

కవిటి మండలం గొర్లపాడులో కాలువలు లేక ఇంటి పరిసరాలు ముందే మురుగు నిలిచిపోతోంది. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మురుగును తొలగించాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి పి.హరిని వివరణ కోరగా మురుగును తొలగించి బ్లీచింగ్ వేస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

గోతులు..రాకపోకలకు చిక్కులు

మందస మండలం కుసుమాల నుంచి బంసుగాం మధ్య మట్టి దారిపై ఏర్పడిన గోతుల్లో వర్షపు నీరు నిలిచింది. ఇరుకు, మలుపులు ఉండటంతో వాహనాలు నడపడానికి కష్టమవుతోందని చోదకులు వాపోతున్నారు. గోతుల్లో కంకర వేయిస్తామని, సిమెంటు రహదారి నిర్మాణానికి ఐటీడీఏ అధికారులతో మాట్లాడతానని సర్పంచి సుధాకర్ తెలిపారు. - న్యూస్‌టుడే, మందస

చినుకు పడితే చెరువే

ఇచ్ఛాపురం పురపాలక సంఘం తొమ్మిదో వార్డు గోర్జీవీధి కూడలి దుస్థితి ఇది. చిన్న చినుకు పడినా చెరువును తలపించేలా నీరు నిలిచిపోతోంది. గతంలో కాలువ ఉండేది. ఆక్రమణలకు చిక్కి, ఆనవాలు లేకుండా పోయింది. ఈ వీధిలో 7 ఆసుపత్రులు ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటోంది. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనరు నల్లి రమేష్ తెలిపారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమాచారం లేకుండా మీటర్ల మార్పా?

కనీస సమాచారం ఇవ్వకుండా దుకాణానికి వచ్చి పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడమేంటని బస్టాండ్ ప్రాంత వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాల్లో స్మార్ట్ మీటర్లను అమర్చడానికి బుధవారం కొందరు రావడంతో నిర్వాహకులు వాగ్వాదానికి దిగారు. తమకు అనుమతివ్వడంతో అమరుస్తున్నామని చెప్పి పనులు చేపట్టారు. ఈ విషయమై ఏఈ కేవీ గోవిందరావు స్పందించారు. కేటగిరీ 2, 4 కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అదానీ గ్రూప్ ప్రతినిధులకు ఆ పని అప్పగించారని.. వారే అమరుస్తున్నారని వివరించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

లక్ష్మీనారాయణస్వామిగా జగన్నాథుడు

రథోత్సవాల్లో భాగంగా సోంపేట ఆలయంలో బుధవారం జగన్నాథుడు లక్ష్మీ నారాయణస్వామిగా దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. - న్యూస్‌టుడే, సోంపేట

కూటమి పాలనతో సంతోషం

వృద్ధురాలిని సమస్యలు అడిగి తెలుసుకుంటున్న తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: 'వచ్చే నెల నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉచితం. ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ సొమ్ము రైతుల ఖాతాలకు జమ చేస్తాం. తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఇతర పథకాలు అమలు చేశాం' అని తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు చాలా వరకు అమలు చేశామని.. ఈ నేపథ్యంలో మరో పాతికేళ్ల అధికారంలో ఉంటుందని వ్యాఖ్యానించారు. పలాస మండలం లొత్తూరులో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. కూటమి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ పాల్గొన్నారు.

వెండి ఆభరణాలు స్వాధీనం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఎటువంటి బిల్లులు లేకుండా రూ.3 లక్షల విలువైన సుమారు 10 కిలోల వెండి ఆభరణాలను తరలిస్తున్న వ్యక్తిని బుధవారం విజయనగరం రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోంపేటకు చెందిన ప్రవీణ్ సింగ్ విశాఖపట్నం తరలిస్తుండగా గుర్తించి, స్వాధీనం చేసుకున్నామని ఎస్సై బాలాజీరావు తెలిపారు.

గంజాయితో ఇద్దరి అరెస్టు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస రైలు నిలయం ప్రాంతంలో గంజాయితో ఇద్దరిని అరెస్టు చేసినట్లు కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ బుధవారం తెలిపారు. తమిళనాడుకు చెందిన రామమూర్తి దినేష్ కార్తీక్ ఒడిశాలో కొనుగోలు చేసిన 4 కిలోల గంజాయి రైలులో తరలించడానికి వస్తుండగా అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన రింకును అరెస్టు చేయాల్సి ఉందన్నారు. మరో కేసులో ఒడిశాకు చెందిన చిత్తరంజన్‌దాస్‌ను అదుపులోకి తీసుకుని 2.090 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.

గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు నేడు



పుష్పగిరిపై కొలువైన శిర్డీ సాయిబాబా

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇచ్ఛాపురంలోని సత్యసాయి, శిర్డీ సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. ప్రసిద్ధి చెందిన పుష్పగిరి సాయినాథ మందిరంలో గురువారం ప్రత్యేక క్రతువులు నిర్వహించనున్నట్లు ధర్మకర్త ఉప్పాడ కృష్ణసాయి తెలిపారు. సత్యసాయి సేవా సమితి గురువు పడాల ప్రసాదరావు ఆధ్వర్యంలో సత్సంగం, శాస్త్రీయ నృత్యప్రదర్శన, అన్న ప్రసాద వితరణ, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈదుపురం, బుడ్డెపుపేట, బలరాంపేట, స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని సాయిబాబా మందిరాలు, ఇచ్ఛాపురం, జగన్నాథపురం సత్యసాయి మందిరాల్లో గురుపౌర్ణమి వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు.

ప్రజలే పరిష్కారం చూపారు..

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం పట్టణ పరిధి బెల్లుపడ కాలనీలో రహదారులు, కాలువల వ్యవస్థ సక్రమంగా లేక ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచిపోతోందని 'ఈనాడు'లో ఈ నెల 2న ప్రచురితమైన 'వ్యాధుల కాలం..మురుగే భయం' శీర్షికతో ప్రచురితమైన కథనంపై పురాధికారులు స్పందించారు. కాలువల్లో పూడిక తీయించారు. రహదారి మధ్యలో వర్షపు నీరు నిలిచిపోతుండటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. స్థానికులు ముందుకొచ్చి నిర్మాణ వ్యర్థాలు, చిన్న రాళ్లు వేసి గుంతలు పూడ్చడంతో సమస్యకు తాత్కాలికంగా పరిష్కారం లభించింది. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఫీజు బకాయిలు చెల్లించాల్సిందే

నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: అపరిష్కృతంగా ఉన్న ఫీజు వాపసు పథకం బకాయిలు చెల్లించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పలాసలో తహసీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4,200 కోట్ల మేర బకాయిలుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులకు అడ్డంకిగా మారిన జీవో 77 రద్దు చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో సరైన సౌకర్యాలు లేవని విమర్శించారు. అనంతరం తహసీల్దారు కల్యాణచక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ రవి, సాయి, హరికృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

పల్లిపుట్టుగలో కరపత్రాలు అందుకున్న మహిళలతో ప్రభుత్వ విప్ అశోక్

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. కవిటి మండలం బి.గొనపపుట్టుగ పంచాయతీ పల్లిపుట్టుగలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెదేపా మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, ఏఎంసీ ఛైర్మన్ మణిచంద్రప్రకాశ్ పాల్గొన్నారు. ● సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తోందని మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు అన్నారు. ఇచ్ఛాపురం మండలం పరిధి బొడ్డబడ పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఇచ్ఛాపురం పట్టణం 7, 8 వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు రంగాల శ్రీనివాసరెడ్డి, ఊనా సంతోష్ పత్రి తవిటయ్య, ఎన్.కోటేశ్వరరావు, ఆశి లీలారాణి పాల్గొన్నారు.

కళాకారులకు సత్కారం

కవిటి, న్యూస్‌టుడే: కవిటి ఆటో స్టాండ్ ఆవరణలోని అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏడాది నుంచి భజన చేస్తున్న కళాకారులు బి.దుర్గాపరసాద్, బి.హరి, ఆణింగి బాలరాజు, బీమయ్య, పాపయ్యరెడ్డి, గోవిందరావు, భగీరధి బెహరా, అంగదరావులను ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఘనంగా సత్కరించారు. పాడవ శేఖర్, ఆరంగి మధు, కృష్ణారావు, రాజు, పి.వెంకటరావు, టి.మోహనరావు, రుద్రయ్య, ఎం.సీతారాం, కృష్ణారావు, లోకనాథం, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయండి

ఇచ్ఛాపురంలో ప్రదర్శనగా వెళ్తున్న మహిళలు

పలాసలో కార్మిక సంఘాల ర్యాలీ

ఇచ్ఛాపురం, కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు, మందస, కంచిలి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని.. కార్మికుల డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంలో పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇచ్ఛాపురంలో తహసీల్దారు కార్యాలయం నుంచి బస్టాండు వద్ద ఎర్రన్నాయుడు కూడలికి ప్రదర్శనగా చేరుకున్నారు. కాశీబుగ్గలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మూడు రహదారుల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కంచిలి, వజ్రపుకొత్తూరు, మందసలో కార్మికులు ఆందోళన చేపట్టారు. సీఐటీయూ, ఏఐసీసీటీయూ, ఏఐకేఎంఎస్, ఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేయడం తగదు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: బెంతొరియా సామజికవర్గంపై ఆదివాసీ సంక్షేమ పరిషత్తు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబాయోగి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుమన్ బిసాయి, దుదిష్టి మజ్జి అన్నారు. బెంతొరియాలకు 1973 నుంచి 2003 వరకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖల అధికారులు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారని గుర్తు చేశారు. బెంతొరియా సామాజిక వర్గంపై అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బెంతొరియాలు రమేష్ బిసాయి, ప్రభ బిసాయి పాల్గొన్నారు.

సమస్యల కోట..!

న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పలాస మండలం తర్లాకోట పంచాయతీ పరిధిలో కొత్తవూరు, కైజోల, సిరిపురం, దానగోర, హిమగిరి, బాలాజూరు, గట్టూరు, కొఠారింగ్ తాళభద్ర తదితర గ్రామాలున్నాయి. కైజోల, దానగోర, బాలాజూరు, గట్టూరులో కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై మురుగు నీరు పారుతోంది. కొత్తవూరులో కొత్త వీధికి కాలువలు లేకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. సిరిపురంలో కాలువలున్నా శుభ్రం చేయడం లేదు. ఐదారు నెలలకు ఒకసారి కూడా పూడిక తీయడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. తర్లాకోటలో కొన్ని చోట్ల రోడ్లు వేయాల్సి ఉంది. పలు వీధుల్లో కాలువలు లేవు. సుమారు ఏడు వీధి దీపాలు వెలగడం లేదు.

దానగోర పాఠశాల సమీపంలో రోడ్డుపై మురుగు నీరు

శంకుస్థాపనకే పరిమితం

లొద్దభద్ర కూడలి నుంచి మహాదేవిపురం, పాత్రియా, బాపనూరు, బాలాజూరు, గట్టూరు, మీదుగా కొఠారింగ్ తాళభద్ర వెళ్లాలి. ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఐదేళ్లు గడిచినా పనులు ప్రారంభం కాలేదు. పాత్రియా నుంచి రోడ్డు గుంతలుగా మారింది. ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. కొఠారింగ్ తాళభద్రలో పాఠశాల లేకపోవడంతో చిన్న పిల్లలు సమీప గ్రామాలకు నడిచి వెళ్లి చదువుకుంటున్నారు. గ్రామంలో మొత్తం ఎనిమిది వీధి దీపాలుండగా మూడు వెలగడం లేదు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం..

పంచాయతీ పరిధిలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం. సమస్య ఉన్న చోట వీధి దీపాలు వేయిస్తాం. కొఠారింగ్ తాళభద్ర రోడ్డు విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, తర్లాకోట

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

సమస్యలు విన్నాం.. పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే గోవిందరావుతో 'ఈనాడు' ఫోన్‌ఇన్‌కు వినతుల వెల్లువ

– న్యూస్‌టుడే, పాతపట్నం, హిరమండలం

పాతపట్నం నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోవిందరావుతో మంగళవారం నిర్వహించిన ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఆయా వివరాలను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

?: ఏబీ రోడ్డు నుంచి నేరడి గ్రామం వరకు రహదారి లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- బి.ఆదినారాయణరెడ్డి, నేరడి**

★ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి.

?: మెళియాపుట్టి వేణుగోపాలస్వామి గుడి అభివృద్ధికి నిధులు మంజూరైనా.. పనులు జరగడంలేదు. సమీపంలోని శివాలయం స్థలం ఆక్రమణకు గురైంది. **- రాంబాబు, స్థానికుడు**

★ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్తాం.

?: పాతపట్నం మేజర్ పంచాయతీలోని అచ్యుతాపురం, అంతరాబ గ్రామాలకు రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు స్థానికంగా దుకాణం లేదు. సుదూరం నుంచి సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోంది. **- ఎ.సన్యాసిరావు, అచ్యుతాపురం**

★ ఈ విషయాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులకు తెలియజేస్తాం.

?: మెట్టుపేట పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. **- కె. నారాయణరావు, గ్రామస్థుడు**

★ నూతన భవనం నిర్మాణానికి, అంచనాలు తయారు చేయిస్తాం.

?: గృహ సముదాయాలకు సమీపంలో ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలి. **- ఏపీహెచ్‌బీ కాలనీ ప్రజలు, పాతపట్నం**

★ దుకాణం తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.

?: పాత రేషన్ కార్డులో పొరపాటుతో తొలగింపు సాధ్యం కావడం లేదు. దీంతో కొత్త కార్డు రావడం లేదు. **- సీపాన సూరి, ముంగెన్నపాడు**

★ తహసీల్దార్‌కు విషయం తెలియజేసి పరిష్కరిస్తాం.

?: పెద్దమడి వసతిగృహం భవనం నిర్మాణం పూర్తయింది. దీనికి సంబంధించిన సుమారు రూ.7.5 లక్షల బిల్లులు విడుదల కాలేదు. **- అధపాలక కోదండరావు, జాడుపల్లి**

★ సంబంధిత అధికారులతో మాట్లాడి, వాస్తవ పరిస్థితి తెలుసుకుంటాం.

?: మాకు భూమి లేకపోయినా పది ఎకరాలు ఉన్నట్లు దస్త్రాల్లో చూపిస్తుంది. దీంతో తల్లికి వందనం పథకం అర్హత కోల్పోయాం. **- జాగు జోగారావు, సంతలక్ష్మిపురం**

★ దీనిపై తహసీల్దార్‌తో మాట్లాడాం. సమస్యను పరిష్కరించి, తల్లికి వందనం అందేలా చూస్తాం.

?: టెక్కలి డివిజన్ కేంద్రానికి వెళ్లేందుకు కొత్తూరు నుంచి వసప, మాతల, సీది మీదుగా ఆర్టీసీ సర్వీసు నడపాలి. **- పి.రామరాజు, పాతపట్నం**

★ యంత్రాంగాన్ని ఆదేశించి, చర్యలు చేపడతాం.

?: ఎల్ఎన్‌పేట కూడలిలో కాలువ లేకపోవడంతో మురుగునీరు రహదారిపై నిలిచిపోతోంది. **- చిన్నంనాయుడు, స్థానికుడు**

★ కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని యంత్రాంగానికి సూచిస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం కవిటి అగ్రహారం పంచాయతీ ఉప్పలపుట్టి గ్రామానికి 200 మీటర్ల మేర సీసీ రహదారి వేసి వదిలేశారు. మిగతా 800 మీటర్లు అసంపూర్తిగా వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- నీలయ్య, స్థానికుడు**

● అసంపూర్తి రహదారిని త్వరలో పూర్తిచేసి, ప్రయాణికుల ఇబ్బందులు తీరుస్తాం. **- సంతోష్‌కుమార్, ఏఈ, పీఆర్, నందిగాం** - న్యూస్‌టుడే, నందిగాం

నడవాలన్నా నరకమే..!

కొత్తూరు మండలంలోని కేవీ రోడ్డు నుంచి హంస గ్రామానికి వెళ్లేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం స్పందించింది. కిలోమీటరు రహదారి నిర్మాణానికి రూ.1.4 కోట్లు మంజూరు చేశారు. పంచాయతీరాజ్ విభాగం ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణలో పనులు చేపడుతున్నారు. మరో 100 మీటర్ల మార్గం గురించి పట్టించుకోవడం లేదు. మిగతా నిర్మాణం పూర్తి చేస్తామని పీఆర్ ఏఈ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

హైరిస్కు గర్భిణుల గుర్తింపు

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి ఫరూక్ హుస్సేన్, సాయికుమార్ మాట్లాడుతూ.. పీఎంఎస్ఎంఏ పథకంలో భాగంగా 65 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 18 మంది హైరిస్కు గర్భిణులను గుర్తించామన్నారు.

గళమెత్తిన కార్మిక లోకం

నందిగాం పురవీధుల్లో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ వివిధ వర్గాలకు చెందిన కార్మికులు నినదించారు. టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి నిరసన తెలియజేశారు. – న్యూస్‌టుడే, టెక్కలి, మెళియాపుట్టి, ఎల్ఎన్‌పేట, పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, నందిగాం, కోటబొమ్మాళి, పోలాకి, నరసన్నపేట

పోలాకి ఎంపీడీవో కార్యాలయం వద్ద నినాదాలు చేస్తూ..

మెళియాపుట్టి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

రోడ్డు ప్రమాదంలో కార్యదర్శికి గాయాలు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: చాపర గ్రామ పంచాయతీ కార్యదర్శి సీహెచ్ అప్పారావు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు.. బుధవారం సాయంత్రం మెళియాపుట్టి నుంచి పాతపట్నం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా దేవీధి (ఒడిశా) సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. స్థానికులు వెంటనే ఆయన్ను శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

CHANGE OF NAME

I, LOTHUGADDA CHAMANTHI (New Name), W/o LOTHUGADDA KAMALANABHAM Previously called SHANTHAMA L (Old Name) resident of Makavaram village, Dimili Post, Kothuru Mandal, Srikakulam District, Pin 532457. Now changed my name from SHANTHAMA L (Old Name) to LOTHUGADDA CHAMANTHI, (New Name), Henceforth I will be called as LOTHUGADDA CHAMANTHI (New Name), for all purpose.

హమ్మయ్య ఇబ్బంది తీరింది

స్పందనకు వందనం

నరసన్నపేట ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణ ముఖద్వారం వద్ద ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. ఈనెల 4న 'అడుసు తొక్కి వెళ్లాల్సిందే' శీర్షిక ఈనాడులో ప్రచురితమైన వార్తకు అధికారులు ఎట్టకేలకు స్పందించారు. రూ.2 లక్షల నిధులతో పనులు చేపట్టి నీరు పోయే మార్గం చూపారు. దీంతో దాదాపు 14 కార్యాలయాల సిబ్బందితో పాటు ప్రజల ఇబ్బంది తీరడంతో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

పంచాయతీకి పట్టదు.. ప్రజలకు తప్పదు

టెక్కలి పట్టణంలోని శంబాన వీధిలో రైల్వేస్టేషన్‌కు ఎదురుగా ఉన్న వీధిలో పరిస్థితి ఇది. గుట్టలుగా వ్యర్థాలు పేరుకుపోవడంతో అపరిశుభ్రత తాండవిస్తోంది. దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని పంచాయతీ కార్యదర్శి జి.వెంకటరావు చెప్పారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

సమయానికి రారు.. వచ్చినా ఉండరు

నందిగాంలోని రెండు గ్రామ సచివాలయాలను పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ 20 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు 'న్యూస్‌టుడే' సందర్శనకు వెళ్లగా పంచాయతీ కార్యదర్శి, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు తప్ప మిగతా సిబ్బంది ఎవరూ హాజరు కాలేదు. దీంతో వివిధ పనుల కోసం ప్రజలు వెనక్కి వెళ్లిపోతున్నారు. చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కుమార్‌పట్నాయక్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

పేటలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

నరసన్నపేటలోని శివనగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గ్రామ పంచాయతీ, సుడా నుంచి ఎలాంటి అనుమతులు లేకపోయినా కొందరు నిర్మాణాలు చేపడుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. బుధవారం పంచాయతీ ఈవో దక్షాయణి నిర్మాణాలు పరిశీలించి అనుమతి పత్రాలు లేని వాటిని నిలిపారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట



పదివేల మందికి ఉద్యోగాలు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు జరిగాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేట మండలం దబ్బపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే గోవిందరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. దేశంలో ఉన్న ఐటీ కంపెనీలను ఏపీకి తీసుకొచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు జమ్మి మోహనరావు, పద్మావతి, రావాడ సరోజిని, పోలినాయుడు, వెలమల గోవిందరావు, తేజ, కృష్ణమాచార్యులు, తంగి అప్పన్న పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

దబ్బపాడు పాఠశాలలో విద్యార్థులతో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే గోవిందరావు

మోదీతోనే దేశాభివృద్ధి

హిరమండలం న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని భాజపా మండలాధ్యక్షుడు రెడ్డి డిల్లేశ్వరరావు అన్నారు. మోదీ సుపరిపాలన ప్రారంభించి 11ఏళ్లు పూర్తయిన సందర్భంగా కరపత్రాలు పంచుతున్నట్లు చెప్పారు.

భాజపా రాష్ట్రాధ్యక్షుడిని కలిసిన శరత్

పాతపట్నం, న్యూస్‌టుడే: నూతనంగా ఎన్నికైన భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్‌ను నియోజకవర్గ భాజపా కన్వీనర్ సలాన శరత్ బుధవారం కలిశారు. ఆయనను సత్కరించి, అభినందనలు తెలిపారు. పాతపట్నం నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను వివరించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిశారు.

ఉన్నత లక్ష్యానికి క్రమశిక్షణ అవసరం

కొత్తూరు, న్యూస్‌టుడే: ఉన్నత లక్ష్యానికి క్రమశిక్షణ అవసరమని సీనియర్ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వై.గోపాలనాయుడు, రామరాజు చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పి.రామరాజు అన్నారు. నీట్‌లో మెరుగైన ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులను స్థానిక ఓ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం సన్మానించారు. జ్ఞాపికలను బహూకరించారు.

బాలరాజు లేని లోటు తీరనిది

వజ్రపుకొత్తూరు గ్రామీణం, నందిగాం, న్యూస్‌టుడే: సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతిచెందిన నందిగాం మండలం ప్రజావిశ్వనాథపురానికి చెందిన కొరికాన బాలరాజు లేని లోటు పార్టీకి తీరనిదని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోనారి మోహనరావు చెప్పారు. బుధవారం పీఎంపురంలో మండల పార్టీ కార్యదర్శి పాలిన సాంబమూర్తి అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోమేశ్వరరావు, స్థానికులు వై. సోమేశ్వరరావు, తిరుపతి రావు, జ్యోతిప్రసాద్ పాల్గొన్నారు.

వృత్తికే వన్నె తెచ్చారు

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరేళ్ల పాటు వైద్యాధికారిణిగా విశేష సేవలందించిన గొలివి సుజాత చిత్తశుద్ధితో పనిచేసి వైద్య వృత్తికే వన్నె తెచ్చారని ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తోడేటి శ్రీకాంత్ పేర్కొన్నారు. బదిలీపై వెళ్లిన ఆమె సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సుజాత దంపతులను ఆయనతో పాటు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

శాకంబరిగా అమ్మవారు

సారవకోట, న్యూస్‌టుడే: అవలింగి గ్రామ నీలమణిదేవి అమ్మవారు బుధవారం భక్తులకు శాకంబరిగా దర్శనమిచ్చారు. భక్తులు సమర్పించిన 3 క్వింటాళ్ల కూరగాయలు, పండ్లతో అమ్మవారిని అలంకరించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.



ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం

నరసన్నపేట, జలుమూరు, టెక్కలి పట్టణం, కోటబొమ్మాళి, కొత్తూరు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పేర్కొన్నారు. బుధవారం పలు చోట్ల 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సుబ్రహ్మణ్యపురంలో కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

టెక్కలి మండలం పెద్దరోకళ్లపల్లిలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో..

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి

టెక్కలి, టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఛైర్మన్ వి.సత్యనారాయణ అన్నారు. బుధవారం టెక్కలిలోని ఓ కల్యాణ మండపంలో జరిగిన ప్రాంతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. సీజీఆర్ఎఫ్, ఏపీఈఆర్‌సీ సవరించిన నియమావళి ప్రకారం ఫిర్యాదు అందిన 60 రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు 8,775 సమస్యల్ని పరిష్కరించినట్లు తెలిపారు. 94400 14734కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈఈ జి.శంకరరావు, టెక్కలి, నరసన్నపేట ఏడీఈలు కృష్ణమూర్తి, శ్రీధర్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ సత్యనారాయణ

మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు

హిరమండలం, న్యూస్‌టుడే: పాఠశాలకు 100 మీటర్ల దూరంలో ఖైనీ, గుట్కా వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ సీహెచ్ ప్రసాదరావు అన్నారు. బుధవారం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.కేశవరావు, ఎస్సై ఎండీ యాసిన్‌తో కలిసి ఏబీ రహదారికి పక్కనున్న వ్యాపార దుకాణాల్లో తనిఖీలు చేసి అవగాహన కల్పించారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినా, కొనుగోలు చేసినా తమకు సమాచారం అందజేయాలని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలోని అవలంగి గ్రామంలోని జేబీటీ పాఠశాల విద్యార్థులు మెగా తల్లిదండ్రుల సమావేశం నేపథ్యంలో బుధవారం చేపట్టిన అక్షర రూప ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో ఆంగ్ల అక్షర రూపంలో 'పీటీఎం'లో (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) కూర్చున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవలంగిలో ఆంగ్ల అక్షరాల రూపంలో విద్యార్థుల ప్రదర్శన

పరాయి పంచన విధులు.. పట్టని పాలకులు

పాఠశాల భవనంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

– న్యూస్‌టుడే, నందిగాం

నందిగాం మండల కేంద్రంలో 1985లో మండల పరిషత్తు కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించే వారు. పైకప్పు పెచ్చులు ఊడి పడుతుండటంతో రెండేళ్ల కిందట ఎదురుగా ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల మిగులు భవనాల్లో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పటికే ఆ గదులు శిథిలావస్థకు చేరడంతో మరమ్మతులు చేపట్టి వినియోగిస్తున్నారు. వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు తెలిసేలా కార్యాలయాన్ని పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు బోర్డులు రాయించారు. ఇదంతా బాగానే ఉన్నా మూడు నెలలకోమారు జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అవసరమైన భవనం లేకపోవడంతో సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాల సెలవు దినాల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించే చోట కార్యక్రమం జరుగుతోంది. నూతన కార్యాలయం ఎప్పుడు నిర్మిస్తారని అంతా ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శిథిలమై అధ్వానంగా మారిన నందిగాం మండల పరిషత్తు కార్యాలయం

అవస్థలు పడుతున్నాం

రెండేళ్ల కిందట వైకాపా హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భవన నిర్మాణానికి సంబంధించి రూ.2.3 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. ఆయన మంజూరు చేసినా కలెక్టర్ అనుమతి ఇవ్వకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

- నడుపూరు శ్రీరామ్మూర్తి, ఎంపీపీ, నందిగాం

ప్రతిపాదనలు పంపించాం

ఇరుకు గదుల్లో విధులు నిర్వహిస్తుండటంతో సిబ్బంది పడుతున్నారు. నూతన భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. **- కుమార్ పట్నాయక్, ఎంపీడీవో, నందిగాం**

చురుగ్గా అన్నక్యాంటీన్ పనులు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళిలో గత నెల 28న మంత్రి అచ్చెన్నాయుడు భూమిపూజ చేసిన అన్న క్యాంటీన్ పనులను బుధవారం మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ కామేశ్వరరావు పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణం పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో రణస్థలం, నరసన్నపేట, టెక్కలి, పాతపట్నం, కోటబొమ్మాళిలో అన్న క్యాంటీన్లు మంజూరుకాగా కోటబొమ్మాళిలోనే పనులు జరుగుతున్నట్లు చెప్పారు. రెవెన్యూశాఖ స్థలాలు అప్పగించిన వెంటనే చెరో రూ.61 లక్షలతో భవనాలను సకాలంలో పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. ఈఈ సుగుణాకరరావు, డీఈ సుధాకర్, ఏఈ జగన్నాథం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

నరసన్నపేట, న్యూస్‌టుడే: సత్యవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఐదుగురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు అమ్మినాయుడు, హైమావతి, సునీత, ఆనందరావు, కిరణ్‌లను ప్రధానోపాధ్యాయిని వకుళ రత్నమాల ఆధ్వర్యంలో సన్మానించారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సహోద్యోగులు

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

విషజ్వరాలపై క్షేత్రస్థాయి పరిశీలన

గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు పరిశీలిస్తున్న డీపీవో భారతీసౌజన్య

ఎచ్చెర్ల(కొయిరాళ్లు), గార (తూలుగు), న్యూస్‌టుడే: పరీదుపేటలో నెల రోజులుగా వందల మంది విష జ్వరాల బారిన పడటంతో డీపీవో భారతీసౌజన్య బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ఇక్కడి పారిశుద్ధ్య పరిస్థితులపై డీపీవో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో హరిహరరావు, ఎచ్చెర్ల పీహెచ్‌సీ వైద్యురాలు ఉషశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు. ★ తూలుగులో పారిశుద్ధ్యం పనులను జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా పరిశీలించారు.

పీటీఎం సమావేశం పక్కాగా నిర్వహించాలి

గార, పొందూరు/గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం నిర్వహించే మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) పక్కాగా నిర్వహించాలని జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఈవో తిరుమల చైతన్య అన్నారు. బుధవారం గార జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జేసీ సమావేశం ఏర్పాట్లు పరిశీలించారు. పొందూరు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాట్లను డీఈవో పరిశీలించారు. జోగన్నపేటలో తల్లిదండ్రుల సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.

గార పాఠశాలలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

కార్మికుల చట్టాలకు ద్రోహం

దశాబ్దాలపాటు పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలకు భాజపా ప్రభుత్వం లేబర్ కోడ్‌లతో ద్రోహం చేస్తుందని సీపీఎం, సీఐటీయూ నాయకులు అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజకవర్గాల్లో కార్మికులంతా ర్యాలీలు నిర్వహించి నిరసన తెలిపారు. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తుందని ఇది అన్యాయమన్నారు. మానవహారాలుగా ఏర్పడి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ నిలుపుదల చేసి, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నినాదాలు చేశారు. - న్యూస్‌టుడే, ఎచ్చెర్ల, లావేరు, ఆమదాలవలస పట్టణం, పొందూరు/గ్రామీణం, రణస్థలం, జి.సిగడాం, సరుబుజ్జిలి, బూర్జ

శ్రీకాకుళం: ఆందోళన చేస్తున్న తపాలా ఉద్యోగులు

ఆమదాలవలస గాంధీ జంక్షన్ వద్ద మానవహారం చేస్తున్న కార్మికులు

ఎచ్చెర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ జిల్లా నాయకులు, కార్మిక సంఘాల నేతలు

ఖాళీ స్థలాలు.. మురుగు నిలయాలు..

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో విస్తరిస్తున్న కాలనీల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. చాలా కాలనీల్లో వాడుకనీరు బయటకు పోయేందుకు ప్రధాన కాలువలు లేకపోవడంతో ఈ నీరంతా నివాస సముదాయాల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో చేరి నెలలు తరబడి నిల్వ ఉంటోంది. ఎన్నో ఏళ్లుగా ఎలాంటి సంరక్షణ లేకుండా ఖాళీగా ఉన్న ఈ స్థలాలు పొదలు, పనికిరాని మొక్కలు పేరుకుపోయి విష సర్పాలు, కీటకాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. వర్షాకాలం వస్తే మురుగు నీరుకు వర్షపునీరు తోడై చెరువులను తలపిస్తున్నాయి. తద్వారా ప్రజలు దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నారు.

దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్న కాలనీ వాసులు

శ్రీలక్ష్మీ కాలనీలోని ఖాళీ స్థలంలో నిలిచిన నీరు, చెత్త, పనికిరాని మొక్కలు

ఏ ఏ ప్రాంతాలు.. పీఎన్ కాలనీ, బలగ హడ్కో కాలనీ, పాత, కొత్త హౌసింగ్‌బోర్డు కాలనీ, గూనపాలెం, డీసీసీబీ కాలనీ, పట్నాయకుని కాలనీ, ద్వారకానగర్, గుజరాతీపేట, నాయుడు చెరువుగట్టు, తిలక్‌నగర్, విశాఖ ఏ, బీ కాలనీలు, బ్యాంకర్స్ కాలనీ, వంశధార కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, ఆదిత్యనగర్, తోటపాలెం, వరం కాలనీ, వెంకటేశ్వరనగర్, ద్వారకానగర్, ఇల్లీసుపురం, ఎస్‌బీఐ కాలనీ, ఎల్‌బీఎస్ నగర్ తదితర ప్రాంతాల్లో నగరపాలక సంస్థకు చెందిన రిజర్వు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులకు చెందిన స్థలాలు ఖాళీగా ఉన్నాయి.

ఆదేశాలు బేఖాతరు.. ప్రభుత్వ స్థలాలను శుభ్రం చేయాలని, ప్రైవేటు స్థల యజమానులకు నోటీసులు జారీ చేసి సమస్య పరిష్కరించాలని గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. నేటి వరకు పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోక వారి ఆదేశాలు బేఖాతరయ్యాయి.

చర్యలు చేపడుతున్నాం

నగరంలో ఖాళీ స్థలాల వల్ల ప్రజలకు ఏర్పడుతున్న సమస్యను పరిష్కరించేందుకు దృష్టి సారించాం. రిజర్వు స్థలాలను శుభ్రం చేసి పార్కులు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నాం. మరికొన్ని చోట్ల ప్రహరీ నిర్మిస్తున్నాం. ప్రైవేటు స్థలాల యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం. వాటి అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నాం. – పి.వి.వి.డి.ప్రసాదరావు, నగరపాలక సంస్థ కమిషనర్, శ్రీకాకుళం

తరగతులు తరలిస్తే అంగీకరించం..

పాఠశాల విలీనం ప్రభుత్వ విధానమని, దానిని గౌరవించాలంటూ శ్రీకాకుళం ఇన్‌ఛార్జి ఆర్డీవో పద్మావతి తల్లిదండ్రులను సముదాయించే యత్నం చేయగా తరగతులు తరలిస్తే సహించబోమంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు. కళింగపట్నం-మత్స్యలేశం ప్రాథమికోన్నత పాఠశాలలో 6, 7, 8 తరగతులను వేరే పాఠశాలలో విలీనం చేయడాన్ని విభేదిస్తూ తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇన్‌ఛార్జి ఆర్డీవో తల్లిదండ్రులను మాట్లాడారు. తహసీల్దారు చక్రవర్తి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రఘు, ఎంఈవో రామకృష్ణ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, గార (మత్స్యలేశం)

కమ్మేసిన నిర్లక్ష్యం

లావేరులోని గృహనిర్మాణశాఖ కార్యాలయం ఆవరణ అంతా పనికిరాని మొక్కలు, ముళ్ల పొదలతో అధ్వానంగా ఉంది. చిన్నపాటి అడవిని తలపించి కార్యాలయానికి వెళ్లేందుకు దారి కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. విష కీటకాల బెడద వెంటాడుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గృహనిర్మాణశాఖ ఏఈ రమేష్ వద్ద ప్రస్తావించగా కార్యాలయం ఆవరణలో పేరుకుపోయిన పనికిరాని మొక్కలను తొలగించి శుభ్రం చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, లావేరు

రాకపోకలకు అవస్థలు

ఆమదాలవలస మండలం చీమలవలస-కొత్తవలస మధ్య చీమలవలస మలుపు వద్ద రహదారి అధ్వానంగా ఉంది. దీంతో వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. రహదారి నిర్మాణం కాకపోయినా మరమ్మతులైనా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గొయ్యిని పూడ్చేందుకు చర్యలు చేపడతామని ఆర్ అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

కాలువ అధ్వానం

పొందూరు మండలం కొంచాడ గ్రామ పంచాయతీ పరిధిలోని లుట్టపేట గ్రామంలో మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త వేసేయడంతో మురుగు నిలిచిపోయింది. దుర్వాసన, దోమల బెడద తప్పడం లేదని స్థానికులు తెలిపారు. కాలువ శుభ్రం చేయిస్తామని ఎంపీడీవో మన్మథరావు తెలిపారు.

–న్యూస్‌టుడే, పొందూరు, పొందూరు గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

సమస్య: పురపాలక సంఘంలో సగానికి పైగా వార్డుల్లో నేటికి తాగునీరు అందటం లేదు. **- కిరణ్, స్థానికులు**
సమాధానం: అన్ని వార్డులకు తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. **- జాన్సన్, ఇన్‌ఛార్జి, పుర కమిషనర్, ఆమదాలవలస**

సమస్య: వెంగళరావుకాలనీలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగడం లేదు. **– రాజా, స్థానికులు**
సమాధానం: రోజూ పారిశుద్ధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. **- జాన్సన్, ఇన్‌ఛార్జి, పుర కమిషనర్, ఆమదాలవలస**

సమస్య: ఆమదాలవలస పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. **– లక్ష్మి, స్థానికులు**
సమాధానం: సమస్య లేకుండా చూస్తాం. **- బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస**

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

బూర్జ, ఎచ్చెర్ల, రణస్థలం, జి.సిగడాం, న్యూస్‌టుడే: రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధే కూటమి ధ్యేయమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలం కొల్లివలస, ఎచ్చెర్ల మండలం చిలకపాలెం, రణస్థలం మండలం జేఆర్‌పురం, జి.సిగడాంలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. నాయకులు ఇంటింటికి వెళ్లి పథకాలు వివరించారు.

చిలకపాలెంలో కరపత్రం అందిస్తున్న ఎంపీ కలిశెట్టి

విద్యారంగ అభివృద్ధికి కృషి

బూర్జ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నారని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కొల్లివలస కేజీబీవీలో రూ.255.50లక్షల సమగ్ర శిక్షా నిధులతో చేపడుతున్న అదనపు భవన నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే ఏకైక మార్గం చదువేనన్నారు. ఎస్‌వో గాయత్రి, మాజీ ఎమ్మెల్సీ విశ్వప్రసాదరావు, మార్క్‌ఫెడ్ డైరెక్టరు రామకృష్ణ, సమగ్ర శిక్షా ఏపీసీ ఎస్.శశిభూషణరావు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్

మంత్రి నారాయణను కలిసిన ఎమ్మెల్యే

రణస్థలం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరావు బుధవారం అమరావతి సచివాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిశారు. కుశాలపురం, తోటపాలెం పంచాయతీలను శ్రీకాకుళం నగరపాలిక నుంచి వేరు చేయాలని, నియోజకవర్గంలో ఎన్నికలు జరగని పంచాయతీల సమస్యలను వేగంగా పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. అనంతరం రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను విజయవాడలో కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. ★ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు భానోజీనాయుడు విజయవాడలో కలిశారు. సర్పంచుల సమస్యలను ఆయనకు వివరించారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

శ్రీకాకుళం గ్రామీణం, పొందూరు, సరుబుజ్జిలి: శ్రీకాకుళం మండలంలోని పలు ప్రాంతాల్లో గురువారం, శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఈఈ పైడి యోగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఆమదాలవలస, భైరి ఉపకేంద్రాల పరిధిలో మరమ్మతుల కారణంగా శిలగాం సింగువలస, భైరివానిపేట, నక్కపేట, ఎఫ్‌సీఐ, సిమ్మపేట, బట్నపేట, కంచుభూమయ్యపేట, కిష్టయ్యపేట, బగ్గువానిపేట, మామిడివలస, అంపోలు రోడ్డు, ఆడవరం గ్రామాలకు సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు. ★ పొందూరు సబ్‌స్టేషన్ టౌన్ ఫీడర్ పరిధిలో పొందూరు, జోగన్నపేట తదితర గ్రామాలు, తాడివలస సబ్‌స్టేషన్ పరిధిలోని తాడివలస, లచ్చయ్యపేట, లొద్దలపేట తదితర గ్రామాలు, సరుబుజ్జిలి మండలంలోని రొట్టవలస ఫీడర్ల పరిధిలోని రొట్టవలస, కొండవలస, పెద్దపాలెం తదితర గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని గాయత్రి కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ సూచించారు. మునసబుపేటలోని కళాశాలలో హ్యాకథాన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు

పాతబస్టాండ్: జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు బుధవారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు కళాశాలలో పతాకావిష్కరణ, సదస్సులు జరిగాయి. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గోపీ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

పాతబస్టాండ్: క్రీడాకారులు ఈనెల 12, 13 తేదీల్లో జరగనున్న జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏపీబీఏ రాష్ట్ర సభ్యుడు అశోక్‌కుమార్ తెలిపారు. శాంతినగర్ ఇండోర్ మైదానంలో బుధవారం ఏపీబీఏ వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 11లోగా నమోదు చేసుకోవాలని సూచించారు.

చంద్రశేఖర్ కుటుంబానికి ఆర్థిక సాయం

సరుబుజ్జిలి: అనారోగ్యంతో మృతి చెందిన నక్కలపేటకు చెందిన తమ్మినేని చంద్రశేఖర్ కుటుంబానికి 1993-94లో కొత్తకోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆయనతో పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం రూ.24 వేలు నగదును మృతుడు భార్యకు అందజేశారు.

హరికథ ఉత్సవాలకు ఆదరణ

శ్రీకాకుళం సాంస్కృతికం: బాపూజీ కళామందిరంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న హరికథా ఉత్సవాల్లో బుధవారం కర్నూలుకు చెందిన టి.సాయిరాం భాగవతార్ హరికథా గానం నిర్వహించారు. సుమిత్ర కళాసమితి అధ్యక్షుడు ఇప్పిలి శంకరశర్మ, ఉపాధ్యక్షుడు ఫల్గుణరావు జ్యోతి వెలిగించారు. అనంతరం టి.సాయిరాం భాగవతార్‌ను సత్కరించారు.

17 బీసీ సంఘాల సమావేశం...

శ్రీకాకుళం సాంస్కృతికం: విజయవాడలో జరగనున్న జాతీయ బీసీ సంఘాల సమావేశం గోడపత్రికను బీసీ సంఘ నాయకులు బుధవారం స్థానిక యాదవ సామాజిక భవనంలో ఆవిష్కరించారు. ఈనెల 17న నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని కృష్ణారావు కోరారు.

విధుల్లో అంకితభావంతో గుర్తింపు

పాతబస్టాండ్: ఉపాధ్యాయ విధుల్లో అంకితభావంతో పనిచేసినప్పుడు గుర్తింపు అందుకుంటారని వక్తలు అన్నారు. బుధవారం పాత్రునివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లనున్న ఉపాధ్యాయులు ప్రసాద్, వసంతరావు, సతీష్‌రాయుడు, షాజదిబాను, గొటివాడ సుభద్రాదేవిలను గ్రామస్థులు సత్కరించారు.

నేత్రదానం

శ్రీకాకుళం నగరం: తోటపాలేనికి చెందిన **బీవీఎన్ ఆదిత్యన్**(84) మృతి చెందగా ఆయన నేత్రాలను కుటుంబీకులు దానం చేయాలని నిర్ణయించుకున్నారని రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు పి.జగన్మోహనరావు తెలిపారు. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు నేత్రాలు సేకరించి విశాఖ ఎల్.వి.ప్రసాద్ నేత్ర బ్యాంకుకు పంపించారన్నారు.

కుక్కల దాడిలో మేకపిల్లలు బలి

బూర్జ: కొత్తలక్కుపురానికి చెందిన కాపరి కోరాడ సింహాచలానికి చెందిన నాలుగు మేకపిల్లలు బుధవారం మధ్యాహ్నం వీధికుక్కల దాడిలో మృతి చెందాయి. సుమారు రూ.20వేలు వరకు నష్టం ఉంటుందని కాపరి పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు

రణస్థలం: వరిశాం సమీపంలో నీలగిరి తోటలో జూదమాడుతున్న 16 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6890 నగదు, 8 చరవాణులు, 9 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

పిల్లల కదలికలు గమనించాలి

రణస్థలం, పొందూరు/గ్రామీణం, పాతబస్టాండ్, న్యూస్‌టుడే: సమాజంలో జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జేఆర్‌పురం సీఐ అవతారం అన్నారు. బుధవారం వేల్పురాయిలో నారీశక్తి అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలను గమనించాలన్నారు. ● లోలుగు కేజీబీవీలో పొందూరు ఎస్సై సత్యనారాయణ విద్యార్థినులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ● శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కేజీబీవీలో షార్ట్‌సర్క్యూట్.. గార, న్యూస్‌టుడే: శాలిహుండం కేజీబీవీలో బుధవారం షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారి పొగలు వచ్చాయి. దీంతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఊపిరాడక భయంతో పరుగులు తీశారు. ప్రత్యేక అధికారి లలిత కుమారి, స్థానిక ఏఎన్ఎం సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రధాన నియంత్రికను నిలువరించడంతో ప్రమాదం తప్పింది. సమాచారం తెలుసుకొని వచ్చిన విద్యుత్తుశాఖ అధికారులకు పరిశీలించి వినియోగానికి తగ్గట్లు తీగలు అమరిక లేకపోవడంతోనే ప్రమాదం చోటు చేసుకొందని నిర్ధారించారు. సర్పంచి ఆదినారాయణ పరిశీలించి తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా క్రమబద్ధీకరించే విధంగా చర్యలు చేపట్టారు.

దాతలు ఇచ్చిన స్థలం ఆక్రమణకు యత్నం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: దాతలు తమకు విరాళంగా ఇచ్చిన స్థలాన్ని కొందరు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని శ్రీగీతా ప్రచారక సమాజం ప్రతినిధులు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు ఫిర్యాదు చేశారు. స్థలంలో వ్యర్థాలు వేయడంతో పాటు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని వివరించారు. స్వర్గీయ అంధవరపు తవుడు, ఆయన కుటుంబ సభ్యులు తమ ఆస్తిలో భాగమైన టైన్ సర్వే నంబరు-37లోని ఆర్ఎస్ నం: 182-120లోని మూడున్నర సెంట్ల స్థలాన్ని 2017లో తమ సొసైటీకి రిజిస్టర్ చేయించారన్నారు. ఆ స్థలంలో నిర్మాణాలు చేపడదామనుకుంటే అడ్డుకుంటున్నారని, పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం పెద్దపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గార మండలం మొగదాలపాడు పంచాయతీకి చెందిన పేర్ల రాము, జి.రామస్వామి బుధవారం నరసన్నపేట నుంచి వస్తున్నారు. పెద్దపాడు వద్దకు రాగానే కారును తప్పించే క్రమంలో ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఘటనలో రాము తీవ్రంగా గాయపడగా.. రామస్వామికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు వెంటనే శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. రిమ్స్ అవుట్ పోస్టు సిబ్బంది సమాచారం మేరకు శ్రీకాకుళం గ్రామీణ పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

వైకాపాకు త్వరలోనే పూర్వవైభవం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపాకు త్వరలో పూర్వవైభవం రానుందని ఆ పార్టీ జిల్లా పార్లమెంటరీ పరిశీలకుడు కుంభా రవిబాబు అన్నారు. బుధవారం కొర్లకోటలో ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని ఎద్దేవా చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అందించడంతో కూటమి విఫలమైందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు గోవిందరావు, ఎంపీపీ ప్రతినిధి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్



(c) eenadu

శ్రీవారిని దర్శించుకున్న మద్రాస్ హైకోర్టు సీజే

శ్రీవారి ఆలయం ఎదుట కుటుంబ సభ్యులతో సీజే కె.ఆర్.శ్రీరామ్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ కె.ఆర్.శ్రీరామ్ బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న సీజేకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూల మూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

నటి అరుణ ఇంట్లో ఈడీ సోదాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అలనాటి నటి అరుణ ఇంట్లో బుధవారం ఉదయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు సోదాలు నిర్వహించారు. అరుణ ప్రముఖ వ్యాపారవేత్త మోహన్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. చెన్నై నీలాంగరై కపాలీశ్వరర్‌నగర్‌లో ఉంటున్నారు. అరుణ భర్త ఆర్కిటెక్ట్‌కు సంబంధించిన కంపెనీ నిర్వహిస్తున్నారు. రెండు కార్లలో వచ్చిన నలుగురు ఈడీ అధికారులు వారి నివాసంలో తనిఖీలు చేపట్టారు. మోహన్‌గుప్తా అమెరికాకు చెందిన లైఫ్ ఫిట్‌నెస్ అనే కంపెనీ నుంచి భారత్‌లో డీలర్‌షిప్ ద్వారా ఫిట్‌నెస్ పరికరాలను దిగుమతి చేసుకొని అనేక రాష్ట్రాలకు విక్రయిస్తున్నారు. ఇందుకు సంబంధించిన డబ్బు లావాదేవీల్లో చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈడీ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. సోదాలకు సంబంధించి అరుణ, ఆమె భర్త తరఫున ఎలాంటి సమాచారం రాలేదు. తనిఖీలు పూర్తయిన తర్వాతే అధికారులు వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

డీఎంకే పాలనలో ప్రజలకు భద్రతేదీ?: నయినార్ నాగేంద్రన్

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే పాలనలో ఎవరికీ భద్రత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం వద్ద 17 ఏళ్ల బాలికపై హత్యాచారం, వల్లియూరు వద్ద ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని నగల కోసం హత్య చేసిన ఘటనలు దిగ్భ్రాంతి కలిగించాయన్నారు. డీఎంకే పాలనలో ప్రజలు తమను తాము కాపాడుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.

కరెంటు ఉత్పత్తిలో కర్బన ఉద్గారాలు

- రికార్డుస్థాయిలో పెరిగిన కాలుష్యం
- ప్రక్షాళన దిశగా పయనించని టాన్‌జెడ్కో
- తాజా పరిశోధనలో వెల్లడి

తీవ్ర కాలుష్యంతో వాతావరణ మార్పులు సంభవిస్తున్న తరుణంలో పర్యావరణహిత విద్యుత్తు కొనుగోళ్ల దిశగా టాన్‌జెడ్కో అడుగులు వేయకపోవడం బాధాకరం. దేశంలోనే అధికస్థాయిలో ఉద్గారాల్ని వెదజల్లేందుకు ఇది కారణమవుతోంది. పర్యావరణముప్పు వైపు వెళ్లొద్దని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు(ఎస్‌డీజీ) చెబుతున్నా తీరు మారకపోవడం గమనార్హం.

ఈనాడు-చెన్నై

తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (టాన్‌జెడ్కో) రికార్డు స్థాయిలో కర్బన ఉద్గారాలు వెదజల్లే ప్రణాళికలతో ముందుకెళ్తోంది. సమాజానికి ఈ నిర్ణయాలు ముప్పుగా మారుతున్నాయి. ఆలోచింపజేసే ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చారు.. ఆరోవిల్లే కన్సల్టెన్సీకి చెందిన గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాల విశ్లేషణ నిపుణురాలు జి.ఆకాంక్ష. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ(సీఈఏ) నుంచి గత 7 ఏళ్ల గణాంకాలు తీసుకుని ఆమె లోతైన పరిశోధన చేశారు

జాతీయ సగటు కన్నా ఎక్కువ

ఆకాంక్ష పరిశోధన ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో టాన్‌జెడ్కో చర్యలతో ఏకంగా 83.05 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలు వెలువడ్డాయి. 2020-21తో పోల్చితే ఈ కాలుష్యం 47 శాతం పెరిగినట్లు ఆధారాలున్నాయి. అప్పట్లో కొవిడ్ ప్రభావంతో విద్యుదుత్పత్తి తగ్గడంతో ఈ తేడా ఉందని ఆమె వివరించారు. ఆ తర్వాత పర్యావరణానికి ముప్పుగా ఉన్న శిలాజ ఇంధనాల సేకరణ 28 శాతానికి పెంచుకున్న టాన్‌జెడ్కో.. గత ఏడేళ్లలో వాటి వాటాను 150 శాతానికి మించి పెంచుకోవడమే ఆందోళనకరమన్నారు. 2023-24లో మెగావాట్ అవర్‌కు 0.75టన్నుల కర్బన ఉద్గారాలు వెలువడ్డాయి. జాతీయ సగటు 0.73 మాత్రమే ఉండగా, దాన్ని మించిపోవడం గమనార్హం. శిలాజ ఇంధనాల్లో బొగ్గు, లిగ్నైట్, గ్యాస్ తదితర పదార్థాలున్నాయి.

శిలాజ ఇంధనాలు వదిలిన ఉద్గారాలు (మిలియన్ టన్నుల్లో)	
2017-18	54.48
2018-19	72.48
2019-20	64.02
2020-21	56.40
2021-22	69.86
2022-23	71.81
2023-24	83.06

2023-24లో వెలువడిన కర్బన ఉద్గారాలు (మిలియన్ టన్నుల్లో)	
బొగ్గు	46.46
లిగ్నైట్	12.99
గ్యాస్	00.84
ఇతర	22.76

మేలు మరిచారు

2023-24లో విద్యుత్తు కొనుగోళ్లలో శిలాజ ఇంధనాల వాటా 52 శాతం. పర్యావరణానికి మేలుచేసే పునరుత్పాదకశక్తి వాటా కేవలం 12 శాతానికి పడిపోయిందని పరిశోధనలో తేలింది. 2017-18కి పునరుత్పాదకశక్తి 29 శాతం పురోగతిలో ఉండగా.. గత 3 ఏళ్లలో స్థిరంగా ఉండటం ఆశ్చర్యమని ఆకాంక్ష తెలిపారు. అణువిద్యుత్తు శక్తి వాటా 10శాతమే ఉందన్నారు. పర్యావరణముప్పుగా మారుతున్న కర్బన ఉద్గారాలు పెరగడానికి బొగ్గు, లిగ్నైట్ లాంటివాటితో తయారయ్యే విద్యుత్తును ప్రోత్సహించడమే కారణమని చెప్పారు.

ప్రణాళికల్లో లోపాలున్నాయి

గ్యాస్ ఆధారిత థర్మల్ ప్లాంట్ల ప్రక్షాళన దిశగా టాన్‌జెడ్కో అడుగులు వేయాలి. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా వాతావరణ మార్పులకు గురిచేసే వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. భవిష్యత్తులో ఈ తప్పిదాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణహిత నిర్ణయాలు అవసరం.

- సౌర, గాలి, హైడ్రో ఆధారిత విద్యుత్తు తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవాలి. 2023-24లో ఈ తరహా విద్యుత్తును 27 శాతం సేకరించాల్సి ఉండగా కేవలం 12 శాతమే తీసుకోవడం లోపమే.
- లిగ్నైట్ ఆధారిత విద్యుత్తు భారీగా తగ్గించాలి. టాన్‌జెడ్కో దీని వినియోగాన్ని అనూహ్యంగా పెంచుతోంది. 2017-18 నుంచి 2022-23 మధ్య దీని ఉద్గారాలు 6.50 మిలియన్ టన్నుల నుంచి 12.86మి.ట.కు పెరిగాయి.
- విద్యుత్తు తయారీతో వెలువడుతున్న కాలుష్యాన్ని సైతం టాన్‌జెడ్కో అంచనా వేసి పర్యావరణహితం వైపే పెట్టుబడులు పెట్టాలి.

- జి.ఆకాంక్ష, గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాల విశ్లేషణ నిపుణురాలు

కోవై పర్యటన మరపురానిది: ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో రెండు రోజుల పర్యటన మరపురానిదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో. 'మక్కలై కాప్పోం- తమిళగత్తై మీట్పోం' పేరుతో చేపట్టిన పర్యటనలో అక్కడి ప్రజల అపారమైన ప్రేమ, మద్దతు తనను వారిలో ఒకడిగా మార్చిందన్నారు. వారి బాధలు మాటల్లో చెప్పలేనివని తెలిపారు. స్టాలిన్ మోడల్ డీఎంకే ప్రభుత్వ అసమర్థ పాలనతో ప్రజలు తాను అనుకున్నదాని కంటే ఎక్కువ కష్టాలు అనుభవిస్తున్నారని తెలిసిందని పేర్కొన్నారు. జనం అధికార పార్టీపై ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఇందుకు చరమగీతం పాడాలంటే అన్నాడీఎంకే అధికారంలోకి రావాలని ప్రజలు కోరారని తెలిపారు. స్వర్ణయుగాన్ని పునరుద్ధరిస్తానని వారికి హామీ ఇచ్చానని తెలిపారు.

- తిరుత్తణి నియోజకవర్గ ప్రజల కనీస అవసరాలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ 14న అన్నాడీఎంకే తిరువళ్లూరు పశ్చిమ జిల్లా ఎంజీఆర్ మండ్రం తరఫున ఆందోళన చేపట్టనున్నట్లు ఆయన విడుదల చేసిన మరో ప్రకటనలో తెలిపారు.

భాజపాతో ముప్పు ఈపీఎస్‌కు తెలియడం లేదు: తిరుమా

సైదాపేట, న్యూస్‌టుడే: భాజపాతో అన్నాడీఎంకేకు ఉన్న ముప్పును ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి గ్రహించడంలేదని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... అన్నాడీఎంకే కూటమి నుంచి బయటకు వచ్చినప్పుడు తనను దివంగత ముఖ్యమంత్రి జయలలిత దీవించారని గుర్తు చేశారు. జయలలిత తనను తమ్ముడూ అని పిలిచేవారన్నారు. భాజపా కాలుమోపిన ప్రాంతాల్లో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. అన్నాడీఎంకే ప్రతిష్ఠను కోల్పోకూడదనే స్నేహపూర్వకంగా చెబుతున్నానన్నారు. అన్నాడీఎంకేను సహచర పార్టీగా భావిస్తున్నందునే కూటమిపై విమర్శలు చేస్తున్నామని తెలిపారు. డీఎంకేకు వ్యతిరేకంగా ఏకమయ్యేవారు కూటమి పాలన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

లాకప్‌డెత్‌కు నిరసనగా టీవీకే ఆందోళన 13న

చెన్నై, న్యూస్‌టుడే: శివగంగై జిల్లాలో ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్ లాకప్‌డెత్‌కు నిరసనగా ఎగ్మూర్‌లో 13న టీవీకే ఆందోళన చేపట్టనుంది. ఈనెల 6న జరగాల్సిన ఆందోళనకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో టీవీకే న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు శివానంద రోడ్డులో ఆందోళనకు పోలీసులు అనుమతిచ్చారు. 13న ఆందోళన జరగనున్నట్లు టీవీకే ప్రకటించింది. ఇందులో పార్టీ అధ్యక్షుడు విజయ్ పాల్గొననున్నారు.

ప్రభుత్వాల మధ్య తేడా తెలియదా?: కనిమొళి

తూత్తుకుడిలో మాట్లాడుతున్న ఎంపీ కనిమొళి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ఎలాంటి అనుభవం లేకుండానే కొందరు రాజకీయాల్లోకి వస్తున్నారని డీఎంకే ఎంపీ కనిమొళి పేర్కొన్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియవని, వారు అకస్మాత్తుగా ఎక్కడి నుంచో వస్తారు, కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య తేడాలు తెలుసుకోకుండా ప్రశ్నలు వేస్తారని పరోక్షంగా నటుడు విజయ్‌ను ఉద్దేశించి అన్నారు. తూత్తుకుడి జిల్లా ఎట్టయపురంలో బుధవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. స్టాలిన్‌కు రాజకీయాల్లో దీర్ఘకాల అనుభవం ఉందని ప్రజలకు అలాంటి సీఎం అవసరమన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భాజపాతో ఎన్నటికీ పొత్తు ఉండదని చెప్పి ఇప్పుడు వారితోనే జట్టు కుదుర్చుకున్న అన్నాడీఎంకే పెద్ద ద్రోహిగా మారిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుపై అనేక రకాలుగా దాడులు జరుపుతోందన్నారు. వాటిని సమర్థమంతంగా ఎదుర్కొంటూనే ఉన్నామని తెలిపారు.

చదువే శాశ్వత ఆస్తి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: గాడ్సే గుంపు వెనుక విద్యార్థులు వెళ్లకూడదని ముఖ్యమంత్రి స్టాలిన్ హితవుపలికారు. అనుసరించేందుకు గాంధీ, అంబేడ్కర్, పెరియార్ తదితర చాలా మార్గాలున్నాయన్నారు. తిరుచ్చి జమాల్ ముహమ్మద్ కళాశాలలో వజ్రోత్సవం సందర్భంగా గ్లోబల్ జమాలియన్ బ్లాక్ పేరిట కొత్త భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ.. యువ విద్యార్థులను కలవడం తనకు కొత్తశక్తి ఇస్తుందన్నారు. కళాశాల స్నేహం వృద్ధాప్యం వరకు బలంగా ఉండాలని సూచించారు. కళాశాల హాజీ జమాల్ ముహమ్మద్ సాహిబ్, మిస్టర్ ఖాజా మియాన్ రావత్ మధ్య స్నేహం కారణంగా ఈ విద్యాలయం స్థాపితమైందని గుర్తు చేశారు. వారిద్దరూ గాంధీ మార్గాన్ని అనుసరించారని చెప్పారు.

ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి ▸ విద్యార్థులతో కరచాలనం చేస్తున్న సీఎం స్టాలిన్

విద్యార్థులకు చదువు చాలా ముఖ్యమని, అదే శాశ్వత ఆస్తి అన్నారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థుల జాబితాల్లో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, న్యాయమూర్తులు కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి విద్యార్థుల నుంచి కూడా కొందరు ఆ జాబితాలోకి రావచ్చన్నారు. విద్యార్థులకు కచ్చితంగా రాజకీయ అవగాహన ఉండాలని తెలిపారు. వారితోపాటు మంత్రులు కేఎన్ నెహ్రూ, అన్బిల్ మహేష్, కోవి చెళియన్, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాదికి నమ్మకం మరింత పెరుగుతుంది..

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే నిర్వాహకులతో వన్ టు వన్ నిర్వహించడం 2026 ఎన్నికలకు నమ్మకాన్ని పలురెట్లు పెంచుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... పార్టీ రక్తనాళాలైన నిర్వాహకులతో 'ఫ్రాంక్ అండ్ ఓపెన్ హార్టెడ్' సంభాషణలను 'ఉడన్‌పిరప్పే వా' సాధ్యం చేసిందన్నారు. వారితో సంభాషణలతో 'తోబుట్టువులు' మాదిరిగానే తనకూ నూతనోత్సాహం పుడుతోందని, కదనరంగం 2026కు నమ్మకాన్ని పలురెట్లు పెంచుతుందని వెల్లడించారు.

కొత్త రేషన్‌కార్డుల పంపిణీలో జాప్యం

పెండింగ్‌లో 1.10 లక్షల దరఖాస్తులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: త్వరగా రేషన్ కార్డులు అందించాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రత్యేక వంటగదితో కూడిన కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తున్నారు. నెలకు సరాసరి 40 వేల కుటుంబాలకు కార్డులు పంపిణీ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. నెలకు రూ.1,000 అందించే 'మగలిర్ ఉరిమై తొగై' 2023లో అమలులోకి వచ్చింది. వివాహం జరిగిన తర్వాత ఉమ్మడి కుటుంబంలో ఉన్నవారు కూడా రూ.1,000 కోసం కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు సమర్పించారు. అనంతరం కార్డుల పంపిణీ నిలిపేశారు. గతేడాది ఆఖరు నుంచి మళ్లీ ఇస్తున్నారు. పలుసార్లు పరిశీలించిన తర్వాతే మంజూరు చేస్తున్నారు. 1.10 లక్షల మంది దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి.

▸ జెండాలతో వస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు ▸ అరెస్టు చేస్తున్న పోలీసులు

చెన్నైలో కార్మిక సంఘాల ఆందోళన

సైదాపేట, న్యూస్‌టుడే: కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త బంద్‌లో భాగంగా చెన్నై సెంట్రల్, ఎగ్మూర్, పెరంబూరు తదితర పలు ప్రాంతాల్లో ఎస్‌ఆర్‌ఎంయూ, డీఆర్‌ఈయూ, ఎస్‌ఆర్‌ఈఎస్ తదితర రైల్వే, ఇతర కార్మిక సంఘాలు బుధవారం ఆందోళన చేశాయి. ప్రైవేటీకరణ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్రప్రభుత్వ విధానాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. 13 కార్మిక సంఘాలకు చెందిన 1000 మందిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై సెంట్రల్‌లో జరిగిన ఆందోళనలో డీఆర్‌ఈయూ ప్రధాన కార్యదర్శి హరిలాల్ ప్రసంగించారు. ఎస్‌ఆర్‌ఈఎస్ కార్మిక సంఘం తరఫున చెన్నై పెరంబూరు లోకో రైల్వే డిపోలో ఆందోళన జరిగింది. ఆ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఆందోళన కారణంగా చెన్నై అన్నాసాలైలో వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ప్రజలు అవస్థలు ఎదుర్కొన్నారు. ఆదాయపన్ను శాఖ సిబ్బంది కూడా బంద్‌లో పాల్గొనడంతో ఆ కార్యాలయం బోసిపోయి కనిపించింది.

ఉద్యోగుల్లేక ఖాళీగా కనిపిస్తున్న ఆదాయపన్నుశాఖ కార్యాలయం

అభివృద్ధి పనులపై డిప్యూటీ మేయర్ సమీక్ష

సమావేశంలో డిప్యూటీ మేయర్, అధికారులు

చెన్నై, న్యూస్‌టుడే: త్యాగరాయర్‌నగర్ శాసనసభ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై మహానగర చెన్నై కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. కోడంబాక్కంలోని జోన్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో త్యాగరాయర్ శాసనసభ నియోజకవర్గం ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పథకాలపై అధికారులతో డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతి గురించి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కరుణానిధి, డిప్యూటీ కమిషనర్లు శివకృష్ణమూర్తి, హెచ్.ఆర్.కౌశిక్, జోన్ కమిటీ ఛైర్మన్ ఎం.కృష్ణమూర్తి, స్థాయి సంఘం సభ్యుడు రాజా అన్బళగన్, జీసీసీ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

గుండెలను హడలెత్తించింది

కడలూర్ దుర్ఘటనపై కమల్‌హాసన్

చెన్నై, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లాలో పాఠశాల వ్యాన్‌ను రైలు ఢీకొట్టిన ఘటన గుండెలను హడలెత్తించిందని నటుడు, ఎంఎన్‌ఎం అధ్యక్షుడు కమల్‌హాసన్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. రైలు పట్టాలపై అభం శుభం తెలియని పసిపిల్లలు రైలు ఢీకొని మరణించడాన్ని మనసు అంగీకరించడం లేదన్నారు. నిర్లక్ష్యం ఎవరిదైనా అది క్షమించరానిదన్నారు. ఇకనైనా ఇలాంటి నిర్లక్ష్య ప్రమాదాలు జరగకుండా అడ్డుకునేందుకు ప్రభుత్వం, రైల్వేశాఖ తగిన చర్యలను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రాణప్రదమైన పిల్లలను కోల్పోయి బాధపడుతున్న తల్లిదండ్రులు, వారి బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జయాపజయాలు ప్రజలే నిర్ణయిస్తారు

ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల్లో 210 స్థానాల్లో గెలుస్తామని ఎడప్పాడి పళనిసామి చెప్పడాన్ని ప్రజలే నిర్ణయిస్తారని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. కరూర్ రోడ్డులోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో బుధవారం పార్టీ జిల్లా యువజన నిర్వాహకులు, నగర, ప్రాంతీయ యూనియన్ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్యే వి.సెంథిల్ బాలాజి తదితరులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉదయనిధి స్టాలిన్ పలు సూచనలిచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరు ఎన్ని నియోజకవర్గాల్లో విజయం సాధిస్తారనేది ప్రజల చేతుల్లో ఉందన్నారు. నాయకులు ఎవరిపని వారు చేసుకుపోతున్నారని తెలిపారు.

వైరముత్తు పుస్తకాన్ని ఆవిష్కరించనున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రముఖ సినీ గేయ రచయిత వైరముత్తు రాసిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ 13న ఆవిష్కరించనున్నారు. తిరుకురళ్‌కు 'వళ్లువర్ మఱై - వైరముత్తు ఉరై' పేరిట వ్యాఖ్యానాన్ని వైరముత్తు రాశారు. ఆవిష్కరణ ఆదివారం సాయంత్రం 6 గంటలకు చెన్నై కామరాజర్ ఆడిటోరియంలో జరగనుంది. కార్యక్రమానికి ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షత వహించి పుస్తకాన్ని ఆవిష్కరించనుండగా తొలిప్రతిని కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ పి.చిదంబరం స్వీకరించనున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఇరైయన్బు, తమిళ ఆచార్యులు పర్వీన్ సుల్తానా తదితరులు ప్రసంగించనున్నారు. ఇప్పటివరకు పలువురు తిరుకురళ్‌కు వ్యాఖ్యానాలు రాయగా వాటన్నింటికీ ఈ పుస్తకం భిన్నమైందని వైరముత్తు వెల్లడించారు. విజ్ఞానం కోసం రాసిన తిరుకురళ్‌కు వైజ్ఞానికంగానే వ్యాఖ్యానం రాసినట్లు తెలిపారు. నేటి డిజిటల్ తరానికి తగినదని, పండితులకు, పామరులకు అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. తేలికపాటి పదాలతో కవితాత్మకంగా, వ్యవహారిక తమిళంలో రాసినట్లు వెల్లడించారు. 12 ఏళ్ల వయసులో కన్న కల 72 ఏళ్ల వయసులో నెరవేరిందన్నారు.

కరూర్ తిరునగర్ ప్రాంతంలో 'తళిర్' మహిళ స్వయం సహాయక బృందం కాగితపు సంచుల తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్. ఆయన వెంట కరూర్ ఎమ్మెల్యే వి.సెంథిల్ బాలాజి, ప్రత్యేక పథకాల అమలుశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి ప్రదీప్ యాదవ్ తదితరులున్నారు.
-విల్లివాక్కం, న్యూస్‌టుడే

క్రోచెట్ కళలో క్వీన్

- ఆరు గిన్నిస్ రికార్డులతో సత్తా
- అందరినీ ఏకం చేసి విజయం సాధించిన శుభశ్రీ నటరాజన్

న్యూస్‌టుడే, ఆర్కేనగర్

క్రోచెట్ కళలో సత్తా చాటుతున్నారు చెన్నైకు చెందిన శుభశ్రీ నటరాజన్. ఈమె 'మదర్ ఇండియా క్రోచెట్ క్వీన్స్' అనే ఫేస్‌బుక్ గ్రూప్ ఏర్పాటు చేసి క్రోచెట్ కళ తెలిసిన మహిళలను ఏకం చేసి, వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించి ఆరు గిన్నిస్ రికార్డులు సాధించారు. ఇంతటి విజయం సాధించడానికి కారణాలను ఆమె మాటల్లోనే తెలుసుకుందాం.. క్రోచెట్ కళ అనేది హుక్‌కి దారాన్ని లూప్ చేసి ఒకదానితో ఒకటి అనుసంధానించడం ద్వారా దుస్తులు, గృహోపకరణాలు తదితర వాటిని తయారు చేయవచ్చు. ఇది 5వేల ఏళ్లనాటి కళ. దీనిని ఇటలీ దేశస్థులు సృష్టించారు. ఆ కాలంలో రాణులు తమ విశ్రాంత సమయాల్లో బంగారు దారంతో పలురకాల ఆవిష్కరణలను తయారు చేసేవారు. 2వేల ఏళ్ల క్రితం ఈ కళ భారతదేశానికి పరిచయమైంది. ఆ కాలంలో బంగారు నూలు ఉపయోగించేవారు. నేడు పత్తి నూలు, నైలాన్ దారం తదితర వాటిని వినియోగిస్తున్నారు.

అవ్వ దగ్గర చూసి ఆసక్తి.. మా సొంతూరు కుంభకోణం సమీపంలోని తిరునాగేశ్వరం. ఊరిలో మా అవ్వ వెండి సూదికి పత్తి నూలుని ఉపయోగించి బనియన్స్, టాప్స్ తదితర దుస్తులు తయారు చేయడం చూశాను. అంతేకాకుండా వివిధ రకాల బొమ్మలను కూడా చేయడాన్ని చూసి నాకూ నేర్చుకోవాలన్న ఆశ కలిగింది. నేను చదువుకునే రోజుల్లో కుట్టు, చిత్రలేఖనం, హ్యాండ్ ఎంబ్రాయిడింగ్, మెషిన్ ఎంబ్రాయిడింగ్ నేర్చుకున్నాను. అప్పుడే క్రోచెట్ కళపై ఇష్టం పెరిగి మరిన్ని విషయాలు నేర్చుకున్నాను. ఆ తర్వాత వివాహం కావడంతో ముంబయి వెళ్లిపోయాను. పిల్లలు పెద్దవాళ్లయ్యారు. తర్వాత బాధ్యతలు తగ్గడంతో క్రోచెట్ కళలో ప్రతిభ కలిగిన మహిళలను ఏకం చేసి ప్రపంచ రికార్డు సాధించాలన్న ఆలోచన వచ్చింది. 2015లో ఫేస్‌బుక్‌లో 'మదర్ ఇండియా క్రోచెట్ క్వీన్స్' అనే గ్రూప్ ఏర్పాటు చేసి తద్వారా అనేకమంది మహిళలను ఏకం చేశాను. మొదట్లో సుమారు 150మంది సభ్యులు ఉండేవారు. రెండేళ్లలో 1,500మందికి పెరిగారు.

గిన్నిస్ రికార్డు చూపుతున్న శుభశ్రీ నటరాజన్ ▸ ప్రదర్శన తిలకిస్తున్న గిన్నిస్ ప్రతినిధి ▸ ఆరో రికార్డు పొందే ప్రయత్నంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన

ఇప్పుడు అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ తదితర 13 దేశాలకు చెందిన 2,500మంది మహిళలు గ్రూప్‌లో సభ్యులుగా ఉన్నారు. వీరంతా భారతీయ మూలాలున్న మహిళలే కావడం విశేషం.

కొత్త వారికి శిక్షణనిచ్చి ఉపాధి.. ఫేస్‌బుక్ గ్రూప్‌ని ప్రారంభించిన ఆరు నెలల్లోనే తొలి ప్రపంచ రికార్డు నమోదైంది. 2016లో దక్షిణాఫ్రికాలో 3,350 సెం.మీ విస్తీర్ణంలో క్రోచెట్ వస్త్రాన్ని తయారు చేయడంతో తొలి గిన్నిస్ రికార్డు సొంతమైంది. చెన్నై తురైపాక్కం ఎస్‌ఎంఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో 11,449 సెం.మీ విస్తీర్ణంలో క్రోచెట్ వస్త్రాన్ని తయారుచేసి ఆ రికార్డుని బద్దలు కొట్టాము. 2017లో అదే కళాశాల ప్రాంగణంలో ఏడు అంగుళాల వెడల్పులో 14.089 కి.మీ పొడవైన స్కార్ఫ్‌ని తయారు చేసి రెండో గిన్నిస్ రికార్డుని సాధించాము. 2018లో మానవాళి పరిణామం, గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ పరిరక్షణ తదితరాలను వివరించే చిత్రాలతో రూపొందించిన వస్త్రాలు ప్రదర్శించాం. ఇందులో 64 వేల క్రోచెట్ క్రియేషన్‌లు ఉన్నాయి. ఇది మూడో గిన్నిస్ రికార్డు. 2019లో 66,158 క్రిస్మస్ అలంకరణకు ఉపయోగించే కళాకృతులను రూపొందించి నాలుగో గిన్నిస్ రికార్డుని సాధించాము. కరోనా కాలం తర్వాత 2024లో 7×60 అంగుళాలల్లో 4,517 స్కార్ఫ్‌లను తయారుచేసి ఐదో రికార్డు సృష్టించాము. తర్వాత ఆ స్కార్ఫ్‌లను క్యాన్సర్ బాధిత పిల్లలు, రోగులకు ఉచితంగా అందజేశాం. ఇటీవల 5×5 అంగుళాల కొలతలు కలిగిన 10,0581 చదరపు అడుగుల్లో క్రోచెట్ వస్త్ర ముక్కలను తయారు చేసి భారత సైనికుల సేవకు సెల్యూట్ అని చెప్పడం ద్వారా ఆరోసారి గిన్నిస్ రికార్డు వరించింది. వీటిని ఉపయోగించి దుప్పట్లు, స్కార్ఫ్‌లు తయారుచేసి సైనికులకు పంపించనున్నాము. మా గ్రూప్ సభ్యులకు అవసరమైన వస్తువులు ఇచ్చి, వాటి ద్వారా తయారుచేసే ఆవిష్కరణలను ఎగుమతి చేస్తున్నాము. తద్వారా సభ్యులు ఆదాయం పొందుతున్నారు. అంతేకాకుండా కొత్తవారికి శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందేలా చేస్తున్నాం.

(c) eenadu

గుడిలో భక్తుల సందడి

బాలమురుగన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీప సిరువాపురిలో పురాతన బాలసుబ్రహ్మణ్య స్వామి ఆలయం ఉంది. ఈ క్షేత్రంలో కొద్దివారాల పాటు వరుసగా నేతి దీపాలు వెలిగిస్తే కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించగా పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సుమారు 3 గంటల పాటు క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. సాధారణంగా పుదు రోడ్డు, అగరం ప్రాంతాల నుంచి మినీ బస్సులు నడుపుతారు. బుధవారం అతి తక్కువ సంఖ్యలో బస్సులు తిప్పడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

దేవతా ప్రతిమలతో పురోహితులు

వైభవంగా కుంభాభిషేకం

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండిలోని ప్రసిద్ధ రాధా రుక్మిణి సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. భక్తుల విరాళాలతో చేపట్టిన జీర్ణోద్ధరణ పనులు పూర్తవడంతో బుధవారం కుంభాభిషేకం నిర్వహించారు. గోపూజ, ధన పూజలు నిర్వహించారు. పవిత్ర జలాలను ఊరేగింపుగా ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజల అనంతరం విమాన కలశాలపై అభిషేకించారు. భక్తులకు అన్నదానం చేశారు.

తరలివచ్చిన భక్తులు

రేపు ఐఐటీఎంలో స్నాతకోత్సవం

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్‌లో శుక్రవారం 62వ స్నాతకోత్సవం జరగనుంది. ఐఐటీ మద్రాస్ ప్రాంగణంలోని 'స్టూడెంట్స్ యాక్టివిటీ సెంటర్'లో ఉదయం పది గంటలకు జరిగే కార్యక్రమానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ముఖ్య అతిథిగా, ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పద్మ విభూషణ్ గ్రహీత డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం గౌరవ అతిథిగా పాల్గొంటున్నారు. ఐఐటీ మద్రాస్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్‌పర్సన్ డాక్టర్ పవన్ గోయెంకా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు. ఆచార్యులు, డైరెక్టర్ వి.కామకోటి డైరెక్టర్ల నివేదిక చదువుతారని ఐఐటీ బుధవారం ప్రకటనలో పేర్కొంది.

ఫిక్స్‌డ్ ఛార్జీల సవరణపై అసంతృప్తి

డిమాండు ఆధారిత బిల్లింగ్‌కు ఈవీ ఛార్జింగ్ స్టేషన్ నిర్వాహకుల వినతి

వడపళని, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఈనెల ఒకటో తేదీ నుంచి కొత్త విద్యుత్తు టారిఫ్ అమల్లోకి వచ్చింది. తమిళనాడు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(టీఎన్ఈఆర్సీ) చేసిన కొత్త సవరణలతో విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ స్టేషన్ ఆపరేటర్లు నిరాశ నిస్పృహల్లో ఉన్నారు. కొత్తగా చేసిన సవరణలతో ఛార్జింగ్ స్టేషన్లకు గతంలో ఉన్న ఫిక్స్‌డ్ ఛార్జీలలో కొంత భాగాన్ని వెనక్కి తీసుకుంది.

● జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన టీఎన్ఈఆర్సీ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు 2025-26 సంవత్సరానికి విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ కోసం డిమాండు ఛార్జీలు 50శాతం వరకు తగ్గించారు. 50 నుంచి 112 కేడబ్ల్యూ స్లాబ్‌లో లోటెన్షన్ 7 టారిఫ్ కేటగిరీ కింద ఈవీ ఛార్జింగ్ స్టేషన్లకు ఫిక్స్‌డ్ ఛార్జీలు 2022లో నెలకు కేడబ్ల్యూకి రూ.300 ఉండగా 2023లో రూ.75 వరకు తగ్గించారు. కొత్తగా విడుదలైన టారిఫ్‌లో 50 నుంచి 112 కేడబ్ల్యూ స్లాబ్‌లోని లోటెన్షన్ 7 టారిఫ్ కేటగిరీ కింద ఈవీ ఛార్జింగ్ స్టేషన్లకు ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.300 వరకు పెంచారు. గతంలో నెలకు కేడబ్ల్యూకి రూ.79 ఉండగా ప్రస్తుతం రూ.165గా మారింది. హైటెన్షన్ 5 టారిఫ్ కింద 112 కేడబ్ల్యూ కంటే ఎక్కువగా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లకు డిమాండ్ ఛార్జీలను కిలో వాట్ యాంపియర్(కేవీఏ)కు గతంలో కేవీఏకు ఉన్న రూ.145 నుంచి రూ.304 వరకు పెంచారు.

● ఇటీవల పెరిగిన సుంకాలతో రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ నిర్వహణ, వ్యాపారం లాభదాయక దిశగా మారింది. ఛార్జింగ్‌లో మౌలిక సదుపాయాల వృద్ధికి ఆటంకం కలిగే వీలుంది.

ఈవీ ఛార్జింగ్ కేంద్రం

2023లో డిమాండు ఛార్జీలు 75 శాతం వరకు తగ్గించారు. తగ్గింపును ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తీసుకుంది. తద్వారా ఆపరేటర్లలో అనిశ్చితి పెరుగుతుందని ఇండియన్ ఛార్జింగ్ పాయింట్ ఓనర్స్ అసోసియేషన్ (ఐసీపీఓఏ) డైరెక్టర్ కార్తికేయన్ పళనిస్వామి అన్నారు. ఈవీ ఛార్జింగ్ స్టేషన్లకు సింగిల్ పార్ట్ టారిఫ్ కోసం కేంద్ర విద్యుత్తు మంత్రిత్వ శాఖ సూచించిన మార్గదర్శకాలను రాష్ట్రం ఇంకా అమలు చేయలేదని పళనిస్వామి ఆరోపించారు.

లాభదాయకంగా కనిపించడంలేదు

● రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లకు ఫిక్స్‌డ్ ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయి. కేరళ, దిల్లీ, మహారాష్ట్రల్లో అలాంటివి ప్రత్యేకంగా లేవని, కర్ణాటకలో తక్కువగా ఉన్నాయని ఆయన చెప్పారు. చెన్నైకి చెందిన ఈవీ ఛార్జర్ తయారీ సంస్థ 'ప్లగ్‌జ్‌మార్ట్' సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాఘవేంద్ర రవిచంద్రన్ మాట్లాడుతూ ఫిక్స్‌డ్ ఛార్జీలు పెరగడంతో సామర్థ్యం బాగా ఉన్న పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లకు ఆర్థికంగా ఏమంత లాభదాయకంగా కనిపించడం లేదని, వినియోగం పెరుగుతోందన్నారు.

● ఫిక్స్‌డ్ ఛార్జీల కారణంగా ఆపరేటర్లు 60 కేడబ్ల్యూ నుంచి 240 కేడబ్ల్యూ ఛార్జర్ల అమలుకు ఆలోచించడం కూడా చూస్తున్నామని, ఇది విస్తరణలకు అంతరాయం కలగటమే కాకుండా రాష్ట్రంలో ఈవీ వినియోగం తగ్గే ప్రమాదముందని రవిచంద్రన్ అభిప్రాయపడ్డారు. పర్యావరణ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి డిమాండు ఆధారిత బిల్లింగ్ లేదా తాత్కాలిక ఫిక్స్‌డ్ ఛార్జి, మినహాయింపులు వంటి టారిఫ్ చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు.

సెలవు రోజుల్లో ఊటీకి ప్రత్యేక రైళ్లు

మౌంటెయిన్ రైలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఊటీ-మేట్టుపాళయం మధ్య సెలవు రోజుల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ రైల్వే ప్రకటించింది. నీలగిరిలో యునెస్కో గుర్తింపు పొందిన మౌంటెయిన్ రైలు మేట్టుపాళయం నుంచి ఊటీ వరకు నడుపుతున్నారు. ఇందులో పయనించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో దక్షిణ రైల్వే సెలవులు, పర్యాటకుల సంఖ్య అధికంగా ఉన్న రోజుల్లో ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. ఆ ప్రకారం మేట్టుపాళయం నుంచి ఊటీకి ఈనెల 11 నుంచి ఆగస్టు 17 వరకు ప్రతి ఆది, శుక్రవారాల్లో ఉదయం 9.10 గంటలకు ప్రత్యేక రైలు నడుపనున్నారు. ఊటీ నుంచి మేట్టుపాళయంకు ఈనెల 12 నుంచి ఆగస్టు 18 వరకు ప్రతి శని, సోమవారాల్లో ఉదయం 11.25 గంటలకు ప్రత్యేక రైలు తిరుగుతుంది. ఊటీ నుంచి కున్నూర్ వరకు ఈనెల 11 నుంచి ఆగస్టు 17 వరకు శుక్ర, ఆదివారాల్లో మధ్యాహ్నం 2.50 గంటలకు మౌంటెయిన్ రైలు నడుపుతారు. కున్నూర్ నుంచి ఊటీ వరకు జులై 12 నుంచి ఆగస్టు 18 వరకు శని, సోమవారాల్లో ఉదయం 9.20 గంటలకు ప్రత్యేక మౌంటెయిన్ రైలు నడుస్తుందని దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

అధికారులపై చర్యలు తీసుకుంటాం: మంత్రి శేఖర్‌బాబు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా శ్రీపెరుంబుదూర్ సమీపం వల్లకోట మురుగన్ ఆలయంలో ఇటీవల జరిగిన కుంభాభిషేకానికి కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీపెరుంబుదూర్ ఎమ్మెల్యే సెల్వపెరుంతగై హాజరవగా ఆయన్ను త్వరగా అనుమతించలేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, సీఎం ప్రతిష్ఠకు భంగం వాటిల్లకూడదనే ఉద్దేశంతో తాను ప్రజలతో కలిసి వరుసలో వెళ్లి దైవదర్శనం చేసుకున్నానని తెలిపారు. విషయం తెలుసుకున్న దేవదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబు మంగళవారం సాయంత్రం సెల్వ పెరుంతగై ఇంటికి వెళ్లి మాట్లాడారు. కొంత మంది అధికారులు చేసిన పనులకు విచారం వ్యక్తం చేశారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

కరూర్ కామరాజర్ నగర్ మార్కెట్‌కు తెచ్చిన గెలలు

ధరలేక అరటి రైతుల ఆందోళన

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్‌లో అరటి పండ్ల ధర పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో వరి తర్వాత అరటి అధికంగా సాగవుతుంది. ముఖ్యంగా కావేరి తీరంలోని పుగళూర్, నెరూర్, వేలాయుధంపాళయం, మాయనూర్, కృష్ణాపురం, లాలాపేట, కుళిత్తలై తదితర ప్రాంతాల్లో అధికంగా పండిస్తారు. ఇక్కడి అరటి గెలలను కరూర్ కామరాజర్ మార్కెట్‌లో వేలం వేస్తున్నారు. దిగుబడి అధికంగా ఉన్నా గిట్టుబాటు ధర లభించని కారణంగా ఆందోళనకు గురవుతున్నారు.

రితన్య ఆత్మహత్య వ్యవహారం
అత్త బెయిల్ పిటిషన్ 11కి వాయిదా

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్‌కు చెందిన రితన్య వరకట్న వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఘటనలో ఆమె భర్త కవిన్‌కుమార్, మామ ఈశ్వరమూర్తి, అత్త చిత్రాదేవిని పోలీసులు అరెస్ట్ చేశారు. బెయిల్ కోరుతూ చిత్రాదేవి మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ బుధవారం తిరుప్పూర్ జిల్లా ప్రధాన కోర్టులో విచారణకు వచ్చింది. న్యాయమూర్తి విచారణను 11వ తేదీకి వాయిదా వేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని: విద్యుత్తు శాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంబత్తూరు, తిరుముల్లైవోయల్, అడయార్, షోలింగనల్లూరు, తాంబరం, కోయంబేడు మార్కెట్ ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలగనుంది. ఈ మేరకు విద్యుత్తు శాఖ ప్రకటన విడుదల చేసింది.

ఊత్తుకోట: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట, పాలవాక్కం సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని టీఎన్ఈబీ జేఈ శరవణకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పాలవాక్కం, అచ్చివాక్కం, సూళామేని, పెరంబూరు, సెంగరై, సిరువన్నై, ఆలంగాడు, బాల్‌రెడ్డికండ్రిగ, గొయ్యాతోప్పు, కీళ్‌చిత్రపాక్కం, మేల్‌చిత్రపాక్కం ప్రాంతాల్లో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

పాపను బతికించండి

టీవీకే ప్రధాన కార్యదర్శికి తల్లిదండ్రుల మొర

టీవీకే కార్యాలయంలో చిన్నారితో మతియళగన్, సౌందర్య దంపతులు

చెన్నై, న్యూస్‌టుడే: తమ పాపను బతికించడానికి ఆర్థికసాయం అందించాలంటూ దంపతులు టీవీకే ప్రధానకార్యదర్శికి మొరపెట్టారు. తిరువారూర్ జిల్లా నన్నిలం గ్రామానికి చెందిన మతియళగన్, సౌందర్య దంపతులు తమ 9 నెలల చిన్నారి వరుణకా శ్రీతో పనైయూర్‌లోని టీవీకే ప్రధాన కార్యాలయానికి మంగళవారం విచ్చేసి పార్టీ ప్రధానకార్యదర్శి బుస్సి ఆనంద్‌ను కలిశారు. తమ బిడ్డకు 4 నెలలు ఉన్నప్పుడు అరుదైన స్పైనల్ మస్కులర్ అట్రఫీ (ఎస్ఎంఏ) టైప్ 1 వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసిందని, ప్రాణాంతకమైన ఈ వ్యాధికి రూ.16 కోట్ల విలువైన మందు వాడాల్సి ఉందని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు విజయ్ నుంచి ఆర్థిక సాయం అందేలా చూడాలని ప్రాధేయపడ్డారు. ఈ విషయాన్ని విజయ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు బుస్సి ఆనంద్ భరోసా ఇచ్చారు. సౌందర్య 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రిని కూడా సాయం కోరుతూ అర్జీ పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు రూ.2కోట్లు వరకు విరాళాలు అందాయని, ఇంకా సమకూరాల్సింది భారీ మొత్తంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు సాయం అందించడానికి ముందుకు రావాలని కోరారు. మతియళగన్ ఓఎన్‌జీ సంస్థలో ఉద్యోగి కాగా ఈ దంపతులకు ఓ కుమారుడు(5) కూడా ఉన్నాడు.

విద్యార్థులతో మనోజ్

యోగాలో విద్యార్థుల ప్రతిభ

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: చెన్నై కేకేనగర్‌లోని మీనాక్షి దేహదారుఢ్య, పరిశోధనా సంస్థ ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయి యోగా పోటీలు మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగాయి. ఈ పోటీల్లో తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీప పెరువాయల్‌లోని టీజేఎస్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు యశ్విని, అశ్వత్ దార్విన్, హాసినితారా కాంస్య పతకాలు సాధించారు. వారి అభినందన కార్యక్రమం బుధవారం పాఠశాలలో నిర్వహించారు. కరెస్పాండెంట్ మనోజ్, ప్రిన్సిపల్ కస్పార్, ఉప ప్రిన్సిపల్ శ్రీదేవి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ నేతృత్వంలో బుధవారం కరూర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో అన్ని శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

-విల్లివాక్కం, న్యూస్‌టుడే

తిరువళ్లూరు జిల్లాలో 15 నుంచి ప్రత్యేక శిబిరాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రాష్ట్రం ప్రభుత్వం కలైంజ్ఞర్ మగళిర్ ఉదవిత్తొగై పథకం కింద రేషన్ కార్డులు కలిగిన మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి అందజేస్తోంది. ఈ పథకం కింద లబ్ధి పొందని మహిళలు తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం ఉంగళుడన్ ముదల్వర్ స్టాలిన్ శిబిరాలు నిర్వహించనున్నారు. తిరువళ్లూరు జిల్లాలో ఈనెల 15 నుంచి ఆగస్టు 14 వరకు 120 శిబిరాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రతాప్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పోటీ పరీక్షలకు సమయం, ఆరోగ్యం ప్రధానం

కాంచీపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కోవడానికి సమయం, ఆరోగ్యం ప్రధానమని మనిదనేయం ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకుడు చెన్నై నగర మాజీ మేయర్ సైదై దురైసామి పేర్కొన్నారు. విద్యా నైపుణ్యాలకు దిన పత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఓ.పన్నీర్‌సెల్వం విభాగం అన్నాడీఎంకే కాంచీపురం జిల్లా కార్యదర్శి ముత్యాలపేట ఆర్వీ రంజిత్ కుమార్ ఏటా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలతో పాటు విద్యా ఉపకరణాలు అందిస్తున్నారు. కలియానూర్ పంచాయతీలో రూ.కోటితో నమక్కు నామే(జన్మభూమి) పథకం కింద నిర్మించనున్న కమ్యూనిటీ హాలుకు రూ.25 లక్షల విరాళాన్ని మంగళవారం సాయంత్రం కాంచీపురంలో అందించారు. 1000 మంది విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం మార్కులు సాధించే విద్యార్థులకు తమ అకాడమీలో ఉచితంగా శిక్షణ ఇస్తామని సైదై దురైసామి చెప్పారు. కార్యక్రమంలో ముత్యాలపేట పంచాయతీ అధ్యక్షుడు అన్బళగన్, ప్రేమా రంజిత్ కుమార్, కలియనూర్ పంచాయతీ అధ్యక్షురాలు వడివుక్కసు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న సైదై దురైసామి, చిత్రంలో ఆర్వీ రంజిత్ కుమార్ తదితరులు

నిఖితపై శాఖాపరమైన చర్యలు: మంత్రి కోవి చెళియన్

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అజిత్‌కుమార్ లాకప్‌డెత్ కేసులో అతనిపై ఫిర్యాదు చేసిన కళాశాల అధ్యాపకురాలు నిఖితపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి కోవి చెళియన్ పేర్కొన్నారు. బుధవారం తిరునెల్వేలి జిల్లాలోని వణ్ణారపేటలో ఉద్యోగమేళాలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిఖితకు సంబంధిత దస్త్రాలను శాఖాధికారులకు చేరవేసినట్లు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి కార్యదర్శికి మాతృ వియోగం

భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి

చెన్నై, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కార్యదర్శి షణ్ముగానికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి రాజలక్ష్మి వయోధిక కారణాలతో మంగళవారం మరణించారు. ఆమె భౌతికకాయానికి ముఖ్యమంత్రి స్టాలిన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వెంట మంత్రి సుబ్రమణియన్ ఉన్నారు. ముఖ్యమంత్రి తన సంతాప ప్రకటనలో... కన్నతల్లి మృతి అనేది తీర్చలేని నష్టమన్నారు. అలాంటి నష్టాన్ని చవిచూసిన దుఃఖంలో ఉన్న షణ్ముగానికి, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

తుదిదశలో బస్టాండ్ నిర్మాణం

పనులు పరిశీలిస్తున్న అంచనా కమిటీ సభ్యులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరులో ఐసీఎంఆర్ ప్రాంతంలో రూ.325 కోట్లతో ఆధునిక వసతులతో 50 బస్సులు ఆగేలా కొత్త బస్టాండు నిర్మాణం ఏడాది క్రితం ప్రారంభమైంది. 95 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ గాంధిరాజన్, సభ్యులు మంగళవారం సాయంత్రం పనులను పరిశీలించారు. బస్సులు ఆగే ప్లాట్‌ఫాం పనులు పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి స్టాలిన్ చేతుల మీదుగా బస్టాండును ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ఎమ్మెల్యే వీజీ రాజేంద్రన్ తెలిపారు.

EENADU eClassifieds
FINANCIAL SERVICES
రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

తెగిన ఓవర్‌హెడ్ విద్యుత్తు తీగ

నిలిచిన రైళ్ల రాకపోకలు

మరమ్మతులు చేస్తున్న విద్యుత్తు సిబ్బంది

అరక్కోణం, న్యూస్‌టుడే: అరక్కోణం, చెన్నై రైలు మార్గంలో ఓవర్‌హెడ్ విద్యుత్తు తీగ తెగిపోయింది. పలు రైళ్లు మార్గంమధ్యలో ఆగిపోయాయి. ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. రాణిపేట జిల్లా అరక్కోణం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు... అరక్కోణం రైల్వేస్టేషను మీదుగా చెన్నైకి వెళ్లే మార్గంలో స్థానిక ఏసీ లోకో షెడ్డు సమీపాన ఓవర్ హెడ్ విద్యుత్తు తీగ మంగళవారం తెగిపోయిందన్నారు. ఈ కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడి పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న అరక్కోణం రైల్వే స్టేషను అధికారులు విద్యుత్తు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని తెగిన విద్యుత్తు తీగను తొలగించి, మరమ్మతులు చేపట్టి, విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. ఈ కారణంగా ఇంటర్ సిటీ, సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌తో పాటు పలు రైళ్లు ఆలస్యంగా బయలుదేరాయని, ప్రయాణికులకు ఇబ్బంది కలిగిందని రైల్వే పోలీసులు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గోవిందసామి మృతి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఉమ్మడి ధర్మపురి జిల్లా సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వీసీ గోవిందసామి(84) వయోభారంతో సోమవారం రాత్రి మృతి చెందారు. 1971, 1989లలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో డీఎంకే తరఫున కావేరిపట్టణం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకించి పోరాడినందుకు జైలుశిక్ష అనుభవించారు. మంగళవారం కృష్ణగిరి జిల్లా కావేరి పట్టణం పంచాయతీ యూనియన్‌లోని వీరమలై గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. డీఎంకే కృష్ణగిరి జిల్లా కార్యదర్శులు, ఎమ్మెల్యేలు మదియళగన్, వై.ప్రకాశ్, పార్టీ నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

లాయిడ్స్‌తో ఐఐటీఎం ఒప్పందం

ఒప్పంద పత్రాలతో ఆచార్యులు బలరామన్ రవీంద్రన్, లాయిడ్స్ సంస్థ సీఈఓ శిరీష వోరుగంటి

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్‌లోని వాధ్వానీ స్కూల్ ఆఫ్ డేటా సైన్స్ అండ్ ఏఐ(డబ్ల్యూఎస్ఏఐ), పరిశోధన ఆధారిత పారిశ్రామిక ప్రాజెక్టులు, లోతైన పరిశోధన ప్రాజెక్టులపై సాంకేతిక, డేటా సంస్థ 'లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్'తో ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ద్వారా డబ్ల్యూఎస్ఏఐ, లాయిడ్స్ సంస్థల ఆవిష్కరణ, పరిశోధన అవకాశాలు అభివృద్ధి, సాంకేతిక, శాస్త్రీయ సామర్థ్యాలు మెరుగుపరచనుంది. మంగళవారం ఐఐటీ మద్రాస్‌లో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో వాధ్వానీ స్కూల్ ఆఫ్ డేటా సైన్స్, ఏఐ అధిపతి ఆచార్యులు బలరామన్ రవీంద్రన్, లాయిడ్స్ సంస్థ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ శిరీష వోరుగంటి పత్రాలు మార్చుకున్నారని ఐఐటీ బుధవారం ప్రకటనలో పేర్కొంది. ఒప్పందంలో భాగంగా లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ నుంచి ఇంజినీర్ల సహకారంతో అధునాతన సర్టిఫైడ్ శిక్షణ కార్యక్రమాలకు కూడా చేయూతనివ్వనున్నారు. అందులో అడ్వాన్స్‌డ్ డేటా ఇంజినీరింగ్, ఏఐ/ఎంఎల్ కూడా ఉన్నాయి. ఒప్పందంపై బలరామన్ రవీంద్రన్ మాట్లాడుతూ ఏడు కీలక విభాగాల్లో డేటా సైన్స్, ఏఐలో పరిశోధనలను ప్రారంభించడం, నడిపించడంపై తాము దృష్టి సారించామన్నారు. ఏఐలో పురోగతితో డేటా నుంచి నేర్చుకునే అంశాలు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ సీఈఓ శిరీష వోరుగంటి పేర్కొన్నారు.

రైల్వేగేటు వద్ద ప్రమాద ఘటనలో
వ్యాను డ్రైవర్ సహా 13 మందికి సమన్లు

ఘటనాస్థలం వద్ద పునరుద్ధరణ పనులు చేపడుతున్న సిబ్బంది

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా చెమ్మంగుప్పం రైల్వే లెవల్ క్రాసింగ్‌లో మంగళవారం ఉదయం పాఠశాల వ్యాను, పాసింజర్ రైలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందగా, ఇద్దరు గాయపడిన విషయం విదితమే.

కొత్త గేట్‌కీపర్ ఆనందరాజ్

ఈ ఘటనకు ప్రధాన కారకుడు గేట్ కీపర్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్‌శర్మ అని తెలియడంతో దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ సస్పెండ్ చేయడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. పంకజ్‌శర్మ రైల్వే గేటు మూయకుండా నిద్రపోవడంతోనే ఈ ఘటన చోటుచేసుకుందని స్థానికులు దేహశుద్ధి చేశారు. అతనికి తమిళం రాదని ఆరోపించారు. ఈ రైల్వేలెవల్ క్రాసింగ్‌లో తమిళం తెలిసిన వారిని నియమించాలని కోరారు. ఆ మేరకు రైల్వే అధికారులకు తమిళనాడుకు చెందిన ఆనందరాజ్‌ను గేట్ కీపర్‌గా నియమించారు. వ్యాను డ్రైవర్ శంకర్, గేట్ కీపర్ పంకజ్‌శర్మ, లోకో పైలెట్ శక్తి కుమార్, అసిస్టెంట్ లోకో పైలెట్ రంజిత్ కుమార్, రైల్వే స్టేషన్ అధికారులు విక్రాంత్‌సింగ్, అజిత్ కుమార్, విమల్ కుమార్, ఆనంద్, వడివేలన్, వాసుదేవ ప్రసాద్, శివకుమార్ సహా 13 మంది తిరుచ్చి డివిజన్ రైల్వే భద్రతా కార్యాలయంలో నేరుగా హాజరు కావాలని బుధవారం సమన్లు జారీ చేశారు.

పంకజ్‌శర్మకు రిమాండ్

దుర్ఘటనకు అసలు కారణంగా ఇంకా తేలలేదు. గేట్‌కీపర్ రైల్వేగేటు మూయకుండా నిద్రించాడని, వ్యాను డ్రైవర్ తాను లెవల్ క్రాసింగ్ దాటేస్తానని గేటు మూయొద్దని చెప్పాడని, లెవల్ క్రాసింగ్ వద్ద లోకో పైలెట్లు హారన్ వేయలేదని స్థానికులు అంటున్నా ఏది వాస్తవమో తెలియడం లేదు. ప్యాసింజర్ రైలు లెవల్‌క్రాసింగ్ దాటడానికి ముందు సమీప రైల్వేస్టేషన్ అధికారి విమల్ కుమార్ గేట్‌కీపర్ పంకజ్‌శర్మ సెల్‌కు కాల్ చేసినా సమాధానం ఇవ్వలేదని, ఆ సమయంలో నిద్రిస్తున్నాడని, గేటు మూయడం మరచిపోయాడని రైల్వే అధికారుల విచారణలో తేలినట్లు సమాచారం. పంకజ్‌శర్మను 22 వరకు రిమాండ్ విధించి కడలూర్ కేంద్ర కారాగారానికి తరలించారు.

సీసీటీవీ దృశ్యాల కోసం గాలింపు..

పాఠశాల వ్యానులోని సీసీ టీవీ కెమెరాల్లో నమోదైన ఫుటేజీలను రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు కడలూర్ పోలీసులు తెలిపారు. వ్యాను నుజ్జునుజ్జయినందున సీసీటీవీ కెమెరాలో చిప్ కనిపించకుండా పోయిందని రైల్వే పోలీసులు అంటున్నారు. చిప్ కోసం గాలిస్తున్నారు. ప్రమాదం సమయంలో డ్రైవర్ వ్యాను నుంచి కిందకు దూకేసినట్లు తెలుస్తోంది.

సహాయకుడిని ఎందుకు పంపలేదు?

విశ్వేష్‌ను ఇంటికి తీసుకెళుతున్న కుటుంబీకులు

మంగళవారం ప్రమాదానికి గురైన వ్యానులో విద్యార్థులను తీసుకురావడానికి సహాయకుడిని ఎందుకు పంపలేదని ప్రైవేట్ పాఠశాలకు విద్యాశాఖ తరఫున నోటీసులు జారీ చేశారు. వ్యానులో తప్పనిసరిగా సహాయకుడు ఉండాలని ఉత్తర్వులు జారీ చేసినా ఉల్లంఘించినందుకు వివరణ ఇవ్వాలన్నారు. ఘటనలో గాయపడ్డ విశ్వేష్ అనే విద్యార్థిని ఆసుపత్రిలో చేర్చారు. అతనికి చికిత్స ముగియడంతో బుధవారం డిశ్చార్జి చేయగా కుటుంబసభ్యులు తీసుకెళ్లారు.

కాంచీపురం కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆప్తమిత్ర పథకం కింద కాంచీపురం జిల్లా అగ్నిమాపక, ప్రకృతి విపత్తుల శాఖ సిబ్బందికి ఉపకరణాలు అందిస్తున్న కలెక్టరు కలైసెల్వి. చిత్రంలో డీఆర్వో వెంకటేష్, అగ్నిమాపక జిల్లా అధికారి ఎం.అబ్దుల్ పారి తదితరులు ఉన్నారు.

-కాంచీపురం, న్యూస్‌టుడే

దిగ్భ్రాంతి కలిగించే క్లైమాక్స్: నటుడు తమన్

ఆడియో ఆవిష్కరిస్తున్న నటులు

చెన్నై, న్యూస్‌టుడే: మణివర్మన్ దర్శకత్వంలో రూపొందిన 'జన్మ నట్చత్తిరం' ఈ నెల 18న విడుదల కానున్న నేపథ్యంలో నగరంలో ఆడియో ఆవిష్కరణ నిర్వహించారు. అమోగం స్టూడియోస్ విజయన్ మాట్లాడుతూ... ఇది తమ నిర్మాణ యంత్రాంగానికి తొలి చిత్రమన్నారు. 'ఒరు నొడి' ప్రివ్యూ షో నుంచే ఈ చిత్రం ప్రారంభమైందని, ఆ బృందంపై నమ్మకంతో వారితోనే నిర్మించామని తెలిపారు. నటుడు శివం మాట్లాడుతూ... ఈ చిత్రం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందన్నారు. దెయ్యం చిత్రాలకు లొకేషన్ ముఖ్యమని, ఈ చిత్రాన్ని చెన్నై, పుదుచ్చేరిలో చిత్రీకరించామని నటుడు అరుణ్ కార్తి తెలిపారు. చిత్రీకరణ ఎక్కువగా రాత్రుల్లోనే జరిగిందని, తమ బృందమంతా ఎలాంటి అలసట లేకుండా కఠినంగా శ్రమించిందని నటుడు మైత్రేయన్ పేర్కొన్నారు. నటుడు తలైవాసల్ విజయ్ మాట్లాడుతూ... చిత్రంలో తనది చిన్న కథాపాత్రగా ఉన్నా అది కీలకమన్నారు. మిత్రుడు తమన్ నటనపై మక్కువతో ఐటీ ఉద్యోగం నుంచి సినిమాలోకి ప్రవేశించారని నటుడు ఈరోడు మహేశ్ తెలిపారు. నటి మాల్వి మల్హోత్ర మాట్లాడుతూ... తమిళ సినిమాలో మంచి కథకు ఆదరణ ఉందన్నారు. ప్రేక్షకులు ఆశించిన పలు అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయని తెలిపారు. క్లైమాక్స్ వరకు చిత్రం ఉత్కంఠతతో ఉంటుందని పేర్కొన్నారు. నటుడు తమన్ మాట్లాడుతూ.. ఇది 'ఓమన్' చిత్రానికి తమిళ వెర్షన్‌లాగా ఉంటుందన్నారు. 'ఒరు నొడి' తరహాలో క్లైమాక్స్ కూడా అనూహ్యంగా దిగ్భ్రాంతి కలిగిస్తుందని చెప్పారు.

సినిమా..అంచనా వేయలేని ఆట

వేదికపై చిత్రబృందం

చెన్నై, న్యూస్‌టుడే: రామ్ దర్శకత్వంలో మిర్చి శివ, గ్రేస్ ఆంటని, అంజలి తదితరులు ముఖ్యతారాగణంగా రూపొందిన 'పరందు పో' ఈనెల 4న విడుదలైంది. ఈ నేపథ్యంలో సినీ అభిమానులకు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపే వేడుకను చిత్రబృందం నగరంలో నిర్వహించింది. కార్యక్రమంలో హాట్‌స్టార్ ప్రదీప్ మాట్లాడుతూ... చిత్రాన్ని నిర్మించడం కన్నా ప్రజల వద్దకు చేర్చడమే కష్టంగా ఉందన్నారు. తండ్రికొడుకు అనుబంధంతో కూడిన అందమైన కథను స్వీకరించిన ప్రజలకు కృతజ్ఞతలని తెలిపారు. ఎడిటర్ మతి మాట్లాడుతూ... ఇది తనకు తొలి చిత్రమని, హిట్‌కావడం తనకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సినీ గేయరచయిత మదన్ కార్కి మాట్లాడుతూ... ఎవరికీ ఈర్ష్య కలిగించని విజయంగా ఇది ఉందన్నారు. సినిమా థియేటర్లలో అందరూ నవ్వుతూ చిత్రాన్ని చూశారని నటుడు మిథుల్ తెలిపారు. స్విమ్మింగ్, వేవ్ బోర్డు తదితర పలు విషయాలను ఈ చిత్రం నుంచే నేర్చుకున్నానని తెలిపారు. నటి గ్రేస్ ఆంటని మాట్లాడుతూ... చదువు కన్నా సినిమాలపైనే తనకు ఎక్కువ ఆసక్తి ఉందన్నారు. తన తొలి తమిళ చిత్రం హిట్ కావడం ఎమోషనల్‌గా ఉందని చెప్పారు. దర్శకుడు రామ్ తన సహాయ దర్శకుల్లో ఒకరి పేరునే చిత్రంలోని తన కథాపాత్రకు ఉంచారని నటుడు మిర్చి శివ పేర్కొన్నారు. ఇలాంటి సరదా సినిమాను ఏడాదికి ఒకటైనా తీయాలని కోరారు. దర్శకుడు రామ్ మాట్లాడుతూ... సినిమా అనేది అంచనా వేయలేని ఆట అన్నారు.

'మారీచన్' నుంచి ఫాఫా పాట విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: ప్రముఖ హాస్యనటుడు వడివేలు, మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ కలిసి నటించిన చిత్రం 'మారీచన్'. సుధీశ్ శంకర్ దర్శకత్వంలోని ఈ చిత్రానికి కృష్ణమూర్తి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాసి క్రియేటివ్ డైరెక్టరుగా పనిచేశారు. కోవై సరళ, వివేక్ ప్రసన్న, సితార, తేనప్పన్, లివింగ్‌స్టన్, రేణుక, శరవణ సుబ్బయ్య, కృష్ణ, హరిత, టెలిఫోన్ రాజా తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన ఈ చిత్రానికి యువన్ శంకర్‌రాజా సంగీతం అందించారు. ట్రావెలింగ్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందిన ఈ చిత్రం 25న విడుదల కానున్న నేపథ్యంలో తొలి సింగిల్ 'ఫాఫా'ను బుధవారం సాయంత్రం చిత్రబృందం విడుదల చేసింది.

పాటలోని ఓ సన్నివేశ దృశ్యం

తమిళనాడులో ఇక ఉచితాల్లేవు

ట్రైలర్‌లో దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: గోపి దర్శకత్వంలో దినేశ్ కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'యాదుం అరియాన్'. ఇందులో అప్పుకుట్టి, తంబి రామయ్య తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. బ్రైంగ్ పాయింట్ పిక్చర్స్ నిర్మించిన సినిమాకి ధర్మ ప్రకాశ్ స్వరాలు సమకూర్చారు. ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులోని సన్నివేశాలు 2026లో జరిగినట్టు రూపొందించారు. 'తమిళనాడులో ఇక ఉచితాల్లేవు. మహిళలకు రైతులకు కొత్త పథకాలు: ముఖ్యమంత్రి విజయ్ ప్రకటన' అనే తమిళ వార్తా శీర్షికతో ఉన్న దినపత్రిక బ్యానరు కూడా ఆ ట్రైలర్‌లో చోటుచేసుకుంది.

అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో ప్రదోషోత్సవం

ప్రత్యేక అలంకరణలో మహానంది

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో ప్రదోషోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉదయం మూలవర్లకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు జరిగాయి. సాయంత్రం మహానంది సహా అన్ని నంది విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులైన ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామిని బంగారు వృషభ వాహనంలో ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు.

సంఘమేశ్వరస్వామికి దీపారాధన

పళ్లిపట్టు: పళ్లిపట్టు పార్వతి సమేత సంఘమేశ్వరస్వామి ఆలయంలో ప్రదోషోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం మూలవర్లకు, సాయంత్రం నంది విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు జరిగాయి. ఉత్సవమూర్తులైన పార్వతి సమేత సంఘమేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సంఘమేశ్వర స్వామి

చందన అలంకారంలో వేంకటేశ్వర స్వామి

సైదాపేట, న్యూస్‌టుడే: జార్జిటౌన్‌లో శ్రీ వేంకటేశ్వర సుప్రభాత గోష్ఠి నిర్వహణలోని శ్రీవేంకటేశ్వర మందిరంలో శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ 41వ వార్షికోత్సవం ఈనెల 2 నుంచి వైభవంగా జరుగుతోంది. బుధవారం స్వామికి చందన అలంకారం చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. 12 వరకు వేడుకలు కొనసాగనున్నాయి.

నేటి నుంచి అఖండ సంకీర్తన సప్తాహం

సైదాపేట, న్యూస్‌టుడే: పాపకూరు పేటలోని మహామంత్ర భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ షోడశనామ 92వ వార్షిక అఖండ సంకీర్తన సప్తాహం గురువారం నుంచి నిర్వహించనున్నారు. ఇందుకు అంకురార్పణగా శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, ఆంజనేయస్వామి తదితర దేవతామూర్తుల విగ్రహాలను, చిత్రపటాలను వెంట తీసుకుని భక్తులు భజనలు చేసుకుంటూ బుధవారం సాయంత్రం రెడ్డిరామన్ వీధిలోని శ్రీరామకృష్ణ చైతన్య మందిరం నుంచి నారాయణ ముదలివీధిలోని కలిని రామస్వామీశ్వర కళ్యాణమండపం వరకు ఊరేగింపుగా వెళ్లారు.

చిత్రపటాల ఊరేగింపు

తిరువణ్ణామలైలో నటి రోజా గిరి ప్రదక్షిణ

గిరి ప్రదక్షిణ చేస్తున్న రోజా

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలైలో ఏపీ మాజీ మంత్రి, నటి రోజా మంగళవారం రాత్రి గిరి ప్రదక్షిణ చేశారు. భక్తులు ఆమెతో సెల్ఫీలు తీసుకున్నారు. అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదాలు అందజేశారు.

ధరల పెరుగుదల నియంత్రించాలి

సమ్మెలో పాల్గొన్న జాక్టో జియో సభ్యులు

వేలూరులో కార్మిక సంఘాల ప్రతినిధులు..

వేలూరు, న్యూస్‌టుడే: అఖిల భారత బంద్ మద్దతుగా వేలూరు జిల్లా జాక్టో జియో సభ్యులు కలెక్టరేట్ సమీపంలో బుధవారం జరిగిన సమ్మెలో పాల్గొన్నారు. జిల్లా సమన్వయకర్తలు జోషి, జయకాంతన్, శ్రీనివాసన్, జోసెఫ్ అన్నయ్య ఆధ్వర్యం వహించారు. వేలూరు: వేలూరు ప్రధాన తపాలా కార్యాలయం వద్ద కార్మిక సంఘాల తరఫున ఆందోళన జరిగింది. ధరల పెరుగుదలను నియంత్రించాలని, నిత్యావసర వస్తువులపై జీఎస్టీ రద్దు చేయాలి, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని నినాదాలు చేశారు. అన్నాసాలై రెండువైపులా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి ప్రైవేటు కళ్యాణ మండపానికి తరలించారు. ఎల్పీఎఫ్ జిల్లా కౌన్సిల్ కార్యదర్శి కప్రినేశన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పరశురామన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోవిందరాజ్, ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అలీ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేనగర్: ధరల పెరుగుదల నియంత్రించాలని ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణను విరమించాలని కార్మికసంఘాలు డిమాండ్ చేశాయి. పుదుచ్చేరిలోని పలు కార్మికసంఘాల తరఫున ఆందోళన చేశారు. పుదుచ్చేరిలో ఆటో, టెంపో, ప్రైవేట్ బస్సులు నడవలేదు. పలు ప్రైవేట్ పాఠశాలలకు బుధవారం సెలవు ప్రకటించారు.

కావేరీ కూక్కురల్ వన మహోత్సవం

మొక్క నాటుతున్న మహిళ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఏటా కావేరి కూక్కురల్ ఉద్యమం తరఫున జులైలో రాష్ట్రవ్యాప్తంగా చెట్ల పెంపకానికి సంబంధించి వన మహోత్సవం నిర్వహిస్తుంటారు. ఈ సంవత్సరం 'ఒక గ్రామం ఒక రావిచెట్టు' నినాదంతో 55 గ్రామాల్లో 303 రావి మొక్కలు నాటారు. 155 ఎకరాల వ్యవసాయ భూమిలో 50వేలకు పైగా కలప మొక్కలు నాటారు.

ఇంటర్నెట్‌లో మహిళా న్యాయవాది వీడియోలు 48 గంటల్లో తొలగించాలి: హైకోర్టు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్న మహిళా న్యాయవాది వీడియోలను 48 గంటల్లో తొలగించాలని కేంద్రప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు ఆదేశించింది. న్యాయ కళాశాలలో చదువుతున్నప్పుడు వివాహం చేసుకుంటానని చెప్పిన ప్రియుడితో ఆమె సన్నిహితంగా మెలిగినట్లు తెలిసింది. ప్రస్తుతం చదువు ముగించి కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ప్రియుడితో సన్నిహితంగా ఉన్న ఆమె వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలను వ్యాప్తి చేయకుండా అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాలని న్యాయవాది కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు ఇచ్చారు. చర్యలు చేపట్టకపోవడంతో మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయమూర్తి ఆనంద్ వెంకటేష్ 70కు పైగా ఇంటర్నెట్ సైట్లలో ఉన్న ఆ దృశ్యాలను 48 గంటల్లో తొలగించాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థినులతో శిక్షకుల బృందచిత్రం

డిజైనింగ్ పోటీ విజేతలకు బహుమతుల పంపిణీ

టీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానం, ఛారిటీస్ ఆధ్వర్యంలోని శ్రీకన్యకాపరమేశ్వరి మహిళా కళాశాలకు చెందిన కళాలయ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ తరఫున బుధవారం నెయిల్ ఆర్ట్, బాటిల్ ఆర్ట్‌తో పాటు వివిధ డిజైనింగ్ కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతుల పంపిణీ చేశారు.

నాలుగు టోల్‌ప్లాజాలలో ప్రభుత్వ బస్సులకు నిషేధం: హైకోర్టు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో నాలుగు టోల్ ప్లాజాల వద్ద ప్రభుత్వ బస్సులు నడపకూడదని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. మదురై, కన్నియాకుమరి టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్, కన్నియాకుమరి, ఎత్తురవట్టం టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్, సలైపుత్తూర్, మదురై టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్, నాంగునేరి, కన్నియాకుమరి టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలు మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. ఆ పిటిషన్‌లో తమిళనాడు ప్రభుత్వ రవాణా సంస్థ రూ.276 కోట్ల బకాయిలు చెల్లించలేదని పేర్కొన్నాయి. టోల్ గేట్ల వద్ద బస్సులను ఆపి ఛార్జీలు వసూలు చేయలేని పరిస్థితిలో ఉద్యోగులు ఉన్నారన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి ఆనంద్ వెంకటేష్ రవాణా సంస్థలు బకాయిలు చెల్లించకుండా ఉంటే రూ.400 కోట్ల వరకు పెరిగిపోతుందన్నారు. దక్షిణాది జిల్లాలకు వెళ్లే జాతీయ రహదారులపై ఉన్న కప్పలూర్, ఎత్తురవట్టం, సలైపుతూర్, నాంగునేరి టోల్‌ప్లాజాల ద్వారా జులై 10 నుంచి తమిళనాడు రాష్ట్ర రవాణా సంస్థ బస్సులను నడపడానికి అనుమతించకూడదని ఆదేశించారు. ఈ కారణంగా ఎలాంటి అమానుష ఘటనలు చోటుచేసుకోకుండా భద్రత కల్పించాలని డీజీపీ, సంబంధిత పోలీసుశాఖ అధికారులను ఆదేశించారు.

మెరినా ఈతకొలను తాత్కాలిక మూసివేత

చెన్నై, న్యూస్‌టుడే: నిర్వహణ పనులు కారణంగా మెరినా ఈతకొలనును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు మహానగర చెన్నై కార్పొరేషన్ యంత్రాంగం తెలిపింది. ఈనెల 11 నుంచి 31 వరకు ఈతకొలను మూసివేస్తున్నట్లు పేర్కొంది.

పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలి: ఓపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: పార్ట్‌టైమ్ టీచర్లను పర్మినెంట్ చేయాలని మాజీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... పాఠశాల విద్యాశాఖలో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులుగా పని చేసే డ్రాయింగ్, సంగీతం, వ్యాయామ తదితర టీచర్లను పర్మినెంట్ చేస్తామని డీఎంకే ఎన్నికల హామీ ఇచ్చిందని తెలిపారు. ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు.

నిఫా వైరస్ వ్యాప్తిపై సరిహద్దు జిల్లాలో ముమ్మర నిఘా

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కేరళలో నిఫా వైరస్ వ్యాప్తి చెందుతుండడంతో రాష్ట్ర సరిహద్దు జిల్లాలో నిఘా ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ.. కేరళ నుంచి జ్వరం లక్షణాలతో ఎవరైనా వస్తే వారిని రాష్ట్ర ఆరోగ్య బృందం సరిహద్దుల్లో నిలిపి వైద్య పరీక్షలు చేయాలని సూచించామన్నారు. ప్రస్తుతం తమిళనాడులో ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో నిఫా వైరస్‌కు సంబంధించి సూచనలు చేశామన్నారు. లక్షణాలతో ఎవరైనా వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆదేశించామన్నారు. నీలగిరి, కోవై, తిరుప్పూర్, తేని, తెన్కాశి, కన్నియాకుమరి జిల్లాలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

స్వాగతం పలుకుతున్న మంత్రి నాజర్

హజ్ యాత్రికులకు ఘన స్వాగతం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: ఈ ఏడాది పవిత్ర హజ్ యాత్ర పూర్తి చేసుకున్న తొలి బృందం సౌదీ అరేబియాలోని మక్కా నుంచి బుధవారం చెన్నై చేరుకుంది. మీనంబాక్కం విమానాశ్రయంలో మంత్రి నాజర్ వారికి శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. హజ్ కమిటీ ఈవో సిద్ధిక్, ఉన్నతాధికారులు వెంట ఉన్నారు.

వచ్చే ఏడాది యాత్రకు 31 వరకు గడువు

రెడ్‌హిల్స్: వచ్చే ఏడాది హజ్‌యాత్రకు వెళ్లే వారు ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి వనరాజ్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. https///hajcommitee.gov.in వెబ్‌సైట్‌లో లేదా హజ్ సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

తిరుప్పూర్‌లో పేలిన సిలిండర్లు

42 షెడ్లు ధ్వంసం

నేలమట్టమైన షెడ్లు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్‌లోని వంట గ్యాస్ సిలిండర్లు పేలడంతో పక్కనే ఉన్న షెడ్లు నేలమట్టమయ్యాయి. స్థానిక కళాశాల రోడ్డులోని ఎంజీఆర్‌నగర్‌లో ఛాయదేవి అనే మహిళకు చెందిన స్థలంలోని షెడ్లలో ఉత్తరాది కార్మికులు, ఇతర జిల్లా కార్మికులు నివసిస్తున్నారు. తొలుత ఒకషెడ్‌లో అకస్మాత్తుగా మంటలు రేగి పక్కనే ఉన్నవాటికి అంటుకున్నాయి. ఆ మంటల తాకిడికి వేర్వేరు షెడ్లలోని 9 గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. 42 షెడ్లు ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో షెడ్లలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మద్యం తరలిస్తున్న నలుగురి అరెస్టు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీప ఎళావూరులో పోలీసులు బుధవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. చెన్నై వైపు వెళ్తున్న కారులో సోదా చేపట్టి 60 కర్ణాటక మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనంలోని కర్ణాటకకు చెందిన అస్లాం, సుల్తాన్, సాదిక్, సౌకత్‌అలీ అనే వ్యక్తులను అరెస్టు చేశారు.

దొంగతనం కేసులో ఆరుగురు..

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా మేట్టుపాళైయంలో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఇటీవల నిర్వహించిన ప్రచారంలో దొంగతనాలు జరిగాయి. మేట్టుపాళైయం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. చెన్నైకి చెందిన రాజి, కోయంబత్తూరుకు చెందిన రాజా అలియాస్ గుండురాజన్, ఏపీలోని తిరుపతికి చెందిన సురేష్, రమేష్, తిరుచ్చికి చెందిన అరుల్‌కుమార్, ధర్మపురికి చెందిన గోపాల్ ఆరుగురిని అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి రవాణా చేస్తున్న భాజపా నిర్వాహకుడు..

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: గంజాయి రవాణా చేసిన భాజపా నిర్వాహకుడితో పాటు ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. చెన్నై సచివాలయం కాలనీ పరిధిలోని పలు ప్రాంతాల్లో రాత్రిపూట గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు పోలీసులు గస్తీ చేపట్టారు. మంగళవారం రాత్రి కున్నూర్ జాతీయ రహదారిలోని ఒక బైక్‌లో ముగ్గురు వచ్చారు. వారిని తనిఖీ చేయగా 1.3 కిలోల గంజాయి గుర్తించారు. వారిని ఓట్టేరికి చెందిన గుణశేఖరన్, అరవింద్, గోకుల్‌కుమార్‌గా గుర్తించారు. గుణశేఖరన్ భాజపా ఉత్తర చెన్నై వ్యాపారవిభాగ జిల్లా కార్యదర్శిగా ఉన్నాడు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

రెడ్‌హిల్స్ : తిరువళ్లూరు జిల్లా తిరువేలాంగాడు సమీప మాతాకోవిల్ గ్రామానికి చెందిన జ్ఞానదీపం(70) మంగళవారం రాత్రి నాలుగు వరుసల రోడ్డులో నిల్చుని బంధువు వద్ద మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంలో వచ్చి ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడ్డ జ్ఞానదీపాన్ని బంధువులు తిరువళ్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి ..

పొన్నేరి: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీప అత్తిపట్టుకు చెందిన భువనేశ్వర కుమార్(34) కాట్టుపల్లిలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగి. ఈయన విధులు ముగించుకుని మంగళవారం రాత్రి అత్తిపట్టు రైల్వేస్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. కొరుక్కుపేట రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి మందలించిందని తనయుడి ఆత్మహత్య

వేళచ్చేరి: తేని జిల్లా కంభం మారియమ్మన్ కురుంబన్ వీధికి చెందిన అరసన్ కుమారుడు అజిత్(26). కూలీ అయిన ఇతనికి గతంలో వివాహం జరిగింది. మనస్పర్థలతో భార్య విడిచివెళ్లిపోయింది. రాజపాళ్యంకు చెందిన స్నేహ అనే యువతిని 40 రోజుల కిందట రెండో వివాహం చేసుకున్నాడు. నిత్యం మద్యం తాగి ఇంటికొచ్చి భార్యతో గొడవపడేవాడు. తల్లి విక్టోరియా మందలించడంతో మనస్తాపానికి గురైన అజిత్ మంగళవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.

రూ.18 కోట్ల నగదు, నగలు అప్పగింత

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీప కాట్టూరులో రూ.9 కోట్ల విలువ చేసే బంగారు నగలు ఇటీవల చోరీకి గురయ్యాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల్లోని ఇళ్లల్లో నగలు, నగదును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. నిందితులను పట్టుకునేందుకు ఆవడి పోలీసు కమిషనర్ శంకర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తు చేపట్టి నగలు, నగలు స్వాధీనం చేసుకుని పోలీసు కమిషన్ కార్యాలయంలో బుధవారం బాధితులకు అప్పగించారు.

గొంతు నులిమి బాలిక హత్య

టీనగర్: తిరునెల్వేలి జిల్లాలో బాలికను గొంతు నులిమి హతమార్చిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. కల్లిడైకురిచ్చి సమీపంలోని అయన్‌సింగపట్టికి చెందిన మారిముత్తు(26), వీరవనల్లూర్‌కు చెందిన 17 ఏళ్ల బాలిక ప్రేమించుకున్నారు. మంగళవారం సాయంత్రం వీరవనల్లూరులో మాట్లాడుకుంటుండగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన మారిముత్తు బాలిక గొంతు నులిమి హతమార్చాడు. సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అక్కడే మట్టి తిని అపస్మారక స్థితిలో ఉన్న మారిముత్తును ఆసుపత్రికి తరలించగా కోలుకున్నాడు. బాలిక తనను డబ్బు కోసం తీవ్రంగా వేధించిందని, మరో వ్యక్తితో సంబంధం పెట్టుకున్నట్లు తెలిసి హతమార్చానని పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపాడు. పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

పాతకక్షలతో మటన్ వ్యాపారి..

విల్లివాక్కం: మటన్ వ్యాపారి దారుణ హత్యకు గురైన ఘటన ఈరోడ్ జిల్లాలో చోటుచేసుకుంది. భవాని సమీపంలోని పెరియకళ్ళిపట్టి మురుగన్‌నగర్ ప్రాంతానికి చెందిన కుంజాన్ అలియాస్ మురుగేశన్(50) మటన్ వ్యాపారి. ఈయనకు పక్కింట్లోని వెళ్ళియంగిరికి(34) మధ్య పాత కక్షలున్నాయి. తరచూ ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగేది. మంగళవారం కూడా గొడవ చోటుచేసుకోవడంతో వెళ్ళియంగిరి ఇంట్లోని వేట కొడవలితో మురుగేశన్‌ను నరికాడు. మురుగేశన్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెళ్ళియంగిరి వేట కొడవలితో భవాని పోలీసుస్టేషన్‌లో లొంగిపోయాడు.

యువకుడిపై దాడి: ఆసుపత్రిలో మృతి

ట్రిప్లికేన్: తిరుప్పత్తూరు జిల్లా వాణియంబాడి అంబలూర్‌కి చెందిన జయరాజ్ కుమారుడు నరసిమ్మన్(17)ను ఇసుక దొంగతనం వివాదంలో అదే ప్రాంతానికి చెందిన అశోక్‌కుమార్, అతని స్నేహితులు జనవరి 5న కొట్టి చంపి రైల్వే పట్టాలపై పడేశారు. ఈ కేసులో బాలుడు సహా ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసి వేలూరు సెంట్రల్ జైలుకు తరలించారు. నిందితుడు అశోక్‌కుమార్ జైలు నుంచి బెయిల్‌పై బయటికొచ్చాడు. కక్ష పెంచుకున్న నరసిమ్మన్ సోదరుడు, అతని స్నేహితులతో కలిసి ఈనెల 3వ తేదీన అశోక్‌కుమార్ కాళ్లు, చేతులు కట్టేసి కొట్టి, తలపై రాయి వేసి వెళ్లిపోయారు. స్థానికులు అశోక్‌కుమార్‌ను వాణియంబాడి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అనంతరం వేలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మంగళవారం మృతి చెందాడు. అంబలూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని కొడైయాంజికి చెందిన విష్ణు, నాచ్చియార్‌కుప్పంకి చెందిన ఇళవరసన్‌ను అరెస్టు చేశారు. శంకరాపురానికి చెందిన అరవింద్, ధనుష్, అంబలూర్‌కు చెందిన పెరుమాళ్ వాణియంబాడి కోర్టులో లొంగిపోయారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు.

ఈరోడ్ దంపతుల హత్య కేసు దర్యాప్తు సీబీసీఐడీకి

ఆర్కేనగర్: ఈరోడ్ శివగిరిలో వృద్ధ దంపతుల హత్య కేసు దర్యాప్తు సీబీసీఐడీకి అప్పగించారు. ఈరోడ్ శివగిరి వద్ద ఒంటరిగా నివసించే నిరాక్కియప్పన్ (75), భాగ్యం(65)ను మే 2న దుండగులు దారుణంగా కొట్టి చంపారు. ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తును సీబీసీఐడీకి మార్చారు.

మహిళను హత్య చేసి లొంగిపోయిన వృద్ధుడు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కావేరి పట్టణం సమీపంలో సహజీవనం చేస్తున్న మహిళను హత్య చేసిన 70 ఏళ్ల వృద్ధుడు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయారు. కృష్ణగిరి జిల్లా కావేరిపట్టణం సమీపంలోని కేసవుళూర్ గ్రామానికి చెందిన కావేరి మొదటి భార్య గోవిందమ్మాల్ విభేదాలతో విడిపోయింది. తన బంధువైన మంగమ్మాల్‌ను రెండో వివాహం చేసుకున్నారు. ఆమె కూడా కావేరిని వదిలి వెళ్లింది. ఈ నేపథ్యంలో 1999 నుంచి తుడుక్కన్‌అళ్ళికి చెందిన గోవిందమ్మాల్‌తో(45) సహజీవనం చేశాడు. ఈ నేపథ్యంలో గోవిందమ్మాల్‌కు, తంగరాజ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. గోవిందమ్మాల్, కావేరి మధ్య గొడవలు జరిగేవి. ఈ క్రమంలో మంగళవారం కావేరి గోవిందమ్మాల్‌ను వేట కొడవలితో నరికి హత్య చేసి కావేరిపట్టణం పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని గోవిందమ్మాల్ మృతదేహాన్ని కృష్ణగిరి వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

22 కిలోల గంజాయి స్వాధీనం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి పరిసర ప్రాంతాల్లో కొందరు గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పూందమల్లి బస్టాండు వద్ద బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వ్యక్తులు శివగంగైకి చెందిన విశ్వనాథన్, హేమంత్‌బాబుగా గుర్తించారు.

పుదుచ్చేరి స్వతంత్ర ఎమ్మెల్యే నెహ్రూ రాజీనామా

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరికి రాష్ట్ర హోదా ఇవ్వాలని కోరుతూ ఉరులైయాన్‌పేట్టై నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే నెహ్రూ బుధవారం సాయంత్రం ధర్నా చేశారు. అనంతరం తన పదవికి రాజీనామా చేశారు. మిగిలిన ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేయాలని కోరారు. రాజీనామా లేఖను డిప్యూటీ స్పీకర్ రాజవేలు, ప్రభుత్వ విప్‌కు అందజేశారు.

రాజీనామా లేఖతో ధర్నా చేస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యే నెహ్రూ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు తిరుపతి
గురువారం జులై 10, 2025

హెలిప్యాడ్ వద్ద శ్రేణులకు జగన్ అభివాదం

మద్దతో బూటకం.. పరామర్శ నాటకం

నిబంధనలు అతిక్రమించి.. ఆంక్షలు ఉల్లంఘించి | వైకాపా అధినేత జగన్ పర్యటన తీరిది

ఈనాడు, చిత్తూరు; న్యూస్‌టుడే, బంగారుపాళ్యం, చిత్తూరు నేరవార్తలు, పూతలపట్టు, తవణంపల్లె: తోతాపురి మామిడి రైతుల పరామర్శ పేరిట వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళ్యం పర్యటనను బల ప్రదర్శనగా మార్చారు. రైతులకు ఎక్కడా భరోసా కల్పించలేదు. పోలీసుల ఆంక్షలు అతిక్రమించమంటూ అనుమతులు తెచ్చుకున్న వైకాపా నేతలు.. జగన్ హెలికాప్టర్‌లో అరగొండ ఫ్లైఓవర్ సమీపంలో హెలిప్యాడ్ చేరుకున్నప్పటి నుంచి పర్యటన ముగిసే వరకు నిబంధనలు ఉల్లంఘించారు.

నిర్దేశించిన మార్గాన్ని విస్మరించి..

హెలిప్యాడ్ నుంచి నిర్దేశించిన మార్గం 4.కి.మీ దూరం ఉండగా.. 5 కి.మీ దూరం చుట్టి మూడు గంటల తరవాత జగన్ చేరుకున్నారు. ఈ వ్యవధిలో.. తోపులాట, వైకాపా నాయకుడు విజయానందరెడ్డి కింద పడటం, ఓ ఫొటోగ్రాఫర్‌పై నాయకుల మూకుమ్మడి దాడి, ఎస్పీ-జగన్ వాగ్వాదం తదితర ఘటనలు చోటుచేసుకున్నాయి.

అడుగడుగునా పోలీసుల వైఫల్యం

పర్యటనకు దాదాపు 800 మంది పోలీసులు మోహరించినా అడుగడుగునా భద్రతా వైఫల్యం కనిపించింది. ఉదయం 10 గంటల వరకు బంగారుపాళ్యానికి వచ్చే మార్గంలో తనిఖీలు చేసి కొందరిని ఆపారు. నోటీసులు ఇచ్చిన వైకాపా నేతలు కొందరిని అనుమతించారు. జగన్ కాన్వాయ్ వెంట ఎస్పీ మణికంఠ ఉండి శాంతి భద్రతలు గాడి తప్పకుండా చూడగా మార్కెట్ యార్డులో ఉన్న పోలీసులు చేతులెత్తేశారు. దాదాపు 5-6వేల మంది కార్యకర్తలను లోపలకు అనుమతించారు. ఒకానొక దశలో వారు వైకాపా అధినేత వచ్చే మండీల దగ్గరకు వెళ్లారు. వారిని నిలువరించేందుకు రోప్‌లు తెచ్చుకోవాల్సి ఉండగా వాటినే మరిచిపోయారు.

జగన్ కాన్వాయ్ ముందు మామిడికాయలు పోస్తూ..

కాయలు పోయించి.. తొక్కించి..

తిమ్మోజపల్లె జంక్షన్ వద్ద మామిడి తోటల నుంచి రెండు ట్రాక్టర్ల మామిడి కాయలను రోడ్డుపై పోసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఓ పోలీస్‌పై పార్టీ కార్యకర్త తిరగబడ్డాడు. పోలీసుల కళ్ల ఎదుటే మామిడి కాయలు రోడ్డుపై పోసి తొక్కించారు.

రోడ్‌షోను తలపించేలా..

హెలిప్యాడ్ నుంచి చిత్తూరు-పలమనేరు హైవేలో నల్లగాంపల్లె ఫ్లైఓవర్ నుంచి మార్కెట్ యార్డు వరకు జగన్ పర్యటన రోడ్‌షోను తలపించింది. కార్యకర్తలు అదుపు చేసేందుకు యత్నించిన పోలీసులపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నడిచి వెళ్లేందుకు సిద్ధపడ్డారు.

హెలిప్యాడ్ వద్ద తోపులాటలో కింద పడిపోయిన పోలీసులు, వైకాపా కార్యకర్తలు

పోలీసులతో దురుసు ప్రవర్తన..

వైకాపా నేతలు కొందరు పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయానందరెడ్డిని పోలీసు అధికారి అడ్డుకున్నారని చాలా దురుసుగా ప్రవర్తించారు. చిత్తూరుకు చెందిన కానిస్టేబుల్ రాజశేఖర్ విధి నిర్వహణలో అస్వస్థతకు గురయ్యాడు.

పోలీసు అధికారితో విజయానందరెడ్డి వాగ్వాదం

రూ.కోటి మేర స్తంభించిన వ్యాపారం

జగన్ పర్యటన నేపథ్యంలో బంగారుపాళ్యం మార్కెట్ యార్డు, ర్యాంపుల వద్ద సుమారు రూ.కోటి విలువ జేసే మామిడి కాయల వ్యాపారం స్తంభించింది. టేబుల్ రకం కాయలు 70 టన్నులు(రూ.14 లక్షలు), ర్యాంపుల వద్ద, మండీల్లో తోతాపురి 400 టన్నుల మేర కాయలు(రూ.48 లక్షలు) కొనుగోలు జరగలేదు. తవణంపల్లె, పలమనేరు, కుప్పం, పుంగనూరు, చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గాల పరిధిలో గుజ్జు పరిశ్రమలకు తరలించాల్సిన కాయలు(వాహనాల్లోనే) ట్రాఫిక్ స్తంభించడంతో అలానే రోడ్లపై నిలిచిపోయాయి.

బడికెళ్దాం.. భవితకు బాటలేద్దాం

☛ నేడు మెగా తల్లిదండ్రుల సమావేశాలు

తిరుపతి (విద్య) న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాలకు సర్వం సిద్ధం చేశారు. చదువుతోపాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి వారి మధ్య సమన్వయ సహకారం అవసరమని భావించిన కూటమి ప్రభుత్వం గురువారం రాష్ట్ర వ్యాప్తంగా వీటిని నిర్వహిస్తోంది. బడిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచేలా విద్యాశాఖ ఈ చర్యలు చేపడుతోంది. విద్యార్థి ప్రగతితోపాటు ఇతర అంశాలపై సమగ్రంగా చర్చించేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. విద్యాసంస్థల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బృంద చిత్రాలు తీసుకునే విధంగా, అమ్మ పేరిట మొక్కలు నాటే విధంగా పిల్లలను ప్రోత్సహిస్తారు. పాఠశాల ప్రగతిని సమావేశంలో వివరిస్తారు. డ్రీమ్‌వాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులతో వారి లక్ష్యాలను దానిపై రాయిస్తారు. అనంతరం తల్లిదండ్రులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తారు. విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం చేస్తారు.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు: 3,013 విద్యార్థులు: 2,88,424
హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందుకోనున్న విద్యార్థులు: 1,37,354
మొక్కల పంపిణీ సంఖ్య: 1,92,687
ప్రభుత్వ, ఇతర జూనియర్ కళాశాలలు 186 విద్యార్థులు: 59,472

విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు.. సమావేశాలు పకడ్బందీగా జరిగేలా ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. తల్లికి వందనం లబ్ధిదారులకు ఇటీవల ప్రతి పాఠశాలలో పోటీలు నిర్వహించాం. పాఠశాలకు ముగ్గురు చొప్పున బహుమతులు అందజేస్తున్నాం. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్ ఇతర ఉన్నత అధికారులు పాల్గొంటారు. **- కేవీఎన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి**

ఐఐటీలో ఆహారశుద్ధి కేంద్రం

- రూ.3 కోట్లతో ఏర్పాటు..
- 13న ప్రారంభించనున్న కేంద్ర మంత్రి

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ అందుబాటులోకి రానుంది. కూటమి ప్రభుత్వం రాగానే కేంద్రం, రాష్ట్రానికి మూడు యూనిట్లు కేటాయించింది. అందులో ఐఐటీలో రూ.3 కోట్లతో ఓ యూనిట్ స్థాపించి మొదలుగా అందుబాటులోకి తీసుకురానున్నారు. కేంద్రం నిర్మాణ పనులు పూర్తికావడంతో ఈ నెల 13న కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నారు. ఈ కేంద్రం స్థానిక రైతులకు దన్నుగా ఉండనుంది.

స్వస్థ బ్రాండ్‌తో మార్కెట్లోకి

ఇక్కడి ఉత్పత్తులను ఐఐటీ ఆధ్వర్యంలో స్వస్థ బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తీసుకురానున్నారు. మొదట రైతులు సొంతంగా బ్రాండ్ ఏర్పాటు చేసుకుంటే వారికే ప్రాధాన్యం ఇస్తారు. అదే విధంగా పలు పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకుని రైతులకు అధిక ఆదాయం వచ్చేలా చూస్తారు. ఇది రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఐఐటీ ఆచార్యులు అభిప్రాయపడ్డారు. మరిన్ని సేవలు సైతం అందిస్తామని పేర్కొన్నారు.

గుజ్జు తయారీకి శ్రీకారం

ఇంక్యుబేషన్ కేంద్రంలో మామిడి, టమాటా గుజ్జుతో పాటు నిమ్మ పండ్ల ఎండబెట్టడం, రసాలతో సన్నని వంటి జ్యూస్‌లు తయారు చేస్తారు. డ్రాగన్ ఫ్రూట్, అంజీర, సపోటా, జామ పండ్ల గుజ్జును తయారీ చేసి రైతులు విక్రయించుకునేందుకు వీలుగా మార్చారు. రోజుకు 20 టన్నుల పండ్ల నుంచి పది టన్నుల గుజ్జు తయారు చేసే సామర్థ్యంతో యంత్రాలు బిగించారు.

ఐఐటీలో సిద్ధమైన ఆహార శుద్ధి కేంద్రం

పుట్టేవన్నీ.. పాలిచ్చే పెయ్యలే

- రూ.150కే మేలు జాతి వీర్యం

జిల్లాలో పశుసంపద వివరాలిలా..
పశువులు: 2.04 లక్షలు
గేదెలు: 2.06 లక్షలు

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: పాడిరైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మేలుజాతి పెయ్య దూడలు జన్మించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 4.10 లక్షల పాడి పశువులు ఉన్నాయి. వీటికి పరీక్షలు నిర్వహించి వీర్యాన్ని ఎక్కిస్తున్నారు. సాధారణంగా 50 శాతం మగ దూడలు జన్మిస్తాయి. మేలు జాతి వీర్యాన్ని వినియోగిస్తే 90 శాతం పెయ్య దూడలు జన్మించే అవకాశం ఉంది. జిల్లాలో ఈ ఏడాది 32,00 ఇంజెక్షన్లు లక్ష్యంగా నిర్ణయించారు.

స్వర్ణాంధ్రలో భాగంగా.. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో ప్రభుత్వం పెయ్య దూడల సంతతిని పెంచాలని నిర్ణయించింది. ఈక్రమంలో నూతన సాంకేతికతతో ఏటా 15 శాతం పాల దిగుబడి పెంచాలని పశుసంవర్ధక శాఖకు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈనెల ఒకటో తేదీ నుంచి అన్ని పశువైద్య కేంద్రాల్లో మేలు జాతి వీర్యాన్ని ఉంచింది. రూ.150కే వీర్యాన్ని అందిస్తోంది.

నారావారిపల్లె నుంచే ప్రారంభం

స్వర్ణనారావారిపల్లె కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పెద్దఎత్తున పెయ్య దూడలు పుట్టే వీర్యం వినియోగిస్తున్నాం. జిల్లాలో గేదెలు ఎక్కువగా ఉన్నందున ముర్రా జాతి వీర్యం నిల్వ చేసుకున్నాం. గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పిస్తున్నాం. **- డా.రవికుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి**

స్మార్ట్ కర్రతో.. తోక ముడవాల్సిందే

శ్రీవారి ఆలయ పరిధిలో తరచూ వానరాలు సంచరిస్తుండగా వాటితో భక్తులు ఇబ్బందిపడుతున్నట్లు తితిదే అధికారులు గుర్తించారు. ఇప్పటికే అలిపిరి నడకదారిలో అడవి జంతువులను తరమడానికి ఉపయోగిస్తున్న స్మార్ట్ స్టిక్‌లను తెప్పించారు. వాటి నుంచి వచ్చే శబ్దాలకు వానరాలు జడిసి తోక ముడుస్తుండటంతో భక్తులు ఆసక్తిగా గమనిస్తున్నారు. **- న్యూస్‌టుడే, తిరుమల**

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: ఎలాంటి టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 78,320 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.66 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

పర్యాటక ప్రగతి ఇంతేనా!

- ముఖ్యమంత్రి ఆదేశించినా పడని ముందడుగు
- అధికారులు చొరవ చూపితే మెండుగా ఉపాధి, ఆదాయం

ఈనాడు, చిత్తూరు, తిరుపతి: ఆరోగ్యం(హెల్తీ), సంపద(వెల్తీ), సంతోష(హ్యాపీ) సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ చెబుతున్నారు. రాష్ట్రాన్ని సంతోషకరంగా మార్చడానికి పర్యాటక రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇటీవల కుప్పం పర్యటనలోనూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఆచరణలో మాత్రం ముందడుగు పడటం లేదు. పర్యాటక శాఖ రూపొందించిన ప్రణాళికలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా ఈ రంగంపై దృష్టి పెట్టి పనులు వేగవంతమయ్యేలా చొరవ చూపితే రెండు జిల్లాలకు పర్యాటకులు పోటెత్తుతారు. ప్రభుత్వానికీ ఆదాయం వస్తుంది.

తలకోనలో ట్రెక్కింగ్, ఎకో టూరిజం

తలకోన జలపాతం

యర్రావారిపాళెం మండలం తలకోన సందర్శనకు కారవాన్ సౌకర్యం కల్పించాలనే ప్రతిపాదన ఉంది. ఈ ప్రాంతం ట్రెక్కింగ్, ఎకో టూరిజానికీ అనువుగా ఉంటుందని ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తారని అనుకున్నా ఇప్పటికీ ఎలాంటి కదలిక లేదు. మామండూరు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలూ అలానే ఉన్నాయి. పిచ్చాటూరు మండలంలోని అరణియార్ ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడ్డా మధ్యలోనే ఆగాయి.

కైగల్‌లో బోటింగ్ ఎక్కడ?

బైరెడ్డిపల్లె మండలం కైగల్ జలపాతానికి జిల్లాతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ కనీస సదుపాయాలు లేవు. భూసేకరణ చేసి అతిథిగృహాలు, బోటింగ్ సౌకర్యం కల్పిస్తామని పలుమార్లు ప్రకటించారు. ఇది కూడా ముందుకు సాగడం లేదు. చౌడేపల్లె మండలంలోని బోయకొండనూ అభివృద్ధి చేస్తే పుంగనూరు నియోజకవర్గం పర్యాటకంగా పురోగమిస్తుంది. ఈ ప్రాంతానికి కారవాన్ కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపారు. అధికారులు వీటన్నింటిపై సమీక్షించి సమస్యలు పరిష్కరించి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తే ఎంతో మేలు జరుగుతుంది.

ప్రకటనలకే కంగుంది, మల్లప్పకొండ ప్రగతి

కుప్పం నియోజకవర్గాన్ని పర్యాటక హబ్‌గా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కుప్పం మండలంలోని కంగుంది కోట, గుడుపల్లె మండలంలోని మల్లప్పకొండను సాహస క్రీడల కేంద్రంగా తయారు చేయాలని ఏడాది నుంచి చెబుతున్నారు. 2014-19 మధ్య రామకుప్పం మండలం ననియాలలో ఎకో టూరిజం పనులు చేపట్టారు. వీటిని పూర్తి చేస్తామని ప్రకటిస్తూనే ఉన్నా పురోగతి కరవైంది. పెనుమూరు మండలంలోని పులిగుండుకు రోప్ వే వేసి పర్యాటకులను రప్పిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాంతం ట్రెక్కింగ్‌కూ అనువుగా ఉంది. ఈ సదుపాయాలు అందుబాటులోకి వస్తే కర్ణాటక నుంచి అత్యధిక సంఖ్యలో యువత రానున్నారు.



కంగుంది కోట

తూపిలి పాలెం బీచ్

మల్లెమడుగులో జల క్రీడలు ఎప్పుడు?

తిరుపతి జిల్లాలో పారిశ్రామిక రంగం తర్వాత పర్యాటకం నుంచే రాబడి ఉంటుంది. ఏటా కోట్లాది మంది తిరుమలను సందర్శిస్తున్నందున వీరిలో కొందరినైనా జిల్లాలో మూడు నాలుగు రోజులు ఉండేలా చూస్తే స్థానికులకు ఉపాధి, ఆదాయమూ లభిస్తుంది. ఈ నేపథ్యంలోనే రేణిగుంట మండలం మల్లెమడుగు రిజర్వాయర్ సమీపంలో 99 ఎకరాల్లో రిసార్ట్, వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. జలాశయంలో జల క్రీడలు నిర్వహించాలని భావిస్తున్నారు. ఏడాదిగా దీనిపై ఎలాంటి పురోగతి లేదు. తూపిలిపాలెం బీచ్ వద్ద సైతం 20 ఎకరాల్లో రిసార్ట్ నిర్మించాలని యోచించారు. వైకాపా హయాంలోనే దాదాపు 16 ఎకరాలు భూసేకరణ చేశారు. నేటికీ పనులు మాత్రం మొదలు కాలేదు.

భక్తులకు నాణ్యమైన ఆహారం అందించాలి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు పెద్ద హోటళ్లు, జనతా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించాలని తితిదే ఈవో జె.శ్యామలరావు సూచించారు. తితిదే పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో బుధవారం గుర్తింపు ఉన్న హోటళ్ల నిర్వాహకులతో అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి సమీక్షించారు. ఈవో మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా నిర్దేశించిన ధరలు అమలు చేయాలన్నారు. తిరుమలలో పెద్ద హోటళ్లు, జనతా క్యాంటీన్ల నిర్వహణకు గతనెల 23న ప్రకటన జారీ చేయగా హోటళ్ల నిర్వాహకుల సందేహాలు, ఆసక్తిని వ్యక్తం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించారు. అదనపు ఎఫ్ఏవో రవిప్రసాదు, తిరుమల ఎస్టేట్ అధికారి కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు

అమరావతి స్ఫూర్తితో అభివృద్ధి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, వీసీ శుభం భన్సల్

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: రాజధాని అమరావతి గ్రామాల అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని తుడా పరిధిలోనూ అమలు చేస్తామని, అనుమతులు లేని లేఅవుట్లు, అనుమతులు లేని భవనాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలని తుడా ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎనిమిది మండలాలకు చెందిన 1,165 గ్రామ పంచాయతీలు, 8 పురపాలికల్లో భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ల అనుమతులకు సంబంధించి తొలిసారిగా పంచాయతీ కార్యదర్శులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని తుడా ఉపాధ్యక్షుడు శుభం భన్సల్ అధ్యక్షతన బుధవారం కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించారు. దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థిరాస్తి వ్యాపారాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నిబంధనలను సడలించిందని, క్షేత్రస్థాయిలో వాటి గురించి తెలియజేయడానికి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం శుభం భన్సల్, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలాదేవి మాట్లాడారు. తుడా అధికారులు దేవికుమారి, వాసుదేవ నాయుడు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

చెరువులను చెరబట్టారు!

- స్థిరాస్తి వ్యాపారం ముసుగులో కబ్జా
- నిద్రావస్థలో రెవెన్యూ అధికారులు

నాయుడుపేట, న్యూస్‌టుడే: నాయుడుపేట పట్టణంలో కొందరు స్థిరాస్తి వ్యాపారులు రాజకీయ నేతలను అడ్డం పెట్టుకుని సాగు నీటి చెరువు స్థలాలను కబ్జా చేస్తున్నారు. మూడు చెరువులకు సంబంధించి 55 ఎకరాలు అన్యాక్రాంతమైనా స్థానిక రెవెన్యూ అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉంది.

పట్టణ పరిధిలోని ఎల్ఏ సాగరం రెవెన్యూ పరిధిలో పెద్దచెరువు, అన్నాచెరువు, రాఘవరెడ్డి చెరువులు ఉండేవి. గతంలో వీటి ద్వారా పంట పొలాలకు సాగునీరు సరఫరా జరిగేది. ఆయకట్టు పరిధిలో భూములన్నీ స్థిరాస్తి వ్యాపారంతో ఇళ్ల ప్లాట్లుగా మారడంతో ఇరవై ఏళ్లుగా చెరువుల కింద నీటి వినియోగం లేకుండా పోయింది. దీనికితోడు మూడు చెరువులకు దగ్గరగా 71 నంబరు జాతీయ రహదారి ఏర్పడటంతో చెరువు భూములను రాజకీయ నాయకుల అండతో కబ్జా చేస్తుండటంతో నీటి వనరులు కనుమరుగయ్యాయి.

అక్రమ లేఅవుట్ల ద్వారా చెరువు స్థలాల విక్రయం

తుడా లేదా పట్టణ ప్రణాళిక విభాగం అనుమతితో లేఅవుట్ వేస్తే సర్వే నంబరులోని మొత్తం విస్తీర్ణంలో ఎన్ని ప్లాట్లు వేశారు? రోడ్లు, సామాజిక అవసరాలకు కేటాయించిన స్థలమెంత? ప్లాట్ల నంబర్లు, పొడవు, వెడల్పుతో కూడిన వివరాలు సబ్‌రిజిస్ట్రార్, సంబధిత కార్యాలయాల్లో ఉంచుతారు. దీని ప్రకారం ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేస్తారు. ఇందుకు భిన్నంగా చెరువులకు దగ్గరగా ఉన్న పట్టా భూములు కొనుగోలు చేయడం, ఇందులో చెరువు భూమి కలిపేసి అనధికార లేఅవుట్లు నిర్మిస్తున్నారు. అనంతరం అడ్డగోలుగా పట్టా భూమి ఉన్న సర్వే నంబరుతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.

రహదారి పక్కనే ఉన్న అన్నాచెరువులో కబ్జా చేసి చదును చేసిన దృశ్యం

పట్టణంలో కబ్జాకు గురైన చెరువుల వివరాలు

చెరువు	సర్వే నంబరు	విస్తీర్ణం (ఎకరాల్లో)
అన్నా చెరువు	140	10.55
పెద్ద చెరువు	109	68.78
రాఘవరెడ్డి చెరువు	161	16.75

పక్క భూముల సర్వే నంబర్లతో.. చెరువు విస్తీర్ణానికి చెందిన సర్వే నంబరు కాకుండా పక్కనే పట్టా భూమికి ప్లాట్లుగా విభజించి అక్రమ పద్ధతిలో విక్రయిస్తున్నారు. ఇలా మూడు చెరువులకు సంబంధించి 55 ఎకరాల వరకు అక్రమ పద్ధతిలో చెరువు స్థలాలను విక్రయించినట్లు తెలుస్తోంది.

హెచ్చరికలతో సరి

ఎల్ఏ సాగరం పెద్ద చెరువులో ఆక్రమణలు తొలగించాలంటూ గతంలో కొందరు రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆక్రమణదారులు ప్రవేశించకుండా కోర్టు స్టేటస్ కో ఇచ్చింది. దీన్ని అతిక్రమించి రాజకీయ అండతో కొందరు పంటలు సాగు చేస్తున్నారు. దీనిపై తహసీల్దారు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నా కార్యరూపం దాల్చలేదు.
- 17 ఎకరాల విస్తీర్ణం కలిగిన రాఘవరెడ్డి చెరువులో 6 ఎకరాల వరకు ఆక్రమణలు జరిగాయి. దీంతో మిగిలిన ఆయకట్టుకు కూడా నీరు సరఫరా కావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.

- **ఆక్రమణలు అడ్డుకుంటున్నాం..** అన్నా చెరువులో తాజాగా జరిగిన ఆక్రమణలు అడ్డుకుని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశాం. ఎల్ఏ సాగరం చెరువులో ప్రవేశం లేకుండా కోర్టు స్టే ఉంది. ధిక్కరణ కేసులు నమోదు చేస్తాం. **- రాజేంద్ర, తహసీల్దారు**

(c) eenadu

శ్రీవారి ఆలయం ఎదుట కుటుంబ సభ్యులతో సీజే కె.ఆర్.శ్రీరామ్

శ్రీవారి సేవలో మద్రాస్ హైకోర్టు సీజే

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ కె.ఆర్. శ్రీరామ్ బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న సీజేకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

సినీ హీరో ఆశిష్‌రెడ్డి, అద్వైతరెడ్డి దంపతులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని కలెక్టర్ వెంకటేశ్వర్, తమిళనాడు భాజపా నాయకుడు అన్నామలై, హీరో ఆశిష్‌రెడ్డి, అద్వైతరెడ్డి దంపతులు, నిర్మాత ఎస్‌.లోహిత్, వైకాపా నాయకుడు మార్గాని భరత్ దర్శించుకున్నారు. ఆలయం వెలుపల సినీ నిర్మాత మాట్లాడుతూ.. తమ ప్రొడక్షన్‌లో తమిళ్‌లో జననాయగన్, తెలుగులో జననాయకుడు పేరుతో సినిమాను నిర్మించామని, చిత్రం విజయవంతం కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఆశిష్‌రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే తన నూతన చిత్రం దేత్తడి ప్రారంభం కాబోతుందని తెలిపారు.

సినీ నిర్మాత లోహిత్


భాజపా నాయకుడు అన్నామలై

శిలగానే.. మిగిలి దుఃఖిస్తోంది

☛ తితిదే కళాశాలలో ఆగిన విగ్రహాల తయారీ

☛ మూడు మాసాలుగా ఎదురుచూపులు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే పరిధిలో విగ్రహాల తయారీ మందగించింది. కపిలతీర్థం- అలిపిరి రహదారిలోని శిల్ప కళాశాల ఆధారంగా ఎన్నో ఆలయాల విగ్రహాల ప్రతిష్ఠలో కీలకభూమిక పోషిస్తోంది. ఇక్కడి నుంచి విగ్రహాలు తీసుకెళ్లి వారసత్వం ఏటా పెరుగుతూనే ఉంది. అయితే గత ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం.. ప్రస్తుత అధికారుల తీరుతో తయారీ నెమ్మదించిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మూడు మాసాలుగా సరిపడా కృష్ణశిలల కొరత నెలకొనడంతో అవసరాల్లు ప్రభావం పడుతున్నాయి.

విగ్రహాలు తితిదే శిల్ప కళాశాలలో ప్రాణం పోసుకుంటున్నాయి. కళాశాలలో చదివిన విద్యార్థులు ఇక్కడే వాటి తయారీలో పాలుపంచుకుంటూ ఉపాధి పొందుతున్నారు.

తితిదే ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాల్లో నూతన ఆలయాల నిర్మాణం, విగ్రహాల సరఫరా ఒకటి. ఎవరైనా విగ్రహాలు కావాలని అడిగితే 75% రాయితీపై అందిస్తోంది. హరిజన, గిరిజనవాడల్లో ఆలయాలు ఉంటే పూర్తిగా ఉచితం. ఏటా 1,200 నుంచి 1,500

తితిదే ఆధ్వర్యంలోని శిల్ప తయారీ కేంద్రం

కృష్ణ శిలలకు డిమాండు

విగ్రహాల తయారీకి కృష్ణశిలలు ప్రసిద్ధి. పేరొన్నికగల ఈ శిలలు కడప జిల్లాకు 28 కి.మీ. దూరంలోని మూడు గ్రామాల్లో దొరుకుతాయి. తిరుపతి సమీప పరిసరాల్లో లభిస్తాయి. తితిదేకు ఏటా తమ్మిది వేల చదరపు అడుగుల శిలలు అవసరం కావడంతో వాటి సరఫరా కోసం టెండర్లు పిలుస్తుంది. చదరపు అడుగు మార్కెట్లో రూ. 800-1,200 వరకు ఉంది.

సకాలంలో అందించలేక..

గత ప్రభుత్వంలో సరైన సమయానికి విగ్రహాలు అందించలేకపోవడంతో 600 నుంచి 800 విగ్రహాలు కళాశాలకే పరిమితం అయినట్లు సమాచారం. దీంతో వాటిని దేవస్థానం అదికారులే అవసరం ఉన్న చోటుకు తరలించాల్సి వచ్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం డిమాండు ఉన్నా 75% వరకు విగ్రహాలు మాత్రమే అందించగలుగుతున్నట్లు అధికారులు, శిల్పులు చెబుతున్నారు. మరోవైపు ఉచితంగా శిలలు పొందడానికి నిబంధనలు కఠినంగా ఉండటంతో ఆయా ఆలయాల నిర్వాహకులు తమకు విగ్రహాలు సమయానికి అందించలేకపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టెండర్ల ప్రక్రియ పూర్తయింది

శిల్ప కళాశాల అవసరాలకు రూ.కోటి విలువైన కృష్ణశిలల సరఫరాకు టెండర్ల ప్రక్రియ పూర్తిచేశాం. అగ్రిమెంట్ దశలో ఉంది. త్వరలో తయారీకి నాణ్యమైన శిలలు అందుబాటులోకి వస్తాయి. ఇకపై విగ్రహాలు తయారు చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- మనోహరం, ఇన్‌ఛార్జి ఎస్‌ఈ, తితిదే ఇంజినీరింగ్ విభాగం

ఎక్కడపడితే అక్కడ ఉన్న చిన్న విగ్రహాలు

క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో-2025 కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న తుడా ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి, క్రెడాయ్ సభ్యులు, బ్యాంకర్లు

స్థిరాస్తి వ్యాపారంలో నమ్మకమే పెట్టుబడి

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో స్థిరాస్తి వ్యాపారం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, తిరుపతి పరిసరాల్లో రానున్న కాలంలో జరిగే అభివృద్ధిలో క్రెడాయ్ కీలక భూమిక పోషించాలని తుడా ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. సెప్టెంబర్ 5, 6, 7 తేదీల్లో క్రెడాయ్ తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రాపర్టీ ఎక్స్‌పో-2025 ఏర్పాట్లు ఆరంభ సమావేశానికి (కర్టెన్ రైజర్) ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగరంలోని ప్రైవేటు హోటల్లో క్రెడాయ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, ఛైర్మన్ గోపీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్బీఐ డీజీఎం దినేష్ గులాటి, ఆర్‌ఎం వెంకటేశ్వర్లు, ఐసీఐసీఐ బ్యాంక్ జోనల్ మేనేజర్ మనోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు మాట్లాడుతూ బిల్డర్లు, బ్యాంకర్లు, నిర్మాణ సామగ్రి అందించే సంస్థలు, కొనుగోలుదారులు, వినియోగదారులను ఒకే వేదికపైకి తెచ్చే ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రెడాయ్ తిరుపతి చాప్టర్ కార్యదర్శి నరసింహారెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఆశ కార్యకర్తల నియామకానికి దరఖాస్తులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల పరిధిలో 27 మంది ఆశ కార్యకర్తల నియామకం నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో డా.బాలకృష్ణ నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పథకం కింద 25-45 ఏళ్లలోపు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. వైద్యాధికారులకు ఈ నెల 16వ తేదీలోగా దరఖాస్తులు అందించాలని సూచించారు.

రాష్ట్రంలో చక్కని పాలన

శ్రీవారి ఆలయం ఎదుట కుటుంబ సభ్యులతో ఎంపీ సీఎం రమేష్

తిరుమల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన చక్కగా కొనసాగుతోందని ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి పనుల కోసం ప్రధాని నరేంద్రమోదీ మూడు పర్యాయాలు వచ్చారన్నారు. ప్రస్తుతం రైతులకు మేలు జరిగేలా జిల్లాలో కృష్ణ, గోదావరి నదుల జలసవ్వడిని సంతరించుకున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

భాజపా.. బలం పెంచుకుందాం

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో భాజపా కీలకమని, రానున్న కాలంలో మనం బలం పెంచుకోవడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని, నాయకులు కార్యకర్తలు యాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్యలో ఉండాలని రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ పేర్కొన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా విచ్చేసిన ఆయనకు భాజపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కార సభను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని, అందుకు తానే ఒక ఉదాహరణని, ప్రస్తుత పరిస్థితుల్లో భాజపాలో పనిచేయడం ఒక అవకాశంగా భావించాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్, వరప్రసాద్, దీపక్ యాదవ్, దస్తగిరి, ప్రభాకర్, సుబ్బు యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ

20 టన్నుల కూరగాయలతో శాకంబరి అలంకారం

కాణిపాకం, న్యూస్‌టుడే: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయకస్వామి, అనుబంధ ఆలయమైన శ్రీ మణికంఠేశ్వరస్వామి వారి ఆలయంలోని అమ్మవారికి ఇరవై టన్నుల కూరగాయలతో గురువారం శాకంబరి అలంకారం చేయనున్నట్లు ఈవో పెంచల కిషోర్ బుధవారం తెలిపారు. అవసరమైన కూరగాయలను పలమనేరు, కర్ణాటక రాష్ట్రం బెంగళూరు, వడ్డిపల్లె, కోలారు, ములబాగల్, తమిళనాడు రాష్ట్రం హోసూరు ప్రాంతాల్లోని కూరగాయల మార్కెట్ యాజమాన్యం భక్తితో ఉచితంగా అందజేశారని చెప్పారు. ఈ మేరకు కార్మికులు అలంకారాలు చేయడంలో నిమగ్నమయ్యారన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

సిద్ధం చేసిన కూరగాయలు

జగన్ పర్యటన అడ్డుకోలేకపోయారు: భూమన

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న తమ నాయకులు, కార్యకర్తలకు నోటీసులిచ్చినా మామిడి రైతులకు మద్దతుగా వైకాపా అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం తిరుపతిలోని పార్టీ కార్యాలయంలో నగర మేయర్ శిరీషతో కలిసి ఆయన మాట్లాడారు. రైతులకు భరోసా కల్పించేందుకు జగన్ వస్తే పోలీసులు ఎక్కడికక్కడ బారికేడ్లు పెట్టి, లాఠీఛార్జి చేసి భయానక వాతావరణం సృష్టించినా, అణచివేత చర్యలు చేపట్టినా జగన్ పర్యటనను అడ్డుకోలేకపోయారన్నారు.

శ్రీసిటీని సందర్శించిన కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి

శ్రీసిటీ (వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ ఉన్నతాధికారులతో కలిసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఆయనకు ప్రణాళిక, పారిశ్రామిక ప్రగతి, ఇతర వ్యాపార అనుకూల పరిస్థితులను వివరించారు. అనంతరం ఆయన పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమై పారిశ్రామిక కార్యకలాపాలు, భవిష్యత్ విస్తరణ, వ్యాపారం, మౌలిక సదుపాయాలు, నివాసగృహాల డిమాండ్, దార్మిటరీలు, తక్కువ ఆదాయ వర్గాలకు సరసమైన అద్దె గృహాలపై చర్చించారు. వినూత్న ప్రణాళికలతో ముందుకొస్తే పూర్తి సహకారం అందిస్తామని ఆయన శ్రీసిటీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆలిస్టార్ పరిశ్రమను సందర్శించారు. సంయుక్తకార్యదర్శి ఇషా కాలియా, తిరుపతి నగర కమిషనర్ మౌర్య పాల్గొన్నారు.

శ్రీసిటీ గురించి కార్యదర్శికి వివరిస్తున్న ప్రతినిధులు

మిట్టపాళెం ఏఎన్ఎం బదిలీపై వివాదం

ఈనాడు, తిరుపతి: చంద్రగిరి మండలం మిట్టపాళెం ఏఎన్ఎం అన్నపూర్ణ బదిలీ వివాదస్పదంగా మారింది. బుధవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద ఆమె విలపిస్తూ సమర్పించారు. తాను మిట్టపాళెం సచివాలయంలో కొంతకాలంగా లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే స్థానిక నేతలు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని, మంగళవారం బదిలీ కౌన్సెలింగ్ జరుగుతుండగా డీఎంహెచ్‌వో సుధారాణి ఫోన్‌చేసి చిత్తూరుకు రావాలని చెప్పడంతో వెళ్లి కలిసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఫోన్‌చేసి కచ్చితంగా కుప్పానికి పంపించాలని చెప్పారని, తన భర్త తిరుమల ఆర్టీసీలో కంట్రోలర్‌గా ఉన్నారని, స్పౌస్ కోటా వర్తిస్తుందని, తాను ఇచ్చిన ఐదు ఆప్షన్లలో ఖాళీ ఉన్నచోట నియమించి న్యాయం చేయాలని కోరారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఎమ్మెల్యే పేరును ప్రస్తావిస్తూ ఆమె చేసిన ఆరోపణలను చిత్తూరు డీఎంహెచ్‌వో సుధారాణి ఖండించారు.

ఆన్‌కాల్ డ్రైవర్లకు అవకాశం

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీ మంగళం డిపోలో పనిచేయడానికి ఆసక్తిగల హెవీ లైసెన్స్ డ్రైవర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ కె.సుధాకర్ పేర్కొన్నారు. పుంగనూరు డిపో మేనేజర్‌గా ఉన్న ఆయన సాధారణ బదిలీలో భాగంగా మంగళం డిపో మేనేజర్‌గా నియమితులయ్యారు. 40 సంవత్సరాలలోపు ఉండి హెవీ లైసెన్స్ పొంది ఒకటిన్నర సంవత్సరం పూర్తయి బస్సులు, లారీలు నడిపిన అనుభవం ఉన్న డ్రైవర్లు అర్హులని తెలిపారు. రోజువారీ లెక్కన 8 గంటలకు రూ. 800, 12 గంటలకు రూ.1200 చొప్పున చెల్లిస్తామన్నారు.

ప్రాజెక్టు ఫెలో భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ, ఆర్థ-ఐసీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టులో ప్రాజెక్టు ఫెలో భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య డి.ఎం.మమత తెలిపారు. మహిళా వర్సిటీ, ఐఐటీ, ఐజర్, కుప్పం ద్రవిడ వర్సిటీ ప్రాంగణాల్లో బయోడైవర్సిటీ రిజిస్టర్ సృష్టిలోపాటు జీవవైవిధ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే అంశంపై ఈ ప్రాజెక్టు ఉంటుందని పేర్కొన్నారు. బీఎస్సీ డిగ్రీ/ బీటెక్/ టెక్నాలజీ కోర్సుల్లో మూడు సంవత్సరాల డిప్లొమా అర్హత ఉన్న మహిళలు, పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 13లోపు సెక్రటరీ విభాగంలో అందజేయాలని, మరుసటి రోజు మధ్యాహ్నం పరిపాలనా భవనం కమిటీ హాల్లో జరిగే ముఖాముఖి హాజరు కావాలని సూచించారు.

చికెన్ ధరలు	
వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	105
రిటైల్	127
లేయర్	112
బ్రాయిలర్	184
బ్రాయిలర్ స్కిన్ లెస్	210
లేయర్ మాంసం	190

కైలాసధామం.. సమాచారం శూన్యం

రూ.2.5 కోట్లు నిరుపయోగం

సువర్ణముఖి తీరంలో ఏర్పాటు చేసిన ముక్తిధామం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దక్షిణ కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో హిందూ శ్మశానవాటిక నిర్వహణపై స్వరత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాటిక అభివృద్ధికి పురపాలక సంఘ నిధులు రూ.2.50 కోట్లు వ్యయం చేశారు. ఇంత చేసినా చివరకు మళ్లీ సువర్ణముఖి నదిలోనే మృతదేహాలకు దహనం చేయాల్సిన దుస్థితి. దీనిపై పట్టణ ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఎవరైనా చనిపోయారంటే.. ఆ ఇంట్లో ప్రధానంగా తలెత్తే సమస్య అంత్యక్రియలు. ఇక్కడ శ్మశానవాటికలో ఏళ్ల తరబడి సాగుతున్న దందాతో సామాన్యులు, మధ్యతరగతికి అవస్థలు తప్పడం లేదు. అంత్యక్రియల నిర్వహణకు ఓ సామాజిక వర్గం అనధికారికంగా రూ.25- 30 వేలు వసూలు చేస్తుండటం పట్ల విమర్శలు గుప్పుమంటున్నాయి.

తప్పని వ్యయప్రయాసలు

దక్షిణ కైలాస ముక్తిధామంలో మృతదేహాన్ని దహనం చేయాలంటే రూ.5 వేలు చెల్లించాలి. అయితే ప్రస్తుతం ఇంత వసతులతో నిర్మించిన ముక్తిధామం నిరుపయోగం అవుతోంది. కారణం ఇక్కడ మృతదేహాలను దహనం చేయాలంటే ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి. అందుకని అప్పులు చేసి ప్రైవేటు వ్యక్తుల ద్వారా వేలాది రూపాయలు సమర్పించుకుని కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంటున్నారు. సమాచారం అందుబాటులో లేని కారణంగా ముక్తిధామం సేవలు వినియోగించుకునే వాళ్లు లేకుండా పోయారు. వారం రోజులుగా ఎవరూ దహనక్రియలు చేయించలేదు. ముక్తిధామానికి సంబంధించి పురపాలక సంఘ అధికారులు సూచికలు ఏర్పాటు చేయడం, రాత్రికి రాత్రి గిట్టని వాళ్లు తొలగించడం ఆనవాయితీగా మారింది. అయితే ప్రస్తుతం శాశ్వత సూచికలు ఏర్పాటు చేయడం, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సచివాలయాల్లోనూ అందుబాటులో ఉంచితే బాగుంటుంది. ఆ దిశగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

భక్తులతో వేనాడు దర్గా కిటకిట

తడ, న్యూస్‌టుడే: మండలంలోని వేనాడు హజరత్ షేక్ దావూద్ షావలిల్లాహ్ దర్గా భక్తులతో కిటకిటలాడుతోంది. నెల్లూరు బారా షాహీద్ దర్గాలో రొట్టెల పండుగలో పాల్గొనే భక్తులు తిరుగుముఖంలో వేనాడు దర్గాను దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల భక్తులు పెద్దసంఖ్యలో ప్రైవేటు వాహనాల్లో వేనాడు చేరుకుంటున్నారు. దాంతో అక్కడ ట్రాఫిక్ సమస్యతో పాటు రద్దీ నెలకొంటోంది. దర్గా కమిటీ భక్తులకు తాగునీరు, స్నానపు గదుల కొరత లేకుండా ఏర్పాటు చేసింది. మరో నాలుగు రోజుల పాటు భక్తుల రద్దీ కొనసాగనున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


దర్గాలో భక్తులు

కార్మిక చట్టాల రద్దు దేశద్రోహమే..!

పార్టీ శ్రేణులతో ర్యాలీగా వస్తున్న నారాయణ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: దేశ సంపదను దోచుకున్న కార్పొరేట్ దొంగలు 28 మంది గుజరాత్ నుంచి వచ్చినవారేనని.. వారందరికీ ప్రధాని నరేంద్ర మోదీ దత్తపుత్రుడని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. బుధవారం తిరుపతిలో కమ్యూనిస్టు పార్టీలు, అంగన్‌వాడీ కార్మికులు, ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా నాలుగుకాళ్ల మండపం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసి దేశద్రోహిగా మిగిలిపోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికుల పనిగంటలు హరించారని, రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, చివరకు ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ ఔట్‌సోర్సింగ్ సిబ్బందే విధులు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడారు. అంతకుముందు నగరవీధుల్లో ప్రదర్శనలు నిర్వహించారు.

భార్య సమాధి వద్ద భర్త ఆత్మహత్య

డక్కిలి, న్యూస్‌టుడే: భార్య సమాధి వద్దే భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని పాతనాలపాడు నక్కల కాలనీకి చెందిన డబ్బా జితిన్(40) భార్య అనారోగ్యంతో రెండు నెలల క్రితం మరణించింది. భార్య మృతిని జీర్ణించుకోలేక.. అప్పటి నుంచి నిత్యం ఆమెను తలుచుకుంటూ బాధపడేవాడు. బుధవారం తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. భార్య సమాధి వద్దకు వెళ్లి దగ్గర్లోని ఓ చెట్టుకు ఉరేసుకొని చనిపోయాడు. ఎస్సై శివశంకరరావు మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

ఆరుగురి అరెస్టు.. గంజాయి స్వాధీనం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఆరుగురిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మురళీకృష్ణ తెలిపారు. సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ లేఅవుట్‌కు చెందిన కంపా చంద్రకాంత్, విజయవాడకు చెందిన అంకాల భారత్ కౌషాల్, తడ మండలం వెండ్లూరుపాడుకు చెందిన బూరగ తేజ, అనపగుంటకు చెందిన పరంగి నరేంద్ర, సూళ్లూరుపేటకు చెందిన మొహిద్దీన్ శైలేష్, నాగరాజాపురానికి చెందిన వేనాటి శ్రీనులను అరెస్టు చేశారు. వీరి నుంచి పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని, నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై బ్రహ్మనాయుడు తదితరులున్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

☛ రెండు కార్లు పరస్పరం ఢీ..

☛ ఇద్దరు న్యాయవాదుల దుర్మరణం

రాజగోపాల్ (పాత చిత్రం)


సుబ్రహ్మణ్యం యాదవ్ (పాత చిత్రం)

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం ఊటుకూరు సమీపంలో తిరుపతి-కడప జాతీయ రహదారిపై బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు న్యాయవాదులు దుర్మరణం చెందగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. తిరుపతిలోని వాసవి టవర్స్ వద్ద నివాసం ఉంటున్న మాచుపల్లి సుబ్రహ్మణ్యం (64), పీలేరులోని ప్రశాంతినగర్ కాలనీకి చెందిన నూలివీటి రాజగోపాల్ (67) న్యాయవాదులు. ఓ కేసు విషయమై కారులో రాజంపేట న్యాయస్థానంలో వాదనలు వినిపించేందుకు కారులో వచ్చారు. అనంతరం తిరుపతి వెళ్తుండగా మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న మరో కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. మరో కారులో ప్రయాణిస్తున్న వారిలో నంద్యాల జిల్లా రాయచూరు మండలం మంచాలగడ్డకు చెందిన వెంకటేశ్వరరెడ్డి, విజయవర్ధన్‌రెడ్డి, శైలజ, హాసిని, శంకరమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వారు తిరుమలకు వెళ్లి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వెల్లడించారు. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

తాళాలు వేసిన రెండు ఇళ్లలో చోరీ

భారీగా బంగారం, వెండి ఆభరణాల అపహరణ

తొట్టంబేడు, న్యూస్‌టుడే: తాళాలు వేసిన రెండు ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి 9.8 తులాల బంగారం, 18 తులాల వెండి ఆభరణాలు చోరీ చేశారు. ఈ ఘటన శ్రీకాళహస్తి పట్టణంలో బుధవారం ఉదయం వెలుగుచూసింది. రెండో పట్టణ సీఐ నాగార్జునరెడ్డి కథనం మేరకు.. స్థానిక పద్మశాలిపేటలో నివాసిస్తున్న విజయలక్ష్మి ఇంటికి తాళం వేసి మంగళవారం రాత్రి సమీపంలోని వాళ్ల అమ్మ గారింట్లో నిద్రించారు. విజయలక్ష్మి తండ్రి బుధవారం తెల్లవారుజామున విధులకు వెళ్తూ ఇంటి తాళాలు తెరిచి ఉండటంతో చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. దుండగులు ఇంటి తలుపుల గడిని చాకచక్యంగా తీసి, బీరువా తాళాలు పగలగొట్టి అందులో దాచిన 82 గ్రాముల బంగారు, 180 గ్రాముల వెండి ఆభరణాలు తీసుకెళ్లారు. ఆ ఇంటి పక్కనే ఉండే మునిరాజా రాత్రి మెడపై నిద్రించాడు. దుండగులు ఆ ఇంట్లోకి వెళ్లి 16 గ్రాముల బంగారాన్ని దోచుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలాలు పరిశీలించారు. విచారించి కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.8-3, 1వ అంతస్తు, బోడా కాంప్లెక్స్, రాజా వీధి, వెంకటగిరి, తిరుపతి జిల్లా - 524132

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.09.07.2025 న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **నాగమల్లి దుర్గా ప్రసాద్** తండ్రి మునిక్రిష్ణయ్య, డి.నెం.4-754-1, దిగువ సన్నిధి వీధి, శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా - 517644

2) **ఎన్.రాజేశ్వరి** భర్త మునిక్రిష్ణయ్య, డి.నెం.2-771, కొండమిట్ట, శ్రీకాళహస్తి జిఎస్‌టి సెంటర్, చిత్తూరు జిల్లా- 517644

3) **ఎన్.వినయ్‌కుమార్** తండ్రి లేట్ క్రిష్ణయ్య, డి.నెం.2-771, కొండమిట్ట, శ్రీకాళహస్తి జిఎస్‌టి సెంటర్, చిత్తూరు జిల్లా- 517644

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.25,85,551/- (ఇరవై ఐదు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే)

ఋణఖాతా నెం.VENKGTF2202280001;

డిమాండ్ నోటీసు తేది:31.05.2024

స్థిరాస్తుల వివరములు:-

శ్రీ పొట్టిశ్రీరారాములు నెల్లూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్‌జిల్లా, శ్రీకాళహస్తి సబ్‌జిల్లా, శ్రీకాళహస్తి టౌన్ మరియు మున్సిపాలిటీ పానగల్ గ్రామలెక్కదాఖలా ఎ.ఎం.పుత్తూరు, డి.నెం.15-492 దగ్గర, మాగాణి సర్వేనెం.66/3 లో ఎ.2.11 సెంట్లు, మాగాణి సర్వేనెం.79/1 లో ఎ.0.14 సెంట్లు, మాగాణి సర్వేనెం.79/1బి లో ఎ.0.12 సెంట్లు, మాగాణి సర్వేనెం.79/2 లో ఎ.0.21సెంట్లు, మాగాణి సర్వే నెం. 79/3 లో ఎ.0.20 సెంట్లు, మాగాణి సర్వేనెం.79/15 లో ఎ.0.21 సెంట్లు మరియు సర్వేనెం.79/16 లో ఎ.0.09 సెంట్లు మరియు ఇందున ఎ.0.05 సెంట్లు పై అన్ని సర్వే నెంబర్ల యొక్క పూర్తి విస్తీర్ణ ఎ.3.07 సెంట్లు భూమిని మార్పుచేసి వేసిన ఇండ్ల ప్లాట్ల లేఔట్‌లో ప్లాటు నెం.67 గల ఖాళీ ఇంటి స్థలం. హద్దులు: తూర్పు: ఇతరుల స్థలం, పడమర: 30అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.66, దక్షిణం: 30అ. వెడల్పు గల రోడ్డు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.24మీ. ఉత్తరం నుండి దక్షిణం: 30అ. 9.14మీ. వెరశి మొత్తం విస్తీర్ణ: 1500 చ.అ. లేదా 166.66 చ.గ. లేదా 139.32 చ.మీ.ల ఖాళీ స్థలం మాత్రమే. **పై ఆస్తి శ్రీ ఎన్.రాజేశ్వరి భర్త మునిక్రిష్ణయ్య పేరున వున్నది.**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: వెంకటగిరి
తేది: 09.07.2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఋణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, ఋణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

HEALTH & CARE

శ్రీ విష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: Dr. K. కీర్తన గారిచే పురిటి బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి లో కరకంబాడి రోడ్డు లోని గెస్ట్ లైన్ డేస్ హోటల్ వెనుక, రాధేశ్యామ్ అపార్ట్ మెంట్ నందు ఫ్లాట్ నెం: 101, 2500 Sft, ఫుల్ ఫర్నిష్డ్, అమ్మకమునకు కలదు. Cont: 9845458960, 9440310989.

PLOT FOR SALE

GENERAL

నేషనల్ హైవేకి ఆనుకొని తిరుపతి IIT దగ్గర ఫైనల్ అప్రూవ్డ్ కలిగిన ప్లాట్లు అతి తక్కువ ధరకే ✆ 95027 74175/ 79959 92114.

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీకి ఎదురుగా ఇంటి నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

తిరుపతి, MRపల్లి, ధనలక్ష్మీనగర్‌లో D.No: 23-1-102/16 నెంబర్‌లోని బాలాజీ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు కావలెను. జీతం: 16,000/-. ✆ 89776 07644.

అభ్యుదయ వెల్ఫేర్ సొసైటీ వారి ద్వారా మంగళం నందు అసిస్టెంట్ మెకానిక్స్‌గా పనిచేయుటకు ITI పాసైన వారు వెంటనే కావలెను. Sal+PF+ESI ఉచిత బస్సు. సంప్ర: ✆ 92906 27462, 97045 14590.

తిరుపతిలోని ప్రముఖ కళ్యాణ మండపం నందు పనిచేయుటకు 45 సం॥ల లోపు వయస్సు కలిగిన వాచ్‌మెన్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 93939 29311, 93999 29311.

శ్రీసిటీలో ప్రముఖ MNC చాక్లెట్ తయారీ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్ కావలెను. 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం రూల్ 61A ప్రకారం సేఫ్టీ ఆఫీసర్ నియమించబడును. అర్హత : B.Tech, డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మరియు తగిన అనుభవం కలిగి ఉండవలెను. అర్హత అనుభవాన్ని బట్టి Salary నిర్ణయించబడును. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి అర్హత మరియు అనుభవం గలవారు ఈ క్రింది MAIL IDకి మరియు ఆఫీసు చిరునామాకు BIO-DATA పంపగలరు. bhaskar.rao@mdlz.com. Mondelez India Foods Pvt. Ltd. (Formerly Cadbury India Ltd) 6055, Central Express Way Sector-25, Sri City, Tirupati District. 517646.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణ తగదు

తిరుపతి (నగరం): విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణ వెంటనే విరమించుకోవాలని, బకాయిపడ్డ కరవు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని ఏపీ ఎస్పీడీసీఎల్ ఐకాస ఛైర్మన్ దేవేంద్రరెడ్డి, కన్వీనర్ రాఘవరెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం భోజన విరామ సమయంలో విద్యుత్తు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. బాలాజీ, చంద్రశేఖర్, నరేంద్రనాథ్, జయరామ్, నాగరాజు, గుణశేఖర్, చలపతి, గోపి, మురళి, దామోహర్‌రెడ్డి, వేణుగోపాల్, బాలసుబ్రహ్మణ్యం, రమేష్ పాల్గొన్నారు.

ఇద్దరికి డాక్టరేట్

తిరుపతి (మహిళా వర్సిటీ): శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ నుంచి న్యాయవిభాగం పరిశోధక విద్యార్థిని కీచగారి శ్రావణి, బయోసైన్సెస్ అండ్ సెరికల్చర్ విభాగం నుంచి కె.బాలశిరీషలకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బేస్‌బాల్ జట్లు

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించిన పురుషుల, మహిళల జట్ల ఎంపిక జరిగింది. మంగళం ట్రెండ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కేశవులు నాయుడు, తిరుపతి జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు సోము రవికుమార్, పీపుల్ ఛారిటీ అధ్యక్షుడు మోహన్ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. అనంతరం జిల్లా జట్ల వివరాలను వెల్లడించారు. 150 మంది క్రీడాకారులు హాజరవ్వగా 36 మంది సభ్యులతో పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేశారు. ఎంపికైనవారు ఈనెల 12 నుంచి 14 తేదీవరకు సత్యసాయి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాస్

పట్టణ సమగ్రాభివృద్ధికి సాంకేతిక సహకారం

తిరుపతి (రెవెన్యూ), న్యూస్‌టుడే: తిరుపతి పట్టణ సమగ్రాభివృద్ధికి సాంకేతిక, పర్యవేక్షణ సహకారం అందిస్తామని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తిరుపతి సమగ్రాభివృద్ధిపై స్టేక్‌హోల్డర్లతో ఆయనతోపాటు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి (అమృత్) ఇషా కాలియా, సాంకేతిక సలహాదారు రోహిత్ కక్కర్, కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జేసీ శుభం భన్సల్, నగరపాలిక కమిషనర్ మౌర్యతో కలసి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. దేశంలో వివాహ పరిశ్రమ విలువ సుమారు లక్ష కోట్లని, తిరుపతిని డెస్టినేషన్ వెడ్డింగ్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికల అవసరం ఉందన్నారు. కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తిరుపతి జిల్లా భౌగోళిక పరిస్థితులను వివరించారు.

సమస్యలకు తక్షణ.. పరిష్కారం

స్పందనకు వందనం

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంలోని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కార మార్గాలు చూపడంలో 'మేమున్నాం... మీకు తోడుగా' వేదికగా నిలుస్తోంది. కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాలతో ఆరోగ్యాధికారి డా.యువ అన్వేష్, ఎస్ఈ శ్యాంసుందర్, ప్రణాళిక విభాగం అధికారుల చొరవతో సత్వరం పరిష్కారం అవుతున్నాయి. కేశవాయనగుంట, బైరాగిపట్టెడ ప్రధాన మార్గంలో వాహనాల పార్కింగ్ సమస్యపై వ్యాపారులను హెచ్చరించారు. రామానుజ కూడలిలో గరుడ వారధి కింద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ఇంజినీరింగ్ అధికారులు అధ్యయనం చేస్తున్నారు. భవానీనగర్‌లోని దేవేంద్ర థియేటర్ పక్క సందులో వ్యర్థాలను తొలగించారు. రాములవారి ఆలయ మాడవీధుల్లో అనధికారిక పార్కింగ్, ఆక్రమణలు, అపరిశుభ్రతపై మాడవీధుల్లో పర్యటించి పరిష్కార చర్యలు చేపట్టారు. రాయల్ చెరువు రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి అన్నమయ్య విగ్రహ కూడలి వరకు ఉన్న కాలువల్లో పూడిక తీయించారు. ఇందిరా మైదానం చుట్టూ జరుగుతున్న బహిరంగ మలమూత్ర విసర్జన, కొర్లగుంట అశోక్‌నగర్, వివేకానంద కాలనీల్లో ఇంటింటి చెత్త సేకరణ.. తాతయ్యగుంట ఆరోగ్య కేంద్రం వద్ద చెత్త కుప్పలు, పాత తిరుచానూరు రోడ్డు, వివేకానందనగర్‌లో చెత్త సమస్యలను పరిష్కరించారు. న్యూ బాలాజీకాలనీలో అడ్డదిడ్డంగా వాహనాలు ఆపకుండా చర్యలు చేపట్టారు. కేశవాయనగుంటలో పూడిక సమస్యను పరిష్కరించారు. మహిళా వర్సిటీ మార్గంలో పచ్చదనం పునరుద్ధరించేందుకు, పంగులూరి సీతమ్మ మార్గంలో వీధి పశువుల కట్టడికి ఉపక్రమించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: సమస్య: కోమలమ్మ సత్రం నుంచి గిరిపురం వెళ్లే మార్గంలో ఏ సమయంలో చూసినా చెత్త దిబ్బ ఉంటోంది. సగం రోడ్డు వరకు చేరి దుర్వాసన వ్యాపిస్తోంది. పశువులు, కుక్కలు చేరి డంపింగ్ యార్డును తలపిస్తున్న ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయించండి. **- వివేక్, గిరిపురం**

సమాధానం: చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు తరలిస్తాం.

- డా.యువఅన్వేష్, నగరపాలిక వైద్యాధికారి

సమస్య: శ్రీదేవి కాంప్లెక్స్ పరిసరాల్లో బహిరంగ మూత్ర విసర్జన ఎక్కువగా ఉంది. రోడ్డుపైన నిలిపి ఉన్న వాహనాల చాటున ఎక్కువగా జరుగుతోంది. దుర్వాసనను వ్యాపిస్తోంది. **- మదన్‌మోహన్, దొడ్డాపురంవీధి**

సమాధానం: సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించి నియంత్రణ చర్యలు చేపడుతాం.

- డా.యువ అన్వేష్, నగరపాలిక వైద్యాధికారి

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధువులకు
గురుపౌర్ణమి శుభాకాంక్షలు
రాజారామ్ క్యాటరింగ్
COOK & MARRIAGE CONTRACTOR
12-43, Bus Stand Road, Tiruchanur,
Ph: 0877-2238936 Cell: 98493 48331, 92901 12616
ఆర్.రాజారాం
అన్ని శుభకార్యములకు క్యాటరింగ్ చేయబడును
ప్రత్యేకతలు: Marriage Meals, Engagement, Birthday, Upanayanam లకు రుచికరమైన వంటకాలు చేయబడును.
హోమ్ డెలివరీ సదుపాయం కలదు
సి.సుబ్రమణ్యం

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు తిరుపతి, ఎం.ఆర్.పల్లి, మారుతినగర్ వాస్తవ్యులు జి.జయరాం నాయుడు గారి కుమారుడు జి.జె.పురుషోత్తం(1), టి.ఎస్.శ్రీనివాసులు గారి కుమారుడు టి.సుబ్రమణ్యం సాయి(2) వారు తెలియజేయునది ఏమనగా... నా కక్షిదారులు ఎ.వి.రఘుదీక్షితులు తండ్రి ఎ.వి. దీక్షితులు గారి వద్దనుండి కొనుగోలు చేయుటకు తేది: 02.05.2025న అగ్రిమెంట్ చేసుకొని యున్నారు. అడ్వాన్స్‌గా కొంత మొత్తం చెల్లించి యున్నారు. సదరు దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయుమన్నారు.కావున సదరు ఆస్తిని మా క్లయింట్ విక్రయ అగ్రిమెంట్ పొందుటకు గాని, రిజిష్టర్ సేల్ డీడ్ చేసుకొనుటకు గాని ఎవ్వరికైననూ ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల సదరు ప్రకటన వెలువడిన 7 రోజులలో మా క్లయింట్‌కు గాని లేదా మాకు గాని మీ యొక్క అభ్యంతరములను తగిన ఆధారాలతో వ్రాత పూర్వకముగా తెలుపుకోవలసినది.ఆపై వచ్చు అభ్యంతరములకు మా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు:-తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ సబ్ డి., తిరుపతి రూరల్ మండలం, వేదాంతపురం పంచాయతీ, నెం.21 తుమ్మలగుంట గ్రూపు నెం.47 వేదాంతపురం గ్రామలెక్కదాఖలా సర్వే నెం.204/9 మరియు 204/10లలో హెచ్‌ఐజి ప్లాటునెం.1,14లో గల సెమిఫినిష్ ఆర్.సి.సి. గ్రౌండ్, ఫస్ట్, సెకండ్,థర్డ్, ఫోర్త్, ఫిఫ్త్ ఫ్లోర్లు గల బిల్డింగ్‌కు హద్దులు కొలతల వివరము: తూర్పు: 100అ. వెడల్పు గల రోడ్డు, పడమర: 40అ. వెడల్పు గల రోడ్డు., ఉత్తరం: హెచ్‌ఐజి ప్లాటు నెం.13, హెచ్‌ఐజి ప్లాటు నెం.2., దక్షిణం: 33 అ. వెడల్పు గల రోడ్డు. **ఈ హద్దుల మధ్యప్లాటు నెం.1కి కొలతలు: తూర్పు** వైపు: అ. 87 లేక మీ.26.524, పడమర వైపు: అ. 62 లేక మీ.18.902, ఉత్తరం వైపు: అ. 84 లేక మీ.25.609, దక్షిణం వైపు: అ. 82 లేక మీ.25.00. మొత్తం చ.అ. 6183.50 లేక చ.గ. 687.05 గల జాగా. **ప్లాటు నెం.14కి కొలతలు:** తూర్పు వైపు: అ. 62 లేక మీ.18.902 పడమర వైపు: అ.50 లేక మీ.15.243, ఉత్తరం వైపు: అ. 60 లేక మీ.18.292, దక్షిణం వైపు: అ.61 లేక మీ.18.597మొత్తం చ.అ. 3388 లేక చ.గ. 376.44 గల జాగా.. వెరశి రెండు కొలతలు చేరి చ.గ. 1063.49 లేక 265.87 అంకణములు గల జాగా, సదరు జాగా లో అసంపూర్తి నిర్మించిన ఆర్.సి.సి. గ్రౌండ్ చ.అ. 4777.625, ఫస్ట్ ఫ్లోర్ చ.అ.4777.625, సెకండ్ ఫ్లోర్ చ.అ. 4777.625, థర్డ్ ఫ్లోర్ చ.అ. 4777.625, ఫోర్త్ ఫ్లోర్ చ.అ. 4777.625, ఫిఫ్త్ ఫ్లోర్ - చ.అ. 4777.625బిల్డింగ్‌తో సహా.

మావిళ్ళ హరీష్,
అడ్వకేట్, నెం.100, ప్రకాశం రోడ్డు, తిరుపతి, సెల్: 9949995779

తెలంగాణలోని తితిదే భూములు రక్షించుకోవాలి

తిరుమల, న్యూస్‌టుడే: తెలంగాణలోని తితిదే భూములను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు అవసరమైన పోరాటాన్ని భాజపా కొనసాగిస్తుందని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్పష్టం చేశారు. బుధవారం ఎంపీ వెంకట సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డితో కలిసి శ్రీవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఉప్పుతింటూ అన్యమత దైవాన్ని పూజించేవారు తితిదేకు అవసరం లేదని, అందుకే ఏఈవో రాజశేఖర్‌రావును సస్పెండ్ చేశామని, భవిష్యత్తులో ప్రతి తితిదే ఉద్యోగి ఇంటిని విజిలెన్స్ అధికారులతో తనిఖీ చేయించి ఇంట్లో అన్యమత చిత్రపటాలు పెట్టుకుని పూజించేవారిని ఉద్యోగం నుంచి తొలగించేలా తితిదే బోర్డులో నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఆలయ ఉద్యోగి అనుచిత ప్రవర్తనపై విచారణ

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో వివాహిత పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఉద్యోగిపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఘటనకు సంబంధించి వారు బుధవారం వివరాలు సేకరించారు. మరోవైపు ఆలయ అధికారుల జోక్యంతో ఫిర్యాదు చేయకుండా వెనుదిరిగిన వివాహిత ఎవరన్నదానిపై రహస్యంగా విచారణ సాగుతోంది. అమ్మవారికి సమర్పించేందుకు తీసుకొచ్చిన పుష్పాలను సైతం సదరు ఉద్యోగి దురుసుగా నేలకొసికొట్టినట్లు వీడియోలో స్పష్టంగా కనిపించడాన్ని విజిలెన్స్ విభాగం గుర్తించింది. దీనిపై పూర్తిస్థాయిలో నివేదిక సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలోనూ ఆయన ఓ ఆలయంలో పని చేసిన సమయంలో తిరుప్పావై సేవకు సంబంధించిన జిలేబీని ఎక్కువ ధరకు అమ్ముకున్న కేసులో సస్పెండైన విషయం తాజాగా అధికారులు గుర్తించారు.

IN THE COURT OF
THE PRINCIPAL JUNIOR CIVIL
JUDGE: TIRUPATI
O.S.No. 167 of 2020
State Bank of India, RASMECCC & SARC rep., by its Chief Manager, office at Upstairs of Hero Showroom Renigunta Road, Tirupati, ...Plaintiff
V/s
M/s. Sri Interiors rep. by its Proprietrix Y.Sreedevi w/o Y.Girish Raghunadh, D.No. 19-14-109/A, Fifth lane, Raghavendra Nagar, Tirupati ...Defendant
SUMMONS TO THE DEFENDANT
The Plaintiff filed the above suit against you seeking to recover suit amount from you and the said suit stands posted to 24.7.2025 for your appearance in the above court. If you fail to appear on that day by 10.30 a.m. before the Hon'ble Court appropriate legal action would be taken against you by the Hon'ble court.
Hearing Date : 24.7.2025
K.RAMESH BABU
Advocate for the complainant,
Tirupati

ప్రశాంతి రెడ్డికి సంఘీభావం..

తిరుపతి (నగరం) : కోవూరు ఎమ్మెల్యే, తితిదే పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని బుధవారం ఉపమేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం తదితరులు కలిసి సంఘీభావం ప్రకటించారు. నల్లపురెడ్డి వ్యాఖ్యలను వారు ఖండించారు.

మెరుగైన పాలన కూటమితోనే సాధ్యం

తిరుపతి (మంగళం, గ్రామీణ) : శాంతిభద్రతలను కాపాడుతూ మెరుగైన పాలన అందించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పులివర్తినాని అన్నారు. మంగళం పంచాయతీ నారాచంద్రబాబునాయుడు కాలనీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు. తిరుపతి గ్రామీణ మండలం మల్లంగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా వేమూరుకు చెందిన మధుశేఖర్ నియమితులయ్యారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని, మండల తెదేపా అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు అమిలినేని మధు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బోరు మోటారు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తలకోన ఆలయ హుండీ లెక్కింపు

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: తలకోనలోని సిద్ధేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం మదనపల్లె దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టరు శశికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వంద రోజులకుగాను శాశ్వత హుండీల ద్వారా రూ. 6,14,674, నిత్యాన్నదానం హుండీ లెక్కింపు ద్వారా రూ.64,984 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో రవీంద్రరాజు తెలిపారు. ఛైర్మన్ సోమనాథరెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా వేళల్లో మార్పు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలం భాగ్యనగరం 11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్తు సరఫరా వేళల్లో స్వల్పమార్పు చేసినట్లు ఈఈ చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఉదయం 11 గంటలకు సరఫరా చేసే సమయాన్ని సాయంత్రం 4 గంటలకు తాత్కాలికంగా మార్చామని, ఈవిషయాన్ని రైతులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రకటన

మా క్లయింటు ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా చంద్రగిరి-517 101 వాస్తవ్యులు కొండిపర్తి హరిశివప్రసాదరావు గారి కుమార్తె నాగ శ్రావణి పూర్ణిమ ప్రస్తుతం **14117 Pine Perch Street, Cary NC 27519, USA** లో ఉద్యోగరీత్యా కాపురం ఉంటూ మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యిందుమూలముగా తెలియజేయునది..

మా క్లయింటు కొండిపర్తి నాగ శ్రావణి పూర్ణిమ, ఆంధ్రప్రదేశ్, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా, కనుపూరు బిట్-2, వౌటపాళెం కాపురస్థులు కరియావుల వెంకట సుబ్బయ్య గారి కుమారుడు హరిబాబు వద్ద తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామం తాలూకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొందుటకు ఇరారు పరముకొని అగ్రిమెంటు పొందియున్నారు. సదరు ఆస్తి హరిబాబు గార్కి వారి భార్య లక్ష్మీప్రసన్న గారు ది. 9-4-2025న దస్తావేజు నెం.1958/2025 సెటిల్‌మెంటు పత్రము ద్వారా సంక్రమించినది. లక్ష్మీప్రసన్న గార్కి ఆమె మేనత్త సర్కారు మునిస్వామినాయుడు గారి భార్య లక్ష్మీనరసమ్మ ది. 10.06.2010న రిజిస్టరు కాని మతింపు నిర్ణయించని వీలునామా అనెడి మరణ శాసనము ద్వారా సంక్రమించినది. సదరు సర్కారు లక్ష్మీనరసమ్మ గార్కి ది. 13-11-2000న దస్తావేజు నెం.5661/2000 వెరుకూరు మునికృష్ణమనాయుడు గారు వ్రాయించి యిచ్చిన క్రయదస్తావేజా ద్వారా సంక్రమించినది అయివున్నది.

ఇంగా సదరు ఆస్తిపై ఎవరికేని ఏవేని అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 15రోజుల లోపుగా క్రింది అడ్రసు వారికి రిజిస్టరు నోటీసు ద్వారా తెలియజేయగలరు. దరిమిలా సదరు ఆస్తి నిర్వివాదమైనదని భావించి మా క్లయింటు సక్రమమైన దస్తావేజు పొందగలరు. తదుపరి వచ్చే ఆక్షేపణలు మా క్లయింటును బైండు వేయజాలవనీ ఈ ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియజేయటమైనది.

షెడ్యూలు: ఆంధ్రప్రదేశ్, తిరుపతి జిల్లా, రిజిస్ట్రేషన్, రూరల్ మండలం, అవిలాల పంచాయతి 3వ వార్డు, సత్యసాయినగర్ రెసిడెన్షియల్ ఏరియాలో నెం.49 గ్రామ లెక్క దాఖలా సర్వే నెం.396/2లో ఖాళీ జాగాకు హద్దులు, కొలతలు. **తూర్పు:** యస్.రమేష్ గారి ప్లాటు జాగా, **పడమర:** చెరుకూరు మునికృష్ణమనాయుడు గారి జాగా, **ఉత్తరం:** 30 అడుగులు వెడల్పుగల రోడ్డు, **దక్షిణం:** అవిలాల వెంకట్రాయుడు గారు విక్రయించిన భూమి. ఈ హద్దుల మధ్యన గల **తూర్పు, పడమర:** ఇరువైపుల అడుగులు 36కు 10.980 మీటర్లున్నూ, **ఉత్తరం, దక్షిణం:** ఇరువైపుల అడుగులు 55కు 16.775 మీటర్లున్నూ ఇందుకు సరియగు 1980 చ.అ.మొత్తం 220 చ.గజాలు లేక 55 అంకణములు గల జాగా పూరా. సదరు జాగా ఇంటి నెం.3/155కు సమీపంలో కలదు.

ఇట్లు: **కోడూరు నాగేశ్వరరావు, కోసూరు సుబ్రహ్మణ్యేశ్వరరావు,** న్యాయవాదులు, ఉయ్యూరు- 521 165, కృష్ణా జిల్లా, **AP**
Cell: 93935 78444, 98486 19545
ఉయ్యూరు. ది.10-7-2025

ప్రతి కుటుంబంలో సంతోషం

తిరుపతి(జీవకోన) సీఎం చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో ప్రతి కుటుంబం అభివృద్ధి సాధించి సంతోషంగా జీవిస్తుందని తెదేపా తిరుపతి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మ, రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. 49వ డివిజన్‌లోని రాజీవ్‌గాంధీకాలనీలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు.

ఏడాది పాలనపై అవగాహన కల్పిస్తున్న సుగుణమ్మ, నీలాయపాలెం విజయ్‌కుమార్

విద్యతోపాటు విలువలు నేర్పించాలి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులకు చిన్ననాటి నుంచే విద్యతోపాటు ఉన్నత విలువలు, దేశభక్తి, భారతీయ సంస్కృతి సంప్రదాయాల గురించి నేర్పాలని తితిదే సీవీఎస్వో కేవీ మురళీకృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక భారతీయ విద్యా భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ నడింపల్లి సత్యనారాయణ రాజు, ప్రిన్సిపల్ డి.పద్మజ పాల్గొన్నారు.

తృతీయ వర్ధంతి
అమ్మా.. నువ్వు
మా అందరి శ్వాసలో ఉన్నావు.
మా ప్రతీ అణువులో ఉన్నావు.
ఆకాశంలో ధృవ తారవై ఉన్నావు.
ఆకాశంలో సూర్యుడువై ప్రకాశిస్తున్నావు.
చుక్కల్లో చంద్రుడువై వెలుగులిస్తున్నావు.
ప్రతీ ఉషోదయాన
వెలుగు తెరవై దర్శనమిస్తున్నావు.
సంధ్యా సమయాన
పిల్లతెమ్మెరవై మమ్మల్ని స్పృశిస్తున్నావు.
మా ఆశ, మా శ్వాస నువ్వే..
నీ రాకకై వేయి కన్నులతో
ఎదురుచూస్తూ ఉంటాం కన్నా...
Shanmuki. C (Soni)
21.03.2000 - 10.07.2022
తల్లి: జయమాధురి పైనేని - తండ్రి: సత్యనారాయణ చౌదరి చలిచీమల
మరియు బంధుమిత్రులు, భీమవరం గ్రామం, చంద్రగిరి మండలం

చెక్కుబౌన్స్ కేసులో డీఎస్పీకి ఆరునెలల జైలు

తిరుపతి (లీగల్): చెక్కుబౌన్సు కేసులో డీఎస్పీకి ఆరునెలల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి పల్లపోలు కోటేశ్వరరావు బుధవారం తీర్పు వెలువరించినట్లు ఫిర్యాది తరపు న్యాయవాదులు రాజశేఖర్‌ఆచారి, రాజేష్ తెలిపారు. కోర్టు రోడ్డులోని అరవపల్లి వీధిలో నివాసం ఉంటున్న ఎండీ షరీఫ్ గతంలో కల్యాణిడ్యాంలోని పీటీసీలో డీఎస్పీగా పనిచేసేశారు. ప్రస్తుతం ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు డీఎస్పీగా పనిచేస్తున్నారు. కుటుంబ ఖర్చుల నిమిత్తం మెదక్ జిల్లాకు చెందిన జి.విజయ్ కుమార్ వద్ద 2015లో రూ.20లక్షలు తీసుకుని ప్రామిసరి నోటు రాసిచ్చారు. 2022లో అసలు, వడ్డీ కలిపి రూ.49,80,000లకుచెక్కు జారీ చేయగా అది బౌన్సు కావటంలో ఫిర్యాది విజయ్ కుమార్ తిరుపతి కోర్టులో కేసు దాఖలు చేయగా న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు.

న్యాయవాది సంతాప సభ నేడు

తిరుపతి (లీగల్): సంఘం సీనియర్ సభ్యుడు ఎం.సుబ్రహ్మణ్యం యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నేపథ్యంలో బుధవారం స్థానిక మూడో అదనపు జిల్లా సెషన్సు కోర్టు ప్రాంగణంలో సంతాపసభ నిర్వహించనున్నట్లు తిరుపతి న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి వి.విద్యానాథరెడ్డి తెలిపారు. అంత్యక్రియలు డీబీఆర్ ఆసుపత్రి రోడ్డులోని వాసవి టవర్స్ అపార్టుమెంట్ వద్ద ఉదయం 11 గంటలకు జరుగుతాయన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ చిత్తూరు జిల్లా, సోమల మండలం, సంజంపేట పోస్ట్, కమ్మపల్లి గ్రామం డి.నెం.4-11లో కాపురముండు టి.రామక్రిష్ణమ నాయుడు గారి కుమారుడు తోకల సుధీర్ గారి యొక్క జరనల్ పవర్ ఆఫ్ అటార్ని ఏజెంట్ అయిన తోకల సుధీర్ గారి యొక్క సహోదరి, ఇడమలపాటి దామోదర్ నాయుడు గారి భార్య శ్రీమతి ఇడమలపాటి భారతి నివాసం 1-15, రాయవారిపల్లి గ్రామము, కె.కొత్తపేట పోస్ట్, పులిచెర్ల మండలం అను వారి తరపున యావన్మందికి తెలియజేయడం ఏమనగా!

నా క్లయింట్ తోకల సుధీర్ గారి తరపున GPA ఏజెంట్ అయిన ఇడమలపాటి భారతి గారు తేది. 08.09.2023న క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని, నెం. 11607, GLENDALE RISE, RICHMOND, TX77407, USAలో కాపుర ముందు ఎన్.గోపీచంద్ గారి భార్య ఎన్.ప్రవీణ అనే ప్రవీణ కుమారి గారి GPA ఏజెంట్ అయిన తిరుపతి జిల్లా, తిరుపతి టౌన్, కనక భూషణం లేఅవుట్ నెం. 6-19-ఎస్8-593లో కాపుర ముందు నర్రావుల గురుస్వామి నాయుడు గారి కుమారుడు ఎన్.రాజేంద్ర ప్రసాద్ గారి వద్ద నుండి విక్రయించుకొని దస్తావేజు నెం. 5064/2023 గా తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ అయి ఈ దినం సరికి మా కక్షిదారుల స్వాధీన అనుభవం నందు ఉండిన క్రింది షెడ్యూలు దాఖలా సంబంధించిన మూలాదార పత్రములు తేది. 25.06.2025న మా కక్షిదారులు వారి గ్రామమైన రాయవారిపల్లి నుండి తిరుపతికి ప్రయాణిస్తుండగా చెర్లోపల్లి సర్కిల్ సందు వారి ద్విచక్ర వాహనము అదుపుతప్పి వారి వస్తువులు కిందపడినవి. అన్ని వస్తువులను తిరిగి తీసుకొని తిరుపతి ఇంటికి వచ్చి బ్యాగులో అన్ని ఉన్నాయ లేదా అని సరిచూచుకోగా క్రింది షెడ్యూలు సంబంధించిన మూలాధార పత్రములు దస్తావేజు నెంబర్లు 4126/1976, 388/1982, 848/1983, 1531/1985 ఒరిజినల్స్ ఉన్న కవర్ సదరు చెర్లోపల్లి క్రాస్ సందు మిస్ అయి దారిపోవడం జరిగినది. తదుపరి వెను వెంటనే అక్కడికి వెళ్ళి విచారించి వెతికినారు. అయిననూ దొరకలేదు తదుపరి తేది. 26.06.2025న మీ సేవా అప్లికేషన్ నెం. MLD012500537965 గా ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్ వారికి ఫిర్యాదు చేయడం జరిగినది. ఎం.ఆర్.పల్లి పోలీస్‌స్టేషన్ వారు సదరు విషయం దర్యాప్తు చేయుచున్నారు. కనుక ఎవ్వరేని సదరు డాక్యుమెంట్స్ దొరికిన తిరిగి మాకుగాని లేక మా కక్షిదారునికి చేర్చినచో తగిన పారితోషికం ఇవ్వబడును. అలాకాని పక్షములో సదరు పత్రములపై వ్యవహారములు జరిపినా చట్టరీత్యా ఎంతమాత్రము చెల్లనేరవు. అట్లు ప్రయత్నించిన వారిపై నా క్లయింట్ తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

షెడ్యూలు: తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ సబ్-డి, తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితి 10వ వార్డు, ద్వారకానగర్ రెసిడెన్షియల్ ఏరియాలో నెం.53 పేరూరు గ్రామలెక్కదాఖలా సర్వే నెం.529/2 లో తుడా వారిచే డి.డి.ఎస్.ఎల్.ఆర్.యస్.నెం. 6163/2012, తేది. 02-01-2013గా అప్రూవల్ కాబడిన ప్లాటు నెం.4. విస్తీర్ణం చ.గ.376 గల జాగాలో పేరూరు పంచాయితి వారికి తేది. 30-11-2012న దస్తావేజు నెం.5241/2012 ద్వారా చ.గ.26.11 గల జాగా పోను మిగిలిన ప్లాటు నెం.4, చ.గ.349.89 గల జాగాకు హద్దులు, కొలతలు వివరం. **తూర్పు:** వై. మునస్వామి నాయుడు గారి ప్లాటు నెం.5 గల జాగా, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** చిత్తూరు నుండి తిరుపతికి పోవు మెయిన్ రోడ్డు, **దక్షిణం:** కందప్పరెడ్డి గారి మునెమ్మ ప్లాటు ఈ హద్దుల మధ్యన గల తూర్పు నుండి పడమరకు ఇరువైపులా అ.47 లేక మీ.14.335 ఉత్తరం నుండి దక్షిణంకు ఇరువైపులా అ. 67 లేక మీ. 20.435 మొత్తం చ.అ. 3149 లేక చ.గ.349.89 లేక 87.47 అంకణములు గల జాగా ఈ ఆస్తి అసైన్మెంటు ప్రభుత్వ, ఎండోమెంట్ ఆస్తి కాదు.

ఎ.సురేంద్ర నాయుడు, అడ్వకేట్,
రాధా నిలయం, డి.నెం. 23-8-90/1బి, రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి
సెల్: 8142286668

మద్యానికి డబ్బు ఇవ్వలేదని ఆత్మహత్య

తిరుపతి (నేర విభాగం), న్యూస్‌టుడే: మద్యానికి డబ్బు ఇవ్వలేదని మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. స్థానిక తాతయ్యగుంటకు చెందిన గణేషన్ (52) టాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తుంటారు. ఈయన భార్య షణ్ముగం పరమేశ్వరి తిరుమలలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. ముగ్గురు పిల్లలు సంతానం. మంగళవారం రాత్రి మద్యం మత్తులో ఉన్న గణేషన్ డబ్బుకోసం గొడవ పడ్డారు. అర్ధరాత్రి వరకు వాగ్వాదానికి దిగారు. అప్పటికీ భార్య డబ్బులు ఇవ్వకపోవడంతో ఇంట్లోకి వెళ్లి చీరతో పంకాకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కదిరి బాలిక.. పాకాలలో ప్రత్యక్షం

కదిరి గ్రామీణం, పట్టణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మూడేళ్ల బాలికను తల్లిదండ్రులు కేరళకు చెందిన దంపతులకు విక్రయించారన్న బంధువుల ఫిర్యాదుతో గత నెల 26న పోలీసులు కేసు నమోదు చేశారు. అదేనెల 29న పోలీసులు దంపతులతో పాటు బాలికను కదిరికి తీసుకువచ్చారు. చిన్నారిని సీడబ్ల్యూసీకి అప్పగిస్తామని తెలపడంతో వివాదం సద్దుమణిగింది. మరోసారి తీసుకెళ్తుండగా పాకాల రైల్వేస్టేషన్‌లో గుర్తించి ప్రయాణికులు బాలికతోపాటు దంపతులిద్దరిని పాకాల రైల్వే పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

సూపర్ మార్కెట్.. మద్యం దుకాణంలో చోరీ

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి కొత్తపేటలో మంగళవారం గుర్తుతెలియని దుండగులు హల్‌చల్ చేశారు. శ్రీఅంకాళమ్మ దేవాలయం సమీపంలోని వారాహి సూపర్ మార్కెట్, అదే మార్గంలోని మద్యం దుకాణంలో నగదు, మద్యం చోరీ చేశారు. సూపర్ మార్కెట్ యజమాని శేఖర్‌రెడ్డి మంగళవారం రాత్రి 9.30 గంటలకు తాళాలు వేసి ఇంటికి వెళ్లగా బుధవారం ఉదయంలోగా తాళాలు పగులగొట్టారు. రూ.1,20,000 నగదుతోపాటు 500 గ్రాముల వెండినాణేలు దోచుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మద్యం దుకాణంలో అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ముఖానికి మంకీక్యాప్‌తో చొరబడిన అగంతుకుడు గల్లా పెట్టెలోని రూ.10 వేలకు పైగా నగదుతో పాటు నాలుగు మద్యం సీసాలు ఎత్తుకెళ్లాడు. పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

మద్యం దుకాణంలోని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన నిందితుడు

దహనక్రియలు

జననం 01-07-1951
మరణం 09-07-2025
కీ॥శే॥ శ్రీ యాలమూరి శ్రీనివాసులు రెడ్డి గారు
ప్రొ॥ యాలమూరి బార్ & రెస్టారెంట్స్ - తిరుపతి
ప్రొ॥ శ్రీనివాస గ్రూప్ ఆఫ్ లాడ్జెస్ - తిరుపతి
అనురాగానికి చిరునామా మీ హృదయం, మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం,
ప్రేమానురాగాలతో మా హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది విశ్రమించిన
మా ఇంటి దైవం శ్రీ యాలమూరి శ్రీనివాసులు రెడ్డి గారు
09-07-2025వ తేది బుధవారం స్వర్గస్తులైనారు.
తదుపరి వీరి దహనక్రియలు 10-07-2025వ తేది గురువారం మ॥ 3 గంటలకు,
తిరుపతి దేవేంద్ర థియేటర్ వద్దనున్న హరిశ్చంద్ర స్మశానవాటిక నందు జరుగునని తెలియజేయడమైనది.
అశ్రునయనాలతో ... భార్య : యాలమూరి సుజాతమ్మ
కుమారుడు : యాలమూరి కమల్ కుమార్ రెడ్డి - కోడలు : రజిత రెడ్డి
కుమార్తె : పి. లక్ష్మీప్రియ - అల్లుడు : పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి
మనవళ్ళు : యశ్వంత్ రెడ్డి, షారిక రెడ్డి, చంద్రేష్ రెడ్డి, రూజేష్ రెడ్డి

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

చోదకులకు అవగాహన కల్పిస్తున్న వాహనాల తనిఖీ అధికారి దామోదరనాయుడు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు): నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని శ్రీకాళహస్తి వాహనాల తనిఖీ అధికారి దామోదరనాయుడు తెలిపారు. రేణిగుంట- నాయుడుపేట ప్రధాన రహదారిపై మేర్లపాక సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద బుధవారం వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో వ్యతిరేక దశలో ఏర్పేడు వైపు ప్రయాణిస్తున్న బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు రూ.8 వేలు జరిమానా విధించారు.

విద్యా సామగ్రి వితరణ

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని పల్లమాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 'యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్' ఆధ్వర్యంలో బుధవారం విద్యాసామగ్రి వితరణగా అందించారు. పలకలు, రాతపుస్తకాలు, పెన్నులు ఇతర సామగ్రి, రెండు ఫ్యాన్లు అందించారు. సంస్థ కోశాధికారి నారాయణ, సురేష్‌బాబు, శ్రీనివాసులు, ప్రదీప్‌కుమార్, రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్యాన్లు అందిస్తున్న దాతలు

కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీనివాస్‌తో అధికారులు

ముక్కంటి సేవలో కేంద్ర మంత్రిత్వ కార్యదర్శి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఇషా కాలియా, సాంకేతిక సలహాదారులు రోహిత్‌కుమార్‌లు వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. ఆలయ అధికారులు బుధవారం వీరికి ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆలయం తరఫున తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో మోహన్, పుర కమిషనర్ సంజీవకుమార్, తహసీల్దార్ జనార్దన్‌రాజు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ వెంకట సత్యనారాయణతో భాజపా నాయకులు

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి

శ్రీకాళహస్తి: డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్రాలు మరింత పురోభివృద్ధి దిశగా పయనించడం తథ్యమని రాజ్యసభ సభ్యులు, భాజపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ పాక వెంకటసత్యనారాయణ అన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం బుధవారం కుటుంబ సభ్యులతో వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. 2047 నాటికి భారత్ విశ్వగురువుగా ఖ్యాతి పొందేందుకు ప్రధాని మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఆయనకు ఆశక్తిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ దగ్గరుండి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆలయం తరఫున స్వామి, అమ్మవార్ల జ్ఞాపికతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యవర్గ సభ్యురాలు ఉమ పాల్గొన్నారు.

న్యాయవాదులకు అభినందనలు

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడుకు చెందిన బర్రె హేమభూషణ్‌రెడ్డి కుటుంబ సభ్యులను సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కలిశారు. బుధవారం తొండమనాడుకు చేరుకుని హేమభూషణ్‌రెడ్డి, ఆయన సోదరుడు సుదర్శన్‌రెడ్డి కుమారులు పార్థసారథి రెడ్డి, లోకేష్‌రెడ్డి సుప్రీం కోర్టులో న్యాయవాదులుగా రాణిస్తుండటం అభినందనీయమని తెలిపారు. గ్రామం నుంచి దిల్లీస్థాయికి ఎదగడం సంతోషకరమన్నారు. మధ్యాహ్న భోజనం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, గురవయ్య పాల్గొన్నారు.

ప్రజాధనం కాజేసి.. రికవరీకి స్పందించక

- హౌసింగ్ అధికారుల అక్రమ లీలలు
- పరారీలో ఒకరు.. క్రిమినల్ కేసులకు ఆదేశం

ఏర్పేడు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిల్వ చేసిన ఇనుప కమ్మీలు

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: పేదల పక్షాన నిలిచి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన అధికారులే అవినీతికి పాల్పడ్డారు. ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న సొంతింటిని సాకారం చేసుకోవచ్చని ఆశలు కల్పించారు. ఆనక స్థానిక నాయకులతో కలిసి నగదు, ఇనుము, సిమెంట్, కరెంట్ సామగ్రిని మాయం చేశారు. ఇదంతా వైకాపా హయాంలో ముగ్గురు అధికారులు చేసిన అవినీతి. కూటమి ప్రభుత్వం రాగానే అవినీతిని బట్టబయలు చేసి.. వారి నుంచి ఆ సొమ్ము రికవరీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. నెలలు గడుస్తున్నా.. వారు స్పందించక పోవడం. అందులో ఒకరు పరారీలో ఉండటంతో ఆయనపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

అవినీతిని వెలుగులోకి తెచ్చిన ఈనాడు

వైకాపా పాలనలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారు. శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల హౌసింగ్ ఏఈలు సుబ్రహ్మణ్యం, అమరనాథ్, ఎంపేడు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ గణేశ్.. ముగ్గురు కలిసి పేదలకు అందించాల్సిన సామగ్రిని పక్కదారి పట్టించారు. అయితే ఈ విషయంపై స్థానికుల ఫిర్యాదుతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఇందులో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ నివేదికను అధికారులు తొక్కిపెట్టాలని చూశారు. అయినా ఈ ఏడాది ఫిబ్రవరిలో 'ఈనాడు'లో గృహనిర్మాణ సంస్థ అవినీతి లీలలపై కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆయా అధికారులకు మెమోలు జారీ చేశారు. నిర్ణీత గడవులోగా నగదు రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇంతవరకు ఒక్క పైసా చెల్లించలేదని తెలిసింది.

పేదల సొమ్మును అప్పనంగా కాజేశారు

శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలం ఎంపేడుతో పాటు పలు ప్రాంతాల్లో పేదలకు ఇల్లు నిర్మించకనే, వారికి తెలియకుండానే నిధులు డ్రా చేయడమే కాకుండా విలువైన సామగ్రిని పక్కదారి పట్టించారు. ముగ్గురు అధికారులు సుమారు రూ.1.25కోట్లు కాజేసి వైకాపా నేతలు, అధికారులు కలసికట్టుగా పంచుకున్నారు. ఇక ఏర్పేడు మండలంలో రూ.31 లక్షల విలువైన ఇనుపకమ్మీలు స్వాహా చేశారు. అయితే ఎవ్వరికి అనుమానం రాకుండా ఇనుము చోరీ జరిగినట్లు అప్పట్లో అధికారులు నమ్మించే ప్రయత్నం చేశారు. అక్రమార్కుల్లో ఇప్పుడు ఓ అధికారి పరారీలో ఉండగా.. మిలిగిన వారు రాజకీయ నాయకుల అండతో తప్పించుకునే యత్నం చేస్తునారనే వార్తలు గుప్పుమంటున్నాయి.

క్రిమినల్ కేసు నమోదు

అవినీతి పాల్పడిన అధికారులు నిర్ణీత కాలంలో పదిశాతం వడ్డీతో కలిపి రికవరీ చేయాలని ఉన్నతాధికారులు గతంలో ఆదేశాలు జారీ చేశారు. అయితే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు ఇవి పాటించకపోగా నిధులు రికవరీ చేయలేదు. ఏఈ ఏకంగా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. దీంతో ఆగ్రహించిన ఉన్నత అధికారులు వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు సిఫార్సు చేశారు. దీంతో ఏర్పేడు పోలీసులు కేసు నమోదు చేశారు. మిగిలిన వారిలో గుబులు మొదలైంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలో ఆరూరు గ్రామం బస్టాప్ పరిసర ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్రంగా కనిపిస్తుంది. ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- షణ్ముగం, స్థానికుడు**

సమాధానం: వెంటనే పరిశీలించి పిచ్చిమొక్కలు తొలగించడానికి చర్యలు చేపడతాం. **- హరీష్, పంచాయతీ కార్యదర్శి**

తొట్టంబేడు, న్యూస్‌టుడే: సమస్య: శ్రీకాళహస్తి ఆర్టీసీ ప్రాంగణం ఆవరణలో మూత్రవిసర్జనకు పాల్పడుతున్నారు. దీంతో దుర్వాసన భరించలేక ప్రయాణికులు తంటాలు పడుతున్నారు. ఆరుబయట మూత్రవిసర్జన చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. **- నరసింహ, ప్రయాణికుడు**

సమాధానం: వెంటనే పరిశీలించి కఠినంగా వ్యవహరిస్తాం. దుర్వాసన రాకుండా ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లిస్తాం. **- వైడీ కుమార్, బస్టాండ్ మేనేజర్**

అడ్డంకుల తొలగింపు

స్పందనకు వందనం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇసుకదిబ్బ సమీపంలో మురుగు కాల్వల్లో పేరుకుపోయిన వ్యర్థాల అడ్డంకులను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. అడ్డంకులతో తలెత్తుతున్న అవస్థలను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై స్పందించిన పారిశుద్ధ్య విభాగం అధికారులు బాలకృష్ణ, మోతీలాల్ నేతృత్వంలో సిబ్బంది వ్యర్థాలు తొలగించారు. దీంతో అక్కడి నివాస గృహస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

తొట్టంబేడు: చోడవరంలో వృద్ధురాలికి కరపత్రం అందిస్తున్న రిషితారెడ్డి, నాయకులు

గ్రామీణాభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితారెడ్డి అన్నారు. మండలంలోని చోడవరంలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. మునిరాజానాయుడు, చంద్రారెడ్డి పాల్గొన్నారు. **వరదయ్యపాళెం:** ప్రగతి, సంక్షేమ పథకాలను ఓర్వలేక వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని నియోజకవర్గ తెదేపా ప్రోగ్రాం సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. వరదయ్యపాళెంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు పిన్నమరెడ్డి యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం, ఇందిరానగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కూటమి నాయకులు నిర్మల, దిలీప్‌రాయల్, చిరంజీవి పాల్గొన్నారు. **ఏర్పేడు:** ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లో పండగలా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బుధవారం తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డి ఆధ్వర్యంలో నేతలు పాతవీరాపురంలో ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. **శ్రీకాళహస్తి:** తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో 17, 27, 35 వార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికి తిరిగారు. కంటా రమేష్, షాకీరాలీ పాల్గొన్నారు. 23వ వార్డులో మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్ కార్యక్రమం నిర్వహించారు.

వెంకటయ్యను సత్కరిస్తున్న కలంకారీ జాతీయ స్థాయి అవార్డు గ్రహీత నిరంజన్ తదితరులు

ప్రధానోపాధ్యాయునికి ఘన సత్కారం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని వందేళ్లకు పైబడిన ఆర్‌బీవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వెంకటయ్యను పైకాపాకు చెందిన పలువురు నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులతో పాటు పలువురు నేతలు బుధవారం పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి దుశ్శాలువతో సత్కరించారు. అలాగే కలంకారీ జాతీయ అవార్డు గ్రహీత జొన్నలగడ్డ నిరంజన్, రాధాకృష్ణ, గణేష్‌లు అభినందనలు తెలిపారు.

రైల్వే బైపాస్‌కు భూముల పరిశీలన

ఏర్పేడు మండలంలో భూములు పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు నుంచి పూడి వరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న రైల్వే బైపాస్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. 25.36 కి.మీ దూరానికి సంబంధించి 65 మంది రైతులకు చెందిన 24.94 ఎకరాలు సేకరించేందుకు రైల్వే చీఫ్ ఇంజనీర్ సూర్యనారాయణ ఇటీవల గెజిట్ విడుదల చేశారు. దీంతో రైల్వే ఉన్నతాధికారులు బుధవారం ఏర్పేడు, వడమాలపేట మండలాలలోని పలుచోట్ల భూములు పరిశీలించారు. ఏర్పేడు మండలంలో కొంతమేర సర్వే చేపట్టాల్సి ఉండగా త్వరలోనే భూ సేకరణ ప్రక్రియ పూర్తికానుందని అధికారులు వివరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని పుత్తేరి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం భూమి పూజ చేశారు. పీఎంఎస్‌జీవై నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించి, కాల్వల నిర్మాణానికి భూమి పూజ చేశారు. తహసీల్దారు శ్రీదేవి, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, సర్పంచి రామమూర్తి పాల్గొన్నారు. **ఎమ్మెల్యే నివాళి.. సత్యవేడు:** మండలంలోని కన్నవరం గ్రామానికి చెందిన లోకనాథం తండ్రి కాటయ్య అనారోగ్యంతో బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, నాయకులు మృతదేహానికి నివాళులర్పించారు.

నియామకం

శేఖర్

రమేష్

సత్యవేడు: మండల కేంద్రంలోని దళవాయి అగ్రహారానికి చెందిన శేఖర్ వైకాపా ఉమ్మడి జిల్లా యువజన విభాగ కమిటీ సెక్రటరీగా నియమితులయ్యారు. ఇరుగుళం గ్రామానికి చెందిన సర్పంచి శేఖర్ ఉమ్మడి జిల్లా వైకాపా ఎస్సీ విభాగ కమిటీ సెక్రటరీగా నియమితులయ్యారు.

శ్రీకాళహస్తి: పట్టణ వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష పార్టీ నేతలు, కార్మిక సంఘాలు

ఏర్పేడులో సీఐటీయూ నాయకుల ర్యాలీ ..

వరదయ్యపాళెంలో..

రేణిగుంట సీఆర్‌ఎస్‌లో సంఘ్ నాయకుల నిరసన

సత్యవేడులో రోడ్డుపై బైఠాయించి నిరసన..

కార్మిక హక్కులు కాలరాస్తే సహించం

శ్రీకాళహస్తి: కార్మిక హక్కులు కాలరాస్తే సహించబోమంటూ కార్మిక సంఘాలు, వామపక్ష నాయకులు ధ్వజమెత్తారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పట్టణ వీధుల్లో నిరసనకారులు ప్లకార్డులు, భారీ బ్యానర్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కర్షక, కార్మిక చట్టాలను పరిరక్షించకుండా, లేబర్ కోడ్లు రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ అతిథి గృహం నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ అంబేడ్కర్ విగ్రహం వరకు కొనసాగింది. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా నేత భారతి ప్రసంగించారు. **వరదయ్యపాళెం:** ఏఐటీయూసీ జిల్లా నాయకులు అంబాకం చిన్నిరాజ్ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. **రేణిగుంట:** కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు. సీఆర్ఎస్ బ్రాంచి ఛైర్మన్ మునేయ్య, కార్యదర్శి శశిధర్, సీడబ్ల్యూసీ సభ్యుడు మురుగప్రసాద్ పాల్గొన్నారు. పట్టణంలో అంబేడ్కర్, గాంధీ విగ్రహాల వద్ద వామపక్షాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి పాల్గొన్నారు. సత్యవేడులోనూ సమ్మె జరిగింది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు. **ఏర్పేడు:** కార్మిక కోడ్లు రద్దుచేసి కనీస వేతనం అందజేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పేడులో సార్వత్రిక సమ్మె నిర్వహించారు. రంగయ్య, రాంబాబు, వెంకటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

పార్వేట ఉత్సవాన్ని పురస్కరించుకుని పుర వీధుల్లో ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

చిన్న నందీశ్వరునిపై కొలువుదీరిన ప్రదోషమూర్తులు

సత్యవేడు: సుమంగళి పూజలో పాల్గొన్న మహిళలు

పార్వేట ఉత్సవంతో ముగింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి వార్షికోత్సవాల్లో భాగంగా పార్వేట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో ముగింపు సందర్భంగా బుధవారం ఉదయం శ్రీధర్మరాజ స్వామి, ద్రౌపది అమ్మవారు, అర్జునుడు ఉత్సవమూర్తులకు విశేష అలంకరణలు చేపట్టి పురవీధుల్లో ఊరేగించారు. మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాలు, తప్పెట్లు, మేళతాళాల మధ్య ఈ విశేషోత్సవం ఘనంగా ముగిసింది. భక్తులు ఎక్కువ సంఖ్యలో దర్శించుకున్నారు.

ఘనంగా సద్యోముక్తి ఉత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సద్యోముక్తి ఉత్సవాన్ని విశేషంగా నిర్వహించారు. ప్రదోషమూర్తులైన ఉమాదేవి సమేత చంద్రశేఖరస్వామి ఉత్సవమూర్తులకు బుధవారం రాత్రి విశేష అలంకరణలు చేపట్టారు. ఉత్సవమూర్తులను చిన్న నందీశ్వరునిపై ఉంచి ఆలయంలో ప్రాకారోత్సవాన్ని జరిపారు.

సుమంగళి పూజలు

సత్యవేడు, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి పురస్కరించుకుని బుధవారం స్థానిక సదవాళమ్మ గుడి వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ బాలగంగమ్మ దేవాలయ ఆవరణలో సుమంగళి పూజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. అర్చకులు చంద్రశర్మ, ఆలయ భక్త బృందం పాల్గొన్నారు.

నేడు పున్నమి ఊంజల్‌సేవ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుపౌర్ణమి పురస్కరించుకుని ప్రత్యేక ఊంజల్‌సేవ మహోత్సవం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి సోమస్కందమూర్తి, జ్ఞానాంబిక ఉత్సవమూర్తులను ఊంజల్ మండపం వద్దకు తీసుకువచ్చి ఈ విశేషోత్సవాన్ని జరపనున్నట్లు అధికారులు తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

రేణిగుంట : కారు ఢీకొని వ్యక్తి గాయపడిన ఘటన స్థానిక సీఆర్ఎస్ ఆసుపత్రి వద్ద బుధవారం చోటు చేసుకుంది. రేణిగుంటకు చెందిన వెంకటరమణ బుధవారం రాత్రి తిరుపతి నుంచి రేణిగుంటకు వస్తుండగా స్థానిక ఆసుపత్రి వద్ద వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటరమణ తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని స్థానికులు దగ్గర్లోని సీఆర్ఎస్ ఆసుపత్రికి తరలించారు.

రైల్వే పింఛన్‌దారుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు

రేణిగుంట, న్యూస్‌టుడే: బిల్లు పింఛన్ నియమ నిబంధనలను మారుస్తూ కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన ఫైనాన్స్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని రైల్వే పింఛన్‌దారుల సంఘం డివిజనల్ అధ్యక్షుడు, రేణిగుంట బ్రాంచి కార్యదర్శి జయంత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఏఐఆర్ఆర్ఎఫ్, ఎన్‌సీసీపీఏ ఇచ్చిన సమ్మె పిలుపునకు స్పందనగా బుధవారం స్థానిక పింఛన్‌దారుల కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ బిల్లుతో కార్మికులకు అనేక ఇబ్బందులు ఉంటాయని తెలిపారు. 8వ వేతన సంఘం అమలు చేసిన తరువాత పదవీ విరమణ చేసిన వాళ్లకి మాత్రమే కమిషన్ బెనిఫిట్స్ ఉంటాయని, పాత పింఛన్‌దారులకు ఎటువంటి లాభాలు ఉండవని తెలిపారు. రేణిగుంట బ్రాంచి ఛైర్మన్ అసన్‌సాహెబ్, అప్పారెడ్డి, రవి, విజయకుమార్, మూర్తి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

రేణిగుంట, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని రేణిగుంట గ్రామీణ సీఐ మంజునాథరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కేఆర్‌సీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత వివరాలు సైతం ఇతరులకు పంచుకోవద్దని తెలిపారు. **శ్రీకాళహస్తి:** పాఠశాల ప్రాంగణ సంరక్షణ కార్యక్రమంలో భాగంగా పట్టణ పోలీసులు తనిఖీలు కొనసాగించారు. పట్టణ సీఐ గోపి పొగాకు వస్తువులు సీజ్ చేశారు.

సుమో అపహరణ .. రేణిగుంట, న్యూస్‌టుడే: రైల్వే స్టేషన్ సమీపంలో పార్కింగ్ చేసిన ఓ వాహనం మాయమైంది. పట్టణ పోలీసుల కథనం మేరకు.. పంచాయతీకి చెందిన శంకరయ్య రైల్వే స్టేషన్ వద్ద సుమో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి ఇక్కడ పాల ట్యాంకర్లు ఉంచే ప్రదేశంలో సుమోను పార్కింగ్ చేసి బుధవారం ఉదయం వెళ్లగా వాహనం కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి చివరకు వాహనం చోరీకి గురైనట్లు గుర్తించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

చిత్రలేఖనంలో విద్యార్థికి ద్వితీయ స్థానం

దామోదరం చేతుల మీదుగా బహుమతి స్వీకరిస్తున్న విద్యార్థి రామకృష్ణ

కేవీబీపురం, న్యూస్‌టుడే: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో కేవీబీపురం విద్యార్థి ఉమ్మడి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ మేరకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ బుధవారం తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలను కార్వేటినగరం డైట్‌లో నిర్వహించారు. స్థానిక పదో తరగతి రామకృష్ణ ద్వితీయ స్థానం సాధించగా.. ప్రశంసాపత్రం, జ్ఞాపికను డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ దామోదరం విద్యార్థికి అందించారు.

అసంపూర్తి మరుగుదొడ్డి తలుపు వద్ద అడ్డుగా కట్టిన వస్త్రం

ఆ అవసరం తీరాలంటే వస్త్రమే దిక్కు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడం, ఉన్నా అసంపూర్తివి కావడంతో బాలికల అవస్థలు అన్నీఇన్నీకావు. మండలంలోని కారిపాకంలో అసంపూర్తి మరుగుదొడ్ల కారణంగా బాలికల ఆత్మాభిమానానికి అడ్డంకిగా మారింది. పాఠశాలలో దాదాపు 200 మంది విద్యార్థులున్నారు. వారిలో 110 మంది బాలికలే. వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కింద మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభించగా, బిల్లులు సకాలంలో అందకపోవడంతో గుత్తేదారు నిలిపివేశారు. బాలురు పాఠశాల సమీపంలోని ఖాళీ ప్రదేశాలలో మూత్రవిసర్జన చేస్తున్నారు. మహిళా ఉపాధ్యాయులు, బాలికల బహిర్భూమి, మూత్రవిసర్జనకు ఇబ్బందులు పడుతున్నారు. తాత్కాలికంగా వస్త్రం కట్టి మరుగుదొడ్డికి మరుగుగా వాడుకుంటున్నారు.

దారి ఇలా.. ప్రయాణమెలా..?

మండలంలోని పాలమంగళం ఉత్తరం నుంచి తుంబూరు వరకు రహదారి అధ్వానంగా మారిపోయింది. అడుగడుగునా గుంతలు, రాళ్లు, కంకర తేలి నరకాన్ని తలపిస్తుంది. రాత్రిపూట గుంతలు గుర్తించలేక దిచక్రవాహన చోదకులు అదుపుతప్పి కిందపడి పోతున్నారు. రహదారికి ఇరువైపులా ముళ్ల కంపలు ఏపుగా పెరిగి దారి మూసుకుపోయింది. ఫలితంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. రోడ్డుకు పడ్డ గుంతలు పూడ్చాలంటూ స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, నారాయణవనం

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

భూములు పరిశీలించిన సబ్‌కలెక్టర్

కోట, న్యూస్‌టుడే: వీరారెడ్డిసత్రం సమీపంలోని భూములను కన్వర్షన్ నిమిత్తం బుధవారం సబ్‌కలెక్టర్ రాఘవేంద్రా మీనా పరిశీలించారు.

బీఎల్వోలకు శిక్షణ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక కార్యాలయంలో బుధవారం 37 మంది బీఎల్వోలకు శిక్షణ ప్రారంభించారు. కమిషనర్ ఫజులుల్లా, శిక్షకులు జర్దార్, డీటీ అర్చన పాల్గొన్నారు.

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	125
లేయర్	112
బ్రాయిలర్స్	228
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	250
లేయర్ మాంసం	190

శ్రీహరికోట ఎస్సై బదిలీ

శ్రీహరికోట, న్యూస్‌టుడే: శ్రీహరికోట ఎస్సై కుర్రా శ్రీకాంత్ ఓజిలికి బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న స్వప్నను శ్రీహరికోటలో నియమించారు. ఈ మేరకు శ్రీకాంత్ బుధవారం సాయంత్రం రిలీవ్ అయ్యారు. గురువారం ఓజిలిలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సమస్యలు పరిష్కరించాలి

కోట, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కార నిమిత్తం ఆందోళన చేశారు. డిమాండ్లతో కూడిన వినతపత్రాలను తహసీల్దారు జయజయరావుకు అందజేశారు. అనంతరం కార్యాలయం ఎదుట బైఠాయించారు. **వాకాడు, న్యూస్‌టుడే:** స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రామయ్యకు సమర్పించారు.

కూటమి పాలనలోనే అభివృద్ధి

దొరవారిసత్రం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని వేణుంబాక, పాలెంపాడు, నెలబల్లి గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొని సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. వేణుంబాక రహదారి, తాగునీటి పథకం విద్యుత్తు సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెదేపా మండలాధ్యక్షులు బాబుసాయినాయుడు, నేతలు రత్నయ్య, శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

వేణుంబాకలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట, న్యూస్‌టుడే: పూడేరు, అరవపేరిమిడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విజయశ్రీ పర్యటించారు.

ప్రసన్నకుమార్‌రెడ్డి మురికి వ్యాఖ్యలపై ఖండన

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన మురికి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుధవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని, కానీ వైకాపా నేతలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు తగవని తెదేపా మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు.

నేడు విద్యుత్తు అదాలత్.. వెంకటగిరి: పట్టణంలోని పాలకేంద్రం విద్యుత్తు ఉపకేంద్రంలో గురువారం ఉదయం ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు డిస్కం డీఈఈ మునిరవిచంద్ర తెలిపారు. మున్సిపాలిటీ, బాలాయపల్లి, డక్కిలి, వెంకటగిరి మండలాల పరిధిలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. వినియోగదారులు తమ సమస్యలు తెలపవచ్చన్నారు.

ఇటుక బట్టీలతో కాలుష్యం

✦ పరిసరాలు, జలవనరులు కలుషితం
✦ కొరవడిన అధికారుల పర్యవేక్షణ

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణాలు, జాతీయ రహదారులకు దగ్గర నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తోన్న ఇటుక బట్టీల కారణంగా పరిసర ప్రాంతాలు కలుషితంగా మారుతున్నాయి. స్వర్ణముఖి తీరంలో ఇటుకల తయారీకి అవసరమైన మట్టి, ఇసుక అనుకూలంగా ఉండటంతో కొందరు వ్యాపారులు పట్టణంలోని జువ్వలపాళెం, ఎల్.ఏ సాగరం, అగ్రహారపేట, తుమ్మూరు, గ్రామీణ పరిధిలో తిమ్మాజికండ్రిగ, పెళ్లకూరు మండలంలోని తాళ్వాయిపాడు, పెన్నేపల్లి గ్రామాల్లో దగ్గరలోని వ్యవసాయ భూముల్లో భూమార్పిడి పన్ను చెల్లించకనే బట్టీలు నిర్వహిస్తున్నారు. ఇందుకు అవసరమైన మట్టిని స్థానిక చెరువుల నుంచి ఎలాంటి సీనరేజీ చెల్లింపులు లేకుండా వినియోగించుకుంటున్నారు. ఇటుకలు కాల్చడానికి అవసరమైన బొగ్గు పిండి, మట్టి కలపడానికి నల్లటి బూడిదను ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు దిగుమతి చేసుకుని బట్టీల దగ్గర భారీగా నిల్వ చేస్తున్నారు. గాలికి బూడిద ఎగిసి దూళి కణాలన్నీ స్థానిక పొలాలు, గ్రామాల మీదకు చేరుతున్నాయి. వీటి ద్వారా శ్వాస సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నప్పటికీ యాజమానులు వీటిని బట్టీల దగ్గర నిర్లక్ష్యంగా నిల్వ చేస్తున్నారు.

జువ్వలపాళెంలో ఇటుక బట్టీల వద్ద నిల్వ చేసిన బూడిద

ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

ఇటుక బట్టీల తయారీకి వినియోగించే నల్లటి బుడిద, బొగ్గు రవ్వలు ఎక్కడికక్కడ నిల్వ చేయడం ద్వారా కొద్దిపాటి వర్షంలో ఇవన్నీ నీటి వనరులకు చేరి కలుషితం చెందుతున్నాయి. పెళ్లకూరు మండలంలోని తాళ్వాయిపాడు గ్రామం దగ్గర జాతీయ రహదారికి ఇరువైపులా భారీగా ఇటుక బట్టీలు ఉండడంతో ధూళి కణాలు రహదారిపైకి ఎగిసి పడుతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

❖ జువ్వలపాళెం సమీపంలో నిల్వ చేసిన బూడిద నిల్వలు గాలికి ఎగిసి పడుతుండడంతో వరి సాగు చేసే రైతులకు ఇబ్బందికరంగా మారింది. ఈ ప్రాంతంలో వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించిన ఉచిత విద్యుత్తును ఇటుకల బట్టీల నిర్వహణకు వినియోగించుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఇవి కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకొచ్చి అడ్డగోలుగా పనులు చేపించడంతో గతంలో పలు ప్రమాద ఘటనలు చోటుచేసుకున్న సందర్భాలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బట్టీలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

బడికి దూరమైన విద్యార్థులు

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పుకనుపూరు గ్రామ గిరిజన కాలనీకి చెందిన దాదాపు 12 మంది విద్యార్థులు బడికి దూరమైనట్లు స్థానికులు వాపోతున్నారు. విద్యా సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం 3 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను సమీప పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందిచేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో తూర్పుకనుపూరులో చదువుతున్న వారిని 5 కి.మీ దూరంలో ఉన్న కొమరావారిపాలెం పాఠశాలలో చేర్పించే విధంగా ఏర్పాట్లు చేశారు. దూరంగా ఉన్న పాఠశాలకు తమ బిడ్డలను పంపలేమంటూ తల్లిదండ్రులు తెగేసి చెబుతున్నారు. దీంతో బడి మానేసిన పిల్లలు స్థానిక ముత్యాలమ్మ ఆలయ పరిసరాల్లో తిరుగుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో మహ్మద్ రవూఫ్‌ను వివరణ కోరగా విద్యార్థులకు మంచి విద్యను అందించడమే కాకుండా రవాణా భత్యం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వివరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పిల్లలను పాఠశాలకు పంపే విధంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

బహిరంగ వేలం

జూలై నెల తేదీ : 10.07.2025

Vehicle No.	Desription	Year
AP26TD-6989	TATA LPT 3718 CUMMINS FBT	2016
AP39FK-7486	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2015
AP39UE-9860	ESCORTS 439 DS PLUS PT	2022
AP26TB-7049	AL DOST	2012
AP39DS-3762	SWIFT DZIRE VXI PETROL 5 SEATER	2019
AP26AU-6187	FIGO 1.4 DURATORQ ZXI DIESEL 5 SEATER	2013
AP07TH0135	AL 2518T IL FBT-T	2016
TS07UE-4314	AL E COMET 1212 FBT	2013
AP21TT-8607	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP07TE-1144	EICHER PRO 1110 XP FBT	2013
AP27TZ1476	AL 3718 IL FBT	2017
AP26TE-4988	TOYOTA INNOVA-P	2015

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం. 53-54, శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, దర్గా షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418

అసంపూర్తిగా సామాజిక భవనం

ఈ నిర్మాణం బాలాయపల్లి పంచాయతీకు మంజూరైన యాచవరం గ్రామంలోనిది. రూ.12 లక్షలు ఎస్‌డీఎఫ్ నిధులతో ఏడేళ్ల క్రితం చేపట్టిన సామాజిక భవన నిర్మాణం అసంపూర్తిగానే మిగిలిపోయింది. 60 శాతానికి మించి పనులు చేసినా.. వైకాపా ప్రభుత్వం వచ్చాక చిల్లిగవ్వ చెల్లింపుల్లేవని గుత్తేదారు వర్గ సమాచారం. ఫలితంగా పంచాయతీ రాజ్ శాఖలోని పనులు ముందుకు సాగలేదు. గ్రామ నడిబొడ్డులో ఈ నిర్మాణం దిష్టిబొమ్మగా దర్శనమిస్తోంది. ఎంపీడీవోను వివరణ కోరగా అధికారులతో మాట్లాడి.. పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

-న్యూస్‌టుడే, బాలాయపల్లి

ప్రమాదకరంగా విద్యుత్తు మీటరు

సూళ్లూరుపేట మండలంలోని దామానెల్లూరు గ్రామంలో తాగునీటి పథకానికి సంబంధించి విద్యుత్తు మీటరు, స్టార్టరును నేలపైనే ఉంచి, వేపచెట్టుకు కింద పెట్టేశారు. ఆ తర్వాత దీని గురించి సర్పంచి గానీ, మరెవరూ పట్టించుకోలేదు. తరచూ వర్షాలు పడుతున్నాయి. ఈదురుగాలులు వీస్తున్నాయి. నీటి పథకం ఉండే ప్రాంతం కూడలి కావడంతో నిత్యం జనసంచారం ఉంటోంది. పిల్లలు ఆడుకుంటూ ఉంటారు. తీగలు కిందనే వేలాడుతున్నాయి. ఇలా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

గేటు దారిలో గుంతలెన్నో!

సూళ్లూరుపేట-వాటంబేడు మార్గంలో గొల్లలములువు రైల్వే గేటు వద్ద రహదారి పూర్తిగా ధ్వంసమైంది. తారు లేచిపోయి గుంతలు పడ్డాయి. రహదారి అంచులు సైతం ప్రమాదకరంగా మారాయి. ఇదే మార్గంలో నిత్యం ఆరేడు గ్రామాల ప్రజలు వివిధ వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. ప్రైవేటు పాఠశాలల బస్సులు విద్యార్థులను తరలిస్తుంటాయి. భారీగా ఏర్పడ్డ గుంతల కారణంగా వాహనాలు ఎక్కడ ప్రమాదానికి గురవుతాయోనని స్థానికులు బిక్కుబిక్కుమంటున్నారు. దీనిపై రైల్వే అధికారులు దృష్టి సారించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి దారి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, తడ

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

కోట, న్యూస్‌టుడే: స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఎంపీపీ అంజమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. కేవలం శాఖల ప్రగతి సమీక్షలకే పరిమితమైంది. 16 మంది సభ్యులకుగాను 9 మంది హాజరయ్యారు. పలువురు సభ్యులు స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. 25 శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. తహసీల్దారు జయజయరావు మాట్లాడుతూ కొందరు అధికారులు ప్రతి వారం జరిగే గ్రీవెన్స్ డేకి హాజరుకావడం లేదన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎంపీడీవో దిలీప్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శేషయ్య పాల్గొన్నారు.

సమావేశంలో ఎంపీపీ అంజమ్మ, అధికారులు

సీఎం, ఎమ్మెల్యే బ్యానర్లకు క్షీరాభిషేకం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మెప్మాలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికి దక్కుతుందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద ఎమ్మెల్యే, సీఎం బ్యానర్లకు మెప్మా సిబ్బంది బుధవారం క్షీరాభిషేకం చేశారు. కమిషనర్ వెంకటేశ్వర్లు, సీఎంఎం పెంచలయ్య, నాయకులు శ్రీనివాసులు, చంద్రనీల్ తదితరులు పాల్గొన్నారు. విందూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు.

క్షీరాభిషేకం చేస్తున్న మెప్మా సిబ్బంది

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు : 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి : 80085 73966
సమయం 10 AM TO 1 PM

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సమస్య: పట్టణ సమీపాన జాతీయ రహదారిపై హోలీక్రాస్ కూడలిలో హైమాక్స్ దీపాలు వెలగడం లేదు. చీకట్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదు. **-నరేంద్ర, కోటపోలూరు**

సమాధానం: ఎన్‌హెచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. దీపాలు వెలిగించేలా చర్యలు తీసుకుంటాం.

-కె.చిన్నయ్య, పుర కమిషనర్

జయంపు(బాలాయపల్లి), న్యూస్‌టుడే: సమస్య: జయంపు గాంధీ బొమ్మ కూడలి రోడ్డు మార్జిన్లో చిరు వ్యాపారాలు చేస్తుంటారు. ఎక్కువ మంది సాయంత్రం పూట రోడ్డులో మకాం పెడుతుండడంతో వాహన రాకపోకలకు ఇరకాటంగా ఉంది. **-రాఘవ, గ్రామస్థుడు**

సమాధానం: వ్యాపారులతో మాట్లాడి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చేస్తాం. **-కామినేని గోపి, ఎస్ఐ**

వాకాడు, న్యూస్‌టుడే: సమస్య: వాకాడు గ్రామంలో బీసీ కాలనీ వద్ద ర.భ. రోడ్డు గుంతలమయంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **-రమణయ్య, స్థానికుడు**

సమాధానం: గుంతల రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. **- రామాంజనేయులు, ర.భ.శాఖ ఈఈ**

మరుగుదొడ్ల మరమ్మతుకు చర్యలు

కోట, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్లకు గురువారం నుంచి మరమ్మతులు చేపడుతున్నట్లు ఏఈ రమణయ్య తెలిపారు. బుధవారం ఆయన బస్టాండ్‌లోని మరుగుదొడ్లను పరిశీలించారు. ఈనాడులో ఇటీవల 'మేమున్నాం.. మీకు తోడుగా'లో సమస్య ప్రచురితమైంది.

స్పందనకు వందనం

కల్వర్టు వద్ద చదును పనులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: అగ్రహారపేట వెళ్లే మలుపులో కల్వర్టు వద్ద బుధవారం పురపాలిక అధికారులు చదును పనులు చేపట్టారు. ఇటీవల ఈనాడులో వచ్చిన వార్తకు స్పందించి చర్యలు చేపట్టారు.

హక్కులు కాలరాస్తూ తీరని అన్యాయం

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, గూడూరులో బుధవారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యాన కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బ్యాంకు, ఇతర ఉద్యోగులు ర్యాలీ, ప్రదర్శన, మానవహారాలు చేపట్టారు. దేశంలో సంపద సృష్టికర్తలైన కార్మికులపై భాజపా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని, పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడం ద్వారా కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. -న్యూస్‌టుడే బృందం

వెంకటగిరిలో..

సూళ్లూరుపేటలో కార్మిక సంఘాల ర్యాలీ ✦ గూడూరులో..

చెరువులకు గంగ నీరు విడుదల

తడ, న్యూస్‌టుడే: ఎడగారు పైరు సాగు చేస్తున్న మండలంలోని మాంబట్టు, వెండ్లూరుపాడు, కాదలూరు పంచాయతీల రైతులకు గంగ రాకతో నీటి బెంగ తీరింది. ఈ ప్రాంత తెదేపా నాయకులు తెలుగుగంగ నీటి కోసం అధికారులను సంప్రదించి చెరువులకు నీళ్లు వచ్చే ఏర్పాటు చేసుకున్నారు. సత్యవేడు మండలం కాపుకండ్రిగ నుంచి తెలుగుగంగ నీటిని పాములకాల్వకు వదిలారు. మాంబట్టు సమీపంలోని చెంచురామిశెట్టి కండ్రిగ వద్ద చెక్‌డ్యాం నుంచి మాంబట్టు, కాదలూరు చెరువులకు మళ్లించారు. మూడు చెరువుల కింద దాదాపు 1500 ఎకరాల మేర సాగవుతున్న వరి పంట గంగనీరు రాకతో పుష్కలంగా పండే అవకాశం ఏర్పడింది. బోర్లు ఉన్నప్పటికీ తెలుగు గంగ నీటి పారుదలతో దిగుబడి పెరిగే అవకాశం ఉందని రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కాపుకండ్రిగ తూము నుంచి వస్తున్న గంగనీరు

ఉపాధ్యాయుల నియామకంలో జాప్యం

● పార్ట్‌టైం, ఒప్పంద ఉద్యోగులతోనే చదువులు ● రాష్ట్రంలోనే పెద్ద గురుకులంలో ఇదీ పరిస్థితి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సూళ్లూరుపేటలో రాష్ట్రంలో అతి పెద్ద బాలికల గురుకుల విద్యాలయం ఉంది. ఇక్కడ 1060 మంది విద్యార్థినులు విద్యాభ్యాసం చేస్తున్నారు. అయితే పాఠాలు బోధించేందుకు రెగ్యులర్ ఉపాధ్యాయులు లేరు. కేవలం పార్ట్‌టైం, ఒప్పంద ఉద్యోగులతోనే నెట్టుకొస్తున్నారు. ఇంటర్‌లో ప్రధాన సబ్జెక్టులైన గణితం, భౌతిక శాస్త్రం బోధన చేసేందుకు అసలు పంతుళ్లే లేరు.

సూళ్లూరుపేటలో బాలికల గురుకుల విద్యాలయాన్ని 30 ఏళ్ల కిందట నెలకొల్పారు. షెడ్యూల కులాల జనాభా సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఉండటంతో వారి విద్యా అవసరాలను గుర్తించి ప్రభుత్వం ఇక్కడి బాలికల గురుకుల విద్యాలయంలో ఏళ్ల కిందట ప్రతి తరగతిలోనూ మూడు సెక్షన్లు ఏర్పాటు చేస్తూ.. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులను సైతం ప్రారంభించారు. అందుకు తగ్గట్లు మౌలిక వసతులు గురుకులంలో ఏర్పాటయ్యాయి. అయితే తాగునీటి కొరత తీవ్రంగా ఉండటంతో గతేడాది గురుకులాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ దృష్టికి ఆ సమస్య రావడంతో ఆయన వెంటనే షార్ యాజమాన్యంతో మాట్లాడి, రోజూ ఆరువేల లీటర్లు ఇచ్చేలా ఏర్పాటు చేశారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నా.. అసలు సమస్య బోధన చేసేందుకు రెగ్యులర్ ఉపాధ్యాయులు లేరు. కనీసం ప్రిన్సిపల్ కూడా లేరు. దాంతో పార్ట్‌టైం, ఒప్పంద ఉపాధ్యాయులు, పొరుగు సేవల సిబ్బందితోనే గురుకులంలో విద్యా బోధన జరుగుతోంది.

✦ వైస్ ప్రిన్సిపల్ డక్కిలికి బదిలీ అయ్యారు. రెగ్యులర్ వారు లేకపోవడంతో ఆమె డిప్యుటేషన్‌పై కొనసాగుతున్నారు. ఒప్పంద ఉపాధ్యాయులు నలుగురు, పార్ట్‌టైం 28 మంది ఉన్నారు. పీడీ, పీఈటీ, హెచ్‌ఎస్, లైబ్రరీ, మ్యూజిక్, కేర్‌టేకర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బోధనేతర సిబ్బంది 12 మందికిగాను కేవలం ఇద్దరే ఉన్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ఉపాధ్యాయ ఖాళీలు, సిబ్బంది కొరత గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. విద్యార్థినులకు ఇబ్బంది లేకుండా బోధన జరుగుతోంది. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు త్వరలో భర్తీ అవుతాయి.

రేచల్ వాణి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్

హత్యాయత్నం కేసులో ఒకరికి రిమాండ్

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక బీడీకాలనీకి చెందిన టి.రవీంద్రనాథ్‌రెడ్డిని బుధవారం ఎస్సై ఆదిలక్ష్మి అరెస్టు చేసి.. కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండుకు ఆదేశించారు. ఈయన ఈనెల 2వ తేదీ రాత్రి తన అత్త ముసల మహేశ్వరిపై హత్యకు యత్నించడంతో కేసు నమోదు చేశారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని క్రిస్టియన్‌పేటకు చెందిన నారి జయ మధూరి తన భర్త వేధిస్తున్నాడని బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధూరి 2012లో సూళ్లూరుపేటకు చెందిన జి.హరిష్‌కుమార్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కొన్నేళ్లు భార్యాభర్తలు బాగుంటూ వచ్చారు. కొన్నాళ్ల నుంచి భర్త తనకు అప్పులయ్యాయని, అత్తింటి నుంచి రూ.20 లక్షలు తీసుకురావాలని వేధించడం ప్రారంభించాడు. వేధింపులు భరించలేక జయ మధూరి ఠాణాలో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

షార్‌లో అస్థిపంజరం కలకలం

శ్రీహరికోట, న్యూస్‌టుడే: షార్‌లోని అడవుల్లో అస్థిపంజరం ఉందంటూ కలకలం రేగింది. ఇద్దరు ముగ్గురు షార్ ఉద్యోగులు కలిస్తే దీని గురించే చర్చించుకుంటున్నారు. వివరాల్లోకెళ్తే.. షార్‌లోని స్టాటికల్ టెస్ట్ ఈవెలేషన్ కాంప్లెక్సు(ఎస్‌టీఈఎస్) వెళ్లే మార్గంలో కొద్ది రోజులపాటు ఓ ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసి ఉండటాన్ని సీఐఎస్ఎఫ్ సిబ్బంది గుర్తించి తీసుకెళ్లినట్లు సమాచారం. తర్వాత అడవుల్లో పనిచేసేందుకు వెళ్లిన గిరిజనులకు ఓ చెట్టు వద్ద అస్థిపంజరం కనిపించిందని చెబుతున్నారు. ఆ వెంటనే వారు ఆ ప్రాంతంలో పనిచేసే షార్ ఉద్యోగుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం కాస్తా షార్ ఉద్యోగులకు దావనంలా వ్యాపించింది. ఎవరు? ఏమిటి? ఎందుకు? ఎప్పుడు జరిగింది; అనే దానిపై షార్ ఉద్యోగుల్లో సర్వత్రా చర్చకు దారి తీసింది.

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు



క్రెడిట్ కార్డుపై upto రూ॥ 3000/- డిస్కౌంట్ మరియు రూ॥ 2000/- విలువగల గిఫ్ట్ ఉచితం

స్పెషల్ ఆఫర్

ఈ అవకాశం కేవలం 7 రోజులు మాత్రమే
OPPO 14 మరియు 14 Pro ఈ అవకాశం కలదు
❖ మా వద్ద అన్నిరకముల మొబైల్స్ హోల్‌సేల్ రేట్లకే రిటైల్‌గా లభించును

V.S RS మొబైల్స్ MOBILE SHOW ROOM

NTR కాంప్లెక్స్, పాత బస్టాండ్, గూడూరు. ఫోన్ : 08624-222789

గురుపౌర్ణమి శుభాకాంక్షలు

శ్రీ షిర్డీసాయి భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు. శ్రీ సాయినాథుని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించి సాయినాథుని కృపకు పాత్రులు కాగలరు

గురుసాయి మందిర కమిటీ

నరసింగరావుపేట, గూడూరు



గురుపౌర్ణమి శుభాకాంక్షలు

శ్రీ షిర్డీసాయి భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు. శ్రీ సాయినాథుని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించి సాయినాథుని కృపకు పాత్రులు కాగలరు

డి.సురేంద్ర, కోట

శ్రీ షిర్డీ సాయిబాబా మందిరము

బ్రాహ్మణ వీధి, నాయుడుపేట.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు

శ్రీ సాయిబాబా భక్తులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు

ధర్మకర్త: కోటూరు సాయిరాం ప్రసాద్ సెల్: 98483 28198

రైతు సోదరులకు, వినియోగదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు

సుగుణ సేల్స్ కార్పొరేషన్

7/216, హాస్పిటల్ రోడ్డు, Opp : సంగం థియేటర్, గూడూరు. Ph : 82475 76526

మా వద్ద సుగుణ మోటార్స్ C.R.I. పంప్స్, ఫినోలెక్స్, సాగర్ P.V.C పైప్స్, TATA GI పైప్స్, సుధాకర్ పైప్స్, ఫిట్టింగ్స్ హోల్‌సేల్ రిటైల్‌గా అమ్మబడును.



ప్రొ॥ B.మాల్యాద్రి Cell 9440132149

YAMAHA RACING

గురు పౌర్ణమి శుభాకాంక్షలు

The call of the BLUE

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు శ్రీ షిర్డీ సాయినాథుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షిస్తూ..



ప్రొ॥ ఎం.సుబ్రమణ్యం

శ్రీ విష్ణు యమహా

SRI VISHNU MOTORS GUDURU - ONGOLE - CHIRALA

శ్రీ విష్ణుసాయి కళ్యాణ మండపం, షిర్డీసాయినగర్, గూడూరు. Cell: 99854 11694

(c) eenadu

పార్కు స్థలం ప్రైవేటుకు ఇవ్వడంపై హైకోర్టు ఆక్షేపణ

పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులపై స్టే

ఈనాడు, అమరావతి: విశాఖపట్నంలోని బటర్‌ఫ్లై పార్కుకు చెందిన కొంత భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి, బదులుగా వారి స్థలాన్ని తీసుకునేందుకు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ప్రొసీడింగ్స్ ఇవ్వడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఈ ఏడాది మే 13న ముఖ్యకార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసింది. పార్కు స్థలాలను నిర్మాణాల కోసం కేటాయించడానికి వీల్లేదని రాష్ట్ర ప్రభుత్వం గతంలో జీఓ జారీ చేసిందని గుర్తుచేసింది. ఇదే భూమిని ప్రైవేటు వ్యక్తులకు కేటాయించకూడదని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించిందని, దాన్ని తుంగలో తొక్కుతూ మళ్లీ అదే వ్యక్తులకు భూమిని కేటాయిస్తామనడంపై విస్మయం వ్యక్తం చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఆ ప్రొసీడింగ్స్‌పై స్టే విధిస్తూ బుధవారం ఉత్తర్వులిచ్చింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించింది. విశాఖపట్నంలో బటర్‌ఫ్లై పార్కుకు చెందిన కొంత స్థలాన్ని 'మార్పిడి విధానం'లో పిల్లా లక్ష్మణ పాత్రుడు, పోతిన అప్పారావులకు కేటాయించేందుకు వీలుగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ జనసేన కార్పొరేటర్ పీఎల్‌వీఎన్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిల్ వేశారు. బుధవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపించారు.

నేడు పాఠశాలల్లో మెగా పీటీఎం

కొమ్మాది, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం హయాంలో రెండోసారి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గురువారం మెగా పీటీఎంను పండగ వాతావరణంలో నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రధానంగా జిల్లాలో అత్యధిక విద్యార్థులు కలిగిన చంద్రంపాలెం ఉన్నత పాఠశాలతో పాటు మిగిలిన పాఠశాలల యాజమాన్యాలకు, తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు ఆహ్వాన పత్రికలను పంపించారు.

ఈనాడు విశాఖపట్నం

గురువారం 10 జులై 2025 సిటీ 5

పుష్పరథంతో పాటు గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

తొలిపావంచా వద్ద అప్పన్న స్వామికి అలంకరణ

గిరి ప్రదక్షిణలో అశేష భక్తజనం

అలుపెరగని భక్తి.. అప్పన్న స్మరణే శక్తి

సంప్రదాయబద్ధంగా గిరి ప్రదక్షిణకు శ్రీకారం

భారీగా తరలివచ్చిన భక్తులు

ఈనాడు, విశాఖపట్నం; సింహాచలం, కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆషాఢ శుక్ల చతుర్దశిని పురస్కరించుకుని బుధవారం సింహాచలంలో గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పరథంలో అప్పన్నస్వామి నమూనా విగ్రహాలను అధిష్టింప చేశారు. ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు రథంలో కొలువైన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈవో కొబ్బరికాయ దిష్టి తీసి రథాన్ని తొలిపావంచా వద్దకు తీసుకువచ్చారు. అక్కడ అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, విశాఖ, విజయనగరం ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, భీమిలి, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, తదితరులు రథానికి జెండా ఊపి గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు.

భక్తులు నడిచే మార్గంలో విద్యుత్ తీగలు ఇలా

తొలి పావంచా వద్ద కొబ్బరి కాయలు కొడుతూ..

నడక దారిలో కొట్టిన కొబ్బరికాయలు

పుష్పరథం వద్ద అశోక్‌గజపతిరాజు, గంటా శ్రీనివాసరావు, శ్రీభరత్, గణబాబు, తదితరులు

★ తొలిపావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టి భక్తజనం గోవింద నామస్మరణ చేస్తూ రథం వెంట బయలుదేరారు. నాదస్వర మంగళవాయిద్యాలు, తప్పెట గుళ్లు, పులివేషాలు, మహిళల కోలాట నృత్యాలు, జానపద కళారూపాలు పండగ వాతావరణాన్ని సృష్టించాయి.

★ వందలాది మంది పోలీసులు విధుల్లో ఉన్నప్పటికీ ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రద్దీని నియంత్రించడంలో విఫలమయ్యారు. తొలిపావంచా వద్ద రోప్ పార్టీలు ఏర్పాటు చేయలేదు. ఇష్టానుసారం కొబ్బరికాయలు కొట్టి బయటకు వచ్చేప్పుడు సింహాచలం బస్టాండ్‌లోకి వెళ్లే మార్గంలో విపరీతమైన రద్దీ ఏర్పడి తోపులాటలు జరిగాయి. రద్దీ సమయంలో ఆర్టీసీ బస్సులను కొండపైకి, కొండ దిగువకు నడపడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు కొట్టిన కొబ్బరికాయలను తరలించేందుకు పొక్లెయినర్లు వినియోగించడంపై విమర్శలొచ్చాయి.

» విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ సతీమణి దివ్య తొలిపావంచా వద్ద కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణకు వెళ్లారు. నగర సీపీ శంఖబ్రత బాగ్చి సాయంత్రం నుంచి తొలిపావంచా ప్రాంగణంలోనే ఉండి రద్దీ నియంత్రణ చర్యలను పర్యవేక్షించారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ తొలిపావంచా, పాత అడివివరం, రెండో ఘాట్‌రోడ్డు ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు.

అనుకూలించిన వాతావరణం

వాతావరణం అనుకూలించడంతో ఈ ఏడాది గిరిప్రదక్షిణకు వచ్చిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. తొలిపావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టిన భక్తులు 32 కిలోమీటర్ల నడక సాగించారు. ఉదయం ఏడు గంటల నుంచే భక్తుల రాక ఆరంభమవ్వగా 9 గంటలకు ఒక మోస్తరుగా తరలివచ్చారు. పది గంటలకు కొబ్బరికాయలు కొట్టడానికి వచ్చే వారి సంఖ్య ఎక్కువైంది. మధ్యాహ్నానికి ఆ పరిసరాలు రద్దీగా మారాయి. అప్పన్న స్వామి నమూనా విగ్రహానికి కూడిన పుష్పరథం కదిలే సమయానికి భక్తజనం జయకేతనంగా చేరుకున్నారు. సాయంత్రమయ్యే సరికి మరింత రెట్టింపుగా తరలివచ్చారు. రాత్రి ఏడు గంటల్లోనే భక్తుల తాకిడి తగ్గలేదు. రాత్రి పది గంటల వరకు తొలిపావంచా నుంచి తరలివస్తూనే ఉన్నారు. హెచ్‌బీ కాలనీ పరిసరాల్లో విపరీతమైన రద్దీ కనిపించింది.

» గతంలో కన్నా ఈ ఏడాది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుమారు 8 నుంచి 10 లక్షల మంది వచ్చుంటారని అంచనా. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారితో యువత, మహిళలు అధికంగా ఉన్నారు. ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల నుంచీ తరలివచ్చారు. సమీప గ్రామాల నుంచి బృందాలుగా కలిసొచ్చి నడక సాగించిన వారు ఎక్కువగా ఉన్నారు.

» అడివివరం కూడలి నుంచి హనుమంతువాక మార్గం జన కెరటంలా మారింది. తొలిపావంచా నుంచి అన్ని వైపులా రెండు కిలోమీటర్ల వరకు ఇసుకేస్తే రాలనంతగా భక్తులు నిండిపోయారు.

» బుధవారం ఉదయం నడక ప్రారంభించిన భక్తులు రాత్రి 11 గంటలకు, సాయంత్రం మొదలెట్టిన వారు గురువారం ఉదయానికి మెట్ల మార్గం వద్దకు చేరుకున్నారు.

» బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన భక్తులతో నడక మార్గం కిక్కిరిసింది. రాత్రి ఏడు గంటల దాటాక మరింత నిండింది. రాత్రి 9 గంటల తర్వాత వచ్చే వారి సంఖ్య బాగా పెరిగింది. దీంతో హనుమంతువాక కూడలి, జోడుగుళ్లపాలెం, వెంకోజీపాలెం, సీతమ్మధార, నరసింహనగర్, కైలాసపురం, మాధవధార ప్రాంతాలు కిటకిటలాడాయి. అర్ధరాత్రి 2 గంటలు దాటినా భక్తుల రద్దీ తగ్గలేదు.

» హనుమంతువాక వచ్చిన భక్తులు బీచ్‌రోడ్డు పోలీసు, ఎంవీపీ కాలనీ వద్ద సముద్ర స్నానాలు ఆచరించి మళ్లీ నడక కొనసాగించారు. చుట్టూ తిరిగి మళ్లీ తొలిపావంచా వద్దకు చేరుకుని మొక్కులు చెల్లించి ప్రదక్షిణ ముగించారు.

బుధవారం రాత్రి ఏడు గంటల సమయంలో వేపగుంట వద్ద వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వేపగుంట-గోపాలపట్నం మార్గంలో రద్దీ తీవ్రతను చిత్రంలో చూడొచ్చు..

అంతటా భక్తజన సంద్రమే

భక్తజనంతో కిక్కిరిసిన అడివివరం-హనుమంతువాక మార్గం

తొలి పావంచా వద్ద ఓ దశలో నెట్టుకొని వెళ్లేగాని నడక సాగించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. బారికేడ్లు తొలగించి రోప్ పార్టీలతో నియంత్రణ చేపట్టారు.

తొలిపావంచా వద్దకు చేరుకునేందుకు పాట్లు ఇలా...

బుధవారం రాత్రి హెచ్‌బీ కాలనీలో భక్తుల రద్దీ

ఏఐ ప్రయోగం

గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులను లెక్కించేందుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఏఐ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా నగరంలో ట్రాఫిక్ సిగ్నల్ నిర్వహణకు సంబంధించిన సిటీ ఆపరేషన్ సెంటర్ (సీఓసీ) ఏజెన్సీ సహకారంతో కెమెరాలను తొలి పావంచా వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ముఖ ఆధారిత గుర్తింపుతో భక్తుల సంఖ్యను లెక్కించారు. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కమిషనర్ స్వయంగా పర్యవేక్షించారు. గంట గంటకు పెరిగిన భక్తుల రద్దీని అంచనా వేయడంలో ఈ ప్రయోగం ఉపయోగపడింది.

ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సులు నిలిచి ఇలా..

వైకాపా వదిలేసింది..'కూటమి' నిర్మిస్తోంది..

'ఈనాడు' కథనాలకు విశేష స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఎదురుగా నడక వంతెన నిర్మించేస్తామంటూ వైకాపా పాలకులు ఐదేళ్లు అరచేతిలో వైకుంఠం చూపారు. వంతెన కట్టేస్తాం.. విద్యార్థుల సమస్య తీర్చేస్తామంటూ శంకుస్థాపనతో హడావుడి చేసినా కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వ పాలకులు స్పందించి సమస్య తీవ్రతను గుర్తించి రూ.3.23 కోట్ల జీవీఎంసీ నిధులతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 17న 'టెండర్ ప్రక్రియ'ను చేపట్టనున్నారు. నిర్మాణానికి సంబంధించిన 'నమూనా'ను సైతం సిద్ధం చేశారు. త్వరలో వంతెన పనులు ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేసి మధురవాడ వాసుల కల నెరవేర్చనున్నారు.

★ **ర్యాంప్ ఏర్పాటుకు స్థల పరిశీలన**: పాఠశాల విద్యార్థులతో పాటు పాదచారులు ప్రమాదాల బారిన పడకుండా నడక వంతెన నిర్మాణం చేయాలని గత కొంత కాలంగా వివిధ సందర్భాల్లో పలు కథనాలను 'ఈనాడు' ప్రచురించింది. కూటమి ప్రభుత్వం స్పందించి త్వరితగతిన వంతెన నిర్మాణం చేసేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల జీవీఎంసీ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పాఠశాల వైపు ర్యాంప్ ఏర్పాటుకు అనువుగా స్థలం ఉన్నా రెండో వైపు పలు దుకాణాలున్నాయి. ప్రభుత్వ స్థలంలో ఉన్న ఆ దుకాణాలను తొలగించి ర్యాంప్ ఏర్పాటుకు స్థలాన్ని సిద్ధం చేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

పాఠశాల ఎదురుగా నిర్మించనున్న కాలినడక వంతెన నమూనా

▸▸ **విద్యార్థుల చిరకాల కోరిక:** సుమారు 3 వేలకు పైగా విద్యార్థులకు, లక్షకు పైగా జనాభాకు ఉపయుక్తంగా ఉండే నడక వంతెన సమస్యపై కూటమి ప్రభుత్వం స్పందించింది. ప్రమాదమని తెలిసినా చాలా మంది విద్యార్థులు, పాదచారులు ఇప్పటికీ రహదారిపై ఉన్న ఇనుప గ్రిల్స్ దాటుకుంటూ రాకపోకలు సాగిస్తున్నారు. వంతెన నిర్మిస్తే విద్యార్థుల చిరకాల కోరిక నెరవేరనుంది.
– జి.అచ్యుతరావు, ఎస్ఎంసీ ఛైర్మన్, చంద్రంపాలెం ఉన్నత పాఠశాల

▸▸ **త్వరలోనే పనులు చేపడతాం:** టెండర్ దక్కించుకున్న గుత్తేదారు త్వరగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. వృద్ధులు, దివ్యాంగులు సైతం వెళ్లేలా లిఫ్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. త్వరలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తాం.
– కె.కనకమహాలక్ష్మి, జెడీస్, జోన్–2

ఏపీ మెడ్‌టెక్ జోన్‌కు మరో గుర్తింపు

ఈనాడు, విశాఖపట్నం: విశాఖలోని ఏపీ మెడ్‌టెక్ జోన్ (ఏఎంటీజెడ్)కు మరో గుర్తింపు లభించింది. జోన్‌లోని వరల్డ్ హెల్త్ ఇన్నోవేషన్ ఫోరం (డబ్ల్యూహెచ్ఐఎఫ్)నకు బ్రిక్స్ (బ్రిక్స్ దేశాలు) ప్లస్ తయారీ వర్కింగ్ గ్రూప్‌లో స్థానం దక్కింది. ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణల్లో భారతదేశం చొరవకు మెడ్‌టెక్‌జోన్ తార్కాణంగా నిలిచింది. ఈ సంస్థ బ్రిక్స్ దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య తయారీ సహకారం, పారిశ్రామిక విధానాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష పదవి చేపట్టడానికి భారత్ సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రకటన రావడం గమనార్హం. సాంకేతికతను అందిపుచ్చుకోవడం, ఆవిష్కరణల్లో భారత్ నాయకత్వాన్ని ఈ ఎంపిక నిర్ధారిస్తుందని మెడ్‌టెక్‌జోన్ సీఈవో డాక్టర్ జితేంద్ర శర్మ పేర్కొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

'కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న లేబర్ కోడ్స్‌ను రద్దు చేయడం సరికాదని సిటూ(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.నరసింగరావు అన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వరంగ సంస్థల్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. ఆందోళనలో కార్మిక సంఘాల నాయకులు ఆదినారాయణ, జగన్, కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎండీపీ ప్రాజెక్టు అమలుకు ఒప్పందం

ఈనాడు–విశాఖపట్నం: సముద్ర తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడానికి నేషనల్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ (ఎన్ఎండీఏ) ప్రాజెక్టు అమలుకు భారత నావికాదళం బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)తో ఒప్పందం చేసుకుంది. నేవీ స్టాఫ్ డిప్యూటీ చీఫ్ వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి, బెల్ డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ జైన్ సమక్షంలో ఈ ఒప్పందం బుధవారం జరిగింది. సముద్రంలో డేటా సేకరణ, విశ్లేషణ, సమాచార భాగస్వామ్యానికి ఇది దోహదపడుతుంది. ప్రస్తుతం ఉన్న నేషనల్ కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్, ఇంటెలిజెన్స్ (ఎన్‌సీ3ఐ) నెట్‌వర్క్‌ను ఈ ప్రాజెక్టు ద్వారా నవీకరిస్తారు. తరువాత నేవీకి అప్పగించనున్నారు.

ఒప్పంద పత్రాలను చూపిస్తున్న ప్రతినిధులు

(c) eenadu

ప్రణాళిక లోపం.. ట్రాఫిక్ అస్తవ్యస్తం

ఈనాడు, విశాఖపట్నం, సింహాచలం, వేపగుంట, మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సింహగిరి ప్రదక్షిణ మహోత్సవం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణలో పోలీసు యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా కనిపించింది. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకోకుండా తోచిన విధంగా ట్రాఫిక్ మళ్లించడం, నియంత్రణ చర్యలు తీసుకోవడం సమస్యలకు దారి తీసింది. విశాఖ నగరం నుంచి సింహాచలం వైపు వచ్చే వాహనాలను పూర్తిగా వేపగుంట వైపు మళ్లించడంతో ఆ ప్రాంతంలో విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. భక్తులతో పాటు సాధారణ ప్రయాణికులు గంటల తరబడి నిలిచిపోవాల్సి వచ్చింది. వేపగుంట వద్ద మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రయణిస్తున్న కారు ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో గంటకుపైగా వేచి ఉండాల్సి వచ్చింది. దీనిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సరైన ప్రణాళికతో ట్రాఫిక్ మళ్లింపు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ★ తొలిపావంచా వద్ద కూడా పోలీసుల బందోబస్తు వైఫల్యం కనిపించింది. వేలాదిగా పోలీసు సిబ్బందిని నియమించినా సరైన ప్రణాళిక లేకపోవడంతో భక్తుల రద్దీ నియంత్రణ కష్టతరమైంది. పుష్పరథం ప్రారంభమైన తర్వాత సాయంత్రం ఒక్కసారిగా భక్తుల రాక పెరిగింది. పాత గోశాల, పాత అడివివరం వైపు నుంచి ఒకేసారి తరలిరావడంతో తొలిపావంచా వద్ద తోపులాటలు జరిగాయి. గత అనుభవాల దృష్ట్యా ముందస్తుగా రోప్ పార్టీలు ఏర్పాటు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురు అభిప్రాయపడ్డారు. తొలిపావంచా ఎదురుగా ప్రధాన రహదారిలో భారీ స్థలం ఉన్నప్పటికీ దాన్ని ఆర్టీసీ బస్సులను నిలపడానికి ఉపయోగించడంతో నిరుపయోగంగా మారింది. అటువైపు భక్తులను అనుమతించకపోవడం, జనాల మధ్య బస్సులు రాకపోకలు సాగించడంతో ఈ కూడలి కిక్కిరిసిపోయి కాలు పెట్టలేని విధంగా మారింది. ★ రాత్రి పది గంటల సమయంలో ఇసుకతోట నుంచి హనుమంతవాక వరకూ, ఇటు మద్దిలపాలెం వరకూ ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది.

వేపగుంట కూడలిలో నిలిచిపోయిన ట్రాఫిక్

ట్రాఫిక్‌లో చిక్కుకున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వాహనం

ప్రదక్షిణ మార్గంలోకి వచ్చిన కార్లు

ఇసుకతోట ప్రాంతంలో నిలిచిన వాహనాలు

మేముసైతం... భక్తుల సేవలో!

ఈనాడు, విశాఖపట్నం, గోపాలపట్నం, సీతంపేట, కార్పొరేషన్, న్యూస్‌టుడే: అప్పన్న గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు దాదాపు 32 కి.మీ. నడవాలి. ఈ నేపథ్యంలో చాలా మంది పాదాల నొప్పితో ఇబ్బందులకు గురయ్యారు. ఇలాంటి వారికి మార్గ మధ్యలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు అలుపెరగని రీతిలో సేవలు అందించారు. కొందరు మందులు అందించారు. మరికొందరు అల్పాహారం, మంచినీరు అందించారు. ఇంకొందరు చల్లని పానీయాలతో దాహం తీర్చారు. కొన్ని సంస్థలు కూడా ఈ వితరణలో పాల్గొన్నాయి. ★ నడక సాగించే భక్తుల కోసం దారి పొడవునా వివిధ సంస్థల ప్రతినిధులు, వ్యాపారులు, అపార్టుమెంట్ సంఘాలు భక్తులకు పలు రకాలుగా సేవలందించాయి. హనుమంతువాక నుంచి గోపాలపట్నం వెళ్లే వరకు అడుగడుగునా భక్తులకు వివిధ రూపాల్లో ప్రసాదాలు అందించారు.

హెచ్‌బీకాలనీలో బాదంపాలు అందిస్తున్న జీవీఎంసీ గుత్తేదారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

ఎన్‌ఏడీ సమీప సుసర్లకాలనీలో భక్తుల కాళ్లకు వనమూలికల తైలంతో సపర్యలు చేస్తున్న సాయిభక్తులు

శ్రీచైతన్య విద్యా సంస్థల వితరణ: సింహాచలం అప్పన్న స్వామి గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తుల సౌకర్యార్థం శ్రీ చైతన్య విద్యా సంస్థలు, బి.కల్యాణ్ చక్రవర్తి మెమోరియల్ ట్రస్ట్, కె.సాయిభార్గవ్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా సీతమ్మధారలో భక్తులకు మజ్జిగ, బిస్కెట్లు, క్యాండీలు, రవ్వకేసరి, నొప్పి నివారణ మందులు అందజేశారు. కార్యక్రమంలో విశాఖ శ్రీ చైతన్య కళాశాలల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కె.వి.రమణ, ప్రిన్సిపల్స్, ఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ సంస్థల ఆధ్వర్యంలో ప్రసాదాల వితరణ

కేఆర్ఎంకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణకు తరలి వచ్చిన భక్తుల కోసం కేఆర్ఎంకాలనీ, సీతమ్మధార ప్రాంతాల్లో సీఎంఆర్ సంస్థల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. ఆయా ప్రాంతాల్లో అప్పన్నస్వామి నమూనా ప్రతిమలు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు. సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

ప్రసాదం వితరణ చేపడుతున్న సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ

అప్పన్నస్వామి నమూనా ప్రతిమకు హారతి...

సీతమ్మధారలో శీతలపానీయాల వితరణ కేంద్రం వద్ద..

32 వైద్య శిబిరాలు ఏర్పాటు..

సీతంపేట, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణలో భక్తుల ఆరోగ్య పరిరక్షణకు, ఇబ్బందులు తలెత్తితే తక్షణ వైద్య సేవలు అందించేందుకు 32 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. మూడు షిఫ్టుల్లో 128 వైద్యులు, 128 మంది ఫార్మసిస్టులు/స్టాఫ్ నర్సులు, 109 మంది ఏఎన్‌ఎం, 109 మంది ఆశా కార్యకర్తలను అందుబాటులో ఉంచామన్నారు. సింహాచలంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రం(ఆర్‌హెచ్‌సీ), అప్పూఘర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో, కేజీహెచ్, కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యులను 24 గంటలు అందుబాటులో ఉంచామన్నారు. అస్వస్థత గురయ్యే వారిని తరలించేందుకు 20 అంబులెన్సులు సిద్ధం చేశామన్నారు. రాత్రి 8 గంటల వరకు వివిధ కారణాలతో అస్వస్థతకు గురైన ఏడుగురికి ప్రథమ చికిత్స అందించి ఆరిలోవలోని అపోలో ఆసుపత్రికి తరలించామన్నారు. గురువారం మధ్యాహ్నం వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

గాయపడిన మహిళకు చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బంది

విశాలాక్షినగర్‌లో క్రెడాయ్ యువజన, మహిళా విభాగం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం
-న్యూస్‌టుడే, మద్దిలపాలెం

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM-IX ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS COURT AT GAJUWAKA
OS No.367 OF 2023

Between:
M/s. Sri Laxmi Narasimha Financiers ...Plaintiff
And:
K.S.Constructions, represented by Late Sri Kanugula Suresh, G1, K.S.Ramanivas, Road No.8, A-Block Venkateswara Colony, Sheelanagar, Visakhapatnam-12 and another. ...Defendants

SUMMONS TO DEFENDANTS No's. 1 AND 2

1st. DEFENDANT: K.S.Constructions, represented by Late Sri Kanugula Suresh, G1, K.S.Ramanivas, Road no.8, A-Block, Venkateswara Colony, Sheelanagar, Visakhapatnam-12

2nd. DEFENDANT: Sri Kanugula Krishnaiah, S/o. Late Sri K. Jalaiah, Residing at Alluru Village, Kothapatnam Mandal, Prakasam District, Andhra Pradesh.

Please take notice that the above named plaintiff has instituted the above said suit against No.1 and No.2 of you i.e., the defendant No's.1 and 2 in the suit for recovery of the amount to grant a decree for total amount of Rs.10,92,500/- (Rupees ten lakhs ninety two thousand and five hundred only) in favour of the plaintiff against the defendants No's.1 and 2 empowering the plaintiff to recover the same from the estate of the managing partner of the 1st defendant and grant future interest at the rate of 30% per annum simple from the date of suit till the decree is satisfied and such other reliefs and also files petition in I.A.No.1158/2023 for attachment of 50% share of property in items No.s 1 to 3 of plaint schedule property and both the above said suit and the petition are posted to 15-07-2025. The Honourable Court ordered the defendants Nos.1 and 2 to appear personally or through an advocate before the Honourable Court on 15-07-2025 at 10:30 A.M., and failing which the matter will be heard and determined in your absence ex-parte as per the law. (By Order of the Honourable Court).

Sri B.MURALI KRISHNA RAJU, Smt. K.SATYA VANI, Sri B.DEVA KIRAN RAJU
Advocates, Gajuwaka.
Mobile No: 9393260078.

కూటమి విజయంతో నా మొక్కు తీరింది

గిరి ప్రదక్షిణలో ఎంపీ అప్పలనాయుడు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం అప్పన్న గిరి ప్రదక్షిణలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. బుధవారం మధ్యాహ్నం తొలిపావంచా వద్ద పుష్పరథాన్ని ఆరంభించారు. 2.30 గంటలకు 32 కి.మీ. ప్రదక్షిణ ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో 'కూటమి' విజయం సాధిస్తే 32 కిలోమీటర్లు నడుస్తానని మొక్కుకున్నానని, ఆ మొక్కు చెల్లించుకున్నట్లు పేర్కొన్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులకు సేవలందించేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు అందించిన సాయం స్ఫూర్తిదాయకంగా ఉందని కొనియాడారు.

గిరి ప్రదక్షిణలో విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, కుటుంబ సభ్యులు

భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : గిరి ప్రదక్షిణ భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆధ్వర్యంలో 150 ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశామని ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. బుధవారం ఉదయం నుంచీ ఆయన సింహాచలంలోనే ఉండి ఆర్టీసీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ★ సింహాచలం తొలిపావంచా నుంచి భక్తులు గిరి ప్రదక్షిణ ప్రారంభించిన నేపథ్యంలో పాతగోశాల వరకు బస్సుల్ని అనుమతించారు. అడివివరం వైపు మాత్రం ఆర్టీసీ బస్సుల్ని అనుమతించ లేదు. దీంతో చాలా మంది ఆటోలు, ఇతర వాహనాల్లో అడివివరం కూడలికి చేరుకుని, అక్కడ నుంచి తొలిపావంచా వద్దకు నడిచి వెళ్లారు. సాయంత్రం 4 గంటల తర్వాత ఇతర వాహనాలకు అనుమతి ఇవ్వకపోవడంతో మధురవాడ, కొమ్మాది, తగరపువలస, ఆరిలోవ, రవీంద్రనగర్, సాగర్‌నగర్ పరిసర ప్రాంతాలకు చెందిన వారు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం నుంచే నడుచుకుంటూ తొలిపావంచా వద్దకు చేరుకున్నారు. ★ గిరి ప్రదక్షిణ నేపథ్యంలో పాతపోస్టాఫీసు- ఆరిలోవ(60సి), రైల్వేస్టేషన్-ఆరిలోవ(69), పాతపోస్టాఫీసు- సింహాచలం(60) సర్వీసులు పూర్తిగా నిలిపేయడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఆర్ఎం అప్పలనాయుడు

దాడులు నిలిపేసి, చర్చలు జరపాలి : సీపీఐ

అల్లిపురం, న్యూస్‌టుడే: దేశంలో మావోయిస్టులపై కేంద్రం దాడులు నిలిపేసి, శాంతి చర్చలకు పిలుపునివ్వాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ.సత్యనారాయణమూర్తి కోరారు. బుధవారం పౌర ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో అల్లిపురం సమీప సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతాల్లో నిల్వైన ఖనిజ సంపదను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ప్రారంభించిందని ఆరోపించారు. ఆదివాసీలను కనీసం బస్సు సౌకర్యం లేని ప్రాంతంలో రోడ్లు నిర్మిస్తూ, భూములను లాక్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి... ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు పి.చంద్రశేఖర్, ఎం.లక్ష్మి, ఏ.విమల, లలిత, పద్మ సత్యనారాయణ, రెహమాన్, నాగభూషణ్, దేవా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి

విశాఖ కేంద్రంగా త్వరలో ఇసాయ్ ఫార్మా 'జీసీసీ' ఏర్పాటు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రముఖ ఔషధ పరిశ్రమ ఇసాయ్ ఫార్మా త్వరలో విశాఖ కేంద్రంగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటు చేయనుందని సంస్థ అంతర్జాతీయ ప్రతినిధి (గ్లోబల్ సీఈవో) మొకోటో హోకెట్సు ప్రకటించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారం అందిస్తోందన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీని బుధవారం సందర్శించిన ఆయన విశాఖ ఎంపీ, వర్సిటీ అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, కార్యదర్శి ఎం.భరద్వాజ్, వీసీ ఆచార్య ఎరోల్ డిసౌజా, ప్రో-వీసీ ఆచార్య వై.గౌతమ్‌రావు తదితరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మొకోటో హోకెట్సు మాట్లాడుతూ విశాఖలో ఏర్పాటు కానున్న జీసీసీకి అవసరమైన నైపుణ్య మానవవనరులను అందించడానికి, పరిశోధనలకు గీతంతో కలిసి పనిచేస్తామన్నారు. శ్రీభరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో విశాఖలో టీసీఎస్, క్యాప్ జెమిని, గూగుల్ వంటి ఐటీ సంస్థలు త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్నాయన్నారు. ఇసాయ్‌ఫార్మా ప్రాథమిక దశలో గీతంలోని రసాయనశాస్త్ర ప్రయోగశాలల్ని ఉపయోగించుకుంటుందని తెలిపారు. మూర్తి ప్రయోగశాలలో జరుగుతున్న అధ్యయనాలను గీతం విశిష్ట ప్రొఫెసర్ బి.వెంకటరావు వివరించారు. ఇసాయ్ ఫార్మా ఈడీ, విశాఖ అధిపతి డాక్టర్ గిరీష్ దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

ఇసాయ్‌ఫార్మా ప్రతినిధులను సత్కరిస్తున్న దృశ్యం.. చిత్రంలో గీతం అధ్యక్షుడు శ్రీభరత్, తదితరులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఓవర్సీస్ బ్రాంచ్ (కోడ్ - 08974), KOTU ఎన్‌క్లేవ్, విజన్ టవర్స్, సిరిపురం, విశాఖపట్నం - 530003. ఫోన్.0891-2755388, ఇ-మెయిల్ sbi.08974@sbi.co.in

స్వాధీనతా ప్రకటన (Rule 8(1)) (స్థిరాస్తుల కొరకు)

[illegible]

తేది : 05-07-2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

BUSINESS SERVICES
REAL ESTATE
JOBS

HOUSE FOR SALE
ATCHYUTAPURAM
North-East Corner Building for Sale. Ready to Move. 12', Sq.Yds. (Cellar+G+1) 60 Ft., Double Rd., Facing. Prime Location at Atchutapuram ☎ [illegible]

FINANCIAL SERVICES

GENERAL
Individual House for Sale. S/F 219 Sq.Yds. @ 75 Lakhs at Tirumala Nagar, Vadlapudi "Roadpotu". No Brokers Pls. Ph: 9014242146.

TO LET
COMMERCIAL
MADHURAWADA
1740 Sft commercial space for rent at 3rd floor, MJR Residency, HIG-34, HB Colony, PM Palem Main Road, Vsp. Ph:9177401993.

GENERAL
Commercial Warehouse (3500 Sq.Ft) for rent in Thalavalsa, Visakhapatnam all amenities. Ph: 9440878300/ 7981741475.

PROFESSIONAL SERVICES
ASTROLOGY

RECRUITMENT
Special Invitation to Retired Government / Private Employees
Part Time / Full Time
HR Ph: 93925 83011, 73824 64473

Wanted Experienced Marketing Executives. Working Place Gajuwaka. Salary Negotiable. Whatsapp: 9346519358, 9346410329.

ACCOUNTING
Hotel @ Gajuwaka, Autonagar needs Hotel Industry Exp. Sr. Accounts/ Asst. Accounts/ Clerks. Send resume WhatsApp: 9392900617.

Mondelez India Foods Pvt. Ltd (Formerly Cadbury India Ltd) 8055, Central Express Way Sector-25, Sri City, Tirupati District. 517646.

గమనిక
[illegible]

శాకంబరిగా కుంచమాంబ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 86వ వార్డు కూర్మన్నపాలెం సమీప శాతవాహన నగర్‌లోని కుంచమాంబ ఆలయంలో అమ్మవారిని బుధవారం శాకంబరిగా అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. వార్డు కార్పొరేటర్, ఆలయ ధర్మకర్త లేళ్ల కోటేశ్వరరావు, పద్మజ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సహస్ర నామ పారాయణం చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.



ఆన్‌లైన్‌లో వీఎంఆర్డీఏ కల్యాణ మండపాల బుకింగ్‌కు అవకాశం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ కోరారు. సిరిపురం బాలల ప్రాంగణంలో బుధవారం కల్యాణ మండపాల ఆన్‌లైన్ బుకింగ్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీఎంఆర్డీఏ కల్యాణ మండపాల బుకింగ్‌లో పారదర్శకత ఉండాలనే ఆలోచనతో ఈ విధానాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. వీఎంఆర్డీఏ కార్యదర్శి మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

11న పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ 11వ తేదీన నగరానికి రానుందని కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అధ్యక్షతన 8 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలతో కూడిన కమిటీ సభ్యులు.. ఆ రోజు ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో వీఎంఆర్డీఏ, మెడ్‌టెక్ జోన్, ఏపీఐఐసీ, ఏపీ టూరిజం, శ్రీకాకుళం, విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్‌ల వార్షిక నివేదికలు, కార్యకలాపాలపై సమీక్ష చేస్తారన్నారు. కమిటీ సభ్యులు మధ్యాహ్నం 2 గంటల నుంచి క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తారన్నారు. 12న ఉదయం కలెక్టరేట్‌లోనే ఏపీఈపీడీసీఎల్, అపెరల్‌పార్కు తదితర సంస్థల కార్యకలాపాలపై సమీక్ష చేసి, రాత్రి 10 గంటలకు విజయవాడకు తిరుగు పయనమవుతారని కలెక్టర్ వివరించారు. ★ మేఘాలయ రాష్ట్రానికి చెందిన శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు విశాఖ నగర పర్యటన నిమిత్తం 10వ తేదీన నగరానికి చేరుకుని.. 11న నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించి, 12న భువనేశ్వర్ వెళ్తారని కలెక్టర్ హరేంధిరప్రసాద్ తెలిపారు.

ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కన్నుమూత

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని ఆశీలుమెట్ట సంపత్ వినాయగర్ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త టీఎస్.రాజేశ్వరన్(92) బుధవారం ఉదయం కన్నుమూశారు. మద్దిలపాలెం సమీప పిఠాపురంకాలనీలోని నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆయన సతీమణి రెండేళ్ల కిందట మృతి చెందారు. కుమారుడు టీఎస్.చోళన్ ప్రస్తుతం సంపత్ వినాయగర్ ఆలయ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. రాజేశ్వరన్ అంత్యక్రియలు గురువారం జ్ఞానాపురం శ్మశానవాటికలో జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు.


టీఎస్. రాజేశ్వరన్ (పాతచిత్రం)

న్యాయమూర్తులకు బదిలీలు

విశాఖలీగల్, న్యూస్‌టుడే : రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బదిలీల ప్రక్రియలో భాగంగా కాకినాడ నాలుగో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తిగా పని చేస్తున్న ఎం.హరినారాయణ చోడవరం తొమ్మిదో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తిగా రానున్నారు. చోడవరంలో అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఉన్న కె.రత్నకుమార్ విశాఖలోని పన్నెండో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తిగా రానున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	86	75
లైవ్	108	95
డ్రెస్డ్	157	160
స్కిన్‌లెస్	178	170

(c) eenadu

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ థియేటర్-1- **జూరాసిక్ వరల్డ్** (మార్నింగ్, ఫస్ట్ షో), **కన్నప్ప** (మ్యాట్నీ, సెకండ్ షో) థియేటర్-2 - **తమ్ముడు**

దేవీపురంలో ముగిసిన శ్రీవిద్యా ఉపాసన కోర్సు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని దేవీపురం ఆధ్యాత్మిక కేంద్రంలో గత నెల 23వ తేదీన ప్రారంభమైన అడ్వాన్స్‌డ్ శ్రీవిద్యా ఉపాసన కోర్సు బుధవారంతో ముగిసింది. దేశ, విదేశాలకు చెందిన 24మంది శ్రీవిద్యా కోర్సు నేర్చుకున్నట్లు నిర్వాహకులు కె.ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం చండీ సప్తశతి పారాయణం నిర్వహించామన్నారు.

పెందుర్తి

ప్రసాదం వితరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 5వేల మంది భక్తులకు పులిహోర పొట్లాలు అందించినట్లు ఆ సంస్థ నిర్వాహకులు కందర్ప సుజాత పేర్కొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పొట్లాలు అందిస్తున్న నిర్వాహకులు

రైల్వే జీఎం తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ బుధవారం జగదల్‌పూర్- కోరాపుట్ లైన్‌లో పర్యటించారు. ట్రాక్, స్టేషన్ యార్డులు, రైల్వే పరిసరాలు, స్టేషన్లను తనిఖీలు చేపట్టి సిబ్బందికి సూచనలిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ప్రధాన ద్వారానికి గేటు లేక పశ్వాల వ్యర్థాలు రాత్రి వేళ వేస్తున్నారు. – నాయుడు, పరవాడ ✓: ప్రధాన ద్వారానికి త్వరలో గేటు ఏర్పాటు చేయించి పశ్వాల వ్యర్థాలు వేయకుండా కట్టడి చేస్తాం. – ధర్మారావు, ఈవోపీఆర్డీ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం చింతలనగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – సీహెచ్ జగ్గారావు, ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం ?: పెదనాయుడుపాలెం కొత్తరోడ్డు వద్ద చెత్త పేరుకుపోయి దోమలబెడద అధికంగా ఉంది. – ఎన్.అప్పలనాయుడు, పెదనాయుడుపాలెం, ✓: సిబ్బందిని పంపి శుభ్రత చర్యలు చేపడతాం. – చైతన్య, ఈవోపీఆర్డీ

గిరి ప్రదక్షిణం.. ఎంతో పుణ్యఫలం

గ్రామీణ ప్రాంతాల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

వేపగుంట, న్యూస్‌టుడే

ఈసారి గిరి ప్రదక్షిణకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభించింది. బుధవారం ఉదయానికే భారీగా జనం చేరుకుని పాదయాత్ర ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వేపగుంటకు ఆటోల్లో, బస్సుల్లో భక్తులు తండోప తండాలుగా రావడంతో రహదారులు కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం రెండు గంటల తరువాత వేలాది వాహనాలతో వేపగుంట సర్కిల్ స్తంభించిపోయింది. కొంత మంది ఈ కూడలి నుంచే ప్రదక్షిణకు బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు భక్తుల మనోగతం.

ఉదయం 9 గంటల సమయంలో వేపగుంట-పాతగోశాల మార్గంలో ఇలా..

అయిదేళ్లుగా నడుస్తున్నా: మాది మేడివాడ గ్రామం. నేను 5 సంవత్సరాలుగా గిరి ప్రదక్షిణ చేస్తున్నా. ఒకసారి సింహగిరి చుట్టూ తిరిగినప్పటి నుంచి ఏటా ఎప్పుడు గిరి ప్రదక్షిణ సమయం వస్తుందా అని ఎదురుచూస్తుంటా. గిరి ప్రదక్షిణ పాదయాత్ర వల్ల ఆనందం, ఆరోగ్యం లభిస్తుంది. – భాగ్యలక్ష్మి, మేడివాడ, అనకాపల్లి జిల్లా

అలసట అనిపించదు : నా వయస్సు ప్రస్తుతం 70 ఏళ్లు. నేను మూడేళ్లుగా గిరిప్రదక్షిణ చేస్తున్నా. ఏనాడు అలసట అనిపించలేదు. అప్పన్నపై నమ్మకంతో ముందుకు సాగితే ఏ కష్టం ఉండదు. అందుకే మూడేళ్లుగా యాత్ర కొనసాగిస్తున్నా. – కె.నారాయణమ్మ, సంతబొమ్మాళి, శ్రీకాకుళం జిల్లా

ఆరోగ్యం బాగుంది..: అప్పన్న గిరిప్రదక్షిణ చేసినప్పటి నుంచి నాకు భక్తిభావం పెరిగింది. ఆరోగ్యం కుదుట పడింది. అప్పటి నుంచి అయిదేళ్లుగా ప్రదక్షిణ చేస్తున్నా. – సీహెచ్.రేవతి, దేవరాపల్లి

స్నేహితులతో కలిసి తొలిసారిగా..: నేను ఇంటర్ చదువుతున్నా. స్నేహితులు వెళ్తున్నారని తెలిసి అమ్మానాన్నల అనుమతితో ఇక్కడికి వచ్చా. గోవింద నామ స్మరణతో ముందుకెళ్లాలంటూ ఇంట్లో సూచించారు. భారీగా వచ్చిన భక్తజనాన్ని చూశాక మరింత భక్తిభావం కలిగింది. – భరత్, దువ్వాడ

దూరం అనిపించలేదు..: స్వామిని స్మరించుకుంటూ ముందుకు సాగుతుంటే మాకు ఎంత దూరం పయనించామన్నదే తెలియలేదు. మండుటెండలో నడుస్తున్నా ఎండ తీవ్రత అనిపించలేదు. – ఐ.పద్మ కుటుంబం, నర్సీపట్నం

కుటుంబంతో పాదయాత్రకు వచ్చా..: ఏటా నాకు తెలిసిన వారంతా గిరి ప్రదక్షిణ చేస్తుంటే ఈ ఏడాది కుటుంబంతో వెళ్లాలనిపించి వచ్చా. అశేష భక్తజనాన్ని చూశాక..జీవితంలో ఒక్కసారైనా ఈ ఉత్సవంలో పాల్గొని పాదయాత్ర చేసి తరించాలనే భావన కలిగింది. – వి.శివప్రసాద్, ఎస్.కోట

అవీ ఇవీ

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: అంతకాపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. దీనివల్ల గుల్లేపల్లి, మల్లునాయుడుపాలెం, మొగలిపురం, బోడపాలెం, అయ్యన్నపాలెం, మర్రిపాలెం, అంతకాపల్లి, వంగలి, రాయపురఅగ్రహారం, టెక్కలిపాలెం, బంగారమ్మపాలెం, ఆమ్లూరు, ఎల్లపు, నాయనమ్మపాలెం, అసకపల్లిపాలెం, గాలిభీమవరం, చినయాతపాలెం, కల్లివానిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

కొనసాగుతున్న బీఎల్వోల శిక్షణ

పెందుర్తి, న్యూస్‌టుడే: బీఎల్వోలు రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని పెందుర్తి నియోజకవర్గ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ అధ్యక్షరావు సూచించారు. ఈ మేరకు బీఎల్వోలతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. పెందుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ఈ శిబిరంలో బుధవారం 50మందికి శిక్షణ ఇచ్చారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

కె.ఎన్.పాలెం(పరవాడ), న్యూస్‌టుడే: కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అని 77వార్డు తెదేపా అధ్యక్షుడు పాల అచ్చిబాబు అన్నారు. వార్డు పరిధిలోని కెఎన్‌పాలెంలో బుధవారం రాత్రి నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలందరి సంక్షేమానికి కృషి చేస్తోందని, అనంతరం ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, అమలు చేసిన పథకాల గురించి వివరించారు. ఈ మేరకు ప్రభుత్వ కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంప్‌లో పడి బాలుడు మృతి!

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట ప్రాంతంలోని ఓ అపార్టుమెంటు సంప్‌లో సుమారు అయిదేళ్ల బాలుడు బుధవారం ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు సమాచారం. నివాసితులంతా గిరి ప్రదక్షిణ, ఇతరత్రా పనుల హడావుడిలో ఉండగా ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

8 గంటల ముందుగా రైల్వే ఛార్ట్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైళ్లలో ప్రయాణించేందుకు వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికుల్లో అనిశ్చితి తొలగించడానికి ఇకపై 8 గంటల ముందుగానే ఛార్ట్ సిద్ధం చేస్తామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ప్రస్తుతం 4 గంటలు ముందుగా ఛార్ట్ తయారవుతున్న నేపథ్యంలో... వెయింటింగ్‌లో ఉండిపోయే ప్రయాణికులు ఇతర రైళ్లను అందుకోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించేలా రైల్వేశాఖ సూచనలతో జులై 11 నుంచి తూ.కో.రైల్వే పరిధిలో నూతన విధానం అమల్లోకి వస్తుందన్నారు. రోజూ మధ్యాహ్నం 2 గంటల్లోపు బయలుదేరే రైళ్లకు ముందు రోజు రాత్రి 9 గంటలకు, 2 గంటల తర్వాత బయలుదేరే రైళ్లకు 8 గంటల ముందుగా ఛార్ట్ సిద్ధమవుతుందన్నారు.

వాహనాల రద్దీతో భక్తులకు తప్పని ఇక్కట్లు

వేపగుంట కూడలిలో నిలిచిపోయిన వాహనాలు

వేపగుంట, న్యూస్‌టుడే: గిరిప్రదక్షిణకు ఏటా వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న విషయం తెలిసినప్పటికీ అందుకు తగిన రీతిలో ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమవుతోంది. కొన్ని నెలల ముందుగా సమీక్షలు, ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నా అవన్నీ నాలుగు గోడల మధ్య చర్చలకే పరిమితమవుతున్నాయి. అవేవీ కార్యరూపం దాల్చకపోవడంతో భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫలితంగా సాధారణ ప్రజలు సైతం గంటల తరబడి అవస్థలకు గురి కావాల్సి వస్తోంది. వందలు, వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించామని అంకెల్లో చెబుతున్నా క్షేత్రస్థాయిలో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంత భక్తుల తాకిడి ఉదయం నుంచే ఉండడం, మధ్యాహ్నం 2 గంటల తరువాత వాహనాలన్నీ ఒక్కసారిగా వేపగుంట కూడలికి రావడంతో వేపగుంట-గోపాలపట్నం మార్గంలో వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది. సాయంత్రం విధుల నుంచి ఇళ్లకు వెళ్లేవారు, విద్యాలయాల బస్సులు రోడ్లపైకి రావడంతో ఈ సమస్య మరింత జటిలమైంది.

మండుటెండలో..

వేపగుంట, న్యూస్‌టుడే: అప్పన్న గిరి ప్రదక్షిణ ఎలాగైనా చేసి తీరాలనే సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల భక్తులు ఉదయం నుంచే తరలివచ్చారు. బుధవారం మండుటెండకు కొందరు చెప్పులు లేకుండా నడవలేక చెట్ల ఆకులు కాళ్లకు కట్టుకొని నడిచారు. మరోవైపు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో జీవీఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన మంచినీటి స్టాళ్ల వద్ద రద్దీ అధికమైంది. లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడ్డారు.

పాదాలకు రక్షణగా ఆకులు కట్టుకుంటున్న భక్తురాలు

భక్తుల సేవలో తరించిన స్వచ్ఛంద సంస్థలు

ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపం వద్ద ప్రసాదం పంపిణీ చేస్తున్న జడ్సీ హేమవతి తదితరులు

వేపగుంట, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, వ్యక్తిగతంగా మరికొందరు స్థానికులు తమ వంతు సహాయ సహకారాలు అందించి తరించాయి. గోశాల కూడలిలో గల ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాలు యజమాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పొంగలి, మైసూర్ బోండాలు, గోధుమనూక ఉప్మా తదితర ఆహార పదార్థాలు తయారు చేయించి బుధవారం అర్ధరాత్రి వరకు అందజేశారు. ఈ కేంద్రాన్ని జోనల్ కమిషనర్ హేమవతి ప్రారంభించారు. సింహాచలం మాజీ ట్రస్టు బోర్డు సభ్యుడు సూరిశెట్టి సూరిబాబు, బిల్డర్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణయ్య తదితరులు పాల్గొన్నారు. మరికొన్ని సంస్థలు, దాతలు ముందుకొచ్చి వేర్వేరు ప్రాంతాల్లో భక్తులకు ఆహార పానీయాలు అందించారు. అవేంటంటే..★ హిమాచల్‌నగర్ రెసిడెన్షియల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిస్కెట్లు, పాలు, టీ ★ హథీరామ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మసాజ్ చేసి కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగించారు. ★ శ్రీనివాసనగర్‌లో స్థిరాస్తి వ్యాపారి వెంకటరావు ఉప్మా, పులిహోర, టీ ★ ఎస్.వి.పవర్ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ★ స్వామీ వివేకానంద అసోసియేషన్ ఆధ్వర్యంలో శనగలు, టీ ★ మోదీ స్ట్రీట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీ, బిస్కెట్లు ★ శ్రీవారి సేవకులు, కట్స్ అండ్ కర్ల్స్ బ్యూటీ క్లినిక్ యాజమాన్యం భక్తులకు టీ, బిస్కెట్లు ★ మాతా కన్యకాపరమేశ్వరి సంస్థ ఉప్మా, టీ ★ స్థిరాస్తి వ్యాపారి పి.దామోదరం తన సొంత నిధులతో వేలాది మందికి పూరీ, ఉప్మా ★ లక్ష్మీ షాపింగ్‌మాల్ యాజమాన్యం అమృతాంజనం, విక్స్, ఆహార పదార్థాలు ★ లామా కేటరింగ్ సంస్థ పులిహోర, బిరానీలు ★ శివజ్యోతి వెల్‌ఫేర్ అసోసియేషన్ టీ ★ శ్రీవారి టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సుమారు రూ. లక్ష వెచ్చించి ఆహారం సమకూర్చింది. ★ ఎస్‌కేఎంఎల్ కోకోనట్ బిజినెస్ వ్యాపారి ప్రసాద్ సొంత నిధులతో ఇడ్లీ, పొంగలి, టీ ★ అంజంతా పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెరకు, పండ్ల రసాలు ఇతర ఆహారం ★ కృష్ణానగర్ ఐక్యతా సేవాసంఘం ఆధ్వర్యంలో పులిహోర ★ షటిల్ బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అరటిపళ్లు, బాదంపాలు, టీ ★ ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో వేడినీళ్లతో భక్తుల పాదాల నొప్పులు తగ్గించేందుకు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ★ పెందుర్తి వెంకటాద్రి ఆలయం ఆధ్వర్యంలో చక్కెర పొంగలి, మజ్జిగ, టీ ★ ఎస్‌వీఎల్ఎన్ వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.2లక్షలు వెచ్చించి ఉప్మా, పులిహోర, బిస్కెట్లు టీ, మజ్జిగ ★ విశాఖ నగర ద్విచక్రవాహన వర్తక సంఘం ఆధ్వర్యంలో భక్తులకు తెల్లవారుజాము వరకు ఇడ్లీ, టీ అందజేశారు. ఇలా మరెన్నో సంస్థలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమకు తోచిన విధంగా వివిధ రకాల సేవలు అందించి భక్తుల ప్రశంసలు అందుకున్నాయి.

ఆళ్వార్‌దాస్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల పాదాల నొప్పుల ఉపశమనానికి ఏర్పాటు చేసిన వేడి నీళ్ల శిబిరం

హథీరామ్ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తుల కాళ్లకు సపర్యలు చేస్తున్న సేవకులు

మెగా పీటీఎం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లో గురువారం నిర్వహించనున్న మెగా పీటీఎం (పేరెంట్ టీచర్ మీటింగ్)కి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాఠశాలల ముఖ్యద్వారంతో పాటు సమావేశ వేదికలను మామిడి తోరణాలతో అలంకరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఫొటోలు తీసుకునేందుకు ఫొటో స్పాట్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రాంగణంలో అమ్మ పేరిట మొక్క నాటేందుకు తాళ్లపాలెం నర్సరీ నుంచి వివిధ రకాల మొక్కలు తెప్పించారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తల్లిదండ్రులకు, పీఎంసీ సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, పూర్వ విద్యార్థులకు, దాతలకు ఆహ్వానాలు పంపారు.

లంకెలపాలెం జడ్పీ హైస్కూల్లో సిద్ధం చేసిన ఫొటో స్పాట్

ఎన్టీఆర్ కాలనీలో అభివృద్ధి పనులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం ఎన్టీఆర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి మండల పరిషత్ నిధులు రూ. 1.30 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం బోరు తవ్వకానికి స్థానిక కూటమి నాయకులు శీరం అప్పలరాజు, అక్కిరెడ్డి దుర్గినాయుడు తదితరులు భూమి పూజ చేశారు. ఇతర అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని వక్తలు పేర్కొన్నారు. సర్పంచి వడ్డాది అప్పలరాజు, ఇతర నాయకులు రామలక్ష్మి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న కూటమి నాయకులు

కార్మికుల ఆందోళన

పరవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న స్కీం వర్కర్లు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దేశ వ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా లంకెలపాలెంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు పెద్దఎత్తున్న ఆందోళన చేపట్టారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.లోకనాథం మాట్లాడుతూ కనీస వేతనాల చట్టం అమలు చేయాలని, కార్మిక చట్టాల్లో కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్పులు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు గనిశెట్టి సత్యనారాయణ, బి.శ్రీను, పోతినాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ స్కీం వర్కర్లు పరవాడ నుంచి సబ్‌స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం, రత్నం, వరలక్ష్మి, లక్ష్మి, విమల తదితరులు పాల్గొన్నారు. ★ ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను విరమించుకోవాలని సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సింహాద్రి ఎన్టీపీసీ మెయిన్‌గేటు ఎదురుగా నిరసన చేపట్టారు. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని, కార్మికుల పని గంటల పెంపును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు బాలసూర్య, పి.పి.నాయుడు, పెంటారావు, రామారావు, గోవిందరాజు, సన్యాసిరావు పాల్గొన్నారు.

సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో..

సబ్బవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు తదితర సీఐటీయూ అనుబంధ సంఘాలన్నీ బుధవారం సబ్బవరం దుర్గమాంబ ఆలయం నుంచి ర్యాలీ చేపట్టారు. వి.వి.రమణమ్మ, ఉప్పాడ సత్యవతి తదితర నేతలు పాల్గొని ప్రసంగించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్బవరం తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.రమణమ్మ, ఎం.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు, యూనియన్ నాయకులు

సబ్బవరంలో అంగన్‌వాడీ కార్యకర్తల ర్యాలీ

వాహనాన్ని క్రేన్ సహాయంతో తొలగిస్తున్న దృశ్యం

డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి లంకెలపాలెం మరిడిమాంబ ఆలయ సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఓ లారీ అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాలిలా.. సరకు లోడుతో విశాఖ నుంచి అనకాపల్లి వెళ్తున్న లారీ మరిడిమాంబ ఆలయ సమీపంలో అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లి నిలిచిపోయింది. ఆ సమయంలో వాహనాలేవీ రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్ సురక్షితంగా బయట పడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు లారీని క్రేన్ సహాయంతో తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



(c) eenadu

చదువు

■ e-mail: edc@eenadu.in

పీసీబీతో ఏ అవకాశాలు?

ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు (పీసీబీ) పూర్తి చేసినవారికి యూజీ సైన్స్ రిసర్చ్ ఓరియెంటేషన్‌లో ఏ ఉద్యోగావకాశాలుంటాయి? – ఎం.మనోజ్‌కుమార్

■ పీసీబీని సర్టిఫికెట్/ డిప్లొమా/ డిగ్రీల్లో ఏ స్థాయిలో చేశారో మీరు చెప్పలేదు. ఎలక్ట్రానిక్స్ రంగానికి చెందిన పీసీబీ కోర్సు ద్వారా విద్యార్థులు పీసీబీ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, సోల్డరింగ్, టెస్టింగ్ లాంటి సాంకేతిక నైపుణ్యాలను పొందుతారు. దీనిలో డిప్లొమా చేసినవారు మొదట టెక్నీషియన్ స్థాయి ఉద్యోగులు చేపట్టి, డిగ్రీ పూర్తి చేసి సర్టిఫికేషన్లు, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా డిజైన్/ డెవలప్‌మెంట్/ టెస్టింగ్ ఇంజినీర్ స్థాయికి చేరుకోవచ్చు. రిసర్చ్ ఓరియెంటెడ్ ఉద్యోగాల కోసం కనీసం పీజీ చేసి ఉండాలి.

పీసీబీలో నైపుణ్యాలున్నవారికి కింది ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. **పీసీబీ అసెంబ్లీ టెక్నీషియన్:** చిన్న, మధ్య తరహా ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో పీసీబీ అసెంబ్లీ, సోల్డరింగ్, కంపోనెంట్ పికింగ్, ప్రొటోటైప్ డెవలప్ చేస్తారు. జూనియర్ లెవెల్ టెక్నీషియన్‌గా ప్రారంభించి అనుభవంతో సీనియర్ టెక్నీషియన్/ అసెంబ్లీ సూపర్‌వైజర్ వరకు ఎదగవచ్చు. **పీసీబీ టెస్టింగ్ టెక్నీషియన్:** కొత్తగా తయారుచేసిన పీసీబీలను విజువల్ ఇన్‌స్పెక్షన్ ఉపయోగించి పరీక్షిస్తారు. సర్క్యూట్‌లో ఎక్కడ లోపం ఉందో కనుక్కొని మరమ్మతు చేయడం కూడా ఈ ఉద్యోగ బాధ్యత. **పీసీబీ ఫ్యాబ్రికేషన్ ఆపరేటర్:** ఫ్యాబ్రికేషన్ యూనిట్లలో మాస్క్ ప్రింటింగ్, డ్రిల్లింగ్, ప్లేటింగ్, కోటింగ్ లాంటివాటిని పరిశీలించి మ్యాచింగ్, ప్రాసెసింగ్‌లో సహకరిస్తారు. **మెయింటెనెన్స్ టెక్నీషియన్:** పరిశ్రమల్లో ప్యానెల్ బోర్డ్స్ కంట్రోల్ సిస్టమ్స్ మెయింటెనెన్స్‌లో పనిచేయవచ్చు. **సర్వీస్ టెక్నీషియన్:** ఎలక్ట్రానిక్స్ పరికరాల సర్వీస్ సెంటర్లలో టీవీ, యూపీఎస్, ఇన్వర్టర్, మొబైల్ ఫోన్ సర్వీసింగ్‌లో అవకాశం ఉంటుంది. **స్వయం ఉపాధి:** చిన్న స్థాయి పీసీబీ అసెంబ్లీ యూనిట్ పెట్టి ఎల్ఈడీ బల్బులు, స్మాల్ పవర్ సప్లైస్, ఛార్జర్ సర్క్యూట్స్ లాంటి ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌లో సరఫరా చేయవచ్చు. డిప్లొమా తరవాత డిగ్రీ, ఆపై ఎంబెడెడ్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ లాంటి విభాగాల్లో పీజీ, అవకాశం ఉంటే పీహెచ్‌డీ కూడా చేస్తే పరిశ్రమల్లో, పరిశోధన సంస్థల్లో మెరుగైన ఉద్యోగం పొందవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పేరున్న ఓ సిమెంట్ కంపెనీలో ట్రెయినీగా చేరాడు రమేష్. అక్కడ ఉద్యోగులు తమ నైపుణ్యాలు, ఆలోచనలను స్వేచ్ఛగా పంచుకుంటూ తరచూ సోషల్ ఈవెంట్స్‌లో పాల్గొంటూ సంస్థ లక్ష్యాన్ని సాధించడానికి కలిసి పనిచేస్తారు ('కొలాబరేటివ్ వర్కింగ్'). రమేష్ దీనికి దూరంగా ఉండిపోవడంతో సాంకేతిక ప్రతిభ బాగున్నప్పటికీ అతడికి కొత్త ప్రాజెక్టులు ఇవ్వడం లేదు. ఆ సంస్థ సంస్కృతికి తాను అడాప్ట్ కాలేక మరో చిన్న కంపెనీలో చేరాల్సివచ్చింది.

మార్పును స్వీకరిస్తారా?

ఇలా కాకూడదంటే.. ఉద్యోగులు సంస్థ అంతర్గత, బాహ్య వాతావరణంలో సంభవించే మార్పులను స్వీకరించాలి. కొత్త పరిస్థితులకు తగినట్టు తమ పని విధానాలు, వ్యూహాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. ఈ సామర్థ్యం (అడాప్టబిలిటీ) ఉన్నవారిని కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంటాయి.

కంపెనీ పాలసీలకు అడాప్ట్ కానందున 2024-25 సంవత్సరంలో సుమారు 33 శాతం మంది ఫ్రెషర్స్ ఉద్యోగాలు కోల్పోయారని గణాంకాలు తెలియజేస్తున్నాయి.

▼ ఎకనామిక్ టైమ్స్ (హెచ్.ఆర్. వరల్డ్) 2023-24 నివేదిక ప్రకారం మొదటి పది స్థానాల్లో ఉన్న టైర్ 1 కాలేజీల్లో ఎంబీఏ చదివి కార్పొరేట్‌లో జాయిన్ అయినవారిలో తొలి సంవత్సరం అట్రిషన్ (ఉద్యోగాలు మానేయడం) రేటు 40% గా ఉంది.

▼ బీటెక్, బీకాం గ్రాడ్యుయేట్స్‌లో ఒక సంవత్సరంలోపే ఉద్యోగాలు మానేసిన (ఇన్‌ఫాంట్ అట్రిషన్) వారి సంఖ్య 33%గా ఉందని 'డెలాయిట్ సర్వే' చెప్తోంది.

ఫ్రెషర్స్ ఉద్యోగాలు మానడానికి ఉన్న కారణాల్లో సంస్థ సంస్కృతికి అనుకూలంగా తమను తాము మార్చుకోలేక పోవడం ఒక ముఖ్యమైనదని సర్వేలు తెలుపుతున్నాయి.

వీటితో తిరుగుండదు

కొత్త సవాళ్లను ఎదుర్కొని మార్పును స్వీకరించడానికి ఉద్యోగికి సహాయపడే అనేక రకాల అడాప్టబిలిటీ నైపుణ్యాలను 'సెంటర్ ఫర్ క్రియేటివ్ లీడర్ షిప్' అనే సంస్థ గుర్తించింది.

1. జ్ఞాన సంబంధ అనుకూలత (కాగ్నిటివ్ అడాప్టబిలిటీ): మారుతున్న కొత్త పరిస్థితులకు స్పందిస్తూ ఆలోచనలు, వ్యూహాలను మార్చుకోగలగడం, క్లిష్ట సమస్యలను పరిష్కరించడం, కొత్త సమాచారాన్ని త్వరగా గ్రహించి అమలు చేయడం లాంటివి. ఇవి ఉన్న ఉద్యోగులు కొత్త టెక్నాలజీని అలవర్చుకుని ప్రాజెక్ట్ అవసరాలను సులభంగా అర్థం చేసుకోగలరు. కంపెనీల పరంగా చూస్తే.. డీవీడీల రెంటల్ సర్వీసెస్ నడిపే నెట్‌ఫ్లిక్స్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని స్ట్రీమింగ్‌కు మారి ఘన విజయం సాధించింది. ఒకప్పుడు విజయవంతమైన నోకియా మొబైల్ సంస్థ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోలేక వెనకబడిపోయింది.

2. భావోద్వేగ అనుకూలత: అనిశ్చితిని ఎదుర్కోవలసి వచ్చినప్పుడు ఉద్యోగులు భావోద్వేగాలను గుర్తించి వాటిని నియంత్రించి సానుకూల వైఖరిని కొనసాగించే సామర్థ్యం. ఈ ఎమోషనల్ అడాప్టబిలిటీ ఉన్నవారు ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోగలరు. సవాళ్లు ఎదురైనప్పుడు సంయమనం కోల్పోకుండా ఉంటూ సహోద్యోగులకూ, బృంద సభ్యులకూ ఆదర్శంగా ఉంటారు.

3. పరస్పర అనుకూలత: విభిన్న దృక్పథాలున్న వ్యక్తులతో సమర్థంగా సంభాషించడం, వారి పనికి సహకరించడం, కలిసి పనిచేయడం. ఈ నైపుణ్యం ఉన్నవారు చురుకుగా వినడం, సానుభూతితో ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకుంటూ, ప్రతి ఉద్యోగినీ గౌరవిస్తుంటారు. నేటి 'వర్క్ ఫ్రమ్ హోమ్' పని వాతావరణంలో మానవ సంబంధాలను నిర్మించడానికి, వ్యక్తుల మధ్య విభేదాలను పరిష్కరించి సానుకూల బృంద సంస్కృతిని పెంపొందించడానికి ఇంటర్ పర్సనల్ అడాప్టబిలిటీ అవసరం.

4. సృజనాత్మక సమస్యా పరిష్కారం: ఈ నైపుణ్యం కలిగిన ఉద్యోగులు 'అవుట్ ఆఫ్ ది బాక్స్' ఆలోచనలతో జటిల సమస్యలకు ఆవిష్కరణ పరిష్కారాలను సూచించగలరు. వ్యాపార సంస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నందున సృజనాత్మక సమస్యా పరిష్కారం అనేది ఉద్యోగుల్లో ఉండవలసిన ముఖ్యమైన నైపుణ్యం.

5. నిరంతర అభ్యాసం: ఎంచుకున్న రంగంలో నిరంతరం అప్‌డేటెడ్‌గా ఉంటూ కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రయత్నించడం. 'గ్రోత్ మైండ్ సెట్'తో వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనం ద్వారా అవకాశాలను చురుకుగా వెతకడం. మార్పుకు అనుగుణంగా కొత్త బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండటం.

6. ట్రెండ్‌ని అందిపుచ్చుకోవటం: మారుతున్న మార్కెట్ ట్రెండ్స్‌ను, కొత్త టెక్నాలజీని అర్థం చేసుకుని ఆ మార్పులకు అనుగుణంగా మారడటం. ఇందుకు నిరంతర సాధన అవసరం.

కార్పొరేట్ ప్రపంచంలో కొత్తగా అడుగు పెట్టాలని భావించే యువతకు 'అడాప్టబిలిటీ' జీవన విధానంగా కూడా ఉండాలి. పైన పేర్కొన్న సూత్రాలను పాటిస్తూ వాటిని రోజువారీ కార్యక్రమాల్లో అలవరచుకోవాలి. అప్పుడే కార్పొరేట్ సంస్థలు ఎదురుచూసే సరైన అభ్యర్థిగా విజయవంతమైన కార్పొరేట్ కెరియర్‌ను నిర్మించుకోవడం సాధ్యం!

దొరైరాజ్
ప్రముఖ కార్పొరేట్ సంస్థలో సీనియర్ జనరల్ మేనేజర్

కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండెంట్స్

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కోస్ట్ గార్డ్.. పురుషుల నుంచి 170 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

◗ అసిస్టెంట్ కమాండెంట్ (జనరల్ డ్యూటీ - జీడీ): 140 ◗ అసిస్టెంట్ కమాండెంట్ (టెక్నికల్ - ఇంజినీరింగ్ & ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్): 30

అర్హత: జనరల్ డ్యూటీ కోసం గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినవారు. ఇంటర్మీడియట్ లేదా డిప్లొమాలో ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ ఉండాలి. టెక్నికల్ బ్రాంచ్ కోసం సంబంధిత ఇంజినీరింగ్ శాఖల్లో డిగ్రీ (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితరాలు). ఫైనలియర్ విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: 21 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. కోస్ట్ గార్డ్/ఆర్మీ/నేవీ/ఎయిర్ ఫోర్స్ సిబ్బందికి, ఎస్సీ/ఎస్టీలకు 5 సంవత్సరాలు, ఓబీసీ (నాన్-క్రీమీ లేయర్) కు 3 సంవత్సరాల సడలింపు ఉంది. **మూల వేతనం:** రూ.56,100+ ఇతర అలవెన్సులు. **ఎంపిక:** 5 దశల్లో. **సీజీక్యాట్ (స్టేజ్-I):** కంప్యూటర్ బేస్డ్ పరీక్ష. **పీఎస్‌బీ (స్టేజ్-II):** అర్హతా పరీక్షలు & గ్రూప్ డిస్కషన్. **ఎఫ్ఎస్‌బీ (స్టేజ్-III):** సైకలాజికల్ టెస్ట్, గ్రూప్ టాస్క్ & ఇంటర్వ్యూ. **మెడికల్ టెస్ట్ (స్టేజ్-IV):** న్యూఢిల్లీ బేస్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు. **ఇండక్షన్ (స్టేజ్-V):** మొత్తం మెరిట్ ఆధారంగా తుది ఎంపిక. ▲ పరీక్ష ఫీజు రూ.300. ఎస్సీ/ఎస్టీలకు ఫీజు ఉండదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.07.2025

వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in

వర్క్ ఫ్రమ్ హోమ్ ఇంటర్న్‌షిప్స్

కంటెంట్ అండ్ సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: బుక్స్‌యాప్ **నైపుణ్యాలు:** కేన్వా, ఎంఎస్-ఎక్సెల్
స్టైపెండ్: రూ. 3,000-5,000 ☛ https://lnk.ink/UUvZ9

మొబైల్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: కిఫేటి హెల్త్ **నైపుణ్యాలు:** ఆండ్రాయిడ్, ఫైర్‌బేస్, నోడ్.జేఎస్, నోఎస్క్యూఎల్, రియాక్ట్, ఎస్క్యూఎల్
స్టైపెండ్: రూ. 5,000-7,500 ☛ https://lnk.ink/nnklU

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: ట్యాక్స్‌హెల్ప్‌ప్రో **నైపుణ్యం:** ఎఫెక్టివ్ కమ్యూనికేషన్
స్టైపెండ్: రూ. 3,500-5,000 ☛ https://lnk.ink/UN4Vs

వీటికి దరఖాస్తు గడువు: ఆగస్టు 1

నౌకాదళంలో మ్యుజీషియన్లు

భారతీయ నౌకాదళం అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ మ్యుజీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతి విద్యార్హతతో వీటికి పోటీ పడొచ్చు. మహిళలూ అర్హులే. వాద్య పరికరాల్లో ప్రావీణ్యం ఉండాలి. ఎంపికైనవారు నాలుగేళ్లు సేవలందిస్తారు. అనంతరం వీరిలో 25 శాతం మందిని శాశ్వత ఉద్యోగానికి అవకాశమిస్తారు. అందరికీ సర్టిఫికెట్, ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతాయి.

తాజా నోటిఫికేషన్ 2025(2) ఇన్‌టేక్‌కు చెందింది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. పరీక్షల్లో ఎంపికైనవారికి శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకుంటారు. వీరికి ఐఎన్ఎస్, చిలకలో ఈ సెప్టెంబరు నుంచి శిక్షణ మొదలవుతుంది.

పదో తరగతిలో పొందిన మార్కుల మెరిట్‌తో దరఖాస్తులు వడపోస్తారు. వీరు పంపిన వాద్య పరికరాల్లో ప్రావీణ్యానికి సంబంధించి సర్టిఫికెట్లు పరిశీలించి, సంతృప్తి చెందితే ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు (పీఎఫ్‌టీ), మ్యూజిక్ ఎబిలిటీ టెస్టుల కోసం పిలుస్తారు. వీటిని ఈ జులై చివరలో లేదా ఆగస్టు ప్రారంభంలో నేవీ కేంద్రాల్లో నిర్వహిస్తారు.

పీఎఫ్‌టీలో 1.6 కి.మీ. దూరాన్ని పురుషులు 6 నిమిషాల 30 సెకన్లలో, మహిళలు 8 నిమిషాల్లో చేరుకోవాలి. ఇక్కడ విజయవంతమైతే.. పురుషులు 15 పుష్ అప్స్, 15 బెంట్ నీ సిట్ అప్స్, 20 స్క్వాట్స్ పూర్తిచేయాలి. మహిళలు 10 పుష్ అప్స్, 10 బెంట్ నీ సిట్ అప్స్, 15 స్క్వాట్స్ చేయగలగాలి. ఇవన్నీ అధిగమిస్తే మ్యూజిక్ ఎబిలిటీ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో విజేతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఏ సమస్యా లేనివారిని శిక్షణ అనంతరం ఉద్యోగానికి తీసుకుంటారు.

ప్రోత్సాహకాలు

తొలి ఏడాది ప్రతి నెలా రూ.30,000 చెల్లిస్తారు. రెండో సంవత్సరం నెలకు రూ.33,000 వేతనం ఉంటుంది. మూడో ఏడాది రూ.36,500 అందుతుంది. నాలుగో సంవత్సరం రూ.40,000 ప్రతి నెలా పొందుతారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి జమవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జత చేస్తుంది. రెండూ కలిపి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీని కలిపి, అగ్నివీర్ నేవీ మ్యుజీషియన్లకు అందిస్తారు.

నాలుగేళ్ల వ్యవధి పూర్తిచేసుకున్నవారిలో ఒక్కో బ్యాచ్ నుంచి గరిష్ఠంగా 25 శాతం మందిని నేవీలో సెయిలర్ హోదాతో శాశ్వత ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. చూపిన ప్రతిభ, సంస్థ అవసరాలు ప్రామాణికంగా తీసుకుంటారు. శాశ్వత ఉద్యోగంలో అవకాశం రానివారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్/అంత్రప్రెన్యూర్‌షిప్ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరయ్యేలా ఏర్పాట్లు చేస్తారు. వీరు కార్పొరేట్, ప్రైవేటు సంస్థల్లో అవకాశాలు అందుకోగలరు.

ముఖ్య వివరాలు

అర్హత: పదో తరగతిలో 50 శాతం మార్కులతో పాటు, వాద్య పరికరాలపై ప్రావీణ్యం ఉండాలి. ఇందుకు సంబంధించి డిగ్రీ/డిప్లొమా/గ్రేడ్/కాంపిటిషన్ సర్టిఫికెట్ వీటిలో ఏదో ఒకటి ఉండాలి. గుర్తింపు పొందిన లేదా పేరున్న సంగీత సంస్థ నుంచి సర్టిఫికెట్ అవసరం. **ఎత్తు:** 157 సెం.మీ. తప్పనిసరి. అవివాహితులై ఉండాలి. **వయసు:** సెప్టెంబరు 1, 2004 - ఫిబ్రవరి 29, 2008 మధ్య జన్మించాలి. **ఆన్‌లైన్ దరఖాస్తు గడువు:** 13.07.2025

వెబ్‌సైట్: https://www.joinindiannavy.gov.in/

తాజా ఉద్యోగ నోటిఫికేషన్లు, మిగతా ఇంటర్న్‌షిప్పుల కోసం https://epaper.eenadu.net చూడండి.

అప్పన్నస్వామికి నేడు చందన సమర్పణ

సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం వేకువజామున సింహాద్రి అప్పన్న స్వామికి చివరి విడత చందన సమర్పణ జరుగుతుంది. అరగదీసి సిద్ధం చేసిన మూడు మణుగుల (సుమారు 125)కిలోల శ్రీగంధంలో అర్చకులు బుధవారం సుగంధ ద్రవ్యాలు మిళితం చేశారు. ఈ సుగంధ పరిమళ శ్రీగంధాన్ని స్వామికి సమర్పణ చేయడంతో పరిపూర్ణ నిత్యరూపంలో భక్తులను అనుగ్రహిస్తారు. శ్రావణ పౌర్ణమి నాడు జరిగే కరాళ చందనం సమర్పణతో సింహాద్రినాథుడు దివ్య మంగళమూర్తిగా దర్శనమిస్తారు.

ప్రత్యేక పుష్పాలంకరణలో గరుడ మండపం, ధ్వజస్తంభం ప్రాంగణం

వేకువజాము నుంచి ఆలయ ప్రదక్షిణ

గిరి ప్రదక్షిణ చేయలేని భక్తులకు వేకువజామున 3గంటల నుంచి మూడుసార్లు ఆలయ ప్రదక్షిణకు అనుమతిస్తారు. చందన సమర్పణ జరుగుతున్న సమయంలోనే ఈ ప్రదక్షిణ కొనసాగుతుంది. ఆలయంలో వైదిక కార్యక్రమాల అనంతరం ఉదయం 5.30గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. మధ్యాహ్నం 3.30గంటల వరకు నిరంతరాయంగా దర్శనాలు లభిస్తాయి. అనంతరం మధ్యాహ్నం విరామం ఉంటుంది.

★ భగవద్రామానుజులు దిల్లీ పాదుషాను పాండిత్యంలో మెప్పించి విజయం సాధించిన రోజును పురస్కరించుకుని గురువారం ఆలయంలో దిల్లీ విజయోత్సవం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆలయంలో హంస మూలన రామానుజాచార్యుల విగ్రహాన్ని అధిష్ఠింపచేసి విశేష పూజలు, ఆరాధనలు, పారాయణలు చేస్తారు. ఈ సందర్భంగా సాయంత్రం 5.30గంటల వరకు భక్తులకు దర్శనాలు ఉండవు. 5.30గంటల నుంచి రాత్రి 7గంటల వరకు దర్శనాలు లభిస్తాయి. 7గంటలకు ఆరాధన సందర్భంగా దర్శనాలు నిలిపివేసి తిరిగి 8.30గంటలకు అనుమతిస్తారు. ఉత్సవాల సందర్భంగా గురువారం జరగాల్సిన అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు.

సింహగిరి ఆలయ రాజగోపురం ఎదుట శ్రీరామచంద్రుడికి అలంకరణ

గొంతుతడపని జల్‌జీవన్

జడ్పీ సమావేశంలో ప్రజా ప్రతినిధుల అసంతృప్తి

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: 'ఉమ్మడి విశాఖ జిల్లాలో జల్‌జీవన్ మిషన్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వాటి స్థానంలో కొత్తగా ప్రతిపాదించిన గ్రిడ్ పనులను వెంటనే ప్రారంభించాలి. అనంతగిరి, అరకులోయ, మాడుగులలోని కొన్ని గ్రామాలకు వెంటనే తాగునీటి సదుపాయం కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలు భర్తీ చేసి పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలి' అని పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం బుధవారం విశాఖపట్నంలో నిర్వహించారు. ఛైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షత వహించారు. మూడు జిల్లాల కలెక్టర్లు హరేంధిర ప్రసాద్ (విశాఖపట్నం), విజయకృష్ణన్ (అనకాపల్లి), దినేష్‌కుమార్ (అల్లూరి సీతారామరాజు) హాజరయ్యారు.

★ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. ఉమ్మడి విశాఖ జిల్లాల్లో ఆరు ప్రధాన రిజర్వాయర్లను కొన్నేళ్లుగా పట్టించుకోలేదు. వాటి మరమ్మతులు, అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జైకా నిధులతో ప్రారంభించిన పనులు 25 శాతం కంటే తక్కువ ఉన్న వాటిని రద్దుచేసి.. మళ్లీ టెండర్లకు పిలవాలని కోరారు. అనంతగిరి జడ్పీటీసీ సభ్యుడు గోవిందరావు మాట్లాడుతూ అనంతగిరి మండలానికి చెందిన రోగులను, ప్రమాదాలకు గురైన వారిని శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తే విజయనగరం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు. దీంతో అత్యవసర వైద్యం అందడంలేదు. విశాఖపట్నం కేజీహెచ్‌కి రిఫర్ చేయాలని కోరారు. దీనిపై ఛైర్‌పర్సన్ అంగీకారం తెలుపుతూ కేజీహెచ్‌కి నేరుగా రిఫర్ చేసేలా తీర్మానం చేశారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర. చిత్రంలో కలెక్టర్లు హరేంధిర ప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

★ ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో ఆదివారం శవపరీక్షలు చేయడం లేదని గవర కార్పొరేషన్ ఛైర్మన్ సురేంద్ర ప్రస్తావించారు. ★ అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు వెడల్పు పనులు సంవత్సరాల తరబడి జరుగుతుండటంపై జడ్పీటీసీ సభ్యుడు రాంబాబు అసహనం వ్యక్తం చేశారు. స్వయంగా పనులు పర్యవేక్షించి, పూర్తి చేస్తానని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.

20 మంది జడ్పీటీసీ సభ్యుల గైర్హాజరు: జడ్పీ సమావేశానికి వైకాపాకు చెందిన 20 మంది జడ్పీటీసీ సభ్యులు గైర్హాజరు అయ్యారు. దీంతో ప్రతిసారి వాడివేడిగా జరిగే ఈ సమావేశం ఈసారి సాదాసీదాగా జరిగింది. జిల్లా పరిషత్తుకు చెందిన 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధుల కేటాయింపుల విషయంలో జడ్పీటీసీ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదనే కారణంతోనే వీరంతా కావాలనే సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిసింది. ఆదివారం అనకాపల్లిలో వైకాపాకు చెందిన పలువురు జడ్పీటీసీ సభ్యులు సమావేశమై జడ్పీ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నారు. ఈ విషయాలను వైకాపా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లగా.. తప్పనిసరిగా హాజరవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. అయినా.. 20 మంది గైర్హాజరు కాకపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

ఉద్యోగ మేళాలో 89మంది ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వ విద్యాలయం ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరోలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలలో ప్రాథమికంగా 89మంది ఎంపికైనట్లు విభాగం డిప్యూటీ చీఫ్ కె.దొరబాబు తెలిపారు. 217మంది నిరుద్యోగులు హాజరయ్యారన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, కోటక్ మహీంద్ర, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ బ్యాంక్, హెల్త్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, మెడ్‌ప్లస్ వంటి సంస్థల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేశారని పేర్కొన్నారు.

ఆటో బోల్తా.. యువతి దుర్మరణం

సబ్బవరం, న్యూస్‌టుడే: పినగాడి-కె.కోటపాడు మార్గంలో ఆటో బోల్తా పడి ఓ యువతి మృతి చెందినట్లు సీఐ ఆర్.రామచంద్రరావు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరంలోని ఓ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నుంచి బుధవారం సింహాచలం అప్పన్నస్వామి గిరి ప్రదక్షిణకు ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు ఆటోలో బయలుదేరారు. వీరంతా తొలుత సబ్బవరం మండలం అయ్యన్నపాలెం సమీప రైవాడ కాలువ వద్దకు వచ్చారు. అక్కడ స్నానం చేశాక సింహాచలం వెళ్లేందుకు తిరుగుముఖం పట్టారు. అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీ సమీపంలో అడ్డొచ్చిన పామును తప్పించబోయి వీరు ప్రయాణిస్తున్న ఆటో ఓ చెట్టును బలంగా ఢీకొంది. ఈ ఘటనలో అనంతగిరి మండలం తట్టవలస గ్రామానికి చెందిన సారా శాంతి (22) కింద పడడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పరవాడ మండలం దళాయిపాలేనికి చెందిన సీహెచ్ నరేంద్ర (26), విజయనగరానికి చెందిన కె.రాజ్యలక్ష్మి (22), కె.ధనలక్ష్మి (22) అనంతకుమార్ (26) గాయపడ్డారు. వీరంతా మూగ, చెముడు గల దివ్యాంగులు. వారిని 108 అంబులెన్సులో కేజీహెచ్‌కు తరలించారు. ఆటోడ్రైవర్ పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.



ఘటనా స్థలంలో శాంతి మృతదేహం

ఐక్య పోరాటాలతో హక్కుల సాధన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఉద్యోగుల ఐక్య పోరాటాలతో హక్కులు దక్కుతాయని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్.శర్మ అన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం నగరంలోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీమా రంగాన్ని ప్రైవేటీకరించి, కొందరికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరిస్తుందన్నారు. ఆయా ప్రయత్నాలను పోరాటాలతోనే అడ్డుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ

'భాజపా బలోపేతమే లక్ష్యం'

గాజువాక, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆ పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అన్నారు. బుధవారం విజయవాడలో నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్‌ను గాజువాక ప్రాంత నాయకులు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను, కూటమి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. భాజపా నాయకులు దిలీప్, రంగ నాయకులు, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

భాజపా అధ్యక్షుడు మాధవ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

తులసీరావు సేవలు చిరస్మరణీయం

పెందుర్తి, న్యూస్‌టుడే: పాడిరైతుల మేలు కోసం విశాఖ డెయిరీ మాజీ ఛైర్మన్ దివంగత ఆడారి తులసీరావు చేసిన సేవలు చిరస్మరణీయమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో ఆనందపురం రోడ్డులోని సింహాద్రినగర్ బల్క్ మిల్క్ కేంద్రం వద్ద బుధవారం నిర్వహించిన తులసీరావు విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్, ఎలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, ఇతర నాయకులు శరగడం శంకర్రావు, జోషి, బడేటి రవి, వేగి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఇతర నాయకులు

రౌడీషీటర్ దారుణ హత్య

పాత కక్షలతో స్నేహితులే హతమార్చిన వైనం

మాధవధార, న్యూస్‌టుడే: ఒకప్పుడు వారందరూ స్నేహితులు.. వారందరిపై పలు రకాల కేసులు ఉన్నాయి. వీరి మధ్య చిన్నచిన్న గొడవలు జరగడంతో కక్ష పెంచుకున్నారు. అందులో ఒక స్నేహితుడిని ఎలాగైనా హతమార్చాలనుకున్నారు. పక్కా ప్రణాళిక ప్రకారం పిలిచి గొడవ సృష్టించి కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశారు. విశాఖలోని మాధవధారలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎయిర్‌పోర్టు పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాధవధార సీతన్న గార్డెన్స్‌లో నివాసముంటున్న ఎద్దు హేమంత్, బలగ శ్యామలరావు, సనపల వంశీ, గడ్డవలస సురేష్, బలగ శేఖర్ స్నేహితులు. మాధవధారలో మంగళవారం కుంచమాంబ పండుగ జరుగుతుండటంతో మద్యం తాగి అక్కడకు వచ్చారు. అక్కడ నృత్యం చేస్తూ హడావిడి చేశారు. వీరి స్నేహితుడు, రౌడీషీటర్ మాసపు లోహిత్(22)ను పండుగ వద్దకు రావాలని పిలిచారు. లోహిత్ వచ్చి వీరితో పాటు కొంతసేపు నృత్యాలు చేశాడు. అనంతరం వీరి మధ్య గొడవ జరిగింది. దీంతో లోహిత్‌ను స్టేజ్ పక్కకు ఈడ్చుకుపోయి ఐదుగురూ కత్తులతో దాదాపు పదిసార్లు లోహిత్ కడుపు, మెడపై పొడిచారు. వెంటనే అపస్మారక స్థితిలోకి వెళ్లి అక్కడికక్కడే కింద పడిపోయాడు. లోహిత్‌ను మరికొంతమంది అతని స్నేహితులు ఆటోలో ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు సీఐ ఉమామహేశ్వరరావు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి పక్కనే ఉన్న సీసీ ఫుటేజ్ ఆధారంగా హత్యకు పాల్పడిన ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారించి హత్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

లోహిత్ (పాతచిత్రం)

గతంలో వీరిని కొట్టారనే కక్షతోనే: గతేడాది వీరందరూ కలిసి వినాయక చవితి చేశారు. అనుపోత్సవంలో జరిగిన గొడవలో ఒకరికొకరు తీవ్రంగా కొట్టుకున్నారు. అప్పట్లో ఎం.లోహిత్ ఈ ఐదుగురిని తీవ్రంగా కొట్టి, కత్తితో దాడి చేశాడు. అప్పటినుంచి వీరు లోహిత్‌పై కక్ష పెట్టుకుని పథకం ప్రకారం హత్య చేశారు. మృతి చెందిన లోహిత్‌పై గంజాయి, దొంగతనం, కత్తులతో దాడులు చేయడం వంటి కేసులు ఉండటంతో ఎయిర్‌పోర్టు పోలీసులు రౌడీషీట్ తెరిచి జైలుకు పంపించారు. ఆరు నెలలు క్రితమే జైలు నుంచి వచ్చాడు. సీతన్నగార్డెన్స్‌లో ఉంటే మళ్లీ గొడవలు వస్తాయన్న ఉద్దేశంతో పెందుర్తి సమీప పులగానిపాలెం వద్దకు వెళ్లిపోయారు. లోహిత్ అప్పుడప్పుడు ఇక్కడకు వస్తుంటాడు. హత్యకు పాల్పడిన ఎద్దు హేమంత్, బలగ శ్యామలరావు, సనపల వంశీ, గడ్డవలస సురేష్, బలగ శేఖర్‌లపైనా దారి దోపిడీ, గంజాయి కేసులు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

సుపరిపాలన కూటమికే సాధ్యం: మేయర్

గాజువాక, న్యూస్‌టుడే: సమగ్ర అభివృద్ధి, సుపరిపాలన అందించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం 71వ వార్డు కుంచమాంబకాలనీలో రూ.10 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మేయర్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మేయర్ మాట్లాడారు. గత ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలను ఏడాది పాలనలోనే అమలు చేశామన్నారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ... నగరంలో అన్ని వార్డుల అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నామని, అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు అధ్యక్షత వహించారు. నాయకులు, కార్పొరేటర్లు ప్రసాదుల శ్రీనివాస్, పుచ్చా విజయకుమార్, పప్పు రాజారావు, బొండా జగన్, పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, బొడ్డు నర్సింహపాత్రుడు, రౌతు శ్రీనివాస్, పులి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, చిత్రంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఇతర కార్పొరేటర్లు, నాయకులు

(c) eenadu

భీమిలి

సినిమాలు
చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గణేశ్: జురాసిక్ వరల్డ్- రీబర్త్
రాములమ్మ: మార్గాన్
డ్రాగన్, తాతా : కుబేర
సప్తగిరి : తమ్ముడు

కార్లలో ఎలక్ట్రానిక్ సామగ్రి అపహరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గుడ్లవానిపాలెం(ఓషన్ డ్రైవ్ లేఅవుట్) గృహ సముదాయాల సమీప రహదారిపై పార్కింగ్ చేసిన రెండు కార్ల అద్దాల్ని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి పగులకొట్టి లోపల ఉన్న విలువైన ఎలక్ట్రానిక్ సామగ్రిని దొంగిలించారు. బాధితులు భీష్మారెడ్డి, సురేశ్ చేసిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ క్రైమ్ పోలీసులు బుధవారం ఇక్కడి సీసీ కెమెరాల్ని పరిశీలించారు. కొంతమంది వ్యక్తులు ఆటోలో వచ్చి ఈ చోరీకి పాల్పడినట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు పూర్తిస్థాయిలో వివరాలు సేకరిస్తున్నారు.

అప్పన్న తోడుగా.. భక్త జనం నిండుగా..!

తొలిపావంచా నుంచి వెలుపలికి వచ్చే మార్గంలో కిక్కిరిసిన భక్తులు

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తులు ఉదయం నుంచే గిరి ప్రదక్షిణ ప్రారంభించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నా లెక్కచేయలేదు. అప్పనస్వామిపై అచెంచల భక్తితో అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకు కదలారు. మహిళలు, యువత, వృద్ధులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కాళ్లు కాలుతుండడంతో పలువురు సాక్స్‌లు ధరించారు. కొందరు చెట్ల ఆకులు కట్టుకున్నారు. తొలిపావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టిన తర్వాత పాదయాత్రగా బయలుదేరారు. అక్కడి నుంచి అడివివరం, దారపాలెం, ముడసర్లోవ, చినగదిలి, హనుమంతువాక, లుంబినీపార్కు, మద్దిలపాలెం, హెచ్‌బీకాలనీ మీదుగా అర్ధరాత్రి తిరిగి సింహాచలం చేరుకున్నారు. గతేడాది కంటే ఈసారి భక్తుల సంఖ్య భారీగా పెరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. పాతగోశాల నుంచి సింహాచలం వరకు రోడ్డు విస్తరించడం మేలైందని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. గిరిప్రదక్షిణ మార్గంలో ఎక్కడికక్కడ స్వచ్ఛంద సంస్థలు ప్రసాద వితరణ చేశాయి. పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలను తొలగించి తరలించడం కనిపించింది. అంచనాలకు మించి భక్తులు వచ్చినా ట్రాఫిక్ సమస్యలు మినహా ఎక్కడా ఇబ్బందులు లేకుండా గిరిప్రదక్షిణ సాగడంపై దేవస్థానం వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి.

గిరి ప్రదక్షిణ మార్గంలో..

భక్తుల సేవలో తరించిన గ్రామస్థులు

అడివివరం, న్యూస్‌టుడే: సింహగిరి ప్రదక్షిణ మహోత్సవాన్ని పురస్కరించుకుని అడివివరం గ్రామస్థులు భక్తుల సేవలో తరలించారు. పాత గోశాల కూడలి ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపం వద్ద బీవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పొంగలి, పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. అడివివరం ప్రధాన రహదారిలో కర్రి అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి వేలాది మంది భక్తులకు శీతలపానీయాలు పంపిణీ చేశారు. పాత అడివివరం దరి భూలోకనగర్ వద్ద ఎర్ర వారి కుటుంబం ఆధ్వర్యంలో భక్తులకు పొంగలి పంపిణీ చేశారు.

పాత గోశాల కూడలి వద్ద భక్తులకు ప్రసాదం పంపిణీ

ప్రధాన రహదారిలో శీతలపానీయాలు అందజేస్తున్న కర్రి స్వామి, తదితరులు

భూలోకనగర్‌లో భక్తులకు పొంగలి పంపిణీ చేస్తున్న ఎర్రవారి కుటుంబీకులు

సార్వత్రిక సమ్మెకు మిశ్రమ స్పందన

తగరపువలస, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తగరపువలసలో వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం వేర్వేరుగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు మిశ్రమ స్పందన వచ్చింది. సిటూ నాయకుడు ఆర్.ఎస్.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో చిట్టివలస సిటూ కార్యాలయం నుంచి ఆశా, అంగన్‌వాడీ, ఎం.డి.ఎం, ముఠా, జీవీఎంసీ ఒప్పంద కార్మికులు ర్యాలీ చేపట్టి తగరపువలస కూడలిలో మానవహారం నిర్వహించారు. తగరపువలస ఏఐటీయూసీ కార్యాలయం నుంచి కొండపు ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. నాయకులు డా.బి.గంగారావు, ఆర్.నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు, పడాల గోవింద, సి.హెచ్.అప్పలసూరి, లక్ష్మీపార్వతి తదితరులు పాల్గొన్నారు.

తగరపువలసలో వివిధ సంఘాల నిరసన ర్యాలీ

కొమ్మాది, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు బుధవారం నిర్వహించిన సమ్మె మధురవాడలో విజయవంతంగా సాగింది. సీఐటీయూ జోన్ కమిటీ నాయకులు, ఆటోడ్రైవర్లు పెద్దఎత్తున కొమ్మాది కూడలి నుంచి పీఎంపాలెం క్రికెట్ స్టేడియం వరకు ఆటోలతో ర్యాలీగా వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తోందని, ఆటోలను నమ్ముకుని జీవనోపాధి పొందుతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం అధ్యక్షుడు పి.రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు.

కొమ్మాది కూడలి నుంచి ర్యాలీగా వెళ్తూ నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు, సీఐటీయూ నాయకులు

నాడు కాలనీ స్థలం.. నేడు సాగు భూమి

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని శొంఠ్యాం రెవెన్యూ గ్రామంలోని ఓ సర్వే నెంబరులోని ప్రభుత్వ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నీలగిరి మొక్కలు నాటారు. ఇప్పటివరకు ఆ ప్రభుత్వ భూమి పూర్తిగా పచ్చికబయలుగా మారడంతో స్థానిక గ్రామాల ప్రజలు పశువుల మేపుకొనేవారు. గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ కాలనీకి ఇవ్వాలని ప్రయత్నాలు చేసినా అధికారులు ఇవ్వకపోవడంతో ప్రతిపాదనగానే ఉండిపోయింది. దీంతో ఈ భూమిని శొంఠ్యాం గ్రామ పంచాయతీ అవసరాలకు వినియోగించాలని గ్రామస్థులు నిర్ణయించారు. ఈ స్థలాలకు ఆనుకుని శొంఠ్యాం జాతీయ రహదారి నుంచి ఆబోతువానిపాలెం వయా కణమాం గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు వేశారు. రోడ్డు పనులు ప్రారంభించి అరకొరగా మట్టి వేసి విడిచిపెట్టారు. ఈ భూమికి తప్పుడు పత్రాలు సృష్టించి అమ్మకానికి పెట్టినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై డిప్యూటీ తహసీల్దార్ చేతన్‌కుమార్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ భూమిలో నాటిన మొక్కలు

వాహనాల రద్దీతో భక్తులకు తప్పని కష్టాలు

వేపగుంట కూడలిలో నిలిచిపోయిన వాహనాలు

వేపగుంట, న్యూస్‌టుడే: గిరిప్రదక్షిణకు ఏటా వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న విషయం తెలిసినప్పటికీ అందుకు తగిన రీతిలో ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమవుతోంది. కొన్ని నెలల ముందుగా సమీక్షలు, ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నా అవన్నీ నాలుగు గోడల మధ్య చర్చలకే పరిమితమవుతున్నాయి. అవేవీ కార్యరూపం దాల్చకపోవడంతో భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫలితంగా సాధారణ ప్రజలు సైతం గంటల తరబడి అవస్థలకు గురికావాల్సి వస్తోంది. వందలు, వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించామని అంకెల్లో చెబుతున్నా క్షేత్రస్థాయిలో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంత భక్తుల తాకిడి ఉదయం నుంచే ఉండడం, మధ్యాహ్నం 2 గంటల తరువాత వాహనాలన్నీ ఒక్కసారిగా వేపగుంట కూడలికి రావడంతో వేపగుంట-గోపాలపట్నం మార్గంలో వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది. సాయంత్రం విధుల నుంచి ఇళ్లకు వెళ్లేవారు, విద్యాలయాల బస్సులు రోడ్లపైకి రావడంతో ఈ సమస్య మరింత జటిలమైంది.

మండుటెండలో..

వేపగుంట, న్యూస్‌టుడే: అప్పన్న గిరి ప్రదక్షిణ ఎలాగైనా చేసి తీరాలనే సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల భక్తులు ఉదయం నుంచే తరలివచ్చారు. బుధవారం మండుటెండకు కొందరు చెప్పులు లేకుండా నడవలేక చెట్ల ఆకులు కాళ్లకు కట్టుకొని నడిచారు. మరోవైపు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో జీవీఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన మంచినీటి స్టాళ్ల వద్ద రద్దీ అధికమైంది. లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడ్డారు.

పాదాలకు రక్షణగా ఆకులు కట్టుకుంటున్న భక్తురాలు

సామాజిక శాస్త్రాల్లో విస్తృత పరిశోధనలు అవసరం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్రం విభాగంలో బుధవారం 'బహుళ విభాగ పరిశోధనలో వినూత్న దిశలు' అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వపాలనాశాస్త్రం విభాగ ఆచార్యులు బీవీ మురళీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే సామాజిక శాస్త్రాలలో విస్తృత పరిశోధనలు జరగాలన్నారు. ప్రభుత్వాలు పరిశోధనలకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. అమెరికా వంటి దేశాలు అభివృద్ధి చెందడానికి పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కారణమన్నారు. విశ్వవిద్యాలయాలు విస్తృత పరిశోధనలు చేయడం బాధ్యతగా పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, హరిబాబు, రత్నరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

న్యూస్‌టుడే, ఎండాడ: ?: పీఎంపాలెంలో ఐసీఐసీఐ బ్యాంక్ పరిసరాల్లో మురుగు కాలువల్లో పూడికలు పేరుకుపోయి అధ్వానంగా ఉన్నాయి. దుర్వాసనతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. – పీఎంపాలెం వాసులు ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: పీఎంపాలెం పరిధి సాంక్ అండ్ సాంక్ లేఅవుట్‌లో వీధి దీపాలు వెలగక నిత్యం అంధకారం నెలకొంటోంది. రాత్రుళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – లేఅవుట్ వాసులు ✓: విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేసి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – గాయత్రి, విద్యుత్ ఏఈ

?: పీఎంపాలెం వైజాగ్ కన్వెన్షన్ వెనుక విద్యుత్ దీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు చీకట్లు అలముకుంటున్నాయి. – స్థానికులు ✓: విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – గాయత్రి, విద్యుత్ ఏఈ

?: బక్కన్నపాలెం(మధురవాడ) నుంచి రేవళ్లపాలెం వెళ్లే దారి బురదమయంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – రేవళ్లపాలెం ప్రజలు ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతాం. – శ్రీనివాస్, ఏఈ

?: ఓజోన్ వ్యాలీ(మధురవాడ) రోడ్డు గుంతలమయంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సమస్యను పరిష్కరించాలి. – మధురవాడ, ప్రజలు ✓: నెల రోజుల్లో తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

?: ఆనందపురం పూల మార్కెట్ దారిలో పలు వ్యాపారాలు సాగించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. – సన్యాసిరావు, ఆనందపురం ✓: ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. – ఆనందపురం, ట్రాఫిక్ పోలీసులు

సేవా రహదారుల్లో ఆక్రమణల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: మారికవలస కూడలి నుంచి బోయపాలెం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా ఎన్‌హెచ్ఏఐ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని 'ఈనాడు'లో బుధవారం ప్రచురించిన 'ఆక్రమణలు.. రాకపోకలకు ఇబ్బందులు' కథనానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించారు. వెంటనే పూర్తి స్థాయిలో ఆక్రమణలు తొలగించి పాదచారులు, వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దీంతో జెడ్సీ కె.కనకమహాలక్ష్మి ఆక్రమణలను పరిశీలించి రహదారిపై పెట్రోల్ బంకు యజమాని ఏర్పాటు చేసిన టైల్స్‌ను దగ్గరుండి సిబ్బందితో తొలగించారు.

సేవా రహదారుల్లో ఆక్రమణల తొలగింపును పర్యవేక్షిస్తున్న జెడ్సీ కనకమహాలక్ష్మి

చంద్రంపాలెం పాఠశాలలోని పీటీఎం సమావేశంలో పాల్గొనాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఆహ్వానపత్రిక అందిస్తున్న పాఠశాల ప్రతినిధులు

బి.వి.పట్టాభిరామ్ సంస్మరణ సభ

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలకుడు డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ సంస్మరణ సభ బుధవారం శ్రీనగర్‌లోని పౌర గ్రంథాలయంలో బాల వికాస ఫౌండేషన్(బీవీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించారు. బీవీఎఫ్ కన్వీనర్ నరవ ప్రకాశరావు, సంఘ సేవకుడు భరణికాన రామారావు, ఉక్కు ఉద్యోగి కె.విజయకుమార్, డాక్టర్ కేవీఎస్ మూర్తి తదితరులు పాల్గొని పట్టాభిరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పట్టాభిరామ్‌తో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.

పాతవి తొలగించారు.. కొత్తవి నిర్మించరు..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ బీచ్‌లోని సదుపాయాలు లేక నిరుపయోగంగా మారిన శిథిల ప్రజా మరుగుదొడ్లను జీవీఎంసీ పారిశుద్ధ్య విభాగాధికారుల పర్యవేక్షణలో ఇటీవల తొలగించారు. తీరానికి వచ్చే సందర్శకుల సౌకర్యార్థం గతంలో వీటిని అందుబాటులోకి తెచ్చారు. ఉప్పు గాలులకు తొందరగా పాడవడం, సిబ్బంది పర్యవేక్షణ లేమి వంటి కారణాల దృష్ట్యా ఇవి దెబ్బతిని అలంకారప్రాయంగా మారాయి. పర్యాటకంగా సాగర్‌నగర్ తీర పరిసరాలు ప్రాధాన్యత దృష్ట్యా తొలగించిన వీటి స్థానంలో కొత్తవి నిర్మిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

మరుగుదొడ్లు తొలగించిన ప్రదేశం

చిప్పాడ సచివాలయానికి వితరణ

కంప్యూటర్, ప్రింటర్ పరికరాలు అందిస్తున్న దివీస్ ప్రతినిధులు

గ్రామీణ భీమిలి, న్యూస్‌టుడే: దివీస్ కంపెనీ 'సేవా కార్యక్రమం'లో భాగంగా భీమిలి రూరల్ మండలం చిప్పాడ పంచాయతీ గ్రామ సచివాలయానికి రూ.71,500 విలువైన కంప్యూటర్, ప్రింటర్ ఇతర సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో దివీస్ సి.ఎస్.ఆర్. ప్రతినిధి ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ సచివాలయం ద్వారా ప్రజలకు పౌరసేవలు సులభంగా అందాలనే ఉద్దేశంతో వీటిని అందించామన్నారు. సచివాలయం కార్యదర్శి రామారావు, సి.ఎస్.ఆర్.ప్రతినిధి కె.నరసింహ, గ్రామపెద్దలు సూరిబాబు, శివాజీ పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

భీమునిపట్నం, న్యూస్‌టుడే: అవయవదానం ఆవశ్యకతపై భీమిలి ఎగువపేటలోని మత్స్యకారులకు బుధవారం సంబంధిత నిర్వాహకులు అవగాహన కల్పించారు. ఇటీవల మధురవాడలో పెయింటింగ్ పనులు చేస్తూ భవనం పైనుంచి జారి పడి మృతి చెందిన నొల్లి పరశురామ్ అవయవాలను సంబంధిత కుటుంబ సభ్యులు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా పరశురామ్ తల్లిదండ్రులు ధనరాజు, లక్ష్మీలను సత్కరించారు. భీమిలి సీహెచ్‌సీ వైద్యులు డా.ఫణికుమార్, డా.కల్యాణి, స్థానిక నాయకులు వాసుపల్లి శరత్‌చంద్ర, నూకరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడు పరశురామ్ తల్లిదండ్రులు ధనరాజు, లక్ష్మిలను సత్కరిస్తున్న నిర్వాహకులు

కేకే లైన్‌లో ముమ్మర తనిఖీలు

పట్టాలు పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ బుధవారం జగదల్‌పూర్- కొరాపుట్ లైన్‌లో పర్యటించారు. ట్రాక్, స్టేషన్ యార్డులు, రైల్వే పరిసరాలు, స్టేషన్లను పరిశీలించారు. రైలు మార్గంలో పట్టాలు, మలుపులు, వంతెనలు, ఓహెచ్ఈ, సిగ్నల్ విభాగాల్లో భద్రతా పరమైన అంశాలను తనిఖీలు చేశారు. ఇటీవల కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. జగదల్‌పూర్- కొరాపుట్- రాయగడ వరకు విండో ట్రైలింగ్ తనిఖీలు చేపట్టారు. వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా తదితరులు పాల్గొన్నారు.

గంటాను కలిసిన తహసీల్దార్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆనందపురం తహసీల్దార్‌గా ఇటీవల నియమితులైన సూరిశెట్టి శ్రీనుబాబు బుధవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్ది రోజుల క్రితం జరిగిన బదిలీల్లో ఆనందపురం తహసీల్దార్‌గా తోట శ్రీవల్లిని కలెక్టర్ నియమించారు. ఆమె నియామకం విషయంలో ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆమె బదిలీని కలెక్టర్ రద్దు చేస్తూ ఉప తహసీల్దారు ఉన్న శ్రీనుబాబును తహసీల్దారుగా నియమించారు. ఆనందపురం పరిసరాల్లో ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని గంటా తహసీల్దారుకు సూచించారు.

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న తహసీల్దార్ శ్రీనుబాబు

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎండాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో 33/11 ఎండాడ, సాగర్‌నగర్ సబ్‌స్టేషన్లలో శుక్రవారం నిర్వహణ పనులు చేపట్టనున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జోన్-2 ఈఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్‌స్టేషన్ల పరిధిలోని వైఎల్వీలేఅవుట్, సాగర్‌నగర్, ముసలయ్యపాలెం, గుడ్లవానిపాలెం, దసపల్లాలేఅవుట్, ఓషేన్ డ్రైవ్ లేఅవుట్, శాంతినికేతన్ లేఅవుట్, రాజీవ్‌నగర్, ముబారక్‌కాలనీ, గొల్లల ఎండాడ, తాటిచెట్లపాలెం, సుభాష్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లంకి సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ అప్పలనాయుడు తెలిపారు. దీనివల్ల ఆయా సమయాల్లో బొడ్డపాలెం, వెల్లంకి, గారిపేట, వెల్లంకి-2, మన్యాలపేట, అప్పన్నకాలనీ తదితర ప్రాంతాల్లోని గృహాలకు, పరిశ్రమలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

పంచాయతీ పురోగతిపై శిక్షణ

పద్మనాభం: గ్రామ పంచాయతీ పురోగతిపై మండల సమావేశ మందిరంలో బుధవారం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో పి.మీనాకుమారి నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, ఇంజినీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలు హాజరయ్యారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

భీమిలి నేరెళ్లవలస కాలనీలో స్థానికులకు కరపత్రాలు అందిస్తున్న తెదేపా నాయకులు

అయినాడ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే గంటా

పద్మనాభం, భీమునిపట్నం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేస్తే.. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే తిరిగి గాడిలో పెట్టిందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అయినాడ, బి.ఆర్.తాళ్ళవలస గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 'సుపరిపాలన' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.లీలావతి, అనిల్, కె.రమణ, కె.దామోదరరావు, గెద్ద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

★ భీమిలి నేరెళ్లవలస కాలనీలోనూ ఈ కార్యక్రమం నిర్వహించి స్థానిక నాయకులు ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రేగాని శంకర్, నక్కిళ్ల వెంకటరావు, పైడిపల్లి నర్సింగరావు, కాసరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమని మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు పేర్కొన్నారు. జీవీఎంసీ 6వ వార్డులో రిక్షాకాలనీ, రేవళ్లపాలెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్యాల సోంబాబు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరే గురునాథ్, లొడగల జానకీరామ్, రెడ్డి సత్యనారాయణ, పోతిన రఘు, పోలిశెట్టి నాగేశ్వరరావు, వరపుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందని తెదేపా సీనియర్ నాయకులు నాగోతి సూర్యప్రకాశ్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వార్డు కో-క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగోతి శివాజీ అన్నారు. ఆదిత్యనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎన్.వెంకటఆనంద్, పోతిన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రిక్షా కాలనీలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతున్న తెదేపా నాయకులు

ఆదిత్యనగర్‌లో..

8 గంటల ముందుగా రైల్వే ఛార్ట్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైళ్లలో ప్రయాణించేందుకు వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికుల్లో అనిశ్చితి తొలగించడానికి ఇకపై 8 గంటల ముందుగానే ఛార్ట్ సిద్ధం చేస్తామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ప్రస్తుతం 4 గంటలు ముందుగా ఛార్ట్ తయారవుతున్న నేపథ్యంలో... వెయిటింగ్‌లో ఉండిపోయే ప్రయాణికులు ఇతర రైళ్లను అందుకోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించేలా రైల్వేశాఖ సూచనలతో జులై 11 నుంచి తూ.కో.రైల్వే పరిధిలో నూతన విధానం అమల్లోకి వస్తుందన్నారు. రోజూ మధ్యాహ్నం 2 గంటల్లోపు బయలుదేరే రైళ్లకు ముందు రోజు రాత్రి 9 గంటలకు, 2 గంటల తర్వాత బయలుదేరే రైళ్లకు 8 గంటల ముందుగా ఛార్ట్ సిద్ధమవుతుందన్నారు.

గురుపౌర్ణమి పర్వదిన శుభాకాంక్షలు
మమ్మల్ని ఎంతగానో ఆదరిస్తున్న మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
hindware Sanitary & Faucets
ASTRAL PIPES
PLUMBER
BATH WARE
మావద్ద హోల్‌సేల్ ధరలకే లభించును
Sri NAIDU Garu
Prop. NAIDU PIPE CENTRE
NAIDU PIPE CENTRE
MADHURAWADA 9133322372 | GAJUWAKA 7702884559 | AKKAYYAPALEM 9440192122 | VIZIANAGARAM 9440540363

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
గ్రేటర్ విశాఖ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, ఇంజనీర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, యావన్మందికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ENGINEERING DEPARTMENT
VMRDA

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సేవా సంఘం సభ్యులకు, భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
టి.జి.ఎ. అప్పయ్య శాస్త్రి
గురుస్వామి గారు, ఫౌండర్, ప్రెసిడెంట్
శ్రీ మణికంఠ సేవా సంఘం
రిజిస్టర్: 1564/07

(c) eenadu

8 గంటల ముందుగా రైల్వే ఛార్ట్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైళ్లలో ప్రయాణించేందుకు వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికుల్లో అనిశ్చితి తొలగించడానికి ఇకపై 8 గంటల ముందుగానే ఛార్ట్ సిద్ధం చేస్తామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ప్రస్తుతం 4 గంటలు ముందుగా ఛార్ట్ తయారవుతున్న నేపథ్యంలో... వెయిటింగ్‌లో ఉండిపోయే ప్రయాణికులు ఇతర రైళ్లను అందుకోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించేలా రైల్వేశాఖ సూచనలతో జులై 11 నుంచి తూ.కో.రైల్వే పరిధిలో నూతన విధానం అమల్లోకి వస్తుందన్నారు. రోజూ మధ్యాహ్నం 2 గంటల్లోపు బయలుదేరే రైళ్లకు ముందు రోజు రాత్రి 9 గంటలకు, 2 గంటల తర్వాత బయలుదేరే రైళ్లకు 8 గంటల ముందుగా ఛార్ట్ సిద్ధమవుతుందన్నారు.

విశాఖ తూర్పు

నిలిచిన ట్రాఫిక్.. వాహనచోదకుల పాట్లు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తడంతో మద్దిలపాలెం ప్రాంతంలో బుధవారం రాత్రి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రధానంగా ఇసుకతోటకూడలి నుంచి హనుమంతువాక కూడలి వరకు సుమారు రెండు కి.మీ. వరకు వాహనాలు నిలిచిపోయాయి. గంటల కొద్దీ వాహనచోదకులు నిరీక్షించారు. వెంకోజీపాలెం వద్ద భక్తులు రోడ్డు దాటడం కోసం పోలీసులు రోప్ పార్టీలు ఏర్పాటు చేసి కొంత సమయం ట్రాఫిక్ నిలిపివేశారు. ఈకారణంగా అటు శ్రీకాకుళం నుంచి వచ్చే, ఇటు నగరం నుంచి వెళ్లే వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేదనే విమర్శలొచ్చాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎంవీపీ కాలనీ: 8008574768

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు ఆదర్శనగర్ ఏరియాలో 96-బి-11 నెంబరు స్తంభం వద్ద నెల రోజుల నుంచి వీధి దీపం పనిచేయడం లేదు. – మోహనరావు, ఆదర్శనగర్. ✓: తక్షణమే మీ ప్రాంతంలోని వీధిదీపానికి మరమ్మతులు చేయిస్తాం. –ఆశ, వర్కు ఇన్‌స్పెక్టర్.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు ముస్తఫాకాలనీ, స్వామి వివేకానందకాలనీల్లో వీధి దీపాలు పనిచేయడం లేదు. రెండు దీపాలు వెలుగుతూ ఆరుతూ ఉన్నాయి. – హిమయతుల్లా, ముస్తఫాకాలనీ ✓: పరిశీలించి వెలగని దీపాల స్థానంలో కొత్తవి అమర్చుతాం. –ఎం.రామకృష్ణ, సూపర్‌వైజర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: ఎంవీపీకాలనీ భాష్యం స్కూల్ సమీపంలో చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతోపాటు ఈగలు వృద్ధి చెందుతున్నాయి. – కాంతారావు, స్థానికులు ✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి చెత్తను తరలించేలా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: విశాలాక్షినగర్ బీచ్‌రోడ్డు నుంచి జోడుగుళ్లపాలెం కూడలి వరకు యువకులు ద్విచక్రవాహనాలపై అతివేగంగా వెళ్తున్నారు. – గరికిన నూకరాజు, జోడుగుళ్లపాలెం. ✓: ఎక్కడెక్కడ వేగనిరోధకాలు అవసరమో పరిశీలించి జీవీఎంసీ సహకారంతో ఏర్పాటు చేస్తాం. – మురళీకృష్ణ, ఆరిలోవ ఎస్సై

ఇందిరానగర్(విశాలాక్షినగర్): ?: పదోవార్డు పాతడెయిరీఫారం కూడలి నుంచి ఆదర్శనగర్ వరకు ప్రధాన రహదారిలో పశువుల సంచారం అధికమైంది. రాత్రివేళల్లో వాటిని ఢీకొట్టి వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. – ముని శివకృష్ణ, ఆదర్శనగర్. ✓: పశువులను పట్టుకుని యజమానులకు జరిమానాలు విధించి సమస్యను పరిష్కరిస్తాం. – డాక్టర్ ఎన్. కిషోర్, పశువైద్యాధికారి

స్పందనకు వందన

వెలిగిన వీధి దీపాలు



లాసన్స్‌బేకాలనీలో వెలుగుతున్న దీపం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ ఎంకే అపార్టుమెంట్స్, మోహన్ అపార్టుమెంట్స్ ఏరియాల్లో వీధి దీపాలు పనిచేయడంలేదని బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆశ స్పందించారు. సిబ్బందిని పంపించి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

ఎంవీపీకాలనీ సెక్టార్-I వద్ద భక్తుల రద్దీ

ముడసర్లోవ కూడలి వద్ద బస్సు కోసం గుమిగూడి..

లుంబినీపార్కు తీరంలోకి వెళ్లకుండా ఏర్పాటు చేసిన రోప్‌పార్టీలు

మదిలో అప్పన్న స్మరణ.. నిర్విఘ్నంగా గిరి ప్రదక్షిణ

మద్దిలపాలెం, పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్నస్వామిని మనసులో స్మరిస్తూ 32కిలోమీటర్ల దూరం భక్తులు పాదయాత్ర చేసి తమ భక్తిని చాటుకున్నారు. గిరి ప్రదక్షిణకు బుధవారం ఉదయం నుంచే భక్తులు తరలివచ్చారు. సాయంత్రం ఐదు గంటల తరువాత తాకిడి పెరిగింది. సింహాచలం తొలిపావంచా నుంచి బయల్దేరిన భక్తులు దారపాలెం వద్ద తూర్పు నియోజకవర్గంలోకి ప్రవేశించారు. ఆరిలోవ, హనుమంతువాక, విశాలక్ష్మినగర్, జోడుగుళ్లపాలెం మీదుగా అప్పుఘర్, లుంబినీపార్కు వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంతసమయం సేదతీరాక తిరిగి నడక ప్రారంభించి ఎంవీపీకాలనీ మీదుగా వెంకోజీపాలెం జాతీయరహదారికి చేరుకున్నారు. అక్కడి నుంచి హెచ్‌బీకాలనీ, సీతమ్మధార ప్రాంతాల మీదుగా అక్కయ్యపాలెం నరసింహనగర్ రైతుబజార్ మార్గానికి చేరుకున్నారు. దారపాలెం, ఆరిలోవ, అప్పుఘర్, లుంబినీపార్కు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎక్కడికక్కడ తాగునీటి అందుబాటులో ఉంచారు. దారిపొడవునా స్వచ్ఛంద సంస్థలు ప్రసాదాలు పంపిణీ చేశాయి.

★ లుంబినీపార్కు తీరంలో భక్తులు లోపలికి వెళ్లకుండా రోప్‌పార్టీలను నియమించారు. వీరితోపాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. ఇక్కడ భక్తులకు సముద్రపు నీటిని బకెట్‌లలో అందజేశారు. జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు వ్యర్థాలను తరలిస్తూ శుభ్రం చేశారు. ★ ఎంవీపీకాలనీ డబుల్ రోడ్డు నుంచి సెక్టార్-1కు వెళ్లే మార్గాన్ని పోలీసులు ముందస్తుగా మూసివేశారు. దీంతో అప్పుఘర్ ప్రాంత నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇళ్లకు వెళ్లాలన్నా పోలీసులు అనుమతించకపోవడంపై ద్విచక్రవాహనదారులు అసహనం వ్యక్తం చేశారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ కూడలి నుంచి సింహాచలం వెళ్లేందుకు వాహనాలను అనుమతించలేదు. దేవస్థానం ఏర్పాటు చేసిన బస్సుల్లోనే భక్తులు సింహాచలం వెళ్లారు. 13వ వార్డు బంగారుతల్లినగర్ దగ్గర భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. చినగదిలి సాయిబాబా మందిరం ఆవరణలో సుమారు 5వేల మందికి అన్నప్రసాదం అందించామని ఆలయ ఛైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. హెల్త్‌సిటీ వద్ద స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో చిక్కీలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. జీవీఎంసీ పలుచోట్ల మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేసింది. పైనాపిల్ కాలనీ కేంద్రంలో మధ్యాహ్నానికే నీరు అయిపోయింది.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో విశాలాక్షినగర్ బీఆర్‌టీఎస్ రహదారి కిక్కిరిసిపోయింది. పెదగదిలి నుంచి జోడుగుళ్లపాలెం వరకు స్వచ్ఛంద సంస్థలు పులిహోర, మజ్జిగ, మంచినీటి బాటిళ్లు, ఉప్మా, అన్నప్రసాదం అందించారు. విమ్స్, కేర్, అపోలో ఆసుపత్రుల వద్ద ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ★ హనుమంతువాక కూడలి నుంచి బీఆర్‌టీఎస్ రహదారిలోకి వాహనాలను అనుమతించకుండా పాతడెయిరీఫారం కూడలి మీదుగా ఆరిలోవ వైపు పంపించడంతో అంతర్గత రహదారులలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. బీఆర్‌టీఎస్ రహదారిలో విద్యుత్ వెలుగులు సరిగా లేకపోవటంతో చీకటిలో భక్తులు అవస్థలు పడ్డారు. జోడుగుళ్లపాలెం తీరంలో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండడంతో తీరంలోకి ఎవరూ దిగకుండా ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

పైనాపిల్ కాలనీలో అన్నప్రసాదం వడ్డిస్తున్న వెలగపూడి ప్రతాప్

చినగదిలి శిర్డీ సాయిబాబా మందిరంలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

సీతమ్మధార ప్రాంతం మీదుగా వస్తున్న భక్తులు

వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

భక్తులకు సముద్రపు నీటిని అందజేస్తున్న గజ ఈతగాళ్లు

ఎంవీపీకాలనీలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోరిన కోర్కెలు తీర్చే చల్లని స్వామి

విశాలాక్షినగర్, ఆరిలోవ, మద్దిలపాలెం– న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న కోరిన కోర్కెల తీర్చే చల్లని స్వామి భక్తులు తెలిపారు. 32కి.మీ. గిరిప్రదక్షిణ చేయడానికి వచ్చిన భక్తులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నా వెనకడుగు వేయలేదు. స్వామి నామస్మరణలో వడివడిగా ముందుకు కదిలారు. ఈ సందర్భంగా పలువురు భక్తులను బుధవారం 'న్యూస్‌టుడే' పలకరించింది. వివరాలు వారి మాటల్లోనే..

» **నాలుగేళ్లుగా వస్తున్నా..:** నాలుగేళ్లుగా గిరిప్రదక్షిణ చేస్తున్నా. పదోతరగతిలో ఉండగా తొలిసారి వచ్చా. 80 శాతం మార్కులతో పాస్ అయ్యా. తర్వాత ఇంటర్ రెండు సంవత్సరాలు గిరి ప్రదక్షిణ చేశా. అప్పన్నస్వామి కరుణతో మంచి మార్కులు వచ్చాయి. ఇప్పుడు ఇంజినీరింగ్ చదువుతున్నా. గిరిప్రదక్షిణ చేసిన ప్రతిసారి నాపై నాకు ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతోంది. **– భాగ్యలక్ష్మి, డిగ్రి విద్యార్థిని, తుని**

» **మొక్కు తీర్చుకోవాలని వచ్చా..:** నేను ఐదోసారి వస్తున్నా. రెండు సార్లు భర్తతో కలిసి వచ్చా. రెండు సంవత్సరాల నుంచి ఆయన ఆరోగ్యం బాగోలేక రావడం లేదు. కోరిన కోర్కెలు స్వామి నెరవేరుస్తున్నారు. అందుకే మొక్కు తీర్చుకోవాలని వచ్చా. దృఢ సంకల్పంతో పాదయాత్ర ప్రారంభించా. **– లక్ష్మి, సికింద్రాబాద్**

» **స్వామి అనుగ్రహంతోనే..:** ఆరోగ్యం బాగుండాలని మొక్కుకున్నా. స్వామి అనుగ్రహంతో అది నెరవేరింది. అందుకే 9ఏళ్లుగా గిరిప్రదక్షిణ చేస్తున్నా. స్వామి నామ స్మరణతో పాదయాత్ర చేస్తుంటే అలసట అనేది ఉండటం లేదు. **– హరమిందర్, ఇచ్ఛాపురం**

» **నడవలేని స్థితిలోనూ వచ్చా..:** నా వయసు 65 ఏళ్లు. స్వామివారి అనుగ్రహంతోనే గిరిప్రదక్షిణకు రాగలుగుతున్నా. భక్తితో వేడుకుంటే స్వామి ఆరోగ్యాన్నిస్తాడని నా నమ్మకం. ఎన్నేళ్ల నుంచి వస్తున్నానో లెక్క తెలియదు. గత బుధవారం నాటికి నడవలేని పరిస్థితి. స్వామివారి అనుగ్రహంతో ఈరోజు రాగలిగా. **– రామస్వామి, అన్నవరం.**

» **ఎప్పటి నుంచో కోరిక:** గిరి ప్రదక్షిణకు రావాలని ఎప్పటి నుంచో కోరిక. ఈ ఏడాది మా అబ్బాయి తీసుకొచ్చాడు. చాలా ఆనందంగా ఉంది. నాలుగు గంటల నుంచి నడుస్తున్నా. అలసట రాలేదు. స్వామి అనుగ్రహంతో ఇది సాధ్యమైంది. **– వరలక్ష్మి, తుని**

» **నెలకోసారి దర్శనం:** ఇప్పటి వరకు తొమ్మిదిసార్లు వచ్చా. కాళ్ల నొప్పులు, అలసట అనిపించలేదు. మధ్యాహ్నం 3గంటలకు నడక ప్రారంభించా. అర్ధరాత్రి సింహాచలం చేరుకుని స్వామివారి దర్శనం చేసుకుంటా. కనీసం నెలకు ఒకసారైనా దర్శనం కోసం వెళ్తా. గిరి ప్రదక్షిణ చేసిన ప్రతిసారి ఆరోగ్యం మెరుగవుతోంది. **– కొండమ్మ, మద్దిలపాలెం.**

ఆకట్టుకున్న నమూనా ప్రతిమ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణ సందర్భంగా వంశీకృష్ణసేవా సమితి, మిత్ర బృందం ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ సెక్టార్-1లో అప్పన్నస్వామి ఆలయం సెట్ వేశారు. అందులో స్వామి నమూనా ప్రతిమ ఏర్పాటు చేశారు. గిరి ప్రదక్షిణకు వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ఎంవీపీకాలనీ పాఠశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వైద్యురాలు శ్వేత అన్నారు. బుధవారం ఎంవీపీకాలనీలోని సెవెంత్‌డే పాఠశాలలో 'తల్లికి వందనం' పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా విడనాడాలని పిలుపునిచ్చారు. గ్రీన్‌క్లైమేట్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం, పాఠశాల ప్రిన్సిపల్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక శాస్త్రాల్లో విస్తృత పరిశోధనలు అవసరం

అతిథి ఉపన్యాసం ఇస్తున్న ఆచార్య మురళీధర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్రం విభాగంలో బుధవారం 'బహుళ విభాగ పరిశోధనలో వినూత్న దిశలు' అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వపాలనాశాస్త్రం విభాగ ఆచార్యులు ఆచార్య బీవీ మురళీధర్ ఉపన్యాసం అందించారు. ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే సామాజిక శాస్త్రాలలో విస్తృత పరిశోధనలు జరగాలన్నారు. ప్రభుత్వాలు పరిశోధనలకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. అమెరికా వంటి దేశాలు అభివృద్ధి చెందడానికి పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కారణమన్నారు. విశ్వవిద్యాలయాలు విస్తృత పరిశోధనలు చేయడం బాధ్యతగా పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, హరిబాబు, రత్నరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేకే.లైన్‌లో ముమ్మర తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ బుధవారం జగదల్‌పూర్- కొరాపుట్ లైన్‌లో పర్యటించారు. ట్రాక్, స్టేషన్ యార్డులు, రైల్వే పరిసరాలు, స్టేషన్లను పరిశీలించారు. ఇటీవల కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. జగదల్‌పూర్- కొరాపుట్- రాయగడ వరకు విండో ట్రైలింగ్ తనిఖీలు చేపట్టారు. గ్యాంగ్‌మెన్‌లు, ఇతర సిబ్బందితో మాట్లాడి.. పలు సూచనలు చేశారు. వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రాతో పాటు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

పార్కు.. పిచ్చి మొక్కలకు నిలయంగా..!

పిచ్చిమొక్కలతో విశాలాక్షినగర్ పార్కు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : తొమ్మిదోవార్డు విశాలాక్షినగర్ బీచ్ రోడ్డు ఆనుకుని నాగేంద్రస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న పార్కు అధ్వానంగా మారింది. ఇక్కడ మొక్కలు నాటి ఏడాది అవుతున్నా సంరక్షణ మరిచారు. దీంతో ఇటీవల పిచ్చిమొక్కలు విపరీతంగా మొలిచాయి. పార్కు పరిస్థితిని చూసి సందర్శకులు పెదవి విరుస్తున్నారు. సాయంత్రం అయితే ఏ మూలనుంచి పాము వస్తుందోనని హడలిపోతున్నారు. తక్షణం అధికారులు స్పందించి పార్కులో పిచ్చిమొక్కలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రసాదం పంచి.. దాహార్తి తీర్చి..!

భక్తుల సేవలో స్వచ్ఛంద సంస్థలు

అప్పుఘర్ వద్ద ప్రసాద వితరణ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు సేవలందించాయి. బుధవారం ఉదయం 10గంటల నుంచి అప్పుఘర్, ఎంవీపీకాలనీ, హెచ్‌బీకాలనీ, సీతమ్మధార ప్రాంతాల్లో సంస్థల ప్రతినిధులు లక్షలాది మంది భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. 18వ వార్డు అప్పుఘర్ వద్ద ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఆయన తనయుడు ప్రతాప్ రుద్ర, కార్పొరేటర్ గొలగాని మంగవేణి, బుగత సత్యనారాయణ తదితరులు ప్రసాదం అందజేశారు.

★ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సీతమ్మధార, హెచ్‌బీకాలనీ ప్రాంతాల్లో భక్తులకు ఇడ్లీ, టమాట బాత్, బూందీ పంపిణీ చేశారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు నేతి శ్రీనివాసరావు, కార్యదర్శి కట్టమూరి సూర్యనారాయణ, ఛైర్మన్ పూసర్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు. 15ఏళ్ల నుంచి క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం సుమారు 35వేల ఇడ్లీలు పంపిణీ చేశామన్నారు.

★ వాసవీక్లబ్ ఎంవీపీకపుల్స్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేపట్టారు. జిల్లా గవర్నర్ అమర్‌నాథ్, సభ్యులు సి. హెచ్. కృష్ణ, రామకృష్ణారావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

★ ఎంవీపీకాలనీ సెక్టార్-1లో వంశీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పులిహోర, చక్కెర పొంగలి వంటి 25 రకాల ప్రసాదాలు అందజేశారు. * ఎస్‌బీఐ పింఛన్ క్లబ్ సభ్యులు సుమారు 15వేల మందికి పాలప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు రామలింగేశ్వరరావు, పుసర్ల రవి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య యువజన విభాగం ఆధ్వర్యంలో ఫలహారాల పంపిణీ

వాసవీక్లబ్ ఎంవీపీకపుల్స్ ఆధ్వర్యంలో..

షెల్టర్ మేనేజర్‌కు రెడ్‌క్రాస్ అవార్డు

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మురళి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అనాథలు, మానసిక దివ్యాంగులకు పెదవాల్తేరు నిరాశ్రయ వసతిగృహం(షెల్టర్) మేనేజర్ ఆవాల మురళి చేస్తున్న సేవలకు గాను రెడ్‌క్రాస్ అవార్డు లభించింది. రెడ్‌క్రాస్ సంస్థ ఆరో వార్షికోత్సవం పురస్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనకు అవార్డు అందజేశారు. మురళి రోడ్లపై ఉంటున్న అనాథలు, మానసిక దివ్యాంగులను చేరదీసి ఆసుపత్రిలో చేర్పించి నయమైన తరువాత షెల్టర్‌లో ఆశ్రయం కల్పిస్తున్నారు. అంతేకాకుండా గుర్తుతెలియని మృతదేహాలకు దహన సంస్కారాలు చేస్తున్నారు.

పైపైన పనులు.. ఆగని తాగునీటి వృథా

దర్పణం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియానికి వెళ్లేమార్గంలో కాలువ పనులు చేపడుతున్నారు. జేసీబీతో గొయ్యి తవ్వుతున్న సమయంలో మంగళవారం తాగునీటిపైపు లైను పగిలిపోయింది. సిబ్బంది వచ్చి పైపైన మరమ్మతులు చేపట్టి వెళ్లిపోయారు. బుధవారం మళ్లీ పైపులైను లీకై తాగునీరు వృథాగా పోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిసారించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పండగలా మెగా పీటీఎం సమావేశం

ప్రభుత్వ, ప్రయివేటు ఇంటర్ కళాశాలల్లో ఏర్పాట్లు పూర్తి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మెగా పేరెంట్, టీచర్స్ (పీటీఎం) సమావేశానికి సర్వం సిద్ధమైంది. గత ఏడాది కేవలం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో 10 ప్రభుత్వ, 188 ప్రయివేటు కళాశాలల్లో సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ప్రథమ విద్యార్థులు 39,400 మంది, ద్వితీయ విద్యార్థులు 42వేల మంది మొత్తం 81,400 మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనున్నారు. కృష్ణాజూనియర్ కళాశాల, ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలల మైదానంలో టెంట్లు, మధ్యాహ్న భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించినట్లు ఇంటర్ విద్య అధికారులు తెలిపారు.

ఏయే కార్యక్రమాలు నిర్వహిస్తారంటే.. : ★ తల్లిదండ్రులు, దాతలు, యాజమాన్య కమిటీ సభ్యులతో అధ్యాపకులు, అధికారులు సమావేశం నిర్వహిస్తారు. విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధి నివేదిక, కళాశాల ప్రగతి వివరాలతోపాటు పిల్లల ఆరోగ్య విషయాలను వివరిస్తారు. తల్లికి వందనం, మనబడి, మ్యాగజైన్, విద్యకు సంబంధించిన అంశాలపై చర్చిస్తారు. తల్లులకు రంగువల్లులు, మ్యూజికల్ ఛైర్స్, తండ్రులకు టగ్ ఆఫ్ వార్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

కృష్ణా కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టెంటు

మాదక ద్రవ్యాలతో అనర్థాలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తారు. మధ్యాహ్నం శుభ తిథి పేరిట సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి కళాశాలలో పండగలా ఈ మెగా వేడుకను నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే యాజమాన్య కమిటీలతో సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లపై సూచనలు, సలహాలు ఇచ్చారు.

పూర్తి వివరాలతో నివేదిక : ★ సమావేశంలో విద్యార్థుల ప్రగతి నివేదిక కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తారు. సమగ్రశిక్షణ ఆధ్వర్యంలో ఈ కార్డులు ముద్రించారు. వీటిలో మార్కులతోపాటు, హాజరు, ఆటలు, సాంస్కృతిక రంగాల్లో కనబర్చిన ప్రతిభ, ఎత్తు, బరువు, వ్యాధి నిర్ధారణ పరీక్షల వివరాలు పొందుపరుస్తారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశాలు కొత్త కానప్పటికీ ఈ ఏడాది పలు ప్రత్యేక అంశాలు జోడించారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బృంద చిత్రాలు తీసుకునేలా ఫొటో స్పాట్‌లను ఏర్పాటు చేశారు. అమ్మ పేరిట మొక్కలు నాటడం, విజయగాథలు చెప్పడం, కళాశాల సాధించిన ప్రగతిని వేదికను వెల్లడిస్తారు.

★ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడమే ఆత్మీయ సమావేశం ప్రధాన ఉద్దేశమని జిల్లా ఇంటర్ విద్యా అధికారి మజ్జి ఆదినారాయణ తెలిపారు. ప్రతి విద్యార్థి ఏకరూప దుస్తులు ధరించి తల్లిదండ్రులను తప్పనిసరిగా సమావేశాలకు తీసుకురావాలని కోరారు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలతో...
మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గ్రేటర్ విశాఖ ప్రజలు యావన్మందికి గురుపౌర్ణమి శుభాకాంక్షలతో...
ఆహా ఏమి రుచులు THE KITCHEN
Aha Box Cricket | Aha Private Hall -1 | Aha Private Hall -2
Plot No. 126, Opp. Shankar Car Garage, Sector-10, MVP Colony, Vizag.
Contact booking Halls, Box Cricket & Dining 9849256748, 9515296777

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మమ్మల్ని ఎంతగానో ఆదరిస్తున్న మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ప్రముఖ పేరున్న కంపెనీలు ENVU, FMC, SYNGENTA, RALLIS & SUMITOMO యొక్క చెదల మందులు, గృహోపకరణ క్రిమి సంహారక మందులు, సేంద్రియ ఎరువులు, పెరటితోట కాయకూరల విత్తనాలు, స్ప్రేయర్లు మరియు గార్డెన్ పనిముట్లు లభించును.
S.N. TRADING COMPANY
OPP. TECH MAHENDRA, KRANTHI NAGAR, NH-5, VIZAG-13. Ph: 0891-2784358, 2554135
&
S.N. AGRO TRADERS
MAIN ROAD, OPP. CURRENT OFFICE, MADHURAWADA, VIZAG. Ph: 0891-2506135

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
గ్రేటర్ విశాఖ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, ఇంజినీర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, యావన్మందికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ENGINEERING DEPARTMENT
VMRDA

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

8 గంటల ముందుగా రైల్వే ఛార్ట్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైళ్లలో ప్రయాణించేందుకు వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికుల్లో అనిశ్చితి తొలగించడానికి ఇకపై 8 గంటల ముందుగానే ఛార్ట్ సిద్ధం చేస్తామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ప్రస్తుతం 4 గంటలు ముందుగా ఛార్ట్ తయారవుతున్న నేపథ్యంలో... వెయింటింగ్‌లో ఉండిపోయే ప్రయాణికులు ఇతర రైళ్లను అందుకోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించేలా రైల్వేశాఖ సూచనలతో జులై 11 నుంచి తూ.కో.రైల్వే పరిధిలో నూతన విధానం అమల్లోకి వస్తుందన్నారు. రోజూ మధ్యాహ్నం 2 గంటల్లోపు బయలుదేరే రైళ్లకు ముందు రోజు రాత్రి 9 గంటలకు, 2 గంటల తర్వాత బయలుదేరే రైళ్లకు 8 గంటల ముందుగా ఛార్ట్ సిద్ధమవుతుందన్నారు.

గురు పౌర్ణమి వేడుకలకు సర్వం సిద్ధం

అలంకరణలో సాయిబాబా

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రైల్వే న్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న శిర్డీ సాయిబాబా ధ్యాన మందిరంలో ఈనెల 10న గురు పౌర్ణమి వేడుకలకు వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. 1994 నుంచి ఏటా ఇక్కడ గురు పౌర్ణమి పర్వదినాన ప్రత్యేక పూజలు, మహా అన్నసమారాధన వంటి కార్యక్రమాలు చేపడతారు. ఈ సందర్భంగా రెండువారాల ముందు నుంచి ధ్యాన మందిరాన్ని రంగులు, విద్యుత్తు దీపాలతో ముస్తాబు చేశారు. 10వ తేదీన ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఐదు నుంచి ఆరు వేల మందికి అన్నదానం చేయనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, త్రిపురాన రాంబాబు, కమిటీ సభ్యులు తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి భక్తుల స్వహస్తాలతో సాయిబాబాకు అభిషేకాలు, సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు అర్ధ ఏకాహం (భజన), ఉదయం 11 గంటల నుంచి భక్తులందరికీ అన్న సమారాధన, రాత్రి 7 గంటలకు పల్లకీ సేవ(మహిళలకు ప్రత్యేక అవకాశం), శిర్డీ నుంచి తీసుకొచ్చిన విభూది, కంకణాలు, బాబా ఫొటోలు, కాశీ, హరిద్వార్ నుంచి తెచ్చిన పంచముఖ రుద్రాక్షలను భక్తులందరికీ ఉచితంగా పంపిణీ చేయనున్నారు.

విద్యుత్తు కాంతుల వెలుగులో ఆలయం

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ?: జీవీఎంసీ 37వ వార్డు నేవల్ క్యాంటీన్ ఎదురుగా ఉన్న మురుగు కాలువపై సిమెంట్ పలకలు లేవు. రాత్రిపూట వాహనదారులు కాలువలో పడుతున్నారు. -ప్రసన్నకుమార్, స్థానికుడు
✓: పరిశీలించి, కాలువపై పలకలు వేయిస్తాం. -రాజశేఖర్, ఏఈ.

?: జీవీఎంసీ 29వ వార్డు దండుబజార్ ఎదురుగా ఉన్న వీధి కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి, మురుగు నీరు ముందుకు వెళ్లడం లేదు. తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఎక్కువైంది. -సాల్మన్, స్థానిక మహిళ. ✓: సిబ్బందిని పంపి, వ్యర్థాలు తొలగిస్తాం. -అప్పారావు, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు పూజాకాలనీ ప్రధాన రహదారిలో గత రెండు రోజులుగా వ్యర్థాలను తరలించకపోవడంతో తీవ్ర దుర్వాసనతో పాటు జ్వరాల బారిన పడుతున్నాం. - ఆర్.రాజు, స్థానికుడు ✓: తక్షణమే మా సిబ్బందిని పంపించి వ్యర్థాలను శుభ్రం చేయిస్తాం. - హేమసుందర్, శానిటేషన్ కార్యదర్శి

స్పందనకు వందనం

న్యూస్‌టుడే, జగదాంబకూడలి

జీవీఎంసీ 39వ వార్డు అంబుసరంగా వీధిలో భూగర్భడ్రైనేజీ నుంచి మురుగు లీకై తీవ్ర దుర్వాసన వస్తుందన్న సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారుల స్పందించి శుభ్రత పనులు చేపట్టారు.

సింహ'గిరి'.. ఆధ్యాత్మిక సిరి

మాధవధార, న్యూస్‌టుడే: సింహాచలం సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షిణతో శనివారం నగరంలో కోలాహలం నెలకొంది. స్వామివారి తొలిపావంచా నుంచి నడుచుకుంటూ సీతమ్మధార వద్ద ఉత్తరం నియోజకవర్గంలోకి ప్రవేశించి నరసింహనగర్, కైలాసపురం, మాధవధార, అర్అండ్‌బీ, ఎన్ఏడీ, గోపాలపట్నం మీదుగా తిరిగి సింహాచలం చేరుకున్నారు. నడకలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం అధికారులు తాగునీరు, మెడికల్ క్యాంప్‌లు, మందులు, వీధి దీపాలు, సేద తీరేందుకు పలుచోట్ల టెంట్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం, పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించారు.

మాధవధారలో ప్రదక్షిణగా వెళ్తున్న భక్తులు

ఎక్కడున్నా ఇక్కడకు వస్తాం: దేశంలోని పురాతన పుణ్యక్షేత్రాల్లో అప్పన్న స్వామి ఆలయం ఒకటి. స్వామి సన్నిధిలో ఏది కోరుకున్నా అది నెరవేరుతుంది. మా కుటుంబమంతా గత ఐదేళ్లుగా గిరి ప్రదక్షిణ చేస్తున్నాం. మేము ఇతర ప్రాంతాల్లో ఉన్నా తప్పనిసరిగా వచ్చి గిరి ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకునే వెళ్తాం. - రమా కుమారి, విజయనగరం

ఏడో సారి చేస్తున్నాం..: ఈ ప్రదక్షిణ చాలా ప్రత్యేకమైనది. మేము అనుకున్న పనులన్నీ స్వామివారి దయవల్ల జరుగుతూనే ఉన్నాయి. క్రమం తప్పకుండా ప్రదక్షిణ చేస్తాం. ఇది మాకు ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది చేసిన ఏర్పాట్లు, సౌకర్యాలు చాలా బాగున్నాయి. భక్తులకు ఏ మాత్రం ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. - సత్యవతి, తుని

కోర్కెలు తీర్చే స్వామి: గత నాలుగేళ్లుగా నేను స్వామి వారిని కోరుకున్న పనులు జరగడంతో గిరి ప్రదక్షిణకు వస్తున్నాం. సింహాద్రి అప్పన్న కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి చెందారు. చాలా దూరంతో కూడుకున్న ప్రయాణం అయినప్పటికీ భక్తులు కోలాహలంతో చాలా సులభంగా సాగుతుంది. భక్తుల సంఖ్య కూడా ఏటా పెరుగుతూనే ఉంది. - పడాల ప్రభావతి, అన్నవరం

తొలిసారి ప్రదక్షిణ చేస్తున్నా: మా ప్రాంతం నుంచి చాలా మంది గిరి ప్రదక్షిణ చేస్తుంటారు. కోరిన కోర్కెలు తీరుతాయని వారు చెప్పడంతో దూరమైనా సరే ఉదయానికే విశాఖ వచ్చాను. నేను తొలిసారి ప్రదక్షిణ చేస్తున్నాను. ఇంత జనాన్ని చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. నిజంగా ఇది చాలా గొప్ప ఉత్సవం. - వెంకట సతీష్, కాకినాడ

భగవంతుడు ఉన్నాడనడానికి నిదర్శనం: అనుకున్న కోర్కెలు తీరాలన్నా, చేపట్టిన పనులు సకాలంలో జరగాలన్నా గిరి ప్రదక్షిణ చేస్తే చాలు స్వామి అనుగ్రహం కలుగుతుంది. భగవంతుడు ఉన్నాడనడానికి నిదర్శనం ఈ జనాలు చూస్తే అర్థమవుతుంది. నేను మూడేళ్లుగా ప్రదక్షిణ చేస్తున్నాను. ఏటా అనుకున్న పనులు సక్రమంగా జరుగుతున్నాయి. - అప్పలనరసమ్మ, చేబ్రోలు

నిలిచిన ట్రాఫిక్.. వాహన చోదకుల పాట్లు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తడంతో మద్దిలపాలెం ప్రాంతంలో బుధవారం రాత్రి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రధానంగా ఇసుకతోటకూడలి నుంచి హనుమంతవాక కూడలి వరకు సుమారు రెండు కి.మీ. వరకు వాహనాలు నిలిచిపోయాయి. గంటల కొద్దీ వాహనచోదకులు నిరీక్షించారు. వెంకోజీపాలెం వద్ద భక్తులు రోడ్డు దాటడం కోసం పోలీసులు రోప్‌పార్టీలు ఏర్పాటు చేసి కొంత సమయం ట్రాఫిక్ నిలిపివేశారు. ఈకారణంగా అటు శ్రీకాకుళం నుంచి వచ్చే, ఇటు నగరం నుంచి వెళ్లే వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేదని విమర్శలొచ్చాయి.

షెల్టర్ మేనేజర్ మురళికి రెడ్‌క్రాస్ అవార్డు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అనాథలు, మానసిక దివ్యాంగులకు ఆశ్రయం కల్పిస్తున్న పెదవాల్తేరు నిరాశ్రయ వసతిగృహం(షెల్టర్) మేనేజర్ ఆవాల మురళికి రెడ్‌క్రాస్ అవార్డు లభించింది. రెడ్‌క్రాస్ సంస్థ ఆరో వార్షికోత్సవం పురస్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనకు అవార్డు అందజేశారు. మురళీ రోడ్లపై ఉంటున్న అనాథలు, మానసిక దివ్యాంగులను చేరదీసి ఆసుపత్రిలో చేర్పించి నయమైన తరువాత షెల్టర్‌లో ఆశ్రయం కల్పిస్తున్నారు. అంతేకాకుండా గుర్తుతెలియని మృతదేహాలకు దహన సంస్కరణలు చేస్తున్నారు.

బి.వి.పట్టాభిరామ్ సంస్మరణ సభ

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలకుడు డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ సంస్మరణ సభ బుధవారం శ్రీనగర్‌లోని పౌర గ్రంథాలయంలో బాల వికాస ఫౌండేషన్(బీవీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించారు. బీవీఎఫ్ కన్వీనర్ నరవ ప్రకాశరావు, సంఘ సేవకుడు భరణికాన రామారావు, ఉక్కు ఉద్యోగి కె.విజయకుమార్, డాక్టర్ కేవీఎస్ మూర్తి తదితరులు పాల్గొని పట్టాభిరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పట్టాభిరామ్‌తో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.

పట్టాభిరామ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీవీఎఫ్ సభ్యులు

నేడు వైభవుడికి ప్రత్యేక పూజలు

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్ కాలనీ కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో గురువారం ఆషాఢ పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ తెలిపారు. ఉదయం 6:30 గంటలకు ఆర్జిత సేవలో భాగంగా మంగళ ధ్వని, వేద మంత్రోచ్ఛారణతో అభిషేక ప్రదర్శన, అనంతరం స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తారని భక్తులంతా పూజల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేడు మెగా పీటీఎం సమావేశం

మురళీనగర్, న్యూస్‌టుడే: మాధవధారలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్(పీటీఎం) నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయిని బి.హేమలత తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే సమావేశంలో పాఠశాల ప్రగతి నివేదికను, గత సమావేశంలో తీసుకున్న చర్యలను వివరిస్తామన్నారు. అనంతరం తల్లిదండ్రులతో ప్రత్యక్ష చర్చలు, వివిధ రకాలు పోటీలు ఉంటాయని ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొంటారన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

మాధవధార, న్యూస్‌టుడే: ఎన్ఎస్‌టీఎల్, మర్రిపాలెం రెండు సబ్‌స్టేషన్ల పరిధిలో నిర్వహణ పనులు చేపట్టడంతో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలియజేశారు. దీనిలో భాగంగా మాధవధార, తెన్నేటీనగర్, కళింగనగర్, మాధవధార ఆలయాలకు వెళ్లే రహదారి, ఐ.టి.ఐ కూడలి, 104 ఏరియా, రామ్‌నాయుడు కాలనీ, శ్యామ్‌నగర్ కాలనీ, ఎన్ఏడీ పరిసర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

పని చేసే వారికి గుర్తింపు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి లిమిటెడ్ నూతన కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే గణబాబును కలిశారు. పదవీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపాలో పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కమిటీ ఛైర్మన్ బి.విజయ్‌కుమార్, సభ్యులు ఆనంద్, అప్పలరాజు, పాల్గొన్నారు.

కేకే లైన్‌లో ముమ్మర తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ బుధవారం జగదల్‌పూర్- కొరాపుట్ లైన్‌లో పర్యటించారు. ట్రాక్, స్టేషన్ యార్డులు, రైల్వే పరిసరాలు, స్టేషన్లను పరిశీలించారు. రైలు మార్గంలో పట్టాలు, మలుపులు, వంతెనలు, ఓహెచ్ఈ, సిగ్నల్ విభాగాల్లో భద్రతా పరమైన అంశాలను తనిఖీలు చేశారు. ఇటీవల కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. జగదల్‌పూర్- కొరాపుట్- రాయగడ వరకు విండో ట్రైలింగ్ తనిఖీలు చేపట్టారు. గ్యాంగ్‌మెన్‌లు, ఇతర సిబ్బందితో మాట్లాడి.. పలు సూచనలు చేశారు. వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రాతో పాటు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

పట్టాలు పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

వీధి దీపం వెలిగించరూ..!

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 35వ వార్డు పూర్ణమార్కెట్ సమీప వెలంపేట నీలమ్మతల్లి అమ్మవారి ఆలయ వీధిలో 9బీ/9 నంబరు గల స్తంభంపై వీధి దీపం వెలగడం లేదు. గత కొద్ది నెలలుగా ఇక్కడ ఇదే పరిస్థితి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో వీధి కుక్కల బెడద, చోరుల బెడద ఎక్కువైందని. . వెంటనే దీపం వెలిగించాలని నివాసితులు కోరుతున్నారు.

అప్పన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

బాలయ్యశాస్త్రిలేఅవుట్‌లో సింహాద్రి అప్పన్న నమూనా విగ్రహం

గురుద్వారా, అక్కయ్యపాలెం, మురళీనగర్, న్యూస్‌టుడే: సింహాద్రి నాథుడి గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తారు. కాలినడకకు వచ్చిన వారితో సీతమ్మధార, బాలయ్య శాస్త్రి లేఅవుట్, పోర్టు స్టేడియం, మాధవధార, నరసింహనగర్, కైలాసనగర్ ప్రాంతాలు భక్తజన సంద్రంగా మారాయి. మండుటెండను సైతం లెక్కచేయకుండా గోవింద నామస్మరణతో మధ్యాహ్నం నుంచే నడక సాగించారు. సాయంత్రం నుంచి భక్తుల తాకిడి పెరిగింది. అర్ధరాత్రి వరకు నడక సాగించి మొక్కులు తీర్చుకున్నారు. సీతమ్మధారలో పైపులైన్ పనుల నిమిత్తం తవ్విన గోతుల్ని పెద్ద పెద్ద కంకరరాళ్లతో పూడ్చడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

పోర్టు స్టేడియంలో వెనుక రోడ్డులో...

నరసింహనగర్‌లో పాదయాత్రగా వెళ్తూ..

జీవీఎంసీ 49వ వార్డు పరిధిలో...

విశ్రాంతి తీసుకుంటున్న యువకులు

సీతమ్మధార అల్లూరి విగ్రహం ఎగువ మార్గంలో భక్తులు

ఓ భవనం వద్ద సేదతీరుతూ..

సామాజిక శాస్త్రాల్లో విస్తృత పరిశోధనలు అవసరం

ఆచార్య బీవీ మురళీధర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్రం విభాగంలో బుధవారం 'బహుళ విభాగ పరిశోధనలో వినూత్న దిశలు' అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వపాలనాశాస్త్రం విభాగ ఆచార్యులు బీవీ మురళీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే సామాజిక శాస్త్రాలలో విస్తృత పరిశోధనలు జరగాలన్నారు. ప్రభుత్వాలు పరిశోధనలకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. అమెరికా వంటి దేశాలు అభివృద్ధి చెందడానికి పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కారణమన్నారు. విశ్వవిద్యాలయాలు విస్తృత పరిశోధనలు చేయడం బాధ్యతగా పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, హరిబాబు, రత్నరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువాల వితరణ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు ఎస్‌బీఐ బ్యాంకు ఉద్యోగులు రెండు బీరువాలు వితరణ చేశారు. చీఫ్ మేనేజర్ అశోక్‌కుమార్, మేనేజర్ మల్లికార్జునరావు, చీఫ్ అసోసియేట్ ఎ.యుగంధర్ బీరువాల తాళాలను పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల రికార్డులు, పత్రాలు భద్రపరుచుకునేందుకు వీలుగా ఉండే బీరువాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలు రాధాకుమారికి బీరువాల తాళాలు అందజేస్తున్న ఎస్‌బీఐ ఉద్యోగులు

సాయం అందించే.. సేవలో తరించే..

భక్తులకు అల్పాహారం అందజేస్తున్న వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్

మాధవధార, అక్కయ్యపాలెం, మురళీనగర్, తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణ నేపథ్యంలో పోర్టు స్టేడియం వెనుక గేటు వద్ద వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం, జోన్-5 టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో పండ్లముక్కలు అందజేశారు. ★ పోర్టు స్టేడియం వెనకాల రోడ్డులోని జె.ఎన్.ఎం.అపార్ట్‌మెంట్‌లోని పిల్లలు శీతల పానీయాలు, ప్రసాదాలు వితరణ చేశారు. ★ శ్రీ మణికంఠ సేవా సంఘం, వనిత, మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెల్లం చెక్కీలు, బిస్కెట్లు అందించారు. ఎన్‌జీజీఓస్ కాలనీలోని ప్రోయాక్ట్ ఇండస్ట్రియల్ అధినేత బలగం రంగారావు, సుందరీమణి చక్కెర పొంగలి, నీటి సీసాలు పంపిణీ చేయగా డాక్టర్ ఎన్.భూలక్ష్మి ప్రాథమిక చికిత్సా కేంద్రం ఏర్పాటు చేశారు. పోర్టు ఆసుపత్రి ఎదురుగా ఉన్న శ్రీలక్ష్మి వినాయక ఆలయం వద్ద శ్రీగురుపాద సేవా సమితి సభ్యుల సౌజన్యంతో ఎన్.ఎం.ఓ. వైద్య సంస్థకు చెందిన వైద్యులు ఆర్.రమణారావు, పి.సుబ్రహ్మణ్యం, అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాలకు చెందిన 45 మంది సిబ్బంది వైద్య సేవలు అందించారు.

కార్పొరేషన్, వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరానికి చెందిన వివేకానంద స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం జోడుగుళ్లపాలెం వద్ద గిరి ప్రదక్షిణ భక్తులకు బిస్కెట్లు, రాగిజావ, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. జీవీఎంసీ గుత్తేదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హెచ్‌బీకాలని వద్ద బాదంపాలు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు నాగరాజు, రమేష్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ★ సుజాతనగర్‌లోని రంగరాయ వెలమ అసోసియేషన్ అధ్యక్షుడు లగుడు శ్రీనివాస్‌రావు, రంభ ఆనందరావు, ఇతర ప్రతినిధుల ఆధ్వర్యంలో మురళీనగర్ 3 బస్టాప్ వద్ద భారీ అన్నసమారాధన, గ్లూకోజ్ ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

భక్తులకు సపర్యలు చేస్తూ..

జేఎన్ఎం అపార్ట్‌మెంట్ వద్ద శీతల పానీయాలు అందజేస్తున్న చిన్నారులు, మహిళలు

వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

శ్రీ మణికంఠ సేవా సంఘం సమక్షంలో..

రంగరాయ వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గ్రేటర్ విశాఖ ప్రజలు యావన్మందికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ....
FLAT FOR SALE
2 BHK Premium Flats North & East Facing Ready to Occupy
Nr.BVK College, Dwarakanagar, Vizag
9542794669
7382610892

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గ్రేటర్ విశాఖ ప్రజలు యావన్మందికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ...
PROPRIETOR: D. CHANDRASHEKAR
CHANDU CATERINGS
CHANDU CATERINGS
18-2-10, LEPAKSHI BACKSIDE OPP. SOUTH INDIA SHOPPING MALL, KUMMARIVEEDHI, JAGADAMBA JN., MAHARANIPETA, VIZAG -530002.
9849582332, 9154082332
CHANDU'S BANQUET HALL A/C
CHANDU'S BANQUET HALL
VASAVI PLAZA, 1ST FLOOR, NEAR JAGADAMBA JN., OPP. CHITRALAYA MALL, VISAKHAPTNAM -530002.
8019375959, 9849582332

గురుపౌర్ణమి పర్వదిన శుభాకాంక్షలు
మమ్మల్ని ఎంతగానో ఆదరిస్తున్న మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
hindware Sanitary & Faucets
ASTRAL PIPES
PLUMBER BATH WARE
మావద్ద హోల్‌సేల్ ధరలకే లభించును
Sri NAIDU Garu Prop. NAIDU PIPE CENTRE
NAIDU PIPE CENTRE
MADHURAWADA 9133322372 | GAJUWAKA 7702884559 | AKKAYYAPALEM 9440192122 | VIZIANAGARAM 9440540363

గురు పౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గ్రేటర్ విశాఖ ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ...
CHAMBER OF MASTER PRINTERS, CHAMBER OF COMMERCE, VSP STATIONERY DEALERS
కుటుంబ సభ్యులు & స్టాఫ్
శ్రీ కళ్యాణి ప్రెస్, సూర్యాబాగ్, విశాఖ-20.
ఫోన్: 98482 12604, 9866422268
Ln. వి.విరాట్‌రావు గారు KTB ప్రొప్రయిటర్, శ్రీ కళ్యాణిప్రెస్

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ముప్పల తాతారావు ఆలయ ధర్మకర్త
శ్రీశ్రీశ్రీ షిరిడిసాయి మందిరం
శాంతిపురం, విశాఖపట్నం

సేవా కార్యక్రమంలో పారాయణ సమితి ప్రతినిధులు

భక్తులకు వస్త్ర సంచుల పంపిణీ

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి శ్రీ బొర్ర మాంబ పారాయణ సమితి ఆధ్వర్యంలో బుధవారం సింహాచలంలో గిరి ప్రదక్షిణ భక్తులకు వస్త్ర సంచులు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా స్వామి వారి ప్రసాదాలు, ఇతర పూజా సామగ్రి తీసుకెళ్లేందుకు వీలుగా సంచులు పంపిణీ చేశామని సమితి ప్రతినిధులు చిత్తా జానకీదేవి, గుర్రం లక్ష్మి, చిత్తా శోభారాణి, కె. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గాజువాక
• గాజువాక • విశాఖ పశ్చిమం

8 గంటల ముందుగా రైల్వే ఛార్ట్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైళ్లలో ప్రయాణించేందుకు వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికుల్లో అనిశ్చితి తొలగించడానికి ఇకపై 8 గంటల ముందుగానే ఛార్ట్ సిద్ధం చేస్తామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ప్రస్తుతం 4 గంటలు ముందుగా ఛార్ట్ తయారవుతున్న నేపథ్యంలో... వెయింటింగ్‌లో ఉండిపోయే ప్రయాణికులు ఇతర రైళ్లను అందుకోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించేలా రైల్వేశాఖ సూచనలతో జులై 11 నుంచి తూ.కో.రైల్వే పరిధిలో నూతన విధానం అమల్లోకి వస్తుందన్నారు. రోజూ మధ్యాహ్నం 2 గంటల్లోపు బయలుదేరే రైళ్లకు ముందు రోజు రాత్రి 9 గంటలకు, 2 గంటల తర్వాత బయలుదేరే రైళ్లకు 8 గంటల ముందుగా ఛార్ట్ సిద్ధమవుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, పెదగంట్యాడ

సమస్య: కణితిరోడ్డు దుర్గానగర్ రహదారిపై గుంతలు పూడ్చకపోవడంతో రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. -మహాలక్ష్మినాయుడు, శ్రీనగర్.

సమాధానం: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. -శేషాద్రి, జెడీ్స

?: యారాడలో పీఎస్‌ఆర్ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -శివ, ప్రసాద్, యారాడ.

✔: వెంటనే సిబ్బందిని పంపి, దీపాలు పునరుద్ధరిస్తాం. -శివ, వీధి దీపాల నిర్వాహకుడు

పైపులైన్ లీకేజీకి అడ్డుకట్ట

స్పందనకు వందనం

గాజువాక, న్యూస్‌టుడే: జీవీఎంసీ 65వ వార్డు యాతపాలెం-దిబ్బపాలెం మార్గంలో భూగర్భ పైపులైన్ లీకవుతున్న సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు నీటి సరఫరా విభాగం అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో మరమ్మతులు చేయించి, నీటి లీకులకు అడ్డుకట్ట వేశారు.

గిరి ప్రదక్షిణం.. భక్త జనసందోహం..!

★ తరలివచ్చిన భక్తులు
★ కిక్కిరిసిన రహదారులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : సింహాచలం నృసింహ స్వామి గిరి ప్రదక్షిణకు గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు తరలిరావడంతో ఎన్ఏడీకూడలి, గోపాలపట్నం, కుమారి కల్యాణ మండపం ప్రాంతం, ప్రదక్షిణ మార్గం, ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. బుధవారం ఉదయం నుంచే భక్తులు తొలిపావంచా వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి ప్రదక్షిణ ప్రారంభించారు.

★ సాయంత్రానికి తొలిపావంచా వద్దకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో గందగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ బీఆర్టీఎస్ రహదారిపై పోలీసులు, దేవస్థానం సిబ్బంది బందోబస్తు లేకపోవడంతో కొబ్బరికాయలు కొట్టే భక్తుల మధ్య తోపులాట జరిగింది. కాసేపటి తర్వాత పోలీసులు స్పందించి.. నియంత్రణ చర్యలు చేపట్టారు. వాలంటీర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చి, భక్తుల్ని నియంత్రించారు. ★ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా గోపాలపట్నం పెట్రోల్‌బంకుకూడలి నుంచి సింహాచలం తొలిపావంచా వరకు ఏడు చోట్ల పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాటిని తప్పించుకుని వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడ్డారు.

గోపాలపట్నం, ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : ఎన్ఏడీకూడలి నుంచి నుంచి గోపాలపట్నం పెట్రోల్‌బంకు వరకు గిరి ప్రదక్షిణ భక్తుల కోసం స్థానిక కాలనీలు, వర్తక సంఘాలు, సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో అల్పాహారం, టీ, బిస్కెట్లు, మంచినీటి ప్యాకెట్లు, కాళ్ల నొప్పులు తగ్గడానికి మందులు పంపిణీ చేశారు.

★ ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో సింహాచలం(గోపాలపట్నం) రైల్వేస్టేషన్ పరిసరాల్లో తీవ్ర రద్దీ నెలకొంది. బస్సులు, ఇతర వాహనాల కోసం వేచి ఉన్న ప్రయాణికులతో బస్‌స్టాపులు కిటకిటలాడాయి. బీఆర్టీఎస్ రోడ్డులో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోవడంతో.. వాహనాలు నెమ్మదిగా ముందుకు కదిలాయి. ఎన్ఏడీకూడలి నుంచి గోపాలపట్నం వరకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో ఇబ్బందులు తప్పలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక ప్రాంత పిరమిడ్ కేంద్రాల సభ్యులు గిరి ప్రదక్షిణకు వెళ్లి... ధ్యాన ప్రచారం నిర్వహించి, భక్తులకు కరపత్రాలు అందించారు. అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రం ఇంఛార్జి ఎం.శివగణేశ్వరరావు, పలువురు పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

తొలిపావంచా సమీప గోడపై కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు..

శ్రీనివాసనగర్‌లో వాహనాల పార్కింగ్

ఎన్ఎస్‌టీఎల్ దరి జాతీయ రహదారిపై సేద తీరుతూ..

కొబ్బరికాయలు కొట్టేందుకు క్యూలైన్‌లో నిరీక్షణ

ప్రచారంలో గాజువాక పిరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యులు

గోపాలపట్నంలో భక్తులకు ప్రసాదం అందిస్తున్న దృశ్యం

'ఎఫ్ఆర్‌యూ'ను ప్రభుత్వమే కొనసాగించాలి : సీపీఐ

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురంలోని ఎఫ్‌ఆర్‌యూ (ఫస్ట్ రిఫరల్ యూనిట్) ఆసుపత్రిని ప్రభుత్వమే కొనసాగించాలని సీపీఐ పశ్చిమం కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ డిమాండ్ చేశారు. బుధవారం 61వ వార్డు మల్కాపురం గ్రామ మండలిలో నిర్వహించిన సీపీఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు సంస్థలకు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తే.. ప్రజలపై వివిధ ఫీజుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులు రాంబాబు, కామేశ్వరరావు, గోపి, కనకేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి మహోత్సవ ఆహ్వానం
తేది: 10-07-2025 గురువారం
గ్రేటర్ విశాఖ ప్రజలు మరియు భక్తులు యావన్మంది విచ్చేసి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.
శ్రీశ్రీశ్రీ షిరిడిసాయి బాబా, శ్రీరాధామాధవ స్వామి మరియు కాశీవిశాలాక్షి విశ్వేశ్వర ఆలయం
పాత చెక్‌పోస్టు, RTC డిపోవద్ద, 69వ వార్డు, గాజువాక, విశాఖపట్నం

ఉత్తమ ప్రతిభకు పురస్కారం

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం మామిడివాడకు చెందిన దాచేపల్లి పరమేశ్వరికి జాతీయస్థాయి ప్రోత్సాహక పురస్కారం లభించింది. ఇటీవల విజయవాడలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలో పరమేశ్వరి ప్రతిభ చూపి, ప్రోత్సాహక పురస్కారంతో పాటు వి.వి.భగీరథి పురస్కారం, ధ్రువపత్రం, బంగారు పతకం దక్కించుకుంది. బుధవారం ఉక్కునగరం కల్పన ఫైన్ ఆర్ట్స్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు, చిత్రకారుడు డి.దానయ్య ఆధ్వర్యంలో పరమేశ్వరిని సత్కరించారు.

పరమేశ్వరిని అభినందిస్తున్న చిత్రకారుడు దానయ్య

మారని తీరు.. బజారు రోడ్డులో బేజారు

దర్పణం

గాజువాక, న్యూస్‌టుడే : కొత్తగాజువాక కణితి మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఇటీవల జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు, గాజువాక ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ మొక్కుబడిగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చిందని ద్విచక్రవాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కరించేలా కణితి మార్కెట్ రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించినా.. మళ్లీ కొందరు వ్యాపారులు ముందుకొచ్చి రోడ్డు పైనే దుకాణాలు నిర్వహిస్తున్నారు. దీనికితోడు ఎక్కడికక్కడ అడ్డదిడ్డ పార్కింగ్‌తో ఇబ్బందులు తప్పడం లేదని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

పని చేసే వారికి గుర్తింపు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి లిమిటెడ్ నూతన కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే గణబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. పదవీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కమిటీ సభ్యులంతా ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, తెదేపాలో పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కమిటీ ఛైర్మన్ బొట్టె విజయ్‌కుమార్, సభ్యులు కంపర ఆనంద్, జి.అప్పలరాజు, వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, నాయకులు గోపి, సురేశ్, రమణ, శ్రీను, కాశీ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గణబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఛైర్మన్ విజయ్‌కుమార్, ఇతర సభ్యులు

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో బుధవారం వివిధ అభివృద్ధి పనులకు మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందన్నారు. జీవీఎంసీ నిధులతో చేపట్టే ప్రజాభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలకు పెద్దపీట వేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుడివాడ అనూష, నాయకులు సంఽ్రాన నూకరాజు, ఈటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో మేయర్ పీలా, ఎమ్మెల్యే పల్లా, తదితరులు

బడిలో.. మెగా సందడికి వేళాయే..!

నేడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాలకు గాజువాక నియోజకవర్గంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలను పచ్చని తోరణాలు, పుష్పాలతో అలంకరించారు. బ్యానర్లు, స్వాగత ద్వారాలతో ముస్తాబు చేశారు.

▶▶ **ఏర్పాట్లపై డీఈఓ ఆరా:** నడుపూరు హైస్కూలులో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్ సందర్శించి మెగా పేరెంట్ మీటింగ్ ఏర్పాట్లపై ఆరా తీశారు. వివిధ అంశాలపై హెచ్‌ఎం రాజకొండ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు ఇప్పటికే ప్లకార్డులు, ఆహ్వాన పత్రికలతో ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. గాజువాక, గంగవరం, నడుపూరు, యారాడ ఉన్నత పాఠశాలల్లోనూ ఏర్పాట్లు పూర్తయ్యాయి.

▶▶ **నిర్వహణ ఇలా..:** ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సమావేశాలు జరుగుతాయి. కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలోనూ అమ్మపేరుతో మొక్కలు నాటుతారు. తల్లిదండ్రులతో సెల్ఫీలు తీసుకోవడానికి వీలుగా ప్రత్యేక సెల్ఫీ బూత్‌లు ఏర్పాటు చేశారు. విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా తల్లిదండ్రులతో చర్చిస్తారు. ఆ తర్వాత తల్లిదండ్రులకు ఆటల పోటీలు, మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. చివరిగా ప్రతి విద్యార్థికి సమగ్ర ప్రగతి పత్రం (హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు) అందించనున్నారు.

ఎన్ఏడీకూడలి: గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలల విద్యార్థులు, మేహాద్రిగెడ్డ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఆహ్వానపత్రికలను ఇప్పటికే తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు అందించారు. సమావేశాల నేపథ్యంలో పాఠశాలల్ని ముస్తాబు చేశారు.

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రభుత్వ కళాశాల, అగనంపూడి, ఫార్మాసిటీ పునరావాస కాలనీల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

నడుపూరు విద్యార్థుల ప్రచారం

సమీక్షిస్తున్న డీఈఓ ప్రేమ్‌కుమార్

పాఠశాల గదులకు ముస్తాబు

● నూతన నియామకం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 75వ వార్డు తెదేపా క్లస్టర్ ఇంఛార్జిగా ఉరుకూటి అప్పలరాజు నియమితులయ్యారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆయన్ను నియమించినట్లు వార్డు తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● రూ.40 లక్షలతో రహదారి నిర్మాణం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 76వ వార్డు రామచంద్రనగర్‌లో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను బుధవారం వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించారు. రహదారి అందుబాటులోకి వస్తే.. కాలనీ వాసుల రాకపోకలకు వీలుంటుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. జీవీఎంసీ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంధం శ్రీనివాస్

● సేవలకు పురస్కారం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : రక్తదాన కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించినందుకు అదానీ గంగవరం పోర్టుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారం దక్కిందని పోర్టు వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నాయి.

విశాఖ హెచ్‌పీసీఎల్ రిఫైనరీ గేటు ఎదుట కార్మికుల ఆందోళన

శ్రీహరిపురంలో నిలిచిపోయిన వాహనాలు

గాజువాకలో కార్మిక ర్యాలీ

ఐక్యంగా కదిలే.. గొంతెత్తి నినదించే..!

డిమాండ్ల పరిష్కారానికి రోడ్డెక్కిన కార్మికులు

మల్కాపురం, న్యూస్‌టుడే : దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా బుధవారం విశాఖ హెచ్‌పీసీఎల్ రిఫైనరీ ప్రధాన గేటు ఎదుట అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు ఆందోళన నిర్వహించారు. జెండాలు, ఫ్లెక్సీలు చేతపట్టుకుని లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని నినదించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ మాట్లాడుతూ... పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆందోళనతో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఆయా పరిశ్రమల గేట్ల వద్ద ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కార్మికులు విధులకు వెళ్లకుండా గేట్ల వద్ద బైఠాయించారు. ఆందోళనలో కార్మిక నాయకులు గుడాల రాంబాబు, లక్ష్మణమూర్తి, పైడిరాజు, తాతబాబు, అనిల్, సత్తిబాబు, వర్మ కార్మికులు పాల్గొన్నారు.

★ కార్మిక సమ్మె నేపథ్యంలో బుధవారం ఉదయం పారిశ్రామిక ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తి, వాహనాలు నిలిచిపోయాయి. విధులకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, సాధారణ ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. కోరమాండల్ కూడలి, విశాఖ హెచ్‌పీసీఎల్ రిఫైనరీ, ఐటీసీ, షిప్‌యార్డు కూడలిలో నిలిచిపోయిన వాహనాలను మల్కాపురం పోలీసులు క్రమబద్ధీకరించారు.

★ పారిశ్రామిక ప్రాంతం ఐటీసీ కూడలి, షిప్‌యార్డు కూడలి, కోరమాండల్ గేటు వద్ద కార్మికుల ఆందోళనలు కొనసాగాయి. ఆయా పరిశ్రమల వద్ద సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాటు మల్కాపురం లా అండ్ ఆర్డర్ సీఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3),న్యూస్‌టుడే : విశాఖ ఉక్కులో కార్మిక సంఘాలు నిరసన చేపట్టాయి. ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో గుర్తింపు సంఘం(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడుతూ... కార్మిక హక్కులకు భంగం కల్పించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. కర్మాగారంలో వివిధ విభాగాల ప్రైవేటీకరణ నిలిపేయాలని, ఒప్పంద కార్మికుల తొలగింపులు ఆపేసి, వారిని క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో కె.ఎస్.ఎన్.రావు, జె.రామకృష్ణ, రమణమూర్తి, యు.రామస్వామి, శ్రీనివాసరాజు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాజువాక, అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : గాజువాక ప్రధాన రహదారిలో బుధవారం సిటూ, సీపీఎం ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్మిక చట్టాలు రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికుల్ని క్రమబద్ధీకరించాలని నినదించారు. సిటూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, నాయకులు రమణ, అప్పారావు, లోకేశ్, రమణ, కిరీటం, రాజు తదితరులు పాల్గొన్నారు.

★ భెల్‌లో కార్మిక సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినదించారు. నాయకులు బాబూరావు, సాహు, రాజు, దేవుడు, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

ఐటీసీ కూడలిలో పోలీసుల బందోబస్తు

ఉక్కునగరంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ

భెల్ ప్రధాన గేటు ఎదురుగా నినదిస్తూ....

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ షిరిడిసాయిబాబా కన్సల్టెంట్స్
Cell: 98481 52703, 96522 75617, 98480 78069

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ శివరామకృష్ణ జ్యూయలర్స్
91.6 KDM ఆభరణములు
8801315666

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ షిరిడిసాయి బాబా ఛారిటబుల్ ట్రస్ట్
సింధియా షిర్డి సాయిబాబా మందిరం
షిప్‌యార్డ్ కాలేజ్ దగ్గర, గాంధీగ్రాం, VSP-5
మేనేజింగ్ కమిటీ: 9502196731, 7702042437, 9299804866

గురుపౌర్ణమి మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు)
మజ్జి మాలినాయుడు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు
KISNA DIAMOND & GOLD JEWELLERY by HARI KRISHNA GROUP
Sri Ambica Pearls & Jewellers

గురుపౌర్ణమి మహోత్సవ శుభాకాంక్షలు
షిరిడీ సాయి శాంతి ధామం
సమతానగర్, గాజువాక, విశాఖపట్నం
తేది. 10-07-2025 గురువారం
కొల్లి సత్యం బాబు, ఛైర్మన్ మరియు ఆలయ కమిటీ సభ్యులు

ఈనాడు విజయనగరం
గురువారం జులై 10, 2025

వాయుసేనలో ఉద్యోగావకాశాలు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: భారతీయ వాయుసేనలో ఎయిర్‌మెన్(శాశ్వత), అగ్నిపథ్ పథకం కింద నాలుగేళ్ల కాలపరిమితితో అగ్నివీర్లుగా చేరేందుకు అవివాహిత పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ అంబేడ్కర్ కోరారు. ఈనెల 11 నుంచి 31వ తేదీ రాత్రి 11 గంటల లోగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, https://airmenselection.cdac.in, https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్ల ద్వారా తాత్కాలిక అడ్మిట్ కార్డులు తీసుకోవాలన్నారు.

13 వరకు అభ్యంతరాల స్వీకరణ

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు సంబంధించిన అర్హుల జాబితా సుఖీభవ పోర్టల్‌లో ఉందని, అభ్యంతరాలుంటే తెలియజేయొచ్చని జిల్లా వ్యవసాయాధికారి వి.టి. రామారావు తెలిపారు. ఈమేరకు ప్రభుత్వం ప్రత్యేక ఫిర్యాదుల వేదికను(గ్రీవెన్స్ మాడ్యూల్) అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. అనర్హులైనవారు తగిన పత్రాలతో వివరాలు పంపించాలని సూచించారు. ఈనెల 13 వరకు అవకాశం ఉందని చెప్పారు. మరిన్ని వివరాలకు 155251 నంబరులో సంప్రదించాలన్నారు.

అందుబాటులో ఎరువులు

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో 12,381 టన్నుల యూరియా, డీఏపీ అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో 1,16,993 హెక్టార్లలో పంటలు సాగవుతాయని అంచనా వేశామన్నారు. ఇప్పటివరకు 8,751 హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, చెరకు వేశారన్నారు. వాటికి అవసరమైన 1,313 మెట్రిక్ టన్నుల యూరియా, 657 మెట్రిక్ టన్నుల డీఏపీని ఇప్పటికే సరఫరా చేశామన్నారు. మరో 25 రోజులకు సరిపోయేలా ఎరువులున్నాయని, పది రోజుల్లో 1,500 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఎస్పీతో 'ఈనాడు' ఫోన్-ఇన్ రేపు

మీ పరిసరాల్లో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారా.. మందుబాబులు ఇబ్బంది కలిగిస్తున్నారా.. అసాంఘిక కార్యకలాపాలకు మీ ప్రాంతాన్ని అడ్డాగా మార్చుకున్నారా.. రౌడీలు, ఆకతాయిలతో ఇక్కట్లకు గురవుతున్నారా.. విద్యా సంస్థలు, కళాశాలల వద్ద ఎవరైనా వేధిస్తున్నారా.. పోలీసు స్టేషన్లకు వెళ్తే న్యాయం జరగడం లేదా.. తరచూ రోడ్డు ప్రమాదాలతో బ్లాక్ స్పాట్లుగా మారిన ప్రాంతాల్లో భద్రత చర్యలు లేవా..? ఇలా మీ పరిధిలో ఉండే ఏ సమస్యనైనా నేరుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు తెలియజేసే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. —ఈనాడు, విజయనగరం

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

తేదీ: జులై 11(శుక్రవారం), ఫోన్ నం: 91211 09483
సమయం: ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు

జనసిరి.. మురిసిన సింహగిరి

సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ శుక్ల చతుర్దశిని పురస్కరించుకుని బుధవారం సింహాచలంలో గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పరథంలో అప్పన్నస్వామి నమూనా విగ్రహాలను అధిష్ఠింపచేశారు. ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు గ్యారేజీ వద్ద రథంలో కొలువైన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈవో కొబ్బరికాయ దిష్టి తీసి రథాన్ని తొలిపావంచా వద్దకు తీసుకువచ్చారు. అక్కడ అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, విశాఖ, విజయనగరం ఎంపీలు ఎం.శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, తదితరులు రథానికి జెండా ఊపి గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు. అప్పటికే తొలిపావంచా వద్ద కిక్కిరిసిన భక్తజనం గోవింద నామస్మరణ చేస్తూ రథం వెంట బయలుదేరారు. నాదస్వర మంగళ వాయిద్యాలు, తప్పెట గుళ్లు, పులివేషాలు, మహిళల కోలాట నృత్యాలు, జానపద కళారూపాలతో పండగ వాతావరణం నెలకొంది. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సమేతంగా గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో 'కూటమి' విజయం సాధిస్తే 32 కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేస్తానని మొక్కుకున్నానని, దాన్ని చెల్లించుకుంటున్నట్లు చెప్పారు.

పుష్పరథం వద్ద సరదాగా ముచ్చటిస్తున్న అశోక్‌గజపతిరాజు, గంటా శ్రీనివాసరావు, కలిశెట్టి అప్పలనాయుడు, చిత్రంలో రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్

సింహాచలం కొండ దిగువన అశేష భక్తజనం

కేజీబీవీ ఘటనపై విచారణకు ఆదేశం

విద్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ అంబేడ్కర్

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం(కేజీబీవీ)లో 15 రోజుల్లో రెండోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో ఫైర్ ఆడిట్‌కు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేడ్కర్ ఆదేశించారు. కలెక్టర్ బుధవారం కేజీబీవీకి వెళ్లి ప్రమాదం జరిగిన రెండు గదులను చూశారు. విద్యాలయం ప్రత్యేకాధికారి విజయకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ గదులు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కేటాయించినవి కావడం విశేషం. డీఈవో మాణిక్యంనాయుడు, సర్వశిక్ష(ఎస్ఎస్ఏ) ఏపీసీ రామారావు, జిల్లా అగ్నిమాపక అధికారి రాంప్రసాద్‌తో చర్చించారు. ప్రమాదానికి విద్యుదాఘాతం కారణం కాదని ఈపీడీసీఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, ఈఈ సురేష్‌బాబు కలెక్టర్‌కి తెలిపారు. కలెక్టర్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యుత్తు, అగ్నిమాపకశాఖ, ఎస్ఎస్ఏ అధికారులు కేజీబీవీ మొత్తాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఫైర్ ఆడిట్ నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఆందోళన చెందాల్సిన పరిస్థితులు విద్యాలయంలో లేవన్నారు. విద్యార్థుల్ని రప్పించి గురువారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. మరో 15 గదులు అందుబాటులో ఉన్నాయని, అదనపు గదుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఆర్డీవో దాట్ల కీర్తి, డీఎంహెచ్‌వో జీవనరాణి తదితరులు ఉన్నారు. ఇంటెలిజెన్స్ డీఎస్పీ నారాయణరావు రెండుసార్లు వచ్చి ప్రమాదంపై ఆరాతీశారు.

విద్యుత్తుశాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అంబేడ్కర్

పాఠశాలలకు పండగొచ్చింది..

పెరిపి ఎంపీపీ పాఠశాల వద్ద బాలల ఏర్పాట్లు

ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, కొత్తవలస

జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కళాశాలల్లో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాలు జరగనున్నాయి. ఈ బడి పండగకు 2,232 విద్యాలయాలు, 180 జూనియర్ కళాశాలలు సిద్ధమయ్యాయి. పిల్లల చదువు, ఆరోగ్యం, విద్యాలయాల్లో వసతులు, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కలిసి చర్చించనున్నారు. గతేడాది చూపిన ప్రతిభ, కొత్త లక్ష్యాలను వివరించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండో ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

జిల్లావ్యాప్తంగా 2,48,855 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆత్మీయ సమావేశాలకు హాజరుకానున్నారు. పిల్లలే తల్లిదండ్రులను ఆహ్వానించనున్నారు. బాలలందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలియజేసే కార్డులను ఇస్తారు. అందరికీ వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నేడు సమావేశాలు

తల్లి పేరుతో మొక్క..

విద్యార్థులంతా తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రభుత్వం సూచించింది. విద్యాలయాల ఆవరణ లేకపోతే ఇంటి వద్ద నాటవచ్చని తెలిపింది. పెరుగుతున్న మొక్కను ఏటా ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. ఇలా మూడేళ్లు నిర్వహించాలి. తల్లిదండ్రులకు గ్రీన్ పాస్‌పోర్టు పుస్తకాన్ని అందజేస్తారు. జిల్లాస్థాయి కార్యక్రమాల పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ అంబేడ్కర్ తెలిపారు. విద్యార్థులంతా ఏకరూప దుస్తులు ధరించేలా చూడాలని ఆదేశించారు.

ప్రగతి పత్రం.. భవితకు ఛత్రం

పాఠశాలల్లో విద్యార్థుల చదువు పురోగతి వివరాలు తెలుసుకునేందుకు సమగ్ర ప్రగతి పత్రాలు సిద్ధమయ్యాయి. బాలల చదువు, బలాలు, బలహీనతలు, మానసిక, శారీరక ఆరోగ్యంపై తల్లిదండ్రులకు ఓ అంచనా ఉంటే వారి భవితను మంచి మార్గంలో తీర్చిదిద్దవచ్చు. ప్రతి విద్యార్థికి రెండు రకాల పత్రాలు అందించనున్నారు.

సమగ్ర పత్రం: ఇందులో.. విద్యార్థి, తల్లిదండ్రుల సమాచారం ◆ బాలల ఆరోగ్య వివరాలు ◆ గతేడాది పరీక్షల ఫలితాలు ◆ తల్లికి వందనం పథకంలో బాలల వివరాలు ◆ విద్యార్థి సమగ్ర నివేదిక తదితర అంశాలుంటాయి.

నేను నా పరిసరాలు పత్రం: ఇందులో.. ◆ 1, 2 తరగతులకు శారీరక అభివృద్ధి ◆ సామాజిక భావోద్వేగ అభివృద్ధి ◆ మేధాభివృద్ధి, భాషాభివృద్ధి, కళాత్మకాభివృద్ధి ◆ 3, 4, 5 తరగతులకు నా పరిసరాలు ◆ ఆటలు-వ్యాయామ శిక్షణ, ◆ దృశ్యకళలు, నృత్యం తదితర వివరాలు నమోదు చేస్తారు.



జారీ చేయనున్న సమగ్ర ప్రగతి పత్రం

ప్రగతిపై సమీక్షకు దోహదం

ఎంపీటీ సమావేశాలతో విద్యార్థుల ప్రగతిపై సమీక్షకు దోహదపడుతుంది. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. తల్లిదండ్రులందరికీ ప్రగతి పత్రాలు అందజేస్తారు.

- ఎ.రామారావు, సమగ్రశిక్షా ఏపీసీ

నేర ప్రవృత్తి కలిగినవారిపై ప్రత్యేక నిఘా

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో నేర ప్రవర్తన కలిగిన వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. వివిధ పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులతో బుధవారం నగరంలోని కార్యాలయంలో మాసాంతర నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న కేసులపై ఆరా తీశారు. పాత నేరస్థుల వివరాలు సేకరించాలని, విద్యా సంస్థల్లో ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలపై వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. హిస్టరీ షీట్లు కలిగిన నిందితులను ప్రతి వారం స్టేషన్లకు పిలిపించి, కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. నేరాలు జరగకుండా గస్తీని ముమ్మరం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా అడ్డుకట్ట, చెక్ పోస్టుల్లో తనిఖీలు తదితర అంశాలపై సూచనలు చేశారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్, చిత్రంలో ఏఎస్పీ సౌమ్యలత

వాణిజ్య పన్నులశాఖ జేసీ బాధ్యతల స్వీకరణ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంపునకు కృషిచేస్తానని వాణిజ్య పన్నుల శాఖ విజయనగరం డివిజన్ సంయుక్త కమిషనర్ పి.రామకోటేశ్వరరావు చెప్పారు. విజయనగరంలోని తన ఛాంబరులో జేసీగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. డివిజన్ పరిధిలోని విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన సహాయ కమిషనర్లు, డిప్యూటీ సహాయ కమిషనర్లు, జీఎస్టీవోలు, ఇతర సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు

రామకోటేశ్వరరావు

సంకల్పం గెలిచింది.. బడిబాట పట్టించింది..!

న్యూస్‌టుడే, శృంగవరపుకోట

సంకల్పం గెలిచింది.. బడి ముఖం చూడని విద్యార్థులను బడిబాట పట్టేలా చేసింది. కొండల పైనుంచి రాలేక పాఠశాలకు దూరమవుతున్న గిరిశిఖర గ్రామాల విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు చేసిన కృషి పిల్లలను పాఠశాలకు వచ్చేలా చేసింది. వివరాల్లోకెళితే.. విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం దారపర్తి పంచాయతీ రాయపాలెం, నునుపురాయి గ్రామాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అయిదు కిలోమీటర్ల దూరం ఉన్న పల్లపు దుంగాడ పాఠశాలకు వెళ్లేవారు. రహదారి సరిగా లేక బడి మానేశారు. వీరితో పాటు మరో పదిహేను మందికి వయసొచ్చినా పాఠశాలలో చేరలేదు. ఇటీవల బదిలీపై కిల్తంపాలెం పంచాయతీ కాపుసోంపురం-2 ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా వచ్చిన వన్నెపురి సన్యాసిదేముడి ఆలోచన వారిపై పడింది. తోటి ఉపాధ్యాయులతో కలిసి చుట్టుపక్కల గ్రామాలను సందర్శించారు. పిల్లలను పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ఒప్పించారు. రాయపాలెం నుంచి 9 మంది, నునుపురాయి నుంచి ముగ్గురిని పాఠశాలలో చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకొచ్చారు. వీరితో పాటు ఆధార్ కార్డులు లేని ఇద్దరు.. ఇప్పటి వరకు బడి ముఖం చూడని 8 నుంచి 11 ఏళ్లలోపు ఉన్న ముగ్గురు పిల్లలను పాఠశాలకు తీసుకొచ్చారు.

ఆటో దిగి పాఠశాలకు వస్తున్న విద్యార్థులు

సొంత ఖర్చుతో ఆటో ఏర్పాటు..

హెచ్ఎం సన్యాసిదేముడు, ఉపాధ్యాయులు ఎం.కొండలరావు, ఎంవీఎస్ నారాయణ, టి.చిన్నంనాయుడు కలిసి సొంత ఖర్చుతో ఆటో ఏర్పాటు చేశారు. పిల్లలను రోజూ తీసుకొచ్చి. . ఇళ్లకు తీసుకెళ్లడానికి నెలకు రూ.7 వేలు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రస్తుతానికి నలుగురు ఉపాధ్యాయులం భరిస్తున్నామని, ప్రభుత్వం రవాణా భత్యం మంజూరు చేస్తే అవి ఆటోకు చెల్లిస్తామన్నారు.

ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి(జేఏసీ) పిలుపు మేరకు విజయనగరం సర్కిల్ పరిధిలోని యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు స్థానిక దాసన్నపేట విద్యుత్తు భవన్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. జేఏసీ ఛైర్మన్ సురగాల లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండు చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులకు పింఛను సదుపాయం కల్పించాలని, గ్రేడ్-2 జూనియర్ లైన్‌మెన్‌లను క్రమబద్ధీకరించాలన్నారు. కన్వీనరు బి.రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దాసన్నపేటలో ఆందోళన చేస్తున్న విద్యుత్తు ఉద్యోగులు

3,254 రకాల వైద్య సేవలు ఉచితం

● కార్డు లేకున్నా ఇబ్బంది లేదు ● ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు సమన్వయకర్త

న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు(ఆరోగ్యశ్రీ) సేవలు రోగులకు అండగా నిలుస్తున్నాయి. అవగాహన లేక కొందరు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. కొన్ని నెట్‌వర్క్ ఆసుపత్రులు నిబంధనల పేరుతో నగదు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు సైతం ఉన్నాయి. ఆ పరిస్థితి ఎదురైతే నేరుగా 104కు కాల్ చేయొచ్చని చెబుతున్నారు ట్రస్టు సమన్వయకర్త డాక్టర్ కె.సాయిరామ్. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు విషయాలను వెల్లడించారు.

37 వైద్యాలయాల్లో..

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 37 నెట్‌వర్క్ ఆసుపత్రులున్నాయి. అన్నిచోట్లా ఆరోగ్యమిత్రల వ్యవస్థ ఏర్పాటు చేశాం. వైద్యం, ఇతర సేవలు, రోగుల సంతృప్తి తదితర విభాగాలకు మార్కులు కేటాయించాం. బాధితులు ఇంటికి వెళ్లాక ఆరా తీస్తాం. ఇబ్బందులుంటే తెలియజేయొచ్చు. ఆసుపత్రుల్లో డబ్బులు తీసుకున్నా చెప్పొచ్చు. 104, 14400 టోల్‌ఫ్రీ నంబర్లు, పీజీఆర్ఎస్, ఆరోగ్య మిత్రలకు తెలియజేయవచ్చు. 92810 68154 నంబరులో సంప్రదించవచ్చు.

సచివాలయాల్లో..

కార్డుల్లో లేనివారు సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలి. సమీపంలోని నెట్‌వర్క్ ఆసుపత్రికి వెళ్లి, అక్కడి ఆరోగ్యమిత్రను కలవాలి. ఆ తరువాత వారే మా కార్యాలయంతో సంప్రదింపులు జరిపి, అర్హత ఆధారంగా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి అధికారికంగా అనుమతులు తీసుకొని వైద్య సేవలు అందేలా చూస్తారు. గతేడాది పథకం కింద 1,726 మంది లబ్ధి పొందారు.

60 వేల మందికి కార్డులు.. కేంద్రం తీసుకొచ్చిన పీఎంజేఏవై(ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన్) కార్డున్న వారు దేశంలో ఎక్కడైనా వైద్యం పొందవచ్చు. ఒప్పందం చేసుకున్న ఆసుపత్రులకు మాత్రమే వెళ్లాలి. ఇప్పటి వరకు జిల్లాలో 60 వేల మందికి కార్డులు ఇచ్చాం. మలేరియా, డెంగీ, టైఫాయిడ్, తలసీమియా, సికిల్‌సెల్ తదితర వ్యాధులను ప్రభుత్వాసుపత్రుల్లో నిర్ధారించాకే నెట్‌వర్క్ వైద్యాలయాలకు వెళ్లాలి.

వీరంతా అర్హులే

ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న కుటుంబానికి రూ.5 లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా అందుతాయి. చెవుడు, మూగ సమస్యతో పుట్టిన వారు రూ.12 లక్షల వరకు ఖర్చు చేయొచ్చు. క్యాన్సర్ రోగులకు అపరిమిత వైద్యం అందించే ఏర్పాట్లు ఉన్నాయి. రూ.1000 దాటితే ఈహెచ్ఎస్‌లో 836, ఆరోగ్యశ్రీలో 3,254 రోగాలకు ఉచిత వైద్యం వర్తిస్తుంది. వార్షిక ఆదాయం రూ.5 లక్షలు, అంతకన్నా తక్కువ ఉండేవారంతా అర్హులే. 12 ఎకరాల లోపు మాగాణి, 35 ఎకరాల లోపు మెట్టు, మాగాణి-మెట్టు కలిపి 35 ఎకరాల లోపు ఉండాలి. శాశ్వత ఉద్యోగి లేదా పింఛనుదారులు మినహాయించి రూ.5 లక్షల వార్షిక ఆదాయం కలిగిన ఇతర ఉద్యోగులంతా ఈ పథకంలో చేరవచ్చు. కుటుంబం అంతటికీ ఒక కారు ఉన్నా ఇబ్బంది లేదు.(ఆటో, ట్యాక్సీ, ట్రాక్టరుకు మినహాయింపు). పురపాలక సంఘ పరిధిలో మూడు వేల చదరపు అడుగులు అంతకన్నా తక్కువ ఆస్తి పన్ను చెల్లించిన వారూ పేర్లు నమోదు చేసుకోవచ్చు.

సార్వత్రిక సమ్మె ప్రశాంతం

విజయనగరంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద మానవహారం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పనిగంటల పెంపు, లేబర్ కోడ్‌లు, రైతు వ్యతిరేక చట్టాలు.. కనీస వేతన అమలు.. తదితర సమస్యలపై కేంద్ర కార్మిక, రైతు సంఘాల నాయకులు నినదించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం విజయనగరంలో సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఇఫ్టూ ఆధ్వర్యంలో కోట కూడలి నుంచి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. మానవహారం నిర్వహించారు. కార్మిక చట్టాలను పక్కాగా అమలు చేయాలన్నారు. ఆశాలు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం తదితర విభాగాల వారికి పింఛనుతో కూడిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలు కల్పించాలని కోరారు. పెట్రో ధరలను తగ్గించాలని, ఒప్పంద, పొరుగు సేవల విధానంలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. వివిధ యూనియన్ల రాష్ట్ర నాయకులు కె.సుబ్బరావమ్మ, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.కౌశిక్, బి.రాంబాబు, రెడ్డి శంకర్రావు, డి.రాము, వెంకటేష్, పి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రయాస

వేలాడుతూ వెళ్లాల్సిందే...

బస్సు ఎక్కేందుకు పోటీ పడుతున్న ప్రయాణికులు

సీటు కోసం ఫీట్లు

సింహాచలం గిరి ప్రదక్షిణకు ఏటా జిల్లా నుంచి పెద్దఎత్తున భక్తులు వెళ్తుంటారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు 60 వరకు సర్వీసులను బుధవారం తిప్పినా సరిపోలేదు. విజయనగరంలోని కాంప్లెక్స్‌కు పెద్దఎత్తున ప్రయాణికులు రావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. కొందరు వేలాడుతూ వెళ్లారు. చాలామంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. అడవివరంలో సాయంత్రం 4 గంటల నుంచి ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో సర్వీసులు నెమ్మదించాయని, అందుకే సకాలంలో బస్సులు తిరగలేదని ఏజీఎం సుమిత్ర తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

(c) eenadu

శాంతమ్మ గృహం.. పచ్చని వనం

ఇంటి గోడలపై ఆహారం తింటున్న చిలుకలు

పిచ్చుకలు, చిలుకలు, పావురాల కోసం ఏర్పాటు చేసిన గూళ్లు

మెట్ల దగ్గర నుంచి మిద్దె వరకు.. గుమ్మం నుంచి గోడల వరకు మొక్కలతో పచ్చని పొదరిల్లుగా కనిపిస్తున్న ఈ ఇల్లు విజయనగరం జిల్లా కేంద్రంలోని దక్షిణవీధికి చెందిన బవిరెడ్డి శాంతి, సతీష్ దంపతులది. శాంతికి మొక్కల పెంపకమంటే మక్కువ. దీంతో ఇంటిని ఇలా అందమైన వనంలా మార్చేశారు. అయిదేళ్ల నుంచి 40 రకాల పూలు, 100 రకాల వరకు కూరగాయలు, పండ్లు, ఆయుర్వేద మొక్కలను పెంచుతున్నట్లు చెప్పారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు, మూడు గంటల పాటు వాటి సంరక్షణపై దృష్టిసారిస్తానని చెప్పారు. పచ్చదనం కారణంగా పిచ్చుకలు, పావురాలు, చిలుకలు వస్తున్నాయని, వాటి కోసం గూళ్లను ఏర్పాటు చేశామన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం



వివిధ రకాల మొక్కలతో నిండిపోయిన ఇల్లు

వేటకెళ్లి గుర్రపుడెక్కలో ఇరుక్కున్న తండ్రీకొడుకులు

సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన మత్స్యకారులు

ఒడ్డుకు చేరిన రాముడు, ఆదినారాయణతో స్థానికులు, పోలీసులు

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలంలోని మగ్గూరుకు చెందిన తండ్రీకొడుకులు దాసరి రాముడు, ఆదినారాయణ బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో మడ్డువలస జలాశయంలో చేపల వేటకు వెళ్లి పిట్టతామరలో ఇరుక్కుపోయారు. వలలు వేసి తిరిగి వస్తున్న సమయంలో సాయంత్రం వీచిన గాలులకు దట్టంగా పేరుకున్న పిట్టతామర(గుర్రపు డెక్క)లో చిక్కుకుపోయారు. పడవ కదల్లేని పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. వారిని కాపాడేందుకు వంగర పోలీసులు, స్థానిక మత్స్యకారులు మూడు పడవలతో వెళ్లారు. బాధితులకు దగ్గరలోనే ఉన్నా.. మాటలు వినిపిస్తున్నా చీకటిలో కనిపించడం లేదని వెళ్లినవారు తెలిపారు. అర్ధరాత్రి 12 గంటల తరువాత ఇద్దరినీ బయటకు తెచ్చారు. గతేడాది కూడా ఇలాగే వేటకు వెళ్లిన ఇదే గ్రామానికి చెందిన అయిదుగురు మత్స్యకారులు చిక్కుకుపోయారు. అధికారులు వెంటనే స్పందించి జలాశయం ప్రధాన గేట్లు తెరిచి పిట్టతామరను తొలగించి కాపాడారు. ప్రస్తుతం జలాశయం కింద నారాయణపురం ఆనకట్ట వద్ద పనులు జరుగుతుండటంతో నీరు విడిచిపెట్టడానికి వీలు లేకపోవడంతో.. మిగిలిన మత్స్యకారులు వెళ్లి, కాపాడారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

మాట్లాడుతున్న ఎస్ఈ లక్ష్మణరావు

జామి, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలు తెలుసుకుని, వారికి మరింత మెరుగైన సేవలందించాలని అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎస్ఈ ఎం.లక్ష్మణరావు అన్నారు. జామిలోని విద్యుత్తు ఉప కేంద్రంలో బుధవారం నిర్వహించిన వినియోగదారుల సమావేశంలో మాట్లాడారు. నిర్వహణ పనుల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎల్సీలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చోట నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈఈ సురేష్‌బాబు, డీఈఈలు వెంకటరావు, ఏఈ జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	95	160	170

బంకుల్లో బొంకులు

★ కొన్నిచోట్ల కల్తీ అమ్మకాలు ★ దాడులు చేస్తున్నా మారని తీరు

– న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

ఉమ్మడి జిల్లాలోని పలు బంకుల్లో యథేచ్ఛగా అక్రమాలు జరుగుతున్నాయి. కల్తీ చేసి అమ్మేస్తున్నారని ఆరోపణలున్నాయి. కొన్నిచోట్ల నమోదవుతున్న కేసుల సంఖ్య ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. గత నాలుగేళ్లలో 123 మంది నిర్వాహకులపై కేసులు పెట్టారు. అయినప్పటికీ దందా ఆగడం లేదు. దీంతో వాహన చోదకులు తీవ్రంగా నష్టపోతున్నారు.

● నగరంలోని ఓ బంకు వద్ద ప్రైవేటు ఉద్యోగి బైక్‌లో పెట్రోల్ వేయించారు. అప్పటి నుంచి తరచూ ఆగిపోతుంది. కొన్ని రోజుల తరువాత సిబ్బందిని వెళ్లి ప్రశ్నించగా.. నచ్చితే రండి లేకపోతే పోండి అని చెప్పారు. చేసేది లేక అతడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

● పూల్‌బాగ్‌లోని బంకులో ఓ మహిళ లీటరు పెట్రోలు కొట్టించి, పయనమయ్యారు. మూడు కిలోమీటర్లు కూడా వెళ్లకుండానే బండి ఆగిపోయింది. మెకానిక్ వద్దకు వెళితే పెట్రోల్ అయిపోయిందని చెప్పారు. వెంటనే ఆమె సదరు నిర్వాహకులను ప్రశ్నించగా కొట్టేంత పనిచేశారు.

సౌకర్యాలేవీ.. రెండు జిల్లాల్లో 180 వరకు బంకులున్నాయి. వీటిల్లో ఇప్పటికే తరచూ దాడులు చేపట్టారు. కొందరు నిర్వాహకులకు జరిమానాలు సైతం విధించారు. విజయనగరంలోని బొబ్బిలి, భోగాపురం, పార్వతీపురం తదితర ప్రాంతాల్లో కొన్ని చోట్ల కల్తీ సాగుతోందని ఫిర్యాదులున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు 45 చోట్ల తనిఖీలు చేయగా.. 10 చోట్ల అక్రమాలను గుర్తించారు. ఈమేరకు రూ.2.33 లక్షల జరిమానా వేశారు.

ప్రత్యేక పర్యవేక్షణ..

వినియోగదారుడ్ని మోసం చేస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవు. ప్రస్తుతం బంకులన్నీ పౌరసరఫరాలు, తూనికలు, కొలతల శాఖ పర్యవేక్షణలో ఉన్నాయి. రెండు శాఖల అధికారులు తరచూ దాడులు చేస్తున్నారు. మా దృష్టికి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి, కేసులు నమోదు చేస్తున్నాం. అన్నిచోట్ల టోల్‌ఫ్రీ నంబర్లు ఉన్నాయి. సద్వినియోగం చేసుకోవాలి.

– రంగారెడ్డి, తూనికలు-కొలతల శాఖ ఉమ్మడి జిల్లా అధికారి

గత మూడేళ్లలో ఇలా..

సంవత్సరం	తనిఖీలు	కేసులు	జరిమానా
2022-23	305	46	రూ.2 లక్షలు
2023-24	232	38	రూ.2.05 లక్షలు
2024-25	214	29	రూ.3.39 లక్షలు

నిబంధనలివీ..

★ జీరో రీడింగ్ తప్పనిసరి ★ వినియోగదారులు అడిగిన వెంటనే తనిఖీ చేసేందుకు ఫిల్టర్ ఇవ్వాలి. దానిపై రెండు చుక్కలు పోశాక.. మరక ఏర్పడితే అది కల్తీదని భావించాలి ★ క్లీన్ ఇండియా మిషన్లో భాగంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి ★ గాలి కొట్టే యంత్రాలను అందుబాటులో ఉంచాలి ★ స్వచ్ఛమైన తాగునీటి వసతి కల్పించాలి ★ ఉచిత ఫోన్ సేవలు ఉండాలి ★ సందేహాలు, సమస్యలను చెప్పుకొనేందుకు ఫిర్యాదుల పెట్టెలను ఉంచాలి ★ సిబ్బంది గౌరవంగా మెలగాలి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: కేంద్రీయ విద్యాలయంలోని విద్యార్థులకు పాఠ్యాంశాలు, క్రీడలతో పాటు భవిష్యత్తు లక్ష్యాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జేసీ సేధు మాధవన్ సూచించారు. బుధవారం విజయనగరంలోని కేవీలో జరిగిన యాజమాన్య కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది జరిగిన పరీక్షల్లో, క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన వారిని ప్రశంసించారు. ప్రతిఒక్కరూ ఆంగ్లం, హిందీ భాషా నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని అధిగమించాలని పిలుపునిచ్చారు. పీఎంశ్రీ పథకంలో భాగంగా విద్యాలయంలో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. ప్రిన్సిపల్ దిలీప్ మోడీ, మెప్మా పీడీ చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ సేధు మాధవన్

ఆన్‌లైన్‌లో అర్హుల జాబితా

వైద్య విభాగం: విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, వైద్య కళాశాలలో 20 కేటగిరీలకు సంబంధించిన 91 పోస్టుల భర్తీకి గతంలో ప్రకటన వెలువడింది. అందులో భాగంగా 12 కేటగిరీల దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత అర్హుల జాబితాను ఆన్‌లైన్‌లో పెట్టామని కళాశాల ప్రధానాచార్యురాలు డా.కె.పద్మలీల తెలిపారు. అభ్యర్థులు https://vizianagaram.ap.gov.in, https://vizianagaram.nic.in, gmcvizianagaram.ap.gov.inను చూడాలన్నారు.

మీరైనా మా గోడు వినండి

పోస్టు కార్డులు చూపుతున్న మహిళలు

ఎస్.కోట: తమ సమస్యలను తెలియజేస్తూ.. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు జిందాల్ నిర్వాసితులు బుధవారం తపాలాశాఖ ద్వారా లేఖలను పంపించారు. 20 రోజులుగా నిరసన తెలుపుతున్నా.. ఎవరూ తమ గోడు వినడం లేదని, మీరైనా స్పందించాలంటూ పోస్టు ద్వారా వినతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్య పరిష్కరించాలంటూ ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా భరోసా లభించలేదన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు

ఉడాకాలనీ: గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జేసీ, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జి సేధు మాధవన్ ఆదేశించారు. బుధవారం నగరంలోని తన ఛాంబరులో సంస్థ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఆన్‌డిమాండు పుస్తకాల కోసం రూ.3 లక్షలు, భవన నిర్మాణానికి రూ.50 లక్షలు, ఇతర వాటి కోసం రూ.లక్ష కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. వయోజన విద్యాశాఖ ఇన్‌ఛార్జి డీడీ ఎస్.సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జి డీపీఆర్వో ఎం.మల్లేశ్వరరావు, సంస్థ కార్యదర్శి బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు గుర్తింపుపై హర్షం

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: గరివిడిలోని పశువైద్య కళాశాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవితను కాపాడేందుకు తన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రానికి లేఖ రాయడం, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేంద్ర పశుసంవర్ధకశాఖ మంత్రి, కార్యదర్శిని అభ్యర్థించడంతో ఈ ఫలితం దక్కిందన్నారు. దీంతో విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు.

SSC CHSL MTS
INTENSIVE BATCH
WITH GRAND TESTS
VIGNANSAGAR
1st Floor, SSS Towers, Srinivasa College rd, Balajinagar, VZM Cell: 9493063993

34వ వర్ధంతి
మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, అందరి మన్ననలు పొందిన మీరు దైవ సన్నిధికి చేరి 34 సం॥లు గడిచినను మీ మధుర స్మృతులు మా మదిలో కదలాడుచున్నవి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ చిటికెల రాధాకృష్ణమూర్తిగారు
వ్యవసాయ అధికారి, సాలూరు.
జననం: 10-08-1947 మరణం: 10-07-1991
చిటికెల పద్మావతి
మరియు కుటుంబ సభ్యులు - సాలూరు

మొక్కు చెల్లింపునకు గిరి ప్రదక్షిణ

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి పాలన విజయవంతంగా సాగాలని విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త మోహన్‌రావు సైకిల్ యాత్ర చేపట్టారు. బుధవారం ఉదయం వైఎస్ఆర్ నగర్‌లోని స్వగృహం నుంచి విశాఖలోని సింహాచలంలో జరుగుతున్న గిరి ప్రదక్షిణకు బయలుదేరారు. గతేడాది జులైలో తిరుపతికి చేపట్టిన సైకిల్ యాత్ర విజయవంతం కావడంతో మొక్కు చెల్లింపులో భాగంగా సింహాచలం వెళ్తున్నట్లు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

– న్యూస్‌టుడే, రింగురోడ్డు

స్నేహమే శాపమై..

అప్పుల బాధతో వ్యాపారి ఆత్మహత్య

'కృష్ణా స్నేహం పేరిట మోసం చేశావ్. నమ్మక ద్రోహం భరించలేకున్నా. నా డబ్బులన్నీ నీ దగ్గర ఉంచుకుని రూ.లక్షల్లో వడ్డీ వసూలు చేశావు. అప్పుల పాలై నాలుగేళ్లుగా నరకం అనుభవించా. నా భార్య, పిల్లలు అనాథలు కాకుండా, డబ్బులు ఇచ్చేస్తావనుకున్నా. అన్యాయాన్ని మంత్రికి చెప్పాలనుకున్నా. నీ గురించి ఆలోచించి ఆగిపోయానురా. నీ ధనదాహానికి నా ప్రాణం తీసుకోవాల్సి వచ్చింది.'

.. ఇదీ ఆత్మహత్యకు పాల్పడిన ఓ వ్యాపారి ఆవేదన..

సాలూరు, న్యూస్‌టుడే: మిత్రుడిని నమ్మి మోసపోయిన ఓ వ్యాపారి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన సాలూరు పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. స్థానిక తహసీల్దారు కూడలిలో ఐ.నాగభూషణరావు(63) విద్యుత్తు సామగ్రి దుకాణం నడిపేవారు. కుటుంబ అవసరాల నిమిత్తం మిత్రుడు కృష్ణారావు వద్ద రూ.40 లక్షలు అప్పు చేశారు. తనఖా కింద దుకాణాన్ని రూ.75 లక్షలకు రాయించుకున్నారు. అప్పుపోనూ మిగిలిన సొమ్ము ఇవ్వలేదు. అది చెల్లించేవరకు దుకాణం నడుపుకోవాలని, గుడ్‌విల్ కింది నెలకు రూ.20 వేలు ఇవ్వమని కృష్ణారావు ఆయన్ను కోరాడు. కొన్నాళ్ల తర్వాత నాగభూషణరావు ఆయన వద్ద మరో రూ.10 లక్షలు అప్పు చేశారు. దీనికి వడ్డీ కట్టాల్సి వచ్చింది. అసలు మొత్తం రాకపోవడం, నెలనెలా చెల్లింపులు, వడ్డీలు కట్టలేక బుధవారం వేకువ జామున దుకాణంలోనే ఉరేసుకుని ప్రాణాలు తీసుకున్నారు. చనిపోయే ముందు చరవాణిలో వాయిస్ రికార్డు చేసి, పలువురికి పంపించారు. మరణ వాంగ్మూలం కూడా రాసి జేబులో పెట్టుకున్నారు. 'స్నేహితుడి నుంచి నగదు నా కుటుంబానికి అప్పజెప్పిన తరువాతే మృతదేహానికి అంత్యక్రియలు చేయండి' అంటూ అందులో పేర్కొన్నారు. 'కృష్ణ దగ్గర నుంచి నాకు న్యాయంగా రావాల్సిన రూ.27 లక్షలు ఇప్పించడమ్మా.. నా కుమార్తె చదువు ఆగకూడదు. భార్యాపిల్లలకు న్యాయం చేయండమ్మా..' అంటూ మంత్రి సంధ్యారాణికి ఓ రికార్డు పంపించారు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

నాగభూషణరావు (పాతచిత్రం)

నాన్నమ్మను వెతుక్కుంటూ వెళ్లి మృత్యుఒడికి

వేగావతి నదిలో విగతజీవిగా బాలుడు

బాడంగి, న్యూస్‌టుడే: ఇంటికి సమీపంలోని వేగావతి నది వద్ద ఉన్న నాన్నమ్మను వెతుక్కుంటూ వెళ్లిన బాలుడు మృత్యుఒడికి చేరాడు. మార్గమధ్యలో ఏం జరిగిందో ఏమో కానీ సుమారు 800 మీటర్ల దూరంలో విగతజీవిగా తేలాడు. అటుగా ఉన్న కొందరు గుర్తించి సమాచారం అందించడంతో కుటుంబీకులు బిడ్డను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాదకర ఘటన బాడంగి మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గొల్లాది గ్రామానికి చెందిన డి.గణపతి, గౌరి దంపతులకు ఇద్దరు సంతానం. రెండో కుమారుడు అశ్విన్(4)ను బుధవారం ఉదయం అంగన్‌వాడీకి పంపించారు. పెద్ద కుమారుడికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇంట్లో ఉన్న గణపతి తల్లి సమీపంలోని వేగావతి నదిలో దుస్తులు ఉతికేందుకు వెళ్లారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ మూసి ఉండటంతో యశ్వంత్ ఇంటికి చేరుకున్నాడు. అనంతరం నాన్నమ్మ దగ్గరికి వెళ్లాలని బయలుదేరాడు. ఆ తర్వాత ఏమైందో కానీ సమీపంలో చేపలు పడుతున్న కొందరికి నీటిలో తేలియాడుతూ కనిపించాడు. ఈ ఘటనలో బాధితులు బోరుమన్నారు. దీనిపై బాడంగి ఎస్సై తారకేశ్వరరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఇంటిపెద్ద మృతి

నగేష్ (పాతచిత్రం)

భామిని, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదం ఓ ఇంటిపెద్ద దిక్కును పిల్లలకు దూరం చేసింది. ఈ ఘటన భామిని మండలంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నల్లరాయిగూడ పంచాయతీ డోకులగూడ వాసి కె.నగేష్(42), ఇసుకగూడకు చెందిన తన స్నేహితుడు బి.సంజీవ్‌తో కలిసి బుధవారం ద్విచక్రవాహనంపై గుమ్మలక్ష్మీపురం మండలం నెలమానుగూడకు వెళ్లారు. తిరిగొస్తుండగా భామినిలోని గ్యాస్ గోదాం సమీప మలుపు వద్ద వాహనం అదుపుతప్పి మర్రి దుంగలను ఢీకొన్నారు. తలకు బలమైన గాయమై ఘటనా స్థలంలోనే నగేష్ మృతి చెందారు. ఈయన మొదటి భార్య కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. రెండో భార్య లలిత దివ్యాంగురాలు. వీరికి ఆరుగురు సంతానం. ఇంటి పెద్దను కోల్పోయిన ఆ కుటుంబం గుండెలవిసేలా రోదిస్తోంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన సంజీవ్ పాలకొండ ప్రాంతీయాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ఆటో బోల్తా.. యువతి దుర్మరణం

సబ్బవరం, న్యూస్‌టుడే: పినగాడి-కె.కోటపాడు మార్గంలో ఆటో బోల్తా పడి ఓ యువతి మృతి చెందినట్లు సీఐ రామచంద్రరావు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరంలోని ఓ నైపుణ్యాభివృద్ధి కేంద్రం నుంచి బుధవారం సింహాచలంలో జరిగిన గిరి ప్రదక్షిణకు ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు ఆటోలో బయలుదేరారు. తొలుత సబ్బవరం మండలం అయ్యన్నపాలెం సమీపంలోని రైవాడ కాలువ వద్దకు వచ్చారు. అక్కడ స్నానం చేశాక తిరుగుముఖం పట్టారు. ఈక్రమంలో అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీ వద్ద అడ్డొచ్చిన పామును తప్పించబోయి వీరు ప్రయాణిస్తున్న ఆటో ఓ చెట్టును బలంగా ఢీకొంది. ఈ ఘటనలో అనంతగిరి మండలం తట్టవలస గ్రామానికి చెందిన సారా శాంతి(22) కింద పడడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పరవాడ మండలం దలైపాలేనికి చెందిన సీహెచ్.నరేంద్ర(26), విజయనగరానికి చెందిన కె.రాజ్యలక్ష్మి(22), కె.ధనలక్ష్మి(22), అనంతకుమార్(26) గాయపడ్డారు. వీరంతా మూగ, చెముడు గల దివ్యాంగులు. 108లో కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

వేధింపుల కేసులో ముగ్గురికి జైలు

న్యాయవార్తావిభాగం: వరకట్నం కావాలని వివాహితను వేధించిన కేసులో భర్త, అత్తమామలకు ఏడాది చొప్పున జైలు శిక్ష విధిస్తూ విజయనగరంలోని మొబైల్ న్యాయస్థానం బుధవారం తీర్పునిచ్చింది. ఎస్పీ వకుల్ జిందాల్ వివరాల ప్రకారం.. నెల్లిమర్ల మండలం చినబూరాడపేట గ్రామానికి చెందిన వై.మహాలక్ష్మికి 2019లో గజపతినగరం వాసి వై.రామకృష్ణతో వివాహమైంది. ఈ క్రమంలో మహిళ కుటుంబ సభ్యులు అతడికి కట్న, కానుకలు ఇచ్చారు. అదనంగా కావాలని భర్తతో పాటు అత్తమామలు వేధిస్తున్నారని బాధితురాలు 2021లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయస్థానంలో అభియోగపత్రాలను దాఖలు చేయగా.. నేరారోపణలు రుజువు కావడంతో జైలు శిక్షతో పాటు, రూ.51 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు.

రూ.3 లక్షల వెండి ఆభరణాల స్వాధీనం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఎటువంటి బిల్లులు లేకుండా రూ.3 లక్షల విలువైన సుమారు 10 కిలోల వెండి ఆభరణాలను తరలిస్తున్న వ్యక్తిని బుధవారం విజయనగరం రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన ప్రవీణ్ సింగ్ విశాఖపట్నం తరలిస్తుండగా గుర్తించి, స్వాధీనం చేసుకున్నామని ఎస్సై బాలాజీరావు తెలిపారు.

వెండి వస్తువులను చూపుతున్న రైల్వే ఎస్సై బాలాజీరావు

యువకుడిపై పోక్సో కేసు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిని నమ్మించి మోసగించిన యువకుడిపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు యువకుడు.. కొన్నాళ్లుగా ప్రేమ పేరిట యువతి వెంటపడి, మోసం చేశాడు. అనంతరం పెళ్లి మాట ఎత్తితే నిరాకరించాడు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BATH CLEANING

శ్రీ కనకదుర్గ హౌస్‌కీపింగ్ సర్వీస్ మీ ఇంటి వద్దకు వచ్చి పరిశుభ్రంగా సకాలంలో చేయబడును. (టాయిలెట్, హౌస్, సోఫాసెట్, డస్ట్, గ్లాస్, వాటర్ ట్యాంక్ etc.,) Cell: 8520804641, 9959138591.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లమో కోర్సులు నేర్పించబడును. అడ్మిషన్లు ప్రారంభం. Ct: సెంట్రల్ స్కూల్, బాలాజీనగర్ VZM. Ct: 9966666659, 9394789246.

JOBS

విజయనగరం జిల్లా పరిధిలో గల శ్రీరామ్ చిట్స్ & శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లకు సంబంధించిన రాజాం, పాలకొండ రూరల్ & అర్బన్ ప్రాంతాలలో పనిచేయుటకు వెంటనే 30 మంది BDES, ఏదైనా డిగ్రీ కలిగి వ.43 సం॥లు లోపు వారు ఇంఛార్జెస్‌గా కావలెను. రెన్యువల్ కలెక్షన్ టీమ్, ఎగ్జిక్యూటివ్స్ ట్రైనీస్ (MBA or PG), శాలరీ:18,000/- + ఇన్సెంటివ్స్, PF, ESI, GR INS, సం.కు బోనస్ 28,000/- కలదు. LIC ఏజెంట్సుగా గాని ఇతర లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్, Bank Loan's చేసే DAC ఎగ్జిక్యూటివ్స్, ఇతర చిట్ ఫండ్ ఏజెంట్స్, సంప్ర: 9849824071.

FACULTY/ TEACHERS

KNBR Upper Primary School, కొత్త అగ్రహారం 1వ వీధి, విజయనగరం నందు వర్కు చేయుటకు అనుభవంగల క్వాలిఫైడ్ టీచర్స్ కావలెను. జీతం అనుభవం ఆధారంగా ఇవ్వబడును. సెల్: 9391446385.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

మల్లమ్మసెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ -సాతులూరు మధ్య బుధవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మృతుడు నీలం, నలుపు అర చేతుల చొక్కా, నలుపు రంగు ఫ్యాంటు ధరించి ఉన్నాడని, అతని జేబులో మద్దిల రామకృష్ణ, తండ్రి లక్ష్మయ్య గోదికొమ్ము, సింగవరం, విజయనగరం అనే చిరునామాతో ఆధార్ కార్డు ఉందన్నారు. మృతుడి వయసు 25 నుంచి 30 ఏళ్ల లోపు ఉండవచ్చన్నారు. వివరాలు తెలిసిన వారు నరసరావుపేటలోని రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రాంతీయాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

త్వరితగతిన పనులు

అయ్యన్నపేట: పోలవరం నిర్వాసితుల పునరావాసానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శంకర్రావు సూచించారు. బుధవారం అమరావతిలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.

కొత్తవలస కేజీబీవీలో ఏం జరుగుతోంది?

న్యూస్‌టుడే, కొత్తవలస: కొత్తవలస కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో రెండుసార్లు అగ్ని ప్రమాదంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతనెల 24వ తేదీ అర్ధరాత్రి దాటాక మొదటి అంతస్తులోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుని 280 కొత్త పరుపులు, 71 మంది ఇంటర్మీడియట్ విద్యార్థుల పెట్టెలు, పుస్తకాలు, దుస్తులు కాలిపోయిన విషయం తెలిసిందే. ఇది మరవకముందే సరిగ్గా 15 రోజులకు మళ్లీ మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో దిగువనున్న ఇంటర్ విద్యార్థుల తరగతి, డార్మిటరీ గదిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రెండు ప్రమాదాలూ షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నా.. దీన్ని ఈపీడీసీఎల్ అధికారులు తోసిపుచ్చుతుండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

రెండుసార్లు అగ్ని ప్రమాదాలతో ఆందోళన

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం

వారి గదుల్లోనే ఎందుకు...

ఈ విద్యాలయంలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 280 మంది విద్యార్థులుంటున్నారు. వీరిలో ఇంటర్ విద్యార్థుల కోసం కేటాయించిన గదుల్లోనే అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. గతనెలలో జరిగిన ప్రమాదం.. మరుగుదొడ్డికి వెళ్లడానికి నిద్రలేచిన విద్యార్థిని చూసి చెప్పడంతో తెలిసింది. మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదం విద్యార్థులంతా మెలకువగా ఉన్నప్పుడే చోటుచేసుకుంది. స్టడీ అవర్ కావడం వల్ల అంతా బయట ఉండడంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. విద్యార్థులు మాత్రం తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విశాఖ-అరకు జాతీయ రహదారికి ఆనుకుని తుమ్మికాపల్లిగేటు, అడ్డూరువానిపాలేనికి మధ్యలో ఈ విద్యాలయం ఉంది. రెండుసార్లు అగ్నిప్రమాదాలు చోటుచేసుకోవడంతో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

(c) eenadu

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

చిగుర్లు తుంచి నాట్లు వేయండి

వరినారు తీయడంపై అవగాహన కల్పిస్తున్న శ్యామ్‌సుందర్

బొబ్బిలి గ్రామీణం: వరి నాట్లు వేసే ముందు నారు చిగుళ్లు తుంచాలని, ఇలా చేస్తే తెగుళ్లు వ్యాప్తి చెందకుండా నివారించొచ్చని ఏడీఏ మజ్జి శ్యామ్‌సుందర్ అన్నారు. పారాదిలో బుధవారం 'పొలంబడి' కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో నారు తీస్తున్న రైతుల వద్దకు వెళ్లి సూచనలు చేశారు. పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు. పంటల సాగు, సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. మొక్కజొన్న, పత్తి పంటను పరిశీలించారు. యూరియా, నానో డీఏపీ ఎకరానికి అర లీటరు పిచికారీ చేయాలన్నారు.

ఉచిత వైద్యశిబిరం

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి పట్టణంలోని రామేశ్వర కాలని సాయి మందిర్ వద్ద గురుపౌర్ణమి సందర్భంగా మందిరం కన్వీనరు రాము మాస్టార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్నారై ఆసుపత్రి సౌజన్యంతో 15 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, ఎంఈవో రామారావు, తెదేపా నేతలు పాల్గొన్నారు.

పక్కాగా ఉపాధి హామీ పనులు

బాడంగి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో చేపట్టిన నీటి, పంట కుంటల తవ్వకం తదితర పనులు పక్కాగా చేపట్టాలని పీడీ శారదాదేవి సూచించారు. బాడంగిలో ఉద్యోగులతో సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీలకు వంద రోజులు పని కల్పించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఏపీవోలు సాయిరాం, సుశీల, ఈసీ హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గదిలో భయం.. వరండాలో పఠనం

శిథిలావస్థకు చేరిన పైకప్పు

బొబ్బిలి మండలం బోజరాజపురం ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. ఒకటి నుంచి అయిదు తరగతుల వరకు 9 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏళ్ల కిందట నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు పెచ్చులూడిపోవడంతో వర్షాలకు కారిపోతోంది. ఎప్పుడు కూలిపోతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఉపాధ్యాయుడు వరండాలో బోధిస్తున్నారు. పలుమార్లు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా కొత్త భవనం మంజూరు చేయలేదని స్థానికులు అంటున్నారు.

సుమారు పదేళ్ల కిందట అదనపు భవనం నిర్మించారు. అయితే అది ప్రారంభించక ముందే గచ్చులు కుంగిపోవడం, కిటికీలు పాడైపోవడం, కారిపోవడంతో అందులోకి పాఠశాలను మార్చడానికి తల్లిదండ్రులు అంగీకరించలేదు. అది ఇప్పటికీ ఖాళీగానే ఉండిపోయింది. అదనపు భవనం నిర్మించడానికి నిధులు కోరుతూ ప్రతిపాదనలు పంపించామని ఎంఈవో చల్లా లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

సాగునీటి ప్రాజెక్టులకు జీవం

నిధులు రావడంతో పనులు ప్రారంభం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గత అయిదేళ్ల పాలనలో సాగునీటి కాలువలను పూర్తిగా పట్టించుకోలేదు. కనీసం పూడిక తీయడానికి కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదు. కాలువలు ఆకారం కోల్పోయి, గట్లు బలహీనమై గండ్లు పడటంతో ఏటా రైతులు శ్రమదానంతో ఇసుక బస్తాలు వేసి, పూడ్చుకున్న పరిస్థితులు ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే బేబీనాయన వెంగళరాయసాగర్, పారాది ప్రాజెక్టుల గురించి సంబంధిత మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు నిధులు మంజూరు కాగా వారం రోజులుగా పనులు చేస్తున్నట్లు ఏఈ సుధీర్ తెలిపారు.

తొలగుతున్న అడ్డంకులు

బొబ్బిలి, సీతానగరం మండలాల పరిధిలోని 10 వేల ఎకరాలకు సాగునీరు అందించే వెంగళరాయసాగర్ ప్రధాన కాలువ పనులను రూ.12 లక్షలతో చేస్తున్నారు. సుమారు 9 కిలోమీటర్ల మేర బాగు చేయబోతున్నారు. ఇప్పటికే రూ.50 లక్షలు మంజూరు కావడంతో రెండు చోట్ల కాలువలకు సిమెంటు గోడలు నిర్మించారు. నీరు విడుదల చేసేలోగా వెంగళరాయసాగర్ కాలువల పనులు పూర్తిచేసి చివరి గ్రామంలోని ఆయకట్టు వరకు నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని ఏఈ చెప్పారు.

కాలువలో పూడిక తొలగింపు

రూ.18 లక్షలతో ఛానల్ బాగు

బొబ్బిలి నియోజకవర్గంలోని రామభద్రపురం, బొబ్బిలి, బాడంగి మండలాలకు సాగునీరు అందించే పారాది-పెంట ఛానల్ ప్రధాన కాలువల పనులు జరుగుతున్నాయి. అడ్డుగా ఉన్న తుప్పలు, పూడిక తొలగిస్తున్నారు. గత కొన్నేళ్లు ఛానల్ పరిధిలోని అన్నదాతలు నీరు అందక పంట చివరి దశలో నష్టం చవిచూస్తున్నారు. శివారు భూముల వారు శ్రమదానంతో పూడిక తీసి, మళ్లించుకున్నారు. ఇప్పుడు సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఛానల్ ఎడమ కాలువ పరిధిలో 4,200 ఎకరాలు, కుడి కాలువ పరిధిలో 2,800 ఎకరాల ఆయకట్టు ఉంది. ఆరంభంలో ఉన్న బొబ్బిలి మండలానికే గతంలో నీరు సక్రమంగా అందేది కాదు. ఎడమ కాలువలో పూడికలు తొలగించడానికి రూ.15 లక్షలు, కుడి కాలువకు రూ.3 లక్షలు చొప్పున మంజూరు చేశారని, పనులు చేయిస్తున్నామని ఏఈ తెలిపారు. సాగునీటి పారుదలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శాకంబరీ దేవిగా నవదుర్గ

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం శుక్లపక్ష చతుర్దశి సందర్భంగా రాజాం పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంగణంలో ఉన్న నవదుర్గ అమ్మవారు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని 300 కిలోల కూరగాయలు, పండ్లతో పురోహితులు శ్రీనివాసశర్మ ప్రత్యేకంగా అలంకరించారు.

నిరసన గళం.. రోడ్డెక్కిన కార్మిక సంఘాలు

బొబ్బిలి: వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా

గజపతినగరంలో కార్మికుల ర్యాలీ

బొబ్బిలి, రాజాం, చీపురుపల్లి, గజపతినగరం, బాడంగి, గంట్యాడ, తెర్లాం, రామభద్రపురం, గంట్యాడ, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం కళాసీ, రైతు కూలీ, వామపక్ష పార్టీల నేతలు, అంగన్‌వాడీలు, అసంఘటిత రంగ కార్మికులు రోడ్డెక్కారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన గళం వినిపించారు. వందేళ్ల చరిత్ర కలిగిన కార్మిక చట్టాల స్థానంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండు చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. బొబ్బిలి పట్టణంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వర్మ, యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు విజయగౌరి, సిటు జిల్లా అధ్యక్షుడు శంకరరావు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజాం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు రామ్మూర్తినాయుడు, ఉమాకుమారి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు. చీపురుపల్లిలో సిటు రాష్ట్ర, జిల్లా నాయకులు టీవీ రమణ, ఎ.గౌరినాయుడు ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. రామభద్రపురంలో సీఐటీయూ జిల్లా నాయకుడు శ్రీను, గంట్యాడలో కె.రవికుమార్, బాడంగిలో సురేష్, తెర్లాంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి ఆధ్వర్యంలో గజపతినగరం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు.

రాజాం పట్టణంలో ఆందోళన

చీపురుపల్లిలో సిటు నాయకులు, కార్మికుల నిరసన

డిప్యూటీ ఎంపీడీవోగా శ్రావణ్‌కుమార్

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండల పరిషత్తు డిప్యూటీ ఎంపీడీవోగా ఎన్.శ్రావణ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం డీఎల్‌పీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేసి.. ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చినట్లు ఎంపీడీవో కె.సురేష్‌కుమార్ తెలిపారు.

జీతాలు చెల్లించాలని వినతి

రాజాం, న్యూస్‌టుడే: పాత జిల్లాల ప్రాతిపదికన గత నెలలో బదిలీలు చేసినా, క్యాడర్ స్ట్రెంత్ అప్‌డేట్ చేయడంలో సాంకేతిక సమస్యను ఖజానా అధికారులు పరిష్కరించకపోవడంతో గత నెల జీతాలు నిలిచిపోయాయని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేకేటి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని బుధవారం రాజాంలో విడుదల చేసిన ప్రకటనలో డిమాండు చేశారు.

ధ్రువపత్రాల అందజేత

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం పీఏసీఎస్ అధ్యక్షురాలిగా చొక్కాపు విజయలక్ష్మి, సభ్యులుగా మహంతి ధనుంజయ, సువ్వాడ బలరామ్‌ను నియమించారు. ఈ మేరకు బుధవారం స్థానిక పీఏసీఎస్ సీఈవో చింతల వాసు చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందుకున్నారు. ఎంపీటీసీ సభ్యులు వి.తిరుపతిరావు, బి.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం పండగలా జరగాలి

గంట్యాడ, గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాన్ని పండగలా నిర్వహించాలని ప్రత్యేకాధికారి దినకర్ అన్నారు. బుధవారం ఎంపీడీవో సమావేశ భవనంలో మండలస్థాయి అధికారులతో సమావేశమై, మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, ఫలితాల సాధనపై చర్చించాలని చెప్పారు. ఎంపీడీవో రమణమూర్తి, ఎంఈవో విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

బీఎల్వోలకు ప్రత్యేక శిక్షణ

గజపతినగరం, న్యూస్‌టుడే: పక్కా ఓటర్ల జాబితాల తయారీపై బుధవారం నియోజకవర్గ ఎన్నికల అధికారిణి, ఉప కలెక్టరు ప్రమీలా గాంధీ బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మరుపల్లికి చెందిన ఒక ప్రైవేటు కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆరు రోజులపాటు శిక్షణ ఉంటుందని చెప్పారు. తహసీల్దారు రత్నకుమార్, ఎన్నికల ఉపతహసీల్దారు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏడాది జైలు శిక్ష

గజపతినగరం, న్యూస్‌టుడే: చెక్కుబౌన్సు కేసులో మెంటాడ మండలంలోని బడేవలస గ్రామానికి చెందిన ఎం.బంగారునాయుడుకు ఏడాది జైలు శిక్ష, రూ.6.70 లక్షల జరిమానా విధిస్తూ గజపతినగరం న్యాయమూర్తి విజయ్‌రాజ్ కుమార్ బుధవారం తీర్పు ఇచ్చారు.

అభివృద్ధే కూటమి అజెండా

వెదుళ్లవలసలో కరపత్రులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కళావెంకటరావు

గరివిడి, న్యూస్‌టుడే: అభివృద్ధే కూటమి ప్రభుత్వ అజెండా అని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. బుధవారం సాయంత్రం వెదుళ్లవలసలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరప్రతులు పంపిణీ చేశారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. నాయకులు కేటీఆర్, పైల బలరాం, ఆరేపాక సురేష్‌కుమార్, మన్యపురి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చుతున్నాం

మహిళకు కరపత్రం అందిస్తున్న బేబినాయన

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నామని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గొర్లెసీతారాంపురంలో బుధవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధికి సంబంధించిన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భాస్కరరావు, సర్పంచి ఈశ్వరప్రసాద్, వి.సత్యనారాయణ, ఈశ్వరరావు, మాధవరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ దారిలో నడిచేదెలా..?

వంగర పంచాయతీ పరిధి ముద్దానపేటకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. మూడు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ మార్గం పూర్తిగా బురదమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వంగర మీదుగా వెళ్లాలంటే పోతలగెడ్డ అడ్డు వస్తోంది. దీన్ని తారు రహదారిగా మార్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాకాలం పూర్తికాగానే తారు రోడ్డు నిర్మిస్తామని పంచాయతీరాజ్ జేఈ రమా అన్నారు. – న్యూస్‌టుడే, దత్తిరాజేరు

పి-4 విధానంపై సమీక్ష

బొబ్బిలి, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన పి-4 విధానంపై పుర అధ్యక్షుడు శరత్‌బాబు ఉద్యోగులతో బుధవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. పట్టణంలో ఉన్న పేదలందర్నీ పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నారు. సర్వేలో నమోదు కాకపోతే మళ్లీ నమోదు చేయాలన్నారు. బొబ్బిలిలో పెద్దలు, ఎన్‌జీవోలు, ఎన్‌ఆర్‌ఐలు, పరిశ్రమల యజమానుల సహకారంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. కమిషనర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ రహదారుల మరమ్మతులు ప్రారంభం

పనులను పర్యవేక్షిస్తున్న పుర అధ్యక్షుడు శరత్‌బాబు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి దాడితల్లి ఆలయం వరకు, రాజా కళాశాల రహదారి అధ్వానంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన వరుస కథనాలకు ఎమ్మెల్యే బేబినాయన స్పందించారు. ఈ పనులకు బుడా నిధులు రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అవి వచ్చేసరికీ ఆలస్యం అయ్యే పరిస్థితులు ఉన్నాయి. అప్పటివరకు వర్షాకాలంలో పట్టణ వాసులకు ఇబ్బంది లేకుండా బేబినాయన తన సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఆ మేరకు బుధవారం నుంచి పనులు ప్రారంభమయ్యాయి. గోతుల పూడ్చివేతను పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, డీఈ కిరణ్ కుమార్, ఏఈలు ఈశ్వరగుప్తా, కోటేశ్వరరావు పర్యవేక్షించారు.

సొంత నిధులతో రోడ్డు బాగు

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం రామమందిరం మలుపు దగ్గర గుంతలతో ప్రయాణికుల ఇబ్బందులపై ఈనెల 3న 'చినుకు పలకరింపు.. ప్రమాదం వెక్కిరింపు' శీర్షికతో వచ్చిన కథనానికి తెదేపా నాయకుడు నర్సుపల్లి వెంకటేశ్వరరావు స్పందించారు. బుధవారం సుమారు 20 ట్రాక్టర్ల రాయి, ఇసుక తెప్పించి కూలీలతో గుంతలు పూడ్పించారు. ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు.

స్పందనకు వందనం

వాల్వ్ వద్ద పరిశుభ్రత పనులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణ చేపల మార్కెట్‌లో ప్రధాన పైప్‌లైన్ వాల్వ్ నుంచి తాగునీరు లీకవుతోందని ఈనెల 8న 'ఇలాగైతే వ్యాధులు రావా'.. శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి, పరిసరాలను శుభ్రపరిచారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

చీపురుపల్లి గ్రామీణం: అలజంగిలో ప్రారంభానికి ఎదురుచూస్తున్న గ్రామ సచివాలయ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ప్రారంభించనున్నారు. గత నెలలో 'ప్రారంభించేది ఎన్నటికో' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు చర్యలు తీసుకున్నారు.

సేవలు వినియోగించుకోవాలి: ఆర్డీవో

చీపురుపల్లి, న్యూస్‌టుడే: వృద్ధులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని చీపురుపల్లి ఆర్డీవో బి.ఆశయ్య సూచించారు. చీపురుపల్లిలో ప్రభుత్వ పింఛనర్ల సంఘ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీనియర్ సిటిజన్ కార్డులు అంతర్జాలం నుంచి దిగుమతి చేసుకోవాలని తెలిపారు. వృద్ధులు, హిజ్రాలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ముద్రించిన కరప్రతులను ఆవిష్కరించారు. పింఛనర్ల సంఘం అధ్యక్షుడు పి.సత్యం, కార్యదర్శి ఎ.సత్యనారాయణ, కోశాధికారి కె.జగన్నాథం, సభ్యులు పాల్గొన్నారు.

కరప్రతులు ఆవిష్కరిస్తున్న ఆర్డీవో బి.ఆశయ్య, విశ్రాంత ఉద్యోగులు

'ఆ కౌన్సిలర్లను పార్టీ నుంచి బహిష్కరిస్తాం'

మాట్లాడుతున్న మజ్జి శ్రీనివాసరావు

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన పురపాలక అధ్యక్షుడి ఎన్నికల్లో తెదేపాకు సహకరించిన వైకాపా కౌన్సిలర్లను పార్టీ నుంచి బహిష్కరించనున్నట్లు వైకాపా జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం స్థానిక సూర్య రెసిడెన్సీలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, పుర మాజీ అధ్యక్షుడు సావు మురళీకృష్ణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ★ రాజాం: మోసపూరిత హామీలతోనే 'కూటమి' అధికారంలోకి వచ్చిందని మజ్జి శ్రీనివాసరావు ఆరోపించారు. పట్టణంలో జరిగిన నియోజకవర్గ వైకాపా విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ సూపర్-6 అమలు చేయకుండానే.. చేసినట్లు చంద్రబాబు ప్రకటించారన్నారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బొత్స జన్మదిన వేడుకలు

చీపురుపల్లి, గరివిడి, గుర్ల, న్యూస్‌టుడే: శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలను చీపురుపల్లిలో బుధవారం తితిదే కల్యాణ మండపంలో నిర్వహించారు. జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైకాపా నాయకులు పాల్గొని కేకు కోశారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గుర్ల, గరివిడి మండలాల్లోనూ వైకాపా నేతలు కేకు కత్తిరించి కార్యకర్తలకు పంచిపెట్టారు.

సూర్యఘర్‌పై అవగాహన

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి విద్యుత్తు ఉపకేంద్రం వద్ద సూర్యఘర్ పథకంపై ప్రజలకు బుధవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ట్రాన్స్‌కో ఎస్‌ఈ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇంటి పైకప్పుపై సోలార్ అమర్చుకోవడం ద్వారా విద్యుత్తు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో ఈఈ త్రినాథరావు, డీఈ బీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

మేజరు పంచాయతీలో సమస్యలుంటే చెప్పండి

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిల్లాలో అతిపెద్ద మేజరు పంచాయతీ శృంగవరపుకోట పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్డు, కాలువలు, కల్వర్టు, వీధి దీపాలు వెలగకపోవడం వంటి సమస్యలున్నాయా? అయితే వాటి పరిష్కారానికి మీ సమస్యలను పంచాయతీ ఈవో అనురాధ దృష్టికి తీసుకువెళ్లండి. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఫోన్‌ఇన్'కు కాల్ చేసి చెప్పడమే.

సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: 99518 71501 ● తేదీ: 11.07.25 (శుక్రవారం) ● సమయం: ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నెల్లిమర్ల ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తమను క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు డిమాండు చేశారు. బుధవారం నెల్లిమర్ల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన తెలిపి మాట్లాడారు. విద్యాశాఖలో కీలకంగా ఉన్న తమకు కొన్నేళ్లుగా వేతనాలు పెంచలేదన్నారు. పనికి తగిన జీతం చెల్లించాలన్నారు. ఎంఆర్‌సీ, సీఆర్‌ఎంటీలు, పార్ట్ టైం సిబ్బంది పాల్గొన్నారు.

వినూత్నంగా.. గుర్తుండిపోయేలా..

కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా టీచర్స్, పేరెంట్స్ సమావేశం కార్యక్రమానికి పాఠశాలల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎస్.కోట మండలంలోని తిమిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఆహ్వాన ప్రతులు ఆకర్షణీయంగా తయారు చేశారు. బొడ్డవర యూపీ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు సెల్ఫీ తీసుకునేందుకు వీలుగా ప్రిన్సిపల్ అశోక్‌రాజు సెల్ఫీస్టాండు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఇచ్చేందుకు మొక్కలు సిద్ధం చేశారు. విజయనగరం మండలంలోని జిల్లా, మండలపరిషత్తు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఆహ్వాన ప్రతులు ప్రదర్శిస్తున్న తిమిడి విద్యార్థులు

– న్యూస్‌టుడే, ఎస్.కోట, విజయనగరం గ్రామీణం

పురుగు మందుల దుకాణంలో తనిఖీలు

వ్యవసాయవిభాగం: విజయనగరం పట్టణంలోని ఓ ఆగ్రో కెమికల్స్ దుకాణంలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంటు ప్రాంతీయ అధికారులు బుధవారం దాడులు చేశారు. సుమారు రూ.7.02 లక్షల విలువైన పురుగు మందులు, ఎరువుల నిల్వల్లో తేడాలు గుర్తించారు. అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశించినట్లు విజిలెన్స్ ఎస్సై సింహాచలం, వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విజయనగరం పట్టణం: పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని కమిషనరు నల్లనయ్య అన్నారు. ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి సాంబమూర్తి రాత్రిపూట పారిశుద్ధ్య పనులు తనిఖీ చేశారు. ● ఆప్కాస్ ఉద్యోగులకు సంబంధించిన ఈ-నామినేషన్ విధానాన్ని పరిశీలించేందుకు జిల్లాకు వచ్చిన ఆప్కాస్ జీఎం నాగప్రసాద్‌కు స్వాగతం పలికారు.

వసతులు కొరబడి.. విద్యార్థుల సాపాట్లు!

భోజనశాల లేక చిన్నారుల కష్టాలు

భోజనం కోసం వంటశాల వద్ద ఎండలో నిలబడిన విద్యార్థులు

డెంకాడ మండలం పెదతాడివాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు అరకొర వసతులతో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడ భోజనశాల లేకపోవడంతో రోజూ మధ్యాహ్న భోజనం చేసేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 350 మంది విద్యార్థులు చదువుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో 'నాడు-నేడు' పథకం కింద పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉన్నా తొలుత చేపట్టలేదు. విద్యార్థులు, తల్లిదండ్రుల వినతుల మేరకు రెండో విడత కింద పాఠశాలను ఎంపిక చేశారు. నిధులు మంజూరు చేశారు. పాఠశాల చుట్టూ ప్రహరీ, కొన్ని తరగతి గదులు నిర్మించినప్పటికీ కీలకమైన భోజనశాల మాత్రం నిర్మించలేదు. దీంతో విద్యార్థులు ఆరుబయట, వరండాలో, తరగతి గదుల్లో భోజనాలు చేస్తున్నారు. ఎండలో నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వర్షాకాలంలో తినడానికి మరింత ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా భోజనశాల మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదించామని, నిధులు మంజూరైతే నిర్మిస్తామన్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ

తరగతి గదిలో భోజనాలు చేస్తున్న విద్యార్థులు

స్థలమిస్తే భవనం నిర్మిస్తాం

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళపాలెంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు స్థలం ఇస్తే, నిధులు మంజూరు చేసి భవనం నిర్మిస్తామని డీఈవో మాణిక్యంనాయుడు తెలిపారు. కనీస సదుపాయాలు లేకుండా అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాల పరిస్థితిపై 'సొంత భవనం కరవు.. అద్దింట్లో బడులు' శీర్షికతో 'ఈనాడు'లో వచ్చిన కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించిన విషయం విదితమే. సచివాలయం పైభాగంలోకి పాఠశాలను తరలించి నిర్వహిస్తున్నారు. దీన్ని ఎంఈవో-2 శ్రీనివాసరావుతో కలిసి డీఈవో బుధవారం పరిశీలించారు. గ్రామస్థుడు సునీల్, మరికొందరు డీఈవోని కలవగా స్థలమిస్తే భవనానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణ తగదు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అఖిల భారత ప్రాంతీయ (గ్రామీణ) బ్యాంకు ఉద్యోగుల సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామీణ బ్యాంకు అధికారులు, ఉద్యోగులు బుధవారం నగరంలోని ప్రాంతీయ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి గంట అప్పలనాయుడు, నిర్వహణ కార్యదర్శి ఫణికుమార్ సుదర్శన్ మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఖాళీలను భర్తీ చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని కోరారు.

ధర్నా చేస్తున్న గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల నేపథ్యంలో ఈనెల 11న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు కుప్పిలివీధి, రౌతువీధి, బోయవీధి, అరకాలగెడ్డ, బుచ్చెన్నకోనేరు, నాగవంశపు వీధి, బొండాడవీధి, ఉల్లివీధి, కాళ్లనాయుడు మందిరం, పేర్లవారి కూడలి, చిన్నవీధి, కన్యకాపరమేశ్వరి కోవెల, శాంతినగర్, అరుంధతీ కాలనీ, కల్పన కూడలి, కొత్తాగ్రహారం, గాడీఖానా, పీవీజీకాలనీ, దక్షిణ వీధి, బొడ్డువారి కూడలి, రాళ్ల వీధి, కేపీతోట, గాజులరేగ ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఈఈ పి.త్రినాథరావు తెలిపారు.

వీధి విక్రయాలకు జోన్ల గుర్తింపు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలో నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే వీధి విక్రయాలు నిర్వహించాలని నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య స్పష్టం చేశారు. బుధవారం కార్యాలయంలో జరిగిన వీధి విక్రయదారుల కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే మూడు జోన్లను గుర్తించామని చెప్పారు. రెడ్ జోన్ ప్రాంతాల్లో విక్రయాలు చేపట్టవద్దని, గ్రీన్ ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవచ్చని, అంబర్ జోన్‌లో వేళలు పాటించాలని చెప్పారు. ఇంటికొకతోపుడు బండికి మాత్రమే అనుమతి ఉందన్నారు. ట్రాఫిక్ సీఐ సూరినాయుడు, ఏసీపీలు రమణమూర్తి, హరిబాబు, ప్రజారోగ్య అధికారి సాంబమూర్తి పాల్గొన్నారు.

బురద దారిలో రాకపోకలు ఎలా?

పట్టణంలోని మునసబువీధి అయిదో లైనులో రహదారి, కాలువలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. వర్షం పడితే రోడ్డుపై నీరు చేరి బురదమయంగా మారుతోందని, నీరు పోయేలా కాలువ వ్యవస్థ లేకపోవడంతో చెరువును తలపిస్తోందని అంటున్నారు. పలుమార్లు రోడ్డు నిర్మాణానికి వేడుకున్నా స్పందన లేదని స్థానికుడు ధనుంజయ్ వాపోయారు. దీనిపై పంచాయతీ ఈవో అనురాధ వద్ద ప్రస్తావించగా నిధుల లేమితో చేయలేదని, ఉపాధిలోనైనా పనులు చేయిస్తామన్నారు. –న్యూస్‌టుడే, శృంగవరపుకోట

గొడుకొమ్ములో ఆక్రమణ తొలగింపు

జామి, న్యూస్‌టుడే: మండలంలోని గొడుకొమ్ము గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాన్ని తొలగించినట్లు వీఆర్వో నారాయణరావు బుధవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. గ్రామంలోని ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన వైకాపా నాయకుడి బంధువులు కొన్నాళ్ల కిందట ఆక్రమించి కోళ్ల ఫారం షెడ్లు నిర్మించారు. దీనిపై గ్రామానికి చెందిన పి.బంగారుబాబు ఏప్రిల్‌లో కలెక్టరేట్‌లోనూ, అమరావతిలోని సీసీఎల్ఆర్‌లో ఫిర్యాదు చేశారు. విచారించి నివేదిక ఇవ్వాలంటూ అక్కడి నుంచి ఆదేశాలు రావడంతో తహసీల్దారు కృష్ణంరాజు ఆర్ఐ సృజన, వీఆర్వోలను పంపించారు. వారు దర్యాప్తు చేయగా ఆక్రమణగా నిర్ధారణ కావడంతో ఒక స్లాబు గది, రేకుల షెడ్డు జేసీబీతో బుధవారం తొలగించారు. నివేదికను తహసీల్దారుకు ఇచ్చినట్లు వీఆర్వో తెలిపారు.

ధ్రువపత్రాలు ఇప్పించండి

ఎస్.కోట, న్యూస్‌టుడే: 'అయిదు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న స్థలంలోనే ప్రభుత్వ పథకాల ద్వారా ఇళ్లు నిర్మించుకున్నాం.. ప్రభుత్వం రహదారులు, కాలువలు, పంచాయతీ కార్యాలయం ఇంటింటి కుళాయిలు వేశారని, ఇప్పుడు ఆ భూమి మాన్సాస్ సంస్థది అంటున్నారని..' మండలంలో మూలబొడ్డవర కాలనీ గిరిజనులు వాపోతున్నారు. కాలనీలో నివాసం ఉంటున్న 50 గిరిజన కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే కె.లలితకుమారి, తహసీల్దారు డి.శ్రీనివాసరావులను కలిసి వినతిపత్రం అందజేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు వారికి చెప్పారు.

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న గిరిజనులు

కూటమితోనే సంక్షేమానికి బాటలు

నెల్లిమర్ల, పూసపాటిరేగ, జామి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమానికి బాటలు పడుతున్నాయని మార్క్‌ఫెడ్ ఛైర్మన్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కర్రోతు బంగారాజు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. మండలంలోని పెదబూరడపేటలో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటా పథకాలపై వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తారని చెప్పారు. ● పూసపాటిరేగలోని బూడివీధి, యాత వీధిలో బంగారాజు పర్యటించారు. స్థానికులు తాగునీరు, వీధి దీపాల సమస్యలు వివరించారు. ● జామి మండలంలోని జడ్డేటివలసలో ఎమ్మెల్యే లలితకుమారి పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు.

పెదబూరడపేట గ్రామస్థులకు సంక్షేమ పథకాలపై వివరిస్తున్న మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగారాజు, రవిశేఖర్

జడ్డేటివలసలో గ్రామస్థులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

పేరు & చిరునామా మార్పు

నేను అనగా చింతా సూర్యప్రకాశం (పాత పేరు) తండ్రి చింతా సోమేశ్వరరావు (స్వర్గీయ) పాత చిరునామా: డోర్ నెం. 9-121, శాఖ వీధి, జామి గ్రా & మం, విజయనగరం జిల్లా - 535250, ఆం॥ప్ర॥, అనే నేను నా పేరును చింతా సూర్యప్రకాశ్ (కొత్త పేరు)గా మరియు పాత చిరునామాకు బదులు కొత్త చిరునామా: ఇ.నెం: 000, శాఖ వీధి, జామి, విజయనగరం జిల్లా, ఆం॥ప్ర॥- 535250 గా మార్చడమైనది. ఇక నుంచి నేను చింతా సూర్యప్రకాశ్ (కొత్త పేరు)గా అన్నింటికీ వర్తించునని తెలుపడమైనది.

ఇట్లు
చింతా సూర్యప్రకాశ్

గురుపూర్ణిమ శుభాకాంక్షలు
కందివలస షిరిడి సాయి ఆశ్రమానికి విచ్చేస్తున్న భక్త జనులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
పూజ్య గురువు శ్రీ అమ్ముల సాంబశివరావు గారు
వ్యవస్థాపకులు: శ్రీ షిరిడి సేవా ఆశ్రమం, కందివలస
విక్రం జగన్నాథం, Ex. సర్పంచ్
గోవిందపురం, పూసపాటిరేగ మండలం

కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

విజయనగరంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన

వేపాడలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, పారిశ్రామికవేత్తలకు అండగా నిలుస్తూ, కార్మికుల శ్రమను దోచుకుంటోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మిక, ఉద్యోగ, రైతు, ప్రజా సంఘాల పిలుపు మేరకు విజయనగరంలోని గంటస్తంభం నుంచి స్టేట్‌బ్యాంక్ వద్ద గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు, కార్యదర్శి బుగత అశోక్ తదితరులు పాల్గొన్నారు. ● విజయనగరం మండలంలో ఆశా కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ● ఎస్.కోట, నెల్లిమర్ల, వేపాడ, ఎల్.కోట, కొత్తవలస, జామి, నెల్లిమర్ల, భోగాపురం, డెంకాడల్లోనూ కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా, వీఆర్యేలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే బృందం

పారా క్రీడలతో బంగారు భవిత

పూసపాటిరేగ: రాష్ట్ర ప్రభుత్వం పారా క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని, విభిన్న ప్రతిభావంతులు వినియోగించుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.దయానంద్ తెలిపారు. బుధవారం కొప్పెర్లలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య యాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధి ప్రతాప్ వర్మ, డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్రోతుకు శుభాకాంక్షలు

ఉడాకాలనీ: విజయనగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎంపికైన కర్రోతు నర్సింగరావుతో పాటు కమిటీ సభ్యులకు బుధవారం కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సైపై క్రమశిక్షణ చర్యలు

నేరవార్తా విభాగం: ఓ టీవీ ప్రతినిధిపై దురుసుగా ప్రవర్తించిన రెండో పట్టణ ఎస్సై మురళీపై క్రమశిక్షణ చర్యలకు ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం ఆదేశించారు. దీనిపై విచారించి, నివేదిక ఇవ్వాలని డీఎస్పీ శ్రీనివాసరావుకు సూచించారు.

వ్యక్తిపై కేసు నమోదు

కొత్తవలస: అక్రమంగా బాణసంచా కలిగి ఉన్నందుకు దెందేరు గ్రామానికి చెందిన రాజేశ్‌పై బుధవారం కేసు నమోదుచేశామని ఎస్సై హేమంత్‌కుమార్ తెలిపారు. ఇతని వద్ద రూ.5 వేలు విలువ చేసే సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

బాధ్యతల స్వీకరణ

విజయనగరం గ్రామీణం: మండల ఈవోపీఆర్డీగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. కొత్తవలస మండలం చింతలపాలెం కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై వచ్చారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

భోగాపురం: జడ్పీ ఉన్నత పాఠశాలలో 1982-83కి చెందిన పూర్వ విద్యార్థులు అడపా ప్రసాద్, రామజిన్ని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో అసెంబ్లీ నిర్వహించేందుకు అవసరమైన రూ.20 వేలు విలువైన పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టంను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌కు అందజేశారు.

పారదర్శకంగా బదిలీలు చేపట్టాలి

విజయనగరం ఉడాకాలనీ: సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా, సిఫార్సులకు తావులేకుండా నిర్వహించాలని సచివాలయాల ఉద్యోగులు కోరారు. బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. కొత్త నిబంధనలతో ఇతర ప్రాంతాలకు పంపించడం తగదన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే సమయంలో భర్తీ అయిన పోస్టుల వివరాలు, ఖాళీ సచివాలయాలను తెలపాలని చెప్పారు.

ప్రత్యేక పంచాయతీగా చేయాలి

ఎస్.కోట: సీతంపేటను ప్రత్యేక పంచాయతీగా మార్చాలంటూ గ్రామస్థులు బుధవారం ఎమ్మెల్యే లలితకుమారిని కలిసి వినతిపత్రం అందించారు.

11న రౌండ్ టేబుల్ సమావేశం

ఎస్.కోట: వసతిగృహాలు, అంబేడ్కర్ గురుకులాల పరిరక్షణకు అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 11న ఎస్.కోటలో సమావేశం నిర్వహిస్తామని దళిత నేత ఉదయ్‌భాస్కర్ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో సామగ్రి నష్టం

కొత్తవలస: కేజీబీవీలో జరిగిన ప్రమాదంలో 21 మంది విద్యార్థుల పరుపులు, పుస్తకాలు, నాలుగు సీలింగ్ ఫ్యాన్లు, 11 డెస్కులు కాలిపోయినట్లు ప్రత్యేకాధికారి విజయకుమారి తెలిపారు. 6వ తరగతి విద్యార్థిని పూర్ణిమ, 7వ తరగతి విద్యార్థిని భూమిక అస్వస్థతకు గురవడంతో కొత్తవలస పీహెచ్‌సీకి తరలించారు. చికిత్స అందించి బుధవారం ఇళ్లకు పంపించామని వైద్యుడు సీతల్‌వర్మ తెలిపారు.

పైడిమాంబకు చండీహోమం

కంటోన్మెంట్: పైడితల్లి వనంగుడిలో మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం చండీహోమం చేపట్టారు. ఆలయ రుత్వికుల వేదమంత్రాల నడుమ దుర్గాలమ్మ, పైడిమాంబను ఆరాధించారు.

గురుపౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు

పూసపాటిరేగ: మండలంలోని కందివలస సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సాయిగురు విజయరామయ్య తెలిపారు. ఆలయాన్ని విద్యుత్తుదీపాలు, పూలతో ముస్తాబు చేశారు. రెండు వేల మందితో సామూహిక వ్రతాలు జరగనున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

శాకంబరిగా కనకదుర్గ... కొత్తవలస: ఆషాఢ మాసం సందర్భంగా దేవాడకు సమీపంలోని మామిడితోటలోని దేవస్థానంలో కనకదుర్గమ్మను శాకంబరిగా అలంకరించి బుధవారం పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త, దుర్గమ్మ ఉపాసకుడు వెంకటరమణ ఆధ్వర్యంలో విగ్రహాన్ని కాయగూరలు, గాజులు, పండ్లతో అలంకరించారు.

భక్తకోటికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కుటుంబసభ్యులకు, విజయనగరం ప్రజలందరికీ "గురుపౌర్ణమి" శుభాకాంక్షలు తెలియజేస్తూ...
కందాళ సాయిబాబా (గురుస్వామి)
కళా ప్రపూర్ణ డా॥ కె.ఎస్.తిలక్ ఫౌండేషన్
ఆదిత్యానగర్, విజయనగరం. సెల్: 9440675666

అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ దాసరి సుబ్బారావు (కృష్ణాజి)
దాసరి రాంప్రియన్ సెల్: 9989893864
బంగారం, వెండి నగల వ్యాపారం
కృష్ణాజి గారి ప్రియన్ జ్యూయలరీ A/c
M.G. రోడ్, విజయనగరం

గురుపూర్ణిమ శుభాకాంక్షలు
కందివలస శ్రీ సాయిబాబా మందిరానికి విచ్చేస్తున్న భక్త జనులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ అమ్ముల సాంబశివరావు గారు
కోట్ల రఘు, సర్పంచ్
కొవ్వాడ గ్రామం, పూసపాటిరేగ మండలం

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మార్కెటింగ్ సిబ్బందికి గురుపౌర్ణమి సందర్భంగా మన నూతన వెంచర్ భోగాపురం నేషనల్ హైవేకి 2 కి.మీ. దూరంలో..
VSR గాయత్రి టౌన్‌షిప్
రెసిడెన్షియల్ లేఅవుట్ @ బొయ్యనపేట, అల్లినగరం-శ్రీకాకుళంలో తేది. 11/07/25 శుక్రవారం నాడు ఆత్మీయ కలయిక అందరూ విచ్చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
MR PROPERTIES A NAME YOU CAN TRUST
QUALITY HOMES REALITY
VENTURES/ FARM LANDS/ CONSTRUCTIONS
Lakshmi Nilayam, 3rd Floor, Flat No.401, Beside Pizza Hut, Ring Road, VIZIANAGARAM
1st Floor, Near Simhadwaram, Above Tiles Mart, Bridge Road, SRIKAKULAM
9705326666, 7997861111

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ షిరిడిసాయి సేవాశ్రమము
వ్యవస్థాపకులు: పూజ్య గురువులు శ్రీ అమ్ముల సాంబశివరావు గారు
శ్రీ షిరిడి సాయిబాబా మందిరం కందివలస ఆశ్రమం, పూసపాటిరేగ మండలం
Note: దూర ప్రాంతముల నుండి వచ్చు సాయి బంధువులకు వసతి, భోజన సదుపాయములు ఏర్పాటు చేయబడినవి.
బి. విజయరామయ్య
సాయి గురువు, కందివలస ఆశ్రమము, సెల్: 94401 92864

3rd Anniversary
3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా హాస్పటల్ 3సం॥లు పూర్తి చేసుకొని 4వ సం॥లోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా మా శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు.
3వ వార్షికోత్సవం సందర్భంగా తేది 10-07-2025 లక్ష్మీవారం ఉదయం 10 గంటల నుండి ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది కావున పట్టణ ప్రజలందరూ వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము
స్థలం: ఫైర్ స్టేషన్ ఎదురుగా ఓల్డేజ్ హోం నందు కలదు
Dr. VUDI SRINIVAS, MDS Prosthodontist and Implantologist Associate Professor (ANIDS)
Dr. V.DIVYA SRUTHI, BDS Cosmetic Dental Surgeon
CARE 32 ADVANCED DENTAL HOSPITAL
We bring life to your smile
Chikkala Veedhi, Phool Bhag Road, Opp: South India Shopping Mall, Vizianagaram Cell: 90635 25232

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
విజయనగరం ప్రజలకు, విద్యార్థులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
Hostel Facility Available
CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka, Visakhapatnam-26.
Ph: 9247569901, chaitanyawomenscollege.vsp@gmail.com
DEGREE COURSES: B.Sc. HONS. Artificial Intelligence & Robotics, Computer Science, Data Science, Mathematics, Physics, Chemistry, Zoology, Micro Biology; B.C.A Hons.; B.B.A Hons.; B.Com Hons. Computer Application
PG COURSES: M.Sc. Zoology | Organic Chemistry, Mathematics | Computer Science; M.Com. Master of Commerce; MHRM-Master of Human Resource Management
MERIT SCHOLARSHIPS: Above 980 Marks-100%, 960-980 Marks - 50%, 940-960 - 25%

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
ఆషాడం సంచలన ఆఫర్
SRI ADHILAKSHMI Jewellers
గ్రా.కి రూ॥ 444/- భారీ తగ్గింపు
offer start from 9th July -2025
సిల్వర్ ఆర్టికల్స్ పై తరుగు లేదు మజూరి లేదు
శ్రీ ఆదిలక్ష్మి జ్యూయలర్స్
Contact: 9114 555 888, Ph: 2730034 | 2730035
Ph: 95111 88588, Ph:08966-265266

ముక్కు మూసుకుంటున్న గోదావరి

వశిష్ఠ ఏటిగట్టుపైనే చెత్త గుట్టలు

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: వశిష్ఠ గోదావరి పేరు చెప్పగానే మది పులకిస్తుంది. ఆధ్యాత్మికతతో అలరారే తీరం.. చెత్త గుట్టలతో కంపు కొడుతోంది. గోదావరి పుష్కరాలను కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్న తరుణంలోనూ ఏటిగట్టును చెత్తతో నింపేస్తున్నారు.

గత పుష్కరాలకు అప్పటి ప్రత్యేకాధికారి నరసాపురం పర్యటనలో నది ఒడ్డున డంపింగ్ యార్డును చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం తొలగించాలని పురపాలక అధికారులను ఆదేశించి రూ.60 లక్షలు కేటాయించారు. ఆ వెంటనే చెత్తను తరలించి స్థలాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.

పట్టణంలో చెత్త వేసేందుకు స్థలం ఎక్కడా లేకపోవడంతో మళ్లీ సమస్య మొదటికొచ్చింది. గతంలో వేములదీవి, మండావారితోటలో స్థలాలు చూసినా అక్కడి ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో విరమించుకున్నారు. అప్పటి నుంచి డంపింగ్ యార్డుకు అవసరమైన స్థలం కోసం పట్టణ సరిహద్దులో అన్వేషిస్తున్నారు.

పట్టణం: నరసాపురం
వార్డులు : 31
జనాభా: సుమారు 65 వేలు
రోజువారీ చెత్త: 32 టన్నులు

రోజురోజుకూ పట్టణం విస్తరిస్తుండటంతో పాటు జనావాసాలు పెరుగుతున్నాయి. చెత్తను గోదావరి గట్టుపైనే వేయడంతో నీటి కాలుష్యంతో పాటు మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతోందని సుప్రీంకోర్టు న్యాయవాది ఓసూరి దేవేంద్రఫణికర్ జాతీయ హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు గతేడాది చెన్నై నుంచి కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు నదీ తీరాన్ని, డంపింగ్ ప్రాంతాన్ని సందర్శించి నమూనాలు సేకరించి, మద్రాసులోని సదరన్ బెంచ్‌కు నివేదించడంతో విచారణ కొనసాగుతోంది. విచారణను ఈ నెల 11కు వాయిదా వేశారు. చెత్త తరలించాలని ఏటిగట్టు పరిరక్షణ శాఖ అధికారులు పలు పర్యాయాలు పురపాలక సంఘానికి నోటీసులు ఇచ్చారు. అయినా ఫలితం లేకుండా పోయింది. దాంతో చెత్తను ఎక్కడికి తరలిస్తారనే సందిగ్ధం నెలకొంది. ప్రస్తుతం నరసాపురంలో చెత్త శుద్ధి చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను గుంటూరులోని జిందాల్ పరిశ్రమకు, మట్టిని పురపాలక సంఘం స్థలాల మెరకకు తరలిస్తున్నారు. అయినా గుట్టలు కరగడం లేదు. డంపింగ్ యార్డు కోసం స్థల అన్వేషణ జరుగుతోందని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని నరసాపురం పురపాలక కమిషనర్ అంజయ్య తెలిపారు.

ఇది డంపింగ్ యార్డు కాదు. నరసాపురం తీరంలోని వశిష్ఠ గోదావరి తీరం. పట్టణంలో చెత్తను గత కొంతకాలంగా ఇక్కడ పోస్తుండటంతో గుట్టలుగా పేరుకుపోయింది.

ప్రణాళికాలోపం.. వశిష్ఠ గోదావరి తీరాన ఉన్న చెత్త గుట్టలను తరలించాలంటే అప్పటికప్పుడు కుదరదు. ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎవరికీ ఇబ్బందులు లేకుండా చూడాలి. జిల్లాలోని పట్టణాల్లో చెత్త వేసేందుకు స్థలాలు అందుబాటులో లేవు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని వ్యర్థాలతో విద్యుత్తు ఉత్పత్తికి కాకినాడ, రాజమహేంద్రవరం క్లస్టర్ పేరుతో బిక్కవోలు సమీపంలో ప్లాంటు ఏర్పాటుకు ప్రయత్నించినా ఇంకా కార్యరూపం దాల్చలేదు.

త్వరలోనే వందే భారత్ రైలు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం-చెన్నై మధ్య వందే భారత్ రైలు ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలోనే అది సాకారమయ్యే అవకాశం ఉందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. నరసాపురం-తిరువణ్ణామలై ప్రత్యేక రైలును ఆయన బుధవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్‌తో కలిసి నరసాపురం స్టేషన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసవర్మ మాట్లాడారు. అరుణాచలం క్షేత్రానికి వెళ్లే భక్తుల కోరిక మేరకు ఈ ప్రాంతం నుంచి మూడు నెలల పాటు వారానికోరోజు ప్రయోగాత్మకంగా రైలు ఏర్పాటు చేశామని, రద్దీ ఆధారంగా భవిష్యత్తులో కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ రైలు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నరసాపురంలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5 గంటలకు తిరువణ్ణామలై చేరుకుంటుందని, గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అక్కడ బయలుదేరి శుక్రవారం ఉదయానికి నరసాపురం చేరుకుంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విప్, కూటమి నాయకులతో కలిసి అదే రైలులో బయలుదేరి వెళ్లారు.

నరసాపురం: జెండా ఊపి రైలును ప్రారంభిస్తున్న శ్రీనివాసవర్మ

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు స్టేషన్లో కూటమి నాయకులు, వర్తక సంఘాల ప్రతినిధులు రైలుకు స్వాగతం పలికి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ప్రభుత్వ విప్ నాయకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కూలంకుషంగా చర్చించి.. బడి బాగు కాంక్షించి!

నేడు మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మధ్య సంబంధాలు బలపరిచి ప్రభుత్వ విద్యను మరింత అభివృద్ధి చేసి 2047 నాటికి వికసిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పించారు. అందులో భాగంగానే మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించే సమావేశానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ విభాగాల అధికారులతో సమీక్షించి షెడ్యూలు ప్రకారం వేడుక జరిపేలా నిర్దేశించారు. పాఠశాల గ్రాంటు నుంచి నిధులు కేటాయించారు. తల్లి పేరుతో మొక్క నాటేలా అన్ని పాఠశాలలకు మొక్కలు చేర్చారు. పాఠశాల ఆవరణను రంగవల్లులతో తీర్చిదిద్దారు. మామిడి తోరణాలు, పూలతో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు.

భీమవరంలోని జేఎల్బీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో రంగవల్లులు వేస్తున్న విద్యార్థినులు

జిల్లాలో మొత్తం పాఠశాలలు: 1960
జూనియర్ కళాశాలలు: 121
సమయం: ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వేడుక

సైబర్ వలలో చిక్కి.. ఆర్థికంగా మోసపోయి | 6 లో | ప్రపంచాన్ని మారుస్తున్న నిశబ్ద విప్లవం రసాయనశాస్త్రం

బడి భోజనం.. ఏమాత్రం కాదనం!

సన్నబియ్యం వినియోగంతో ఆదరణ

కొన్ని పాఠశాలల్లో వందశాతం నమోదు

- యలమంచిలి మండలంలో 11 ఉన్నత పాఠశాలలు ఉండగా బుధవారం ఏడు చోట్ల హాజరైన విద్యార్థులంతా మధ్యాహ్న భోజనం తిన్నారు. యలమంచిలి ఉన్నత పాఠశాలలో 99 శాతం, దొడ్డిపట్ల, మట్లపాలెంలలో 97 శాతం మంది విద్యార్థులు భోజనం చేశారు.
- పాలకోడేరు మండలంలో 10 ఉన్నత పాఠశాలలు ఉండగా ఎనిమిది చోట్ల మధ్యాహ్న భోజనం చేసిన వారి సంఖ్య 100 శాతంగా నమోదైంది.
- పెనుగొండ మండలం దేవ ఉన్నత పాఠశాలలో 231 మంది విద్యార్థులు ఉండగా బుధవారం 228 మంది (99 శాతం) మధ్యాహ్న భోజనం చేశారు.

పాలకొల్లు, యలమంచిలి, పోడూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా విద్యా రంగంలో కూటమి సర్కారు అనేక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ విద్యా సంవత్సరం ఆరంభం నుంచి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెట్టడం చక్కని ఫలితాలనిస్తోంది. గతంలో కొన్ని చోట్ల బడిలో మధ్యాహ్న భోజనం చేసే వారి సంఖ్య 50 శాతానికి కూడా పడిపోయిన ఉదంతాలు ఉన్నాయి. ఇప్పుడు ఉభయ జిల్లాల్లో సగటున 97 శాతం మంది బడి భోజనమే చేస్తున్నారు.

మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులకు చెల్లించే బిల్లుల ధరలపై కొంత అసంతృప్తి ఉంది. ఇప్పుడు ఏ కాయగూరలైనా కిలో రూ.50పై మాటే. విద్యార్థుల సంఖ్య 300 దాటితే వారానికి కనీసం మూడు గ్యాస్ బండలు వినియోగించాలి. అంటే నెలకు 10 నుంచి 12 బండలు అవుతున్నాయి. కనీసం గ్యాస్‌పై రాయితీ ఇవ్వాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఇలాంటి సమస్యలపై సర్కారు దృష్టి సారిస్తే బడి భోజనం వద్దనే విద్యార్థులే కనిపించరని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

బుధవారం బడి భోజనం తిన్న వారి సంఖ్య ఇలా..

జిల్లా	పాఠశాలలు	హాజరు	తిన్నవారు	శాతం
పశ్చిమ	1,423	77,025	74,154	96.27
ఏలూరు	1,749	91,016	89,748	98.60

తగ్గిన వృథా.. గతంలో విద్యార్థుల అభిరుచులను పట్టించుకోకుండా దొడ్డు బియ్యంతో అన్నం వండి వడ్డించేవారు. దీంతో సగం వరకు విద్యార్థులు ఇంటి నుంచే భోజనం తెచ్చుకునేవారు. బడి భోజనం తిన్నవారి పళ్లాల్లో సైతం చాలా వరకు ఆహారం మిగిలిపోయి చెత్తబుట్టలోకి వెళ్తుండేది. ప్రస్తుతం మెనూ మార్చడం.. సన్నబియ్యంతో విద్యార్థులకు నచ్చేలా వండిపెట్టడంతో వృథా చాలా వరకు తగ్గిందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

రవాణా శాఖలో సమస్యలున్నాయా?

రేపు జిల్లా అధికారితో ఫోన్ ఇన్

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, ఎల్ఎల్ఆర్, రిజిస్ట్రేషన్లు, పర్మిట్లు, పన్నుల చెల్లింపుల్లో ఇబ్బందులు, చిరునామాలో మార్పులతో పాటు వాహనదారులుగా మీరు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను నేరుగా రవాణా శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా దిగువ సూచించిన చరవాణి నంబరుకు నిర్ణీత సమయంలో ఫోన్ చేసి పేరు, ప్రాంతం వివరాలు చెప్పి సమస్య తెలియజేయడమే.

తేదీ: 11.7.25 (శుక్రవారం)
సమయం: ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు
చరవాణి సంఖ్య: 92816 07023

వయాగ్రా గ్రామాల్లోకి మాత్రలు

★ గోదావరి జిల్లాల్లో అనధికారిక నిల్వలు ★ గర్భవిచ్ఛిత్తి కిట్లు జోరుగా విక్రయాలు

ఈనాడు-ఏలూరు: పురుషుల లైంగిక పటుత్వం కోసం వాడే వయాగ్రా, ఉత్ప్రేరక మందులతో పాటు గర్భవిచ్ఛిత్తి మాత్రలు ఉభయ గోదావరి జిల్లాల్లోని ఔషధ దుకాణాల్లో యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే, అసలు ధరకు మూడింతలు అధికంగా తీసుకుని ఇస్తున్నారు. దీనిపై తీవ్రంగా పరిగణించాల్సిన ఔషధ నియంత్రణ శాఖ చోద్యం చూస్తోంది. బుట్టాయగూడెంలోని ఓ మందుల దుకాణంలో ఈ నెల 4న అనధికారిక నిల్వలు, విక్రయాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అక్కడ లభించిన ఆధారాల మేరకు కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెంలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టగా వాటిల్లో రూ.లక్షల విలువైన వయాగ్రా మాత్రలు, గర్భవిచ్ఛిత్తి కిట్లు లభ్యమయ్యాయి. వాటికి బిల్లులు లేవు. వీటితో పాటు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లాల్లో 35 దుకాణాల్లో బిల్లులు లేని మందులు, కిట్లు గుర్తించారు.

ఇదేదో పెద్ద రాకెట్.. అసలు ఈ మందులు ఎలా వచ్చాయి? ఎవరు తీసుకొచ్చారు? ఎవరెవరికి విక్రయించారో లోతైన విచారణ ఔషధ తనిఖీ అధికారులు చేయడం లేదు. వైద్యుల చీటీలు లేకుండా విక్రయించడంపై క్రిమినల్ కేసులకు కూడా సిఫార్సు చేయలేదు. నిల్వలు పట్టుబడిన దుకాణాలను మాత్రం సీజ్ చేసి మమ అనిపించారు. దుకాణాల తనిఖీలు కూడా పకడ్బందీగా ఏకకాలంలో చేయడం లేదు. అలా చేసి ఉంటే ఇప్పటికే ఈ దందా వ్యవహారం బహిర్గతమయ్యేది. ఇది తెలిసి మిగిలిన వ్యాపారులు మందులు లేకుండా జాగ్రత్త పడ్డారు.

పార్శిల్ ద్వారా దిగుమతి.. బుట్టాయగూడెంలో తనిఖీలకు వెళ్లిన సమయంలో రాజమహేంద్రవరానికి చెందిన మాజీ మెడికల్ రిప్ ఒకరు అనుమానాస్పదంగా పట్టుబట్టారు. అతను ఈ మందులను హైదరాబాద్ నుంచి ఇద్దరు వ్యక్తుల ద్వారా బస్సుల్లో కొరియర్ ద్వారా సమకూర్చుకుంటున్నారని ఔషధ తనిఖీ అధికారుల పరిశీలనలో తేలింది. రెండు, మూడేళ్ల నుంచి ఈ దందా నడుస్తోంది. మెడికల్ రిప్ గతంలో హైదరాబాద్‌లో ఓ ఔషధాల తయారీ ఫ్యాక్టరీలో పనిచేసి మానేశారు. తర్వాత ఇద్దరు వ్యక్తుల ద్వారా మందులు సమకూర్చుకుని రాజమహేంద్రవరం కేంద్రంగా ఉంటూ ఉభయగోదావరి జిల్లాల్లోని దుకాణాలకు చేరుస్తున్నారు. 'దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నాం. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 9 దుకాణాలు సీజ్ చేశాం. తూర్పు గోదావరి జిల్లాల్లోనూ పలు దుకాణాల్లో అనధికారిక మందుల నిల్వలు బయటపడ్డాయి. మందుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని' డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు చెబుతున్నారు.

లేబర్ కోడ్‌లతో కార్మికుల జీవితాల్లో చీకట్లు

దేశవ్యాప్త సమ్మెలో కార్మిక సంఘాల నాయకులు

భీమవరంలో దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న సీఐటీయూ, కార్మిక సంఘాల నాయకులు ★ తాడేపల్లిగూడెంలో ర్యాలీ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: దోపిడీ పాలకులకు ఓట్లు వేసినంత కాలం కార్మికుల బతుకుల్లో వెలుగులు రావని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బి.బలరాం అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా 11 జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపులో భాగంగా సీఐటీయూ, కార్మిక సంఘాలు భీమవరంలో బుధవారం సమ్మె చేపట్టాయి. సీఐటీయూ కార్యాలయం వద్ద పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో బలరాం మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో పరిశ్రమలు స్థాపించక పోగా ఉన్న వాటిని మూసివేసి నిరుద్యోగాన్ని పెంచిందన్నారు. కార్పొరేట్లకు రూ.16 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు మాఫీ చేసి పేద మధ్య తరగతి ప్రజలపై జీఎస్టీ పేరుతో రూ.లక్షల కోట్లు పన్నుల భారం వేసిందని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లు కార్మికుల జీవితాల్లో చీకట్లు నింపుతున్నాయన్నారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ చట్టాలకు రాష్ట్రంలోని కూటమి, ప్రతిపక్ష పార్టీలు మద్దతు పలకడం దారుణమన్నారు.

ఎవరికో పెద్దపీట

● ఏఎంసీ ఛైర్మన్ల రిజర్వేషన్లు మార్పు
● ఆశావహుల కలవరపాటు

భీమవరం కలెక్టరేట్, వన్‌టౌన్, ఆకివీడు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు ఒక్కొక్కటి భర్తీ చేస్తోంది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే తర్వాత అత్యంత కీలకమైన ఏఎంసీలకు ఎవరు ఛైర్మన్లు అనేది ఎమ్మెల్యేలు ఇది వరకే చాలాచోట్ల ప్రకటించారు. తాజాగా జిల్లా అధికారులు రిజర్వేషన్లు మార్చి రూపొందించిన రెండు జాబితాలను ప్రభుత్వానికి పంపించారు. బుధవారం దీనిపై పెద్దఎత్తున చర్చ జరిగింది.

జిల్లాలో 10 ఏఎంసీలు ఉన్నాయి. ఇప్పటికే ఉండి ఏఎంసీకి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు పేరును ఆ పార్టీ ప్రకటించింది. ఆకివీడులో తెదేపా నుంచి ఒకరు, అత్తిలిలో జనరల్ నుంచి ఒకరి పేరును అక్కడి ఎమ్మెల్యేలు వెల్లడించారు. పాలకొల్లులో ఛైర్మన్ ఎవరనేది తేలింది. ఈ నాలుగు చోట్ల ఛైర్మన్లుగా ఎంపిక చేసిన నాయకులు పార్టీ కార్యకర్తలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. వారికి ప్రముఖులు సైతం శుభాకాంక్షలు తెలిపారు. భీమవరంలో క్షత్రియ వర్గానికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడిని ఖరారు చేసినా అధికారికంగా వెల్లడించలేదు. దీనికి ముందు ఇక్కడ ఏఎంసీని జనసేనకి కేటాయించినట్లు ప్రచారం జరిగింది. ఆ పార్టీలో ఒక పేరు కూడా బయటకు వచ్చింది. నరసాపురంలో రెండు, మూడు పేర్లు ప్రతిపాదనలో ఉన్నా ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రాలేదు.

రెండు ఉత్తర్వులతో గందరగోళం.. జిల్లాలో ఏఎంసీ రిజర్వేషన్లకు సంబంధించి ఒకేరోజు రెండు ఉత్తర్వులు రావడంతో ఆశావహుల్లో గందరగోళం నెలకొంది. దీనిపై మార్కెటింగ్ శాఖ ఏడీ సునీల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రిజర్వేషన్లు ఖరారు చేసే క్రమంలో మార్పులు చేయాల్సి వచ్చిందన్నారు. దీంతో మొదటి జాబితాను మార్పు చేసి రెండోది విడుదల చేసినట్లు తెలిపారు. ఆ ప్రకారం.. ఉండి (జనరల్), ఆకివీడు (బీసీ), ఆచంట (బీసీ మహిళ), పెనుగొండ (జనరల్), అత్తిలి (జనరల్), తణుకు (ఎస్సీ), భీమవరం (జనరల్ మహిళ), పాలకొల్లు (బీసీ), తాడేపల్లిగూడెం (ఎస్సీ మహిళ), నరసాపురం (జనరల్) కేటాయించారు. తాజాగా ఆకివీడు, అత్తిలి, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు మార్కెట్ యార్డులకు ఛైర్మన్ పేర్లను ఖరారు చేస్తూ ఎమ్మెల్యేలు సిఫార్సు లేఖలు ప్రభుత్వానికి పంపారు. మిగిలిన నియోజకవర్గాల నుంచి పేర్లు ఖరారు చేసి ఎమ్మెల్యేలు సిఫార్సు లేఖలు పంపితే ఛైర్మన్లను ఖరారు చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.

యోగా టీచర్స్‌కు శుభవార్త

వెంప గ్రామము, భీమవరం మండలం, ప॥గో॥ జిల్లా నందు గల, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల యందు యోగా టీచర్స్ (ఆడ, మగ) పోస్టులు - 2, ఖాళీగా ఉన్నవి. కావున ఆసక్తి గల వారు వారి యోగా సర్టిఫికెట్స్ తో తేది.17-07-2025, గురువారం ఉ॥ 9 గం॥ల నుండి సా॥ గం॥ 4 వరకు కలవగలరు.

73307 62235
90635 49695

GSR EDUCATIONAL INSTITUTIONS
School - Junior College - Degree College
Pippara - Tadepalligudem Road
WALK - IN - INTERVIEW
School: Teachers for English, Social
Junior College: Lecturers for English
Degree College: Lecturers for Commerce
Interview Dates: July 11 to July 20
● Freshers can also apply
● Salary Commensurate with Qualification & Experience
Contact Cell No: 95151 53446

మత్తు, మాదక ద్రవ్యాలు విక్రయిస్తే చర్యలు: ఎస్పీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా ఇతర నిషేధిత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన శిక్షలు తప్పవని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు దుకాణాల్లో తనిఖీలు బుధవారం కొనసాగాయి. యువత భవిష్యత్తు నాశనం చేసే మత్తు పదార్థాలను నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవన్నారు. పోలీసుల తనిఖీల్లో దొరికిన గుట్కా, పాన్, ఖైనీ, సిగరెట్లను ధ్వంసం చేశారు. దుకాణ యజమానులపై కేసులు నమోదు చేశారు.

ఉమ్మడి జిల్లాలో వైకాపాకు ఎదురుదెబ్బ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైకాపాకు ఎదురుదెబ్బ తగిలింది. నలుగురు జడ్పీటీసీ సభ్యులు పొల్నాటి శ్రీనివాసరావు అలియాస్ బాబ్జీ (జంగారెడ్డిగూడెం), ముత్యాల ఆంజనేయులు (తాడేపల్లిగూడెం), అడ్డాల జానకి (అత్తిలి), కొమ్మిశెట్టి రజని (పెరవలి)లు మంగళగిరిలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, జిల్లా కార్యదర్శి కరాటం సాయి పాల్గొన్నారు.

గ్రామ సర్వేయర్ల బదిలీలపై గందరగోళం

ఇప్పటికీ అందని ఉత్తర్వులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ సర్వేయర్ల బదిలీ ప్రక్రియలో ఎక్కడా నిబంధనలు పాటించలేదని అంతా సిఫార్సులకే ప్రాధాన్యత ఇచ్చారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఉద్యోగ నియామక సమయంలో వచ్చిన ర్యాంకుల ఆధారంగా బదిలీ చేయాల్సి ఉన్నా పూర్తిస్థాయిలో ఆ నిబంధన పాటించలేదన్న విమర్శలున్నాయి. మూడు ఆప్షన్లు ఇచ్చి దాని ప్రకారం మెరిట్ పద్ధతిలో ఎంపిక జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. దాని కంటే ఎమ్మెల్యేలు ఇచ్చిన సిఫార్సు లేఖలకే ప్రాధాన్యం ఇచ్చారనే ఆరోపణలున్నాయి. గత నెల 28, 29 తేదీల్లోనే బదిలీ ప్రక్రియ పూర్తయింది. ఆ తర్వాత రెండు రోజులకే రావాల్సిన బదిలీ ఉత్తర్వులు ఇప్పటి వరకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. అసలేం జరుగుతుందో అర్థం కావడం లేదని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

మొదటి నుంచీ ఇంతే.. జిల్లాలో 347 మంది గ్రామ సర్వేయర్లు ఉన్నారు. వారిలో ఐదేళ్లు దాటిన 251 మందిని బదిలీ చేశారు. ఇప్పటి వరకు చేసిన మండలంలో కాకుండా వేరే మండలంలో పోస్టింగులు ఇచ్చారు. బదిలీ ప్రక్రియలో నేరుగా కొంత మంది చొప్పున పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించాలి. కాని ఉద్యోగులకు ఫారాలు ఇచ్చి వాటిపై ఆప్షన్ల ప్రకారం పూర్తి చేసి ఇమ్మని చెప్పారు. ఆ విధంగా చేసిన తర్వాత కొంత మందికి ఫోన్లు చేసి మీరు పెట్టిన ఆప్షన్ ఖాళీ లేదంటూ సమాచారం ఇచ్చారు. దీంతో ఏదో తేడా జరుగుతుందనే అనుమానం ఉద్యోగుల్లో మొదలైంది. చాలా చోట్ల ఎమ్మెల్యేలు లేఖలు ఇచ్చిన వారికి నచ్చిన చోట్ల పోస్టింగులు ఇచ్చారనే ప్రచారం తెరపైకి రావడంతో వారి ఆందోళన మరింత పెరిగిపోయింది. ఇప్పటికీ ఎవరికి ఎక్కడ పోస్టింగ్ ఇచ్చారో సమాచారం లేదు. అసలెప్పుడు ఇస్తారో కూడా తెలియకుండా ఉంది. బదిలీ ప్రక్రియ పూర్తయినా జిల్లాలో ప్రస్తుతం సాగుతున్న రీసర్వే పూర్తయ్యే వరకు ఇప్పుడు పని చేస్తున్న వారిని ఆయాచోట్ల ఉంచుతారని ప్రచారం కూడా జరుగుతోంది. దీనిపై సర్వే విభాగం ఏడీ జాషువాను సంప్రదించగా బదిలీ ప్రక్రియ చాలా పారదర్శకంగా జరిగిందన్నారు.

ద్వారకాతిరుమల కేంద్రంగా ప్రత్యేక పర్యాటకం

మూడు రోజులు బస చేసేలా ప్రతిపాదనలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పర్యాటకాభివృద్ధిలో భాగంగా ఏలూరు జిల్లాలో యాత్రికుల కోసం ప్రత్యేక టూర్ ప్యాకేజీని పర్యాటక శాఖ ప్రతిపాదించింది. ప్రధాన పుణ్య క్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రం కేంద్రంగా, ఇక్కడి హరిత హోటల్‌లో బస చేసి జిల్లాలోని ప్రధాన పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలను చుట్టేశాలా మూడు పగళ్లు, రెండు రాత్రుల కోసం ప్యాకేజీ తయారు చేశారు. వీటి ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపినట్లు జిల్లా టూరిజం మేనేజర్ ఎస్.పట్టాభిరామన్న తెలిపారు.

1వ రోజు.. మొదటి రోజు ద్వారకాతిరుమల వద్ద ఉదయం 7 గంటలకు యాత్ర మొదలవుతుంది. ఇక్కడి నుంచి గుంటుపల్లి బౌద్ధగుహలకు చేరి వీటి వీక్షణ అనంతరం మద్ది ఆంజనేయ స్వామి, గోకుల తిరుమల పారిజాతగిరి దేవాలయాలను దర్శించి మధ్యాహ్నం 12.30 గంటలకు పోలవరం చేరతారు. ప్రాజెక్టు వీక్షణ అనంతరం మధ్యాహ్నం భోజనం చేసి తిరిగి సాయంత్రం 3 గంటలకు పట్టిసీమ వీరభద్రస్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం ద్వారకా తిరుమలకు తిరుగు పయనమవుతారు.



2వ రోజు.. ఉదయం 6.30 గంటలకు బయల్దేరి 9.30 గంటల కల్లా గండి పోశమ్మ ఆలయంలోని బోటింగ్ పాయింట్‌కు ప్రత్యేక వాహనంలో చేరతారు. ఇక్కడి నుంచి సర్ ఆర్థర్ కాటన్ బోట్‌పై పాపికొండల యాత్ర చేస్తారు. బోట్‌లోనే లంచ్, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. తిరిగి 5.30 గంటలకు గండి పోశమ్మ గుడికి చేరతారు. అక్కడి నుంచి రాత్రి 7.30 గంటల కల్లా ఏలూరు మీదుగా ద్వారకాతిరుమలకు చేరతారు.

3వ రోజు.. చివరి రోజు ఆహ్లాదకరమైన కొల్లేరు సరస్సు వీక్షణ ఉంటుంది. ఉదయం 8 గంటలకు బయలు ఆటపాక పక్షుల కేంద్రానికి చేరతారు. ఇక్కడి నుంచి బుట్టాయగూడెం మండలంలోని గుబ్బలమంగమ్మ ఆలయానికి తీసుకెళ్తారు. ఆ తరువాత జల్లేరు జలాశయం, ముంజులూరు వాటర్ ఫాల్స్ వీక్షణ ఉంటుంది. సాయంత్రానికి ద్వారకాతిరుమలలోని హరిత హోటల్‌కు చేర్చడంతో యాత్ర ముగుస్తుంది.

ఉరకలేస్తున్న గోదావరి

ఆచంట, న్యూస్‌టుడే: ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహంతో గోదావరి ఉరకలేస్తోంది. బుధవారం రాత్రికి జిల్లాలో ఏటిగట్టు దిగువ లంక భూముల సమీపానికి నీరు చేరింది. ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజీ గేట్లన్నీ తెరచి 2 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని దిగువకు వదులుతున్నారు. నాలుగైదు రోజుల క్రితం వరకు 50 వేల క్యూసెక్కులు మాత్రమే వదిలాది. వరద 9 లక్షల క్యూసెక్కులకు చేరితే సిద్ధాంతం, పరివాహక లంక భూములు, పెదమల్లం, అయోధ్యలంక వంటి గ్రామాల్లోకి నీరు చేరుతుంది.

(c) eenadu

సైబర్ వలలో చిక్కి.. ఆర్థికంగా మోసపోయి

బాబు జాగ్రత్త అంటూ లేఖ.. మహిళ బలవన్మరణం

అనూష (పాత చిత్రం)

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: ఇంటి నుంచి పని(వర్క్ ఫ్రం హోమ్) అంటూ సైబర్ వలలో పడిన ఓ మహిళ ఆర్థికంగా మోసపోయి చివరకు బలవన్మరణానికి పాల్పడింది. ఎస్సై శ్రీలత వివరాల ప్రకారం.. ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలోని కంచు స్తంభం పాలెం వాసి అనూషకు దగ్గరి బంధువైన వెంకన్నబాబుతో ఐదేళ్ల కిందట వివాహమైంది. దంపతులకు కుమారుడు ఉన్నాడు. కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలోని తులసీనగర్‌లో ఉంటున్నారు. అనూష టెలిగ్రామ్ యాప్‌లో ఇంటి నుంచి పని అంటూ ప్రకటన చూసి అనుసరించింది. ముందు రూ.1000 కట్టింది. దీంతో ఆమెకు రూ.7 వేలు వచ్చినట్టు యాప్‌లో కనిపిస్తున్నా తన బ్యాంకు ఖాతాలోకి మాత్రం బదిలీ అవలేదు. వారిచ్చిన టాస్కులకు ఆకర్షితురాలైన ఆమె తర్వాత కూడా బంగారం అమ్మి పెట్టుబడి పెట్టింది. ఈ క్రమంలో సుమారు రూ.లక్ష పోగొట్టుకుంది. ఆర్థికంగా సమస్య లేకపోయినా.. తనకు జరిగిన మోసానికి అనూష కలత చెందింది. మంగళవారం రాత్రి కుమారుడిని నిద్రపుచ్చి అనూష ఫ్యాన్‌కు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఆత్మహత్యకు ముందు తన మాదిరి టెలిగ్రామ్ యాప్ వలలో పడి మోసపోవద్దని, బాబు జాగ్రత్త అంటూ లేఖ రాసింది. బుధవారం శవపరీక్ష అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

అధికారుల ఒత్తిళ్లతో.. ఉద్యోగి ఆత్మహత్య

లేఖ ఆధారంగా కేసు నమోదు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ఇరగవరం మండలం కొత్తపాడు సొసైటీ కార్యదర్శిగా పని చేసిన పాలకొల్లు మండలం దగ్గులూరు వాసి చల్ల వీరవెంకట సత్యసాయిబాబా ఈ ఏడాది ఏప్రిల్ 25న ఆత్మహత్యకు పాల్పడ్డారు. అతడి భార్య వీరవెంకట లక్ష్మి ఇటీవల ఇల్లు శుభ్రం చేస్తుండగా గతంలో సాయిబాబా రాసిన లేఖ లభ్యమైంది. అధికారుల ఒత్తిళ్లు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఆ లేఖలో ఉండటంతో ఆమె పాలకొల్లు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ గోపాలకృష్ణ తెలిపారు.

రైలు నుంచి జారిపడి.. చికిత్స పొందుతూ మృతి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని రైలు నుంచి జారి పడిన ఓ వ్యక్తి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు భీమవరం రైల్వే ఎస్సై ఎం.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈనెల 1న చెరుకువాడ రైల్వే ట్రాక్‌పై రైలు నుంచి జారి పడిన వ్యక్తి తలకు గాయం కావడంతో భీమవరం రైల్వే సిబ్బంది శ్రీనివాస్, రాజు బాబు అతన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. పరిస్థితి విషమించడంతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయసు 50 ఏళ్లని అతని పూర్తి వివరాలు తెలియరాలేదన్నారు.

వాహనం ఢీకొని ఏలూరు నేరవార్తలు: దువ్వ- తేతలి మార్గం మధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో.. గత నెల 24న సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఆమె మృతి చెందారు. వృద్ధురాలి ఆచూకీ తెలియాల్సి ఉంది.

కాలువలో పడి వృద్ధురాలు.. **ఉంగుటూరు, న్యూస్‌టుడే:** కాలువలో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన కాగుపాడులో చోటుచేసుకుంది. చేబ్రోలు పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఆళ్ల అప్పాయమ్మ(70) కుమార్తె కంది రామలక్ష్మితో కలిసి నివసిస్తున్నారు. ఈ నెల 4న కాలకృత్యాలు తీర్చుకునేందుకు స్థానిక కాలువ గట్టు వద్దకెళ్లిన అప్పాయమ్మ తిరిగి రాలేదు. ఈ క్రమంలో అప్పారావుపేట సమీప ముదురు కాలువలో వృద్ధురాలి మృతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించారు. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెంది ఉండొచ్చని మృతురాలి కుమార్తె రామలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

నగదు అపహరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఓ కళాశాలలోని అధ్యాపకురాలికి చెందిన రూ.లక్షలకు పైగా నగదు అపహరణ జరిగింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది. వేరే అవసరాల నిమిత్తం తీసుకెళ్లాల్సిన నగదును కళాశాల ముగిశాక తీసుకెళ్దామని ఓ చోట భద్రపరిచారు. కొద్దిసేపటి తర్వాత వచ్చి చూసుకునేసరికి నగదు మాయమైంది. దీనిపై పోలీసులకు అందిన సమాచారం మేరకు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, ఆర్థరైటిస్, గౌట్, SLE మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 12-7-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
AH అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భీమవరం బ్రాంచ్-(00818), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

హోమ్ లోన్ ఖాతా నెంబరు : 35237136705
హోమ్ టాప్ అప్ లోన్ ఖాతా నెంబరు : 39803576846

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమవరం బ్రాంచ్-00818, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)) ప్రకారము మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి రూలు 3తో చదివే సదరు సెక్షన్ 13 (2) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : శ్రీ వెంకట సత్య సుబ్బరాజు నడింపల్లి, తండ్రి : సూరప రాజు,** ఫ్లాటు నెం.జి1, శేషాద్రి టవర్స్, శివరావుపేట, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202. **ఆస్థి చిరునామా : శ్రీ వెంకట సత్య సుబ్బరాజు నడింపల్లి, తండ్రి : సూరపరాజు,** సమీప డోర్ నెం.27-17-52, ఫ్లాటు నెం.జి1, గ్రౌండ్ ఫ్లోర్ (స్టిల్ట్ + జి1), ఆర్.యస్.నెం.83, 83/1 లలోని, జియస్ఆర్ రాయల్-బి బ్లాకు, ఏయస్ఆర్ నగర్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202 వారి బకాయి మొత్తం **తేది.21-04-2025 నాటికి రూ.96,57,205.00 (అక్షరాలా తొంభై ఆరు లక్షల యాభై ఏడు వేల రెండు వందల ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.23.04.2025** న సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. **తేది.01-05-2025న ఈనాడు (తెలుగు), హిందూ (ఇంగ్లీషు)** పత్రికా ప్రమరణ చేయడమైనది.

ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని రూల్సు నందలి రూల్స్ 6 & 8 లతో చదివే సదరు సెక్షన్ 13(4) ప్రకారము **ది.03.07.2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకామునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **రూ.96,57,205.00** మరియు **తేది.21.04.2025** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమవరం బ్రాంచ్-00818, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతల/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

స్థలము : పశ్చిమ గోదావరి జిల్లా, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ భీమవరం ఎస్ఆర్ఓ పరిమితులలో, భీమవరం మండలం, భీమవరంలోని మునిసిపల్ ఏరియా, ఏఎస్సార్ నగర్, 34వ వార్డు, డోర్ నెం.27-17-52, ఆర్ ఎస్ నెంలు.83, 83/1 లో ఉన్న మొత్తం విస్తీర్ణం 1993.21 చ॥గ॥లలో 1277.1 చ॥గ॥లలోని 80.1 చ॥గ॥ల అవిభాజ్యపు అనిర్దిష్టపు స్థలం విస్తీర్ణం. ఈ ఆస్తి శ్రీ వెంకట సత్య సుబ్బ రాజు నడింపల్లి, తండ్రి : సూరపరాజు గారికి రిజిస్ట్రేషన్ సేల్ సియస్ నెం.6257/2015, డాక్యుమెంట్ నెం.6092/2015, తేదీ: 10.09.2015 ప్రకారం చెందినది. **హద్దులు : తూర్పు :** కెఆర్‌సి టవర్స్ గోడ కొంతమేర మరియు అల్లూరి వెంకట సోమరాజు స్థలం మరియు ఇతరుల స్థలం కొంతమేర, **దక్షిణం:** 33 అడుగుల వెడల్పు రోడ్, **పడమర:** 60 అడుగుల వెడల్పు మాస్టర్ ప్లాన్ రోడ్, **ఉత్తరం:** గాదిరాజు సింధు స్థలం కొంతమేర మరియు కెఆర్‌సి టవర్స్ గోడ కొంతమేర.

ఫ్లాట్ : తేది.10.09.2025 నాటి దస్తావేజు నెం.6091/2015 వైడ్ రిజిష్టర్డ్ సేల్ సీఎస్ నెం.6256/2015 ప్రకారం శ్రీ వెంకట సత్య సుబ్బ రాజు నడింపల్లి, తండ్రి : సూరపరాజు గారికి చెందిన 1993.21 చ॥గ॥ల స్థలంలో నిర్మితమైన "జిఎస్ఆర్ రాయల్" అపార్ట్‌మెంట్ నందు "బి" బ్లాక్ లో 2050 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కామన్ ఏరియా, కారిడార్, స్టెయిర్‌కేస్ మరియు కామన్ కార్ పార్కింగ్ ఏరియా 200 చ॥అ॥లతో గల గ్రౌండ్ ఫ్లోర్ లోని మల్టీస్టోరీడ్ (స్టిల్ట్+గ్రౌండ్+ఫోర్ అప్పర్ ఫ్లోర్లు) మూడు బెడ్ రూమ్‌ల ఫ్లాట్ నెం.జి-2. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

ప్రదేశం : భీమవరం
తేది : 03.07.2025
సం/-అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వయసులో చిన్న.. ప్రతిభలో మిన్న

కత్తి యుద్ధంలో రాణిస్తున్న చిచ్చర పిడుగులు

అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వీళ్లు పిల్లలు కాదు ఆటల్లో పిడుగులు. పట్టుమని పదేళ్లు నిండని ఈ బాలలు ఫెన్సింగ్‌లో చిచ్చర పిడుగులు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటారు. అంతర్జాతీయంగా ప్రతిభ చాటుతామంటున్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ నెల 5, 6, 7 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించారు. ఆగస్టు 1 నుంచి 4 వరకు థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కత్తి యుద్ధం (ఫెన్సింగ్) అనగానే భయపడతారు. అలాంటి ఆటలో మెలకువలు తెలుసుకుంటే విజయాలను సొంతం చేసుకోవచ్చని ఈ చిచ్చర పిడుగులు చెబుతున్నారు.

● పేరు- ★ చదువు ❖ ఈవెంట్

ఫెన్సింగ్ పోటీల్లో క్రీడాకారులు

● ముదునూరి హర్షిత్ శ్రీవర్మ ★ 3వ తరగతి ❖ ఫాయిల్

లక్ష్యం- జాతీయ స్థాయిలో సిల్వర్ పతకం అందుకున్నా. చదువుతో పాటు ఫెన్సింగ్‌లో రాణించి అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలనే పట్టుదల ఉంది. పోటీలో ఏకాగ్రతతో వ్యవహరించాలి. అంతర్జాతీయ స్థాయి పోటీల స్థాయి వరకు క్రీడాకారులు వచ్చారంటే తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఆడితే ఏ దేశమైనా, క్రీడాకారులెవరైనా మనం విజయం సొంతం చేసుకోవచ్చు.

● వాగిరి విస్మయ ★ 3వ తరగతి ❖ ఫాయిల్

లక్ష్యం- రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయి. పోటీల్లో గెలుపు ఓటములు సహజం, నేనైతే పతకం సాధించడంపైనే గురిపెడతా. జాతీయస్థాయిలో బంగారు పతకం అందుకున్నా. అదే ఉత్సాహంతో అంతర్జాతీయ పోటీల్లో కూడా విజయం సాధిస్తానన్న నమ్మకం ఉంది.

● కందికట్ల ఆన్యా బెన్ ★ 4వ తరగతి ❖ ఫాయిల్

లక్ష్యం- రాష్ట్రస్థాయిలో వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో ఆడాను. ఒక్కోసారి పతకం చేతులారా జారవిడుచుకునేదాన్ని. అలా చేయకుండా ఉండాలంటే ఎలా ఆడాలో మెలకువలు తెలుసుకున్నా. ఇప్పుడు జాతీయస్థాయిలో పతకమే కాదు అంతర్జాతీయంగా విజయం సాధిస్తానన్న ధీమా ఉంది.

● ఇందుకూరి అహన్‌వర్మ ★ 5వ తరగతి ❖ ఈపీ

లక్ష్యం- ఫెన్సింగ్ అంటే ఇష్టం. ఆటలో ఎలాగైనా ప్రతిభ చాటాలనుకున్నా. శిక్షణ పొందుతున్న సమయంలోనే జిల్లా స్థాయిలో పాల్గొన్నా. ఆటపై నమ్మకం కలిగింది. పోటీల్లో విజయం సాధించగలను అనుకున్నా. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు అందుకున్నా. అంతర్జాతీయంగా మరెన్నో విజయాలు అందుకోవాలనుకుంటున్నా.

మురికి వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తా

కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన మురికి వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ తీవ్రంగా ఖండించారు. భీమవరంలోని భాజపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరిగి సభ్యులు, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలన్నారు. సభ్య సమాజం, మహిళలు తల దించుకునేలా ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ విషయమై సీఎం చంద్రబాబునాయుడు, హోం మంత్రి అనితతో మాట్లాడతానన్నారు. భాజపా జిల్లా అధ్యక్షురాలు ఐ.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే ఆవిష్కరణలు చేయాలి

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి డైరెక్టర్ రమణారావు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: దేశ చరిత్రలో నిలిచిపోయే ఆవిష్కరణలు చేపట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఎన్ఐటీ రమణారావు అన్నారు. స్థానిక ఎన్ఐటీ ప్రాంగణంలో 'కంప్యూటర్ ఆధారిత ప్రోటీన్ సైన్స్ ఇన్నోవేషన్స్' అనే అంశంపై ఆన్‌లైన్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం వంటి సాంకేతికతల సహాయంతో నాణ్యమైన పరిశోధనలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్ రెడ్డి, ఆచార్యులు నిషా అమర్‌నాథ్ జోనియా, డాక్టర్ శరద ప్రసన్న మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు పచ్చదనంతో నిండాలి: డీఈవో

వేండ్ర పాఠశాలలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న నారాయణ

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాఠశాల ఆవరణలో పచ్చని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ సూచించారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం వేండ్ర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల తరగతి గదులు, ల్యాబ్‌లను పరిశీలించి పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రధానోపాధ్యాయుడు జె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గవర్నర్ నుంచి అవార్డు అందుకుంటున్న రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా ఛైర్మన్ శివరామభద్రిరాజు, జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ ఎన్వీ వేణుగోపాల్, విజ్జాన్ డీఈవో వెంకటరమణ (కుడి నుంచి ఎడమకు)

పశ్చిమకు.. ఉత్తమ జిల్లా అవార్డు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ఉత్తమ సేవలందించినందుకు 2022-23కి సంబంధించి పశ్చిమ గోదావరికి ఉత్తమ జిల్లా అవార్డు లభించింది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డును రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా ఛైర్మన్ శివరామభద్రిరాజు అందుకున్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లా మొదటి ఏడాదిలోనే అవార్డు దక్కించుకోవడం అభినందనీయమంటూ గవర్నర్ ప్రశంసించారు. రెడ్‌క్రాస్‌కు నిధుల సేకరణలో విశేషమైన కృషి చేసినందుకు జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, విజ్జాన్ డీఈవో వెంకటరమణ సైతం అవార్డులు అందుకున్నారు. వారికి కలెక్టర్ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

ప్రమాదాలు లేకుండా పరిశ్రమల నిర్వహణ: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని పరిశ్రమల్లో ఎక్కడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో ఆమె బుధవారం క్యాంపు కార్యాలయం నుంచి గూగుల్ మీట్ నిర్వహించారు. పరిశ్రమల్లో నిబంధనల ప్రకారం మాక్‌డ్రిల్ నిర్వహించి అప్రమత్తంగా ఉండేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదకర కెమికల్స్ కలిగిన మూడు పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో తణుకు ది ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్, తణుకు జయలక్ష్మి ఫెర్టిలైజర్ నిర్వహణలో ఉండగా నిడదవోలు పేపర్ మిల్లు మూసివేశారని తెలిపారు. పలు అంశాలపై చర్చించి సూచనలు అందజేశారు.

దీర్ఘకాల ప్రాతిపదికన ఆర్టీసీ స్థలాల లీజు: డీపీటీవో

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ స్థలాలను దీర్ఘకాల ప్రాతిపదికన లీజుకు ఇస్తామని జిల్లా ప్రజా రవాణాధికారిణి షేక్ షబ్బాం తెలిపారు. స్థానిక డీపీటీవో కార్యాలయంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. షబ్బాం మాట్లాడుతూ.. కలిదిండి, భీమవరం, ఆకివీడులో ఆర్టీసీకి చెందిన స్థలాలు ఖాళీగా ఉన్నాయన్నారు. పలు వివరాలను ఆమె వివరించారు. ఏలూరు డిపో మేనేజరు బి.వాణి, డీఈ బీవీ రావు, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సహాయ కమిషనర్ మాట్లాడుతున్నా..

పన్ను చెల్లించాలని అగంతుకుడి ఫోన్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ మాట్లాడుతున్నా.. మీ దుకాణాల అద్దె పన్నులు వెంటనే చెల్లించాలంటూ ఓ ఆగంతుకుడు నగరంలోని పలువురు వ్యాపారులకు ఫోను చేశాడు. పేటీఎం స్కానర్ పాఠ్యాంశాలు పంపాడు. కొందరికి అనుమానం వచ్చి అధికారులను సంప్రదిస్తే.. అసలు విషయం వెలుగు చూసింది. అధికారులు ఆ ఫోను నంబరును పరిశీలించగా.. మధ్యప్రదేశ్‌కు చెందినదిగా గుర్తించారు. అడిషనల్ కమిషనర్ చంద్రయ్య మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పన్నులు కట్టుకునేందుకు ఎలాంటి పేటీఎం, గూగుల్ పే, ఫోను పే వినియోగించదని స్పష్టం చేశారు. దుకాణదారులు సంస్థ కార్యాలయంలో లేదా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లేదా వార్డు సచివాలయాల్లో పన్ను చెల్లించవచ్చన్నారు. తాజా ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ప్రజా చైతన్యానికి సైకిల్ యాత్ర

నరసాపురం చేరుకున్న తెలంగాణ యువతి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మహిళా సాధికారత, చైతన్యం, శిరస్త్రాణం, సీటు బెల్టు వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సైకిల్ యాత్ర చేస్తున్న తెలంగాణ యువతి బుధవారం భీమవరం మీదుగా నరసాపురం చేరుకున్నారు. తెలంగాణలోని కామారెడ్డి జిల్లా సోమారంపేటకు చెందిన వెన్నెల గత నెల 14న హైదరాబాద్‌లో సైకిల్ యాత్ర ప్రారంభించారు. అప్పటి రోజుకు సగటున 70 కిలోమీటర్ల చొప్పున దాదాపు 11 వందల కిలోమీటర్ల మేర సైకిల్‌పై ప్రయాణించానని ఆమె తెలిపారు. నరసాపురం నుంచి అమలాపురం, రాజమహేంద్రవరం, విశాఖపట్నం మీదుగా శ్రీకాకుళం వరకు, అక్కడి నుంచి ఖమ్మం మీదుగా హైదరాబాద్‌కు మరో 40 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగిస్తానని వెన్నెల తెలిపారు.

సౌత్ ఇండియా ఉమెన్ అచీవర్స్ అవార్డు

అవార్డు అందుకున్న వేగేశ్న శ్రీదేవి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని వైద్యురాలు వేగేశ్న కృష్ణంరాజు స్మారక ఆశ్రమం నిర్వాహకులు వేగేశ్న శ్రీదేవి ప్రతిష్ఠాత్మకమైన సౌత్ ఇండియా ఉమెన్ అచీవర్స్ పురస్కారం అందుకున్నారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందుకున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యరంగంలో శ్రీదేవి చేస్తున్న సేవలకు ట్వెల్ సంస్థ 2025కు గాను వైద్యసేవల విభాగంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తనకు పురస్కారం అందజేసినట్లు తెలిపారు.

ప్రపంచాన్ని మారుస్తున్న నిశబ్ద విప్లవం రసాయనశాస్త్రం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మానవ జీవనంలో రసాయనశాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రపంచాన్ని మారుస్తున్న నిశబ్ద విప్లవమని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం ప్రాంగణంలో కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును బుధవారం ప్రసన్నశ్రీ తదితరులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఆర్గానిక్ అనలిటికల్ అండ్ ఫార్మాస్యూటికల్ డెవలప్మెంట్' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో వీసీ మాట్లాడుతూ కొవిడ్ మహమ్మారి తర్వాత ఆరోగ్య వ్యవస్థ సంస్కరణల్లో అద్భుతమైన పురోగతి సాధించామన్నారు. జనరిక్ ఔషధాల తయారీ, ఎగుమతుల్లో దేశం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. యూఎస్ఏలోని రోవాన్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు కె.వి.రామానుజాచారి మాట్లాడుతూ వైద్యానికి స్వర్ణయుగం అనే కాలంలో మనం జీవిస్తున్నామన్నారు. కానీ కొన్ని ప్రాణాంతక రోగాలకు ఇప్పటికీ మందులు అందుబాటులో లేవని, వీటిపై విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. జన్యు చికిత్సకు సంబంధించి మెరుగైన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.అశోక్, ఆచార్యులు బి.జగన్మోహన్ రెడ్డి, కె.దీప్తి, టీవీ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ తదితరులు

కొత్త విషయాలు నేర్చుకున్నాం

తొలిసారిగా ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాం. మా లక్ష్యాలకు చేరుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఉన్నత చదువులు అభ్యసించడంపై ఆసక్తి పెరగడంతో పాటు పరిశోధనలపై దృష్టి పెట్టే విధంగా స్ఫూర్తిని పొందాం. -బి.భార్గవి, ఆర్గానిక్ కెమిస్ట్రీ

పరిశోధనలపై దృష్టి సారిస్తా

భవిష్యత్తులో పరిశోధనలపై దృష్టి సారించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. పరిశ్రమల్లో మందుల తయారీ, ఉద్యోగ అవకాశాలు, ఫార్మాలో భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాల గురించి క్షుణ్నంగా తెలుసుకున్నా. వైద్యం లేని రోగాలకు మందులు కనుగొనేందుకు జరుగుతున్న పరిశోధనపై దృష్టి సారించే అవకాశం లభించింది. - ఆర్.హైందవి, బీఫార్మసీ

641 కిలోల గంజాయి ధ్వంసం

డంపింగ్ యార్డులో వేస్తున్న అద్నాన్ నయీం అస్మి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 64 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 641.544 కిలోల గంజాయిని ధ్వంసం చేసినట్లు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం కొండవీడు గ్రామ పరిధిలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ వద్ద ధ్వంసం చేశామన్నారు. మధ్యవర్తుల సమక్షంలో కేసుల వారీగా తూకం వేసి పరిశీలించామన్నారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద, శిక్షణ డీఎస్పీ కె.మానస, సీఐలు వి.పుల్లారావు, దేశింశెట్టి వెంకటేశ్వరరావు, ఆబ్కారీ సీఐ కె.బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో తల్లిపై కత్తిపీటతో దాడి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో తల్లి తలపై కత్తి పీటతో కొడుకు దాడి చేయడంతో గాయాలతో ఆసుపత్రిపాలైన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాడవల్లికి చెందిన నిమ్మగడ్డ మేరమ్మ అనారోగ్యంతో మంచంలో ఉంది. ఆమె బాగోగులు భర్త నాగేశ్వరరావు చూసుకుంటున్నారు. మద్యానికి బానిసైన వారి ఆఖరి కుమారుడు విజయ్‌కుమార్ భార్యను వదిలేసి తల్లిదండ్రులు వద్దే ఉంటున్నాడు. మంగళవారం రాత్రి మద్యం మత్తులో విజయ్‌కుమార్ కత్తిపీటతో మేరమ్మ తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా రక్త స్రావమైంది. దీంతో క్షతగాత్రురాలిని 108లో గుడివాడ ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పొరపాట్లను సహించబోం

రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్

కోడిగుడ్ల నాణ్యతను పరిశీలిస్తున్న విజయప్రతాప్‌రెడ్డి

ఏలూరు అర్బన్, భీమడోలు, న్యూస్‌టుడే: విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమల్లో పొరపాట్లు జరిగితే సహించబోమని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లాలోని పలు పాఠశాలలు, రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తొలుత ఏలూరు మహాత్మాజ్యోతిబా పులే గురుకుల పాఠశాలలో వంటశాల, నిల్వల గదిని పరిశీలించారు. 45-55 గ్రాముల బరువు ఉండాల్సిన కోడిగుడ్లలో కొన్ని 31 గ్రాములు మాత్రమే ఉండటాన్ని గమనించారు. తక్కువ బరువున్న వాటిని వెనక్కు పంపాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భీమడోలు మండలం గుండుగొలనులో రేషన్ దుకాణం, మండల పరిషత్తు, జడ్పీ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసే సన్న బియ్యంలో పోషక విలువలుంటాయని, అన్నం వండేటప్పుడు గంజి వార్చొద్దన్నారు. అనంతరం పాతూరు ఎంఎల్ఎస్ పాయింట్‌ను పరిశీలించారు. ద్వారకాతిరుమల మండలం అంబేడ్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాల, నిల్వల గదిని తనిఖీ చేశారు. విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట బీసీ సంక్షేమాధికారిణి నాగరాణి, డీఎస్వో విలియమ్స్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి తదితరులు ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

మీ జాగ్రత్త మీదేనట.. రోజూ ఇంతేనట!

వంతెనల నిర్మాణంతో ప్రజలకు అవస్థలు తొలగిపోతాయి. ఏలూరులో మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. ఏలూరు పవర్‌పేటలోని రైల్వే అండర్‌పాస్ వంతెన మార్గంలో 365 రోజులూ నీళ్లు ఊరుతూనే ఉంటాయి. నీటిని ఇంజిన్లతో తోడుతూనే ఉంటారు. నిరంతర నీటి ప్రవాహంతో మార్గమంతా నాచుపట్టింది. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా జారిపడిపోయే ప్రమాదం ఉంది. ఇక వానాకాలంలో అవస్థలు రెట్టింపవుతున్నాయి. అధికారులు పరిశీలించి శాశ్వత ప్రాతిపదికన నీరు రాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – ఈనాడు, ఏలూరు

పవర్‌పేట రైల్వే అండర్‌పాస్ వంతెన మార్గంలో నీటిలో రాకపోకలు


నాచు పట్టిన మార్గం

గోడపై రాసిన హెచ్చరిక

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52843.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9010680011, 9989371122.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అసిస్టెంట్ క్లర్కులు కావలెను. వివరములకు Website: https://www.aryapuram-bank.com/career.html సంప్రదించండి. Ph: 0883-2473550.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

DTP ఆపరేటర్ కావలెను. ఇంటర్/డిగ్రీ జీతం: 10,000 to 12000. ఏలూరు, కొత్తపేట 12 పంపుల సెంటర్ వారికి ప్రాధాన్యత. సెల్: 75696 56849.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

భీమవరం

• భీమవరం • ఉండి

పరిసరాల శుభ్రతతో డెంగీ దూరం

పాలకోడేరులో వైద్య సిబ్బంది ర్యాలీ

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో డెంగీ వంటి రోగాలు దరిచేరవని పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.గులాబ్‌రాజ్‌కుమార్ తెలిపారు. బుధవారం పాలకోడేరులో జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డాక్టరు స్వర్ణనిరంజని, సీహెచ్‌వో ఎం.సత్యనారాయణ, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్వోల పాత్ర కీలకం

ధ్రువపత్రాలు అందుకున్న బీఎల్వోలు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం నిబంధనలకు పోలింగ్ క్షేత్రస్థాయిలో లక్ష్యాలు పూర్తి చేయాల్సిన బాధ్యత బీఎల్వోలపై ఉందని తహసీల్దార్ రాంబాబు అన్నారు. మున్సిపల్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మీ పాత్ర ఎంతో కీలకమని నిబంధనలపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న 60 మందికి ధ్రువపత్రాలు అందించారు. శిక్షకులు కీర్తి, వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఆర్‌ఐ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాల్సిందే

అనాకోడేరు, కొమరాడ(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: పొలాలను వ్యవసాయేతర భూములుగా మార్చేటప్పుడు కచ్చితంగా నిబంధనలు పాటించాల్సిందేనని తహసీల్దార్ రావి రాంబాబు స్పష్టం చేశారు. భీమవరం మండలం అనాకోడేరులో పూడిక చేస్తున్న ప్రాంతాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఆ భూమి వివరాలపై ఆరా తీశారు. భూమి మార్పిడి పన్ను తగినంత చెల్లించిన తర్వాతే మిగిలిన ప్రక్రియ కొనసాగించాలన్నారు. మండలంలో ఎక్కడా దానికి విరుద్ధంగా జరగడానికి వీల్లేదన్నారు. క్షేత్రస్థాయిలో వీఆర్వోలు ఆ విషయంపై నిఘా ఉంచాలన్నారు. తర్వాత కొమరాడలో పేదల కాలనీకి వెళ్లి అక్కడ పరిస్థితిని పరిశీలించారు. ఆయన వెంట వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పాఠశాల బాగుకు కదిలిన తల్లిదండ్రులు

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: తమ పిల్లలు చదువుతున్న పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనిలో మహదేవపట్నం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు పాలు పంచుకున్నారు. ఉత్తరపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఈ సంఘటన జరిగింది. గతంలో బాగా పల్లంగా ఉన్న ఖాళీ ప్రదేశంలో మట్టి పూడిక పనులను అక్కడి నీటి వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టారు. నేల ఎత్తు పల్లాలుగా మారడంతో ఆ ప్రాంతాన్ని చదును చేసే పనిలో భాగస్వాములయ్యారు. ఆ పాఠశాలకు ఇటీవల కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయుడు పీవీ సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారు.

ప్రత్యేక రైలుకు స్వాగతం

ఆకివీడు, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి ప్రతి బుధవారం అరుణాచలం వెళ్లే రైలును బుధవారం ప్రారంభించిన సందర్భంగా ఆకివీడు వచ్చిన రైలుకు కూటమి నాయకులు, ప్రయాణికులు స్వాగతం పలికారు. అరుణాచలం రైలుని ఆకివీడు మీదుగా.. ఆకివీడు రైల్వే స్టేషన్‌లో హాల్ట్ ఇచ్చేందుకు కృషి చేసిన కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజుకు ధన్యవాదాలు తెలిపారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, గొంట్లా గణపతి, గంధం ఉమా తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం రైల్వేస్టేషన్‌లో బుధవారం భాజపా నాయకులు జాతీయ జెండాలతో ఘన స్వాగతం పలికారు. భాజపా మండలాధ్యక్షుడు వేండ్ర దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి ఏబీవీపీ కృషి

మొక్క నాటుతున్న శ్రీనివాసవర్మ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా భీమవరంలోని ఏఆర్‌కేఆర్ పురపాలకోన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్క నాటారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. విద్యారంగ అభివృద్ధికి 77 ఏళ్లుగా ఏబీవీపీ చేస్తున్న కృషిని వివరించారు. తెదేపా నాయకుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, ఏబీవీపీ ప్రతినిధులు కె.దిన్నుచందు, ఆర్.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

ఆప్యాయత,
ప్రేమానురాగాలకు
మారుపేరుగా నిలిచిన
మీ ఆకస్మిక మరణం మాకు
ఎప్పటికీ తీరని లోటు.
మీ పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ జవ్వాది పీతాంబర వీరవెంకటస్వామి
నవుడూరు
జననం: 02-11-1969 మరణం: 02-07-2025

భార్య: జవ్వాది నాగలక్ష్మి

తండ్రి: జవ్వాది సూర్యకనకం తల్లి: వీరవెంకటశేషవేణి
కుమారులు: జవ్వాది సూర్యకనకం, జవ్వాది అహిష్
కుమార్తె: వీరవెంకటశేషవేణి
సోదరుడు: జవ్వాది సూర్య గణేష్ - శ్రీదేవి భ్రమరాంబ
సోదరి: రుద్ర సత్యవతి - రుద్ర మురళీమోహన్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకార్యం: ది. 12-07-2025 శనివారం, ప॥గో॥జిల్లా, వీరవాసరం మండలం, నవుడూరు గ్రామంలో మా స్వగృహం నందు జరుపబడును.

యూనియన్ బైంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

రీజనల్ ఆఫీస్ భీమవరం

డి.నెం.22-13-34, 2వ అంతస్తు, ఎమ్ స్క్వేర్ బిల్డింగ్, వెంకయ్య నాయుడు వీధి, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా. ఫోన్ నెం. : 08816-236296, ఈ-మెయిల్ : cag.robhimavaram@unionbankofindia.bank

లీజుకు ఆవరణ కావలెను

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌కి పశ్చిమ గోదావరి జిల్లా నందలి పాలకొల్లు, వీరవాసరం లలో 12 నెలల కాల వ్యవధికి తాత్కాలికంగా **RSETI (Rural Self Employment Training Institute)** కొరకు పార్కింగ్ సదుపాయంతో పాటు వీలైనంతవరకు గ్రౌండ్ ఫ్లోర్‌లో బాగా నిర్మించబడిన/నిర్మాణంలో ఉన్న ప్రాంగణం కావలెను.

యాజమాన్యం/లీజు హక్కులు లేదా యజమానుల తరపున చర్చలు జరిపే అధికారాన్ని కలిగి ఉన్న వెండర్స్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, డోర్ నెం. 22-13-34, 2వ అంతస్తు, ఎమ్ స్క్వేర్ బిల్డింగ్, వెంకయ్య నాయుడు వీధి, భీమవరం-534201** నుండి సాంకేతిక బిడ్ మరియు ధర బిడ్ ఫార్మాట్‌లను **10.07.2025** నుండి **30.07.2025** వరకు కార్యాలయం పని వేళల్లో పొందవచ్చును. లేదా **website: www.unionbankofindia.com & https:// tenders.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

ఈ దిగువ తెలిపిన ప్రాంతములలో కార్పెట్ ఏరియా (చ.అ.లు) కలిగిన వాణిజ్య ప్రాంగణాలు లీజుకు కావలెను.
పాలకొల్లు = 3100 నుండి 6350 +/- 10% చ.అ.లు /
వీరవాసరం = 3100 నుండి 6350 +/- 10% చ.అ.లు

పాలకొల్లు, వీరవాసరం లలోని ఆవరణల కు టెండర్లు పిలుస్తున్నారు. అయితే, **RSETI** ప్రాంగణాలకు అవసరమైన అనుకూలత ఆధారంగా ఒక స్థలాన్ని మాత్రమే ఎంపిక చేస్తారు.

దయచేసి టెక్నికల్ మరియు ప్రైస్ బిడ్ ఫార్మాట్‌ను అటాచ్‌మెంట్ ప్రకారం మాత్రమే డౌన్‌లోడ్ చేయండి. **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (జతచేసి) యొక్క స్టాండర్డ్ లీజ్ డీడ్ ఫార్మాట్ ప్రకారం లీజు అమలు చేయబడుతుంది. భూస్వాములందరూ స్టాండర్డ్ లీజు డీడ్ యొక్క నమూనాను అంగీకరించాలి మరియు సాంకేతిక బిడ్‌తో పాటు సమర్పించాలి.

వెండర్స్ తమ **టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్ ఆఫర్‌లను రెండు వేర్వేరు సీల్డ్ ఎన్వలప్‌లలో సమర్పించాలి. "టెక్నికల్ బిడ్ ఫర్ అక్విజిషన్ ఆఫ్ ప్రిమిసెస్ ఫర్ "పాలకొల్లు / వీరవాసరం"** మరియు **"ప్రైస్ బిడ్ ఫర్ అక్విజిషన్ ఆఫ్ ప్రిమిసెస్ ఫర్ "పాలకొల్లు / వీరవాసరం "** అని సూపర్-స్క్రైబింగ్ చేసిన ఈ రెండు సీల్డ్ ఎన్వలప్‌లను **తేదీ.30.07.2025న మధ్యాహ్నం 3.00 గంటలలోపు** పైన పేర్కొన్న చిరునామాలోని టెండర్ బాక్స్‌లో డ్రాప్ చేయడానికి **"బిడ్ ఫర్ అక్విజిషన్ ఆఫ్ ప్రిమిసెస్ ఫర్ "పాలకొల్లు / వీరవాసరం "** అని సూపర్‌స్క్రైబింగ్ చేసిన పెద్ద సీల్డు ఎన్వలప్‌లో ఉంచాలి. సాంకేతిక బిడ్‌లలో వాణిజ్య వినియోగానికి / నివాసయోగ్యమైన ఋజువు చేసే డాక్యుమెంట్‌ల ఫోటోకాపీలు, టైటిల్ ప్రూఫ్ మరియు మంజూరైన బ్లూ ప్రింట్ ప్లాన్ కాపీ మొదలైనవి ఉండాలి. ప్రైస్ బిడ్‌ల కోసం ప్రత్యేక ఎన్వలప్ లేని బిడ్‌లు తిరస్కరించబడతాయి.

టెక్నికల్ బిడ్‌లు **30.07.2025న సాయంత్రం 4.00 గంటలకు**, పైన పేర్కొన్న చిరునామాలో వెండర్స్/వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడతాయి. బ్రోకర్లు లేదా మధ్యవర్తులు అనుమతించబడరు. ప్రభుత్వ రంగ సంస్థలు లేదా ప్రభుత్వం/సెమీ-గవర్నమెంట్ లీజుకు తీసుకున్న ఆస్తికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఎలాంటి కారణాలు చూపకుండానే ఆఫర్‌లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంక్‌కి ఉంది.

రీజనల్ హెడ్,
రీజనల్ ఆఫీసు, భీమవరం

నిర్వహణ నీరుగారి.. మురుగు రోడ్డెక్కి!

● పల్లెల్లో కానరాని పక్కా డ్రెయిన్లు ● అధ్వానంగా పారిశుద్ధ్యం

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: వర్షాకాలం అంటేనే పల్లె ప్రజలు హడలిపోతున్నారు. మామూలు రోజుల్లోనే అంతంత మాత్రంగా ఉండే పారిశుద్ధ్యం నిర్వహణ ఇప్పుడు మండలంలోని పలు గ్రామాల్లో పడకేసింది. జిల్లా అధికారులు ఎన్నిసార్లు ఎంత స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినా. చాలా గ్రామాల్లో పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదు. ఫలితంగా పారిశుద్ధ్యం నానాటికీ దిగజారుతోంది. ముఖ్యంగా సీసీ డ్రెయిన్లు ఉన్న చోట నిర్వహణ లేదు. అవి లేని చోట కనీసం కచ్చా డ్రెయిన్లు కూడా లేకుండా పోయాయి. దీంతో మురుగునీరు రోడ్లపైనా వాటి అంచుల్లోనూ రోజుల తరబడి నిలిచిపోతుంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మండలం	భీమవరం
పంచాయతీలు	25
సమస్య ఎక్కువగా ఉన్నవి	14

వర్షం వస్తే మరింత దారుణం

ఇది భీమవరం మండలం చినఅమిరం పంచాయతీలోని రహదారి. ఇక్కడ పలు విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. నిత్యం ఎంతో రద్దీగా ఉంటుంది. సరైన డ్రెయినేజీ సౌకర్యం లేదు. సీసీ డ్రెయిన్ ఉన్న వైపు నిర్వహణ లేదు. దీంతో మురుగు నీరు ఇలా రోడ్డుపై చేరింది. వర్షం పడినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. తక్షణం ఇక్కడ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పట్టించుకోని అధికారులు

భీమవరం మండలం శ్రీరాంపురం పంచాయతీ శివన్నారాయపురంలో పేదల కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి ఇది. దీని వెంబడి ఇళ్లు నిర్మించుకుని పూర్వం నుంచి ఎంతో మంది నివాసం ఉంటున్నారు. సీసీ డ్రెయిన్ల నిర్మాణం ఎలాగూ లేదు. కనీసం కచ్చా డ్రెయిన్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా. అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రత్యేక శ్రద్ధ.. 'అవసరమైన అన్ని చోట్ల కచ్చా డ్రెయిన్లు తవ్వించేలా చర్యలు తీసుకుంటాం. డ్రెయిన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇస్తా.' అని ఎంపీడీవో మురళీగంగాధరరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

భీమవరం పట్టణం	:80085 74471	వీరవాసరం	:80085 74475
భీమవరం మండలం	:80085 74533	ఉండి	:80085 74526
ఆకివీడు	:80085 74525	పాలకోడేరు	:80085 74467
కాళ్ల	: 80085 74474		

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? బైపాస్ రోడ్డు వెంబడి చెత్త పోస్తున్నారు. ఒక్కోసారి చెత్తకు నిప్పు పెట్టడంతో మంటలు, పొగతో ప్రయాణం చేయలేకపోతున్నాం. **-ఎం.రాంబాబు, ప్రైవేటు ఉద్యోగి**
✔ ప్రైవేటు వ్యక్తులు చెత్త తీసుకొచ్చి అక్కడ పోస్తున్నట్లు తెలిసింది. చర్యలు తీసుకుంటాం. **- కె.రామచంద్రారెడ్డి, కమిషనర్**
? వర్షాలకు పాడైపోయిన వీధి దీపాలకు మరమ్మతులు చేయాలి. ప్రధాన మార్గాల్లో కొత్తగా ఏర్పాటు చేయాలి. **-ఇంటూరి, [illegible]**
✔ అన్ని చోట్లా వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తున్నాం. వార్డుల వారీగా పనులు చేస్తున్నాం. **- వై.శ్రీను, పురపాలక డీఈ**
ఉండి, న్యూస్‌టుడే: ? బాలాజీరావుపేట, మార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. దీపాలు వెలిగేలా చేయాలని కోరుతున్నాం. **- కె.చిన్న, ఉండి**
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- అనిల్‌కుమార్, కార్యదర్శి**
ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఎస్ కూడలి ప్రాంతంలోని డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **- కె.సుబ్బారావు, స్థానికుడు**
✔ చర్యలు తీసుకుంటాం. **-సాకేటిబాబు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్**
? సిద్ధాపురం రోడ్డులోని డంపింగ్ యార్డు వద్ద రోడ్డుపైనే చెత్తను పారవేస్తున్నారు. **- సత్యనారాయణ, స్థానికుడు**
✔ డంపింగ్ యార్డు లోపలే చెత్త దిగుమతి చేయిస్తున్నాం. రహదారి వెంబడి చెత్త వేస్తే చర్యలు తీసుకుంటాం. **- సురేశ్, ఏఈ**
భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొమరాడలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి వేళలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. **- సత్యనారాయణ, కొమరాడ**
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- రాజశేఖర్, ర.భ. ఏఈ**

మామిడి తోరణాలు.. స్వాగత ద్వారాలు

ముస్తాబైన బడులు

పెదకాపవరం: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ఉండి, ఆకివీడు, పాలకోడేరు, భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మామిడి తోరణాలు.. అరటి బొంతలు.. జాతీయ పతకాలతో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కొత్తరూపు సంతరించుకున్నాయి. గురువారం జరిగే తల్లిదండ్రుల సమావేశాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లా స్థాయిలో పాలకోడేరు మండలం వేండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొననున్నారు. ఉండి, ఆకివీడు మండలాల్లోనూ ఇప్పటికే సర్వం సిద్ధం చేశారు.

ఆకివీడు: తోరణాలు కడుతున్న ఉపాధ్యాయులు

అందరికీ సంక్షేమ ఫలాలు

ఉండి: కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాగరాజు

ఉండి, పాలకోడేరు, న్యూస్‌టుడే: ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో అందుతున్నాయని తెదేపా మండలాధ్యక్షుడు కరిమెరక నాగరాజు అన్నారు. పాములపర్రు, కలిగొట్ల, ఉణుదుర్రు, చెరుకువాడ, ఉండి తదితర గ్రామాల్లో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కరపత్రాలు పంపిణీ చేశారు. తోట శ్రీరాములు, యశోద కృష్ణయ్య, ఉంగరాల నాగేశ్వరరావు, కళ్లేపల్లి సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

● తెదేపా గొల్లలకోడేరు అధ్యక్షుడు కమ్మిల రాంబాబు ఆధ్వర్యంలో గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందించారు. నాయకులు శలా మల్లేశ్వరరావు, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి చేయూత

వీరవాసరం, న్యూస్‌టుడే: తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలిసిన మిత్రులు ఆపన్నహస్తం అందించారు. వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరంలో పదో తరగతి చదివిన దుండి సూరయ్య ఎలక్ట్రీషియన్‌గా జీవనం సాగిస్తున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. విషయం తెలుసుకున్న పదో తరగతి మిత్ర బృందం బుధవారం స్నేహితుడు సూరయ్య కుటుంబాన్ని కలిసి రూ.61 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కోడూరి వెంకటలక్ష్మి, ఉన్నమట్ల మోహనరావు, ముద్రగడ శ్రీనివాసరావు, గవిరెడ్డి శ్రీనివాసరావు, కంచర్ల బాబి, మల్లుల జైకృష్ణ, బాజింకి సన్యాసిరావు, చికిలే చిట్టిబాబు, ఆర్‌కే. నాయుడు, పంజా శ్రీను తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి.. **భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** భీమవరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాయలంలోని జిల్లా రెడ్‌క్రాస్ భవనంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం విషయంలో అపోహలొద్దని, ప్రతి ఐదు నెలలకోసారి రక్తదానం చేయొచ్చని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుండు కిశోర్, మండ విజయ్‌భాస్కర్ పేర్కొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

వీరవాసరంలో..

పాలకోడేరు, న్యూస్‌టుడే: కేంద్రంలో భాజపా ప్రభుత్వం అవలంబిస్తోన్న కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికులంతా ఎదుర్కోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.కల్యాణి పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా 11 జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం పాలకోడేరులో సమ్మె నిర్వహించారు. సీఐటీయూ నాయకులు ఎస్.లారెన్స్ కుమారి, గోపాలరాజు, విమల పాల్గొన్నారు.

ఆకివీడులో నాయకుల ప్రదర్శన

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల బస్టాండ్ నుంచి బరోడా బ్యాంకు వరకు ప్రదర్శన నిర్వహించారు. నాయకులు జి.రామకృష్ణ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం తూర్పు చెరువు సెంటర్ నుంచి పశ్చిమ పంట కాలువ వరకు స్కీం వర్కర్లు జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, ఎం.ఆంజనేయులు, నాగరత్నం, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఉండి, న్యూస్‌టుడే: సీఐటీయూ జిల్లా నాయకుడు ధనికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉండిలో ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. నాయకులు వెంకటేశ్వరరావు, మాధవరావు, కుసుమ, దేవి, హసీన తదితరులు మాట్లాడారు.

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులు స్థానిక పారిశ్రామికవాడ విద్యుత్తు కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. జిల్లా ఐకాస ప్రతినిధులు జి.శ్రీకాంత్, కె.కృష్ణమూర్తి, వి.వి.చలపతిరావు, ఎస్.సీతారాములు, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ, ఆశా, భవన నిర్మాణ తదితర కార్మికులు ఆకివీడులో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక గాంధీ విగ్రహం కూడలి వద్ద నిర్వహించిన సభలో నాయకులు మాట్లాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్‌వీ గోపాలన్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రామ్మోహన్, పెంకి అప్పారావు, తోట రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు శాకంబరిగా మావుళ్లమ్మ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం, గురు పౌర్ణమి సందర్భంగా భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ గురువారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సుమారు 45 రకాల కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో తోరణాలు రూపొందించి బుధవారం ఆలయ ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు. రాత్రి అమ్మవారి మూలవిరాట్, ఉత్సవ మూర్తులను కూరగాయలతో అర్చకులు అలంకరిస్తారు. గురువారం ఉదయం నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ సహాయ కమిషనర్ బి.ఎం.నగేశ్ తెలిపారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు

ఉండి, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తుల నిల్వలు, మత్తు పదార్థాలు విక్రయించే దుకాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆకివీడు సీఐ జగదీశ్వరరావు తెలిపారు. ఉండిలోని విద్యా సంస్థలకు సమీపంలోని దుకాణాల్లో పోలీసులు బుధవారం ఆకస్మిక దాడులు చేశారు. దుకాణాల్లో సోదాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉండి ఎస్సై నసీరుల్లా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

వీరవాసరం, న్యూస్‌టుడే: భీమవరం, వీరవాసరంలలో బుధవారం చౌక దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. పలు దుకాణాల్లో బియ్యం నిల్వలు అధికంగా ఉన్నట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు. వీరవాసరంలో చేసిన తనిఖీల్లో విజిలెన్స్ సిబ్బంది నాగరాజు, పౌర సరఫరాల శాఖ ఆర్‌ఐ ఏ.సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలతో సతమతం

పేదల కాలనీలో అధ్వానంగా అంతర్గత రహదారి

పంజావేమవరం (వీరవాసరం), న్యూస్‌టుడే: పంజావేమవరంలో సమస్యలు వేధిస్తున్నాయి. గ్రామంలో తాగునీరు మొదలు కొని రహదారుల, డ్రెయిన్లు ఇలా అన్నీ సమస్యలే. చాలీచాలని పంచాయతీ ఆదాయంతో గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేని దుస్థితి నెలకొంది. ప్రత్యామ్నాయంగా పాలకులు నిధులు మంజూరు చేస్తేగాని గ్రామంలో అభివృద్ధి పనులు ముందుకు సాగే పరిస్థితి లేదు.

ఇవీ ఇబ్బందులు.. గ్రామంలో మొత్తం 2 వేల మంది జనాభా ఉన్నారు. ఇక్కడ 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓహెచ్‌ఎస్ఆర్ ఉంది. ఇంటింటికీ కుళాయి ఉండటంతో ఓహెచ్ఎస్ఆర్ సామర్థ్యం సరిపోకపోవడంతో గ్రామాన్ని రెండుగా విభజించి రెండు ప్రాంతాలకు రోజుకు ఒక్క పూట మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారు. పంచాయతీ సరఫరా చేస్తున్న నీరు ఎటూ సరిపోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇక గ్రామంలో ఏ ఒక్క ప్రాంతంలోనూ డ్రెయిన్లు లేకపోవడం, కచ్చా డ్రెయిన్లలో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని వాపోతున్నారు. గ్రామంలోని జగనన్న కాలనీలో సౌకర్యాలు లేక ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో నిర్మించిన రహదారులు బీటలు తీశాయి. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఎన్‌వీడీ భవాని మాట్లాడుతూ.. నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపామన్నారు. మంజూరైతే గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

మండల సర్వేయర్‌గా ప్రవీణ్

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం మండల సర్వేయర్‌గా ప్రవీణ్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు కాళ్లలో పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రీసర్వే మరింత వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. నిబంధనల మేరకు పని చేస్తూ శాఖాపరంగా ప్రజలకు సత్వర సేవలందించేలా చూస్తానని తెలిపారు.

భార్యపై దాడి.. ఆపై బెదిరింపులు

మహదేవపట్నం(ఉండి), న్యూస్‌టుడే: అధిక కట్నం తీసుకు రావాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని భర్త దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారంటూ ఓ వివాహిత ఉండి పోలీసులను బుధవారం ఆశ్రయించారు. పోలీసుల కథనం ప్రకారం.. మహదేవపట్నం గ్రామానికి చెందిన శాంతికి పాలకోడేరు మండలం మోగల్లుకు చెందిన పలపర్తి నాగయ్య అలియాస్ సంతోష్‌తో 2018లో వివాహమైంది. అప్పట్లో 1.60 లక్షల నగదు పసుపు, కుంకుమల కింద అందజేశారు. వివాహానంతరం వీరిద్దరి మధ్య విభేదాలొచ్చాయి. కొంతకాలం విడిపోయి తరువాత కలిసి జీవనం సాగిస్తున్నారు. ఇటీవల మరో రూ.2 లక్షలు అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా, శారీరకంగా తనను నాగయ్య వేధిస్తున్నాడని, బుధవారం మధ్యాహ్నం తనను కొట్టి బెదిరింపులకు దిగాడని శాంతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నసీరుల్లా తెలిపారు.

భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని ఫిర్యాదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విడాకులు ఇవ్వకుండా తన భర్త వేరొకరిని వివాహం చేసుకున్నాడంటూ భీమవరం పట్టణానికి చెందిన కె.దివ్యభవాని బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో వారు హైదరాబాద్‌లోని ఆర్యసమాజ్‌లో పెళ్లి చేసుకున్నారు. కొంత కాలం నుంచి ఇద్దరు వేర్వేరుగా ఉంటున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.వి.వి.ఎస్ కృష్ణాజీ తెలిపారు.

భార్య ఆచూకీ లేదని..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: తన భార్య, పిల్లల ఆచూకీ ఈ నెల 5 నుంచి లేదని రాయలం ప్రాంతానికి చెందిన బి.సుబ్బారావు బుధవారం ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల దగ్గర వెతికినా ఎలాంటి సమాచారం లేదని ఫిర్యాదులో పేర్కొనగా.. ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.



గురుపౌర్ణమి శుభాకాంక్షలు
భక్తులందరికీ సాయినాధుని
దివ్య ఆశీస్సులు కరుణాకటాక్షాలు
పొందాలని కోరుకుంటూ..
శ్రీ షిర్డీ సాయిబాబా స్వర్ణ మందిరం
పెదఅమిరం, యూత్ క్లబ్ రోడ్, భీమవరం-2

మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు
పర్యావరణాన్ని కాపాడుకుందాం.. భవిష్యత్ తరాలకు పోషక విలువలతో కూడిన మత్స్య సంపదను ఆహారంగా అందిద్దాం..
శ్రీ భక్తాంజనేయ చేపల వర్తక సంఘం
ప్రెసిడెంట్: షేక్ సుభానీ
మరియు కాటా సభ్యులు ఆకివీడు

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
శ్రీ వెంకట సాయిబాబా వారి మందిరం
హౌసింగ్ బోర్డు కాలనీ నందు (రైల్వే జంక్షన్ వద్ద) భీమవరం

సాయిబాబా భక్తులందరికీ సాయినాధుని దివ్య ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షిస్తూ.. భీమవరం హౌసింగ్‌బోర్డు కాలనీలో మనకోసం
దివ్యశ్రీ మల్లినీడి సత్యనారాయణమూర్తి గారి
స్మృత్యర్థం వారి కుమారుడు
మల్లినీడి తిరుమలరావు (బాబి)
వారి కుటుంబ సభ్యులచే నిర్మించిన
శ్రీ వెంకట సాయిబాబా వారి మందిరంను
సందర్శించి వెంకట సాయిబాబా వారి
కరుణాకటాక్షాలు పొందాలని కోరుకుంటూ..
మీ దర్శనాభిలాషి



మల్లినీడి తిరుమలరావు (బాబి)
ఆలయ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్
జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ ఛైర్మన్, గునుపూడి - భీమవరం
మల్లినీడి సుధాకర్
ఆలయ అభివృద్ధి ఛైర్మన్

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

పీ4 అమలుకు కార్యాచరణ

సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పీ 4 అమలుకు తగిన కార్యాచరణ సిద్ధం చేయాలని పాలకొల్లు పట్టణ నోడల్ అధికారి, పురపాలక కమిషనర్ బి.విజయసారథి సూచించారు. పురపాలక కార్యాలయంలో పీ4 విజన్ అమలుకు నిర్దేశించిన సిబ్బందితో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. నిరుపేద కుటుంబాలను సామాజికంగా, ఆర్థికంగా ఆదుకునేందుకు దాతల గుర్తింపు ప్రక్రియను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను సిబ్బందికి వివరించారు.

డిప్యూటీ ఎంపీడీవోగా ఉద్యోగోన్నతి

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవోగా ఉద్యోగోన్నతి పొంది వీరవాసరం మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పాలకొల్లు రూరల్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సీహెచ్ సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

కార్యదర్శుల బదిలీ

పోడూరు, న్యూస్‌టుడే: కొమ్ముచిక్కాల పంచాయతీ కార్యదర్శిగా భూపాలపాటి శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వీరవాసరం మండలం మొగసాలపూడిలో పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు కార్యదర్శిగా పనిచేసిన శేఖర్‌బాబు వీరవాసరం మండలం రస్తుంబాద పంచాయతీకి బదిలీ అయ్యారు.

వాసవీమాతకు సుకమాల సమర్పణ

హారం అందజేస్తున్న ఈసీ సభ్యులు ఉమా గోవిందరాజులు

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని వాసవీ శాంతిధాంలో అమ్మవారి మరకత ప్రతిమకు ఈసీ సభ్యులు ఉమా గోవిందరాజులు బుధవారం సుకమాల సమర్పించారు. 102 గ్రాముల సువర్ణ వాసవీమాత వాహనమైన చిలుక ప్రతిమలతో ఈ హారాన్ని తీర్చిదిద్దినట్లు దాత వివరించారు. ✦ వాసవీశాంతిధాంలో ప్రధానార్చకులు ప్రణవానంద సరస్వతి (బాలస్వామి) పర్యవేక్షణలో గురువారం ఆషాఢ పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు పీఎన్ గోవిందరాజులు తెలిపారు. వాసవీమాతను శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని పేర్కొన్నారు.

నేడు శాకంబరి రూపంలో మావుళ్లమ్మ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం, గురు పౌర్ణమి సందర్భంగా భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ గురువారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సుమారు 45 రకాల కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో తోరణాలు రూపొందించి బుధవారం ఆలయ ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు. రాత్రి అమ్మవారి మూల విరాట్, ఉత్సవమూర్తులను కూరగాయలతో అర్చకులు అలంకరిస్తారు. గురువారం ఉదయం నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ సహాయ కమిషనర్ బి.ఎం.నరేష్ తెలిపారు.

రహదారి నిర్మాణానికి స్థల పరిశీలన

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు పరిధి కొండావారిపాలెంలోని ఇందిరమ్మ కాలనీ నుంచి ప్రధాన రహదారికి నేరుగా వెళ్లేందుకు వీలుగా మార్గం నిర్మాణానికి తహసీల్దారు రాజకిశోర్ బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ కాలనీకి వెళ్లే రహదారి నుంచి భవన నిర్మాణ సామగ్రి రవాణా చేసే వాహనాలను వెళ్లనీయడం లేదు. దీంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. సామగ్రిని కాలనీకి దూరంగా దిగుమతి చేసి చిన్న వాహనాలు, కూలీల ద్వారా నిర్మాణ ప్రాంతానికి తరలించాల్సి వస్తోంది. ఈ కాలనీలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసేందుకు వచ్చిన ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్‌కు స్థానికులు ఈ సమస్యను తెలియజేశారు. దీనిపై స్పందించిన నాయకర్ రహదారి నిర్మాణానికి స్థల పరిశీలన చేసి నివేదించాలని తహసీల్దారును ఆదేశించారు. తహసీల్దారు బుధవారం గ్రామస్థులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

దారులేసి.. స్తంభాలు వదిలేసి!

శాఖల మధ్య సమన్వయ లేమితో ప్రజలకు ఇక్కట్లు

☛ లక్ష్మణేశ్వరం, కంతేటివారిపాలెం మీదుగా పెదమైనవానిలంక వెళ్లే ప్రధాన రహదారి ఇది. సారవ గ్రామ పరిధిలో విద్యుత్తు స్తంభాలను తొలగించకుండా రహదారిని నిర్మించడంతో రాత్రి వేళ ప్రమాదాల బారిన పడుతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు.

☛ ఆచంట పరిధి కొత్త లేఅవుట్‌లోని నటరాజ వీధిలో విద్యుత్తు స్తంభాన్ని ఇలా రోడ్డు మధ్యలోనే వదిలేశారు. ఈ కాలనీ మీదుగా స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. స్తంభం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీ వాసులు చెబుతున్నారు.

నరసాపురం గ్రామీణ, ఆచంట, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం, ఆచంట నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల్లో రహదారులను విస్తరించి అభివృద్ధి చేయడంతో రవాణా సదుపాయం మెరుగయింది. ప్రజల కష్టాలకు తెరపడింది. కానీ ఆయా మార్గాల్లో విద్యుత్తు స్తంభాలను అలాగే వదిలేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని తొలగించేందుకు ఆర్‌అండ్‌బీ, విద్యుత్తుశాఖల అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని.. శాఖల మధ్య సమన్వయ లేమే దీనికి కారణమని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

✪ నరసాపురం మండలం చిట్టవరం ప్రధాన రహదారి వెంబడి పెదపాలెం, పెదచిట్టవరం ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలను తొలగించలేదు. నరసాపురం- మత్స్యపురి- భీమవరం ప్రధాన రహదారిలో చినమామిడిపల్లి- సరిపల్లి గ్రామాల మధ్య కూడా ఇదే పరిస్థితి.

✪ పెనుగొండ- దేవ రహదారి విస్తరణ చేపట్టారు. విద్యుత్తు స్తంభాలను అలాగే ఉంచి సీసీ రహదారిని నిర్మించారు. వాటిని తొలగించాలంటే రోడ్డును తవ్వాల్సి ఉంటుందని, అధికారుల ప్రణాళిక లేమితో ప్రజాధనం వృథా అయ్యే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

✪ దేవ గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో సీసీ రహదారి మధ్య వదిలేసిన విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తొలగించేందుకు చర్యలు

పలు గ్రామాల్లో రహదారులను ఆనుకుని ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించేందుకు చర్యలు చేపడతామని ఆర్‌అండ్‌బీ డీఈఈ జీవీఎస్ కిరణ్‌కుమార్ తెలిపారు. విద్యుత్తు శాఖకు నిర్ణీత రుసుములు చెల్లించాక స్తంభాల తొలగింపు ప్రక్రియ చేపడతామని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసాపురం: 80085 74504
పాలకొల్లు: 80085 74510
ఆచంట: 91212 29087

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? స్థానిక ఉమ్మగట్టుపాలెంలో ముఖద్వారమ్మ ఆలయం సమీపాన డ్రెయిను శుభ్రం చేయడం లేదు. దోమల బెడద అధికంగా ఉంది. - ప్రసాద్, స్థానికుడు
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - లక్ష్మణ్, పారిశుద్ధ్య అధికారి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని టేలర్‌పేట మున్సిపల్ హైస్కూలు వద్ద చెత్త పేరుకుపోయి పారిశుద్ధ్యం క్షీణిస్తోంది. - కె. నాగబాబు, నరసాపురం
✔ పరిశీలించి శుభ్రం చేయిస్తాం. - ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్
? పట్టణంలో కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎదురు రోడ్డులో డ్రెయిన్ పూడుకుపోయి మురుగు నిలిచిపోతోంది. - బి.శేఖర్, నరసాపురం
✔ పరిశీలించి చర్యలు చేపడతాం. - అంజయ్య, పురపాలక కమిషనర్

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం వరిధనంలో శివాలయం ఎదురుగా ఉన్న డ్రెయిన్ పూడిక తీయలేదు. మురుగు నిలిచిపోతోంది. - వెంకటేశ్, స్థానికుడు
✔ కాలువను శుభ్రం చేయిస్తాం. - కె.రమణ, పంచాయతీ కార్యదర్శి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ? చినమామిడిపల్లిలో పంట కాలువ గట్టు వద్ద వీధిదీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. - కె.నారాయణరావు, స్థానికుడు
✔ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టేలా గ్రామ కార్యదర్శికి సూచిస్తాం. - కె.నాగేంద్రకుమార్, ఈవోపీఆర్డీ

వసతుల కల్పనకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న నాయకర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు. మొగల్తూరు పోలీస్ స్టేషన్ ప్రాంతంలో, కొండావారిపాలెంలో ఉన్న ఇందిరమ్మ కాలనీల్లో ఉపాధి నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న రహదారులకు ఆయన బుధవారం భూమి పూజ చేశారు. విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలని, డ్రెయిన్లు, రహదారుల నిర్మాణం, 216 జాతీయ రహదారి నుంచి కాలనీకి అనుసంధాన మార్గం ఏర్పాటు చేయాలని ప్రజలు ఆయనను కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు యెన్నాబత్తుల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

✸ తనకు కనీస మర్యాద ఇవ్వకుండా ప్రభుత్వ విప్ నాయకర్ అవమానకరంగా మాట్లాడారని మొగల్తూరు సర్పంచి పడవల మేరీసత్యనారాయణ ఆరోపించారు. ఆమె విలేకరులకు ఈ వివరాలు వెల్లడించారు. మొగల్తూరులో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకర్ వ్యవహరించిన తీరు తనను బాధించిందని పేర్కొన్నారు.

పోలీసుల పల్లె నిద్ర

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ, ఎస్సై

మొగల్తూరు, న్యూస్‌టుడే: కాళీపట్నం పడమర గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులతో నిర్వహించిన సమావేశంలో సీఐ దుర్గాప్రసాద్, ఎస్సై జి.వాసు మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని సూచించారు. అనంతరం గ్రామంలో బస చేశారు.

సంక్షేమ బాటలో ముందడుగు

పోడూరు: కరపత్రాలు ప్రదర్శిస్తున్న కూటమి నాయకులు

పోడూరు, న్యూస్‌టుడే: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని తెదేపా యువనాయకుడు పితాని తనయుడు వెంకట సురేశ్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన కూటమి నాయకులతో కలిసి పండితవిల్లూరులో బుధవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. పింఛను పొందడంలో ఏమైనా లోటు పాట్లు ఉంటే చెప్పాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో సన్న బియ్యంతో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్నట్లు వివరించారు. కూటమి నాయకులు గణపతినీడి రాంబాబు, రుద్రరాజు రమేశ్‌రాజు, రామచంద్రరావు, నామాల శ్రీనివాస్, పిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం తెదేపా మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో పేరుపాలెంసౌత్ దిబ్బల పల్లవపాలెం, పేరుపాలెంనార్త్ పరిధి కవురువానిపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు, సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసుకున్నారు. మాజీ సర్పంచి కవురు ముత్యాలరావు, సత్తినేని బాబ్జి, నాగిడి రాంబాబు, కొప్పాడ నాగవర్మ, వడ్డి సూర్యకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మొగల్తూరు: ఇంటింటి ప్రచారంలో రామరాజు, నాయకులు

పంచాయతీ ప్రగతి సూచికపై శిక్షణ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పంచాయతీ ప్రగతి సూచికపై అధికారులు, కార్యదర్శులకు పాలకొల్లు మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈవోపీఆర్డీ మూర్తిరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 2.0 ప్రగతి సూచికపై అవగాహన కల్పించారు.

ఆచంట: శిక్షణకు హాజరైన సిబ్బంది

ఆచంట, న్యూస్‌టుడే: గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని ఎంపీడీవో బి.కృష్ణమోహన్ సూచించారు. ఆచంటలో పంచాయతీ, సచివాలయాల సిబ్బందికి ఆయన ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం పాఠశాలల్లో జరిగే తల్లిదండ్రుల సమావేశాల్లో పరిశీలకులుగా సహకరించాలని సిబ్బందికి సూచించారు.

పోడూరు, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో నిర్దేశించే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను అందుబాటులో ఉంచుకోవాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులదేనని ఎంపీడీవో బీఎస్ఎల్ మంగతాయారు పేర్కొన్నారు. పంచాయతీ పురోగతి సూచికపై మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, ఏఎన్ఎంలకు నిర్వహించిన శిక్షణ శిబిరాన్ని ఎంపీడీవో ప్రారంభించి మాట్లాడారు.

లక్ష్య సాధనకు కృషి

పెనుగొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి సూచించారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంకితభావంతో పనిచేసి పంచాయతీ, మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.

ఏడాది నుంచి ఇక్కడే..!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం డివిజన్ పరిధిలో గృహ నిర్మాణాల లబ్ధిదారులకు సరఫరా చేసేందుకు తెచ్చిన ఇనుప చువ్వలను ఏడాది నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో వదిలేశారు. గత వైకాపా పాలనలో పేదల కాలనీల్లో స్థలాలు పొందిన వారికి సరఫరా చేసేందుకు సుమారు 37 టన్నుల ఇనుమును ఇక్కడ నిల్వ చేశారు. దీని విలువ రూ.34 లక్షల వరకు ఉంటుందని అంచనా. దీనిని లబ్ధిదారులకు ఇవ్వకపోవడంతో ఈ ప్రాంగణంలోనే ఎండకు ఎండి.. వానకు తడిసి తుప్పు పట్టే పరిస్థితికి చేరింది. వీటిని ఇలాగే వదిలేస్తే నిర్మాణాలకు పనికిరాకుండా పోయి ప్రజాధనం వృథా అవుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై గృహ నిర్మాణ సంస్థ ఈఈ బీవీ రమణ స్పందిస్తూ మార్కెట్ యార్డులో ఇనుము గృహ నిర్మాణ లబ్ధిదారులకు సరఫరా చేసేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

మార్గంలో ముప్పు!

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారింది రాపాక కాలువ తవ్వకం పరిస్థితి. సుమారు రూ.8.5 లక్షల వ్యయంతో చేసిన ఈ పనులు అస్తవ్యస్తంగా సాగాయి. పూడిక సమస్య తీరడం సంగతి అటుంచితే.. కొత్తగా కాలువ గట్టు బలహీనంగా మారుతున్న సమస్య ఎదురొచ్చింది. అధికారుల పర్యవేక్షణ లేక గుత్తేదారు ఇష్టానుసారంగా తవ్వకాలు చేయడంతో ఈ కాలువకు చేర్చి ఉన్న కొయ్యేటిపాడు- ఆలమూరు రహదారిలో మూడు ప్రాంతాల్లో ఎడమ వైపు గట్టు అండలుగా జారిపోతుంది. ఒక చోట రహదారి నెర్రలు తీసి ప్రమాదకరంగా మారింది. ఇక్కడ కొబ్బరి, ఇతర చెట్ల వ్యర్థాలు వేసి వాటిని కనబడకుండా కప్పేశారు. రాత్రి వేళ ఇవి కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మార్టేరు**

ప్రమాదకరంగా కొయ్యేటిపాడు- ఆలమూరు రహదారి

బీఎల్వోల పాత్ర కీలకం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో లక్ష్యాలు పూర్తి చేయాల్సిన బాధ్యత బీఎల్వోలపై ఉందని తహసీల్దార్ రాంబాబు అన్నారు. మున్సిపల్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మీ పాత్ర ఎంతో కీలకమని నిబంధనలపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న 60 మందికి ధ్రువపత్రాలు అందించారు.

ప్రకటన

నా క్లయింట్ యలమంచిలి మండలం ఇలపకుర్రు గ్రామ శివారు కుమ్మరిపాలెం వాస్తవ్యులు 1. శ్రీ వాస్కూరి తాతయ్య అనే వెంకట్రాయుడు తండ్రి సుబ్బారాయుడు 2. వాస్కూరి రామారావు తండ్రి వాస్కూరి తాతయ్య అనే వెంకట్రాయుడు, 3. వాస్కూరి రామన్న తండ్రి వాస్కూరి తాతయ్య అనే వెంకట్రాయుడు, 4. లక్ష్మణస్వామి తండ్రి వాస్కూరి తాతయ్య అనే వెంకట్రాయుడు వ్రాసుకున్న విభాగపు పారికత్తుల దస్తావేజు నెం. 977/1962 ది. 16-4-1962న పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టరు చేసుకున్నాము. ఈ దస్తావేజు పాతది అయినందున కావున పాడైనది. ఈ దస్తావేజు కోసం నకలు ఇవ్వటానికి సబ్ రిజిస్ట్రార్ వారు ది. 2-7-2025న సి.నం. 1448/2025 ద్వారా సర్టిపై చేసియున్నారు. ఎవరికైనా అభ్యంతరములు ఉంటే వారం రోజులలోపల తెలియజేయగలరు. లేని పక్షంలో దరఖాస్తు చేసుకున్న పై నలుగురు పేరున నకలు జారీ చేయగలరు.
సం/- ఆర్.వి.సూర్యనారాయణ
అడ్వకేట్, పాలకొల్లు, సెల్: 98490 10456

పాలకొల్లు : నిరసన శిబిరంలో ప్రేమ్‌కుమార్, విద్యార్థులు

పాఠశాలల విలీనం వద్దంటూ ఆందోళన

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండల పరిధి లేతమామిడితోటలో 30 మందికి పైగా విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలను అయిగురు విద్యార్థులున్న మెయిన్ పాఠశాలలో విలీనం చేయడంపై స్థానికులు కొంతకాలంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం నిర్వహించాల్సిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను మెయిన్ పాఠశాలలో నిర్వహిస్తుండటంపై జనసేన జిల్లా నాయకుడు ఉన్నమట్ల ప్రేమ్‌కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు బుధవారం నిరసన తెలిపారు. పాలకొల్లులో గాంధీబొమ్మల కూడలిలో బైఠాయించి నిరాహారదీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. విషయం తెలుసుకున్న విద్యాశాఖాధికారులు అక్కడికి చేరుకుని లేతమామిడితోటలో తరగతుల నిర్వహణకు ఉపాధ్యాయులను పంపిస్తామని హామీ ఇవ్వడంతో వారు దీక్ష విరమించారు.

పెనుమంట్రలో.. **పెనుమంట్ర, న్యూస్‌టుడే:** పెనుమంట్రలో ప్రాథమిక (ఎల్ఈ) పాఠశాల విలీనాన్ని ఉపసంహరించుకోవాలని మండల పరిషత్తు అధ్యక్షుడు కర్రి వెంకట నారాయణరెడ్డి(వాసు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు చేపట్టిన ఆందోళన బుధవారం కొనసాగింది. స్థానిక కూడలిలో బుధవారం ఏర్పాటు చేసిన శిబిరం వద్ద ఆయన మాట్లాడారు. ఆదర్శ పాఠశాలల పేరిట విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. వారి ఆందోళనకు వైకాపా, సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం తహసీల్దారు రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సర్పంచి ప్రియాంక, ఉప సర్పంచి భూపతిరాజు శ్రీనివాసరాజు, నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దారు వినతిపత్రం ఇస్తున్న తల్లిదండ్రులు, నాయకులు

హక్కుల సాధనకు ఉద్యమిస్తాం

ఆచంట కచేరీ కూడలిలో మానవహారం

ఆచంట, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో కార్మికులు, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు సమ్మెలో పాల్గొన్నారు. ఆచంట కచేరీ కూడలిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కౌలురైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ తదితరులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధనకు ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. పాలకొల్లు పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణ, మండల స్థాయి అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తహసీల్దారు కార్యాలయం నుంచి గాంధీబొమ్మల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బ్యాంకు ఉద్యోగుల సంఘానికి మద్దతు తెలిపారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.

పోడూరు, న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్లను తక్షణం రద్దు చేయాలని ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి దిగుపాటి జ్యోతి కోరారు. సమ్మెలో భాగంగా పోడూరు సంత మార్కెట్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ఆశా, అంగన్‌వాడీ, రైస్‌మిల్లు కార్మికులు ప్రదర్శన నిర్వహించారు.

నరసాపురం: ప్రదర్శనలో సీఐటీయూ నాయకులు, సభ్యులు

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలో కార్మికులు, పాఠశాల ఆయాలు పంచాయతీ కార్యాలయం వద్ద పార్కు నుంచి వాసంశెట్టి వీరన్న స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు.

పెనుమంట్ర, న్యూస్‌టుడే: బ్రాహ్మణచెరువులో చిన్న వంతెన నుంచి పెనుమంట్ర హైస్కూల్ వరకు కార్మికులు ప్రదర్శన నిర్వహించారు.

చికిత్స పొందుతూ కూలీ మృతి

యలమంచిలి, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. యలమంచిలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊటాడకు చెందిన ఎస్.శ్రీను(50) కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవారు. కొంతకాలం నుంచి అనారోగ్యం, అప్పులబాధతో ఇబ్బంది పడుతున్న ఆయన జూన్ 29న పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు ఆయనను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. దీనిపై అతడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు.

విలేకరుల పేరిట బెదిరింపులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పత్రికా విలేకరులమని చెబుతూ ఇద్దరు వ్యక్తులు ఇటీవల కార్యాలయానికి వచ్చి బెదిరించడంతో పాటు విధులకు ఆటంకం కల్పించారని పాలకొల్లు తహసీల్దార్ వై.దుర్గాకిశోర్ తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఓ లేఅవుట్ అంశంపై వివరాలు కావాలంటూ వచ్చిన వారిద్దరూ ఓ స్థానిక పత్రికలో నిరాధార ఆరోపణలతో వార్త ప్రచురించారన్నారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి.. వారి సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

బడి పండగకు విస్తృత ఏర్పాట్లు

పాలకొల్లు, ఆచంట, పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం విద్యార్థుల భవితకు బాటలు వేసేలా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్(పీటీఎం 2.0)ను గురువారం పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. పాలకొల్లు, ఆచంట, నరసాపురం నియోకవర్గాల పరిధిలోని వందలాది పాఠశాలలు ఈ వేడుకకు ముస్తాబయ్యాయి. ఉన్నత పాఠశాలలను స్వాగత ద్వారాలు, రంగుల జెండాలతో ముస్తాబు చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లు నియోజకవర్గంలోని పలు సమావేశాలకు హాజరుకానున్నారు. ✦ ఈ సమావేశంలో సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా కార్డుల రూపంలో పిల్లల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేస్తారు. విద్యార్థి మార్కులు, హాజరు వివరాలతో పాటు ఆటలు, సాంస్కృతిక, ఇతరత్రా అంశాల్లో కనబరిచిన ప్రతిభ, వైద్య పరీక్షల సమాచారాన్ని దానిలో పొందుపరుస్తారు. పిల్లలు ఇంటి వద్ద ఎలా చదువుతున్నారు... ఇంకా మెరుగైన విద్య అందించేందుకు ఎలాంటి మార్పులు అవసరమే విషయాలపై తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు తీసుకుంటారు.

జెండాలతో ముస్తాబైన యలమంచిలి ఉన్నత పాఠశాల

పండితవిల్లూరులో ఫొటో బూత్ వద్ద తల్లితో చిన్నారులు

మండలాల వారీగా ప్రభుత్వ పాఠశాలలు	ఆచంట 66	యలమంచిలి 80		
పాలకొల్లు 92	పెనుమంట్ర 46	పెనుగొండ 59	పోడూరు 70	నరసాపురం 122

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
పాలకొల్లు బంగారు వారి చెర్వుగట్టు, ఆదిత్య కాలనీలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయమునకు గురుపౌర్ణమి సందర్భంగా విచ్చేయు భక్తజనావళికి స్వాగత శుభాకాంక్షలు.
గురుపౌర్ణమి సందర్భంగా భక్తులందరూ పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించండి. శ్రీ షిరిడి సాయిబాబా వారి కృపకు పాత్రులు కండి.
ఆలయ కమిటీ, ఆదిత్య కాలనీ, పాలకొల్లు

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
రీజనల్ ఆఫీస్ భీమవరం
డి.నెం.22-13-34, 2వ అంతస్తు, ఎమ్ స్క్వేర్ బిల్డింగ్, వెంకయ్య నాయుడు వీధి, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా. ఫోన్ నెం.: 08816-236296, ఈ-మెయిల్: cag.robhimavaram@unionbankofindia.bank
లీజుకు ఆవరణ కావలెను
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌కి పశ్చిమ గోదావరి జిల్లా నందలి పాలకొల్లు, వీరవాసరం లలో 12 నెలల కాల వ్యవధికి తాత్కాలికంగా RSETI (Rural Self Employment Training Institute) కొరకు పార్కింగ్ సదుపాయంతో పాటు వీలైనంతవరకు గ్రౌండ్ ఫ్లోర్‌లో బాగా నిర్మించబడిన/నిర్మాణంలో ఉన్న ప్రాంగణం కావలెను.
యాజమాన్యం/లీజు హక్కులు లేదా యజమానుల తరపున చర్చలు జరిపే అధికారాన్ని కలిగి ఉన్న వెండర్స్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, డోర్ నెం. 22-13-34, 2వ అంతస్తు, ఎమ్ స్క్వేర్ బిల్డింగ్, వెంకయ్య నాయుడు వీధి, భీమవరం-534201 నుండి సాంకేతిక బిడ్ మరియు ధర బిడ్ ఫార్మాట్‌లను 10.07.2025 నుండి 30.07.2025 వరకు కార్యాలయం పని వేళల్లో పొందవచ్చును. లేదా website: www.unionbankofindia.com & https://tenders.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

(c) eenadu

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

విద్యుత్తు సర్వీసు కావాలా?

తణుకు, న్యూస్‌టుడే: విద్యుత్తు కొత్త సర్వీసుల కోసం వార్డు, గ్రామ సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించినట్లు డివిజనల్ ఇంజినీర్ కె నరసింహమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపుకార్డులు, పన్ను రసీదు, దస్తావేజులు జతపరచి నిర్దేశించిన రుసుము చెల్లించాలన్నారు. పట్టణ పరిధిలో 24 గంటలు, గ్రామ పరిధిలో 7 రోజుల వ్యవధిలో కొత్త సర్వీసులు ఇస్తామని తెలిపారు. కొత్తలైన్లు, విద్యుత్తు నియంత్రికలకు రుసుము చెల్లించిన 30 రోజుల్లో సర్వీసు ఇస్తామని పేర్కొన్నారు. సర్వీసుకు సంబంధించి పేరు మార్పు, లైన్ల షిఫ్టింగ్, అదనపు లోడు పెంపునకు వార్డ్, గ్రామ సచివాలయం, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ తరగతులు

సూచనలిస్తున్న ఎంపీడీవో శామ్యూల్

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో శామ్యూల్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీల అభివృద్ధిపై అవగాహన తరగతులను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ మక్కా సూర్యనారాయణ హాజరయ్యారు. మండలంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ పర్యవేక్షకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శిథిల నీడలో పశువైద్యశాలలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే

గ్రామీణ ప్రాంతాల్లో అధికశాతం రైతులు పశు సంపద, పాడి సంపదపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. పశువులకు ఎటువంటి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నా రైతులు పశువైద్యుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటారు. కానీ పశువైద్యశాలలు శిథిలావస్థకు చేరడంతో వైద్యానికి అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి.. అత్తిలి మండలంలో కంచుమర్రు, కొమ్మర, తిరుపతిపురం గ్రామాల్లో పశువైద్య శాలలు ఉన్నాయి. కంచుమర్రు, కొమ్మర పశువైద్యశాలలు శిథిలావస్థకు చేరి గోడలు బీటలుతీసి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. కంచుమర్రు పశువైద్యశాల భవనం బీటలు తీసి మొక్కలు మొలిచాయి. చిన్నపాటి వర్షానికే భవనం శ్లాబ్ నుంచి వర్షపు నీరు లోపలకు చేరుతోంది. కిటికీలు, తలుపులు ఊడిపోయి ఎప్పుడు కూలిపోతుందో తెలియక పశువైద్యశాలకు వచ్చే రైతులు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కంచుమర్రులో అధ్వానంగా భవనం

నియోజకవర్గంలో పశువులు ఇలా..

మొత్తం ఆవులు	3,900
గేదెలు	20,680
మేకలు, గొర్రెలు	2,256
పందులు	124
కుక్కలు	2,358

● తణుకు మండలంలో 4, ఇరగవరంలో 4, అత్తిలిలో 5 పశువైద్యశాలలు ఉన్నాయి. మొత్తం 13 భవనాల్లో సగం భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. వేల్పూరు, మండపాక, దువ్వ, ముద్దాపురం, కొత్తపాడు, రేలంగి, కొమ్మర, కంచుమర్రులలో భవనాలు పూర్తిగా పాడయ్యాయి. బోన్లు తుప్పుపట్టి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.

ప్రతిపాదనలు పంపాం

'నూతన భవనాల నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే భవన నిర్మాణాలు చేపడతాం' అని అత్తిలి డివిజన్ పశువైద్య సహాయ సంచాలకుడు నరసింహారావు తెలిపారు.

ముంపు ముప్పు తొలగేనా?

బోదిగట్టు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఒక పక్క అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి. రేపో మాపో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాడేపల్లిగూడెం పట్టణంలో రుతుపవన కార్యాచరణ ప్రణాళిక కింద ఏటా చేపట్టే పూడికతీత పనులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఎండాకాలంలో పూర్తి చేయాల్సిన పనులు వర్షాకాలం వచ్చినా పూర్తికాకపోవడంతో పుర ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

● తాడేపల్లిగూడెం పట్టణం 25 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఏటా రుతుపవన కార్యాచరణ ప్రణాళిక కింద బోదెల్లో పూడికతీత పనులు చేపడతారు. గడిచిన రెండేళ్లలో పూర్తిస్థాయిలో మురుగు కాలువలను శుభ్రం చేసిన దాఖలాలు లేవు. ఏటా బోదెలను శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి టెండర్లను పిలుస్తారు. గుత్తేదారుడు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి బోదెలను శుభ్రం చేయిస్తారు. ఈ ఏడాది కూడా ఈ పనులకు రూ.40 లక్షలు కేటాయించారు. పట్టణ పరిధిలో సుమారు 280.66 కిలోమీటర్ల మురుగు బోదెలు ఉన్నాయి. వీటిలో పక్కా బోదెలు 114.52 కి.మీ, కచ్చా బోదెలు 150.94 కి.మీ, ప్రధాన మురుగు బోదెలు 31.20 కిలోమీటర్లు ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఈ ఏడాది బోదెలను శుభ్రం చేసే ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.

వీధులు అస్తవ్యస్తం

చిన్నపాటి వర్షాలకే పట్టణంలోని సుబ్బారావుపేట, రామచంద్రరావుపేట, యాగర్లపల్లి, కడకట్ల, కొండయ్య చెరువు, టీచర్స్ కాలనీ, చెట్ల రోడ్డు, వీకర్స్ కాలనీ, గణేశ్ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ, భాగ్యలక్ష్మీపేట వంటి ప్రాంతాల్లో బోదెలు పొంగి మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. భారీ వర్షాలు పడితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. 'మురుగు బోదెలను శుభ్రం చేసే పనులను వేగంగా పూర్తి చేస్తాం.' అని కమిషనర్ ఏసుబాబు తెలిపారు.

ప్రత్యేక రైలుకు స్వాగతం

ఆకివీడు, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి ప్రతి బుధవారం అరుణాచలం వెళ్లే రైలును బుధవారం ప్రారంభించిన సందర్భంగా ఆకివీడు వచ్చిన రైలుకు కూటమి నాయకులు, ప్రయాణికులు స్వాగతం పలికారు. అరుణాచలం రైలుని ఆకివీడు మీదుగా.. స్టేషన్‌లో హాల్ట్ ఇచ్చేందుకు కృషి చేసిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉపసభాపతి రఘురామకృష్ణరాజుకు ధన్యవాదాలు తెలిపారు.

నేడు శాకంబరిగా మావుళ్లమ్మ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం, గురు పౌర్ణమి సందర్భంగా భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ గురువారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సుమారు 45 రకాల కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో తోరణాలు రూపొందించి ఆలయ ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు.

కూటమితోనే సంక్షేమ పాలన

కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

పెంటపాడు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. మంగళవారం ఆయన పెంటపాడు మండలం జట్లపాలెం, ఉమామహేశ్వరం, తాడేపల్లిగూడెం పట్టణంలోని 34, 35 వార్డుల్లో జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, పట్నాల రాంపండు, పాశం బులివెంకటరమణ, కుదుళ్ల చంద్రశేఖర్, కోరశిఖ మునేశ్వరరావు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, బండారు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

జట్లపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బాబ్జీ

'మహిళల ఆత్మస్థైర్యం దెబ్బతీస్తున్నారు'

తణుకు, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాకు చెందిన వైకాపా నేత ప్రసన్నకుమార్‌రెడ్డి మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఖండించారు. బుధవారం పట్టణంలోని 32, 33 వార్డుల్లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంగా అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా వైకాపా నేతలు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా, మహిళల గౌరవాన్ని కాపాడేవిధంగా అలాంటి వ్యక్తులపై ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడి రైతులకు అనేక పథకాలు: ఎమ్మెల్యే

గోమాతకు పూజలు చేస్తున్న బొలిశెట్టి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని గేదెల పరిశోధన కేంద్రంలో పశుగ్రాస వారోత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా ప్రాంగణంలో మొక్కలు నాటి గోవులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రైతులతో నిర్వహించిన ముఖాముఖీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. రైతు అమ్మే పాలకు గిట్టుబాటు ధర అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో భాజపా నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశీ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాల ఆవిష్కరణ.. స్థానిక క్యాంపు కార్యాలయంలో పుర దేవత బలుసులమ్మవారి జాతరకు సంబంధించిన గోడ పత్రాలను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీరంగం అంజి, నీలం సురేష్, దాట్ల జగన్నాథరాజు తదితరులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో సమావేశాలు:జేసీ

విద్యార్థులతో మాట్లాడుతున్న రాహుల్ కుమార్ రెడ్డి

తణుకు, న్యూస్‌టుడే: గురువారం నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ఇరగవరం జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో మొక్క నాటి పోషించేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు తొలి దైవం తల్లికి పాద పూజ చేసే కార్యక్రమం చేపట్టి, విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేయించి నివేదికను తల్లిదండ్రులకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట శాల, స్టాక్ రూంను ఆయన పరిశీలించారు. ఆహార నాణ్యతను చూసి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఆయన వెంట తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో, తహసీల్దార్ ఎం సుందరరాజు, ప్రధానోపాధ్యాయురాలు గుణ్ణం నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంకు అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ధిపొందేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. బుధవారం ఇరగవరం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి అర్హుల జాబితాను పరిశీలించి మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	79950 67078
పెంటపాడు	79939 36123
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : ? తాడేపల్లిగూడెం పట్టణం కడకట్లలోని పలువీధుల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. డ్రెయిన్లు, చెత్తకుప్పలను పాడుచేస్తుండటంతో భరించలేని దుర్వాసన వస్తోంది. **-రాంబాబు**

✔ పందుల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.
- ఏసుబాబు, మున్సిపల్ కమిషనర్

? యాగర్లపల్లిలోని పలు వీధుల్లో డ్రెయిన్లు పూడిపోయాయి. మురుగు ముందుకు కదలక దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయి. **-శ్రీనివాస్**

✔ డ్రెయిన్లలో పూడిక తొలగిస్తాం. దోమల మందు పిచికారీ చేయిస్తాం. **-ఏసుబాబు, మున్సిపల్ కమిషనర్**

బుక్ రీడర్స్ క్లబ్ ఏర్పాటు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో బుక్ రీడర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లబ్ గ్రంథాలయ సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటుగా సంస్థ అభివృద్ధికి సహకరిస్తుందన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పెంటపాడు, న్యూస్‌టుడే : పెంటపాడు మండలం బి.కొండేపాడుకు చెందిన నాగోతు శ్రీనివాస్ అనే అంధ వృద్ధుడికి ఎవరూ లేకపోవడంతో గ్రామస్థులు ఆశ్రయం కల్పించారు. ఈ విషయాన్ని గ్రామ జనసేన నాయకులు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా బుధవారం ఆయన తన సొంతసొమ్ములు రూ.10 వేలను నాగోతు శ్రీనివాస్‌కు అందజేశారు. అతన్ని వృద్ధాశ్రమంలో చేర్పించాలని నాయకులకు సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

ఆహార పదార్థాలు పరిశీలిస్తున్న రత్నప్రసాద్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు సౌకర్యవంత వసతి కల్పించాలని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రత్నప్రసాద్ అన్నారు. స్థానిక అమీనాపేట ఏటిగట్టు వద్దనున్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని బుధవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. అక్కడి వసతులను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కిటికీలకు మెస్‌లు లేకపోవడంతో దోమలు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రత్నప్రసాద్ హామీ ఇచ్చారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్క నాటుతున్న సభ్యులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మాజీ నేవీ అధికారి తంగెళ్ల హరిబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని మహాలక్ష్మినగర్‌లో డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సందర్భంగా ప్రధాన రహదారుల వెంబడి వందకు పైగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సభ్యులు పేరిచర్ల మురళీ కృష్ణంరాజు, ఆకుల సతీష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మోదీ సర్కారు యత్నాలను తిప్పికొట్టాలి

తణుకు: నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు

పెంటపాడులో నినాదాలు చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

తణుకు, న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులు జీవించే హక్కు హరిస్తూ కట్టుబానిసలుగా మార్చే మోదీ సర్కార్ యత్నాలను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ఎస్సీఐఎం డిగ్రీ కళాశాల నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● ఇరగవరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ.అజయ్‌కుమారి మాట్లాడుతూ దేశంలో 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికుల పొట్ట కొట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ● అక్కమాంబ టెక్స్‌టైల్స్, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ కార్మికులు విధులు బహిష్కరించి ర్యాలీ చేపట్టారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేసే వరకు పోరాటాలు సాగించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ నాయకులు, కార్మికులు పట్టణంలోని ఎన్‌కే గ్రౌండ్ నుంచి గొల్లగూడెం కూడలి వరకు బుధవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో సీతారాం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ● స్థానిక ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద తాడేపల్లిగూడెం జీవిత బీమా ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పి.గోవింద్, పీఎస్ఎన్ మూర్తి, తోట పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఐఎఫ్‌టీయూ ఉభయ జిల్లాల సహాయ కార్యదర్శి మామిడి దానవరప్రసాద్ అన్నారు. స్థానిక కోతిబొమ్మ కూడలిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

● కార్మికులకు గుదిబండలా తయారైన లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటాలను కొనసాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమ సుందర్ అన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణంలోని కే.ఎన్ రోడ్డులో బుధవారం ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు కళింగ లక్ష్మణరావు, బండారు శ్రీనివాస్, కె.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: ప్రదర్శనలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు

పెంటపాడు, న్యూస్‌టుడే : పెంటపాడు మండలంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయం నుంచి సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెంటపాడు గాంధీబొమ్మ, డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడలి, సంఘం భవనం మీదుగా ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ నాయకులు సిరపరపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి, శ్యామల కుమారి తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినది

ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, బావాయిపాలెం గ్రామ కాపురస్తులు ముత్యాల కనకదుర్గ వెంకట సత్యనారాయణ S/o ముత్యాల యువరాజు సత్యనారాయణకి చెందిన ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 2983/1995 తాడేపల్లిగూడెం రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి రిజిస్ట్రేషన్ పని నిమిత్తం రాగా ఆ పరిసరాలలో పడిపోయినది. కావున దొరికినవారు క్రింది అడ్రస్‌కు తెలియపరచగలరు.

ముత్యాల కనకదుర్గ వెంకటసత్యనారాయణ

దస్తావేజులు పోయినవి

కొట్టు జగదీష్ శ్రీనివాస్ S/o కొట్టు వెంకట రామారావు, D.No: 4-44-6, శ్రీరామ్‌నగర్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనకు చెందిన దస్తావేజులు నెం: 470/2004 రు గల దస్తావేజు (ఉంగుటూరు మండలం గోపినాథపట్నం గ్రామ తాలూకు రి.స.నెం.78రులో య. 2.00 ట్లు భూమి సదరు భూమినకు శ్రీ తాడేపల్లిగూడెం స.రి.వారి ఆఫీసులో Iవ పుస్తకం 470/2004 రుగా రిజిస్టరీ కాబడిన క్రయ దస్తావేజు) తాడేపల్లిగూడెం ఇంటినుండి తాడేపల్లిగూడెం తాలూకా ఆఫీసు సెంటర్‌లో జిరాక్స్ తీసి ఇంటికి వెళ్ళు క్రమంలో జారి పడిపోయినది. తరువాత ఎంత వెదికినా దొరకలేదు. దొరికిన వారు పై అడ్రసుకు లేదా క్రింది సెల్ నెంబరుకు ఫోన్ చేసి అందజేయగలరు.

సెల్: 99892 21111

బాలాజీ సేవలు అభినందనీయం

పెంటపాడు, న్యూస్‌టుడే: పెంటపాడు మండలం యానాలపల్లి, పరిమెళ్లలో గ్రామ వ్యవసాయ సహాయకుని(వీఏఏ)గా పనిచేసిన రాజవరపు బాలాజీ సేవలు అభినందనీయమని పలువురు రైతులు కొనియాడారు. బాలాజీ బదిలీపై నిడదవోలు మండలం సింగవరం వెళ్తున్న సందర్భంగా బుధవారం ఆయా గ్రామాల్లో రైతుల ఆధ్వర్యంలో ఆయనకు వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఏవో చీర్ల రవికుమార్, సర్పంచులు గోకా ఛాయావతి, గొర్రెల కోటేశ్వరరావు, రైతులు మరపట్ల చినదానయ్య, అద్దంకి భాస్కరావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

బోళ్ల సేవలు మరువలేనివి

తణుకు, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి బోళ్ల బుల్లిరామయ్య రాజకీయ, సేవ, సాంకేతిక రంగంలో తనదైన ముద్రవేసుకున్నారని, పారిశ్రామికవేత్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కొనియాడారు. బోళ్ల బుల్లిరామయ్య జయంతి సందర్భంగా బుధవారం స్థానిక కూటమి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంతో మంది యువత భవిష్యత్తుకు పునాది వేసిన ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో రోగులకు దుస్తులు, పండ్లు అందజేస్తున్న సభ్యులు

తణుకు, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి బోళ్ల బుల్లిరామయ్య జయంతి సందర్భంగా బుధవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు అల్లూరి కరుణాకర్ చౌదరి అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రిలోని లెప్రసీ వార్డులో రోగులకు పండ్లు, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఎండి స్వాలీహా, కోశాధికారి అర్జి భాస్కరరావు, సభ్యులు పాల్గొన్నారు.

● తణుకు మానవత సంస్థ ఆధ్వర్యంలో సజ్జాపురానికి చెందిన దివ్యాంగుడు ఆళ్ల సీతారామయ్యకు మూడు చక్రాల సైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా శాంతి ర్యాలీ ఛైర్మన్ గమిని రాంబాబు, కార్యదర్శి కె విశ్వనాథరాజు, రామకాశి, ఆనందం మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతూ లబ్ధి పొందాలి

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతీ రైతు లబ్ధి పొందాలని మండల వ్యవసాయ అధికారి కె.రాజేంద్రప్రసాద్ అన్నారు. తణుకు మండలం తేతలి గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వీఏఏస్ విజయ, స్వప్న, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాల స్వాధీనం

తణుకు, గ్రామీణ, న్యూస్‌టుడే: అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు. బుధవారం ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో గొలుసు దుకాణం నిర్వహిస్తున్న తణుకు మండలం ముద్దాపురం గ్రామానికి చెందిన తుపాకుల శివ గణేష్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై బి లక్ష్మీ, కానిస్టేబుల్ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కోడి పందేల శిబిరంపై గ్రామీణ పోలీసులు బుధవారం దాడిచేసి పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గూడెం మండలం బంగారు గూడెం గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం రావడంతో ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో ఆకస్మిక దాడి చేశారు. 13 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.30,700 నగదు, మూడు కోళ్లు, ఎనిమిది మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్ట్ తణుకు
E.P. No.5/2020 in O.S.No. 290/2015
(సీనియర్ సివిల్ జడ్జ్ భీమవరం)

Between
కొండవీటి బాబు తండ్రి వెంకట్రామయ్య — DHR
మరియు
గోకులమండ లక్ష్మి (భర్త) విజయ, ఇంటి నం. 2-7/1-14/A
సంజీవనగర్, నిడదవోలు — JDR

DHR తరపున చేసిన వేలం ప్రకటన

పై నంబరు గ్రంథం JDR అయిన గోకులమండ లక్ష్మి వారి వద్ద నుండి DHR కి రావలసిన బాకీ రాబట్టుకొనే నిమిత్తము ఈ షెడ్యూలు దాఖల ఆస్తిని శ్రీ కోర్ట్ వారు ది. 25-07-2025 తేదీన ఉదయం గం. 11-00 లకు బహిరంగముగా వేలము వేయుదురని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. ఆసక్తి కలవారు శ్రీ కోర్ట్ వారు విధించిన షరతులకు లోబడి పాటలో పాల్గొనవలసినదిగా తెలియ చేయడమైనది.

వేలం షెడ్యూలు దాఖల ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం జిల్లా రిజిస్ట్రార్ వారి పరిధి తణుకు మండలం సజ్జాపురం సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలో తణుకు మున్సిపాలిటీ పరిధిలో గల జిరాయితీ మెరక రి.స. నం. 35/4 దగ్గర ఇంటి నం. 35-47-6 పూరా 405.4 చ.గజముల స్థలములో 64 చ.గజముల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు: 24 అ JDR మిగిలిన స్థలము, దక్షిణం: 24 అ JDR మిగిలిన స్థలము, పడమర: 24 అ మున్సిపల్ రోడ్, ఉత్తరం: 24 అ మున్సిపల్ రోడ్ ఈ హద్దుల మధ్య గల చ.గ. 64 చ.గజముల ఖాళీ నివేశన స్థలము

SRO Value Rs. 16,00,000=00
పిటిషనర్ విలువ Rs. 20,00,000=00
సం/- యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పాలమూరు
ప.గో.జిల్లా, సెల్: 98499 19010

తణుకు
09-07-2025

రైతులకు ఆర్థిక భరోసా

సిద్ధమైన 'అన్నదాత సుఖీభవ' జాబితా

రేలంగి, తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోంది. దీనిలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు లబ్ధి చేకూర్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు అధికారులు అర్హుల జాబితాలను సిద్ధం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మూడు విడతలుగా ఒక్కో రైతుకు రూ.20 వేలు వ్యవసాయ పెట్టుబడి సాయంగా అందించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేశారు.

ఇదీ పరిస్థితి.. తణుకు నియోజకవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మూడు మండలాలకు సంబంధించి 48 రెవెన్యూ గ్రామాలున్నాయి. వాటి పరిధిలో ప్రస్తుతం పీఎం కిసాన్ పథకంలో 15,743 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత తీసుకురావాలన్న ఉద్దేశంతో రైతు సేవా కేంద్రాల వారీగా వెబ్‌ల్యాండ్‌లో ఉన్న సమాచారాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు (వీఏఏ), మండల వ్యవసాయాధికారి లాగిన్లకు ఇవ్వగా వారు పరిశీలన ప్రక్రియ పూర్తి చేశారు. నియోజకవర్గంలో 45159 మంది రైతులు ఉన్నారు. అందులో 30,663 మంది రైతులను అర్హులుగా గుర్తించారు. కుటుంబం యూనిట్‌గా తీసుకుని లబ్ధి చేకూర్చనున్నారు.

12 లోపు దరఖాస్తు చేయాలి.. 'భూములకు, బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం, మార్పులు, చేర్పులు ఇలా వివిధ రకాల సమస్యలతో అనర్హులైన వారు ఈ నెల 12వ తేదీ లోపు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేయాలి.' అని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల వ్యవసాయాధికారులు రాజేంద్ర, రాఘవేంద్ర, రాజేశ్ తెలిపారు.

నిందితుడికి ఆర్నెల్ల జైలు

భీమడోలు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితుడికి ఆర్నెల్ల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ భీమడోలు న్యాయస్థానం న్యాయమూర్తి ఎస్.ప్రియదర్శిని నూతక్కి తీర్పునిచ్చారు. అంబరుపేట రైల్వే గేటు సమీప రొయ్యల చెరువులో గుమస్తాగా పని చేస్తున్న కె.మణికంఠ మార్చి 17న తానుంటున్న షెడ్డుకు తాళం వేసి భీమడోలు వెళ్లారు. ఆయనొచ్చే సరికి అక్కడి విద్యుత్తు త్రీఫేస్ కెపాసిటర్ కనిపించలేదు. మణికంఠ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వై.సుధాకర్ కేసు నమోదు చేసి నిందితుడ్ని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. బుధవారం తుది విచారణ చేపట్టగా. . న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు.

గురు పౌర్ణమి శుభాకాంక్షలు
మనతోపాటు నివసించే జీవులపట్ల దయ, ప్రేమ, కరుణ చూపాలి. అప్పుడే సాయినాథుని కృపను పొందే అర్హతను మనం పొందగలము.
సాయిరామ్ మిషన్ టూల్స్ ఏజన్సీస్
సేల్స్ & సర్వీస్
టౌన్ హాలు గేటు ఎదురుగా, కెనరా బ్యాంక్ క్రింద, తణుకు
ప్రొ॥ వి.సాయి రామకృష్ణారెడ్డి, Cell: 98492 89586, 95732 71322

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
గురువారం జులై 10, 2025 5

కలెక్టర్‌కు అరుదైన సత్కారం

పురస్కారం అందుకుంటున్న కలెక్టర్ శ్రీధర్

ఈనాడు, కడప: కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు అరుదైన సత్కారం లభించింది. బొగ్గు, ఖనిజ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కార్యశాల దిల్లీలో బుధవారం జరిగింది. జిల్లా ఖనిజ నిధి సమకూర్చే సంస్థలు, నిధుల వినియోగంపై ప్రణాళిక అమలు అనే అంశంపై కలెక్టర్ ప్రసంగించారు. ఈ సదస్సుకు కలెక్టర్ ఇచ్చిన ప్రజెంటేషన్‌కు మెచ్చిన ఖనిజ మంత్రిత్వశాఖ ఆయన్ను ఘనంగా సత్కరించింది. జిల్లా ఖనిజ నిధి (డీఎంఎఫ్) సేకరణ, నిధుల వినియోగంపై మార్గదర్శకంగా ప్రతిపాదనలు అందించారంటూ కేంద్ర ఖనిజ మంత్రిత్వశాఖ కార్యదర్శి డీఎల్ కాంతారావు కలెక్టర్‌కు కితాబునిచ్చారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

గరుడుడిపై ఘనుడు

నందలూరు, న్యూస్‌టుడే: జిల్లాలో చారిత్రాత్మక, సుప్రసిద్ధ ఆలయమైన నందలూరు సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి సౌమ్యనాథ స్వామి మహా విష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణంగా వెళ్లి అరవపల్లె వరకు ఊరేగింపు సాగింది. అరవపల్లెలో శ్రీముత్తు మారెమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విడిదిలో ఉభయదారులు మణియాదవ్, ప్రభావతి దంపతులను మంగళ వాయిద్యాలతో ఆహ్వానించి పూజలు జరిపించారు. గరుడ సేవ తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. పుష్పాలంకర ప్రియుడైన సౌమ్యనాథ స్వామి మహావిష్ణువు అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై స్వామి వారు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు.

కృష్ణమ్మా... సాగు దారేదమ్మా!

◆ రహదారుల నిర్మాణాలతో కాలువకు గండ్లు ◆ వందలాది ఎకరాల ఆయకట్టుపై ప్రభావం

మైదుకూరు బైపాస్ రోడ్డు నిర్మాణంతో ప్రొద్దుటూరు- మైదుకూరు మార్గంలో కేసీ కాలువ రూపురేఖలు లేకుండా పోయాయి. ఏటూరు కాలువ ఆనవాళ్లు లేకపోవడంతో దీని కింది భాగంలో ఆయకట్టుపై ప్రభావం పడనుంది.

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- చాపాడు

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది కేసీ కాలువ పరిధిలోని అన్నదాతల పరిస్థితి. ఎప్పుడూ లేనిది 21 రోజులు ముందుగానే కృష్ణమ్మ గలగల పారుతూ జిల్లాను తాకగా ఆ నీరు కేసీ ఆయకట్టుకు చేరకుండా అనేక అడ్డంకులు అన్నదాతకు కంటగింపుగా మారాయి. కేసీ కాలువ పైభాగం నుంచి జలకళ కన్పిస్తున్నా.. ఆయకట్టుకు నీరందించలేని పరిస్థితి. విజయవాడ-కడప-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు మైదుకూరు-సింగరాయ కొండ జాతీయ రహదారుల నిర్మాణ పనుల్లో భాగంగా గుత్తేదారులు కేసీ కాలువలను ధ్వంసం చేశారు. దీంతో వందలాది ఎకరాల ఆయకట్టుకు నీరందని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై 15 రోజుల కింద మైదుకూరులో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో చర్చకు వచ్చింది. రెవెన్యూ, జాతీయ రహదారుల అధికారులతో కలిసి కాలువ పునరుద్ధరించే పనులు చేపట్టాలని జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీని కలెక్టర్ ఆదేశించారు. కేసీ కాలువను పర్యవేక్షించే అధికారులు జాతీయ రహదారుల నిర్మాణ గుత్తేదారుల వద్ద సమస్యను మొరపెట్టుకున్నా పూడ్చేసిన కాలువలను పునరుద్ధరించడంలేదు. సమృద్ధిగా జలాలు అందుబాటులో ఉన్నందున రైతులు పంటలేసే విధంగా ప్రోత్సహించాలని జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు వారం రోజుల్లో ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారుల సమావేశం నిర్వహించి రైతులకు సాగునీటిపై స్పష్టమైన హామీ ఇచ్చేలా ప్రకటన చేయాలని కలెక్టర్ భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో చాపాడు, మైదుకూరు, ఖాజీపేట మండలాల పరిధిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వైకాపా హయాంలో జలాలు రాకపై అనుమానంతో పంట విరామం అధికారికంగా ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చింది. కాలువల దుస్థితికి తార్కాణం ఈ ఉదంతాలు.

బెంగళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రహదారి నిర్మాణంతో ఆగిన పంట కాలువ పనులు

విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల్లో భాగంగా కేతవరం- భద్రిపల్లె పొలాలకు నీరందించే కాలువ నిర్మాణాన్ని గుత్తేదారు ఆపేశారు. ఇప్పుడు నీరొచ్చినా ఈ మార్గంలో పారే పరిస్థితి లేదు.

చూడాలని వస్తే.. సదుపాయాల్లేక శాస్తే!

"చుట్టూ అందమైన లోయలు, శత్రుదుర్భేద్యమైన కోట, ప్రాచీన కట్టడాలు, ఎటు చూసినా అబ్బురపరిచే కమనీయ దృశ్యాల సమాహారం గండికోట దుర్గం. రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న గండికోట అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పక్కా ప్రణాళికలు వేసింది. గతేడాది నవంబరులో కేంద్ర ప్రభుత్వం 'స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (సాస్కి)' పథకం కింద రూ. 77.90 కోట్లు కేటాయించింది. ఆ నిధులు ఎప్పుడు విడుదలవుతాయా? మార్పు ఎప్పుడు వస్తుందా? అని పర్యాటకులు, స్థానికులు ఎదురు చూస్తున్నారు."

- న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

● పట్టాలెక్కని పర్యాటకాభివృద్ధి
● కేంద్రం నిధులిచ్చినా సాగని పనులు
● గండికోటలో అడుగడుగునా అగచాట్లే

● గండికోటలో కనీస సౌకర్యాలు లేక ఇక్కడికి వచ్చే సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా జులై నుంచి ఫిబ్రవరి వరకు పెన్నా లోయ ప్రాంతంలో వీక్షణకు జిల్లాతో పాటు, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి వేలాదిగా సందర్శకులు వస్తుంటారు. ఇక్కడ సినిమాల చిత్రీకరణతో పాటు పర్యాటకుల సందడి పెరుగుతుండగా సదుపాయాలు మాత్రం నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి.

● **సందర్శకులకు ఎదురవుతున్న అవస్థలివి :** గండికోటకు వెళ్లే పర్యాటకులకు తాగేందుకు చుక్క నీరు కూడా దొరకడం లేదు. జుమ్మా మసీదు వద్ద నీటి సౌకర్యం ఏర్పాటు చేసినా శుద్ధజల కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇక మాధవరాయ స్వామి, రంగనాథ స్వామి ఆలయ పరిసరాలతో పాటు పెన్నా లోయ తదితర ప్రాంతాల్లో ఎక్కడా నీటి వసతి లేదు.

● ధాన్యాగారం ఎదురుగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు సైతం నీటి సరఫరా లేకపోవడంతో తాళాలు వేశారు. రాత్రి వేళ బస చేసేందుకు సరైన భద్రత లేకపోవడంతో సందర్శకులు వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. గతంలో పోలీసు శాఖ అధికారులు పర్యాటకుల రక్షణ కోసం గండికోట వెలుపల ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్ నిరుపయోగంగా మారింది.

● వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించినా వాటిని నిలువరించే సిబ్బంది లేకపోవడంతో కోట లోపల అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు స్పందించి గండికోటలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించి మరిన్ని వసతులు కల్పించాలని పర్యాటకు కోరుతున్నారు.

వాహనాలను లోపలికి అనుమతించడంతో నిలిచిన రాకపోకలు

సాస్కి పథకంలో ప్రతిపాదించిన పనులివి

గండికోటలో కల్పించనున్న సదుపాయాలు	కేటాయించిన మొత్తం (రూ.కోట్లలో..)
● నడకదారులకు	రూ.30.96
● బోటు షికారు	రూ.1.28
● వసతుల కల్పన	రూ.12.74
● దర్శనీయ ఏర్పాట్లకు	రూ.15.11
● వసతి గుడారాలకు	రూ.5.05
● విద్యుద్దీకరణ పనులు	రూ.0.90
● జీఎస్టీకి	రూ.11.88
● మొత్తం	రూ.77.90 కోట్లు

త్వరలో పనులు ప్రారంభిస్తాం

సాస్కి పథకంలో భాగంగా గండికోటలో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తాం. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. వీలైనంత త్వరగా పనులు చేపట్టి పర్యాటకులకు మౌలిక సదుపాయాలతో పాటు, మరిన్ని అనుభూతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. గండికోటకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా రూపురేఖలు మారనున్నాయి.

- సురేష్‌కుమార్, జిల్లా పర్యాటక శాఖ అధికారి, కడప

నగరంలో భారీ ర్యాలీ చేస్తున్న ఐక్య కార్మిక సంఘాల నాయకులు

దిక్కులన్నీ ఏకం... హక్కులకై మమేకం

లేబర్ కోడ్‌ల రద్దుకు దేశవ్యాప్తంగా తలపెట్టిన 11 కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం జిల్లావ్యాప్తంగా కార్మికులు కదం తొక్కారు. జిల్లాకేంద్రం కడపలో కార్మికులు గళం విప్పారు. లేబర్ కోడ్‌లు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పిడికిలి బిగించి నిరసన గళాలతో ఎర్రజెండాలన్నీ ఏకమై... దిక్కులన్నీ మమేకమై హక్కుల కోసం కదం తొక్కాయి. నిరసన ర్యాలీలు, నినాదాలతో హోరెత్తించారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెకు పూర్తి మద్దతిచ్చినట్లు సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు గాలి చంద్ర, చంద్రశేఖర్ తెలిపారు. సమ్మెలో భాగంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని సీఎస్ఐ చర్చి నుంచి పలు కూడళ్ల మీదుగా ర్యాలీ చేసిన అనంతరం ఏడు రోడ్ల కూడలి వద్ద సభ నిర్వహించారు. ఆ చిత్రమే ఇది.

- న్యూస్‌టుడే, మారుతీనగర్

ఒంటిమిట్టలో మట్టి గొడవలు

◆ తెదేపా ముసుగులోని వైకాపా నేతలకు లబ్ధి
◆ వేధింపులు భరించలేక సెలవుపై వెళ్లిన ఇంజినీర్లు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట చెరువులో మట్టి తవ్వకాల్లో నెల రోజులుగా అరాచకాలు నడుస్తున్నాయి. తెదేపా ముసుగేసుకున్న వైకాపా నేతలు ముందుగా లబ్ధి పొందగా.. తాజాగా అసలైన తెదేపా వ్యక్తులు మట్టి తోలుకునే ప్రయత్నం చేయగా అడ్డుకున్నారు. ముందుగా లబ్ధి పొందిన వ్యక్తులు చిచ్చు పెట్టడంతో తెదేపాకు చెందిన చెర్లోపల్లి హరినాథ్‌రెడ్డి, నడింపల్లి నివాసి దిలీప్‌కుమార్ ఘర్షణ పడ్డారు. కడప నీటిపారుదలశాఖ డివిజన్ కార్యాలయంలో ఇద్దరు ఘర్షణ పడగా చివరికి వీరిద్దరి వ్యవహారం ఒంటిమిట్టలోని హరిత హోటల్‌కు చేరింది. ఈ సమయంలో హరినాథ్‌రెడ్డిపై దిలీప్‌కుమార్ దాడికి పాల్పడ్డారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ తీవ్ర వివాదానికి దారితీసింది. ఉద్రిక్త పరిస్థితులు తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. రెండు పక్షాల నాయకులను సీఐ బాబు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి.. ఇందులో ప్రమేయం ఉన్న 12 మందిపై వేర్వేరుగా కేసు నమోదు చేశారు.

ఒంటిమిట్ట చెరువులో సాగుతున్న మట్టి తవ్వకాలు

● **గొడవకు కారణమిదే :** ఒంటిమిట్ట చెరువులో మట్టి తవ్వకాలకు నీటిపారుదల శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకుని రైతుల ముసుగులో ఇటుక బట్టీలకు మట్టి తరలించారు. వైకాపా నుంచి తెదేపాకు వచ్చిన నేతలు ముందుగా భారీ తవ్వకాలు చేపట్టి లబ్ధి పొందారు. ఇటుక బట్టీలకు అక్రమంగా టిప్పర్లతో తరలించారు. ఇదే రెండు వర్గాల మధ్య గొడవకు కారణమైంది. తవ్వకాల కారణంగా చెరువులో పూడిక మట్టి చాలా వరకు తొలగిపోయింది. అయితే నేతల మధ్య పోట్లాట సమస్యగా మారడంతో భరించలేక మొదట్లో జలవనరుల శాఖ ఏఈ సాయి కిరణ్, ఆ తర్వాత గణేష్ సైతం సెలవు పెట్టి వెళ్లిపోయారు. తెదేపా పాత నేతలు, వైకాపా నుంచి వచ్చిన వారి మధ్య వివాదాన్ని పరిష్కరించలేక ఇంజినీరింగ్ అధికారులు తలపట్టుకుంటున్నారు. చెరువుల్లో మట్టిని రైతులు తోలుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తద్వారా రైతులకు మట్టి వినియోగంతో పాటు చెరువు పూడిక తీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. చాలా వరకు ఒంటిమిట్ట చెరువులో మట్టి తరలింది. వివాదం కారణంగా మట్టి తవ్వకాన్ని తాత్కాలికంగా ఆపేశామని, విచారించి అనుమతులు ఇస్తామని జలవనరులశాఖ ఎస్ఈ వెంకట్రామయ్య తెలిపారు.

జిల్లా అధికారిణికి ప్రజాప్రతినిధి బెదిరింపులు

ఈనాడు, కడప : పులివెందుల నియోజకవర్గంలో తెదేపాకు చెందిన ఇద్దరు నేతల మధ్య ఆధిపత్య పోరుతో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ మహిళా అధికారిణి ఇటీవల తీవ్ర అవమానంతో పాటు బెదిరింపులకు లోనయ్యారు. వైకాపా మీద పోరాడాల్సిన నేతలు సొంత పార్టీనే తొక్కేసేలా ప్రవర్తిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పీ-4 కార్యక్రమం కింద నియోజకవర్గ స్థాయిలో 2029 నాటికి అమలు చేయాల్సిన కార్యక్రమాల ప్రణాళికపై చర్చించడానికి ఇటీవల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి కమిటీకి ప్రత్యేకాధికారిగా జిల్లా అధికారిణిని నియమించారు. ఆమె సమావేశం నిర్వహణకు వెళ్లగా స్థానిక ఎమ్మెల్యే జగన్ ఛైర్మన్‌గా వ్యవహరించాల్సి ఉంది. హాజరుకాని పక్షంలో ప్రత్యేక ఆహ్వానితులు కింద నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బీటెక్ రవిని ఆహ్వానించారు. ఈ మేరకు నిబంధనలు అనుమతిస్తుండటంతో ఆయన్ని ఆహ్వానించి కార్యాచరణ ప్రణాళికను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమానికి తననెందుకు పిలవలేదంటూ నియోజకవర్గానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి వాట్సప్ కాల్ ద్వారా ప్రత్యేకాధికారిణిని తీవ్ర పదజాలంతో మందలించడంతో పాటు హెచ్చరికలు జారీ చేశారు. భద్రంగా ఉండు.. లేదంటే ఇబ్బందులు పడతావంటూ విరుచుకుపడ్డారు. ప్రత్యేకాధికారిణి నిబంధనలను ప్రస్తావించి సంజాయిషీ ఇచ్చే ప్రయత్నం చేసినా వినకుండా తన పంథాలో తీవ్ర పదజాలంతో ఊగిపోయారు. అందులోనూ పులివెందుల నియోజకవర్గం.. ఆపై అధికార పార్టీ నుంచే బెదిరింపులు.. ఏం చేయాలో అర్థం కాక అక్కడి నుంచి కడపకు వచ్చి జరిగిన విషయాన్ని ఆమె జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు నివేదించారు. ప్రత్యేకాధికారిణిని ఓదార్చిన కలెక్టర్.. వ్యవహారాన్ని ముఖ్యమంత్రి వరకు తీసుకెళ్తానంటూ సముదాయించారు.

పగిలిన అద్దాలు అల్లుకున్న తీగలు

మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు టిడ్కో ఇళ్ల ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన గత తెదేపా ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చే సమయంలో అధికారం కోల్పోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఇళ్లు సిద్ధం చేసి ఇస్తామని లబ్ధిదారులను అయిదేళ్ల పాటు మభ్యపెట్టింది. ప్రస్తుతం అక్కడ రహదారులు, కాలువలతో పాటు తాగునీటి సౌకర్యం పనులు నత్తనడకన సాగుతున్నాయి. పూర్తయిన ఇళ్లకు కిటికీ అద్దాలు పగిలిపోయి తీగలు అల్లుకొని అధ్వానంగా మారాయి. తమకు కేటాయించిన ఇళ్లను పూర్తి చేసి ఇస్తే అద్దె బాధలు తప్పుతాయని లబ్ధిదారులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు. కడప శివారులోని పారిశ్రామికవాడ సమీపంలోని రాజీవ్ గృహకల్ప పక్కన నిరుపయోగంగా ఉన్న టిడ్కో గృహ సముదాయాన్ని చిత్రంలో చూడవచ్చు. - ఈనాడు, కడప

క్రీడా పాఠశాల ప్రవేశాలకు ఎంపికలు షురూ!

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : వైఎస్సార్ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి జిల్లాస్థాయి ఎంపికలు కడప ఇండోర్ స్టేడియం, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) కార్యాలయంలో బుధవారం ప్రారంభమయ్యాయి. డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సాయిప్రశాంత్ విద్యార్థులకు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి ఇతర సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. అంతకుముందు విద్యార్థుల ధ్రువపత్రాలను క్రీడాపాఠశాల, డీఎస్ఏ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్‌డీవో మాట్లాడుతూ... జిల్లాలో అత్యధికంగా 125 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వివిధ కారణాలతో 34 మంది దరఖాస్తులను తిరస్కరించామన్నారు. హాజరుకాని 4వ తరగతి విద్యార్థులు ఈ నెల 11న 5వ తరగతికి జరిగే ఎంపికల్లో కూడా పాల్గొనవచ్చన్నారు. క్రీడా పాఠశాల ఫిజియోలు సతీష్‌కుమార్, సునీత పాల్గొన్నారు.

చతికిలబడితే చదివేదెలా!

ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మనబడి 'నాడు-నేడు' రెండో దశలో రూ. 148 లక్షలతో పనులను చేపట్టాలని అనుమతిచ్చారు. గ్రామీణ తాగునీటి సరఫరాశాఖ ఇంజినీర్లకు నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే రూ. 46.98 లక్షలు వెచ్చించారు. ఈ బడిలో 171 మంది విద్యనభ్యసిస్తున్నారు. అప్పట్లో నూతనంగా అయిదు తరగతి గదులను చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. పిల్లర్ల వరకు చేపట్టి నిధుల కొరతతో పనులను మధ్యలోనే నిలిపివేశారు. గదుల్లో ఇరుకుగా కూర్చొని అసౌకర్యంగా చదువుకోవాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ చిత్రమే ఇది. - న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

ఖాళీ జాగా... అక్రమార్కుల పాగా

ఈ చిత్రంలో రోడ్డు పక్కన కనిపిస్తున్న ఖాళీ స్థలం విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు రూ.2 కోట్ల పైనే ఉంటుంది. ఆర్టీసీ బస్టాండు రోడ్డు - మద్రాసు రోడ్డును కలుపుతూ కో-ఆపరేటివ్ కాలనీ, రాజారెడ్డి వీధి మీదుగా ఉన్న రోడ్డును విస్తరించేందుకు 2007లో అధికారులు భూసేకరణ ద్వారా రూ.లక్షలు వెచ్చించి స్థలాన్ని సేకరించారు. కానీ స్థలాన్ని స్వాధీనం చేసుకోలేదు. దీంతో ఇక్కడ కొందరు నర్సరీ ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు 2023లో నగరపాలక అధికారులు ఆక్రమణలో ఉన్న ఈ స్థలాన్ని గుర్తించారు. కార్పొరేషన్‌కు చెందిన స్థలంలోని నర్సరీ సామగ్రి తొలగించారు. తిరిగి స్వాధీనం చేసుకున్న ఈ స్థలంలో రహదారిని మాత్రం నిర్మించలేదు. కాలక్రమేణా ఈ స్థలం ఆక్రమణలకు గురవుతోంది. రోడ్డు విస్తరణకు స్థలాన్ని వినియోగించకుండా వదిలేయడంపై స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- న్యూస్‌టుడే, కడప నగరపాలక

సీతారాముల కల్యాణం నేడు

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేడుకగా నిర్వహిస్తామని ఆలయ తనిఖీ అధికారి బుధవారం తెలిపారు. వేడుకలను భక్తులు వీక్షించేలా అవసరమైన వసతులు కల్పించామని పేర్కొన్నారు.

జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప విద్య: జాతీయ ఉపాధ్యాయ అవార్డులకు అర్హత, ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో షంషుద్దీన్ బుధవారం పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు http://nationalawardstoteachers.education.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అన్నం పెట్టే క్యాంటీన్లు వచ్చేస్తున్నాయ్

◆ జిల్లాలో కమలాపురానికి చోటు
◆ రూ.61 లక్షల నిధులు మంజూరు

కమలాపురం, రాయచోటి, న్యూస్‌టుడే: నిత్యం వేలాది మంది పేదలు, కూలీల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు మరి కొన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి రానున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను గత జనవరి నుంచే ప్రారంభించింది. దీంతో ఆ ప్రాంతాల్లోని వేలాది మందికి అన్న క్యాంటీన్ల ద్వారా మూడు పూటలా అల్పాహారం, భోజనం అందించి వారి ఆకలి తీరుస్తోంది. ఈ తరహాలోనే ప్రభుత్వం గ్రామీణ ప్రాంత వాసులకు ఈ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 113 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లున్నాయి. మరో 62 నియోజకవర్గాల్లో నూతన క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, ఉత్తర్వులు జారీ చేసింది.

అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న పేదలు

కమలాపురంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు కాబోతోంది. ఒక్కో క్యాంటీన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 61 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. వీటి పనులను ఈ నెల డిసెంబరులోపు పనులు పూర్తిచేసి జనవరిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే ప్రారంభమైన క్యాంటీన్లలో రోజుకు 400-600 మంది ఆకలి తీర్చుకుంటున్నారు. ఇక్కడ రూ. 5లకే రుచికర భోజనం అందుతుండడంతో పేద వర్గాల ఆకలి తీరనుంది.

● అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాలకు నాలుగు అన్న క్యాంటీన్లు మంజూరయ్యాయి. ఇప్పటికే వాటి ఏర్పాటు పనులను అధికారులు ప్రారంభించారు. జిల్లాలో ఇప్పటికే రాయచోటి, మదనపల్లె, రాజంపేట నియోజకవర్గ కేంద్రాల్లో అయిదు క్యాంటీన్లున్నాయి. మిగిలిన పీలేరు, రైల్వేకోడూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో రెండో విడతలో నూతన క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రైల్వేకోడూరులోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఈ నెల 5న భూమి పూజ చేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువు, పీలేరులోని మార్కెట్‌యార్డులలో ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

(c) eenadu

విద్యుత్తు సమస్యలపై ఫోన్-ఇన్ రేపు

తేదీ : 11.07.2025, శుక్రవారం
సమయం: ఉదయం 11.30 నుంచి 12.30 వరకు
ఫోన్ నెంబరు: 08562 242457

ఈనాడు మీతోడు

ఎస్ఈ రమణ

విద్యుత్తు సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయా? నిరంతరం సరఫరాలో అంతరాయాలా? తీగలు కిందికి ఉన్నాయా? విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయా? ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేవా? వ్యవసాయ సర్వీసులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారా? ఇలా విద్యుత్తు పరంగా ఏవైనా సమస్యలుంటే ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు మీతోడు' అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా కింద సూచించిన నంబరుకు ఫోన్ చేసి సమస్యల తెలపడమే. - **న్యూస్‌టుడే, కడప విద్యుత్తు**

వీఆర్‌కు పోలీసు అధికారి?

జమ్మలమడుగు, న్యూస్‌టుడే : జమ్మలమడుగు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఓ పోలీసు అధికారిని ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపినట్లు సమాచారం. ఆ పోలీసు అధికారి గతంలో ఓ మహిళా కానిస్టేబుల్‌తో చనువుగా ఉండేవారని తెలుస్తోంది. పెళ్లి విషయంలో ఇరువురి మధ్య మనస్పర్థలు తలెత్తినట్లు సమాచారం. ఈ విషయంలో మహిళా కానిస్టేబుల్ పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ అధికారిని విజయవాడకు పిలిపించుకుని విచారణ చేపట్టినట్లు తెలిసింది.

రక్తదాన వారోత్సవాల జయప్రదానికి పిలుపు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే : స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న రక్తదాన వారోత్సవాలను జయప్రదం చేయాలని పట్టణ సీఐ లింగప్ప పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛంద సంస్థల సభ్యులు సురేంద్ర, ప్రసాద్‌తో కలిసి సీఐ రక్తదాన వారోత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. రాక్తదానం చేయడమంటే ఒక ప్రాణాన్ని కాపాడటమేనని, ప్రతి ఒక్కరూ రక్తమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ఉపాధ్యాయులతో సమావేశమైన డిప్యూటీ డీఈఓ రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిప్యూటీ డీఈఓ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బద్వేలు పురపాలికలోని ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం పాఠ్యాంశాలు, బోధన, అభ్యసన విధానాలు, పలు మౌలిక వసతులు, విద్యార్థుల ప్రగతి నైపుణ్యాలు, విద్యా సామర్థ్యాల పెంపు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శేషారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యాటకశాఖ సిబ్బందిని కొనసాగించాలని వినతి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే : కేంద్ర పర్యాటక శాఖ పరిధిలోని గండికోట, సిద్ధవటం, ఒంటిమిట్ట తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న 11 మంది తాత్కాలిక సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తూ సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేయడం బాధాకరమని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ జస్టిస్ లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలోని తిలక్‌మార్గ్‌లోని కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ కార్యాలయంలో అదనపు డైరెక్టర్ జనరల్ ఆనంద్ మధుర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సుమారు 15 ఏళ్లుగా పనిచేస్తున్న సిబ్బందిని కొనసాగించాలని, గత నాలుగు నెలల జీతాలు ఇవ్వాలని కోరగా తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

రాజుపాలెం, న్యూస్‌టుడే : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ బాలమద్దిలేటి సూచించారు. బుధవారం రాత్రి మండలంలోని వెలవలిలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాల, చైన్‌స్నాచింగ్, దొంగతనాలు, గంజాయి, గుట్కా తదితర వాటిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కత్తి వెంకటరమణ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం॥ Cell: 7382114647.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్సియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

TO LET

WANTED

కడప టౌన్ లో 5 BHK వసతి కల్గిన 2 లేదా 3 అంతస్థుల పూర్తి భవనం, పార్కింగ్ సౌకర్యంతో బాడుగకు కావలెను. Cont: 7330956008.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Samsung Mobile Pvt. Ltd., Kadapa, Mydukur, Proddutur Job Vacancy. Qualification: Inter, Degree. Salary: 15000 Incentive around by the Company. Kadapa Cell: 8801784423.

ప్రొద్దుటూరు HGN ఏజెన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్ / షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే
Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

దోమకాటుతో కునుకు కరవాయె!

జమ్మలమడుగు పురపాలిక వివరాలివి
నివాస గృహాలు : 12,516
విస్తీర్ణం : 4.64 చదరపు కి.మీ.
జనాభా : 55,743
వార్డులు : 20, సచివాలయాలు : 10
పారిశుద్ధ్య కార్మికులు : 89
డ్రైనేజీ విస్తీర్ణం : 110 కిలోమీటర్లు

జమ్మలమడుగు బొంగిరెడ్డి బజారులో దోమల నిలయంగా మారిన ఖాళీ స్థలం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే : జమ్మలమడుగు పురపాలిక సంఘం సంబంధించిన స్థలాలు దోమలకు ఆవాసంగా మారాయి. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు అవి వృద్ధి చెంది ప్రజలపై దాడి చేస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఖాళీ స్థలాలతో పాటు అక్కడక్కడ మురుగు నిలవడంతో దుర్గంధంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ప్రైవేటు స్థలాల్లో నీరు నిలవడంతో దోమల వ్యాప్తికి మరొక కారణమవుతోంది.

గుర్తించిన 60 ఖాళీ స్థలాలు: జమ్మలమడుగు పురపాలిక సంఘం పరిధిలోని బహిరంగ స్థలాలు 39, గతంలో సామూహిక మరుగుదొడ్ల కోసం వాడే 21 స్థలాలు కలుపుకొని మొత్తం 60 ఉన్నాయి. వీటిలో 35 స్థలాలు నిరుపయోగంగా మారాయి. టీచర్స్ కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం, ముద్దనూరు రోడ్డు, వేంకటేశ్వర, భాగ్యనగర్ కాలనీల్లో ప్రైవేటు స్థలాలు ఎక్కువగా ఉన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో పేరుకున్న చెత్త, మురుగు నిల్వల కారణంగా దోమల విజృంభణతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ముద్దనూరు రోడ్డు, తాడిపత్రి రోడ్డు, సంజామల మోటు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాలు, చేపల మార్కెట్లు, చికెన్ సెంటర్ల వద్ద అపరిశుభ్రత దోమల వృద్ధికి కారణాలవుతున్నాయి. ఆదివారాలు, పండగ రోజుల్లో జీవాలను వధించి వాటి వ్యర్థాలను కాలువల్లోనే పడేస్తున్నారు. ఈ విషయమై పురపాలిక కమిషనర్ వెంకటరామిరెడ్డిని వివరణ కోరగా.. రోజూ రెండు వార్డుల్లో ఫాగింగ్ చేయించి దోమల వ్యాప్తిని అరికడుతున్నాం. మునిసిపాలిటీ ఖాళీ స్థలాల్లో పార్క్, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న ఆలోచన ఉందని చెప్పారు.

రెవెన్యూ దస్త్రాల తనిఖీ

స్పందనకు వందనం

దస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్డీఓ సాయిశ్రీ

కొండాపురం, న్యూస్‌టుడే : మండలంలోని కె.బొమ్మేపల్లె భూముల రెవెన్యూ రికార్డులను జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీ కొండాపురం రెవెన్యూ కార్యాలయంలో బుధవారం పరిశీలించారు. గండికోట జలాశయం పరిధిలోని కె.బొమ్మేపల్లె గ్రామానికి సంబంధం లేని వ్యక్తులు కొందరు డీకేటీ పట్టాలు సృష్టించి అక్రమంగా పరిహారం పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి జేసీ అదితిసింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా 'ఈనాడు'లో 'తిలాపాపం.. తలా పిడికెడు' శీర్షిక కథనం ప్రచురితమైంది. స్పందించిన ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో కె.బొమ్మేపల్లె రెవెన్యూ భూముల రికార్డులను ఆర్డీఓ పరిశీలించారు. సంబంధిత రికార్డులను కడప కలెక్టర్ కార్యాలయానికి తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే కొండాపురంలోని రేషన్ దుకాణాలను ఆర్డీఓ పరిశీలించారు. 65 ఏళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు ఇంటివద్దనే సరకులు అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని రేషన్ డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు గురప్ప, ఉప తహసీల్దారు మల్లికార్జున, ఆర్ఐ మహేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కుందూ నదిలో జల సవ్వడులు

రాజోలి ఆనకట్ట వద్ద నీటిని పరిశీలిస్తున్న కేసీ కాలువ డీఈ చిన్న పుల్లయ్య, ఏఈ జమాల్‌బాషా

రాజుపాళెం, న్యూస్‌టుడే : జిల్లాకు ప్రధాన నీటి వనరైన కేసీ కాలువకు నీటి విడుదలకు అధికారులు సిద్ధమవుతున్నారు. బుధవారం కేసీ కాలువ డీఈ చిన్న పుల్లయ్య, ఏఈ జమాల్ బాషా రాజోలి ఆనకట్ట వద్దకు చేరుకుని నీటి మట్టం పరిశీలించారు. దీంతో రాజోలి ఆనకట్ట వద్దకు మంగళవారం కృష్ణమ్మ నీరు బిరబిరా జిల్లా సరిహద్దు రాజోలి ఆనకట్టకు చేరడంతో కేసీ రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. బుధవారం ఉదయానికి 3,200 క్యూసెక్కుల వరద నీరు కుందూనదిలో ప్రవహిస్తోంది. కేసీ ఆయకట్టులోని 92 వేల ఎకరాల్లో పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ముందస్తుగా శ్రీశైలం జలాశయం నిండటంతో పోతిరెడ్డిపాడు నుంచి ఆదివారం నీటిని విడుదల చేయగా రాజోలి ఆనకట్ట చేరాయి. బుధవారం రాజుపాళెం మండలంలోని వెల్లాల, పగిడాల, దద్దనాల, కొట్టాల, టంగుటూరు, తొండలదిన్నె గ్రామాల వరకు కుందూనదిలో గలగలనీటి ప్రవాహం సాగుతోంది. నీటిని చూసి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భూపేష్‌రెడ్డి హామీతో పొగాకు తరలింపు

ముద్దనూరు, న్యూస్‌టుడే : మండల పరిధి కొత్తపల్లె గ్రామ సమీపంలోని యశ్వంత్ గోదాము నుంచి బుధవారం పొగాకు లోడు వాహనాలు సరకు దించకుండానే వెనుతిరిగాయి. ముద్దనూరు మండల చిన్నదుద్యాల గ్రామ రైతు, పెద్దముడియం మండలం కొండసుంకేసుల గ్రామ రైతులు సోమవారం పొగాకు తీసుకుని యశ్వంత్ గోదాము వద్దకు 8 ట్రాక్టర్లతో వచ్చారు. అయితే జీపీఐ కంపెనీ వారు పొగాకు కొనుగోలు చేయకపోవడంతో రైతులు గోదాము వద్ద ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. అయితే జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఆళ్లగడ్డ సమీపంలోని జీపీఐ కంపెనీ వారు పంట కొనుగోలు చేస్తారని తెలపడంతో పొగాకు రైతులు పంటను అక్కడికి తరలించారు. జీపీఐ కంపెనీ వారు తామే పంటను కొనుగోలు చేస్తామని చెప్పి.. తమకు నారు ఇవ్వడంతో పొగాకు పంట పండించామని రైతులు తెలిపారు. అయితే పొగాకు పంటను తీసుకుని గోదాము వద్దకు వెళ్లగా కంపెనీ వారు కొనుగోలు చేయలేదన్నారు. దీంతో వారు ఆందోళన చేపట్టారు. రాత్రింబవళ్లు గోదాము వద్దనే ఉండి ఆందోళన కొనసాగించారు. సరుకు లారీలో తరలించకుండా అడ్డుకున్నారు. కొనుగోలు చేసేంత వరకు ఇక్కడ్నుంచి వెళ్లేది లేదని భీష్మించారు. భూపేష్‌రెడ్డి స్పందించి పంట కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు పంటను తరలించారు. అయితే ముద్దనూరు పెద్దదుద్యాల గ్రామ రైతు అశోక్‌రెడ్డి తమ పరిస్థితి ఏమిటని గోదాములోనే తన పంటను కొనుగోలు చేయాలని కోరారు.

చాపాడు కేసీ కాలువకు 14న సాగునీటి విడుదల

కాలువలో గుర్రపు డెక్కను తొలగిస్తున్న పొక్లెయిన్

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కుందూ నదిపై ఉన్న రాజోలి ఆనకట్ట వద్ద నుంచి కేసీ చాపాడు కాలువకు ఈ నెల 14న సాగునీటిని విడుదల చేయనున్నట్లు కేసీ కాలువ ఏఈ అశ్వజ్యోతి తెలిపారు. మండలంలోని చెన్నమరాజుపల్లె వద్ద కాలువలో గుర్రపు డెక్కను తొలగించే పనులను ఆమె బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ చాపాడు కాలువ 41 కి.మీ. దూరం ఉంది. దీని పరిధిలో 6 డిస్ట్రిబ్యూటరీ కాలువలు, 16 పైపులు ఉన్నాయి. 6 నీటి సంఘాలున్నాయి. సుమారు 18,600 ఎకరాలు వరి, పత్తి, మినుము, మిరప, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేయనున్నారు. కాలువ మరమ్మతులు చేసేందుకు రూ.60 లక్షలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగా కాలువలోని పూడిక, గుర్రపు డెక్క, తీగలు, ముళ్లకంపలు తొలగింపు తదితర పనులు చేపట్టామన్నారు. ఈ పనులు నాలుగైదు రోజుల్లో పూర్తవుతాయన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి ఆధ్వర్యంలో సాగునీరు విడుదల చేస్తామన్నారు.

పీటీఎం ఏర్పాట్ల పరిశీలన

అట్లూరు : పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) సమావేశాలకు విద్యార్థులు ఏక రూప దుస్తుల్లోనే హాజరయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సర్వశిక్ష అభియాన్ పీఓ నిత్యానందరాజు అన్నారు. బుధవారం మండలంలోని అట్లూరు ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో పీటీఎం నిర్వహణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రత్యేక అధికారిణి ఫణిశ్రీ, సీఎంఓ విశ్వనాథరెడ్డి, ఎంఈఓ ఖాదర్‌వలి, సీఆర్పీ రమణారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్తు వాహనం నుంచి మంటలు

మైదుకూరు : మైదుకూరులో శీతల పానీయం దుకాణం యజమాని అనంత్‌కు చెందిన విద్యుత్తు ద్విచక్ర వాహనం నుంచి బుధవారం మంటలు చెలరేగాయి. ఇంటి వద్ద నుంచి దుకాణానికి వస్తున్న సమయంలో వాహనం నుంచి పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు కేకలు వేశారు. వాహనం నిలపగా దుకాణదారుడు ఒకరు బకెట్‌తో నీళ్ల తెచ్చి పోవడంతో మంటలు చెలరేగలేదు. బ్యాటరీకి అమర్చిన తీగలు షార్ట్ సర్క్యూట్ కావడంతోనే పొగలు వచ్చి మండినట్లు అనంత్ తెలిపారు.

వాహనం నుంచి వస్తున్న పొగలు

లావనూరు.. సమస్యలతో బేజారు!

కొండాపురం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకుంటున్నామని పాలకులు చెబుతున్నా ఆచరణలో కనిపించడం లేదు. ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మండలంలోని లావనూరు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో పలుచోట్ల సీసీ రోడ్డు, మురుగు వ్యవస్థ అధ్వానంగా మారింది. సమస్యల పరిష్కారానికి అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి. చిన్నపాటి వర్షానికే గ్రామంలో అపరిశుభ్రత నెలకొంటోంది. పైడిపాళెం జలాశయం లీకేజీ నీరు పారుతుండటంతో ప్రాథమిక పాఠశాల వద్ద సీసీ రోడ్డు కాలువను తలపిస్తోంది. గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన సంపద కేంద్రం నిరుపయోగంగా ఉంది. పలు వీధుల్లో కొన్ని విద్యుత్తు స్తంభాలకు ఏర్పాటు చేసిన దీపాలు వెలగడం లేదు. సచివాలయం ఎదురుగా ఉన్న ఓ కాలనీలో సీసీ రోడ్డుపైకి కంప మొక్కలు ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. కొండాపురం - పులివెందుల ప్రధాన రహదారిలోని తిమ్మాపురం - లావనూరు గ్రామాల మధ్యలో నాలుగు చోట్ల వంతెనల రక్షణ గోడలు శిథిలావస్థకు చేరి ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. ఈ విషయమై ఎంపీడీఓ నాగప్రసాద్‌ను వివరణ కోరగా వెంటనే గ్రామంలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

లావనూరు ప్రాథమిక పాఠశాల ముందు నిలిచిన నీరు దుర్వాసన వస్తోంది. ఈ సమస్య నిన్న మొన్నటి నుంచి ఉందనకుంటే పొరపాటే..! పైడిపాళెం జలాశయంలో 4.4 టీఎంసీల కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటే లీకేజీతో ఇలానే ఉంటోంది. నీరు వెళ్లే కాలువల్లో గుర్రపుడెక్క, పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో నీరు సక్రమంగా పారడంలేదు. దీంతో సీసీ రోడ్డుపై నీరు పారుతుండటంతో ఈ మార్గంలో రాకపోకలకు విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ చిత్రంలోని వంతెన.. పులివెందులకు వెళ్లే ప్రధాన మార్గంలోని లావనూరులో ఉంది. నిత్యం ఈ మార్గంలో పదుల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తాయి. ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన మరమ్మతులకు నోచక ప్రమాదకరంగా మారింది. వంతెనకు ఓ వైపు రెయిలింగ్ కూలిపోయి ప్రమాదకరంగా ఉంది. వాహన చోదకులు ఏమాత్రం అజాగ్రత్త వహించినా కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది.

పశువులపై పిచ్చికుక్క దాడి

ముద్దనూరు, న్యూస్‌టుడే : మండలంలోని తిమ్మాపురంలో రాత్రి పిచ్చికుక్క దాడి చేయడంతో 14 పశువులు, ఒక మేక తీవ్రంగా గాయపడ్డాయి. గాయపడిన పశువులకు బుధవారం పశువైద్యులు డా.శ్రీనివాస్ వైద్యం చేశారు. పిచ్చికుక్కను బంధించాలని ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో ఏహెచ్ఏలు శశికళ, లావణ్య, వీరేంద్ర, పార్థసారథి పాల్గొన్నారు.

అనుమానితుడి ఆత్మహత్యాయత్నం?

బద్వేలు, న్యూస్‌టుడే : బద్వేలు పురపాలికలోని ఓ కేసులో అనుమానితుడిగా ఉన్న రవి బుధవారం నిద్ర మాత్రలు మింగి ఆసుపత్రిలో చేరారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు కడప రిమ్స్‌కు తరలించారు. నకిలీ పట్టాల కేసులో విచారణలో భాగంగా అనుమానితుడైన రవిని అదుపులోకి తీసుకుని బద్వేలు పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు రవి అనుమానితుడు. అతని ఎటువంటి ప్రమాదం లేదని బీపీ కంట్రోల్ కాకపోవడంతో కడప రిమ్స్‌కు తరలించినట్లు బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ విషయంపై బద్వేలు పట్టణ సీఐ రాజగోపాల్‌తో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా నకిలీ పట్టాల కేసులో రవిని విచారిస్తున్న విషయం వాస్తవమేనని, అతనికి ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చేరారని, ప్రస్తుతం ఆరోగ్యం బాగున్నట్లు తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుకు అధిక ప్రాధాన్యం

గురప్పగారిపల్లెలో మొక్కలు నాటే కార్యక్రమంలో రితేష్‌రెడ్డి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బద్వేలు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రంగసముద్రం రైతు సేవా కేంద్రంలో జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్రబాబు ఆధ్వర్యంలో ఆ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పంట సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రాయితీ వివరాలతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రితేష్‌రెడ్డి మాట్లాడారు. సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ పంటను రైతులు సాగు చేసి లాభాలు పొందాలని సూచించారు. ఆయిల్‌పామ్ మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఉద్యాన అధికారి శ్రీనివాసులరెడ్డి, మైక్రో ఇరిగేషన్ ప్రాంతీయ అధికారి మహేశ్, సర్పంచి సుధాకర్, మండల తెదేపా నాయకులు భైరవప్రసాద్, రామకృష్ణారెడ్డి, రమేశ్, చెన్నరాయుడు, రమణ, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి

బద్వేలు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి మరింత ముందుకుపోతోందని బద్వేలు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి అన్నారు. బద్వేలు పురపాలకలోని 7, 8 వార్డుల్లో బుధవారం తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. తల్లికి వందనం, పింఛన్లు అర్హులైన వారికి అందాయా..? లేదా..? అని తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన వారికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర, పురపాలక ఆ పార్టీ అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి, విజయకుమార్, నాగభూషణం, శివయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం పురపాలిక పరిధిలోని 15వ వార్డులో బురుజు వద్ద ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దాదాపుగా పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా పింఛన్ల పంపిణీ, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధుల జమ చేసినట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, చిన్నా, బాబు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : మహిళకు కరపత్రాన్ని అందజేస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం : ప్రజా సంక్షేమంతోపాటు రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రొద్దుటూరు పురపాలక 29వ వార్డులో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి అందుతున్న, త్వరలో అమలు కానున్న సంక్షేమ పథకాలు వివరించారు. దీనికి సంబంధించిన కరపత్రాలు అందించారు.

బద్వేలులో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రొద్దుటూరులో...

లేబర్ కోడ్స్ రద్దు చేయాల్సిందే

కదం తొక్కిన కార్మికులు, ఉద్యోగులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక కార్మికుల గోడు పట్టించుకోకుండా చట్టాలను మారుస్తూ వారి హక్కులను హరిస్తున్నాయని సీఐటీయూ, ఏఐటీయూసీ, వామపక్ష పార్టీల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో కార్మికులు, ఉద్యోగులు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. కార్మికుల హక్కులను హరించే లేబర్‌కోడ్స్ రద్దు చేయాలని నాయకులు డిమాండు చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల విధానం రద్దు చేసి పని గంటలు పెంచడం దుర్మార్గమని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని నినాదాలు చేశారు. - **న్యూస్‌టుడే బృందం**

మైదుకూరు : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

ఎర్రగుంట్ల : ఆర్టీపీపీలో నినాదాలు చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు

జమ్మలమడుగులో కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగుల ప్రదర్శన

సెల్‌ఫోన్ దుకాణంలో చోరీ

కలసపాడు : కలసపాడులోని గిద్దలూరు ప్రధాన రహదారిలో ఉన్న ఎస్ఎంఎస్ సెల్ ఫోన్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బుధవారం తెల్లవారుజామున దుకాణం తాళాలు పగలగొట్టి దుండగులు లోనికి ప్రవేశించారని దుకాణం యజమాని నాగూర్‌వలి తెలిపారు. రిపేరీకి ఇచ్చిన పాత సెల్‌ఫోన్లు 5, బ్లూటూత్‌లు, ఒక సీసీ కెమెరా, కొంత నగదు చోరీకి గురైందన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ తిమోతి పరిశీలించారు. చోరీపై విచారిస్తున్నారు.

కోర్టు ఆదేశాలతో కేసు నమోదు

జమ్మలమడుగు : ఇటీవల ఓ ప్రైవేటు కళాశాలలో జరిగిన దాడి ఘటనకు సంబంధించి కోర్టు ఆదేశాల మేరకు విద్యార్థులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ లింగప్ప తెలిపారు. ఈ నెల 3వ తేదీన స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని ఓ కళాశాలకు చెందిన విద్యార్థులు కన్నెలూరుకు చెందిన విద్యార్థిపై దాడికి పాల్పడినట్లు చెప్పారు. కళాశాల వదిలినప్పుడు వెళ్లే సమయంలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులు తోపులాటలో ఒకరిపై మరొకరు పడటంతో ఈ ఘటన జరిగిందన్నారు. బాధిత విద్యార్థి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయమై కోర్టును ఆశ్రయించగా వారి ఆదేశాల మేరకు బాధిత విద్యార్థి ఫిర్యాదుతో దాడి చేసిన ముగ్గురితోపాటు మరికొంతమందిపై కేసు నమోదు చేశామన్నారు.

పత్తి విత్తన వ్యాపారిపై...

చాపాడు : ఖాజీపేట మండలం తవ్వారుపల్లెకు చెందిన జంపన అమరేశ్వరరెడ్డి జేకే సీడ్స్ బీటీ పత్తి విత్తనాలతో నష్టపోయామని రైతులు చేసిన ఫిర్యాదు మేరకు సీడ్స్ ఆర్గనైజర్, సభ్యులపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఆర్.మోహన్ తెలిపారు. ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని భరోసా ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. 7.50 ఎకరాల్లో పంట వేయగా ఎకరాకు ఒక క్వింటా మాత్రమే దిగుబడి వచ్చిందన్నారు. అందుకు రూ.4.50 లక్షలు ఖర్చు వచ్చిందని ఫిర్యాదులో పేర్కొనగా దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

(c) eenadu

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

నేడు బండలాగుడు పోటీలు

మైదుకూరు : గురుపౌర్ణమి సందర్భంగా గురువారం మైదుకూరు పురపాలక పరిధి ధరణి తిమ్మాయపల్లెలో ఆరు పళ్ల విభాగంలో బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు నగదు బహుమతి ఇస్తామన్నారు.

రూ.600 కోట్లతో పనులకు ప్రతిపాదనలు

ప్రొద్దుటూరు పట్టణం : ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో భూగర్భ డ్రైనేజీ, వరద కాలువల నిర్మాణాల ప్రతిపాదనలపై కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. బుధవారం స్థానిక పురపాలక కార్యాలయంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణాన్ని పురపాలక పరిధిలో చేపట్టాలని కలెక్టర్ శ్రీధర్, ఎమ్మెల్యే వరదరాజులురెడ్డితో జరిగిన నియోజకవర్గ సమీక్షలో నిర్ణయించారు. రాజశేఖర్ కన్సల్టెన్సీ సంస్థ బ్లూప్రింట్‌ను తీసుకుని కమిషనర్ వద్దకు తెచ్చారు. ఈ రెండు పనులపై సుమారు రూ.600 కోట్లు నిధులు కావాలని ప్రతిపాదనలు రూపొందించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండారెడ్డి సమీక్షలో కొన్ని సూచనలు చేశారు. పురపాలక ఇంజినీరు ఎం.శ్రీనివాసులు, టౌన్ ప్లానింగ్ సహాయ కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దుకు డిమాండ్

జమ్మలమడుగు, న్యూస్‌టుడే : స్థానిక తాడిపత్రి రోడ్డులో నడుస్తున్న ప్రైవేటు పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని రాయలసీమ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. అనుమతులు తీసుకోకుండా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ ప్రీ స్కూలు నిర్వహిస్తున్నారన్నారు.

గర్భిణులకు భోజన వసతి

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం గర్భిణులకు బ్రహ్మంగారమఠం ఆధ్వర్యంలో భోజన వసతి నిర్వహించారు. అన్నదాన సేవా కార్యక్రమాన్ని మఠం ఫిట్‌పర్సన్ శంకరబాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యఆచారి గర్భిణులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో వైద్యుడు సంపత్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పంటల బీమా చేసుకోండి

పెద్దముడియం, న్యూస్‌టుడే : ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా ఖరీఫ్‌లో సాగు చేసిన వరి, జొన్న, కంది, మినుము, వేరుసెనగ, పత్తి పంటలకు బీమా చేయించుకోవాలని ఏఓ జాకీర్‌షరీఫ్ తెలిపారు.

నేటి నుంచి రాత్రివేళ విద్యుత్తు సరఫరా

మైదుకూరు : విద్యుత్తు ఉపకేంద్రంలో చేపట్టే మరమ్మతులతో మైదుకూరు మండలం అన్నలూరు, సరస్వతీపేట, రాయప్పగారిపల్లె ఫీడర్ల పరిధిలో గురువారం నుంచి 13వ తేదీ వరకు రాత్రి 2 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు వ్యవసాయ ఫీడర్లకు విద్యుత్తు సరఫరా ఇవ్వనున్నట్లు ఏఈ రామభద్రయ్య తెలిపారు. ఉదయం 9 సాయంత్రం 6 గంటల వరకు సరఫరా పూర్తిగా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

కదిలిన అధికారులు.. తొలగిన సమస్యలు

● ఒకేసారి కాలువల్లో పూడికతీత పనులు

స్పందనకు వందనం

కాలువల్లో పూడిక తీస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో జూన్ 27న 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'వార్డు విత్ కమిషనర్' కార్యక్రమంలో ప్రజలు తెలిపిన సమస్యలు పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఆయా వీధుల్లో కమిషనర్ తిరిగినప్పుడు పలువురు సకాలంలో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడం లేదని, సక్రమంగా చెత్త సేకరణ వసూలు చేయడం లేదని ఫిర్యాదు చేశారు. కమిషనర్ కార్మికులతో పరిసరాలు శుభ్రం చేయించారు. సంజీవయ్యనగర్‌లో సుమారు ఏడు కిలో మీటర్లకు పైగా కాలువ విస్తరించి ఉంది. గతంలో ఎన్నడూ ఒకే సమయంలో కాలువలో పూడికతీత పనులు చేపట్టలేదు. ప్రస్తుతం ఒకేసారి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టడంతో మురుగు సాఫీగా ముందుకు సాగేందుకు అవకాశం ఏర్పడుతోంది. నూతన కల్వర్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు. సంజీవయ్యనగర్ వీధిలో మాంసం వ్యర్థాలను చెత్త కుండీల్లో వేస్తున్నారనే ఫిర్యాదుపై త్వరలో మాంసం దుకాణాదారులతో సమావేశం నిర్వహించాలని మున్సిపల్ అధికారులు నిర్ణయించారు.

తాగునీటి పైపు లైన్ల మార్పు

12వ సచివాలయం పరిధిలో నెలకొన్న సమస్యలపై ఈ నెల 8వ తేదీ 'పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. రహదారులు అధ్వానం' శీర్షికన ప్రచురితమైన కథనానికి కమిషనర్ రవిచంద్రారెడ్డి, పురపాలక ఇంజినీరు శ్రీనివాసులు స్పందించారు. మంగళవారం ఆ వీధిలో పర్యటించి మురుగు సాఫీగా పారేలా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కాలువల్లో తాగునీటి పైపులైన్‌లు ఉండటంతో వాటిని కాలువ పైభాగంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడికక్కడే కొన్నింటిని మార్పించారు. పారిశుద్ధ్య కార్మికులతో కాలువల్లో పూడిక తీత పనులు చేయించారు.

కనకదుర్గాదేవికి లక్ష కుంకుమార్చన

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : బద్వేలులోని పోరుమామిళ్ల రోడ్డులో ఉన్న శ్రీకనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా లక్ష కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రత్యేక అలంకరణలో కనక దుర్గాదేవి అమ్మవారు

భక్తిశ్రద్ధలతో శాంతి హోమం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : మండలంలోని పెద్దయరసాల గ్రామంలో శ్రీపట్టాభిరామస్వామి ఆలయం పునఃప్రతిష్ఠా మహోత్సవం 41వ రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు శివ ఆధ్వర్యంలో శాంతి హోమం, కుంకుమార్చన పూజలు చేశారు. కంకణదారులకు మండల దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

హోమ గుండానికి పూజలు చేస్తున్న మహిళలు

పాస్‌పోర్ట్ పోయినది

పాసుపోర్ట్ నెం. N2645610 బోగోలు మద్దిలేటి, తండ్రి బోగోలు మద్దిలేటి, డి.నెం. 3/98, టి.చౌదరివారిపల్లె గ్రామం, బి.మఠం (మం) అను పేరుమీద గల పాసుపోర్ట్ టి.చౌదరివారిపల్లె గ్రామం నుండి బి.మఠంకు బస్సులో వస్తుండగా పాసుపోర్ట్ పోయినది. దొరికినచో తెలుపగలరు.
Cell : 9182280388

పాసుపోర్ట్ పోయినది

పాసుపోర్ట్ నెం. L2857604, దరిశా వెంకటకిషోర్, తండ్రి దరిశా వీరభద్రయ్య. D.No. 14/274, సాయినాథపురం, మైదుకూరు, YSR కడప జిల్లా అను పేరు మీద గల పాసుపోర్ట్ పోయినది. దొరికినచో తెలుపగలరు.
Cell : 7396637575

పీర్ల ఊరేగింపు

పోరుమామిళ్ల : పట్టణంలో మొహర్రాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉద్దికట్ట, తురకోట వీధుల నుంచి పీర్లను గ్రామోత్సవం నిర్వహించారు. సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

పోరుమామిళ్లలో గ్రామోత్సవం

పారదర్శకంగా ఓటరు జాబితా తయారీ

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే : పారదర్శకంగా ఓటరు జాబితా తయారు చేయాలని ఏఈఆర్వో, తహసీల్దారు గంగయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని బీఎల్‌ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లకు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొనే విధంగా యువతీ, యువకులను ప్రోత్సహించాలని కోరారు. దీనిపై విద్యా సంస్థల వద్దకు వెళ్లి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ప్రయోజనాలపై అవగాహన కల్పించి దరఖాస్తులను తీసుకోవాలన్నారు. చనిపోయిన ఓటర్లతోపాటు బోగస్ ఓట్లను జాబితా నుంచి తొలగింపు, మార్పులు, చేర్పుల నమోదులో అప్రమత్తంగా వ్యవహరించాలని బీఎల్‌ఓలకు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం డీఈ అజయ్‌బాబు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
EP No : 6/2017 / OS No : 221/2013

అరవేటి నీలకంటు, తండ్రి బాలనారాయణ, హిందూ, వయస్సు 48 సం॥లు, వ్యాపారం, జమ్మలమడుగు టౌన్ & మండలం. - పిటీషనర్/DHr

V/s

గంజికుంట లక్ష్మనదాసు, తండ్రి చిన్న చౌడప్ప, హిందూ, 54 సం॥లు, D.No. 23/512, నాగలకట్ట వీధి, జమ్మలమడుగు టౌన్ & మండలం. - రెస్పాండెంట్/JDr

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా! ఈ క్రింద తెలుపబడిన షెడ్యూలు దాఖల ఆస్తిని **30-07-2025**వ తేదీన పై కోర్టు యందు ఉదయం 10.30 గం॥ల నుండి సాయంత్రం 5.30 గం॥ల లోపల బహిరంగ వేలం జరుపబడును. అట్టి వేలం నందు ఎవరైననూ పాల్గొనవచ్చునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

Landed property situated in YSR Kadapa District, Proddatur Reg. District, Muddanur Sub Reg. District, Muddanur Mandal in the Village fields of Kolavali
Dry S.No. 295 Extent Ac 1.73 Cents or 0.699 Hec.
Dry S.No. 296 Extent Ac 4.52 Cents or 1.830 Hec.
Total Extent Ac 6.25 Cents or 2.529 Hec.

Bounded by : On **East** : Land of Bolisetty Venkata Swamy, **West** : Land of Kurukuti Subba Rayudu, **North** : Land of Thallam Subbarao, **South** : Land of Mopuri Nagappa with all easement rights.
Present Market Value : Rs. 4,37,500 **Amin Value** : Rs. 8,00,000
కోర్టు షరతులు వర్తించబడును. హెచ్చు పాటదారుడు 1/4వ భాగం మొత్తం చెల్లించవలెను.

By order of the Court
వేలం తేదీ : 30/07/2025
ఇట్లు : శ్రీ ఎన్.వి.వరప్రసాద్, అడ్వకేట్, ప్రొద్దుటూరు.

Excellent Coaching for..
Banks | SSC | RRB | Constables/SI | CAT | CRT | CSAT
Daily Gk., Eng., Ari., & Reaso. Classes
PURNA బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్
PRODDATUR 9052510800 9849987739

KVB Karur Vysya Bank Smart way to bank
ప్రొద్దుటూరు శాఖ వారి 50వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కరూర్ వైశ్యా బ్యాంక్, ప్రొద్దుటూరు శాఖ 50వ వార్షికోత్సవ శుభ సందర్భంగా సీనియర్ బ్రాంచి మేనేజర్ శ్రీ H.సునీల్‌కుమార్ గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
Prop : గొంట్ల హరిప్రసాద్
శ్రీహరి ట్రేడర్స్
6/844, గాంధీ రోడ్డు, ప్రొద్దుటూరు, Ph : 08564 -252266.

KVB Karur Vysya Bank Smart way to bank
50వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కరూర్ వైశ్యా బ్యాంక్, ప్రొద్దుటూరు శాఖ నేడు 50వ వార్షికోత్సవం జరుపుకొంటున్న శుభ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ H.సునీల్‌కుమార్ గారికి మరియు సిబ్బందికి మా శుభాకాంక్షలు.
శ్రీ గణపతి ట్రేడర్స్
కాటన్ మర్చంట్స్, కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు.
పార్ట్‌నర్స్ : ముల్లంగి జనార్దనరావు, ముల్లంగి శేషయ్య, కాకుమాని చంద్రమోహన్‌రావు, కాసుమాని శ్రీనివాస గుప్త, ముల్లంగి గీతావాణి, కాకుమాని శ్రీవాణి

KVB Karur Vysya Bank Smart way to bank
ప్రొద్దుటూరు శాఖ వారి 50వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కరూర్ వైశ్యా బ్యాంక్, ప్రొద్దుటూరు శాఖ 50వ వార్షికోత్సవం శుభ సందర్భంగా సీనియర్ బ్రాంచి మేనేజర్ శ్రీ H. సునీల్‌కుమార్ గారికి మరియు సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
తల్లం జ్యువెలర్స్
ప్రొప్రైటర్ : టి.వి.శేషయ్య
II/320, మెయిన్‌బజార్, ప్రొద్దుటూరు.
M.శ్రీధర్ (వల్లూరు)
శ్రీ నాగపార్థివ్ ఏజెన్సీ
ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్
Symphony ONIDA Vidiem Aquaguard
కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు.

KVB Karur Vysya Bank Smart way to bank
ప్రొద్దుటూరు శాఖ వారి 50వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కరూర్ వైశ్యా బ్యాంక్ లి॥, ప్రొద్దుటూరు శాఖ 50వ వార్షికోత్సవం సందర్భంగా బ్రాంచి మేనేజర్ శ్రీ H. సునీల్ కుమార్ గారికి మరియు సిబ్బందికి మా శుభాకాంక్షలు.
"వాణిజ్యరత్న"
శ్రీ వల్లంకొండు సత్యనారాయణ
VPN గ్రూప్ ఆఫ్ కంపెనీస్, ప్రొద్దుటూరు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు. సాయిబాబా స్వామిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కండి.
ప్రొ॥ మునెయ్య యాదవ్ (ముని)
శ్రీ శివసాయి టైల్స్
2 టౌన్ బైపాస్, మానస రెస్టారెంట్ ఎదురుగా, ప్రొద్దుటూరు.
Cell: 9440063826.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
నేడు గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబాను దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులగుదురని ఆశిస్తూ...
శ్రీ షిరిడి సేవాశ్రమం
నాగులకట్టవీధి, జమ్మలమడుగు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
జమ్మలమడుగు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు, అధికారులకు, మిత్రులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు.
సాయి ప్లే స్కూల్ & సాయి ప్రైమరీ స్కూల్
కరస్పాండెంట్: నగళ్ళపాటి ఉషాదేవి
గౌరీదేవి బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు, జమ్మలమడుగు.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
నేడు గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ సాయిబాబ స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులగుదురని ఆశిస్తూ...
★ అన్నదాన కార్యక్రమం కలదు.
వ్యవస్థాపకులు : ఎల్.వి.కొండారెడ్డి
శ్రీ షిరిడి సేవా మందిరం
చిన్నదుద్యాల, ముద్దనూరు (మం).

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
సాయిభక్తులకు గురుపౌర్ణమి మహోత్సవ ఆహ్వానం
ఈ రోజు జరిగే పూజా కార్యక్రమాలు
10.07.2025వ తేదీ ఉదయం : 3.00 గం॥లకు కాగడా హారతి, 4.00 గం॥లకు పంచామృతాభిషేకం, 6.00 గం॥లకు బాబా వారి దర్శనము మరియు మహా మంగళహారతి, 11.45 ని॥లకు అష్టోత్తర శతనామావలి
మధ్యాహ్నం : 12.00 గం॥లకు మధ్యాహ్నం హారతి, ఉదయం నుండి దొప్పలలో ప్రసాదం ఇవ్వబడును. కావున భక్తాదులెల్లరూ ఈ కార్యక్రమములో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములను గైకొని బాబా భిక్షను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము.
ఎం.పుల్లారెడ్డి
శ్రీ సాయి సేవా సంఘము
శ్రీ ఎం. పుల్లారెడ్డి, శ్రీమతి ఎం.వరలక్ష్మి
వసంతపేట, ప్రొద్దుటూరు, కడప జిల్లా.
Cell : 9440218617, 9502901013.

గురుపౌర్ణమి శుభాకాంక్షలు
గురుపౌర్ణమి సందర్భంగా సమర్థ పీఠమునకు మరియు శ్రీ ప్రతాప మారుతీస్వామి వారికి ప్రాతఃకాలపూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చన, గురుపాదుక పూజ మహోత్సవములు నిర్వహించబడును. కావున భక్తులందరూ గురువు యొక్క ఆశీర్వచనములు పొందగలరని కోరుకుంటూ...
గమనిక: మధ్యాహ్నం అన్నదానం కలదు.
శ్రీ సమర్థ నారాయణ ఆశ్రమం & గోశాల
ఉప్పరపల్లె క్షేత్రం, ప్రొద్దుటూరు (మం).

గురుపౌర్ణమి మహోత్సవ ఆహ్వానం
10.07.2025వ తేదీ గురువారం ఉదయం 5.30 ని॥లకు కాగడ హారతి, సుప్రభాత సేవ, అభిషేకం ము॥ పూజా కార్యక్రమాలు.
మధ్యాహ్నం 12.30 గం॥ల నుండి అన్న ప్రసాద కార్యక్రమం జరుపబడును.
కావున భక్తాదులందరూ విచ్చేసి శ్రీ సాయినాథుని కృపకు పాత్రులు కాగలరు.
ఆహ్వానించువారు :
శ్రీశ్రీశ్రీ సద్గురు సాయినాథ భగవాన్ ద్వారకామయి
యర్రగుంట్ల బైపాస్ రోడ్డు, ప్రొద్దుటూరు.
దేవస్థాన కమిటీ అధ్యక్షుడు : సగబాల నాగరాజ

శ్రీశ్రీశ్రీ అవధూత కొండయ్య స్వామి వారి ఆశీస్సులతో
గురుపౌర్ణమి మహోత్సవ ఆహ్వానం
ధరణితిమ్మాయపల్లె గ్రామం, మైదుకూరు (మం).
10-07-2025వ తేదీ గురువారం శ్రీశ్రీశ్రీ అవధూత కొండయ్య స్వామి వారి ఆశ్రమము నందు గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమములు జరుపబడును. కావున భక్తాదులందరూ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరుచున్నాము.
10-07-2025వ తేదీ గురువారం ఆరుపళ్ల విభాగంచే జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల చేత బండలాగుడు పోటీలు కలవు.
మొదటి బహుమతి : 30,000/- నాల్గవ బహుమతి : 15,000/-
రెండవ బహుమతి : 25,000/- ఐదవ బహుమతి : 10,000/-
మూడవ బహుమతి : 20,000/- ఆరవ బహుమతి : 5,000/-
స్వామి వారి శిష్య బృందం
1) పల్లా పార్థసారధి, ధర్మవరం.
2) చింతా నీలకంఠారెడ్డి, దత్తాపురం, కొండాపురం (మం).
3) నంద్యాల రామేశ్వరరెడ్డి, అంకిరెడ్డిపల్లె, కొలిమిగుండ్ల (మం), కర్నూలు జిల్లా.
4) ఒంటెద్దు గంగాధర్‌రెడ్డి, మసీదుపురం, మహానంది (మం), నంద్యాల జిల్లా.
5) కులశేఖర్, ఎన్.కొలతలపాడు, ఓర్వకల్లు (మం), కర్నూలు జిల్లా.
6) కర్రె పుల్లయ్య, క్రిష్టాపురం గ్రామం, మైదుకూరు (మం).
7) దండు బాలవీరయ్య (వీరారెడ్డి) తిమ్మాయపల్లె, మైదుకూరు (మం).
8) నారాయణరెడ్డిగారి రామరంగేశ్వర్‌రెడ్డి, సుగుమంచుపల్లె, కొండాపురం (మం).
9) కాకర్ల ప్రదీప్‌రెడ్డి, ఏటూరు, ఖాజీపేట (మం).
10) శంఖవరం గురుప్రసాద్, ఆంజనేయకొట్టాలు, ఖాజీపేట (మం).
11) బుడ్డా రామసుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు.
12) వై.వెంకట సుబ్బయ్య రాయల్ వెంకటాపురం, మైదుకూరు (మం).

ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు
టైల్స్ మరియు గ్రానైట్ వ్యాపారంలో 20 సం॥ల అనుభవంతో ప్రొద్దుటూరులో ప్రారంభమైనది.
సాహితి టైల్స్ మాల్
II టౌన్ బైపాస్ రోడ్డు, ప్రొద్దుటూరు.
CELL : 7207436141
Prop. K.Srinivasulu
CERA MOTTO SOMANY JOHNSON BATHWARE Bluezone Pengvin RENITE

తృతీయ వర్ధంతి
మంచితనం మూర్తీభవించే మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన మీరు కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా నుండి దూరమై దైవసన్నిధికి చేరి నేటికి 3 సం॥ గడిచిననూ మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ వెలుతుర్ల మౌలాలి
తవ్వారిపల్లె గ్రామం, ఖాజీపేట మం॥, కడప.
జననం : 1953 మరణం : 10-07-2022
కుమార్తె : Dr. V.శోభ
అల్లుడు : N.అమీర్‌బాషా
మనుమళ్లు: N.దర్బార్‌సాయి, N.రషీద్
మనుమరాలు : N.మెహతాజ్
తాజ్ క్లినిక్
డా॥ వై.యస్.ఆర్. సంజీవిని జనరిక్ మందుల షాపు
45/374, బాలాజీనగర్, ఐ.టి.ఐ. దగ్గర, కడప, వై.యస్.ఆర్. జిల్లా.

పెద్దకర్మ
ప్రేమానురాగాలకు ప్రతిరూపమై, అభిమాన, ఆప్యాయతలకు ఆదర్శమూర్తివై మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ బద్వేలి సావిత్రమ్మ గారు
మరణం : 22-06-2025
భర్త : బద్వేలి గురివిరెడ్డి
పెద్దకర్మ : 10.07.2025 గురువారం ప్రొద్దుటూరు మిట్టమడివీధిలోని మా స్వగృహం నందు జరుపబడును.
Cell : 9160337302
కుమారులు: బద్వేలి బాలనాగిరెడ్డి, బద్వేలి గురుశేఖర్‌రెడ్డి
కోడళ్ళు: బద్వేలి భార్గవి, బద్వేలి లక్ష్మిదేవి
మనుమళ్లు : బద్వేలి గురుపళనివేష్‌రెడ్డి, బద్వేలి గురుఅనుపమ్‌రెడ్డి
మనుమరాలు : బద్వేలి గురుశ్రీజ
కుమార్తె : గోపిరెడ్డి శైలజ, అల్లుడు : గోపిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
మనుమరాళ్లు : గోపిరెడ్డి గురుమౌనిక, గోపిరెడ్డి గురులాస్య

17వ వర్ధంతి
జీవితాన ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి పగలు, రాత్రి కష్టపడి మా అభ్యున్నతికి కృషి చేస్తూ తన ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా శ్రమిస్తూ మా నుండి దూరమై నేటికి 17 సం॥రాలు గడిచినా మీ ఆశయాలు, విలువలు ఎల్లవేళలా మాకు ఆదర్శం. మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని స్మరిస్తూ..
కీ॥శే॥ పాశం బాలగురవయ్య
మైదుకూరు.
మరణం : 10-07-2008
భార్య : పాశం వెంకటసుబ్బమ్మ 13వ వార్డు కౌన్సిలర్
కుమారులు - కోడళ్ళు: పాశం అనిల్‌కుమార్ - శ్రీమతి సురేఖ; పాశం మారుతికుమార్ - శ్రీమతి సుమలత; పాశం రాంమోహన్ - శ్రీమతి మల్లేశ్వరి
కుమార్తె - అల్లుడు: శ్రీమతి అంబికదేవి - కొమ్మినేని నారాయణ ప్రొ॥ శ్రీ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్
మనుమలు : పాశం బాలగురువర్షిత్, PBG గౌతమ్, PBG పార్థసారధి, PBG రుద్రసారధి, కె.నిఖిల్
మనుమరాండ్రు : PBG శివికృత, PBG శ్రీహర్షిత, కె.లక్ష్మి
PBG గ్రానైట్స్ & మార్బుల్స్ A1 మెగా టైల్స్ షోరూం కడప రోడ్డు, మైదుకూరు. Cell : 9701145450
PBG ఎంటర్‌ప్రైజెస్ దాల్మియా సిమెంట్ డీలర్ కడప రోడ్డు, మైదుకూరు. Cell : 9299204220

శ్రద్ధాంజలి
ప్రేమానురాగాలకు ప్రతిరూపమై, అభిమాన, ఆప్యాయతలకు ఆదర్శమూర్తివై, చెరగని చిరునవ్వుతో మా అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తున్న మీరు మా నుండి భౌతికంగా దూరమయ్యారంటే నమ్మలేకున్నాం. మీ ఆత్మకు భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని ప్రార్థిస్తూ... మీ ఆత్మీయులు...
కీ॥శే॥ శ్రీమతి బద్వేలి సావిత్రమ్మ గారు
భర్త : శ్రీ బద్వేలి గురివిరెడ్డి (బి.గురివిరెడ్డి)
మిట్టమడి వీధి, ప్రొద్దుటూరు.
మరణం : 22-06-2025
గుమ్మల రాజారెడ్డి కానపల్లె
కట్టమూరి వెంకటేశ్వర్లు ప్రొద్దుటూరు
పాతకోట వి.ఎస్.ప్రసాదరెడ్డి ప్రొద్దుటూరు
కాసా మధుసూదన్‌రెడ్డి మునిసిపల్ కమిషనర్, పుంగనూరు
నాస్సం మహేశ్వరరెడ్డి పోట్లదుర్తి
బచ్చు రాఘవ నంద మెడికల్స్, ప్రొద్దుటూరు.
భూపాలం పవన్‌కుమార్ మద్రాసు
సి.వి.ఆర్. మోహన్ LIC ఏజెంట్, ప్రొద్దుటూరు.

దాహం తీరే దారేదీ?

పశువులు, జీవాలు, వన్యప్రాణులకు దాహార్తిని తర్చే నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. ఉపాధి నిధులు రూ.లక్షల్లో ఖర్చు చేసి గతంలో నీటి తొట్లను పలు ప్రాంతాల్లో నిర్మించారు. వాటికి సరైన వసతులు కల్పించకపోవడంతో కొన్ని నీటి తొట్లు మరమ్మతులకు గురయ్యాయి. పెండ్లిమర్రి మండల పరిధి కొండూరులో నిర్మించిన నీటి తొట్టెలో నీరు నింపక పగుళ్లు వచ్చాయి. చిన్నదాసరపల్లె సమీపాన ఉన్న నీటి తొట్టెకు చుట్టూ కంపచెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి కప్పేశాయి. ద్వారకానగర్, రంపతాడు, తిప్పిరెడ్డిపల్లె తదితర ప్రాంతాల్లో నీటి తొట్లున్నా వసతులు లేక నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. దీంతో వన్యప్రాణులు, పశువులకు నీరు అందుబాటులేకున్నామని కాపరులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డిని వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. -న్యూస్‌టుడే, పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లె

ఆ కూడళ్లంటే హడల్

అప్రమత్తంగా లేకుంటే అంతే సంగతులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : కడప నగరంలోని పలు కూడళ్లు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. ఆయా ప్రాంతాల్లో కనీసం ట్రాఫిక్ సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కడప శివారులోని రాజంపేట వైపు వెళ్లే వైఎస్సార్ కూడలి నిత్యం వాహనాల రద్దీతో ఉంటుంది. ఇక్కడ మూడు దారులు కలుస్తాయి. ఈ కూడలి వద్ద వాహనదారుడు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాల బారినపడాల్సిందే. నగరంలోని అప్సర కూడలి వద్ద కూడలి చేయకపోవడంతో ఎటు నుంచి ఏ వాహనం వస్తుందో తెలియక వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. నగరంలో రోజురోజుకూ వాహనాల సంఖ్య పెరిగిపోతోంది. నగరంలో ఇప్పటివరకు రోడ్ల విస్తరణ జరుగుతోంది. ఆర్టీసీ బస్టాండు లోపలికి వెళ్లే కూడలి అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఈ కూడలి వద్ద చాలా ప్రమాదాలు జరగడంతో పాటు పలువురు మృత్యువాతపడిన దాఖలాలున్నాయి. నగరంలోని చిన్న కూడళ్ల వద్ద చిన్నపాటి వేగని యంత్రికలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించొచ్చని వాహనదారులు కోరుతున్నారు.

✦ కడప ఐటీఐ కూడలి అనునిత్యం రద్దీగా ఉంటుంది. రాయచోటికి వెళ్లే వాహనాలన్నీ మలుపు వద్దనే నిలిపేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. నగరంలోని అన్ని రోడ్లను విస్తరిస్తున్న అధికారులు ఈ కూడలిని మాత్రం పట్టించుకోవడం లేదు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ కూడలి వద్ద వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. పోలీసులు ఇలాంటి కూడళ్లపై దృష్టి సారించారు.

ప్రమాదకరంగా ఐటీఐ కూడలి

చర్యలు తీసుకోవాలి

నగరంలోని చాలా చోట్ల ప్రమాదకర కూడళ్లు ఉన్నాయి. అక్కడ అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశముంది. ముఖ్యంగా రాజంపేట బైపాస్‌రోడ్డు వద్ద ఉన్న కూడలి వద్ద అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుంది. అలాంటి కూడళ్లు చాలా ఉన్నాయి. అలానే వినాయకనగర్ వద్ద ఉన్న కూడలి కూడా అదే తీరు. అక్కడ కూడా పోలీసులు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. - మహేష్, కడప

సూచికలు ఏర్పాటు చేశాం

నగరంలో ప్రమాదకరంగా కూడళ్లు, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో చిన్నపాటి బోర్డులు ఏర్పాటు చేశాం. ప్రజలకు అవగాహన కల్పించేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేశాం. కొన్ని కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. - జావెద్, ట్రాఫిక్ సీఐ, కడప

విద్యుత్తు సమస్యలపై ఫోన్-ఇన్ రేపు

ఈనాడు మీతోడు

తేదీ : 11.07.2025, శుక్రవారం
సమయం: ఉదయం 11.30 నుంచి 12.30 వరకు
ఫోన్ నెంబరు: 08562 242457

విద్యుత్తు సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయా? నిరంతరం సరఫరాలో అంతరాయాలా? తీగలు కిందికి ఉన్నాయా? విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయా? ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేవా? వ్యవసాయ సర్వీసులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారా? ఇలా విద్యుత్తు పరంగా ఏవైనా సమస్యలుంటే ఏపీఎస్పీడీసీఎల్ ఎస్‌ఈ రమణ దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు మీతోడు' అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా కింద సూచించిన నంబరుకు ఫోన్ చేసి సమస్యను తెలపడమే. - న్యూస్‌టుడే, కడప విద్యుత్తు

ఎస్‌ఈ రమణ

ప్రిన్సిపల్‌పై చర్యలకు డిమాండ్

కడప ఏడురోడ్లు : ప్రిన్సిపల్ వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయురాలిని ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు ఎదురూరు బాబు, విలియం, సుబ్బారావు, కనకరాజు బుధవారం పరామర్శించారు. ఎదురూరు బాబు మాట్లాడుతూ... మైదుకూరు మండలం వనిపెంటలోని గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ కులవివక్ష చూపుతూ ఉపాధ్యాయురాలిని దూషించారన్నారు. దీంతో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. సంబంధిత అధికారులు విచారించి ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అన్నదాత సుఖీభవ జాబితా సిద్ధం

కమలాపురం నియోజకవర్గంలో 33,036 మందికి లబ్ధి

కమలాపురం, న్యూస్‌టుడే : అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హుల జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసింది. కమలాపురం నియోజకవర్గంలో 33,036 మంది రైతులను అర్హులుగా గుర్తించారు. వీరందరికీ ఈకేవైసీ ప్రక్రియ చేపట్టారు. ఇంకా 201 మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది. రైతు సేవా కేంద్రాల వారీగా వెబ్‌ల్యాండ్ డేటాను గ్రామ వ్యవసాయ సహాయకుల (వీఏఏ)తో పాటు మండల వ్యవసాయాధికారి లాగిన్లకు ఇచ్చి పరిశీలన ప్రక్రియ పూర్తి చేశారు. దీంతో కుటుంబంలో ఎంత మందికి భూమి ఉన్నా అన్నదాత సుఖీభవ పథకం ఒక్కరికే వర్తించనుంది. సొంత భూమి కలిగిన డి-పట్టాదారులు, అసైన్డ్, ఈనాం భూముల రైతులు కూడా ఈ పథకంలో అర్హులుగా ప్రకటించారు. గత వైకాపా సర్కారు చేపట్టిన భూముల రీసర్వే కారణంగా తలెత్తిన జాయింట్ ఎల్పీఎం సమస్యల పరిష్కారానికి సైతం అవకాశం కల్పించారు.

లబ్ధి ఇలా.. : ఏడాదికి సాగు ఖర్చుల నిమిత్తం రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇందులో పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.2వేలు చొప్పున మూడు విడతలుగా మొత్తం రూ.6వేలు ఇవ్వనుంది. మిగతా రూ.14వేల సాయాన్ని మూడు విడతల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలకు జమ చేయనుంది.

క్రికెట్ పోటీల్లో కడప బౌలర్ల సత్తా

వీరారెడ్డి.. ఆర్థిత్‌రెడ్డి.. మహిత్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్ జోన్ అండర్-19 పురుషుల మల్టీ డే క్రికెట్ పోటీల్లో బుధవారం కడప బౌలర్లు రాణించడంతో అనంతపురం జట్టు 250 పరుగులకే ఆలౌటైంది. 9 వికెట్ల నష్టానికి 461 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు బుధవారం ఆట ప్రారంభించిన కడప జట్టు 93.2 ఓవర్లలో 495 పరుగులకు ఆలౌటైంది. ఆర్థిత్ రెడ్డి 100 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఛేదనలో అనంతపురం జట్టు 67 ఓవర్లలో 250 పరుగులకు ఆలౌటైంది. వీరారెడ్డి 133, సాత్విక్ 41 పరుగులు చేశారు. కడప బౌలర్లలో ఆర్థిత్‌రెడ్డి, ధీరజ్‌కుమార్‌రెడ్డి చెరో నాలుగు వికెట్లు తీసుకున్నారు. అనంతరం కడప జట్టు తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించి రెండోరోజు ఆట ముగిసే సమయానికి 15 ఓవర్లలో వికెట్లేమీ నష్టపోకుండా 74 పరుగులు చేసింది.

✦ కేఓఆర్ఎం మైదానంలో జరిగిన మరో పోటీలో 11 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 63.4 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌటైంది. సాయిచరణ్ 63, బాలాజీ 55 పరుగులు చేశారు. కర్నూలు బౌలర్లలో మహిత్ 4 వికెట్లు తీసుకోగా... మల్లికార్జున, విఖ్యాత్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఆపై కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి బుధవారం ఆట ముగిసే సమయానికి 28 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేసింది. హృదయ్ 60, ఓంకార్ 43 పరుగులు చేశారు.

ఫుట్‌బాల్ సబ్‌జూనియర్ జిల్లా జట్టు ఎంపిక

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప ఆర్ట్స్ కళాశాల మైదానంలో బుధవారం సబ్ జూనియర్ బాలుర జిల్లా స్థాయి ఎంపికలు చేపట్టినట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి మామిడి సుధీర్ తెలిపారు. ఎంపికైన జట్టు ఈ నెల 11న మదనపల్లెలో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. జోనల్‌స్థాయిలో గెలుపొందిన జట్టు రాజమండ్రిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ థామస్ జీవన్‌బాబు పాల్గొన్నారు.

సబ్‌జూనియర్ బాలుర జిల్లా జట్టుతో ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు

విద్యార్థులకు జగన్ క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్సీ

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే : కడపలోని ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం విద్యార్థుల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం జగన్‌కు లేదని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం పులివెందులలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2020లో కడపలో అనుమతులు లేకుండా వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీని ప్రారంభించి విద్యార్థుల జీవితాలను నాశనం చేశారని మండిపడ్డారు. జగన్ బామ్మర్ది సురేంద్రనాథరెడ్డి కళ్లల్లో ఆనందం చూసేందుకే విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తప్పులు మీరు చేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై నెట్టడం హాస్యాస్పదమన్నారు. కరోనా సమయంలో అనుమతులు తీసుకోలేదని సాకులు చెబుతున్నారని, కరోనా సమయంలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. యూనివర్సిటీకి అనుమతులు కావాలని ఎంపీ అవినాష్‌రెడ్డి సీవోఏ అధికారులకు ఎప్పుడైనా కోరారా అని ప్రశ్నించారు. గురువారం పుట్టపర్తికి మంత్రి లోకేశ్ వస్తున్నారని, విద్యార్థులు, యూనివర్సిటీ సిబ్బందిని తీసుకొచ్చి తనను కలవాలని తనకు చెప్పారన్నారు. ఈ మేరకు విద్యార్థులకు మంత్రి లోకేశ్ నుంచి భరోసా కలుగుతుందన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని జగన్‌కు హితవు పలికారు.

తలనీలాల వేలంతో రూ.5.05 లక్షల ఆదాయం

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : పొలతల క్షేత్రంలోని శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానం వద్ద బుధవారం నిర్వహించిన తలనీలాలు బహిరంగ వేలంలో రూ.5,05,500లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎం.కృష్ణా నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొలతల మల్లేశ్వర స్వామి దేవస్థానంనకు సంబంధించిన భూములకు వేలం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల నాయకుడు ఎస్.రాజారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

మాట్లాడుతున్న జడ్జి ప్రత్యూషకుమారి

కడప న్యాయవిభాగం : కేసుల్లోని కక్షిదారులకు మధ్యవర్తిత్వం ద్వారా రాజీ కుదర్చటం చట్ట బద్ధత కలిగిన ప్రక్రియ అని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వరరావు, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి తెలిపారు. బుధవారం నిర్వహించిన శిక్షణలో మధ్యవర్తిత్వం నిర్వహించేందుకు న్యాయపరమైన మెలకువలను న్యాయమూర్తులు వివరించారు. శిక్షణ పొందిన మధ్యవర్తులకు నమూనా ఒప్పందాలను తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఈవోపై విచారణకు వినతి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ప్రైవేటు పాఠశాలలకు అనుమతుల విషయంలో అక్రమాలకు పాల్పడుతున్న డిప్యూటీ డీఈవోపై విచారణ చేపట్టాలని కోరుతూ ఏఐఎస్‌బీ నాయకులు కలెక్టరేట్ ఏవో విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. బుధవారం కడప కలెక్టరేట్‌లో ఆయనను కలిసి పలు సమస్యలు వివరించారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల అనుమతుల విషయంలో ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినా విచ్చలవిడిగా అనుమలు ఇచ్చారన్నారు. కడప, బద్వేలు, మైదుకూరు తప్పుడు నివేదికలతో అనుమతులు ఇచ్చారన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అఖిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సమాన వేతనం చెల్లించాలని వినతి

వేంపల్లె, న్యూస్‌టుడే : ట్రిపుల్ ఐటీల్లో పనిచేసే ఒప్పంద అతిథి అధ్యాపకులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అధ్యాపకుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామిగుప్తాను కోరారు. ఈ మేరకు సంఘం నేతలు మణికిరణ్, లోకనాథం, సుభాన్, రవి నాయక్, గిరిజ బుధవారం డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఒప్పంద అతిథి అధ్యాపక సంఘం ప్రతినిధులు

కొప్పర్తిలో ఉద్యోగ మేళా రేపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : కడప శివార్లలోని కొప్పర్తి పారిశ్రామికవాడలో ఈ నెల 11న ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సురేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం, ఏపీఎస్ఎస్‌డీసీ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మొదలయ్యే మేళాలో పదో తరగతి, ఆపై విద్యార్హత కలిగి 40 ఏళ్లలో ఉన్న అభ్యర్థులు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందినట్లు కడప రెండో పట్టణ పోలీసులు తెలిపారు. కడప పెద్దబెస్త వీధికి చెందిన పి.సుధీర్ (38) ప్రైవేటు ఎలక్ట్రిషియన్‌గా పనులు చేసేవారు. ఇటీవల అప్పులు ఎక్కువ చేశారు. అప్పులు చెల్లించే మార్గం లేకపోవడంతో ఈ నెల 6న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు ఆయనను నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కుట్రకోణంపై పోలీసుల విచారణ

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లెలో బాలిక(17) అదృశ్యం అంశంపై రెండు రోజుల కిందట ఆందోళనాకారులు పోలీస్‌స్టేషన్‌పై దాడి చేయడం వెనుక కుట్రకోణం ఉందా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదులు, వారి వద్ద పేలుడు పదార్థాలు పట్టుబడడంతో ఈ ఘటనకు, వేంపల్లె పోలీస్‌స్టేషన్‌పై దాడి ఘటనకు ఏమైనా సంబంధం ఉందా? అనే కోణంలోనూ పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ బుధవారం కడపకు వెళ్లి సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. బాలిక అదృశ్యం వ్యవహారం సంబంధించి పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురు యువకులను ఇతర ప్రాంతానికి తరలించి విచారిస్తున్నారు. కొందరు అదే పనిగా సామాజిక మాధ్యమాలలో పోలీసుస్టేషన్ వద్దకు రావాలని మెసేజ్‌లు పెట్టడం, ఒక్కసారిగా ఊహించని రీతిలో జనం స్టేషన్ వద్దకు రావడం వెనుక అదృశ్య శక్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్టేషన్‌పై దాడి అంశాన్ని పోలీసుశాఖ సీరియస్‌గా తీసుకొంది. ఇందులో భాగంగానే డీఎస్పీ కడపలో బాలికను పరామర్శించిన తర్వాత ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిసి వేంపల్లె అంశంపై చర్చించారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని వీడియోల ఆధారంగా గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. పోలీసుస్టేషన్‌పై, పోలీసులపై రాళ్లదాడికి పాల్పడిన 150 నుంచి 200 మందిపై హత్యాయత్నం కింద నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ తెలిపారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

చక్రాయపేట, న్యూస్‌టుడే : చక్రాయపేట మండలంలోని అద్దాలమర్రిలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న శ్రావణిని గ్రామంలోని మహిళలు బుధవారం పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆమె ఇక్కడి నుంచి వేముల మండలం చింతలజూటూరుకు బదిలీపై వెళ్లారు.

ఆర్ట్స్ అండ్ డిజైన్ సెట్ నోటిఫికేషన్ విడుదలపై హర్షం

మారుతీనగర్, న్యూస్‌టుడే : వైఎస్సార్ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు బుధవారానికి ఎనిమిదో రోజుకు చేరుకున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు తెలిపారు. దీక్షలకు తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి మద్దతు తెలిపారని, విశ్వవిద్యాలయం సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని వివరించారు. ఎనిమిది రోజులుగా చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ స్పందించి ఆర్ట్స్ అండ్ డిజైన్ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షణీయమన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు తేజ, అరుణ్, సాయికృష్ణ, జగదీష్, వీరాంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ రంగంలో విస్తృత అవకాశాలు

మాట్లాడుతున్న ఎస్‌బీఐ రీజినల్ మేనేజరు నూతన్‌కుమార్, పక్కన సిబ్బంది

మారుతీనగర్, న్యూస్‌టుడే : బ్యాంకింగ్ రంగంలో యువతకు అద్భుత అవకాశాలు కల్పించేందుకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చిందని ఎస్‌బీఐ రీజినల్ మేనేజరు నూతన్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక యోగివేమన విశ్వవిద్యాలయంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ శాఖ విభాగాధిపతి డాక్టర్ సరిత ఆధ్వర్యంలో బుధవారం ఎంబీఏ విద్యార్థులకు పీఓ ఉద్యోగ నియామకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఫైనల్ ఇయర్‌లో ఉన్న యువత ఎస్‌బీఐ పీవో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని, బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలని సూచించారు. హెచ్ఆర్ మేనేజరు సాయికుమార్, వైవీయూ బ్రాంచి మేనేజరు శ్వేత, బ్రాంచి మేనేజరు ముకుంద్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై అధికారుల విచారణ

సిద్దవటం, న్యూస్‌టుడే : మాధవరం-1 పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యపై బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు విచారణ చేపట్టారు. సిద్దవటంలోని పెన్నానది నుంచి మాధవరం-1 పరిధిలోని గ్రామాలకు తాగునీరు సక్రమంగా సరఫరా కాలేదని, స్కీమ్ టెండరులో అవకతవకలు జరిగాయంటూ తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి సుబ్బరాయుడు ఈ నెల 7న జేసీ అదితిసింగ్‌కు ఫిర్యాదు చేశారు. జేసీ ఆదేశాల మేరకు ఎస్ఈ ఏడుకొండలు మాధవరం-1లోని గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించి ప్రజలను విచారించారు. అక్కడక్కడ నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎస్ఈ తెలిపారు. డీఈ కిరణ్‌కుమార్, ఏఈ గురుప్రసాద్, సర్పంచి జానకిరామయ్య, సుబ్బరాయుడు, కార్యదర్శి లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

తెదేపా నూతన కార్యవర్గం ఎన్నికకు జాబితాల స్వీకరణ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలో నడింపల్లి, మంటపంపల్లె, చింతరాజుపల్లె, కోనరాజుపల్లె, ఒంటిమిట్ట గ్రామ పంచాయతీల్లో తెదేపా నూతన కార్యవర్గం నియామకం కోసం పార్టీ నాయకులు ప్రతిపాదించిన జాబితాను పరిశీలకుడు జి.ఈశ్వరప్ప బుధవారం స్వీకరించారు. కొన్ని పంచాయతీల్లో పార్టీలోని రెండు వర్గాల నుంచి పోటాపోటీగా పత్రాలను అందజేశారు. కొన్నేళ్లుగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నామని, తమకు పదవులను ఇవ్వాలని అభ్యర్థించారు. వైకాపా నుంచి వచ్చిన వారికి పదవుల కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదని ఫిర్యాదు చేశారు. అనంతరం ఈశ్వరప్ప మాట్లాడుతూ మీ అభ్యర్థనలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నేడు

కడప విద్య, న్యూస్‌టుడే : జిల్లావ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గురువారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరగనుంది. అందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా 2,818 పాఠశాలలు, 155 జూనియర్ కళాశాలల్లో సుమారు 3,30,000 మందికి పైబడి విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోనూ మెగా పీటీఎం జరగనుంది. విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్, జిల్లా సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త నిత్యానందరాజులు, ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం॥ Cell: 7382114647.

FINANCIAL SERVICES

రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపారం, రుణం, తక్కువ వడ్డీ రేటు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న NPA వారు కూడా సంప్ర: గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ✆ +91 99669 10410.

TO LET

WANTED

కడప టౌన్ లో 5 BHK వసతి కల్గిన 2 లేదా 3 అంతస్థుల పూర్తి భవనం, పార్కింగ్ సౌకర్యంతో బాడుగకు కావలెను. Cont: 7330956008.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Samsung Mobile Pvt. Ltd., Kadapa, Mydukur, Proddutur Job Vacancy. Qualification: Inter, Degree, Salary: 15000 Incentive around by the Company. Kadapa Cell: 8801784423.

ప్రొద్దుటూరు HGN ఏజెన్సీ నందు పనిచేయుటకు అవుట్‌డోర్ / షాపు సేల్స్‌మెన్స్, టూల్స్ మెకానిక్స్, ఆఫీస్ బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell: 9100463787, 9515089758.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ఉద్యానం... అన్నదాతలకు సాయం

కమలాపురం, న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంద శాతం రాయితీ కల్పిస్తున్నాయి. దీంతో కమలాపురం నియోజకవర్గంలో సాగు ఊపందుకుంది. నియోజకవర్గంలో 962 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కొన్నేళ్లుగా పత్తి తదితర వాణిజ్య పంటలు సాగు చేసి రైతులు నష్టాల పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.

వంద శాతం రాయితీ

నిమ్మ, మామిడి, మునగ, డ్రాగన్, జామ, మల్లె, సపోటా, కొబ్బరి, బత్తాయి, దానిమ్మ, చీనీ, నేరేడు, గులాబీ, ఆపిల్‌బేర్ వంటి తోటల పెంపకానికి ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. ఉపాధి పథకం కింద మొక్కల సరఫరా నుంచి మూడేళ్లపాటు పెంపకానికి ప్రోత్సాహం ఇస్తున్నట్లు ఉపాధి పథకం ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి వివరించారు.

అర్హులు వీరే..

ఉపాధి జాబ్‌కార్డు కలిగి, అయిదెకరాల్లోపు భూమి ఉన్న సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రైతులు అర్హులు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉండాలి. శాశ్వత నీటి సౌకర్యం తప్పనిసరి. కమలాపురం నియోజకవర్గంలోని 6 మండలాల్లో 962 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 189.70 ఎకరాల్లో తోటలు సాగయ్యాయి.

సాగులో ఉన్న చీనీ తోట

మండలం	లక్ష్యం (ఎకరాల్లో)	సాగులో ఉన్నది
కమలాపురం	58	6
చెన్నూరు	23	1.70
సీకేదిన్నె	139	30
పెండ్లిమర్రి	348	79
వల్లూరు	46	12
వీఎన్‌పల్లె	348	61

ఈఈ ఫిర్యాదు ఇవ్వలేదని వదిలేశాం

మాట్లాడుతున్న సీఐ బాబు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : 'ఒంటిమిట్ట చెరువులో మట్టిని తీసుకెళ్లడానికి టిప్పర్లు వచ్చినట్లు ఫిర్యాదులు రావడంతో అక్కడికెళ్లాం. ట్రాక్టర్లలో తీసుకెళ్లాలని నీటిపారుదల శాఖ అధికారులు అనుమతిచ్చారు. టిప్పర్లతో రవాణా చేయడానికి అధికారిక ఉత్తర్వులు తీసుకోలేదని గుర్తించి నిలిపివేసినట్లు' సీఐ బాబు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం విలేకర్లతో సీఐ మాట్లాడుతూ మట్టి తవ్వకాలపై నీటిపారుదల శాఖ ఈఈతో మాట్లాడాను. టిప్పర్లతో తీసుకెళ్లాలని చెప్పానని వివరించారు. వాహనాలను స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. వాస్తవంగా అనుమతి తీసుకోకుండా వచ్చిన టిప్పర్లపై కేసులు నమోదు చేయాల్సి ఉంది. ఈఈతో మాట్లాడితే సీజ్ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈఈ ఎలాంటి ఫిర్యాదు ఇవ్వకపోవడంతో కేసులు పెట్టకుండా వదిలేసి ఆపేసినట్లు తెలిపారు.

పాఠశాలలకు 17 వేల మొక్కలు పంపిణీ

సిద్దవటం, న్యూస్‌టుడే : ఉమ్మడి కడప జిల్లాలోని పలు మండలాల్లోని పాఠశాలల్లో, మున్సిపాలిటీల్లో మొక్కలు నాటేందుకు 17 వేల మొక్కలను బుధవారం పంపిణీ చేసినట్లు కడప అటవీ అధికారి ప్రసాద్ తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం జరగనున్న విషయం విదితమే. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో ముందస్తుగా వారికి కడప శివారులోని రాజీవ్ స్మృతి వనంలో ఉన్న నర్సరీ నుంచి మొక్కలు పంపిణి చేశామన్నారు.

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

సమష్టి కృషితో మత్తు నివారణ

ప్రతిజ్ఞ చేస్తున్న ఫాతిమా వైద్యకళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : మత్తు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కడప తాలూకా ఎస్సై తుల సీనాగప్రసాద్ సూచించారు. కడప శివారులోని ఫాతిమా వైద్యకళాశాలలో బుధవారం తాలూకా ఠాణా ఆధ్వర్యంలో మత్తు నిర్మూలనపై అవగాహన కల్పించారు. మత్తు నిర్మూలనకు కృషి చేస్తామంటూ అధ్యాపకులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత మత్తుకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలన్నారు. ఫాతిమా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

వల్లూరు, న్యూస్‌టుడే: సకాలంలో విధులకు హాజరై రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని జిల్లా అదనపు వైద్యాధికారి రవికుమార్ పేర్కొన్నారు. వల్లూరులోని పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై ఆరాతీశారు. వాతావరణ మార్పులతో వచ్చే కాలానుగుణ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

సిబ్బందికి సూచనలిస్తున్న రవికుమార్

22ఏ నుంచి తొలగించాలని వినతి

కడప, చిన్నచౌకు : తమకు కేటాయించిన భూములు తమ ఆధీనంలో ఉండేలా 22ఏ నుంచి భూములను తొలగించాలని జై జవాన్ మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు యల్లారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో కోరారు. 22ఏ నుంచి తొలగిస్తే తమ భూములను ఎక్కడైనా తాకట్టు పెట్టుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు.

CHANGE OF NAME

I, **JAGADESHWARA PHANI KUMAR**, S/o Kavali Krishna Murthy, R/o, D/o House No. 4, Veerannagattupalli, Idupulapaya, Vempalli, YSR District, Andhra Pradesh - 516329 has been changed to "**KAVALI PHANI KUMAR**" (New Name).

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE CUM FAMILY COURT, AT :: KADAPA
G.W.O.P. No. 08 of 2025
(In the matter of appointment of guardian in respect of the minors Mangapatnam Anil, aged about 13 years, Mangapatnam Anandu, aged about 12 years, for here person and property)
1) Mangapatnam Sivaiah
2) Mangapatnam Anil being minor
Rep. by Mangapatnam Sivaiah,
3) Mangapatnam Anandu being minor
Rep. by Mangapatnam Sivaiah. **- Petitioners**
Vs
Nil **- Respondent**
Notice
Whereas the petitioner filed Guardian Original Petition before the VI Additional District Judge cum Family Court, Kadapa Vide G.W.O.P.No. 08 of 2025 and the same is posted for if any objections of any interest persons and all of you hereby directed to appear before the Hon'ble Court on **29-07-2025** at 10:30 A.M. in person or through your counsel or advocate, otherwise the petition may be decided in your absence.
BY ORDER OF THE COURT
R.CHANDRA OBULA REDDY
Advocate for the petitioner

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) : రాజంపేట
O.S.No. 7/2024
పందవాసి వెంకటేశ్వర్లు, తండ్రి నరసయ్యశెట్టి, వయస్సు 56 సం॥, డి.నెం. 3/158, కొత్త బజార్, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా. **- వాది**
-Vs-
4. చింతల విశాలాక్షి, భర్త చిన్న సుబ్బరాయుడు, తండ్రి నరసయ్యశెట్టి, డి.నెం. 17/460, సాదుచెంగన్న వీధి, కడప,
6. మన్నూరు ఉమామహేశ్వరీ, భర్త వెంకటసుబ్బరాయుడు, తండ్రి నరసయ్యశెట్టి, డి.నెం. 17/408సి-18-159, సాధుచెంగన్న వీధి, కడప. **- ప్రతివాదులు 4 & 6**
దావా సమను
వాది, ప్రతివాదులైన మీపై బాగపరిష్కారం మరియు ఇంజంక్షన్ కోరుచూ పై కోర్టు నందు దావా దాఖలుచేసి ఉన్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తమై 29.07.2025వ తేదీన వాయిదా ఉన్నది. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల **29.07.2025** తేదీన ఉ॥ 10.30 గం॥లకు పై కోర్టు నందు నేరుగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీకు పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.
షెడ్యూల్
అన్నమయ్య జిల్లా, పుల్లంపేట సబ్-డిస్ట్రిక్ట్, రైల్వేకోడూరు మండలం, మైసూరావారిపల్లి గ్రామపొలం, సర్కార్ కుష్కి No. 1573 భూమి విస్తీర్ణం ఎ.11.20 సెం. మొత్తం.
బై ది ఆర్డర్ ఆఫ్ కోర్ట్
ఎం.సురేష్ కుమార్, వాది పరం అడ్వకేట్, కడప.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) : రాజంపేట
I.A.No. 116/2024 / O.S.No. 7/2024
పందవాసి వెంకటేశ్వర్లు, తండ్రి నరసయ్యశెట్టి, వయస్సు 56 సం॥, డి.నెం. 3/158, కొత్త బజార్, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా. **- వాది**
-Vs-
4. చింతల విశాలాక్షి, భర్త చిన్న సుబ్బరాయుడు, తండ్రి నరసయ్యశెట్టి, డి.నెం. 17/460, సాధుచెంగన్న వీధి, కడప,
6. మన్నూరు ఉమామహేశ్వరీ, భర్త వెంకటసుబ్బరాయుడు, తండ్రి నరసయ్యశెట్టి, డి.నెం. 17/408సి-18-159, సాధుచెంగన్న వీధి, కడప. **- ప్రతివాదులు 4 & 6**
దావా సమను
వాది, ప్రతివాదులైన మీపై కింది షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఇంజంక్షన్ కోరుచూ I.A.No. 116/2024 in O.S.No. 7/2024లో దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తమై 29.07.2025వ తేదీన వాయిదా ఉన్నది. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల **29.07.2025** తేదీన ఉ॥ 10.30 గం॥లకు పై కోర్టు నందు నేరుగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీకు పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.
షెడ్యూల్
అన్నమయ్య జిల్లా, పుల్లంపేట సబ్-డిస్ట్రిక్ట్, రైల్వేకోడూరు మండలం, మైసూరావారిపల్లి గ్రామపొలం, సర్కార్ కుష్కి No. 1573 భూమి విస్తీర్ణం ఎ.11.20 సెంట్లు పూర్తి.
బై ది ఆర్డర్ ఆఫ్ కోర్ట్
ఎం.సురేష్ కుమార్, వాది పరం అడ్వకేట్, కడప.

కదం తొక్కిన కార్మికులు

కడపలో విద్యుత్తుభవన్ ఎదుట బైటాయించిన విద్యుత్తు ఉద్యోగ సంఘం నాయకులు

వేంపల్లెలో ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎంపీ తులసిరెడ్డి, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు

హక్కుల సాధన కోసం కార్మికులు కదం తొక్కారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నినాదాలు అనుసరిస్తున్నాయని ఆందోళనకు దిగారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కడప, కమలాపురం, పులివెందుల నియోజకవర్గాల్లో కార్మికులు సమ్మె బాటపట్టారు. అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు విధులకు హాజరు కాకుండా సమరభేరి మోగించారు. కొన్నేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని నినదించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, రాయితీ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల, డివిజన్, జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కడపలో జరిగిన ఆందోళనలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు రామలింగారెడ్డి, ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగసుబ్బారెడ్డి, మనోహర్, ఇతర నాయకులు సుబ్బరాయుడు, జయవర్ధన్, ఓబయ్య పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే బృందం

కడపలో ర్యాలీలో పాల్గొన్న ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు

కమలాపురంలో అంగన్‌వాడీ కార్యకర్తల ప్రదర్శన

భక్తిశ్రద్ధలతో మొహర్రం

మొహర్రంను కడప, కమలాపురం, పులివెందుల నియోజకవర్గాలలో బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామవీధుల్లో పీర్లను ఊరేగించారు. స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

చీమలపెంటలో ..

లింగాలలో..

పాములూరులో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అరవిందనగర్ (కడప), చిన్నచౌక్, న్యూస్‌టుడే : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. బుధవారం నగర పరిధిలోని 19, 36వ డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేశ్, తెదేపా నాయకులు పాల్గొన్నారు. అనంతరం రొట్టెల పండగలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలకల బావి వద్ద నీటిలో రొట్టెలు వదిలారు. అనంతరం సయ్యద్ షేక్షావల్లి ఖాదరీ చిష్టి సయ్యద్ షాషావల్లీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

వేంపల్లె, న్యూస్‌టుడే : ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలోని ఇమామ్‌నగర్‌లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి తెలియజేసి కరపత్రాలు పంపిణీ చేశారు.

దర్గాలో చాదర్ సమర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవి

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధి గోనుమాకులపల్లెలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. తెదేపా మండల సమన్వయకర్త భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఓబయ్య, మండల నాయకులు రమణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గుర్రప్ప, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేముల, న్యూస్‌టుడే : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజకుంటపల్లెలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. నాయకులు శేషారెడ్డి, ఓబుళరెడ్డి యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి

స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి

12లోగా వెబ్‌ఆప్షన్లు నమోదు చేసుకోవాలి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో డిప్లొమా కోర్సులకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 12వ తేదీలోగా వెబ్ ఆప్షన్ నమోదు చేసుకోవాలని ఊటుకూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నుంచి వెబ్ ఆప్షన్ అందుబాటులో ఉంటుందన్నారు. angrau.ac.inలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిధిలోని అన్ని కళాశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్‌ఆప్షన్ నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉనికి చాటుకునేందుకే మాజీ సీఎం అరాచకాలు

అరవిందనగర్ (కడప): తమ ఉనికి చాటుకునేందుకే మాజీ సీఎం జగన్ అరాచకాలకు పాల్పడుతున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బుధవారం కడపలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. కేవలం 11 స్థానాలకే పరిమితమైనా వైకాపా నాయకులకు బుద్ధి రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని నాశనం చేయడమే వైకాపా లక్ష్యమని ఆరోపించారు. రైతుల కోసం కాకుండా విధ్వంసాల కోసమే ఆయన పర్యటిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో మామిడి రైతుల ఇబ్బందులను పట్టించుకోలేదని మండిపడ్డారు. తాము మామిడి రైతులు ఆదుకుంటుంటే విమర్శించడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యక్తులను సమాజం నుంచి బహిష్కరించేలా కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలన్నారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రజలను రెచ్చగొట్టేలా రప్పా.. రప్పా అంటూ వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.

రాయితీతో కిసాన్ డ్రోన్లు మంజూరు

సిద్దవటం, న్యూస్‌టుడే : మండలానికి ఒకటి చొప్పున 80 శాతం రాయితీతో కిసాన్ డ్రోన్లు మంజూరు చేస్తున్నామని, ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు చంద్రనాయక్ పేర్కొన్నారు. సిద్దవటం మండలంలోని శేఖరాజుపల్లెలో బుధవారం వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని జేడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సాంకేతికత వినియోగంతో సాగు లాభదాయకం

వెల్లటూరు(పెండ్లిమర్రి): రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తే పంటల సాగులో లాభదాయకంగా ఉంటుందని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డా.వీరయ్య పేర్కొన్నారు. వెల్లటూరు పొలాల్లో డ్రోన్ ద్వారా పురుగుమందులు, ఎరువుల పిచికారీపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు.





కడప రైతుబజారులో కూరగాయల ధరలు (కిలోల్లో)

బంగాళదుంప	35
క్యాబేజీ	30
క్యారెట్	55
బీన్స్	90
బీట్రూట్	45
దొండకాయ	50
ముల్లంగి	40
అల్లం	70
కాలీఫ్లవర్	40
కాప్సికం	70
టమోటా	24
మిరపకాయలు	50
వంకాయ	35
బెండకాయ	25
బీరకాయ	45
కాకరకాయ	45
మట్టిక్కాయ	40
చిక్కుడుకాయ	55
అలసందకాయలు	40
అనపకాయలు	55
ఉల్లిపాయలు	25
మునగకాయలు	50
చికెన్	195
గుడ్లు (డజను)	70

డివిజన్ బాధ్యుల స్థానాలకు దరఖాస్తుల స్వీకరణ

కడప గ్రామీణ : కడప నగరంలో డివిజన్లకు బాధ్యుల నియామకం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల దరఖాస్తులను ఈ నెల 12వ తేదీలోగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత నకలు, ఓటరు కార్డు, ఆధార్ కార్డు నకలుతో పాటు ఒక ఫొటో ఇవ్వాలన్నారు.

దారికి స్థలం కేటాయింపుపై వాగ్వాదం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్టలో మారెమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ భూమిలో దారి ఏర్పాటుకు స్థలం కేటాయింపుపై తెదేపాలోని రెండు వర్గాల మధ్య బుధవారం వాగ్వాదం జరిగింది. ఈ విషయంపై రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులు అందాయి. స్థలం హద్దులు గుర్తించడానికి సర్వే చేశారు. సమస్య పరిష్కారానికి తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఆర్.ఐ భాస్కర్‌రెడ్డి, వీఆర్వో అంజయ్య వచ్చారు. రెండు వర్గాలను పిలిపించి మాట్లాడారు. దారి కోసం స్థలం ఎటువైపు ఇవ్వాలనే అంశంపై అధికారుల సమక్షంలోనే ఇరుపక్షాల నడుమ మాటామాట పెరిగి గొడవ చోటు చేసుకొంది. ఆ తర్వాత ఇరు వర్గాలను పిలిపించి చర్చించారు. సర్దుబాటు చేసి రాజీ కుదిర్చారు. ఒకవైపు దారి కోసం స్థలాన్ని కేటాయించాలని నిర్ణయించారు. రెండు వర్గాలు సానుకూలంగా అంగీకరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చెన్నూరు: కడప- తాడిపత్రి బైపాస్ రోడ్డులోని డీఎస్సార్ కల్యాణ మండపం వద్ద బుధవారం కారును లారీ ఢీ కొనడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. కడప నుంచి రాజంపేటకు వెళ్తున్న కారును ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో కడపకు చెందిన యల్లారెడ్డికి గాయపడ్డారు. బాధితుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

శనగల డబ్బులు చెల్లించాలని రైతుల ఆందోళన

ఆందోళన చేస్తున్న బాధిత రైతులు

కమలాపురం: వ్యాపారులు చెల్లించాల్సిన శనగల డబ్బులు వెంటనే చెల్లించాలని కోగటం గ్రామానికి చెందిన రైతులు బుధవారం సాయంత్రం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. వ్యాపారి రామిశెట్టి పుల్లయ్య అలియాస్ సతీష్ భార్య రాజేశ్వరి మాట్లాడుతూ.. ఆస్తులు అమ్మి అయినా అప్పులు తీరుస్తామని అన్నదాతలకు నచ్చజెప్పేందుకు యత్నించినా అంగీకరించలేదు. ఆస్తులు కోర్టు పరిశీలనలో ఉండగా ఎలా విక్రయించి డబ్బులు చెల్లిస్తారని అదే గ్రామానికి చెందిన రైతులు బసిర్, కృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి తదితరులు ప్రశ్నించారు. వ్యాపారి పుల్లయ్య రైతుల వద్ద శనగలు కొనుగోలు చేసి వారికి ఇవ్వాల్సిన రూ. 1.25 కోట్లు ఇవ్వకపోవడంతో రైతులు పది రోజుల కిందట గ్రామంలోని ఆయన ఇంటికి తాళం వేశారు. దీంతో వ్యాపారి భార్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో స్థానిక పోలీసులు ఇరువురిని పిలిచి మాట్లాడారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఎదుట వ్యాపారి భార్య మాట్లాడుతూ.. మాకు రైతులు రూ. 40 లక్షలు ఇవ్వాలని అది ఇస్తే మా ఆస్తులు విక్రయించి అందరికీ డబ్బులు చెల్లిస్తామని, మా ఇంటికి వేసిన తాళం తీస్తే ఇంట్లో ఉంటామని కోరారు. నా భర్తను రప్పిస్తానని ఆమె తెలిపారు. ఆస్తులు కోర్టు పరిశీలనలో ఉండటంతో ఎప్పుడు తమకు డబ్బులు చెల్లిస్తారని రైతులు వాపోయారు.